Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 132
8 పేజీల్లు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
6-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800970

టిబెట్‌లో మద్యనిషేధం

ఖట్మండూ, జూన్ 5—చైనీస్ అధికారులు టిబెట్‌లో మద్య నిషేధం అమలుపరచారని ఖట్మండూ ఇంగ్లీషు వార్తాపత్రిక "కామనర్" లాసానుంచివచ్చిన వార్తను ప్రకటించింది. టిబెట్‌లో సారా బట్టీలన్నీ మూసివేయాలని, జిల్లాలలో బియ్యంతో సారా తయారుచేయడం ఆపివేయాలని చైనీస్ అధికారులు ఉత్తరువు చేశారట. తమ మద్య నిషేధోద్యమానికి టిబెట్ ప్రజల ఒత్తాసు కోసం అధికారులు ప్రచారం కూడా ప్రారంభించారట.

ఇతర రాష్ట్రాలు విరివిగా కొన్నందున రాష్ట్రంలో బియ్యం కొరత

పరిస్థితి పరిశీలనకు నేడే హైదరాబాదుకు కేంద్ర ఆహార మంత్రి శ్రీ జెయిన్ రాక

విజయవాడ, నెల్లూరులకు శుక్రవారంనాడు ఆగమనం

చౌక డిపోల ద్వారా సప్లయికి బియ్యం కావాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

(మన విలేకరి) హైదరాబాద్, జూన్ 5—

కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్, ఆంధ్రప్రదేశ్‌లో ఆహార పరిస్థితిని గురించి, అందులోను రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలను గురించి, కేంద్రంనుంచి ఆహారధాన్యాలు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడాన్ని గురించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతోను, ధాన్యం వ్యాపారస్థులతోను చర్చలకుగాను రేపే ఇక్కడికి వస్తున్నారు.

ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్పగారు కూడా ఆయన వెంట వస్తున్నారు. శ్రీ జెయిన్, శ్రీ కృష్ణప్పగార్లు ఇక్కడకు వచ్చిన వెంటనే, హైదరాబాద్ ధాన్యం వర్తకుల సంఘాల ప్రతినిధులను, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు.

శుక్రవారంనాడు విజయవాడకు, నెల్లూరుకు బయలుదేరివెడతారు. అక్కడ కూడా బియ్యం మిల్లుల యజమానుల సంఘాల ప్రతినిధులతో సంప్రతించి, ఆదివారానికి హైదరాబాద్ తిరిగి వచ్చి, మద్రాసుకు బయలుదేరతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాడకందారులకు అనువుగా మార్కెట్‌కు తగిన ధాన్యం యిచ్చేందుకు కేంద్రంనుంచి 39,000 టన్నుల బియ్యం, 25,000 టన్నుల గోధుమలు కావాలని కోరుతున్నది. ఇందులో గోధుమల విషయంలో ఏలాంటి ఇబ్బంది వుండదట. డిప్యూటీ మంత్రి శ్రీ కృష్ణప్పగారు ఆ విషయమై యిక్కడకు వచ్చినప్పుడు యిందుకు వాగ్దానం చేశారట కూడా.

పోతే కేంద్రం నుంచి బియ్యం తెప్పించుకొని పొందడంలో కొన్ని అభ్యంతరాలు వున్నవట. బియ్యం విషయంలో ఆంధ్ర మిగులు రాష్ట్రం. స్వేచ్ఛగా వాణిజ్యానికి అవకాశం వున్నందున, రాష్ట్రంలోని మిగులు ధాన్యాలు కేరళ, బెంగాలు రాష్ట్రాలకు విరివిగా ఎగుమతి అవుతున్నవి. ఇతర రాష్ట్రాల వర్తకులు వచ్చి తాడేపల్లిగూడెం, నెల్లూరు మార్కెట్లలోని సరుకు నంతటిని కొని వేస్తున్నారు. అందువల్ల రాష్ట్రంలో ధాన్యాల కొరత ఏర్పడింది. ఈ విషయాలను గురించి మంత్రి శ్రీ జెయిన్ రాష్ట్ర ప్రభుత్వంతోను, బియ్యం వ్యాపారులతోను సమగ్రమైన చర్చలు జరిపి, కేంద్రం చేయగల సహాయాన్ని గురించి ఆలోచిస్తారట.

కేంద్రంనుంచి మణుగు 16 చొప్పున (గిడ్డంగికి బయట) కేంద్రం యివ్వగల గోధుమలను, చౌక డిపోల ద్వారా సమానమైన ధరకు వాడకందార్లకు సప్లయి చేయగలమని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు. ఇలా చేసినప్పుడు మార్కెట్‌లో ధరలు తగ్గగలవని భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినవార్తననుసరించి, నిల్వల స్వాధీనానికి అధికారమిచ్చే బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరువాత వరంగల్లు మార్కెట్‌లో వడ్ల ధర గత మూడు రోజులుగా తగ్గుముఖం చూపినట్టు తెలుస్తున్నది.

ఇజ్రాయల్ ప్రధాని బెన్ గురియన్ పట్ల విశ్వాస ప్రకటన

ఐసెన్‌హోవర్ పథకం ఆమోదించే సందర్భంగా

జెరూసలెం, జూన్ 3—పశ్చిమ ఆసియాకు సంబంధించి ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన పథకాన్ని ఇజ్రాయల్ అంగీకరించినందుకు [illegible] ఓటుద్వారా విశ్వాసం ప్రకటించింది.

అనుకూలంగా 59 మంది, వ్యతిరేకంగా అయిదుగురు ఓటు చేశారు. 39 మంది తటస్థంగా వుండిపోయారు.

తమ మంత్రివర్గంలోని రెండు పక్షాలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేసిన [illegible]. కాని, ఇజ్రాయల్ తన [illegible] ఎవరి సహాయాన్నైనా తీసుకొనడం అవసరం కాగలదని చెప్పిన మీదట తమ అభిప్రాయం మార్చుకొన్నాయి.

పశ్చిమ ఆసియాలో ఇజ్రాయల్ సందర్శనార్థం వచ్చిన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రాయబారి [illegible] అక్కడకు వచ్చారని ఇజ్రాయల్ ప్రధాని శ్రీ డేవిడ్ బెన్ గురియన్ అన్నారు.

సోవియట్ రష్యానుంచి ఈజిప్టు ఆయుధాలు కొనుగోలు మూలంగానే ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డదని, పశ్చిమ ఆసియాలోని దేశాలన్నిటిలోను ఇజ్రాయల్‌కే ఎక్కువ దురాక్రమణ ప్రమాదం వున్నందున అది తన మనుగడకు, దురాక్రమణనుంచి రక్షణకు ఏ సహాయాన్నైనా అంగీకరించవలసివచ్చిందని కూడా శ్రీ బెన్‌గురియన్ అన్నాడు.

భారతీయ కుటుంబాలకు చోటు నిరాకృతి

"ఎయిర్ ఫ్రాన్సు" చర్య

న్యూఢిల్లీ, జూన్ 4—గత మే 25-26 న ఢిల్లీ మీదుగా లండన్‌కు వెళ్లిన ఒక ఎయిర్ ఫ్రాన్సు విమానంలో అయిదుగురు సభ్యులు గల ఒక భారతీయ కుటుంబం ప్రయాణం చెయ్యడానికి ఢిల్లీ, పాలం విమానాశ్రయంవద్ద అనుమతి నిరాకరించబడిందని ఆ కుటుంబ ఉద్యోగి నేడు యిక్కడ అన్నారు.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు జవాబిస్తూ ఎయిర్ ఫ్రాన్సు కంపెనీ బ్రాంచి మేనేజరు ఈ భారతీయ కుటుంబానికి చెందిన ఒక స్త్రీ, 16 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు కల ముగ్గురు యువకులు, ఒక చిన్న పిల్ల టిక్కెట్లు కొనడానికై ఆఫీసుకు వచ్చినప్పుడు వారిని కంపెనీ [illegible] విమానాశ్రయానికి తీసుకువెళ్లాలని ఉత్తరువు చేశామని, వారు వేరే కారుమీద విమానాశ్రయానికి వెళ్లి విమానం ఎక్కబోతూ [illegible] టిక్కెట్లు వున్నప్పటికీ ఈ అయిదుగురిని విమానంలో ఎక్కనివ్వరాదని ఉత్తరువు చేశారని వివరించారు.

మే 26 వ తేదీని పీరు ఈ సంఘటనను గురించి తాను టిక్కెట్లు కొన్న కంపెనీ ఏజంట్లకు ఆక్షేపణ తెలియజేశారు. వారి ఉద్యోగులు [illegible] ఆ ఉద్యోగి నాకు చెప్పారు.

ఈ కుటుంబం మే 27 వ ఒక కె. ఎల్. ఎం. విమానంలో లండన్ వెళ్లారు. ఈ సంఘటనను గురించి ఇండియా ప్రభుత్వం పాలం విమానాశ్రయ డైరెక్టర్—జనరల్ విచారణ జరుపుతున్నారు.

ఆంగ్లో-ఈజిప్షియన్ వాణిజ్య ఒడంబడిక

అమలుకు కయిరోలో చర్య

కయిరో, జూన్ 4—స్టెర్లింగ్ ప్రాంతం నుంచి ముడిసరుకులను, నిత్యజీవితావసర వస్తువులను దిగుమతి చేసుకోడానికి సంబంధించి జరిగిన ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక తాలూకు తొలి మెట్టుగా అమలు జరపవలసిందిగా ఈజిప్టు ఆర్థికమంత్రి డాక్టర్ అబ్దుల్ కైసని నేడు ఈజిప్షియన్ బ్యాంకులను ఆదేశించాడు.

రోమ్‌లో జరిగిన ఈ ఒడంబడిక ప్రకారం బ్రిటన్ లండన్‌లో స్తంభింపజేయబడిన ఈజిప్షియన్ స్టెర్లింగ్ నిల్వలనుంచి 60 లక్షల పౌనులను విడుదల చేయడానికి సమ్మతించింది. వెనక ఈజిప్టులో పనిచేసిన బ్రిటిష్ నౌకలకు పెన్షనులను బ్రిటన్‌లో చెల్లించడానికి ఈజిప్టు అంగీకరించింది.

కిందటి జులై 28 వ తేదీలోగా చేసుకోబడిన కాంట్రాక్టులకింద బ్రిటన్‌నుంచి కొనబడిన సరుకులో 60 లక్షల పౌనుల విలువగల దానిని దిగుమతి చేసుకోడానికి లైసెన్సులను మంజూరు చేయడానికి నేడు ఈజిప్షియన్ ఆర్థికశాఖ అనుమతించింది.

నేటి ఈ చర్యతో బ్రిటన్, ఈజిప్టుల మధ్య తిరిగి వాణిజ్య వ్యాపారం పరిమితంగా ప్రారంభమైందనవచ్చును.



న్యూఢిల్లీలో జూన్ 3 వ తేదీని జాతీయాభివృద్ధి సంఘం తొమ్మిదవ సమావేశానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతున్నారు

బియ్యం కనీసపు ధర మణుగుకు 15 రూపాయలు

జాతీయాభివృద్ధి సంఘానికి చెందిన అధికారుల సంఘం సిఫారసు

ప్రతిపాదనను రాష్ట్రాలు పరిశీలించిన పిమ్మట తుది నిర్ణయం

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జూన్ 4—

బియ్యానికి కనీసపు ధర మణుగు ఒకటికి పదిహేను రూపాయలు వుండాలని నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ [illegible] నియమించిన అధికారుల సంఘంవారు సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది. ఈ సూచనపై తుది నిర్ణయం జరిగేలోగా, దీనికి సంబంధించిన మంచి చెడ్డలను, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రంగా పరిశీలించవలసి వుంటుంది.

మణుగుకు 15 రూపాయలు చొప్పున కనీసపు ధరకు గ్యారంటీ యిచ్చినప్పుడు, ధరలు విపరీతంగా తగ్గి రైతులకు దెబ్బ తగలకుండా వుండడమే కాక, నేడు హెచ్చుగా వున్న బియ్యపు ధరలు కూడా బహుశా తగ్గుముఖంపట్ట వచ్చునని విశ్వసిస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్ కేంద్ర ఆహార శాఖ అధికారులకు, రాష్ట్రాల ప్రతినిధులకు మధ్య నేడు జరిగిన చర్చలలో, కేరళ ప్రభుత్వ ప్రతినిధి బియ్యం కనీసపు ధర మణుగుకు 14 రూపాయలుగా వుండాలని కోరగా ఇతర రాష్ట్రాల ప్రతినిధులు, అంతకంటె హెచ్చు ధరను, 15 లేదా 16 రూపాయల వరకూ కావాలని సూచించారట. చివరకు మణుగుకు 15 రూపాయలు వుండాలనే నిర్ణయానికి వచ్చారట.

నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రెండవరోజు సమావేశంలో దేశంలోని ఆర్థిక పరిస్థితులను సమీక్షించారు. ప్రణాళికకు కావలసిన సొమ్ము సేకరణ, తిండిగింజలు, కేంద్రం అమ్మకం పన్నుల చట్టం ప్రకారం అంతర్రాష్ట్రీయ వ్యాపారాలలో అత్యవసర వస్తువులుగా ప్రకటించాలా లేదా అనే విషయాలను గురించి కూడా చర్చించారు.

"కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్, తిండిగింజల ధరలు పై ముఖంగా వున్నప్పుడు విధించే ప్రతి పన్ను ధరలు యింకా పెరగడానికి తోడ్పడుతుంటున్నాయి. కనక ధరలు తగ్గుముఖం చూపేవరకు అలాంటి పన్నులను విధించకుండా వుండడం సమంజసం కాగలదన్నారట.

అమ్మకం పన్నును వున్నకాలకు మినహాయించాలని నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ నేడు నిర్ణయించింది.

స్థాయీ సంఘం ఏర్పాటు

ప్లానింగ్ కమిషన్ సభ్యులతోను, 14 రాష్ట్రాల ముఖ్యమంత్రులతోను ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా కౌన్సిల్ నేడు నిర్ణయం జరిగింది. ఈ స్థాయీ సంఘం కౌన్సిల్ కంటె తరచుగా సమావేశమవుతూ వుంటుంది.

మిల్లు వస్త్రాలు, పొగాకు, పంచదారమీద రాష్ట్రాలు విధించే అమ్మకం పన్నుస్థానే, కేంద్రం విధించే ఎక్సయిజుసుంకంమీద సర్‌చార్జి విధించేటట్లు చేయాలని రాష్ట్రాలు ఇదివరకే ఆమోదించిన సూత్రానికి సంబంధించినవివరాలనుకూడా కౌన్సిల్ నేడు చర్చించింది. సర్‌చార్జిల ద్వారా వచ్చే సొమ్మును రాష్ట్రాలమధ్యపంపిణీచేస్తారు. అయితే ఈపంపకం ఎలా జరగాలనే విషయంలో రాష్ట్రాల ప్రతినిధులు రకరకాల అభిప్రాయాలను ప్రకటించారు. ఫైనాన్సు కమిషన్ కూడా ఇందుకు సంబంధించిన విషయాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నందున, దాని నివేదిక వచ్చేవరకు వేచివుండాలనే నిర్ణయానికి కౌన్సిల్‌వారు వచ్చారు.

ప్రణాళిక అమలుకు దీక్ష

నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రెండు రోజుల సమావేశాన్ని ప్రధాని నెహ్రూ ముగింపు చేస్తూ, ఆర్థికంగాను, ఇతరితరంగాను ఎన్ని చిక్కులు వున్నప్పటికీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తిగా అమలు జరిగేటట్టు ఇండియా ప్రభుత్వం చూస్తుందని నొక్కి వక్కాణించారు. ఆయన యింకా యిలా అన్నారు:—

"డబ్బు విషయంలోను, ఇతరేతర విషయాలలోను పెక్కురకాల చిక్కులను ఎదుర్కొంటున్న సమయంలో మనం సమావేశమైనాము. ఈ చిక్కులను మనం ధైర్యంగా ఎదుర్కొంటున్నందుకు నాకెంతో సంతోషంగావుంది. చిక్కులను ఎదుర్కొనడంలో అలవాటుపడినప్పుడే ప్రజలు మహత్తర విజయాలను సాధించగల శక్తిని సమకూర్చుకోగలరు."

వచ్చే రెండు సంవత్సరాలే నిజంగా దేశాన్ని గడ్డుకాలమని, ఆ తరువాత పరిస్థితులలో మార్పు వచ్చి ప్రజలు పడుతున్న కష్టాలకు, చేస్తున్న కృషికి తగిన ఫలితం కనిపించగలదని తాను భావిస్తున్నట్టుగా శ్రీ నెహ్రూ చెప్పారు. కష్టాలను ఎదుర్కొనకుండా దాటవేయాలని చూడడం తగదని, వానిని ఎదుర్కొనడమనేదే సమంజసమైన పరిష్కారమార్గం కాగలదని అన్నారు.

ప్రణాళికను అమలు జరపడంలో ప్రజల సంపూర్ణ సహకారాన్ని పొందాలని, అందుకుగాను రానున్న చిక్కులను ప్రజలకు పూర్తిగా వివరించి, వారు వానిని అవగాహన చేసుకొనేటట్లు చూడవలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. ప్రజలకు తగురీతిని చెప్పడానికి ప్రయత్నిస్తే, వారు విషయాలను సాకల్యంగా అర్థం చేసుకోగలరని అనుభవంమీద తాను చెప్పగలనన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు దేశం ఆర్థిక స్థితిని సమీక్షిస్తూ, ప్రణాళికకు పెట్టుబడి, ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాలు అనేవి రెండే నేటి ప్రధాన సమస్యలుగా కలవన్నారు. ఇన్‌ఫ్లేషన్‌కు సంబంధించినంతవరకు ఆహారధాన్యాల ధరలు ప్రముఖస్థానం వహిస్తున్నవన్నారు. పోతే పారిశ్రామికాభివృద్ధి త్వరితంగా జరుగుతున్నదని దానికి తగినంతగా పెట్టుబడులు వేగంగా సమకూరడంలేదని, పరిశ్రమలకు పెద్ద రూపంలో వచ్చే పెట్టుబడి తక్కువగా వున్నందున పబ్లిక్ రంగంమీద వత్తిడి హెచ్చుగా వుందన్నారు.

స్టెర్లింగ్ నిల్వలు యివ్వడం తగినంతగా లేనందున, కొత్త కరెన్సీ నోట్లను చెలామణిలో పెట్టడానికి ప్రస్తుతం పరిమితులు కలవని అంటూ, ప్రణాళికకు అవసరమైన సొమ్మును సమీకరించడంలో రాష్ట్రాలు, కేంద్రం కలిసి, సమైక్యంగా కృషిచేయవలసి వుంటుందన్నారు. రాబడులు డబ్బుకు సంబంధించిన వ్యవహారాలలో రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య వ్యత్యాసం లేకుండా పోతున్నది కనక, రాష్ట్రాలు కూడా ఆదాయవనరులు పెంచుకొనడంలో తగిన బాధ్యత వహించాలన్నారు. నేషనల్ సేవింగ్సు [illegible] జయప్రదం చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ఆర్థికమంత్రి విజ్ఞప్తి చేశారు.

విదేశ కరెన్సీ నిల్వల పరిస్థితి గురించి ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ, వచ్చే ఆరునెలలవరకు విదేశ కరెన్సీ ఖర్చులు హెచ్చుగా జరగకుండా చేశామన్నారు. విదేశ కరెన్సీ నిల్వలు క్లిష్టంగా వున్నా, అధిగమించడానికి అవకాశం లేని చిక్కులేవీ వానిలో లేవని చెబుతూ ఇండియా రూపాయి విలువను తగ్గించగలరని వున్న వదంతులను నిశితంగా ఖండించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రసంగిస్తూ, ప్రణాళికను అమలు జరపడం అత్యవసరమని, దానిలో కొన్ని కత్తిరింపులు జరిగినా అవి స్వల్పంగా వుండగలవన్నారు. విదేశ కరెన్సీ అవసరం వున్న పెద్ద పెద్ద పారిశ్రామిక పథకాలను కొంతవరకు నెమ్మదిగా అమలుజరిపితే అవి జరపవచ్చునన్నారు కూడా.

నిరుద్యోగ నివారణకు చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయవలసివున్నారని, సాంకేతిక విద్యాభివృద్ధి, వృత్తులలో రకరకాల శిక్షణ పథకాలు యిందుకోసం ఉద్దేశించబడినవన్నారు.

రాష్ట్రాల ప్రణాళికలను గురించి చర్చలు జరిగినప్పుడు, స్మాల్ సేవింగ్సుకింద వసూలు కాగల మొత్తాలలో హెచ్చు వాటా రాష్ట్రాలకు యిస్తున్నందుకు పెక్కు రాష్ట్రాల ముఖ్య మంత్రులు హర్షం ప్రకటించారట. మార్కెట్‌లో అప్పులు చేయవలసినప్పుడు, తమ ఆర్థిక పరిస్థితి మెరుగుపడవచ్చన్నారట కూడా.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు ప్రసంగిస్తూ, 1956-57 లోను, 1957-58 లోను పబ్లిక్ రంగంలో 1,700 కోట్లు, పబ్లిక్ రంగంలో 900 లేదా 1,000 కోట్లు పెట్టుబడి కాగలదని అంచనా వేసుగా, అందుకు తగిన మొత్తాలు అందుబాటులో లేవన్నారు. అయితే కరెన్సీ నోట్లను హెచ్చుగా చెలామణిలో పెడుతున్నందున దానికి తగినట్టుగా వస్తువుల ఉత్పత్తులను పెంచడం అవసరం కాగలదని స్పష్టంచేశారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకింద మొదటి రెండు

బడ్జెట్టు లేకుండా బడ్జెట్టు సమావేశం

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, జూన్ 4—పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ నేడు – బడ్జెట్టు రోజు – బడ్జెట్టు ప్రతిపాదన జరగకుండానే వాయిదా పడింది.

బడ్జెట్టు ప్రతిపాదనకు కేటాయించిన కాలం యావత్తు ప్రతిపక్షం తెచ్చిన పాయింటు ఆఫ్ ఆర్డర్లమీద చర్చలు జరిపోయింది. అంతకు ముందుగానే బడ్జెట్టు పత్రాలను సభ్యులకు పంపిణీ చేశారు. వానిని సభ్యులు తమ ఇళ్లకు తీసుకుపోయారు.

అసెంబ్లీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, బడ్జెట్టును రేపు ప్రతిపాదిస్తారని, దీనికోసం మరొక తేదీని గవర్నరు నిర్ణయించవలసిన అవసరంలేదని అన్నారు.

స్పీకరు ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శంకరదాస్ బెనర్జీ (కాంగ్రెసు) నేడు పి. ఎస్. పి. అభ్యర్థిని ఓడించి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకరుగా ఎన్నికైనారు.

డిప్యూటీ స్పీకరుగా శ్రీ ఆశుతోష్ మల్లిక్ (కాంగ్రెసు) పోటీలేకుండా ఎన్నికైనారు.

విదేశ మారకపు సౌకర్యాల పరిమిత వినియోగం

—ప్లానింగ్ కమిషన్ హెచ్చరిక

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 4—

ఉత్పత్తి శక్తిని అధికం చెయ్యడం, విదేశ మారకపు సౌకర్యాలను జాగ్రత్తగా వినియోగించుకోవడమే కాక, వాటిని పెంపొందించడం ఈనాటి ఆర్థిక విషమపరిస్థితులలో అత్యావశ్యకమని ప్లానింగ్ కమిషన్ జాతీయాభివృద్ధి సంఘానికి సర్క్యులేట్ చేసిన నోట్‌లో పేర్కొనబడింది.

ద్వితీయ ప్రణాళికను పూర్తిగా అమలుపరచడానికి అదనంగా 600 కోట్ల రూపాయల వరకు [illegible] సంవత్సరాలలోను గ్రామీణ ప్రాంతాలలోని హెచ్చుగా పెట్టుబడి పెడుతున్నందువల్ల స్మాల్ సేవింగ్స్ ఉద్యమంద్వారా తగిన పెట్టుబడులను సేకరించడానికి పూర్తి అవకాశాలు కలవన్నారట.

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కార్మికులలో వర్గాలవారిగా వున్న నిరుద్యోగాన్ని గురించి, తెలివితేటలు ఉపయోగించి పనిచేసేవారికి కొరతగా వుండడాన్ని గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు ట్రెయినింగ్ కార్యక్రమాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులు

కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ కార్యక్రమాలపై వచ్చిన నాల్గవ వార్షిక నివేదికపై చర్చను, ఆ నివేదికను తయారుచేసిన సంఘం చైర్మన్ డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుగారు ప్రారంభిస్తూ, జాతీయ వికాస కేంద్రాలలో అమలుజరిపే కార్యక్రమాలకు వరుసక్రమంగా ప్రాధాన్యమిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టడం అవసరమన్నారు. వ్యవసాయం, పశుపోషణ, కుటీర పరిశ్రమలలో ఉత్పత్తికి హెచ్చు ప్రాధాన్యమిస్తూ, యింతకు సంబంధించిన సాంఘిక కార్యకలాపాలకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారట. అందులోను గ్రామ పంచాయితీ, గ్రామ సహకార సంఘం ప్రముఖ పాత్ర వహించేటట్లు చూడాలన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రసంగిస్తూ, కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలలో చూపుతున్న లోపాలు కొన్ని తప్పనిసరి కాగలవన్నారు. జాతీయ వికాస కార్యక్రమాలు అమలు జరపడానికి ప్రజా సంస్థలు కొన్ని అభివృద్ధి చెందాలని, ప్రజలు కొరత తీసుకొని పనిచేయనప్పుడు, ప్రభుత్వం ఎంత చేసినా ప్రయోజనం వుండదన్నారు. వివిధ శాఖల అధికారులు తమతమ జిల్లాల కార్యాలయాలను [illegible] వుండాలన్నారు.

ఈ చర్చలను ప్రధాని శ్రీ నెహ్రూ ముగింపు చేస్తూ, ప్రజల శ్రేయస్సుకోసం ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా, ప్రజలు ఆ కార్యక్రమాలలో శ్రద్ధ చూపేటట్లు చేయవలసి వుంటుందన్నారు. పంచాయితీలు కొన్ని సందర్భాలలో ఆశించినంతగా పని చేయనప్పటికీ, వానిని మెరుగుపరచడానికి ప్రయత్నించాలన్నారు. అవరోధాలను ధైర్యంగా ఎదుర్కొంటూనే ముందుకు పోవాలి అంటూ, కమ్యూనిటీ ప్రాజెక్టుల ఉద్యమాన్ని అయిదు సంవత్సరాల కిందటనే ప్రారంభించినా, ఇప్పటికే అది సాధించిన విజయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నవన్నారు.

ఆ తరువాత కుటుంబ నియంత్రణను గురించి కొంత చర్చ జరిగింది. కుటుంబ నియంత్రణకు ప్రత్యేకంగా ఉద్యోగులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు నియమించాలన్న సూచన జరిగింది. ఈ అధికార్లకు మొదటి [illegible] జీతాలను కేంద్రం చెల్లిస్తుంది. [illegible] రాష్ట్రాలు ఆమోదించాయి.

విదేశాలనుంచి సహాయం అవసరమౌతుందనే విషయాన్నిబట్టి విదేశ మారకపు సౌకర్యాలు ఎంత వరకు అవసరమౌతవో ఊహించుకోవచ్చు.

పరిస్థితి చక్కబడేవరకు ద్వితీయ ప్రణాళికలోని ప్రాజెక్టుల నిమిత్తం విదేశ మారకపు సౌకర్యాలను వినియోగించరాదని భారత ప్రభుత్వం సంకల్పించింది.

ఇకముందు ఇనుము, ఉక్కు, యంత్రాగారాలకు బొగ్గు, విద్యుచ్ఛక్తి కర్మాగారాలకు అవసరమైన యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకొనే నిమిత్తం మాత్రమే విదేశ మారకపు సౌకర్యాలు వినియోగించబడతాయి.

దిగుమతుల విధానాన్ని నిర్దాక్షిణ్యంగా కట్టుదిట్టం చెయ్యడమేకాక, ఎగుమతులను కూడా ఎక్కువ చెయ్యాలని, యిందువల్ల దేశీయ వస్తువుల వాడకం కొంతవరకు తగ్గించుకొన్నా పర్వాలేదని భావించబడుతున్నది.

ద్వితీయ ప్రణాళికకింద తొలి సంవత్సరంలో శీఘ్రగతిని అభివృద్ధి జరిగినందువల్ల ధరల పెరుగుదల సంభవించింది. ఎగుమతి దిగుమతుల వ్యాపారం నష్టం కూడా కలిగింది. 1956—57 లో 1,000 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు జరగగా, దేశంలో 650 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగినాయి. దిగుమతి చేసుకోబడిన వాటిలో చాలాభాగం యంత్రసామగ్రి పారిశ్రామికోత్పత్తికి అవసరమైన ముడిపదార్థాలు.

"అణ్వస్త్ర యుద్ధం జరగబోదు"

ప్రెసిడెంట్ టిటో విశ్వాసం

బెల్‌గ్రేడ్, జూన్ 3—అగ్ర రాజ్యాలు ఎన్ని సన్నాహాలు చేసినప్పటికీ అణ్వస్త్ర యుద్ధం జరగబోదని తాను దృఢంగా విశ్వసిస్తున్నట్టు ప్రెసిడెంట్ టిటో నేడిక్కడ ప్రకటించాడు.

ఆయుధోత్పత్తిలో కొన్ని అగ్ర రాజ్యాలు ప్రారంభించిన ఈ పోటీలో తానుకూడా పాల్గొనలేక పోయినందుకు యుగోస్లేవియా సంకటపడనక్కరలేదని ఆయన అన్నారు.

తమ ప్రజలకు, మొత్తం మానవకోటికంతకు కూడా బాధ్యత వహించవలసిన నాయకులు దూరపు చూపులేకుండా అణ్వస్త్ర యుద్ధం ప్రారంభిస్తారని తోచదని ఆయన అన్నాడు. అణ్వస్త్ర యుద్ధం ఎల్ల ప్రపంచం నాశనమే కాగలదని, ముందుగా అణ్వస్త్ర ప్రయోగానికి పూనుకునే వారు బతికి బట్ట కట్టగలరనుటకు ఆధారమేమీ లేదని, అందువల్ల అణ్వస్త్ర యుద్ధం ప్రారంభం కాదనే తన విశ్వాసమని, ఆయన అన్నాడు.

[illegible], జూన్ 5—స్వాతంత్ర్య [illegible] సంపన్న [illegible] సంపాదించింది.

దిగుమతి చేసికొన్న తిండి గింజల పంపిణీ

సమర్థంగా సాగడానికి సహకార సంఘాలు

న్యూఢిల్లీ, జూన్ 3—దిగుమతి చేసికొన్న ఆహార ధాన్యాలను బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో మరింత న్యాయంగాను సమర్థంగాను పంపకంచెయ్యడానికి నిర్దిష్టమైన కో-ఆపరేటివ్ స్టోర్సును నెలకొల్పి ఫలితం ఎలావుంటుందో చూడడానికి ఒకపథకం రూపొందించాలని జాతీయ సహకారాభివృద్ధి, గిడ్డంగుల సంఘం నిర్ణయించింది.

ఈ స్టోర్సు సమర్థంగా వ్యవహరించేటట్టు చేసే నిమిత్తం అకౌంట్లను తనిఖీ చెయ్యడానికి, ఆడిట్ చెయ్యడానికి తగు సిబ్బంది నియమించబడుతుంది.

కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్లతోను, ఇండియా ఆహార వ్యవసాయశాఖ ఉద్యోగులతోను సంప్రతించిన పిమ్మట విపులంగా మరొక పథకం రూపొందించబడగలదని తెలుస్తున్నది.

ఇండియా వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ అధ్యక్షత కింద జరిగిన ఈ సంఘం సమావేశంలో జరిగిన నిర్ణయాలలో యిదొకటి.

ఈ సమావేశానికి హాజరైన వారిలో ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా, ఇండియా రిజర్వ్‌బ్యాంకి డిప్యూటీ గవర్నర్ శ్రీ బి. వెంకటప్పయ్యగారు, ప్రొఫెసర్ డి. జి. కార్వే, ప్రొఫెసర్ దంత్వాలా, శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ సి. ఎస్. రాజగోపాల్ నాయుడుగార్లు మొదలైనవారున్నారు.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్‌లో 40,000 వాటాలు కొనాలని, వాటా ధర [illegible] 40 లక్షల రూపాయలు చెల్లించాలని ఈ సంఘం నిర్ణయించింది. [illegible] తర్వాత మరి 40 లక్షల [illegible]. 1000 రూపా [illegible] ముందు కేంద్రం గిడ్డంగుల కార్పొరే[illegible] యించింది.

గిడ్డంగులలో సరుకు నిల్వ చెయ్యడం, ప్రాసెసింగ్ మున్నగునవి సహకార పద్ధతులలో సాగాలని, అప్పుడు వినియోగదారు చెల్లించే ధరల వల్ల రైతులకు పూర్తి ప్రయోజనం కలగగలదని, తద్వారా అధికోత్పత్తి జరగగలదని ఈ సంఘం నిర్ణయించింది. అందువల్ల ఈ కార్యకలాపాలు కొనసాగించే విషయాన్ని ఈ సంఘం ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తుంది.

"గిడ్డంగులలో సరకు నిల్వచెయ్యడం, మార్కెటింగ్, ప్రాసెసింగ్ మున్నగు కార్యక్రమాల విషయంలో 1957—58 కి తమ ప్రతిపాదనలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరడానికి ఆర్జించబడినాయి. ఇప్పటివరకు అయిదు రాష్ట్రాలు ఈ ప్రతిపాదనలు పంపినవి.

అల్జీరియాకు సమితి దళం

విప్లవోద్యమం విజ్ఞాపన

కైరో, జూన్ 4—అల్జీరియాలో విప్లవం సాగిస్తున్న రెండు ప్రధానోద్యమాలలో ఒకటైన ఫ్రెంచ్ అల్జీరియన్ జాతీయోద్యమం నేడు ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ దళం ఒకటి అల్జీరియాకు పంపబడాలని, ఫ్రెంచి బలాలు తక్షణం ఉపసంహరించబడాలని నేడు విజ్ఞాపన చేసింది.

"ఈ ఉద్యమానికి చెందిన రాజకీయ సంఘం నేడు యిక్కడ ఒక ప్రకటన చేస్తూ, మెలోజా వద్ద కిందటి వారంలో 302 మంది అల్జీరియన్ గ్రామస్థులు చిత్రవధ గావించబడిన సంఘటనను అల్జీరియాలో శాంతిస్థాపనకై తాము [illegible] చేస్తున్నామని అన్నది.

అల్జీరియా స్వయంనిర్ణయాధికారాన్ని గుర్తించి, ఒక రౌండ్‌టేబుల్ సభను జరిపించడం, ఫ్రాన్సుతో రాయబారాలు జరిపే ప్రతినిధులను ఎన్నుకొనడానికి ఒక అంతర్జాతీయ కమీషన్‌ను నియమించడం [illegible] అల్జీరియాలో శాంతి స్థాపన తథ్యమని ఈ ప్రకటన పేర్కొన్నది.

మెలోజా వద్ద కొత్త సంఘర్షణ

అల్జీర్స్, జూన్ 3—కిందటి వారంలో ప్రజల ఊచకోత జరిగిన మెలోజా వద్ద తిరిగి జరిగిన కొత్త సంఘర్షణలో ఫ్రెంచి సైనికులు 18 మంది విప్లవకారులను వధించారని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జూన్ 4—భారత దేశం నుంచి 1744 గురు ముస్లిం యాత్రికులను తీసుకుని ఇస్లామి అనే యాత్రికుల నౌక ఈ నెల 1 వ తేదీన బొంబాయినుంచి జెద్దాకు బయలుదేరినట్లు [illegible] రంజాన్ తర్వాత భారత దేశం నుంచి [illegible] బయలుదేరిన యాత్రికుల నౌకలో [illegible] వరకూ ఈ యాత్రికుల సంఖ్య 8,371.

[illegible], జూన్ 4—రాయ్టర్

కృష్ణా ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ మదరాసు

షేరు హోల్డర్లకు నోటీసు

ఇందుమూలమున తెలియువరుచున దేమనగా దిగువ కార్యక్రమము జరుపుటకు గాను కంపెనీ షేరు హోల్డర్ల తొమ్మిదవ వార్షిక సర్వసభ్య సమావేశము 28—6—57 సా 3 గంటలకు మద్రాసు—6, నెం. 38 మౌంట్‌రోడ్ నందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుగును.

1. 30—9—56 తేదీతో అంతమైన సంవత్సరమునకు లెక్కలు, బ్యాలెన్సుషీటు, డైరెక్టర్ల బోర్డు యొక్కయు, ఆడిటర్ల యొక్కయు నివేదికలు పరిశీలించుట.

2. డివిడెండ్ డిక్లేరు చేయుట.

3. (ఎ) కంపెనీ ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని 129 వ ఆర్టికల్ ప్రకారం రిటైరగుచున్న శ్రీ బి. నారాయణస్వామి నాయుడుగారి స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. అందుకుగాను, దిగువ తీర్మానమును ప్యాసు చేయుటకు కంపెనీల చట్టం సెక్షన్ 281 క్రింద నదరు తీర్మానం గురించి స్పెషల్ నోటీసు ఒక షేరు హోల్డరు పంపియుండెను.

“శ్రీ బి. నారాయణస్వామి నాయుడు 69 సంవత్సరముల వయస్సు అయినప్పటికినీ, ఆక్టు 280 సెక్షన్‌లో విధించిన వయో పరిమితి ఆయనకు వర్తించకుండా యుండు మూలముగా కంపెనీ డైరెక్టరుగా తిరిగి నియమింపబడుటకు తీర్మానించడమైనది.”

3. (బి) రొటేషన్ ప్రకారం రిటైరగుచున్న శ్రీ ఏ. విశ్వేశ్వరరావు స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట, అందుకుగాను సవరణతో కాని సవరణలేకుండ కాని ప్రత్యేక తీర్మానం ప్యాసు చేయుట. వార్షిక సర్వసభ్య సమావేశములో, దిగువ తీర్మానము ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదింపబడునట్లు ఒక షేరుహోల్డరు నుండి స్పెషల్ నోటీసు చేరి వున్నది.

“ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని 129 వ ఆర్టికల్ క్రింద రిటైరగుచూ, తన పదవిని ఖాళీ చేస్తున్న శ్రీ ఏ. విశ్వేశ్వరరావు, (1) మేనేజింగు ఏజంట్లు మేనేజింగు డైరెక్టరు, శ్రీ వి. రామకృష్ణ భార్యకు సోదరుడుగాను.

2. మేనేజింగు ఏజంట్లు డైరెక్టరు శ్రీ వి. ఎం. రావు తల్లికి సోదరుడుగాను, మేనేజింగు ఏజంట్లతో సంబంధ బాంధవ్యము కలిగి వున్నప్పటికిన్నీ రొటేషన్ ప్రకారం రిటైరయ్యే బాధ్యత మీద తిరిగి డైరెక్టరుగా నియమింపబడుటకు యిందు మూలమున తీర్మానించడమైనది.

3. (సి) కంపెనీల చట్టం సెక్షన్ 261 సెక్షన్ క్రింద తన పదవిని ఖాళీ చేస్తున్న శ్రీ ఏ. వి. రాఘవరావు స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట, అందుకు గాను దిగువ ప్రత్యేక తీర్మానమును ప్యాసు చేయుట నదరు తీర్మానము గురించి సవరణతో కాని సవరణ లేకుండా కాని ప్యాసుచేయుటకు ప్రత్యేక నోటీసు ఒక షేరు హోల్డరునుండి చేరి వున్నది.

“శ్రీ ఏ. వి. రాఘవరావు, మేనేజింగు ఏజంట్లు మేనేజింగు డైరెక్టరు ... రామకృష్ణ భార్య సోదరికి భర్త ... నేజింగు ఏజంట్లు డైరెక్టరు శ్రీ ... తల్లి సోదరికి భర్తగాను.

... ఏజంట్లతో సంబంధ బాంధవ్యము కలిగి వున్నప్పటికిన్నీ, రొటేషన్ ప్రకారం రిటైరయ్యే బాధ్యత మీద తిరిగి డైరెక్టరుగా నియమింపబడుటకు యిందు మూలమున తీర్మానించడమైనది.

3. (డి) కంపెనీ ఆడిషనల్ డైరెక్టరుగా కో-ఆప్ట్ చేయబడి, వార్షిక సర్వసభ్య సమావేశము వరకు మాత్రమే తన పదవిని కలిగివున్న శ్రీ వి. ఎస్. కే. కృష్ణ యాచేంద్ర బహదూర్ స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట.

4. ఆడిటర్లను నియమించివారి పారితోషికము నిర్ణయించుట.

... తీర్మానములు పరిశీలించి ఉచితమని తోచినచో ప్రత్యేక తీర్మానములుగా ప్యాసుచేయుట.

(ఏ) కే. సి. పి. లిమిటెడ్‌కు జైపూర్ సుగర్ కంపెనీ లిమిటెడ్‌కు ఇదివరకే మంజూరు చేయబడిన ఋణములు యిందుమూలమున ధృవపరచుటకు తీర్మానించడమైనది.

(బి) ఇంతేకాకుండా, ఒకే మేనేజిమెంటులో వున్న దిగువ కంపెనీలకు అప్పుడప్పుడు తమ నిర్ణయానుసారము, ఋణములు ఇచ్చే నిమిత్తం కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు ఇందు మూలమున కంపెనీ శాంక్షను చేయుటకు తీర్మానించడమైనది.

1. కే. సి. పి. లిమిటెడ్, 2. జైపూర్ సుగర్ కంపెనీ లిమిటెడ్.

6. కంపెనీల చట్టం సెక్షన్ 293 క్రింద దిగువ తీర్మానము ప్యాసుచేయుటకు.

“అప్పులు చేయవలసిన మొత్తములు కంపెనీ చే ఋటవరకే అప్పులు చేయబడిన మొత్తములతో కలిపి (వ్యాపార దైనందిన లావా దేవీల సందర్భంలో కంపెనీ బ్యాంకర్లనుండి తెచ్చిన తాత్కాలిక ఋణములు కాకుండ) కంపెనీ తాలూకు చెల్లించబడిన మూలధనం వేరకి మొత్తమునకూ, దాని ఫ్రీ రిజర్వులకూ అనగా ఏదైనా నిర్దిష్ట ప్రయోజనమునకు కేటాయించని రిజర్వులకూ, మించినప్పటికీ, కంపెనీ ప్రయోజనముల కొరకు, పరిమితి లేకుండా ఋణములు చేసే నిమిత్తం కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు యిందు మూలమున కంపెనీ శాంక్షను చేయుటకు తీర్మానించడమైనది.

ఇందుమూలమున తెలియ పరచునదేమనగా కంపెనీ షేరు ట్రాన్సఫరు పుస్తకములు 14—6—57 నుంచి 28—6—57 వరకు (రెండు రోజులు సహా) మూసి యుంచబడి ఆ కాలములో షేర్లు ట్రాన్సఫరుచేయబడవు.

(బోర్డువారి అనుమతిని)
ఆర్. ఎస్. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్.
(సం) వి. రామకృష్ణ
న్, మేనేజింగు ఏజంట్లు,
15—6—57.

123 (2)

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వరరావు
1957 జూన్ 6, గురువారం

కరాచీ సమావేశం

పురిటిలోనే సంధి కొట్టినంత మాత్రాన బాలారిష్టాలన్నీ గడిచిపోయినట్టు భావించడంకంటె పొరపాటు వుండబోదు. పురుడు గడిచినంత త్వరగా బాల్యం గడవదు; బాల్యం గడవనంత వరకు బాలారిష్టాలు తప్పవు. అయినా, “పురిటిలోనే మన వ్యవస్థకు సంధి కొట్టినట్టుగా సంతోషించిన వారు ఈనాడు మన సమావేశాన్ని చూచి, కన్నీరు పెట్టవలసి వుంటుంది” అనే ధోరణిలో పాక్ ప్రధాని సుహ్రావర్దీ ప్రభృతులు కరాచీలో ప్రస్తుతం జరుగుతున్న బాగ్దాద్ సంధి రాజ్యాల సమావేశంలో ప్రసంగించడం వింతగానే వున్నది!

బాగ్దాద్ సంధి వ్యవస్థలో పరిమిత సభ్యత్వానికి అమెరికా అంగీకరించడమే కరాచీ సమావేశంలో వినవస్తున్న ప్రగల్భాలకు కారణం కావచ్చు. బాగ్దాద్ సంధి మిలిటరీ విభాగంలో అమెరికా చేరడంవల్ల ఆ సంధి వ్యవస్థకు కొత్తబలం వచ్చినదనడం నిర్వివాద విషయమే కావచ్చు. కాని, అంత మాత్రంచేత అసలు ఈ సంధి వ్యవస్థ పునాదులలోనే దాగివున్న బలహీనతలన్నీ తొలగిపోయిన వని సంబరపడవచ్చునా?

ఒక ఉద్దేశంతో—మధ్య ప్రాచ్యంలో సన్నగిలిపోయిన తన ప్రాబల్యాన్ని తిరిగి సంపాదించుకోవాలన్న ఉద్దేశంతో—బాగ్దాద్ సంధిని రూపొందించడంలో బ్రిటన్ నాయకత్వం వహించింది. వేరొక ఉద్దేశంతో—కాదు, వేర్వేరు ఉద్దేశాలతో—ఆ సంధిలో చేరడానికి టర్కీ, ఇరాన్, ఇరాక్, పాకిస్తాన్‌లు అంగీకరించాయి. కమ్యూనిజం ప్రతిఘటన వాటి సమానోద్దేశంగా చెప్పబడినా, అది పైపై మాటగానే. ఇందుకు ఒక ఉదాహరణ. ఇజ్రాయెల్ పట్ల వాటి వైఖరి: మరొకటి సూయజ్ సమస్య పట్ల వాటి విధానం. సూయజ్ కాల్వను తిరిగి కైవసం చేసుకొనడానికి ఇజ్రాయెల్‌తో కుట్ర చేయడానికి బ్రిటన్ సంకోచించలేదు. ఇజ్రాయెల్‌తో బ్రిటన్ మైత్రిని బాగ్దాద్ సంధిలోని తక్కిన రాజ్యాలు సమర్థించగలవా? పోతే, ఇజ్రాయెల్‌తోను, ఫ్రాన్సుతోను కలిసి ఈజిప్టుపై బ్రిటన్ జరిపిన దండయాత్రను బాగ్దాద్ రాజ్యాలు ఏకగ్రీవంగా సమర్థించగలిగినవా? మరొక విషయం: కాశ్మీర్ వివాదంలో బాగ్దాద్ సంధి రాజ్యాల జోక్యాన్ని ఎలాగైనా సాధించాలని పాకిస్తాన్ తాపత్రయపడుతున్నది. అయినా, ఒక్క ఇరాకీ ప్రధాని తప్ప కాశ్మీర్ ప్రసక్తిని మరొక రెవ్వరు కరాచీ చర్చలలో తీసుకు రాకపోవడం గమనార్హం కాదా?

బాగ్దాద్ సంధి మిలిటరీ విభాగంలో చేరడానికి సమ్మతించినా, బాగ్దాద్ సంధికి చెందిన రాజ్యాల ఉద్దేశాలన్నింటితో—ముఖ్యంగా, బ్రిటన్ ఉద్దేశాలన్నిటితో—అమెరికా ఏకీభవించడంలేదు. ఇందుకు తిరుగులేని ఒక నిదర్శనం.—ఈజిప్టుపై ఇటీవల జరిగిన దండయాత్ర సందర్భంలో అది అనుసరించిన విధానమే! ఈ విధానం కారణంగా కొంతకాలంపాటు బ్రిటన్, అమెరికాలకు ఎడమొగం, పెడమొగం తప్పలేదు.

ఏమైనా, పైపై మాటగా చెప్పబడే కమ్యూనిజం ప్రతిఘటనోద్దేశం తప్ప, బాగ్దాద్ రాజ్యాలకు వాస్తవిక సమైక్యత లేదు. అట్టి వంధిరోవలె, మనీలా సంధిలో వలె బాగ్దాద్ సంధిలో వయితం అమెరికా నిర్నిబంధంగా చేరక పోవడానికి ఈ మూడవ దానిలో లక్ష్యసమైక్యత లోపించడమే కారణం.

పాక్ ప్రధాని సుహ్రావర్దీ, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లాయిడ్ ప్రభృతులు ఎంత కప్పి పుచ్చడానికి ప్రయత్నించినా, బాగ్దాద్ సంధి వ్యవస్థ దౌర్బల్యాలు దాగేవి కావు. దుర్బలమైన ఆ వ్యవస్థను ఆధారం చేసుకొని కాశ్మీర్ విషయంలో ఏదో సాధించడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తే, దానికి ఆశాభంగం తప్పదు. “మన సంధి మిలిటరీ విభాగంలో చేరడానికి అమెరికా చేసుకొన్న నిర్ణయం మన వ్యవస్థ లక్ష్యాలకు బలమివ్వడమే కాక, ఏ ప్రాంతంనుంచైనా సరే మనపై దురాక్రమణ జరిగితే, దాన్ని వెంటనే ఎదుర్కోవడానికి ఉపకరిస్తుంది” అని పాక్ ప్రధాని కరాచీ సమావేశంలో మొన్న చేసిన ప్రసంగంలో “ఏ ప్రాంతంనుంచైనా సరే మనపై దురాక్రమణ జరిగితే” అనే మాటలు ప్రత్యేకంగా గమనించదగినట్టివి. కాశ్మీర్ విషయంలో అమెరికా సైనికబలం తమకు వినియోగపడగలదన్న ధ్వని ఈ మాటలలో వున్నది. ఈ ఆశ కేవలం అడియాస మాత్రమే అని పాక్ ప్రధానికి త్వరలో తెలిసి రాకపోదు!

వారం రోజులలో సరిహద్దు వివాదాల పరిష్కారం

మద్రాసు ముఖ్యమంత్రి ఆశాభావం

మద్రాసు, జూన్ 5—హైదరాబాద్‌లో శ్రీ పటాస్కర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో సరిహద్దు వివాదాల గురించి చర్చలు జరిపే సందర్భంలో మద్రాసు ప్రభుత్వ అభిప్రాయాలను అవసరమైనప్పుడు తెలియజేయడానికి లోగడ ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించిన శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ (ఐ. సి. ఎస్.) జూన్ 8 వ తేదీని హైదరాబాద్ వెడుతున్నారని నేటి ఉదయం ఢిల్లీనుంచి వచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ తెలియజేశారు.

ఆంధ్ర, మద్రాసుల మధ్య నాలుగేళ్ళనుంచి వున్న ఈ సరిహద్దు వివాదం శ్రీ పటాస్కర్ చేయగల నిర్ణయాల ననుసరించి ఒక వారంరోజులలో పరిష్కారం కావచ్చునని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ పటాస్కర్ జూన్ 8 వ తేదీన హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో సరిహద్దు వివాదాలపై సమాలోచనలు జరపగలరని, ఆ సందర్భంలో సరిహద్దు వివాదాలపై మద్రాసు ప్రభుత్వ అభిప్రాయాలను శ్రీ పటాస్కర్ తెలుసుకొనగోరిన పక్షంలో శ్రీ వెంకటేశ్వరన్ మద్రాసు ప్రభుత్వ అభిప్రాయాలను తెలియ జేయగలరని ఆయన వివరించారు.

శ్రీ పటాస్కర్ నిర్ణయాలకు కట్టుబడి వుండడానికి మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు రెండూ అంగీకరించినవని శ్రీ కామరాజ్ చెప్పారు.

నేటి ఉదయమే ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చిన మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, శ్రీ పటాస్కర్ చేయగల నిర్ణయాలు సాంకేతికంగా ‘అవార్డు’గా వుండక పోయినా, ఉభయ ప్రభుత్వాలు వాటికి కట్టుబడి వుండడానికి ఒప్పందానికివచ్చినవని తెలిపారు.

జపనీస్ నౌకల స్వాధీనం

రష్యాకు జపాన్ ఆక్షేపణ

మాస్కో, జూన్ 3—సోవియెట్ తీర రక్షక సైనిక దళాలు ఇటీవల జపనీస్ చేపల వేట నౌకలను పట్టుకొని, వాటి నావికులను నిర్బంధంలో వుంచినందుకు జపాన్ నేడు సోవియెట్ యూనియన్‌కు ఆక్షేపణ తెలియజేసింది.

మాస్కోలోని జపనీస్ రాయబారి కడోవాకీ ఈ ఆక్షేపణను సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోకు అందజేశాడు.

ఈ జపనీస్ నౌకలు ఏ పరిస్థితులలో స్వాధీనం చేసుకోబడ్డాయో సోవియెట్ ప్రభుత్వం దరియాప్తు చేయిస్తుందని శ్రీ గ్రోమికో వాగ్దానం చేశాడట.

కేరళలో అవినీతి నిర్మూలనశాఖ

సెక్రటరీ యాజమాన్యాన స్థాపన

తిరువేంద్రం, జూన్ 2—కేరళ ప్రభుత్వం అవినీతి నిర్మూలన శాఖను నెలకొల్పింది. దీనికి ఒక సెక్రటరీ ప్రధానాధికారిగా వుంటాడు.

ఈ సెక్రటరీ అవినీతిని గురించిన ఫిర్యాదులను దర్యాప్తు చేయడానికి పుత్తరువులు చేసి, రుజువైన వాటి విషయంలో ప్రాసిక్యూషన్‌కు చర తీసుకుంటాడు.

ఈ ఫిర్యాదులను విని, ప్రభుత్వానికి తెలుపడానికి జిల్లా, సెషన్స్ జడ్జీ హోదా గల ఎన్‌క్వైరీ కమీషనర్ నియమించబడుతాడు.

పోలీసు శాఖకు అనుబంధంగా వున్న అవినీతి నిరూలనశాఖ, దర్యాప్తు చేసి ప్రాసిక్యూట్ చేయడం కోసం ఈ సెక్రటరీకి అప్పగించబడుతుంది.

న్యూఢిల్లీ, జూన్ 5—పారిశ్రామిక వివాదాలు (పంజాబు సవరణ) బిల్లు 1957 కు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

ప్రపంచ ప్రణాళిక సవరణకు మహాసభ 1959 వరకు వాయిదా

—మిత్రరాజ్యసమితి నిర్ణయం

న్యూయార్క్, జూన్ 3—ప్రపంచ ప్రణాళిక పునఃపరిశీలనకై ప్రపంచ రాజ్యాల మహాసభను ఏర్పాటు చేయాలనే సూచనను 1959 వరకు వాయిదా వేయడానికి నేడు మిత్రరాజ్యసమితి నిర్ణయించింది.

సమితి జనరల్ అసెంబ్లీలో సభ్యత్వంగల మొత్తం 81 రాజ్యాలు నేడు ప్రత్యేకంగా సమావేశం జరిపి, 1958 సెప్టెంబర్‌లో సమావేశం కానున్న 14 వ జనరల్ అసెంబ్లీకి తగు సిఫారసులను కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1959 సెప్టెంబర్ నాటికి ప్రపంచ పరిస్థితి ఇట్టి ప్రపంచ మహాసభను జరపడానికి అనువుగా అభివృద్ధి చెందగలదని తాము ఆశిస్తున్నామని తీర్మాన పాఠాన్ని బలపరచిన ప్రతినిధులు పేర్కొన్నారు.

ఇండియా, కెనడా, ఐర్లెండ్‌లు, మరి ఏడు దేశాలు కలిసి ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 67 వోట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ వోటు చేయలేదు. తొమ్మిది దేశాలు తాటస్థ్యం వహించాయి. ఆయిదు దేశాల ప్రతినిధులు హాజరుకాలేదు,

ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇలా అన్నారు.

“ప్రపంచ పరిస్థితి చక్కబడగల సూచనలు ఇప్పుడు కానవస్తున్నవి, లండన్‌లో ప్రస్తుతం ఆయుధ విసర్జన సాధనకై జరుగుతున్న అతి క్లిష్టమైన సంప్రదింపులు ఫలించగలవనేఆశాభావం రకెత్తుతున్నది. ఈ తరుణంలో అత వసరమైన దానికి మించి పరిస్థితిని కలగ్రదొక్కి ఒడుదుడుకులలో పెట్టకుండా వుండడం ప్రతి సభ్యునకు విధ్యుక్త ధర్మమై వున్నది.

“కనుక ప్రస్తుత పరిస్థితులలో మిత్రరాజ్యసమితి ప్రణాళికను తప్పక సవరించి తీరాలని పట్టుపట్టడం పూర్తిగా అవివేకమే కాగలదు.”

వోటింగ్ తీసుకోబడడానికిముందు మరొకసారి మాట్లాడుతూ ఈ తీర్మానం ప్రణాళికలో అరుదు మార్పులు చేయరాదని చెప్పడంలేదని, ప్రత్యేకమైన సవరణల ద్వారా మార్పును చేయవచ్చునని శ్రీ మీనన్ స్పష్టం చేశారు.

సమితి కార్యకలాపాలకు సంబంధించి ప్రపంచ ప్రణాళికలోని సూత్రాలను మరింత శ్రద్ధగా అమలు పరచవలసిన బాధ్యత ప్రతి సభ్యదేశం పైన కూడా వున్నదనీ, ప్రణాళిక సవరణకు మహాసభను ఎప్పుడు ఏర్పాటుచేయడం సముచితం కాగలదని నిర్ణయించడానికి ఇది గేటుదాయి కాగలదని ఆయన అన్నారు.

స్వీడన్ ప్రతినిధి శ్రీ గన్నర్ జారింగ్ తక్కిన స్కాండినేవియన్ రాజ్యాల తరపున కూడా మాట్లాడుతూ సమితి ప్రణాళిక పూర్తిగా లోపరహితమైనది కాదనీ, అయితే పరస్పరం సహకరించుకోవాలనే పట్టుదల వుంటే ఆ ప్రణాళిక చాలునని పేర్కొన్నాడు.

సభ్య రాజ్యాలు ఇటీవల సమితి ప్రణాళిక సూత్రాలను తరచు నిర్లక్ష్యం చేస్తున్నవని నేపనరిస్తూ చైనా ప్రతినిధి డాక్టర్ టిసింగాంగ్ అన్నాడు. ... సమితిలో రష్యా చర్యలను ఆ ... ఉదాహరణగా పేర్కొన్నాడు. ... డాక్టర్ కొలొంబుట్స్ ... ంగిస్తూ ప్రణాళిక రచించబడినవాటికి అణుశక్తి, నివతీతంగా అభివృద్ధి చేయబడిన ఈనాటికి పరిస్థితులు చాలా మారి పోయినవనీ, ఈ నూతన పరిస్థితుల దృష్ట్యా ప్రణాళికను సవరించడం అత్యంత అవసరమని జపాన్ భావిస్తున్నదనీ, ఏమైనా ఈ సవరణ చాలాకాలం వరకు వాయిదా వేయబడడం మంచిదికాదనీ తెలియజేశారు. కడకు ఆయన తీర్మానాన్ని బలపరిచాడు.

ఇప్పుడు ప్రణాళికను సవరించబూనడం అనర్థకర పరిణామాలకు దారితీయవచ్చునని తెల్పుతూ యూగోస్లావ్ ప్రతినిధి తీర్మానాన్ని బలపరిచాడు.

సమితిలో కొత్తగా మరికొన్ని దేశాలు చేరినందున ఆ ప్రపంచ వ్యవస్థ ఎంత పటిష్టంగా పనిచేయ గలదో మరికొంతకాలంపాటు వేచి చూడడం అవసరమని కెనడా ప్రతినిధి డాక్టర్ ఆర్. ఏ. మాంకే అన్నాడు.

అంతర్జాతీయ సహకారంలో అభివృద్ధి

తీర్మానాన్ని ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రవేశపెడుతూ కమిటీలో అన్ని దేశాలకు సభ్యత్వం వున్నందున అంతర్జాతీయ సహకారంలో నిశ్చయంగా కొంత అభివృద్ధి సాధించబడ్డదని అన్నారు.

ఆయుధ విసర్జన సాధనకై లండన్‌లో జరుగుతున్న సమావేశం అతి “క్లిష్టమైన” దని, ఆ సమావేశం ఫలితంగా అన్ని పక్షములమధ్య సమాధానం కుదరడానికి కొత్త చర్యలు తీసుకొనబడగలవనే ఆశించవచ్చునని, మీనన్ అన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

“ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా మిత్రరాజ్య సమితి ప్రణాళిక సమీక్షను అవసరమైనంత వరకు మాత్రమే సాగించవలసిన బాధ్యత మనపై కలదు. ఈ సమీక్షను మితిమీరి సాగించడం అవిజ్ఞతే కాగలదు.

“ఈ విషయాన్ని గురించి 1955 లో మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సమావేశం జరిగినపుడు భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వం గల అయిదు రాజ్యాలు వహా సమితి సభ్యత్వం కల దేశాలన్నీ, అంగీకరించకుండా దాని ప్రణాళికకు ఏ సవరణ తలపెట్టరాదని బ్రిటిష్ ప్రతినిధి ఒక సూచన చేసి వున్నాడు.

“ఈ రోజున మనం ఈ విషయమై ఏ నిర్ణయమైనా చేసే అతి నేటి ప్రపంచ పరిస్థితికి పూర్తిగా అనుగుణ్యంగానే వుండాలి. మిత్రరాజ్యసమితిలో యావత్ప్రపంచ దేశాలకు ప్రాతినిధ్యం వుండాలి. సమితిలో ఇంకా కొన్ని దేశాల సభ్యత్వపు దరఖాస్తుల సంగతి తేలనందున ప్రపంచాభిప్రాయానికి పూర్తి ప్రాతినిధ్యం సమకూరలేదు.

“1955 లో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం సమితి ప్రణాళికను అనుకూల సమయంలో సమీక్షించాలని పేర్కొన్నది. ఇది అనుకూలసమయం కాదనే ఇండియా అభిప్రాయపడుతూవుంది.”

చర్చలో తొందరపాటు హానికరం

పర్షియా ప్రతినిధి డాక్టర్ జలాల్ అబ్దో మాట్లాడుతూ, సమితి ప్రణాళికసమీక్షణానికై సమావేశాన్ని జరిపించడానికి తొందరపాటు ప్రదర్శించడం అనేకాపదలకు దారి తీయవచ్చునని హెచ్చరించాడు.

1959 నాటికి ప్రపంచ పరిస్థితి మరింత అనుకూలంగా వుండగలదనే తాను ఆశిస్తున్నానని డాక్టర్ అబ్దో అన్నాడు.

అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఈ విషయాన్ని పరిశీలించడానికి కమిటీకి ఎక్కువ గడువు నివ్వడం ప్రయోజనకరం కాగలదని ఇండొనేషియన్ ప్రతినిధి డాక్టర్ సుబార్యో జాంద్రో యెంగోరు అన్నాడు.

బ్రిటన్ వైఖరి

తగిన సమయంలో సమితి ప్రణాళిక సమీక్ష సమావేశం జరగడం యుక్తం కాగలదనే తమ ప్రభుత్వం భావించిందని, ప్రపంచ పరిస్థితుల అనుకూల్యత దృష్ట్యానే ఆ సమావేశం జరిపే సమయాన్ని నిర్ణయించడం అవసరమని అభిప్రాయపడ్డదని బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ అన్నాడు.

1955 లో జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగినపుడు రెండేళ్ళ తర్వాత సమితి ప్రణాళిక పరీక్షకు తగినంతగా అంతర్జాతీయ సమస్యలపై సమాధానం కుదరవచ్చునని బ్రిటన్ అభిప్రాయపడ్డది. ప్రస్తుత సమయం అందుకు తగినట్లుగా లేక పోవడం దురదృష్టమనీ, అయితే ప్రస్తుత పరిస్థితిని తీర్మానం సక్రమంగా అంచనా వేసినందున తాను దానికి అనుకూలంగానే వోటు వేస్తాననీ కూడా సర్ పియర్సన్ డిక్సన్ అన్నాడు.

రష్యా వివరణ

సోవియెట్ ప్రతినిధి శ్రీ ఆర్కాడేవ్ సోబలవ్ మాట్లాడుతూ ప్రస్తుతపు సమితి ప్రణాళిక దేశకాల పరిస్థితుల ఒత్తిడిని జయప్రదంగా తట్టుకొనగలిగిందని, మిత్రరాజ్య సమితి ఇంకా ఇతోధిక విజయాలను జయప్రదంగా సాధించగలగాలన్న ఆకాంక్షతోనే దాని సవరణను రష్యా అభిలషిస్తున్నదనీ అన్నాడు.

ఔటర్ మంగోలియా వంటి దేశాల న్యాయసమ్మతమైన సభ్యత్వపు దరఖాస్తులను తిరస్కరించకపోయి వుంటే మిత్రరాజ్యసమితిలో యిప్పటివలె 81 రాజ్యాలేగాక ఇంకా మరికొన్ని రాజ్యాలకు సభ్యత్వం వుండేదని శ్రీ ఆర్కాడేవ్ అన్నాడు.

పెకింగ్ ప్రభుత్వానికి సభ్యత్వమీయక పోవడం సమితి ప్రణాళికకు పూర్తిగా వ్యతిరేకమనీ, దీనివల్ల అంతర్జాతీయ వ్యవహారాలలో సమితి నిర్వహించవలసిన బాధ్యత, ప్రాధాన్యం తగ్గిపోయినవనీ శ్రీ ఆర్కాడేవ్ పేర్కొన్నాడు.

సమితి ప్రణాళిక సవరించబడినా పరిస్థితి మెరుగుకాగలదనే హామీలేదనీ, ప్రణాళిక ఎంత నిర్దిష్టంగా వున్నప్పటికీ దానిపై సంతకాలు పెట్టిన రాజ్యాలు దానిని అతిక్రమిస్తూ వున్నంతకాలం ఫలితం శూన్యంగానే వుంటుందనీ సోవియెట్ ప్రతినిధి అన్నాడు.

ప్రణాళిక సమీక్షణకు సమావేశం జరపడం వల్ల ప్రయోజనమేదీ వుండబోదనే సోవియెట్ యూనియన్ భావిస్తున్నదనీ సమావేశం జరిపించడానికి, చేసే ప్రయత్నాలలో రష్యా పాల్గొనబోదనికూడా సోవియెట్ ప్రతినిధి అన్నాడు.

రష్యా వైఖరి సమావేశం జరిపించడానికి పోహద మీయరని ఫిలిప్పీన్స్ ప్రతినిధి అన్నాడు.

పరిస్థితులు అనుకూలించినపుడు సమితి ప్రణాళికను సమీక్షించే సమావేశం జరిపించాలని అమెరికా యిప్పటికీ అభిప్రాయపడుతున్నదనీ, పది రాజ్యాల తీర్మానాన్ని బలపరుస్తున్నదనీ అమెరికన్ ప్రతినిధి శ్రీ వాడ్స్‌వర్త్ అన్నాడు.

తీర్మానాన్ని బెల్జియం ప్రతినిధి సమర్థించాడు.

ఇంకా పదిరాజ్యాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలుపుతూనే వుండగా సమావేశం వాయిదా వెయ్యబడింది.

ఇన్‌ఫ్లుయెంజాకు టీకాల మందు

ఆస్ట్రేలియాకు ఇండియా అభ్యర్థన

మద్రాసు, బొంబాయి నగరాలలోనూ విజ్ఞాన శాస్త్రజ్ఞులచే మందుకోసం పరిశోధన

బొంబాయి, జూన్ 4—“సింగపూర్ ఇన్‌ఫ్లుయెంజా జ్వరం” తగిలిన ప్రాంతాలకు వెళ్ళవలసిన తన ఉద్యోగుల రక్షణ నిమిత్తం ఆ ఇన్‌ఫ్లుయెంజాకు విరుగుడైన టీకాల మందును సంపాదించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సింగపూర్ ఇన్‌ఫ్లుయెంజా నివారణకు టీకాల మందు ఆస్ట్రేలియాలో తయారవుతున్నదనీ, 10 వేల మోతాదుల టీకాల మందును పంపవలసిందిగా యూనియన్ ఆరోగ్యశాఖ ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని కోరిందని, ఈ టీకాల మందును ఇతరత్రా సంపాదించవలసిందని కూడా కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ ప్రపంచారోగ్య సంస్థను, సాంకేతిక సహాయ సంఘాన్ని అభ్యర్థించిందని తెలుస్తున్నది.

ఇంగ్లండులోని మందుల కంపెనీలు కనీసం ఆరు వారాలవరకు ఈ మందు సరఫరాకు హామీ యివ్వబోవని ప్రపంచారోగ్య సంస్థ తెలపడం మూలంగా ప్రస్తుతం అమెరికా మందుల కంపెనీలను అడుగుతున్నది.

ఇది ఇలా వుండగా కూనూరులోని పాస్చర్ ఇన్‌స్టిట్యూట్‌లోని విజ్ఞాన శాస్త్రజ్ఞులు మద్రాసులో వ్యాపించిన ఇన్‌ఫ్లుయెంజా, సింగపూర్‌నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెంజా క్రిములవల్లనే వచ్చిందా, లేదా అని పరిశోధనలు జరుపుతున్నారు. ఈ సంస్థ ఇదివరకే సింగపూర్ ఇన్‌ఫ్లుయెంజా క్రిములను సంపాదించింది. స్థానిక జ్వర క్రిములతో పోల్చి పరిశోధన ప్రారంభించింది.

బొంబాయిలోని హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్ కూడా ఈ పరిశోధనే జరుపుతున్నది.

సింగపూర్ ఇన్‌ఫ్లుయెంజా క్రిములను టీకాల మందు తయారు చేయడం నిమిత్తం ప్రపంచంలోని వివిధ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని ప్రపంచపు ఇన్‌ఫ్లుయెంజా కేంద్రం ఇండియా ప్రభుత్వం ఆరోగ్య శాఖకు తెలియజేసింది. సింగపూర్ ఇన్‌ఫ్లుయెంజా జ్వరక్రిములను ప్రయోగశాలలో పరిశీలించగా, అసాధారణ లక్షణాలు కనిపించాయనీ, కనుక దాని పరిశీలన కష్టసాధ్యమౌతున్నదనీ ఇప్పటి జ్వర క్రిములు ముందున్న జ్వరక్రిములకన్నాభిన్నమైనవి గనుక ఇప్పటి టీకామందులు మాపు చేయలేవని అన్నారు.

మద్రాసులో ఉధృతం తగ్గుదల

మద్రాసు, జూన్ 4—మద్రాసులో ఇన్‌ఫ్లుయెంజా వుధృతం తగ్గిందనే సూచనలు కనిపిస్తున్నాయి. నేటి రాత్రి 11-0 గంటలకో ఆఖరైన 24 గంటలలోను జి. హెచ్. ఆస్పత్రిలో 48 అడ్మిషన్లే జరిగాయి. డిస్చార్జి అయినవారు 87 మంది. ఇంకా ఆస్పత్రిలో వున్నవారు 380.

ఈ జ్వరం తగిలినది మొదలు కార్పొరేషన్ ఆరోగ్య శాఖాధికారులు చికిత్స చేసిన కేసులు 12,100.

కార్పొరేషన్‌వారు ఐదు సంచారదళాలు ఏర్పాటు చేశారు.

కోయంబత్తూరులో ఇన్‌ఫ్లుయెంజా కొంత ఉధృతమైందని వార్తలు వస్తున్నాయి.

విశాఖపట్నంలో ముందు జాగ్రత్తలు తీసుకోబడ్డాయి. ఇన్‌ఫ్లుయెంజా అని అనుమానం కలుగగానే వచ్చి తెలుపవలసిందిగా స్థానికఆస్పత్రి అధికారులు ప్రజలను కోరారు.

బొంబాయి నగరంలో ఇన్‌ఫ్లుయెంజా మరణాలు 21కి హెచ్చాయి.

బొంబాయిలో మరికొందరి మృతి

బొంబాయి, జూన్ 4—బొంబాయి నగరంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగా వున్నందున వాణిజ్య సంస్థలన్నీ వ్యాపారం చేసే గంటలను రేపటినుంచి తగ్గిస్తున్నవి. ఉదయం 10-30 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు లోగడ వ్యాపారం చేస్తూవున్న సంస్థలు రేపటినుంచి మధ్యాహ్నం 12-30 గంటలకే వ్యాపారాన్ని నిలిపివేయగలవు.

ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలవల్ల ఉద్యోగులలో చాలామంది వ్యాపారసంస్థలకు రాకుండా వుండడమే దీనిని కారణం.

బ్యాంకులలో సిబ్బంది చాలామంది రావడం లేదని రిజర్వుబ్యాంకి ఉద్యోగులు చెప్పారు. అయితే ఎంతమంది రావడం లేదో వారు చెప్పలేదు.

పోస్టల్ శాఖ ఉద్యోగులలో నాటికి 50 మందికి మించి రావడంలేదు కనుక పోస్టు ఆఫీసులో పనిచేసే గంటలను తగ్గిస్తూ బొంబాయి పోస్టుమాస్టర్ జనరల్ గత రాత్రే ఒక ప్రకటన చేశాడు. నిన్న సాయంత్రం మరొక ఆరుగురు మరణించడంతో బొంబాయిలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివల్ల మరణించిన వారి సంఖ్య 21 వరకు పెరిగింది. ప్రస్తుతం 700 మంది దాకా ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు.

భారతీయ విద్యార్థులకు హాంబర్గ స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 3—హాంబర్గు విశ్వ విద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు చదివే విద్యార్థులకు, పరిశోధనలు నిర్వహించే అభ్యర్థులకు 10 స్కాలర్‌షిప్పులు బహూకరించడానికి అనుసరించవలసిన నిబంధనలను సడలించడానికి ఇండియా ప్రభుత్వం విద్యా, పరిశోధన శాఖవారు నిశ్చయించారు.

ఈ మార్పుల ఫలితంగా స్కాలర్‌షిప్పులకు ఎక్కువమంది అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకోవచ్చునని ప్రకటించబడింది. ఒక్కొక్క స్కాలర్‌షిప్పు విలువ నెలకు సుమారు 340 రూపాయలు. అవి మూడేళ్ళు వరుసగా ఇవ్వబడతాయి. టూషన్ ఫీజు మినహాయించబడుతుంది.

కెరినా, జూన్ 5—ఘనా దేశం 92 దేశాలకు సభ్యత్వం కల అంతర్జాతీయ టెలి-కమ్యూనికేషన్ల యూనియన్‌లో చేరింది.

దేశావసరాలకు అంగబలం సమీకరణ

పండిట్ పంత్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రుల చర్చ

న్యూఢిల్లీ, జూన్ 4—నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడంకోసం ఇక్కడికి వచ్చిన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హోంశాఖామంత్రి పండిట్ గోవింద వల్లభ్ పంత్‌తో జరిపిన ఇష్టాగోష్ఠిలో పరిపాలనా దక్షతను గురించి, వివిధ రంగాలలో అవసరాల నిమిత్తం మానవశక్తిని సమీకరించడం గురించి చర్చించారని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం తాలూకు అవినీతి నిర్మూలన సిబ్బందిని పటిష్ఠం చేయడానికి రాష్ట్రాలు తమ పోలీసు అధికారులు కొందరిని అప్పివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని, ఈలాగే రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాల కేడర్ నుంచి కేంద్రం కోరుకు ఐ. ఏ. ఎస్., తదితర అధికారులను ప్రతినిధులుగా పంపడానికి కూడా ఆమోదించబడిందని తెలుస్తున్నది. పోలీసు మాన్యుయల్‌ను మార్చడానికి కూడా ముఖ్యమంత్రులు అంగీకరించారు.

మణిపూర్, త్రిపుర, నికోబార్, అండమాన్, హిమాచల్ ప్రదేశ్‌లలో యూనియన్ సిబ్బందిని గురించి కూడా చర్చించబడింది. కొందరు ముఖ్యమంత్రులు ఈ ప్రాంతాలలో పని చేయడం కోసం తమ ఆఫీసర్లను అప్పివ్వడానికి కూడా అంగీకరించారు.

పంత్ సలహా

దేశావసరాలనుబట్టి అంగబలం అవసరాన్ని గురించి జరిగిన చర్చలో ప్రతి రాష్ట్రమూ తన వర్తమాన, భావి అవసరాలను, తన శిక్షణ సౌకర్యాలు మున్నగువాటిని సమీక్షించుకుని, అవసరమైన పథకాలు సిద్ధపరచుకోవాలని పండిట్ పంత్ సలహా యిచ్చారు. అంగబలం సమన్వయం పరిశీలించడానికి ప్రతి రాష్ట్రంలోనూ ఒక సీనియర్ ఆఫీసర్‌ను నియమించాలని, మంత్రి వర్గ ఉపసంఘాన్ని కూడా నియమించాలని పండిట్ పంత్ సలహా యిచ్చారు.

వెనుకబడిన జాతుల సంక్షేమంకోసం మంజూరుచేసిన మొత్తాలు తరచు ఆర్థిక సంవత్సరాంతంలో కాలదోషం పట్టిపోతున్నాయని, ఈ డబ్బులో ప్రతి రూకా ఖర్చుపెట్టాలని ఆయన సలహాయిచ్చారు.

హైకోర్టులలో విచారణ కాని కేసుల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ముఖ్యమంత్రులు చర్చించారు. పెండింగులోవున్న కేసులను సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేయాలని కూడా వారు అంగీకరించారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. ల విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వం జీతపు స్కేల్స్ అమలు పరచాలని

హైదరాబాద్, జూన్ 4—కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెల్లిస్తున్న జీతపు స్కేల్స్‌ను తెలంగాణా నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు వర్తింప జేయాలని కోరబడింది.

హైదరాబాద్ ఎన్. జి. ఓ. ల సెంట్రల్ యూనియన్ స్థాయీ సంఘంవారు నేటి ఒక తీర్మానంలో పై విధంగా కోరుతూ, కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీతాలను సవరించడానికి రెండవ కమిషన్‌ను నియమించాలనే ఆందోళన ఎక్కువ అవుతుండగా ఇప్పటి సెంట్రల్ స్కేల్స్‌ను వర్తింప జేయాలనే సమన్వయ నిర్లక్ష్యం చేయడం సొచనీయమని ప్రకటించబడింది.

ప్రమోషన్‌ల విషయంలో తెలంగాణా ఎన్. జి. ఓ. ల పట్ల వివక్షణ చూపబడుతున్నట్టు తీర్మానంలో ఫిర్యాదుచేయబడింది. ఆంధ్ర ప్రాంతంలోనివారికే ప్రమోషన్ ప్రాతిపదికపై వరుసగా ప్రమోట్ చేస్తున్నారట. ఈ విషయంలో ప్రభుత్వం తెలంగాణా ఎన్. జి. ఓ. ల హక్కులకు భంగకరంగా వున్నదట. ఈ ప్రమోషన్‌లపట్ల తీర్మానంలో ఆందోళన ప్రకటించబడింది.

ప్రమోషన్‌లను న్యాయమైన ప్రాతిపదికపై క్రమబద్ధంచేసే ఉద్దేశంతో పునర్నిర్మింపబడిన రాష్ట్రంలో సినియారిటీని బట్టి ఉద్యోగుల “గ్రడేషన్” జాబితాలను తయారు చేయాలన్న ఇండియా ప్రభుత్వం సూత్రాలకు ఇప్పటి ప్రమోషన్‌లు విరుద్ధంగా వున్నవట.

తెలంగాణా ఎన్. జి. ఓ. ల స్థాయీ సంఘం వారు “గ్రడేషన్” జాబితాలను తయారు చేసి, అన్యాయాలు జరిగినప్పుడు అప్పీలు చేసుకోడానికి ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఇప్పుడు జరుగుతున్న ప్రమోషన్‌లను నిలిపి వేయాలని కూడా కోరబడింది. “గ్రడేషన్” జాబితాలు తయారు చేయబడే వరకు మాత్రమే ఇంతవరకు జరపబడిన ప్రమోషన్‌లు చెల్లగలవని ప్రకటించాలని కూడా అభ్యర్థించబడింది.

ఆంధ్రనుంచి బదిలీ చేయబడిన ఉద్యోగులకు కల్పించబడుతున్న గృహవసతిని తెలంగాణా ఉద్యోగులకు కూడా కల్పించాలని కోరుతూ స్థాయీ సంఘంవారు మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

ఆంధ్ర ఉద్యోగులు అనుభవిస్తున్న ఇన్ని కన్సెషన్ రేట్ల సౌకర్యాన్ని తెలంగాణా ఉద్యోగులకు కల్పించాలని కోరబడింది.

కేంద్రమంత్రివర్గ శాఖలకు కొత్తగా సలహా సంఘాలు

17 సంఘాలు కాగలవట

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 3—ఇండియా ప్రభుత్వంలోని వివిధ శాఖలకు 17 అనధికార సలహా సంఘాలను నియమించగలరని తెలుస్తున్నది.

ఈ సందర్భంలోనే పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పార్లమెంటు సభ్యులా సందరినీ, తమకు శ్రద్ధవున్న శాఖల పేర్లు సూచించాలని కోరినారట. ఇలా ఒక్కొక్క సభ్యుడు మూడు శాఖల పేర్లు సూచించవలసి వుంటుంది.

అనధికార సలహా సంఘాలు నియమింపబడే నున్న శాఖల పేర్లు యివి:—వాణిజ్యం, పరిశ్రమలు, రహదార్లు, రవాణాలు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, రక్షణశాఖ, విద్యాశాఖ, విదేశాంగ శాఖ, ఆరోగ్యశాఖ, హోంశాఖ, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ, కార్మికశాఖ, శరణార్థులసమస్య, రక్షణశాఖ, గృహనిర్మాణశాఖ, ఇనుము, ఉక్కు, గనులశాఖ, ప్లానింగ్ కమిషన్.

ఈ కమిటీల సమావేశాలకు సాధారణంగా ఆయాశాఖల మంత్రులు అధ్యక్షత వహిస్తారు. వీనిలో నిర్ణయాలు, వోటింగ్ అనేవి వుండవు. ప్రభుత్వ విధానాలను, ప్రణాళికలను వివరించి, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనడానికే ఈ కమిటీలు ఉద్దేశింపబడ్డాయి. ఈ కమిటీ సమావేశాలు యిప్పటికంటె తరుచుగా జరుగుతూ వుండగలవట.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ

1957 జూన్ 1 నుంచి 1958 ఏప్రిల్ 30 వరకు రాజ్యసభనుంచి ఏడుగురు, లోకసభనుంచి 15 మంది పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. వారి పేర్లు యివి:

లోకసభనుంచి శ్రీయుతులు ఎన్. జి. రంగా, శ్రీ విజయరామరాజు, రాంసుభగ్‌సింగ్, ... చంద్ర లాస్కర్, టి. ఎన్. సి ... రాదేలాల్ వ్యాస్; ఎ. సి. గుహా; ఎన్. యం. స్వామి; ఉపేంద్రనాథ బర్మన్; జె. ... మహమ్మద్ ఇమాం, హెచ్. సి. దాసప్ప; శ్రీ తారకేశ్వరి సిన్హా; ప్రభాత్ కార్; జైపాల్‌సింగ్ ... ఎస్. శివరాజ్, రాజ్యసభనుంచి—శ్రీయుతులు జె. వి. కె. వల్లభరావు, యం. గోవింద ... పువ్వలతాదాస్, పి. టి. లేమా, ఆర్. యం. దేశ్ ... శ్యామధర్ మిశ్రా.

ఎస్టిమేట్స్ కమిటీ

1957 జూన్ 1 నుంచి 1958 ఏప్రిల్ 30 వ తేదీవరకు ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులుగా లోకసభనుంచి 30 మంది సభ్యులు ఎన్నికైనారు. వారి పేర్లు యివి:—

శ్రీయుతులు ఎస్. డాంగే; జోగేంద్ర ... మహావీర్ త్యాగి; సత్యేంద్రనారాయణ ... ఫాదాచరణ్ శర్మ; రణధీర్‌సింగ్ చౌదరి; ... రావు జేధ్వర్; ఆర్. ఆర్. ... కంటి తిరుమలరావు; ... ఆర్. నరసింహన్; ... నాథన్ చెట్టియార్; ... మొహియుద్దీన్ ... చరణ్ పట్నాయక్ ... ద్వారకనాథ్ తివారీ; ... యల్. జాంగ్డే; ఎన్. ... తిమ్మయ్య; యం. యల్. ద్వివేది; ... బరో; వి. పి. నాయక్; ఆర్. కె. ... బి. కె. గయక్వాడ్; శ్రద్ధాకర్ సుపాకర్, ... సుచేత కృపలానీ.



లఘు పరిశ్రమల అభివృద్ధి

కేంద్ర సహకార సంఘం యేర్పాటుకు యోచన

హైదరాబాద్, జూన్ 4—ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కుటీర పరిశ్రమల సహకార సంఘాల కార్యక్రమాలను సమన్వయపరచడానికి కేంద్ర సహకార సంఘాన్ని ఏర్పాటు చేసే సమస్యను గురించి జులైలో జరగనున్న అధికారుల సమావేశంలో పరిశీలింపబడుతుంది.

ఈ విషయమై పథకాన్ని రూపొందించవలసిందిగా సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు సంఘ సంక్షేమశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సలహా యిచ్చారు. ఆ స్కీమును సహకార, సంఘ సంక్షేమ, మత్స్య పరిశ్రమ శాఖల అధికారులు జులై సమావేశంలో పరిశీలిస్తారు.

ఆర్యసమాజ్ నాయకునిచే నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, జూన్ 4—హైదరాబాద్ నగరంలో గోవధను నిషేధించాలని కోరుతూ జూన్ 1 వ తేదీనుంచి నిరాహారదీక్ష వహిస్తున్న ఆర్యసమాజ్ నాయకుడు శ్రీ వేదవ్రత వానప్రస్థ కొందరు కార్పొరేషన్ సభ్యులు చెప్పిన సలహా ననుసరించి గతరాత్రి దీక్షను విరమించారు.

ప్రస్తుతం అమలులోవున్న మునిసిపల్ కార్పొరేషన్‌ల చట్టంక్రింద గోవధను నిషేధించడానికి కార్పొరేషన్‌కు అధికారాలు లేవని కార్పొరేషన్ సభ్యులు వివరించారట.

న్యూఢిల్లీ, జూన్ 5—దేశంలో పండ్లను పెంపచేసే పరిశ్రమాభివృద్ధికి ద్వితీయ ప్రణాళిక కాలంలో 55 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది. పండ్లు, కూరగాయలు ఎక్కువగా పండే ప్రాంతాలు—అంటే పంజాబులో కులూలోయకు, బెంగాల్ వాయవ్య సరిహద్దు ప్రాంతానికి, బీహారు, మైసూరు, బొంబాయి, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు యీ మొత్తంలో నుంచి ఋణాలు ఇవ్వబడతాయి.

లండన్‌లో ప్రపంచ మహా పురుషుల ఫొటోల ప్రదర్శనం

లండన్, జూన్ 4—ఇక్కడ ఇండియన్ హై కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన "ప్రపంచ మహాపురుషుల ఫొటో ప్రదర్శనా"నికి బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ కిస్‌మస్ హంఫ్రె ప్రారంభోత్సవం జరుపుతూ, గౌతమ బుద్ధుడు భారతదేశంలో అవతరించిన మహాపురుషులలో అగ్రగణ్యుడని, పాశ్చాత్య దేశాలలోగాని, భారత దేశంలోగాని, ఇప్పటిలాగ మరెప్పుడూ ఆయన బోధనల పట్ల ప్రజలు శ్రద్ధ వహించినట్లు కనిపించదని అన్నారు.

ఇప్పుడు సమాప్తమైన బుద్ధ జయంతి పంచవింశ శతవార్షికోత్సవ సంవత్సరం ప్రపంచంలో పలువురకు బుద్ధుని ఉపదేశాలపట్ల చాల ఆసక్తి కలిగించిందని ఆయన అన్నారు.

ఈ ఫొటోలు శ్రీ జితేంద్ర ఆర్య ఎఫ్.ఆర్.పి.ఎస్. రాయల్, ఇండియా, పాకిస్తాన్, సిలన్ బుద్ధిస్ట్ సొసైటీయాజమాన్యాన ఏర్పాటుచేయబడింది.

ప్రాక్పశ్చిమాల మధ్య గల సంబంధంలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితిదృష్ట్యా ఈ ప్రదర్శనం ఈ రెండింటినీ కలిపే కొలికి వంటిదని శ్రీ హంఫ్రే అన్నారు.

వరంగల్లు, జూన్ 1—వరంగల్లు పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ చెరుకు కాంతయ్యగారు మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నిక, ప్రస్తుత నాయకుడగు శ్రీ టి. హయగ్రీవాచారిగారు ఆంధ్ర శాసన సభకు ఎన్నుకొన బడినందువలన అవసరమైంది.

రష్యా చిత్తశుద్ధిపట్ల అమెరికా అనుమానం

ఖ్రుశ్చెవ్ ఇంటర్వ్యూపై విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 3—

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఖ్రుశ్చెవ్ యిచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూను ఆధారంగా చేసుకొని ఇప్పుడు సోవియెట్ యూనియన్ స్వాతంత్ర్య ప్రియ ప్రపంచంతో ఫలప్రదం కాగల సంప్రతింపులకు సంసిద్ధంగా వున్నదని అనుకోవడం కష్టమనీ, ఈ విషయాన్ని కాలమే నిర్ణయించాలనీ అమెరికన్ విదేశాంగ కార్యాలయం నేడొక ప్రకటన చేస్తూ పేర్కొన్నది.

విదేశాంగ కార్యాలయ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ ఈ ప్రకటనను నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చదివి వినిపించారు.

ఈ ప్రకటనలో ఇంకా క్రింది విధంగా వున్నది:—

"అమెరికా యీ వ్యవహారంపై ఒడంబడికలను చేసుకోడానికి తాను చిత్తశుద్ధితోనే ప్రయత్నిస్తున్నట్టు సోవియెట్ యూనియన్ తన చర్యల ద్వారా నిరూపించుకొనగలమేరకు అమెరికన్ ప్రభుత్వం, ప్రజలు దానితో సంప్రతింపులు జరపడానికి సంసిద్ధంగా వుండగలరు.

"ప్రస్తుతం ప్రపంచమెదుర్కొంటున్న కొన్ని పెద్ద సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఇప్పుడు సుముఖంగా వున్నదని శ్రీ ఖ్రుశ్చెవ్ ఈ ఇంటర్వ్యూలో సూచించాడు.

"అయితే, కేవలం ఈ ఇంటర్వ్యూను ఆధారంగా చేసుకొని సోవియెట్ ప్రభుత్వం నిజంగానే తన విధానాలను పునః పరిశీలించుకోడానికి గాని, స్వాతంత్ర్యప్రియ ప్రపంచంతో ఫలప్రదం కాగల సంప్రతింపులను జరపడానికిగాని సంసిద్ధంగా వున్నదని నిర్ణయించడం కష్టం.

"అమెరికా తనకు సంబంధించిన సమాచారాన్ని, వార్తలను పైకి తెలియరానివ్వకుండా తను చుట్టూ ఒక ఉక్కు తెరను నిర్మించుకొన్నదంటూ శ్రీ ఖ్రుశ్చెవ్ ఆరోపించాడు. కాని, వివిధ దేశాల మధ్య సమాచారం తెలియకుండా ఏర్పాటుచేయబడి వున్న అవరోధాలు, తెరలు తొలగించబడాలని 1955 అక్టోబర్‌లో జినీవాలో జరిగిన సమావేశంలో పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించగా దానిని సోవియెట్ యూనియన్ త్రోసిపుచ్చింది. దీనినిబట్టే శ్రీ ఖ్రుశ్చెవ్ ఇప్పుడు చేసిన ఆరోపణ అర్థరహితమైనదని నిరూపితమౌతున్నది.

"రాజకీయోద్యోగుల రాకపోకలపై అమలులో వున్న నిర్బంధాలు పరస్పరం చేసుకొనే ఒడంబడికద్వారా తొలగించబడవచ్చునని కూడా శ్రీ ఖ్రుశ్చెవ్ సూచించాడు. కాని, ఇట్టి నిర్బంధాలను ఆదిలో విధించడం ప్రారంభించినది రష్యాయే."

పశ్చిమ యూరప్‌నుంచి అమెరికా, తూర్పు యూరప్‌నుంచి రష్యా తమ సైన్యాలను ఉపసంహరించుకోవాలంటూ శ్రీ ఖ్రుశ్చెవ్ చేసిన సూచన పాతపాటే కాని, దానిలో క్రొత్త ఏమీ లేదని విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ రిడ్ పేర్కొన్నాడు.

అమెరికా జాగు చేస్తున్నందుకు రష్యా విసుగుదల

లండన్, జూన్ 3—పాక్షికంగా ఆయుధ విసర్జనను సాధించడానికి అమెరికా తన క్రొత్త ప్రతిపాదనలను ఇంకా సమర్పించనందుకు ఇక్కడ సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘంలో పాల్గొంటున్న సోవియెట్ ప్రతినిధి శ్రీ వెలేరియన్ జోరిన్ నేడు విసుగుదలను ప్రదర్శించినట్టు ఆ సమావేశ వర్గాలవారు విశదం చేశారు.

అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ స్వదేశం నుంచి తిరిగి వచ్చి అప్పుడే వారం రోజులైందనీ, ఆయన క్రొత్త అమెరికన్ ప్రతిపాదనలపై తక్కిన పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులతో ఇంకా చర్చిస్తున్నాడని పత్రికలలో చదువుతున్నామే గాని ఇంతవరకు ఆయన ఆ ప్రతిపాదనలను సమితి ఉపసంఘ సమావేశంలో సమర్పించనే లేదని శ్రీ జోరిన్ విసుగుకున్నాడట.

శ్రీ స్టాసెన్ ఈ ప్రతిపాదనలను వచ్చే వారంగాని సమర్పించక పోవచ్చునని ఒక ప్రతినిధి సూచించాడు.

నెవడాలోని యుక్కా ఫ్లాట్స్ స్థావరంలో మేనెల 28 వ తేదీని అమెరికా పాటవ పరీక్షార్థం అణ్వస్త్రాన్ని ప్రేల్చినప్పటి దృశ్యం. ఈ చిన్న యాటంబాంబును ఫిరంగి గుండులోగాని, రాకెట్‌లోగాని అమర్చి ప్రయోగించవచ్చునట

సింహళం భారతీయుల సత్యాగ్రహ ప్రయత్నాల నిరోధం—లంకప్రభుత్వం యోచనలు

కొలంబో, జూన్ 4—

వచ్చే కొలది మాసాలలోను లంకకు రాగోరే దక్షిణ భారత నాయకులకు వీసాలను (ప్రయాణానుమతి పత్రాలు) పరిమితంగానే జారీ చెయ్యడాన్ని గురించి లంక ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇక్కడి అధికార వర్గాలవారు నేడు అన్నారు.

ఆగస్టు నెలలో తాము ప్రారంభించనున్న ఉద్యమం పట్ల సానుభూతి కలవారు ఇండియా నుంచి తమకు సహాయం చేసే నిమిత్తం రానున్నారంటూ యిటీవల ఫెడరల్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలే ఈ విధంగా ఆలోచించడానికి కారణమై వుండవచ్చు నను కొంటున్నారు.

లంకలోని తమిళ ప్రాంతాలకు స్వపరిపాలనాధికారాన్నిస్తూ ఒక ఫెడరల్ విధానపు ప్రభుత్వాన్ని సాధించే నిమిత్తం వచ్చే ఆగస్టులో ప్రారంభించనున్న ఉద్యమానికి తోడ్పడే నిమిత్తం దక్షిణ ఇండియానుంచి కొందరు ద్రవిడ మున్నేట్రకజగం నాయకులు రానున్నారని లంక పార్లమెంటులోని ఫెడరల్ పార్టీ సభ్యుడు శ్రీ వి. ఎన్. నవరత్నం అన్నట్టు యిక్కడ చెప్పబడుతూవుంది.

ఇదే కనక జరిగితే లంకలోని రాజకీయ పరిస్థితి క్లిష్టం కావడమే గాక, ఇండియా, లంకల మధ్య యిప్పుడు నెలకొనివున్న సుహృద్భావపూర్వక సంబంధాలపై దెబ్బతీసే అవకాశాన్ని స్వప్రయోజనపరులైన కొందరికి కలగవచ్చునని అధికారవర్గాలవారు భయపడుతున్నారు.

లంక అధికార భాషగా కేవలం సింహళ భాషనే గుర్తించాలన్న ప్రభుత్వ విధానానికి ఫలితంగానే ఫెడరల్ పార్టీ ఆందోళన బయలుదేరింది.

ఇదే సమయంలో లంక ప్రభుత్వం శాసనోల్లంఘనోద్యమం ఫలితంగా శాంతికి భంగం వాటిల్లకుండా లంక ప్రభుత్వం తగు బందోబస్తు చేస్తున్నది.

ప్రభుత్వ పక్షమైన మహాజన-ఎక్-సత్ పెరుమనకు చెందిన ప్రధాన రాజకీయ పక్షం లంక ఫెడరల్‌పార్టీ యిందుకోసం ఒక స్వచ్ఛంద సేవక దళాన్ని ఏర్పాటుచేస్తున్నది.

దేశంలో న్యాయసమ్మతంగా తమిళ భాషనే ఉపయోగించడానికి వీలుగా ప్రధాని శ్రీ భండారనాయకే సూచించిన చతుస్సూత్ర పథకాన్ని వచ్చే ఆగస్టులోగా అమలు జరపడానికి కూడా ప్రభుత్వం యోచిస్తున్నది.

ఆ చతుస్సూత్రాల ప్రకారం దేశంలోని ప్రతి తమిళుడు తన బిడ్డలకు మాతృభాషలోనే విద్య గరపించే హక్కు వుంటుంది. పబ్లిక్ సర్వీస్ పరీక్షలకు తమిళంలోనే జవాబు లిచ్చే అధికారం తమిళుల కివ్వబడుతుంది. ప్రభుత్వోద్యోగాలకు వీరు నియమించబడితే సింహళ భాషను నేర్చుకోవలసి వుంటుంది. ప్రభుత్వానికి తమిళంలోనే పుత్తరాలు వ్రాసి జవాబులు తెప్పించుకొనే హక్కు వుంటుంది.

స్థానికాధికారులు కేంద్ర ప్రభుత్వంతో తమిళ, సింహళ భాషలలో దేనిలోనైనా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అధికారం వుంటుంది.

కరాచి, జూన్ 4—సింధు ప్రాంతంలోని తందో జాంలో దిఘ్ సద్ద ఒక అమెరికా కంపెనీ పెట్రోలును కనిపెట్టిందనే పత్రికల వార్తలను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఖండించింది. ఈ విషయమై ప్రభుత్వం పూర్తిగా దర్యాప్తు చేసి, ఈ వార్తలు నిరాధారమని ఖండిస్తూ పత్రికా ప్రకటన చేసింది.

ఈ కంపెనీ (స్టాన్‌వాక్) పాకిస్తాన్‌లో పెద్ద ఎత్తున పెట్రోలును తీయడం ప్రారంభించే పక్షంలో భారత దేశంలో తన సంస్థలు మూసివేయాలని భారత ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకున్నందున దిఘ్‌వద్ద పెట్రోలు కనుగొన్నప్పటికి పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలపకుండా రహస్యంగా వుంచిందని పత్రికలు ప్రకటించాయి.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణకు రష్యా సంసిద్ధత

లండన్ ఆయుధ విసర్జన చర్చలలో ఇండియా కూడా పాల్గొనాలని సూచన

మాస్కో, జూన్ 4—

తక్కిన రాజ్యాలు కూడా అంగీకరించగల పక్షంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదలపై వెంటనే ఒడంబడిక చేసుకోవడానికి రష్యా సంసిద్ధంగా వున్నదని సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ నిన్న ఇక్కడ సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘంలో ప్రసంగిస్తూ ప్రకటించాడు.

ఆయుధ విసర్జనపై తన ప్రభుత్వపు అభిప్రాయాలను తెల్పడానికి ఒక ఇండియా ప్రభుత్వ ప్రతినిధిని కూడా ఈ సమితి ఉపసంఘ సమావేశానికి ఆహ్వానించాలని ఆయన సూచించాడు కూడా.

ప్రస్తుతం లండన్‌లో చర్చలు జరుపుతున్న మిత్రరాజ్యసమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘంలో ఆయిదు రాజ్యాలకు—బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, రష్యా, కెనడాలకు—సభ్యత్వం వున్నది.

ఈ సమస్యను ఆయుధ విసర్జనకు సంబంధించిన తక్కిన విషయాలతో కృత్రిమంగా ముడిపెట్టడానికి ప్రయత్నించడాన్ని ఇది పరిష్కారం కావాలని మనస్ఫూర్తిగా కోరకపోవడంగా అర్థం చేసుకోవలసి వుంటుందని శ్రీ జోరిన్ స్పష్టంచేశాడు.

పాటవ పరీక్షార్థం యాటం, హైడ్రోజన్ బాంబుల ప్రయోగ విరమణకు ఆ అణ్వస్త్రాలు గల రాజ్యాలు వెంటనే ఒక ఒడంబడిక చేసుకోవలసిన అగత్యాన్ని స్పష్టం చేస్తూ, క్రిందటి మే 22 వ తేదీని ఇండియా పార్లమెంటు ఆమోదించిన తీర్మానాన్ని ఈ సందర్భంలో ఆయన తక్కిన ఉపసంఘ సభ్యులకు గుర్తుకు తెచ్చాడు. ఈ సూచనను ఇప్పుడు మొత్తం ప్రపంచం జనాభాలో సగంకంటె పైగా జనసంఖ్యగల దేశాల ప్రభుత్వాలు పూర్తిగా బలపరుస్తున్నవని ఆయన వక్కాణించాడు.

కరాచి, జూన్ 4—కరాచీ నగరంలోను, దాని పరిసరాలలోను కొందరికి ఇన్‌ఫ్లూయెంజా తగిలినట్టు వార్తలు వచ్చాయని నిన్న పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణాఫ్రికన్ తెగ తిరస్కృతి

క్రొత్త నివాసాలకు కదలి వెళ్ళడానికి

జొహన్నెస్‌బర్గ్ (ట్రాన్స్‌వాల్) జూన్ 4—తమ క్రొత్త నివాసాలకు కదలి వెళ్లడానికి యిక్కడి మాఫ్‌లోలా తెగ ప్రజలు 400 కుటుంబాలు నిరాకరించడంతో ఆత్యవసరంగా పోలీస్, సైన్యదళాలు వెల్‌సిటిలీ లోయకు రప్పించబడ్డాయి.

దీనికిముందు దక్షిణాఫ్రికా ఆదివాసుల వ్యవహారాల శాఖాధికారులు జొహన్నెస్‌బర్గ్‌కు తూర్పున 30 మైళ్ల దూరంలోని మెట్‌వద్ద నిర్మింపబడిన క్రొత్త పట్టణానికి ఈ మాఫ్‌లోలా తెగవారిని తరలించ నారంభించారని ఆ శాఖ అన్నది.

తమ తెగవారిని తరలించడానికి అంగీకరించిన ఆ తెగనాయకుడు తెగవారి చేతనే అపహరించబడ్డాడట.

ఈ తెగవారిని ఉన్నచోటునుంచి క్రొత్త చోటుకు గొనిపోవడం కోసం 30 ప్రభుత్వపు లారీలు రాగా వీరు ఒక్క అడుగైనా కదలబోమని చెప్పారట.

"ఫిరంగులు తీసుకువచ్చినా మేము లారీలు ఎక్కబోము" అని వీరు అన్నారు.

ఆదివాసుల కమిషనర్ రాగా తెగనాయకుడు ఒక్కడే ఆయనను కలుసుకొన్నాడు. తనకు నష్టపరిహారంగా యివ్వబడిన 24 పౌనులను తీసుకొని అతడు క్రొత్తచోటుకు బయలుదేరగా నూరుమంది స్త్రీలు ఆక్షేపణగా కేకలు వేశారనీ, ఆ తర్వాత వారి నాయకుడు మాయమైనాడనీ వ్యక్తమవుతున్నది.

వీరు ఏవిధంగానైనా క్రొత్తచోటుకు తరలించబడగలరని ఆదివాసుల కమిషనర్ అన్నాడు. క్రొత్తచోట ఆ తెగనాయకునికి ఒక్కనికే మాత్రమే ఒక యిల్లు కట్టబడ్డదని, మిగిలినవారికి ఏ యిళ్లూ పాకలూ వేయబడనేలేదని తెలియవస్తున్నది.

పట్టణంలో రెండు ప్రత్యేక ప్రాంతాలు

ఫికస్‌బర్గ్ (ఆరంజ్ ఫ్రీస్టేట్) ఆదివాసుల వ్యవహారాల మంత్రి వెర్‌వోర్డ్ బసుటోల్యాండ్ సరిహద్దునవున్న ఈ చిన్నపట్టణాన్ని శ్వేత, వర్ణజాతి మండలాలుగా విభజించడానికి నిశ్చయించాడు. ఆఫ్రికనులకు, శ్వేతజాతీయులకు మధ్య పట్టణంలో విడిగా కొంత భాగం వదిలివేయబడుతుందనీ, ప్రజలు ఈ విభజనలో సహకరించనిపక్షాన ప్రభుత్వంనుంచి పట్టణ సమస్యల పరిష్కారంలో సహకారం ఏమీ పొందలేరనీ శ్రీ వెర్‌వోర్డ్ అన్నాడట.



ఈ యాటంబాంబు ప్రేలిన ఉత్తర క్షణంలో పైకి లేచిన మహాగ్నిగోళం

బాగ్దాద్ సంధి రాజ్యాల చర్చలలో కాశ్మీర్ ప్రస్తావన

పాకిస్తాన్‌కే బెడిసి కొట్టగలదని అభిజ్ఞ రాజకీయవర్గాల భావన

లండన్, జూన్ 4—

ప్రస్తుతం బాగ్దాద్ రక్షణసంధి కౌన్సిల్ సమావేశం జరుపుతున్న చర్చలలోకి కాశ్మీర్ సమస్యను దూర్చేందుకు పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం చివరకు దానికే బెడిసికొట్టగలదని ఇక్కడి అభిజ్ఞ రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు రాజ్యాలు దాడి జరిపిన సందర్భాలలో తప్ప బాగ్దాద్ రక్షణ సంధిలో సభ్యత్వం వహించిన ఏ రాజ్యానికీ సహాయపడవలసిన బాధ్యతను అమెరికన్ విదేశాంగశాఖ గుర్తించదని అమెరికా సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు. పాకిస్తాన్ ఎత్తుల మూలంగా ఈ వివరణ చెయ్యడం అవసరమైతే కరాచీలోని అమెరికన్ ప్రతినిధివర్గం తప్పక ఈ విషయం నిర్ధారించి, పాకిస్తాన్ వాదాన్ని పరాస్తం చెయ్యగలదని చెప్పబడుతున్నది.

బాగ్దాద్ రక్షణ సంధి తాలూకు మిలిటరీ కమిటీలో చేరడానికి అమెరికా నిర్ణయించడంవల్ల ఈ సంధి లక్ష్యాల సాధనకు మరింత దోహదం కలుగగలదనీ, ఏ వైపునుంచి దురాక్రమణ జరిగినా దానికి యిథోచితంగా ప్రతిఘటన వుండగలదని పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్ది నిన్న తన ప్రసంగంలో నొక్కి వక్కాణించిన విషయాన్ని ఈ వర్గాలవారు గుర్తించారు.

ఇటువంటి విచ్ఛేదకరమైన సిద్ధాంతం కనుక ఆమోదించబడితే బాగ్దాద్ రక్షణ సంస్థ యిక ప్రాంతీయ సమస్యలలోను, స్థానిక సమస్యలలోను చిక్కుపడవలసి వస్తుందని అమెరికన్ వర్గాలవారు భయపడుతున్నారు.

రహస్య సమావేశం

బాగ్దాద్ రక్షణ సంధి కౌన్సిల్ రహస్య సమావేశం నేటి ఉదయం యిక్కడ రెండు గంటలపాటు జరిగింది.

మిలిటరీ కమిటీకూడా నేడిక్కడ నాలుగు గంటలపాటు రహస్య సమావేశం జరిపింది. ప్రధాన సైనిక స్థావరాల స్థాపనకు ఒక ప్లానింగ్ సంఘాన్ని నియమించాలనే బ్రిటిష్ ప్రతిపాదన గురించి ఈ కమిటీ చర్చించింది. ఇది రేపుకూడా సమావేశమౌతుంది.

బాగ్దాద్ సంధికింద నెలకొల్పబడగల జాయింట్ కమాండ్‌కు ఆధ్వర్యం వహించడానికి పర్షియా రాజా షా నిరాకరించినట్టు తెలుస్తున్నది.

పర్షియా రాజుగా సర్వస్వతంత్రాధికారం చెలాయిస్తున్న షా బాగ్దాద్ సంధి కౌన్సిల్‌కు లొంగి వుంటూ ఈ పదవిని నిర్వహించడానికి యిష్టపడలేదట.

అసలు బాగ్దాద్ సంధి కిందట, ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంస్థ ధోరణిలో జాయింట్ కమాండ్‌ను యేర్పాటు చెయ్యాలనే సూచనకు పాకిస్తాన్, ఇరాక్‌లు విముఖత్వం తెలిపినవట. జాయింట్ కమాండ్‌కు మారుగా ఆయా దేశాలు ఒండొంటితో ఒడంబడికలు చేసికోడం మంచిదని పాకిస్తాన్ భావిస్తున్నది. ఈ విషయమై బాగ్దాద్ సంధి కౌన్సిల్ కాని, మిలిటరీ కమిటీ కాని చర్చించవచ్చునని తెలుస్తున్నది.

నిన్నటి సమావేశంలో శ్రీ లాయిడ్ ప్రారంభోపన్యాసాన్ని బట్టి ఈ ఒడంబడిక ప్రాంతంలో రక్షణ స్థావరాలను నెలకొల్పడానికి ఏదో విధమైన సంయుక్త సంఘాన్ని నియమించాలని బ్రిటన్ భావిస్తున్నట్టుగా అభిజ్ఞవర్గాల వారు అన్వయిస్తున్నారు.

బాగ్దాద్ సంధికి సంబంధించిన ఆర్థిక, సైనిక విషయాలవలెనే రాజకీయ విషయాలకు కూడా తగు ప్రాధాన్యమివ్వాలని దీనికి అనుగుణంగా, బాగ్దాద్‌సంధి రాజ్యాల ప్రతినిధివర్గాల ఉపనాయకులు యితఃపూర్వంకంటె ఎక్కువసార్లు సమావేశమౌతూ వుండాలని శ్రీ సెల్విన్ లాయిడ్ మధ్యాహ్నం పూట సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

కార్యాచరణ విధానం

బాగ్దాద్ రక్షణసంధి కౌన్సిల్ నిన్న జరిపిన సమావేశంలో పర్షియా ప్రధాని శ్రీ ఎగ్‌బాల్ ప్రసంగిస్తూ యిలా అన్నాడు:—

"సభ్య దేశాలపై అన్యాయంగా జరిగే దాడులను ప్రతిఘటించడం మాత్రమే కాక, ఈ ఒడంబడిక మూలంగా కలిగిన సమైక్యాన్ని, దీనివల్ల కలిగిన ఫలితాలను నిరూపించగల కార్యాచరణ విధానాన్ని బాగ్దాద్ రక్షణసంస్థ రూపొందించాలి.

"నేటి ప్రపంచ పరిస్థితులలో ఈ రక్షణ సంస్థ ప్రాతిపదికను విస్తృతం చెయ్యడమేకాక, తమ మధ్య గల సమైక్యాన్ని, మైత్రిని పూర్తిగా వినియోగించి సంస్థ ప్రధాన లక్ష్యాలను సాధించడానికి సభ్యదేశాలు పూర్తిగా కృషిచెయ్యాలి.

"ఈ సంస్థ ఎట్టి చిక్కులను యెదుర్కొంటూవచ్చిందో మనం పర్యాలోచిస్తే, మనకు వ్యతిరేకంగా జరిగిన ప్రచారానికి, మనపై జరిగిన విమర్శలకు తట్టుకొని మనం సాధించిన విజయానికి సంతోష సంభ్రమాలు కలుగుతాయి.

"ఈ సంస్థకు శత్రువులైనవారు నిర్వర్తించవలసిన తాము బాధ్యత వహించవలసిన విధ్వంసకార్యాన్ని ఈ సంస్థదే బాధ్యత అని నిందిస్తున్నారు.

"మనం యిట్టి పరిస్థితులలో కేవలం శుష్క అభావం వహించడానికి వీలులేదు. ఈ ఒడంబడికను పటిష్ఠం చెయ్యడానికి అవసరమైన చర్యలను గురించి ఈ సమావేశంలో మనం పరిశీలించాలి.

(మిగతా 6 వ పేజీలో)

మధురానంద మునకు



మిఠాయిలు

మీరు అతి నమ్మకంగా యివ్వదగిన బహుమతులు

ది న్యూట్రైన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ., లిమిటెడ్.
చిత్తూరు—ఆంధ్ర.

ఆ ఉపయోగకరమైన మనిషిని జ్ఞాపకం ఉంచుకోనండి

ఉషాతో కుట్టుపని ఉల్లాసంగా ఉంటుంది. మీరు ఉషా కొంటే, దానితోపాటు దేశవ్యాప్తమైన సేల్స్ అండ్ సర్విస్ సంస్థ సహాయం పొందుతున్నారని అర్థము, ఉషా డీలరు మీకు ఎంతో ఉపయోగకరంగా వుంటాడు. అతడూ, నిపుణులైన అతని మెకానిక్కులు, మీకు సహాయం చేయుడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటారు. మీకు సహాయం కావలసి ఉన్నప్పుడు, ఉపయోగకరమైన ఆ మనిషిని జ్ఞాపకం వుంచుకొనండి.

ఉషా
కుట్టుడు మెషిన్
అమ్మకములు తర్వాత సర్విస్
జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా - 31.

ఏజంట్లు: పి. ఎల్. మల్‌హోత్రా 1 మెలనీరోడ్డు, మద్రాసు,
లోకల్ సేల్స్ ఆఫీసు: 120, ఆర్మీనియన్‌వీధి, మద్రాసు,
సిలోన్‌కు సోల్ ఏజంట్లు: రీమూవన్స్ లిమిటెడ్, 17 న్యూమూర్‌స్ట్రీట్, కొలంబో-1.



సముద్రపు నీళ్ళతో లేక వర్షపు నీటితో అరిగిపోయేయా?
మీరు సేవిల్స్ స్టెయిన్‌లెస్ స్టీల్స్ వాడి వుండవలసింది.

SAVILLES Stainless Steel

మేము సిఫార్సు చేసినవి ఎప్పటికీ అరిగిపోవు

- అచ్చులకు R 2
- 18/8 R 3
- ఉప్పునీటికి R 4

ప్రత్యేకమైన యితర సేవిల్స్ ఉపకరణములు:
కటనిట్ టంగ్‌స్టన్ కార్బైడ్ టూల్స్ మరియు టిప్స్
ట్రయమ్‌ఫ్ హైస్పీడ్ స్టీల్స్
ఎస్ ఏ ఇ అల్లాయ్ మెషినరీ స్టీల్స్
డబ్ల్యు. పి. ఎస్. అండ్ కె. వెస్ట్‌నాన్—ఫ్లింటింగ్ డై స్టీల్స్

సేవిల్స్ నమ్మకమునకు గుర్తు

VOLTAS

వోల్టాస్ లిమిటెడ్

స్టాకిస్టులు: బొంబాయి - కలకత్తా - మద్రాసు - న్యూఢిల్లీ - కొచ్చిన్ - అహమ్మదాబాద్ - సికింద్రాబాదు - లక్నో - బెంగుళూరు - నాగపూరు - జైపూరు - ఇండోర్ - విజయవాడ.

ఉతుకులుకొని ఉసూరు మనుకొనడం

సరుకులు మంచివికానప్పుడు అందరికీ సామాన్యంగా కలిగే అనుభవమే. ఒక చీరకొనడంలో ఒక ఉతుక్కు కూడా నిలవని రంగులవి ఎన్నిసార్లు కొనివుంటారు? మీకు నచ్చని నేత కలవి, వెలవెలపోయే డిజైన్లవి ఇదివరకు మీరు కొని వుండలేదా? అటువంటి సంకటాలు లేకుండా వుండేందుకూ, భారతీయ చేనేత పరిశ్రమ సరుకు ప్రతిష్ఠలను నిలబెట్టడానికీ హాండ్‌లూం హౌస్ స్థాపింపబడినది. కంట్రోలు ధరలలో మీ అభిరుచికి తగ్గా తెప్పించే చేనేత సరుకులు—దేశంలో అన్ని అందంగా వుండా బట్టలు—మీకు లభిస్తాయి. ఒకే చోట దొరికేవి.

లంబే హాండ్‌లూం హౌస్ 9, రత్తన్‌బజార్, మద్రాసు-3.

వి.యస్. రాజగోపాలన్ రేడియో ఇన్‌స్టిట్యూట్

(గవర్నమెంటు వారిచే రికగ్నైజ్ కాబడినది)

నం. 1, స్మిత్ లేన్, మద్రాసు—2.

గవర్నమెంటు పరీక్షలకు, అప్రూవు కాబడిన లండన్ డిప్లమో పరీక్షలకు, రేడియో ఇంజనీరింగ్ కోర్సులలో శిక్షణనివ్వబడును. ఉద్యోగములు సంపాదించుటకు మంచి అవకాశములు కలవు. ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు కాలం వృధా చేయకుండా ఒక సం.రం కోర్సు చదువవచ్చును. ప్రాస్పెక్టసుకు 50 న. పై. ఎం. ఓ. ద్వారా పంపండి. ఫోన్: 86113.

భారతి ట్యుటోరియల్ కాలేజి,

షేక్ ఇమాంరోడ్, రామానాయుడుపేట, బందరు. స్థాపితం 1933.

ఏటేటా ప్రోత్సాహకరమైన ఫలితాలు.

మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి., అక్టోబరు, మార్చి పరీక్షలకు అనుభవజ్ఞులగు అధ్యాపకులచే శిక్షణ యివ్వబడును.

కాలేజి ప్రారంభం 7–6–57.

చోడవరపు సద్గురుమూర్తి, ప్రిన్సిపాల్.

డబ్ల్యు. జి. బి. కాలేజి, భీమవరం.

1957 జూన్ 17 వ తిరిగి తెరవబడును. శ్రీ యూనివర్సిటీ పరీక్ష ఆర్ట్సు, సైన్సు, కామర్సు సబ్జెక్టులలో ఆంధ్ర యూనివర్సిటీ బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం., డిగ్రీ పరీక్షలకు చేర్చు కోర్సులలో బోధన గరుపబడును.

హాస్టల్ వసతులు వున్నవి. స్వంత అడ్రసు వ్రాసిన కవరును చేర్చి దరఖాస్తు పంపి వివరములగు ప్రాస్పెక్టసును ప్రిన్సిపాల్ వద్దనుంచి పొందవచ్చును.

జి. లక్ష్మీనాథరావు. యం.ఏ., ప్రిన్సిపాల్.



స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలు

శ్రీ వెంకటేశ్వర, ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతాలలో

కర్నూలు, జూన్ 5—ఆంధ్రలో 1957 వ సంవత్సరం యస్. యస్. యల్. సి. పబ్లిక్ పరీక్షకు కూర్చున్న విద్యార్థులు 59,374 మంది. వీరిలో యూనివర్శిటీలో ప్రవేశార్హత కలిగించే సబ్జెక్టులు తీసుకున్నవారు 56,734 మంది వీరిలో ఉత్తీర్ణులైనవారు 31,468 మంది.

యూనివర్శిటీలో ప్రవేశార్హత కలిగించే సబ్జెక్టులు తీసుకున్నవారిలో నూటికి 55·5 మంది ఉత్తీర్ణులైనారు.

దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటింపబడినది:—

PRIVATE CANDIDATES—REGULAR

SRIKAKULAM

8 52 66 70 77 79-82 108 34 70 72 79 81 84 92 93 205 27 42 49 and 54.

VISAKHAPATNAM

284 95 313 16 20 36 44 59 62 64 68 80 95 99 407 16 17 30 31 43 48 50 63 64 66 67 70 71 78 500 07 12 21 33 38 39 42 47 54 58 59 63 66 67 73 75 77 78 81 83 86 89 600 10 16 22 28 29 31 33 36 43 44 51 and 61.

EAST GODAVARI

685 708 20 41 42 45 52 56 58 60 61 65 67 70 72 73 75 81 92 93 95 801 18-A 19 26 37 46 49 59 62 79 904 11 13 19 49 58 62 64 65 68 1043 48 63 65 66 71 73 76 78 84 90 94 100 05 11 33 43 48 61 70.

WEST GODAVARI

1211 36 39 49 65 66 306 24 27 30 to 33 35 42 50 52 56 60-A 67 74 83 84 406 to 08 10 18 26 31 10 44 45 89 93 501 07 24 30 34 37 49 59 67 70 71 76 87 and 92.

GUNTUR

1603 05 21 25 78 89 90 95 97 98 99 707 28 29 34 50 51-A 55 58 65 67 69 84 85 87 95 96 801 03 05 07 13 16 24 26 29 30 30-A 31 34 39 48 82 87 900 02-A 10 11 12 13 15 20 22 24 32 35 36 40 and 42.

2225 36 40 55 58 65 66 79 86 91 98 to 300 09 16 18 21 22 28 30 35 45 48 51 52 54 62 71 77 to 79 86 91 406 10 13 24 27 33 36 38 to 40 42 49 50 67 69 70 80 86 502-A 06 21 25-A 37 38 40 43 47 59 67 69 74 76 81 96 601 12 16 17 20 23 to 25 34 44 49 51 60 61 70 74 700 15 18 22 24 41 49 56 64 75 78 82 86 804 and 10.

NELLORE

2812 66 71 84 94 929 30 41 to 42 63 64 68 69 82 and 95.

KURNOOL

3011 22 23 32 42 56 57 69 78 79 81 83 96 108 10 13 27 30 32 39 40 43 57 58 60 67 to 69 84 92 224 35 46 53 60 61 64 and 65.

ANANTAPUR

3280 95 99 313 23 to 25 27 33 34 43 44 51 52 57 58 72 73 80 85 97 401 06 28 31 34 48 and 52.

CUDDAPAH

3461 62-A to 64 76-A 93 519 28 37 51 71 80 82 85 600 10 37 39 41 44 46 50 52 57 60 65 and 71.

CHITTOOR

3708 10 25 33 39 40 43-A 47 61 to 64 78 88 91 802 03 22 38 43 50 53 67 72 74 77 78 81 82 84 85 89 90 94 900 05 09 18 and 29-A.

PRIVATE CANDIDATES—TEACHERS

SRIKAKULAM: 3942 4011 70 4103 and 22

VISAKHAPATNAM: 4184 85 201 and 4228.

EAST GODAVARI: 4390 402 26 and 4460.

WEST GODAVARI: 4493 501 23 and 4545.

GUNTUR

4660 71 706 16 and 4723.

NELLORE: 4867 78 and 4939.

KURNOOL: 4974 and 4980.

ANANTAPUR: Nil.

CUDDAPAH: 5146 and 87.

CHITTOOR: 5209 and 34.

SCHOOL CANDIDATES

SRIKAKULAM

5290 91 93 96 97 300 03 13 21 23 24 28 29 32 40 52 and 54 60 62 64 68 78 and 81 90 98 99 403 04 09 14 to 17 21 to 23 25 26 32 35 37 39 49 to 53 55 to 57 60 61 74 83 88 93 96 98 99 502 04 05 09 15 20 22 24 25 31 33 35 37 41 43 47 48 53 56 60 64 71 72 75 78 85 86 602 05 06 17 21 37 52 54 to 56 58 60 64 67 70 72 74 85 87 88 90 and 92 703 05 10 14 19 23 25 to 2735 36 41 50 51 53 56 67 76 87 89 and 92 810 14 to 16 19 21 23 to 26 28 29 33 35 38 40 41 44 50 to 53 58 61 63 70 71 79 80 84 to 86 98 903 04 12 21 23 26 37 49 52 53 59 61 65 36 71 74 77 80 36 87 89 98.

6005 16 20 22 28 29 31 42 47 49 53 to 59 63 to 66 70 77 to 80 82 85 to 87 89 98 102 06 07 09 14 17 26 27 29 30 34 39 to 42 44 to 46 48 49 52 53 60 74 75 86 89 92 96 200 04 17 19 27 39 40 49 to 55 63 66 67 71 72 300 01 03 04 08 11 14 36 38 to 41 45 50 52 54 58 63 to 65 69 71 72 76 79 82 84 87 89 93 94 96 to 98 400 to 02 04 06 09 11 13 16 20 to 22 33 to 39 41 43 to 45 47 48 50 59 61 63 66 to 68 77 79 81 84 86 502 04 05 07 10 12 14 17 to 19 21 28 55 58 61 to 64 66 67 69 72 73 75 77 80 83 86 to 89 94 95 601 12 14 18 to 21 25 27 32 34 45 51 53 59 75 76 78 81 83 85 89 90 94 95 703 09 13 25 36 37 39 41 59 68 63 to 65 80 92 95 804 26 28 32 to 34 37 to 40 47 52 60 to 62 64 67 69 73 78 80 84 87 89 90 92 95 97 to 99 902 04 19 24 38 39 47 49 53 55 59 61 62 63 66 70 71 79 81 86 89 90 32 94.

7003 40 42 45 54 60 61 64 74 78 79 83 to 85 56 54 96 109 10 20 21 26 32 37 to 40 42 43 45 47 48 52 53 58 60 61 67 68 89 201 04 17.

VISAKHAPATNAM

7246 49 50 54 to 56 58 60 61 75 80 81 85 90 92 97 300 05 08 to 10 12 14 19 to 22 30 37 44 52 54 58 61 62 63 65 68 [illegible] 32 to 84 86 88 89 99 403 06 09 11 15 16 18 23 to 26 28 31 to 34 40 41 47 50 to 53 61 to 64 69 71 73 74 77 to 79 83 85 88 to 93 95 99 503 04 08 09 14 23 25 28 to 31 36 40 42 to 44 47 to 49 57 59 63 64 68 70 71 73 76 81 84 to 89 91 95 99 602 03 05 07 to 09 11 14 15 21 22 25 27 28 35 40 41 43 to 46 50 61 65 69 70 89 90 97 to 99 703 05 24 25 28 29 31 32 35 36 42 46 49 to 51 55 56 59 64 68 79 80 82 84 to 86 88 89 93 99 800 03 06 09 13 14 15 19 to 23 25 26 29 30 33 to 35 40 45 to 49 55 57 58 66 67 86 89 91 94 96 900 to 02 05 08 20 to 23 30 31 33 40 42 43 45 48 49 58 60 62 64 66 67 70 73 to 75 78 81 82 85 87 89 93 95 98.

8000 03 to 05 07 12 20 22 26 34 40 49 53 54 56 57 66 67 91 94 97 106 08 13 28 44 45 47 55 68 76 84 94 97 204 32 33 37 49 51 62 66 67 72 75 77 79 81 90 91 94 309 to 11 14 15 22 to 29 31 32 34 35 38 40 to 44 46 to 49 51 to 53 55 to 58 60 61 63 to 72 74 to 76 79 83 84 87 99 400 03 04 10 12 14 15 17 20 21 25 27 to 29 45 53 55 60 to 63 74 76 78 to 80 83 84 91 92 97 99 501 02 15 22 28 to 30 32 37 38 42 44 53 54 59 63 to 65 67 72 77 36 87 90 92 607 15 17 20 26 28 33 35 to 43 45 48 49 51 52 56 to 60 63 66 68 69 82 85 to 88 90 91 93 97 99 700 05 07 to 10 12 14 to 17 20 23 26 27 31 33 43 47 48 50 51 58 63 65 85 to 89 95 to 97 99 813 21 23 25 26 31 38 40 41 43 45 65 to 67 76 77 80 91 93 to 95 902 to 04 06 16 17 19 21 to 23 26 30 36 37 39 44 45 48 50 52 61 to 63 68 70 79 83 to 87 93 97 98.

9000 01 05 08 10 12 13 16 29 33 36 37 42 47 48 78 81 83 85 to 88 92 to 94 96 to 102 06 to 09 12 14 19 22 33 39 41 48 50 52 53 65 67 69 72 73 79 87 90 91 93 97 203 04 09 to 11 14 15 19 29 39 45 47 55 58 to 60 62 73 81 83 85 86 91 302 10 24 26 42 51 54 55 63 75 77 78 83 88 92 96 400 08 15 18 22 25 32 38 41 42 48 53 57 58 62.

EAST GODAVARI

9474 75 77 to 79 86 90 to 94 98 500 08 19 21 23 38 47 49 50 52 68 69 73 75 to 78 80 to 83 87 to 90 95 97 98 603 04 11 17 24 27 28 32 to 34 38 39 52 53 57 61 66 67 72 80 92 93 98 to 700 02 05 08 09 11 14 17 20 22 23 27 to 29 31 to 35 37 38 40 41 46 to 49 59 60 65 66 68 71 72 74 76 78 83 84 90 96 to 98 801 03 to 08 11 14 23 24 30 32 to 35 38 39 42 43 45 47 50 51 55 to 58 60 62 66 to 68 73 77 78 80 84 88 89 901 to 03 04 15 17 25 to 27 31 32 37 39 42 48 49 52 55 to 57 69 70 72 74 76 77 79 82 84 to 89 91 92 95 to 99.

10000 01 04 to 06 08 to 11 13 to 18 21 23 26 27 29 31 to 36 38 40 to 42 43 45 49 65 to 67 72 74 76 77 79 80 82 84 85 87 88 92 94 to 97 99 to 103 05 to 10 12 13 17 to 21 26 28 30 36 37 41 43 to 45 49 50 52 to 55 58 60 63 68 to 70 72 73 78 81 to 83 85 88 to 94 97 99 201 to 04 06 08 10 14 15 17 to 19 25 27 45 47 to 51 56 57 61 64 66 69 74 84 94 98 303 12 15 19 23 28 to 30 34 35 37 to 41 44 to 47 49 51 53 to 56 58 59 63 64 66 to 69 71 73 to 77 81 to 84 87 90 93 97 99 402 04 to 06 08 09 13 16 18 19 22 23 25 27 32 36 40 41 46 to 48 53 54 56 57 62 64 to 66 68 71 72 79 82 84 90 93 98 to 500 03 08 09 19 21 to 23 27 35 40 42 44 45 47 51 to 53 55 58 64 65 67 68 71 72 74 75 77 80 81 84 to 86 90 to 92 96 98 600 03 07 08 11 16 18 20 21 23 25 30 34 35 37 to 39 42 to 48 50 51 57 58 60 61 63 to 66 69 70 72 to 74 77 to 79 81 to 83 85 91 94 to 96 702 07 13 21 29 30 43 45 50 55 58 59 61 to 63 66 68 to 70 72 76 77 79 to 81 86 87 89 90 92 to 95 97 800 02 04 06 07 10 16 to 18 27 28 31 to 33 36 44 46 48 50 52 83 910 22 24 28 30 31 35 to 37 41 43 48 50 53 to 55 57 to 59 61 63 to 65 67 68 70 73 82 88 96.

11000 02 03 10 11 13 14 21 27 33 to 35 37 40 to 43 47 49 51 55 56 59 61 63 72 73 77 88 91 92 96 to 101 04 12 13 15 17 20 22 24 to 26 29 35 to 37 40 44 45 48 53 54 57 58 61 62 65 to 67 70 72 to 76 78 62 84 86 89 90 92 to 94 96 97 99 201 to 05 08 to 11 13 to 15 18 20 21 23 to 25 27 30 31 33 35 36 38 39 41 44 59 60 63 to 69 71 73 to 80 82 84 to 86 93 99 300 02 03 08 16 21 24 25 30 32 33 40 41 44 46 47 50 53 54 59 62 65 71 to 74 78 81 84 86 to 88 91 92 99 406 10 to 13 15 to 17 19 23 25 27 28 30 33 34 36 38 40 44 45 49 51 52 55 61 66 69 74 to 76 81 to 83 86 89 500 15 20 to 22 25 27 28 32 37 to 39 41 42 45 46 55 58 59 62 63 67 70 71 74 77 78 84 to 86 88 98 to 600 02 05 08 to 15 16 18 20 22 23 26 27 33 45 55 66 67 69 74 to 76 79 80 82 84 90 92 93 95 96 98 to 701 03 to 05 07 to 16 19 32 34 to 37 38 51 57 61 64 65 70 to 76 78 81 to 84 86 91 94 803 05 07 33 35 36 41 42 44 46 60 65 69 80 94 97 98 900 03 04 07 to 11 14 to 17 25 26 28 to 31 35 37 38 41 to 43 45 48 51 54 to 56 58 62 67 75 83 92 96 98 99.

12001 02 04 05 17 19 21 to 24 27 to 29 33 36 38 39 42 43 45 to 47 50 52 57 60 62 64 65 84 85 92 99 100 03 04 06 26 27 38 49 54 60 64 68 88 90 99 211 14 16 17 23 28 53 56 59 60 69 70 75 to 77 96 to 99 302 04 07 08 13 17 24 26 27 31 32 34 38 41 50 to 53 55 to 57 61 63 64 66 68 70 71 74 77 79 90 97 401 02 06 19 20 22 23 26 27 29 45 49 50 53 55 57 65 to 68 71 72 74 76 to 78 80 83 84 87 92 97 98 504 05 09 11 to 19 21 23 to 26 28 29 31 32 38 39 41 44 47 48 51 52 55 56 to 58 60 63 65 74 75 78 to 81 88 91 95 to 97 602 to 07 10 13 15 17 18 25 41 42 44 46 50 to 55 57 59 61 to 64 68 69 72 74 75 79 84 to 86 88 90 92 94 707 08 17 19 23 27 32 to 34 37 39 45 46 53 54 57 59 60 66 67 69 70 72 75 79 80 82 85 to 87 89 to 92 94 99 to 801 08 09 11 13 40 42 43 47 48 51 to 53 55 57 67 71 73 77 to 79 83 89 91 99 to 901 11 12 45 47 48 67 69 71 82 84 89.

13005 11 36 37 43 44 45 48 51 55 56 60 70 73 75 78 80 82 83 85 86 88 91 92 94 107 16 17 20 22 33 37 45 83 84 202 04 06 07 09 13 to 15 19 22 23 25 26 28 31 37 38 40 to 43 45 47 48 53 58 59 62 64 65 68 69 73 75 93 98 99 303 04 07 09 13 25 32 35 to 37 46 47 49 51 54 56 57 59 61 63 76 77 79 80 82 to 84 86 90 92 93 94 404 11 12 16 17 19 27 30 31 36 37 39 45 46 64 65 67 71 73 79 84 93 506 20 32 33 48 51 57 60 64 67 68 70 71 74 77 79 81 82 84 90 to 92 94 96 600 02 to 04 08 15 25 27 31 32 34 35 38 40 41 47 49 56 66 to 68 76 704 10 18 22 to 26 29 32 34 50 54 56 to 60 64 68 71 to 76 81 85 93 802 04 to 07 14 15 20 to 22 29 35 40 42 47 50 65 70 to 73 78 79 83 86 90 92 902 to 04 12 19 21 30 34 36 38 41 43 45 48 54 61 62 69 70 74 80 82 to 84.

14005 06 09 27 28 32 33 38 39 53 58 63 64 73 75 76 80 83 84 102 03 05 08 10 12 21 39 42 and 43 61 to 63 66 67 71 75 77 to 80 87 89 91 95 98 99 205 08 14 to 16 18 32 35 36 40 47 50 53 58 67 69 to 74 76 79 81 85 90 92 to 95 97 98 301 09 10 14 15 18 22 23 27 29 32 to 35 39 41 46 51 to 53 55 57 to 59 61 [illegible] 63 66 to 70 72 73 75 77 79 81 [illegible] 93 to 95 99 407 17 29 31 36 [illegible] 60 72 75 and 51 87 to [illegible]

WEST [GODAVARI]

14527 to 34 [illegible] and 44 61 to 65 69 to 71 83 [illegible] 89 to 91 93 98 99 604 07 11 14 15 23 26 30 38 39 41 44 45 47 49 71 82 700 02 07 15 16 26 27 29 34 36 38 41 43 45 46 49 52 to 54 56 655 and 66 82 90 93 97 98 803 805 09 27 28 30 35 38 40 46 47 49 56 57 69 72 74 79 81 to 83 87 88 98 900 02 09 12 15 19 23 25 26 28 30 31 33 to 36 38 41 45 4951 53 55 60 to 62 64 70 71 74 78 80 81 83 to 88 92 95 98 99.

15003 05 06 09 13 to 13 28 31 32 34 to 36 38 39 41 45 54 60 65 to 67 and 68 94 96 16 19 23 27 32 34 38 to 40 51 55 56 64 69 and 79 86 89 to 91 94 99 202 03 06 07 09 10 12 14 17 20 to 22 24 to 27 29 30 32 34 to 36 38 to 42 46 51 57 60 67 83 85 300 301 01 10 11 16 18 19 22 25 26 31 41 46 49 50 55 64 66 70 73 to 75 77 79 81 82 86 89 401 02 05 08 17 21 23 24 37 40 41 56 62 64 66 to 68 74 79 and 87 507 to 09 14 17 21 23 25 33 50 54 55 57 66 69 93 94 600 11 21 51 52 and 657 662 to 65 69 81 91 to 93 705 07 08 10 12 16 20 31 32 56 59 60 69 85 92 97 800 05 11 12 14 19 to 22 24 29 30 37 35 to 41 43 47 to 50 60 61 64 69 73 74 80 81 82 86 89 90 93 95 to 97 901 03 06 08 12 17 19 24 to 26 29 34 38 to 40 42 to 51 53 55 58 61 64 66 67 71 74 76 to 78 84 86 88 to 93 96

16005 06 11 13 to 15 19 20 23 to 27 31 34 to 36 40 42 47 51 53 55 59 65 to 67 69 70 72 77 78 80 83 85 to 87 88 90 91 94 96 99 104 to 06 11 12 17 to 19 22 24 26 31 to 34 36 37 41 42 45 to 48 54 to 56 61 to 66 69 71 73 80 to 83 87 to 94 97 98 201 03 to 05 07 10 to 15 17 18 22 25 29 31 33 39 42 48 54 55 63 64 66 67 70 73 76 78 79 88 89 91 92 98 to 300 02 03 07 to 10 14 18 21 to 23 25 to 27 35 36 40 41 44 47 50 52 54 56 57 60 to 67 403 12 to 16 29 31 to 33 39 41 43 48 51 55 58 59 63 64 and 65 67 71 73 75 80 82 83 85 36 89 94 98 to 502 12 13 15 to 17 19 22 to 24 28 32 33 37 54 59 60 65 68 to 70 74 79 80 82 85 87 90 93 96 99 601 03 10 11 12 16 22 25 33 42 44 46 64 88 93 94 96 700 10 18 21 23 31 33 36 to 39 51 53 56 57 58 67 68 72 73 80 82 83 86 90 93 95 801 04 20 22 36 43 44 46 60 73 75 77 to 79 82 84 89 93 96 906 09 12 14 18 to 20 25 to 27 33 39 46-A 48 to 50 54 60 62 to 64 67 to 72 76 78 82 84 to 86 89 95 to 97.

17002 03 04 10 14 16 18 20 22 25 26 28 29 31 35 39 40 57 63 69 72 81 85 86 87 90 to 92 98 103 05 08 11 12 18 24 27 31 33 36 45 79 86 87 90 91 93 94 200 02 08 15 17 to 19 27 30 to 32 36 41 43 44 46 48 52 54 55 57 58 60 61 64 66 67 70 72 77 80 83 to 87 307 08 11 14 15 18 20 to 22 25 26 28 29 31 43 46 51 52 69 81 83 85 to 88 90 to 94 96 97 400 to 04 06 12 23 27 to 29 31 32 34 40 43 44 46 59 64 69 74 76 78 to 83 85 to 87 89 91 to 93 96 99 to 501 03 05 08 12 16 17 24 27 30 34 35 38 to 40 48 51 52 54 55 57 62 65 66 68 70 74 76 77 79 81 82 603 04 05 09 10 23 24 28 38 42 43 45 48 50 51 59 62 77 88 09 11 17 22 28 35 43 46 52 53 67 76 81 84 to 86 91 808 10 24 26 34 37 41 43 44 52 53 66 70 71 84 to 86 88 90 to 92 97 900 01 03 07 08 11 12 15 32 56 59 64 68 71 77 78 84 85 88 92.

18000 03 09 21 23 24 28 29 40 43 to 45 48 52 to 55 58 61 63 64 66 81 82 84 86 90 96 101 06 07 10 20 31 32 41 44 48 54 56 57 59 65 67 68 71 76 78 94 203 05 06 10 12 34 38 42 46 47 50 51 54 55 58 62 63 68 70 72 80 83 84 88 89 92 95 98 99 301 to 03 06 10 27 28 33 to 35 38 42 44 46 57 60 63 66 71 72 75 77 87 91 99 400 05 06 15 16 25 29 35 36 38 47 to 51 53 55 57 to 59 61 68 69 74 75 85 87 94 96 501 02 05 to 07 22 29 33 34 41 42 19 51 52 54 56 61 66 68 72 73 77 78 88 to 90 94 95 99 601 to 05 10 13 14 16 18 19 20 21 23 24 26 29 to 31 36 to 38 44 48 56 58 63 71 74 78 to 81 83 to 85 87 to 90 95 700 03 04 06 09 25 27 to 29 32 34 45 54 56 70 to 72 75 76 81 87 89 94 99 801 05.

KRISHNA (WEST)

18814 15 24 25 28 to 33 35 38 42 47 49 to 51 53 58 60 62 69 70 75 76 80 to 82 84 91 to 93 901 to 03 12 16 18 21 24 45 47 57 60 62 73 75 79 82 85 to 88 93 95 99.

19000 02 03 06 08 11 14 16 24 28 30 37 128 29 35 40 54 55 61 64 75 81 97 98 203 13 16 20 23 59 62 64 68 69 76 83 84 86 90 94 99 300 03 09 16 21 23 26 29 30 34 39 40 42 to 44 55 66 69 80 90 94 96 406 09 16 19 26 36 64 65 68 69 72 75 76 79 80 84 92 93 95 503 05 08 10 16 17 20 21 25 28 31 47 53 to 55 68 77 80 and 82 98 99 610 15 38 51 89 95 703 06 08 22 37 44 49 57 58 68 73 75 76 83 90 91 94 96 810 15 20 23 28 30 33 34 38 43 44 46 62 71 73 82 85 87 909 11 15 21 24 25 28 to 30 38 39 41 to 43 45 to 47 50 to 52 54 to 58 60 to 62 64 to 66 69 71 to 73 80 82 to 84 91 to 94 98.

20000 04 08 09 11 12 18 27 28 30 32 36 38 43 44 46 51 54 55 64 66 66-A 67 to 69 71 72 75 78 to 80 82 to 86 88 to 96 98 to 100 03 04 06 07 09 to 12 14 15 17 to 23 25 26 28 29 31 32 33 36 46 47 50 to 52 54 59 61 64 to 66 72 87 88 90 93 to 95 200 15 19 35 39 43 51 to 53 63 68 70 72 81 92 300 03 07 12 15 16 21 33 49 50 53 59 60 85 91 93 95 98 99 403 08 21 22 24-26 30 31 35 to 37 50 52 57 59 to 61 65 68 72 74 75 77 83 84 88 90 91 95 99 507 13 14 15 21 28 31 35 43 44 46 to 48 51 52 55 56 60 61 68 73 74 75 87 93 601 04 07 09 10 13 23 35 37 38 40 43 44 46 48 to 51 56 57 62 64 68 76 88 92 94 701 03 to 10 15 19 50 52 55 57 58 59 71 74 75 76 78 79 94 809 11 17 46 48 64 65 68 to 70 72 73 76 84 87 90 98 902 09 15 29 34 37 39 40 42 46 47 54 55 58 68 69 73 75 78 84 85 95 98.

21000 06 10 26 31 35 to 37 40 42 47 52 62 67 69 to 74 77 80 81 83 84 87 to 90 92 to 96 98 105 06 12 14 15 17 19 20 24 32 37 40 41 47 52 to 55 57 58 74 75 77 to 80 90 98 99 212 19 27 29 37 40 43 47 50 62 64 65 70 76 91 99 300 02 to 04 06 23 35 46 47 49 54 55 56 58 62 66 82 84 to 86 88 90 92 94 400 01 18 24 29 31 33 38 49 61 71 79 506 09 11 14 21 22 25 33 35 38 44 76 80 83 607 09 10 16 47 48 54 55 57 64 68 71 80 to 83 86 87 88 701 09 15 19 21 31 34 to 36 40 48 50 51 67 to 69 74 83 84 91 99.

KRISHNA (EAST)

21833 39 40 42 47 54 59 61 67 69 71 77 79 82 89 91 900 03 11 to 16 21 to 24 28 to 31 35 36 38 45 47 55 57 58 65 66 85 86 90.

22000 11 14 15 40 43 46 47 49 52 53 57 60 61 63 65 69 84 86 89 91 93 98 99 110 15 24 26 30 40 42 43 49 61 64 66 70 77 94 96 97 200 02 04 07 09 12 to 15 18 26 30 51 53 54 84 86 95 96 99 300 02 04 07 14 15 17 19 23 461 62 64 67 72 73 75 79 89 99 501 09 15 20 33 to 35 41 42 46 50 51 53 57 59 82 83 86 89 90 95 99 615 17 19 21 28 29 32 36 57 58 60 62 69 72 78 79 81 33 84 92 703 08 13 18 21 24 31 32 37 to 39 49 51 54 62 68 69 72 80 91 92 802 16 17 19 39 46 50 67 91 92 96 90[illegible] 02 04 07 31 33 35 37 39 44 45 53 56 68 71 75 76 84 90 91 to 93 95.

23001 02 06 07 09 10 to 13 15 16 18 19 22 23 31 33 43 44 48 63 64 69 81 83 91 97 98 102 04 05 07 to 09 11 15 16 18 to 20 22 24 26 27 29 30 32 39 41 43 44 52 53 60 61 76 to 78 81 85 92 97 200 03 to 05 18 22 29 to 40 43 44 46 47 49 51 56 61 64 65 72 to 75 77 78 81 82 84 90 91 99 300 04 05 07 09 10 13 14 20 21 25 29 31 34 39 44 59 64 67 75 84 86 89 95 403 10 34 39 45 48 52 56 61 62 68 69 74 80 82 83 85 86 92 95 to 97 517 26 27 30 32 37 45 46 48 50 56 59 63 65 82 86 to 91 603 to 06 09 13 23 24 26 27 29 31 33 41 45 49 63 64 69 97 99 701 09 16 58 59 63 64 85 86 88 97 805 to 07 12 15 17 to 19 21 22 24 33 34 36 40 43 47 60 66 67 88 90 96 901 02 04 08 19 29 30 42 47 54 75 78 87 90 93 94 96 97.

24009 15 24 27 34 35 53 60 68 73 75 79 93 95 98 100 01 05 20 24 31 36 to 38 40 to 44 46 47 52 53 57 63 66 68 71 75 77 79 81 to 83 89 91 205 11 16 31 34 54 64 75 78 80 81 86 88 89 95 99 300 02 11 17 18 21 31 42 to 44 48 to 51 53 60 66 70 78 80 81 89 93 96 98 401 06 10 30 31 33 38 42 45 48 50 53 to 57 62 66 to 72 77 80 87 88 89 506 18 22 25 27 28 36 38 39 48 59 61 62 73 93 98 608 18 22 29 41 42 47 49 52 56 68 to 70 72 705 16 19 28 29 37 38 39 44 51 54 55 56 58 68 to 70 72 75 77.

GUNTUR

24781 82 83 88 89 96 97 98 802 03 05 07 08 12 13 15 16 17 19 25 27 to 30 32 36 38 43 45 66 70 73 77 81 85 88 90 93 96 900 02 13 21 23 25 34 to 36 38 39 41 44 50 68 69 71 74 77 79 94 98.

25005 14 15 18 26 29 32 34 35 37 46 50 55 58 59 62 69 79 86 87 99 100 02 03 04 08 10 15 17 24 25 26 27.

The results of St. Joseph's High School, Rentachintala, Board High School, Dachepalli and Board High School, Gurazala, are withheld.

25225 to 29 37 42 44 47 to 51 53 55 58 62 64 72 77 82 84 95 96 301 02 03 11 17 21 23 26 27 29 30 33 34 35 38 42 45 50 to 53 56 59 60 61 71 78 83 95 97 98 99 405 07 09 10 12 14 22 40 41 47 54 to 57 59 60 62 63 65 to 68 71 72 74 77 79 80 82 85 88 92 95 97 98 501 02 03 05 07 08 10 11 14 21 22 24 25 27 28 30 42 45 47 50 68 77 to 81 92 94 603 04 08 14 17 21 22 28 32 33 35 36 37 40 41 44 47 49 51 58 60 63 64 66 71 74 81 88 90 93 700 01 03 09 10 11 13 15 16 18 19 21 25 27 31 33 39 43 51 56 72 76 77 80-A 81 82 94 95 96 800 02 08 11 13 14 16 19 23 26 28 29 33 34 35 37 43 45 46 50 55 64 67 70 75 77 80 82 86 96 906 15 19 to 25 28 to 32 40 42 43 57 63 68 83 85 90.

26007 09 10 11 20 32 33 35 37 38 39 46 49 50 52 to 60 62 63 64 66 69 to 73 77 78 79 81 82 83 86 92 97 to 100 03 06 08 10 to 14 16 17 19 to 22 23 to 29 31 33 35 38 40 41 42 45 49 51 53 54 56 to 60 62 63 64 67 68 71 75 80 82 84 85 86 88 90 92 95 96 97 99 201 03 to 06 12 14 16 26 27 30 31 33 35 39 40 42 43 46 47 49 54 57 58 62 64 65 68 69 71 72 74 77 78 79 84-B 87 to 90 93 99 301 02 04 05 11 13 16 34 50 69 73 80 81 88 97 403 09 14 16 21 23 24 26 27 28 29 35 38 40 55 56 59 60 62 65 73 74 75 77 78 86 90 93 500 to 05 08 10 14 17 18 19 24 30 33 35 37 40 44 45 46 48 51 55 56 59 62 66 70 to 75 78 to 84 87 90 98 600 04 05 24 28 34 36 37 39 40 41 42 58 69 72 83 85 91 92 98 702 04 05 06 08 10 12 14 25 28 33 35 36 39 43 49 50 53 58 61 62 63 67 77 87 91 94 99 801 02 10 11 12 26 33 34 42 45 50 57 62 65 67 69 70 79 88 96 97 99 900 05 10 12 13 14 17 19 21 23 25 26 33 61 62 64 65 70 80 83 84.

27002 04 09 13 32 34 35 43 44 49 50 54 55 64 67 72 81 86 91 94 129 34 35 37 38 45 47 48 52 61 63 66 67 73 76 77 78 85 86 92 94 96 97 98 200 12 13 15 38 44 46 48 to 51 53 58 65 71 77 80 84 92 93 305 06 08 13 22 23 24 26 to 36 39 42 48 50 54 55 59.

The results of Board High School, Karempudi are withheld.

27394 98 400 01 04 06 08 09 10 11 12 17 21 25 27 30 32 34 37 40 42 54 56 58 64 66 to 71 73 74 76 78 88 99 506 10 15 20 21 22 30 31 32 33 38 39 40 42 48 to 51 53 54 56 57 62 63 to 68 70 72 to 75 77 to 80 84 85 86 90 91 94 624 25 30 33 to 36 38 40 41 46 47 50 52 66 70 71 72 74 79 80 84 85 87 90 91 92 98 705 06 09 10 11 14 17 18 20 22 29 53 54 57 64 68- 72 74 75 77 78 85 89 93 94 802 09 11 12 16 17 19 22 23 35 38 to 41 43 44 45 49 51 52 53 56 57 59 64 65 67 68 69 72 73 76 to 79 81 82 83 84 85 86 90 91 92 904 05 06 15 39 52 55 59 60 61 64 to 67 70 74 79 80 82 83 86 27990.

28001 09 10 11 13 14 16 20 22 23 25 26 28 30 to 36 39 42 to 45 49 50 52 53 55 55-A 63 66 67 72 73 78 79 83 87 93 94 96 101 27 35 41 46 50 51 53 54 56 59 64 66 to 69 71 76 77 78 79 86 91 to 96 98 99 201 05 06 15 16 18 19 21 to 24 30 33 37 40 41 50 57 58 68 76 82 83 84 87 93 97 98 310 11 12 26 27 31 32 36 48 50 51 53 78 91 96 97 402 10 13 14 18 20 21 26 32 35 36 39 45 55 61 63 64 65 72 73 76 77 79 81 82 84 86 88 99 503 06 08 13 16 20 35 36 48 40 41 50 56 61 64 66 69 72 74 81 82 88 96 615 21 32 45 48 49 51 86 89 90 92 93 94 97 98 701 03 05 06 08 12 13 21 39 42 43 50 51 53 54 55 57 58 59 68 69 71 74 88 92 96 97 99 608 22 29 32 33 37 38 40 55 58 66 67 71 72 76 77 86 87 92 93 901 08 12 13 17 24 28 32 34 36 38 41 43 49 50 51 59 60 61 65 68 71 74 75 78 to 81 83 85 89 91 92.

29002 05 12 18 37 45 50 51 59 84 93 107 16 38 55 59 60 63 66 72 76 85 87 89 200 04 14 18 19 21 25 26 29 30 34 35 55 69 88 98 301 07 09 11 12 15 17 18 22 24 27 28 41 42 56 57 52 63 65 67 73 78 80 82 88 408 10 12 18 19 23 25 27 30 32 34 35 37 38 39 48 60 64 72 76 79 87 89 92 99 511 13 15 16 17 21 33 40 46 52 54 55 65 66 69 72 74 78 83 90 91 93 95 97 600 02 04 05 13 20 33 34 35 46 to 49 51 52 53 56 57 60 61 62 70 78 81 to 85 88 89 91 94 97 702 07 08 10 13 16 21 25 28 29 30 32 34 48 51 53 58 63 65 71 84 86 87 91 96 98 809 10 15 17 18 22 31 36 37 55 57 59 65 66 68 69 70 76 86 88 90 901 03 06 07 08 10 11 12 14 16 17 19 29 33 40 43 50 73 75 76 92 94.

30008 09 13 15 19 21 23 25 35 36 50 55 57 58 65 66 74 75 80 86 89 90 91 92 96 99 101 02 06 07 08 12 24 26 29 to 32 36 to 42 44 45 46 50 56 to 66 68 69 72 75 76 78 to 81 83 86 87 88 91 95 96 200 02 06 09 12 15 17 19 20 27 28 35 36 41 42 43 46 47 49 51 to 60 62 72 81 84 89 98 302 10 11 12 14 to 17 19 20 22 23 34 37 38 46 51 53 59 62 63 64 74 83 91 98 408 28 29 32 39 44 51 53 55 58 59 61 64 65 71 72 73 74 78 82 34 85 87 88 89 91 93 500 02 05 06 15 19 24 29 31 35 37 42 43 44 54 55 56 58 59 61 to 64 66 67 77 to 80 84 85 87 91 to 34 97 601 02 04 08 16 23 26 28 29 31 32 33 45 47 48 49 50 60 66 700 04 09 13 23 27 36 38 45 47 49 61 67 70 76 84 87 95 809 12 30 32 45 50 52 53 58 59 60 62 to 66 68 69 70 74 75 76 81 to 84 86 87 90 91 95 99 903 02 03 04 08 10 12 19 20 26 31 to 35 36 46 47 49 52 to 55 57 58 60 61 62 63 65 67 68 69 and 72.

NELLORE

30973 74 78 83 85 to 91 94 to 99 31001 02 05 06 08 09 10 12 14 15 16 18 20 22 23 24 25 26 27 30 to 33 35 to 40 43 47 48 50 51 53 55 to 62 63 75 85 87 89 90 91 94 to 100 04 05 11 12 21 22 23 25 26 27 33 to 37 39 40 41 48 53 55 56 57 60 65 66 67 70 78 81 87 90 95 to 202 04 05 07 10 11 13 14 18 24 to 31 34 54 62 65 66 83 91 93 94 95 98 99 302 06 09 15 17 22 24 25 28 30 32 33 42 46 51 57 59 61 64 70 76 89 93 95 400 01 02 03 08 11 12 18 19 22 24 26 27 28 29 31 32 33 35 38 42 47 53 55 58 to 61 63 66 67 69 73 77 89 90 527 57 76 82 93 96 97 619 28 31 41 43 44 46 48 50 to 53 56 59 60 69 74 79 to 82 86 88 89 90 709 18 19 25 41 43 52 59 64 66 69 70 80 81 82 84 95 99 800 01 03 10 14 15 18 24 25 26 32 35 42 45 to 50 52-A 54 56 57 78 79 81 83 88 90 91 901 29 39 40 46 51 to 59 62 63 65 69 72 73 76 78 81 94 99.

32000 01 05 06 07 18 19 21 22 24 29 to 34 36 38 40 to 43 47 50 52 53 56 60 67 70 72 79 81 82 83 87 90 104 23 26 32 38 42 43 50 51 60 74 80 81 85 92 to 98 201 02 03 07 08 10 13 17 20 23 31 32 40 43 44 45 48 52 55 59 63 65 69 70 72 76 78 to 81 83 85 86 87 90 02 93 94 96 97 99 to 302 04 06 07 09 10 11 13 14 17 18 33 35 36 37 40 to 43 45 51 56 58 59 60 62 64 65 66 68 to 71 74 to 78 80 81 82 86 88 89 98 404 09 16 18 24 33 49 53 57 62 77 82 88 89 91 92 503 10 11 15 24 25 28 29 30 32 45 50 to 53 55 59 62 63 67 68 71 73 74 80 84 89 90 92 93 95 98 600 01 02 03 05 17 20 25 27 33 47 50 to 54 57 59 60 67 69 71 76 85 89 91 92 95 97 99 700 06 08 09 10 12 13 14 17 22 to 25 30 31 32 34 36 41 43 47 48 50 54 56 58 60 62 64 65 66 69 72 74 79 80 83 86 87 91 802 05 06 08 09 10 12 13 14 17 18 23 26 30 34 35 47 56 58 65 66 67 70 71 72 75 77 80 81 82 89 90 94 97 901 08 27 32 39 42 45 46 50 54 57 58 68 78 80 to 83 84 88 to 93 96 97 98.

33000 01 03 to 07 09 11 to 14 15 29 36 37 39 41 44 46 47 52 83 91 93 103 09 10 17 26 to 29 31 32 36 42 47 49 53 66 75 76 79 80 83 92 95 213 18 20 22 25 32 34 39 40 49 52 53 55 to 59 60 62 64 65 66 75 79 80 83 84 85 87 88 89 91 92 96 97 301 02 03 10 15 22 to 29 33 to 38 40 41 42 44 45 46 48 62 64 65 72 75 76 81 83 88 90 94 95 97 99 402 03 04 09 11 13 14 22 to 25 27 38 43 49 51 53 60 61 63 64 65 67 68 81 82 83 85 87 88 92 94 97 98 99 510 15 16 18 19 22 24 25 26 29 30 34 36 37 40 41 42 43 52 to 59 66 69 71 to 74 80 86 88 89 93 605 10 12 to 15 16 25 27 28 30 31 32 34 to 38 40 41 45 47 48 51 52 61 63 67 79 80 81 89 90 92 94 96 705 10 15 17 18 20 21 23 27 31 33 34 35 38 43 44 45 49 56 57 62 63 68 71 86 91 to 99 803 04 21 22 31 32 39 41 42 43 45 49 50 54 56.

KURNOOL

33861 70 71 72 75 78 79 81 83 84 85 89 90 91 93 to 96 900 02 05 10 11 13 14 16 17 20 21 22 25 41 45 46 48 49 56 58 61 64 68 69 89.

34002 03 09 12 16 20 21 22 24 26 73 84 98 131 32 37 to 42 51 54 62 63 64 68 70 71 72 74 76 to 82 84 87 92 93 98 205 12 16 18 19 27 32 35 40 44 45 59 60 70 92 93 94 99 311 12 22 30 36 46 51 54 57 58 60 61 70 73 77 to 81 86 88 89 90 92 to 96 98 402 09 10 14 15 19 26 31 45 to 47 51 62 96 502 14 17 18 19 to 22 24 to 26 28 36 to 39 41 to 49 52 57 61 63 to 66 71 75 84 86 86 88 to 91 95 97 99 600 07 09 10 12 to 14 17 22 24 25 30 to 35 37 to 39 42 to 45 48 51 to 57 59 64 65 66 68 70 71 74 75 76 81 82 84 84 85 87 to 91 93 700 04 05 09 11 15 20 21 24 26 29 30 31 34 35 37 40 47 to 49 56 57 59 60 62 65 to 70 73 74 76 78 79 80 83 84 89 808 09 13 15 17 22 25 42 43 45 84 93 94 99 903 09 13 17 19 20 21 31 33 38 41 43 44 49 50 53 57 to 59 60 62 63 66 73 74 79 91 93.

35002 03 08 to 11 13 15 16 17 19 20 27 36 37 38 43 46 to 49 51 53 to 57 66 68 72 73 81 84 87 89 to 94 97 35100 01 04 05 08 09 11 12 13 16 17 18 20 22 28 31 32 35 to 40 42 43 44 47 to 51 53 to 56 57 58 66 76 79 81 83 89 91 97 98 211 20 24 25 32 33 36 37 42 45 46 53 58 59 61 63 70 72 77 79 303 47 48 62 66 420 21 25 28 29 30 32 36 41 45 49 67 80 81 82 84 85 88 89 91 95 99 500 01 02 06 07 09 to 11 14 15 17 18 21 23 24 26 27 28 30 to 38 41 43 47 50 56 63 64 69 72 to 78 82 84 86 87 89 90 93 95 97 601 02 04 09 11 13 to 17 20 22 24 28 to 31 33 34 38 40 43 44 48 5[illegible] 56 71 72

(మిగతా 6 వ పేజీలో)

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసయినవారు లేదా కొద్ది మార్కులలో తప్పినవారు) ఈ కోర్సుకు స్వయముగ హాజరయిగాని, పోస్టు ద్వారాగాని చదువవచ్చును. కాంపొజిట్ మాథెమాటిక్సు అవసరములేదు.

సివిల్ ఇంజనీరింగులో మద్రాసు ప్రభుత్వము, ఆంధ్ర ప్రభుత్వములచే 1958 ఏప్రిల్‌లో జరుపబడు పరీక్షలకు విద్యార్థులు తరిఫీదు చేయబడుదురు. విజయమును పొందిన విద్యార్థులు నెలసరి రు. 70/–మరియు రు. 36/– డి.ఏ. మీద (గరిష్ట మొత్తము రు. 230/–) ఓవర్‌సీర్‌లుగ లేక డ్రాఫ్ట్స్‌మెన్‌గ నియమింపబడ వచ్చును. విద్యార్థులకు తగు ఉద్యోగము లను ఇప్పించుటకు ఈ సంస్థ పూచీ ఇవ్వగలదు. పోస్టల్ విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగుకూడ ఏర్పాటు చేయబడును. హాస్టలు కలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు దిగువ అడ్రెసుకు రు. 1/– మనియార్డరు ద్వారాపంపండి. మనియార్డరుకూపనులో మీపేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.

సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి **24-6-57** తేదీన తిరిగి తెరువబడును.

MURTHY'S TUTORIAL INSTITUTE

(Estd. 1939)

Luz, Mylapore, MADRAS-4.

సమక్షమునగాని, పోస్టుద్వారాగాని ఒక ఖరారయిన గ్యారంటీ క్రింద చదువవచ్చును.

S.S.L.C, (అక్టోబరు, మార్చి)

Matriculation. (ఆంధ్రా, మద్రాసు, బెనారస్, వెంకటేశ్వర)

* అత్యుత్తమమగు బోధనా పద్ధతి.
* అతిసమర్థులు, అనుభవనీయులునగు 60 మంది అధ్యాపకులు.
* హాస్టల్ సౌకర్యములు.

పరీక్షలో జయమున కుత్తరవాదము.

18 సం.ల నుండి ఆసేతు హిమాచల పర్యంతము వ్యాపించిన అఖండ యశస్సుతో విద్యార్థిలోకమునకు మహత్తర సేవచేయుచున్న సుప్రసిద్ధ సంస్థ!

పూర్తి వివరములకు 40 నయాపైసా స్టాంపుతో వ్రాయండి.

కాస్మోపాలిటన్ ట్యుటోరియల్ కాలేజి

క్రొత్తపేట - గుంటగ్రౌండు రోడ్డు - గుంటూరు.1.

స్థాపితము: 1946. 4–6–57 న తెరవబడును.

బి.ఏ., బి.కాం., డి.కాం., ఇంటర్ (ఆంధ్ర & మధ్యభారత్)
మెట్రిక్ అండ్ ఎస్. ఎస్. ఎల్. సి. (సెప్టెంబర్ అండ్ మార్చి)

హాస్టలు వసతి కలదు.

గమనిక: మెట్రిక్, ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలలో తప్పినవారు డి. కాం. (ఢిల్లీ) కోర్సును చదువవచ్చును. వివరములకు 25 న.పై. బిళ్ళలు పంపవలెను.

జె. వి ఎస్. రావ్, బి.ఏ; ఎం.కాం; ఏ.బి.ఐ. (లండన్) ప్రిన్సిపాల్.

WISDOM ABOVE RICHES

మినర్వా ట్యూషన్

ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి.

1957 అక్టోబరు పరీక్షకు

తరగతులు **1-6-57** ప్రారంభం

ప్రాస్పెక్టసుకు 4 అణాల స్టాంపులు పంపండి.

ఏ. ఎన్. పరశురాం, ఎం. ఏ., ప్రిన్సిపాల్,
మినర్వా కాలేజి, ఎగ్మూరు, మద్రాసు-8.

విశాలాంధ్రలో పేరెన్నికగన్న విద్యాసంస్థ.

విజయ ట్యుటోరియల్ కాలేజి

ప్రకాశం రోడ్ - గవర్నరుపేట - విజయవాడ - 2.

ఫోను: 875. పోస్టు బాక్సు: 325.

ఎస్. ఎస్. ఎల్. సి.

(అక్టోబరు - మార్చి)

మరియు

బి. ఏ. మెట్రిక్ (సెప్టెంబరు, మార్చి)

ఇంటరు మెట్రిక్ చిన్న తరగతులు.

మెట్రిక్ బాలికలకు ప్రత్యేక తరగతి
సైన్సు సబ్జక్టులకు లేబరేటరీ కలదు
మంచి ఫర్నీచరు, విశాలమైన గదులు
నియమబద్ధమైన శిక్షణము
మాసవారి పరీక్షలు. ప్రోగెసు కార్డులు
25 మందికి పైగా ఆరితేరిన ఆచార్య వర్గము
(పోస్టు గ్రాడ్యుయేటులు, బి.ఇడి.లు, గ్రాడ్యుయేటులు, పండితులు మున్నగువారు)
ఫలితములు 65% పైన.
అక్టోబరుకు, మార్చి (ఎస్. ఎస్. ఎల్. సి.) సెక్షన్లు ఉన్నను సీట్లు రిజర్వు చేసికొననిచో ఆశాభంగము కలుగును.

అడ్మిషన్లు **1-6-57** | క్లాసులు **7-6-57**

నిబంధనావళి 25 నయాపైసలు.

లోకాల చిరంజీవిరావు, M.A., ప్రిన్సిపాల్.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఆంధ్రా టెక్నికల్ కాలేజి
రామాటాకీస్ ఎదుట, గాంధినగరం, విజయవాడ 2.
ఓవర్‌సీస్ మరియు డ్రాఫ్ట్స్‌మన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులతో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు, ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు 1957 సం. జూన్‌నెల 15 తేదీ సా. 5 గంటలలోగాకాని, అంతకుముందుకాని సీల్డు వేయబడిన టెండర్లు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి అందజేయగలయును. ప్రతి టెండరరు క్రింద కనుపరచిన డిపాజిట్టు (earnest-money) కట్టవలయును. ఆఫీసు పనిచేయు కాలమందు టెండరు వివరములు తెలుసుకొనవచ్చును. అదే దినము టెండరు అర్జీలు సా. 5-30 గంటలకు ఆఫీసులో తెరువబడును.

1. బజారు వీధి సైడు కాలువలు వృద్ధిపరచుట. ఎస్టిమేటు రు. 4,800/— డిపాజిటు రు. 240/—
2. రాతిమసీదు వీధి సైడు కాలువలు వృద్ధిపరచుట. ఎస్టిమేటు రు. 4,000/— డిపాజిటు రు. 200/—

(సం) ఎన్. నారాయణచెట్టి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయతీబోర్డు పుంగనూరు.

రాజాలఖ్కంగౌడ లా కాలేజి, బెల్గాం.
కాలేజి 15-6-57 తేదీని తిరిగి తెరువబడును. కాలేజి కర్నాటక విశ్వవిద్యాలయమునకు అఫిలియేట్ చేయబడింది. రికగ్నైజు కాబడిన యూనివర్సిటీలో ఇంటర్ ఆర్ట్స్, ఇంటర్ కామర్స్, లేదా ఇంటర్ సైన్స్ పరీక్ష ప్యాసైన విద్యార్థులకు మూడేండ్ల కోర్సు. రికగ్నైజు కాబడిన యూనివర్సిటీలో ఆర్ట్సు, సైన్సు లేదా కామర్స్ గ్రాడ్యుయేట్లకు రెండేండ్ల కోర్సు. వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవడం, ట్యుటోరియల్ సహాయం, ప్రత్యేక లక్షణాలు. వివరములకు, ప్రాస్పెక్టసుకు వ్రాయండి.
కాలేజిలోను, హాస్టలులోను అడ్మిషన్ నిమిత్తం దరఖాస్తులు ఆఫీసులో ఉ. 9 గంటలనుంచి 12 గంటల వరకు తీసుకొనబడును. 50 మంది విద్యార్థులకు హాస్టల్‌వసతి లభించును.
పి. ఆర్. భట్, ప్రిన్సిపాల్, బెల్గాం, 31-5-57.

కావలెను

ఎరెక్షన్ [illegible] అనుభవంతో సహా మెకానిక్కులు [illegible] లకు మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ, తిరువత్తియూర్ హైరోడ్డు, మద్రాసు—21.

[illegible] హైస్కూలు, పిల్లుట్ల, పల్నాడు తాలూకా, గుంటూరు జిల్లా. 1957-58 వ సంవత్సరమునుండి పనిచేయుటకు ఒక క్వాలిఫైడ్ తెలుగు పండితుడు, ఒక డ్రిల్లు టీచరు, ఒక బి.ఏ.బి.ఇడి. (లెక్కలు) ఒక బి.యస్‌సి., బి.ఇడి. (సైన్సు) కావలయును. గవర్నమెంటు స్కేలు ప్రకారము ఇవ్వబడును. పూర్తి వివరములతో దరఖాస్తులు పాత ఆఫీసు కరస్పాండెంటుగారికి 12-6-57 లోగా పంపుతూ కాపీని గుంటూరు నార్తు డి. ఇ. ఒ. గారికి పంపవలయును. భాషా ప్రవీణలో కొన్ని టెస్టులు మాత్రమే గెలుపొందినవారున్నూ, బి.ఎ. (లెక్కలు) బి.యస్‌సి. (సైన్సు)లు గూడా దరఖాస్తు చేయవచ్చును.
(సం)నందెల గోపిరెడ్డి, కరస్పాండెంట్, పిల్లుట్ల.

ఎస్. కె. బి. ఆర్. కాలేజి, అమలాపురం.
కాలేజి 17-6-57 తేదీన తిరిగి తెరవబడును. దిగువ కోర్సులలో విద్య గరపబడును:
ప్రీ యూనివర్సిటీ:
పార్ట్ I ఏ. ఇంగ్లీషు.
పార్ట్ I బి. తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ.
పార్ట్ II ఆప్షనల్స్.
మొదటి సెట్టు.
1. లెక్కలు.
2. ఫిజికల్ సైన్సులు (ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ)
3. బయోలాజికల్ సైన్సులు (బాటనీ అండ్ జూలాజీ)

రెండవ సెట్టు.
1. లాజిక్.
2. వరల్డ్ హిస్టరీ (ఏన్షియంట్ అండ్ మోడరన్)
3. ఎకనమిక్స్ అండ్ జాగ్రఫీ.
4. ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్.
5. అకౌంట్స్, కమర్షియల్ నాలెడ్జి.

నోటు: మొదటి సెట్టులో నుంచి ఏ రెండు సబ్జెక్టులునూ, ఇతర సెట్టులోనుంచి ఒక సబ్జెక్టున్ను తీసుకోవలెను.
బి. ఏ.
పార్ట్ I ఇంగ్లీషు.
పార్ట్ II తెలుగు, సంస్కృతము, హిందీ, ఉర్దూ.
పార్ట్ III లెక్కలు మెయిన్ (గ్రూప్ i)
హిస్టరీ మెయిన్ (గ్రూప్ iv)
ఎకనమిక్స్ మెయిన్ (గ్రూప్ v)
బి. కాం.
పార్ట్ I ఇంగ్లీషు.
పార్ట్ II హిందీ.
పార్ట్ III అడ్వాన్సుడు అకౌంటింగ్, ఆడిటింగ్, కమర్షియల్ సబ్జెక్టులు.
స్వంత అడ్రెసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపినవారికి దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టస్ సప్లయి చేయబడును. దరఖాస్తులు 15-6-57 తేదీ మించకుండా కాలేజికి చేరవలెను.
పి. రామచంద్రరావు, ఎం. ఏ., ప్రిన్సిపాల్.

ఏజంట్లు కావలెను

కొత్తగా దిగుమతి చేసిన మా గ్యారంటీ స్విస్ అండ్ జర్మన్ రిస్టు వాచీలకు, టైంపీసులకు, గోడ గడియారములకు మంచి కమిషన్‌మీద ఆర్డర్లు బుక్‌చేయడానికి ఏజంట్లు కావలెను.
వివరములకు:
VIJAYARAJAN WATCH Co.
P. B. 3368, BOMBAY-3

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా యిదివరకే యివ్వబడ్డవి. షరతులకు ఇంగ్లీషులో వ్రాయండి. **POST-BAG No. 6901, Santa Cruz,—West BOMBAY.**

టెండరు నోటీసు

1957-58 సంవత్సరానికి కడపజిల్లాబోర్డుకు స్టేషనరీసామానుల సప్లయికి, ప్రింటింగువర్కుకు టెండర్లు కడపజిల్లాబోర్డు ఆఫీసుకు 15-6-57 సా. 3 గం. లోగా చేరులాగున తీసుకొనబడి, అదే రోజు సా. 4-30 గం. కు జిల్లాబోర్డు ఆఫీసులో టెండరుదారుల సమక్షమున తెరవబడును. సదరు నిర్దిష్టకాలము దాటిన తరువాత చేరు టెండర్లు అంగీకరింపబడవు. టెండరు షరతులు—వగైరా రు. 1 రుసుము చెల్లించి కడప డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసునుండి పొందవచ్చును. స్టాంపులు వగైరాలలో పంపు రుసుము అంగీకరింపబడదు.
(సం) డి. రామచంద్రారెడ్డి, పర్సనల్ అసిస్టెంట్‌టు స్పెషల్ ఆఫీసరు, డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసు, కడప, 30-5-57

ప్రకటన

హిందూ కాలేజి, గుంటూరు.
17-6-57 తేదీ సోమవారం తిరిగి తెరువబడును.
కోర్సులు: ప్రీ యూనివర్సిటీ కోర్సు.
పార్ట్ I (ఏ) ఇంగ్లీషు, (బి) తెలుగు లేదా సంస్కృతం లేదా హిందీ.
పార్ట్ II దిగువ గ్రూపుల కాంబినేషన్స్ లభించును.
(1) లెక్కలు, ఫిజికల్ సైన్స్ మరియు ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్ కాని, అకౌంట్స్ అండ్ కమర్షియల్ నాలెడ్జి కాని.
(2) ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్, మరియు ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్ కాని, అకౌంట్స్ అండ్ కమర్షియల్ నాలెడ్జి కాని.
(3) బయోలాజికల్ సైన్స్, అగ్రికల్చర్ మరియు ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్ కాని, అకౌంట్స్ అండ్ కమర్షియల్ నాలెడ్జి కాని.
(4) వరల్డ్ హిస్టరీ, ఇండియన్ హిస్టరీ, సివిక్స్ మరియు ఫిజికల్ సైన్స్ కాని, [illegible] కాని.
(5) ఇండియన్ హిస్టరీ, సివిక్స్, ఎకనమిక్స్, జాగ్రఫీ మరియు ఫిజికల్ సైన్స్ కాని అగ్రికల్చర్ కాని.
(6) ఎకనమిక్స్, జాగ్రఫీ, అకౌంట్స్, కమర్షియల్ నాలెడ్జి మరియు ఫిజికల్ సైన్స్ కాని, అగ్రికల్చర్ కాని.
బి. ఏ. (ప్యాస్) కోర్సు.
పార్ట్ I ఇంగ్లీషు.
పార్ట్ II సంస్కృతం లేక హిందీ లేక తెలుగు.
పార్ట్ III గ్రూప్ (1) లెక్కలు—స్టాటిస్టిక్స్ లేదా ఆస్ట్రానమీతో.
(iV) హిస్టరీ (మెయిన్) ఎకనమిక్స్ (సబ్సిడియరీ)
(V) ఎకనమిక్స్ (మెయిన్) హిస్టరీ (సబ్సిడియరీ)
(VI)(ఏ) తెలుగు సంస్కృతముతో కాని, తొలి దక్షిణదేశ చరిత్రతో కాని.
(Vi) (బి) ఇంగ్లీషు.
బి. కాం. (ప్యాస్) కోర్సు.
పార్ట్ I ఇంగ్లీషు.
పార్ట్ II హిందీ.
పార్ట్ III (1) కంపల్‌సరీ సబ్జెక్టులు:
కమర్షియల్ ప్రాక్టీస్ అండ్ కరస్పాండెన్స్.
కమర్షియల్ జాగ్రఫీ.
బుక్‌కీపింగు.
మర్కంటైల్ లా.
జనరల్ ఎకనమిక్స్.
థియరీ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ బ్యాంకింగ్ బిజినెస్ ఆర్గనైజేషన్.
పార్ట్ III (2) ఆప్షనల్ సబ్జెక్టులు:
అడ్వాన్సుడు అకౌంటింగ్, కరెన్సీ, ఎక్స్‌ఛేంజ్ ఆడిటింగ్.
బి. ఎస్ సి. (ప్యాస్) కోర్సు.
పార్ట్ I ఇంగ్లీషు.
పార్ట్ II (1) లెక్కలు—స్టాటిస్టిక్స్ లేదా ఆస్ట్రానమీతో (మెయిన్) ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ (సబ్సిడియరీ)
ii ఫిజిక్స్ (మెయిన్)
లెక్కలు, కెమిస్ట్రీ (సబ్సిడియరీ)
జూనియర్ బి. ఏ. బి. యస్‌సి., బి.కాం. తరగతులకు అడ్మిషనులు 13-6-57 గురువారం నుంచి ప్రారంభమగును. ప్రీ యూనివర్సిటీకి అడ్మిషనులు ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితములు ప్రకటింపబడిన తరువాత వెంటనే ప్రారంభమగును.
అడ్మిషనుకు దరఖాస్తు ఫారములు ఫారం 1 కి రు. 1/-చెల్లించి కాలేజి ఆఫీసునుంచి పొందవచ్చును.
ఒక అణా స్టాంపు పంపి ప్రాస్పెక్టస్ కాపీ పొందవచ్చును.
హాస్టల్ వసతి కలదు. అడ్మిషన్ ఫారములు వార్డన్ నుంచి పొందవచ్చును. గుంటూరు నివాసులు కాని దరఖాస్తుదారుల విషయంలో, హాస్టలులో నివసించదలచిన వారికి కాలేజియందు అడ్మిషనుకు ప్రాముఖ్య మివ్వబడును.
ఏ. సుబ్బారావు, ప్రిన్సిపాల్.

"సమష్టి వ్యవసాయ క్షేత్రాలు అవసరం"

ప్రణాళికా సమితికి పాటిల్ ప్రతినిధివర్గం నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 2—ఆర్థిక కారణాలవల్ల నైతేనేమి, సాంఘిక కారణాలవల్ల నైతేనేమి, భారతదేశానికి సహకార వ్యవసాయ క్షేత్రాలు వుండడం ఎంతో అవసరమని నిరుడు జూలై నుంచి సెప్టెంబరు వరకూ చైనాలో పర్యటించిన భారత ప్రతినిధి వర్గం అభిప్రాయపడింది. చైనాలో పర్యటించి సహకార వ్యవసాయ క్షేత్రాల నిర్వహణను పరిశీలించి వచ్చిన యీ ప్రతినిధివర్గం ప్రణాళికా సమితికి సమర్పించిన నివేదిక యిప్పుడు విడుదల చేయబడింది.

"మేలిరకం వ్యవసాయ పద్ధతుల నవలంబించి తీవ్రతరంగా సాగు చేస్తూ ఉత్పత్తిని పెంపొందించేందుకు సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఎంతైనా దోహదం చేస్తాయి. ఇందువల్ల ఉపాధి సౌకర్యాలు విస్తృతమై ఉన్నత జీవన వ్యయ ప్రమాణాలను పొందేందుకు కూడా అవకాశం కలుగుతుంది" అని ఈ నివేదిక పేర్కొన్నది.

50 యేసి గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చేనాలుగేళ్లలోను సుమారు పదివేలసహకారవ్యవసాయ సంఘాలను నెలకొల్పాలని కూడా ఈ ప్రతినిధివర్గం సిఫార్సు చేసింది. ఈ నాలుగేళ్లలోనూ ప్రజలు తగినంతగా అనుభవం సంపాదిస్తారు. కాబట్టి, ఆ తరువాత దేశ వ్యాప్తంగా వీటిని విస్తృతం చేయాలని యీ సంఘం సూచించింది.

ప్రజాస్వామిక సూత్రాలను ఉల్లంఘించకుండా ఉండేందుకు రెండు రక్షణలు ఈ సంఘం సూచించింది. సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పేటప్పుడు రైతులు తమంతట తామే స్వచ్ఛంద భావంతో వీటిలో చేరేటట్లు చూడాలి. అప్పు వారిని అందుకు బలవంతము చేయరాదని యీ సంఘం నొక్కి వక్కాణించింది. ప్రతి మహ సూలూ అయిన అనంతరం వారు ఆ సహకార క్షేత్రాన్ని వదలడానికి వారికి స్వేచ్ఛ వుండాలని కూడా యీ ప్రతినిధివర్గం భావించింది.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ ఆర్. కె. పాటిల్ నాయకుడు.

ఈ సంఘంలో సభ్యులు వీరు:— శ్రీ డి. కె. బారువా, శ్రీ హెచ్. ఎ. త్రిపాఠి, శ్రీ హెచ్. డి. మాలవీయ, శ్రీ బి. జె. పటేల్, శ్రీ ఎఫ్. ఎస్. రాణా, శ్రీ ఎం. పి. భార్గవ.

శ్రీ భార్గవా యీ సంఘానికి కార్యదర్శిగా కూడా పని చేశారు. ఈ ప్రతినిధివర్గ సభ్యులు తమ చైనా పర్యటనానంతరం జపానును కూడా సందర్శించారు.

ఈ ప్రతినిధివర్గంలో సభ్యులైన శ్రీ బి. జె. పటేల్, శ్రీ ఎఫ్. ఎస్. రాణాలు యీ నివేదికకు భిన్నాభిప్రాయాలు ప్రకటించారు.

సహకార వ్యవసాయ క్షేత్రాలను గురించి ఈ ప్రతినిధివర్గంలో యితర సభ్యులు ఏర్పరుచుకొన్న అభిప్రాయాలకు చాలా భేద మున్నదని రైతులు స్వచ్ఛందంగా యీ క్షేత్రాలలో చేరటం లేదని పైగా ఈ సమష్టి వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయడంవల్ల, భూస్వాములను అణచడ మవుతుందని భూ సంస్కరణవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు కంటే, ఈ సమస్యలు మరింత క్లిష్టము కాగలవని వారు తమ భిన్నాభిప్రాయ పత్రంలో తెలియజేశారు.

ఈ ఇద్దరు సభ్యులూ, వ్యక్తపరచిన భిన్నాభిప్రాయాలపై వ్యాఖ్యానిస్తూ యీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఆర్. కె. పాటిల్, ఈ విధంగా వ్రాశారు:—"సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడము మంచిదైనా కావాలి. అది మంచిదై నట్లయితే, దాని నమలు జరపడం ప్రభుత్వం యొక్క విధి. అది చెడ్డదయినట్లయితే దాని నమలు జరపరాదు. ఇది మంచిదైనా చెడ్డదైనా దాని ప్రజలపైన రుద్దడమనే సమస్య ఉద్భవించనే ఉద్భవించదు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఏదైనా ఒక కార్యక్రమం జయప్రదమవాలంటే దానికి ప్రజలు సుముఖంగా ఉండడం ఎంతో అవసరం. ఈ కార్యక్రమానికి ప్రజలిష్టపడరు కాని పక్షంలో దీనిని నిలిపివేయడమే ఉత్తమము. అయితే కొంతకాలము పరీక్షించి చూచి అప్పుడే ఒక నిర్ణయం చేయాలి. అందుకే మప్పుకు పదివేల వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసి ఫలితాలను సమీక్షించాలని మేము నివేదికలో పేర్కొన్నాము.

జీతాలు తీసుకోడానికి హైదరాబాద్ మునిసిపల్ సిబ్బంది నిరాకృతి

హైదరాబాద్, జూన్ 4—రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఆరు రూపాయల చొప్పున అదనపు కరువుభత్యాన్ని మంజూరు చేయనందుకు నిరసనగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన వీధులుఊడ్చే పనివారు నేడు తమ జీతాలను తీసుకోడానికి నిరాకరించారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యవ గల ట్రేడ్ యూనియన్‌కు చెందిన దాదాపు రెండు వందల మంది కార్పొరేషన్ పనివారు ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారివద్దకు రాయబారం వెళ్ళి, అదనపు కరువు భత్యాన్ని వెంటనే చెల్లించేటట్లు చూడాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

కవి సన్మానం

తెల్లదేవరపల్లె, జూన్ 3—తిరువూరు తాలూకా, తెల్లదేవరపల్లె గ్రామంలో సుప్రసిద్ధ నాటక రచయిత, కళారాధకుడు శ్రీ పూటుకూరు సత్యనారాయణరావుగారి గౌరవార్థం జమీందారులును, వదాన్య శిరోమణులును అగు శ్రీ గంగపల్లి వెంకటాచారావుగారి అధ్యక్షతను సన్మానసభ జరుప బడినది.

కవిగారు వారి రచనలలో కొన్ని భాగాలు చదివి వినిపించి సభికులను ముగ్ధులను గావించారు. అధ్యక్షులు కవిగారికి పండిన తాంబూలాలములతో రు. 116లు సమర్పించి గౌరవించారు. ఏతత్సభలో శ్రీ గంగపల్లి లక్ష్మీనరసింహారావుగారు, పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ బుచ్చయ్యారావుగారు, శ్రీ మాకరాజు నారాయణరాజుగారు, శ్రీ కోలాహలం సీతారామరాజుగారు ఏలుపురు పుర ప్రముఖులును పాల్గొన్నారు.

చొట్టాయి గ్రామవాస్తవ్యులును, భూస్వాములును అగు వదాన్యులును శ్రీ రావు వెంకటసీతారామాప్పారావుగారు శ్రీ పూటుకూరు సత్యనారాయణరావు కవిగారికి అర్ధనూటు పటహార్లు [illegible] సన్మానించారు.

నీటి తీరువ లెక్కలకు మరి కొంత వ్యవధి

అవి పూర్తి కాగలవరకు జమాబందీ వాయిదాకు గ్రామోద్యోగులకు హామీ

హైదరాబాద్, జూన్ 4—

అదనపు నీటి తీరువ రేట్ల లెక్కలను తయారు చేయడానికి గ్రామోద్యోగులకు మరి కొంత వ్యవధి నివ్వవలసిందిగా రాష్ట్రంలోని రెవిన్యూ అధికారులకు ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేయగలదని రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎం. ఉన్నితన్‌గారు ఆంధ్ర, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘాల సంయుక్త రాయబారవర్గం వారికి తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులుగా శ్రీఎం. వెంకటస్వామి, శ్రీభోగరాజు రామమోహనరావుగార్లు, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులుగా శ్రీ కె. సోమసుందరరావు, శ్రీ ఎన్. లక్ష్మణరావుగార్లు నేడిక్కడ రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఉన్నితన్‌గారిని కలుసుకొని లెక్కలను (అక్కౌంట్స్) తయారు చేయడంలో ఎదుర్కొంటున్న చిక్కులను గురించి వివరిస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రతి గ్రామానికి నీటి తీరువ రేట్ల లెక్కలను తయారుచేసేవరకు జమాబందీలను వాయిదా వేయవలసిందిగా కలెక్టర్లకు, రెవిన్యూ అధికారులకు సూచనలు చేయబడగలవని శ్రీ ఉన్నితన్ చెప్పారు.

స్టేషనరీ, ఫారాలు మున్నగు వాటిని సప్లయి చేసే విషయమై గ్రామోద్యోగుల రాయబార వర్గంవారు తెలియజేసిన అంశాలపై తగు చర్యలను తీసుకోగలమని శ్రీ ఉన్నితన్ హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

సమావేశానికి సుమారు వందమంది గ్రామోద్యోగియులు హాజరైనారు.

సమావేశం ప్రారంభంలో సంఘ కార్యదర్శి శ్రీ భోగరాజు రామమోహనరావుగారు మాట్లాడుతూ యిలా తెలియజేశారు:

"ప్రభుత్వంవారు తలపెట్టిన శిస్తు తీరువల హెచ్చింపు ఉత్తర్వులు ఏప్రిల్ నెల ఆఖరువరకు తెలియవు. నేటివరకు స్పష్టమైన ఉత్తర్వులు అధికారులవలన గ్రామోద్యోగియులు పొందివుండలేదు. హెచ్చింపులు శాశ్వత మార్పులయినందున బాధ్యత గల అధికారులచే చేయించి గ్రామోద్యోగియులకు అందజేసిన పిమ్మట మిగతా లెక్కలు మార్పుల ప్రకారం తయారుచేసి, జమాబందీలకు హాజరగుటకు, జూన్ నెలనుంచి మే నెలకు జమాబందీ కార్యక్రమం మార్చుట గ్రామాధికార్లకు మరింత కష్టం కలిగించినది. సదరు కార్యక్రమాన్ని రద్దు చెయ్యాలి. జమాబందీలకు హాజరగుటకు తగినంత వ్యవధి యివ్వాలని కలెక్టర్‌ను కోరాము

"రాష్ట్ర సంఘంవారు వివిధ జిల్లాలలోని పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వం వద్దకు రాయబారం వెడలుటకు చేసిన తీర్మానం ప్రకారం మే 2 వ తేదీ లగాయతు 7 వ తేదీవరకు హైదరాబాద్‌లోనుండి రెవిన్యూ కార్యదర్శి, బోర్డు సభ్యులను కలుసుకొని పై వాటి గురించి గ్రామాధికార్ల కష్టనష్టములను తెలిపిన మీదట జులై నెల 15 వ తేదీలోగా జమాబందీలు జరుపుట సాధ్యపడదని అంగీకరిస్తూ గ్రామోద్యోగియుల కోరిక ననుసరించి అధికారులవల్ల శాశ్వత రిజిష్టర్లలో నవరణలుచేయించి వారి కిచ్చి జులై 15 వ తేదీ వరకు వ్యవధి యివ్వవచ్చునని, ఆ ప్రకారం ఉత్తర్వులు జిల్లా కలెక్టర్లకు జారీ చేయబడుచున్నవని రాయబార వర్గానికి తెలియపరచారు. కాని, జిల్లా కలెక్టర్ జమాబందీలు మార్చుచేయుటకు అంగీకరించలేదని చెప్పారు."

తరువాత చింతలపూడి తాలూకా సంఘాధ్యక్షులు, కార్యదర్శి శ్రీ గారపాటి సాంబశివరావుగారు తమ తాలూకా పరిస్థితులను గురించి సభవారికి తెలియజేస్తూ ముచ్చటించారు.

సమావేశంలో దిగువ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది:

"ప్రభుత్వంవారిచే పర్మనెంటుగా హెచ్చింపబడిన శిస్తు తప్సీలు విషయంలో హెచ్చింపుల ప్రకారం లెక్కలు తయారుచేసి జమాబందీలకు హాజరగుటకుగాను ప్రభుత్వంవారు శాశ్వతంగా శిస్తు తీరువల హెచ్చింపబడిన ఉత్తర్వులు యీ తాలూకాలో ఏప్రిల్ నెలాఖరువరకు తెలియజేయనందునను, సదరు ఉత్తర్వుల ననుసరించి మార్పులు బాధ్యతగల అధికారులవలన రిజిష్టరులలో మార్పులుచేయించి గ్రామాధికారులకు యిప్పించిన దరిమిలా వ్యవధి యిప్పించవలెనని కోరిననూ ఆట్లు చేయనందుననూ, గ్రామోద్యోగుల జమాబందీ లెక్కలు తయారుచేయుటకు అవసరమైన ఫారాలు, స్టేషనరీ యింతవరకు ఎవరికీ సప్లయి చేయబడనందునను, అధికారులు ప్రోగ్రాం ప్రకారం జమాబందీలు జరుగవలెననే పట్టుదలతో వ్యవహరించుటవల్లను గ్రామోద్యోగులు కష్టనష్టములకు గురి అవుతూ అసంతృప్తితో నున్నారు.

"పై నుదహరించిన కారణములను ప్రభుత్వాధికారులు వెంటనే పూర్తిచేసి గ్రామోద్యోగులకు యిచ్చిన దరిమిలా రాష్ట్ర సంఘం వారి తీర్మానం ప్రకారం వ్యవధి యిచ్చినచో లెక్కలు తయారుచేయుటకు యీ సభవారు అంగీకరించుచున్నారు. అంతవరకు ఈ తాలూకా జమాబందీలను నిలుపుదల చేయవలసినదిగా జిల్లా కలెక్టర్‌వారిని కోరుతూ తీర్మానించడమైనది."

'గ్రామోద్యోగులు ప్రభుత్వంతో సహకరించాలి'

సంఘ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 4—గ్రామోద్యోగులు తమ "న్యాయమైన" బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రభుత్వంతో సహకరించాలని ఆంధ్రరాష్ట్ర, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘాల అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటస్వామినాయుడు, శ్రీ వై. సంజీవరావుగార్లు నేడొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

క్లిష్టమైన గ్రామోద్యోగుల సమస్యలను రెవిన్యూమంత్రి సానుభూతితో పరిశీలించడానికి శాంతియుత వాతావరణాన్ని కల్గించడానికి అది అవసరమని వారు తెలిపారు.

నిన్న రెవిన్యూమంత్రి కలుసుకున్న గ్రామోద్యోగుల రాయబారవర్గంవారు తక్షణమే తాత్కాలిక సహాయాన్ని మంజూరుచేయనిపక్షంలో గ్రామోద్యోగులలో ప్రస్తుతం ప్రబలివున్న అసంతృప్తిని తొలగించి సహకరించేటట్లు చేయడం సాధ్యంకాదని స్పష్టీకరించినారని వారు ప్రకటించారు.

గ్రామోద్యోగుల జీతనాతాలను హెచ్చించాలని కోరుతూ రెవిన్యూ మంత్రికి సంయుక్తంగా మెమొరాండం సమర్పింపబడిందని, రాయబార వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ పి. చిన్నపురెడ్డి (ఎం. ఎల్. ఏ) గారు గ్రామోద్యోగుల జీతనాతాలను తక్షణమే హెచ్చించవలసిన అవసరాన్ని వివరించినారని వారు ప్రకటనలో తెలియజేశారు.

రాయబారవర్గంవారి విజ్ఞప్తులను రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు సావధానంగా విన్నారని, ఇద్దరు గ్రామోద్యోగుల ప్రతినిధులకు స్థానం వుండగల కమిటీని వెంటనే నియమించగలమని రాయబార వర్గంవారికి మంత్రి శ్రీ వెంకటరావుగారు హామీ ఇచ్చినారని, రాయలసీమ, ఆంధ్ర జిల్లాల గ్రామోద్యోగుల తరఫున చెరొక ప్రతినిధికి కమిటీలో సభ్యత్వం వుంటుందని, ఇద్దరు శాసనసభ్యులు, ఇద్దరు అధికారులు కమిటీలో వుంటారని, రెండు మాసాలలోనే ఆ కమిటీ నివేదికను సమర్పించేటట్లు చూడగలనని కూడా హామీ ఇవ్వబడిందని, వంశపారంపర్యపు హక్కులకు, వేతనాలకు మున్నగు క్లిష్ట సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రయత్నాలు జరగగలవని వారు తెలిపారు.

అన్ని జిల్లాలలోను జులై 15 వ తేదీవరకు జమాబందీని వాయిదా వేయవలసిందిగా కలెక్టర్లకు వెంటనే సూచనలు చేయడానికి మంత్రి శ్రీ వెంకటరావుగారు హామీ ఇచ్చినారని, ఈ సంవత్సరంలో జమాబందీ సందర్భంలో గ్రామోద్యోగులకు డిపార్టుమెంటు శిక్షలు ఏవైనా విధించబడివున్నట్లయితే వాటిని వెంటనే రద్దు చేయవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడగలవని వారు తెలిపారు.

గ్రామోద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారాన్ని సాధించే ఉద్దేశంతో జూన్ 9 వ తేదీన మంత్రివర్గం సమావేశంలో ఈ సమస్యగురించి చర్చ జరగగలదని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు హామీ ఇచ్చినట్టు ప్రకటనలో వారు తెలియజేశారు.

"జమాబందీ నిలుపు చెయ్యాలి"

ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల విజ్ఞప్తి

ఏలూరు, జూన్—1 ఏలూరు తాలూకా జమాబందీలకు, వాటికి సంబంధించిన పనులకు గ్రామోద్యోగులు హాజరు కాకూడదని యిటీవల స్థానిక వెరుకువాడ సత్రంలో శ్రీ దామరాజు కేశవరావుగారి అధ్యక్షత క్రింద జరిగిన ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

పొగాకుపై ఎక్సైజు పన్ను భారం

తగ్గించాలని అభ్యర్థన

రాజమహేంద్రవరం, జూన్ 3—ఉభయ గోదావరి జిల్లాల పొగాకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ కరుటూరి సుబ్బారావుగారు ఇలా తెలియచేస్తున్నారు:

"పొగాకుపై కేంద్ర ప్రభుత్వం విధించే ఎక్సయిజు పన్ను చాలా అధికంగావున్నది. పూర్వం ఈ డ్యూటీ పౌనుకు ఆరు అణాలు చొప్పున విధించబడినది. తత్ఫలితంగా కోట్ల కొలది ఆదాయం ప్రభుత్వానికి లభిస్తున్నది. అయినప్పటికీ ఈ సంవత్సరం మరల పౌనుకు 2 అణాలు హెచ్చించడంవల్ల రైతులపై భారం హెచ్చింది. అసలే పొగాకు ధరలు పడిపోయి మార్కెట్ మందంగా వుండగా ఈ అదనపు పన్ను భారం రైతును మరింత కుంగదీసేటట్లున్నది. కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి ముఖ్యంగా లంక పొగాకుపై హెచ్చించిన డ్యూటీని తగ్గించాలని కోరుతున్నాను."

ఇరిగేషన్ మంత్రి

హైదరాబాద్, జూన్ 4—ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు జూన్ 8 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టును సందర్శిస్తారు. దేవరకద్రలో జాతీయవికాస కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తారు. ఆయన తిరిగి అదేరోజున హైదరాబాద్ వస్తారు.

తెలంగాణాలో పరిశ్రమలు

ప్రభుత్వం పెట్టుబడివున్న వాటి పరిశీలనలు

హైదరాబాద్, జూన్ 2—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తన పెట్టుబడులు వున్న పరిశ్రమలను "తాత్కాలిక ప్రాతిపదికపై" విడివిడిగా అవి పనిచేస్తున్న పద్ధతిని పరిశీలించాలని, ఇలా చేయడంలో కానవచ్చే లోపాలను నివారింపజేయాలని ఉద్దేశిస్తున్నది. ఇలా చేసినప్పుడు పెట్టుబడికి తగినంత హెచ్చు ప్రతిఫలం రాగలదని భావిస్తున్నదట.

రాష్ట్రంలోగాని, యితరచోట్ల గాని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 9.22 లక్షల రూపాయలను 56 కంపెనీలలో పెట్టుబడిగా పెట్టింది. అందులో 35 కంపెనీలు తెలంగాణాలోవున్నాయి.

ఇతర రాష్ట్రాలలో విలీనమైన హైదరాబాద్ ప్రాంతాలలోని కొన్ని కంపెనీలలో కొంత పెట్టుబడి వుంది. ఆ కంపెనీలలో డైరెక్టర్లుగా తమ వారిని నియమించమని ఆయా రాష్ట్రాలను కోరారు. పోతే వీరికి సంబంధించిన ఆస్తులు—అప్పులు పంపిణీ సూత్రాలనుగురించి బొంబాయి, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య యింకా సమాలోచనలు జరుగుతున్నాయి.

ఆగ్నేయరైల్వే-టెండర్లు

దిగువ సామగ్రి సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కలకత్తా-23, గార్డెన్‌రీచ్, ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజరుగారిచే కోరబడుతున్నవి.

టెండరు నం. **Con/Gm/20/66-Cs/B-50** ఆఫీసర్ల పుష్ ట్రాలీ బి. జి. కంప్లీట్ సప్లయిచేయుట-ధరావతు సొమ్ము రు. 1000/-

టెండర్లు 27-6-57 మ. 12 గంటలకు తెరవబడును.

టెండరు ఫారములు బయటి పూళ్ల వరముల విషయంలో కాపీ 1 కి రు. 5 (ఈ సొమ్ము వాపసు చేయబడదు) మనిఆర్డరు ద్వారా పంపి, కలకత్తా-23, గార్డెన్‌రీచ్, స్టోర్స్(కన్‌స్ట్రక్షన్ సెక్షన్) కంట్రోలర్ నుండి పొందవచ్చును. లోకల్ ఫరముల విషయములో సదరు సొమ్ము గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రసీదు చూపించిన మీదట పై స్టోర్స్ కంట్రోలర్ నుండి టెండరు ఫారములు పొందవచ్చును.

పైన తెలిపిన మాదిరి ధరావతు సొమ్ము గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే, చీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రసీదును టెండర్లతో జతపరచి పంపవలెను. లేని యెడల టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలర్ వద్ద యిదివరకే రు. 1,000 పర్మనెంట్ డిపాజిట్ చేసిన అప్రూవుడు కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు, సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ టెండరుతో జతపరచి పంపవలెను.

జనరల్ మేనేజర్.

ఆగ్నేయ రైల్వే టెండర్లు

దిగువసామగ్రి సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కలకత్తా-23, గార్డెన్‌రీచ్, జనరల్ మేనేజరుగారిచే కోరబడుతున్నవి.

టెండరు నం. **CON/GM/19/WP / CE/ P&MI/58/Gb**1-1,20,000 గాల్వనైజ్డు హుక్ బోల్టులు, నట్లు, వాషర్లతో కలకత్తా-23, గార్డెన్ రీచ్, ఎస్. ఇ. రైల్వే, స్టోర్స్ కంట్రోలరు ఆఫీసులోనివున్న స్పెక్ ప్రకారం- సప్లయి చేయుట.

ధరావతు సొమ్ము రు. 1,000

టెండర్లు 27—6—57 మ. 12 గంటలకు తెరవబడును.

టెండరు ఫారములు బయటి పూళ్ల వరముల విషయంలో కాపీ 1 కి రూ. 5—(ఈ సొమ్ము వాపసు చేయబడదు) మనిఆర్డరు ద్వారా పంపి, కలకత్తా—23, గార్డెన్ రీచ్, స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) కంట్రోలరు నుండి పొందవచ్చును. లోకల్ ఫరముల విషయములో సదరు సొమ్ము గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే, చీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రశీదు చూపించిన మీదట పై స్టోర్స్ కంట్రోలరు నుండి టెండరు ఫారములు పొందవచ్చును.

పైన తెలిపిన మాదిరి ధరావతు సొమ్ము గార్డెన్ రీచ్, ఎస్. ఇ. రైల్వే, చీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రశీదును టెండర్లతో జతపరచి పంపవలెను. లేనియెడల టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000 పర్మనెంట్ డిపాజిట్ చేసిన అప్రూవుడు కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు, సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ టెండరుతో జతపరచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

స్టైయర్ డీసెల్ ట్రాక్టర్సు



"స్టైయర్" 30 హెచ్. పి. ట్రాక్టరు. మోడలు 180 ఎ
1. స్పెషల్ స్లో స్పీడ్ గేరు అమర్చి వచ్చివున్నవి.
2. ఆయిల్ ఖర్చు గంటకు 55 గాలను డీసెల్ ఆయిల్ కాలును.
3. లాగుడు శక్తి 7/8 టన్నుల బరువు మామూలు రోడ్లపైన లాగగలిగినది.
4. దృఢత్వంలో 4,400 పౌనులు బరువు కలిగివున్నది. (అందుచేత కుప్పలు నూర్చుటకు మంచి అవకాశము కలిగివున్నది).
5. వేగము 17/18 మైళ్ల గంటకు పోగలిగినది. అందుచేత

30 హెచ్. పి. శక్తిగల ట్రాక్టరులలో "స్టైయర్" ట్రాక్టరుతో సమానమైన ట్రాక్టరు మరి ఒకటి లేదు
హైడ్రాలిక్‌తో పనిచేసే తగిన పనిముట్లు:
నాగళ్లు, పాపటములు, కల్టివేటర్లు, రొటెవేటర్లు వగైరాలు
మా వద్ద ఎల్లప్పుడు దొరకును.
సచిత్రమైన కరపత్రాలకు వ్రాయండి.
ఇండియాకు సోల్ ఏజంట్లు:
జెయమ్స్ ఇంజనీరింగ్ కంపెనీ
26, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు
(బ్రాంచీలు: బెంగుళూరు - కోయంబత్తూరు — సికింద్రాబాద్.
ఆంధ్ర స్టేటుకు (సర్కార్ జిల్లాలు) ఏజంట్లు:
అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ (ఆంధ్ర)
తాడేపల్లిగూడెం.

ఆంధ్ర ప్రదేశ్ అంతటా అతివిజయవంతముగ ప్రదర్శింపబడు చున్న
మాడరన్ థియేటర్స్ వారి
వీరకంకణం
(తెలుగు)
నేడే చూడండి
పూర్ణా రిలీజ్.

చెడ్డ ఉబ్బసం రొమ్ముపడిశెం, కఫం మీరు నిద్రపోతూ ఉండగా కరిగిస్తుంది
ఉబ్బసము రొమ్ము పడిశెము, జలుబులలో బాధపడే వేలాది మెండాకో (Mendaco) సేవించడంవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోశ చిక్కబట్టడం, నిదురను కాని ఉండడం మున్నగువాటి నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా ఉపరితిత్తులలోనికి, అక్కడి నుంచి శ్వాసనాళాల ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరచి, తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. పసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకో (Mendaco) తెప్పుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడగలదన్న హామీ వుంది.

నూర్జహాన్ సెంటు
5 రిజిష్టరుచేసిన [illegible] అన్నిచోట్ల దొరకును.
దేవరపల్లి సత్యనారాయణరావు & కొ.

Rs 750/- PER MONTH
139 ఆపెసిన్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వునకము రు. 300 మండి రు. 400 మించని పెట్టుబడి. నెలకు రు. 750 గాని అంతకు మించిగాని సంపాదించండి.
వెల రు. 5/50. వివరాలకు:
NEO-LITE PUBLISHER
Dalhousie-(Pb)

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సులకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
* హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన సదుపాయము కలదు.
టెలిఫోన్: 84170

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును
గ్రైపు వాటర్
(గ్రైప్ మిక్చర్)

టు సనా లో నా రి [illegible]

ఆంధ్ర విద్యార్థులకు పరిచితమైన

శ్రీ దుర్గా ట్యుటోరియల్ కాలేజి

(స్థాపితం: 1938)

ప్రకాశంరోడ్డు :: విజయవాడ-2.

2-6-1957 న పునఃప్రారంభం

ఆంధ్ర ఇంటరు, ఆంధ్ర మెట్రిక్, బెనారెస్ మెట్రిక్, ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు తర్ఫీదు ఇవ్వబడును.

వివరములకు 25 N. P. పంపండి.

నందివాడ మధుసూదనరావు, బి.ఏ., ప్రిన్సిపాలు.

భారతి

ట్యుటోరియల్ కాలేజి,

కందుకూరు.

ఇంటర్, ప్రీ యూనివర్సిటీ, యస్. యస్. యల్. సి., మెట్రిక్, ప్రీ మెట్రిక్ క్లాసులకు 15 మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే 6-6-57 తేదీ నుండి శిక్షణ యివ్వబడును. మంచి హాస్టలు, వసతులు గలవు.

వివరములకు:

బి. రామయ్య, బి.ఏ., (Litt) ప్రిన్సిపాల్

"క్షణికావేశ సంతోషాలే సంగీత ప్రయోజనం కాదు"

ఆత్మానుభూతికి అదొక సాధనమని మైసూరు గవర్నర్ ఉద్బోధ

శాస్త్రీయ సంగీతం విలువలను కాపాడాలని శ్రీ పి. వి. రాజమన్నార్‌గారి అభిభాషణ

బెంగుళూరు, జూన్ 4—

స్థానిక సంగీత కళాశాల స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించిన మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్ సంగీతాన్ని యథాలాపంగా చులకనగా చూడడం తగదని హెచ్చరిక చేస్తూ, భగవత్సన్నిధాన సాధనకు సంగీత మొక మార్గమని తను విశ్వసిస్తున్నానని అన్నారు.

"సంగీతానుభూతి బ్రహ్మానందస బ్రహ్మచారి అనే ఉన్నతభావం మనకు వుండేపక్షంలో మనం సంగీతాన్ని భక్తి ప్రపత్తులతో సాధన చేయాలి. క్షణికమైన సంతోషంతో సంతృప్తిపడే వినోదప్రియులు సంగీతాన్ని బ్రహ్మానందంగా అనుభవించలేరని మనం గ్రహించాలి. నేను సంగీతాన్ని భగవత్సన్నిధానసాధనకు ఒక మార్గంగా విశ్వసిస్తున్నాను" అని గవర్నర్ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"సంగీతం లలిత కళలలో లలితాతిలలితమైనది: జీవితాన్ని పరిపుష్టం చేయడంలో పుత్తమమైన సాధనం.

"సరస్వతీదేవి తన ఉపాసకులనుంచి తీవ్రమైన క్రమశిక్షణ కోరుతుంది. ఈ క్రమశిక్షణకు బహుకాలం కట్టుబడిన తర్వాతనే ఆమె అనుగ్రహం పొంది, సంగీత సాగరంలో స్వేచ్ఛగా సంచరించగలనని భావిస్తాడు. మనకు ఏ విషయమైనా ముణ్ణుంగా తెలిసినప్పుడే దానిని స్వేచ్ఛగా వినియోగించుకోగలుగుతాము. మనకు ఒక స్వరసంచారం కచ్చితంగా తెలిస్తేనే గమకాలనో, మధ్యస్థాయికో, ఉచ్చస్థాయికో ధైర్యంగా వెళ్ళవచ్చు. మన మొక రాగంలో తాదాత్మ్యం పొంది సంచరిస్తున్నప్పుడు, అది ఎక్కడికి వెడితే అక్కడికి వెళ్ళినప్పుడు, ఆ రాగం లోతు పాతులు తెలుసుకోగలుగుతాము; అలాటి సాధనలో సిద్ధి పొందిన తర్వాత మనం దానిని అనుసరించడానికి మారు, మన చెప్పుచేతులలో వుండేట్టు దానిని పెట్టుకోగలం. అప్పుడు సంగీత మన్నది సంప్రదాయ మాత్రంగానో, శాస్త్ర మాత్రంగానో, కళా మాత్రంగానో వుండడం జరుగదు. అప్పుడు మనం ఇదివరకెవరూ చూరని సాగరాలు చొచ్చి, మధించి నూతన విషయాలు గ్రహిస్తామన్నమాట. అ దొక అపూర్వ సాహసం. అప్పుడు సంగీత మొక నిగూఢ మైచి తిని పొంది, మనం రాగసుధారసంలో తేలాడేవారంగాక మనమే ఆ రాగసుధారసంగా, స్వయం వ్యక్తంగా తాదాత్మ్యం..."

అంతకు ముందు మైసూరు ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బి. ఎం. కృష్ణ సభికులకు స్వాగతం చెబుతూ, 1956 లో సంగీత పరీక్షలకు—జూనియర్ గ్రేడుకు 720 మంది, సీనియర్ గ్రేడుకు 207 మంది, ప్రొఫిషియన్సీ గ్రేడుకు 53 మంది — వెళ్ళారని, జూనియర్ గ్రేడు పరీక్షలో 34 మంది ఫస్ట్ క్లాస్‌లోను, 103 మంది సెకండ్ క్లాస్‌లోను, 341 మంది థర్డ్ క్లాస్‌లోను ఉత్తీర్ణులయారని సీనియర్ గ్రేడులో 10 మంది ఫస్ట్ క్లాసులోను, 35 మంది సెకండ్ క్లాస్‌లోను 87 మంది థర్డ్ క్లాస్‌లోను, ప్రొఫిషియన్సీ పరీక్షలో ఇద్దరు సెకండ్ క్లాస్‌లోను, 15 మంది థర్డ్ క్లాస్‌లోను ఉత్తీర్ణులయ్యారని అన్నారు.

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ.)

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2 ప్రారంభం: 15-6-57	అమరావతి రోడ్డు, గుంటూరు ప్రారంభం: 10-6-57

ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి. గాని, **Matric** గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టు ద్వారాగాని (ప్రాక్టికల్స్‌తోసహా) చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులో గాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో వున్నారు. 1958 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టస్‌కు రు. 1/-మని యార్డరు పై చిరునామాలలో దేనికైన పంపవచ్చును.

తాతినేని సూర్యనారాయణరావు, **C. E., A' M. I. E.,** ప్రిన్సిపాల్.

ది సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్

మచిలీపట్నం.

ఆంధ్ర గవర్నమెంటు సివిల్ ఇంజనీయరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు గొప్ప విద్యార్హతలుగల అనుభవశాలులైన ఇంజనీయర్లు, లెక్చరర్లు యాజమాన్యమున శిక్ష మైన కోర్సు 12—6—57 నుండి ప్రారంభము. డ్రాఫ్ట్స్‌మన్, ఓవర్సీయరు మొదలైన ఉద్యోగములు తప్పక లభించగలవు. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి., ఎలిజిబిలిటి. ప్రాస్పెక్టస్ను, అప్లికేషన్ ఫారం రు. 1/- ఎం. ఓ. ద్వారా ప్రిన్సిపాల్‌కు పంపి తెప్పించుకొనగలరు.

ఎస్. టి. జ్ఞాన ప్రకాశం, [illegible]

రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీయర్, ప్రిన్సిపాల్.

ఫోన్: 317 గ్రామ్స్: ట్యుటోరియల్

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి,

పి. బి. 89, రైలుపేట, గుంటూరు-1.

తరగతులు: బి. ఏ; బి. ఎస్. సి; బి. కాం; ఇంటర్‌మీడియట్; మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి.

ప్రారంభము: **జూన్ 7.**

లేబొరేటరీ, హాస్టలు వసతులు కలవు. వివరములకు 12 నయాపైసల బిళ్ళలు పంపవలెను.

చతుర్వేదుల మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్.

శ్రీ రామా రూరల్ కాలేజి, చిలుమూరు.

(వయా) కొల్లూరు – గుంటూరు జిల్లా.

స్థాపితము: **1949** పునఃప్రారంభము: **15-5-57**

ఆంధ్ర మెట్రిక్యులేషన్, ఎస్. ఎస్. ఎల్. సి, ప్రీ మెట్రిక్, జూనియర్, సబ్ జూనియర్ తరగతులకు శిక్షణ యియ్యబడును. లేబరేటరీ, హాస్టలు వసతులు గలవు.

ఆంధ్ర మెట్రిక్యులేషన్ లోగడఫలితం:—1950 50%, 1951 54%, 1952 44%, 1953 43%, 1954 33%, 1955 51%, 1956 38%, 1957 (4 సెకండు క్లాసులతో) 47% ఎస్. ఎస్. ఎల్. సి. 1956 (అక్టోబరు) 70%

ప్రిన్సిపాలు. మేనేజరు:

నడకుదురు కామేశ్వర శర్మ, **M. A. L. T.** కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి.

సబ్బుల ధరలు

ముడిసరకుల ధరలు పెరుగుటవల్లను, ఇతర ఖర్చులు హెచ్చినందువల్లను, మా సబ్బులలో కొన్నింటి చిల్లర ధరలను మేము హెచ్చింపవలసి వచ్చినది. దిగువ నుదహరించబడిన క్రొత్త ధరలు **1957 మే, 27 వ తేదీ నుంచి అమలులోకివచ్చును:**

	పాత ధర*	క్రొత్త ధర*
సన్‌లైట్ పెద్ద సైజు	34 నయా పైసలు (0-5-6)	36 నయా పైసలు (0-5-9)
లైఫ్‌బాయ్ పెద్ద సైజు	37 నయా పైసలు (0-6-0)	39 నయా పైసలు (0-6-3)
లక్స్ టాయిలెట్ సబ్బు చిన్న సైజు	12 నయా పైసలు (0-2-0)	14 నయా పైసలు (0-2-3)
రెక్సోనా సబ్బు చిన్న సైజు	12 నయా పైసలు (0-2-0)	14 నయా పైసలు (0-2-3)
వీట	రు. 1-19 నయా పైసలు (రు. 1-3-0)	రు. 1-20 నయా పైసలు (రు. 1-3-3)

* స్థానిక పన్నులు అదనము

మా ఇతర సబ్బుల ధరలలో మార్పులేదు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

x38TL

గ్రామదానాలు ఇప్పటికి 2,512

కటక్, జూన్ 3—భూదానోద్యమంలో దానం పొందిన గ్రామాలు దేశం మొత్తంమీద యింతవరకు 2512 అని భూదాన వర్గాలవారు తెలిపారు. వీటిలో హెచ్చు సంఖ్య ఒరిస్సాది—1,792 గ్రామాలు దానం చేసింది. రెండవస్థానం బొంబాయి ది.—223. మూడవ స్థానంలో తమిళనాడుది.—219. ఒరిస్సాలో ఒక్కకోరాపుట్టు జిల్లా మాత్రమే 2,03,000 యకరాలు, 1,400 గ్రామాలు దానం చేసింది.

అనంతపురం జిల్లా బోర్డు ఉపాధ్యాయుల గగ్గోలు

మూడు మాసాలుగా జీతా లివ్వనందున

అనంతపురం, జూన్ 4—అనంతపురం జిల్లా బోర్డు యాజమాన్యం కింద పనిచేస్తున్న రెండు వేలమంది ప్రాథమికోపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాలివ్వలేదు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు యివ్వలేదు.

వేళకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గ్రాంట్లు యివ్వక పోవడమే ఈ విలంబనకు కారణమట.

ప్రభుత్వం గ్రాంట్లు యిచ్చేలోగా తాత్కాలికపు అలవెన్సు అయినా యిచ్చి తమ్ము పస్తుల నుంచి కాపాడవలసిందిగా ఉపాధ్యాయులు మేనేజిమెంట్లను దీనంగా వేడుకొంటున్నారు.

జీతా లివ్వడంలో మరికొంత ఆలస్యం జరిగే పక్షంలో ఉపాధ్యాయులు మేనేజిమెంట్ల వద్దకు ఆకలి యాత్రలు కూడా జరుపగలరని భావింపబడుతున్నది.

విచారించగా ప్రభుత్వంనుంచి జిల్లాబోర్డుకు దిగువ పేర్కొన్న గ్రాంటు మొత్తాలు అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ—అందలేదని స్తున్నది.

(1) ఎలిమెంటరీ స్కూలు టీచర్లకు కరువు భత్యం రు 2,30,000—లు, 1956—57 సంవత్సరం బోర్డు ఎలిమెంటరీ అక్కౌంటులో లోటు తాలూకు రు 2,30,000 లు.

(2) జనరల్ అక్కౌంటు కింద ప్రభుత్వం ఉపాధ్యాయుల కరువు భత్యం కింద మూడేళ్ళకు యివ్వవలసిన రు 2,00,000—లు.

(3) పరికరాలు వగైరాలకు గ్రాంటు, ఇతర గ్రాంటులు కాక— ట్రాన్స్‌ఫర్ చెయ్యబడిన ఆస్తులపై డ్యూటీ రు 1,82,000—లు.

ఇవి యిలా వుండగా నూరు రూపాయలలోపు జీతాల వారికి ప్రభుత్వం ఆరు రూపాయలు అదనంగా కరువు భత్యం యివ్వవలసి వున్నది. ఈ కరువు భత్యం బోర్డు వారికి ఇచ్చే పక్షంలో ఏటా రు 2,50,000/—లు ఆదనంగా ఖర్చు అవుతుంది.

మామూలు జీతాలే యివ్వలేకుండా వున్న పరిస్థితిలో ఈ కొత్త భారం మోయడం ఎలాగని మేనేజిమెంటు వారు తల్లడిల్లి పోతున్నారు.

ప్రభుత్వం వెంటనే సహాయం చెయ్యకపోతే బోర్డు పరిపాలనకు తీవ్రమైన చిక్కులు సంభవించగలవని బోర్డు ప్రతినిధి ఒకరు చెబుతున్నారు.

"శాస్త్రీయ సంగీతం సరళం చేయడం సాధ్యం కాని పని"

శ్రీ రాజమన్నార్ హెచ్చరిక

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు ప్రసంగిస్తూ శాస్త్రీయ సంగీతాన్ని ప్రజా సామాన్యం నేర్చుకొనడానికి అనువుగా సరళం చేయాలనుకుని మార్పులు చేయడం ఉచితం కాకపోవడమే కాక ప్రమాదకరమనికూడా హెచ్చరించారు.

తేలిక సంగీతంలో గీతాలు రచించే వారికి శాస్త్రీయ సంగీతపు ప్రధాన జ్ఞానం అవసరమని తన దృఢాభిప్రాయమని, అలాటి జ్ఞానం లేకపోతే భారతీయ సంగీతం క్రమంగా తన వైయక్తిక కళా విశేషాలను కోల్పోతుందని ఆయన అన్నారు.

ఆధునిక గేయ రచయితలు పైపై మెరుగులు ప్రదర్శించే రెండవరకం విదేశీ బాణీలను అనుకరించడమో, అనుసరించడమో మానివేసి భావావేశోన్నతికి మన జానపద సంగీతాన్ని ఆశ్రయించవచ్చునని, ఇది కేవలం శాస్త్ర రీత్యా చేసే సూచన కాదని, రవీంద్ర కవీంద్రు డే దీనికి తార్కాణమని, రవీంద్ర కవీంద్రుని ప్రసిద్ధ గీతాలన్నిటికి వంగ జానపద సంగీతమే మూల కందమని శ్రీ రాజమన్నార్‌గారు అన్నారు.

"జానపద సంగీతం శాస్త్రీయ సంగీతం కన్నా చాల భిన్నమని భావించడం పొరపాటు. రెండింటి మూలబంధం ఒక్కటే. శాస్త్రీయ సంగీతం జానపద సంగీతం నుంచే ఆవిర్భవించడం కూడా సంభవమే.

"ప్రజాసామాన్యానికి శాస్త్రీయసంగీతం పట్ల అభిరుచి కల్పించాలనే దృష్టితో దానిని సరళం చేయడం అనవసరమూ, సాధ్యమూ కాని పని" అని ఆయన స్పష్టపరిచారు.

పి. ఎస్. పి. నుంచి శ్రీ జయప్రకాశ్ రాజీనామా చేస్తారా?

విజయవాడ, జూన్ 3—సుమారు రెండు మాసాలలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రజా సోషలిస్టు పార్టీకి రాజీనామా చెయ్యడం సంభవమని ఆయనతో కలిసి ఆంధ్రలో పర్యటిస్తున్న వర్గాల వలన తెలుస్తున్నది.

భూదానోద్యమ నాయకులవల్ల తెలుస్తున్నది.

జులై నెలలో జరగనున్న పార్టీ మహా సభలో ఆయన రాజీనామా చేస్తారని వారు భావిస్తున్నారు.

గ్రామదానలక్ష్యం సురించి వచ్చే సంవత్సరమంతా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బీహార్‌లో పర్యటిస్తారు.

దేశీయ వైద్యంలో పరిశోధనలు

కేంద్రంచే ఈ సంవత్సరానికి 4½ లక్షల గ్రాంటు

న్యూఢిల్లీ, జూన్ 4—దేశీయ వైద్యంలో పరిశోధనలు జరిపే సంస్థల సహాయార్థం 1957–58 కి 4,50,000 రూపాయల గ్రాంటును భారత ప్రభుత్వం మంజూరు చేసినట్టు అధికారరీత్యా నేడు ప్రకటించబడింది.

ఈ గ్రాంటు పొందే ఆయుర్వేద పరిశోధన, పోస్టు గ్రాజువేట్ సంస్థలివి: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చి ఇన్ ఇండిజీనియస్ సిస్టం ఆఫ్ మెడిసిన్, జామ్‌నగర్ రెండులక్షలు. పోస్టు గ్రాజుయేట్ ట్రెయినింగ్ సెంటర్, జామ్‌నగర్ అక్క డి గవర్నమెంట్ ఆయుర్వేదిక్ కాలేజి, తిరువేంద్రం—30 వేలు ఆయుర్వేదిక్ కాలేజి హిందూ విశ్వవిద్యాలయం, బెనారెస్—10వేలు. డి. ఎస్. హోమియోపతిక్ కాలేజి అండ్ ఆస్పిటల్. కలకత్తా—10 వేలు ఆయుర్వేదిక్, యునానీ టిబియా కాలేజి, ఢిల్లీ—లక్ష.

సలహాసంఘం పునర్నిర్మాణం

భారత ప్రభుత్వం ఆయుర్వేదయూనానీ, హోమియోపతి వైద్య విధానాల సలహాసంఘాలను పునర్నిర్మాణం చేసినట్టు నేడు ప్రకటించింది.

ఆయుర్వేద సలహా సంఘానికి ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ కార్యదర్శి చెయిర్మన్. ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ ప్రతినిధి, ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి కాప్టెన్ జి. శ్రీనివాసమూర్తి మున్నగువారు.

యూనానీ సలహా సంఘంలో హైదరాబాదులోని హకీం మొయినుద్దీన్ ఝూఘ్‌రిక్ ఉస్మానియా టిబ్బియా కాలేజీ ప్రిన్సిపాల్‌నకు సభ్యత్వం యివ్వబడింది.

హోమియోపతి సలహా సంఘంలో డాక్టర్ కె.ఎం. గురురాజు (గుడివాడ) గారికి స్థానమివ్వబడింది.

స్కూల్ ఫైనల్ ఫలితాలు

(4 వ పేజీ తరువాయి)

74 to 76 79 89 93 to 95 98 702 06
to 08 11 17 to 22 25 26 33 35 39
41 44 46 55 76 84 95 822 29 31 32
34 to 38 39. 52 54 56 to 58 60 63
69 to 71 72 79 82 83 85 to 89 92
to 95 97 98 905 06 07 10 16 17 19
23 41 48 50 53 55 61 80 88 98 99.
36000 09 10 16 to 18-20 25 26 28
to 32 34 36 38 to 40 42 to 44 45
51 63 71 75 86 92 99 101 31 37 to
41 43 to 46 48 to 50 53 57 to 61
66 68 70 72 73 75 to 78 83 87 89 to
91 93 95 99 203 07 11 19 22 23 27
36 42 49 59 66 69 91 94 to 96 317
22 29 30 32 34 36 38 40 48 54 55 58
61 65 70 75 76 88 92 97 98 400 03
06 11 12 18 19 30 31 46 47 55 to
59 62 63 66 72 73 79 to 81 86 88
89 92 93 95 97 501 02 07 32 37 39
50 51 60 64 to 67 70 76 77
601 03 13 19 20 23 25 26 28 29 36
41 46 to 48 51 52 56 57 59 to 61 63
65 68 70 73 77 78 81 83 88 92 94
99 701 04 08 13 14 17-19 23 27
33 to 38 40 41 42 48 50 51 53 56 to
60 63 73 75 76 78 80 82 90 to 93
94 800 02 06 07 10 12 13 24 25-A
26 28 31 to 35 38 39 41 to 43 45
46 58 60 62 64 66 67 79 86 90 94
900.

ANANTAPUR

36902 to 08 11 13 to 17 19 21 22
25 28 29 31 to 34 38 39 41 43 45 to
48 51 52 54 to 58 61 to 64 66 72 74 79
83 91 95.
37003 17 20 22 23 25 26 28 30 31
39 41 42 49 57 63 66 67 69 74 to 79
81 82 88 92 104 05 07 08 24 to 26 31
36 38 40 42 45 54 to 56 57 60 62 to
64 73 74 76 77 79 80 82 to 86 95
96 207 13 17 18 20 22 23 25 27 31
34 39 42 51 55 56 61 63 65 67 70 71
78 79 83 to 85 87 to 90 97 93 300 01
04 05 10 14 16 17 19 22 to 26 23 30
38 39 40 42 43 46 49 51 to 53 66 68
70 79 80 83 84 86 88 92 98 404 11 to
14 17 18 20 to 22 25 27 29 30 40 42
43 45 48 51 53 61 67 71 72 94 90 92
96 500 02 04 05 09 11 12 19 21 27 28
31 33 36 37 40 42 43 51 56 to 58 60
64 65 67 84 93 98 601 03 04 05 07
09 10 13 15 to 17 19 20 23 24 26 27
30 to 34 37 to 45 47 to 49 51 to 57
60 63 64 66 to 70 72 74 78 79 82 85
to 87 91 to 93 95 98 99 713 15 20 to
22 25 28 32 37 40 44 47 55 73 to 76
80 to 82 89 92 95 98 803 06 08 10 13
14 16 18 21 31 36 43 52 53 56 60 67
70 to 76 78 79 81 83 to 86 82 91 97
98 901 10 03 06 07 10 12 14 15 17
19 to 21 25 29 30 34 38 43 44 47 48
50 51 53 59 to 61 65 75 82 85 95.
38003 07 08 11 12 14 16 17 24 27
33 36 40 44 47 49 51 52 55 56 58 59
73 75 77 78 80 82 to 84 86 87 94 to
98 100 05 09 11 13 14 23 24 28 29
30 to 42 46 49 53 59 62 to 64
67 70 to 72 77 80 83 84 89 95 99 200
02 03 05 06 08 10 1119 20 22 27 28
30 32 33 34 35 40 42 14 45 49 53 54
56 to 58 63 67 70 to 73 75 76 78 85
90 303 06 08 10 13 14 22 31 33 38
43 46 47 49 56 58 59 61 65 66 70 73
to 75 88 89 91 93 97 400 02 04 06 07
09 to 11 13 to 15 20 22 27 to 29 32
34 36 to 38 40 46 49 51 56 to 59 65
66 68 69 72 73 76 to 79 81 82 85 to 83
90 to 92 96 98 to 501 05 08 21 to 23
26 28 31 33 34 36 to 39 43 46 49
52 65 72 77 78 89 94 96 to 98 601 06
09 11 12 17 20 21 24 33 39 42 43 45
47 49 51 52 54 55 56 61 64 69 71 74
75 79 81 82 85 86 702 03 05 07 08
10 11 13 to 21 24 26 30 39 42 10 44
47 53 55 57 59 to 61 67 to 72 82 87
98 806 14 18 31 34 39 40 42 44 48
49 51 52 55 56 61 63 68 70 72 73 76
77 81 86 88 91 96 99 902 to 06 13
15 19 23 27 30 32 34 35 37 33 40 42
43 45 53 57 63 64 68 70 77 81 82
86 89 91 92 99
39001 02 05 06 08 11 14 16 20 26
28 38 44 66 68.

CUDDAPAH

39081 91 92 108 09 12 14 to 19 25
27 28 32 35 40 41 45 47 49 55 57 59
61 67 to 69 70 87 91 93 95 200 01
03 to 07 09 12 14 17 27 30 37 to 40
43 45 50 51 55 56 60 to 62 64 68
to 70 74 75 82 83 85 86 96 302 03 06
07 09 11 12 14 16 25 28 29 31 36 41
44 48 56 60 65 70 72 74 to 76 80 81
84 to 87 90 92 96 97 406 12 13 15
18 to 20 23 26 29 31 35 37 38 43 50 53
56 61 62 65 67 to 69 71 73 76 78 85
86 88 92 94 97 to 99 528 30 39 44
47 62 to 66 69 71 74 601 07 30 35 38
44 to 46 49 54 to 56 63 64 66 67 77
85 to 87 94 97 701 02 05 06 18 26
27 43 63 64 70 72 75 78 84 93 99 802
14 16 18 20 to 24 34 37 38 47 51 53
55 60 65 67 76 85 86 89 91 94 97 901
02 12 to 14 20 28 29 32 35 37 46 50
53 59 60 65 71 85 92.
40000 19 23 29 30 32 35 to 37 39 to
43 46 to 48 51 64 67 72 to 78 81 83
86 to 94 99 102 to 114 28 to 30 33
35 39 40 42 to 45 49 52 56 59 60 63
166 to 71 73 to 75 78 79 81 84 85 87 to
92 94 96 231 32 34 39 to 43 45 46
52 to 57 62 69 75 82 87 to 92 94 95
97 to 99 303 to 09 11 12 14 to 17
20 21 23 to 26 29 to 34 36 38 to 40
42 to 46 50 to 52 56 57 59 62 to 64
67 72 73 78 80 81 83 86 87 89 to 400
01 05 08 to 16 19 20 22 to 24 26 to
29 31 to 34 36 37 39 43 to 51 54 58
to 61 64 65 68 72 to 74 80 83 85 86
88 89 94 95 504 10 16 22 24 29 31
32 34 36 to 38 40 45 to 48 58 to 60
62 to 64 67 68 71 75 80 81 85 87 88
95 600 to 02 06 07 16 19 20 22 24
25 27 29 47 49 51 52 to 54 57 to 59
61 69 70 72 73 75 to 78 81 83 84
86 96 98 to 700 04 06 12 to 14 24 26
27 28 38 41 42 46 49 51 54 59 61
63 65 67 72 77 80 84 86 to 88 90
95 98 99 802 04 06 to 08 10 11 13 22
25 26 30 35 to 43 44 48 55 59 61
62 65 67 68 73 78 79 80 83 to 85
91 93 97 98 900 02 03 05 to 07 21
31 33 to 36 43 47 to 49 51 54 to
57 59 60 73 to 76 80 89.

CHITTOOR

40997 98.
41000 02 04 05 07 08 11 12 14
16 19 21 22 25 26 33 34 40 41 43
45 48 55 59 82 92 94 to 96 107
12 14 22 30 to 32 34 37 43 to 47
51 55 57 61 to 70 72 79 83 84 86 87
90 to 92 95 200 02 03 05 to 08 11 13
to 16 21 22 24 27 28 31 32 35 39 45
to 47 50 51 55 60 66 to 68 73 75 76
to 88 90 91 95 300 01 05 16 18 25 26
28 35 40 42 57 60 66 70 73 85 88 to
91 94 98 400 02 04 411 to 13 15 16 19
25 32 39 42 45 46 48 56 74 83 to 85
87 88 91 to 93 95 501 02 05 to 11 13
to 17 20 23 to 25 28 31 32 35 39 to
41 44 to 47 53 56 59 to 61 70 73 75
to 78 80 84 to 86 90 to 93 595 to 97
600 01 05 06 11 12 29 30 33 34 45 47
51 53 56 58 62 64 to 66 68 72 75 90
94 96 99 to 701 04 07 08 12 15 21 26
29 to 32 34 to 37 41 43 44 46 49 56 63
64 68 75 78 82 84 86 87 91 92 94 96
800 01 03 to 07 09 11 17 28 29 31 to
34 36 48 51 55 57 60 to 66 68 70 73
to 76 78 79 81 82 to 90 92 93 96 to
98 900 01 05 10 14 15 16 21 24 26 to
29 31 37 to 40 46 47 50 51 53 to 55
57 58 61 62 64 65 66 70 73 76 77 79
to 82 84 86 87 89 to 91 94 95 97 98
42000 05 07 08 10 11 13 to 16
19 20 29 31 33 44 47 50 57 58 60
63 76 81 83 85 93 100 13 to 16 23
to 25 27 28 30 to 33 35 to 47 50 to
56 57 to 59 63 to 66 68 to 70 72 73
75 to 88 91 94 95 97 99 to 204 07
09 15 19 22 25 27 30 to 34 36 39
40 42 to 45 48 49 62 64 68 72 73
75 to 77 79 80 85 87 92 98 300 02
03 06 08 09 14 17 18 23 to 26 28 29
33 40 42 49 52 55 57 58 60 66 68
70 75 79 80 85 86 89 90 92 93 96 97
400 04 08 09 14 to 16 19 20 22 25
to 28 32 35 36 63 68 73 75 77 79
81 to 84 86 to 91 93 96 98 500 01
07 10 to 12 14 16 18 20 22 23 24.
Results of Board Multipurpose High School Chittoor are withheld.
42741 51 54 58 59 64 71 72 74 77
78 87 90 801 11 13 16 17 21 23 35
37 38 43 to 45 46 56 81 to 83 89
94 95 900 04 05 06 08 10 19 23 24
26 27 29 32 39 64 70 76 90 91
43013 21 31 39 41 44 46 47 50 54

55 59 to 61 69 71 82 85 86 99 100 06
07 10 15 18 21 23 26 29 30 34 37 38
40 45 51 52 53 54 63 71 75 86 88 91
92 94 97 98 207 08 09 10 13 17 24
25 28 29 30 32 33 34 35 36 37 39 42
46 55 71 73 77 80 81 90 97 305 13 to
15 18 41 45 46 73 76 77 79 80 88 89
95 99 400 02 09 to 12 16 to 20 25 26
28 29 32 33 39 40 43 47 58 to 60 64
70 85 to 87 90 91 92 98 502 06 10
13 14 22 26 to 30 34 36 to 33 40 42
44 45 47 53 63 to 65 67 72 to 74 79
82 84 86 to 88 90 92 to 94 96 97 601
02 04 06 07 09 10 13 14 16 to 19
21 22 24 26 27 29 to 35 37 38.

HYDERABAD

43640 41 43 to 46 49 53 to 55 57 59
61 64 65 67 68 71 to 73 76 78.

PRIVATE—REGULAR

SRIKAKULAM: Nil.
VISAKHAPATNAM: 43695 709.
EAST GODAVARI: 43721.
WEST GODAVARI: 43776 78 91.
KRISHNA WEST: 43817 27.
Results of Noble High School, Masulipatnam (Private (Regular Candidates) are withheld.
GUNTUR: 43905.
NELLORE: 43941.
KURNOOL: 43961.
ANANTAPUR: 43981.
CUDDAPAH: Nil.
CHITTOOR: 44009 37 41 42.

PRIVATE—TEACHERS

GUNTUR: 44059.

RESULTS WITHHELD

The results of students who appeared from following schools are withheld: Board School, Kondapalli: Noble High School, Masulipatnam, St. Joseph's High School, Rentachintala, Board High School, Dachepalli, Board High School, Gurazala: Board High School, Karampudi; and Board High School, Chittoor.

The results of private students who appeared from the following centres are withheld: Noble High School, Masulipatnam; Gandhiji Municipal High School, Vijayawada Centre.

Certified copies of the marks will be issued on payment of the prescribed fee of Rs. 2 to the holders of completed S. S. L. Cs. on or after June 13, 1957.

కరాచీ చర్చలలో కాశ్మీర్ ప్రసక్తి

(3 వ పేజీ తరువాయి)

"సంయుక్తంగా నిర్వహించవలసిన ఆర్థిక పథకాలను సత్వరమే నిర్వహించడం చాలా అవసరం. ఈ ప్రణాళికల అమలువల్ల ప్రజల జీవన ప్రమాణం హెచ్చించడానికి వీలౌతుంది."

తర్వాత అమెరికా ప్రతినిధి శ్రీ లాయ్ హెండర్సన్ కింది విధంగా పేర్కొన్నాడు:—

"సైనిక రంగంలో యిటోధిక సన్నిహిత సహకార సాధనకై అమెరికా ప్రతీక్షిస్తున్నది.

"మిలిటరీ కమిటీలో చేరాలని అమెరికాకు ఈనాడు మీరు పంపిన ఆహ్వానాన్ని మహా గౌరవంగా అమెరికా ఆమోదించింది. అతి ముఖ్యమైన ఈ కార్యక్రమంలో తన బాధ్యతలన్నిటినీ పూర్తిగా నిర్వర్తించాలని అమెరికా కోరుకొంటున్నది."

టర్కీ ప్రధాని శ్రీ మెండెరిస్ తన ప్రసంగంలో యిలా పేర్కొన్నాడు:—

"ఈ ఒడంబడికపై సంతకాలు జరిగిన మరుక్షణమే దీనిపై నిశిత విమర్శలు బయలుదేరినాయి. ఈ విమర్శలు చేసినవారు పశ్చిమ ఆసియా ప్రాంతంలో గల వైరుధ్యాలను బాగా ఉపయోగించుకొన్నారు.

మిలిటరీ కమిటీలో అమెరికా చేరడంతో యిప్పటివరకు వున్న కొన్ని సంశయాలు తీరిపోయినాయి. బాగ్దాద్ రక్షణ సంస్థ మనుగడకు చేసిన కృషి ఈ విధంగా ముగిసిందని చెప్పవచ్చు. ఇక మనం నిర్మాణ ఘట్టంలో ప్రవేశించవలసివున్నది."

శ్రీ మారిస్ నయ్యద్ యిలా అన్నాడు:—

"బాగ్దాదు రక్షణ సంస్థ అనేక సమస్యలను యెదుర్కోవలసివచ్చింది. ఇది భగ్నమై పోగలదని కూడా కొందరు నిరాశావాదులు భావించారు."

"బాగ్దాదు సంధి రాజ్యాల నాయకుల రాజనీతిజ్ఞతవల్లనేమి, వివేకంవల్లనేమి, శాంతి సాధకా పేక్షవల్లనేమి అన్ని ప్రమాదాలను గడచి ఈ సంస్థ ఈనాడు మరింత పటిష్ఠమైనందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

"ఈ బాగ్దాద్‌సంధి అరబ్ రాజ్యాల ప్రయోజనాలకు విరుద్ధం కాదని కూడా తదుపరి సంఘటనలు నిరూపించినాయి."

మాస్కో రేడియో వ్యాఖ్య

బాగ్దాద్ రక్షణ సంస్థ తాలూకు మిలిటరీ కమిటీలో చేరడానికి అమెరికా నిర్ణయించడంతో ఇకనుంచి బ్రిటన్‌కు మారుగా అమెరికా దీనిపై పెత్తనం చెలాయించగలదని తెలిసినట్టు మాస్కో రేడియో ప్రకటించింది. దీనిలో యింకా ఈ విధంగా వున్నది:

"బ్రిటన్ తన రాజనీతిచతురతతో ఈ సంధిని రూపొందించింది. సూయజ్ సంక్షోభం సందర్భంలో బ్రిటిష్ రాజనీతి బాగా దెబ్బ తిన్నది. గడచిన మూడు సమావేశాలకు బ్రిటిష్ ప్రతినిధులు హాజరు కాలేదు.

"దుర్బలమైన బ్రిటిష్ పరిస్థితిని అవకాశంగా తీసికొని అమెరికా ఈ బాగ్దాద్ రక్షణ సంస్థను తన అధీనంలోకి తీసికొన్నది. ఈ సైనికకూటమి చర్యలను, వెనుకటి వలె బ్రిటన్ ఆధ్వర్యాన కాక, డల్లెస్–ఐసెన్‌హోవర్ సిద్ధాంతం ప్రాతిపదికపై కొనసాగించడానికి ఈ సమావేశం ఉద్దిష్టమైంది.

"బాగ్దాద్‌సంధి రాజ్యాలు విస్తృత సైనిక పన్నాహాలు జరపాలని బ్రిటన్, అమెరికాలు పట్టుబట్టడం గమనార్హమైన విషయం. అమెరికన్లు బాగ్దాద్‌సంధి రాజ్యాలకు పంపుతున్న సైనిక సామగ్రిని యింకా ఎక్కువ చేస్తున్నారు. నానాటికి ఆక్రమణాత్మకంగా పరవడంచేసే సంకల్పంకూడా వున్నట్టు చెబుతున్నారు."

షేర్ మహమ్మద్‌పురంలో మట్టి రోడ్డు

మేరాపుత్సవ సందర్భంలో షేర్ మహమ్మద్ పురం గ్రామంలో కలెక్టర్ వి. సుందరేశన్ జిల్లా ఆఫీసర్లు, బ్లాక్ ఆఫీసర్లు, గ్రామస్థులు కలిసి రెండు ఫర్లాంగుల మట్టి రోడ్డు నిర్మించారు.

కలెక్టర్‌గారు ఆఫీసర్లను ఉద్దేశించి గ్రామస్థులతో ఉత్సాహం కలిగించడంకోసం, వీలైనంత వరకు గ్రామస్థులతో కలిసి శ్రమదానం ఇవ్వడం అవసరమని హెచ్చరించారు.

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51, (మంటపాలు), ఆచారి వీధి, నెల్లూరు. (స్థాపితము: 1950)

7 సం. ల ట్యుటోరియల్ అనుభవముతో గ్యారంటీ శిక్షణ.

S. S. L. C. మెట్రిక్, ఇంటర్ తరగతులు 7-6-57 నుండి ప్రారంభము.

అడ్మిషనులు: 2-6-57 తేదీనుండి. గత **S. S. L. C.** ఫలితములు 78%

1. S. S. L. C. (అక్టో, మార్చి)
2. మెట్రిక్ (సెప్టెం, మార్చి)
3. ఇంటర్ (సెప్టెం, **Parts I & III M.P.C**)
4. జనరల్ ఇంగ్లీషు తరగతులు.

అన్ని సబ్జక్ట్సు నేర్పబడును. బాలికలకు ప్రత్యేక ఏర్పాటు. హాస్టల్‌వసతి కలదు.

25 న.పై. స్టాంపులతో వివరములకు: డి. శ్రీనివాసరావు, (ప్రిన్సిపాల్)

నవభారత టెక్నికల్ కాలేజి,

3 వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

ఓవర్‌సీర్స్ & డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు



1. అనుభవజ్ఞులూ, అర్హులూ అయిన ఉపాధ్యాయ వర్గం.
2. అన్ని సౌకర్యములూ గల హాస్టలు గదులు.
3. సబ్జక్టు వారి హాస్టలు ట్యూషను.
4. ఉద్యోగములు ఖాయము.
5. 3 వ సెక్షన్ ప్రారంభమైనది.
6. ఉద్యోగస్తులకు రాత్రి తరగతులు. ప్రాస్పెక్టస్‌కు 50 న.పై. పంపండి.

ఎస్. రావు, ఏ.ఎమ్.ఐ.ఇ., (లండన్) రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్, ప్రిన్సిపాల్.

శ్రీ ప్రయాగ్ ట్యుటోరియల్ కాలేజి, తిరుపతి.

అక్టోబర్ — **57** అండ్ మార్చి — **58**

S. S. L. C. మెట్రిక్యులేషన్, ఇంటర్, బి. యస్‌సి., బి. కాం. అండ్ (ఆనర్సు), ప్రిలిమ్ పరీక్షలు.

క్లాసులు ప్రారంభము **7-6-57.**

ప్రాస్పెక్టస్‌కై 31 న. పై. పంపుడు.

టి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్.

మణిస్

ట్యుటోరియల్ కాలేజి

"డేర్‌హౌస్" 115-బి. మౌబ్రేస్ రోడ్డు, మద్రాసు-18.

ఎస్. ఎస్. ఎల్. సి.

తెలుగు & ఇంగ్లీషులో బోధన

- అనుభవంకల లెక్చరర్లచే మంచి తర్ఫీదు.
- వ్యక్తిగతమైన శ్రద్ధ.
- బయటవూరి విద్యార్థులకు హాస్టల్ వసతి.
- స్త్రీలుకూడ చేర్చుకొనబడుదురు.

కాలేజి టౌన్ బ్రాంచి:

[illegible] లైన్, బ్రాడ్వే, మద్రాసు-1.

(మద్రాసు యూనివర్సిటీ స్టూడెంట్స్ క్లబ్ ప్రక్కన)

ప్రాస్పెక్టసుకు 25 న. పై. స్టాంపులతో వ్రాయండి.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసయినవారు లేదా కొద్ది మార్కులలో తప్పినవారు) ఈ కోర్సుకు స్వయముగ హాజరయిగాని, పోస్టు ద్వారాగాని చదువవచ్చును. కాంపోజిట్ మాథెమాటిక్సు అవసరములేదు.

సివిల్ ఇంజనీరింగులో మద్రాసు ప్రభుత్వము, ఆంధ్ర ప్రభుత్వములచే 1958 ఏప్రిల్‌లో జరుపబడు పరీక్షలకు విద్యార్థులు తర్ఫీదు చేయబడుదురు. విజయము పొందిన విద్యార్థులు నెలసరి రు. 70/-మరియు రు. 36/- డి.ఏ. మీద (గరిష్ఠ మొత్తము రు. 230/-) ఓవర్‌సీర్‌లుగ లేక డ్రాఫ్ట్స్‌మెన్‌గ నియమింపబడ నర్హులు. విద్యార్థులకు తగు ఉద్యోగము లను ఇప్పించుటకు ఈ సంస్థ పూచీ ఇవ్వగలదు. పోస్టల్ విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగుకూడ ఏర్పాటు చేయబడును. హాస్టలు కలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు దిగువ అడ్రెసుకు రు. 1/- మణియార్డరు ద్వారాపంపండి. మణియార్డరుకూపనులో మీపేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.

సి. జి. బిందు మాధవరావు,

బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి **24-6-57** తేదీన తిరిగి తెరువబడును.



అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.. సోనేపట్-ఇండియా

రాష్ట్రపతి, గవర్నర్ల సిబ్బందికి, పోలీసు, రైల్వేలకు, తంతి, తపాలాశాఖలకు, స్టేట్ సైకిళ్ళ సప్లయిదార్లుగా భారత ప్రభుత్వంతో రేటు కంట్రాక్టు చేసుకొనడమైనది.

రేడియో

(జూన్ 7, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం. 6-35 ప్రసార విశేషాలు; 6-40 (న్యూ.రి); 7-0 (తె. వా); 7-15 విన్నకోట్ల లక్ష్మీనరసమ్మ (వీ); 7-45 గాంధీ చర్చ—భజనావళి; 8-0 (ఆం. వా). 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-40 హిం. తె. వా); 2-0 క్లారినెట్: విలయ విద్వాంసుడు: సాయంత్రం: 5-30 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — (స్త్రీలకు) ముచ్చటలు— బాపూ పరిచిత మహిళలు: ఆనిబిసెంట్ — ప్రసంగం; వీణ ఇది విన్నారా?; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — రంగులరాట్నం: 7-30 టి. కృష్ణ అయ్యంగార్ (బెంగుళూరునుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 శిక్ష: నాటిక—రచన: కె. గంగాధరరావు; 9-30 (న్యూ.రి); 9-50 (రి); 10-0 విన్నకోట్ల లక్ష్మీనరసమ్మ (వీ): 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 వల్లం ఎ. కృష్ణన్: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 12-30 ఎ. శి. లక్ష్మి; 1-30 (రి); 1-40 (హిం.వా); 1-50 (రి); 2-10 కె.ఎస్.ఎ. మజీద్: 2-40 నిలయవిద్వాంసుడు (వ); 2-50 మాయవరం బి. సరస్వతి (వే); సాయంత్రం: 5-0 (రి); 5-30 ఆర్. విశ్వనాథ: దీక్షితర్ కృతులు; 6-15 వి. రాఘవన్ (వీ); 6-45 ఎస్. జయలక్ష్మి; 7-30 టి. కృష్ణ అయ్యంగార్ (బెంగుళూర్ నుండి రిలే): 9-0 (న్యూ. రి); 9-50 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-45 వీరాస్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం.వా): 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా), 9-15 ప్రసంగం (ఆం); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 విన్నకోట్ల లక్ష్మీనరసమ్మ: వీణ (విజయవాడ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 30 ప్రభావతీ ముషిఫ్: ఖయాల్;

మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 స్త్రీలకు (హిం, ఉ); 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం; 5-30 (న్యూ. రి); 5-45 హిందూస్తానీ సంగీతసారం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 బి. రావ్‌సింగ్; 6-30 గ్రామసీమ — ఆరోగ్యవిషయములపై - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; గీతావళి: కె. రామూ; వార్తలు, తెల్లిపాయములు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — రాగ ప్రసంగం; గీతావళి: కె. రామూ; 7-30 టి. కృష్ణ అయ్యంగార్ (బెంగుళూర్ నుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా), 9-30 (న్యూ. రి); 9-50 ప్రభావతీ ముషిఫ్; ఖయాల్: 10-30 ప్రసార సమాప్తి.

(5 వ కాలం తరువాయి)

మన స్వాగత మిచ్చారు. మద్దికెర, జొన్నగిరి, యుం. అగ్రహారం మొదలగు కమ్యూనిస్టు లవని చెప్పబడే గ్రామాలలోనే "మా వోటు కాంగ్రెసుకే" అని తండోపతండాలుగా వోటర్లు ముందుకు వచ్చి ప్రకటిస్తున్నారు. తదుపరి అధ్యక్షత వహించిన అధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు:—

"మన ప్రధాని నెహ్రూను రష్యాదేశం మన ప్రణాళికలకు ఆహ్వానించి, సహకారం, సహాయం చేస్తున్నది. అలాంటప్పుడు మీరు ఈ కమ్యూనిస్టుల కల్లా, బొల్లి మాటలు నమ్మక మీ పవిత్రమైన వోట్లను కాంగ్రెసు అభ్యర్థికే వేసి జిల్లా పేరు ప్రతిష్ఠలు నిలబెట్టుకోండి గత ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి మరల ఇప్పుడు నిర్ణయాన్ని మార్చవద్దు."

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు యిలా చెప్పారు:—

"స్వరాజ్యం కోసం కమ్యూనిస్టులు త్యాగం చేశామని బహిరంగ సభలలో చెప్పుకోవడం చాల సిగ్గుచేటు. 1942 వ సంవత్సరంలో క్విట్ ఇండియా, ఉద్యమంలో కమ్యూనిస్టులు సత్యాగ్రహంలో పాల్గొనకుండాకాంగ్రెసువారు పంచమాంగ దళం వారని ప్రచారం చేశారు. ఈ పెద్దమనుష్యులు యిప్పుడు స్వరాజ్యం తాము తెచ్చామన్న అసత్య ప్రచారం చేయడం వారికి సిగ్గుగా లేదేమో! మహాత్మా గాంధీజీ లాంటి నాయకుల ఆత్మ శాంతికోసమైనా అసత్యాలు మానాలి.

"నిజంగా మీరు బీదలకోసమై త్యాగం చేసేవారైతే యిప్పుడు గొప్ప ధనికుడైన శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారినే ఎందుకు వారి అభ్యర్థిగా నియమించారు? 1936 నుంచి మీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తూ వచ్చారు. ఇప్పుడుకూడా మీ నిర్ణయాన్ని మరలుకోవద్దు. ఆంధ్రప్రదేశ్‌లో 301 మంది శాసన సభ్యులున్నారు. అందులో 214మంది కాంగ్రెస్ శాసన సభ్యులున్నారు. కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలన సాగిస్తున్నది. శ్రీశైలంవరకుండే ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నాయకులుగా వున్న రాష్ట్రాన్ని మరింత గొప్పగా చేయాలంటే మీరందరూ కాంగ్రెసుకే వోట్లను వేసి గెలిపించి దేశానికి ఆదర్శంగా వుండాలి."

స్థానిక విద్యార్థులు, యువజనులు, మహిళలు వచ్చి కాంగ్రెస్ ప్రచారంచేస్తూ, గత ఎన్నికలలో "ఆంధ్ర ప్రభ" ప్రచురించిన "స్వతంత్ర" అభ్యర్థుల వ్యత్యస్త చిత్రాలను యింటింటికి వెళ్లి చూపుతున్నారు.

రాజమండ్రి కౌన్సిల్ సమావేశంలో కొందరికి గాయాలు

చివరికి పోలీసులు కలుగజేసుకోవలసి వచ్చిందట

రాజమహేంద్రవరం, మే 31—145 అంశాలపై చర్చించే నిమిత్తం నిన్న సాయంత్రం చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారి అధ్యక్షతను జరిగిన రాజమండ్రి పురపాలక సంఘ సాధారణ సమావేశంలో మొదటి అంశం మీదనే సుమారు 4 గంటలసేపు ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగినవి. పరిస్థితులు విషమించే సూచనలు కనబడగా ఆఖరుకు పోలీసులను కూడా పిలిపించవలసి వచ్చింది. కౌన్సిల్ సమావేశానికి 14 మంది అధికార పక్ష సభ్యులూ, 18 మంది ప్రతిపక్ష సభ్యులూ హాజరయ్యారు.

13 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పిచ్చిక శ్రీశైలంగారు వరసగా మూడు మాసాలు కౌన్సిల్ సాధారణ సమావేశాలకులకు హాజరుకాలేదు కనుక ఆయన కౌన్సిల్ పదవిని కోల్పోయారని తెలుపుతూ జారీచేసిన వుత్తర్వు, కౌన్సిల్ సమావేశాలకు తాను రాలేకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ తన సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని కోరుతూ శ్రీశైలంగారు వ్రాసిన లేఖ ఎజెండాలోని మొదటి రెండు అంశాలుగా వున్నాయి.

కమిషనర్ వుత్తరానికి శ్రీశైలంగారు వ్రాసిన జాబులో తాను సెస్పిగా వున్నందువల్ల సమావేశాలకు హాజరు కాలేక పోయాననీ తిరిగి తన సభ్యత్వాన్ని పునరుద్ధరించాలనీ కోరారు.

అయితే శ్రీశైలంగారు కౌన్సిల్ సమావేశం జరుగుతూండగా వచ్చి, చెయిర్మన్‌కు అందచేసిన మరొక జాబులో తనకు సమావేశం నోటీసులు సక్రమంగా అందలేదనీ అందువల్ల తన సభ్యత్వం అసలు రద్దు కానట్టు భావించాలనీ కోరారు. శ్రీశైలంగారి సభ్యత్వాన్ని పునరుద్ధరించాలన్న మొదటి ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష సభ్యుడు శ్రీ వంకాయల సుబ్బారావుగారొక తీర్మానం ప్రతిపాదించగా శ్రీ వప్పా అప్పలస్వామిగారు బలపరచారు.

ఇంతలో అధికారపక్ష సభ్యుడు శ్రీయం. వి. శాస్త్రిగారు (కాంగ్రెసు) కలుగజేసుకొని సభ్యున సమావేశం నోటీసులు సక్రమంగా అంతకపోతే ఆ సభ్యుడు సమావేశాలకు రాకపోయినా సభ్యత్వం రద్దు కాజాలదని నట్టంలో వున్నదనీ, యిప్పుడు శ్రీశైలంగారు తనకు సక్రమంగా నోటీసులు అందడలేదని వుత్తరం యిచ్చారు కనుక సమావేశం నోటీసులు అందుకున్నట్లుగా ఆయన సంతకాలు గాక ఏదేవరి సంతకాలో వున్నందువల్లనూ అసలు శ్రీశైలంగారి సభ్యత్వం రద్దుకాలేదన్నారు. ఈ విషయంలో వివాదం అవసరమైతే కోర్టుద్వారా పరిష్కరించబడాలనీ అంతవరకూ ఆయన సభ్యుడుగా వున్నట్లే పరిగణించాలనీ కూడా శాస్త్రిగారన్నారు.

ఎజెండాలో వున్న అంశం చర్చించి నిర్ణయించడమే కౌన్సిల్ కర్తవ్యమనీ, అందువల్ల వంకాయల సుబ్బారావుగారి తీర్మానాన్ని వోటింగుకు అనీ ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు చంద్రశేఖరం, జి. యస్. బాలాజీదాస్, ఏలూరి నూర్యారావు ప్రభృతులు పట్టుపట్టారు. దానిపై అధికారపక్ష సభ్యులు శ్రీ ముట్నూరి సోమసుందరంగారు పాయింటు ఆఫ్ ఆర్డర్ తెస్తూ నోటీసులు సక్రమంగా అందని కారణాన శ్రీశైలంగారు సమావేశాలకు హాజరుకానట్లు ఆయన వుత్తరం వ్రాయడమే గాక, నోటీసు అందుకున్నట్లు ఆయన సంతకాలు కూడా లేవు కనుక ఆయన సభ్యత్వమే రద్దు కాలేదనీ అందువల్ల ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించాలా? లేదా? అన్న విషయం చర్చించడానికి కౌన్సిల్‌కు అధికారం లేదనీ పేర్కొన్నారు.

చెయిర్మన్‌గారు సోమసుందరంగారి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అంగీకరిస్తూ ప్రతిపక్షం తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

అంతట కౌన్సిల్ హాలులోనే వున్న శ్రీశైలంగారి సంతకంకూడా తీసుకునే నిమిత్తం ఆఫీసు గుమస్తా పుస్తకం తీసుకువెళ్లి ఆయనచే సంతకం పెట్టించడం జరిగింది. దానితో ప్రతిపక్ష సభ్యులలో చాలా అలజడి ప్రారంభమైంది. మినిట్సు పుస్తకంలో ఏమి వ్రాయబడిందో చదవవలసిందని వారిలో కొందరు చెయిర్మన్‌ను కోరగా చెయిర్మన్ తాను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ఆమోదించినట్లు వ్రాసిన విషయం చదివారు.

అపుడు యిది అన్యాయమనీ, అక్రమమనీ ప్రతిపక్ష సభ్యులు గట్టిగా వాదించసాగారు. అధికార పక్ష సభ్యులు అది సక్రమమని వాదించారు. ఈ వాదం చాలా తీవ్రంగా జరిగి హాలుదద్దరిల్లేటట్లు కేకలు ప్రారంభ మయ్యాయి.

ఇరుపక్షాల సభ్యులు ఉద్రేకంతో తమ తమ స్థానాలను కూడా వదిలిపెట్టి ముందుకు వచ్చి తమ శక్తికొద్దీ బల్లలు గుద్దుతూ తగువులాడుకొనసాగారు. ఈ విధంగా పరిస్థితి విషమించడంతో చెయిర్మన్ సమావేశం వాయిదా వేయబడిందంటూ లేచి వెళ్లిపోయారు. ఇంతలోనే ప్రతిపక్ష సభ్యులు పెక్కుమంది ముందుకు చొరుచుకు వచ్చారు. అక్కడ అధికార పక్ష సభ్యులకూ వారికీ కొంత గలాటా జరిగింది.

ప్రతిపక్షానికి సంబంధించిన కొందరు మినిట్సు పుస్తకం స్వాధీన పరచుకొనడానికి తీవ్రంగా ప్రయత్నించగా ఈగలాటాలో కొందరికి స్వల్పంగా దెబ్బలు తగిలాయి. ఈ లోగా పోలీసులకు వర్తమానం వెళ్లడమూ సర్కిల్ ఇనస్పెక్టర్, సబిన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ కౌన్సిల్ హాలుకు రావడమూ జరిగింది.

ప్రతిపక్ష సభ్యుల సమావేశం

పోలీసులు వచ్చేలోగానే ప్రతి పక్షానికి చెందిన కౌన్సిలర్లు హాలులో సమావేశమై శ్రీ నిడమర్తి వెంకట నరసింహందాసిని చెయిర్మన్‌గా ఎన్నుకొని సమావేశం కొనసాగించడానికి నిర్ణయించారు. ఈ 18 మంది సభ్యులూ మినిట్సు పుస్తకం ఇవ్వవలసిందని కమిషనర్‌ను కోరుతూ ఒక పిటిషన్ అందజేయగా, కౌన్సిల్ సమావేశం యింతకు ముందే వాయిదా వేయబడిందని కమిషనర్ చెప్పి మినిట్సు పుస్తకం యివ్వడానికి అభ్యంతరం చెప్పారట.

దానిపై సమావేశం హాలుకు మినిట్సు తెల్ల కాగితాలపై వ్రాయడానికి తీర్మానించుకుని సమావేశం కొనసాగించారు. ఎజెండాలోని మొదటి ఆరు అంశాలు చర్చించబడిన పిమ్మట సర్కిల్ ఇనస్పెక్టర్ హాలులోనికి వచ్చి కౌన్సిల్ సమావేశం వాయిదా వేయబడిందనీ, హాలు ఖాళీ చేయించవలసిందనీ, కమిషనర్ తమతో చెప్పారనీ, కనుక వెంటనే అందరూ హాలు విడిచి వెళ్లి పోవాలనీ అన్నారు.

సర్కిల్ ఇనస్పెక్టర్ యిలా చెప్పినందువల్ల ఈ సమావేశాన్ని యిక్కడ నుంచి మార్చడమైనదన్న తీర్మానం కూడా సభ్యులు ఆమోదించి అక్కడనుంచి వెళ్లిపోయారు.

ఈ సమావేశం విశేషాలను పరిశీలించే నిమిత్తం నిన్న సాయంత్రం నాలుగు గంటలనుంచే వందలాది ప్రజలు కౌన్సిల్ హాలుకు వచ్చి చివరవరకూ కూర్చున్నారు. సమావేశం చివరిభాగంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిఠాపురం పోతరాజు, డాక్టర్ కె. యల్. నరసింహారావు ప్రభృతులు ప్రముఖులు కూడా వచ్చారు.



మండ్యాలవద్ద నెలరోజులు కృషిచేసి మూడుమైళ్ళ పొడుపురోడ్డు నిర్మించిన మదనపల్లి బిసెంటు థియొసాఫికల్ కళాశాల సోషల్ సర్వీసు లీగ్ సభ్యులు

'ప్రణాళికల ముఖ్యోద్దేశ్యం గ్రామాల అభివృద్ధి'

వాటి సాఫల్యానికి ప్రజలు ఉత్సాహంతో సహకరించాలని ప్రబోధం

నగరి, జూన్ 1—కార్వేటి నగరం జాతీయ విస్తరణ కేంద్రానికి నిన్న జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. రత్నంగారు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభకు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. రత్నంగారు కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ ఇలా అన్నారు:

"కార్వేటినగరం బ్లాకుకు చెందిన 120 గ్రామాలు ఈ ప్రణాళిక క్రింద అభివృద్ధి చెందగలవని, ఆ గ్రామ ప్రజల సహకారంచూపి, వారి వారి గ్రామాలు అభివృద్ధి పరచుకొనడానికి పూనుకొంటారని తెలియజేశారు. బ్లాకు ఏర్పాటుకు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు చేసిన కృషి ప్రశంసనీయం."

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు ఉపన్యసిస్తూ జాతీయ విస్తరణ ప్రణాళికల ఆశయాలను తెలియజేశారు. ఈ ప్రణాళికలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ గ్రామాల అభివృద్ధి చేసుకోవలసిందిగా తెలియజేశారు. గ్రామాలను బాగుచేయ్యడానికే ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక తయారుచేసిందన్నారు.

సభాధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఇలా చెప్పారు:—

"ముఖ్యంగా మనదేశం బాగుపడాలంటే యువకులు ముందంజవేసి పనిచేయ్యాలి. గ్రామ ప్రజలు సహకరించి, వారివారి గ్రామాలకు కావలసిన వసతులు కలుగజేసుకొనాలి.

"ఈనాడు దేశం మొత్తంమీద అభ్యుదయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నవంటే దారిద్ర్యాన్ని తొలగించటమే లక్ష్యం. జాతి అంతా కూడా బాగుపడాలి అనే భావంతో ఈనాడు జాతీయ విస్తరణ ప్రణాళిక అమలుపరుస్తున్నారు. రైతులు తమ ఆర్థిక స్తోమతను పెంపొందించుకొనుటకు చిన్న చిన్న కుటీరపరిశ్రమలను అభివృద్ధిపరచుకొనవలెను. రైతులు ఆర్థికస్థితి పెంపొందించుకొనుటకు నవీన పద్ధతులమీద వ్యవసాయం జరిపి ఎక్కువ పంట పండించుటకు కృషిచేయాలి. జాతీయ విస్తరణ ప్రణాళికను అమలుపరచడంలో ప్రజల సహకారం పూర్తిగా కావలసివున్నది.

"ఏనాటికి మన అందరిలోను మనదేశం బాగుపడాలనే సంకల్పంకలిగి, సాధించిననాడే మన ఆశయాలు సిద్ధించగలవు. ప్రతి ఒక్కడు నీతి నియమాలు అనుసరించి దేశపురోభివృద్ధికి పాటుపడాలి. సోమరితనం పోవాలి గ్రామాలలో వున్న కక్షలకు స్వస్తిచెప్పి, జాతీయ ప్రణాళికను అమలుపరచుకొనడంలో ప్రతి ఒక్కరు ముందంజ వేయాలి.

"ఈనాటి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగను యువకులైనటువంటివారు గ్రామాలకు వెళ్లి అచ్చటి ప్రజలకష్టసుఖాలు గుర్తెరిగి వారికి కావలసిన సహాయం చేయుటకు ప్రయత్నించండి. సాంఘికంగా మనం ఎంతో వెనుకబడివున్నాము."

శ్రీ వి ఎస్. వర్మాగారు, శ్రీ శివయ్యగారు, శ్రీ కృష్ణస్వామిరాజుగారు, శ్రీ యం. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ రామారావుగారు కూడా ఉపన్యసించారు.

ఈ ప్రారంభోత్సవం వైభవంగా జరుపబడింది. అనేకవందలమంది రైతులు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖల వస్తు ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడినవి.

ఉదయం బాలబాలికల ఊరేగింపు జరిగింది. బ్లాకు ఆహ్వాన సంఘంవారు అతిథులకు ఆతిథ్యమిచ్చి ఉచితరీతిని గౌరవించారు.

తాళ్లూరి వెంకటనారాయణగారి చిత్రపటావిష్కరణ

కవుతరం, జూన్ 3-1 వ తేదీ సాయంత్రం లోకల్ లైబ్రరీ అథారిటీవారి బ్రాంచి లైబ్రరీ ఏర్పాటుచేయబడినభవనంలో శ్రీ తాళ్ళూరి వెంకట నారాయణగారి తైలవర్ణపటం ఆవిష్కరణోత్సవం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బొబ్బా ఈశ్వరరావుగారిచే జరుపబడింది.

ఈ సందర్భంలో శ్రీ వడ్లమూడి రంగారావు గారి అధ్యక్షత క్రింద బహిరంగ సభ జరిగింది. అందు వెంకటనారాయణగారి సుగుణాలను గురించి, లైబ్రరీల అవశ్యకతను గురించి పలువురు ఉపన్యసించారు. తదనంతరం తేనీటి విందు జరిగింది.

"భారత సౌభాగ్యం సాధిస్తున్న కాంగ్రెస్‌కే మీ వోటు"

పత్తికొండ బై-ఎలెక్షన్ ప్రచార సభలో శ్రీ సత్యనారాయణ రాజుగారి ప్రబోధం

పత్తికొండ, మే 27—పత్తికొండ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి తరఫున ప్రచారం చెయ్యడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆదోని పార్లమెంటు నియోజక వర్గం సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగార్లు నిన్నటి నుంచి నియోజకవర్గంలో పర్యటించి, తుగ్గలి, పగిడిరాయి, పెరవలి, యుం. అగ్రహారం గ్రామాలలో జరిగిన ఎన్నికల సభలలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు అభ్యర్థికే వోటువేయడం ఏ విధంగా శ్రేయస్కరమో తెలియజేస్తున్నారు.

నిన్నరాత్రి 8 గంటలకు స్థానిక తేరు బజారు మైదానంలో కాంగ్రెసు ఆధ్వర్యాన పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షత క్రింద ఎన్నికల ప్రచార బహిరంగసభ జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారు ఇలా చెప్పారు:—

"త్వరలో పత్తికొండ నియోజక వర్గానికి ఉప ఎన్నిక జరగడానికి కారణం శాసన సభ్యుడుగా పత్తికొండ నియోజక వర్గానికి యిదివరలో 5 వేల వోట్ల మెజారిటీతో ఎన్నుకొనబడిన శ్రీ పి. హనుమంతరెడ్డిగారు పరమ పదించడం. గత ఆంధ్ర శాసనసభ జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టులు తమ పార్టీ అభ్యర్థిని పోటీ పెట్టి ఘోరమైన పరాజయం పొందినసంగతిమీ అందరికి తెలుసు. ప్రతిసారి ఎన్నికలలో పత్తికొండ నియోజక వర్గం వోటర్లు కాంగ్రెసుకు వోట్లిచ్చి విజయం చేకూరుస్తూ గాంధీ విధానముపై, నెహ్రూ నాయకత్వముపై విశ్వాసం ప్రకటిస్తున్నారు.

"ఈ ఉపఎన్నికలలో కమ్యూనిస్టులు తమ స్వంత బలముపై పోటీ చేస్తే ప్రజలు వోట్లు వేయరని తమ పార్టీని పోషిస్తున్న శ్రీమంతున్ని హోసనగారు గ్రామ మునసబును స్వతంత్ర అభ్యర్థిగా పోటీపెట్టి బలపరుస్తున్నారు. ఈ విధంగా పేదల పార్టీ, అని పీడిత ప్రజాకోటి కంతకు లానే ప్రాతినిధ్యము వహిస్తామని చెప్పుకునే కమ్యూనిస్టుపార్టీ ఎందుకీ వేషాలువేసి, ఒక శ్రీమంతుని పోటీపెట్టి నాటకము ఆడుతున్నారు!

"అసెంబ్లీలో ప్రజా సమస్యలపై కృషిచేయుటకు తాహతు లేని వారికి వోట్లువేస్తే నిష్ప్రయోజనం."

తర్వాత ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఇలా ఉపన్యసించారు:

"రెండు నెలల క్రితమే మీరు కాంగ్రెసు పార్టీపైన అభిమానం వుంచి అయిదువేల వోట్లు మెజారిటీతో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారిని పార్లమెంటుకు ఎన్నుకున్నారు. ఇప్పుడు అసెంబ్లీ బై ఎలెక్షన్ శ్రీ హనుమంతరెడ్డిగారు మరణించినందువలన ఆ స్థానం శాసన సభలో భర్తీ చేయడానికి జరుగుచున్నది. ఇంక అయిదేళ్లు శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గం "స్థిరోభవ" అన్నట్లుంటుంది. 395 మంది కల శాసన సభలో 210 పై చిల్లరతో మా కాంగ్రెసు కు మెజారిటీతో వుంది. ఇప్పుడు యిక్కడ పోటీ యెందుకు చేస్తుందంటే అసెంబ్లీలో మాకు బలం లేకకాదు. పత్తికొండ నియోజకవర్గంలో పోయిన ఆంధ్ర ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి వచ్చిన స్థానాన్ని మరల దక్కించుకోడానికి మేము ప్రయత్నిస్తున్నాము. జనరల్ ఎన్నికలకు, మధ్యలో వచ్చే ఉప ఎన్నికలకు చాలా తేడా వున్నది. శాసన సభ్యుడు రాజీనామా చేస్తేనో, లేక మరణిస్తేనో వుప ఎన్నిక ఏర్పడుతుంది [illegible] ఉపో గత ఎంత అని ఎలాగైనను గొంటావో ఆ విధంగా పాలకవర్గం పరిపాలనా విధానాలు, కార్యక్రమంపై ప్రజల అభిప్రాయం యెలావుందని వోటర్ల భావన, పోకడలెలా వున్నవి అని కనుగొనడానికి, ప్రజలు పాలక పక్షముయొక్క విధాన కార్యక్రమాలను ఒప్పుకున్నారా? లేదా? అని కనుగొనడానికి వుపయోగపడతవి.

"మన దేశీయులు ఎప్పుడు హింసపోకడను ఒప్పుకోరు. బలపర్చారు. ఎంతో చరిత్ర, సంస్కృతి నాగరికత కల్గిన భారత దేశములో ప్రపంచానికంతా అహింసా సిద్ధాంతాన్ని, శాంతిని బోధించిన మహాత్ములు పుట్టారు. గాంధీ మనదేశములో పుట్టారు. చీటికి మాటికి కాంగ్రెసు యేమి చేసిందంటారు కమ్యూనిస్టులు. స్వరాజ్యావతరణానంతరము దేశ పరిస్థితులను, ఆలోచించండి. ధైర్యముతో మన నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన దేశములోని మత కలహాలను నివారించినది కాంగ్రెస్ కాందిశీకుల సమస్యను పరిష్కరించింది కాంగ్రెసు ప్రభుత్వం. ఎన్నో ప్రాజెక్టులు, దేశాభివృద్ధికై నిర్మాణం చేసి ఆహార కొరతను తీర్చుటకు పూనుకుంది ప్రభుత్వం.

"పంచవర్ష ప్రణాళికలను జయప్రదముగా దేశాభివృద్ధికై అభివృద్ధి ప్రాజెక్టులు కట్టాలంటే డబ్బు కావాలి. మన వద్ద డబ్బులేకపోతే అప్పు విదేశాలనుంచి తెచ్చుకున్నాం. అప్పు ఈయువ[illegible]రైనా యిస్తే తీర్చే స్తోమత వుందా లేదా? అని ఆలోచిస్తారు. మన జవహర్‌లాల్‌కు ప్రపంచ దేశాలలో వుండే గౌరవ ప్రతిష్ఠలవల్ల మనకు విదేశాలలో పరపతి వుంది. సాంకేతిక యాంత్రిక సహాయం లభిస్తుంది. అంతే కాని మన నాటు కమ్యూనిస్టులు సుందరయ్య, నాగిరెడ్డి, అజయఘోష్‌గార్ల సూచన మనకువిదేశాలనుండి ఆర్థిక, యాంత్రిక, సాంకేతిక సహాయందొరవడం లేదు. కాంగ్రెసు అభ్యర్థిని నియమించింది. శ్రీ జవహర్‌లాల్ నాయకత్వాన. దేశాభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక జయప్రద మొనర్చి, ప్రజాభ్యుదయానికి కృషి చేసే వారికి వోట్లు వేయాలి.

"కమ్యూనిస్టులుమతపార్టీ తరఫున పోటీ చేస్తే సవ్యంగా వుంటుంది. వారి కొక కార్యక్రమం, జెండా వుంది. వారి కార్యక్రమం ఆంధ్రులందరికి తెలుసు. అది హింసా కాండను సాగించడమే. స్వతంత్ర అభ్యర్థిగా శ్రీమంతుడులక్ష్మీనారాయణరెడ్డిని పోటీపెట్టి బలపరుస్తున్నారు కమ్యూనిస్టులు. మేము స్వరాజ్యమును సాధించాము. స్వరాష్ట్రాన్ని నిర్మించాము. విశాలాంధ్రను సాధించాము. మార్షల్ టిటో మార్షల్ బుల్గానిన్, కృశ్చేవ్, చౌ యెన్ లై మొదలైన విదేశాల నాయకులు గత పదేళ్లలో భారత దేశాభివృద్ధిని సాధించినది చూచి విస్తుపోయారు. ఆ విజయాలను దేశాభివృద్ధికి సాధించిన పండిట్ జవహర్‌లాల్ దీక్షను, పరిపాలనా దక్షతను, సునిశిత రాజకీయ విజ్ఞత కల్గి ప్రపంచ శాంతికై ఆయన సల్పుచుండిన అవిరళ కృషికి జోహారులచేసి వేనోళ్ల పొగడారు. నాటు కమ్యూనిస్టులు, చోటా కమ్యూనిస్టులు ఈ అభివృద్ధిని చూడడములేదు. వారు పట్టిన కుందేలుకు మూడే కాళ్లంటారు.

"కమ్యూనిస్టుల గత చరిత్ర అందరికి తెలుసు. వారు స్వరాజ్య పోరాటానికి వెన్నుపోటు పొడిచి బ్రిటిష్ ప్రభుత్వానికి గులాములై ఏజంట్లుగా వ్యవహరించి దేశ భక్తుల నెలా సామ్రాజ్య వాదులకు పట్టించినదీ ప్రజలు మరవలేదు. మన ప్రియతమ నాయకులు శ్రీ గాంధీ, శ్రీనెహ్రూలను, శ్రీ సుభాష్ బాబూ, శ్రీ జయప్రకాశ్ లాంటి దేశ భక్తులను నిందించినది దేశం ఏనాటికీ మరువదు. దేశ భక్తులను దేశ ద్రోహులని వారి నైచ్యాన్ని రుజువు చేసుకున్నారు ఏనాడో కమ్యూనిస్టులు. ఎప్పుడు అవద్ధాలతో జీవించి ప్రజలను వంచించడమే కమ్యూనిస్టుల ఎత్తులు. నిజంగా వారే. కమ్యూనిస్టులే అధికారానికి వెళ్లితే ప్రజా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలుండవు. మానవుడు తన వ్యక్తిత్వాన్ని కోల్పోతాడు. రాజకీయాధికారమును సూచించే వోటు హక్కు కూడా వుండదు:"

గుంతకల్లు నూలుమిల్లు అభివృద్ధి

40 నెంబరు నూలుకూడా ఉత్పత్తి

హైదరాబాద్, జూన్ 2—గుంతకల్లు నూలు మిల్లు అభివృద్ధికి ప్రస్తుతం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇవి పూర్తికావడంతో ఈ మిల్లులో నూలు ఉత్పత్తి నెలకు 500 బేళ్ల నుంచి 700 బేళ్లకు పెరుగుతుంది.

1953 లో కట్టిన ఈ మిల్లులో మరకదుర్ల సంఖ్యను 11 వేల నుంచి 16 వేలకు 12 లక్షల ఖర్చుతో పెంచుతున్నారు. ఈ ఖర్చులో 10 లక్షలు చేనేత సెస్సు నిధి నుంచి, రెండు లక్షలు మిల్లు నిధినుంచి సమకూర్చారు. ఇప్పటివరకు ఈ మిల్లులో 20 నెంబరు నూలు మాత్రమే తయారవుతున్నది. ఇప్పుడు 40 నెంబరు నూలు కూడా ఉత్పత్తిచేయదలుస్తున్నారు.

ఈ మిల్లులో మర కదుర్ల సంఖ్యను 24 వేల వరకు పెంచడానికి అవకాశాలు వున్నాయి. అందుకుగాను కేంద్రంనుంచి 20 నుంచి 30 లక్షల రూపాయలవరకు అప్పు తీసుకోవాలనే యోచన జరుగుతున్నది.

"కాంగ్రెస్ విజయమే ప్రజలకు క్షేమకరం"

మద్దికెర, జూన్ 1— "ఈనాడు భారత దేశంలో వయోజన వోటింగ్, వాక్ స్వాతంత్ర్య ప్రజాప్రభుత్వం, స్వరాజ్యం, భాషారాష్ట్రాలు, వచ్చినాయంటే అందుకు కారణం గత 70 సంవత్సరాల నుంచి కాంగ్రెసు చేసిన సేవ. 1955 వ సంవత్సరంలో ఈ నియోజక వర్గం నుంచి గొప్ప మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి, కమ్యూనిస్టు అభ్యర్థికి గుణపాఠం నేర్పిన ప్రజలు మరల కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించాలని వోటర్లను కోరుతున్నాము" అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు గత నెల 27న తేదీన జరిగిన పత్తికొండ నియోజకవర్గ శాసనసభ ఉప ఎన్నిక ప్రచార సందర్భంలో ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రబోధించారు.

సభకు స్థానిక లోకసభ్యులు, కర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి వెంట శ్రీ నీలం రంగారెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పోలు భీమిరెడ్డి, శ్రీ పురుషోత్తమరెడ్డి, శ్రీ దోరదాల వెంకటరత్నంగార్లు వున్నారు.

అంతకు పూర్వం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు పగిడిరాయి, పెరవలి, యుం. అగ్రహారం పత్తికొండ, చిన్నహుల్తి, దేవనకొండ, బురుజుల గ్రామాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించి [illegible] స్థానిక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డిగారు

(మిగతా 1 వ కాలంలో)

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 3—పబ్లిక్ వర్క్సు వర్క్‌షాప్సు జూనియర్ సూపరింటెండెంట్ శ్రీ వి. ఫ్లోట్ సర్వీసులు నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డుకు అప్పగింప బడినాయి.

హైదరాబాద్‌లోని భూమి సేకరణ అధికారి శ్రీ బషీర్ అహమ్మద్ జహీర్ సెలవు అనంతరం రెవిన్యూ బోర్డులో అసిస్టెంట్ సెక్రటరీగా పని చేస్తారు. ఈ స్థానంలోవున్న శ్రీ జి. హనుమంతరావు బదిలీ చేయబడినారు.

అమ్మకంపన్ను శాసనాల సమన్వయానికి ఏర్పాటు చేయబడిన స్పెషల్ ఆఫీసర్ పదవి రద్దు చేయబడిన ఫలితంగా శ్రీ సి. సాంబమూర్తి డిప్యూటీ కమిషనర్‌గా రెవిన్యూబోర్డు ఎక్స్—అఫీషియో జాయింట్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ శంకర్‌జీ హైదరాబాద్‌లో అడిషనల్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులైనారు.

తూర్పు గోదావరిజిల్లా, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఎన్.సత్యనారాయణమూర్తి, సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌కు పరసనల్ అసిస్టెంట్‌గా నియమితులైనారు.

శ్రీ ఎస్. హోబులరెడ్డి సెలవులోనుంచి నిర్బంధంగా పిలువబడి, పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్ ఆఫీసుతో పోలీస్ స్టాండింగ్ ఆర్డర్ల సవరణకు స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైనారు.

ఆదోని సబ్—డివిజన్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎం. ఇ. రెడ్డి తాత్కాలికంగా పశ్చిమ కర్నూలుజిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా ప్రమోట్ చేయ బడినారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఆర్. టి. నాగరాజ సెంట్రల్ రిజర్వు పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లో మలకపేటలోని పోలీస్ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ బి. భూషణరావు హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా నియమితులైనారు.

హైదరాబాదులో జ్వరాల ఆస్పత్రిలో సివిల్ సర్జన్ పదవి నిర్వహిస్తున్న డాక్టర్ మీర్జా మొయిన్ బేగ్ తాత్కాలికంగా సివిల్ సర్జన్‌గా నియమితులైనారు.

వరంగల్లు జిల్లాలో స్పెషల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్ శ్రీ కమలామనోహరరావు సర్వీసులు ఇండియా ప్రభుత్వానికి అప్పగింపబడినాయి. ఈయన ఇండియా ప్రభుత్వం హోం శాఖలో షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు తరగతుల అసిస్టెంట్ కమిషనర్‌గా నియమింపబడుతారు.

ఈ దిగువ పేర్కొన్న డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్లుగా నియమితులైనారు:

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌కు పరసనల్ అసిస్టెంట్ శ్రీ పి. సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా; డిప్యూటీ కలెక్టర్ శ్రీ ప్రేమరాజ్ మధుర్ మెదక్ జిల్లా.

మహబూబ్ నగర్‌లో డిప్యూటీ కలెక్టర్ శ్రీ కాదర్ అలీఖాన్, మహబూబ్ నగర్ జిల్లా, భువనగిరిలో డిప్యూటీ కలెక్టర్ శ్రీ దిల్‌షుక్ ఖాన్, నల్లగొండ జిల్లా, కర్నూలు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఆదిల్‌బేగ్, వరంగల్లు జిల్లా, కరీంనగర్‌లో డిప్యూటీ కలెక్టర్ శ్రీ నిజామ్ మూర్ ఖాన్, కరీంనగర్ జిల్లా.

వరంగల్లులో డిప్యూటీ కలెక్టర్ శ్రీ మహమ్మద్ అలీ బక్రి, ఆదిలాబాద్ జిల్లా.

నూజివీడులో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎన్. సుబ్బారాయుడు, నిజామాబాదు జిల్లా. మెదక్‌లో డిప్యూటీ కలెక్టర్ శ్రీ కె. రంగారావు ఖమ్మంజిల్లా.

శ్రీ జి. నారాయణశెట్టి సెలవు అనంతరం కర్నూలు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో గోదావరి స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సీనియర్) శ్రీ పి. హనుమంతరావుకు ఒక నెలరోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం అదే డివిజన్‌లో పని చేస్తారు.

హైదరాబాద్‌లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో మిడ్ వైఫరీ శాఖలో ఈ దిగువ లెక్చరర్లు, ట్యూటర్లు హైదరాబాద్‌లోని గవర్నమెంట్ మెటర్నిటీ ఆస్పత్రికి బదిలీచేయబడినారు. డాక్టర్ కె. కామేశ్వరిదేవి, డాక్టర్ విద్యాదేవి షెనాయ్, డాక్టర్ కుర్షీద్ ఆరా బేగమ్.

శ్రీ బి. వి. పార్థసారథి సెలవు అనంతరం బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ ఎకనమిక్స్ లెక్చరర్‌గా తిరిగి నియమింపబడినారు.

కరీం నగర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. వెంకటేశంకు 62 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

ఆసిఫాబాద్‌లో సోషల్ సర్వీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. రవీనందన్ ప్రతాప్ తాత్కాలికంగా కరీం నగర్‌లో సోషల్ సర్వీస్ ఆఫీసర్ గా ప్రమోట్ చేయబడినారు.

కాగితంపై వ్రాయడమే ఆనందం



మెత్తగా, హాయిగా వ్రాయడమే ఒక్కొక్కసారి సమస్య అవుతుంది. వ్రాయడానికి తగిన ఉత్సాహం, మంచి కాగితం మాత్రమేగాక వీటికి తగినట్టు చక్కగా వ్రాయడానికి తగిన పెన్ను కూడా కావాలి. చక్కగా, హాయిగా, వ్రాయడానికి తగినట్లుగా ప్లాటో పెన్నులు తయారుచేయబడినవి. సునిశితంగాను, శాశ్వతంగాను వుండే పాళీలు వాటికున్నవి. చిట్లవు, పిరా కారదు. అందుచేత రీములు కొలదీ వ్రాయవలసి వచ్చినపుడు అది ఆనందదాయకంగా వుంటుంది.

plato

అంటే కాగితంపై వ్రాయడం ఆనందదాయకమన్న మాట.

ధరలు రు. 4/-ల నుంచి రు. 18/-ల వరకు

మహాత్రేవారి ఉత్పత్తి PLATO

వ్యాపారానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ మా సోల్ డిస్ట్రిబ్యూటర్స్‌కే వ్రాయాలి:—

బెస్ట్ ఫౌంటెన్ పెన్ డిపో
78, దేవకరన్ మేన్షన్
ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 2

గుంటూరు జిల్లాబోర్డు వేలము నోటీసు

గుంటూరు జిల్లాలో కృష్ణాపుష్కర సందర్భములో 20-6-1957 తేది మొదలు 4-7-1957 వరకు పుష్కర యాత్రా స్థలములలోనికి వచ్చు బండ్లమీదను, పశువులమీదను, సుంకములు మద్రాసు పబ్లికు హెల్తు ఆక్టు, 118 సెక్షన్ క్రింద వసూలు చేయు హక్కున్నూ, సీటివాగ్గముల ద్వారా ప్రయాణము చేయు యాత్రికుల పైని సదరు ఆక్టు 117 సెక్షన్ క్రింద విధించబడు పన్ను వసూలు చేయు హక్కున్నూ, ఈ దిగువ ఉదహరింపబడిన స్థలములలో ఆయా తేదీలయందు వేలము వేయబడును. పాట పాడదలచిన వారు ఆయా స్థలములలో ఆయా తేదీలలో హాజరు కావలసినది:—

1.	తాడేపల్లి	లోకల్‌ఫండ్ రహదారి బంగాళా మంగళగిరి	జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ గారి పర్సనల్ అసిస్టెంటు	6-6-57 ఉ. 11 గం.
2.	వైకుంఠపురము	రహదారి బంగాళా అమరావతి	డిటో	7-6-57 ఉ. 10 గం.
3.	అమరావతి	డిటో	డిటో	7-6-57 మ. 2 గం.
4.	తాళ్ళూరు	రహదారి బంగాళా అచ్చంపేట	హైస్కూలు ఇన్‌స్పెక్టరు పత్తెనపల్లి	6-6-57 మ. 2 గం.
5.	పొందుగల	బోర్డు హైస్కూలు గురజాల	డిటో	7-6-57 మ. 2 గం.
6.	పెదకొండూరు	బోర్డు హైస్కూలు పెదపాలెం	హైస్కూలు ఇన్‌స్పెక్టరు తెనాలి	6-6-57 ఉ. 10 గం.
7.	మునుగోటిపురం	బోర్డు హైస్కూలు కొల్లిపర	డిస్ట్రిక్టుబోర్డు రెవెన్యూ ఆఫీసర్, గుంటూరు	6-6-57 ఉ. 10 గం.
8.	చిలుమూరు	లోకల్‌ఫండ్ సత్రము, కొల్లూరు	డిటో	7-6-57 ఉ. 10 గం.
9.	కొల్లూరు	డిటో	డిటో	7-6-57 మ. 2 గం.
10.	హనుమానులపాలెం	లోకల్‌ఫండ్ సత్రము హనుమానులపాలెం	హైస్కూలు ఇన్‌స్పెక్టరు తెనాలి	7-6-57 మ. 2 గం.
11.	వెల్లటూరు	పంచాయతీ సత్రము వెల్లటూరు	డిస్ట్రిక్టుబోర్డు రెవెన్యూ ఆఫీసర్, గుంటూరు	8-6-57 మ. 3 గం.
12.	పెనుమూడి	లోకల్‌ఫండ్ రహదారి బంగాళా, రేపల్లె	హైస్కూలు ఇన్‌స్పెక్టర్ తెనాలి	8-6-57 మ. 3 గం.

పూర్తి వివరములు తెలుసుకొనదలచినవారు, జిల్లాబోర్డు ఆఫీసులో గాని, జిల్లాబోర్డు రెవెన్యూ ఆఫీసరుగారి వద్దగాని, పైన చెప్పబడిన హైస్కూలు ఇన్‌స్పెక్టర్ల వద్దనుంచి గాని కనుగొనవచ్చును.

జిల్లాబోర్డు ఆఫీసు, గుంటూరు, 29-5-57. — (సం) కొమరవోలు నాగభూషణరావు, స్పెషల్ ఆఫీసరు స్థానే.

సంకలోని జుత్తు నివారణకు ఇంపుగా—త్వరలో



అద్భుతమైన ఈ డిపిల్ అనవసరమైన, జుత్తును, మృదువుగా అతి త్వరలో నివారించును. నూతన ఫ్రెంచి పద్ధతిని తయారు చేయబడిన ఈ డిపిల్ [illegible] అతి సులభము.

డిపిల్

జుత్తు నివారణి

ధరలు: డెపిల్ లిక్విడ్ సీసా రు. 2.25; డెపిల్ పౌడరు డబ్బా రు. 1.87. [illegible]



కొత్త భవనాల నిర్మాణం విరమణకు ఇండియా ప్రభుత్వ నిర్ణయం

—ఉక్కు, సిమెంటు పొదుపుకోసం

(మన విలేఖరి) న్యూఢిల్లీ, జూన్ 4—

కేంద్రప్రభుత్వపు వివిధ శాఖలను అవి తలపెట్టిన కొత్త భవనాల నిర్మాణాన్ని విరమించవలసిందిగా శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి సూచన ననుసరించి ఆర్థిక శాఖవారు కోరినట్లు తెలుస్తున్నది.

చివరకు పునాదులు వేసిన భవనాల నిర్మాణం కూడా, వానికి సంబంధించిన కంట్రాక్టులవల్ల యిబ్బందులు రాకుంటే మినహా, ఈ ఆదేశాల మేరకు ఆ భవనాల నిర్మాణం కూడా ఆపివేయవలసి వుంటుంది. అయితే, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రాజెక్టులకు సంబంధించినవానికి మాత్రం ఈ ఆదేశం వర్తించదట.

దేశంలో సిమెంటు, ఉక్కు, తదితర సామగ్రిం సప్లయి కొరతగా వుంది. వానిని విదేశాలనుంచి దిగుమతి చేసుకొనడానికి తగినంతగా విదేశ కరెన్సీ నిల్వలు కూడా లేవు. అందువల్ల సిమెంటు, ఉక్కు వగైరాలను సాధ్యమైనంతవరకు పొదుపుగా వాడుకొనేటట్లు చేయడానికి గాను కేంద్ర ఆర్థికమంత్రి ఈ ఆదేశాన్ని చేశారు.

బడ్జెట్టుపై పార్లమెంటులో జరిగిన చర్చలలో పార్లమెంటుసభ్యులు పెక్కుమంది ప్రభుత్వంలో వ్యయ కర్తనం జరగాలని పదేపదే సూచించారు. శ్రీమతి తారకేశ్వరి సిన్హా కొత్త భవనాల నిర్మాణాన్ని నిరసించా లన్నారు. ఈ సూచనలతో బడ్జెట్టు చర్చ 31 వ తేదీన సమాప్తం కాగా, జులై 1 వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి తన ఆదేశాలను జారీ చేశారు.

ఈ ఏడాది బడ్జెట్టులో భవనాల నిర్మాణానికి గాను కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖవారు 33 కోట్ల రూపాయలను ప్రత్యేకించారు. గత ఏడాది భవనాల నిర్మాణానికి 22 కోట్లు ఖర్చు చేశారు.

ఇలా కొత్త భవనాల నిర్మాణాన్ని వాయిదా వేయడం మాత్రమే కాక, నిర్మాణంలో వున్న భవనాలకు కూడా సిమెంటు, ఉక్కు వాడకాన్ని తగ్గించడానికి తగిన చర్యలు యిదివరకే తీసుకున్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం

నియమావళి విషయమై 9 వ తేదీన పరిశీలన

హైదరాబాద్, జూన్ 4— ఆంధ్రప్రదేశ్ హోం శాఖా మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు జూన్ 9 వ తేదీన ఇక్కడ మంత్రివర్గం స్థాయిని ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణాకు ఏర్పాటు చేయబడగల ప్రాంతీయ సంఘ స్వరూప స్వభావాదులపై తుది నిర్ణయాలు తీసుకోబడగలవని భావింపబడుతున్నది.

ఈ సమావేశానికి ముగ్గురు తెలంగాణా మంత్రులు, ముగ్గురు ఆంధ్ర మంత్రులు హాజరౌతారు.

తెలంగాణాకు ఏర్పాటు చేయబడగల ప్రాంతీయ సంఘ స్వరూప స్వభావాదులపై శ్రీ రంగారెడ్డిగారు తయారుచేసిన ముసాయిదాను గురించి ఆ సమావేశంలో చర్చలు జరుగుతాయి.

ప్రెసిడెంట్ ఉత్తరువు జారీ చేయడం ద్వారా ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేయబడగలదని రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టంలో పేర్కొనబడింది.

హైదరాబాద్‌లో రహదార్ల అభివృద్ధి

రాష్ట్రప్రభుత్వం గ్రాంటు

హైదరాబాద్, జూన్ 4—హైదరాబాదు నగరంలో మురికి పేటలు తొలగించడానికి, రోడ్ల అభివృద్ధికి గాను 1957—58 సంవత్సరానికి 10 లక్షల 29 వేల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ మొత్తంలో 529 వేలు రోడ్ల అభివృద్ధికి, అయిదు లక్షల రూపాయలు మురికిపేటల తొలగింపుకు ఉద్దేశించారు. పోతే కార్పొరేషన్ వారు తమ నిధినుంచి కూడా మరి అయిదు లక్షలు మురికిపేటల కోసం ప్రత్యేకించాలని కార్పొరేషన్‌ను కోరారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ ఎస్. దుర్గయ్యగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఏడాది కార్పొరేషన్ బడ్జెట్టులో రోడ్ల వగైరా ప్రజా శేయస్కార్యాలకోసం 13 లక్షలు ప్రత్యేకించారన్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో పట్టణంలో విద్యుద్దీపాలు రాత్రి అంతా వుంచాలని ప్రభుత్వం కోరి, అందుకింద సాలీనా లక్ష రూపాయల గ్రాంటు యివ్వడానికి అంగీకరించారన్నారు. ఇంకా మరి కొన్ని గ్రాంట్లు కూడా విడివిడిగా యిచ్చేవారని, పోతే హైదరాబాద్ ప్రభుత్వం ఆ గ్రాంట్లన్నింటిని చేర్చి ఎలాంటి షరతులు లేకుండా ఒకే మొత్తంగా యిచ్చేవా రన్నారు. పోతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం యిచ్చిన గ్రాంటును ఫలానా పద్దుల కింద ఖర్చు చేయాలని కోరిం దన్నారు.

హైదరాబాద్, జూన్ 3—హైదరాబాద్ లోని డి. బి. ఆర్. మిల్స్ కంపెనీ యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా హైదరాబాద్‌లోని లేబర్ కోర్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

పందలపాకలోని శ్రీ రామచంద్ర నూలు మిల్లుల యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 5—

	రు. అ. పై.
నవరం చిల్లరధర	72-4-0
సావరిన్ బంగారం	108-0-0
వెండి 100 తులాలు	187-0-0
వెండి తులం 1-కి	1-1-0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	160-00
	పాత రకం	156-00

వేరుసెనగ—2 బజారు ధర:—

3% ఎన్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 329·00

జలవరిచేస్తే రు. 9-6-0 చేర్చుకొనవలెను.

మే 325.0

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ వీశ

ఎం. ఎస్ బెండ్	31·00
రాజా బెండ్	30·50
ఆరోస్	30·00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతో సహా)

అనకాపల్లి (2 బస్తాలు)	103·76
,,	104.01

1957 జూన్ 6, గురువారం

హేమలంబినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ నవమి

నవమి రా॥ 9-31 గంటలవరకు

ఉత్తర రా॥ 8-50 గంటలవరకు

శేష వర్జ్యం: ఉ॥ 6-27 గంటలకు

తె॥ 4-53 గంటలనుండి

ధరలలో మార్పు

ముడి సరకులలో మరియు యితర ఖర్చులలో పెరుగుదల కారణముగా 27 వ మే 1957 నుండి మేము మా సబ్బులలో కొన్నిటి ధరలను పెంచవలసి వచ్చినది

మా సబ్బుల హెచ్చించిన సరసమైన చిల్లర ధరలు యీ దిగువ యీయబడినవి:

	పాత బాణేములు రు.	నయా పైసాలు రు.
501 బారు సబ్బు బారుకి	1-3-3	1·20
501 లాండ్రీ సబ్బు		
(కుటుంబ ఉపయోగపు ప్యాకెట్) ప్యాకెట్టుకు	3-1-0	3,05
501 స్పెషల్ సబ్బు బిళ్ళకు	0-5-9	0·36
నహాన్ సబ్బు బిళ్ళకు	0-4-6	0·28

అమ్మకపు పన్ను మరియు ఉన్న చోట్ల స్థానికపు పన్నులు అదనము.

(దీనిని కత్తిరించి ధరలు సరిచూచుకొనుటకు ఉంచుకొండి)

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

చార్మిస్ టాల్కమ్ పౌడర్ వాడిన పిమ్మట మీరిలా వుండగలరు చార్మిస్ చల్లదనం చేకూర్చి, ఉత్సాహం, ఉల్లాసం కలిగిస్తుంది... పరులు గొలిపే ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.

చార్మిస్ టాల్కమ్ పౌడర్

ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.

ఒడ్డు పట్టిన ఇండియా నౌక

బొంబాయి, జూన్ 4—మే 28 వ తేదీన బర్మా కోస్తాకు ఆవల ఇస్పేక్‌వద్ద ఒడ్డుపట్టిన ఇండియన్ స్టీమర్ విమానం "జగ్‌తార"ను రక్షించడానికి కొలంబో నుంచి హుటాహుటిని పంపబడిన బ్రిటిష్ నౌక "ప్రిన్స్ శాల్‌వోర్" రేపు రాత్రికి "జగ్‌తార"ను చేరనున్నది.

"జగ్‌తార" మే 29 వ తేదీన దాదాపు 6,000 టన్నుల బర్మా బియ్యంతో ఇండియాకు బయలు దేరింది.

నౌకలోని భారతీయ నావికులు 50 మంది సురక్షితంగా వున్నారని, కొద్దిపాటి వరకు మాత్రం పాడయిందని షిప్పింగ్ కంపెనీ ప్రతినిధి తెలిపాడు.

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 4—

నేటి ఓపెనింగ్	....	34.47
నేటి క్లోజింగ్	....	34.46

1957-58 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డు మీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు పోస్టేజి అదనం. రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి, (ఎం-13) జలంధర్‌సిటీ,

Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

57-58 లో పంచవర్ష ప్రణాళికకు పెట్టుబడి

తొలి అంచనాలనుమించి 65 కోట్లు కావలెనట

రాష్ట్రాలు హెచ్చు పన్నులు వేయక తప్పదట

న్యూఢిల్లీ, జూన్ 4—

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద 1957-58 సంవత్సరానికి 900 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వెనకటి సమావేశంలో నిర్ణయించినప్పటికీ, ప్లానింగ్ కమిషన్ కొత్త అంచనాల ప్రకారం ఈ పెట్టుబడి మొత్తం 965½ కోట్ల రూపాయలవరకు పెరిగినట్టు తెలుస్తున్నది.

ఇందులో కేంద్రం వాటా 530 కోట్ల 90 లక్షల రూపాయలుకాగా, రాష్ట్రాల వాటా 434 కోట్ల 60 లక్షల రూపాయలుగా వుంది.

పెట్టుబడి మొత్తం ఆదిలో అనుకున్న దానికంటె పెరిగిన కారణాన, రాష్ట్రాలు కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సహాయానికి తోడుగా కేంద్ర ఆర్థిక మంత్రికి వలెనే కొత్తగా మరి కొన్ని పన్నులు విధించి, తగినంతగా పెట్టుబడి సొమ్మును సేకరించవలసి వుంటుంది.

1957-58 ప్రణాళికలో కేంద్రానికి సంబంధించినంతవరకు, రైల్వేలవల్లగాని, జనరల్ బడ్జెట్టు ద్వారాగాని 149 కోట్లు, అప్పులు స్మాల్ సేవింగ్సువల్ల 123 కోట్లు, ప్రావిడెంట్ ఫండ్లు, తదితర డిపాజిట్లవల్ల 79 కోట్లు, విదేశ సహాయం కింద 143 కోట్లు రానున్నది. ఇందులో 238 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు సహాయంగా యివ్వగా, యింకా భర్తీ చేయవలసిన మొత్తం 37 కోట్ల రూపాయలవరకు వుంది.

పోతే రాష్ట్రాలకు సంబంధించినంతవరకు 1957-58 లో అవి సమకూర్చవలసిన 434 కోట్ల 60 లక్షల రూపాయలలోను, తమ బడ్జెట్టులనుంచి 147 కోట్లు రాబట్టనున్నవి. మిగిలిన 287 కోట్లలోను చాలా భాగం కేంద్రంనుంచి రాబట్టగా, యింకా ఏడునుంచి పదికోట్ల రూపాయలవరకు భర్తీ చేయవలసిన అవసరం వుంది.

నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ గత పర్యాయం సమావేశంలో, రాష్ట్రాలు దాదాపు 40 నుంచి 50 కోట్ల రూపాయలవరకు కొత్త పన్నులను విధించాలని అంగీకరించినా, ఇప్పటి లెక్కలనుబట్టి 30 కోట్ల రూపాయలను మాత్రమే కొత్త పన్నుల ద్వారా రాబట్టనేట్లు తెలుస్తున్నది.

ఈ ఏడాది మార్కెట్‌లో చాలా తక్కువ మొత్తాలు అప్పుగా తీసుకొనదలచారు కనక పెట్టుబడులలో మరి 25 కోట్ల రూపాయల కొరత కూడా ఏర్పడవచ్చునని భావిస్తున్నారు. అదీకాక, కేంద్రం ద్వారానే మార్కెట్‌లో అప్పులు తీసుకోవాలనే సూచన ఫలించినప్పుడు, రాష్ట్రాలు సొంతంగా మార్కెట్‌లో అప్పు చేయడం సాధ్యపడకపోవచ్చునంటున్నారు కూడా. కనక రాష్ట్రాలు తప్పనిసరిగా కొత్త పన్నులను విధించవలసివుంటుందని ప్లానింగ్ కమిషన్‌వారు గట్టిగా చెబుతున్నారు కూడా.

రాష్ట్ర ప్రణాళికలపై నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికలను సమన్వయపరచవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రణాళికల వల్ల, రాష్ట్ర ప్రణాళికల [illegible] ప్రణాళికలు [illegible] ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రణాళికలను [illegible]

అయితే రెవెన్యూ బడ్జెట్టులలో ఆయవ్యయాలను సరిపెట్టవలసిన బాధ్యత రాష్ట్రాలకు కలదని అంగీకరించారటకూడా.

మార్కెట్‌లో అప్పుల పద్ధతి

కేంద్రం కొత్త పథకం

న్యూఢిల్లీ, జూన్ 4—కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌లో తీసుకొనే అప్పులు విడివిడిగా కాక, కేంద్రం ద్వారానే తీసుకోవాలనే సూచనకు సంబంధించిన పథకం వివరాలను రిజర్వు బ్యాంకి, కేంద్ర ఆర్థిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు కలిసి నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో వేడు కానవచ్చిన అభిప్రాయాల దృష్ట్యా సమాలోచనలు జరుపుతారు.

మార్కెట్‌లో పరిస్థితి గిజగిజగా వుందని, అందుబాటులో వున్న సొమ్మును కేంద్రం పూర్తిగా తీసుకుంటున్నదని, కనక కేంద్రమే మార్కెట్‌లో అప్పులు తీసుకొని రాష్ట్రాలకు పంచిపెట్టాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ఒకనివేదికద్వారా నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు సూచించారు. జీవిత భీమాకంపెనీలను జాతీయంచేసినందున, ప్రావిడెంట్ ఫండుల విధానంలో ప్రభుత్వం ఆ దేశాలవల్ల రాష్ట్రాలకు అందుబాటు కాగల మొత్తాలు తగ్గిపోయిన వన్నారట.

దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు మాట్లాడుతూ రాష్ట్రాలు మార్కెట్‌లో అప్పుచేయకుండా నివారించడమనే సమస్య లేదన్నారట. కేంద్రంతో సంబంధంవున్న సంస్థల జోలికిపోకుండా, అప్పులు చేయడానికి రాష్ట్రాలు ప్రయత్నించేపక్షంలో, వడ్డీరేటును మాత్రమే కేంద్రంద్వారా నిర్ణయించవలసి వుంటుందన్నారు.

చివరకు ఈ విషయాలన్నీ రాష్ట్రాల ప్రతినిధులు, రిజర్వుబ్యాంకి, కేంద్ర ఆర్థికశాఖ ప్రతినిధులు కలిసి చర్చించాలనే అభిప్రాయానికి నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌వారు వచ్చారు.

వెంకటగిరిలో ఇన్‌ఫ్లుయెంజా

వెంకటగిరిటవున్, జూన్ 2—నెల్లూరుజిల్లా వెంకటగిరి టవున్‌లో, కాశీపేట, సాతకోట ప్రాంతాలలో 12 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించింది.

వెంకటగిరి సంచారసమితి విభాగంలో తేలిన బంగారుపేట గ్రామంలో, రెండు రోజులలో ప్రస్తుతం 50 మందికి [illegible] ప్రారంభం, [illegible] వాటిలో జనసమూహం చేసిన హెచ్చరికలు.

మెట్టూరు మల్లులు & లాంగ్‌క్లాతులు

నికరమైన, సరసమైన వెలలకు అమ్మబడుతాయి.

తయారుచేయువారు:

మెట్టూరు ఇండస్ట్రీస్ లిమిటెడ్,

మెట్టూర్ డాం: సేలం జిల్లా

మేనేజింగ్ ఏజెంటులు:

W. A. బియర్డ్సెల్ & కంపెనీ

(ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు.

రాబోవు పంటకు మీ ప్రణాళిక

మన దేశములో ప్రతి వారును ప్రణాళిక మనస్సు గలవారై యున్నారు. ఎందుకనగా సక్రమమైన అభివృద్ధి పొందుటకు ప్రణాళిక నేర్పరచుకొనుటయే ముఖ్య పద్ధతి.

దేశమునకు ప్రణాళిక అవసరము. అదేవిధముగా పొగాకు రైతునకు గూడా.

తగినంత ముందుగా జాగ్రత్తకరమైన పద్ధతి నేర్పాటు చేసుకొనుటయే పొగాకు వ్యవసాయము లాభసాటిగా యుండుటకు గల రహస్యము.

రాబోవు పంటయొక్క ప్రణాళికను నిర్ణయించుకొనుటలో సహాయపడు యీ దిగువ విషయములను గురించి మీరు ఆలోచించినారా?

1. ప్రస్తుతపు దిగుబడులను, ధరవరలను అనుసరించి భూమి శిస్తు ఎంత యివ్వగలను?
2. పొగాకు వ్యవసాయమునకు సరిపోవునంత పంట మార్పును చేసిన భూమి నాకు గలదా?
3. పొగాకు పంటకు నిర్ణయించిన భూమిలో సక్రమమైన వ్యవసాయము చేయగలనా?
4. సార్థకమైన తణిఖీ చేసుకొనుటకు నేను యెంత భూమిలో పొగాకు నాటవలెను
5. నాటుటకు నిర్ణయించిన భూమిలో పండు పొగాకును క్యూరింగు చేయుటకు సరిపోవునన్ని బ్యారన్లు నాకు ఉన్నవా?
6. భూమికి ఏవిధమయిన ఎరువులు వాడవలయును?
7. ఆరోగ్యకరమైన మంచి నారును తయారుచేయుటకు నేను ఏమి ఏర్పాట్లు చేయవలయును?

ఆంధ్రదేశపు పొగాకు రైతులను తోడ్పడుచున్న

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ దేశంలో స్థాపితము)

నాణ్యమే లాభము; నాణ్యమునే సాధింపుడు; పరిమాణము కాదు.

ILT-23

Printed and Published by A. Ramaswami Iyer, B.A. B.L. at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 134
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
8-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అమెరికన్ ప్రముఖులకు మాస్కో రేడియో ఆహ్వానం

వాషింగ్టన్, జూన్ 7—అంతర్జాతీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను తెల్పడానికి మాస్కో రేడియో కొందరు అమెరికన్ ప్రముఖులను ఆహ్వానించినట్లు అమెరికన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నిన్న ఇక్కడ విశదం చేశాడు. ఈ విషయమై జూన్‌లో జరగనున్న విద్వద్గోష్ఠికి అమెరికానుంచి ఆహ్వానించబడినవారిలో "బాల్టిమోర్ సన్" పత్రిక డైరెక్టరు ఒకరని ఈయన వివరించాడు. కాని, తక్కిన ప్రముఖుల పేర్లను మాత్రం బహిర్గతం చేయలేదు.

మొత్తం దేశానికి ధాన్యాగారంగా సత్వరమే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి

అధికాహారోత్పత్తి విధానాల గురించి హైదరాబాద్‌లో కేంద్రమంత్రి శ్రీ జైన్ చర్చలు

రైల్వే రవాణా సమస్యలను గురించి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఢిల్లీలో మొన్న సంప్రతింపులు జరిపారు

బావుల సబ్సిడీ పథకం పునరుద్ధరణ: మైనర్ ఇరిగేషన్ స్కీములకు ప్రాధాన్యం

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సూచనలు

హైదరాబాద్, జూన్ 6—

దేశానికి ఆంధ్ర ప్రదేశ్‌ను పెద్ద ధాన్యాగారం చేయడానికి ఉపకరించగల చర్యల గురించి కేంద్ర ప్రభుత్వం ఆహార శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేటి మధ్యాహ్నం యిక్కడ రెండుగంటల సేపు జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించారు.

ఈ చర్చలలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ ప్రభృతులు పాల్గొన్నారు.

యూనియన్ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప కూడా సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం ఉత్పత్తిని వీలైనంతవరకు హెచ్చించడానికి అవలంబించవలసిన విధానాల గురించి ప్రధానంగా చర్చలు జరిగినవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ లక్ష్యాన్ని సాధించడానికి బావుల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించి, మైనర్ ఇరిగేషన్ స్కీములను అమలు పరచడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్టు తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీ జైన్ రేపు ఇక్కడినుంచి విజయవాడ వెళ్లి అక్కడనుంచి మద్రాసు వెడతారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జైన్ ఇక్కడ [illegible] శాసనసభ్యులు కొందరు శ్రీ జె. రామారెడ్డి (మెదక్), శాసనసభ్యుడు శ్రీ రంగారెడ్డి (నిజామాబాదు) గార్ల ప్రాతినిధ్యాన కలుసుకొని మైనర్ ఇరిగేషన్ స్కీములను అమలు పరచాలని కోరినారు.

మేజర్ ఇరిగేషన్ స్కీములకు కేటాయించబడిన సొమ్ములోనుంచి కొంతవరకు మైనర్ ఇరిగేషన్ స్కీములను అమలు పరచడానికి వినియోగించాలని వారు సూచించారు. ప్రస్తుతం టన్ను 380 రూపాయల చొప్పున అమ్మబడుతున్న రసాయనపు ఎరువుల ధరలను తగ్గించాలని, బావుల సబ్సిడీ పథకాన్ని తిరిగి అమలుపరచాలని వారు అభ్యర్థించారు.

తెలంగాణాలో ట్రాక్టర్లకు, బుల్‌డోజర్లకు గంటకు 25 రూపాయల చొప్పున వసూలు చేస్తున్న రేటు హెచ్చుగావున్నదని, ఆ రేటును గంటకు 12 రూపాయలకు తగ్గించాలని రైతులు కోరినారు.

కేంద్ర మంత్రి శ్రీ జైన్ హెచ్చరిక

దొంగ నిల్వలను స్వాధీన పరచుకొంటామని

హైదరాబాద్, జూన్ 6—కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, వ్యాపారస్థులు ధాన్యం నిలవలను అట్టే పెట్టుకుని, విశేష లాభార్జన దృష్టితో చట్టా వ్యాపారం చేసే పక్షంలో ప్రభుత్వం ఆ నిల్వలను స్వాధీనపరచుకోడానికి జంకబోదని హెచ్చరించారు.

ఈ విధంగా స్వాధీనపరచుకున్న బియ్యం నిలవలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి సౌకర్యాలు కల్పించబడిన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించబడుతాయని, ఇలా అప్పగించబడిన బియ్యం ధరలు వరుసంగా వుంచడానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు సబ్సిడీలుకూడా ఇస్తుందని అన్నాడు.

శ్రీ జైన్ ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్పతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతోను, వ్యాపారస్థులతోను చర్చలు జరిపారు.

బియ్యం మరల యజమానులవద్ద, పెద్ద నిలవదారులవద్ద హెచ్చుగా బియ్యం నిలవవున్నదనడానికి తమకు తగినంత దాఖలా వుందని, దీనితో వారు మార్కెటు ధరలు మితిమీరి పెంచి అమితమైన లాభాలు సంపాదించడానికి యత్నిస్తున్నారనికూడా నిదర్శనాలున్నవనీ, ఈ చట్టా మనస్తత్వాన్ని భారత ప్రభుత్వం అణచివేయడానికి నిశ్చయించిందని శ్రీ జైన్ నొక్కి వక్కాణించారు.

షెడ్యూల్డు బ్యాంకులు, ఇతర బ్యాంకులు ధాన్యం నిలవలపై ఇచ్చే బజానాలపై నిబంధనలు కచ్చితంగా అమలుపరచడం విషయమై పరిశీలన జరుపుతున్నామనీ దీనివల్ల వ్యాపారస్థులు నిలవచేసుకున్న ధాన్యం త్వరగా విడుదల కావడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

భారత ప్రభుత్వం బియ్యానికి కల్లంధర నిర్ణయించిందా? అని ప్రశ్నించగా, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. కల్లంధర, గరిష్ఠపుధర— ఇవి రెండు నిర్ణయించడం ప్రభుత్వాభిమతమని, దీనివల్ల రైతులు చిత్తస్థైర్యం దెబ్బతినదని, ఇందువల్ల ఈ రెండింటి నిర్ణయంకోసమే ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఏమైనా బియ్యంధర ఇక పెరగకూడదని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అత్యవసర వస్తువుల (సవరణ) బిల్లు ఆమోదం కోసం రాజ్యసభ సమావేశం పొడిగించడమే భారత ప్రభుత్వాశయానికి తార్కాణ" అన్నాడు.

ఆంధ్రప్రదేశ్ కేంద్రంనుంచి బియ్యం సరఫరాలు పొందే అవకాశం వుందా?—అని ప్రశ్నించగా "నే నిక్కడికి రావడం బియ్యం యివ్వడానికికాదు. తీసుకుని వెళ్లడానికి. కాని, అవసరమైతే ఆంధ్ర ప్రదేశ్ నుంచి తీసుకెళ్లిన బియ్యం మరల ఆంధ్రప్రదేశ్‌కే సరఫరా చేయవచ్చు." అని ఆయన సమాధాన మిచ్చారు.

పార్లమెంటు ఆమోదించిన అత్యవసర వస్తువుల (సవరణ) చట్టంకింద జారీచేయబడిన నోటిఫికేషన్ ప్రకారం బియ్యం ధరలు స్తంభించిపోయాయని, భారత ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ జారీచేయడానికి ముందున్న మూడునెలల్లో వున్న సరాసరి ధరల ప్రకారం బియ్యం కొనడానికి అధికారం సంపాదించిందని శ్రీ జైన్ అన్నారు.

ఈ సరాసరి ధరలుకూడ హెచ్చుగా వుండవా? అని ప్రశ్నించగా, తమ వుద్దేశం మార్కెటును క్రమబద్ధం చేయడమేగాని, మరొకటి కాదన్నారు.

వ్యాపారస్థులు బియ్యం ధరల పెరుగుదలను అరికట్టడానికి మాత్రమేకాక, తగ్గించడానికి కూడా బియ్యం నిల్వలను మార్కెటుకు నిరాఘాటంగా సరఫరా చేయడానికి హామీ యిస్తే, వారి నిల్వలను స్వాధీనపరచుకొనే అవసరమే లేదని, కాని, నిలవదారులు హెచ్చు లాభాలు సంపాదించడంకోసం ధరలపై సట్టా ప్రారంభిస్తే మాత్రం ఈ నోటిఫికేషన్ ప్రకారం నిల్వలను యావత్తూ స్వాధీనపరచుకుంటాము. ఎక్కువ లాభాలు వస్తాయన్న దృష్టితో ధాన్యం దాచివేయాలనే మనస్తత్వం దేశమంతటా కనిపిస్తుంది. ఈ మనస్తత్వాన్ని తొలగించడమే మా వుద్దేశం" అని ఆయన అన్నారు.

రాష్ట్రాల మధ్య బియ్యం రవాణాపై కూడా కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించగలదనే వార్తలు కేవలం వూహాగానమని, ఇది భారత ప్రభుత్వానికి చేయబడిన సూచన మాత్రమేనని అన్నారు.

రైతులు దాచిన నిలవలను విడుదల చేయడానికి కేంద్రప్రభుత్వం ఇక ఎలాటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించగా, షెడ్యూల్డు బ్యాంకులు ఇతర బ్యాంకుల ధాన్యం నిలవకు బజానాలివ్వడంపైనగూడా నిబంధనలు విధించ[illegible] అని కేంద్ర ప్రభుత్వం ఆహార వ్యవసాయశాఖ ఆలోచిస్తున్నదని అన్నారు.

ఈ సందర్భంలో ఆయన కలకత్తా రైలు స్టేషనులో పడివున్న 700 వాగనుల బియ్యం నిలవలను వుదాహరించారు. కలకత్తా మార్కెటులో బియ్యం [illegible] గమనించి వ్యాపారస్థులు స్టేషనులోపడివున్న బియ్యాన్ని డెలివరీ తీసుకోలేదని అన్నారు.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వ, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ [illegible] పరీక్షకు చేర్చు కోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) స్వయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చేరవచ్చును. హాస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రైనింగు ఏర్పాటు చేయబడును. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ఒకరూపాయి మనీయార్డరుద్వారా దిగువ అడ్రసుకు పంపండి. మనీయార్డరు కూపనులో మీ పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.
సి. జె. [illegible] మాధవరావు, [illegible] (ఇండియా), ప్రిన్సిపాల్.
కాలేజి 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

తాలూకా ప్రాతిపదికపైనే సరిహద్దు వివాదాల పరిష్కారం

గ్రామాన్ని పరిగణించడానికి వీలు లేదని రెవిన్యూ మంత్రికి దక్షిణ సరిహద్దు సంఘం విజ్ఞప్తి

ఆందోళన సాగిస్తున్నవారు రాజకీయవేత్తలే కాని ప్రజలు ఎంతమాత్రం ఆసక్తి చూపడంలేదని విమర్శ

హైదరాబాద్, జూన్ 7—

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాలను పరిష్కరించడానికి దౌత్యం జరుపుతున్న ఇండియా ప్రభుత్వం మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ పటాస్కర్‌కు ఆంధ్ర దక్షిణ సరిహద్దు సంఘం ఒక మెమొరాండాన్ని సమర్పిస్తూ సరిహద్దుల నిర్ణయంలో తాలూకాను ప్రాతిపదికగా తీసుకొనవలెనని కోరింది.

చిత్తూరు జిల్లాకు చెందిన దక్షిణ సరిహద్దు సంఘం సభ్యులు స్టీరింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పి. వి. సుందరవరదులుగారి నాయకత్వాన రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని కలుసుకొని, రేపు శ్రీ పటాస్కర్ ఇక్కడికివచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించినపుడు, ఆంధ్ర ప్రభుత్వం గట్టిగా ఆయనకు చెప్పవలసిన విషయాలను వివరించింది.

చిత్తూరు, హోసూరులకు సంబంధించిన అన్ని సరిహద్దు వివాదాలను రాష్ట్రాల పునర్నిర్మాణానికై ఇండియా ప్రభుత్వం రూపొందించిన సిద్ధాంతాల ప్రకారమే పరిష్కరించబడవలెనని దక్షిణ సరిహద్దు సంఘం సూచించింది. వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతంలో ఒక భాషావర్గానికి చెందినవారు నూటికి 70 మంది వుంటే ఆ ప్రాంతాన్ని ఆ భాషావర్గానికి చెందిన రాష్ట్రంలో కలుపవలెనని అప్పుడు ఇండియా ప్రభుత్వం నిర్ణయించిన సంగతి ఉదహరిస్తూ ఈసూత్రం తందృష్ట్యా పరిశీలించినపుడు చిత్తూరు జిల్లాలో ఏ ప్రాంతాన్ని అయినా కదిలించడానికి వీలుండదని, ఆ జిల్లా మొత్తం యథాతథంగా ఆంధ్ర ప్రదేశ్‌లో వుండిపోవలసిందేనని ఈ కమిటీ వివరించింది.

మద్రాసు ప్రభుత్వం యాజమాన్యం కింద జనాభా లెక్కల సేకరణకై స్పెషల్ ఆఫీసర్ అర్బుథనాట్ సేకరించిన గ్రామాల వారీ లెక్కలను గాని, ఆ లెక్కలు ప్రాతిపదికగా తయారు చేయబడిన మ్యాపులను గాని పరిశీలించడానికి, వీలులేదని కూడా దక్షిణ సరిహద్దు సంఘం హెచ్చరించింది. లోగడ మద్రాసు ప్రభుత్వంతో ఆంధ్ర ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికను ఇప్పుడు అసలు జరపడానికే వీలులేదని కూడా వారు సూచించారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం విషయంలో ఇండియా మొత్తంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్నిర్మించబడినపుడు తాలూకా మొత్తం ఒక ప్రాంతంగా పరిగణించబడి, తాలూకాల ప్రాతిపదికపై సరిహద్దుల నిర్ణయం జరిగినప్పుడు ఒక్క తిరుత్తణి తాలూకా విషయంలోమాత్రమే ఆ పద్ధతి పనికిరాదంటూ, గ్రామాన్ని ప్రాతిపదికగా ఎందుకు తీసుకోవలెనని కూడా ఈ సంఘం హెచ్చరించింది.

మద్రాసు రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలు ఉత్తరార్కాటు, సేలం, చెంగల్పట్టు జిల్లాలలో మొత్తం పదిలక్షలమంది తెలుగువారుండగా ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాలు నెల్లూరు చిత్తూరు జిల్లాలలోనూ [illegible] మాత్రమే అరవలు ఉన్నారని సూచించి, మద్రాస్ రాష్ట్రంలో అధిక సంఖ్యలో తెలుగువారుండ, ఆంధ్రప్రదేశ్‌లో అరవలు కొద్దిగా వున్నప్పటికీ చిత్తూరు జిల్లాను, ముఖ్యంగా తిరుత్తణిని గురించి మద్రాసులో సాగించబడుతున్న ఉద్యమం [illegible] సరిహద్దు సంఘం వివరించింది.

సరిహద్దులపై రెండు వైపులా వున్న ప్రజలెవ్వరూ అసలు ఈ సంగతే పట్టించుకొనడంలేదని, ఎక్కడ వున్నవారు అక్కడే వుండిపోవడానికి ఇష్టపడుతున్నారని సూచిస్తూ, నిజానికి ఈ ఉద్యమం ప్రారంభించి అనవసరమైన ఆందోళన సాగిస్తున్నవారు స్వార్థపరులైన రాజకీయవేత్తలేనని కూడా సూచించింది.

ఈ రాయబారవర్గంలో శ్రీ సుందరవరదులుగారు గాక, శ్రీ పి. గోపాలరెడ్డి యం. యల్. ఏ., శ్రీ బాదూరు రామానుజుల రెడ్డి, శ్రీ కె. మునిరెడ్డి, శ్రీ ఆర్. గురప్ప నాయుడుగార్లు వున్నారు.

పరిమితంగానే వీసాల జారీ

విదేశ రాయబారి కార్యాలయాలకు లంక ప్రభుత్వం వినతి

కొలంబో, జూన్ 6—విదేశాలకు పోగోరే లంక పౌరులకు వీసాలను మంజూరు చెయ్యడానికి ముందు తమతో సంప్రతించవలసిందని లంక ప్రభుత్వం నేడు కొలంబోలోని విదేశ రాయబార కార్యాలయాలను కోరిందని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నాడు.

లంక పౌరులకు యింతవరకు విదేశాలకు స్వేచ్ఛగా ప్రయాణం చెయ్యడానికి గల సౌకర్యాలను పరిమితం చెయ్యాలన్న ప్రభుత్వ విధానం పరంగానే ఈ చర్య గైకొనబడింది.

మాజీ ప్రధాని, యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీ సేనానాయకే నేడు ఫెడరల్ పార్టీ సత్యాగ్రహోద్యమ ప్రయత్నంపై వ్యాఖ్యానిస్తూ, ఆ పార్టీ కోర్కెలు నెరవేర్చడం అసంభవమనీ, సత్యాగ్రహోద్యమ ప్రయత్నం విఫలం కాక తప్పదనీ అన్నాడు.

భాషా సమస్యపై ఏర్పడుతున్న విషమ స్థితిని తొలగించడానికి రౌండ్ టేబిల్ సమావేశం జరిపించడం యుక్తమని శ్రీ సేనానాయకే అన్నాడు.

ఈ సత్యాగ్రహోద్యమం ఫలితంగా ఇప్పుడు లంకలోని వేర్వేరు పక్షాల ప్రజలమధ్య మిగిలివున్నసుహృద్భావం తొలగిపోగలదని, తమిళ భాషకు అధికార భాషతో సమాన ప్రతిపత్తి కావాలని వాదించడం కంటె దానికి సముచితమైన స్థానం యివ్వాలని కోరడమే యుక్తం కాగలదని అన్నాడు.

లంక అధికార భాషగా సింహళ భాషే అని నిర్ణయించే శాసనం వార్షిక దినం జూన్ అయిదవ తేదీ తమిళ భాష మాట్లాడే ఉత్తర తూర్పు ప్రాంతాలలో విచార దినంగా పరిగణించబడింది.

ఈ ప్రాంతాలలోని ఇళ్లపై నల్లజెండాలు ఎగురవేయబడ్డాయి. ప్రజలు చేతులకు సంతాప సూచనగా నల్లని గుడ్డలు చుట్టుకొన్నారు. జాఫ్నాలో పెద్ద అసమ్మతి ఊరేగింపు జరిగింది.

లంక తూర్పు కోస్తాలో ట్రింకోమాలీవద్ద వున్న బ్రిటిష్ నౌకా స్థావరం, అక్కడకు 20 మైళ్లలోని కటునాయకివద్ద వున్న రాయల్ వైమానిక స్థావరాలు వచ్చే అక్టోబరులో లంకకు అప్పగించి వేయబడగలవని, ఈ సందర్భంలో బ్రిటన్, లంకల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారంలో ప్రకటించబడగలదని ఒక అధికారవర్గంవారు నేడు ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు.

హామర్ షెల్డ్‌తో శ్రీ మీనన్ చర్చ

ఆదివారంనాటికి ఢిల్లీకి పునరాగమనం

న్యూయార్క్, జూన్ 6—ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌తో సమావేశం ఏర్పాటు చేసుకొన్నాడు.

క్రిందటి వారంలో శ్రీ మీనన్ న్యూయార్క్‌కు వచ్చిన తర్వాత శ్రీ హామర్‌షెల్డ్‌తో జరిపిన సమావేశాలలో యిది రెండవది.

శ్రీ మీనన్ శ్రీ హామర్‌షెల్డ్‌తో ఆయుధ విసర్జనను గురించి, ముఖ్యమైన యితర అంతర్జాతీయ ప్రతిపాదనలను గురించి చర్చించవచ్చునని అభిజ్ఞులు అన్నారు.

శ్రీ మీనన్ రేపు సాయంత్రం పారిస్‌మీదుగా న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.

తాను శుక్రవారంనాడు న్యూయార్క్‌నుంచి విమానంలో బయలుదేరి ఆదివారంనాడు ఢిల్లీకి చేరగలననుకొంటున్నానని, ఈ నెలలోనే ఆ తర్వాత ప్రధాని పండిట్ నెహ్రూతో కలిసి లండన్‌లో కామన్వెల్త్ సమావేశంలో పాల్గొనడానికి వెళ్తానని శ్రీ మీనన్ అన్నారు.

మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ చేసిన విందు సందర్భంగా యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూనే శ్రీ మీనన్ ఈ సంగతులు చెప్పారు.

సెప్టెంబరులో సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంనాటికింకు ఆయన తిరిగి న్యూయార్క్‌కు రాకపోవచ్చునని, ఆ లోగా కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంలో విచారణ ఏర్పాటుచేసే రావచ్చునని అనుకుంటున్నారు.

"కాశ్మీర్ విషయమై [illegible] ప్రతినిధులకే ఎక్కువ [illegible] వని శ్రీ మీనన్ అన్నారు.

ఇజ్రాయల్‌పై సవూదీ అరేబియా నిందారోపణ

తన కోస్తా స్థావరాలపై ముట్టడులు జరుపుతున్నదని

న్యూయార్క్, జూన్ 4—ఒక ఇజ్రాయల్ నౌక తమ కోస్తాపై ముట్టడి జరిపి మెక్కాకు అనుశ్రుతంగా ముస్లిములు యాత్రసాగించే నౌకామార్గాలకు ముప్పు తెచ్చిపెట్టిందని సవూదీ అరేబియా నేడు ఆరోపించింది.

మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌కు భద్రతా సంఘం అధ్యక్షుడు డాక్టర్ రోనాల్డ్ వాకర్‌కు (ఆస్ట్రేలియా) ఒకే ధోరణిలో వ్రాయబడిన లేఖలలో తమ హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలను తీసుకోవడం న్యాయసమ్మతం కాగలదని సవూదీ అరేబియా అన్నది.

మిత్రరాజ్యసమితిలోని సవూదీ అరేబియా శాశ్వత ప్రతినిధి షేక్ అబ్దుల్లా అల్ ఖయాల్ అందజేసిన ఈ లేఖలో ఇజ్రాయలీ సైనికాధికారులు సవూదీ అరేబియా సరిహద్దులపై దురాక్రమణ చర్యలు తీసుకొంటున్నట్లు పునరుద్ఘాటించబడింది.

తమ సందేశం 80 మంది సభ్య రాజ్యాలమధ్య పంచిపెట్టబడాలనే సవూదీ అరేబియా ప్రతినిధి అన్నాడు. అయితే ఆ తర్వాత భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసుకునే అవకాశం కూడా వుంది.

ఇజ్రాయలీ యుద్ధ నౌకలు మే 27 వ తేదీని టిరాన్ దగ్గర ఒక గస్తీ స్థావరాన్ని ముట్టడించినాయని, మరునాటి రాత్రి మరి రెండు ఇజ్రాయలీ నౌకలు ఒక గంటకుపైగా అల్‌టూరా ప్రాంతంపై ముట్టడి జరిపాయనీ, మే 29 వ తేదీని ఒక ఇజ్రాయలీ యుద్ధ నౌక సవూదీ అరేబియా కోస్తా స్థావరాలపై సెర్చిలైట్లు ప్రయోగించిందని కూడా ఈ లేఖలో ఆరోపించబడింది.

ఎగుమతిదారులకు ప్రోత్సాహం

బహుమానమిచ్చే పద్ధతి ప్రారంభించాలని సూచన

న్యూఢిల్లీ, జూన్ 6—విదేశాలకు ఎగుమతులను ప్రోత్సహించే సమితి సభ్యుల ఎగుమతులు చేయడంలో ప్రథమ స్థానాన్ని పొందిన ఉత్పత్తిదారులకు ప్రెసిడెంట్ పతకాన్నో, లేదా మరొక విధమైన బహుమానాన్నో ఇవ్వవలసిందని ఎగుమతుల సలహాసంఘానికి శ్రీ యస్. యల్. కిర్లోస్కర్ సూచించారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిదృష్ట్యా దేశ భక్తితో ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం అవసరం కనుక ఇలాంటి ప్రోత్సాహం వుండాలని ఆయన వివరించారు.

మంత్రివర్గ విస్తరణ ప్రతిపాదన విరమణ

కాంగ్రెసు హైకమాండ్ సలహా ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 6—

రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్నిర్మించి, డిప్యూటీ మంత్రులను నియమించాలనే ప్రతిపాదన విరమించబడినట్టు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ చెప్పారు.

ప్రస్తుతం 13 మంది సభ్యులు గల ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం ఇప్పటికే తగినంత పెద్దదిగానే వుండగా, కొత్త సభ్యులను ఎంత మందిని నియమించినా అది భారం కాగలదనే అభిప్రాయముతో కాంగ్రెసు హైకమాండ్ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ప్రతిపాదనకు అనుకూలాన్ని ప్రకటించలేదని శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

మద్రాసు వంటి రాష్ట్రంలో ఎనిమిది మంది సభ్యులు మాత్రమే గల మంత్రివర్గం పనిచేస్తూ వున్నప్పుడు ఇప్పటికే దాని కంటె చాలా పెద్దదిగావున్న ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గాన్ని విస్తరింపజేయడం అనవసరమని కాంగ్రెసు హైకమాండ్‌వారు సూచించారట.

తెలంగాణా ప్రాంతంనుంచి అసెంబ్లీకి ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మార్చి 20 వ తేదీన శాసనసభా కాంగ్రెసు పార్టీకి నాయకుడుగా ఏకగ్రీవంగా తిరిగి ఎన్నుకోబడిన నాటినుంచి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి మంత్రివర్గ విస్తరణం ఒక సమస్యగా వుంటున్నది. శ్రీ సంజీవరెడ్డిగారు పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నుకోబడిన తర్వాత మంత్రివర్గ విస్తరణ సమస్య విషయంలో కాంగ్రెసు హైకమాండుతో చర్చలు జరపడానికి ఢిల్లీ వెళ్లివచ్చారు కూడా. అయితే, ఈ సమస్యపై నిర్ణయాన్ని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశం వరకు కాంగ్రెసు హైకమాండ్ వారు వాయిదా వేశారు. కాంగ్రెసు హైకమాండ్‌వారు ఇప్పుడు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అనవసరమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి సలహా యిచ్చారు.

జపనీస్ కోర్టులో అమెరికన్ సైనికుని విచారణ

వాషింగ్టన్, జూన్ 4—ఒక జపనీస్ స్త్రీని హత్యచేసినట్లు నేరం ఆరోపించబడిన ఒక అమెరికన్ సైనికుని జపనీస్ న్యాయస్థానం విచారించడానికి అమెరికన్ ప్రభుత్వం అంగీకరించిందని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్, రక్షణ మంత్రి శ్రీ చార్లెస్ విల్సన్ నేడు అన్నారు.

ఫ్రాన్సులో కొత్త మంత్రివర్గం

ప్రెసిడెంట్ కోటీ ఆహ్వానానికి మాజీ రక్షణమంత్రి సమ్మతి

పారిస్, జూన్ 5—మోలె మంత్రివర్గంలో రక్షణ మంత్రిగా పనిచేసిన రాడికల్ నాయకుడు శ్రీ మారిస్ బోర్జెస్—మౌనూరీ కొత్త మంత్రివర్గం నిర్మించే ప్రయత్నం చేయడానికి అంగీకరించాడు.

"నేను ఈ సందర్భంలో త్వరితంగానే వ్యవహరించగలననుకొంటున్నాను." అని ఆయన అన్నాడు.

ఒక వారం రోజులుగా ప్రయత్నించి తన నూతన మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలు నెరవేరలేదని పాప్యులర్ రిపబ్లికన్ నాయకుడు శ్రీ పియర్ ఫ్లిమ్లిన్ ఒప్పుకొని, మరి యిద్దరు మంత్రులు ఈ బాధ్యతను వహించడానికి నిరాకరించిన పిమ్మటనే శ్రీ బోర్జెస్‌మౌనూరీ యిందుకు సమ్మతించాడు.

15 రోజులుగా ఏర్పడివున్న విషమ స్థితిని తొలగించడానికి నేడు నిరాకరించిన వారిలో ఒకరు యింతవరకు ప్రధానిగా పనిచేసిన శ్రీ మోలెయే.

ఇండియాలో లంక రాయబారి

సర్ రిచర్డ్ అలువిహారే నియామకం

న్యూఢిల్లీ, జూన్ 5—ఇండియాలో లంక కొత్త హైకమిషనర్‌గా సర్ రిచర్డ్ అలువిహారే నియమించబడ్డాడని ఇండియా ప్రభుత్వ విదేశాంగ మంత్రి కార్యాలయం నేడు ప్రకటించింది.

లంక ప్రభుత్వంలో ఈయన పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్‌గా పనిచేసి 1956 లో ఉద్యోగంనుంచి విరమించుకొన్నారు. కొంతకాలం లంక సివిల్ సర్వీస్ అసోసియేషన్‌కు ఆయన అధ్యక్షుడుగా కూడా వున్నారు.

PUBLICITY ARTS

కాష్మీర్-కుసుమం
సాంటలక్స్
యునైటెడ్ కన్సరన్, మద్రాసు-1.

వైద్య సోదరులకు విజ్ఞప్తి

గవర్నమెంటు రిజిష్టరు ఆయుర్వేద డిప్లొమాలు పోస్టుద్వారా పొందవచ్చును. వివరములకు 25 నయాపైసా స్టాంపులు పంపవలెను.

డాక్టర్ యం. సూర్యనారాయణ,
గుత్తి ఆర్.ఎస్. (పోష్టు), అనంతపురంజిల్లా.

నూర్జహాన్ సెంటు
5 రోజులు పరిమళముండును
అన్నిచోట్ల దొరకును
తయారు: దేవరపల్లి సత్యనారాయణరావు & కో.

పోలీసు డిపార్టుమెంటు
ఫైర్ సర్వీసు బ్రాంచి

వేలము నోటీసు

20—6—1957 తేదీన పగలు 10 గం.లకు నిడదవోలు ఫైర్‌స్టేషన్ వద్ద 1939 మోడలు మొబైలు టాంకు యూనిట్టు ఎ. డి. డబ్ల్యు. 266 బహిరంగముగా వేలము వేయబడును. వలయు పాటదారులు వివరములను ఏలూరు జిల్లా ఫైర్ ఆఫీసర్ వారి వద్ద నుండి పొందవచ్చును. మొబైలు టాంకు యూనిట్‌ను నిడదవోలు ఫైర్‌స్టేషన్ వద్ద వుదయం 10 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల మధ్య పని చేయు వేళలయందు చూడవచ్చును.

వై. ఎం. రోషన్,
జిల్లా పోలీసు సూపరింటెండెంట్,
పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రకటన

విజయవాడ, గుడివాడ పట్టణములలో గల గవర్నమెంటు హరిజన బాలుర హాస్టలుకు ఆహార పదార్థములు, కట్టెపుల్లలు వగైరాలను 1957-58 (స్కూలు సంవత్సరమునకు) సరఫరా చేయుటకు టెండర్లు కావలెను. గాన 18-6-57 తేదిలోగా కృష్ణాజిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్ గారికి సీల్డు టెండర్లు దాఖలు చేసికొనవలెను.

పూర్తి వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్.

...ణ రైల్వే
నోటిఫికేషన్

...వాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ వారి సంక్షిప్తపరచబడిన తంతి విళాసం 'DIVRAIL' అని ప్రజలకు తెలియచేయుటకుగాను ఇందుమూలమున ప్రకటించడమైనది.

డివిజనల్ సూపరింటెండెంట్.

గృహ ప్రకటనలు

జ్యోతిషము

PROFESSIONAL

శ్రీ వసిష్ఠ నాడి జోతిడ నిలయం: పాత తాటాకులలోనుంచి సరైన జ్యోతిష ఫలితములు చదివి చెప్పబడును. ఒకసారి వస్తే మీకే తెలుస్తుంది. వివరములకు:

ఎస్. పి. కళ్యాణసుందరం,
19, శివరామన్‌వీధి, ట్రిప్లికేన్, మద్రాసు.

ప్రకటన

బొంబాయిలో మిక్కిలి కేంద్ర స్థానమైన చర్చిగేట్ ప్రదేశంలో నిర్మింపబడిన క్రొత్త భవనంలో పెద్ద ఫరంలకు కౌలు బాడుగ పద్ధతి మీద ఆఫీసు జాగా లభించగలదు. లిఫ్టులతోను, అధునికమైన పారిశుధ్యపు ఏర్పాట్లతోను ఈ భవనము సొగసుగా నిర్మింపబడియున్నది. మొత్తం వైశాల్యం ఇంచుమించు 20,000 చ. అడుగులు, ప్రతి అంతస్తును ఇంచుమించు 3,400 చ. అడుగులు, పూర్తిగ గాని కొంతగాని ఇవ్వబడును. వివరములకు:

**Mali Ram Mittal, 2nd Floor,
51, Mahatma Gandhi Road,
Bombay-1.**

ఎయిర్ ఫ్రాన్సుకు హెచ్చరిక

సంజాయిషీ నివ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 5—మే 25 వ తేదీన లండన్ వెళ్లుతున్న ఎయిర్ ఫ్రాన్సువారి విమానంలో అయిదుగురు సభ్యులుగల భారతీయ కుటుంబాన్ని పాలం విమానాశ్రయంలో ఎక్కనివ్వనందుకు తగు సంజాయిషీ నివ్వవలసిందని ఎయిర్ ఫ్రాన్స్ అధికారులను ఇండియా ప్రభుత్వం హెచ్చరించింది.

ఈ సంఘటన గురించి పూర్తిగా దర్యాప్తు జరపవలసిందిగా ఆదేశించబడిన పౌర విమానయాన శాఖ డైరెక్టర్ లండన్ వెళ్లుతున్న ఈ భారతీయ కుటుంబాన్ని ఎందుకు తమ విమానంలో ఎక్కనివ్వలేదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా ఎయిర్ ఫ్రాన్స్ అధికారులను హెచ్చరించాడు.

పంజాబ్‌నుంచి వచ్చిన ఈ కుటుంబీకులు అత్యంత ధనవంతులైన సిక్కులు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 8, శనివారం

ఎగుమతి, దిగుమతుల విధానం

"ఇన్ని కష్టాలు తప్పనప్పుడు, ఇన్ని త్యాగాలు తప్పనప్పుడు ఈ స్వరాజ్య సమరం దేనికి? దీన్ని విరమించితే పోదా? కనీసం మరి కొంతకాలంపాటు దీన్ని వాయిదా ఎందుకు వేయరాదు?"—ఈవిధంగా 1947 వ సంవత్సరానికి పూర్వం ఎవరైనా పలికివుంటే, ప్రజల దృష్టిలో వారెంతగా పలచబడేవారు! కాని, ఈనాడు మాత్రం "పంచవర్ష ప్రణాళిక భారంగా పరిణమిస్తే, దానికి ఎందుకు స్వస్తి చెప్పరాదు? కనీసం దాన్ని ఎందుకు పొడిగించరాదు?" అని కొందరు పలుకుతుంటే, ఆ మాటలను కంటగించుకొనడానికి మారుగా హర్షించడం సయితం అక్కడక్కడ జరుగుతున్నది! ఇది నిజంగా అతి శోచనీయ పరిణామం!

పంచవర్ష ప్రణాళిక అంటే అక్కడొక ఆనకట్ట, ఇక్కడొక ఎరువుల ఫ్యాక్టరీ, ఇంకొక చోట ఒక ఉక్కు కర్మాగారం, వేరొక చోట ఒక వైజ్ఞానిక పరిశోధనాగారం మాత్రమే కావు. ఇవన్నీ కూడా పంచవర్ష ప్రణాళికలో భాగాలనడం నిజమే! కాని, ఆ ప్రణాళిక పరమలక్ష్యం,—కేవలం ఉత్పత్తిని పెంచడమే కాదు; జాతీయ సంపదను అభివృద్ధిపరచడమే కాదు కూడా. ఎన్నో కష్టాల కోర్చి, ఎన్నెన్నో త్యాగాలను చేసి, ఎట్టకేలకు మనం సముపార్జించుకోగలిగిన జాతీయ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోడానికే ఆ ప్రణాళిక ప్రధానంగా ఉద్దేశించబడింది.

స్వాతంత్ర్య సాధనకు మనం కొన్ని ప్రత్యేక పద్ధతులను అవలంబించాము. ఆ పద్ధతులద్వారానే స్వాతంత్ర్య రక్షణ మనకు సాధ్యం కాకపోవచ్చు. ఇది ఆ పద్ధతుల వైశిష్ట్యాన్ని శంకించడం కాదు; వాటి శక్తిని కాదనడమూ కాదు. కాని, అన్ని సమయాలలోను అవే పద్ధతులను అనుసరించడం మనకు సాధ్యం కాగలదా? ఇంతకంటె ముఖ్యమైన ప్రశ్న మరొకటి వున్నది. అన్ని సమయాలలోను అట్టి పద్ధతులతో మనలను ముందుకు నడపడానికి ఒక గాంధీజీ లభిస్తాడా? అట్టి మహాత్ములు ఏ వేయి సంవత్సరాలకో ఒకరు చొప్పున తప్ప ప్రపంచం మొత్తంపైనే అవతరించరు.

స్వాతంత్ర్య సముపార్జనకు మనం అనుసరించిన పద్ధతులకు భిన్నమైనవి ఆ స్వాతంత్ర్య రక్షణకు అవసరమన్ని అంగీకరిస్తే (దీన్ని అంగీకరించక తప్పదు) వ్యావసాయక, పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో వీలైనంత బలాన్ని వీలైనంత త్వరగా మనం కూర్చుకొనక తప్పదని కూడా అంగీకరించవలసి వుంటుంది. తిండిగింజలకోసం దిగుమతులపై ఆధారపడవలసిన ఏ దేశం, భారీ పరిశ్రమలు లేని ఏ దేశం, ఆర్థికంగా దుర్బలమైన ఏదేశం ఆధునిక యుగంలో తన స్వాతంత్ర్యాన్ని చెక్కు చెదరకుండా ఎంతోకాలం కాపాడుకోలేదు. ఈ దృష్టినుంచిచూస్తే, మన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక—భారీ పరిశ్రమల అభివృద్ధిని ప్రత్యేకించి లక్షిస్తున్న ఈ ప్రణాళిక—మన స్వాతంత్ర్య రక్షణ ప్రణాళికే: దీన్ని తగ్గించమనడం, లేదా, దీనిని పొడిగించవలెననడం, మన జాతీయ స్వాతంత్ర్య సంరక్షణ విషయమై ప్రమత్తత వహించమనడం తప్ప అన్యం కాదు.

స్వాతంత్ర్య సాధనకోసం నిన్న, మొన్నటివరకు అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత, తిరిగి ఇంత త్వరలోనే ఆ స్వాతంత్ర్య రక్షణకు తగు పాటవాన్ని సంపాదించుకొనడంకోసం త్యాగాలను చేయడమంటే, అది బాధగా తోచడం సహజమే. కాని, నిత్య జాగరూకతతోపాటు నిరంతర త్యాగం కూడా స్వాతంత్ర్య మూల్యం. అయితే, ప్రస్తుతం ఒక జాతిగా మనకున్న దౌర్బల్యాలను తొలగించుకుంటే, ఆర్థికంగాను, పారిశ్రామికంగాను మన దేశాన్ని అభివృద్ధి చేసుకుంటే, అటుపైన నిత్య జాగరూకత అవసరమైనా, నిరంతర త్యాగం అవసరం కాబోదు.

ఆర్థికంగా, పారిశ్రామికంగా పాటవాన్ని సంపాదించుకోడానికి మనకు వెంటనే కావలసినవి భారీ పరిశ్రమలు. వాటికి కావలసిన ముడి ఖనిజాలు మనకు విశేషంగానే వున్నాయి. పోతే, కావలసినవి యంత్రాలు మాత్రం. వాటిని కాలక్రమాన మనదేశంలో మనం ఉత్పత్తి చేసుకోవాలి కాని, ప్రస్తుతానికి మాత్రం విదేశాల నుంచి దిగుమతి చేసుకొనక తప్పదు. ఏ విదేశానికో మన రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఎంతో కొంత అమ్ముకొనకపోతే, ఈ యంత్రాలు మనకు ఉచితంగా లభించవు. అందువల్ల మరి కొంత పన్నుల భారానికి సమ్మతించి, కడుపు కట్టుకునైనాసరే, విదేశాలకు ఎగుమతులను పెంచి, యంత్ర పరికరాలు మినహాగా మిగతా దిగుమతులను వీలైనంతగా తగ్గించుకొని, ఉక్కు, పెట్రోల్, సిమెంట్, ఎరువులు మొదలైన వాటి ఉత్పత్తికి మనం పెట్టుకున్న కనీసపు లక్ష్యాలను గడువులోపల విధిగా సాధించాలి.

ఇందుకు మనం సిద్ధపడక పోతే, మన పంచవర్ష ప్రణాళికకు విఘాతం తప్పదు. దిగుమతుల సలహా సంఘం సమావేశంలో నిన్న ఢిల్లీలో ప్రసంగిస్తూ, వాణిజ్య, పారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ హెచ్చరించినట్టు, మన స్టర్లింగ్ నిల్వలు ఇప్పటికే చాలావరకు కరిగిపోయాయి. భారీ యంత్రాల దిగుమతికి విదేశాల కంపెనీలకు విదేశీ కరెన్సీలో చెల్లించడం మనకు అంతకంతకు కష్టమైపోతున్నది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడానికి తక్షణావశ్యకం కాని ప్రతి వస్తువు దిగుమతిని మనం వెంటనే మానివేయాలి. పంచవర్ష ప్రణాళిక విజయసాధన ఒక్కటే పరమలక్ష్యంగా మన ఎగుమతి, దిగుమతుల విధానాన్ని రూపొందించుకోవాలి. ఢిల్లీ సమావేశం ఇందుకు తోడ్పడగలదనే విశ్వసిస్తున్నాము.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కొత్త భవన నిర్మాణం

ఆంధ్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్, జూన్ 6—రాష్ట్రానికి ఏర్పాటు చేయనున్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కొత్త భవనాన్ని నిర్మించే ప్రతిపాదన గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడ స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు వెల్లడిస్తూ, ఆ ప్రతిపాదన ఆమోదింపబడిన పక్షంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ఇప్పటి అసెంబ్లీ భవనాల దగ్గరలోనే కౌన్సిల్ హాలు నిర్మింపబడుతుందని ప్రకటించారు.

గూడూరు, జూన్ 2—నెల్లూరు జిల్లా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు పత్రికా ప్రతినిధులకు యిలా తెలియజేశారు:—

"గతనెల 15వ తేదీ నుంచి నెల్లూరుజిల్లాలో గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ జయప్రదంగా జరుగుచున్నది. ఇప్పటివరకు 800 మందికి పైగా గ్రామోద్యోగుల రాజీనామాలు అందినవి. ఈ రాజీనామాల సేకరణలో అనేకులు కృషి చేస్తున్నారు. జిల్లా మొత్తంమీద రాజీనామాలు అతి త్వరలో పూర్తిగా అందగలవు." (మ. ౨)

ఇండియా రాయబారి కార్యాలయం ఉద్యోగుల అరెస్టు

లాహోర్ విచారణలో ఆరుగురి సాక్ష్యం

కరాచీ, జూన్ 5—గడచిన మే 8 వ తేదీన ఐదుగురు భారతీయులను అరెస్టు చేసి బేడీలు వేసి తీసుకు వెళ్లారన్న కేసు విచారణ సందర్భంగా నేడు మేజిస్ట్రేటు ఆరుగురు సాక్షులను విచారించాడు. ఈ భారతీయులలో ఇద్దరు లాహోర్‌లోని ఇండియా డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ ఉద్యోగులు.

ఈ విచారణ గడచిన సోమవారం లాహోర్ జిల్లా మేజిస్ట్రేటు షహజాదా అలంగిర్ కోర్టులో ప్రారంభమైనది.

ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు ఇండియా సీనియర్ ఉద్యోగులు శ్రీ గోవిందసేత్, శ్రీ రాజన్ తమకు రాయబారులకు గల ప్రత్యేక సౌకర్యాలున్నవని, కనుక తాము విచారణలో పాల్గొనబోమని అన్నారు.

ఈ సంఘటనకు, ఇద్దరు ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులను అరెస్టు చేసినందుకు పాకిస్తానీ పోలీసుల చర్యకు భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసన తెలిపింది. ఇది బర్బరకృత్యమని భారత ప్రధాని పార్లమెంటులో వ్యాఖ్యానం చేశాడు.

"పాకిస్తాన్ టైమ్స్"లో ప్రకటించిన ఈ విచారణ వార్తలనుబట్టి మొదటి సాక్ష్యమిచ్చినవాడు భారతీయులు అరెస్టు చేయబడ్డ దుకాణం యజమాని శ్రీ షంసుద్దీన్, తాను పోలీస్ స్టేషనుకు వెళ్లినప్పుడు ఐదుగురు భారతీయులకు చేతులకు బేడీలు తగిలించి వుండడం చూచానని అన్నాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"ఐదుగురు భారతీయులు ఒక కారులో వచ్చారు. కారును నా దుకాణానికి అవల కొన్ని గజాలలో ఆపారు. రాకపోకలకు అడ్డం లేకుండా కారును పక్కన సందులో ఆపమని కోరాను. ఇంతలోగా ఒక పోలీసు కానిస్టేబిలు ఈలవేసి, కారును మరొకచోట ఆపమన్నాడు. కాని వారు ఆయన మాట వినిపించుకోలేదు.

"ఈలోగా మరొక కానిస్టేబిలు అక్కడికి వచ్చాడు. కాని భారతీయులు ఆయనను గేలిచేసి రాకీ తనానికి పూనుకున్నారు. వారి ప్రవర్తనను బట్టి నిషాలో వున్నారేమోఅని అనుకున్నాను. వారికి కొంతదూరంలో వున్నాను గనుక సారా వాసన వుండిందీ, లేనిదీ చెప్పలేను.

"నేను చెప్పే పోలీసుస్టేషను గ్వాల్‌మండి పోలీసుస్టేషను. కొంతసేపటికి సబిన్‌స్పెక్టర్ అస్లంఖాన్ దుకాణంవద్దకు వచ్చాడు. కారును అక్కడినుంచి కదలించి కారులో కూచొమ్మని భారతీయులను కోరాడు. కాని భారతీయులు ఆయననుగూడా ఎగతాళిచేసి, మాటవినలేదు. లైసెన్సులు చూపమన్నా నిరాకరించారు. పేర్లు అనవాళ్లు చెప్పడానికిగూడా ఒప్పుకోలేదు. వారు తనమాట వినడంలేదు గన అరెస్టులోవున్నారని, తనవెంట పోలీసుస్టేషనుకు నడవవలసిందని వారికి సబిన్‌స్పెక్టర్ వుత్తరువు చేశాడు.

"నేను స్టేషనుకు వెళ్లినపుడు భారతీయులు కుర్చీలలో కూచున్నారు. తమ వివరాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఐదుమంది చేతులకు బేడీలు వేసివున్నాయి. కాని తర్వాత వారిలో ఒకరు సేఠ్‌అని, రాజన్‌అని తమపేర్లు చెప్పారు. తర్వాత వారిని పోలీసులు టాంగామీద ఆస్పత్రికి తీసుకువెళ్లారు."

రెండవసాక్షి స్థానిక పత్రికా విలేకరి. తక్కిన నలుగురు లాహోర్ మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఖాన్ అబ్దుల్లాఖాన్, పెర్ల్ హోటల్ యజమాని మహమ్మద్ ఈశాక్, స్థానిక పత్రికా విలేకరి, ఎలెక్ట్రిక్ సరకుల వ్యాపారి.

కొత్త పన్నులకు ప్రతిఘటన

ప్రజలే ప్రతిపక్షంగా వ్యవహరించాలని రాజాజీ సూచన

మద్రాసు, జూన్ 6—ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న అక్రమ విధానాలను అది విడనాడేటట్టు చెయ్యడానికి ప్రజలు తామే అప్రమత్తమైన ఒక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ వుండాలని శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఉద్బోధించారు.

త్యాగరాయనగర్ సాంస్కృతిక సంఘంవారు యేర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వపు పన్నులను ఆయన నిశితంగా విమర్శిస్తూ యిలా అన్నారు:

"ఈ బడ్జెట్టు ప్రతిపాదనలలో హేతుయుక్తంగా లేవు. "పోలీసు మనస్తత్వం" వీటిలో వ్యక్తమౌతున్నది. ఈ పన్నులను విధించి ప్రణాళికను అమలుపరిస్తే సర్వత్ర అవినీతి పెచ్చుపెరిగిపోతుంది. అదొక్కటే దానివల్ల కలిగే ఫలితం.

"ఇండియా బడ్జెట్టుతో ఈ పన్నులు అయిపోయినవని మనం భావించరాదు. రాష్ట్రాల బడ్జెట్టులు యింకా రావలసి వున్నది. కేంద్ర ప్రభుత్వం దారిచూపింది కనక, యిక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దానిని అనుసరించాలని చెప్పబడింది. అంటే కేంద్ర ప్రభుత్వపు పన్నులు కాక, రాష్ట్ర ప్రభుత్వాలు యింకా కొత్త పన్నులను విధించనున్నవన్నమాట.

"ఇదంతా తేలేవరకు మీరు అప్రమత్తంగా వుండాలి. ఏలనంటే ప్రభుత్వానికి ప్రతిపక్షం లేదు. ప్రస్తుతానికి ప్రభుత్వానికున్న ప్రతిపక్షమల్లా ప్రజలే. మన శాసన సభలలోగల చిన్న చిన్న పార్టీలు సమర్థమైనవి కావు. అందువల్ల కుంటిసాకులకు మీరు మోసపోవద్దు. దేశంలోని పత్రికలు కూడా ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించలేకపోతున్నాయి. కొంతవరకు భయం, కొంతవరకు స్వప్రయోజన సాధన దీనికి కారణాలు."

ఏ.ఐ.సి.సి.లో పండిట్ నెహ్రూ ప్రసంగాన్ని పరోక్షంగా సూచిస్తూ రాజాజీ యిలా అన్నారు:

"అయిదేళ్ల గడువుతో ఒక ప్రణాళికను రూపొందించి, ప్రజల వైఖరిని తాను సరిగా గ్రహించలేకపోయానని, ఎంత భారం మీదపడుతుందో ప్రజలకు ముందుగా చెప్పలేకపోయానని ఎవరైనా భావిస్తే, అప్పుడు ప్రణాళికను మార్చడమే వారి కర్తవ్యమవుతుంది."

శ్రీ ఖాసా సుబ్బారావుగారు, శ్రీ కె. ఏ. సోమయాజులుగారు, శ్రీ బాలగంగాధరన్ కూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, పన్నులను విమర్శించారు.

ఎగుమతి వ్యాపారంలో నాలుగు కోట్ల తగ్గుదల

సలహాసంఘానికి శ్రీ మొరార్జీదేశాయ్ నివేదిక

ఎగుమతుల అభివృద్ధికి ప్రత్యేకంగా బోర్డు నియమించబడిందని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 7—

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య పరిశ్రమశాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఎగుమతుల సలహా సంఘానికి నివేదిక అందజేసిన సందర్భంలో గడచిన సంవత్సరం ఎగుమతుల పరిస్థితిని సమీక్షిస్తూ, 1956 లో అంతకు ముందు సంవత్సరం కన్న నాలుగు కోట్ల రూపాయల ఎగుమతులు తగ్గిపోయాయని, అంతర్జాతీయ వాణిజ్య రంగంలో జరిగిన అభివృద్ధి దృష్ట్యా పరిశీలిస్తే ఈ తగ్గుదల చాల ఆందోళనకరమేనని అన్నారు.

కొన్ని వ్యవసాయ ఫలితాల ఎగుమతి "చాల నిరాశావహం"గా పరిణమించిందని, కాని, తయారు చేసిన వస్తువుల ఎగుమతులవల్ల రాబడి హెచ్చిందని అన్నారు,

కాని కొన్ని వ్యవసాయ ఫలితాల ఎగుమతుల వల్ల కలిగిన నష్టాలను వేరుచేస్తే, మొత్తంమీద 1955 లోకన్నా, 1956 లో 25 కోట్ల హెచ్చు వ్యాపారం జరిగిందని, కనుక అధైర్యపడవలసిన అవసరం లేదని, మనం అంతర్జాతీయ వాణిజ్య రంగాన్ని భారతదేశ ప్రయోజనానికి వినియోగించుకొనడానికి వీలుగా వాణిజ్య వ్యాపారాలు కొనసాగించాలని శ్రీ దేశాయ్ కోరారు.

భారత ప్రభుత్వం ఎగుమతులకు తీసుకున్న వివిధ చర్యలను ఆయన ప్రస్తావించి, ఎగుమతుల అభివృద్ధి నిమిత్తం వివిధసంస్థల కార్యక్రమాన్ని సమన్వయపరచడానికి "ఫారిన్ ట్రేడ్ బోర్డ్" (విదేశ వాణిజ్యపు బోర్డ్) నియమించబడిందన్నారు, ఆయన ఇంకా ఇలా వివరించారు:

"ఇంగ్లాండుకు ఇండియా ఎగుమతులు 1955 లో కన్న 1956లో 19 కోట్ల మేర హెచ్చుగానే జరిగాయి. సోవియెట్ యూనియన్‌కు ఎగుమతులలోను తగినంత పెరుగుదల కనిపిస్తున్నది. జపాన్, ఇటలీ, ఈజిప్ట్, జెకోస్లోవాకియాలకు కూడా కొద్దిగా ఎగుమతులు పెరిగాయి. తక్కిన దేశాల విషయంలో ప్రోత్సాహకరంగా లేదు. కొన్ని యూరోపియన్ దేశాలకు ఇండియా ఎగుమతులు చాల తగ్గిపోయి ఆందోళన కలిగిస్తున్నవి. అమెరికాకు ఎగుమతులు కూడా కొద్దిగా తగ్గిపోయాయి.

"మన ఇరుగు పొరుగు దేశాలతో వాణిజ్య వ్యాపారాలు ఏర్పాటు చేసుకొనడానికి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. 1956–57 లో మన దేశానికి వచ్చిన పెక్కు విదేశ వాణిజ్య రాయబారాలవల్ల నాకు కలిగిన గాఢాభిప్రాయమేమిటంటే, మన వాణిజ్య వ్యాపార సంబంధాలు దృఢతర చేసుకోవాలని, మన వ్యాపారస్థులు ఇతోధికంగా వుత్సాహం చూపాలనేది.

"విదేశీ మారకం లోటును తగ్గించడం, భర్తీ చేయడం అనేసమస్య పరిష్కారానికి బహుముఖంగా ప్రయత్నించాలి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయానికి అత్యవసరమైన దిగుమతులకు అవసరమైన సాధన సంపత్తి చూడాలి. గడచిన సంవత్సరన్నరగా మనం దిగుమతుల కార్యక్రమం కొనసాగించడానికి రిజర్వు నిధులపై ఆధారపడివున్నాము. 1956 లో మాత్రమే దిగుమతులు ఎగుమతులకంటె 210 కోట్లకు మించాయి. అంటే వేరేవిధంగా చెప్పాలంటే మనకు నెలనెల సరాసరి 17½ కోట్ల లోటు ఏర్పడుతున్నదన్నమాట. ఈ సంవత్సరం మొదటి రెండునెలలలోను ఎగుమతి ఎంతగా హెచ్చినా సరాసరి ఈ లోటు 20 కోట్లకు హెచ్చింది.

"ఇక వ్యవసాయ వస్తువుల ఎగుమతులమాట. ఈ ఎగుమతులు చాల నిరాశావహంగా వున్నాయి. పత్తి ఎగుమతి 1955 లో కన్న 9½ కోట్లు తగ్గిపోయింది. 1955 లో తొమ్మిది కోట్ల వరకు ఎగుమతి అయిన అపరాలు 1956 లో మూడు కోట్ల 10 లక్షల మేరే ఎగుమతి అయ్యాయి. వేరుసెనగ నూనె, వేరుశనగల ఎగుమతులవల్ల నికరమైన నష్టం 18 కోట్ల 50 లక్షలు. తెలకపిండి ఎగుమతి నాలుగు కోట్లు తగ్గింది. మిరియాలవల్ల కోటికి పైగా నష్టం. మిర్చీ, బంగాళా దుంపలు వంటి చిల్లర సరకుల ఎగుమతి కూడా చాల తగ్గింది.

"ఇంత నిరాశావహం కావడానికి కారణం తెలుసుకోడం కష్టం కాదు. వాణిజ్యపు పంటలు దేశావసరాలకు తగినంతగా పండలేదు. కనుక ఎగుమతులకు తగినంత లేకపోయాయి. దీని ఫలితంగా ధరలు పెరిగాయి కూడా. కనుక విదేశీ వ్యాపారులు కొనలేకపోయారు.

"ఈలాటి పరిస్థితి ఏటేటా ఏర్పడితే భరించలేము. విదేశ మారకం సౌకర్యాలకోసం మనం యింతవరకూ వ్యవసాయ ఫలితాలపైనే ఆధారపడివున్నాము. కాని ఇప్పుడు రొక్కం అవసరాలు ఎక్కువవుతున్నాయి. గనుక, విదేశ మారకాన్ని సంపాదించిపెట్టే ఈ వస్తువులు యితోధికంగా సంపాదించగలవని అనుకోడం సహజమే."

నూలు వుత్పత్తి

శ్రీ దేశాయ్ కౌన్సిల్ చర్చలలో జోక్యం చేసుకుని యిలా అన్నారు:

"ప్రభుత్వం నూలు వుత్పత్తి విషయంలో శ్రద్ధ తీసుకుంటుంది. అదనపు నూలు ఎగుమతికి కేటాయించబడుతుంది. నూలునిలవలున్న మిల్లులకు ప్రభుత్వం తోడ్పడుతుంది."

ప్రభుత్వం ఇటీవల రద్దు చేసిన పత్తి ఎగుమతి లైసెన్సులను పునరుద్ధరించాలని ఒక సభ్యుడు చేసిన సూచనను శ్రీ దేశాయి నిరాకరించారు. వాటిని మరల పొడిగించవనని, అవసరమైతే ఇతరులకు కొత్త కోటాలు ఇస్తానని అన్నారు.

కొందరు మాత్రమే పత్తి ఎగుమతులను తమ వశంచేసుకున్నారని, పత్తి ఎగుమతిదార్ల కోటా గరిష్ఠ ప్రమాణం నిర్ణయించవలెనని, ఎవరికీ అన్యాయం చేయడం తన అభిమతంకాదని, పత్తి ఎగుమతుల లాభాలు కొందరికేకాక, మరికొందరు కొత్త వ్యాపారులకుకూడా వుండడానికి అవకాశం కల్పించవలెనని, ఈ విషయమై తుది నిర్ణయ మేమి జరుగలేదని అన్నారు.

వేరుసెనగ నూనే ధరకు గారంటీ లేనిదే దాని ఎగుమతి సంభవం కాదని అన్నారు.

పత్తిగింజలనూనె వుత్పత్తి హెచ్చితే, ఆ నూనెపై పన్నును రద్దుచేయుదలచానని పత్తిగింజలనూనెను వనస్పతి తయారుచేయడానికి వాడవచ్చునని, దీనివల్ల వేరుసెనగనూనె మిగిలి ఎగుమతి చేయడానికి అవకాశం ఏర్పడగలదని అన్నారు.

కోటాల, లైసెన్సుల అమ్మకానికి స్వస్తిచెప్ప దలచానన్నారు.

పంచవర్ష ప్రణాళికకు నిధులు

ప్లానింగ్ కార్యదర్శుల సభలో శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 5—వచ్చే నాలుగు సంవత్సరాలలోను తమ ప్రణాళికలను అమలుజరపటానికి లభించగల నిధుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించవలసి వున్నదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు నేడు వివిధ రాష్ట్రాల ప్లానింగ్ కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా తాము ఎంత సేకరించగలిగిందీ ముందుగానే నిర్ణయించుకోవాలని, ప్రణాళికకు అభ్యుదయానికి సంబంధించిన ఖర్చులను తగ్గించుకొని ప్రణాళిక అమలుకు లభించగల తన ఆదాయ మార్గాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ప్రతి రాష్ట్రం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ కృష్ణమాచారి సూచించుకొని ప్రణాళిక అమలుకు లభించగల తన ఆదాయ మార్గాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ప్రతి రాష్ట్రం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ కృష్ణమాచారి సూచించారు. ప్లానింగ్ కమిషన్ కార్యదర్శి శ్రీ వై. ఎన్. సుక్థాంకర్ అధ్యక్షతను జరిగిన నేటి సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వాల ప్లానింగ్ శాఖ కార్యదర్శులు ప్లానింగ్ కమిషన్ వివిధ మంత్రిత్వ శాఖల పుద్యోగులు హాజరైనారు. ప్రతి ఏడాది బడ్జెట్టులతో పాటే అభివృద్ధి ప్రణాళికలను కూడా తయారు చేయాలని వీరు నిర్ణయించారు.

యూరోప్‌లో నెహ్రూ పర్యటన కార్యక్రమం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 4—జూన్ 14 వ తేదీని యూరప్‌లో నాలుగువారాల పర్యటనకై బయలుదేరుతున్న ప్రధాని పండిట్ నెహ్రూ కోపెన్‌హేగెన్‌కు వెడుతూ సిరియా ప్రెసిడెంట్ కువాట్లీని కలుసుకొంటారనీ, కామన్వెల్త్ ప్రధానుల సమావేశంనుంచి తిరిగివస్తూ ప్రెసిడెంట్ నాజర్ (ఈజిప్ట్) ను కలుసుకొంటారనీ తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూతో కూడా ఈ పర్యటన సందర్భంగా ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ–జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్లె వుంటారు.

పండిట్ నెహ్రూ జూన్ 14 వ తేదీ సాయంకాలం డమాస్కస్ చేరి, ఆ రాత్రికి అక్కడ వుండి మర్నాడు కోపెన్‌హేగెన్‌కు ప్రయాణం సాగిస్తారు.

ఇంచుమించుగా అప్పుడే నిర్ణీతమైన ఈ కార్యక్రమాన్ని అనుసరించి ప్రధాని నెహ్రూ జూన్ 16, 17 వ తేదీలు డెన్మార్క్‌లో వుండి జూన్ 18 న హెల్సింకీకి బయలుదేరి వెడతారు. ఫిన్లాండ్‌లో రెండురోజు లుంటారు. జూన్ 20 న ఆస్లోకువెళ్లి అక్కడ రెండురోజు లుండి, అక్కడినుంచి స్వీడన్‌కు వెళ్లి జూన్ 25 వరకు వుంటారు.

జూన్ 25 న స్వీడన్‌లోని సోఫెరోదుర్గంలో ఆ దేశం రాజుతోను, రాణితోను కలిసి విందారగిస్తారు. ఆ రోజు సాయంకాలానికే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్‌కు వస్తారు. లండన్‌లో ఆయన జులై ఏనిమిదవ తేదీవరకు వుంటారు.

తిరుగు ప్రయాణంలో ప్రధాని నెహ్రూ జులై 8, 9 తేదీలు నెదర్లాండ్స్‌లో గడుపుతారు. జులై 10 న ఆమ్‌స్టర్‌డం నుంచి బయలుదేరి ప్రెసిడెంట్‌నాజర్‌తో చర్చల నిమిత్తం ఈజిప్ కు వస్తారు. జులై 12 న సూడాన్ రాజధాని ఖార్టూమ్ సందర్శించి మరునాటికి తిరిగి కయిరోకు వస్తారు. జులై 14 సాయంకాలంనాటికి జామ్‌నగర్ చేరుకొని ఆ రాత్రికి అక్కడవుండి మరునాడు ఢిల్లీ చేరుకొంటారు.

దిగుమతులు తగ్గింపు

(6 వ పేజీ తరువాయి)

ఫిలిం నిర్మాతలు) వారు ముడిఫిలిమ్‌ను వ్యర్థం చెయ్యరు.

శ్రీ ఇ. పి. డబ్ల్యు. డాకోస్టా మాట్లాడుతూ, ఆహారపదార్థాల దిగుమతులు తగ్గించే అవకాశం చాలా వున్నదని, యిప్పటి క్లిష్ట పరిస్థితులలో న్యూజిలెండ్‌నుంచి వెన్నను దిగుమతి చేసికోడం ఏలనో తనకు తెలియడంలేదని అన్నారు.

ఈ విషయమై వెంటనే పరిశీలన జరుగగలదని శ్రీ దేశాయ్ హామీ యిచ్చారు.

లేసుల దిగుమతులను, ఎంబ్రాయిడరీ గుడ్డల దిగుమతులను తగ్గించాలనే శ్రీ గురుదయాల్ సింగ్ ఉప్పర్ సూచనను పరిశీలించగలనని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలిపారు.

ఇండియాలో ఉత్పత్తి చెయ్యబడే వినియోగదార్ల వస్తువులను వేటినీ దిగుమతి చేసికోరాదని శ్రీ శాంతి నారాయణ్ సూచించారు.

ఇండియన్ ఫార్మస్యూటికల్ పరిశ్రమ తరపున శ్రీ ఎస్. రొహాట్గి ప్రసంగిస్తూ యిలా అన్నారు:—

"ఇండియాలో తయారయ్యే ఔషధాల పట్లవున్న దురభిప్రాయం కారణంగా ఈ పరిశ్రమ అభివృద్ధి దెబ్బ తిన్నది. ఇతర దేశాల ఔషధాలకు ఏవేమీ తీసిపోవు. ఇండియాలో ఉత్పత్తి కాని ఔషధాలను మాత్రమే విదేశాల నుంచి దిగుమతి చేసికోవాలి. ఆరోగ్యానికి భంగకరమైన ఔషధాల దిగుమతులను కూడా నివారించాలి."

జాతీయ ఆర్థిక పరిశోధక సంస్థ డైరెక్టర్–జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ మాట్లాడుతూ యిలా అన్నారు:—

"దిగుమతులను తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమే. ఆహార ధాన్యాల దిగుమతులు ఎక్కువైనందువల్లనే విదేశ మారకపు సౌకర్యాల పరిస్థితి క్లిష్టమైంది. అందువల్ల ముందు తిండిగింజల దిగుమతులను తగ్గించుకోడానికి ప్రయత్నించాలి.

"జీవితావసరాలు కాని వాటి దిగుమతులను తగ్గించుకోవలసిన మాట నిజమే అయినా, అసలు ఇండియాలో వినియోగదార్ల వస్తువులు గిరాకీకి తగినంతగా సరఫరా కావడం లేదనే విషయాన్ని విస్మరించరాదు. ఇందువల్ల ధరల పెరుగుదల మున్నగు చిక్కులు కలగవచ్చు. ధరల కంట్రోల్ అమలుజరిపితే బ్లాక్‌మార్కెట్ వ్యాపారం పెచ్చుపెరుగుతుంది. అయినప్పటికీ వినియోగదార్ల వస్తువులకు ధరల నిర్ణయం జరగాలి."

పుదుచ్చేరి వ్యాపారస్థులకు ప్రత్యేకంగా కొన్ని అదనపు లైసెన్సు లివ్వాలని, తమ వ్యాపారంలో మూడవ వంతును యిదివరకే కోల్పోయామని శ్రీ కె. ఎ. పిళ్లె విజ్ఞప్తి చేశారు.

ముద్రణ యంత్రాల దిగుమతుల ఆవశ్యకత

ముద్రణ యంత్రాల దిగుమతుల విషయంలో ప్రభుత్వ విధానంలో కొన్ని సర్దుబాట్లు జరగాలని శ్రీ గోవర్ధన్‌కపూర్ విజ్ఞప్తి చేశారు. దేశంలో చెప్పుకోదగిన ముద్రణ యంత్రాల ఉత్పత్తి జరగడం లేదు కనక, వీటికై కేవలం దిగుమతులపైనే ఆధారపడాలని ఆయన అన్నారు.

అఖిల భారత వాణిజ్య, పారిశ్రామిక సంస్థల మండలి సెక్రటరీ–జనరల్ శ్రీ జి.ఎల్.బన్సాల్ మాట్లాడుతూ, దిగుమతులు తగ్గించబడడం హర్షనీయమేనని, అయితే, ఈకోత అన్నిటిలోను సమానంగా జరగాలని, ప్రభుత్వపు దిగుమతులు తగ్గవలసిన అవసరంకూడా చాలా వున్నదని, ముఖ్యంగా భవన నిర్మాణ సామగ్రి దిగుమతులను పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు.

అత్యవసరమైతే తప్ప భవన నిర్మాణ సామగ్రిని దిగుమతి చేసికో కూడదనే వాదాన్ని తాను అంగీకరిస్తానని, ప్రభుత్వమే ఈ సందర్భంలో తక్కినవారికి వొరవడిపెట్టాలని మంత్రి శ్రీ దేశాయ్ తెలియజేశారు.

కొన్ని మిల్లులలో మూడు షిఫ్ట్‌లను ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచించాలని శ్రీ బన్సాల్ సూచించారు.

ఇది పనివారలకు కూడా ఆమోదయోగ్యంగా వుండేటట్టు చెయ్యవలసిన బాధ్యత పరిశ్రమాధిపతులపైనే కలదని మంత్రి అన్నారు.

చివరకు శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"ఉత్పత్తికి అవరోధం కలగకుండాను, ఉత్పత్తిలో విలంబన జరగకుండాను చూడడమే ప్రభుత్వాభిమతం. ఒక్కొక్కప్పుడు ప్రభుత్వం పొరబాటున కొన్ని నిర్ణయాలు చెయ్యవచ్చు. వాటిని ఎప్పటికప్పుడు సరిదిద్దాలనే చూస్తూవుంటాం.

"దిగుమతులు తగ్గించడం మనకు కీడు కాక, మేలేనని భావిస్తున్నాను. దిగుమతులు తగ్గితే తప్ప దేశంలో సరకుల ఉత్పత్తి పెరగదు. అప్పుడే దానికితగు ప్రోత్సాహం లభిస్తుంది. కాగా నేనెప్పుడు ఈ విధంగానే నేను పరిగణిస్తు వుంటాను.

"మన దేశాన్ని సౌభాగ్యవంతం చెయ్యాలని కృషి చేస్తున్నాం. శ్రమపడకుండా యిది సాధ్యం కాదు. శ్రమపడడం ఎప్పుడూ మంచిదే. దేశశ్రేయస్సు దృష్ట్యా మీరు కూడా కొంత శ్రమపడగలరనే ఆశిస్తున్నాను."

"చలన చిత్రాల నిడివి తగ్గించాలి"

ముడి ఫిలిం దిగుమతులలో కోత

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 6—నేడు దిగుమతుల సలహా సంఘం సమావేశంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమపై అందరు విరుచుకుపడినారు. అలాగే వార్తా పత్రికలపై కూడా విమర్శ బయలుదేరింది. కాని, వాణిజ్య పారిశ్రామిక మంత్రి పుణ్యమా అని అది అంతటితో ఆగిపోయింది.

అయితే ఫిలిం పరిశ్రమ విషయంలో మంత్రి నిశితంగా విమర్శించారు. చివరకు తయారయ్యే చలన చిత్రానికి మూడు రెట్లు ముడి ఫిలిం వ్యర్థం చెయ్యబడుతున్నదని, ఇండియాలోని చలన చిత్రాల నిడివి 10,000 అడుగులకు మించరాదని ఆయన అన్నారు.

అసలు మొట్టమొదట శ్రీ వినాయ్ ఈ విమర్శ ప్రారంభించారు. ముడిఫిలిం చాలా హెచ్చు ధరలకు దిగుమతి చేసుకోబడుతున్నదని ఆయన అన్నారు.

చౌకధరలకు, నాణ్యమైన ఫిలిమ్‌లను తెప్పించగలిగే కంపెనీలకు ప్రాధాన్యమివ్వాలని శ్రీ కె. ఆర్. సుందరం అయ్యర్ సూచించారు.

ఎస్. బి. బిల్మోరియా ఫిలిం పరిశ్రమ తరపున ప్రసంగిస్తూ ఫిలిములను, ప్రాజెక్షన్ సామగ్రిని తాము దిగుమతి చేసుకోకతప్పదని, అమెరికా, బ్రిటన్‌లలో కంటె ఇండియా తక్కువ ఫిలిములనే వినియోగిస్తున్నదని, భారత ప్రభుత్వపు ఫిలిమ్స్ డివిజన్‌వారు, రాష్ట్ర ప్రభుత్వాలు విరివిగా ఫిలిములను వినియోగిస్తున్నందునే ముడిఫిలిముల వినియోగం ఎక్కువైందని అన్నారు.

మంత్రి శ్రీ దేశాయ్: కాని [illegible] ఫిలిములను వ్యర్థపరుస్తారా?

శ్రీ బిల్మోరియా: ఇది కళ—అందువల్ల కొంత దుబారా తప్పదు.

శ్రీ దేశాయ్: దుబారాను నివారించే కళను కూడా అలవరచుకోవాలి.

శ్రీ బిల్మోరియా: చలన చిత్రాలకు పదివేల అడుగుల నిడివి చాలా తక్కువ. ఆదాయవ్యయాల లెక్కలు చూస్తే ఈ పరిశ్రమ నిజంగా పచ్చగా లేదని తెలుస్తుంది.

శ్రీ దేశాయ్: బహుశా అధికారులు యింకా అప్రమత్తంగా వుండాలని మాత్రం ఈ లెక్కల వల్ల తెలుస్తున్నది.

శ్రీ బిల్మోరియా:—స్టూడియో లైట్లు దిగుమతులు బాగా తగ్గించబడినాయి. అవి ఇండియాలో తయారయ్యేవికావు. ఇందువల్ల యిక్కడ చలన చిత్రాల నిర్మాణం బాగా దెబ్బ తింటున్నది.

ఇక వార్తా పత్రికలు దిగుమతి చేసికొనే న్యూస్ ప్రింట్ కూడా తగ్గించాలని వార్తా పత్రికల పరిమాణం తగ్గితే పెద్ద హాని కలగదని శ్రీ వినాయ్ సూచించారు.

అంతట మంత్రి శ్రీ దేశాయ్ మాట్లాడుతూ పెక్కు యితర దేశాలలో కంటె ఇండియాలో న్యూస్ ప్రింట్ వినియోగం చాలా తక్కువని, ప్రజాస్వామ్యం వార్తాపత్రికలపైనే ఆధారపడుతుందని, పరిశ్రమాధిపతులు దేశంలోనే న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీలను నెలకొల్పితే పరిస్థితులు చక్కబడగలవని అన్నారు.

ఈ దేశంలో న్యూస్ ప్రింట్ వినియోగం తక్కువైనప్పటికీ యిప్పుడున్న వార్తాపత్రికల పరిమాణాన్నే పెంచాలా, లేక కొత్తగా పత్రికలను నెలకొల్పాలా అనేది విచారణీయమని శ్రీ ఎ. ఆర్. భట్ వాదించారు. పత్రికల పేజీలు తగ్గిస్తే చదువరులేమీ తగ్గిపోరని ఆయన అన్నారు.

ఇతర దేశాలలో పత్రికలు చాలా ఎక్కువ పేజీలతో ప్రకటించబడుతూ వుంటవని మంత్రి అన్నారు.

"విదేశాల ఔషధాల అవసరం లేదు"

న్యూఢిల్లీ జూన్ 6—విదేశాల నుంచి దిగుమతి చేసికొనే ఔషధాలు జీవితావసరమైనవి కావని వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు దిగుమతుల సలహాసంఘ సమావేశంలో నిష్కర్షగా చెప్పారు.

ఔషధాల దిగుమతికి అనుమతించాలని అభ్యర్థించిన శ్రీ ఎస్. ఎమ్. షాకు ఆయన సమాధానమిస్తూ, దేశం జనాభాలో నూటికి పది వంతుల మంది మాత్రమే ఈ దిగుమతి అయ్యే ఔషధాలను వాడుతున్నారని, తక్కిన 90 వంతుల మంది యివిలేకుండా గడపగలుగుతున్నప్పుడు ఈ పది వంతులమందికి కూడా అక్కరలేదని అన్నారు.

వినియోగదార్ల వస్తువుల దిగుమతులతగ్గింపువల్ల నిరుద్యోగం యేర్పడవచ్చు కనక, అందుకు పూనుకోరాదనే సూచనను ఆయన త్రోసిపుచ్చారు. అందువల్ల నిరుద్యోగం యేర్పడితే దానిని మరొకవిధంగా పరిష్కరించాలని ఆయన అన్నారు.

ఫ్రాన్సులో సమ్మె

అల్జీరియాలో ఇటీవలి చిత్రవధ పట్ల ఆక్షేపణగా

పారిస్, జూన్ 5—అల్జీరియాలోని లాకాస్ట్రో చిత్రవధపట్ల సంతాప సూచనగా ఫ్రాన్సులోని ఉత్తరాఫ్రికనులు సాగించిన 24 గంటల సమ్మె సందర్భంగా నేడు జరిగిన ఒక ఘర్షణలో ఇద్దరు ఉత్తరాఫ్రికనులు హతులైనారని, ఇద్దరు గాయపడ్డారని, పదిమంది అరెస్టు అయినారని తెలుస్తున్నది.

అల్జీరియాలో గత 48 గంటలుగా కబిలీకి చేరువగా ఫోర్ట్ నేషనల్‌వద్ద రేగిన యుద్ధంలో 103 మంది విప్లవకారులు, పదిమంది ఫ్రెంచి సైనికులు నిహతులైనారు.

పదిమంది ఫ్రెంచి సైనికులు కూలిపోయిన ఒక ఫ్రెంచి హెలికాప్టర్ విమానంలో వున్నారట.

పశ్చిమ అల్జీరియాలోని ట్లెమ్సెన్ వద్ద జరిగిన మరొక సంఘర్షణలో విప్లవకారులు ఒక పోలీసు స్థావరంపై గ్రెనేడ్లు విసిరారు.

సోమవారంనాడు అల్జీర్స్‌లో ట్రామ్ బాంబు పేలుడు ఫలితంగా మరణించిన పదిమంది అంత్యక్రియలకు ఆరు వేల మంది హాజరైనారు.

ఫ్రాన్సులో సమ్మె జరపవలసినదిగా నేడు అల్జీరియన్ స్వాతంత్ర్యోద్యమమే విజ్ఞాపన చేసింది. ప్రత్యర్థి జాతీయ విమోచనోద్యమమే లాకాస్ట్రో చిత్రవధకు బాధ్యత వహించవలసివుందని అల్జీరియన్ స్వాతంత్ర్యోద్యమం అన్నది.

కుప్పం, జూన్ 5—పలమనేరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశం శ్రీ వి. నాగరాజారావుగారి అధ్యక్షతను వెంకటగిరి కోటలో జరిగింది. తమ ఉద్యోగాలకు రాజీనామాలు వ్రాసి రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులకు అందచెయ్యడానికి వారు తీర్మానించారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం గారి మరణానికి సంతాప తీర్మానం చేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ప్రార్థనచేశారు.

ఇటీవల పలమనేరులో జరిగిన జమాబందీకి సరైన లెక్కలతో అక్కసపల్లి, తీర్థం, తోటకనుమ, ఆలప్పపల్లి, చప్పడివల్లి, గ్రామోద్యోగులకు జమాబందీ అలవెన్సు ఇవ్వనందుకు సంఘం తరఫున నిరసన తెలుపుతూ అలవెన్సు వెంటనే ఇప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

బాగ్దాద్ సంధి ప్రాంతంలో మరింత పటిష్ఠమైన సైనిక వ్యవస్థ

—కొత్త పథకానికి కరాచీ సమావేశం ఆమోదం

కరాచీ, జూన్ 6—

బాగ్దాద్ సంధి ప్రాంతానికి మరింత సమగ్రమైన సైనిక వ్యవస్థను ఏర్పాటు చెయ్యడానికి అవకాశ మిచ్చే ఒక ప్రణాళికను బాగ్దాద్ రక్షణ సంధి కౌన్సిల్ ఆమోదించినట్లు నాలుగు రోజుల సమావేశానంతరం నేడు యిక్కడ వెలువరించబడిన ప్రకటన తెలుపుతున్నది.

బాగ్దాద్ రక్షణ సంధి మిలిటరీ కమిటీలో పూర్తి సభ్యత్వానికి అంగీకరిస్తూ అమెరికా చేసిన నిర్ణయంపట్ల హర్షం వెలిబుచ్చుతూ, అమెరికా నిర్ణయం మూలంగా సంధి ప్రాంతం రక్షణకు. భద్రతకు మరింత బలం చేకూరగలదనే కౌన్సిల్ విశ్వసిస్తున్నదని ఈ ప్రకటన తెలియ చేస్తున్నది.

బాగ్దాద్ సంధి రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకొని, అక్కడి శాంతి భద్రతలను భంగపుచ్చే ప్రయత్నాలు జరుగుతున్న సంగతిని, విదేశాల నుంచి సంధి ప్రాంతంలో విద్రోహక చర్యలు జరిపించే ప్రమాదం తీవ్రమైనదనీ కౌన్సిల్ గుర్తించిందనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

సంధి ప్రాంతానికి సంబంధించిన రాజకీయ సమస్యలు అప్పుడప్పుడు ఆ రాజ్యాల డిప్యూటీల స్థాయిలో చర్చించబడాలని కూడా కౌన్సిల్ అన్నది.

దీనినిబట్టి కౌన్సిల్ డిప్యూటీలు తమ ఒడంబడికకు సంబంధించిన వ్యవహారాలనుగురించే గాక అందులో లేని రాజ్యాలనుగురించికూడా చర్చిస్తూ వుండగలరని చెప్పబడుతూ వుంది.

ప్రకటన పాఠం

బాగ్దాద్ రక్షణ సంధి కౌన్సిల్ ప్రకటన పూర్తి పాఠమిది:

“బాగ్దాద్ రక్షణసంధి రాజ్యాల మంత్రుల కౌన్సిల్ మూడవ సమావేశం 1957 జూన్ మూడవ తేదీ నుంచి ఆరవ తేదీవరకు పాకిస్తాన్ ప్రధాని హుస్సేన్ షహీద్ సుహ్రావర్ది అధ్యక్షతను జరిగింది.

“ఈసమావేశానికి పర్షియా, ఇరాక్, పాకిస్తాన్, టర్కీల ప్రధానులు, విదేశాంగ మంత్రులు, బ్రిటిష్ విదేశాంగమంత్రి, అమెరికన్ ఉప విదేశాంగమంత్రి శ్రీ లాయ్ హెండర్సన్ నాయకత్వాన ఒక అమెరికన్ ప్రతినిధి వర్గంవారు హాజరైనారు.

“బాగ్దాద్ రక్షణ సంధి రూపొందిన తర్వాత సాగిన అభివృద్ధిపట్ల కౌన్సిల్ సంతృప్తిని ప్రకటించింది. సంధి ప్రాంతీయ సహకార వ్యవస్థకి నిర్మాణాత్మక శక్తిగ, ప్రపంచశాంతి భద్రతలకు దోహదకారిగా రూపొందింది.

మిత్రరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా … సమష్టి రక్షణ ఏర్పాట్లపట్ల కొన్ని దేశాల ప్రభుత్వాలు తీవ్రమైన ప్రతికూల వైఖరి అవలంబించడంపట్ల కౌన్సిల్ విచారం ప్రకటిస్తున్నది. లోగడ సంధిని విమర్శించినవారు అది ఏ దేశం ప్రయోజనాలకు అపకృతి తల్పడానికి ఉద్దేశించబడలేదనే సంగతిని గుర్తించగలుగుతున్న విషయాన్ని కౌన్సిల్ గమనించింది.

“ప్రమాద ప్రతిపత్తిగల రాజ్యాలు కేవలం తమ రక్షణకోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ ఇది. అంతర్జాతీయ కమ్యూనిజం విద్రోహక చర్యలనుంచి పశ్చిమ ఆసియాను కాపాడడమే కౌన్సిల్ ఏకైక ధ్యేయం. సంధిలో చేరతలసినదిగా ఏ దేశాన్ని ఒత్తిడి పెట్టడం కౌన్సిల్ అభిమతం కాదు. పరస్పరంగా సహకరించుకొంటూ శాంతి, పురోభివృద్ధులను సాధించడమే కౌన్సిల్ ఆశయం.

అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని గురించి, సంధి ప్రాంతానికి దీనివల్ల ఏర్పడదగు పరిణామాల దృష్ట్యా కౌన్సిల్ సమీక్షించింది.

సంధి ప్రాంతం పరిస్థితిలో అభివృద్ధి కనిపించినప్పటికీ, అంతర్జాతీయ కమ్యూనిజం ప్రధాన లక్ష్యంలో మార్పు ఏదీ జరగ లేదని, సంధి రాజ్యాల భద్రతకు వ్యతిరేకంగా దురాక్రమణ ప్రమాదం ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఏర్పడి వున్నదనే కౌన్సిల్ అభిప్రాయపడుతున్నది. ఈ ప్రమాదాన్ని తొలగించుకొనడానికి వీలుగా సంధిరాజ్యాల పటుత్వాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకతను కౌన్సిల్ గుర్తించింది.

పశ్చిమ ఆసియాకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రణాళికపరంగా అమెరికా తలపెట్టిన సహాయం పట్ల కౌన్సిల్ తన కృతజ్ఞతను తెలుపుతున్నది.

ఆర్థికాభివృద్ధి

ఆర్థిక సంఘం అందజేసిన మూడవ నివేదికను సంఘం సాధించిన విజయాల పట్ల కౌన్సిల్ తృప్తిని వెలిబుచ్చుతున్నది.

సంధి ప్రాంతంలోని దేశాల రాజధానుల మధ్య టెలి-కమ్యూనికేషన్లు, రోడ్లు, రైల్వే నిర్మాణాల ద్వారా రాకపోకల సౌలభ్యానికి తలపెట్టబడిన ప్రాజెక్టులను గమనిస్తూ, ఈ సందర్భంలో రిచర్డ్స్ రాయబారం పరంగా అమెరికన్ ప్రభుత్వం 1,25,70,000 డాలర్లు లభ్యం చెయ్యడం పట్ల కౌన్సిల్ కృతజ్ఞత తెలుపుతూ వుంది.

“బాగ్దాద్‌లో సంస్థాపించబడిన అణుశక్తి పరిశోధన కేంద్రంలో సంధి ప్రాంతపు దేశాల విద్యార్థులు అప్పుడే పరిశోధనలు సాగిస్తున్నారు.

సంధి సభ్యత్వంగల రాజ్యాలు సూచించిన ఆర్థిక ప్రాజెక్టుల కార్యక్రమాన్ని యిప్పుడు నిపుణులు పరిశీలిస్తున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులలో కొన్నిటి నిర్వహణకు పది లక్షల పౌనులు సమకూరుస్తున్నది.

పాకిస్తాన్ అయిదు లక్షల రూపాయల నిస్తున్నది. టర్కీ ప్రభుత్వం కొంత ద్రవ్య కేటాయించవలసిందని టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీని కోరింది.

వరదలు, అంటూ వ్యాధులు, యితర విపత్తుల మూలంగా బాధపడ్డ సంధి ప్రాంతంలోని ఏ దేశానికైనా తక్షణ సహాయం చెయ్యడానికి వీలుగా రెడ్ క్రిసెంట్ సొసైటీలవంటి సంస్థలను నెలకొల్పదగు మార్గాలను గురించి యోచించే నిమిత్తం ఆర్థిక సంఘం సూచనపై ఒక ఉపసంఘం ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసాంతంలో బాగ్దాద్‌లో సమావేశం కావాలని కౌన్సిల్ నిర్ణయించింది.

“ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతం ప్రజల అభ్యుదయానికి దోహదమీయగలదనే కౌన్సిల్ నమ్ముతున్నది.

బాగ్దాద్ సంధి రాజ్యాలను విద్రోహకచర్యల నుంచి కాపాడడానికి విద్రోహకచర్యల నివారక సంఘం తన కృషిని కొనసాగిస్తూనే వుండాలని కౌన్సిల్ ఆదేశించింది.

సైనిక చర్యలు

సంధి మిలిటరీ కమిటీ జూన్ మూడవ తేదీ నుంచి అయిదవతేదీవరకు కరాచీలో సమావేశమై, యింతవరకు సాగిన అభివృద్ధిని సమీక్షించింది. సైనిక రంగంలో సాధించబడిన అభివృద్ధిపట్ల కౌన్సిల్ తృప్తిని ప్రకటించింది. బాగ్దాద్ సంధి ప్రాంతానికి ఏర్పడివున్న ప్రమాదాల తరహాపై కమిటీ తమతో ఏకీభవిస్తున్న సంగతిని కౌన్సిల్ గమనించింది.

శాంతి కాలంలో రక్షణ పాటవాభివృద్ధికి అవసరమైన చర్యలపై అంగీకారం కుదిరింది.

కౌన్సిల్ తిరిగి మంత్రుల స్థాయిని 1958 జనవరి 20 వ తేదీని అంకారాలో సమావేశం కావాలని నిర్ణయించబడింది. ఈ లోపుగా డిప్యూటీలు మాత్రం కలుసుకొంటూ వుంటారు.

బాగ్దాద్ సమష్టి సంధి యుద్ధ తంత్ర నిర్ణాయక సంఘంలోని ఉద్యోగుల సంఖ్యను యిప్పుడున్న ఐదుగురు ఉద్యోగులనుంచి హెచ్చించడానికి కౌన్సిల్ నిర్ణయించింది. కాని, ప్రస్తుత ఘట్టంలో సర్వసేనాని … గురించి ఏ యోచన చెయ్యలేదని కౌన్సిల్ వర్గాల వారు నేటి రాత్రి అన్నారు.

సిబ్బంది నాయకత్వం ఒకరి తరువాత ఒక ఉద్యోగి వహించే ప్రస్తుత పద్ధతే ఇంకా కొన సాగేటట్లు కనిపిస్తున్నది.

సైనిక స్థావరాల నిర్ణాయక సంఘం

కరాచీ, జూన్ 6—బాగ్దాద్ సంధి ప్రాంతంలో సైనిక చర్యలకు అవసరమైన సైనిక స్థావరాలను పరిశీలించి నిర్ణయించే సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనను బాగ్దాద్ సంధి మిలిటరీ కమిటీ సూత్రప్రాయంగా ఆమోదించిందని తెలుస్తున్నది.

ఇటువంటి సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని బ్రిటన్ ప్రతిపాదించింది. దీనికి సంధిలోని యితర రాజ్యాలు పాకిస్తాన్, పర్షియా, ఇరాక్, టర్కీ, మిలిటరీ కమిటీలో సభ్యత్వం కల అమెరికా సూత్రప్రాయంగా ఆమోదించాయి. ఈ సందర్భంలో వివరాలు సంధి రాజ్యాలే ఆ తర్వాత నిర్ణయించగలవని, ఈ నిర్ణయం నిన్న సాయంకాలం జరిగిన రహస్య సమావేశంలో చెయ్యబడ్డదనీ తెలుస్తున్నది.

“పెట్రోల్ వ్యవహారాలతో ముడిపెట్టరాదు”

బాగ్దాద్, జూన్ 5—బాగ్దాద్ సంధితో గాని, మరే సంధితో నైనాగాని ఇరాకీ పెట్రోల్ వ్యవహారాలు ముడిపెట్టబడడానికి తాము అంగీకరించబోమని ఇరాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇండియాకు త్వరలో ఆఫ్ఘన్ రాజు రాక

న్యూఢిల్లీ, జూన్ 6—ఆఫ్ఘనిస్తాన్ రాజు, ప్రధాన మంత్రి సమీప భావిలో భారత దేశానికి రానున్నారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆహ్వానాన్ని అంగీకరించిన ఆఫ్ఘన్ రాజు శ్రీ జహీర్‌షా, భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఆహ్వానాన్ని అంగీకరించి ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ దావూద్ ఖాన్ భారత దేశానికి రానున్నారని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించబడింది.

వీరు ఎప్పుడు వచ్చేది తర్వాత ప్రకటించబడుతుంది.

లక్నో, జూన్ 6—ఉత్తర ప్రదేశ్‌లో సోషలిస్టుపార్టీ సత్యాగ్రహోద్యమం సందర్భంలో బుధవారంనాడు 12 మంది అరెస్టు గావించబడినారు.

రాష్ట్రంలో మొత్తంమీద ఇంతవరకు 2,168 మంది సత్యాగ్రహులు అరెస్టు గావించబడినారు.

సంధిలోకి సవూద్‌ను చేర్చడానికి యత్నం

బుర్రైమీ ఒయాసిస్ ఎరగా

లండన్, జూన్ 6— ఈజిప్టునుంచి సవూదీ అరేబియా విడిపోయి, బాగ్దాద్ రక్షణ సంధిలో చేరడానికి వీలుగా బుర్రైమీ ఒయాసిస్‌ను సవూదీ అరేబియాకు యిచ్చివేయవలసినదిగా అమెరికా, ఇరాక్‌లు బ్రిటన్‌కు నచ్చచెప్పడానికి యత్నిస్తున్నాయని ‘న్యూస్ క్రానికల్’ పత్రిక నేడు ప్రకటించింది.

దీనికి అంగీకరిస్తే, యిటువంటి ఆందోళనలు అనేకం బయలుదేరవచ్చుననే కారణాన బ్రిటన్ అందుకు నిరాకరిస్తున్నదని కూడా ఈ పత్రిక అన్నది.

అయితే, అమెరికా ఈ ప్రతిపాదన చేసిన సంగతి తనకు తెలియదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

“ఆయుధ విసర్జన చర్చలలో చొరబడి పాల్గొనడం ఇండియా అభిమతం కాదు”

—శ్రీ వి. కె. కృష్ణమీనన్ వివరణ

న్యూయార్క్, జూన్ 5—

లండన్‌లో జరుగుతున్న మిత్రరాజ్యసమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశానికి హాజరు కావడానికి సంబంధించి ఇంతవరకు తాను ఎట్టి నిర్ణయం చేసుకోలేదని ఇండియా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటిరాత్రి ఇక్కడ విశదం చేశారు.

ఆ అయిదు రాజ్యాల సమావేశంలో బలవంతంగా చొరబడే వుద్దేశం ఇండియాకు ఎంత మాత్రం లేదని ఆయన అన్నారు.

ఈ ఉపసంఘానికి ఇండియా ప్రభుత్వం తన అభిప్రాయాలను విశదీకరిస్తూ, ఒక ప్రకటనను సమర్పించాలని …ంచబడిందనీ, అయితే ఈ విషయంలో ఇండియా సూచనలు అందరికు బాగా తెలిసినవే గనక ఇప్పుడు అట్టి ప్రకటనను సమర్పించడంవల్ల ప్రత్యేకంగా ఎట్టి ప్రయోజనం కలగబోదని తాను భావిస్తున్నాననీ ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న సమితి ఆయుధవిసర్జన సాధన ఉపసంఘంలో తన అభిప్రాయాలను విశదీకరించే నిమిత్తం తన ప్రతినిధిని పంపడానికి అనుమతించవలసిందిగా ఇండియా ఆ అయిదు రాజ్యాల సంఘానికి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసినట్టు నిన్న లండన్ పత్రికలలో వెలువడిన వార్తలను మనస్సులో వుంచుకొనే శ్రీ కృష్ణమీనన్ ఈ మాటలు అని వుంటారనడం స్పష్టమే.

పాశ్చాత్య రాజ్యాల ప్రాతికూల్యం

ఆయుధ విసర్జనసాధనకై తాను చేసిన ప్రతిపాదనలను విశదీకరించే నియత్తం తన ప్రతినిధి వచ్చి సమితి ఉపసంఘంలో ప్రసంగించడానికి అనుమతించవలసిందిగా ఇండియా చేసిన విజ్ఞప్తిపట్ల ఆ ఉపసంఘంలో పాశ్చాత్యరాజ్యాలు ప్రాతికూల్యాన్ని ప్రదర్శిస్తున్నట్టు రెండు బ్రిటిష్ పత్రికలు నేడు ప్రకటించాయి.

లోగడ మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఆయుధ విసర్జనకు సంబంధించి సూచనలను చేసిన రాజ్యాలను ఆ సూచనలను విపులీకరించవలసిందిగా సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘం కోరగా, తన ప్రతిపాదనను స్వయంగా వివరించడానికి తాను తన ప్రతినిధిని పంపగోరుతున్నట్టు ఇండియా సమాధానం పంపింది. ఈ ఇండియా విజ్ఞప్తిని ఆ సంఘంలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ బలపరిచాడు కూడా. పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు ఇండియా విజ్ఞప్తిని మన్నించక పోవచ్చునని ‘‘మాంచెస్టర్ గార్డియన్’’ పత్రిక రాజకీయ విలేకరి వ్రాశాడు.

ఆయుధ విసర్జన సాధనకు సూచనలు చేసిన వాటిలో ఒక్క ఇండియా తప్ప తక్కిన దేశాలన్నీ కూడా తమ సూచనలకు వివరణలను ఇదివరకే సమితి ఉపసంఘానికి లిఖిత పూర్వకంగా సమర్పించాయని ఇతడు పేర్కొన్నాడు.

ఈ ఉపసంఘ సమావేశంలో ఉపన్యసించడానికి ఇండియా ప్రతినిధిని ఆహ్వానించాలనే సోవియట్ సూచనలపట్ల పాశ్చాత్య రాజ్యాలు … ప్రదర్శిస్తున్నట్టు కమ్యూనిస్టు పార్టీ పత్రిక ‘‘డెయిలీ వర్కర్’’ రాజకీయ విలేకరి కూడా వ్రాస్తున్నాడు.

ఆయుధ విసర్జన చర్చలు :

అణ్వస్త్రాలను ముట్టబోమని శపథం పట్టడానికి రష్యా సంసిద్ధత

లండన్, జూన్ 6—

అణ్వస్త్రాలను వినియోగించబోమని శపథంచేయడానికి తాను సంసిద్ధముగా వున్నట్టు రష్యా లండన్‌లో జరుగుతున్న సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశంలో ప్రకటించినట్టు సోవియట్ వార్తా సంస్థ “టాస్” నేడు పేర్కొన్నది.

నిన్న ఈ ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతూ, సైనిక వ్యయాన్ని చాలావరకు తగ్గించుకోవడంపై ఒక నిర్ణయానికి రావడానికి ఇప్పుడేమీ ప్రతిబంధకాలు లేవని రష్యా విశ్వసిస్తున్నదని సోవియట్ ప్రతినిధి శ్రీ వెలేరియన్ జోరిన్ విశదం చేశాడు.

కంట్రోల్ విధానమేమీ లేకుండా కేవలం యాటం, హైడ్రోజన్ బాంబులను వినియోగించబోమని శపథం చేయడంవల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని తాము భావిస్తున్నామనే సాకుతో, అట్టి శపథం చేయాలనే సూచనను ప్రతిఘటించడం ద్వారా బ్రిటిష్ ప్రతినిధి కమాండర్ ఆలన్ నోబుల్ పాశ్చాత్య ప్రతినిధుల వాగ్దానానికి భంగం కలిగించాడని శ్రీ జోరిన్ నిందారోపణ చేశాడు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నాడు:

“అణ్వస్త్రాలు వెంటనే పూర్తిగా నిషేధింపబడాలని మేము కోరుతున్నాము. కాని, పాశ్చాత్య ప్రతినిధుల వైఖరి దృష్ట్యా, ఆయుధ విసర్జనకు సంబంధించి ప్రస్తుతానికి పాక్షికంగా ఒడంబడిక జరగాలి గనక, ఈ విషయంలో మేము పట్టుపట్ట దల్చుకోలేదు.

“కనుక, అణ్వస్త్రాలను వినియోగించబోమని ఈ మొదటి ఘట్టంలో అందరు శపథం చేయాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదిస్తున్నది. దీనికి కంట్రోల్ ఏమీ అవసరం లేదు. దీనికి అవసరమైనది యాటం, హైడ్రోజన్ బాంబులు గల రాజ్యాలు చిత్తశుద్ధితో ఈ ప్రతిజ్ఞను చేయడం ఒక్కటే.

“అందుచేత ఈ సమస్య పరిష్కారంకావడం ఇప్పుడు అణ్వస్త్రాలు గల తక్కిన రెండు రాజ్యాల (అమెరికా, బ్రిటన్‌ల) వైఖరిమీద ఆధారపడి వున్నది.

(మిగతా 9 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

“అణ్వస్త్రాలను వినియోగించబోమని అగ్రరాజ్యాలు శపథం చేయడంతో మొత్తం ప్రపంచ పరిస్థితిలోనే మహత్తరమైన మార్పు వస్తుంది. అది ఆయుధ విసర్జనకు సంబంధించిన తక్కిన అన్ని సమస్యల పరిష్కారానికి పునాది కాగలదు.

“పైగా, అన్ని రాజ్యాలు తమ సైనిక వ్యయాన్ని చాలావరకు తగ్గించుకోవడం మిక్కిలి అవసరం. ఆయుధ నిర్మాణంలో పోటీ ఫలితంగా మన జాతీయ ఆర్థిక వ్యవస్థలు గురుతరమైన భారానికి గురి కావలసివస్తున్నది. దీనివల్ల మన ఆర్థికాభివృద్ధి కుంటుబడడం, ప్రపంచ వాణిజ్యం దెబ్బతినడం, జీవనవ్యయ ప్రమాణాలు తగ్గిపోవడం జరుగుతున్నది. కనుక, సైనిక వ్యయం తగ్గింపుపై ఒడంబడిక జరిగితే అది ఆయుధ నిర్మాణంలో పోటీకి, విదేశాలలో సేనలను నిల్పడానికి అవకాశాన్ని తగ్గించి, ప్రపంచంలో యథాపూర్వ పరిస్థితులు ఏర్పడడానికి తప్పక తోడ్పడగలదు.’’

అమెరికన్ సూచనలసమర్పణలో జరుగుతున్న జాగులో అంతర్యం

లండన్, జూన్ 6—ఆయుధ విసర్జనపై అమెరికా తన క్రొత్త ప్రతిపాదనలను సమితి ఉపసంఘానికి ఇంకా సమర్పించకుండా జాగు చేయడానికి, అది అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలోని తన తక్కిన మిత్రరాజ్యాలతో వాటిని గురించి చర్చిస్తూ వుండడమే కారణమనీ, ఆ మిత్రరాజ్యాలు అమెరికన్ ప్రతిపాదనలను పరిశీలించడానికి మరింత వ్యవధికావాలని కోరినవనీ నేడిచ్చటి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అట్లాంటిక్‌వ్యవస్థలో సభ్యత్వంగల తక్కిన రాజ్యాలలో ఒక్కటి కూడా, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో సంప్రతించిన మీదట వాషింగ్టన్‌నుంచి శ్రీ స్టాసెన్ రెండు వారాల క్రిందట తన వెంట గొని వచ్చిన ఈ ప్రతిపాదనలకు, ఇంకా తమ ఆమోదాన్ని తెల్పివుండలేదని ఇప్పుడు చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ ఆ క్రొత్త సూచనలను ఇక్కడ సమితి ఆయుధ విసర్జన ఉపసంఘంలో సమర్పించడానికి మరి రెండు వారాలు పట్టవచ్చునట.

సెలెక్టు
ప్రతి దినం
సా. 7-0; రా. 10-0 గంటలకు
నాణ్యమైన 4 వ వారం
7-6-57
శుక్రవారంనుంచి
మొగల్ మహాయుగమునకు
చెందిన మహత్తర
సంగీత చిత్రం
“మేరా సలాం”
బీనారాయ్ * భారత్‌భూషణ్ * కె. యన్. సింగ్
(కీ. శే.) * గోప నటించినది.
తప్పక చూడవలసిన చిత్రం.

1957 జూన్ నెలలో స్టోరుల అమ్మకమునకు

వేలం అమ్మకము, అన్యథా తెల్పబడితేనే తప్ప, ఉ. 10-30 గం.లకు ప్రారంభమగును. వేలం క్యాటలాగులు, అమ్మకపు షరతులు వగైరా ఆయా వేలందార్ల వద్దనుండి పొందవచ్చును.

మద్రాసు : (1) మద్రాసు, రీజనల్ డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ వారి ఆఫీసు, 18వ తేదీన—స్టాండర్డు కారు.

ఆవడి : (2) డిస్పోజల్సు పార్కు (యు. ఎ. పి.) నం. 1 సబ్-డిపో, ఆవడి, 19 వ తేదీన—వెహికిల్స్ లారీ 3 టన్నులు ఫోర్డు మరియు షెవ్రలెట్ సుమారు 7 నం.లు, (3) వెహికిల్ డిపో, ఆవడి (యు. ఎ. పి. వద్ద వేలం తరువాత) 19 వ తేదీన—యం. టి. స్పేర్లు, (4) 206, ఇ. ఒ. డి., ఆవడి, 20 వ తేదీన—మ్యాగ్నిస్ ఐ స్క్రెల్, యం. టి. స్పేర్లు, ఇన్సులేటర్ ఫిక్స్‌డ్ లాంప్ ఫిలమెంట్ వగైరా.

మద్రాసు : (5) మెడికల్ స్టోర్సు డిపో, మద్రాసు—3, 21 వ తేదీన—ట్రంకాన్ ఫుల్‌వెన్ మరియు గాజెన్ స్టెరియిట్ వగైరా.

బెంగుళూరు : (6) అన్‌ఫిట్ వెహికిల్స్ పార్కు, ఆగ్రాం, బెంగుళూరు 26 వ తేదీన—వెహికిల్సు—ట్రక్కులు 15 హండ్రెడ్‌వెయిట్ మరియు 30 హండ్రెడ్ వెయిట్ డాడ్జి—30 హండ్రెడ్ వెయిట్ ఆర్మర్డ్ షెవ్రలెట్ 3 టన్ను లారీలు ఫోర్డు మరియు షెవ్రలెట్ సుమారు 54 నం.లు మరియు మోటార్ సైకిళ్ళు హార్లే డేవిడ్‌సన్ అండ్ నార్టన్. (7) ఏరోనాటికల్ కమ్యూనికేషన్ స్టేషన్, ఉల్‌సూర్, బెంగుళూరు, 27 వ తేదీ ఉ. 10-30 గం.లకు—లెడ్ ఆసిడ్ అక్యుములేటర్లు మరియు ఓ. 6 కె. వి. ఎ. హైస్పీడ్ డీజిల్ ఎలెక్ట్రిక్ సెట్. (8) గారిసన్ ఇంజనీర్, 56, రిచ్‌మండ్ రోడ్డు, బెంగుళూరు, 27 వ తేదీ సా. 2 గం.లకు—కేబిల్సు, కవర్ కండక్టర్లు సిక్స్‌రెన్స్ బ్రాకెట్ వగైరా.

వేలం దార్లు : నం. 2 నుంచి 4 ఆయిటములకు గ్యాలీ అండ్ కో, 24, జనరల్ పాటర్స్ రోడ్, మద్రాసు—2; 1, 5 నుంచి 8 ఆయిటములకు మ్యూరే అండ్ కో, నం. 5, తంబు చెట్టి వీధి, మద్రాసు—1.

నోటు : (1) పైన తెలిపిన స్టోరులు కారణములు తెలుపకుండనే రద్దు చేయబడవచ్చును. (2) స్టోరులను వేలం తేదీకి 2 రోజులు ముందుగా ఆయా చోట్ల తనిఖీ చూసుకోవచ్చును.

ప్రకటించినది:
డైరెక్టర్ (సప్లయిస్ అండ్ డిస్పోజల్స్)

ఎక్కువ ప్రజకు ఎక్కువ ఆహారం

యంత్రసాధక వ్యవసాయం ఎక్కువే భూమిని పండించేనట్లు ..., శక్తివంతమైన బుల్‌డోజర్లున్ను తదితర యంత్రములున్ను ఎండిపోయిన భూమికి నీరు పెట్టు నిమిత్తం రాత్రింబవళ్లు పని చేయునట్లు . .. రోడ్లున్ను రైళ్లున్ను బజార్లకు ఆహారపదార్థాలను తెచ్చే నిమిత్తం దూర ప్రాంతాల చేరునట్లు .... అలాగే నూనె - ప్యూయెల్స్, ల్యూబ్రికెంట్ల కొరకున్న అగత్యత - హెచ్చుచున్నది. కాల్‌టెక్స్ భారతదేశపు కోట్లకొలది ప్రజల క్షేమాభివృద్ధికి సహకరించు నట్టి ప్రణాళికలతో నిశ్చలంగా సంబంధించియున్నది—విశాఖపట్నంలో క్రొత్త కాల్‌టెక్స్ రిఫైనరీ నిర్మాణం పూర్తియగుచున్నది -స్వతంత్ర సాహస కార్యమునకు ఒక కానుక. త్వరలో ఇచ్చటనుంచి, భారత దేశాభివృద్ధిని పెంపొందించుటకు శ్రేష్ఠమైన కాల్‌టెక్స్ ఉత్పత్తులు ప్రవహించును.

నూనె అభివృద్ధికి జీవ ప్రవాహము



కాల్‌టెక్స్ పెట్రోలియమ్ ప్రాడక్ట్స్



పార్కర్ **క్వింక్**
శ్రేష్ఠమైన సిరా

2, మరియు 20 ఔన్సుల సీసాలలో దొరకును.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్
"డేర్ హౌస్", మద్రాసు-1.

TEL. A-85

ప్రకటన

కుమ్మరి పరిశ్రమ అభివృద్ధికిగాను తిరుపతమ్మారు, పుసలంపట్టి, వసరుట్టి బ్లాక్‌లలో వున్న మూడు ప్రభుత్వపు శిక్షణ కేంద్రాలకు ప్రతి కేంద్రానికి ఒకటి చొప్పున మూడు సూపరింటెండెంట్ పుద్యోగములకు దరఖాస్తులు, యోగ్యతాపత్రముల కాపీలతోబాటు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, చేపాక్, మద్రాసుకు 30—6—57 తేదీ లోపున చేరునట్లు పంపగోరడమైనది. రు. 120—5—180 స్కేలుతో జీతము రు. 120— మరియు మామూలు అలవెన్సులు అభ్యర్థులు దిగువ తెల్పిన అర్హతలు కలిగియుండవలెను:

(1) కనీసము ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష పాసై యుండవలెను.

(2) తెల్ల పాత్ర సామగ్రి తయారుచేయు సెరమిక్ ఫ్యాక్టరీలో సూపర్ వైజర్ లేక ప్రొడక్షన్ అసిస్టెంట్ హోదాలో కనీసము రెండు సంవత్సరముల కాలము పని అనుభవము కలిగి యుండవలెను.

(3) సెరమిక్ ఫ్యాక్టరీలలో చేసేమాదిరి క్లేస్ హౌస్ వర్క్, మేకింగ్, గ్లేజింగ్, లోడింగ్, ఫైరింగ్, డెకొరేటింగ్ వగైరా పనులు తెలిసి యుండవలెను.

(4) మెరుగు పెట్టబడి అలంకరణ చేయబడిన ఎర్ర బంకమట్టి పాత్ర సామగ్రితోసహా ఎర్ర బంకమట్టి వస్తువులు తయారుచేయు పని తెలిసియుండవలెను.

(5) 1—7—1957 నాటికి వయసు 40 సం. లు నిండియుండకూడదు.

గమనింపు:—1. తమిళంలో వ్యవహార జ్ఞానము కలిగియుండిన మంచిది.
2. డిగ్రీ లేక డిప్లమా కలిగియున్నవారికి ప్రాధాన్య మివ్వబడును.
3. సెరమిక్ ఫ్యాక్టరీలలో చిరకాలానుభవము కలిగియుండి అర్హులైనవారి విషయంలో విద్యార్హత సడలింపబడవచ్చును.

సెలక్టు చేయబడిన అభ్యర్థులు ఇంటర్‌వ్యూకు పిలువబడుచో తమ స్వంత ఖర్చుమీద రావలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

సంగ్రహ ప్రకటనలు

వధువు కావలెను

చదువుకొన్న అందమైన దేవాంగ యువకుని వివాహమాడుటకు దేవాంగ యువతి కావలెను. యువతి తల్లిదండ్రులు కోరినచో వరుడు ఇల్లరికం వచ్చును. బాక్స్ నం. 270 కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

టెండరు నోటీసు

1957—58 సం.రం జాండ్రపేట పంచాయతీ వారికి ఈ క్రింద ఉదహరించబడిన పనులకు గాను పిలువేసిన టెండర్లు ఈ దిగువ కార్యనిర్వాహక ఉద్యోగివే 14—6—57 సా. 4 గంటల వరకు స్వీకరించబడును. ఇతర వివరములు ఆఫీసు కాలములో తెలుసుకొనవచ్చును.

రోడ్ల మొత్తం (5) రు. 2,522
చెల్లించవలసిన డిపాజిట్టు 5%

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జాండ్రపేట.

తెనాలి తాలూకా చినపులివర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయమునకు ఈ క్రింది పనులకుగాను 20—6—57 లోగా టెండరు ఒకటికి రు. 100 ల డిపాజిటుతో సహా క్రింది అడ్రెసుకు సీల్డు టెండర్లు పంపవలెను.

పని వివరము:	శాంక్షను రేటు:
(1) ముఖమండపం నిర్మాణం	రు. 2,430
(2) విమానగోపురం సిమెంటుపని	రు. 1,125
(3) ప్రహరీగోడల సిమెంటుపని	రు. 810

వివరములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారినుండి తెలిసికొనవచ్చును.

ఎ. వెంకట్రాజు, బి. ఎ.,
దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
కొల్లూరు పోస్టు, 5—6—57.

తెనాలి తాలూకా దోనెపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదినారాయణస్వామివారి దేవస్థానం ప్రహరీగోడలు, గాలిగోపురం మరమ్మతులకై రు. 4,770 లకు సీల్డు టెండర్లు రు. 100 లు టెండరు డిపాజిటుతో సహా ఈ క్రింది అడ్రెసు వారికి 20—6—1957 లోగా పంపవలెను. వివరములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నుండి తెలిసికొనవచ్చును.

ఎ. వెంకట్రాజు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
కొల్లూరు పోస్టు, 5—6—57.

ప్రకటన

వివేకవర్థని కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్
హైదరాబాద్ దక్కన్

కాలేజి 21—6—57 తేదీ తిరిగి తెరవబడును. దిగువ కోర్సులలో ఇంగ్లీషుద్వారా బోధనజరుగును.

1. ప్రీ యూనివర్సిటీ కోర్స్ ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి.)
   ఏ. కామర్స్ అండ్ ఎకనమిక్స్
   బి. కామర్స్ అండ్ సివిక్స్
   సి. ఎకనమిక్స్ అండ్ హిస్టరీ.
2. జూనియర్ బి.ఏ: ఎకనమిక్స్ (మెయిన్) హిస్టరీ అండ్ పొలిటికల్ సైన్స్ (సబ్సిడియరీ)
3. జూనియర్ బి. కాం: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగుతో కామర్స్.
4. మూడేండ్ల డిగ్రీ కోర్స్: బి. ఏ. మొదటిఏడు: ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి)
   ఏ. ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ అండ్ హిస్టరీ.
   బి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, ఎకనమిక్స్.
5. మూడేండ్ల డిగ్రీ కోర్స్: బి.కాం. మొదటిఏడు: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగుతో కామర్స్.

స్త్రీలుకూడ చేర్చుకోబడుదురు. అడ్మిషనులు 1—6—57 నుంచి ప్రారంభము. ప్రాస్పెక్టస్ కాపీలు, అడ్మిషన్ ఫారం ఆఫీసు రోజులలో 0—25 ఎ. పై. చెల్లించి [illegible] పొందవచ్చును.

కలకత్తాలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి

మరొక అయిదుగురి మరణం

కలకత్తా, జూన్ 6—ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినవారికి న్యూమోనియాకింద దింపడంచేత కలకత్తా నగరంలో మరొక అయిదుగురు మరణించినారని ఆసుపత్రి అధికారులు నేడు ప్రకటించారు. వీరితో కలకత్తాలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివల్ల మరణించినవారి మొత్తం సంఖ్య 16.

గ్రామీణ ప్రాంతాలలో ఈ వ్యాధి ప్రబలతరంగా వున్నట్టు ఇక్కడికి వార్తలు వస్తున్నవి.

గవర్నమెంట్ ఆఫీసులలోను, ప్రయివేట్ వాణిజ్య సంస్థలలో సిబ్బంది సగానికి సగం హాజరుకావడంలేదు. గైరుహాజరు అయినవారి సంఖ్య నేడు మరింతగా పెరిగింది.

ఢిల్లీలో స్కూల్స్, కాలేజీల మూసివేత

న్యూఢిల్లీ, జూన్ 6— ఢిల్లీలో స్కూళ్లు, కాలేజీలు, సినిమా హాల్స్, స్విమ్మింగ్ పూల్స్ మున్నగునవి అన్నీ తిరిగి ఉత్తరువు జారీ చేయబడేవరకు మూసివేయాలని ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ నేడొక ఉత్తరువు జారీ చేశాడు.

గత శనివారంనాడు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఉధృతమైనప్పటినుంచి ఇంతవరకు 1950 మందికి ఈ వ్యాధి సోకింది. వీటితో నిన్న సాయంత్రం వరకు ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 4,150 అయింది.

ఇర్విన్ ఆసుపత్రి, హెబిలో ఆసుపత్రి — ఈ రెండింటిలోను రోగులు కిటకిటలాడుతున్నారు.

విమానాలలోను, రైళ్లలోను ఇక్కడికి వస్తున్న ప్రయాణీకులను పరీక్షచేసి మరీ ఊళ్లోకి రానిస్తున్నారు. వ్యాధి ప్రబలంగావున్న ప్రాంతాలలో సంచార వైద్యబృందాలు పర్యటిస్తూ ఉచితంగా మందులు పంచిపెట్టుతున్నవి.

బొంబాయిలో

బొంబాయి, జూన్ 6—బొంబాయి జనరల్ పోస్టు ఆఫీసులోను, నగరంలోని సబ్‌ఆఫీసులలోను ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి కారణంగాసిబ్బంది హాజరు సంఖ్య బాగా తగ్గిపోయినందున పోస్టుఆఫీసులు పనిచేసే గంటలను తగ్గిస్తూ పోస్టుమాస్టర్—జనరల్ నేడు ఉత్తరువులు జారీచేశారు.

బొంబాయి నగరంనుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన పార్సిల్స్ తీసుకొనబడవని, ఇతర ప్రాంతాలనుంచి బొంబాయికి వచ్చే పార్సిల్స్ బట్వాడా చేయబడవనికూడా ఆయన వివరించారు.

అయితే ప్రభుత్వానికి చెందిన పార్శిల్స్, మందుల పార్శిల్స్‌కు ఇది వర్తించదు. ఒక వారం రోజుల లోపున పోస్టు ఆఫీసులు పనిచేసే గంటలను తగ్గించడం ఇది రెండవసారి:

బొంబాయిలో వ్యాధి తగ్గుముఖం పట్టినట్లు కానవస్తున్నదని వైద్యుల సంఘం ప్రతినిధులు నేడు ప్రకటించారు. మేయర్ ఏర్పాటు చేసినసభలో వారి అభిప్రాయాన్ని ప్రకటించారు. స్ట్రెప్టో పెన్సిలిన్ ఈ వ్యాధి నిరోధించజాలదని, ఇష్టంవచ్చినట్టు ఈ మందులు వాడడం మంచిదికాదనికూడా వారు హెచ్చరించారు.

వ్యాధిగ్రస్తులను చికిత్సకు పంపడంలో ఎంతమాత్రం విలంబన చేయవలదని పౌరులకు ఒక విజ్ఞప్తి చేయబడింది.

నాగపూర్‌లో

నాగపూర్, జూన్ 6—నాగపూర్‌లో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నది. నేడు వివిధ ప్రాంతాలలో 38 మందికి కొత్తగా వ్యాధి సోకింది. అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడినవారిలో 8 మంది అత్యంత ప్రమాద స్థితిలో వున్నారు.

అలహాబాదులో గురువారంనాడు ఆరుగురికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధికి చికిత్స చేయబడింది.

ఉత్తర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరక్టర్ డాక్టర్ పి. డి. శ్రీవత్సవ వారణాసి నుంచి నేడొక ప్రకటన చేస్తూ, ఉత్తర ప్రదేశ్‌లో ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి ప్రబలుతున్నదని పేర్కొని, దాని నెదుర్కొనడానికై నాలుగు లక్షల రూపాయలు కేటాయించబడినట్టు వివరించారు.

ఆరువారాల నుంచి వారణాసిలో ప్రబలంగా వున్న కలరా వ్యాధిని నిరోధించడానికి తీసుకొనబడుతున్న చర్యలను పరిశీలించడానికి డాక్టర్ శ్రీవత్సవ ఇక్కడికి వచ్చారు.

హైదరాబాద్‌లో

ఇప్పటికి 23 మందికి జ్వరం

హైదరాబాద్, జూన్ 6— గత రెండు రోజులుగా ఇన్‌ఫ్లుయెంజా వ్యాధితో బాధపడుతున్నవారు 16 మంది ఫీవర్ ఆసుపత్రిలో చేర్చబడినారు. వీరితో ఆసుపత్రిలో చేరిన వ్యాధిగ్రస్తుల సంఖ్య 23 అయింది. కాకినాడ, గూడూరు, సింహాచలం పట్టణాలనుంచి పదిమందికి ఈ వ్యాధి సోకినట్లు ఇక్కడికి నివేదికలు వచ్చినవి. అయితే, రాష్ట్రం మొత్తంలో ఈ వ్యాధివల్ల ఒకరు కూడా మరణించలేదు. ఈ వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం సకల విధమైన చర్యలను తీసికొంటున్నది.

వార్త అందగానే వెళ్లి చికిత్స చేయడానికి ఒక వైద్య బృందం సర్వదా నగరంలో హాజరులో వుంచబడింది. 200 మంది వ్యాధిగ్రస్తులను చేర్చుకొని చికిత్స చేయడానికి ఫీవర్ ఆసుపత్రిలో సౌకర్యాలు కలిగించబడినవి.

ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినవారికి చికిత్స చేసేందుకై మాత్రికి 10 వంతులు ఎదకలను పంచవలసిందిగా అన్ని ఆసుపత్రులకు ఉత్తరువులు జారీచేయబడినవి.

సినిమా ప్రదర్శనలను పరిమితం చేయాలని, వేసంగి సెలవుల అనంతరం విద్యాలయాలను ప్రారంభించే గడువును వెనుకకు వేయాలనికూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మద్రాసులో సినిమాలు

ప్రాత్రిళ్లు ఆపివేసే సూచన

మద్రాసు, జూన్ 6— [illegible] నగరంలో ఒక్కొక్కచో [illegible] ఎలా వున్నదీ తెలుసుకొనడానికి ఒక్కొక్క వైద్య బృందాన్ని పంపి పరీక్ష జరిపించడానికి కార్పొరేషన్ నిర్ణయించింది.

మే 20 వ తేదీ నుండి ఇంతవరకు మొత్తం 23,000 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినట్లు కార్పొరేషన్ అధికారులకు రిపోర్టులు అందినవి.

మద్రాసు బ్యాంకుల్లో క్లియరింగ్ హౌసు కూడా పని గంటలను తగ్గిస్తూ నేడు ఉత్తరువు జారీ చేసింది.

అణ్వస్త్ర పరీక్షలపట్ల తల్లుల తీవ్రాందోళన

వెంటనే వాటిని నిలిపివేయాలని విజయవాడ మహిళా మహాసభలో అధ్యక్షురాలి అభ్యర్థన

విజయవాడ, జూన్ 6— భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పుష్పా మయీబోస్ నేటి రాత్రి యిక్కడ ద్వితీయ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయాలని అర్థించారు.

శ్రీమతి బోస్ తమ ప్రసంగంలో ప్రపంచంలోని అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేస్తూ, ధనాన్ని, అంగబలాన్ని, మేధా సంపదను యుద్ధ సన్నాహాలకు వృథా చేయకుండా తమ తమ దేశప్రజల సంక్షేమానికి వినియోగించాలని కోరారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల మూలంగా మానవాళికి కలుగగల మహోపద్రవాలు గురించి ప్రపంచంలోని ప్రసిద్ధ శాస్త్రవేత్తలు చేసిన హెచ్చరికల గురించి శ్రీమతి బోస్ తమ ప్రసంగంలో తెలియజేశారు.

తల్లుల రక్షణ సంఘాధ్యక్షురాలు డాక్టర్ ఆండ్రీన్ చెప్పిన విషయాలను ఉదాహరిస్తూ, రేడియో ధార్మికశక్తి దుష్ప్రభావాల ఫలితంగా అకాల ప్రసవాలు, దయ్యపు బిడ్డలు కలుగగల ప్రమాదం వున్నదని, అందువల్ల తల్లులు అణ్వస్త్ర పాటవ పరీక్షలపట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారని శ్రీమతి బోస్ తెలిపారు.

భారత జాతీయ మహిళా సమాఖ్యకు దేశమంతటా 40 శాఖలువున్నాయి. ఈ సంఘం మొత్తం సభ్యత్వం ఒక లక్షపైగా వున్నది.

బెంగాల్, బీహార్, ఢిల్లీ, త్రిపురాల సమేతంగా భారతదేశం అంతటినుంచి 300 మందికి పైగా ప్రతినిధులు మహిళా మహాసభకు వచ్చారు. వారిలో శ్రీమతి రేణు చక్రవర్తి (ఎం. పి.), శ్రీమతి సుధారాయ్, కుమారి సంధ్యభటర్జీ (చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిలర్), శ్రీమతి రోశమ్మా పున్నూస్ (కేరళ), శ్రీమతి జ్ఞాన్ చంద్ (ఢిల్లీ) మున్నగువారు వున్నారు.

సోవియట్ యూనియన్ చెకోస్లోవేకియా నుంచి ఇద్దరు సౌహార్ద ప్రతినిధులు కూడా మహాసభకు వచ్చారు. బెంగాల్ నుంచి 47 మంది ప్రతినిధులు హాజరైనారు. ఇంతమంది ప్రతినిధులు మరే ప్రాంతం నుంచి హాజరు కాలేదు.

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి తోలేటి శేషమ్మగారు ప్రతినిధులను స్వాగతం చెబుతూ, రాజ్యాంగం ప్రకారం పురుషులతో సమానమైన హక్కులు స్త్రీలకు కల్పించబడినప్పటికీ, స్త్రీలు తమకు గల హక్కులను అనుభవించడానికి తగిన పరిస్థితులను కల్పించవలసి వున్నదన్నారు.

కలకత్తాలో మూడేళ్ల క్రితం ఫెడరేషన్ సమావేశమైనప్పుడు ప్రత్యేక హిందూ వివాహాలకు, విడాకులకు సంబంధించిన శాసనాలు బిల్లుల రూపంలోనే వున్నాయని, తర్వాత ఆ బిల్లులు ఆమోదింపబడడం ముదావహమని ఆమె పేర్కొన్నారు.

నేడిక్కడ విషయ నిర్ణయ సంఘంవారు మహాసభకు ముందు సమావేశమై అయిదుగురు సభ్యురాండ్రుగల అధ్యక్షవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీమతి సుధారాయ్, శ్రీమతి పుష్పమయీబోస్, డాక్టర్ లక్ష్మిగార్లు వున్నారు.

ఈ మహాసభ సందర్భంలో ఇక్కడ ఏర్పాటు చేయబడిన ఆరోగ్య, చేతివృత్తుల, చిత్రకళా ప్రదర్శనానికి నేటి సాయంత్రం శ్రీమతి పుష్పామయీబోస్ ప్రారంభోత్సవం చేశారు.

'మృత్యుధూళి' పట్ల ఐసెన్‌హోవర్ ఆందోళన

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి అమెరికా ప్రెసిడెంట్ షరతు

వాషింగ్టన్, జూన్ 5—అణ్వస్త్ర పాటవ పరీక్షలను పూర్తిగా నిషేధించడం ద్వారా ప్రపంచానికి మృత్యుధూళి భయాన్ని తాను నివారింపగోరుతున్నానని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించాడు.

అయితే, ముందుముందు ఎప్పుడైనా యుద్ధమే వస్తే దానిలో అణ్వస్త్రాలను వినియోగించరాదనే శాశ్వత నిషేధానికి సోవియట్ యూనియన్ ముందు అంగీకరిస్తే తప్ప దానితో అమెరికా ఎప్పుడూ ఒడంబడికను చేసుకొనజాలదని ఆయన షరతు పెట్టాడు.

రేడియో ధార్మిక శక్తితో కూడిన మృత్యుధూళి విషయమై తాను కూడా ఆందోళన చెందుతున్నాననీ, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని కంట్రోల్‌తోను, తనిఖీలతోను కూడిన మొత్తం ఆయుధ విసర్జన ప్రణాళికలో భాగంగా చేయడానికి తాను ప్రయత్నిస్తున్నాననీ ఆయన వివరించాడు. ఇది జరిగిననాడు అమెరికా అణ్వస్త్ర పాటవ పరీక్షలను సంతోషపూర్వకంగా విరమించగల దన్నాడు.

ఇటీవల అమెరికా జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలు ఇతరులపై ఆ అస్త్రాలను ప్రయోగించడానికి కాక, తనపై ఆకాశంనుంచి జరగగలదాడుల నుంచి ఆత్మరక్షణ సామర్థ్యతను పెంపొందించుకోడానికి జరుపుతున్నదని శ్రీ ఐసెన్‌హోవర్ వివరం చేశాడు.

మొన్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ క్రుశ్చేవ్ యిచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూపై వ్యాఖ్యానిస్తూ, పశ్చిమ యూరప్ నుంచి పాశ్చాత్య రాజ్యాలు, తూర్పు యూరప్ నుంచి రష్యా తమ సైన్యాలను ఉపసంహరించుకోవాలంటూ ఆ సోవియట్ నాయకుడు చేసిన సూచన ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలోని మిత్రరాజ్యాలమధ్య చీలికలు తీసుకరావడానికి ఉద్దేశింపబడిందని ఆయన పేర్కొన్నాడు.

"మృత్యుధూళివల్ల వికృత సంతాన ప్రమాదం"

ముగ్గురు అమెరికన్ శాస్త్రజ్ఞుల అభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 5—జీవ శాస్త్రానికి సంబంధించినంతవరకు రేడియో ధార్మిక శక్తికి హానికరం కాని మోతాదు అంటూ ఏమీ లేదనీ, లక్షలాదిగా అంగవికలులు, వ్యాధిపీడితులు అయిన బిడ్డలు పుట్టడం తథ్యమని అణుశక్తి పరిశోధన ద్వారా ఇదివరకే నిరూపించబడిందని ముగ్గురు ప్రముఖ శాస్త్రజ్ఞులు అమెరికన్ కాంగ్రెస్‌కు నివేదించారు.

మానవజాతిలో సాంప్రదాయంగా వచ్చే లక్షణాలు రేడియో ధార్మికశక్తివల్ల విపరీతంగా దెబ్బతినగలవని వీరు వివరించారు.

అణ్వస్త్రాలు ప్రేలినప్పుడు వెలువడే మృత్యుధూళివల్ల కలగగల అనర్థాలను గురించి ఈ ముగ్గురు శాస్త్రజ్ఞులు కాంగ్రెస్ అణుశక్తి వ్యవహారాల ఉపసంఘంలో వివరిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

ఈ ముగ్గురు శాస్త్రజ్ఞులు వీరు: విస్కాన్సిన్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జేమ్స్ ఎఫ్. క్రో, జాన్ హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ బెంట్లీ గ్లాస్, ఇండియానా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ హెర్మన్ జె. ముల్లర్.

ఇప్పుడు మృత్యుధూళి సోకినవారికి 200 కోట్ల మంది బిడ్డలు కలుగవచ్చుననీ, వారిలో 80,000 మంది విపరీతమైన అంగవైకల్యంతోనో, బుద్ధిమాంద్యంతోనో పుట్టవచ్చునని అంచనా వేయబడిందని డాక్టర్ క్రో వివరం చేశాడు. ఇట్టి వారు మొదటి తరంలో 80,000 మంది వుండగలరని ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా పేర్కొన్నారు:

"ప్రస్తుతం అణ్వస్త్ర ప్రయోగాల ఫలితంగా వెలువడుతున్న మృత్యుధూళి ప్రమాణాన్ని అనుసరించి ముందుతరాలలో ఈ రేడియో ధార్మికశక్తివల్ల మరణించేవారి సంఖ్య తక్కువగానే వుండవచ్చు.

"కాగా, మృత్యుధూళికి గురి అయేవారి సంఖ్య ఇంచుమించు ప్రపంచ జనాభా అంత వుంటుంది. అందుచేత అణ్వస్త్ర పరీక్షలు ఇప్పటిలాగే కొనసాగితే అనేకవేలమంది రోగగ్రస్తులు, అంగవికలులు కాగలరనీ, అకాల మృత్యువువాత పడగలరనీ మతం రూఢిగా చెప్పవచ్చు."

మానవజాతికి ఎంతటి అనర్థాన్ని తెచ్చిపెట్టగలవో ఆలోచించకుండా ప్రస్తుతం అణ్వస్త్ర పాటవ పరీక్షలు కొనసాగించబడుతున్నవని డాక్టర్ గ్లాస్ హెచ్చరించాడు.

డాక్టర్ ముల్లర్ "ఇప్పటికే జరిగిన అణ్వస్త్ర పాటవ పరీక్షలవల్ల వెలువడిన మృత్యుధూళి సోకిన ఫలితంగా ప్రపంచంలో తరతరాలవరకు ఘోరమైన హానిని పొందేవారి సంఖ్య లక్షలలో వుండగల"దని పేర్కొన్నాడు.

అయితే, ప్రస్తుతపు మోతాదులో మృత్యుధూళి పడడంవల్ల మొత్తం ప్రపంచంలో చనిపోయేవారి సంఖ్య కొద్దిగా మాత్రమే హెచ్చుతుందని వీరు ముగ్గురు అంగీకరించారు.

ధాన్యం ధరల కంట్రోలుకు కేంద్ర ప్రభుత్వం చట్టం

కాశ్మీర్, కేరళం మినహాగా తక్కిన అన్నిరాష్ట్రాలకు వర్తింపజేస్తూ వుత్తరువు

న్యూఢిల్లీ, జూన్ 6— భారత ప్రభుత్వం నేడు అమలుకు తెచ్చిన అత్యవసర వస్తువుల (సవరణ) చట్టంలోని బియ్యం, వడ్లు కొనుగోలుకు సంబంధించిన నిబంధనలు దక్షిణాన కేరళం, ఉత్తరాన కాశ్మీర్ మినహాగా, 12 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలుగల తక్కిన ఇండియన్ యూనియన్ కంతా వర్తిస్తాయి.

సవరించబడిన ఈ చట్టం ప్రకారం ధాన్యం నిలవదారులు ఆయా ప్రాంతాలలో గడచిన మూడు నెలలలో వున్న ధరల సగటు రేటు ప్రకారమే ధాన్యం అమ్మవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేయవచ్చు అమ్మకంనాడున్న మార్కెటు ధరలను తగ్గించమనడానికి ఇదివరలో చట్టంలో అవకాశం లేదు.

ఈ సవరణ చట్టం వర్తింపజేయబడిన రాష్ట్రాలివి: ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, యు. పి., పశ్చిమ బెంగాల్.

మూడు యూనియన్ ప్రాంతాలివి: ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, త్రిపుర.

పైన పేర్కొన్న రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను వడ్లు, బియ్యం ధరల పెరుగుదలను, దొంగ నిల్వలను అరికట్టడం కోసం ఈ వుత్తరువు చేయబడింది.

కలకత్తా రైల్వేస్టేషనులలో పడివున్న బియ్యం

వ్యాపారస్థులకు రాష్ట్ర ప్రభుత్వం తుది హెచ్చరిక

కలకత్తా, జూన్ 6—కలకత్తాలోని వివిధ రైల్వేస్టేషనులలో వాగనులలో పడివున్న బియ్యం నిల్వలను ఈ నెల 10 వ తేదీ సాయంత్రం 5-0 గంటలలోపుగా డెలివరీతీసుకోకపోతేనో, వాగనులను ఖాళీచేయకపోతేనో, రైల్వే అధికారుల అధీనంలోవున్న ఈ బియ్యం నిల్వలను రాష్ట్ర ప్రభుత్వం రక్షణ చట్టంకింద మరొక సూచన లేకనే స్వాధీనపరచుకుని, వినియోగిస్తుందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు వ్యాపారస్థులకు హెచ్చరిక చేసింది.

గడచిన ఐదు రోజులుగా రైల్వే గిడ్డంగులలోను, స్టేషనుయార్డులలోను 1,70,000 మణుగుల బియ్యం పడివుందట. పశ్చిమబెంగాల్ ప్రయివేటు వ్యాపారస్థులు వీటిని తెప్పించుకున్నారు. కాని డెలివరీ తీసుకోలేదు. దీనివల్ల రైల్వే గిడ్డంగులలోను, యార్డులలోను ఇరకాటం హెచ్చింది.

ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో ఒకరు ప్రస్తావించగా ప్రభుత్వం తగు పరిష్కార చర్య తీసుకుంటుందని ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్ హామీ యిచ్చాడు.

నెయ్‌వేలి లిగ్నైట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ టి. యం. యస్. మణి శుక్రవారం నాడు మద్రాసునుంచి బయలుదేరి తూర్పు జర్మనీ, బ్రిటన్‌లలో పర్యటించి రావడానికి వెళ్లారు.

ఆహార ధాన్యాల కనీసపు ధరలు

ఈ నెల 14 వ తేదీలోగా నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6—ఈ నెల 14 వ తేదీన భారత ప్రధాని విదేశ పర్యటనకు వెళ్లేలోగా, ఆహార ధాన్యాల కనీసపు ధరలపై నిర్ణయం జరగగలదని తెలుస్తున్నది.

ఈ విషయం నిన్న ఉన్నతస్థాయి చర్చలలో సంగ్రహంగా చర్చించబడిందని, కాని, ఆర్థికశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజధానిలో లేనందువల్ల చర్చలు వాయిదా వేయబడ్డాయి. ఈ విషయమై నిర్ణయం చేయడానికి ఈ నెల 11 వ తేదీ కేంద్రమంత్రివర్గ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడుతుందని తెలుస్తున్నది. అప్పటికి ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ కూడా దక్షిణ భారతీయ యాత్ర ముగించుకుని రాజధాని చేరుకుంటారు.

నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆహార ధాన్యాల కనీసపు ధరల విషయమై ఎలాటి నిర్ణయమూ చేయలేదని, కాని, అలాటిది వాంఛనీయమని మాత్రం అంగీకరించడం జరిగిందని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం సెక్రటరీలు మాత్రం క్షుణ్ణంగా చర్చించి, మణుగు ధర 13 మొదలు 15 రూపాయలవరకు నిర్ణయించాలని సిఫారసు చేశారు.

నిరుడు ఆఖరులో జరిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రుల మహాసభలో కనీసం ప్రధాన వ్యవసాయ ఫలితాలకన్నా కనీసపు ధరలు నిర్ణయించాలని ఏకగ్రీవంగా సిఫారసు చేయబడింది.

కాశ్మీర్‌లో ఫైనాన్స్ కమిషన్

శ్రీనగర్, జూన్ 6—శ్రీ కె. సంతానం అధ్యక్షుడుగా నియమించబడిన ఫైనాన్స్ కమిషన్ న్యూఢిల్లీనుంచి నిన్న విమానంలో ఇక్కడికి వచ్చింది. 8 రోజులపాటు ఈ కమిషన్ ఇక్కడ విచారణ జరుపుతుంది.

కాశ్మీర్‌లో ప్రస్తుతం అమలుజరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, కొత్తగా నెలకొల్పబడుతున్న పారిశ్రామిక సంస్థలను వీరు సందర్శిస్తారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీ ఘులాం మహమ్మద్‌తో కలిసి కమిషన్ సభ్యులు కాశ్మీర్ లోయ ప్రాంతాన్ని సందర్శించి వచ్చారు.

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ

ఆగస్టు సమావేశం రాయపూర్‌లో జరగవచ్చునట

జబ్బల్‌పూర్, జూన్ 6—మహాకోశల్ యూనియన్ పంపిన ఆహ్వానం ఆమోదించబడగల సత్యంలో ఆగస్టు మాసంలో జరుగనున్న ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సమావేశం రాయపూర్‌లో ఏర్పాటు చేయబడగలదని మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సేఠ్ గోవిందదాస్ నేడు ఇక్కడ వెల్లడించాడు.

మహాకోసల్‌లోని రాజకీయ బాధితులకు సహాయ కార్యక్రమాలను గురించి మాట్లాడుతూ, త్వరలోనే ఈ విషయమై నిర్దిష్టమైన చర్యలు గైకొనబడగలవని కూడా సేఠ్ గోవిందదాస్ అన్నారు.

మహాకోసల్‌లోని రాజకీయ బాధితులకు తగు న్యాయం జరుగగలదని కూడా ఆయన అన్నాడు.

కాంగ్రెసు సంస్థకు, ప్రభుత్వ యంత్రానికి మధ్య పరస్పర సహకారం అత్యవసరమని, ఈ సమస్య ప్రస్తుతం పరిశీలించబడుతున్నదని ఆయన అన్నాడు.

భారత్ సేవక్ సమాజ్ నియమావళి సవరణ

ఢిల్లీ సమావేశంలో శ్రీ నందా సూచన

న్యూఢిల్లీ, జూన్ 6—భారత్ సేవక్ సమాజ్, దాదాపు మరొక 12 సాంఘిక సేవా సంస్థలకు సమన్వయం కుదిర్చి, వారి కార్యక్రమాలను ఏకోన్ముఖం చేయడానికి రెండు రోజులపాటు ఇక్కడ ఏర్పాటు చేయబడిన సమావేశం నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రారంభమైంది. భారత్ సేవక్ సమాజ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

కార్మిక, ప్లానింగ్ శాఖల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

ప్లానింగ్ శాఖ డిప్యూటీ మంత్రి ఎస్. ఎన్. మిశ్రా, భారత సాధు సమాజ్ అధ్యక్షుడు సంత్ తుక్డోజీ మహరాజ్ ప్రభృతులు హాజరైన వారిలో కలరు.

నిర్మాణ కార్యకలాపాలలో దేశంలోని ప్రతి దిక్కుకి సహాయ సహకారాలను పొందడం అవసరం కనుక భారత్ సేవక్ సమాజ్‌లో ప్రాతినిధ్యం ప్రాతిపదికను విస్తృతం చేయడం అవసరమని శ్రీ నందా అన్నారు.

దేశంలోగల సాంఘిక సేవా సంస్థలన్నింటికీ ప్రాతినిధ్యం వుండదగు విధంగా భారత్ సేవక్ సమాజ్ నియమావళిని సవరించడం సంభవమని శ్రీ నందా సూచించారు.

ఎన్నికల ఫలితంగా వచ్చిన వర్గ దృష్టి, విచ్ఛిన్నకర శక్తుల ప్రాబల్యం మున్నగు వాటిని తొలగించడానికై అధికార సంస్థలు అన్నీ పరస్పర సహకారంతో కృషి చేయడం అవసరమని కూడా ప్లానింగ్ శాఖా మంత్రి అన్నారు.

గ్రామాల దగ్గరనుంచి మహా నగరాలవరకు సమైక్యతం చేయగల విధంగా ప్రచారం అవసరమని, అన్ని సేవా సంస్థలు సమైక్యమైతే గాని దీనిని సాధించజాలమని అన్నారు.

శ్రీ నందా ప్రసంగించిన పిమ్మట ఇండియన్ రెడ్ క్రాస్, హరిజన సేవక్ సంఘం, గాంధీ స్మారకనిధి, భిక్షుసమాజ్ మున్నగు సంస్థల ప్రతినిధులు తమ సహాయ సహకారాలను వాగ్దానం చేస్తూ ప్రసంగించారు.

తర్వాత మహాసభ కమిటీలుగా సమావేశమై చర్చలు సాగిస్తున్నది.

వస్త్రాల ఎగుమతి పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 6—ఈ సంవత్సరం మొదటి మాసాలలోను విదేశాలకు వస్త్రాల ఎగుమతి బాగానే సాగింది. 1955 లో 8750 లక్షల గజాల వస్త్రాలు ఎగుమతి చేయబడగా 1956 లో అది 7880 లక్షల గజాలకు పడిపోయింది. కాని ఈ ఏడు మొదటి మూడు మాసాలలోనే 951 లక్షల గజాలు ఎగుమతి చేయబడినవి. మాసాలవారీగా ఎగుమతిని పరిశీలిస్తే నిరుటికంటె ఈ ఏడు మొదటి మూడు మాసాలలోను వస్త్రాల ఎగుమతి బాగా పెరిగిందని చెప్పవచ్చు.

వస్త్రాల ఎగుమతికి ఉచితంగా లైసెన్సులిచ్చే పద్ధతి 1952 సంవత్సరం మే నెలలో ప్రారంభించబడింది. ఈ పద్ధతి 1957 జూన్ వరకు అమలులో వుంటుంది.

రేడియో

(జూన్ 9, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా. రి); 7-0 (తె. వా); 7-15 (స్వా. రి); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 సుప్రభాతం—సంస్కృత కార్యక్రమం (మద్రాసునుండి రిలే); మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి (మద్రాసునుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 (స్వా. రి); 2-15 బాలవినోదం (హైదరాబాద్‌నుండి రిలే); సాయంత్రం: 5-30 శ్రీరా ఉమామహేశ్వరరావు (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — చిరుతొండ నంబియార్ చరిత్ర, హరికథాకాలక్షేపం: కూచి వీరభద్రశర్మ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — హరికథాకాలక్షేపం (తరువాయి); 7-30 గీతావళి: వింజమూరి లక్ష్మి; 7-45 (స్వా. రి); 8-0 శ్రీరా ఉమామహేశ్వరరావు (గా); 8-30 ఢిల్లీ వలె; 8-45 (రి); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: వింజమూరి లక్ష్మి; 9-30 రసమయి: కవిత్రయ శిల్పతారతమ్యము—సమానఘట్టములు—(ప్ర): అద్దేపల్లి నాగగోపాలరావు; 9-45 (రి); 10-0 వారణాశి బ్రహ్మయ్య శాస్త్రి (వ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 (రి); 8-0 డి. కె. జయరామన్ (గా), టి. ఆర్. సిప (వ), పాలఘాట్ కె. కుంజుమణి (మృ); మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 తిరునెల్వేలి ఎస్. కుత్తాలలింగంపిళ్లె (తిరుచ్చి నుండి రిలే); 3-0 కె. ఆర్. లక్ష్మి (గా), ఎ. సుబ్బయ్య (వ), ఎమ్. ముత్యాల్‌నాయుడు (మృ); సాయంత్రం: 5-0 (రి); 5-30 ఎస్. రాజా (గా); 6-15 (స్వా. రి); 6-35 కమలా త్యాగరాజన్ (వీ); 7-30 (రి); 7-45 పట్టుకోటై ఎ. బాలసుబ్రహ్మణ్యం (తిరుచ్చినుండి రిలే); 8-30 కమలానాగనాదన్ (వ); 9-0 వి. వి. రామన్; 9-30 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) - వాతావరణ సూచన; 8-0 (ఆం. వా); 8-30 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం: వేదపఠనము కుందేటి పద్మనాభశాస్త్రి; మధ్యాహ్నం: 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయవిద్వాంసుడు (వే); 2-15 బాలావినోదం (హైదరాబాద్‌నుండి రిలే); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 8-30 ఢిల్లీ వలె; 9-0 (ఆం. వా). 9-30 రసమయి: కవిత్రయ శిల్పతారతమ్యము—సమానఘట్టములు—(ప్ర) (విజయవాడనుండి రిలే); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 కర్ణాటక సంగీతపాఠం; 7-30 షేక్‌మహబూబ్: గీతావళి; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 సింధూ జాగీర్దార్: భజన్; 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); 9-45 నేటి వినోద కార్యక్రమము—ప్రయాణికుల కొరకు: రూపకం; 10-15 (రి); 10-20 భజన్; 10-30 ఎమ్. పటేల్: గోటువాద్యం; 11-0 శ్యామలాదేవి: ఖయాల్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-45 (స్వా. రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-15 బాలవినోదం; సాయంత్రం: 5-30 భజన్; 5-40 ఎల్. రాయన్న (గా); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 టి. సుశీలారాణి; 6-30 గ్రామసీమ — పాండవ విజయము: ఒగ్గుకథ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—గీతావళి: షేక్ మహబూబ్; వాతావరణసూచన; 7-30 శ్యామలాదేవి: ఖయాల్, జి. లక్ష్మయ్య: తబ్లా; 8-30 ఢిల్లీ వలె; 9-0 (ఆం. ఉ. వా), 9-30 రసమయి: కవిత్రయ శిల్పతారతమ్యం—సమానఘట్టములు — ప్రసంగం (విజయవాడ నుండి రిలే); 9-45 షేక్ మహబూబ్: గీతావళి; 10-0 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ (గా); 10-30 ప్రసార సమాప్తి.

ఆ చెడు దగ్గును అవుటకు
పెప్స్‌ను సేవించుడు
దగ్గులు, జలుబు, గొంతు వాపు, రొమ్ము పడిసెము, ఆస్తమాలు మరియు ఇతర గొంతు, గుండె జబ్బులు, గుండెకు, ఊపిరితిత్తులకు ప్రమాదకరంగా అమిత గ్రసను కలిగించును. పెప్స్‌తో తక్షణ విముక్తి పొందుడు. పెప్స్‌లోని శమనకర, అంటు విరోధక రసౌషధములు, దగ్గును అణచి, [illegible] క్రమముగ నశింప చేయును.
చిన్నలు, పెద్దలు కూడ సేవింప వచ్చును. ఇవి రుచికరం.

PEPS
పెప్స్ గొంతు మరియు గుండెల అంటు విరోధక బిళ్ళలు PPY-39-TEL
ఏక ఏజంట్లు: దాదా అండ్ కో., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—

విశాఖపట్టణం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధిగాంచిన
నవరత్న కల్ప
కనిపెట్టినవారు
ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల పర్యటించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.
విశాఖపట్టణం: ప్రతి నెల 10 వ తేదీ ఉ. 2 గం. నుండి సా. 7-30 గం.ల వరకు గ్రీన్‌ల్యాండ్స్ హోటల్, ఫోన్: 682.
రాజమండ్రి: ప్రతి నెల 11 వ తేదీ ఉ. 7-30 నుండి సా. 5 గంటలవరకు శాంతినివాస్, ఫోన్: 22
బెజవాడ: ప్రతి నెల 12 వ తేదీ వెల్‌కమ్ హోటల్, [illegible], గాంధీనగర్, ఫోన్: 28
గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ ఉడిపి శ్రీ భవన్ స్టేషన్‌రోడ్డు, ఫోన్: 1
నెల్లూరు: ప్రతి నెల 14 వ తేదీ ఉ. 7-30 నుండి మ. 12-30 గం. అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్:
మద్రాసు: ప్రతినెల 14 సా., 15 ఉదయం, [illegible] హోటల్, 151, మౌంట్ [illegible] ఫోన్: 84291.
హైదరాబాద్: ప్రతి నెల 27 వ తేదీ తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5591
యందు వీరిని కలుసుకొని ఆరోగ్యవిషయమై సలహా పొందండి.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు [illegible] వారు వేళకు సరిగా హాజరయ్యే విమానంలో ప్రయాణం చేస్తారు.
నవరత్న కల్ప సేవించండి:
ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము. క్లిష్టమయమైన సమస్త పురాణ వ్యాధులకు అమోఘ చికిత్స. తిరిగి ఆరోగ్యమును [illegible] ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA [illegible]ARMA
Jullundur City, (India)

చల్లనైన, తెల్లని
బ్రిల్‌క్రీమ్ BRYLCREEM
బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి
★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుద్ధమైన పేరుపున్న నూనెలు మీ కేశముల సహజ నల్లదనమును, తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును.
★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమ్‌ను ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.
★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచేకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీరు మీరే నిర్ధారణ పరచుకొండి.

ఇతర ఉన్నతి పొందిన వారిలో వినూ మన్‌కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును


బహు ఉన్నతి పొందిన వారు వాడేది
బ్రిల్‌క్రీమ్
గ్రూప్ లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లి.

అగ్నేయ రైల్వే టెండర్లు

గిగువసామగ్రి సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు జనరల్ మేనేజరుగారిచే కోరబడు తున్నవి.

1. టెండరు నం. ~~[illegible]~~/GM/17/STOCK/F 1/60–2500 ఫ్లాప్ ఫ్లోర్ ట్రెటిన్ 2'–0" × 1'–6" సప్లయి చేయుటకు—

ధరావతు సొమ్ము రు. 1,000

2. టెండరు నం. CON/GM/18/STOCK/Gb 4/58-CS–50 టన్నులు సిగ్నల్ వైర్–IG-8 SWG–సప్లయి చేయుటకు—

ధరావతు సొమ్ము రు. 1000

టెండర్లు 27—6—57 మ. 12 గంటలకు తెరవబడును.

టెండరు ఫారములు బయటి పూళ్ల ఫరముల విషయంలో కాపీ 1 కి రూ. 5—(ఈ సొమ్ము వాపసు చేయబడదు) మనిఆర్డరు ద్వారా పంపి, కలకత్తా—23, గార్డెన్ రీచ్, స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) కంట్రోలరు నుండి పొందవచ్చును. లోకల్ ఫరముల విషయములో సదరు సొమ్ము గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే, ఛీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రశీదు చూపించిన మీదట పై స్టోర్స్ కంట్రోలరు నుండి టెండరు ఫారములు పొందవచ్చును.

పైన తెలిపిన మాదిరి ధరావతు సొమ్ము గార్డెన్ రీచ్, ఎస్. ఇ. రైల్వే, ఛీఫ్ క్యాషియరుకు చెల్లించి, సదరు రశీదును టెండర్లతో జతపరిచి పంపవలెను. లేనియెడల టెండర్లు నిరాకరింపబడవచ్చును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000 పర్మనెంట్ డిపాజిట్ చేసిన అప్రూవుడు కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు, సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ టెండరుతో జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు

సెంట్రల్ స్కేల్స్ అమలుకు ఎన్. జి. ఓ. ల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5—ఆంధ్రప్రదేశ్ నాన్–గెజిటెడ్ ఉద్యోగుల సంఘంవారు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ఒక మెమోరాండంలో కేంద్రప్రభుత్వం జీతపు స్కేల్సును రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని కోరినారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం అనంతరం మైసూరు, మధ్యప్రదేశ్, బొంబాయి, కేరళ ప్రభుత్వాలు ఉద్యోగుల జీతపు స్కేల్సును సవరించాయని, మద్రాసు ప్రభుత్వం తాత్కాలికపు చర్యగా కరవుబత్తెమును 12 రూపాయలవరకు పెంచిందని మెమోరాండంలో పేర్కొనబడింది.

జీత బత్తెముల స్కేల్సును సవరించేవరకు తక్షణ చర్యగా ప్రస్తుతపు హైదరాబాద్,ఆంధ్ర జీతపు స్కేల్స్‌లో ఏవి హెచ్చుగా వుంటే వాటిని 1956 నవంబర్‌నుంచి అమలుపరచాలని కూడా ఆ మెమోరాండంలో కోరబడింది.

రాష్ట్రంలో సెంట్రల్ స్కేల్సును ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పటి సెంట్రల్ స్కేల్సును సవరించడానికి మరొక కమిషన్‌ను నియమించాలని కూడా సూచించబడింది. ఆ కమిషన్‌లో తమ ప్రతినిధికి స్థానం వుండాలనికూడా మెమోరాండంలో వారు కోరినారు.

హైదరాబాద్‌లో జీవన వ్యయప్రమాణం హెచ్చుగా వున్నందున నెలకు 30 రూపాయల చొప్పున స్పెషల్ అలవెన్సును మంజూరు చేయాలని కూడా కోరబడింది.

భీమవరం, జూన్ 3—భీమవరం తాలూకా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ దివ్వి వెంకటరెడ్డిగారి జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి రత్నమణికి, శ్రీ చి. వెంకటేశ్వరరావుగారికి మే 23 వ తేదీని తాడేరులో కన్యాదాత గృహమందు వైభవంగా వివాహం జరిగింది. భీమవరం తాలూకా కాంగ్రెస్ వాదులు, ఉద్యోగులు, స్థానిక శాసన సభ్యులు వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

'స్వతంత్ర అభ్యర్థులకు ఓటు వేయడం వ్యర్థం'

పత్తికొండ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి శ్రీ వెంకటరావుగారి హితవు

మద్దికెర, జూన్ 5—ప్రజాస్వామిక ప్రభుత్వంలో అన్ని రాజకీయ కక్షలకు వారి వారి కార్యక్రమాలను ప్రజలముందు పెట్టేందుకు వాక్ స్వాతంత్ర్యం, ఇతర స్వాతంత్ర్యాలు కాంగ్రెస్ ప్రభుత్వం యిచ్చిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూశాఖామాత్యులు శ్రీ కళా వెంకటరావు గారు నిన్న మద్దికెర గ్రామంలో పత్తికొండ బై—ఎలక్షను ప్రచార సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చెప్పారు.

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి వెంట జిల్లా భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, లోకసభ సభ్యులు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగార్లు వున్నారు.

మంత్రి కాంగ్రెసు ఎన్నికల కార్యాలయం దగ్గరకు రాగానే స్థానిక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డిగారు, కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ యం. సర్మస్తు సాహెబ్, కె. సుదర్శనరెడ్డి, శ్రీ యన్. సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, వెంకట్రామయ్య, యం. మహబూబ్, దేవరాజ్, బాలకుందరావు, కె. హంపయ్య, బి. తిమ్మప్ప, తమ్మారెడ్డిగార్లు, గ్రామపురప్రముఖులు యింకా తదితరులు మంత్రికి పూలమాలలతో ఘన స్వాగత మిచ్చారు.

తర్వాత శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్యగారు అధ్యక్షత వహించిన బహిరంగ సభలో మంత్రి ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"నేను యింతవరకు మీ గ్రామానికి రాలేకపోయాను. కాని, యిప్పుడు శ్రీ జి. హనుమంతరెడ్డిగారి అకాల మరణంవల్ల, మన దురదృష్టవశాత్తు మరల ఈ నియోజకవర్గం ఉప ఎన్నికవల్ల నేను రావలసి వచ్చింది. కాని, ఈ ఎన్నిక వల్ల మిగతా రాజకీయ పార్టీలవారికి సంతోషమే గాని, నాకుమాత్రం 1962 లో జరగవలసిన ఎన్నిక శ్రీ హనుమంతరెడ్డిగారి మరణంవల్ల జరగడం విచారంగా వుంది. కాని, యిప్పుడు ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భీమిరెడ్డిగారు, కమ్యూనిస్టు మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి పోటీచేస్తున్నారు. ప్రజలు వోటువేసే ముందు బాగుగా ఆలోచించి తమ నిర్ణయాన్ని చేయాలి.

"ప్రజాస్వామిక ప్రభుత్వంలో ప్రతివారికి ఎన్నికలలో పోటీచేసేందుకు, ప్రతి రాజకీయ కక్షలు వారి వారి కార్యక్రమాలు ప్రజల ముందు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికార మిచ్చింది. నేను వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించేందుకు రాలేదు. అభ్యర్థుల గుణగణాలను గురించి చెప్పడంలేదు. కాని, పార్టీ కార్యక్రమాలు. ముందు జరగబోయే అభివృద్ధి కార్యకలాపాలు చెప్పేందుకు వచ్చాను. కాని, ఈ ఎన్నికల మాదిరిగా చైనా, రష్యాలో లేవు. స్వాతంత్ర్యం సంపాదించిన కమ్యూనిస్టు పార్టీలే అక్కడ అభ్యర్థులను ఎన్నుకోవాలి. మరొక రాజకీయ పార్టీ పోటీ చేయరాదు. మనదేశంలో మాదిరిగా కమ్యూనిసు, సోషలిస్టు, జనసంఘం, హిందూమహాసభ యింకా తదితర పార్టీలు లేవు. వారు నిరంకుశంగా పరిపాలిస్తున్నారు."

అనంతరం కమ్యూనిస్టులు పంచిపెట్టిన కరపత్రాన్ని గురించి ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"ఈవేళ ఒక కరపత్రం చూచాను. కాంగ్రెస్ ప్రజలను మోసంచేస్తున్నది, నా సహచరులైన మంత్రులను—అనగా శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ డి. సంజీవయ్యగార్లను విమర్శించారు. బహుశః నేను రానని, నాపేరు ప్రకటించలేదు. దానికోసం ఒక హైకోర్టు ద్వారా విచారణ జరిపించాలని వ్రాసుకున్నారు. వారి సవాలుకు నేను జవాబు చెప్పేదేమంటే, ఈ హైకోర్టులను, మంత్రులను ప్రభుత్వాలను, చట్టాలను యింకా తదితర విషయాలను రెండున్నర మాసాల క్రితమే 18 కోట్ల వోటర్లు నిర్ణయించారు. ఈ విషయాలన్నీ ప్రజలే నిర్ణయించేది.

"1955 ఎన్నికలలో ప్రజలు నిర్ణయించి కాంగ్రెసుకు అఖండ విజయాన్ని చేకూర్చారు. ఆంధ్రప్రాంతంలో 28 మంది లోకసభ్యులకు గాను 25 మంది కాంగ్రెసువారిని, తెలంగాణాలో 15మంది 13 మంది కాంగ్రెసువారిని గెలిపించి, కాంగ్రెసు పార్టీని బలపరిచారు. మరి ఈ విషయాలకు విచారణ సంఘ మెందుకో? దీనికి సవాల్ ఎందుకో అర్థంకావడం లేదు. మరి వీరి అర్థంలేని కరపత్రాలకు కాంగ్రెసువారు సిగ్గుపడాలో? కమ్యూనిస్టులే సిగ్గుపడాలో? కాని మాకొక నాయకుడు వున్నాడు. మాకు కార్యక్రమమున్నది. సవాల్‌చేసే కమ్యూనిస్టులకు, బలపరుస్తున్న స్వతంత్ర్య అభ్యర్థికి ఏ కార్యక్రమం వున్నది? ఈరోజు ప్రొద్దుటూరు నియోజకవర్గంనుండి ఎన్నికైన స్వతంత్ర్య అభ్యర్థి పూర్వం కమ్యూనిస్టు సభ్యుడుగా వుండి, పి. డి. యఫ్‌లో వుంటూ, ప్రజానిర్ణయం ప్రకారం కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేశాడు. కాబట్టి ఈనాడు దేశం పరిస్థితి మారిపోతున్నది.

"మనదేశం ఇప్పటికీ పేదరికంలోవున్నది. దానికి కారణం ప్రతి మనుషముకు జనసంఖ్య పెరుగుచున్నదే కాని ఆహారధాన్యాలు గాని, భూమిగాని పెరగడం లేదు. దానివల్ల మనం గారడీచేసి ప్రజల్ని మోసగించి, బీదతనాన్ని పోగొట్ట గలమా? దానికోసం నిర్మిత కార్యక్రమాన్ని తయారుచేసుకొని ముందుకు తీసుకొని పోవాలి. మనకు దేవుడు శక్తి, సామర్థ్యాలు యిచ్చాడు. వాటిని సక్రమమైన పద్ధతులలో సద్వినియోగం చేసుకోవాలి. ఈ రోజుల్లో ప్రతివారు చేతివృత్తులు, కుటీర పరిశ్రమలు మానుకున్నారు. కేవలం ప్రజలు జనసంఖ్యను అభివృద్ధి చేస్తున్నారే గాని, దేశ సౌభాగ్యానికోసమై పాటుపడడంలేదు. 1951 సంవత్సరంలో 2,3000 రూపాయలలో అభ్యుదయ ప్రణాళికల ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యకలాపాలను చేసింది. మనం ఇప్పటికి ఇతర విదేశాల వస్తువులపై ఆధారపడినామంటే చాల సిగ్గుచేటు.

"మనం ప్రాజెక్టులకోసమై ఒక టన్ను ఉక్కును రు. 800 లకు కొంటున్నాము. మన దేశంలో తయారుచేస్తే ఒక టన్ను రు. 350 లకు దొరుకుతుంది. కాని మనదేశంలో పదివేల లక్షల టన్నులకంటే ఉత్పత్తి కాదు. కావలసింది 50 వేల లక్షల టన్నులు. కనుకనే మనం రు. 450 కోట్ల రూపాయలతో ఉక్కును తయారుచేసే యంత్రాలను భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలాలలో నిర్మించి 20వేల లక్షల టన్నులను ఉత్పత్తి చేసుకొనవచ్చును. వీటికంతా డబ్బు కావాలంటే మనదేశంలో లేదు. కాబట్టి ద్వితీయ పంచవర్ష ప్రణాళికకోసమై విదేశాలనుండి రు. 12,000 వేల కోట్లను అప్పుగా తెచ్చాము. అనగా కమ్యూనిస్టు నాగిరెడ్డిగారికి కాని, నాకు గాని ఇతర దేశాలవారు యిస్తారా? అందరికీ ఆ మర్యాద వున్నదా? ఈనాడు అంతర్జాతీయంగా శాంతిదూతగా పేరుపొందిన మన ప్రధాని శ్రీ నెహ్రూగారికీ సహకారం, సహాయం లభిస్తున్నది. దానివల్ల మన భారతదేశం అభివృద్ధి చెందుతున్నది.

"ప్రతివారు సాలుకు ఒక రూపాయి అప్పుగా వాలంటీర్లు యిస్తే దేశం సౌభాగ్యవంతంగా వుంటుంది. మీకు రూపాయి యివ్వలేనంటారా, మీరు భోగవిలాసాలకు ఖర్చుచేసేదానిలో తగ్గించి యివ్వవచ్చును. లేదా దేవుడిచ్చిన రెండు చేతులతో, అనగా శ్రమదానం సాలుకు 7 రోజుల ప్రకారంచేస్తే దేశంబాగుపడుతుంది. యుద్ధంలో నలిగిపోయిన జర్మనీదేశం ప్రజల్లో ఐక్యత, సంఘీభావం వుండుటచేత 10 సంవత్సరాల్లో పెద్దపెద్ద గొప్ప పరిశ్రమలు స్థాపించుకొని దేశాన్ని అభివృద్ధిలోనికి తెచ్చారు.

"కనుక మీరు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేని స్వతంత్ర అభ్యర్థిని గెలిపిస్తే, వారికి ఏ కార్యక్రమం ప్రజలముందు పెట్టేందుకులేదు. ఏ అభ్యర్థి అయినా కాంగ్రెసు ప్రభుత్వం వల్లనే ఈ నియోజకవర్గానికి మేలు చేయగలడు. కాని, స్వతంత్ర్య అభ్యర్థిగడా అని స్వతంత్రంగా తన స్వంత డబ్బుతో నియోజక వర్గాభివృద్ధి చేస్తాడా? ఇలాంటి కమ్యూనిస్టుల మాటలు నమ్మక, సముచిత నిర్ణయాన్నిచేసి, ప్రజాస్వామిక సూత్రాలు అమలుపరిచే పార్టీకి మీ వోట్లను వేయండి."

తదుపరి మంత్రిగారి గౌరవార్థమై శ్రీ కె. వెంకటరెడ్డిగారు గొప్ప విందు చేశారు. విందులో శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ బి. సి. నాగిరెడ్డి, శ్రీ ఆర్. వి. శేషాద్రి యింకా అధికార, అనధికారులు పాల్గొన్నారు.

అంతకుపూర్వం దేవనకొండ, యం. అగ్రహారంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభల్లో మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఉపన్యసించారు. శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగార్లు వరుసగా అధ్యక్షత వహించారు.

ఆంధ్ర జిల్లాలలో ఎరువుల స్కీము అమలు

ఈ ఏడాదిలో రైతులకు అప్పులు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వంచే 125 లక్షల మంజూరు

హైదరాబాద్, జూన్ 5—ఆంధ్రప్రాంతంలో ఈ సంవత్సరంలో కూడా ఎరువుల పథకాన్ని అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

రైతులు రసాయనపు ఎరువులను కొనుక్కోడానికి అప్పులు మంజూరుచేసే నిమిత్తం వివిధ జిల్లాలకు కేటాయించడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 1,25,00,000 రూపాయలను మంజూరు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంవారు నేడు జారీచేసిన ఒక ప్రకటనలో దిగువ వివరాలు కలవు:—

ఎరువుల పథకం ఆంధ్రప్రాంతంలో నిరుడు అమలులో వున్నది.

ఈ స్కీము ప్రకారం రైతులు అన్ని పంటలకు రసాయనపు ఎరువులను కొనుక్కోడానికి ఎకరాకు 35 రూపాయల చొప్పున ఒక్కొక్కరికి 500 రూపాయల వరకు అప్పులు మంజూరు చేయబడగలవు. 1956—57 లో వెనుకటి ఆంధ్ర ప్రభుత్వం 125 లక్షల రూపాయల సొమ్మును మంజూరు చేసింది.

ఈ సంవత్సరంలో కూడా ఆంధ్రప్రాంతంలో ఎరువుల పథకాన్ని అమలుపరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో 1957 మే 1 వ తేదీనుంచి 1958 జనవరి 31 వ తేదీ వరకు, ఆంధ్రప్రాంతంలోని తక్కిన జిల్లాలలో 1957 జూన్ 1 వ తేదీనుంచి 1958 ఫిబ్రవరి ఆఖరు వరకు ఈ పథకం అమలులో వుండగలదు.

ఓటర్ల జాబితాల సవరణ

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జూన్ 1—కర్నూలునుంచి హైదరాబాద్‌కు రాష్ట్ర రాజధాని మార్చబడిన కారణంగా కర్నూలు అసెంబ్లీ నియోజక వర్గంలోని మునిసిపల్ ప్రాంతానికి, హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ ప్రాంతాలకు సంబంధించిన వోటర్ల జాబితాలు పూర్తిగా ఈ ఏడాదిలో సవరించబడుతాయి.

1957 డిసెంబర్ 5 వ తేదీనాటికి హైదరాబాద్, సికిందరాబాద్ నగరాల వోటర్ల జాబితాలు ప్రకటింపబడుతాయి.

ఈ సంవత్సరంలో వోటర్ల జాబితాల సవరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రకటనలోని అంశాలు ఇవి:

1957 లో వోటర్ల జాబితాల సవరణ కార్యక్రమాన్ని ఇప్పుడు ప్రారంభించవచ్చునని ఎలెక్షన్ కమిషన్ ఆదేశించింది. నియోజకవర్గాల పునర్విభజన సంఘంవారు నిర్ణయించిన నియోజకవర్గాలు ప్రాతిపదికగా వోటర్ల జాబితాలు తయారుచేయబడుతాయి. 1957 మార్చి 1వతేదీ నాటికి 21సంవత్సరాల వయస్సు కలిగివుండి ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 16 వ నిబంధనక్రింద అర్హతలను కోల్పోని ప్రతివ్యక్తి వోటర్ల జాబితాలో పేరును నమోదు చేయించుకోవచ్చు."

ఇండియా, డెన్మార్కుల మధ్య ప్రస్తుతం గల స్నేహపూర్వక సంబంధాలను దృఢతరం చేయడానికై ఉభయ దేశాలలోను వున్న దౌత్య ప్రతినిధుల ప్రతిపత్తిని రాయబారి హోదాలకు పెంచ డానికి రెండు దేశాల మధ్య ఒడంబడిక జరిగిందని ఢిల్లీ వార్త.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

కేటాయింపుల హెచ్చింపు సమస్య

హైదరాబాద్, జూన్ 6—నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేటాయింపుల నెక్కువ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన విషయమై పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ స్వయంగా జులైలో ఇక్కడికి వస్తున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు బోర్డు అఫీసులో తగినంత ధనం లేనందువల్ల పని వేగిరమే జరగడం లేదని కేంద్రానికి లోగడ తెలియజేయబడిందని, నిజానికి ప్రతి పనీ అనుకున్న దానికంటే ముందే పూర్తి అవుతున్నదని కూడా సూచించబడిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు విలేకరులతో అన్నారు.

శ్రీ పాటిల్ ఇక్కడికి వచ్చినపుడు ఈ సంగతి పరిశీలించగలరని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ధాన్యం ధర, బియ్యం ధర మణుగుకు 15 రూపాయలు నిర్ణయించడం చాలా సహేతుకంగా కలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

జాతీయ అభివృద్ధి సంఘం చేసిన నిర్ణయం వల్ల ఉత్పత్తిదారుకు, కొనుగోలుదారుకు కూడా న్యాయం జరుగగలదని ముఖ్యమంత్రి అన్నారు.

కర్నూలు మెడికల్ కాలేజి

కర్నూలు మెడికల్ కాలేజికి జులై 21 వ తేదీన ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

జులై 20 వ తేదీన శ్రీ కృష్ణమాచారి ఇక్కడికి వచ్చి ఆ రోజునే కర్నూలు వెడతారు.

శ్రీ నండూరి సుబ్బారావుగారికి జోహార్లు

వరంగల్లుసభలో

వరంగల్లు, జూన్ 4—నిన్న సాయంత్రం వరంగల్లు నగర విద్వాంసులు, కవులు, రచయితలు భారత సేవక సమాజ కార్యాలయంలో సమావేశమై నండూరి సుబ్బారావుగారి మరణంపట్ల సంతాపాన్ని వెలిబుచ్చారు. సమావేశానికి శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీయుతులు టి. హయగ్రీవాచారిగారు, కాళోజీ రామేశ్వరరావు, హరి రాధాకృష్ణ మూర్తి, భండారు చంద్రమౌళీశ్వరరావు, ఎ. లక్ష్మణ్ రావు, చలసాని ప్రసాద్,రావు ఉదయ రాజు శేషగిరి రావు, ముదిగొండ నందయ్య, మరి తదితరులు వారి కవితా వైపుణ్యాన్నిగురించి ప్రసంగించారు.

* * * *

అభ్యుదయ చిత్ర లేఖకుడు శ్రీ మాధవపెద్ది గోఖలే గారు వచ్చిన సందర్భంలో శ్రీ కాళోజీ నారాయణరావుగారి అధ్యక్షతన స్థానిక చిత్రకారులు సన్మానం చేశారు.

హరిదాసుకు స్వర్ణకంకణ బహూకరణ

శ్రీకాకుళం, జూన్ 3—"దశావతారాలలోదేవుడు మానవుడుగా జన్మించి మానవాతీతమైన పనులు ప్రదర్శించి దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించాడు. కాని, గాంధీజీ మానవుడుగా జన్మించి మానవత్వంలో నుంచి దివ్యత్వాన్ని ఎలా అందుకోవచ్చునో చూపిన అవతారపురుషుడు" అంటూ మధుర కవితా విశారద శ్రీ బళ్ల బసవలింగం భాగవతార్ గారికి స్వర్ణకంకణం తొడుగుతూ మహోదయ పత్రికా సంపాదకులు శ్రీ తిమ్మరాజు వెంకట శివరావుగారు చెప్పారు.

శ్రీకాకుళంలో సుమారు నెలరోజుల నుంచి మార్కెటు సంఘం ఆధ్వర్యాన దశావతారాలు హరికథా గానం చేస్తున్న మండపేట వాస్తవ్యులు శ్రీ బసవలింగం భాగవతార్ గారికి నిన్న ఘన సన్మానం జరుపబడింది.

శ్రీ పేర్ల రామారావుగారు రు. 300 లు విలువచేసే కాంచన కంకణం, ఇంద్ర నీలపు ఉంగరం బహూకరించారు. పయొలిన్ విద్వాంసుడు శ్రీ భాస్కరరావు, మృదంగ విద్వాంసుడు సుబ్బరామన్ గార్లకు కూడా బంగారపు ఉంగరములు బహూకరింపబడినవి.

శ్రీ దాసుగారు కృతజ్ఞత తెలియపరుస్తూ శ్రీ పేర్ల రామారావుగారిమీద వ్రాసిన పద్యాలు చదివి వినిపించారు.

శ్రీ శివరావుగారు మాట్లాడుతూ శ్రీకాకుళంలో ప్రజాహితైక కార్యాలకు నడ్డికట్టు కొనిముందుకు వచ్చే యువకుడు శ్రీ పేర్ల రామారావుగారని దాసుగారు కవిత్వం ఎలా చెప్పగలరో, అలాగే ప్రజలను రంజింపచేసేశిల్పం వారిలో వుందని నేటి కాలానికి, నేటి జాతీయతకు సరిపడేటటు హరికథలు చెబుతూ ప్రజాసేవ చేయుటకు భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించుగాక అని చెప్పారు.

తర్వాత ఉభయభాషా ప్రవీణ, శ్రీ మాడుగుల వెంకటసూర్యప్రసాద్‌రావు గారు నవరత్న స్వర్ణ కిరీటము అనే పద్యాలు వారు రచించినవి చదివి వినిపించారు.

శ్రీ శిల్లా అప్పయ్యగారు ధన్యవాద సమర్పణ చెప్పారు.

హిమాచల్‌ప్రదేశ్ సలహాసంఘానికి, ఆ ప్రాంతంనుంచి లోకసభకు ఎన్నికలు శుక్రవారం నాడు పూర్తి కాగలవు.

జనగామ, మరికొన్ని గ్రామాలలో మంచి నీటి బావులు

జిల్లా బోర్డుచే 30 వేలు మంజూరు

వరంగల్లు, జూన్ 4—నిన్న వరంగల్లు జిల్లా బోర్డు సమావేశం శ్రీ అనిల్ డే గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో దీర్ఘ చర్చ అనంతరం 30 వేల రూపాయలు మహబూబాబాద్ లోను, జనగామలోను, ములుగు తాలూకాలోను 30 మంచినీటి బావులను నిర్మించుటకుగాను మంజూరు చేసింది. మరి ఏడు వేల రూపాయలు ములుగుతాలూకాలో గల బంగాలపల్లి నుండి ములుగు వరకు రోడ్డు నిర్మించుటకు కూడా మంజూరు చేసింది.

జిల్లాబోర్డు అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ అయిన శ్రీ డే గారు ప్రజల వంతు 37½%కనుక తొందరగా ఇచ్చినచో జిల్లాలో ఎటువంటి అభివృద్ధికరమైన పనులైనా బోర్డు తీసుకొనుటకు సిద్ధంగా వున్నదన్నారు.

ఇదివరకు జిల్లాలో చేయబడే పనులకొరకు ప్రజలు నూటికి 25 వంతులు ఇవ్వవలసివున్నది. కాని, ప్రజా విరాళం 37½ చేయుటవలన ప్రజలు అనంతగా ముందుకు రాలేక పోతున్నారు కావున దీనిని తిరిగి ఒకసారి పునరాలోచించాలని ప్రభుత్వాన్ని జిల్లా కాంగ్రెస్ వారు కోరినట్లు తెల్పబడుతున్నది.

గోదావరి అంత్యపుష్కరం

జూన్ 7 వ తేదీనుంచి, 19 వ తేదీ వరకు

రాజమహేంద్రవరం, జూన్ 4—1957 గోదావరి అంత్య పుష్కర ప్రారంభం సందర్భంలో ఈ నెల 2 వ తేదీన రాజమండ్రి రామకృష్ణ సేవా సమితిలో శ్రీ నిర్వికల్పానంద స్వామిగారి అధ్యక్షతను జరిగిన భక్త మహాజన సభలో అంత్యపుష్కరం ఈ నెల 7 వ తేదీనుంచి 19 వరకూ జరుగుతుంది కనుక ప్రభుత్వంవారు, మునిసిపాలిటీవారు, రైల్వేవారు, యితర సంస్థలవారు పుష్కర ప్రారంభంలో పలెనే అన్ని ఏర్పాట్లు చేయాలనీ, రాజమండ్రిలోని సత్రాలన్నిటిలోను యాత్రికులకు ఉచిత భోజన వసతి సదుపాయంక లిగించాలని, వెయిటింగ్ ఏర్పాట్లు విరివిగా జరపాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

వనమహోత్సవం

ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 5—రహదారుల ప్రక్కలవున్న చెట్లను అనవసరంగా నరికివేయకుండా చూడడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు హైవేస్ చీఫ్ ఇంజనీరును కోరినారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం వచ్చే నెలలో జరగనున్న ప్రథమ వనమహోత్సవాన్ని సముచితంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వంవారు ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటీల అధికారులను కోరినారు కూడా.

ఈ సంవత్సరం జరిగే వనమహోత్సవంలో టేకు, పుంగం, శామ్యూల్ మున్నగు చెట్ల మొక్కలను హెచ్చుగా నాటాలని ఇండియా ప్రభుత్వంవారు సూచించారు. ఈ చెట మొక్కలను అధికంగా సేకరించి వనమహోత్సవం సందర్భంలో ప్రజలకు సప్లయిచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంవారు అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్‌ను, వ్యవసాయశాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు.

హరిజనులకు గుమ్మలూరు గ్రామస్థుల సహాయం

మార్టేరు, జూన్ 4—నర్సాపురం తాలూకా, గుమ్మలూరు గ్రామ హరిజనులు ఈ ముందు వేసగిలో మంచినీళ్ల లేక నానా యిబ్బందులకు గురి అవుతున్న సమయంలో ఈ అగచాట్లను చూచి ఆ గ్రామ కాపురస్థులు సాంఘిక సేవాభిలాషులు శ్రీ శ్రీపాద సూర్యనారాయణ, శ్రీరామకొప్రస్తులు గారలు ఒక బావి త్రవ్వించి హరిజనులకు నీటి వసతి కలిగించారు.

ఈ సహాయమ శ్రీ శ్రీపాద వారు చేసినందుకు చుట్టుప్రక్కల గ్రామాలవారు వారి ఔదార్యాన్ని కొనియాడుతున్నారు.

తల నూనె ధరలలో మార్పు

ముడి సరకులలో మరియు యితర ఖర్చులలో పెరుగుదల కారణముగా 27 వ మే 1957 నుండి మేము మా తల నూనె తయారులలో కొన్నిటి ధరలను పెంచవలసి వచ్చినది.

మా తల నూనెల హెచ్చించిన సరసమైన చిల్లర ధరలు యీ దిగువ యీయబడినవి :

	పాత నాణెములు రు.	నయా పైసాలు రు.
సుగంధిత కొబ్బరి తల నూనె పెద్ద సైజు సీసా	2-14-0	2.87
సుగంధిత కొబ్బరి తల నూనె మీడియమ్ సైజు సీసా	1-11-9	1.73
సుగంధిత కొబ్బరి తల నూనె చిన్న సైజు సీసా	1- 1-3	1.08
సుగంధిత కేస్టర్ తల నూనె పెద్ద సైజు సీసా	2-15-6	2.97
సుగంధిత కేస్టర్ తల నూనె మీడియమ్ సైజు సీసా	1-13-0	1.81

అమ్మకపు పన్ను మరియు ఉన్నవోట్ల స్థానిక పన్నులు అదనము

(దీనిని కత్తిరించి ధరలు సరిచూచుకొనుటకు ఉంచుకోండి)

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్



ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు—1.



క్రొత్త ఫ్యూజీ నియోపాన్ SSS ఫిలిం (ASA 200)

హెచ్చు వేగానికీ, సూక్ష్మమైన గ్రెయిన్‌కాకూడ ఈ ఫిలిం నేడు సర్వోన్నతమై, సర్వ ప్రశస్తమైన స్థాయిని ఏకైకంగా నిలిచియున్నది.

ఆధునిక జపాన్‌నుండి వస్తున్న ఈ ఫ్యూజీ ఫిలింలు సరసమైన ధరలలో ఉత్తమమైనవి!

F 120 & F 620	F 135	F 127
Rs. 2.44	Rs. 3.75	Rs. 2.19

సోల్ ఏజంట్లు :

CHOWGULE & CO. (HIND) PRIVATE LTD.

BOMBAY 1. P. O. BOX 1478. — NEW DELHI P. O. BOX 486.
CALCUTTA P. O. BOX 8943. — MADRAS 1. P. O. BOX 1743.

FG/20



....వాళ్లను మనస్సులో పెట్టుకోండి

ఆహార పన్నులు తయారుచేసే ప్రతి ఉత్పత్తిదారు ఎల్లప్పుడూ వినియోగదారుని గురించే ఆలోచిస్తాడు—ముఖ్యంగా పిల్లలను గురించి మనస్సులో పెట్టుకుంటాడు. ఎందువల్లనంటే వాళ్లకు శ్రేష్ఠమైనది అయితేనే సంతృప్తిగా వుంటుంది.

తుదకు వాణ్యముతో తేల్చేది ముడి పదార్థములు.

స్వచ్ఛతలో పరిశుభ్రంగావుండే గ్లూకానిల్ మాత్రమే కొనండి. సరైన PH తో సరైన ప్రమాణములకు అవి తయారుచేయబడ్డవి.

కొనుటలో మంచివి కొనండి

గ్లూకానిల్

ANIL

తయారుచేసినవారు :

అనిల్ స్టార్చ్ ప్రొడక్ట్సు లి., అహమ్మదాబాదు

ఏరియా సేల్స్ ఆఫీసు : కంట్రాక్టర్ బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి.

P. M. J.—ANIL 61

హాయిగా, స్వేచ్ఛగా త్రొక్కడానికి అనువైన సైకిల్

రాలె రాబిన్ హుడ్

సెన్-రాలె సైకిల్ ప్రతిదొక్కటీ శ్రేష్ఠమైన ముడిపదార్థాలను అత్యధునాతనమైన సాంకేతిక పద్ధతులద్వారా ఉపయోగించి, ప్రతి విభాగాన్ని ప్రత్యేకంగా పరీక్షించి తయారు చేయబడినది. అందువల్ల వాడకానికి ఏమీ ఖర్చుపెట్టకుండానే, స్వేచ్ఛగా, ఇష్టం వచ్చినట్లు సైకిల్‌ను వాడుకొనవచ్చు.

SEN RALEIGH Limited సెన్-రాలె

SRC - 47 TE

ఆంధ్రప్రభ 12-6-57

సచిత్ర వార పత్రిక

కథల్లో....

"ఆ పల్లెటూరి మెల్లకన్ను పిల్లను నేను పెళ్లిచేసుకోవాలా" అంటాడు సుబ్బారావు. "వాడికి జనరల్ నాలెడ్జీ లేదు. నేను చేసుకోను" అంటుంది సుబ్బులు.... జీవితం : జీవితం

మీరట్ సైనిక గుడారాలలోని సైనికులు నిద్రిస్తున్నారు. సలుగురు అశ్వికులు వచ్చా రక్కడికి. వారిచేతుల్లో ఎఱ్ఱ తామరపూలు వారు తెచ్చిన సందేశం?.... రక్త కమలం

"కన్నీటి కాలువ" సినిమాలో కన్పించింది ఆ దాసీ పిల్ల 'సత్తి' అంటుంది లక్ష్మీదేవి. "కాదు కాదు ఛాయాదేవి" అంటాడు నాయుడు. తారాపథాన్నందుకొన్న దాసీపిల్ల కథనం.... సత్తి

ఆమె పేరు ఉషా రాణి. తల్లి పేరు జయమణి. సంస్కృతం, తెలుగూ బాగా చదువుకొని సంగీత విశారదయై కులవృత్తిని విసర్జించి పెళ్లిచేసుకొన్నది. కానీ....

మసిబొగ్గులో మాణిక్యం కన్పించే మనోహర ఘట్టం....

అనాథ హృదయాలు [సీరియల్]

ఆదోని సమీపంలో వందవాగిలికి హరివాణానికీ మధ్య....

రెండు సమాధులు

మరో మూడు కథలు : అభాగిని; సాధన; పరధ్యానం

మణి మంటప క్షేత్రం [బొమ్మలతో వ్యాసం]

"ఫోర్‌సైట్ సాగా" నవలా పరిచయం; క్రాస్ స్టిచ్ [ప్రమదావనం]

మత్స్య సామ్రాజ్యం [పెద్ద కథ]; అమృత జలం [బాలప్రభ]

చలన చిత్రాలు దిగుమతి నిర్బంధాలు [వ్యాసం]

తెరవెనుకందు తారలు - కొత్త శీర్షిక [చిత్రప్రభ]

తెలుపు-నలుపు

మామూలు శీర్షికలన్నీ ....

4 పేజీలు వెల 25 నయాపైసలు

రోమియో మరియు జూలియట్ వలె
జార్జ్ ఓక్స్ మరియు ఫోర్డ్ విడి భాగములు
ఒక ఎడబాయని జంట
మీకు అసలైన ఫోర్డ్ విడి భాగములు కావాలా? జార్జ్ ఓక్స్‌వారి వద్ద అన్ని విడి భాగములు లభిస్తాయి! భారతదేశమంతటా అధికారము పొందిన ఫోర్డ్ డిస్ట్రిబ్యూటర్లగు జార్జ్ ఓక్స్‌వారు దేశమంతటా సరకులను సరఫరా చేయు వారి సర్వీసు ద్వారా మీకు విడి భాగములు కావలసినపుడు అందచేయుదురు.
అసలైన ఫోర్డ్
Ford
విడి భాగములు
జార్జ్ ఓక్స్ ప్రైవేట్ లిమిటెడ్
భారతదేశమంతటా అధికారము పొందిన ఫోర్డ్ డిస్ట్రిబ్యూటర్లు
న్యూ క్వీన్స్ రోడ్, బొంబాయి 4
GO. 4912

కొన్ని ముఖ్యమైన సరకుల దిగుమతుల నిలుపుదల

ఈ పరిస్థితిని అవకాశంగా తీసికొని ధరలు పెంచే వ్యాపారస్థులపై చర్య గైకొనగలమని వాణిజ్య మంత్రి హెచ్చరిక

విదేశ మారకపు సౌకర్యాల వినియోగంతో పొదుపుగా జరిగాలని విపరణ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 6—

ప్రస్తుతం దేశం యెదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులను అవకాశంగా తీసికొని స్వప్రయోజనాలు సాధించగోరే వ్యాపారస్థులపై ప్రభుత్వం చర్య గైకొనవలసి వుంటుందని ఇండియా వాణిజ్య, పారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ దిగుమతుల సలహా సంఘం సమావేశంలో హెచ్చరించారు.

ఈ సలహాను పాటించని దిగుమతిదార్ల లైసెన్సులను, దిగుమతులు పరిమితం చెయ్యబడిన సరకుల ధరలను హెచ్చించకూడదనే అభ్యర్థనను పాటించని దిగుమతిదార్ల లైసెన్సులను పూర్తిగా రద్దు చెయ్యవలసి రావచ్చునని కూడా ఆయన హెచ్చరించారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దిగుమతి వ్యాపారస్థులు అక్రమ చర్యలకు ఒడిగట్టకుండా అఖిలభారత వాణిజ్య, పారిశ్రామిక మండలి వారికి నచ్చ జెప్పవచ్చునని ఆయన అన్నారు.

దేశానికి అసలే తక్కువగా వున్న విదేశ కరెన్సీ నిల్వలపైన వత్తిడి అద్యతన భావిలో తగ్గకపోవచ్చునన్నారు. కనక ఈ సంవత్సరంలో మిగిలిన కాలానికి దిగుమతుల విధానాన్ని పరిశీలించడంలో, వచ్చేనెలలో దిగుమతులు సంభవం కాగల పాత లైసెన్సుల సంగతి జాగ్రత్తగా ఆలోచించవలసి వుంటుందని ఆయన అన్నారు.

"ఇంతకాలంగా అత్యవసరమనుకుంటున్న అనేకమైన సరుకుల దిగుమతి అవసరం లేకుండానే ఇక మనం సరిపెట్టుకోగలం" అంటూ వచ్చే ఆరు నెలలకు దిగుమతుల కార్యక్రమం చాలా గడ్డుగా వుండగలదన్న సూచన కూడా చేశారు.

యంత్రాలు వగైరాల దిగుమతిలో, వాయిదాల చెల్లింపు పద్ధతి నిబంధనలను సడలించడమనేది జరగ దన్నారు. అయితే, ఇప్పటికే యంత్రాలు వగైరాలు అమర్చబడిన పరిశ్రమలు, వాని సరకులకు దేశంలో ప్రత్యేకమైన అవసరం కలదని భావించిన సందర్భంలో, ఆ పరిశ్రమ అవసరాలను కొంతవరకు ఉదారంగాను, సుహృద్భావంతోను పరిగణించగలమని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ వివరించారు. వాయిదాల చెల్లింపుపద్ధతి స్కీముకు కొన్ని గ్యారెంటీలు పొందే విషయంలో అనేక దేశాల బ్యాంకులు వగైరాలతో సమాలోచనలు జరుగుతున్నాయని, ఇవి పూర్తి కాగానే ఇప్పటికంటె ఉదారంగా యంత్రాల దిగుమతికి లైసెన్సులు యివ్వడం సాధ్యం కాగలదన్నారు. పోగా, ఇతర సరుకుల విషయంలో వాడకం తగ్గించుకొని, వున్న సప్లయిలతో అవసరాలు తీర్చుకోవలసి వుంటుం దన్నారు.

స్టర్లింగ్ నిల్వలను విపరీతంగా వాడుకున్నామని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ చెబుతూ గత 19 నెలలలోను స్టర్లింగ్ నిల్వలు 269 కోట్లు తగ్గిపోయా యన్నారు. 1956 జనవరి ఒకటవ తేదీన 738.6 కోట్ల స్టర్లింగ్ నిల్వలు వుండగా, 1957 మే 24 నాటికి 469 కోట్లు మాత్రమే కలవని అంటూ ఇలా అన్నారు:

"ఈ సొమ్ము యావత్తూ సద్వినియోగమైన మాట నిజమే. 1956 లో యంత్రాల దిగుమతికి 150 కోట్లు, ఉక్కు దిగుమతికి 123 కోట్లు, నాన్—ఫెర్రస్ లోహాల దిగుమతికి 35 కోట్లు ఖర్చు జరిగింది. పోతే, లైసెన్సులు యిచ్చిన, యింకా దిగుమతి కావలసి వున్న యంత్రాలు, ఫ్యాక్టరీలు, లోహాలు పెక్కు వున్నాయి. కనక విదేశ కరెన్సీ నిల్వ మీద వత్తిడి తగ్గే సూచనలు అద్యతన భావిలో ఎక్కడా కనిపించటం లేదు. కనక ఇక నుంచి లైసెన్సులు యివ్వడంలో మరి కొంతజాగ్రత్తగా వ్యవహరించవలసి వుంటుంది.

"విదేశ మారకపు సౌకర్యాల కొరత మూలంగా విదేశాల నుంచి యంత్రసామగ్రి తెప్పించుకొనే నిమిత్తం దిగుమతి లైసెన్సులను మంజూరు చెయ్యడంలో కఠినమైన విధానాన్ని అవలంబించవలసివచ్చింది. దిగుమతులు చేసికోగోరేవారు వాయిదాల చెల్లింపు విషయంలో పాటించడానికి కొన్ని నిబంధనలు నిర్దేశించాం. పెద్ద యెత్తున వ్యాపారం జరగడానికి ఈ నిబంధనలు అవకాశ మివ్వడం లేదని చెబుతున్నారు. కాని, అన్న వేళకు తిరిగి చెల్లించే సత్తా చూసుకొనిదే పెద్ద యెత్తున ఋణాలు చెయ్యడం మా కిష్టంలేదు. అందువల్ల విదేశ మారకపు సౌకర్యాలు పొదుపుగా వినియోగమయ్యే ప్రాజెక్టుల విషయంలోను, విదేశ మారకపు సౌకర్యాలు సంపాదించగల ప్రాజెక్టుల విషయంలోను డబ్బు చెల్లించడానికి తక్కువ వాయిదాలు పెడుతున్నాం.

"భారత ప్రభుత్వం యిప్పటివరకు 19 కోట్ల రూపాయల మేరకు వాయిదాల చెల్లింపు పథకాలను ఆమోదించింది. వీటిలో చాలావరకు చక్కెర, సిమెంటు, అల్యూమినియమ్, టైర్ పరిశ్రమల నిమిత్తం ఉద్దిష్టమైనవి.

"ఈ 19 కోట్లలోను ఎనిమిది కోట్ల రూపాయలు చక్కెర ఫ్యాక్టరీల యంత్రసామగ్రి నిమిత్తం ఉద్దేశించబడింది. దేశంలో మరి ఆరు లక్షల టన్నుల సిమెంటును ఉత్పత్తి చెయ్యడానికి కూడా వాయిదాల చెల్లింపు నిబంధనలు ఆమోదించబడినాయి. అల్యూమినియమ్, టైర్లు మున్నగువాటి ఉత్పత్తికి అయిదు కోట్ల రూపాయల వరకు విదేశీ పెట్టుబడులు అవసరమౌతున్నాయి. కొన్ని సందర్భాలలో నగదు చెల్లింపులు కూడా ఆమోదించబడినాయి. ఇటువంటివన్నీ కలిపి 22 కోట్ల రూపాయల వరకు తేలినాయి.

ఉక్కు, సిమెంటు యంత్రాగారాల నిమిత్తం, విద్యుచ్ఛక్తి ఉత్పాదక పథకాల నిమిత్తం, యిదివరకే లైసెన్సులు మంజూరు చెయ్యబడిన ప్రాజెక్టుల నిమిత్తం యివి ఉద్దిష్టమైనవి.

యంత్ర సామగ్రికి లైసెన్సులు

"మన వాయిదాల చెల్లింపు పథకాలకు అండగా, కొన్ని గ్యారంటీలు యివ్వగల సంస్థలు లేకపోవడం మనం యెదుర్కొంటున్న చిక్కులలో ముఖ్యమైనది. ఈ విషయం కూడా పరిశీలనలో వున్నది. పెక్కు దేశాలలోని బ్యాంకీలతోను, ఆర్థిక సంస్థలతోను ఈ విషయమై చర్చలు జరుపుతున్నాం. ఈ చర్చలు ముగియగానే యంత్రసామగ్రి నిమిత్తం మరింత సులభంగా లైసెన్సును జారీ చెయ్యడం సాధ్యమౌతుంది.

"ఇక తక్కిన విషయాలలో మనం నడుంకట్టి పురోగమించక తప్పదనుకొంటాను. ఇప్పటివరకు మనం అత్యవసరమనుకొన్న కొన్ని వస్తువులు లేకపోయినా మనకు గడవవచ్చుననే విషయంలో నాకెట్టి సందేహంలేదు. మరికొన్ని సరకుల విషయంలో—యిటీవల దిగుమతి చేసి కొన్నవే రానువ్వ అయిదారు నెలలకు సరిపుచ్చుకోవచ్చు. అంతేకాక, విదేశాల నుంచి చేసికొనే దిగుమతులపై ఆధారపడకుండా మన దేశంలోనే ఉత్పత్తి సాగించుకొనేటట్లు మన ఇంజనీర్లు, కర్మకారులు తమ ప్రజ్ఞతో పాటుపడగలరని నా విశ్వాసం కూడా.

"1956 జులై—డిసెంబరల మధ్య లైసెన్సులకు పెట్టుకోబడిన మొత్తం 1,83,822 దరఖాస్తులలోను 200 మాత్రమే అపరిష్కృతంగా వున్నాయి. 1957 మే 24వ తేదీవరకు మొత్తం 1,28,768 దరఖాస్తులు పెట్టుకోబడగా, వాటిలో 1,26,097 దరఖాస్తులు పరిష్కారమైనాయి.

"అయినప్పటికీ లైసెన్సుల విషయంలో మీలో కొందరు కొన్ని అసౌకర్యాలకు లోనవుతూ వుండవచ్చు. విదేశ మారకపు సౌకర్యాలను సరిపుచ్చుకోడంలో ప్రవేశపెట్టబడిన కొత్త పద్ధతుల మూలంగా ఈ విలంబన జరుగుతున్నది. అంతే కాక, పూర్తిగా పొదుపు అమలు జరగాలంటే దరఖాస్తులను పరిశీలించి, తనిఖీ చెయ్యడానికి తగిన వ్యవధి నివ్వాలి.

"మామూలు సమయాలలోవలెకాక, మీ దరఖాస్తులను పరిష్కరించడంలో కొంత విలంబన జరిగితే, కొంచెం వోపిక పట్టవలసిందని మిమ్మల్ని—దిగుమతిదారులందరినీ అర్థిస్తున్నాను."

విదేశ మారకపు సౌకర్యాల పొదుపుకు చర్యలు

ఇండియాలోని విదేశ కంపెనీలు తమ దేశాలకు పంపే లాభాలలో కొద్ది మొత్తాన్ని తగ్గించాలని, ఇటలీ, పశ్చిమ జర్మనీ, జపాన్‌ల నుంచి కొనే సరకులకుగాను ఇండియా రూపాయలలో చెల్లించాలని దిగుమతుల సలహా సంఘం సమావేశంలో సూచించబడింది. విదేశమారకపు సౌకర్యాల విషయంలో ప్రస్తుత క్లిష్టస్థితిని అధిగమించడానికి ఈచర్య తలపెట్టబడింది.

అఖిలభారత వాణిజ్య పారిశ్రామిక సంస్థల మండలి అధ్యక్షుడు శ్రీ బి. ఎమ్. విసాయ్ కింది విధంగా పేర్కొన్నారు:—

"ఇండియాలోని విదేశ కంపెనీలు కిందటి సంవత్సరం తమతమ దేశాలకు 27½ కోట్ల రూపాయలవరకు లాభాలుగా పంపినాయి. వాటిని కొంతవరకు తగ్గిస్తే విదేశ మారకపు సౌకర్యాల పరిస్థితి కొంతవరకు మెరుగు కాగలదు. ప్రణాళిక అమలు నిమిత్తం విదేశ మారకపు సౌకర్యాలను సాధ్యమైనంతవరకు పొదుపుగా వినియోగించడంలో మా సంస్థ పూర్తిగా సహకరిస్తుంది. అయితే అత్యవసరమైన ముడి పదార్థాల దిగుమతులను మాత్రం కొనసాగించి తీరవలసిందే.

"విలాస వస్తువుల దిగుమతులను పూర్తిగా నిలిపివెయ్యాలని, అత్యవసరంకాని వస్తువుల దిగుమతులను బాగాతగ్గించాలని మాసంస్థ అభిప్రాయపడుతున్నది. ఇదివరలో విరివిగా దిగుమతి చేసికోబడిన ముడి పదార్థాలు మరొక ఏడాదిపాటు వస్తాయి. మా మండలి ఈ సూచనలనే ప్రభుత్వానికి చేసింది. ప్రభుత్వం వాటిని ఆమోదించగలదనే ఆశిస్తున్నాను.

"ఇండియాలోని విదేశీ కంపెనీలు ఎక్కువ ధరలు పెట్టి విదేశీయమైన యంత్రసామగ్రిని కొనడానికి మారుగా దేశంలోనే ఉత్పత్తి చెయ్యబడుతున్న యంత్రసామగ్రిని కొంటే, విదేశ మారకపు సౌకర్యాలను కొంతవరకు భద్రపరచుకోవచ్చు. మన దేశంలో నిర్మించబడుతున్న ఫిలిముల నిడివిని తగ్గించవలసిన అవసరం కూడా వున్నది."

కలకత్తాలోని అసోసియేటెడ్ వాణిజ్య, పారిశ్రామిక సంస్థల మండలి తాలూకు డబ్ల్యు. హెచ్. ఎస్. మైకేల్‌మోర్ ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:—

"వచ్చే అయిదారు నెలలలోను ప్రణాళిక అమలుకు అత్యవసరమైన యంత్రసామగ్రిని మాత్రమే దిగుమతి చేసికోవాలని నేను కూడా అంగీకరిస్తాను. అయితే, యిప్పటి యంత్రాగారాలు పూర్తిగాను, సరిగాను పని చెయ్యడానికి అవసరమైన విడిభాగాలను దిగుమతి చేసికోడానికి కూడా ప్రాధాన్యమివ్వాలి. విడిభాగాలు లేని కారణంగా యిప్పుడున్న యంత్రాగారాలు మూలబడడం ఏమాత్రం భావ్యం కాదు.

"ఇక ఏయే ప్రాజెక్టుల విషయంలో వాయిదాల చెల్లింపు పద్ధతిని ప్రభుత్వం ఆమోదిస్తుందో, వీటి విషయంలో నగదు చెల్లింపు పద్ధతిని అవలంబిస్తుందో ప్రభుత్వం స్పష్టీకరించాలి."

అంతట వాణిజ్య, పారిశ్రామికశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కె. ఎల్. ఝా కింది విధంగా వివరించారు:

"ఏ పరిశ్రమలో అయినా నూటికి 90 వంతుల పని పూర్తి అయినపుడు తక్కిన దానిని పూర్తి చెయ్యడానికి సరకులు దిగుమతి చేసికోడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. కాని, ప్రాజెక్టు పూర్తిగా కొత్తదైతే, వాయిదాల చెల్లింపు పద్ధతిపై దానిని ప్రారంభించాలి. వాయిదాల చెల్లింపు పద్ధతి అంటే డబ్బు అప్పు తీసికోడం కాదు. షరతులు సమంజసంగా వుండడమేకాక, ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు ఆ ఋణాన్ని చెల్లించే వెసులుబాటు కలగాలి."

అంతట శ్రీ మొరార్జీ దేశాయ్ కల్పించుకొని మాట్లాడుతూ పరిశ్రమాధిపతులకు ఏ ప్రాజెక్టు విషయంలోనైనా సందేహంవుంటే ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.

యంత్రసామగ్రిని దిగుమతి చేసికోడానికి లైసెన్సు లివ్వడంలో ప్రభుత్వం మరింత ఉదారంగా వుండాలని, మోటారుబళ్ల పరిశ్రమ విషయంలో విడిభాగాల ఉత్పత్తికి అవసరమైన యంత్రసామగ్రిని తెప్పించుకోడానికి ప్రభుత్వం అనుమతించాలని శ్రీ లాల్‌చంద్ హీరాచంద్ (బొంబాయి) పేర్కొన్నారు.

అఖిల భారత దిగుమతిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. షా మాట్లాడుతూ, ఇటలీ, పశ్చిమ జర్మనీ, జపాన్‌లనుంచి కొనుక్కొనే వస్తువులకుగాను వాటికి రూపాయలలోనే డబ్బు చెల్లించాలని సూచించారు.

ప్రస్తుతం విదేశాలనుంచి ఎక్కువ ధరలకు తెప్పించుకొంటున్న మోటారు టైర్లను, ట్యూబ్‌లను తక్కువ ధరలకు సరఫరా చెయ్యగల ఉత్పత్తిదారులు ఇండియాలో ఎంతోమంది వున్నారని శ్రీ కె. ఆర్. సుందరం అయ్యర్ (మద్రాసు) పేర్కొన్నారు.

దిగుమతులను పరిమితం చేసినప్పటికీ సుస్థిరత్వమనేది ఒకటి వుండాలని, నిర్దిష్టమైన గడువు వరకు ఒకే ఒక విధానాన్ని అమలుపరచడం అవసరమని శ్రీ ఎల్. డి. కిలికర్ (కొచ్చిన్) అన్నారు.

ఇదివరకే మంజూరు చెయ్యబడిన దిగుమతి లైసెన్సుల విలువను తగ్గించరాదని శ్రీ మహేశ్వరదయాల్ సూచించగా, ఆనకట్టల నిర్మాణంలో వినియుక్తమయ్యే యంత్రాల విడిభాగాలను దిగుమతి చేసికోడంలో కష్టం వుండరాదని శ్రీ ఎల్. ఆర్. పటేల్ సూచించారు.

విదేశ మారకపు సౌకర్యాల పరిస్థితిని చక్కబరచడానికి దిగుమతులు తగ్గించాలనే ప్రభుత్వాభిప్రాయంతో వ్యాపారస్థులు కూడా ఏకీభవిస్తున్నారని, పిప్పరమెంట్లు వగైరాలను, ఔషధాలను, టాయిలెట్ సామానును దిగుమతి చేసికోడం నిలిపివెయ్యాలని శ్రీ ఆర్. పి. ఖండేవాల్ పేర్కొన్నారు.

తాను కూడా దీనికి అంగీకరిస్తున్నానని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలిపారు.

టెక్స్‌టైల్ పరిశ్రమాధిపతుల అవసరాలను గురించి శ్రీ జి. ఎ. కులకర్ణి ప్రసంగిస్తూ, కొత్తగా వస్తున్న ఫినిషింగ్, ప్రాసెసింగ్ యంత్రాల దిగుమతులకు ప్రభుత్వం అనుమతించాలని, ఇండియన్ టెక్స్‌టైల్ నాణ్యం పెరగాలని, ఉత్పత్తిని ప్రోత్సహించడానికి వీలుగా, ఉత్పత్తిలో పెరుగుదలనుబట్టి, పరిశ్రమాధిపతులపై ఆదాయపు పన్నులో రిబేట్ యివ్వాలని పేర్కొన్నారు.

టెక్స్‌టైల్ యంత్రాలు

ఇండియా వాణిజ్య పారిశ్రామికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కె. లాల్ మాట్లాడుతూ, తూర్పు జర్మనీనుంచి 25 లక్షల రూపాయల విలువగల టెక్స్‌టైల్ యంత్రాలను దిగుమతి చేసికోడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, జపాన్‌తో ప్రస్తుతం కొన్ని చర్చలు సాగుతున్నవని, యివి ముగిసిన తర్వాత ప్రభుత్వం ఒక ప్రకటన చెయ్యగలదని తెలియజేశారు.

శ్రీ ఎమ్. బి. విల్సొత్తియా యిలా అన్నారు: "ఫిలిం పరిశ్రమకు అవసరమైన కొన్ని వస్తువుల విషయంలో దిగుమతి నిబంధనలను కొద్దిగా సడలించాలి. మేకప్ సామగ్రి, హైపవర్ లాంప్‌లు, ముడి ఫిలిం మున్నగువాటి దిగుమతులకు సౌకర్యాను కల్పించాలి. ఇటీవల ముడి ఫిలిం దిగుమతులు పెరిగిన మాట నిజమే. కాని, ఫిలిం పరిశ్రమలో ముడి ఫిలిం వినియోగం ఎక్కువైనందువల్ల కాక, ఫిలిప్స్ డివిజన్‌వారు, యితర రాష్ట్రప్రభుత్వాలవారు డాక్యుమెంటరీల నిర్మాణానికి, యితర చిత్రాల నిర్మాణానికి పూనుకొన్నందువల్లనే యిది ఎక్కువైంది.

శ్రీ దేశాయ్:—కాని, మీవలె (వయివేటు

(మిగతా 2 వ పేజీలో)

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 7—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	72-0-0
పాటా బంగారం	108-0-0
వెండి 100 తులాలు	187-0-0
వెండి తులం 1-కి	1-14-6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	160-00
	పాత రకం	154-00

వేరుసెనగనూనె బజారు ధర:—
3% ఎఫ్. ఎ. ఎ. రెడీ (పన్నుతోసహా) 330·00
డెలివరి చేస్తే రు. 9-6-0 చేర్చుకొనవలెను.

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రేండ్	31·00
రాజా బ్రేండ్	30·50
ఆరోన్	30·00

పంచదార
(పేన్సుటాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·76
"	103.75

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 7—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	183- 7-0
పాటా బంగారం	105-15-6
సవరను	71- 0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 7—

	రు.న.పై.
వెండి 100 తులాలు	189.50
మైసూరు బంగారం రెడీ	108.00
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 6—

నేటి ఓపెనింగ్	34 62
నేటి క్లోజింగ్	34.57

1957 జూన్ 8, శనివారం
హేవలంబనామసంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ఏదకాశి
ఏకాదశి సా॥ 6-12 గంటలవరకు
చిత్త సా॥ 7-3 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12-33 నుంచి 2-7 గం॥వరకు



ఎఫర్
దానిని లక్షలాది జనం వాడుచున్నారు.
ఎఫ్. రసిక్ అండ్ కో., ప్రయివేట్ లిమిటెడ్.
పోస్టు బాక్స్ 1248, మదరాసు - 1.

Exceptionally Accurate & Reliable!
MODEL No. 485
Completely Waterproof, Luxury Dials. Elegant Flat Shape 17 Jewels.
క్రోం టాప్స్ స్టెయిన్‌లెస్ స్టీల్‌బ్యాక్ Rs. 88-0-0
10 మైక్రోన్స్ గోల్డ్ ప్లేటెడ్ స్టీల్‌బ్యాక్ Rs. 95-0-0
20 మైక్రోన్స్ గోల్డ్ ప్లేటెడ్ స్టీల్‌బ్యాక్ Rs. 99-0-0
ACTUAL SIZE AS ILLUSTRATED
LANCO
SWISS MADE
Stockists in Bombay:
M/s. Mohanlal Trikamlal & Sons, Nagdevi Cross Lane, Bombay-3.
M/s. Dayabhai & Co., 31, Abdul Rehman Street, Bombay-3.
M/s. Victor Watch Co., 37, Abdul Rehman Street, Bombay-3.
M/s. Express Watch Co., 78, Abdul Rehman Street, Bombay-3.
M/s. Oriental Watch & Gram. Co., 218E, Tulsi Pipe Rd., Bombay-28.
M/s. Hind Watch Co., 78/78A, Abdul Rehman Street, Bombay-3.
M/s. Madan & Co., 78/78A, Abdul Rehman Street, Bombay-3.
M/s. Zeen Watch Co, 138, Nagdevi Street, Bombay-3.
THERE IS NO SUBSTITUTE FOR LANCO
LC/GG/103



ఖర్చుల తగ్గింపు
సుందరం (TVS) క్రొత్తపరచబడ్డ టయరు
బస్సు, లారీ సొంతదారులు ఖర్చుల తగ్గింపుకు ప్రయత్నించవలసిందే తప్పనిసరి. అన్ని ఖర్చుల్లో టయరు ఖర్చులు చాలా పెద్దవి. టయర్లు అరిగిపోయినచో క్రొత్త టయరు కొనడం మితవ్యయమేం కాదు. అరిగిపోయిన టయర్లను సుందరం (TVS) క్రొత్త పరచు పద్ధతిని వినూత్నం చేయించి, మరల వాడడంతో ఖర్చుల్ని సరికిసరి మిగత పరచవచ్చు. ఎన్నో కోట్ల మైళ్ల ప్రయాణానుభవంతో ప్రసిద్ధి చెందినదే
సుందరం (TVS) క్రొత్తపరచు పద్ధతి
ఖర్చులు చాలా తక్కువ
మన్నిక ఎంతో ఎక్కువ
సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టి. వి. ఎస్. స్థాపనం)
పుదుక్కోట్టై - మదరాసు

ఎక్కువ క్రాస్ బారులు...
మరీ గట్టి పట్టు

డన్‌లప్‌వారు భారతదేశంలో ట్రాక్టరులు పనిచేస్తున్న విశిష్ట పరిస్థితులను నిష్కర్షగా తెలిసికొనుటకై 1952 సం॥లో అఖిల భారత సర్వే జరిపించిరి. ఈ సర్వే కారణంగానే RT. 33 ఓపెన్ సెంటరుగల ట్రాక్టరు టైరులు ప్రత్యేక పద్ధతిలో నిర్మింపబడ్డాయి. నేలకు బాగా అంటి పట్టు ఉండు భాగంలో ఎక్కువ ట్రెడ్ బారులుగల ఈ టైరు వానకాలమునకు ముందు తొట్ట తొలిగా దున్నునప్పుడు సాధారణంగా ఎండ బీటలువారి గట్టిపడి యుండునేలపై అత్యంత గట్టి పట్టు గలిగి యుండును. RT. 33 కచ్చా బాటలమీద బరువుల రవాణాను నయితం ఎంతో సులభతరం చేస్తుంది. ఇవి 10x28 మరియు 11x28 సైజులలో లభిస్తున్నవి.
డన్‌లప్
ముఖ్యంగా బరువుల రవాణాచేయు ట్రాక్టర్లకు డన్‌లప్ RT. 24 నే అమర్చండి. (ఇవి 10x28 సైజులో లభిస్తున్నవి.)
DTC-12 T6

అద్వితీయం
అవును ... అతని చొక్కా
ఫిన్‌లేవారి పాప్లిన్‌తో
కుట్టబడినది

ది ఫిన్‌లే గ్రూప్ ఆఫ్ మిల్స్
ASP/JF 13

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 19 — సంచిక: 21
10 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
9-6-1957

పార్లమెంట్ సభ్యుని త్యాగం

న్యూఢిల్లీ, జూన్ 7—దేశంలో ప్రస్తుతం ఏర్పడిన ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా తనకు నెలసరి వచ్చే అలవెన్సులో 50 రూపాయలు తగ్గించుకోదలచినానని శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ (యు. పి) ప్రధాని పండిట్ నెహ్రూకు తెలియజేశారు. శ్రీ చౌహాన్ చర్యను హర్షిస్తూ, ఈ విషయమై క్రమబద్ధమైన చర్య గైకొనడానికి వీలుగా ఈ సంగతి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించవచ్చునని ప్రధాని సూచించారు.

దక్షిణ భారత ఆహార మండలం ఏర్పాటుకు స్థూలంగా నిర్ణయం

కేరళకు కూడా దానిలో స్థానం కల్పించాలని శ్రీ అజిత్‌ప్రసాద్ జెయిన్ సూచన

ఇంకా తరుగు ఏమైనా వుంటే సరఫరా బాధ్యత కేంద్రానిదట

మద్రాసు, జూన్ 8—

కేంద్ర ఆహారశాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్ నేడు ఇక్కడికి వచ్చి మద్రాసు మంత్రులతో చర్చలు జరిపిన సందర్భంలో ఆహార పదార్థాల సరఫరాకు దక్షిణ మండలం ఏర్పాటు గురించి దాదాపు అంతిమనిర్ణయం జరిగిందని చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసురాష్ట్రాలతో మాత్రమే దక్షిణ మండలాన్ని ఏర్పాటుచేయాలని మద్రాసు మంత్రులు సూచించగా, అందుకు శ్రీ జెయిన్ అమోదించక, కేరళరాష్ట్రాన్ని కూడా మండలంలోనే చేర్చాలని, అప్పుడు కేరళతోపాటు మండలంలోని రాష్ట్రాలకు కూడా అవసరమైన ఆహార పదార్థాలను సరఫరా బాధ్యత కేంద్రం స్వీకరించవచ్చునని సూచించారు.

సమావేశానంతరం మద్రాసు ఆహార మంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికావిలేకరులతో మాట్లాడుతూ దక్షిణమండలంలోని రాష్ట్రాలకు చెందిన ఆహారశాఖా మంత్రులు త్వరలోనే సమావేశంకాగలరని, ఆలోగానే ఏర్పాటుగురించి తుది నిర్ణయం చేయగలరని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖా మంత్రి శ్రీ ప్రసాద్ జెయిన్ నేడు మద్రాసు మంత్రులతో గంటలసేపు మద్రాసు రాష్ట్రానికి కావలసినంతగా బియ్యం అక్కడ సరఫరా చేసి, ఇప్పుడు వున్న పరిస్థితిని చర్చించారు.

దక్షిణమండలం ఏర్పాటును గురించి కేంద్రం అభిప్రాయాలను శ్రీ జెయిన్ తెలియజేసిన పిమ్మట. కేరళనుకూడా చేర్చి దక్షిణమండలం ఏర్పాటు చేయగల పక్షంలో మండలంలోవున్న కేరళవంటి మరీ తరుగుప్రాంతాలకు జరిగే రవాణాలపై కొన్ని నిర్బంధాలు వుంచాలని మద్రాసు మంత్రులు సూచించారట.

ఇందుకు శ్రీ జెయిన్ సమాధానమిస్తూ పూర్తిగా తరుగు ప్రాంతాలకు రవాణాలపై విధించవలసిన నిర్బంధాలకు సంబంధించిన వివరాలను తెలియజేయవలసిందని కోరినారని, అందు మీదట ఆయనకు ఒక నివేదిక సమర్పించ బడిందని తెలుస్తున్నది.

ఇంతకు జరిగిన చర్చలలో ఇదివరకు పంట వచ్చినప్పటినుంచి నేటివరకు అప్పుడే 50 వేల టన్నుల బియ్యం తమిళనాడు నుంచి కేరళకు రవాణా చేయబడిందని, ఇదిగాక ఆంధ్రప్రదేశ్ నుంచి బియ్యం చాలా ఎక్కువగా ఎగుమతి చేయబడిందని సూచించబడిందట. ఇదే కాలంలో మద్రాసుకు దిగుమతి చేయబడిన బియ్యం 30 నుంచి 40 వేల టన్నుల లోపుగానే వుండగలవని సూచించబడిందట.

కేంద్ర ఆహారమంత్రి సూచన ప్రకారం ఏర్పాటుచేయబడగల దక్షిణమండలంలో కేరళ కూడా చేరగలదని, అట్టి మండలంలో గల తరుగు ప్రాంతాలకు ఆహారపదార్థాలను సరఫరా చేసే బాధ్యత మిగులు ప్రాంతాలకు వున్నప్పటికీ, కేంద్రంకూడా కొంతవరకు ఈ బాధ్యతను స్వీకరించగలదని, కేరళ మాత్రమేగాక ఈ మండలంలో వుండగల ఇతర రాష్ట్రాలకు అవసరం కాగల ఆహారపదార్థాలను సరఫరా చేసే బాధ్యతకూడా కేంద్రం వహించగలదని శ్రీ జెయిన్ తెలియజేసినట్టు తెలుస్తున్నది.

మద్రాసులో త్వరలోనే ధాన్యానికి కటకట రావచ్చు కనుక, ఈ పరిస్థితి ఎదుర్కొనడానికై అవసరమైనచోట్ల చౌకధాన్యం దుకాణాలు ప్రారంభించాలని, ఇందు నిమిత్తమై కేంద్రం ఇచ్చినంత సహాయాన్ని తీసుకోవలెనని నిర్ణయించబడిందట.

దక్షిణమండలం ఏర్పాటు చేసేటట్టయితే ... కేరళకూడా వుండవలెనని ఆయన అభిప్రాయపడ్డారు.

కేంద్రమంత్రి అవలంబించిన ఈ వైఖరికి స్పష్టమైన కారణాలు తెలియక పోయినప్పటికీ, తాను వదలివేసే 'సుబడినావన్న భావాన్ని కేరళకు కలిగించరాదని కేంద్రం అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది. అంతేకాక కేరళకు కావలసిన బియ్యాన్ని పూర్తిగా కేంద్రమే సరఫరా చేయాల్సినప్పుడు, విదేశాలనుంచి దిగుమతి చేయబడినవే అక్కడికి పంపించవలసి రాగలదు కనుక దేశవాళీబియ్యం తమకు రావన్న అభిప్రాయం కేరళ ప్రజలకు కలుగగలదని, అప్పుడు కేరళను నాయనచేసినట్టుగా భావించబడవచ్చునని కూడా కేంద్రం అభిప్రాయపడుతున్నదట.

(మిగతా 2 వ పేజీలో)



మంగళవారంనాడు ఢిల్లీలో జరిగిన దిగుమతి వాణిజ్యసలహాసంఘ సమావేశంలో వాణిజ్యశాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఉపన్యసించారు

పెకింగ్‌పట్ల వైఖరిలో అమెరికా, నేషనలిస్టు చైనాల మధ్య విభేదాలు

—తైపెలో చాంగ్ మంత్రి ఒప్పుదల

తైపే, జూన్ 7—

చైనీస్ కమ్యూనిస్టులపట్ల వైఖరి విషయంలో అమెరికాకు, నేషనలిస్టు చైనాకు మధ్య కొంత అభిప్రాయభేదం కలదనీ, ఈ వాస్తవ పరిస్థితిని తాము ఎదుర్కొనవలసివున్నదనీ చైనీస్ నేషనలిస్టు విదేశాంగమంత్రి శ్రీ జార్జి యే నేడు తమ పార్లమెంటులో పేర్కొన్నాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ మొన్న పత్రికావిలేకరుల సమావేశంలో చేసిన ప్రకటనను తన అభిప్రాయానికి తార్కాణంగా ఉల్లేఖిస్తూ, పెకింగ్ ప్రభుత్వంతో వాణిజ్యంపై అమలులో వున్న నిర్బంధాలను సడలించాలనే శ్రీ ఐసెన్‌హోవర్ వాదంతో నేషనలిస్టు చైనా ఏకీభవించజాలదని శ్రీ యే వక్కాణించాడు. మొత్తంమీద ఎప్పటికైనా వాణిజ్యంపై నిర్బంధాలు తొలగిపోవలసిందేనని శ్రీ ఐసెన్‌హోవర్ ఈ ప్రకటనలో పేర్కొన్నాడు.

కమ్యూనిస్టు చైనాతో వాణిజ్యంపై నిర్బంధాలను సడలించడానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసుకొన్న నిర్ణయం ప్రసక్తి తెచ్చి, ప్రస్తుతం అమలులో వున్న వాణిజ్య నిర్బంధాల ఒడంబడికకు కట్టుబడి వుండేటట్టు చేసే శక్తి మిత్రరాజ్యసమితికి లేదనీ, అందుచేత తనకు ఉచితమని తోచిన చర్యను తీసుకోడానికి బ్రిటన్‌కు స్వేచ్ఛ కలదనీ శ్రీ యే వివరం చేశాడు.

తైవాన్ రేవులకు వెళ్ళే బ్రిటిష్ నౌకల వెంట తోడుగా నౌకలు వున్నా, లేకపోయినా నేషనలిస్టు చైనా అనుసరిస్తున్న దిగ్బంధన విధానం మాత్రం యథాప్రకారం కొనసాగించబడగలదని ఆయన స్పష్టం చేశాడు.

బ్రిటిష్ వాణిజ్య నౌకల వెంట తోడుగా బ్రిటిష్ ప్రభుత్వం యుద్ధ నౌకలను పంపుతే వాటిని ఎదిరించి కాల్పులు జరపవలసిందిగా ఒక పార్లమెంటు సభ్యుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. (యు. పి. ఐ.)

కొలంబో, జూన్ 7—జూన్ 26 వ తేదీని లండన్‌లో ప్రారంభంకానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధాన్ని గురించి చర్చకు పెట్టడానికి లంక ప్రయత్నించ వచ్చునని విశ్వసనీయ వర్గాలవారు నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు.

లంకలో భాషా సమస్యపై ఏర్పడుతున్న పరిణామాల దృష్ట్యా ప్రధాని శ్రీ భండారు నాయకే స్వయంగా వెళ్ళేదీ లేనిదీ యింకా అనిశ్చయంగా వుందని, ఒకవేళ ఆయన వెళ్ళని పక్షంలో న్యాయశాఖామంత్రి, సెనెట్ నాయకుడు అయిన శ్రీ ఎం. డబ్ల్యు. హెచ్. డి సిల్వా వెళ్ళవచ్చునని వీరు అన్నారు.

శ్రీ కామరాజనాడార్

ఇండియా ప్రధాని పదవికి అర్హుడని డాక్టర్ లోహియా ప్రశంస

హైదరాబాదు, జూన్ 7—సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా నేడిచ్చట మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ తరువాత ఇండియా ప్రధాని పదవికి అర్హుడైన, కాంగ్రెసుకు చెందిన వ్యక్తి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ మాత్రమేనని తాను అభిప్రాయపడుతున్నట్టు చెప్పారు.

"శ్రీ కామరాజ్ భూపుత్రుడు. కాంగ్రెసులో శ్రీ నెహ్రూ తరువాత ఎన్నదగిన వ్యక్తి ఆయన. ఎందుచేతనంటే, ఇంగ్లీషు భాషా దుష్ప్రభావానికి లోనుగాకుండా విషయాలను చక్కగా అవగాహనం చేసుకోగల శక్తి ఆయనకు మాత్రమే వుంది." అని కూడా శ్రీ లోహియా వివరించారు.

ప్రజల మనిషిగా శ్రీ కామరాజ్‌కు, తన ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న చిక్కులను ఎలా పరిష్కరించాలో చాలామంది కాంగ్రెసువాదుల కంటె హెచ్చుగా ఆయనకు తెలుసునని, ఇంగ్లీషు ప్రభావానికి లోనుగాకుండా వున్న సహజమైన తెలివితేటలు అనేవి జన్మతహా ఆయనకు కలవని కూడా డాక్టర్ లోహియా అన్నారు.

ఫ్రెంచి సోషలిస్టుల నిర్ణయం

పారిస్, జూన్ 7—శ్రీ గై మొలె మంత్రివర్గంలో రక్షణ మంత్రిగా పనిచేసిన శ్రీ మారిస్ బోర్జెస్‌మానోరీ నాయకత్వాన ఏర్పడే కొత్త మంత్రివర్గంలో చేరడానికి సోషలిస్టులు నేడు నిర్ణయించుకున్నందున 17 రోజులుగా ఫ్రెంచి ప్రభుత్వంలో ఏర్పడిన విషమస్థితి ముగిసే సూచనలు కనిపిస్తున్నాయి.

సోషలిస్టుపార్టీ పార్లమెంటరీ సభ్యులు, కార్యవర్గం తీసుకొన్న ఈ నిర్ణయం 42 ఏళ్ళ ప్రాయంగల రాడికల్ నాయకుడు శ్రీ మారిస్ బోర్జెస్ మానోరీకి విజయంగా భావించబడుతూ వుంది.

అల్జీరియాలో సంఘర్షణలు

మస్సూరా కొండలవద్ద 24 మంది విప్లవకారుల మృతి

అల్జీర్స్, జూన్ 7—క్రిందటివారం 302 మంది ముస్లిములు చిత్రవధ కావించబడిన మెలోజాకు పుత్తరాన కల మస్సూరా పర్వత ప్రాంతంలో ఫ్రెంచి సైనికులు నిన్న 24 మంది విప్లవకారులను పరిమార్చారని నేడు యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

మరొకచో విప్లవకారులవర్గం మొరాకో సరిహద్దుకు చేరువనుగల పశ్చిమ అల్జీరియాలో 31 మందిని నష్టపడ్డది. టునీసియన్ సరిహద్దుకు చేరువగావున్న కొండలవద్ద తొమ్మండుగురు విప్లవకారులు నిహతులైనారు.

అనంతపురం, హైదరాబాదు ఇంజనీరింగ్ కాలేజీ సీట్లు పెంచడానికి యోచనలు

హైదరాబాదు, జూన్ 7—అనంతపురం, హైదరాబాదు ఇంజనీరింగ్ కాలేజీలలోని సీట్ల సంఖ్యను, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద రాష్ట్రం అవసరాల దృష్ట్యా, పెంచడం జరిగే సంభవం కావచ్చునట.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేడిచ్చట మాట్లాడుతూ విద్యార్థులల్లో తరుచుగా పోస్టుల గురించి వివరాలు ... ఈ సంవత్సరం నుంచి పనిచేయడం ప్రారంభించ గలదని కూడా అన్నారట.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన విద్యా మంత్రి శ్రీ పట్టాభిరామారావు గారు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో సాంకేతిక విద్యా సౌకర్యాలు పెంచడం, ఉపాధ్యాయుల జీతాలు పెంచడం, పాఠ్య గ్రంథాలను ప్రభుత్వం ప్రచురించడం ప్రతిపాదనలను గురించి కేంద్రంలోని యింటుకు సంబంధించిన మంత్రులతో సమాలోచనలు జరిపి వచ్చారు. వీని మీద ఎలాంటి తుది నిర్ణయాలూ జరగలేదని, ఢిల్లీలో తాను జరిపిన చర్చలు ప్రయోజనకరంగా వున్నాయని, ఈ విషయాలను యింకా పూర్తిగా పరిశీలించవలసి వుంటుందని అన్నారు.

కాశ్మీర్ సమస్యపై కరాచీ వైఖరికి బాగ్దాద్ సంధి రాజ్యాల సమర్థన

—పాకిస్తాన్ అధికారుల కొత్త వాదం

కరాచీ, జూన్ 7—

బాగ్దాద్ రక్షణ సంధి కౌన్సిల్ సమావేశం ముగిసి, ప్రకటన వెలువరించబడినపిమ్మట కూడా యిక్కడ ఆవేశాలుమాత్రం ముగియలేదని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నాడు.

కాశ్మీర్ విషయంలో గుర్తింపదగ్గ వాక్యాలు కూడా ప్రకటనలో ఒక చోట కలవని పాకిస్తాని అధికారులు అంటున్నారు. "బాగ్దాద్ రక్షణ సంధి ప్రాంతంలో శాంతియుత పరిస్థితులు నెలకొనడానికి మిత్రరాజ్యసమితి చేస్తున్న కృషిని సమర్థించడంలో గల ప్రాధాన్యాన్ని కౌన్సిల్ హర్షిస్తున్నది" అన్నదే ఆ వాక్యం.

ఇది ఇజ్రాయెల్, అల్జీరియా, సైప్రస్ సమస్యలకు కూడా వర్తించవచ్చునని అంగీకరిస్తూనే కాశ్మీర్ విషయంలో తన వైఖరిని సమావేశానికి వచ్చిన అయిదు రాజ్యాలు కూడా సమర్థించినట్లు అర్థమిస్తున్నదని పాకిస్తాన్ అంటున్నది.

బాగ్దాద్‌సంధి రాజ్యాలరహస్య సమావేశాలలోను యిష్టాగోష్ఠి సమావేశాలలోనుకూడా కాశ్మీర్ సమస్య చర్చించబడిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ప్రకటనలోని విద్రోహక చర్యలకు సంబంధించిన భాగాలకు పాకిస్తాన్ అధికార వర్గాలవారు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారు. కేవలం కమ్యూనిజం వ్యతిరేక చర్యలకేగాక, యితర రూపాలలో కొనసాగే విద్రోహక చర్యలకు కూడా దీనిని యిప్పుడు వర్తింపజేయవచ్చునని పాకిస్తాన్ అధికారులు అంటున్నారు.

ఏ దిక్కునుంచి 'విద్రోహక' చర్యలు జరిగినా బాగ్దాద్ సంధి తగు చర్య తీసుకోగలదన్న ధోరణిలోనే పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్ది తన ప్రసంగంలో పేర్కొన్నందున, అది కమ్యూనిజంతో సంబంధంలేని ఇండియావంటి దేశాలకు కూడా అనువర్తించగలదనీ, తూర్పు పాకిస్తాన్‌లో న్యాయభద్రతలకు ఇండియా వ్యతిరేక చర్యలు తీసుకొంటున్నదని పాకిస్తాన్ ఉద్యోగులు వాదిస్తున్నారు.

బ్రిటన్ ఆదుర్దా

బ్రిటిష్ పత్రికలు కరాచీ సమావేశంవిజయం పొందిందని వ్రాస్తూ బాగ్దాద్ సంధి తనకు సంబంధంలేని సమస్యలకు కూడా ముడిపెట్టబడుతున్నదనే ఆదుర్దాను వెలిబుచ్చాయి.

దురాక్రమణ అంటే కమ్యూనిస్టు దురాక్రమణమేనా, లేక తదితర దురాక్రమణకూడానా అనే సమస్యపై కరాచీ సమావేశంలో తీవ్ర వాదోపవాదాలు రేగిన మాట వాస్తవమని ఈ పత్రికలు వ్రాశాయి.

కరాచీనుంచి వచ్చిన ఒక వార్తను లార్డ్ బీవర్ బ్రూక్ పత్రిక 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' ప్రచురిస్తూ ఇలా అన్నది:

"బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌గాని, అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ లాయ్ హెండర్సన్‌గాని ఇరాక్, పాకిస్తాన్‌లు ఇజ్రాయెల్ నుంచి, ఇండియానుంచి ప్రమాదాలు ఏర్పడుతున్నట్టు పెట్టుకొన్న భ్రమను తొలగించ లేకపోయారన్నది.

రహస్యసమావేశంలో కాశ్మీర్‌తో కమ్యూనిస్టు విద్రోహక చర్యలు, తూర్పు పాకిస్తాన్‌లో ఇండియా విద్రోహక చర్యలు కొనసాగుతున్నట్టు తెలియజేయబడిందనికూడా 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' విలేకరి అన్నాడు.

బాగ్దాద్ రక్షణసంధిపంటి సమష్టి రక్షణ ఏర్పాట్లపట్ల కొన్ని ప్రభుత్వాలు తీవ్ర ప్రతికూలత్వం వహించడం శోచనీయమన్న బాగ్దాద్ రక్షణసంధి కౌన్సిల్ ప్రకటన ఇండియా, ఈజిప్టు, సిరియాలను వుద్దేశించే చెయ్యబడ్డదని 'డెయిలీ టెలిగ్రాఫ్' విలేకరి తెలుపుతున్నాడు.

ఆసియా రాజ్యాల పరిస్థితిపై జరిగిన ఈ వివరణ ప్రకటనలో తలివిని తలంపుగా కనిపించిందని ఈ విలేకరి అన్నాడు.

స్థానిక సమస్యల జోలికిపోవడంవల్ల బాగ్దాద్ సంధి దుర్బలమై పోగలదనే పాశ్చాత్య రాజ్యాలు అభిప్రాయపడుతున్న సంగతి యిక్కడ గుర్తించబడ్డది.

"ఈ సంధి కొన్ని రాజ్యాలను ఏలా విడదీస్తుందో అలాగే కొన్ని రాజ్యాలను ఏకం చేస్తుందని 'మాంచెస్టర్ గార్డియన్' వ్యాఖ్యానించింది. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాని సాగే దురాక్రమణ అన్న పదప్రయోగం వాక్యాలను పాకిస్తాన్ పత్రికలు, ఇరాక్ ప్రభుత్వ పత్రికలు ప్రశంసించాయి. ఇండియా, ఇజ్రాయెల్‌లతో వివాదాలకు కూడా వర్తించగలదని చెప్పడానికి వెరుపేమీ లేదని కూడా 'మాంచెస్టర్‌గార్డియన్' అన్నది.

'కమ్యూనిస్టుల ఎత్తులు మారలేదు'

మనీలాసంధి రాజ్యాల కమిటీ సూచన

వాషింగ్టన్, జూన్ 7—ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికకు సంబంధించిన రక్షణ సమస్యల సంఘం గత ఆరు మాసాలుగా తాము సాగించిన పరిశీలనలో "విద్రోహక చర్యల" విషయంలో అంతర్జాతీయ కమ్యూనిజం ఎత్తులు మారలేదనే తమకు స్పష్టపడ్డదని అన్నట్లు అమెరికన్ సమాచారశాఖ ప్రకటించింది.

కార్మికరంగం, విద్య, వ్యవసాయంవంటి రంగాలలో కమ్యూనిస్టు విద్రోహక చర్యలను గురించి కమిటీ పరిశీలన జరిపింది. ఎప్పటికప్పుడు ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడిక రాజ్యాలలో విద్రోహక చర్యల విషయంలో యిప్పుడు తగు కట్టుదిట్టాలు గైకొనబడుతున్నవనికూడా ఈ సంఘం అన్నది.

పశ్చిమ ఆసియాలోని కొత్త పరిణామాలు

—తిరిగి నాజర్, కువాట్లీల

కయిరో,

సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ నేడు ప్రెసిడెంట్ నాజర్ (ఈజిప్టు) పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలను గురించి మూడున్నర గంటలసేపు సంభాషించాడు.

ప్రెసిడెంట్ కువాట్లీ నేడు ప్రత్యేక విమానంలో కయిరో సైనిక విమానాశ్రయానికి వచ్చాడు. ప్రెసిడెంట్ నాజర్ ఆయనను విమానాశ్రయం వద్ద కలుసుకున్నాడు.

ఉభయులు కబ్బా ప్రాసాదానికి కారులో వెళ్ళారు. అక్కడ విందారగించి సంభాషించారు.

డమాస్కస్‌లోని ఈజిప్షియన్ రాయబారి బ్రిగేడియర్ మహమ్మద్ రియాద్ కూడా ఈ చర్చలలో పాల్గొనే నిమిత్తం విమానంలో యిక్కడకు వచ్చాడు.

ఆ తర్వాత వైద్య పరీక్ష చేయించుకునే నిమిత్తం ప్రెసిడెంట్ కువాట్లీ అలెగ్జాండ్రియాకు బయలుదేరి వెళ్ళాడు.

గత ఆరు వారాలలోను ప్రెసిడెంట్ కువాట్లీ కయిరోకు రెండుసార్లు రావడాన్ని బట్టి అరబ్ రాజ్యాలతో కొత్త కూటాల స్థాపనకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్న పశ్చిమ ఆసియా పరిణామాలు సిరియా, ఈజిప్టులకు ఎంత ముఖ్యమైనదీ తేటపడుతున్నదని, ఈ ప్రయత్నాలు ఫలించే పక్షంలో సిరియాకు చక్రబంధ ప్రమాద మేర్పడగలదని సిరియాలోని ఆర్థిక, రాజకీయ చిక్కులు ప్రెసిడెంట్ కువాట్లీకి మరింత కష్టదాయకంగా పరిణమించినవని పరిశీలకులు తెలుపుతున్నారు.

టునిసియాలో సంఘర్షణ

ఏడుగురు ఫ్రెంచి సైనికుల మృతి

టునిస్, జూన్ 7—ఆగ్నేయ టునిసియాలోని గెబెస్ ప్రాంతంలో జరిగిన అయిదు సంఘర్షణలలో ఏడుగురు ఫ్రెంచి సైనికులు నిహతులైనారని యిక్కడి ఫ్రెంచి ఎంబసీ ఉద్యోగులు అన్నారు.

ఈ సంఘర్షణలలో ముందుగా ఫ్రెంచి వారే కాల్పులు జరపారని టునిసియన్ ప్రభుత్వం ఆ తర్వాత అన్నది.

గత శుక్రవారంనాడు జరిగిన సంఘర్షణలలో టునిసియన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ మాయన్ హాజెరీ తీవ్రంగా గాయపడి ఏడుగురు టునిసియన్ సైనికులు నిహతులు కావడానికి పిమ్మటనే ఈ కొత్త సంఘర్షణ జరిగిందట.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ పరీక్షలకు చేర్చు ఈ కోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) స్వయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రైనింగు ఏర్పాటు చేయబడును. పోస్టులుకలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ...హాలు టికెట్లు ద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. ...పేరు, అడ్రెసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
37, Swaminaicken Street, Chintadripet, Madras-2.
ఏ. జి. విందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.
కాలేజీ 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

వసంతకుసుమాకరం.
అతిమూత్రము, మధుమేహము (DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలమునిచ్చును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
మద్రాసు ఏజన్సీ: 2, రత్తన్ బజార్, మద్రాసు-3.

ఓవర్సీర్స్—డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ.)

ఏలూరు రోడ్డు, విజయవాడ – 2	అమరావతి రోడ్డు, గుంటూరు
ప్రారంభం: 15-6-57	ప్రారంభం: 10-6-57

ఎస్.ఎస్.ఎల్.సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్స్‌తోసహా చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో వున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్.ఎస్.ఎల్.సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టస్‌కు రు. 1/-మని యార్డరు పై చిరునామాలో వేసిక్తసపంపవచ్చును.

తాతినేని సూర్యనారాయణరావు, C. E., A. M. I. E. ప్రిన్సిపాల్.

వెలువడినది! వెలువడినది!!

నయాపైస జంత్రి

(READY RECKONER)

క్రొత్త దశాంశ నాణ్యముల పద్ధతి ప్రకారము నెలసరి, దినసరి జీతములు (Monthly and Daily wages) రూ. 5,000/- వరకు నెలసరి, దినసరి వడ్డీలను (Monthly and Daily Interests) సులభముగా తెలుసుకొనుటకు మిక్కిలి అనుకూలమైన కాల్క్యులేటరు. అడ్వాన్సు లేనిదే ఆర్డర్లు పంపబడవు. వెల రు. 2-8-0. (తపాలా ఖర్చులు ప్రత్యేకము). లభించుచోటు:

బాలసరస్వతీ బుక్కు డిపో, 8, కుంకుమరామయ్య వీధి, మద్రాసు-1.

మాలతీ చందూర్‌గారి

కొత్త పుస్తకాలు

ఏర్చి కూర్చిన ప్రసిద్ధ కథలు (నవలా పరిచయాలు) రు. 2/-

మహిళలకు మధుర జీవనం రు. 1/50

("ప్రమదావనం"నుంచి పునర్ముద్రితాలు)

"వంటలు, పిండివంటలు"

మొదటి భాగం ద్వితీయ ముద్రణ వెలువడింది. రు. 3/50, ఏజంట్లకు 25% కమీషను, ముందు డబ్బు పంపాలి.

ఆర్యశ్రీ ప్రచురణాలయం
54/55 స్ట్రాఫ్స్ ఎస్ట్ స్ట్రీట్, మద్రాసు—14.

కాపీలు తయారుగా వున్నాయ్
భయంకర డిటెక్టివ్ నవల
"ఆగ్గి బరాటా"
రచన: ప్రకాష్‌అరోరా. అందమైన త్రివర్ణ ముఖ చిత్రంతో 8 అణాలు. ఏజంట్లకు 25% కమీషను
అరోరా పబ్లికేషన్స్, మంచుకొండ స్ట్రీట్, విజయనగరం.

కొత్త డిటెక్టివ్ నవల — ఇప్పుడే వెలువడింది
దయ్యం చేతి కత్తి
రచన: డి. భవానీ ప్రసాద్.
వెల 50 న.పై. ఏజంట్లకు 25%
భవానీ పబ్లికేషన్స్,
12, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్, మద్రాసు-1.

జూన్ 15 ప్రారంభము!

కృష్ణా పుష్కరం పారిశ్రామిక, సాంస్కృతిక వ్యవసాయక ప్రదర్శనము – విజయవాడ. ప్రదర్శన స్థలములోని విక్రయశాలలు వసతులతో సిద్ధముగా నున్నవి.

బానర్లు స్లయిడ్లు మొ. ప్రకటన వివరములకు:
(1) ఆర్గనైజర్సు: కృష్ణా పుష్కరం ఎగ్జిబిషన్ 17/56 సన్యాసిరాజు రోడ్డు, విజయవాడ-2. ఫోను: 524, టెలిగ్రాం: SAIMINES
(2) రిజియనల్ ఆఫీసు: 7, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్, మద్రాసు—1. ఫోన్: 4694, టెలిగ్రాం: PUSHKARAM

విక్రయ శాలలవారికి రైల్వే కన్సెషన్స్ యివ్వబడును. భోజన వసతులు: మాడరన్‌కేఫ్ – విజయవాడ.

ఆంధ్ర జాతీయ కళాశాలా ఇండస్ట్రియల్ స్కూలు
మచిలీపట్టణం
17—6—57 తేదీనుండి ప్రారంభం. ఆంధ్ర ప్రభుత్వముచే రికగ్నైజు కాబడిన ఎర్నర్లు, మౌల్డర్లు — సర్టిఫికెటు ఇవ్వబడును. ప్రాక్టికల్ ట్రెయినింగు [illegible] 2 అణాల పోస్టు బిళ్లలతో వ్రాయండి.

శ్రీ విద్యావిహార్
ఓరియంటల్ మిడిల్ స్కూలు
హెడ్‌మాస్టరుగా పని చేయుటకు ఒక బి. ఎ. బిఇడి., విద్యాప్రవీణ ప్యాసు అయిన ఒక సంస్కృత పండితుడు, ఒక సెకండరీ గ్రేడ్ టీచరు, ఒక డ్రిల్ టీచరు, ఓరియంటల్ స్కూళ్లలో గవర్నమెంటు నిర్ణయించిన జీతములపై పని చేయుటకు కావలెను. దరఖాస్తు దారులు తమ వయస్సు, లోగడ అనుభవము తెలియపర్చు యోగ్యతా పత్రములు వగైరా వివరములతో తమ దరఖాస్తులు 15—6—57 తేదీలోగా ఈ దిగువ వారికి పంపుచూ దరఖాస్తు నకలును ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్సు కాకినాడకు కూడ పంపవలెను. దరఖాస్తు దారులు తమ ఖర్చులపై ఇంటర్వ్యూకి వచ్చుటకై సిద్ధపడవలెను. కార్యదర్శి,
శ్రీ విద్యావిహార్, మిడిల్ స్కూలు కమిటీ,
శ్రీ కృష్ణాశ్రమము, పెదముత్తేవి
(పి. ఒ.) కృష్ణా జిల్లా.

హైదరాబాద్ కార్పొరేషన్ ఉద్యోగులు

ఆరు రూపాయలు చొప్పున అదనంగా కరువు భత్యం చెల్లింపు

హైదరాబాద్, జూన్ 7—హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని దాదాపు అయిదువేలకు పైగా వున్న ఉద్యోగులు 1957 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆరు రూపాయలు చొప్పున హెచ్చు కరువు భత్యం పొందనున్నారు.

వంద, అంతకులోపు జీతంలో వున్న నాన్—గెజెటెడ్ ఉద్యోగులకు ఆరు రూపాయలుచొప్పున పెంచిన కరువు భత్యం కార్పొరేషన్ ఉద్యోగులకు కూడా యివ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయం వల్ల, హైదరాబాద్ కార్పొరేషన్‌లోని 4,800 మంది ఉద్యోగులు, సికిందరాబాదులోని 962 మంది ఉద్యోగులు లాభించనున్నారు.

థాయ్‌లెండ్‌లో ఇన్‌ఫ్లూయెంజా

బ్యాంగ్‌కాక్, జూన్ 8—థాయ్‌లెండ్‌లో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి మూలంగా ఐదుగురు మరణించినట్లు నేడు తెలియవచ్చినది. థాయ్‌లెండ్‌లో యిప్పటికి ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి 1,46,000 మందికి సోకిందని, బ్యాంగ్‌కాక్‌లో ఈ వ్యాధి తీవ్రత అధికంగా వున్నప్పటికీ, రాష్ట్రంలో తగ్గుముఖంగావుందని తెలుస్తున్నది.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 9, ఆదివారం

ఆహారోత్పత్తి

గడచిన అయిదు సంవత్సరాలలో దేశంలో ఆహారోత్పత్తి నిస్సంశయంగా పెరిగింది. 1947 తర్వాత అయిదేండ్లలో పండిన సాలీనా సగటు పంటకంటె 1952 తర్వాత అయిదేండ్లలోను సాలీనా సగటు పంట 131 లక్షల టన్నులు అధికమని భారత ప్రభుత్వాధికారుల అంచనా. నిన్ననే ఈ అంచనా న్యూఢిల్లీలో ప్రకటించబడింది.

అధికారుల అంచనాలు కొంత కుడి, యెడంగా వుంటాయనడం నిజమే కావచ్చు. అయితే, దృష్టి దోష భయం మొదలు, ఎక్కువగా పండినట్టు చెప్పుకుంటె ఎక్కువ పన్నులు పడవచ్చునేమో నన్న భయంవరకు, ఎన్నో సంకోచాలు రైతును పీడిస్తూ వుంటాయి కాబట్టి, పంటను ఎంతో కొంత తగ్గించి చెప్పుకొనడం అతడికి పరిపాటి. గ్రామోద్యోగులలో హెచ్చుమంది రైతులే కాబట్టి, వారు సయితం పంటను కొంత తగ్గించి అంచనా వేయడం సహజం. ఈ పరిస్థితులలో గడచిన అయిదేండ్లలో అంతకు పూర్వపు అయిదు సంవత్సరాలలో కంటె సాలీనా సగటు పంట ప్రభుత్వపు అంచనాను ఎంతో కొంత మించి వుంటుందనే అనుకోవడం పొరపాటు కాబోదు.

పోనీ, ప్రభుత్వపు అంచనాలలో ఎట్టి తగ్గింపు లేదని అనుకొన్నప్పటికీ, ఆహారోత్పత్తిలో సాధించబడిన అభివృద్ధి చులకన చేయదగింది కాదు. అంతకు పూర్వపు అయిదేండ్లలో ఆహార ధాన్యాల సాలీనా ఉత్పత్తి 518 లక్షల టన్నులు కాగా, గడచిన అయిదేళ్లలో అది 649 లక్షల టన్నులు. 1947—52 మధ్య కంటె 1952—57 మధ్య 655 లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాల ఉత్పత్తి అధికంగా జరిగిందని ఈ అంకెల తాత్పర్యం. టన్ను ఆహార ధాన్యం సగటు ధర నాలుగు వందల రూపాయలు అనుకుంటే, ఈ అధికోత్పత్తి విలువ 2,600 కోట్ల రూపాయలు.

ఆహార ధాన్యాల అధికోత్పత్తిని గురించి మనం పెట్టుకొన్న లక్ష్యాలను పూర్తిగా సాధించగలిగినా, లేకపోయినా, గడచిన అయిదేళ్ల లోపల తిండి గింజల పైర్ల ద్వారా మనం 2,600 కోట్ల రూపాయల మేరకు జాతీయాదాయాన్ని పెంచుకొనగలగడం ఎన్నదగు విశేషమే! మరికొంత శ్రద్ధ వహిస్తే, మరింతగా కొత్త వ్యవసాయ పద్ధతులను—విశేషించి, జపాన్ సాగు పద్ధతిని—అవలంబిస్తే, ఇరిగేషన్ సౌకర్యాలు మరికొంత పెరిగి, బంజరు భూములు వీలైనంతవరకు సాగులోకి వస్తే, వచ్చే అయిదేండ్లలోను కనీసం మరొక 2,600 కోట్ల రూపాయలను ఆహార ధాన్యోత్పత్తిపై సంపాదించుకోడానికి వీలున్నది.

ఏమైనా, గడచిన అయిదేళ్లలో ఆహార ధాన్యోత్పత్తి పెరిగినందునే ఆ సమయంలో విదేశాలనుంచి తిండి గింజలను దిగుమతి చేసుకోవలసిన అగత్యం పూర్తిగా కాకపోయినా, చాలావరకు తగ్గింది. 1947 నుంచి 1953 వరకు మనం దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాల విలువ 822 కోట్ల రూపాయలు. అటు తర్వాత మూడేళ్లలోను వాటి విలువ 141 కోట్ల 50 లక్షల రూపాయలు మాత్రం. ఈ అంకెలనే మరొక విధంగా పేర్కొనవచ్చు కూడా. 1947—53 సంవత్సరాల మధ్య మనం దిగుమతి చేసుకొన్న తిండి గింజల సాలీనా విలువ 137 కోట్ల రూపాయలు కాగా, 1953—56 సంవత్సరాల మధ్య వీటి సాలీనా విలువ ఇంచుమించు 47 కోట్ల రూపాయలు మాత్రం. తిండి గింజల దిగుమతులు ఈ మూడేళ్ల లోపల ఇంతగా తగ్గిపోవడమె కాక, మనకు మిగులు తేలిన ఆహార ధాన్యాలను కొన్నింటిని—ముఖ్యంగా వరి ధాన్యాన్ని—ఇదే సమయంలో కొద్దిగా మనం విదేశాలకు ఎగుమతి చేయగలిగాము కూడా. అప్పటిలో జరిగిన ఎగుమతులు 1,65,000 టన్నులు; ఆ సరుకు విలువ 87,80,000 రూపాయలు.

ఈ సంవత్సరం అక్కడక్కడ పంటలు కొంతవరకు దెబ్బతిన్నా, కేవలం అందువల్ల కలిగిన నష్టంవల్లనే ఆహార పరిస్థితి కొంతవరకు బెడిసిందనికాని, అందువల్లనే ఆహారధాన్యాలధరలు పెరిగినవని కాని అనలేము. ఇందుకు వేరే కారణా లేవో కొన్ని తప్పక వుండాలి. మిగులు రాష్ట్రాలనుంచి తరుగు ప్రాంతాలకు తిండిగింజల రవాణా సాఫీగా జరగకపోవడం అట్టి కారణాలలో ఒకటి కావచ్చు. బెంగాల్ నుంచి తూర్పు పాకిస్తాన్‌కు, సౌరాష్ట్రం నుంచి పశ్చిమ పాకిస్తాన్‌కు చాటుగా ఆహార ధాన్యాలు చేరడం మరొక కారణం కావచ్చు. ధరలు పెరుగుతున్నందున ఇదే నాలుగు డబ్బులు రాబట్టడానికి తగు సమయమని కొందరు దొంగ నిల్వలు చేయడం కూడా వేరొక కారణం కావచ్చు. వీటి నన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటే, ఆహార పరిస్థితిని అదుపులో పెట్టడం అంత కష్టం కాకపోవచ్చు.

ముఖ్యంగా తిండిగింజల రవాణా విషయంలో మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరగాలి. అసలు మనకున్న రైల్వే వ్యాగనులే తక్కువ. ఆ వున్నవాటినైనా చురుకుగా ఉపయోగించుకొనడం జరగలేదు. ఇందుకు నిదర్శనంగా కలకత్తా నుంచి మొన్న వచ్చిన ఒక వార్తనే పేర్కొనవచ్చు. అక్కడి రైల్వే గిడ్డంగులకు చేరిన సరుకును దిగుమతిదారులు బట్వాడా చేసుకోలేదట. అందువల్ల కొత్తగా వచ్చిన సరుకును వ్యాగనులలోనుంచి దింపడానికి వీలులేకపోయిందట. ఈ విధమైన లోపాలను తొలగించుకొనకపోతే, ఆహార పరిస్థితి అనవసరమైన చిక్కులను కలిగించక పోదు.

ఇంకొక విషయాన్ని కూడా ఈ సందర్భంలో పరిశీలించవలసి వుంటుంది. పంచవర్ష ప్రణాళిక ప్రత్యేకావసరాలను మన రైల్వేలు తీర్చాలంటే, అనవసరమైన రవాణాను వీలైనంతవరకు తగ్గించుకోవాలి. ఆంధ్ర ప్రదేశ్‌లోని బియ్యాన్ని ఏ బొంబాయికో పంపించి, బొంబాయి బియ్యాన్ని ఏ తమిళనాడుకో, కేరళానికో రవాణా చేయడం అర్థంలేని పని. ఈ విధమైన వృథా వ్యయ ప్రయాసలు తగ్గాలంటే, ఇరుగుపొరుగు రాష్ట్రాలను కొన్నింటిని చేర్చి, ఆహార మండలాలను ఏర్పరచవలసి వుంటుంది. మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లను ఒక ఆహార మండలంలో చేర్చడాన్ని గురించి ఆలోచన జరుగుతున్నట్టు వింటున్నాము. త్వరలోనే ఇందుకు అనుకూలంగా నిర్ణయం జరగగలదని ఆశిస్తున్నాము.

ఈ ఆహార మండల నిర్మాణ ప్రతిపాదన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్‌కు విజయవాడలో నిన్న కొందరు రైస్ మిల్లర్లు చేసిన సూచన వింతగానే వున్నది. ఆహార మండలాన్ని ఏర్పరచడం అంటూ జరిగితే, దానిలో మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌లతో పాటు బొంబాయి, సౌరాష్ట్రాలను కూడా చేర్చాలట. సౌరాష్ట్రం నుంచి చాటుగా ఆహార ధాన్యాలు పశ్చిమ పాకిస్తాన్‌కు చేరుతున్నాయనే అనుమానాన్ని ఈ సూచన బలపరచడం లేదా?

ఏమైనా, ఒకటిమాత్రం కాదనరాని విషయం. నిరుడు, అంతకుముందు సంవత్సరం మనకులేని ఆహార సమస్య ఈ సంవత్సరం ఏర్పడ్డానికి కారణం పంట పూర్తిగా తగ్గిపోవడమూ కాదు, జనాభా ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోవడమూ కాదు. మిగులు, తరుగు ప్రాంతాల మధ్య పంపిణీలో లోపాలే ఇందుకు ప్రధాన కారణం. ఈ లోపాలను వీలైనంత త్వరగాను, చాకచక్యంతోను తొలగించుకోవాలి.

బికినీ, ఎనివెటాక్‌లతో అమెరికా చేసుకొన్న ఒడంబడిక

ధర్మకర్తృత్వపు ఒడంబడికను అతిక్రమించేది కాదని శ్రీ సియర్స్ ప్రకటన

న్యూయార్క్, జూన్ 8—అణ్వస్త్రప్రయోగ పరీక్షలకై ఆటోల్ ద్వీపాలను వినియోగించుకోడానికి బికినీ, ఎనివెటాక్ ద్వీపవాసులతో తాను చేసుకొన్న ఒడంబడిక ధర్మకర్తృత్వపు ఒడంబడికను అతిక్రమించేది కాదని అమెరికా నేడు సమితి ధర్మకర్తృత్వ సంఘంలో వాదించింది.

తమ ధర్మకర్తృత్వం క్రిందవున్న ప్రాంతంలోని భాగాన్ని కూడా తాము శాశ్వతంగా కోనివేయలేదని అమెరికన్ ప్రతినిధి మేసన్ సియర్స్ వివరించాడు.

ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మొన్న బుధవారంనాడు ధర్మకర్తృత్వ సంఘంలో, ఆటోల్ ద్వీపాలను అణ్వస్త్ర పరీక్షలకై వినియోగించుకుంటున్నందుకు అమెరికాను నిశితంగా విమర్శిస్తూ వేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ సియర్స్ పై విధంగా పేర్కొన్నాడు.

బికినీ, ఎనివెటాక్‌లతో చేసుకున్న ఒడంబడికను అమెరికా మిత్రరాజ్యసమితిలో ఎందుకు నమోదు చేయించలేదని శ్రీ మీనన్ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, ఆ ఒడంబడిక రెండు సర్వసత్తాక రాజ్యాల మధ్య జరిగిన అంతర్జాతీయ ఒడంబడిక కానందున దానిని సమితి సెక్రటరీ—జనరల్‌కు తాము సమర్పించలేదని శ్రీ సియర్స్ అన్నాడు.

కాగా, ఆ ఒడంబడికలో రహస్యమేమీ లేదనీ, దాని ప్రతులను తక్కిన సభ్యులకు సమర్పించడానికి అమెరికాకు ఎట్టి అభ్యంతరం లేదనీ, పసిఫిక్‌లోని ధర్మకర్తృత్వ ప్రాంతంపై అమెరికా ఈసారి సమర్పించగల వార్షిక నివేదికలో ఆ ఒడంబడిక పొందుపరచబడగలదనీ ఆయన తెలియజేశాడు. ఆ ద్వీపాలను తాత్కాలికంగా వినియోగించుకొనే ఉద్దేశంతో మాత్రమే ఈ ఒడంబడిక జరిగినందున అది ధర్మకర్తృత్వపు ఒడంబడికను అతిక్రమించేది కాబోదని వివరించాడు.

అంతట, మిత్రరాజ్యసమితిలోని ఇండియా శాశ్వతప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ అమెరికా సమాధానం తనకు సంతృప్తికరంగా వున్నదని తెలియజేశాడు.

అమెరికా ధర్మకర్తృత్వపు ఒడంబడికకు భిన్నంగా, దానిని అతిక్రమించి వర్తిస్తున్నట్టు [illegible] ఇండియాకు ఎన్నడూ లేదనీ, ధర్మకర్తృత్వపాలన క్రిందవున్న ప్రాంతం ప్రజలనుగాని, వారి పాలక రాజ్యంగాని ధర్మకర్తృత్వపు ఒడంబడికను ఉల్లంఘించే ఎట్టి చర్యను తీసుకొనరాదనీ, అయితే ఈ పరిస్థితిని ఒక సంప్రదాయంగా ఎవరైనా, ఎక్కడైనా వినియోగించుకోవచ్చునని [illegible] అన్న ప్రశ్నలు వేయవలసివచ్చిందని శ్రీ లాల్ వివరించాడు.

ఈజిప్ట్ భూభాగంలో ఇజ్రాయలీల ప్రవేశం

సమితి సైనిక కార్యాలయం ఆక్షేపణ

కయిరో, జూన్ 6—ఒక ఇజ్రాయెలీ పెట్రోలు దళం నిన్న రాత్రి దక్షిణంగా ఈజిప్ట్ భూభాగంలో ప్రవేశించి గాలిలోకి తుపాకులు కాల్చిందని మిత్రరాజ్యసమితి అత్యవసర సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ సందర్భంగా సమితి సైనిక ప్రధాన కార్యాలయం ఇజ్రాయెలుకు ఆక్షేపణ తెలిపింది. ఇజ్రాయెలీ పెట్రోలు దళం ఒకటిన్నర మైళ్ల వరకు ఈజిప్ట్ భూభాగంలో చొరబడ్డదట.

సరిహద్దు వివాదాలపై శ్రీ పటాస్కర్ విచారణ

హోసూరు మండలాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో చేర్చాలని ఆ ప్రాంతం ఆంధ్రుల విజ్ఞప్తి

ప్రభుత్వ ప్రతినిధులతో ఆదివారంనాడు చర్చలు

హైదరాబాద్, జూన్ 8—ఆంధ్రప్రదేశ్-మద్రాసు సరిహద్దు వివాదాలను గురించి పరిశీలన జరపడానికి ఇక్కడికివచ్చిన శ్రీ హెచ్. వి. పటాస్కర్ నేటి సాయంత్రం వివిధ ప్రతినిధి వర్గాలవారినుండి విజ్ఞాపన పత్రాలను తీసికొని, వారి వాదనలు వినడం ప్రారంభించారు.

సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, చెంగల్పట్టు, సేలం జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధి వర్గాలవారు శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని తమ తమ వాదాలు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో రేపు శ్రీ పటాస్కర్ సంప్రతిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారలు శ్రీ పటాస్కర్‌తో వివరిస్తారు.

బాలఘాట్ ప్రాంతం

ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని అభ్యర్థన

సేలంజిల్లా, హోసూరు తాలూకాలోని "బాలఘాట్" ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయవలసిందిగా కోరుతూ సేలం తెలుగు జోనల్ కమిటీ ఒక మెమొరాండాన్ని శ్రీ పటాస్కర్‌కు సమర్పించింది.

ఈ కమిటీ కార్యదర్శి శ్రీ సి. పి. సారథిగారు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ హోసూరు తాలూకా, వేపనపల్లి, ఉత్తర కృష్ణగిరి తాలూకాలలో తెలుగువారే అత్యధిక సంఖ్యాకులని, వీరు ఆంధ్రప్రదేశ్‌లో విలీనంకావాలని కోరుతున్నారని అన్నారు.

ఈ ప్రాంతంలో ఒక్క తమిళ గ్రామమైనా లేదని, అందుచేత ఈ తాలూకాను మద్రాసు రాష్ట్రంలోనే నిలుపుకోవాలని మద్రాసు ప్రభుత్వం చేస్తున్న యత్నం ఎంతమాత్రం న్యాయమైనది కాదని అన్నారు.

హోసూరు తాలూకా ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనం కావడానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిన తమిళ నాయకులు చేస్తున్న వాదాలను ఖండిస్తూ, కృష్ణగిరి పూర్తిగా తమిళుల [illegible] వారు చేస్తున్న వాదంలో సత్యం లేదని, హోసూరు తాలూకాకు, ఆంధ్రప్రదేశ్‌కు మధ్య గల కృష్ణగిరి వున్నదని, అందుచేత హోసూరు తాలూకాను ఆంధ్రప్రదేశ్‌లో కలుపడానికి వీలు లేదని వారు చేస్తున్న వాదం కూడా పూర్తిగా సత్యానికి విరుద్ధమైనదని శ్రీ సారథిగారు అన్నారు.

కృష్ణగిరి పట్టణం కుప్పం, మహారాజుగూడాల నుంచి 22 మైళ్ల దూరంలోనే వున్నదని, కుప్పం, మహారాజాగూడాలు రెండూ కాన్‌గుండి జమీందారికి చెందిన ప్రాంతాలని ఆయన వివరించారు. దీనిని బట్టి ఆంధ్రప్రదేశ్‌ను చేరడానికి హోసూరునుంచి దోవ అంటూ ఏర్పడవలసిన అవసరం లేనే లేదని, హోసూరు, వేపనపల్లి, కృష్ణగిరి వరుసగా ఒకదాని సరసన మరొకటి వున్నవని, ఇవి అన్నీ తెలుగువారి ప్రాంతాలేనని ఆయన వివరించారు.

1861 వరకు సేలంజిల్లాకు హోసూరే ప్రధాన కేంద్రంగా వుండేదని, అప్పటినుంచి ఆ జిల్లాలో తెలుగులోనే పరిపాలన జరిగేదని వివరిస్తూ, ఇప్పుడు కూడా అక్కడ తెలుగులోనే ప్రభుత్వ పరిపాలన జరుగుతున్నదని శ్రీ సారథిగారు వివరించారు.

ఇప్పుడు కూడా కోర్టులలో సాములు తెలుగులోనే విచారించబడుతున్నారని, ప్రాథమిక పాఠశాల లన్నింటిలోను తెలుగులోనే విద్యాబోధన జరుగుతున్నదని ఆయన సూచించారు.

పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలు

ఆంధ్రకు చెందాలని శ్రీ పటాస్కర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 8—చెంగల్పట్టు జిల్లా దక్షిణ సరిహద్దు సంఘంవారు ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాద పరిష్కర్త శ్రీ హెచ్. వి. పటాస్కర్‌కు ఒక మెమొరాండం సమర్పిస్తూ, చెంగల్పట్టు జిల్లాలోని నిర్వివాదమైన తెలుగు ప్రాంతాలు పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయాలని కోరారు.

సరిహద్దు వివాద పరిష్కారానికి గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని కూడా వీరు సూచించారు.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఇ. వేణుగోపాల రెడ్డిగారు, అధ్యక్షులు శ్రీ ధనారెడ్డిగారు సమర్పించిన ఈ మెమొరాండంలో 1931 లో భాషాసంబంధమైన వివాదంలేదని, కనక అప్పుడు తీసిన జనాభా లెక్కలను ఆధారంగా తీసుకోవాలని ఆ లెక్కలనే నిష్పక్షికమైనవిగా పరిగణించాలని అన్నారు. 1951 లో తయారైన జనాభా లెక్కలు భాషా ప్రాతిపదికను సరిగా సూచించడం లేదన్నారు.

వీరు కోరుతున్న ప్రాంతం 660 చదరపు మైళ్లు వుంది. దానిలో జనాభా రెండున్నర లక్షలు. పొన్నేరి తాలూకాలోని సత్యవేడు, సుళ్ళూరుపేట, మేడూరు, మీంజూరు, పోల [illegible] పరం పిర్కాలు, తిరువళ్లూరు తాలూకాలోని పుత్తూరు కొట్టాయి, ఒకప్పాయం, కన్నిగైపేర్ ఫిర్కాలు ఉనికి వున్నాయి. వీనిలోని గ్రామాల సంఖ్య 400. ఈ ప్రాంతానికి ఉత్తరపు సరిహద్దు నెల్లూరు జిల్లా, పశ్చిమ సరిహద్దు చిత్తూరు జిల్లా. దక్షిణాన అరకులం కాల్వ, కుశస్థలి (కొర్తలైయార్) నది వున్నాయి. ఇవి సహజమైన సరిహద్దులుగా వున్నాయి. తూర్పున మద్రాసు — సెలకత్తా రైలు మార్గం వుంది. కనక మద్రాసు—ఆంధ్రప్రదేశ్ లకు మధ్య సహజమైన సరిహద్దు కుశస్థలి నది కాగలదని వారు వాదిస్తున్నారు.

ఈ ప్రాంతం జనాభాలో నూటికి 55 మంది 60 మంది వరకు తెలుగువారు వున్నారని, చెంగల్పట్టు జిల్లా ఎప్పుడు తెలుగు రాజులకింద తెలుగు ప్రాంతంగా వుండేదని, ఇంగ్లీషు ఐ. సి. ఎస్. ఆఫీసర్లు చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు జిల్లాల మాన్యుయల్స్ రచించినవారు కూడా, వీరిప్పుడు కోరుతున్న ప్రాంతం సరిహద్దుకు దక్షిణాన 52 మైళ్ల దూరంలో వున్న పాలారునది, తెలుగు—తమిళ దేశాలకు సహజమైన సరిహద్దు అని వ్రాశారని, వీరు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

తాము కోరుతున్న ప్రాంతంలోగల నాలుగింటిలోను మూడు హైస్కూల్సులో నూటికి 75 మంది విద్యార్థులు తెలుగు వారుగా వున్నారన్నారు. పన్నెండు ఎలిమెంటరీ స్కూల్స్‌లోను నూటికి 60 వంతులకుపైగా తెలుగువారు కలరని, భూములు, చనాన్నలలో నూటికి 80 వంతులు తెలుగువారివిగా వున్నాయని, వ్యవసాయం, వ్యాపారం కూడా తెలుగువారికిందనే కలదని వీరి మెమొరాండంలో ఉదాహరించారు.

స్థానిక స్వపరిపాలన అనేది ప్రారంభమైన నాటినుంచి ఈ ప్రాంతంలోని స్థానిక సంస్థలకు తెలుగువారే ఎప్పుడూ ఎన్నికౌతూ వున్నారని, తెలుగు నాయకులే అన్ని రంగాలలోను చివరకు స్వాతంత్ర్యోద్యమంలో కూడా ప్రధానులుగా వున్నారని వివరించారు.

ఈ ప్రాంతంలో తెలుగే కోర్టు భాషగా కలదని, గ్రామాల లెక్కలు కూడా తెలుగు భాషలోనే వున్నాయని, రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా తెలుగులో వున్నాయని, మొన్నటివరకు వోటర్ల జాబితాలు కూడా తెలుగులోనే ముద్రించేవారన్నారు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుండి ఆంధ్ర ప్రాంతం విడిపోయిన తరువాత, నెల్లూరు, చిత్తూరు జిల్లాల సరిహద్దులలో వుంటున్న ఈ ప్రాంతం ప్రజలు రవాణాలలోను, వర్తక వ్యాపారాలలోను పెక్కు చిక్కులను, కష్టనష్టాలను అనుభవించారన్నారు. భాష, నైసర్గిక సన్నిహితత్వం, చారిత్రక, సాంస్కృతిక కారణాలు, ప్రకృతిసిద్ధమైన సరిహద్దులు ఆధారంగా తాము ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావాలని వీరు తమ మెమొరాండం స్పష్టం చేశారు. చెంగల్పట్టు శాసనసభ్యులు కూడా తమ వాదాన్ని బలపరుస్తున్నారని వివరించి, ఈ ప్రాంతం ఆంధ్రులకు న్యాయం కలిగించాలని శ్రీ పటాస్కర్‌కు వీరు తమ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూ మంత్రితో చర్చలు

హైదరాబాద్, జూన్ 7—ఆంధ్రప్రదేశ్ దక్షిణ సరిహద్దు ప్రాంతాల ఆంధ్ర ప్రతినిధుల సమావేశం నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌లో జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావలసిన ప్రాంతాల సమస్యలపై చర్చలు జరిగాయి. రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శ్రీయుతులు పి. గోపాలరెడ్డి (యం. యల్. ఏ.), పి. వి. సుందరవరదులు, బి. రామానుజులురెడ్డి, ఆర్. సుబ్బనాయుడు, (తిరుత్తణి ప్రతినిధులు), ఇ. వేణుగోపాల్‌రెడ్డి, శ్రీ ధనారెడ్డి (చెంగల్పట్టు ప్రతినిధులు), శ్రీ సి. పి. సారథి (హోసూరు) గార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, సరిహద్దు సమస్యపై అభిప్రాయాలు తెలుసుకొనడానికి ఈ సమావేశం ఉద్దేశించబడిందన్నారు. శ్రీ పటాస్కర్‌ను వీరు కలుసుకొనడానికి కూడా తగిన ఏర్పాటు చేయగలనన్నారు.

14 వ తేదీ లోపునే నివేదిక సమర్పణ

హైదరాబాద్, జూన్ 8—శ్రీ పటాస్కర్ నేటి సాయంత్రం పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సుహృద్భావం నెలకొల్పడానికి వీలుగా ఈ సమస్యను పరిష్కరించాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

జూన్ 14 వ తేదీ లోపునే నివేదిక సమర్పించి, 14 వ తేదీన మధ్యప్రదేశ్ గవర్నర్ పదవీ ప్రమాణాన్ని స్వీకరించడానికి వీలుగా తాను కార్యక్రమం తయారు చేసుకున్నానని కూడా శ్రీ పటాస్కర్ అన్నారు.

ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] తయారుచేయడమే ఇక తనపని అని, మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాన్ని ఇంతకుముందే తాను విన్నందువల్ల తిరిగి మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాన్ని తెలుసుకొనవలసిన అవసరం లేదని కూడా శ్రీ పటాస్కర్ అన్నారు.

"మీరు ఇవ్వగల తీర్పును ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు రెండూ శిరసావహించవలసివున్నదా?" అని ప్రశ్నించగా, "ఆ సంగతి ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులనే అడగండి" అని చమత్కారంగా ఆయన జవాబు చెప్పారు.

నేటి మధ్యాహ్నమే శ్రీ పటాస్కర్ బొంబాయినుంచి ఇక్కడికి వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్, చిత్తూరు, చెంగల్పట్టు, సేలం జిల్లాల ఆంధ్ర ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

"అన్ని వివాదాలకు ఒక్కటే సూత్రం"

అవలంబనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచన

హైదరాబాద్, జూన్ 8—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినిధులు రేపు శ్రీ పటాస్కర్‌ను కలుసుకొన్నప్పుడు ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాదాలన్నింటి పరిష్కారానికి ఒకే సూత్రాన్ని అనుసరించవలెనని కోరనున్నారు.

ఒక్కొక్క వివాద పరిష్కారానికి ఒక్కొక్క సూత్రాన్ని అనుసరించాలన్న వాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు ప్రతిఘటించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతమైనా సరే మద్రాసు రాష్ట్రానికి పోగల పద్ధతిలో మద్రాసు రాష్ట్రంనుంచి కూడా అంత ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు లభించేటట్టు చూడాలన్న అభిప్రాయమే ఈ వాదనకు ప్రాతిపదిక.

వెనుకటి ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు సరిహద్దు వివాదాల పరిష్కారానికి గ్రామాన్ని ప్రాతిపదికగా పరిగణించడానికి అదివరకే అంగీకరించినవి. ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి బదిలీచేయబడగలిగే ప్రాంతంలో కనీసం ఒక భాషావర్గానికి "సింపుల్ మెజారిటీ" అయినా వుండాలని, అలా మార్చబడగల ప్రాంతం, అది చేర్చబడవలసిన రాష్ట్రానికి సరసనవుండి, దానికి రాకపోకలకు తగు మార్గం కలిగివుండాలని కూడా ఆమోదించబడింది.

అయితే అప్పుడు హోసూరు సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలని మద్రాసు ప్రభుత్వం పట్టు పట్టినందున అప్పుడు సంప్రతింపులను పూర్తి చేయడానికి వీలులేకపోయింది.

ఒక్క మద్రాసు రాష్ట్రంతోమాత్రమే గాక సరిహద్దులలోగల మైసూరు, మధ్యప్రదేశ్, ఒరిస్సా కూడా ఆంధ్రకు సరిహద్దు వివాదాలు కలవని మద్రాసుతోపాటుగా ఏ ఒడంబడిక ఐనా ఇతర రాష్ట్రాలతో సరిహద్దులలోగల ఆంధ్రుల హక్కులు భంగం కలగకుండా వుండాలని కూడా శ్రీ పటాస్కర్‌కు ఆంధ్ర ప్రభుత్వం ప్రతినిధులు తెలియచేయగలరు.

కేంద్రమంత్రి శ్రీ మురార్జి దేశాయి ఆలోచనలు

న్యూఢిల్లీ, జూన్ 7—"పత్తిగింజల నూనె వుత్పత్తి హెచ్చితే దానిపై పన్ను తొలగించడం విషయమై భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అప్పుడది భోజ్య పదార్థంగాను వాడవచ్చు" అని నేడు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి శ్రీ మురార్జి దేశాయ్ ఎగుమతి సలహా సంఘం (ఎక్స్‌పోర్ట్ అడ్వైజరీ కౌన్సిల్) సమావేశంలో తెలిపారు.

సలహా సంఘం చర్చల సమయంలో ఆయన విభిన్నశాఖలపై వ్యక్తంచేసిన అభిప్రాయాలు ఇవి.

"బోజాల లైసెన్సుల అమ్మకాన్ని ఆపివేయదలచాను. ఎగుమతి కోసమే ప్రత్యేకంగా నూలు వుత్పత్తి చేయడానికి ఇతోధికంగా మరమగ్గాలను ఏర్పాటు చేయదలచాను. ఒంటెతో పత్తి ఎగుమతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించ దలచాను. కొత్తవారు కూడా పత్తిని బదులుగా ఎగుమతి చేయడానికి అవకాశం కల్పిస్తాను. దీనివల్ల అవకాశాలన్నీ కొందరి గుత్తసొమ్ము కాబోవు.

"ఎగుమతి చేయబడే వస్త్రాలన్నిటినీ అదనపు వుత్పత్తిగా పరిగణించాలనే సూచనపై ఆలోచిస్తాను.

"అమ్మకం పన్ను రాష్ట్ర ప్రభుత్వ విషయం. ఈ విషయంలో నేనేమీ చేయదలచుకోలేదు.

"సహకార సంఘాలలో చేరని చేనేత [illegible] లేదు.

శ్రీ అబ్దుల్ మజీద్:—అలా అయితే కమ్యూనిస్టుల జాలంలో అడుగు పెట్టినట్లవుతుందండి.

శ్రీ దేశాయ్:—అయినా [illegible] లేదు. వారు సహకార సంఘాల ద్వారానే పనిచేయాలి. ప్రభుత్వం చేయనున్న పనిని చేనేతవారు చేయనప్పుడు వారి విషయంలో ప్రభుత్వం చేసే దేమీ లేదు.

శ్రీ మజీద్:—వారిని సహకార సంఘాలుగా ఏర్పరచడానికి లోగడ చేసిన ప్రయత్నం విఫలమైందండి.

శ్రీ దేశాయ్:—వారిని నిరుత్సాహపరచేవారున్నారండీ."

జపాన్‌లో వస్త్రాల ధరల తగ్గుదల

ఉత్పత్తుల తగ్గింపుకు పారిశ్రామికుల నిర్ణయం

టోకియో, జూన్ 8—పెక్కు మార్కెట్లలో ధరలు అతి త్వరితంగా పడిపోతున్నందున జపాన్‌లోని పెక్కు వస్త్రపారిశ్రామికులు తమ ఉత్పత్తులను తగ్గించుకొనడానికి ఆలోచిస్తున్నారని నేడు యిక్కడ తెలియవచ్చినది.

రేయాన్, పత్తి, ఊలు ఉత్పత్తుల తగ్గింపు నిరుద్యోగానికి దారితీసే [illegible] దనుకుంటున్నారు.

బర్మీస్ ప్రెసిడెంట్ యు విన్‌మాంగ్‌ను యిక పైన "మిస్టర్ ప్రెసిడెంట్" అని సంబోధించాలని యిక్కడ ఒక ఉత్తరువు ప్రకటించబడింది.

సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా శనివారం సాయంత్రం మద్రాసువచ్చి రెండు రోజులు మద్రాసులోవుండి, తర్వాత తమిళనాడు పర్యటనకు వెళ్లగలరు.

స్వచ్ఛంద సేవాసంస్థలు

ఢిల్లీ సమావేశంలో పంచసూత్ర కార్యక్రమ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 7—భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన ఇక్కడ ఏర్పాటుచేయబడిన స్వచ్ఛంద సేవా సంస్థల సమావేశం నేడు తిరిగి ప్రారంభంకాగా, వివిధ ప్రజా సేవా సంస్థలు పరస్పర సహకారంతో కృషి చేయడానికి అనువుగా పంచసూత్ర జాతీయ కార్యక్రమం రూపొందించబడింది. ఈ సమావేశానికి భారత్ సేవక్ సమాజ్ కేంద్ర బోర్డు చెయిర్మన్, ప్లానింగ్ శాఖామంత్రి అయిన శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమాన్ని అమలుజరిపే బాధ్యత వహించడానికి ఒక కేంద్ర కమిటీని నియమించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించబడింది.

దేశ సమైక్యత సాధన, ప్రకృతి వైపరీత్యాలవల్ల ఆపద ఏర్పడినప్పుడు ప్రజలకు సేవా సహాయ కార్యక్రమాల నిర్వహణ, అధికోత్పత్తికి ప్రచారం, దుబారా తగ్గించాలన్న ప్రచారం, యోగ ప్రదర్శనాల ద్వారా దేశం మొత్తంలో ఆరోగ్య విధానాల ప్రచారం చేయడం – ఈ పంచసూత్ర కార్యక్రమంలో ప్రధానాంశాలు.

ఈ కార్యక్రమం కింద అంటువ్యాధుల సోకినవారికి సహాయం చేయడం కూడా చేర్చబడింది.

భారత్ సేవక్ సమాజ్ నిర్వహణ సంఘానికి అఖిలభారతసంస్థలైన స్వచ్ఛంద సేవా సంస్థల కేంద్ర కమిటీలో ప్రాతినిధ్యం వుంటుంది. ప్రత్యేకమైన సమస్యలు ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు అందుకు తగినవారిని కమిటీలో కో—ఆప్ట్ చేసుకునేందుకుకూడా అధికారం వుంటుంది.

ఈ పంచసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపడానికై స్వచ్ఛంద సేవకులు సమీకరించగలరు.

భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు ప్రధాని నెహ్రూ కేంద్ర కమిటీకి ఎక్స్—అఫిషియో ప్రెసిడెంట్ కాగలరు. శ్రీ గుల్జారీలాల్ చెయిర్మన్‌గా ఎన్నుకొనబడినారు.

తిరువూరు తాలూకా జమాబందీ వాయిదా

తిరువూరు, జూన్ 4—కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గ్రామోద్యోగులు రాష్ట్ర సంఘం ఆదేశానుసారం జీతాలు పెంచేవరకు జమాబందిలో పాల్గొనటానికి నిరాకరించిన ఫలితం మే 16 వ తేదీన ప్రారంభం కావలసిన జమాబందీ కాలం నిర్ణయం లేకుండా వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

ఈ తాలూకాలో 90 గ్రామముల [illegible] అన్ని గ్రామాలు [illegible] చెందినవే [illegible] ఏదేయతలలో [illegible]

[illegible]

కోసీ నది

గోపాల్‌దిహి (బీహార్), జూన్ 7—నేపాళ, బీహారుల మధ్య కోసీనది ఉప్పొంగి పొంగిపొర్లుతున్నది. పశ్చిమ కోసీ కట్టల నిర్మాణం ఇక్కడ పూర్తి కాలేదు. 1954 నాటి వరదలలో మునిగిపోయిన కొన్ని గ్రామాలు ఇప్పుడు మునిగిపోయినవి. దాదాపు 200 అడుగుల పొడవుగల కట్ట కొట్టుకొని పోయింది.

(1 వ పేజీ తరువాయి)

మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి సమర్పించిన నివేదికవల్ల దక్షిణ మండలానికి కేంద్రం ఎంతవరకు ఆహార పదార్థాలను సరఫరా చేయవలసివున్నదో శ్రీ జెయిన్‌కు ఒక అభిప్రాయం ఏర్పడగలదట.

ఈ సమావేశానంతరం మద్రాసు ఆహార శాఖ మంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ మండలంలోని రాష్ట్రాలు మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల ఆహార శాఖామంత్రుల సమావేశం వారం రోజులలో జరుగగలదని అప్పటికి ఆ మండలం నిర్మాణానికి ఒక ప్లాను తుదిరూపొందగలదని అన్నారు.

మద్రాసు మంత్రులతో చర్చలు ఈ సందర్భంలో కేరళకు తమకు కావలసిన ధాన్యాలను మొత్తంగా కేంద్రమే సప్లై చేయాలన్న వాదాన్ని శ్రీ జెయిన్ ఆమోదించలేదని, కేరళకు కావలసిన ధాన్యాన్ని దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్రం కూడా సరఫరా చేయాలని ఆయన వాదించినారని తెలుస్తున్నది.

కేంద్ర ఆహారశాఖా మంత్రి వాదాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మిగులు తేలగల ఆహార ధాన్యాలు, మైసూరు రాష్ట్రాలకు కాగా ఇంకా మిగులు తేలగలవని, ఈ మిగులు ధాన్యాలు కూడా కేరళకు పంపవచ్చునని ఆయన అభిప్రాయపడుతున్నారని తెలుస్తున్నది.

అయితే, ఆంధ్రప్రదేశ్ మొత్తం మిగులు తేలేది నాలుగు లక్షల టన్నుల బియ్యమేనని, మద్రాసు రాష్ట్రానికే మూడున్నర లక్షల టన్నులు లోటు వుండగలదని, మిగతా 60 వేల టన్నులు మైసూరు రాష్ట్రానికి కావలసి వుండగలవని, అందుచేత ఆంధ్రప్రదేశ్‌లో తేలగల మిగులు ఈ రెండు రాష్ట్రాలకే సరిపోగలదని మద్రాసు ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

నేడు మద్రాసు మంత్రులతో కేంద్రమంత్రి శ్రీ జెయిన్ చర్చలు జరిపినపుడు ఇండియా ఆహార శాఖ డిప్యూటీ మంత్రులు శ్రీ యం. వి. కృష్ణప్ప, శ్రీ ఎ. ఎం. థామస్‌లు కూడా హాజరైనారు.

శ్రీ జెయిన్ రేపు ఇక్కడినుంచి బెంగుళూరు వెళ్లి మైసూరు మంత్రులతో చర్చిస్తారు.

ఆంధ్రప్రభ వివిధ వ్యాసానుబంధం

భూస్వామ్య సంస్కరణలు-5

భూవసతికి కనిష్ఠ, గరిష్ఠ ప్రమాణాలు

భూవసతి అనేది చిన్న రైతుకు కానివ్వండి, పెద్ద రైతుకు కానివ్వండి. ఎంతెంతకలదన్న ప్రశ్నకు, యిన్నేసి ఎకరాలు కలదనే సమాధానం వస్తుంది. అంటే విస్తీర్ణంలో యిన్ని ఎకరాలు అని చెప్పుకుంటారు. దానినిబట్టి చిన్న రైతు, పెద్ద రైతు అనే అర్థం చెప్పుకుంటారు. పెద్ద రైతులకు నిర్ణీతమైన మొత్తానికిమించి—ఇదే గరిష్ఠ ప్రమాణం — వున్న భూములను ప్రభుత్వం తీసుకొని, చిన్న రైతులకు పంచిపెట్టాలనే భావంలో భూస్వామ్య సంస్కరణలను గురించి ప్రచారం చేస్తూవుంటారు. కాని పెద్ద రైతులకు గాని, చిన్న రైతులక్కు గాని మొత్తంగావున్న భూవసతి ఎన్నిచోట్ల, ఎంతెంత ఖండాలుగా (హోల్డింగ్సు) వున్నదనే పరిశీలన జరిగినప్పుడు భూస్వామ్య సంస్కరణల స్వరూపం మారిపోతుంది.

ఆర్థికంగా సమానత్వంకోసం, సాంఘికంగా సమానావకాశాలకోసం, నిర్ణీతమైన రాజకీయ లక్ష్యాలతో భూసంస్కరణలు ఉద్దేశించబడవచ్చు. కాని ఈ సంస్కరణల ఫలితంగా ఆర్థికాభ్యున్నతి కూడా వుండాలి. ఆర్థికాభ్యున్నతికి దారిచూపని సంస్కరణలు అమలు జరిగినా, చివరకు ఆ సంస్కరణలు నిష్ప్రయోజనం కాగలవు. ఆర్థికాభ్యున్నతి దృష్ట్యా పరిశీలించినప్పుడు, భూస్వామ్య సంస్కరణలనేవి కేవలం పెద్ద రైతులనేకాక, చిన్న రైతులను కూడా కొన్ని రకాలుగా కట్టుదిట్టం చేయగలవు. ఆ కట్టుదిట్టాలు ఆయా ప్రాంతాల పరిస్థితులమీద హెచ్చుగా ఆధారపడి వుండగలవు.

ప్రాంతాలలో భూవసతి అనేది చిన్న [రైతుకు] గాని, పెద్ద రైతుకు గాని, ఒకేచోట [ఖ]ండంగా" వుండదు. అయిదెకరాల ఆసామికి రెండు మూడు చోట్ల ముక్కలుగానో, చెక్కలుగానో భూములు వుంటాయి. అలాగే వంద ఎకరాల భూస్వామికి అయిదారు గ్రామాలలో రెండుచోట్ల భూములు వుంటాయి. ఇలా [వుండడా]నికి కారణాలు ఏవైనప్పటికీ, వ్యవసాయాభివృద్ధి దృష్ట్యా భూవసతులలో యిలాంటి [స్థితి]ని మార్పుచేయడం కూడా భూస్వామ్య సంస్కరణలలో ఒక భాగంగా వుంటుంది.

రైతుకు పదెకరాల కొండ్ర ఒకేచోట [ఖ]ండంగా వుండనుకుందాం. దానిలోనే ఒక [చోట] పశువులకోసం, గడ్డి వగైరాల నిల్వకోసం [ఒక] చావడి, లేదా పశువుల పాక కూడా వుంటుంది. ఆసామి తన పశువులతో, తన పాలేర్లతో, కూలీలతో అక్కడ పనులు చేయించుకుంటూ వుంటాడు. రకరకాల పంటలు పండించుకుంటూ వుంటాడు. ఇలాంటి భూవసతిలో రైతుకు సుఖం [illegible] చేస్తుంది. [illegible] భూవసతి చుట్టు [illegible] వున్న [illegible] బాధలు [illegible] కూలీలు చేసుకు పనులు చేయ[illegible] కాలం గడుస్తుంది. [illegible]నికి వడంలోను, వాటిని ఇంటికి తావుగా!....త్వరకు అదనపు ఖర్చులు చేయవలసి[illegible]... కాడిగట్టు తగాదాలనేవి సరేసరి. చివరకు ఆ రైతు అనుకున్న ప్రకారం వ్యవసాయపు పనులు జరగవు. అన్నీ అవాంతరాలే కనిపిస్తవి. ఇలాంటి వ్యవసాయంతో రైతు విసిగి పోతాడు. చివరకు దూరపు పొలాలను కౌలుకు యిచ్చి, దగ్గరగావున్న పొలాలను కౌలుకు తీసుకొనడమో, లేక దూరపు పొలాలను అమ్ముకొని దగ్గర పొలాలను కొనుక్కోవడమో చేస్తాడు. ఈ విధంగా పెక్కు కొత్త సమస్యలను ఈ రైతు ఎదుర్కొనవలసి వస్తుంది.

ఇక ఒకే గ్రామంలో కాక, పెక్కు గ్రామాలలో భూములువుంటే యింతకు మించి చిక్కులు, బాధలు వుండగలవు. కనక భూవసతి అనేది ఒకేచోట లేనప్పుడు, భూస్వాములు, చిన్నవారైనా, పెద్దవారైనా పడవలసిన బాధలు ఒకేరకంగా వుంటాయి. ఇవి ఒకవైపున వ్యక్తిగతంగా రైతును నష్టపరచగలవు. మరొకవైపున రైతు స్వామితలను ప్రకుంగదీయగలవు. సాంఘి[కంగా] రైతుల మధ్య అనైక్యతను పెంచగలవు. [ఈ] వ్యవసాయం చేయడమంటే విసుగు [పెం]చగలవు. కనకనే అక్కడా యిక్కడా [ముక్క]లు, చెక్కలుగా వున్న భూవసతిని ఏక [ఖండం]గా చేయడమనేది కూడా భూసంస్కరణ ప్రధానాంశంగా వుంది. అందువల్లనే భూస్వామ్య సంస్కరణలు రెండు భాగాలుగా చెప్పబడుతున్నవి. ఒకటి పెద్ద రైతుల భూవసతుల తగ్గించడానికిగాను గరిష్ఠ ప్రమాణ నిర్ణయం. రెండు చిన్న రైతుల భూవసతిని ఏక ఖండంగా సమీకరించడానికిగాను కనిష్ఠ ప్రమాణ నిర్ణయం. అంటే భూవసతి యింతకు మించరాదని యింతకు తగ్గరాదని శాసించడ మన్నమాట.

కనిష్ఠ ప్రమాణ నిర్ణయం

పెద్ద రైతుల భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించినప్పుడు, వారికి వుండదగు భూమిని కూడా ఏక ఖండంగా వుండేటట్టు చూచి, మిగిలిన భూములనే ప్రభుత్వం కొనడమో, లేదా కౌలుదార్లచేత కొనిపించడమో చేస్తుంది. అలాగే చిన్న రైతుల భూవసతికి కనిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించి, అంతకు తక్కువ భూములను సహకార సంఘాల ద్వారా సమీకరించడమో, లేదా పొరుగున వున్న రైతులకు అమ్మించడమో చేస్తుంది. ఇందులో భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం శాసనరీత్యా సులభమే. దానిని ఆచరణలో అమలుజరపడం కూడా కొంతవరకు సులభమనే భావించవచ్చు. కాని కనిష్ఠ ప్రమాణ నిర్ణయంతో ఏక భూఖండాలను ఏర్పాటు చేయడమనేది ఆచరణలో చాలా కష్టం. ఇందుకు రైతులలో విపరీత ప్రచారం జరగాలి. విజ్ఞాన ప్రబోధం కావాలి. రైతులకుగల సంప్రదాయాలు మారాలి. ఎన్నికష్టాలు వున్నా వ్యవసాయాభివృద్ధి దృష్ట్యా ఏక ఖండాలుగా భూవసతులు వుండేటట్టు చేయడం మాత్రం అత్యవసరం.

ఏక ఖండాలుగా భూవసతులు ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలలోను, అందరి రైతులకు అలా వుండవలసిన అవసరం వుండక పోవచ్చు. మెట్ట ప్రాంతాల వ్యవసాయక సమస్యలు వేరు. మాగాణి ప్రాంతాల వ్యవసాయక సమస్యలు వేరు. తోటలు వున్న ప్రాంతాల అవసరాలు మరొక రకం. వాణిజ్యపు పంటలు పండించే రైతుల సమస్యలు మరొక రకం. అయితే వీటన్నింటిని సమన్వయపరచగల సూత్ర మొకటిమాత్రం వుంది. ఒక జత ఎడ్లకు ఒక పూట పనికి సరిపోయే భూవసతి ఒకేచోట వుండాలన్నదే ఆ సూత్రం. ఈ సూత్రాన్ని ఆయా ప్రాంతాలకు, ఆయా పంటలకు సులభంగా వర్తింపజేయవచ్చు. గ్రామానికి దగ్గరగా రెండు మూడు చోట్ల భూవసతి వున్నా, ఈ సూత్రం ప్రకారం అది ఏక ఖండంగానే పరిగణిస్తారు. "ఒక పూట పనికి సరిపోయే భూవసతికి" అనే సూత్రానికి అనుబంధంగా "నివాస ప్రాంతానికి సమీపంలో" అనే మరొక సూత్రాన్నికూడా చేర్చి పరాయి గ్రామాల భూములలో వ్యవసాయం చేయించుకొనే సమస్యను పరిష్కరించారు. ఫ్రాన్స్, గ్రీస్, నెదర్లాండ్స్, జపాన్, స్వీడన్, జర్మనీ దేశాలలోని వ్యవసాయ సంస్కరణల చట్టాలు ఇందుకు నిదర్శనంగా వున్నాయి. ఈ చట్టాల లక్ష్యాలు ఇవి:—రైతులు ఉత్సాహంగా వ్యవసాయం చేయడం, అందుబాటులో వున్న భూములలో హెచ్చు పంటలు పండింప జేయడం, రైతులకుగల వ్యవసాయ పరికరాలను, వ్యవసాయ తరుణంలో పూర్తిగాను, లాభదాయకంగాను వినియోగింప జేయడం, ఆయా ప్రాంతాలలోని కూలీలు వగైరాలకు పనులు చేసుకొనే అవకాశాలు చూపడం, చిన్న తరగతి రైతు కుటుంబాలకు హెచ్చు ఆర్జనకు అవకాశమివ్వడం.

ఈ లక్ష్యాల సాధనకు మూడు పద్ధతులను ఈ దేశాలవారు అనుసరిస్తూ వచ్చారు. అందులో మొదటి పద్ధతి, స్వచ్ఛంద పద్ధతి. దీని ప్రకారం రైతులు తమలో తాము క్రయ, విక్రయాల ద్వారాను, కంట్రాక్టుల ద్వారాను పొలాలను మార్చుకొనడానికి అవకాశ మిచ్చారు. అయితే భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించక పూర్వమే ఇలాంటి అవకాశమిచ్చినందువల్ల పెద్ద రైతులు తమ పలుకుబడిని వినియోగించి, చిన్న రైతులకు అన్యాయం చేసే అవకాశాలు దీని కింద వున్నాయి. రెండవది మెజారిటీ నిర్ణయ పద్ధతి. ఒక గ్రామం లేదా కొన్ని ఇరుగు పొరుగు గ్రామాలు కలిసి ఏక భూఖండాల ఏర్పాటుకు అంగీకరించినప్పుడు, ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా పట్టా ట్రాన్స్‌ఫర్లు చేయడం. భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి ముందుగానే ఇలాంటి అవకాశం ఇవ్వడంవల్ల కొన్ని సందర్భాలలో పెద్ద రైతులకు, మరికొన్ని సందర్భాలలో చిన్న రైతులకు నష్టం జరిగే ప్రమాదం వుంది. మూడవది ట్రిబ్యునల్స్ పద్ధతి. దీని కింద రైతు ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు కలిసి, భూములకు ధరలుకట్టి, ట్రాన్స్‌ఫర్లు చేయించి ధరల తేడాకు తగిన సొమ్మును ఇప్పిస్తారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతిగావున్నా, ఆచరణలో దీనివల్ల రాగల చిక్కులు అనేకం వుండగలవు. సంస్కరణ ఆలస్యంగా జరుగుతుంది.

ఈ విధంగా రైతులకు భూవసతిని ఏక ఖండంగా సమకూర్చడమనేది వివిధ దేశాలలో ఆయా దేశాల పరిస్థితులనుబట్టి జరుగుతూ వచ్చింది. అయితే ఇందులో గమనీయమైన విశేషాలు కొన్ని వున్నాయి. ఆయా దేశాలలో పారిశ్రామికాభివృద్ధి జరిగి, వ్యవసాయంమీద ఆధారపడేవారి సంఖ్య తగ్గుతున్నకొలదీ భూస్వామ్య సంస్కరణల ప్రయోజనాలు హెచ్చుతూ వచ్చాయి. పరిశ్రమల ఛాయాలో వ్యవసాయం కూడా అభివృద్ధి చెందింది. మన పరిశ్రమలు వ్యవసాయం ఇంకా ఆ దశకు రాలేదు. పెద్ద ఎస్టేట్లను విడగొట్టి కౌలుదార్లకు పంచిపెట్టక పూర్వమే ఏక భూఖండాల ఏర్పాటనేది ఎక్కడా విజయం పొందలేదు. అంతేకాదు. తక్కువ జనాభావున్న ప్రాంతాలలో కొత్తగా గ్రామాలను కట్టి, రహదారి సౌకర్యాలు, మార్కెట్ వసతులు అభివృద్ధి చేసినప్పుడే ఈ సంస్కరణ ప్రయోజనాలు పూర్తిగా కానవచ్చాయి. పంటల ప్రణాళికలను (ఫలానా ప్రాంతంలో వడ్లు పండిస్తే, ఫలానా ప్రాంతంలో పత్తి పండిస్తే, ఇంతింత కనీసపు ధరకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందనే పథకాలను) అమలు జరిపినప్పుడు రైతులు పూర్తి లాభాలను పొందగలిగారు. కనక భూస్వామ్య సంస్కరణలకు తోడు ఇలా వ్యవసాయాభివృద్ధి ఏర్పాట్లు జరిగినప్పుడే, భూసంస్కరణలవల్ల రైతులు పూర్తి ప్రయోజనాలను పొందగలరు.

సంప్రదాయాలు - అలవాట్లు

ఆర్థికాభ్యున్నతి దృష్ట్యా, భూవసతులలో జరగవలసిన మార్పులకుగాను పెద్ద రైతులకు గరిష్ఠ ప్రమాణం, చిన్న రైతులకు కనిష్ఠ ప్రమాణం నిర్ణయించడం భూస్వామ్య సంస్కరణలుగా చెబుతున్నారు. కేవలం హెచ్చు పంటలు పండింపజేయడం, రైతులకు చేతినిండా పని చూపడం అనే దృష్టితో ఇందుకు సంబంధించిన ఆలోచనలు చేస్తున్నారు. కాని భూవసతి అనేది "ఆస్తి" గా వుంది. ఉమ్మడి కుటుంబంలోని సభ్యులకు రకరకాల అధికారాలు, దానదమన విక్రయాది సమస్త హక్కులువున్నవి. కుటుంబం పంపిణీలు వున్నాయి. తనఖాలకు అవకాశం వుంది. ఇతరులకు కౌలుకు ఇచ్చుకొనే సదుపాయం వుంది. పరి ఏక ఖండాలుగా భూవసతిని సమకూర్చినా, వీటన్నింటివల్ల భూములు తిరిగి ముక్కలుగా, చెక్కలుగా విడిపోయే పరిస్థితులు వున్నాయి. ఈ పరిస్థితులవల్లనే రైతు కుటుంబాలు క్రమక్రమంగా తమ భూముల కోల్పోతున్నవి. పెద్ద రైతులుగా బ్రతికిన తాత వుండగానే వారి మనుమలు భూవసతిలేని బికారులుగా మారుతున్నారు. చిన్న రైతుగా జీవిస్తున్న తండ్రులు చూస్తూవుండగానే, వారి బిడ్డలు వ్యవసాయకూలీలు అవుతున్నారు. పొలాలు పంచుకొనడంలో గ్రామాలలో తగాదాలకు, కోర్టులలో దావాలకు అంతులేకుండా వుంటున్నది. స్వల్ప భూవసతివల్ల ఆర్థికంగా లాభం కనిపించకపోయినా, సాంఘికంగా కల్లోలం వస్తున్నది. కనక భూస్వామ్య సంస్కరణలవల్ల సాంఘిక సమస్యలు కూడా కొన్ని పరిష్కారం కావలసివున్నాయి. ఇందుకుకూడా భూవసతికి కనిష్ఠ గరిష్ఠ ప్రమాణాల నిర్ణయమనేది సహాయపడుతుంది. ఎలా సహాయపడగలదో స్పష్టంకావడానికి ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన వ్యవసాయ సంస్కరణల చట్టంలోని కింది ఏర్పాటునుబట్టి స్పష్టమవుతున్నది.

(1) ఇదివరకే 30 ఎకరాల భూవసతి వున్నా, లేదా, ఇప్పుడు కొనదలచిన భూమితో కలిసి 30 ఎకరాలకుపైగా భూవసతి వుండేట్టయినా అలాంటివారికి భూముల అమ్మకం నిషేధించబడింది. (2) ఆరుంబాతిక ఎకరాలలోపు కమతాలను (హోల్డింగ్స్) పంపిణీ చేసుకొనరాదు. (3) ఏ గ్రామంలోనైనా లాభదాయకం కాని కమతాలుగా భూవసతిని కలిగివున్నవారు మూడింట రెండు వంతుల మంది, సహకార వ్యవసాయానికి ఇష్టపడితే, మిగిలిన మూడో వంతు మంది దానిలో చేరవలసి వుంటుంది. (4) చిన్న కమతాలను కౌలుకు ఇవ్వడం నిషేధించబడింది.

ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఈ ఏర్పాటును బట్టి ఆరుంబాతిక ఎకరాలకు లోపు భూవసతిని కలిగివున్న రైతు కుటుంబాలలోని సభ్యులు, ముక్కలుగా, చెక్కలుగా భూములను పంచుకొనరాదన్నమాట. అయితే వీరు తమ తమ వాటాలతో సహకార వ్యవసాయ సంఘంలో సభ్యులుగా చేరిపోవచ్చు. 1847 లో పుత్తర ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఒక కమిటీవారు మరి రెండు సూచనలు కూడా చేశారు. చిన్న రైతుల కుటుంబాలలో పెక్కుమంది వారసులు వున్నప్పుడు, ఎవ్వరో ఒక్కరు మాత్రమే మొత్తం భూమిని తీసుకొని, మిగిలినవారికి డబ్బు రూపంలో సొమ్ము ఇవ్వవచ్చు. లేదా కౌలుదార్ల కింద ఆ భూములు వున్నప్పుడు, జిరాయితీ హక్కు వారికే చెందేటట్టు చేయాలన్నారు. ఇంకా కావాలంటే, కుటుంబ సభ్యులకు మనోవర్తి ఏర్పాట్లు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు దాదాపు అన్ని దేశాలలోను జరిగాయి. వీటన్నింటి లక్ష్యం, వ్యవసాయం చేసే ప్రతి మధ్యమ తరగతి కుటుంబానికి జీవనోపాధికి తగినట్టుగా, కనీసపు కమతం వుండేటట్టు చేయడమే. అలా చేయనప్పుడు ఎంత తీవ్రంగా భూస్వామ్య సంస్కరణలు జరిగినా, దానివల్ల ఆశించిన ఫలితాలు సిద్ధించవు. ఆర్థికాభ్యున్నతికూడా వుండదు.

ఉదాహరణకు పది హేసు ఎకరాల భూవసతి కలిగిన మధ్యమ తరగతి రైతు దాదాపు 30 సంవత్సరాలు (25 వ సంవత్సరం వయస్సునుంచి 55వరకు) వ్యవసాయం చేశాడు. కుటుంబం పెరిగింది. బిడ్డలు అక్కరకు వచ్చారు. పొలంలో సహాయపడుతున్నారు. కాని ఇతర కారణాలవల్ల పూర్వపు పెద్దల ప్రకారం కుటుంబంలో పంపిణీలు జరిగాయి. రెండు కుటుంబాలుగా సంసారం చీలింది. తాను మనోవర్తిదారుగా లేదా సొంతంగా వ్యవసాయం చేయలేనివాడయ్యాడు కాని విడిగా తనదొక కుటుంబం అయింది. ఇలా 30 సంవత్సరాల వ్యవధిలో ఒకటికి మూడు కుటుంబాలు అయ్యాయి. ఇక పొలం కూడా రెండు, లేదా మూడు భాగాలైంది. జత ఎడ్లతో జోరుగాచేసి లాభం తీసిన కమతం, రెండుగా విడిపోవడంతో రెండు జతలు అవసరమయ్యాయి. అలా వ్యవసాయం ఖర్చులు పెరిగి పోయాయి. తాను చూస్తూ వుండగానో మనుమలు, మనుమరాళ్ల సంఖ్య పెరుగుతుంది. కుటుంబాల ఖర్చులు హెచ్చడంతో బిడ్డలు బీదలుకావడం చూచి కన్ను మూస్తాడు. ఇలాకాక, ఒక బిడ్డ చదువుకున్నవాడు, ఒకబిడ్డ వ్యవసాయం చేసేవాడు అయితే పరిస్థితి మరొకరకంగా మారుతుంది. ఇద్దరు బిడ్డలు చదువుకొని ఉద్యోగాలు చేసేవారైతే కుటుంబం స్థితి మరొక తరహాగా వుంటుంది. చదువుకున్న బిడ్డలు ఉద్యోగాలు చేయక, వ్యవసాయానికి అక్కరకు రాకపోతే పరిస్థితి యింకా మారుతుంది. భూసంస్కరణల అనంతరం కూడా ఇలాంటి స్థితికి అవకాశం వుంటే సంస్కరణల ప్రయోజనం వుండదు.

మధ్యమతరగతి కుటుంబాలలో ఇన్నిమార్పులు, ఇన్ని చిక్కులు రావడానికి ఒక కారణం సంప్రదాయాలు. కుటుంబాల పంపిణీ, పొలాల విభజన వగైరాలు దీనికిందకు రాగలవు. రెండవ కారణం, దేశపరిస్థితి. పాతిక సంవత్సరాల వయస్సులో తాను వున్నప్పటి పరిస్థితులే ముప్పయ్ సంవత్సరాలు గడిచినా మారకపోవడం. తన బిడ్డలకు తగిన ఆర్థిక స్వామ్యతను యివ్వగల విధంగా దేశం అభివృద్ధి చెందకపోవడం. మూడవ కారణం, సమాజ పరిస్థితుల మార్పుతో వచ్చే పరిణామాలకు తగ్గట్టుగా సంప్రదాయాలను, పూర్వపు పద్ధతులను మార్చుకొనకపోవడం. అందువల్లనే భూస్వామ్య సంస్కరణల ద్వారా కేవలం భూవసతికి గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణ నిర్ణయాలు చేసినంతమాత్రాన ఫలితం వుండదు.

కనక భూస్వామ్య సంస్కరణల ద్వారా కేవలం భూవసతికి గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణ నిర్ణయాలు చేసినంతమాత్రాన మధ్యమ తరగతి రైతుల సంఖ్యను పెంచినంత మాత్రాన ఫలితం వుండదు. ఆర్థికాభ్యున్నతికి అవరోధంగా వుండే కొన్నిరకాల సంప్రదాయాలను, అలవాట్లను కూడా మధ్యమ తరగతి రైతులు మార్చుకోవాలి. నేటికాలపు సమాజానికి అవసరమైన కొత్త పద్ధతులను నేర్చుకోవాలి. ఇందుకు ప్రభుత్వం చేసే ఏర్పాట్లను ప్రతిఘటిస్తే, సంస్కరణలు మొత్తంగా ఆగిపోగలవు. స్వప్రయోజనపరులు లాభం పొందగలరు. ఆర్థికంగా సమానత్వం, సాంఘికంగా సమానావకాశాలు యింకా దూరం కాగల ప్రమాద పరిస్థితులు ఏర్పడగలవు.

వి. వి. నరసింహారావు.

సాహిత్య గోష్ఠి

ఆచంద్రార్కం అందాలుచిందే

నందూరి వారి ఎంకి....

శ్రీమతి
కె. రామలక్ష్మి

యెంకిపాటలనందూరివారు కనుమూశారు. భౌతికం దేహం కనుక దానికి అలసట తప్పదు. కాని భావాలకీ, భావాలను రేపే అలలకీ అలసట వుండదు. అందుకే నందూరివారి యెంకి ఆచంద్రార్కంగా అందాలు చిందుతూనే వుంటుంది.

జీవిత కాలంలో అనేకులు అనేక ఉదాత్తమైన పనులని చేస్తారు. వారు వాటికి నాంది పల్కిన పద్ధతులు గమ్మత్తుగా వుంటాయి. చదువుకొనే రోజులలో ట్రాంలో ప్రయాణిస్తూవుంటే గుండె గొంతుకలో కదలాడిన యెంకి యీనాడిలా ఆంధ్ర సారస్వతాభిమానుల గుండె గొంతుకల లోనే కొట్లాడుతుందంటే ఆశ్చర్యంగా లేదూ?

ఏ రోజునైతే నందూరివారిని కూర్చోనివ్వక ఉక్కిరి బిక్కిరి చేసిందో యెంకి అనాటినుండీ ఆంధ్రలోకానికి పరిచయమే. యెంకి సొబగులు, యెంకి సత్తెకాలపు పోకడలు, యెంకి యెడబాటు బాధ....అన్నీ అందరూ పాడుకున్నారు. పాడుకుంటున్నారు. పాడుకుంటారు కూడా. యెంకిలోని మానవత్వం అటువంటిది.

యెంకి తనలో రేకెత్తించిన హృదయ స్పందనలని రాగయుక్తంగా పాడుకున్న నాయుడు బావ అల్ప సంతోషి. వెనక్కి తిరిగి యెంకి ఒక్క చిరు నవ్వు నవ్వితే చాలు సర్వం మరిచిపోతాడు. కాని అలాంటి నాయుడు బావనే మభ్యపెట్టి సర్వం చేసే వేధించింది యెంకి. గుండె గొంతుకలోన కొట్లాడించి ఒక్క క్షణం విశ్రాంతిగా కూర్చోనివ్వదు. అలా అని సంతోషపెట్టిందా? సర్వం 'నినే' అందా? అదీలేదు. చూసి నవ్వుతుంది.

అలా అని పెళ్ళి మాట్లాడిస్తే విసుక్కుంటూ కసిరికొడుతుంది. కళ్ల మెరుపుతో ఎంతో కురిపించి తీరా దగ్గిరసా వెళ్ళి కూర్చుంటే అగ్గిలా చూస్తుంది. ఇక్కడే వుండమంటూ—విసిగించి నాయుడు బావ వుసురుపోసుకుంటుంది. నాయుడు బావ ఉట్టి వెర్రిబాగులవాడు. ఇలా చేస్తుంది కదా, మాట్లాడక వూరుకోవచ్చా ఊహు 'పల్లకుండా వుంటే పాణమాగదురా!' అంటూ వాపోతాడు.

యెంకి కింత దాసాను దాసుడైలా అయిపోయాడు నాయుడు? యెంకి అంత రసికత్వాన్ని ప్రేలునా బాటి అలా దాసుణ్ణి చేసుకుంది.

పొలం పనులు చూసుకుని చేనులో పడుకుంటే, జాముర్రాత్రి అయినా సరే భయం గియం లేకుండా చెట్లూ పుట్టలూ దాటుకుని నాయుడు బావ కౌగిట చేరుతుంది. యెంకి ఎలాగా వస్తుందికదా అని ఎదురుచూస్తే, యెంకి హృదయం ప్రేమతో కరిగి నీరవుతుంది. కాలుతీసి కాలు పెట్టలేక అలాగే నిలిచిపోతుంది. మాటా మంతీ మాని హాయిగా మంచెకింద గొంగళి వేసుకు పడుకుంటే ఎక్కడలేని కులుకూ ఎన్నుతుంది యెంకికి. చివరికి పున్నమరేతిరి తెల్లవార వస్తుంటే చంద్రుడు అస్తమిస్తున్నందుకూ సూర్యుడు ఉదయిస్తున్నందుకూ ఎక్కడలేని కోపంవచ్చి తిట్టిపోస్తుంది.

యెంకికి చెప్పరేనన్ని ముచ్చట్లు. తోటదగ్గిర వుండు త్వరగా వస్తానంటుంది. యింకా రాలేదేమి అని చూస్తుంటే కనిపించకుండా వచ్చి ఎవరు వారూ? అంటూ అడుగుతుంది. నీ మంచి కోసమే అంటూ కొంప చేరాలని చెప్తూ, వెనక్కి వెనక్కి చూస్తూనే ముందుకు సాగిపోయే యెంకి ముచ్చట్లు చెప్పడానికి నాయుడు బావకి మాటలు చాలవు. యెంకితో తీర్థాని కెళ్ళాలి అని మురిసి పోతాడు. తిరుపతి పోదాం రమ్మంటాడు. యెంకి సాంగత్యంకోసం మథనపడతాడు.

యెంకి ఏనూ వెనక జన్మలో ఎవరో ?

(మిగతా 6 వ పేజీలో)

మే 27 వ తేదీన సత్తెనపల్లిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచికి ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు

సేలం జిల్లా ఆంధ్రులు:

బుధజన సేవకులైన బూదిముట్ల భూవరులు

శ్రీ
కే. ఎస్. కోదండరామయ్య
(ఎం. ఏ., బి. టి.)

హొసూరు తాలూకాలోని అంకుశగిరి సంస్థానము పెక్కు శతాబ్దాలపాటు సంస్కృతాంధ్ర కవి పండితుల కాశ్రయ స్థానముగా నుండి ఖ్యాతిగాంచినదని వెనుకటి వ్యాసమున తెలియజేసినాను.

ఈ అంకుశగిరి జమీందారీలో, తూర్పుభాగమున వేపనపల్లి యున్నది. వేపనపల్లి పరిసరమును వేపనపల్లి ఫిర్కా అంటారు. ఈ ఫిర్కా తూర్పు ఎల్లకు ప్రక్కన కంగుంది కుప్పముజమీందారీ యున్నది. "బూదిముట్ల" అనునది వేపనపల్లి నంటియుండునొక గ్రామము. ఇవి రెండును జంట గ్రామములు. వేపనపల్లి ఫిర్కాకు బూదిముట్ల హృదయం వంటిది. ఈ గ్రామము చాల పురాతనమైనది, మరియు చరిత్ర ప్రసిద్ధిగాంచినది.

బూదిముట్లలో మంచి వన్నె వాసిగలది శ్రీ రామేగవుని వారి కుంటుంబము. ఇతడు తిమ్మేగౌని సంతతికి జేరినవాడు. వీరిది మొరసు కాపుకులము. మణీంద్రగోత్రము. తిమ్మేగౌడు 18 వ శతాబ్ది ప్రారంభమున నుండినట్లు దెలియుచున్నది. తిమ్మేగౌని పూర్వికులు చిత్తూరు జిల్లాలోని 'మణీంద్రము' అను గ్రామమున నివసించు చుండిరట. వీరు మహా ధైర్య సాహస సంపన్నులై, ఆ ప్రాంతమునమంచి ప్రాబల్యముగలిగి యుండిరట. తిమ్మేగౌని కాలమున నచ్చటి రాజకీయ పరిస్థితులు చాలా ప్రతికూలముగ పరిణమించి నందువ నతడు తన కుటుంబముతోను, తనకు సంబంధించిన మరికొన్ని కుటుంబముల వారితోను ఆ ప్రదేశమును వదలి, అంకుశగిరి రాజుల ప్రాపు జేరెనట. వీరి సద్వంశమును, ధైర్య సాహసాదులను నెరింగి యుండిన అంకుశగిరి పాలకులు వీరిని గౌరవ పూర్వకముగ జేరదీసి, వేపనపల్లి ప్రాంతముపై అధికార మొసంగి, అచ్చటి రక్షణ కార్యమును వీరి కొప్పగించిరట.

తిమ్మేగౌడు మొదట వేపనపల్లిలో నివాస మేర్పరచుకొనెనట. ఆ సమయమున బూదిముట్ల ప్రస్తుత మది యుండు స్థలమున గాక దానికి కొంతదూరమునకొక గుట్ట యడుగు భాగమున నుండెనట. తిమ్మేగౌడి గ్రామమునకు సమీపమున నుండిన మైదానములో తన నివాసమున కనుకూలముగ నుండునట్లు క్రొత్తగ నొక గ్రామమును గట్టించి, దానికి "బూదిముట్ల" అను పేరుబెట్టి తనకు నివాస స్థలముగ జేసికొనెనట. తిమ్మేగౌనితో వచ్చిన తక్కిన కుటుంబముల వారు అంకుశగిరి జమీందారీలో తమ కనుకూలమైన స్థలములలో నివాసము లేర్పరచుకొనిరి. వీరి సంతతి వా రిప్పటికిని ఆయా గ్రామములలో నున్నారు. ఆ కాలమున అంకుశగిరి చుట్టు ప్రక్కలలో పెక్కు పాళెపట్లు లుండినవి. వీరి మధ్య తరచుగా పోరాటములు జరుగుచుండినవట. ఆ యుద్ధములందు మగటిమితో బోరి, విజయమును గాంచినట్టియు, మరియు యుద్ధములలో వీర మరణమునొందినట్టియు యోధులను గురించిన గాథలీ ప్రాంతమున ననుశ్రుతముగ వచ్చుచున్నవి. తిమ్మేగౌని సంతతివారు తమ విధ్యుక్త కార్యములను కడు సమర్థతతోను, ప్రశంసనీయముగను జేయుచు వేపనపల్లి పైవుండి, అంకుశగిరి జమీందారి కేలాటి అపద గలుగకుండునట్లు జాగరూకులై యుండిరి.

ఈవంశమువారు పరాక్రమవంతులే గాక, సజ్జనులు, దైవభక్తులు, మరియు విద్యాప్రియులు. వీరు పెక్కు ధర్మకార్యముల నాచరించి, ప్రజలకు మేలు జేయుటయే గాక మంచిపేరు ప్రతిష్ఠ లను సంపాదించిరి. అంకుశగిరి జమీందారులవలెనే వీరును పెక్కుమంది సంస్కృతాంధ్ర పండితులను, కవులను నాదరించి, వారిచేత కావ్యరచనము, పురాణ కాలక్షేపము మొదలగు వానిని జేయించు చుండిరట. అందువలననే ఆ కాలమున పరిసర సంస్థానముల కేతెంచుచుండిన విద్వాంసు లిక్కడి కేతెంచుటయు, వీరిచేత గౌరవింపబడుటయు వాడుకగ నుండినట్లు తెలియుచున్నది. బూదిముట్లలో నివసించి, తన జీవికకు ముఖ్యముగ నీ కుటుంబమువారి నాశ్రయించిన హరిలో రాఘవ రాజు అను ఘట్టాజొకడు. ఇతని సంతతివారు యిప్పటికిని నిచ్చట నున్నారు. బూదిముట్ల గౌని వంశమువారు విద్వాంసుల నాదరించుటయే గాక, పెక్కు సుప్రసిద్ధ గ్రంథములకు ప్రతులు వ్రాయించి యుంచుకొన్నారు. నేటికిని శ్రీ రామేగౌని వారి యింట పెక్కు తాళపత్ర గ్రంథములున్నవి.

తిమ్మేగౌడు బూదిముట్లలోనొక చెన్న మంటపమును గట్టించెనట. ఇతని కిరువురు భార్యలు. పెద్ద భార్య మల్లమ్మ. చిన్న భార్య తిమ్మమ్మ. తిమ్మమ్మ వేపనపల్లియొద్ద పారుచుండు నొక యేటి కడ్డముగ నొక చెరువు గట్టించెను. దానికి తిమ్మమ్మ చెరువను పేరు గల్గినది.

తిమ్మేగౌని కుమారుడు తిరుమలగౌడు. నేడు లభించియుండు చాటు పద్యములనుండి, తిమ్మేగౌనికి, రామేగౌడు, నల్లేగౌడు, రంగేగౌడు అను మరి ముగ్గురు కుమారు లుండినట్లు తెలియు చున్నది. తిరుమలగౌడు మహా సమర్థుడు, శైవ భక్తుడు, రసికుడు, విద్వజ్జన పోషకుడునై యుండినట్లు దెలియుచున్నది. ఇతడు బూదిముట్లలో శ్రీ కోదండరామస్వామి వారి ఆలయమును గట్టించెను. దేవాలయముచెంతనొక కోనేటిని గట్టించెను. ఒక చెరువును త్రవ్వించెను. దేవాలయమునకు ప్రక్కనొక తోపును వేయించెను. ఇతని కాలమున అంకుశగిరి సంస్థానమును చొక్కేగౌడు అనునతడు పాలించుచుండెను. అతడు శ్రీ కోదండరామస్వామివారి కైంకర్యము చక్కగ జరుగుటకై "హరిణపల్లి" అను గ్రామమును తిరుమలగౌని పేరున నొసంగెను. ఆ సమయమున ఇచటి కేతెంచి యుండిన యొక కవిశేఖరుడు యీ విషయమును మనోహరమగు నొక సంస్కృతదండకమున నిట్లు వర్ణించెను. "మాస్తి కుల తిలక చొక్కా మహీవరబాహాబల శీలా పాలితాంకుశగిరి సంస్థాన పురోపకంఠం, వేపనపలి ప్రతీచిన బూదిముట్ల పురవరవిశ్రాంతం బుధనుత స్వాంతం, భవదివ్యామేయ కటాక్ష వీక్షణాను, క్షణాపేక్ష సమాసాదిత శ్రీ విలసిత దిగంతరాయుత విద్వత్కవి పరిపాలనాదర నారద నవమా గత ధరణీసురాన్నదాన దురంధర బూదిముట్ల వంశపయః పారావార రాకాసుధాకర తిరుమల నరవర కల్పిత జనహృత్తాపహార సుధాసార కాసార...."

తిరుమలగౌని భార్య పల్లమ్మ. తిమ్మేగౌని తక్కిన ముప్పురు కుమారులును మంచి విద్వత్ప్రియులుగను, పండిత పోషకులుగను, రసికులుగను నుండినట్లు వారిపై చెప్పబడియుండు పద్యములనుండి తెలియుచున్నది. వేపనపల్లి ప్రాంతము హొసూరు తాలూకాలోని అంకుశగిరి జమీందారికి జెందినదని పై దండకమునుండి తెలియుచున్నదికదా!

తిరుమలగౌనికి నలుగురు కుమారు లుండినట్లు దెలియుచున్నది. వారిలో పెద్దవాడు తిమ్మరాయగౌడు. ఇతడును తన పూర్వికులవలెనే పరోపకార నిరతుడు, భక్తుడు. ఇతడు శ్రీ కోదండరామస్వామివారికి కళ్యాణోత్సవము నేర్పరచెను. ఇతనికి తర్వాత ఈ వంశములో పేరెన్నిక గలవాడు శ్రీ రామేగౌడు. శ్రీ రామేగౌని తరువాత ప్రాముఖ్యము గాంచినవాడు కృష్ణేగౌడు. ఇతడు శ్రీ కోదండ రామస్వామి ఆలయమునకు మహాద్వారము గట్టించెను. రథోత్సవము నేర్పరచెను.

ప్రస్తుత మీ కుటుంబమున ముఖ్యుడు శ్రీ రామేగౌడు. ఇతనికి సుమారు డెబ్బదియేళ్ల వయస్సు. పరమ రామ భక్తుడు. సదా భగవత్సేవ యందును, గ్రంథపఠనమునందును, రామధ్యానమందును నిరతులై యుందురు. ఇతనికి రంగనాథ రామాయణమన్న మక్కువ. ఈ గ్రంథమంతయు నితనికి కంఠస్థముగా నున్నది. ఈ ప్రాంతమున ఇతనికి గొప్ప గౌరవమును, పలుకుబడియు నున్నది. వీరు, ఈ వేపనపల్లి తెలుగు ప్రాంతము ఆంధ్రరాష్ట్రములో చేరవలయునను దృఢసంకల్పము గలిగియున్నారు. మరియు ఈ ప్రయత్నమున కెంతో తోడ్పడుచున్నారు.

ప్రస్తుతము, ఆంధ్ర మంత్రులలో నొకరగు శ్రీ కళా వెంకటరావుగారు సుమారు రెండేళ్లకు ముందు బూదిముట్ల గ్రామమున కేతెంచినారు. ఆ సమయమున శ్రీ రామేగౌడుగారును, తక్కిన పెద్దలును వారిని మహావైభవముతో నాహ్వానించి గౌరవించినారు. హొసూరు మరియు వేపనపల్లి తెలుగు ప్రాంతములను త్వరలో ఆంధ్రరాష్ట్రములో జేర్పించవలయునని విన్నవించినారు.

ఈ వంశమువారు ఉదారచిత్తులై విద్వాంసుల నాదరించిరని తెలియజేసినాను. వీరివలన గౌరవ సత్కారముల బొందిన కవులు మరియు పండితులు వీరి వదాన్యతను వర్ణించుచు చెప్పిన చాటు పద్యములు పెక్కుగలవు. మచ్చునకు కొన్ని పద్యముల నిట బేర్కొను చున్నాను.

తిమ్మేగౌనిమీద పద్యములు

కం. సమ్మతి మీరగ సత్కవుల
రమ్మని పోషించునట్టి రసికాగ్రణి తా
ఇమ్మహి నీసరి యెవ్వరు
తిమ్మేగౌండేంద్ర చంద్ర స్థిరగుణ సాంద్రా!

మ. రమ్మంచున్ కవితార్థి సంఘముల జే
రంబిల్చి సద్భూష జా
ఆత్యుల్ మేటి తురంగముల్ కడియము
ల్లాలించి యొసంగెటి
త్తమ్మైవ్వారికి గల్గునీకె తరగా
ధాత్రిస్థలిన్ భళ్లరే
తిమ్మేగౌని శిఖామణీ, గుణమణీ
శ్రీ ప్రౌఢి శ్రీకృష్ణగణీ!

తిరుమల గౌనిమీద పద్యములు

కం. వరదాతలను శైవభవముల
బరువడి సత్కీర్తిచేత ప్రబలితి వౌరా
పరదాన కర్ణశైవడి
స్థిరతరముగ బూదిముట్ల తిర్మల భూపా!

కం. ధరలో సత్కవివరులకు
గరుణతో మరి వలువలొసగి గాంభీర్యముతోగా
విరుతుగు యశమున వెలసిన
స్థిర తరమౌ బూదిముట్ల తిర్మల భూపా!

రామే గౌనిమీద పద్యములు

కం. ఏమీ తెలియని దొరలకు
కామితముల నిత్తురనుచు గాఢాయతపున్
మీ మందిరంబు జేరిన
క్షేమంబుగ బూదిముట్ల శ్రీరామ నృపా!

సీ. మహారాజాధిల కుటిలవైరి వ్రాత
నివహంబులకు మత్తి నీదు కత్తి
సమయుయుము జాతి మోసము జేయుకౌ ప్రతి
నిబిడపన్నగకేళి నీతుపాకి
బొంకించు మన్నీల వింకమ్ము అణగించు
నిపుణతటద్ధాటి నీదు ఘోటి
ఎదిరించు వైరుల మదముల విదళింప
నిక్కిరొమ్ముననడాకు నీదుబాకు

గీ. ధీర సాహస విక్రమార్కావతార
భావజాకార తిమ్మేంద్రు వరకుమార
బూదిముట్లాన్వయాంభోధి పూర్ణచంద్ర
పాలిత కవీంద్ర రామ భూపాల చంద్రా!

రంగేగౌనిమీద పద్యములు

ఉ. కోరినయట్లు సత్కవుల
కోరికలిచ్చినవాడె ధాతయో
కూరిమి యీ మహోత్కృ వర
కోమలకావ్య కళా చమత్కృతిన్
సారముతోడ నెంచదగు
సారెకు రాజ సభాస్థలంబులన్
ధీరత బూదిముట్ల పుర
తిమ్మధరేంద్రుని రంగభూవరా!

ఉ. సల్లలిత ప్రబంధ పటు
చాతురివాక్య జకీ విలాసముల్
మెల్లవగాంచి సద్రసికు
లే మదిమెత్తురు మూర్ఖులెంత రు
త్పుల్ల సరోజ సౌరభము
తుమ్మెద గాంచును గాని నేడ్కసం
దిల్లగ బూదిముట్ల పుర
తిమ్మధరేంద్రుని రంగభూవరా!

నల్లేగౌనిమీద పద్యములు

సీ. నీ నామ మహిమంబు నిఖిల విద్వత్కవి
గాయకాభీష్ట ప్రదాయకంబు
నీవాగ్విలాసంబు నిఖిలధరాచక్ర
రాజాధిరాజ హృద్రంజనంబు
నీకీర్తి విభవంబు విజ సుహృద్బాంధవ
పరపుత్ర పౌత్రాది వర్ధనంబు
నీ విలాస ప్రౌఢి సిరజాక్షీలోక
భావానురాగ సంభావితంబు

(మిగతా 1 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

గీ. అహహ! నీసాటి భూపాలు రవని గలరె
సారగంభీర నీహారశైలధీర
భావజాకార! తిమ్మేంద్రు దుపరకుమార!
భాగ్యదేవేంద్ర! నల్ల భూపాల చంద్ర!

ఉ. పంకజ బాణరూప నిను
ప్రస్తుతి జేసిన అర్థికోటికిన్
కంకణ భోగభాగ్య నాయు
కాంక్షిత వస్తువులెల్ల గల్గనా
మంకుగ రావలోఢులను
వాలికి వేడితె యేమిగల్గరా
కొంకక బూదిముట్లపురి
కోవిదశేఖర నల్ల భూవరా!

"విక్రమ"
హెవీడ్యూటి హాక్సా మెషిన్
బెల్ట్ డ్రైవుకుగాని, మోటారుతో గాని కావలసినదో కొటేషన్ పంపు, ప్రీతో సప్లయి చేయబడును.



తయారుచేసినవారు:
ది విక్రమ
ఇంజనీరింగ్ కంపెనీ
మెకానికల్ & స్ట్రక్చరల్
ఇంజనీరు
13, ఫస్ట్ మెయిన్ రోడ్, గాంధినగర్,
పి. బి. నం. 909, అడయార్,
మద్రాసు - 20.

విద్యార్థులు
U.K, U.S.A,
ఇతర దేశములకు
ప్రయాణపు ఏర్పాట్లకు
ప్రపంచమంతటా అసోషియేట్ ఆఫీసులు కలిగిన
ట్రేడ్-వింగ్స్ ను
సంప్రతించండి.
Tradewings
(PRIVATE) LTD.
616, Abid Road Hyderabad,
Phone: 5646. Cable: TRAVEL

అజీర్తి పోగొట్టడానికి
అంకింపబడింది.
HEWLETT'S
MIXTURE
ప్రపంచమంతటా డాక్టర్లుచే శిఫారసుచేయబడి వైద్యశాస్త్రరీత్యా నమ్మదగి పేరొందిన ఔషధం

Sole Proprietors.
C. J. HEWLETT & SON
(INDIA) PRIVATE LTD.,
MADRAS-3.

Rs 750 PER MONTH
139 జపాన్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వున్నవి. కేవలం రు. 300 మొదలు రు. 400 పెట్టుబడి పెట్టి నెలకు రు. 750 గాని అంతకు మించిగాని సంపాదించండి.
వెల రు. 5/50. వివరాలకు:
NEO-LITE PUBLISHER
Dalhousie-(Pb)

శ్రీ కాఫ్
మంచి రుచికలది.
అన్నివిధముల దగ్గులకు వెంటనే శమనమిచ్చును.
శ్రీపత్ కెమికల్స్ అండ్ డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-30.

బొల్లి
మేహమచ్చలు
వగైరా చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు)
పసలపూడి (వయా) రాజమండ్రి పూ. గో. జిల్లా.



తారాబలం-చంద్రబలం

1957 జూన్ 9 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 15 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

మేషంలో కేతువు, వృషభంలో బుధుడు, సూర్యుడు 14 వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు వృషభంలో, తరువాత మిథునంలో, మిథునంలో శుక్రుడు, కుజుడు 10 వ తేదీ రాత్రి 10—30 గంటలవరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో, సింహంలో గురువు, తులలో రాహువు, వృశ్చికంలో శని, చంద్రుడు తుల, వృశ్చిక, ధనుర్మకరాలలో.

బంగారు ధర 12, 13 తేదీలలో లోగడ కన్నా కొంత మందీగా ఉంటుంది.

వేరుశనగ పప్పు, నూనె ధరలు 10, 11, 12 తేదీలలో ఉన్న ధరకన్నా 13, 14, 15 తేదీలలో ధర తగ్గి వుంటుంది.

మేషం: [అశ్విని, భరణి కృత్తిక 1 వ పా.]

వ్యవహార సందర్భాలలో ఈ వారం జయప్రదంగా ఉంటుంది. మిమ్ములను 'వంచిందుదాము' అని అనుకొన్న మీ విరోధులే పరాభవం పొందుతారు. ఈ వారం మీరు ఆరోగ్యం విషయంలో ఎక్కువ జాగ్రత్తగా వుండవలసిన అవసరం ఉన్నది. ఏ విధంగా, ఏ మాత్రం అశ్రద్ధ చేసినా పెద్ద బాధలకు గురి కావలసి వస్తుంది. ఇతరులకు యిచ్చి వున్న డబ్బు చేతిలోకి రావటానికి కొంత చిక్కు కనబడుతుంది. శుభ కార్యాలు పూర్తి అవుతవి. సంతోష వాతావరణం (ఆరోగ్యం తప్ప) నిండి ఉంటుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తిమీద, వాహనాలమీద, విలువ గల యంత్రాల మీద డబ్బు వ్యయపరుస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. 10, 11 తేదీలలో దండగ చాకిరీ, అనారోగ్యం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం చాలా యోగదాయకమైన కాలం. చేత పట్టిన ప్రతి ప్రయత్నం, కొద్ది ఆలస్యంతో విజయవంతంగా పూర్తి అవుతుంది. మాట పలుకుబడి గాని, డబ్బుకు గాని ఈ వారం ఏ విధమైన లోటు వుండదు. పెద్ద వ్యవహారాలు జరిపితేనే గాని పరిష్కారానికి రావు అని అనిపించిన కొన్ని చిక్కులు బహు తేలికగా పరిష్కారం అవుతవి. వీటి మూలకంగా డబ్బు, స్థిరాస్తి మొదలయినవి చేతిలోకి వస్తవి. ఈ వారం ప్రారంభంలో అతి ఉష్ణతవల్ల కొద్ది అనారోగ్యం చేయగల సూచన లున్నవి. ఈ వారంలో ఆప్త బంధువుల కష్ట పరిస్థితులలో తల దూర్చి సహాయం చేస్తారు. ఉద్యోగ, వృత్తులలో గత వారంకన్నా ఈ వారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. 14, 15 తేదీలలో ప్రయాణాలు, పుణ్యకార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

శుభ యోగ కాలం కాదు అని అనటానికి వీలు లేదు గాని, సుఖమూ, కాంతీ లేని రోజులు అని మాత్రం కనబడుతుంది. లోకంలో గౌరవం, మర్యాద పెరుగుతవి. సుఖంగా కాలం గడపటానికి అవసరమైన అన్ని పరిస్థితులు ఏర్పడుతవి. అన్ని హంగులూ అమరుతవి. అంతేగాకుండా మీరు ఎంతో ఉదార బుద్ధితో యితరులకు సహాయం చేయటానికి నడుం కట్టుకొని కూర్చుంటారు. ఈ పరిస్థితులలో అనారోగ్యం, కుటుంబంలోని చికాకులు వికృత రూపం పొంది, సుఖాన్ని, శాంతిని దూరంగా తరిమివేస్తవి. స్థిరాస్తి సంబంధంలో వ్యవహారాలు తలయెత్తేటట్లు కనబడవచ్చు. కాని, మీరు కొంత నిబ్బరం చూపితే అన్ని చిక్కులూ నాటంతట అవే అణిగిపోతవి. వృత్తిలో ఆదాయం కొద్దిగా పెరుగుతుంది. 13, 14 తేదీలలో శుభ కార్యాలు, ప్రయాణాలు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

చెట్టు యిచ్చే నీడవల్ల చెట్టుకు ఉపకారం లేదు. కాని, ఆ నీడ బాటసారులకు ఉపకారం చేస్తుంది. అట్లాగే, మీరు సర్వ సమృద్ధి కోసం దేహంతోను, మనస్సుతోను, బహు తాపత్రయ పడతారు. ఆ సమృద్ధివల్ల పొందదగిన సౌఖ్యానుభవాన్ని మీ చుట్టూ వున్నవారు అనుభవిస్తారు. మీరు దైవం మీద సర్వభారం ఉంచి మనస్సుకు శాంతిని కల్పించటానికి ప్రయత్నించటం అవసరం. దైవానుగ్రహం వల్ల కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. పుణ్యక్షేత్ర ప్రయాణాలు చేస్తారు. మీ వ్యవహార ప్రజ్ఞాబలంవల్ల లోకులకు ఉపకారం జరుగుతుంది. స్థిరాస్తి, సుఖోపకరణాలు సమకూర్చుకొంటారు. ఉద్యోగ, వృత్తులలో చికాకు ఎక్కువ. శుభకార్యం నెరవేరుతుంది. 10, 11 తేదీలలో పిల్లల అనారోగ్యం, భోజన అసౌఖ్యం.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం కొంత అశాంతికరమైన వారంగా కనబడుతుంది. ఒడుదుడుకులు లేకుండా నడుస్తూ ఉన్న జీవితపు నడకలో అకస్మాత్తుగా ఒక కల్లోలం రేగుతుంది. ఈ సందర్భంలో మీరు కలవరపడకుండా కొంత నిబ్బరంతో ఉంటే ఈ కల్లోల పరిస్థితి కొద్దిలోనే మారిపోతుంది. మీరు వృత్తికి, ఉద్యోగానికి, గౌరవానికి చిక్కు రాకుండా చూచుకొనవలసిన కాలం. సమానంగా, లాభకరంగా ఉండే అవకాశాలు నాలుగైదు కనబడుతవి. వాటిలో దేనిని గ్రహించటం అన్నదే సమస్య అవుతుంది. పిల్లల శుభకార్య సందర్భాలలో కూడా ఇటువంటి చిక్కే ఏర్పడుతుంది. కోర్టులో గెలుపు కలుగుతుంది. 9, 10 తేదీలలో పుణ్య ప్రయాణాలు, పెద్ద ఖర్చులు, గాయాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

డబ్బు, ఆస్తి సంబంధమైన సమస్యలు రకరకాలుగా బాధిస్తవి. స్థిరాస్తిని ఒకచోట వున్న దానిని అమ్మటం, యింకొక చోట కొనటం, విలువగల వస్తు వాహనాలను కొనటం, అమ్మటం యిటువంటి సందర్భాలలో ఈ వారం ఇతరుల సలహాలను గ్రుడ్డిగా అనుసరించకుండా మీ వివేకంతో ఒక నిర్ణయం చేసుకొంటే చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ కారణంగా బంధువులలో, స్నేహితులలో కొందరితో విరోధాలు కూడా రావచ్చు. దేవుని దయవల్ల మీరు మానసికంగా చికాకులు పడవచ్చు గాని, నష్టాలు పొందరు. ఈ వారం మొదటి సగంలో శుభ, సంతోషకార్యాలు నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ ఆదాయాలు పెరుగుతూ మార్పులు కనబడుతవి. 11, 12 తేదీలలో అనారోగ్యం, అల్పులతో తగాదాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

గడచిపోయిన ఏడెనిమిది వారాలలో ఉంటూ వచ్చిన అశాంతి ఈ వారం నుంచి తగ్గిరాగల సూచనలు కనబడుతున్నవి. కుటుంబంలోని వారి ఆరోగ్య క్షేమాల విషయమై యెక్కువ జాగ్రత్తచూపటం అవసరం. ఈ సంబంధంలో దూరపు ప్రయాణాలు చేయవలసిన అవసరం రావచ్చు. స్థిరాస్తి సంబంధంలో కొద్దిగా చికాకు ఏర్పడి, కొంత డబ్బు దుబారాగా ఖర్చు అయినా, పాత చిక్కులు శాశ్వతంగా పరిష్కారం అవుతవి. ఈ వారం కూడా కుటుంబంలో పెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చు అవుతుంది. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా ఉంటుంది. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమఎక్కువ, ఆదాయం తక్కువ. గౌరవం చెడకుండా చూచుకొనండి. 9, 10 తేదీలలో అసౌఖ్యం, చోరభయం, పుణ్యకార్యాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

అసౌఖ్యం యెక్కువ. అయినా, అన్నివిధాల ప్రోత్సాహకరమైన కాలం. పది మందిలో గౌరవం పెరుగుతుంది. అతి ముఖ్యమైన దూర ప్రయాణాలు చేస్తారు. ఉన్నత పదవులలో ఉండే వారు గౌరవించి అవసర సహాయం చేస్తారు. పిల్లల శుభ, సంతోష కార్యాలు—కొంత శ్రమపడి నెరవేర్చవలసి వచ్చినా—పర్యవసానంలో చాలా తృప్తికరంగా నెరవేరుతవి. కుటుంబానికి స్థిరమైన ఆదాయాన్ని యిచ్చే వసతులను ఏర్పాటు చేయగలుగుతారు. జాయింటు వ్యాపారాలు పెట్టటానికి యిది అనుకూల కాలం. ఈ సంబంధంలో సమర్థులు, యోగ్యులు అయిన వ్యక్తులు మీతో చేరుతారు. విలాస,వినోద సందర్భాలలో హుషారుగా ఉండి, ఖర్చులు తగ్గించుకొనటం మంచిది. 14, 15 తేదీలలో డబ్బు చిక్కులు. అసౌఖ్యం,ప్రయాణాలలో నష్టం.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రశాంతతకు ఎప్పటి కప్పుడు ఏదో ఒక విధంగా భంగం వస్తూ వుంటుంది. మీ యింట బంధుమిత్రుల రాకపోకల తాకిడి యెక్కువగా ఉంటుంది. ఈ సంబంధంలో మీ అంచనాకు, తాహతుకు మించి డబ్బు ఖర్చు అవుతుంది. అయినా, ఈ సంబంధమైన సుఖాన్నిగాని, ఆనందాన్ని గాని మీరు అనుభవించటం అరుదు. త్రిప్పట, వ్యవహారపు ఆవేదనలు, అనారోగ్యపు ఉపద్రవాలు చెలరేగి, మీకు విఘ్నాలు కలిగిస్తవి. మీ మనస్సులో నిరుత్సాహాన్నీ, విరక్తినీ రేపుతవి. ఈ సమయంలో మీరు దైవంమీది విశ్వాసంతో కొంత ధైర్యంగావుంటే మీ స్థితిగతులకు భంగం రాదు. శుభకార్య సంబంధంలో వివాదాలు రాకుండా చూచుకొనండి. వృత్తిలో అనుకూలత కనబడుతుంది. 11,12 తేదీలలో పుణ్యకార్యాలు, అసౌఖ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఇది ఒక విధంగా పరీక్షా కాలం. ముఖ్యంగా డబ్బు విషయంలో గత వారంలో కనబడిన అనుకూలతకు ఈ వారం ప్రతికూలత కొంత కనబడుతుంది. అయినా, మీరు కంగారు పడవద్దు. ఈ ప్రతికూలత, చాలా తాత్కాలికమైనదే. అయితే, మనోవేదన యెక్కువ. మీరు ఆప్తుల తృప్తికోసం ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత శ్రమపడినా, అందరూ అలక్ష్యంగాను ఆక్షేపణ గాను చూస్తారు. స్వజనం అంటే ఒక విధమైన విరక్తి ఏర్పడుతుంది. అసౌఖ్య కరమైన ప్రయాణాలు చేస్తారు. వృత్తి,ఉద్యోగాలలో మంచి మార్పులు వచ్చేటట్లు కనబడుతవి కాని, ఆ మార్పులు కనపడినంత తొందరగా రావు. పిల్లల యోగ, క్షేమారోగ్యాల విషయంలో బాగా హెచ్చరిక కలిగి వుండండి. 12, 13, 14 తేదీలలో ప్రయాణాలు, శుభ, పుణ్యకార్యాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా. శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మనస్సులోని ఆలోచనలు ఫలించటంకోసం ఇంకా రెండు మూడు వారాలు వేచి ఉండటం అవసరం. అనవసరమైన సందేహాలను కల్పించుకొని అశాంతి పొందవలదు. ఇదిఅసౌఖ్యవంతమైన కాలం కాని, అవయోగ కాలం కాదు. అందువల్ల మీరు మీ భవిష్యత్తును గురించి కూడా బేజారు కాకుండా ధైర్యంగా వుండండి. ఈ వారం రెండవ భాగంలో ప్రయాణాలకోసం, పుణ్యకార్యాలకోసం అంతులేకుండా డబ్బు ఖర్చు అవుతుంది. ఆరోగ్యంలో కూడా చికాకులు ఏర్పడుతవి. చేతిలోకి రావలసి వున్న పెద్ద మొత్తపు డబ్బు తొందరగా చేతికిరాదు. కోర్టు వ్యవహారాలలో నష్టబత ఏర్పడుతుంది. 9, 10 తేదీలలోశుభకార్యాలు, వస్త్రవాహనాల కోసం పెద్ద ఖర్చులు.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

గడచిపోయిన నాలుగైదు వారాలలో ఎంత ప్రయత్నించినా కలిసిరాని కొన్ని పెద్ద ప్రయత్నాలు ఈ వారం కూడివచ్చే సూచనలు కనబడుతున్నవి. అందువల్ల మీరు మనస్సును స్థిమితంగా ఉంచుకొని ముందు కార్యక్రమాలను నిర్ణయించుకొనండి. స్నేహితులుగా ఉండేవారితో విరోధాలు రావటానికి అవకాశాలు మీ ద్వారానే యేర్పడేటట్లు కనబడుతున్నది. ఈ వారం చివర రోజులలో మీరు మీ ఆరోగ్యాన్ని గురించి ఎక్కువ శ్రద్ధ కలిగి మెలగటం అవసరం. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో కూడా ఈ వారం ప్రత్యేక జాగ్రత్త తీసుకొనవలసి వస్తుంది. శుభ కార్యాల నిమిత్తంలో దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో కొత్త పేచీలు తలయెత్తుతవి. డబ్బు చిక్కు కొంతవరకు తగ్గుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమ యెక్కువ. ఫలితం అంత తృప్తికరంగా ఉండదు. 12, 13 14 తేదీలలో డబ్బు రాబడి, శరీర అసౌఖ్యం, ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు-14.

పారిస్, జూన్ 6—పాలస్తీనా ఆరబ్ శరణార్థి బాలబాలికలకు ప్రపంచ విజ్ఞానసమితి ఆధ్వర్యాన జోర్డాన్‌లో ఏర్పాటు చెయ్యబడిన పాఠశాలలు ద్రవ్యాభావం కారణంగా మూసివేయవలసి రావచ్చునని ఆ సంస్థ డైరెక్టర్-జనరల్ డాక్టర్ లూథర్ హెచ్. ఇవాన్స్ నేడు కార్యవర్గ సమావేశంలో అన్నాడు.

ఆస్ట్రేలియా కార్మిక మంత్రి హెరాల్డ్ ఎడర్డ్ 40 అంతర్జాతీయ కార్మిక మహాసభ అధ్యక్షుడుగా ఎన్నిక అయినట్లు జెనివా వార్త.



గిద్దలూరు సమాజ వికాసాభివృద్ధి కేంద్రం సహాయంతో కంచిపల్లిగ్రామంలో నూతనంగా నిర్మించబడిన పాఠశాలా భవనానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పిడతల రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు సభలో మంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రసంగిస్తున్నారు

మార్కెటింగ్ సొసైటీల ద్వారా రైతులు పొందుతున్న లాభాలు

—ఆంధ్రలో కొత్త పథకం ఫలితాలు

గత 50 సంవత్సరాలుగా భారతదేశంలో సహకారోద్యమం నాటికి మూడు వంతులకన్నా ప్రజలకు తోడ్పడలేక పోయిందని, రిజర్వు బ్యాంకువారిచే నియోగింపబడిన గ్రామార్థిక పరిశీలన కమిటీవారు, తాము తయారు చేసిన నివేదికలో ప్రకటించారు. ప్రభుత్వ సహాయం కూడా ఇంతింత మాత్రంగానే వున్నదని కూడా ఆ నివేదిక ఉదహరిస్తూ, దేశార్థిక విధానం, ముఖ్యంగా, గ్రామార్థిక విధానం అధిక సంఖ్యాకులైన గ్రామీణ ప్రజానీకానికి, ప్రధాన పరిశ్రమ అయిన వ్యవసాయానికి ప్రయోజనకారిగా వుండాలంటే సహకారోద్యమ విధానం పూర్తిగా మారవలసి వుంటుందని కొన్ని సూచనలను చేశారు. కమిటీవారు అందజేసిన నివేదికను 1955 ఏప్రిల్‌లో ఢిల్లీలో సమావేశమైన రాష్ట్ర మంత్రుల సభవారు ఆమోదించారు.

గ్రామార్థిక పరిశీలక కమిటీవారి సూచనలు స్థూలంగా యివి:

(1) సహకార పరపతి, మార్కెటింగ్ ప్రాసెసింగ్, నిలవ వసతులు ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహింప బడేటట్లు పునర్నిర్మాణం కావాలి.

(2) దీనికి ప్రతి పదికగా విశాల సహకార సంఘాల నిర్మాణం జరగాలి.

(3) ఇప్పుడు చిన్న చిన్నవిగాను, నిరసంగాను వున్న గ్రామ ప్రాథమిక సంఘాలను కలిపి పరిమిత పూచీపై పరపతి సంఘాలుగా ఏర్పాటు చెయ్యాలి. ఐతే, సౌష్టవంగా పనిచేస్తున్న ఇప్పటి ప్రాథమిక గ్రామ పరపతి సంఘాలను విశాల సహకార సంఘాలుగానే మార్చాలనే నిర్బంధంఏమీ లేదు.

సభ్యత్వంలో నేమి, మూల ధనం విషయంలో నేమి, వ్యాపార బాహుళ్యాన్నిబట్టి యేమి, సాంకేతిక పాటవంలో నేమి యిప్పటి సంఘాలలో చాలవరకు, యే మాత్రమూ తృప్తికరంగా లేవు. ఇప్పటి గ్రామ ప్రాథమిక సహకార సంఘం సభ్యత్వం సాధారణంగా 50 కి మించలేదు, వీటిలో మళ్లీ సంఘంమీద గౌరవాభిమానాలు గల వారి సంఖ్య బాగా తక్కువ. దామాషాయాని సంఘం వాటా ధనం రు. 1,000 లకు మించలేదు. రు. 50 లకు మించియే సభ్యునికి అప్పు మంజూరు లేదు. అప్పులు పొందే సభ్యులు కూడా భూ ఖామందులు, సంపన్న కుటుంబీకులే.

అందుచేత పునర్నిర్మాణానికి తలపెట్టబడిన మొదటి సోపానం సంఘ స్వరూపంలో మార్పు పైన చెప్పిన విధంగా యేర్పాటయ్యే విశాల సహకార సంఘాల వ్యాపార విస్తీర్ణం, 5 మొదలు 10 గ్రామాల వరకు వర్తిస్తుంది. తద్వారా ఈ గ్రామాల్లో వుండే ప్రతి కుటుంబానికి ఈ సంఘంలో ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇట్టి సంఘం వాటా ధనం రు. 20,000 లు వుంటుంది. ప్రతి సభ్యునికి కనీసం రు. 100లైనా అప్పు దొరికే విధంగా సంఘ బుణాధికారం పెరుగుతుంది. పేద రైతులకు కౌలుదార్లకు కూడా సహకార పరపతి సహాయం అందుబాటులో వుండేందుకు బుణం పొందే అర్హతలో మార్పు చెయ్యబడింది. అప్పు కోరే సభ్యుడు భూస్వామి కానక్కర లేదు. పండే పంట మొత్తాన్ని బట్టి, వచ్చే ఆదాయాన్నిబట్టి, అవసరాన్నిబట్టి, సభ్యుని నిజాయితీని బట్టి బుణార్హత నిర్ణయింపబడుతుంది. ఇటువంటి సంఘాలు 1960—61 సంవత్సరాంతానికి 10,000 నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించారు.

ఈ పునర్నిర్మాణ పథకంలో రెండవ మెట్టు ప్రతి వ్యాపార కేంద్రంలోను మార్కెటింగ్ సంఘాల స్థాపన, పంట పండించినంతమాత్రాన సరిపోదు. ఆ పంట ఉత్పత్తిదారునకు లాభసాటిగా అమ్ముడుపోయినప్పుడే ఉత్పత్తికి చేసిన సహాయం రాణిస్తుంది. అందుచేత, ప్రతి మార్కెటింగ్ లేదా వ్యాపార కేంద్రంలో ఒక్కొక్క గోడౌనును స్వంతంగా గాని, అద్దెకు గాని సంపాదించి ఆ గోడౌనులో సభ్యుని తాలూకు పంటను నిలువచేసి, ధర లాభసాటిగా వున్నప్పుడు అమ్మిపెట్టడానికి ఈ మార్కెటింగ్ సంఘం కృషి చేస్తుంది. వ్యాపారంలో రైతుకు తన పంట లాభసాటి విక్రయానికి పెక్కు సాధనాలున్నప్పుడే అతని శ్రమకు ఫలితం దక్కుతుంది. ఎక్కడెక్కడ ధరలు యే విధంగా వున్నది, ఎక్కడ అమ్మితే లాభించేది కనగొని అక్కడికి సరుకును యెలా రవాణా చేసునేది తెలిసి వుండాలి. అంతేకాక, పండిన పంటను వెనువెంటనే అమ్మజూపితే అంతగా లాభించకపోవచ్చును. కాబట్టి, ధర లాభసాటిగా వుండేవరకు పంటను నిలవచేసుకోవడం ఉత్తమం. పండిన పంటను పండినట్టుగానే అమ్మే దానికన్నా దాని స్వభావాన్ని పారిశ్రామికంగా మార్చి వాడకానికి తయారుచేస్తే (ప్రాసెసింగ్) యింతకన్నా లాభించవచ్చు. ధాన్యం బియ్యంగాను, ప్రత్తిని నూలుగాను, నూనెగింజలను నూనెగాను, చెరకును బెల్లంలేదా పంచదారగాను మార్చి విక్రయిస్తే రైతుకు అధికతర లాభం రావడానికి అవకాశం ఎక్కువుంది. అనగా, పండించేవారికి వస్తు ఉపయోగానికి సంబంధించిన దేశ, కాల, ప్రాంతీయ పరిచయ జ్ఞానం పూర్తిగా వుండాలి. కాబట్టే సహకారాభివృద్ధి పునర్నిర్మాణప్రణాళికలో మార్కెటింగ్ సంఘాలు, ప్రాసెసింగ్‌కు అవకాశాలు కల్పించాలి.

మూడవ మెట్టు సహకార సంస్థల వాటా ధనంలోను, పరిపాలనా విధానంలోను ప్రభుత్వానికి భాగస్వామ్యం. ముందు ముందు సహకార సంఘాలూ, ప్రభుత్వమూ తమ తమ నిధులను యేకం చేసుకుని భాగస్వామ్యంతో నడవవలసి వున్నాయి. సహకార సంఘాలు ఆర్థిక జవసత్వాలను ప్రభుత్వంనుండి పొందుతూ వుండడానికి సంస్థల నిర్వహణలో తక్కువ ఆదాయాలు కలవారి భద్రతకు పూచీ వహించడానికి ప్రభుత్వం భాగస్వామికి అంగీకరించింది.

ఐతే, పైనుండి యెంత సహాయం అందినా ప్రజలలో ఉత్సాహం, జిజ్ఞాస వుండకపోతే, ఈ చేసిన పనంతా వృథా అయిపోతుంది. పేకముక్కలతో మేడ కట్టినట్లే వుంటుంది. ధనం యివ్వవచ్చు. సంఘాల రిజిస్ట్రేషన్‌కు వసతులు కల్పించవచ్చు. నిర్వహణకు సుశిక్షితులైన సిబ్బంది కూడా సమకూర్చవచ్చు. ఎంత చేసినా ప్రజలలో ఆ కాంక్ష రగుల్కొనక పోతే యిదంతా నిష్ఫలం. ముందు ముందు నిర్మాణంలో నేమి, పురోగమనంలో నేమి క్రొత్త తెన్నులను పట్టవలసిన అవసరం యెంతేనా వుంది. పాత ఫక్కీలో నడిచి లాభం లేదు. సభ్యుడు తీసుకువెళ్లిన అప్పు సాగుబడికే వినియోగిస్తున్నాడని కాని, పండిన పంటను మార్కెటింగ్ సంఘం ద్వారా తప్పకుండా అమ్ముతాడని కాని ఊహాగానం చేసి లాభం లేదు. అక్షరాల అలాచేసినప్పుడే ఈ పునర్నిర్మాణం ప్రయోజనకరం అవుతుంది. సభ్యునిలో బాధ్యతలను, విశ్వాసాన్ని మాటలతోను, పాటలతోను సాధించడం కష్టం. ఈ కష్ట సాధ్యమైన పరివర్తనాన్ని ప్రజానీకంలో యే నాడు తేగలుగుతామో ఆ నాడు ఈ కృషి సత్ఫలితాల నిస్తుంది. భారత సహకారం ప్రపంచ సహకారానికి ఆదర్శప్రాయ మౌతుంది.

ఈ సంఘటిత సహకారాభివృద్ధి విధానం మన ఆంధ్ర ప్రాంతంలో మూడు జిల్లాలలో ప్రయోగించ బడుతోంది. దీనికి సంఘటిత గ్రామార్థిక ప్రయోగ పథకం అని పేరు. ఇది విశాఖ జిల్లా అనకాపల్లి, యలమంచిలి తాలూకాలలోను, పశ్చిమ గోదావరి, జిల్లాల్లో దేవల్లి గూడెం ఏలూరు తాలూకాలలోను, కర్నూలు జిల్లా ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాలలోను ప్రయోగంలో వుంది. ఈ ప్రాంతాలన్నీ కమ్యూనిటీ డెవలప్‌మెంటు, జాతీయ విస్తరణ బ్లాకుల క్రింద నున్నవే. ఇంతవరకు రాష్ట్రంలో 732 గ్రామాలను యేరి వాటికి వర్తించేటట్లు 88 విశాల సహకార సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఈ సంఘాలకు వాటా ధనంగా పెట్టుబడి పెట్టడానికి రిజర్వు బ్యాంకు వారు రు. 10.67 లక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పుగా యిచ్చారు. ఈ మొత్తంలో నుండి రు. 6.35 లక్షలు 69 సంఘాలకు వాటా ధనంగా పెట్టుబడి పెట్టబడింది. ఈ సంఘాలన్నింటికి సహకార శిక్షణ పొందిన వారే మేనేజర్లుగా నియోగించబడ్డారు. మిగతా 72 సంఘాలకు సెంట్రల్ బ్యాంకుల సూపర్వైజర్లు మేనేజర్లుగా వున్నారు. గత అక్టోబర్ నెలాఖరుకు ఈ 88 సంఘాల సభ్యత్వం 33,444 నుండి 63,122 కు, వాటాధనం రు. 5.83 లక్షల నుండి రు. 15.02 లక్షలకు పెరిగింది. వ్యవసాయానికి కావలసిన స్వల్పకాలిక, మధ్యకాలిక, పరపతి అవసరాల గరిష్ఠ ప్రమాణాలను యే సంఘానికా సంఘానికే నిర్ణయించారు. దీని ఆంతర్యం 100 కి 10 మొదలు 25 వంతుల వరకు పరపతి అవసరాలను తీర్చగలగడమే. విశాఖ జిల్లాకు అక్టోబర్ నెలాఖరుకు నిర్ణయింప బడిన రు.34 లక్షల గరిష్ఠ ప్రమాణంలోను యిప్పటికి రు. 10.24 లక్షలు దాటింది. పశ్చిమ గోదావరి కర్నూలు జిల్లాలు మూడింట రెండు వంతులు, ఒక వంతు అందుకున్నాయి. పరపతిని ప్రయోజన కరంగా మార్కెటింగ్‌తో సంఘటిత పరచడానికే విశాల సహకార సంఘాలు సహసంబంధంగల మార్కెటింగు సంఘంలో సభ్యులుగా చేర్చుకోబడ్డాయి. మూడు పైలెట్ ప్రాంతాలలోను మొత్తం, మార్కెటింగ్ సంఘాలు నెలకొల్పబడినవి. విశాల సహకార సంఘాల సభ్యులు తమ మిగులు ధాన్యాన్ని ఆయా మార్కెటింగ్ సంఘాల ద్వారానే అమ్ముకోవాలనే షరతు అప్పు పత్రాలలో ఉదహరించబడింది. ఇందు నిమిత్తం వర్తమాన సంవత్సరంలో 27 సహాయక గోడౌనులను ఒక్కొక్కటి రు. 30 వేల వ్యయంతో నిర్మింప దలచారు. అసలు మొదట్లో ఒక్కొక్కటి రు. 1.20 లక్షల కిమ్మత్తుతో 6 పెద్ద గోడౌనులను, 31 సహాయక గోడౌనులను కట్ట దలచారు. కాని, అది సాధ్యపడలేదు. ధనాభావం వల్ల పెద్దసైజు గోడౌనుల నిర్మాణం వచ్చే సంవత్సరానికి వాయిదా వెయ్యబడింది. సుమారు 20 సంఘాల కప్పుడే స్థల నిర్ణయం కూడా అయింది.

ప్రాసెసింగ్ కార్యక్రమాల విషయాలలో ఇదివరలో ఒక నూలు మిల్లు, రెండు పత్తి యంత్రాలు, ఒక వేరుశనగ గుల్ల వలిచే యంత్రం నెలకొల్పడానికి సంకల్పించబడింది. కాని, దరిమిలాను ఒక్క యంత్రాన్ని మాత్రమే ఈ సంవత్సరానికి నెలకొల్పడానికి నిర్ణయింపబడింది.

పరస్పరంగా చూసుకుంటే విశాల సహకార సంఘాల నిర్మాణం, పురోగమనం ఆశాజనకంగానే వున్నాయి. కాని, ఈ పునర్నిర్మాణ సంఘటిత ప్రణాళికలో ప్రత్యేక విశేషం పరపతి మార్కెటింగ్ వ్యాపారాల మధ్య నెలకొల్ప వలసిన సంబంధం. ఆది సాధించడమంటే వ్యాపారంలో అభివృద్ధి మాత్రమే కాదు; ఉద్యమం జయప్రదం కావడమే కాదు మానవ స్వభావంలోనే పరివర్తన సాధించడమన్నమాట. సంఘం అంటే భక్తి విశ్వాసాలు కలిగించి, బాధ్యతలను అలవర్చడం సామాన్యకృషి కాదు. సభ్యుడు సంఘంలో అప్పు చేయడంలో, ఆ అప్పును సద్వినియోగంచేయడంలో, అనగా, వ్యవసాయానికి మాత్రమే వినియోగించడంలో, ఆ విధంగా వినియోగించి పండించిన పంటను మార్కెటింగు సంఘం ద్వారా విక్రయించడంలో, విశ్వాసం, అభిమానం, బాధ్యత,పట్టుదల చూపించ గలిగాడంటే ఆ నాడు సంఘటిత ప్రణాళిక విజయవంతమైనదని మనం భావించాలి, గర్వించాలి, ప్రభుత్వాన్ని అభినందించాలి. ఆ ఛాయలు యింతవరకు యేమైనా కానవస్తున్నాయా అంటె చెప్పడం కష్టం. విశాల సంఘాల వ్యాపారం పెరగవచ్చు. మార్కెటింగు సంఘాల వ్యాపారమూ పెరగవచ్చు. కాని, సంఘటిత వ్యాపారం యెంతవరకు వృద్ధి పొందిన దన్నదే ప్రశ్న. విశాల సహకార సంఘంలో యెందరు సభ్యులు, తాము తీసుకున్న అప్పుతో యెంత ధాన్యం పండించి, యెంత ధాన్యాన్ని విక్రయ సంఘం ద్వారా అమ్మించారు? వారు ఈ సంఘటిత వ్యాపారంలో పొందిన లాభమెంత? మార్కెటింగు సంఘం, సభ్యులు విశాల సంఘంలో చేసిన అప్పులను తీర్చిందా? మార్కెటింగు సంఘానికి సభ్యుని పంట చేరవేతబాధ్యత సభ్యునిదా లేక మార్కెటింగు సంఘానిదా? ఈ విధంగా తమ పంటను మార్కెటింగు సంఘాల ద్వారా అమ్మి లాభం పొందిన రైతుల వ్యక్తిగత భూ వసతి యెంత? అన్న ప్రశ్నలకు సరియైన సమాధానం వస్తే ప్రయోగ పథకం జయప్రదమైనట్టుగా మనం భావించవచ్చు.

1956 మే 9 వ తేదీని విశాఖ జిల్లాలో నరసింగుబిల్లిలో సంఘటిత సహకారాభివృద్ధి ప్రయోగ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ గావించిన ఉపన్యాసంలో వారువ్యక్తపరచిన భావం సహకార వాదుల హృదయాలలోను, సహకార కార్యకర్తల హృదయాలలోను, ప్రభుత్వోద్యోగుల దృష్టిలోను మెలగదగినవిగా వున్నాయి.

సంఘటిత సహకారాభివృద్ధి ప్రణాళిక ప్రయోగ పథక ప్రాంతాలలో జయప్రదమైతే రాష్ట్రానికంతకు వర్తింపజెయ్యాలనే ఆశయాన్ని ఆచరణలో పెట్టాలనే కుతూహలంతో ప్రయోగ పథకం జయప్రదమైనదనే నిర్ణయానికి ప్రథమ ఆంధ్ర ప్రదేశ్ సహకార మహా సభ వచ్చి, రాష్ట్రమంతటా ప్రణాళిక నమలు పరచడంలో పూర్తి సహకారం యివ్వాలని తీర్మానించారు. కాని, ఈ సందర్భంలో ప్రయోగ పథకం పరిపూర్ణంగా జయప్రదం అయినదీ లేనిదీ, యింకా చెప్పడం కష్టం కాబట్టి, తొందరపడి రాష్ట్రానికంతకు వర్తింపజేసి ఆశాభంగం చెందడం మంచిది కాదనే భావం కూడా అక్కడక్కడ లేకపోలేదు. అచిర కాలంలో ప్రయోగ పథకాన్ని సభ్యులు జయప్రదం చేస్తారని ఆశించవచ్చు.

శ్రీ
ఓగిరాల
వెంకట సుబ్బారావు

గ్వాలియర్, జూన్ 5—ఈ నెల 8 వ తేదీన ఝాన్సీ రాణి వర్ధంతి చేయదలచిన మధ్యప్రదేశ్ ప్రతిపక్ష నాయకులు గ్వాలియర్‌లో ఝాన్సీ రాణి స్మారక చిహ్నంవద్ద ఆమె బ్రిటిష్ ప్రభుత్వంతో మైత్రితో వుండినదని వర్ణనచేస్తున్న ఒక శిలా ఫలకాన్ని తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

తోడు దొంగలు

(5 వ పేజీ తరువాయి)

ఎలాగూ నేనే వస్తున్నానుగదా అని ఇంక వ్రాయలేదు...." అన్నాడు.

"ఆ!....దానికేంలే?..." అని సూర్యం సుర్యాదగా ప్రవర్తించినట్టు కనిపించాలని అన్నాడు. కాని తీరా అనేశాక అలా అన్నందుకు నొచ్చుకున్నాడు.

"నువ్వు అభ్యంతర పెట్టవని, అలాగే అంటావని నాకు తెలుసునులే! అయినా గాని, మేం అడగటం ధర్మం చూడు..." అన్నాడు శర్మ.

అనుకున్నంతపనీ అవనే అయింది. సూర్యాదకోసం తను అన్న ఆ మాటని తన అంగీకారంగా జమకట్టి ముందుకు సాగిపోతున్నాడు శర్మ. ఇప్పుడు ఏంచెయ్యాలో తెలియలేదు సూర్యానికి.

"అభ్యంతరమని ఏమీలేదుగాని మరి నాలుగు రోజులు పోయాకయితే...." అని ఇంకా సూర్యం పూర్తిగా చెప్పకుండానే శర్మ అతని మాటకి అడ్డు వచ్చాడు.

"దానికేం లెద్దూ! ఎప్పుడూ ఏదో ఒకటి ఉంటూనే ఉంటుంది. కొంచెం వీలు చేసుకోవాలి! ఈసారికి నువ్వేమీ అనకు బావా!....ఇంటిదగ్గర అంతాసరోజినిచూడాలనుకుంటున్నారు.అమ్మాయి కూడా అక్కడ అందరినీ చూడాలనుకుంటున్నానని కబురు చేసింది...ఎంత? పదిరోజులు! మళ్ళా నేను తీసుకువచ్చి దిగపెట్టనూ?..." అన్నాడు శర్మ.

"ఏమిటీ? ఈవిడగారు కబురు కూడా చేసిందా ఏమిటి? నాకు తెలియనే తెలియదే?.."అన్నాడు సూర్యం ఆశ్చర్యంగా.

"మొన్న మా వూరు ఆవిడ ఒకరు ఇక్కడికి రాలేదూ? అప్పుడు మాటవరసకి అన్నాను.ఆవిడ చెప్పినట్టుంది...." అంది సరోజ అమాయకత్వం నటిస్తూ.

"వూహూ!...అదా సంగతి!......" అన్నాడు సూర్యం.

"బావా! నువ్వు 'వూ' అంటే ఇంకొక అరగంటలో బయలుదేరబోయే రైలుకి వెడతాం మరి!..." అన్నాడు శర్మ.

"అదేం ! అంత తొందర ! పాపం కోరి వస్తోందా? నువ్వు మీ చెల్లెలికి కాస్త వ్యవధి ఇయ్యి సామాను సర్దుకుందుకు..." అని సరోజకేసి చూశాడు సూర్యం.

"నాకేం వ్యవధు అక్కర్లేదు...నేను సిద్ధంగానే ఉన్నాను...." అంది సరోజ.

"అరే!...అహా!...ఆవిడచేత కబురుచేసే నాటికే పెట్టె, బేడా సర్దుకుని ఉన్నావా ?...అవున్లే ! పుట్టింటికి కాదూ మరి!.....పోనీలే గాని బావా!...నువ్వు రాక రాక వచ్చావు....రెండు రోజులుండి వెళ్ళకూడదూ?...." అని అడిగాడు సూర్యం.

"కాదులే బావా ! ఈమాటుకి వెళ్ళనీ!.... ఉండటానికేం? ఎప్పుడుపడితే అప్పుడే ఉండొచ్చు" అన్నాడు శర్మ.

"మాటలే కాని ఉండటంలేదు!..." అన్నాడు సూర్యం.

భోజనాలయినాయి.

"నువ్వు కూడా నాలుగురోజులు సెలవుపెట్టి తప్పకుండా రావాలి!..." అన్నాడు శర్మ.

"అలాగే! పిలువిబట్టి చూస్తాను" అన్నాడు సూర్యం.

"మరి ఇల్లు కాస్త జాగ్రత్త! మీకు అసలే ఏది ఏమయి పోయినా అక్కర్లేదు!...ఇంటినిండా ఇంకెడు సామానుంది!..." అని సూర్యాన్ని హెచ్చరించింది సరోజ.

"సరేలే! ఇక ఇవన్నీ నీకెందుకు? మనవయితే ఎక్కడికీ పోవు....మనవి కాకపోతే ఎంత అవుదామన్నా ఆగవు...." అన్నాడు చాలా నిర్లక్ష్యంగా సూర్యం.

"బాగుంది వరస!....వేదాంతంవల్లే వేస్తూంటే ఇల్లంతా గుల్లయిపోతుంది!.." భయపడుతూ అంది సరోజ.

"ఏమీ ఫరవాలేదు ! నువ్వు చీకూ చింతా లేకుండా వెళ్ళిరా! పాపం ఎంతో మనసుపడి ఏర్పాటు చేసుకున్నావు ఈ ప్రయాణం! అక్కడ కూడా ఇంటిరందే ఉంటే ఏంబాగుండదు?..." అని సలహా ఇచ్చాడు సూర్యం.

సూర్యం అన్న మాటల్లో నిజం ఉన్నా గానీ సరోజకి కోపంమాత్రం వచ్చింది. "నేనే ఏర్పాటు చేసుకోలేదు ! ఆవిడతో ఏదో మా వరసకి అన్నాను. ఆవిడ వెళ్ళి వాళ్ళతో చెప్పింది కాబోలు! నాకేం తెలుసు? అంత మీకు ఇష్టంలేకపోతే వెళ్ళనులెండి!" అంది బుంగమూతితో.

"అంతపనిమాత్రం చెయ్యకు! నీ అన్నయ్య నన్ను ఆడిపోసుకుంటాడు...ఇదుగో బావా! మీ చెల్లెల్ని నిక్షేపంలాగ తీసికెళ్ళు!..." అన్నాడు.

"అది సరేగాని నువ్వుకూడా రావాలి సుమా! నీ రాకకోసం ఎదురుచూస్తూంటాం" అన్నాడు శర్మ.

"దానికేంలే! వస్తుందువు మీ రిద్దరూ వెళ్ళండి! తోడుదొంగలు...." అన్నాడు సూర్యం నవ్వుతూ బండిలో కూచున్న శర్మని, సరోజని ఉద్దేశించి.

"అదుగో! ఆ అర్థం కేమరి!..." అని ... దిగబోయింది.

రేడియో

(జూన్ 10, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా.రి); 7-0 (తె. వా); 7-15 వి. అంకయ్య (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వీ); సాయంత్రం: 5-30 కె. రాజమణి (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? ప్రబోధ గేయం; ఆహార కొరతను తీర్చడం: సహకార సేద్యము—ప్రసంగం: వేణువాద్యం; గ్రామములు, ప్రణాళికలు: కుటీరపరిశ్రమలు — ప్రసంగం: ఎల్. శ్రీరామమూర్తి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — గోష్ఠిగానం: 7-30 ఆంధ్రలో హిందీ వ్యాప్తి—ప్రసంగం: వి. రామమూర్తి (హైదరాబాద్‌నుండి రిలే): 7-45 (స్వా. రి); 8-0 రాగరసము: మోహన; 8-30 కె. రాజమణి (గా); 9-0 (ఆం.వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (రి); 9-45 భక్త రామదాస్-హరికథ: ఘట్టి శేషాద్రి శాస్త్రి; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥

(మిగతా 3 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 కొగ్గూర్ కె. ఎస్. స్వామినాథన్: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 12-30 టి. ఎస్. కోకిలమ్; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 చిత్తూర్ సుబ్బులక్ష్మి; సాయంత్రం: 5-0 (రి); 5-30 (స్వా.రి); 6-15 ఎమ్. కణ్ణన్; 6-45 శారదా రాజభూషణం; 7-30 జంత్రసమ్మేళనం; 7-45 (రి); 8-0 శారదా, రాజభూషణం: 8-30 సి. వి. కృష్ణమూర్తి; 9-15 పొందిపాఠం; 9-30 పేర్మాదేవి ఎల్. సుబ్రహ్మణ్యశాస్త్రి (వీ), కోయంబత్తూర్ ఎన్. రామస్వామి (మృ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఆంధ్రలో హిందీవ్యాప్తి—ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 సప్తపది: సీరియల్ నాటిక—రచన: కొడవటిగంటి కుటుంబరావు; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 వి. అంకయ్య; 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎస్. జనార్దన్: సితార్; మధ్యాహ్నం: 12-30 (స్వా. రి); 1-0 (రి); 1-50 (తె. వా): సాయంత్రం: 5-30 జహూర్ ఆలీ, బృందం: కవ్వాలి: 5-45 కర్నాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 జహూర్ ఆలీ, బృందం: కవ్వాలి; 6-30 గ్రామసీమ-సాహిత్య పరిచయము: భాస్కరశతకము; గీతావళి: బి. రాధాకృష్ణ; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ప్రణాళిక ప్రగతి—ప్రసంగం; గీతావళి: బి. రాధాకృష్ణ; 7-30 ఆంధ్రలో హిందీవ్యాప్తి — ప్రసంగం: వి. రామమూర్తి; 7-45 వి. అంకయ్య (గా), ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి (వ.), ఎ. వెంకటేశ్వరరావు (మృ); 8-45 ఎస్. జనార్దన్: సితార్; 9-0 (ఆం.ఉ.వా); 9-30 జహూర్ఆలీ, బృందం; కవ్వాలి; 9-45 బాలకృష్ణారావ్ తుల్పే: 10-30 ప్రసార సమాప్తి.











మద్రాసు అండ్ ఆంధ్ర స్టేట్లకు ఏజంట్లు:
సీ యస్ సీ అండ్ కో,
55, ఆండర్సన్ వీధి, మద్రాసు-1. 5 బి, కింగ్స్వే, సికింద్రాబాద్.
మైసూర్ అండ్ కేరళ స్టేట్లకు ఏజంట్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు, ఎర్నాకులం.

రిసన్టా
ఆదర్శమైన కొత్త 'ఏంటికోల్డ్' ఔషధం
తుమ్ములు, ముక్కులు బిగతీసుకపోవుట, ముక్కువెంట చీమిడి కారుట, తల బరువు వగైరాలను పోగొట్టును. మామూలుగా తనపని చేసుకోడానికి వీలు కలిగించును.
PHYTOSYNTH LABORATORIES
Post Box No. 65, COCHIN-2.

చిన్నకథ



శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మే 30 వ తేదీని విశాఖపట్నంలోని ప్రేమసమాజాన్ని సందర్శించినప్పటి చిత్రం

తోడు దొంగలు ★

రచన శ్రీ మధిర భానుమూర్తి

"సరూ!.....సరూ!...." అంటూ పిలిచాడు సూర్యం—అప్పుడే ఇంట్లో అడుగు పెడుతూ. లోపల ఉన్న సరోజ ఆ కేక వినీ వినటంతోనే ఇవాళ సూర్యం చాలా హుషారుగా ఉన్నాడని గ్రహించి "ఏమండీ! పిలిచారా!" అంటూ ఎదురు వచ్చింది.

అప్పటికి సూర్యం హాల్లోకి వచ్చేసి, కోటు పెంకీకి తగిలిస్తున్నాడు. ఏదో కులాసాలో ఈల పాట పాడుతున్న సూర్యానికి లోపలనించే అన్న సరోజ మాట పూర్తిగా వినిపించలేదు. అందు చేత ఇంకా తన ధోరణినే ఉండిపోయాడు.

తనని అంత హడావుడిగా పిలిచి తీరా తను వచ్చాక పలకరించకపోవటం నిజానికి సరోజకి బాధ కలిగించినా గాని, అంతమాత్రానికే తను కోపపడినట్లయితే అతను చాలా ఖులాసాగావున్న ఆ సమయంలో తనకి రానైయున్న బహుమానం రాకపోవచ్చుననే భయంతో తనకి కలిగిన బాధని అణుచుకుని మరోమాటు పిలిచింది.

"పిలిచారా!...." అని ముఖావంగా.

"ఆ! వచ్చావా!—సరూ!..వెరీగుడ్! ఇవాళ చాలా మంచిరోజు...ఎంత మంచో తెలుసునా?.. చాలా మంచిది!...అంటే—'మాంచి' రోజన్న మాట..." అన్నాడు.

ఆ మాట అంటూండగా అతనిలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న ఉత్సాహం, సంతోషం చూసిన సరోజకి తనకి కూడా ఆ రోజు చాలా మంచిదే అని తెలుసుకునేందుకు ఎంతోసేపు పట్టలేదు.

"ఏమిటో—అంత మంచి!...." అంది.

"అసలు నేను ప్రొద్దుటే అనుకున్నానులే!... ఆ సూచనలు నాకు అప్పటినుంచి కనిపిస్తున్నాయి. అప్పుడే అనిపించింది ఇవాళ ఏదో ఒక గొప్ప విషయం అనుభవంలోకి వస్తుందని..ఒక గొప్ప అదృష్టం పట్టి తీరుతుందని......అందుకే నే వంటూంటాను. ఏ రోజు కా రోజు ప్రొద్దుట ఆ రోజుని గురించిన మంచి చెడ్డలు స్పష్టంగా మనకి తెలుస్తాయని.... నువ్వేమో అల్లాంటి [illegible] ఉండదంటావాయె!.... అయినా నీకేం [illegible]లే?...నీకు నాలంత అనుభవంవీదీ? [illegible]సేందుకు?...." అంటూ తన వూహా[illegible]ల్లోనే విహరిస్తున్నాడు సూర్యం—[illegible]టికి సరిగా జవాబివ్వకుండానే... [illegible]తే మీ ధోరణి మీదేనాని-నా మాట ఏమిటి?... అసలు సంగతేమిటండీ?' [illegible]ంచింది.

[illegible]కి సూర్యం తేరుకున్నాడు. "ఓ! [illegible]ది చెప్పాలంటే చాలా ఉంది!....ఇలా [illegible] తెములుతుం దనుకుంటాన్నావా? [illegible] వివరంగానే చెప్పండి..." అంటూ [illegible]ంగానే అడిగింది సరోజ.

"[illegible]చెప్తాను—మరి—ముందర కాసిని కాఫీ [illegible]యినా పోయించు...."

"సా..రే..! ఇంత హడావుడి చేసి చివరికి [illegible]వా?...."

"అలా కాదు...చెప్తానుగా!..." [illegible]

[illegible] భాగ్యానికి నేను [illegible] ఎందుకు అవలం[illegible]...నీకు తెలియదూ?...పోనీ నువ్వే [illegible]టావుగా!....త్వరగా కాఫీపెట్టు....'

"[illegible]?...సిద్ధంగా వుంది.....తమదే ఆలస్యం....నాకుమాత్రం తెలియదూ—తమరు ఆలస్యం చేసినా నేను వేళతప్పకుండా చెయ్యాలని?...."

"ఓ!....వెరీగుడ్!...అయితే నా ఆలస్యం ఏమీలే లేదు....ఇదుగో!—ఒక్క క్షణంలో వస్తున్నా....చూస్తూ ఉండు..."అంటూ సబ్బు, [illegible]ళ్ళు, తుండుగుడ్డా తీసుకుని దొడ్లోకి చురుకుగా వెళ్ళాడు సూర్యం.

సరోజ కూడా అప్పటికే తయారయి సిద్ధంగా ఉన్న కాఫీ తీసుకు వచ్చేందుకు వంటింట్లోకి వెళ్ళింది.

సూర్యం తనపని ముగించుకుని వచ్చేసరికల్లా సరోజ రెండు గ్లాసుల కాఫీతో సిద్ధంగా ఉంది అక్కడ. క్షణంలో ఆ బట్టలు మార్చుకుని వచ్చి కూచున్నాడు సూర్యం.

"చూశారా ? నేనే ముందు రెడీ అయి ఉన్నాను....' అంది సరోజ.

"నువ్వు ఇప్పుడేం?—నేను రాకముందేరెడీ! మరి నాకూ నీకూ పోలికా?..." అంటూ కాఫీ గ్లాసు అందుకున్నాడు.

"అవును గాని—ఏమిటండీ—ఆ విశేషం?" అంటూ ఎంతో ఆత్రంగా అడిగింది సరోజ.

"[illegible]చెప్తాను—ముందు కాఫీ త్రాగు. ఆలస్యం చేస్తే చల్లారిపోగలదు..." అని తను కాస్త కాఫీ చప్పరించాడు.

"త్రాగుతానులెండి!...ముందు చెప్పండీ!.." అంది. ఆమె ముఖంలో పసి పిల్లల అమాయకత్వం ప్రస్ఫుటంగా కనిపించింది.

"అంటే చెప్తేగాని త్రాగవా ఏమిటి ? కొంపదీసి—సత్యాగ్రహం ఏమీ తలపెట లేదు గదా?...."

"ఏమీ తలపెట్టలేదు గాని కాస్త త్వరగా చెపుదురూ!...."

"ఉండు కాస్త కాఫీ త్రాగనియ్యి!"

"సరే!....అసలు ఏమీలేదేమో!....లేకపోతే ఇంత జాప్యం ఎందుకు—ఉన్న సంగతి చెప్పేందుకు?...." అంది విసుగ్గా.

"అదుగో—అదే—నీకున్నది......అంతతో చిరాకు, కోపం.....అయినా ఇంత చిరాకు ఉండటం మంచిదికాదు సుమా!..... కొంచెం [illegible]ంచుకోవటం మంచిది...నీకోసమే చెప్తు[illegible]ను—నాకేం?...."అని సలహా ఇచ్చి తన [illegible]సులో కాఫీ కాళీచేసి పడక కుర్చీలో నడుం వాల్చాడు.

"మీరు చేసేవన్నీ బాగానే ఉంటాయి గాని, నాకోపం మాత్రం కనిపిస్తుంది...." అంటూ [illegible]చురుగా అతని ముఖంలోకి చూసి ఒక్క గుక్క[illegible]న గ్లాసులోని కాఫీ త్రాగి అక్కడ పెట్టేసింది.

తీరా అతని ముఖంలోకి చూస్తే అతను [illegible] మూసుకుని ఉన్నాడు. అందుచేత అతని దృష్టిని ఆకర్షించి ఆ సంగతి వినాలనే కోరికతో "ఊ!.... అయింది!...." అంది.

"ఏమిటీ ?....." అన్నాడు నిద్రలోంచి ఉలిక్కిపడి లేచినట్టు నటిస్తూ.

"ఏం చోద్యమండీ?....తెలివితేటలంటే అలాగుండాలి...ఇప్పటివరకూ మాట్లాడుతూనే ఉన్నారాయె! ఇంతలోనే అలాగ నిద్రపట్టిందంటే నమ్మేవాళ్ళు ఉండద్దూ?...." అంది సరోజ.

"నిజమే! అలాగ పగలంతా పనిచేసి వచ్చానా? రాగానే నువ్విచ్చిన వేడి కాఫీ త్రాగి అలా నడుం వాల్చానో లేదో ఇట్టే నిద్ర పట్టేసిందనుకో!... అసలు ఆ కాఫీ త్రాగుతూంటేనే నిద్ర వచ్చేసిందంటే నమ్ము...నువ్వు చేసిన కాఫీ అంత బాగుందన్నమాట!...." అన్నాడు సూర్యం.

"ఊ!...." అంది గారంగా గునుస్తూ.

"ఊ! —కాదు....నిజమే !.....అది సరే..... ఏమిటి అన్నావు....."

"మీతో నేను వాదించలేను గాని, కాఫీ త్రాగటం పూర్తయితే ఆ విశేషమేదో చెప్తా నన్నారుగా!...అది చెప్తారేమోనని కాఫీ త్రాగటం అయిందని చెప్పాను...." అంది.

"అయితే చెప్పెయ్యమంటావ్?...ఒక్కసారి చెప్తే ఉక్కిరి బిక్కిరయి పోవుగదా?....."

"ఆ!...బాగానే ఉంది వరస...అంత ఉక్కిరి బిక్కిరయి పోవటాని కేముంది?—చెప్పండి!..."

"అహా!...ఎందుకేనా మంచిదని కాస్త ముందర చెప్పాను—జాగ్రత్తగా ఉంటావని...."

"సరే!.... జాగ్రత్తపడ్డానుగా! ....ఇహ చెప్పండి!....."

"మరి నేను చెప్పేటప్పుడు నువ్వు ఏమాత్రమూ తొందరపడకూడదు....నేను చెప్పటం పూర్తయే వరకూ శ్రద్ధగా వినే ఓపిక నీకు ఉంటేనే నేను చెప్తాను. లేకపోతే నేను చెప్పను..చెప్పొద్దూ!.."

"ఓ!...అలాగే నన్నానుగా!....ఇక చెప్పండి!."

"సరే అయితే!.... ఆ మధ్య నువ్వు కనకాంబర రంగుచీర ఏదో కావాలన్నట్టున్నావ్?....." అని అడిగాడు.

"అవును. అన్నాను....ఆ చీర ఎంత బాగుం దని!....ఏమండీ? అలాంటి చీరలు ఇప్పుడు వచ్చాయా?...చెప్పండీ?..సరిగ్గా ప్రక్కింటి ఇందిరమ్మ కొనుక్కుంది. అలాంటిదేనా వస్తా? చూశారా! దేవుడు ఎందుకు లేడూ?....అసలు అవాళే కొనుక్కుందామనుకున్నాను. ఆ షాపు కారు లేదన్నాడు. నాకు ఆ రంగు ఎంత ఇష్ట మని! అందులోనూ ఆ చీర ఎంత బాగుందో తెలుసా? ఆనాటికి మళ్ళా ఈనాడు వచ్చిందా.... పోనీలెండి! ఫరవాలేదు. ఎప్పుడైతేనేం? అసలు వచ్చింది—అదీ మనకి కావలసినది!....." అంటూ పట్టలేని సంతోషంతో అంటూనే ఉంది.

"అరెరె! ఏమిటది? నేను ఇంకా ఏమీ పూర్తిగాచెప్పనే లేదు. అప్పుడే ఏమిటి ఇదంతా?" అన్నాడు సూర్యం.

"ఇంకా ఏం చెప్పాలి?...నేనంత గ్రహించలేననుకున్నారా?మంచివారే! మీ అంత తెలివితేటలు లేకపోయినా, నాకూ కొద్దిపాటి తెలివితేటలు లేక పోలేదు...." అంది. తను కోరిన చీర ఇవాళ తనకి వస్తుందనే ధైర్యం బాగా ఆమె ముఖంలో కనిపిస్తోంది.

"నీకు తెలివితేటలు లేవని నేను అనటం లేదు...కాని నువ్వు నీ తెలివితేటలవల్ల గ్రహించిన విషయం ఏమిటూ అని!..." సూర్యం పరీక్షగా ఆమె ముఖంలోకి చూశాడు.

"అబ్బ! ఏం చమత్కారమండీ?.....నాకు కావలసిన కనకాంబరం చీర ఇవాళ శ్రీ వారు తేబోతున్నారని నేను గ్రహించలేననుకున్నారా?"

"ఆ!...ఆ!....ఆ!....అదేమిటి?... ఇప్పుడు చీర తెస్తానని నే నన్నానా?.....'

"అయ్యో!....ఇంతలో మార్చేస్తున్నారూ?... ఇప్పుడేగా అన్నారు?...."

"ఏమని?....నీకు చీరకొంటాననా?"

"ఊ!....'

"నేనన్నానా?...ఎందుకొచ్చిన అబద్ధాలూ?"

"నేనా? మీరా? అబద్ధమాడుతున్నది?.... కనకాంబరం చీర కావాలన్నావుకదా!—అని నన్ను మీరు అడగలేదూ?...."

"అంటే కొంటాననా అర్థం?...."

"కాదూ?—మరింకేమిటి దాని అర్థం?"

"ఊరికే అడిగాను అంతే!...."

"ఏమీ లేనప్పుడు వూరికే అడగటం ఎందుకు? అవసరం!...."

"ఇందాకా నేను ఇంటికి వస్తూంటే ఇందిరమ్మ ఆ చీర కట్టుకుని ఎక్కడికో వెడుతోంది. అది చూస్తే నాకు నీ మాట జ్ఞాపకం వచ్చి అడిగాను—అంతే!...." అని చెప్పాడు సూర్యం.

సరోజకి ఆ మాట వినేసరికి భలే కోపం వచ్చింది. "చాల్లెండి! వేళాకోళాలు!" అంటూ రుస రుస లాడింది.

"వేళాకోళం కాదు. నిజంగానే!......అంత నమ్మకం లేకపోతే ఇందిరమ్మనే అడుగు.... అప్పుడు నీకే తెలుస్తుంది....."

"అది సరేలెండి! కొననిదానికి ఇంక ఆ చీర ప్రసక్తి ఎందుకు ఇప్పుడు—అనవసరం కాక పోతేను?....." అంది కోపంగానే.

"ఓ! అదా—నీ ఆగ్రహానికి కారణం!అయితే కొననప్పుడు దేన్నిగురించీ మనం మాట్లాడకూడ దన్నమాట!...."

"ఊహూ!...."

"అయితే సరే! ఇకమీదట అక్షరాలా అది పాటిస్తానులే!..."అన్నాడు సూర్యం చాలా సీరియస్‌గా.

సూర్యం ఏమాటైనా అలాగ సీరియస్‌గా అన్నాడంటే అందులో ఏదో ప్రమాదం ఉంటుందని భయం, అనుమానం ఉన్నాయి సరోజకి. ముందు ముందు ఏదో ఎగవేసేటందుకు ఇప్పుడు ఇలాగ అన్నాడని ఆమెకు అనుమానం వేసింది. ఈ విషయం ఈ మధ్యన అతని ప్రవర్తన పరిశీలించగా ఆమెకు అవగాహన అయింది. అయితే అతని పథకం ఏమిటో, ముందు ఏ విషయంలో తనని వోడించాలని సంకల్పించుకున్నాడో మాత్రం గ్రహించలేకపోయింది. ఎంతగా ప్రయత్నించినా గాని....అందుచేత తను కొంచెం ముందు జాగ్రత్తతో ప్రవర్తించటం చాలా అవసరమని గ్రహించినదై తడుముకుణంగా మసులుకోవటానికి నిశ్చయించుకుంది సరోజ.

"అంటే, ఇక పెటుగకే, బియ్యానికి ఐపేటు మంత్ర మున్నట్టుగా అన్నింటికీ అలాగే ఉంటమని కాదు...." అన్నది ఆమె.

"అయితే ఎప్పటి కప్పుడు [illegible] పోతూ ఉంటాయా ఏమిటి?...,"అని అడిగాడు.

"మారడమంటే మరీ అంత ఇదిగా మారతాయని కాదు గాని పరిస్థితినిబట్టి, సందర్భాన్ని బట్టి, విషయాన్నిబట్టి కాస్త మార్చుకుంటూండాలి!....అంతేగాని ఇక దేనికయినా ఒకటే పద్ధతంటూ కూచుంటే ఎలాగ?...." అంది.

"అయితే ఇంతకీ నువ్వనే దేమిటి?" ఒక మోస్తరువిసుగు కనపరిచాడు ఆ ప్రశ్న వెయ్యటం లోనే.

"మనకి నిజానికి అవసరం లేకపోయినా, ఆ వస్తువుని మనం కొనకపోయినా, ఒక్కొక్కప్పుడు దాన్ని గురించి వాకబుచేసినంతమాత్రాన దోషమేమీలేదు. అంతేకాదు. అలా చెయ్యటం ఒక్కొక్కసారి అవసరం కూడా కావచ్చును....."

"ఉహూ!....."

"అందుచేత మనం అన్నింటికీ అంత విపరీతమయిన నియమాలు పెట్టుకుని కూచుంటే కుదరదు. అవసరమైనప్పుడు కాస్త సడలించుకోవాలి!....."

"అలాగే!—నీకు ఎలాగ కావాలంటే అలాగే చేసుకో! మధ్యన నాకెందుకు?...."

"నే నొక్కతెనే కాదు....అందరూ అలాగే చేసుకుంటే బాగుంటుందని.." అంటూ నసగింది సరోజ.

"అందరి మాటకేంగాని, మీ ఆడవాళ్ళందరూ తప్పకుండా ఈ విషయం గుర్తుంచుకుంటారు. చూడు కొనినా, కొనకపోయినా గాని తప్పని సరిగా ప్రతీ షాపే ప్రతి వస్తువునీ పిలవటం, అరగంటసేపు ఆ వస్తువులన్నీ పరిశీలించిన తర్వాత అన్నింటికీ తలొకవంకాపెట్టి పంపించి వెయ్యటం మీ స్త్రీ జాతికి అలవాటేగా!...అందుచేత ఇంక వాళ్ళకి వేరే చెప్పటం ఎందుకు?...."

"ఊ! మరే! అక్కడికి మీరేఎక్కువగా జాగ్రత్తగా ఉండేది— కాదూ! పాపం! చూసిన వస్తువల్లా కొనేసి మా ఇళ్ళన్నీ నింపేస్తున్నారు కాదూ? అన్నీ మహా కొనేసినట్టుగానే చెప్పారు!......ఈ మగాళ్ళ కబుర్లు అన్నీ ఇంతే! చెప్పేదానికీ, చేసే దానికీ ఎక్కడా సంబంధం ఉండదుకదా!....."

ఎంత అణుచుకుందామన్నా సరోజకి కోపం ఆగలేదు. అందుచేత బయటకు వెళ్ళగక్కింది.

"సరే! అయితే!....ఎన్ని కొన్నాగాని కొనని వాళ్ళమే అయినప్పుడు ఇక అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టి కొనటంమాత్రం ఎందుకు ?...... చెప్పావుగా? ఇకమీదట నేనూ జాగ్రత్తగానే ఉంటానులే!....డబ్బూ ఖర్చయి, మాటా దక్కక ఎందుకొచ్చినది ఈ బెడద అంతాను.."అన్నాడు విసుగ్గా.

"అన్నింటికీ ఇట్టే ఇట్టే అర్థాలు తీసేస్తారు చక్కగా....నన్ను వూరికే రెచ్చగొట్టి అనవసరంగా మాటలు అనిపించి, అందులో ఒకమాట పట్టుకుని, అక్కడనుంచి సాధింపు మొదలు పెడతారు. ఏమిటో!....." అంది సరోజ. ఆ మాటల ధోరణితో కాస్త సంధిప్రయత్నాలు చేస్తున్నట్టుంది.

అది కనిపెట్టిన సూర్యం లోపలే ఆమె అమాయకత్వానికి నవ్వుకుని "అయినా గాని, నీకు బాధేముంది?....నేను ఇదివరకూ ఏమీ కొనలేదు. ఇకముందు కూడా ఏమీ కొనను...ఈ విషయం నీకే స్పష్టంగా తెలుసు. అలాంటప్పుడు మనకి మనకి పేచీ ఏముంది?...." అన్నాడు.

"హాన్లెండి! మీకు ఇష్టమయితే కొనండి... లేకపోతే మానెయ్యండి!....ఎందుకొచ్చినది—అనవసరపు గొడవ!.....అందుకే నేనసలు ఈమధ్యన ఏమీ మాట్లాడటం లేదు.అనవసరంగా.....నాకు తెలుసు—మీ పద్ధతి.....ఏదో చాలా మంచి విషయం—చెప్తాను ఇలారా! అని పిలిస్తే వచ్చాను గాని, ఆ విషయం ఇదే అని తెలిస్తే రాకనేపోదును" అంటూ కోపంగా లేచి అక్కడ నుంచి వెళ్ళిపోబోయింది.

"అసలు విషయం నన్ను నువ్వు చెప్పనిచ్చిన దేదీ?...మాటవరసకి చీర సంగతి అడిగానో, లేదో నీకున్న విసుగంతా వెళ్ళగక్కేస్తేని...దేనికేనా కాస్త ఓపిక ఉండాలి! అయినా నీకు లేని శ్రద్ధ నాకుమాత్రం ఎందుకు? పోనీ, నిని సంతోషపెస్తాపుగదా అనుకున్నాను....అక్కర్లేకపోతే నిక్షేపంలాగ మానెయ్యవచ్చు..మధ్యన నాకేం?" అని మళ్ళా నడుం వాల్చాడు.

వెళ్ళిపోతున్న సరోజకి ఈ మాటలు వినిపించాయి. అంతవరకూ అతను చెప్పదలుచుకున్నది చీర సంగతే అనుకున్న సరోజకి అసలువిషయం అదికాదని తెలిసేసరికి, ఆ విషయం ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తి కలిగింది. వెంటనే ఒక్క అడుగు వెనక్కివేసి "పోనీ, నన్ను అంత ఏడిపించకపోతే, అసలు సంగతి సూటిగా చెప్పకూడదూ?....." అంది.

"ఓ!...అలారా త్రోవలోకి!...పోనీ, అంతలో నువ్వు అంత తొందరపడకపోతే నేను చెప్పేది పూర్తిగా వినకూడదూ?''' అన్నాడు.

"ఊ! సరే! జరిగిం దేదో జరిగింది! ఏమిటది? అసలు సంగతి చెప్పండి— త్వరగా!" అంది సరోజ.

"అయితే ఇలావచ్చి కూర్చో!...ఇంక అట్టే తొందర పడొద్దు!....." అన్నాడు.

సరోజ అతని [illegible] వచ్చి [illegible] కూచుంది.

"మరేంలేదు! [illegible] మరొక బంధువు వస్తున్నాడు..వూరలూ అన్నీ ఏమైనా కావాలంటే చెప్పు తెస్తాను.....మళ్ళా అప్పటికప్పుడు తెమ్మంటే తేలేను.." అన్నాడు.

"సా..రి...! ఇదా! ఇంకా ఏమిటో అనుకున్నాను నేను...నయమే! నేను ఇదే చెప్పటం!.......ఇలా అస్తమానం వచ్చే బంధువూ, పోయే బంధువూ అయితే నేను చెయ్యలేను....అబ్బబ్బ! అస్తమానం బంధువులేనా?—ఏమాత్రం తెరిపి లేకుండాను? ఇదేమిటో?—వచ్చేపోయే వాళ్ళందరికీ ఇదొక మజిలీ అయిపోయినట్టుంది!,...మరి ఇంత అన్యాయమా? నిన్న వారు అలా బండెక్కారో లేదో, ఇవాళ అప్పుడే వీరు సిద్ధమా?...అయినా, అంత ముందస్తిగా కబురుచేసి కూడా రాబోయే బంధువులెవరు బాబూ?...." అని అడిగింది విసుగ్గా.

"ఓ! అలాగా! అయితేసరే—నాకేం? ఇక్కడికి రావద్దని, ఇంకెక్కడేనా ఈ పూటకి తంటాలు పడమని కబురుచేస్తాను...." అని సరోజ ముఖంలోకి జవాబుకోసం నిరీక్షిస్తూ ఉన్నట్టుగా ముఖం పెట్టి అన్నాడు.

"ఆ! అలాగే కబురు చేసుకోండి! విక్షేపంలా కబురు చేసుకోండి!...నాకేమున్నా ఉద్ధరింపా?... ఇప్పుడా దిగబడబోయే బంధువుగారు నాకు చెయ్యబోతున్న నిర్వాకం ఏదన్నా ఉంది గనకనా? అయ్యో! అది జారిపోతోందే? దీన్ని పోగొట్టుకుంటే ఎలాగ?.... అని బాధపడటానికి ?..." అంది మంచి ధీమాగా సరోజ.

"అయితే అలాగ కబురు పెట్టమన్నావా?... ఖాయమేనా?...బాగా ఆలోచించుకున్నావా?..." అని మళ్ళీ అడిగాడు సూర్యం.

"ఆ!... బాగా ఆలోచించుకున్నాను. అయినా, నాకేమైనా బెదిరింపా?...ఏ పనిమీదో ఈ వూరొచ్చే ఆసాములందరినీ మేపటానికి ఇదేమైనా ధర్మ సత్రమా?" అంది ఇంకా ధీమాగా.

"నీ మాట పట్టుకుని కబురు చేస్తున్నాను. తరవాత నన్నేమీ అనక్కర్లేదు."

"ఇది బాగుంది. సరే అన్నాక కూడా ఎందుకీ గొడవంతాను?...."

"అయినా ఒకసారికి రెండుసార్లు చెప్పటం మంచిదికదా అని!"

"చెప్పారుగా!—ఇక చెయ్యండి!...."

"ఇదుగో! ఇప్పుడే చేస్తా! ఎంతోసేపా?.... ఒరేయ్! సుబ్బారావ్!....నువ్వు అర్జంటుగా స్టేషనుకి వెళ్ళి, ఈ రైల్లోనే శర్మగారని దిగుతారు— ఆయనతో 'అయ్యా! మీరు వ్రాసిన ఉత్తరం సూర్యంగారికి అందినదట. కాని వారి ఇంట్లో ఆడంగులకి కొంచెం వీలుగా లేకపోవటంవల్ల మిమ్మల్ని ఈ పూటకి మరోచోట ఎక్కడైనా చూసుకోమన్నారు...మరోలాగ అనుకోవద్దని మరీ మరీ చెప్పమన్నారు...అని చెప్పేసిరా త్వరగా. వెళ్ళు!...." అంటూ చెప్పాడు.

"ఎవరండీ! ఆయన?" అంది సరోజ ఆత్రంగా.

"ఎవరో ఒకరులెద్దూ! ఏదో బీరకాయపీచు! ఎవరైతే మనకేం?..." అని మరీ నిర్లక్ష్యంగా అన్నాడు.

"అదిగాదు! శర్మగారంటే...."

"ఆ! రోజుకొకరు చొప్పున దిగుతూంటే మనకి ఇదేపనా ఏమిటి? శర్మగారంటేను, శాస్త్రిగారంటేను ఆచారీలు తీసూ కూచోటానికి?... ఎవడో!....వాడి పనిమీద వాడొస్తాడు......వాడి బాధేదో వాడే పడతాడు...అదంతా మనకెందుకు?

"అదిసరేగాని ఆయనెవరో చెప్పకూడదా?" అని మళ్ళా అడిగింది సరోజ.

సూర్యం ఆమె ప్రశ్నకి జవాబు చెప్పకుండానే ఆ ప్రక్కింటి వారబ్బాయి సుబ్బారావుని పిలిచి "సుబ్బారావ్! నువ్వు అలాగ నిలబడితే లాభంలేదు. వెంటనే బయలుదేరి వెళ్ళాలి! తీరా ఆ రైలు కాస్తా వచ్చాక వెడితే లాభంలేదు. ఇక ఆలస్యం చెయ్యకు....ఊ!..వెళ్ళు!..." అంటూ తొందర పెట్టటం మొదలు పెట్టాడు.

"నాయనా! సుబ్బారావ్! ఒక్క క్షణం ఆగు. వెడుదువు గాని!...అవునుగాని ఆయన ఎవరండీ? చెప్పరూ?...." అంది అదొక మోస్తరు అప్యాయత తెచ్చిపెట్టుకుని.

"ఎవరైతే మనకేం?—నువ్వేమో ఇప్పుడేమీ వండిపెట్టలేవు. నేనేమో బజారుకి పోయి వస్తువులేమీ తేలేను....ఇక అలాంటప్పుడు మనకెందుకు చెప్పు...." అన్నాడు సూర్యం.

అతని మాటల ధోరణి చూస్తున్నకొద్దీ ఆమెకి అనుమానంగానే ఉంది. అది రాను రాను నిశ్చితాభిప్రాయంగా మారుతూ వుంది. 'అయితే పాపం ఇంతవరకూ వచ్చాక పాతాళ్ళగా మరొక చోటికి పొమ్మంటే ఎక్కడికి పోతారు. పాపం!... అందుచేత ఈ పూటకి పోనీ ఇక్కడికి రమ్మంటే తరువాత.....'

"ఆ!...అర్థం లేకపోతే సరి!....ఆ యినా అంతలో అభిప్రాయాలు మార్చేసుకుంటావేం? నువ్వేగా అలాగ కబురు చెయ్యమన్నావ్!.....సరే నని నేను కబురుచేస్తుంటే మళ్ళా అలాగ తొందరపడి వద్దంటావేం?...పైగా ఇలాంటివాళ్ళు ఒకసారి కాస్త చోటిస్తే ఇహ మనని వదలరు. అయినా చూశావుగా—ముందే ఉత్తరం కూడా వ్రాశాడు!...అందుచేత ఈ బాపతు జనాన్ని ముందే వదుల్చుకోవటం మంచిది.....చేరదీసిన తరవాత బాధపడటంకంటె.." అన్నాడు సూర్యం.

సరోజ బొత్తిగా ఎటూ కాని పరిస్థితుల్లో ఉన్నట్టు అయింది. ఎలాగ్గైనా ఆ పేరు అతని చేతే పలికిద్దామని విశ్వప్రయత్నాలు చేసినా గాని అది తనవల్ల కాలేదు. పోనీ అని తన అనుమానం బయటపెడితే, తీరా అది గనక నిజంకాకపోతే ఇక తనని పట్టుకుని తెగ వేళాకోళం చేస్తాడు. పైగా తను వెలితి పడ్డట్టవుతుంది. అది అంత మంచిది కాదు. అలాగని మాట్లాడకుండా పూరుకుందుకు మనసొప్పటం లేదు. అయినా గాని సూటిగా అడిగి తెలుసుకోవటం ఇష్టంలేక తను కూడా విముఖత ప్రదర్శిస్తూ "సరే! అయితే!..." అంటూ లేచి వెళ్ళబోయింది లోపలికి.

అంతవరకూ తన పథకం జయప్రదంగా సాగుతున్నందుకు తనని తనే అభినందించుకుంటున్న సూర్యం, ఆమె లేచి లోపలికి వెళ్ళటం తోటే కొంచెం గాభరాపడ్డాడు. ఆమె ఆత్రంగా ఆ రాబోయే బంధువుని గురించి వాకబు చేస్తుందనీ, బాగా ఏడిపించాకనే ఆమెకు ఆ వివరాలు చెప్పాలనీ నిశ్చయించుకుకూర్చున్న సూర్యం, ఆమె అంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం చూసి చాలా ఆశ్చర్యపడ్డాడు. ఇక గత్యంతరం లేకపోవటంవల్ల, తనకు తానయి నేరుగా చెప్పటం ఇష్టం లేకపోవటంవల్ల, అంతవరకూ ఏం చెయ్యాలో ఇదమిత్థంగా తోచక బాధపడుతున్న సుబ్బారావు నుద్దేశించి "ఒరేయ్! సుబ్బారావ్! నువ్వు ఇక ఆలస్యం చెయ్యక తిన్నగా స్టేషనుకెళ్ళి, శర్మగారిని కలుసుకుని నే చెప్పిన మాటలు చెప్పు...ఆయన్ని ఎరుగుదువా?—లేకపోతే నే చెప్తాను విను...మాంచి నీటుగా సూటు వేసుకుని, సన్నగా, పొడుగ్గా, ఎర్రగా ఉంటారు...మాడు! ఆయన నువ్వు చెప్పినమాట వినక తిన్నగా మనింటికే బయలుదేరి వస్తానంటాడేమో!—కొంచెం మొండి ఘటంలే!...ఒకవేళ అలాగనక అన్నట్టయితే, ఇది మీ బావగారు స్వంతంగా చెప్పింది కాదు— మీ చెల్లెలుగారు చెప్పమంటేనే చెప్పారు..నా చెవులతో నేనే విన్నానండి!—అని చెప్పు..."అని హెచ్చరిక చేశాడు.

ఇంట్లోకి వెళ్ళబోతూ ఈ మాటలు విన్న సరోజ చటుక్కున వెనక్కి తిరిగి "మా శర్మా! నేను అనుకుంటూనే ఉన్నాను. మీరు మాట్లాడే ధోరణి చూస్తేనే నాకు అనుమానం వేసింది. శర్మగారనటంతోటే మా అన్నయ్యేనేమో ననుకున్నాను. అయినా ఇంతచేటి వేళాకోళమా ?..." అంది సూర్యాన్ని సమీపిస్తూ.

"నాది వేళాకోళమేముంది?—నేను పూర్తిగా చెప్పకముందే నువ్వు చిరాగ్గా మాట్లాడ్డం ప్రారంభించావు. పైగా ఎన్నోసార్లు చెప్పటానికి ప్రయత్నించాను కూడా....కాని, నువ్వు చెప్పనిస్తేనా?... నేను అక్కడికీ నీకు చెపుతూనే ఉన్నాను—తొందరపడొద్దని!.....ఏదీ?—నువ్వు విన్నదేదీ?........" అన్నాడు సూర్యం.

"ఇదుగో! ఇప్పుడిలాగంటారు గాని, అప్పుడు మాటవరసకేనా అన్నారా—మా అన్నయ్య వస్తున్నాడని ?...."

"అది కథ!—చివరకి నింద నాకు! నువ్వేమో నేను మొదలుపెట్టినప్పటినుంచి, చుట్టాలెవర్నీ గడప త్రొక్కనివ్వనంటూ కూచుని ఇప్పుడు ఇలాగా— అనటం?" అని అడిగాడు.

"అంటే ఇలాంటి వాళ్లననా?— నేను అన్న దానికి అర్థం?—" అంది.

"అది నాకేం తెలుస్తుంది! నేను ఎంతగా చెప్పినా వినకుండా నువ్వు అదేమాట పదే పదే అంటే, నీకు మీ అన్నయ్యయినా సరే, ఇవాళ ఇక్కడికి రావటం ఇష్టం లేదేమోనని, ఒకేళ వస్తే వండి పెట్టవేమోనని అభిప్రాయపడి ముందుగానే కబురు చెయ్యటం మంచిదని సుబ్బారావుని పిలిచాను—" అన్నాడు అమాయకంగా ముఖంపెట్టి.

"చాల్లెండి! ఎవరేనా వింటే నవ్విపోయేరు! వేళాకోళానికేనా ఒక హద్దూ పద్దూ ఉండక్కర్లేదు?—సుబ్బారావుని పిలిచినంత మాత్రాన నష్టం ఏమీ లేదు. బజారు కెళ్లి శుభ్రమైన కూరగాయలూ అవీ తెచ్చి పెడతాడు. డబ్బిచ్చి పంపండి" అంది సరోజ.

"మరి స్టేషనుకో!—" అని అడిగాడు సూర్యం.

"మీరు వెడుదురు గాని, లేకపోతే మాట్లాడకుండా ఊరుకోండి—వాడే వస్తాడు...సుబ్బారావ్! కాస్త బజారు వెళ్ళి ఇవి తెచ్చిపెట్టు నాయనా!" అని క్షణంలో లిస్టువ్రాసి సుబ్బారావు చేతికిచ్చింది సరోజ.

సుబ్బారావు బజారుకి వెళ్లాడు. సూర్యం సరోజని పిలిచి "నేను స్టేషనుకి వెళ్లేందుకు ఓపిక లేదు—పోనీలే!—వాడే వస్తాడు. వాడికి మన ఇల్లు తెలుసు—" అన్నాడు.

"మీ ఇష్టం! నాతో చెప్తే నేనేం చేస్తాను. అయినా మీకు ఎవరు చెప్పగలరు? మీకు ఎంత తోస్తే అంత! దానికేమైనా తిరుగు ఉంటేనా? పైగా, మీరు వస్తే మావాళ్లు స్టేషనుకు రావాలి గాని, వాళ్ళు వస్తే మీ రెందుకు వెడతారు?"

"అదుగో! అలాంటి మాట అంటే అసలు సహించను—ఆ మాటకి వస్తే మీ వాళ్లకన్నా నేనే ఎక్కువ మర్యాద చేస్తాను—"

"అవున్లెండి! మీరే గొప్పవారు! ఎందుకు అనవసరంగా గిల్లి కజ్జా పెడుతారు?—మీకెలా తోస్తే అలాగ చేసెయ్యండి!—నాకు అవతల బోలెడు పనుంది. వాడు వచ్చేసరికి కాస్త కాఫీ తయారు చేస్తే—పాపం—ప్రయాణం చేసి వస్తాడేమో! గుక్కెడు తాగుతాడు.—"

"కాఫీ లాంటివి తయారు చేసేటప్పుడు— ఒక్కళ్లకి చెయ్యకూడదని ధర్మ శాస్త్రంలో ఉంది—నీకు తెలుసా?—" అని సీరియస్‌గా అడిగాడు.

"మీకు కూడా కావాలని సూటిగా చెప్పకూడదూ?—"

"అబ్బె! నాకు కావాలని కాదుగాని మీ అన్నయ్యకి తోడుగా ఉండేందుకని!—"

"సరేలెండి! మీకూ చేస్తాను—" అని లోపలికి వెళ్లబోయింది సరోజ.

"మాడు నాకు కొంచెం పనుంది—ఇప్పుడే వస్తాను—" అన్నాడు.

"స్టేషనుకేనా వెళ్లకపోయినా వచ్చేవేళకి ఇంట్లో కూడా ఉండరన్నమాట!—" అని అడిగింది.

"ఇంట్లో ఉండకపోవటం కాదు. కాస్త అర్జెంటు పని. త్వరగా పూర్తిచేసుకుని మీ అన్నయ్య వచ్చే వేళకి వచ్చేస్తేందుకు ప్రయత్నిస్తానుగా!—"

"ఏమో! మీ ఇష్టం ఏదా కెవరు చెప్పగలరు! మీ కెంత తోస్తే అంత!—మళ్ళా మర్యాదలని గురించి ఇతరులకి చెప్పమంటే బోలెడన్ని చెప్పగలరు!—" అంది మూతి అదొక రకంగా త్రిప్పుతూ.

"అప్పుడే ఆగ్రహం ఆవేశించిందా? భేష్! ఇది ఆడంగుల చేతిలోని బ్రహ్మాస్త్రం కదా? కాని దేవీ! నేను వెళ్లక తప్పదు నువ్వుమాత్రం ఇక దీన్ని గురించే ఆలోచిస్తూ కూచోక వెంటనే శ్రద్ధగా కాఫీకాచి, వీలైతే కాస్త ఘనపదార్థం కూడా తయారుచేసి సిద్ధంగా ఉండు—" అని హెచ్చరించాడు.

"అప్పుడు తమరేమో వచ్చి బాగా ఆరగిద్దురు గాని!—" అంది.

"నాకు కూడా ఇస్తానంటే నేను కాదననుకో" అంటూ బయలుదేరి వెళ్లాడు.

సరోజ వంటింట్లోకి వెళ్లి వంట ప్రయత్నంలో పడింది. కాఫీ కాచి ఫ్లాస్కులో పోసి, కొంచెం టిఫిను కూడా తయారుచేసి, సుబ్బారావు తెచ్చి ఇచ్చిన కూరగాయలు తీసుకుని వంటకూడా పూర్తిచేసింది.

ఇంతలో సూర్యం శర్మ కలిసి వచ్చారు. తన భర్త, తన అన్నగారు కలిసి రావటం చూసి ఆశ్చర్యపోయిన సరోజ తన అనుమానం తీర్చుకోవటానికని "అయితే మా ఇల్లు ఎలాగ తెలిసిందన్నయ్యా! ఇంత త్వరగాను? ముందు కాస్త ఇంగారు పడ్డావేమో!—" అంది భర్త వంక చూస్తూ.

సూర్యం ఇంగారుగా శర్మ ముఖంలోకి చూశాడు. శర్మ ఇదేమీ గమనించకుండానే చాలా స్థిమితంగా జవాబిచ్చాడు. "దానికేముందమ్మా! నేను రైలు దిగేసరికి బావ స్టేషనులో సిద్ధంగా ఉన్నాడుగా!—ఇంక బాధేముంది?—బావ రాకపోతే కష్టపడి ఉందును."

"ఏమిటి? ఈయనగారు స్టేషనుకి వచ్చారా?..."చాలా ఆశ్చర్యపోయింది సరోజ.

"అదే! ఆ పని వెంటనే అయిపోయింది. ఎలాగూ ఇంతవరకూ వచ్చాను గదా అని స్టేషనుకి వెళ్లాను—" అన్నాడు తడబడుతూ సూర్యం.

ఇంటిదగ్గర బయలుదేరక ముందు నుంచి ఎంతో ప్లానువేసుకుని, దాని ప్రకారం ప్రవర్తించి సరోజని ఏడిపించాలనుకున్నాడు. తన పథకాన్నంతనీ వివరించి చెప్పాడు శర్మకి. ఇంటికి రావటంతోటే శర్మ ఏమేమి చెప్పాలో ముందుగానే వల్లె వేయించి, వప్ప చెప్పుకున్నంత పనిచేశాడు. తను ఇంతగానూ తయారయి వస్తే గుమ్మంలో అడుగు పెట్టీ పెట్టడంతోటే సరోజ తను ఊహించనటువంటి ప్రశ్న వెయ్యడం, దానికి—తను కళ్లతో ఇవ్వబోతున్న సూచనలనయినా గమనించకుండా శర్మ స్వతంత్రించి ఉన్నది ఉన్నట్టు జవాబు చెప్పటంతో అంతా పాడయి పోయింది. అంత చెప్పినా గాని ఇంత తెలివితక్కువగా ప్రవర్తించిన శర్మని ఏం చేసినా పాపంలే దనిపించింది. కాని ఆ కోపాన్నంతనీ అణుచుకోవలసి వచ్చింది.

"అదేమిటండోయ్! బావగారూ!.......ఇంతవరకూ నాకోసమే స్టేషన్ కొచ్చా నన్నారు..... ఇప్పుడేమో ఇలాగ అంటున్నారు...ఏమిటది?? ఇంతవరకూ చెప్పిన మాటలన్నీ మా చెల్లెమ్మ దగ్గరకి వచ్చేసరికి మారిపోయాయే!.." అన్నాడు ఆశ్చర్యపోతూ.

దాంతో అగ్గిమీద గుగ్గిలం వేసినట్టయింది సూర్యానికి. తను ఏదయితే సరోజకి తెలియకుండా అతి రహస్యంగా జరగాలనుకున్నాడో అది బట్టబయలయిపోయింది. దీనికంతకీ కారకుడు శర్మే! శర్మమీద ఆ క్షణంలో సూర్యానికున్న కోపం ఇంతా అంతా కాదు!....శర్మకేసి చురచురా చూశాడు.

సరోజ సూర్యం ముఖకవళికలను పరిశీలనగా చూస్తూ నేవుంది. ఆ ముఖంలో ప్రస్ఫుటంగా కనిపించే మార్పులని చూస్తుంటే పట్టరాని నవ్వు వస్తోంది. కాని ఆ సమయంలో పైకి నవ్వినట్టయితే అంతటి రసవద్ఘట్టంలో తన భర్తగారి ప్రవర్తనలోని వైవిధ్యాన్ని చూసి ఆనందించే మహదవకాశం జారిపోయే పరిస్థితి ఏర్పడుతుందని భయపడి నవ్వునంతనీ లోపలే అణచుకుంది. కాని ఆమెలోని కొంటెతనం మాత్రం అణగలేదు.

"ఆ మనిషి అంతేరా అన్నయ్యా! అన్నీ అలా దాతే! చూశావుగా—ఇంత చిన్న విషయానికి నీ దగ్గర ఒకమాటా, నాదగ్గర ఒకమాటా చెప్పారు ఆయన తీరులే అంత!....." అంది.

"పోనీలేవే అమ్మాయ్! వేళాకోళానికి అలాగ అన్నాడేమోలే! అంతమాత్రానికి ఫరవాలేదులే!" అన్నాడు శర్మ అక్కడికి తను సూర్యాన్ని వెనక వేసుకు వస్తున్నట్టు.

ఎలాగో ఒకలాగ ఇక వీరిని ఇంతటితో ఆపకపోయినట్టయితే ఇద్దరూ కలిసి తనని ఒక కూతా కూయిస్తారని గ్రహించిన సూర్యం, "అయితే ఇదేనా ఏమిటి? మర్యాదలు తెలిసి ఉన్నవారు ఇంటికి వచ్చినవారిని ఆదరించే పద్ధతి ?...... ఇందాకనగా వస్తే వీధిలో నిలబెట్టి, వూకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటం తప్పిస్తే, వచ్చిన మనిషికి మంచినీళ్లే కావాలో, కాఫీయే కావాలో కనుక్కోవటం, ఇవ్వటం అనేది ఏదేనా ఉందా?.ఇంతేనా? అసలు బావా! ఇవాళ రోజంతా ఇలాగే ఉందనుకో! అక్కడికి ఇంకా నువ్వు ఇవాళ చాలా అదృష్టవంతుడవనే చెప్పాలి. అసలు బంధువనేవాడు ఎవరొచ్చినా ఇక ఈ రోజున విస్తట్లో అన్నం పెట్టనని ప్రతిజ్ఞ చెయ్యబోయింది. ఇంతలోకే నీ అదృష్టవశాత్తు ఆ ప్రయత్నం విరమించుకుంది. కారణమయితే తెలియదుగాని!... లేకపోతే ఈ రోజు నేను ఈ వూళ్లో వుండి కూడా లేనివాళ్లో అవుదునుగదా!....సరే! ఏదో ఆ గొడవ తప్పిందనుకుంటే చూశావా? ఇప్పుడిది! ఏం చెప్పను?" అన్నాడు సూర్యం తను చెప్పిన మాటలకనుగుణంగా కరచాలనాదులు చేసి అభినయిస్తూ.

అప్పుడప్పుడే సూర్యాన్ని వోడించాననే గర్వంతో సరోజ ఉన్న సమయంలో సూర్యం ఈ మాట అనటంతో సరోజ ముఖం కొంచెంమారింది. కాని అంతలోనే సర్దుకుని "చాల్లెండి! నేర్చుకుపోయారు! ఇట్టే కథలల్లేస్తారు...ఎంచక్కా!... అదేం కాదురా! అన్నయ్యా!..." అని సరోజ పూర్తిచెయ్యకుండానే సూర్యం అందుకున్నాడు.

"అయితే అయినదేదో చెప్పు!....పోనీలే ! సిగ్గుపడుతున్నట్టున్నావు....నేనే చెప్తానులే!..." అని ఉపక్రమించబోయాడు సూర్యం.

"చాల్లెండి ! ఈ సొదంతా పెట్టుకుని కూచుంటే ఇహను అయినట్టే ! అన్నయ్యా ! ఆయన అలాగే ఉంటారుగాని, ఇలారా! కాస్త కాళ్ళు కడుక్కుని మంచి నీళ్ళు త్రాగుదువుగాని! ఇంతలోనే కాఫీ ఇస్తాను..." అని శర్మని తన వెంట తీసుకుపోయింది సరోజ.

"ఇప్పుడయితే తీసుకు వెళ్ళావు గాని, అసక అక్కడికి తీసుకు వెళ్ళగలవు?....నీ కథంతా మీ అన్నయ్యకి భోజనం దగ్గర చెప్తాన్లే!.....శర్మా ! అంతా వివరంగా నేను చెప్తేతీరుతానులే! ఏం భయపడకు!..." అని శర్మకి భరోసా ఇచ్చాడు సూర్యం. ఆ మాటలన్నీ పూర్తిగా విన్నారు శర్మ, సరోజ కూడా.

శర్మ కాళ్ళు, ముఖం కడుక్కుని వచ్చేసరికి సరోజ కాఫీ టిఫిన్ తెచ్చి ఇచ్చింది. కాని సూర్యం మాత్రం దానిని ముట్టుకోకుండానే ఉన్నాడు. అసలు ఆ వస్తువుల ఉనికినే గమనించినట్టు లేదు.

"ఏం బావా? అప్పుడే కునుకు పట్టిందేమిటి. కాఫీ, టిఫిన్ ప్రత్యక్షమయిన తర్వాత కూడా ఆలస్యం చేస్తున్నావు?....' అన్నాడు నవ్వుతూ.

"నాకు ఇందాకా కాఫీ ఇచ్చిందిలే! మళ్ళా ఇప్పుడు త్రాగవచ్చో లేదోనని...." అంటూ బెదురుగా చూస్తున్నట్టుగా చూడటం మొదలు పెట్టాడు సూర్యం.

"ఆ!...మ్మ...రే...!...అన్నీ నా అనుమతిమీద చేస్తున్నట్టు మహా!...." సరోజ చురుగ్గా అంది.

"పోన్లేగాని! ఇప్పుడు నీ కిచ్చిందిగా! తినేందుకేం?....అయినా మా చెల్లెలిని వేళాకోళం చెయ్యాలని గాని, లేకపోతే ఇదంతా ఏమిటి?..." అన్నాడు.

"అవున్లే! నీకు అలాగ అనిపించటం సహజమే మరి!...ఒక తల్లి కడుపున పుట్టినవాళ్ళాయె! ఆ మాత్రమేనా ఉండదూ?...." అన్నాడు సూర్యం.

అందరూ కాఫీ, టిఫిను సేవించారు. రాత్రి భోజనాలదగ్గిర శర్మ అన్నాడు సమయం కనిపెట్టి:

"బావా! ఈమధ్య చాలా రోజులయింది.... ఒక్కసారి తీసికెళ్ళి పదిరోజులపాటు ఉంచుకుని మళ్ళా తీసుకువచ్చి దిగపెడతాను...నువ్వు మరొకలాగ చెప్పక సరోజని పంపాలి!...." అన్నాడు.

అనుకోకుండా వచ్చిన ఈ ప్రసంగం విని ఆశ్చర్యపోయాడు సూర్యం. శర్మ వస్తున్నాడంటే ఎందుకో అనుకున్నాడు గాని, ఇదమిత్థంగా 'పని ఇదీ' అని తెలియలేదు. సరోజ కూడా తనలాగే ఆశ్చర్యపడుతూ ఉంటుందని అనుకున్న సూర్యానికి సరోజ ముఖంలో అలాంటి దేమీ కనిపించలేదు. ఆమె ఇదేమీ కొత్త విషయం కానట్టుగానే ఉంది.

సూర్యం అవస్థ శర్మ గ్రహించగలిగాడు. "ఈ మాట కూడా ముందే వ్రాద్దామనుకున్నాను. కాని

(మిగతా 4 వ పేజీలో)

పైలట్ పెన్ను యొక్క— అద్భుతమైన శ్రేష్ఠతకు ఆశ్చర్యకరమైన నిదర్శనము!



పైలట్ పెన్ను ఖరీదు చాల తక్కువ అయినా దానిని యిష్టమువచ్చిన రీతిగా వాడినా పాడవదు. దాని అద్భుతమైన పాళీ గాజుకాగితము మీద వ్రాసినా లేక మెత్తని కఱ్ఱ టేబిలుమీద గుచ్చినా కూడ పాడవకుండా ఉంటుంది. ఈ పెన్నులో ఒకసారి సిరా పోస్తే 40 ఫుల్‌స్కేపు పేజీలు వ్రాయవచ్చును! అది కారదని గ్యారంటీ చేయబడినది!

పైలట్ పెన్నుతో ఏ కాగితము మీదైనా ముత్యాల కోవల్లా వ్రాయవచ్చును. ధర రు. 4/8 నుండి రు. 27/- వరకు దొరకు తున్న పైలట్ పెన్నులలో మీకు సరిపోయే మోడలుని ఎన్నుకొనండి. ప్రతి మోడలు పెన్ను మీరు యిచ్చే ధరకు దొరకే వాటిలో అత్యుత్తమమైనది!

పైలట్ పెన్నుతో రెండు గంటలు విడవకుండా గాజుకాగితము మీద వ్రాసిన తరువాత దాని గట్టి పాళీ ఏమీ పాడవలేదు, వ్రాత బాగానే ఉంది. పైలట్ పెన్ను చాల కాలము పనిచేస్తుందనుటకు యింతకంటె పెద్ద నిదర్శనము యింకేమికావాలి?



చికాకులు లేకుండా ఏళ్లతరబడి వ్రాయుటకు ఒక పైలట్ పెన్నును కొనండి

'పైలట్' పెన్నుకు ఉత్తమమైన సిరా 'పైలట్' సిరాయే

ట్రేడు (P) మార్కు

పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కేథొలిక్ సెంటర్, ఆర్మీనియన్ స్ట్రీట్ మద్రాసు 1

అమ్మకము మరియు సర్వీసు చేయువారు:
కెమ్ అండ్ కంపెనీ,
325/326 నేతాజీ సుభాష్ చంద్ర బోస్ రోడ్డు, మద్రాసు 1

వ్యాసపీఠం

కథలూ, కల్పనలూ

పూర్వం సాహిత్యమంటే ముఖ్యంగా కావ్యాలెలాగో, నేడు సాహిత్యమంటే నూటికి తొంభై పాళ్లు కథలే.

ఇందుకు సవాలక్ష కారణాలు చెప్పవచ్చును. క్రమక్రమంగా మనిషి కున్న విరామం పారిశ్రామిక యుగంలో బాగా తగ్గిపోయింది. గంటల కొలది కూర్చొని నెమ్మది నెమ్మదిగా నారికేళ పాకాన్ని విడగొట్టుకొని, అందులోని సారస్యాన్ని అవగతం చేసుకొని ఆనందించే అవకాశం తగ్గిపోయింది. మహా కావ్యాలు తగ్గి ఖండకావ్యాలు పరిఢవిల్లుటకూ ఇ దొక కారణమే కదా.

చదువరుల సంఖ్య పెరిగినట్లే వారి స్థాయిలోనూ మార్పు వచ్చినది. పూర్వం సాహిత్య సమధ్యయన మన్నది ఏ కొలది మందికో పరిమితమైతే, ఆ కొద్ది మంది చదువుకొనే వారూ, చాలా బాగా కాకున్నా బాగా చదువుకున్న వారుగా ఉంటూ ఉండిరి. మరి నేడు సుమారుగా చదువుకున్నవారు చాలా మంది. వారిలోనే తీరుబడి తెలుసుకుందామన్న కుతుకమూ కానవస్తుంది.

అట్లే సాహిత్యంలో చాలా భాగం పత్రికల ద్వారానే వెలువడసాగినది.

అందులో ఆత్యుత్కృట కావ్య చర్చలకన్నా నేటి సమస్యలను సూటిగా తెల్పునవీ, కాక అతి కల్లోలితమైన ఆధునికుని మనసుకు కాస్త హాయి చేకూర్చగలవీ తావు చేసుకొనడం సహజమే.

ఇవన్నిటి కంటే తొలి కారణం పాశ్చాత్య సాహిత్య సంపర్కమూ. సంసర్గమూ, ఆందుతో పాటూ వారి పోకడలూ అవీ మనం మనవిగా చేసుకోవాలన్న ఉత్కంఠతో ప్రవర్తిల్లడం.

ఇలాంటి బాహ్య కారణాలతోపాటూ సాహిత్య హృదయ విచికిత్స కూడా, రానురానూ వికసిస్తూ వస్తున్న మానసిక తాత్త్విక వివేచనాపరంపర ప్రభావంతో కొన్ని మార్పులు చెందడం కూడా ఒక బలీయమైన కారణమే.

ఒక్కటే రూపూ చూపూ అయినా, అందు వల్లనే మనకు అనూహానంగా వస్తున్న కట్టు కథలకూ పిట్ట కథలకూ, నేటి చిన్న కథలకూ చిన్న నవలలకూ మధ్యే విపరీతమైన విభిన్నత ఏర్పడినది.

అనగనగా ఒక ఊరు అనే లాంటి కథలో కతీరు. ఒక అడవిలోని పెద్దమర్రిచెట్టు మీద వో పులుగుల జంట కాపుర ముంటున్నది—అనే రకం కథ వేరు.

"సుమతి చెక్కిలిపై అయిదు వ్రేళ్లూ ఏర్పడిన తావున నిమురుకుంటూ అద్దంలో చూసుకున్నది—ఆమె కళ్లలో నీళ్లు చిప్పిల్లినవి"—అనో

"నడు బయటికి—అంటూ రామం వేసిన కేకతో సరళ ఉవ్వెత్తున కంపించిపోయింది"—అనో ఆరంభమయ్యే కథల పద్ధతి వేఱు.

అట్లే రాజుగారి నలుగురు కొడుకులూ దేశాటనకని బయలుదేరి వో మర్రిచెట్టు క్రిందనిలిచి, ప్రొద్దు పోకకు ఒకొక్కరు ఒకొక్క కొమ్మను పట్టుకొని పోయి అనేకమైన అనుభవాలకూ, అనాహూతాలకూ, పరిణయాలకూ రాస్యపాపృలకూ—పాత్రలు కావడం వర్ణిస్తూ పెరిగిపోయే పెద్ద కథల దారి వేఱు.

శాంతా రమాకాంతుల సంభాషణ కాస్త సాగించి అందులో కథకు కావలసిన సంఘర్షణకు బీజం నాటి, వరుసగా అటూ ఇటూ వెనుకా ముందూ వారి కథా కమామీషూ తెలిపే నవలల దారి వేఱు.

మరి నేటి అత్యాధునిక కల్పనాత్మక సాహిత్యంలోని చిన్నకథ కానీ,నవలిక కానీ ఒకే నిర్దిష్ట రూపంతో వెలువడు తున్నదా అంటే లేదు.

అనుకున్నట్లు కాక అందుకు తల్లక్రిందులుగా సమాప్తి చెందుటో, అలా ఒక గిర్కీకాక రెండు పిల్లి మొగ్గలు వేసి కథ అనుకున్నట్లు కాదనిపించి తిరిగి ఔ ననిపించే ఓ హెన్రీ లాంటి వారి పద్ధతిలో కొన్ని వెలువడుతుంటే, అనీ మొనా ప్రత్యేకించి పెంపొందింపచేయకుండా జీవితంలోని ఒక ఘటనలాగే అమాయికంగా ఆరంభమై అప్రయత్నంగా అంతమై అవీ ఇవీ తెల్పని చెకోవ్ కథల పద్ధతిలో కొన్ని వస్తున్నవి.

ఏమైనా ఇవి కాక కేవల మనస్తత్త్వ విచికిత్స మాత్రప్రాయంగా ఉంటూనో, కామేచ్ఛ అతి ప్రధాన మన్న సూత్రాన్ని అనుసరించో ఆటు లారెన్సుకూ ఇటు మపాసాకూ మరీ దిగితే బేట్సుకూ అనుసరణలు కొన్ని.

ఏది ఏమైనా నేటి చిన్న కథ, చిన్న నవల తెనుగులో మూడు పూవులూ ఆరు కాయలుగా ఆచంద్ర తారార్కం వర్ధిల్లేలా కానవస్తున్నది.

ఇలా వస్తున్న వానిలో మంచీ చెడూ పొట్లూ నెల్లూ సహజంగా కలగలుపుగా ఉన్నా, కొంద రనుకుంటున్నంత చెత్తా చెదారం మాత్రమే నిండి నిబిడీకృతమై లేదు.

పూర్వం నలుగురే రాసి, ఆ నలుగురూ వారి మిత్రులే చదువుకునే రోజుల మాట వేఱు. నేడు వారానికి వంద కథలైనా అచ్చుపడిపోతుండ వలసినప్పటి సంగతి వేఱు కదా!

నేటి కథలలో మొత్తంలోని గుణ దోషాలను స్థూలంగా చెప్పడం సాధ్యమయితే—అసాధ్యం కాకున్నా దుస్సాధ్య మనుకొండి— ప్రధానగుణం— నేటి సమస్యలను మనుషులను మనసులను వాస్తవికంగా చిత్రించే ప్రయత్నం.

ప్రధాన దోషం—శిల్పానికి భాషకు తగినంత సత్త్వం చేకూర్చుకొని తద్వారా వానికొక సాహిత్య స్థాయిని కల్పించే ప్రయత్నం అల్పంగా. కొన్నిట అత్యల్పంగా కానరావడం. ఆ గుణం ఎక్కువగా. ఈ దోషం తక్కువగా ఉన్నవి మంచివన్న మాటే కదా.

ఈ దృష్టితో కొత్తగావచ్చిన కొన్ని కథలనూ కల్పనలనూ అనూకృతులను పరామర్శిస్తాను.

* * * *

చాల కాలంనుంచీ తెనుగునాట కథకులుగా వాసికెక్కి అనేకం వ్రాసిన, వ్రాస్తున్న మల్లాది వారి కథల సంపుటులు రెండు వెలువడినవి.

ఒకటి—మునిగోరంట; రెండు—రంగవల్లి. (కథకుడు శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి; ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2. వెల:ఒక్కొక్కటీ రూ. 1.25)

మునిగోరంట అనే తొలి సంపుటిలో పది కొండూ; రెండో రంగవల్లిలో నెమో పదీ కథలున్నవి.

ఈ కథలలో ప్రప్రధానమైన బలం భాషలో ఉన్నది.

చిక్కని తెనుగు నుడికారపు సొంపు చెంబుల కొలది కాదు చేదల కొలది వీనిలో చేదుకొన వచ్చును.

వ్యావహారికం అనేక విధాలు. అందులోనూ సాహిత్యంలో ఉపయోగించే దానికీ, కేవలం విషయ వివరణకూ, సంగతి సందర్భాలు తెలుపుటకూ ఉపయోగించే భాషకూ సహజంగా విభిన్నత వుంటుంది—వుండవలెను కూడా.

మరి సాహిత్యంలో ఉపయుక్తమయ్యే భాష తోనే కొందఱు కేవలం నిరాడంబరమైన మామూలు మాటలను వాడితే, మరి కొందరు మరీ బిలిబిలి పలుకులను ఒలకబోస్తే—అటూ ఇటూ నాలిపోక చిక్కని చక్కని తెనుగును ఉపయోగించేవారు భాషను పూర్తిగా తమ భావ ప్రకటనకు వినియోగించుకుంటారు.

ఎటూ కాని ఆంగ్లాంధ్రమో, సంస్కృతాంధ్రమో, సంకరంచేసి తెనుగు గుండెలోనికి సరాసరి చొప్పే దూఅలేని భాషతో కొందఱు సతమతమై పోతారు.

మరి ఈ కథలలోని వ్యావహారికం కాస్త శిష్టులలో సర్వే సర్వత్రా ఇరవై ముప్పై ఏళ్లకు ముందూ, క్వాచిత్కంగా నేడూ వినవస్తున్న తెనుగు.

అంతేకాక కథకూడా కావ్యంలాంటి కల్పనాత్మక సాహిత్య విభాగమేనని మఱచిపోక వక్రోక్తులూ, వ్యంగ్యోక్తులూ కోకొల్లలుగా వెదజల్లడం కూడా వీని ప్రత్యేకత.

అలాగే చక్కని శిల్పిక లుంచడమున్నూ. అయితే, వీనిలోని సారస్యం, సార్థకతా అందటికీ అంత సులువుగా బోధపడ దనుకుంటాను. అప్రయత్నమూ ఉంటే బాగుండును.

ఇక వస్తు విషయంలో నీ రెన్నుడూ వాస్తవికతనే సరించినా, అంటులో ఏవో ఒక మనోవికారానికి ప్రాధాన్య మిస్తారు. మరి తీసుకునే సంఘటనలూ అలా పొదుగుకొని కాస్త "వైదిక హాస్యమో, వైష్ణవ సారస్యమో" అంటారే అలాంటిదానిలోకి జొరబడతారు. ఏమంటీ మీసాలు తీసేశారంటే ముద్దెట్టు కొనేందుకు వీలుగా ననే తరహాది "వైదిక హాస్యం." గోరు మోపి గిల్లని చిపురాకంటే సమర్థుడని పిల్ల అనేలాంటిది "వైష్ణవ సారస్యం," ఇవొకరకమైన పారిభాషిక పదాలే కానీ వాస్తవార్థ ప్రతిపాదకాలు కావు.

వీరి మధ్యాక్కర అనే కథ ముందుతరం ముసలాయన రసికతా, తర్వాతి మనవని అరసికతా స్ఫురింపజేసే కథ.

ఆ తాతయ్య ముసలమ్మకు అజంతా చిత్రాల పుస్తకం చూపితే ఆవిడ అవ్వ! అని విస్తుపోతుంది "తీగెకు కాయలు బరువటే" అంటాడు తాత.

మరి తను సరసుడుగా వుండిన శశిరేఖ మనుమరాలు కళ్లకు పొదాలు అద్దుకుందామని వస్తే దానికి సారెచీరా పెట్టిన తాతయ్య, మనవడు నిద్రపట్టక గుడ్లు మిటకరిస్తుండగా వచ్చి అంటాడు:

"పది నవరసులు బనారసు చీరకొంగుని ముడివేసి, మినపసున్ని ఉండలు గుటకేసి, చీకటి గదిలో దోమ తెరలో చితికి పోవలసిన పుణ్యజనులు మీరు" అంటాడు.

"ఈ ఇరవయ్యో శతాబ్దంలో సుఖంగా పాపం చేయగలిగిన మొనగాడు అంటూ లేడురా నాయనా! మీ రందరూ పూజ్యాలు" అన్నది తాతయ్యమాట.

బూతంటే భాములు కులకాలిగానీ ఉలిక్కిపడకూడ దంటారు తాతయ్య—

ఇవన్నీ తొలుత నేను చెప్పిన మాటకు మచ్చుకు చాలు ననుకుంటాను. నిజమే తాతయ్య "పాత పందిరి పట్టెమంచం బాగున్నట్టే కదా?"అని ప్రశ్నించగలడు కానీ మనం ఆలా అనగలమా, అనుకోగలమా?

ఇలా—కాస్త కండ గలదని—ఇష్టమున్న వారూ, కాస్త బండగా వున్నదని ఇష్టంలేని వారూ—అనుకునేందుకువీలైన ఘట్టాలూ మనసులూ వీనితో చాలా వున్నవి—అహనలాంటివి.

రాయలనాటి 'రంగవల్లి' ఉపొగానం 'ఆలాపన' మాంచి జిగీ బిగీఉన్నవి. మరి మధుర, మాపూర్వులనాటి మాంచి రసిక మహాశయులకూ మహా కవులకూ వాస్తవికం కావచ్చును.

ఏమైనా—"నా మనసులో ఒక మూలనున్నకిటికీని అనంత ప్రకృతి సౌందర్యంలోనికి ఆమె తెఱచింది" అనో, "ఆమె కళ్లు ఈ లోకంలోమూసుకొని ఆ లోకానికి తెరచుకున్న" వనో వ్రాస్తున్న విదేశీ తెలుగులో కాక చక్కని తెనుగులో ఈ కథలుండడం నా కెంతో ఆనందం కల్గించింది. మరి కాస్త వస్తుస్వీకారంలో రసికత కాస్త తగ్గి మామూలు అరకొరలూ ఆర్తులూ ఆవేదనలూ పొదుకొని వుంటే ఇంకెంత ఆనందించే వాడనో చెప్పలేను.

ఆ నాటి రాసిక్యం ఒక తీఱు—అనుకుంటూ శాస్త్రిగారిని అభినందిస్తున్నాను.

* * * *

తెనుగులోలాగే ఇతర భారతీయ భాషలలోనూ ఆధునిక సాహిత్యం కథానికలతో నిండి ఉన్నది.

వానిలో కొన్ని కథలు ప్రపంచ కథా వాఙ్మయంలో తావుచేసుకో దగినవి మన తెనుగులోలాగే చాలా వున్నవి.

మనకు పాశ్చాత్య కథానికల అనువాదాలు చాలా వచ్చినవి. కొన్ని యేండ్ల క్రితం వచ్చిన అనువాదాలు కొన్ని—నార్లగారి 'రష్యా కథలు' వంటివి, పి. వి. సుబ్బారావు గారి 'ప్రపంచ కథలు' వంటివీ—చాలా చక్కని భాషతో తెనుగు సాహిత్యానికి అమూల్య భూషణాలైనవి. మరి తర్వాత తర్వాత వచ్చిన, వస్తున్నఅనువాదాలలో చాలభాగం ముక్కస్య ముక్కోర్థః అన్నట్లుండి జీవం చేవా గోల్స్వోయి,గోర్కీ కథైనా ఇంతేనా అనిపించేరీతిగా వెలసి అనువాదమన్న దానికే అపప్రథను తెస్తున్నవి.

భారతీయ భాషలలోనుంచీ ముఖ్యంగా బెంగాలీ నుండీ శివరామ శాస్త్రిగారిలా ససిగల అనువాదాలు చేస్తున్న వారు తగ్గిపోయినారు—కానీ రావడం చాలా వస్తున్నవి.

ఇలాంటి సమయంలో చక్కగా భారత భాషలలోని కథలను సంకలనం చేసి, అనువదించి ప్రచురించుటకు ఆదర్శ గ్రంథమాల వారు నడుంకట్టుకోవడం ముదావహం.

వారి శాఖతో తొలి పూవుగా ఉర్దూ కథల సంపుటిని ప్రకటించినారు.

(తల్లి: ఉర్దూ కథల సంపుటి; అనువాదం: వేమూరి ఆంజనేయ శర్మ, ప్రచురణ: ఆదర్శ సాహిత్యమాల, 17—5—350 డబీర్ పుర వెలుపల, హైదరాబాదు—2. వెల: రూపాయి.)

ఉర్దూలో చిన్న కథ చాలా నిశితమూ, సున్నితమూ అయి జనమనః కందరాలలో దూరి అనంత కాంతులను వెదజల్లు తున్నది.

అంతేకాక వీనిలో ఒక ప్రత్యేకత ఏమంటే కేవలం సాంఘిక ప్రయోజన మున్న ఉదాత్తలక్ష్యంతో ప్రచురితమయ్యే కథల సంఖ్య మరీ ఎక్కువ. మరి ఉరుదూ భాష కూడా ఎంతో సుకుమారమూ, లలితమూ అయినదికదా.

ఈ సంపుటిలో ఎనిమిది కథలున్నవి. ముజీబ్, జకీర్ హుసేన్, రుక్కైయ్యా రిహానా, అఖ్తర్ హుస్సేన్ రాయపురి, కృష్ణచందర్, ప్రేమచంద్, సాదత్ హసన్ మంటోల ముఖ్య కథలందులోనివి.

రాయపురీ కథ లు, 'బిచ్చగాడు, స్మశానం' రెండూ నేటి దుర్వ్యవస్థలోని అవకతవకలను నిశితంగా విమర్శిస్తూ, కేవలం నీతి వాక్యాలుగానో, వినాద పరంపరగానో కాక కళాత్మకంగా చిత్రించినవి.

కిషన్‌చందర్ భైరవ మందిరం లిమిటెడ్ ప్రసిద్ధమైనదే. నేటికీ నడుచుండా ఇన మనుస్సులతో పేరుకున్న మూఢ విశ్వాసాలను మాయోగించుకొని మఠాలూ, మఠాధిపతులూచేస్తున్న కైంకర్యాన్ని తేటపరిచే కథ.

రుక్కైయ్యా రిహానా కథ 'తల్లి' చాలా బాగున్నది. కొడుకుకోసం ఏండ్లకొలదీ కాచుకొని, ఆతను రాగానే అన్నీ అమర్చి ఆనందంతో కన్నుమూసిన మాతృదేవి హృదయం మంత్రముగ్ధను చేస్తుం దిందులో.

వీనిలో కథలు అబ్బాస్‌ఖాన్ ఆతని మేకా భైరవ మందిరం లిమిటెడ్, పెద్దయింటి పిల్ల లాంటివి చాలాసార్లు పత్రికలలో ఎవరో ఒకరు అనువదించి చాలాసార్లు ప్రకటించినవే. కానీ వీరి అనువాదాలూ బాగున్నవి. సహజమూ, నిరాడంబరమూ, ధారానాహికమూ అయిన భాషతో నడుస్తున్న ఈ కథల సంపుటి తెనుగు పాఠకుల కొక విందు. మరి చక్కని కాగితంతో తక్కువ ధరతో వుండడం మరింత పసందు.

* * * *

కథలలాగే నవలలు కూడా నేడు విరివిగా వస్తూనే వున్నవి. పెద్ద నవలలు కొన్నింటిలో వలె కొన్ని తరాలూ, కొన్ని విశిష్ట యుగాలూకాక ఏ ఒక్క నిర్దిష్ట ప్రయోజనం కోసమో ఏ ఒక్క ప్రధాన సంఘటననో ఆలంబనం చేసుకొని నవలిక నవనవలాడుతుంది. దీని చిత్రపటం కథానికకంటె పెద్దది. పెద్ద నవలకంటె చిన్నది.

ఒకే ఒక ఘటన, ఒకే ఒక సంసారంలా కాక మరింత విరివి గల పరిధిలో వెలువడే నవలిక, ఒకప్పుడు నవలకూ కథకూ కూడా విభిన్నమై విశిష్టమై మనస్సు నాచికొంటుంది.

నేటి సాంఘిక జనస్థితీ, మన స్థితీ చిత్రీకరించుటకు నవలిక ఉత్తమోత్తమ సాధనం కాగలదు.

ఇలాంటి నవలికే "పంచకల్యాణి".

(పంచకల్యాణి—కర్త: కొడవటిగంటి కుటుంబరావు, ప్రచురణ: వరూధినీ గ్రంథమాల, ప్రతులకు ఆధునిక బుక్ డిస్ట్రిబ్యూటర్సు, 82 హనిబుల్లా రోడ్డు, మద్రాసు—17.

అయిదుగురు కల్యాణార్హులైన కన్యలు ప్రధానంగా వివాహం చేసుకొనుటకై పడే పాట్లూ ఆ తర్వాతి ఫలితాలూ ఇందలివస్తువు.

నిజంగా నేటి సాంసారిక జీవితంలో ఆడపిల్లల పెండ్లిండ్ల సమస్య అతి ప్రధానంగా తలిదండ్రులను చికాకు పెడుతుంది.

అందులోనూ కాస్త పచ్చగా వెచ్చగా ఉన్న ఇండ్లలో మరీ జటిల సమస్య ఇది.

ఒకే చోట, ఒకే వయసులో ఒకేరీతిగా దాదాపు బ్రదుకుతున్న వారి దృక్పథాలు—వివాహ విషయంలో—మటుకు వేర్వేరు.

ప్రేమించి పెండ్లి, కామించి పెండ్లి, కథ గడవక పెండ్లి, కవ్వించి పెండ్లి—ఇలా తరహా కొకటి చొప్పున కల్యాణ మంటపం అమరుతుంది.

కథకుడు ఏదో గబగబా ఒక సమస్య సృష్టించి దానిని తానే చిక్కుపడజేసి, తన కేటూ తెలును గనుక చిక్కు విప్పి కూచోకుండా నిర్మమంగా ఏరకం పెండ్లికి ఆ రకమైన సమస్యలు అంత ర్యాతమై ఉంటాయని చెప్పుకొనిపోవడం అభినందనార్హం. ఏ పాత్రతోనో కుమ్మక్కై మిగతావారిపై దుమ్మెత్తి పోయకుండా నడవడం అరుదు కనుక ఆ మా టంటున్నాను.

మరి కిల్లింలో ఒక నూతనతను ప్రవేశపెట్టి మిత్రుడు కుటుంబరావు కొత్తదారి తొక్కినాడు.

ఒక్క నాటకం రిహార్సలుకోసం అయిదుగురూ ఒక చోట చేరి చినుకులు పడుతుంటే కాసే పొగడంతో చిన్నగా ఆరంభమైన కథ, వారందరూ ఇళ్లకు వెళ్లి కన్ను మూసేసరికి చాలావరకు విప్పారి విరిసి రేకులు రేకులుగా విడుగుతుంది.

అట్లే నవల పూర్తిగా ఆ మరునాటితోనో మరు రాత్రితోనో ముగిసి ఉంటే ఇంకెంత విశిష్టంగా ఉండ నో ఆ పి [illegible] థ తెల్లవారేంగా నడిచింది కదా, ప్రయత్నించి వుంటే ఆ మిగతా నడవక పోవునా?

చదువూ సామూ వున్నా కొన్ని సమష్టి కుటుంబాలలో జనం కొత్తగా వచ్చిన కోడలిని కాకుల్లా ఎలా పొడుస్తారో, ఆ కొంపలోని మొగుడు తల్లి కిందో అక్క కిందో బిడ్డడై, ఆవిడను కళ్లజూడక పోగా ఎంత కశ్మలదృష్టితో చూస్తాడో వివరించిన ఘట్టం అతి వాస్తవికంగా ఉన్నది.

ఒక్క మాట—ఈ పుస్తకం మంచి నవలఅని తెలియనీకుండా అనవసరంగా మూడురంగుల్లో ఆడ బొమ్మలు అట్టమీదుంటేనే అమ్ముడు పోతాయన్నట్లుగా వేయడంవల్ల, అనంతంగా వస్తున్న చౌక నవలల్లో ఇది కలిసిపోయే ప్రమాద మున్నది—అలా ఎందుకు చేయాలి? కాస్త బాగా వేసి, బాగా ధర పెట్టినా నష్టమని నే నెన్నడూ అనుకోను.

పేరు విషయంలో అయిదు పెండ్లిండ్లకు సంబంధించినదని స్ఫురింపజేయాలన్న ప్రయత్నమున్నా పంచకల్యాణి రూఢ్యర్థం ద్వారా ధ్వని లాగితే ఏ మంత సరసంగా ఉండదు.

ఇది మినహా చక్కగా నేటి కల్యాణ సమస్యను కళ్లకు కట్టినట్లు చూపే ఈ నవలిక ఆంధ్ర ప్రజల మన్నన లందుకుంటుందనేందుకు నా కేమాత్రం సందేహం లేదు.

* * * *

ఏవో సంగతులు వివరించేవో, ఏదో అంశం ప్రచ్ఛన్నంగా చెప్పే కాక కమ్మని కబుర్లు నడిచే వ్యాసం కల్పనాత్మకమై ఈ వర్గంచేరవలోనిదే వస్తుంది.

ఒక్క విషయం కాదు అనేక విషయాలపై అనేక తరహాలుగా మాటా మంతీగా, పిచ్చాపాటీగా గుబగుబా మరీ లోతుకు పోక, మరీ పంతులయ్యలా బోధించక చర్చించుకొనే కల్పనాత్మక వ్యాసాలలో కథలలోని సొబగూ, కావ్యాలలోని ఒయ్యారమూ గుబాళించుకొనే వీలున్నది.

ఆంగ్లంలో అనేక రూపాలలో ఎందరెందరో గార్డినర్ మొదలుకు [illegible] ఎన్నెన్నో రూపాలతో దీనిని వెలువరించి మెరుగులు దిద్ది ఉన్నారు.

తెలుగులోనూ కొంత'లంగా ఈ శాఖ తీవసాగి పూలు పూస్తున్నది.

నార్ల గారి పిచ్చాపాటీ మాటా మంతీ ఆ మధ్య వచ్చినది. ఆట్లే ఎస్సే కొన్ని పుస్తక రూపంలో వస్తూనే వున్నవి.

ఇందుకు ముఖ్యంగా కావలసినది వివిధ విషయ పరిజ్ఞానం, నిశితమైన ఊహా చిత్రణం, నిర్మలమైన హాస్యం, నిరుపమానమైన పరిశీలన.

ఈ గుణాలలో ఎన్ని ఎంత ఎక్కువగా వుంటే అంతగా ఈ లఘు వ్యాసం రాణిస్తుంది. ఎంత తేటగా తేలికగా చెప్పగలిగితే అంతగా ఊటలూరుతుంది.

ఇలాంటి వ్యాస సంపుటమే 'మనతో మాట'.

(మనతో మాట; రచయిత్రి శ్రీమతి కె. లక్ష్మీ రఘురాం; ప్రచురణ: ఆంధ్ర మహిళా సభ, లజ్ చర్చిరోడ్డు, మైలాపూరు, మద్రాసు, వెల: రూపాయి.)

ముఖ్యంగా ఇది మహిళల దృష్టితో మనతో మాటగా వెలువడిన వ్యాస పరంపర.

కాస్త చురుకు పాలెక్కువనిపించినా, దురుసుతనం బలమనిపించినా మాంచి ఘాటైన వ్యంగ్యం చాలా వానిలో కానవస్తుంది.

స్త్రీలు, వారి సమస్యలు, వారి సమస్యలతో కల్లా జటిల సమస్యలైన భర్తలూ వగైరా వగైరాలపై రచయిత్రి వైయక్తికమైన దృష్టితో తన భావాలను నిశ్శంకంగా వెలువరించింది.

ఏమైనాసరే మీరు మీ భర్తల దగ్గర కారు డ్రైవింగ్ నేర్చుకోకండి—మొదలగు వానిలో చక్కని హాస్యం కానవస్తుంది.

ఎంత స్వతంత్రం, సమానతా అన్నా వివాహిత స్త్రీకి ఏవో కొన్ని ఇబ్బందులు సహజ ధర్మాలై ఏర్పడి ఆమెను కొన్ని ఉద్యోగాలకూవానికీ దూరంగా ఉంచుతుందన్న వానిలో కేవల స్త్రీత్వం కాక, అంతకు మించిన పరిశీలన గోచరిస్తుంది.

ఏవో ఆషామాషీగా వ్రాసినవీ, అలాగే చదువుకోవలసినవీ అన్న దృష్టితోనే చూడవలసినవి గనుక ఈ వ్యాసాలలో, ఆలా హాయిగా ఒకమారు చదువుకొని ఏ మహిళ అయినా కమ్మని నవ్వు నవ్వి నెమ్మదిగా కలల్లోకి వెళ్లిపోగల వీలున్నది. ఇంత కంటె ఇందులో ఉండవలసిన దేమిటి?

అమూల్యమైన సలహాలన్నది చిన్న స్కెచ్ లాగా టెలిఫోన్ సంభాషణగా నడుస్తుంది. ఇందులో వివాహం మంచిదా చెడ్డదా అంటూ జరిపిన చర్చ సున్నితంగా, సుమధురంగా ఉన్నది.

అదేదో సాంఘికంగా, మానసికంగా, శారీరకంగా అవసరమని తప్పితే ఎవరు మాత్రం వివాహము వలని ప్రయోజనము లెవ్వి? అని ప్రశ్నిస్తే ఏం చెప్పగలరు? సలహా బాగుంది—చాలాబాగుంది.

—విశ్వం.



కృష్ణాజిల్లా వీరపనేనిగూడెంలో భారత్ సేవక్ సమాజ్ యువజనవిద్యార్థి శిక్షణశిబిరం విద్యార్థులు శ్రమదానంతో రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

విశాఖపట్నం,రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచప్రసిద్ధి గాంచిన నవరత్న కల్ప కనిపెట్టినవారు

ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల వ్యాపించారు. వారిని దిగువచోట్ల చూడండి.

విశాఖపట్టణం: ప్రతి నెల 10 వ తేదీ మ. 2 గం. నుండి సా. 7-30 గం.ల వరకు గ్రీన్‌లాండ్స్ హోటల్, ఫోన్: 682.

రాజమండ్రి: ప్రతి నెల 11 వ తేదీ ఉ. 7-30 నుండి సా. 5 గంటల వరకు శాంతినివాస్, ఫోన్: 22-ఎ.

బెజవాడ: ప్రతి నెల 12 వ తేదీ వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్: 286.

గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181.

నెల్లూరు: ప్రతి నెల 14 వ తేదీ ఉ. 7-30 నుండి మ. 12-30 గం. వరకు అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100

మద్రాసు: ప్రతినెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫో: 84291.

హైదరాబాద్: ప్రతి నెల 27 వ తేదీ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫో: 5591

యందు వీరిని కలుసుకొని అతితేరిన వారి సలహా పొందండి.

ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న కల్ప సేవించండి:

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు; ఫిమ్ములా, బోదకాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.

తిరిగి ఆరోగ్యమును కూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత కరపత్రాలకు వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India).

N.9

బొల్లిమహాపాడ
చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటీ
కటలాగు,సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కొ

ముడి ఫిల్ముకు కోటా లైసెన్సు పద్ధతి

ఓ. జి. యల్. నుంచి తప్పించినట్లు ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7—సినిమాలో (గ్రాఫ్ ఫిల్ము, ఎక్స్‌పోజ్ చెయ్యనిది, (వైడేట్ బేస్ ఫిలింస్‌గాక) వోపెన్ జనరల్ లైసెన్స్ XLIV నుంచి వెన్వెంటనే తొలగించబడినట్లు ఇండియా ప్రభుత్వం నేడు అసాధారణ గెజెట్ ప్రకటన ద్వారా తెలియజేసింది.

ఎక్స్‌పోజ్‌కాని సినిమటోగ్రాఫ్ ఫిల్ము దిగుమతి కోటా లైసెన్సు పద్ధతికి గొని రావాలన్న అభిప్రాయంతోనే ఈ ప్రకటన చెయ్యబడ్డదని, కోటా లైసెన్సు విధానం ప్రత్యేకంగా ప్రకటించబడగలదనీ, ఇండియా ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రివర్గం ఒక ప్రకటనలో వివరించింది.

షోమన్

ఇంగ్లీష్ ఫిలిం పత్రిక

శ్రీ ఎస్. త్యాగరాజన్ యాజమాన్యాన శ్రీ కె. ఎ. పద్మనాభన్ సంపాదకులుగా వెలువడుతున్న సచిత్ర ఆంగ్ల ఫిలిం మాసపత్రిక యిది.

సినార్ ఆల్ఫెడ్రో మెకోరీ, శ్రీ ఎస్. ఎస్. వాణి, శ్రీ హరి, ఎస్. సుబ్రహ్మణ్యం మున్నగువారు వ్రాసిన చక్కని వ్యాసాలేగాక, నిర్మాణంలో వున్న చిత్రాల సమాచారాలు, నటీనటుల చిత్రాలు, రాశి ఫలితాలుకూడా వున్నవి.

పత్రికలోని వ్యాసాల ధోరణినిబటి అభివృద్ధిలోకి రాగలదని, మద్రాసునుంచి వెలువడే ఇంగ్లీష్ సినిమా మాసపత్రికలు చాలా తక్కువగా వున్న లోపాన్ని కొంతవరకు తీర్చగలదని చెప్పవచ్చు.

ఆర్టు సప్లిమెంటుతో 40 పేజీలు కల ఈ పత్రిక వెల 50 నయాపైసాలు. ప్రాప్తిస్థానం: షోమన్, 4 బృహదాంబాళ్‌వీధి. మద్రాసు-6.

భారతీయ నాట్యాల కాల పరిమితి

తగ్గించడం అవసరమని పాశ్చాత్య నటీనటుల సూచన

మద్రాసు, జూన్ 5—ప్రస్తుతం ప్రపంచ పర్యటన కొనసాగిస్తున్న అమెరికా బృందనర్తకి నర్తకులు మిస్ కరోలాగోయా, శ్రీ ఎం. మెట్టో నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, భారతీయ నృత్యాలు పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా అమెరికాలో ప్రజాదరణ పొందడానికి ఏలాటి చర్యలు తీసుకోవాలో చర్చ జరిపారు. భారతీయ నృత్యాలు సుదీర్ఘంగా వుండడంవల్ల అమెరికా ప్రజాసామాన్యం విసుగుపడుతుందని శ్రీ మెట్టో అన్నాడు.

తాము అమెరికా, కెనడాలలో వివిధ నృత్యరీతులుగల "ప్రపంచ నృత్య ప్రదర్శనాన్ని" రెండుగంటలలో జరుపుతున్నామని, తమ ఈ "ప్రపంచ నృత్య ప్రదర్శనం" నేర్చుకొనే భారతీయ నృత్యభాగం సంక్షిప్తంగా వుండక తప్పదని, అమెరికాలో కళను వ్యాపారదృష్టితో చూడడం అవసరమని అన్నాడు.

శ్రీ మెట్టో తలిదండ్రులు ఇటాలియనులు. కాని అమెరికాలో జన్మించాడు. అయన నృత్య సహచరి మిస్‌కార్లో స్పెయిన్‌లో పుట్టింది. వీరిద్దరు భారత పర్యటనలో పలువురు భారతీయ నృత్య నిపుణులను, నృత్య కళా విమర్శకులను కలుసుకుని సంప్రతించారు. శ్రీ మెట్టో భరత నాట్యాన్ని ఐదు సంవత్సరాలపాటు నేర్చుకున్నాడు. భరతనాట్యం అర్థమయ్యే పక్షంలో ఎవ్వరికైనా ఆకర్షనీయమే నన్నాడు. కాని అమెరికావంటి తీరికలేని దేశంలో ఇదొక యాతనే నన్నాడు.

ఇద్దరూ శనివారం వరకు ఇక్కడవుంచి కొలంబోకు వెళ్లి అక్కడినుంచి అమెరికా చేరుతారు.

అందాలు చిందే కావ్యనాయిక "ఎంకి"

(3 వ పేజీ తరువాయి)

ముందు జన్మలో ఎవరో ? అంటూ పూసుపోని ఆలోచనలలో పడిపోతాడు నాయుడు బావ. ఈ చిక్కు నువ్వు విప్పగలవా యెంకీ అంటూ ప్రశ్నిస్తాడు. వెనకటి జన్మలో ఎవరమే మనం ?అంటూ అడుగుతాడు. ముందు మనకో జన్మ వుందంటావా? అంటాడు.

నాయుడు బావ కళ్లకి యెంకి సౌందర్యరాశి. వనలక్ష్మి. ఆమె అన్న ప్రతిమాటా, చేసిన ప్రతి చేతా సౌందర్యంతో నిండి వుంటుంది. పడుకుంటే ఏదో భయపుట్టి—"అంసల్లె బొమ్మల్లె అందాల బరిణల్లె సుక్కల్లె నా యెంకి సురిగిపోయిందంట" అనిపించి కడుపులో చేయిపేసి కలచివేసినట్లు బాధపడతాడు నాయుడు బావ. యెంకి ఉందంటేనే చాలు నాయుడు బావకి ఏనుగంత బలం వస్తుంది. ఏతాము కెదురుగా ఎంకి కూర్చుంటే ఒంటరిగా ఎన్ని నీళ్ళైనా తోడి పోసేస్తానంటాడు. యెంకి సందడి వినిపిస్తే చాలు కళ్లు మూసుకుని మళ్లకి నీరుపెట్టేస్తాను. యెంకి గొలొకసారీ పక్క విసిరితేచాలు—తోటంతా రాజులా తప్పి పోసేస్తాను. యెంకి వుందంటే చాలు. నిబ్బరంగా నిద్రపోతాను—అంటాడు నాయుడు బావ.

యెంకితో సాంగత్యం కత్తిమీద సాములాంటిది నాయుడు బావకి. అయితేమటుకు? దాన్లోనే అమృతధారల చవులనందుకొన్నాడు. కలలో యెంకి కథలు చెప్తుంటే వూకొట్టడమే మహానందం. అందుకే నిద్ర లేపవద్దంటాడు.

"తెలివిరానాయికే
కలకరిగి పోతాది—
ఒక్క నేనే నాకు
పెక్కునీపులు నాకు" "లేపకే"

అంటూ వాపోతాడు. నీకు చిన్నతనం దేనికి? అందాలు నిన్నుచూసి దిద్దుకుంటారు. నీ చిన్ని పాపణ్ణి కిందికేనా దిగనివ్వక 'యెంకికోవం'టూ ఎత్తుకుంటారు. యెంకొక్క దేవతై వెలిసిందంటూ యింటింటా నాపేరు పెడతారు. నాకు చిన్నతనం ఎందుకు? సిగ్గెందుకు? అంటూ అమాయికంగా మురిసిపోతాడు నాయుడు బావ.

అమాయికత్వానికీ, సత్తెకాలపు తనానికీ నాయుడు బావ యెంకికేం తీసిపోడు. నాయుడు బావ ఎంత అమాయికంగా హృదయపూర్వకంగా యెంకిని ఆరాధించాడో ప్రేమించాడో, యెంకి గడసరిగా కన్పిస్తూనే అంతగానూ అతణ్ణి ప్రేమించింది.

ఎటొచ్చీ ప్రౌఢ నాయిక కనుక యెంకి సత్తెకాలపుతనంతో పాటే గడసరితనాన్నీ, నాజూకులనీ, సొగులనీ గుప్పించి మంత్రముగ్ధుణ్ణి గావించింది నాయుడు బావని.నీతోటే వుంటాను. నీమాటే వింటాను. నాకింకేం అక్కర్లేదు. నీ నీడలోనే నా కాపురం అంటూ హృదయం విప్పి చెప్తుంది. ఏటిదరికి ఒంటరిగా వెళ్లి ఏటి నురుగలని కల్లిప్పి చూస్తూ యిలాగే నావాడి మనసూ మరుగుతుంది, యీ చంద్రవంక పోగానే పొడ్డూ వస్తాడు అంటూ చెప్పుకుంటుంది. 'ఎప్పుడొస్తే [illegible] మనకి సుఖాలు?' అంటే కంటనీరు పెడ్తా [illegible] కుంటుంది. ఉత్తమ యిల్లాలిని నన్ను ఉసురు పెట్టకు. నిన్నుదోషం.నిద్రలో చూసిమనసుచెదిరి నంతమాత్రాన నన్ను నలుగురి నోళ్లలోనూ పడేలా చేసి చాటునుంచి చూసి ఆనందిస్తావా? అంటూ నిలదీసి అడుగుతుంది.

ఇంత మనసిచ్చిన నాయుడు బావని ఎన్ని ఆరట్లు పెట్టిందని! ఆడిస్త్రీ సహజం క్యాబోలు. కొందరు చూడండి. చిన్న పిల్లల్ని గిల్లెనా ఏడ్పిస్తారు. వాళ్లేడుస్తే వూరుకోపెట్టడం వీళ్లకి సరదా. సంతృప్తి. అలాగే యెంకినా అనిపిస్తుంది.

యెంకి వస్తుందని ఎదురుతెన్నులు కాచి కాచివున్న నాయుడు బావని విసిగించి విసిగించి ఆఖరుకి ఆలించింది. నీ వెళ్లిపోయావని ఒంటి పక్షిలా నే నల్లాల్లాడుతూంటే అమ్మలక్కలతో చేరి హాయిగా కబుర్లు చెప్పుకుంటున్నావా ?—అంటూ అడుగుతాడు అందుకే నాయుడు బావ.

బావనింతగా ఆక్రోశి[illegible] ధీర యెంకి. కొంచెం దూరంగా వెళ్లిపోతే—ఎంత విరహం ! 'ఎందుకో అలిగి యింకా రాలేదు. మనిద్దరికీ మధ్య ఎవరూ వద్దు. ఈ చేలూ తోటలూ అన్నీ నీవే' అన్నవాడు మళ్లా తిరిగేనా రాలేదు. ఈ రోజే మనకి శాశ్వతం. గాలికేనా నా కౌగిలి యివ్వను. ఇదుగో యీ చంద్రుడే మనకి పెద్ద మనిషి అన్నాడే అంటూ వేడిగా నిట్టూరుస్తూ వెన్నెట్లో ఒక్కర్తే తిరుగుతుంది. ఉస్సురనుకుంటూ కలత నిద్రలో కాలం గడుపుతుంది. మాట కోటలలో నన్ను ముసుగుతూ కాలక్షేపం చెయ్యమన్నావా? అని వాపోతుంది. మళ్లా యింత విరహంలోనూ పౌరుషం పోదు యెంకికి. "కందుటే ఎరుగని మనసుని గాయంచేశాం. అయితేనేం,కంట తడి పెడితే నీకే చేటని కంట నీరైనా రానివ్వను" అంటుంది. ఎంత ప్రౌఢతనం చాటినా నాయుడు బావలో ఐక్యం అయిన యెంకికి సాటి యెంకే. అందుకే నాయుడు బావ అంటాడు—

'ఎంకెవ్వ'రని లోక
మెపుడైన కదిపితే
వెలుగు నీడలవైపు
వేలు సూపిందీ—

అని. నిజంగానే నాయుడు బావా యెంకి వెలుగు నీడలే. పూవు నెత్తావులే.

గేయ సాహిత్యంలో యెంకి పాటలు విశిష్టస్థానాన్ని ఆక్రమించుకున్నాయి. జానపద గీతాలాగే యింకీ కొద్ది సంవత్సరాలుపోతే పల్లెసీమలకి ప్రాకి అక్కడి వాతావరణాన్ని పూర్తిగా పుణికి పుచ్చుకోవచ్చు. మొత్తానికి తెలుగు సాహిత్యంలోనే యింతటి రసవత్తరం అయిన ప్రేమికుల జంట అరుదంటే అతి యోక్తి కాదు

లెనిన్ శాంతి బహుమానం

నిబంధనలలో మార్పు

మాస్కో, జూన్ 5—ప్రపంచంలో వివిధ జాతుల మధ్య శాంతిని వర్ధిల్ల జేసిన వారిలో అగ్రగణ్యులుగా పరిగణించబడిన వారి కిచ్చే లెనిన్ శాంతి బహుమాన ప్రదాన సంఘం ఈ బహుమానానికి అర్హులను నిర్ణయించడానికి క్రొత్త నిబంధనలను రూపొందించినట్లు సోవియెట్ వార్తా సంస్థ "టాస్" విస్పష్టంగా ప్రకటించింది.

ఈ కొత్త నిబంధనల ప్రకారం ఈ బహుమానానికి అర్హుడుగా నిర్ణయించబడే వ్యక్తి తన కృషిద్వారా ప్రపంచంలో సుస్థిర శాంతి సాధనకు అందరికంటె మిన్నగా, విశిష్టంగా దోహదం చేస్తే చాలుననీ, అతని రాజకీయ ప్రాయాలు ఎటువంటివైనా, ఆతడు ఏ సార్జ్యం మతానికి, నిజాతికి చెందిన వాడైనా సరే విచక్షణ లేదనీ టాస్ వివరించింది.

[illegible] రాజాగోరి[illegible] త్యవం జరిపారు. ప్రథమంలో [illegible]ంపవరపు చౌదరిగారు వారి ధర్మపత్నితో పూజలు జరిపారు. పెద్దలకు నూతన వస్త్ర బహూకరణ జరిగింది. ఈ ఉత్సవానికి జిల్లాలోని పట్టణ అధికార, అనధికార ప్రముఖులను చందనతాంబూలాది ఫలములతో గౌరవించారు.ఈ సందర్భంలో శ్రీ ఉన్నవ చింపయ్యగారు వారి వస్త్రగృహంలో తేనీటి విందు గావించారు.

రూపవాణి

నేషనల్ ఫిలిం బోర్డు ఏర్పాటు-ఇండియా ప్రభుత్వం కృషి

నేషనల్ ఫిలింబోర్డు ఏర్పాటుకు ఇండియా ప్రభుత్వపు సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖా మంత్రివర్గం సంకల్పించి, ఒక నివేదికను తయారుచేసింది.

ఆ నివేదికలో బోర్డు లక్ష్యాలన్నీ వివరించబడ్డాయి.

సంస్కృతి, విద్య, వినోదాల వ్యాప్తికి ప్రధాన సాధనంగా సినిమాను అభివృద్ధి పరచడమే నేషనల్ ఫిలింబోర్డు ప్రధాన లక్ష్యమని ఈ నివేదిక పేర్కొన్నది.

ఈ బోర్డు నిర్వహించవలసిన విధులలో నేషనల్ ఫిలిం లేబరేటరీ ఏర్పాటు, దేశంలోని ఫిలిం సంస్థల కార్యక్రమాల మధ్య సమన్వయ సాధన, విద్యా, సాంస్కృతిక, బాలల చిత్రాలుగా విభాగించడానికి ఉపకరించే ప్రధాన సూత్రాల నిర్ణయం, విదేశాలకు ఎగుమతి చెయ్యదగు చిత్రాలను, ఫిలిం ప్రదర్శనోత్సవాలకు పంపదగు చిత్రాలను, ప్రభుత్వ బహుమతులకు అర్హతగల చిత్రాలను సిఫారసు చెయ్యడం, ఫిలిం పరిశ్రమకు సంబంధించిన యితర భోగట్టా సేకరణ కలవు.

నేషనల్ ఫిలింబోర్డుకు అనుబంధాలుగా ఒక ఫిలిం ప్రొడక్షన్ బ్యూరో, ఒక ఫిలిం సర్టిఫికేషన్ బ్యూరో, ఒక ఫిలిం ఇన్‌స్టిట్యూట్ స్థాపించబడగలవు.

ఫిల్ముల ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యడానికి తగు చర్యలు తీసుకోవాలంటూ లోకసభ, రాజ్యసభ చేసిన తీర్మానాలకు ఫిలిం ఎంక్వయరీ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 1956 డిసెంబర్ 10 వ తేదీన రాజ్యసభలో ఒక బిల్లుకూడా ప్రవేశపెట బడింది.

ఫిలిం ప్రొడక్షన్‌బ్యూరో స్వచ్ఛందంగా ఫిల్ముల నిర్మాణానికి సంబంధించిన సహాయ నిస్తూ సహాయం చెయ్యగలదు. ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఫిలిం నిర్మాణానికి సంబంధించిన అన్ని శాఖలలోను శిక్షణ నిస్తుంది. ఫిలిం సర్టిఫికేషన్ బ్యూరో కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డు నిర్వహిస్తున్న విధులన్నీ నిర్వర్తిస్తుంది.

ఫిలిం నిర్మాతలకు ఋణసహాయం చెయ్యడం కోసం ఒక ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకుకూడా యోచన జరుగుతున్నట్లు ఈ నివేదిక సూచిస్తున్నది. దీనికి సంబంధించిన వివరాలు నిర్ణయించబడుతున్నవట.

ఫిలిం పరిశ్రమ దేశంలో ప్రారంభమై 40 సంవత్సరాలు గడచినప్పటికీ యింకా అనిశ్చిత పరిస్థితులు తొలగని ఫిలిం పరిశ్రమకు నేషనల్ ఫిలింబోర్డు సంస్థాపన సహాయకారం కాగలదనే ఆశించవచ్చు.

శ్రీ బి. ఎన్. ఆర్. దర్శకత్వంలో తయారౌతున్న ప్రతిభా వారి "దొంగలున్నారు జాగ్రత్త" చిత్రం ఈ నెలలోనే విడుదల కాగలదని తెలుస్తున్నది. ఈ చిత్రంలో శ్రీమతి జి. వరలక్ష్మి, కుమారి గిరిజ, శ్రీ జగ్గయ్య, గుమ్మడి మున్నగువారు నటిస్తున్నారు.

వెలువడినది ! వెలువడినది !!

నా సత్యాన్వేషణము

రాధాకృష్ణ పండితుని "My Search For Truth" అను ఆంగ్ల గ్రంథమునకు శ్రీ బులుసు వేంకటేశ్వరులు ఎం.ఏ. గారి ఆంధ్ర వచనానువాదము. ఇది శ్రీ రాధాకృష్ణుని స్వీయ చరిత్ర. శ్రీవారి టోకియో ఉపన్యాసమునకు తెలుగు అనువాదము కూడ గ్రంథము చివర చేర్చబడినది. రాధాకృష్ణులు, వారి సతీమణి చిత్రపటములతో పూర్తి క్యాలికో బైండుతో ముద్దుగా ముద్రింపబడినది. వెల రు. 2/- పోస్టేజి 75 న.పై. రు. 2-75 ఎం.ఓ. చేయువారికి రిజిష్టరుబుక్‌పోస్టులో పంపబడును. వి.పి. పద్ధతి లేదు. బి. వి. & సన్స్, రామారావుపేట, కాకినాడ.

రాయలసీమ ట్యుటోరియల్ కాలేజి, కడప

ఇంగ్లాండు మొదలగు పాశ్చాత్య దేశములలో ఇరువది సంవత్సరముల విద్యాబోధనానుభవము గడించిన సుప్రసిద్ధ విద్యావేత్త పర్యవేక్షణ క్రింద నిర్వహింపబడుతున్నది.

ఆంధ్ర వేంకటేశ్వర విశ్వవిద్యాలయముల బి.ఏ., ఇంటర్, యస్. యస్. యల్. సి. తరగతులకు

10 6-57 నుండి పాఠములు ప్రారంభము

1956-57 సెప్టెంబరు, మార్చి ఇంటరు పరీక్ష ఫలితములు

పార్టు I 90% పార్టు III 100%

వి. యస్. శాస్త్రి, ఎమ్. ఏ., ప్రిన్సిపాల్.

మెక్లీన్సు యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!



సంగ్రహ ప్రకటనలు

కావలెను

మిక్కిలి ఆకర్షణీయమైన ఆఫ్ సెట్ అండ్ తదితర రకాల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేసే నిమిత్తం మంచి కమిషన్‌మీద ఏజంట్లు కావలెను.
వివరములకు:
Janata Calendar Mfg., Co., Post Box No. 6888. Calcutta-7.

యేజంట్లు కావలెను. అందరికి మంచి వరుమానము. సరుకునందు నమ్మిక. ఇంగ్లీషులో వ్రాయండి. **INDIA BUTTON Co, Barabazar Calcutta-7.**

విజయ విద్యాలయ హైస్కూలు, తాండూరు, హైదరాబాదు జిల్లా.
తెలుగు మీడియంకు దిగువ తెల్పిన టీచర్లు కావలెను.
1. ట్రెయినింగు పొందిన బి. యస్‌సి.
2. ట్రెయినింగు పొందిన బి. ఎ.

పర్వతప్ప కోర్వార్, సెక్రటరీ.

ఏజంట్లు కావలెను

మా అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేసే నిమిత్తం మంచి కమిషన్ మీద ఏజంట్లు కావలెను. (ఫ్రీ ఏజన్సీ షరతులకు ఒక శాంపిల్ ఆఫ్ సెట్ క్యాలెండరుకు వ్రాయండి. పోస్టు కార్డుకు జవాబు ఇవ్వబడదు.
Reliable Calendar Co., 390, Mahatma Gandhi Road, Calcutta-7.

మంచి సదవకాశము

సినిమా తారల కేలెండర్లు వివిధ రంగులలో 11"×18" సైజు రు. 0-8-6 లు మే. ఒక్కొక్క కేలెండర్‌తోబాటు ఫ్రీ కోపనుకూడా ఇవ్వబడును. ప్రతి సం. నకు సారి డ్రావేసి విలువైన బహుమతులు పంప... ఏజంట్లకు ధారాళమైన కమీషను. తమ సొంత పేర్లతోకూడ సరసమైన ధరలకు కేలండర్లు సప్లయి చేయగలము. వివరములకు పోస్టేజి పంపండి. భవానీ కేలండరు డిస్ట్రిబ్యూటర్స్ (రిజిష్టర్డు) తణుకు. ఆంధ్ర స్టేటు.

ప్రకటన

వ్యయముగా చక్కని ఇంగ్లీషు సులువుగా నేర్చుకొను పెట్టు?
3 వ ఫారం నుండి Matriculation, S. S. L. C. పరీక్షకు కావలసిన ఇంగ్లీషు ఒక్క నెలలో ఈ Self instructo... ...గు) తప్పక ...రలేదు. వెల ...vadanam, ...Dt.

...ఆపరేటర్స్, ఆపరేటర్స్ గవర్నమెంటు ప్రాస్పెక్టస్ ...స్టాంపులతో ...రాయల్ టెలిగ్రాఫ్స్ ...కోడ్ వైర్లెస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, పెరుమాల్‌పేట, వేపేరి, మద్రాసు-7.

...సి. యస్. ఆర్. శర్మ కాలేజి, ఒంగోలు.
కాలేజి 24-6-1957 తేదీన తెరువబడును. ప్రీ యూనివర్సిటీ క్లాసులో అడ్మిషన్‌లు 15-6-57 తేదీనుండి తీసికొనబడును. ఈ దిగువ కోర్సులలో విద్య గరపబడును.
పార్ట్ I ఏ. ఇంగ్లీషు.
,, II బి. తెలుగు, హిందీ, సంస్కృతము.
,, III మాథమాటిక్సు లేక లాజిక్కు, వరల్డు హిస్టరి, ఇండియన్ హిస్టరి, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, ఎకనమిక్సు, జాగ్రఫీ, అకౌంట్సు, కమర్షియల్ నాలెడ్జి.
50 నయా పైసలు పంపి దరఖాస్తు ఫారమును కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును.
వి. ముత్తు అయ్యర్, ప్రిన్సిపాల్.

ఆంధ్రా యూనివర్సిటీ
యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు కడపటి తేదీ పొడిగింపు.
యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు దరఖాస్తులు తీసికొనబడు కడపటి తేది 10-6-57 నుండి 15-6-57 కు పొడిగింపబడినది.
(సం) కె. రంగధామరావు, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

వి. యస్. రాజగోపాలన్ రేడియో ఇన్‌స్టిట్యూట్.
(గవర్నమెంటుచే రికగ్నైజు చేయబడినది)
నం. 1, స్మిత్‌లేన్, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.
(స్పెన్సర్సు దగ్గిర)
గవర్నమెంటు పరీక్షలకును, ఆమోదింపబడిన లండన్ డిప్లమా కోర్సులకును చేర్చు రేడియో ఇంజనీరింగు కోర్సులలో ప్రశస్తమైన శిక్షణ ఇవ్వబడును—ఉద్యోగములకు ఉత్తమమైన అవకాశములు—తప్పిన ఎస్. ఎస్. ఎల్. సి. లు, మెట్రిక్యులేట్‌లు, ఇంటర్మీడియేట్‌లు సంవత్సరం కాలం వృధా చెయ్యకుండా ఒక సంవత్సరపు కోర్సును చదువుకొనవచ్చును. ప్రాస్పెక్టసుకుగాను 50 న.పై.లు మనియార్డరు చెయ్యండి. ఫోన్: 86113.

రామదాసు కో-ఆపరేటివ్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి.
...పసరువైజరు తరితీతు 1-7-57 నుంచి ప్రారంభము. ఇందుకు దరఖాస్తులు 20-6-57 లోగా ఈ క్రిందివారికి చేరవలెను. ఒకరూపాయి పంపించినవారికి దరఖాస్తు ఫారము, తదితర వివరాలు పంపబడును. ప్రిన్సిపాలు.

ఒరిస్సా నుంచి బియ్యం ఎగుమతి నిషేధం

కేంద్రంచే సేకరణ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 7—ఒరిస్సాలో ప్రస్తుతం అందుబాటులో వున్న మిగులు బియ్యాన్ని పూర్తిగా సేకరించాలని (ప్రొక్యూర్ చేయాలని) ఇండియా ప్రభుత్వం నిర్ణయించి, ఆ రాష్ట్రం నుంచి బియ్యం, వడ్లు ఎగుమతిని నిషేధిస్తూ నేడొక ఉత్తరువును జారీ చేసింది.

ఒరిస్సా అవసరాలు పోను, న్యాయమైన ధరలకు యితర ప్రాంతాలకు సప్లయి చేయడానికి గాను 70 వేల టన్నుల నుంచి 80 వేల టన్నుల బియ్యం వరకు ఒరిస్సాలో లభ్యం కాగలవని అంచనా వేస్తున్నారు. కేంద్రం చేసిన ఈ ఉత్తరువువల్ల పశ్చిమ బెంగాల్‌కు బహుశా లాభించవచ్చునని అనుకుంటున్నారు.

సగటుధరకు తిండి గింజల అమ్మకం

రాష్ట్రాలకు అధికారం

న్యూఢిల్లీ, జూన్ 7—ఆహారధాన్యాల నిల్వలను నివారించడానికి ఈ మధ్యను చేసిన చట్టం ప్రకారం. బియ్యం నిల్వలు (నూకలు, వడ్లు నిల్వలు) విషయంలో తనకు సంక్రమించిన అధికారాలను, 12 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు చెలాయించవచ్చునని నేడొక అధికారప్రకటన చేశారు.

ఈ ఉత్తరువు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ కమీషనర్లు కూడా నిర్ణీతమైన ప్రాంతంలోని నిల్వదార్లు గత మూడు నెలలుగా ఆ ప్రాంతంలోని సగటుధరకు నిల్వలను తమకు అమ్మకం చేయాలని ఆదేశించవచ్చు.

కొత్తచట్టం ప్రకారం వున్న అధికారాలను పురస్కరించుకొని గత రెండు రోజులలోను కేంద్రం చేసిన ఈ రెండవ ఉత్తరువు మూడు నెలలు అమలులో వుంటుంది.

గ్రామరాజ్య శిక్షణ శిబిరం

భీమవరం, జూన్ 6—గ్రామరాజ్య శిక్షణ శిబిరం కన్వీనర్ శ్రీ పి. రామచంద్రరావుగారు (ప్రకృతి ఆశ్రమం, భీమవరం) ఇలా తెలియజేస్తున్నారు:

"పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ప్రకృతి ఆశ్రమమునందు జూన్ 24 నుంచి 30 వ తేదీ వరకు గ్రామరాజ్య శిక్షణ శిబిరం నడుపబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలనుంచి కార్యకర్తలు వచ్చి ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చు. శిక్షణ శిబిరంలో శిక్షణ పొందువారు తమ పూర్తి సమయమును గ్రామ రాజ్య నిర్మాణ కార్యక్రమమునకై వినియోగించువారై వుండాలి.

"శిక్షణ శిబిరంలో శిక్షణ పొందగోరుతున్నవారు తమ దరఖాస్తులతోపాటు రెండు రూపాయలు ప్రవేశరుసుముగా చెల్లించాలి. ప్రయాణ ఖర్చులు ఎవరివి వారే భరించాలి. శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్నంతకాలం భోజన వసతులు ఉచితంగా ఏర్పాటు చేయబడుతుంది.

"అఖిల భారత సర్వసేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ధీరేంద్రమజుందార్, శ్రీ వల్లభస్వామి, ఆంధ్రప్రదేశ్ నివేదకులు శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ గోపరాజు రామచంద్రరావు, తదితరులు శిక్షణ కార్యక్రమమునందు పాల్గొని ఉపన్యాసాలిస్తారు. శిక్షణ శిబిరమునకు రాదలచుకొన్నవారు ముందుగా తమ దరఖాస్తులను కన్వీనరు, గ్రామరాజ్య శిక్షణ శిబిరము, ప్రకృతి ఆశ్రమము, భీమవరము—అడ్రెసునకు పంపగోరుచున్నాము. శిక్షణ శిబిర నిర్వాహకుల అనుమతిలేకుండా ఎవరిని కూడా శిబిరములో విద్యార్థులుగా చేర్చుకొనరు."

(6 వ కాలం తరువాయి)

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ చర్యలకు ఇంకా కొంత ప్రతిఘటన వుంటున్నందుకు ఆయన విచారం ప్రకటించాడు. కాని, ప్రతిఘటన తగ్గుతున్నందుకు సంతోషం ప్రకటించాడు. వ్యాపారస్థుల చర్యలు దేశప్రయోజనాలకు ఉపయోగపడే టంతవరకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్ ప్రోత్సహించే సంస్థ అని, కాని అలాంటిసంస్థ శక్తిమంతంగా వుండాలని అన్నారు.

విదేశ మారకం సౌకర్యాలు సంపాదించడం నిమిత్తం ఎగుమతుల వ్యాపారానికి కలిగే అడ్డంకు ప్రభుత్వం పూర్తిగా తొలగిస్తుందని అన్నారు. విదేశ మారకం అవసరం పెక్కుసంవత్సరాలు లేకపోవచ్చునని; కాని పుత్పత్తి అవసరం మాత్రం కాలకాలం వుండని, కాగా విదేశ వ్యాపారం కొనసాగుతూనే వుంటుందని, కనుక మనం ఈ విషయంపట్ల విశేషశ్రద్ధవహించాలని అన్నారు.



శ్రీగోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారి మనుమరాళ్ల వివాహమహోత్సవాలు యిటీవల మానికొండలో జరిగిన సందర్భంలో తీసిన ఫోటో

"ఆంధ్రలో బియ్యం కొరత కలదనడం అసంగతం"—ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జెయిన్ ప్రకటన

రైతుల, మిల్లర్ల పూర్తి సహకారానికి విజయవాడలో విజ్ఞప్తి

(మన విలేకరి) విజయవాడ, జూన్ 7—

కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జెయిన్ నేడిచ్చట మాట్లాడుతూ ఆంధ్రలో బియ్యం కొరతగా వున్నదని చెప్పడం కంటె అసంగతమైన విషయం మరొకటి వుండబోదని గట్టిగా చెప్పారు. దేశం మొత్తంమీద ఈనాడు బియ్యం కొరత అనేది నిజంగా ఎక్కడా లేదన్నారు కూడా.

నిల్వల నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల దృష్ట్యా, తిండిగింజలకు యిప్పుడున్న హెచ్చు ధరలు క్రమక్రమంగా తగ్గిపోగలవని, ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం సప్లయి చేయడంలో రైతులు, మిల్లర్లు కూడా ప్రభుత్వంతో సహకరించగలరనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ "వ్యవసాయదారులలోను, వ్యాపారులలోను కూడా ధాన్యం నిల్వచేసే ధోరణి తగ్గనప్పుడు, తప్పని పరిస్థితులలో జోనల్ నిర్బంధాలను ప్రవేశపెట్టడానికికూడా ప్రభుత్వం వెనకాడదని" కేంద్ర ఆహారమంత్రి హెచ్చరించారు.

కేంద్ర ఆహారమంత్రి జెయిన్, డిప్యూటీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పగారితోను, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారితోను కలిసి నేటి మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు. ధాన్యాల నిల్వలను గురించి, ధరల స్థాయిని గురించి రైతులతోను, మిల్లర్లతోను సమాలోచనలు జరిపారు. నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల కలక్టర్లు ఆహారపరిస్థితిని మంత్రికి వివరించారు. సదరన్ రైల్వే, విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ యం. ఎస్. మూర్తిగారితో, రైల్వే వ్యాగనుల సప్లయి, 1954-55 లోను, 1955-56 లోను రైల్వేలలో జరిగిన బియ్యం రవాణాను గురించి మంత్రి శ్రీ జెయిన్ చర్చలు జరిపారు.

ఈ సమాలోచనల అనంతరం శ్రీ జెయిన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర నుంచి ఎగుమతి చేయదగిన బియ్యం అయిదు నుంచి పదిలక్షల టన్నుల వరకు కలవని, అందులో రెండు లక్షల పాతికవేల టన్నులను రైల్వేవారిప్పటికి రవాణా చేశారన్నారు. 1954-55 లో అయిదు లక్షల 80 వేల టన్నులు, 1955-56 లో నాలుగు లక్షల 70 వేల టన్నులు రవాణా చేశారన్నారు.

విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ జెయిన్ సమాధానం చెబుతూ తూర్పు పాకిస్తాన్‌కు కొన్ని బియ్యం దొంగ రవాణా జరుగుతున్న మాట నిజమేనని, దీనిని నివారించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల అసోసియేషన్ వారు కేంద్ర ఆహార మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, బ్యాంకులు గ్రామీణులకు హెచ్చుగా పరపతి సౌకర్యాలు యిచ్చినందున, స్థానికంగా కొనుగోలు పన్ను హెచ్చుగా విధిస్తున్నందున, రైల్వే వ్యాగనుల సప్లయి కొరతవల్లను, ఈ ఏడాది పంటలు సరిగా పండనందున బియ్యం ధరలు పెరిగిపోయినవని వివరించారు. పెద్ద వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు బ్యాంకులు యివ్వడం వెంటనే మానివేయాలని, బ్యాంకుల గ్యారెంటీకింద లక్షన్నర టన్నులు కలవని, బ్యాంకులు కనక తలుచుకుంటే ఆ నిల్వలన్నీ మార్కెట్‌కు చేరడంతో, ధరలు వెంటనే తగ్గిపోగలవన్నారు.

ధాన్యం నిల్వలను నిరుత్సాహ పరచడానికిగాను ప్రభుత్వం అవసరమని తలచి ఒక వేళ జోనల్ పద్ధతిని అమలు జరిపితే) ఆహార మండలాలను ఏర్పాటుచేస్తే) కేరళ, బొంబాయి, సౌరాష్ట్రలను కూడా ఆంధ్రప్రదేశ్‌తో చేర్చి ఒక మండలం చేయాలని సూచించారు.

కేంద్ర మంత్రులు నేటి సాయంకాలం కృష్ణా బ్యారేజ్‌ని సందర్శించారు. రాత్రి రైలులో బయలుదేరి మంత్రులు శ్రీ కృష్ణప్ప, శ్రీ జెయిన్ మద్రాసు వెళ్లిపోయారు.

దక్షిణ ఆహారమండలం: కేరళ ప్రభుత్వం విముఖత్వం

తిరువేంద్రం, జూన్ 6—కేరళను మినహాయించి, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లతో మద్రాసు ప్రభుత్వం కోరుతున్నట్టు దక్షిణ ఆహార మండలం ఏర్పాటుకు "మాకు కావలసిన సప్లయిలు పూర్తిగా చేయడానికి కేంద్రం బాధ్యత వహించనప్పుడు" తా నెంతమాత్రం అంగీకరించనని కేరళ ఆహారమంత్రి శ్రీ కె. సి. జార్జి నేడిచ్చట చెప్పారు. తొమ్మిది పది తేదీలలో బెంగుళూరులో జరగనున్న దక్షిణాది ఆహార మంత్రుల, కేంద్ర ఆహార మంత్రుల సమావేశంలో తా నీ విషయాన్ని స్పష్టం చేయగల నన్నారు.

మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లను కలిపి ఆహార మండలాన్ని ఏర్పాటుచేస్తే, అది స్వయంపోషకంగా వుండగలదని, కొరత రాష్ట్రంగా వున్న కేరళ రాష్ట్రంవల్లనే తమకు చిక్కులు వస్తున్నాయని ఈ రాష్ట్రాలు వాదిస్తున్నాయి. పోతే, ఒరిస్సాలోని మిగులు బియ్యాన్ని పశ్చిమ బెంగాల్‌కు సప్లయి చేసి, విదేశాల నుంచి దిగుమతి చేస్తున్న బియ్యాన్ని కేరళకు సప్లయి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇలా దిగుమతుల పైన ఆధారపడడం చిక్కులకు దారితీస్తుందని కేరళ ఆహార మంత్రి స్పష్టం చేశారు. ప్రొక్యూర్‌మెంట్, ధరల కంట్రోలు వంటి యోచనలు ప్రభుత్వానికి లేవని, కేంద్రం పూర్తి సప్లయిలు చేసినప్పుడే కేరళ ప్రజలకు తిండిగింజలకు పూర్తి గ్యారెంటీని తా నివ్వడం సాధ్యపడగలదని కేరళ ఆహార మంత్రి శ్రీ జార్జి స్పష్టం చేశారు.

ఐదుగురు బిడ్డలను కన్న ఆఫ్రికన్ స్త్రీ

పోర్చుగీస్ తూర్పు ఆఫ్రికాలో

మరిక్‌కోమార్క్యూస్, (పోర్చుగీస్ తూర్పు ఆఫ్రికా) జూన్ 6—విలాడిజ్‌బెల్ ఆసుపత్రిలో ఒక ఆఫ్రికన్ స్త్రీ నేడు నలుగురు మగ శిశువులను, ఒక బిడ్డను కన్నది.

అంతా కుశాలాగా వున్నారు. ఈమె లోగడ ఒకసారి కవలను, ఒకసారి ముగ్గురిని, మరొసారి నలుగురిని, యిప్పుడు అయిదుగురిని కన్నది. 14-మంది ఆడ బిడ్డలు క్షేమంగా సజీవులై వున్నారు.

తల్లిని, పిల్లలను చూడడానికి పట్టణంలోని ప్రజలంతా విరగబడ్డారట.

ఎగుమతి వ్యాపారస్థుల రక్షణకు "కార్పొరేషన్"

—మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ హామీ

న్యూఢిల్లీ, జూన్ 7—నేడు విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఎగుమతి సలహా సంఘం సమావేశంలో వాణిజ్య, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ విదేశ వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఒక బోర్డు నెలకొల్పబడుతుందని ప్రకటించడం పాఠకులకు విదితమే. ఎగుమతిదారులకు ఎగుమతి వ్యాపారంతో చిక్కులు తొలగించి తగు రక్షణలు కల్పించడానికి ప్రభుత్వ యాజమాన్యంలో ఒక కార్పొరేషన్ నెలకొల్పబడుతుందని కూడా ఆయన తెలిపారు.

ఎగుమతి వ్యాపారం బోర్డులో విదేశ వాణిజ్యంతో సంబంధమున్న సంయుక్త కార్యదర్శులు సభ్యులుగా వుంటారు. బోర్డు చర్చలను కొనసాగించి, వివిధ సంస్థలను దేశ ప్రయోజనం కోసం వినియోగించుకొనడానికి తోడ్పడడం నిమిత్తం "డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్" అనే కొత్త పదవి ఏర్పాటు చేయబడుతుంది.

వ్యాపారస్థులకు కొన్ని సౌకర్యాలు కలిగించగలమని, ఈ ఎగుమతి వ్యాపారం వ్యాపారస్థులే చేయాలని ఆయన అన్నారు.

వ్యాపారస్థుల అభ్యర్థన

ఎగుమతి సుంకాల తగ్గింపు; రద్దు, ఎగుమతి చేయబడే వస్తువులకు రైల్వే కన్సెషన్‌లు, ఎగుమతి రాబడిపై పన్ను రిబేటు మున్నగు సౌకర్యాలు కలిగించాలని నేడు పలువురు కోరారు.

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. ఎం. చినాయ్ ప్రసంగిస్తూ, దేశం ఎగుమతులను హెచ్చు చేయాలని, ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేసి, దేశంలో ఎగుమతి వాతావరణం—ఎగుమతులపట్ల ఆసక్తి— కలిగించినప్పుడే సాధ్యమన్నాడు. వాణిజ్య పరిశ్రమలకు ప్రాధాన్యమివ్వాలని, ఎగుమతులు అవసరం గనుక, దేశంలో వస్తువుల కొరతను సహించాలని ప్రజలకు ప్రభుత్వం స్పష్టపరచాలని, ఎగుమతులపై అమ్మకం పన్ను విధించబోమని రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇవ్వాలని, నిర్దిష్ట వస్తువుల ఎగుమతి రాబడిపై పన్ను రిబేటు పరిమితమైన గడువు వరకు చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం తగు పథకం సిద్ధపరచాలని, రైల్వేలు ఎగుమతి వస్తువుల రవాణాలో తోడ్పడడం మాత్రమేకాక ఎగుమతులకు కన్సెషన్లు కూడా ఇవ్వాలని కోరాడు.

ఎగుమతిదారులకు పరపతి సౌకర్యాలు కలిగించడంలో రిజర్వు బ్యాంకి ఇతర బ్యాంకులకు తోడ్పడాలని అన్నాడు.

అసోసియేటెడ్ చేంబర్ ఆఫ్ కామర్స్ (కలకత్తా) ప్రతినిధి శ్రీ డబ్ల్యు. హెచ్. ఎస్. మైకేల్‌మోర్ ప్రసంగిస్తూ, సాధ్యమైన రంగాలలో ఎగుమతి సుంకాలు పూర్తిగా రద్దు చేయాలని, ఎగుమతి వస్తువులపై సుంకం రిబేటుకు క్రమపద్ధతి వుండాలని అన్నాడు.

శ్రీ నేవిల్లీ ఎన్. వాడియా (బొంబాయి) ఇండియా నూలు బట్టల ఎగుమతి హెచ్చింపుకు తగు చర్యలు తీసుకోవాలని కోరాడు.

శ్రీ మదన్‌మోహన్ మంగల్‌దాస్ ప్రసంగిస్తూ, మిల్లులు ఎగుమతుల ద్వారా సంపాదించే విదేశీ మారకం సౌకర్యంలో కొంత మిల్లుల ఆధునిక కరణకు వినియోగించాలన్నాడు.

శ్రీ డి. పి. గోయెంకా జనపనార పరిశ్రమకు సంబంధించిన సమస్యలను చర్చిస్తూ, ఇనుప తెర దేశాలు లోగడ మన జనపనారను హెచ్చుగా దిగుమతి చేసుకొనేవారని, ఈ సంవత్సరం ఒక్క ఆర్డరుకూడా పంపలేదని ఈ దేశాలకు జనపనార ఎగుమతి సౌకర్యాలు అభివృద్ధి పరచడానికి కృషిచేయాలని సూచించాడు.

నూలు నిల్వలు

శ్రీ ఆర్. వెంకటస్వామినాయుడు ప్రసంగిస్తూ, బజార్లలో నూలు నిల్వలు పెరిగిపోవడంవల్ల ధరలు విపరీతంగా పడిపోయాయని, కనుక ఈ నూలు ఎగుమతికి ప్రభుత్వం అనుమతించాలన్నారు.

ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీసభ్యుడు శ్రీ రతిలాల్ గాంధీ ప్రసంగిస్తూ, ప్రజలు కొంత సహనం చూపితే ఆహార పదార్థాలకు వుపయోగపడే నూనెలను భారతదేశం ఎగుమతి చేయవచ్చునన్నాడు.

శ్రీ మద్ది సుదర్శనంగారు ప్రసంగిస్తూ, కొంత వేరుసెనగ నూనె ఎగుమతికి అనుమతించాలని కోరారు. కొబ్బరినూనె, అంతే మీర వేరుసెనగనూనె ఎగుమతికి విడుదల చేయాలని ఆయన కోరారు.

శ్రీ మదన్ మోహన్ రూయియా ప్రసంగిస్తూ, ఇటీవల రద్దు చేసిన పుత్తి ఎగుమతి లైసెన్సులను పునరుద్ధరించాలని కోరాడు.

శ్రీ ఎం. ఎస్. ఎ. మజీద్ ప్రసంగిస్తూ, చేనేత పరిశ్రమకు "ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్" నెలకొల్పాలని కోరాడు. అమెరికా ఇండియా చేనేత వస్త్రాలపట్ల చూపుతున్న శ్రద్ధ కేవలం మన డిజైనులను సంపాదించుకొని తమ దేశంలో వాటిని వుత్పత్తి చేయడం వరకే నన్నాడు.

శ్రీ మురార్జీ:—"నేను అనుకోను. ఇది అన్యాయమైన వాక్య" అని సమాధానం చెప్పారు. చేనేత పరిశ్రమ ఎగుమతికి ప్రత్యేకమైన కౌన్సిల్ నియమించాలని, ప్రైవేటు చేనేత పరిశ్రమదారులకు రిబేటు ఇవ్వాలని చేసిన సూచనలను ఆయన నిరాకరించారు. చేనేత కార్మికుల సహకార సంఘాలకు ప్రభుత్వం విశేష ప్రాధాన్య మిస్తున్నదని మంత్రి అన్నారు.

శ్రీ అబ్దుల్ వాహిద్ 1957-58 లో చర్మాల ఎగుమతి వ్యాపారం చాల హెచ్చుగలదని మంత్రికి హామీయిచ్చాడు. నిరుడు చర్మాల ఎగుమతి 29 కోట్ల 10 లక్షలు గాకా, ఈసారి విదేశాలలో మన చర్మాలకు, చర్మ వస్తువులకు వున్న గిరాకీనిబట్టి ఎగుమతులు 40 కోట్ల రూపాయలవరకు హెచ్చవచ్చునని అన్నాడు. చర్మ వ్యాపారంలో ఎగుమతి దారులకు బ్యాంకులు తగు పరపతి సౌకర్యాలు కలిగించా లన్నాడు.

ఇండియా ఫిలిములు వినిమయ విధానంపై విదేశాలకు ఎగుమతి చేయడానికి అనుమతించాలని శ్రీ ఎం. బి. బిల్లిమోరియా సూచించాడు.

దీనికి మంత్రి శ్రీ దేశాయి సమాధానం చెబుతూ ఎగుమతులు వినిమయ పద్ధతిని జరిగితే ఎగుమతి ఆదాయం అభివృద్ధి కాదన్నాడు.

శ్రీ అమర్ సింగ్ విదేశాలలో ఇండియా చేతిపనుల వస్తువులకు గిరాకీ హెచ్చుగా వుంది గనుక వాటి ఎగుమతి బాగా జరగాలన్నాడు.

ఇండియాలో తయారైన వున్ని ఎగుమతికి ప్రోత్సాహముండాలని శ్రీ కె. పి. షా కోరాడు.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చి డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ ప్రసంగిస్తూ, దేశ ప్రజలు ఎగుమతులను ప్రోత్సహించడానికి వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. ఎగుమతివ్యాపారం నానాటికి వృద్ధి అవుతూవుందని, ఎగుమతి చేయదలచిన వస్తువుల రవాణాకు ప్రత్యేకపు రైల్వే సౌకర్యాల రూపంలో సబ్సిడీ లివ్వాలని అన్నాడు.

శ్రీ టి. ఎం. రంగాచారి ప్రసంగిస్తూ, ఇండియా పొగాకు ఎగుమతి, దాని నాణెంపై ఆధారపడి వుంటుందని, ఆ నాణ్యం కాపడానికి ఇన్‌స్పెక్టర్లకు మంచి జీతాలివ్వాలని సూచించాడు. కప్పలు, పెద్ద రొయ్య చేలకు విదేశాలలో మంచి గిరాకీ వున్నదన్నాడు.

ఇంజనీరింగ్ పరికరాలవల్ల ఎగుమతి వ్యాపారంలో కలిగే చిక్కులు చాలవరకు తొలగగలవని శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్ అన్నాడు.

శ్రీ పి. జె. వర్గీస్ ప్రసంగిస్తూ, జీడిపప్పు ఎగుమతికి, ముఖ్యంగా తూర్పు ఆసియా, ఆస్ట్రేలియాలలో ఎగుమతికి అవకాశం చూడాలని సూచించాడు. కప్పలు, రొయ్యలు మంచి విదేశ మారక సౌకర్య సాధనా లన్నాడు.

శ్రీమతి పావుల్ జయకర్ ప్రసంగిస్తూ, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికికాక, వ్యాపారం చేయడానికే ప్రత్యేక సంస్థ నెలకొల్పాలని సూచించింది.

శ్రీ ఎన్. జి. మోహట్టా వున్ని ఎగుమతి ఉచితంగా జరగాలని సూచించగా, జి. ఎల్. బన్సాల్ వోడ రవాణా చిక్కులను గురించి ఫిర్యాదు చేశాడు. తగిన వోడ సౌకర్యాలు లేనందున ఇండియా ఎగుమతి వ్యాపారం దెబ్బతింటున్నదన్నాడు.

మంత్రి శ్రీ దేశాయ్ సమాధానం

చర్చలకు మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ సమాధానం చెబుతూ, ఎగుమతి విషయంలో శ్రద్ధ చూపనివారిని వ్యాపారస్థులు తేనని, అలాంటి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎగుమతి వ్యాపారం కొనసాగిస్తే అది దానిని విముఖం పోనని, వ్యాపారస్థులకు అవకాశం వుండదని అన్నారు.

(మిగతా 2 వ కాలంలో)

"నాగార్జునసాగర్ కుడికాల్వకు ఆందోళన చెయ్యాలి"

శ్రీ ఎన్. జి. రంగాగారి ప్రబోధం

నెల్లూరు, జూన్ 4—నెల్లూరు జిల్లా భారత సేవక్ సమాజ్ తరఫున జడదేవి గ్రామంలో నిర్వహించబడిన యువజన, విద్యార్థి శిక్షణ శిబిర ప్రారంభోత్సవ సందర్భంలో పార్లమెంటు సభ్యులు శ్రీ ఎన్. జి. రంగాగారు ప్రసంగిస్తూ గ్రామాభ్యుదయ ప్రణాళికల నిర్వహణకు, యువకులలో క్రమశిక్షణ, బుజుప్రవర్తన పెంపొందించడానికి భారత సేవక్ సమాజ్ అత్యంత వుపయోగకరమని, స్వాతంత్ర్యసిద్ధికి ముందువలె కార్యకర్తలలో ఇప్పుడు నిర్మాణ కార్యక్రమంపట్ల వుత్సాహము, శ్రద్ధ అత్యావసరమని వుద్ఘాటించారు.

ప్రజలు మంత్రి పదవులకు ఇస్తున్న ప్రాముఖ్యం మితిమీరుతున్నదని పేర్కొంటూ, ఈ పోకడలను అరికట్టి నిర్మాణ కార్యక్రమం వైపు వారు మొగ్గునట్లు చెయ్యడానికి ఈ సంస్థ చక్కగా వుపయోగపడగలదన్నారు. కేవలం అన్ని పనులకు ప్రభుత్వం వైపు దృష్టి సారించక, స్థానిక ప్రముఖులు చొరవతో ముందుకు వచ్చిననాడే ప్రగతి సులభసాధ్యం కాగలదనికూడా ఆయన చెప్పారు. ఈ శిబిరం నిర్వహించుటలోను, శిబిరవాసులతో కలిసిమెలిసి దాదాపు ఒక మైలు రోడ్డు నిర్మించుటలో స్థానిక ప్రజలు చూపిన వుత్సాహం, శ్రద్ధ ప్రశంసనీయమని అన్నారు.

తర్వాత శ్రీ రంగాగారు నాగార్జునసాగర్ కుడికాల్వ విషయమై ప్రస్తావించి, ఈ కాల్వ క్రింది రైతాంగం మెలకువతో చురుకుగా కృషి కొనసాగించవలెనని వుద్బోధించారు. రానున్న 15 లేక 20 సంవత్సరాలలో ఈ మెట్ట తాలూకాలు నాగార్జునసాగర్ నీటి ద్వారా సస్యశ్యామలమై భోగభాగ్యములకు ఆటపట్టు కాగలదని తమ ఆశాభావం ప్రకటించారు.

ఆహారధాన్యాల ధరలను గూర్చి పేర్కొంటూ రైతుకు రెట్టింపు ధర, చౌకధరలకు అవసరమైన ఆహారధాన్యాల సరఫరా, వ్యవసాయ కూలీలకు కనీస కూలీలు ప్రాతిపదికగా కలిగిన విధానం ఆహార సమస్యను పరిష్కరించగలదని వివరించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ పొలెపు దశరథరామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. జడదేవి గ్రామ సమీపంలోని మామిడితోపులో ఏర్పాటు చేయబడిన ఈ శిబిర నిర్వాహకుల తరపున శ్రీ ధనేకుల నరసింహంగారు అతిథులకు, వక్తలకు స్వాగతం చెప్పారు. ప్రార్థన జరిగిన పిమ్మట శ్రీ రంగాగారికి వుదయగిరి తాలూకా రైతుల తరపున స్వాగతపత్రం, శిబిరవాసుల తరపున స్వాగత నవరత్నములు, బర్మా భారతీయుల తరపున దంతపు బుద్ధ విగ్రహం ఒకటి సమర్పించబడినవి.

గుంటూరు జిల్లా వాస్తవ్యులు శ్రీ ధారా నరసింగరావుగారు నాగార్జునసాగర్ నిర్మాణంతో గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని క్షామపీడిత ప్రాంతాలలోని ప్రజల మనస్సులో రేకెత్తిన తీయని వూహలను గూర్చి వివరిస్తూ రచించిన గేయం వుత్తేజకరంగా గానం చేశారు.

పిమ్మట "మందాకిని" సంపాదకులు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు ప్రసంగిస్తూ రంగాజీ సేవలకు ఆంధ్రదేశపు రైతాంగం ఎంతో ఋణపడివున్నదని చెప్పారు. జాతీయ విస్తరణ సేవా కేంద్రాలవంటి ప్రణాళికలపై జరుగుతున్న దుబారా ఖర్చును నిశితంగా విమర్శిస్తూ, ఆ ప్రణాళికల నిర్వహణను గ్రామ పంచాయతీలకు అప్పగించి భారత సేవక్ సమాజ్ వంటి సంస్థల ద్వారా నెరవేర్చవచ్చునని సూచించారు.

శ్రీ కొసూరి కన్నయ్యగారు ప్రతి గ్రామంలోను ఈ సమాజ శాఖలు నెలకొల్పవలెనని, నాగార్జునసాగర్ నిర్మాణంలో ఈ సంస్థ సహకారమును పొందవలెనని సలహా ఇచ్చారు.

శాసన సభ్యుడు శ్రీ దివి కొండయ్యగారు (కందుకూరు) కూడా జాతీయ విస్తరణ సేవా కేంద్రాలను తీవ్రంగా విమర్శిస్తూ, వాటిపై ఖర్చు చేయబడుతున్న ప్రతిఒక్క రూపాయ తుప్పుదండుగ అని పేర్కొన్నారు. వాటి ద్వారా ప్రజలకు చెప్పుకోతగిన మేలుగాని, ప్రజలలో వినూత్నోత్సాహమును రేకెత్తించుటగాని జరుగుట లేదన్నారు. వాటిపై వెచ్చించబడు ద్రవ్యమును స్థానికాభివృద్ధి ప్రణాళికలకు కేటాయించిన యెడల గ్రామసీమలకు ఎంతో మేలు కలుగుటకు అవకాశం గలదని అన్నారు. తర్వాత డాక్టర్ గోపాలాచారి, తదితరులు ప్రసంగించారు. జిల్లా భారత సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ రావిపాటి మహానందగారు వందన సమర్పణ చేశారు.

శ్రీ రంగాగారు గ్రామం వద్దకు రాగానే వారికి గ్రామస్థులు వుత్సాహభరితమైన స్వాగతమిచ్చారు. పిమ్మట శిబిరవాసులచే నిర్మింపబడిన రోడుకు శ్రీ రంగాగారు ప్రారంభోత్సవం జరిపారు.

మరు నాడు వుదయం తిరుగు ప్రయాణంలో శ్రీ రంగాగారు సంజమూరు గ్రామస్థుల ఆతిథ్యం, సన్మానం స్వీకరించారు. గ్రామ పంచాయతీ బోర్డులో సమావేశమైన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ, వారు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన కొత్త పన్నులను సమర్థించారు. ఇతోధికంగా ఆధునిక వసతులు కోరినపుడు ప్రజలు పన్నుల భారం సహించక తప్పదని, ఈ సందర్భమున ప్రతిపక్షముల ప్రచారమునకు లొంగరాదని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో పేర్కొనబడిన ఖాజీపేట—నెల్లూరు రైలు మార్గమును గూర్చి ముచ్చటిస్తూ, ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం కొత్త రైలుమార్గముల నిర్మాణం ప్రసక్తిని విరమించినదని తెలియజేశారు. ఎక్కువగా నాగన్న సప్లయి, తమలపాకుల రవాణా చార్జీల తగ్గింపు విషయమై రైల్వే అధికారులతో సంప్రదించగలమని అన్నారు.

ఈ సమావేశమునకు శ్రీ కాశిం వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు. శ్రీ గురిజాల వెంకట్రామయ్యగారు వినతిపత్రమును సమర్పించారు.

న్యూఢిల్లీ, జూన్ 7—ఇండియా ప్రతి నూలు ఎగుమతి నిబంధనలు సడలించబడుతాయని, ఇక ఒకటి రెండు రోజులలో ఈ మేరకు వుత్తరువు జారీ చేయబడుతాయని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన ఎగుమతి సలహా సంఘ సమావేశంలో తెలియజేశారు.

విజయవాడలో మహిళల సభ

చిత్తు తీర్మానాలపై చర్చలు

విజయవాడ, జూన్ 7—భారత జాతీయ ఫెడరేషన్ నాలుగు రోజుల మహాసభలు నిన్నటి నుంచి యిక్కడ ప్రారంభమైనాయి. మహిళల విద్య, వ్యభిచార వృత్తి నిర్మూలనం, అణ్వస్త్రాల నిషేధంవంటి సమస్యలపై చిత్తు తీర్మానాలు చర్చించబడినవి. రేపటి మహాసభలో తిరిగి ఈ తీర్మానాలన్నింటిమీద సమగ్రమైన చర్చలు జరగనున్నవి.

శ్రీ పుష్పమోయి బోసు అధ్యక్షత వహించిన ఈ సభకు దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి దాదాపు 315 మంది మహిళలు ప్రతినిధులుగా వచ్చారు. రష్యా, రుమేనియా, చెకొస్లోవాకియానుంచి సౌహార్ద ప్రతినిధులుగా ముగ్గురు వచ్చారు. నేటిరాత్రి ప్రతినిధులకోసం భారత నాట్య ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

కాశ్మీరు నుంచి హిమాచల ప్రదేశ్ వరకునూ ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోనూ గండమాల వ్యాధి ప్రబలంగా వున్నందున ఆ వ్యాధిని నిరోధించేందుకు భారత ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు జరుపనున్నది.

సన్‌లైటు బనీనులు
చాలా రోజులకు వచ్చును. గారంటీఅయిన సరుకు.
SUNLIGHT KNITTING CO.
TIRUPUR
Agents:
K.S. RANGANAYAKULU,
BEZAWADA-1

గుంటూరు, తెనాలి పట్టణ బాలుర సెకండరీ పాఠశాలల ఒకటవ ఫారములోనికి సమిష్టి ప్రవేశ పరీక్ష

4, 5 తరగతుల ఎలిమెంటరీ పాఠశాలల సిలబసు ననుసరించి జూన్ 20, 21 తేదీలలో ఆయా పాఠశాలలలో జరుగును. దరఖాస్తుఫారం 1 కి వెల రు. 1.25 న. పై. దరఖాస్తు ఫారములు జూన్ 15 వ తేదీలోగా ఆయా ప్రధానోపాధ్యాయులకు చేరవలయును. మరియొక ప్రవేశ పరీక్ష యుండదు.

కస్తల హనుమంతరావు, హెడ్‌మాస్టరు, హిందూ కాలేజి హైస్కూలు, గుంటూరు, సెక్రెటరీ, సమిష్టి ప్రవేశ పరీక్ష బోర్డు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు శాఖ, ఆర్. అండ్ డి., వరంగల్లుచే గుర్తింపబడిన కంట్రాక్టర్లనుంచి దిగువపనికై టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి. అవసరమైన వివరాలు, ప్లాను మున్నగువాటిని దిగువ సంతకం చేసినవారి కార్యాలయంలో కార్యాలయం పనిచేసే రోజులలో పొందవచ్చును.

ఆఖరు తేదీన టెండరు ఫారాలు అమ్మబడవు. రాబడి పన్ను చెల్లింపు సర్టిఫికెట్టును ముందు చూపడం అవసరం.

పనిపేరు: 1. వరంగల్లులో పాలిటెక్నిక్ భవనం నిర్మాణం.
అంచనా సొమ్ము ఐ. జి. లో. 9.15 లక్షలు.
కంట్రాక్టు మొత్తం: 7,07,126.
డిపాజిట్ వేయవలసిన 2 శాతం ఇ. ఎం. 14,143.
టెండర్లను తీసుకొనడానికి ఆఖరు తేదీ: 30-6-57.
పూర్తి చేయవలసిన కాలం: 1957-58 ఆర్థిక సంవత్సరంలో.

(సం) వై. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు శాఖ, ఆర్ అండ్ డి, వరంగల్లు.

ప్రకటన

డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మద్రాసు

ప్రింటింగు అండ్ అల్లయిడ్ టెక్నాలజీలో ఆల్ ఇండియా సర్టిఫికెటు కోర్సులో దిగువ తెలిపిన కోర్సులకు ప్రవేశమునకు మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ స్టేట్లకు చెందిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. హాండ్ కాంపోజిషన్.
2. లినోటైప్, ఇంటర్‌టైప్.
3. లెటర్ ప్రెస్ ప్రింటింగు.
4. బైండింగు, ప్యాకేజింగు (బైండింగు, స్టేషనరీ, ప్యాకేజి తయారీ).
5. లితోగ్రాఫ్ ప్రింటింగు.
6. లితోగ్రాఫ్ స్టోన్ అండ్ ప్లేట్ మేకింగు.
7. ఫోటో—ఎంగ్రేవింగు.
8. కెమెరా ఆపరేషన్.
9. లితోగ్రాఫిక్ ఆర్టు వర్కు.
10. మోనో—కీ బోర్డు.
11. మోనో—కాస్టింగు.

ప్రవేశమునకు అర్హతలు: పరిశ్రమలో పని చేయుచున్న అప్రెంటిస్‌లకును, పరిశ్రమలో ఉద్యోగము చేయుచున్న జూనియర్ పనివారికిని **(Junior Journeymen)** ఈ కోర్సులో ప్రవేశము కలదు. అభ్యర్థులు లెక్చర్లను అర్థము చేసికొనుటకు తగినంత ఆంగ్లభాషా జ్ఞానము కలిగియుండవలెను.

ఆంధ్ర, మైసూరు, కేరళ స్టేట్లకు చెందిన అభ్యర్థుల విషయమున ప్రెస్‌లలో అప్రెంటిస్‌షిప్ సంపాదించుటకు ఈ డిపార్టుమెంటు సహాయపడగలదు.

కోర్సుయొక్క కాలపరిమితి: పై కోర్సులు ప్రతి ఒకటియు మూడు సంవత్సరములకాలం పార్టు—టైముగ ఉండును. ఒక్కొక్కసారి ఒక్కొక్క కోర్సు మాత్రమే చదువవలెను.

ట్యూషన్ ఫీజు: సాలుకు రు. 36/- లు, రెండు సమాన వాయిదాలలో చెల్లించవలెను, ఇదిగాక స్పెషల్ ఫీజు.

ఈ కోర్సులు 1957 జులై 1 వ తేదీన ప్రారంభింపబడును. 13 నయాపైసల పోస్టేజి స్టాంపుగల కవరు పంపి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను ప్రిన్సిపాల్, సదరన్ రీజినల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగు టెక్నాలజీ, సెంట్రల్ పాలిటెక్నిక్, మద్రాసు—1, నుండి పొందవచ్చును. దరఖాస్తులు ప్రిన్సిపాల్, సదరన్ రీజినల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగు టెక్నాలజీ, సెంట్రల్ పాలిటెక్నిక్, మద్రాసు—1 కి 1957 జూన్ 22 లోపున చేరవలెను.

ఇంటర్వ్యూలకు పిలువబడు అభ్యర్థులు తమ స్వంత ఖర్చుమీద వచ్చుటకు సిద్ధపడి యుండవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

టెండరు నోటీసు

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రా

ఈ దిగువ సుదహరించిన పనికి 24-6-57 తేదీ సా. గుంటూరులో నాగార్జున సాగర్ కుడికాల్వ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరువారిచే ఆఫీసువద్ద తీసుకొనబడును.
2. టెండరు ఫారములకు దరఖాస్తు 12-6-57 వ తేదీ లోపల పెట్టుకొనవలెను.
3. టెండరు ఫారములు 15-6-57 తేదీనుండి అమ్మబడును.
4. టెండరు ఫారముల ఖరీదు సెట్టు 1 కి సేల్సు టాక్సుతో సహా రు. 8.12 (ఎనిమిది రూపాయలు పన్నెండు నయాపైసలు)
5. కంట్రాక్టు పరిమితి—ఆరుమాసములు
6. కంట్రాక్టు ఫారము: ఎల్. యస్.

పనివివరము: నాగార్జున సాగర్ కుడికాల్వ మై. 10/4 నుండి 10/6వరకు త్రవ్వుట
ప్రథమ ధరావతు రు. 4,400.
ఆదనపు ధరావతు రు. 4,400

(సం) యం. ఎ. రహిమాన్, సూపరింటెండింగు యింజనీరు, నాగార్జునసాగర్ కుడికాల్వ సర్కిల్.

శ్రీ గంగా ట్రావెల్స్

దక్షిణ దేశ యాత్ర

రామేశ్వరం, కన్యాకుమారి మొదలగు యాత్రలు. ఈ ప్రయాణమునకు స్పెషల్ ట్యూరిస్టు కారు యేర్పాటుచేయడమైనది.
20-6-57 తేదీ తిరుపతినుండి బయలుదేరును.
3 వ క్లాసు టిక్కెట్టు రెండు వేళల భోజనములతో సహా రు. 125/-
పూర్తి వివరములకు:
యస్. యస్. చెంగారెడ్డి, 218, బెస్తవీధి, తిరుపతి. | కుసుమ జ్యూలరి హాల్, అవెన్యూ రోడ్, బెంగుళూరు.

ఆల్ ఇండియా హాండ్‌లూం ఫాబ్రిక్స్

మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

హెడ్డాఫీసును, హోల్‌సేల్ మరియు ఎక్స్‌పోర్టు డిపార్టుమెంటులును ఇప్పుడు 221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజి రోడ్డునుంచి

జన్మభూమి ఛేంబర్స్

గ్రౌండ్‌ఫ్లోర్, ఫోర్ట్ స్ట్రీట్ ఫోర్ట్, బొంబాయికి మార్చబడినవి.

మా రిటెయిల్ షో రూము
హాండ్‌లూం హౌస్ ఎప్పటివలెనే
221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజి రోడ్, బొంబాయి,
మరియు
9, రతన్ బజారు, మద్రాసు-1
నందు వుండును.

ఇండియాకు జెట్ విమానాలు

సప్లయి విషయమై బ్రిటన్ హామీ

లండన్, జూన్ 5—ఇండియా తనకు బ్రిటిష్ జెట్ విమానాలు కావాలని కోరగల పక్షంలో దానికి ఆ విమానాలు లభించేటట్లు బ్రిటిష్ ప్రభుత్వంతోడ్పడగలదని బ్రిటిష్ రక్షణ శాఖామంత్రి శ్రీ డంకన్ శాండీస్ నేడు కామన్సు సభ్యుని ప్రశ్నకు సమాధానంగా హామీ యిచ్చాడు.

ప్రధాని మాక్మిలన్‌కు, ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు మధ్య ఇటీవల ఇక్కడ జరిగిన సంభాషణలపై ఒక ప్రకటన చేయవలసిందిగా లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ ఆర్థర్ లూయీ కోరగా, ఆ సమావేశం కేవలం ఇష్టాగోష్ఠిగా జరిగిందనీ, దానిపై ప్రకటన చేయవలసిన అగత్యమేమీలేదనీ శ్రీ శాండీస్ తెలియజేశాడు.

శ్రీ లూయీ కొన్ని బ్రిటిష్ జెట్ విమానాలను ఖరీదు చేయడానికి ఇండియా రక్షణ మంత్రి ఆత్రపడుతున్నాడనీ, ఇక్కడ ఆ జెట్ విమానాలు లభించక పోతే ఆయన వాటిని సోవియెట్ యూనియన్‌నుంచి తెప్పించుకోవలసి వచ్చే అగత్యం ఏర్పడవచ్చుననీ లండన్ పత్రికలు వ్రాశాయి. కనుక, మన రక్షణ కార్యకలాపాలకు భంగంలేని పద్ధతిని, ఇండియా కోరితే, వీలైతే ఈ జెట్ విమానాలు ఇక్కడే లభించేటట్టు దానికి బ్రిటిష్ ప్రభుత్వం తోడ్పడగలదని హామీ యివ్వగలరా?.

శ్రీ శాండీస్: ఆ హామీని నేను మీకు యివ్వగలను.

జర్నలిస్టుల వేతనాలు

ప్రెస్ కమిషన్ సభ్యుడు శ్రీ టి. ఎన్. సింగ్ విజ్ఞప్తి

వారణాశి, జూన్ 5—శ్రీ టి. ఎన్. సింగ్ పార్లమెంటు సభ్యుడు, ప్రెస్‌కమిషన్ సభ్యుడు నేడొక ప్రకటన ద్వారా వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలబోర్డు నిర్ణయాలను కొంతకాలం అమలు జరిపి ఫలితాలు చూడాలని దేశంలోని జర్నలిస్టులకు, పత్రికల యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఇలా చేయకపోవడమనేది ఇండియాలో ఉన్నత సంప్రదాయాలతో అభివృద్ధి చెందిన జర్నలిజం ప్రతిష్ఠకు దెబ్బ తగులుతుందన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల స్థితిగతులను మెరుగుపరచడానికే మాత్రమేకాక, దేశంలో వార్తాపత్రికల పరిశ్రమ వక్రమంగా అభివృద్ధి చెందడానికి కూడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పార్లమెంటు, జర్నలిజం అభివృద్ధిని కోరుతున్న ప్రజలు శ్రద్ధగా గమనిస్తూ వున్నారని ఆయన చెబుతూ, వర్కింగ్ జర్నలిస్టులతో పాటు, మేనేజిమెంటుకు చెందిన సిబ్బందికి కూడా న్యాయం జరగవలసిన మాట నిజమేనని అంగీకరిస్తూ శ్రీ సింగ్ తన ప్రకటనలో యిలా ...

... జరుగుతూ ... యజమానులనుంచి, తదితరుల ... పత్రికా పరిశ్రమలలోని కొత్త సిబ్బంది వ్యవహారాల పరిశీలనకు జరిగిన ప్రయత్నాలపట్ల తీవ్ర ప్రతిఘటన వచ్చిందని ఈ సందర్భంలో చెప్పక తప్పదు. కనకనే ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్సు సొసైటీవారు పత్రికా పరిశ్రమకు సంబంధించిన యావత్తు సిబ్బంది స్థితిగతులు దర్యాప్తు చేయించాలని యిప్పుడు కోరుతూ వుండడం, మూడు సంవత్సరాలకిందట పత్రికల యజమానులు చూపిన వైఖరికి విరుద్ధంగా వుంది. అదీకాక, వీరు కోరినట్టు చేయడంవల్ల జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలు అమలుజరగడం ఆలస్యం కాగలదు. బహుశా ఇలా ఆలస్యంకావడానికి సొసైటీవారు కూడా యిష్టపడరనే నేను అనుకుంటున్నాను."

"అదీకాక కమిటీ ఆయినప్పటికే మూడు రకాల సిబ్బందినిగురించి దర్యాప్తు చేయాలంటే మూడు రకాల పరిస్థితులను ఎదుర్కోవలసివుంటుంది. అందులో కేవలం కార్మికులుగా వుండేవారి పరిస్థితి ఒక రకంగాను, మామూలు ఆఫీసు సిబ్బంది స్థితి మరొక రకంగాను, జర్నలిస్టుల వంటి ప్రత్యేకమైన తెలివితేటలుగల వారి వ్యవహారం మరొక రకంగాను వుంటుంది. కనక సొసైటీవారు కోరుతున్నట్టుగా సమగ్రమైన దర్యాప్తుకు కమిటీ నియామకం జరిగి, దాని నివేదిక రావడానికి రెండు సంవత్సరాల వ్యవధి పడుతుంది అంతగా ఆలస్యం జరగడం ఏవిధంగాను వాంఛనీయం కాదు.''

వేతనాల బోర్డు నిర్ణయాలలో కూడా లోపాలు కలవని జర్నలిస్టు మిత్రులు కూడా చెబుతున్నారని, అయినప్పటికీ ఓర్మితో, సుహృద్భావంతో సంఘ నిర్ణయాలను న్యాయంగా అమలు జరిపి చూడాలని యజమానులకు, జర్నలిస్టులకు కూడా తాను విజ్ఞప్తి చేస్తున్నానని శ్రీ సింగ్ వివరించారు. ఎలాంటి అవార్డులోనైనా ఏదో కొన్ని లోపాలు వుండగలవని, కాలం జరిగిన కొద్దీ, గతానుభవంతో ఆ లోపాలను పరిష్కరించుకోవలసి వుంటుందన్నారు.

జర్నలిస్టులను గ్రూపులుగా వర్గీకరించడంలో జర్నలిస్టులు కొన్ని రకాల కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వచ్చేమాట నిజమేకాని, ఏ జర్నలిస్టుకు యిప్పుడున్న ప్రతిపత్తి తగ్గరాదన్న సూత్రాన్ని కూడా వేతన నిర్ణాయక సంఘం వారు చేశారని, ఆ సూత్రం ఏ భావంతో చేశారో దానిని యజమానులు ధిక్కరించకుండా వుంటే, అనుమానిస్తున్న కష్టనష్టాలు తొలగిపోగలవన్నారు. ఇందులో వేతన సంఘం వారి సిఫారసులలోని కొన్ని విషయాలను ఆధారంగా తీసుకొని, స్వార్థచింతనతో వ్యవహరించకుండా పత్రికల యజమానులు ఈ విషయంలో ముందడుగు వేయాలని, చివరకు కోర్టులకు వెళ్ళినా, అవార్డులోని మాటలకంటె, దాని మూలభావానికే కోర్టులు హెచ్చు విలువ యివ్వగలవని కూడా శ్రీ టి. ఎన్. సింగ్ ఈ ప్రకటనలో స్పష్టంచేశారు.

జర్నలిస్టుల వేతనబోర్డు నిర్ణయాలను ప్రతిఘటిస్తున్న పత్రికా సంస్థల యజమానులు కొందరు తమ సంస్థలను మూసి వేయడం ద్వారా పరిశ్రమలో క్లిష్ట పరిస్థితిని కలిగించవచ్చునని, అందుచేత జర్నలిస్టులు అందుకు సమైక్యంగా వుండి ఈ పరిస్థితి నెదుర్కోవాలని కూడా శ్రీ సింగ్ హెచ్చరించారు.

గత రాత్రి వారణాసి జర్నలిస్టుల అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ ఇండియాలో ఏ పత్రికా సంస్థ అయినా సరే మూసి వేయబడగల పక్షంలో, ఆ సంస్థలో పని చేస్తున్న జర్నలిస్టులు మాత్రమే కాక, ఇతర సంస్థలలోని జర్నలిస్టులు కూడా అవసరమైతే ప్రతిఫలాపేక్ష లేకుండానే, ఉచితంగానే అయినాసరే అట్టి సంస్థను నిర్వహించడానికి సిద్ధం కావలెనని కూడా ఆయన హెచ్చరించారు.

వేజ్ బోర్డు నిర్ణయాలు అందరికి లాభదాయకం కాగలవన్న ఆశాభావంతో యజమానులు, ఉద్యోగులు కూడా అమలుపరచి తీరాలని ఆయన సలహా నిచ్చారు.

పత్రికా సంస్థలు వాణిజ్య సంస్థలుగా మారినమాట కూడా సత్యమని, పత్రికా స్వాతంత్ర్యాన్ని రక్షించవలసిన బాధ్యత పత్రికా రచయితలపై గలదని కూడా ఆయన అన్నారు.

మైసూరు జర్నలిస్టుల విజ్ఞప్తి

మైసూరు, జూన్ 5—

మైసూరు రాష్ట్రీయ జర్నలిస్టుల సంఘం నేడిచ్చట సమావేశమై వార్తాపత్రికా పరిశ్రమ అభ్యున్నతికి, పారిశ్రామిక శాంతిని కాపాడడానికి అనువుగా వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలను ఎలాంటి ఆలస్యంలేకుండా అమలు జరపాలని పత్రికల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులను గ్రూపులుగా వర్గీకరించడంలో ఎడిటర్లకు ప్రత్యేకమైన బాధ్యత కలదని, ఆ విషయంలో జర్నలిస్టులకు జరిగే అన్యాయాలను, మినహాయింపులను వారు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల సంఘం నిర్ణయాలు "వర్కింగ్ జర్నలిస్టులకు లాభం సంతృప్తిగా లేనప్పటికీ" ముఖ్యంగా వారికి హర్షసూచకాలు ప్రకటించారు. అవిప్పుడు లేకుండా ... అమలుజరగడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో ఆంధ్రకేసరి అస్థికలను నిమజ్జన కర్మనిమిత్తం టౌన్‌హాల్‌లోనుంచి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు తీసికొనివచ్చినప్పటి ఫోటో



ఇటీవల శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి చితాభస్మం పాత్రను రాజమండ్రికి తెచ్చిన సందర్భంలో దానిని ఉచిత మర్యాదలతో ఊరేగిస్తూ విక్రమహాలుకు తీసుకొని పోతున్న దృశ్యం



విశాఖపట్నంలో ఆంధ్రకేసరి అస్థికల పాత్ర ఊరేగింపు

1857 నాటి విప్లవం అణిచిన బ్రిటిష్ సేనానులు

విగ్రహాలు తొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 7—1857నాటి ప్రథమ భారతస్వాతంత్ర్య సమరాన్ని అణిచి వేసిన బ్రిటిష్ జనరల్ అలెగ్జాండర్ టేలర్ విగ్రహం ఢిల్లీలోని మోరీగేట్‌నుంచి కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖ నేడు తీసివేసింది.

గత బుధవారంరాత్రి మోరీగేట్‌లోనుంచి దానినితీసి అక్కడికి అయిదుమైళ్ల దూరంలో వున్న మధురరోడ్‌లో తాత్కాలికంగా ఇది అట్టే వుంచబడింది.

మూడువారాల క్రితం లోకసభలో బ్రిటిష్ పరిపాలన కాలంలో నెలకొల్పబడిన శిలావిగ్రహాలను తీసివేయడంగురించి ఇండియా ప్రభుత్వ విధానాన్ని ప్రధాని నెహ్రూ వివరిస్తూ ప్రజా కంఠకులని, దేశగౌరవాన్ని భంగపుచ్చినారని పరిగణించబడగలవారి విగ్రహాలను విశేషమైన అలలడి లేకుండానే ప్రభుత్వం తొలగించివేస్తుందని చారిత్రక ప్రాధాన్యం కలవానిని మాత్రం మ్యూజియమ్‌లో వుంచగలదని చెప్పారు.

ప్రథమ భారత విప్లవాన్ని అణచిన బ్రిటిషు సేనానులలో ఒకడైన జనరల్ జాన్ నికల్సన్ విగ్రహం కాశ్మీర్ గేట్‌లో వుంది. దీనినికూడా పబ్లిక్ వర్క్సుశాఖ తీసివేయగలదని తెలుస్తున్నది.

అనాలోచితంగా కొత్త యూనివర్సిటీల స్థాపన

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ విమర్శ

పూనా, జూన్ 2—జాతీయాభివృద్ధి సాధన విషయంలో విద్యను మాత్రం నిర్లక్ష్యం చెయ్యరాదని యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ నేడు హెచ్చరించారు. తమ కమిషన్‌కు అప్పగించబడిన విధులను నిర్వర్తించడానికి తగినంత డబ్బు లేదని, కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్టు విద్యాశాఖ వ్యయంలోనే ఎక్కువగా కోత పెట్ట బడిందని, ఇది చాలా దారుణమని ఆయన అన్నారు.

యూనివర్సిటీ విద్యాభివృద్ధిపై యేర్పాటు చెయ్యబడిన ఉపన్యాస పరంపరలో ఆయన తుది ఉపన్యాసమిస్తూ కింది విధంగా పేర్కొన్నారు.

''వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నానాటికీ ఎక్కువ విశ్వవిద్యాలయాలను నెలకొల్పడం అపేక్షణీయం కాదు. ప్రస్తుత పరిస్థితులలో ఉన్న విశ్వవిద్యాలయాల ద్వారానే వైజ్ఞానిక శాస్త్ర బోధ, టెక్నాలజీ, హ్యూమానిటీస్‌ల బోధ ఇంకా చక్కగా సాగేటట్టు చెయ్యడానికి ప్రయత్నించడం అవసరం.''

కొత్త యూనివర్సిటీల స్థాపనకు అనుసరించదగు విధానాన్ని వితర్కిస్తూ ఆయన యిలా అన్నారు:—

'యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త యూనివర్సిటీలను స్థాపించే ముందు ఈ కమిషన్‌ను సంప్రతించవలసి వున్నది. కాని, కొత్త యూనివర్సిటీలను స్థాపించాలనే ఆరాటంలో రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నెలకొల్పిన పిమ్మట మాత్రమే కమిషన్‌ను సంప్రతిస్తున్నాయి.

''పెక్కు యూనివర్సిటీలకు డబ్బు యిచ్చినప్పటికీ దానిని ఖర్చుపెట్టడం తెలియక తికమక పడుతున్న విషయం నాకు తెలుసు. నిర్దిష్ట పథకాలను రూపొందించి వాటి ప్రకారం పనిచెయ్యడం వాటికి తెలియక పోవడమే దానికి కారణం. కేవలం డబ్బుతోనే అన్నిటినీ సాధించలేం. నిర్వహణ సామర్థ్యంవల్ల, భావనాబలంవల్ల సాధించదగినవి కూడా అనేకం వున్నాయి.''

ఏ భాషలో విద్యాబోధ జరగవలెననే విషయం ప్రస్తావించి శ్రీ దేశముఖ్ యిలా అన్నారు:—

''ఈ సందర్భంలో విద్యను సమన్విత దృక్పథంతో చూడాలి. సెకండరీ స్కూల్స్‌లోని కొన్ని తరగతులలో ఇంగ్లీషును ఎత్తివేశారు. ఇక దానిని తిరిగి ప్రవేశపెట్టడం సాధ్యంకాదు. కాని, వైజ్ఞానిక విషయాలను, టెక్నాలజీని కూడా బోధించడానికి వీలైనంతగా ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందలేదు. ఇంగ్లీషులో గల సాంకేతిక పదాలను ప్రాంతీయ భాషలలోకి అనువదించకూడదు. ఇందువల్ల సమస్యలు మరింత క్లిష్ట మవుతాయి.''

ఉరవకొండలో శ్రీ ప్రకాశంగారి చిత్రపటావిష్కరణ

ఉరవకొండ, జూన్ 5—ఉరవకొండలోని ''శ్రీ రామ సహకార పాలసరఫరా సంఘం'' కార్యాలయంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి చిత్రపటాన్ని శ్రీ సంగా నారాయణప్ప (ఎం. ఎల్. ఏ.) గారు 1 వ తేదీని ఆవిష్కరించారు.

సభకు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ... రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ ప్రకాశంగారి దేశ సేవను, వారి త్యాగనిరతిని ... శ్రీ ఎం. సి. ... శ్రీ ... ఉపన్యసించారు. ఉపసరి అల్పాహార విందుతో సభ ముగిసింది.

వికలాంగులకు విద్యా సౌకర్యాలు

నమూనా పాఠశాల స్థాపనకు సూచన

న్యూఢిల్లీ, జూన్ 5—దేశంలో వికలాంగులకు వృత్తి, విద్యా సౌకర్యాల కల్పనకు బొంబాయిలో సమావేశమైన వివిధ సంస్థల ప్రతినిధులు పెక్కు సూచనలు చేశారు. వికలాంగులకు వృత్తి విద్యా శిక్షణ గరిపే నిమిత్తం జాతీయ సలహా సంఘంతో సంప్రతించి అనుకూలమైన తావులో ఒక నమూనా పాఠశాలను నెలకొల్పవలసిందని ఇండియా ప్రభుత్వానికి యీ సమావేశంవారు విజ్ఞప్తి చేశారు.

సమర్థులైనవారి ఆధ్వర్యాన ఎందరి ఇటువంటి వారందరికీ వైద్య, విద్యా సౌకర్యాలు కల్పనలో ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి నిర్వహించాలని కూడా సూచించారు. ఇటువంటి పిల్లలకు మాంటిస్సోరీ పద్ధతుల ద్వారా ప్రత్యేక విధానాల ప్రకారం విద్య గరపాలని, వికలాంగులైన విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలోనూ, వృత్తి సాంకేతిక పాఠశాలలోనూ విద్యనభ్యసించడానికి ఉపకార వేతనాలు యివ్వాలని వీరు సిఫారసు చేశారు. ఇలాంటి వారందరినీ సాధ్యమైనంతవరకూ మామూలు పాఠశాలలకే పంపేటట్లు ప్రోత్సహించాలని వీరు సూచించారు. ఇలాంటి విద్యార్థులకు విద్యా శిక్షణకు తగు పాఠ్య ప్రణాళికను నిర్ణయించే నిమిత్తం నిపుణుల సంఘాన్ని నియమించాలని యీ సభవారు ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వికలాంగులకు బ్రతుకుతెరువు కల్పించడంకోసం తీసికోవలసిన చర్యలను గురించి పెక్కు సూచనలు చేశారు. ఇలాంటివారి సందర్భంలో వైద్య ప్రమాణాలను కొంచెం సడలించాలని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వీరు విజ్ఞప్తి చేశారు. పుస్తకాలు, కరపత్రాలు, సినిమాల ద్వారా వికలాంగులకు పునరావాస కల్పనకు గల అవకాశాలను గురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయాలని కూడా యీ సభవారు నిశ్చయించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఆర్. కె. ఖాన్ తమ ప్రసంగంలో వికలాంగులకు వృత్తి, విద్యా సౌకర్య కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు పరస్పరం సహకరించి కృషి చేయాలని ఉద్బోధించారు. ద్వితీయ ప్రణాళికలో ఇందుకోసం కొంత సొమ్ము ప్రత్యేకించవలని, ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లభించడాన్నిబట్టే యీ ప్రణాళిక జయప్రదం కాగలదని కూడా ఆయన అన్నారు.

రచయితల జీవిత విశేషాలు

న్యూఢిల్లీ, జూన్ 4—వర్తమాన భారతీయ రచయితల జీవిత సంగ్రహాలను వివరిస్తున్న ''హూ ఈజ్ హూ'' గ్రంథాన్ని సాహిత్య అకాడమీ తయారు చేస్తున్నది. ఇందునిమిత్తమై సేకరించబడిన వివరాలు అన్నింటినీ బొంబాయిలో యస్. ఆర్. టికేకర్ ఎడిట్ చేస్తున్నారు. అనివార్యమైన కారణాలవల్ల శ్రీ టికేకర్ ఈ పదవి నుంచి విరమిస్తున్నారు. అందుచేత ఇకనుంచి సాహిత్య అకాడమీ పర్యవేక్షణ కిందనే ఇక ఎడిటింగు జరుగుతుంది. న్యూఢిల్లీలోని సాహిత్య అకాడమీ కార్యాలయంనుంచే ఈ గ్రంథం ఎడిటింగు జరుగుతుంది.

ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపదలచిన గ్రంథకర్తలు సరాసరి సాహిత్య అకాడమీ, 73, ... బిల్డింగ్సు, కనాట్ ప్లేస్, ఢిల్లీకి వ్రాయవచ్చు.

మూడు నిండు ప్రాణాలను బలిగొన్న జేబు దొంగతనం

హైదరాబాద్, జూన్ 6—హైదరాబాద్ నగరం మధ్యలో గల పబ్లిక్ గార్డెన్సులో ఒకే కుటుంబంలోని ముగ్గురు సభ్యులు—భార్యాభర్తలు, 14 ఏళ్ల వయస్సు గల కుమార్తె—మరణించి వుండగా కనుగొన బడ్డారు. ఆ కుటుంబానికే చెందిన పదేళ్ల వయస్సుగల మరొక బాలుడు గార్డెన్సులో అటూ ఇటూ తిరుగుతూ వున్నాడట. ఆ బాలునివద్ద అతని తండ్రి వ్రాసిన లేఖ ఒకటి వున్నదట. అందులో మరణాలకు ఇతరులు ఎవ్వరూ బాధ్యులు కాదని వ్రాయబడిందట. పోలీసులు ఆ బాలుని కొన్ని ప్రశ్నలు అడుగగా, తన తల్లిదండ్రులు అక్క తెల్లటి పొడి తిన్నారని చెప్పినాడట.

పోలీసులు సేకరించిన సమాచారాన్ని బట్టి ఆ కుటుంబ యజమానికి వరంగల్లులో చిల్లర దుకాణం వున్నదని, ఆ దుకాణానికి కావలసిన సరకులను కొనడానికి ఆయన ఇక్కడికి వచ్చినాడని తెలుస్తున్నది.

ఆయనవద్ద జేబులో వున్న డబ్బు దొంగిలించబడిందట. దానితో నిరాశ చెంది కుటుంబంలోని మరి ఇద్దరు సభ్యులు, అతడు ఆత్మహత్య చేసుకున్నట్టు భావింపబడుతున్నది.

బ్రతికి వున్న బిడ్డను దయగలవారు ఎవరైనా ఆదరించ గలరన్న ఆశ లేఖలో ప్రకటించ బడిందట.

ఈ సంఘటన గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. (పి. టి. ఐ.)

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు

పునరుజ్జీవింప జేయడానికి మధ్యప్రదేశ్ మంత్రి సూచనలు

ఇండోర్, జూన్ 6—భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను పునరుజ్జీవింపజేయడానికి ఒక పథకాన్ని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అగ్ర నాయకులకు మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్ ప్రతిపాదించాడు. ఆయన కూడా ఈ సంస్థలో సభ్యుడే.

తాను తయారుచేసిన మెమొరాండం గురించి ప్రధాని పండిట్ నెహ్రూతోకూడా మంత్రి శ్రీ ద్రావిడ్ చర్చించనున్నాడు.

రహస్య పరిశీలనకై జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులకు పంపించబడిన ఈమెమొరాండంలో ఈసంస్థ ప్రారంభమైనపుడు కానవచ్చిన వుత్సాహం, శక్తి, స్వాతంత్ర్యాలను తిరిగి దానికి చేకూర్చడానికి తగు చర్యలను తీసుకొనే విషయం శ్రద్ధగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనదని హెచ్చరించబడింది.

ఆనాటి వుత్సాహం చల్లారిపోయిందని, విజ్ఞానదాయకమైన ప్రచారం జరగడమేలేదని, ప్రారంభంలో సమ్మెల నిర్వహణతో కానవచ్చిన వుత్సాహం సమ్మెల విరమణతో ఇతర మార్గాలు సూచించబడనందున తగ్గిపోయిందని, నాయకులలో కూడా ఈ అలసత్వం కానవస్తున్నదని ఆయన పేర్కొన్నాడు. సమ్మెల కుప్రక్రమించరాదని చెప్పి, కార్మికులు కోర్కెలు తీర్చుకొనడానికి అన్యమార్గాలను సూచించకపోవడంచేత కార్మిక వివాదాలు అన్నీ కోర్టులపాలై, విపరీతమైన విలంబన జరుగుతూ, కార్మికులలోను, కార్మిక నాయకులలోను నిరుత్సాహం, నైరాశ్యం ప్రవేశించినవని ఈ మెమొరాండంలో శ్రీ ద్రావిడ్ వివరించాడు.

ట్రేడ్ యూనియన్ వుద్యమంపట్లనే విశ్వాసం సడలిపోతున్నదని, కొత్త నాయకులు ఎక్కిరావడంలేదని, వీనికితోడు కార్మిక నాయకులు విజ్ఞాన సంబంధమైన చర్చలలో పాల్గొంటుండడంచేత కార్మికోద్యమంలో మందగతి ఏర్పడిందనికూడా ఆయన పేర్కొన్నాడు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పురోగతికి అవరోధం కలుగరాదని, సంస్థ ప్రతిపత్తిని పెంచడానికి, స్వాతంత్ర్య సంపన్నమైన ఉనికిని జాతీయోద్యమంగా ప్రారంభమైన ఈ సంస్థ ప్రాబల్యం వృద్ధిగాంచడానికి తగు కృషి జరగవలెననికూడా మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి హెచ్చరించాడు. ఇందునిమిత్తమై సంప్రదాయ సిద్ధంగా వున్న యజమానుల— కార్మికుల సంబంధాలకు మాత్రమే తన కృషిని పరిమితం చేయకుండా ఇతర విషయాలలో కూడా అది కృషి చేయాలని ఆయన సూచించాడు.

జనరల్ ఎన్నికలు వచ్చినపుడు కాంగ్రెస్‌ను సమర్థించడమేగాక, ఎన్నికలకు మధ్య కూడా కాంగ్రెస్‌ను జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమర్థిస్తూనే వుండాలని, ఇందుకు వుత్సాహంతో అది ప్రచారం చేస్తూ వుండాలని ఆయన పేర్కొన్నాడు. అయితే, తనకు ప్రధానమైన కార్మికులనులక్ష్యంచేయరాదనిహెచ్చరిస్తూ కాంగ్రెస్‌లోని ముఠాలనుగాని, లేదా వ్యక్తులనుగాని సమర్థించడానికి అది ప్రయత్నించరాదని, మొత్తం కాంగ్రెస్ సంస్థను సమర్థించడానికే జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కృషి చేయాలనికూడా శ్రీ ద్రావిడ్ సూచించాడు.

సానుభూతితో గ్రామోద్యోగుల సమస్యల పరిశీలన

మంత్రి శ్రీ వెంకటరావుగారి హామీ

మద్రికర్ర, జూన్ 5—ఆంధ్ర ప్రదేశ్ గ్రామోద్యోగుల వేతనాల సమస్య పరిష్కారాన్ని గురించి ''ఆంధ్రప్రభ'' ప్రతినిధి మంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని ప్రశ్నించగా ఆయన క్రింది విధంగా తెలియజేశారు:

''ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగుల వేతనాల పరిష్కారానికై ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశాము. వీరి కష్టాలను తొలగించేందుకు సానుభూతితోనే మంత్రివర్గం పరిశీలిస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో గ్రామోద్యోగులంతా మాకు కావలసినవారే. కాని, కొన్ని రాజకీయక కక్షలవారు లేనిపోని తగాదాలను తెస్తున్నారు. లేకపోతే మొత్తం గ్రామాధికారులంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచేవారు. వారందరికీ జీతాలు పెంచాలనే కోర్కె మాకు వున్నది. కాని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులవల్ల నెలకు ఒక రూపాయి పెంచినప్పటికీ దాదాపు 12 లక్షల రూపాయలు కావలసి వస్తున్నది. వీరి విషయమై ప్రభుత్వం తగు నిర్ణయం చేయగలదు.''

''మరి కేరళ ప్రభుత్వంలో గ్రామోద్యోగులకు జీతాలు ఎలా పెంచారండీ?'' అని మరొక ప్రశ్న అడుగగా మంత్రి ఇలా అన్నారు:—

''దానివల్లనే ఈ రాష్ట్రంలో చిక్కు వచ్చింది. అక్కడ అంశం అనే పద్ధతిలో గ్రామోద్యోగు లున్నారు. అనగా ఒకే గ్రామోద్యోగి 10, 12 గ్రామాలు చూడాలి. అలా అయితే నెలకు రు 50 — ఏమిటి రు 150 ఇస్తాము. దానివల్ల ప్రభుత్వానికి లాభమే కలుగుతుంది. కాని, గ్రామాధికారులు చిక్కులో పడతారు.''

వ్యాగన్ సౌకర్యాల అభివృద్ధి

విజయవాడ సభలో శ్రీ మూర్తిగారి వివరణ

విజయవాడ, జూన్ 6—సదరన్ రైల్వేలో బెజవాడ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ యం. యస్. మూర్తిగారు నేటిరాత్రి ఇక్కడ మాట్లాడుతూ, ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికి ఇండియన్ రైల్వేలు దాదాపు తొమ్మిది వేల బ్రాడ్‌గేజి వ్యాగనులను, 19 వేల మీటర్ గేజ్ వ్యాగన్‌లను అదనంగా సమకూర్చుకున్నవని వెల్లడించారు.

శ్రీ మూర్తిగారు ఇక్కడ రొటోరియనుల సమావేశంలో ప్రసంగిస్తూ, ద్వితీయ ప్రణాళిక కాలంలో అదనంగా 54 వేల బ్రాడ్‌గేజ్, 25 వేల మీటర్‌గేజ్ వ్యాగన్‌లను సమకూర్చుకోడానికి కేటాయింపులు జరిగినవని చెప్పారు.

ద్వితీయ ప్రణాళిక ఆఖరు నాటికి సాలీనా 1,610 లక్షల టన్నుల సరకులను రవాణా చేయగల సామర్థ్యాన్ని ఇండియన్ రైల్వేలు సాందగలవని ఆయన అన్నారు.

1957 మే 25 వ తేదీతో అంతమయిన వారంలో టోకు ధరల సూచికా అంతకు పూర్వవారపు సూచికకన్న నూటికి 0.6 వంతులు పెరిగి 437.3 పాయింట్లు అయిందని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల సలహాదారు కార్యాలయం అధికార ప్రకటన చేసింది.

ప్రఖ్యాతి

ఉక్రపరచే గుకానికి, అంగరాగాన్ని రక్షించడానికి, శరీరాన్ని అంటి ఉండే సుగంధ కస్‌కస్ సౌరభానికి కస్‌రాజ్ సబ్బు పేరు పడింది రోజంతా ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

కస్‌రాజ్ సోపు
రోజంతా నవనవలాడుతూండడానికి

MSZ 378

తయారీ
మోడల్ సోప్ కంపెనీ, పోస్టు బాక్స నం 2287, కలకత్తా.

దిసివిల్ ఇంజనీరింగ్ కాలేజి
మచిలీపట్నం (కృష్ణా జిల్లా)
గవర్నమెంటుచే బి. ఇ. (B. E.) డిగ్రీకు సమానముగ రికగ్నయిజు కాబడిన ఎ. యం. ఐ. ఇ. (A. M. I. E.) కోర్సు ఉన్నత విద్యార్హతలుగల ప్రొఫెసర్లు, అనుభవశాలులైన ఇంజనీర్ల యాజమాన మున 19-6-57 నుండి ప్రారంభము. ఇంటర్ (ఎం. పి. సి.) ప్యాస్ అయినవారు వివరములకు 4 అణాల స్టాంపులతో ప్రిన్సిపాల్‌కు వ్రాయండి.

ఉబ్బసము మరియు కడుపు నొప్పి రోగములకై
'గ్యాస్ట్రోపిల్' ఉపయోగించండి
ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం అజీర్ణం, అమ్లజని అధికమవడం, నొప్పి; కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో ఊపిరి పీల్చుకోలేకపోవడం, కడుపు పొంగడం, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలి కాకపోవడం, మలబద్ధత నాశనమై ఇలాంటి అనేక రోగములకు గ్యాస్ట్రోపిల్ ఎంతో ఉపయోగకరమైనది. ఒకసారి సేవించినచో లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగా వున్నా వెంటనే మాయమగును. జీర్ణకోశం స్వచ్ఛమై, ఎక్కువ ఆకలి పుట్టించును.
1. శ్రీ వసంత కాశీనాథ దేశపాండే, దాదర్, బొంబాయినుంచి ఇలా వ్రాశారు: "నా కడుపులో గ్యాస్, అమ్లం, పైత్యం మరియు మలబద్ధక రోగాల బాధ ఎక్కువైంది. మా గ్యాస్ట్రోపిల్ ఔషధం ప్రకటన రెండు సీసాలు తెప్పించుకుని సేవించగానే వెంటనే గుణమిచ్చింది. ఈ ఔషధం ప్రతి యింటా వుండవలసిన మందు."
2. నాసిక్‌నుంచి శ్రీ కృష్ణా నామదేవ యాదవ యిలా వ్రాశారు: "కడుపులో గ్యాస్ యేర్పడడంవల్ల భయంకరమైన నొప్పి బయలుదేరింది. ఆకలిలేదు. భోజనానంతరం పొట్ట ఉబ్బిపోయినట్లనిపించేది. గ్యాస్ట్రోపిల్ ఔషధాన్ని సేవించడంవల్ల తీవ్రంగా గుణమిచ్చింది.
3. శ్రీ. ఆనందీబాయి గంగాధర్ మోడక్ పూనానుంచి యిలా వ్రాశారు: "దైనిక ప్రభాత్" పత్రికలో గ్యాస్ట్రోపిల్ ప్రకటన చూచాను. నాకు కడుపులో వాతప్రకోపం ఎక్కువై దానివల్ల యింట్లో పని పైని ధ్యానం పోవడంలేదు. ఎంత రాత్రి ... గాలేదు. పైత్యంవల్ల మైకం, ... గ్యాస్ట్రోపిల్ 3 సీసాలు
4. నా వైద్య ... వాయువు ... ఆకలి ... 35/ ... పత్రికలో ... నేను ఒక ... ధాన్ని ... 4 ... ఇప్పుడు ... 24
50 మాత్రలుగల చిన్న సీసా రూ. 3-0-0. పెద్ద సీసా రూ. 5-0-0. తపాలా ఖర్చులు ప్రత్యేకం. హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.
మధుసూదన & కంపెనీ, P. B. 91, జాంనగర్, (సౌరాష్ట్ర)

ఆంధ్రప్రభ 12-6-57
సచిత్ర వార పత్రిక
ఇందులో....
★ "ఆ పల్లెటూరి మెల్లకన్ను పిల్లను నేను పెళ్లిచేసుకోవాలా అంటాడు సుబ్బారావు. "వాడికి జనరల్ నాలెడ్జి లేదు. నేను చేసుకోను" అంటుంది సుబ్బులు.... జీవితం : జీవితర
★ మీరట్ సైనిక గుడారాలలోని సైనికులు నిద్రిస్తున్నారు. నలుగురు అశ్వికులు వచ్చా రక్కడికి. వారిచేతుల్లో ఎఱ్ఱ తామరపూలు వారు తెచ్చిన సందేశం?.... రక్త కమలం
★ "కన్నీటి కాలువ" సినిమాలో కన్పించింది ఆ దాసీ పిల్ల 'స్తుతి' అంటుంది లక్ష్మీదేవి. "కాదు కాదు ఛాయాదేవి" అంటాడు నాయుడు. తారాపథాన్నందుకొన్న దాసీపిల్ల కథనం.... స్తుతి
★ ఆమె పేరు ఉషా రాణి. తల్లి పేరు ఆయమణి. సంస్కృతం. తెలుగూ బాగా చదువుకొని సంగీత విశారదయై కులవృత్తిని విసర్జించి పెళ్లిచేసుకొన్నది. కానీ....
మసిబొగ్గులో మాణిక్యం కన్పించే మనోహర ఘట్టం....
అనాథ హృదయాలు [సీరియల్]
★ ఆదోని సమీపంలో వందవాగిలికి హరివాణానికీ మధ్య....
రెండు సమాధుల
★ మరో మూడు కథలు: అభాగిని; సాధన; పరధ్యాన
★ మణి మంటప క్షేత్రం [బొమ్మలతో వ్యాసం]
★ "ఫోర్‌సైట్ శాగా" నవలా పరిచయం; క్రాస్ స్టిచ్ [ప్రమదావనం
★ మత్స్య సామ్రాజ్యం [పెద కథ]; అమృత జలం [బాలప్రభ]
★ చలన చిత్రాలు దిగంబతి నిర్బంధాలు [వ్యాసం]
తెరపంందు తారలు - కొత్త శీర్షిక [చిత్రప్రభ]
★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ....
64 పేజీలు వెల 25 నయాపైసలు

ప్రభుత్వం ఉపేక్షకు గ్రామోద్యోగుల అసంతృప్తి ప్రకటన

కడప జిల్లా సభలో

కడప, జూన్ 4—కడపజిల్లా గ్రామోద్యోగుల మహాసభ మే 31 వ తేదిని శ్రీ రామకృష్ణ సమాజ ఆవరణలో శ్రీ ఆర్. రంగనాథన్ గారి అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని అన్ని తాలూకాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ యస్. వి. సుబ్బారావుగారు అధ్యక్షులకు, సభికులకు స్వాగతం చెబుతూ, ప్రస్తుత పరిస్థితులలో జిల్లా మహాసభ జరుపవలసిన అవసరం గురించి చెప్పారు. రోజురోజుకు పెరిగిపోతున్నధరలను గురించి ప్రస్తావించి గ్రామోద్యోగుల విధులకు సరిపడే వేతనాలు ప్రభుత్వం యివ్వడంలేదని, ఎన్ని సభలు జరిపి, ఎన్ని మెమొరాండాలు సమర్పించినా ప్రభుత్వం గ్రామోద్యోగుల కష్టనిష్ఠూరాలను ఆలకించక పోవుటేగాక, వంశపారంపర్యహక్కులను తీసివేస్తామని, గ్రాడ్యుయేట్లను నియమిస్తామని, బెదిరింపు బెట్టులోగని చెబుతున్నారని అన్నారు.

ప్రభుత్వం చెప్పే సమాధానాలకు విసిగి వేసారి, దినదినమునకు పెరిగిపోతూవుండే ప్రభుత్వపు పనులను చేయజాలక, అర్ధ ఆకలిని కూడా తీర్చలేని జీతాలతో జీవితం గడపలేక, తుదకు తమ ఉద్యోగాలకు కూడా రాజీనామా పెట్టుటకు గ్రామోద్యోగులు సిద్ధపడినారని, ఇటువంటి సందర్భంలో గ్రామోద్యోగులు తమ కోర్కెలను సాధించుకొనుటకు అనుసరించదగు విధానంఆలోచించుకొని సంఘీభావంతో, ఒక నియమబద్ధంగా కార్యం కొనసాగించుటకు సమావేశమై నామని పత్యులు తమ సలహాల నొసంగుచూచర్చలలో పాల్గొనవలసినదిగా కోరారు.

సిమ్మట కోడూరు శ్రీ యల్లప్ప శర్మగారు ప్రసంగిస్తూ, గ్రామోద్యోగుల సంఘాలు 1920 సంవత్సరం లగాయతు వున్నవనిన్ని, సంఘీభావం లేక, బహు... గ్రామోద్యోగులు తమ కోర్కెలను ...చుకో లేకపోయారని, కాల పరిస్థితులు విషమించి, ప్రభుత్వం యిచ్చే స్వల్ప జీతంలో జీవితం గడుపుట దుర్భరమైపోయే పరిస్థితులలోనైనా గ్రామోద్యోగులు తమ బలహీనతను గుర్తించి ఏకోన్ముఖంగా కట్టుదిట్టాలతో తమ న్యాయమైన కోర్కెలను సాధించుకొనుటకు సంఘాలను పునరుద్ధరించుకొని బలసంతరం చేయుటకు పూనుకొనుట చాలా సంతోషకరవిషయమని, ప్రభుత్వం గ్రామోద్యోగుల కిచ్చే జీతాలుఒక మనిషి జీవితానికి కూడా చాలవని న్నారు.

సిమ్మట శ్రీ శేషప్పగారు ప్రసంగిస్తూ, ప్రజాప్రభుత్వంలో నైనా గ్రామోద్యోగుల కోర్కెలు నెరవేరునని ఆశించి గత ఎన్నికలలో కాంగ్రెసు ప్రభుత్వం స్థాపించుటకు అనేక విధములుగా తోడ్పడిన గ్రామోద్యోగులు తమ తప్పిదమును ఇప్పటికైనా గ్ర...వుంటారనీ, మునీబు కర్ణులను నమ్ముక ...లతో ... ఇప్పు ... ఒక నాటు మేలని, ...మ విషయ పరి... జీనామాలు ఇప్పు... సంతోషమైన ...గులు తమ ...ఘీభావం అవ... వశ్యకమని తెలి...

నారాయణరావుగారు ...గులు తమకష్టములకు తగిన ఫలితమును, గ్రామోద్యోగులకు నెలకు రు. 60 లు, గ్రామ నౌకర్లకు రు. 30 లు యివ్వవలెయునని ఎన్ని మారులు ప్రార్థించినా బడ్జెటు లోటని, పన్నులు హెచ్చించవలసి వస్తుందని సాకులు చెప్పుచూ, మునీబు హక్కును (వంశపారం హక్కును) వదలుకొంటే జీతాలు జాస్తి చేస్తామని, గ్రాడ్యుయేట్లను యేర్పాటు చేస్తామని, ట్రాన్స్‌ఫర్లు కాబడుదురనిన్ని, ఇంకా ఎన్నెన్నో బెదిరింపు మాటలు చెప్పుచున్నారని, మంత్రులు చెప్పే వాదంలోనే పరస్పర విరుద్ధం ఎంతైనాగలదన్నారు.

తరువాత మరికొందరు ఉపన్యసించారు.

ఇంతకుముందు గ్రామోద్యోగులు యిచ్చి 365 రాజీనామాలు గాక ఈ దినం తిరుగ 250 మంది గ్రామోద్యోగులు రాజీనామా పత్రాలను వ్రాసి ప్రభుత్వానికి సమర్పించుటకుగానున్నారు.

తరువాత అధ్యక్షులు శ్రీ ఆర్. రంగనాథన్‌గారు ప్రసంగిస్తూ, ప్రజారాజ్యంలో, ప్రజాపరిపాలనలో ఏ కార్యమును సాధించుకొనుటకైనా, ఎంత న్యాయమైన కోర్కెను పొందుటకైనా వట్టి విన్నపములు చాలవనిన్ని ఆందోళన ముఖ్య అవసరమని, అందుకు కొంచెం త్యాగం, ధైర్యం సంఘీభావం క్రమశిక్షణ, ఏక నాయకత్వం ముఖ్య అవసరమని చెప్పారు.

ఈ విషయాలు యావతు మన దేశ చరిత్రయే చక్కగా బుజువు చేయుచున్నదని, అందుకు ఉదాహరణగాఆంధ్రరాష్ట్రం సంపాదించుటయు ఆంధ్రులు ధైర్యోత్సాహాలు, పొట్టి శ్రీరాములుగారి ప్రాణత్యాగము ద్వారాను, అవిరళ కృషి, ఆందోళన ద్వారాను ఆంధ్ర రాష్ట్రం సంపాదించుటకువీలు అయినది. అందుకు విరుద్ధంగా మనవి న్యాయమైన కోర్కెలు మనము న్యాయన్యూలము, న్యాయము, ధర్మము ప్రభుత్వం గుర్తించదా అని చేతులు ముడుచుకొని కూర్చొనిఆందోళన చేయకపోవుటచే ఇటు బళ్లారి, ఇటుకోలారు జిల్లాలలో ఆంధ్రులు మెజారిటీలో వుండి కూడా పోగొట్టుకోగలిగినామని.

...ఇవి ఆంధ్రులు మరువలేని విషయాలు జగత్ప్రసిద్ధములు. మన దేశ చరిత్రలో ...క్షరములతో లిఖించబడగలవు. అంతేగాక ...రతదేశం స్వాతంత్ర్యం పొందుటకు ...ందోళన, త్యాగం తప్ప, మన మెలాటి యుద్ధాలు ...యులేదుగదా. కార్యసాధనకు క్రమశిక్షణ, మంచి నాయకత్వం, ఓర్పు, సహనం, త్యాగం అవసరం. గ్రామోద్యోగస్థులు వాటిని అలవరచుకొని, తమ న్యాయమైన కోర్కెలను సాధించుకోగలుగుతారని, ప్రజల అభిమానం కూడా సంపాదించుకోగలుగుతారని ఆశిస్తున్నాను'' అన్నారు.

సిమ్మట శ్రీ ఎస్. వి. సుబ్బారావుగారు వందన సమర్పణ చేశారు. (మా. వి.)

చేనేత మగ్గాల రిజిస్ట్రేషన్

పారిశ్రామికులకు శ్రీ అక్కల కోటయ్యగారి సూచన

చీరాల, జూన్ 5—చీరాల రిజిస్ట్రేషన్ విషయమై గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అక్కల కోటయ్యగారు యిలా వ్రాస్తున్నారు:—

"దేశంలోగల చేమగ్గాల నికరమైన సంఖ్యను సేకరించి వాటికి సహాయం చేయ సంకల్పించినట్లు ఇండియా పరిశ్రమల శాఖవారు మే 8 వ తేదీని ప్రకటించిన చేమగ్గాల రిజిస్ట్రేషన్ పుత్తర్వులో తెలియజేశారు. కని, ఆ పుత్తర్వులో నీ కొన్ని అంశాలవల్ల చేనేత పారిశ్రామికులు, కొన్ని నిర్బంధాలకు గురికాగల అవకాశ వున్నందున వాటిని తొలగించి సరళమైన పద్ధతిని చేనేత సహకార సంఘాల సిబ్బంది సహాయముతో మగ్గాలు నమోదు చేయించవలసినదని చేనేత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరివున్నది.

"చేనేత కాంగ్రెస్ చేసిన విజ్ఞప్తి ఫలితంగా పుత్తర్వులోని ఆకొన్ని అంశములను ప్రభుత్వం అమలుజరుపబోదని రాష్ట్ర పరిశ్రమలమంత్రి మనకు హామీ యిచ్చారు. కనుక చేనేత పారిశ్రామికులెల్లరు తమ మగ్గాలను జూన్ 30 వ తేదీలోగా చేనేత కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో రిజిష్ట్రేషన్ అధికారులద్వారా నమోదు చేయించుకోవాలని కోరుతూవున్నాను."

గుంటూరుజిల్లా వెనుకబడిన జాతుల మహాసభ

తెనాలిలో జరపడానికి నిర్ణయం

నిడుబ్రోలు, మే 26—చేతి వృత్తుల అభివృద్ధికోసం ఏర్పడిన ప్రాథమిక సహకార సంఘాల పనిపాట్లను సమన్వయ పరచి, వాటిని అభివృద్ధి పరచటం ద్వారా వెనుకబడిన జాతుల ప్రజల జీవన పరిస్థితులను చక్కదిద్దుటకు శక్తివంతంగా పని చేయ గలిగిన రాష్ట్ర గ్రామ పరిశ్రమల కేంద్ర సహకార సంఘాన్ని వెంటనే నెలకొల్పడం అవసరమని నిన్న తెనాలిలో జరిగిన జిల్లా వెనుకబడిన జాతుల కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ దామర్ల రమాకాంతరావుగారు సూచించారు.

సభా ప్రారంభంలో ప్రకాశంగారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని సభికులంతా రెండు నిమిషాల పాటు మౌనంగా నిలబడి భగవంతుని ప్రార్థించారు.

శ్రీ రమాకాంతరావుగారింకా యిలా వివరించారు:

"ఇంతవరకు వెనుకబడిన జాతుల ఉద్యమం పేరుతో చదువులకు సౌకర్యాలు కావాలని, ఉచిత వేతనాలు విరివిగా యివ్వాలని, ఉద్యోగాలలో భాగం కావాలని కోరుతూ వున్నాం. అంతమాత్రంచేతనే కోట్ల సంఖ్యలో నున్న వెనుకబడిన జాతుల ప్రజల ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేయజాలము. ఆ ప్రజల జీవనానికి ఆధారంగా వున్న వివిధ వృత్తులను సహకార ప్రాతిపదికపై పునర్నిర్మాణం చేసి పెంపొందించుకోవలసి వున్నది. అందుకు భారీ పరిశ్రమలు అడ్డుగా నిలిస్తే, వాటినుండి రక్షణ పొందటానికి దీక్షతో కృషి చేయాలి. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు కేంద్ర కుటీర పరిశ్రమల సహకార సంఘాన్ని కూడా నెలకొల్పుకోవాలి. అప్పుడే వెనుకబడిన జాతుల ప్రజలందరినీ సంఘటితపరచి, రాజకీయంగా కూడా స్థానం సంపాదించుకోటానికి సాధ్యపడుతుంది. ఈ దృక్పథంతో మన వుద్యమాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలి."

తరువాత ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ, ఇప్పటికే వెనుకబడిన జాతులకు చెందిన కొన్ని చేతి వృత్తులకు సహకార సంఘాలు నెలకొల్పబడివున్నాయని, కాని, వాటికి పెట్టుబడి వసతి, తయారైన సరుకులకు విడుదల వగైరా సౌకర్యాలు లేనందున అవి సంతృప్తికరంగా పని చేయలేక పోయినవని, వీటి అభివృద్ధికి ఒక కేంద్ర సంఘాన్ని నిర్మించటం అవసరమని అన్నారు. ఈ జిల్లాలో కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించుటకు శక్తివంతమైన సంఘాన్ని నిర్మించుకోవలసిన అవసరాన్ని కూడా శ్రీ కోటయ్యగారు వివరించారు.

ఆ తరువాత శ్రీయుతులు పలకలూరు నారాయణ, వేమవరపు వెంకటేశ్వర్లు, కుర్రా మురళీ మోహనరావు, దామర్ల సుబ్బారావు, దేవరకొండ హనుమంతరావు, దేవరపల్లి మస్తాన్ రావుగార్లు ప్రసంగించారు.

అనంతరం, త్వరలో తెనాలిలో జిల్లా మహాసభ జరపటానికి నిర్ణయిస్తూ తీర్మానం చేయబడినది. మహాసభకు అధ్యక్షులుగా శ్రీ దామర్ల రమాకాంతరావు, ప్రారంభకులుగా ఆంధ్రప్రదేశ్ హరిజన సంక్షేమ శాఖామాత్యులు శ్రీ దామోదరం సంజీవయ్య, జండా ప్రతిష్ఠాపకులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగార్లను ఆహ్వానించుటకు అంగీకరించబడినది.

మహాసభ నిర్వాహణకు శ్రీయుతులు దామర్ల సుబ్బారావు, కుర్రా మురళీ మోహనరావుగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా, శ్రీయుతులు కె. ఎస్. ప్రకాశరావు, అమిరెడ్డి కోటేశ్వరరావుగార్లు, ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు వేమవరపు వెంకటేశ్వర్లు, గొబిదేశి కోటేశ్వరరావుగార్లు సహాయ కార్యదర్శులుగా మరికొంతమంది సభ్యులతో ఒక ఆహ్వాన సంఘం నియమించబడినది.

రేణిగుంటలో ఫుట్‌బాల్ పోటీ

తిరుపతి, మే 22—రేణిగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన ఫుట్‌బాల్ టోర్నమెంట్లు జులై వ తేదీనుంచి జరుగుతవి. అందుకుగాను ఒక కమిటీ నియమించబడింది. దానికి అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కె. ఆర్. తంగస్వామి. కార్యదర్శులు శ్రీయుతులు స్వామి దొరై, డి. రాధాకృష్ణన్. కోశాధికారి, ఆర్గనైజర్ శ్రీ సుందరరాజులు నాయుడు గార్లు

గిద్దలూరు తాలూకా కృష్ణంసెట్టిపల్లిలో గ్రంథాలయ నూతన భవనానికి మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

రాజమండ్రి పట్టణం అభివృద్ధికి మునిసిపాలిటీ కృషి

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యాన జరిగిన సభలో వివరణ

రాజమహేంద్రవరం, జూన్ 3—"తనకు ఆశ్రయ మిచ్చిన సంస్థను అంటిపెట్టుకొని ఆ సంస్థలో భాగస్వామిగా వున్నంతవరకే ఎంతటి మహత్తరవ్యక్తికైనా గౌరవ ప్రతిష్ఠలు నిలబగడగలవు. తాను సంస్థకన్నా గొప్పవాడనని ఆ వ్యక్తి ఎప్పుడైతే భావిస్తాడో అప్పటినుంచే అతని పతనం ప్రారంభమవుతుంది." అని స్థానిక కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కె. యల్. నరసింహారావు గారు నిన్న సాయంత్రం రాజమండ్రి శ్రద్ధానంద ఘాట్‌లో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ హెచ్చరించారు.

స్థానిక పురపాలక సంఘ వ్యవహారాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యాన ఈ సభ ఏర్పాటు చేయబడింది.

సమావేశం ప్రారంభంలో మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు గారు మాట్లాడుతూ గత 30 వ తేదీని జరిగిన మునిసిపల్ సమావేశం సంగతి ప్రస్తావించి 13 వ వార్డు కౌన్సిలర్ శ్రీపిచ్చిక శ్రీశైలం గారికి సక్రమంగా నోటీసులు అందని కారణాన ఆయన సభ్యత్వం రద్దు కాలేదని తాను తీర్పు నీయవలసి వచ్చిందని వివరించారు. ఏ కౌన్సిలర్ అయినా తన సభ్యత్వం రద్దు కాలేదని అభ్యంతరం లేవదీసినపుడు ఆ విషయం కోర్టులో తేలేవరకు ఆయన సభ్యుడుగానే పరిగణించబడాలనీ,ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం కౌన్సిల్‌కు లేదనీ కూడా ఆయన పేర్కొన్నారు. అందువల్లనే శ్రీ యం. వి. సోమసుందరం గారి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను పురస్కరించుకొని తాను ఆరూలింగ్ యిచ్చాననీ, అయితే సహజంగా ఆ రూలింగ్‌కు యిష్టపడని కారణాన ప్రతిపక్ష సభ్యులు సమావేశంలో అలజడి కలిగించి, సమావేశాన్ని వాయిదా వేసే స్థితికి తెచ్చారనీ కూడా చెయిర్మన్ చెబుతూ మినిట్స్ పుస్తకంలో తాను వ్రాసింది చదివిన తర్వాత సమావేశాన్ని వాయిదా వేసి వెళ్లిపోయానన్నారు.

రాజమండ్రి మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ పార్టీ ఏ భేదాలతోను, పక్షపాత బుద్ధితోను, గాక సర్వదా సమష్టిగా పట్టణాభివృద్ధినే దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తున్నదని చెప్పి విద్యుద్దీపాల అభివృద్ధికి, నీటి సౌకర్యాలు, డ్రెయినేజి స్కీముల అభివృద్ధికీ, మెయిన్‌రోడ్లు వెడల్పుకు జరిగిన జరుగుతున్న కృషిని వివరించారు.

చెయిర్మన్, వీరభద్రరావుగారి ప్రసంగాన్ని బలపరుస్తూ శ్రీయుతులు యం. వి. శాస్త్రి, శ్రీ ముట్నూరి సోమసుందరం, వనం నాగేశ్వరరావు, పలుమూరు పోతరాజు, క్రొవ్విడి లింగరాజు, దూడ వీరస్వామి రెడ్డి, పి. అప్పారావు, కుసుమ నాగన్నగార్లు మాట్లాడారు.

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి జన్మదినోత్సవం

అమలాపురం, జూన్ 3—నిన్న ఇచ్చట కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి భవనమందు స్థానిక 'గోష్ఠి' ఆధ్వర్యాన ఆంధ్ర రత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి జన్మదినోత్సవం జరుపబడింది. ఉదయం ఆలయాలలో అభిషేకాలు చేశారు. సాయంకాలం సభకు శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు డి. వి. కృష్ణారావు, జి. కేశవరావు, కందుకూరి రామభద్రరావుగార్లు ఆంధ్రరత్న జీవితం, ఆశయాలు, సందేశాలు గురించి ప్రస్తావించారు.

శ్రీ సుబ్బారావుగారు రామరాజ్యం, పక్కధ్వజం, ఆలయ ప్రవేశం, రామదండు, గోష్ఠి మున్నగు పుద్యమాలలో "ఆంధ్రరత్న" ఎలా గురుస్థానం వహించిందో నిరూపించారు. రాజకీయ స్వాతంత్ర్యం లభించినప్పటికీ మనదేశంలో దిప్పుడు హిత సాంఘిక సమన్వయమవసరమని, మన ఆంధ్ర సీమయే ఈ సమన్వయమునకు తగిన క్షేత్రమని, ఈ సమన్వయపరిష్కారంపట్ల మన ఆంధ్రరత్న భావము లనుశాల్యములని శ్రీ సుబ్బారావుగారు తెలిపారు.

సభారంభమున శ్రీ ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి మరణమునకు సభవారు తమ సంతాపమును ప్రకటించారు.

హిందీ రచయితకు ఘన సన్మానం

శ్రీ కర్ణ రాజశేషగిరిరావుగారికి వేటపాలెంలో

చీరాల, జూన్ —హిందీ భాషలో "ఆంధ్రకీ లోక కథాయే" అను గ్రంథమును రచించి భారత ప్రభుత్వం బహూకృతి పొందిన శ్రీ కర్ణ రాజ శేషగిరిరావుగారిని సన్మానించుటకు వేటపాలెంలో సారస్వత నికేతన గ్రంథాలయంలో సభజరుపబడినది.

సభకు హైదరాబాద్ హిందీ ప్రచార సభ ప్రధాన మంత్రి "సాహిత్య రత్న" శ్రీ గోపాలరావు ఆపసంగీకర్ అధ్యక్షత వహించారు.

సజ్జా మల్లేశ్వరరావు, కోడూరి రంగనాయకులు అను ఇద్దరు విద్యార్థులు హిందీ భాషలో "ప్రచార పరిచయ్" అను విషయాన్ని గూర్చి ప్రసంగించారు. "సంస్కృతం ప్రతి" అను విషయాన్ని గూర్చి సంస్కృతంలో కోడూరి సత్యనారాయణ, పాకనాటి బలరామిరెడ్డి అనే బాలురు ముచ్చటించారు.

సంస్కృతాంధ్ర హిందీ కళాశాల వారిచే నిర్వహింపబడుచున్న హిందీ ప్రచార సభ హైదరాబాద్ పరీక్షలందును, సంస్కృత ప్రచార సభ నాగపూర్ వారి పరీక్షలందును వుత్తీర్ణులైన విద్యార్థులకు పరీక్షాపత్రాలివ్వబడినవి.

వివిధ ప్రాంతాలనుంచి ప్రముఖులు పంపిన సందేశాలు పంపారు. వాటిని శ్రీ డి. కామేశ్వరరావుగారు సభలో చదివారు.

ప్రప్రథమమున సారస్వత నికేతనం వారు శ్రీ కర్ణ రాజశేషగిరిరావుకు పీతాంబరాలు సమర్పించి సత్కరించారు. తదుపరి పౌరుల సమక్షమున హిందీ భాషలో శ్రీ బండ్ల ఆదిశేష భూషణాంబగారును, తెలుగులో "మధుర కవి" గొర్రెబత్తుని వెంకటేశ్వరరావుగారును, ఆంగ్లంలో రైల్వేస్టాఫ్ నారును సన్మానపత్రాలు చదివి సమర్పించారు.

పౌరుల పక్షాన శ్రీ శేషగిరిరావుగారికి 516 రూపాయలు సమర్పించబడినవి. పోస్టల్ స్టాఫ్ వారు ఒక రజతపాత్రను బహూకరింపబడినవి. పోస్టల్ స్టాఫ్‌వారు ఒకరజత పాత్ర పోస్టల్ స్టాఫ్ వారు ఒకరజత పాత్ర బహూకరించారు. శ్రీ దొప్పల పూడి సుబ్బారావు అనే ఒక విద్యార్థి తన భక్తిని వెల్లడించుటకై రు. 50 లను సమర్పించారు. శ్రీ సుందరేశన్‌గారు నూతన వస్త్రములు బహూకరించారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయ హిందీ శాఖాధ్యక్షులు "సాహిత్య రత్న" శ్రీ జి. సుందరరెడ్డిగారు హిందీ తెలుగు భాషలకున్న తారతమ్యములను వివరిస్తూ, మహాకవుల రచనలనుండి ఉదాహరణములనొసంగి, తెలుగు హిందీ భాషలలో గంభీరోపన్యాసం గావించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకట హనుమంతరావు (గుంటూరు హిందూ కళాశాలలో ఆంధ్ర ఉపన్యాసకులు) గారు, బహూకృతుల నందుకొనిన సోదరులచే ఇంకను పుత్తమ గ్రంథాలు రచించడానికిభారతప్రభుత్వం ప్రోత్సహించినచో బాగుండగలదన్నారు. సంస్కృతమునకు భారతదేశ భాషలకు గల పరస్పర సంబంధం తెలియజేశారు.

శ్రీ కర్ణరాజ శేషగిరిరావుగారు తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేశారు. దేశంలో యున్న వివిధ భాషల కథా సాహిత్యమునకున్న పరస్పర సంబంధమును గురించిచెప్పారు. "ఆంధ్రకీ లోక కథాయే" అను గ్రంథం తాము ఎందుకు రచించినదీ తెలియజేశారు. "ఆంధ్రకీ లోక గీత" అను తమ విమర్శనలను గురించి చెప్పారు.

సభాధ్యక్షులగు శ్రీ గోపాలరావుగారు హిందీ భాషలో తమ సహజ మృదుమధుర వాగ్ధాటితో సందరిని ఆనందపరచిరి. ప్రాంతీయ భాషలకు హిందీ భాషకు గల స్థానాలను వివరించుచూ భారతదేశంలోని భాషలలోనున్న సామ్యమును విశదీకరించారు.

హిందీ ప్రచారకులు డి. కామేశ్వరరావుగారి ధన్యవాద సమర్పణతోను, కోడూరి సత్యనారాయణ అను బాలుని స్వస్తి గానంతోను సభ ముగిసింది.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్‌వారు 1955-56 సంవత్సరంలో 31,71,138 రూపాయల నికరలాభం పొందారు. భారత ప్రభుత్వం వద్ద తాము తీసుకొన్న 17.11 లక్షల రూపాయల మొత్తాన్ని తిరిగి వారికి ఇచ్చివేశారు.

నెల్లూరు జిల్లాలో 'మైకా నైట్' ఫ్యాక్టరీ

కోటి రూపాయలతో స్థాపించాలని సైదాపురం సభ విజ్ఞప్తి

గూడూరు, జూన్ 3—ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ మైకా కార్మిక మహాసభ నెల్లూరుజిల్లా మైకాగనుల కేంద్రమైన సైదాపురంలో వైభవోపేతంగా శ్రీ పి. సి. రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రదేశంలోని అభ్రకం పరిశ్రమలో సుమారు లక్షమంది కార్మికులు పనిచేస్తున్నారు. సంవత్సరానికి సుమారు మూడుకోట్ల రూపాయల విలువచేసే అభ్రకం నెల్లూరుజిల్లా నుంచి విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. మహాసభకు సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు.

శ్రీ పి. సి. రెడ్డిగారు యిలా చెప్పారు:

"అత్యుత్తమమైన "మైకా స్క్రాపు" ప్రతి సంవత్సరం కొన్నివేల టన్నులు ఆంధ్రదేశం నుండి అతిహీనమైన ధరలకు విదేశాలకు ఎగుమతి చేయబడుచున్నది. ఈ దేశీయ సంపదను మనం సంరక్షించుకోవలసి వున్నది. ఈ ముడి సరుకును విదేశీయులు క్రొత్త వస్తువుల క్రింద తయారుచేసి కోట్ల కొలది లాభాలు పొందుచున్నారు. పైగా భారతదేశంనుండి ఎగుమతి చేయబడే ప్రసిద్ధమైన మైకా సరుకులకు విదేశాలలో మన ముడి మైకా సరుకులతో తయారు చేయబడే వస్తువులకు సక్రమమైన ధరలు రాకుండా పోతున్నవి. మన ముడి సరుకును చాలా సంవత్సరాలవరకు మిగిలేటట్లు విదేశాలలో నిల్వ చేసుకొంటున్నారు. మన సంపదను యిప్పటినుండైనా మనం నిల్వచేసుకొని భవిష్యత్తులో పరిశ్రమల ద్వారా సద్వినియోగం చేసుకోవలసి వున్నది. "మైకా స్క్రాప్" ఎగుమతులను ప్రభుత్వం తక్షణం నిషేధించాలి. మైకా మైనింగు ప్రాంతంలో కోటి రూపాయల మూల ధనంతో "మైకానైట్" పరిశ్రమను భారీఎత్తున స్థాపించాలి. ఇది మన ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. మనదేశ ఖాని పారిశ్రామిక స్థాయికి అత్యవసరం.

"భూగర్భంలో పనిచేసే కష్టజీవులకు వూపిరి తిత్తులకు సంబంధించిన "సిలికోసిస్" వ్యాధి రావడం పరిపాట అయిపోతు వ్నది. రాతి దుమ్ము, పొగ వగైరా దేహంలోకి పోవడంవల్ల యీ ప్రమాదం సంభవిస్తు వున్నది. విదేశాలలో శాస్త్రీయ పద్ధతుల ద్వారా యీ వ్యాధిని అరికట్టుచున్నారు. గనులలో, రాతి సొరంగములలో బెజ్జములు వేయుటకు ఈ కాలంలో యంత్రాలను వుపయోగిస్తున్నారు. నీటిని ఎంత విరివిగా వుపయోగిస్తే యీ జబ్బుకు అంత ఎక్కువ అవకాశం ఏర్పడుచున్నది. తడి డ్రిల్లింగు ద్వారా ముఖమునకు పాడి రక్షణ కవచమును (మాస్క్) ధరించుట ద్వారా యంత్రములో నీటిని చిమ్ము గొట్టముల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని చాలావరకు అదుపులో తెచ్చుటకు వీలుంటుంది. ప్రతి మూడు మాసాలకు ఒకదఫా భూగర్భంలో పనిచేసే కార్మికులకు "ఎక్సరే" ఫోటో తీయించడం అవసరం. ఈ కార్యభారాన్ని మైకా సంక్షేమ నిధి వారు వహించడం సముచితంగా వుంటుంది."

మహాసభలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీజోస్యభట్ల సత్యనారాయణగారు, నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ అధ్యక్షులు శ్రీ చివుకుల వెంకట నరసింహంగారు, నెల్లూరు పింగాణీ లేబరు యూనియన్ అధ్యక్షులు శ్రీ పరుచూరు రామకోటయ్యగారు,ఆంధ్రరాష్ట్ర మైకా కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి. సి. సుబ్బయ్యగారు, కార్మిక నాయకుడు శ్రీ యిస్కా రామయ్య నాయుడుగారు వుపన్యసిస్తూ, మైకా పరిశ్రమలో పనిచేస్తున్న లక్షమంది మైకా కార్మికుల పురోభివృద్ధికోరకు ప్రభుత్వంవారు మైకా కార్మిక సంక్షేమనిధి వారు ప్రత్యేక శ్రద్ధవహించి మైకా కార్మిక సంఘంవారి సలహాతో ప్రణాళికలు అమలు జరుపవలసినదిగా కోరినారు.

అనంతరం ముఖ్యమైన పలు తీర్మానములు ఆమోదించబడినవి. నెల్లూరు జిల్లాలో కోటి రూపాయల మూలధనంతో "ప్రభుత్వ నైట్ ఫ్యాక్టరీ"ని త్వరలో స్థాపించవలసినదిగాను, సంవత్సరాలుగా అమ్ముడుపోకుండా నిలిచిపోయిన మైకా సరుకులను ప్రభుత్వం 1951 సంవత్సరపు ధరలలో సగం విలువకు కొని మైకా వ్యాపారస్థులకు సహాయపడవలసినదిగాను, కనీస వేతనాల కమిటీవారిని తక్షణం తమ కార్యక్రమానికి పుపక్రమింప జేయవలసినదిగాను, "సిలికోసిస్" వ్యాధిని మైకా కార్మికులకు సోకనివ్వకుండా తగు రక్షణ, భద్రత కల్పించవలసినదిగాను కోరుతూ తీర్మానాలు సభలో ఆమోదించారు.

మహాసభకు శుభాకాంక్షలను అందజేస్తూ అఖిల చైనా కార్మిక ఫెడరేషన్‌నుండి, బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ వుపాధ్యక్షుడు రజనీ పామీదత్ నుండి, మద్రాసు కార్మిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌గారినుంచి, మద్రాసు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చక్రయ్యశెట్టి గారినుండి, పార్లమెంటులో ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ ఏ. కె. గోపాలన్‌గారి వద్దనుంచి సందేశాలు చేరినవి.

ఆంధ్రప్రదేశ్ మైకా కార్మిక సంఘమునకు నూతనంగా యీ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:—

అధ్యక్షుడు: శ్రీ పి. సి. రెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ సూరిశెట్టి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. సి. సుబ్బయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ జక్కల ఆదిశేషయ్య, కోశాధిపతి: శ్రీ చిట్టంశెట్టి రాఘవయ్యగార్లు, మరి 20 మంది సభ్యులు.

సంగీత విదుషి శ్రీమతి వి. సరోజినీదేవిగారు జానపద గేయాలను పాడి శ్రోతల నానందపరచారు. ఆంధ్రాభ్యుదయ నాట్యమండలి వారు "దిష్టి బొమ్మలు" అనే నాటికను ప్రదర్శించారు. సదరు నాట్యమండలిచే ప్రదర్శింపబడిన ఈ సాంఘిక నాటిక "ఆంధ్ర నాటక కళా పరిషత్తు" (హైదరాబాద్) పోటీలో ప్రథమ బహుమతి పొందినది.

శ్రీ జక్కల ఆదిశేషయ్యగారి వందన సమర్పణతో మహాసభ జయప్రదంగా ముగిసింది.

ప్రెస్ టెలిగ్రాములు కాక తదితర దేశీయ తంతి వార్తల సవరించబడిన చార్జీలు 1957 జూన్ 6 వ తేదీ అర్ధరాత్రి నుంచి అమలులోకి వస్తాయని తంతి తపాలాశాఖ డైరెక్టర్-జనరల్ అధికార ప్రకటన చేశారు.

పుల్లంపేటకు విద్యుచ్ఛక్తి సప్లయి

స్కీమును అమలుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 7—పుల్లంపేటకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే స్కీమును అమలుపరచడానికి వెంటనే ఉత్తరువులను జారీ చేయాలని కోరుతూ పుల్లంపేట పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఏ. వి. సుబ్బయ్యగారు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారికి ఒక మెమొరాండం సమర్పించారు.

1954 లోనే ఆ స్కీము మంజూరు చేయబడిందని, అయితే, దానిని అమలుపరచడానికి ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, ఈ స్కీమును అమలుపరచినప్పుడు పుల్లంపేట పట్టణంలోని చేనేత పారిశ్రామికులు అనేకమంది ప్రయోజనం పొందగలరని శ్రీ సుబ్బయ్యగారు పేర్కొన్నారు.

చిత్వేల్ దగ్గర గల ఎల్లమ్మరాజుపల్లి చెరువుకు మరమ్మత్తులు జరపాలని, అందువల్ల దాదాపు పదివేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడగలవని ఆయన తెలియజేశారు.

అసర్ల సాగరం మరమ్మత్తు

వెంటనే చేయించాలని పాతపట్నం తాలూకా రైతుల అభ్యర్థన

టెక్కలి, జూన్ 3—"అసర్ల సాగరం ఆయకట్టు రైతు మహాసభ" పెద్ద సరియా పల్లి గ్రామంలో శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను ఇటీవల జరిగింది.

రాష్ట్ర కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ రత్నాల రామచంద్రరావుగారు మహాసభను ప్రారంభించారు.

పాతపట్నం తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బగాది రఘురాం చౌదరిగారు ఇలా చెప్పారు:

"దాదాపు 480 ఎకరాల విస్తీర్ణం గలిగి, సుమారు అయిదు వేల ఎకరాల ఆయకట్టు భూములు గల అసర్లసాగరంకు ఎట్టి మరమ్మత్తులు ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖ జరుపక పోవుట శోచనీయం.

"ఒక పంట అయినా గట్టిగా పండించుటకు కుదరని ఈ సాగరపు ఆయకట్టు భూములు, రెండు పంటల క్షేత్రంగా పరిగణించి నూటికి 18 2/3 వంతులు అదనపు ఛార్జి విధించడం న్యాయం కాదు. ఇందుసుగూర్చి దర్యాప్తు జరిపించి తగు నిర్ణయం ప్రభుత్వం చేయగోరుచున్నాను."

సభలో దిగువ తీర్మానాలను ఆమోదించారు: 480 ఎకరాల విస్తీర్ణం కలిగి సుమారు అయిదు వేల ఎకరాల ఆయకట్టు భూములు గల అసర్ల సాగరం మరమ్మత్తులు అత్యంత ఆవశ్యకమని, శిథిలావస్థలోనున్న ఈ అసర్లసాగరంకు వెంటనే మరమ్మత్తులు జరిపించ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

సాగరానికి నీరు తెచ్చే బట్టీలకు మరమ్మత్తులు లేనందున, అది తెగిపోవడంచేత, చెడిపోవడంచేత మొదటి పంటకైనా నీటి సరఫరా లేకపోవుటే గాక, ఒక్కొక్కసారి వర్షాధిక్యంచే గ్రామాలకు ముంపు ప్రమాదాలు తెచ్చిపెడుతున్నవి. తత్కారణంగా బట్టీల మరమ్మత్తులు జరిపించాలని అర్థించారు.

అసలే మొదటి పంటకు అష్టకష్టాలు పడుచున్న రైతులు రెండవ పంట భూములకువలె శాశ్వత నీటి సప్లయి, నదీ కాల్వలుగల క్షేత్రాలకు మల్లె 18 2/3% అదనపు ఛార్జి విధించుట కూడదు. అట్టి నిర్ణయం జరిగియుండినచో అది నిలుపుదలచేసి సంపూర్ణ విచారణ జరిపి పిదప నిర్ణయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయాలు కలెక్టర్‌కు, అవసర మగుచో రెవిన్యూ మంత్రికి తెలుపుటకు శ్రీయుతులు ఎల్. ఎల్. దాసు (ఎం. ఎల్. ఏ.), రత్నాల రామచంద్రరావు, బగాది రఘురాం చౌదరి గార్లకు రాయబారం జరుపుటకు అధికారమిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఆంధ్రకేసరి అస్తమయమునకై సంతాప తీర్మానం చేశారు.

బాపట్లలో రోటరీక్లబ్‌కు ప్రారంభోత్సవం

బాపట్ల, జూన్ 3—నిన్న బాపట్లలో రోటరీ క్లబ్‌కు రోటరీ గవర్నర్ రామ్ కె. భండారీ సలాంతనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో చీరాల, బాపట్ల రోటరీ క్లబ్ వారు బాపట్ల వ్యవసాయ కళాశాలతో సభ ఏర్పాటు చేశారు.

బాపట్ల రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ బెండపూడి నారాయణరావుగారు సభికులకు స్వాగతం చెప్పారు. చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ వెలగపూడి సుబ్బారావుగారు బాపట్ల క్లబ్ చరిత్రను సంగ్రహంగా తెలియజేశారు. క్లబ్ కార్యదర్శి చిలంకుర్తి శ్రీరాములునాయుడుగారు ప్రముఖులు పంపిన సందేశాలు చదివిన తర్వాత శ్రీ భండారీగారు "చార్టర్" బహూకరించారు.

డాక్టర్ కత్తుల సత్యనారాయణరావు నాయుడుగారి వందన సమర్పణతో ఉదయం కార్యక్రమం ముగిసింది.

సాయంకాలం శ్రీ భండారీగారు "ఇంటర్-సిటీ ఫోరమ్"నకు ప్రారంభోత్సవం జరిపారు. సదస్యులకు శ్రీ యార్లగడ్డ రాఘునాథబాబుగారు స్వాగతం చెప్పారు.

సభలో శ్రీయుతులు కె. నాగభూషణరావు, విజయవాడ, మద్ది సుదర్శనం గుంటూరు, వెలగపూడి సుబ్బారావు, టి. రామారావు చీరాల గార్లు వరుసగా "రోటరీ దాని నియమాలు", "కమ్యూనిటీ సర్వీస్", "క్లబ్ సర్వీస్", "ఇంటర్నల్ సర్వీస్" లను గూర్చి ప్రసంగించారు.

శ్రీ భండారీగారు ప్రశ్నలకు సమాధానం చెబుతూ కమ్యూనిస్టులు క్లబ్ సాధారణ సభ్యులుగా చేరుటకు ఎట్టి అభ్యంతరం లేదన్నారు. రాత్రి విందుతో సభ ముగిసింది.

ఆమె సౌందర్యమందు ఆమె సౌందర్యంలో
సవలత యున్నది. ఒక కిటుకున్నది
"నేను వత్నినే వాడుచున్నాను," అని మధుబాల చెప్పుచున్నది,
"3 మంచికారణముల వల్ల:
అది ఆఖరి రేకుపరకూ తాజాగాను సువాసనగాను వుండును.
అది శ్రేష్ఠమైనది మరియు స్వదేశీది.
అది గోద్రెజ్ ఉత్పత్తి."

మధుబాల గోద్రెజ్ టాయిలెట్ పౌడర్, హెయిర్ టానిక్ బట్టలు ఉతికే సబ్బు ఉపయోగించుచున్నది.
"గోద్రెజ్ ఉత్పత్తులనే అవిచాలా నమ్మకమైనవి !" అని ఆమె ప్రకటించుచున్నది :
100% భారతీయ యాజమాన్యం మరియు మూలధనం

"రాజ్‌హఠ్" చిత్రములో మధుబాలను మీరు త్వరలో చూచెదరు.

Godrej గోద్రెజ్ వత్ని*
రిజిస్టర్డ్ 'తాళపుచెవి' గుర్తు
వత్ని 'బేబీ' 2¼ అణాలు మాత్రమే
* "వతన్" నుండి, అనగా "మాతృభూమి."

మహత్తర అభివృద్ధి
31 డిశెంబరు, 1956
డిపాజిట్లు ...106 కోట్ల రూపాయలు
వర్కింగ్ ఫండ్స్ ...141 కోట్ల రూపాయలు
1956 సంవత్సరంలో ఇండియాలోని అన్ని షెడ్యూల్డ్ బ్యాంకుల అదనపు డిపాజిట్టులలో సుమారు నూటికి 20 వంతులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేకరించింది.
చెయిర్మెన్
శ్రీ ఎస్. పి. జెయిన్
ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: ఢిల్లీ
అరవైరెండు సంవత్సరాల మహత్తర సేవ
ఎ. యం. వాకర్ — జనరల్ మేనేజర్



హైదరాబాద్ బ్రాంచి, సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా హైదరాబాద్ (దక్కన్)

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * ... * విశాలమైన పార్కింగు
ఫోన్: 84170 లేక 84173

వ్యవసాయ సంపదపై కేరళలో కొత్తగా పన్ను

ఆఫీసర్ల జీతాలు నెలకు వెయ్యి రూపాయలకు మించరాదని కూడా నిర్ణయం

232 1/2 లక్షల రూపాయలకు కొత్త పన్నులు: 1957-58 బడ్జెట్టులో కొద్దిగా మిగులు

తిరువేంద్రం, జూన్ 7—

కేరళ ఆర్థికమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ 1957-58 సంవత్సరం బడ్జెట్టును 232 లక్షల 57 వేల రూపాయలు ఆదాయం రాగల కొత్త పన్నుల ప్రతిపాదనలతో, నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు. కొత్త పన్నుల ప్రతిపాదనలలో వ్యవసాయ సంపదపై విధించదలచిన పన్ను ప్రధానమైనదిగా వుంది.

వ్యవసాయపు భూములు మినహా, మిగిలిన ఆస్తిపాస్తులు రెండు లక్షల రూపాయలకుమించి వున్నప్పుడు సంపదల పన్నును అంచెలవారీరేట్లతో కేంద్ర ఆర్థికమంత్రి విధించాడు. ఈ పన్ను నుంచి వ్యవసాయపు సంపదను మినహాయించడంలో అర్థంలేదు కనక, కేంద్రం విధిస్తున్న రేట్లలోనే తాను కూడా వ్యవసాయపు సంపదల మీద కొత్తగా పన్ను విధించదలచినట్టు కేరళ ఆర్థికమంత్రి ప్రకటించాడు. దీనివల్ల కేరళ ప్రభుత్వానికి సాలీనా రాగల ఆదాయం 16లక్షల రూపాయలుగా వుండని అంచనా వేశారు.

వ్యవసాయపు ఆదాయం 25,000 రూపాయలనుంచి పది లక్షల వరకువున్న కంపెనీలమీద అణానుంచి నాలుగు అణాల వరకు రకరకాల రేట్లలో అదనంగా సూపర్‌టాక్స్‌ను కూడా విధించారు. దీనివల్ల సాలుకు 65 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రస్తుతానికి వ్యవసాయపు ఆదాయంతీసే కంపెనీలమీద నాలుగు అణాలు చొప్పన సూపర్‌టాక్స్ విధిస్తున్నారు.

మలబారు ప్రాంతంలో ప్రస్తుతం వున్న భూమి శిస్తుల పద్ధతిని, వానిమీద సర్ చార్జీలను రద్దుచేసి, తిరువాన్కూరు-కొచ్చిన్, మలబారు ప్రాంతాలలోని భూమి శిస్తుల పద్ధతిని ఒక్కటిగా సమన్వయపరచి, వ్యవసాయాదాయం పన్ను చట్టాన్ని రాష్ట్రం అంతటా సమానంగా అమలు జరుపుతారు. మలబారులో అమలు జరుగుతున్న మద్రాసు తోటల ఆదాయం పన్ను చట్టాన్ని కూడా రద్దు చేస్తారు. ఈ విధంగా మలబారులో చేస్తున్న మార్పులవల్ల అదనంగా 98 లక్షల 61 వేల రూపాయల ఆదాయం రాగలదని ఆర్థికమంత్రి అంచనావేశారు.

1957—58 సంవత్సరానికి ఆదాయం 27,90 లక్షల 32 వేలు. ఖర్చులు 30,15 లక్షల 56 వేలు. రెవిన్యూ కాతాను లోటు 225 లక్షల 24 వేలు. కొత్తగా విధించిన పన్నులవల్ల 232 లక్షల 57 వేలు అదనపు ఆదాయం రాగలదు కనక, రెవిన్యూ కాతాను మిగులు 733 వేల రూపాయలు.

వ్యాయం జరగవలసిన మొత్తం పన్నుల ప్రతిపాదకరిసూ ... శ్రీ సింగ్ ... వ్యవసాయాదాయం పన్ను ... చొప్పన సర్— ... రూపాయలకు పైన ... వ్యాపారుల అమ్మకం పై ... ఉన్నవారు చొప్పన సర్-చార్జి, (3) ... కు 250 రూపాయలు మించిన అదాయం వున్నవారు చెల్లించే వృత్తి పన్నుమీద సర్-చార్జి దీనితోపాటు మలబారులో భూమి శిస్తులమీద రూపాయికి మూడు అణాలుచొప్పన విధించి ఎడ్యుకేషను సెస్సును రద్దుచేశారు. దీనివల్ల అదనంగా 12 లక్షల 96 వేలు అదనపు ఆదాయం రాగలదని అంచనా వేశారు. (4) తిరువాన్కూర్ — కొచ్చిన్‌లోను, మలబారులోను అమ్మకం పన్నులను సమన్వయపరచడంవల్ల మరి 20 లక్షలు ఆదాయం రాగలదని అంచనా వేశారు, (5) బస్సులలో ప్రయాణీకులమీదను, పార్సెల్సుమీద మలబారులో విధిస్తున్న సర్-చార్జిని తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రాంతానికి కూడా వర్తింపజేశారు. దీనివల్ల 20 లక్షల ఆదాయం వస్తుంది.

రాష్ట్రం మొత్తంమీద ఒకేదఫా అమ్మకం పన్ను విధించాలని, నిత్యజీవితావసర వస్తువుల మీద అమ్మకంపన్ను విధించరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తిండి గింజలమీద అమ్మకంపన్ను ఇదివరకే మినహాయింపు చేశారు. ఇప్పుడు పుస్తకాలమీద, ఎండుచేపలమీద కూడా అమ్మకం పన్నును మినహాయించారు.

కేరళ రాష్ట్రంనుంచి ఎగుమతి జరిగే వ్యవసాయపు పంటలకు న్యాయమైన ధరను రాబట్టడానికి ప్రభుత్వ వాణిజ్య సంస్థను విడిగా నెలకొల్పాలని కూడా నిర్ణయించారు.

ప్రయివేటు అడవులను జాతీయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకింద ఈ ఏడాది బడ్జెట్టులో 20 లక్షలు ప్రత్యేకించింది.

రాష్ట్రంలో సాగుకు లాయకీ అయిన భూములు, అడవులు మినహా ఏడున్నర లక్షల ఎకరాలు అందుబాటులో వున్నాయని తెలుస్తున్నది. వానిని సాగులో పెట్టినప్పుడు కొన్ని లక్షల మందికి పని లభించగలదని భావిస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర ఆహారసమస్య కూడా కొంతవరకు పరిష్కారం కాగలదనుకుంటున్నారు.

ఉద్యోగుల జీతాలు

ప్రయిమరీ స్కూలు టీచర్ల జీతాలలో మార్పులనుకూడా ఆర్థికమంత్రి ప్రకటించాడు. ఈ మార్పుప్రకారం ప్రయివేటు, పబ్లిక్, లోకల్‌బోర్డు టీచర్లకు 40 నుంచి 120 రూపాయలవరకు జీతం వుంటుంది. ప్రయివేటు స్కూలు టీచర్లకు ప్రభుత్వమే ఇకనుంచి సరాసరిని జీతం చెల్లిస్తుంది. మలబారులో ప్రయివేటు ప్రయిమరీ టీచర్లకుగల పెన్షన్‌స్కీమును రాష్ట్రంలోని యితర ప్రాంతాలన్నింటికి వర్తింపజేస్తున్నారు.

ప్రయిమరీ స్కూల్సువరకు ప్రస్తుతం ఉచిత విద్యాబోధన జరుగుతున్నది. సాలుకు 1200 రూపాయలకు తక్కువ ఆదాయాలు కలవారి పిల్లలకు హైస్కూలు తరగతులలో కూడా ఉచితవేతన సౌకర్యాలు ఈ ఏడాదినుంచి ప్రభుత్వం కలిగించదలుస్తున్నది.

ఆఫీసర్లు, కింది ఉద్యోగుల జీతాల సమస్య పరిశీలనకొక కమిటీని ప్రభుత్వం నియమించదలుస్తున్నది. సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యందృష్ట్యా సాధ్యమైనంతవరకు అసమానత్వాలను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో రాష్ట్రంలో ఉద్యోగులకు గరిష్ఠ జీతం వెయ్యి రూపాయలుగా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సాంకేతికంగా ప్రత్యేకమైన తెలివి తేటలు కావలసిన ఉద్యోగాలకు కాస్త హెచ్చు జీతంవుండే అవకాశాలువున్నా మొత్తంమీద గరిష్ఠ జీతం సర్వత్రా అమలు జరిపించాలని ప్రభుత్వం కోరుతున్నది. పోతే చిన్న ఉద్యోగులకు సహాయంగా మరికొన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఈ మధ్యనే ప్రకటించింది. మద్రాసులోవలెనే కేరళ సర్వీసులకు ఇకనుంచి ఎక్కువ జీతాలు యిస్తారు. అలాగే పోలీసుల అలవెన్సు రేట్లను పెంచదలచారు.

1957–58లో కేరళ రాష్ట్రంలో పెట్టుబడుల కాతాను 852 లక్షల 41 వేలు ఖర్చు చేయదలుస్తున్నారు. అందులో 196 లక్షల 25 వేలు ఇరిగేషన్‌కు. 108 లక్షల 13 వేలు పారిశ్రామికాభివృద్ధికి, నీటి సప్లయిలు, డ్రెయినేజీలకు 107 లక్షల 80 వేలు సివిల్ వర్కుకు 310 లక్షల 13 వేలు కేటాయించారు.

కేరళ బడ్జెట్టు రహస్యాల వెల్లడి

మంత్రి వివరణ

తిరువేంద్రం, జూన్ 7—నేడు కేరళ అసెంబ్లీలో 1957–58 సంవత్సరం బడ్జెట్టును ప్రతిపాదించబోయే ముందు ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుతమీనన్ బడ్జెట్టు రహస్యాల వెల్లడి గురించి ఒక ప్రకటన చేశారు.

నిజానికి అంత ముఖ్యమైనవి కాకపోయినప్పటికీ బడ్జెట్టు రహస్యాలు కొన్ని ప్రచురించబడినవని, ఈ విషయమై తీవ్రంగా విచారణ జరిపించబడుతున్నదని, దీనిపై ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందిందని, ఇంకా విచారణ సాగుతూనే వున్నదని, ఇంకా అనేక విషయాలు తేలవలసి వున్నవని ఆర్థికమంత్రి అన్నారు.

బడ్జెట్టు రహస్యాల ప్రకటనను అతి తీవ్రమైన విషయంగా అసెంబ్లీ పరిగణించాలని చెబుతూ, దేశంలో ఎవ్వరూ ఇట్టి చర్యలను హర్షించబోరని అన్నారు.

దోషులు ఎంత ముఖ్యులైన రాజకీయవాదులైనా వారిని తగు విధంగా శిక్షించడంలో ఎంత మాత్రం వెనుక చూపు వుండబోదని కూడా ఆయన అన్నాడు.

చెన్నపురిలోని చర్మ పరిశోధన సంస్థ

నాణ్యమైన చర్మం ఉత్పత్తి విధానాల ప్రదర్శనం

మద్రాసు, జూన్ 6—మద్రాసులోని కేంద్ర చర్మ పరిశోధన సంస్థలో ఎంతో ఖర్చుతో జరుపుతున్న పరిశోధనల ఫలితంగా అభివృద్ధి పరచబడిన చర్మ ఉత్పత్తి విధానాలు ప్రతినెల తోళ్ళ పదును చేసేవారికి ఆచరణపూర్వకంగా ప్రదర్శించబడుతున్నాయి. ఈ ప్రదర్శనాలలో అయిదవది జూన్ 5 వ తేదీ నుంచి జూలై 10 వ తేదీ వరకు నిర్వహింపబడుతుంది. అందులో మేకతోళ్ల నుంచి నాణ్యమైన, నాజూకైన చర్మం ఉత్పత్తి విధానం ప్రదర్శింపబడుతుంది. ఈ చర్మం స్త్రీల పాదరక్షలు మున్నగువాటికి ఉపయోగింపబడగలదు.

ఇండియాలో ఏటేటా దాదాపు 22.5 మిలియన్ల మేకతోళ్ల ముక్కలు ఉత్పత్తి అవుతాయి. ఈ ముడి సరకులో నూటికి 80 వంతుల భాగం బ్రిటన్, అమెరికా దేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. అందువల్ల 8 కోట్ల రూపాయల రాబడి వస్తున్నది. ఈ ముడిసరుకును ఉపయోగించి ఇండియాలోనే చర్మ వస్తువులను తయారుచేసిన పక్షంలో ఈ పరిశ్రమపై వచ్చే ఆదాయం మూడు రెట్లు—24 కోట్లు కాగలదు.

ఈ పరిశ్రమకు ఆర్థిక కారణాల దృష్ట్యాగల గొప్పప్రాధాన్యాన్ని కేంద్ర చర్మ పరిశోధనసంస్థ వారు గుర్తించి అధిక వ్యయప్రయాసలతో పరిశోధనలు నిర్వహించారు. ఈ నాజూకైన చర్మం (గ్లేస్‌కిడ్) ఉత్పత్తికి 12 విధానాలను ఈ సంస్థ వారు అభివృద్ధిపరచారు. ఈ కృషిలో పాల్గొన్న పరిశోధకుడు అమెరికా వెళ్లి అక్కడ నాజూకైన చర్మ ఉత్పత్తికి అవలంబిస్తున్న ఆధునిక విధానాలలో శిక్షణపొంది వచ్చాడు. ఈ పరిశోధకుడు అభివృద్ధిపరచిన విధానాలు రెండు ప్రదర్శింపబడుతాయి.

ఇటలీలో కొత్త ప్రభుత్వంపట్ల విశ్వాస ప్రకటన

రోమ్, జూన్ 8—సెనెటర్ అడోనే జోలీ నాయకత్వంలో రెండు వారాల క్రితం ఏర్పడ్డ క్రిస్టియన్ డెమొక్రాట్ మైనారిటీ ప్రభుత్వం పట్ల ఇటాలియన్ పార్లమెంటు దిగువ సభ నేడు వోటు ద్వారా విశ్వాసం ప్రకటించింది.

గూడూరు పింగాణి ఫ్యాక్టరీ విస్తరణ

ఒక ఏడాదిలోనే ఎలెక్ట్రికల్ ఇన్సులేటర్ల ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 1—గూడూరులోని ప్రభుత్వం పింగాణి ఫ్యాక్టరీలో సుమారు ఒక సంవత్సరంలోపల హై టెన్షన్, లో టెన్షన్ ఎలెక్ట్రికల్ ఇన్సులేటర్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావించబడుతున్నది.

ఈ ఫ్యాక్టరీలో ప్రస్తుతం ముఖ్యంగా శానిటరీ సామానులు, కొంతవరకు పింగాణి సామానులు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ఎలెక్ట్రికల్ ఇన్సులేటర్లను ఉత్పత్తి చేయడానికి వీలుగా ఈ ఫ్యాక్టరీ అభివృద్ధి చేయబడుతున్నది. ఈ ఫ్యాక్టరీ లాభదాయకమైన పరిశ్రమగా వుండేటట్టు చూడడానికి ఈ కొత్త ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందువల్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను అమలు పరచడానికి కావలసిన కొన్ని వస్తువులు కూడా ఉత్పత్తి చేయడానికి అవకాశాలు కలుగుతాయి.

ఈ ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమానికి 10 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈకార్యక్రమం యావత్తు పూర్తి అయినప్పుడు ఏటా 10 లక్షల రూపాయల విలువగల ఇన్సులేటర్లను ఉత్పత్తి చేయవచ్చునట.

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయబడుతున్న శానిటరీ సామానులకు రాష్ట్రంలోనే గిరాకి హెచ్చింది. ప్రస్తుతం ఏటా 3 లక్షల రూపాయల విలువగల శానిటరీ సామానులు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ఇంతకుముందు ఒక లక్ష రూపాయల విలువగల సామానులు మాత్రమే ఉత్పత్తి చేయబడేవి.

కాల్వల నీటిపంపకం తగాయిదా

ప్రపంచబ్యాంకి వైస్-ప్రెసిడెంట్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 7— ప్రపంచ బ్యాంకి వైస్-ప్రెసిడెంట్ మిస్టర్ డబ్ల్యు. ఎ. బి. ఇలిఫ్ ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య గల కాల్వల నీటిపంపకం వివాదం సందర్భంలో నేడు ఇక్కడికి వచ్చారు.

ప్రపంచ బ్యాంకి ఆధ్వర్యాన వాషింగ్టన్‌లో ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన చర్చలలో ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ యన్. డి. గులాటి శ్రీ ఇలిఫ్‌కు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

ఆయన మూడు రోజులపాటు ఢిల్లీలో వుండగలరు. రేపు ప్రధాని నెహ్రూ శ్రీ ఇలిఫ్‌కు విందు చేస్తారు. సోమవారంనాడు ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌తో ఆయన సంభాషిస్తారు.

పెకింగ్‌కు ఎగుమతులు: నిర్బంధాల సడలింపుపై జపాన్ యోచన

టోకియో, జూన్ 7— కమ్యూనిస్టు చైనాకు ఎగుమతుల విషయంలోగల నిర్బంధాలను సడలించడానికి తన ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని జాపనీస్ ప్రధాని శ్రీ నోబుసుకె కిషీ నేడు అన్నాడు.

రాష్ట్రీయ గవర్నర్ల సమావేశంలో ప్రసంగించిన సందర్భంలోనే ఆయన ఇలా అన్నాడు.

కలకత్తాలో ఇన్‌ఫ్లుయెంజా

ఇప్పటికి మొత్తం 24 మంది మరణం

ఢిల్లీ నగరంలో కూడా ఒకరి మృతి

కలకత్తా, జూన్ 7—ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు తగిలినందున మరొక 8 మంది కలకత్తా నగరంలో మరణించినట్టు ఆసుపత్రి అధికారులు నేడు ప్రకటించారు. వీరితో కలకత్తా నగరంలో ఈ జ్వరాలవల్ల మరణించిన వారి సంఖ్య 24 అయింది.

పారిశ్రామిక ప్రాంతాలనుంచి, గ్రామీణ ప్రాంతాలనుంచి వస్తున్న వార్తలనుబట్టి ఈ జ్వరాల వ్యాప్తి ఎంతమాత్రం తగ్గనేలేదని తెలుస్తున్నది.

నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలలోను, ప్రయివేటు సంస్థలలోను గైర్‌హాజర్ అయిన సిబ్బంది సంఖ్య నేడు బాగా పెరిగింది.

ఢిల్లీలో ఒకని మృతి

న్యూఢిల్లీ, జూన్ 7—ఢిల్లీలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం విశేషంగా వ్యాపిస్తున్నది. గత ఆరు రోజులుగా ఈ వ్యాధి ప్రబలినప్పటికి, నేడు మాత్రమే ఒకరు మరణించారు. నిన్న ఇర్విన్ ఆసుపత్రిలో చేర్చబడిన 40 మంది రోగులలోను నేడు ఒకరు మరణించారు.

గత 24 గంటలలోను నాలుగు ఆసుపత్రులలో అంటురోగాల వార్డులలో మొత్తం 66 మంది చేర్చబడినారు. వ్యాధి ప్రారంభమైనలగాయతు ఇంతవరకు 6,731 మందికి సోకినట్టు రిపోర్టులు వచ్చినవి.

ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో గల విద్యా సంస్థలు, సినిమా ప్రదర్శనశాలలు నేటినుంచి మూసివేయబడినవి. రెస్టారెంట్‌లలో జనసమ్మర్దం లేకుండా చూడవలసిందని, రెస్టారెంట్‌లలో ఆరోగ్య సూత్రాలను అమలుపరచవలసిందని హెల్త్ ఆఫీసర్లు హెచ్చరించారు.

ఈ అంటువ్యాధి ప్రబలివున్నంత కాలం జన సమ్మర్దం ఎక్కువగా వుండే రెస్టారెంట్లను మూసివేయాలన్న ప్రతిపాదన గురించి ఢిల్లీ మునిసిపల్ కమిటీ నేడు చర్చించింది. రెస్టారెంట్లను అన్నింటినీ తనిఖీ చేసి 24 గంటలలోగా నివేదిక సమర్పించి, ఈ విషయమై చీఫ్ కమిషనర్‌కు సలహా నివ్వడానికి అవకాశం కల్పించవలసిందని హెల్త్ ఆఫీసర్‌కు కమిటీ ఉత్తరువు జారీ చేసింది.

మద్రాసులో బ్యాంకుల పని గంటల తగ్గింపు

మద్రాసు, జూన్ 7—జూన్ 10వ తేదీ సోమవారం నుంచి మద్రాసులోని బ్యాంకులన్నీ రోజుకు రెండున్నర గంటలు మాత్రమే వ్యాపారం చేయగలవని, బ్యాంకులలోని ఉద్యోగులు చాలామంది గైర్‌హాజర్ అవుతూ వుండడమే దీనికి కారణమని నేడు ప్రకటించబడింది.

రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటలవరకు మాత్రమే బ్యాంకులు వ్యాపారం చేయగలవు. శనివారం దాడు టైములో మార్పు వుండదు.

ఉత్తర మద్రాసులో ఈ వ్యాధి తగ్గిందని, దక్షిణ మద్రాసులో ఎక్కువ అవుతున్నదని ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు. ముఖ్యంగా మైలాపూర్, త్యాగరాయనగర్‌లలో ఈ వ్యాధి నిన్న, నేడు మరింత ఎక్కువైంది. రోగులు చాలామంది ప్రయివేట్ డాక్టర్లవద్ద మందులు పుచ్చుకుంటున్నారు.

మే 19వ తేదీన ఈ వ్యాధి ఆరంభమైనప్పటినుంచి గవర్నమెంట్ ఆసుపత్రులలో 28,000 మంది చికిత్స పొందారు.

మద్రాసు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ వ్యాధి వ్యాప్తి చెందుతున్నట్టు నివేదికలు వచ్చినవి.

ఆరుగురి మృతి

మద్రాసు, జూన్ 8—మద్రాసునగరంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రారంభమైనప్పటి నుంచి ఈ వ్యాధివల్ల మొత్తం ఆరుగురు మరణించారు.

మహిళాసభ ప్రతినిధులకు సుస్తీ

విజయవాడ, జూన్ 7—ఇక్కడ జరుగుతున్న భారత మహిళల జాతీయ ఫెడరేషన్ మహాసభలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులలో ఆరుగురు బెంగాలీ వనితలకు నిన్న ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలింది. గత రాత్రి అంతా వారికి బాగా జ్వరంతగిలింది. అయితే, నేడు కొంచెం తేలిక ఇచ్చింది. ప్రతినిధుల శిబిరంలో వీరిని పరీక్షించిన డాక్టర్ వీరికి ప్రమాదస్థితి దాటిపోయిందని ప్రకటించారు.

నాగపూర్‌లో జ్వరాలు

నాగపూర్, జూన్ 7—నాగపూర్‌లోని అంటురోగాలఆసుపత్రిలో నేడు ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలలో ఏడుగురు చేర్చబడినారు. వీరితో మొత్తం 45 మందికి వ్యాధి సోకింది. వీరిలో 8 మంది ప్రమాద స్థితిలో వున్నారని ఆసుపత్రి అధికారులు ప్రకటించారు.

మధ్యప్రదేశ్‌లో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వ్యాపించకుండా అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం తగు చర్యలను తీసికుంటున్నది.

రాష్ట్రంలోని సివిల్ సర్జన్‌లు, జిల్లా మెడికల్ ఆఫీసర్లు అందరికీ ఇన్‌ఫ్లుయెంజా తగిలినట్టు అనుమానం కలిగిన రోగులందరి విషయమై వెంటనే తగు జాగ్రత్త తీసుకొనవలసిందిగా ఉత్తరువులు జారీ చేయబడినవి.

నివారణమార్గంగురించి పరిశోధన

బొంబాయి, జూన్ 7— ఇన్‌ఫ్లుయెంజా వ్యాధిని నిరోధించడానికై తగు మార్గాలను గురించి పరిశోధించడానికి ప్రముఖ వైద్యులతో బొంబాయి ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ యన్. యన్. కైలాస్ నేడు చర్చలు జరిపారు.

ఉన్నత ప్రభుత్వోద్యోగులు, బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

మంత్రుల పర్యటనలు

శ్రీ గోపాలరెడ్డిగారు

హైదరాబాద్, జూన్ 7—ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 9వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరి నెల్లూరు వెళ్లి 10వ తేదీన అక్కడ జరిగే కో-ఆపరేటివ్ మహాసభలో ఉపన్యసిస్తారు. 11, 12 తేదీలలో నెల్లూరులోనే వుండి, 13వ తేదీన ఉదయగిరి వెళ్లి రాళ్లపాడు ఆనకట్ట ప్రాంతాన్ని సందర్శించి ఆ రాత్రికి కనిగిరి వెళ్లి మకాం చేస్తారు, మర్నాడు పొదిలి, దర్శి గ్రామాలు దర్శించి. అరాత్రి బయలుదేరి విజయవాడవచ్చి, 16వ తేదీన విజయవాడ నుంచి ఖమ్మంచేరి అక్కడి నుంచి వరంగల్లు మీదుగా 18వ తేదీకి తిరిగి వస్తారు.

శ్రీ తిమ్మారెడ్డిగారు

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి. తిమ్మారెడ్డిగారు 9వ తేదీన బయలుదేరి కాకినాడవెళ్లి, నాల్గవ ఫలపుష్ప ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపి, 11వ తేదీన కోరింగ దీవిలో అడవులను చూసి, తాళ్లరేవు మీదుగా రాత్రికి రాజమండ్రి చేరుతారు. 12వ తేదీన చింతపల్లి వెళ్లి మర్నాడు లోతుగెడ్డ, వంగసిరి రిజర్వు అడవులనుచూసి 14వ తేదీ రాత్రికి చింతపల్లికి తిరిగివచ్చి, మర్నాడు తుని మీదుగా హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆవడిలో ఉక్కుగొట్టాల ఫ్యాక్టరీ

మైసూర్ గవర్నర్‌చే ప్రారంభోత్సవం

మద్రాసు, జూన్ 7—మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్‌నేటి సాయంకాలం మద్రాసుకు 18 మైళ్ల దూరంలోని ఆవడిలో ట్యూబ్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా వారి ఉక్కుగొట్టాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిపారు.

ఇటీవలనే కాంగ్రెస్ మహాసభ జరిగినచోట ఈ ఫ్యాక్టరీ నెలకొల్పబడడం ముదావహమని ఆయన ప్రశంసించారు.

మూరు యకరాల స్థలంలో ట్యూబ్ ప్రాడక్ట్స్, హోల్డు ఇరీ, బర్మింగ్‌హామ్‌వారి సహకారంతో నిర్మించబడిన ఈ ట్యూబ్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ 'ట్యూవెల్' ఉక్కు గొట్టాలను తయారుచేస్తుంది.

సాలుకు 1,20,000 అడుగుల గొట్టాలను తయారుచెయ్యగల ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తుల మూలంగా విదేశ మారక ద్రవ్యం ఎక్కువగా కలిసి రాగలదు.

నేటి ప్రారంభోత్సవానికి మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం. భక్తవత్సలం, అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ యు. కృష్ణారావు, మద్రాసు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ. ఎల్. మొదలియార్, ప్రముఖ వ్యాపారస్థులు హాజరైనారు.

కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏ. ఎం. ఎం. మురుగప్ప చెట్టియార్ ప్రారంభోత్సవం జరపడానికి అంగీకరించిన మైసూర్ గవర్నర్‌కు కృతజ్ఞత తెలుపుతూ కంపెని తయారుచేయతలపెట్టిన 'ట్యూవెల్' ఉక్కు గొట్టాలు 30 సంవత్సరాలుగా బర్మింగ్‌హామ్‌లోని ట్యూబ్ ప్రాడక్ట్స్ లిమిటెడ్‌వారిచే సప్లయి చెయ్యబడుతూవచ్చినవని, సైకిళ్లు మోటారు కార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, బాయిలర్లు, బస్సులు మొదలగు వాటికి వి అవసరం కనక పెక్కు పరిశ్రమల అభివృద్ధికి తమ ఫ్యాక్టరీ దోహదమీయగలదని అన్నారు.

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు డాక్టర్ ఏ. రామస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ ఆర్థికంగాను, సాంకేతికంగాను ఒక విదేశ సంస్థ సహకారంతో భారతీయ వ్యాపారస్థులు ఈ సంస్థను నెలకొల్పారని అన్నారు.

ఫ్యాక్టరీ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు మద్రాసు ప్రభుత్వం అత్యధిక ప్రోత్సాహసహాయాలనుసమకూర్చా రన్నారు.

ట్యూబ్‌ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రసంగిస్తూ ట్యూబ్ సైకిల్స్ ఆఫ్ ఇండియా, కార్పొరండం యూనివర్సల్, ఇప్పుడు ఈ ట్యూబ్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా అనే మూడు సంస్థలు బ్రిటిష్, భారతీయ పారిశ్రామికుల సహకారంతో నెలకొల్పబడినవని ఈ భాగస్వామ్యం ఎనిమిదేళ్లుగా విజయప్రదంగా పనిచేస్తున్నదనిచెప్పి, అతి త్వరితంగా నైపుణ్యాన్ని అలవరచుకొనడంలో భారతీయ కార్మికులకు గల శక్తిసామర్థ్యాలను ప్రశంసించారు.

ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్సు లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ మెక్డొనాల్డ్ ప్రసంగిస్తూ విదేశ పెట్టుబడులను, ప్రయివేటు పెట్టుబడులను ఇండియా ప్రభుత్వం ప్రోత్సహించగలదనే తాను విశ్వసిస్తున్నా నన్నారు. అధ్యక్షుని వందన సమర్పణకు పిమ్మట మైసూర్ గవర్నర్ ఫ్యాక్టరీలోని వేర్వేరు శాఖలను దర్శించారు.

గవర్నర్ శ్రీ వి. వి. గిరి లక్నో ప్రయాణం

కలకత్తా, జూన్ 7—ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమించబడిన శ్రీ వి. వి. గిరిగారికి బర్హంపూర్‌లో ఇన్‌ఫ్లుయంజా జ్వరం తగలడంవల్ల లోగడ కార్యక్రమం ప్రకారం శుక్రవారం లక్నోకు రాలేకపోయారని అధికారరీత్యా తెలుస్తున్నది. కలకత్తా షెరీఫ్ ఏర్పాటుచేసిన స్వాగతంతోసహా ఆయన అన్ని కార్యక్రమాలు రద్దుచేయబడ్డాయి.

కాని ఆయన మద్రాసు మెయిలులో శనివారంనాడు హౌరాకు రావచ్చునని, డాక్టర్ల సలహామేరకు తన ప్రత్యేకపు పెట్టెలోనే వుండిపోతారని, ఆ పెట్టె లక్నో ఎక్స్‌ప్రెస్‌కు తగిలించబడుతుందని తెలుస్తున్నది.

శ్రీ గిరిగారు ప్రస్తుతం కోలుకొన్నారు. నేటి రాత్రి మద్రాసు మెయిలులో లక్నోకు బయలుదేరారని బరంపురం వార్తలు తెలుపుతున్నాయి.

ఆయన జూన్ 9వ తేదీ సాయంకాలం లక్నో చేరి, మొదటి కార్యక్రమం ప్రకారం 10వ తేదీ ఉదయం 10-39 కి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారు.

కేరళ గవర్నర్ శ్రీ రామకృష్ణారావుగారు

హైదరాబాద్ ఆగమనం

హైదరాబాద్, జూన్ 8—కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారు నేటి ఉదయం బెంగుళూరు నుంచి విమానంలో ఇక్కడికి సొంత పనిమీద వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ త్రివేది తరఫున గవర్నర్ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ హెచ్. కె. గజ్నాలీ ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ రామకృష్ణారావుగారు 17వ తేదీవరకు హైదరాబాద్ నగరంలో వుంటారు.

10వ తేదీన వరంగల్లు వెళ్లి గీతా జయంత్యుత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

పంజాబ్‌లో హిందీ భాషకు ప్రత్యేక రక్షణను కోరుతున్న హిందీ రక్షణ సమితి రాయబారవర్గానికి నాయకత్వం స్వామి ఆత్మానంద్, మరి అయిదుగురు సభ్యులు శుక్రవారంనాడు చండీఘర్‌లో పంజాబ్ సివిల్ సెక్రటేరియట్ ముందు ధారణప్రకాన్ని ప్రారంభించారు.

నాల్గవ తరగతి పనివారి నియామకం నిలుపుదల

—ఇండియా ప్రభుత్వం నిర్ణయం

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 7—

ఇండియా ప్రభుత్వానికి ఇక నాలుగవ తరగతి ఉద్యోగులను నియమించడం ఎంతమాత్రం జరగరాదంటూ ఉత్తరువులు జారీ చేయబడ్డాయనీ. ఈ ఉత్తరువులు వెంటనే అమలులోనికి వచ్చినవనీ నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వం కాలంనాటినుంచి ఎక్కువ మంది చప్రాసీలను, దఫ్తరీలను, జెమాదార్లను కొలువులో వుంచడం ఆచారంగా వస్తున్నదనీ, ఈ ఆచారానికి ఇక స్వస్తి చెప్పడం మంచిదని ప్రభుత్వం భావించిందనీ. ప్రతి ఆఫీసరుకు ప్రత్యేకంగా ఒకవార్తాహరుడు వుండడం ఇక ముందు సాధ్యంకాక పోవచ్చుననీ: అయితే ఒకవిగంటె ఎక్కువ మంది బంట్రోతులు వుండే అధికారులు కూడా కొందరు వుండగలరనీ తెలుస్తున్నది.

ఆసతికాలంలోనే, విదేశాలలో వుంటున్నట్టు వార్తాహరుల సర్వీసు ఒకటి ప్రవేశ పెట్టబడవచ్చునని విశ్వసనీయ వర్గాలవారు సూచిస్తున్నారు. అప్పుడింక బంట్రోతులు వుండరు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను కొద్ది పాటి వార్తాహరులు వుంటారు. వారే సందేశాలను, కాగితాలను అధికారుల పనుపున ఒక గదిలోనుంచి మరొక గదిలోనికి తీసుకువెళ్లి అందజేస్తూ వుంటారు.

ప్రభుత్వం కొలువులోవున్న ఈ నాలుగవ తరగతి ఉద్యోగులను చాలామందిని తగ్గించివేస్తే వారందరు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనవలసి వస్తుంది గనక, ప్రస్తుతం ఉద్యోగాలలో వున్నవారిని పనినుంచి తొలగించడం జరగదనీ, వీరిలో ఉద్యోగ కాలం పూర్తి అయిపోయి విరమించేవారు, బర్తరఫ్ చేయబడేవారు మాత్రమే వెళ్లిపోవచ్చుననీ, ఇకముందు మాత్రం ఈ తరగతికి పనివారిని చేర్చుకోవడం జరగ బోదనీ తెలుస్తున్నది.

కొద్ది సంవత్సరాల క్రిందట ఈ నాలుగవ తరగతి సర్వీసుకు సమీకరణ నిలిపివేయబడింది కాని, తరువాత ఒకటి, రెండు సంవత్సరాల అనంతరం పనివారి నియామకం పునరుద్ధరించబడింది. ఈ సారి ఈ నిషేధాన్ని పూర్తిగా అమలు జరపడానికి, ఖాళీలు ఏర్పడితే వాటిలో కొత్తవారిని వేయకుండావుండడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

క్రొత్తగా లోయర్ డివిజన్ గుమాస్తాల నియామకం ఇంతటినుంచి నిషేధించబడాలని కూడా ఒక ప్రతిపాదనవున్నట్టు తెలుస్తున్నది.

అయితే, ఈ విషయాన్ని గురించి పునఃపరిశీలించిన మీదట లోయర్ డివిజన్ గుమాస్తాల నియామకంపూర్తిగా నిషేధించి వేయబడరాదని, అత్యంత అవసరమని తోచినప్పుడు మాత్రమే ఈ తరగతి ఉద్యోగుల నియామకం జరగవచ్చునని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు కూడా తెలుస్తున్నది.

1957 జూన్ 9, ఆదివారం
హేవలంబినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
ద్వాదశి సా॥ 4-53 గంటలవరకు
స్వాతి సా॥ 6-36 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12-17 నుంచి 1-17 గం॥కు

కాశ్మీర్ ఎన్నికల ఆఖరు ఫలితాలు

మొత్తం 75 స్థానాలలో జాతీయ మహాసభకు 68

శ్రీనగర్, జూన్ 6—కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో జాతీయ మహాసభ మొత్తం 75 స్థానాలలో 68 స్థానాలు సంపాదించిందని ఎన్నికల తుది ఫలితాల సమీక్ష తెలుపుతున్నది.

మిగిలిన ఏడు సీట్లలోను ఐదు ప్రజా పరిషత్తుకు, ఒకటి హరిజనమండల్‌కు, స్వతంత్రునికి ఒకటి వెళ్లాయి.

రాష్ట్ర శాసనసభ 25 స్థానాలను పాకిస్థాన్ అధికారంలో వున్న కాశ్మీర్ ప్రాంతానికి కేటాయించింది.

జాతీయ మహాసభ శ్రీనగర్‌లో ఖాన్‌యార్ నియోజకవర్గంలో తీవ్రమైన పోటీకి గురైంది. దీని అభ్యర్థి అసెంబ్లీ స్పీకరు శ్రీ జి. ఆర్. రేంజూ కొద్దిలో వోడిపోయాడు. స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎ. ఆర్. రాజీ గెలుపొందాడు. కాశ్మీర్ లోయలో జాతీయమహాసభ వోడిపోయిన స్థానం ఇదొక్కటే.

రాష్ట్ర ... అను ప్రతిపక్షాలలోను రియాసత్ అకాలీదళ్, హరిజన మండల్ జమ్మూలో ప్రజా పరిషత్ ఎన్నికల పొత్తు కుదుర్చుకొనడం కారణంగా మొత్తం ఆరు స్థానాలు సంపాదించుకున్నాయి. ప్రజా పరిషద్ మొత్తం 24 స్థానాలకు పోటీచేసి, ఐదింటిని మాత్రమే గెలుచుకుంది.

ప్రజా-సోషలిస్ట్‌పార్టీ కాశ్మీర్ లోయలో మూడు స్థానాలకు, జమ్మూలో కొన్నిటికీ పోటీ చేసి, అన్నిటా వోడిపోయింది.

ప్లెబిసైట్ ఫ్రంట్, ప్రో-పాకిస్థాన్ పొలిటికల్ పార్టీ ఎన్నికలలో పోటీ చేయలేదు.

మొత్తం 30 సీట్లలోను ఇరవైనాలుగింటికి పోటీ జరిగిన జమ్మూలో కొన్ని నియోజకవర్గాలలో నూటికి 80 వోట్లు కూడా పడ్డాయి.

లండన్‌లోని భారతీయ విద్యార్థుల బ్యూరోకు అగ్నిప్రమాదం

లండన్, జూన్ 6—లండన్ స్ట్రాండ్‌కు దగ్గరగావున్న భారతీయ విద్యార్థుల బ్యూరో భవనం నిన్న రాత్రి అగ్నిప్రమాదానికి లోనైన సందర్భంలో అగ్నిమాపకదళంవారు క్రింద అంతస్తులో వున్న ఒక విద్యార్థిని కాపాడారు. పొగతో నిండిపోయిన గదులగుండా మిగిలిన విద్యార్థులను కూడా సురక్షిత ప్రదేశానికి చేర్చారు. కొందరు విద్యార్థులు ప్రక్కనున్న ఇళ్లమీదుగా తప్పుకు పారిపోయారు. ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రికి గొనిపోబడ్డారు. భవనం గట్టి దెబ్బతింది.

విపణివీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 8—

	రూ. అ. పై.
సవరం చిల్లర ధర	3-2-0
పాటా బంగారం	107-12-0
మూపా బంగారం	106-4-0
వెండి 100 తులాలు	187-8-0
వెండి తులం 1-కి	1-14-6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	161-00
	పాత రకం	156-00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 331·00

డెలివరిచేస్తే రూ. 9-6-0 చేర్చుకొనవలెను.

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	31·00
రాజా బ్రాండ్	30·50
ఆరోస్	30·00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·76
,,	103.75

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 8—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	184-5-6
పాటా బంగారం	106-5-0
సవరను	71-0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 8—

	రు.న.పై.
వెండి 100 తులాలు	181.31
మైసూరు బంగారం రెడీ	107.75
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 7—

నేటి ఓపెనింగ్	....	34 60
నేటి క్లోజింగ్	....	34·49

ధాన్యం, బియ్యం ధరల తగ్గుదల

నెల్లూరు మార్కెట్‌లో

నెల్లూరు, జూన్ 7—గత రెండు రోజులుగా స్థానిక మార్కెట్టులో ధాన్యం, బియ్యం ధరలు తగ్గుతున్నవి. అధిక నిల్వల జప్తుకు అధికారమిస్తూ కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన ... ఫలితంగానే ధరల తగ్గుదల ప్రారంభ... ధాన్యం ధరలు పుట్టి... లయితే ... ఒక రూపాయి ... నేటి మార్కెట్ ... కుట్టు పాతవి రు. 335/- (160 పౌ... పాతవి రు. 4... జి. బి. 24 ...

న్యూఢిల్లీ, ... ఆర్థిక మంత్రి ప్రతి... వార్షికలు మార్పులు 1957 ... నుంచి అమలులోకి వస్తాయి.

కామినియా టాయిలెట్రీస్

నిగనిగలాడు ఒత్తయిన కేశములు, లోపరహితమైన వర్చస్సు, మెత్తని, నునుపైన చర్మము తప్పకుండా ఇవ్వగలవని చెప్పినది వైజయంతిమాల ప్రఖ్యాత నాట్యరాణి.

అందమైన స్త్రీలు స్వాభావికముగా కామినియా టాయిలెట్రీస్ నే యెన్నుకొందురు.

ఈ ప్రఖ్యాత అలంకరణ పరికరములతో ఆకర్షణీయమైన వర్చస్సు పొందుట అతి తేలిక.

కామినియా హేర్ ఆయిల్
దిల్ బహార్ టాయిలెట్ సబ్బు
ఆటో దిల్ బహార్
కామినియా స్నో



ANGLO INDIAN DRUG & CHEMICAL CO. BOMBAY 2.

ఆంధ్ర స్టేట్సుకు సోల్ ఏజంట్లు: మెసర్సు విజయా ఏజన్సీస్, విజయవాడ-1.

Printed and Published by S Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938
ANDHRA PRABHA, MADRAS
సంపుటి: 20 — సంచిక: 135
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
10-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800967

ఇన్ ఫ్లుయెంజా నిరోధానికి మహౌషధాలు

బొంబాయి, జూన్ 7—నేడు దేశమంతటా వ్యాపించిన ఇన్‌ఫ్లుయెంజా జ్వరం రోధానికి బొంబాయి ప్రభుత్వం ఆయుర్వేదశాఖ డైరెక్టర్ రెండు మందులు సూచించారు. అవి ఇవి: రాత్రి పండుకునేముందు అరతులం గొంతిపాడి వేయించి అరతులం మొదలు తులంవరకు బెల్లంకలిపి మింగి, కప్పు వేడినీరు తాగాలి. దీనిని అందరూ పుచ్చుకోవచ్చు. కాని, మూత్రదోషం, కామెర్లు, మూలశంక గలవారు మాత్రం అరతులం బనఫ్షాపూలు, అరతులం అతిమధురం కప్పు నీటిలోవేసి, అరకప్పుకు మరగకాచి వడపోసి రుచికి కొంచెం చక్కెర కలిపి ఉదయం, రాత్రి పండుకొనేవేళ సేవించాలి. ఇలా వారం రోజులు చేయాలి.

ఆహారధాన్యాల నిల్వలపై బ్యాంక్ అప్పుల తగ్గింపు

రిజర్వు బ్యాంకి ఆదేశం

సరకు ఖరీదులో 60 వంతులు మించి ఇవ్వరాదని ఉత్తరువు

రేషనింగ్ ప్రసక్తి లేనేలేదని కేంద్ర ఆహారశాఖా మంత్రి ప్రకటన

బొంబాయి, జూన్ 8—

ఇండియా రిజర్వుబ్యాంకివారు ఆహార ధాన్యాల పూచీమీద యిస్తున్న అప్పులను బాగా తగ్గించాలని దేశంలోని బ్యాంకులన్నింటిని నేడు ఆదేశించారు. ఆహారధాన్యాల ఖరీదుకు, వాటిని పూచీగా తీసుకొని యిచ్చే అప్పు పరిమితికి, అడ్వాన్సుగా యిచ్చే మొత్తానికి మధ్య కనీసం నూటికి 40 వంతులకు తగ్గకుండా మార్జిన్ వుండేట్టు చూడాలని షరతు పెట్టారు కూడా.

1957 ఏప్రిల్ నెలాఖరుకు బియ్యం, వడ్లు పూచీమీద బ్యాంకులు 22 కోట్ల రూపాయల అడ్వాన్సులు ఇచ్చాయి. అంటే 1955 లో ఇచ్చిన మొత్తం కంటె నూటికి 97 వంతులు, 1956 ఏప్రిల్‌లో అత్యధికంగా ఇచ్చిన మొత్తం కంటె నూటికి 84 వంతులు హెచ్చుగా ఈ ఏడాది అడ్వాన్సులు ఇచ్చాయన్నమాట.

గోధుమలు, పప్పులు, అపరాల మీద 1957 ఏప్రిల్ మొదటి నాలుగు వారాలవరకు ఇచ్చిన మొత్తం 1956 ఏప్రిల్‌లో ఇచ్చిన మొత్తంతో సమానంగా వుంది. కాని మే నెల మొదటి పక్షానికి ఎనిమిది తొమ్మిది కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ వివరాలను రిజర్వు బ్యాంకి వారు దేశంలోని బ్యాంకులకు పంపించిన సర్క్యులర్‌లో వివరిస్తూ, ఇలా ఇచ్చిన అడ్వాన్సులు "చాలా హెచ్చుగా కలవని" తాను అభిప్రాయపడుతున్నట్టు, "ఆహారధాన్యాల ధరవరుల పరిస్థితిని మరింత క్లిష్టం చేయడానికి దోహదపడవచ్చును" స్పష్టం చేశారు. కనక జూన్ 21 వ తేదీ తర్వాత ఆయా ప్రతి వారంలోను, ఆహార ధాన్యాల పూచీమీద బ్యాంకులు ఇచ్చే అప్పులు, అడ్వాన్సుల మొత్తం 1956 లో ఇదే నెలలో ఆయా మొత్తాల కంటె, వడ్లు నూటికి 66 2/3 వంతు, ధాన్యాల విషయంలో నూటికి మించకుండా వుండేటట్టు చూడవలసి వుంటుందన్నారు.

పరపతి సౌకర్యాలు కలిగించడంలో వడ్లు, బియ్యం అయితే 50,000 కు మించి, తదితర ధాన్యాల విషయంలో 50,000 రూపాయలకు మించిన ఇవ్వరాదని, ఏభై వేలకు లోపు మొత్తాలు ప్రస్తుతం వున్న పరిమితులను కూడా ఇప్పుడు ఈ మొత్తానికి మించనివ్వరాదనికూడా రిజర్వు బ్యాంకి వారు దేశంలోని అన్ని బ్యాంకులను ఆదేశించారు.

ఆహారధాన్యాల నిల్వలమీద హెచ్చుగా అప్పులు, అడ్వాన్సులు ఇచ్చినందువల్ల దేశంలో తిండిగింజల ధరలు మరింతగా పెరిగిపోగల ప్రమాదం కలదు కనక, ఆహారధాన్యాలలో స్పెక్యులేషన్‌కు నిల్వలు పోసేవారికి అప్పులివ్వకపోవడం మాత్రమేకాక, ధాన్యాలమీద ఇప్పుడిచ్చిన అడ్వాన్సులను కూడా బాగా తగ్గించాలని సలహా చెప్పింది.

ఈ ఆదేశాన్ని వివరిస్తూ ఆహారధాన్యాలు అంటే, వడ్లు, బియ్యం, గోధుమలు, జొన్నలు, బజ్రా, మొక్కజొన్నలు, బార్లీ, రాగి, అపరాలు తదితర ధాన్యాలు అని నిర్వచనం చెప్పారు. పరపతికి పరిమితి అంటే అప్పుగా, నగదుగా, ఓవర్ డ్రాఫ్టుగా, పర్చేజ్ లేదా డిస్కౌంట్ బిల్లులు అని నిర్వచనం చేసింది. అయితే ఆహారధాన్యాల రవాణాలో వున్న బిల్లులకు ఇది వర్తించదు. కాంపోజిట్ అడ్వాన్సులు ఇచ్చినప్పుడు, అందులో ఆహారధాన్యాలకు సంబంధించిన మొత్తాన్ని విడగొట్టాలన్నారు.

"రేషనింగ్ ప్రవేశ పెట్టడం జరగదు"

మద్రాసు, జూన్ 8—తిండి గింజలకు రేషనింగ్ ప్రవేశపెట్టడమనేది జరగదని కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్ నేడిచ్చట నొక్కి వక్కాణించారు. అయితే ధరల పెరుగుదలను అరికట్టడానికిగాను నిల్వల స్వాధీన చట్టం అధికారాలను వినియోగించడం, బ్యాంకుల అడ్వాన్సులను తగ్గించడం వంటి చర్యలవల్లకూడా ఫలితం లేనప్పుడు, తాము మరొక రకం చర్యలను ఆ తరువాత తప్పక తీసుకోగలమన్నారు.

"బియ్యం వంటి వాటికి న్యాయమైన ధర ఏది? కేంద్ర ఆహార శాఖ వారు ఒక అంకెను నిర్ణయించారా? ఇలా నిర్ణయించినప్పుడు మార్కెట్‌లో అంతకు మించిన ధర పలికినప్పుడు ప్రభుత్వం జోక్యానికి అవకాశం వుంటుందికదా?" ఇలాంటి ప్రశ్నలకు మంత్రి శ్రీ జెయిన్ కింది సమాధానం చెప్పారు:—

"న్యాయమైన ధర అనేది అనేక పరిస్థితుల మీద ఆధారపడి వుంటుంది. ఒక ధరను శాశ్వతంగా, అందులోను అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో నిర్ణయించడమనేది సాధ్యపడదు. అయితే ఇప్పటి ధరల స్థాయి నిలబడి, కొద్ది తగ్గుముఖం చూపితే, ప్రభుత్వం ఈ మధ్యనే కొత్తగా పొందిన అధికారాలను వినియోగించాలనే కోరిక ప్రభుత్వానికి లేదు. అలా కాకుండా ధరలు హెచ్చు ముఖం చూపితే, కొత్తగా పొందిన అధికారాలను ప్రభుత్వం వెలయించి తీరుతుంది. ఈ ఏడాది జూన్ 6 వ తేదీకి పూర్వం మూడు నెలల సగటు ధర చెల్లించి తిండిగింజల నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది."

ఈ ఏడాది ఆహారధాన్యాల దిగుమతులను గురించి మంత్రి శ్రీ జెయిన్ వివరిస్తూ 1958

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా రక్షణశాఖ మంత్రిపదవిని స్వీకరించిన తర్వాత మిత్రరాజ్య సమితి సమావేశానికి హాజరైన శ్రీ కృష్ణమీనన్ మిత్రరాజ్యసమితి ప్రణాళిక గురించిన చర్చలలో పాల్గొన్నారు

ఖండాంతరాలపై రాకెట్లు ప్రయోగించే అధికారం

ఎవరికీ లేదని రాజాజీ ఉద్ఘాటన

సమస్యను నిష్పాక్షికులు పరిశీలించాలని సూచన

లండన్, జూన్ 7—

ఖండాంతరాలపై ప్రయోగించడానికి ఉద్దేశించబడిన రాకెట్‌లను గురించి, ఇతర రాకెట్ బాంబులను గురించి మొత్తంగా నిష్పాక్షికమైన ప్రభుత్వాలు పరిశీలించాలని శ్రీ సి. రాజగోపాలాచారి గారు నేడు సూచించారు.

అమెరికన్ రాకెట్ నిర్మాణ కార్యక్రమం జయప్రదంగా కొనసాగుతున్నట్టు ఇటీవల వాషింగ్టన్ నుంచి వెలువడిన ప్రకటనపై బ్రిటిష్ వామపక్ష వారపత్రిక "న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్"లో వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"ప్రపంచ దేశాలు సమాఖ్య ఏర్పడకముందు, మొత్తం ప్రపంచానికంతకు ఒకే ఒక సైనిక వ్యవస్థ, న్యాయశాస్త్ర సమ్మతంగా సంస్థాపించబడేవరకు, ఇటు ఖండాంతరాలపై ప్రయోగించబడే రాకెట్‌లను, వాటిని ఆకాశపు లోతుల లోనికి ఎంత ఎత్తుగా పంపించినప్పటికీ అవలు వాటిని ప్రయోగించవచ్చునా అనే సమస్యను గురించి ఇప్పుడు నిష్పాక్షికమైన ప్రభుత్వాలు శ్రద్ధగా పరిశీలించడం ఎంతైనా అవసరం.

"ఆకాశంలో ఎత్తు దేశాల హక్కులను సమయించజాలదు. ఈ రాకెట్‌ల ప్రయోగంవల్ల కొద్దిపాటి టన్నుల బరువుగల విషపూరితమైన లోహాలు ఆకాశంలో బద్దలై క్రమంగా ఆయా దేశాలపై దిగడం జరుగుతుంది.

"ఈ రాకెట్‌ల విశిష్టతను గురించి వాషింగ్టన్ ప్రకటనలో వివరించబడింది. కమ్యూనిస్టులను పడగొట్టడానికి ఉద్దేశించబడిన ఈ ప్రకటనను చూసి ఒక్కకమ్యూనిస్టులేకాక, అటు ఆకాశంలో తమ భూభాగాలపై ప్రయోగించడంవల్ల కలగగల ఘోరఅనర్థాల దృష్ట్యా ప్రపంచంలోని తక్కిన దేశాలు కూడా భయపడక మానవు.

"తన ఆమోద సహకారాలు లేకుండా ఇట్టి రాకెట్‌లను నిర్మించి తన ప్రజల తలలపై నుంచి ప్రయోగించగోరుతున్న అమెరికా తన నేనా స్వాతంత్ర్యప్రియ ప్రపంచం అని వర్ణిస్తున్నది అని ఈ తక్కిన కమ్యూనిస్టేతర ప్రపంచం ప్రశ్నించవచ్చు.

"స్వాతంత్ర్యం" మాట అటుంచి, ఈ రాకెట్‌లను ఖండాంతరాలలోగల కోరిన స్థావరాలపైకి పంపేటప్పుడు రేడియో కంట్రోల్‌లో కొంచెం ఏదైనా పొరపాటు జరిగి గురితప్పితే ఏమి కావాలనే ప్రశ్న ఒకటి వున్నది.

"కాగా, ఇటీవల బ్రిటిష్ హైడ్రోజన్ బాంబును పేల్చినట్టు భూమిపై ఆకాశంలో 30 వేల అడుగులకు పైగా ఎత్తున అణ్వస్త్రాలను పేల్చితే అప్పుడు వెలువడే మృత్యు ధూళి వల్ల హాని ఏమీ వుండబోదనే అభిప్రాయం సయితం జాగ్రత్తారహితమైనట్టిదే. ఆ ఎత్తున వుండే గాలి పొరలు అక్కడ అణ్వాస్త్రాలు పేల్చబడినప్పుడు వెలువడే విష పూరితమైన మృత్యుధూళిని పీల్చుకొని అటేపెట్టుకొని, దానిని నెమ్మదిగా మనపైన, మనం నిత్యం ఉపయోగించే కూరగాయల మొక్కలపైన ఎడతెగకుండా వర్షిస్తూ వుంటాయి. ఇంత కంటె మహా దారుణ పరిస్థితి వేరేమి కావాలి?

"ఈ విషయాలన్నింటిని గురించి నిష్పాక్షికబుద్ధి గల స్వతంత్రులైన విజ్ఞాన శాస్త్రజ్ఞులు, న్యాయశాస్త్రప్రవీణులు శ్రద్ధగా ఆలోచించాలి. సిరే ఎప్పటికైనా ప్రపంచాన్ని, అపరిమిత శక్తులను చేతులలో పెట్టుకొని వున్న ఉన్మాద ప్రభుత్వాల బారినుంచి రక్షించవలసివున్నది."

ఇన్ ఫ్లుయెంజా వ్యాధి నిరోధానికి టీకాలు

కూనూరు పరిశోధన కేంద్రం కృషి ఫలితం

ఆస్ట్రేలియాలో కూడా విశేషంగా టీకాల మందు తయారీ

న్యూఢిల్లీ, జూన్ 8—

ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి దేశంమొత్తంలో ప్రబలంగా వ్యాపిస్తూ వుండగా, కూనూరులోని ఇన్‌ఫ్లుయెంజా పరిశోధన కేంద్రంవారు ఇన్‌ఫ్లుయెంజా క్రిమిని విడి దీయగలిగినారని, దీనినుంచి టీకాల మందును అన్నింటికంటే ముందుగా తయారు చేయవలసిందిగా పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌ను కోరినారని నేడు ప్రకటించబడింది.

ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్తలు కూడా ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని నిరోధించగలిగిన టీకాల మందును తయారు చేయగలిగినారని మెల్బోర్న్ నుంచి నేడు వార్త చేరింది.

మెల్బోర్న్‌లోని కామన్‌వెల్త్ సిరమ్ లేబొరేటరీస్ డైరెక్టర్ నేడొక ప్రకటనచేస్తూ అనేక వేలమందికి ఒక్కొక్కసారి టీకాలు వేయడానికి సరిపడగల మందు ఒక వారంరోజులు లోపునే సిద్ధం కాగలదని వెల్లడించాడు.

ఆసియా ఖండమంతటా ప్రబలంగా ఈ వ్యాధి వ్యాపించి వున్నందున దీనిని నిరోధించడానికిగాను విశేషంగా ఈ టీకాల మందు ఉత్పత్తి చేయబడుతున్నది.

ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తేలికగా సోకడానికి వీలున్న క్వారంటైన్ ఆఫీసర్లు, విమానాశ్రయాల ఆఫీసర్లు, ఆసుపత్రుల సిబ్బందికి ముందు ఈ మందు సరఫరా చేయబడుతుంది. తర్వాత ప్రజల ఉపయోగార్థమై ఈ మందు అమ్మబడుతుంది.

అత్యవసర శాఖల సిబ్బందికి ఈ మందును సరఫరా చేయడం ఆస్ట్రేలియాకు మొదటి బాధ్యత అని, అయితే విదేశాలనుంచి ఈ మందుకు వచ్చే దరఖాస్తులు వాటి ప్రాధాన్యతనుబట్టి పరిశీలించబడగలవని కూడా కామన్‌వెల్త్ సిరమ్ లేబొరేటరీల డైరెక్టర్ వివరించారు.

నౌకల నిలుపుదల

సింగపూర్, జూన్ 8—ఇండియాలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగా వున్నందున 'మద్రాసు స్టేట్' నౌక ఇండియా ప్రయాణం విరమించబడిందని నేడు ప్రకటింపబడింది.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగులో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ పరీక్షలకు చేర్పు ఈకోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) స్వయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. హాస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రైనింగు ఏర్పాటు చేయబడును. హాస్టలుకలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ఒకరూపాయి మనియార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మనియార్డరుకూపనులో మీ పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.
సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.
కాలేజి 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

సరిహద్దు వివాదాలపై ఆంధ్ర ప్రభుత్వ వైఖరి

—శ్రీ పటాస్కర్‌కు నివేదన

హైదరాబాద్, జూన్ 9—

ఆంధ్రప్రదేశ్-మద్రాసు సరిహద్దు వివాదాలగురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయాలను నేటి ఉదయం శ్రీ పటాస్కర్ తెలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్లు రెండు గంటల సేపు జరిగిన ఈ చర్చలలో పాల్గొన్నారు.

చీఫ్ సెక్రటరీ శ్రీ యం. పి. పాయ్, రెవిన్యూ శాఖ కారదర్శి శ్రీ యం. టి. రాజు, ప్లానింగ్ శాఖా కార్యదర్శి శ్రీ పి. నరసింహం గార్లు కూడా చర్చలలో పాల్గొన్నారు.

సాయంత్రం కూడా చర్చలు కొనసాగగలవు. సాయంత్రానికి ఈ చర్చలు పూర్తి కావచ్చు.

మద్రాసునుంచి వచ్చిన రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ యస్. వెంకటేశ్వరన్ గత రాత్రి శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని ఆయనతో మాట్లాడారు.

శ్రీ పటాస్కర్ కోరినప్పుడు ఆయనతో చర్చించడానికి, సరిహద్దు వివాదాలను గురించి అవసరమైన బోగట్టా కోరినప్పుడు ఇవ్వడానికి తా మిక్కడికి వచ్చినామని, శ్రీ వెంకటేశ్వరన్ పత్రికా విలేకరులతో చెప్పారు.

రేపు శ్రీ వెంకటేశ్వరన్ ఇక్కడినుంచి బయలుదేరి మద్రాసుకు తిరిగి వెళ్ళిపోయేలోగా శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని మాట్లాడగలరు.

చెంగల్పట్టు, సేలం ఆంధ్రుల వాదన

గ్రామం ప్రాతిపదికగా సరిహద్దు విభజనకు

హైదరాబాద్, జూన్ 8—ఆంధ్ర—మద్రాస్ రాష్ట్రాల సరిహద్దు వివాదాల పరిష్కర్తగా శ్రీ హెచ్. వి. పటాస్కర్‌ను నేడు కలుసుకున్న ఆంధ్ర ప్రతినిధులు పెక్కుమంది, తమిళ ప్రాంతాలు తమకు రావాలని తాము కోరబోయేది లేదు కాని, ఒక్క అంగుళం తెలుగు ప్రాంతాన్ని కూడా మద్రాసు రాష్ట్రానికి యివ్వడానికిమాత్రం ఏ విధంగాను తాము సమ్మతించమన్నారు.

చిత్తూరు జిల్లా తిరుత్తణి ప్రతినిధులు, చెంగల్పట్టు జిల్లా తిరువళ్ళూరు, పొన్నేరి ప్రతినిధులు, సేలం జిల్లా హోసూరు ప్రతినిధులు నేటి సాయంకాలం సెక్రటేరియట్‌లో శ్రీ పటాస్కర్ జరిపిన సమావేశంలో చేసిన వాదనల సారాంశం ఈ విధంగా వుంది.

ఈ సమాలోచనలు జరిగినప్పుడు చివరివరకు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు వున్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, చీఫ్ సెక్రటరీ శ్రీ యం. పి. పాయ్ కొంతసేపు మాత్రమే వున్నారు.

మద్రాసు ప్రభుత్వం కోరుతున్న తిరుత్తణిని ఆంధ్రప్రదేశ్‌లోనే వుంచాలని, పోతే చెంగల్పట్టు జిల్లాలో కుశస్థలి నదివరకు వున్న తిరువళ్ళూరు, పొన్నేరి తాలూకాలను కూడా ఆంధ్రలో చేర్చాలని, సేలం జిల్లాలో తెలుగువారు హెచ్చుమంది నివసిస్తున్న హోసూరు, కృష్ణగిరి తాలూకాలు కూడా ఆంధ్రకు రావాలని ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల ప్రతినిధులు శ్రీ పటాస్కర్‌కునొక్కి వక్కాణించారు.

సరిహద్దు ప్రాంతాల జనాభా లెక్కల జాబితాలను వీరు తప్పుల తడికలకింద జమకట్టారు. మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన జనాభా లెక్కలన్నింటిలోను తెలుగువారి జనాభా తగ్గుతూ తమిళుల జనాభా పెరుగుతూ వచ్చిందన్నారు. ప్రతి ప్రాంతంలోని జనాభా పెరుగుదల వుండగా, వివాదాస్పదంగా వున్న సరిహద్దు ప్రాంతాలలో మాత్రమే తెలుగు వారి జనాభా పూర్తిగా తగ్గినట్టు లెక్కలవల్ల కానవస్తున్నదని, ఇది ఆంధ్రులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని వీరు వాదిస్తూ, "ఆంధ్రులు సంతాననిరోధ పద్ధతులను అవలంబించినప్పటికి యిలా జరగడం విచిత్రంగా వుంది" అని శ్రీ పటాస్కర్‌కు చెప్పారు.

ఆంధ్ర ప్రతినిధులు చెప్పిన దానిని శ్రీ పటాస్కర్ శ్రద్ధగా విన్నారు. వివరంగా విషయాలను వ్రాసుకున్నారు.

చర్చల అనంతరం ఆంధ్ర ప్రతినిధులు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ పటాస్కర్‌ను అభినందించారు. సమస్యను ఆయన చక్కగా అర్థంచేసుకున్నారని, తనకు తెలియవచ్చిన వివరాలను చిత్రపటాల సహాయంతో పూర్తిగా అవగాహనం చేసుకున్నారు.

చిత్తూరుజిల్లా శాసన సభ్యుడు శ్రీ పి. గోపాలు రెడ్డిగారు, (చిత్తూరు ఆంధ్ర దక్షిణ సరిహద్దు సంఘం ఉపాధ్యక్షుడు) శ్రీ పి. వెంకటస్వామిగార్లు (చెంగల్పట్టు) విలేకరులతో మాట్లాడుతూ సమాలోచనల సందర్భంలో శ్రీ పటాస్కర్, తిరువళ్ళూరు, పొన్నేరి ప్రాంతాలలోను 150 తెలుగు గ్రామాలను ఆంధ్రకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి మద్రాసు ప్రభుత్వం సిద్ధపడవచ్చుననే సూచన చేశారని, ఇది శుభ సూచనగా కానవస్తున్నదన్నారు.

చిత్తూరు ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పి. వి. సుందర వరదులుగారు, తెలుగు ప్రజలను తమిళుల దయా దాక్షిణ్యానికి వదలి వేయడం తగదన్నారు. తమిళ అరసుకళగం, ద్రవిడ కళగంవారు తమిళులు కానివారిమీద విపరీతంగా ద్వేషం రెచ్చగొడుతున్నారని, అలాంటప్పుడు తమిళనాడులో శాంతంగా బ్రతకడ

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాద్‌లో విద్యాసంస్థలు

24 వ తేదీ వరకు పునఃప్రారంభం వాయిదా

హైదరాబాద్, జూన్ 9—హైదరాబాద్‌లో గల విద్యాలయాలన్నీ వేసంగి సెలవుల అనంతరం తిరిగి ప్రారంభించవలసిన తేదీని 24 వ తేదీ వరకు వాయిదావేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

ఈ ఉత్తరువు ఫలితంగా హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు రెండింటిలోని విద్యాసంస్థలన్నీ ఇక 24 వ తేదీనే ప్రారంభించబడగలవు.

నేటి నుంచి 14 రోజుల వరకు మ్యాటినీ సినిమా ప్రదర్శనాలు కూడా నిషేధించబడినవి. సాయంత్రం ఆట రాడా ఏడు గంటల లోపుగా ప్రారంభం కావడానికి వీలులేదు.

ఇండొనీసియాలో ప్రస్తుత ప్రభుత్వం

మసుజుమి పార్టీ విమర్శ

జకార్తా, జూన్ 8—ఇండొనీసియాలో అత్యధిక ప్రాబల్యం గల ముస్లిమ్ పార్టీ మసుజుమి నేడు ఒక ప్రకటన చేస్తూ, దేశంలో ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వానికి ప్రస్తుతపు చిక్కులను అధిగమించగల నైతిక, న్యాయాధికారాలలో ఏదీలేదని అన్నది.

దేశం ఎదుర్కొంటున్న చిక్కు పరిస్థితులను ఎదుర్కొనే నిమిత్తం ఏప్రిల్ తొమ్మిదవ తేదీని ఒక అత్యవసర మంత్రివర్గం ఏర్పాటు చెయ్యబడింది. ఇది దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగినంత కాలమే అధికారంలో వుంటుంది.

న్యాయరీత్యా విషమ పరిస్థితికి దారితీయగల పద్ధతిలోనే ఈ మంత్రివర్గం ఏర్పాటు చెయ్యబడ్డదని కూడా మసుజుమి పార్టీ అన్నది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి స్వల్ప ప్రమాదం

మంత్రివర్గ సమావేశం, ఇతర కార్యక్రమాలు రద్దు

హైదరాబాద్, జూన్ 9—

నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్నానాల గదిలో కాలు జారి పడినందున స్వల్పంగా గూడు జారింది. ప్రమాదం అతి స్వల్పమైనదే. కాని ఆయన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొనవలసిందిగా డాక్టర్లు సలహా ఇచ్చారు.

అందుచేత నేడు జరుగవలసిన మంత్రివర్గ సమావేశం, ముఖ్యమంత్రి పాల్గొనవలసిన ఇతర కార్యక్రమాలు రద్దు చేయబడినవి.

కరాచీ, జూన్ 8—పాకిస్తాన్ నుంచి ఆహార ధాన్యాల ఎగుమతిని పాక్ ప్రభుత్వం నేడు నిషేధించింది. దేశంలో ఆహారధాన్యాల సప్లయి చాలా తక్కువగా వున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని నేడొక పత్రికా ప్రకటన జరిగింది కూడా.

జోర్డాన్‌కు అరబ్ రాజ్యాల సహాయం

అమ్మాన్ వైఖరి మారనిదే తమ వంతులు చెల్లించరాదని ఈజిప్ట్, సిరియాల నిర్ణయం

కయిరో, జూన్ 8—

జోర్డాన్ ధర్మ నిష్పక్షపాతమైన తాటస్థ్యాన్ని అవలంబిస్తేనేగాని, బ్రిటన్ లోగడ చేస్తూవచ్చిన సహాయం స్థానే వాగ్దానం చెయ్యబడిన అరబ్ సహాయానికి సంబంధించిన తమ వంతు మొత్తాన్ని చెల్లించకుండా వుండడానికే ఈజిప్ట్, సిరియాల ప్రెసిడెంట్లు నిర్ణయించుకొన్నారని నేటిరాత్రి యిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈజిప్ట్, సిరియా, సవూదీ, అరేబియా, జోర్డాన్‌లు ఈ సంవత్సరం జనవరిలో సంతకాలు చేసుకొన్న ఒక ఒడంబడిక ప్రకారం, మొదటి మూడు దేశాలు జోర్డాన్‌కు బ్రిటన్ చేస్తున్న సహాయం స్థానే సాలుకు పన్నెండున్నర లక్షల స్టర్లింగు చెల్లించడానికి అంగీకరించాయి.

ఈజిప్ట్, సవూదీ అరేబియాలు ఒక్కొక్కటి 50 లక్షల స్టర్లింగు చెల్లించడానికి, మిగిలింది సిరియా చెల్లించడానికి అంగీకరించాయి.

సవూదీ అరేబియా తన వంతు మొత్తం చెల్లించడానికి ఖాతా ఏర్పాటు చెయ్యగా, ఈజిప్ట్, సిరియాలు గత జనవరిలో కయిరోలో జరిగిన సమావేశాన నాలుగు రాజ్యాలు అంగీకరించిన మేరకు ధర్మనిష్పక్షపాతమైన తాటస్థ్యాన్ని జోర్డాన్ అనుసరిస్తేనే తమ వంతు మొత్తాల మొదటి వాయిదాలను చెల్లించగలమని జోర్డాన్‌కు తెలియజేశాయి.

ఆ తర్వాతనే తాటస్థ్య విధానాన్ని సమర్థించిన ప్రధాని సులేమాన్ నబుల్సిని జోర్డాన్ రాజ హుస్సేన్ బర్తరఫ్ చేశాడు. దేశం ఐసెన్‌హోవర్ ప్రణాళిక ప్రకారంగా అమెరికా నుంచి సహాయం పొందడానికి మొగ్గింది. అయితే ఈ విషయం అధికారపూర్వకంగా ప్రకటించబడలేదు.

ప్రస్తుత పరిస్థితిలో తాము జోర్డాన్‌కు చెల్లించే ద్రవ్యం అభివృద్ధి నిరోధక వర్గాలకు చిక్కి, అరబ్ జాతీయోద్యమాలకు వ్యతిరేకంగా వినియోగించబడవచ్చుననే ఈజిప్ట్, సిరియాలు భావిస్తున్నవని తెలుస్తున్నది. ఈజిప్ట్ ఆర్థిక మంత్రి డాక్టర్ అబ్దుల్ కైసున్ని జోర్డాన్ రాయబారి సయ్యద్ మసీం రిఫై నేడు కలుసుకొన్న సందర్భంలో ఈ అభిప్రాయాన్నే తెలియజేశాడట.

జోర్డాన్ రాయబారి ఈ సంగతిని హుస్సేన్ రాజుకు తెలియజేసే నిమిత్తం ఒకటి రెండు రోజులలో అమ్మాన్ వెళ్లనున్నాడు.

హుస్సేన్ రాజు ఇటీవలనే సిరియా ప్రెసిడెంట్‌కు ఒక లేఖ వ్రాస్తూ, సిరియా వంతు సహాయం మొత్తం చెల్లించవలసిందని కోరాడు.

వైద్య పరీక్ష నిమిత్తం నిన్న కయిరోకు వచ్చిన సిరియన్ ప్రెసిడెంట్ అరబ్ రాజ్యాలలోని కొత్త పరిణామాలను గురించి ప్రెసిడెంట్ నాజర్‌తో చర్చించాడు.

సవూద్, హుస్సేన్ రాజుల చర్చ

అమ్మాన్, జూన్ 8—సవూద్, హుస్సేన్ రాజులు, వారి మంత్రులు నేడు జహరాం ప్రాసాదంలో సంభాషణలు జరిపారు. ఆ తర్వాత సవూద్ రాజు కీర్తిశేషుడైన అబ్దుల్లా రాజు సమాధిని సందర్శించాడు.

సవూద్ రాజు నేటి రాత్రి హుస్సేన్ రాజు చేసిన విందులో పాల్గొన్నాడు.

సవూద్ రాజుకు స్వాగతమిస్తూ జోర్డాన్ రేడియో నేడు ప్రత్యేక కార్యక్రమాలు బ్రాడ్‌కాస్ట్ చేసింది. జోర్డాన్ పత్రికలు రేపు సవూద్ రాజు రాకపట్ల గౌరవ సూచకంగా ప్రత్యేక సంచికలు వెలువరిస్తున్నాయి. జోర్డాన్, సవూదీ అరేబియా రాజరికాల మధ్య సాన్నిహిత్య సామరస్యాలు విద్రోహక చర్యలను, ఇంపీరియలిజాన్ని నిర్మూలించి అరబ్ సమైక్యత సాధించడానికి దోహదపడగలవని జోర్డాన్ పత్రికలు అన్నాయి.

విదేశాల సహాయార్థం కార్యక్రమానికై 360 కోట్ల డాలర్లు మొత్తం మంజూరు

—అమెరికన్ సెనేట్ ఉపసంఘం చర్య

వాషింగ్టన్, జూన్ 7—

విదేశాల సహాయార్థం 361,21,10,000 డాలర్ల కార్యక్రమాన్ని అమెరికన్ సెనేట్ విదేశాంగ వ్యవహారాలసంఘం నేటి రాత్రి ఆమోదించింది. ఈ మొత్తం ఇందునిమిత్తం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కోరినదానికంటె 25,23,00,000 డాలర్లు తక్కువ.

ఈ జూన్ 30 వ తేదీతో అంతమయ్యే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికై విదేశాలకు సైనిక సహాయార్థం కేటాయించబడిన మొత్తంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన 50 కోట్ల డాలర్లను తిరిగి వినియోగించడానికి తనకు అధికార మివ్వవలసిందిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన విజ్ఞప్తిని ఈ సంఘం నేడు ఆమోదించింది కూడా.

నేడు ఈ సంఘం ఆమోదించిన తీర్మానం పాఠంలో రిపబ్లికన్ సెనేటర్ నోలెండ్ సూచించిన ఒక క్లాజు కూడా యిమిడి వున్నది.

దీని ప్రకారం అమెరికా తన భద్రతకు భంగం వుండబోదని నమ్మకం కుదరగలపక్షంలో యూగోస్లేవియాకు ఇకముందు కూడా సహాయం అందజేస్తుంది.

పోలెండ్‌కు 950 లక్షల డాలర్ల ఆర్థిక సహాయం

పోలెండ్‌కు తాను 950 లక్షల డాలర్ల విలువగల ఆర్థిక సహాయాన్ని అందజేయబోతున్నట్టు అమెరికా నేడు ప్రకటించింది.

మూడున్నర మాసాలపాటు సంప్రతింపులు జరిగిన పిమ్మట నేడిక్కడ సంతకాలు చేయబడిన ఒడంబడికలో, అమెరికా చేయనున్న ఆర్థిక సహాయపు మొత్తంలో 489 లక్షల డాలర్ల విలువ చేసే అదనంగా మిగిలిన వ్యవసాయపు ఉత్పత్తులు, గనుల త్రవ్వకపు యంత్రాలు పోలెండ్‌కు వెంటనే అందజేయబడగలవని పేర్కొనబడింది.

ప్యాసయినా - తప్పినా

ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్యులేషను ప్యాసయిన / తప్పినా, కాంపోజిట్ మేథమేటిక్సు ఉన్న లేకపోయినా, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును.
పూర్తి ప్రాక్టికల్ ట్రెయినింగు ఇవ్వబడును. వ్యక్తిగతమైన శ్రద్ధ చూపబడును.
ఆధునిక టెక్నికల్ లయిబ్రరి అందుబాటులో ఉండును. ఆడవారుకూడ చేరవచ్చు.
జూన్ 24 నుండి కాలేజి తెరువబడును.
[illegible]
...TE LTD. P.O. 486. P.O. 1743.
ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరి...
పోస్టు బాక్సు నెం. 345, నాగేశ్వరరావు రోడ్డు, గాంధీనగరం, వి...

పోలీసు డిపార్టుమెంటు
ఫైర్ సర్వీసు బ్రాంచి
వేలము నోటీసు
20—6—1957 తేదిని పగలు 10 గం.లకు నిడదవోలు ఫైర్‌స్టేషన్ వద్ద 1939 మోడలు మొబైలు టాంకు యూనిట్టు ఎ. డి. డబ్ల్యు. 266 బహిరంగముగా వేలము వేయబడును. ఏలయు పాటదారులు వివరములను ఏలూరు జిల్లా ఫైర్ ఆఫీసర్ వారి వద్ద నుండి పొందవచ్చును. మొబైలు టాంకు యూనిట్‌ను నిడదవోలు ఫైర్‌స్టేషన్ వద్ద వుదయం 10 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల మధ్య ఏవి వేయు వేళయందు చూడవచ్చును.
వై. ఎం. రోషన్,
జిల్లా పోలీసు సూపరింటెండెంట్,
పశ్చిమ గోదావరి జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ
అప్పరు గోదావరిజిల్లా కలప వేలం నోటీసు
సుమారు రు. 20,000 ఘన అడుగుల టేకు, మద్ది, ఏగిశ వగైరా జాతుల కర్ర 13-6-57 తేదీ వుదయం 11 గం. లకు అవసరమైనచో మరుసటి దినములలో రాజమండ్రి గవర్నమెంట్ టింబర్ డిపోలో బహిరంగంగా వేలము వేయబడును. వేలం షరతులకు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసర్, అప్పర్ గోదావరి, రాజమండ్రి అని వ్రాయవలెను.
(సం) ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్ అప్పరు గోదావరి.
రాజమండ్రి, 2—6—57.

ఉచిత ఆయుర్వేద రిఫ్రెషర్ క్లాసులు
15 వ తేదీ జూన్ 57 నుండి ప్రారంభింపబడనున్నవి. ఒక బ్యాచి 10 దినములవరకు జరుగును. ప్రతి క్లాసుకు 60 అభ్యర్థులు తీసుకోబడుదురు. వివరములకు: 4 అణాలు ఎం. ఒ. ద్వారా పంపండి. ఆయుర్వేద విద్యాస్థానము,
పి. ఒ. జమ్మికుంట. (సి. రైల్వే)

ఆంధ్ర ప్రదేశములోని మెడికల్ కాలేజీలలో ప్రవేశము
విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులలో వున్న మెడికల్ కాలేజీలలో యం. బి., బి. యస్. కోర్సుకు ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 75 నయాపైసల పోస్టల్ ఆర్డరు పంపి గాని, ఆఫీసు కౌంటరువద్దనే నగదుగ చెల్లించి గాని దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసు ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం వద్ద నుండి పొందవచ్చును. పోస్టల్ ఆర్డరు కూపను లో అభ్యర్థి అడ్రసు, యం. బి. బి. యస్. అను [illegible] లేనిచో పోస్టల్‌ఆర్డరు నిరాకరింపబడును. పోస్టల్ ఆర్డరు ఈ ఆఫీసుకు 15-6-57 సా. 3 గం.లు దాటకుండా చేరవలెను. వేరు వుత్తరముగాని, స్టాంపు అంటించిన కవరుగాని ఏదియు అవసరములేదు. అభ్యర్థుల ప్రవేశమునకు సంబంధించిన నిబంధనలు ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటింపబడును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు తిరిగిపంపుటకు కడపటి తేది 20-6-57.
ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి,
విశాఖపట్నం, 7-6-57.

దక్షిణ రైల్వే
రైల్వే స్థలములలోని రోడ్లు, బండ్లదార్లు, కాలిబాటల మూసివేత
దిగువ తెల్పిన స్టేషన్లవద్దను, సెటిల్మెంటులవద్దను ఆగ్నేయరైల్వే హద్దులలోపల వున్న ప్రైవేటు రోడ్లు, బండ్లదార్లు, కాలిబాటలు అన్నియును ప్రజల రహదార్లు కాకుండ 1957 జూన్ 15 ఉ. 6 గం.ల మొదలు 24 గంటల కాలము మూసియుంచబడును.
వంత్రగావి, ఫోర్ట్‌గ్లాస్టర్, చాంగైల్—17/20 మైలు మరియు 17/22 మైలు, ఖర్గపూర్ సెటిల్మెంటు—(ఎ) దక్షిణపుమైపు (బి) ఉత్తరపుమైపు, ప్రెములియా, అనారా, ఆద్రా, రంకనారి, భాగా, మోహుదా, మూరి, రాంచి, జాంతిపహారి, బంకూరా—బంకూరా, పట్నాల మధ్య 144/3 మైలుకు ఎదుట, ఘాట్‌సిల, తాతానగర్, సిని, చక్రధర్‌పూర్, మైబస్సా, దాంగోపోసి, ఝర్సుగుడ, రాయ్‌ఘర్, బిలాస్‌పూర్ సెటిల్మెంట్, కార్గి రోడ్డు, పెండ్ర రోడ్డు, సహోదోల్, ఉమేరియా, కాట్నీ, డ్రుగ్, రాయపూర్, రాజ్-నందగాన్, డోంగర్‌గర్, గోండియా, కన్‌హన్, నాగపూర్, మోతీబాగ్, తుంసార్ రోడ్డు, సింగాపురి, గుడ్‌మా, ఏతెకని, బోల్‌టాల్, చిచోలి, నైన్‌పూర్, జొబాగ్, ఛింద్వారా, నాగ్‌భీర్, వడసారి రోడ్డు, తల్‌చార్, ఖుర్దా రోడ్డు, బరంపురం, ఇచ్ఛాపురం, పలాస, వాల్తేరు (లోకో సెటిల్మెంటు రోడ్డు తప్ప), రాయఘడ, కింటబంజి, ఆర్గాడ సెటిల్మెంటు.
చీఫ్ ఇంజనీర్.

డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మద్రాసు
మద్రాసు ప్రభుత్వపు పారిశ్రామిక శా[illegible] ఖ్యా ఫుట్‌వేర్ యూనిట్లలో తయారుచేయు ఫుట్‌వేర్ ప్రాడక్టులకు స్టాకిస్టులుగ [illegible] బడుటకై మద్రాసు సిటికి వెలుపల [illegible] ట్‌వేర్ డీలర్లవద్ద నుండి దరఖాస్తులు [illegible] షరతులకు, బ్యాంకు రిఫరెన్సులు, [illegible] లు తెల్పుచు డైరెక్టర్ ఆఫ్ [illegible] డ్ కామర్సు, మద్రాసు-5 కు [illegible]
[illegible] రెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్
కామర్సు, మద్రాసు.

సోషలిస్టుపార్టీ శాసనోల్లంఘనం

ఆగస్టులో తమిళనాడులో ఆరంభంకాగలదని

డాక్టర్ లోహియా ప్రకటన

హైదరాబాద్, జూన్ 1—సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తమ పార్టీ ప్రారంభించనున్న శాసనోల్లంఘనోద్యమం ఈ సంవత్సరం ఆగస్టులో తమిళనాడునుంచి అక్కడి పార్టీ కొన్ని నిబంధనలను పూర్తి చేసే పక్షంలో ప్రారంభం కాగలదని అన్నారు.

ప్రధాన నిబంధన లివి: రెండు వందల కొత్త కమిటీలను, 15 నియోజక వర్గాల యూనిట్లను ఏర్పాటు చేయాలి. రెండువేలమంది శాసనోల్లంఘన కార్యకర్తలను 10 వేలమంది కొత్త సభ్యులను చేర్చుకోవాలి. పార్టీ వాంఛితాల పత్రంపై ఐదు లక్షల సంతకాలు సేకరించాలి.

ప్రధానమైన వాంఛ లివి: లాభసాటి కాని కమతంపై శిస్తు మినహాయింపు, అందరికీ ఉద్యోగ నిరుద్యోగ భీమా సౌకర్యం, పరిపాలనా వ్యవహారాలలో ఇంగ్లీషు తొలగించి తమిళం వాడకం, బేదఖలీలా ఆపివేత, మద్రాసును తమిళ నాడని పేరు పెట్టడం.

ఇంగ్లీషుకు స్వస్తి

త్వరలో జరగాలని

డాక్టర్ లోహియా అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 7—సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, పరిపాలన వ్యవహారాలలోను, పాఠశాలలలోను, సైన్ బోర్డులలోను ఇంగ్లీషు స్థానే దేశీయ భాషల వాడకం వెంటనే జరగాలని కోరారు. ఆంగ్ల భాషోపయోగం "మన జాతీయ జీవితాన్ని" కలుషితం చేస్తున్నదని అన్నారు.

"భారతదేశంలో ఇంగ్లీషు వచ్చినవారే పరిపాలకులు, రాజకీయ నాయకులు, న్యాయమూర్తులూ అవుతున్నారు. వీరు ప్రజాస్వామ్యానికి అర్థంకాని భాషలో కార్యకలాపం సాగిస్తారు కనుక ఇదంతా రహస్యమైన కలాపంగా కనిపిస్తుంది. కనుకనే నేను వెంటనే ఇంగ్లీషుకు స్వస్తి చెప్పాలంటున్నాను" అని ఆయన అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నేడు భారత దేశంలో మహా ఐతే నూటికి కొందరు—బహుశా అంతకన్నా తక్కువ ఇంగ్లీషు అర్థం చేసుకుంటారు. అయినా అది అన్ని సైన్ బోర్డుల మీద కనిపిస్తుంది. రహదారి సౌకర్యాలకు అదే వాడకం. పాఠశాలల్లోను అదే. ప్రభుత్వ కార్యకలాపాలకూ అదే. విదేశ భాషకు ఇంతటి స్థానమిచ్చే దేశం ప్రపంచంలో మరొకటి లేదు.

"10 సంవత్సరాల క్రితం నేను తమిళనాడులో ఒకబహిరంగ సభలో హిందీలో ప్రసంగిస్తే అందరూ అర్థం చేసుకొనే వారు. నేడు పరిస్థితి మారింది. దీనికి కారణం ఇప్పటి ప్రభుత్వం భాషా సమస్యను సవ్యంగా పరిష్కరించ లేకపోవడమే. కేంద్ర ప్రభుత్వం హిందీలోను, రాష్ట్ర ప్రభుత్వాలు తమ భాషలలోను వ్యవహారం నడపాలని సోషలిస్టు పార్టీ కోరుతున్నది.

"ఇంతమాత్రాన నేను ఆంగ్ల భాషాభ్యాసాన్ని ప్రతిఘటించడం లేదు."

ఇండియాలో పత్రికల పరిశ్రమ

డాక్టర్ లోహియా నిశితవిమర్శ

హైదరాబాద్, జూన్ 7— భారతదేశంలోని పత్రికా పరిశ్రమ సంఘానికి, ప్రభుత్వానికి, వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం కలిగించి లాభాలు సంపాదించుకొంటున్నదని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా నేడు విమర్శించారు.

భారతదేశంలో పత్రికా పరిశ్రమ అవినీతితోను, గులామగిరితోను కలుషితమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

"మన దేశంలో పత్రికా యజమానులందరూ పెట్టుబడివారులు. వారికి పత్రికలనేవి పక్కవ్యాపారానికి, ప్రతిష్ఠలకు పెట్టుకొన్నవి. ఈ పరిశ్రమ నుంచి వచ్చే ఆదాయే ప్రధానంగావుంటే వారు పాఠకులను, వర్కింగ్ జర్నలిస్టులను సర్క్యులేషన్ పెంచడం ద్వారాను, మంచి జీతా లివ్వడంద్వారాను సంతృప్తి పరచేవారు" అని ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ

చర్యల సమర్థన

నాసిక్, జూన్ 7—సంయుక్త మహారాష్ట్ర సమితికి అనుబంధ సంస్థగా మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ చేరడం అన్ని విధాల న్యాయమైనదేనని మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ చెయిర్మన్ శ్రీ యస్. యమ్. జోషీ నేడు అన్నారు.

మహారాష్ట్రంలో ప్రజా—సోషలిస్టు పార్టీ లక్ష్యాన్ని తయు సాధనకు కృషి చేయవలసి వున్నదని వివరిస్తూ సంయుక్త మహారాష్ట్ర సాధన, కమ్యూనిజంలో ప్రజాస్వామిక వ్యతిరేక విధానాల నిరోధం, సోషలిస్టు లక్ష్యానికి ప్రజలను సుముఖులుగా జేయడం ఈ మూడు లక్ష్యాలను అది సాధించవలసి వున్నదని ఆయన అన్నాడు.

మహారాష్ట్ర సోషలిస్టు పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ గయలో జరిగిన నిర్ణయాలను మహారాష్ట్ర ప్రజా—సోషలిస్టు పార్టీ ఎందువల్ల అధిగమించవలసివచ్చిందో వివరించారు.

సమస్యలు ఉత్పన్నమైనప్పుడు అప్పటికి అనుగుణంగా పార్టీ వ్యవహరించాలి గాని సిద్ధాంతాలకు, సూత్రాలకు కట్టుబడి వుండరాదనికూడా ఆయన అన్నాడు.

నాగజాతి నాయకులకు అస్సాం గవర్నర్ హెచ్చరిక

పూర్తిగా రూపుమాపే వరకో, శరణు వేడేవరకో చర్యలు కొనసాగిస్తామని

"దుండగుల హింసాకాండ ఇంకా కొనసాగుతూనే వున్నది"

షిల్లాంగ్, జూన్ 8—

అస్సాం గవర్నర్-శ్రీ ఫజల్ అలీ నేడు రాష్ట్రశాసనసభను ప్రారంభిస్తూ, నాగజాతి విద్రోహనాయకులలో అతి ముఖ్యులైనవారు అధిక సంఖ్యాకులైన అనుయాయులతోను, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోను ఇంకా దౌర్జన్య చర్యలు కొనసాగిస్తూనే వున్నారని అన్నారు. వీరు పూర్తిగా నిహతులయ్యేవరకో, లేక శరణాగతులయ్యేవరకో ప్రభుత్వం చర్యలు కొనసాగుతూనే వుంటాయని ఆయన నొక్కి వక్కాణించారు.

"నాగజాతి విద్రోహులు నాగజాతి ప్రజలకు అపార కష్టనష్టాలు కలిగిస్తున్నారు. హత్యాకాండ, ఆస్తిపాస్తుల విధ్వంసం సాగిస్తున్నారు. ఇంతవరకు 240 మంది హత్య చేయబడినట్టు వార్తలు వస్తున్నాయి. ఎక్కువ బాధలు పడేవారు నాగజాతి సామాన్య ప్రజలే. వీరు ప్రభుత్వం పట్ల భక్తి శ్రద్ధలతో వున్నారు. ఇందుకు విద్రోహులు వీరిని వికలాంగులను చేయుడం, హత్య చేయుడం జరుగుతున్నది.

"ఈ విధంగా ఖూని చేయబడినవారిలో నాగజాతివారు, కాని వారు పలువురు ప్రభుత్వోద్యోగులూ వున్నారు. 18 మంది పోలీసు అధికారులు, జవానులు హత్య చేయబడ్డారు. వీరు కాక సైనికులు, అస్సాం రైఫుల్స్ దళంవారు పలువురు నిహతులైనారు." అని అంటూ ఇంకా ఇలా అన్నారు.

"ఎన్ని చిక్కులున్నప్పటికి సెక్యూరిటీ పోలీసులు తమ విధ్యుక్తధర్మాన్ని చక్కగా నిర్వహించుకుంటున్నారు.

కూట యుద్ధాలు

"సైనికులు నిరుడు వర్షాకాలం తరువాత జరిపిన చర్యల ఫలితంగా విద్రోహుల రహస్య కేంద్రాలు, రహస్య రక్షణ స్థావరాలు చాలవరకు ధ్వంసం చేయబడ్డాయి. కొంతకాలం చిన్న కున్న తర్వాత విద్రోహులు చిన్న దళాలుగ ఏర్పడి దాడిచేసే పరారీ అయ్యే కూటయుద్ధాలు సాగిస్తున్నారు. సైనిక శకటాలపై తుపాకులు పేల్చడం, ప్రభుత్వంపట్ల భక్తి శ్రద్ధలుగల గ్రామీణులపై ఒత్తిడిచేయుడం, పలువురు "గాంవ్‌బడాలను" (గ్రామ పెద్దలను), దుబాషీలను అపహరించుకొని వెళ్ళి దాచి, తరువాత బాధ పెట్టడం, వారి ఆస్తిపాస్తులను ధ్వంసం చేయడం విద్రోహుల దుండగాలలో కొన్ని.

"గ్రామీణులపై దౌర్జన్యం హింసా చర్యలు జరపడంలో ప్రధానోద్దేశం వారినుంచి ఆహారపదార్థాలు, జనబలం చేకూర్చుకోవడానికే. దీనికోసం వారు తరచు గ్రామాలపై దాడి జరుపుతుంటారు. ఈ దాడులను అరికట్టి గ్రామీణులకు తగు రక్షణ కల్పించి విద్రోహుల చర్యలను ప్రతిఘటించడానికి లోలోపలి భాగాలలోను సైనికుల ఠాణాలు ఏర్పాటు చేయబడ్డాయి.

"ఈ విద్రోహులు నాగపర్వత ప్రాంతాల సరిహద్దులు దాటి మైదానాలలోను దౌర్జన్య చర్యలు జరుపుతున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

"నాగపర్వతాలలో చిన్న చిన్న దళాలుగా చర్యలు జరపడంవల్ల ప్రయోజనం లేదని గ్రహించిన నాగజాతి విద్రోహులు మరల సైనికుల ఠాణాలపై అప్పుడప్పుడు పెద్ద ఎత్తున దాడులు ప్రారంభించారని వార్తలు వస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి అదనంగా తగినంత పోలీసు బలాన్ని పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాము.

"విద్రోహులు వ్యష్టిగాను, సమష్టిగాను అప్పగించిన ఆయుధాలు 759. ప్రభుత్వం ఎడ్ల భక్తి ప్రపత్తులుగల నాగజాతివారితో ప్రత్యేక పోలీసుదళం కూడా ఏర్పాటు చేయబడింది. వారికి శిక్షణ ఇచ్చి గ్రామ రక్షణ బాధ్యత అప్పగించబడింది.

"కొంద ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాగజాతి విద్రోహులకు తోడ్పడుతున్న గ్రామీణులలో అత్యధిక సంఖ్యాకులు క్రమంగా వారిపై ఆశలు వదులుకుని, రక్షణకు మామూలు పరిస్థితులు ఏర్పడడానికి ప్రభుత్వాన్నే ఎదురు చూస్తున్నా రనడానికి నిదర్శనాలున్నాయి. విద్రోహులను వారు పోలీసులకు అప్పగించడం, గ్రామ రక్షణకు తమ జాతివారి పోలీసు దళాలే కావాలని కోరడం వారి మనః పరివర్తనానికి నిదర్శనాలు. విద్రోహులనుంచి ముందుకన్నా హెచ్చు ప్రాంతాలు విముక్తి చేయబడడంతో మామూలు పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

"నాగపర్వత ప్రాంతాలలో మహాసంగ రాష్ట్రం మొత్తంమీద శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగానే వుంది."

పశ్చిమ బెంగాల్‌లో విషమ పరిస్థితి

కలకత్తా, జూన్ 8—ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ దేవన్‌సేన్ నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆహారపరిస్థితి నానాటికి విషమిస్తున్నదని, ఏ ఒక్క వ్యక్తి అయినా ఆకలివల్ల మరణిస్తే "విప్లవం" తథ్యమని హెచ్చరించారు. తిండికోసం కలకత్తా వీధులలోను, పల్లె ప్రాంతాలలోను వేలకొలది మంది తిరుగుతున్నారనికూడా ఆరోపించారు.

కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ బంకిం ముఖర్జీ మాట్లాడుతూ ఒక్క కలకత్తా నగరంలోనే నూరు కోట్ల రూపాయల వరకు ఆదాయం పన్ను ఎగవేత జరిగినట్టు ఆరోపించారు.

ఈ నెల 3 వ తేది రాత్రి చీరాలలో విపరీతమైన గాలివాన వచ్చింది. మునిసిపల్ ఆఫీసు [illegible] వున్న ఫైర్‌స్టేషన్ కప్పు గాలికి కొట్టుకొని ఎగిరిపోయింది. [illegible] రక్షణశాఖ సిబ్బందికి ప్రస్తుతం మునిసిపల్ ఆఫీసులో ఏర్పాటు గావించారు.

ఉద్యోగులకు అదనపు కరవుబత్తెం చెల్లింపు

హైదరాబాద్, సికిందరాబాద్ కార్పొరేషన్‌లకు ప్రభుత్వ సహాయం

హైదరాబాద్, జూన్ 8—హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లు తమ ఉద్యోగులలో కొన్ని తరగతులకు చెందిన వారికి గత ఏప్రిల్ నుంచి కరవు బత్తెం రేట్లలో నెలకు ఆరు రూపాయల చొప్పున అదనంగా చెల్లించడానికి కాల అయ్యే ఖర్చు భరించడానికిగాను రాష్ట్ర నిధుల నుంచి గ్రాంటును మంజూరు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అంగీకరించారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారు 4,826 మంది ఉద్యోగులకు, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌వారు 967 మంది ఉద్యోగులకు నెలకు 6 రూపాయల చొప్పున అదనపు కరవు బత్తెమును చెల్లించవలసి వున్నది.

వరకట్నాల నిషేధం

శాసనాన్ని నిర్మించాలని పార్లమెంటుకు విజయవాడ మహిళాసభ అభ్యర్థన

విజయవాడ, జూన్ —8

వరకట్నాలను నిషేధిస్తూ శాసనాన్ని నిర్మించాలని పార్లమెంటును కోరుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభవారు నేడిక్కడ తీర్మానించారు.

వారసత్వపు బిల్లు ఆమోదింపబడడంతో మహిళలకు అధిక మొత్తాలలో వరకట్నాలను ఇవ్వాలనే వాదనకు తావులేకుండా పోయిందని, కాబట్టి కొంత మొత్తానికి మించి వరకట్నాలను ఇవ్వడాన్ని నిషేధించడానికి శాసనాన్ని నిర్మించాలని మహిళా మహాసభవారు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

వరకట్నాల నిషేధ సమస్యపై ప్రజలలో ప్రచారం జరపాలని కూడా వారు సభ్యురాండ్రను కోరినారు.

శిశువుల హక్కుల పరిరక్షణకు సమగ్రమైన బిల్లును ప్రతిపాదించాలని కూడా మహిళా మహాసభవారు పార్లమెంటును కోరినారు.

అనాథాలయాలు, ఆశ్రమాలు వంటి సంస్థలను నిర్వహించడంలో అక్రమాలను అరికట్టడానికి మహిళా సంఘాల, ఇతర ప్రజా సంస్థల సహకారాన్ని పొందడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని అభ్యర్థించబడింది.

జూన్ 6 వ తేదీ నుంచి ఇక్కడ జరుగుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య ద్వితీయ మహాసభలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయాలని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని ఆమోదిస్తూ తీర్మానించబడింది. శ్రీమతి పుష్పమయీ బోసు మహాసభకు అధ్యక్షత వహించారు.

అచిర కాలంలోనే ఆసియా—ఆఫ్రికా మహిళా మహాసభను ఏర్పాటుచేయడానికి కొలంబో మహిళా సంఘంవారు చేసిన ప్రతిపాదనకు మహిళా మహాసభవారు ఆమోదం ప్రకటించారు.

పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఎన్నుకోబడిన సభ్యురాండ్రకు మహిళా మహాసభవారు అభినందనలు ప్రకటించారు. మహిళా సంక్షేమానికి శాసన సభ్యురాండ్రు సమైక్యంగా కృషిచేయాలని కూడా వారు కోరినారు.

సంఘ సంక్షేమ సంఘాలలో అన్ని స్థాయిలలోను భారత జాతీయ మహిళా సమాఖ్యకు ప్రాతినిధ్యమివ్వాలని మరొక తీర్మానంలో కోరబడింది. సంఘసంక్షేమ సంస్థలకు గ్రాంటులను మంజూరు చేయడంలో ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని అభ్యర్థించబడింది.

విద్యా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద విద్యా శాఖకు కేటాయింపబడిన సొమ్మును హెచ్చించాలని, ప్రాథమిక విద్యాభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని మరొక తీర్మానంలో సూచింపబడింది.

ప్రైవేట్ యాజమాన్యం క్రింద గల విద్యాసంస్థలను స్థానిక విద్యాశాఖాధికారుల విధానం క్రిందకు తీసుకొనిరావాలని, పరిపాలన సక్రమంగా లేని పాఠశాలలను జాతీయం చేయాలని కోరబడింది.

కయిరో, జూన్ 8— ఒక మందుగని పేలుడు ఫలితంగా గాయపడ్డ యుద్ధరు ఇజ్రాయెలీ పౌరులకు సహాయం చేసే నిమిత్తం మిత్రరాజ్యసమితి అత్యవసర దళం సైనికులు నేడు తొలిసారిగా ఇజ్రాయెలీ భూభాగంలో ప్రవేశించారు.

సమితి సైనిక దళానికి చెందిన ఒక ప్రథమ చికిత్స దళం గాజా ప్రాంతంలోని ఇజ్రాయెలీ [illegible] వెళ్ళింది. గాయపడిన వారు బీర్‌షెబాలోని ఆసుపత్రికి గొనిపోబడ్డారు.

అమెరికాలోని ఈజిప్టు ఆస్తిపాస్తులు

విడుదల విషయమై చర్చలేమీ జరగడంలేదట

వాషింగ్టన్, జూన్ 6—అమెరికాలో స్తంభింపజేయబడి వున్న ఈజిప్షియన్ ఆస్తిపాస్తులను విడుదల చేయడం విషయమై ఇప్పుడు ఆలోచన ఏమీ జరగడం లేదని అమెరికన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ విశదం చేశాడు.

(అమెరికాలోని ఈజిప్షియన్ ఆస్తి పాస్తుల విడుదలను గురించి ప్రాథమిక చర్చలు పూర్తి అయినవని, ఇక త్వరలోనే అమెరికా, ఈజిప్టుల ప్రతినిధుల మధ్య అధికార రీత్యా సంప్రతింపులు ప్రారంభం కాగలవని తనకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియ వచ్చినట్టు ఈజిప్షియన్ అర్ధాధికార పత్రిక, "అల్ షాబ్" నిన్న కయిరోలో ప్రకటించింది.)

ఈజిప్టు నిరుడు సూయజ్ కాల్వను జాతీయం చేయడంతోనే అమెరికాలో ఈజిప్టుకు గల 1,78,75,000 పౌనుల విలువ గల ఆస్తిపాస్తులు స్తంభింప జేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

నిర్బంధ కార్మికసేవ నిషేధ సమస్య

ఒడంబడికలో చేరడానికి బ్రిటన్, అమెరికా, రష్యాల సుముఖత

జెనివా, జూన్ 7—నేడిక్కడ జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభకు చెందిన ఉపసంఘ సమావేశంలో నిర్బంధ కార్మిక సేవ నిషేధంపై ఒక ఒడంబడిక జరగాలనే సూచనపట్ల బ్రిటిష్, అమెరికన్, సోవియెట్ ప్రతినిధులు సుముఖత ప్రదర్శించారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రధాన కార్యాలయం ఇందుకు సంబంధించిన ఒడంబడిక పాఠాన్ని రూపొందించింది. దానిలో ఉపోద్ఘాతం, రెండే రెండు ఆర్టికల్స్ వున్నవి.

పెకింగ్‌కు పరిగణన

డాక్టర్ ఇవాట్ వాదం

లండన్, జూన్ 7—ఆస్ట్రేలియాలోని లేబర్ ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేటి రాత్రి బి. బి. సి. ఇంటర్వ్యూలో చైనాను మిత్రరాజ్యసమితి గుర్తించి, చైనాతో వాణిజ్యానికి అవకాశమివ్వాలని అన్నాడు.

చైనా తన రాజ్యాన్ని విస్తరించుకొనే సూచన ఏదీ కనిపించడంలేదని, చైనాకు నూరు సంవత్సరాల పాటు అమెరికా తాను చెయ్యగలిగినదంతా సహాయం చేసిందని, యిప్పుడు చైనాపట్ల ఎక్కువ వైఖరి మాత్రం 'ఘోర తప్పిద'మని డాక్టర్ ఇవాట్ అన్నాడు.

యూరోపియన్‌రాజ్యాలు—ఆ తర్వాత జపాన్, చైనాలో ఘా భాగాన్ని స్వాధీనం చేసుకోకుండా వారించి, అమెరికావిశేష సుహృద్భావాన్ని పెంపొందించుకొన్నదని ఆయన అన్నాడు. అమెరికా ప్రెసిడెంట్ అందరూ యిదే విధానాన్ని అనుసరించారని, అయితే యిప్పుడా విధానం ప్రక్కకు నెట్టివేయబడడమే 'ఘోర తప్పిద'మని డాక్టర్ ఇవాట్ పేర్కొన్నాడు.

చైనాను ఆస్ట్రేలియా గుర్తించక పోవడం "అనర్థ దాయకమనే" తాను తలపోస్తున్నానని డాక్టర్ ఇవాట్ ఉద్ఘాటించాడు.

బ్రిటిష్ హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలను గురించి ప్రశ్నించగా ఆ పరీక్షలను కొనసాగించడం పట్ల తన పార్టీ ప్రతి కూల్యాన్ని పునరుద్ఘాటించాడు. పాటవ పరీక్షలు ప్రమాదకరమనే నిదర్శనాలు అనేకం కలవని వీటి ఫలితాన్ని 15 నుండి 20 సంవత్సరాలకు పిమ్మట ముఖ్యంగా పిల్లలు అనుభవించగలరనే తాను తలపోస్తున్నాననీ డాక్టర్ ఇవాట్ పేర్కొన్నాడు.

ఈ పరీక్షలకు ఆస్ట్రేలియన్ ప్రజలలో అధిక సంఖ్యాకులు వ్యతిరేకులని, అవి నిలిపివేయబడాలనే వారు కోరుతున్నారని ఆయన అన్నాడు.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ కామన్వెల్త్ రాజ్యాలమధ్య "పూర్వం" ఏదో ఎక్కువ సన్నిహిత్యం వుండనుకోవడంలో అత్యుక్తి కలదనీ నిజానికి నాటి మధ్య పెక్కు విభేదాలు వుండేవనీ కూడా డాక్టర్ ఇవాట్ వెల్లడించాడు.

కలకత్తాలో శ్రీ గిరిగారు

కలకత్తా, జూన్ 8— ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ వి. వి. గిరిగారు నేటి ఉదయం బరంపురంనుంచి ఇక్కడికి రాగా హౌరా స్టేషన్‌లో కలకత్తా షెరిఫ్ శ్రీ యస్. సి. రాయ్ ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ గిరిగారు కులాసాగా లేనందున కలకత్తా నగరంలో ఆయనకు నిర్ణయింపబడిన కార్యక్రమం రద్దు చేయబడింది. నేటి సాయంత్రమే శ్రీ గిరిగారు ఇక్కడినుంచి బయలుదేరి లక్నో వెళ్ళి, 10 వ తేదీ ఉదయాన గవర్నర్ పదవి స్వీకరిస్తారు.

మద్రాసు, జూన్ 7—కంకర తీసుకుపోతున్న ఒక లారీ పల్లావరంవద్ద బోల్తా కొట్టినందున అందులోని వారిలో ఒకరు వెంటనే మరణించారు; ఏడుగురు గాయపడ్డారు.

శ్రీ పటాస్కర్‌కు ఆంధ్రుల విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

పనేది తెలుగువారికి సాధ్యపడదన్నారు. ఇక చిత్తూరు జిల్లా తమిళులు చిరకాలంగా శాంతంగాను, సుఖంగాను తెలుగువారితో కలిసి వుంటున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా సరిహద్దు ప్రాంతాల తమిళులకు మాతృభాషలో విద్యాబోధనకు పాఠశాలలలో సౌకర్యాలు కలిగిస్తున్నదన్నారు. ఇక మద్రాసు ప్రభుత్వం తన వైపున వున్న తెలుగు ప్రాంతాలలోని పెక్కు తెలుగు పాఠశాలలను మూసివేస్తున్నదని ఎరిగించారు. తిరుత్తణిని మద్రాసుకు ట్రాన్స్‌ఫర్ చేయరాదని, తమిళుల జనాభాను మద్రాసు ప్రభుత్వం ఎక్కువచేసి చూపుతున్నదన్నారు. గ్రామాల వారీగా జనాభా ప్రాతిపదికపై వివాదపరిష్కారాన్ని మద్రాసు ప్రభుత్వం కోరితే, ఆ సూత్రం ప్రకారం చెంగల్పట్టు జిల్లాలోని ఆరణియార్ ప్రాజెక్టు ప్రాంతం, సేలంజిల్లాలోని హోసూరు ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనం కావలసి వుంటుందన్నారు. చిత్తూరు ప్రతినిధి వర్గంలో పార్లమెంటు సభ్యులు శ్రీ పి. బలరామిరెడ్డిగారు, శాసన సభ్యులు శ్రీ పి. గోపాలరెడ్డిగార్లు కూడా వున్నారు.

శ్రీ వేణుగోపాల్ రెడ్డి, చెంగల్పట్టు ఆంధ్ర సరిహద్దు సంఘం అధ్యక్షుని నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని సత్యవేడు, గుమ్మడిపూడి, పొందవాకం, వాడపి, నాగలాపురం ఫిర్కాలలోని 350 గ్రామాలు మద్రాసునుంచి ఆంధ్రకు రావాలన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు, యం. యల్. ఏ.) శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ పులిజాల హనుమంతరావు (ఆంధ్ర సారస్వత పరిషత్తు) గార్లు కూడా శ్రీ పటాస్కర్‌ను నేడు కలుసుకున్నారు.

సేలంజిల్లా ఆంధ్ర సరిహద్దు సంఘం అధ్యక్షుడు శ్రీ యం. మునిరెడ్డిగారు (యం. ఎల్. ఏ.) కార్యదర్శి శ్రీ కె. యస్. కోదండ రామయ్యగార్లు శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని హోసూరు తాలూకాను ఆంధ్రలో చేర్చాలని కోరారు. హోసూరు తాలూకాలోని ఎన్నికపల్లి నియోజకవర్గంలో గత ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థితో కాంగ్రెసు సంస్కరణల సంఘం ప్రతినిధిగా పోటీచేసి శ్రీ మునిరెడ్డిగారు గెలుపొందారని, పోటీచేసిన అభ్యర్థి హోసూరును ఆంధ్రలో చేర్చరాదనే వారి ప్రతినిధిగా వున్నాడన్నారు. హోసూరుకు, ఆంధ్రకు సైసర్గికంగా వున్న సన్నిహిత్యము మాత్రమే కాక ఈ విషయాన్ని కూడా గమనించాలని శ్రీ పటాస్కర్‌ను కోరారు.

ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాద పరిష్కారానికి సర్వత్రా చెల్లగల ఒకేరకం సూత్రాను ఆధారంగా తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరుతూ వుండగా, సరిహద్దు ప్రాంతాల ఆంధ్ర ప్రతినిధులు వర్గాల విభిన్న సూత్రాలను పాటించాలని కోరారు.

చిత్తూరు జిల్లా ప్రతినిధులు తాలూకాను ప్రాతిపదికగా తీసుకోవాలన్నారు. అలా చేసినప్పుడు తిరుత్తణి తాలూకా యిప్పుడున్నట్టుగానే చిత్తూరు జిల్లాలో వుండిపోతుంది.

ఇక చెంగల్పట్టు, సేలంజిల్లాల ఆంధ్ర ప్రతినిధులు గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకొని సరిహద్దులను నిర్ణయించాలన్నారు. ఇలా చేసినప్పుడు చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి, తిరువళ్ళూరు తాలూకాలు, సేలంలోని హోసూరు తాలూకా, వేపనపల్లి, ఉత్తర కృష్ణగిరి తాలూకాలు ఆంధ్ర ప్రదేశ్‌కు రాగలవు.

సరిహద్దు వివాదాలనేవి రాష్ట్రంతోని అన్ని ప్రాంతాలలోను వుండగలవు కనుక, ప్రాంతానికొక ప్రాతిపదిక ప్రకారం వ్యవహారం పరిష్కారం కావాలనే వాదనకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించదని దాని ప్రతినిధి ఒకరు చెప్పారు. అన్ని ప్రాంతాలకు సమానంగా వర్తించే ప్రాతిపదికలనే ఆధారంగా తీసుకోవాలని తాము కోరుతున్నామన్నారు.

మద్రాసు ప్రభుత్వం ప్రతినిధి

అవసరమైన సందర్భంలో సమాలోచనలకు గాను మద్రాసు ప్రభుత్వం ప్రతినిధి శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ నేడు హైదరాబాదు వచ్చారు. 1951 జనాభా లెక్కలను అంగీకరించడానికి ఆంధ్ర ప్రభుత్వం సిద్ధపడుతూనే, అంకెలలో వున్న కొన్ని అనుమానాలను తీర్చాలని షరతు పెట్టి వున్న సంగతి పాఠకులకు విదితమే. ఈ సందర్భంలోనే సమాలోచనలకు గాను మద్రాస్ ప్రభుత్వం ప్రతినిధి రాక ఉద్దేశింపబడింది.

పరిపాలన సౌలభ్యం

పరిష్కారానికి మార్గమని

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

హైదరాబాద్, జూన్ 9—లోకసభ స్పీకర్, చిత్తూరుజిల్లా లోకసభ నియోజకవర్గం సభ్యుడు అయిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ నేడు శ్రీ పటాస్కర్‌ను కలుసుకొని ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాదాలు గురించి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలు రెండూ ఒకదాని నొకటి మరొకటిగా సోదర భావంతో వ్యవహరిస్తూ మొత్తం దేశాభివృద్ధికి కృషి చేయవలెనని, ఈ రెండు రాష్ట్రాలు ఒకే మండలానికి చెందిన వన్న సంగతి విస్మరించరాదని అన్నారు.

వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతాలలో తెలుగు, తమిళ భాషలు రెండూ వాడుకలో వున్నవని వివరిస్తూ, ఒక గ్రామంలో ఏదో ఒక భాషా వర్గానికి మెజారిటీ వున్నప్పటికీ అంతమాత్రం చేతనే ఆ భాషా వర్గానికే చెందిన రాష్ట్రానికి ఆ గ్రామాన్ని బదిలీ చేయాలనడం సబబు కాదని, ఆ గ్రామంలో గల ఆ భాషా వర్గంవారు అక్కడ స్థిరపడి పోయినారా లేదా అనదే ప్రధానంగా పరిశీలించవలసిన విషయమని, పై వన్ని పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మాత్రమే ఈ సమస్యపై నిర్ణయం జరుగవలెనని కూడా సూచించారు.

ఒక తాలూకానుగాని, లేదా ఒక దాని సరసన మరొకటిగా వున్న గ్రామ సముదాయాన్ని ఒక రాష్ట్రం నుంచి వేరొక రాష్ట్రానికి బదిలీ చేయడం తప్పుకుని ఒక్క గ్రామాన్ని బదిలీ చేసే ప్రసక్తి రారాదని కూడా అన్నారు.

అదీగాక ఒక రాష్ట్రానికి చెందిన అన్ని సరిహద్దులలోని వివాదాలను పరిష్కరించడానికి ప్రయత్నించాలి గాని ఏదో ఒక సరిహద్దును మాత్రమే ముందుగా ఇందునిమిత్తమై తీసుకొనరాదని, అన్ని సరిహద్దులలోను వివాదాల పరిష్కారానికి ప్రయత్నించినప్పుడు ఒక సరిహద్దులో కొంతపోయినా మరొక సరిహద్దులో కొంత రావచ్చునని ఆ విధంగా ఆ రాష్ట్రానికి న్యాయం జరగగలదని శ్రీ అయ్యంగార్ సూచించారు.

తిరుత్తణితాలూకాను యథాతథంగా వుంచవలెనని, ముఖ్యపట్టణం లేని తాలూకా నిష్ప్రయోజనమని వివరిస్తూ తిరుత్తణి ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనమైంది కనుకనే ఆర్కోణంలో తెలుగువారికే మెజారిటీ వున్నప్పటికీ, దానిని మద్రాసులోనే వుండడానికి అంగీకరించబడిందని, పట్టణాలను ఉభయరాష్ట్రాల మధ్య సమానంగా పంచాలన్నదే దీని అంతర్యమని, అందుచేత తిరుత్తణిని మద్రాసుకు బదిలీ చేయడానికి వీలులేదని అన్నారు.

తిరుత్తణిలో ఉద్యమం బయటివారి ప్రేరేపణ ఫలితమేగాని స్థానికుల ప్రమేయం లేదన్నారు.

తమిళనాడులో 40 లక్షల మంది తెలుగువారుండగా ఆంధ్ర ప్రదేశ్‌లో నాలుగు లక్షల మంది తమిళులు మాత్రమే వున్నారని, ప్రతి రాష్ట్రంలోను మైనారిటీలకు విద్యాబోధనకు అవకాశం కల్పించబడినప్పుడు ఎలాంటి ఇబ్బంది వుండబోదని కూడా ఆయన అన్నారు.

మద్రాసు, జూన్ 7—తిరుక్కురళ్ సమావేశంలో పాల్గొనే నిమిత్తం లంకకు జూన్ ఎనిమిదవ తేదీన ప్రయాణం కానున్న తమిళ అరసుకజగం నాయకుడు శ్రీ శివజ్ఞాన గ్రామణికిచ్చిన వీసా రద్దు చెయ్యబడిందని, ఆయన లంకకు రావడానికి అనుమతించబడదని మద్రాసులోని లంక హైకమిషన్ కార్యాలయం తెలియజేసింది.

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 8—విశాఖపట్నంలో రీజియనల్ మలేరియాలజిస్టు డాక్టర్ పి. కామరాజు మండపేటలో బోదకాలు వ్యాధి నివారణ కార్యక్రమం క్రింద మెడికల్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ జి. వెంకటేశ్వరరావు కలకత్తాలో శిక్షణ పొందడానికి వెడుతున్నారు.

ఎరంగల్లులో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వి. ఎల్. నరసింహం ఢిల్లీలో డి. పి. హెచ్. కోర్సులో శిక్షణ పొందడానికి వెళుతున్నారు. భీమవరంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సత్యనారాయణమూర్తి ఢిల్లీలో డి. పి. హెచ్. కోర్సులో శిక్షణ పొందడానికి వెడుతున్నారు.

సికిందరాబాద్‌లోని కె. ఇ. ఎం. ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సయ్యద్ అబ్బాస్ హుస్సేన్ ఆదిలాబాద్‌లోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ కె. ఎల్. రెడ్డి కె. ఇ. ఎం. ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్‌గా బదిలీ చేయబడినారు.

వరంగల్లు జిల్లాలో పరకాలలోని ప్రభుత్వం డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి. అంజయ్య ఎలకపేటలోని పోలీస్ ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. కె. ఆర్. కృష్ణన్ హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజిలో ఫోరెన్‌సిక్ మెడిసిన్ ట్యూటర్‌గా బదిలీ చేయబడినారు.

నిజామాబాద్‌లోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె. వి. సుబ్రహ్మణ్యం ఖమ్మం జిల్లాలో మధిరలోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో నియమింప బడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ పి. నరసింహారావు నిజామాబాద్‌లోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రికి బదిలీ చేయబడినారు.

హుజూరు నగర్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఫక్రుద్దీన్‌హసన్ సికిందరాబాద్‌లోని కె. ఇ. ఎం. ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. వి. శ్రీనివాసన్ హుజూర్‌నగర్ బదిలీ చేయబడినారు.

వరంగల్లులోని జెయిల్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కజీమ్ రసూల్ మహబూబునగర్ జిల్లాలోని షాద్‌నగర్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకిబదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎస్. భక్తవత్సలరావు మెదక్ జిల్లాలో నరసాపూర్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడి నారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఇఫ్తికర్ అహమ్మద్ వరంగల్లు బదిలీ చేయబడినారు.

హైదరాబాద్‌లో హిమాయత్‌నగర్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హరిచంద్ నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డిలో గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ దిలీప్ సింగు హైదరాబాద్‌లో [illegible]లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ సత్యకుమార్‌కు సెలవు మంజూరు చేయబడింది.

హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి. రాధాకృష్ణ రెడ్డి సెలవు అనంతరం హైదరాబాద్‌లో హిమాయత్ నగర్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

ఆదిలాబాద్‌లోని హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మారుల్ ఇస్లాంఖాన్ [illegible] డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ వి. ఎస్. శేఖర్‌రావు హైదరాబాద్ జిల్లాలో బషీరాబాద్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

పర్వతప్రాంతాలతో ప్రత్యేకరాష్ట్రం

అస్సాం గిరిజన మహాసభ అభ్యర్థన

గౌహతి, జూన్ 7—గారో కొండలలోని తూరా పట్టణంలో గడచిన వారం జరిగిన తూర్పు ఇండియా గిరిజన సంఘం షష్టి వార్షిక మహాసభలో శాసన సభలలో ఎన్నుకోబడిన తన ప్రతినిధులకు, ఈ సంఘానికి అనుబంధంగా వున్న ఇతర గిరిజన సంస్థలకు, ఈ సంఘం లక్ష్యాల పట్ల సానుభూతిగల స్వతంత్ర సభ్యులకు నేడు పంపిన ఆదేశంలో రాష్ట్ర శాసన సభలో "ట్రైబల్ పార్లమెంటరీ బ్లాక్" అనే ప్రతిపక్షాన్ని స్థాపించవలసిందని కోరింది.

ఈ సంఘం (ఈస్టర్న్ ఇండియన్ ట్రైబల్ యూనియన్) ఇదివరకే ఖాసీ రాజకీయ పక్షాలతోను గారో నేషనల్ కౌన్సిల్‌తోను పొత్తు కుదుర్చుకుంది.

రాష్ట్ర శాసన సభలో నాలుగు కాంగ్రెసు గిరిజన సభ్యులతోసహా వున్న గిరిజన ప్రతినిధులు 12 మంది, పి. ఎస్. పి. సభ్యులు ఏడుగురు, కమ్యూనిస్టులు నలుగురు.

ఖాసీ పర్వతప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలనే అంశంలో అన్ని గిరిజన సంఘాలు ఏకాభిప్రాయంతో వున్నాయి. ఈ వాంఛను గడచిన వారం జరిగిన మహాసభ మరొకమారు ధ్రువపరచింది.

"రాష్ట్రం మొత్తం జనాభాలో ఏడోవంతు మాత్రమే వున్న గిరిజనులకు పరిపాలనలో న్యాయమైన భాగ్యమెన్నటికీ లభించదు" అని మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభకు కాప్టెన్ విల్లియమ్స్ సంగ్మా (ఎం. ఎల్. ఎ.), గారో కొండజిల్లా ఆటానమస్ కౌన్సిల్ (ప్రధాన కార్యవర్గ సభ్యుడు) అధ్యక్షత వహించాడు.

గారో పర్వత రాష్ట్రం నెలకొల్పడంవల్ల పర్వత ప్రాంత ప్రజలు తక్కిన ప్రాంతాల ప్రజలతో కలిసి మెలిసి పోవడానికి త్వరితగతిని అవకాశమిస్తున్నదని, అలాటి పర్వత రాష్ట్రం ఏర్పడడంవల్ల అక్కడ ప్రజలు సంతృప్తిపడడంతో దేశం తూర్పు సరిహద్దు భద్రత దృఢపడడం మాత్రమే కాక, విదేశీయుల దండయాత్రను అరికట్టే పెట్టనికోట కాగలదని తీర్మానంలో స్పష్టీకరింపబడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంవల్ల నాగజాతి సమస్య, పరిష్కృతమై పర్వత జాతివారికీ ప్రభుత్వానికీ మధ్య సద్భావం అభివృద్ధి కాగలదని తీర్మానంలో వివరింపబడింది.

శ్రీ జైన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మార్చి నెలాఖరుకు 30 లక్షల టన్నులకు పైగా గోధుమలు దిగుమతి కావలసివుండెను, నెలకు మూడు లక్షల టన్నుల చొప్పున దిగుమతి కావడానికి సరిపడే ఏర్పాట్లు చేశామన్నారు. ఇక బియ్యం ఈ ఏడాది [illegible] లక్షల టన్నులవరకు దిగుమతి చేయదలచారు, అందులోను హెచ్చుగా బర్మా నుంచి, అమెరికానుంచి దిగుమతి చేయగలమని స్పష్టం చేశారు.

ఆంధ్రలో బియ్యం నిల్వలు

ఆంధ్రలో పరిస్థితులను గురించి తాను జరిపిన పరిశీలనల ఫలితంగా అక్కడ ధరలు అప్పుడే తగ్గుముఖం చూపినవని, అన్ని [illegible] పెట్టి, ఆ స్థితే ఇకముందు [illegible] భావించవచ్చునన్నారు. ఆంధ్రలో [illegible] అంచనా ప్రకారం ఈ ఏడాది [illegible] లక్షల టన్నుల బియ్యం మిగులుగా వుండగా, అందులో రెండు లక్షల టన్నులకు కొద్దిగా ఇతర రాష్ట్రాలకు రవాణా జరిగిన అందులో చాల తక్కువగా మద్రాసు రాష్ట్రానికి చేరినవని మంత్రి శ్రీ జైయిన్ వివరించారు.

ఆహారధాన్యాల రవాణాకు, మద్రాసు మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లను చేర్చి ఒక మండలంగా చేయాలనే విషయంలో, ప్రతి రాష్ట్రం దాని నుంచి చెల్లలను ఆలోచించుకోవాలని, ఆయా రాష్ట్రాలు ఆమోదించినప్పుడు, ఆహార మండల నిర్మాణానికి కేంద్రం అభ్యంతరం వుండదు కాని, ఈ ఏర్పాటులో కేంద్రం చేయవలసిన ఎన్నులు మాత్రం పెరగకుండా వుండాలన్నారు.

దేశంలో తిండిగింజల వుత్పత్తిని గురించి మంత్రి శ్రీ జైయిన్ ప్రస్తావిస్తూ, ఇక నుంచి విత్తనాల కాలంలోనే ప్రభుత్వం కనీసపు ధరలను ప్రకటించగలదని అన్నారు. ఇలాంటి ధరను నిర్ణయించడంలో, వ్యవసాయపు ఖర్చులను, పారిశ్రామిక వస్తువుల, వ్యవసాయపు పంటల ధరల మధ్య నిష్పత్తిని, గత సంవత్సరాలలో వున్న ధరలను కూడా పరిగణించగలమన్నారు. ఇలా ధరను ప్రకటించినప్పుడు, వ్యవసాయదారులకు అదొక గ్యారెంటీగా వుండగలదన్నారు. మార్కెట్ ధర కనక కనీసపు ధరకు తగ్గినప్పుడు, వ్యవసాయదారులు కనీసపు ధరలకు ప్రభుత్వానికి అమ్ముకొనే అవకాశం వుంటుందన్నారు.

దేశంలో అధికోత్పత్తికి హెచ్చు అవకాశాలు కలవని, ఇప్పటికే అందుబాటులోవున్న ఇరిగేషన్ సౌకర్యాలను, మేలురకం విత్తనాలను, ఎరువులను వినియోగించుకొని, భూసార సంరక్షణ చర్యల ద్వారా రైతులు హెచ్చు పంటలు పండించవచ్చునని తాను విశ్వసిస్తున్నట్టు మంత్రి శ్రీ జైయిన్ నొక్కి వక్కాణించారు.

కేరళకు ఆహార ధాన్యాలు

ఎర్నాకుళం, జూన్ 8—కేరళ రాష్ట్ర కొచ్చిన్ రేవు నుంచి విరివిగా ఆహారధాన్యాల [illegible], రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు రవాణా ప్రత్యేక శ్రద్ధ చూపడానికిగాను కేంద్ర ఆహార శాఖలో నిడిగా ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను నియమించారు. ఆయన కార్యాలయం కొచ్చిన్‌లో వుంటుంది. మద్రాసులోని రీజినల్ డైరెక్టర్ ఆజ్ఞానుసారం కింద ఆయన వుంటాడు. శ్రీ ఆర్. రాజగోపాలన్‌ను ఈ పదవికి నియమించారు.

[illegible] పెయింట్స్
[illegible] దొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు [illegible]

కొలంబోలో ప్రపంచశాంతి కౌన్సిల్ సమావేశం

వివిధదేశాలనుంచి ప్రతినిధులరాక

మద్రాసు, జూన్ 8—ఈ నెల 10 వ తేదీ నుంచి 16 వ తేదీవరకు కొలంబోలో జరుగనున్న ప్రపంచ శాంతి కౌన్సిల్ సమావేశంలో పాల్గొనన్ను భారతీయ ప్రతినిధులు ఇట్లు ఇట్లుగా నేడు చెన్నపురికి వచ్చారు. సోవియట్ రష్యా నుంచి 15 మంది, ఫిన్‌లాండ్‌నుంచి ఐదుగురు, పోలెండ్‌నుంచి నలుగురు వచ్చారు. రేపు కొందరు వస్తారు. వీరందరూ 15 కలిసి కొలంబోకు విమానంలో వెళ్తారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం విషయమై ముఖ్యంగా చర్చించడానికి ఈ శాంతి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయబడింది.

భారత దేశం పక్షాన డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ, కాకా సాహెబ్ కాలేల్కర్, బెంగుళూరు ఆర్చిబిషప్, డాక్టర్ నాగ్ చౌధురి, డాక్టర్ అధికారి, ప్రొఫెసర్ డి. డి. కోశాంబి, పండిట్ సుందర్‌లాల్, శ్రీ అలీ సర్దార్ జాఫ్రీ, శ్రీ జోసెఫ్ ముండశ్శేరి (కేరళ ప్రభుత్వం విద్యా శాఖామంత్రి) మున్నగు 30 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

ఈ సమావేశాన్ని లంక ప్రధాని శ్రీ ఎస్. బండార్ నాయకే ప్రారంభిస్తారు. అన్ని రంగాలకు చెందిన 500 మంది ప్రతినిధులు చర్చలలో పాల్గొంటారు.

నేడు పుదయం ఇక్కడినుంచి విమానంలో వెళ్లిన డాక్టర్ కిచ్లూ విమానాశ్రయంలో ఆంధ్ర ప్రభ విలేకరితో మాట్లాడుతూ, భారత ప్రతినిధి వర్గం అణ్వస్త్ర పాటవ పరీక్షలకు ప్రతికూలంగా తీవ్ర దృఢ వైఖరి అనుసరిస్తుందని, ఈ విషయమై ఇండియా పార్లమెంటు అవలంబించిన వైఖరికి అన్ని దేశాల సహకారాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తుందని అన్నాడు.

జూన్ 28 వ తేదిన దేశం మొత్తంమీద "పంచశీల దినం" జరుపవలసిందిగా అఖిల భారత పీస్ కౌన్సిల్ నిర్ణయించింది.

సూయజ్ కాల్వను తిరిగి వినియోగించుకోడానికి ఫ్రాన్సు నిర్ణయం

కయిరో, జూన్ 8—

సూయజ్ కాల్వను తిరిగి వినియోగించుకోడానికి ఫ్రాన్సు నిర్ణయించుకున్నట్లు ఈజిప్షియన్ ఆర్థిక శాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ విశదంచేశాడు.

నౌకల ప్రయాణపు రుసుముల చెల్లింపు విషయమై ఇప్పుడు ఫ్రాన్సు, ఈజిప్టుల మధ్య కయిరోలోని స్విస్ రాయబారి కార్యాలయం ద్వారా రాయబారాలు జరుగుతున్నవని ఈయన వివరించాడు కూడా.

ఈ ప్రతినిధి ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"సూయజ్ కాల్వలో రాకపోకలు సాగించే ఫ్రెంచి నౌకలు తమ ప్రయాణపు రుసుములను స్టర్లింగ్‌లో చెల్లించడానికి అనుమతించవలసిందిగా కోరుతూ ఫ్రెంచి ప్రభుత్వం కయిరోలోని స్విస్ రాయబారి కార్యాలయం ద్వారా విజ్ఞప్తి చేసింది. ఈ ఫ్రెంచి విజ్ఞప్తి పరిశీలనకై ఇప్పుడు ఈజిప్షియన్ ఆర్థిక శాఖకు పంపబడింది."

ఇటలీ, ఈజిప్టుల మధ్య ఒడంబడిక

సూయజ్ కాల్వలో రాకపోకలు సాగించే ఇటాలియన్ నౌకలు తమ ప్రయాణపు రుసుములను "మల్టీ లేటరల్ షిల్లింగ్"లో చెల్లించడానికి అనువుగా నేడు రోమ్‌లో ఇటలీ, ఈజిప్టుల మధ్య ఒడంబడిక కుదిరింది. ఈ ఒడంబడికపై రెండు వారాలలో కయిరోలో సంతకాలు జరగగలవు.

ఇకముందు ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధమైన లావాదేవీలన్నీ "మల్టీ లేటరల్ షిల్లింగ్"లోనే జరగగలవని నేడు విడుదల చేయబడిన ఒక అధికార ప్రకటనలో విశదం చేయబడింది.

1952 లో ఈ రెండు దేశాల మధ్య బాకీల తీరుమానానికి సంబంధించి జరిగిన ఒడంబడిక ప్రకారం ఇటలీ ఈజిప్టుకు ఇవ్వవలసిన 42 లక్షల ఈజిప్షియన్ పౌనుల మొత్తాన్ని ఇప్పుడు ఇటలీ చెల్లించాలని కూడా నేటి ఒడంబడికలో పేర్కొనబడింది.

నాజర్-కువాట్లీ చర్చలలో ఏకీభావం

కయిరో, జూన్ 8—ఈజిప్టు ప్రెసిడెంట్ నాజర్‌కు, సిరియా ప్రెసిడెంట్ కువాట్లీకి మధ్య నిన్న ఇక్కడ జరిగిన సంభాషణలలో సంపూర్ణమైన ఏకాభిప్రాయం కుదిరినట్లు సిరియన్ రాయబారి అబ్దుల్ రహ్మాన్ ఎలాజ్మీ నేడిక్కడ విశదం చేశాడు.

అరబ్ ప్రపంచంలో తాజాగా వచ్చిన పరిణామాలను గురించి వీ రుభయులు చర్చించారని ఆయన వివరించాడు.

సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ తన ఆరోగ్యాన్ని పరీక్ష చేయించుకోడానికి నిన్న కయిరోకు వచ్చాడు. ప్రెసిడెంట్ నాజర్‌తో సంభాషణలు పూర్తి అయిన వెనుక, ఆయన అలెగ్జాండ్రియాకు వెళ్లి అక్కడ ఆస్పత్రిలో చేరాడు.

కాబూల్‌లో పాక్ ప్రధాని

కరాచీ, జూన్ 8—పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్దీ నేడు విమానంలో కాబూల్ చేరాడని, మూడు రోజులపాటు అక్కడ వుంటాడని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

సుహ్రావర్దీ నేడు మధ్యాహ్నం ఆఫ్ఘన్ రాజు జహీర్‌షాను కలుసుకున్నాడట కూడా.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు

శాశ్వతంగా నిలిపివేయాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూయార్క్, జూన్ 8—ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న రాత్రి అమెరికానుంచి బయలుదేరి వెళ్లడానికి పూర్వం రికార్డు చెయ్యబడిన ఒక రేడియో ఇంటర్వ్యూలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు శాశ్వతంగా నిలిపివేయబడాలని అన్నారు.

"మానవజాతిని నాశనం చెయ్యడానికి చాలినన్ని బాంబులను రష్యా, అమెరికాలు నిల్వచేసుకొని వున్నాయి. మానవజాతిని అనేకసార్లు నాశనంచేయడానికై యత్నించడం దేనికి? రెండు దేశాలకు మానవజాతిని పూర్తిగా రూపుమాపడానికి చాలినన్ని బాంబు లుండడంవల్ల కొత్త అస్త్రాల పాటవ పరీక్షలు అనవసరం" అని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించడానికై ఒడంబడిక చేసుకొంటే రష్యా ఆ ఒడంబడికను మన్నించగలదనుకోడానికి ఆధారమేదని ప్రశ్నించగా, "ఈ బాంబులను మనం రహస్యంగా పేల్చలేము" అని శ్రీ మీనన్ అన్నారు.

యూరోప్‌కు అమెరికా ఆర్థిక సహాయం

361 కోట్ల డాలర్ల సహాయానికి సెనేట్ ఉపసంఘం ఆమోదం

వాషింగ్టన్, జూన్ 7—అమెరికన్ సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం నేడు యూరోప్‌కు 361,21,10,000 డాలర్ల సహాయ కార్యక్రమాన్ని ఆమోదించింది. ఇది ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ కోరిన దానికంటె 25,23,00,000 డాలర్లు తక్కువ.

ఈ సహాయంలో వెన్వెంటనే మూడు కోట్ల డాలర్లు అమెరికన్ ప్రభుత్వపు ఎక్స్‌పోర్ట్ ఇంపోర్టు బ్యాంక్ ఆరువురూపంలో సమకూర్చబడగలదని, 1,89,00,000 డాలర్లు పోలిష్ ప్రజలకు కావలసిన ప్రొవ్వు, దమురుల కొనుగోలుకు సమకూర్చబడగలదనీ తెలుస్తున్నది.

కొన్ని ప్రయివేట్ డాలర్ నిధులు పోలెండ్‌కు విడుదలచెయ్యడానికి అనుమతించడం ద్వారా పోలెండ్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను విస్తరించుకొనడానికి కూడా అమెరికా అంగీకరించింది.

అమెరికా, పోలెండ్‌ల మధ్య సాగిన ఆర్థిక రాయబారాల ఫలితంగా పోలెండ్‌కు ఎగుమతుల లైసెన్సింగ్ పద్ధతి మరింత సుకరం చెయ్యడానికి కూడా అమెరికా అంగీకరించింది.

హైదరాబాదులో ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి నిరోధానికి చర్యలు

హైదరాబాద్, జూన్ 8—హైదరాబాద్‌లో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలినవారు నేడు 20 మంది ఫీవర్ ఆసుపత్రిలో చేర్చబడినారు. వీరితో ఆసుపత్రిలో చేర్చబడినవారి సంఖ్య 60 వరకు పెరిగింది. అయితే, ఇంతవరకు జననష్టమేమీ సంభవించలేదు.

ఖమ్మంమెట్టు పట్టణంలో 15 మందికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయబడుతున్నదని ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

హైదరాబాద్, సికిందరాబాద్ పట్టణాలు రెండింటిలోను ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు వచ్చినవారని అనుమానించబడిన వా రందరికీ తగు చికిత్స చేసి, ఆ వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి తగు చర్యలు తీసికొనవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిందని, ఆందోళన చెందవలసిన అవసరం ఎంతమాత్రం లేదని రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

సింగపూర్, మలయాలలో ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి ప్రారంభమైనదని వర్తమానం రాగానే, ఆ వ్యాధి ఆంధ్రప్రదేశ్‌లో వ్యాప్తి చెందకుండా అరికట్టడానికై రాష్ట్రంలోని ఆరోగ్యశాఖ తగు చర్యలు తీసికొన్నదని ఇందులో వివరించబడింది.

మే నెల 23 వ తేదీ నుంచి ఇంతవరకు 23 మంది మాత్రమే ఈ వ్యాధితో హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని ఆసుపత్రులలో చేర్చబడినారని, ఇలా ఆసుపత్రులలో చేర్చబడిన వారు దాదాపు అందరూ బొంబాయి నుంచో, మద్రాసు నుంచో వచ్చినవారు గాని, లేదా అక్కడి వారితో సంబంధం కలిగి వున్నవారు మాత్రమేనని, వీరందరికీ కూడా వ్యాధి అంత తీవ్రంగా సోకలేదని, వారు అందరూ తేరుకుంటున్నారనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని ఫీవర్ ఆసుపత్రులలో ప్రతిదానిలోను 75 మందికి చికిత్సకు ఏర్పాట్లు చేయబడినవని, ఇవిగాక జంట నగరాలలోని ఇతర ఆసుపత్రులలో 500 మందికి అవసరమైతే చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేయబడినవని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

అత్యవసర పరిస్థితి ఏర్పడగల పక్షంలో, చికిత్సా సదుపాయాలు నిర్వహించడానికి తగినంత మంది మెడికల్ ఆఫీసర్లు, నర్సులు ప్రత్యేకించబడినారు.

వ్యాధి ప్రబలంగా వున్న ప్రాంతాలలో సంచార వైద్య బృందాలు పర్యటించి, రోగులకు వారి ఇళ్లలోనే చికిత్సకు ఏర్పాట్లు చేయబడుతున్నవి.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధికారులకు స్వచ్ఛందంగా సేవజేయదాని కిష్టపడగల వైద్యుల పేర్ల జాబితాలు పంపవలసిందిగా ప్రభుత్వం కోరింది.

అవసరమైన మందులు నిల్వచేయబడినవి.

కాలేజీలు, స్కూళ్లు వేసంగి సెలవుల అనంతరం ప్రారంభించవలసిన తేదీలను వాయిదా వేయడానికి, ఉదయం, మధ్యాహ్నం సినిమా ప్రదర్శనలను నిలిపివేయడానికి, స్విమ్మింగ్ పూల్స్‌ను కట్టివేయించడానికి, బహిరంగ సభలు, సమావేశాలు జరగకుండా నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

హైదరాబాద్‌లోని స్కూల్స్, కాలేజీలను వేసంగి సెలవుల అనంతరం తిరిగి ప్రారంభించడానికి 22 వ తేదీ వరకు వాయిదా వేయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సిఫారసు చేసింది. విద్యా సంస్థలలో అత్యధికభాగం పదవ తేదీన తెరువబడవలసి వున్నవి.

విద్యాశాఖ డైరెక్టర్ నేడొక ప్రకటన చేస్తూ ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలిన పిల్లలను వారు పూర్తిగా కోలుకొనేవరకు విద్యాలయాలకు పంపవలదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

ఖమ్మంమెట్టు పట్టణంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినవారు 15 మంది నేడు ఆసుపత్రులలో చేర్చబడినారు. వీరిలో ఒక హోటల్‌లో పనివారు అయిదుగురు, కార్మిక నివాస ప్రాంతానికి చెందినవారు నలుగురు, బొంబాయిలోని ఒక ప్రెస్సులో పనిచేస్తూ ఇక్కడికి వచ్చినవారు ఒకరు వున్నారు.

ఆసుపత్రి అధికారి డాక్టర్ కృష్ణమూర్తిగారిని ఇంటర్వ్యూ చేయగా ఈ 15 మందికి ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలినట్లు నిర్ధారణ జరిగిందని, ఈ రోగులను ప్రత్యేకంగా వుంచి, ఇతరులకు అది సోకకుండా చేయడానికి తగు చర్యలు గైకొనబడుతున్నవని అన్నారు.

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, జూన్ 7—స్థానికంగా గత వారం నుంచి ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ఈ పట్టణంలో తీవ్రంగా వ్యాప్తిచెందినట్లు తెలుస్తున్నది. ఈ జ్వరానికి కొన్ని వందలమంది గురి అయినట్లు చెప్పబడుతున్నది. వైద్యశాలలు రోగులతో ప్రతిదినం క్రిక్కిరిసిపోతున్న .

స్థానిక మునిసిపల్ కమీషనరు శ్రీ బి. షేక్ షరీఫ్‌గారు ఈ జాడ్యం వ్యాపకంకాకుండా తగిన చర్యలు గైకొంటున్నట్లు తెలుస్తున్నది.

గూడూరులో

గూడూరు, జూన్ 8—కిందటి వారంవరకు పట్టణంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఒక్కరికీ సోకలేదు గాని, గత అయిదు రోజులలోను 100 మందికి ఈ వ్యాధి తగిలింది. అయితే ఇది అంత ప్రమాదకరమైనది కాదని, వ్యాధి ఇతరులకు అంటకుండా తగు చర్యలు గైకొనబడుతున్నవని ప్రకటించబడింది.

నెల్లూరులో

నెల్లూరు, జూన్ 8—ఒక వారం రోజులుగా పట్టణంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగా వుంది. నెల్లూరు హెడ్ పోస్టు ఆఫీసులోని 36 మంది పోస్టుమెన్‌లలో 22 మందికి ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది. ఇంసువల్ల ఉత్తరాల బట్వాడాకు ఆలస్యమౌతున్నది. అయితే ఇంతవరకు జననష్టమేమీ సంభవించలేదు.

బొంబాయిలో ఒకరోజున పదిమంది మృతి

బొంబాయి, జూన్ 8—నేడు బొంబాయిలోని అంటువ్యాధుల ఆసుపత్రిలో ఇన్‌ఫ్లుయెంజా రోగులు పదిమంది మరణించారు. ఇంతమంది ఒక తారీఖునే మరణించడం ఇంతవరకు జరుగలేదు. వీరితో సహా బొంబాయిలో ఈ వ్యాధివల్ల మరణించినవారి సంఖ్య 48 అయింది. బొంబాయిలో ఈ వ్యాధి ప్రారంభమై 15రోజులైంది.

ఇండియా ప్రభుత్వం ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఢిల్లీనుంచి నేడొక ప్రకటన చేస్తూ ఈ అంటువ్యాధిని నిరోధించడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా సాంఘిక సేవా సంస్థలకు, సంఘ సేవకులకు విజ్ఞప్తి చేశారు.

బొంబాయి నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేరడానికి వస్తున్న ఇన్‌ఫ్లుయెంజా రోగుల సంఖ్య బాగా తగ్గించికాని, ఆసుపత్రులలో ఈ వ్యాధివల్ల మరణిస్తున్నవారి సంఖ్య తరగకపోగా పెరుగుతున్నది.

నేడు మరణించినవారిలో అయిదేళ్లలోపు పిల్లలు అయిదుగురు వున్నారు. మరణించినవారందరూ వ్యాధి బాగా ముదిరిపోయిన తర్వాతనే ఆసుపత్రులలో చేర్చబడినారు.

కొందరు నిపుణులు చేసిన సూచనల మేరకు అంటువ్యాధుల ఆసుపత్రిలో పరిశోధన కేంద్రం నెలకొల్పబడింది. దీనిలో పనిచేసేవారు వ్యాధిగ్రస్తులను పరిశీలించి, తద్వారా పొందిన అనుభవంతో కొత్త చికిత్స మార్గాలను సూచిస్తారు.

వ్యాధివ్యాప్తి చాలావరకు తగ్గినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలోను, బ్యాంకులలోను, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలలోను సిబ్బంది గైరుహాజరు సంఖ్య ఎంతమాత్రం తగ్గలేదు.

కొన్ని వాణిజ్య సంఘాలు, హైస్కూళ్లలో గల సిబ్బంది యావత్తుకు ఈ జ్వరాలు తగలడం చేత అవి మూసివేయబడినవి. ఇలాంటివి ఇంకా తెరువబడనే లేదు.

మద్రాసులో

మద్రాసులో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం రాత్రి 9 గంటల లోపున 35 మంది ఇన్‌ఫ్లుయెంజా వ్యాధిగ్రస్తులు తండియార్‌పేటలోని అంటురోగాల ఆసుపత్రిలో చేర్చబడినారు. జనరల్ ఆసుపత్రిలో 21 మందికి చికిత్స చేయబడింది.

నేడు మొత్తం 45 మంది ఆసుపత్రి నుంచి విడుదల చేయబడినారు.

మద్రాసు కార్పొరేషన్ నిర్వహిస్తున్న సంచారక వైద్య బృందాలు 2,595 మందికి చికిత్స చేసినవి.

ఇంతవరకు మద్రాసు నగరంలో 32,820 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినట్లు రిపోర్టులు వచ్చినవి. ఈ అంటువ్యాధిని అరికట్టడానికై కార్పొరేషన్‌కు మద్రాసు ప్రభుత్వం 50 వేల రూపాయలు సహాయం చేసింది.

కార్పొరేషన్ అయిదు సంచార వైద్య బృందాలను నగరంలోనికి పంపి జూన్ 9, 10 తేదీలలో రోగులకు చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేసినది.

మద్రాసు నగరంలోను, మధురైలోను పోస్టు ఆఫీసుల పని గంటలు తాత్కాలికంగా తగ్గించబడినవి. సిబ్బంది గైర్ హాజరు పెరిగిపోవడమే దీనికి కారణమని పోస్టుమాస్టర్ జనరల్ వివరించాడు.

బెంగుళూరులో

బెంగుళూరు, జూన్ 8—రెండు వారాల క్రితం బెంగుళూరులో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రారంభమైనప్పటినుంచి వ్యాధి సోకినవారి సంఖ్య ఇప్పుడు బాగా పెరిగింది.

ఇది అంత ప్రమాదకరంగా లేక పోయినప్పటికీ, వ్యాధి బాగా వ్యాపించిందని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి అన్నారు. నేడు వివిధప్రాంతాలలోను 332 మందికి ఈ వ్యాధి సోకిందని, వీరితో మొత్తం వ్యాధిగ్రస్తుల సంఖ్య 1070కి పెరిగిందని కూడా ఆయన చెప్పారు.

నేడు ఇక్కడ ప్రారంభమైన సుగ్రపు పండెములలో పాల్గొనడానికి దక్షిణాదిన గల అనేక ప్రాంతాల నుంచి చాలా మంది వచ్చారు. వీరివల్ల వ్యాధి ఇతరులకు సోకకుండా నిరోధించడానికి తగు చర్యలు గైకొనబడినవి.

మైసూరులో 63 మందికి ఈ వ్యాధి తగిలినట్టు రిపోర్టులు వచ్చినవి.

జపాన్‌లో

టోకియో జూన్ 8—జపాన్ ప్రభుత్వం ప్రజా సంక్షేమశాఖ నేడొక ప్రకటన చేస్తూ జపాన్‌లో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగా వున్నదని, పైగా వర్షాకాలం కూడా దగ్గర కొచ్చిందని వివరించింది.

ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 80,000 వరకు పెరిగింది.

జపాన్‌లోని విద్యాసంస్థలు దాదాపు 1,200 వరకు పూర్తిగానో, లేదా కొన్ని తరగతులో మూసివేయబడివున్నవి – జపాన్ మొత్తంలో రిపోర్టు లేకుండా వున్న కేసులు 3 లక్షల వరకు వుండగలవని అంచనా వేయబడింది.

బ్యాంగ్ కాక్‌లో అయిదుగురి మృతి

బ్యాంగుకాక్, జూన్ 8—ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి సోకి నేటివరకు అయిదుగురు బ్యాంగుకాక్‌లో మరణించారు. ఇంతవరకు 1,46,000 మందికి ఈ వ్యాధి తగిలింది.

బ్యాంగుకాక్ పట్టణంలో ఈ వ్యాధి తగ్గిపోయింది కాని శాఖ్ షెలతో ప్రబలంగానే వుంది.

కేరళ బడ్జెటు రహస్యాల వెల్లడి

ఇద్దరు ప్రభుత్వోద్యోగుల సస్పెన్షన్

తిరువేంద్రం, జూన్ 8—కేరళ ప్రభుత్వం బడ్జెటు రహస్యాల వెల్లడి కేసు సందర్భంగా గవర్నమెంట్ ప్రెస్‌లోని ఇద్దరు ఉద్యోగులను సస్పెండు చేసింది.

"గవర్నమెంటు ప్రెస్‌లో ఫోర్‌మెన్ శ్రీ ఎ. ఎస్. మహాదేవన్, అసిస్టెంట్ ఫోర్‌మెన్ పి. కె. రామన్ పిళ్లే బడ్జెటు రహస్యాల వెల్లడి విషయమై దర్యాప్తు జరిగేవరకు సస్పెండులో వుంచబడ్డారు." అని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

కేరళలో శ్రీ నెహ్రూ ఎన్నికల పర్యటన

1954 లో ప్రభుత్వానికి లక్ష రూపాయల ఖర్చు

తిరువేంద్రం, జూన్ 7—కేరళ అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెబుతూ, 1954 లో తిరువాన్కూర్—కొచ్చిన్‌లో శ్రీ నెహ్రూ ఎన్నికల పర్యటన సందర్భంలో ప్రభుత్వం 1,02,016 రూపాయలు ఖర్చు చేసిందన్నారు. శ్రీ నెహ్రూ పర్యటనలో బసకు, ఆహారానికి కాగల ఖర్చులను కాంగ్రెస్ పార్టీ భరించిందని, అందు కింద ఆ పార్టీ నుంచి ప్రభుత్వానికి రెండు వేల రూపాయలు వచ్చాయని కూడా అన్నారు.

భూవసతికి గరిష్ఠ ప్రమాణం

మద్రాసు ప్రభుత్వం బిల్లు

తిరుచ్చి, జూన్ 8—రెవిన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయుకర్ నేడిచ్చట మాట్లాడుతూ, భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించే బిల్లును త్వరలో అసెంబ్లీలో ప్రతిపాదించే యోచన మద్రాసు ప్రభుత్వానికి లేదని చెప్పారు. అవసరమైతే కౌలుదారీ చట్టాన్ని సవరించడానికి ప్రయత్నించగలమన్నారు.

ఖమ్మంమెట్టు, జూన్ 8—ఆంధ్రప్రదేశ్ ఉరుదూ మహాసభ ఈ నెల 15, 16 తేదీలలో మంత్రి శ్రీ వి. నరసింగరావుగారి ఆధ్యక్షతన జరుగుతుంది. ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీయుతులు ముక్దూం మొహియుద్దీన్, కమల్ ప్రసాద్ సర్వర్, సిద్దిక్ మున్నగువారు పాల్గొంటారు.

పరిశుభ్రమైన సొగసగు చర్మ సౌందర్యముగల యువతి ఇట్లు చెప్పుచున్నది. "హమామ్ నాకు తగిన సబ్బు" అది ఎంతో శుద్ధమైనది మరియు చాల పరిమళమైనది. టాటావారి హమామ్ టాయిలెట్ సబ్బుతో ప్రతిరోజూ నేనుస్నానముచేయుట నాకుప్రీతి.

టాటావారి
హమామ్
టాయిలెట్ సబ్బు



100% భారతీయమూలధనం- యాజమాన్యం-శ్రమ

TEL

సంగ్రహ ప్రకటనలు

నోటిఫికేషన్

ఆంధ్రా యూనివర్సిటీ

యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు కడవటి తేదీ పొడిగింపు.

యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు దరఖాస్తులు తీసికొనబడు కడవటి తేదీ 10-6-57 నుండి 15-6-57కు పొడిగించబడినది.

(సం) కె. రంగధామరావు, ప్రిన్సిపాల్,
యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు.

ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు నోటిఫికేషన్

ఇందుమూలముగ తెలియపరచునది యేమనగా వాల్తేరులోని యూనివర్సిటీ కాలేజీలు వేసవి సెలవుల తరువాత 24-6-57 సోమవారమునాడు బదులు 4-7-57 గురువారంనాడు తిరిగి తెరువబడును.

(సం) కె. రంగధామరావు, ప్రిన్సిపాల్.

కావలెను

అందమైన బొమ్మల ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు కుదవం కల ఏజంట్లు కావాలి. మంచి కమిషన్. వివరాలకు: అజంతా ఆర్ట్ క్యాలెండర్ మాన్యుఫాక్చరింగ్ కం., పో. బా. 255, మద్రాసు—1.

కృష్ణా జిల్లా బోర్డు యాజమాన్యము క్రింద నున్న ఉరుదూ ఎలిమెంటరీ స్కూళ్లలో పని చేయుటకు ఉరుదూలో ట్రెయినింగ్ పొందిన హయ్యర్ గ్రేడ్ వుపాధ్యాయుల వద్ద నుండి అర్జీలు కోరబడుచున్నవి. 38—1—45+ డి. ఏ. పై ప్రవేశార్హత ఇవ్వబడును.

(సం) వి. ఏ. ఆదినారాయణరెడ్డి,
ఫర్ స్పెషల్ ఆఫీసర్.
కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి.

1. ఒక బీ. ఏ., బి. ఇడి., పైన్నుగాని, బి. ఎస్‌సి., బి. ఇడి., పైన్నుగాని.
2. ఇద్దరు తెలుగు పండితులు.
3. ఇద్దరు సెకండరీ గ్రేడు వుపాధ్యాయులు.
4. ఒక వ్యాయామోపాధ్యాయుని.
5. ఒక కుట్టుపని, ఒక సంగీతపు వుపాధ్యాయులు.
6. ఒక మేన్యుయల్ ట్రెయినింగ్ వుపాధ్యాయుడు (ఉడ్ వర్క్).

గవర్నమెంటు స్కేళ్లు ఇవ్వబడును. దరఖాస్తు యొక్క నకలు ఒకదానిని తూర్పు కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారికి పంపుకొనవలెను. దరఖాస్తులు హెడ్మాష్టర్‌గారి ద్వారా పంపుకొనవలెను.

(సం) వల్లభనేని నాగయ్య చౌదరి, ప్రెసిడెంట్,
ఎన్. ఇ. ఆర్. ఎం. హైస్కూల్ కమిటీ,
గుడ్లవల్లేరు, కృష్ణాజిల్లా, 10-5-57.

వేలం నోటీసు

తూర్పు గోదావరి జిల్లాలో, కోటిపల్లి సీరవల్లిపాలెం, చింతలంక గ్రామములలోయున్న శ్రీ విజయనగరం మహారాజావారి వేలం లంకలు ఒక సంవత్సరమునకు 1367 వ ఫసలీకి, ఏకసాలు నాను ఆక్యుపెన్సీలు 1957 వ సం. జూలై నెల 8 వ తేదీన పగలు 11 గంటలకు కోటిపల్లి పి. డబ్ల్యు. డి. ఇంస్పెక్షను బంగళాలో వేలం వేయబడును.

వేలం షరతులున్నూ, వేలంకుయున్న ప్రతుల వివరములున్నూ, కోటిపల్లి లంకల రివెన్యూ ఇన్‌స్పెక్టరు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం) సి. లక్ష్మీనారాయణశాస్త్రి, ఎం.ఏ.
రిసీవరు, జాయింటు ఫ్యామిలీ ప్రాపర్టీస్ ఆఫ్ రాజా సాహెబు ఆఫ్ విజయనగరం,
ఫోర్టు: విజయనగరం, 28-5-57.

వేలం నోటీసు

నంద్యాలలో శ్రీ బ్రహ్మనందీశ్వర స్వామి దేవాలయమునకు విద్యుద్దీపముల కొరకు ఉపయోగింపబడుచుండిన ఆయిల్ ఇంజను, డైనమో,సంపింగ్ సెట్టు 19—6—57 తేదీన పై దేవాలయము ఆఫీసులో మ. 3 గంటలనుండి వేలం వేయబడును. కాబట్టి పలయువారు వాటిని తనిఖీ చేసుకొని పాట పెట్టుకోవచ్చును.

వి. రంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగ ప్రకటించునది యేమనగ విశాఖపట్నం వెజిటబుల్ ఆయిల్ ప్రాడక్ట్సు లిమిటెడ్, బొబ్బిలి యొక్క భూములు, కట్టడములు, మెషినరీలను రు. 5,92,084-12-0 లకు 1-6-55 నుండి రు. 2,56,453లు మీద 7½% వడ్డీతోను, 1-6-55 నుండి రు. 2,83,050లు మీద 5% వడ్డీతోను ఇతర ఛార్జీలను పూర్తి పరిష్కారపు తేదీవరకు రాబట్టుకొనుటకు 1864 సం.పు ఆక్టు II క్రిందదిగువ సంతకముదారుచే బొబ్బిలి తాలూకా సీతానగరం గ్రామం (ఆగ్నేయ రైల్వే) లో 26-7-1957 న బహిరంగ వేలమున అమ్మబడును. మెషినరీ, ప్లాంటు, స్థలపు ప్లానులను గురించిన వివరములు లిఖితపూర్వముగ కోరిగాని, బొబ్బిలి ఎస్టేటు మానేజరు ఆఫీసులో స్వయముగ కలుసుకొనిగాని దిగువ సంతకముదారువద్ద నుండి ఆఫీసురోజులలో ఎప్పుడైనను పొందవచ్చును.

యస్. రామకృష్ణారెడ్డి, బి. ఏ.,
ఎస్టేటు మానేజరు, బొబ్బిలి.
ఎస్టేటు మానేజరు ఆఫీసు, బొబ్బిలి,

ప్రకటన

సర్. సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు.
ప్రారంభము: 17-6-1957.

దిగువ కోర్సులలో విద్య బోధించబడును.

1. ప్రి యూనివర్సిటీ కోర్సు (Pre university course) ఇంటర్మీడియటుకు బదులుగా యూనివర్సిటీ నిబంధనల ననుసరించి ప్రారంభించబడినది.

2. డిగ్రీ కోర్సులు:

I బి. యస్‌సి.
1. ఫిజిక్సు (మెయిన్) లెక్కలు, కెమిస్ట్రి సబ్‌సిడియరీలుగా.
2. కెమిస్ట్రి (మెయిన్) లెక్కలు, ఫిజిక్సు సబ్‌సిడియరీలుగా.
3. కెమిస్ట్రి (మెయిన్) బాటనీ, జు ఆలజీ సబ్‌సిడియరీలుగా.
4. బాటనీ (మెయిన్) జు ఆలజీ, కెమిస్ట్రి సబ్‌సిడియరీలుగా.

II బి. కామ్.
స్పెషల్ సబ్జక్టు: అడ్వాన్సుడ్ ఆడిటింగ్ అండ్ అక్కౌంటింగు.

III బి. ఏ.
పార్టు ii తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ.
పార్టు iii గ్రూపు 1. లెక్కలు.
గ్రూపు 4. హిస్టరీ, ఎకనమిక్స్ (హిస్టరీ మెయిన్‌తో).
గ్రూపు 5. హిస్టరీ, ఎకనమిక్స్ (ఎకనమిక్స్ మెయిన్‌తో)

25 నయాపైసల పోస్టలు స్టాంపులు పంపిన Prospectus, దరఖాస్తు ఫారములు పంపబడును.

ప్రి యూనివర్సిటీ కోర్సుకు, జూనియర్ డిగ్రీ క్లాసులకు ప్రవేశములు 17-6-57 సోమవారము నుండి ప్రారంభము.

డి. ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్,
ఏలూరు, 5-6-57.

కేప్‌టౌన్ అధ్యాపకుల అసమ్మతి ప్రదర్శనం

దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయాలలో జాతివిచక్షణపట్ల నిరసనగా

కేప్‌టౌన్, జూన్ 7—

స్ట్రయిడామ్ ప్రభుత్వం తలపెట్టిన విశ్వవిద్యాలయాలలో జాతి విచక్షణ చట్టంపట్ల ఆక్షేపణగా నేడు కేప్‌టౌన్ విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, విద్యార్థులు సుమారు 2,500 మంది కేప్‌టౌన్ నగరవీధులగుండా ప్రదర్శన జరిపారు.

కేప్‌టౌన్ విశ్వవిద్యాలయం —ఛాన్సలర్, దక్షిణాఫ్రికా మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ ఆల్బర్ట్ వాన్ డెర్సాంట్ సెంట్లివర్స్ ఈ ఊరేగింపు ప్రదర్శనకు నాయకత్వం వహించాడు. ఇంతవరకు విద్యావేత్తలు, విద్యార్థులు యింత పెద్ద ప్రదర్శన జరిపి వుండలేదను కొంటున్నారు.

ఇప్పుడున్న విశ్వవిద్యాలయాలలో శ్వేతేతర జాతులవారిని చేరనివ్వక, వారికోసం ప్రత్యేకంగా నాలుగు కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చెయ్యాలని దక్షిణాఫ్రికా పార్లమెంటు ముందున్న ప్రభుత్వపు బిల్లు సూచిస్తుంది.

అధ్యాపకులు, విద్యార్థులు జరిపిన ఈ ప్రదర్శనను చూడడానికి నగర వీధులకు యిరువైపుల వేలాది ప్రజలు బారులుతీరి నిలబడి హర్షధ్వానాలు చేశారు.

విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్, కేప్‌టౌన్ విశ్వవిద్యాలయం తాత్కాలిక ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ ఆర్. డబ్ల్యు. జేమ్స్, విశ్వవిద్యాలయం కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ డబ్ల్యు. డి. బాక్స్‌టర్, విట్‌వాటర్స్‌రాండ్, నేటాల్ అండ్ రోడ్స్ (గ్రాహామ్స్ టౌన్) విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్నవారి నుద్దేశించి ప్రొఫెసర్ జేమ్స్ ఇలా అన్నాడు:

"విద్యాబోధనకు, పరిశోధనకు స్వేచ్ఛ అవసరమైన పరిస్థితులలో నగర వీధులలో ప్రదర్శనలు జరపడం మనకు పరిపాటికాదు. అయితే, శ్వేతేతర జాతులవారికి ప్రవేశం లేకుండా చెయ్యడానికి తలపెట్టబడిన ఈ చట్టం పట్ల మనకు గల ఆక్షేపణను తోటి ప్రజలకు తెలియజేయడం ఏది విహితమైనందు వల్లనే దీనికి సిద్ధపడ్డాము."

జరిగనున్న ఒక బహిరంగ సమావేశానికి హాజరు కావలసినదిగా నేటాల్ ఆంటీ రిపబ్లిక్ లీగ్ రాజకీయ నాయకులను, మతాధికారులను, వ్యాపారులను ఆహ్వానించింది.

నేషనలిస్టు పార్టీ కొన్ని చట్టాలను రద్దుచేసి, మొత్తంమీద ప్రజల సమ్మతి లేని వైఖరి నవలంబించినపక్షంలో నేటాల్‌ను పాలించడానికి నేషనలిస్టులకు గల అధికారాన్ని ఈ సమావేశం ధిక్కరిస్తుంది.

తన ప్రవర్తనవల్లనే ప్రజల సహకార, విశ్వాసాలను కోల్పోయిందని, తన వైఖరిని నేషనలిస్టు ప్రభుత్వం మార్చుకోని పక్షంలో దాని పాలనకు లోబడడానికి తాము నిరాకరిస్తామని స్ట్రయిడామ్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది.

నేటాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించే బెదరింపు ఈ హెచ్చరికలో నిగూఢమై వున్నప్పటికీ ప్రదర్శన విషయంలో ప్రజాభిప్రాయం తగినంత హెచ్చుగా కానరావాలని ఆంటీ రిపబ్లిక్ లీగ్ నాయకులు పట్టుదలగా వున్నారు.

ఈ లీగ్‌కు నేటాల్‌లో 30,000 మంది, ఇతర రాష్ట్రాలలో 45,000 మంది సభ్యులున్నారు. లీగ్ తన విజ్ఞాపనను యునైటెడ్ పార్టీకి, చర్చిల నాయకులకు, కార్పొరేషన్ సంఘాలకు, యితరులకు అందజేసింది.

యునైటెడ్ పార్టీ నాయకుడు యిది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని ఈ విజ్ఞాపనను త్రోసివేశాడు. ఇది తీవ్రమైన అంతర్యుద్ధానికి దారితీయవచ్చునని ఈయన అన్నాడు.

ఆదివాసుల చట్టం సవరణ బిల్లు, విశ్వవిద్యాలయాలలో జాతివిచక్షణ చట్టం, యూనియన్ జాక్‌ను నిషేధించే చట్టాలు రద్దుచెయ్యబడాలనే లీగ్ అన్నది.

స్ట్రయిడామ్ ప్రభుత్వానికి "అల్టిమేటమ్"

నేటాల్ ఆంటీ-రిపబ్లిక్ లీగ్ యోచన

డర్బన్, జూన్ 7—దక్షిణాఫ్రికా నేషనలిస్టు ప్రభుత్వానికి ఒక 'అంత్య సందేశాన్ని' అందజేసే విషయం జూన్ మాసాంతంలోగా డర్బన్‌లో

నేటాల్‌లోని భారతీయ క్రైస్తవులకు ప్రత్యేక చర్చి

కేప్‌టౌన్, జూన్ —నేటాల్‌లోని భారతీయ క్రైస్తవులకు ప్రత్యేకంగా ఒక చర్చిని ఏర్పాటు చెయ్యడానికి నేటాల్‌లోని డచ్ చర్చి అధికారులు నిర్ణయించుకొనడాన్ని 'చాలా ముఖ్యమైన' సంఘటనగా పత్రికలు ప్రశంసించాయి.

హైదరాబాద్, సికిందరాబాద్ కార్పొరేషన్ లలో పనిచేస్తున్న 5,000 మంది ఉద్యోగులకు 1957 ఏప్రిల్ మొదటి తేదీనుంచి కరువు భత్యం క్రింద నెలకు ఆరు రూపాయలు ఎక్కువ యివ్వడానికి ఉత్తరువు చెయ్యబడింది.



Manufacturers: SAPAT & CO. Bombay 2

ఆంధ్రకు ఏజంట్లు: ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్,
పి. బి. బాక్స్ నం. 350, విజయవాడ-2.

ఆధునిక జపాన్‌నుంచి అత్యుత్తమమైనది!

"SUPER FUJICA SIX"



రు. 380/-
ఎవరెడి తోలు కేసు యెల్లో ఫిల్టర్, తోలు సంచిలో లెన్స్‌హుడ్‌తో సహా.

ఫుజినార్ ఎఫ్. 3.5/75 ఎం ఎం లెన్స్ & కప్లుడు-రేంజ్-ఫ్యూ-ఫైండర్

అవసరమైన పరికరాలతో ఇటువంటి అత్యద్భుతమైన కెమెరా ఇంతటి సరసమైన ధరకు యిదివరకెన్నడు అమ్మబడలేదు. పరిచయంచేయడానికి ఉద్దేశింపబడిన ఈ ప్రత్యేక ధర పరిమితంగా కొంతకాలంవరకు మాత్రమే వుంటుంది. ఆలస్యం చేయవద్దు... మీ ఫుజి డీలరును నేడే చూడండి!

★ దృఢమైనది. అయినా అందంగా వుంటుంది.
★ గట్టిది. అయినా శ్రేష్ఠమైనది.
★ స్ట్రీంలైన్డ్ & స్లీక్.



Use [Fuji Film] and Walz filter for Sparkling Pictures!

Distributors CHOWGULE & CO., (HIND) PRIVATE LTD.
Bombay P. O. 1478. — New Delhi P. O. 486.
Calcutta P. O. 8943. — Madras P. O. 1743.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES.
MADRAS-4 BANGALORE-3

విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.

ఆయుర్వేద పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధి గాంచిన
నవరత్న
కల్ప
కనిపెట్టినవారు

ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల పర్యటించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.

విశాఖపట్టణం:
ప్రతి నెల 10 వ తేదీ ఉ. 2 గం. నుండి సా. 7-30 గం.ల వరకు గ్రీన్‌లాండ్స్ హోటల్, ఫోన్: 682.

రాజమండ్రి:
ప్రతి నెల 11 వ తేదీ ఉ. 7-30 నుండి సా. 5 గంటల వరకు శాంతినివాస్, ఫోన్: 22-ఎ.

బెజవాడ:
ప్రతి నెల 12 వ తేదీ వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్: 286.

గుంటూరు:
ప్రతి నెల 13 వ తేదీ ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181.

నెల్లూరు:
ప్రతి నెల 14 వ తేదీ ఉ. 7-30 నుండి మ. 12-30 గం. వరకు అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100

మద్రాసు:
ప్రతినెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైద్రాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్డు, ఫోన్: 5591

యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
సేవించండి:
ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
క్లిష్టమయమైన మనస్తత పురాణ వ్యాధులకు అమోఘ చికిత్స
తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India).
N.S.A.

ఉస్మానియా యూనివర్శిటీలో మూడేళ్ల డిగ్రీ కోర్సులు

ఈ ఏడాదినుంచి ప్రారంభానికి జరిగిన ఏర్పాట్లు గురించి వైస్-ఛాన్సలర్ వివరణ

ఇంజనీరింగ్ మున్నగు కాలేజీలలో హెచ్చుసీట్లు

హైదరాబాద్, జూన్ 8—

ఉస్మానియా యూనివర్శిటీ వారు తమ అధీనంలోగల కాలేజీలలో ఈ సంవత్సరంనుంచి మూడేళ్ల డిగ్రీ కోర్సులను ప్రారంభిస్తున్నారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వారు, కేంద్ర విద్యా సలహా సంఘంవారు చేసిన సిఫారసుల ననుసరించి యూనివర్శిటీ విద్యలో సంస్కరణలు ప్రథమంగా ప్రవేశపెట్టబడిన విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా యూనివర్శిటీ ఒకటి.

ఉస్మానియా యూనివర్శిటీవారు ప్రీ-యూనివర్శిటీ తరగతులను క్రిందటి సంవత్సరమే ప్రారంభించారు.

ఈ సందర్భంలో జరుపబడిన ఏర్పాట్లు గురించి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. దొరస్వామిగారు వివరిస్తూ ఈ సంవత్సరం బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. డిగ్రీలలో మూడేళ్ల డిగ్రీ కోర్సులు ప్రారంభింపబడగలవని, యూనివర్శిటీ ఆర్ట్సు, సైన్సు కాలేజీలు, నిజాం కాలేజీ, మహిళా కళాశాల, వరంగల్లు కాలేజీ వంటి డిగ్రీ కాలేజీలలో తాత్కాలికంగా మూడేళ్ల డిగ్రీ కోర్సులతోపాటు రెండేళ్ల డిగ్రీ కోర్సులు కూడా నిర్వహింపబడగలవని తెలిపారు.

ఈ సంవత్సరంనుంచి ఇంటర్మీడియెట్ తరగతులలోకి విద్యార్థులు చేర్చుకోబడరని ఆయన అన్నారు.

ప్రొఫెసర్ దొరస్వామిగారు ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ఇంకా దిగువ వివరాలను తెలియజేశారు:—

ప్రీ-యూనివర్శిటీ తరగతులలో 6530 సీట్లు వుంటాయి. ఈ సంవత్సరం ఏప్రిల్లో జరిగిన స్కూల్ ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దాదాపు 9,000 మంది వరకు వున్నారు. ప్రీ-యూనివర్శిటీ కోర్సులో ఇవ్వదలచిన సీట్లు యూనివర్శిటీ కోర్సులలో ప్రవేశించగోరే విద్యార్థులకు చాలగలవని భావింపబడుతున్నది.

ఈ క్రొత్త పథకం ప్రకారం మెడిసిన్, ఇంజనీరింగ్‌వంటి కోర్సులు అభ్యసించగోరేవారు ప్రీ-ప్రొఫెషనల్ కోర్సును ఒక సంవత్సరం పాటు చదవవలసి వున్నది. ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు ఈ దిగువ అయిదు కాలేజీలలో వుండగలదు—నిజాం కాలేజీ, మహిళా కళాశాల, సైఫాబాద్ కాలేజీ, సైన్సు కాలేజీ, వరంగల్లు కాలేజీ.

ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు చదివి, ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ప్రొఫెషనల్ కాలేజీలలో సీట్లు లభ్యమయ్యేటట్టు చూడడానికి ఆ కోర్సులో ప్రవేశించగోరే విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయడానికి యూనివర్శిటీ నిశ్చయించిందని కూడా ఆయన ప్రకటించారు.

వచ్చే సంవత్సరంనుంచి ఇంజనీరింగ్ కాలేజీలో 230 మంది, కెమికల్ టెక్నాలజీ కోర్సులో 24, ఉస్మానియా మెడికల్ కాలేజీలో 100, గాంధి మెడికల్ కాలేజీలో 50, వ్యవసాయ కళాశాలలో 64, వెటర్నరీ సైన్సు కాలేజీలో 90 మంది విద్యార్థులు చేర్చుకోబడుతారు.

ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో ఉత్తీర్ణులై, ప్రొఫెషనల్ కాలేజీలలో సీట్లు సంపాదించలేకపోయిన విద్యార్థులు సైన్సులో మూడేళ్ల డిగ్రీ కోర్సు రెండవ సంవత్సరంలో చేర్చుకొనబడతారు.

వ్యాయశాస్త్రం అభ్యసించడానికి అదనపు సౌకర్యాలను కల్పించవలసిన అవసరంలేదని యూనివర్శిటీవారు భావించారు. ప్రస్తుతం లాకాలేజీలో మొదటి సంవత్సరం కోర్సులో 950 మంది విద్యార్థులు చేర్చుకోబడుతున్నారు.

ఈ ఏర్పాట్లు ఫలితంగా హైదరాబాద్‌ను బదిలీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల బిడ్డలకు తగినంతగా విద్యా సౌకర్యాలు వుండగలవని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దొరస్వామిగారు పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల సంఖ్య హెచ్చింపు

ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన ప్రొఫెషనల్ కాలేజీలలో హెచ్చుగా అదనపు సౌకర్యాలు కల్పింపబడగలవని వైస్-ఛాన్సలర్ నేడిక్కడ వెల్లడించారు.

ఇంజనీరింగ్ కోర్సులో మొత్తం 230మంది విద్యార్థులు—అదనంగా 130 మంది విద్యార్థులు చేర్చుకోబడుతారని ఆయన అన్నారు.

వ్యవసాయ కళాశాలలో అదనంగా 16 సీట్లు ఇవ్వబడగలవని, అంటే, మొత్తం 64 సీట్లు వుండగలవని, పశువైద్య కళాశాలలో అదనంగా 30 మంది విద్యార్థులు—అంటే మొత్తం 90 మంది విద్యార్థులు చేర్చుకోబడగలరని ఆయన తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో ట్రెయినింగ్ కోర్సు చదవకుండా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పట్టభద్రుల సంఖ్య హెచ్చుగా వున్న దృష్ట్యా, ట్రెయినింగ్ కాలేజీలో అదనంగా 20 మంది ఉపాధ్యాయ అభ్యర్థులను చేర్చుకోడానికి యూనివర్శిటీ నిశ్చయించిందని, అంటే మొత్తం 150 మంది అభ్యర్థులు ట్రెయినింగ్ కాలేజీలో చేర్చుకొనబడగలరని ఆయన అన్నారు.

ప్రస్తుతంవున్న భవనాలు, ఆర్థికస్తోమత పరిమితంగా వున్నందున ఇంతకంటె అదనంగా విద్యా సౌకర్యాలను కల్పించడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

ఇక్కడవున్న ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల సంఖ్యను రెట్టింపుచేసే స్కీమును ఇండియా ప్రభుత్వం మంజూరు చేసినట్టు తెలుస్తున్నది. ఈ కాలేజీలో ప్రస్తుతం 100 మంది విద్యార్థులు చేర్చుకోబడుతున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకాలంలో అవసరం కాగల సాంకేతిక సిబ్బంది దృష్ట్యా ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల సంఖ్యను హెచ్చించడానికి ఉస్మానియా యూనివర్శిటీవారు ఇండియా ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలను సమర్పించారు. ఈ ప్రతిపాదనల ప్రకారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం కోర్సులో అదనంగా 130 మంది విద్యార్థులకు సీట్లు ఇవ్వబడుతాయి.

ఇండియా ప్రభుత్వంవారు 36 లక్షల రూపాయల మేరకు పెట్టుబడి గ్రాంటును మంజూరు చేయవలసివున్న ఈ స్కీము ఆమోదింపబడినట్టు తెలుస్తున్నది. ఇండియా ప్రభుత్వంవారు కొంతకాలంవరకు వార్షిక వ్యయాన్ని కూడా కొంత వరకు భరిస్తారు.

ఈ సంవత్సరంనుంచి ఇంజనీరింగ్ కోర్సులో 230 మంది విద్యార్థులకు సీట్లు ఇవ్వడానికి ఉస్మానియా యూనివర్శిటీవారు నిశ్చయించారు.

రేడియో

(జూన్ 11. మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం. 6-35 ప్రసార విశేషాలు; 6-40 (మ్యూ. రి); 7-0 (తె. వా); 7-15 షేక్ ఖాసిమ్ సాహెబ్: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా) మధ్యాహ్నం: 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1-40 హిం. తె. వా); 2-0 విలయ విద్యాలయుడు (రి); 2-15 నిలయ విద్వాంసుడు (సా); సాయంత్రం: 5-30 షేక్ ఖాసిమ్ సాహెబ్: నాదస్వరం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేష లేమిటి? ఆధునికగేయం. వ్యవసాయగోష్ఠి, వయొలిన్ వాద్యము: ఏకోపాధ్యాయ విద్యాకేంద్రాలు—(ప్ర): ఎస్. జె. ప్రకాశం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — పురాణకాలక్షేపం: జె. సూర్యనారాయణమూర్తి; 7-30 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం (గా), అన్నవరపు రామస్వామి (వ), దండమూడి రామమోహనరావు (మృ); 9-0 (ఆం. వా); 9-15 సాహిత్య నందిని — కథానిక: ర్యాలి సూర్యనారాయణ; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 ఆర్. పార్వతి (గా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 పల్ళియూర్ గురుమూర్తి, పల్ళియూర్ కృష్ణన్; మధ్యాహ్నం: 12-30 పాలఘాట్ కె. ఆర్. ఎస్. మణి అయ్యర్: 1-0 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1 40 (హిం. వా); 1-50 (రి); 2-10 సరోజా సౌందరరాజన్, జి. డి. ప్రేమ (వీ); 2-40 నిలయ విద్వాంసుడు (సా); 2-50 వి. పెరుందేవి; సాయంత్రం: 5-0 పాశ్చాత్యసంగీతం; 5-30 ఆర్. ఎల్. కృష్ణమాచారియార్ (వ); 6-15 పల్ళియూర్ గురుమూర్తి, పల్ళియూర్ కృష్ణన్: 6-45 రాజం వైద్యనాథన్; 7-30 (రి); 7-45 ఎస్. కె. త్యాగరాజభాగవతర్ (గా), వి. సేతురామయ్య (వ), పాలఘాట్ కె. కుంజుమణి (మృ); 9-0 (న్యూ. రి); 9-15 హిందీ పాఠం; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము (విజయవాడనుండి రిలే); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (న్యూ. రి); 1-30 (ఆం.వా); 1-40(రి); 1-50 (తె. వా); 2-0 (న్యూ. రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా), 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0, మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 షేక్ ఖాసిమ్ సాహెబ్: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 సత్యనారాయణ్ సింగ్: సితార్; 8-45 ఖ్వాజా మహమూద్‌బేగ్: ఘజల్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా సమాజం — వీరవనితలు: పద్మిని — ప్రసంగం: ఇల్లిందల సరస్వతీదేవి; శ్రీకృష్ణ కందార్థాలు: సంగీతరూపకం; ఇష్టాగోష్ఠి; 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 అంజాదాన్ ఆప్టే: భజన్; 5-45 హిందూస్తానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 వాద్య గోష్ఠి; 6-30 గ్రామసీమ — ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్యపు పంటలు: చెరకు—ప్రసంగం: గీతావళి: కె. వరలక్ష్మి; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విపణివీధి: సమీక్ష; గీతావళి: కె. వరలక్ష్మి: 7-30 కవివాణి: సూర్‌సాగర్ సే-కావ్యపఠనం (హిం) భీష్మదేవ్‌శాస్త్రి; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం. ఉ); 7-50 ఖ్వాజా మహమూద్‌బేగ్: ఘజల్; 8-0 ఘులామ్ సిద్ధిక్ ఖాన్: రాగ్‌శ్యామ్ కల్యాణ్—విలంబిత్ (ఏక్‌తాళ్). ద్రుత్ (తీన్‌తాళ్); 8-30 పి. చెల్లప్ప; 9-0 (ఆం. ఉ. వా); 9-30 పహార్ హోనే తక్: నాటిక (ఉ)—రచన: నజీర్ మహమ్మద్‌ఖాన్; 10-0 ఘులామ్ సిద్ధిక్‌ఖాన్: రాగ్ బసంతికేదార్: విలంబిత్ (ఏక్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

1957 జూన్ 10, సోమవారం
హేమలంబనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి
త్రయోదశి సా॥ 4-6 గంటలవరకు
విశాఖ సా॥ 6-36 గంటలవరకు
వర్జ్యం: రా॥ 10-32 నుంచి 12-9 గం॥కు

FZY-37 TEL
Zam-Buk
జామ్-బక్
కండరముల బాధలను
మరియు నొప్పులను
త్వరలో నివారించును
మూలికా సంబంధ ఆయింట్‌మెంట్ అయినట్టి జామ్-బక్‌ను మీ కండరలలోనికి ఇముడునట్లు రుద్దుడు. ఇందలి అమోఘ ఔషధ తైలములు, అన్ని బాధలను, నొప్పులను మరియు చర్మ బిరుసును విచ్ఛిన్నముచేయుట వల్ల మీరు చాలా విముక్తిని పొందెదరు. అద్భుతమైన తైలములతో గూడినట్టి జామ్-బక్ శీఘ్రముగా చొచ్చుకొనిపోవు శక్తియుగలిగి యున్నది. ఇది మీ కండరములను కోమలంగాను బలిష్ఠమైనవిగాను వుంచును.



చర్మమునకు జామ్-బక్ ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ ఆయింట్‌మెంట్
అంతు గ్యారంటీ చేయబడినది అన్ని మందుల షాపులందునూ దొరకును.
సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

నేడే హమాం
మీరు స్నానం చేయునపుడు మీ మార్గో సబ్బును మరవకండి
ఆరోగ్యవంతమూ, అమోఘ పరిమళభరితమూ అయిన మార్గో సబ్బుయొక్క సమృద్ధమయిన నురుగు చర్మరంధ్రాల్లోకి చొచ్చుకుపోయి, తద్వారా ఆరోగ్యసూచకమైన నవయౌవన దేహకాంతిని కల్పక జనగును. మార్గోసబ్బు మీ కుటుంబమునకు ఆదర్శప్రాయమైనది. అది ఎంతటి సున్నిత చర్మమునకైనా అత్యంత నిరపాయకరమైనది.
తయారీ:
ది కలకత్తా కెమికల్ కో. లి.,
కలకత్తా-29
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.



CONCESSION SALE
సగంధరకంటె తక్కువ
ఒకవారం మాత్రమే.
ప్రతిదీ 5సం. గ్యారంటీ
జర్మన్ అలారం 40/-12/-
సుపీరియర్ 34/-14/-
పాకెట్ వాచి 28/-11/-
సుపీరియర్ రేడియం 26/-13/-
NO.57 SIZE 10½
5 జూ. రోల్డుగోల్డు 42/-20/-
15 జూ. రోల్డుగోల్డు 62/-30/-
15జూ. రో.గో. 10 మైక్రోన్స్ 72/-35/-
NO.58 SIZE 7¾
5 జూ. రోల్డు గోల్డు 92/-30/-
15 జూ. రోల్డుగోల్డు 72/-35/-
15జూ. రో.గో. 10 మైక్రోన్స్ 95/-40/-
NO.59 SIZE 10½
15 జూ. వాటర్ ప్రూఫ్ 80/-35/-
21 జూ. వాటర్ ప్రూఫ్ 96/-45/-
51 మోడల్ ఫౌంటెన్‌పెన్ 16/-7/-
రాజా పెన్ జర్మని 14/-6/-
పైలట్ మోడల్ 30/-12/-DOZEN
షెర్ షార్ప్ మోడల్ 15/-6/-DOZEN
FREE INDIA WATCH CO.
PO.BAG NO.6724.CAL.7

అధిక నాణ్యతగల రేకులకు, వాటికి సంబంధించిన ఇతర వస్తువులకు—
చార్మినార్
ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్స్
''చార్మినార్'' ఆస్బెస్టాస్ సిమెంట్ వస్తువులు ఆధునిక ప్రమాణమునకు సరిపడు మన్నిక కలవి, సులభముగా మోసి, అతికించవచ్చును. అవి పాడుపుగాడ.
ఈ రోజే మీ వ్యాపారిని చూడండి. లేదా మాకు వ్రాయండి.
రేకులు - పల్లీస్ పెంకులు
తూములు - వెంటిలేటర్లు
నీటి గొట్టములు - ఎక్సెసరీలు
హైదరాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, సనత్ నగర్, హైదరాబాద్-18.



కాఫీ, ఎలెక్ట్రిక్ ఇతర వస్తువులకు ఏజంట్లు
సౌత్ ఇండియన్ ఏజన్సీస్.
6-ఓ, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్
ఫోన్: 6827 టెలిగ్రాం: "SOUTHIND
జిల్లాలు: డీలర్లు: తాలూకాలు:
నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కృష్ణా, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మంమెట్టు: కడప.
ఒంగోలు, గుడివాడ, తుని, రామచంద్రపురం, విజయనగరం సిటీ ఏలూరు, ఆదోని, కాకినాడ, రాజమండ్రి.
HAS.57.3 TEL.

ఆయుర్వేదం బోర్డు

డాక్టర్ లక్ష్మీపతిగారు అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 8—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన విషయాలపై సలహాలివ్వడానికి డాక్టర్ ఏ. లక్ష్మీపతిగారు అధ్యక్షుడుగా 17 మంది సభ్యులు గల ఒక బోర్డును ఏర్పాటు చేశారు.

ఆంధ్ర ఎల్. ఐ. ఎం. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వై. సూర్యనారాయణరావుగారు బోర్డు ఉపాధ్యక్షుడుగా వుంటారు. బోర్డులోని ఇతర సభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు ఉరిటి సూర్యనారాయణ మోహన్, ఎం. వెంకటశాస్త్రి, ముమ్మిడి సుబ్బరామయ్య, డి. రంగాచార్యులు, నోరి వెంకటేశ్వర శాస్త్రి, వి. రామారావు, ఎం. కృష్ణారావు, కె. విష్ణువర్ధనరావు, ఎం. ఆంజనేయులు, టి. హరిహరస్వామి, వేగిరాజు వెంకటరాజు, హకీమ్ అబ్దుల్ అజీజ్ సాహెబ్, హకీమ్ యూసఫ్ హుస్సేన్ ఖాన్ (యూనాని), మజ్జి రమణయ్య పాత్రుడు, పి. సి. అయ్యవారప్ప గారు.

ఈ బోర్డు ఆంధ్ర ఆయుర్వేదం, హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టం 1956) క్రింద ఏర్పాటు చేయబడింది.

వైద్య శాస్త్రంలో పరిశోధనలు

ప్రోత్సాహపరచడానికి ఆంధ్ర ప్రభుత్వం పథకం

హైదరాబాదు, జూన్ 8— వైద్యశాస్త్రంలో పరిశోధనలు జరపడానికి అర్హులైన, ఉత్సాహవంతులైన అభ్యర్థులకు ఫెలోషిప్పులు మంజూరు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు తలపెట్టిన స్కీమును గురించి వైద్యశాఖ డైరెక్టర్ పరిశీలిస్తున్నారు.

ఈ స్కీమును అమలుపరచడానికి సంవత్సరానికి 10 వేల రూపాయల సొమ్ము ఏటా ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈ స్కీము ప్రకారం ఏటా నాలుగు ఫెలోషిప్పులు బహూకరింపబడుతాయి. నెలకు 250 రూపాయల చొప్పున పదిమాసాలవరకు ఫెలోషిప్పు మంజూరు చేయబడగలదు.

ఇందుకోసం తగు ప్రతిపాదనలను తయారుచేయాలని వైద్యశాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం కోరింది.

హైదరాబాద్‌లో హిందీ ప్రచారక విద్యాలయం

దరఖాస్తులకు గడువు

హైదరాబాద్, జూన్ 6—హైదరాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ నేమూరి ఆంజనేయ శర్మగారిలా వ్రాస్తున్నారు:—

"దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాస్ వారు డిసెంబరు 1956 నుంచి హైదరాబాద్‌లో హిందీ ప్రచారక శిక్షణ విద్యాలయం నడుపుతున్నారు. 1957 జూన్ 15 వ తేదీనుంచి మరల విద్యార్థులను తీసుకొనుటకు నిర్ణయించబడినది. తెలంగాణానుంచి వచ్చిన విద్యార్థులకు రు. 15 విద్యార్థి వేతనాలు ఇస్తారు. శిక్షణ కాలం ఒక సంవత్సరం, దక్షిణభారత హిందీ ప్రచారసభవారి రాష్ట్ర భాషా విశారద పరీక్ష యందు గాని, దానికి సమానమైన మరి యే ఇతర పరీక్షయందుగాని ఉత్తీర్ణులైన విద్యార్థులనే చేర్చుకుంటారు.

"దరఖాస్తు ఫారాలు, హిందీ ప్రచారక విద్యాలయం, చంచల గూడ, హైదరాబాద్, ప్రధానోపాధ్యాయులకు వ్రాసి తెప్పించుకొనవచ్చును."

శ్రీ రంగాగారు

సోఫియా ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 8—ఆల్ ఇండియా కో ఆపరేటివ్ యూనియన్ వైస్-ప్రెసిడెంట్, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ యన్. జి. రంగాగారు నేడిరాత్రి ఇక్కడినుంచి బయలుదేరి సోఫియా వెళ్తున్నారు. జూన్ 11 వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరుగనున్న ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ కాంగ్రెసులో పాల్గొని 20 వ తేదీకి ఆయన తిరిగివస్తారు.

ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య సర్వసభ్య సమావేశం శ్రీ వేదుల జగన్నాధరావుగారి అధ్యక్షతను జూన్ 16 వ తేదీ (ఆదివారం) సాయంకాలం 4 గంటలకు రాజా ఆసుపత్రి (రాజమండ్రి) లో జరుగుతుంది. ... కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో 40 ఇళ్లు నష్టం

ఉడి గ్రామంలో

ఉడి, మే 6—చిన్న పురియందు జరిగిన కొత్త పేటలో అగ్నిప్రమాదం సంభవించగా 40 ఇళ్లు కాలిపోయినవి. 20 వేల రూపాయలు ఆస్తి నష్టమని అంచనా వేయబడింది. ఫైరుసర్వీసు నుంచి అగ్నిమాపక దళాలు వచ్చి మంటలనార్పి వేసినవి. అగ్నిబాధితులు నిరాశ్రయులై అల్లాడిపోతున్నారు.

ఏలూరై జిల్లాలోని 200 "గ్రామదా" గ్రామాల రైతులకు 20 లక్షల రూపాయలు ... పటై నిర్ణయించబడి ... ఏలూరై వార్త.

ఐస్ టీ నాకు ఇష్టం
నేను ఇంతవరకు రుచి చూసిన శీతల పానీయాలకంటే, నిస్సందేహంగా, చాలా రుచికరంగా వుండడమే దీనికి కారణం. అంతేకాక, ఐస్ టీ ని నేను ఇంటివద్దనే ఇలా తేలికగా చేసుకోగలనుకూడా.
(1) కెటిల్‌లో మంచినీళ్లు పోసి, కాగపెట్టాలి.
(2) ఆవిరి వచ్చేవరకు ఆగి, అప్పుడు కెటిల్ దించి, టీ పాట్‌లో ఆ వేడి నీళ్లు పోయాలి.
(3) అప్పుడు (12 దొన్నులు వస్తే) టీ పాట్‌లో మంచి స్టాండర్డు కొన్న తేయాకు మూడు చెంచాలు వేసి, మూతపెట్టి అయిదు నిమిషాలు ఆగాలి.
(4) తర్వాత ఐస్‌ను నలగగొట్టి, పెద్ద గ్లాసులో వేసి, దానిలోనికి టీ పాట్‌లో వున్న డికాక్షన్‌ను వడపోసి, కొంచెం పంచదార, రుచికి కొద్దిగా నిమ్మ పండు రసం వేయాలి. పాలు మాత్రం పోయరాదు.
(5) ఇలా కలిపి తయారు చేసిన ఐస్ టీని కొద్ది సేపు చల్లబడనిచ్చి, తర్వాత బాగా కలిపి, హుషారుగా త్రాగండి.
ఇంకా ఎక్కువగా ఐస్ టీ చేయాలనుకుంటే, ప్రతి ఆరు దొన్నుల కప్పుల టీకి ఒక చెంచాడు తేయాకు వేసి, మొత్తం మీద ఒక అర చెంచా ఎక్కువ పోయడం వేయాలి.
TEA BOARD INDIA
నేను టీనే—ఐస్‌తో చక్కని పానీయాన్ని
PST 177

రక్త దోషాంతక్
చాలా కాలమునుంచి
రక్త పరిశుద్ధతకు
ప్రఖ్యాతిగాంచిన నమ్మికగల ఔషధము
APHALI
తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ. లిమిటెడ్, అహమద్‌నగర్.
R.57.1 TEL.

'అనాసిన్'
చాల ఉత్తమమైనది అది నాలుగు మందులను గలిగియున్నది
1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటల్ సాలిసిలిక్ ఏసిడ్
'అనాసిన్'—గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగు మందులను గలిగియున్నది, అవి నరముల ముఖ్యస్థానములందు సంయుక్తపర్చను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి దూరిగా, మరక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది, అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారిణి ఎందుకనగా ప్రతివారున్ను 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే
నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు
ANACIN TABLETS
నయే పైసే 10 1957
నయే పైసే 2 1957
జాఫ్రే మేనర్స్ అండ్ కం. (ఇ) ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డు ఉపయోగకులు.
ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 136
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
11-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు   800991

17½ అడుగుల మానవాస్థిపంజరం

మనీలా, జూన్ 8—ఫిలిప్పీన్స్‌లోని కగయన్ రాష్ట్రీ ప్రజలు 17½ అడుగుల మానవాస్థి పంజరం కనుగొనబడిందనే వార్త విని, ఆ మహాకాయునికి బంధువులు నేటికీ ఇంకా వున్నారేమో! అని ఆందోళన చెందుతున్నారు. ఈ 17½ అడుగుల మానవాస్థి పంజరం అడవులలో వేటదళాలకు దారిచూపే ఒక వ్యక్తికి ఆకస్మాత్తుగా ఒక అడవిలో కనిపించింది. ఈ అస్థిపంజరం పుర్రె మామూలు బియ్యం బస్తాలోను ఇముడదని, కళ్ళ గుంతలు సాసర్లలాగా వున్నవని, కింద దవడ ఎనిమిది అంగుళాలు వున్నదని ఈ మార్గదర్శకుడు అన్నాడు. ఈ మహాకాయుడు వృద్ధాప్యంలో సహజంగానే కాలధర్మం చెంది వుంటాడని, అనాహారతాలు, దౌర్భాగ్యాలు జరిగిన గుర్తులేవీ అస్థిపంజరంమీద కనిపించ లేదని అన్నాడు. 1938 లో మూడు నెలల పసిపాపతోపాటు పెట్టెబడిన మహాకాయుకు ఈ మహాకాయుడు భర్త అయివుంటాడని, వీరి జలగం కూడా ఇంకా ఉండవచ్చునని ప్రజలు అంటున్నారు.

హైదరాబాదులో శ్రీ పటాస్కర్ సమాలోచనలు సమాప్తం

హొసూరు, తిరుపళ్లూరు, పొన్నేరి ప్రాంతాలు కలిపితే, తిరుత్తణి తాలూకాలో కొన్ని భాగాలివ్వడానికి ఆంధ్ర ప్రభుత్వం సంసిద్ధత

పరిష్కారానికి ప్రాతిపదికలు నిర్ణయిస్తూ త్వరలో శ్రీ పటాస్కర్ నివేదిక

హైదరాబాద్, జూన్ 9—

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాంశాల పరిష్కారానికి వచ్చిన కేంద్ర మాజీ మంత్రి శ్రీ పటాస్కర్ నేడు ఆంధ్ర మంత్రులతో దాదాపు నాలుగు గంటలసేపు సమాలోచనలు జరిపి, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని పూర్తిగా తెలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార ప్రతినిధి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని మలపణి ప్రాంతాన్ని మద్రాసుకు యిచ్చి, సేలం జిల్లాలోని హొసూరు తాలూకాను, కృష్ణగిరి తాలూకాలోని వేపనపల్లి ఫిర్కాను తీసుకోడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధపడుతున్నదన్నారు.

హొసూరు తాలూకా నైసర్గికంగా ఆంధ్రతో కలిసి లేదని, వేపనపల్లి ఫిర్కాకు హొసూరు తాలూకాకు సంబంధం లేదని మద్రాసు ప్రభుత్వం చేస్తున్న వాదన చెల్లేది కాదని కూడా ఆయన అన్నారు.

వేపనపల్లి ఫిర్కా చిరకాలంగా హొసూరు తాలూకాలో అంతర్భాగంగా వుంటూ వచ్చింది. కొన్ని సంవత్సరాల కిందటనే, దానిని తెలుగువారు మెజారిటీగా వున్న కృష్ణగిరి తాలూకాలో చేర్చారు. ఈనాటికి కూడా హొసూరు, వేపనపల్లి ఫిర్కా కలిసి, అసెంబ్లీ ఎన్నికలకు ఉద్దానపల్లి అనే ఒకే నియోజకవర్గంగా వుంటున్నవి. ఈ ప్రాంతంలోని వ్యవహారాలన్నీ యిప్పటికీ తెలుగులోనే జరుగుతున్నాయి. మొన్నటి ఎన్నికలలో యిక్కడ పోటీచేసిన తమిళ అభ్యర్థులు కూడా, తమ ఎన్నికల కరపత్రాలను తెలుగులోనే ప్రచురించారు. ఈ విషయాలను కూడా ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

మిగిలిన సరిహద్దు ప్రాంతాల విషయంలో చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలలోని దక్షిణ భాగాలలో, తెలుగువారి మెజారిటీ వున్నందున, ఆ ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లోనే చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది.

మద్రాసు ప్రభుత్వం కోరుతున్న తిరుత్తణి విషయంలో, తిరుత్తణి తాలూకాలో తెలుగువారు, తమిళులు మెజారిటీగా వున్న గ్రామాలు ఏకవరుసనుకాక, అటూ యిటూగా కలవని, తమిళులు మెజారిటీగా వున్న కొన్ని ప్రాంతాలను మద్రాసు రాష్ట్రానికి యిచ్చివేయ వచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది. కాని తిరుత్తణి పట్టణంతో సహా, తాలూకాలోని మిగిలిన ప్రాంతాలన్నింటిని, చరిత్రాత్మకమైన, సాంస్కృతికమైన సంబంధాలు కారణంగా, వానిని ఆంధ్రప్రదేశ్‌లోనే వుంచాలని వాదిస్తున్నది.

ఒక ప్రాంతంలో ఏ భాషవారు మెజారిటీగా వుంటే, ఆ ప్రాంతం కనక ఆ భాషా రాష్ట్రానికి నైసర్గికంగా సన్నిహితంగా వుంటే, ఆ రాష్ట్రంలో చేర్చాలనే సూత్రాన్ని మద్రాసు ప్రభుత్వం సూచిస్తున్నదని కూడా ఆ ప్రతినిధి చెబుతూ దీనికి ఈ కింది సూత్రాన్ని కూడా జతపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నదన్నారు:

"ఒక ప్రాంతంలో నిర్దిష్టమైన భాష మాట్లాడేవారు మెజారిటీగా (నూటికి 50 మందికి పైగా) వుండకపోవచ్చు కాని ఇతరులకంటె మామూలు మెజారిటీని కలిగి వుండవచ్చు. అలాంటప్పుడు ఆ ప్రాంతం ఆ మెజారిటీ భాషా రాష్ట్రానికి చెందాలి."

ఈ సూత్రానికి మద్రాసు ప్రభుత్వం ఆదిలో నిరాకరించిందట కాని, యిప్పుడీ విషయాన్ని కూడా పరిశీలించడానికి అంగీకరించిందట.

లోకసభ స్పీకరు శ్రీ యం. ఏ. అనంతశయనం అయ్యంగార్, అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగార్ల అభిప్రాయాలను కూడా శ్రీ పటాస్కర్ నేడు తెలుసుకున్నారు. అంటితో హైదరాబాదులో శ్రీ పటాస్కర్ సమాలోచనలు సమాప్తమైనాయి. ఆయన రేపు ఉదయమే యిక్కడినుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

మద్రాసు ప్రభుత్వం వాదనలను కొన్నినెలల కిందటనే శ్రీ పటాస్కర్ తెలుసుకున్నారు. ఆయన త్వరలోనే మధ్యప్రదేశ్ గవర్నరుగా పదవీ స్వీకారం చేయనున్నందున, ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాద పరిష్కారానికి స్థూలంగా కొన్ని సూత్రాలను నిర్ణయిస్తూ, తగు నివేదికను కొన్ని రోజులలోనే సిద్ధపరచగలరని విశ్వసించబడుతున్నది.

పెండ్లి చూడవచ్చి, పెండ్లికొడుకైన పరిస్థితి

మద్రాసు, జూన్ 9—తాంబరంకు సమీపంలోని ఒక గ్రామంలో ఒక పెండ్లి కుమారుడు ముహూర్తం వేళ సమీపించగానే మాయమైపోగా పెండ్లి కూతురి వైపు వాళ్లంతా కంగారుపడి పోయారు. కాని పెళ్లి ఎలాగో జరిగింది. అయితే పెళ్లి కొడుకు మాత్రం మరొకడు.

పెళ్లికొడుకు నిన్నంతా కులాసాగానే వున్నాడు. కాని ముహూర్తానికి కొన్ని గంటల ముంచి కనిపించలేదు. ఎక్కడికో పారిపోయాడు. ఆయన తలిదండ్రులు కూడా ఏమీ చెప్పలేక పోయారు. ఆయన కోసం నాలుగు వైపులా గాలించారు. ప్రయోజనం లేకపోయింది. పెండ్లి ఆగి పోతుందేమోననే భయం ఏర్పడింది. కాని పెళ్లికూతురి తలిదండ్రులు సహసం, వివేకం, కష్టం గట్టెక్కించారు. పెండ్లికి వచ్చినబంధువులనుంచి ఒకయువకుని వారు ఎన్నుకుని కన్యావరుల సమ్మతి పొంది పెండ్లి [illegible] జరిపించారు.

కాశ్మీర్ విషయంలో కరాచీ భావి చర్యలు

అమెరికాతో పాకిస్తాన్ రాయబారి చర్చ

వాషింగటన్, జూన్ 7—అమెరికాలోని పాకిస్తాన్ రాయబారి శ్రీ మహమ్మద్ ఆలీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, కాశ్మీర్ వివాదం విషయమై తీసుకోవలసిన "మరుచటి చర్యలను" గురించి అమెరికా ప్రభుత్వశాఖలతో చర్చిస్తున్నానని, మరి కొన్ని చర్చలుగూడా జరుగవచ్చునని అన్నాడు.

భద్రతాసంఘానికి మరల ఎప్పుడు ప్రతిపాదించ వచ్చుననే విషయమై ఇప్పుడు చర్చించామని అన్నాడు.

కొలంబోలో ప్రపంచ శాంతి మహాసభ

74 దేశాలనుంచి ప్రతినిధుల రాక

కొలంబో, జూన్ 9—ప్రపంచ శాంతి మహాసభ రేపటి నుంచి ఇక్కడ ఏడు రోజుల పాటు జరుగగలదు. ఈ సమావేశానికి 74 దేశాల నుంచి సుమారు 450 మంది ప్రతినిధులు వస్తున్నారు.

లంక ప్రధాని శ్రీ భండారనాయకే సందేశంతో ప్రారంభం కానున్న ఈ సమావేశం ఎజెండాలో అణ్వస్త్రపాటవ పరీక్షల విరమణకు ఏర్పాటు, పశ్చిమ ఆసియాలో ఉద్రిక్త స్థితి, సుస్థిర ప్రపంచ శాంతి సాధనమార్గాలు కలవు.

శాంతియుత సహజీవన సూత్రాలను విస్తృతంగా అమలుజరిపించే మార్గాల అన్వేషణకు, బాండుంగ్ సభ సూచించిన సహకారం పెంపొందించే మార్గాల నిర్ణయానికి కూడా ఈ సమావేశం యత్నించగలదనుకొంటున్నారు.

ఈ సమావేశంలో డాక్టర్ సైపుద్దీన్ కిచ్లూ నాయకత్వాన 30 మంది భారతీయ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ సమావేశానికి ఒక సందేశాన్ని పంపారు.

ఇరాకీ ప్రధాని రాజీనామా

బాగ్దాద్, జూన్ 8—ఇరాకీ ప్రధాని జనరల్ నూరి ఎల్ సయ్యద్ నేడు తన రాజీనామాను ఫైజల్ రాజుకు అందజేశాడు. రాజుతో సమావేశానికి ముందు తన మంత్రివర్గంతో ప్రసంగిస్తూ తన రాజీనామా విషయంలో తుది నిర్ణయం రాజు పైనే ఆధారపడి వుందన్నాడు. రాజీనామాకు కారణం చెప్పబడలేదు.

కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు అధికారంలో వుండవలసినదిగా రాజు జనరల్ నూరీని కోరడమైనది తెలుస్తున్నది.

అశ్వాన్ ఆనకట్ట నిర్మాణం

కొనసాగించడానికే ఈజిప్ట్ యోచన

బెల్గ్రేడ్, జూన్ 9—అశ్వాన్ ఆనకట్టకంటె తక్కువ వ్యయభారంతో కూడిన ప్రాజెక్టును గురించి ఈజిప్షియన్ ప్రభుత్వం పరిశీలిస్తూ వచ్చిందని, అయితే యిప్పుడు విదేశీ ద్రవ్య సహాయంతో నిమిత్తం లేకుండా ఆదిలో తలపెట్టిన అశ్వాన్ ఆనకట్టనే నిర్మించ వచ్చునని ఈజిప్షియన్ ప్రభుత్వం భావిస్తున్నదని కయిరోలో విద్యుచ్ఛక్తి శాఖ డైరెక్టర్-జనరల్ సాలాహెల్ డిన్ఎల్ షెబ్లీ నిన్న రాత్రి అన్నాడు.

బెల్గ్రేడ్‌లో జరిగిన 50 రాజ్యాల సమావేశంలో ఈజిప్షియన్ ప్రతినిధి వర్గం చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, కయిరోకు దక్షిణంగా 140 మైళ్ల దూరంలో 10 కోట్ల పౌనుల ఖర్చుపై ఎల్ రాయన్‌వద్ద ఒకరిజర్వాయర్ నిర్మించడం ద్వారా అయిదులేక ఆరు లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తయ్యి, ఎడారి ప్రాంతం విశేషంగా సేద్యానికిగొనిరాబడగల దనే ఆశించబడ్డదనీ, అయితే యిప్పుడు అశ్వాన్ ఆనకట్ట నిర్మాణానికి ఉపక్రమించ వచ్చుననే తన ప్రభుత్వం తలపోస్తున్నదని ఆయన అన్నాడు.

బ్రిటన్, అమెరికాలు ఆర్థిక సహాయం నిరాకరించిన అశ్వాన్ ఆనకట్ట నిర్మాణంవల్ల 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తయ్యి 25 లక్షల ఎకరాల భూమిసాగుబడికిరాగలదని అంచనా వేయబడింది.

అశ్వాన్ వద్దనే ఒక చిన్న ఆనకట్ట నిర్మాణం పూర్తి కావస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

ప్రపంచం బ్యాంకి ఉపాధ్యక్షుడు ఇలిఫ్

ప్రధాని నెహ్రూతో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 8—ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సింధునదీ జలాల వినియోగ సమస్య విషయమై చర్చించడానికి వచ్చిన ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ నేడు భారత ప్రధాని నెహ్రూతో కలుసుకున్నారు. ఈ సందర్భంలో శ్రీ ఇలిఫ్ తన ఆగమన కారణాన్ని గురించి ప్రధానితో సంగ్రహంగా చర్చించినట్టు తెలుస్తున్నది. శ్రీ ఇలిఫ్ సోమవారంనాడు యూనియన్ ఇరిగేషన్, పవర్ శాఖామంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ తో చర్చలు జరిపి జూన్ 11 వ తేదీన కరాచీకి వెడతాడు.

భారత ప్రభుత్వం 1954 ప్రపంచ బ్యాంకి చేసిన ప్రతిపాదనలు ఆమోదించింది. కాని, పాకిస్తాన్ అంగీకరించలేదు. ఉభయ దేశాలు ఈ సమస్యా పరిష్కారం కోసం ఐదు సంవత్సరాల క్రితం ప్రపంచ బ్యాంకిని అభ్యర్థించాయి.

ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలు

సింధు మైదానంలో ప్రవహించే పడమటి నదులు సింధు, జీలం, చీనాబ్ నదుల— నీరు పూర్తిగా ప్రస్తుతం కాశ్మీర్ వాడుకుంటున్న నీరు మినహాగా పాకిస్తాన్ వాడకానికి వినియోగించాలి.

తూర్పు నదులు—రావి, బ్యాస్, సట్లెజ్ నదుల నీరు పూర్తిగా— తాత్కాలికంగా పాకిస్తాన్‌కు సరఫరా చేస్తున్న నీరు మినహాగా— ఇండియాకే వినియోగపడాలి.

ఈ ప్రతిపాదనల ప్రకారం భారత ప్రభుత్వం పొందుతున్న లాభాల నిష్పత్తిని బట్టి పాకిస్తాన్‌లో కొన్ని లింకు కాలువలు కట్టడానికి అయ్యే ఖర్చును భరించవలసి వుంటుంది.

మొత్తం నీటిలో భారత దేశం 260 లక్షల యకరాల భూమి సాగుకోసం నూటికి 20 వంతులు, 300 లక్షల యకరాలు సాగుదలకు 80 వంతుల నీరు పొందుతుంది.

పాకిస్తాన్ ప్రధాని సుహ్రవర్ది కాబూల్ నుంచి వచ్చిన తర్వాత ఇలిఫ్‌తో చర్చలు జరుపనున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం భారత ప్రభుత్వం 1957 మే 15 తో అంతమైన మాసంలో 94,452 రూపాయల మొత్తం వివిధ రాష్ట్రాలకు గ్రాంటులుగా మంజూరు చేసింది.

మద్రాసులో "మానవుని కుటుంబం" ఫోటోగ్రాపుల ప్రదర్శనానికి గత ఆదివారంనాడు మద్రాసు యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రారంభోత్సవం జరిపిన పిమ్మట "విజిటర్స్ బుక్"లో సంతకం చేశారు

కొత్త పరిశ్రమల స్థాపనలో విదేశ కంపెనీల సహాయం

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ కృషి

న్యూఢిల్లీ, జూన్ 9—

దేశంలో పెద్ద పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన ప్రధాన కార్యక్రమాలలో విదేశ కంపెనీల సహాయ, సహకారాలు పొందే విషయంలో జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు, పెక్కు విదేశ కంపెనీల ప్రతినిధులకు మధ్య జరుగుతున్న సమాలోచనలు దాదాపు చివర దశకు వచ్చాయి.

దేశంలో కొత్త రకం వస్తువులు వుత్పత్తి చేయడం ద్వారా, వానికోసం విదేశాలమీద ఆధారపడకుండా చేయడానికి వుద్దేశించిన పారిశ్రామికాభివృద్ధి పథకాలను, సాంకేతిక సమస్యల దృష్ట్యాను, ఆర్థికమైన ప్రయోజనాల దృష్ట్యాను పరిశీలించడాన్ని జాతీయాభివృద్ధి సంస్థవారు పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎనుమతితో కింది పథకాలపట్ల ఈ సంస్థవారు శ్రద్ధచూపుతున్నారు. (1) పరిశ్రమలకు కావలసిన యంత్రాల తయ్యారీ, (2) మందులు, అద్దకాలు, ప్లాస్టిక్ పరిశ్రమలకు సంబంధించిన ప్రాథమికావసరాల వుత్పత్తి, (3) అల్యూమినం, నకిలీ రబ్బరువంటి పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల తయ్యారీ.

దేశంలో లోపంగావున్న పరిశ్రమల పథకాలను కేంద్రం ఆమోదంతో తయారుచేసి, అమలు జరపడానికిగాను జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థను ఇండియా ప్రభుత్వం నియమించింది. జనపనార, పత్తి మిల్లుల ఆధునికీకరణకు, అభివృద్ధికి అవసరమైన అప్పులు మంజూరు చేయడానికి కూడా ఈ సంస్థనే ఇండియా ప్రభుత్వం వినియోగిస్తున్నది. ఈ సంస్థ డైరెక్టర్ల బోర్డుకు కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చైర్మన్‌గా వున్నారు.

భారీ రకం యంత్రాలు తయారుచేయగల పరిశ్రమలను గురించి చెకోస్లోవాకియా, బ్రిటన్‌ల నుంచి ఒక్కొక్కటి, పశ్చిమ జర్మనీ నుంచి రెండు—మొత్తం నాలుగు కంపెనీల నుంచి వివరాలతో కూడిన రిపోర్టులు వచ్చాయి.

సోవియెట్ నిపుణుల నుంచి, బ్రిటిష్ నిపుణుల ప్రతినిధివర్గం నుంచి వచ్చిన నివేదికల అనంతరం, అయిదు రకాలుగా భారీ యంత్రాలు తయారుచేసే ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. వీనిలో ఫౌండరీఫోర్జ్, హెవీప్లేట్, హెవీస్ట్రక్చరల్, మెషిన్‌టూల్, మైనింగ్ మెషినరీ ఫ్యాక్టరీలు చేరి వున్నాయి.

రసాయనిక పరిశ్రమల అభివృద్ధిలో సహకరించడానికి విదేశ కంపెనీలు కొన్ని సిద్ధంగా వున్నవి. కొన్ని నెలలలోనే ఏదో ఒక కంపెనీతో ఒడంబడిక కుదుర్చుకొనడం సంభవం కావచ్చునంటున్నారు. దేశంలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందినప్పుడు రసాయనిక పరిశ్రమలు విదేశాలమీద ఆధారపడవలసిన అవసరం తప్పి పోతుంది.

దేశంలో పరిశ్రమలకు కావలసిన యంత్రాలు తయారుచేయడానికి ప్రత్యేక తరగతి లోహం, స్టెయిన్‌లెస్ స్టీలు అవసరం కాగలవు. వీనికి సంబంధించిన పరిశ్రమల స్థాపనకు కూడా చెకోస్లోవాకియా, ఫ్రాన్సు, ఇటలీ, బ్రిటిష్ కంపెనీలు తగిన రిపోర్టులు పంపించాయి. వీనిని సంబంధించిన వివరాలపై ఆయా కంపెనీలతో ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారు.

ఏదివేల టన్నుల ఉత్పాదక శక్తి కలిగిన అల్యూమినం ఫ్యాక్టరీ స్థాపనకు ప్రసిద్ధి చెందిన ఒక అమెరికన్ కంపెనీ నిపుణులు తగిన పథకం తయారు చేశారు. దీని ఆధారంతో ఈ ఫ్యాక్టరీ విషయమై కూడా అనేక విదేశ కంపెనీలతో సమాలోచనలు జరుపుతున్నారు. దేశంలో అల్యూమినం వాడకం పెరుగుతున్నది. 1960—61 నాటికి దేశంలో అవసరాలకు, ఉత్పత్తికి మధ్య 15 వేల నుంచి 20 వేల టన్నుల వరకు తేడా వుండగలదని భావిస్తున్నారు. అల్యూమినం తయారుచేయడానికి కావలసిన బాక్సయిట్, జల విద్యుచ్ఛక్తి విరివిగా దేశంలో అందుబాటులో వుంది.

సాలుకు 20,000 టన్నుల రబ్బరును రసాయనిక పదార్థాలనుంచి తయారుచేసే అవకాశాలు కలవని ఒక అమెరికన్ కంపెనీ నిపుణులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనలో శ్రద్ధవున్న విదేశ కంపెనీలతో కూడా ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారు. దేశంలో రబ్బరు తోటల అభివృద్ధికి కూడా కృషి జరుగుతున్నది. అయినప్పటికీ దేశంలో అవసరానికి తగినంతగా సప్లయి లేదు. అదీగాక స్పిరిటు వుత్పత్తులలో రబ్బరు తయారుచేసే ఫ్యాక్టరీవల్ల ఇండస్ట్రియల్ ఆల్కహాల్ వినియోగం కాగల అవకాశాలు కూడా లభించగలవు.

సినిమా ఫిల్ములు, ఎక్స్‌రే ఫిల్ములు, ఫోటోగ్రాఫిక్ పేపర్ల తయ్యారీకి తగిన పథకాలపైన కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. తూర్పు జర్మన్ నిపుణులు ఇందుకు తగిన నివేదికను సిద్ధపరచారు. ఇండియాలోని ముడి ఫిల్ముల వాడకం ప్రస్తుతం 30 కోట్ల అడుగులు. 1960-61 నాటికి దీని వాడకం 40 కోట్ల అడుగులకు పెరుగగలదని భావిస్తున్నారు.

న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ స్థాపనకుకూడా ఏర్పాటు జరుగుతున్నాయి. షక్కర్‌నగర్ పంచదార ఫ్యాక్టరీలో లభ్యం కాగల స్పిరిటుతో న్యూస్ ప్రింట్ తయ్యారీకి ఉద్దేశిస్తున్న ఈ ఫ్యాక్టరి ఉత్పాదక శక్తి 30 వేల టన్నులుగా వుంటుంది. జర్మన్ నిపుణులు కొందరు ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి గల

అల్జీరియన సమస్య

తిరిగి సమితి అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి యత్నం

కయిరో, జూన్ 8—అల్జీరియన్ సమస్య మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తిరిగి ప్రవేశపెట్టగలమని ఈజిప్టు లోని అల్జీరియన్ విమోచనోద్యమం నేడు అన్నది.

స్వయం నిర్ణయాధికారానికి, సర్వసత్తాక ప్రతిపత్తికి అల్జీరియాకు గల హక్కును జనరల్ అసెంబ్లీచే గుర్తింపజేయుడానికి తామువుత్నించగలమని కూడా ఈ ఉద్యమం అన్నది.

అణ్వస్త్ర పరీక్షల విరమణ

బ్రిటిష్, అమెరికన్ ప్రజలు ప్రస్తుతం ఎక్కువ సుముఖంగావున్నారని శ్రీ కృష్ణమీనన్ ప్రకటన

బొంబాయి, జూన్ 9—

బ్రిటన్‌లోను, అమెరికాలోను కూడా ఆయుధ విసర్జన పట్ల, అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ పట్ల ప్రజలు ఎక్కువ సుముఖంగా వున్నట్లే తనకు కనిపించిందని ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

బ్రిటన్, అమెరికాలలో రెండు వారాలుండి పారిస్ మీదుగా నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చిన శ్రీ మీనన్ తాను లండన్ మీదుగా న్యూయార్క్‌కు వెళ్ళినపుడు ఆయుధ విసర్జనపై కొనసాగుతున్న చర్చలు ఫలించగలవన్న ఆశాభావాన్నే అందరూ వెలిబుచ్చారని అన్నారు.

చైనాతో వాణిజ్యంపై కొన్ని నిర్బంధాలను బ్రిటన్ తొలగించడానికి అమెరికన్ ప్రజలు 'విముఖంగా' లేరని శ్రీ మీనన్ ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నకు జవాబిచ్చారు.

కాశ్మీర్‌పై జారింగ్ నివేదిక త్వరలో చర్చించబడడానికి గల అవకాశాలను గురించి ప్రశ్నించగా తనకు తెలిసినంతవరకు ఈ నివేదిక భద్రతా సంఘానికి అందజేసిన పిమ్మట పరిస్థితి మార లేదనే చెప్పగలనని శ్రీ మీనన్ అన్నారు.

ఢిల్లీకి శ్రీ మీనన్ రాక

న్యూఢిల్లీ, జూన్ 9—శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడకు విమానంలో వచ్చారు. డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ కె. రఘురామయ్యగారు, వైమానిక, నౌకా శాఖాధికారులు, ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ మాల్కాం మెక్డొనాల్డ్, ఇండియా ప్రభుత్వ రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు విమానాశ్రయానికి వెళ్లి శ్రీ మీనన్‌ను కలుసుకొన్నవారిలో కలరు.

లండన్‌లో ఆయుధ విసర్జన చర్చలపై స్టాసెన్ వ్యాఖ్య

న్యూయార్క్, [illegible] అంతర్జాతీయ [illegible] ఫెడరేషన్ కార్యవర్గ సమావేశ [illegible] తమకు సమాచారం యిచ్చిన సమితి ఆయుధ [illegible] ఈ హక్కు పత్రికా వేశంలో అమెరికన్ [illegible] తీర్మానించింది. కుడుగా పాల్గొంటున్న శ్రీ [illegible] నేడు లండన్ నుంచి విమానంలో [illegible] కు రాగానే పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ లండన్‌లో ఆయుధవిసర్జన చర్చలు 'మెల్లగానే' అభివృద్ధిని సాధిస్తున్నవని అన్నాడు. తాను ఇక్కడకు రావడంవల్ల చర్చలలో ఏదో చిక్కు వచ్చినట్లు భావించరాదని ఆయన అన్నాడు.

అమెరికా నుంచి నార్వేకు ఆయుధాలు

శ్రీ క్రుశ్చేవ్ విమర్శ

హెల్సింకీ, జూన్ 9—సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ క్రుశ్చేవ్ ఫిన్నిష్ నాయకులతో చర్చల నిమిత్తం యిక్కడకు వచ్చినప్పుడు అమెరికన్ ఆయుధాలతో సిద్ధం కావడానికి నార్వే చేసుకొన్న నిర్ణయం పట్ల ఆందోళన వెలిబుచ్చాడని రాజకీయ వర్గాలవారు అన్నారు.

శుక్రవారంనాడు ఫిన్నిష్ నాయకులతో సంభాషించిన సందర్భాన నార్వేజియన్ ప్రభుత్వం చర్య బాధ్యతా రహితమైనదని ఆయన విమర్శించాడు.

అమెరికన్ ఆయుధాలను ఈ భూభాగంలో [illegible] యుద్ధం సంభవిస్తే [illegible] గాని, అంతకు [illegible] పంపించింది. 25వ [illegible]

90 నిమిషాలలో భూమిని చుట్టివచ్చే కృత్రిమోపగ్రహం

త్వరలో రష్యా ప్రయోగించనున్నదట

మాస్కో, జూన్ 9—"చిన్న నక్షత్రంలాగా కనిపించే రష్యా తయారుచేసిన కృత్రిమ ఉపగ్రహం-రాకెట్టు—ప్రతిదినం భూమిచుట్టూ 16 పర్యాయాలు తిరుగగలదని, ఒకసారి చుట్టి రావడానికి 90 నిమిషాలు పడుతుందని సోవియెట్ వార్తా పత్రిక "వోగానెక్" నేడు తెలిపింది. ఈ పత్రిక ఇంకా ఇలా తెలుపుతున్నది:

"ఒక పెద్ద రాకెట్టు—నిజానికి గుది గుచ్చబడిన కొన్ని రాకెట్ల గుంపు—విశ్వాంతరాళం లోకి వదల బడుతుంది. దీనికొసను ఈ కృత్రిమ ఉపగ్రహం ఉంటుంది. నిర్దిష్టమైన ఎత్తుకు వెళ్లిన తర్వాత ఈ ఉపగ్రహం ఈ రాకెట్ల గుంపునుండి విడిపోయి తన పంధిలో భూమిచుట్టూ తిరగడం ప్రారంభిస్తుంది.

"ఈ ఉపగ్రహానికి అమర్చబడిన రేడియో ట్రాన్స్‌మిటర్ వివిధ ధ్వనులను రికార్డు చేసుకుని ప్రసారం చేస్తుంది. ఈ ఉపగ్రహం రిసీవింగ్ స్టేషన్‌పైకి వెళ్లిన వెంటనే ఈ రేడియో ట్రాన్స్‌మిటర్ పనిచేయుడం మొదలుపెడుతుంది.

"ఉపగ్రహం చంద్రుని లాగా సూర్యుని కిరణాలను ప్రతిఫలింపజేస్తుంది. చిన్న నక్షత్రంలాగా కనిపిస్తుంది. సూర్యోదయానికి కొంచెం ముందుగాని సూర్యాస్తమయం తర్వాతగాని దీనిని చూడవచ్చు. ఈ క్షితిజంనుంచి ఆక్షితిజానికి 12 నిమిషాలపాటు ప్రయాణంచేసే ఈ చిన్న నక్షత్రాన్ని మామూలు ఫీల్డ్ బైనాకులర్ (దుర్భిణీ యంత్రం) తో చూడవచ్చు.

"కొంతకాలానికి ఈ ఉపగ్రహం వేగం, ఎత్తుగా ఎగరడం తగ్గిపోయి విశ్వాంతరాళంలో కొంత కింది స్థాయికి దిగుతుంది. ఇక్కడ భూమికి, దానికి కలిగే ఆకర్షణ, సంఘర్షణలు ఎక్కువై అది కాలిపోతుంది.

"నీలాకాశంలో ఈనూతన నక్షత్రం కనిపించడంతో మానవుడు విశ్వాంతరాళంలో చొచ్చుకొనిపోయే నవశకం అవతరిస్తుంది."

నూతన బౌద్ధులకు, సవర్ణులకు సంఘర్షణ

ఒకరి మరణం, 25 మందికి గాయాలు

నాగపూర్, జూన్ 9—అమరావతికి 16 మైళ్ల దూరంలోవున్న యావలి పట్టణంలో నిన్న కొత్తగా బౌద్ధమతం స్వీకరించిన హరిజనులకు, సవర్ణులకు జరిగిన సంఘర్షణలో ఒకరు మరణించారని, 24 మందికి గాయాలు తగిలాయని నేడిక్కడికి వార్తలు వచ్చాయి.

గడచిన శుక్రవారం రాత్రి బౌద్ధమతం స్వీకరించినవారు నిన్న ఉదయం జరిపిన వూరేగింపులో హిందూ దేవతలను, నాయకులను నిందిస్తూ నినాదాలు చేశారట. సవర్ణులు దీనిని ఆక్షేపించగా సంఘర్షణ బయలుదేరింది.

బల్లెలూ, లాఠీలు స్వేచ్ఛగా ప్రయోగించబడ్డాయి. దీనివల్ల 25 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. క్షతగాత్రులు ఒకడు ఆస్పత్రిలో మరణించాడు. గృహదహనాలు కూడా జరిగినట్టు వార్తలు వస్తున్నాయి.

డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, మరి కొందరు అధికారులు యావలికి [illegible]. యావలిలో పరిస్థితి [illegible] ప్రశాంతంగా తెలుస్తున్నది.

దక్షిణ భారతంలో పార్లమెంట్ సమావేశం

స్పీకర్ అభిప్రాయం

హైదరాబాద్, జూన్ 9—లోక సభ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాలలో ఒక దాన్ని ప్రతి సంవత్సరం దక్షిణ భారతంలో జరపాలనే సూచనపట్ల అనుకూలాభిప్రాయం తగినంత బలంగా వున్న పక్షంలో దానిని గురించి పరిశీలించవచ్చునన్నారు.

"ఈ విషయం పరిశీలనార్హమైనదే. ఇప్పుడు దీనిని గురించి నేను అంతవరకే చెప్పగలను" అని ఆయన అన్నారు.

దక్షిణ, ఉత్తర భారతాల మధ్య మరింత సమైక్యాన్ని సాధించడానికి దక్షిణ భారతంలో పార్లమెంట్ సమావేశాలలో ఒక దానిని జరపవచ్చునన్న సూచన గురించి పత్రికా విలేకరులు ప్రశ్నించగా శ్రీ అనంతశయనం అయ్యంగార్ పై విధంగా పేర్కొన్నారు.

బ్రిటిష్ పరిపాలనా రోజులలో కేంద్ర శాసన సభ శరత్కాలసమావేశం సిమ్లాలో జరుపబడేదని, కేవలంఆరోగ్య కారణాలను పురస్కరించుకొని మాత్రమే ఆ విధంగా జరుపబడేదని, రాష్ట్ర శాసన సభలుకాని, రాష్ట్ర ప్రభుత్వాలు కాని దక్షిణ భారతంలో పార్లమెంట్ సమావేశమొకదాన్ని జరిపాలని గట్టిగా కాంక్షిస్తున్నట్టు తాను అభిప్రాయపడడంలేదని, అయితే, ఆ సూచనపట్ల అనుకూలాభిప్రాయం తగినంతబలంగా వున్న పక్షంలో దానిని గురించి పరిశీలన జరగవచ్చునని, అది పరిశీలనార్హమైన విషయమని మాత్రమే తాను ఇప్పుడు చెప్పగలనని శ్రీ అయ్యంగార్ సమాధానమిచ్చారు.

దక్షిణ, ఉత్తర భారతాల మధ్య సమైక్యాన్ని దృఢతరం చేయడానికి హైదరాబాద్‌లో "రాష్ట్రపతి నిలయం" ఏర్పాటు చేయబడిందని ఆయన అన్నారు.

భారత దేశంలో 1956 లో పెట్రోల్ వుత్పత్తుల సరఫరా పరిస్థితి మెరుగుపడింది. సమీక్షా కాలంలో భారతదేశం 80,785 టన్నుల మోటారు స్పిరిటును, 2,48,552 టన్నుల ఇంధన తైలాన్ని విదేశాలకు ఎగుమతి చేయగలిగింది.

ఇవి భారతదేశపు అవసరాలను మించి వుత్పత్తి అయినాయి. ప్రస్తుతం మన దేశానికి 43 లక్షల [illegible] వాయి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

"పి", "క్యు" జోనులలో 1-7-57 నుంచి కంకరరాయి పోగుచేసి కుప్పవేసే నిమిత్తం సీలువేసిన పర్సంటేజి టెండర్లు 8-7-57 వరకు బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ గారిచే కోరబడుతున్నవి.

2. ఒక టెండరుదారు ఒకటికాని అంతకంటె ఎక్కువ జోనులకుకానీ టెండరు పంపుకోవచ్చును.

3. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. మద్రాసు, దక్షిణరైల్వే, చీఫ్ కాషియరుకుకానీ, దక్షిణ రైల్వేమీద ఏ స్టేషన్ మాస్టరుకు కానీ, టెండరుఫారం ఖరీదు క్రింద రు. 5 (అయిదు రూపాయలు) మాత్రం చెల్లించి సదరు రశీదును చూపించినమీదట, బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్, వర్క్సు బ్రాంచి ఆఫీసునుంచి టెండరు ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోను టెండరు ఫారం ఖరీదు వాపసు చేయబడదు.

4. టెండరు ఫారం ఒకరిది మరియొకరికి బదిలీ చేసుకోకూడదు.

5. టెండరుదారు టెండరుతోపాటు ఒరిజనలులో ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలెను. లేదా అధికారం పొందిన దాని నకలునుకానీ, పన్ను విధింపతగిన ఆదాయం లేనిచో ప్రమాణ పూర్వకమైన ఒక అఫిడవిట్టును, ఆ విధముగా ఇన్‌కంటాక్స్ ఆఫీసరు చేత కూడా సంతకం చేయించిగాని జతపరిచి పంపవలెను.

6. టెండరు ఫారములు 4-7-57 సా. 3 గం. లు తరువాత జారీచేయబడవు.

7. ధరావతు సొమ్ము రు. 1000/- (వేయి రూపాయలు) మాత్రం ముందుగా చీఫ్ కాషియరు, మద్రాసుకానీ, స్టేషన్ సూపరింటెండెంట్ బెజవాడకుగానీ చెల్లించి సదరు రశీదును టెండరులో జతపరచి పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టుకానీ, చెక్కుకానీ టెండరుకు జతపరచకూడదు.

8. టెండర్లు 8-7-57 ను. 2 గం.లకు తెరవబడును.

9. ధరావతుసొమ్ము 5-7-57 సా. 3 గంటలు తరువాత అంగీకరింపబడదు.

10. ఏ టెండరుగాని, ప్రతి టెండరుగాని, దానిలో భాగంగాని యెట్టి కారణములు తెలుపకుండానే విరాకరించుటకు డివిజనల్ సూపరింటెండెంటుకు హక్కు కలదు. తక్కువ టెండరుగాని, అందులో ఏ భాగమునుగాని అంగీకరింపవలసిన బాధ్యత ఆయనకు లేదు.

ప్రకటన

పక్కా దుప్పట్లు, తుండుగుడ్డలు, రుమాళ్ళు, చీరలు వగైరా [illegible] వ్యాపారం చేస్తున్న వర్తకుల [illegible]

సరిపెత్తు సత్యత్వానికి రచయితలు [illegible] దరఖాస్తులను ఆమోదించడానికి, లేదా [illegible] రించడానికి ఫిర్యాదు కార్యవర్గానికి గల [illegible] మరొక సవరణ [illegible]

లోటస్ టెక్స్టైల్స్ [illegible] చెల్లించవల[illegible]

పక్కా దుప్పట్లు, తుండుగుడ్డలు, రుమాళ్ళు, చీరెలు వగైరా తయారుచేయువారు, 13, ఖాన్ పాళయం వీధి, మధుర.

సంగ్రహ ప్రకటనలు

కోర్టు నోటీసు

శ్రీ తణుకు డి. మునసబుకోర్టులో SC 13/1957 వాద్లు: నూలి వెంకటసుబ్రహ్మణ్యం వగైరా అపరాల కొట్టు. ప్ర.వాద్లు: దుడే కృష్ణమూర్తి వగైరా.వాదులతరపు ప్రకటన పై నెంబరుదావాలో 1వ ప్ర.వాది హాజరు నిమిత్తం వాయిదా అయిన 14-6-57తేదీన 1వ ప్ర.వాది కోర్టుకు హాజరు కానియెడల 1వ ప్ర.వాది పరోక్షముందుతీర్పుకాబడును. శ్రీ కలిదిండి సూర్యనారాయణరాజు, అడ్వకేటు,

బర్మాకు చతుర్వర్ష ప్రణాళిక

శాంతి, భద్రతల స్థాపనకై ఉను కొత్త చర్య

రంగూన్, జూన్ 9—బర్మాలోని సాంఘిక ఆర్థిక, న్యాయ, శాంతి, భద్రతల పరిస్థితులకు సంబంధించిన ఒక చతుస్సూత్ర ప్రణాళికను తన ప్రభుత్వం రూపొందించుకొనబోతున్నదని బర్మా ప్రధాని ఉను నిన్న ప్రకటించాడు.

దేశంలో పూర్తిగా శాంతి భద్రతలను నెలకొల్పాలన్న ప్రభుత్వ సంకల్పమే ఈ చతుర్వర్ష ప్రణాళికకు ప్రాతిపదిక అనీ, ద్వితీయ ప్రపంచ సంగ్రామం, దేశ విస్తృతంగా తిరుగుబాట్లు ఫలితంగానే దేశానికి భద్రత కొరవడ్డదనీ ఆయన అన్నాడు.

మైసూరు అసెంబ్లీ స్పీకరు

బెంగుళూరు, జూన్ 9—మైసూరు అసెంబ్లీ స్పీకరు పదవికి శ్రీ ఎస్. ఆర్. కాంతి, కౌన్సిల్ చెయిర్మన్ పదవికి శ్రీ పి. సీతారామయ్యగార్లను పార్టీ అభ్యర్థులుగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నేడు నిర్ణయించింది. స్పీకరు పదవికి అభ్యర్థిగా శ్రీ కాంతికి శ్రీ జ్ఞానముళికి మధ్య పోటీ జరిగింది. శ్రీ కాంతికి 88 వోట్లు అనుకూలంగాను 45 వోట్లు వ్యతిరేకంగాను వచ్చాయి. కౌన్సిల్‌లోని పార్టీ సభ్యులు విడిగా సమావేశమై ఏకగ్రీవంగా తమ అభ్యర్థిని నిర్ణయించుకున్నారు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1957 జూన్ 11, మంగళవారం

సరిహద్దుల సమస్య

శ్రీ పటాస్కర్ జోక్యం లేకుండానే నిజానికి ఆంధ్ర-మద్రాసు సరిహద్దుల సమస్య పరిష్కారం కావలసింది. చిత్తూరు జిల్లాలో ఏవో కొన్ని తమిళ ప్రాంతాలు చేరివుండవచ్చు. కాని, చెంగల్పట్టు జిల్లాలో కొన్ని తెలుగు ప్రాంతాలు లేవా? సేలంజిల్లాలో ఇవి లేవా? ఉత్తర ఆర్కాటులో సయితం లేవా? అందువల్ల భాషా ప్రాతిపదికపై మాత్రమే కచ్చితంగా సరిహద్దు గీతలను గియ్యాలంటే, ఆ సూత్రం ఒక చిత్తూరు జిల్లాకే కాక, ఉభయ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలన్నింటికీ వర్తించాలి.

సరిగా ఈ విషయాన్నే ఆంధ్రప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తూ వచ్చింది. అయినా, మద్రాసు ప్రభుత్వంవారు మాత్రం డొంకను కదపకుండా తీగను కదపాలన్న అసాధ్యయత్నాన్ని చేస్తూవచ్చారు. తక్కిన వివాదగ్రస్త ప్రాంతాల ప్రసక్తిలేకుండా, కేవలం చిత్తూరు జిల్లాకు సంబంధించిన వ్యవహారాన్నే పరిష్కరించుకోవాలని కొంతకాలం వారి వాదం. హోసూరుతో మైసూరుకు కూడా కొంత సంబంధం వున్నది కాబట్టి, దాన్ని గురించి కేవలం ఆంధ్రతోనే చర్చించడం భావ్యం కాదని మరికొంతకాలం వారి వాదం. త్రిభాషా ప్రాంతాలలో— ఆంధ్ర, తమిళ, కన్నడ భాష లున్న ప్రాంతాలలో—ఆంధ్రుల సంఖ్య తక్కిన రెండువర్గాలవారి సంఖ్యకంటె అధికమైనా, వారికి నూటికి 50 వంతులకు మించిన సంఖ్యాబలం లేకపోతే, ఆ ప్రాంతా[illegible] నా తీసుకురారాదని [illegible] వారి వాదం. [illegible] దపరిష్కారా[illegible] ను గురించి [illegible] వాదిస్తూ [illegible] వాదవలసిన పుంటు[illegible] ప్రాయభేదాలు [illegible] శ్రీ పటా[illegible] లోపల తుఅవసరమైంది. ఉదయ[illegible]లో ఏమి జరిగినప్పటికీ, ఇప్పుడు మాత్రం వివాదగ్రస్త ప్రాంతాలన్నింటిని గురించి నిర్ణయం జరగడానికి మద్రాసు ప్రభుత్వం వారు సమ్మతించారు. త్రిభాషా ప్రాంతాల విషయంలో ఆంధ్రులకు నూటికి 50 వంతులకు మించిన సంఖ్యాబలం వుండాలన్న పట్టుదలకు కూడా సడలించుకున్నారు. ఇందువల్లనే "అన్ని వివాదగ్రస్త ప్రాంతాల నిర్ణయానికి ఒకే సూత్రం" అనే ప్రాతిపదికపై శ్రీ పటాస్కర్ కొన్ని నెలల క్రితం మద్రాసులోను, ఇప్పుడు హైదరాబాద్‌లోను ఈ సమస్యను సాకల్యంగా పరిశీలించడం సాధ్యమైంది.

ఇంతకంటె కూడా ముఖ్య విషయం,—శ్రీ పటాస్కర్ ఏ నిర్ణయానికి వచ్చినా సరే, దానికి కట్టుబడి వుండగలమని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించడం, ఈ నిర్ణయఫలితంగా త్వరలోనే ఈ సరిహద్దుల వివాదం శాశ్వతంగా పరిష్కారమై పోగలదని ఆశించవచ్చు.

హైదరాబాద్‌నుంచి కొత్తగా వచ్చిన వార్తలనుబట్టి, ప్రస్తుత వివాద పరిష్కారానికి ప్రధాన ప్రాతిపదికలను శ్రీ పటాస్కర్ నిర్ణయిస్తారని, ఆ ప్రాతిపదికల ననుసరించి సరిహద్దులను విడగొట్టడానికి అటుతర్వాత ఉద్యోగ బృంద మొకటి పనిచేయగలదని తెలుస్తున్నది. శ్రీ పటాస్కర్ నిర్ణయించగల ప్రాతిపదిక లేవో మనకు తెలియవు. సరిహద్దుల నిర్ణయానికి ఆయన గ్రామాలను ప్రాతిపదికగా తీసుకోహలంటారా? లేక, తాలూకాలనా? గ్రామాలని నిర్ణయిస్తే, ఒక రాష్ట్రానికి ఒక చోట అనుకూలం జరిగితే, మరొకచోట మరొకదానికి కొంత కలిసివస్తుంది. తాలూకాను ప్రాతిపదికగా చేసుకున్నా ఇంతే జరుగుతుంది. ఏమైనా, ఏదో ఒకదాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకొనవలసివుంటుంది.

ఈ సందర్భంలో మరొక ముఖ్య విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవలసి వుంటుంది. ఏ ప్రాతిపదికపై సరిహద్దుల నిర్ణయం జరిగినా, ఒక భాషకు చెందిన కొన్ని గ్రామాలేవో మరొక భాషా రాష్ట్రంలో మిగిలిపోక తప్పదు. అంత మాత్రంచేత అన్యాయం జరిగినట్టు భావిస్తే, భాషా రాష్ట్రాల సరిహద్దు వివాదాలు ఎన్నటికీ పరిష్కారం కాబోవు. ఏదైనా ఒక గ్రామంలో—లేదా, ఏవైనా కొన్ని గ్రామాలలో—ఒక భాషా వర్గం వారికి మెజారిటీ వున్నా, ఆ గ్రామం, లేదా, ఆ గ్రామాలు, అదే భాషకు చెందిన రాష్ట్రానికి అనుకొని వుండకపోతే, వాటిని పర భాషా రాష్ట్రంలోనే మిగుల్చక తప్పదు. లేకపోతే, ఇదివరలో అవిభక్త చెన్నరాష్ట్రంలో నిజాం ప్రభుత్వానికి కొన్ని లంక లున్నప్పటి చిక్కులు తిరిగి తలయెత్తగలవు.

ఈ సాధకబాధకా లన్నింటిని గుర్తించి, శ్రీ పటాస్కర్ నిర్ణయాలకు కట్టుబడి, సమస్యను పరిష్కరించుకొనడానికీ ఆంధ్ర, తమిళ ప్రభుత్వాలు సమ్మతించినట్టే, వివాదగ్రస్త ప్రాంతాలలోని ఆంధ్ర, తమిళ ప్రజలు కూడా చిత్తశుద్ధితో సమ్మతించి, ఉభయ రాష్ట్రాల మధ్య ఇతోధికమైన స్నేహసహకారాలు నెలకొనడానికి తోడ్పడగలరనే విశ్వసిస్తున్నాము.



మానవ కుటుంబం

మానవ కుటుంబం సమైక్యాన్ని నిరూపించే ప్రదర్శనం చెన్నపురిలో అమెరికా సమాచార శాఖవారి ఆధ్వర్యాన ప్రారంభమైంది.

పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల కోరికల పరిశీలన

ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసింగరావు హామీ

హైదరాబాద్, జూన్ 10—అభివృద్ధి పథకాలకు ప్రజల ధనాన్ని వినియోగించడంలో ఏమాత్రం దుబారా జరగకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నిన్న సాయంకాలం ఇక్కడ ఇంజనీరుల సమావేశంలో ఉద్బోధించారు.

ఆంధ్ర ఇంజనీరింగ్ అసోసియేషన్ (పి. డబ్ల్యు. డి.) తృతీయ వార్షిక మహాసభకు మంత్రి శ్రీ నరసింగరావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, పి. డబ్ల్యు. డి. ఇంజనీర్లు నిర్వహించవలసిన కార్యక్రమాలు పెరిగిపోయినందువల్ల, వారు తమ కార్యనిర్వహణలో ఉన్నత ప్రమాణాలను పరిరక్షించాలని కోరినారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ సంపద అపారంగా వున్న దృష్ట్యా తృతీయ పంచవర్ష ప్రణాళికలో సహజ సంపదను సద్వినియోగపరచడానికి పెక్కు పథకాలను అమలుపరచేనిమిత్తం అధిక మొత్తాలలో సొమ్మును ఖర్చుచేయవలసి వుంటుందని మంత్రి శ్రీ నరసింగరావుగారు సూచించారు.

ఇంజనీర్ల కోరికలలో కొన్నిటని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని, ఇంజనీరింగ్ వృత్తిలోని ప్రతిభావంతులను ఆకర్షించవలసివున్నదని ఆయన ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులోవున్న ఇంజనీర్ల శ్రేయస్సుకు ఏ విధంగా భంగం కలుగకుండా చూడగలమని ఆయన హామీఇచ్చారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు ఇంజనీర్ల "గ్రేడేషన్" జాబితాలు తయారు చేయబడుతున్నవని ఆయన చెప్పారు.

అసోసియేషన్‌వారి న్యాయమైన కోరికల గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదన్న ఆశాభావాన్ని సభకు అధ్యక్షత వహించిన రిటైర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ డి. ఎ. రావుగారు వ్యక్తపరచారు.

అసిస్టెంట్ ఇంజనీర్ల పదవులకు ప్రమోషన్ల విషయంలో న్యాయాన్ని జరపడానికి 1955 ఏప్రిల్ నుంచి నియమావళిని కచ్చితంగా అమలు పరచాలని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి. సూర్యనారాయణగారు కోరినారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో అన్ని తరగతుల ఉద్యోగుల సర్వీసులను ఏకీకరణ జరపడంలో సీనియారిటీ హక్కులకు భంగం కలుగగలదని ఆయన అన్నారు. తమ హక్కులను పరిరక్షించాలని ఆయన అభ్యర్థించారు.

శ్రీ ఇ. ఎస్. కృష్ణమూర్తిగారు అసోసియేషన్ కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఏ. లక్ష్మణరావుగారు వందన సమర్పణ చేశారు.

ప్రారంభంలో శ్రీ టి. ప్రకాశంగారి మృతిపట్ల సంతాప సూచకంగా సభ్యులు ఒక నిమిషం సేపు మౌనం వహించారు.

ఎలక్ట్రిసిటీ కార్మికులకు ఆదనపు కరువు బత్తెం

—రాష్ట్ర ప్రభుత్వం యోచనలు

హైదరాబాద్, జూన్ 10—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏప్రిల్ నెలనుంచి వందరూపాయల జీతం మీద వున్న తన సిబ్బందికి అదనంగా యిస్తున్న ఆరురూపాయల కరువుబత్తెం, తమకూ యివ్వాలని శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు గల ఆరు జిల్లాలలోని ఆంధ్రా పవర్ సిస్టంలోని 4,000 మంది కార్మికులు చేస్తున్న విజ్ఞప్తిని పరిశీలిస్తున్నదట.

(శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో వున్న ఈ కార్మికుల ప్రతినిధివర్గం, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె.ఎల్. నరసింహారావుగారి నాయకత్వాన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (ఎం.ఎల్.ఏ) గారితో కలిసి, నేడు కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారిని కలుసుకొని, ఎలక్ట్రిసిటీ కార్మికుల చిక్కులను వివరించారు.

గత రెండు నెలలుగా ఆదనపు అలవెన్సు ఇవ్వనందున మే నెలలో జీతాలు తీసుకొనడానికి ఎలక్ట్రిసిటీ కార్మికులు నిరాకరించారు.

ఈ ప్రతినిధివర్గంవారు నిన్నను ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిని కూడా కలుసుకొని, ప్రభుత్వం చేసిన ఉత్తరువులపై వివరణ కోరారు. నెలసరి జీతాలమీద, చివరకు ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలోని వారికి కూడా అదనపు అలవెన్సుఉత్తరువు వర్తించగలదని ఆర్థిక మంత్రి వారికి వివరించారట.

ప్రతినిధివర్గం చెప్పిన విషయాలను శ్రీ సంజీవయ్యగారు శ్రద్ధగా విన్న తరువాత, విషయాన్ని పరిశీలింపజేయడానికి వాగ్దానం చేశారట.

రోజువారీ జీతంమీద పనిచేస్తూ నెలకొకసారి డబ్బు తీసుకొనే కార్మికులకు కూడా అదనపు అలవెన్సు యివ్వాలని ప్రతినిధివర్గంవారు కోరుతున్నారు. కార్మికుల కోర్కె న్యాయమైనందున అధికారులకు సమ్మె నోటీసు కూడా యిచ్చారని, ప్రభుత్వం వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిశీలించి, అవసరమైన చర్య తీసుకొని, సమ్మె అవసరం లేకుండా చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షకు నిరసనగా నిరశన దీక్ష

రాజమహేంద్రవరం, జూన్ 8—ప్రపంచాన్ని సర్వ నాశనం చేసే ఆటం, హైడ్రోజన్ బాంబుల పరీక్షలపట్ల సామాన్య మానవుడు చెందే భయాందోళనలను వ్యక్తపరుస్తూ ఆ పరీక్షలపట్ల నిరసనను తెలిపే నిమిత్తం స్థానిక ప్రముఖ "ప్రేమజ్యోతి" సంపాదకులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు ఈ రోజు ఉదయము 5 గంటల నుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ నెల 18 వ తేదీవరకు అనగా 10 రోజులపాటు వీరి దీక్షను కొనసాగిస్తారు.

"మానవ కుటుంబం"

మద్రాసులో ఛాయాచిత్ర ప్రదర్శనం

మద్రాసు, జూన్ 10—అమెరికా సమాచారశాఖవారు ఏర్పాటు చేసిన "మానవ కుటుంబం" అద్భుత ఛాయా చిత్ర ప్రదర్శనానికి మద్రాసు యూనివర్శిటీ వైస్—చాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనం మెరీనాలో యూనివర్శిటీ ఎగ్జామినేషన్ హాలు గ్రౌండ్సులో ఏర్పాటు చేయబడింది.

అమెరికన్ ఫొటోగ్రాఫర్స్ డీన్ శ్రీ ఎడ్వర్డు స్టైకెన్ సల్పిన కృషి ఫలితమే ఈ ప్రదర్శనం.

డాక్టర్ ముదలియార్ మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి పరిరక్షణకు మిత్రరాజ్యసమితి శక్తివంతమైన సాధనమని, అయితే, మిత్రరాజ్య సమితి తన కార్యసాధనలో విజయవంతం కావడం మానవ కుటుంబ సభ్యులమైన మనందరిపైన ఆధారపడి వున్నదని చెప్పారు.

అమెరికా సమాచార శాఖలో పబ్లిక్ ఎఫెయిర్స్ ఆఫీసర్ శ్రీ జాన్ విగిన్ సభికులకు స్వాగతం చెబుతూ, ఈ ప్రదర్శనంలోని ఛాయా చిత్రాలు శ్రీ స్టైకెన్‌చే నిర్ణయింపబడినవని, అవి మానవ జీవితాన్ని పూర్తిగా ప్రతిబింబిస్తున్నవని చెప్పారు.

డాక్టర్ ఏ. ఎల్. ముదలియార్ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ, గత పది సంవత్సరాలలోను ప్రపంచంలోని పెక్కు దేశాలలో సంభవించిన వ్యక్తికి మానవ కుటుంబ భావం క్రొత్తదేమీ కాదని, కాని, ప్రస్తుతం కొన్ని విభేదాలు కలిగినందువల్ల మానవ కుటుంబం విషయమై అనుమానాలు ఏర్పడినవని పేర్కొన్నారు.

ఈ ప్రదర్శనంలోని చిత్రాలు జననం నుంచి మరణం వరకు మానవ జీవితాన్ని ప్రతిఫలిస్తున్నవని, మానవకుటుంబంలో మిత్రరాజ్యసమితి గొప్ప పాత్రను నిర్వర్తించగలదనే విశ్వసిస్తున్నానని ఆయన చెప్పారు.

ఈ ప్రదర్శనం ప్రత్యేకంగా నిర్మింపబడిన డేరాలో ఏర్పాటు చేయబడింది. ప్రఖ్యాత అమెరికన్ శిల్పి శ్రీ బక్‌మిన్‌స్టర్ ఫుల్లర్ దానిని నిర్మించాడు. అది అల్యూమినియం గొట్టాలతోను, ప్లాస్టిక్ రేకులతోను నిర్మింపబడింది.

మైలాపూర్ శ్రీ పి. కె. శివప్రకాశం పందిన సమర్పణ చేశారు. అమెరికాలో నిర్మింపబడిన "మానవ కుటుంబం" [illegible] ప్రదర్శింపబడింది. [illegible] మెరీనాలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనశాల జూన్ 10 వ తేదీ నుంచి ప్రతిరోజు ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు అమెరికా సమాచార శాఖలో ప్రెస్ సర్వీసెస్ తెరచి వుంచ బడుగలదు.

కువాట్లీతో తిరిగి నాజర్ చర్చ

అలెగ్జాండ్రియా ఆసుపత్రిలో

కయిరో, జూన్ 9—అలెగ్జాండ్రియాలోని మువాసా ఆసుపత్రిలో వున్న సిరియన్ ప్రెసిడెంట్ షుక్రి ఎల్ కువాట్లీతో ప్రెసిడెంట్ నాజర్ నేడు సమాలోచనలు జరిపాడు.

ప్రెసిడెంట్ నాజర్ నిన్న సాయంకాలం ఏ ప్రకటన జరగకుండానే కారులో అలెగ్జాండ్రియాకు వెళ్లి కొంత సేపు ప్రెసిడెంట్ కువాట్లీతో సంభాషణలు జరిపాడు.

వీరు ఉభయులు జరిపిన సంభాషణల తరహాపై అధికార ప్రకటన ఏదీ వెలువడక పోయినప్పటికీ, జోర్డాన్‌లోని కొత్త పరిణామాలను గురించి, ఇతర అరబ్ రాజ్యాలనుంచి ఈజిప్ట్, సిరియాలను వేరుచెయ్యడానికి జరుగుతున్న ప్రయత్నాలను గురించి చర్చ జరిగి వుండవచ్చునని వీరికి సన్నిహితులైన అనధికార వర్గాలవారు అంటున్నారు.

సిరియాలోని పాశ్చాత్య రాజ్యాలపట్ల అభిమానంగల షాబ్ పార్టీ పార్లమెంటులోని తన ప్రతినిధుల నందరను ఉపసంహరించుకొనడానికి చేసిన బెదిరింపును గురించి కూడా నాజర్, కువాట్లీలు చర్చించి వుండవచ్చునని ఈ వర్గాలవారే అన్నారు.

ప్రెసిడెంట్ కువాట్లీ వైద్య పరీక్ష నిమిత్తం శుక్రవారంనాడు అలెగ్జాండ్రియాకు వచ్చాడు. ప్రెసిడెంట్ నాజర్‌తో సంభాషణలకు పిమ్మట చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాడు.

ఈజిప్షియన్ ఉద్యోగుల బహిష్కృతి

హుస్సేన్‌రాజు ఉత్తరువు

అమ్మాన్, జూన్ 9—అమ్మాన్‌లోని ఈజిప్షియన్ మిలిటరీ ఉద్యోగి కర్నల్ పాద్‌హిలాల్‌ను, జెరూసలెంలోని ఈజిప్షియన్ కాన్సల్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్‌ను నేడు జోర్డాన్‌నుంచి వెళ్లిపోవలసినదిగా హుస్సేన్ రాజు ఉత్తరువు చేశాడని, మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీకు నేడు యిక్కడ ప్రకటించింది.

వీరు ఉభయులు నేడు కయిరోకు రాగల రనుకొంటున్నారు.

జోర్డాన్ విదేశాంగమంత్రి సమీర్ రిఫాయ్ నిన్న మధ్యాహ్నం ఈజిప్షియన్ ఛార్జి-డి-ఎఫైయిర్స్‌కు హుస్సేన్ రాజు ఉత్తరువును గురించి తెలియజేశాడట.

తిరిగి సవూద్-హుస్సేన్ రాజుల సమావేశం

రెండవరోజు చర్చల వివరాలు

అమ్మాన్, జూన్ 9—సవూదీ అరేబియా రాజు సవూద్, జోర్డాన్ రాజు హుస్సేన్‌లు నేడు తమ రెండు దేశాలకు సమష్టిగా ప్రయోజనకరమైన సమస్యలను గురించి చర్చించారు.

తన ఏడు రోజుల సందర్శనలోను రెండవ రోజున సవూద్ రాజు హుస్సేన్ రాజుతో అమ్మాన్‌కు వెలుపల వున్న ఉద్యాన వ్యవసాయ కళాశాలలో విందారగించాడు.

ఉభయ దేశాల సంబంధాలు బలపరుచుకొనడానికి వీలుగా ఒక ఒడంబడిక కుదుర్చుకొన్నామని, ఉభయ దేశాలలోని ప్రతినిధుల ప్రతిపత్తిని హెచ్చించామని వీరు ఒక ప్రకటన చెయ్యవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

రెండు దేశాల రాజులు జరిపే ఇతర సమావేశాలకు జోర్డాన్ ప్రధాని సయ్యద్ ఇబ్రహీం హాషి, విదేశాంగ మంత్రి సమీర్ రిఫాయ్, ఆస్థాన మంత్రివర్గం నాయకుడు కూడా హాజరౌతారు.

జోర్డాన్ ప్రధాని, విదేశాంగ మంత్రి నేడు అమ్మాన్‌లోని ఈజిప్షియన్ ఛార్జి—డి ఎఫైయిర్స్‌తో సమావేశం జరిపారు. వీరు ముఖ్య విషయాలను గురించి చర్చించుకొన్నారని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

సవూద్‌రాజు నేడు శ్రీ రిఫాయ్‌తో కలిసి విందారగించ నున్నాడు. రేపు హుస్సేన్ రాజుతో కలిసి జోర్డాన్ సైనికు విన్యాసాలను దర్శిస్తాడు.

నేపాల్ ప్రధాని టంకప్రసాద్ ఆచార్యను మలయా రావలసిందిగా మలయా ప్రధాని రహమాన్ ఆహ్వానం పంపినాడని ఖట్మండూ వార్త.

శ్రీ నేతి వెంకట చలపతి కాలధర్మం

ఒంగోలు, జూన్ 9—ఆంధ్ర హరిజన సేవక్ సంఘం కార్యదర్శి శ్రీ నేతి వెంకట చలపతిగారు నేటి వుదయం 5-30 గంటలకు యిక్కడ పరమపదించారు.

ఈయన భౌతికకాయం గుంటూరుకు కొనిపోబడినది.

శ్రీ వెంకట చలపతిగారు మూడు, నాలుగు రోజుల క్రితం సకుటుంబంగా తిరుపతి నుంచి తిరిగి వస్తూ నెల్లూరులో దిగారు. పడదెబ్బ తగిలి ఈయన మూర్ఛపడ్డారు. తరువాత గుండె జబ్బు రాగా ఈయన ప్రయివేటు ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స పొందారు.

ఈ సంగతి తెలిసి గుంటూరులోని ఆయన మిత్రులు డాక్టర్ ఆమంచర్ల శేషచలపతిరావు గారు నెల్లూరు వెళ్లి శ్రీ నేతి చలపతిగారిని కారులో గుంటూరు తీసుకువస్తున్నారట. శుక్రవారం వుదయం శ్రీ నేతి చలపతిగారికి జ్వరం తీవ్రంగా తగిలింది. అంతట ఒంగోలులో ఆగి ఈయనను ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు. ఆదివారం వుదయం ఈయన చనిపోయినారు.

శ్రీ నేతి చలపతిగారి వయస్సు 60 సంవత్సరాలు. ఈయన కాంగ్రెస్ సేవలోను, హరిజన సంక్షేమ కార్యక్రమాలలోను ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. 1920 వ సంవత్సరంలో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని అప్పటినుంచి ఈయన దేశసేవలోనే తన జీవితం అంకితం చేశారు. ఈయన స్వామి సీతారాంకు సన్నిహితులు. 1952 వ సంవత్సరంలో స్వామి సీతారాంతోపాటు శ్రీ నేతి చలపతి గారుకూడా ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష అవలంబించారు.

శ్రీ నేతి చలపతిగారికి భార్య, ముగ్గురు కుమార్తెలు కలరు. ఒక కుమారుడు పి. డబ్ల్యు. డి. అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ వెంకటేశ్వర్లుగారు మరొకరు డాక్టర్ నారాయణమూర్తిగారు (అసిస్టెంటు సర్జన్ కె. జి. హాస్పిటల్, విశాఖపట్టణం).

శ్రీ నేతి చలపతిగారికి చికిత్స చేసిన డాక్టర్ రామకృష్ణగారు, "ఇన్‌ఫ్లుయెంజా" వ్యాధివలన చనిపోయినట్లు "ఆంధ్రప్రభ" విలేకరికి డాక్టర్ తెలియజేశారు.

'శ్రీ పటాస్కర్ న్యాయమే చేస్తారు'

శ్రీ అనంతశయనంఅయ్యంగార్ విశ్వాసం

మద్రాసు, జూన్ 10—"ఆంధ్రప్రదేశ్—మద్రాసు సరిహద్దు వివాదాల పరిష్కారానికి నియమించబడిన శ్రీ పటాస్కర్ న్యాయం చేస్తారన్న విశ్వాసం నాకు కలదు" అని లోకసభ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ నేడు "ఆంధ్రప్రభ" ప్రతినిధితో అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు హైదరాబాద్ నుండి ఇక్కడికి వచ్చారు.

శ్రీ పటాస్కర్ నిర్ణయానికి ఉభయులు కట్టుబడి వుంటారని కూడా ఆయన అన్నారు.

మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్‌గా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పాలపెల్లి సీతారామయ్య సోమవారంనాడు ఎన్నుకొనబడినారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో దక్షిణ, పశ్చిమ ప్రాంతాలలో పెట్రోలు అన్వేషణకోసం ఫిలడెల్ఫియాలోని సన్ ఆయిల్ కంపెనీతో ఇటీవల ఒడంబడిక చేసుకుంది.

శ్రీ చందూలాల్ త్రివేది

ప్లానింగ్ కమిషన్ సభ్యుడుగా నియామకం సంభవమట

న్యూఢిల్లీ, జూన్ 9—ఒరిస్సా గవర్నర్‌గా నియమింపబడనున్న మంత్రివర్గం కార్యదర్శి శ్రీ వై. ఎన్. సుక్థాంకర్ జులై ఆరంభంలో ఇప్పటి ఒరిస్సా గవర్నర్ శ్రీ భీమసేన్‌సాచార్ నుంచి పదవీ స్వీకారం చేయగలరని భావింపబడుతున్నది.

ఒరిస్సా గవర్నర్‌గా శ్రీ సుక్థాంకర్ నియామకం గురించి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ సాచార్ నియామకం గురించి త్వరలోనే అధికార ప్రకటన వెలువడగలదని భావింపబడు తున్నది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది మంగళవారంనాడు న్యూఢిల్లీ వచ్చినప్పుడు తుది ఏర్పాట్లను గురించి చర్చలు జరగవచ్చు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ త్రివేది పదవీ విరమణ అనంతరం ప్లానింగ్ కమిషన్ సభ్యుడు కాగలరని ఇప్పటి సూచనలు తెల్పుతున్నాయి.

కాశ్మీర్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికల పోటీలో పంచాయతీ ఉపాధ్యాయుల, స్థానిక స్వపరిపాలన సంస్థల నియోజకవర్గం నుంచి 19 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు.

ఇటలీ పత్రికల గౌరవ ప్రతిపత్తుల రక్షణకై జర్నలిస్టులు, ఎడిటర్లు కలిసి "కోర్టు ఆఫ్ ఆనర్"ను ఏర్పాటు చేసుకున్నారని రోమ్ వార్త.

ప్రభుత్వ పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం

కేరళ ప్రభుత్వం ఆలోచన

తిరువేండ్రం, జూన్ 7—నేడు కేరళ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంలో పరిశ్రమ శాఖామంత్రి శ్రీ కె. పి. గోపాలన్ ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రభుత్వ నిర్వహణలో వుండే పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం అనే సమస్యపై ప్రభుత్వం ఆలోచిస్తూ వున్నదన్నాడు.

1948 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూపాయల వరకు పెట్టుబడి పెట్టి నాలుగ కార్యక్రమాలను ప్రారంభించింది. వీటిలో ఖనిజ పరిశ్రమ, ప్లైవుడ్ పరిశ్రమ లాభాలు ఆర్జిస్తున్నవని అన్నాడు.

రాష్ట్రంలో కొత్త రబ్బరు ఫ్యాక్టరీని నెలకొల్పడం విషయమై ఆలోచన వున్నదని ఎక్కడ దీనిని నెలకొల్పడమనే దింకా నిర్ణయం కాలేదని మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చాడు.

పోలీసు ఆఫీసర్లపై ఫిర్యాదు

ఏప్రిల్ 5 వ తేదీనుంచి రాష్ట్రంలోని పోలీసు ఆఫీసర్లపై తనకు ఫిర్యాదులు చేరుతున్నాయని, పోలీసు శాఖను సమర్థంగా చేయాలని ప్రతిపాదన ఆలోచనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు.

సంపదలపై పన్ను

మదింపు, మినహాయింపు పద్ధతుల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 8—ఇండియా ప్రభుత్వం కొత్తగా ఉద్దేశించిన సంపదల పన్ను 26,000 మంది వ్యక్తుల మీదను, 4,000 అవిభక్త హిందూ కుటుంబాల మీదను, 6,000 కంపెనీల మీదను, విధిస్తారని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. వ్యక్తులు అయితే రెండు లక్షల రూపాయలు, అవిభక్త హిందూ కుటుంబాలు అయితే మూడు లక్షలు, కంపెనీలు అయితే (అప్పులు పోను) అయిదు లక్షలకు మించిన ఆస్తిపాస్తులను కలిగి వున్నప్పుడు ఈ సంపదల పన్నును విధిస్తారు.

వ్యక్తులు లేదా కుటుంబాలకు చెందిన అన్ని రకాల ఆస్తిపాస్తుల విలువమీద ఈ పన్ను విధిస్తారు. అయితే, కొన్ని రకాల ఆస్తులను లెక్కలో మినహాయిస్తారు. వానిలో ప్రధానమైనవి యివి:—

(1) వ్యవసాయపు భూములు, పంటలు, చెట్లు, పశువులు వగైరాలు (2) ధర్మ సంస్థలు, మత సంస్థల తరఫున ట్రస్టుగా వున్న ఆస్తులు (3) జాయింటు కుటుంబంలోని వాటాదారు భాగం (4) సేకరి రాని ఇన్సూరెన్సు సొమ్ము, ప్రావిడెంట్ ఫండ్సు విల్వలు (5) కొన్ని రకాల గవర్నమెంటు బాండులు (6) [illegible] నులు, వస్తువులు, నగలు, దుస్తులు, వ్యక్తిగతంగా వినియోగపడే తదితరాలు (మొత్తం 25,000 రూపాయలకు మించకుండా, (7) వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన సామానులు, పరికరాలు (మొత్తం 2,500 రూపాయలకు మించకుండా.)

ఇలా మదింపు వేసిన తరువాత సంపదల పన్నును కింది రేట్లలో విధిస్తారు:—

వ్యక్తులు అయితే మొదటి రెండు లక్షలమీద, అవిభక్త హిందూ కుటుంబాలు అయితే మొదటి మూడు లక్షల మీద సంపదల పన్ను వుండదు. ఆ తరువాత మిగిలిన పది లక్షలమీద నూటికి అర్ధ రూపాయి, ఆ తరువాత మిగిలిన పదిలక్షలమీద నూటికి రూపాయి, ఇంకా మిగిలిన మొత్తంమీద నూటికి రూపాయిన్నర చొప్పున పన్ను విధిస్తారు.

ఈ రేట్ల ప్రకారం సంపదల పన్ను పాలుసరి మొత్తం కింది విధంగా వుంటుంది.

ఆస్తుల విలువ	మొత్తం పన్ను
3 లక్షల రూ.	5,00 రూ.
5 ,, ,,	15,00 రూ.
10 ,, ,,	4,000 రూ.
20 ,, ,,	13,000 రూ.
50 లక్షల రూ.	57,000 రూ.

అవిభక్త హిందూ కుటుంబాలు అయితే ఇంతకు కొంచెం తక్కువ మొత్తాలలో సంపదల పన్ను చెల్లించవలసి వుంటుంది.

కంపెనీలు అయితే మొదటి అయిదు లక్షలమీద పన్ను చెల్లించ నవసరంలేదు. మిగిలిన మొత్తం మీద నూటికి అర్ధరూపాయి చొప్పున సంపద పన్ను వసూలు చేస్తారు. ఈ పన్ను భారం వ్యక్తులమీదను, హిందూ అవిభక్త కుటుంబాల మీద కంటె కంపెనీలమీద తక్కువగా వుంటుంది. అప్పులు పోను ఆస్తుల విలువమీద కంపెనీలు సాలుసరిని చెల్లించవలసిన సంపదల పన్ను మొత్తాలు యిలా వుండగలవు.

ఆస్తుల విలువ	మొత్తం పన్ను
10 లక్షల రూ.	2,500 రూ.
20 లక్షల రూ.	7,500 రూ.
50 లక్షల రూ.	22,500 రూ.

ఆస్తుల విలువ మదింపు వేయడం న్యాయమైన పద్ధతిలో జరుగుతుంది. పెట్టుబడులకు మార్కెటు రేటున కిమ్మతు కడతారు. స్థిరాస్తులకు కిమ్మతు కట్టడంలో ఆ విషయాలలో నిపుణులైన వారితో ఏర్పడిన కమిటీకి అప్పీలు చేసుకొనే అవకాశం యిస్తారు. కంపెనీలకు "యూనిట్" సంతటినీ ఒక్కటిగా పరిగణించి, బ్యాలెన్సు షీటు విలువ ప్రకారం మదింపు వేస్తారు.

ఆదాయం పన్ను ఆఫీసర్లు ఆదాయం పన్నుతోపాటు సంపదల పన్నును కూడా మదింపు వేస్తారు. సొమ్ము వసూలుకు, అప్పీళ్లకు ఆదాయం పన్ను చట్టం కింద వున్న సౌకర్యాలన్నీ సంపదల పన్నుకు కూడా వుంటాయి.

టారిఫ్ కమిషన్ చేసిన సిఫారసు మేరకు బెల్టింగు పరిశ్రమకు మరో రెండేళ్లపాటు—అంటె 1959 డిసెంబర్ 31 వ తేదీ వరకు రక్షణ కాలాన్ని పొడిగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఒక అధికార ప్రకటన చేసింది.

బర్మా కొత్త ఆర్థిక విధానం

ప్రధాని ఉ ను వివరణ

రంగూన్, జూన్ 9—బర్మాలో శాంతి భద్రతల పరిస్థితిని, ఆర్థిక సాంఘిక పరిస్థితులను పరిశీలించడానికి బర్మా చతుర్వర్ష ప్రణాళిక క్రింద పెక్కు కమిటీలు ఏర్పాటు చెయ్యబడగలవని బర్మీస్ ప్రధాని ఉ ను నిన్న యిక్కడ అన్నాడు.

ప్రభుత్వోద్యోగులు, రాజకీయ కార్యకర్తలు హాజరైన సమావేశంలో ప్రసంగిస్తూ శాంతి భద్రతలకు సంబంధించిన కమిటీ సాయుధబలాల పెంపు అవసరమో కాదో పరిశీలించగలదని, మరొక కమిటీ అభియోగాలు సత్వరంగా విచారించబడడానికి వీలుగా ఇంకా ఎక్కువ మంది న్యాయమూర్తులను నియమించే కార్యక్రమాన్ని సిద్ధం చేయగలదని ఆయన వివరించాడు.

మూడవ కమిటీ జిల్లాలలోని ప్రభుత్వోద్యోగుల నైతిక పరిస్థితిని పరిశీలించగలదని ఆయన అన్నాడు.

ప్రభుత్వ ఆర్థిక విధానం నాలుగు విభాగాలుగా విభజింపబడగలదనీ, కొన్ని సంస్థలు పూర్తిగా ప్రభుత్వం చేతనే నిర్వహించబడగలవనీ, కొన్ని ప్రభుత్వం, పౌరులు, విదేశ సంస్థలు సమష్టిగా నిర్వహించగలవనీ, కొన్ని ప్రభుత్వం విదేశీ సంస్థలను నిర్వహించగలవని, కొన్ని విదేశీయులు, ప్రజలు నిర్వహించగలరని శ్రీ ఉ ను అన్నాడు.

కొన్ని కీలక ప్రాజెక్టులు తప్పితే మిగిలినవన్నీ ప్రయివేటు వర్గం నిర్వహణకు విడిచిపెట్టబడవలెనని బర్మా ప్రధాని అన్నాడు.

సాంఘిక పరిస్థితుల పరిశీలనకు నియమింపబడే కమిటీ దేశంలోని ప్రస్తుత విద్యా విధానంలో చెయ్యదగు మార్పులను గురించి పరిశీలిస్తున్నది.

ఇటలీ ప్రభుత్వంలో అగమ్య పరిస్థితి

వోట లెక్కింపులో పొరపాటు ఫలితంగా

రోమ్, జూన్ 8—పార్లమెంటులో నేటి ప్రాతఃకాలం లభించిన ఒక వోటు మెజారిటీ గెలుపు నిజానికి ఒక వోటు తక్కువ పరాజయమని తేలడంతో ఇటాలియన్ ప్రభుత్వం నేటి రాత్రి అగమ్య పరిస్థితిలో పడ్డది.

రెండు వారాల క్రితం మైనారిటీ క్రిస్టియన్ డెమొక్రాట్ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన కొత్త ప్రధాని సెనెటర్ అడోనె జోలీ నేటి రోజంతా ఇటలీ ప్రెసిడెంట్ సీనార్ గియోవన్ని గ్రోంచీ తోను, ఇతర మంత్రులతోను సంప్రతింపులు జరిపాడు.

తక్షణంలో నేటి రాత్రి జరపడానికి ఏర్పాటుచెయ్యబడిన మంత్రివర్గం సమావేశాన్ని రద్దుచేశాడు. ఈ సమావేశంలోనే ప్రభుత్వం రాజీనామా చెయ్యాలనే ప్రతిపాదనను ఆయన

మంత్రివర్గం తిరిగి ఎప్పుడు సమావేశమయ్యేదీ నిర్ణయించబడలేదు. కాని మంగళవారం నాడు పార్లమెంటు పునస్సమావేశమయ్యేవరకు ఆయన వేచివుండవచ్చు ననుకొంటున్నారు.

మంగళవారం సమావేశంలో వోట్ల లెక్కింపులో జరిగిన పొరపాటుతోపాటు, జరిగిన యితర లోపాలు కూడా బయటపడి, ప్రభుత్వానికి అనుకూల పరిస్థితి ఏర్పడవచ్చు ననుకొంటున్నారు.

మేసిడోనియా పీపుల్స్ రిపబ్లిక్‌లో 8 రోజులు పర్యటించిన అనంతరం యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో స్కాప్లిక్‌లోని నేషనల్ అసెంబ్లీలో జూన్ 2 వ తేదీన విందుచేశాడు. ఆ విందులో మదామ్ జోవాన్ కాబ్రాజ్‌తో ప్రెసిడెంట్ టిటో నాట్యం చేశాడు

సూయజ్ కాల్వ సుంకాలు

ఫ్రాన్సునుంచి స్టర్లింగ్ రూపంలో పుచ్చుకొనడానికి ఈజిప్ట్ అంగీకారం

కయిరో, జూన్ 9—సూయజ్ కాల్వ గుండా ప్రయాణం చేసే ఫ్రెంచి నౌకలు తమ సుంకాలను స్టర్లింగ్‌లో చెల్లించడానికి ఈజిప్షియన్ ప్రభుత్వం అనుమతించగలదని నేడు యిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

చాలకాలం సూయజ్ కాల్వను బహిష్కరించిన ఫ్రాన్సు తిరిగి దానిని ఉపయోగించడానికి నిర్ణయించుకొన్నదని ఈజిప్షియన్ ప్రభుత్వం ఆర్థిక మంత్రి కార్యాలయం ప్రతినిధి నిన్న ప్రకటించడానికి వెంబడినే నేడు ఈ ప్రకటన చెయ్యబడింది.

సూయజ్ కాల్వగుండా వెళ్లే నౌకలు తమ సుంకాన్ని స్టర్లింగులో చెల్లించడానికి అనుమతించవలసినదిగా ఫ్రాన్సు కోరిందని ఈ ప్రతినిధి అన్నాడు.

ఈజిప్షియన్ ఆర్థిక మంత్రి కార్యాలయ ప్రతినిధి నేడు ఈ ప్రకటన చేస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"సూయజు కాల్వలో ప్రయాణించే ఫ్రెంచి నౌకలు ట్రాన్స్‌ఫర్ చెయ్యడానికి చిక్కులేని స్టర్లింగు రూపంలో సుంకాలను చెల్లించే పక్షంలో ఈజిప్షియన్ ప్రభుత్వానికి అభ్యంతరం వుండబోదు. ఈజిప్షియన్ ప్రభుత్వం స్విస్ రాయబారి కార్యాలయం ద్వారా ఫ్రెంచి ప్రభుత్వం తెలిపిన కోరికను ఆమోదించింది."

పశ్చిమ ఆసియాలో బలప్రయోగం

రష్యా సందేశానికి పాశ్చాత్య రాజ్యాల సమాధానం

లండన్, జూన్ 9—పశ్చిమ ఆసియాలో బలప్రయోగాన్ని వర్జించడానికి సమ్మతిస్తూ ఒక సమష్టి ప్రకటన చెయ్యాలన్న ఏప్రిల్ 19 వ తేదీనాటి సోవియెట్ సందేశానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు త్వరలోనే సమాధానమీయగలవని ఒక విశ్వసనీయవర్గంవారు నేడు యిక్కడ పేర్కొన్నారు.

రష్యా తన సందేశాన్ని మూడు పాశ్చాత్య రాజ్యాలకు విడివిడిగా అందజేసింది. పశ్చిమ ఆసియాలో పాశ్చాత్య రాజ్యాలు జోక్యం పెట్టుకొంటున్నవని రష్యా నిందించడమేగాక ఐసెన్‌హోవర్ ప్రణాళికను, బాగ్దాద్ రక్షణ సంధిని విమర్శించింది. పాశ్చాత్య రాజ్యాలు తమ సమాధానంలో రష్యా ఆరోపణలను అంగీకరించబోవనీ, బ్రిటన్ తన సమాధానం ముసాయిదాను బాగ్దాద్ సంధి రాజ్యాలకు కరాచీ సమావేశంలో చూపించిందనీ ఈ వర్గాలవారు అన్నారు.

ఈ వారంలోనే బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ ఈస్టర్‌లో అందజేసిన లేఖకు జవాబిస్తాడనుకొంటున్నారు.

పశ్చిమ ఆసియా సమస్యల పరిష్కారం

శ్రీ హామర్‌షెల్డ్ ఆశాభావం

న్యూయార్క్, జూన్ 8—సూయజ్ కాల్వ నిర్వహణకు సంబంధించి ఈజిప్షియన్లు విధిస్తున్న షరతులను గురించి వారితో తాను మరుసుగా ఉత్తరప్రత్యుత్తరాలను జరుపుతున్నానని మిత్రరాజ్య సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడిక్కడ విశదం చేశాడు.

సూయజ్ కాల్వపై వివాదాలు ఏర్పడగల పక్షంలో వాటిని తీర్పుకై హేగ్‌లోని ప్రపంచ న్యాయస్థానానికి ప్రతిపాదించాలనే సూచనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు అధికార రీత్యా ప్రకటించడంలో ఈజిప్షియన్ ప్రభుత్వం ఇక ఆట్టేకాలం ఆలస్యం చేయబోదనే తాను ఆశిస్తున్నానని ఆయన తెలియజేశాడు.

శ్రీ హామర్‌షెల్డ్ ఇంకా యిలా వివరించాడు:

"సూయజ్ కాల్వ వివాదాలపై విచారణ జరిపే అధికారం ప్రపంచ న్యాయస్థానానికి కలదని అంగీకరించడం అన్నిటికంటె తొలి చర్య కావలసి వున్నది. ఈజిప్షియన్ ప్రభుత్వం ఈ విషయాన్ని తన ఏప్రిల్ 24 వ తేదీ నాటి షరతుల ప్రకటనలో పేర్కొన్నది. ఇప్పుడింక అంతర్జాతీయ న్యాయస్థానపు అధికారాన్ని గుర్తిస్తున్నట్లు ఒక ప్రకటనను చేయడం, దానిని మిత్రరాజ్య సమితిలోను, ఆ న్యాయస్థానంలోను పదిలపరచడం జరగవలసి వున్నది.

"మొత్తం మీద పశ్చిమ ఆసియాలో పరిస్థితి ఆశావహంగానే వున్నదని చెప్పవలసి వున్నది. అక్కడ పరిస్థితిని చక్కబరచడానికి నేపథ్యంలో నిర్విరామ చర్చలు కొనసాగుతున్నవి. త్వరలోనే ఒకనాడు ఈ తెర తీసివేయబడడంతో పరిస్థితి బాగా అభివృద్ధి చెందినట్టు తెలుసుకొని మనం ఆశ్చర్యపడగలమని నేను భావిస్తున్నాను.

"అయితే, అరబ్—ఇజ్రాయిల్ విభేదాలను శాశ్వతంగా తొలగించడానికి సంప్రతింపులు ప్రారంభమైనవని అనుకొనడం మాత్రం తొందరపాటే కాగలదు."

సిసిరో భవనం బయటపడిందా?

ఆర్పినో (ఇటలీ), జూన్ 8—2,000 సంవత్సరాల క్రితం రోము నగరంలో నివసించిన మహావక్త సిసిరో భవనం శిథిలాలు కనుగొన్నట్టు ఇటలీ పురాతత్వవేత్త ప్రొఫెసర్ మైకేల్ జాకోబెల్లి తెలుపుతున్నాడు. ప్రొఫెసర్ జాకోబెల్లి పాదిరీ కూడా. తాను కనుగొన్న శిథిలభవన ప్రాంతం సిసిరో తన ఇంటిని గురించిన వర్ణనతో సరిగ్గా సరిపోతున్నదని ఆయన అంటున్నాడు. రోము నగరానికి ఆగ్నేయంగా 60 మైళ్ల దూరంలోని ఆర్పినో అనే చిన్న పర్వత పట్టణంలోని ఒక డొమినికన్ చర్చి పక్కన ఈ ఇల్లు వుందని, ఈ యింటి గోడల పునాదులు, ఒక తలుపు వున్నాయని ఈయన అన్నాడు. ఇంటి పునాదులు దీర్ఘచతురస్రాకారంగా—125 అడుగుల పొడవు, 70 అడుగుల వెడల్పు—ఉంది. ఈ ఇంటి ముఖద్వారం ఇప్పుడు చర్చి గోడలోకి పెట్టి వుంది. చర్చిలో కొంతభాగం ఈ ఇంటి పునాది పైనే ఉన్నదని ప్రొఫెసర్ జాకోబెల్లి అన్నాడు.

నానాటికి ఇండియా స్టర్లింగ్ నిల్వల తరుగుదల

"లండన్ టైమ్స్" పత్రిక హెచ్చరిక

లండన్, జూన్ 5—స్టర్లింగ్ ప్రాంతపు బంగారం, డాలర్ నిల్వల తాజా పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ ఇండియా స్టర్లింగ్ నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నవని "లండన్ టైమ్స్" పత్రిక నేడు హెచ్చరిక చేసింది.

క్రిందటి ఏప్రిల్ 26 వ తేదీ నాటికి రిజర్వు బ్యాంకిలో 50,490 లక్షల రూపాయల నిల్వలు వుండగా అవి మే 24 నాటికి 46,940 లక్షలకు తగ్గిపోయినవని ఈ పత్రిక ఆర్థిక శాఖ సంపాదకుడు వ్రాశాడు.

ఆయన ఇంకా ఇలా వివరించాడు: "దీని ఫలితంగా క్రిందటి నెలలో ఇండియా బంగారం, డాలర్ నిల్వలు ఎంతవరకు తగ్గిపోయినవో ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. ఏమైనా, మొత్తం స్టర్లింగ్ ప్రాంతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తూ వుండడానికి కొంతవరకు కారణం ఇండియా బంగారం, డాలర్ నిల్వలు ఈ విధంగా క్రమంగా తరిగిపోతూ వుండడమేనని చెప్పక తప్పదు."

రాయిటర్ వార్తా సంస్థ ఆర్థిక శాఖ సంపాదకుడు శ్రీ సిప్పీ గాంపెల్ ఇలా వ్రాస్తున్నాడు:

"ప్రస్తుతం స్టర్లింగ్ ప్రాంతపు బ్యాంకి నుంచి ఎక్కువ సొమ్మును వాడుకొంటున్నది ఇండియా; ఈ బ్యాంకిలో ఎక్కువగా జమకడుతున్నది ఆస్ట్రేలియా. ఇండియా తన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు సందర్భంలో చేసుకుంటున్న దిగుమతులకై తన స్టర్లింగ్ నిల్వలను విశేషంగా వాడుకుంటున్నది. ఇందువల్ల తక్కిన స్టర్లింగ్ ప్రాంత వ్యవస్థకు ఒత్తిడి తగులుతున్నది. అయితే, అదృష్టవశాత్తు ఆస్ట్రేలియా ఈ ఏడు తనకు అధికంగా ఉత్పత్తి అయిన ఉన్నిని ఎగుమతి చేయడంవల్ల లభించిన మొత్తాలను ఈ బ్యాంకిలో జమకడుతున్నది.

"ఒకటి మాత్రం స్పష్టం: ఇండియా తన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరంలోనే మొత్తం అయిదేళ్లలోను తాను వాడుకోదలచిన స్టర్లింగ్ నిల్వలను వాడివేసుకున్నది. క్రిందటి ఫిబ్రవరి, మార్చి నెలలలో ఇండియా అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి 1270 లక్షల డాలర్లను తీసుకొని వాటిని తాత్కాలికంగా లండన్‌లో దాచుకున్నది. అయినప్పటికి అది లండన్ బ్యాంకి నుంచి తన స్టర్లింగ్ నిల్వలను వాడుకొనడం తప్పలేదు. ఈ సంవత్సరంలో ఇంతవరకు ఇండియా ఈ బ్యాంకినుంచి, తనకు అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి లభించిన దానికి సుమారు రెట్టింపు మొత్తాన్ని వాడుకున్నది.

"ఈ విధంగా తరిగిపోగా ఇప్పుడు ఇండియాకు స్టర్లింగ్ నిల్వలు, దాని పేర జమలో వుండాలని నిర్ణయించబడిన కనీసపు మొత్తానికి (30 కోట్ల పౌనులు) మించి 5 కోట్లు మాత్రమే మిగిలి వున్నవి. ఇండియా ఇప్పుడు వాడుకుంటున్న ప్రమాణంలోనే ఇక ముందుకూడా వాడుకుంటే ఈ అయిదు కోట్లు కొద్దిపాటి వారాలలో అరిపోగలవు. ఇండియా చేసుకుంటున్న దిగుమతులకై అది ఈ పాటికే కేటాయించబడి వుండవచ్చు కూడా.

"కాగా, మరికొద్ది కాలంపాటు కాలక్షేపం చేయడానికి ఇండియాకు అంతర్జాతీయ ద్రవ్య నిధిలో వాడుకోడానికి ఇంక 730 లక్షల డాలర్లు వున్నవి."

లండన్, జూన్ 8—కామన్వెల్త్ లేబర్ పార్టీల పది రోజుల సమావేశం నేడు ఇక్కడ పూర్తికాగానే ఒక తీర్మానం చేస్తూ సమావేశంలో పాల్గొన్న ప్రాంతాలు కామన్వెల్త్ అసోసియేషన్‌ను స్థాపించాలని అన్నవి.

మధ్య ఆఫ్రికా, ఉత్తర, దక్షిణ రొడీషియా, న్యాసాల్యాండ్‌ల ఫెడరేషన్ ఏర్పాటును నిరసిస్తూ ఈ మూడు ప్రాంతాలకు స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వాలని, వయోజన వోటింగు ప్రాతిపదికగా గల ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రూపొందించాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటన తెలుపుతూ వుంది.

ఢిల్లీలో ఒక్క రోజులోనే 4,750 మందికి జ్వరం

మద్రాసు, బొంబాయి నగరాలలో ఇన్‌ఫ్లుయెంజా కొంతవరకు తగ్గుదల

మద్రాసు, జూన్ 9—మద్రాసు, బొంబాయి నగరాలలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగ్గుముఖం చూపినప్పటికీ, ఢిల్లీలో చాలా ప్రబలంగా వుంది. నిన్న ఒక్క రోజుకే 4,700 మందికి ఈ వ్యాధి సోకినట్టుగా రిపోర్టులు వచ్చినవని ఢిల్లీ ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు.

మద్రాసు నగరంలో ఈ వ్యాధి తగ్గుతున్నదనడం ఖాయమని మద్రాసు కార్పొరేషన్ అధికారులు ప్రకటించారు.

శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం రాత్రి 9—30 గంటల లోపున 38 మంది మాత్రమే అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడినారు. నేడు మరొక 20 మంది అంటువ్యాధుల ఆసుపత్రి నుంచి ఇళ్లకు పంపించివేయబడినారు.

ఆసుపత్రిలో మొత్తం 300 మంది రోగులు మాత్రమే వున్నారు.

జనరల్ ఆసుపత్రి ఔట్ పేషెంట్స్ వార్డులో 40 మంది ఇన్‌ఫ్లుయెంజా రోగులకు మాత్రమే చికిత్స చేయబడింది.

టెలిఫోన్స్, డిస్ట్రిక్ట్ మేనేజర్ ఒక ప్రకటన చేస్తూ టెలిఫోన్ స్టేషన్‌లలోని సిబ్బంది కూడా ఇన్‌ఫ్లుయెంజా వ్యాధికి గురియైనారని, పౌరుల సంఖ్య బాగా తగ్గిపోతున్నదని, ఇంతవరకు ప్రజలకు ఎంతమాత్రం ఇబ్బంది కలిగించకుండానే అన్ని సర్వీసులు పని చేయగలిగినవని అయితే, ట్రంక్‌కాల్స్ మాత్రం బాగా జాగు కావచ్చునని పేర్కొన్నాడు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడానికై కొంతవరకు మాత్రమే శిక్షణ పొందిన ఆపరేటర్లు డ్యూటీలలో చేర్చబడినారని, ప్రజలు ఈ విషయం గమనించి టెలిఫోన్ శాఖ సిబ్బందితో సహకరించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశాడు.

గత శనివారంనాడు ఢిల్లీలో 4,700 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినట్టుగా రిపోర్టు అయిందని, ఒక్క రోజు ఇంత ఎక్కువ మందికి వ్యాధి సోకడం ఇదే నని ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు.

శనివారం సాయంత్రం వరకు ఢిల్లీ నగరంలోను, పరిసర ప్రాంతాలలోను మొత్తం 15,270 మందికి ఈ వ్యాధి సోకినట్టు ఆసుపత్రులలో నమోదు చేయబడింది.

ఢిల్లీలోని పారిశ్రామిక ప్రాంతమైన షహ్‌దరాలో శనివారం ఒక్కరోజునే 1,005 మందికి ఈ వ్యాధి తగిలింది. శుక్రవారంనాడు ఇదే ప్రాంతం నుంచి 431 కేసులు మాత్రమే వచ్చినవి. వ్యాధి మరింత ప్రబలంగా వున్నది మొదటి నుంచి పాత ఢిల్లీ ప్రాంతమే. ఈ ప్రాంతంలో శనివారంనాడు 3125 మందికి ఇన్‌ఫ్లుయెంజా తగిలింది. న్యూఢిల్లీలో 716 మందికి మాత్రమే జ్వరాలు వచ్చినవి. ఇవిగాక మునిసిపల్ సరిహద్దుల లోని ఇతర ప్రాంతాలలో 366 కేసులు మాత్రమే వచ్చినవి.

శనివారంనాడు ఢిల్లీలోని వివిధ ఆసుపత్రులలోను గల అంటువ్యాధుల వార్డులలో 165 మంది రోగులు చేర్చబడినారు. 97 మంది వ్యాధి నిమ్మళించగా ఇళ్లకు పంపించివేయబడినారు.

బొంబాయిలో తగ్గుముఖం

బొంబాయి, జూన్ 7—బొంబాయిలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి బాగా తగ్గిపోయిందని మునిసిపల్ అధికారులు నేడు ప్రకటించారు.

ఆదివారం మధ్యాహ్నం 12 గంటలతో అంతమైన 24 గంటలలోను అంటువ్యాధుల ఆసుపత్రిలో ఈ వ్యాధివల్ల మరణించినవారు ఇద్దరు మాత్రమేనని, ఆ కిందటి 24 గంటలలోను మరణించిన వారు పది మంది కనుక, దానితో పోలిస్తే ఇది తక్కువేనని ఆరోగ్య శాఖాధికారులు అన్నారు. 165 మంది రోగులు ఈ ఆసుపత్రిలో నేడు చేర్చబడగా 188 మంది విడుదల చేయబడినారు.

హైదరాబాద్‌లో 11 మందికి జ్వరం

హైదరాబాద్, జూన్ 9—నేడు హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రిలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలిన వారు 11 మంది చేర్చబడినారు. ఈ వ్యాధి ప్రారంభమైన లగాయతు ఇంతవరకు ఆసుపత్రిలో చేర్చబడినవారి సంఖ్య 710 చాలా మంది వ్యాధిగ్రస్తులు ప్రయివేట్ డాక్టర్ల వద్ద మందులు పుచ్చుకుంటున్నారు. అయితే, ఇంతవరకు జననష్టం సంభవించలేదు.

"వార్తా పత్రికల అంటువ్యాధి మాత్రమే"

ఇన్‌ఫ్లుయెంజా కేవలం "వార్తా పత్రికల అంటువ్యాధి" మాత్రమేనని, అంతకు మించి ఇది ఎంతమాత్రం ప్రమాదకరమైనది కానే కాదని పూనాలోని క్రిమి పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ టాల్‌ఫోర్డ్ హెచ్—వర్డ్ అభిప్రాయపడుతున్నాడు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ గౌరవ కార్యదర్శికి వ్రాసిన ఒక లేఖలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధిని గురించిన తన ఈ అభిప్రాయాన్ని డాక్టర్ వర్డ్ వివరించాడు. నేడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యాన జరిగిన గోష్ఠిలో ఈ లేఖ చదవబడింది.

ఇండియాలోని రోగుల వద్ద సేకరించబడిన కఫం నుంచి వేరుచేయబడిన క్రిమి, సింగపూర్, మలయాల కేసుల నుంచి వేరుచేయబడిన క్రిమి ఒకటో కాదో ఇంకా నిర్ధారణ చేయబడలేదని "ఏ" రకానికి చెందిన ఇన్‌ఫ్లుయెంజా క్రిమి ఇంతవరకు ప్రపంచానికి తెలిసిన యాంటీబయొటిక్ మందులకుగాని లేదా సల్ఫా మందులకుగాని లొంగదని తన అభిప్రాయంగా ఈ లేఖలో డాక్టర్ వర్డ్ వివరించాడు.

ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినవారికి శ్వాసనాళికోవికి ఈ వ్యాధి వ్యాపించి, శ్వాసకు ఇబ్బంది కలిగినపుడు, క్రిమి పూరితమైన న్యూమోనియా ప్రారంభమవడానికి దానిని సూచనగా పరిగణించి, ఆక్రిములను నిరోధించడానికై పెన్సిలిన్‌నుగాని, సల్ఫా మందులనుగాని వాడడం సముచితం కాగలదు గాని, ఇన్‌ఫ్లుయెంజా క్రిమి నిరోధానికి ఇవి పనికిరావనికూడా ఆయన పేర్కొన్నాడు. అసలు ఈ రకం క్రిమి ఎలాంటి మందుకైనా లొంగుతుందనడానికి ఇంతవరకు నిదర్శనమే లేదని, ఇన్‌ఫ్లుయెంజా నుంచి న్యూమోనియాకు దింపకుండా చూడ్డం ఒక్కటే మార్గమని కూడా డాక్టర్ వర్డ్ సూచించాడు.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు, ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ అహ్లువాలియా, డాక్టర్ కె. రామచంద్రరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సి. ఆర్. నాయుడు, డాక్టర్ కె. రంగాచార్యులుగార్లు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

బెంగుళూరులో తగ్గుదల లేదట

బెంగుళూరు పట్టణంలో గత 24 గంటలలోను ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఎంతమాత్రం తగ్గలేదని ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు. నేడు 280 మందికి ఈ వ్యాధి తగిలినట్టుగా రిపోర్టులు వచ్చినవి. దీనితో ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 1310 వరకు పెరిగింది.

కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. ఆర్. భోస్కర్ నేడొక ప్రకటన చేస్తూ ఈ వ్యాధి సోకినవారు గుర్రపు పందెములు మున్నగు వాటికి వెళ్లి ఇతరులతో స్వేచ్ఛగా కలిసి మెలిసి తిరుగుతూ వుండడంవల్ల పరిస్థితి మరింత కష్టతరమవుతున్నదని పేర్కొన్నాడు.

పాకిస్తాన్‌లో వ్యాప్తి

కరాచీ, జూన్ 9—గత అయిదు రోజులలోను ఇన్‌ఫ్లుయెంజా రోగుల సంఖ్య 50 వరకు పెరగడంతో ఇది అంటువ్యాధిగా ప్రబలే ప్రమాదం కానవస్తున్నది. గత రాత్రి 33 మందికి ఈ వ్యాధి సోకింది.

ఇంతవరకు ఈ వ్యాధి తగిలినవారందరికీ ఎంతమాత్రం ప్రమాదకరంగా ఇది లేదని, ప్రమాదకరంగా వున్న కొద్ది కేసులు మాత్రమే అంటువ్యాధుల ఆసుపత్రికి పంపించబడినవని, మిగతావారిని వారి ఇళ్లలోనే వేరుగా వుంచి చికిత్స చేస్తున్నామని కరాచీ ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు.

లాహోర్‌లో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తున్నట్టు వార్తలు వచ్చినవని, అక్కడ 16 మందికి ఈ వ్యాధి తగిలిందని తెలుస్తున్నది.

ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికై లాహోర్‌లోని ప్రాథమిక విద్యాలయాలు హైస్కూళ్లు అన్నీ రేపటి నుంచి మూసివేయబడగలవని అధికార ప్రకటన వెలువడింది. అత్యవసర పరిస్థితులలో రోగులకు చికిత్సా సదుపాయాలు చేకూర్చడానికై సైనిక దళాలకు చెందిన వైద్యులు, ఇతర శాఖలకు చెందిన వైద్యులు కూడా సహాకరిస్తారు.

జపాన్‌లో 4 లక్షలమందికి వ్యాధి

టోకియో, జూన్ 9—ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఇంకా ప్రబలతరం కాగల పక్షంలో జనసమ్మర్దానికి అవకాశం వుండగల సినిమా ప్రదర్శనలు, ఇతర ప్రదర్శనలు మున్నగువాటినన్నిటినీ నిలిపివేయడానికి తగు చర్యలు గైకొనబడుతున్నట్టు జపాన్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ నేడు ప్రకటించింది.

ఇప్పుడు జపాన్ మొత్తంలో నాలుగు లక్షల మందికి ఈ వ్యాధి సోకి వుండవచ్చునని అంచనా వేస్తూ మొత్తంమీద పెద్ద పెద్ద నగరాలలోనే ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపించి వున్నదని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ఆసుపత్రి సిబ్బందికే ఈ వ్యాధి తగిలినందున అక్కడికి వస్తున్న రోగులకు చికిత్స చేయడం చాలా కష్టంగా వున్నదని, వ్యాధి అంత ప్రమాదకరంగా లేకపోయినా ఉద్యోగుల గైర్‌హాజరు చాలా ఎక్కువగా వున్నదనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది. న్యాయస్థానాలలోని ఉద్యోగులు చాలా మంది సుస్తీపడినందున కోర్టుల పని కూడా చాలా మందగించింది.

ఇండొనేసియా మొత్తంలో వ్యాధి

జకార్తా, జూన్ 9—ఆసియా మొత్తంలో ప్రబలంగా వున్న ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఇండొనేసియా మొత్తంలో వ్యాపించి వున్నదని ఇండొనేసియా ప్రభుత్వం ఆరోగ్య శాఖ నేడు ప్రకటించింది.

కొన్ని ప్రాంతాలలో ఈ వ్యాధి తగ్గుతున్నప్పటికీ మరికొన్ని ప్రాంతాలలో ఇది చాలా ఉధృతమవుతున్నదనికూడా ఆరోగ్యశాఖ ప్రకటించింది.

ఈ వ్యాధిని నిరోధించడానికి అవసరమైన మందులను దిగుమతి చేయడానికి 39 మందికి దిగుమతి లైసెన్సు లివ్వబడినవని, వ్యాధి ప్రబలంగా వున్న ప్రాంతాలలో మరణాల సంఖ్యకూడా జాస్తిగానే వున్నప్పటికీ వారు మరణించడానికి అంటువ్యాధికి సంబంధం లేదని తేలిందని పేర్కొనబడింది. ఉత్తర సుమత్రాలో ఇన్‌ఫ్లుయెంజా వల్ల 20 మంది మరణించినారని వార్తలు వచ్చినా అవి అధికారపూర్వకంగా ధ్రువపడలేదని కూడా ఇండొనేసియా ఆరోగ్యశాఖ వివరించింది.

కటక్ జిల్లాలోని జగత్‌సింగ్‌పూర్, టిర్కోల్ ప్రాంతాలలో విధ్వంసక చర్యలలో పాల్గొన్నందుకు 114 మంది అరెస్టు గావించబడినారని శనివారంనాడు ఒరిస్సా అసెంబ్లీలో హోంశాఖామంత్రి ఓ ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఖండాంతరాలకు పోయే రాకెట్ ప్రయోగం

అమెరికా వాయిదా వేసిందట

కేప్‌కెనవెరాల, జూన్ 8—అమెరికా నిన్న యిక్కడ జరిపించడానికి తలపెట్టిన ఖండాంతరాలకు పోయే రాకెట్ ప్రయోగ పరీక్ష వాయిదా వేయబడ్డదని నిన్న రాత్రి ప్రకటించబడింది. ఈ వాయిదాకు కారణం తెలియదని, ప్రయోగం తిరిగి ఎప్పుడు జరుగుతుందో చెప్పలేమని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

అమెరికన్ ఆర్మీ సార్జెంటుపై కేసు

జపాన్ కోర్టుకు విచారణ చేసే అధికారం లేదని వాదం

వాషింగ్టన్, జూన్ 6—ఒక జపనీస్ స్త్రీని కాల్చివేసిన నేరం ఆరోపించబడిన అమెరికన్ ఆర్మీ సార్జెంట్ విలియం గిరార్డ్‌ను జపనీస్ న్యాయస్థానం విచారణ చెయ్యడానికి వీలులేకుండా వారించడం నిమిత్తం నేడు యిక్కడి జిల్లా కోర్టులో ఒక అర్జీ దాఖలు చెయ్యబడింది. తన విధుల నిర్వహణలో జరిగే సంఘటనల సందర్భంగా అమెరికన్ మిలిటరీ సిబ్బందిని విచారణచేసే అధికారం అమెరికాకే కలదనీ, యితనిని జపనీస్ న్యాయస్థానంలో విచారణకు అప్పగించడం అమెరికా రాజ్యాంగానికి, న్యాయసూత్రాలకు, ఒడంబడికల హక్కులకు భిన్నమని వాదించబడింది.

తన విధుల నిర్వహణలోనే సార్జెంట్ గిరార్డ్ ఈ కాల్పు జరిపినట్టు అమెరికన్ మిలిటరీ అధికారులు అంగీకరించారని కూడా వాదించబడింది.

మంగళవారంనాడు ఈ అర్జీ సందర్భంగా తాను యింకా సాక్ష్యం వినకుండా విలియం గిరార్డ్‌ను జపనీస్ అధికారులకు అప్పగించరాదని న్యాయమూర్తి ఉత్తరువు చేశాడు.

జర్మనీలో సోషలిజం ప్రాబల్యం

వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ సూచన

బెర్లిన్, జూన్ 8—తూర్పు జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు హెర్ వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడు మాగ్డెబర్గ్‌లో ఒక బహిరంగ సమావేశాన ప్రసంగిస్తూ, "ఈ శతాబ్దం ద్వితీయార్థ భాగంలో సోషలిజానికే మొత్తం జర్మనీలో గెలుపు రాగలదన్న మాటను ఎవ్వరూ కాదనలేరు" అని అన్నాడు.

"యూరోప్ జనాభాలో సగం మంది అప్పుడే సోషలిస్టు వ్యవస్థను అనుసరిస్తున్నారు" అని కూడా ఆయన లక్షకుపైగా వేల మంది ప్రజలు పాల్గొన్న ఈ సమావేశంలో అన్నాడు.

పశ్చిమ జర్మనీలోని సార్‌బ్రూకెన్ పట్టణంలో జూన్ 1 వ తేదీన జరిగిన అంతర్జాతీయ పత్రికా రచయితల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు తమకు సమాచారం యిచ్చిన వారిని గుప్తంగా పెట్టడానికి గల హక్కు పత్రికా స్వాతంత్ర్యానికి ప్రధానాంగమని తీర్మానించింది.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

కృష్ణా జిల్లా బోర్డు యాజమాన్యము క్రింద నున్న ఉరుదూ ఎలిమెంటరీ స్కూళ్లలో పని చేయుటకు ఉరుదూలో ట్రెయినింగ్ పొందిన హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుల వద్ద నుండి అర్జీలు కోరబడుచున్నవి. 38—1—45+ డి. ఏ. పై ప్రవేశార్హత ఇవ్వబడును.

(సం) వి. వి. ఆదినారాయణరెడ్డి,
స్పెషల్ ఆఫీసర్.
కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి.

వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగ ప్రకటించుట దేమనగ విశాఖపట్నం వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్సు లిమిటెడ్, బొబ్బిలి యొక్క భూములు, కట్టడములు, మెషినరీలు రు. 5,92,084-12-0 లకు 1-6-55 నుండి రు. 2,56,453 ల మీద 7¼% వడ్డీతోను, 1-6-55 నుండి రు. 2,83,050 ల మీద 5% వడ్డీతోను ఇతర ఖర్చులను పూర్తి పరిష్కారపు తేదీవరకు రాబట్టుకొనుటకు 1864 సం.పు ఆక్టు II క్రిందదిగువ సంతకముదారుచే బొబ్బిలి తాలూకా సీతానగరం గ్రామం (ఆగ్నేయ దిక్కు)లో 26-7-1957 న బహిరంగ వేలమున అమ్మబడును. మెషినరీ, ప్లాంటు, స్థలపు ప్లానులను గురించిన వివరములు లిఖితపూర్వముగ కోరిగాని, బొబ్బిలి ఎస్టేటు మానేజరు ఆఫీసులో స్వయముగ కలుసుకొనిగాని దిగువ సంతకముదారువద్ద నుండి ఆఫీసురోజులలో ఎప్పుడైననుపొందవచ్చును.

యస్. రామకృష్ణారెడ్డి, బి. ఏ.,
ఎస్టేటు మానేజరు, బొబ్బిలి.
ఎస్టేటు మానేజరు ఆఫీసు, బొబ్బిలి.

నోటిఫికేషన్

ఆంధ్రా యూనివర్సిటీ

యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు కడపటి తేదీ పొడిగింపు.

యూనివర్సిటీ కాలేజీలలో ప్రవేశమునకు దరఖాస్తులు తీసికొనబడు కడపటి తేదీ 10-6-57 నుండి 15-6-57 కు పొడిగించబడినది.

(సం) కె. రంగధామరావు, ప్రిన్సిపాల్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా యిదివరకే యివ్వబడ్డవి. షరతులకు ఇంగ్లీషులో వ్రాయండి. POST-BAG No. 6001, Santa Cruz,—We

వాల్పొట్లు, టీ పొట యేజంట్లు కావలెను. రు. 3 స్టాంపు. దరఖాస్తు పంపించండి. 25 వ, విజయవాడ్లు కాని కర్నరీ వర్క్స్,



మీ ఇన్‌కమ్ టాక్సు వ్యవహారాలను గురించి మీరేమీ భయపడ నవసరం లేదు.

ఈ రోజుల్లో ఇన్‌కమ్ టాక్సు రిటర్నులు తయారు చేయడం చాలాకష్టమైన పని. అయినప్పటికీ దీన్నిగూర్చి మీరేమీ బాధపడ నవసరం లేదు.

మా బ్యాంకు అధీనంలో మీ ఇన్‌కమ్ టాక్సు వ్యవహారాలన్నీ ఉంచడం, మీకు చాలా ప్రయోజనకారిగా వుంటుంది.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యీ రిటర్నులను తయారు చేసి, పన్నుల నిర్ణయాన్ని సరిచూసి, మీకు తిరిగి రావలసిన పన్నులకు సంబంధించిన క్లెయిములు మొదలైనవన్నీ మీకు, తక్కువ ఖర్చులతో చేస్తుంది.

మీకు హక్కు ప్రకారం రావలసిన డబ్బు విశ్రాంతతో మీకు వచ్చేలా చేస్తుంది.

మీరీ విషయాలన్నీ మీకు దగ్గరలోవున్న ఏజెంట్‌తో ప్రసంగించండి. లేదా సరియైన సమాచారం కొరకు మాకు వ్రాయండి.

మౌంట్ రోడ్, మద్రాసులోవున్న మా స్టేట్ బ్యాంకు బ్రాంచి, భారత దేశం అంతటా విస్తరించి వున్న 555 బ్రాంచిలలో ఒకటి.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

అన్ని భారత జాయింటుస్టాకు బ్యాంకుల కంటె పెద్దది.

LISTA'S-SB-9-781

ప్రకటన

డిపార్టుమెంట్ ఆఫ్
ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మద్రాసు

ప్రింటింగు అండ్ అల్లయిడ్ టెక్నాలజీలో ఆల్ ఇండియా సర్టిఫికెటు కోర్సులో దిగువ శాఖల కోర్సులకు ప్రవేశమునకు మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ స్టేట్లకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. హాండ్ కాంపోజిషన్.
2. మోనోటైప్, ఇంటర్‌టైప్.
3. లెటర్ ప్రెస్ ప్రింటింగు.
4. బైండింగు, స్టేషనరీ (బైండింగు, స్టేషనరీ, స్టేషనరీ తయారీ).
5. లితోగ్రాఫ్ ప్రింటింగు.
6. లితోగ్రాఫ్ స్టోన్ అండ్ ప్లేట్ మేకింగు.
7. ఫోటో—ఎంగ్రేవింగు.
8. [illegible]
9. లితోగ్రాఫిక్ ఆర్టు వర్కు.
10. ఫోటో—కీ [illegible].
11. ఫోటో—[illegible].

ప్రవేశమునకు అర్హతలు: పరిశ్రమలో పని చేయుచున్న అప్రెంటిస్‌లకును, పరిశ్రమలో ఉద్యోగము చేయుచున్న జూనియర్ పనివారికిని (Junior Journeymen) ఈ కోర్సులో ప్రవేశము కలదు. అభ్యర్థులు టెక్నికల్ విషయము అర్థము చేసికొనుటకు తగినంత ఆంగ్లభాషా జ్ఞానము కలిగియుండవలెను.

ఆంధ్ర, మైసూరు, కేరళ స్టేట్లకు చెందిన అభ్యర్థులు [illegible] ప్రెస్‌లలో అప్రెంటిస్‌షిప్ సంపాదించుటకు ఈ డిపార్టుమెంటు సహాయపడగలదు.

కోర్సుయొక్క కాలపరిమితి: పై కోర్సులు ప్రతి ఒకటియు మూడు సంవత్సరములకాలం పట్టు—పైముగ ఉండును. ఒక్కొక్కసారి ఒక్కొక్క కోర్సు మాత్రమే చదువవలెను.

ట్యూషన్ ఫీజు: సాలుకు రు. 36/- లు, రెండు సమాన వాయిదాలలో చెల్లించవలెను. ఇదిగాక స్పెషల్ ఫీజు.

ఈ కోర్సులు 1957 జులై 1 వ తేదీన ప్రారంభించబడును. 13 నయాపైసల పోస్టేజి స్టాంపుగల కవరు పంపి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను ప్రిన్సిపాల్, సదరన్ రీజినల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగు టెక్నాలజీ, సెంట్రల్ పాలిటెక్నిక్, మద్రాసు—1, నుండి పొందవచ్చును. దరఖాస్తులు ప్రిన్సిపాల్, సదరన్ రీజినల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగు టెక్నాలజీ, సెంట్రల్ పాలిటెక్నిక్, మద్రాసు—1 కి 1957 జూన్ 22 లోపున చేరవలెను.

ఇంటర్వ్యూలకు పిలువబడు అభ్యర్థులు తమ స్వంత ఖర్చుమీద వచ్చుటకు సిద్ధపడి యుండవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ
అప్పర్ గోదావరిజిల్లా కలప వేలం నోటీసు

సుమారు రు. 20,000 ఘన అడుగుల టేకు, జాతుల కలప 13-6-57 గం. లకు అవసరమైనచో రాజమండ్రి గవర్నమెంట్ బహిరంగంగా వేలము వేయబడును. ఎరటులకు (శ్రీ జిల్లా ఫారెస్టు) గోదావరి, రాజమండ్రి అని

(సం.) ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్ అప్పరు గోదావరి.
రాజమండ్రి, 2—6—57.

ఆంధ్రప్రభ 12-6-57
సచిత్ర వార పత్రిక
ఇందులో....
★ "ఆ పల్లెటూరి మెల్లకన్ను పిల్లను నేను పెళ్ళి చేసుకోవాలా" అంటాడు సుబ్బారావు. "వాడికి జనరల్ నాలెడ్జీ లేదు. నేను చేసుకోను" అంటుంది సుబ్బులు.... జీవితం : జీవితం
★ మీరట్ సైనిక గుడారాలలోని సైనికులు నిద్రిస్తున్నారు. నలుగురు ఆశ్వికులు వచ్చా రక్కడికి. వారిచేతుల్లో ఎఱ్ఱ తామరపూలు. వారు తెచ్చిన సందేశం?.... రక్త కమలం
★ "కన్నీటి కాలువ" సినిమాలో కన్పించింది ఆ దాసీ పిల్ల సత్తి అంటుంది లక్ష్మీదేవి. "కాదు కాదు ఛాయాదేవి" అంటాడు నాయుడు. తారాపథాన్నందుకొన్న దాసీపిల్ల కథనం.... స్తతి
★ ఆమె పేరు ఉషా రాణి. తల్లిపేరు జయమణి. సంస్కృతం, తెలుగూ బాగా చదువుకొని సంగీత విశారదయై కులవృత్తిని విసర్జించి పెళ్లిచేసుకొన్నది. కానీ.... మసిబొగ్గులో మాణిక్యం కన్పించే మనోహర ఘటం....
అనాథ హృదయాలు [సీరియల్]
★ ఆదోని సమీపంలో వందవాగిలికి హరివాణానికీ మధ్య....
రెండు సమాధులు
★ మరో మూడు కథలు. అభాగిని; సాధన; పరధ్యానం
★ మణి మంటప క్షేత్రం [బొమ్మలతో వ్యాసం]
★ "ఫోర్‌సైట్ శాగా" నవలా పరిచయం; క్రాస్ స్టిచ్ [ప్రమదావనం]
★ మత్స్య సామ్రాజ్యం [పెద్ద కథ]; అమృత జలం [బాలప్రభ]
★ చలన చిత్రాలు దిగ-మతి నిర్బంధాలు [వ్యాసం]
తెరవెనుందు తారలు - కొత్త శీర్షిక [చిత్రప్రభ]
★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ....
64 పేజీలు వెల 25 నయాపైసలు

"ప్రచ్ఛన్న యుద్ధానికి వెంటనే స్వస్తి చెప్పాలి"

—బ్రిటన్‌కు రాజాజీ వినతి

కొలంబో, జూన్ 9—

ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తిచెప్పి, నాగరికత సర్వనాశనమై పోకుండా మానవజాతిని సముద్ధరించడంలో ఉదాత్తమైన పాత్రను నిర్వహించవలసిందని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు బ్రిటన్‌కు విజ్ఞాపన చేశారు.

ఇక్కడ జరుగుతున్న ప్రశాంత శాంతి మహాసభకు అందజేసిన ఈ సందేశంలో ఆయన ఇలా అన్నారు:

"మీది శాస్త్రీయ ప్రసిద్ధిగల గొప్పజాతి. మీ గొప్పతనం ప్రస్తుతం అణ్వస్త్ర విషయమై ఇతర దేశాలతో పెట్టుకొన్న పోటీవల్ల కాక, ప్రచ్ఛన్న యుద్ధాలకు స్వస్తి చెప్పి, మానవజాతికి మేలొనరించడంలోనే తేటపడగలదు.

"మీరు ఉన్నత ఆదర్శాలను గురించిన తాపత్రయంలో విధ్వంసక కార్యక్రమాన్ని అలా వదిలి వేయడానికి బదులు తక్షణమే అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయించే కృషి చెయ్యవలసిందిగా ఈ సమావేశాన్ని కోరుతున్నాను.

"మనం నిరుత్సాహ పడవలసిన పనిలేదు. పైన మనలను కాపాడే దివ్యమైన శక్తి లేదనుకొంటే నిరుత్సాహ పడడానికి అవకాశంవుంటుంది. భయసందేహానుమానపీడితములైన కొన్నిరాజ్యాలు ఏ విధంగా మానవ సంక్షేమాన్ని, అంతర్జాతీయ ధర్మ సూత్రాలను కాలదన్ని తమ కర్తవ్యాన్ని కొనసాగించడానికి ఎలా నిశ్చయించుకొన్నదీ మనం చూస్తున్నాము. ఈ రాజ్యాలు మహా విజ్ఞానుల హిత బోధనలను కూడా పెడచెవిని పెడుతున్నవి. ఎన్నోసార్లు వీటి మధ్య ఒడంబడిక కుదిరినట్లే కనిపించి, చివరకు అవిశ్వాసం ప్రబలి సమాధానం కుదరగలదన్న ఆశలన్నీ భగ్నమై పోతున్నవి.

"బలవత్తరమైన ఈ రాజ్యాలు తుదకు న్యాయాన్ని, ధర్మాన్ని గమనించి తమ కార్యక్రమమెంత అనర్థ దాయకమైనదో గ్రహించక తప్పదు. అయితే మన కృషిని మనం చెయ్యక తప్పదు. ఈ కృషిలోనిమగ్నులమై వున్నప్పుడు అంతర్జాతీయ వివాదాల పరిష్కారం పట్ల కూడా మన దృష్టిని సారిస్తే, కర్తవ్యాన్ని విస్మరించిన వాళ్లమవుతాము.

"ఈ దేశంయొక్కగాని, మరోదేశంయొక్కగాని, సంస్థల లేదావ్యక్తుల గౌరవ ప్రతిష్ఠల ప్రస్తావన మనం విడిచిపెట్టి ఒకేఒక లక్ష్యంతో వ్యవహరించాలి. అప్పుడు తప్పక విజయంసాధించగలం.

"యుద్ధాలకు స్వస్తి చెప్పాలి. ఆయుధ విసర్జన జరగాలి. అణ్వస్త్రాల ఉత్పత్తి నిషేధించాలి. ఈ లక్ష్యాల సాధనకు వీలుగా ముందు అణ్వస్త్ర పాటవ పరీక్షలకు స్వస్తిచెప్పించాలి. అణ్వస్త్రాలతోనే కనక యుద్ధం జరిగితే ప్రపంచ వినాశం తప్పదు. అణ్వస్త్ర పాటవ పరీక్షలుమానవ జాతిని విష కలుషితం చేస్తున్నవి. మానవుల ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తున్నవి. దీనిని మనం సాధించగలిగితే యితర సమస్యలను గురించితర్వాత యోచించ వచ్చు. మనఃపూర్వకంగా కనక కృషి చేస్తే మన ఈ లక్ష్యాన్ని తప్పక సాధించగలం."

బొంబాయి: అసెంబ్లీలోని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు సంయుక్త మహారాష్ట్ర సమితిలో చేరకుండా ప్రత్యేక వర్గంగా వ్యవహరించాలని కేంద్ర కార్యవర్గం చేసిన హెచ్చరికను తిరస్కరిస్తూ, మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ నాసిక్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో తీర్మానించింది.

ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ కార్యవర్గాల సంయుక్త సమావేశం

హైదరాబాద్‌లో జూన్ 20 వ తేదీని

విజయవాడ, జూన్ 7—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాల సంయుక్త సమావేశం జూన్ 20 వ తేదీ సాయంకాలం 4 గంటలకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులెల్లరు తప్పక హాజరు కావలసిందిగా కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారు ఆహ్వానిస్తున్నారు.

లక్నోకు శ్రీ గిరిగారి రాక

లక్నో, జూన్ 9—ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులైన శ్రీ వి. వి. గిరిగారు కుటుంబ సమేతంగా డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌లో నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చారు.

స్టేషన్‌లో శ్రీ గిరిగారికి ఇప్పటి గవర్నర్ శ్రీ కె. ఎం. మున్షీ, ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ ఇతర మంత్రులు మున్నగువారు స్వాగతం చెప్పారు.

శ్రీ గిరిగారు రేపు ప్రమాణస్వీకారం చేస్తారు. శ్రీ మున్షీ రేపు ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి బొంబాయి వెడతారు.

వ్యవసాయదారులకు ట్రాక్టర్ల సప్లయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 13.5 లక్షల ఖర్చు మంజూరు

హైదరాబాద్, జూన్ 8—ఆంధ్ర ప్రాంతంలోని వ్యవసాయదారులకు 1957—58 లో అద్దె—కొనుగోలు పద్ధతిపై ట్రాక్టర్లను సప్లయి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 13.5 లక్షల రూపాయల ఖర్చును మంజూరు చేశారు.

ఇందునిమిత్తం రాష్ట్రానికి ఇండియా ప్రభుత్వంవారు అప్పును మంజూరు చేశారు.

తిరుపతి యూనివర్శిటీ

ఇంజినీరింగ్ పరీక్షా ఫలితాలు

తిరుపతి, జూన్ 8—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆగామమాన్యాన 1957 వ సంవత్సరం మార్చి—ఏప్రిల్ నెలలలో జరిగిన దిగువ పేర్కొన్న పరీక్షలలో క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలియ జేస్తున్నారు.

ఫస్ట్ ఇంజనీరింగ్‌సార్ట్ I పూర్తి పరీక్ష: 260 264 269 271 276 280 311 316 321 322 324 325 329 331 338 మరియు 341.

I గణితంలో ఉత్తీర్ణులైనవారు 259 261 267 272 నుంచి 275 277 281 283 నుంచి 288 291 నుంచి 293 296 నుంచి 299 301 303 307 నుంచి 309 312 313 315 320 326 328 333 336 339 340 344 348 350 నుంచి 353 355 356 361 మరియు 362.

II గణితంలో ఉత్తీర్ణులైనవారు: 259 261 నుంచి 263 265 267 272 274 275 277 281 283 నుంచి 285 287 288 291 నుంచి 293 297 నుంచి 303 307 నుంచి 310 312 313 315 317 318 320 326 328 330 332 నుంచి 334 336 339 340 344 348 350 352 మరియు 353.

ఫిజిక్స్‌లో ఉత్తీర్ణులైనవారు: 261 263 265 నుంచి 267 272 నుంచి 275 279 281 283 284 288 291 నుంచి 294 297 నుంచి 303 308 నుంచి 310 312 313 315 317 318 320 326 328 332 నుంచి 334 336 340 344 345 347 354 355 357 మరియు 359.

కెమిస్ట్రీలో ఉత్తీర్ణులైనవారు: 259 261 నుంచి 263 265 నుంచి 267 272 నుంచి 275 279 281 284 నుంచి 288 291 నుంచి 294 296 297 299 నుంచి 303 307 నుంచి 310 312 315 317 318 320 327 333 334 336 337 మరియు 355.

అప్లయిడ్ మెకానిక్స్ 1 లో ఉత్తీర్ణులైనవారు: 259 261 నుంచి 263 265 నుంచి 267 272 నుంచి 275 277 281 283 నుంచి 288 291 నుంచి 294 296 నుంచి 303 307 నుంచి 310 312 నుంచి 315 317 318 320 326 నుంచి 328 330 332 నుంచి 334 336 339 340 344 357 358.

సివిల్ ఇంజనీరింగ్ 1 లో ఉత్తీర్ణులైనవారు: 259 261 నుంచి 263 265 నుంచి 267 272 నుంచి 275 277 279 281 283 నుంచి 288 291 నుంచి 294 296 నుంచి 303 307 నుంచి 310 312 నుంచి 315 317 318 320 327 328 330 332 నుంచి 310 336 337 339 మరియు 340.

మెకానికల్ ఇంజనీరింగ్ 1 లోను, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ 1 లో ఉత్తీర్ణులైనవారు: 265 266 273 286 287 300 303 307 313 317 320 339 340 342 343 346 352 మరియు 363.

ప్రాక్టికల్ జామెట్రీ: 259 261 263 266 267 273 274 277 281 283 నుంచి 288 291 నుంచి 294 296 నుంచి 303 307 నుంచి 310 312 313 315 317 318 320 327 330 332 నుంచి 334 336 337 340 మరియు 349.

బిల్డింగ్ డ్రాయింగ్: 261 262 265 నుంచి 267 272 273 277 281 284 నుంచి 288 291 నుంచి 294 296 నుంచి 303 307 నుంచి 310 312 నుంచి 314 317 318 326 328 330 332 333 336 337 మరియు 340.

మెషీన్ డ్రాయింగ్: 259 261 265 నుంచి 367 272 నుంచి 274 277 279 281 283 నుంచి 288 291 నుంచి 294 296 నుంచి 303 307 నుంచి 310 312 నుంచి 315 317 318 320 326 నుంచి 328 332 నుంచి 334 336 337 మరియు 340.

సర్వేయింగ్: 259 261 262 265 నుంచి 267 272 నుంచి 275 277 279 281 283 నుంచి 285 287 288 291 293 294 296 నుంచి 302 308 నుంచి 310 312 నుంచి 315 317 318 326 నుంచి 328 330 332 నుంచి 334 336 337 339 340 352 మరియు 363.

వర్క్‌షాప్‌లో ఉత్తీర్ణులైనవారు 259 261 262 265 నుంచి 267 272 273 277 279 281 283 285 288 291 నుంచి 294 296 297 299 నుంచి 303 308 నుంచి 310 312 నుంచి 315 317 318 320 326 నుంచి 328 332 నుంచి 334 336 339 340 344 మరియు 352.

278 289 295 304 306 323 మరియు 335 రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థుల పరీక్ష ఫలితాలు తరువాత ప్రకటింపబడగలవు.

మెకానికల్ ఇంజనీరింగ్ II:—593 607 609 615 620 621 624 నుంచి 626 630 633 నుంచి 636 640 642 647 నుంచి 650 652 653 656 658 659 662 666 672 నుంచి 674 677 681.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ II:—600 607 609 620 623 నుంచి 626 630 633 నుంచి 636 639 నుంచి 640 642 647 నుంచి 650 652 653 656 658 659 666 672 నుంచి 674 682 690.

సర్వేయింగ్:—593 609 620 621 623 నుంచి 626 629 630 633 నుంచి 636 639 640 642 648 నుంచి 650 652 653 656 658 661 662 677 683 684 686 ఎ 690.

సివిల్ ఇంజనీరింగ్, డ్రాయింగ్: 607 609 615 621 623 నుంచి 626 630 633 నుంచి 636 638 నుంచి 640 642 647 నుంచి 650 652 653 656 658 659 662 666 672 673.

పార్ట్ 2

ఫస్ట్ క్లాస్:—592 601 632 657 మరియు 664.

సెకండ్ క్లాస్:—590 591 597 599 603 నుంచి 606 608 610 613 616 618 619 637 644 646 654 655 660 663 665 667.

ఉత్తీర్ణులై క్లాసుకు అర్హత పొందనివారు: 594 నుంచి 596 611 612 614 622 627 628 631 643 651 669 నుంచి 671 వరకు.

మాథమాటిక్స్ 3:—600 609 620 624 626 630 633 634 636 639 640 642 647 648 650 658 659 666 672 673 679 680 682 684 686 ఎ 692 695.

అప్లయిడ్ మెకానిక్స్ 2:—600 607 609 620 621 624 నుంచి 626 629 630 633 నుంచి 636 639 640 647 నుంచి 650 652 653 656 658 659 661 662 666 672 673 683 686 ఎ 692 692.

సివిల్ ఇంజనీరింగ్ 2:—593 600 607 609 615 620 621 623 నుంచి 626 630 633 నుంచి 636 638 నుంచి 640 642 647 నుంచి 650 652 653 656 658 659 662 666 672 నుంచి 674 677 686.

మెషీన్ డ్రాయింగ్: 607 609 620 621 630 633 635 636 639 640 642 648 నుంచి 650 653 656 658 659 662 666 672 674 687 నుంచి 689 మరియు 694.

ఎస్టిమేటింగ్: 615 620 621 623 625 626 629 630 634 నుంచి 636 638 639 647 652 653 656 658 661 662 666 672 నుంచి 674 మరియు 686.

వర్క్‌షాప్: 593 600 607 609 615 620 621 623 నుంచి 626 629 633 నుంచి 635 638 నుంచి 640 642 647 నుంచి 650 652 653 659 661 662 666 672 నుంచి 674 మరియు 677.

617 రిజిస్టర్ నెంబర్ గల విద్యార్థి పరీక్ష ఫలితం తరువాత ప్రకటించబడగలదు.

తిండి గింజలపై అమ్మకం పన్ను విధిస్తున్న రాష్ట్రాల అసమంజస వైఖరి

—కేంద్ర ఆహార మంత్రి విమర్శ

బెంగుళూరు, జూన్ 9—

కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ నేడిక్కడ మైసూరు మంత్రుల, ఆహారశాఖ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, తిండిగింజల మీద అమ్మకం పన్ను విధిస్తున్న రాష్ట్రాలు ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోయినవని ఫిర్యాదు చేయడం సమంజసంగా లేదన్నారు. ఇలాంటి వైఖరిలో పరస్పర వైరుధ్యం కానవస్తున్నదని కూడా చెప్పారు.

రాష్ట్ర ఆహార సమస్యను మైసూరు ప్రతినిధులతో శ్రీ జైయిన్ చర్చిస్తూ, రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత ఆహార మండలాల నిర్మాణాన్ని గురించి కేంద్రం త్వరలోనే తగు నిర్ణయాలకు రాగలదని సూచించారు. అన్ని రాష్ట్రాలకు న్యాయమైన పద్ధతిలో ఆహార మండలాల నిర్మాణం జరుగుతుందన్నారు. దీనిని అమలుజరిపే బాధ్యతను న్యాయమైన కొన్ని పరిమితులకు లోబడి, కేంద్రం స్వీకరించగలదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అయిదు కోస్తా జిల్లాలలోను దాదాపు ఎనిమిది లక్షల టన్నుల వరకు మిగులు బియ్యం కలవని, కనక తిండిగింజల కొరత వున్న మైసూరు, కేరళ రాష్ట్రాలు భయపడవలసిన దేమీ లేదని కూడా శ్రీ జైయిన్ చెప్పారు. ఎలాంటి పరిస్థితులలో అయినప్పటికీ మైసూరుకు బియ్యం సప్లయి నూటికి 33 వంతులు పెంచగలరని తెలుస్తున్నది.

నేటి మధ్యాహ్నం ఆహార మంత్రి శ్రీ జైయిన్ డిప్యూటీ మంత్రి శ్రీ కృష్ణప్పగారితో కలిసి మైసూరు రాష్ట్రం హోటలు యజమానుల సంఘం అధ్యక్షునితోను, సభ్యులతోను సమాలోచనలు జరిపారు. గోధుమలు పుష్కలంగా ఆహారం కనక, హోటళ్లలో గోధుమల వాడకాన్ని పెంచాలని కేంద్ర మంత్రి వారికి సూచించారు. సాయంకాలం మేయర్‌తో కలిసి పట్టణంలో కార్పొరేషన్‌వారు నిర్వహిస్తున్న చౌక డిపోలను మంత్రి శ్రీ జైయిన్ సందర్శించారు.

జాతీయ వికాస కేంద్రాలకు సిబ్బంది

శిక్షణ యిప్పించడానికి కేంద్రం యోచనలు

న్యూఢిల్లీ, జూన్ 9—ఇండియా ప్రభుత్వం కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖ వారు జాతీయ వికాస కేంద్రాలకు, కమ్యూనిటీ ప్రాజెక్టులకు అవసరంకాగల ట్రెయినింగ్ పొందిన వుద్యోగుల సంఖ్యను పెంచడానికి తీసుకొనదగు చర్యలను గురించి ఆలోచిస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద ఈ కార్యక్రమాలుఅమలుజరిగే బ్లాకుల సంఖ్యపెరుగుతుంది కనక, శిక్షణ పొందిన సిబ్బంది హెచ్చుగా కావలసి వుంటుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరగునాటికి దేశమంతటా ఈ కార్యక్రమాలు విస్తరించగలవు కనక, వాటి నిర్వహణకు పెక్కుమంది సాంకేతిక నిపుణులుకూడా అవసరం కాగలరు.

దేశం అంతటికీ మొత్తం 5,000 బ్లాకులు సరిపోగలవని భావిస్తే, 5,000 మంది బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, అంతే మంది ఓవర్‌సీర్లు, వ్యవసాయం పశు పోషణ, సహకార శాఖల వుద్యోగులు అవసరం కాగలరు. అలాగే సాంఘిక విద్యా ప్రచారానికి 5,000 మంది స్త్రీలు, 5,000 మంది పురుషులు అవసరం కాగలరు.

ఒక్కొక్క బ్లాకులో గ్రామ సేవకుల సర్కిల్స్ పది వుండగల వనుకున్నప్పుడు, 5,000 మంది గ్రామ సేవకులు అవసరం కాగలరు. ఒక్కొక్క గ్రూపుకు 1,800 మంది చొప్పున డాక్టర్లు, కాంపౌండర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, లేడీ హెల్త్ విజిటర్లు వుండగలరు. మంత్రసానులుకూడా 7,200 మంది కావాలి.

ఈ విధంగా దేశం మొత్తంమీద అవసరం కాగల ఈ ఉద్యోగులను రాష్ట్రాల వారీగాను, వర్గాలవారీగాను తగు జాబితాను సిద్ధపరుస్తున్నారు. పీని దృష్ట్యా కొరతకాగలవారి వివరాలు, ఆ కొరతల నివారణకు తాత్కాలికంగాను, దీర్ఘకాలికంగాను తీసుకోవలసిన చర్యలను గురించి కూడా పరిశీలనలు జరుపుతున్నారు.

జలంధర్‌లో శనివారం నాడు ఇండియా మంత్రి సర్దార్ స్వరన్ సింగ్‌కు సన్మానం ఏర్పాటు చేయబడిన సందర్భంలో ప్రజాసోషలిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీ కలసి వ్యతిరేక ప్రదర్శనాలు జరిపి ఆడంబరాలకై ప్రజల సొమ్మును పాడు చేయవలదని నినాదాలు చేసినవి.

సమాజాభివృద్ధి కార్యక్రమాలకు సుశిక్షితమైన సిబ్బంది

ద్వితీయ ప్రణాళిక అవసరాలు

న్యూఢిల్లీ, జూన్ 9 —సమాజాభివృద్ధి జాతీయ వికాస కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరం—కాగల సిబ్బందిని తర్ఫీదు చేసేందుకు సౌకర్యాలను పెంపొందించే విషయమై సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిశీలనలు జరుపుతోంది.

ద్వితీయ ప్రణాళిక కాలం పూర్తయ్యేసరికి దేశమంతటా 3,000 అభివృద్ధి కేంద్రాలు నెలకొల్పబడగలవని అనుకుంటే భారత దేశానికి 5,000 మంది బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, అంతేమంది ఓవర్సీర్లు, ఎక్స్టెన్షన్ ఉద్యోగులు, అవసరం అవుతారు. 1961 నాటికి సాంఘిక విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకు 5,000 మంది పురుషులు, 5,000 మంది స్త్రీలు అవసరమవుతారు. 50,000 మంది గ్రామ సేవకులూ, వైద్యులు, కాంపౌండర్లు పారిశుద్ధ్యం శాఖ ఇన్‌స్పెక్టర్లు ఆరోగ్య పర్యవేక్షకులరాండ్రు, 18 ఏసి వందలమంది 18 ఏసి వందలమంది 72,000 మంది మంత్రసానులూ అవసరమవుతారు.

1957 మార్చి నెలలో దేశంలో బొగ్గు వుత్పత్తి పెరిగింది. ఫిబ్రవరి నెలలో 35,20,645 టన్నుల బొగ్గు వుత్పత్తి కాగా మార్చి నెలలో 36,52,777 టన్నుల బొగ్గు వుత్పత్తి అయింది. ఫిబ్రవరి నెలలో బొగ్గు గనులు 28,50,074 టన్నుల బొగ్గును బజారుకు విడుదలచేయగా మార్చిలో ఆ మొత్తం 32,48,899 టన్నులకు పెరిగింది.

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలు

ఉత్తీర్ణులైన షెడ్యూల్డ్ తరగతి విద్యార్థులు

న్యూఢిల్లీ, జూన్ 7—1956 వ సంవత్సరంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలలో వుత్తీర్ణులై ఇంటర్వ్యూకు హాజరవడానికి అర్హులైన షెడ్యూల్డ్ తరగతి, షెడ్యూల్డ్ జాతుల పేర్లు నేడు అధికారికంగా ప్రకటించబడ్డాయి.

వారిలో తెలుగు విద్యార్థుల పేర్లు ఇవి: మోటుపల్లి వెంకటరత్నం, కొండ్రు అప్పారావు, వి. ఎస్. సుబ్బయ్య, కటికల రామస్వామి సూర్యనారాయణరావు, బొడ్డపల్లి రామమోహనరావు, తక్కెళ్ల వెంకయ్య నారాయణ, కంద్రు కాంతారావు, భూపతి [illegible], [illegible] మూర్తి, వోగిరాల ప్రభాకరరావు, ఎస్. కంఠస్వామి.

ఉద్యోగులు

హైదరాబాదు, జూన్ 8—

మహబూబ్ నగర్ జిల్లాలో నాగర కర్నూలులోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. నాగభూషణం నల్లగొండ జిల్లాలో పెద్దవూర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకుకు బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎస్. జాబిర్ హైదరాబాద్‌లో ఆలియాబాద్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

హైదరాబాద్ నగరంలో మంగళ్‌హాట్‌లోని పోలీస్ ఆస్పత్రిలో రిజర్వు డ్యూటీలో వున్న అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ లలిత శంకర్ ఆలీ మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్ కర్నూలులోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

హైదరాబాద్‌లో విక్టోరియా ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ (కుమారి) పి. సూడామణి ఖమ్మంలోని హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ టి. సుశీలాబాయి బదిలీ చేయబడినారు.

హైదరాబాద్ నగరంలోని నిలోఫర్ ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ (కుమారి) ఏ. విగ్. హైదరాబాద్‌లోని విక్టోరియా ఆస్పత్రికిబదిలీ చేయబడినారు. నిలోఫర్ ఆస్పత్రిలో రిజర్వు డ్యూటీలో వున్న డాక్టర్ కె. రాజమ్మ ఆదే ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడినారు.

హైదరాబాద్‌లోని దబీర్‌పురాలో గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి. కె. వాల్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడివైపు డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

కడప జిల్లాలో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంకు 30 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఆయన సెలవు అనంతరం అదే జిల్లాలో శిక్షణ పొందుతారు.

గిరిజన సంక్షేమ శాఖా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. బాబూరావు వర్మ స్పెషల్ సర్వీస్ ఆఫీసర్‌గా ప్రమోట్ చేయబడిన తర్వాత ఆదిలాబాద్‌లో నియమింపబడినారు. ఆదిలాబాద్‌లో స్పెషల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్ శ్రీ బి. ఎస్. వ్రాఫే సెలవు అనంతరం వరంగల్లులో స్పెషల్ సోషల్ సోషల్ ఆఫీసరుగా నియమింపబడినారు.

ఫ్యాక్టరీలు, బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ ఎం. కృష్ణస్వామికి 25 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీ ఆర్. శేషగిరి సెలవు అనంతరం తిరిగి గుంటూరులో నియమింపబడినారు.

అసిస్టెంట్ స్పెషల్ ఆఫీసర్ (యునాని) గా హకీమ్‌కు సయ్యద్ షరఫుద్దీన్ పదవీ కాలం ఆగస్టు 1 వ తేదీ వరకు పొడిగించబడింది.

హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అహమ్మద్ అబ్దుల్ రజాక్ తాత్కాలికంగా లింగంపల్లిలోని జ్వరాల ఆస్పత్రిలో నియమింపబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ టి. మల్లయ్యకు సెలవు మంజూరు చేయబడింది.

డమ్‌డమ్ విమానాశ్రయంలో వైర్లెస్ ప్రసార కేంద్రం

కలకత్తా, జూన్ 7—కలకత్తాకు 12 మైళ్ల దూరంలో డమ్ డమ్ కంటోన్మెంట్ వద్ద నెలకొల్పబడుతున్న వైర్లెస్ ప్రసార కేంద్రం వచ్చే నెలలో పని ప్రారంభిస్తుంది. వైమానికులకు వార్తా ప్రసారం చేసేందుకు వుద్దేశించబడిన ఈ కేంద్రం ఆసియాలోకల్లా పెద్దది.

65 లక్షల రూపాయల వ్యయంతో స్థాపింపబడుతున్న ఈ కేంద్రం రోజుకు సగటున 4,000 సందేశాలను పంపగలదు.

మొటిమలు మాయమగును
3 రోజులలో మూలక్రిముల సంహారణ
నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి రోజునుండే మొటిమలు అదృశ్యమగుటకు మాయమగుచుండును. ఈ శాస్త్రీయ నిక్సోడెరం (NIXODERM) వాడుటద్వారలోనే మీ చర్మము శుభ్రముగను, మృదువుగను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన. మొటిమలు, కురుపులు, దురద, మచ్చలు, ఎగ్జిమా, తామర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును, మీ చర్మ పురోమ కూపములలో దాగియున్న క్రిములను సంహరించినగాని మీరు చర్మ వ్యాధులనుండి విముక్తి పొందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మాన్పి చర్మమును శుభ్రపరచునని గ్యారంటీ మీదనే కొను. మీ కెమిస్టునుండి నిక్సోడెరం(NIXODERM) కొనండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజీ [illegible] మీ
Nixoderm
నిక్సోడెర్మ్ సొమ్ము వాపసు
చర్మ వ్యాధుల కు. చేయబడును.

Rs 750/- PER MONTH
139 జపాన్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పుస్తకము రు. 300 నుండి రు. 400 పెట్టుబడి పెట్టబడి. నెలకు రు. 750 గాని అంతకు మించిగాని సంపాదించండి. వెల రు. 5/50. వివరాలకు:
NEO-LITE PUBLISHER
Dalhousie-(Pb)

ఆంధ్ర ప్రదేశములోని మెడికల్ కాలేజీలలో ప్రవేశము

విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులలో వున్న మెడికల్ కాలేజీలలో యం. బి., బి. యస్. కోర్సుకు ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 75 నయాపైసలు మనీయార్డరుచేసిగాని, ఆఫీసు కౌంటరువద్దనే నగదుగ చెల్లించిగాని దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసు ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజీ, విశాఖపట్టణం వద్దనుంచి పొందవచ్చును. మనీయార్డరు కూపనులో అభ్యర్థి [illegible] ఎం. బి. బి. యస్ అక్షరములు విడివిడిగ స్పష్టముగ వ్రాయవలెను. లేనిచో మనీయార్డరు నిరాకరింపబడును. మనీయార్డరు ఈ ఆఫీసుకు 15-6-57 సా. 5 గం.లు దాటకుండా చేరవలెను. వేరు వుత్తరము గాని, స్టాంపు అంటించిన కవరుగాని వీడియు అవసరములేదు. అభ్యర్థుల ప్రవేశమునకు సంబంధించిన నిబంధనలు ఆంధ్రప్రదేశ్ గెజిటులో ప్రకటింపబడును. పూర్తిచేసి పంపబడు ఫారమ్ములకు తీసికొనుటకు కడపటి తేదీ 20-6-57.

ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజీ,
విశాఖపట్నం, 7-6-57

రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచప్రసిద్ధిగాంచిన నవరత్న కల్ప కనిపెట్టినవారు రేడియోలో ముఖ్య నగరములలో ప్రతి నెల దర్శనమిచ్చెదరు. వారిని దిగువచోట్ల చూడండి.

రాజమండ్రి:
ప్రతి నెల 11 వ తేదీ
ఉ. 7-30 నుండి సా. 5 గంటల వరకు
శాంతినివాస్, ఫోన్: 22-ఎ.

బెజవాడ:
ప్రతి నెల 12 వ తేదీ
వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధినగర్, ఫోన్: 286.

గుంటూరు:
నెల 13 వ తేదీ ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181.

నెల్లూరు:
ప్రతి నెల 14 వ తేదీ
7-30 నుండి మ. 12-30 గం. వరకు రత్నా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100

మద్రాసు:
నెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం రాయల్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైదరాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ
శ్రీమహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591

దు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
7-30 నుండి మ॥ 12-30 వరకు నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హెలరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
సేవించండి:
వజ్రములు, కెంపులు, ముత్యములు నవరత్నముల మిశ్రమము.
బలహీనత, జీర్ణ సంబంధమైన షిమ్మలా, బోదకాలు, రక్తం విష మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.
ఆరోగ్యము కూర్చు అద్భుతమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
RATNA KALPA PHARMACY
Jullundur City. (India).
N. 9 B

టెండరు నోటీసు

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

ఈ దిగువ సమూహరించిన పనికి సీల్డు టెండరు 14-6-57 తేదీ సా. 4 గంటల వరకు గుంటూరులో నాగార్జున సాగర్ కుడికాల్వ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరువారిచే స్వీకరించబడును.

2. టెండరు ఫారములకు దరఖాస్తు 2-6-57 వ తేదీ లోపల పెట్టుకొనవలెను.

3. టెండరు ఫారములు 15-6-57 సేనుండి అమ్మబడును.

4. టెండరు ఫారముల ఖరీదు సెట్టు 1 కి ట్రెజరీ టాక్సుతో సహా రు. 8.12 (ఎనిమిది రూపాయలు పన్నెండు నయాపైసలు)

5. కంట్రాక్టు పరిమితి—ఆరుమాసములు

6. కంట్రాక్టు ఫారము: ఎల్. యస్.

వివరము: నాగార్జున సాగర్ కుడికాల్వ మైలు 10/4 నుండి 10/6వరకు త్రవ్వుట ప్రథమ ధరావతు రు. 4,400. ఆదనపు ధరావతు రు. 4,400

(సం) యం. ఎ. రహిమాన్,
సూపరింటెండింగు యింజనీరు, నాగార్జునసాగర్ కుడికాల్వ సర్కిల్.

ఆగ్నేయ రైల్వే

రైల్వే స్థలములలోని రోడ్లు, బండ్లదార్లు, కాలిబాటల మూసివేత

దిగువ తెల్పిన స్టేషన్లవద్దను, సెటిల్మెంటులవద్దను ఆగ్నేయరైల్వే హద్దులలోపల ఉన్న ప్రైవేటు రోడ్లు, బండ్లదార్లు, కాలిబాటలు అన్నియును ప్రజల రహదార్లు కాకుండ 1957 జూన్ 15 ఉ. 6 గం.ల మొదలు 24 గంటల కాలము మూసియుంచబడును.

తంత్రగావి, ఖోర్దుక్వాన్టర్, చాంగైల్—17/20 మైలు మరియు 17/22 మైలు, ఖర్గపూర్ సెటిల్మెంటు—(ఎ) దక్షిణపువైపు (బి) ఉత్తరపువైపు, పురులియా, ఆనారా, ఆద్రా, రంకనాలి, భాగా, మొహుదా, మూరి, రాంచి, కాంతిపహారి, బంకూరా—బంకూరా, చట్నాల మధ్య 144/3 మైలుకు ఎదుట, ఫూట్‌సిల, తాతానగర్, సిని, చక్రధర్‌పూర్, చైబస్సా, డాంగోపోసి, బర్సుగుడ, రాయ్‌ఘర్, బిలాస్‌పూర్ సెటిల్మెంట్, కార్గి రోడ్డు, పెండ్ర రోడ్డు, షహ్‌డోల్, ఉమేరియా, కాట్నీ, డ్రుగ్, రాయపూర్, రాజ్-నందగోన్, డోంగర్‌గర్, గోండియా, కన్‌హన్, నాగపూర్, మోతిబాగ్, తుంసార్ రోడ్డు, గంగారుఝరి, గుడ్‌మా, సలేకస, బోల్‌టాల్, చిచోలి, నైన్‌పూర్, హౌబాగ్, ఛింద్వారా, నాగ్‌భీర్, పంచ్‌మారి రోడ్డు, తల్‌చార్, ఖుర్దా రోడ్డు, బరంపురం, ఇచ్ఛాపురం, పలాస, వాల్తేరు (లోకో సెటిల్మెంటు రోడ్డు తప్ప), రాయఘడ, కింటబంజి, ఆర్‌గాడ సెటిల్మెంటు.

చీఫ్ ఇంజనీర్.

భూదాన కార్యక్రమ నిర్వహణకు విరాళాలు

పశ్చిమ గోదావరి జిల్లాలో వసూలు వివరాలు

జంగారెడ్డిగూడెం, జూన్ 4—శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మే నెల 23 వ తేదీ నుంచి 26 వ తేదీవరకు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన చేసి, దిగువ గ్రామాల సభలలో ఉపన్యసించారు. ఈ సందర్భంలో పశ్చిమ గోదావరి జిల్లాలో భూదాన కార్యక్రమ నిర్వహణ కొరకు ప్రజలు క్రింది విరాళాలు ఇచ్చారు:

ఏలూరు పౌరులు 501 రూపాయలు, సత్తెపురం శ్రీ మూర్తిరాజుగారు (ఎం. ఎల్. ఎ.) 500 రూపాయలు, భీమవరం పౌరులు 240 రూపాయలు, పాలమూరు పౌరులు 116 రూపాయలు, అత్తిలి పౌరులు 116 రూపాయలు, రేలంగి పౌరులు 116 రూపాయలు, పెనుగొండ పౌరులు 536 రూపాయలు, మార్టేరు పౌరుడు 58 రూపాయలు, శ్రీ కాశీ పట్నం కొండయ్యగారు, నిడదవోలు 116 (కెమికల్ ఇన్‌డస్ట్రియల్) రూపాయలు విరాళంగా ఇచ్చినారు.

శ్రీ పోలా గోపాలకృష్ణమూర్తిగారు ఏలూరు తమ చేతి గడియారం సుమారు (40 రూపాయలు) విరాళంగా మిచ్చినారు. వీరు కాక ఏలూరు, నిడదవోలు, భీమవరం, పాలకొల్లు గ్రామాలలో చాలమంది అభిమానులు సంపత్తి దానములు, శ్రమదానములు ప్రకటించినారు.

"పై దాతలందరకు, కార్యక్రమమునందు పాల్గొన్న కార్యకర్తలకు, ప్రజలకు జిల్లా సర్వోదయ సమితి తరఫున మా హృదయపూర్వకపు ధన్యవాదములు. జిల్లా ప్రజానీకాన్ని ముందు భూదాన ఉద్యమమునందు ఉత్సాహంగా పాల్గొని దీనిని ప్రజా విప్లవంగా రూపొందించవలసినది" అని జిల్లా సర్వోదయ సమితి ఆర్గనైజర్ శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారు కోరుతున్నారు.

రేమల్లెలో శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఫలితం

నూజివీడు, జూన్ 4— నూజివీడు సామదాయక అభివృద్ధి శాఖాధికారుల ఆధ్వర్యాన రేమల్లె గ్రామంలో 2 వ తేదీన గ్రామస్థులు, గుడివాడ కళాశాల ఆర్థిక శాఖ ప్రధానాధ్యాపకులు, శ్రీ కలవగుంట వెంకట హనుమన్నరసింహరావు, విద్యార్థులు తాతరాజు (గుడివాడ కళాశాల) జాకబ్ స్టేన్లీ (బందరు హిందూ కళాశాల) శ్రీమతి దాసరి రాజేశ్వరి (ప్రభుత్వ మహిళా కళాశాల గుంటూరు) గార్లు కలసి సుమారు రు. 150 గజాల రోడ్డు నిర్మించారు.

సుమారు 200 మంది గ్రామస్థులు ఉద్యోగులు ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. చేసిన పని విలువ సుమారు రు. 200 అని లెక్క వెయ్యబడింది.

ఈ శ్రమదానోత్సవ కార్యక్రమంతో రేమల్లె గ్రామంలో ఇదివరకు ఎరుగని ఉత్సాహం స్వయం కృషి యందు లక్ష్యం కలిగినది.

200 తులాల గంజా స్వాధీనం

కమలాపురం సమీప గ్రామంలో

కమలాపురం, జూన్ 6— కమలాపురం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. జానకీపతి, మొబైల్ సబ్ ఇన్‌స్పెక్టర్ జనాబ్ ఇమామ్ సాహెబ్‌గార్లు సిబ్బంది కలిసి 5 వ తేదీని చిన్న పుత్త గ్రామంపై దాడి చేసి ఒక యింటిలోనుంచి 200 తులాల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో ఒకరిని అరెస్టు చేసి, కేసు రిజిస్టరు చేశారు.

చీరాలలో ఎరువుల అభివృద్ధి కంపెనీ ప్రారంభోత్సవం

చీరాల, మే 31—మొన్న సాయంకాలం ఈ పూరి భారత్ మెన్యూర్స్ డెవలప్‌మెంట్ కంపెనీ కార్యాలయానికి అనేకమంది సమక్షంలో కారంచేడు పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ జాగర్లమూడి వెంకట కృష్ణయ్యచౌదరిగారు ప్రారంభోత్సవం చేశారు.

మెన్యూర్స్ ఫ్యాక్టరీ యజమానులు శ్రీ పెంటేల బలరామయ్య చౌదరిగారు సభికు లందరికి తేనీటివిందు గావించారు.

తదుపరి కారంచేడు వాస్తవ్యులు, రైతు ప్రముఖులగు శ్రీ పోతిన రాఘవయ్య చౌదరిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. సభా ప్రారంభమునకు ముందు అధ్యక్షులకు శ్రీ జాగర్లమూడి వెంకటకృష్ణయ్య చౌదరిగారు పుష్పహారాలు వేసి గౌరవించారు. దైవప్రార్థనతో సభా కార్యక్రమం ప్రారంభింపబడెను. అతిథులకు శ్రీ పి. బలరామయ్య చౌదరిగారు స్వాగతం తెలిపారు.

సభాధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "శ్రీ పెంటేల బలరామయ్య చౌదరిగారు విశేష వ్యయ ప్రయాసలకు లోనై ఆంధ్రదేశ మధ్యస్థలమగు చీరాలలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించారు. రైతులందరు బలరామయ్య చౌదరిగారు స్థాపించిన 'ది భారత్ మెన్యూర్స్ ఫ్యాక్టరీ'లో తయారగు ఎరువులను వాడి లాభంపొందండి. తద్వారా స్వదేశీ పరిశ్రమలను పోషించవలసినది. దీనివల్ల ఫ్యాక్టరీ యజమానులను ప్రోత్సహించేట్టేగాక అనేకమంది కార్మికులకు జీవనోపాధి కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కరించినవారు కాగలరు."

తదుపరి అధ్యక్షుల విజ్ఞప్తిని బలపరచుచూ శ్రీ జె. వెంకటకృష్ణయ్య చౌదరి, శ్రీ పోతిన వెంకటసుబ్బయ్య, శ్రీజి. కృష్ణారావుగార్లు, తదితరులు మాట్లాడారు.

శ్రీ పెంటేల బలరామయ్యచౌదరిగారి వందన సమర్పణతో సభ సమాప్తమైనది.

సభకు చీరాల, పేరాల, కారంచేడు గ్రామ ప్రముఖులు చాలామంది వచ్చారు. (మ. ప.)

నెల్లూరు జిల్లాలో నీటి వసతుల అభివృద్ధికి చర్య

—శ్రీ జి. సి. కొండయ్యగారి విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 9—ఆంధ్రప్రదేశ్ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ప్రణాళికపై ప్రణాళికలు అమలు జరుగుతున్నప్పటికీ నెల్లూరుజిల్లా నీటి వసతులవిషయం ప్రభుత్వ దృష్టికి రాకపోవడం శోచనీయం. పెద్ద ప్రాజెక్టుల పేరుతో తక్షణ అవసరాలైన చిన్న నీటి వసతుల విషయం దాదాపు మరిచిపోవడం, తుదకు పెద్ద ప్రాజెక్టులు కొన్ని ప్రస్తావనలోనైనా లేకపోవటం; జరుగుతున్నది తలపెట్టిన పెద్ద ప్రాజెక్టుల పూర్తి ఉపయోగం దృష్టిలో వుంచుకొనడం, దీర్ఘకాల ప్రయోజనాలు, తాత్కాలిక అవసరాలతో సమన్వయ పరచి ఒక సంపూర్ణ పథకంలో జిల్లా నీటి వసరుల విషయం ఆలోచించడం లేదని జిల్లాలోని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది.

"ఉన్న నీటి వసతుల ప్రయోజనం వమ్ము కాకుండా కాపాడుతూ, పెద్ద ప్రాజెక్టులు ముందు తలపెట్టినా వాటి క్రింద ఉపయోగపడగల వనుకునే చిన్న మైనర్ ఇరిగేషన్ పనులను తక్షణం అమలుజరుపుతూ నేడు శిథిలావస్థలో వున్న చెరువులు, కాలువల రిపేర్లు, అభివృద్ధిని తలపెడుతూ అలా వర్తమానకాలం అవసరాలను భవిష్యత్తు ప్రణాళికలతో కలిపి పని సాగించాలనే శాస్త్రీయ దృక్పథంగాని, అవసరాల గుర్తింపుగాని ఆటు పరిపాలకులకు, ఇటు డిపార్టుమెంటుల అధిపతులకు ఎవరికీ లేదేమోనని అనవలసి వచ్చినందుకు విచారపడవలసి వచ్చినా, వాస్తవం మాత్రం అంతే ననక తప్పదు.

"నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉపయోగాన్ని గురించి ప్రారంభంలో గోరంతలు, కొండంతలు జేసి నెల్లూరు జిల్లా ప్రజలకు చెప్పారు. క్రమేపీ దాని ఉపయోగం ఊహించినంతగా వుండబోదని, పెన్నానదికి దక్షిణ ప్రాంతానికి దీని ప్రయోజనం శూన్యమని తేలిపోవుటయే గాక, పెన్నా నదికి ఉత్తర ప్రాంతంలోకూడా పూర్తి ప్రయోజనం ఉండదని స్పష్టమై పోయింది. కాని, ఉత్తర ప్రాంతంలో మరేదిక్కూ లేని కొన్ని తాలూకాలకు ఇది నీటిబిక్ష పెడుతుంది. అయితే, ఉత్తరప్రాంతంలోను, హై లెవల్‌లోవున్న ప్రాంతాలు ప్రధానంగా ఎడారులలాగ తయారై ఎప్పుడూ క్షామం తాండవించే మెట్ట ప్రాంతాలకు ఇక మోక్షం లేదా అన్న ప్రశ్న వచ్చినప్పుడు నంది కొండ హై లెవల్ కాలువద్వారా అట్టి ప్రాంతాలు కొంతవరకు చక్కబడవచ్చునని ఇంజనీర్లు మొదట్లో చెప్పడం, కొలతలు వచ్చేటప్పటికేమో లో లెవెల్‌లోకి లాగడం జరిగింది. దీని తర్వాత ఆ ప్రాంతపు ప్రజలు చర్విత చర్వణంగా ప్రభుత్వానికి మొరపెట్టుకొని హై లెవల్ కాలువల కొలతలు తీయించండని మొరపెట్టుకుంటే పబ్బం గడిపే వాగ్దానాలు మినహా కనీసం హై లెవల్ కాల్వ సర్వేనైనా సిద్ధం చెయ్యలేదు. మరొక విధంగా ఆ బీద మెట్ట ప్రాంతాలకు దిక్కులేనప్పుడు ప్రభుత్వం, హై లెవల్ ఛానల్ విషయం తలపెట్టకపోవడంలో ఉత్తరప్రాంతం హై లెవల్‌లోని తాలూకాలు ఇక ఏవిధంగానూ నీటిముఖం చూడలేవు. అందువలన ఒక పెద్ద ప్రాజెక్టును నిర్మించేటప్పుడు దాని పూర్తి ఉపయోగాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసి వుంది.

సోమశిల ప్రాజెక్టు

"సోమశిల ప్రాజెక్టు కొరకై చేస్తున్న ఆందోళన ఈనాటిది గాదు. ప్రారంభంలో నెల్లూరు జిల్లా ఉపయోగార్థం కొంత పరిశీలన జరిగి ఆగిపోయింది. ఆటుపై గండికోట ప్రాజెక్టుకై మరికొంతకాలం ఆందోళన జరిగింది. నాగార్జున సాగర్ ఉపయోగం నెల్లూరు జిల్లాలో ఉత్తర ప్రాంతాలకే సంపూర్ణ వినియోగం కలగనప్పుడు ఇక దక్షిణ ప్రాంతాలకు, ఇప్పు డమలులోనున్న డెల్టాకు ప్రయోజనకారిగా వుండదని తేలిపోవడంతో సోమశిలకై తిరిగి పెద్ద ఎత్తున ఆందోళన సాగింది. కోవూరు, నెల్లూరు డెల్టాలకు సహాయకారిగా, ఆత్మకూరు, కావలి తాలూకాలకు గొప్ప నీటి వసతిగానే కాకుండా పెన్నానది దక్షిణ ప్రాంతానికంతా ఇదే శరణ్యముకూడాను. కాని, అంత ధనం ఎప్పటుందనే వాదం కొంతకాలం చెలరేగింది. అన్ని అభ్యంతరాలూ వమ్ము అయిపోయి తక్కువ ఖర్చుతో—ఏడుకోట్ల చిల్లర ఖర్చుతో—ఆరు లక్షల ఎకరాలకు పైబడి నీటి నందించే పద్ధతిలో ప్రాజెక్టు కట్టవచ్చునని ఇంజనీర్లు తీర్మానించారు.

"అంతేగాకుండా ఈ ధనానికి కొంతవంది రైతులు సహకరించడానికి గూడా వాగ్దానం చేశారు. ఇంత రాద్ధాంతం జరిగిన తర్వాతగూడా ఒక వైపు తిండి కరువు, పంటలు తక్కువన్న గగ్గోలు చూస్తూనే రెండవ వైపు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం వుంటుందని తెలిసిగూడా, ప్రతిసారి ఎన్నికలలో దీని నొక సమస్యగా వాడుకోవడం మినహా ప్రభుత్వం ఇంతవరకు ఇది మిథ్య మని తేల్చక పోవడంతో, నెల్లూరు జిల్లా రైతులు విసుగెత్తి పోయారంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

"రేపో మాపో వస్తున్నట్లు పాపం రైతులు ఆశపడ్డారు. కాని, వాటి విషయం గూడా దాదాపు మరుగున పడిపోయింది. ఇక ప్రయోజనం లేదన్నట్లు దేనికీ సంబంధించని రైతులు నిస్పృహ పాలైయ్యారు.

"జిల్లాలో యే పెద్ద ప్రాజెక్టు వచ్చినా, రాకపోయినా తక్షణం నీటికొరతను తీర్చే వసతులు అవకాశాలు చాలా వున్నాయి. అనేక వసతులు పరిశీలన సాగి సిద్ధంగా వున్నాయికూడాను. కోవూరు డెల్టా రీ మోడల్ చేయడం, మైపాడు డెల్టా రీ మోడల్ చేయడం, అలాగే కావలి తాలూకాలో అనేక చిన్న వసతులు ఎప్పో పరిశీలించి వున్నారు. కూడాను. ఆత్మకూరు తాలూకాలోనున్న కొద్దిపాటి నీటి వసతులు పాతవైపోయి దెబ్బతింటున్నాయి. పెన్న మంచి రైతులు స్వయంగా వ్యయప్రయాసల కోర్చినా సకాలంలో నీరు రాదు. ప్రభుత్వం ఈ రైతులకు తోడ్పడకపోగా, నీటి పన్నునైనా ఈ రైతులకు మినహాయింపు లేదు. పోతే దేవరాయపల్లి దగ్గర పెన్నగట్టు కోసి, ఆత్మకూరు, వాసిలి ప్రాంతంలో నొగ్గేరు...ట్లు కోతపడి పంట భూములకే ప్రమాదం కలుగుతున్నా రిపేర్లు లేవు.

"ఆత్మకూరు చెరువు మరమ్మత్తుకు తూములు కట్టడానికి శాంక్షన్ అయి నాలుగేళ్లయినా, ఇంతవరకు పని తలపెట్టలేదు సరికదా, పని పేరుతో ఈ సంవత్సరం రెండవ కారుకు నీరు లేకుండా చేసినారు. వడమట కంభం పాడు చెరువు కాలువ, బొమ్మవరం చెరువుకాలువ, అగ్రహారం చెరువు నిర్మాణం, అనంతసాగరం చెరువుకు కాలవ, మురగళ్ల కాలవ, బట్టేపాడు—పాలెం కాలువల రిపేర్లు, ఎన్నాడకాలవ, డి. సి. పల్లె చెరువు కాలవ, గన్నేటి చెరువు, మహిమలూరి చెరువు అభివృద్ధి, కాకర్లపాడునుండి కొరిమెర్ల వరకు చెరువులకు బీరాపేటి కాలవ, జమ్మవరం చెర్వు రీ మోడల్ చేయడం, గుంపర్లపాడు కమ్మవారి పాలెం చెర్వులకు కాలువలు, కుప్పారు ప్పాడు, తదితర ప్రాంతీయ చెర్వులు అభివృద్ధి వగైరాలను, నావూరుపల్లె కొత్త చెరువు, తాటిపర్తి చెరువు కాల్వ, చేజర్ల కాలువ వగైరాల పరిశీలనలు, ప్లానులు పూర్తికావడమే గాక కొన్ని పనులకు ధనం మంజూరై సంవత్సరాలు గడచినా పని తలపెట్ట లేదు.

"గూడూరు చెరువుకాలువ, గూడూరు—వెంకటగిరి, సూళ్ళూరుపేట తాలూకాల నీటి వసతుల పరిశీలన సాగించి కూడా మానివేయడం జరిగింది. ఈ పనులకు తక్షణం రక్షణమేగాక ఏ పెద్ద ప్రాజెక్టు వచ్చినా, దాని క్రింద ఈ వసతులు శాశ్వతంగా ఉపయోగపడగలవు. తక్కువ ఖర్చుతో తక్షణమే వినియోగం కలిగించే ఈ పనులకు ప్రభుత్వం వెంటనే తలపెట్టాలి. ఆంధ్రప్రదేశ్ నీటి వసతుల అవసరాలు క్షుణ్ణంగా తెలిసిన ప్రముఖులైన శ్రీ కె. యల్. రావుగారు ఆంధ్రప్రదేశ్‌కు చీఫ్ ఇంజనీరుగా రావడం సంతోషదాయకం. వారీ విషయాలను చురుకుగా పరిశీలించి పై పనులను ప్రారంభింపజేయుదురని, వారలి చేసేటట్లు ప్రభుత్వం ఇప్పటికైనా నెల్లూరు జిల్లా ప్రజల నీటి ఇబ్బందులను గురించి పరిష్కరించను ముందుకు వచ్చేటట్లు ప్రజలు వొత్తిడి చెయ్యాలి. ఇది ఆందోళన యుగం. ఏది జరగాలన్నా ప్రజాభిప్రాయం స్పష్టంకావలసి వుంది."

గ్రంథాలయాలకు గాంధేయ సాహిత్యం

శ్రీ పాతూరి నాగభూషణరావుగారి ప్రకటన

పటమటలంక, జూన్ 3—ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు ఇలా వ్రాస్తున్నారు:—

"పూజ్య బాపూజీకి సంబంధించిన పుస్తకాలు కొనడానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని గ్రంథాలయాలకు ఈ సంవత్సరం 8,000 రూపాయలు విరాళం గాంధీ స్మారక నిధివారు మంజూరు చేశారు. ఇందులో 3,000 రూపాయలు తెలంగాణా ప్రాంతానికి, 5,000 రూపాయలు ఇతర ప్రాంతానికి పంచబడుతుంది. ఈ విరాళంలో పట్టణ గ్రంథాలయాలు ఒక్కొక్కదానికి 250 రూపాయలకు మించకుండా, గ్రామ గ్రంథాలయాలు ఒక్కొక్కదానికి 200 రూపాయలకు మించకుండా పంచబడుతుంది.

"ఈ విరాళం పొందగోరే పట్టణ గ్రంథాలయాలవారు నిధివా రిచ్చే మొత్తానికి సమాన మొత్తం, గ్రామ గ్రంథాలయాలవారు నిధివారిచ్చు మొత్తంలో 3 వ వంతు వెచ్చించి ఈ రెండు మొత్తాలకు సరిపడు గాంధీ సాహిత్యము ముందుగ కొని, బిల్లులను నిధివారికి సమర్పించాలి. అప్పుడు వారికి నిర్ణయించిన మొత్తం చెల్లించబడుతుంది. ఆయా గ్రంథాలయాలు కొను పుస్తకాల జాబితాలను కూడా నిధివారు ముందుగ ఆమోదించాలి.

"ఈ షరతులకు లోబడి దరఖాస్తులను పంపదలచిన గ్రంథాలయాల వారు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయక సంఘం, పటమట పోస్టు, కృష్ణాజిల్లా చిరునామాకు వ్రాసి ఫారాలు తెప్పించుకొని పూర్తిచేసి జూన్ 15 వ తేదీ లోపల చేరునట్లు మాకు పంపగోరుతున్నాను."

సినీవర్కర్ల సహకారిసంస్థ స్థాపన ఆవశ్యకత

యలమంచిలి, జూన్ 4—ఆంధ్ర ప్రదేశ్ సినిమా పారిశ్రామిక సలహా సంఘం విశాఖజిల్లా సౌత్ జోన్ ఆర్గనైజర్ శ్రీ పి. కాశీనాథ్‌గారు, యలమంచిలి తాలూకా ఆర్గనైజర్ శ్రీ జి. విజయ్‌గారు తాలూకాలో పర్యటించి "సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్‌సంస్థ స్థాపనావశ్యకత"ను గురించి ప్రచారం చేశారు. వారు 32 నాటక సంఘాల వారిని కలుసుకొని కో-ఆపరేటివ్ సంస్థ స్థాపనకు వారి సహకారం అర్థించగా వా రందులకు అంగీకరించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాటకరంగం పురోభివృద్ధి దృష్ట్యా యలమంచిలిలో తాత్కాలిక నాటకశాలను నిర్మించుటకు వలయు సామగ్రిని చేకూర్చుకొని నిర్మాణం త్వరలో ప్రారంభించుటకు నిశ్చయించారు.

గుడివాడలో ఖాదీభాండార్ స్థాపన

గుడివాడ, జూన్ 5—ఇటీవల ఈ పూరిలో ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ వారి ఖాదీ భాండార్‌కు స్థానిక మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందంగారు ప్రారంభోత్సవం చేశారు. కుటీర పరిశ్రమల ప్రాముఖ్యం గురించి ఆయన చెప్పారు.

తరువాత ఖాదీ సేల్స్ ఇన్‌స్పెక్టర్ వి. సత్యనారాయణగారు చరఖాసంఘం ఖాదీ కమీషన్‌గా మారిన తరువాత పలుముఖములుగా ఉత్పత్తిలోను, విక్రయంలోను గల అభివృద్ధిని తెలియజేశారు. అంబరు, నూనెగానుగల పరిశ్రమ, దంపుడు బియ్యం పరిశ్రమలను గురించి ...యు చెప్పారు. వచ్చిన పురప్రముఖులను చందన తాంబూలములతో సత్కరించారు.

'విజయవాడలో చౌకడిపోలు నెలకొల్పాలి'

కాంగ్రెస్ సేవకుల విజ్ఞాపన

విజయవాడ, జూన్ 4 —విజయవాడలో శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నసత్రం కమిటీ ఆవరణలో శ్రీ రెడ్డిపల్లి సూర్యనారాయణగారి అధ్యక్షతను విజయవాడ కాంగ్రెస్ వర్కర్ల కేంద్ర సంఘ సమావేశం ఇటీవల జరిగింది.

"ఆంధ్రకేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి మృతికి సంతాప తీర్మానం చేశారు. కృష్ణా బ్యారేజి రెగ్యులేటర్ బ్రిడ్జికి శ్రీ ప్రకాశం గారిపేరు పెట్టాలని తీర్మానంలో సూచించారు.

పట్టణంలో ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరుగుటచే పేద ప్రజలు ఆహారపదార్థములు కొనుట చాలా కష్టంగా వున్నందున పట్టణంలో అన్ని వార్డులలోను చౌక బియ్యం డిపోలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ విషయమై అధికారులతో సంప్రతించడానికి ఒక కమిటీని నియమించారు.

ప్రతి వార్డులోను కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరించడానికి, ద్వితీయ ప్రణాళికోద్దేశమును ప్రజలలో విరివిగా ప్రచారం చేయుటకు తీర్మానించడమైనది.

రాజంపేటలో

రాజంపేట, జూన్ 3—రాజంపేట తాలూకాలో బియ్యం ధరలు నానాటికి పెరిగిపోతున్నవి. పేద ప్రజానీకం అధిక ధరలకు బియ్యం కొనలేక పోతున్నారు. రాజంపేట తాలూకా తరుగుప్రాంతం పుల్లంపేట తదితర ఫిర్కాలలో చేనేత పారిశ్రామికులు ఎక్కువగా వున్నారు. ఈ తాలూకా ముఖ్య కేంద్రాలలో చౌకడిపోలు తక్షణం నెలకొల్పవలసిందిగా రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ కళా వెంకటరావుగారికి, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారికి, కడపజిల్లా కలెక్టర్‌గారికి, శ్రీ ఎస్. సుబ్బన్న (జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు) గారు విజ్ఞప్తి చేశారు.

ప్రథమభారత స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవం

పెనుకొండ గ్రామంలో

పెనుకొండ, జూన్ 6— 1857 సంవత్సరపు స్వతంత్ర సంగ్రామ సూత్రధారి శ్రీ నానా సాహెబ్ పీష్వా వర్ధంతి ఈ నెల 2 తేదీని అనంతపురంజిల్లా పెనుకొండ గ్రామంలోస్థానిక జన సంఘ శాఖవారు జరిపినారు.

గ్రామ వాసులు ఆ మహా సంగ్రామంలో ప్రఖ్యాత నాయకీ నాయకులకు భక్తాంజలులు ఘటించారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు శ్రీ పి. టి. నరసింహాచార్యులు (అడ్వకేటు) గారు అధ్యక్షత వహించారు. ఆయన తన ఉపన్యాసంలో ఆ జాతీ యోధ యోధాగ్రణుల గురించి ప్రసంగిస్తూ వారినుంచి ఉత్తేజంపొంది తమ తమ జీవితాలను రూపొందించుకొనవలెనని ఉద్బోధించారు.

శ్రీ డి. సంజయ్యగారు తన ఉపన్యాసంలో ఆ సంగ్రామ కారణాలను విశదీకరిస్తూ స్వరాజ్యం స్వధర్మం అనే ప్రముఖ ప్రాథమిక సూత్రములే మొత్తం జాతిని స్ఫూర్తి ప్రద మొనర్చినాయన్నారు.

జిల్లా జనసంఘ కార్యదర్శి శ్రీ డి. సూర్యప్రకాశ రెడ్డిగారు 1857 నాటినుండి 1942 వరకు సాగించిన జాతీ యోద్యమ చరిత్రను ఉటంకించుచు స్వాతంత్ర్య సమరము నిన్న మొన్నటిది మాత్రమే కాదని దానికై ఎందరో బలిదాన మొసంగిరని చెప్పారు. సరియగు చరిత్ర రచనకు దోహద కారులగుటకు సహాయ మర్థించారు. సర్దార్ పణిక్కర్ మౌలానా ఆజాద్ ఈ విషయంలో దేశాని కొనర్చిన అన్యాయం తీరని కళంకమని వాపోయినారు.

కార్యక్రమం చూపరులకు ఇంపైన "ఝాన్సీ రాణి" నాటక ప్రదర్శనలో ముగిసింది. స్థానిక జనసంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రంగప గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వాలని చీరాల శానిటరీ సిబ్బంది ఆందోళన

చీరాల, జూన్ 5—చీరాల మునిసిపల్ శానిటరీ సిబ్బందికి ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వలేదనే కారణంచేత వారు గత నెల జీతాలు పుచ్చుకొనుటకు నిరాకరించారు. ఇంటి అద్దె, కరువుభత్యం ఇప్పించవలసిందని వారు ఆందోళన చేస్తున్నారు.

కరువుభత్యం విషయమై ప్రభుత్వానికి వ్రాశామని, త్వరలోనే ఉత్తరువులు రాగలవని, ఈ లోపల తమ జీతం పుచ్చుకొనవలసిందని కమిషనర్ శ్రీ ఎస్. సీతారామయ్య నాయుడుగారు సలహా నిచ్చారు. వారి సలహా ప్రకారం సిబ్బంది తమ తమ జీతాలు ఈ నెల 3 వ తేదీన పుచ్చుకున్నారు.

చీరాలలో గాలివాన కలిగించిన నష్టం

చీరాల, మే 31—నిన్న మధ్యాహ్నం అకస్మాత్తుగా రెండు గంటలకాలం ఇక్కడ పెనుగాలితో కూడిన వర్షం కురిసినది. చాలా వీధులు నీటి మయమైనవి. చీరాలలో పేరాలలో చాలా చోట్ల బీదల గుడిసెలు కూలిపోయినవి. కొన్ని పాకలు కాలినవి. చెట్లు పడిపోయినవి. కొన్ని ఇండ్ల కప్పులు ఎగిరిపోయినవి. మొత్తంమీద చాలా మంది బీదలు ఈ గాలివానవలన నష్టపడినారు.

అమ్మనబ్రోలులో ఆటల పోటీలు

ఒంగోలు, జూన్ 4—అమ్మనబ్రోలు ఆంధ్రా కల్చరల్ క్లబ్ యాజమాన్యాన ఒంగోలు తాలూకా ఆటలపోటీలు జరుపబడినవి.

ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

సభలో త్యాగనిరతుడుయిన శ్రీ ప్రకాశం పంతులుగారి జ్ఞాపకార్థం దేవరంపాడులో పంతులుగారి విగ్రహం ప్రతిష్ఠించడానికి తీర్మానించారు.

శ్రీ పి. సుబ్బరాయనాయుడు (కార్యదర్శి)గారి వందనములతో కార్యక్రమం ముగిసింది.

రేడియో

(జూన్ 12, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (న్యూ.రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. అణ్ణామలై నాయకర్ (గా); 7-45 సంగీత శిక్షణ; 8-0 (అం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వే); సాయంత్రం: 5-30 వీణ వెంకటప్పజెట్టి (వీ); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషమేమిటి? జానపదగేయం, రాష్ట్రపరిపాలనా విషయములు: ప్రసంగం (రి): లోకాభిరామాయణం ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—పురాణకాలక్షేపం: జె. సూర్యనారాయణమూర్తి; 7-30 అణుశక్తి శాంతిప్రయోజనములు, ఉపయోగములు: మొక్కలపోషణ ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-45 (న్యూ. రి): 8-8 ఛాయాసీత (భవభూతి ఉత్తరరామ చరితమునుండి) సంస్కృత నాటిక—నిర్వహణ: పింగళి లక్ష్మీకాంతం; 8-30 ఢిల్లీవలె; 8-50 (రి); 9-0 (అం. వా); 9-15 బిస్మిల్లా, బృందం: శహనాయ్; 11-0 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 వి.ఎస్.కృష్ణమూర్తి (వీ); మధ్యాహ్నం: 12-30 టి. ఎస్. రామమూర్తి (వ); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 ఎ. మాణిక్యఒడయార్: భక్తిగీతావళి; 2-40 నిలయ విద్వాంసుడు (గో); 2-50 సి. వి. సంపూర్ణం: సాయంత్రం: 5-0 పాశ్చాత్య సంగీతం; 5-30 (న్యూ.రి); 7-30 జంత్రసమ్మేళనం: 8-0 ఎ. బాలకృష్ణన్; 8-30 ఎ. లక్ష్మి; 9-15 తంబి కొట్టయ్ ఎస్. సాంబమూర్తి (వే); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (న్యూ. రి); 8-0 (అం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (న్యూ. రి); 1-30 (అం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (న్యూ. రి); సాయంత్రం: 5-30 మూత్తిఎట్టుతాళ విళక్కం: ఆది అయచిత్రం—ఎస్. వి. ఎస్. నారాయణన్ (మృ); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (అం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 అణుశక్తి శాంతిప్రయోజనములు, ఉపయోగములు: మొక్కలపోషణ—ప్రసంగం: కె. నరసింహారావు; 8-0 ఛాయాసీత సంస్కృత నాటిక (విజయవాడనుండి రిలే); 8-30 ఢిల్లీవలె; 8-50 విరామ సంగీతం; 9-0 (అం. వా); 10-15 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. అణ్ణామలైనాయకర్ (విజయవాడనుండి రిలే); 8-0 (అం. హిం. వా); 8-30 ఠాకూర్ శ్రీధర్‌సింగ్: రాగ్ దేవ్‌గాంధార్ విలంబిత్ (ఏక్‌తాళ్) ధ్రుత్ (తీన్‌తాళ్) మధ్యాహ్నం: 12-30 (రి); 1-30 జె. సావిత్రి; 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 (రి) 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 జి. పంకజం గోపాలస్వామి; 6-30 గ్రామసీమ — గ్రామీణ గృహపతని ప్రసంగం; గీతావళి: వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ఊర్వశి (దేవులపల్లి కృష్ణశాస్త్రి) కావ్యపఠనము; 7-30 అణుశక్తి శాంతి ప్రయోజనములు, ఉపయోగములు: మొక్కలపోషణ ప్రసంగం (మద్రాస్‌నుండి రిలే); 7-45 షేక్ కా మైదాన్‌పర్ సమీక్ష (ఉర్దూ) వెంకటదలం; 7-55 (రి); 8-0 ఛాయాసీత నాటిక (సంస్కృతము) (విజయవాడనుండి రిలే); 8-30 ఢిల్లీవలె; 8-45 (న్యూ. రి); 9-0 (అం. ఉ. వా); 9-30 పి. భువనేశ్వరి; 10-0 హిందూస్థానీ గానసభ (బొంబాయి నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

ఆయుర్వేదాభివృద్ధికి అనువంశిక వైద్యుల కర్తవ్యం

కవిరాజ శ్రీ ప్రతాపసింహ సలహా

విజయవాడ, జూన్ 4—కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆయుర్వేద సలహా సభ్యులు శ్రీ కవిరాజ ప్రతాప సింహాజీ విజయవాడకు ఇటీవల వచ్చారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ స్వాగతమిచ్చారు.

శ్రీ ప్రతాపసింహ అనేకమంది ప్రముఖ వైద్యులతో సంభాషణలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ భవనంలో ఆయనకు సన్మానం జరుపబడింది. సభకు శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. ఎ. సుభాన్ స్వాగత పద్యాలు చదివారు. మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ శ్రీ ప్రతాపసింహాజీని సభకు పరిచయం చేస్తూ సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ ప్రతాపసింహాజీ సన్మానపత్రానికి సమాధానం చెబుతూ, దేశంలో ఏ ప్రాంతమునందైనా అనువంశిక వైద్యులే అధికసంఖ్యాకులని, వారికి ఆయుర్వేదమునందు ఆసక్తి మెండుగా గలదని, వారివల్ల ఆయుర్వేదాభివృద్ధి జరగాలని, అందుకు వారు శ్రద్ధతో కృషి చెయ్యాలని దేశంలోని అనువంశిక వైద్యులందరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.

సభాధ్యక్షులు మాట్లాడిన పిమ్మట శ్రీ నాగభూషణం వందన సమర్పణతో సభ ముగిసింది.

ధరలలో మార్పు

ముడి సరకులలో మరియు ఇతర ఖర్చులలో పెరుగుదల కారణముగా 27 వ మే 1957 నుండి మేము మా సబ్బులలో కొన్నిటి ధరలను పెంచవలసి వచ్చినది.

మా సబ్బుల హెచ్చించిన సరసమైన చిల్లర ధరలు ఈ దిగువ యీయబడినవి:

	పాత ధరలు	కొత్త
	నాణెములు రు.	నయాపైసలు రు.
501 బారు సబ్బు బారుకి	1-3-3	1·20
501 లాండ్రీ చిప్సు (కుటుంబ ఉపయోగపు ప్యాకెట్) ప్యాకెట్టుకు	3-1-0	3·06
501 స్పెషల్ సబ్బు బిళ్ళకు	0-5-9	0·36
సహాన్ సబ్బు బిళ్ళకు	0-4-6	0·28

అమ్మకపు పన్ను మరియు ఉన్నచోట్ల స్థానికపు పన్నులు అదనము.

(దీనిని కత్తిరించి ధరలు సరిచూచుకొనుటకు ఉంచుకోండి.)

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మలబద్ధకము మిమ్ము క్రుంగ దీయుచున్నదా?



రోగము, మలబద్ధకము చాలా బాధ కలిగించును. అది మిమ్ము క్రుంగదీస్తుంది. మందకొడి కలిగిస్తుంది. నిరుత్సాహం చేస్తుంది. అయితే ... బ్రూక్లాక్స్ ...

బ్రూక్లాక్స్ మిమ్ము రాత్రి రాత్రి సరిదిద్దును

ఏజంట్లు: ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సి, 99-ఏ, ఆర్మినియన్ వీధి, మద్రాసు-1.
బ్రాంచి: 17/117, వాగేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2.

చూడ దంతక్షయం ఆపుటకు విశేష రక్షక గోడ!*

కోలినోస్ సూపర్-వైట్ టూత్‌పేస్ట్
మీ నవ్వుయొక్క మెఱుగును కాపాడును

* లేబొరేటరీలో జరిపిన కె.42 పరీక్ష కోలినోస్ సూపర్-వైట్ (తెల్లని చోటు) దంతక్షయము కలిగించే క్రిములను (నల్లని చోటు) అడ్డుతుంది (బూడిద వర్ణపు పై వృత్తము) అని చూపింది.

పిప్పర్‌మింట్‌వంటి చల్లని కమ్మదనమును రుచి చూడండి!



చూడండి. పట్టుకొనుటకు వీలైన విశేషమైన మూత!

జెఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ యూజర్.

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

• మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాటికి దగ్గరనే రవాణా సౌకర్యాలు కలవు.
• హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—ఆనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రత్యేకమైన భోజన సదుపాయములు కలవు.
టెలిఫోన్: 84170

తెలుగు భాషాసాహిత్యాల అభివృద్ధికి కృషి

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు సంస్థాపనకు రచయితల సమావేశంలో తీర్మానం

హైదరాబాద్, జూన్ 9—

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపనకు నేడిక్కడ జరిగిన రచయితల సమావేశంలో తీర్మానించబడింది. శ్రీ తల్లావఝ్ఝల శివశంకరస్వామిగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

ఈ క్రొత్త పరిషత్తులో సభ్యులను చేర్పించి, సుమారు ఆరు మాసాలలో రచయితల మహాసభను ఏర్పాటు చేయడానికి 40 మంది రచయితలు గల తాత్కాలిక సంఘం కూడా నియమింపబడింది.

ఇక్కడ తెలుగు రచయితల సమావేశం రెండు రోజులు జరిగింది. నిన్న ప్రారంభమైన ఆ సమావేశంలో అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నియమావళి ముసాయిదాపై సమగ్రంగా చర్చలు జరిగినవి.

తర్వాత నియమావళికి తుదిరూపమివ్వబడింది.

సుప్రసిద్ధ పండితులు, కవి శ్రీ టి. శివశంకరస్వామి (స్వామి శివశంకరులు) గారు రచయితల సమావేశాలకు అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో రచయితల సమావేశం వారు ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ సండూరి వెంకటసుబ్బారావు గార్ల మృతిపట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం వహించారు.

ఈ సమావేశకర్తలలో ఒకరైన శ్రీ కాళోజీ నారాయణరావుగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పి, సమావేశ ముఖ్యోద్దేశాల గురించి వివరించారు.

క్రిందటిసారి జరిగిన రచయితల సమావేశంలో నియమింపబడిన ఉప సంఘంవారు నియమావళి ముసాయిదాను రూపొందించారని, రాష్ట్రంలో సాహిత్యాభివృద్ధి పట్ల ఆసక్తిగల దాదాపు రెండువేల మంది వ్యక్తులకు, సంఘాలకు నియమావళి ముసాయిదా అందజేయబడిందని ఆయన పేర్కొన్నారు.

క్రొత్తగా నిర్మించదలచిన సాహిత్య సంస్థకు "ఆంధ్ర సాహిత్య పరిషత్తు" అనే పేరుకు బదులు "తెలుగు సాహిత్య పరిషత్తు" అని పేరు పెట్టాలని ప్రతినిధులలో ఒకరైన "మహారాజశ్రీ" సవరణ ప్రతిపాదించారు. దేశం నలుమూలలలోను, విదేశాలలోను ఆంధ్రులు తెలుగువారుగా ప్రఖ్యాతి పొందినారని ఆయన చెప్పారు. ప్రతినిధులలో మరొకరైన "బాదర్" కొత్త పరిషత్తు పేరునుంచి "అఖిలాంధ్ర" అనే పదాన్ని తొలగించాలని సవరణ ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తర్వాత సాహిత్య పరిషత్తును "అఖిలాంధ్ర" పరిషత్తుగా పిలవడం [illegible] ఆయన పేర్కొన్నారు. ఈ సవ[illegible] జరిగిన పిమ్మట [illegible]డినాయి. అని వోటింగులో [illegible]

[illegible] సమావేశంవారు కొన్ని సవరణ[illegible]చ్చారు. వాటిలో ఒకదాని ఫలి[illegible] పరిషత్తు సభ్యత్వానికి రచయితలు పెట్టుకున్న దరఖాస్తులను ఆమోదించడానికి, లేదా తిరస్కరించడానికి పరిషత్తు కార్యవర్గానికి గల అధికారం రద్దు చేయబడింది. మరొక సవరణ ప్రకారం గౌరవ సభ్యులు చందాలు చెల్లించవలసిన అవసరం లేదు.

వ్యక్తులకుగల సభ్యత్వ రుసుం సంవత్సరానికి 12 రూపాయలనుంచి 6 రూపాయలకు తగ్గించబడింది. పరిషత్తుకు అనుబంధ సంస్థలుగాగల సంఘాలు చెల్లించవలసిన సభ్యత్వ రుసుం నియమావళి ముసాయిదాలో పేర్కొనబడినట్లుగానే 50 రూపాయలుగా వుంచడానికి నిర్ణయించబడింది.

60 మంది సభ్యులు, లేదా మొత్తం సభ్యులలో అయిదింట ఒకవంతు మంది—ఈ రెండు సంఖ్యలలో ఏది తక్కువగా వుంటే అంతమంది స్థాయీ సంఘ సభ్యులుగా వుండాలని నిర్ణయింపబడింది. స్థాయీ సంఘం సంవత్సరానికి రెండుసార్లు సమావేశం కావలసి వుంటుంది. తక్కిన నిబంధనలు కూడా ఆమోదింపబడినవి.

తర్వాత సమావేశంలో నేటినుంచి "అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు" అవతరణను ప్రకటిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ క్రొత్త పరిషత్తులో సభ్యులను చేర్పించి, కార్యవర్గాన్ని ఎన్నుకోడానికి ఆరుమాసాలలోగా మహాసభను ఏర్పాటు చేయాలని కూడా మరొక తీర్మానం ఆమోదించారు.

పిమ్మట శ్రీ కోదాటి నారాయణరావుగారు దిగువ పేర్కొన్న సభ్యులతో పరిషత్తు తాత్కాలిక సంఘాన్ని నియమించాలనే తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని శ్రీ కాళోజీ నారాయణరావుగారు బలపరచారు.

పరిషత్తు తాత్కాలిక సంఘ సభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు స్వామి శివశంకరులు (అధ్యక్షులు), ఆర్థిక మంత్రి కె. వి. గోపాలరెడ్డి (ఉపాధ్యక్షుడు), శాసన సభ్యుడు పి. వి. నరసింహారావు (కార్యదర్శి), తుమ్మల వెంకట్రామయ్య, పుట్టపర్తి నారాయణాచార్యులు (సంయుక్త కార్యదర్శులు).

సభ్యులు: శ్రీయుతులు ఖండవల్లి లక్ష్మీరంజనం, రాయప్రోలు సుబ్బారావు, గంటి జోగి సోమయాజి, నిడదవోలు వెంకటరావు, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ, విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, వేదాంతకవి, డి. విశ్వేశ్వరరావు, కలగ్గారి సుబ్బారావు, విద్వాన్ విశ్వం, నోరి నరసింహశాస్త్రి, ప్రయాగ కోదండరామ శాస్త్రి, పోతుకుచ్చి సాంబశివరావు, కురుగంటి సీతారామయ్య, కొత్తపల్లి వీరభద్రరావు, కాటూరి వెంకటేశ్వరరావు, నేలనూతుల కృష్ణమూర్తి, డాక్టర్ బి. రామరాజు, వేమూరిఆంజనేయ శర్మ, పులిజాల హనుమంతరావు, బోయి భీమన్న, మల్లంపల్లి సోమశేఖరశర్మ, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, త్రిపురనేని గోపీచంద్, బాదర్, సంపత్‌కుమార్, నాగేశ్వరరావు, బండారు సదాశివరావు, కవయిత్రి తిలక, శ్రీమతి వసంతాదేవిగార్లు.

పరిషత్తు కార్యాలయాన్ని ప్రస్తుతానికి హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనంలో ఏర్పాటు చేయడానికి నిశ్చయించబడింది.

కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావుగారు పరిషత్తులో సభ్యులను చేర్పించడానికి వెంటనే పూనుకోవాలని సమావేశంవారికి విజ్ఞప్తి చేశారు.

స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ పరిషత్తు దినదినాభివృద్ధి చెంది తెలుగు భాషా, సాహిత్యాల అభివృద్ధికి తోడ్పడగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

శ్రీ కాళోజీ నారాయణరావుగారు వందన సమర్పణ చేశారు.

ఫ్లూ నివారణకు మరికొన్ని మందులు

బొంబాయి, జూన్ 8—నేడు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ ఇలా పేర్కొన్నది:

ఇన్‌ఫ్లూయెంజా జ్వరం రాకుండా నివారించడానికి సమర్థమైన ముందు జాగ్రత్త లేమైనా కలవా? అని అనేకమంది అడుగుతున్నారు. ఈ జ్వరం రాకుండా గొంతుకకు, నాశికారంధ్రాలకు వాడవలసిన మందులపై నిపుణుల మధ్య అభిప్రాయభేదాలు వున్నవి. అయినా, గొంతుక లోపల చుట్టూ మెండెల్స్ సొల్యూషన్‌ను, రోజు ఉదయం పండ్లు తోముకున్న పిమ్మట, రాత్రి పండుకొనబోయేముందు పూసుకొనడం, అయొడిన్‌తో తయారుచేసిన కొన్ని ద్రావకాలను ముక్కులోను, గొంతుకలోను చల్లుకొనడం ఈ జ్వరం రాకుండా నివారించగలవని కనుగొనబడింది.

ఇవి తప్పకుండా సమర్థమైన చర్యలని గట్టిగా చెప్పడానికి వీలులేక పోయినప్పటికీ వాటిని వాడి చూడడం మంచిది.

ఉత్తర ప్రదేశ్‌లో సోషలిస్టు సత్యాగ్రహం

హైదరాబాద్, జూన్ 8—ఉత్తర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ కార్యక్రమాలను పరిశీలించడానికి ఆంధ్ర సోషలిస్టు నాయకుడు శ్రీ ఏ. చక్రధర్ గారిని ఆ రాష్ట్రానికి పంపించడానికి ఇండియా సోషలిస్టు పార్టీ నిశ్చయించింది. ఉత్తర ప్రదేశ్‌లో దాదాపు మూడువారాల నుంచి సోషలిస్టు పార్టీ సత్యాగ్రహం జరుపుతున్నది. అనేకమంది సోషలిస్టులు అరెస్టు చేయబడినారు. రాష్ట్రంలో సోషలిస్టు పార్టీ మామూలుగా పనిచేయడానికి చర్యలను తీసుకొనే నిమిత్తం ఇప్పటి పరిస్థితులను పరిశీలించడానికిగాను శ్రీ చక్రధర్‌గారిని పంపించడానికి ఇండియా సోషలిస్టు పార్టీ నిర్ణయించింది.

బెంగుళూరులో జూన్ 29 వ తేదీన జరుగవలసిన వివిధ రాష్ట్రాల ఆరోగ్య శాఖామంత్రుల సమావేశం వాయిదా వేయబడింది.

ప్రజాప్రతినిధులుగా మహిళల బాధ్యతలు

బెంగుళూరులో కాంగ్రెసు సభ్యురాండ్ర విద్వద్గోష్ఠి

బెంగుళూరు, జూన్ 9—మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పగారు, దక్షిణ భారత కాంగ్రెసు మహిళా శాసన సభ్యుల విద్వద్గోష్ఠిని ప్రారంభోత్సవం చేస్తూ, వచ్చే ఎన్నికలలో పోటీకి హెచ్చుమంది మహిళలు సిద్ధపడాలన్నారు. వారు పోటీ చేయడానికి సిద్ధపడనప్పుడు, మగవారు తమకు హెచ్చు సీట్లు యివ్వలేదనే ఆరోపణలు చేసి ప్రయోజనం లేదన్నారు.

ఏ. ఐ. సి. సి. ఆధ్వర్యాన జరిగిన ఈ సభలో శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ కేరళ రాష్ట్రం ప్రస్తావనతెచ్చి, అక్కడ విద్యావంతుల సంఖ్య హెచ్చుగావున్నా, గత ఎన్నికలలో పోటీకి యిద్దరు మహిళలు మాత్రమే సిద్ధపడినారన్నారు. కనీసం డజనుమంది మహిళల పేర్లు కావాలని ప్రధాని శ్రీ నెహ్రూ కోరినప్పటికి, ముగ్గురుమహిళలు మాత్రమే ముందుకు వచ్చారన్నారు. ఇక మైసూరులో విద్యావంతులు కేరళలోకంటె తక్కువగా వున్నప్పటికి, ఎన్నికల పోటీకి హెచ్చుమంది మహిళలు సిద్ధపడినారన్నారు. దీనినిబట్టి మహిళలు ఎంత హెచ్చుగా విద్యావంతులైతే, వారిలో ఇంటి పనుల పట్ల శ్రద్ధాసక్తులు హెచ్చి, ప్రజాసేవకుగాను ముందుకు రావడంలో సిగ్గు, లజ్జ పెరిగి పోగలవేమోననే భావం కలుగుతున్నదన్నారు.

ఈ విద్వద్గోష్ఠిలో మద్రాసు, ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలకు చెందిన 30 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశాలు వారం రోజులు జరుగుతాయి. ప్రముఖుల ప్రసంగాలు, ప్రతినిధుల మధ్య చర్చలు, పారిశ్రామిక కేంద్రాల సందర్శనానికి ఏర్పాట్లు జరుగుతాయి.

కేంద్రంలో మాజీ—డిప్యూటీ మంత్రి శ్రీమతి మరకతం చంద్రశేఖరం, మైసూరు ముఖ్యమంత్రికి ఆహ్వానం చెబుతూ పార్లమెంటరీ రంగంలో ఆయనకుగల అనుభవాన్ని ప్రస్తుతించారు. లోకసభలో 25 మంది, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలలో 794 మంది మహిళా ప్రతినిధులు కలరన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ వారు, మహిళల విద్వద్గోష్ఠులకు గాను దేశాన్ని ఏడు మండలాలుగా విభజించారని, అందులో దక్షిణ మండలానికిగాను బెంగుళూరులో ఈ గోష్ఠిని ఏర్పాటు చేశామన్నారు. కేరళనుంచి రావలసిన ఒక ప్రతినిధి యింకా రాలేదన్నారు.

ఏ. ఐ. సి. సి. తరపున శ్రీమతి అమ్ముస్వామినాథన్, మద్రాసు ప్రదేశ్ కాంగ్రెసు మహిళా శాఖ తరపున శ్రీమతి మీనాక్షి, శ్రీమతి సి. వి. రామన్, మైసూరు డిప్యూటీ మంత్రి శ్రీ గోప్టుకర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ నిజలింగప్ప తన ప్రారంభోపన్యాసంలో, ప్రజాసేవ చేయడానికి పార్టీ పట్ల భక్తి ప్రపత్తులు కలిగి వుండడం అవసరమని, తద్వారా క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు తెలియనప్పుడు, పార్టీలో చైతన్యం కలిగిన సభ్యులుగా వ్యవహరించడం కష్టమన్నారు. ప్రజా ప్రతినిధుల సభలో వున్నప్పుడు, సభా వ్యవహారాల పరిశీలన అవసరమని, సముచితమైన ప్రశ్నల ద్వారా ప్రభుత్వ విధానాలను బయటపెట్టించవలసి వుంటుందని, బిల్లులు వగైరాలను పూర్తిగా చదువుకొని, విషయాలను అవగాహనం చేసుకొని, ప్రసంగాలు చేయడానికి కూడా సిద్ధపడాలన్నారు.

శ్రీమతి లక్ష్మమ్మగారి అభివందనాలతో నేటి సమావేశం సమాప్తమైంది.

జర్నలిస్టుల ఫెడరేషన్ మహాసభ

న్యూఢిల్లీ, జూన్ 9—ఇండియన్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కౌన్సిల్ నేడు ఇక్కడ సమావేశమై ఈ సారి ఫెడరేషన్ వార్షిక మహాసభను వచ్చే అక్టోబర్‌లో జైపూర్‌లో జరుపవలెనని రాజస్థాన్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పంపిన ఆహ్వానాన్ని ఆమోదించింది.

వేజ్‌బోర్డు నిర్ణయాలను వెంటనే అమలు జరుపవలెనని కోరుతూ, వేజ్‌బోర్డు సిఫారసులు పత్రికా పరిశ్రమపైన మోపలేని భారం కాజాలవని సకారణంగా వివరిస్తూ ఇంకొక తీర్మానాన్ని కూడా కౌన్సిల్ ఆమోదించింది.

ఆంధ్రా యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేర్, జూన్ 7—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1957 వ సంవత్సరం మార్చి ఏప్రిల్ మాసాలలో జరిగిన బి. ఏ. (ఆనర్స్) డిగ్రీ పరీక్షలో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది:

బి. ఏ. (ఆనర్స్) డిగ్రీపరీక్ష పార్ట్ 2 బ్రాంచి 3 ఎ. ఎకనమిక్స్:

ఫస్ట్‌క్లాస్: 248 260 మరియు 268.

సెకండ్‌క్లాస్ 247 249 250 251 252 255 257 259 261 262 266 267 271 274 275 277 మరియు 278.

థర్డ్‌క్లాస్: 256 258 263 264 265 269 272 279 280 మరియు 281.

పి హెచ్. డి. డిగ్రీ పరీక్ష (రిసెర్చి) మొదటి సంవత్సరాంతం థర్డ్‌క్లాస్ ఆనర్స్ గ్రాడ్యుయేట్లకు. 717 మాత్రమే.

ఎం. యస్. సి. డిగ్రీ పరీక్ష—అప్లయిడ్ జియాలజీ—ఫైనల్.

ఫస్ట్‌క్లాస్: 848 849 851 852 మరియు 853.

సెకండ్‌క్లాస్: 850 మాత్రమే.

భిలయ్, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలలోని నాలవ తరగతి ఉద్యోగులకు నూటికి 25 వంతుల కొత్త అలవెన్సుగా ఇవ్వడానికి హిందూస్తాన్ స్టీల్ కంపెనీ నిర్ణయించింది. ఇది 400 మందికి లాభించును.

[illegible]

డి. వి. సి. ప్రాజెక్టునుంచి కలకత్తాకు విద్యుచ్ఛక్తి

హౌరావద్ద సబ్‌స్టేషన్‌కు ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్‌చే ప్రారంభోత్సవం

నాలుగేళ్ళనాటి ఆలోచన నేటికి సఫలమయిందని కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ పి. ఎస్. రావుగారి వివరణ

కలకత్తా, జూన్ —పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు హౌరాలో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ పవర్ సబ్–స్టేషనుకు ప్రారంభోత్సవం జరుపుతూ తను సాధించలేని పనిని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ సాధించిందన్నారు.

"రాజకీయ రంగంలో బెంగాల్– బీహార్ సమైక్యాన్ని సాధించలేక నేను పరాస్తుణ్ణయాను. కాని, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ విద్యుచ్ఛక్తి రంగంలో ఆ సమైక్యాన్ని సాధించి విజయం పొందింది." అని ఆయన అన్నారు.

"దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ బెంగాల్—బీహార్ రాష్ట్రాలలోని చిన్న చిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడంతోపాటు బెంగాల్‌లోని చిత్తరంజన్ బర్న్‌పూర్, కుల్టీలకు, బీహార్‌లోని జంషెడ్‌పూర్, సింద్రీ, ఘసిలాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది. ఇది రాజకీయ సమైక్యం కాకపోయినా విద్యుత్సమైక్యం" అని ఆయన చమత్కరించారు.

బెంగాల్, బీహార్ విలీనీకరణకు డాక్టర్ రాయ్ 1956 లో ఒక ప్రతిపాదన చేశారు. కాని దానికి ప్రతిఘటన ఏర్పడినందున ఆ ప్రతిపాదనవిరమించబడింది.

దామోదరవ్యాలీ కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ పి. ఎస్. రావు గారు

శ్రీ పి. ఎస్. రావుగారి స్వాగతం

ప్రారంభంలో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ పి. ఎస్. రావుగారు ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌కి, ఇతరులకు స్వాగతం చెబుతూ, పశ్చిమ బెంగాల్‌కు కిరీటంలేని రాజయిన డాక్టర్ రాయ్‌కి ఈ వుత్సవ సందర్భంలో స్వాగతం చెప్పే అవకాశం కలగడం మహద్భాగ్య మన్నారు. ముఖ్యమంత్రి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వమూ కార్పొరేషన్‌కు ప్రతి దశలోను చేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞత తెలుపుతూ ఇంకా యిలా అన్నారు.

"నవభారత నిర్మాణానికి ప్రభుత్వం ప్రారంభించిన స్వాతంత్ర్యానంతర పథకాలలో దామోదరవ్యాలీ కార్పొరేషన్ ప్రాజెక్టు పెద్దదని కలకత్తా ప్రజలకు చెప్పనక్కరలేదు. ఈ పథకం అత్యంపరదల నిరోధానికేకాక ఇరిగేషన్,నీటి పారుదల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, వ్యవసాయాభివృద్ధి, అడవుల పెంపకం, పరిశ్రమల అభివృద్ధి, భూపరిరక్షణ, నౌకాప్రయాణం మున్నగు వవి. అంతేకాక దామోదర లోయలో ఆరోగ్య కేంద్రాలకు, వినోద కేంద్రాలకు అవకాశం కల్పించబడుతుంది.

"ఈ పథకంలో రెండు దశలున్నాయి. మొదటి దశలో బరాకార్ నదిపై తిలైయా, మైథోన్‌ల వద్ద, దామోదర్ నదిపై పాన్‌చేట్ పర్వతం సమీపంలోను, కోనార్ నదిపై నను నాలుగు జలాశయాలు, హైడ్రో–ఎలెక్ట్రిక్ స్టేషనులతో సహా నిర్మింపబడుతాయి. దుర్గాపూర్ వద్ద ఒక బారేజి, బొకారోవద్ద ఒక థెర్మల్ స్టేషన్ నిర్మించబడుతాయి. దుర్గాపూర్ బారేజి 1550 మైళ్ళ పొడవు కాలువల పంట కాలువలతో 10 లక్షలయకరాలకుపైగా భూమికి నీటివసరు కల్పించడమేకాక నౌకలు నడువగల 85 మైళ్ళ పొడవు ఇరిగేషన్ కాలువతో కలకత్తాకు 35 మైళ్ళ ఎగువన ముగ్గనదిని కలుపుతూ, రాణిగంజ్‌ను, పరిసరంలోని బొగ్గు గనులను కలకత్తాలో కలుపుతుంది.

"విద్యుచ్ఛక్తిని వుత్పత్తిచేసి, సరఫరా చేయడం ఈ కార్పొరేషన్ ప్రధానమైన పనులలో ఒకటి. నేడు మనమిక్కడ పశ్చిమ బెంగాల్, బీహార్‌లలో 35 వేల చదరపు మైళ్ళ ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసే ప్రధానమైన పథకాన్ని ప్రారంభించడానికి ఇక్కడ సమావేశమయ్యాము.

"కలకత్తా ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ నిర్వాహకులు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ సిస్టమ్‌తో తమ విద్యుచ్ఛక్తి సరఫరా పద్ధతిని కలపాలనే ప్రతిపాదనపై చర్చలు జరిపిన మీదట అంగీకరించడం, లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ నుంచి తీసుకొనడానికి అంగీకరించడం చిరస్మరణీయమైన ముందంజ. లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ప్రపంచంలో ఏ సిస్టంకైన్నా చిన్నసంగతి కాదు. కలకత్తా ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ నిర్వాహకులు, వారి ఇంజనీర్లు కలకత్తా రాదులు మొదటినుంచి అలవాటుపడిన పద్ధతికి ఎంతమాత్రమూ తక్కువగాని పద్ధతిని రూపొందించడంలో మొదటి నుంచి మా ఇంజనీర్లతో హృదయపూర్వకంగా సహకరిస్తున్నారు. పారిశ్రామికాభివృద్ధి, అభ్యుదయం ఆధారపడివున్న విద్యుచ్ఛక్తిని అవసరానికి తగినంతగా సరఫరా చేస్తున్నందుకు కలకత్తా ఎలెక్ట్రిక్‌సప్లై కార్పొరేషన్ ఎంతో గర్వపడవచ్చు. మూడు సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తామని మేము వారికి హామీయిచ్చాము. ఇప్పుడు ప్రారంభించిన సబ్‌స్టేషన్ పథకంవంటి దానిని నెలకొల్పడం కష్టసాధ్యమైనపని. ఎందుకంటే దామోదరవాలీ కార్పొరేషన్ మామూలు వ్యాపార సంస్థవలె గాక పెక్కు ప్రభుత్వ శాఖల పెక్కు అదుపాజ్ఞలకు లోబడి వుంటుంది.

"కలకత్తా ఎలెక్ట్రిక్ సప్లై కార్పొరేషన్‌వారి సహకారంతో ఈ సబ్ స్టేషన్ స్థలం 1954 లో ఎన్నుకోబడింది. ఈ స్థలం లోగడ సంవత్సరానికి నాలుగు నెలలు నీళ్లలో మునిగివుండే పల్లం ప్రాంతం. నిర్ణీతకాలం ప్రకారం పని పూర్తి చేయడానికి సంవత్సరమంతా పని చేయడం [illegible]. కాగా వెంటనే [illegible] పూడ్చవలసివచ్చింది. అక్కడ [illegible] ఏర్పడింది. ఈ పని 1955 [illegible] పూర్తయింది. [illegible] సామగ్రిని మోయడానికి పెద్ద స్తంభాలు అవసరం గనుక 80 అడుగులలోతువ 400 స్తంభాలు కట్టవలసి వచ్చింది. తర్వాత కట్టడం పని ప్రశాంతంగా సాగింది. కట్టడం వసంతా ప్రభుత్వ శాఖే నిర్వహించింది. ఈ పని త్వరితగతిని, సాఫీగాను జరిగినందుకు సంతృప్తిపడుతున్నాము. ఈ సందర్భంలో ఈ పనిని సాధించిన ఇంజనీర్లను అభినందిస్తున్నాము.

"దామోదర్ వ్యాలీపవర్ సిస్టమ్‌ను కలకత్తాకు కూడా వర్తింపజేయాలని 1957 అక్టోబర్ 27 తేదీన ఢిల్లీలో జరిగినమహా సభలో నిర్ణయం జరిగింది. ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్ శ్రద్ధాసక్తులు చూపకపోయివుంటే, పశ్చిమ బెంగాల్–ప్రభుత్వం చురుకుగా సహకరించకపోయి వుంటే ఢిల్లీ నిర్ణయం కార్యరూపం చెందివుండ దనేది అందరికీ తెలిసిన సంగతే. కనుక ఈ రూపంలో ఈ ప్రాజెక్టుకు నేడు ఈయన ప్రారంభోత్సవం జరిపి, ఆశీర్వదిస్తున్నందుకు చాలా సంతోషంగా వుంది.

"దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ సిస్టంనుంచి నాలుగు 132 కిలోవాట్ల సర్క్యూట్లు, కలకత్తా నగర ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తాయి. వీటిలో రెండు సర్క్యూట్లు బర్ద్వాన్‌నుంచి వస్తాయి. ఇవిపూర్తయి పని ప్రారంభించాయి. ఖరగ్‌పూర్ నుంచి వచ్చే తక్కిన రెండు సర్క్యూట్లు ఈ సంవత్సరం లోగా పూర్తి కాగలవని ఆశిస్తున్నాను. ఖరగ్‌పూర్ సర్క్యూట్లు వచ్చే ప్రాంతం తరచు పిడుగుల వర్షం కురిసే ప్రాంతం. కాగా, ఈ నాలుగు సర్క్యూట్లు నిరాఘాటంగా విద్యుచ్ఛక్తి సరఫరా కొనసాగిస్తాయి. ఈ సబ్‌స్టేషన్‌లో ప్రధాన,కీలక మైంది మెయిన్ కంట్రోల్ రూము. ఈ గదిలో అవసరాల నిమిత్తం తగిన యంత్రసామగ్రి, సాంకేతిక నిపుణులు వున్నారు. ఈ సబ్–స్టేషన్ ప్లాను ఉత్తరోత్తర అభివృద్ధి చేయడానికి అనువుగాను, ఈస్టర్న్ రైల్వే వారి విద్యుచ్ఛక్తి పథకాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అనువుగానువుంది. కనుకనే మీకు సబ్–స్టేషన్‌లో కొంత ఖాళీస్థలం, కొంత సగం కట్టిన కట్టడాలు కనిపిస్తాయి."

తర్వాత ఆయన ఈ సబ్–స్టేషన్ నిర్మాణంలో తోడ్పడినవారి కందరికీ కృతజ్ఞత తెలిపారు.

నిజాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి

పబ్లిక్ వర్క్సు శాఖ వారిచే త్వరలో పరిశీలన

హైదరాబాద్, జూన్ 8—నిజాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టును అభివృద్ధిపరచడంలో తుది ఘట్టానికి చేరుకున్నట్లు ఇటీవల సంభవించిన కొన్ని పరిణామాలు తెల్పుతున్నాయి. ఈ విషయమై గ్రామాలవారీగా దర్యాప్తు జరుపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్‌వర్క్సు శాఖవారు నిశ్చయించారు.

గ్రామాలవారీగా ఇటీవల సేకరించబడిన వివరాలనుబట్టి ఆ ప్రాజెక్టు ప్రాంతంలో ఇంకా భూమిని సాగులోకి తీసుకొనిరావడానికి అవకాశాలు లేనట్లు తెలుస్తున్నది. క్రొత్తగా జరపదలచిన దర్యాప్తు ఫలితంగా ఇదివరకు మాగాణి సాగు క్రింద కొన్ని భూములను మినహాయించగలరని భావింపబడుతున్నది.

సెటిల్మెంటు శాఖవారు భూములను మాగాణిగా లేక మెట్టగా వర్గీకరించినా, వర్గీకరించకపోయినా, ఆ ప్రాజెక్టు క్రింద క్రొత్తగా భూములను మాగాణి సాగు క్రిందకు తీసుకొని వచ్చిన పక్షంలో కలుగగల ఫలితాలకు రైతులే బాధ్యత వహించవలసి వుంటుందని ప్రభుత్వం హెచ్చరించింది కూడా.

జమ్మూ రేడియో కేంద్ర కార్యక్రమ సలహా సంఘంలో శ్రీ దీనానాథ్ మహాజన్ రెండేళ్ల పాటు సభ్యులుగా నియమించబడ్డారు.

1957 జూన్ 11, మంగళవారం

హేమలంబినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ చతుర్థి

చతుర్థి ఉ సా॥ 3-37 గంటలవరకు

ఆర్ద్ర రాత సా॥ 6-46 గంటలవరకు

వర్జ్యం: రా॥ 12-32 నుంచి 2-11 గం॥ క

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 10—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	72-0-0
పాటా బంగారం	107-12-0
మూసా బంగారం	106-4-0
వెండి 100 తులాలు	187-0-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	160-00
	పాత రకం	156-00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 335·00

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	31·00
రాజా బ్రాండ్	30·50
ఆరోస్	30·00

పంచదార

(సేల్స్‌టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·76
,,	103.53

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 10—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	183 10 0
పాటా బంగారం	105 13-0
సవరను	71- 0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 10—

	రు.న.పై.
వెండి 100 తులాలు	181·75
మైసూరు బంగారం రెడీ	107.50
సవరను	72.00

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 7—వేరుసెనగ పప్పు పుట్టి ధర రెడీ 165-0-0 జూన్ 166-50 సెనగనూనె 24 5/8 పౌ. రెడీ 16.26 జూలై 16.09 సెనగపిండిటన్నురేటు రెడీ210, నట్టు6-13-0, కోరమాండల్ 6-12-0 పత్తి 392పౌ. ముంగారి 140-0-0,ఫారమ్ 145-0-0, లక్ష్మి 185-0-0, పత్తి గింజలు లక్ష్మి రూపాయికి 10 1/2పౌ, ఫారమ్ 8 పౌ.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదివారంనాడు సమావేశమై అధ్యక్ష పదవికి శ్రీ వి. వెంకటప్పగారు పంపిన రాజీనామాను ఆమోదించింది. రేపు తిరిగి సమావేశమై కొత్త అధ్యక్షుని ఎన్నుకుంటుంది.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఛాయాచిత్ర ప్రదర్శనం



“మానవుని కుటుంబం”

ప్రసిద్ధ ఛాయా చిత్రకారుడు ఎడ్వర్డ్ స్టయికెన్ న్యూయార్కు నగరంలో గల ఆధునిక కళా వస్తు సంక్షేపాలయం తరపున నిర్మించినట్టిది.

సమర్పించువారు: అమెరికా సమాచార శాఖ, మద్రాసు.

మరీనావద్ద ఎగ్జామినేషన్ హాలు ప్రక్కన

జూన్ 10 మొదలు జులై 21 వరకు

ప్రతిరోజూ ఉదయం 9 నుండి 12; సాయంత్రం 4 నుండి 9 గంటలవరకు.

ప్రవేశం ఉచితం

ఉబ్బసము మరియు కడుపు నొప్పి రోగములకై

‘గ్యాస్ట్రోపిల్’ ఉపయోగించండి.

ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం, అజీర్ణం, ఆమ్లజని అధికమవడం, నొప్పి, కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో ఊపిరి పీల్చుకోలేకపోవడం, కడుపు పొంగడాలు, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలికాకపోవడం, మలబద్ధం నాశనమై ఇలాంటి అనేక రోగములకు గ్యాస్ట్రోపిల్ ఎంతో ఉపకారకరమైనది. ఒకసారి సేవించిననో. లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగ వున్నా వెంటనే మామూలగును. జీర్ణకోశం స్వచ్ఛమై ఎక్కువ ఆకలి పుట్టించును. 50 మాత్రలుగల చిన్న సీసా రు. 3/-. 100 మాత్రలు గల పెద్ద సీసా రు. 5/- తపాలా ఖర్చులు ప్రత్యేకం.

దయచేసి బుక్కు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.

మధుసూదన అండ్ కంపెనీ, P. B. 91, జామ్‌నగర్, (సౌరాష్ట్ర)

మీకు బాధా విముక్తి



శీశ 12 నయాపైసలు

ఈ మిశ్రిత నాలుగు మందులతో

‘అనాసిన్’ నాలుగుమందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్యస్థానములందు తీవ్రమైన మిశ్రమాచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్ర విముక్తిని కలిగించును.

1. క్వనైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది. జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫేన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటన్: తీవ్రమైన బాధా నివారణ జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును ‘అనాసిన్’ గుండెకు హాని కలిగించదు లేక కడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు దృఢమైన విముక్తికొరకు ఎల్లప్పుడూ ‘అనాసిన్’నేవాడండి.

‘అనాసిన్’ లక్షలాది మందికి బాధా విముక్తిని కలిగించును

జెఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్., రిజిస్టర్డ్ యూజర్.

A-11

1920-లో మొదటిది గోద్రెజ్ రిజిస్టర్డ్

కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు

గోద్రెజ్ నెం. 1



“ఏ విదేశ సబ్బున్నూ గోద్రెజ్ కంటె శ్రేష్ఠమైనది కాదు అని నే నెరుగుదును...”

రవీంద్రనాథ్ టాగూర్

... మరి యిప్పటికి

1957 లోనూ మిక్కిలి శ్రేష్ఠమైనది

స్వదేశీ యాజమాన్యం మరియు మూలధనం

గోద్రెజ్ సబ్బులను వాడుడు

స్నానమునకు, గుడ్డలు ఉతుకుటకు, క్షౌరమునకు,

మరియు హెయిర్ టానిక్ (తల నూనె), టాయిలెట్ పౌడర...

Printed and Published by S. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 137
పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
12-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు   800190

ఎండ వేడిమితో రేడియోలు

వాషింగ్టన్, జూన్ 9—సైనికుల ఉక్కు శిరస్త్రాణాలకు అమర్చిన సూర్యకిరణాలవల్ల పనిచేసే (సోలార్) బ్యాటరీలను వాడటానికి చేసిన సఫలమైనదని నిన్న అమెరికా సైనికాధికారులు ప్రకటించారు. ఎండసమయంలో ఉక్కు టోపీలపైన గొట్టాల రూపంలో అమర్చిన బ్యాటరీలు ఎండనుంచి విద్యుత్ను సంపాదించి ట్రాన్స్‌మిటింగ్, రిసీవింగ్ సెట్లకు సరఫరాచేస్తాయి. ఈ రేడియోలను అడవిలో, ఎండ లేనివేళల్లోను నడపడానికి సౌర విద్యుచ్ఛక్తి నిక్కెల్ తగరంవంటి లో భద్రపరచుకొ వచ్చు. ప్రస్తుతం ఈ రేడియోలు డ్రై బ్యాటరీలతోనే పని చేస్తా...

ప్రాథమికోపాధ్యాయుల జీతాల హెచ్చింపు సమస్య

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచన

పదేళ్లపాటు తన వంతు ఖర్చును కూడా భరించాలని

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కాలేజీలలో అదనంగా 200 సీట్లు మంజూరు

హైదరాబాద్, జూన్ 11—

కేంద్రం సిఫారసు చేసిన విధంగా ప్రాథమికోపాధ్యాయుల జీతాల స్కేల్స్‌ను పెంచడంవల్ల సాలీనా అదనంగా ఖర్చు కాగల 150 లక్షలను పదేళ్ళవరకు కేంద్రమే భరించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది.

ఈ పదేళ్ళపాటు కేంద్రం తన వంతు కింద ఇవ్వగల మొత్తాన్ని పదేళ్ళ తర్వాత చెల్లించి, అక్కడినుంచి తన వంతు ఖర్చును తానే భరిస్తూవుండగలనని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసింది.

ఈ సంగతి విద్యాశాఖామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ప్రాథమికోపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి పూర్తిగా సానుభూతి వున్నప్పటికీ, ప్రస్తుతం అది ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్ట పరిస్థితుల కారణంగా, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేకుండా వున్నదని విద్యామంత్రి అన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల జీతాల స్కేల్స్‌ను పెంచడానికి అదనంగా సాలీనా 150 లక్షల రూపాయల ఖర్చు కాగలదని, ఇందులో సగం మిగతా సగం రాష్ట్ర ప్రభుత్వం [illegible] వివరిస్తూ తనవంతు 75 లక్షలను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి తగు మార్గం కానరానందున, పదేళ్లపాటు తన వంతు ఖర్చును కూడా కేంద్రమే భరించాలని కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందన్నారు.

ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు విద్యాశాఖామంత్రి డాక్టర్ శ్రీమాలితో తామీ విషయమై మాట్లాడినామని విద్యామంత్రి చెప్పారు.

పదేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చక్కబడగలదని, అప్పుడు ఈ పదేళ్లపాటు తన కింద కేంద్ర ప్రభుత్వం చెల్లించిన డబ్బును తిరిగి ఇచ్చివేయడమే గాక, అక్కడినుంచి తన వంతును తానే భరించగలిగిన స్థితికి రాగలదని కూడా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

* * * *

హైదరాబాద్, జూన్ 11—ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కాలేజీ సీట్ల సంఖ్యను మరొక 200 వరకు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 5 ఇంజనీరింగు కాలేజీలు వున్నవి.

(మిగతా 2 వ పేజీలో)

గఫ్ఫార్‌ఖాన్ అభ్యర్థన

పశ్చిమ పాక్‌లో ప్రజా మంత్రివర్గం నెలకొల్పాలని

కరాచీ, జూన్ 10—సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ నేడిక్కడ ఒకచోట ప్రసంగిస్తూ, పశ్చిమ పాకిస్తాన్‌లో గడచిన మార్చినెలలో విధించిన ప్రెసిడెంట్ పరిపాలనను రద్దు చేసి, పార్లమెంటరీ ప్రభుత్వాన్ని నెలకొల్పాలని కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు.

తనకు తెలిసిన సమాచారాన్నిబట్టి తన సోదరుడైన డాక్టర్ ఖాన్‌సాహెబ్ నాయకత్వాన గల రిపబ్లికన్ పార్టీ ప్రస్తుత పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ విశ్వాసం చూరగొనడంలేదని, కనుక ఆ పార్టీవారు తాము ప్రతిపక్షంగా వున్నామని భావించి ప్రజాస్వామ్యం కొనసాగేటట్లు చూడాలని అన్నారు.

శాసన సభ్యుల విశ్వాసాన్ని చూరగొనగల పార్టీకి—తమ కా బలం వున్నదని ముస్లింలీగర్లు అంటున్నారు. పరిపాలనా బాధ్యత అప్పగించాలని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ భీమసేన్ సాచార్

ఒరిస్సాకు శ్రీ సుక్తాంకర్ నియామకం

రాష్ట్రపతి భవన్ నుంచి అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11—

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ భీమసేన్ సాచార్, ఒరిస్సా గవర్నర్‌గా ప్లానింగ్ కమిషన్ కార్యదర్శి శ్రీ వై. ఎన్. సుక్తాంకర్ నియమితులైనట్లు నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది.

రాష్ట్రపతి భవన్‌నుంచి ఈ దిగువ పత్రికా ప్రకటన జారీ చేయబడింది:—

"ఇప్పటి ఒరిస్సా గవర్నర్ శ్రీ భీమసేన్‌సాచార్‌ను శ్రీ చందూలాల్ ఎం. త్రివేది స్థానంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా, శ్రీ వై. ఎన్. సుక్తాంకర్‌ను (ఐ.సి.ఎస్.) ఒరిస్సా గవర్నర్‌గా ఇండియా ప్రెసిడెంట్ సంతోషంతో నియమించారు."

కెనడా ఎన్నికలలో కన్సర్వేటివ్‌ల విజయం

22 ఏళ్లకు పిమ్మట లిబరల్‌పార్టీ ఓటమి: జాన్ డిఫెన్ బేకర్‌చే కొత్త ప్రభుత్వం ఏర్పాటు

అట్వావా, జూన్ 12—

కెనడాలోని ప్రొగెసివ్ కన్సర్వేటివ్ పార్టీ నిన్నటి ఎన్నికలలో తలవని తలంపుగా లిబరల్ పార్టీపై 22 సంవత్సరాలకు పిమ్మట విజయం పొందింది.

ఈ పార్టీ కొత్త కెనెడియన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. నేటి ఉదయానికి వోట్ల లెక్కింపు ఫలితాలు కన్సర్వేటివ్‌లకు 109 స్థానాలు, లిబరల్ పార్టీకి 99 స్థానాలు వచ్చినట్లు సూచించాయి.

మెజారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు వారికి 133 స్థానాలు వస్తే చాలు. అయితే కామన్సు సభలో వారికి పెక్కు స్థానాలు లభించగలవనుకొంటున్నారు.

కో-ఆపరేటివ్ కామన్వెల్త్ ఫెడరేషన్ (సోషలిస్టు) పార్టీకి 23 స్థానాలు, సోషల్ క్రెడిట్ పార్టీకి 18 స్థానాలు లభించినట్లు ఇప్పటికి తేలింది. పాత పార్లమెంట్‌లోని 262 స్థానాలలోను లిబరల్స్‌కు 168 స్థానాలు, కన్సర్వేటివ్‌లకు 56 స్థానాలు వుండేవి.

శ్రీ లూయీసెంట్ లారెంట్ మంత్రివర్గంలోని ఎనమండుగురు వోడిపోయారు. అయితే క్విబెక్ నియోజకవర్గంలో ఆయన తిరిగి ఎన్నుకోబడ్డాడు.

కన్సర్వేటివ్ నాయకుడు శ్రీ జాన డిఫెన్‌బేకర్ విజయం పొందాడు.

గవర్నర్ జనరల్ శ్రీ విన్సెంట్ మాసీ కొత్త మంత్రివర్గం ఏర్పాటు చెయ్యవలసిందిగా శ్రీ డిఫెన్‌బేకర్‌ను కోరుతాడు.

లెబనాన్‌లో జనరల్ ఎన్నికలు

దక్షిణ లెబనాన్, బీరూట్‌లలో పోలింగ్ ప్రారంభం

బీరూట్, జూన్ 9—లెబనాన్‌లో జనరల్ ఎన్నికలు నేడు ప్రారంభమైన సందర్భంలో ఆర్మీనియన్ ప్రత్యర్థి పక్షాల మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా ఒకరు నిహతులైనారని లెబనీస్ ప్రభుత్వ సమాచార శాఖ నేడు ప్రకటించింది.

ఈ ఎన్నికల సందర్భంగా దక్షిణ లెబనాన్‌లోని 2,00,000 మంది వోటర్లు లెబనాన్ పాశ్చాత్య రాజ్యాల పట్ల అభిమానాన్నే కొనసాగించడమా లేక తటస్థరాజ్యంగా వుండడమా అనే సంగతి నిర్ణయిస్తారు.

మిగిలిన ఆరు లక్షల మంది వోటర్లు జూన్ 16, 23, 30 వ తేదీలలో వోట్లు వేస్తారు.

బీరూట్, దక్షిణ లెబనాన్‌లలోని వోటరులు 60 మంది సభ్యులు కల పార్లమెంటులోకి 39 మంది అభ్యర్థులనుంచి 22 మందిని ఎన్నుకుంటారు.

ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి నాలుగు ఆదివారాలలో ఏర్పాటు చెయ్యబడ్డాయి.

న్యూఢిల్లీ, జూన్ 8—1957 మార్చి 31వ తేదీ నాటికి మొత్తం 2,89,273 టన్నుల టన్నేజి గల 43 భారతీయ నౌకలు విదేశాలతో ఎగుమతి, దిగుమతి వ్యాపారాలను సాగిస్తున్నాయి. నిరుడు అదే తేదీన యీ వ్యాపారాన్ని సాగిస్తున్న భారతీయ నౌకల సంఖ్య 36.

పాక్-ఆఫ్ఘన్‌ల "ఏకైక వివాదం"

కాబూల్ సమావేశంలో ఉభయప్రధానుల ప్రస్తావన

కరాచీ, జూన్ 10—గడచిన ఆదివారం కాబూల్‌లో జరిగిన విందులో ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ ప్రధానులు ప్రసంగిస్తూ, ఉభయ దేశాల మధ్య గల ఏకైక విభేదాభిప్రాయం గురించి ప్రస్తావించారు కాని, ఆ విభేదాభిప్రాయ మేమిటో నిర్దేశిం[illegible]

ఈ విందు ఆఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్‌ఖాన్ పాక్ ప్రధాని గౌరవార్థం జరిపారు. సుహ్రా[illegible] రోజులపాటు శాంతి [illegible] రావడం పాఠకులకు తెలు[illegible] ఆఫ్ఘనిస్తాన్ ఇతర దే[illegible] కోరుతున్నదని, ఈ విధానంలో వశాత్తు ఇంతవరకు తొలగించబడని రాజకీయ భిన్నాభిప్రాయం తొలగించే కూడ వున్నదని సర్దార్ దావూద్‌ఖాన్ [illegible] కాబూల్‌నుంచి ఇక్కడికి చేరిన ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ వార్త[illegible]

పాక్ ప్రధాని సుహ్రావర్ది చెబుతూ, పాకిస్తాన్ కూడా ఆఫ్ఘ[illegible] ఇతర దేశాలతో మెలగదలచిందని మన ప్రధాని ఉభయ దేశాలమధ్య యాభిప్రాయ భేదం వున్నదని ప్రస్తావించి, ఈ అభిప్రాయభేదం దురదృష్ట కరమనే భావిస్తున్నా[illegible] ప్రాయభేదం ఉభయ దేశాల [illegible] లోబడి తొలగించుకోవడం సా[illegible] మన్నాడు.

ఉభయులు ప్రస్తావించిన పఖ్తూనిస్తాన్‌ను గురించి చేసినది బహుకాలంగా వివాదగ్రస్తమైవు[illegible]

బీహారులో

పాట్నా, జూన్ 9—పెరుగుదల వల్లను, ఆహా[illegible] నందున బీహారులో నేరాల పోలీసుల సంఖ్య పెరిగిపోతున్నట్లు చేరిన అధికార వర్గాల [illegible] [illegible] నెలలో పూర్ణియా, [illegible] యుల్లాటి నేరాలు జరుగు[illegible]

న్యూఢిల్లీ, జూన్ 10—[illegible] రణ కార్యక్రమాలను నిర్వ[illegible] నిచ్చేందుకు 20 [illegible] నైతిక పారిశుద్ధ్య కార్యక్రమాలలో శిక్షణ పొందేందుకు 26 మంది స్త్రీ అభ్యర్థులను కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ఎన్నుకుంది.

ప్రభుత్వంలో పొదుపరితనం: ప్రధాని శ్రీ నెహ్రూ ప్రత్యేక శ్రద్ధ

చిన్న విషయాలలో కూడా వ్యయకర్తనం అత్యవసరమని ముఖ్యమంత్రులకు లేఖ

(మన ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, జూన్ 10—

ప్రధాని నెహ్రూ, రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాస్తూ దేశంలో ఆర్థికంగా ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టపరిస్థితులనుంచి బయటపడ్డానికి అనువుగా వ్యయకర్తనకు అవసరమైన చర్యలన్నింటిని తీసుకొని, ప్రభుత్వంలో పొదుపరితనం కలదనే వాతావరణాన్ని సృష్టించాలని కోరారు.

కేవలం ప్రభుత్వం ఖర్చులలో మాత్రమే కాక, మోటారుకార్ల వినియోగం, టెలిగ్రాంలు పంపడం, తెల్లకాగితాల వాడకంవంటి స్వల్పమైన విషయాలలో కూడా పొదుపరితనం చూపాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్రంలోని వివిధ శాఖల మంత్రులకు పంపించిన ఈ లేఖలో ప్రధాని నెహ్రూ సూచించారు.

విదేశ కరెన్సీ ఖర్చుకు సంబంధించినవన్నీ దానికెంతో ప్రాధాన్యం వుంటే మినహా, సాధ్యమైనంతవరకు విరమింపడంకాదా తగ్గించడం జరగాలనికూడా ప్రధాని ఈ లేఖ ద్వారా హెచ్చరిస్తూ, విదేశాలకు ప్రతినిధి వర్గాలను విరివిగా పంపించడాన్ని కూడా చాలవరకు విరమించాలని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ మధ్యను లోకసభలోను, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలోను, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లోను జరిగిన చర్చలలో రెండు విషయాలు స్పష్టమయినాయి. దేశంలో ఆర్థిక పరిస్థితి విషమంగా వుందని అందరూ అంగీకరించారు. అయితే ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరిపితీరాలనే దృఢసంకల్పాన్ని ప్రకటించారు.

దేశంలో ఆహార పరిస్థితి చేతికి మించిపోలేదని శ్రీ నెహ్రూ చెబుతూ, పెరిగిపోతున్న జనాభా అవసరాలకు తగినట్టుగా అధికాహారోత్పత్తికిగాను, కష్టించి పనిచేయడానికి వీలగు చర్యలు తీసుకోవలసి వుంటుందని సూచించారట. సరైన పంపిణీ ఏర్పాట్లు జరిగితే, ప్రజలందరి వాడకానికి కావలసినన్ని ఆహారధాన్యాలు దేశంలో ప్రస్తుతం కలవని, ఈ మధ్యనే పార్లమెంటు ఆమోదం పొందిన తిండిగింజల నిల్వల చట్టం, తిండిగింజలు నిల్వచేయడాన్ని నిరుత్సాహపరచడానికి, తిండిగింజల ధరలు పెరిగిపోకుండా చేయడానికి వుద్దేశింపబడినదన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వానికి గల అధికారాలను పెద్దగా ధాన్యం నిల్వచేసిన వారిమీద వినియోగించవదలుచున్నారు.

విదేశ కరెన్సీ నిల్వల సమస్యను గురించి ప్రధాని ప్రస్తావిస్తూ త్వరితంగా ఆర్థికాభ్యున్నతి సాధించాలనే వుత్సాహంలో, పబ్లిక్ రంగంలోను, ప్రయివేటు రంగంలోను కూడా విదేశ కరెన్సీ నిల్వలు హెచ్చుగా ఖర్చు జరిగినవన్నారు. విదేశాల నుంచి దిగుమతి జరిగే యంత్రాలు, ఇతర సామగ్రులు దేశానికి చేరుతువున్నకొలదీ వానికి తగిన సొమ్ము చెల్లించవలసి వస్తున్నదని, ఇందుకు తగినట్టుగా ఎప్పటికప్పుడు విదేశ కరెన్సీ నిల్వలను జాగ్రత్త పెట్టుకొనకపోతే, చాలా క్లిష్ట పరిస్థితులు సంభవించేవన్నారు.

కనుక నేడు దేశంలో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వంలోను, ప్రయివేటుగాను కూడా వృథా ఖర్చులు తగ్గించుకొని, పూర్తిగా పొదుపరితనం చూపవలసి వుంటుందని శ్రీ నెహ్రూ తన లేఖలో స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యయకర్తనానికి తగిన పరిశీలనలు జరిపి, ఇందుకు పూనికతో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చివరకు చిన్న చిన్న విషయాలలో కూడా పొదుపరితనం అవసరమని, వానివల్ల పెద్ద మొత్తాలు కలిసిరానప్పటికీ, మొత్తంమీద చూస్తే, వాని సత్ఫలితం పూర్తిగా కానవస్తుందన్నారు.

విదేశాలకు టెలిగ్రాముల ద్వారా పంపించే వార్తలను తగ్గించాలని, హెచ్చు మాటలతో పెద్ద పెద్ద టెలిగ్రాంలు పంపడంలో ఇప్పుడున్న అలవాటును పూర్తిగా విరమించాలని, ఇక నుంచి విదేశాలకు టెలిగ్రాముల ద్వారా పంపించే ముఖ్యమైన వార్తలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండాలని, అవసరమైతే "ఏర్‌మెయిల్" ద్వారా పూర్తి వివరాలను పంపించవచ్చునన్నారు.

భవనాలు-మోటారు కారులు

మంత్రులకు, ప్రభుత్వంలోని అధికారులకు మోటారుకార్లు కొనడంలో కూడా ఖర్చులు పూర్తిగా తగ్గాలనికూడా శ్రీ నెహ్రూ సూచించారట. ఒక వ్యక్తి హోదా, ఆయన నివాస భవనంమీద ఆధారపడి వుండదని అంటూ, భవనాల వినియోగంలోను, విద్యుచ్ఛక్తి వాడకంలోను కూడా పూర్తిగా పొదుపరితనం కావాలని అన్నారట. తన విషయాన్ని కూడా ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ వుదాహరిస్తూ, తానొక బ్రహ్మాండమైన భవనంలో నివసిస్తున్నందున, దాని నుంచి మరొక భవనానికి బసను మార్చాలంటే ఇంకా ఎక్కువ ఖర్చులు కాగలవన్నారు.

గవర్నర్లు, మంత్రులుకూడా పర్యటనలలో గాని, తదితర కార్యకలాపాలలోగాని అవసరమైన డాబు, దర్పాలు, చూపడం సాధ్యమైనంతవరకు తగ్గించాలని కూడా శ్రీ నెహ్రూ కోరినట్లు తెలుస్తున్నది. కాలానికి తగిన విధంగా రాజభవన్‌లలోని అలవాట్లు, సంప్రదాయాలు ఎలా మార్పు చేయాలనే విషయంకూడా ప్రధాని పరిశీలనలో కలదట.

మంత్రుల జీతాలు అంత హెచ్చుగా లేవని, కొందరు మంత్రులు ఇప్పటి జీతాలు చాలక చిక్కులు పడుతున్నారని శ్రీ నెహ్రూ భావిస్తున్నారు. అయితే ఎ. ఐ. సి. సి. తీర్మానం ద్వారా వ్యక్తమైన ప్రజాభిప్రాయం ఇందుకు విరుద్ధంగా వుంది. అంతేకాక, మంత్రుల జీతాలకంటె కూడా, వారు తీసుకొనే అలవెన్సుల విషయంలో ప్రజాభిప్రాయంలో పూర్తి వ్యతిరేకత కానవస్తున్నది.

ప్రభుత్వం కనుక హెచ్చుగా పన్నులు విధిస్తే, సహజంగా అవి కొందరికి కష్టం, మరి కొందరికి నష్టం కలిగించగలవని, ఆ పరిస్థితి ఏ సందర్భంలోనూ తప్పదని కూడా శ్రీ నెహ్రూ తన లేఖను ముగింపు చేస్తూ వ్రాశారట. అయితే ప్రజలతో పాటు కష్ట, నష్టాలను మంత్రులుకూడా ఎదుర్కొంటున్నారని ప్రజలకు విశదీకరించడం అవసరమన్నారు. ప్రజాభిప్రాయం దృష్ట్యా, మంత్రులు తమ చర్యల ద్వారా ప్రజల నుంచి కోరుతున్న పొదుపరితనాన్ని, తాము కూడా చూపుతున్నామనే వాతావరణాన్ని దేశంలో కలిగించడం అవసరమని నొక్కి వక్కాణించారు.

మంత్రుల పర్యటనలు

హంగామాలు తగ్గింపు

తిరువేంద్రం, జూన్ 10—కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిచ్చట మాట్లాడుతూ, ఈ మధ్యను కేంద్ర హోం మంత్రి జరిపిన రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో మంత్రుల పర్యటనలలో పోలీసు బందోబస్తులను మంత్రుల మోటారుకార్లమీద జెండాలు ప్రదర్శించే హంగామాను తగ్గించడానికి అంగీకారం కుదిరిందన్నారు. కేరళ ప్రభుత్వం ఈ నిర్ణయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నదని, ముఖ్యమంత్రుల సమావేశానికి ముందుగానే మంత్రుల పర్యటనలలో పోలీసు బందోబస్తులను తగ్గించడానికి తన ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకున్నదని వివరించారు. కొన్ని రోజులలోనే ఈ నిర్ణయాన్ని అమలు జరపగలమన్నారు.

విదేశ రాయబారి కార్యాలయాలు

న్యూఢిల్లీ, జూన్ 10—దేశంలో ప్రభుత్వం ఖర్చులు తగ్గింపజేయడానికి తీసుకుంటున్న చర్యలతోపాటు ప్రధాన మంత్రి, విదేశాలలోని ఇండియా రాయబారి కార్యాలయాలలో కూడా సాధ్యమైనంతవరకు ఖర్చులు తగ్గించాలని ఆదేశాలు పంపించినట్లు తెలుస్తున్నది.

విదేశాల పెద్దలను కొత్తగా ఆహ్వానించడమనేది, బహుశా ఇప్పట్లో జరగదనికూడా చెప్పబడుతున్నది. ఖర్చుల తగ్గింపు మార్గాలను గురించి ఇండియా విదేశాంగ శాఖ వారు త్వరలో తగిన సూచనలను అన్ని దేశాలలోని రాయబారి కార్యాలయాలకు పంపించగలరని తలంచబడుతున్నది.

విదేశాలలోని రాయబారి కార్యాలయాలకు అవసరమైన హొందాతనాన్ని కాపాడుకుంటూనే హొందాతనాన్ని ప్రదర్శించడంలో విదేశాలతో పోటీకి ఇండియా ప్రయత్నించదని, పైగా మాతృ దేశంలోని ప్రజలు చూపుతున్న పొదుపరితనాన్ని విదేశాలలో ప్రతిబింబింపజేస్తుందని అంటున్నారు. విదేశాలకు టెలిగ్రాముల ద్వారా వర్తమానాలు పంపించడమనేది ఈ మధ్యను విరివిగా జరుగుతున్నది. ఇక నుంచి ఈ అలవాటును కూడా విరమించాలని, ఇందులోకూడా పొదుపరితనం చూపాలని ప్రధాని ఆదేశించారట.

వైద్యంకోసం విదేశ ప్రయాణాలు తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 10—ఇండియా ప్రభుత్వము ఆరోగ్యశాఖ వారు నేడొక పత్రికా ప్రకటన చేస్తూ వైద్యంకోసం విదేశాలకు వెళ్లేవారికి విదేశ కరెన్సీలో ఖర్చులు చేయడానికి అనుమతించే అర్జీలను ఇకనుంచి రిజర్వు బ్యాంకి వారు పరిశీలించగలరని తెలియజేశారు. ఇండియాలో తగిన వైద్య సౌకర్యాలు లేనప్పుడు, దేశంలో ముందు తీసుకున్నా నెమ్మదించని వ్యాధుల చికిత్స కోసం విదేశాలకు వెళ్లేవారి అర్జీలను మాత్రమే రిజర్వు బ్యాంకి పరిశీలించగలదన్నారు.

వైద్యం కోసం విదేశాలకు వెళ్లేవారికి కావలసిన సర్టిఫికెట్లను ఆరోగ్య శాఖ అధికారులు ఇంతవరకు ధారాళంగా ఇస్తున్నారని, ఉబ్బసం, కడుపు జబ్బులు వంటి వ్యాధుల చికిత్సకు విదేశాలకు వెళ్లే వారికి కూడా సర్టిఫికెట్లు ఇస్తున్నారని, వీనివల్ల విదేశ కరెన్సీ నిల్వలు విపరీతంగా ఖర్చు జరిగిపోతున్నందున ఇప్పుడీ కొత్త ఏర్పాటు చేశారని ఈ ప్రకటనలో వివరణ జరిగింది కూడా.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ [illegible] లకు చేర్చు ఈకోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని స్వయంగా పాఠశాలయినా, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రైనింగు ఏర్పాటు చేయబడును. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ఒకరూపాయి మనీయార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మనీయార్డరు కూపనులో మీ పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.
సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.
కాలేజి 24-6-57 తేదిన తిరిగి తెరువబడును.

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ.

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2	అమరావతి రోడ్డు, గుంటూరు
ప్రారంభం: 15-6-57	ప్రారంభం: 10-6-57

ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్స్‌తోసహా చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో నున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టస్‌కు రు. 1/- మనియార్డరు పై చిరునామాలో దేనికైన పంపవచ్చును.

తాతినేని సూర్యనారాయణరావు, C. E., A. M. I. E., ప్రిన్సిపాల్.

BANARAS MATRIC

వయః పరిమితి లేదు. స్కూల్ సర్టిఫికెట్ అక్కరలేదు. లెక్కలు విడువవచ్చును. 4వ ఫారం Standard కలవారు చేరవచ్చును.

ANDHRA MATRIC

ఇంగ్లీషు తప్ప తక్కిన సబ్జక్టులు తెలుగులో [illegible] పరీక్ష తెలుగులో వ్రాయవచ్చును. 4వ ఫారం Standard కలవారు చేరవచ్చును.

స్వయముగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పరీక్షలో జయమునకు ఉత్తరవాదము.
అతిసమర్థులు, అనుభవియులగు 60 మంది అధ్యాపకుల ఆదర్శనీయమగు హాస్టల్.
పూర్తి వివరములకు 40 న.పై. స్టాంపులతో వ్రాయవలయును.

MURTHY'S TUTORIAL INSTITUTE,
Luz, Mylapore, Madras-4.

రిలీజు: ఆంధ్ర: యునైటెడ్ పిక్చర్స్, విజయవాడ; నైజాము: శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్, సికింద్రాబాద్; సీడెడ్: వసంతా అండ్ మహాత్మా పిక్చర్స్, గుంతకల్లు; మైసూరు: విక్రమ్ పిక్చర్స్, బెంగుళూరు.

...-కుసుమం
సాంటలక్స్
సంజీవ్ గూడు-పండ్లపొడి
యునైటెడ్ కన్సరన్, మద్రాసు-1.

సంగ్రహ ప్రకటనలు

సవరణ

7-6-57 తేది 'ఆంధ్రప్రభ' 2 వ పేజీలో వెలువడిన గోకవరం పంచాయతీ ప్రకటనలో పంచాయతీ పనులకై టెండరు దరఖాస్తులు అందుకొనబడు తేది 12-5-57 అనుటకు బదులు 18-6-57 అని చదువుకొనవలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ఏకేజి పంచాయతీ, గోకవరం, తూ. గో. జిల్లా.

కావలెను

...మెమోరియల్ హైస్కూలు, తూర్పు గోదావరి జిల్లా.
...ట్, బి.ఏ. డిగ్రీతో ట్రెయి... ప్రాధాన్యము.
ఒక ట్రెయినింగు పొందిన మాథెమేటిక్స్ అసిస్టెంటు.
... హిందీ పండితుడు.
... గ్రేడు 1 తెలుగు పండితుడు.
స్కేళ్ళ ప్రకారం స్కేళ్ళు, డి. ఏ. దరఖాస్తులు దిగువ తెల్పినవారికి ... వ గాని అటోపునగాని చేరవలెను.
కరెస్పాండెంటు.

ప్రకటన

... అజరయ్య బాలికల హైస్కూలు, విజయవాడ.
...స్కూలు 17-6-57 ఉ. 9 గం.లకు తెరువబడును. బోర్డర్లు జూన్ 15 సా. ... గం.ల లోపున తిరిగి రావలెను. బాలురెవరును ప్రవేశ పెట్టుకొనబడరు. 1 వ తరగతిలో ప్రవేశ... కొనబడు బిడ్డల జాబితా ఒకటి జూన్ 15 ...న స్కూలులో ప్రకటింపబడును. ఈ బిడ్డలు జూన్ 17 వ తేదీన ప్రవేశ పెట్టుకొన బడెదరు. 1 వ తరగతిలో యింకను ఖాళీలు వున్నచో యితర బిడ్డలు 18 వ తేదీన ప్రవేశ పెట్టు...బడెదరు.
5 వ తరగతికి-తెలుగులోను, లెక్కలలోను ప్రవేశ పరీక్ష జూన్ 17 వ తేదీ ఉ. 10 గం.లకు జరుపబడును.
...అంకు తెలుగు, లెక్కలు, జనరల్ నాలెడ్జి ... పరీక్ష జూన్ 17, ... తేదీలలో ... ప్రవేశ ... 22 వ తేదీన

మునిసిపాలిటీ, బళ్ళారి.

ప్రజలకు తెలియ జేయున... టౌన్ ప్లానింగ్ స్కీము ఏరియా, సర్వే నం. 851, 435 అండ్ 942 లలో అభివృద్ధి చేయబడి సౌకర్యములు అమర్చబడియున్న 45 ప్లాట్లు దిగువ సంతకముదారుచే 29-6-57 న వేలము షరతులకు లోబడి వేలము వేయబడును. వేలము షరతులు ఆఫీసురోజులలో ఏరోజునన్నైనను దిగువ సంతకముదారు వద్దనుంచి పొందవచ్చును:
శే-లొటును, ఇతర వివరములును ప్రజలు ఆఫీసు దినములలో ఏదినమునన్నైనను సా. 3, 5 గం. మధ్య ఆఫీసులో చూచుకొనవచ్చును.

(సం) టి. కె. కన్నన్,
కమిషనరు, 8-6-57.

లాహోర్‌కు ప్రపంచ బ్యాంకి ప్రతినిధుల పయనం

న్యూఢిల్లీ, జూన్ 11—ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇల్లిఫ్ నాయకత్వానవచ్చిన ప్రతినిధివర్గం సభ్యులు సింధునదీజలాల వివాదంపై భారత ప్రభుత్వంతో చర్చించిన మీదట నేటి వుదయం విమానంలో లాహోర్‌కు బయలుదేరారు.

శ్రీ ఇల్లిఫ్ పాకిస్తాన్‌నుంచి తిరిగి వచ్చిన మీదట ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్, పవర్ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో మరల సంప్రతిస్తాడని తెలుస్తున్నది.

(తొలివార్తలు 3 వ పేజీలో)

(1 వ పేజీ తరువాయి)

ఈ అయిదింటిలోను ఉస్మానియా ఇంజనీరింగా కాలేజీలలో అదనం 130 సీట్లు, మిగతా మూడు కాలేజీలు—వాల్తేరు, కాకినాడ అనంతపురం కాలేజీలలోను మిగిలిన 70 సీట్లు అదనంగా పెంచబడగలవు.

ఉస్మానియా ఇంజనీరింగు కాలేజీలను విస్తృత పరచడానికి కాగల ఖర్చులో 36 లక్షలు విరాళంగా మంజూరు చేయడానికి కేంద్రం సమ్మతించింది.

కేంద్రం ఆలస్యంగా సమ్మతిని తెలిపినందున ఉస్మానియా ఇంజనీరింగు కాలేజీలకు అదనంగా మంజూరు చేయబడిన 130 సీట్లకు విద్యార్థులను ఇంకా చేర్చుకొనడం సాధ్యపడక పోవచ్చునని, అదనంగా విద్యార్థులు చేరినప్పుడు అదనంగా అవసరం కాగల ఉపాధ్యాయులు, తదితర ఏర్పాట్లు స్వల్ప వ్యవధిలో సమకూరక పోవచ్చునని విద్యామంత్రి అన్నారు.

అయితే, వీలైనంతమందిని అదనంగా చేర్చుకొనడానికి ప్రయత్నించగలమని వివరిస్తూ, కొత్తగా సీట్లు ఇవ్వబడగల వారిలో ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ఫలితంగా హైదరాబాద్‌కు తరలివచ్చిన ప్రభుత్వోద్యోగుల పిల్లలకు ఈ సౌకర్యం కల్పించబడగలదన్నారు.

అట్టి సౌకర్యాన్ని ఉద్యోగుల పిల్లలకు కల్పించడం న్యాయమని కూడా ఆయన వివరించారు.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 12, బుధవారం

తక్షణ కర్తవ్యం

స్వాతంత్ర్యాన్ని కోరుతూ కారాగారాలను వరించడమేమిటి?— పరదాస్యంనుంచి విముక్తికై పోరాటం కొనసాగుతున్న రోజులలో ఈ ప్రశ్న వేసినవారు కొందరు లేకపోలేదు. తిరిగి ఈ విధమైన ప్రశ్నే ఇప్పుడు—దేశ దారిద్ర్యంపై యుద్ధం కొనసాగుతున్న ఈ రోజులలో—మరొక రూపంలో వినవస్తున్నది. "ప్రజలను సుఖపెట్టడానికి వారి జీవిత ప్రమాణాన్ని పెంచగోరుతున్నామంటూ, ప్రజలపై పన్నులను పెంచడమేమిటి?" అనేదే ఆ పాత ప్రశ్నకు ఇప్పటి కొత్త రూపం.

నాడు ఆ ప్రశ్న వేసినవారికి శాశ్వతంగా దాస్యబాధను అనుభవించడంకంటె తాత్కాలికంగా కారాగార క్లేశాలకు గురికావడం ఉత్తమమని తోచలేదు. అలాగే ప్రస్తుతం ఈ ప్రశ్న వేస్తున్న వారికి శాశ్వతంగా దుర్భర దారిద్ర్య బాధ్యతతో క్రుంగిపోవడంకంటె కొంతకాలంపాటు పన్నుల భారాన్ని మోయడం మేలు కాగలదన్న విషయం అర్థం కావడంలేదు.

అది పరదాస్యంపై యుద్ధం కానివ్వండి; లేదా, దేశ దారిద్ర్యంపై సమరం కానివ్వండి; దానిలో విజయసాధనకు కొన్ని సాధక బాధకాలకు సంసిద్ధపడక తప్పదు. కొన్ని కష్టనష్టాలను అనుభవించక తప్పదు. కొన్ని త్యాగాలను చేయక తప్పదు. ఈ సంగతి ప్రజల పక్షాన వాదిస్తున్నామని అనుకొనే వారికంటె ప్రజలకే చక్కగా తెలుసు. అందువల్లనే పెక్కుచోట్ల వారు తమ కోసం ఒక కొత్త ఆనకట్ట కడితే, ఒక కాల్వ తవ్వితే, ఒక కొత్త రోడ్డు వేస్తే, ఒక కొత్త వంతెన ఏర్పాటు చేస్తే దానికి కాగల ఖర్చులో కొంత భాగాన్ని అభివృద్ధి పన్ను రూపంలోనో, విరాళాల రూపంలోనో తామే భరించగలమంటూ ముందుకు వస్తున్నారు. తాము కోరిన పనులు త్వరగా జరిగితే, కడుపు కట్టుకుని అయినాసరే—తల తాకట్టుపెట్టి అయినాసరే—పన్నుల రూపంలో మరికొంత చెల్లించడానికి వారు సిద్ధంగానే వున్నారు.

పోతే, వారికి బాధకలిగించేది "ఇదుగో!" అన్నపని ఆరునెలలకైనా కాకపోవడం; లేదా, రూపాయికి కాగల పని రెండు రూపాయలకైనా కాకపోవడం. ఈ విషయంలో వారికున్న అసంతృప్తిని తొలగించాలంటే, ప్రభుత్వ యంత్రం మరింత చురుకుగా పనిచెయ్యాలి; ప్రభుత్వ వ్యయంలో ఏవిధమైన దుబారా జరగరాదు.

తమకు కాకపోతే, కనీసం తమ బిడ్డలకైనా తా మనుభవిస్తున్న దారిద్ర్యబాధ తొలగాలని చెమటోడ్చి, రక్తం పిండి, పన్నుల రూపంలో తాము చెల్లిస్తున్న డబ్బులో ఒక్క నయాపైసా అయినాసరే దుబారా అయిపోతే, అది ప్రజలకెంతో బాధ కలిగిస్తుంది. ప్రజ లొకరు, రాజులు వేరొకరు అయినప్పుడు "రాజుల సొమ్ము రాళ్ళపాలు"గా పరిణమించినా, ప్రజలు అంతగా బాధపడేవారు కారు. కాని, ప్రజలే ప్రభువులైన నేటి మన వ్యవస్థలో ప్రభుత్వ ధనంలో ఏ స్వల్ప భాగం వృథాగా ఖర్చు చేయబడినప్పటికీ తమ సొంత సొమ్మే గంగ కలపబడినట్లు ప్రజలకు అది బాధాకరంగా తోచడం సహజం.

ప్రజలకు బాధ కలగగలదన్న కారణానేకాక, మరొక ముఖ్య కారణందృష్ట్యాకూడా ప్రభుత్వ వ్యయంలో ఏ విధమైన దుబారా జరగకుండా జాగ్రత్తపడవలసిన అవసరం ప్రస్తుతం విశేషంగా వున్నది. దేశ దారిద్ర్య నిర్మూలనానికై ఉద్దేశించబడిన పంచవర్ష ప్రణాళికలలో ప్రస్తుతం అమలు జరుగుతున్న రెండవ దాని విషయంలో కొన్ని చిక్కులేర్పడ్డాయి. దేశంలో అక్కడక్కడ పైరులు దెబ్బతినడం వల్ల, విదేశాలనుంచి గత సంవత్సరంలో కంటె అధికంగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన అగత్యం ఏర్పడింది. స్టర్లింగ్ నిల్వలు చాలవరకు కరిగిపోయినందున విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన యంత్ర పరికరాలకు విదేశీ కరెన్సీలో మూల్యాన్ని చెల్లించడం కష్టసాధ్యమౌతున్నది.

ఇవే కాక, వేరే చిక్కులు మరికొన్ని తప్పడంలేదని మన పంచవర్ష ప్రణాళికలో కొన్ని భాగాలకు స్వస్తి చెబితే, అది ధీరోచితంకాదు సరిగదా, అందువల్ల కొత్తగా సముపార్జించుకొన్న మన స్వాతంత్ర్యానికే ముప్పు తప్పకపోవచ్చు. ఈ మధ్యనే ఒక సంపాదకీయంలో మేము వివరించినట్టు, ఒక విధంగా చూస్తే, మన పంచవర్ష ప్రణాళిక వాస్తవంగా దేశరక్షణ ప్రణాళికే.

ఆర్థికంగానేమి, ఇతర విధాలగానేమి ప్రస్తుతం మన దేశాన్ని ఎదుర్కొన్న క్లిష్టపరిస్థితుల దృష్ట్యా పంచవర్ష ప్రణాళిక సాఫల్యానికి ప్రత్యక్షంగా తోడ్పడని వ్యయం పూర్తిగా తగ్గాలి; ప్రభుత్వ వ్యయంలో దుబారా పూర్తిగా నిలిచిపోవాలి. ఈ రెండు విషయాలను గురించి రాష్ట్రప్రభుత్వాలకు మన ప్రధాని నెహ్రూ చేసిన హెచ్చరిక తక్షణ ఫలితాల నివ్వగలదని ఆశిస్తున్నాము.

మద్రాసులోని విద్యా సంస్థలు

జులై 1 లోగా తెరువరాదని ఉత్తరువు

మద్రాసు, జూన్ 11— కాలేజీలతో సహా మద్రాసులోని విద్యాసంస్థ లన్నింటినీ జులై ఒకటవ తేదీకి తర్వాతనేగాని తెరువడానికి వీలు కాదని నేడు మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది.

నగరంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వ్యాపించి వున్నందునే ఈ నిర్ణయం గైకొనబడింది.

విద్యాశాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు చెబుతూ, తమతమ జిల్లాలలో విద్యా సంస్థలను ఎప్పుడు తెరువనివ్వాలన్న విషయమై నిర్ణయం గైకొనే బాధ్యత జిల్లాలలో కలెక్టర్లకు అప్పగించబడిందన్నారు.

ఉదయం, మధ్యాహ్నం సినిమా ప్రదర్శనాలపై ప్రస్తుతం అమలులో వున్న నిషేధాజ్ఞలు జులై ఒకటవ తేదీవరకు పొడిగించబడినవి.

కాలేజీలు తెరిచే రోజు వాయిదా వేయబడింది కనుక అడ్మిషన్ల తేదీలు కూడా మార్చబడగలవా అని ప్రశ్నించగా, ఇంటర్వ్యూలు, అడ్మిషన్లు లోగడ నిర్ణయించబడినట్టే నిర్వహించబడవచ్చునని, నగరంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి పురోగా విద్యా సంస్థలలో విద్యార్థులు కూడకుండా నిరోధించడమే తమ ఉద్దేశ్యమని విద్యామంత్రి అన్నారు.

విజయవాడలో 83 మందికి వ్యాధి

విజయవాడ, జూన్ 11—నిన్న మొన్నటిదాకా అక్కడక్కడా కొద్ది మందికి మాత్రమే వస్తున్న ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఇప్పుడు అంటువ్యాధిగా మారింది. ప్రయివేట్ డాక్టర్ల వద్దకు మందులకోసం వస్తున్న రోగాలలో చాలా మంది ఈ రోగులే.

గత 9 రోజులలోను రైల్వే ఆసుపత్రిలో 83 మంది రోగులు చేర్చబడినారు. జననష్టం సంభవించలేదుగాని అన్ని కార్యాలయాలలోను సిబ్బంది గైర్ హాజర్ ఎక్కువగా వుంది.

కరాచి, జూన్ 10—గత రాత్రి హద్దుపోయిన సిమ్మటు మరొక 80 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకి ఆసుపత్రిలో చేర్చబడినారు. వీరితో మొత్తం 140 మందికి ఈ వ్యాధి తగిలింది. అయితే, అందరికీ ఇది స్వల్పంగానే వున్నది గాని ప్రమాదకరంగా లేదు.

పశ్చిమ పాకిస్తాన్ అంతటా విద్యాలయాలు మూసివేయబడినట్టు నేడు అధికార ప్రకటన వెలువడింది. ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని నిరోధించడానికి ఇది మొదటి పర్యాయని పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం పేర్కొంచింది. అవసరమైతే కాలేజీలు, సినిమా ప్రదర్శనాలు కూడా మూసివేయబడగలవని రేడియో వెల్లడించింది.



ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్‌ఖాన్, పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ కాబూల్‌లో ఇటీవల ఒక విందులో ప్రసంగిస్తూ, తమ ప్రభుత్వాలమధ్య ఒక రాజకీయ సమస్యలో మాత్రమే అభిప్రాయభేదం కలదన్నారు. —కరాచీ వార్త.

ఆయుధ విసర్జనపై సమాధానావశ్యకత

న్యూజిలెండ్ గవర్నర్—జనరల్ ప్రకటన

వెల్లింగ్టన్, జూన్ 11—అణ్వస్త్రం విధ్వంసక శక్తి, పాటవం హెచ్చడంతో ఆయుధ విసర్జనపై ఒడంబడిక కుదుర్చుకోవలసిన ఆవశ్యకత ఆరోజు కారోజు మరింతగా అవసరమౌతున్నదని న్యూజిలెండ్ గవర్నర్-జనరల్ సర్ విల్లోబీ నోరీ నేడు అన్నాడు.

31 వ పార్లమెంటు తుది సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో సర్ విల్లోబీనోరీ ప్రసంగిస్తూ, అణ్వస్త్రాలున్న దేశాలు ప్రపంచ విస్తృతమైన యుద్ధాలకు బాహాటంగా దిగకపోయినప్పటికీ, మామూలు ఆయుధాలతో పరిమితంగా యుద్ధాలు జరిగే ప్రమాదం ఎంతవుందో అలాగే తప్పు అంచనాల వల్ల మరణాస్త్రసంఘర్షణలు రేగే ప్రమాదం కూడా వుంది"అని కూడా అన్నారు.

ఆయుధ విసర్జనపై అంతర్జాతీయ ఒడంబడిక సాధనకు జరిగిన కృషి ఫలితం ఆశాభంగం కలిగిస్తున్నదని, అన్ని ప్రభుత్వాలు ఒడంబడిక కుదుర్చుకొనడానికి యత్నించాలని, పాశ్చాత్య రాజ్యాలు ఈలోపుగా తమ సన్నాహాలను అప్రమత్తతను వదిలివేయరాదని కూడా సర్ విల్లోబీనోరీ పేర్కొన్నాడు.

అనవసరమైన భవనాలకు స్వస్తి

బొంబాయిలో చర్చిగేట్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ రైల్వేమంత్రి హెచ్చరిక

బొంబాయి, జూన్ 9 —బొంబాయిలో నిర్ణీత సమయానికి పూర్తి అయిన వెస్టర్న్ రైల్వేస్ సబర్బన్ సర్వీస్ టెర్మినల్ స్టేషనయిన కొత్త చర్చిగేట్ స్టేషన్‌కు రైల్వేల మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు ఉదయం ప్రారంభోత్సవం జరిపారు.

130 లక్షల రూపాయల వ్యయంతో కట్టిన ఈ కట్టడం ప్రతిష్ఠకోసం కట్టింది కాదని, రైల్వేలలో జరిగిన అత్యవసరమైన అభివృద్ధే నని మంత్రి అన్నారు.

రైల్వే శాఖ ఇకమీద సరకుల రవాణాకు, అత్యవసరమైనచోట్ల ఎక్కువ రైలుదారులు వేయడానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తుందని, కనుక ప్రస్తుతానికి ప్యాసింజర్ బళ్ళలో రద్దీని తగ్గించడం సాధ్యంకాదని, ప్రతిష్ఠకోసం భవనాలుకట్టే ప్రతిపాదనలన్నీ తోసివేసి, హెచ్చు ప్రాంతాలను కలిపే లైనులు వేయడానికి హెచ్చు డబ్బు కేటాయించబడిందని ఆయన అన్నారు.

"అవసరంకాని భవనాలు ఇక నిర్మించబోము"

మద్రాసులో జనరల్ మేనేజర్ కార్యాలయం నూతన భవన నిర్మాణం ఆపివేశామని, ఎందుకంటే కార్యనిర్వహణకు ఇదేమీ అవసరం లేదని అన్నారు. కార్య నిర్వహణకు అత్యవసరమైన భవనాలు మాత్రమే కట్టబడుతాయని, 'ప్రతిష్ఠ' కోసం, భవనాల పథకాలు రద్దుచేయబడ్డాయని అన్నారు.

ప్యాసింజర్ బండ్లు హెచ్చు చేయుడానికి ప్లానింగ్ కమిషన్ రైల్వేలకు కేటాయించిన మొత్తం చాల కొద్ది అని, ద్వితీయ ప్రణాళిక కాలంలో గాని, దాని అంతంలోగాని రద్దీ తగ్గించగలమని రైల్వే లెప్పుడూ హామీ యివ్వలేదని, గూడ్సు బండ్ల రాకపోకలకే హెచ్చు ఏర్పాట్లు చేయదలచుకున్నందున రద్దీ ఇంకా హెచ్చుతుందన్నారు. ప్లానింగ్ కమిషన్ కేటాయించిన మొత్తం తక్కువ కావడంతోపాటు రైల్వేలలో సరకులు కూడా తక్కువగా వున్నాయని, రైలుపట్టాలు, స్లీపర్లు మున్నగునవి తేవడంకోసం రైల్వేబోర్డు ఉన్నతాధికారుల కమిషన్‌ను యూరప్ దేశాలకు పంపిందని, ఈ కమిషన్ విజయం సాధించగలదో లేదో చెప్పలేనని అన్నారు.

అంతకుముందు వెస్టర్న్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ యం. గణపతి మంత్రికి, ఇతరులకు స్వాగతం చెబుతూ ఈ ఏడంతస్తుల భవనం పూర్తి అయితే బొంబాయి నగరంలో చెదురుగా వున్న రైల్వే కార్యాలయాలన్నీ ఒకే చోటికి వచ్చి సంవత్సరానికి 1,75,000 రూపాయల అద్దె మిగులుతుందని అన్నారు.

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదం

వారం రోజులలో శ్రీ పటాస్కర్ నివేదిక

బొంబాయి, జూన్ 7— ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాల పరిష్కారానికి సంబంధించిన తన నివేదిక యిక వారం రోజులలో తయారు కాగలదని శ్రీ హెచ్. వి. పటాస్కర్ నేడిక్కడ చెప్పారు.

నేడు హైదరాబాదునుంచి బయలుదేరి వచ్చేవరకు తాను సరిహద్దు సమస్యలపై ఆంధ్ర మంత్రులను కలుసుకున్నామని, తిరుత్తని, హోసూరు, వెంగల్పట్టులనుంచి వచ్చిన ఆంధ్ర ప్రతినిధులను కలుసుకున్నామని కూడా అన్నారు.

బొంబాయి కౌన్సిల్ సభ్యుడు శ్రీ కులకర్ణి నేడు కౌన్సిల్ హాలు ఆవరణలో మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నియమితులైన శ్రీ హెచ్. వి. పటాస్కర్ గౌరవార్థం విందుచేశారు. ముఖ్యమంత్రి శ్రీ చావన్, బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా ప్రభృతులు ఈ విందులో పాల్గొన్నారు.

శ్రీ పటాస్కర్ ఈ నెల 14 వ తేదీన మధ్యప్రదేశ్ గవర్నర్ పదవిని స్వీకరించనున్నారు. బుధవారంనాడు యిక్కడ నుంచి బయలుదేరి భోపాల్ వెడతారు.

శ్రీ పటాస్కర్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర—మద్రాసు సరిహద్దు వివాదంలోతన అవార్డు వారం రోజులలో ప్రకటన కాగలదన్నారు. తన నిర్ణయం ఏదైనప్పటికీ, అది ఉభయ పక్షాలకు సంతోషం కలిగించేదిగా మాత్రం వుండదని నవ్వుతూ చెప్పారు.

మైసూరు అసెంబ్లీ స్పీకర్ పదవి

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాంతి తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక

బెంగుళూరు, జూన్ 10—మైసూరు అసెంబ్లీ స్పీకర్‌గా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. ఆర్. కాంతి నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

స్పీకర్ పదవికి శ్రీ కాంతి పేరును శ్రీ సయ్యద్ ఇషా ప్రతిపాదించగా, శ్రీ వీరేంద్ర పాటిల్ బలపరచారు. స్పీకర్ పదవికి మరొక వ్యక్తి పేరు ప్రతిపాదించబడనందున తాత్కాలికపు స్పీకర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్. నాగన్ గౌడ్ హర్షధ్వానాల మధ్య శ్రీ కాంతి స్పీకర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

శ్రీ కాంతి స్పీకర్‌గా తిరిగి ఎన్నుకోబడినందుకు సభలోని అన్ని వర్గాలవారు అభినందించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్‌గా శ్రీ సీతారామయ్య ఎన్నిక

మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేటి ఉదయం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పాలహళ్ళి సీతారామయ్యను చెయిర్మన్‌గా ఎన్నుకున్నది.

ఆయన పేరును శ్రీ హెచ్. సి. బోరయ్య ప్రతిపాదించగా, శ్రీ సయ్యద్ ఫిరోజ్ మొహియుద్దీన్ బలపరచారు. మాజీ చెయిర్మన్ శ్రీ టి. సుబ్రహ్మణ్య అసెంబ్లీకి ఎన్నుకోబడినందున ఈ ఎన్నిక అవసరమైంది.

తాత్కాలికపు చెయిర్మన్ శ్రీ ఎస్. సరసపాపయ్య, చెయిర్మన్ ఎన్నికను జరిపించారు.

విద్యా మంత్రి శ్రీ వి. వెంకటప్ప సభా నాయకుడుగా వుండగలరని ప్రకటింపబడింది.

జోహాన్స్‌బర్గ్, జూన్ 8—ట్రాన్స్‌వాల్‌లోని మాపేటోలా తెగకు చెందిన 61 మంది 30 మైళ్ల దూరంలో ప్రభుత్వంనిర్మించిన ప్రత్యేక నివాస ప్రాంతానికి వెళ్లడానికి ముందు అంగీకరించి, నష్టపరిహారంక్రింద 2261 పౌనులతీసుకొని, ఆ తర్వాత అందుకు నిరాకరించినందున ఆదివాసుల కమిషనర్‌కు ఆ మొత్తం వాపసు చేసింది.

రాజమండ్రి, జూన్ 8—ఈ నెల 6 వ తేదీన రాజమండ్రి ఆల్‌కట్ తోటలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 20 తాటాకు ఇళ్లు, ఒక డాబా, ఒక గడ్డివాము, ఒక పెంకుటిల్లు మూడ పాకలూ దగ్ధమై పోయాయి. ప్రమాదం వల్ల మొత్తం 50 వేల రూపాయలు నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.

ఐసెన్‌హోవర్‌కు పూర్తి స్వాస్థ్యం

ఉదరవ్యాధి పూర్తిగా తగ్గిందట

వాషింగ్టన్, జూన్ 11—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తనకు సంభవించిన ఉదర వ్యాధి నుంచి రేపటికి పూర్తిగా స్వాస్థ్యం చెందవచ్చునని వైట్‌హౌస్ అధికారులు అన్నారు.

ప్రెసిడెంట్ తన విధుల నిర్వహణకు వెంటనే పూనుకోవచ్చునని వీరు అన్నారు.

ఆదివారంరాత్రి విందులో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ బ్లూబెర్రీతో చేసిన పదార్థాన్ని తినడంవల్లనే ఈ కడుపునొప్పి ప్రారంభించిందని వీరు అన్నారు.

ఇటీవల ప్రెసిడెంట్ అన్ని పదార్థాలు సుష్టుగా భుజిస్తున్నారని, 1955 సెప్టెంబర్‌లో గుండెజబ్బు వచ్చిన తర్వాత డాక్టర్ కొవ్వులేని పదార్థాలు మాత్రమే తినాలని కట్టుదిట్టం చేసినప్పటికీ ఆ పద్ధతికి అక్షరాలా కట్టుబడి వుండడం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు కొంచెం కష్టసాధ్యమై వుండవచ్చుననీ వైట్‌హౌస్ పత్రికా శాఖా కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగెర్టీ నిన్న రాత్రి అన్నాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు జరిగిన ఈ అస్వస్థతకు ఏడాదిక్రితం ఆయన చేయించుకొన్న శస్త్ర చికిత్సకుగాని, అంతకు ముందు వచ్చిన గుండె జబ్బుకుగాని సంబంధం లేదని శ్రీ హాగెర్టీ ప్రకటించాడు.

'కొత్త పన్నులు లేకపోతే అభివృద్ధి సున్న'

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ అభిభాషణ

బొంబాయి, జూన్ 10—బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ బి. ఇ. ఎస్. టి. కాన్ఫరెన్స్ హాలులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఉపన్యాసాలకు అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఎవరికి ఇష్టమున్నా లేకపోయినా పన్నులు విధించడం అభివృద్ధి కార్యక్రమంలో భాగమని, కనుక పన్నులను ప్రజలు హుందాతనంతో అంగీకరించాలని అన్నారు.

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమం త్వరితగతిని పూర్తికావాలంటే ప్రభుత్వం కొత్త రాబడి మార్గాలను చూడాలని, ప్రతివారు అభివృద్ధికోరేవారేగాని పన్నులకు ఇష్టపడేవారెవరూ లేరని అన్నారు. అదనపు ఆదాయ పన్నుల వల్లనే పొందవలసివుంటుందన్నారు. రవాణా శాఖనుకూడా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారు.

స్థానిక స్వపరిపాలన సంస్థలకు అప్పగించబడిన పెక్కు రోడ్లు కొన్ని సంవత్సరాల తర్వాత పాడుపడిపోతాయని, రోడ్లలో దుమ్ము, బురద తప్ప మరొకటి వుండవని, దీనికి కారణం ఆ స్థానిక స్వపరిపాలనాధికార సంస్థలు కేవలం స్థానికమే కాని, రోడ్లను నిర్వహించడానికి డబ్బుగాని, అధికారంగాని లేవని అన్నారు.

ఆయన సుప్రసిద్ధమైన నాగపూర్ ప్రణాళికను ప్రస్తావించి, ఈ ప్రణాళికను సిద్ధపరచడంలో ఎంతో శ్రద్ధ చూపబడిందని, ఈ ప్రణాళిక సిద్ధపరచబడిన తర్వాత పెక్కు సంఘటనలు జరిగాయని, కనుక ఇప్పటి పరిస్థితులకు ఇది అనుగుణం కాదని అన్నారు.

కొత్త పన్నులపై శ్రీ మాస్టర్ విమర్శ

సూరత్, జూన్ 10—భారత వాణిజ్య, పరిశ్రమ మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. మాస్టర్ నిన్న ఇక్కడ సూరత్ వాణిజ్య మండలిలో ప్రసంగిస్తూ, ఇప్పటి పన్నుల విధానమే కొనసాగితే ప్రైవేటు వ్యాపారుల పెట్టుబడులకే ఇబ్బంది కలిగి, అంతర్జాతీయ వాణిజ్య రంగంలో నిలవదొక్కుకొనడానికే కష్టం కలుగుతుందన్నారు.

కొత్త పన్నులవల్ల ప్రభుత్వం ద్వితీయపంచవర్ష ప్రణాళిక నిర్వహణకు తగినంత సాధనసంపత్తి సంపాదించజాలదని, వచ్చే మూడు సంవత్సరాలలోను సంవత్సరానికి 300 కోట్ల రూపాయలు అదనంగా అవసరమని అన్నారు. దేశ ఆర్థికాభ్యుదయ దృష్ట్యా ప్రభుత్వం ద్వితీయ ప్రణాళిక గడువు పొడిగించాలని కోరారు.

భారత దేశానికి ధాన్యాగారం

ఉత్తర ప్రదేశ్‌ను అభివృద్ధి పరచాలని గవర్నర్ గిరి ఉద్బోధ

లక్నో, జూన్ 10—ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పదవిని స్వీకరించిన శ్రీ వి. వి. గిరిగారు నేటి రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, అన్నిరాజకీయ పక్షాలకు చెందినవారు ద్వితీయ ప్రణాళికను విజయవంతం చేయడంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని కోరారు.

వ్యక్తుల సౌకర్యాలకంటె ప్రజా సముదాయం అవసరాలు ఎక్కువని, అందుచేత అవసరమైతే వ్యక్తుల సౌకర్యాలు కొన్నింటిని త్యాగంచేసి అయినా ప్రజా క్షేమాన్ని సాధించగల ఈ ద్వితీయ ప్రణాళిక అమలుకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రకృతి సంపదను సంపూర్ణంగా, సక్రమంగా వినియోగించుకొనడంలో అధునాతన విజ్ఞాన శాస్త్ర రీతులను అనుసరించడంవల్ల అధికోత్పత్తులను సాధించి, ఉత్తర ప్రదేశ్‌ను భారత దేశానికి ధాన్యాగారంగా రూపొందించవచ్చునని గవర్నర్ గిరి అన్నారు. కుటీర పరిశ్రమలను, ఉపపరిశ్రమలను అభివృద్ధి పరచడంద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలెనని ఉద్బోధిస్తూ, అత్యంత ప్రాచీనమైన దేశంలోనివసిస్తున్న కోట్లాది ప్రజలజీవన వ్యయ ప్రమాణాభివృద్ధికై అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడినవని, వాటిని అమలుజరిపి, పూర్తి ఫలితం పొందడంలో అందరి సహకారం అవసరమని అన్నారు.

హైదరాబాద్‌లో కేరళ సమాజం

పాఠశాల ప్రారంభానికి ప్రయత్నం

హైదరాబాద్, జూన్ 10—నిన్న సాయంత్రం ఇక్కడ హిమాయత్ నగర్‌లో కేరళ సమాజం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. హైదరాబాద్, సికిందరాబాద్‌లలో వున్న 400 మందికి పైగా మలయాళీలు సభకు వచ్చారు. హిమాయత్ నగర్‌లో కో-ఆపరేటివ్ ఆఫీసర్ల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. నాయర్ సభకు అధ్యక్షత వహించారు.

సికిందరాబాద్‌లో రక్షణ శాఖ అక్కౌంట్స్ జాయింట్ కంట్రోలర్ శ్రీ బి. ఎం. మీనన్ మలయాళం గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

సమాజం అధ్యక్షుడు శ్రీ సి. కె. మీనన్ మాట్లాడుతూ, త్వరలోనే ఒక విద్యాలయాన్ని ప్రారంభించడానికి సమాజం ప్రయత్నాలు జరుపుతున్నదని, నగరంలోని మలయాళీ బిడ్డలకు మాతృభాష నేర్పడానికి అది ఏర్పాటు చేయబడగలదని మలయాళీలలో అర్హులైన సహాయార్థులకు తోడ్పడడానికి నిధిని ఏర్పాటు చేయాలనే తలంపు కూడా సమాజానికి కలదని తెలిపారు, తర్వాత వినోద కార్యక్రమాలు జరిగాయి.

విశాఖపట్టణంలో కొత్త లైట్‌హౌస్

న్యూఢిల్లీ, జూన్ 9— విశాఖపట్టణంలో డాల్ఫిన్స్ నోస్‌పైన నిర్మించిన కొత్త లైట్‌హౌస్‌కు యూనియన్ రవాణా, రహదారులశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ నెల 15వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు.

40 మైళ్ల వరకు కనిపించే ఈ 70 లక్షల కాండిల్ పవర్ వున్న ఈ లైట్‌హౌస్ ప్రపంచంలో అత్యంత ప్రకాశవంతమైన లైట్ హౌసులలో ఒక్కటిగా పరిగణించబడుతున్నది.

ఈ లైట్‌హౌస్ ఎత్తు సముద్రమట్టానికి 500 అడుగులు. ఈ లైట్టుకు విద్యుచ్ఛక్తిని ఐదు జనరేటర్లు వుత్పత్తి చేస్తాయి.

సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్

న్యూఢిల్లీ, జూన్ 10— సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సెన్సార్స్ (బొంబాయి) రీజినల్ ఆఫీసర్ శ్రీ డి. ఎల్. కోఠారి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యుడుగాను, శ్రీ ఎం. డి. భట్ స్థానంలో చెయిర్మన్‌గాను మే 28 వ తేదీనుంచి నియమించబడ్డారని గెజెట్‌లో ప్రకటించబడింది.

బాలభట సంఘ కార్యాలయానికి ప్రారంభోత్సవం

గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదిచే

విజయనగరం, జూన్ 8—భారత్ స్కౌట్లు, గైడ్ల కార్యాలయానికి గవర్నర్ శ్రీ సి. యం. త్రివేది నిన్న శంకుస్థాపన చేశారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి కుసుం త్రివేది పూజ చేశారు.

భారత్ స్కౌట్స్, గైడ్ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. యస్. రాజారావుగారు నివేదిక సమర్పిస్తూ, రెండు సంవత్సరాలలో ఈ సంస్థకు ప్రభుత్వం 20 వేల రూపాయ లిచ్చిందని తెలియజేశారు. ఈ కార్యాలయ భవనం నిర్మాణానికి 25 వేల రూపాయలు ఖర్చు కాగలదని చెప్పారు.

ఈ సంస్థ అభివృద్ధికి గవర్నర్ హర్షం ప్రకటించారు.

వారసత్వపు హక్కులు

విజయవాడ మహిళాసభలో తీర్మానం

విజయవాడ, జూన్ 9—భారత జాతీయ మహిళా సమాఖ్య ద్వితీయ మహాసభ నేడిక్కడ సమాప్తమైంది. ఈ మహాసభ నాలుగు రోజులు జరిగింది. దేశమంతటినుంచి 300 మందికి పైగా ప్రతినిధులు సభకు వచ్చారు. శ్రీమతి పుష్పమాయీ సభలకు అధ్యక్షత వహించారు.

పురుషులతో సమానంగా పుట్టుకతోనే స్త్రీలకు కూడా వారసత్వపు హక్కులను కల్పించడానికి వీలుగా హిందూ వారసత్వపు చట్టాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆ మహాసభలో తీర్మానించబడింది.

ఈ మహాసభలో దిగువ నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షురాలు శ్రీమతి అనసూయా జ్ఞానచంద్, ఉపాధ్యక్షురాండ్రు: శ్రీమతులు రేణు చక్రవర్తి, తోలేటి శేషమ్మ, సుభా రాయ్, కె. ఆర్. గౌరి (కేరళ మంత్రి), జె. వి. లక్ష్మి, కార్యదర్శులు: హాజ్రా బేగమ్, శాంతి దేబ్, విద్యావతి, కోశాధికారిణి: శ్రీమతి అరుణ మన్సి.

108 క్రిమినల్ కేసుల ఉపసంహరణ

కేరళ మంత్రి వివరణ

తిరువేంద్రం, జూన్ —కేరళ న్యాయశాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నేడు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ చాకో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనిస్టు మంత్రివర్గం అధికారాన్ని స్వీకరించిన తర్వాత ఇంతవరకు క్రిమినల్ కేసులు ఉపసంహరించబడినారని చెప్పారు.

కేరళలో మొదటి ప్రజల మంత్రివర్గ అధికారంలోనికి వచ్చినందుకు సంతోష సూచనగా ఈ కేసులు ఉపసంహరించబడినవని ఆయన అన్నారు. వర్తక వ్యవసాయ వివాదాలకు, తిరువేంద్రంలో హైకోర్టు బెంచి స్థాపనోద్యమానికి చెందినవే నని కూడా ఆయన వివరించారు. అతి ప్రమాదకరంగా గాయపరచిన కేసులు కొన్ని కలవని తెలుసునా అని తిరిగి శ్రీ చాకో అడుగగా, "వుండవచ్చు" నని మంత్రి జవాబు చెప్పారు.

ఇప్పుడున్న కేసు లన్నింటినీ పరిష్కరించడానికి జిల్లాజడ్జి హోదాగల ఒక ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా మరొక ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు.

సాధ్యమైనంతవరకు కాంట్రాక్టు లిచ్చే పద్ధతిని నిరుత్సాహపరచి, అవకాశమున్న చోటల్లా కో-ఆపరేటివ్ సంఘాలకే పనులు అప్పగించడమే కేరళ ప్రభుత్వ విధానమని కేరళ పబ్లిక్‌వర్క్స్ మంత్రి నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. అయితే, అన్ని పనులు ఇలాగే సహకార సంఘాలకు అప్పగించాలని నిర్ణయించలేదని కూడా ఆయన వివరించారు.

మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి ఒక ప్రశ్నకు అసెంబ్లీలో సమాధానమిస్తూ, మద్యనిషేధం విషయమై మంత్రివర్గం కొత్త నిర్ణయాన్ని దేనినీ చేయలేదు గాని, ప్రస్తుతానికి ఈ సంవత్సరంలో కొత్త ప్రాంతాలలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్ట దలచుకోలేదని చెప్పారు.

స్కూల్‌ఫైనల్ పరీక్షలు

కర్నూలు, జూన్ 10—1957 మార్చిలోను, అంతకుముందు సంవత్సరాలలోను ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరై తప్పినవారిలో తిరిగి 1957 అక్టోబర్‌లో జరగనున్న ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగోరే అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లోని గవర్నమెంటు ట్రెజరీలలో పరీక్ష రుసుంక్రింద 16 రూపాయలను చెల్లించి అన్ని వివరాలతో 31-7-1957 వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపుకోవాలని, ఆ తర్వాత అందిన దరఖాస్తులు తిరస్కరింపబడగలవని, ఆంధ్రప్రదేశ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి ప్రకటిస్తున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన వివరాలు ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో జూన్‌లో ప్రకటింపబడుతాయి.

విజయవాడ మునిసిపల్ పాకీ పనివారి సమ్మె నోటీసు ఉపసంహరణ

విజయవాడ, జూన్ 10—విజయవాడ మునిసిపల్ అధికారులకు పాకీ పనివారు యిచ్చిన సమ్మె నోటీసు ఉపసంహరించు కున్నారు.

ప్రజారోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి. సి. నాయుడుగారు యిచ్చిన సలహాను మన్నించి సమ్మె నోటీసును ఉపసంహరించు కున్నారు.

తక్కువ జీతాలవారికి ఆరు రూపాయలు కరవు భత్యం యివ్వడానికి మునిసిపల్ అధికారులు నిశ్చయించారు.

లోగడ సస్పెండ్ చెయ్యబడిన ఆరుగురిని కూడా తిరిగి పనిలోకి తీసుకొనడానికి బాబా అధికారులు అంగీకరించారు.

నాట్యశాలలో బాంబు ప్రేలుడు

ఆల్జీర్స్‌లో సంఘటన: 10 మంది మృతి: 80 మందికి గాయాలు

ఆల్జీర్స్, జూన్ 9—ఆల్జీర్స్ నగరం వెలుపల ఒక గుట్టపై నిర్మించబడిన నాట్యశాలలో అల్జీరియన్ విప్లవకారులచే విసరబడిన బాంబు ప్రేలుడు ఫలితంగా మంది 10 నిహతులై, 80 మంది గాయపడ్డారని, వీరిలో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

బాంబు జంత్రవాద్య కళాకారులు కూర్చున్న చోట ప్రేలిందట. గాయపడినవారిలోను, నిహతులైన వారిలోను పెక్కుమంది ఫ్రెంచి యువకులు, యువతులు కలరు. ఈ వారంలో అల్జీరియన్ విప్లవకారులు జరిపిన రెండవ బాంబుదాడి యిది. గత సోమవారం నాడు యించుమించుగా ఒకే సమయంలో ఆల్జీర్స్ వీధులలో మూడు బాంబులు ప్రేలడం ఫలితంగా పది మంది పౌరులు మరణించారు; నూరు మంది గాయపడ్డారు.

మూడు సంవత్సరాలుగా నాట్యశాలలో పని చేస్తున్న ఒక ముస్లిమ్ నౌకరు హాలులో బాంబును వుంచి అది ప్రేలడానికి ముందు పారిపోయాడని పోలీసులు అంటున్నారు.

ఈ నాట్య మందిరం ఆల్జీర్స్ నగరానికి రెండున్నర మైళ్ల దూరంలో వున్నదట.

పశ్చిమ అల్జీరియాలో సంఘర్షణ

పశ్చిమ అల్జీరియాలోని సిదిబెలాబెస్, ఒరాన్‌ల మధ్య ఫ్రెంచి సైనికులు పది మంది విప్లవకారులను పరిమార్చి, 11 మందిని గాయపరిచారని నేటి రాత్రి యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

చంపిన కూలి కిట్టని నౌకరి

ఆల్జీర్స్, జూన్ 8—ఆల్జీర్స్‌లోని ప్రభుత్వ మరణ దండనాధికారి శ్రీ మారిస్ మేసన్నియర్, ఆయన క్రింది ఉద్యోగులు నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు తమ రాజీనామాలు అందజేస్తూ, కక్ష సాధించే విప్లవకారులనుంచి తమకు కాగల ప్రమాదంతో పోల్చిచూస్తే తమ కిచ్చే వేతనాలు చాలా తక్కువని పేర్కొన్నారు.

వీరి రాజీనామాలు ఆమోదించబడలేదు.

లెబనాన్‌కు అమెరికన్ యుద్ధ సామగ్రి

బీరూట్, జూన్ 8—ఐసెన్‌హోవర్ ప్రణాళిక ప్రకారంగా లెబనాన్‌కు అమెరికానుంచి పిరంగులు, యితర ఆయుధసామగ్రి భారీ అమెరికన్ రవాణా విమానాలలో నేడే బీరూట్‌కు చేరాయి. (యు. పి. ఐ.)

ఈజిప్టు, జోర్డాన్‌ల మధ్య తీవ్ర మత విభేదాలు

అమ్మాన్ రాయబారి ఉపసంహరణ వెంటనే జరగాలని కయిరో పట్టుదల

హుస్సేన్ రాజుచే కొన్ని ప్రతీకార చర్యలు

కయిరో, జూన్ 10—

కయిరోలోని తన రాయబారిని తిరిగి పిలిపించివేసుకోవలసినదిగా తాను జోర్డాన్‌ను కోరినట్లు ఈజిప్షియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

(జోర్డానియన్ ప్రభుత్వం కూడా దీనికి ముందే కయిరోలోని తమ రాయబారి అబ్దుల్ మునిమ్ రిఫాయ్ జోర్డానియన్ ఈజిప్షియన్ సంబంధాలకు చెందినకొన్ని వ్యవహారాలనుగురించి చర్చించే నిమిత్తం తిరిగి పిలిపించబడుతున్నాడని ప్రకటించింది.)

అమ్మాన్‌లోని ఈజిప్షియన్ మిలిటరీ అధికారిని, జెరూసలెం(జోర్డాన్)లోని ఈజిప్షియన్ కౌన్సల్‌ను తమ దేశం నుంచి బహిష్కరిస్తూ జోర్డాన్ రాజు నిన్న ఉత్తరువు చేశాడు.

కయిరోలోని తమ రాయబారిని 24 గంటల లోపుగా ఉపసంహరించుకోవలసిందని ఈజిప్షియన్ ప్రభుత్వం జోర్డాన్‌ను కోరింది.

జోర్డాన్ రాయబారి పత్రికా ప్రతినిధులతో ఈ విధంగా అన్నాడు:

"నా ప్రభుత్వం రేపు మధ్యాహ్నం మూడు గంటలకు విమానంలో బయలుదేరి రావలసినదిగా ఆదేశించింది. ఈజిప్టు నన్ను తిరిగి పిలిపించివేసుకోవలసినదిగా కోరినట్లు మా ప్రభుత్వం నాకు తెలియజేయలేదు."

కయిరో రేడియో బ్రాడ్‌కాస్టు చేసిన అధికార ప్రకటనలో జోర్డాన్ ఉద్యోగులు ఈజిప్షియన్ రాయబారి కార్యాలయోద్యోగులపై కుట్ర పన్నినట్లు ఆరోపించబడింది.

ఈజిప్టు, జోర్డాన్‌ల మధ్య ఏర్పడ్డ ఈ విషమ పరిస్థితి పట్ల అరబ్ రాజకీయ వర్గాలవారు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

జోర్డాన్ రాయబారి ప్రస్తుతం జోర్డాన్ విదేశాంగమంత్రిగా వున్న శ్రీ సామీర్ రిఫాయ్ సోదరుడని, కయిరోకు మే 14 వ తేదీ వచ్చి, మే 20 వ తేదీని తన అధికారపత్రాలను సమర్పించాడని వీరు సూచిస్తున్నారు.

ఇటీవలి కాలంలో ఉభయదేశాల మధ్య సంబంధాలపైన ప్రస్తుత విషమపరిస్థితుల ప్రభావం ఎలా పరిణమించగలదో వీరు చెప్పనొల్లనప్పటికీ, సవూదీరాజు జోర్డాన్‌లో వుండగానే ఈజిప్షియన్ అధికారుల బహిష్కృతికి జోర్డాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసినందువల్ల, ఈ విషమస్థితి ఇంకా క్లిష్టంకావచ్చునని ఈ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

జోర్డాన్ ప్రభుత్వం చర్యలవల్ల బ్రిటన్ సహాయం స్థానే అరబ్ రాజ్యాలు వాగ్దానం చేసిన సహాయంవరంగా ఈజిప్టు జోర్డాన్‌లో చెయ్యవలసిన 25,00,000 స్టర్లింగ్ సహాయానికి ముప్పు వాటిల్లిందని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

చికిత్స కోసం ప్రస్తుతం అలెగ్జాండ్రియా ఆసుపత్రిలో వున్న సిరియన్ ప్రెసిడెంట్ కువాట్లీతో ప్రెసిడెంట్ నాజర్ జోర్డాన్ సంఘటనలను గురించి సంప్రతించవచ్చునని అనుకొంటున్నారు.

అమ్మాన్‌లోని ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి పిలిపింపు

కయిరో, జూన్ 10—సినై ద్వీపకల్పంపై ఇజ్రాయెల్ దాడి జరపడానికి పూర్వం క్రిందటి సంవత్సరంలో ఈజిప్టు, జోర్డాన్, సిరియాలు అమ్మాన్‌లో ఏర్పాటు చేసుకొన్న సమష్టి యుద్ధతంత్ర కార్యాలయంలోని తన ప్రతినిధిని ఉపసంహరించుకొనడానికి ఈజిప్షియన్ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు నేడు యిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

జోర్డాన్ శాంతి భద్రతలకు సంబంధించిన కార్యక్రమంలో ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి జోక్యం పెట్టుకొంటున్నట్లు జోర్డాన్ ఆరోపించినందున, తమ ప్రతినిధిని పిలిపించుకొనక మార్గాంతరం లేకపోయిందని ఈజిప్టు అన్నట్లు "మిడిల్ ఈస్టు న్యూస్ ఏజెన్సీ" తెలుపుతూవుంది.

ఇది చాలా తీవ్రపరిణామమనీ, చివరకు ఈజిప్టు, జోర్డాన్‌ల సైనిక ఒడంబడిక భగ్నం కావడానికే దారితీయగలదనీ, అరబ్ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ సమష్టి యుద్ధతంత్ర కార్యాలయానికి ఈజిప్షియన్ సర్వసేనాని, యుద్ధమంత్రి అయిన మేజర్ జనరల్ అబ్దుల్ హాకిం అమర్ అధ్యక్షుడుగా వున్నాడు.

సంబంధాలు తెగిపోవని ఈజిప్టు రాయబారి ప్రకటన

అమ్మాన్, జూన్ 10—ఇద్దరు ఈజిప్షియన్ ఉద్యోగులను జోర్డాన్ బహిష్కరించినప్పటికీ ఈజిప్టు జోర్డాన్‌ల సంబంధాలు తెగతెంపులు కావని అమ్మాన్‌లోని ఈజిప్షియన్ చార్జిడి-ఎఫైర్సు శ్రీ సిఫాశీ నేడు పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

"ఇది అన్నదమ్ముల తగువువంటిది వేసవికాలపు మేఘంవలె విడిపోకమానదు" అని కూడా ఈయన అన్నాడు.

సిరియా తాటస్థ్యంపై ప్రధాని వివరణ

లండన్, జూన్ 10— సిరియన్ ప్రధాని శ్రీ సబ్రి ఎల్ అస్సాలీ నేడు డమాస్కస్‌లోని అమెరికన్ రాయబారి శ్రీ జేమ్స్ మూస్‌తో ప్రసంగిస్తూ, సిరియా తన ధర్మనిష్ఠితమైన తాటస్థ్య విధానాన్ని వదులుకొనబోదని అన్నట్లు కయిరో రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

అరబ్ సమస్యల పట్ల అమెరికా విధానాన్ని గురించి చర్చించిన సందర్భంలో సిరియా విధానంపై ఏదైనా ఒత్తిడి గొనిరావడంవల్ల తన స్వతంత్ర జీవన విధానంపట్ల సిరియాకు గల విశ్వాసం మరింత బలపడగలదని కూడా శ్రీ అస్సాలీ అమెరికన్ రాయబారితో అన్నాడు.

ఈజిప్షియన్ విలేకరి బహిష్కృతి

లెబనీస్ ప్రభుత్వం ఈజిప్షియన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన మిడిల్ ఈస్టు న్యూస్ ఏజెన్సీ బీరూట్ విలేకరి శ్రీ హరిబ్ మాన్యూల్‌ను లెబనీస్ ప్రభుత్వం బహిష్కరించింది. ఇతడు లెబనాన్‌కు వ్యతిరేకమైన కార్యాలను ప్రచురించాడట.

కయిరో గూఢచారుల కేసు విచారణ

జూన్ 22 వరకు తీర్పుకు వాయిదా

కయిరో, జూన్ 10—కయిరో గూఢచారుల కేసు విచారణ తీర్పు అమీన్ మహమ్మద్ అనే ఈజిప్షియన్ నిందితుని విషయంలో తప్పితే మిగిలిన వారి విషయం జూన్ 22 వ తేదీవరకు వాయిదా వేయబడింది.

అమీన్ అహమ్మద్‌కు మరణదండన విధించబడింది. మిగిలిన నిందితులందరి విషయంలోను జూన్ 22 వ తేదీని తీర్పు చెప్పబడగలదని న్యాయమూర్తి అన్నాడు.

ఈ సందర్భంలో నేరారోపణ చెయ్యబడ్డ బ్రిటిష్ వారికి మరణదండన విధించరాదని న్యాయస్థానం ఈ వరకే నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జూన్ 9—పశ్చిమ పాకిస్తాన్‌లో కాందిశీకులు వదిలిపెట్టిన చరాస్తులను విక్రయించగా వచ్చిన మొత్తం భారత, పాకిస్తాన్ దేశాల ఒప్పందం క్రింద భారతదేశానికి అందింది.

కుహనా మిత్రులనుంచి రక్షణ

ఇప్స్విచ్ (ఇంగ్లండు), జూన్ 10—ఇక్కడి సెయింట్ క్లెమెంట్ హాస్పిటల్‌లో మతిభ్రమణకు చికిత్స పొందుతున్న శ్రీ ఆల్బర్ట్ స్టీల్ అనే వ్యక్తి తనకు ఇటీవల ఒక ఫుట్‌బాల్ ఆటల పోటీ లాటరీలో 30,708 స్టర్లింగుల బహుమతి వచ్చినా, ఆస్పత్రినుంచి వెళ్లిపోవడానికి నిరాకరించాడు. ఆస్పత్రి వెలుపల కపటమిత్రులు హెచ్చుమంది తన చుట్టూ చేరుతారు గనుక ఆస్పత్రినుంచి వెళ్లిపోనన్నాడు.

ఆల్‌బెర్టు స్టీల్ ఈ ఆస్పత్రికి స్వయంగా వచ్చి 28 సంవత్సరాలుగా చికిత్స పొందుతున్నాడు. ఈయన 72 గంటల ముందుగా తెలిపి ఆస్పత్రి వదలి వెళ్లవచ్చునని ఆస్పత్రి అధికారులు ఆయనకు తెలిపారు. ఆయన ఆస్పత్రి నుంచి వెళ్లిపోయి వుంటే జనవరిలో జరిగిన లాటరీలోను, ఆటు తర్వాత జరిగిన ఆరు చిన్న లాటరీలలోను గెలిచిన డబ్బును, తర్వాత గుర్రపుపందేలలో గెలిచిన డబ్బును అనుభవించడానికి అవకాశం వుండేది. ఈయన గడచిన వారం జరిగిన డర్బీస్వీప్‌లో మొదటి, రెండవ పందేలు గెలిచాడు.

"వెలుపలి ప్రపంచంలో వంచకులు, నన్ను పీక్కుతినేవారు, కపటమిత్రులు నా చుట్టూ చేరుతారు. ఇక్కడైతే నా మిత్రులు చిత్తశుద్ధిగలవారని నాకు తెలుసు" అని ఆయన ఆస్పత్రినుంచి వెళ్లిపోడానికి నిరాకరించాడు.

సింధు జలాల వివాదం

మధ్యవర్తిద్వారా పరిష్కారానికి సూత్రప్రాయంగా భారత ప్రభుత్వం సమ్మతి

ఇల్లిఫ్ కరాచీకి వెళ్ళిరాగానే మరల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 10—

సింధునదీ జలాలను ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య పంచిపెట్టడానికి ప్రపంచ బ్యాంకి 1954 లో సిద్ధపరచిన పథకం విషయంలో ఉత్పన్నమైన మతభేదాలను, మధ్యవర్తి పరిష్కారానికి వదలాలని పంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇల్లిస్ చేసిన ప్రతి పాదనను భారతప్రభుత్వం నేడు సూత్రప్రాయంగా అంగీకరించింది.

ప్రపంచ బ్యాంకి ప్రతినిధులకు, ఇరిగేషన్, పవర్ శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నాయకత్వాన పాల్గొన్న భారత ప్రతినిధివర్గానికి నేడిక్కడ జరిగిన సంప్రతింపుల సందర్భంలో ఈ అంగీకారం తెలుపబడింది.

మధ్యవర్తి పరిష్కారం ప్రతిపాదన వివాదాలపై చర్చ నేడు జరగలేదు. కాని, ఈ ప్రతిపాదనలోనే ఒక నదిని మరొక నదికి కలపడానికి పాకిస్తాన్ నిర్మించదలచిన లింకు కాలువలు, ఈ లింకు కాలువల వ్యయం, తత్సంబంధమైన ఇతర విషయాలు ఈ ప్రతిపాదనకిందే వస్తాయని అంటున్నారు.

ప్రపంచ బ్యాంకి ప్రతినిధి వర్గం మంగళవారం పాక్ ప్రభుత్వంతో చర్చలకు లాహోర్‌కువెళ్లనున్నది. 1954 నాటి ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనపై పాకిస్తాన్ అభిప్రాయం తెలుసుకుని, ఇండియాతో ముందు చర్చల కోసం తిరిగి వస్తుంది. శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ నెల 3 వ వారం ఆఖరులో శ్రీనగర్‌లో, ఢిల్లీలోనో ఈ ప్రతినిధివర్గంతో చర్చలు జరుపుతాడు.

1954 ప్రపంచ బ్యాంకి ప్రతిపాదన ప్రకటించబడిన నెల లోపుగానే భారత ప్రభుత్వం దానిని అంగీకరించినదని భారత ప్రతినిధివర్గం స్పష్టపరచింది. కాని పాకిస్తాన్ మాత్రం మూడు సంవత్సరాలు గడచినా, దానిని సూత్రప్రాయంగానైనా ఆమోదించలేదు. పాకిస్తాన్ ఈ ప్రతిపాదనల ప్రాతిపదికను స్వీకరించిన మీదట ఈ ప్రతిపాదనలపై ఆలోచించే రెండవదశ ఏర్పడుతుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల సౌహార్దం దృష్ట్యా భారత ప్రభుత్వం ఈ లింకు కాలువల నిర్మాణానికి అయ్యే 40 కోట్ల రూపాయలు చెల్లించడానికికూడా అంగీకరించింది.

ప్రపంచ బ్యాంకివారు ఈ వివాదాన్ని—తమ బాధ్యత లేకపోయినా పరిష్కరించడానికి చేస్తున్న కృషిని శ్రీ పాటిల్ ప్రశంసించాడని తెలుస్తున్నది. ఈ విధంగానే తన పలుకుబడిని వినియోగించవలసిందని శ్రీ పాటిల్ ప్రపంచం బ్యాంకిని కోరాడు. బ్యాంకి కృషికి కష్టం కలిగించే ఏ పనినీ భారత ప్రభుత్వం చేయదని కూడా హామీ యిచ్చాడు.

భారత ప్రభుత్వం చేస్తున్న సహాయ సహకారాలను ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం ప్రశంసించింది కూడా.

ప్రపంచ శాంతి స్థాపనకు తొలి చర్యగా అణ్వస్త్ర పరీక్షల విరమణ

—ప్రపంచ శాంతి సభలో విజ్ఞాపన

కొలంబో, జూన్ 10—

ప్రపంచ శాంతిస్థాపనకు తొలిచర్యగా యాటం, హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షల విరమణను సాధించడం అవసరమనే నేడు యిక్కడ ప్రారంభమైన ప్రపంచ శాంతి సభ తొలి సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞాపన చేశారు.

ఏడు రోజులపాటు జరుగనున్న ఈ సమావేశం నేడు గ్రాండ్ ఓరియంట్ హోటల్‌లో ప్రారంభమయింది. ఆసియా, ఆఫ్రికా, యూరోప్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు 74 దేశాలనుంచి 450 మంది ప్రతినిధులు వచ్చారు.

లంక న్యాయ మంత్రి శ్రీ ఎం. డబ్ల్యు. హెచ్. డి. సిల్వా నాయకత్వంలో అధ్యక్షుల సంఘం ఏర్పడ్డది. ఈ సంఘంలో చైనా ప్రతినిధి శ్రీ కొహొమోజో, ఇండియా ప్రతినిధి డాక్టర్ ఎస్. డి. కిచ్లూ, జపాన్ ప్రతినిధి ప్రొఫెసర్ కావోరు యాసూయ్‌లు కూడాకలరు.

లంక న్యాయ మంత్రి శ్రీ డిసిల్వా ప్రసంగిస్తూ ఈవిధంగా అన్నాడు:

"ఈ సమావేశంలో దేశ దేశాల ప్రజలు కలుసుకొన్నట్లే ప్రపంచంలోని వేర్వేరు రాజ్యాల ప్రభుత్వాలు కూడా సమావేశం కాగలిగితే ఉద్రిక్తతల్ని తొలగించి శాంతియుత సహజీవనానికి మార్గం కనుగొనబడి వుండేది. ఈ సందర్భంలో మన ఈ సమావేశం భావికాలానికి మార్గదర్శకంగా వుండగలదనే నేను ఆశిస్తున్నాను."

స్వాగత ప్రసంగాలకు, సందేశాలకు కెనడా ప్రతినిధి డాక్టర్ జె. జి. ఎండికాట్ జవాబిస్తూ పంచశీలను ప్రకటించిన ఆసియాలోనే ఈ సమావేశం జరగడం శాంతి సాధనకు ఆసియా కావించిన మహత్తర కృషిని ప్రపంచంలోని శాంతి శక్తులు గుర్తించాయనడానికి ప్రబల తార్కాణమని అన్నాడు.

మతాధికారి అయిన డాక్టర్ ఎండికాట్ 30 సంవత్సరాలు చైనాలో గడిపాడు.

ఇండియా తరపున డాక్టర్ కిచ్లూ ప్రసంగిస్తూ ప్రపంచంలోని పెక్కు ప్రాంతాలలోను, ముఖ్యంగా పశ్చిమ ఆసియా, జర్మనీలలోను ఉద్రిక్తత కొనసాగుతూ వుందని అన్నారు.

ఒక కొత్త సిద్ధాంతం పేరున పశ్చిమ ఆసియా దేశాలు మహా ప్రమాదకరమైన ఒత్తిడికి, బెదరింపులకు లోబరచబడి, వాటి కష్టార్జిత స్వాతంత్ర్యం హరించబడుతున్నదని డాక్టర్ కిచ్లూ పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"విదేశాల జోక్యం, బెదరింపులు ఎట్టి పరిస్థితులను గొనిరాగలవో గ్రహించడానికి జోర్డాన్ సంఘటనలను తార్కాణంగా గ్రహించవచ్చు. సిరియా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడానికి వీలులేకుండా దానిపై సైనికంగా ఆర్థికంగా, రాజకీయంగా తీసుకోబడుతున్న చర్యలు కూడా ఈ సిద్ధాంతం లక్ష్యాలకు తార్కాణంగా తోస్తుంది.

"ప్రపంచంలో ఉద్రిక్తతతొలగించడానికి 'పంచశీల'ను అనుష్ఠించడమే ఉత్తమ మార్గం.

"మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం, అణ్వస్త్ర పరీక్షల విరమణ, అల్జీరియా విషయమై ఫ్రాన్సు వైఖరిలో మార్పు, తన కాలనీలపట్ల బ్రిటన్ వైఖరిలో మార్పుకూడా అవసరం."

జపాన్ ఆందోళన

జపాన్ ప్రతినిధి ప్రొఫెసర్ యాసూయ్ మాట్లాడుతూ, జపాన్‌లోని అమెరికన్ సైనిక స్థావరాలు అణ్వస్త్ర ప్రయోగానికి వినియోగించబడగలవనీ, యిది ప్రపంచశాంతికీ, ఆసియా రక్షణకు ప్రమాదం కలిగించడం మాట అలా వుండగా ముఖ్యంగా జపాన్‌కు జీవన్మరణ సమస్య కాగలదని అన్నాడు.

ప్రొఫెసర్ యాసూయ్ ఇంకా ఇలా అన్నాడు: "టోకియోకు దగ్గరగా వున్న మసగావ్ సైనిక స్థావరాన్ని విస్తరింపజేయడానికి వ్యతిరేకంగా జపానీస్ ప్రజలు సాగిస్తున్న ప్రతిఘటనను, అమెరికన్ పరిపాలననుంచి విడివడడానికి ఒకినావా ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని జపనీస్ ప్రజల దుస్థితికి తార్కాణంగా పేర్కొనవచ్చు. మొత్తంమీద జపాన్ దేశమే బ్రహ్మాండమైన సైనిక స్థావరంగా మార్చివేయబడింది. దీనికి వ్యతిరేకంగా ప్రతిఘటన సాగిస్తున్న జపనీస్ ప్రజలకు ధైర్యం కలగడానికి ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజల తోడ్పాటు లభించాలి.

"యాటం, హైడ్రోజన్ బాంబులకు వ్యతిరేకంగా జపనీస్ శాంతిసంఘం చేసిన విజ్ఞాపనను, అణ్వస్త్రాల నిషేధాన్ని, ఆయుధ విసర్జనను కోరడానికి ఆగష్టు ఆరవతేదీనుంచి 16వ తేదీ వరకు టోకియోలో ప్రపంచ శాంతిసభ జరపాలన్న ప్రతిపాదనను సమర్థించవలసినదిగా సమావేశాన్ని కోరుతున్నాను."

ఇటలీ ప్రతినిధి శ్రీ ఎల్. లుజాటో మాట్లాడుతూ, ఉత్తర ఆఫ్రికా, పశ్చిమ ఆసియాలలో కొత్త తరహా కలోనియలిజం రూపొందుతున్న విషయాన్ని శాంతి శక్తులు గ్రహించాలని అన్నాడు.

ప్రపంచ శాంతిసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. దస్తియార్ (ఫ్రాన్సు) పశ్చిమ ఆసియాలోని ఉద్రిక్తత, అణ్వస్త్ర పరీక్షల ప్రమాదాల దృష్ట్యా అంతర్జాతీయ పరిణామాలను సమీక్షించాడు.

భండారనాయకే సందేశం

లంక ప్రధాని శ్రీ భండారనాయకే సమావేశానికి ఒక సందేశాన్ని అందజేస్తూ సమావేశం ప్రపంచాభ్యుదయానికి అవసరమైన శాంతి సామరస్యాలను సాధించడంలో విజయంపొందగలదనే తాను ఆశిస్తున్నానన్నాడు.

కాలం ప్రతిక్షణ పరివర్తనం పొందుతున్న సమయంలో విభేదాలువివాదాలు, ఏర్పడవచ్చుననీ, వాటిని తొలగించుకొని సమాధానం కుదుర్చుకొని సామరస్య, సహకారాలను పెంపొందించుకొనడమే కర్తవ్యమని శ్రీ భండార నాయకే అన్నాడు.

మరొక ఇరవై అయిదు సంవత్సరాలపాటు కనక శాంతిని సుస్థిరంగా నెలకొల్పగలిగితే మానవుడు నూతన సంఘ వ్యవస్థను, నూతన నాగరికతను సాధించే అవకాశం పొందగలడని, మహా మారణాస్త్రాలు కనుగొనబడివున్న ప్రస్తుత సమయంలో యుద్ధమే జరిగితే మానవ జాతి వినాశం తథ్యమని కూడా లంక ప్రధాని తన సందేశంలో పేర్కొన్నాడు.

అమెరికాకు కాంగ్రెస్ సభ్యుని సూచన

వాషింగ్టన్, జూన్ 9—అణ్వస్త్రాలనుంచి రాశే మృత్యుధూళి ప్రమాదాన్ని పరిశీలించడానికి నియుక్తమైన కాంగ్రెస్ సంయుక్త ఉపసంఘం నాయకుడు శ్రీ చెట్ హొలిఫీల్డ్ నేడు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అమెరికా పెద్ద ఎత్తున అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించవలెనని సూచించాడు.

అణ్వస్త్ర ప్రమాద నివారణకు తొలి చర్యగానే అమెరికా ఈ విధానాన్ని అవలంబించాలని, అమెరికాతో పాటు బ్రిటన్, రష్యాలు కూడా అణ్వస్త్రాలను నిర్మిస్తున్నందున ఈ పోటీ ప్రపంచ వినాశానికి దారితీయకుండా ముందే వాటి పరీక్షలను విరమించే మార్గాలను గొనాలని కూడా ఈయన అన్నాడు.

హెచ్చరిక

నాసిరకపు లిక్విడ్ గ్లూకోస్ అనిల్‌వారి గ్లూకానిల్ క్రింద పంపకం చెయ్యబడుచున్నది. మరియు తరచుగా విదేశపు గ్లూకోస్ క్రింద గ్లూకానిల్ విపరీతమయిన హెచ్చు ధరలకు పంపకం చెయ్యబడుచున్నది.

సరైన సరుకు సరసమయిన ధరకు నిశ్చయంగా పొందటానికి ఉనిల్‌వారి గ్లూకానిలే కావాలనండి. డ్రం నంబర్లు సరైనవని ఫ్యాక్టరీనుండిగాని, అధికారంపొందిన స్టాకిస్టులనుండిగాని తెలుసుకొనండి.

కాల్గేట్ క్లోరోఫిల్* చిగుళ్లను గట్టిపరుస్తుందని వైద్యపరీక్షలలో రుజువైంది!

చిగుళ్లను బలపరుస్తుంది! కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టిపడడానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.

దుర్గంధాన్ని వెంటనే, గట్టిగా నిర్మూలిస్తుంది! ఇతర మామూలు టూత్ పేస్టులకంటే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలలో రుజువైంది.

దంతక్షయాన్ని నివారిస్తుంది! భుజించగానే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్లమెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించగలదు!

ఇంతకు మించిన సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్ లేదు!



* నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు.

ఇప్పుడు! ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది

కాస్ట్రోల్ గెలిచింది

జర్మన్ గ్రాండ్ ప్రిక్స్
మే 1957

500 సిసి	మొదటి	లెబరటి	గిలెరా
	రెండవ	మాసిన్‌టైర్	గిలెరా
350 సిసి	మొదటి	లెబరటి	గిలెరా
సైడ్ కార్		హిల్లెబ్రాండ్	బి.ఎం.డబ్ల్యు.

(అధికారం పూర్వకంగా ధృవీకరణకు లోబడి ఈ ఫలితములు)

Castrol MOTOR OIL

చమురులలో శ్రేష్ఠమైనది.

సి. సి. వేక్‌ఫీల్డ్ & కో లిమిటెడ్

ఇంగ్లండులో స్థాపింపబడింది. మెంబర్ల బాధ్యత పరిమితమైనది.

రాబడి పన్ను చెల్లించే ప్రజలారా!

బడ్జెట్టు ప్రతిపాదనలు చట్టంగా ప్యాసయితే, మీకు ఎలా వర్తిస్తాయో మీరు తెలిసికొన గోరుతారు గదా.

పన్ను విధింపబడదగని సాలుసరి గరిష్ఠ ఆదాయపు మొత్తం ఇప్పుడు రు. 4,200/- ఈ మొత్తం ఇప్పుడు రు. 3,000/-లకు తగ్గించడానికి ప్రతిపాదించబడి ఉన్నది.

అయితే, ప్రతిపాదింపబడియున్న ఒక రిలీఫ్ స్కీము క్రింద రు. 1,000/-లకు ఒక వ్యక్తిగత అలవెన్సు, రు. 2,000/-లకు ఒక వివాహపు అలవెన్సు, బిడ్డ 1 కి రు. 300/-ల చొప్పున ఇద్దరు బిడ్డలకు ఒక బిడ్డ అలవెన్సు ఉన్నవి. వివాహపు అలవెన్సు, బిడ్డల అలవెన్సు సాలుకు రు. 20,000/-ల వరకు రాబడి కలవారికి ఇవ్వబడును.

దీని ఫలితం

అవివాహితుడైన వ్యక్తికి, అతని మొత్తపు ఆదాయం రు. 3,000/-లు మించినచో, రాబడి పన్ను విధింపబడవచ్చును. కాని, వివాహితుడై ఇద్దరు బిడ్డలు కలిగిన వ్యక్తికి అతడి ఆదాయం రు. 3,600/-లు మించితేనే తప్ప పన్ను విధింపబడదు. నెలకు రు. 350/-ల ఆదాయం కల ఇలాంటి వ్యక్తి చెల్లించవలసిన రాబడి పన్ను సాలుకు రు. 18/-లు లేక నెలకు రు. 1/8/- మాత్రమే అవుతుంది.

పన్ను రేట్లు

ఆర్జించిన రాబడి: 'ఆర్జించిన' రాబడులకు, అనగా జీతం, వృత్తి, వ్యాపారములమీద, రాబడులమీద రేట్లు తగ్గింప తలపెట్టబడినది. వివాహితుడై ఇద్దరు బిడ్డలు గల ఒక వ్యక్తికి ఇప్పుడు చెల్లింపవలసినట్టి, ఈ పైన ప్రతిపాదింపబడినట్టి పన్నులు దిగువ చూపబడినవి.

మొత్తపు ఆదాయం	ఇప్పటి పన్ను	ప్రతిపాదింపబడిన పన్ను
రు. 3,600	లేదు	లేదు
రు. 4,200	,,	18
రు. 5,000	94	42
రు. 9,600	461	401
రు. 15,000	1230	1095
రు. 25,000	3772	3693
రు. 48,000	16438	15138

ఈ రేట్లు ఇంచు మించు ప్రపంచం అంతటిలోను మిక్కిలి తక్కువైనవి

ఆర్జింపని రాబడులు: ఆర్జింపని రాబడులు, అనగా పెట్టుబడులమీద, ఆస్తినుంచి రాబడులమీద ఒక సర్‌ఛార్జి విధింప ప్రతిపాదింపబడియున్నది. సాలుకు రు. 7,500/-ల వరకు రాబడులమీద మాత్రము ఎట్టి సర్‌ఛార్జియును విధింపబడదు.

నిలవచేయుటకు ప్రోత్సాహం

10 సంవత్సరముల ట్రెజరీ సేవింగ్సు డిపాజిటు సర్టిఫికెట్టు, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు, లేక పోస్టాఫీసు క్యాష్ లేక నేషనల్ సేవింగ్సు మరియు నేషనల్ ప్లాన్ సర్టిఫికెట్లమీది వడ్డీకి ఇదివరకే పన్ను పూర్తిగా రాయితీ చేయబడియున్నది. క్రొత్త నేషనల్ ప్లాన్ సేవింగ్సు సర్టిఫికెట్ల మీది వడ్డీకి కూడ ఇలానే పన్ను రాయితీ చేయబడును. ఇదిగాక, జీవిత భీమాలో సేవింగ్సు మీద, లేక ప్రావిడెంట్ ఫండుకు కాంట్రిబ్యూషన్లమీద సాలుకు రు. 8,000 ల వరకు లేక సాలుసరి ఆదాయంలో 5 వ వంతు—ఏది తక్కువైన, అంతకుమీద రాబడి పన్ను రిబేటు ఇవ్వబడుతున్నది. ఇది ఇప్పుడు సాలుసరి ఆదాయంలో నాలుగవ వంతుకు హెచ్చింప ప్రతిపాదింప బడియున్నది.

మీ ఆదా ఎక్కువ చేసికొనండి

మరియు

పన్ను ఎక్కువ ఆదా చేసికొనండి

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవెన్యూ, భారత ప్రభుత్వము

DA-57/66

ప్రకటనలు

ప్రకటన

బొంబాయి మిక్కిలి కేంద్ర స్థానమైన ప్రదేశంలో నిర్మింపబడిన క్రొత్త భవనంలో పెద్ద తరంలకు కౌలు బాడుగ పద్ధతిమీద స్థలము బాగా లభించగలదు. లిఫ్టులతోను, అధునాతన పారిశుద్ధ్యపు ఏర్పాట్లతోను ఈ భవనము సొగసుగా నిర్మింపబడియున్నది. మొత్తం వైశాల్యం ఇంచుమించు 20,000 చ. అడుగులు. ప్రతి అంతస్థును ఇంచుమించు 3,400 అడుగులు, పూర్తిగా గాని కొంతగాని ఇవ్వబడును. వివరములకు:

Mali Ram Mittal, 2nd Floor, 51, Mahatma Gandhi Road, Bombay-1.

ఉచిత ఆయుర్వేద రిఫ్రెషర్ క్లాసులు

15 వ తేదీ జూన్ 57 నుండి ప్రారంభింపబడనున్నవి. ఒక బ్యాచి 10 దినములవరకు జరుగును. ప్రతి క్లాసుకు 60 అభ్యర్థులు తీసుకోబడుదురు. వివరములకు: 4 అణాలు ఎం. ఒ. ద్వారా పంపండి. ఆయుర్వేద విద్యాస్థానము, పి. ఒ. జమ్మికుంట. (సి. రైల్వే)

ఆంధ్ర టెక్నికల్ కాలేజి

రామాటాకీస్ఎదుట, గాంధీనగరం, విజయవాడ 2. ఓవర్సీస్ మరియు డ్రాఫ్ట్సుమెన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

బందరు షార్కి మెమోరియల్ ఆడపిల్లల ట్రెయినింగ్ స్కూలు కరస్పాండెంట్ ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, ఈ 1-7-57 తేదీ నుండి ఆడపిల్లలకు సెకండరీ గ్రేడు జూనియరు సెక్షను ప్రారంభింపబడును. కాన విద్యాయోగ్యత ఉన్నవారు వారి లు వెంటనే పంపుకోవలయును.

మరియు రైల్వే టెలిగ్రాఫిస్టులుగను, వర్గులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను పని చేయుటకు ట్రెయినింగ్‌కు అభ్యర్థుల (స్త్రీలు, పురుషులు) వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు—ఎస్. ఎస్. ఎల్. సి. వరకు. దరఖాస్తు అణాల (25 న.పై.) తో వ్రాయండి: Selection Committee" Telegraph and Wireless Training College' Guntur-2.

వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగ ప్రకటించున దేమనగ విశాఖపట్నం వెజిటబుల్ ఆయిల్ (ప్రాడక్ట్సు) లిమిటెడ్, బొబ్బిలి యొక్క భూములు, కట్టడములు, మెషినరీలను రు. 5,92,084-12-0 [illegible] 55 నుండి రు. 2,56,453 ల మీద 7½% న వడ్డీతోను, 1-6-55 నుండి రు. 2,83,050 ల మీద 5% న వడ్డీతోను ఖర్చులను పూర్తి పరిష్కారపు తేదీవరకు [illegible] నుటకు 1864 సం.పు ఆక్టు II [illegible] బొబ్బిలి తాలూకా [illegible] రైల్వే) లో అమ్మ [illegible] నులను కోరిగాని, స్వయ [illegible] సముదారువద్ద పొందవచ్చును.

కె. రామకృష్ణారెడ్డి, బి. ఏ., ఎస్టేటు మానేజరు, బొబ్బిలి.
ఎస్టేటు మానేజరు ఆఫీసు, బొబ్బిలి.

ఆంధ్రప్రభ **12-6-57**

సచిత్ర వార పత్రిక

ఇందులో...

★ "ఆ పల్లెటూరి మెల్లకన్ను పిల్లను నేను పెళ్ళి చేసుకోవాలా" అంటాడు సుబ్బారావు. "వాడికి జనరల్ నాలెడ్జీ లేదు. నేను చేసుకోను" అంటుంది సుబ్బులు.... జీవితం : జీవితం

★ మీరట్ సైనిక గుడారాలలోని సైనికులు నిద్రిస్తున్నారు. నలుగురు ఆశ్వికులు వచ్చా రక్కడికి. వారిచేతుల్లో ఎఱ్ఱ తామరపూలు వారు తెచ్చిన సందేశం?.... రక్త కమలం

★ "కన్నీటి కాలువ" సినిమాలో కన్పించింది ఆ దాసీ పిల్ల 'సత్తి' అంటుంది లక్ష్మీదేవి. "కాదు కాదు ఛాయాదేవి" అంటాడు నాయుడు. తారాపథాన్నందుకొన్న దాసీపిల్ల కథసం.... సత్తి

★ ఆమె పేరు ఉషా రాణి. తల్లి పేరు జయమణి. సంస్కృతం, తెలుగూ బాగా చదువుకొని సంగీత విశారదయై కులవృత్తిని విసర్జించి పెళ్లి చేసుకొన్నది. కానీ....
మసిబొగ్గులో మాణిక్యం కన్పించే మనోహర ఘట్టం....
అనాథ హృదయాలు [సీరియల్]

★ ఆదోని సమీపంలో వందవాగిలికి హరివాణానికీ మధ్య....
రెండు సమాధులు

★ మరో మూడు కథలు: అభాగిని; సాధన; పరధ్యానం

★ మణి మంటప క్షేత్రం [బొమ్మలతో వ్యాసం]

★ "ఫోర్‌సైట్ సాగా" నవలా పరిచయం; క్రాస్ స్టిచ్ [ప్రమదావనం]

★ మత్స్య సామ్రాజ్యం [పెద్ద కథ]; అమృత జలం [బాలప్రభ]

★ చలన చిత్రాలు దిగుమతి నిర్బంధాలు [వ్యాసం]
తెరముందు తారలు - కొత్త శీర్షిక [చిత్రప్రభ]

★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ....

64 పేజీలు వెల 25 నయాపైసలు

కలకత్తాలో శీతజ్వర తీవ్రత - మొత్తం 47 మంది మృతి

ఇతర ప్రాంతాలలో ఇన్‌ఫ్లుయెంజా తగ్గుదల

కలకత్తా, జూన్ 10— గత రెండువారాలుగా కలకత్తా నగరంలో అతి ఉధృతంగా వున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు తగ్గకపోగా, గత 24 గంటలలోను మరొక 12 మంది మరణించడంతో, ఈ అంటువ్యాధివల్ల కలకత్తాలో మరణించిన వారి సంఖ్య 47 వరకు పెరిగింది.

కలకత్తాలోను, నగర పరిసరాలలోను గల ఆసుపత్రులలోని ఔట్‌డోర్ పేషెంట్స్ చికిత్సా కేంద్రాలలో నేడు 1200 మందికి ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలకు మందు ఇవ్వబడినవి. కిటకిటలాడుతున్న ప్రయివేట్ ఆసుపత్రులలో ఎంతమంది చికిత్స పొందుతున్నదీ తెలియలేదు.

నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ప్రకటన చేస్తూ నగరంలో ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి ప్రబలగా వ్యాపిస్తున్నందున ఆందోళనను వ్యక్తపరచి, కలకత్తా, హౌరాలలో వేసంగి సెలవుల అనంతరం తెరువవలసిన విద్యా సంస్థలన్నింటినీ ఈ నెలాఖరు వరకు తెరువరాదని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినట్టు వివరించారు. ప్రయివేటు విద్యా సంస్థలను కూడా ఇలాగే ఈ నెలాఖరుకుగాని తెరువరాదని ప్రభుత్వంకోరనున్నదని తెలిపారు.

ఈ నెలాఖరువరకు మునిసిపల్ స్కూల్స్‌ను తెరువరాదని కార్పొరేషన్ ఉత్తరువుచేసింది.

రంగూన్ నుంచి వచ్చిన ఒక ప్రయాణీకుని డమ్‌డమ్ విమానాశ్రయాధికారులు క్వారంటైన్‌లోనుంచి, అంటువ్యాధుల ఆసుపత్రికి పంపించారు.

పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటన చేస్తూ వ్యాధి తగులుతున్నవారి సంఖ్య పెరగడం తగ్గినందున క్లిష్టపరిస్థితి దాటి పోయినట్లే నన్నారు.

ఇన్‌ఫ్లుయెంజా నివారణకు మందులు పంచిపెట్ట బడుతున్నకేంద్రాలలో జనసమ్మర్దం తగ్గుతున్నదని కూడా ఆయన అన్నారు. అయితే, ఇంత మాత్రం చేత ఈ అంటు వ్యాధి అదుపులోనికి వచ్చిం దనుకొనరాదని కూడా ఆయన అన్నారు.

కలకత్తాలోని ట్రాపికల్ మెడిసిన్ స్కూలులో ఇన్‌ఫ్లుయెంజా క్రిమిని గురించి పరిశోధన జరుగుతున్నది. ఈ కేంద్రానికి చెందిన ఒక నిపుణుడు తమ పరిశోధనల ఫలితాలను గురించి వివరిస్తూ ఈ క్రిమి ఇంతవరకు మన దేశానికి తెలిసింది కా దన్నారు.

ఢిల్లీలో 20,000 మందికి జ్వరాలు

న్యూఢిల్లీ, జూన్ 10— పది రోజులుగా ఢిల్లీనగరాన్ని పీడిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగ్గిన సూచనలు కనుపించడంలేదు.

గత ఆదివారానికి తెలిసిన లెక్కలు బట్టి ఇంతవరకు 20,000 మందికి ఈ వ్యాధి సోకినట్టు తెలుస్తున్నది.

ఏ కార్యాలయాన్ని అయినాసరే, ఏ హోటల్‌ను అయినా, లేదా బహిరంగ సమావేశ స్థలినె నానరే మూసివేయడానికి ఉత్తరువులు జారీ చేసే అధికారాన్ని డిప్యూటీ కమిషనర్‌కు ఇస్తూ ఢిల్లీ చీఫ్ కమిషనర్ నేడొక ప్రకటన చేశారు.

జనసమ్మర్దం విశేషంగావున్న ప్రాంతాలలో అంటువ్యాధి ప్రబలకుండా చూడ్డానికై మూసివేయవలసిన రెస్టారెంట్ల జాబితాను ఢిల్లీ ఆరోగ్యశాఖ డైరెక్టర్ తయారుచేస్తున్నారు.

సినిమాలు, విద్యాసంస్థలు, స్విమ్మింగ్‌పూల్స్ మున్నగునవి ఇదివరకే మూసివేయబడినవి.

గత వారాంతంలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన చికిత్సా కేంద్రాలలో 800 మంది ప్రభుత్వోద్యోగులు చికిత్స చేయించుకున్నారు.

రోగులకు పంచిపెట్టడానికై ఢిల్లీ మునిసిపల్ కమిటీకి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చాలా మందులు ఇచ్చింది.

పోస్టల్ శాఖ సిబ్బందిలో గైర్ హాజరు సంఖ్య పెరిగిపోవడంచేత పాత ఢిల్లీలోను, కొత్త ఢిల్లీలోను బట్వాడా సౌకర్యాలను తగ్గిస్తూ ఢిల్లీ సర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ నేడొక ప్రకటన చేశారు. ఇకనుంచి రోజూ ఉదయం 10-30 గంటలకు మాత్రమే ఉత్తరాలు బట్వాడా చేయబడగలవు.

14 వ తేదీనుంచి ప్రారంభం కావలసిన ఫుట్‌బాల్ పందెములను రద్దుచేసినట్లు ఢిల్లీ ఫుట్‌బాల్ అసోసియేషన్ గత రాత్రి ఒక ప్రకటన చేసింది.

రాజస్థాన్‌లో

జైపూర్, జూన్ 10—రాజస్థాన్‌లో ఇంతవరకు 120 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలింది. వీరిలో 77 మంది జైపూర్‌లోనివారే.

పంజాబ్‌లో

చాండిఘడ్, జూన్ 10—పంజాబ్ రాష్ట్రంలో 64 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినట్టు వార్తలు అందినవి. ఇందు 40 దాకా ఢిల్లీని అనుకొనివున్న గుర్గాంవ్ జిల్లాకు చెందినవే. ఢిల్లీనుంచి వచ్చేవారిని పరీక్షించి, మరీ వారిని రాష్ట్రంలోనికి రానివ్వడానికై అనేకచోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటుచేయబడినవి.

బెంగుళూరులో వ్యాధి ఉధృతం

బెంగుళూరు, జూన్ 10—ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి నేడు ఇక్కడ బాగా ఉధృతమైంది. నేడు ఒక్క రోజునే 1,081 మందికి వ్యాధి తగిలింది. గత 14 రోజులుగా ఇంతమందికి ఎన్నడూ ఈ వ్యాధి సోకలేదు. వ్యాధి ప్రారంభమైన లగాయతు వ్యాధిగ్రస్తులైన వారి సంఖ్య మొత్తం 2,431 అయింది.

బొంబాయి రాష్ట్రాన్ని ఆనుకొని వున్న మైసూరు రాష్ట్రానికి చెందిన ప్రాంతాలు బెల్గాం, బీజాపూర్, ఉత్తర కెనరా, ధార్వార్‌లలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వ్యాపించే ప్రమాదం కలదని హెచ్చరిస్తూ, దాని నిరోధానికై తగు చర్యలు తీసుకొనడానికి అధికారమిస్తూ మైసూరు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

15 వ తేదీన బెంగుళూరులో జరగవలసిన అఖిల భారత హింద్ మజ్దూర్ సభ వార్షిక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ఆహ్వాన సంఘం నేడు ప్రకటించింది.

మద్రాసులో

మద్రాసు, జూన్ 10—మద్రాసులో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి బాగా తగ్గిపోయిందని, గత వారంతో పోల్చి చూస్తే ఈ వారంలో కొత్త రోగుల సంఖ్య నాటికి 50 వంతులకు పడిపోయిందని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ ప్రకటించారు.

విద్య సంచార వైద్య బృందాలు నగరంలో తిరిగి మొత్తం 1,723 మందికి చికిత్స చేసినవి.

గత 8 వ తేదీన అంటువ్యాధుల ఆసుపత్రిలో ఒకరు మరణించడంతో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివల్ల మద్రాసులో మొత్తం ఏడుగురు మరణించారని వివరించబడింది.

కర్నూలులో నర్సుల డిటెన్షన్

కర్నూలు, జూన్ 10— కర్నూలులోని నర్సుల ట్రెయినింగ్ స్కూలులో శిక్షణ పొందుతున్న ఏడుగురు నర్సులు విశాఖపట్నంనుంచి ఇక్కడికి తిరిగి రాగా, ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఇతరులకు తగులకుండా నిరోధించడానికై ఆ ఏడుగురిని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు ప్రత్యేకంగా వుంచారు.

విశాఖపట్నంలో జరిగిన పరీక్షలకు హాజరు కావడానికి వెళ్లిన 18 మందిలోను గతశనివారం నాడు తిరిగివచ్చిన ఏడుగురికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలింది. అందుమీదట వారిని ప్రత్యేకంగా వుంచి, వ్యాధి ఇతరులకు తగులకుండా చేయడానికి స్థానిక ఆరోగ్య శాఖాధికారులు ఇలా నిర్ణయించారు.

నెల్లూరులో ఇన్‌ఫ్లుయెంజా

నెల్లూరు, జూన్ 4—గత వారం పది రోజులుగా ఈ పట్టణంలో జ్వరపీడితుల సంఖ్య ఎక్కువవుతున్నట్టు తెలుస్తున్నది. కొందరు ఇది ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సూచనలని అభిప్రాయపడుతున్నారు.

గత శని, ఆదివారాలలో నెల్లూరు పట్టణంలోను, చుట్టుప్రక్కల వర్షం బాగా పడింది. మెట్ట తాలూకాలలో కూడా వర్షం కురిసింది. దాదాపు నెల రోజులుగా వేసవి ఎండల బాధతో విసిగిన ప్రజానీకమునకు ఈ వర్షం మూలంగా వాతావరణం చల్లబడడంతో కొంత హాయి సమకూరినది.

పెన్నానదిలో దాదాపు పది అడుగుల నీరు ప్రవహిస్తున్నది.

"విజయవాడలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి" నిజంకాదట

విజయవాడ, జూన్ 9—విజయవాడలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాపిస్తున్న వార్తను విజయవాడ గవర్నమెంటు హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ త లేటి కనకరాజుగారు ఖండించారు.

ఫ్లూలని చెయ్యబడుతున్న కేసులు స్వల్ప

కృష్ణా పుష్కరం యాత్రికులకు హెచ్చరిక

విశేషంగా రావలదని

హైదరాబాద్, జూన్ 10—నేడు ఇక్కడ సమావేశమైన మెడికల్, ప్రజారోగ్య శాఖాధికారులు వచ్చే కృష్ణాపుష్కరాలను స్థానికరాష్ట్రము ప్రకటించి, అక్కడికి విశేషంగా యాత్రికులు రాకుండా నిరుత్సాహపరచాలని, ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వ్యాప్తిని అరికట్టడాని, ఇది అవసరమని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

12 ఏళ్ల కొకసారి వచ్చే పుష్కరం జూన్ 19 వ తేదీ నుంచి ప్రారంభమై 15 రోజుల వరకు జరుగనున్నది. ఈ 15 రోజులలోను అనేక లక్షల మంది కృష్ణా నదిలో స్నానంచేసి, పుష్కరాలు పెట్టుకోడానికి వస్తారు. నది పొడుగునా అనేక ప్రాంతాలలో పుష్కరాలకు ఏర్పాట్లు చేయబడినప్పటికీ, విజయవాడకే చాలా ఎక్కువమంది వస్తారు. రాష్ట్రంలోను, ముఖ్యంగా రాజధాని నగరంలోను ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి పరిస్థితిని గురించి కూడా ఈ సమావేశం చర్చించింది.

వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి కూడా సమావేశం చర్చించింది. ముఖ్యమైన రైల్వే కూడలి ప్రాంతాలు విజయవాడ, కాజీపేట మున్నగు వాటిలో ఇన్‌ఫ్లుయెంజా రోగులను పరీక్షించి, వారిని అక్కడే వుంచి, వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా చేయాలని కూడా నిర్ణయించింది.

ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఒక కమిటీగా ఏర్పడి, ప్రతి వారం సమావేశమై రాష్ట్రంలో అంటువ్యాధి పరిస్థితిని, దాని నరికట్టడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించాలని కూడా తీర్మానించబడింది.

వేసంగి సెలవుల అనంతరం తెరువవలసిన విద్యా సంస్థలన్నీ 24 వ తేదీ వరకు వాయిదా వేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఇన్‌ఫ్లుయెంజాను అంటువ్యాధిగా, ప్రకటిస్తూ అంటువ్యాధుల చట్టంకింద ఈ వ్యాధి సోకినవారు వెంటనే అధికారులకు తెలియజేసి తీరాలని ప్రభుత్వం ప్రకటించింది.

నేడు ఫీవర్ ఆసుపత్రిలో మరొక మంది రోగులు చేరారు. వీరితో ఆసుపత్రులలో చేరిన వారి సంఖ్య మొత్తం 82 అయింది. వీరిలో 32 మంది వ్యాధి తగ్గినందున ఇళ్లకు పంపించివేయబడినారు.

విశాఖపట్నంలో ఒకరికి, కడపలో 13 మందికి, వరంగల్‌లో నలుగురికి గుంటూరులో ఏడుగురికి, కర్నూలులో ఏడుగురికి ఈ వ్యాధి తగిలినట్టు రిపోర్టులు వచ్చినవి. అయితే, రాజధానిలోగాని, ఇతర పట్టణాలలోగాని జననష్టం సంభవించలేదు.

జనతా భీమా పథకం

హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, జూన్ 9—ఇండియా జీవిత భీమా కార్పొరేషన్ వారి జనతా పథకానికి ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకటరావు గారు నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

తూర్పు గోదావరిజిల్లాలోని కాకినాడలోకూడా ఆ పథకం నేడు అమలులోకి తీసుకొనిరాబడింది.

మంత్రి శ్రీ వెంకటరావుగారు స్కీముకు ప్రారంభోత్సవం చేస్తూ, విదేశ సహాయం పై హెచ్చుగా ఆధార పడకుండా దేశాభివృద్ధి సాధనకు గల ఉత్తమ మార్గం పొదుపు చేసిన సొమ్మును అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడిగా సమకూర్చడమేనని తెలిపారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని కార్మికులలో జీవిత భీమా పథకం విషయమై ప్రచారం జరపడంలో పూర్తి సహకారం మివ్వగలమని హైదరాబాద్ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ మహదేవ్‌సింగు, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హైదరాబాద్ శాఖాధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎల్. కె. మహేంద్రగార్లు హామీ యిచ్చారు.

మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిసిటీ కేంద్రంలో ఒక ఫిట్టర్ మృతి

కటక్, జూన్ 30—మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్‌హౌస్‌లోని ఫిట్టర్ శ్రీ ఐ. యస్. కృష్ణమూర్తి గత గురువారంనాడు జెనరేటర్‌లో చిక్కుకొని మరణించాడని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

17000 కిలోవాట్ల ఎలెక్ట్రిసిటీ ఉత్పత్తి చేసే జెనరేటర్‌లో ఆతడు మరమ్మత్తులు చేస్తూవున్నాడని, అతడు జెనరేటర్‌నుంచి బయటికి రాకపూర్వమే, అది తిరగడం మొదలెట్టి, అతడు మరణించినాడని తెలుస్తున్నది.

జ్వరాలేనని, జ్వరాల నివారణకు, చికిత్సకు హాస్పిటల్ అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలియజేశారు.

884 మంది మరణం

ఫిలిప్పీన్స్‌లో

మనిలా, జూన్ 10—ఫిలిప్పీన్స్ దీవులలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలి మొత్తం 884 మంది మరణించారని ఆరోగ్య శాఖాధికారులు నేడు వెల్లడించారు. మొత్తం 3,00,883 మందికి ఈ వ్యాధి సోకింది. పట్టణాలలో ఈ వ్యాధి అదుపులోనికి వచ్చినప్పటికీ గ్రామాలలో ఇంకా ఉధృతంగానే వున్నది కూడా ఈ అధికారి అన్నారు.

ఫిలిప్పీన్స్ జనాభా మొత్తం 220 లక్షలు. ఇందులో పది లక్షలమంది మనిలా నగరంలోనే వున్నారు.

థాయ్‌లెండ్‌లో

బ్యాంగ్‌కాక్, జూన్ 10—దేశంలోని 63 రాష్ట్రాలలోను 61 రాష్ట్రాలలో ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగావున్నదని ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు.

ఇంతవరకు 1,95,000 కేసులు సర్టు ఆయినవని, 11 మంది మరణించినారని కూడా ఈ అధికారులు వివరించారు.

నిజాం ఫర్మానా ఫోర్జరీ కేసు

ఉర్దూ పత్రిక ఎడిటర్‌కు ఆరుమాసాల శిక్ష

మరొక ముద్దాయిపై కేసు కొట్టివేత

హైదరాబాద్, జూన్ 10— హైదరాబాద్‌జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ శంకరప్రసాద్ నేడు "ఫర్మానా ఫోర్జరీ కేసు"లో ఉర్దూ పత్రిక "నయాజిందగి" (ఈ పత్రిక ఇప్పుడు లేదు) ఎడిటర్ ప్రొఫెసర్ జె. ఎస్. షెర్మాన్‌ను దోషిగా నిర్ణయిస్తూ తీర్పు చెప్పారు.

ఇండియన్ పీనల్‌కోడ్‌లోని 469, 471 సెక్షన్‌ల క్రింద ఆరు మాసాల జెయిలు శిక్షను, 500రూపాయల జరిమానాను (జరిమానా చెల్లించక పోతే మరి మూడు మాసాల జెయిలు శిక్ష) ఆయనకు మేజిస్ట్రేట్ విధించారు.

ఇదే కేసులో మరొక ముద్దాయి అయిన "మిలాప్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ యుద్‌వీర్‌పై నేరం కొట్టివేయబడింది.

నిజాం నవాబ్ జారీచేసినట్టు చెప్పబడుతున్న ఒక "ఫర్మానా" లోని అంశాలుగల దొంగ లేఖను సృష్టించి, అది ఫోర్జరీ చేయబడిన లేఖగా తెలిసి వున్నప్పటికీ 'నిజమైన' అధికారపత్రంగా 1953 ఏప్రిల్ 10 వ తేదీన ఉర్దూ వారపత్రిక "నయాజిందగి" లో ప్రచురించినట్టు శ్రీ షెర్మాన్‌పై నేరాలు ఆరోపింపబడినాయి. ఆ దొంగ లేఖను "మిలాప్" అనే పత్రిక కూడా ప్రచురించింది. తర్వాత బొంబాయిలోని "బ్లిట్జ్" లో ప్రచురించబడింది.

నిజాం నవాబ్ జారీచేసినట్టు ఆరోపింపబడుతున్న ఫర్మానాలో సర్ఫే—ఖాస్‌లో (నిజాం సొంత కమతం) పనిచేసే ఉద్యోగులలో పింఛను పుచ్చుకోడానికి అర్హులైన వారిని పదవులనుంచి విరమింపజేయడానికి, అంతకంటె తక్కువ సర్వీస్ గల ఉద్యోగులకు నష్టపరిహారం చెల్లించి, సర్వీసునుంచి తొలగించడానికి నిజాం నిర్ణయించినట్టు ప్రకటించబడింది.

ఈ కేసులో శ్రీ షెర్మాన్‌ను దోషిగా నిర్ణయిస్తూ, ఆయన పవిత్రమైన జర్నలిజం సూత్రాలను అతిక్రమించినట్టు మేజిస్ట్రేట్ పేర్కొన్నారు.

శ్రీ యుద్‌వీర్‌పై నేరాన్ని కొట్టివేస్తూ, "నయాజిందగి" లో అంతకుముందే ప్రచురించబడిన పత్రం నకలును ఆయన ప్రచురించినాడని, అందువల్ల ఆయనపై 471 వ సెక్షన్ క్రింద నేరం ఆరోపించడానికి వీలులేదని మేజిస్ట్రేట్ చెప్పారు.

ఆయనపై పరువు నష్టం దావాను వేయవచ్చునని, అయితే, నష్టపడినవ్యక్తి ఫిర్యాదును చేసినప్పుడు మాత్రమే ఆయనపై పరువు నష్టం కేసును కోర్టు విచారించగలదని మేజిస్ట్రేట్ తెలిపారు.

మేజిస్ట్రేట్ తన తీర్పులో ఇంకా యిలా చెప్పారు:—

"నిజాం చాలా మతతత్వంతో వ్యవహరిస్తున్నట్టు నిరూపించడానికి శ్రీ యుద్‌వీర్ తన ప్రయత్నాలలో పరిమితులను అతిక్రమించి ప్రభుత్వం, ముఖ్యమంత్రుల చిత్తశుద్ధిని శంకించేవరకు వెళ్లాడు. ఈ ముద్దాయిపై ఈ కారణాను పురస్కరించుకొని పరువునష్టం కేసును ఆరోపించవచ్చు. ఎవ్వరూ పరువునష్టం దావాను వెయ్యనప్పుడు, ఆ పత్రాన్ని ప్రచురించిన "బ్లిట్జ్" ఎడిటర్‌ను ప్రాసిక్యూషన్‌వారు కేసునుంచి మినహాయించినప్పుడు ఆకారణాలపైనే శ్రీ యుద్‌వీర్‌ను శిక్షించడం న్యాయంకాదు. కాబట్టి ఆయనపై నేరాన్ని నేను కొట్టివేస్తున్నాను."

నిజాం సొంత కమతంలో పనిచేసే హిందూ ఉద్యోగులను తొలగించడానికి ఫర్మానా జారీచేయబడినట్టు ఆరోపింపబడింది.

స్థానిక పత్రికలలోను, బొంబాయి పత్రికలలోను "ఫర్మానా" ఫొటోల నకళ్లు ప్రకటింపబడడంతో నిజాం ఆర్థిక సలహాదారు ఆ లేఖ వాస్తవమైనది కాదని పేర్కొంటూ ప్రకటన చేశారు. ఈ ప్రకటనను 'నయా జిందగి', 'మిలాప్' ఎడిటర్లు సవాలు చేశారు. తర్వాత 1953 మేలో నిజాం తరపున ఆర్థిక సలహాదారు ఫిర్యాదు చేశారు. ఈలోపుగా కోర్టువారి అనుమతితో పోలీసులు ఈ కేసు గురించి దర్యాప్తు ప్రారంభించారు.

పోలీస్ చర్యకు ముందు, ఆ తర్వాత కూడా నిజాంను అపఖ్యాతిపాలు చేయడానికి నిరంతర ఉద్యమం కొనసాగింప బడిందని ప్రాసిక్యూషన్ వారి వాదం. ఆ పత్రికలలో ప్రచురించబడిన లేఖ ఫోర్జరీ చేయబడిందని, రాజప్రముఖ్ పదవినుంచి నిజాంను తొలగించే దురుద్దేశంతో ఆ లేఖ ప్రచురింపబడిందని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

మొదటి ముద్దాయి తరపున చేయబడిన వాదనలలో ఆ "దొంగ" లేఖను అజార్‌హుస్సేన్ అనే వ్యక్తి మొదటి ముద్దాయికి యిచ్చినాడని, దాని సత్యాసత్యాల గురించి వాకబు చేయడానికి ముద్దాయి ప్రయత్నించలేదని ప్రకటించబడింది.

మేజిస్ట్రేట్ తన తీర్పులో ఇంకా యిలా తెలిపారు:—

"ఈ కేసులో ప్రకటించబడిన విషయాలను బట్టి, అప్పటి రాజకీయ కార్య కలాపాల దృష్ట్యా చేయబడిన వాదనల్నను బట్టి ఆ "దొంగ" లేఖ ప్రచురింపబడినప్పుడు కొన్ని సమస్యలపై ప్రభుత్వానికి ప్రతికూలంగా వ్యవహరిస్తున్న ఒక చిన్న వర్గం వున్నట్టు అర్థ మవుతున్నది. రాజప్రముఖ్ పదవిని ఏర్పాటు చేయడాన్ని ముఖ్యంగా రాజప్రముఖ్‌గా నిజాంను నియమించడాన్ని ఆ వర్గం వారు ప్రతిఘటిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రముఖ సంపాదకులపై నేరాలుమోపడంవల్ల ఈ చిన్న ఫోర్జరీ కేసుకు ప్రాధాన్యం వచ్చింది.

1953 అక్టోబర్‌లో ఈ కేసు పెట్టబడింది. ఈ కేసును అప్పటినుంచి ఇప్పటివరకు పదిమంది మేజిస్ట్రేట్‌లు విచారణ జరిపారు. ఆఖరుకు ఈ కేసు "డినోవో" వాదనల విచారణకు నా దగ్గరికి వచ్చింది.

"వివాదాస్పదమైన ఆ లేఖలో హిందూ ఉద్యోగుల గురించి ప్రస్తావించడం ఈ వివాదానికి కారణంగా వున్నది. నిజాంకు మతతత్వం ఆపాదించి, రాజప్రముఖ్‌గావుండడానికి అనర్హుడని నిరూపించడానికి ఆ లేఖ ఉపయోగింపబడింది. నిజాం ఆర్థిక సలహాదారు, మిలిటరీ అడ్వయిజర్ శ్రీ ఇ. ఎడ్రూస్ అట్టి లేఖగాని, ఫర్మానా గాని జారీచేయబడలేదని ప్రకటించారు. 1950 జనవరి 21 వ తేదీ నుంచి అంటే ఇండియా రిపబ్లిక్‌గా అవతరించిన నాటి నుంచి ఎట్టి ఫర్మానా జారీ చేయబడలేదని ఆర్థిక సలహాదారు వాదం. ఈ కేసులో ప్రకటించబడిన సాక్ష్యాన్నిబట్టి, పత్రికలలో ప్రచురించబడినలేఖ ఫోర్జరీ చేయబడిన పత్రంగా నిర్ణయించడానికి తగినన్ని ఆధారాలు కనిపిస్తున్నాయి.

"జర్నలిస్టు తనకు గల హద్దులలో నిర్వర్తించవలసిన బాధ్యతలు వున్నాయి. గవర్నర్, రాజప్రముఖ్‌ల వంటి ప్రధాన వ్యక్తులను విమర్శించేటప్పుడు జాగ్రత్త వహించడం ఆయన ధర్మం. తప్పుడు సమాచారాన్ని ప్రకటించకుండా వుండడం ఆయన విధ్యుక్తధర్మం. అతడు అభిప్రాయాలను ప్రకటించడంలో చాలా జాగ్రత్త వహించాలి. ఈ కేసులో శ్రీ షెర్మాన్ ఫోర్జరీ చేయబడిన పత్రాన్ని ప్రచురించడమే గాకుండా, చాలా ఆక్షేపణీయమైన భాషలో కోపాన్ని కలిగించగల రీతిలో తన అభిప్రాయాలను ప్రకటిస్తూ వ్యాసాన్ని ప్రచురించినట్టు నేను కనుగొన్నాను. ఇందుకు కూడా ఏదో దురుద్దేశం వెనకాల వున్నట్టు నాకు అర్థమవుతున్నది. మన పవిత్ర రాజ్యాంగం పత్రికా స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది. అయితే, అందువల్ల బాధ్యతారహితంగా భారీ ప్రకటనకు నిర్నిబంధమైన హక్కు వున్నట్టు కాదు. హద్దులు లేకుండా, క్రమం లేకుండా భాషను వినియోగించడానికి అనుమతి ఇవ్వడమంటే స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగపరచడమే. ఒక వ్యక్తిపై శీలానికి, లేదా పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించ గల ఆరోపణలను అనధికారపూర్వకంగా చేయబడినప్పుడు ఆ వ్యక్తినుంచి సమాధానంగురించి తెలుసుకోకుండానే వార్తాపత్రికలలో వాటిని ప్రచురించడం సంపాదకునికి తగదు. తీవ్రమైన ఆరోపణలు చేయబడిన కేసు లన్నిటిలో అట్టి అవకాశాలను ఇవ్వడం ఉత్తమ సంప్రదాయం."

ఫర్మానా ఫోర్జరీ కేసులో తీర్పు చెప్పబడిన వెంటనే సికిందరాబాద్‌జిల్లా, సెషన్స్ జడ్జి ముందు శ్రీ షెర్మాన్ తరపున బెయిల్ దరఖాస్తు దాఖలు చేయబడింది. ఆ జడ్జి బెయిల్ మంజూరుచేశారు.

హైదరాబాద్‌లోని మెడికల్ కాలేజీలు

ప్రవేశం విషయమై ప్రభుత్వం వివరణ

హైదరాబాద్, జూన్ 10—హైదరాబాద్ నగరంలోని మెడికల్‌కాలేజీలలో చేరదలచిన ఆంధ్ర ప్రాంతం అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కలిగించింది.

నేడు ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఇలా వుంది:

"ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీలలో ప్రవేశం స్థూలంగా తెలంగాణా ప్రాంతం విద్యార్థులకే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కారణంగా హైదరాబాద్‌కు తరలివచ్చిన వారి పిల్లలకు కూడా అర్హతనుబట్టి ఉన్న సీట్లలో ప్రవేశానికి అవకాశం కలిగించబడుతుంది.

"ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీలలో మాటికి 10, 15 సీట్లు క్రమంగా లోగడ హైదరాబాద్ సంస్థానంలో చేరిన మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాల విద్యార్థులకు ప్రత్యేకించబడ్డాయి. హైదరాబాద్ స్కూళ్లలోని మరాఠ్వాడా, కర్నాటక విద్యార్థులకు కూడా ఈ అవకాశం కల్పించబడింది.

దరఖాస్తులకు ఆఖరు గడువు జూన్ 25 వ తేదీ. ఇంటర్వ్యూ జులై 3 వ తేదీ."

పంజాబ్‌లో హిందీ ఉద్యమం

హిందీ రక్షా సమితిచే ప్రారంభం

అంబాలా, జూన్ 9—పంజాబ్‌లో హిందీకి 'సముచిత' స్థానం సంపాదించడానికి "సద్భావనా యాత్ర" జరుపుతున్న పంజాబ్ హిందీ రక్షా సమితి రేపటినుంచి సత్యాగ్రహం ప్రారంభిస్తుందని నేడిక్కడ ప్రకటించబడింది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వాలంటీర్లు రాజధాని అయిన చండీఘర్‌కు వస్తారని మాత్రం రక్షాసమితి ప్రకటనలో తెలుపబడింది. తర్వాతి చర్య లేమిటో ఇప్పుడు తెలుపబడవు. వాలంటీర్లు ఎవరితోను సంప్రతింపులు, రాయబారాలు జరుపరు. అహింసా త్యాగాలనే గాంధీజీ సిద్ధాంతాను సారం సత్యాగ్రహం చేస్తారు.

సమితి మొదటి "డిక్టేటర్" స్వామీ ఆత్మానంద సరస్వతి అంబాలానుంచి ఈ ప్రత్యక్షచర్య ప్రారంభిస్తారు. మొదటి సత్యాగ్రహదళం చండీఘర్‌కు బయలుదేరవలసిందిగా మొదటి "డిక్టేటర్" పుత్తరువు చేస్తాడు. ఈ సమితి 'ద్వితీయ సద్భావనా యాత్ర' దళానికి నాయకత్వం వహించిన స్వామీ రమేశ్వరానంద సరస్వతి అధ్యక్షత వహిస్తాడు. ఈయన నాయకత్వం వహించిన ద్వితీయ సద్భావనా యాత్ర దళం గడచిన శుక్రవారం సెక్రటేరియెట్ ముందు సత్యాగ్రహం చేయగా పోలీసులు వీరిని తొలగించారు.

రెండవ జట్టు ఈ నెల 11 వ తేదీన చండీఘర్‌కు బయలుదేరుతుంది.

రెండు రోజులపాటు జలంధర్‌లో చర్చలు జరిపిన తర్వాత సమితి ప్రజలతో సన్నిహిత సంబంధం కోసం ప్రచారం తీవ్రతరం చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించింది.

హిందీ రక్షా సమితి ఆర్గనైజర్ జనరల్‌గా నియమించబడిన మహాత్మా ఆనంద్‌స్వామి సరస్వతి నేడు చేసిన ప్రకటనలో పంజాబులో హిందీకి జరిగిన అన్యాయానికి నిరసనగా ప్రజాభిప్రాయం సేకరిస్తాడు.

శనివారంనాడు అట్వావా సమీపంలో జెట్ ఫైటర్ విమానం కూలినందున, దానిలో వున్న ఇద్దరు వైమానికులు మరణించారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్

శ్రీ గిరిగారిచే పదవీ ప్రమాణ స్వీకారం

లక్నో, జూన్ 10— ఉత్తరప్రదేశ్ గవర్నర్ పదవిని శ్రీ వి. వి. గిరిగారు నేటి ఉదయం స్వీకరించారు.

రాజభవన్ దర్బారు హాలులో ఆయన పదవి ప్రమాణం స్వీకరించారు.

అలహాబాద్ హైకోర్టు యాక్టింగు చీఫ్ జస్టిస్ రఘువీరదయాల్ శ్రీ గిరిగారిచేత ప్రమాణం చేయించారు.

ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి వచ్చిన 700 మందిలోను శ్రీ గిరిగారి తల్లి కూడా వున్నారు. ఆమె వయస్సు 83 సంవత్సరాలు.

శ్రీ గిరిగారు గవర్నర్ పదవిని స్వీకరించిన వెంటనే నిన్ననే డాక్టర్ సంపూర్ణానంద్ మంత్రివర్గంలో నియమించబడిన శ్రీ మోహన్‌లాల్ గౌతమ్‌చేత ఆయన పదవీ ప్రమాణాన్ని స్వీకరింప జేశారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పదవినుంచి విరమిస్తున్న శ్రీ కె. యం. మున్షీ, సతీ సమేతంగా నేటి ఉదయమే ఇక్కడినుంచి రైలులో బొంబాయి వెళ్లారు.

బొగ్గుగనుల అభివృద్ధి బిల్లు

ప్రెసిడెంట్ ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, జూన్ 10—బొగ్గు గనుల ప్రాంతాల బిల్లుపై ఇండియా ప్రెసిడెంట్ ఆమోదముద్ర నేడు పడింది. పార్లమెంట్ ఉభయ సభలు గత సమావేశంలోనే ఈ బిల్లును ఆమోదించాయి. ఈ బిల్లు నిబంధనలు జూన్ 12 వ తేదీ నుంచి అమలులోకి రాగలవు.

బొగ్గు గనులలో పని చేయకుండా వున్నవానిని, న్యాయమైన పరిహారమిచ్చి ప్రభుత్వం తీసుకొనడానికి ఈ బిల్లు అధికార మిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి లెస్సీలుగా కేంద్రం వీనిని నిర్వహిస్తుంది.

ఉత్తర ప్రదేశ్‌లోని ఆరు జిల్లాలలో సోషలిస్టుల సత్యాగ్రహోద్యమం సందర్భంగా ఆదివారంనాడు 36 మంది అరెస్టు గావించబడినారు.

నవయౌవ్వనులుగా వుండండి నూతనముగా వుండండి ఆహ్లాదముగా వుండండి

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శక్తి కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపు వద్దకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పొందకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చుకొని సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

నార్తరన్ పెయింట్సు
5 రంగులు పరిమళముండును
అన్నిచోట్లదొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

ప్రవేశ పరీక్షలు

గుంటూరు జిల్లాబోర్డు యాజమాన్యమునవున్న అన్ని సెకండరీ పాఠశాలలలోను ఈ సంవత్సరము క్రొత్తగా ఒకటవ ఫారములో జేరదలచు విద్యార్థులందరకును 20-6-57 వ తేదీన తెలుగు, లెక్కలలోను, 21-6-57 వ తేదీన జనరల్ నాలెడ్జిలోను ప్రవేశ పరీక్షలు జరుపబడును. ఈ సంవత్సరము ఇవి తప్ప మరొకసారి ఏ స్కూలులోను ప్రవేశ పరీక్షలు జరుపబడవు.

(సి. రామిరెడ్డి) సెక్రటరీ,
గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు,
కామన్ ఎగ్జామినేషన్సు, కొల్లిపర

పూదీ గల సవర బంగారు ఆభరణాలు నాణ్యమైన వజ్రాలు ప్రఖ్యాతి చెందినవి

ఆదివారంపేట కె. ఎం. సీ. పనిరోజ
మద్రాసు-1

ఫోన్ 2072 | గ్రాము: HERO | తెరచి యుండుకాలము | ఉ॥ 10 నుండి సా॥ 7 గం॥ వరకు

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి

మచిలీపట్నం (కృష్ణా జిల్లా)

గవర్నమెంటుచే బి. ఇ. (B. E.) డిగ్రీకు సమానముగ రికగ్నయిజు కాబడిన ఏ. యం. ఐ. ఇ. (A. M. I. E.) కోర్సు ఉన్నత విద్యార్హతలుగల ప్రొఫెసర్లు, అనుభవశాలులైన ఇంజనీర్ల యాజమాన్యమున 19-6-57 నుండి ప్రారంభము. ఇంటర్ (ఎం. పి. సి.) ప్యాస్ అయినవారు వివరములకు 4 అణాల స్టాంపులతో ప్రిన్సిపాల్‌కు వ్రాయండి.

ఎయిర్-కండిషన్ చేయబడ్డ డి-లక్స్ ఏకాండపు రైలుబండి సర్వీస్

మద్రాస్ అండ్ న్యూఢిల్లీ మధ్య

శీఘ్రంగాను, సుఖంగాను రైలులో ప్రయాణం చేయడానికి కొత్త సౌకర్యము

ఈ సర్వీసువల్ల లభించే కొన్ని ముఖ్య లక్షణాలు

1360 మైళ్ళ దూరం యీ యాత్ర 40 గంటల్లో పూర్తి అవుతుంది. పాశ్చాత్య పద్ధతిలోను, భారతీయ పద్ధతిలోను భోజనం అమర్చడానికి ఎయిర్-కండిషన్ చేయబడిన ఏకాండపు డైనింగ్ కారు ఒకటి ఈ బండికి తగిలించబడుతుంది.

ఎయిర్-కండిషన్ పెట్టెలో ఎగువ తరగతికి 20 బర్తులు కలవు. ఎయిర్-కండిషన్ సౌకర్యం వున్న తరగతి బండలో ఈ తరగతికి చార్జీ ఎంతో దీనిలోకూడా అంతే వుంటుంది.

మూడవ తరగతి ప్రయాణీకులకు 240 ఎయిర్-కండిషన్ సీట్లు ఏర్పాటు చేయబడ్డాయి. వాటికి మెత్తలు అమర్చబడి ఒరిగి వుంటాయి. ఈ బండికి చార్జి మామూలు మూడవ తరగతి ఎక్స్‌ప్రెస్ చార్జి కాక అదనంగా మైలుకు పాతిక పైసల వంతున సర్‌చార్జి వసూలు చేయబడుతుంది.

మద్రాసునుంచీ, న్యూఢిల్లీనుంచీ ప్రారంభమయ్యే ప్రయాణాలకు ఈ రెండు తరగతులలోను స్థలం రిజర్వేషన్ పదిరోజులు ముందుగా చేసుకోవచ్చును. రిజర్వేషనుకు చేయబడే మామూలు చార్జి మాత్రమే వసూలు చేయబడుతుంది. 400 మైళ్ళు మించిన దూరపు ప్రయాణముల విషయంలో, ఎగువతరగతికి ఒకనెల ముందుగా స్థలం రిజర్వు చేసుకొనవచ్చును.

బరువుగల సామానులు ముందుగా బుకింగ్ చేయబడతాయి. ఇవి బ్రేక్‌వాన్ పెట్టెలోనే తీసుకపోబడుతాయి.

ఈ బండిలో మీరు ప్రయాణం చేస్తే మీ ప్రయాణం తీరిగ్గా వుంటుంది. ఎండాకాలంలో చల్లగాను, చలికాలంలో ఎయిర్-కండిషన్ వెచ్చగాను వుండి దుమ్ము, రొదపీడ లేకుండా మీ ప్రయాణం హాయిగా కొనసాగుతుంది.



దక్షిణ రైల్వే

మద్రాసునుంచి సోమ, శుక్రవారాలు, న్యూఢిల్లీ నుంచి బుధ, శనివారాలు బయలుదేరును.

మైకో
లైసెన్స్ బాష్
స్పార్క్ ప్లగ్గులు
భారతంలో తయారైనవి—
లోకంలో మేటికి అన్నింటిలా సాటి
ఆల్ లైట్
ఆటో లాంపులు
ఎంతకైనా ఒకే వెలుగే
రాణే (మద్రాసు) లిమిటెడ్,

కావలెను
కెమికల్ అండ్ జనరల్ ట్రేడ్‌లో అనుభవంగల రిప్రజెంటెటివ్‌లు కావలెను.
వివరములతో వ్రాయండి:
పోస్టు బ్యాగ్ నం. 5421, మద్రాసు—30.

టాన్సిల్‌పైంటు
ఈ మందు రెండు పూటల రాయుచుండిన గొంతులోని ఉండలను (Tonsils) వాపును, పెరుగుదలను తగ్గించి స్వస్థతకు తెచ్చును వెల. సీసా రు. 2. అన్ని మందులషాపులలో దొరుకును.
ఓషధి ఫార్మస్యూటికల్స్, గుడివాడ.

డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మద్రాసు

మద్రాసు ప్రభుత్వపు పారిశ్రామిక శాఖ యొక్క ఫుట్‌వేర్ యూనిట్లలో తయారుచేయబడిన ఫుట్‌వేర్ ప్రాడక్టులకు స్టాకిస్టులుగా నియమింప బడుటకై మద్రాసు సిటీకి వెలుపట నున్న ఫుట్‌వేర్ డీలర్ల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. షరతులకు, బ్యాంకు రిఫరెన్సులు, ట్రేడ్ రిఫరెన్సులు తెల్పుచు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు—5 కు వ్రాయండి.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు.

బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచప్రసిద్ధి గాంచిన నవరత్న కల్ప కనిపెట్టినవారు

ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల పర్యటించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.

బెజవాడ -
ప్రతి నెల 12 వ తేదీ
వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్: 286.

గుంటూరు:
ప్రతి నెల 13 వ తేదీ ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181.

నెల్లూరు:
ప్రతి నెల 14 వ తేదీ
ఉ. 7-30 నుండి మ. 12-30 గం. వరకు అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100

మద్రాసు:
ప్రతినెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైద్రాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ
తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591

యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.

ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా పోబరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
సేవించండి:

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

క్లిష్టమయమైన సమస్త పురాణ వ్యాధులకు అమోఘ చికిత్స

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India).

N. 10 A

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు. 17

20 లక్షల మంది యాత్రికులకు సదుపాయాలు

విజయవాడలో కృష్ణాపుష్కరం సందర్భంలో

విజయవాడ, జూన్ 10— ఈ నెల 21 వ తేదీనుంచి జులై 2 వ తేదీవరకు జరుగనున్న కృష్ణా పుష్కరాలకు 20 లక్షల మంది యాత్రికులకు సమగ్రమైన ఏర్పాట్లు చెయ్యబడుతున్నవని విజయవాడ సబ్-కలెక్టర్, కృష్ణా పుష్కరం కార్యదర్శి శ్రీ బి. కె. రావుగారు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

ఈ ఏర్పాట్లకు పెడుతున్న ఖర్చులను ఆయన ఇలా తెలియజేశారు: ప్రజారోగ్యానికి సంబంధించిన ఏర్పాట్లకు లక్ష 80 వేల రూపాయలు: పుష్కర్ నగర్ నిర్మాణానికి 35 వేలు; విద్యుద్దీపాలకు విజయవాడ మునిసిపాలిటీ పెట్టిన 60 వేలుగాక అదనంగా—20 వేల రూపాయలు; మరుగుదొడ్లు వగైరా కింద 15 వేల రూపాయలు; రహదారుల గుర్తులకు సుమారు మూడు వేల రూపాయలు; ప్రత్యేక నిటిసదుపాయాలకు సుమారు 15 వేల రూపాయలు; స్నానాల వసతులకు సుమారు 20 వేల రూపాయలు; మిగిలినవి ఇతర పనులకు.

వైద్య సదుపాయాలు

విజయవాడ, జూన్ 9—కృష్ణా పుష్కరానికి విజయవాడలో 20 లక్షలమంది యాత్రికులకు వైద్య సదుపాయాలు కల్పించబడుతున్నవి. వైద్య శాఖ డైరెక్టర్ మేజర్ కె. యన్. రావుగారు వైద్య సదుపాయాల పథకాన్ని తుదిసారి పరిశీలించి ఆమోదించారు.

విజయవాడలో విజయవాడ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తోలేటి కనకరాజుగారి ఆజమాయిషీకింద ఈ ఏర్పాట్లు జరుగుతవి. కృష్ణాజిల్లా అంతటిలో జరిగే వైద్య సదుపాయాలు కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసర్ అజమాయిషీకింద జరుగుతవి.

విజయవాడ పట్టణంలో 25 వైద్యసహాయ కేంద్రాలు తగు సిబ్బందితో, ఔషధాలతో ఏర్పాటు చెయ్యబడుతవి.

సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు

సాధకబాధకాలను పరిశీలించాలని సూచన

(మన విలేకరి)

నిడుబ్రోలు, జూన్ 6—సమష్టి వ్యవసాయ సహకార క్షేత్రాల స్థాపనను గూర్చి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు పత్రికా ప్రతినిధులతో యిలా అన్నారు:

"సమష్టి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పాలన్న అభిప్రాయాన్ని కొందరు తరుచుగా ప్రకటించడమే గాక, కేంద్ర ప్రభుత్వం కూడా అందుకు సుముఖంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. క్రొత్తగా సమష్టి వ్యవసాయ సహకార క్షేత్రాలను నెలకొల్పే ముందుగా, యిప్పటికే దేశంలో, ముఖ్యంగా ఆంధ్రలో వందల సంఖ్యలో ఏర్పడివున్న కౌలుదార్ల సహకార సంఘాలలో సమష్టి సేద్యం కొనసాగకుండుటకు గల చిక్కులను పరిశీలించి, వాటిని అధిగమించుటకు తీసుకోవలసిన చర్యలను గూర్చి ప్రభుత్వం వెంటనే కృషిచేయుట అవసరం.

"సమష్టి సేద్యాన్ని సాగించుటకై ఏర్పడివున్న సంఘాలు పనిచేయలేక పోవుటను విమర్శించి క్రొత్తగా సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పాలనడంలో అర్థం కనుపించుటలేదు. ఎక్కడో ఒకచోట ప్రత్యేక ప్రభుత్వ విధానంలో కొనసాగించబడుచున్న సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలను యథాతథంగా ప్రజాస్వామ్య పరిపాలనలో కొనసాగించాలనడం సరిగాక పోవచ్చును. రైతుకు వ్యక్తిగతంగా ప్రోత్సాహాన్ని కల్పించడం వల్లనే అధికోత్పత్తి జరుగుతుంది తప్ప సమష్టి సేద్యంలో జరుగవలసిన మేరకు కూడా ఉత్పత్తి జరుగకగక పోవడంలో ఆశ్చర్యం వుండదు. ఈ విషయమై తప్పక తగు పరిశీలన జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

బావుల సబ్సిడీలు

రైతులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 10—శ్రీ ఎ. బలరామరెడ్డి, పార్లమెంటు సభ్యులు) శ్రీ హెచ్. వెంకటస్వామి, శ్రీ పి. గోపాలరెడ్డి (ఎం. ఎల్. ఏ) గార్లు నేడొక సంయుక్త ప్రకటన ద్వారా, రాష్ట్రంలోని వ్యవసాయదారులు బావుల సబ్సిడీల వసూళ్ళ నిలుపుదలను కోరుతూ వెంటనే జిల్లా కలక్టర్లకు అర్జీలు దాఖలు చేయాలని కోరారు.

ఈ సందర్భంలో ఈ శాసన సభ్యులు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని కలుసుకొని సబ్సిడీల వసూళ్ల విషయంలో రైతుల చిక్కులను వివరించి, ప్రకృతిసిద్ధమైన కారణాలవల్ల పూర్తికాని బావుల విషయంలో సబ్సిడీలు రాబట్టవలదని జిల్లా కలెక్టర్లకు తగిన ఉత్తరువులు జారీ చేయాలని కోరారు. అందుకు ప్రయత్నించగలనని వ్యవసాయ మంత్రి వీరికి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

ఉరవకొండలో సహకార పద్ధతిని నూలు మిల్లు

సంస్థాపనకు సారథ్య సంఘం నియామకం

అనంతపురం, జూన్ 10—అనంతపురం జిల్లా ఉరవకొండ గ్రామంలో నూలుమిల్లు స్థాపించడానికి నిన్న గుత్తిలో జాయింటు రిజిస్ట్రార్ శ్రీ చంద్రశేఖరన్ అధ్యక్షతను జరిగిన ప్రముఖుల ఇష్టాగోష్ఠి సమావేశంలో నిర్ణయించబడింది.

ఇందు నిమిత్తం శాసనసభ్యులు శ్రీ నారాయణప్పగారు అధ్యక్షులుగా పలుకుబడి గలిగిన 30 మంది సభ్యులతో సారథ్య సంఘం కూడా నియమించబడింది. ఈ సంఘంవారు వాటాధనం వసూలు చెయ్యడం మొదలైన ప్రాథమిక కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

ధనసేకరణ, యంత్రాల దిగుమతికి లైసెన్సు కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించడానికి ఇరవై పదిలక్షల రుపాయలు వాటా మూలధనం వసూలు చెయ్యడానికి సభలో నిర్ణయించబడింది.

ఈ బిల్లు సహకార పద్ధతిని నిర్వహించబడగలదు.

శ్రీ నారాయణప్పగారు సమావేశంలో ఇలా చెప్పారు:—

"మూడు నూలు మిల్లులకు సరఫరా చెయ్యడానికి కావలసినంత పత్తి ఈ జిల్లాలో పండుతుంది. ఇందువల్ల రెండు లక్షలమంది చేనేత కుటుంబాలకు ప్రయోజనం కలుగగలదు. అంతే కాక అనేకమంది కూలీలకు పని దొరుకుతుంది.

"గుంతకల్లు మిల్లుకు ఈ జిల్లాలో పండే పత్తిలో కొంత మాత్రమే వినియోగమవుతున్నది. ఈ జిల్లాలో మరి రెండు మిల్లులు స్థాపించడానికి అవకాశం వుంది. రెంటిలో ఒకటి తాడిపత్రిలో స్థాపించబడుతుంది. దానికి చర్యలు తీసుకొనబడినవి. మరొకటి పురవకొండలో స్థాపించడానికి నిర్ణయించడమైనది".

నూలు మిల్లుకు సంస్థాపకులు చేస్తున్న చొరవకు, తీసుకుంటున్న చర్యలకు వారిని జాయింటు రిజిస్ట్రార్ శ్రీ చంద్రశేఖరన్ అభినందించారు. వారి కృషి ఫలించడానికి కావలసిన సహాయం చేస్తానని ఆయన చెప్పారు. అయితే, పదిలక్షల రూపాయలు మూలధనం మూడు మాసాలలో వసూలుచేసి తీరాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో సారథ్య సంఘానికి సహాయపడవలసిందిగా ఆయన కో-ఆపరేటివ్ సిబ్బందిని ఆదేశించారు.

కడపపట్టణంలో కుంభవృష్టి

ఇంటిగోడ కూలి ఒక స్త్రీ మరణం

కడప, జూన్ 4—కడపలో విపరీతంగా వర్షం పడినందున ఒక ఇంటి గోడ కూలి శ్రీమతి చెన్నమ్మ అనే 18 సంవత్సరాల యువతి మరణించింది. ఆమె భర్తకు, పసిపాపకు గాయాలు తగిలాయి.

భర్త కూలిపోయిన గోడనుంచి ఎలాగో బయటపడి, ఇరుగుపొరుగు వారి సహాయంలో రాళ్ళు రప్పలు తీసివేసి, క్రిందపడిన భార్యను పైకి లాగాడు. కాని, ఆమె మరణించింది. పసిపాప మాత్రం అదృష్టవశాత్తు గండం తప్పించుకుంది.

కుంభవృష్టివల్ల కడపలోని పెక్కు మట్టిఇళ్ల గోడలు కూలిపోయాయి.

పెన్నకు నీరు వచ్చి, బస్సుల రాకపోకలు ఆగిపోయాయి.

కలెక్టర్ శ్రీ సయ్యద్ అహమ్మద్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కడప పట్టణంలో ఈనెల2 వ తేదీ రాత్రి దాదాపు 12 దుక్కుల వర్షం పడిందన్నారు.

కాలుజారి రైలుకిందపడి దుర్మరణం

ఖమ్మంమెట్, జూన్ 8—స్థానిక కమిషన్ స్కూలు ఉపాధ్యాయిని శ్రీమతి గ్యానమ్మ 45) ప్యాసెంజర్ బండి దిగుతూ కాలుజారి బండి కింద పడింది. ఆమె రెండు కాళ్లు నరుక్కుపోయాయి. ఆమెను వెంటనే ఆస్పత్రిలో చేర్పగా కొన్ని గంటల తర్వాత మరణించింది.

అఖిలాంధ్ర ఉర్దూ సమ్మేళన్

ఖమ్మంలో జూన్ 15. 16 తేదీలలో

ఖమ్మం జూన్ 5—అఖిలాంధ్ర "ఉర్దూ" సమ్మేళనం జూన్ 15,16 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరుపబడుచున్నది. ఈ సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ జల విద్యుత్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ప్రారంభోత్సవం చేస్తారు. అర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన 'పెద్ద ముషాయిరా' (కవి సమ్మేళనం) జరుగుతుంది: ఈ ముషాయిరాలో ఆంధ్ర, ఉర్దూ, హిందీ భాషా కవులు యావదాంధ్రనుంచి వచ్చేవారు పాల్గొంటారని తెలుస్తున్నది. శ్రీయుతులు మిర్జా షుకూర్ బేగ్, షాహిద్ సిద్ధిఖీ, సులేమాన్ అరీబ్, కమల్ ప్రసాద్ వహీద్ అఖ్తర్, సర్వరుదండా, నవీన్ కుమార్, మఖ్దూం మొహియుద్దీన్, కవిరాజమూర్తి, మనోహర్‌లాల్ షారబ్ – మొదలైనవారే కాక శ్రీయుతులు మహాకవి దాశరధి, సి. నారాయణరెడ్డి, సంపత్కుమారాచారి, ఈటుకూరు రంగారావుగరలు కూడా సభలో పాల్గొంటారట. ఆహ్వాన సంఘం ఏర్పడి సమ్మేళనానికి సన్నాహాలు చేస్తున్నది. ఈసభలకు ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోర్యా, శ్రీ సికిందర్ మొహసిన్‌గార్లు పర్యవేక్షకులుగా పని చేస్తున్నారు.

ప్రజలకు ఉపయోగకరంగా వుండే 56 వృక్షాలను గురించి సమాచారాన్ని భారత వన విజ్ఞాన పరిశోధనా సంస్థ ఒక కర పత్రం రూపంలో ప్రచురించింది.

శ్రీ నండూరి సుబ్బారావుగారికి జోహార్లు

ఏలూరు సభలో

ఏలూరు, జూన్ 3—6 వ తేదీ సాయంకాలం ఏలూరు హిందూ యువజన సంఘ కళాక్షేత్ర భవనంలో ఏలూరు పట్టణ నటీనట సంఘం హిందూ యువజన సంఘం, సాహిత్య మండలం సంయుక్త యాజమాన్యాన శ్రీ నండూరి వెంకటసుబ్బారావుగారి మరణానికి సంతాపం ప్రకటించుటకు శ్రీకంకర శ్రీ రామారావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

సభకు కవులు, పండితులు పురప్రముఖులనేకులు వచ్చారు.

సభ ప్రారంభమున శ్రీ నండూరి సుబ్బారావుగారి కవిత్వ ప్రాశస్త్యం గురించి, ఆయన జీవితం గూర్చి శ్రీకంకర శ్రీ రామరావుగారు ప్రసంగించారు.

శ్రీ వల్లూరి జగన్నాధరావుగారు శ్రీ సుబ్బారావుగారితో తమకుగల సాన్నిహిత్యం గూర్చి చెప్పారు.

శ్రీ యజ్ఞశ్రీ గారు 'ఎంకిపాటలు' గానం చేశారు. తదుపరి దిగువ తీర్మానం సభలో ఆమోదింపబడిన తర్వాత సభ ముగిసింది.

"సుప్రసిద్ధ కవులును, ప్రముఖ న్యాయవాదులును, ఏలూరు పురప్రముఖులును, సాహిత్యమండలి సభ్యులును, ఎంకి పాటలు కావ్య కర్తలును అగు నండూరి వెంకటసుబ్బారావుగారి హఠాన్మరణమునకు ఏలూరు పౌరులు తమ గాఢ సంతాపమును వెలి బుచ్చుచున్నారు. వారి పవిత్రాత్మకు భగవానుడు శాంతి ననుగ్రహించుగాక యని ప్రార్థించుచూ శ్రీ వారి కుటుంబమునకు తమ సానుభూతిని తెలియపరచుచున్నారు."

పామర్రు సభలో సంతాప ప్రకటన

పామర్రు, మే 6—నిన్న సాయంకాలం శ్రీ భారతీ సమితి ఆధ్వర్యాన శ్రీ నండూరి సుబ్బారావుగారి స్మారక సభ జరిగింది. శ్రీ తుర్లపాటి తిరుమలరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బారావుగారు ఎంకిపాటల ద్వారా నవ్య సాహిత్యానికి మహోపకారం చేశారని శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు పుగ్గడించారు. శ్రీ ఆపిర్నేని వెంకటసుబ్బయ్యగారు ఎంకిపాటలు పాడారు. సంతాప తీర్మానం గావింపబడింది.

శ్రీ ఈదర వెంకయ్యగారి మృతి

ప్రసిద్ధ గ్రంథ ప్రచురణకర్త

ఏలూరు, జూన్ 6—పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ మాలే వెంకటనారాయణగారు ఇలా తెలియజేస్తున్నారు:—

"ఏలూరు పట్టణ కాంగ్రెస్ ప్రముఖులు, ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, దేశభక్తులగు శ్రీ ఈదర వెంకయ్యగారు నిన్న దివంగతులైనారని తెలుపుటకు విచారిస్తున్నాను.

"భారత జాతీయోద్యమంలో జాతీయ కాంగ్రెస్‌కు శ్రీ వెంకయ్యగారు ఆయన కుటుంబం చేసిన సహాయం అపారం. ఈయన చాలా కాలం మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా పని చేశారు. కుల, మత తత్వములను ప్రతిఘటించిన ధీరులు. ఈయన నిరాడంబరులు. పట్టణ కాంగ్రెస్ సేవకులు ఈయన మృతికి విచారిస్తున్నారు.

"రామా అండ్ కో, పట్టాభిరామా ప్రెస్ ద్వారా ఈయన సాహిత్యరంగమునకు చేసిన సేవ గణనీయమైనది.

"ఈయన మృతికి దుఃఖసాగరంలో మునిగి వున్న ఈయన ఏకైక పుత్రులు శ్రీ పట్టాభిశ్రీరామగారికి, ఈయన కుటుంబానికి నా సానుభూతి తెలుపుతున్నాను."

తరిమెలలో రూరల్ బ్యాంకి స్థాపన

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ నాగిరెడ్డి ప్రభృతులు వాటాదార్లుగా

అనంతపురం, జూన్ 10—సింగనమల డెవలప్‌మెంటు బ్లాక్ ప్రయోజనార్థం రూరల్ బ్యాంకి స్థాపనకు కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి యిచ్చింది. దీనితో ఈ జిల్లాలోని రూరల్ బ్యాంకులు నాలుగవుతవి.

బ్యాంకి తరిమెలలో స్థాపించబడుతుంది. దీని వాటా మూలధనం 29 వేల రూపాయలు. డిపాజిట్లు 11 వేల రూపాయలు. కాంగ్రెస్ వాదులు, కమ్యూనిస్టు వారులు సంయుక్తంగా ఈ బ్యాంకి స్థాపనకు ప్రోత్సాహమివ్వడం గమనార్హమైన విశేషం. ఈ బ్యాంకి వాటాదారులలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆయన బావ మరిది, కమ్యూనిస్టు ప్రముఖుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు కూడా కలరు. అడ్వొకేట్ శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు కిసాన్ నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డిగారు కూడా ఈ బ్యాంకి వాటాదారులే.

మొట్టమొదటిసారిగా ఈ బ్యాంకి డైరెక్టర్లను ప్రభుత్వమే నామినేట్ చెయ్యాలన్న ప్రతిపాదనకు వ్యవస్థాపకులు ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈబ్యాంకిడైరెక్టర్లుగా ఒక కాంగ్రెస్‌వాది ఒక కమ్యూనిస్టు, ఉభయపక్షాల విశ్వాసానికి పాత్రుడైన మరొకరు వుంటారు.

ఇదివరకు ఈ జిల్లాలో [illegible]డు రూరల్ బ్యాంకులు పనిచేస్తున్నవి. తర్వాత మరిరెండు రిజిస్టర్ చెయ్యబడగలవట.

'చౌకబియ్యం డిపోలు నెలకొల్పాలి'

ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంఘ కార్యవర్గం విజ్ఞప్తి

చీరాల, జూన్ 5—ఆంధ్ర ప్రదేశ్ ఎరుకల సంఘం కార్యవర్గ సమావేశం నిన్న సాయంకాలం జరిగింది. సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గజ్జల కృష్ణన్‌గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ రామేశ్వరం నాగయ్యగారు సంఘం ఆర్థిక ప్రజా సమస్యలపై సమీక్ష చేశారు. తదుపరి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి మరణమునకు చింతిల్లుచూ వారికి జోహార్లు అర్పించారు.

ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందున, ధరలను అదుపులో పెట్టి, చౌకధాన్యం డిపోలను ఏర్పాటు చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. కొత్తపన్నుల విధానానికి అసమ్మతి తెలియజేస్తూ అగ్గి పెట్టెలు, కిరసనాయిలు, ముంతధార మున్నగు వస్తువులపై విధించబడిన పన్నులను తీసివేయ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మరికొన్ని తీర్మానాలు గావించిన పిమ్మట సమావేశం ముగిసినది.

శ్రీకాకుళం జిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభ

హైదరాబాద్, జూన్ 8—శ్రీకాకుళంలో జూన్ 15 వ తేదీన జిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభ జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సభకు అధ్యక్షత వహిస్తారు. ఈ మహాసభ సందర్భంలో జిల్లాలో పంచవర్ష ప్రణాళికల కింద సాధించబడిన అభివృద్ధిని వివరించే ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది.

కోడూరు జాతీయ విస్తరణ సేవా ప్రణాళిక ఆధ్వర్యాన తృతీయ గ్రామ నాయకుల శిక్షణ శిబిరం, మేలా ఉత్సవాలు పుల్లంపేట గ్రామంలో శ్రీ బహూత్తమ విద్యాపీఠాన సభా ఉన్నత పాఠశాల భవనమునందు జూన్ 13 వ తేదీనుంచి, 16 వ తేదీవరకు జరుపబడుతవి. శ్రీ యం. రామసింగ్ (జిల్లా ప్లానింగ్ ఆఫీసరు)గారు శిక్షణ శిబిరమునకు 13 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తారు.

16 వ తేదీన సాయంత్రం శ్రీ సయ్యద్ అహమ్మద్ (జిల్లా కలెక్టర్)గారు శిబిర శిక్షితులకు యోగ్యతా పత్రములను, పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెడతారు.

రేడియో

(జూన్ 13, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా.రి); 7-0 (తె. వా); 7-15 ఏ. ఎస్. అనంతరావు (వీ) (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళా మండలి (మద్రాసునుండి రిలే); 1-30 (రి); 1-40 హిం. తె. వా); 2-0 పి. వెంకటరామశర్మ (గా); సాయంత్రం: 5-30 ఐలిజేపల్లి రామకృష్ణ (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషాలేమిటి? ఉపశాస్త్రీయ సంగీతం: వ్యవసాయగోష్ఠి; వాద్యబృందము, ఆటురాపితనము: ప్రజల సహకారం ప్రసంగం: డి. రాజారావ్; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-గీతావళి; వై. శారదాదేవి; 7-30 హేళనచేయడం సులువే: దండించే అయ్యవారు-ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 8-0 ఆంధ్రదేశపు జానపదగీతాలు; 7-15 రాగం, తానం, పల్లవి-ఎస్. డి. రామనాథ అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: వై. శారదాదేవి; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 గంగా రంగనాథన్ (గా): మధ్యాహ్నం: 12-30 వీణావాద్యము; 1-0 మహిళామండలి పునఃపరిచయము: అగ్రహారము—ప్రసంగం; పి. సత్యవతి: అందముగా దుస్తులు ధరించడం-ప్రసంగం: బి. ధరణీబాయ్: మంగళం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 ఎస్. గణేశన్: 2-40 నిలయ విద్వాంసుడు (వే); 2-50 కమలా శంకర్: సాయంత్రం: 5-0 (రి); 5-30 సి. వి. వెంకటేశన్: నాదస్వరం; 6-15 ఉమయాల్‌పురం జి. కృష్ణాణరామ అయ్యర్: 6-45 గంగా రంగనాథన్; 7-45 రాగమాలిక: వీణ; వేణువు; 8-0 కర్ణాట జానపదగీతాలు; 8-15 రాగం, తానం, పల్లవి-ఎస్. డి. రామనాథ అయ్యర్ (గా). తిరుచ్చి బాలసుబ్బరాయుడు (వ), మద్రాసు ఎ. కన్నన్ (మృ); 9-0 వాద్యసంగీతం; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) - వాతావరణ సూచన; 7-15 (స్వా. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (స్వా. రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 హేళన చేయడం సులువే: దండించే అయ్యవారు-ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (ఆం. వా): 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఏ. ఎస్. అనంతరావు (వీ); 8-0 (ఆం. హిం. వా); 8-30 వై. సత్యనారాయణ్: సితార్; 8-45 మున్నాబాయ్: భజన్: మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా మండలి (మద్రాసునుండి రిలే); 1-30శాస్త్రీయ సంగీతం; 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 డి. సుశీల; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 వై. సత్యనారాయణ్: సితార్; 6-30 గ్రామసీమ-(స్త్రీలకు) ఆంధ్రలో బాలకేంద్రాలు-ప్రసంగం: గీతావళి: పురాణ కాలక్షేపం; మాటా మంతీ, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ – (పిల్లలకు) పొడుగల్లు: బుర్రకథ; పల్లెపాటలు; విశేషాలేమిటి? 7-30 హేళన చేయడం సులువే: దండించే అయ్యవారు—ప్రసంగం: ఎస్. సుబ్బారావు: 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 7-50 వై. సత్యనారాయణ్: సితార్: 8-0 డి. సుశీల: గీతావళి; 8-15 రాగం, తానం, పల్లవి-ఎస్. డి. రామనాథ అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 11-0 ప్రసార సమాప్తి.



యూరిక్ ఏసిడ్ సలిపెట్టే కండ నొప్పిని గలిగించును అని లోక విదితమే. కాని, అది మీ ప్రకృతియందు ఎట్లు ప్రవేశించునో మీకుతెలియునా? పెద్ద పేగుయందు మూత్ర కుచ్చములందు ప్రతి మరల్లో నుండకపోతే శరీరము నందలి పనికిమాలిన పదార్థము పూర్తిగా విసర్జింపబడక రక్తములో విషమును ప్రవేశపెటును. ఈ ఇంద్రియములను పరిశుభ్రంగాను, చురుకుగాను ఉంచిన యెడల నొప్పి పోవును. కుషన్‌లోని సహజ లవణములు ఈ పనిజేయుటకై ప్రత్యేకతతో సమకూర్చబడినవి. కుషన్ సురక్షితమైనది, ఉద్రేక రహితమైనది, అలవాటు కానియనట్టిది. మరియు నాణ్యత, పరిమాణం, పరిశుద్ధతలకొరకు ఎల్లప్పుడూ పరిశోధన యందుంచబడునట్టిది. అత్యుత్తమమైన శాశ్వతగుణముకొరకు ప్రతిరోజూ ఒక మోతాదును సేవించుడు.

కుషన్ అన్ని మందులషాపులందును, స్టోరులందును దొరకును.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఛాయాచిత్ర ప్రదర్శనం

"మానవుని కుటుంబం"

ప్రసిద్ధ ఛాయాచిత్రకారుడు ఎడ్వర్డ్ స్టైకెన్ న్యూయార్కు నగరంలోని ఆధునిక కళా వస్తు సంకేంద్రాలయం తరఫున నిర్మించినట్టిది.

సమర్పించువారు: అమెరికా సమాచార శాఖ, మద్రాసు.

మరీనావద్ద ఎగ్జామినేషన్ హాలుప్రక్క
జూన్ 10 మొదలు జులై 21 వరకు
ప్రతిరోజు ఉ. 9 నుండి 12; సా. 4 నుండి 9 గంటలవరకు
ప్రవేశం ఉచితం

జుట్టు ఒత్తుగా అందంగా పెరగడా!
యౌవనోత్సాహంతో, ఉల్లాసంగా వుండండి.
రోజా కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్ తలకు బాగారాసుకోండి. అందరి ప్రశంసలను పొందేటట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.


కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్
ఎకానమీ సైజు కొని మీ డబ్బు ఆదా చేసుకోండి.

వారి పేరే మీకు హామీ

—మీరు ఎల్లప్పుడూ పేరుగాంచిన కంపెనీవారు తయారుచేసిన వనస్పతినే కొనండి!

మీ వంటకు వాడుటకు ఆరోగ్యదాయకమైన మరియు శక్తినిచ్చే వనస్పతిని కొనుట మీకు అన్ని విధములా లాభకరము. కాని మీరు దానిని కొనునపుడు తయారుచేసేవారి పేరును చూచుట మరవకండి!

వనస్పతి మ్యానుఫేక్చరర్స్ అసోసియేషన్‌లోని సభ్యునిచే తయారుచేయబడిన వనస్పతిని కొంటే అది ప్రభుత్వపు పర్యవేక్షణ క్రిందనున్న కార్ఖానాలో, ప్రభుత్వపు కఠినమైన నిర్ణయముల ప్రకారము తయారుచేయబడినదని మీరు నమ్మవచ్చును. అది శాఖాగా మరియు పరిశుద్ధముగా ఉండుటకు చేతితో తాకబడకుండా తయారు చేయబడి, డబ్బాలలో సీలు చేయబడును!

ఈ ప్రసిద్ధిగాంచిన కంపెనీలలో ఒక కంపెనీవారి వనస్పతినే కొనండి:

అహ్మద్ ఉమర్‌భాయ్	ఉమర్
అమీన్ వనస్పతి కంపెనీ లిమిటెడ్	గోల్డెన్ ఆరో
అమృతసర్ సుగర్ మిల్స్ లిమిటెడ్	రోజ్
బీరార్ ఆయిల్ ఇండస్ట్రీస్	వనస్పతి
బీరార్ స్వదేశీ వనస్పతి	స్వదేశి
భారత్ వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్	రేడియో
భావనగర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రభాత్
బ్రహ్మపుత్ర వనస్పతి ప్రైవేట్ లిమిటెడ్	బి.టి.
డి.సి.ఎమ్. వనస్పతి మ్యానుఫేక్చరింగ్ వర్క్స్	పన్‌ఫుట్
ఈస్ట్ ఏసియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్	ఓ.కె.
ఈస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	అశోకా
గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	ఫస్ట్ క్వాలిటీ
హిందూస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్	భరోసా
హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్	డాల్డా
ఇండియన్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	లయన్
జగదీశ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్	ఆయిల్
కథియవార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	—
కుసుమ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	కుసుమ్
మార్గరీన్ & రిఫైన్డ్ ఆయిల్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్	ప్రకాశ్
మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్	కామధేను
మోడి వనస్పతి మ్యానుఫేక్చరింగ్ కంపెనీ	కోలాకెసు
మైసూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	చాముండి
పాలన్‌పూర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	నటరాజ్
రోహతాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	హనుమాన్
ఎస్.జి. వెజిటబుల్ ప్రోడక్ట్స్	గోపాల్
స్నో వైట్ ఫుడ్ ప్రోడక్ట్స్ కంపెనీ లిమిటెడ్	ఐరావత్
స్వాయిక వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్	స్వాయిక
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	గ్రేప్స్
టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్	పకావ్
తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్	టుపార్
వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రతాప్
వెజిటబుల్ విటమిన్ ఫుడ్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్	విటాగి
వెస్టరన్ ఇండియా వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	సన్‌ఫ్లవర్

వనస్పతి
గృహిణులకు వరప్రసాదము!

వనస్పతి మ్యానుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురింపబడినది

VMA. 1958

ఫిలిప్స్ రేడియో ఏల?



మీరు ఒక ఫిలిప్స్ రేడియోను కొనునప్పుడు, రేడియో తయారింపులో ఇటీవల కనుపెట్ట బడిన అతి వృద్ధులు గల నాణ్యత గలిగిన రేడియోను పొందుచున్నారు

దీనితో కూడ బహు వ్యాపకమైన ఫిలిప్స్ డీలర్ల ప్రత్యేక సర్వీసును కలదు. ఫిలిప్స్ రేడియో కొనుటకు మీకు అతిశ్రేష్ఠ మైన కారణములు గలవు.

PHILIPS

ఫిలిప్స్ వ్యాపారమును, సర్వీసును జరగానే పోవును. -

ఫిలిప్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్.

PSPI-20/57

బియ్యంతోపాటు విధిగా కొంత గోధుమ అమ్మకం

చౌకడిపోల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆహారశాఖవారి హెచ్చరిక

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూ ఢిల్లీ, జూన్ 10—

ఇండియా ప్రభుత్వందగ్గర బియ్యం నిల్వలు అంత హెచ్చుగా లేనందున అవి త్వరగా తరిగిపోకుండా చేయడానికిగాను, చౌకడిపోలద్వారా బియ్యంతోపాటు కొన్ని గోధుమలను కూడా నిర్బంధంగా అమ్మించడం అవసరం కాగలదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖవారు రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేశారు.

ఇలాంటి ఏర్పాటు, కేవలం తాత్కాలికంగా ఏర్పడిన గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కడానికి మాత్రమేకాక, భవిష్యత్తు దృష్ట్యా చూచినా అత్యవసరమని వాదిస్తున్నారు. విదేశాల నుంచి బియ్యం దిగుమతికి కావలసిన విదేశ కరెన్సీ నిల్వలు దేశానికి తక్కువగావున్న సంగతి అలావుంచి, ప్రపంచ మార్కెట్లో లభ్యంకాగల బియ్యంకూడా పరిమితంగానే కలవనే విషయం ఈ సందర్భంలో వుదాహరిస్తున్నారు.

బియ్యం హెచ్చుగా కావాలని ఒక వైపున రాష్ట్రాలు కోరుతూ వుండగా, మరొక వైపున కేంద్ర ఆహార శాఖ వారు దేశంలో సప్లయి చేయడానికి విదేశాల నుంచి దిగుమతి చేసిన బియ్యం 1956లో కంటె కూడా తక్కువగా ఈ ఏడాది లభ్యంకాగలవని రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికి స్పష్టం చేస్తున్నారు.

1956 లో కేంద్రం నిల్వల నుంచి ఎనిమిది లక్షల టన్నుల బియ్యం రాష్ట్రాలకు సప్లయి చేశారు. సంవత్సరాంతానికి మిగిలివున్న నిల్వలు 85,000 టన్నులు. ఈ సంవత్సరంలో విదేశాల నుంచి ఏడు లక్షల టన్నుల గోధుమలు దిగుమతి చేయదలుస్తున్నారు. పోతే వివిధ ప్రాంతాలకుగాను రవాణాలో 50 వేల టన్నుల నుంచి లక్ష టన్నుల వరకు వుండగలవనుకుంటే, దాదాపు అంతే మొత్తం బియ్యం అసాధారణ పరిస్థితులలో వినియోగానికిగాను చేతిలో నిల్వగా వుంచుకొనడం అవసరం కాగలదు. ఈ దృష్ట్యా చూస్తే రాష్ట్రాలకు బియ్యం సప్లయి తగ్గించవలసి వుంటుందని చెప్పబడుతున్నది.

ఇక గోధుమల విషయం చూస్తే, సప్లయి పరిస్థితి సంతృప్తికరంగా వుంది. 1956 లో దేశం అంతటికీ 12 లక్షల టన్నులు సప్లయి చేశారు. ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలోను లక్ష టన్నులు మాత్రమే సప్లయి చేశారు. సూయజ్ సమస్యవల్ల ఫిబ్రవరి, మార్చి నెలలో విదేశాల నుంచి సప్లయిలు కొంత తగ్గినప్పటికి, ఆ తరువాత నౌకల రాకపోకల పరిస్థితి మెరుగుపడింది. అమెరికా నుంచి 35 లక్షల టన్నుల గోధుమలను 1959 జూన్లోగా దిగుమతి చేసుకోవాలని ఆదిలో అనుకున్నారు. కాని ఇప్పుడు 1958 సంవత్సరం పూర్వార్థంలోనే వానిని దిగుమతి చేయదలుస్తున్నారు.

మైసూరు అసెంబ్లీ

బెంగుళూరు, జూన్ 10—మైసూరువిధాన సౌధంలోని లెజిస్లేటివ్ అసెంబ్లీ హాలులో నేడు మైసూరు అసెంబ్లీ సమావేశం కాగా మొత్తం సభ్యులు 209 మందిలోను 196 మంది పదవీ ప్రమాణాలు స్వీకరించారు.

స్పీకర్ ఎన్నిక నేటి మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుంది.

"పద్మ భూషణ్" వీర్సంగ్ కాలధర్మం

సుప్రసిద్ధ పంజాబ్ కవి

న్యూఢిల్లీ, జూన్ 10— పంజాబ్ భక్తకవి భాయిసాహిబ్ భాయివీర్సింగ్ 85 సంవత్సరాల పండు వయసులో నేడు మధ్యాహ్నం అమృత్సర్లో కాలధర్మం చెందారు.

ఈయనను నిరుడు భారత ప్రభుత్వం "పద్మ భూషణ్" బిరుదంతో గౌరవించింది. పంజాబ్ సాహిత్యంలో వుత్తమ రచన చేసినందుకు యూనియన్ విద్యాశాఖ 5,000 రూపాయల బహుమతి యిచ్చింది.

ఇటలీ ప్రభుత్వం రాజీనామా

రోమ్, జూన్ 10—రెండు వారాలపాటు అధికారంలో వున్న సెనెటర్ ఆడోన్ జోలీ మంత్రివర్గం నేటిరాత్రి రాజీనామా యిచ్చింది.

తిండి గింజల సప్లయిలో బ్యాంకులు వహిస్తున్న పాత్ర

—దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి సమీక్ష

(మన విలేకరి)

న్యూ ఢిల్లీ, జూన్ 10—దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళలలో తిండిగింజల ఉత్పత్తిని, వాని ధరల స్థాయిని పరిశీలించి చూడగా, ఈ ప్రాంతంలో ఆహార పరిస్థితిని గమనిస్తూ వుండవలసిన అవసరం వున్నప్పటికీ, అది ఆందోళన కలిగించే టట్టుగా మాత్రం లేదని తెలుస్తున్నది.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ వారు సిద్ధపరచిన అంకెలనుబట్టి, దక్షిణాదికి ధాన్యాగారంగావున్న ఆంధ్రప్రదేశ్లో ఈ ఏడాది తిండిగింజల ఉత్పత్తి 320 లక్షల టన్నులు. అంటే గత ఏడాది ఉత్పత్తి జరిగిన 30 లక్షల టన్నుల కంటె కాస్త ఎక్కువన్నమాట. అయితే, ముతక ధాన్యాల ఉత్పత్తి మాత్రం గత ఏడాది ఉత్పత్తి జరిగిన 230 లక్షల టన్నుల కంటె కాస్త తగ్గింది.

ఇంతగా మిగులు ధాన్యాలు పండిన రాష్ట్రానికి కూడా 1956 లో కేంద్రం తన నిల్వల నుంచి 66,000 టన్నుల తిండిగింజలను సప్లయి చేసింది. ఇందులో 53 వేల టన్నుల బియ్యం, 13 వేల టన్నుల గోధుమలు వున్నాయి. టెండర్ల ద్వారా జరిగిన అమ్మకాలుకూడా దీనిలో చేరి వున్నాయి. ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలోను 8,000 టన్నుల గోధుమలు ఇచ్చారు.

గత నవంబర్ నెలాఖరుకు, మే నెల మధ్యలోను ఆంధ్రప్రదేశ్లోని ధరవరలు ఇవి— కాకినాడ అక్కుళ్ళు 21—0—0, 20-4-0. నెల్లూరు ముతక బియ్యం 19—3—0; 19—11—0. కుసుమలు 20—4—0, 19—8—0.

సహకార సంఘాల అప్పులు

ఆంధ్రప్రదేశ్లోనే వ్యవసాయదారులు తమ పంటలను అమ్మకుండా తొక్కిపడుతున్నారనే, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడడం, రకరకాలుగా పరపతి సౌకర్యాలు వుండడం ప్రధాన కారణమని నొక్కి వక్కాణిస్తున్నారు.

సహకార బ్యాంకులు, కమ్మర్షియల్ బ్యాంకి బ్యాంకులు, కేంద్ర కో—ఆపరేటివ్ బ్యాంకి సహకార పరపతి సంఘాలకు ఇచ్చిన అప్పుల దృష్ట్యా, ఈ ఏడాది ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్లో బియ్యపు ధరల స్థాయిని గురించి రిజర్వు బ్యాంకి వారు జరిపించిన పరిశీలనలను బట్టి చూడగా, జనవరి ఆఖరుకు ఇచ్చిన అప్పులు 55 లక్షల 17 వేల రూపాయలుగా వున్నాయి. గత ఏడాది ఇదే సమయాన ఇచ్చినవి 18 లక్షల 97 వేల రూపాయలు. కనక గత ఏడాది కంటె మూడు రెట్లు హెచ్చుగా పరపతి సౌకర్యాలు వ్యవసాయదారులకు ఈ ఏడాది సమకూరినవన్నమాట.

రైతుల వ్యవసాయపు ఖర్చులకు, పంటల క్రయ విక్రయ సౌకర్యాలకుగాను అప్పులివ్వడానికి కో—ఆపరేటివ్ బ్యాంకులకు రిజర్వు బ్యాంకి వారే స్వయంగా హెచ్చు మొత్తాలను అడ్వాన్సు చేస్తున్నారు. ఉదాహరణకు 1955—56 జులై—మార్చి నెలలో 174 లక్షలు అడ్వాన్సులు ఇవ్వగా 1956—57 లో ఇదే నెలలో 236 లక్షలు అడ్వాన్సుగా ఇచ్చారని ఉదాహరిస్తున్నారు.

కేవలం సహకార సంఘాల ద్వారా పరపతి సౌకర్యాలు మాత్రమే కాక, కమ్మర్షియల్ బ్యాంకులుకూడా వడ్ల నిల్వలమీద వ్యవసాయదారులకు అప్పులిస్తున్నవని, వీనిలో చాలా భాగం గత రెండు సంవత్సరాల నుంచి ఈ వ్యాపార రంగంలో ప్రవేశించాయని రిజర్వు బ్యాంకి వారి దర్యాప్తువల్ల తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్లో దర్యాప్తులు కొనసాగించిన నాలుగు కేంద్రాలలోను కమ్మర్షియల్ బ్యాంకులు అడ్వాన్సు చేసిన మొత్తం 1957 జనవరిలో 35 లక్షల రూపాయలుగా వుంది. అంటే 1956 జనవరిలో ఇచ్చినదానికంటె రెట్టింపు హెచ్చుగా ఇచ్చారన్నమాట.

ఈ అడ్వాన్సులలో వ్యాపారులకు, మిల్లర్లకు కమ్మర్షియల్ బ్యాంకులు మామూలుగా యిస్తూ వుండే మొత్తాలు చేరలేదు.

1957 ఫిబ్రవరిలో దేశంలోని అన్ని షెడ్యూల్ బ్యాంకులు 30 కోట్ల 52 లక్షల రూపాయలు అడ్వాన్సు చేయగా, 1956 ఫిబ్రవరిలో 26 కోట్ల 51 లక్షల రూపాయలు మాత్రమే అడ్వాన్సు చేశాయి. రిజర్వు బ్యాంకి వారి జోక్యంతో 1957 ఏప్రిల్ నాటికి అడ్వాన్సుల మొత్తం 30 కోట్ల 21 లక్షలకు తగ్గింది. 1956 ఏప్రిల్లో ఇచ్చిన అడ్వాన్సులు 36 కోట్ల 45 లక్షలు.

ఈ విధంగా అడ్వాన్సులమీద నిల్వలో వున్న తిండిగింజలు 1957 ఏప్రిల్లో 18 లక్షల 20 వేల టన్నులుగా వున్నాయి. అందులో వడ్లు, బియ్యం 14 లక్షల 30 వేల టన్నులు.

అయితే, బ్యాంకులలో పరపతిని స్తంభింపజేయడమనేది తిండిగింజలకు మాత్రమే వర్తింపజేశారు. నూనె గింజలు, జనపనార, పత్తి వగైరాలకు ఈ ఆంక్షలు వర్తింపచడంలేదు. అందువల్లనే వీని నిల్వలమీద ఇస్తున్న అడ్వాన్సులుకూడా దేశం మొత్తంమీద పెరిగాయి. వీని మీద 1956 ఏప్రిల్లో బ్యాంకులు ఇచ్చిన అడ్వాన్సులు 93 కోట్ల 30 లక్షలు కాగా, 1957 ఏప్రిల్ నాటికి ఇచ్చిన అడ్వాన్సులు 108 కోట్ల 40 లక్షల రూపాయలుగా వున్నాయి.

మద్రాసు-కేరళలలో

కేరళ రాష్ట్రంలో 1957 లో ఆహార ధాన్యోత్పత్తి గత ఏడాదికివలెనే 860 వేల టన్నులు (బియ్యం) వుండగలదని అంచనా వేస్తున్నారు. 1956 లో కేంద్రం తన నిల్వల నుంచి 1,15,800 టన్నుల బియ్యం ఈ రాష్ట్రానికి సప్లయి చేసింది. ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలోను అప్పుడే 78,400 టన్నులు సప్లయి చేసింది. జూన్—ఆగస్టులలో మరి 75,000 టన్నులు సప్లయి జరగాలన్న నిర్ణయం జరిగింది. డిసెంబర్లో కొత్త పంటలు రావడంతో, కేంద్రం మీద వత్తిడి తగ్గగలదని భావిస్తున్నారు.

గత నవంబర్ ఆఖరుకు కోజికోడ్లోనే మణుగు 21 రూపాయలు అమ్మిన బియ్యం మే నెల మధ్యలో 20½ రూపాయలుగా వున్నాయి. తిరువేంద్రంలో ముతక బియ్యం 16—8—0 నుంచి 18—8—0 లకు ఇదే సమయంలో పెరిగాయి.

మద్రాసు రాష్ట్రంలో ఈ ఏడాది బియ్యం వుత్పత్తి కాస్త మెరుగుగా వుంది. గత ఏడాది 29 లక్షల 60 వేల టన్నులు ఉత్పత్తి కాగా, ఈ ఏడాది 31 లక్షల టన్నుల వుత్పత్తి జరిగింది. అయితే, ముతక ధాన్యాల వుత్పత్తి మాత్రం గత ఏడాదికంటె కాస్త తగ్గింది.

1956 లో మద్రాసుకు కేంద్రం 81,200 టన్నుల తిండిగింజలు సప్లయి చేసింది. అందులో 66,500 టన్నుల బియ్యం, 14,700 టన్నుల గోధుమలు వున్నాయి. ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలోను 34,700 టన్నులు—అందులో బియ్యం 24,800 టన్నులు, గోధుమలు 9,900 టన్నులు సప్లయి చేసింది.

గత నవంబర్లో కుంభకోణంలో మణుగు 21 రూపాయలు అమ్మిన బియ్యం ఇప్పుడు 19—5—0 అమ్ముతున్నాయి. మద్రాసులో 20 రూపాయల నుంచి 19—10—0 లకు, తిరునల్వేలిలో 24 రూపాయల నుంచి 20 రూపాయలకు తగ్గినట్టు కేంద్ర ప్రభుత్వం అంకెలవల్ల తెలుస్తున్నది.

మైసూరు రాష్ట్రంలో ఈ ఏడాది బియ్యం వుత్పత్తి 1956 లో వలెనే 11 లక్షల టన్నులుగా వుంది. అయితే, ముతక ధాన్యాల వుత్పత్తి కాస్త తగ్గింది.

1956 లో కేంద్రం నుంచి 37,300 టన్నుల ధాన్యాలు మైసూరుకు సప్లయి జరిగాయి. అందులో బియ్యం 31,300 టన్నులు, గోధుమలు 3,500 టన్నులు వున్నాయి.

ధరల స్థితి రాష్ట్రం అంతటా ఒకేరకంగా లేదు. కాని గత నవంబర్లో మణుగు 18 రూపాయలు అమ్మిన బియ్యం, షిమోగాలో ప్రస్తుతం 16 రూపాయలు అమ్ముతున్నాయి. అయితే, షిమోగాలో మణుగు 17—9—0 నుంచి 21—1—0 వరకు పెరిగాయి. గుల్బర్గా, బిజాపూర్, బెల్గాంలలో పరిస్థితి ఆందోళనకరంగా వుందని తెలియడంతో ప్రభుత్వం అక్కడికి ఆహారధాన్యాలను పంపించింది.

లంకలో తమిళ ప్రదర్శకులపై బెత్తాల ప్రయోగం

కొలంబో, జూన్ 10— ఉత్తర సిలోన్లో తమిళభాష ఎక్కువగా మాట్లాడే జాఫ్నాలో లంక అఖిల తమిళ మహాసభ మైనారిటీపార్టీ సమావేశంలో ఉపన్యసించడానికి లంక ప్రభుత్వ కార్మిక మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎం. పి. డి సౌజా నిన్న వెళుతూవుండగా కొందరు ప్రదర్శకులు నల్లజెండాలతో రోడ్డుకు అడ్డంగా పడుకొని, ఆయన ఆ సమావేశానికి వెళ్లరాదని ఆందోళన జరిపిన సందర్భాన పోలీసులు బెత్తాలు ప్రయోగించగా పదిమంది స్వల్పంగా గాయపడ్డట్లు నేడు యిక్కడ పత్రికలు ప్రకటించిన వార్తలు సూచిస్తున్నాయి.

ప్రదర్శకులు సింహళ భాషనే అధికార భాషగా చేసి, తమిళ భాషను అణచివేసిందని ప్రభుత్వాన్ని నిందించారట కూడా.

శ్రీ డి సౌజా ఆ తర్వాత జాఫ్నాలో ఒక ప్రకటనచేస్తూ తనకు నల్ల జెండాలు చూపిన ప్రదర్శకులకు పార్లమెంటులోని ఫెడరల్ పార్టీ సభ్యుడు శ్రీ ఏ. అమృతలింగం నాయకత్వం వహించాడని అన్నాడు.

వాణిజ్యవీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 11—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	72-0-0
పాటా బంగారం	107-2-0
మూసా బంగారం	105-12-0
వెండి 100 తులాలు	185-0-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

(531 కిలోలు)	కొత్త రకం	165-00
	పాత రకం	160-00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా) 336·00

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎఫ్. బెండ్	31·00
రాజా బెండ్	30·50
ఆరోన్	30·00

పంచదార

(పేర్ఫుటాక్, అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·76
,,	103.53

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 11—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182 5 0
పాటా బంగారం	105 6-0
సవరను	71- 0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 11—

	రు.న.పై.
వెండి 100 తులాలు	178·56
మైసూరు బంగారం రెడీ	107.00
సవరను	72.00

న్యూయార్కు ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్కు, జూన్ 10—

నేటి ఓపెనింగ్	34·50
నేటి క్లోజింగ్	34·55

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 11—వేరుసెనగ పప్పు పుట్టి ధర రెడీ జూన్ 166-50 సెనగనూనె 24 5/8 పా. రెడి 16.25 జూన్ 15.78 జులై 16.02 సెనగపిండి టన్నురేటు రెడీ 215/8 నట్టు 6-10-6, కోరమాండల్ 6-15-0, పత్తి 392పా. ముంగారి 140-0-0, ఫారుస్ 146-0-0, లక్ష్మి 185-0-0, పత్తి గింజలు లక్ష్మి రూపాయికి 10 1/2పా, ఫారస్ 8 పా.

1957 జూన్ 12, బుధవారం

హేమలంబనామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ

పూర్ణిమ సా॥ 3-32 గంటలవరకు

జ్యేష్ఠ రా॥ 7-28 గంటలవరకు

వర్జ్యం: తె॥ 5-51 గంటలనుంచి

ఆ దగ్గును మేన్నర్స్* కాఫ్ సిరప్తో నిలుపుడు



ఈ క్రొత్త ఆధునిక ఔషధము మేన్నర్స్ కాఫ్ సిరప్, ఇది మీగొంతు, ఊపిరి తిత్తులందలి ఉబ్బిన పొరలను శమనపర్చి, ముద్దకట్టి కఫ్లెను తగ్గించి, అసలైన శాశ్వతమైనట్టి నివారణను కలిగించును. మేన్నర్స్ కాఫ్ సిరప్ను సేవించుడు. ఆ దగ్గును నిలుపుడు!

ఎల్లప్పుడూ మేన్నర్స్ కాఫ్ సిరప్ను ఇంట్లో ఉంచుకొనుడు. ఇది కమ్మని రుచి గలది, శమనకరమైనది, గుణకర మైనది కుటుంబమెంతటి ప్రతివారు పిల్లలు సహా — మేన్నర్స్ కాఫ్ సిరప్ను సేవించవచ్చును.

* ఇది మేన్నర్స్ ఉత్పత్తి

జాన్ మేన్నర్స్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . ఢిల్లీ . మద్రాసు.

W. 90 (a)



కారు లైటు

అధిక ప్రకాశము అధిక విపత్తులు

TVS

● ఎదురుగా వెళ్ళేటప్పుడు లైట్లను ఆర్పి, చలనమును తగ్గించి, రాబోవు ఆపత్తులను తొలగించవచ్చును.

● బ్రేకులను జాగ్రత్తగా చెడిపోకుండునట్లు గమనించవలయును.

● మీ దృష్టిని రోడ్డు పైన జాగ్రత్తగా వుంచవలయును.

ది మద్రాసు మోటార్ ఇన్సూరెన్స్ కం. లిమిటెడ్.
(టి. వి. యస్. సంస్థ)
మద్రాసు

రోడ్డు మీద జాగ్రత్తగా ప్రయాణం-లాభదాయకం-మీకే క్షేమదాయకం

MMI/107

ది సింగర్* 103 K 10 కుట్టు మెషీన్

తేలికైన/మధ్యమ దుస్తులు తయారుచేయు సంస్థలకొరకు



ముఖ్యాంగ గుణవిశేషములు

సింగర్* ప్రపంచ ప్రియమైనది.

సింగర్ స్యూయింగ్ మెషీన్ కంపెనీ

సుదర్శన్ ఫిలింస్ వారి
ప్రథమ పౌరాణిక చిత్రము...

పార్వతీ గర్వభంగం
(గంగావతరణం)

యస్.వరలక్ష్మి...యన్.టి.రామారావు...మాలతి...సి.హెచ్.నారాయణరావు...రఘురామయ్య
పరోజ...కుటుంబరావు...ముక్కామల...చంద్రశేఖర్...సూర్యనారాయణ...పొన్నపల్లి వెంకటేశ్వర్లు...మల్లాది...

దర్శకత్వం....జి. కోటయ్య

రచన...రావూరి....మ్యూజిక్...ఓగిరాల....కెమెరా...నిమయఘోష్....ఆర్టు...కె.నాగేశ్వరరావు

నిర్మాతలు....బి.రామభద్రరాజు & యమ్. కేశవరాజు

ఆంధ్ర:- బసంత్ రిలీజ్, విజయవాడ-2. వివరములకు :- 32, పోయస్ రోడ్, మద్రాసు-18.

Printed and Published by S Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

13-6-57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 138
ఉ. పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
13-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

మృత్యుధూళి ముప్పు

న్యూయార్క్., జూన్ 11—అణ్వస్త్రపాటవ పరీక్షలనుంచి రాలే మృత్యుధూళి ఫలితంగా వచ్చే 30 సంవత్సరాలలోను కనీసం 50 వేలమంది పౌరులు మరణించగలరని అణుశాస్త్ర వైజ్ఞానికుడు డాక్టర్ రాల్ఫ్ ఇ. లాప్ ఆదివారం రాత్రి అంచనా వేశారు. భయంకరమైన ఈ మృత్యుధూళి రక్తవ్రణాలను తెచ్చిపెట్టగలదని కూడా ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా మినహాగా మిగతా ఆంధ్రలో నీటి తీరువ హెచ్చింపు

1956 జులై 1 వ తేదీనుంచి వర్తిస్తుందని ప్రభుత్వ ప్రకటన

వ్యాపారపు పంటలు పండిస్తే ఎకరానికి పదిహేను రూపాయలు

మొదటి పంటకు పది, రెండవ పంటకు అయిదు రూపాయలు

హైదరాబాద్, జూన్ 11—

ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం అమలులో వున్న నీటి తీరువ రేట్లను నూటికి 25 వంతుల వరకు హెచ్చించే చట్టం క్రింద రూపొందించబడిన నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతపు నీటితీరువ రేట్లను హెచ్చిస్తూ చేయబడిన చట్టం నదుల నుంచి కాక, ఇతర జలాధారాలనుంచి సప్లయిలు పొందే బావులు, వూట కాల్వలు, చెరువుల క్రింద సాగుచేయబడిన భూములకు వర్తించదని ప్రకటించబడింది.

ఈ చట్టం తెలంగాణా ప్రాంతానికి వర్తించదు కూడా.

ఇరిగేషన్ సెస్సు చట్టం క్రింద రూపొందించబడిన నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నిబంధనల ప్రకారం ప్రస్తుతం అమలులో వున్న నీటితీరువ రేట్లు నూటికి 25 వంతుల వరకు హెచ్చింపబడినవి. ఈ చట్టం ప్రకారం హెచ్చింపబడిన నీటితీరువరేట్లు 1956 జులై 1 వ తేదీన ప్రారంభమైన ఫసలీ నుంచి అమలులో వున్నట్లు పరిగణింపబడుతాయి.

ఎస్టేట్లలో స్వాధీనం చేసుకున్న జలాధారలతో సహా ప్రభుత్వానికి చెందిన వాటన్నిటి నుంచి నీటి సప్లయి జరిగినప్పుడు హెచ్చింపబడిన నీటితీరువ రేట్లు వసూలు చేయబడుతాయి.

ఈ దిగువ పేర్కొన్న గరిష్ఠ పరిమితులకు లోబడి హెచ్చింపబడిన నీటితీరువ రేట్లు వసూలు చేయబడుతాయి. దోఫసల్ పంటలుకాక ఇతర పంటలు: తొలిపంటకు—ఎకరానికి 10 రూపాయలు, రెండవ పంట లేదా మూడవ పంట—ఎకరాకు 5 రూపాయలు.

దోఫసల్ పంటకు—ఎకరానికి 15 రూపాయలు.

[సంవత్సరంలో ఎనిమిది మాసాల పాటు పొందే నీటి సప్లయిలతో పండించే చెరకు, పసుపు, తమలపాకు తోటలు, తక్కిన తోట పంటలు "దోఫసల్" పంటలుగా పరిగణింపబడుతాయి.]

కొత్త ప్రధాని ఎన్నికకు ఇటలీ ప్రెసిడెంట్ యత్నం

రాజీనామా యిచ్చిన ఆడోనీ జోలీ స్థానే

రోమ్, జూన్ 11—ఇటలీ రిపబ్లిక్ ప్రెసిడెంట్ సీనార్ గియోవన్నీ గ్రోంచి నిన్న రాత్రి రాజీనామా యిచ్చిన సెనేటర్ ఆడోనీ జోలి స్థానే కొత్త ప్రధాన మంత్రి కోసం నేడు అన్వేషణ ప్రారంభించాడు.

రాజకీయ నాయకులతో ప్రెసిడెంట్ గ్రోంచి సంప్రతింపులు గురువారం వరకు కొనసాగగలవనీ, వచ్చే మేనెలలో జనరల్ ఎన్నికలు జరిగేవరకు ఒక అపద్ధర్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడానికే ప్రెసిడెంట్ యోచిస్తున్నాడనీ తెలుస్తున్నది.



గత 10 వ తేదీన ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ కార్యాలయంలో ప్రధాని పండిట్ నెహ్రూతో ఢిల్లీలో పశ్చిమ జర్మనీ రాయబారిగా నియమించబడిన డాక్టర్ విల్ హెల్మ్ మెల్చారో మాట్లాడారు

ఈజిప్టులో ఎన్నికలు జులై 3 వ తేదీన ప్రారంభం

350 మంది సభ్యుల కొత్త పార్లమెంటుకు 2,500 మంది పోటీ చేస్తున్నారట

కయిరో, జూన్ 11—

1952 లో ప్రెసిడెంట్ నాజర్ నాయకత్వాన విప్లవ నాయకుల సంఘం ఫరూక్ రాజునుంచి అధికారం కైవసం చేసుకొన్న పిదప, తొలిసారిగా జులై మూడవ తేదీని 350 మంది సభ్యులుగల నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు)ను ఎన్నుకొనడానికి ఈజిప్టులో జనరల్ ఎన్నికలు జరుగుతాయి.

ఒకే సభగల పార్లమెంటుకు రహస్య బాలట్ ద్వారా 1956 జూన్‌లో రెఫరెండం ద్వారా ఆమోదించబడిన ఈజిప్టు రిపబ్లికన్ రాజ్యాంగం ప్రాతిపదికగానే ఈ ఎన్నికలు జరుగుతాయి.

ఈ ఎన్నికలు గత నవంబర్‌లోనే జరగవలసివుంది కాని ఈజిప్ట్‌పై ఆంగ్లో—ఫ్రెంచి దండయాత్ర కారణంగా వాయిదా వేయబడ్డాయి.

30 సంవత్సరాల వయస్సుకు పైబడి, చదవను, వ్రాయను తెలిసిన ఈజిప్షియన్ పౌరులు పెక్కుమంది అభ్యర్థులుగా నిలబడ్డారు.

ఈజిప్ట్‌లో తొలిసారిగా మహిళలు కూడా వోటువేసే హక్కుపొంది వుండడంవల్ల, వారు కూడా అభ్యర్థులుగా నిలుస్తున్నారు.

రాజకీయ హక్కులు నిరాకరించబడిన రాజకీయ నాయకులు, రాజకుటుంబ సభ్యులు మాత్రం ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశంలేకుండా చేయబడింది.

న్యాయ, పోలీస్, ఆర్మీ శాఖల ఉద్యోగులు కూడా ఎన్నికలకు పోటీ చెయ్యవచ్చు. కాని వారు తమ పదవులకు రాజీనామా యిచ్చిన తర్వాతనే పోటీ చెయ్యవచ్చు.

1953 లో పెక్కు రాజకీయ పక్షాలు రద్దు చెయ్యబడినందునను, వాటిపై నిర్బంధాలు తొలగించబడనందువల్లను ఎన్నికలకు అవకాశం పరిమితంగానే వుండగలదనుకొంటున్నారు.

కొత్త అసెంబ్లీ ఏర్పడి వాటిని గురించిన చట్టాలుచేసి, ఆ చట్టాలు నేషనల్ అసెంబ్లీలో మూడింట రెండువంతుల వోట్ల మెజారిటీ ఆమోదం పొందినపుడే ఆ రాజకీయ పక్షాలు తిరిగి తమ కార్యకలాపాలు కొనసాగించగలవు. అంతవరకు నేషనల్ అసెంబ్లీకి అభ్యర్థులు జాతీయ విధానాలను నిర్ణయించే 'నేషనల్ యూనియన్' ద్వారానే పేర్కొనబడుతూ వుంటారు. ఈ యూనియన్ ప్రెసిడెంట్ నాయకత్వం క్రింద పనిచేస్తుంది.

అభ్యర్థుల జాబితా పరిశీలనకే నేషనల్ యూనియన్ కార్యవర్గం క్రిందటి వారంలో ఏర్పాటు చెయ్యబడింది. ఈ కార్యవర్గంలో ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులు ముగ్గురు సభ్యులుగా వున్నారు.

అభ్యర్థుల అర్హతల విషయంలో వీరుచేసే నిర్ణయమే తుది నిర్ణయం.

పరిపాలనాధికారాన్ని వికేంద్రీకృతంచేసి, ప్రజాస్వామిక సూత్రానుగుణమైన పరిపాలనను రూపొందించడంకొనమే ప్రెసిడెంట్ నాజర్ ఈ ఎన్నికలను తలపెట్టాడు.

విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీ, యుద్ధ మంత్రి జనరల్ అమర్‌లు మినహా మిగిలిన మంత్రులంతా కొత్త ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. 2,500 మంది అభ్యర్థులు ధరావతు చెల్లించి నామినేషనులుదాఖలుచేశారు. వీరిలో 16 మంది మహిళలు కూడా కలరు.

ఫ్రాన్సులో కొత్త మంత్రివర్గం

శ్రీ పినోయే విదేశాంగ మంత్రిగా వుండగలడట

పారిస్, జూన్, 11—కొత్త ఫ్రెంచి ప్రధాని మారిస్ బోర్జెస్ మానురి నేటి ఉదయం ఒక ప్రకటన చేస్తూ కొత్త మంత్రివర్గాన్ని తాను ఏర్పాటు చేశాననీ, దీనివల్ల [illegible]లుగా ప్రభుత్వంలో ఏర్పడివున్న విషమస్థితి తొలగిపోగలదని అన్నాడు.

తన మంత్రివర్గంలో 14 మంది సభ్యులుంటారనీ, ఉపవిదేశాంగ మంత్రులు ఆ తర్వాత నియమించబడగలరనీ, శ్రీ క్రిస్టియన్ పినో (సోషలిస్టు) తన మంత్రివర్గంలో కూడా విదేశాంగ మంత్రిగానే వుంటాడనీ, అల్జీరియన్ వ్యవహారాల మంత్రి శ్రీ రాబర్ట్ లాకోస్టే కూడా వుంటాడనీ శ్రీ మానురి అన్నాడు.

~~దక్షిణ కొరియాకు~~ బ్రిటన్ సహాయం

కమ్యూనిస్టుబలాలు దాడి జరిపే పక్షంలో

లండన్, జూన్ 11—కమ్యూనిస్టు బలాలు దండయాత్ర జరిపితే దక్షిణ కొరియాకు బ్రిటన్ తోడ్పడగలదని అమెరికాలోని దక్షిణ కొరియన్ రాయబారి డాక్టర్ యుబాన్ యాంగ్‌కు బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ వాగ్దానం చేశాడని ఒక దక్షిణ కొరియన్ ఉద్యోగి నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

వైద్య కళాశాలలకు అభ్యర్థుల నిర్ణయం

ఆంధ్ర, తెలంగాణాలకు విడిగా రెండు సెలెక్షన్ కమిటీల ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 12—

రాష్ట్రంలోని వైద్యకళాశాలలకు అభ్యర్థులను నిర్ణయించడానికి రెండు కమిటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారు.

ఈ కమిటీలలో ఒకటి ఆంధ్రప్రాంతంలోని వైద్య కళాశాలలకు అభ్యర్థులను నిర్ణయించగలదు. రెండవ కమిటీవారు తెలంగాణా ప్రాంతంలోని వైద్య కళాశాలలకు విద్యార్థులను నిర్ణయిస్తారు.

ఆంధ్రప్రాంతంలోని వైద్య కళాశాలలకు విద్యార్థులను నిర్ణయించడానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తాత్కాలికపు వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు అధ్యక్షుడుగా సెలెక్షన్ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలోని ఇతర సభ్యులపేర్లు ఇవి:—వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు, విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. సత్యనారాయణమూర్తి, గుంటూరు మెడికల్‌కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాధ రెడ్డి, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటాపయ్య, విజయనగరం మహారాజా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఎల్. నారాయణ, శ్రీ ఎన్. వెంకటయ్య (ఎం. ఎల్. ఏ.) గార్లు.

తెలంగాణా ప్రాంతంలోని వైద్య కళాశాలలకు అభ్యర్థులను నిర్ణయించడానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. ఎస్. దొరస్వామిగారు చైర్మన్‌గా ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలోని ఇతర సభ్యుల పేర్లు ఇవి: వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్ర, గాంధి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డి గార్లు.

ఉస్మానియా మెడికల్ కాలేజీలో 100 సీట్లు, గాంధి మెడికల్ కాలేజీలో 50 సీట్లు వున్నాయి.

హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధి మెడికల్ కాలేజీలలో ఆంధ్రప్రాంతం నుంచి కొంత మంది విద్యార్థులను (హైదరాబాద్‌కు బదిలీ చేయబడిన ఉద్యోగుల బిడ్డలు) సీట్లు ఇవ్వడానికి అవకాశం కల్పింపబడిందని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

హైదరాబాద్‌లోని రెండు మెడికల్ కాలేజీలలోను ఆంధ్రప్రాంతం విద్యార్థులకు ఎన్నిసీట్లు ప్రత్యేకించబడగలవో, అన్ని సీట్లను తెలంగాణా ప్రాంతం విద్యార్థులకు ఆంధ్రప్రాంతంలో మెడికల్ కాలేజీలలో ప్రత్యేకించబడగలవు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అవసరాలదృష్ట్యా రాష్ట్రంలోని వివిధ వైద్య కళాశాలలో వున్న సీట్లను హెచ్చించే ప్రతిపాదన గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అధికార ప్రతినిధి చెప్పారు.

విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వైద్య కళాశాలలలోని సీట్లను న్యాయంగా పంచిపెట్టడానికి ఆంధ్రప్రాంతం మూడు విభాగాలుగా చేయబడింది. ఈ విభాగాల ప్రాతిపదికపై ఆ కాలేజీలకు విద్యార్థులు నిర్ణయింపబడుతారు.

మొదటి విభాగంలో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు, రెండవ విభాగంలో గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, మూడవ విభాగంలో నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు వున్నాయి.

విశాఖపట్నం కాలేజీలో 125 సీట్లు, గుంటూరు మెడికల్ కాలేజీలో 55, కర్నూలు మెడికల్ కాలేజీలో 50 సీట్లువున్నాయి.

భారతీయ పరిశ్రమల ఆధునికీకరణ

కార్మికులకు యజమానులకు ఒడంబడిక కుదర్చడంద్వారా సాధించడానికి యత్నం

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 11—

దేశంలో నానాటికి పెరిగిపోతున్న ప్రజల అవసరాలను తీర్చడానికి మాత్రమేకాక, దేశంనుంచి ఎగుమతులను కూడా పెంచడానికి అనువుగా పారిశ్రామికోత్పత్తిని సాధ్యమైనంత హెచ్చుగా పెంచాలన్న విధాన పరిపాలన నిమిత్తం అన్ని పరిశ్రమలలోను, ముఖ్యంగా పత్తి, జనపనార పరిశ్రమలలోను ఆధునీకరణను ఏ విధంగా సాధించగలమనే విషయం ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా వుంది.

జులై 11, 12 తేదీలలో జరగనున్న ఇండియా కార్మికసభ ఎజెండాలో ఈ విషయమే ప్రధానాంశంగావుంది కూడా.

పరిశ్రమల ఆధునీకరణ విషయంలో, యజమానులకు మార్గ దర్శకంగా వుండడానికిగాను ఒక నమూనా ఒడంబడికను కూడా సిద్ధపరచారు. విదేశాలలో యజమానులకు—కార్మికులకు మధ్య జరిగే ఇలాంటి ఒడంబడికలను దృష్టిలో వుంచుకొని దీనిని తయారుచేశారు.

పరిశ్రమల ఆధునీకరణకు తొలి పంచవర్ష ప్రణాళికకు ఉద్దేశించిన విధానాన్నే, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలోకూడా కొనసాగించదలచారు. దీనిప్రకారం పరిశ్రమల ఆధునీకరణకు ప్రయత్నంకింద షరతులకు లోబడి జరగవలసివుంటుంది. (1) దానివల్ల నిరుద్యోగం పెరగరాదు (2) కార్మికుల సలహాతో దానిని ప్రవేశపెట్టాలి (3) అదనంగా లాభించేమొత్తంలో కార్మికులకు కూడా తగిన వాటా వుండాలి.

ఈ ప్రకారం పరిశ్రమల పునర్నిర్మాణానికి ఉద్దేశించిన పెక్కు పథకాలను, కింద వివరించిన కారణాలకు సంబంధించిన ఏదో ఒక రమైన భయాందోళనతో యింతవరకు నిలిపివుంచడం జరిగింది. (1) పనిభారం వర్గీకరణ (2) పనిభారం పెరిగినప్పుడు దానికి తగ్గట్టుగా జీతాల పెంపుదల (3) ప్రస్తుతంవున్న పాత యంత్రాలు, వానిస్థానే కొత్తగా రప్పించవలసిన యంత్రాలు, (4) కొత్త యంత్రాలను అమర్చడంలో కచ్చితంగా పాటించవలసిన కొన్ని ప్రమాణాలు (5) తగ్గించిన కార్మికులకు తిరిగి ట్రెయినింగ్ యిచ్చి, ప్రత్యామ్నాయంగా చూపవలసిన పనులు.

ఇప్పుడు సిద్ధపరచిన నమూనా ఒడంబడిక కింద ప్రతి పారిశ్రామిక సంస్థలోని ట్రేడ్ యూనియన్‌లు, యజమానులు ఒక ఒడంబడిక చేసుకోవలసి వుంటుంది. ఈ ఒడంబడికకు లోబడి, అమలులోవున్న శాసనాలకు భంగం కలిగించని విధంగా ప్రతి కంపెనీ తన యంత్రాలను కార్మికులను, ముడి పదార్థాలను అధికంగా ప్రయోజనాలు కలిగే పద్ధతిని వినియోగించుకొనడానికి సాంకేతికంగాను, పనుల నిర్వహణలోను తగు మార్పులు చేసే స్వేచ్ఛను కలిగివుంటుంది. ఇలాంటి మార్పులవల్ల అవసరం కాగల కార్మికుల సంఖ్య తగ్గిపోవచ్చు. ఇందుకు సంబంధించిన ఒడంబడిక షరతులలో వ్యాపార మాంద్యంవల్లను, మిషనులు మరమ్మతు చేయడానికి, లేదా తదితర కారణాలవల్ల పరిశ్రమలు తాత్కాలికంగా మూలపడే పరిస్థితులు మినహాయింపు జరుగుతున్నవి.

ఈ ఒడంబడిక ప్రకారం పరిశ్రమలలో టెక్నికల్ మార్పులు ప్రవేశపెట్టే సందర్భంలో అలా చేయదలుస్తున్నట్టు కార్మికుల యూనియన్‌కు మూడు వారాల నుంచి మూడు నెలల వరకు ఆయా పరిస్థితులను బట్టి ముందుగా నోటీసు ఇవ్వవలసి వుంటుంది. ఈ నోటీసు ఎలా వుండాలనేదికూడా ముందుగానే ఒడంబడికలో జరుగుతుంది. కొత్తగా చేయదలుస్తున్న మార్పుల వివరాలు, అవి అమలు జరిగే తేదీలు, కార్మికులు కొత్తగా చేయవలసిన మార్పులు, అదనంగా రాగల లాభాల అంచనాలు కూడా ఈ నోటీసులో వివరించవలసి వుంటుంది. అంతేకాదు. పరిశ్రమలో వివిధ శాఖలలో తగ్గిపోగల

(మిగతా 2 వ పేజీలో)

అయిదేళ్లలో ప్రపంచానికి కొత్త యుద్ధ ప్రమాదం

1930 ప్రాంతాలనాటి స్థితిగతులే తిరిగి కనిపిస్తున్నవని ప్రొఫెసర్ నియరింగ్ హెచ్చరిక

కొలంబో, జూన్ 11—

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న ప్రపంచ శాంతి సభలో అమెరికన్ ప్రతినిధి ప్రొఫెసర్ స్కాట్ నియరింగ్ నేడు ప్రసంగిస్తూ, వచ్చే అయిదు సంవత్సరాలలోను మరొకయుద్ధం సంభవించే ప్రమాదం చాలా హెచ్చుగా వున్నదనీ—కనీసంలో శాంతికి మూడువంతుల అవకాశం వుంటే యుద్ధానికి 17 వంతుల అవకాశం కలదనీ హెచ్చరించాడు.

1918 లో జరిగిన ప్రథమ ప్రపంచ సంగ్రామానికి పిమ్మట 12 సంవత్సరాలకు—అంటే 1930 ప్రాంతాలలో సంభవించిన సంఘటనల ధోరణికి, 1945 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం —పన్నెండేళ్ల తర్వాత యిప్పుడు కనిపిస్తున్న సంఘటనల పరిణామానికి చాలా దగ్గర పోలికలు కనిపిస్తున్నవి యిటీవలనే ఆసియా, యూరప్‌లలో పర్యటన ముగించిన ప్రొఫెసర్ నియరింగ్ అన్నాడు.

ప్రొఫెసర్ నియరింగ్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నాడు:

"మరొక యుద్ధ ప్రమాదం యాటం హైడ్రోజన్ బాంబులవల్లగాని, రాకెట్‌ల వల్ల గాని సంభవించడంలేదు. 1930 లో యిటువంటి మారణాస్త్రాలు ఏవీ లేవు. 1957 సంవత్సరారంభంలో నేను యూరప్‌కు వెళ్లినపుడే 1914 లోను, తిరిగి 1939 లోను కనిపించిన ఈ సూచనలను గమనించ గలిగాను. అప్పట్లో కూడా యిదే వైరుధ్యం, యిదే ఉద్రిక్తత, యిదే సంఘర్షణ—40 సంవత్సరాలలో రెండు ప్రపంచయుద్ధాలకు ముందు కనిపించిన ధోరణులే యిప్పుడు కూడా కానవస్తున్నవి.

"కనుకనే మనకు సన్నిహితం కానున్న మహోపద్రవాన్ని వారించడానికి సర్వవిధాల కృషి చెయ్యవలసిందని ప్రపంచ శాంతి సభను కోరుతున్నాను."

నేటి ఉదయం సమావేశంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించవలసినదిగా కోరుతూ శ్రీ సి. రాజగోపాలాచారిగారు పంపిన సందేశాన్ని బ్రిటన్‌నుంచి వచ్చిన మోనికా ఫెల్టన్ చదివింది.

ఉదయం సమావేశంలో కాకాసాహెబ్ కలేల్కర్ (ఇండియా), శ్రీ కాజీ ఫెయిజ్ మహమ్మద్ (పాకిస్తాన్), రెవరెండ్ నీల్ గ్లోవర్ (ఆస్ట్రేలియా), యోషిటారో హిరానో జపాన్ శ్రీ జాన్ పెటామిటెన్ (సైప్రస్)లు ప్రసంగించారు.

మానవునిలోని అధికార ప్రాబల్య వాంఛే యుద్ధానికి మూలకారణమని శ్రీ కాకా సాహెబ్ కలేల్కర్ అన్నారు. ఈ వాంఛ కలోనియలిజం రూపంలోనే కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

"ఇండియాలో ఇప్పుడు జయప్రదంగా కొనసాగుతున్న భూదాన, శ్రమదానోద్యమాలే ప్రపంచ శాంతి స్థాపనకు సరియైన పరిష్కార మార్గాలు కావచ్చునని ఆయన అన్నారు.

మిత్రరాజ్య సమితి, ప్రపంచ విజ్ఞాన పరిషత్తులవలెనే ఈ ప్రపంచ శాంతి మహాసభ కూడా ఒక కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకోవడం అవసరమని కూడా ఆయన సూచించారు.

పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ కాజీ ఫెయిజ్ మహమ్మద్ ప్రసంగిస్తూ, మానవజాతికి ప్రమాదం కలిగిస్తున్నది సైనిక ఒడంబడికలు, హైడ్రోజన్ బాంబు, అల్జీరియా, ఇజ్రాయల్, కాశ్మీర్ సమస్యలని పేర్కొన్నాడు.

ఈ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలను సూచించవలసిందని ఆయన కోరాడు. మానవ జాతిని చైతన్యవంతం చెయ్యడానికి బుద్ధుడు, మోసెస్, ఏసుక్రీస్తు, మహమ్మద్, కారల్ మార్క్స్, గాంధివంటి మహా విజ్ఞానులు అవసరమని కూడా పాకిస్తాన్ ప్రతినిధి అన్నాడు.

రెవరెండ్ నీల్ గ్లోవర్ (ఆస్ట్రేలియా) అణ్వస్త్రాలు కల రాజ్యాలను ఆయుధ విసర్జనకు నాయకత్వం వహించవలసినదిగా సవాల్ చేశాడు. ఒక రాజ్యం కపక ఈ అణ్వస్త్ర పరీక్షలను, ఉత్పత్తిని కపక నిలిపివేసినట్లయితే మిగిలిన రాజ్యాలు కూడా నిలిపివేయగలవని ఆయన అన్నాడు.

కొరియా ప్రతినిధి శ్రీ హానసుల్‌యూ మాట్లాడుతూ, శాంతికాముకులైన ప్రజలంతా ఏకమైతే యుద్ధ ప్రేరేపక రాజ్యాల చర్యలు విఫలం కాగలవన్నాడు.

శ్రీ జాన్ పెటామిటెన్ (సైప్రస్) ప్రసంగిస్తూ, సైప్రస్ ప్రజల అనుమతి లేకుండా ఆ దేశాన్ని సైనిక స్థావరం క్రింద వినియోగించుకోవాలన్న బ్రిటన్ అభిమతమే సైప్రస్‌కు స్వయం నిర్ణయాధికారం నిరాకరించబడడానికి కారణమన్నాడు. సైప్రియోట్‌ల వాదం పట్ల ప్రజాభిమతాన్ని తెలుసుకోవలసినదిగా సమావేశాన్ని ఆయన కోరారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణపై ఒడంబడిక సాధించడానికి నాలుగు అగ్రరాజ్యాల సమావేశం జరగాలని సూచించవలసినదిగా సమావేశాన్ని జపాన్ ప్రతినిధి ప్రొఫెసర్ యోషిటారో హిరానో కోరాడు.

చైనా ఎల్లప్పుడు శాంతిప్రియరాజ్యమేనని చైనీస్ ప్రతినిధి కోహోమోట్ అన్నాడు.

అమెరికన్, బ్రిటిష్ ప్రభుత్వాలు వెంటనే రష్యా ప్రతిపాదనలను ఆమోదిస్తూ అణ్వస్త్రాల నిషేధంపైన, ఆయుధ విసర్జనపైన ఒడంబడిక కుదుర్చుకోవలసినదిగా కోరడానికి మానవ జాతికి హక్కుకలదని చైనీస్ ప్రతినిధి అన్నాడు.

అల్జీర్సులో ఫ్రెంచివారి ప్రతీకార చర్య

అయిదుగురు ముస్లిములు, ఒక యూరోపియన్ స్త్రీ మృతి

అల్జీర్స్, జూన్ 11—అల్జీర్స్ నాట్యశాలపై గత ఆదివారంనాడు జరిగిన బాంబు దాడికి ఫ్రెంచి యువకులు నేడు జరిపిన ప్రతీకార చర్యల సందర్భంగా రేగిన సంఘర్షణలలో అయిదుగురు ముస్లిములు, ఒక యూరోపియన్ స్త్రీ నిహతులైనారు. ఎనమండుగురు యూరోపియనులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురు పెరాషూట్ సైనికులు, ఒక పోలీసు కూడా కలరు.

పెక్కుమంది ముస్లిములు గాయపడ్డారు. దౌర్జన్యవాదులని పేర్కొనబడుతున్న ఇద్దరు ముస్లిములు నిహతులైనారు. నూరు దుకాణాలకు పైగా ధ్వంసం చెయ్యబడ్డాయి. 12 నుంచి 15 వరకు కేఫేలు తగులబెట్టబడ్డాయి.

200 మంది పౌరులు అరెస్టయినారు. అల్జీర్స్‌లో నేటి రాత్రి తొమ్మిది గంటలనుంచే కర్ఫ్యూ అమలు జరపబడ్డది. అల్జీరియా ఫ్రెంచివారిదనే నినాదాలు చేస్తూ ఫ్రెంచి యువకులు అరబ్‌లతో సంఘర్షణకు తలపడి కార్లను తలక్రిందులు చేసి దౌర్జన్యాలు సాగించారు.

క్రిందటి ఆదివారం నాట్యశాలలో బాంబు ప్రేలుడు ఫలితంగా మరణించినవారి అంత్యక్రియలకు వెంబడినే ఈ సంఘర్షణలు చెలరేగాయి.

ఐసెన్‌హోవర్‌కు పూర్తి స్వాస్థ్యం

వైట్‌హౌస్ పత్రికా శాఖ కార్యదర్శి ప్రకటన

వాషింగ్టన్, జూన్ 11—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్నటి ఉదర వ్యాధికి పిమ్మట రాత్రి సుఖంగా నిద్రించారని, పూర్తిగా స్వాస్థ్యం పొందారని వైట్‌హౌస్ పత్రికా శాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ నేడు అన్నాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు ప్రొద్దుపోయిన తర్వాత తన కార్యాలయానికి వెళ్లారని, ఆయన కొన్ని ఉత్తరాలపై సంతకాలుచేసి కొంత పని చూసుకోదలచినారనీ కూడా శ్రీ హాగర్టీ అన్నాడు.

ఆంగ్లో—ఈజిప్షియన్ సంభాషణలు

లండన్, జూన్ 11—రోమ్‌లో కొనసాగుతున్న ఆంగ్లో—ఈజిప్షియన్ ఆర్థిక సమాలోచనలు పునఃప్రారంభించడానికి యింతవరకు ఏ ఏర్పాట్లు జరగలేదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

న్యూఢిల్లీ, జూన్ 10—పబ్లిక్ అక్కౌంట్ల సంఘం 1957—58 సంవత్సరానికి అధ్యక్షుడుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. ఎన్. సింగ్ నియమించబడ్డారని అధికార రీత్యా ప్రకటించబడింది.



చీరాల ఐ. యల్. టి. డి. కంపెనీ కంట్రాక్టరు

శ్రీ వడ్డి పుల్లయ్య నాయుడుగారి నిర్యాణము

చీరాల, జూన్ 8— పేరాల పుర ప్రముఖులలను, చీరాల ఐ. యల్. టి. డి. కంపెనీ కంట్రాక్టరును, చీరాల పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ వడ్డి నాగేశ్వర రావుగారి తండ్రియు:, దేపల్లి శాసన సభ్యుడు శ్రీ యడుమ చెన్నయ్యగారి మామగారగు శ్రీ వడ్డి పుల్లయ్య నాయుడుగారు తమ 68 వ ఏట నిన్న మధ్యాహ్నం 3 గం.లకు తెనాలిలో మరణించిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరు కొంతకాలమునుండి అనారోగ్యముగా ఉండి మరణించిరి. నాయుడుగారి కళేబరమును నిన్న సాయంకాలము తెనాలినుంచి పేరాలకు తీసుకొనివచ్చి యిక్కడ దహనసంస్కారములు గావించిరి. పుల్లయ్యనాయుడుగారికి ఒకే ఒక కుమారుడు, ఒకే ఒక కుమార్తె, మనవలు, మనవరాండ్రు, తక్కిన బంధుమిత్రులు చాలామంది కలరు. గ్రామములోని ప్రముఖులందరు నాగేశ్వరరావుగారికి పరామర్శలు అందజేసిరి. నాయుడుగారి కంట్రాక్టు పనులలో అనేక వందలమంది కార్మికులు జీవించుచున్నారు. కార్మికులయందు, బీదలయందు నాయుడుగారికి అతిజాలిగలదు. దానధర్మములు చేయుటలో నాయుడుగారు ప్రముఖులు పుల్లయ్యనాయుడుగారియందు కంపెనీ అధికారులకు, విదేశీయులకు గూడ చాలా గౌరవము కలదు. నాయుడుగారి ఆత్మకు శాంతి కలుగుగాక!

(మిత్రులచే ప్రచురింపబడినది.)

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగులో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ పరీక్షలకు చేర్పు ఈకోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని స్వయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. హాస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రెయినింగు ఏర్పాటు చేయబడును. హాస్టలుకలదు. ప్రాస్పెక్టసునకు, అప్లికేషను ఫారమునకు ఒకరూపాయి మణియార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మణియార్డరుకూపనులో మీ పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.

సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

ఇన్‌ఫ్లూయెంజా నుంచి రక్షణ

'ఆన్‌టెఫ్లు' (ఇన్‌ఫ్లూయెంజా బిళ్ళ-స్టాండర్డు) రెండు బిళ్ళలు దినమునకు రెండుసార్లు, 'ట్రిఫోలాక్సిన్' (వనస్పతి లఘు విరేచనకారి) పడుకొనబోయేటప్పుడు ఒక బిళ్ళ, ముక్కులలో పరిశుద్ధమైన ఆవనూనె ఒకటి... —ఇన్‌ఫ్లూయెంజాకు ఉత్తమమైన రక్షణగ మేము సలహా ఇవ్వగలము. నివారణకు కూడా ఉత్తమమైన వైద్యము.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా-14.

నాగార్జునసాగర్ డామ్ టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనికి సీలువేసిన టెండర్లు డామ్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నం. 1 ఎగ్జిక్యూటివ్-ఇంజనీరుగారిచే ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, విజయపురి నార్తు పోస్టు, ఎడమ గట్టువద్ద నున్నవారి ఆఫీసులో 30—6—57 తేదీ సా. 4 గంటలవరకు తీసికొనబడి అదే తేదీ సా. 4 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు సెట్టు 1 కి రు. 5.08 చెల్లించి వీరి వద్ద నుంచి పొందవచ్చును.

పనిపేరు: సి.హెచ్. 85.5 నుంచి 89.00 వరకు నాన్—స్పిల్‌వే భాగమునకు మెయిన్ డామ్ తవ్వకము.

Excavation of Main Dam for Non-Spillway Portion from Ch. 85 5 to 89.00.

ధరావత్తు సొమ్ము మొత్తము: రు. 5,500

పని పూర్తిచేయవలసిన కాలము: అయిదునెలలు.

చిత్ర కళాశాల, విజయనగరం-

1-7-57 న తెరవబడును. చేరగోరువారు వివరాలకు 26 న. పైసల స్టాంపులు పంపవలెను.

Principal School of Arts & crafts Recognised by the State Government Mainroad, Vizianagram.

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారికి

మద్రాసు—2, మౌంట్‌రోడ్డు, 5, వెల్లర్స్ స్ట్రీట్ నందలి మెసర్స్ జయభారతం కంపెనీ మా డిస్ట్రిబ్యూటర్లుగ లేరు. మాకు ప్రాతినిధ్యము వహించుటకు, మా ప్రొడక్టులకుగ ఆర్డర్లు బుక్ చేయుటకు, మరియు లేక మా ప్రొడక్టులకు ఆర్డర్లమీద అడ్వాన్సులు తీసికొనుటకు వారికి అధికారము లేదు. ఇందుకు సంబంధించిన వారికి ఎల్లరకును ఇందుమూలముగ తెలియజేయున దేమన ఈ ఫరముతోగాని, ఈ ఫరము యొక్క ఏ ప్రతినిధితోగాని వ్యవహరించువారు ఎవరైనను వారి స్వంత బాధ్యతపైదనే వ్యవహరించగలరు.

సం. పి. యస్. పాథ్యే,
బిజినెస్ మానేజరు,
ఒగేల్ గ్లాస్‌వర్క్సు లిమిటెడ్, ఒగేల్‌వాడి.

బహిరంగ వేలము

గుత్తి తాలూకా, చెట్నపల్లి గ్రామంలో 67.17 యకరముల విస్తీర్ణం కల నం. 80 ఏ, 81 బి, 82 ఏ, సర్వే నెంబర్ల మిలిటరీ భూమి, బహిరంగ వేలములో 9—8—57 ఉ. 11 గం.కు సదరు స్థలంవద్ద అమ్మబడును. వేలం షరతులు మద్రాసు 9, ఫోర్టు సెయింట్ జార్జి, మిలిటరీ ఎస్టేట్స్ ఆఫీసరు నుండి ఉచితంగా పొందవచ్చును. రు. 1 చెల్లించి స్థలం ప్లాను పొందవచ్చును. స్టేటు గవర్నమెంటుకు కాని, స్థానిక సంస్థలకు కాని, విద్యా, ధర్మ సంస్థలకు కాని, కో-ఆపరేటివ్ సొసైటీలకు కాని, ఎక్స్-సర్వీస్ మెన్‌కు కాని సదరు ఆస్తి కావలసి ఉన్నయెడల వేలము ఉపసంహరించుకొని, వారికి ప్రయివేటు ఒడంబడిక ద్వారా ఆస్తి అమ్మబడును. అయితే, స్టేట్ గవర్నమెంటువారు సదరు స్థలము కావలెనని అడిగిననే తప్ప, ఇతర పై సంస్థలు కొనదలచినచో పూర్తి మార్కెట్ విలువకు స్థలము, బిల్డింగులు, వున్నయెడల ఏవైనా చెట్లు, బావులు కొంటామని వారు అసందిగ్ధంగా లిఖితపూర్వకంగా ఒప్పుకొనవలెను. పూర్తి మార్కెటు విలువను సదరు మిలిటరీ ఎస్టేట్స్ ఆఫీసర్‌నుంచి తెలుసుకొని, మొత్తం విలువలో 10% ధరావతు సొమ్ము పంపుతూ తమ ఆఫరును వేలం తేదీకి కనీసము ఒక వారం ముందుగా ఆయనకు తెలియపరచవలెను.

S. N. MATHUR,
Military Estates Officer,
Madras Circle.

ఆంధ్రప్రభ
ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు

1957 జూన్ 13, గురువారం

శీత జ్వరం

పుణ్యం కోరి పుష్కరాలకోసం ఎగబడితే, పాపమై, ఇన్‌ఫ్లుయెంజా జ్వరం వెంటబడవచ్చు. ఈ ప్రమాదాన్ని గుర్తించి, ఈనెల 19 వ తేదీని ప్రారంభమై, ఒక పక్షం రోజులు సాగనున్న కృష్ణా పుష్కరానికి జనం విశేషంగా గుమికూడబోరనే ఆశిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య శాఖల ఉద్యోగులు మొన్న హైదరాబాద్‌లో సమావేశమై లక్షల సంఖ్యలో పుష్కరానికి జనం సమకూడితే, ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని అరికట్టడం కష్టం కావచ్చునన్న అభిప్రాయానికే వచ్చారు. పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే కృష్ణా పుష్కర సందర్భంలో కృష్ణా నది పావనోదకాలలో స్నానం చేయకపోవడం కొంత కష్టం అనిపించినా, ఎలాగో ఈసారికి మనస్సును సంతృప్తి పెట్టుకొనకపోతే, తక్కిన కొన్ని రాష్ట్రాలలోవలె ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ శీతజ్వరం మహోధ్రుతంగా వ్యాపించిపోవచ్చు.

అంటువ్యాధులు ఎన్నో వున్నా, ఇన్‌ఫ్లుయెంజావలె అంగలు, పంగలుపై పరుగెత్తుకు పోగలిగింది మరొకటి లేదేమోనని అనుకోవలసి వస్తున్నది. ఈ శీతజ్వరం సింగపూర్‌లోను, మలయాలోను ప్రారంభమై కొద్దికాలంలోనే అటు టోకియో వరకు వెళ్ళింది; ఇటు కరాచీవరకు వచ్చింది. కరాచీవద్దనైనా ఇది ఆగిపోతుందని అనుకోడానికి వీలు లేదు. ఏ క్షణాన ఇది తమవరకు వస్తుందో అన్న భయంతోనే వార్ధక్యంవల్లను, అనారోగ్యం వల్లను దుర్బలంగా వుంటున్న పోప్ విషయమై వాటికన్ అధికారులు ప్రత్యేకమైన జాగ్రత్తలను తీసుకొంటున్నారు.

ఒకరినుంచి మరొకరికి చాలా త్వరగా అంటుకోగల వ్యాధి కాబట్టి, ఇది దాదాపుగా మొత్తం ఆసియా ఖండాన్ని రెండు, మూడు నెలలలోపల పడక పెట్టించింది. సింగపూర్, మలయాలలో ప్రస్తుతం దీని విజృంభణ కొంత వరకు తగ్గినా, జపాన్‌లో, ఫిలిప్పీన్స్‌లో, ఇండొనీసియాలో, థాయ్‌లెండ్‌లో, ఇండియాలో, పాకిస్తాన్‌లో, మరికొన్ని ఆసియన్ దేశాలలో ఇది తన ప్రతాపాన్ని పూర్తిగా చూపుతున్నది. కనీసం డాక్టర్లు, నర్సులనైనా ఇది విడిచి పెట్టడంలేదు. తమ పీచమడచ గలిగింది వారేనన్న కక్షతో కాబోలు, వారిపైకే ఇది మరింత త్వరగా దూకుతున్నది.

దేశం నుంచి దేశానికి, రాష్ట్రం నుంచి రాష్ట్రానికి, వ్యక్తి నుంచి వ్యక్తికి ఇట్టే ప్రాకిపోతున్నా, భయపెట్టినంతగా ఈ శీతజ్వరం బలిగొనకపోవడం "గుడ్డిలో మెల్ల" అనే చెప్పాలి. అయితే, దీని విశేష వ్యాప్తి కారణంగా ఆసియా మొత్తంపై ఇప్పటికి ఇది పొట్టబెట్టుకున్నవారు వేలసంఖ్యలోనే వున్నారు.

ఇప్పటికైనా దీని వ్యాప్తిని అరికట్టడానికి అనుసరించదగు ప్రధానసాధనం,—పెక్కుమందికి ఒకచోట గుమిగూడక పోనివ్వడమే. అందువల్లనే సినిమా ప్రదర్శనాలను తగ్గించడం, విద్యాసంస్థలను మరికొన్ని వారాలవరకు తెరవవద్దని ఉత్తరువులు జారీ చేయడం మొదలైన చర్యలు అవసర మౌతున్నాయి. ఇదే పద్ధతిని రేపు కృష్ణా పుష్కరానికి ఎక్కువ జనసందోహం చేరకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వ జోక్యం లేకుండా ప్రజలే ఈ జాగ్రత్త తీసుకోవడం ఎంతైనా వాంఛనీయం.

ఈజిప్షియన్ ఉద్యోగుల బహిష్కృతి

జోర్డాన్ వివరణ

అమ్మాన్, జూన్ 11—అమ్మాన్‌లోని ఈజిప్షియన్ మిలిటరీ అధికారిని దేశం నుంచి బహిష్కరించిన సందర్భంలో ఆ అధికారిపై కుట్ర చెయ్యబడినట్లు ఈజిప్ట్ చేసిన ఆరోపణలు నిజం కావని జోర్డాన్ నేడు ప్రకటించింది.

ఏ రాజకీయ ప్రతినిధియైనా 'అక్రమంగా' ప్రవర్తించని పక్షంలో కారణం చెప్పకుండానే తిరిగి పిలిపించి వేసుకోవలసినదిగా కోరడం రాజకీయ సంప్రదాయమని, ఒక అధికారి ఉనికి అనభిలషితమని చెప్పి, ఉపసంహరించుకోవలసినదిగా ఈజిప్ట్ ప్రభుత్వాన్ని జోర్డాన్ కోరడం వాలునని కూడా జోర్డాన్ ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

జెరూసలెంలోని కాన్సల్ జనరల్ పయనం

జెరూసలెంలో నున్న ఈజిప్షియన్ కాన్సల్ జనరల్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ నేడు విమానంలో ఇక్కడ నుంచి వెళ్లిపోయాడు.

అమ్మాన్‌లోని ఈజిప్షియన్ మిలిటరీ అధికారి మేజర్ ఫౌద్ హిలాల్ బహిష్కరణకు సంబంధించి, జోర్డానియన్ వుద్యోగుల హత్యకు జరిగిన కుట్రలో ఇతడు పాల్గొన్నాడనే ఆరోపించబడింది.

సవూద్, హుస్సేన్ రాజుల చర్చ

అమ్మాన్, జూన్ 12—సవూదీ అరేబియా రాజు సవూద్, జోర్డాన్ రాజు హుస్సేన్‌లు నేడు తమ సీనియర్ సలహాదారుల సమక్షంలో రాజప్రాసాదంలో సమాలోచనలు జరిపారు.

వీరి సంభాషణలపై గురువారంనాడు అధికార ప్రకటన వెలువడగల దనుకొంటున్నారు.

జోర్డాన్ వ్యవసాయోత్పత్తులను సవూదీ అరేబియాకు ఎగుమతి చెయ్యడానికి, జోర్డాన్‌లో సవూదీ అరేబియా పెట్టుబడులను ప్రోత్సహించడానికి వుద్దేశించబడిన ఒక ఆర్థిక ఒడంబడికను గురించి సవూద్ రాజుతో జోర్డాన్ చర్చలు జరపనున్నదని విదితమవుతున్నది.

అకాబా సింధు శాఖలో మత్స్యములు పట్టుకొనే హక్కుపైన ఒక ఒడంబడిక చేసుకొనడానికి కూడా చర్చ జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

అమెరికాకు అరబ్ రాయబారుల ఆక్షేపణ

అల్జీరియాలో ఫ్రెంచి దౌర్జన్యాల విషయంలో

వాషింగ్టన్, జూన్ 11—అల్జీరియాలో ఫ్రెంచివారి దౌర్జన్య చర్యల పట్ల ముగ్గురు అరబ్ రాయబారులు అమెరికన్ విదేశాంగశాఖకు నేడు కొత్త ఆక్షేపణను అందజేశారు.

వాషింగ్టన్‌లోని అరబ్ రాయబారు లందరి తరపున ఈ ఆక్షేపణ నందజేసినవారు సిరియా రాయబారి శ్రీ ఫరీద్‌జైనుద్దీన్ (సిరియా), మొరాకో ప్రతినిధి శ్రీ ఎల్. మెహదీబెన్ అబోద్, టునీసియా ప్రతినిధి శ్రీ మొంగీస్లిమ్.

విదేశాంగ కార్యాలయంలోని దూరప్రాచ్య వ్యవహారాలఉపమంత్రి శ్రీ విలియం రౌన్‌ట్రీతో వీరు సంభాషించిన పిదప, తాము జూన్ 25న విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌తో సంభాషిస్తామని వీరు అన్నారు.

జపాన్ ప్రధాని ప్రకటనల వైరుధ్యం

'ప్రావ్దా' విమర్శ

మాస్కో, జూన్ 9—జపాన్ ప్రధాని నొబుసుకే కిషీ ఆగ్నేయాసియా దేశాలను సందర్శించడంతోపాటు ఫార్మోజాను కూడా దర్శించడంతో జాపనీస్ ప్రభుత్వ విధానం ఎంత పరస్పర విరుద్ధంగా వున్నదీ తేటపడుతున్నదని సొవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నేడు అన్నది.

జపాన్‌కు, తాను దర్శించిన వేర్వేరు దేశాలకు మధ్య వాణిజ్యాభివృద్ధి జరగాలని ...చించిన శ్రీ కిషీ ఈ దేశాల పారిశ్రామాభివృద్ధిని, చైనాతో వీటి వాణిజ్యాన్ని వ్యతిరేకించాడని "ప్రావ్దా" అన్నది.

"ఆసియా దేశాల అభివృద్ధికి ఒక అభివృద్ధి నిధిని ఏర్పాటు చెయ్యాలన్న శ్రీ కిషీ ప్రతిపాదన అమెరికన్ గుత్తదారులకు లాభకరం కాగల మరొక 'మార్షల్ ప్రణాళిక'ను రూపొందించడమే కాగలదని ఈ పత్రిక అన్నది.

అణ్వస్త్ర పరీక్షలను గురించి ముందుగా నమోదు చేయించుకోవాలన్న సూచనను శ్రీ కిషీ సమర్థించాడని, యిది మరొక ప్రపంచ యుద్ధాన్ని నివారించే చర్య కానేరదనే సంగతి అందరికీ తెలుసునని 'ప్రావ్దా' అన్నది.

బాండుంగ్ సభ లక్ష్యాలపట్ల విశ్వాసం ప్రకటిస్తూనే జపాన్ ప్రధాని కమ్యూనిస్టు చైనా పరిగణనకు, సమితిలో సభ్యత్వానికి ప్రాతికూల్యం వెలిబుచ్చాడనీ, దీనినిబట్టి ఆగ్నేయ ఆసియా రాజ్యాలను చీలిచే విధానాన్నైనా జాపనీస్ వర్గాలు సమర్థించగలవనే వ్యక్తమౌతున్నదనీ కూడా 'ప్రావా' పేర్కొన్నది.

భద్రాచలం, జూన్ 12—భద్రాచలంలో ఎండ తీవ్రత దుస్సహంగా వుంది. ఈ ప్రాంతమంతా అగ్నిగుండంలో వున్నట్టుంది. నిన్న ఇక్కడ వుష్ణోగ్రత 118 డిగ్రీలున్నది. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు వడగాడ్పులు హోరున వీస్తున్నవి.

ఈ వూరిలో ఇద్దరికి ఇన్‌ఫ్లుయెంజా తగిలినట్టు తెలుస్తున్నది.



"ఇక్కడ జరుగుతున్న ప్రపంచ శాంతి సభలో అమెరికన్ ప్రతినిధి ప్రొఫెసర్ స్కాట్ నియరింగ్ నేడు ప్రసంగిస్తూ, వచ్చే అయిదు సంవత్సరాలలోను మరొక యుద్ధం సంభవించే ప్రమాదం చాలా హెచ్చుగా వున్నదని అన్నారు"—కొలంబో నుంచి వార్త

విమానాలపై నుంచి ఆర్కిటిక్ ప్రాంతం తనిఖీ

ఆయుధ విసర్జన కార్యక్రమం సందర్భంగా రష్యాకు అమెరికా ప్రతిపాదన

వాషింగ్టన్, జూన్ 11—ఆర్కిటిక్ ప్రాంతాన్ని విమానాలపైనుంచి తనిఖీ చెయ్యడానికి వీలుగా ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రష్యాకు ప్రతిపాదించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు వెల్లడించాడు.

విమానాలనుంచి యూరోప్ పై తనిఖీ ఏర్పాట్లకు సంబంధించిన ఒక ప్రణాళిక విషయమై అమెరికా తన యూరోపియన్ మిత్రరాజ్యాలను సంప్రతిస్తున్నదని తన మిత్రరాజ్యాలతో సంప్రతించకుండా అట్టి పథకాన్ని రూపొందించడానికి అమెరికా సిద్ధపడబోదని శ్రీ డల్లెస్ అన్నాడు.

యూరోప్‌లో విమానాలపైనుంచి తనిఖీ చేసే మండలాన్ని ఏర్పాటు చెయ్యడం విషయమై తన మిత్రరాజ్యాల అభిప్రాయాలు అమెరికాకు యింకా నిర్దిష్టంగా తెలియలేదని శ్రీ డల్లెస్ అన్నాడు.

ఇది, అమెరికా, రష్యాలు, ఉభయత్రా సంప్రతించుకోవలసిన సమస్య కాదని శ్రీ డల్లెస్ నొక్కి చెప్పాడు. రష్యా అమెరికాలమధ్యనే సంప్రతింపులు జరిపించి ఫలితం సాగించడానికి యత్నించడం ద్వారా అమెరికా తన మిత్ర రాజ్యాల అభిప్రాయాలలో విభేదాలు కల్పించబోదని, అమెరికా తన మిత్ర రాజ్యాలతో గల సంబంధాలకే అధికతర ప్రాధాన్య మీయగలదని రష్యాతో సంప్రతింపులు ఫలించే నిమిత్తం ఆ సంబంధాలను అమెరికా బలి పెట్టబోదని అమెరికన్ విదేశాంగమంత్రి అన్నాడు.

ఆర్కిటిక్ ప్రాంతంపై విమానాలనుంచి తనిఖీ ఏర్పాటు చేసే సందర్భంలో కెనడా, డెన్మార్క్, గ్రీన్‌లాండ్, నార్వేల విషయంకూడా గమనించవలసి వుందని, నిన్నటి ఎన్నికల ఫలితంగా కెనడాలో కొత్త ప్రభుత్వం అధికారానికి రావలసి వుంటే ఈ సమస్యను పరిశీలించడానికి కొంత విలంబన జరగవచ్చునని శ్రీ డల్లెస్ పేర్కొన్నాడు.

యూరోప్‌లో విమానాలనుంచి తనిఖీ జరిపే ప్రాంతం నిర్ణయించడం విషయమై పెక్కు దేశాలతో సంప్రతింపులు జరపవలసి వుంటుందని, జర్మనీ సమైక్య సాధనవంటి సమస్యలు కూడా ఉత్పన్నంకాగలవని శ్రీ డల్లెస్‌అన్నాడు.

ఆయుధవిసర్జన చర్చలకు వాయిదా

లండన్, జూన్ 11—మిత్రరాజ్య సమితి ఆయుధ విసర్జన సాధక ఉప సంఘం యొక్కని జరుపుతున్న చర్చలు గురువారంవరకు వాయిదా వేయబడినవి.

అమెరికన్ ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసెన్ వాషింగ్టన్‌లో అధికారులతో సంప్రతింపులు కొనసాగించుకోడానికి వీలుగానే చర్చలు వాయిదా పడ్డవని విదితమౌతున్నది.

స్టాసెన్ సిఫారసు

వాషింగ్టన్, జూన్ 11—విమానాలపై నుంచి తనిఖీకి యూరప్‌లో ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చెయ్యాలని కనుక రష్యా ప్రతిపాదిస్తే, ఆ ప్రతిపాదనను పరిశీలించడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు చెందిన ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని లండన్ నుంచి యిక్కడకు వచ్చిన అమెరికన్ ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నేడు సిఫారసు చేశాడు.

ఆర్కిటిక్ తనిఖీ మండలంవలెనే యూరోప్ తనిఖీ మండలం ఏర్పాటుకు రష్యా పట్టుపట్టి యిది తమకు అంగీకారమో కాదో త్వరగా నిర్ణయించవలసినదని అమెరికా యూరోపియన్ మిత్రరాజ్యాలను కోరవచ్చునని యిక్కడి ఉద్యోగులు అంటున్నారు.

తాము రష్యాకు చెయ్యనున్న ఆయుధ విసర్జన ప్రతిపాదనను క్రిందటివారంలో వివరించినపుడే యూరోపియన్ ప్రభుత్వాలను ఈ విషయమై యోచించవలసినదిగా శ్రీ స్టాసెన్ కోరాడు.

శ్రీ స్టాసెన్ గురువారంనాడు బ్రిటన్‌కు తిరిగి వెడుతున్నాడని అమెరికన్ విదేశాంగ శాఖ నేటి రాత్రి ప్రకటించింది.

శ్రీ స్టాసెన్ నేడు విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌తోను, శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌తోను సంభాషణలు జరిపాడు. వచ్చే రెండు రోజులలోను కూడా ఈయన ఇంకా సంభాషణలు జరుపుతాడట.

లెబనాన్‌లో ఎన్నికలు

ప్రధాని సమీద్‌ఎల్‌సోల్‌కు ఘన విజయం

బీరూట్, జూన్ 11—లెబనాన్ జనరల్ ఎన్నికల తొలి ఘట్టంలో పాశ్చాత్య రాజ్యాలపట్ల అభిమానంకల ప్రధాని సమీద్‌ఎల్‌సోల్‌కు ఘన విజయం కలిగిందని లెబనీస్ దేశీయ వ్యవహారాల మంత్రి కార్యాలయం నేడు ధ్రువపరచింది.

పాశ్చాత్య రాజ్యాలపట్ల అభిమానంగల పది మంది అభ్యర్థులు బీరూట్ జిల్లాలోని 11 స్థానాలలో పది స్థానాలు, దక్షిణ లెబనాన్‌లోని పదకొండు స్థానాలలోను అయిదు స్థానాలు గెలుచుకొన్నారు.

మిగిలిన సీట్లకు ఎన్నికలు ఈ నెలలో ఆ తర్వాత జరగగలవు.

ఈజిప్ట్ పట్ల అభిమానంగల నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ అబ్దుల్లా యాఫీ నేడు ఒక ప్రకటన చేస్తూ నిన్నటి ఎన్నికలలో తన్ను సమర్థించే వారి వోటమికి కుట్ర, వంచన కారణమన్నాడు.

చైనాతో వాణిజ్యం

అమెరికా విధానం మారలేదని శ్రీ డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 10—చైనాతో వాణిజ్యం విషయమై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అభిప్రాయం, తన అభిప్రాయం భిన్నంగా వున్నట్లు చెయ్యబడిన సూచన సరియైనది కాదని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ నేడు అన్నాడు.

జులై మొదటితేదీ నుంచి ప్రారంభం కాగల సంవత్సరానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కోరిన విదేశ సహాయ కార్యక్రమాన్ని ఆమోదించవలసినదిగా ప్రతినిధుల సభకు చెందిన విదేశ వ్యవహారాల సంఘానికి ఒక విజ్ఞాపన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

క్రిందటి వారం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, చైనాతో వాణిజ్యం విషయంలో తీవ్ర నిర్బంధాలు అనుసరించబడాలని, రష్యాతో వాణిజ్యం విషయంలో కొంచెం తక్కువగా నిర్బంధాలు పాటించబడాలని, భేదం గమనించడానికి తాను అంతగా సుముఖుడను కానని అన్నాడు.

ఈ సందర్భాన అమెరికా వైఖరిలో ముఖ్యమైన మార్పు ఏదైనా వున్నదా అని రిపబ్లికన్ సభ్యుడు శ్రీ డోనాల్డ్ జాక్సన్ ప్రశ్నించగా, అటువంటి సూచన ఏదీ లేదని శ్రీ డల్లెస్ అన్నాడు.

వచ్చే అయిదు లేక పది సంవత్సరాలలో విదేశ సహాయ కార్యక్రమానికి స్వస్తి చెప్పే అవకాశం ఏదైనా వుందా అని ప్రశ్నించగా, రష్యాతో ఆయుధ విసర్జనపై చర్చలు ఎక్కువగా ఫలించినప్పుడుగాని అటువంటి అవకాశం వుండదనే తాను భావిస్తున్నానని శ్రీ డల్లెస్ అన్నాడు.

న్యూఢిల్లీ, జూన్ 10—అంచనాల సంఘానికి 1957 జూన్ నుంచి, 1958ఏప్రిల్ 30 వరకు అధ్యక్షుడుగాపార్లమెంటు సభ్యుడు శ్రీ బల్వంత్రాయ్‌గోపాల్జీ మెహతా నియమింపబడ్డారు.

మద్రాసు రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి

ఇప్పటికి 17 మంది మృతి

మద్రాసు, జూన్ 11—ఇన్‌ఫ్లుయెంజా జ్వరంవల్ల నేడు మద్రాసు నగరంలోని ఆస్పత్రులలో మరి నలుగురు మరణించడంతో చెన్నరాష్ట్రంలో ఆ వ్యాధి కారణంగా చనిపోయిన వారి సంఖ్య ఇప్పటికి 17 వరకు పెరిగింది.

మద్రాసు నగరంలో గత నెల మధ్య నుంచి వుంటున్న ఇన్‌ఫ్లుయెంజా తగ్గుముఖంపటినట్టు తెలుస్తున్నది. కాని మద్రాసు రాష్ట్రంలోని జిల్లాల నుంచి ఇన్‌ఫ్లుయెంజా వ్యాపిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ఉత్తర ఆర్కాట్ జిల్లా కలెక్టర్ యావత్తు జిల్లాను ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించిన ప్రాంతంగా ప్రకటించారు. ఆ జిల్లాలోని గ్రామ ప్రాంతాలలో 175 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి వచ్చినట్టు వార్తలు అందాయి.

ఇన్‌ఫ్లుయెంజా ప్రబలిన కారణాన యూనివర్సిటీ తరగతుల పునః ప్రారంభాన్ని తొమ్మిది రోజులవరకు అన్నామలై యూనివర్సిటీ రిజిస్ట్రార్ వాయిదా వేసినట్టు తెలియవచ్చింది.

రోగులకు చికిత్స

చెన్నపురిలో నిన్న 3,125 మందికి

మద్రాసు, జూన్ 12—నిన్న 3,125 మంది ఇన్‌ఫ్లుయెంజా రోగులకు చికిత్స జరపబడినట్టు మద్రాసు కార్పొరేషన్‌వారు ప్రకటించిన లెక్కలను బట్టి తెలియ వచ్చింది.

నిన్న ఐ. డి. ఆస్పత్రిలో 44 మంది కొత్తగా చేర్చబడినారు. 52 మంది వ్యక్తులు ఆస్పత్రినుంచి వచ్చేశారు. 132 మంది రోగులు బయటవుండి చికిత్స పొందారు.

కార్పొరేషన్ సంచారవైద్యదళాలు 1,309 మంది రోగులకు, కార్పొరేషన్ డిస్పెన్సరీలలో 1,384 రోగులకు, ప్రభుత్వం ఆస్పత్రులలో 256 మంది రోగులకు చికిత్స జరపబడింది.

కేరళలో

కేరళ రాష్ట్రంలోని కన్ననూరులో 142 మందికి ఇన్‌ఫ్లుయెంజా వచ్చిందని, వారిలో 53 మంది ఆస్పత్రిలో చేర్చబడినారని వార్తలు వచ్చాయి. ఆ పట్టణంలోని విద్యాలయాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ వుత్తరువు చేశాడు. మాటినీ సినిమాలుకూడా నిషేధింపబడినాయి.

కేరళ రాజధానిలోని అన్ని సినిమాహాలులను తిరిగి వుత్తరువులను జారీచేసేవరకు మూసివేయాలని వుత్తరువులు పంపబడినాయి. తిరువేంద్రంలోని అన్ని పాఠశాలలను రేపటి నుంచి మరి మూడు రోజులవరకు మూసివేయాలని వుత్తరువులు చేయబడినాయి.

బెంగుళూరులో

బెంగుళూరు నగరంలో కొత్తగా దాదాపు 500 మందికి ఇన్‌ఫ్లుయెంజా వచ్చినట్లు కార్పొరేషన్ అధికారులు మంగళవారంనాడు ప్రకటించారు.

బెంగుళూరులో ఇన్‌ఫ్లుయెంజా ప్రబలిన దృష్ట్యా మొదటి సారిగా పది రోజులవరకు మాటినీ సినిమాలను మూసివేయవలసిందిగా వుత్తరువును జారీచేయాలని జిల్లా మేజిస్ట్రేటును కార్పొరేషన్ అధికారులు కోరినారు.

బొంబాయిలో మరి ఇద్దరి మృతి

బొంబాయి నగరంలోని ఆర్థర్ రోడ్డు ఆస్పత్రిలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివల్ల మరి ఇద్దరు మరణించడంతో ఇప్పటికి నగరంలో ఆ వ్యాధి కారణంగా చనిపోయినవారి సంఖ్య 52 కు పెరిగింది.

ఆర్థర్ రోడ్డు ఆస్పత్రిలో గత 24 గంటలలోను 148 కొత్త కేసులు చేర్చబడినవి. 190 మంది ఆస్పత్రినుంచి వచ్చేశారు.

ఢిల్లీలో మరొకని మృతి

ఢిల్లీలో గత పదికొండు రోజులుగా ఇన్‌ఫ్లుయెంజా వుంటున్నది. మంగళవారంనాడు ఆ వ్యాధివల్ల మరొక వ్యక్తి మరణించాడు. గత వారంలోనే ఒక వ్యక్తి చనిపోయాడు.

హైదరాబాద్‌లో తగ్గుదల

హైదరాబాద్, జూన్ 11—హైదరాబాద్ నగరంలో ఇన్‌ఫ్లుయెంజాతగ్గుముఖం పట్టినట్టు నేడిక్కడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చెప్పారు.

ఆదివారంనాడు 22 మంది, సోమవారంనాడు అయిదుగురు చేర్చుకోబడిన జ్వరాల ఆస్పత్రిలో నేడు నలుగురు మాత్రమే చేర్చబడినారని ఆయన ప్రకటించారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఇప్పటికి ఇన్‌ఫ్లుయెంజా కేసుల మొత్తం సంఖ్య 124.

విశాఖపట్నంలో

విశాఖపట్నంలో గత మూడు రోజులలోను 130 మందికి ఇన్‌ఫ్లుయెంజా వచ్చినట్లు వార్తలు వచ్చాయి.

గూడూరులో వందమందికి పైగా ఇన్‌ఫ్లుయెంజా

గూడూరు, జూన్ 7—ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి గూడూరు పట్టణంలో వ్యాపించింది. ఈవారం వంద మందికి పైగా చికిత్స పొందుతున్నారు. మెడికల్ ఆఫీసరు డాక్టర్ సుంకర రామచంద్రరావుగారు, ప్రయివేటు డాక్టర్లు వ్యాధినిరోధానికి చర్య తీసుకుంటున్నారు.

పరిసర ప్రాంతాలలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తున్నదని యిక్కడికి వార్తలు వస్తున్నవి.

రాజంపేటలో ఇన్‌ఫ్లుయెంజా

రాజంపేట, జూన్ 11—ఇన్‌ఫ్లుయెంజా జ్వరం మద్రాసునుంచి యిచ్చటికి ప్రాకింది. ఈ జ్వరంతో బాధపడుతున్న ఇద్దరు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేరినారు.

రాజంపేట టౌన్‌లో సుమారు 20 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

నగరిలో ఇన్‌ఫ్లుయెంజా

నగరి, జూన్ 10—నగరిలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకినవారిసంఖ్య దాదాపు పది మందికి పైగా ఉన్నదని నేడు స్థానిక ప్రభుత్వ వైద్యులు శేషాచలంగారు "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

వాటికన్‌లో జాగ్రత్తలు

వాటికన్ సిటీ, జూన్ 10—ఆసియాదేశాల నుంచి వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి నుంచి పోప్‌ను రక్షించడానికి వాటికన్ సిటీలో తగు జాగ్రత్తలు తీసుకొనబడుతున్నవని నేడు తెలియవచ్చింది.

1857 శత వార్షికోత్సవం

ఝాన్సీరాణి సమాధి వద్ద ప్రారంభం

గ్వాలియర్, జూన్ 11—గ్వాలియర్ కాంగ్రెస్ కమిటీవారు ఏర్పాటు చేసిన ప్రథమ భారత స్వాతంత్ర్యసమర శతవార్షికోత్సవం నేడు ఝాన్సీరాణి సమాధి వద్ద హోమాది విధులతో ప్రారంభమైంది.

తాంతియాతోపే వారసుడు శ్రీ శంకరరావ్ ఈ వుత్సవాలకు హాజరయ్యాడు.

వారంపాటు జరిగే ఈ వుత్సవాలలో మృతవీరుల ఫోటోల, చిత్రాల ప్రదర్శనం, ఫ్యాన్సీ బజార్, శిశుప్రదర్శనం, వ్యాయామ క్రీడలు, జాతీయ జానపదగీత సమ్మేళనం, సంగీత కచ్చేరీలు, కుస్తీలు, కవిసమ్మేళనాలు, బహిరంగ సభలు జరుగుతాయి.

అమెరికానుంచి సహాయం

యెమెన్ తిరస్కృతి

లండన్, జూన్ 10—పశ్చిమ ఆసియాకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తలపెట్టిన ప్రణాళికపరంగా తమకు సహాయం వలదని యెమెన్ ప్రభుత్వం అన్నట్లు కయిరో రేడియో నేడు ప్రకటించింది.

సవూదీ అరేబియాలోని అమెరికన్ రాయబారి నాయకత్వంలో వచ్చిన 16 మంది సభ్యుల రాయబార వర్గానికి యెమెన్ ప్రభుత్వాధికారులు తాము షరతులున్న ఏ సహాయాన్నీ అంగీకరింపజాలమని తెలియజేశారని కయిరో రేడియో అన్నది.

ఈ అమెరికన్ రాయబారివర్గం యెమెన్ నుంచి వెళ్లిపోయిన సంగతిని కయిరో రేడియో తెలుపుతూ, యెమెన్ ఉద్యోగులు తమకు అవసరమైతే అరబ్ రాజ్యాల నుంచే సహాయం పొందడానికే ప్రయత్నించగలమన్నారని అన్నది.

యూరప్, పశ్చిమ ఆసియాలలో నెహ్రూ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 11—ప్రధాని పండిట్ నెహ్రూ శుక్రవారంనాడు నెలరోజులపాటు తొమ్మిది యూరోపియన్, అరబ్ దేశాలను సందర్శించే నిమిత్తం బయలుదేరి వెడుతున్నారు.

జూన్ 15 నుంచి 25 వ తేదీవరకు పండిట్ నెహ్రూ డెన్మార్క్, ఫిన్లాండ్, నార్వే, స్వీడన్‌లను దర్శిస్తారు. జూన్ 14 తేదీ రాత్రి డమాస్కస్‌లో ఆగి యూరోప్‌కు వెడతారు.

స్కాండినేవియన్ దేశాలను సందర్శించిన పిమ్మట జూన్ 26 వ తేదీని ప్రారంభం కానున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికై లండన్‌కు వెడతారు.

జులై ఎనిమిదవ తేదీని లండన్‌నుంచి బయలుదేరి రెండు రోజులపాటు నెదర్లాండ్స్ సందర్శిస్తారు. తిరుగు ప్రయాణంలో సూడాన్ రాజధాని ఖార్టూమ్, కయిరోలు దర్శిస్తారు.

నెదర్‌లెండ్స్‌కు, స్కాండినేవియన్ దేశాలకు పండిట్ నెహ్రూ ప్రయాణం సుహృద్భావ పర్యటనగా పేర్కొనబడుతున్నది. చిన్న రాజ్యాలు, సైనికంగా దుర్బలమైన రాజ్యాలు ప్రపంచ వ్యవహారాలలో ప్రధానపాత్ర నిర్వహించడానికి పూనుకొన్న సమయంలోనే పండిట్ నెహ్రూ ఆ దేశాలను సందర్శించడం గమనార్హమని చెప్పబడుతున్నది.

లండన్‌లో జరగనున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఈజిప్ట్‌పై బ్రిటన్, ఫ్రాన్సుల దాడికి పిమ్మట కామన్వెల్త్ దేశాల మధ్య కలిగిన విభేదాలను తొలగించడానికి యత్నించవచ్చునని భావించబడుతూ వుంది. ఆంగ్లో—ఈజిప్షియన్ సంబంధాలు చక్కబడడానికి తీసుకొనబడిన చర్యలను బ్రిటిష్ ప్రధాని వివరించగలడని అనుకొంటున్నారు.

ఈ సమావేశంలో తొలిసారిగా ఘానా పాల్గొనడం కామన్వెల్త్‌లో ఆఫ్రో—ఏషియన్ రాజ్యాలకు ఏర్పడుతున్న ప్రాధాన్యాన్ని సూచిస్తుంది.

కామన్వెల్త్ ప్రధానుల సభలో రష్యా, చైనాలతో పాశ్చాత్య రాజ్యాల సంబంధాలు, పశ్చిమ ఆసియా సమస్యలు, కామన్వెల్త్ అభివృద్ధి సమస్యలు చర్చించబడగల వనుకొంటున్నారు.

లండన్‌లో జరిగే చర్చలు ప్రధాని పండిట్ నెహ్రూ ఆ తర్వాత తిరుగు ప్రయాణంలో ప్రెసిడెంట్ నాజర్‌తో సంభాషించే సందర్భాన పశ్చిమ ఆసియా పట్ల పాశ్చాత్య రాజ్యాల దృక్పథాన్ని అరబ్‌రాజ్యాల దృక్పథాన్ని సరిగా గ్రహించడానికి ఉపకరించవచ్చు ననుకొంటున్నారు.

కయిరో, డమాస్కస్‌లలో ప్రధాని నెహ్రూ జరిపే సమాలోచనలు యిటీవల జోర్డాన్‌లోను, యితర చోట్ల సంభవిస్తున్న సంఘటనల ఒత్తిడి అరబ్ రాజ్యాలకు ఏవిధంగా సోకినదీ కూడా గ్రహించగలగడానికి ఆయనకు అవకాశమీయ వచ్చునని కూడా అనుకొంటున్నారు.

అణ్వస్త్ర పరీక్షలు:

జపాన్ సందేశానికి అమెరికా తిరస్కృతి

వాషింగ్టన్, జూన్ 12—నెవాడాలో కొత్త అణ్వస్త్ర పరీక్షలు విరమించవలసిందన్న జపాన్ రెండవ సందేశాన్ని అమెరికా తిరస్కరించిందని యిక్కడి అమెరికన్ ఉద్యోగులు నిన్నరాత్రి అన్నారు.

ఈ జవాబు వాషింగ్టన్‌లోని జాపనీస్ రాయబారికి అందజేయబడిందని అమెరికన్ ఉద్యోగులు అన్నారు.

(1 వ పేజీ తరువాయి)

సిబ్బంది వివరాలనుకూడా యజమాని ముందుగా తెలియజేయవలసి వుంటుంది.

పరిశ్రమలో టెక్నికల్‌గా మార్పులు చేసినందువల్ల మిగిలిపోగల సిబ్బందికి తగిన పని చూపడానికిగాను ఫ్యాక్టరీలో ఇతర భాగాలను విస్తరింపజేయవలసి వుంటుంది. అదే పరిశ్రమలో, అదే జీతాలతో, అదనంగా వుద్యోగ సౌకర్యాలు వున్నప్పుడు, వానిని నిర్వహించడానికి వున్న అర్హతలను బట్టి, మిగిలివున్న సిబ్బందికి ఆ పరిశ్రమలోనే పని చూపాలి కాని పని నుంచి పంపించివేయడానికి వీలుపడదు. అవసరమైతే, ప్రత్యామ్నాయమైన పనులు చేయడానికి తగిన ట్రెయినింగ్ ఇప్పించే ఏర్పాట్లను కూడా పారిశ్రామికులు చేయవలసి వుంటుంది.

టెక్నికల్ మార్పులకు సంబంధించిన నోటీసు ఇచ్చిన తరువాత కార్మికుల, యజమానుల ప్రతినిధులు సమావేశమై ప్రతిపాదనలను చర్చించాలి. మార్పులకు సంబంధించిన సమగ్రమైన వివరాలను కార్మిక సంఘం ప్రతినిధులకు పారిశ్రామికులు పూర్తిగా వివరించవలసి వుంటుంది. ఈ విధంగా చర్చలు జరిగిన వారం రోజుల లోపుగానే, కార్మిక సంఘం తన అభిప్రాయాలను యజమానికి అందజేస్తుంది. దానిపై యజమానికి—కార్మికులకు మధ్య ఒడంబడిక కుదిరితే దాని ప్రకారం ఆ పరిశ్రమలో అనుకున్న తేదీకి ఆధునికీకరణ జరిగిపోతుంది.

ఇందులో పనివారిని తగ్గించవలసివస్తే, పారిశ్రామిక వివాదాల చట్టం నిబంధనలను యజమాని పాటించవలసి వుంటుంది. కొత్తగా చేరినవారిని ముందుగా తొలగించాలనే సూత్రాన్ని యజమాని పాటించనవసరం లేదు. అయితే అందుకు కారణాలను రికార్డు చేయవలసి వుంటుంది. పరిశ్రమలో కొత్తగా పనికి అవకాశం వచ్చినప్పుడు, తొలగించిన పనివారికి ముందు అవకాశమిచ్చితీరాలి కూడా. అయితే స్వచ్ఛందంగా పనుల నుంచి వైదొలగదలచినవారు వుంటే అలాంటివారికి కూడా అవకాశమిస్తూ, తగిన నోటీసును యజమాని ఆయా శాఖలకు జారీ చేయవలసి వుంటుంది. చట్ట నిబంధనల ప్రకారం, సీనియారిటీ వున్న పనివారిని తొలగించకుండా వారి అర్హతలను బట్టి, పనులలో వుంచుకోవలసి వుంటుంది.

టెక్నికల్‌గా చేస్తున్న మార్పులవల్ల కార్మికులకు పెరిగిపోగల పని భారాన్ని గురించి, అదనంగా రాగల ఆర్జనను గురించి సమగ్రంగా పరిశీలనకు కార్మిక సంఘానికి పూర్తి అవకాశాన్ని యజమాని ఇవ్వాలి. ఆ తరువాత చేసుకున్న ఒడంబడికపై ఏవైనా అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు, ఉభయుల ఆమోదంవున్న మధ్యవర్తి తీర్పుకు అంగీకరించవలసి వుంటుంది. ఇందుకుగాను మధ్యవర్తుల జాబితాను యజమాని సిద్ధపరచాలి కూడా.

ప్రజలనుంచి ఋణాలు: 23వ తేదీని బొంబాయిలో ఆర్థిక మంత్రుల సభ

(మన విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 11—

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏడాది మార్కెట్‌లో అప్పులు తీసుకొనడానికి సంబంధించిన కార్యక్రమంపై ఈ నెల 23 వ తేదీన బొంబాయిలో రాష్ట్రాల ఆర్థికమంత్రులు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకొని యిష్టాగోష్ఠిగా సంప్రతింపులు జరపగలరని తెలుస్తున్నది.

ఈ నెలారంభంలో న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యపై అసమగ్రమైన చర్చలు జరిగిన అనంతరం ఇలా ఇష్టాగోష్ఠి సమావేశమొకటి జరపాలనే నిర్ణయం జరిగింది.

రాష్ట్రాలు గత ఏడాది మార్కెట్‌లో అప్పు చేసినప్పుడే చాలా కష్టంమీద సొమ్ము చేకూరినందున, ఈ ఏడాది మార్కెట్‌లో అసలు అప్పు చేయరాదని రిజర్వు బ్యాంకి వారు రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పిన సలహా దృష్ట్యా ఈ సమస్యను ఆర్థిక మంత్రులు పరిశీలించగలరట.

1956—1957 లో రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌లో మొత్తం 62 కోట్ల రూపాయలు అప్పు చేశాయి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మొత్తం 265 కోట్లు మార్కెట్‌లో అప్పుచేయ దలచారు. కనక ఈ మొత్తంతో పోల్చి చూచినప్పుడు 1956—57 లో సమకూరిన మొత్తం పైకి సంతృప్తికరంగానే కనిపిస్తున్నది. కాని ఆచరణలో ఈ అప్పులు మార్కెట్‌లో అంత సులభంగా జమ పడలేదు. చాలా రాష్ట్రాలు హెచ్చు మినహాయింపులతో (డిస్కవుంట్‌తో) తమ బాండులను అమ్మజూపాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తనకు ఇతరత్రా వున్న నిధులతో తన అప్పు బాండులనే కొనవలసివచ్చింది కూడా.

ఈ మధ్యను జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, జీవిత భీమా కంపెనీలను జాతీయం చేయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌లో అప్పులు చేయడానికి చిక్కులు ఏర్పడినవని విమర్శించారు. ప్రావిడెంట్ ఫండ్ చట్టం ప్రకారం వుద్యోగుల కార్మికుల ప్రావిడెంట్ ఫండుల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు పెట్టరాదని, కేంద్రం ఈ మధ్యను జారీచేసిన వుత్తరువులవల్ల కూడా మరి కొన్ని చిక్కులు వచ్చినవన్నారు. కనక 1954—55 లో చేసినట్టుగానే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వుమ్మడిగా మార్కెట్‌లో అప్పు చేయాలని, ఆ మొత్తాన్ని తగు రీతిని రాష్ట్రాల మధ్య పంచిపెట్టాలని సూచించారు.

అయితే కేంద్ర ప్రభుత్వంలో ఇందుకు సుముఖత్వం కనిపించడం లేదు. పైగా రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా మార్కెట్‌లో అసలు అప్పు చేయరాదనే నిషేధానికి కూడా కేంద్రం అనుకూలంగా—లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చర్చలలో ఈ విషయాన్ని స్పష్టం చేశారట. రాష్ట్రాలు మార్కెట్‌లో చేసే అప్పులకు కేంద్రానికి చెందిన సంస్థలు సొమ్ము జమ కట్టరాదని మాత్రమే తాము కోరుతున్నామన్నారట. రాష్ట్రాలు ఇవ్వదలుస్తున్న వడ్డీ రేటు విషయం కూడా పరిశీలించవలసి వుంటుందన్నారట.

బొంబాయిలో జరగనున్న చర్చలలో ఈ విషయాలన్నీ బహుశా పరిష్కారం కాగలవని భావిస్తున్నారు.

బొంబాయి చర్చల పర్యవసానం ఏమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు 1957—58— లో 53 కోట్ల 50 లక్షల రూపాయలకు మించకుండా మార్కెట్‌లో అప్పుచేయ దలుస్తున్నవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద నిర్ధారించిన ఈ ఏడాది ప్రణాళికలో కూడా ఇంత మొత్తాన్ని మార్కెట్‌లో అప్పు చేయాలని వుద్దేశించారు.

అయితే రాష్ట్రాలకు మార్కెట్‌లో అప్పుల వల్ల సమకూరని మొత్తాలను స్మాల్ సేవింగ్సు వల్ల రాగల సొమ్ములో హెచ్చు వాటాను ఇవ్వడం ద్వారా భర్తీ చేయడానికి కేంద్రం సిద్ధపడుతున్నది.

1952 నుంచి అమలులో వున్న స్మాల్ సేవింగ్సు స్కీమ్ కింద, దేశంలో వసూలైన సొమ్ములో 45 కోట్ల రూపాయలను కేంద్రం తీసుకొని, రాష్ట్రాలకు వారి కోటాలకు భర్తీ చేయడాన్ని బట్టి, తగిన వాటాలు ఇస్తూ వస్తున్నది. అయితే ఈ పద్ధతిని తొలి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే క్రమక్రమంగా మార్పు చేస్తూ వచ్చారు. అయినప్పటికీ ఈ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంతృప్తి కలిగించలేదు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో స్మాల్ సేవింగ్సు స్కీమ్‌ను మార్పు చేశారు. దీని ప్రకారం 1955—56 తో ఆఖరగు మూడు సంవత్సరాలలోను, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్కీమ్ కింద సరాసరిని వసూలుచేసిన మొత్తంలో సగటున నూటికి 25 వంతులు రాష్ట్రాలు తీసుకోవలసి వుంటుంది. అదనంగా వసూలుచేసిన మొత్తాలలో సగానికి సగం తీసుకోవచ్చు. ఈ కొత్త పద్ధతివల్ల 1953—54 లో రెండు కోట్ల రూపాయలుగా వున్న రాష్ట్రాల వాటా మొత్తం 1956—57 నాటికి 19 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే ఈ కొత్త పద్ధతి కూడా కొన్ని రాష్ట్రాలకు సంతృప్తి కలిగించలేదు. అందుకు కారణం పాత పద్ధతివల్ల కంటే తక్కువ మొత్తం కొత్త పద్ధతివల్ల తమకు జమపడడమే.

ఈ మధ్యను జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఏకగ్రీవంగా చేసిన నిర్ణయం ప్రకారం, ప్రతి రాష్ట్రం తన ప్రాంతంలో స్మాల్ సేవింగ్సు కింద వసూలుచేసిన మొత్తంలో మూడింట రెండు వంతులు తాను తీసుకోవచ్చు. అయితే జిల్లాల వారీగాను లేదా ప్రాంతాల వారీగాను, తాను ఇలా వసూలుచేసిన సొమ్ములో తనకు వచ్చిన వాటాలో నూటికి 50 వంతులకు తగ్గకుండా ఆయా జిల్లాలలోను, లేదా ప్రాంతాలలోను ఖర్చు చేయవలసి వుంటుంది. ఈ విధంగా స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు, స్మాల్ సేవింగ్సు స్కీమ్ ముడిపెట్టారు.

ఇలా చేసినందువల్ల దేశంలో స్మాల్ సేవింగ్సు కింద హెచ్చు మొత్తాలు వసూలు కాగలవు కనక, కేంద్రం వాటాకు రాగల మొత్తంలో తగ్గుదల వుండదని భావిస్తున్నారు. స్థానికాభివృద్ధికి గ్యారెంటీ వుండడం మాత్రమేకాక, వడ్డీ రేటు కూడా ఎక్కువగా వుండడమున, చిన్న తరహా పెట్టుబడిని హెచ్చు మంది పెట్టగలరని విశ్వసిస్తున్నారు.



రష్యా ప్రెసిడెంట్ వొరోషిలోవ్ ఇటీవల చైనాలో పర్యటించిన సందర్భంలో వుహాన్ పట్టణంలో ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది

"ఇప్పుడే సేవా త్యాగాలు మరింత అవసరం"

—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

పాట్నా, జూన్ 10—ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ హాలులో గాంధీజీ నిలువెత్తు పాలరాతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, దేశాభ్యుదయంకోసం [illegible] సేవా, త్యాగాలు అవసరమన్నారు.

స్వాతంత్ర్యం సాధనమే కాని సిద్ధి కాదని, మరొక సిద్ధికి అదొక సాధనం మాత్రమే నని, ఈ అభిప్రాయం గాంధీజీ ప్రకటించిందేనని, స్వాతంత్ర్యం దేశ నైతికాధ్యాత్మిక జీవితాభ్యుదయానికి అవసరమని ఆయన అనే వారని, రామరాజ్యమని ఆయన తరచు అంటున్న దాని అంతర్యమిదేనని ఆయన అన్నారు.

ఈ నిలువెత్తు పాలరాతి విగ్రహాన్ని శ్రీ రఘుబన్స్ ప్రసాద్ సింగ్ (ఎం. ఎల్. సి.) బహూకరించాడు. గవర్నర్ శ్రీ దివాకర్, మంత్రులు, శాసన సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

గాంధీజీ శిలా విగ్రహాన్ని ఆవిష్కరించడానికి అవకాశం కలిగించడం తానొక మహా భాగ్యంగా భావిస్తానని, గాంధీజీ జీవితం అంకితం చేసిన ఆదర్శాలను ప్రజలకు జ్ఞాపకపరచడానికి ఇదొక అవకాశం కల్పిస్తుందని, ఆయన ఆదర్శాలింకా కొన్ని సాధించవలసి వుందని డాక్టర్ ప్రసాద్ అన్నారు. గాంధీజీ 40 సంవత్సరాల క్రితం తొలిసారిగా తన ఉద్యమం ప్రారంభించింది ఇక్కడేనని, ఆ ఉద్యమమే క్రమక్రమంగా దేశ మంతటా వ్యాపించి, అంతిమంగా స్వాతంత్ర్య సంసిద్ధికి కారణమైందని అన్నారు.

గాంధీజీ ఉపదేశాలు ఎల్లకాలమూ మననం చేయదగినవని, దేశోద్ధరణాభ్యుదయాల నిమిత్తం ఆయన రూపొందించిన నిర్మాణ కార్యక్రమానికి మూలాధారం నైతిక బలమే కాని శారీరక బలం కాదని, ఆయన ప్రధానాయుధాలు సత్యాహింసలే నని అన్నారు. ఈ ఆయుధాలు అత్యుత్తమమైనవి గనుకనే స్వాతంత్ర్యం ఎక్కువ త్యాగం అవసరం లేకనే సాధించబడిందని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"దేశాభ్యుదయంకోసం నేడు అంతకన్నా హెచ్చుగా సేవా త్యాగాలు అవసరం. స్వాతంత్ర్య సిద్ధికి ముందు ప్రజలకు ప్రలోభాలేమీ లేవు. గాంధీజీని అనుసరించినందుకు వారికి లాభించిన బహుమతులు కారాగారవాసం, జరిమానాలు, కష్టాలూను.

"నేడు మనముందు మనలను ప్రలోభింపజేసేవి చాలా వున్నాయి. వాటికి లోబడితే మనం పతితులమై పోతాం. మన సేవా, త్యాగాలకిదే పరీక్షా కాలం. అవే మన అర్హతను నిరూపిస్తాయి. మనం స్వాతంత్ర్యాన్ని సద్వ్యమార్గంలో వినియోగిస్తే రామరాజ్యం స్థాపించి ప్రజలకు సుఖాభ్యుదయాలు సంతరించగలం.

"ఈ శిలా విగ్రహం ముఖ్యంగా పరిపాలనా బాధ్యత వహించిన వారికి మార్గదర్శకమైన దివ్య జ్యోతిగా వుండగలదని ఆశిస్తున్నాను."

ప్రెసిడెంట్ శ్రీ రఘుబన్స్ ప్రసాద్‌సింగ్‌ను అభినందించారు. గాంధీ స్మారక నిధికి తొలిసారిగా 25 వేల రూపాయలు విరాళమిచ్చింది ఈయనేనని, ఆ నిధి నేడు 11 కోట్లకు పెరిగిందని అన్నారు.

ఢిల్లీకి ప్రెసిడెంట్ పయనం

ప్రెసిడెంట్ ప్రసాద్ తన మనుమరాలి వివాహార్థం వారంపాటు వున్న తర్వాత నేటి రాత్రి రైలులో ఢిల్లీకి బయలుదేరారు.

రైలుస్టేషన్‌లో బీహార్ గవర్నర్ శ్రీ దివాకర్, ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హా, ఇతర మంత్రులు వీడ్కోలిచ్చారు.

ప్రెసిడెంట్ ప్రసాద్

స్వాతంత్ర్య దినోత్సవం తిరువేంద్రంలో గడుపుతారట

న్యూఢిల్లీ, జూన్ 11—వచ్చే ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని తిరువేంద్రంలో గడపవలసిందని కేరళ ముఖ్యమంత్రి స్వయంగా అందజేసిన ఆహ్వానాన్ని ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అంగీకరించారు.

ఇప్పటి కార్యక్రమం ప్రకారం నేటి సాయంకాలం బీహార్ పర్యటననుంచి తిరిగి వచ్చిన ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ నెల ఆఖరుకు హైదరాబాద్ వెళ్ళి, అక్కడ నెల రోజులు గడుపుతారు. తర్వాత ఆయన అక్కడనుంచి బెంగళూరు వెళ్ళి 18 రోజులపాటు మైసూరు రాష్ట్రంలో గడుపుతారు. తర్వాత ఆయన బెంగళూరు నుంచి తిరువేంద్రం వెళ్ళి స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొంటారు.

ఆగస్టు 16 వ తేదీన భారత రాజధానికి తిరిగివచ్చి, లాల్‌కిల్లాలో 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవాలను ప్రారంభిస్తారు.

ఇండియాకు మరి మూడు చెక్ పంచదార ఫ్యాక్టరీలు

మద్రాసు, అస్సాం, పంజాబ్ లలో స్థాపన

ప్రాగ్, జూన్ 9—జెకొస్లొవాకియా భారతదేశంలో మరి మూడు పంచదార శుద్ధి కర్మాగారాలు స్థాపించనున్నది. వీనిలో ఒకటి మద్రాసులో నెలకొల్పబడుతుంది.

వీటితో ఇండియా పంచవర్ష ప్రణాళికలో జెకొస్లొవాకియా నిర్మించే పంచదార శుద్ధి కర్మాగారాలు నాలుగవుతాయి.

జెకొస్లొవాకియా 1948 నుంచి ఇంతవరకు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు 500 లకు పైగా పంచదార శుద్ధి కర్మాగారాలకు పూర్తి పరికరాలు సరఫరా చేసింది.

ఢిల్లీ సమీపంలోని పానిపట్‌వద్ద నెలకొల్పబడిన ఒక రిఫైనరీ అప్పుడే వుత్పత్తి ప్రారంభించింది. రోజుకు దాదాపుచేయినుంచి 12 వందల టన్నుల వరకు శుద్ధి చేస్తున్నది.

మద్రాసులో నెలకొల్పబడేదీ, అస్సాంలో నెలకొల్పబడేదీ రోజుకు 800 టన్నుల మేర శుద్ధి చేస్తుంది. పంజాబ్‌లో నాల్గవది రోజుకు 1,250 టన్నుల మేర శుద్ధి చేస్తుంది.

ఆసియాలో జెకొస్లొవాకియా—ఇండియాల మధ్య వ్యాపారం చాలకాలంనుంచి సాగుతున్నది. ఇండియా జెకొస్లొవాకియానుంచి సిమెంట్ కార్యను, ఒక పవర్ స్టేషనును, 2,000 రైలు వాగనులను, ఇంజనులను దిగుమతి చేసుకుంటుంది.

ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రద్దు

ఆడ్‌హాక్ కమిటి నియామకంలో సలహా లివ్వడానికి లయజాన్ కమిటీ ఏర్పాటు

కటక్, జూన్ 11—ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రద్దు చేయబడింది. ఒరిస్సాలో ఆడ్‌హాక్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్మాణంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సలహా యివ్వడంకోసం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్ లయజాన్ కమిటీని నియమించారు.

ఈ లయజాన్ కమిటీలో శ్రీయుతులు మురార్జీదేశాయి, మహేంద్ర మోహన్‌చౌధురీ, హరేకృష్ణ మెహతాబ్, నిత్యానందకానుంగో సభ్యులు.

ఏ. ఐ. సి. సి. ప్రతినిధి శ్రీ సుశీల్ ముఖర్జీ కూడా ఈ కమిటీలో సభ్యుడుగా వుంటాడు.

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 10 గత ఏప్రిల్‌లో జెనీవాలో సమావేశమైనపుడు మానవస్వత్వాల సంఘం సమాచార స్వాతంత్ర్యంపై ఏర్పాటు చేసిన అయిదు రాజ్యాల ఉపసంఘం అధ్యక్షపదవికి ఇండియా నేడు ఎన్నుకోబడింది. మిగిలిన రాజ్యాలు మెక్సికో, పోలెండ్, ఫ్రాన్స్, లెబనాన్.

అస్సాం పెట్రోలు శుద్ధి కర్మాగారం

బీహార్‌లోని బరౌనీలో స్థాపనకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11— దేశం మొత్తం మీద గొప్ప పారిశ్రామిక ప్రాంతమూ ఖనిజ సంపద దృష్ట్యా అత్యంత ప్రాధాన్యం వహించినట్టిదీ అయినా బీహార్‌లోనే కొత్త పెట్రోల్ శుద్ధి కర్మాగారం నెలకొల్పడం అనివార్యమైనట్టు తెలుస్తున్నది.

అస్సాం పెట్రోలుకు నెలకొల్పే ఈ శుద్ధి కర్మాగారం, నిరుడు నిపుణులు సలహా యిచ్చిన ప్రాంతాలలో ఒక్కటైన బీహార్‌లోని బరౌనీలో నెలకొల్పబడుతుందని తెలుస్తున్నది. ఈ కర్మాగారం ఎక్కడ నెలకొల్పాలన్న విషయమై సలహా యివ్వడానికి రైల్వే బోర్డ్ సలహాదారు శ్రీ ఎన్. ఎన్. వశిష్ట అధ్యక్షతన విరు తొక నిపుణ సంఘం నియమించబడింది.

అధికారరీత్యా ఏ విషయమూ ఇంకా తెలియకపోయినా, బరౌనీలో ఈ కర్మాగారం నెలకొల్పాలని ఉన్నత వర్గాలలో నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది.

ఈ నిర్ణయానికి తక్కిన ప్రధాన కారణాలతోపాటు రెండు విశేషంగా తోడ్పడినట్టు తోస్తున్నది. మొదటిది: అస్సాం పెట్రోలు గనుల నుంచి బరౌనీకి 500 మైళ్ల పొడవు పైప్ లైనులు వేస్తేచాలు. కలకత్తాకు 900 మైళ్ల పొడవు పైప్ లైనులు వేయవలసివుంటుంది. రెండవది: కలకత్తాకు వేసే పైప్‌లైను సరిహద్దుకు దగ్గరగా వుంటుంది. బరౌనీకి దూరమౌతుంది.

అస్సాం ఆయిల్ కంపెనీ సహకారంతో పెట్రోల్ తీయడానికి నెలకొల్పబడగల రూపాయ వాటాల కంపెనీకి బర్మా ఆయిల్ కంపెనీకి ఒడంబడిక కుదరని దానివల్లనే పెట్రోలు శుద్ధి కర్మాగారం అస్సాంలో స్థాపించడంలో నిర్ణయం జరగక పోవడానికి కారణమని తెలుస్తున్నది. కొత్త కంపెనీలో ఇండియా ప్రభుత్వానికి నూటికి 33 1/3 వంతుల వాటాలు మాత్రమే వున్న పెట్రోలు తీయడం మాత్రమే కాక, శుద్ధి కర్మాగారానికి సరఫరా చేసే బాధ్యత కూడా దీనిదే.

ఇటీవల అస్సాం ప్రతినిధులు ఇండియా ప్రభుత్వం ఉక్కు, గనుల కొగ్గు శాఖల అధికారులను కలుసుకుని తమ రాష్ట్రంలోనే శుద్ధి కర్మాగారం నెలకొల్పాలని కోరారు. నిర్మొగమాటంగా జరిగిన ఈ చర్చలలో పెట్రోలు శుద్ధి కర్మాగారాన్ని అస్సాముకు వెలుపల స్థాపించవలసిన ఆవశ్యకతను గురించి వారికి అధికారులు నచ్చచెప్పారట.

భారతదేశంలో ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వాధినేతల పర్యటన

కాబూల్, జూన్ 10—భారత దేశంలో పర్యటించవలసిందని కోరుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షాకు, భారత ప్రధాని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ దావూద్‌ఖాన్‌కు పంపిన ఆహ్వానాలను వారు అంగీకరించి, తమ సుముఖతను తెలియజేశారు. భారతదేశంలో వారు ఎప్పుడు పర్యటన జరిపేదీ తరువాత ప్రకటించబడుతుంది.

మెరిసే తెల్లని పన్నులు మాత్రమేగాక గట్టి పుష్టియగు పనుకుదుళ్లు కూడానూ !

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతముగాను మరియు పండ్లనుమెరిపే తెలుపుగాను వుంచుటకు ప్రత్యేకంగా రూపొందించబడినది డాక్టర్. ఆర్. జె. ఫోర్‌హన్ డి.డి.ఎస్. చేత ఉత్పత్తిచేయబడిన యీ ఆమోదితటూత్‌పేస్టు మిమ్ములను పనుచిగుళ్ల బాధనుండి కాపాడునట్టి ప్రత్యేకమందు పదార్థములను గలిగియున్నది. నెత్తురు కారునట్టి మెత్తబడినట్టి ... రేగియున్నట్టి మరియు లేత పనుచిగుళ్లు ఫోర్‌హన్స్‌తో మెల్లిగా తోమబడవలెను అవి త్వరగా ఆరోగ్యవంతమైన స్థితికి వచ్చును. అటువంటప్పుడు యీ ద్విగుణకరమైన టూత్‌పేస్టును వాడినగర్వంగా మెరిసే తెల్లనిపండ్లను మరియు అత్యారోగ్యవంతమైన పనుచిగుళ్లనుగూడ గలిగియుండండి.

దంతవైద్యునిచేత ఉత్పత్తిచేయబడిన టూత్‌పేస్టు



గార్రి మేన్సర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

అసమానమైన!



ప్రభాత్

(ప్రభాత్ స్టైవ్ అండ్ లాంప్) ప్రొడక్ట్స్ కం. ప్రైవేట్ లి.

When Time is of the essence . . . Choose

Skymaster

PRECISION
SUPER FLAT
ALRESIST
10½", 21 Jewels.
Stainless Steel Case Rs. 180.
Rolled Gold Steel Back Rs. 196.

EXCLUSIVE IMPORTERS
A. R. KHALEEL & SONS
POST BOX No. 708
743, CHICKPET :: BANGALORE-2.

హోల్‌సేల్ రిప్రజెంటిటివులు :
ఓ. కే. రాధా అండ్ సన్స్, పో. బా. నం. 6, మదనపల్లి.

అధికారం పొందిన డీలర్లు :
మ్యాఫేల్డ్ వాచ్ కంపెనీ, 4/17, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2; ఆంధ్ర వాచ్ కంపెనీ, మచిలీపట్టణం అండ్ తెనాలి; కుమార్ వాచ్ కంపెనీ, ట్రంకురోడ్, ఒంగోలు, గుంటూరు డిస్ట్రిక్టు; ఏ. నాగరాజా అండ్ బ్రదర్స్, మైన్‌రోడ్, విశాఖపట్టణం; ప్రభాత్ వాచ్ కంపెనీ, పార్కు రోడ్, విజయవాడ-1; ఏ. సీతారామయ్య, మెయిన్‌రోడ్, విజయనగరం; హింద్ వాచ్ కంపెనీ, మెయిన్‌రోడ్డు, కాకినాడ; కే. వి. రావు అండ్ సన్స్, మెయిన్ రోడ్, రాజమండ్రి; వాచ్ ఐలెండ్, అబిడ్ రోడ్, హైదరాబాద్ ద.; ఫ్రీ ఇండియా వాచ్ కంపెనీ, అనంతపూర్ అండ్ బళ్లారి; స్టాండర్డ్ వాచ్ టేడింగ్ కంపెనీ, గుంతకలు. మెట్రో వాచ్ కంపెనీ, ట్రంక్‌రోడ్, నెల్లూరు.

ప్రతివారికీ తెలుసు—



అందువల్లనే అధిక సంఖ్యాకులు ఇతర టీలకంటె బ్రూక్ బాండ్ టీనే సేవించు చున్నారు!

BB 1400

మైసూరు రాష్ట్రానికి ఆహార ధాన్యాల సప్లయి

వచ్చే ఆయిదు మాసాలకు ఏర్పాట్లు

బెంగుళూరు, జూన్ 10—యూనియన్ ఆహారశాఖా మంత్రి శ్రీ ఎ. పి. జైన్ వెంట దక్షిణ భారతంలో పర్యటించిన యూనియన్ ఆహారశాఖ ఉప మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప వచ్చే ఆయిదు మాసాలకు మైసూరు రాష్ట్రానికి ఆహార ధాన్యాలు సప్లయి చేయడానికి కార్యక్రమాన్ని నిర్ణయించారు.

ఈ కార్యక్రమం ప్రకారం పాత మైసూరు, దక్షిణ కెనరా జిల్లాలకు ప్రతి నెల 4000 టన్నుల బియ్యం, 4000 టన్నుల గోధుమ సప్లయి చేయబడుతాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాలకు 3,000 టన్నుల బియ్యం, 4,000 టన్నుల గోధుమ సప్లయి చేయబడుతున్నాయి. బెంగుళూరుకు 1,000 టన్నుల గోధుమ, 1,000 టన్నుల బియ్యం సప్లయి కాగలవు.

గుల్బర్గా, బీదర్, బీజపూరు జిల్లాలకు ఇది వరకే 5,000 టన్నుల గోధుమ సప్లయి చేయబడింది. హుబ్లీలో త్వరలో ఒక గిడ్డంగి ప్రారంభింపబడుతుంది.

యూనియన్ ఆహారశాఖా ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప జూన్ 12 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి కలకత్తా వెళ్లి, తర్వాత పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాం రాష్ట్రాలలో పర్యటించి ఆహార పరిస్థితుల గురించి స్వయంగా పరిశీలిస్తారు.

మైసూరు ప్రభుత్వం పరిశ్రమలు

అదనపు కరవుబత్తెం మంజూరుకు కార్మికుల విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 10—మైసూరు ప్రభుత్వం యాజమాన్యాలగల పరిశ్రమలలో గత 20 ఏళ్లలో ఆదాయం బాగా హెచ్చినప్పటికీ దేశంలోని కార్మికుల జీతాలకంటె మైసూరు ప్రభుత్వ పరిశ్రమలలో పనిచేసే కార్మికుల జీతాలు చాలా తక్కువగా వున్నవని ఫిర్యాదు చేయబడింది.

మైసూరు ప్రభుత్వం యాజమాన్యాలగల పరిశ్రమలలోని కార్మికులు రాష్ట్రీ కౌనసిల సభ్యులకు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఏడు పరిశ్రమలలో 3000 మంది కార్మికులు వున్నారని, ప్రస్తుతం 23 రూపాయల కరవు బత్తెములో రు 16—4—0 లు మాత్రమే వేతనాలుగా చెల్లించబడుతున్నవని, ఇండియాలో ఇతర ప్రాంతాలలో కార్మికులు పొందే వేతనాలకంటె అవి చాలా తక్కువని, కాబట్టి, కరవు బత్తెమును ప్రయివేట్ పరిశ్రమలలో చెల్లించేరేటు స్థాయిలోకి హెచ్చించాలని కోరబడింది.

న్యూఢిల్లీ, జూన్ 9—అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ వచ్చే సమావేశం సిమ్లాలో యీ నెల 14, 15 వ తేదీలలో జరుగుతుంది. భారత ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు శ్రీ కె. జి. సయీదీన్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

పరీక్షల సంస్కరణల గురించి పరిశీలించేందుకుగాను ఒక విభాగాన్ని నెలకొల్పాలన్న విషయం వివిధ రాష్ట్రాలలో బహుళార్థ సాధక హయ్యర్ సెకండరీ పాఠశాలలను నెలకొల్పాలన్న విషయం ఈ సమావేశంలో చర్చించబడతాయి.

మద్రాసులో "మానవుని కుటుంబం" ఫొటోగ్రాఫుల ప్రదర్శనానికి గత ఆదివారంనాడు మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రారంభోత్సవం జరిపారు

బొగ్గు ధరల పునర్నిర్ణయం

పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల బొగ్గుగనులకు ప్రత్యేక సంఘం పర్యటన

న్యూఢిల్లీ, జూన్ —బొగ్గు ధరలను పునర్నిర్ణయించేందుకు నియమించబడిన ప్రత్యేక సంఘం ఈ నెల 12, 13 తేదీలలో పశ్చిమ బెంగాలు, బీహారులలోని బొగ్గు గనులను సందర్శిస్తుంది.

ఆ తర్వాత కలకత్తాలో యీ నెల 12, 13 తేదీలలో ఈ సంఘంవారు బొగ్గుగనుల యజమానుల సంఘం ప్రతినిధులను, కార్మిక సంఘాల ప్రతినిధులనూ కలుసుకుంటారు.

ఆరుగురు సభ్యులుగల ఈ సంఘం ఈ ఏడాది మే 3 వ తేదీన నియమించబడింది. ఇనుము, ఉక్కు శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం (ఐ. సి. ఎస్.) ఈ సంఘానికి అధ్యక్షులు. ఈ సంఘం ఇతర సభ్యులు వీరు: ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. నారాయణన్, రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. కల్యాణరామన్, కార్మిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎం. మీనన్, ఉక్కు, ఇంధనాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. కైవార్, భారత ప్రభుత్వ బొగ్గు వ్యవహారాల శాఖ కంట్రోలరు.

ఈ సంఘం ఇంతవరకూ రెండుసార్లు సమావేశమైంది.

న్యూఢిల్లీ, జూన్ 8—1955 సంవత్సరపు నూలు ఉత్పత్తిని మించి ప్రస్తుతం సాధించబడిన అధికోత్పత్తిని ఎగుమతి చేసేందుకు త్రైమాసిక కోటాలు మంజూరు చేయబడ్డాయి. చేనేత పరిశ్రమలో ఎక్కువ నూలు ఉత్పత్తిని ప్రోత్సహించేందుకుగాను యీ నిర్ణయం జరిగింది.

ఈ విధంగా కేటాయించబడ్డ కోటా నూలును మిల్లు యజమానులు, వారి ప్రతినిధుల ద్వారా గాని, స్వయంగాని ఎగుమతి చేసుకోవాలి.

ఆంధ్రప్రభ 12-6-57

సచిత్ర వార పత్రిక

ఇందులో....

★ "ఆ పల్లెటూరి మెల్లకన్ను పిల్లను నేను పెళ్లి చేసుకోవాలా" అంటాడు సుబ్బారావు. "వాడికి జనరల్ నాలెడ్జీ లేదు. నేను చేసుకోను" అంటుంది సుబ్బులు.... జీవితం : జీవితం

★ మీరట్ సైనిక గుడారాలలోని సైనికులు నిద్రిస్తున్నారు. నలుగురు ఆశ్వికులు వచ్చా రక్కడికి. వారిచేతుల్లో ఎఱ్ఱ తామరపూలు వారు తెచ్చిన సందేశం?.... రక్త కమలం

★ "కన్నీటి కాలువ" సినిమాలో కన్పించింది ఆ దాసీ పిల్ల 'సత్తి' అంటుంది లక్ష్మీదేవి. "కాదు కాదు ఛాయాదేవి" అంటాడు నాయుడు. తారాపథాన్నందుకొన్న దాసీపిల్ల కథనం.... సత్తి

★ ఆమె పేరు ఉషా రాణి. తల్లిపేరు జయమణి. సంస్కృతం, తెలుగూ బాగా చదువుకొని సంగీత విశారదయై కులవృత్తిని విసర్జించి పెళ్లిచేసుకొన్నది. కానీ.... మసిబొగ్గులో మాణిక్యం కన్పించే మనోహర ఘట్టం....

అనాథ హృదయాలు [సీరియల్]

★ ఆదోని సమీపంలో వందవాగిలికి హరివాణానికీ మధ్య....

రెండు సమాధులు

★ మరో మూడు కథలు: అభాగిని; సాధన; పరధ్యానం

★ మణి మంటప క్షేత్రం [బొమ్మలతో వ్యాసం]

★ "ఫోర్సైట్ శాగా" నవలా పరిచయం; క్రాస్ స్టిచ్ [ప్రమదావనం]

★ మత్స్య సామ్రాజ్యం [పెద్ద కథ]; అప్భుత జలం [బాలప్రభ]

★ చలన చిత్రాలు దిగుమతి నిర్బంధాలు [వ్యాసం]

తెరవెనుందు తారలు- కొత్త శీర్షిక [చిత్రప్రభ]

★ తెలుపు-నలుపు

మామూలు శీర్షికలన్నీ....

64 పేజీలు వెల 25 నయాపైసలు

జర్నలిస్టుల వేతనాలు

వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కౌన్సిల్ సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 9—ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నేడిచ్చట సమావేశమై జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలకు హర్షామోదాలు తెలుపుతూ, వార్తాపత్రికా పరిశ్రమలను గురించి మొత్తంగా కొత్త దర్యాప్తు జరగాలని, పత్రికల యజమానుల సంఘం కోరడం, పూర్తిగా అన్యాయమని తీర్మానించారు.

జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలు, వర్కింగ్ జర్నలిస్టుల హోదాలను, విధ్యుక్త ధర్మాలను, వేతనాలను క్రమబద్ధం చేయడానికి, శాస్త్రీయమైన పద్ధతులలో వుంచడానికి తొలి మెట్టుగా ఉపయోగపడగలవు కనక వానిని సమర్థిస్తున్నామనివీరి తీర్మానంలో పేర్కొన్నారు. అయితే ఈ నిర్ణయాలు ఫెడరేషన్ ఆదిలో చేసిన సూచనలకంటె, దేశం మొత్తంమీద వర్కింగ్ జర్నలిస్టులు ఆశపడిన దానికంటె తక్కువగా వున్న విషయాన్ని కూడా తాము గుర్తించామన్నారు.

వేతనాల సంఘం నిర్ణయించిన జీతాలు, పెద్ద పత్రికలలో యిప్పుడిస్తున్న జీతాలకంటె ఎంత మాత్రం మెరుగుగా లేవనే అభిప్రాయాన్నికూడా వీరు ప్రకటించారు. అనేక వార్తాపత్రికలకు వేతనాల స్కేల్సును సూచించకపోవడం, ప్రయాణపు ఖర్చులు, తదితర అలవెన్సులు, మఫిజిల్ కరస్పాండెంటులకు కాలం రేటులువంటి వాని విషయంలో నిర్దిష్టమైన సిఫారసులు చేయకుండా వదిలివేయడం జరగడాన్ని కూడా కౌన్సిల్ గుర్తించిందన్నారు. ఇంతగా లోపాలున్నప్పటికీ, ఈ దఫా నియమించబడనున్న వేతనాల సంఘం ఈ లోపాల నన్నింటిని గమనించి, అన్ని వార్తాపత్రికలలోని వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయమైన వేతనాలను నిర్ణయించ గలదనే ధైర్యంతోనే యిప్పటి నిర్ణయాలను ఆమోదిస్తున్నట్టు స్పష్టం చేసింది.

కొన్ని దశాబ్దాలుగా పని పరిస్థితులలో పెక్కురకాల కష్టనష్టాలకు గురి అవుతున్న వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం కలిగించడానికి స్వల్పంగా జరిగిన ఈ ప్రయత్నం పట్ల పత్రికా యజమానుల సంఘాలు వ్యక్తం చేసిన వైఖరి తమకు బాధ కలిగించిందని కూడా ఈ తీర్మానంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కౌన్సిల్ ఉదహరించింది. వీరు కోరుతున్నట్టు, పరిశ్రమ మొత్తంగా కొత్త దర్యాప్తు జరగాలనడం ఏ విధంగాను సమర్థనీయం కాదన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం, తన ముందు వున్న అంకెలను, వివరాలను సమగ్రంగా పరిశీలించిన పిమ్మటనే తుది నిర్ణయాలకు వచ్చిందని, ఆ నిర్ణయాలు వార్తాపత్రికా పరిశ్రమకు మోయలేని భారంగా లేవనే విశ్వాసాన్ని కూడా కౌన్సిల్ వారు ప్రకటించారు. వేతనాల నిర్ణయ సంఘం వారు 1952 నాటి కాతాలను బట్టి జీతాలు నిర్ణయించారని, ఆ నాటికంటె ఈనాడు అడ్వర్టైజమెంటుల ఆదాయం పత్రికలకు హెచ్చుగా వస్తున్నదని, దశాంశ నాణెములను ప్రవేశపెట్టిన సందర్భంలో పత్రికల ధరలు పెంచడంవల్ల కూడా అదనపు లాభం వస్తున్నదని, జర్నలిస్టులకు హెచ్చు జీతాలు యివ్వవలసి వస్తుందనే ఆలోచనతో ముందుగానే కొన్ని పత్రికలు ధరలు పెంచాయని, కనక హెచ్చు జీతాలుచెల్లించగల శక్తి వార్తాపత్రికా పరిశ్రమకు కలదని ఈ కౌన్సిల్ తీర్మానంలో స్పష్టంగాచేశారు.

వార్తాపత్రికా పరిశ్రమను మొత్తంగా పరిగణించి, వేతనాల నిర్ణయానికి కొత్తగా దర్యాప్తు చేయాలని కోరడం ద్వారా పత్రికల యజమానుల సంఘాలు, పరిశ్రమలో జర్నలిస్టులు కానివారికి జర్నలిస్టులకు మధ్య విభేదాలను పెంచడానికి జరిగిన ప్రయత్నాన్ని ఈ తీర్మానంలో ఖండించారు. ఉత్తర ప్రదేశ్ లో, మధ్యప్రదేశ్ లో పత్రికా పరిశ్రమ స్థితిగతులను గురించి దర్యాప్తు జరిపినప్పుడు, ప్రెస్ కమిషన్ వారు, వేతనాల సంఘం వారు దర్యాప్తు జరిపినప్పుడు కూడా పత్రికల యజమానులు చూపినవైఖరి, నేడు వారుచూపుతున్న ఈ ఉదార ధోరణికి విరుద్ధంగా వుంటూ వచ్చిందని ఉదహరిస్తూ, పత్రికా పరిశ్రమలో జర్నలిస్టులు కాని సిబ్బంది న్యాయమైన కోర్కెలను తాము కూడా బలపరచగలమని కౌన్సిల్ వారు ఈ తీర్మానం ద్వారా వాగ్దానం చేశారు. యజమానులు పైకి చూపుతున్న ఉదారత్వాన్ని చూచి మోసపోవలదని కోరారు.

వార్తాపత్రికా పరిశ్రమలో శాంతి సుహృద్భావాలునెలకొనడానికి గాను వెంటనే వేతనాలసంఘం నిర్ణయాలు అమలు జరపాలని కోరుతూ, ఈ విషయంలో అవసరమైతే పోరాటానికి కూడా సిద్ధంగా వుండాలని దేశంలోని వర్కింగ్ జర్నలిస్టుల సంఘాలను హెచ్చరించారు. ఈ విషయంలో అవసరమైన ఆదేశాలు యివ్వడానికి వర్కింగ్ కమిటీకి తగు అధికారాలు యిచ్చారు కూడా.

జర్నలిస్టులసమస్యలు

ఉభయవర్గాల ప్రతినిధులతో కేంద్ర కార్మిక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 11— కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిచ్చట పత్రికల యజమానుల ప్రతినిధులను, వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులను విడివిడిగా కలుసుకొని వేతనాల సంఘం నిర్ణయాలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరిపారు. ఈ విషయాన్ని గురించి యింకా చర్చించడానికిగాను గురువారంనాడు ఉభయ పక్షాల ప్రతినిధులను సంయుక్తంగా సమావేశపరుస్తున్నారు కూడా.

సొసైటీ అధ్యక్షుని విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 10—ఇండియన్, ఈస్టరన్ న్యూస్ పేపర్స్ సొసైటీ యాక్టింగ్ ప్రెసిడెంటు శ్రీ ఉపేంద్ర ఆచార్య నేడొక ప్రకటన చేస్తూ, వార్తాపత్రికా పరిశ్రమ శ్రేయస్సుదృష్ట్యా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ చేసిన తీర్మానంలోని అపోహలు కలిగించే కొన్ని భాగాలకు తాను సమాధానం చెప్పవలసిన అవసరం ఏర్పడిందన్నారు.

జర్నలిస్టుల స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వానికి వలెనే, పత్రికల యజమానుల సంఘం కూడా శ్రద్ధ చూపుతున్నదని, జర్నలిస్టులు వారు చేసే పనికి తగినట్టుగాను, ప్రతిపత్తికి తగినట్టుగాను, పరిశ్రమకు గల ఆర్థిక స్తోమతను బట్టి జీతాలను చెల్లించదలుస్తున్నన్నారు. అయితే వేతనాల సంఘం నిర్ణయాలు వార్తా పరిశ్రమకు మించిన భారాన్ని తెచ్చి పెడుతున్న వన్నారు. జర్నలిస్టులు కాని సిబ్బందికికూడా జీతాలు పెంచాలని కోరుతున్నారని, కనక నే మొత్తంగా కొత్త దర్యాప్తు జరగాలని తాము కోరడం న్యాయంగాను, సమంజసంగాను కలదన్నారు. యజమానులకు—ఉద్యోగులకు మధ్య, ఉద్యోగులకు, ఉద్యోగులకు మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొనడం దృష్ట్యా, తమ సూచనలు ఎలాంటి ఆలస్యంలేకుండా ప్రభుత్వం ఆమోదించవలసి వుంటుందన్నారు.

1946 నుంచి వర్కింగ్ జర్నలిస్టుల జీతాలు పెంచడంలేదనే ఆరోపణ నిరాధారమని, ఆయా పత్రికల కంపెనీల ఆర్థిక స్తోమతనుబట్టి వర్కింగ్ జర్నలిస్టులు మామూలుగా ఇంక్రిమెంటులు పొందుతున్నారన్నారు.

పత్రికల సర్క్యులేషన్, అడ్వర్టైజమెంటుల ఆదాయం పెరిగిందనే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, వీని పెరుగుదలకు మించి న్యూస్ప్రింట్ ఖర్చులు, పత్రికల ఉత్పత్తి వ్యయం పెరిగిపోయిన సంగతి కూడా గుర్తించాలన్నారు. దశాంశ నాణెముల వల్ల వార్తాపత్రికలకు కలిగిన లాభమేమీ లేదన్నారు.

పరిశ్రమలలో సిబ్బంది మధ్య ఐకమత్యం, సుహృద్భావం లేనప్పుడు ఏ పరిశ్రమా అభివృద్ధి చెందదని, అందువల్లనే యజమానులు తమ శ్రేయస్సు దృష్ట్యా కూడా వార్తాపత్రికా పరిశ్రమలోని జర్నలిస్టులు కాని సిబ్బంది స్థితిగతులుకూడా పరిశీలించాలని కోరుతున్నారని, యిందులో సిబ్బంది మధ్య విభేదాలు తెచ్చిపెట్టాలనే ఉద్దేశ్యమే లేదని అన్నారు.

ప్రధాన మంత్రి, తదితర మంత్రులు, పార్లమెంటు సభ్యులకు గుణపాఠం నేర్పడానికిగాను, వారికి సంబంధించిన వార్తలు పత్రికలలో రాకుండా చేయాలనే యోచనలో పత్రికల యజమానులు వున్నట్టుగా కానవస్తున్న సూచనలను కూడా శ్రీ ఆచార్య ఖండించారు. ఇది బాధ్యతారహితమైన కుట్రతోకూడిన, నిరాధారమైన ఆరోపణ అనీ, ఇది ఎందుకు ఉద్దేశించబడినదో అందరికీ తెలిసిన విషయమే నని తన ప్రకటనలో ఆచార్య వివరించారు.

గుజరాత్ సంఘం విజ్ఞప్తి

అహమ్మదాబాద్, జూన్ 11—వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలు వచ్చే జీతాల చెల్లింపు తేదీకి అమలు జరిగేటట్టుగా, అందుకు యజమానులు కాదనేపక్షంలో "ప్రత్యక్ష చర్య" ద్వారా అయినా సరే అమలు జరిపించడానికి అనువగు చర్యలు తీసుకోవాలని గుజరాత్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వారు ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ను కోరారు. పత్రికల యజమానులు వేస్తున్న ఎత్తుల ఫలితంగా వార్తాపత్రికా పరిశ్రమలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతున్నదని కూడా ఆదివారంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో వీరు తీర్మానించారు. వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయంగా రావలసిన జీతాలు లేకుండా చేయడానికి యజమానులు చేసే ప్రయత్నాలను, సంఘటితమైన వర్కింగ్ జర్నలిస్టులు తీవ్రంగా ప్రతిఘటించగలరనికూడా హెచ్చరించారు.

డెవలప్మెంటు బ్లాకుల నిర్వహణ

ఆయా ప్రాంతీయుల సలహాలు తీసుకోవాలని సూచన

ఖమ్మం, జూన్ 9—ఖమ్మం తాలూకా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

"డెవలప్మెంటు బ్లాకులు ఏర్పడి ఆయా ఏరియాలలో అభివృద్ధికరమైన పనులు జరుగుటకు వీలు కలుగుతుందని ఆశించే వారికి, ప్రస్తుతము వాటి కార్యక్రమములను చూస్తుంటే ఆశ నిరాశగా మారిపోతుంది. ఈ డెవలప్మెంట్ బ్లాకులు అధికారులు ఏర్పరిచే కమిటీలలో అర్హత గలిగిన సభ్యులు లేరు. ఏ ప్రాంతాలకు బ్లాకులు మంజూరు చేయబడినవో, ఆ ప్రాంతాలలోని వారిని కమిటీలలోకి తీసుకోడం లేదు. తాలూకా కాంగ్రెసు కమిటీతోగాని, జిల్లా కాంగ్రెసు కమిటీతో గాని, తదితర సంస్థలతో గాని సంప్రతించకుండా పనులు జరుగనివ్వరాదు.

"బ్లాకులలో నిర్దేశించిన పనులు నిర్వహించుటకు బడ్జెటు కమిటీ ఎక్కువ మంజూరు చేసి నప్పటికీ ఆ పని పూర్తియైన తరువాత గూడా గవర్నమెంటు నుండి డబ్బు రావడంలేదు. ఈ విధమైన లోటుపాట్లను సవరించడం ముఖ్యం.

"పాలేరు కమ్యూనిటీ డెవలప్మెంటు బ్లాకు ఏరియాకు సంబంధించిన ప్రజలతో కమిటీ నియమించి సమర్థంగా అభివృద్ధిని సాధించవచ్చు నని సూచిస్తున్నాను."

పెదపూడి మహిళాసమాజ వార్షికోత్సవం

పెదపూడి, జూన్ 8— తెనాలి తాలూకా, పెదపూడి గ్రామంలో 5 వ తేదీ సాయంకాలం శ్రీమతి ఆవుల జయప్రద సాంబశివరావు(భారత్ సేవక్ సమాజ్ గుంటూరు జిల్లా మహిళా శాఖ కన్వీనరు) గారి అధ్యక్షతన పెదపూడి గ్రామ మహిళా సమాజ ప్రథమ వార్షికోత్సవం జరుపబడింది.

అధ్యక్షురాలు స్త్రీ జాతి చైతన్యం పొందవలయునంటే, స్త్రీ సమాజా లవసరమని, అవసమాజాలద్వారా మహిళల శ్రేయస్సుకు దోహదమివ్వవలసి వున్నదనినుడివారు. తదుపరి శ్రీమతి వైకమల చేతిపనుల ఆవశ్యకతను గురించి ముచ్చటించారు.

ప్రధాన కార్యదర్శిని శరణు కమలాదేవి గారు సమాజ కార్యక్రమం గురించి చెప్పారు. అధ్యక్షురాలు కుట్టుపని శాఖకు ప్రారంభోత్సవం గావించారు. కార్యదర్శిని అభినందనములతో సభ ముగిసినది. రాత్రికి కార్యదర్శినిగారింటిలో అతిథులకు విందు చేయబడింది.

చీరాల మునిసిపల్ ఆరోగ్యశాఖ సిబ్బందికి ఇంటి అలవెన్సు మంజూరు

చీరాల, జూన్ 7—ఈ వారంలో చీరాల పురపాలక ఆరోగ్యశాఖా సిబ్బంది (ఊడ్చు వారు) సుమారు 200 మంది కోర్కెపై చీరాల మునిసిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ గత ఏప్రిల్, మే నెలలకు యింటి అద్దె అలవెన్సు ఒక్కొక్కరికి నెల ఒకటికి రు. 3 లు. చొప్పున గత సోమవారం నాడు చెల్లించినారు. కరువుభత్యం విషయంలో ప్రభుత్వానికి వ్రాసినామని, అది మంజూరు కాగానే చెల్లించబడునని కమీషనరు సిబ్బందికి తెలిపారు.

బొబ్బిలిలో కార్మిక వివాదం

హైదరాబాద్, జూన్ 11—విశాఖపట్నం జిల్లాలోని బొబ్బిలిలో శ్రీ రామాటాకీస్ యజమానులకు, పనివారలకు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా గుంటూరులోని లేబర్ కోర్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

వివాహ మహోత్సవాలు

కాళహస్తి, జూన్ 9— డాక్టర్ సి. వెంకట్రామయ్య తమ పుత్రిక శ్రీమతి వేంకట సుబ్బమ్మను శ్రీ టి. గోపాలకృష్ణకు ఇచ్చి తిరువానూరులో 7 వ తేదీ వుదయం 8 గంటలకు వివాహ మహోత్సవం చేశారు. కాళహస్తి, చంద్రగిరి తాలూకాల నుంచి బంధు మిత్రులు అనేకమంది హాజరైనారు. వారిలో శ్రీయుతులు ఏ. బలరాంరెడ్డి (ఎం. పి.), ఆర్. నాథమునిరెడ్డి (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎన్. పి. చెంగల్రాయ నాయుడు (ఎం. ఎల్. ఎ.) శ్రీ సి. అన్నారావు (కమీషనర్, టి. టి. డి.) గార్లు కూడా కలరు.

* * * *

రాజంపేట, జూన్ 6—శ్రీ శుద్ధి సూర్యనారాయణశర్మ (భాస్కర పంతులు) గారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి రాజరాజేశ్వరికి ధర్మవరం తాలూకా కోళేకండ్ల గ్రామం శ్రీ కె. శేషగిరిరావుగారి ద్వితీయ సహోదరుడు శ్రీ కాశీరావుకు కన్యాదాత స్వగృహమందు 6 వ తేదీన వివాహ మహోత్సవం జరిగింది.

వివాహానికి శ్రీయుతులు యస్. సుబ్బయ్య (రిటైర్డు సబ్-మేజిస్ట్రేటు), సుబ్బారావు వి. ఆర్. సత్యనారాయణ, కె. నర్సారెడ్డి (టౌన్ బ్యాంక్ ప్రెసిడెంటు), బొగ్గరపు వెంకటసుబ్బయ్య (శ్రేష్ఠి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్టీ) గార్లు, మరి కొందరు ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * * *

చీరాల, జూన్ 7—నిన్న మధ్యాహ్నం చీరాలలో వివాహ మహోత్సవం జరిగింది. ఆ వివాహంలో వరునికి కట్నం యిచ్చే ఆచారం వధువుకు నగలు పెట్టే ఆచారం పాటించలేదు. వరుడు చీరాల మునిసిపల్ కంట్రాక్టర్ శ్రీ ముత్యాల వెంకటేశ్వరులు గారి ద్వితీయ పుత్రుడు శ్రీ వరప్రసాదరావు, వధువు చీరాల ఆనరరీ బెంచి మేజిస్ట్రేటు శ్రీ కన్నం రెడ్డి లక్ష్మయ్యగారి జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కృష్ణవేణమ్మ.

వివాహానికి గ్రామంలోని పలువురు ప్రముఖులువచ్చి వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని అనేక సంఘాల తరపున సన్మాన పత్రాలు చదివి వధూవరులకు సమర్పించారు.

తెలుగునాడు

పొదగట్లపల్లి

నెలరోజులు వేసవి పాఠశాలగా ఇక్కడ నడచిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ ధర్మశాస్త్ర విద్యాలయం ముగింపబడు సందర్భంలో శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారి అధ్యక్షతను జరిగిన సభలో పలువురు పండితులు ధర్మశాస్త్రాధ్యయనావశ్యకతను గురించి ప్రసంగించారు. శ్రీ రేవిళ్ల సూర్యప్రకాశ శాస్త్రిగారు, శ్రీ పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రిగారును సుబోధకంగా ధర్మశాస్త్రాధ్యాపనం గావించినందులకు వారిని అధ్యక్షులు అభినందించారు. ధర్మశాస్త్రాధ్యయనం దేశంలో లుప్తప్రాయమైపోయిన ఈ కాలంలో శ్రీ పురుషోత్తంగారు పది సంవత్సరాలుగా ఇట్టి వేసవి పాఠశాలను నిర్వహిస్తూ, మన్వాదిస్మృతులను నిర్ణయసింధు మున్నగు నిబంధన గ్రంథములను అధ్యయన ప్రచారంలోనికి తెచ్చినందులకు శ్రీ పిడపర్తి శేషాచల శాస్త్రిగారు, శ్రీ బులుసు లక్ష్మీనారాయణ శాస్త్రిగారు, శ్రీ శిష్ట్లా నరసింహశాస్త్రిగారు అభినందిస్తూ ప్రసంగించారు.

ముండ్లమూరు

నెల్లూరు జిల్లా దర్శి తాలూకా తాళ్లూరు బ్లాక్ జాతీయ విస్తరణ సేవా కేంద్రం యాజమాన్యాన ముండ్లమూరు గ్రామంలో గ్రామ నాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ అన్నదేవుల రామచంద్రారెడ్డిగారు జాతీయ పతాకోత్సవం జరిపారు. శ్రీ డి. వి. రఘునారెడ్డి (యం. యల్. ఏ.) గారు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్ మొహిబుల్లాగారు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ప్లానింగ్ ఆఫీసర్, జిల్లా సంక్షేమాధికారి, ఇతర జిల్లా అధికారులు వారి వారి శాఖలను గురించి ఉపన్యాసాలిచ్చారు. అసిస్టెంటు కలెక్టర్, జిల్లా డిప్యూటీ రిజిస్ట్రార్, జిల్లా పశువైద్యశాఖాధికారి, తదితరులు వచ్చి శిబిర నిర్వహణలో తోడ్పడ్డారు. గ్రామ నాయకులు, గ్రామస్థుల సహకారంచే 220 గజాల పొడవున మట్టి రోడ్డును నిర్మించారు. బ్లాక్ ఆఫీసర్లు, గ్రామసేవకులు ఉపన్యాసము లిచ్చారు. బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ కె. మాన్సింగ్ గారిచే శిక్షణ శిబిరం ముగించబడింది.

'ప్రభుత్వవ్యవస్థ ప్రజల స్వభావ, సామర్థ్యాలకు ప్రతిబింబం'

గాంధీ తత్త్వ విచార కేంద్రంలో శ్రీ వెంకటరంగయ్యగారి ప్రసంగం

నెల్లూరు, జూన్ 7—నిన్న ఉదయం ఇచ్చటి గాంధీ తత్త్వ విచార కేంద్రంలో శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు ప్రసంగిస్తూ, నేటి పరిపాలనలో కనబడుతున్న కొన్ని లోపాలు ప్రజానీకంలోని లోటుపాట్లకు ప్రతిబింబమేనని చెప్పారు.

వర్తమాన కాలంలో ప్రజలు తమ అవసరాలు తీర్చుకొనే నిమిత్తం ప్రభుత్వంపై విపరీతంగా ఆధారపడుతున్నారని, అందుచేత ప్రభుత్వ బాధ్యతలు మితిమీరినవని, ఆ బాధ్యతల నిర్వహణలో ప్రభుత్వం కొన్ని పొరపాట్లు చేయుట సహజమని ఆయన వివరించారు.

నేటి ప్రభుత్వాలు గాంధీజీసూత్రాలనుఎంతెంత వరకు అనుసరిస్తున్నవనే విషయం ఆయన ప్రస్తావించి, ప్రజలు స్వశక్తితో తమ బాధ్యతలు, ధర్మములు నెరవేర్చుటకు పూనుకోవలెనని, ప్రభుత్వం వేరు, ప్రజలు వేరు అని భావించరాదని అన్నారు.

ప్రభుత్వ పరిపాలనను విమర్శించడంలోసిద్ధాంతానికి, ఆచరణకు మధ్య అనివార్యంగా అంతరం వుంటుందని, ప్రభుత్వచర్యలను విమర్శించునప్పుడు వాటి వెనుక గల ఉద్దేశాలను కూడా గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

స్వాతంత్ర్య సిద్ధి పిమ్మట కూడా ధర్మవిరుద్ధములైన ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించడానికి సహాయ నిరాకరణ చెయ్యడానికి అవకాశం వున్నదని గాంధిజీ భావించినట్లు శ్రీ వెంకటరంగయ్య గారు పేర్కొన్నారు.

గాంధి స్మారకనిధి సహాయంతో ఈ కేంద్రమును యిచ్చట శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు నిర్వహిస్తున్నారు. ఈ నెల 1వతేదీన శ్రీ హోరుగంటి వెంకటసుబ్బయ్యగారు దీనికి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర జిల్లాలనుంచి స్థానికంగాను దాదాపు 60 మంది విద్యార్థులు, యువకులు ఈ కేంద్రంలో పాల్గొంటున్నారు.

"చౌక డిపోలు వెంటనే నెలకొల్పాలి"

మంగళగిరి చేనేత పారిశ్రామికుల విజ్ఞాపన

మంగళగిరి, జూన్ 8—మంగళగిరి పట్టణ చేనేత కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ కాండ్రు ఆదిశేషు, శ్రీ వి. గోపాలరావు, శ్రీ దామర్ల బుచ్చి గురవయ్యగార్ల నాయకత్వాన సుమారు వందమంది చేనేత పారిశ్రామికులు ఆకలి యాత్రగా స్థానిక డిప్యూటీ తహసీల్దార్ వద్దకు వెళ్లి ఆహారపదార్థముల వెలలు చాలా అధికమైనందున బీదలు, చేనేత పారిశ్రామికులు కష్టాలపాలవుతున్నారని, చౌక డిపోలు పెట్టి బియ్యం, ఆహారపదార్థాలు చౌకగా ప్రజలకు సప్లయి చేయించవలసిందని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

డిప్యూటీ తహసీల్దార్ శ్రీ వి. మాధవరావు గారు ప్రభుత్వం బియ్యం ధరలు నిర్ణయించే విషయం ఆలోచిస్తున్నదని, చౌక డిపోలు పెట్టే విషయం ప్రభుత్వానికి వ్రాసి తగు ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నిస్తానని చెప్పారు.

ప్రస్తుతం బజారులో రూపాయికి 13 గిద్దల బియ్యం అమ్ముచున్నారు. బియ్యం బస్తా 65 రూపాయలు, ధాన్యం ధర పెద్ద బస్తా 28,29 రూపాయలు వున్నవి. మధ్యరకం కుటుంబాలవారు, బీదలు, పారిశ్రామికులు చాలా బాధ పడుచున్నారు.

నంద్యాల

నంద్యాల కమ్యూనిటీ ప్రాజక్టు ఆఫీసర్ శ్రీ నారాయణశెట్టిగారు ఇచ్చటనుంచి బదిలీ అయిన సందర్భంలో ఆయన గౌరవార్థం శ్రీ మరియాద చిదంబరప్పగారు, విందు చేశారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ నాగభూషణం శెట్టి (మునిసిపల్ చెయిర్మన్) గారు అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీ భండారునాగన్న, శ్రీ పి. వెంకట సుబ్బారెడ్డిగారు శ్రీ నారాయణ శెట్టిగారి నిరాడంబర జీవితాన్ని గూర్చి, కార్యదీక్ష, పట్టుదల వారి ఉద్యోగ నిర్వహణను గూర్చి ఉపన్యసించారు. శ్రీ మరియాద చిదంబరప్పగారు వందన సమర్పణ చేశారు. విందుకు, వివిధ శాఖల అధికార్లు, పట్టణపు ప్రముఖులు సమారు ఆయిదువందమంది హాజరైనారు.

పోలవరం

స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం 2 వ తేదీన జరుపబడినది. శ్రీ సోమంచి సత్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు తెనుగుభాషను గురించి ఉపన్యసించారు. తదుపరి వివిధ ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులొసంగబడినవి. ఏకపాత్రాభినయ ప్రదర్శనంలో పోటీ జరిగింది. తరువాత "అమరసింహ" నాటకం ప్రదర్శించబడినది. శ్రీ ఎ. వి. నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

తెనాలి

అఖిలభారత సోషల్ ఎంప్లాయిస్ యూనియన్ పోస్టుమెన్ అండ్ క్లాసు తెనాలి 4 బ్రాంచి సమావేశం యిటీవల తెనాలి హెడ్ పోస్టాఫీసు ఆవరణలో శ్రీ ఎం. రామమూర్తి (అసిస్టెంట్ కార్యదర్శి, ఆంధ్ర సర్కిల్) గారి అధ్యక్షతను జరిగింది. సభలో శ్రీ డి. గురునాథరావు (పోస్టుమాస్టర్) శ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. టి. ధనంజయరావు, శ్రీ వి. సత్యనారాయణగార్లు ప్రసంగించారు. మహాసభలో కరువు భత్యం పెంచవలెననీ, రెండవ పేకమీషన్ నియమించవలెననీ తీర్మానాలు చేశారు. ఎన్. ఎఫ్. పి. టి. ఇ. వారి కోరికల ప్రణాళికలోని 30 అంశాలను బలపరచారు. తెనాలి హెడ్ పోస్టాఫీసులో ఒక రీడరు పోస్టుమన్, ఒక సార్టింగు పోస్టుమన్, మరి నలుగురు పోస్టుమన్లను, రెండవ దఫా డెలివరీని ఏర్పాటు చేయవలెననీ, రెండు ఎల్. ఆర్. క్లాసు 4తెనాలి హెడ్ పోస్టాఫీసుకు మంజూరు చేయవలెననీ, ప్రస్తుతం వున్న బాక్సులు వికారంగా వున్నందున కొత్త బాక్సులు పెట్టవలెనని తీర్మానించారు. పిదప నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

హృషీకేశ్ లోని ఆంధ్రాశ్రమం అధిపతి ప్రకటన

హృషికేశ్, జూన్ 10—హృషికేశ్లోని ఆంధ్రాశ్రమం నుంచి స్వామి చిద్ఘనానంద సరస్వతి క్రింది ప్రకటన చేస్తున్నారు:

"హృషీకేశ్లోని ఆంధ్రాశ్రమం తరపు వారమని చెప్పుకొంటూ కొందరు ఆంధ్రప్రాంతంలో పర్యటిస్తూ ఆంధ్రాశ్రమ కట్టడాల నిమిత్తం చందాలు వసూలు చేస్తున్నట్లు మాకు పలు తావులనుంచి ఉత్తరాలు వస్తున్నవి. ఆంధ్రాశ్రమం యిట్టి పనికి ఎవ్వరిని నియమించలేదు. అట్టి వ్యక్తులకిచ్చిన పైకం మాకు చేరక, దుర్వినియోగమగును. కనుక అట్టివారితో ఎట్టి సంబంధాలు పెట్టుకొనరాదని, ఆశ్రమంతరపున అట్టివారికి చందాలు ఇవ్వరాదని తెలియజేస్తున్నాను."

గాబరీసింగ్ బందిపోటు ఇటుకు చెందిన ముగ్గురిని సెంగావన్ సమీపంలోని అడవులలో పోలీసులు కాల్చి చంపినారని గ్వాలియర్ వార్త.



1957-58 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు పోస్టేజి అదనం. రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్ జ్యోతిషి,(ఎం-13)జలంధర్ సిటీ,

Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

లేఖలు

కృష్ణా బ్యారేజీకి శ్రీ ప్రకాశంగారి పేరు

ఆర్యా,

విజయవాడ దగ్గర కృష్ణానదిపై నిర్మించబడుతున్న కృష్ణా బ్యారేజీకి "ప్రకాశం బ్యారేజీ" అనే పేరు పెట్టడం సమంజసం. శ్రీ ప్రకాశం గారు ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రిగా వున్నపుడు ఆయనే ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు కూడా.

కృష్ణా బ్యారేజీ భారతదేశంలో ప్రముఖ నిర్మాణాలలో ఒకటి. కనుక దానికి ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం గారి పేరు పెట్టడం ఉచితం.

ఇట్లు

—వింజమూరి అనంతాచార్యులు (మద్రాసు)

గుంతకల్లు-కసాపురం రోడ్డు

ఆర్యా!

శ్రీ ఆంజనేయస్వామి దర్శనార్థం అనేక మంది యాత్రికులు, ముఖ్యంగా స్త్రీలు గుంతకల్లు మీదుగా కసాపురానికి వెడుతున్నారు. శనివారాలలో జనసమ్మర్దం మరింత ఎక్కువగా వుంటుంది. కాని, ఈ రోడ్డు చాల హీనస్థితిలో వున్నది. ప్రయాణీకులు నడచుటకు చాల కష్టంగా వుంది. జట్కాలు, బండ్లు, బస్సులు పైతం పోవడానికి కూడా యిబ్బందిగా వుంది.

ఈ రోడ్డును మరమ్మత్తు చేసేందుకు కూడ కలుగ వచ్చును. పీడు మైళ్ల దూరాన వున్న మద్దికేర వరకు రైలు ప్రయాణం తప్ప బస్సు ప్రయాణం సౌకర్యంగా లేదు.

ప్రభుత్వం గోరంత ఉపేక్ష చేస్తే అది కొండంత ముప్పు అవుతుంది. కావున అధికారులు ప్రజల కష్టాలు గమనించి, గుంతకల్లునుంచి కసాపురంమీదుగా మద్దికేరకు రోడ్డు వేసినచో యిటు కసాపురం యాత్రికులు, ప్రయాణీకులు అటు మద్దికేర గ్రామ ప్రజలు సుఖప్రయాణం చేయడానికి వీలవుతుంది. ఇట్లు

—ఎ. పులుగోజీరావు,

10-6-57 పాతగుంతకల్లు.

"ఎక్స్ట్రా డెలివరీ పోస్టల్ ఏజెంట్ల వేతనాలు పెంచాలి"

తాడంపేట, జూన్ 6— ఈ తాలూకా ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ డెలివరీ ఏజెంట్లు, బ్రాంచి పోస్టుమాస్టర్లు, స్థానిక సబ్ పోస్టాఫీసులో 2 వ తేదీన సమావేశమైనారు. సబ్-పోస్టుమాస్టర్ శ్రీ ఆదెయ్య సెట్టిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ కె. నారాయణ రావుగారు డెలివరీ ఏజెంటు, బ్రాంచి పోస్టు మాస్టర్ల కష్టాలు తెలియజేసి, వారికి వేతనాలు 20 రూపాయల నుంచి 30 రూపాయలకు పెంచవలెనని, డెలివరీ ఏజెంట్లు ప్రతిరోజూ ఎండలో ఇతర గ్రామాలకు పోతుంటారు కనుక వీరికి ఉచితపాదరక్షలు, గొడుగులు, దుస్తులు ఇవ్వ చేయడం ముఖ్యమని సూచించారు. సంఘాభివృద్ధికై ప్రతి ఏజంటు సంఘంలో చేరవలెనని కోరారు.

శ్రీ [illegible]గారు అధ్యక్షులను, జిల్లా కార్యదర్శి శ్రీ కె. నారాయణరావుగారిని అభినందించారు.

న్యూఢిల్లీ, జూన్ 10—1957 జూన్ 1 నుంచి 1958 ఏప్రిల్ 30 వరకు పార్లమెంటు అంచనాల సంఘానికి చెయిర్మన్‌గా శ్రీ బల్వంతరాయ్ గోపాల్ మెహతా (యం. పి.) నియమించబడినట్లు నేడొక పత్రికా ప్రకటన జరిగింది.

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 10—శ్రీ ఎస్. వి. కోటేల్ సెలవు అనంతరం సికిందరాబాద్‌లో రైల్వే పోలీసు సర్వీసులో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా వుంటారు. ఈ స్థానంలో వున్న శ్రీ సయ్యద్ మోయినుద్దీన్ జగిత్యాలలో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమితులైనారు.

ఆ స్థానంలో వున్న శ్రీ ఎం. నారాయణ నాయుడు బెల్లంపల్లిలో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న శ్రీ వి. పెద్దరెడ్డి హైదరాబాద్ మూడవ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమితులైనారు.

భద్రాచలంలో అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. వి. సుబ్బారావుకు జూన్ 10 వ తేదీనుంచి 21 రోజుల పాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం తిరిగి భద్రాచలం సబ్—డివిజన్‌లో పనిచేస్తారు.

అకౌంటెంట్—జనరల్ ఆఫీసులో సర్వెంట్ ఎస్. ఏ. ఎస్. అక్కౌంటెంట్ శ్రీ ఎం. డి. ముజాహిదుద్దీన్ హైవేస్ చీఫ్ ఇంజనీరు ఆఫీసులోని అక్కౌంట్స్ బ్రాంచిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూవుండగా తాత్కాలికంగా అక్కౌంట్స్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ పి. హెచ్. వెంకటరావుకు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ టి. రామచంద్రరావు సెలవు అనంతరం ఆరోగ్య శాఖలో తిరిగి అసిస్టెంట్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ కె. పి. నాయుడు సూపరింటెండెంటుగా రివర్టు అయినారు.

శ్రీ క్వాద్ ముద్దీన్ ఖాన్ సెలవు అనంతరం రాజేంద్ర నగర్‌లో గవర్నమెంట్ ఎంటమాలజిస్టుగా తిరిగి నియమితులైనారు.

శ్రీ కె. నరసింహరాజా జూన్ 7 వ తేదీన హైదరాబాద్‌లో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ పదవిని స్వీకరించారు.

శ్రీ పి. ఎ. కామత్ జూన్ 7 వ తేదీన హైదరాబాద్‌లో బాయిలర్స్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పదవిని స్వీకరించారు.

సికిందరాబాద్ రైల్వే పోలీసులో సూపరింటెండెంట్ శ్రీ సయ్యద్ మోయినుద్దీన్‌కు ఒక నెలరోజులు సెలవు మంజూరు చేయబడింది. ఆయనను జగిత్యాల సబ్—డివిజన్‌లో నియమిస్తూ జారీచేయబడిన ఉత్తరువు రద్దు చేయబడింది.

"గ్రామాధికారులు గౌరవోద్యోగులా? కాదా?" -స్పష్టీకరణకు వినతి

మార్కాపురం, జూన్ [illegible]—మార్కాపురం తాలూకా గ్రామోద్యోగుల మహాసభ 4 వ తేదీ సాయంకాలం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో నదరు తాలూకా గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ గాదె వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరుపబడింది. సభకు తాలూకాలోని పెక్కు గ్రామాలనుంచి పెక్కుమంది వచ్చారు.

శ్రీయుతులు డి. వెంకటనరసయ్య (రాజుపాలెం), బి. వి. సుబ్బారావు (పెద్దారవీడు), కె. నాగేశ్వరరావు (గజ్జలకొండ), వి. నరసింహారావు (మార్కాపురం) గార్లు గ్రామోద్యోగుల కష్టనిష్ఠూరముల గూర్చి, వారిపై బడిన అదనపు పనులను గూర్చి చెప్పారు. రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ నిర్ణయమునకు అనుబంధ సంఘాలు కట్టుబడి వుండాలని కోరారు. తదుపరి క్రింది తీర్మానాలు చర్చించి ఆమోదించారు:

గ్రామోద్యోగ పదవులు గౌరవ పదవులా లేక ప్రభుత్వపు తాబేదారులా? ఈ విషయమై తీర్మానించవలసిన బాధ్యత ప్రభుత్వం వారిపై కలదని, ఈ విషయంలో త్వరలో తెలుపవలసినదిగా ప్రభుత్వం వారిని కోరడమైనది.

గౌరవ పదవులుగా పరిగణించినచో వీరికి పీ ప్రజా ప్రాతినిధ్యములలోను ప్రవేశించరాదని ప్రభుత్వం ఆదేశించుటలో అర్థమేమిటో తెలుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

గ్రామోద్యోగులకు జీతములు పెంచుటకు వీలులేని పరిస్థితిలో ప్రభుత్వమున్నదని ప్రభుత్వం చెప్పునపుడు లేనిపోని అదనపు డిపార్టుమెంట్ల బాధ్యతలన్నియు వీరిమీదపై రుద్దు పరిస్థితిని ప్రభుత్వం తొలగించాలని అర్థించారు.

కష్టమునకు తగిన ప్రతిఫలము కోరగా అయ్యది నెరవేర్చుటకు మారుగా "వంశపారంపర్యపు హక్కులను తొలగించుట" మొదలగు పద్ధతులకు పూనుకొను ప్రభుత్వంవారి చర్యను నిరసించడమైనది.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం ఆదేశానుసారంవారు నిర్ణయించిన తేదీనాటికి యీ తాలూకా గ్రామోద్యోగులు అందరు తమ పదవులకు రాజీనామాలు యిచ్చుటకు సిద్ధంగా వున్నారని ప్రభుత్వంవారికి తెలుపుకోవడమైనది.

సభ ప్రారంభమున ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి మరణమునకు సంతాపమును తెలుపుతూ తీర్మానించారు.

పిమ్మట శ్రీ సారంగు వరహాలరావుగారు మాట్లాడుతూ "రోజు రోజుకూ వస్తువుల విపరీతంగా పెంచుతున్నది చాలక గ్రామోద్యోగులకు జీతాలు పెంచమంటే యిరకాటం వస్తువుల హెచ్చు చేయాలంటోంది ప్రభుత్వం. సోషలిస్టు సమాజ వ్యవస్థ అంటూనే వేతనాల వ్యత్యాసాన్ని సవరించదలచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పదేళ్లయినా ప్రజల యిబ్బందులు తీరలేదు. ఈ పరిస్థితులలో సుసంఘటిత శక్తితో గ్రామోద్యోగులు పరిస్థితుల నెదుర్కోవాలి" అన్నారు.

శ్రీ బుద్ధవరపు వెంకటరత్నంగారు లేచి, "ప్రస్తుత రాయలసీమ వర్గంవారి సంప్రతింపులు విఫలమయ్యే సందర్భంలో గ్రామోద్యోగులు రాజీనామాలు దాఖలు చేసినా, సమ్మె చేసినా, సత్యాగ్రహం సాగించినా—ఈ మూడున్ను అనుచిత చర్యలే కాగలవన్నారు. వంశపారంపర్య హక్కు వదలుకోమనడానికి ప్రభుత్వానికి, మనం వదలుకుంటామనడానికి గ్రామోద్యోగుల సంఘానికి ఎట్టి హక్కు లేదంటూ శ్రీ వెంకటరత్నంగారు దిగువ వాదం ప్రతిపాదించారు:

"రాజీనామా యివ్వడం ద్వారా గ్రామోద్యోగి తన వ్యక్తిత్వాన్నే కోల్పోతున్నాడు. మనం రాజీనామా దాఖలు చేయగానే ఆ వుద్యోగానికి ఇతరులు సిద్ధంగా వుంటారు. కాబట్టి రాజీనామా వల్ల గ్రామోద్యోగి తన చేతనున్న వజ్రాయుధం లాటి మహాస్త్రాన్ని కోల్పోయి ఉద్యమంలో ఒకపై వికుడు ఆత్మహత్య చేసుకున్నట్లు అవుతుంది. ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో వెనుకబడి, విద్య, సంస్కారంలేని గ్రామోద్యోగి సమ్మెలో ఎంతవరకు పాల్గొని జయప్రదం చేయగలడు? ఈనాడు సమ్మె అవగానే వాయుకులవెంట ఎందరు తమ యిళ్లు వాకిళ్లు వదలుకొని రాగలరు. ఆ పద్ధతిలో ప్రభుత్వం సంఘాన్ని తేలికగా విడదీసి వర్గాల్చగలదు."

"వంశపారంపర్యపు హక్కు ఏనాడో గ్రామోద్యోగులకు ప్రసాదించబడినది. ఈనాడు అదనికి యిష్టంలేకపోతే రాజీనామా మాత్రమే చేయగలడు కాని, తన వారసుని హక్కును ఎట్లు త్యాగం చేయగలడు? చేసినా న్యాయశాస్త్రం అంగీకరించదు. అలాగే ప్రభుత్వం కూడా దీనిని తేలికగా పెరికివెయ్యజాలదు. వంశపారంపర్యపు హక్కు తొలగింపాలంటే జమీందారుల రద్దుకు వలె, యీనాం హెచ్చు వన్ను విధించినట్లు శాసనరీత్యా మాత్రమే సాధ్యమవుతుంది. శాసనసభలో ప్రతిపాదించబడి మెజారిటీతో నెగ్గిన నాడే దీనిని తీసివేయడం జరుగగలదు. ఆ మరు నాటినుండి గ్రామోద్యోగికి యివ్వవలసిన నష్టపరిహారం, ఆతనికి చూపబడవలసిన బ్రతుకుబాట, పెద్ద ప్రశ్నార్థకాలుగా వుండిపోతాయి. అట్టి శాసనానికిమారుగ ప్రభుత్వం గ్రామోద్యోగులు తమను అనేకసార్లు కోరుతూ వచ్చిన గ్రామోద్యోగులకు సంబంధించిన సమగ్ర శాసనం ఎందుకు చేయకూడదో బోధపడదు"

జాగృతి పత్రికా సంపాదకులు "ఇట్టి సంకట పరిస్థితిలో సహాయ నిరాకరణం ఒక్కటే శరణ్యము" అని కర్తవ్యబోధ చేశారు.

ఉపన్యాసాలు అనంతరం సభవారు క్రింది తీర్మానాలు ఆమోదించారు:

"కోర్కెలు తీర్చకపోతే సహాయ నిరాకరణ తప్పక పోవచ్చు"

పెద్దాపురం తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

పెద్దాపురం, జూన్ 6—పెద్దాపురంతాలూకా గ్రామోద్యోగుల సంఘ పంచమ వార్షిక మహాజన సభ 3 వ తేదీ సాయంత్రం ఆర్యవైశ్య సత్రం భవనంలో శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావు (యం. యల్. సి.) గారి అధ్యక్షతను జరిగినది.

తాలూకాలోని అన్ని ఫిర్కాలనుంచి ప్రతినిధులు హాజరైనారు.

జిల్లా గ్రామోద్యోగ సంఘ కార్యదర్శి శ్రీ భద్రిరాజు వెంకటవీరరాజుగారు సభను ప్రారంభించారు. అధ్యక్షులు తొలిపలుకు అయిన తరువాత శ్రీ నిడసనమెట్ల వెంకటచలపతిరావు (ప్రధాన కార్యదర్శి, తాలూకా గ్రామోద్యోగియుల సంఘం) గారు కార్యదర్శి నివేదిక, జమా ఖర్చులు సభవారికి చదివి వినిపించారు.

ప్రత్యేకాహ్వానంమీద సభకు వచ్చిన రాజమండ్రి తాలూకా వేమగిరి కరణం శ్రీ నందూరి సూర్యనారాయణమూర్తిగారు మాట్లాడిన తర్వాత శ్రీ సారంగు వరహాలరావు (పెద్దాపురం మాజీ హెడ్ కరణం), తాలూకా సంఘ సహాయ కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం (సంపాదకులు 'జాగృతి') గారలు గ్రామోద్యోగుల వుద్యమాని గురించి ఉపన్యసించారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది. సభకు పూర్వం సభ్యులకు అల్పాహారవిందు చేయబడినది.

అధ్యక్షులు తమ తొలిపలుకులలో యిలా చెప్పారు:—

"గ్రామోద్యోగుల కోర్కెలను ప్రభుత్వం తీర్చడానికి సిద్ధపడకపోవడం సబబుగా లేదు. ప్రభుత్వశాఖ లన్నిటికీ అడిగినప్పుడల్లా సంజాయిషీ యిచ్చే గ్రామోద్యోగి నెత్తిన రోజురోజుకు అదనపు కార్య భారాన్ని మోపుతూ, తుదకు తపాలా బంట్రోతు కిచ్చేపాటి నెలజీతమైనా యివ్వ నిష్టపడకపోవడం ప్రభుత్వం నీతిలో సబబనిపించుకోదు. ఒకవైపు లోటు బడ్జెట్టంటున్నారు. వంశపారంపర్య హక్కు వదులుకుంటే జీతాలు హెచ్చించడానికి సిద్ధంగా వుంటారు ప్రభుత్వం వారు. గ్రామోద్యోగులు ఆ హక్కు వదలుకుంటే వారి లోటు బడ్జెట్టు యేలాగు పూర్తి అవుతుంది? అడిగితేనేగాని అమ్మ అయినా పెట్టదు; ఏడిస్తేనేగాని తల్లి అయినా పాలివ్వదు. కావున, గ్రామోద్యోగులు తమ కోరికలు నెరవేరేవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుపవలసిందే." అనలు సమస్యను పెడదారిని పట్టించటానికి ప్రభుత్వం నన్ను తూర్పు యొత్తుగడలను, గ్రామోద్యోగులయెడ ప్రదర్శిస్తున్న బెదిరింపు ధోరణిని, నిరాదరణ, నిర్లక్ష్య వైఖరులను శ్రీ సుబ్బారావుగారు విమర్శించారు. కోర్కెల వెనుక ప్రజాబలం, ప్రజా ప్రతినిధుల అండదండలున్నాయని, చెప్పారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ భద్రిరాజుగారు సభను ప్రారంభిస్తూ ఇలా చెప్పారు:—

"మన సోదర గ్రామోద్యోగులం ప్రస్తుతం అగ్ని పరీక్షా సమయంలో వున్నాము. త్యాగభావాన్ని, క్రమశిక్షణను సంయమాన్ని ప్రదర్శించి ధైర్య సాహసాలతో రాష్ట్ర సంఘం వారిచ్చే ఆదేశాలను పాటించాలి."

ప్రత్యేకాహ్వానితులు వేమగిరి కరణంగారు గత చరిత్రను తెలియజేసి 'గ్రామోద్యోగి' పత్రిక స్థితిగతులు ప్రస్తావించారు.

సోమలింగం స్థాపనకు కంకణం కట్టుకొన్న ప్రభుత్వం గ్రామోద్యోగియుల న్యాయమైన కోర్కెలను మన్నించాలని అభ్యర్థించారు.

గత సంవత్సరం నుండి యిప్పటి వరకు ప్రభుత్వంవారు జారీచేసిన జి. వో.లు సక్రమంగా అమలు జరిపేందుకు కృషి చేయవలసినదిగా ప్రభుత్వానికి సూచించారు.

ట్రయోన్ ఆఫీసర్ల విషయంలో అందరికీ ఒకే డిజిగ్నేషన్ వర్తింపజేసి అందరికి రు. 5 లు చొప్పున అలవెన్సులు వర్తింపజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామోద్యోగుల చిరకాల వాంఛలను ప్రభుత్వం మన్నించనిచో, జిల్లా రాష్ట్ర సంఘాల ఆదేశాలకు యీ తాలూకా గ్రామోద్యోగులు బద్ధులై సహాయ నిరాకరణాది కార్యక్రమాలలో పాల్గొనుటకు ఎంతమాత్రం వెనుదీయకుండుటకు కృతనిశ్చయులై వున్నారని, ప్రభుత్వానికి, జిల్లా రాష్ట్ర సంఘముల ద్వారా తెలియబరచుటకు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

జమాబందీ కార్యక్రమం సందర్భంలో తూర్పు గోదావరి జిల్లా కాకినాడ, కొత్తపేట తాలూకాలు, అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకాలలో జమాబందీ ఆఫీసర్లు గ్రామోద్యోగులయెడ కనపరచిన నిరాదరణ, నిర్లక్ష్యము, అనభ్య ప్రవర్తనలకు నిరసన తెలియజేశారు.

సిరివాడ గ్రామ కరణం శ్రీ సొక్కు శాస్త్రి సత్యనారాయణమూర్తిగారి స్మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేశారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారి మృతికి సంతాపం ప్రకటించి ఆయన కుటుంబమునకు సానుభూతి తెలియజేశారు.

గ్రామోద్యోగులకు తాత్కాలిక సహాయం

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులతోపాటు తక్షణమే చెయ్యాలని సూచన

బొబ్బిలి, జూన్ 8— బొబ్బిలి తాలూకా మరడాం ఫిర్కా గ్రామోద్యోగియ సంఘ సమావేశం 6 వ తేదీ మధ్యాహ్నం మరడాం గ్రామంలో తాలూకా సంఘం కార్యదర్శి శ్రీ మచ్చ సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశంలో శ్రీ పక్కి వెంకటప్పయ్య, శ్రీ గుష్పిడి సూర్యనారాయణగార్లను ఫిర్కా సంఘ కార్యకర్తలుగా ఎన్నుకున్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి నిర్యాణానికి సంతాపం ప్రకటించారు.

గ్రామోద్యోగుల స్థితిగతులను చక్కబరచడానికి కమిటీని ఏర్పాటుచేసి, కమిటీ సిఫారసులను అమలు జరుపువరకు నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు కల్పించిన తాత్కాలిక సహాయం గ్రామోద్యోగులకు కూడా కల్పించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

ప్రభుత్వంచే కల్పించబడిన వైద్య, విద్యా సౌకర్యాలు, ప్రయాణపు బత్తెములు మంజూరు చేయుటకు గల జి. వో లను త్వరగా అమలుపరచవలెనని అర్థించారు.

గ్రామోద్యోగులకు కావలసిన స్టేషనరీ ఫారాలు సకాలంలోగా వచ్చుయి గురించి అధికారులకు తెలియజేయవలసినదిగా తాలూకా సంఘం వారిని కోరుతూ తీర్మానించడమైనది.

నగ్నసత్యం!

కలకత్తా, జూన్ 10— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో నేడు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బంకింకర్ ఐడ్యట్టు ప్రతిపాదనలను సమర్థిస్తూ, చీరలు, ధోవతుల వుత్పత్తి బట్టల మిల్లుల నుంచి తొలగించి చేనేత పరిశ్రమకు కేటాయించాలనే ప్రతిపక్ష సభ్యుల ప్రతిపాదనను ఆమోదిస్తే వారిలో (ప్రతిపక్ష సభ్యులలో) నూటికి 50 మంది నగ్నంగా వుండవలసి వస్తుందన్నాడు.

చీరలు, ధోవతులు మిల్లులు వుత్పత్తి చేయడాన్ని నిషేధించి, చేనేత కార్మికులకు ఖలోదికంగా వృత్తి కల్పించడం కోసం వాటి వుత్పత్తి చేనేత పరిశ్రమకు కేటాయించాలని ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

చేనేతవారు చేసే వుత్పత్తి రాష్ట్ర ప్రజావసరాలకు తగినంతగా వుండదని శ్రీ కార్ అన్నాడు.

చెన్నరాష్ట్రంలో అదనంగా 300 చౌకధాన్యం డిపోలు

త్వరలో తప్పనిసరిగా గోధుమ సరఫరా కూడా

మద్రాసు, జూన్ 11—మద్రాసు ప్రభుత్వం రాష్ట్రంలో చౌకధాన్య డిపోలను 690 నుంచి వేయికి హెచ్చించడానికి నిర్ణయించింది.

వచ్చే నెలలో బియ్యం సరఫరా పరిస్థితి క్లిష్టం కానుండడంవల్ల భారత ప్రభుత్వం సలహాపై రాష్ట్ర ప్రభుత్వం ఈ చౌకధాన్యం డిపోల ద్వారా గోధుమను సరఫరా చేయడానికి నిర్ణయించింది.

అలాటి పరిస్థితిలో కొనుగోలుదారులు ఆహార ధాన్యాలను తాము కోరిన మొత్తంలో నాలుగింట ఒక వంతుగాని, మూడింట ఒకవంతుగాని తీసుకోవలసి వుంటుంది.

గోధుమ సరఫరా తేదీ కచ్చితంగా తెలియదు. కాని, బహుశా నెలలోగా ఏర్పాటవుతుంది.

బియ్యం పరిస్థితికన్న గోధుమ స్థితి మెరుగయినందున దక్షిణ భారత రాష్ట్రాలు గోధుమను హెచ్చుగా అలవాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆపేక్షించింది.

బియ్యం హెచ్చుగా సరఫరా కావి నెలల్లో బియ్యం సరఫరా చేయవలసిందని మద్రాసు ప్రభుత్వం కేంద్రాన్ని కోరగా, కేంద్రం ఈ అభ్యర్థనను పూర్తిగా కాకపోయినా, కొంతవరకైనా పూరించడానికి హామీ యిచ్చింది.

కమ్యూనిటీ ప్రాజెక్టులద్వారా అధికాహారోత్పత్తి

మంత్రి శ్రీ బసవరాజు సూచన

హైదరాబాద్, జూన్ 11—ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నిన్నను మహబూబ్‌నగర్ జిల్లాలోని కొందుర్గు జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ, రాష్ట్రంలోని కమ్యూనిటీ ప్రాజెక్టు జాతీయ వికాస కేంద్రాలలో అధికాహారోత్పత్తికి హెచ్చు ప్రాధాన్య మివ్వడం మంచిదని సూచించారు. అనేక కార్యక్రమాల కింద సొమ్మును, శక్తి యుక్తులను ధారపోయడం కంటె, తిండిగింజల అధికోత్పత్తి, పశుపోషణ, కుటీర పరిశ్రముల అభివృద్ధి వంటి వానిపట్ల శ్రద్ధచూపాలన్నారు.

మంత్రికి, తదితర పెద్దలకు జిల్లా కలెక్టర్ శ్రీ భట్ స్వాగతం చెబుతూ జిల్లాను 22 బ్లాకుల కింద విభజించారని, ప్రస్తుతం ఆరు బ్లాకులు పని చేస్తున్నవన్నారు. గ్రామ పంచాయతీ బోర్డువారు, యువజన క్లబ్బువారు మంత్రికి స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ రాజుగారు జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ కార్యక్రమాలు పూర్తిగా ప్రజా కార్యక్రమాలని, పంచాయతీలు, సహకార సంఘాలు వీనిలో చురుకుగా పాల్గొనాలని కోరారు. భవిష్యత్తులో నిర్మాణ కార్యకలాపాలన్నీ పంచాయతీల ద్వారాను, ఎరువులు, విత్తనాలు, తక్కావి అప్పులు వంటివి సహకార సంఘాల ద్వారాను జరగవలసి వుంటుందన్నారు. జాతీయ వికాస కార్యక్రమాలను అమలు జరిపే ప్రభుత్వ, యంత్ర అధికాహారోత్పత్తికి హెచ్చు శ్రద్ధచూపవలసి వుంటుందన్నారు.

మైనర్ ఇరిగేషన్ వనతులపట్ల శ్రద్ధ చూపితే హెచ్చు ఫలితాలు వుండగలవన్నారు. ఎరువుల సప్లయికి వున్న చిక్కులన్నింటిని తొలగించాలని, సకాలంలో రైతులకు ఎరువుల సప్లయి జరిగేటట్లు చూడాలని ఉద్యోగులను కోరారు.

ఈ ప్రారంభోత్సవంలో దాదాపు వెయ్యిమంది పాల్గొన్నారు. ఆ సాయంకాలమే షాద్‌నగర్ బ్లాకులో ఒక సమాచార కేంద్రానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ఆఫీసర్ల సమావేశంలో కూడా పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 10—శ్రీ టి. ఎన్. సింగ్ (యం.పి.) పబ్లిక్ అకౌంట్సు (1957-58) కమిటీ చెయిర్మన్‌గా నియమించబడినట్లు నేడు లోకసభ కార్యాలయం వారొక ప్రకటన చేశారు.

అడవుల నిర్వహణ

సలహా లివ్వడానికి 21 మంది సభ్యులతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో బోర్డు ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 11—

అడవుల నిర్వహణలో సలహా లివ్వడానికి 21 మంది సభ్యులుగల బోర్డును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఏర్పాటు చేశారు.

ఈ 21 మంది సభ్యులలో నలుగురు అధికార సభ్యులు; 15 మంది అసెంబ్లీ సభ్యులు; ఇద్దరు వర్తక ప్రతినిధులు వుంటారు. ఈ బోర్డులోని అనధికార సభ్యుల నందరిని ప్రభుత్వం నామినేట్ చేయగలదు.

వ్యవసాయ శాఖా మంత్రి ఈ బోర్డు చెయిర్మన్‌గా వుంటారు. రెవిన్యూ బోర్డులో ఎస్టేట్లను, ప్రయివేట్ అడవుల వ్యవహారాలను నిర్వహించే సభ్యుడు ఈ బోర్డుకు వుపాధ్యక్షుడుగా వుంటారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి, అడవుల చీఫ్ కన్సర్వేటర్ సభ్యులుగా వుంటారు. చీఫ్ కన్సర్వేటర్ బోర్డు కార్యదర్శిగా పని చేస్తారు.

ఈ బోర్డు ముఖ్య కార్యక్రమాలు ఇవి: (1) అడవుల నిర్వహణలో ప్రభుత్వానికి సలహాలిచ్చి తోడ్పడడం; (2) అడవులకు సంబంధించిన అన్ని సమస్యలపైన, ముఖ్యంగా పుల్లరి, పచ్చి ఎరువు, వంటచెరకు, వ్యవసాయపు పనిముట్లు ముఖ్యంగు ప్రజావసరాలకు సంబంధించిన విషయాలపై సలహాలివ్వడం, (3) ఆంధ్రప్రదేశ్ అటవీ సంపద అభివృద్ధి పరచడానికి అనుసరించవలసిన విధానాలపై సలహాలివ్వడం; (4) అడవులకు సంబంధించిన ఇతర ముఖ్య సమస్యలపై సలహాలివ్వడం.

ఈ బోర్డు 1957 జూన్ 1 వ తేదీ నుంచి రెండు సంవత్సరాలు అధికారంలో వుండగలదు. ఈ బోర్డు సంవత్సరానికి కనీసం రెండు సార్లు సాధారణంగా అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు సమావేశం కావాలని నిర్ణయించబడింది.

ఖమ్మం జనరల్ సీటు

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక చెల్లనేరదని పిటీషన్

హైదరాబాద్, జూన్ 11— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెసు-ఖమ్మం) గారి ఎన్నిక చెల్లనేరదని పేర్కొంటూ శ్రీ బి. కృష్ణయ్యగారు ఎన్నికల పిటీషన్ దాఖలు చేశారు.

శ్రీ కృష్ణయ్యగారు పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటు అభ్యర్థిగా ఖమ్మం ద్విసభ్యనియోజకవర్గంనుంచి జనరల్ సీటుకు పోటీచేసి ఓడిపోయారు. జనరల్ సీటుకు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెసు), రిజర్వు సీటుకు శ్రీ ఎస్. పెద్దన్న (పి. డి. ఎఫ్.) గార్లు ఎన్నికైనారు.

జనరల్ సీటుకు శ్రీ లక్ష్మీకాంతమ్మగారి ఎన్నిక చెల్లనేరదని శ్రీ కృష్ణయ్యగారు ఎన్నికల పిటీషన్ దాఖలు చేశారు. ఆయన తన పిటీషన్‌లో శ్రీ ఎస్. పెద్దన్నగారిని రెండవ రెస్పాండెంట్‌గా పేర్కొన్నారు.

శ్రీ కృష్ణయ్యగారు తన పిటీషన్‌లో ఇలా అన్నారు:—

"ముత్తగూడా పోలింగ్‌బూత్‌లో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉదయం 9-30 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. అధికారులు నిర్ణయించిన ప్రకారం ఉదయం 8 గంటలకే పోలింగును ప్రారంభించాలి. ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆ పోలింగ్ కేంద్రంలో ఉదయం 9-30 గంటలకు పోలింగ్ ప్రారంభించినా సరిగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ఆపివేశారు. సాయంత్రం 5 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్ చీటీలను ఇవ్వడం ఆపివేసినప్పు 200 మందికి పైగా వోటర్లు బారులలో నిలబడి వున్నారు.

"ఆ గ్రామంలోని మొత్తం వోటర్ల సంఖ్య 1018. అందులో 647 మంది వోటర్లు మాత్రమే వోటు చేశారు. గెలిచిన అభ్యర్థికి ఆ గ్రామంలో 155 వోట్లు పోలైనవి. నాకు 380 వోట్లు వచ్చాయి. టైము లేకపోయినందువల్ల 371 మంది వోటర్లు వోటు చేయలేకపోయినారు. టైము ఇచ్చినట్లయితే ఆ వోటర్లు తప్పకుండా నాకే వోటుచేసి వుండేవారు. అందువల్ల ఎన్నికల ఫలితం వేరుగా వుండేది. శ్రీ లక్ష్మీకాంతమ్మగారికి 109 వోట్లు మాత్రమే మెజారిటీ.

"సువర్ణపురం పోలింగ్ బూత్‌లో రెస్పాండెంట్‌కు చెందిన బ్యాలట్ పెట్టెలో మొత్తం 96 బ్యాలట్ కాగితాలు గల కట్టలు కనిపించాయి. అవన్నీ సరియైన వోట్లుగా లెక్కింపబడినాయి. ఇందువల్ల ఎన్నికల ఫలితం తారుమారైంది."

ఈ ఎన్నికలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారికి 26,129 వోట్లు రాగా, పిటీషనర్‌కు 26,020 వోట్లు వచ్చినాయి.

ఇంజనీర్ల సంఖ్య

మైసూరు, మద్రాసు, ఢిల్లీ, బెంగాల్, బొంబాయిలలో ఎక్కువట

న్యూఢిల్లీ, జూన్ 11—దేశంలోని ఇంజనీరింగ్ పట్టభద్రులలో, దాదాపు నూటికి 80 మంది, ఇంజనీరింగ్ డిప్లొమాహోల్డర్లలో నూటికి 90 మంది మైసూరు, పశ్చిమ బెంగాల్, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు రాష్ట్రాలలో వున్నారని, ఈ రాష్ట్రాలలో ఎక్కువ మంది చదివే ఇంజనీరింగ్ శాఖలు ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజనీరింగులని తెలుస్తున్నది.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజిలో 1957 మార్చి 31 వరకు పేర్లు నమోదు చేసుకున్న ఈ ఇంజనీరింగ్ పట్టభద్రులలోను, డిప్లొమా హోల్డర్లలోను ఎంతమంది, ఎంతకాలం నిరుద్యోగులుగా వున్నారన్న విషయం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్ అండ్ ఎంప్లాయ్‌మెంట్‌వారు చేసిన ప్రత్యేక పరిశీలన ఫలితంగా పైన పేర్కొన్న వివరాలు తెలుస్తున్నవి.

ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజిలో తమ పేరు నమోదు చేసుకున్న వారి పేర్ల సంఖ్య 1956 సెప్టెంబర్‌కు 690 వున్నది. 1957 మార్చి ఆఖరికి 354 కు తగ్గింది.

ఈ పట్టభద్రులలో నూటికి 47 మందికి అనుభవం లేదు. 37 మంది శిక్షణ సమయంలో అనుభవం పొందారు. నూటికి తొమ్మిది మందికి రెండు సంవత్సరాలు అంతకు పైగా అనుభవం వుంది.

పట్టభద్రులలో నూటికి 75 మంది సంవత్సరంలోపు మంచి నిరుద్యోగులు. నూటికి ఆరు మంది రెండు సంవత్సరాలుగా నిరుద్యోగులు.

శ్రీ నండూరి సుబ్బారావుగారి మృతికి మానుకోట పౌరుల సంతాపం

మానుకోట, జూన్ 8—శ్రీ నండూరి సుబ్బారావు గారి మృతితికి సంతాపం ప్రకటించే నిమిత్తం స్థానిక శ్రీ కృష్ణా గ్రంథాలయంలో శ్రీ మారంరాజు సత్యనారాయణరావుగారి అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ టి. సూర్యనారాయణగారు శ్రీ ఎస్. వి. నరసింహారావుగారు శ్రీ నండూరి సుబ్బారావుగారి ఎంకి పాటలను గురించి ప్రసంగించారు. తదనంతరం సభాధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఉత్తమ కవిని గోల్పోయిందన్నారు. తదుపరి సభ వారు క్రింది సంతాప తీర్మానం చేశారు.

"ఆంధ్ర సాహిత్య రంగంలో నూతన శంఖారావం పూరించి యెంకి, నాయుడు బావల వంటి అపూర్వమైన, అమరమైన పాత్రలను సృష్టించి గ్రాంథికవాదుల కొక జవాబుగా ప్రజాస్వామ్యంలో ప్రచారమొంది, ఆంధ్ర సరస్వతికి యెంకిపాటల పూలమాల సమర్పించిన నండూరి సుబ్బారావు గారి ఆకస్మిక మరణమునకు ప్రగాఢమైన సంతాపమును తెలుపుచున్నాము. వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాక యని ప్రార్థించుచున్నాము. వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచున్నాము."

సమావేశం శ్రీ సంగమేశ్వర్ రావుగారి కృతజ్ఞతాభి వందనములతో ముగిసింది.

కనకమ్మ సత్రం వర్తక ప్రముఖుని మృతి

తిరుత్తని, జూన్ 9—కనకమ్మ సత్రంలో వర్తక ప్రముఖులు శ్రీ కె. చెంగల్రాయ శెట్టి గారు విషజ్వరంచే మరణించారని తెలియజేయడానికి విచారిస్తున్నాను. ఈయన యిటీవలనే యిచట ఏర్పాటు చేయదలచిన హైస్కూలుకు అయిదు వందల రూపాయల విరాళ మిచ్చారు. ఈయన మరణానికి స్థానిక ప్రజలు సానుభూతి తెలియజేస్తున్నారు.

లక్నోలో సోమవారంనాడు 10 వేలమంది హరిజనులు బౌద్ధమతాన్ని స్వీకరించారు.

శ్రీ వరికూటి సుబ్బారావుగారి బలప్రదర్శనం

తెనాలి, జూన్ 8—తెనాలి తాలూకా చదలవాడ గ్రామ వాస్తవ్యులు శ్రీ వరికూటి సుబ్బారావుగారు 94 నిమిషాలలో 240 సారులు బరువుగల మినుముల బస్తాలు ఎత్తగలిగారు.

ఆయన గౌరవార్థం గ్రామస్థులు తెనాలి కన్యకా పరమేశ్వరీ ఆలయం ఆవరణలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను సన్మాన సభ జరిపి 600 రూపాయల నిధి బహూకరించారు. (మ. వి.)

న్యూఢిల్లీ, జూన్ 9—నేషనల్ మ్యూజియంకు నేషనల్ గాలరీ ఆఫ్ మోడల్స్ ఆర్ట్‌కు కళాఖండాలు కొనడానికిగాను జూన్ 21, 22 తేదీల్లో బొంబాయిలోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియంలో జరగవలసిన కళాఖండాల కొనుగోలు సంఘ సమావేశం నగరంలోని శీతల జ్వరం మూలంగా వాయిదా పడింది. పరిస్థితి చక్కబడగానే సమావేశం ఎప్పుడు, దయ్యేది ప్రకటించబడుతుంది.



తాతావారి

నహాన్

యాన్‌టిసెప్టిక్ సబ్బు



"పని ముగిసిన తరువాత నహాన్‌తో కడుగుకొనుటవల్ల మురికి మరియు మలినములోని క్రిములను ధ్వంసపర్చి, అంటు సోకుటన్నిరోధించి, ఆరోగ్యమును కాపాడును. ఆ విధానము వల్లనే మా ఫేక్టరీలో పనికి రానివారి హాజరు బహు కొద్ది. అంతేగాక, నహాన్ స్వదేశీ సబ్బు, మరి మేము ఎల్లప్పుడూ స్వదేశీ ఉత్పత్తులనే బలపరచెదము."

100% స్వదేశీ · ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

SISTA'S-TOM-23-TEL

మిల్ బిల్డింగులకు, ఫ్యాక్టరీలకు, సినిమా థియేటర్లకు, చిమ్నీలకు, స్టేజింగ్ & స్టోరేజి టాంకులకు, ఉక్కు కట్టడపు పనుల డిజైను, నిర్మాణంఅమర్పతము చేయబడును.



తయారుచేసినవారు:

ది విక్రమ ఇంజనీరింగ్ కంపెనీ,

మెకానికల్ & స్ట్రక్చరల్ ఇంజనీర్లు

13, ఫస్ట్ మెయిన్ రోడ్డు, గాంధినగర్,

పో. బా. నం. 909, అడయార్, మద్రాసు-20.

Kirloskar

కిర్లోస్కర్ కల్యాన్ పవర్ డికార్టికేటర్ సేటెంటెడ్

గరిష్టప్రమాణం కెపాసిటీ కలదు. గంటకు 75/80బస్తాల వేరుశనగవప్పు తీస్తుంది. 6/8 హా. ప. కావలెను. చిన్న సైజులో కూడా దొరకును.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

కిర్లోస్కర్ వాడి డిస్ట్రిక్టు ఎస్. సతారా.

S-32

ప్యారీ అండ్ కో లిమిటెడ్.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు

మెరయుచు పొంగే ఈనో కడుపులోని అస్వస్థతలను ఎనిమిది సెకెండ్లలో పోగొట్టును!



అజీర్ణము, గుండెమంట లేక కడుపు ఉబ్బరం, ఏదయినా దీనితో ఉపశమనము కలుగును!

ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనో ఫ్రూట్ సాల్ట్ మీరు పుచ్చుకుంటే ఎనిమిది సెకెండ్లలో మీ కడుపులోని అస్వస్థత నయమగును. మీరు పరకడుపున కొంచెము ఎక్కువ మోతాదు త్రాగుతే, ఈనో సౌమ్యముగ, విశ్వసమైన గుణము కలిగించే విరేచనముల మందుగా పనిచేయును. ఎల్లప్పుడూ ఈనో ఒక సీసా మీ యింట్లో ఉంచుకోండి.

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

అమ్ల నిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

గ్రాఫ్ లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.

ఈనో ఈ శీతోష్ణస్థితికి నిజంగా దివ్యమైనది

(2 సైజుల సీసాలలో అమ్మబడుచున్నది)

"ధాన్యం నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి"

మణుగు బియ్యం రు. 15 ల చొప్పున అమ్మించాలని సూచన

చీరాల, జూన్ 8—రైతుల వద్ద, వర్తకుల వద్ద నిల్వవున్న ధాన్యాన్ని వెంటనే సేకరించి మణుగు బియ్యం 15 రూపాయల చొప్పున ప్రజలకు అమ్మించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇచ్చట సమావేశమైన చీరాల ఫిర్కా ప్రజా సంస్థల కార్యకర్తలు తీర్మానించారు.

ఈ సమావేశానికి చీరాల బట్టల వర్తకుల సంఘ కార్యదర్శి శ్రీ గ్రంధి వీరరాఘవులుగారు అధ్యక్షత వహించారు. సభకు చేనేత కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్; యాదవ, ఎరుకల, రజక, చిల్లర వర్తకుల సంఘాల కార్యకర్తలు హాజరయ్యారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారుకూడా పాల్గొన్నారు.

సభలో శ్రీయుతులు గవిని చినవెంకటేశ్వర్లు, గుంటూరు నాగేంద్రుడు, గంజి బాపనయ్య, ప్రగడ ఎల్లయ్యగార్లు మాట్లాడుతూ ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టుటకు ప్రభుత్వం ఇంతవరకు సరియైన చర్యలు తీసికొననందుకు అసంతృప్తిని ప్రకటిస్తూ, పెరిగివున్న ధరలకు బియ్యాన్ని చాలినంతగా కొనుక్కోనలేక చాలామంది ప్రజలు పస్తులుండుటకూడా జరుగుతున్నదని, ప్రభుత్వం కాలయాపన చేయక సత్వర చర్యలు తీసుకొని చౌక ధరలకు బియ్యాన్ని సరఫరా చేయడం అవసరమని చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ వీరరాఘవులుగారు ఇలా అన్నారు:

"ప్రభుత్వం భావిస్తున్నట్లుగా వర్తకుల వద్ద ఒట్టే ధాన్యం నిల్వలు లేవు. ధాన్యం అంతా పెద్ద పెద్ద రైతుల వద్దనే వున్నది. ఒక్కొక్క రైతు గత రెండు మూడు సంవత్సరాలలో పండించిన ధాన్యాన్ని ఇంతవరకు విడుదల చేయకుండగా గిడ్డంగులలో వుంచుకొన్నాడు. ఆ ధాన్యాన్ని బైటికి లాగగలిగితే ఆహారధాన్యాల ధరలు వాటంతట అవే పడిపోగలవు. ఏమైనప్పటికీ ఈ విషయమై ప్రభుత్వం జాప్యం చేయక సత్వర చర్యలు తీసికొని చౌక ధరలకు బియ్యాన్ని ప్రజలకు అందించాలి."

శాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ, చౌక ధరలకు బియ్యాన్ని పాటకపు జనానికి అందించవలసిన అవసరాన్ని ప్రభుత్వము గుర్తించిన మాట నిజమన్నారు. కాని, అందుకు అవసరమైన అత్యవసర చర్యలను ప్రభుత్వం తీసికొనలేదు. ప్రజలు మౌనం వహించక తమ కష్టాలను ప్రభుత్వానికి చాటి చెప్పుకోవాలని సూచించారు.

ఈ ఆహారధాన్యాల సమస్యా పరిష్కారానికి ఈ ఫిర్కాలో అవసరమైన కార్యక్రమాన్ని నిర్వహించుటకు శ్రీయుతులు గ్రంధి వీరరాఘవులు, గంజి బాపనయ్య, మద్దు సుబ్బారావు గార్లతోకూడిన కార్యాచరణ సంఘం నియమించబడినది.

Rs. 750/- PER MONTH
139 అపెన్స్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ పున్నములు. 300 మండి రు. 400 మించని స్కుల్స్ పెట్టుబడి. నెలకు రు. 750 గాని అంతకు మించిగాని సంపాదించండి.
పెల రు. 5/50. వివరాలకు:
NEO-LITE PUBLISHER
Dalhousie-(Pb)

గుంటూరు,
నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.



కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధి గాంచిన
నవరత్న కల్ప
కనిపెట్టినవారు
ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల పర్యటించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.
గుంటూరు:
ప్రతి నెల 13 వ తేదీ ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181.
నెల్లూరు:
ప్రతి నెల 14 వ తేదీ ఉ. 7-30 నుండి మ. 12-30 గం. వరకు అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100
మద్రాసు:
ప్రతినెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫో: 84291.
హైదరాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్డు, ఫోన్: 5591
యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
నవరత్న కల్ప
సేవించండి:
ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు; పిప్పులా, బోదకాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.
తిరిగి ఆరోగ్యమును కూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundu City, (India)
N. 11 A

"శాంతి ఉద్యమ వ్యాప్తికి ఆంధ్రులు పురోగమించాలి"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి సూచన

సత్తెనపల్లి, జూన్ 5—శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"ఈనెల క్రిస్టమస్ దీవులలో బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన హైడ్రోజన్‌బాంబు ప్రయోగంతో ఈ విధ్వంసక కార్యక్రమం చరమదశకు వచ్చింది. 1944 లో హిరోషిమాపై వేసిన బాంబు ప్రపంచాన్ని భయవిహ్వలం చేసింది. మానవ హృదయం ప్రకంపించింది. నగరం నగరమే నేలమట్టమయింది. ఆటంబాంబులు నిషేధించాలనే దీక్ష ప్రపంచ శాంతిప్రియులైన ప్రజలలో ఘోషతో ప్రారంభమైంది.

"ఈ రోజు క్రిస్టమస్ దీవులలో చేసిన హైడ్రోజన్‌బాంబు ప్రయోగం హిరోషిమాకన్న 500 రెట్లు శక్తి కలదని, కోటి టన్నులు బలీయమైనదని వింటే అలిసిపోని మానవ హృదయం వుంటుందా? దీనిని ప్రయోగించవలదని ప్రపంచ ప్రజలు కోటి కంఠాలతో గగ్గోలు చేశారు; ఘోషించారు. ఇండియా, చైనా, రష్యా, జపాను మున్నగు దేశ ప్రభుత్వాలు, ప్రజలు ఎన్నో వినతులు చేశారు. అయినా ఇంగ్లాండు ప్రధాన- మంత్రి మాక్మిలను చెవిటివానిముందు శంఖం అయినాయి. అంతే కాదు; ఈ ప్రయోగం జరుగనున్న ప్రయోగ పరంపరలో మొదటిదట. ఇట్టి ప్రయోగాలు తమ 'అపరేషను గ్రాపెల్'లో ఈ వేసంగిలో ఎన్నో సాగనున్నవట! దీని వ్యయం ఒక్కొక్కదానికి 20 లక్షల రూపాయిలట.

"బ్రిటన్ ఈ విధమైన ప్రయత్నంలోవుంటే అమెరికా ప్రభుత్వం తాను తీసిపోయానా అన్నట్టు జూన్ 2వ తేదీని నెవడాలో ఒక ప్రయోగంచేసింది. దాని శక్తి వెయ్యి టన్నులనుండి అయిదువేల టన్నులవరకు అంచనా వేశారు. ఇది కూడా అమెరికావారి ప్రయోగ పరంపరలలో ఒకటి! పైగా దీనిని చాలా తేలికగా భావిస్తున్నారట. ఇంకా పెద్దయెత్తు ప్రయోగా లున్నవన్నమాట. ఇదివరకు చేసిన ప్రయోగాలు, చేయనున్న ప్రయోగాలు అన్నీ కలిపితే అమెరికన్ విధ్వంసక శక్తి, అట్లే అన్నిదేశాల విధ్వంసక శక్తులు తలుచుకుంటే ప్రపంచం అభివృద్ధివైపు పురోగమిస్తున్నామా, నాశనం వైపు పురోగమిస్తున్నామా అనే డోలాయమానమానసులంకాక తప్పడంలేదు.

"ఇక అమెరికా, బ్రిటనుల స్థితి ఇటులుంటే రష్యా సంగతి యేమనే ఆలోచన తోచక తప్పదు. సోవియెట్ రష్యా నాయకుడు నికటా ఖ్రుశ్చెవ్ జూన్ 2 వ తేదీన అమెరికా పత్రికా విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, రష్యా చేయదలచిన ఆటమిక పాటవ పరీక్షల విషయంలో ముందుగా ఎందుకు తెలియజేయడం లేదు అని అడిగినపుడు, ఈ ప్రయోగాలు ముందుగా తెలియజేయవలెననే పద్ధతి మాటల మూటలేగాని, అసలు ప్రాథమికంగా సరిదిద్దవలెనని, అందుకు ఈ పరీక్షల విధానమే విరమించుదాం పట్టండి అని అన్నాడు. కొన్ని రాజ్యాలు వివిధ దేశాలకు సంబంధించిన ప్రాంతాలలో ప్రయోగాలు చేయవలసి వచ్చినపుడు ముందుగా తెలియజేయవలసి వస్తున్నది గాని (ఆ దేశాలలోనే చేయవలసి వచ్చినపుడు ఆ అవకాశం లేదుకదా) ఆ సందర్భంలో ముందుగా తెలియజేయడం అనే మాట ఉత్త వాగాడంబరం మాత్రమే కాగలదని, తమదేశం నిరాయుధీకరణకు సిద్ధంగా వుందని, మిగత దేశాలు కూడా ముందుకు రావలెనని, ఈ అణుపాటవ పరీక్షల నిలుపుదలకు ముందు సైనిక తగ్గింపు చిత్తశుద్ధికి రుజువు కాగలదని, తమ సైన్యంలో 18,00,000 మందిని తగ్గిస్తున్నామని, ఫిన్‌లాండ్‌లోని సైనిక స్థావరాలను ఫిన్‌లాండ్‌కే అప్పగించామని, తమకై తాముతగ్గించుకోవడమే జరిగింది కాని, బ్రిటెను, ఫ్రాన్సు, అమెరికాలు ఇట్టి ప్రయత్నం చేసినట్లే కనుపించలేదని, అందుకు తాము చింతించుచున్నామని అన్నాడు.

"ఇండియా ప్రభుత్వం, ప్రజలు ఈ విషయంలో ఆటం పాటవ పరీక్ష నిషేధంలో చాలా హెచ్చరికగానే వుంటున్నారు. లోకసభ అణు, హైడ్రోజన్ ప్రయోగాలను అరికట్టాలని ప్రపంచ ప్రభుత్వాలను, ప్రజలను అభ్యర్థించుతూ తీర్మానించారు. అందుకు బలంగా నైతిక శక్తిని ప్రజల మనోతత్వాన్ని పెంపొందించడం అత్యవసరం.

"భారతదేశంలో నేటి ఆర్థిక దుస్థితినుండి బయటపడవలెనంటే, యుద్ధాలు, అందుకు సంబంధించిన వ్యయాలు తగ్గాలి. యుద్ధవ్యయం తగ్గవలెనంటే ప్రపంచ రాజ్యాల వాగ్యుద్ధాలు, యుద్ధ ప్రయత్నాలు, యుద్ధ ప్రగల్భాలు, ఇతర దేశాలకు చేసే యుద్ధ సహాయాలు తగ్గాలి. దేశాభ్యుదయానికి ధనం వినియోగించుకొని పురోమార్గం పట్టగలిగేందుకు పంచవర్ష ప్రణాళికతోటి వాటిని జయప్రదంగా అమలు జరుపుకొనుటకు కావలసిన ఆర్థిక ద్రవ్య స్తోమతు వుండగలందులకు శాంతి యుద్ధ వ్యతిరేకతలు విరివిగా ప్రజల మనోభావంలో కదిలి, శాంతి నెలకొల్పుటలో అజేయ శక్తులు కావాలి. బ్రిటను, అమెరికా, ఫ్రాన్సు దేశాల అణుపాటవ పరీక్షలు నిరోధించగల నైతిక ప్రజా ఉద్యమం భారతదేశంలో పునరుజ్జీవింప చేయాలి. శతాబ్దములుగా బౌద్ధ ప్రవక్తలతో పునీతమై శాంతి దూతగా మెలగిన ఆంధ్రులు భారత ప్రధాని నెహ్రూ ప్రకటించిన 'పంచశీల' ప్రభావంతో ఆటంశక్తులు, హైడ్రోజన్‌శక్తులు పంచబంగాళం కాగలిగిన ఉద్యమాలకు ఆంధ్రులు నాయకత్వం వహించి నిర్వహించాలి. అందుకు ఆంధ్రులు పురోగమించి ముందడుగు వేయాలి. అందుకు ఆంధ్రులు అందరూ ముందుకు సాగాలెనని, శాంతి ఉద్యమాన్ని శాంతిదూతగా నిర్వహించాలని ఆంధ్రులను కోరుతున్నాను. జై ఆంధ్ర."

ఒంగోలులో జలుబు వ్యాధి

ఒంగోలు, జూన్ 9—ఒంగోలులో అనేక మంది జలుబు, దగ్గు, తుమ్ములు, జ్వరం వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి రోజు రోజుకు ఎక్కువవుతువున్నట్లు కన్పించుచున్నది. ఈ వ్యాధి లక్షణాలనుబట్టి ఇన్‌ఫ్లూయెంజా అని ప్రజలు భయపడుతున్నారు.

వెంటనే ప్రభుత్వం వ్యాధి వ్యాపింపకుండా చర్య తీసుకొనవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.



హైదరాబాద్‌కు 8 మైళ్ళ దూరంలో వున్న హబ్‌షీగూడాలో ప్రభుత్వం ఇచ్చిన ధనంతో హరిజనులు స్వయంకృషిచేసి నిర్మించుకున్న కాలనీ



పెంకుటింటి గోడలకు వెల్ల వేస్తున్నారు, అక్కడ నివసించే హరిజనులు అందరూ కలిసి అన్ని ఇళ్ళను ఈ విధంగా కట్టుకున్నారు.

శ్రీ ఎన్. జి. రంగా విగ్రహ ప్రతిష్ఠాపన

జూన్ 23 వ తేదీని

విజయవాడ, జూన్ 10—శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఇలా తెలియజేస్తున్నారు:

"శ్రీ ఎన్. జి. రంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం 23 వ తేదీ సాయంత్రం జరుగుతుంది. కేంద్ర జల, విద్యుత్‌శాఖా మాత్యులు శ్రీ ఎస్. కె. పాటిల్‌గారు ఆవిష్కరణ మహోత్సవం జరుపుతారు. మహాసభకు బల్గేరియా జాతీయ నాయకుడు, అంతర్జాతీయ రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డెమిట్రాఫ్ అధ్యక్షత వహించడానికి అంగీకరించారు. రైతు బాంధవుని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జయప్రదంగా జరుపుటకు యావన్మంది ప్రజలు, భజన సమాజములవారు వేలాదిగా ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాను.

"నిధి వసూళ్ల నిమిత్తం పుస్తకాలు తీసికొని వెళ్లిన వారు, త్వరగా పూర్తిచేసి నిధి పుస్తకాలు ఆఫీసుకు పంపగోరుచున్నాను. కమిటీ తీర్మానం ప్రకారం 56 వేల రూపాయలు నిధి రంగాగారికి కానుకగా ఇచ్చి సన్మానించవలసి వున్నది. మొత్తం 85 వేల రూపాయలు నిధిని సేకరించవలసిన బాధ్యత మనపై వున్నది. వ్యవధి తక్కువగా వున్నది. ప్రతి గ్రామం రైతాంగ యువకులు తమంత తాము ఇంటింటికి తిరిగి నిధి వసూలుపరచి 15 వ తేదీ లోగా పంపగోరుతున్నాను."

శ్రీకాకుళంలో నీరా సొసైటీ స్థాపన

శ్రీకాకుళం, జూన్ 4—శ్రీకాకుళం టవున్ నీరా, ఈత బెల్లం, ఉత్పత్తి విక్రయ, సకలార్థ గ్రామ సహకార పరపతి సంఘానికి శాసన సభ్యులు, శ్రీకాకుళం, మున్సిపల్ చెయిర్మన్ శ్రీ పసగాడ సూర్యనారాయణగారు ప్రారంభోత్సవం చేశారు.

నీరా అమ్మకము ప్రారంభించబడినది. పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, సహకార పరపతి సంఘ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పలువురు వచ్చారు. సభాధ్యక్షత వహించిన శ్రీ పసగాడ సూర్యనారాయణగారు, నీరా ఉపయోగాలను గురించి చెప్పారు. ప్రభుత్వం గీతపనివారికి వృత్తి కల్పించుటకు నీరా సొసైటీలను ప్రారంభించినదని తెలియజేశారు. శ్రీకాకుళం "టవున్ నీరా సొసైటీ జిల్లా అంతటికీ తలమానికంగా పనిచేస్తూ, జిల్లాలో వున్న నీరా సొసైటీలకు మార్గదర్శకముగా వుండునట్లు పనిచేయవలెనని లైసెన్సు దారులనందరినీ కోరారు.

ఇప్పటికి సొసైటీలో చేరిన 63 మంది సభ్యులు శ్రీ శ్రీకాకుళం కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు ఆధ్వర్యాన ఎన్నికలు జరుపబడినవి, శ్రీ సాహుకార చిట్టిబాబుగారు గౌరవాధ్యక్షులుగాను, శ్రీ సిగిరెడ్డి సూర్యారావుగారు గౌరవ ఉపాధ్యక్షులు గాను, మరి ముగ్గురు డైరెక్టర్లతో అయిదుగురు పాలక వర్గంగా ఎన్నుకోబడింది.

అల్పాహారవిందు అనంతరం శ్రీ పసగాడ సూర్యనారాయణగారి వందన సమర్పణలతో సభ ముగిసింది.

1957—58 వ సంవత్సరంలో అంతర్ సైనిక దళ క్రీడోత్సవాలకు కార్యక్రమం రూపొందించబడింది. బెంగుళూరులో ఆగస్టు 4 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఫుట్‌బాల్ ఆటల పోటీలు, ఆగస్టు 10 వ తేదీ నుంచి 14 వరకూ వాలీబాల్ ఆటల పోటీలు, 1958 ఫిబ్రవరి నుంచి 23 వరకు హాకీ పోటీలు జరుగుతాయి.

"గ్రామదానమే గ్రామరాజ్యానికి పునాది"

సర్వసేవాసంఘ సంయుక్త కార్యదర్శి ప్రసంగం

భాగల్పూర్ (బీహార్) జూన్ 7—అఖిల భారత సర్వసేవాసంఘ్ సంయుక్త కార్యదర్శి నేడు చేసిన ఒక ప్రకటనలో రాజకీయ పక్షాల కార్యకర్తలు, ముఖ్యంగా నిర్మాణ కార్యకర్తలు గ్రామదానోద్యమంలో హృదయ పూర్వకంగా పాల్గొనాలని అభ్యర్థించారు.

"వినోబాజీ ఉద్యమం మానవులు కరుణామయులు కావాలని కోరడంద్వారా మన దేశంలోని ప్రధానమైన సమస్యలలో ఒకదానిని—భూములు లేనివారికి భూము లివ్వడమనే దానిని) పరిష్కరించడానికి అసదృశ పద్ధతిని చూపింది. సర్వసేవాసంఘ్ ఆచార్య వినోబాజీ నాయకత్వాన భూదాన సందేశాన్ని దేశం నాలుగు చెరగులా వ్యాపింపజేయడానికి పూనుకుంది. భూములు లేనివారికి భూములు పంచడానికి 25 లక్షల ఎకరాల భూమి సేకరించాలనే లక్ష్యం, గడువుకు ముందే సిద్ధించింది. ఈ ఉద్యమం నూతన దశను చేరింది. భూములు లేని కోటి కుటుంబాల నిమిత్తం ఐదుకోట్ల భూమి సేకరించాలని నిర్ణయించబడింది. ఈ లక్ష్యసిద్ధి కాకముందే ఉద్యమం నూతనావకాశాలు కలిగించింది. 2,500 గ్రామాల ప్రజలు తమ సర్వస్వం కాగా, ఐదుకోట్ల ఎకరాల భూమి సేకరించాలనే నూతన లక్ష్యం క్రమంగా, భూమిమీదవైవేటు పెత్తనం పోవాలనే నూతన నిర్ణయంలో లీనమైపోయింది.

"గాంధీజీ కలలుగన్న గ్రామ రాజ్యమే విప్లవాత్మకమైన సాంఘిక పరిణామాలనే ప్రజా వాంఛితాన్ని నెరవేర్చగలదు. గ్రామ దానం గ్రామ రాజ్యానికి పునాది. కనక ప్రతివారు దృఢ నిశ్చయంతో గ్రామదానోద్యమానికి తోడ్పడాలి.

"తృతీయ మహా సంగ్రామ భయాందోళనలలో వున్న ప్రపంచానికి భారతదేశం భూదాన గ్రామదానోద్యమాల ద్వారా క్రియాత్మకమైన సందేశం ఇవ్వగలదు. భారతజాతి గ్రామదానోద్యమంతో పుత్రహానంతమైన కృషిచేసే పక్షంలో 1957 లోగానే సాంఘిక విప్లవం సాధ్యం."

కొప్పాకలో హరిజనబాలుర సమితి గృహం స్థాపన

ఏలూరు, జూన్ 6—"కొప్పాక గ్రామంలో హైస్కూల్ స్థాపించబడినది. ఇక్కడ భోజన సదుపాయాలు లేక హరిజన విద్యార్థులు, వెనుకబడ్డ జాతులు పున్నత విద్య నభ్యసించలేక ఎలిమెంటరీ స్కూల్ విద్యాంతోనే వారి చదువు ముగిస్తున్నారు.

"అందువల్ల ఇక్కడ ఒక హరిజన బాలుర వసతిగృహం స్థాపించడం అవసరం. అందువల్ల జులై మొదటి తేదీనుంచి ఒక హరిజన బాలుర వసతిగృహం స్థాపించుటకు నిశ్చయించాము. వసతిగృహంలో చేరగోరే విద్యార్థులు క్రింది అడ్రసుకు ఫారాలకొరకు ధరఖాస్తులు పంపగోరుతున్నాము" అని శ్రీ నక్కా పెదవెంకయ్య, (మేనేజర్, శ్రీ బాలగంగాధర తిలక్ మెమోరియల్ హరిజన బాలుర వసతిగృహం, కొప్పాక, ఏలూరు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా) గారు వ్రాస్తున్నారు.

తెలంగాణాకు రీజినల్ కౌన్సిల్

అభిలషణీయం కాదని విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 10—ఆంధ్రప్రదేశ్ అవతరణతో కలిగినపరిస్థితుల మార్పు దృష్ట్యా కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణకు ప్రాంతీయ సంఘాలు ఏర్పాటు చెయ్యదగునన్న ప్రతిపాదనను గురించి విస్పష్టికంగా ఆలోచించవలసిందని తెలంగాణా శాసనసభ్యులకు, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులకు శ్రీయుతులు యం. యస్. రాజలింగం (యం. యల్. ఏ.) గారు, కోదాటి నారాయణరావుగారు విజ్ఞప్తి చేస్తూ నేడొక పత్రికా ప్రకటనచేశారు.

తెలంగాణాకు ప్రాంతీయ సంఘం అవసరమన్న సూచన కేవలం భయ సందేహాలను, ప్రాంతీయాభిమానాన్ని పురస్కరించుకొని చెయ్యబడిందే గాని పెద్ద హేతుబలంతోగాని, రాజకీయ విజ్ఞానంతోగాని చెయ్యబడిందిగాదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాంతీయ సంఘం ఏర్పాటుకు విశాలాంధ్రవాదులు అంగీకరించడానికి కారణం విశాలాంధ్రకు విముఖంగా వున్నవారిని కూడా అందుకు ఒప్పించడానికేగాని మరేమీ కాదని వివరించారు.

ప్రాంతీయ సంఘాలు లేకపోతే తెలంగాణా ప్రజల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో విలంబన తొలగిపోవడానికి అవకాశం ఏర్పడగలదని, ఆంధ్ర, తెలంగాణా విభేదాలు తొలగిపోవడానికి, సమైక్య భావం వృద్ధి చెందడానికి దోహదం కలుగగలదని వారు సూచించారు. తెలంగాణా ప్రజలలో సరైన చొరవ, కార్యోత్సాహం, ఆత్మ విశ్వాసం పెంపొందగలదని కూడా వారు పేర్కొన్నారు.

పిడుగు పడగా యువకుని మరణం

(మన విలేకరి)

గూడూరు, జూన్ 7—గూడూరు పట్టణానికి దక్షిణంగా 12 మైళ్ల దూరంలో గల పల్లూరు గ్రామం మాగాణి భూములలో నిన్న సాయంత్రం 4 గంటలకు దాది సుబ్బరామయ్య (19) అనే యువకుడు తన పొలంలో కుప్పవేస్తున్న సమయంలో అకస్మాత్తుగా పిడుగు పడింది. అతని తల ఎడమపార్శ్వం కొంత కాలి వెంటనే మరణించాడు.

ఆ కుప్పకు 40 గజాల దూరంలో వున్న గిరి వెంకరయ్య (30) అనే అతనికి స్వల్పమైన "షాక్" తగిలిన ఫలితంగా స్పృహతప్పి పడిపోయినాడు.

కాని, కొద్ది నిమిషాలకు అతను లేచి సదరు సుబ్బరామయ్య వద్దకు పరుగెత్తి వెళ్లేసరికి సుబ్బరామయ్య మరణించడం గమనించాడు.

సదరు సుబ్బరామయ్య శ్రీ దాది ఆదిశేషయ్యగారి ఏకైక కుమారుడు. గత సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ప్యాస్ అయ్యాడు. ఆటలలో ప్రావీణ్యం సంపాదించాడు.

ఈ వార్త నాయుడుపేటకు చేరగానే అచట్నుంచి వందలాది విద్యార్థులు వచ్చి సుబ్బరామయ్య భౌతిక దేహంపై పుష్పాంజలులు వేసి జోహార్లు అర్పించారు.

పల్లూరు గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థి మరణానికి తమ సంతాపాన్ని ప్రకటించారు.

26 వ గుంటూరుజిల్లా గ్రంధాలయ మహాసభలు కొలకలూరులో ఈ నెల 14 వ తేదీని జరుగుతాయి. శ్రీ అల్లావజ్ఝల శివరామకృష్ణస్వామి సభలకు అధ్యక్షత వహిస్తారు.

రేడియో

(జూన్ 14. శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం. 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా.రి); 7-0 (తె. వా). 7-15 కొమాండూరి కృష్ణమాచారి (వ): 7-45 గాంధీ చర్చ—భజనావళి; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0(రి); 1-40 హిం.తె.వా); 2-0 నిలయవిద్వాంసుడు (క్లా): సాయంత్రం: 5-30 వింజమూరి శ్రీనివాసాచారి (వే); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-0 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — ముచ్చటలు; నీలాటిరేవులో: పాట; నాటిక: భూతలస్వర్గము కాశ్మీరము—ప్రసంగం: విజయ భాస్కరం: ఇది విన్నారా?; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — రంగులరాట్నం; 7-30 ఎన్. వి. పార్థసారథి (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 హక్కు: నాటిక-రచన: ఎమ్. హనుమంతరావు; 9-30 (రి); 10-0 కొమాండూరి కృష్ణమాచారి (వ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 నాదస్వరం; 7-30 మధురై ఐ. ఎమ్. మధుగని సాహిబ్: నాదస్వరం; మధ్యాహ్నం: 12-30 జి. వి. పట్టమ్మాళ్; 1-30 (రి); 1-4 (హిం. వా); 1-50 (రి); 2-10 చిదంబ ఎన్. కృష్ణమూర్తి చెట్టియార్: భక్తి గీతావళి; 2-4 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 ఎమ్. గణేశన్ (క్లా); సాయంత్రం: 5-0 (రి); 5-30 ఆర్. రఘునాథన్; 6-15 చిట్టిబాబు (వీ); 6-45 టి. ఎస్. రాజలక్ష్మి: 7-30 ఎన్. వి. పార్థసారథి (తిరుచ్చినుండి రిలే); 9-0 (స్వా.రి); 9-30 (స్వా.రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 (స్వా. రి); 8-0 (ఆం. వా), మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి), 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-45 విరామ సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా) 9-15 ప్రసంగం (ఆం); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 కొమాండూరి కృష్ణమాచారి (వ); 8-0 (ఆం. హిం. వా); 8-30 యశోదాబాయ్: రాగ్‌రామ్‌కలీ (తీన్‌తాళ్); 8-45 ఆంతోనీ డేవిడ్: భజనలు; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 ఫ్రీ సంసార్ (హిం. ఉ); 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 సురేందర్ కుమార్: గీత్, భజన్; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు 6-30 గ్రామసీమ—వ్యవసాయ విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు; గీతావళి: సి. రామకృష్ణశర్మ; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—మానస సరోవర ప్రదక్షిణం: ప్రసంగం; గీతావళి: సి. రామకృష్ణశర్మ 7-30 ఎన్. వి. పార్థసారథి (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా); 9-30 డి. రామకృష్ణశర్మ: గీతావళి; 9-50 యశోదాబాయి: రాగ్‌మియా మల్హార్ — విలంబిత్ (తీన్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్): 10-30 ప్రసార సమాప్తి.

పొదలకూరులో గ్రామ నాయకుల శిక్షణ శిబిరం

గూడూరు, జూన్ 7—పొదలకూరు సమాజాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన గత శుక్రవారంనుంచి సోమవారం వరకు పొదలకూరులో గ్రామ నాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. బ్లాక్‌లోని వివిధ గ్రామాలనుంచి ఎన్నుకోబడిన 33 మంది గ్రామ నాయకులకు ఈ నాలుగు రోజులపాటు వివిధ అభివృద్ధి కార్యరంగాలలో ఆయా శాఖలకు చెందిన జిల్లాధికారులచేత, సాంకేతిక నిపుణుల చేత శిక్షణ గరపబడినది.

నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణగారి శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. వారు సహకార సంఘాలను గురించి, శ్రీ జేమ్స్ పాల్ (జిల్లా ఫారెస్టు ఆఫీసర్) అటవీ సంపద, దాని సంరక్షణ గురించి, జిల్లా ఫైర్ ఆఫీసర్ అగ్నిమాపక పద్ధతులను గురించి, జిల్లా పంచాయతీ ఆఫీసర్ పంచాయతీ పరిపాలన గురించి, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ జి. గోపాలకృష్ణన్‌గారు విద్య—సాంఘిక విద్యలను గురించి, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ యం. రామస్వామి రెడ్డిగారు కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమలను గురించి, సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ శ్రీ వి. రాధాకృష్ణమూర్తిగారు సాంఘిక సంక్షేమం, గ్రామ నాయకుల బాధ్యతలను గురించి, సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ కుమారి వి. శకుంతలాబాయిగారు "పొగలేని పొయ్యిల వుపయోగము" గురించి, అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ ఎన్. నరసింహారావుగారు ఆధునిక వ్యవసాయ పద్ధతులను గురించి, వెటర్నరీ డాక్టర్ శ్రీ ఎం. వెంకటరమణారెడ్డిగారు పశుపోషణ, కోళ్ల పెంపకం గార్లు శ్రీ కె. వెంకటరెడ్డిగారు హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఆరోగ్యము, పారిశుద్ధ్యములను గురించి వుపన్యసించారు.

గ్రామనాయకులు పార్కు చుట్టూ కంచె వేయుటకును, కంపోస్టు గుంటలను త్రవ్వుటకును శ్రమదానం చేశారు.

శ్రీ యం. రామస్వామిరెడ్డిగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మీరు ఎంత మిగల్చ కలిగినా
పరవాలేదు
త్రిఫ్ట్ డిపాజిటు అకౌంటు పెట్టుకుంటే
అది మీరు నిలవ చేయదలచుకొన్న
లక్ష్యం సాధించడానికి తోడ్పడుతుంది.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
(లోగడ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్‌గా వ్యవహరింపబడేది)
హెడ్డాఫీసు: హైదరాబాద్ - దక్కన్

వసంతోదయంలో ఉల్లాసం
మీకు నేడు, ప్రతిరోజు కూడా!
కాశ్మీర్ బొకే టాల్కమ్ పౌడర్ మహోల్లాసాన్ని కలిగిస్తుంది! అతిమనోహరమైన దీనిని వొంటినిండా చల్లుకుంటే ఉదయపు ఉల్లాసం కలుగుతుంది... మరులుగొలిపే సువాసన, చల్లదనం గంటల తరబడి వుంటుంది. చెమటను పీల్చివేస్తుంది... చర్మం పొట్టురేగకుండా, పెట్లకుండా కాపాడుతుంది... వినా అందాన్ని ఇనుమడింపజేసి, ఆకర్షణశక్తి నధికతరం చేస్తుంది.



కాశ్మీర్ బొకే
టాల్కమ్ పౌడర్
పురుషులు ప్రేమించే పరిమళం
కాల్గేట్—పామోలివ్ వారి వస్తువు
1806 నుంచి శ్రేష్ఠతకు కాల్గేట్ ప్రశస్తిగాంచినది
CBG/14



చెడ్డ బ్లేడ్‌లపై
డబ్బు వృథాగా విరజిల్ల
వద్దు
చిరకాలము ఉపయోగపడని బ్లేడ్‌లపై వృథాగా మీరు ధనము విరజిల్లెదరా? మీకు తెలివిగలవారైనచో అట్లు చేయరు! తెలివిగలవారు సెవెనోక్లాక్ బ్లేడ్‌లనే కోరుతారు.
ప్రతి సెవెనోక్లాక్ బ్లేడ్ మొదటి రకం ఉక్కుతో తయారైనది. ఇది మీకు ఎక్కువ మృదువైన క్షౌరములనిచ్చును. ఒక్క సంతృప్తికాని క్షౌరము చేసుకుని పారవేసే బ్లేడ్‌లకూ, సెవెనోక్లాక్ బ్లేడ్‌లకూ చాలా వ్యత్యాసమువుంది.
మిక్కిలి పదునుగలవిన్నీ, చిరకాలము ఉపయోగపడే సెవెనోక్లాక్ బ్లేడ్‌లను కొని మీరు ప్రతిరోజూ ధనము నిలువ చెయ్యండి.



7o'clock BLADES
నేడే సెవెన్‌ఓ'క్లాక్ బ్లేడ్‌లను కొనండి

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * దివ్యమైన పాకములు * సరసమైన చార్జీలు
ఫోన్: 84170 లేదా 84173

'మానవత్వాన్ని వికసింపజెయ్యడమే విత్వ ప్రయోజనం'

తన సన్మానసభలో శ్రీ జ్ఞానానందం కవి వివరణ

వీరఘట్టం, జూన్ 6—"సాహిత్యం విశాల విశ్వాన్ని సమతా సమదృష్టితో చూడ్డం నేర్పుతుంది. అన్యోన్య సహకార సద్భావాలను పెంపొందించే సాహిత్యం నేటి అణ్వస్త్ర యుగానికి ఎంతో అవసరం" అంటూ ఇటీవల ఇక్కడ తనకు జరిగిన సన్మానంలో శ్రీ జ్ఞానానందం కవిగారన్నారు.

సభకు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ వైశ్యరాజు సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

శ్రీ జ్ఞానానందం కవిగారు తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు:

"చరిత్ర ప్రసిద్ధి గల మా వీరఘట్టాంలో కళా వీరులు, దానవీరులు, యుద్ధ వీరులు, జన్మించారు. మా పురానికి ఆమడ దూరంలోగల పెద్ద పెంకి నా జన్మస్థలం. కుల మత, ప్రసక్తి లేని నిష్కళంక భావంతో వీరారు నన్ను గౌరవిస్తున్నందుకు నా కృతజ్ఞత. కవిత్వమనేది, ప్రత్యేకమైన శిల్పం, ప్రత్యేకమైన విద్య. "ఇలాగే వ్రాయి, అలాగే వ్రాయి" అని కవిని ఆదేశించరాదు. కవి తన భావాలను అనేక విధాల వ్యక్తం చేస్తాడు. ఒక్కొక్క చోట గట్టి సమాసం వేయవలసి వస్తుంది.

"పూర్వం రాజులే కవులను పోషించారని మన తలంపు. ఆ నాడు కూడా రసజ్ఞులైన ప్రజలు కవిత్వాన్ని ఆదరించేవారు. గువ్వల చెన్నయ్య అనే రసజ్ఞుడు కవనముంటే సరదా పడి, కవులను గౌరవించి ఆనాటి రాజులతో, సమానమైన గౌరవ ప్రతిపత్తి కవితా ప్రపంచంలో గడించుకొన్నాడు. ప్రజల సహకార సానుభూతులు లేని నాడు దేశానికి అరిష్టమే సంభవించగలదు. నేడు సంస్థానాలు లేకపోయినా ప్రజలున్నారు. ప్రజలే రాజులు. నిస్సహాయ స్థితిలో ఎంతోమంది సత్కవులున్నారు. మీరంతా వారిని పోషించి, దేశోపయోగకరములైన రచనలు వారిచే వ్రాయించండి."

"కాశేశ్వరరావు" "పాంచ జన్యము" "అమరగీత" "రక్తకణాలు" కావ్యాలలోని కొన్ని ఘట్టాలు శ్రవణ పేయంగా వినిపించారు.

సభ ప్రారంభంలో స్థానికోన్నత పాఠశాల ప్రధానాంధ్ర పండితులు శ్రీ ముఖలింగేశ్వర శర్మగారు కవిగారిని సదస్యులకు పరిచయం చేశారు.

అధ్యక్షులు శ్రీ రాజాగారు కవి, గట్టి పరిశ్రమ చేసి ఇన్ని కావ్యాల్ని వ్రాసినందుకు కవిని అభినందిస్తూ త్యాగరాయణులైన "శ్రీ కాశేశ్వరరావు గారి" చరిత్ర వ్రాసినందుకు తన కృతజ్ఞతను వెల్లడించారు.

శ్రీ ఇప్పా రామారావుగారి వందన వాచకముతో సభ ముగిసింది.

మైసూరులో దసరా ఉత్సవాలు

బెంగుళూరు, ... 10—మైసూరు ప్రభుత్వం వారు దసరా ఉత్సవాల సంఘం వారు సమర్పించిన నివేదికను పరిశీలించిన తర్వాత ... మంతట జాతీయ ఉత్సవంగా దసరా ఉత్సవాలు జరపడానికి నిశ్చయించారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

"పి", "క్యు" జోనులలో 1-7-57 నుంచి కంకరరాయి సొగుచేసి కుప్పవేసే నిమిత్తం ... వర్షం పేజీ టెండర్లు 8-7-57 వరకు బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ గారిచే కోరబడుతున్నవి.

2. ఒక టెండరుదారు ఒకటికాని అంతకంటె ఎక్కువ జోనులకుకానీ టెండరు పంపుకోవచ్చును.

3. టెండర్లు నిర్ణీతఫారముతో పంపవలెను. మద్రాసు, దక్షిణరైల్వే, చీఫ్ కాషియరుకుకాని, దక్షిణ రైల్వేమీద ఏ స్టేషన్ మాస్టరుకు కాని, టెండరుఫారం ఖరీదు క్రింద రు. 5 (అయిదు రూపాయలు) మాత్రం చెల్లించి సదరు రశీదును చూపించినమీదట, బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్, వర్క్సు బ్రాంచి ఆఫీసునుంచి టెండరు ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోను టెండరు ఫారం ఖరీదు వాపసు చేయబడదు.

4. టెండరు ఫారం ఒకరిది మరియొకరికి బదిలీ చేసుకోకూడదు.

5. టెండరుదారు టెండరుతోపాటు ఒరిజనల్లో ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ జతపరిచి పంపవలెను. లేదా అధికారం పొందిన వాని నకలునుకానీ, వన్ను విధింపతగిన ఆదాయం లేనిచో ప్రమాణ పూర్వకమైన ఒక అఫిడవిట్నును, ఆ విధముగా ఇన్‌కంటాక్స్ ఆఫీసరు చేత కూడా సంతకం చేయించిగాని జతపరిచి పంపవలెను.

6. టెండరు ఫారములు 4-7-57 సా. 3 గం. ల తరువాత జారీచేయబడవు.

7. ధరావతు సొమ్ము రు. 1000/— (వేయి రూపాయలు) మాత్రం ముందుగా చీఫ్ కాషియరు, మద్రాసుకానీ, స్టేషన్ సూపరింటెండెంట్ బెజవాడకుగానీ చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరచి పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టుకానీ, చెక్కుకానీ టెండరుకు జతపరచకూడదు.

8. టెండర్లు 8-7-57 మ. 2 గం.లకు తెరవబడును.

9. ధరావతుసొమ్ము 5-7-57 సా. 3 గంటలు తరువాత అంగీకరింపబడదు.

10. ఏ టెండరుగాని, ప్రతి టెండరుగాని, దానిలో భాగంగాని యెట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు డివిజనల్ సూపరింటెండెంటుకు హక్కు కలదు. తక్కువ టెండరుగాని, అందులో ఏ భాగమును గాని అంగీకరింపవలసిన బాధ్యత ఆయనకు లేదు.

'నాగరికతకు నిదర్శనం మానవత పెంపు'

నందూరులో ఆంధ్రకేసరి గ్రంథాలయ వార్షిక సభలో ప్రబోధం

నిడుబ్రోలు, జూన్ 5—"విద్యాలయాలు పెరిగినవి. గ్రంథాలయాలు కూడా పూరూరా స్థాపించబడినవి. చదువుకున్నవారి సంఖ్య కూడా రోజారోజుకు పెరుగుతూనే వుంది. కాని, దురదృష్టవశాత్తు మనుష్యులలో మానవత్వం తరిగిపోతున్నది. ఈ లోపాన్ని సరిదిద్ది మానవత్వాన్ని మనుష్యులలో పెంపొందించే నిమిత్తం పండితులు పెలకులు కలిసి తప్పక పరిశోధన జరపవలసి వున్నది" అని ఇటీవల నందూరులో జరిగిన ఆంధ్ర కేసరి గ్రంథాలయ వార్షిక సభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారన్నారు.

సభా ప్రారంభంలో "ఆంధ్రకేసరి" ప్రకాశంగారి మరణానికి సంతాపమును ప్రకటిస్తూ, తీర్మానం చేశారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు :—

"నాగరికత పెరిగిన కొద్దీ ఒకరి నొకరు అధికంగా ప్రేమించుకోవలసి వుండగా నాగరికత పేరుతో ఒకరి నొకరు ద్వేషించుకోవడమే జరుగుతున్నది. దీనిని నాగరికత అనడం కంటే, రాక్షసత్వంతో పోల్చటం సరికావచ్చు, అందువల్ల చదువులతో పాటు ప్రేమ తత్వం అలవర్చుకొన్నప్పుడే ప్రజలను యెదుర్కొనే యే సమస్యనైనా సంతృప్తికరంగా పరిష్కరించడం సుసాధ్యం."

శ్రీ మల్లాది లక్ష్మీనారాయణగారు గ్రంథాలయ నివేదిక చదివారు. పండితులు శ్రీ బాలకృష్ణ శర్మగారు ప్రాచీన గ్రంథాల ప్రాశస్త్యం తెలియజేస్తూ భారత దేశంలో అనాదిగా వున్న సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించుకోవడంలోనే విశ్వమానవ కళ్యాణం యిమిడి వుందని చెప్పారు. —(మ. వి.)

"లలితకళాసమితి" వార్షికోత్సవం

కాకరపర్రు, జూన్ 5—లలితకళా సమితి వార్షికోత్సవం ఇటీవల కాకరపర్రు సాహితీ సదనంలో జరిగినది.

"కవులు పుట్టిన యిల్లు మా కొరవల్లి" అను విషయమున ఇష్టాగోష్ఠి జరిగినది.

శ్రీ కాకరపర్తి సత్యనారాయణమూర్తి, ఆకుండి పరబ్రహ్మశాస్త్రి, చెళ్లపిళ్ల సుబ్రహ్మణ్యం, మూర్తికవి, శంకరప్రసాద్ మున్నగువారు గోష్ఠిలో పాల్గొన్నారు.

కాకరపర్తి కవి పండితుల సాహిత్యసేవ గోష్ఠిలో సంస్మరించబడినది. 10 గంటలకు ప్రొద్దుటి కార్యక్రమం సమాప్తమైనది.

మధ్యాహ్నం 4 గంటలకు 'తెలుగుతల్లి' గేయగానంతో సమావేశం ప్రారంభమైనది.

శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ శంకరప్రసాద్ నివేదికలో సమితి కార్యకలాపాలను గూర్చి చెబుతూ, సమితికి ఆరు వసంతములు నిండి ఏడవ వర్షము నడచుచున్నదని, పుష్పబాణ విలాసము, పుష్పాడి వార్షికోత్సవ సంచికలను సమితి వెలువరించినదనీ, ఇప్పుడు లలిత కళాభిమానుల సహకారంతో, వివిధ కవుల రచనలతో వార్షికోత్సవ సంచిక, అమరుకము, పుష్పబాణ విలాసము మలికూర్పు వెలువరించుచుంటిమనీ, లలిత కళాభిమానులు లతోధికంగా తోడ్పడవలసినదనీ కోరారు.

శ్రీ వేదుల వెంకటశాస్త్రిగారు సమావేశమును ప్రారంభిస్తూ సమితి కృషిని ప్రశంసించారు.

శ్రీ చెళ్లపిళ్ల సుబ్రహ్మణ్యంగారు శ్రీ శంకరప్రసాద్ రచించిన 'అమరుక కావ్యము'ను, శ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించారు.

ఆంధ్రకేసరి అస్తమయమునకు సంతాప తీర్మానం చేశారు.

శ్రీ గొనెళ్ల రామమూర్తిశాస్త్రి, మూర్తికవి, శ్రీ వేదుల సూర్యనారాయణశర్మగార్లు తమ కృతులనుండి కొన్ని రసవద్ఘట్టములను గానం చేశారు.

అధ్యక్షులు సమితి కృషిని ప్రశంసిస్తూ అముద్రిత పూర్వ కావ్యములను వెలువరించుటకు పూనుకొనవలసినదిగా కోరారు.

నూతన సంవత్సరమున కధ్యక్షులుగా శ్రీ కంభంపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, కార్యదర్శిగా శ్రీ శంకరప్రసాద్‌గారు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు జోశ్యుల సూర్యనారాయణమూర్తి, చర్ల సత్యనారాయణ, పురాపండ సోమయాజులు, కామేశ్వరరావుగార లెన్నుకోబడ్డారు.

కార్యదర్శి శ్రీ శంకరప్రసాద్ అభివందనముతో సమావేశం సమాప్తమైనది.

శ్రీ ప్రకాశంగారికి ఒంగోలు మునసబుకోర్టు జోహార్లు

ఒంగోలు, జూన్ 4—వేసవి సెలవుల అనంతరం ఈ రోజు ప్రారంభింపబడిన జిల్లా మునసబు కోర్టులో శ్రీ పోతుల బుచ్చన్నాయుడు గారు (న్యాయవాదుల సంఘాధ్యక్షులు), శ్రీ ప్రకాశంపంతులుగారి సేవను, త్యాగాన్ని ప్రశంసించి పంతులుగారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

పంతులుగారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ శ్రీ కె. భుజంగరావు, (ప్రిన్సిపల్ మునసబు), శ్రీ కె. పాపన్నగౌడ (అడిషనల్ మునసబు), న్యాయవాదులు కొద్దిసేపు మౌనం వహించారు. కోర్టు కార్యక్రమం కొంతసేపు నిలుపుదల చేయబడింది.

కాళహస్తి స్థానిక త్యాగరాజ సమాజం ఆధ్వర్యాన 2 వ తేదీని త్యాగరాజ వార్షికోత్సవం జరిగింది. శ్రీ కాళహస్తీశ్వరాలయంలో శ్రీమతి టి. సూర్యకుమారి పాట కచ్చేరి జరుపబడినది.

అనంతరం శ్రీమతి సి. రామరత్నమ్మగారు, శ్రీ పి. ధర్మారావుగారున్ను పై సమాజం చేస్తున్న కృషిని ప్రశంసించారు. మరునాడు హరికథా సంక్షేపం, మేళకచ్చేరిలతోటి విజయవంతంగా వార్షికోత్సవం జరిగినది.

మాండలిక పదాలతో నిఘంటు రచన

తాడేపల్లిగూడెం సభలో శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి సూచన

తాడేపల్లిగూడెం, జూన్ 4—"బాగును నిర్వచించడం సాధ్యంకాదు. మంచి, చెడ్డలు విడదీయరానివి. శాస్త్రము, కళ అనే వాటికిగల తేడాను గమనించి వాటిని వేరుచేశారు. జ్ఞానభాగము శాస్త్రమని, పనితనాన్ని కళాభాగమని అన్నారు. శాస్త్రం కొంతమందికే అలవాటు ఉంది. అదిశిఖరంలాంటిది. కొంతమంది పైకెక్కుతారు. క్రిందవున్నవారు పైకి చూస్తుంటారు. పనితనంలో వ్యక్తిత్వం కనుపిస్తుంది. ముక్కుకు సంబంధించిన కళ మనం ఎరుగము. జపాన్‌లో 200 వాసనలను పోల్చుకోగలరట. కంటికి, చెవికి సంబంధించిన కళలు, చిత్రరచన, శిల్పం, భవన నిర్మాణం, గానము, కవిత్వము. కంటికి సంబంధించిన కళలు ప్రజలను ఎక్కువగా ఆకర్షిస్తాయి" అని శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు 1 వ తేదీ సాయంకాలం లలితకళా సమితి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

సభకు శ్రీ వాజపేయయాజుల సుబ్బయ్య భాగవతార్‌గారు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తిగారు గత సమావేశం వరకు జరిగిన కార్యకలాపాలు సభ్యుల కెరిగించారు.

శ్రీ కామేశ్వరరావుగారు తన ప్రసంగంలో ఇంకా ఇలా తెలియజేశారు:—

"తెనుగు పత్రికలు, పుస్తకాలు విరివిగా కొనటంలేదు. ఆంధ్రభాషకు సరియైన పోషణ లేదు. సినీమాలను దూషించడంకంటే వాటిని సక్రమంగా సంస్కరించగలిగితే మంచిది. ప్రతి విషయాన్ని దూషించటం అలవాటయింది. కవిత్వాన్ని అర్థంచేసుకుని మరీ విమర్శించాలి. గానం అందరికీ అర్థమయినా, కవిత్వం అర్థంచేసుకొనుట చాల కష్టము.

"అభినయనం అంటే ఒక అర్థాన్ని తెలుసుకుని అందులోని భావం వ్యక్తమయ్యేలాగ నటించడం. యంత్రాలు రాగానే గానం వేరయింది. తాళం, మాటలు మాత్రం మిగిలాయి. రాగం, తాళం లేని కీర్తనకారు. అవి లేకపోటం మనం చూస్తూవున్నాము. ఆయినా ప్రజలను ఆకర్షిస్తాయి గనుక వింటున్నాము.

"పద్యంలో నడకవుంది గాని గమనంలేదు. పద్యానికి కొద్దిగా రాగం వుండవచ్చుననే వాదం కొద్దిగా సారా పుచ్చుకోవచ్చు గాని, ఎక్కువగా పుచ్చుకోవడం మంచిది కాదనే వాదంవంటిది. ఛందస్సు వచ్చిపోయింది. ఛందస్సు అనేది తెలియకుండా పద్యంవిని ఆనందించేవాళ్లు మన తెలుగు దేశంలోనే వున్నారని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈ విషయం 1924 నుంచి వాదించుకుంటూ వచ్చాం. కవిత్వం ఎవరు మెచ్చుకోవాలి ? కవిత్వం ఎవరిది ? ఎందుకు వ్రాయాలి? కళను పోషించేవారు ఎవరు ? పూర్వం జమీందార్లు, రాజులు మానవాభ్యుదయానికి కళలను పోషించేవారు. కళలు మానవులకు చాల అవసరం. ఎందుకో తెలిసి కవిత్వం విని ఆనందిస్తున్నారు. కవిత్వం తెలియజేసిన ... మధ్యవర్తిత్వం యింకా ఎన్నాళ్లుంటుంది ? ఈ దేశం యింకా ఎన్ని సంవత్సరాలు అంధకారంలో కుమిలిపోతుంది ?

"ఆలోచనలు వున్నపుడే అభిప్రాయాలుంటాయి. అభిప్రాయభేదాలుండాలి. రాజకీయాలు కాలానుసారం క్షణం క్షణం మారుతుంటాయి. వార్తాపత్రిక, భారతం ఈ రెంటిలో దేనిని మనం ముందుచూస్తాము? వార్తాపత్రిక సారస్వతంలోకి చేరుతుందా ? చేరదా? సుమతీ శతకము, పెద్దబాలశిక్ష తమ కుమారులచేతప్పక చదివించడం తల్లి, దండ్రుల విధి అంటాను. వచనం వ్రాసేందుకు అశక్తులైతేనే పద్యం వ్రాయమన్నారు. మనవారు.

"ప్రభుత్వం ద్వారా చేయబడే కృషిలో ప్రజలకు ఎంతవరకు విజ్ఞానం అందుతోంది? అసలు ప్రజలకు ఏమి అందించాలి ?

"అమరసింహుడు మొదలగు ప్రముఖులు వ్రాసిన నిఘంటువులలోని పదములకు అర్థము ఆదర్శముగా తీసుకోవచ్చునా ? అనే ఒక ప్రశ్న వున్నది. నిఘంటువులు వ్రాసేవారు వయాకరులు తమ తమ గ్రంథాలు తయారుచేసేముందు జిల్లాలవారీగా సంచారం చేయవలసిన అవసరం తప్పనిసరిగా వుంది. ఆ సంస్కృత నిఘంటువులు పండిత్రం తెలిసినవారికే వుపయోగపడుతవి. కొన్ని మనకు తెలియవు. ఇక అచ్చ తెలుగు విషయంలో ఏమీ దారిలేదు. రెండు రూపములుంటే రెంటిని పవానంగా చూడాలి. మాండలిక పదాలన్నింటిని చేర్చి నిఘంటువులు వ్రాయాలి."

వచన రచనలు కూడా ఛందోబద్ధముల్లై వుండాలా ? కేవలము పద్య రచనలకేనా ఈ నిబంధనం అనే మరో ప్రశ్నవుంది. వచన రచనలు ఛందోబద్ధముల్లై వుండనక్కర్లేదు. దానంతటది పడితే పడవచ్చు"

సమావేశకర్తం తరవున డాక్టరు చేతలిసత్యనారాయణమూర్తిగారు, శ్రీ కామేశ్వరరావుగారిని శాలువతో సత్కరించారు.

శ్రీ చింతలపాటి మూర్తిరాజు (శాసన సభ్యులు), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకటరావుగార్లు పంపిన సందేశాలను శ్రీ సూర్యనారాయణమూర్తిగారు చదివారు.

అనంతరం రాజమండ్రి వాస్తవ్యురాలు శ్రీమతి నల్లపల్లి సీతాదేవిగారి పాట కచ్చేరి జరిగింది. శ్రీ పేరి భీమేశ్వరరావు (ఏలూరు) గారు వాయులీనం, శ్రీ మంతెన త్యాగరాజు (తాడేపల్లిగూడెం) గారు మృదంగం వాయించి సభ్యులను ఆనందపరిచారు.

శ్రీ పెదపాటి కృష్ణమూర్తిగారి వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.

శ్రీ యడవల్లి కృష్ణమూర్తి (డిప్యూటీ తహశీల్దారు), బి. రాజన్న (అసిస్టెంటు యింజనీరు) గార్లు తదితర స్థానిక ప్రముఖులు వుత్సాహంగా పాల్గొని కార్యక్రమం జయప్రదంగా పూర్తిచేయించారు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

న్యూఢిల్లీ, జూన్ 11—శ్రీ ఎస్. హెచ్. జహీరామ 1957 జూన్ 1 వ తేదీనుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా ప్రెసిడెంట్ నియమించినట్లు ఇండియా ప్రభుత్వపు హోమ్ వ్యవహారాల శాఖవారు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ప్రాథమిక విద్యకు ఇతోధిక ప్రాధాన్యం

నెల్లూరుజిల్లా సభలో ప్రజలకు, ప్రభుత్వానికి విజ్ఞాపన

నెల్లూరు, జూన్ 6—ఈ నెల 3,4 తేదీలలో కావలిలో జరిగిన నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం ఆరవ మహాసభ ప్రతినిధుల సమావేశంలో లోగడ కుప్పుస్వామి కమిటీ సభ్యులుగా పనిచేసిన శ్రీ శ్రీకంఠం కృష్ణారావుగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రాథమిక విద్యావ్యాప్తికి స్థానిక ప్రజల సహకారం లభించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనని సూచించారు.

స్వాతంత్ర్య సిద్ధి పిమ్మట పుదారులనేకులు కాలేజీలు, హైస్కూళ్లు నెలకొల్పుటకు భవనాలు, ద్రవ్యం, భూములు విరాళంగా ఇచ్చి వున్నారుగాని పుష్కల విద్యావ్యాప్తికి పునాది అగు ప్రాథమిక విద్యకై అట్టి విరాళాలు యిచ్చినట్లు ఎచ్చటనూ వినిపించడంలేదని, జాతీయ సేవా విస్తరణ కేంద్రాలలో ప్రజల సహాయ, సహకారాలు అర్థించడంలో మంత్రులు, ప్రభుత్వోద్యోగులు కనబరిచే శ్రద్ధ, నేర్పు ప్రాథమిక విద్యా సంస్థలను పుద్ధరించుటలో చూపడం లేదని అన్నారు. బ్రిటిష్ పరిపాలననాటి నుంచి ప్రాథమిక విద్యా విషయమై మనకు వారసత్వం సంక్రమించిన వుపేక్ష ఇంకా మనలను వదలలేదని, దీనిని విడనాడనియెడల మనం ముందంజ వేయజాలమని ఆయన హెచ్చరించారు.

వయోజన వోటింగ్ పద్ధతిపై పరిపాలన వెయ్యడానికి నిర్ణయమైనందున వోటింగ్ హక్కుగల ప్రతి వ్యక్తి చదువు నేర్చుకొనడం అవసరమన్నారు. అందువల్లనే రాజ్యాంగ చట్టములో 6—14 సంవత్సరాల మధ్య వున్న బాలబాలికలు అందరిని 1960 సంవత్సరం లోపుగా విద్యావంతులుగా చేయాలని ఆదేశించబడిందని, కాని, ఆ గడువు త్వరలో ముగియనున్నప్పటికీ చదువుకున్నవారి శాతం 20 కి మించలేదని అన్నారు. దేశమంతటా ప్రాథమిక విద్య అభ్యసింపతగిన బాలబాలికలు నూటికి 50 మంది వరకు ఇంకా పాఠశాలలలో చేరలేదని చెప్పారు. దీనికి గల ముఖ్య కారణం తల్లిదండ్రుల పేదరికమని పేర్కొన్నారు. ప్రజలు గర్భదారిద్ర్యం అనుభవిస్తున్న మన దేశంలో నిర్బంధ విద్యావిధానం జయప్రదం కాగలదని తేటతెల్లంగా బోధపడినట్లు శ్రీ కృష్ణారావుగారు చెప్పారు.

ప్రాథమిక విద్యనుగూర్చి ఒక ప్రముఖ విద్యావేత్త అభిప్రాయాన్ని ఆయన వుదహరిస్తూ, ఇదొక పెద్ద చిక్కు సమస్య అని, ఈ సమస్యను పరిష్కరించడానికి ధనం అవసరమని, ధనాభావం వల్లనే ఏమీ చేయజాలని స్థితిలో వున్నామని, అంతేకాని సమస్య నిజస్వరూపం తెలియకగాని, సానుభూతి లేకగాని కాదని అన్నారు. కాబట్టి త్యాగము, సహనం, సహకారంవల్లనే ప్రభుత్వానికి ఈ సమస్యలను పరిష్కరింపగలమని తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు.

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇచ్చే సర్టిఫికెట్లకు ఏమాత్రం విలువ ఇవ్వరాదని లోగడ జారీచేసిన వుత్తర్వులు ఇంకా అమలులో వుండనిచ్చుట ప్రభుత్వ ప్రతిష్ఠకు హానికరమని కాబట్టి అట్టి సర్టిఫికెట్లు ఇచ్చుటకు ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించి, వాని ప్రతిష్ఠను పెంపొందించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

ఎయిడెడ్ స్కూళ్ల విషయం ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణారావుగారు ఆంధ్రదేశంలో వున్న 18,000 ప్రాథమిక పాఠశాలలలో 10,000 ఎయిడెడ్ స్కూళ్లుగా వున్నవని ఆంధ్ర రాష్ట్రమంతటిలోను తొలిసారిగా నెల్లూరు జిల్లాలోని అట్టి స్కూళ్లలో 900 ప్రభుత్వ స్వాధీనం చేసుకున్నవని పేర్కొంటూ, మిగిలివున్న 40 పాఠశాలల యజమానులుకూడా దేశాభ్యుదయానికి ప్రభుత్వంతో సహకరించవలెనని కోరారు. ప్రస్తుతం ఈ విధంగా స్వాధీనమైన పాఠశాలలను జిల్లా బోర్డులకు అప్పగించుటను గూర్చి కొందరు చూపిన విముఖత్వాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, జిల్లా బోర్డులే శాశ్వతంగా ప్రాథమిక పాఠశాలలను పరిపాలించుట తటస్థించినయెడల ప్రాథమిక విద్య తప్పక దెబ్బతినగలదని తాను కూడా భావిస్తున్నానని, కాని, ఈ ఏర్పాటు తాత్కాలికమైనదిగా పరిగణించవలెనని ముందు ముందు దీనిని గూర్చి పునరాలోచించుటకు వ్యవధి కలదన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రాథమిక విద్యకు అగ్రస్థానమివ్వబడగలదని తెలుస్తున్నది కాబట్టి అంతవరకూ ప్రభుత్వం వారు "ఉపాధ్యాయుల కడగండ్లను గమనిస్తూ, తగు రీతిని సహాయపడవలెనని, అదే విధంగా వుపాధ్యాయులు వోర్పు వహించి సేవాతత్పరులై ప్రభుత్వం, ప్రజల మన్ననలు పొందగలరని తాము ఆశిస్తున్నట్లు శ్రీ కృష్ణారావుగారు చెప్పారు.

దాదాపు వందమంది ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందు శ్రీ కోడాలి దామోదరయ్య (అడ్వొకేటు—తెనాలి) గారు మాట్లాడుతూ, ప్రాథమిక విద్యావ్యాప్తికి ఉపాధ్యాయుల జీతభత్యాలు, సర్వీసు నిబంధనలలో అభివృద్ధి జరుగవలెనని సూచించారు. ఉపాధ్యాయులు తమ కోర్కెలు సాధించుకొనే నిమిత్తం ప్రజల అభిమానము చూరగొనుటకు ప్రయత్నించవలెనని సలహా యిచ్చారు. ఇందు నిమిత్తం తల్లిదండ్రుల సంఘాల స్థాపనావశ్యకత ఎంతైనా కలదని చెప్పారు. దేశసేవలోను, సంఘసేవలోను, ప్రత్యేకత సంపాదించిన పౌరులను బిరుదములతో సత్కరించినట్లు, ఉపాధ్యాయ వృత్తిలో పేరుగాంచిన ప్రముఖులను కూడా అదే విధంగా సత్కరించడం ఉచితమని సూచించారు.

కావలి కాలేజి లెక్చరర్ శ్రీ ఎం. మాధవరావుగారు, ఉపాధ్యాయ సోదరులు తమ సంఘాన్ని పటిష్ఠ మొనరించుకొని, ఐక్యత ప్రదర్శిస్తూ తమ కనీసపు కోర్కెల సాధనకు పూనుకోవలెనని, సంఘాలు ఉండరాదని వాదించే మంత్రుల కుటిల ప్రయత్నాలు విఫలముగాక తప్పవన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శింగరాజు రావు కృష్ణయ్యగారు మాట్లాడుతూ, ఈ సంఘం ఉపాధ్యాయుల హక్కులను గూర్చి పోరాడుటతోనే గాక వారి బాధ్యతలు నెరవేర్చుటలో ఏమాత్రం అలసత్వం పనికిరాదని హెచ్చరిస్తున్నదని వివరించారు. సరాసరి హాజరు పెంపొందించుటకు ఉపాధ్యాయులే బాధ్యులుగా నిర్ణయింపబడరాదని, అందుకు ప్రభుత్వం, ప్రజలు కూడా బాధ్యులుగా పరిగణించవలెనని కోరుతూ, ఈ విషయంలో ఉపాధ్యాయులకు అపకారం తలపెట్టిన యెడల ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా దానికి అంగీకరించడని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు ఈసంఘం కృషిని చులకనగా చూచుట దురదృష్టకరమని, వారు తనసంఘ మార్చుకొనని యెడల ఉపాధ్యాయులు యేదో ఒక ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వస్తుందని అన్నారు. ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం గాదని స్పష్టీకరించారు.

సమావేశం ప్రారంభంలో ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారి మరణమునకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

ప్రతి ఉపాధ్యాయుడి సరాసరి హాజరు 25 నుంచి 20కి తగ్గించవలెనని, కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా జీతాలు యివ్వవలెనని, ప్రాథమిక ఉపాధ్యాయులకు రు 6 లు కరువుభత్యం యిచ్చే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించవలెనని, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యా విషయక సలహా సంఘాలు నెలకొల్పవలెనని, రిటైర్ అయ్యే వయఃపరిమితి 60 సంవత్సరాలకు పెంపవలెనని, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరుగు ఎన్నికలలో పాల్గొను నిమిత్తం ప్రాథమికోపాధ్యాయులకు కూడా వోటింగ్ హక్కు యివ్వవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

రాత్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు తోట రామమూర్తి, వి. అనంతరామయ్య, గండికోట వెంకటేశ్వర్లు, గంగా రమణయ్య, మద్దూరు చెన్నారెడ్డిగార్లు ఉపన్యసించారు. డాక్టర్ బి. కృష్ణారావుగారు వైజ్ఞానిక ప్రదర్శనములో పాల్గొన్న వారికి బహుమతులు పంచిపెట్టారు.

సోమవారం ఉదయం మహాసభకు కావలికాలేజి లెక్చరర్ శ్రీ ఎం. నటరాజన్‌గారు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక అడ్వొకేటు శ్రీ పనుమర్తి సత్యనారాయణగారు స్వాగతం చెప్పారు. అంతకుముందు జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ కె. ఎస్. సుందరరాజారావుగారు జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

సాయంత్రం శ్రీ ద్వారం భావనారాయణరావు (సంగీత శాస్త్ర అధ్యాపకులు) గారి అధ్యక్షతన జరిగిన వైజ్ఞానిక సభను శ్రీ చిక్కాలినేని రాధాకృష్ణమూర్తిగారు ప్రారంభించారు.

మరునాడు ఉదయం శ్రీ అప్పలి ఆంజనేయులుగారి అధ్యక్షతన యేర్పాటు చేయబడిన వస్తు ప్రదర్శనానికి డాక్టర్ చిఫుకుల శంకరశాస్త్రిగారు ప్రారంభోత్సవం చేశారు.

"ఉపాధ్యాయులకు సిటీ అలవెన్సు, కరువుబత్తెం పెంచాలి'

హైదరాబాద్ సభ అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 5—ఈ రోజు ఉదయం నాంపల్లి మాధ్యమిక పాఠశాలావరణలో హైదరాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ వి. పి. రాఘవాచార్యులుగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇటీవల తన పర్యటనానుభవములు, వుపాధ్యాయుల సమస్యలను, గురించి ముచ్చటించారు.

కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరెడ్డిగారు నివేదిక, ఆదాయ వ్యయ వివరాలు నివేదించారు.

కార్యదర్శి తమ నివేదికలో సంఘం తరఫున ప్రభుత్వంతో జరిపిన వ్యవహారం—ఉపాధ్యాయుల నియామకములందును, ప్రమోషను లందును, అవిభక్త హైదరాబాద్ రాష్ట్రమునందలి వేతనాల స్కేళ్లను ప్రవేశపెట్టవలసినదని, ఏడవ తరగతి బోర్డు పరీక్ష తొలగించవలసినదని పాఠశాలతో జరిపే వుత్తర ప్రత్యుత్తరములను నీలైనంత తగ్గించవలసినదని, ఉపాధ్యాయుల జీతాలు సమయానికి ఇచ్చునట్లు చేయవలసిందని, వారి వారి కోరిక ప్రకారం ఉపాధ్యాయులను ఆయా భాషా రాష్ట్రములకు కేటాయించవలసినదని అన్నారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి నిర్యాణంపట్ల సంతాపం ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలుగా స్మరణీయమైన సేవ జేసిన కీర్తిశేషులు శ్రీ జీశరావు ఉప విద్యా శాఖాధికారి వరంగల్, శ్రీ భూషణరావు బేసిక్ ట్రెయినింగు స్కూల్ మేడ్చల్‌గార్ల అకాల మరణమునకు సంతాపం వెలిబుచ్చుచూ తీర్మానించడమైనది.

తదనంతరం కార్యదర్శి కేంద్ర సంఘ వార్షిక ఆదాయ వ్యయ అంచనా, వార్షిక కార్యక్రమం ప్రవేశపెట్టగా ఆమోదించబడింది. వార్షికకార్యక్రమంకో ఇతర అంశాలతోపాటు ప్రతిమాసం బులటిన్ ప్రచురణ అక్టోబర్‌లో వోరుగల్లు నగరమున వుపాధ్యాయ మహాసభ జరుపుట, పాఠ్య విషయ సంబంధములైన సభలు జరిపించుట, వుపాధ్యాయులకై స్వల్పకాల శిక్షణ శిబిర నిర్వహణ, విద్యా వారోత్సవాలు, భారత స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవం, మెట్రిక్ ప్యాసుకాని వుపాధ్యాయులకు ప్రాంతీయ భాషల పరీక్షలకు పోవు వుపాధ్యాయులకు తరగతులు నిర్వహించుట, ప్రముఖ విద్యావేత్తల జయంతి వర్ధంతుల జరుపుట, విద్యా విషయకములైన పుస్తకాలను ప్రచురించడం చేరివున్నవి.

సంఘ కార్యక్రమం సమర్థంగా నిర్వహించుటకు దిగువ పేర్కొనబడిన నవ సంఘముల అధ్యక్షులను నియమించునట్లు కార్యనిర్వాహక సమితి ఆమోదించినది.

సమాచారసమితి, ఆర్థికోప సంఘం (గ్రీవెన్సెస్ కమిటీ) సాంస్కృతికోప సంఘం, విద్యా సంఘం, సర్వే మరియుస్టాటిస్‌టిక్ సంఘం, ప్రచురణ సమితి, సంపాదక వర్గం, క్రైంబార్డు బిల్లుల సంఘం.

దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరింపబడినవి.

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరములు ఏ తరగతి నగరములుగా గణించాలని. ఉపాధ్యాయుల సిటీ అలవెన్స్ పెంచవలసిందిని ప్రభుత్వమును కోరుతూ తీర్మానం చేసింది.

ప్రభుత్వ విద్యాశాఖను దిగువ ప్రకారం కోరుచూ తీర్మానించడమైనది.

(అ) ప్రాంతీయ భాషలలో వుత్తీర్ణులు కాని వుపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు ఆపుటయేగాక, ప్రమోషన్లు కూడా ఇవ్వకపోవుట ఒక నేరమునకు రెండు శిక్షలు విధించినట్లు గనుక, వారికి ప్రమోషన్లు లివ్వవలయును.

(ఆ) పాఠశాలలలోని ఖాళీలను మొట్టమొదట ప్రమోషనులిచ్చి పూరించి, మిగిలిన వాటిలో క్రొత్తవారిని నియమించవలెను.

(ఇ) సీనియారటీ విషయమున ప్రభుత్వ పరిష్కారములను పాటించవలయును.

(ఈ) పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను బట్టి వుపాధ్యాయులను నియమించవలయును.

(ఉ) సెలవులలో పాఠశాల నిర్వహణ బాధ్యత వహించి వుపాధ్యాయులకు ప్రివిలేజి లీవు ప్రత్యేకించవలయును.

(ఊ) జీవన ప్రమాణం అమితంగా పెరుగుటచే కరువుభత్యం పెంచాలి.

(ఎ) మెట్రిక్ ట్రెయినింగ్ పొందుచున్న వుపాధ్యాయులకు ముఖ్యంగా రెండవ సంవత్సరంలో నున్నవారికి కరువుభత్యమివ్వాలి.

స్థాయి సంఘ ఆమోదమునకు లోబడి ఈ సంఘం పేరు "ప్రభుత్వోపాధ్యాయుల సంఘం ఆంధ్రప్రదేశ్" అని మార్చునట్లు తీర్మానించడమైనది.

కార్యదర్శి కృతజ్ఞతాభివందనములతో సమావేశం ముగిసింది.

ఈ సమావేశమునకు అతిథులుగా కృష్ణాజిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ పూర్ణచంద్రరావు గారు పాల్గొన్నారు.

(8 వ కాలం తరువాయి)

అనంతరం యావన్మంది సభవారు భక్తిపురస్సరంగా లేచినిలుచుని దిగువ తీర్మానం చేశారు:

"ప్రజారంజకుడు, ప్రముఖ వైద్యుడు గత 16 సంవత్సరాల నుంచే బీద ప్రజానీకానికి నిర్విరామంగా సేవ చేసిన డాక్టర్ చల్లపల్లి మురహరి రావుగారి అకాల మరణమునకు హృదయపూర్వక సంతాపమును తెలుపుతూ వారి ఆత్మకు శాంతి నొసంగుటకు పరమేశ్వరుని ప్రార్థిస్తూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలుపుచున్నారు."

వారి ఆత్మశాంతికి నిన్నటిరోజంతా బీదలకు ఆరువేల మందివరకు వ్యష్టన్నపు దానం గావించారు.

"యువకులకు కళలలో అభిరుచి కలిగించాలి"

నంద్యాల సభలో సూచనలు

నంద్యాల, జూన్ 6—మానవాభ్యుదయ సమితి ఆధ్వర్యాన స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో 1 వ తేదీని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వెంకటేశ్వర్లు గారు ప్రారంభోత్సవం చేసిన చిత్రకళా ప్రదర్శనం జూన్ 5 వ తేదీని ముగిసింది.

సమితి సభ్యులు మునిసిపల్ కమీషనర్, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ సాల్మన్‌గారికి, తదితరులకు తేనీటి విందు చేశారు. అనంతరం శ్రీ జి. వెంకటరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. తరువాత సమితి సంస్థాపకుడు శ్రీ కె. రవీంద్రనాథ్‌గారు ప్రముఖులను పరిచయం చేశారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ శంకరయ్యగారు మాట్లాడుతూ, ఈలాంటి ప్రదర్శనాలు ప్రజాసామాన్యానికి కళలయందు అభిరుచి కలిగించ గలవన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రతి బ్లాక్‌కొక ఆర్ట్సు స్కూలు అవసరమని సూచించారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ సాల్మన్ గారు మాట్లాడుతూ, యువకులు కళలను పోషించాలని, వారికి ప్రభుత్వం యథాశక్తి సహాయపడగలదన్నారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ రమణయ్యగారు ప్రదర్శనకు కారకులయినవారిని కొనియాడి, ప్రతి సంవత్సరం ఇలాంటి ప్రదర్శనాలు జరుపవలయుననే ఆశాభావాన్ని వెల్లడించారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. నరసింగరావుగారు ప్రకృతి మనకెట్టి రసానుభూతిని కలిగిస్తుందో, కళలు కూడా మన కట్టి అనుభూతులు కలిగించగలవన్నారు. అధ్యక్షుడు తన తుది పలుకులలో నంద్యాల పట్టణంలో ఇదింతకుముందు కవి విని ఎరుగనిదని, వచ్చే సంవత్సరం ఇంకా గొప్పగా ప్రదర్శనం జరుపబడగలదని ఆశిస్తున్నానన్నారు.

అనంతరం గ్రామసేవిక అయిన ప్రమీలమ్మ గారు, సి. వి. యస్. వర్మ గారు పాటలుపాడారు. సమితి కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

మంగళగిరి, జూన్ 8—ఇచ్చట వున్న లోకల్ ఫండ్ హాస్పిటల్‌లో తగినంతగా మందులు సప్లయి కావడంలేదని తెలుస్తున్నది. ఇచ్చట హాస్పిటల్ ఈ చుట్టువున్న సుమారు 50 వేల మంది ప్రజలకు వుపకరించే హాస్పిటల్‌గా వున్నది. కాని, ప్రసూతి సౌకర్యం లేదు. ఈ హాస్పిటల్‌ను ప్రభుత్వ ఆసుపత్రిగా చేసి, ప్రసూతి సౌకర్యాలు ఏర్పాటుచేసి బీద ప్రజల ఇబ్బందులు తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

డాక్టర్ చల్లపల్లి మురహరి స్మారకార్థం కాలేజీ స్థాపన

రేపల్లెసభలో ప్రముఖుల నిర్ణయం

రేపల్లె, జూన్ 5—డాక్టర్ చల్లపల్లి మురహరిరావుగారి మృతికి సంతాపం ప్రకటించే నిమిత్తం శ్రీ చంద్రమౌళి భవనం పార్కులో శ్రీ మంతెన వెంకటరాజు (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను సభ జరిగింది.

సభకు తాలూకాలోని పలు ప్రాంతాల నుంచి రాజకీయ, సాంఘిక వర్గ భేదములు లేకుండా కొన్ని వందల మంది వచ్చారు. జిల్లాలోని ప్రముఖులు కూడా వచ్చారు.

శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ గారు (హైస్కూల్ హెడ్మాస్టర్) శ్రీమురహరిరావుగారి జీవితంలోని కొన్ని సంఘటనలు తెలియజేశారు.

శ్రీ అనగాని భగవంతరావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎడం చన్నయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ వడ్డమూడి జనార్దన వాసుదేవరావుగార్లు కీర్తిశేషుని గుణగణములను ప్రశంసించారు.

శ్రీ సిద్దాబత్తుల దుర్గయ్యగారు మురహరిగారితో నిరంతరం వారికి గల పరిచయం, నారోవర్చిన అనేక మందికి అనేక విధాలుగా గుప్తదానాలను గురించి చెప్పారు. శ్రీ కటికనేని హనుమంతరావుగారు సహృదయుడైన మిత్రుని కోల్పోయినా మన్నారు. శ్రీ కాండూరి సీతారామయ్యగారు ప్రేమ, సంఘసేవ ఆదర్శంగా నిరంతరం సంఘాభివృద్ధికి నిరాడంబరంగా నిస్వార్థంగా సేవ చేయు ప్రముఖుని పోగొట్టుకున్నామన్నారు. ఇది తీరని లోటని ఆయన తలపెట్టిన కాలేజీ స్థాపన వగైరా పనులను నిర్వహించుటకు సంఘీభావంతో కృషి చేసి ఆయన ఆత్మకు శాంతిని కలిగించాలని అన్నారు.

శ్రీ నోగినేని రంగనాయకులుగారు (వకీలు, తెనాలి) డాక్టర్ స్మారకవిద్యాం స్థాపనకు తన సహకారం పూర్తిగా ఇవ్వగలనని చెప్పారు.

శ్రీ సనకా కోటయ్యగారు (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) వైద్య వృత్తిద్వారా డాక్టర్‌గారు కొన్ని సంవత్సరాలనుంచి చేసిన సేవను గురించి చెప్పారు.

తరువాత శ్రీయుతులు నేతి వెంకటరమణ, యార్లగడ్డ కృష్ణారావు, కె. వి. కృష్ణయ్య చౌదరి ఎం. రంగయ్య, వెనిగళ్ల గంగాధరరావు, సి. హెచ్. రామారావుగార్లు మాట్లాడారు.

శ్రీ మురహరిరావుగారు కాలేజీ స్థాపనకు చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయన ఆత్మశాంతికి కాలేజీ విధిగా స్థాపించాలని అందుకు తగిన కృషి అందరూ చెయ్యాలని నిర్ణయించారు. శ్రీ మురహరిరావుగారి జ్ఞాపకార్థం ప్రసూతి వైద్యాలయం కూడా స్థాపించాలని సూచించబడింది. శ్రీ వెంకటరాజుగారుకూడా మాట్లాడారు.

(మిగతా 6 వ కాలంలో)



శ్రీయుతి బాయా

తను పాదిగే గూటిని

వదలి పారిపోతాడు

సాధారణంగా నేత పక్షి అని అందరిచే పిలువబడే యీ పురుష బాయా, అనురాగమైన భర్తయైనా విముఖత్వం కల్గిన తండ్రి. బాయా తన కుటుంబం కొరకు విశేషమై వింతయైన యింటిని నిర్మిస్తాడు.

ఇది అటూ యిటూ త్రిప్పడానికి ఉయ్యాలగా వుండి, వంకర ఆకారం కల్గి, గడ్డి పరకలతో, వరిరి లేక, తాటియాకులతోగాని గట్టిగా అల్లబడి వుంటుంది. గూటి అడుగు భాగం పొడుగ్గా, గొట్టంలాగా వుండడంవలన, యితర పక్షులకుగానీ, జంతువులకుగాని ప్రవేశానర్హంగా వుంటుంది.

నేతగాడు ఎంత పనితనం వాడైనా, గుణం, మన్నిక అన్నీ అత డుపయోగించే నూలుపై ఆధారపడి వుంటుంది. అందువలననే N.R.C. రేయన్ నూలు ప్రపంచంలో ప్రసిద్ధికెక్కిన నూలుతో సమానం. భారతదేశంలో అందమైన నూలు బట్టలు తయారు చేసేవారు దీన్నే కోరుకుంటారు. అల్లికతనం, మృదుత్వం కల్గిన ఖరీదైన సిల్కువలెనే, రేయను బట్టలుకూడా, మెరుగునిచ్చే ముగింపు కల్గి, తక్కువ ఖరీదులో దొరుకుతాయి. N.R.C. రేయన్ నూలు యిప్పుడు 100, 120 యింకా 150 డినైర్లలో, మొద్దుగా, సన్నగా వుండేవికూడా చేయబడుతున్నాయి.



ది నేషనల్ రేయన్ కార్పొరేషన్ లిమిటెడ్

మేనేజింగ్ ఏజెంట్లు: చినాయ్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్.
ఆఫీసు: ఇవ్వార్డ్ హౌస్, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి-1.
ఫ్యాక్టరీ: మోహనే, కల్యాణ్, బొంబాయి రాష్ట్రం

డిస్ట్రిబ్యూటింగ్ ఏజంట్లు: సిల్కు ఇండియా (ఏజన్సీస్) లిమిటెడ్, శేవాపేట, శేలం.

NRC. 57.3 TL

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

ఈ నెలాఖరులో ఒడంబడిక

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 11—అమెరికా ప్రభుత్వం 1956 జూన్ నుంచి 1957 జూన్‌వరకు ఇండియాకు మంజూరుచేసిన అయిదు కోట్ల డాలర్ల ఆర్థిక సహాయంలోను కోటి డాలర్ల వినియోగానికి సంబంధించిన వివరాలు. షరతులపై ఈ నెలలోనే వాషింగ్టన్‌లో ఒక ఒడంబడికపై సంతకాలు జరుగగలవని తలంచబడుతున్నది.

ఈ అప్పును 40 సంవత్సరాల మీద రూపాయలలో నూటికి నాలుగు రూపాయల వడ్డీతో (మొదటి మూడు సంవత్సరాల మీద వడ్డీ వుండదు) చెల్లించడానికి ఉభయ ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. అమెరికా యిస్తున్న అప్పులో మిగిలిన భాగాన్ని అమెరికా గ్రాంటుగా యిస్తున్నట్టు పరిగణిస్తుంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో అమెరికానుంచి ఇండియాకు గత ఏడాదికంటే హెచ్చుగా ఆర్థిక సహాయం రాగలదని వాషింగ్టనుంచి వార్తలు వస్తున్నప్పటికీ, ఎంత మొత్తం వస్తుందనేది స్పష్టంగా తెలియడంలేదు. అయితే, మామూలుగా యిస్తున్న ఆర్థిక సహాయంమీద మరి ఆరుకోట్ల డాలర్లు అదనంగా రాగలవని కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్తలు అతిశయోక్తులని మాత్రం త్వరలోనే రుజువు కావచ్చు.

లండన్, జూన్ 8—బొంబాయి, కలకత్తా నగరాలలోను, పరిసరాలలోను బస్సు సర్వీసు నిమిత్తం 5,00,000 పౌనుల విలువ మేరకు 260 లేలాండ్ బస్సులకు లేలాండ్ మోటార్ కార్ల కంపెనీకి ఆర్డరివ్వబడినట్లు నేడు ఇక్కడ ప్రకటించబడింది.

తిండిగింజల ధరలు

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘంలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 11—కేంద్ర మంత్రివర్గానికి చెందిన ఆర్థిక ఉపసంఘం నేటి సమావేశంలో దేశంలోని ఆహార పరిస్థితిని గురించి పరిశీలనలు జరిగినట్టు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ జూన్ 14వ తేదీన యూరప్ పర్యటనకు బయలుదేరడానికి ముందుగానే, తిండిగింజలకు కనీసపు ధరల నిర్ణయంలోను, ధరల పెరుగుదలను అరికట్టడంలోను, ప్రభుత్వవిధానాలను నిర్ణయించే దృష్టితో మంత్రివర్గ ఉపసంఘం ప్రత్యేకసమావేశం జరిగినట్టు తెలుస్తున్నది.

తిండిగింజల ధరల పెరుగుదలను అరికట్టడానికిగాను, ధాన్యం నిల్వల స్వాధీనం బిల్లు అధికారాలను వినియోగించడంతో పాటు, ఆహార మండలాలను ఏర్పాటు చేసే యోచన కూడా కేంద్రానికి కలదని తెలుస్తున్నది.

దక్షిణాది రాష్ట్రాలలో పర్యటించి నేడే రాజధానికి తిరిగి వచ్చిన మంత్రి శ్రీ ఎ. పి. జెయిన్, దక్షిణ ఆహార మండల నిర్మాణానికి వివరాలను తయారు చేస్తున్నట్టు చెబుతున్నారు. శ్రీ జెయిన్ తన పర్యటన సందర్భంలో యిందుకు సంబంధించిన విషయాలపై కేరళ ఆహార మంత్రితోను, ముఖ్యమంత్రితోను కూడా చర్చలు జరిపారు.

గయ సమీపంలోని నవాద రైల్వే క్రాసింగ్ వద్ద ఒక గూడ్సు బండి వచ్చి బస్సును గుద్దుకోగా 13 మంది బస్సు ప్రయాణికులకు గాయాలు తగిలినవి.

గడచిన శనివారం ఢిల్లీలో జరిగిన అఖిల భారత శిశు సంక్షేమ సంఘం వార్షిక సమావేశంలో సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగించారు

భూమిశిస్తు, అమ్మకంపన్ను వివాదాల పరిష్కారం

ప్రత్యేకంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు

మైసూరు అసెంబ్లీ సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ ప్రకటన

బెంగుళూరు, జూన్ 11—

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజవడయార్ నేడు మైసూరు విధాన సౌధంలో మైసూరు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్రమొత్తానికొక రెవెన్యూ ట్రిబ్యునల్‌ను, ప్రత్యేకంగా సేల్స్‌ట్యాక్సు ట్రిబ్యునల్‌ను నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖతో సహకరించి రాష్ట్రంలో పాఠశాలల స్థాపన విషయమై వసతులకు సర్వేచేస్తున్నదని, ఈ సర్వే 14 సంవత్సరాలవరకు అందరికీ ఉచిత నిర్బంధ విద్యాసౌకర్యం కలిగించాలనే భారత రాజ్యాంగం 45వ సూత్రం అమలుపరచడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మురికి పేటల అభివృద్ధికి 75 లక్షల రూపాయల పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందని, ఈ మొత్తంలో కొంత సబ్సిడీగాను, కొంత ఋణరూపంలోను ఇవ్వబడుతుందని అన్నారు.

రాష్ట్రంలో 75 గ్రామాలకు నీటి సరఫరా పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని, మరి 103 గ్రామాలలో నీటి సౌకర్యాల అభివృద్ధికై తేనేమి, ఏర్పాట్లకై తేనేమి పథకాలు ప్రతిపాదించిందనీ, ఇవి కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నవని అన్నారు.

ప్లానింగ్ కమిషన్ ధార్వార్ జిల్లాలోని ధర్మ రిజర్వాయరు ప్రాజెక్టును, కూర్గులో లక్ష్మణ తీర్థ ప్రాజెక్టును, బళ్లారి జిల్లాలో హగరి బొమ్మనహళ్లి ప్రాజెక్టును మంజూరు చేసిందని, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 500 చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం సిద్ధపరచిందని అన్నారు.

వరదల నిరోధానికి రాష్ట్రంలో ఒక బోర్డు, దానికి తోడ్పడడానికి సాంకేతిక నిపుణుల సంఘం నెలకొల్పబడిందన్నారు.

గవర్నర్ తన 25 నిమిషాల ప్రసంగంలోను రాష్ట్రం ఉత్తర జిల్లాలగాని ఆందోళనకరమైన ఆహార దుస్థితిని ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం, గోధుమ ఈ జిల్లాలలో కొనుగోలుదారులకు చౌక డిపోల ద్వారాను, సహకార సంఘాల ద్వారాను పంపిణీ చేయబడుతున్నదని, రాష్ట్రం మొత్తంమీద ఇంతవరకు 634 చౌక ధాన్యం డిపోలు పని చేస్తున్నా యని, ఇవి 35 వేల టన్నుల బియ్యం పంపిణీ చేశాయని, వచ్చే నెలల్లో నెలకు 12 వేల టన్నుల బియ్యం, గోధుమ వెలుపలి నుంచి సరఫరా చేసుకొనడం అవసరమని, ఈ ధాన్యం డిపోల ద్వారా సరఫరా చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరామని అన్నారు.

మైసూరా? కర్ణాటకమా?

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పేరుపై విభేదాలు

బెంగుళూరు, జూన్ 11— శ్రీ ఎస్. చెన్నయ్య అధ్యక్షతన నూతన నియమావళి ముసాయిదాపై చర్చలు జరపడానికి నేడు ఉదయం సమావేశమైన మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మొట్టమొదటి క్లాజుపైనే నిర్ణయానికి రాలేక చర్చలు వాయిదా వేసింది.

నూతన ప్రదేశ్ సంస్థ పేరుపై వివాదాలు బయలుదేరాయి. కొందరు మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అని అనాలని, కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అని అనాలని మరికొందరు వాదించారు.

సుదీర్ఘ చర్చల తర్వాత ఈ అంశంపై ఎలాటి నిర్ణయం లేకనే చర్చ వాయిదా పడింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి పోటీలో వోడిపోయిన శ్రీ రామారావు శ్రీ చెన్నయ్యను అభినందిస్తూ, మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ శ్రేయస్సు దృష్ట్యా తను సహకరించి పని చేస్తానని అన్నారు.

టోకియో, జూన్ 11— జపాన్‌లోని 46 జిల్లాలలోను రెండు జిల్లాలు తప్ప మిగిలిన వాటికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించిందని, 1,574 పాఠశాలలలోని విద్యార్థులలో 1,30,000 మంది ఈ వ్యాధిచే బాధపడుతున్నారని జపాన్ ప్రభుత్వ సంక్షేమ శాఖ మంత్రివర్గం నేడు ప్రకటించింది.

ముక్కలు చెక్కలుగా భూవసతులు

ఏకీకరణకు తెలంగాణాలో ఆఫీసర్ నియామకం

హైదరాబాద్, జూన్ 11—తెలంగాణా ప్రాంతంలో కమతాల ఏకీకరణ, ముక్కలు చెక్కలుగా భూవసతుల విభజన నివారణ చట్టంలోని నిబంధనలను అమలుపరచే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు కన్సాలిడేషన్ ఆఫీసర్‌ను నియమించారు.

కన్సాలిడేషన్ డైరెక్టర్ ఆ చట్టం క్రింద కన్సాలిడేషన్ ఆఫీసర్‌గా వుండగలరని ఇక్కడ గెజెట్టు ప్రకటన జరిగింది.

ఆ చట్టంలోని నిబంధనలు అన్నీ తెలంగాణా ప్రాంతంలో జూన్ 7వ తేదీన అమలులోకి తీసుకొని రాబడినాయి.

లఘు పరిశ్రమల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది లక్షల రూపాయల సహాయం

న్యూఢిల్లీ, జూన్ 12—లఘు పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకుగాను ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలకు భారత ప్రభుత్వం గ్రాంటులుగాను, అప్పులుగాను 13 లక్షల రూపాయలకు పైబడిన సొమ్మును మంజూరు చేసింది.

ఈ లఘు పారిశ్రామికాభివృద్ధి పథకాల క్రింద ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం ఏలూరు, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప పట్టణాలలో వడ్రంగంలో శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడతాయి. విజయవాడలో పోతపోసేవారి శిక్షణ కేంద్రం నెలకొల్పబడుతుంది. గుంటూరులో ఎనామిల్ పాత్రల తయారీలో తర్ఫీదు నిచ్చే ఒక కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది.

ఈ పథకాల క్రింద రాజమహేంద్రవరంలో ప్లాస్టిక్ సరుకుల ఉత్పత్తి కేంద్రమూ, కాకినాడలో తాటినార కుచ్చుల ఉత్పత్తి కేంద్రమూ, గూడూరులో శాస్త్ర పరిశోధనలకు పనికివచ్చే గాజు పరికరాలత యారీ కేంద్రం, ధవళేశ్వరంలో నిర్మాణ పరిశ్రమలో ఉపయోగించే ఇనుప సామానుల తయారీ కేంద్రం కూడా స్థాపించబడతాయి.

ఈ పథకాలన్నింటినీ నిర్వహించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొత్తం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

కుటీర పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం అస్సాం రాష్ట్రానికి 3 లక్షల రూపాయలు, ఒరిస్సా రాష్ట్రానికి ఒక లక్ష ఇరవై వేల రూపాయలూ, బీహార్ రాష్ట్రానికి 35,700 రూపాయలు ఇవ్వబడింది.

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 11—ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను బిల్లు (1957)కు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

తెలంగాణా ప్రాంతంలోను, వెనకటి ఆంధ్ర రాష్ట్రంలోనూ అమలులోవున్న అమ్మకం పన్ను శాసనాలను సమన్వయపరచడమే యీ బిల్లు లక్ష్యం. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో, ఇకపైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ అమ్మకం పన్నుకు సంబంధించిన ఒకే శాసనం వర్తిస్తుంది.

హిందీ రక్షా సమితి సోమవారంనాడు చాందీగఢ్‌లో ప్రత్యక్ష చర్యను ప్రారంభించింది.

"మంత్రులు పౌర సన్మానాలు స్వీకరించరాదు"

మద్రాసు ప్రభుత్వం సముచిత నిర్ణయం

మద్రాసు, జూన్ 11— ప్రభుత్వం ఖర్చులను తగ్గించి పొదుపు చేయాలన్న ఆశయానికి అనుగుణంగా గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి-అదైనా మొదటిసారి వారు ఆ పట్టణాలకు వచ్చినప్పుడు మాత్రమే మునిసిపాలిటీలు పౌర సన్మానాలు చేయవలెనని మద్రాసు మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రులందరికీ, తడవతడవకు పౌర సన్మానాలు చేసే పద్ధతికి స్వస్తి చెప్పించడం ఆ విధంగా అయ్యే ఖర్చును నివారించడం, ఇందులోని ముఖ్యోద్దేశం.

ఈ నిర్ణయం ప్రకారం ఇతర మంత్రులు పౌర సన్మానాలకు హాజరు కాబోరు.

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ విషయాలను నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, మద్రాసులో ఎన్నడూ అవసరాలకు మించిన ఖర్చులు జరగలేదని, వాస్తవానికి మంత్రులు తమ ఖర్చులలో దుబారా జరగకుండా చూడడానికి పెక్కు నిబంధనలను ఏర్పాటుచేసుకున్నారని, ఆ నిబంధనలను వారు ఎప్పటినుంచో అనుసరిస్తున్నారని తెలిపారు.

మంత్రులు అనుసరిస్తున్న నిబంధనలగురించి ప్రశ్నించగా, ఈ దిగువవాటిని ఆయన పేర్కొన్నారు: (1) మంత్రులు వెళ్లేటప్పుడు పోలీస్ కాపాలాను లేకుండా చేయడం; (2) రైళ్లలో ప్రయాణంచేసేటప్పుడు పోలీస్‌గార్డులు లేకుండ వెళ్లడం, (3) గ్రామ ప్రాంతాలలో పర్యటించేటప్పుడు పోలీసులు దారులవెంబడిబారులు తీర్చడం రద్దుచేయడం.

కేంద్రం విధించిన కొత్త పన్నులు

ఆర్థిక శాస్త్రజ్ఞుల సమర్థన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 11—ప్లానింగ్ కమిషన్‌కు సలహాదారుల సంఘంగా నియమించబడిన దేశంలోని ప్రముఖ ఆర్థిక శాస్త్రజ్ఞుల స్థాయి సంఘం గత వారం చివరలో సమావేశమైనప్పుడు ఈ ఏడాది కేంద్రం కొత్తగా విధించిన కొత్త పన్నుల పద్ధతి, తద్వారా రాగల అదనపు ఆదాయాన్ని స్థూలంగా ఆమోదించిందని తెలుస్తున్నది.

ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, ప్రొఫెసర్ కార్వే, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ప్రొఫెసర్ మంజారన్ ప్రభృతులు పాల్గొన్న ఈ సమావేశం చర్చలలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కూడా పాల్గొన్నారు.

ప్రణాళికకు అవసరమైన పెట్టుబడులను సమీకరించవలసిన సమయంలో, ఈఏడాదికొత్తగా విధించిన మేరకు 100 కోట్ల రూపాయల కొత్త పన్నులను విధించడం సమర్థనీయమేనని ఆర్థిక శాస్త్రజ్ఞులు అభిప్రాయపడినారట. ఎక్సయిజ్ సుంకాలను విరివిగా విధించినందుకు, ఆదాయం పన్నులను తక్కువ ఆదాయాలు కలవారికి కూడా వర్తింపజేసినందుకు దేశంలో హెచ్చుగా విమర్శలు జరిగాయి. అయితే, అలాంటి విమర్శలను కూడా వీరు అంగీకరించలేకపోయారట. సంపదల పన్నును, ధనికుల ఖర్చుల మీద పన్నును కొత్తగా విధిస్తున్నప్పుడు, ఆదాయం పన్ను విధించదగు పరిమితిని తగ్గించడం అవసరమనే అభిప్రాయానికి వచ్చారట. ఇక కాఫీ మీద, తేయాకు మీద పెంచిన ఎక్సయిజ్ సుంకాలను ఉపసంహరించుకున్నందున, ఎక్సయిజ్ సుంకాలను గురించి వీరినుంచి హెచ్చు విమర్శలు రాలేదట.

ఎగుమతికి అవకాశం హెచ్చుగా వున్నందున పంచదార మీద ఎక్సయిజ్ సుంకం పెంచడం సమర్థనీయమేనని అన్నారట. పోతే, సిమెంటు మీదను, ఉక్కు మీదను ఎక్సయిజు సుంకం పెంచినందున సామాన్య ప్రజల జీవన ప్రమాణం పెరిగిపోదని, పైగా వీనిని అనవసరంగా వినియోగించడం తగ్గిపోతుందని అభిప్రాయ పడ్డారట కూడా.

న్యూఢిల్లీ, జూన్ 11—1956—57వ సంవత్సరంలో జరిగిన జొన్నలు, గంటెలపంటల తుది అంచనా ప్రకారం, వర్తమాన సంవత్సరంలో 6,88,56,000 ఎకరాలలో యీ పంట వేయబడిందనీ, ఉత్పత్తి 1,03,53,000 టన్నులు ఉండగలదనీ తెలుస్తోందనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక, గణాంక శాఖ కార్యాలయం నేడు అధికార రీత్యా ప్రకటించింది. నిరుటికంటే యీ ఏడాది పంట విస్తీర్ణం నూటికి 2.9 వంతులు తగ్గింది. ఉత్పత్తి నూటికి 3.7 వంతులు పెరిగింది.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 11—

	రు. అ. పై.
సవరం చిల్లర ధర	72-0-0
పాటా బంగారం	107-2-0
మూసా బంగారం	105-12-0
వెండి 100 తులాలు	185-0-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త రకం	165·00	
సాదా రకం	159.00	160·00

వేరుసెనగ నూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (వస్తుతోసహా) 330·00

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ తూంద

ఎం. ఎస్. బ్రాండ్	310·00
రాజా బ్రాండ్	300·50
ఆరోస్	300·00

పంచదార

(పేర్ ట్రూక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·22
,,	103.76

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 12—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182-5-0
పాటా బంగారం	105-11-0
సవరను	71-0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 12—

	రు. న. పై.
వెండి 100 తులాలు	178·56
మైసూరు బంగారం రెడీ	106.75
సవరను	71.75

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 11—

నేటి ఓపెనింగ్	34·58
నేటి క్లోజింగ్	34·50

1957 జూన్ 13, గురువారం

హేమలంబనామ సంవత్సర

జ్యేష్ఠ బహుళ పాడ్యమి

పాడ్యమి సా॥ 3–55 గంటలవరకు

మూల రా॥ 8–37 గంటలవరకు

శేష వర్జ్యం: ఉ॥ 5–32 గంటలవరకు

మళ్ళీ సా. 6–56 నుంచి 8–37 గం. వరకు

అగ్గిపెట్టెలమీది ఎక్సయిజ్ సుంకం

చిన్న ఫ్యాక్టరీలకు తక్కువ రేట్లు

న్యూఢిల్లీ, జూన్ 11—అగ్గిపెట్టెల పరిశ్రమలో చిన్నతరహా ఫ్యాక్టరీలను ప్రోత్సాహపరచడానికిగాను జూన్ 12వ తేదీ నుంచి అగ్గిపెట్టెలలో కొన్ని రకాల మీద విధించే ఎక్సయిజ్ సుంకాన్ని తగ్గించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం జరిపిన ఎక్సయిజ్ సుంకాల తగ్గింపు వివరాలు యివి:—

సగటున 60 పుల్లలు చొప్పున వుండే అగ్గిపెట్టెలు తయారు చేసే ఫ్యాక్టరీలలో (1) రోజుకు 100 గ్రోసుల పెట్టెలకు మించని ఉత్పాదక శక్తి గలవానిమీద—గ్రోసు పెట్టెలమీద నాలుగున్నర రూపాయలు (అసలు రేటు నాలుగు రూపాయల 60 నయాపైసలు) (2) రోజుకు 25 గ్రోసులకమించని ఉత్పాదక శక్తి గలవాని మీద గ్రోసుకు నాలుగు రూపాయల 30 నయాపైసలు (అసలు రేటు నాలుగు రూపాయల 45 నయాపైసలు).

సగటున 40 పుల్లలు చొప్పున వుండే అగ్గిపెట్టెలు తయారు చేసే ఫ్యాక్టరీలలో (1) రోజుకు 100 గ్రోసులకు మించక పోయినా, రోజుకు 25 గ్రోసులకు మించిన ఉత్పాదక శక్తి కలవాని మీద—గ్రోసుకు రెండు రూపాయల 95 నయాపైసలు (అసలు రేటు మూడు రూపాయల అయిదు నయాపైసలు) (2) రోజుకు 25 గ్రోసులకు మించని ఉత్పాదక శక్తి కలవాని మీద—గ్రోసుకు రెండు రూపాయల 80 నయాపైసలు (అసలు రేటు రెండు రూపాయల 95 నయాపైసలు).

ఎగుమతి సుంకం

పత్తిగింజలు, చెక్కపిండి మీద రద్దు

న్యూఢిల్లీ, జూన్ 11—ఎగుమతి సుంకాల ఫలితాలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ వుండే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా, ఇండియా ప్రభుత్వంవారు జూన్ 12వ తేదీనుంచి పత్తి విత్తనాలు, ఆయిల్‌కేక్ (నూనె తీసింది, నూనె తీయనిది కూడా) మీద ఎగుమతి సుంకం రద్దు చేయాలని నిర్ణయించినట్టు కేంద్ర పరిశ్రమల, వాణిజ్య శాఖ వారు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

బుల్గానిన్ జన్మదినోత్సవం: భారత ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ, జూన్ 11—సోవియెట్ యూనియన్ ప్రధాన మంత్రిమార్షల్ ఎన్. ఎ. బుల్గానిన్ జన్మదినోత్సవ సందర్భంలో భారత ప్రధాని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ ఆయనకు క్రింది అభినందన సందేశం పంపారు:

"మీ జన్మదిన శుభ సందర్భంలో మీకు నా హృదయపూర్వకాభినందనలు అందజేస్తున్నాను మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నా శుభకాంక్ష."

ఈ సందేశం హిందీలో పంపబడింది

ప్రకటన

1957 మార్చి సంస్కృత పండితుల ట్రెయినింగ్ సర్టిఫికెట్ పరీక్షలు 1957 మార్చిలో రాజమండ్రి, గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు పరీక్షల కమీషనరు గారిచే నడుపబడిన పండితుల ట్రెయినింగ్ సర్టిఫికెట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిష్టర్డు నంబర్లు దిగువ తెల్పబడినవి.

ఫస్టు క్లాస్ లేరు.

సెకండ్‌క్లాస్ 1 నుంచి 4 వరకు.

—డిప్యూటీ కమిషనరు.

ఉబ్బసం కఫం మొదటి రోజే కరుగుతుంది

ఉబ్బసము, రొమ్ము పడిశెము, జలుబుతో బాధపడేవారు మెండాకొ (Mendaco) సేవించుటవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోశ దిక్కట్టుకొనుట, బిగుసుకొని ఉండడం మున్నగువాని నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా ఊపిరితిత్తులలోనికి. అక్కడి నుంచి శ్వాసనాళం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరిచి. కర్మాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. పసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకొ (Mendaco) తెచ్చుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడగల దన్న హామీ వుంది.

ప్రకటన

డార్కు రూమ్ అసిస్టెంట్లుగ ట్రెయినింగ్ పొందుటకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు 20—6—1957 వరకు తీసికొనబడును. ట్రెయినింగ్ 1—7—1957న ప్రారంభమగును. ఈ కోర్సు విశాఖపట్నం, కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆరు నెలల కాలము ఉండును.

వివరములును, నిర్ణీతమైన దరఖాస్తు ఫారమును విశాఖపట్నం, కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్ వద్దనుంచి పొందవచ్చును. ఏ సబ్ ట్రెజరీలో గాని, ట్రెజరీలో గాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు ఖాతాకు 'XXVII Medical J. Miscellaneous' అను పద్దుక్రింద ఎనిమిది అణాలు మాత్రమే (0.50 న. పై.) చెల్లించి ఆ చలానును స్వంత అడ్రసువ్రాసి, చాలినంత స్టాంపు అంటించిన కవరును వివరముల కొరకును, దరఖాస్తు ఫారము కొరకును పంపు ప్రతి దరఖాస్తుతోను చేర్చి పంపవలెను. నగదు అంగీకరింపబడదు. ఉత్తరములు అధికారపదవి పేరిటనే గాని, సూపరింటెండెంట్ గారి పేరట పంపకూడదు.

డాక్టర్ యం. కృష్ణమూర్తి, ఎం. ఎస్.ఎఫ్. ఆర్. సి. ఎస్.,
సూపరింటెండెంట్, కింగ్‌జార్జి ఆసుపత్రి,
విశాఖపట్నం.

కావలెను

సరసమైన ప్రీమియం రేట్లుగల మోటార్ ఇన్సురెన్సుకు ప్రాతినిధ్యం వహించుటకు ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఫీల్డు ఆఫీసర్లు, ఏజంట్లు కావలెను.

వివరములకు:

MR. C. J. COLE,
The Motor Owners' Mutual Insurance Co., Ltd.,
103, Sarojini Devi Road, Upper Flat,
Secunderabad.
Madras Branch: 375, ESPLANADE, MADRAS-1.

స్థాపితము: 1945 సం. ది ఆంధ్రా ప్రావిన్షియల్ హోమ్యోపతిక్ మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్ (రిజిస్టర్డు) గుడివాడ (కృష్ణాజిల్లా).

ప్రిన్సిపాల్ డా. యం. గురురాజు, పోస్టు గ్రాడ్యుయేట్ ఆఫ్ హోమ్యోపతీ (యు. ఎస్. ఏ.) ఇండియా గవర్నమెంటు వారిచే అప్‌గ్రేడ్-చేయుటకు ఆమోదింపబడియున్నది. మరియు ఆంధ్రరాష్ట్ర గవర్నమెంటువారిచే గ్రాంటు యివ్వబడుచున్నది. ఈ కాలేజి తిరిగి జూలై 6వ తేదీని తెరువబడును. ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేయవచ్చును. ఎక్కువ క్వాలిఫికేషన్ గలవారికి ప్రాధాన్యత యివ్వబడును. దరఖాస్తుకు ఆఖరు 30-6-57 తేదీ. హాస్టలు, హోస్టలు, డిస్పెన్సరీ మొదలగు అన్ని సౌకర్యములు గలవు. స్త్రీలకు కొలది సీట్లు మాత్రమే ప్రత్యేకింపబడినవి. ప్రాస్పెక్టసు అప్లికేషను ఫారమునకు 1/- తపాల బిళ్లలు పంపవలయును. ఇతర వివరములకు: డా. ఇ. రామగోపాలరావు, సెక్రటరీ అండ్ రిజిస్ట్రారు.

ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమి.

ప్రకటన

టి. ఎస్. ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

మద్రాసు - నాగపట్నం/స్ట్రెయిట్స్ సర్వీసు

1957 జూన్ నెలలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాపించిన ప్రదేశములనుండి బెర్తులు లేని ప్రయాణికులను ఎక్కించుకొనుటమీద భారత ప్రభుత్వము విధించిన కట్టుబాట్ల దృష్ట్యా పై స్టీమరును మద్రాసు/ సింగపూరు ప్రయాణమునుంచి ఉపసంహరించుటకును, ఈ అవకాశము తీసికొని సంవత్సరములో ఉత్తరోత్తా మట్టము పెట్ట నవసరములేకుండ ఇప్పుడే సర్వే పూర్తి చేయుటకును నిశ్చయింపబడినది.

ఇందుమూలముగ జూన్ నెలలో ఈ స్టీమరు సింగపూరు, స్ట్రెయిట్సు రేవులు చేరుటకుగాను 29వ తేదీన మద్రాసునుంచిన్ని, 30వ తేదీన నాగపట్నం నుంచిన్ని సాగింపవలసి యున్న ప్రయాణములు రద్దుచేయబడినవి.

ఈ స్టీమరు సర్వే 23-7-1957 లోపున పూర్తికాగలదు గనుక ఇది ఆతేదీన మద్రాసునుంచి మరల ప్రారంభించి అప్పటినుంచి తన సర్వీసును యథాప్రకారము నిరంతరాయముగ సాగించుచుండ గలదు.

జూన్ నెల ప్రయాణమును రద్దుచేయుటవలన ప్రయాణికులకు కలిగిన ఇబ్బందికి మిక్కిలి విచారించుచున్నాము. కాని, సర్వీసు దృష్ట్యా, ఇప్పుడున్న పరిస్థితులలో సాధ్యమైనంతవరకు ఇదియే ఉత్తమమైన ఏర్పాటుగ ప్రయాణికులు గ్రహించగలరని ఆశించుచున్నాము.

ఏజంట్లు:

కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

టెలిఫోన్ నం. 4972/3 టెలిగ్రాంలు: "EASTSHIPCO"

సంగ్రహ ప్రకటనలు

కావలెను

రైల్వే టెలిగ్రాఫ్ సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను అండ్ అసిస్టెంటు స్టేషను మాస్టరుగను శిక్షణపొందే నిమిత్తం S.S.L.C. ప్యాస్ లేక తప్పినటువంటి అభ్యర్థులు, అభ్యర్థినులు కావలయును. ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారమ్‌కు 50 నయాపైసలు పంపవలయును.

Superintendent, Andhra Telegraph & Wireless Training College, Seelam Vari St., Guntur-1

గాంధీ మెమోరియల్ హైస్కూలు,
పెద్దపూడి, తూర్పుగోదావరిజిల్లా.

ఒక హైస్కూలు అసిస్టెంట్, బి.ఏ. డిగ్రీతో ట్రెయినింగు పొందినవారికి ప్రాధాన్యము.
ఒక ట్రెయినింగు పొందిన మాథెమేటిక్స్ అసిస్టెంటు,
ఒక హిందీ పండితుడు.
ఒక గ్రేడు 1 తెలుగు పండితుడు.

గవర్నమెంటు స్కేళ్ల ప్రకారం స్కేళ్ళు, డి. ఏ. ఇవ్వబడును. దరఖాస్తులు దిగువ తెల్పినవారికి 15–6–57 వ గాని ఆలోపునగాని చేరవలెను.

కరెస్పాండెంటు.

ఏజంట్లు కావలెను

కొత్తగా దిగుమతి చేసిన మా గ్యారంటీ స్విస్ అండ్ జర్మన్ రిస్టు వాచీలకు, టైంపీసులకు, గోడ గడియారములకు మంచి కమిషన్‌మీద ఆర్డర్లు బుక్‌చేయడానికి ఏజంట్లు కావలెను.

వివరములకు:
VIJAYARAJAN WATCH Co.
P. B. 3068, BOMBAY-3

ప్రకటన

శ్రీ క్షత్రియ రాజ రామరాజుగారికి
మేనేజింగు పార్టనరు
శ్రీ విజయలక్ష్మి సుగరు మిల్సు, తణుకు.

మన వగైరాల శ్రీ విజయలక్ష్మి సుగర్ మిల్సు తణుకు, Chief Chemist Chief Engineer గార్ల మన ఉభయులకు పంపిన రిపోర్టుల ననుసరించి సదరు మిల్లు సరిగా పని చేయుటకు కాపిటలు వర్కు క్రింద సుమారు రు. 75,000/-వరం భరించే పద్ధతినిన్నీ, సదరు రిపోర్టులలోని యితర రిపేర్లు సుమారు రు. 35,000/— మేనేజింగు పార్టనరు లెస్సీ భరించే పద్ధతినిన్నీ నేను, మీరు, మరి కొంతమంది కలసి వ్రాసుకొన్న 4—2—57 తేదీగల రిజిష్టరీ పార్టనరు షిప్పు దస్తావేజు 22 క్లాజు ననుసరించి సదరు సుగరు మిల్సు యీవత్తు 31—5—58 వరకు పని చేసుకొనగలందులకు మన ఫరంకు రు. 75,000/- (డెబ్బదిఅయిదువేల రూపాయలు) కౌలు మొత్తం క్రింద నేను యిచ్చుటకు మీకు యిందు మూలముగా ఆఫరు చేయుచున్నాను. మిగతా వివరములు రిజిష్టరు నోటీసు ద్వారా తెలియపర్చడమైనది.

ఇట్లు,
శి. బుచ్చయ్య చౌదరి,
మేనేజింగు పార్టనరు,
శ్రీ విజయలక్ష్మి సుగర్ మిల్సు, తణుకు.

బళ్లారి మునిసిపాలిటీ, బళ్లారి.

ఇందుమూలముగ ప్రజలకు తెలియ జేయునదేమన, సత్యనారాయణ పేట టౌన్ ప్లానింగ్ స్కీము ఏరియా, సర్వే నం. 851, 435 అండ్ 942 లలో అభివృద్ధి చేయబడి సౌకర్యములు అమర్చబడియున్న 45 ప్లాట్లు దిగువ సంతకముదారుచే 29–6–57 వ వేలము షరతులకు లోబడి వేలము వేయబడును. వేలము షరతులు ఆఫీసులోజాలలో ఏరోజునైనను దిగువ సంతకముదారు వద్దనుంచి పొందవచ్చును:

లే-ఔటును, ఇతర వివరములును ప్రజలు ఆఫీసు దినములలో ఏదినమునైనను సా. 3, 5 గం. మధ్య ఆఫీసులో చూచుకొనవచ్చును.

(సం) టి. కె. కృష్ణన్,
కమిషనరు, 8–6–57.

వేలం అమ్మకము

స్టీల్‌బాడీ, మంచి టైర్లుఅరు, క్రొత్త బ్యాటరీ కలిగి ప్రశస్తమైన కండిషనులోఉన్న ఫోర్డు 3 టన్నులారీ (MSY8359) 16–6–57 ఉ. 10 గం. లకు మద్రాస్, 3/18, మౌంట్‌రోడ్డువద్ద వేలం వేయబడును. మద్రాస్, మద్రాసు–1.

ప్రకటన

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీలు

లైబ్రేరియన్‌షిప్‌లో డిప్లమాకోర్సు వాల్తేరు యూనివర్సిటీ కాలేజీలో 1957–58 ఎకడమిక్ సంవత్సరము మొదలు ఆరంభింప బడునని ఇందు మూలముగ ప్రకటించడమైనది. ఈ యూనివర్సిటీలో ఒక డిగ్రీ పరీక్ష ప్యాసయిన వారికి ఒక సంవత్సరము.

ప్రాస్పెక్టసు దరఖాస్తు ఫారములకు 10"×4"ల సైజు కవరును, కవరుమీద తమ అడ్రసువ్రాసి చీట్లు అంటించి పంపుచు వాల్తేరు, యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ గారికి (వారిపేరటగాక వారి హోదా పేరట) వ్రాయవలెను. దరఖాస్తులు తీసికొనుటకు ఆఖరు తేదీ 1957 జూన్ 15.

(ఉత్తరువున)

వాల్తేరు 7–6–1957 — కం. కె. రంగధామరావు, ప్రిన్సిపాల్

పి. బి. యస్. కాలేజి, నిడుబ్రోలు.

ఈ కాలేజి 17–6–57 న తిరిగి తెరువబడును.

కోర్సులు: ప్రీ-యూనివర్సిటీ కోర్సు.

పార్టు I ఎ: ఇంగ్లీషు
డిటో బి: తెలుగు లేక హిందీ
పార్టు II: దిగువ తెల్పిన సబ్జక్టుల కాంబినేషన్లు కలవు:
గ్రూప్ ఎ: (1) మాథెమాటిక్స్ 2 ఫిజికల్ సైన్సు
గ్రూప్ బి: (1) ప్రపంచ చరిత్ర-ప్రాచీనము అండ్ ఆధునికము.
(2) భారతదేశ చరిత్ర అండ్ సివిక్సు మరియు భారత రాజ్యాంగ ప్రాథమిక విషయములు.
(3) ఎకనమిక్సు మరియు జాగ్రఫీ

బి. ఎ. (ప్యాస్)
పార్టు I ఇంగ్లీషు
పార్టు II తెలుగు లేక హిందీ
పార్టు III గ్రూప్ IV-హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (హిస్టరీ మెయిన్)
గ్రూప్ V-హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (ఎకనమిక్స్ మెయిన్)

అడ్మిషనులు 15వ తేదీ సోమవారంనాడు ప్రారంభింపబడును. 25 న. పై. ల స్టాంపులు గాని, రొక్కముగాని చెల్లించి ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్‌గారి వద్దనుంచి పొందవచ్చును.

సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్.

వేలం నోటీసు

తొట్లవల్లూరు పంచాయితీ తాలూకు వీధి లాంతర్లు, బర్నర్లు వగైరా సామానులు 24–6–57 వ తేదీ సాయంత్రం 2 గంటలకు తొట్లవల్లూరు పంచాయితీ ఆఫీసులో, సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తిరిగి వేలం వేయబడునుగావ, పాట పాడదలచినవారు. రు. 25/-లు ధరావతు చెల్లించి, పాటలో పాల్గొనవలసినదిగా, ఇందుమూలముగా తెలియజేయటమైనది. మిగతా వివరములు పంచాయితీ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

కె. గోపాలరావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 139
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
14-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

వర్ష ఋతువు

న్యూఢిల్లీ, జూన్ 12—ఈ ఏడు జూన్‌నుంచి సెప్టెంబరు వరకు కురవగల వర్షాలు వింధ్యకు దక్షిణ ప్రాంతంలో సాధారణంగాను, వాయవ్య ప్రాంతంలో అసాధారణంగాను వుండవచ్చునని తోస్తున్నది. ఇండియాలో వర్షాలు కురవడానికి ఉపకరించగల వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులను పరిశీలించిన పిమ్మట భారత వాతావరణ శాస్త్రపరిశోధకశాఖ ఈ అభిప్రాయానికి వచ్చింది.

కృష్ణా పుష్కరాలకు స్పెషల్ ట్రెయిన్‌ల రద్దు

విజయవాడలో శీతజ్వరం హెచ్చుగా వున్నందున రాష్ట్ర ప్రభుత్వం సూచన ప్రకారం నిర్ణయం

ఒరిస్సా గవర్నర్‌గా నియమించబడిన శ్రీ సుక్తంకర్

రష్యాపై లెబనాన్ ఆరోపణలు

మాస్కో ప్రచురించడంపై డాక్టర్ మాలిక్ విమర్శ

బీరూట్, జూన్ 12—తన ఆంతరంగిక వ్యవహారాలలో రష్యా జోక్యం పెట్టుకొంటున్నట్లు చేసిన ఫిర్యాదుకు రష్యా తాను యిచ్చిన సమాధానాన్ని ప్రకటించడాన్ని లెబనాన్ విదేశాంగ మంత్రి నేటిరాత్రి విమర్శించాడు.

లెబనాన్ విదేశాంగమంత్రి డాక్టర్ చార్లెస్ మాలిక్ యిటీవల బీరూట్‌లోని సోవియట్ రాయబారి శ్రీ సెర్జికిక్‌టాక్‌తో సంభాషణ సందర్భంగా చేసిన ఆరోపణలు నిజంకావని సోవియట్ ప్రభుత్వం తన సమాధానంలో పేర్కొన్నది.

సంభాషణ వివరాలు రెండు పక్షాలు అంగీకరిస్తే నేగాని ప్రకటించ బడరాదనీ, ఈసందర్భంలో లెబనాన్‌తో ఎట్టి సంప్రతింపు జరగలేదనీ లెబనాన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

జ్వరంతో వున్నవారు స్నానం చేస్తే, నిమోనియా వస్తుందని హెచ్చరిక

యాత్రికులకు వైద్య సౌకర్యంకోసం ప్రత్యేకపు ఏర్పాట్లు

విజయవాడ, జూన్ 13—

కృష్ణా పుష్కరాలకు వచ్చే ప్రయాణీకుల కోసం సదరన్ రైల్వే వారు ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లన్నింటిని విజయవాడలోను దాని పరిసరాలలోను శీతజ్వరం హెచ్చుగా వున్న కారణాన నేడు రద్దు చేశారు.

విజయవాడ, డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ యం. ఎస్. మూర్తిగారు, నేడు ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సూచన ప్రకారం, విజయవాడకు పుష్కర ప్రయాణీకులను తీసుకొనిరావడానికి తీసుకొని వెళ్లడానికిగాను ఏర్పాటుచేసిన 54 స్పెషల్ రైళ్లను రద్దుచేశా మన్నారు.

పన్నెండు సంవత్సరాల కొకసారి వచ్చే కృష్ణా పుష్కరాలు ఈ ఏడాది జూన్ 21, జులై రెండు తేదీల మధ్య వచ్చాయి.

అయితే విజయవాడలో గత వారం రోజులుగా శీతజ్వరం విపరీతంగా వ్యాపించింది. రోజుకు రెండువేలమందికైనా పట్టణంలో ఈ జ్వరం వస్తున్నట్లు అనధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

రైల్వే అధికారి శ్రీ మూర్తిగారు, నిన్న హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్‌గారిని, ప్రజారోగ్యశాఖ కార్యదర్శిని కలుసుకొని పుష్కరం ఉత్సవాలకు ఏర్పాట్లను గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలు జరిగేవరకు, ఈ వ్యాధి తీవ్రతను గురించి తనకు తెలియలేదని కూడా శ్రీ మూర్తిగారు అన్నారు.

కొంచెంగా శీతజ్వరం తగిలినవారైనా ఆకస్మికంగా కృష్ణానదిలో దిగి స్నానంచేసినా, లేదా, నదిగట్టున కొంచెంసేపు నిలబడినా, నిమోనియా వ్యాధి రాగల ప్రమాదం కలదని తనకు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చిందని కూడా ఆ రైల్వే అధికారి చెప్పారు.

విజయవాడకు, దానిపరిసరాలకు వెళ్లే ప్రయాణీకులకు రైలు టిక్కెట్లు అమ్మడాన్ని కూడా తగ్గించాలని, టీకాలు వేయించుకున్నట్లు, ఇంజక్షను తీసుకున్నట్లు సర్టిఫికేట్ వున్నవారికే రైలు టిక్కెట్లు అమ్మించాలని కూడా బహుశా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రైల్వే అధికారులను కోరవచ్చునని శ్రీ మూర్తిగారు సూచించారు.

ఈ సందర్భంలోనే రైల్వే, రెవిన్యూ అధికారులు రేపు ఇక్కడ ఆరోగ్యశాఖ డైరెక్టర్లతో సమావేశమై తగు చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

వైద్య సౌకర్యాలు

హైదరాబాద్, జూన్ 12—వేర్వేరు ప్రాంతాలలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ప్రబలివున్న దృష్ట్యా కృష్ణా పుష్కరం సందర్భంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఎదుర్కోడానికి విజయవాడ పట్టణంలో తాత్కాలికంగా 1,000 మంచాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వైద్య శాఖవారు ఏర్పాటు చేస్తున్నారు.

పుష్కరం కమిటీవారి సహకారంతో తాత్కాలికంగా ఈవెయ్యిమంచాలు పాఠశాలలలోను, ఇతర పబ్లిక్ భవనాలలోను ఏర్పాటు చేయబడగలవని తెలుస్తున్నది.

ఇన్‌ఫ్లుయెంజా వచ్చినప్పటినుంచి దాని వ్యాప్తిని బట్టిచూస్తే పుష్కరానికి వచ్చే యాత్రికులలో దాదాపు నూటికి సగంమందివరకు ఆస్పత్రిసౌకర్యాలు అవసరం కావచ్చునని వైద్య శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరానికి పదిలక్షల మందివరకు యాత్రికులు వస్తే మరింత ఎక్కువమందికి వైద్య సౌకర్యాలు కలిగించవలసి రాగలదని భావింపబడుతున్నది.

పుష్కరం ఉత్సవాన్ని స్థానికోత్సవంగా ప్రకటించాలని రాష్ట్రంలోని వైద్య, ప్రజారోగ్య శాఖాధికారులు చేసిన సూచన గురించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారు. పుష్కరాన్ని స్థానికోత్సవంగా ప్రకటించేటట్లయితే యాత్రికులు అధిక సంఖ్యాకులుగా రావడానికి జరుగుతున్న స్పెషల్ రైళ్లను నడవడం వంటి సౌకర్యాలను రద్దుపరచవచ్చునని సూచించబడింది.

ఈ సూచనను రాష్ట్రప్రభుత్వంవారు కనక ఆమోదిస్తే, స్పెషల్ రైళ్లను నడవడానికి చేసిన ఏర్పాట్లను రద్దు పరచవలసిందిగా ఇండియా ప్రభుత్వానికి వ్రాస్తారట.

ఈ విషయంలో ఇలా వుండగా, విజయవాడ పట్టణంలో కృష్ణా పుష్కరం సందర్భంలో సమృద్ధిగా నీటి సప్లయికి, పారిశుద్ధ్యానికి ప్రజారోగ్య శాఖాధికారులు తగు ఏర్పాట్లను చేస్తూనే వున్నారు.

టీకాలు వేయించుకొనని యాత్రికులకు విజయవాడ రావడానికిగాని, విజయవాడకు 50 మైళ్లలో వున్న స్టేషన్‌లకు వెళ్లడానికిగాని టిక్కెట్లు ఇవ్వరాదని రైల్వే బోర్డువారు ఇప్పటికే సూచనలు ఇచ్చారు.

హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని జ్వరాల

(మిగతా 5 వ పేజీలో)

మంత్రి గోపాలరెడ్డిగారికి ఇన్‌ఫ్లుయెంజా

(మన విలేకరి)

నెల్లూరు, జూన్ 13—ఆర్థిక శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి నిన్న మధ్యాహ్నం ఇన్‌ఫ్లుయెంజా తగిలింది. ఆయన తన గ్రామమైన బుచ్చిరెడ్డిపాలెంలో చికిత్స పొందుతున్నారు. టెంపరేచర్ 102 డిగ్రీ లున్నది.

నిన్న సాయంకాలం జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ జె. డబ్ల్యు. శామ్యూల్ శ్రీ గోపాలరెడ్డిగారిని పరీక్షించారు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొనవలసిందని ఆయన సలహా యిచ్చారు.

ఈ జిల్లాలో ఆరు రోజుల పర్యటం చేసే నిమిత్తం మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సోమవారంనా డిక్కడికి వచ్చారు. జబ్బుపడ్డంతో ఆయన పర్యటన కార్యక్రమం రద్దు అయింది.

నెల్లూరులో ఇన్‌ఫ్లుయెంజా తగ్గుముఖం పట్టలేదట

నెల్లూరు, జూన్ 13—నెల్లూరులో ఇన్‌ఫ్లుయెంజా యింకా తగ్గుముఖం పట్టలేదు. ఫ్లూ తగిలినవారు సుమారు 30 మంది మునిసిపల్ అంటు వ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడ్డారు. ప్రైవేటు డాక్టర్లు యిచ్చే సమాచారాన్ని బట్టి ఫ్లూ తగిలినవారు దాదాపు ప్రతి కుటుంబంలోను వున్నారని తెలుస్తున్నది.

కార్మికశాఖ పార్లమెంటరీ కార్యదర్శి

న్యూఢిల్లీ, జూన్ 13— ఇండియా ప్రభుత్వం ప్లానింగ్‌శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యల్. యన్. మిశ్రా కార్మిక మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించబడినారు. ప్లానింగ్, కార్మికశాఖలు రెండింటికీ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాయే నన్న సంగతి పాఠకులకు విదితమే.


ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమించబడిన శ్రీ సచార్

కొత్త ఫ్రెంచి ప్రధానిగా మానోరీ నియామకం: పార్లమెంట్ ఆమోదం

పారిస్, జూన్ 12—

కొత్త ఫ్రెంచి ప్రధానిగా శ్రీ మారిస్ బర్జెస్ మానోరీ నియామకాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నేడు ఆమోదించింది. శ్రీ బర్జెస్ నియామకానికి అనుకూలంగా 240 వోట్లు, వ్యతిరేకంగా 194 వోట్లు వచ్చినట్లు అధికారరీత్యా ధ్రువపరచబడింది.

శ్రీ బర్జెస్ మానోరీ రాడికల్ నాయకుడు. ఆయన వయస్సు 42 ఏళ్లు. 1883కు పిమ్మట ఫ్రాన్సుకు ప్రధానమంత్రిగా ఎన్నుకోబడిన పిన్నవయస్కుడు ఆయనే.

బ్రిటన్‌లో వలెనే ఆయన 14 మంది మంత్రులతో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేశాడు.

ఫ్రెంచి పార్లమెంటరీ సంప్రదాయాలను బట్టి చూస్తే శ్రీ బర్జెస్‌కు లభించిన మెజారిటీ చాలా స్వల్పమైనది. మాజీ ప్రధాని శ్రీ గై మోలె 1956 ఫిబ్రవరిలో ప్రధానిగా ఎన్నుకొనబడ్డప్పుడు ఆయనకు అనుకూలంగా ఫ్రెంచి పార్లమెంటులో 409 వోట్లు, వ్యతిరేకంగా 71 వోట్లు వచ్చాయి.

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ఫ్రెంచి ప్రతిఘటనోద్యమానికి నాయకుడుగావున్న శ్రీ బర్జెస్‌మానోరీ తన మంత్రివర్గం జాబితాను నేటి ఉదయం 10-45 కు (ఇండియా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం 3-15 గంటలకు) ప్రెసిడెంట్ కోటీకి అందజేస్తాడు.

శ్రీ బర్జెస్ మానోరీ ఎన్నికతో ఫ్రెంచి ప్రభుత్వంలో 22 రోజులనుంచి ఏర్పడ్డ విషమస్థితి తొలగింది.

అమెరికా ప్రోద్బలంతో జరిగిన సైనిక సంధులు

-తప్పుకోడానికి ఆస్ట్రేలియా యోచన

మాస్కో, జూన్ 12—

అమెరికా మద్దతుతో ఏర్పాటుచేయబడిన సైనిక కూటాలనుంచి ఆస్ట్రేలియా ఉపసంహరించుకొని, స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించాలని ఆస్ట్రేలియాలో ఉద్యమం ప్రారంభమై వృద్ధి గాంచుతున్నదని సోవియెట్ వార్తాసంస్థ సోవియెట్ స్కీ-ఫ్లాట్ నేడు ప్రచురించింది.

అమెరికాను అనుసరించడంవల్ల సంభవించగల "దారుణ ఫలితాల"ను ఆస్ట్రేలియా ప్రజలలో అనేకమంది గుర్తించగలిగారని కూడా ఆ పత్రిక ప్రచురించింది.

ఆ వార్తలో ఇంకా కింది విధంగా కలదు:—

"అమెరికాతో ఆస్ట్రేలియా చేసుకున్న సైనిక సంధిలోని కొత్త ఘట్టం ఆస్ట్రేలియా సైనిక దళాలను అమెరికా కీలుబొమ్మలను చేయడమే."

"ఆస్ట్రేలియాపట్ల అమెరికన్ సైన్యానికి ప్రత్యేకించి దాని సాయుధ బలాలకుగల ఆసక్తిని అర్థం చేసుకోవడం ఏమంత కష్టంకాదు. పారిశ్రామికంగా అభివృద్ధి గాంచిన కేపిటలిస్టు దేశాలు అన్నింటిలోను ఆస్ట్రేలియా ఒక్కటి మాత్రమే ఆగ్నేయ ఆసియాలోనే సంకుచితమైవున్న వలస రాజ్యాలకు దగ్గరగా వుంది."

"[illegible] అమెరికా కొనసాగించగల యుద్ధానికి, దక్షిణ పసిఫిక్ ప్రాంతంలో ఆస్ట్రేలియా తనకు స్థావరంకానగునని అమెరికా యుద్ధతంత్ర కార్యాలయం భావిస్తున్నది. అమెరికాతో చేసుకున్న సైనిక సంధి ఫలితంగా తమకు చేకూరగల దారుణ ప్రమాదాన్ని ఆస్ట్రేలియాలోని ప్రజలు అనేకమంది గుర్తించారు."

కాశ్మీర్ ప్రభుత్వం ఒక కోటి రూపాయల ఖర్చుతో రాష్ట్రంలో రహదారిమార్గాల అభివృద్ధికి ఒక కార్యక్రమాన్ని అమలుజరుపుతున్నది.

ఐసెన్‌హోవర్‌తో జపాన్ ప్రధాని చర్చ

మిక్కిలి ప్రధానమైనదని డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 12—వచ్చే వారంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు జపాన్ ప్రధాని శ్రీ నోబుసుకె కిషికి మధ్య జరుగనున్న సమావేశాలు అత్యంత ముఖ్యమైనవనీ యువి [illegible] సమయంలో జరుగుతున్నవనీ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ అన్నాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామా[illegible] ప్రపంచ వ్యవహారాలలోను [illegible] సాగించే సందర్భాన అగ్రస్థానం [illegible], జపాన్‌కు యితర ప్రపంచ రాజ్యాలకు మధ్యగల సంబంధాలలో కొత్త ఘట్టం ఏర్పడ్డట్టు భావించబడుతున్న ఈ సమయంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, తాను శ్రీ కిషితో నిర్మాణాత్మక కృషికి సంబంధించిన సంభాషణలు జరిపే అవకాశం కలుగుతున్నదని కూడా శ్రీ డల్లెస్ అన్నాడు.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

శ్వాస ఉబ్బస నివారణ !

శీఘ్రంగా, గుణకరమైన, రొమ్ము పడిసెపు ఉబ్బస నివారణ కోసం, హిమ్‌రోడ్స్' క్యూర్‌ను వాడి చూడుడు, ఇది, 87 ఏళ్లకు మించి ప్రపంచమంతటా లక్షలాది ఉబ్బస పీడితులకు నివారణ గలిగించింది.

హిమ్‌రోడ్స క్యూర్
మా 87వ సంవత్సరము ఉబ్బసపు ఔషధములందు ప్రత్యేకతగన్న నిపుణులచే తయారు చేయబడినది.

అజీర్ణము
మీరు చింతించుచున్నారా?

అజీర్ణ బాధితులు భోజనవేళం కెదురుచూడరు మరియు సంతుష్టిగా భుజించరు, తరుచుగా చింతా క్రాంతులనుచేయు ఈ యవక తపనలకు కారణము కడుపులోని అత్యధిక వాయువు. అజీర్ణవర్ధనిని క్రమబద్ధ్యస్థితికి తెచ్చు శమనకరమైన హరింప జేయు నివారణ అవసరం.

సంతుష్టిగా భుజించుటయెట్లు

'బిస్‌మాగ్' (Bismag) శీఘ్రవిముక్తిని కలిగించును. దాని వెల్లప్పుడూ దగ్గరనుంచుకొనుడు. భోజనానంతరము సేవించిన యెడల 'బిస్‌మాగ్' (Bismag) కడుపును శీఘ్రముగా శమనపర్చును మరియు అత్యధిక వాయువును హరింపజేయును. మీ జీర్ణము మామూలుగా సక్రమ చర్యను జరుపు మందును గనుక మీరు మరోమారు సంతుష్టిగా భుజింపగలరు.

'బిస్‌మాగ్' (Bismag)' ఆర్తినుండి శీఘ్ర విముక్తికి, దుర్ధ్యము లేక మాత్రలు.

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్
టెండర్లు
గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, అడ్మినిస్ట్రేటివ్ బ్లాకులో ఎలక్ ఏర్పాటు చేయుటకు టెండర్లు 2–7–57 వరకు పొడిగింప
జె. శాంతయ్య, ఇంజనీర్ (జనరల్), ఆంధ్రప్రదేశ్.

మూత్ర పోటు
మూత్ర పిండ, మూత్రాశయాల లోపాలవల్ల వచ్చే వ్యాధులు వెన్ను పోటు, కీళ్ల వాతం, అతి మూత్రం, రాత్రిళ్ళ నిద్రలేమి, నరాల దౌర్బల్యం, మోకాళ్ల వాపు, తలదిమ్ము, తల నొప్పి ఇటులు, కళ్లకింద ముడుతలు వాటన్నిటిని పెకలించి నివారించకోడానికి మందుల దుకాణంనుంచి సిస్టెక్స్ (Cystex) తెప్పుకోండి. 30 ఏళ్లగా కోట్లకొంది రోగులకు సిస్టెక్స్ (Cystex) సాయం చేసింది. తృప్తిగా లేకపోతే డబ్బు వాపసు ఇస్తామన్న హామీ సిస్టెక్స్ (Cystex)కు వుంది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఉచిత ఆయుర్వేద రిఫ్రెషెన్ క్లాసులు 15 వ తేదీ జూన్ 57 నుండి ప్రారంభింపబడనున్నవి ఒక బ్యాచి 10 దినములవరకు జరుగును. ప్రతి క్లాసుకు 60 అభ్యర్థులు తీసుకోబడుదురు వివరములకు 4 అణాలు ఎం. ఒ ద్వారా పంపండి. ఆయుర్వేద విద్యాస్థానము, పి. ఒ. జమ్మికుంట. (సి రైల్వే)

ఏజంట్లు కావలెను

సాయిబాబా వక్కపొడి కంపెనీ (రిజిష్టర్డు 2181) పొట్లం 1కి, 1 నయాపైసె స్పెషల్ పొట్లం 1కి 2 నయాపైసె సాదా ఒక గ్రోస్ ప్యాకెట్ రు 40/— స్పెషల్ ఒక గ్రోస్ ప్యాకెట్ రు 72/—. మరియు సువాసన తిలకం, సుప్పం, అగరువత్తులు కూడా మా వద్ద లభించును. మీ ప్రాంతాలకు ఏజెయోగదార్లు
కె రామచంద్రన్ చెట్టియార్, 20, సుబ్రహ్మణ్యమొదలి వీధి, మద్రాసు—1

కావలెను

మా వుత్తమ తరగతి జంపఖానాలకు, పక్కి దుప్పట్లకు ఏజంట్లు కావలెను కొద్దిపాటి డిపాజిటు
Apply to: The Gnanam Textiles, Jambai, post (via) Bhavani.

చాక్లెట్లు, టి పొట్లాలకు డిస్ట్రిబ్యూటింగ్ యేజంట్లు కావలెను కమీషన్‌లేక రు 50 జీతం రు. తె బ్యాటా. దరఖాస్తులో మీ వయస్సు, విద్య పంపించండి. 25 న.పై. పోస్టు బిళ్ళలు పంపించి ఏజన్సీబాండ్లు శాంపిల్సు పొందండి. జీలనీ కాన్ఫెక్షనరీ వర్క్సు, పెనుగొండ,ప.గో.జిల్లా (A.P.)

ఆకివీడులో ఉష్ణోగ్రత 118 డిగ్రీలు

ఆకివీడు, జూన్ 11—9, 10 తేదీలలో ఆకివీడులో ఉష్ణోగ్రత 118 డిగ్రీలు వున్నది. ఉదయం 6 గంటలనుంచి రాత్రి 11 గంటల వరకు వడగాడ్పులు వీస్తున్నవి. ఎండ నిప్పులు చెరుగుతున్నది.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్లవెంకటేశ్వర రావు
1957 జూన్ 14, శుక్రవారం

కెనడా ఎన్నికలు

కెనడాలో మొన్న జరిగిన ఎన్నికల ఫలితంగా 22 ఏళ్ల అడ్డు లేకుండా అధికారం చలాయించిన లిబరల్ పార్టీ ఓడిపోవడం ఎంత ఆశ్చర్యమో, తలవని తలంపుగా కన్సర్వేటివ్ పార్టీ విజయం కాంచడం కూడా అంత విచిత్రమే.

ఎన్నికలకు ముందు పాత పార్లమెంటు సభలో లిబరల్ పార్టీకి చెందినవారి సంఖ్య 170 కాగా, కన్సర్వేటివ్ సభ్యుల సంఖ్య 51 మాత్రమే. జాతీయ, అంతర్జాతీయ విధానాలపై వెనుకటి ప్రభుత్వానికి పార్లమెంటులోనేమి, వెలుపల దేశంలోనేమి చెప్పదగిన ప్రాతికూల్యం పొడకట్టలేదు. కెనడా ప్రధాని శ్రీ సెంట్ లారెంట్, కెనడా విదేశాంగ మంత్రి శ్రీ లెస్టర్ పియర్సన్ ఉభయులు కూడా అంతర్జాతీయంగా కొంత పేరు ప్రతిష్ఠలను సంపాదించారు.

అంతకంటె విశేషం; వ్యవసాయంలో, పరిశ్రమలో, ప్రతి విషయంలోనూ కెనడా క్రమక్రమంగా అభ్యుదయం చెందుతూనే వున్నది. అందుచేత, రెండు దశాబ్దాలకు పైగా అధికారం వహించి దేశాన్ని ముందుకు తెచ్చిన లిబరల్ పార్టీ కెనడా ప్రజల అవిశ్వాసాన్ని చూరగొనడమేమి, క్రిందటి పార్లమెంటులో మొత్తం సభ్యుల సంఖ్యలో 5వ వంతు సయితం లేని కన్సర్వేటివ్ పార్టీ అధిక సంఖ్యాకబలంతో ఎన్నుకోబడడమేమి రాజకీయ జ్యోతిష్కుల లెక్కలను తారుమారు పరిచిన మాట వాస్తవం.

అయితే, లిబరల్ పార్టీ 22 సంవత్సరాలు అధికారం చేపట్టి వుండడమే (22 సంవత్సరాలే కాదు, 1930 మొదలు 1935 వరకు 5 ఏళ్ల మాత్రం మినహాగా, 1921 నుంచీ నిన్న మొన్నటివరకు ప్రభుత్వాధికారం లిబరల్ పార్టీ హస్తగతమే) దాని అవగుణంగా కెనడా దేశపు వోటరులకు తోచి ఉండవచ్చునేమో !

అదేమైనా, ప్రస్తుత పరిస్థితులలో కెనడాలో లిబరల్‌పార్టీ అధికారం కోల్పోవడం అంతర్జాతీయ రాజకీయాల దృష్ట్యా వాంఛనీయం కాదు. లోగడ 18 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా కెనడా ప్రధానామాత్య పదవిని చలాయించిన మెకంజీ కింగ్ హయాం నుంచి కూడా కెనడా తన స్వాతంత్ర్యానికి, వ్యక్తిత్వానికి ఏ మాత్రం భంగం లేకుండా పొరుగున వున్న యునైటెడ్ స్టేట్సుతో, కామన్‌వెల్త్‌లోని బ్రిటన్‌తో సంబంధ బాంధవ్యాలను పోషించుకుంటూ వస్తున్నది.

లిబరల్ పార్టీకి చెందిన సెంట్ లారెంట్ ప్రభుత్వం సయితం అదే విధంగా తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ అంతర్జాతీయ సమస్యలన్నిటిలో చాలావరకు అభ్యుదయకర విధానాలనే బలపరిచింది. ఇటీవల సూయజ్ వివాదంలో కెనడా అవలంబించిన పురోగామి దృక్పథమే అందుకు నిదర్శనం. అంతే కాదు; కామన్‌వెల్త్‌లో సమైక్యతకు కూడా కెనడా చాలావరకు తోడ్పడుతూ వచ్చింది.

విశేషించి, గత పది సంవత్సరాలలో ఇండియా, కెనడాల మధ్య స్నేహ సంబంధాలు వృద్ధి చెందాయి. అనేక సమస్యలలో ఇండియా, కెనడాలు శాంతి సాధన నిమిత్తం సహకరించాయి. మొన్నటి ఎన్నికల ఫలితంగా కెనడాలో ఇటుపై ఏ పార్టీ అధికారం చేపట్టినా, ఇండియా, కెనడాల మైత్రి ఇతోధికంగా వృద్ధి చెందగలదనీ, అంతర్జాతీయ రంగంలో కెనడా తాను నెలకొల్పిన ఉత్తమ సంప్రదాయాలకు వైదొలగదనీ ఆశిస్తున్నాము.

విమానాలనుంచి తనిఖీ చేయడానికి మండలం ఏర్పాటు

రష్యా సూచన పరిశీలనకు అట్లాంటిక్ వ్యవస్థ నిపుణుల సంఘస్థాపన సంభవమట

వాషింగ్టన్, జూన్ 11— ఒక దేశపు భూభాగాలను మరొక దేశం విమానాల నుంచి పర్యవేక్షించడానికి అవకాశం వుండాలనే ఐసెన్‌హోవర్ ప్రణాళికను పురస్కరించుకొని అట్టి పర్యవేక్షణకు మచ్చుకు యూరప్‌లో ఒక మండలాన్ని ఏర్పాటు చేయాలని రష్యా సూచన చేయగల పక్షంలో, దానిని పరిశీలించడానికి వుత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ నిపుణులతో ఒక వున్నతాధికార సంఘాన్ని నెలకొల్పాలని శ్రీ స్టాసెన్ సిఫారసు చేసినట్టు నేడిక్కడ తెలుస్తున్నది.

లండన్‌లో సమితి ఆయుధ విసర్జన సాధన వుపసంఘ చర్చలలో అమెరికా ప్రతినిధిగా పాల్గొంటున్న శ్రీ స్టాసెన్ తన ప్రభుత్వంతో సంప్రతింపులకై లండన్ నుంచి ఇక్కడకు తిరిగి వచ్చాడు.

విమానాల నుంచి పర్యవేక్షణకై వుత్తర ధ్రువ ప్రాంతంతోపాటు యూరప్‌లో కూడా ఒక మండలం కేటాయించబడాలని రష్యా పట్టుపట్టగలదనీ, ఇందుకు తాము అంగీకరించేదీ లేనిదీ త్వరలో నిర్ణయించుకొని చెప్పవలసిందిగా యూరప్‌లోని అమెరికా మిత్రరాజ్యాలను కోరగలదనీ శ్రీ స్టాసెన్ భావిస్తున్నట్టు ఇప్పటి రాజకీయోద్యోగులు విశదం చేస్తున్నారు.

తాను రష్యాకు ఆయుధ విసర్జనపై చేయనున్న క్రొత్త ప్రతిపాదనను గురించి క్రిందటివారం పారిస్‌లో చర్చించిన సందర్భంలో శ్రీ స్టాసెన్ ఈ సమస్యను గురించి ఆలోచించడం ప్రారంభించవలసిందిగా యూరోపియన్ దేశాల ప్రభుత్వ ప్రతినిధులను కోరినట్టు తెలుస్తున్నది.

స్టాసెన్ ప్రణాళికలో విమానాల నుంచి పర్యవేక్షణకు యూరప్‌లో ఒక మండలం కేటాయించబడాలనే సూచన ఏమీ లేదట. అయితే అట్టి మండలం యూరప్‌లో వుండాలని తాను కోరుతున్నట్టు ఏప్రిల్ 30 వ తేదీని రష్యా స్పష్టం చేసింది.

యూరప్‌లో కూడా ఒక మండలం కేటాయించబడాలని యూరోపియన్ రాజ్యాలు నిర్ణయించుకొనేవరకు వుత్తర ధ్రువప్రాంత మండలంపై తన దృష్టిని కేంద్రీకరించడమే అమెరికా ప్రస్తుత విధానమని తెలుస్తున్నది.

లండన్ చర్చలలో తిరిగి ఆలస్యం

లండన్, జూన్ 12—ప్రస్తుతం ఇక్కడ చర్చలు జరుపుతున్న సమితి ఆయుధ విసర్జన సాధన వుపసంఘం కనీసం వచ్చే శుక్రవారం వరకు తిరిగి సమావేశం కాకపోవచ్చునని నేడిప్పటి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

యూరప్‌లో విమానాల నుంచి తనిఖీ చేయడానికి మండలాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో విశదం చేశాడు.

బ్రిటన్‌లోని సోవియెట్ రాయబారి శ్రీ జాకబ్ మాలిక్ నేడు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో స్టేట్ మంత్రి కమాండర్ అలన్ నోబుల్‌ను కలుసుకున్నాడు.

అంబర్ చరఖా పరిశ్రమలో శిక్షణ

తెనాలిలో రెండు కేంద్రాలకు ప్రారంభోత్సవం

తెనాలి, జూన్ 8—తెనాలి తాలూకా, పెదపూడి గ్రామంలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (యం. యల్. ఏ) గారు అంబర్ చరఖా శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కె సత్యనారాయణ (డిప్యూటీ కలెక్టర్) గారు సభకు అధ్యక్షత వహించారు. పెదపూడి మహిళా సమాజం ఆధ్వర్యాన ఈ కేంద్రం ఏర్పాటు చెయ్యబడింది.

ప్రారంభంలో శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడు (కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్) గారు పతాకోత్సవం జరిపారు శ్రీ దేవభక్తుని రత్తయ్యగారు వందన సమర్పణ చేశారు. శ్రీ ప్రతివాది భయంకరాచార్యులు గారు పంచవర్ష ప్రణాళికపై ప్రభుత్వం వారి ఫిల్ము ప్రదర్శించారు.

ఇంటూరి మహిళా సమాజం ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన అంబర్ చరఖా కేంద్రానికి శ్రీ కె సత్యనారాయణ (డిప్యూటీ కలెక్టర్)గారు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ప్రారంభోత్సవం జరిపారు శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడు (డిప్యూటీ రిజిస్ట్రార్) గారు పతాకోత్సవం జరిపారు శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డిగారు వందన సమర్పణ గావించారు.

విజయవాడలో ఎగ్జిబిషన్

విజయవాడ, జూన్ 13—కృష్ణా పుష్కరాల సందర్భంలో యిక్కడ ఏర్పాటు చేసిన పారిశ్రామిక, వ్యవసాయక, సాంస్కృతి ప్రదర్శనానికి హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో మొత్తం 800 కొట్లు వున్నాయి. టెలివిజన్ ప్రదర్శనానికి కూడా ఏర్పాట్లు జరిగాయి.

అణ్వస్త్ర పరీక్షలు, అంతర్జాతీయ ఉద్రిక్తత

ప్రపంచ శాంతి సంఘం చర్చలు

కొలంబో, జూన్ 12—ప్రపంచశాంతి సంఘం నేడిక్కడ రెండు ఉప సంఘాలుగా చీలి చర్చలు జరిపింది. వీటిలో ఒకటి అణ్వస్త్ర పాటవ పరీక్షల సమస్యను గురించి, రెండవది ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించాయి.

రెండవ ఉపసంఘ సమావేశానికి డాక్టర్ జేమ్స్ ఎండికాట్ (కెనడా) అధ్యక్షత వహించాడు. ఈ చర్చలో ఇండియా ప్రతినిధులు పండిట్ సుందర్‌లాల్, పండిట్ సి. యన్. మాలవీయ, చిలీ ప్రతినిధి మిసెస్ అవా ఉగాల్డే, బ్రిటిష్ ప్రతినిధి శ్రీ ఐవర్ మాంటేగూ ప్రధానంగా పాల్గొన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల ఉపసంఘానికి ప్రొఫెసర్ పుల్రఫ్ (ఆస్ట్రేలియా) అధ్యక్షత వహించాడు. చర్చలో శ్రీ వాల్టర్ డి కీల్ (జర్మనీ), ప్రొఫెసర్ యసూయా (జపాన్), కాకాసాహెబ్ కలేల్కర్ (ఇండియా), శ్రీ కె. సైనోస్కి (జపాన్), మిసెస్ ఇజాబెల్ బ్లూం (బెల్జియం) పాల్గొన్నారు.

ఈ ఉపసంఘాలు తమ నివేదికలను రేపు సర్వసభ్య సమావేశానికి నివేదిస్తాయి.

ప్రపంచ శాస్త్రజ్ఞుల సభ

బెర్న్, జూన్ 12—అణ్వస్త్ర పాటవపరీక్షలు మానవాళికి తెచ్చిపెట్టగల మహానర్థాలనుగురించి చర్చించేనిమిత్తం రాజకీయాలతోనిమిత్తంలేకుండా అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల మహాసభ ఏర్పాటు చేయబడితే, ఆ మహాసభను స్విట్జర్లాండ్‌లో జరిపించడానికి అవసరమైన సకల సౌకర్యాలను ఒనగూర్చగలమని స్విస్ ఫెడరల్ విదేశాంగ శాఖాధిపతి శ్రీ మాక్స్ పెటిట్‌పియర్ నేడిక్కడ ప్రకటించాడు.

"గుంతకల్లు ఫ్లూ వ్యాపించిన ప్రాంతం"

జిల్లా కలెక్టర్ ప్రకటన

అనంతపురం, జూన్ 12— గుంతకల్లు మునిసిపల్ ఏరియా ఇన్‌ఫ్లుయెంజా ప్రాంతమని జిల్లాకలెక్టర్ శ్రీ కొండలరావుగారు నిన్నరాత్రి ప్రకటిస్తూ వ్యాధినివారణకు, వ్యాధి చికిత్సకు గట్టి చర్యలు తీసుకొనవలసిందిగా ఆరోగ్యశాఖాధికారులకు ఉత్తరువు చేశారు.

జిల్లాఆరోగ్యశాఖాధికారి అందజేసిన నివేదికలను ఆధారంచేసుకొనికలెక్టర్ పైని పేర్కొన్నవిధంగా ప్రకటనచేశారు.

సినిమా మేటనీ ప్రదర్శనాలను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తరువుచేశారు. ఫ్లూ రోగులను రైళ్లలో ప్రయాణంచెయ్యనివ్వకుండా వ్యాధి వ్యాపనిరోధించే చర్యలు తీసుకొనవలసిందని కలెక్టర్ రైల్వే అధికారులను కోరారు.

ఇంతకు ముందు గుంతకల్లులో 500 మందికి పైగా ఫ్లూతగిలినట్టు ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ రిపోర్టు చేశారు. గుంతకల్లులో ఫ్లూజాడ్య రూపం దాల్చి వ్యాపిస్తున్నదన్నారు.

ఫ్లూ రోగులను వేరు చెయ్యడానికి అనంతపురంలోని బేసిక్ ట్రెయినింగ్ స్కూలు బిల్డింగ్‌ను తాత్కాలికంగా స్వాధీనం చేసుకొనవలసిందని కలెక్టర్ వైద్యశాఖాధికారులను ఆదేశించారు.

రోగులను వేరుచేసి వుంచాడానికి చాలినన్ని షెడ్లు ఏర్పాటు చెయ్యవలసిందని మునిసిపల్ అధికారులకు ఉత్తరువు చేశారు.

ఫ్లూ రోగులని చెప్పబడినవారిని పరీక్ష చెయ్యగా వారిలో కొంతమందికి వచ్చినది "కారిజాండ్"గాని "ఫ్లూ" కాదని జిల్లా మెడికల్ ఆఫీసర్ కలెక్టర్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ విషయం రోగులరక్తం పరీక్షించగాతెలిసినదట

ఇప్పటికి ఫ్లూ రోగులని చెప్పబడే 60 మంది హాస్పిటల్ లోచేర్చబడ్డారు.

వ్యాధి నిదానం గురించి అభిప్రాయభేదాలుండడంవల్ల అనంతపురం ఫ్లూ ప్రాంతంగా కలెక్టర్ ప్రకటించలేదు.

చుట్టుపట్ల గ్రామాల నుంచి అనేకమంది ఫ్లూ రోగులు చికిత్సకై ఆసుపత్రికి వస్తున్నారు. విచారించగా ఈ పట్టణంలో 200 మంది వైశ్య కుటుంబాలు ఈ వ్యాధికి గురిఅయినట్టు తెలుస్తున్నది.

విశాఖపట్టణంలో ఇన్‌ఫ్లుయెంజా

విశాఖపట్టణం, జూన్ 12— ఇన్‌ఫ్లుయెంజా వ్యాధితో బాధపడుతున్న 135 మంది రోగులు విశాఖపట్టణం కింగ్‌జార్జి హాస్పిటల్‌లో చేర్చబడ్డారు.

ఈ ఆసుపత్రిలో ఇన్‌ఫ్లుయెంజా రోగులకు చికిత్స చేసే నిమిత్తం 200 మంచాలుగల వార్డు ఒకటి ప్రత్యేకించబడింది.

తాడిపత్రి, జూన్ 12—ఈ నెల 8 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు మునిసిపల్ మాజీ చెయిర్మన్ శ్రీ కర్నాటి రంగయ్యశ్రేష్ఠి గారి అధ్యక్షతను తాడిపత్రి ఆపరేషన్ సబార్డినేటు ఎలక్ట్రికల్ ఉద్యోగులు సమావేశమై క్రింది తీర్మానాలు ఆమోదించారు.

ప్రభుత్వం ఎన్ జి ఒ. లకు కలుగజేసిన సెలవు దినాలు అనగా క్యాజుయల్ లీవు, మెడికల్ లీవు, ప్రావిడెంటు ఫండు మొదలగు సౌకర్యాలు ఆపరేషన్ సబార్డినేటు ఎలెక్ట్రికల్ ఉద్యోగులకు కూడా కలుగజెయ్యాలి.

ప్రభుత్వం నెలకు రు. 100 లకు తక్కువ వేతనం తీసుకొనే వారికి నెలకు రు. 6—చొప్పున అదనపు కరువుభత్యం యివ్వాలి.

బ్యాంగ్‌కాక్, జూన్ 11— ఆగ్నేయఆసియా రక్షణ వ్యవస్థ కౌన్సిల్ ప్రతినిధులు సెక్రటరీ-జనరల్, డిప్యూటీ సెక్రటరీ-జనరల్‌ల ఎన్నికను గురించి చర్చించే నిమిత్తం రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభించిందని ఒక కౌన్సిల్‌వర్గంవారు నేడు అన్నారు.

బొంబాయి ద్విభాషారాష్ట్రం

ఇండియా ప్రభుత్వం పునరాలోచించాలని పండిట్ కుంజ్రూ సూచన

పూనా, జూన్ 12—బొంబాయి-ద్విభాషా రాష్ట్రం విషయమై ఇండియా ప్రభుత్వం లోగడచేసిన నిర్ణయాన్ని అది పరిశీలించక తప్పని పరిస్థితి ఏర్పడిందని సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ-అధ్యక్షుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ నేడొక ప్రకటన చేశారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘంలో శ్రీ కుంజ్రూ సభ్యుడు

మహారాష్ట్రాన్ని, గుజరాత్‌ను కలిపి ద్విభాషా రాష్ట్రాన్ని నిర్మించడం ద్వారా వివాద పరిష్కారానికి ఇండియా ప్రభుత్వం చూపినమార్గం మహారాష్ట్రులకేమి, గుజరాతీలకేమి, విదర్భ ప్రజలకేమి ఎంతమాత్రం సంతృప్తిని కలిగించలేదని కూడా ఆయన ఈ సందర్భంలో సూచించారు.

ఇండియా ప్రభుత్వ నిర్ణయంవల్ల ప్రజలలో కలిగిన అసంతృప్తి త్వరలో తొలగిపోదని వివరిస్తూ, ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయానికి సూచనగా పరిగణించగలిగినవైతే తన నిర్ణయాన్ని ఇండియా ప్రభుత్వం పునరాలోచించక తప్పని పరిస్థితి ఏర్పడినట్టేనని కూడా శ్రీ కుంజ్రూ అన్నారు.

బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని విభజించి మహారాష్ట్రం, గుజరాత్‌లను విభజించినపుడు బొంబాయినగరం విధిగా మహారాష్ట్రానికే చెందవలెనని కూడా ఆయన హెచ్చరించారు

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పండిట్ కుంజ్రూ పై విధంగా అన్నారు.

పెద్ద ద్విభాషా రాష్ట్రంలో తాము కలుపబడినందుకు నాగపూర్ పట్టణం ప్రాధాన్యం తగ్గిపోతున్నందుకు విదర్భ ప్రజలలో చాలామంది అసంతృప్తి చెందుతున్నారని, అసంతృప్తి కలిగివున్న ప్రజలను ఎంతోకాలం అట్టేవుంచడం సంభవం కాదని కూడా ఆయన అన్నారు.

ఇరిగేషన్ మంత్రి ఎన్నిక వివాదం

హైదరాబాద్‌లో విచారణ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 12—ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె వి నరసింగరావుగారి ఎన్నిక చెల్లనేరదని పేర్కొంటూ దాఖలు చేయబడిన ఎన్నికల పిటీషన్‌ను విచారించడానికి ఎలెక్షన్ ట్రిబ్యునల్ సమావేశాలు నేడిక్కడ ప్రారంభమైనాయి మద్రాసు హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ డబ్ల్యు ఎస్. కృష్ణస్వామి నాయుడుగారు ఎలెక్షన్ ట్రిబ్యునల్‌గా వున్నారు.

శ్రీ బద్రి విశాల్ పిట్టి ఎన్నికల పిటీషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగరంలోని బేగం బజారు నియోజకవర్గంనుంచి పోటీ చేయడానికి ఆయన దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించారు ఆ నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి శ్రీ నరసింగరావుగారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

రెస్పాండెంట్ శ్రీ నరసింగరావుగారి స్టేట్‌మెంటును ఆయన తరఫున హాజరైన న్యాయవాదులు శ్రీ ఎస్ ఎస్. రాఘవన్, శ్రీ బి. కె. శేషుగార్లు ట్రిబ్యునల్‌కు దాఖలు చేశారు.

రెస్పాండెంట్ స్టేట్‌మెంటుకు సమాధానంగా ఒక స్టేట్‌మెంటును దాఖలు చేయడానికి శ్రీ బి. సి. జైన్ సహాయంతో పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ వై. శివరామ శాస్త్రిగారికి రేపటివరకు కోర్టు అనుమతిని మంజూరు చేసింది.

జూన్ 14 వ తేదీన ఈ కేసు విచారణ ప్రారంభం కాగలదు

శ్రీ గిరిగారి పిటీషన్ విచారణ

పార్వతీపురం ద్విసభ్య నియోజకవర్గంనుంచి లోకసభకు శ్రీ డి సూరి దొర (సోషలిస్టు) గారి ఎన్నిక చెల్లనేరదని పేర్కొంటూ శ్రీ వి. వి. గిరి, (కాంగ్రెసు) గారు దాఖలు చేసిన ఎన్నికల పిటీషన్‌ను విచారణ జరపడానికి ఎలెక్షన్ ట్రిబ్యునల్‌గా మద్రాసు హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామినాయుడుగారు నియమితులైనారు

శ్రీ సూరిగారు రిజర్వు సీటుకు పోటీ చేసినారు జనరల్ సీటుకు పోటీ చేసిన శ్రీ గిరి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడుగార్ల కంటె హెచ్చువోట్లు పొందినందున ఆయన జనరల్ సీటుకు ఎన్నికైనట్టు ప్రకటించబడింది

ఆ నియోజకవర్గంనుంచి రెండు సీట్లలోను హరిజన అభ్యర్థులు గెలుపొందారు

శ్రీ గిరిగారు 600 కంటె తక్కువ వోట్లు తేడాతో వోడిపోయారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

జులై 3 వ తేదీన బడ్జెటు సమావేశం

హైదరాబాద్, జూన్ 13—ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ జులై 3 వ తేదీన హైదరాబాద్‌లో ప్రారంభంకాగలదు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు 1957–58 బడ్జెటు ప్రతిపాదించబడగలదు 5, 6, 8, 10 తేదీలలో బడ్జెట్టుపై చర్చ జరుగుతుంది. 11 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు డిమాండులపై వోటింగ్ జరుగుతుంది.

29 వ తేదీన అప్రాప్రియేషన్ బిల్లు ప్రతిపాదించబడగలదు. దానిపై 30 వ తేదీన వోటింగ్ జరుగగలదు.

మహా గుజరాత్ వాదులు బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని కోరడానికి, అలా కోరడంవల్ల బొంబాయి ద్విభాషా రాష్ట్రం శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం కలదని గుజరాత్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి ఈశ్వర్‌లాల్ దేశాయ్ ఒక ప్రకటన చేశాడు.

పశ్చిమాసియాను గురించి సోవియెట్ సూచన

—పాశ్చాత్యరాజ్యాల తిరస్కృతి

లండన్, జూన్ 12—

పశ్చిమ ఆసియా ప్రాంతంలో బలప్రయోగానికి ఒడిగటబోమని శపథం చేస్తూ అగ్రరాజ్యాలు ఒక ప్రకటన చేయాలని సోవియెట్ ప్రభుత్వం చేసిన సూచనను బ్రిటన్ నిన్న తిరస్కరించింది. ఈ సూచనను త్రోసిపుచ్చుతూ ఫ్రాన్సు, అమెరికాలు కూడా బ్రిటన్ వలెనే నిన్న మాస్కోలో సోవియెట్ ప్రభుత్వానికి లేఖలను అందజేశాయి.

సోవియెట్ ప్రభుత్వానికి ఈ సందర్భంలో బ్రిటన్ అందజేసిన లేఖలో క్రింది విధంగా వున్నది:

"సోవియెట్ ప్రభుత్వం ఏప్రిల్ 19 వ తేదీని పంపిన లేఖలో సూచించిన ప్రకారం కేవలం ఒక ప్రకటనను చేయడం పశ్చిమ ఆసియాలో శాంతి సంరక్షణకుగాని, ఆ ప్రాంత దేశాల స్వాతంత్ర్యాన్ని దృఢతరం గావించడానికి గాని ఏ విధంగాను దోహదకరం కాబోదని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నది

"పశ్చిమ-ఆసియాలో ఉద్రిక్తత ఏర్పడి వుండడానికి అరబ్-ఇజ్రాయెలీ వివాదమే ప్రధాన కారణమై వున్నది కనుక, ఆ ప్రాంతంలో ఉద్రిక్తతను తొలగించడానికి తోడ్పడాలంటే సోవియెట్ యూనియన్ పైన పేర్కొనబడిన వివాదం పరిష్కారం కావడానికి ముఖ్యంగా ప్రయత్నించాలని బ్రిటన్ అభిప్రాయపడుతున్నది. ఈ విషయమై సోవియెట్ ప్రభుత్వం ఇంతవరకు నిర్మాణాత్మకమైన సూచనలను వేటినీ చేసి వుండలేదు.

"తన చర్యలు, ముఖ్యంగా భద్రతా సంఘంలో పైన చేయబడిన సూచనలకు పూర్తిగా అనుగుణంగానే వున్నవని సోవియెట్ ప్రభుత్వం స్పష్టమైన నిదర్శనాలతో నిరూపించుకొనగల పక్షంలో బ్రిటన్ ఎంతైనా హర్షించగలదు.

"అంతేగాని, బ్రిటిష్ ప్రభుత్వాన్ని, దాని మిత్రరాజ్యాలను నిష్కారణంగా విమర్శించడం ద్వారాగాని, ఫిబ్రవరి 11, ఏప్రిల్ 19 తేదీలలో తాను వ్రాసిన లేఖలలోవలె అపోహ ద్యోతకమైన ప్రకటనలను చేయడం ద్వారా గాని సోవియెట్ యూనియన్ ఈ సమస్యా పరిష్కారానికి అణుమాత్రం దోహదం చేయజాలదు

"పాలస్తీనా వివాదానికి సంబంధించి ఆయుధాల సరఫరా విషయంలో పాశ్చాత్య రాజ్యాలు ఇన్ని సంవత్సరాల నుంచి ఏదో ఒక పక్షాన్ని అవలంబిస్తూ పక్షపాత వైఖరిని అనుసరిస్తున్నవంటూ సోవియెట్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు ముఖ్యంగా నిరాధారమైనవని బ్రిటిష్ ప్రభుత్వం ఖండిస్తున్నది క్రిందటి నవంబర్‌లో ఇజ్రాయల్, ఈజిప్ట్‌ల మధ్య పోరాటానికి స్వస్తి చెప్పించే వుద్దేశంతో బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు తీసుకున్న చర్య సందర్భంలో బాగ్దాద్ సంధి రాజ్యాలు ఆంగ్లో-ఫ్రెంచి విమానాలను తమ భూభాగాలలోని స్థావరాలను వినియోగించుకొనివ్వాలని చేయబడిన ఆరోపణ పూర్తిగా సత్యదూరమైనదని బ్రిటన్ ఖండిస్తున్నది. ఈ ఆరోపణను ఇందుకు సంబంధించిన ఇతర రాజ్యాలు ఇదివరకే అధికార రీత్యా ఖండించాయి కూడా. బాగ్దాద్ సంధి, ఆ ప్రాంతపు దేశాల సర్వస్వాతంత్ర్యానికి స్వస్తి చెప్పి, వాటి ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికి వినియోగించుకోబడిందనే ఆరోపణను కూడా బ్రిటన్ ఖండిస్తున్నది.

"సోవియెట్ యూనియన్ భద్రతా రక్షణకై సోవియెట్ ప్రభుత్వం శ్రద్ధ చూపుతూ ఆత్రపడుతున్నది దీనిని బ్రిటిష్ ప్రభుత్వం అర్థం చేసుకొనగలదు. తక్కిన దేశాలు కూడా తమ భద్రత విషయమై ఇంతగాను ఆత్రపడుతున్నవి. తమపై జరుగగల దురాక్రమణను సమష్టిగా ప్రతిఘటించడానికి, తమకు శ్రేయోభివృద్ధిని సంతరించుకొనడంకోసం పరస్పరం సహకరించుకోడానికి బాగ్దాద్ సంధి రాజ్యాలు సరిసమాన ప్రతిపత్తిగల స్వతంత్ర భాగస్వాములుగా ఏకమయేటట్టు పురికొల్పినది ఈ ఆత్రతే. బాగ్దాద్ రాజ్యాలు ఆత్మరక్షణకై తీసుకుంటున్న చర్యలను రష్యా ఎందుకు విమర్శిస్తున్నదో బోధపడదు.

"కేవలం రక్షణ కోసమే తమ వ్యవస్థను స్థాపించుకున్నామని బాగ్దాద్ సంధి రాజ్యాలు పదేపదే స్పష్టంగా ప్రకటిస్తూనే వున్నవి ఈ విషయాన్నే ఈ రాజ్యాలు ఇటీవల కరాచీలో జరిగిన తమ వ్యవస్థ కౌన్సిల్ మూడవ సమావేశంలో పునరుద్ఘాటించాయి కూడా. దీనిని సోవియెట్ ప్రభుత్వం గమనించే వుండాలి. దీనిని బట్టి బాగ్దాద్ రాజ్యాలకు సోవియెట్ యూనియన్‌పైగాని, మరే దేశంపై గాని ఎట్టి దురాక్రమణోద్దేశం లేదనడం స్పష్టమే."

అమెరికా లేఖ

నిన్న అమెరికా కూడా మాస్కోలో సోవియెట్ ప్రభుత్వానికి ఒక లేఖను అందజేస్తూ, మిత్రరాజ్య సమితిలో నిర్మాణాత్మక దృక్పథంతో కృషి చేసి, పశ్చిమ ఆసియా, సమస్యలను, ముఖ్యంగా అరబ్-ఇజ్రాయెలీ వివాదాన్ని పరిష్కరించ జేయడంలో తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

పశ్చిమ ఆసియాలో బలప్రయోగానికి ఒడిగట్టబోమని అగ్రరాజ్యాలు ఒక ప్రకటనచేయాలనే రష్యన్ సూచనను త్రోసిపుచ్చుతూ, ఎక్కడైనా సరే వివాదాల పరిష్కారం సందర్భంలో బలప్రయోగానికి పూనుకొనరాదన్నదే ఆదినుంచి కూడా తన విధానమై వున్నదని అమెరికా ఈ లేఖలో పేర్కొన్నది. మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని సూత్రాలను తు. చ. తప్పకుండా అనుసరించడం అన్ని దేశాలకు విధ్యుక్త ధర్మమై వున్నదని ఉద్ఘాటించింది.

ఫ్రెంచి సుందరితో అలీఖాన్ వివాహం

పారిస్, జూన్ 11—ఆగాఖాన్ కుమారుడు ప్రిన్స్ అలీఖాన్ ఫ్రెంచి సుందరి బెట్టినాను త్వరలోనే ఐర్లండ్‌లో వివాహం చేసుకోనున్నాడని 'ఫ్రాన్స్ కొయిర్' పత్రిక నేడు ప్రకటించింది.

ముఖ్యమంత్రి ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, జూన్ 13—గత ఆదివారం నాడు స్నానాలగదిలో జారిపడగా, గూడు జారిన మీదట ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు క్రమేణా కోలుకుంటున్నారు.

నిన్న ఎక్స్-రే తీసిచూచి, జారిన గూడు పాటున పడిందని చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు ఇంకా నొప్పితో బాధపడుతున్నారు ఆయన దెబ్బతగిలిన చేతిని కదపలేక పోతున్నారు.

ఆయన ఇంటివద్దనేవుండి ఫైళ్లు వగైరాలను చూస్తున్నారు.

సమితిలో కెనడా కొత్త ప్రభుత్వం వైఖరి

ఇప్పుడు మారవచ్చునట

అట్టావా, జూన్ 12— 22 సంవత్సరాలు శ్రీ లూయీ సెంట్‌లారెంట్ లిబరల్ పార్టీ అధికారానికి పిమ్మట కెనడాలో కన్సర్వేటివ్ ప్రభుత్వం రావడంతో గత పది సంవత్సరాలుగా మిత్రరాజ్యసమితిలో కెనడా అవలంబిస్తూ వచ్చిన వైఖరి యిప్పుడు మారవచ్చునని అనుకుంటున్నారు.

కెనడా విదేశాంగమంత్రి శ్రీ లెస్టర్ పియర్సన్ కొరియా, చైనావంటి పెక్కు సమితి సమస్యల వట్ల కెనడా విధానం పాశ్చాత్య రాజ్యాలలో కంటె ఇండియా వైఖరికే ఎక్కువ సన్నిహితంగా వుంటూ వచ్చింది

1950 లో కొరియాలో విషమస్థితి ఏర్పడినపుడు ఇండియా నాయకత్వంలో ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలు అక్కడ శాంతి స్థాపనకు సూచించిన చర్యలను కెనడా సమర్థించింది.

ఆ ఏడాదిలోనే చైనాను దురాక్రమణపర రాజ్యంగా ప్రకటించడానికి అమెరికా చేసిన ప్రతిపాదనకు అనుకూలంగానే చివరకు వోటు చేసినా, కెనెడియన్ ప్రతినిధులు అమెరికా వైఖరితో ఏకీభవించజాలమని స్పష్టీకరించారు.

పెక్కు సందర్భాలలో కెనడా తనతోటి పెక్కు ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకంటె ఎక్కువ ఉదారమైన దృక్పథాన్నే అనుసరిస్తూ వచ్చింది.

పశ్చిమ ఆసియాలో క్లిష్ట పరిస్థితి నెలకొన్నపుడు ఇండియా, సిలోన్‌వంటి ఏషియన్ దేశాలను కామన్వెల్త్ నుంచి తప్పించడంకంటె ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థకు ముప్పు రావడానికైనా అంగీకరించడం కెనడా విధానంగా కనిపిసున్నదని కొందరు అన్నారు.

మిత్రరాజ్యసమితిలో చైనా సభ్యత్వం సమస్య పట్ల కూడా ఇండియా, కెనడాల మధ్య ఎక్కువ సాన్నిహిత్యం వుంది.

ఇప్పుడు కన్సర్వేటివ్‌లు బ్రిటన్‌పైనే ఎక్కువగా ఆధారపడవచ్చు ననుకొంటున్నారు

కన్సర్వేటివ్ నాయకుడు శ్రీ జాన్ డిఫెన్‌బేకర్ ఉద్యమాన్ని గమనించి వచ్చిన రాజకీయ పరిశీలకులు ఆయన ప్రభుత్వం అంతర్జాతీయ వ్యవహారాలలో 'ఏకాకి' విధానాన్నే అనుసరించవచ్చు ననుకొంటున్నారు.

సోషలిస్టు కో-ఆపరేటివ్ కామన్వెల్త్ ఫెడరేషన్‌పార్టీ నాయకుడు నేడు ఒకప్రకటనచేస్తూ ఏ సమస్యపైనైనా తాము లిబరల్స్‌తో చేతులు కలిపితే సోషల్ క్రెడిట్‌పార్టీ కలిసివచ్చిన ప్రభుత్వ బలాన్ని త్రోసివేయగలదని, మిగిలిన కొలదిమంది ఇండిపెండెంట్లు కూడా ప్రతిపక్షంతో చేతులు కలిపితే కొత్త ఎన్నికలు జరిపే పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొనగలదనీ కూడా ఈయన అన్నాడు.

ఏమైనప్పటికీ ప్రాక్పశ్చిమ ప్రపంచాల సమస్యల పరిష్కారంలో ఎక్కువ కృషి చేసిన విదేశాంగ మంత్రి శ్రీ లెస్టర్ పియర్సన్‌ను సమితి చర్చలో యిక పాల్గొనకపోవడం ఒక లోటుగానే కనిపించవచ్చు.

కొవ్వూరు తాలూకాలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు కృషి

నిడదవోలు, జూన్ 13—కొవ్వూరు తాలూకా కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన సంఘం అధ్యక్షుడు శ్రీ వేగి వీరన్న, కార్యదర్శి శ్రీ బిక్కిన సత్యన్నారాయణగార్లు వ్యవసాయ శాఖామంత్రి తిమ్మారెడ్డిగారిని కలుసుకుని, కొవ్వూరు తాలూకాలో కొంతమంది పెద్దలు, పంచదార ఫ్యాక్టరీ నిర్మాణం నిమిత్తం రెండు సంవత్సరాలుగాచేసినకృషిఫలించనందున,తాలూకా రైతు మహాసభను ఏర్పాటుచేస్తున్నామని, ఆ మహాసభలో సహకార పద్ధతిపై పంచదార ఫ్యాక్టరీ స్థాపనకు అవకాశాలు పరిశీలించి స్థాపనకు కృషిచేస్తామని, ఆ మహాసభకు ప్రారంభోత్సవం చెయ్యవలసిందని కోరినారు వారికి అనువగుతేదీ తెలియపరచినచో, మహాసభ ఏర్పాటు చురుకుగా చేయబడుచున్నవని మంత్రికి చెప్పారు.

మంత్రి తమ కార్యక్రమం ఆలోచించి తెలియపరచెదనని వాగ్దానంచేశారు.

విజయవాడలో ఎండ తీవ్రత

విజయవాడ, జూన్ 12—మూడు రోజులుగా విజయవాడలో ఎండలు మండిపోతున్నవి. రాత్రింబగళ్లు హోరున వడగాడ్పులు వీస్తున్నవి. గన్నవరం అబ్జర్వేటరీలో నిన్న ఎండవేడిమి 108 డిగ్రీ లున్నట్టు తెలిసింది.

పత్తికొండ ఉపఎన్నిక ఫలితం

స్వతంత్ర అభ్యర్థి గెలుపు

హైదరాబాద్, జూన్ 12—కర్నూలుజిల్లా, పత్తికొండ నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన బై-ఎలెక్షన్‌లో శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి (స్వతంత్ర) గారు ఎన్నికైనారు.

క్రిందటిసారి ఈ సీటులో కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ పి. హనుమంతరెడ్డిగారి మృతి కారణంగా ఈ బై-ఎలెక్షన్ జరిగింది. అందులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భీమిరెడ్డిగారు వోడిపోయినారు. వోట్ల వివరాలు ఇవి.

శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి (స్వతంత్ర) 17,663 శ్రీ భీమిరెడ్డి (కాంగ్రెసు) 12,893 చెల్లనివోట్లు 4. మొత్తం వోటర్ల సంఖ్య 52,077 పోలైన వోట్లు 30,556.

స్వతంత్ర అభ్యర్థి శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారిని కమ్యూనిస్టులు బలపరచారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం జరిగిన బై-ఎలెక్షన్‌లలో ఇది మూడవది. తక్కిన రెండు బై-ఎలెక్షన్‌లలో ఒకటి కడప జిల్లాలోని ప్రొద్దుటూరులోను, తూర్పు గోదావరి జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గంలోను ఈ సంవత్సరం ఆదిలో జరిగాయి. ప్రొద్దుటూరు బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు వోడిపోయి తన సీటును కోల్పోయింది భద్రాచలం బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు గెలిచి, కమ్యూనిస్టులనుంచి ఆ సీటును సంపాదించింది.

నూనె శుద్ధి కర్మాగారాలు

కలకత్తాలో కూడా స్థాపనకు అవకాశాలు కలవట

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 12— అస్సాంలో లభ్యం కాగల క్రూడ్‌ఆయిల్‌ను శుద్ధి చేయడానికి బీహార్‌లోని బరౌనీలో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈశాన్య భారతంలో నూనె గనుల అభివృద్ధికి రెండు దశలుగా ఉద్దేశించిన పథకం ప్రకారం, కలకత్తాలో కూడా మరొక నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి కూడా అవకాశాలు కలవని, అభిజ్ఞవర్గాలవారు వూహిస్తున్నవి.

అస్సాంలో నూనెశుద్ధి కర్మాగార స్థాపనకు సంబంధించిన ఆందోళన సమసిపోయినందున, ఆ ప్రాంతంలో విరివిగా అభ్యం కాగల క్రూడ్ ఆయిల్‌ను పూర్తిగా వెంటనే వినియోగించుకొనడానికిగాను బరౌనీ నూనె శుద్ధికర్మాగార స్థాపనకు తగిన ఏర్పాట్లు త్వరగా చేయాలని, కేంద్ర ప్రభుత్వం, ఉక్కు, నూనెలు, గనుల శాఖవారు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కర్మాగార స్థాపనకు సంబంధించిన పూర్తి నివేదికను సిద్ధపరచడానికి విదేశ నిపుణుల నియామక మనేది త్వరలోనే జరిగిపోగలదట కూడా.

ఈ నూనెశుద్ధి కర్మాగార స్థాపనకు సిఫారసులు చేసిన నిష్ణుల కమిటీవారు వరుసక్రమంలో కలకత్తా, బరౌనీ, ధూబ్రి (అస్సాం) అనేమూడు స్థలాలను కర్మాగార స్థాపనకు అనువైనవిగా సూచించారు. చివరకు రవాణా సౌకర్యాలు, ఆర్థికంగా వున్న వెసులుబాటు దృష్ట్యా, బరౌనీలో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు ఇండియా ప్రభుత్వం తుది నిర్ణయాన్ని చేసింది.

అస్సాం నూనె గనులనుంచి బరౌనీకి, కలకత్తాకు ఏర్పాటు చెయ్యవలసిన బ్రహ్మాండమైన నూనె సప్లయి పంపులకుగాను కనీసం 84 కోట్ల రూపాయిలు ఖర్చు కాగలదని అభిజ్ఞవర్గాలు అంచనావేస్తున్నవి. బరౌనీ కర్మాగారంలో 15 నుంచి 20 లక్షల టన్నులవరకు నూనె శుద్ధి చేయడానికి మాత్రమే అవకాశం వున్నప్పటికి, 35 నుంచి 40 లక్షల టన్నులవరకు నూనె సప్లయి చేయగల పంపులను ఏర్పాటు చేయడంద్వారా, అస్సాం నూనె గనులలోని అదనపు క్రూడ్ ఆయిల్‌ను కలకత్తాకు రవాణాచేసి, అక్కడ నుంచి దానిని విదేశాలకుగాని, దేశంలోని యితర నూనె శుద్ధి కర్మాగారాలకుగాని ఎగుమతి చేయవచ్చునని భావిస్తున్నారు.

ఒకనేళ బరౌనీలోను, కలకత్తాలోను కూడా నూనె శుద్ధి కర్మాగారాల స్థాపనకు కేంద్రం నిర్ణయించే పక్షంలో, ఒక్కొక్కదాని ఉత్పాదక శక్తి పది లక్షల టన్నులకు మించదని భావిస్తున్నారు. అస్సాంలోని క్రూడ్ ఆయిల్ నంతటికి కలకత్తా కర్మాగారంలో తక్కువ ఖర్చుతో శుద్ధిచేయడానికి అవకాశం వున్నప్పటికీ, దేశంలో రవాణా సౌకర్యాలదృష్ట్యా బరౌనీ కేంద్రానికే హెచ్చు ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది. బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్ సౌకర్యాలు బరౌనీలో నే వున్నాయి.

బరౌనీలో 15 లక్షల టన్నుల నూనెను శుద్ధి చేయడానికి అవకాశాలు కలవని ప్రస్తుతం అంచనా వేస్తున్నప్పటికీ, స్పష్టంగా ఇంత నూనెను అక్కడ ఉత్పత్తిచేయవచ్చునని అధికార వర్గాలు కచ్చితంగా చెప్పలేకుండా వున్నాయి. ఈశాన్య భారతంలోని నూనె గనులను దీర్ఘకాళ ప్రాతిపదికపై వినియోగానికి, నూనెపరిశ్రమలో కొత్తగా కానవస్తున్న మార్పులకు అనువుగా యిప్పుడే తగిన పరిశీలనలు, ఏర్పాట్లు జరగాలని అంటున్నారు. అదీకాక, కొత్త రకం నూనెల ఉత్పత్తికి అనువుగా కూడా నూనె శుద్ధి కర్మాగారాలను స్థాపించుకోవలసివుంటుంది.

అందువల్లనే బరౌనీ కర్మాగారం ఉత్పాదకశక్తి పదిలక్షల టన్నులుగా వుండి, ఆ ప్రాంతంలో సులభంగా వినియోగించదగిన నూనెలను హెచ్చుగా ఉత్పత్తి చేయదలుస్తున్నారని, కలకత్తాలో ఉద్దేశిస్తున్న కర్మాగారాన్ని కొత్త రకం నూనెల తయారీకి ఉద్దేశిస్తున్నారని చెబుతున్నారు.

ఇరిగేషన్ మంత్రి

హైదరాబాద్, జూన్ 12—ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు కర్నూలులో జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు.

కామన్‌వెల్త్ ప్రధానులతో కాశ్మీర్ సమస్యపై చర్చకు పాక్ ప్రధాని ప్రయత్నం

—ఇండియా ఆయుధాలు కొంటున్నదని ఆరోపణ

కరాచీ, జూన్ 12—

కాశ్మీర్ వివాదం గురించి లండన్‌లో జూన్ 26 వ తేదీనుంచి ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొననున్న ఇతరదేశాల ప్రధానులతో ఇష్టాగోష్ఠిగా చర్చించడానికి పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్ది ప్రయత్నించగలడని తెలుస్తున్నది.

పాకిస్తాన్ పత్రికా విలేకరులకు ఈ సంగతి ప్రభుత్వప్రతినిధి తెలియజేస్తూ, కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగివున్న రాజ్యాల మధ్యగల సమస్యలు ఇలాంటి సమావేశంలో చర్చించడానికి వీలులేదు కనుక లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ సమావేశం ఎజెండాలో కాశ్మీర్ సమస్యకు స్థానం వుండదని కూడా చెప్పారు

కరాచీనుంచి జూన్ 20 వ తేదీనే బయలుదేరి లండన్ వెళ్లనున్న పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్ది సమావేశం తేదీకి చాలా ముందుగానే అక్కడికి చేరగలడు. ఈ వ్యవధిలో ఇతర దేశాల ప్రతినిధి వర్గాలను కలుసుకొని కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్ వైఖరిని వారికి తెలియజేసి, వారి సహాయ సహకారాలను పొందడానికి సుహ్రావర్ది ప్రయత్నించవచ్చునని కూడా ఈ వర్గాలవారు సూచించారు.

ఇండియాచే ఆయుధాల కొనుగోలు

ఇండియా విశేషంగా ఆయుధాలను కొంటున్నట్లు పాకిస్తాన్ పత్రికలు ప్రతిరోజూ ప్రకటిస్తున్న ఆరోపణలను గురించి కూడా కామన్‌వెల్త్ రాజ్యాల ప్రధానులతో పాకిస్తాన్ ప్రధాని చర్చించవచ్చునని, ఈవిధంగా ఇండియా ఆయుధాలను విశేషంగా ఖరీదుచేయడంవల్ల కామన్వెల్త్ రాజ్యాల ఆర్థిక నిల్వలపై దాని ప్రభావం వుండగలదని కూడా ఇతరదేశాల ప్రధానులకు పాకిస్తాన్ వివరించగలదట.

ఇండియా విశేషంగా భారీ యంత్రాలను, ఆయుధాలను విదేశాలలో ఖరీదుచేస్తూ వుండడంవల్ల, కామన్‌వెల్త్ సాధన సంపత్తి తగ్గిపోతున్నదని పాకిస్తాన్‌తో సహా ఇతర కామన్‌వెల్త్ రాజ్యాలు అన్నీకలసి-కూడబెట్టిన ధనాన్ని ఇండియా ఖర్చుచేస్తున్నదని ఇటీవల కొంతకాలంగా పాకిస్తాన్ పత్రికలు దుష్ప్రచారాన్ని ప్రారంభించినవి.

గత సంవత్సరం జులైనుంచి, ఈ సంవత్సరం జూన్‌లోపున భారీయంత్ర సామగ్రిని, అధునాతనమైన మారణాయుధాలను విదేశాలనుంచి దిగుమతి చేయడానికి 7,470 లక్షల పౌనులు ఖరీదుగల బంగారాన్ని, డాలర్లను ఇండియా ఖర్చు పెట్టిందని, కామన్‌వెల్త్ రాజ్యాలు అన్నీ చేరి కూడబెట్టిన ఈ బంగారాన్ని, డాలర్లను ఇలా ఇండియా మితిమీరి ఖర్చుచేస్తున్న విషయమై లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ సమావేశంలో "పెద్ద వివాదం" జరుగవచ్చునని గతవారం లండన్ విలేకరి పంపిన ఒక వార్తను "డాన్" పత్రిక ప్రచురించింది.

సింధు జలాల వివాదం

లాహోరు, జూన్ 12—సింధునదీ జలాల పంపకం గురించి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య గల వివాదంపై ప్రపంచ బ్యాంకి ప్రతినిధులు, పాకిస్తాన్ ప్రతినిధులు నేడు కూడా చర్చలు జరిపారు. వీరు ఈ సమస్యపై చర్చలు జరపడం ఇది రెండవ రోజు.

చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే వున్నదని, ఇది చాలా సునిశితమైన సమస్య కనుక ఈ చర్చలను గురించి పత్రికలు వూహాగానాలను ప్రచురించరాదని పాకిస్తాన్ అధికార వర్గాలవారు నేడు హెచ్చరించారు.

ఇండియా నీటిని సరఫరా చేస్తూ వుండడానికి ఆమోదిస్తే వివాదంలో పరిమితమైన కొంత భాగాన్ని పరిష్కర్త తీర్పుకు ప్రతిపాదించడానికి పాకిస్తాన్ ఆమోదించగలదని పాకిస్తాన్ వర్గాలవారు నేడు వెల్లడించారు

పరిష్కర్త తీర్పుకు ఏది ప్రతిపాదించబడినప్పటికీ, అది కాల్వనీటి పంపకం తగాయిదా పరిష్కారానికి మార్గంగా వుండాలని ఇండియాతో పాకిస్తాన్‌కుగల ఇతర వివాదాల పరిష్కారానికి కూడా ఇదే మార్గం కావాలని పాకిస్తాన్ వాదిస్తున్నదట.

తాము జరుపుతున్న చర్చలు కాల్వనీటి పంపకం తగాయిదాకుమాత్రమే పరిమితమై వుండాలని, ఇండియా పాకిస్తాన్‌ల మధ్య గత ఇతర వివాదాలతో దీనికి ఎలాంటి సంబంధం వుండరాదని ప్రపంచ బ్యాంకి నిపుణులు పట్టుపడుతున్నారట.

మరి రెండురోజులు ఈ చర్చలు జరుగవచ్చునని, ఆ తర్వాత మిస్టర్ ఇలిఫ్, ఆయన సలహాదార్లు న్యూఢిల్లీకి వెళ్లగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్‌పై పాక్ కొత్త తీర్మానం ముసాయిదా

బ్రిటిష్ నాయకులతో చర్చకు నూన్ లండన్ ప్రయాణం

కరాచీ, జూన్ 11— పాకిస్తాన్ విదేశాంగ శాఖామంత్రి మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నేడు లండనుకు బయలుదేరాడు అక్కడినుంచి న్యూయార్క్‌కు వెళ్లుతాడు.

తను లండన్‌లో మూడు నాలుగు రోజులు వుంటానని, న్యూయార్క్ వెళ్లేముందు బ్రిటిష్ ప్రధానిని శ్రీ మాక్‌మిలన్‌ను, విదేశాంగ శాఖా మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌ను కలుసుకుని చర్చిస్తానని అన్నాడు. న్యూయార్క్‌లో తను భద్రతాసంఘం ప్రతినిధులను కలుసుకుని ఈ నెలాఖరులో జరిగే కామన్‌వెల్తు ప్రధానుల మహాసభ వేళకు లండన్‌కు తిరిగి వస్తానన్నాడు.

భద్రతా సంఘం జారింగ్ నివేదికపై చర్చలు జరిపేటప్పుడు కాశ్మీర్‌పై ఆమోదింప జేయదలచిన తీర్మానం ముసాయిదాను వెంట తీసుకుని వెళ్లుతున్నారని పత్రికలు ప్రకటించాయే— అని ప్రశ్నించగా, అలాటి ముసాయిదా ఏమీ లేదన్నాడు.

మాలిక్ నూన్ ఈ ముసాయిదా పై లండన్‌లో బ్రిటిష్ నాయకులతోను, న్యూయార్క్‌లో మిత్రదేశ ప్రతినిధులనుతోను చర్చిస్తారని విశ్వసనీయ వర్గాలనుంచి తెలుస్తున్నట్టు ఈ వార్త అంటున్నది.

పాట్నా, జూన్ 11—స్థానిక ఆంగ్ల దిన పత్రిక "సర్చిలైట్" మే 31 వ తేదీన కాంగ్రెసు సభ్యుడు శ్రీ మహేశ్వర ప్రసాద్ నారాయణసింగ్, మాజీ రవాణా మంత్రిపై అసెంబ్లీలో చేసిన ఆరోపణలను, రికార్డునుంచి తొలగించాలని స్పీకరు ఉత్తరువు చేసినప్పటికీ, ఆ ఆరోపణలను ప్రచురించినందుగు; అలా చేయడం సభా హక్కులకు భంగం కలిగించడం అవునా, కాదా అనేది కమిటీ పరిశీలనకు పంపాలని బీహారు అసెంబ్లీ నేడు తీర్మానించింది. కాంగ్రెసు సభ్యుడు శ్రీ నవల్ కిశోర్ సింగ్ తెచ్చిన ఈ హక్కుల తీర్మానాన్ని నోటిమాట వోటు ద్వారా సభవారు ఆమోదించారు.

ఫిన్లాండ్‌కు రష్యా ప్రతిపాదన

తాను తలపెటిన కొత్త ఒడంబడికలో చేరమని

హెల్సింకీ, జూన్ 10— బాల్టిక్ సముద్రాన్ని తటస్థం చేసే ఒక పథకాన్ని సమర్థించవలసిందని రష్యా ఫిన్లాండ్‌ను కోరినట్లు నేడు యిక్కడి రాజకీయవర్గాలవారు అన్నారు.

ఫిన్లాండ్‌ను ప్రస్తుతం దర్శిస్తున్న సోవియట్ నాయకులు మార్షల్ నికొలై బుల్గానిన్, శ్రీ నికిటా క్రుశ్చేవ్‌లు సోవియట్ యూనియన్, స్వీడన్, డెన్మార్క్, పోలెండ్, తూర్పు, పశ్చిమ జర్మనీలు పాల్గొనగల ఒక ఒడంబడికలో చేరవలసినదిగా ఫిన్లాండ్‌కు ప్రతిపాదించారు ఈ ఒడంబడికపరంగా యుద్ధం సంభవిస్తే శత్రునౌకలకు బాల్టిక్ సముద్రంలో పయనించే అవకాశం లేకుండా చెయ్యవచ్చునని వీరు సూచించారు.

బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో, తదితర సోవియట్ ప్రతినిధులు నేడు ఫిన్నిష్ రాష్ట్రాలలో మూడు రోజుల పర్యటనను ప్రారంభించారు.

ఫిన్లాండ్ ప్రధాని ప్రొఫెసర్ వీనో సుక్సెలైనెన్, పార్లమెంటు అధ్యక్షుడు శ్రీ కారల్ ఆగస్ట్ ఫాగర్‌హోమ్, తదితర ఫిన్నిష్ ఉద్యోగులు రష్యన్ నాయకులతో కలిసి వోర్మిటాలా వ్యవసాయ కేంద్రాన్ని దర్శించారు. ఆ తర్వాత లాహిటీ పట్టణంలో సోవియట్ నాయకులకు పౌర సన్మానం జరిగింది.

శ్రీ పటాస్కర్

భోపాల్ ఆగమనం

భోపాల్, జూన్ 13—మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నియమించబడిన శ్రీ హెచ్. వి. పటాస్కర్ నేటి ఉదయం పంజాబ్ మెయిలులో ఇక్కడికి వచ్చారు. రేపు ఉదయం రాజభవన్‌లో ఆయన పదవీ ప్రమాణాన్ని స్వీకరిస్తారు.

శ్రీ పటాస్కర్‌కు గవర్నర్ పదవినుంచి విరమిస్తున్న డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు స్వాగతమిచ్చి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాసనాథకట్జూకు, తదితర మంత్రులకు ఆయనను పరిచయం చేశారు.

ఆసియా దూరప్రాచ్య సలహా సంఘానికి చెందిన దేశాల ప్రతినిధులు జూన్ 17 వ తేదీ నుంచి 24 వ తేదీవరకు మద్రాసులో సమావేశమై ఆసియా రాజ్యాలలో కుటీర పరిశ్రమల అభివృద్ధి గురించి చర్చిస్తారు.

అమెరికా అనుసరిస్తున్న కొత్త కలోనియలిజం

క్రమక్రమంగా సమస్త ప్రపంచాన్ని క్రమ్ముకొంటున్నదని చైనా విమర్శ

కొలంబో, జూన్ 11—

ప్రపంచంపై అమెరికా ఒక కొత్త తరహా కలోనియలిజాన్ని విధిస్తున్నదని చైనీస్ రిపబ్లిక్ సలహాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ క్వోమోజో యిక్కడ జరుగుతున్న ప్రపంచ శాంతి మహాసభ సమావేశంలో నేడు పేర్కొన్నాడు.

40 నిమిషాలపాటు చేసిన ప్రసంగంలో అమెరికా 'సహాయం' పేరున డాలర్లతోపాటు రాజకీయంగాను, సైనికంగాను షరతులు పెడుతున్నారని శ్రీ క్వోమోజో అన్నాడు

ఈ కొత్త కలోనియలిజం విధానం పాత కలోనియలిజం స్థానే తలయెత్తినదని ఆయన అన్నాడు

సమావేశం రెండవరోజున నేడు పదిగంటలసేపు సాగిన చర్చలలో శ్రీ క్వోమోజో ప్రసంగమే ముఖ్యమైనది 45 మంది ప్రతినిధులు, పరిశీలకులు ఆయన తన ప్రసంగం ముగించగానే హర్షధ్వానాలు చేశారు

చైనా ఎల్లప్పుడూ శాంతినే కాంక్షిస్తున్నదనీ, ప్రపంచ శాంతి సంక్షేమాలకు సంబంధించిన యావత్తు కృషిని చైనీస్ ప్రజలు సమర్థిస్తూనే వచ్చారనీ శ్రీ క్వోమోజో అన్నాడు.

చైనీస్ ప్రతినిధి ఇంకా ఈవిధంగా అన్నాడు

"ఈ సమావేశం చర్చిస్తున్న ప్రధానాంశాలలో ఒకటి యాటం, హైడ్రోజన్ బాంబుల నిషేధం. ఈ విషయంలో సమావేశం అభిప్రాయంతో చైనా పూర్తిగా ఏకీభవిస్తున్నది

"అమెరికా, బ్రిటన్, రష్యాల వద్దనే అణ్వస్త్రాలు వున్నవి ఈ అణ్వస్త్రాల పరీక్షలను, ఉపయోగాన్ని నిషేధించవలసినదని సోవియట్ యూనియన్ చాలకాలంగా ప్రతిపాదిస్తూ వుంది. ఇటీవల మే 28వ తేదీని శ్రీ క్రుశ్చెవ్ ఒక అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రతినిధితో ఇంటర్వ్యూ జరుపుతూ. అణ్వస్త్ర పరీక్షలు పూర్తిగా నిలిపివేయబడాలనే సోవియట్ యూనియన్ ఆభిలషిస్తున్నదన్నాడు అయితే అమెరికా, బ్రిటన్‌లు ప్రపంచ ప్రజాభిమతానికి వ్యతిరేకంగా ఏవేవో సాకులు చెబుతూ సోవియట్ ప్రతిపాదనలను నిరాకరిస్తున్నవి అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయడానికి కూడా తిరస్కరించినవి

అణ్వస్త్రాలను బేషరతుగా నిషేధించడం పైన, ఆయుధ విసర్జనపైన ఒడంబడిక కుదరడానికి వీలుగా సోవియట్ ప్రతిపాదనలను ఆంగీకరించవలసినదిగా బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలను కోరదగు హక్కు ప్రపంచానికి కలదనే మేము భావిస్తున్నాము

"అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానం శాంతికి దోహదకారికాదు అమెరికా యితర దేశాలలో సైనిక స్థావరాలను, రాకెట్ స్థావరాలను నిర్మించుకొంటున్నది తనకు తానై ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం పెట్టుకొంటున్నది గుత్తదారీ విధానాన్ని అనుసరిస్తున్నది. ఇతర రాజ్యాలపై ఆంక్షలు విధించి, సాంస్కృతిక ప్రతినిధివర్గాల మార్పు విషయంలో నిర్బంధాలు విధిస్తున్నది

"అమెరికాను మనం వ్యతిరేకించడం లేదు. అమెరికన్ ప్రభుత్వ విధానాలనే వ్యతిరేకిస్తున్నాం ఐసెన్‌హోవర్ ప్రణాళికను మనంవ్యతిరేకిస్తున్నామంటే వ్యక్తిగతంగా ఐసెన్‌హోవర్‌కు వ్యతిరేకంగా వున్నామని అర్థంకాదు. ఆయన గౌరవనీయుడైన ప్రముఖుడే కాని ఆయన పేరుతో విధించబడే కొత్త కలోనియలిజం ఈ గౌరవార్హతను తగ్గించివేస్తున్నది

"స్వతంత్ర" చైనాకు సహాయం

"అమెరికన్ ప్రభుత్వం యిప్పటికీ చాంగ్‌కైషేక్‌ను సమర్థిస్తూ, చైనీస్ భూభాగం తైవాన్‌ను ఆక్రమించుకొని వుంది. డల్లెస్, ఆయన సహచరులు 'స్వతంత్ర చైనాకు' 'సహాయం' చేస్తున్నామని చెబుతున్నారు ఏమిటి ఈ సహాయం ? ఏమిటి ఈ 'స్వతంత్ర' అన్న మాట అర్థం ? ఈ ప్రశ్నలకు తైవాన్‌లోని మా సోదరులు మే 14 వ తేదీన అక్కడ వున్న అమెరికన్ అపై తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చడం ద్వారా తగిన జవాబిచ్చారు

"తైవాన్‌లో వున్న ప్రజలు చైనీయులు చైనీస్ ప్రజలు ఏ కలోనియలిస్టు రాజ్యమైనా విధించబోయే బానిసత్వాన్ని సహింపజాలరు. జాతీయ చైతన్య ప్రదీప్తమైన ఏ దేశమైనా ఈ అభిప్రాయాన్నే సమర్థిస్తుంది

"సైనికంగా ఒత్తిడిపెట్టే అమెరికన్ విధానంపట్ల ప్రతిఘటన, ప్రాతికూల్యాలు హెచ్చాయి ఏనాడో గడిచిపోయిన సంఘటనల కోసంతాపత్రయపడవలదనేమేము పాశ్చాత్య రాజ్యాలలోని మా మిత్రులకు సలహా యిస్తున్నాము కలోనియలిజాన్ని గురించి అపభ్రమ లేవీ పెట్టుకోవలదని హెచ్చరించ గోరుతున్నాము కలోనియలిజం పూర్తిగా నిర్మూలించబడినపుడే ప్రపంచంలో వాస్తవిక సుస్థిర శాంతి నెలకొనగలదు అణుశక్తికంటె కూడా ప్రజలబలమే ఎక్కువ కనక మనకు సుస్థిర శాంతి లభించగలదు.

"అదేం చిత్రమో గాని చైనాపట్ల అమెరికా అనుసరిస్తూవచ్చిన శత్రుత్వ విధానం అనేక సందర్భాలలో చైనాకే సహాయకారిగా వుంటూ వచ్చింది. ఉదాహరణకు అమెరికా చైనాపై విధించి మూడేళ్లుగా కొనసాగించిన ఆంక్షలు చైనా ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు తోడ్పడినవి ఈ నిర్బంధాలవల్ల బ్రిటన్, జపాన్‌వంటి దేశాలే ఎక్కువగా యిబ్బంది పడ్డాయి

"బ్రిటిష్ ప్రభుత్వం స్వప్రయోజనాన్ని ఆశించే అమెరికానుంచి చైనాతో వాణిజ్యం సందర్భంగా అమలువగల నిర్బంధాలను సడలించింది బ్రిటన్ తీసుకొన్న ఈ చర్య పట్ల అనేక రాజ్యాలు సానుభూతిభావాన్ని వెలిబుచ్చాయి అమెరికన్ ప్రభుత్వం కూడా తన విధానంలో మరింత వాస్తవిక దృక్పథాన్ని అనుసరించదగు సమయం ఆసన్నమైంది

బెంగుళూరు మతాధికారి వినతి

బెంగుళూరు కేథలిక్ ఆర్చిబిషప్ థామస్ పోథక్‌మూరి ప్రసంగాన్ని భారతీయ ప్రతినిధి వర్గ సభ్యుడు పండిట్ సుందరలాల్ చదివారు కంట్రోల్స్, తనిఖీ విషయాలలో తగు కట్టుదిట్టాలపై ఒడంబడిక కుదరగానే అణ్వస్త్రాలపైన, వాటి పరీక్షలు నిషేధించబడాలన్న సూచనను తాను సమర్థిస్తానని ఆర్చిబిషప్ పోథక్‌మూరి అన్నాడు

జాపనీస్ విద్యార్థుల అంతర్జాతీయ యూనియన్ ప్రతినిధి శ్రీ యూజో తనాకా, ఇజ్రాయిల్ ప్రతినిధి షామీ డరెక్ డ్రెషెర్, శ్రీ గార్డన్ షాఫర్ (బ్రిటన్), శ్రీ ఓడోనెల్ (ఐర్లెండ్) దివాన్ మహబూబ్ ఆలీ (పాకిస్తాన్) లు కూడా నేటి సమావేశంలో ప్రసంగించారు

వీరంతా అణ్వస్త్ర పరీక్షల విరమణను సమర్థించారు

కేరళలో ఖైదీలు

సంకెళ్ల వేయరట

తిరువేంద్రం, జూన్ 12—ఖయిదీలకు బేడీలు వేయడాన్ని నిషేధిస్తూ కేరళ ప్రభుత్వం నేడొక ఉత్తరువు జారీచేసింది

ఇలా వుంచడానికి బదులు ఖైదీల వసతులు కొన్ని తగ్గించడం ద్వారా వారికి శిక్షలు విధించవచ్చునని కూడా కేరళ ప్రభుత్వం సూచించింది.

ఖైదీల పట్ల అనవసరమైన నిర్బంధాలను తొలగిస్తూ కేరళ ప్రభుత్వం జారీచేసిన ఈ ఉత్తరువులో ఖైదీల కిచ్చే దుస్తులపై ఆగౌరవకరమైన గళ్లు వుండరాదని, ఆంచేత పొట్టి చొక్కాలకు బదులు పెద్ద చొక్కా లివ్వాలని కూడా ప్రభుత్వం పేర్కొన్నది.

నార్లుతలో గాని, పాయఖానాలలో గాని సాగ త్రాగేవారిని అనుమతించవచ్చునని, అయితే వారు పనిలో వున్నపుడుమాత్రం సాగత్రాగడానికి వీలులేదనికూడా ఈఉత్తరువులో వివరించబడింది.

15 రోజుల కొక ఉత్తరాన్ని వ్రాయడానికి వారానికొకసారి ఖైదీతో వారి బంధువులు ఇంటర్వ్యూ చేయడానికి అవకాశం కల్పించబడింది.

జుట్టును బాగా అంటకత్తెర వేయించుకోవాలన్న నిర్బంధం కూడా సడలించబడింది .

యెమెన్‌పై బ్రిటన్ చర్యలు

జోర్డాన్ నిరసన

అమ్మాన్, జూన్ 12— జోర్డాన్ ప్రభుత్వము యిక్కడ బ్రిటిష్ రాయబారి కార్యాలయానికి నేడు ఒక సందేశం అందజేస్తూ యెమెన్‌పై బ్రిటిష్ చర్యలను నిరసించింది. ఈ చర్యలు ఆంగ్లో—ఆరబ్ సంబంధాలను క్లిష్టం చెయ్యగలవని కూడా అన్నది.

ఈ చర్యలను విరమించడానికి కృషిచెయ్యవలసిందని జోర్డాన్ కోరికను బ్రిటిష్ రాయబారి కార్యాలయం తమ ప్రభుత్వానికి తెలియజేయగలదనే తాను ఆశిస్తున్నానని జోర్డాన్ ప్రభుత్వం ఈసందేశంలో పేర్కొన్నదికూడా.

కయిరో నుంచి జోర్డానియన్ రాయబారి పయనం

కయిరో, జూన్ 11— ఈజిప్టులోని జోర్డానియన్ రాయబారి అబ్దుల్ మునీమ్ ఎల్ రిఫాయ్ నేడు కయిరోనుంచి అమ్మాన్‌కు విమానంలో వెళ్లిపోయాడు. జోర్డాన్ నుంచి బహిష్కరించబడ్డ ఈజిప్షియన్ మిలిటరీ అధికారి కర్నల్ హిలాల్ నేడు యిక్కడకు రాగానే ఈజిప్ట్‌కు వ్యతిరేకంగా జోర్డాన్‌లో సాగిన కుట్రకు వెంబడినే తాను సురక్షితంగా కయిరోకు రాగలగడం అదృష్టమే నన్నాడు. "మా లక్ష్యాల పట్ల మాకు విశ్వాసం వున్నది కవకనే ఆకుట్ర విఫలమైపోయిం"దని ఆయన అన్నాడు.

బొంబాయి, జూన్ 12—ఇండియా జీవిత భీమా కార్పొరేషన్ చెయిర్మన్‌గా, శ్రీ హెచ్. వి. పటేల్‌నుంచి, డిప్యూటీ చెయిర్మన్ శ్రీ జి. ఆర్ కామత్ జూన్ ఆరవతేదీన స్వీకరించారు. 1956 సెప్టెంబరునుంచి శ్రీ పటేల్ ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర: యునైటెడ్ పిక్చర్స్, విజయవాడ-2. సీడెడ్: వసంత అండ్ మహాత్మా పిక్చర్స్, గుంతకల్లు. నైజాము: శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, సికిందరాబాద్. మైసూర్: విక్రమ్ పిక్చర్స్, బెంగుళూరు-9. FLOODLIGHT

నాగార్జునసాగర్ డామ్
టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనికి సీలువేసిన టెండర్లు డామ్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, విజయపురి నార్తు పోస్టు, ఎడమ గట్టువద్దనున్నవారి ఆఫీసులో 30—6—57 తేదీ సా. 4 గంటలవరకు తీసికొనబడి అదే తేదీ సా. 4 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు సెట్టు 1 కి రు. 5.08 చెల్లించి వీరి వద్ద నుంచి పొందవచ్చును.

పనిపేరు: సిహెచ్. 85.5 నుంచి 89.00 వరకు నాన్—స్పిల్‌వే భాగమునకు మెయిన్ డామ్ త్రవ్వకము.

Excavation of Main Dam for Non-Spillway Portion from Ch. 85.5 to 89.00.

ధరావత్తు సొమ్ము మొత్తము: రు. 5,500
పనిపూర్తిచేయవలసిన కాలము: అయిదునెలలు.



నెల్లూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచప్రసిద్ధిగాంచిన నవరత్న కల్ప కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతి నెల సంచరించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.

నెల్లూరు:
ప్రతి నెల 14 వ తేదీ
ఉ. 7-30 నుండి మ. 12-30 గం. వరకు అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100

మద్రాసు:
ప్రతినెల 14 సా., 15 ఉదయం, సాయంత్రం అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫో: 84291.

హైదరాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ
తాజ్‌మహల్ హోటెల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591

యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
సేవించండి:
ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు; ఫిమ్మలా, బోదకాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం గ్గైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.
తిరిగి ఆరోగ్యమును కూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City, (India).
N. 18



కేంద్ర ప్రభుత్వోద్యోగుల పింఛను నిబంధనలలో ఉదారమైన మార్పులు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 12—ప్రభుత్వోద్యోగుల పింఛను నిబంధనలు, రిటైర్ అయినప్పుడు లేదా, ఉద్యోగంలో మరణించినప్పుడు చెల్లించే భరణం, కుటుంబాలకు యిచ్చే పింఛను వగైరాలకు సంబంధించిన కొత్త నిబంధనలను ఉదారంగా అమలు జరపాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

వయస్సు మీరినప్పుడు, అశక్తుడైనప్పుడు పరిహారంగా చెల్లించే పింఛను మొత్తాన్ని సాలుకు 6,700 రూపాయలనుంచి 8,100 రూపాయలకు పెంచాలని నిర్ణయించారు. పింఛను తీసుకోడానికి చేయవలసినంతకాలం ఉద్యోగంచేసినప్పుడు (10 నుంచి 30 సంవత్సరాలవరకు) చెల్లించవలసిన పింఛను మొత్తాలను కూడా యిదే నిష్పత్తిలో పెంచుతారు.

ఉద్యోగం నుంచి రిటైర్ ఆయినా, ఉద్యోగం నుంచి విరమించినా పూర్తి అర్హతతో చేసిన ప్రతి సంవత్సరం సర్వీసుకు సంవత్సరంలో పొందిన మొత్తం వేతనంలో 9/29 వంతులను, నెలకు 1,500 రూపాయలకు మించకుండాను, మొత్తం వేతనానికి 15 రెట్లకు తగ్గకుండాను భరణంగా ప్రతి ఆఫీసరుకు చెల్లిస్తారు. ఇప్పుడీ మొత్తాన్ని నెలకు 1,800 రూపాయలకు పెంచుతారు. చెల్లించవలసిన గరిష్ఠ మొత్తాన్ని 24,000 రూపాయలకు మించకుండా యిస్తారు.

ఇలా చేసిన కొత్త పింఛను నిబంధనలు 1957 ఏప్రిల్ 17 వ తేదీనుంచి అమలులోకి రాగలవు. ఒక ఆఫీసరు 20 సంవత్సరాలు ఉద్యోగం చేసి (ఇప్పటివలె 25 సంవత్సరాలు కాదు) ఉద్యోగంలో వుండగా మరణించినప్పుడు ఆయన కుటుంబానికి పింఛను చెల్లిస్తారు. ఇలా ఆ ఆఫీసర్ రిటైర్ కావలసిన తేదీనుంచి పది సంవత్సరాలవరకు చెల్లిస్తారు. ఇలా కనీసంగా చెల్లించే కుటుంబం పింఛను నెలకు కనీసం 30 రూపాయలు గాను, ఆ ఆఫీసర్ రిటైర్ అయిన తరువాత పొందదగిన పూర్తి పింఛను మొత్తానికి మించకుండాను వుంటుంది. ఇది కనీసం 20 సంవత్సరాలకు తగ్గకుండా సర్వీసు చేసిన ఆఫీసర్ ఉద్యోగంలో వుండగానే చనిపోయినా, లేదా, రిటైర్ అయిన తరువాత చనిపోయినా చెల్లించాలని కొత్త నిబంధనలను మార్చారు. అయితే, ఉద్యోగంలో వుండగా చనిపోయినప్పుడు ఆ ఉద్యోగి వయస్సు మీరిన తరువాత పుచ్చుకోవలసిన భరణంలో సగం మొత్తం ఆయన కుటుంబం పింఛనుగా యిస్తారు. రిటైర్ అయిన తరువాత మరణించినప్పుడు తీసుకుంటున్న పింఛనులో సగంమొత్తాన్ని నెలకు 30 రూపాయలకు తగ్గకుండాను, 150 రూపాయలకు మించకుండాను చెల్లిస్తారు. ప్రత్యేక సందర్భాలలో 20 సంవత్సరాలకు లోపు సర్వీసు చేసి మరణించిన ఆఫీసర్ల కుటుంబాలకు కూడా పింఛను చెల్లించడానికి వచ్చే అర్జీలను ఈ కొత్త నిబంధనల ప్రకారం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

పాత ప్రభుత్వోద్యోగులు తమకు ఈ కొత్త నిబంధనలు వర్తించాలా లేదా, పాత నిబంధనలు వర్తించాలా అనే విషయం నిర్ణయించుకొని ప్రభుత్వానికి తెలియజేయడానికి ఆరు నెలల వ్యవధిని యిచ్చారు.

చండీఘర్‌లో హిందీ రక్షాసమితిసత్యాగ్రహం

నిన్న, నేడు 23 మంది అరెస్టు

చండీఘర్, జూన్ 12—పంజాబ్ హిందీ రక్షణ సమితి సభ్యులు 10 మంది, వారిని బలపరచినవారు నలుగురు నేడు ఇక్కడ అరెస్టు చేయబడ్డారు.

వీరు పంజాబ్ సివిల్ సెక్రటేరియట్‌వద్ద సత్యాగ్రహం చేయడానికి వెళ్లుతుండగా పోలీసులు సెక్రటేరియట్‌కు ఒక ఫర్లాంగు దూరంలో వారికి అడ్డుతగిలి అరెస్టు చేశారు.

సమితికి అనుకూలంగా నినాదాలు చేస్తున్న మరి నలుగురు కూడా కస్టడీలోకి తీసుకోబడ్డారు.

ఈ పద్నాలుగుమందిని తర్వాత పోలీసులు ఒకవ్యాన్‌లో ఎక్కడికో తీసుకువెళ్లారు. ఒక స్థానిక మేజిస్ట్రేటు, పోలీసులు విడిగా లారీలలో వారివెంట వెళ్లారు.

నిన్న పాటియాలాకు 26 మైళ్ల ఆవల వదలిపెట్టబడిన తొమ్మండుగురు సత్యాగ్రహులు నేటేరాత్రికి తిరిగి చండీఘర్ చేరారు.

సత్యాగ్రహులు సెక్రటేరియట్ సింహద్వారం వెలుపలి కాలిబాటమీద అడ్డంగా పడుకున్నారు. వారిని ఎత్తి వ్యానులలో చేర్చడానికి కొంతసేపు పట్టింది. ఈ సంఘర్షణలో కొందరు సత్యాగ్రహుల దుస్తులు చినిగిపోయాయి కూడా.

నేడు వలంటీర్లు సెక్రటేరియట్ సిబ్బంది లోపలికి వెళ్లడానికి అడ్డు తగలలేదు. మంత్రుల కారులను మాత్రమే వలంటీర్లు అడ్డగిస్తారని సమితి నేడు ఉదయం ప్రకటించింది. కాగా, మంత్రి శ్రీ యాష్‌పాల్ సత్యాగ్రహులను పోలీసులు తొలగిస్తుండగా తన యింటికి కారులో తిరిగిపోయాడు.

మంత్రి శ్రీ యాష్‌పాల్ తప్ప మరే మంత్రి సత్యాగ్రహులు పూర్తిగా తొలగించబడేవరకు సెక్రటేరియట్‌కు రాలేదు.

సక్రమమైన అనుమతి పత్రాలు లేక భారత భూభాగమైన అస్సాంలో ప్రవేశించినందుకు ఒక మహిళతో సహా 12 మంది పాకిస్తానీ యువకులకు సిల్చార్ (అస్సాం) ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జూన్ 11 వ తేదీన ఒక వారం మొదలు ఏడు వారాలవరకు కఠినశిక్ష, జరిమానాలు విధించాడు.

మేలురకం వ్యవసాయ పద్ధతులు

మంత్రి డాక్టర్ దేశముఖ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 11— కేంద్ర సహకార శాఖా మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ నేడిచ్చట మాట్లాడుతూ వ్యవసాయక పరిశోధనల ఫలితాలను ప్రజలకు అందుబాటు చేయడంలో, హెచ్చుమంది సాగుదారులు వానిని ఆమోదించేటట్లుగా చేయడం అత్యవసరమని నొక్కి వక్కాణించారు. పరిశోధనల ఫలితాలను రైతులకు సరిగా వివరిస్తే పూర్తి ప్రయోజనాలు వుండగల వన్నారు.

కేంద్ర వ్యవసాయశాఖవారు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రచారకుల శిక్షణ పొందిన వారి సమావేశంలో డాక్టర్ దేశముఖ్ ప్రసంగిస్తూ జపాన్ పద్ధతి వ్యవసాయాన్ని, మేలురకం వ్యవసాయ పద్ధతులను దేశంలో విస్తరింప జేయడం అత్యవసరమన్నారు. మేలురకం విత్తనాలు మంచి ఎరువుల వాడకం, పంటల తెగుళ్ల నివారణకు రకారకాల మందుల వాడకంలో రైతులకు తగిన అలవాటు కలిగించినప్పుడు దేశంలో వ్యవసాయోత్పత్తి తప్పక పెరగగల దన్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 34 మంది యిక్కడ శిక్షణ పొందారు. వారిలో హెచ్చుమంది అనధికారులు వున్నారు.

వ్యయంపై పన్నులు చెల్లించవలసినవారు 6,000 మంది మాత్రమే

న్యూఢిల్లీ, జూన్ 11—

కేంద్ర ఆర్థిక మంత్రి కొత్తగా ఈ ఏడాది బడ్జెట్టులో ప్రతిపాదించిన ధనికుల ఖర్చులపై పన్ను అనేది చెల్లించేవారు, వ్యక్తులు గాని, కుటుంబాలుగాని దేశం మొత్తం 6,000 లకు మించి వుండవని నేడొక ప్రభుత్వ ప్రకటన జరిగింది.

సాలుకు 24,000 రూపాయలకు లోపున ఖర్చులు చేసేవారికి, ఏ పరిస్థితులలోను ఈ పన్ను వర్తించదని కూడా ఈ ప్రకటనలో వివరణ జరిగింది.

ఈ పన్నులను వ్యక్తి సొంతంగా చేసే ఖర్చులమీద విధిస్తారు. ప్రతి వ్యక్తికీ, కుటుంబాన్ని బట్టి పన్నులేకుండా కొంత ఖర్చు చేసే అవకాశమిస్తారు. అంతకుమించిన ఖర్చులు చేసినప్పుడు అదనపు మొత్తాల ఖర్చుమీద ఈ పన్ను విధిస్తారు.

ఈ పన్ను విధించడానికి జరిగే మదింపులలో పెట్టుబడులుగా పెట్టిన మొత్తాలు, పొదుపు చేసుకున్న మొత్తాలు చేరవు. ఖర్చులకు కూడా హెచ్చు మొత్తాన్ని (24,000) గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించి, అంతకులోపు ఖర్చులు చేసేవారికి ఈ పన్ను పడకుండా చేశారు.

అనవసరపు ఖర్చులను తగ్గింపజేసి, పొదుపరితనాన్ని పెంచడానికి ఈ పన్ను ఉద్దేశించబడింది. ఇంత ఖర్చు ఎక్కడనుంచి సొమ్ము తెచ్చి చేశాడన్నది దీనిలో పరిగణించరు. ఆదాయంనుంచి, లేదా పెట్టుబడులనుంచి, లేదా, తదితరంగా గాని, ఎలా సొమ్ము తెచ్చుకున్నప్పటికీ, దానితో సంబంధంలేకుండానే చేసిన హెచ్చు ఖర్చుమీద పన్ను విధిస్తారు.

ఈ పన్ను కంపెనీలకు వర్తించదు. వ్యక్తులకు, అవిభక్త హిందూ కుటుంబాలకు, వారిలో కూడా పన్ను చెల్లించే ఆదాయం 60,000 రూపాయలకు మించి వున్నప్పుడు మాత్రమే ఈ పన్ను విధిస్తారు. దేశంలో ఇలాంటి వ్యక్తులు, కుటుంబాలు 5,500 మాత్రమే వున్నాయి. ఆదాయాలలో వుండే వ్యత్యాసాలను బట్టి, ఉజ్జాయింపుగా ఆరువేలకు మించి వుండరని భావించవచ్చు.

వ్యక్తిగతమైన వాడకాలకు జరిగే ఖర్చులమీదనే ఈ పన్నును విధిస్తారు. కనక, వృత్తిలో వ్యాపారం తదితర వ్యాపకాలలో వ్యక్తిగతమైన వాడకంగా జరగని ఖర్చులను, అందుకు సంబంధించిన పెట్టుబడులను మినహాయింపు చేస్తారు. అలాగే పెట్టుబడులు, అదా చేసిన మొత్తాన్ని బహుమతులు, వివాహాలు, ధర్మ సంస్థల ఏర్పాట్ల కింద చేసిన ఖర్చులు కూడా మినహాయిస్తారు. పోతే మోటారుకార్లు, ఇంటిలోని సామానులు వంటి వానిమీద చేసిన ఖర్చులు అయిదు సంవత్సరాలమీద పంచుతారు. వాని ఖర్చులో అయిదోవంతును మాత్రమే ప్రతి సంవత్సరం ఖర్చులో చేరుస్తారు. కస్టమ్స్ సుంకాలు, విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న వ్యక్తిగతంగా వాడకానికి సంబంధించిన వస్తువులు మినహా అన్ని రకాలుగా చెల్లించే పన్నులను కూడా మినహాయింపు చేసారు.

ఈ విధమైన మినహాయింపులతో అంచనావేసిన వ్యక్తిగతమైన ఖర్చులు, కుటుంబంలోని సభ్యుల సంఖ్యను బట్టి యిచ్చే అలవెన్సు మొత్తానికి మించి జరిగినప్పుడు ఖర్చుల పన్నును విధిస్తారు. భార్యాభర్తలకు సాలుకు 24,000 రూపాయలు, పిల్లలు వుంటే, ఒక్కొక్కరికి, అదనంగా 5,000 రూపాయలు చొప్పున అలవెన్సు యిస్తారు. అవిభక్త హిందూ కుటుంబం అయితే, భార్యతో సహా కుటుంబ కర్తకు 24,000 రూపాయలు, ఆ తరువాత కుటుంబంలోని ప్రతి వాటా దారుకు 5,000 రూపాయల చొప్పున యిస్తారు. వివాహం కావలసిన పిల్లలకు వివాహం జరిగిన సంవత్సరంలో అదనంగా 5,000 రూపాయలు అలవెన్సు యిస్తారు. కనక, భార్యా యిద్దరు పిల్లలు వున్న వ్యక్తి సాలుకు 34,000 రూపాయలకు మించకుండా ఖర్చు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించవలసిన అవసరం వుండదన్నమాట.

నిర్ణీతమైన మొత్తానికి మించి ఖర్చు చేసినప్పుడు, కింది రేట్లలో ఈ పన్ను చెల్లించవలసి వుంటుంది.—

మొదటి పదివేలమీద నూటికి పది రూపాయలు. ఆ తరువాత పదివేలమీద నూటికి 20 రూపాయలు, ఆ తరువాత పదివేలమీద నూటికి 40 రూపాయలు, ఆ తరువాత పదివేలమీద నూటికి 80 రూపాయలు మిగిలిన దానిమీద నూటికి నూరు రూపాయలు.

ఇలా ఈ పన్ను మదింపు, వసూలు అప్పీలుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఆదాయం పన్ను వలెనే వుంటాయి. ఆదాయం పన్ను అధికారులే ఈ పన్నుకూడా మదింపు వేస్తారు.

1957—58 సంవత్సరంలో ఈ పన్ను చెల్లించవలసిన అవసరం వుండదు. 1958—59 లోను ఆతరువాత సంవత్సరాలలో మాత్రమే ఈ పన్ను అమలులోకి వస్తుంది.

సికిందరాబాద్‌లో మహబూబ్ కాలేజి

డిగ్రీకోర్సుల ప్రారంభానికి ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 11—సికిందరాబాద్‌లోని మహబూబ్ కాలేజీని ఫస్టుగ్రేడ్ కాలేజిగా అభివృద్ధి పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ కాలేజి సెకండ్‌గ్రేడ్ కాలేజిగా వున్నది. డిగ్రీకోర్సులు ప్రారంభించడానికి సికిందరాబాద్ మ్యూక్లబ్‌వారు తమ భవనాన్ని యూనివర్శిటీకి అప్పగించడానికి వాగ్దానం చేశారు. ప్రస్తుతం కాలేజీవున్న విశాలమైన స్థలంకూడా యూనివర్శిటీకి అప్పగించబడగలదట.

ఈ కాలేజీలో మొట్టమొదట కళలకు సంబంధించిన విషయాలలో రెండు డిగ్రీకోర్సులు ప్రారంభింపబడగలవట. ఈ సంవత్సరంలోనే ఈ కాలేజీలో ప్రీ-ప్రొఫెషనల్ కోర్సును ప్రారంభించడానికి నిశ్చయింపబడింది.

పూర్తి జీవిత భీమా పట్టాల వారికి కొత్త సౌకర్యం

బొంబాయి, జూన్ 11—వయస్సు మీరినవారు పూర్తి జీవిత కాలానికి తీసుకున్న భీమా పట్టాల విషయంలో జీవిత భీమా కార్పొరేషన్ వారు కొన్ని సౌకర్యాలు కలిగించదలచారు. ఇలాంటి భీమా పట్టాలకు జీవించివున్నంతకాలం ప్రీమియంలు చెల్లించాలి. కాని ఇప్పుడు చూపుతున్న సౌకర్యం ప్రకారం, 80 సంవత్సరాలు నిండిన సంవత్సరంలో వచ్చే పాలిసీ యానివర్శరీ నాటికి, లేదా 35 వ పాలిసీ యానివర్శరీకి, ఈ రెండింటిలో ఏదివెనక అయితే ఆప్రీమియంనుంచి సొమ్ము చెల్లించవలసిన అవసరంవుండదు. జూన్ 6 వ తేదీనుంచి ఈ సౌకర్యం అమలులోకి వస్తుంది. జూన్ 5 వ తేదీకి చెల్లించవలసిన మొత్తాలు చెల్లించవలసి వుంటుంది. చెల్లించిన వాటిని ముదరా యివ్వడమనేది వుండదు.

నాగపూర్ ప్రాంతంలో అత్యుత్తమ ఖనిజాలు

దొరకగలవని భూగర్భ పరిశోధన శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12—బొంబాయిరాష్ట్రం అత్యంత ముఖ్యమైన గనులుగల ప్రాంతంవున్నట్లు ఇండియా భూగర్భ పరిశోధనాలయం కనిపెట్టగలిగింది.

నాగపూర్ జిల్లా, ఉమరేర్ తాలూకాలోని కొలరై చుట్టుపట్లగల ప్రాంతమే ఇది. ఇక్కడ క్రోమైట్, రాగి, బంగారం, ఇనుము, యాంటిమొనీ మున్నగు ఖనిజాలు దొరకగలవని ఈ పరిశోధనలవల్ల తేలింది.

రాగి, బంగారం కూడా దొరకకలదని కనిపెట్టడం ఇదే ప్రథమం. కొన్ని ఖనిజాలను వర్తక వాణిజ్యాల కుపయోగించుకొనవచ్చునని కూడా ఈ నివేదికలో కలదు.

వివరంగా పరిశోధనలు జరపాలని సిఫారసు చేయబడింది.

న్యూఢిల్లీ, జూన్ 10—వైద్య సహాయానికిగాను విదేశాలు వెళ్లడానికి సర్టిఫికెట్లను ఇంతవరకూ ఆరోగ్య శాఖాధికారులు చాలా స్వేచ్ఛగా ఇస్తూవచ్చినట్లు ప్రభుత్వానికి తెలిసింది. ఉబ్బసం, కడుపు పోట్లు, పేగు వ్యాధి, సిరసం మొదలగు వ్యాధులకు విదేశ చికిత్స సిఫార్సు చేయబడుతూవచ్చింది.

దీనివల్ల మన విదేశ మారక నిల్వలకు దెబ్బతగులుతోంది. ఇకముందు మనదేశంలో చికిత్సా సౌకర్యాలు లేని వ్యాధుల విషయంలోను, ఇక్కడ కుదరని వ్యాధులను సంబంధించినంతమటుకే విదేశీ వైద్య చికిత్సకోసం పెట్టుకున్న దరఖాస్తులను రిజర్వు బ్యాంకు పరిశీలిస్తుందని అధికారరీత్యా ప్రకటించబడింది.

గోధుమల రవాణాకు నాలుగు మండలాలుగా ఉత్తర రాష్ట్రాల విభజన

న్యూఢిల్లీ, జూన్ 12—

గోధుమలు, గోధుమల పదార్థాల రవాణాలను కట్టుదిట్టం చేయడానికిగాను దేశాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడిచ్చట విశ్వసనీయంగా తెలియవచ్చింది.

న్యాయమైన ధరలకు తగినన్ని గోధుమలను ప్రజలకు సప్లయి చేయడానికిగాను ప్రభుత్వం ఈ ఏర్పాటును చేస్తున్నట్టు చెప్పబడుతున్నది.

ఈ ఏర్పాటు ప్రకారం ఒక మండలంలోని ప్రాంతాలలో గోధుమలు, గోధుమ పదార్థాల రవాణాకు పూర్తి స్వేచ్ఛ వుంటుంది. అయితే, ఒక మండలంనుంచి మరొక మండలానికి సప్లయిల విషయంలో కొన్ని ఆంక్షలు వుండగలవు.

ప్రతి మండలంలోను గోధుమల సప్లయిలో మిగులు, తరుగు ప్రాంతాలు వుంటాయి. మిగులు ప్రాంతాలనుంచి తరుగు ప్రాంతాలకు సప్లయిలు జరుగుతూ వుంటాయి.

నాలుగు గోధుమ మండలాల వివరాలు యివి: (1) పంజాబు, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ (2) ఉత్తర ప్రదేశ్, (3) బీహార్ (4) రాజస్థాన్, మధ్యప్రదేశ్, బొంబాయి నగరం మినహా బొంబాయి రాష్ట్రం.

ఇలా గోధుమ మండలాల ఏర్పాటుకు సంబంధించిన అధికార ప్రకటన ఒకటి రెండు రోజులలోనే జరగగలదని తెలుస్తున్నది.

గోధుమ మండలాలుగా ఏర్పాటు చేసిన రాష్ట్రాలు కాక, మిగిలిన దేశం యావత్తు బియ్యపు మండలంగా వుంది. బియ్యపు మండలాల ఏర్పాటు సమస్యనుకూడా కేంద్రం యింకా పరిశీలిస్తున్నది. ఇంకా ఎలాంటి తుది నిర్ణయం జరగలేదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరులతో ఒక బియ్యపు మండలం ఏర్పాటు చేయాలని మద్రాసు ప్రభుత్వం కోరుతున్నది. పోతే, కేరళ రాష్ట్రానికి వున్న లోటు ధాన్యాలను కేంద్రం సప్లయి చేయాలని సూచిస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

మరికొందరు నాగజాతి విద్రోహుల శరణాగతి

షిల్లాంగ్, జూన్ 10—లోథా, దక్షిణ అంగామీ ప్రాంతాలలో నాగజాతి విద్రోహులు మరికొందరు అధికారులకు లొంగిపోయారని కోహిమానుంచి వార్తలు వచ్చాయి.

లోథా ప్రాంతంలోని ఫిరోలోకు చెందిన 18 మంది విద్రోహులు జూన్ 9 వ తేదీన సాకి వద్ద సైనికాధికారులకు శరణు చెందారు. ఆ ప్రాంతం వారే మరి ముగ్గురు మర్నాడు వోక్‌హావద్ద శరణు జొచ్చారు. జూన్ 5 వ తేదీన వోక్‌హా వద్ద ఒక విద్రోహి ఒక మజల్‌లోడర్‌తో సహా వచ్చి శరణు జొచ్చాడు.

జూన్ 9 వ తేదీన కిదిమి వద్ద ముగ్గురు విద్రోహులు మజల్‌లోడర్లతో స్వాధీనమయ్యారు. ఈ గ్రామంలోనే గడచిన వారం ఒక పిస్తోలు, ఒక రైఫులు, మూడు మజల్‌లోడర్లు సైనికాధికారులకు అప్పగించబడాయి.

గవర్నర్ పట్టాభి భావి కార్యక్రమం

తమకే తెలియదని డాక్టర్‌గారి వివరణ

భోపాల్, జూన్ 12—"రాజకీయాలు నన్ను వశపరచుకుంటే తప్ప, తిరిగి రాజకీయాలలో తీవ్రంగా ప్రవేశించాలని నాకు లేదు" అని, మధ్యప్రదేశ్ గవర్నర్ పదవినుంచి విరమిస్తున్న డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేడు అన్నారు.

రాజభవన్‌లో యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి ఇంటర్వ్యూ చేయగా డాక్టర్ పట్టాభిగారు పై విధంగా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నిజానికి నేను ఏమి చేయబోతున్నానో నాకే తెలియదు. ఒక్కటిమాత్రం ఖచ్చితంగా నాకు తెలుసు. 14 వ తేదీన గవర్నర్ పదవిని విడనాడబోతున్నాను. అంటే, నా గవర్నర్ పదవీకాలం పూర్తికావడానికి ఇంకా 17 రోజులు వుండగానే ఈ పదవిని విడనాడుతున్నానన్నమాట"

మరొక రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించగలమని ఇండియా ప్రభుత్వం తెలియజేసిందా అని ప్రశ్నించగా లేదని డాక్టరుగారు సమాధానమిచ్చారు.

దాదాపు అయిదు సంవత్సరాలపాటు మధ్యప్రదేశ్‌కు సారధ్యం వహించి, ఆ పదవిని విడనాడి హైదరాబాద్ వెళ్లబోతున్న డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు పత్రికా విలేకరి సందర్శించినపుడు చాలా హుషారుగా వున్నారు.

రచనా వ్యాసంగం తమకు చాలా ప్రీతికరమని చేయవలసిన పని లేనపుడు రచన కుపక్రమించడం ప్రతివారికీ తప్పదని కూడా ఈ సందర్భంలో డాక్టర్ పట్టాభిగారు అన్నారు.

ఈ అయిదు సంవత్సరాలు ఎలా గడపగలిగినారని ప్రశ్నించగా ఆయన ఇలా జవాబుచెప్పారు:

"ఇదేమీ నా శక్తికిమించిన పనికాదు. నిజంగా నేను హాయిగా అనుభవించాను. గవర్నర్ పదవి చాలా బాధ్యతాయుతమైనది. అందరితోను ప్రశాంతంగా, స్నేహపూర్వకమైన సంబంధాలను నిలుపుకొనగలగడమే ప్రతిరోజూ గురుతరమైన బాధ్యత."

రాజభవన్‌లో జీవనం ప్రాచీనకాలపు రాజరికాన్ని పోలినట్టిదని, "దర్జా, దర్పం" తప్ప ఇంకేమీలేదని, కొందరు చేస్తున్న విమర్శలుగురించి మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా, ఇంగ్లాండు మాజీ ప్రధాని బెల్‌ఫోర్ ఒకప్పుడు అన్న ఈ కింది మాటను డాక్టర్ పట్టాభిగారు ఉదహరించారు:

"అధికారంలో వున్న పార్టీని న్యాయమైన అన్నివిధాలా ప్రతిఘటించడమే ప్రతిపక్షం ధర్మం. అవసరమైతే అక్రమమార్గాల ద్వారా అయినా ప్రతిఘటన సాగించవలసిందే."

ఇక గవర్నర్‌గా తాము గడిపిన జీవితాన్ని గురించి చెప్పవలసింది ప్రజలని, తాము వినీతంగా ఖర్చుపెట్టామో లేదో చెప్పగలిగింది వారేనని చెబుతూ, "రాజభవన్‌లో ఖరీదైన తివాసీలు కూడా నేను వేయించలేదు" అని, గవర్నర్ పట్టాభిగారు అన్నారు.

మధ్యప్రదేశ్‌నుంచి తను వెళ్లిపోయినపుడు భోపాల్‌లో అనుక్షణం నేత్రపర్వంగా కనుపించే ప్రకృతిసౌందర్యం తమకు కరువు కాగలదని డాక్టర్‌గారు అన్నారు.

ఇండియాకు గూఢచారిగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణతో 1954 సెప్టెంబర్ 24 వ తేదీని కరాచీలో అరెస్టు చేయబడిన ఎహ్సాన్ హుసేన్ హాష్మీకి కరాచీ స్పెషల్ జడ్జి జూన్ 11 వ తేదీన 10 సంవత్సరాల కఠిన శిక్ష విధించాడు.



భారత ప్రభుత్వము
మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్
(ఆహారశాఖ)

మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (ఆహారశాఖ)

ST. I/60565/57/D మద్రాసు, మైసూరు, కేరళ స్టేట్లలో ఆహారధాన్యములు నిలువ చేయుటకు అనుకూలమైన గిడ్డంగులను అద్దెకిచ్చుటకు ఖామందులవద్ద నుండి భారత ప్రభుత్వం వారు ఆఫర్లు కోరుచున్నారు. రాతి కట్టడపు గిడ్డంగులుగాని, సి. ఐ. షీట్ల నిర్మాణములుగాని, తగినంత వైశాల్యము, పాడినేల, వీరుచౌరని పైకప్పు, గోడలు వున్నచో, అంగీకరింపబడును. గిడ్డంగుల ఎత్తు ఇంచుమించు 18' వుండవలెను. గిడ్డంగులు బాగుగా గాలి వచ్చునవై చెమ్మ మచ్చలు లేకుండా వుండవలెను. గిడ్డంగుల స్పెసిఫికేషన్లను, సమీపమున వున్న రైలు స్టేషనుకు గల దూరము, రోడ్డు రవాణాకు గల సౌకర్యములు వివరించుచు వైశాల్యమును ప్రతి 100 చ. అ. లకు అద్దె రేటుతో షహ ఆఫర్లను రీజినల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజియన్, మంగళ విలాస్, 20, లజ్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు–4 కు 1957, జులై 13 వ తేదీ దాటకుండా పంపవలెను. అవసరమైన మరమ్మతులు చేసి, వుపయోగింపదగిన స్థితిలో ఆవరణలను ఒప్పగింపగల తేదీ కూడా తెల్పవలెను. ఏ ఆఫరునుగాని భారత ప్రభుత్వము అంగీకరించిన పిమ్మట, ఖామందులు ఒక అగ్రిమెంటు వ్రాసి ఇచ్చి ఆవరణలను ప్రభుత్వము కోరు తేదీలకు ఒప్పగించవలసి యుండగలరు.

DA-476 (12)

దక్షిణ రైల్వే
ప్రకటన

విద్యా సంస్థలకు (ప్రభుత్వముచే రికగ్నయిజు చేయబడినట్టి లేక రికగ్నయిజు కాబడిన ఒక యూనివర్సిటీకి అనుబంధింపబడినట్టి సంస్థలు) తెలియజేయుటకుగాను ఇందు మూలముగా ప్రకటించునదేమన, వివిధ తరగతుల, అనగా విద్యార్థులకు ఒక వైపు ప్రయాణములకు, సీజన్ టిక్కెట్లకు, రవుండ్ టూర్లకు సర్టిఫికెట్ల ఫారముల పుస్తకములను పొందుటలో ఈ సంస్థలకు సహాయపడు నుద్దేశముతో ఈ రైల్వే యొక్క దిగువ తెల్పిన డివిజనల్ సూపరింటెండెంట్ల ఆఫీసులలో ఈ పుస్తకములు స్టాకులో వుంచుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

రాయపురం (మద్రాసు)
బెజవాడ
గుంతకల్లు
మైసూరు
హుబ్లి
తిరుచునాపల్లి
పోడనూర్
మధుర

దరఖాస్తు చేసి, పుస్తకము ఖరీదు చెల్లించిన వారికి డివిజనల్ సూపరింటెండెంట్లు ఈ పుస్తకములను సప్లయి చేయుంచగలరు. కాలేజీ, పీలు వెంట పైన తెల్పిన డివిజనల్ సూపరింటెండెంట్లకు ఎవరికి గాని దరఖాస్తు చేసి కావలసిన పుస్తకములు తెప్పించుకొనవచ్చును. ఈ ఏర్పాటు 1957 ఆగస్టు 1 వ తేదీ మొదలు అమలులోనికి వచ్చును.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంటు.



ఇన్‌ఫ్లుయెంజా జ్వరం

(1 వ పేజీ తరువాయి)

ఆస్పత్రులలో మే 23 వ తేదీనుంచి నిన్నటి వరకు 130 ఇన్‌ఫ్లుయెంజా కేసులు చేర్చబడినవి.

నెల్లూరుజిల్లాలోని గూడూరులోను, విశాఖపట్టణం జిల్లాలోని సింహాచలంలోను, కాకినాడలోను, కడప, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలోను ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించినట్లు వార్తలు అందాయి. విశాఖపట్నంలోని జనరల్ ఆస్పత్రిలో 100 మంది రోగులు చేర్చబడినారు.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ ఇలా ప్రకటిస్తున్నారు:

"రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలను ఇదివరకే తీసుకున్నది.

ఈ సందర్భంలో ప్రభుత్వం జారీచేసిన సూచనలప్రకారం ప్రతి వైద్యుడు తనకు ప్రయివేట్, లేదా ఆస్పత్రి మినహా పబ్లిక్ భవనంలో గాని ఇన్‌ఫ్లుయెంజా వున్నట్టు తెలిసినప్పుడు, ఈ వ్యాధివల్ల మరణాలు సంభవించినప్పుడు ప్రభుత్వానికి సమాచారం తెలియజేయవలసివున్నది. ఇదే విధంగా ఫ్యాక్టరీ మేనేజర్‌గానో, ఒకసంస్థ అధిపతిగానో, కుటుంబ యజమానిగానో, ఇతర హోదాలోనో వున్న వ్యక్తి తనకు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివల్ల బాధపడుతున్న కేసులగురించి తెలిసినప్పుడు, ఇన్‌ఫ్లుయెంజా కారణంగా మరణాలు సంభవించినట్లు తెలిసినప్పుడు ఆలస్యం చేయకుండా ప్రభుత్వానికి సమాచారాన్ని తెలియజేయాలి. మునిసిపల్ ప్రాంతంలో అయితే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కో, హెల్త్ ఆఫీసర్‌కో, హెల్త్, లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కో తెలియజేయవచ్చు. ఇతర ప్రాంతాలలో అయితే హెల్త్ ఆఫీసర్‌కో, హెల్త్ లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కో, గ్రామమునసబుకో తెలియజేయవచ్చు.

హైదరాబాద్‌లో ఏర్పాట్లు

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని మిలిటరీ, రైల్వే, మునిసిపల్ హెల్త్ అధికారులు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి నివారణకు సమైక్యంగా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇన్‌ఫ్లుయెంజా కేసులను వేరుపరచి తమ తమ ప్రాంతాలలో చికిత్స జరుపడానికి ఈ పై అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ ప్రాంతాలలోని ఇన్‌ఫ్లుయెంజా రోగులు జ్వరాల ఆస్పత్రులలోను, జనరల్ ఆస్పత్రులలోను చేర్చబడుతారు. ఈ రెండు నగరాలలోను 500 మంచాలు ఏర్పాటు చేయబడినవి. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఈ మంచాల సంఖ్య ఇంకా పెంచబడగలదు.

సికిందరాబాద్, హైదరాబాద్, కాచిగూడా, విజయవాడ రైల్వేస్టేషన్‌లలో వ్యాధి నిరోధానికి తగు ఏర్పాట్లు చేయాలని రైల్వే అధికారులకు సూచించబడింది. ఈ స్టేషన్‌లలో దిగిన ప్రయాణీకులలో ఇన్‌ఫ్లుయెంజా వల్ల బాధపడుతున్నవారు వుంటే వారి అడ్రసులు తీసుకుని తగు చర్యలను తీసుకోవలసిందిగా మునిసిపల్ హెల్త్ అధికారులను కోరుతారు.

సికిందరాబాద్ కంటోన్మెంట్ మిలిటరీ, రైల్వే ప్రాంతాలలోని పాఠశాలల పునః ప్రారంభం కూడా జూన్ 24 వ తేదీవరకు వాయిదా వేయబడగలదు. రెండు వారాలవరకు మ్యాటినీ సినిమా ప్రదర్శనాలు నిలిపివేయబడుతాయి.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోను, మిలిటరీ ప్రాంతాలలోను ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని అరికట్టడానికి తీసుకొన్న చర్యల గురించి సోమవారంనాడు ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో సమీక్షించబడింది. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త, లెఫ్టినెంట్ కర్నల్ బెనర్జీ, డాక్టర్ పుల్లారెడ్డి, శ్రీ ఎస్. దుర్గయ్య, శ్రీ ధర్మరాజు మదుర్ మున్నగు ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు.

యాత్రికులకు ప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 13—ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలంగా వున్నందున కృష్ణా పుష్కరాలకు వెళ్లరాదని, ఇలా యాత్రికులు వెళ్లపోవడం వారి శ్రేయస్సుకేగాక ప్రజలందరికి శ్రేయస్కరమని వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక ప్రకటన జారీ చేసింది.

మద్రాసు, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరాలలోను, దేశంలోని అనేక ప్రాంతాలలోను అంటువ్యాధిగా బయలుదేరిన ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు కూడా వ్యాపించినట్లు వార్తలు వచ్చినవని ఈ ప్రకటనలో ప్రభుత్వం పేర్కొన్నది.

ఇన్‌ఫ్లుయెంజా అతి దారుణమైన అంటు వ్యాధి అని, అది రోగులనుంచి ఆరోగ్యంగా వున్న వారికి తేలికగా అంటగలదని వివరిస్తూ జనసమ్మర్దం ఎక్కువగా వున్నచోట ఇది తేలికగా ప్రాకగలదని కూడా ప్రభుత్వం ప్రకటనలో విశదీకరించింది.

విజయవాడలోను, కృష్ణా, గుంటూరుజిల్లాలలోని ఇతర ప్రాంతాలలోను కృష్ణా పుష్కరాల సందర్భంగా యాత్రికులు విశేషంగా రావచ్చునని, అలాంటి సందర్భంలో జనసమ్మర్దం ఎక్కువై తేలికగా శీతజ్వరం వ్యాపించవచ్చునని, ఆరోగ్య శాఖాధికారులు ఎంతగా జాగ్రత్తపడినా దానిని నివారించడం అసాధ్యమనికూడా పేర్కొనబడింది. ఒకసారి శీతజ్వరం బయలు దేరిందంటే, దానిని అరికట్టడం సాధ్యంకాదని, ఒకసారి అది ప్రారంభమైతే విజయవాడ పట్టణానికి, దాని పరిసరాలలోగల ప్రాంతాలకు కూడా అతిదారుణమైన ప్రమాదం వాటిల్లవచ్చునని హెచ్చరించబడింది.

ఇలాంటి పరిస్థితులలో యాత్రికులు పుష్కరాలకు వెళ్లకుండా వుండడం చాలా మంచిదని ప్రభుత్వం సలహా ఇచ్చింది.

విజయవాడలో ఫ్లూ ఉధృతం

విజయవాడ, జూన్ 12—వారం రోజులుగా విజయవాడలో ఫ్లూ ప్రబలిపోతున్నది. ప్రతి హాస్పిటల్‌లో, ప్రతి డాక్టర్ ఇంటిదగ్గర ఫ్లూ వ్యాధితో బాధపడుతున్న రోగులు అనేక మంది "క్యూలలో నిలబడి వున్నారు. దాదాపు నూటికి 50 ఇళ్లలో ఫ్లూతో బాధపడుతున్న వారున్నారు. కొన్ని కుటుంబాలలో అందరు ఫ్లూతో పడకలు వేస్తున్న వారున్నారు. రోజూ రెండు మూడువేల కొత్త కేసులు ఆలోపతి డాక్టర్ల దగ్గరకు వస్తున్నవి. దేశీయ వైద్యుల దగ్గరకు వస్తున్న కేసు లెన్ని వున్నవో తెలియదు? ఈ వ్యాధి ఆంధ్రప్రదేశ్‌లోని యుతర ప్రాంతాలకు వ్యాపిస్తుందని డాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పుష్కరానికి వచ్చే యాత్రికులవల్ల ఈ వ్యాధి సర్వత్రా వ్యాపించే ప్రమాదం కలదని భావిస్తున్నారు.

నిన్న ఇన్‌ఫ్లుయెంజా వల్ల ఈ వూరిలో ముగ్గురు మరణించినట్లు తెలుస్తున్నది.

పుత్తూరులో ఇన్‌ఫ్లుయెంజా

నగరి, జూన్ 12—పుత్తూరులో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం వ్యాపిస్తున్నది. రోజుకు సుమారు 80 మంది కొత్తవారికి వ్యాధి సోకుతున్నది. వారు చికిత్సకు వైద్యశాలకు మున్నారని పుత్తూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పి. భాస్కరరెడ్డిగారు "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

కలకత్తాలో 45 వేల మందికి సుస్తీ

కలకత్తా, జూన్ 12—కలకత్తా నగరంలో దాదాపు 40,000 నుంచి 45,000 మందికి ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలి వుంటుందని తాను అనుకుంటున్నట్లు నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఒక ప్రశ్నకు ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ సమాధానం చెప్పారు.

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యుడు శ్రీ హేమంత్ బోస్ ఒక ప్రశ్న వేస్తూ కలకత్తాలో దాదాపు లక్ష మందికి పైగా ఇన్‌ఫ్లుయెంజా తగిలిందని, 57 మంది దాకా మరణించారని కొన్ని రిపోర్టులు వచ్చినవని, ఇవి నిజమేనా అని అడుగగా, దానికి పై విధంగా ముఖ్య మంత్రి జవాబు చెప్పారు.

వ్యాధి నిరోధ మార్గాలను గురించి మరొకరు అడిగిన ప్రశ్నకు, ప్రముఖ వైద్యుడైన ముఖ్య మంత్రి సమాధానం చెబుతూ, ప్రతి వ్యక్తీ ఆరోగ్య సూత్రాలను అనుసరించడం తప్ప, ఇంతవరకు తెలిసిన మందు ఏదీ లేదని అన్నారు.

బొంబాయిలో ఫ్లూ తగ్గుదల

బొంబాయి, జూన్ 13—24 రోజులపాటు బొంబాయి నగరంలో చెలరేగిన ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి యిప్పుడు పూర్తిగా తగ్గిపోయినట్టేనని బొంబాయి మునిసిపల్ కమిషనర్ పి. ఆర్. నాయక్ నేడు ప్రకటించారు.

అయితే మరికొంతకాలం అక్కడక్కడ వ్యాధులు కనుపిస్తూనే వుండగలవని కూడా ఆయన అన్నారు.

ఇంతవరకు మొత్తం 55 మంది మరణించినారని, గత 24 గంటలలోను అంటువ్యాధుల ఆసుపత్రిలో ముగ్గురు మరణించారని కూడా ఆయన వెల్లడించారు.

బెంగుళూరులో ప్రబలవ్యాప్తి

బెంగుళూరు, జూన్ 12—నేడు బెంగుళూరు కార్పొరేషన్ పరిహద్దులలో అన్ని ప్రాంతాల నుంచి మొత్తం 1,223 మందికి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలినట్లు రిపోర్టులు వచ్చినవని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ ప్రకటించారు.

మే 27 వ తేదీన ఈ వ్యాధి ప్రారంభమైన లగాయితు ఇంత ఎక్కువ మందికి ఒక్కరోజునే వ్యాధి తగలలేదు.

ఇప్పటివరకు మొత్తం 4,137 మందికి

కనకమ్మ సత్రంలో హైస్కూలు స్థాపనకు ప్రయత్నాలు

ఇద్దరు ప్రముఖుల విరాళం

తిరుత్తని, జూన్ 9—తిరుత్తని తాలూకా, కనకమ్మ సత్రం గ్రామంలో హైస్కూలు స్థాపించే నిమిత్తం కనకమ్మసత్రం ఫిర్కా రైతు సంఘం తరపున సంఘాధ్యక్షులు శ్రీ వి. గోవింద రాఘవులు నాయుడుగారు అయిదువేల రూపాయలు, ఆర్య వైశ్య సంఘం తరపున సంఘాధ్యక్షులు శ్రీ వి. సుబ్బాయి సెట్టిగారు అయిదు వేల రూపాయలు విరాళ మిచ్చారు.

పాఠశాలకు తాత్కాలిక భవనం యివ్వడానికి కూడా వారు తమ సంసిద్ధత తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్ మేనేజర్ శ్రీ పి. మల్లికార్జునం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం. మస్తాన్ గార్ల సమక్షంలో ఈ నిర్ణయం జరిగింది.

పాఠశాల ఏర్పాటు విషయంలో తప్పక తగు సహాయం చేస్తానని జిల్లా బోర్డు ప్రత్యేక నిర్వహణాధికారి శ్రీ పి. వి. రత్నంగారు వాగ్దానం చేస్తూ పాఠశాల నిర్వహణకు మరి ఏడు వేల రూపాయల విరాళ మివ్వవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

మాత్రమే వ్యాధి సోకింది. ఒక్కరూ మరణించలేదు.

ఈ వ్యాధి తగిలిన వెంటనే చికిత్స చేయడం రెండు రోజులలోనే జ్వరం తగ్గుతున్నదని, అది ఒక్కటే శుభ సూచనయని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ అన్నాడు. ఈ వ్యాధి నిరోధానికై అనుసరించదగు వార్తలు గురించి కార్పొరేషన్ ఇచ్చిన సలహాలను ప్రజలెవ్వరూ పాటించడమేలేదని కూడా ఆయన అన్నాడు.

మైసూరులో కూడా వ్యాధి ప్రబలమవుతున్నదని మైసూరు విలేకరి వ్రాస్తున్నాడు.

ఢిల్లీలో పరిస్థితి మారలేదట

న్యూఢిల్లీ, జూన్ 12—11 రోజులుగా ఢిల్లీ నగరంలోను, పరిసరాలలోను ప్రచండంగా వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు ఎంతమాత్రం తగ్గుముఖం పట్టనేలేదని ఢిల్లీ ఆరోగ్య శాఖాధికారులు నేడు ప్రకటించారు.

గత సోమవారంనాడు 5,900 మందికి ఈ వ్యాధి సోకితే, మంగళవారంనాడు 6,460మందికి ఇది సోకినట్లు రిపోర్టులు వచ్చినవని గత మంగళవారం సాయంత్రం వరకు ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 32,499 వరకు పెరిగిందని కూడా ఈ అధికారులు వివరించారు. ఇంతవరకు ఇద్దరు రోగులు మాత్రమే మరణించారు.

పత్రికలపై ఆరోగ్య శాఖామంత్రి విమర్శ

ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధిని గురించి, భయాందోళనలు కలిగించే రీతిగా పెద్ద–పెద్ద శీర్షికలతో పత్రికలు వార్తలను ప్రచురిస్తూ వుండడాన్ని ఇండియా ప్రభుత్వం ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ విమర్శించాడు.

ఢిల్లీలోని మునిసిపల్‌కమిటీ ఏర్పాటుచేసిన సభలో మంత్రి శ్రీ కర్మార్కర్ ప్రసంగిస్తూ ఈ వ్యాధి అత్యంత దారుణంగా వున్న కొన్ని నగరాలలో తగ్గుముఖం పట్టిన సంగతి ప్రముఖంగా పత్రికలు ప్రచురించాలని సూచించాడు.

ప్రజల స్థైర్యం, ధైర్యం చెడకుండా చూడవలసిందని, అత్యవసర పరిస్థితులలో అది అవసరమని ఢిల్లీ మునిసిపల్ అధికారులను శ్రీ కర్మార్కర్ హెచ్చరించాడు.

నగరంలో ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి నిరోధానికి తీసుకొనదగు చర్యలను గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

శ్రీ గోపాలన్‌కు సుస్తీ

ఎర్నాకులం, జూన్ 12—లోక సభ కమ్యూనిస్టు ప్రతిపక్షం డిప్యూటీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్ననే ఢిల్లీ నుంచి రైలులో ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఇన్‌ఫ్లుయెంజా తగిలింది.

కేరళ రాష్ట్ర పర్యటనకు వచ్చిన శ్రీ గోపాలన్ పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

సభ వారిలో చాలా మందికి కొద్ది కొద్దిగా జ్వరాలు తగులుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

గుంటూరులో ఇన్‌ఫ్లుయెంజా తీవ్రత

గుంటూరు, జూన్ 12—గుంటూరులోని జనరల్ హాస్పిటల్‌లో నేటి మధ్యాహ్నంవరకు 33 ఫ్లూ కేసులు చేర్చుకొనబడినవి. ఏడు ఇన్ పేషంట్లు. ఏడుగాక మరి వందమందికి ఔట్ పేషంట్లుగా చికిత్స చెయ్యబడుతున్నది.

జనరల్ హాస్పిటల్‌లోని వార్డు నిండిపోయినందున 50 మంది రోగులను చేర్చుకోడానికి వైశ్యసత్రం స్వాధీనం చేసుకొనడానికి అనుమతించవలసిందిగా మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. వి. గోపాలరావుగారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

శీతజ్వర నివారణ ప్రక్రియ

విజయవాడ, జూన్ 8—ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి వైజ్ఞానిక శాఖ కార్యదర్శి వైద్య శ్రీ ప్రకాశచంద్ర శతపథిగారు శీతజ్వర వ్యాప్తిని అరికట్టి, ప్రజల నారోగ్యవంతులుగా మంచగల ఔషధ యోగమును గూర్చి ఇలా తెలియజేస్తున్నారు:—

దీనిని ఉపయోగించిన యెడల నేడు ఆగ్నేయాసియా దేశాలలో వ్యాపిస్తున్న ఈ వ్యాధిని అదుపులోకి తేవడం సాధ్యమని తెలుపుతున్నారు.

"ఆవుపాలు గాని, మేకపాలుగాని ¼ సేను అనగా 20 తులాలను గ్రైకొని అందు మూడు తులాల పిప్పళ్లను చూర్ణం జేసివేసి కాచి, దించి చల్లారిన పిమ్మట ఆ పాలకు 3 ఔన్సులను గ్రైకొని అందు 1¼ ఔన్సుల తేనె కలిపి రోజుకు మూడు సార్లు గ్రైకొనినచో శీతజ్వరం సోకనే సోకదు. సోకిన పిదప వాడిన వెంటనే శమించును. చిన్న బిడ్డలకు 1 ఔన్సు పాలు ఔన్సు తేనె కలిపి ఇవ్వాలి. దీనిని శీతజ్వర ప్రాంతాలలోని వారు వాడుకొనకుంటేయెడల ఎంతటి తీవ్ర సాంక్రామికతత్వం గల శీతజ్వరమైనను నివారింపబడును. ప్రజలు దీనిని వాడ కోరుచున్నాను."

దేశీయ వైద్యంలో పరీక్షా ఫలితాలు

హైదరాబాద్ బోర్డు నిర్వహించినవి

హైదరాబాద్, జూన్ 12—1957 ఏప్రిల్‌లో దేశీయవైద్యం హైదరాబాద్ బోర్డు వారు నిర్వహించిన ఆయుర్వేద విశారద సాంవత్సరిక పరీక్షలకు హాజరైన ప్రభుత్వం ఆయుర్వేద వైద్యకళాశాల అభ్యర్థులలో దిగువ నెంబర్లుగల వారు ఉత్తీర్ణులైనారు.

తుది సంవత్సరం పరీక్ష

మెరిట్ ఆర్డర్‌లో–92, 107, 86, నెంబర్లవారిలో–91 94 95 96 98 100 101 103 104 105 106 108 111 115.

పరీక్ష పూర్తిచేసినవారు—121 123 125.

సెకండ్ ప్రొఫెషనల్ పరీక్ష: మెరిట్ ఆర్డర్‌లో–53 60 72.

నెంబర్ల వారిలో–52 55 57 58 61 నుంచి 63 66 70 71 78 79 81.

ఫస్టు ప్రొఫెషనల్ పరీక్ష: మెరిట్ ఆర్డర్‌లో–17 11 30, నెంబర్ల వారిలో–1 2 46 7 12 16 18 19 నుంచి 23 25 నుంచి 28 33 35 37 39 46.

పరీక్ష పూర్తి చేసిన వారు–49 50 51.

పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసులు

హైదరాబాద్, జూన్ 12—నిడదవోలు పాతపట్టణంలో పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసు ప్రారంభింపబడింది. ఈ ఆఫీసు నిడదవోలు ఎక్స్చేంజికి కలుపబడింది.

విజయవాడలోని ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీలో పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసు ప్రారంభింపబడింది. అది విజయవాడ ఎక్స్చేంజికి కలుపబడింది.

రేడియో

(జూన్ 15, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్టూ. రి); 7-0 (తె. వా); 7-15 బొమ్మరిల్లు—రారండీ రారండీ, తపాలనంచి, సూర్యోదయం కాలేజు—రూపకం, బాల బృందం గోష్ఠి, కలసిపాడుదామా, చిలుక పలుకులు, సెలవు; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 వనితావాణి: ప్రశ్నోత్తరాలు, వీణావాద్యం, మాకుకూడా చేతనవును: ఇంటిపెత్తనం—ప్రసంగం: ఎం. సీతమ్మ, మంగళం; 1-30 (రి); 1-40 (హిం. తె. వా); సాయంత్రం: 5-30 కె. రంగస్వామి (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం – విశేషాలేమిటి? కావ్య పఠనం, జానపద నాయకులు–మంచాల గోపన్న: ప్రసంగం– బి. రాధాకృష్ణ, మన పశువుల ఆరోగ్యం: దొమ్మరోగము–ప్రసంగం: జి. సాగరం, ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం – జానపద గేయాలతో కూర్చిన నాటిక; 7-30 నిష్కుజాతి పురోగమనం: ప్రసంగం–ఆర్. మందేశ్వర శర్మ; 7-45 (రి); 8-0 కె. రంగస్వామి (గా); 8-30 (ఆం. ప్ర); 8-40 (రి); 9-0 (ఆం. వా); 9-15 భవప్రియ రాగ ప్రస్తారం (వ): ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 ఎస్. రామస్వామి: మధ్యాహ్నం: 1-0 వనితావాణి (విజయవాడనుండి రిలే): 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 ఎ. డి. ఇందిర; 2-15 (స్టూ. రి); సాయంత్రం: 5-0 (ఆం. ప్ర); 5-30 వి. ఎ. మంగళగౌరి (వీ); 6-15 ఎస్. రామస్వామి: 6-45 కల్పకం రమణి; 7-30 (స్టూ. రి); 8-30 (రి); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)–వాతావరణ సూచన; 7-15 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే), 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (స్టూ. రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయవిద్వాంసుడు (వీ); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-10 విజయలక్ష్మీ నటరాజన్; 8-40 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. ఎస్. మహదేవన్: 8-0 (ఆం. హిం. వా); 8-30 మిర్జా అతుల్లాబేగ్ (షు):

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

8-45 (స్టూ. రి); 12-30 (రి); 1-0 వనితావాణి (విజయవాడనుండి రిలే); 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 4-0 బాలానందం, రారండోయ్, ఇడి హడావిడి; రూపకం; (రి); చెప్పుకోండి చూద్దాం: ప్రశ్నావళి; మీ పకపకలు, చకచకలు; 5-30 గీతావళి; 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 బి. ఎస్. రాజారెడ్డి (వీ); 6-30 గ్రామసీమ–వేసవిలో వచ్చే సామాన్య వ్యాధులు: ప్రసంగం గీతావళి; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-(రి) గీతావళి; 8-0 కె. అనంతరామ్ ప్రసంగం (ఆం); 8-15 సంస్కృత నాటకములలో సాంఘిక జీవన చిత్రణం: ... ప్రసంగం; 8-30 (ఆం. ప్ర); 8-40 (రి); 8-45 (ఉ. ప్ర); 9-0 (ఆం. ఉ. వా); 11-0 ప్రసార సమాప్తి.

ఇప్పుడు భారతదేశములో తయారగుచున్న



క్రొత్త రకములైన ట్రాక్షన్ హై-మైలర్

గుడ్‌యియర్

నాణ్యతకు నమ్మకమైన స్థలము
వజ్రములు, వెండి, బంగారు
నాజూకు వస్తువులు
... & కో
ఫోన్ 2696 — మద్రాసు — GRAM: NECKLACE

మూల వ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు

"హరసోమా" (HARSOMA) ఇది శుద్ధ ఆయుర్వేద వనస్పతి జన్య మలామాగా వుండును. దీన్ని ఉపయోగించినందువల్ల వేల మంది ప్రజల మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే నయమయింది. మూలవ్యాధి మూలంగా దుస్సహమైన బాధ ననుభవించు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక కష్టాల ననుభవిస్తున్నారు అందువల్ల జీర్ణకోశం సరిగ్గా పనిచేయక వచ్చేబాధలు, సంచివలె సాగడం, ఉబ్బడం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలచిపోవును మరియు చల్లబరచును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ వెంటనే గుణం కనిపించును. వెల: 5 రూపాయలు. తపాలాఖర్చు ప్రత్యేకం.

ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.

వి.పి.లకు: మధుసూధన అండ్ కంపెనీ, పి.బి. 91, జామ్‌నగర్ (సౌరాష్ట్ర)

ఆనొప్పిని తుడిచివేయుడు



'మినిట్' పెయిన్ బామ్

తలనొప్పులు, నరముల నొప్పి, వీపు నొప్పి, కీళ్ల నొప్పులు బెణుకులు, గాయములు, నులిపెట్టే కండ నొప్పులనుండి తక్షణ విముక్తి.

మేన్నర్స్ 'మినిట్' పెయిన్ బామ్‌తో నొప్పిని తుడిచివేయుడు. ఈ క్రొత్త ఔషధ మిశ్రమము తక్షణ, శమనకర విముక్తిని గరిగించును. మేన్నర్స్ 'మినిట్' పెయిన్ బామ్‌తో మెల్లగా మర్దన చేయబడినయెడల వాచిన బిగినరములు, కండరాలు, నరములు, వేగముగా యథా స్థితికి తేబడును.

ఇది మేన్నర్స్ ఉత్పత్తి

జియాఫ్రే మేన్నర్స్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు

ప్రభుత్వ వ్యయకర్తసకు కేంద్రంలో కొత్త ఏర్పాట్లు

—శ్రీ కృష్ణమాచారి పథకానికి సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 12—

ఇండియా ప్రభుత్వంలోని ప్రతి శాఖకు విడిగా వ్యయకర్తన సంఘాలను నియమించడంతో ప్రభుత్వం చేసే ఖర్చులను కచ్చితంగా అదుపులో వుంచడం సాధ్యపడగలదని తలంచబడుతున్నది.

ప్రభుత్వంలో ఖర్చులు తగ్గించడానికి కొంతకాలంగా పరిశీలనలు జరుపుతున్న కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వ్యయకర్తన సంఘాలను నియమించాలని ఆర్థిక శాఖ చేసిన ప్రతిపాదనలను ఆమోదించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదన ప్రకారం సెక్రటేరియట్ స్థాయిలో (కార్యదర్శులతో) ప్రతి ప్రభుత్వ శాఖకు ఒక వ్యయకర్తన సంఘాన్ని నియమిస్తారు. ఆ సంఘంలో ఆర్థిక శాఖ, హోం శాఖ, వ్యయకర్తన శాఖ ప్రతినిధులు ఆయా శాఖల ప్రతినిధి సభ్యులుగా వుంటారు. ఇలా ప్రతి శాఖకు నియమించబడిన వ్యయకర్తన సంఘం, ప్రతి నెల తమ శాఖలో ఖర్చులు తగ్గించడానికి గల అవకాశాలను, తగ్గించిన ఖర్చులను వివరంగా కేంద్ర మంత్రివర్గానికి చెందిన ప్రత్యేక ఉపసంఘానికి నివేదికను అందజేస్తుంది.

కేంద్ర మంత్రివర్గం నేటి సమావేశంలో దాదాపు రెండు గంటలసేపు ప్రభుత్వంలో వ్యయ కర్తనం ప్రభుత్వ యంత్రం పని చేస్తున్న తీరు, పరిపాలనా వ్యవస్థలో సామర్థ్యం మొదలగు సమస్యలను గురించి చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు లోకసభలో బడ్జెట్టును ప్రతిపాదించినప్పుడు ఆ తరువాత పార్లమెంటు ఉభయ సభలలోను బడ్జెట్టును ప్రతిపాదించినప్పుడు కూడా ప్రభుత్వం చేస్తున్న ఖర్చులలో కానవస్తున్న దుబారాను గురించి ప్రజలలో కానవచ్చిన ఆందోళనను, ప్రజా ప్రతినిధులు చేసిన విమర్శలను అంగీకరించారు. ప్రభుత్వం ఖర్చులు తగ్గించడానికి తగిన కృషి చేయగలనని, అవసరమైన కట్టుదిట్టాలు కూడా చేయగలనని వాగ్దానం చేసి వున్నారు.

ఆర్థిక శాఖ ప్రతిపాదనల ప్రకారం వ్యయకర్తన సంఘాలను నియమించినప్పుడు, ప్రభుత్వం చేసే ఖర్చులను తగు రీతిని అదుపులో పెట్టడం సాధ్యపడగలదని విశ్వసిస్తున్నారు. వివిధ శాఖలు చేస్తున్న ఖర్చులను ఆజమాయిషీ చేయడానికి ఇప్పటికే కేంద్రంలో కొన్ని ఏర్పాట్లు వున్నాయి. వానికి తోడుగా యిప్పుడు కొత్తగా వ్యయకర్తన సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

అస్సాం బడ్జెట్టు

461 లక్షల రూపాయలలోటుతో

షిల్లాంగ్, జూన్ 12— అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ దేవేశ్వరశర్మ, 1957–58 రాష్ట్ర బడ్జెట్టును 460 లక్షల 93 రూపాయల లోటుతో నేటి ఉదయం అసెంబ్లీలో ప్రతిపాదించారు. లోటును భర్తీ చేయడానికి కొత్త పన్నుల ప్రతిపాదనలు చేయలేదు.

ఇప్పటి పన్నుల ప్రకారం 1957–58 లో అస్సాం రాష్ట్రం ఆదాయం 2428 లక్షల 82 వేల రూపాయలు ఖర్చు 2889 లక్షల 75 వేల రూపాయలు. 1955–56 లో అంచనా వేసిన దానికంటె 225 లక్షలు అధికంగా ఆదాయం వచ్చింది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి

అత్యవసర వాడకానికి ఇండియా తీసుకున్న అప్పు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 12— 1957 ఫిబ్రవరిలో అంతర్జాతీయ ద్రవ్యనిధితో చేసుకున్న ఒడంబడిక ప్రకారం, ఇండియా ప్రభుత్వం యింతవరకు దానినుంచి 1,275 లక్షల డాలర్లను వాడుకున్నది. ఈ ఒడంబడిక ప్రకారమే, అత్యవసర పరిస్థితిలో వాడుకొనడానికి 725 లక్షల డాలర్లను కూడా వచ్చే రెండు నెలలలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఈ మొత్తాన్ని కూడా ఇండియా ప్రభుత్వం తీసుకున్నదని యిప్పుడు అధికారరీత్యా ప్రకటన జరిగింది.

ఖండాంతరాలపై ప్రయోగించే తొలి అమెరికన్ రాకెట్

దారిలోనే ప్రేలిపోయిందట

కోకోబీచ్ (ఫ్లారిడా), జూన్ 11—ఖండాంతరాలలోని స్థావరాలపై ప్రయోగించడానికి అనువుగా అమెరికా నిర్మించిన తొలి రాకెట్ బాంబు "అట్లాస్" నేడు కేప్ కనవెరల్ వద్ద గల రాకెట్ పాటవపరీక్షా స్థావరంనుంచి ప్రయోగించబడిన కొద్దిసేపటికి ఆకాశంలో ప్రేలిపోయిందని అధికారరీత్యా ప్రకటించారు.

ఈ రాకెట్ సవ్యంగా పనిచేస్తే అయిదువేల మైళ్ళ దూరంవరకు వెడుతుంది.

నేడు తొలిసారిగా ప్రయోగించబడిన ఈ రాకెట్ ప్రేలిపోయినప్పుడు ఎవరూ దెబ్బ తినలేదని అమెరికన్ వైమానిక శాఖకు చెందిన ఒక ప్రతినిధి తెలియజేశాడు. అయితే, బ్రహ్మాండమైన ఈ రాకెట్ ఎంత దూరం వెళ్ళాక ఎందుచేత ప్రేలిపోయిందో తెల్పడానికి గాని, తరవాత అది ఏమై పోయిందో తెల్పడానికి గాని ఇతడు నిరాకరించాడు. ఈ పరీక్ష వల్ల విలువైన క్రొత్త విశేషాలు, సమాచారం చాలా తెలిశాయని పేర్కొన్నాడు.

ఈ రాకెట్‌ను ప్రయోగించడంలో ఏదో కొంత పొరబాటు జరిగిందని తోస్తున్నదనీ, అది కాల్చబడగానే ఆకాశంలోకి వెళ్లి గతితప్పినట్టు స్పష్టంగా కనిపించిందనీ ప్రయోగ స్థావరం చుట్టూ వున్న ఇసుక ముండ్లకంచె చుట్టూ చేరి తిలకించిన పరిశీలకులు తెలియజేశారు.

ఢాకాకు శ్రీ సుహ్రావర్దీ ఆగమనం

అవామీలీగ్ కౌన్సిల్ సభలో పాల్గొనడానికి

ఢాకా, జూన్ 12—రేపు, ఎల్లుండి ఇక్కడ జరుగనున్న అవామీలీగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడం నిమిత్తం పాక్ ప్రధాని సుహ్రావర్దీ లాహోర్‌నుండి నేడు ఉదయం ఇక్కడికివచ్చాడు. ఈయన నాలుగురోజులపాటు ఇక్కడవుంటాడు.

పశ్చిమపాకిస్తాన్ రాజకీయపరిస్థితి "అంతా సవ్యంగానే" వుందన్నాడు. పార్లమెంటరీ ప్రభుత్వం నెలకొనడం గురించిన ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పకుండా తప్పించుకున్నాడు.

అవామీలీగ్ కౌన్సిల్ లో చర్చకు వచ్చే వివాదగ్రస్త విషయాలను గురించి ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా "నాకన్న మీకే ఎక్కువ తెలిసినట్టుంది." అని సుహ్రావర్దీ అన్నాడు.

తన కాబూల్ యాత్ర సఫలమైందని, మరొక ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

కాంగ్రెసు నియమావళి

సవరణకు ఎ. ఐ. సి. సి. ఉపసంఘం పరిశీలనలు

న్యూఢిల్లీ, జూన్ 12—కాంగ్రెస్ నియమావళి సవరణకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నియమించిన ఉపసంఘం నేటి సాయంకాలం దాదాపు రెండు గంటలసేపు సమావేశమై కాంగ్రెస్ నియమావళి సవరణలను గురించి చర్చలు జరిపింది.

ఈ విషయం గత ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చకువచ్చిన సంగతి పాఠకులకు విదితమే. అయితేకాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యిందుకు చేసిన సూచనలనుమరింతగా పరిశీలించడానికిగాను ఉపసంఘాన్ని నియమించింది.

ఈ ఉపసంఘం యిప్పటికి రెండు దఫాలు సమావేశమై, సవరణల ప్రతిపాదనలపై మూలంగా చర్చలు జరిపింది. తిరిగి రేపు కూడా దీని సమావేశం జరుగుతుంది.

నేటి సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్, హోం మంత్రి పండిట్ పంత్, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగార్లు కూడా పాల్గొన్నారు. రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌కూడా ప్రత్యేక ఆహ్వానంపై ఈ సమావేశానికి హాజరైనారు. బ్రిటన్‌లో లేబరుపార్టీ పనిచేస్తున్న పద్ధతులను ఆయన క్లుప్తంగా ఈ సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది.

లోకసభ సమావేశాలు

జులై 15 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 12—లోకసభ ఈ దఫా సమావేశాలు జులై 15 నుంచి ప్రారంభం కావాలని నిర్ణయం జరిగింది. సెప్టెంబరు 16 తో సమావేశాలు పూర్తి కావాలని కూడా తాత్కాలికంగా స్థిరపరచారు.

ఈ సమావేశాలలో హెచ్చు భాగం, జనరల్ బడ్జెట్టు, రైల్వే బడ్జెట్టులపై పద్దులవారీగా చర్చలకు, ఫైనాన్సు బిల్లు, సంపద బిల్లు పరిశీలనకు సరిపోతుంది.

లోక సభ సమావేశాలు ప్రారంభమైన తరువాత సరిగా నెలరోజులకు ఆగస్టు 12 వ తేదీ నుంచి రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కాగలవని తలంచబడుతున్నది.

కేరళ రాష్ట్రానికి సరఫరా చేయుడానికై జూన్ రెండవవారంలో కొచ్చిన్ రేవుకు బర్మా నుంచి 18,000 టన్నుల బియ్యం దిగుమతి కాగలదు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 13—

	రు. అ. పై.
సవరం విల్లరధర	71–12–0
పాటా బంగారం	107–1–0
మూసా బంగారం	105–12–0
వెండి 100 తులాలు	185–12–0
వెండి తుల్యం 1-కి	1–14–3

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)కొత్త రకం 63	165–00
వేరుసెనగనూనె బజారు ధర:—	
3% ఎఫ్. ఎస్. ఎ. రెడీ (వస్తుతోసహా)	335·00
ఆముదం 500 తిరువత్తూరు	360·00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బ్రాండ్	31·00
రాజా బ్రాండ్	30·50
ఆరోన్	30·00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	103·22
"	103.76

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 13—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182–11–0
సాట్లా బంగారం	105–7–0
సవరను	71– 0–0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 13—

	రు.న.పై.
వెండి 100 తులాలు	178·75
మైనూరు బంగారం రెడీ	106.50
సవరను	71.75

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 12—

నేటి ఓపెనింగ్ ...	34·52
నేటి క్లోజింగ్ ...	34·48

1957 జూన్ 14, శుక్రవారం

హేమలంబనామ సంవత్సర

జ్యేష్ఠ బహుళ విదియ

విదియ సా॥ 4–47 గంటలవరకు

పూర్వాషాఢ రా॥ 10–14 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 6–52 నుంచి 8–34 గంటలవరకు

న్యూఢిల్లీ, జూన్ 8—కొందరు 62, ధర్మతలా వీధి, కలకత్తాలోనున్న "తూర్పు పాకిస్తాన్ కాందిశీక క్షయధర్మ సంఘం" అనే సంస్థ కోసం అంటూ సొమ్ము వసూలు చేస్తున్నారని భారత క్షయ సంఘానికి తెలిసింది. కలకత్తా 160—3 ధర్మతలా వీధిలో వున్న బెంగాల్ క్షయ నివారణ సంఘ ముఖ్య కార్యాలయం వారు చేసిన దర్యాప్తువల్ల సదరు పేరున్న సంఘం లేదని తెలిసింది. క్షయ బాధితులైన కాందిశీకులకు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర క్షయ నివారణ సంఘాలు, భారత క్షయ నివారణ సంఘం చాలా విధాలుగా సహాయ పడుతోంది. తూర్పు పాకిస్తాన్ కాందిశీక క్షయ ధర్మ సంఘం అనే టటువంటి ఈ నకిలీ సంఘానికి ఏవిధమైన విరాళా లివ్వవలదని హెచ్చరిస్తూ భారత క్షయ వ్యాధినివారణ సంస్థవారు ఈవేళ ఒక అధికార ప్రకటన చేశారు.

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ

ప్రస్తుత పరిస్థితిలో పూర్తిగా అసంబద్ధమైనదని అడ్‌లై స్టీవెన్సన్ విమర్శ

జోహాన్స్‌బర్గ్, జూన్ 12—

శ్వేతజాతివారు, శ్వేతేతర జాతులవారు ఆధునిక పారిశ్రామిక ప్రధానమైన దేశంలో పరస్పరంగా ఆధారపడి వుండవలసిన పరిస్థితిలో జాతివిచక్షణపరంగా వారిని పూర్తిగా వేరుపరచడం ఆచరణ సాధ్యం కాదనే తనకు తోస్తుందని లోగడ అమెరికా అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నిలిచిన శ్రీ అడ్‌లై స్టీవెన్సన్ నేడు యిక్కడ జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

వ్యాపారం పనిమీద దక్షిణాఫ్రికాను సందర్శించిన శ్రీ స్టీవెన్సన్ ఇతరులతో సంబంధం లేకుండాగాని, యితరులను కష్టవిష్టాలపాలు జేసిగాని ఏదేశం అభ్యున్నతిని ఆశింపజాలదని అన్నాడు.

అనేకజాతుల ప్రజలు పరస్పరంగా ఆధారపడి జీవించే నేటి సంఘానికి శాంతియుత సహకారం ఒకటే సముచిత మార్గమైనట్లు తాను తలపోస్తున్నానని శ్రీ స్టీవెన్సన్ అన్నాడు.

ఇందుకు సరిగ్గా భిన్నంగా శాంతి నెవరూ నిరోధించజాలరని, ప్రజలను అణచివేయడంవల్ల, అవమానించడంవల్ల, వేర్వేరు జాతుల మధ్య వైషమ్యం ఉద్దీప్తమై వారిని మరింతగా సమైక్యం చెయ్యగలదని శ్రీ స్టీవెన్సన్ పేర్కొన్నాడు.

నేషనలిస్టు ప్రభుత్వం అధికారం కొనసాగుతూ వుండగా అమెరికన్ పెట్టుబడిదారులకు ఎట్టి అభిప్రాయాలు కలిగేదీ తాను రూఢిగా చెప్పజాలనని, అమెరికన్ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులకు పేచీవుండబోదనే సంగతినే ముందు గమనిస్తారని, దక్షిణాఫ్రికాలో సుస్థిర రాజకీయ పరిస్థితి పట్ల అమెరికాలో కొంత సందేహం కలదనీ కూడా శ్రీ స్టీవెన్సన్ అన్నాడు.

"రాండ్ డెయిలీ మెయిల్" విలేకరులతో ఇంటర్వ్యూ జరుపుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం తమ దేశం సమస్యల పరిష్కారం విషయంలో మానవుని హుందాను విస్మరించడం ద్వారా తప్పు మార్గాన్ని అనుసరిస్తున్నదని శ్రీ స్టీవెన్సన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం తాము అనుసరిస్తున్న విధానాల ద్వారా నేషనలిస్టు ప్రభుత్వం ఈ సమస్యల నెప్పటికీ పరిష్కరించజాలదని, వాటివల్ల ప్రభుత్వం అనుసరిస్తున్న దృక్పథమే తప్పని ఆయన అన్నాడు.

జాతి సమస్యలైనా, యితర సమస్యలైనా ప్రభుత్వం వాస్తవిక దృక్పథంతో పరిశీలించినపుడే వాటి పరిష్కారానికి అవకాశం వుండగలదని కూడా శ్రీ స్టీవెన్సన్ అన్నాడు.

శ్రీ స్టీవెన్సన్ ఆందోళన

కేప్‌టౌన్, జూన్ 12—దక్షిణాఫ్రికా ప్రభుత జాతి వివక్షణ విధానాలను తాను విమర్శించినట్లు సూచించే ఒక ప్రకటనను 'రాండ్ డెయిలీ మెయిల్' యితర పత్రికలు ప్రకటించడంపట్ల శ్రీ అడ్‌లై స్టీవెన్సన్ 'చాలా చిరాకు' పడ్డాడని యిక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయం ప్రతినిధి నేడు అన్నాడు.

తాను విన్న ఏ పత్రికా ప్రతినిధుల సమావేశం జరపలేదని, పత్రికలకు ఏ ప్రకటన యివ్వలేదని, ఏ ప్రకటనకు అనుమతించలేదని శ్రీ స్టీవెన్సన్ తనతో చెప్పాడని ఈ ప్రతినిధిఅన్నాడు.

నిన్న రాత్రి ఒక విందు సందర్భంగా తానెవరో గుర్తు చెప్పని ఒక వ్యక్తివచ్చి ఒక నివేదికను చూపించి దీనితో తాను అంగీకరిస్తారా అని అడిగాడని, తాను దానినిగాని, మరే ప్రకటననుగాని ఆమోదించలేదని శ్రీ స్టీవెన్సన్ అన్నాడు.

ఆయన నేడు రొడీషియాకు బయలుదేరి వెళ్లాడు.

నర్సుల విషయంలో కూడా విచక్షణ

కేప్‌టౌన్, జూన్ 11—దక్షిణాఫ్రికాలో నర్సుల వృత్తికి కూడా జాతి విచక్షణను అమలు జరిపే బిల్లును నేషనలిస్టు ప్రభుత్వం నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టింది.

ఇప్పుడు అమలులోవున్న చట్టాలు ఈ వృత్తి విషయమై జాతి విచక్షణను చాలినంతగా అమలు జరపడంలేదని ఆరోగ్య మంత్రి శ్రీ బాన్‌విజోయెన్ అన్నాడు.

కొత్త బిల్లు ప్రకారం నర్సింగు కౌన్సిల్‌లో సభ్యత్వం పరిమితం చెయ్యబడగలదనీ, నర్సింగు అసోసియేషన్‌కు చెందిన శ్వేతజాతి నర్సులకు మాత్రమే కౌన్సిల్ సభ్యత్వ మీయబడగలదని ఈయన అన్నాడు.

నోలెండ్ సూచనకు డల్లెస్ విముఖత్వం

వాషింగ్టన్, జూన్ 11—హంగరీ నుంచి రష్యా ఉప సంహరణకు బదులుగా నార్వేను తటస్థం చెయ్యాలన్న సెనెటర్ విలియం ఎఫ్. నోలెండ్ సూచనను అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు త్రోసివేశాడు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ సమష్టి రక్షణలో పాల్గొన గోరిన ఒక దేశాన్ని దానిని వదులుకోవలసినదిగా సూచించడం సమంజసం కానేరదని శ్రీ డల్లెస్ అన్నాడు.

నార్వేను ఆయన పేరుపెట్టి చెప్పక పోయినప్పటికీ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో నార్వేకు కూడా సభ్యత్వం వుంది.

న్యూఢిల్లీ, జూన్ 10—శ్రీ కమలాశంకర్ పాండ్యా బరోడాలో రెండు సంవత్సరాల కాలానికి అహమ్మదాబాద్ రేడియో కేంద్ర కార్యక్రమాల, సలహా సంఘానికి సభ్యుడుగా నియమించబడ్డారు.

నవయుగ రిలీజు

ఒక మనవి!
మాప్రేక్షకుల కోరికననుసరించి 1-7-1957 నుండి ఇన్ఫర్మేషన్‌సర్వీసుశాఖ నెలకొల్పబడుతోందని తెలుపుటకు సంతోషిస్తున్నాము,
ప్రేక్షకుల భావాలు సందేహాలు ఉత్తరాల మూలంగా ఈ క్రింద అడ్రసుకు పంపగోరెదము.
పొన్నలూరి బ్రదర్స్ (ఇన్ఫర్మేషన్‌సర్వీసు) మద్రాసు-26
PONNALURI BROTHERS (PRIVATE) LIMITED

తంతి: "శాంతా" తిరుచ్చి. ఫోన్: 724. ఫ్యాక్టరి: తిరుచ్చి.
ఒరిజినల్ శాంతా వజ్రములు
రాయల్ స్టార్ వజ్రములు
Prop: ఏ. పి. నరసిమ్ములు నాయుడు
షరాపు వ్యాపారము, పెద్ద బజారు, తిరుచిరాపళ్ళి-8.
V. P. P. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS
సంపుటి: 20 — సంచిక: 140
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
15-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పసి మనస్సు; పసిడి తలపు

న్యూఢిల్లీ, జూన్ 14— "పండిట్‌జీ! నన్ను కూడా మీతోపాటు విమానంలో తీసికొనివెళ్లండి!"—అని ఏడేళ్ల బాలిక నేడు ప్రధాని నెహ్రూ విదేశాలలో పర్యటనకై వెళ్తూ, విమానం ఎక్కబోతుండగా ఆయనను అర్థించింది. అంతట పండిట్ నెహ్రూ వంగి, ఆమె వీపు తట్టి, తలోక్తిగా యిలా అన్నారు:—"ఈ విమానంలో అందరు ఎక్కరాదు. ప్రత్యేకంగా పని వున్నవారే దీనిలో ప్రయాణిస్తారు." అంతట ఆ బాలిక ప్రధానికి ఒక రోజాపుష్పాన్ని బహూకరించింది.

విదేశాలలో నాలుగు వారాలు పర్యటనకై ప్రధాని నెహ్రూ పయనం

పాలం విమానాశ్రయంలో ప్రెసిడెంట్, వైస్-ప్రెసిడెంట్, కేంద్ర మంత్రులు మున్నగువారిచే ఆప్యాయంగా వీడ్కోలు

మార్గ మధ్యంలో డెమాస్కస్‌లో సిరియా నాయకులతో ముఖ్యమైన చర్చలు

స్కాండినేవియన్ దేశాలలో పర్యటన పిమ్మట లండన్‌లో జరగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సభకు హాజరు

న్యూఢిల్లీ, జూన్ 14— భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నాలుగు వారాలపాటు విదేశాలలో పర్యటించే నిమిత్తం నేడు ఢిల్లీనుంచి పయనమై మొదట డెమాస్కస్‌కు వెళ్ళారు. స్కాండినేవియన్ దేశాలలో పర్యటించిన పిమ్మట ఆయన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్ వెడతారు.

పాలం విమానాశ్రయంలో ఆయనకు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు, కేంద్రమంత్రులు, సాయుధబలాల నాయకులు, ఢిల్లీలోని విదేశ రాయబారులు వీడ్కోలిచ్చారు.

పండిట్ నెహ్రూ విమానం ఎక్కేముందు ఆయనకు పూలమాలలు వేశారు. పెక్కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. పండిట్ నెహ్రూ ప్రయివేటు సెక్రటరీ శ్రీ ఎమ్. ఒ. మత్తయ్‌కూడా ప్రధాని నెహ్రూతోపాటు ఈ పర్యటనలో వెళ్లారు.

ప్రధాని నెహ్రూ భారత విమానదళానికి చెందిన సేన్‌కాంట్ విమానంలో వెళ్ళారు.

విమానం సరిగా ఏడు గంటలకు బయలుదేరి వెళ్లింది. డెమాస్కస్ వెళ్లేముందు అది జామ్‌నగర్‌లో కొంచెంసేపు ఆగుతుంది.

స్కాండినేవియన్ దేశాలలో పండిట్ నెహ్రూ పర్యటనకరమ్మడం యిదే మొదటిసారి. దీనికి చాలా ప్రాధాన్యమివ్వబడుతున్నది. పశ్చిమ ఆసియాలో—ముఖ్యంగా జోర్డాన్‌లో యిటీవల కలిగిన పరిణామాల మూలంగా భారత ప్రధాని రేపు డెమాస్కస్‌లో ప్రెసిడెంట్ కువాట్లీతో జరుపనున్న సంభాషణలపట్ల అన్ని రాజధానులలోను రాజకీయ వర్గాలవారు అమితాసక్తి చూపబోతున్నారు.

అగ్రరాజ్యాల అధికార ప్రాబల్య సాధన ప్రయత్నాల దృష్ట్యా యేర్పడిన పశ్చిమ ఆసియా విషమ పరిస్థితిని గురించి, అల్జీరియా సమస్యను గురించి వీరు ప్రముఖంగా చర్చించగలరని తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ తిరుగు ప్రయాణంలోనే శ్రీ నాజర్‌ను కలిసికోనున్నప్పటికీ, యిటీవలనే ఆయనను కలిసికొన్న ప్రెసిడెంట్ కువాట్లీ ద్వారా ఈజిప్షియన్ ప్రెసిడెంట్ అభిప్రాయాలు భారత ప్రధానికి అవగతం కాగలవు.

అంతేకాక జోర్డాన్‌లోని పరిణామాలు, బాగ్దాద్ సంధి కౌన్సిల్‌లో యిటీవల జరిగిన చర్చలు ఇండియాకు కొంత ఆందోళన కలిగించినాయి.

డెమాస్కస్ నుంచి బయలుదేరిన తర్వాత పండిట్ నెహ్రూ దాదాపు 12 రోజులపాటు స్కాండినేవియన్ దేశాలలో పర్యటిస్తారు. మొదట ఆయన డెన్మార్క్, తర్వాత ఫిన్లెండ్, నార్వే, స్వీడన్‌లు వెళ్తారు. ఈ దేశాల వాణిజ్య, సాంస్కృతిక ప్రతినిధివర్గాలు యిటీవలనే భారత దేశం వచ్చినాయి. పండిట్ నెహ్రూ పర్యటనతో భారత వైదేశిక నీతిని గురించి—ముఖ్యంగా ఇండియా, పాకిస్థాన్‌ల సంబంధ బాంధవ్యాలను గురించి ఈ దేశాలు విశేషంగా తెలిసికోడానికి వీలౌతుంది. శ్రీ జారింగ్ కాశ్మీర్‌పై తన నివేదిక అందజేసినప్పటి నుంచి, కాశ్మీర్ పట్ల ఇండియా వైఖరిని యింకా ఎక్కువమంది గ్రహించగలుగుతున్నారు. పండిట్ నెహ్రూ ఆయా రాజ్యాల నాయకులు స్వయంగా సంభాషణలు జరపడం వల్ల వారి మధ్య యింకా సద్భావం పెంపొందగలదని భావించబడుతున్నది.

సూయజ్ కాల్వ సమస్య యేర్పడిన తర్వాత కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరగడం ఇదే తొలిసారి కనుక, దీనికి చాలా ప్రాధాన్యమున్నది. ఈజిప్టుపై జరిగిన ఆంగ్లో-ఫ్రెంచి, ఇజ్రాయిలీ దాడి పట్ల తీవ్ర నిరసన ప్రకటించబడింది. ఇండియాలో కామన్‌వెల్త్ నుంచి వైదొలగాలనే ఆందోళన కూడా బయలుదేరింది.

పశ్చిమ ఆసియా పరిస్థితి గురించి, ఐసెన్‌హోవర్ తాజా సిద్ధాంతం గురించి లండన్ సమావేశంలో చర్చించబడుతుంది. పశ్చిమ ఆసియా విషయంలోకాని, అన్యత్ర కాని మిలిటరీ విధానం అవలంబించడం తగదని పండిట్ నెహ్రూ మొదటినుంచి ప్రతికూలిస్తూనే వున్నారు. ఈ ప్రాంతంలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి శాంతియుత విధానం అవలంబించాలని పండిట్ నెహ్రూ కోరగలరట.

లండన్ సమావేశాన్ని వాయిదా వెయ్యాలని "టైమ్స్" సూచన

లండన్, జూన్ 13—పెక్కుమంది ప్రధాన మంత్రులు హాజరు కాజాలకున్నారు కనుక, జూన్ 26వ తేదీన యిక్కడ జరగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశాన్ని వాయిదా వెయ్యాలని "టైమ్స్" పత్రిక ఒక సంపాదకీయంలో సూచించింది.

అది యింకా యిలా పేర్కొన్నది:

"న్యూజిలెండ్, దక్షిణాఫ్రికాల ప్రధానులు రావడంలేదు. సింహళం ప్రధాని రాకపోవచ్చు. కెనడా పరిస్థితి సందిగ్ధంగా వున్నది.

"ఇంకా ఎవరెవరు రారో తెలియదు. ఈ పరిస్థితులలో కొంతకాలంవరకు ఈ సమావేశాన్ని వాయిదావెయ్యడం మంచిది. కాని శ్రీ మెంజిస్, సర్ రాయ్ వెలెన్స్కీ, డాక్టర్ క్యామేన్కూమా అప్పుడే బయలుదేరినందువల్ల వారికి చిక్కులు కలుగుతాయి.

"ఈ సమావేశం యిక జరిగి తీరుదుందనుకొండి. కాని నలుగురైదుమంది రాకపోతే సమావేశం ప్రతిష్ఠ తగ్గుతుంది. ఇకముందు ఆహ్వానాలు ఆమోదించేటప్పుడు ప్రధాన మంత్రులు తటపటాయిస్తారు.

"ఈ ఏడు సమావేశం జరగవలసిన అవసరమేమీ అసలు కనబడడంలేదు. ఆసియాదేశాల దృష్ట్యా చూస్తే పరిస్థితి సంతోషప్రదంగా లేదు. సూయజ్ స్మృతులు యింకా చెదిరిపోలేదు. కాశ్మీర్ వివాదం యింకా వికృతంగా

(మిగతా 2 వ పేజీలో)

మధ్యప్రదేశ్ గవర్నర్

శ్రీ పటాస్కర్‌చే పదవీ ప్రమాణ స్వీకారం

భోపాల్, జూన్ 14—మధ్యప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ హెచ్. వి. పటాస్కర్ నేడు పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు.

రాజభవన్‌లో నేటి ఉదయం మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ హిదయతుల్లా శ్రీ పటాస్కర్ చేత పదవీప్రమాణాన్ని స్వీకరింపజేయించారు. దాదాపు ఒక వందమంది ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

గవర్నర్ పదవి నుంచి విరమిస్తున్న డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేటి ఉదయమే ఇక్కడినుంచి రైలులో హైదరాబాద్ వెళ్లారు.

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాలు

ఇంకా నివేదిక తయారుకాలేదట

మద్రాసు, జూన్ 14— నేడు మధ్యప్రదేశ్ గవర్నర్‌గా పదవి ప్రమాణాన్ని స్వీకరించిన శ్రీ పటాస్కర్ ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు సరిహద్దు వివాదాలను గురించి ఇంకా నివేదికను తయారు చేయలేదని ఇక్కడి మంత్రివర్గ సన్నిహితులైన వర్గాలద్వారా తెలిసింది. ఆయన మరికొంత వ్యవధి తీసుకొనిగాని నివేదిక తయారు చేయబోడని, ఆ తర్వాత మరి కొన్నాళ్లకుగాని అది ప్రచురించబడదనికూడా తెలుస్తున్నది.

ఈ వివాదానికి సంబంధించిన కొన్ని వివరాలు తెలుసుకోడానికై స్పైల్స్ పంపవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినాడని హైదరాబాద్‌నుంచి మన విలేకరి వ్రాస్తున్నారు.

మగవాడుగా మారిన మగువ

లండన్, జూన్ 13—నార్థంబర్‌లెండ్‌లోని హేడాన్ బ్రిడ్జితో ఒక మాజీ ఉపాధ్యాయిని క్రిందటి మంగళవారం నాడు మరొక ఉపాధ్యాయినిని రహస్యంగా వివాహం చేసుకున్నది.

వరుడు ఆలివర్ ఐరి (వయస్సు 40 ఏళ్లు) మిస్ ఆలివ్ ఐరిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. ఉపాధ్యాయినిగా పని చేస్తూ వుండగా ఈమె తాను పురుషుడుగా మారిపోతున్నట్లు తెలుసుకున్నది. అంతట మిస్ ఆలివ్ న్యాయశాస్త్ర సంబంధమైన తగు చర్యలను తీసుకొని ఎట్టి చికిత్స అవసరం లేకుండానే మిస్టర్ ఆలివర్ అయింది. (యు. పి. ఐ.)

కొత్త ఫ్రెంచి ప్రధాని అధికారస్వీకృతి నేడే

ఉపమంత్రుల నియామకంపై కూడా చర్చ

పారిస్, జూన్ 14—కొత్త ఫ్రెంచి ప్రధాని శ్రీ మారిస్ బోర్జెస్ మానొరీకి శ్రీ గైమోలె అధికారాన్ని నేడు అప్పగిస్తాడు.

రేపు శ్రీ మానొరీ లండన్‌లోని స్వతంత్ర ఫ్రెంచి ప్రతిఘటనోద్యమ కార్యాలయంలో జరగనున్న ఉత్సవంలో పాల్గొనే నిమిత్తం విమానంలో లండన్‌కు వెడతాడు. బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో కలిసి విందారగిస్తాడు.

నేటి మధ్యాహ్నం హోటల్ మాటిగ్నాన్‌లో ప్రధాన మంత్రి పదవిని అధికారపూర్వకంగా స్వీకరించడానికి పూర్వం జూనియర్ మంత్రుల నియామకాన్ని గురించి చర్చిస్తాడు.

తన ఉపమంత్రుల పూర్తి జాబితాను శ్రీ మానొరీ వచ్చే 24 గంటలలోపుగా ప్రకటించగలడనుకొంటున్నారు.

తన 14 మంది మంత్రుల జాబితానే ఆయన యిప్పటికే ప్రకటించి వున్నాడు.

ఉస్మానియా యూనివర్శిటీ

ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు 230 కి పెంపు

హైదరాబాద్, జూన్ 14—హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లకు అభ్యర్థులను సెలెక్ట్ చేయడానికి ఒక కమిటీ నియమించబడింది.

ఇంజనీరింగ్ ఫాకల్టీ డీన్ శ్రీ జె. పి. హార్డికర్ దీనికి చెయిర్మన్. ప్రొఫెసర్ మహమ్మద్ అత్తార్, ఎ.యం. గాడ్గిల్, అబిద్‌లు సభ్యులు కాలేజి ప్రిన్సిపాల్ జియావుద్దీన్ అన్సారీ దీనికి కన్వీనర్. ఇంజనీరింగ్ కాలేజిలోని సీట్లను వందనుంచి ఈ ఏడాది నుంచే 230 వరకు పెంచడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించింది.

ఉస్మానియా యూనివర్శిటీ త్వరలోనే రష్యన్ భాషలో రెండేళ్ల డిప్లొమా తరగతిని ప్రారంభించనున్నది. ఈ తరగతిని నిర్వహించడానికి ప్రొఫెసర్ క్రాస్నెన్ కోవ్‌ను యూనివర్శిటీ నియమించింది.

"ధాన్యానికి కనీసపు ధరల నిర్ణయానికి ఇది సమయం కాదు"

ధరలు విశేషంగా పడిపోకుండా తగు చర్య గైకొనగలమని ప్రభుత్వం హామీ

అధికాహారోత్పత్తి సాధనకు రైతులకు ఇతోధిక ప్రోత్సాహం

ముఖ్య మంత్రులకు ప్రధాని నెహ్రూ సర్క్యులర్

న్యూఢిల్లీ, జూన్ 14— ఆహారధాన్యాల కనీసపు ధరల నిర్ణయ సమస్య ప్రస్తుతానికి వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని పండిట్ నెహ్రూ ఒక సర్క్యులర్ పంపుతూ, ఆహార ధాన్యాల ధరలు బాగా పెరిగి వున్న ఈ సమయంలో కనీసపు ధరలను నిర్ణయించడంవల్ల ప్రయోజనం వుండదని తెలియజేశారు.

ఇప్పుడు కనుక కళ్ళందగ్గర ధరలను తక్కువగా నిర్ణయిస్తే అధికోత్పత్తి సాధనకు ఎవ్వరికీ ఉత్సాహం వుండదని, ఒక వేళ ఈ ధరలను ఎక్కువగా నిర్ణయిస్తే, ఆర్థిక వ్యవస్థకే అది ప్రమాదకరం కాగలదని కూడా ఈ సర్క్యులర్‌లో ప్రధాని నెహ్రూ వివరించినట్లు తెలుస్తున్నది.

ధరలు విశేషంగా పడిపోకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసికొనగలదని హామీ నిస్తే, ప్రస్తుత పరిస్థితిని నివారించవచ్చునని కూడా ప్రధాని నెహ్రూ సూచించారు.

అధిక ఆహారోత్పత్తిని సాధించినవారికి బోనస్ లివ్వడం, ఎకరాకు ఎక్కువగా ఫలసాయం తీయడంలో రైతుతో ప్రభుత్వం సహకరించడం అవసరమని కూడా ఈ సర్క్యులర్‌లో ఆయన సూచించారు.

ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలను నివారించడానికి సబ్సిడీలు ఇవ్వడంకంటె, నరసమైన ధరలకు ఎరువులు, విత్తనాలు, తదితర సామగ్రి రైతులకు సరఫరా చేయడం వల్లనే అత్యధికోత్పత్తిని సాధించడానికి రైతులకు ఉత్సాహం కలిగించవచ్చునని తను అభిప్రాయపడుతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు.

ఎరువులపై అమ్మకం పన్నుతో సహా ప్రభుత్వం అమలు జరుపుతున్న కొన్ని చర్యలు ఉత్పత్తిని కుంటుపరచినవని భావించబడుతున్నది. నీటి తీరువ రేట్లను తగ్గించే విషయం కూడా పరిశీలించబడవచ్చు.

అధికోత్పత్తి సాధనకై ఇతోధికంగా సేద్యం సాగించవలసిందని విశేషంగా ప్రచారం చెయ్యవలసిందని ముఖ్యమంత్రులను ప్రధాని కోరారు. ఈ అధికోత్పత్తి ప్రచారం ఉన్నతోద్యోగులవరకు మాత్రమే పరిమితం కాకుండా మారుమూలలవున్న గ్రామాలకు సైతం చేరాలని, ప్రతిరైతువద్దకువెళ్లి, ప్రతి కుటుంబం సాధించవలసిన అధికోత్పత్తి కోటాలు నిర్ణయించవలెననికూడా సూచించారు. స్వయంగా రైతువద్దకు వెళ్లితే, తప్పకుండా రైతు సహకరించగలడని తనకు విశ్వాసం వున్నట్లు ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు. రైతు తనంత తానుగా ఉత్సాహంతో అధికోత్పత్తి సాధనకు కృషి చేసేటట్లుగా అధికోత్పత్తి ప్రచారం సాగాలన్నారు.

కాలువలద్వారా, గొట్టపు బావులద్వారా ప్రస్తుతం దేశంలోవున్న ఇరిగేషన్ వనరులు అన్నీ పూర్తిగా ఎందుకు ఉపయోగించుకొనబడడంలేదో వెంటనే విచారణ జరుపవలెనని, ఈ విచారణలో కనుక నీటి తీరువ రేట్లు ఎక్కువగా వున్నట్లు తేలితే అభివృద్ధి ప్రణాళికల ద్వారా వానగూరిన సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకొనబడడమే లక్ష్యం కనుక నీటి తీరువ రేట్లను తగ్గించాలని కూడా ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

రైతులకు ప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, జూన్ 14— ఆహార ధాన్యాల ధరలు, వ్యవసాయోత్పత్తుల ధరలు గిట్టుబాటు కాగల వానికంటె తక్కువకు పడిపోనివ్వబోమని, అవసరమైనపుడల్లా ఇలా ధరలు పడకుండా వాటిని నిలబెట్టడానికి తగు చర్యలను గైకొనగలమని దేశంమొత్తంలోగల రైతులకు ఇండియా ప్రభుత్వం నేడు హామీ నిచ్చింది.

(మిగతా 4 వ పేజీలో)

అల్జీరియాలో సంఘర్షణలు

అల్జీర్స్, జూన్ 13— ఫ్రెంచి పారిస్ బిజియన్ సైనికులు, పదాతి సైనికులు పశ్చిమ అల్జీరియాలోని ట్లెమ్‌సెన్‌కు ఉత్తరంగా 50 మంది విప్లవకారులను పరిమార్చారని, ఈ సంఘర్షణ యింకా కొనసాగుతున్నదని యిక్కడకు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఫ్రెంచి సైనికులు అల్జీర్స్‌కు దక్షిణంగా 40 మైళ్ల దూరంలోని మెడా ప్రాంతంలో 28 మంది విప్లవకారులను హతమార్చి, ఇద్దరిని ఖైదీలుగా పట్టుకొన్నారు.

అల్జీర్స్‌కు పశ్చిమంగా 83 మైళ్ల దూరంలోని కోస్తా ప్రాంతంలోను, తూర్పు అల్జీరియాలోని ఆరెస్ పర్వత ప్రాంతంలోను బాట్నా దగ్గర కూడా సంఘర్షణలు జరిగాయి.

ఫిలిప్పీన్స్‌లో తీవ్ర భూకంపాలు

మనిలా, జూన్ 12—ఫిలిప్పీన్స్‌లోని లూజాన్ దీవి ఉత్తర మధ్య భాగాలు నేడు భూకంపాల మూలంగా గట్టిదెబ్బ తిన్నవని నేటి రాత్రి యిక్కడకు చేరిన వార్తలు తెలుపు తున్నాయి. ప్రభుత్వ భవనాలు, ప్రయివేటు భవనాలు మత దేవళాలు కూడా నష్టపడ్డాయి.

టిబెట్‌లోని "సెన్‌కొర" బొగ్గు గనులను ప్రయివేట్ వర్తకులు త్రవ్వినస్తుండగా, దానిని చైనీస్ ప్రభుత్వంనిలిపివేసిందని ఖట్మండూవార్త.

కేంద్ర మంత్రుల జీతంలో నూటికి పది వంతుల కోత

ఐచ్ఛికంగా వారు చేసికొన్న నిర్ణయం

ప్రధానికై ఇప్పటిదాని కంటె చిన్న గృహం ఏర్పాటు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 13— ప్రజాభిమతాన్ని అనుసరించి కేంద్ర మంత్రులు తమ జీతభత్యాలలో నూటికి పది వంతులను ఐచ్ఛికంగా తగ్గించుకోడానికి సమ్మతించారు. ప్రధాని నెహ్రూ యిప్పుడు తా నున్న దానికంటె చిన్న యింటికి మారడానికి నిశ్చయించుకొన్నారు కూడా.

ఇప్పటి ప్రధానిబస ప్రభుత్వపు అతిథి గృహంగా వినియోగించబడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వపు అతిథి గృహంగా వున్న "హైదరాబాద్ హౌస్" యితర ప్రయోజనాల నిమిత్తం వినియోగించబడుతుంది.

ఒక నెల రోజులపాటు విదేశాలలో పర్యటించే నిమిత్తం ప్రధాని నెహ్రూ బయలుదేర నున్న తరుణంలో ఈ నిర్ణయాలు ప్రకటించబడినాయి.

ఇక్కడ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగినప్పటినుంచీ, మంత్రులు ఐచ్ఛికంగా కొంత త్యాగం చెయ్యడానికి, వ్యయ కర్తనం చెయ్యడానికి ఆర్భాట ప్రదర్శనాన్ని నివారించడానికి సిద్ధపడాలని ప్రధాని నెహ్రూ అర్థిస్తూవచ్చారు. ఇందువల్ల కేంద్ర ప్రభుత్వ కోశానికి పెద్దగా కలిసి వచ్చేదేమీ లేకపోయినా యిందువల్ల ఒక విధమైన వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఈ తగ్గింపువల్ల, ప్రధాని నెహ్రూతో సహా కేంద్ర మంత్రుల విషయంలో నెలకు 275 రూపాయలు ఆదా అవుతుంది. 14 మంది స్టేట్ మంత్రుల విషయంలో నెలకు 250 రూపాయల చొప్పున, 14 మంది డిప్యూటీ మంత్రుల విషయంలో నెలకు 175 రూపాయల చొప్పున ఆదా అవుతుంది.

ప్రతి మంత్రికి యిప్పుడు నెలకు 2,250 రూపాయల జీతం, 500 రూపాయల అలవెన్సు యిస్తారు. ప్రధాని నెహ్రూకు మాత్రం ఈ అలవెన్సులేదు. అధికార రీత్యా ఆయనకు అతిథులుగా వచ్చే వారందరి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. స్టేట్ మంత్రులకు నెలకు 2,250 రూపాయల జీతం, ప్రతి డిప్యూటీ మంత్రికి 1,700 రూపాయల జీతం యిస్తారు.

మంత్రులకు, స్టేట్ మంత్రులకు ఉచితంగా బస యేర్పాటు చేస్తారు. నీటి ఖర్చులను, ఎలెక్ట్రిసిటీ ఖర్చులను వారు భరించనక్కరలేదు. డిప్యూటీ మంత్రులు మాత్రం తమ బసలకు అద్దె చెల్లించాలి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి మాత్రమే అన్ని ఖర్చులకింద కలిపి అలవెన్సు యిస్తారు.

ఈ కోతలవల్ల సాలుకి దాదాపు 1,10,000 రూపాయలు ఆదా అవుతుంది.

పార్లమెంట్ సమావేశం కాగానే పార్లమెంట్ సభ్యులు కూడా తమ కిప్పు డిస్తున్న 400 రూపాయలలోను 50 రూపాయలను, తగ్గించుకోవాలని ప్రధాని నెహ్రూ సూచించగలరట. రాజ్యసభ సభ్యుడు శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ నెలకు 50 రూపాయల చొప్పున ఇదివరకే తన జీతంలో తగ్గించుకొన్నాడు. ఈ ఆదర్శాన్ని కాంగ్రెస్ పార్టీలోని తక్కిన సభ్యులు కూడా అనుసరించాలని సూచించబడగలదు.

ప్రధాని నెహ్రూ నిమిత్తం యిప్పటికంటె చిన్న గృహాన్ని నిర్మించనున్నారు. అది సిద్ధం కాగానే ఆయన దాంట్లోకి తరలి వెళ్తారు. ఈ విషయం తెలియజేస్తూ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యిలా తెలిపారు:

"ఇప్పటి భవనంనుంచి మరొక చిన్న గృహానికి మారాలని ప్రధాని నెహ్రూ కొన్నాళ్ళుగా తలపోస్తున్నారు. ఆయన సిబ్బందికూడా పగలు, రాత్రి పని చెయ్యడానికి వీలుగా వుండే చిన్న గృహాన్ని కనుగొనడం కుదరలేదు. అందుచేత ప్రధాని నిమిత్తం ప్రత్యేకంగా ఒక గృహాన్ని నిర్మిస్తే సరిపోతుందని భావించబడింది. ప్రధాని నెహ్రూ దీనికి ఆమోదించారు. ఇప్పటి ప్రధాని బస ఆవరణలోనే దక్షిణపు కొసన ఈ కొత్త గృహం నిర్మించబడుతుంది. దీనికి ప్రత్యేకంగా సింహద్వారం యేర్పాటు చెయ్యబడుతుంది. ఇది సిద్ధంకాగానే ప్రధాని దానిలోకి మారుతారు.

ఇప్పటి ప్రధాని బస ముఖ్యులైన ప్రభుత్వపు అతిథులకు విడిదిగా వినియోగించబడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వపు అతిథి భవనంగా వున్న "హైదరాబాద్ హౌస్" యితర ప్రయోజనాలనిమిత్తం వినియోగించబడుతుంది.

అమెరికన్ విమానంపై చైనీస్ శతఘ్నుల కాల్పులు

రెండు నేషనలిస్టు విమానాల కూల్చివేత కూడా

హాంగ్‌కాంగ్, జూన్ 12—ఫార్మోజాకు ఎదురుగా చైనా నడిగడ్డపై గల స్వాటౌ సమీపంలో నేడు అమెరికన్ నౌకా దళానికి చెందిన ఒక విమానాన్ని చైనీస్ శతఘ్నులు కాల్పులు జరిపి నష్టపరచినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

హార్నెట్ అనే అమెరికన్ విమాన వాహకనౌకనుంచి వచ్చిన ఈ విమానాన్ని కొట్టడమే కాక, చైనీస్ నేషనలిస్టులకు చెందిన రెండు జెట్ విమానాలను చైనీస్ శతఘ్నులు కూల్చివేసినట్లుకూడా పెకింగ్ రేడియో వివరించింది.

తమ విమానం చైనా నడిగడ్డకు ఎనిమిది మైళ్ల దూరంలో ఎగురుతూ వుండగా తీరంలోగల చైనీస్ విమాన విధ్వంసక శతఘ్నులు దానిపై కాల్పులుజరిపి కొద్దిగా నష్టపరచినవనీ, విమానం లోనివారు గాయపడలేదనీ అమెరికన్ నౌకా శాఖ నేడు ప్రకటించింది.

ఈ అమెరికన్ విమానం రివాజు ప్రకారం శిక్షణసందర్భంగా చైనా తీరానికి ఎదురుగా ఫార్మోజా జలసంధి ప్రాంతంలో ఎగురుతూ వుండగా ఈ సంఘటనజరిగినట్లు ఈ ప్రకటనలో వివరించబడింది.

ముక్కలు చెక్కలుగావున్న భూవసతుల ఏకీకరణ

తెలంగాణాలో శాసనం అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే విధానం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 13— తెలంగాణా ప్రాంతంలో చిన్నచిన్న కమతాలుగా భూవసతుల పంపిణీ నివారణకు, చిన్నచిన్న కమతాల ఏకీకరణకు ఆమోదింపబడిన చట్టం (1956) క్రింద రూపొందించబడిన నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రకటించారు.

ఈ నిబంధనలు పెక్కు విషయాలతోపాటు నోటిఫికేషన్ చేయబడిన గ్రామాలకు కమిటీలను ఏర్పాటు చేయడానికి కన్సాలిడేషన్ ఆఫీసర్ అనుసరించవలసిన విధానాన్ని కూడా సూచిస్తున్నాయి.

కమతాల ఏకీకరణకు పథకాన్ని రూపొందించబోయేముందు, దాని విషయమై సూచనలను చేయాలని కోరుతూ గ్రామ కమిటీకీ, యజమానులకు కన్సాలిడేషన్ ఆఫీసర్ నోటీసును పంపించవలసి వున్నది.

కమతాల ఏకీకరణకు పథకాన్ని రూపొందించడంలో ఈ దిగువ పేర్కొన్న [illegible] ప్రభుత్వం లేదా రెవిన్యూ బోర్డు ఎప్పటికప్పుడు నిర్ణయించగల ఇతర సూత్రాలను కన్సాలిడేషన్ ఆఫీసర్ అనుసరించవలసి వున్నది. (ఏ) ఈ దిగువ అంశాలను [illegible] గ్రామంలోని భూములను ప్రత్యేకమైన బ్లాకులుగా వర్గీకరించాలి. (1) ఆ భూములలో పండించే పంటలు, పంటల సంఖ్య, (2) భూసారం (3) ఇరిగేషన్ సౌకర్యాలు.

(బి) ఒకే బ్లాకులోగల ప్లాటుల విషయంలో సాధ్యమైనంతవరకు కమతాల ఏకీకరణ జరపాలి (సి) ఈ దిగువ అంశాలను బట్టి ప్లాటుల కేటాయింపు జరగాలి (1) యజమాని గృహం వున్న స్థలం (2) భూముల అభివృద్ధి.

గ్రామంలోని భూములను ప్రత్యేకమైన బ్లాకులుగా వర్గీకరణకు, వివిధ రకాల భూముల నియమ నిర్ణయానికి, సమాజావసరాలకు భూములు కేటాయించడానికి సంబంధించిన సమస్యలపై గ్రామ కమిటీలు కన్సాలిడేషన్ ఆఫీసర్‌కు సలహా లిస్తాయి.

స్త్రీల సమస్త వ్యాధులకు ప్రసూధనే వాడుడు





1 నెలకు సరిపోవు
1 ఉండలు రు. 4-0-0
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్, రాజమండ్రి



నూతన జీవము [illegible] అరిగిపోయిన మీ టైర్లకు ఇవ్వండి
కాలికట్ టైర్ రీ ట్రెడింగ్ కంపెనీ,
బందర్‌రోడ్డు, విజయవాడ-2.

ఆడవారికి ప్రత్యేక ఏర్పాటులు
ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయినా—తప్పినా, కాంపోజిట్ మేథమేటిక్సు ఉన్నా లేకపోయినా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును.
ఆడవారు కూడ చేరవచ్చును. డ్రాఫ్ట్స్‌మన్‌గా పనిచేయుటకు ఆడవారు ఎంతయో తగుదురు. ప్రత్యేక హాస్టలు మొదలగు ఏర్పాటులు గలవు.
జూన్ 24 నుండి కాలేజీ తెరువబడును.
ఒకరూపాయి మనియార్డరు ద్వారా పంపి ప్రాస్పెక్టసు, అప్లికేషను ఫారములు పొందవచ్చును.
దిమార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
పోస్టు బాక్సు నెం. 345, నాగేశ్వరరావు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-2.

నంజనగూడు పండ్లపొడివారి
జ్వరం
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

స్కిన్ డెక్స్
కురుపులు, గజ్జి, పుండ్లు, ఎగ్జిమా, చర్మం వ్యాధులు వగైరాలకు అమోఘ చికిత్స.
శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్, (ప్రైవేట్) లిమిటెడ్., మద్రాసు–30.

5 రోజులు ... అన్నిచోట్ల దొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

BCM
ఎలాస్టిక్
మాంటిల్సు
ఉపయోగించండి.

శ్రేష్ఠమైన రకం, తక్కువ ధర, దీర్ఘ కాలం మన్నునది, గ్యారంటీ అది.
తయారుచేయువారు:
బెంగుళూరు కెమికల్
మల్లేశ్వరం, బెంగుళూరు-3.

మీ మధుర నందం కొరకు
Nutrine SWEETS
న్యూట్రిన్
శ్రేష్ఠతగల మిఠాయిలు



ది న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కో., లి.
చిత్తూరు (ఆంధ్ర)

ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

1956, కంపెనీస్ ఆక్టు యొక్క 412(2) సెక్షను క్రింద వాటాదార్లకు నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇచ్చున దేమన, మేనేజింగు ఏజన్సీ అగ్రిమెంటు యొక్క 5 వ క్లాజు నుండి "అవసరమగు సూపర్‌వైజింగు ఇంజనీరు" The requisite Supervising Engineer అను మాటలు తొలగించుటకు అనుమతి మంజూరు చేయ కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయ తలసినదిగ రాజమండ్రి, ఆంధ్ర ఇంజనీరింగు కంపెనీ (ప్రైవేటు) లిమిటెడ్ యొక్క మానేజింగు ఏజంట్లవద్ద నుంచి ఒక దరఖాస్తు వచ్చి యున్నది, కనుక మానేజింగు ఏజన్సీ అగ్రిమెంటు యొక్క 5 వ క్లాజును సవరించుటకు 1956, కంపెనీస్ ఆక్టు యొక్క 329 వ సెక్షను క్రింద కేంద్ర ప్రభుత్వము నుండి అనుమతి కోరబడును. ఇందు నిమిత్తము దిగువ తెల్పిన ముసాయిదా ప్రత్యేక తీర్మానము ఆమోదముకొరకు కేంద్ర ప్రభుత్వమునకు పంపబడును:—

"మానేజింగు ఏజన్సీ అగ్రిమెంటు యొక్క 5 వ క్లాజును, ఇందు 5 వ లైనులో ఉన్న "అవసరమగు సూపర్‌వైజింగు ఇంజనీరు" The requisite Supervising Engineer అను మాటలను తొలగించుటద్వారా సవరించుటకు తీర్మానింప బడినది."

మద్రాసు 12–6–57 ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ, లిమిటెడ్‌కుగాను
డి. ఎస్. దత్, సెక్రటరీ.

గమనింపు: మానేజింగు ఏజన్సీ అగ్రిమెంటు యొక్క 5 వ క్లాజు ఈవిధముగ ఉన్నది:— కంపెనీ వ్యవహారములపై అదుపుగ నుండ గల రీతి గుమాస్తా విధుల నిర్వహించుటతో బాటు పై స్థాయిని పరిపాలనా కార్య కలాపములను, సాంకేతిక విధులను నెరవేర్చుటయును, సివిల్, మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగును మానేజింగు ఏజంట్ల యొక్క పనియై యుండును. మానేజింగు ఏజంట్లు మానేజింగు ఏజన్సీ విధులను నిర్వహించుటకు అవసరమగు సూపర్‌వైజింగు ఇంజనీరును, బిజినెస్ మానేజరును, కావలసిన యావత్తు సిబ్బందిని తమ ఖర్చుమీద నియమించుకొనవలెను. ఆపరేషను, మెయింటెనెన్సు, కాపిటల్ లేక రెవెన్యూ పనుల నిర్వహణ మరియు రెవెన్యూ క్రింద చెల్లింపులు వసూళ్లు సంబంధించిన పని కంపెనీయొక్క లోకల్ ఆఫీసుచే నిర్వహింపబడును. ఇది మానేజింగు ఏజంట్ల పనిలో చేరదు. వాటాదార్లతో యావత్తు వ్యవహారములు డైరెక్టర్ల బోర్డు వారి ఇష్టానుసారము కంపెనీ ఖర్చుమీద మానేజింగు ఏజంట్లచే జరుపబడును.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1957 జూన్ 15, శనివారం

అమెరికా–చైనా

పెకింగ్ ప్రభుత్వం పట్ల అమెరికా అవలంబిస్తున్న విధానం నీతికి మాత్రమే కాదు రాజనీతికీ, ఆదర్శానికే కాదు వాస్తవికతకూ, మిత్రసమితి లక్ష్యాలకే కాదు అంతర్జాతీయ న్యాయ సూత్రాలన్నిటికీ విరుద్ధమన్న అభిప్రాయం, ఒక్క అమెరికా తప్ప, తక్కిన ప్రపంచం అంతా క్రమంగా గుర్తిస్తున్నది. అమెరికాలోనైనా, ప్రతిష్ఠకోసం పెనగులాడే పాలకవర్గాన్ని మినహాయిస్తే, ప్రభుత్వ విధానం నిష్ఫలం కాక తప్పదని ప్రజలలో చాలామంది తలపోస్తున్నారు.

చైనా నడిగడ్డపై సుస్థిర ప్రభుత్వం నెలకొల్పిన మావో పాలనను పరిగణించక పోవడమేమి, పదుగురు అనుయాయులతో ఫార్మోజాలో తలదాచుకుంటున్న ఛాంగ్ కై-షేక్ ముఠాను యావత్తు చైనాకు న్యాయబద్ధమైన ప్రభుత్వంగా అంగీకరించి, మిత్రసమితిలో దానికి సభ్యత్వం కట్టపెట్టడమేమి ఏ అంతర్జాతీయ ధర్మసూత్రంచేనైనా సమర్థనీయం కాదు.

చైనాపట్ల అమెరికా అవలంబించే విధానం అసమంజసమని పెక్కు దేశాలు గుర్తించ గలిగినా, పెకింగ్ ప్రభుత్వానికి ఈనాటికి కూడా మిత్రసమితిలో స్థానం లేకపోవడానికి బ్రిటన్, కెనడా మొదలైన కొన్ని రాజ్యాలు అమెరికా ఒత్తిడికి లోబడి వుండడమే ముఖ్య కారణం.

అయితే, బ్రిటన్-చైనాల మధ్య వర్తక వ్యాపారాలపై గల నిషేధాన్ని ఇటీవల రద్దు చెయ్యడంచేత ఈ విషయంలో అమెరికా చెప్పుచేతలకు లొంగి వుండే ఉద్దేశం ఇకమీదట తనకు లేదని బ్రిటన్ విశదం చేసింది. బ్రిటన్ చర్య అమెరికన్ ప్రభుత్వ వర్గాలను ఆశ్చర్యపరిచినట్లు తొలివార్తలు సూచించాయి. కాని, నిజానికి అమెరికన్ ప్రజలు ఆందోళన కనపరచలేదు. అంతే కాదు; ఇటీవల ఫార్మోజాలో అమెరికన్లపై జరిగిన అల్లరులు సయితం అమెరికా ప్రజాభిప్రాయాన్ని అంతగా కలతపరచినట్టు లేదు.

వీని కన్నిటికి కారణం, చైనా పట్ల అమెరికా అవలంబించిన విధానం నిష్ఫలం కాక తప్పదని బ్రిటన్ మొదలైన రాజ్యాలే కాక, అమెరికన్ ప్రజలు సయితం గుర్తించ గల్గడమే. ఇదే విషయాన్ని సుప్రసిద్ధ అమెరికన్ వ్యాఖ్యాత శ్రీ వాల్టర్ లిప్‌మన్, ప్రముఖ బ్రిటిష్ రాజ్యాంగవేత్త అనైరిన్ బెవన్ ఇరువురు కూడా తమ వ్యాఖ్యలలో స్పష్టపరుస్తున్నారు.

శ్రీ అనైరిన్ బెవన్ సూచించినట్లు బ్రిటిష్ ప్రభుత్వం చర్య జపాన్-చైనాల వర్తక సంబంధాల పునరుద్ధరణకు నాంది కాగలదు. చైనా, జపాన్‌ల నైసర్గిక పరిస్థితులను, తదితర సంబంధాలను బట్టి పైరెండు దేశాలకు తిరిగి వ్యాపార సంబంధం ఏర్పడడం రెంటికీ శ్రేయస్కరం.

జపాన్‌కు కావలసిన ముడి వస్తువులను పొరుగునే వున్న చైనా సులభంగా సరఫరా చెయ్యగలదు. తను తయారుచేసిన సరుకులను జపాన్ చైనాకు చౌకగా అందజెయ్యగలదు.

పోతే, బ్రిటన్, జపాన్ వగైరా దేశాలన్నీ చైనాతో స్వేచ్ఛగా వ్యాపారం కొనసాగించుకుని, దానివల్ల లాభం పొందగలిగినప్పుడు, కమ్యూనిస్టు సిద్ధాంతాలపై అమెరికన్ ప్రభుత్వానికి గల అర్థంలేని ద్వేషం కారణంగా ఒక్క అమెరికన్ వ్యాపారస్థుడు మాత్రం ఎంతకాలం నష్టపోవడానికి ఒప్పుకుంటాడు?

ఆర్థిక కారణాలే కాక, రాజకీయ ప్రయోజనాలను, నైతిక ప్రమాణాలను బట్టి యోచించినప్పటికి కూడా 60 కోట్ల ప్రజకు ప్రాతినిధ్యం వహించే మావో ప్రభుత్వం పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకొనక విధిలేదు; న్యాయసమ్మతంగా పెకింగ్ ప్రభుత్వానికి మిత్రసమితి సభ్యత్వాన్ని ప్రసాదించడం కన్న గత్యంతరం లేదు. అయితే, అమెరికా తన కర్తవ్యాన్ని ఎంత త్వరగా పాలిస్తే ప్రపంచ శాంతికి అంత మేలు చేకూరుతుంది.

శ్టాస్సెన్‌కు డల్లెస్ మందలింపు

ఆయుధ విసర్జనపై రష్యాతో చర్చల సందర్భంగా

వాషింగ్టన్, జూన్ 12— ఆయుధ విసర్జనపై లండన్‌లో రష్యాతో సంప్రతింపుల సందర్భంగా వేసిన ఎత్తులకు శ్రీ హెరాల్డ్ శ్టాస్సెన్‌ను అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ మందలించినట్లు ప్రచురించబడిన వార్తను గురించి చర్చించడానికి అమెరికా విదేశాంగశాఖ నేడు నిరాకరించింది.

వాషింగ్టన్‌కు వచ్చి శ్రీ శ్టాస్సెన్ నిన్న విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ ను కలుసుకున్నప్పుడే ఈ మందలింపు జరిగిందని తెలుస్తున్నది.

ఈ విషయమై విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్‌ను ప్రశ్నించగా శ్రీ డల్లెస్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో చేసిన ప్రకటనను, తన ప్రకటనను మాత్రమే పునరుద్ఘాటించాడు.

ఆయుధ విసర్జనపై తన మిత్ర రాజ్యాల అభిప్రాయాలను అమెరికా తెలుసుకొంటున్న సమయంలోనే లండన్‌లో సోవియెట్ ప్రతినిధితో కొన్ని సంగతులు చర్చించవలసి వుందని శ్రీ డల్లెస్ శ్రీ శ్టాస్సెన్‌కు సూచించాడని నిన్న రాత్రి వెలువడిన ప్రకటన తెలుపుతూ వుంది. తమ మిత్రరాజ్యాలను ఏవిధంగాను ఒత్తిడి పెట్టినట్లు కనిపించకుండానే సోవియెట్ యూనియన్‌తో చర్చలలో ఫలితాన్ని సాధించవచ్చునని శ్రీ డల్లెస్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో కూడా సూచించాడు.

యూరోప్‌లో విమానాలనుంచి తనిఖీ చేసే మండలానికి సంబంధించిన ఒడంబడికతో నిమిత్తంలేని యితర అంశాలను గురించి సోవియెట్ ప్రతినిధితో యిష్టాగోష్ఠి చర్చలు జరవవచ్చునని శ్రీ వైట్ అన్నాడు.

తమ యూరోపియన్ మిత్రరాజ్యాలతో సంప్రతించి ఒడంబడిక కుదుర్చుకోకుండానే శ్రీ శ్టాస్సెన్ అమెరికా ఆయుధ విసర్జన ప్రతిపాదనలను సోవియెట్ ప్రతినిధికి అందజేశాడని ఆరోపించబడింది.

శ్టాస్సెన్ ప్రతిపాదనలు

లండన్, జూన్ 13—మిత్రరాజ్య సమితి ఆయుధ విసర్జన సాధక ఉపసంఘంలోని నాలుగు పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధుల ఉపసంఘం మధ్యాహ్నం సమావేశం కావడానికి ముందు అంతరంగిక సమావేశం జరపనున్నారని ఒక అధికారవర్గంవారు నేడు యిక్కడ అన్నారు.

అమెరికా కొత్త ఆయుధ విసర్జన ప్రతిపాదనల పట్ల పాశ్చాత్య రాజ్యాలు సమైక్య వైఖరిని నిర్ణయించుకొనడానికి ఈ సమావేశం పుద్దేశించబడింది.

అమెరికన్ ప్రతినిధి శ్రీ శ్టాస్సెన్ ప్రతిపాదనలు వెల్లడించబడలేదు కాని వాటిలో ఈ క్రింది అంశాలు వుండగలవని ధృవపడని వార్తలు తెలుపుతున్నవి.

మొదటిది: అణ్వస్త్ర పరీక్షలపై తక్షణం తాత్కాలికంగా నిషేధం విధించడం. అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించడం నిలిపివేసే ఒక తేదీని కూడా నిర్ణయించాలి.

రెండవది: సాధారణ ఆయుధాలను, సైనిక వ్యయాన్ని నూరింట 10 నుంచి 15 వంతులు తగ్గించాలి. ఆర్కిటిక్, యూరోపియన్ ప్రాంతాలలోని దేశాల ఆమోదంపై విమానాలనుంచి తనిఖీకి ఏర్పాటు చెయ్యాలి.

(1 వ పేజీ తరువాయి)

ఉరిమి చూస్తున్నది. కెనడా వారికి, న్యూజిలెండ్ వారికి అసౌకర్యంగా వున్నది."

"విధానాలపై నిర్ణయాలు చెయ్యడం ఈ సమావేశం లక్ష్యం కాదు. ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలిసికోడమే వీటి లక్ష్యం. కొత్త సభ్యదేశాలు వచ్చినవనే కారణాన ఈ ఏడు సమావేశం జరపాలని ఎవరైనా వాదించవచ్చు కాని, ఒక ప్రత్యేకత గలిగిన సమావేశాన్ని వార్షికసరళిలో జరపడానికి అది బలవత్తరమైన కారణం కాజాలదు."

* * * *

కలకత్తా, జూన్ 14—మేలురకం ఇండియా తేయాకు శాంపిల్స్ గల పెట్టెలను ప్రధాని నెహ్రూ తన విదేశ పర్యటనలో 12 మంది విదేశ నాయకులకు బహూకరించనున్నారు.

నిన్న యిక్కడనుంచి ఢిల్లీకి పంపబడిన రెండు పెట్టెలను ప్రధాని నెహ్రూ తన విమానంలో డెమాస్కస్‌కు తీసికొని వెళ్లారు. తక్కినపెట్టెలు వారంరోజుల తర్వాత లండన్‌కు పంపించబడతాయి. అప్పటికి ప్రధాని నెహ్రూ కామన్‌వెల్త్ ప్రధానుల సభకు హాజరయ్యే నిమిత్తం లండన్‌కు చేరుకొంటారు.



కామన్‌వెల్త్ ప్రధానుల సభకు ఇండియా ప్రధాని ఇవ్వాళ బయల్దేరి వెళ్లారు; పాక్ ప్రధాని రేపో, మాపో బయల్దేరతారు

విజయవాడలో శీతజ్వర వ్యాప్తి నిరోధానికి చర్యలు

ఉన్నతాధికారుల సమావేశంలో నిర్ణయాలు

కృష్ణా, గుంటూరు జిల్లాలు "ఫ్లూ ప్రాంతాలు"గా ప్రకటన

విజయవాడ, జూన్ 14— కృష్ణా పుష్కర ఉత్సవాలలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని నిరోధించడానికి తీసుకొనదగు చర్యలన్నిటిని గురించి నేడిక్కడ జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో చర్చించారు.

వ్యాధి వ్యాప్తి నిరోధానికి గట్టి చర్యలు తీసుకునే నిమిత్తం కృష్ణా, గుంటూరు జిల్లాలు "ఫ్లూ ప్రాంతాలు"గా ప్రకటించబడినవి.

అధికారులు తీసుకొనబోయే చర్యలలో కొన్ని యివి: జులై 5 వ తేదీ వరకు విజయవాడలోని స్కూళ్లు, కాలేజీలు, సినిమా మాటినీ ప్రదర్శనాలు, ప్రొద్దునచూపే ప్రదర్శనాలు మూసివేయడం, ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం ద్వారా గ్రామస్థుల కార్యక్రమంలో వ్యాధి నిరోధానికి అనుసరించవలసిన పద్ధతులను ప్రజలకు తెలియజెయ్యడం, వాన్‌ల ద్వారా ప్రచారం చెయ్యడం, సినిమా ప్రదర్శనాలలో స్లైడ్‌లు చూపడం, స్పెషల్ రైళ్లు, బస్సులు రద్దుచెయ్యడం, రైళ్లలో ప్రయాణం చేసేవారి సంఖ్యను పరిమితం చెయ్యడం, ప్రయాణీకులు విధిగా వాక్సినేషన్ లేక ఇనాక్యులేషన్ సర్టిఫికెట్లు తీసుకొని రావాలని ఉత్తరువు చెయ్యడం, వ్యాధి సోకినవారికి చికిత్సా సౌకర్యాలు కలుగజెయ్యడం.

సమావేశానికి రాష్ట్ర ఉద్యోగులు, జిల్లా అధికారులు, రైల్వే అధికారులు హాజరైనారు. వీరిలో మేజర్ కె. యస్. రావు (వైద్యశాఖ డైరెక్టర్), పి. పి. అహూవల్లియా (ప్రజారోగ్య శాఖ డైరెక్టర్), చంద్రశేఖర్ (కృష్ణా జిల్లా కలెక్టర్), యం. యస్. మూర్తి (బెజవాడ డివిజన్ సదరన్ రైల్వే సూపరింటెండెంటు), సి. వి. డి. మీనన్ (డి. టి. యస్.), డాక్టర్ యం. గోవిందరాజులు (జిల్లా మెడికల్ ఆఫీసర్, సదరన్ రైల్వే), బి. కె. రావు, (సబ్–కలెక్టర్), సదరన్ రైల్వే కృష్ణా, గుంటూరు జిల్లా మెడికల్ ఆఫీసర్లు, వైద్య, రెవిన్యూ శాఖలకు చెందిన మరికొందరు అధికారులు కూడా కలరు.

వైద్యశాఖ డైరెక్టర్ పత్రికా ప్రతినిధులకు ఇలా తెలియజేశారు:

"వ్యాధివ్యాప్తి నిరోధించడానికి అన్ని చర్యలు తీసుకొనబడగలవు. రాత్రి విజయవాడలోవుండడం శ్రేయస్కరం కాదని యాత్రికులకు హెచ్చరిక చెయ్యబడగలదు."

ప్రయివేటుడాక్టరు ఇచ్చిన సమాచారాన్నిబట్టి విజయవాడలో 5,000 మందికి ఇన్‌ఫ్లూయెంజా సోకినట్టు తెలుస్తున్నదని ఆయన అన్నారు.

ఇన్‌ఫ్లూయెంజావల్ల ఎవరుగాని మరణించినట్టు తమకు తెలియదని ఆరోగ్య, వైద్య శాఖాధికారులు చెబుతున్నారు.

ఫ్లూ తగిలినవారిని విద్యాధరపురం ఇండస్ట్రియల్ కాలనీలోను, బోర్డు హైస్కూలులోను వేరుగా వుంచారు.

ఈ రెండు చోట్లు ఐసొలేషన్ ఆసుపత్రులుగా మార్చబడినవి. వీటిలో వెయ్యిమంది రోగులను వుంచడానికి ఏర్పాటు వున్నది. సంచార వైద్య దళాలు కూడా రోగులకు చికిత్స చెయ్యడానికి సిద్ధంగా వుండగలవు.

శీతజ్వరం (ఫ్లూ) నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకొనే నిమిత్తం గుంటూరు, కృష్ణాజిల్లాలు శీతజ్వర ప్రాంతాలుగా ప్రకటించబడినవి. 22 స్నానఘట్టాలలోను వ్యాధి నివారణకు అవసరమైన చర్యలు తీసుకొనబడగలవు.

పుష్కరంలో ప్రభుత్వం కృష్ణానదిలో యాత్రికులను స్నానం చెయ్యనివ్వదన్న వార్త నిజంకాదని జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. యాత్రికులు హెచ్చు సంఖ్యలో రాకుండాచెయ్యడమే ప్రభుత్వోద్దేశమన్నారు. అధికారులు ఏ చర్యలు తీసుకున్నా ఈ ఉద్దేశం నెరవేరడానికేననికూడా ఆయన చెప్పారు.

సదరన్ రైల్వే బెజవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ యం. యస్. మూర్తిగారు ఇలా చెప్పారు:

"స్పెషల్ రైళ్ల ఏర్పాట్లు రద్దుచెయ్యబడినప్పటికీ, వైద్య సహాయం, పారిశుద్ధ్యపు ఏర్పాట్లు చెయ్యబడగలవు. ఇనాక్యులేషన్, వాక్సినేషన్ సర్టిఫికెట్లు లేనివారికి విజయవాడకు, విజయవాడ సమీపంలోని పుష్కరాలకు టిక్కెట్లు యివ్వబడవు. పుష్కరం సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్టేషన్‌లలో యిక్కడికి వచ్చే రైళ్లు నిలుపుదల చెయ్యబడగలవు".

అధికారుల సమావేశం విజయవాడలోని సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు కార్యాలయంలో జరిగింది.

కృష్ణా పుష్కరం సందర్భంలో ఏర్పాటు చెయ్యబడే పారిశ్రామిక, వ్యావసాయక, సాంస్కృతిక ప్రదర్శనాలకు సాయంకాలం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

"అనంతపురం ఫ్లూ ఏరియా"

కలెక్టర్ ప్రకటన

అనంతపురం, జూన్ 13— అనంతపురం మునిసిపల్ ఏరియా ఫ్లూ వ్యాపించిన ప్రాంతమని జిల్లాకలెక్టర్ నిన్న ప్రకటించారు. వ్యాధి చికిత్సకు, వ్యాప్తి నిరోధానికి గట్టి చర్యలు తీసుకోవలసిందిగా ఆయన ఆరోగ్య, వైద్యశాఖాధికారులను ఆదేశించారు.

ఈ పట్టణంలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి పెరిగిపోతున్నది. నిన్న ఇంజనీరింగ్ కాలేజీలో 40 మందికి, టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో 25 మందికి, సాయిబాబా స్కూలులో 45 మందికి వ్యాధి సోకింది. కాలేజీ మూసివెయ్యదగునని ప్రిన్సిపాల్ సలహా యిచ్చారు.

వ్యాధి తగ్గుముఖం పట్టకపోతే సినిమాలు, స్కూళ్లు మూసివేసే విషయమై కలెక్టర్ విర్ణయిస్తారు.

గుంతకల్లులో

గుంతకల్లులో కొత్తగా 260 మందికి ఫ్లూ సోకిందని రిపోర్టుచెయ్యబడింది.

విశాఖపట్టణంలో ఫ్లూ ఉధృతం

విశాఖపట్టణం, జూన్ 13—విశాఖపట్టణంలో ఇన్‌ఫ్లూయెంజా ప్రబలిపోతున్నది. ఈ నెల 9 వ తేదీనుంచి 11 వ తేదీవరకు 177 మంది రోగులు కె.జి. హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. 12 వ తేదీన 84 మంది చేర్చుకోబడ్డారు. వీరుగాక 320 మంది ఔట్ పేషంట్లుగా చికిత్స పొందుతున్నారు.

ఫ్లూరోగులకు కె. జి. హాస్పిటల్‌లో రాజేంద్రప్రసాద్‌వార్డు కేటాయించబడింది.

ఈ పట్టణంలోను, చుట్టుపట్ల ప్రాంతాలలోను ఫ్లూవ్యాపించిన ప్రాంతాలు మహారాణిపేట, మార్కెట్టు ప్రాంతం, మద్దిపాలెం, సింధియా కాలనీ.

వెటర్నరీస్కూలులో అనేక ఆఫీసులలో ఉద్యోగులు అనేకులు వ్యాధిగ్రస్తులైనారు. హాస్పిటల్‌లో అనేకమంది డాక్టర్లు, నర్సులు సిక్ లీవ్‌లో వున్నారు.

మునిసిపల్ హెల్త్ ఆఫీసర్‌ను ఇంటర్వ్యూ చెయ్యగా సినిమాల మేటినీ ప్రదర్శనాలు మూసివేయించవలసిందిగా కలెక్టర్‌ను కోరానని ఆయన చెప్పారు. పట్టణంలోని స్కూళ్లు యిప్పుడప్పుడే తెరవవద్దని సలహా యిచ్చావన్నారు.

జర్నలిస్ట్ వేజ్‌బోర్డ్ నిర్ణయాలు

మంత్రి శ్రీ నందా సలహాకు ఉభయ పక్షాల అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 13—జర్నలిస్టుల వేజ్ బోర్డు నిర్ణయాల అమలుకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, యజమానులకు, జర్నలిస్టులకు ఏకాభిప్రాయం సాధ్యమేమో నెలరోగా తెలుపడానికి ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీ ప్రతినిధులు, వర్కింగు జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు గల సంయుక్త సంఘం నియమించబడింది.

పత్రికల యజమానుల ప్రతినిధులు, వర్కింగు జర్నలిస్టుల ప్రతినిధులు గల సమావేశంలో పైనపేర్కొన్న మేరకు నిర్ణయం జరిగింది. కార్మిక శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించాడు.

ఈ సంయుక్త సంఘంలో ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ, వర్కింగు జర్నలిస్టుల ఫెడరేషన్ల ప్రతినిధులు చెరి ఐదుగురు వుంటారని, ఈ ప్రతినిధులపేర్లు వారంలోగా ప్రభుత్వానికి అందజేయబడుతాయని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ప్రతినిధుల పేర్లు ప్రకటించగానే ఈ సంఘం చర్చలు ప్రారంభిస్తుంది.

తీవ్రమైన మార్పులు ఆచరణ సాధ్యం కావట

వేజ్ బోర్డు నిర్ణయాలలోగాని, వర్కింగు జర్నలిస్టు చట్టంలో గాని తీవ్రమైన మార్పులు చేయడం కష్టసాధ్యం మాత్రమే కాక, ఆచరణసాధ్యమూ కాదని మంత్రి శ్రీ నందా ఈ చర్చల సందర్భంలో స్పష్టపరచాడని ఈ ప్రకటన తెలుపుతున్నది. యజమానుల పక్షాన కొన్ని చిక్కులున్నాయని తెలుపబడిందని, పరస్పర సంబంధాలను కలుషితం చేసే వ్యాజ్యం వేయడం, తదితర చర్యలకు పూనుకోడంకన్నా వేజ్‌బోర్డు నిర్ణయాల అమలులో ఏర్పడే చిక్కులను పరస్పర చర్చలతో, ఒడంబడికతో పరిష్కరించుకోడం సముచితమని శ్రీ నందా ఈ చర్చలలో అన్నాడట.

ఈ సంయుక్త సమావేశంలో ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీ పక్షాన శ్రీయుతులు ఉపేంద్రఆచార్య, జె. సి. జైన్, మిస్టర్ డి.ఎం. హారిస్, ఆర్. డి. సేఠ్, జర్నలిస్టుల పక్షాన శ్రీయుతులు ఎస్.ఏ. శాస్త్రి, జె. పి. చతుర్వేది, ఎం. కె. రామమూర్తి, సి. రాఘవన్ పాల్గొన్నారు. యూనియన్ కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్ ఆలీ, కార్మికశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎల్. మిశ్ర సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ నందా తన ప్రసంగంలో పత్రికల యజమానులు, జర్నలిస్టులు పరస్పర హితం కోసం పత్రికలు సక్రమంగా నడవడానికి అవసరమైన వాతావరణం కల్పించడంలో తోడ్పడాలని అభ్యర్థించాడట. ఉభయ పక్షాలవారు పరస్పరం అవసరాలను, చిక్కులను గ్రహించినప్పుడే సామరస్యపూర్వకమైన పరిష్కారం సంభవమని కూడా అన్నాడట.

"కార్మికుల సంక్షేమం మొట్టమొదట పరిశీలించవలసిన విషయం. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమానికి యజమానులు, జర్నలిస్టులు పరస్పర అవసరాలు, సమస్యలు తెలుసుకొనడం, సంఘ శ్రేయస్సును గ్రహించడం అవసరం. కనుక ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీ గాని, జర్నలిస్టు ఫెడరేషన్ గాని, ఉభయ పక్షాల సత్సంబంధాలకు భంగకరంగానో, వ్యాజ్యాలకు దారితీసే విధంగానో ప్రవర్తించవద్దని తమ అనుబంధ సంఘాలను ఆదేశించవలసిందిగాను కోరుతున్నారు. ఉభయ పక్షాలూ అరమరలు లేకుండా పరస్పరం తమ సమస్యలను చర్చించుకోవాలి."

ఈ సూచనకు ఉభయ పక్షాలవారు అంగీకరించి, ఉభయ ప్రతినిధులతో సంయుక్త సంఘాన్ని నియమించడానికి ఒప్పుకున్నారని, ప్రభుత్వ ప్రకటనలో వివరించబడింది.

పత్రికల యజమానులు, వర్కింగ్ జర్నలిస్టులు తమ అనుబంధ సంస్థలు ఎలాటి ప్రకటనలు చేయకుండాను, కోర్టుకు ఎక్కకుండాను అనుకూల వాతావరణాన్ని కలిగింపకుండాను అభ్యర్థించడానికి కూడా అంగీకరించాయని ఈ ప్రకటనలో తెలుపబడింది.

కొత్తగా దర్యాప్తు జరగాలని కుంజ్రూ సూచన

పూనా, జూన్ 12—సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ అధ్యక్షుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ సొసైటీ 52 వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ, దేశంలోని పత్రికలపై వర్కింగ్ జర్నలిస్ట్ వేజ్ బోర్డు సిఫార్సుల ప్రభావం ఎంతవరకు పడిందనే విషయం తెలుసుకొనడానికి హైకోర్టు జడ్జి చైర్మన్‌గా ఒక కమిటీని నియమించాలని సూచించాడు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ నాగపూర్‌నుంచి "హితవాద" అనే పత్రికను ప్రకటిస్తున్నది.

"వేజ్ బోర్డుముందు పత్రికలు తమ వాదం చెప్పుకొనడానికి అవకాశమివ్వలేదు. పారిశ్రామిక వివాద చట్టంకింద ఉభయపక్షాలవారికి తమ తమ అభిప్రాయాలు చెప్పుకొనే అవకాశం వుంది కాని, వేజ్ బోర్డు విషయంలో పత్రికలకు అలాంటి అవకాశమివ్వలేదు. ఇప్పటికైనా భారత ప్రభుత్వం పత్రికల అభిప్రాయాలు తెలుసుకొని, వేజ్ బోర్డు నిర్ణయాలు పత్రికల ఆర్థిక వ్యవస్థపై ఎంతవరకు పడుతుందన్న విషయాన్ని తెలుసుకొనడానికి హైకోర్టు జడ్జి చైర్మన్‌గా ఒక ప్రత్యేక సంఘం నియమించాలి." అని ఆయన అంటూ ఇంకా ఇలా అన్నారు:

"వేజ్ బోర్డు నిర్ణయాలు ఏకగ్రీవంగా జరుగలేదని వింటున్నాము. ఇది నిజమైతే, ప్రభుత్వం ఈ నిర్ణయాలతో ఏకీభవించనివారి ఆక్షేపణలను ప్రచురించకపోవడం ఆశ్చర్యకరం. బోర్డులోని అల్పసంఖ్యాకుల అభిప్రాయాలను అణచివేయడాన్ని భారత ప్రభుత్వం ఎలా సమర్థిస్తుందో నాకు అర్థంకావడం లేదు. ఇప్పటికైనా వారి అభిప్రాయాలు ప్రచురించడం న్యాయం. అప్పుడు వారి అభిప్రాయమేమిటో ప్రజలకు తెలుస్తుంది'

వేజ్ బోర్డ్ సభ్యుని సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 13—వేజ్‌బోర్డులో వర్కింగ్ జర్నలిస్ట్ ప్రతినిధి అయిన శ్రీ సి. రాఘవన్ పండిట్ కుంజ్రూ నిన్న పూనానుంచి చేసిన ప్రసంగంలో పత్రికాధిపతులకు వేజ్‌బోర్డులో తమ అభిప్రాయం ప్రకటించడానికి అవకాశం కలిగించలేదన్న ఆరోపణకు సమాధానమిస్తూ నేడొక ప్రకటన చేశారు.

138 దినపత్రికలతో సహా 325 పత్రికల అభిప్రాయాలను వేజ్ బోర్డు ఏకగ్రీవంగా రికార్డు చేసుకున్నదని, యజమానుల మరి రెండు సంస్థలు, జర్నలిస్టుల సంస్థలు 42, మరికొందరు వ్యక్తులు కూడా వేజ్ బోర్డ్ ప్రశ్నావళికి సమాధానం చెప్పాయని, బోర్డుకు తమ అభిప్రాయాలు తెలుపడానికి పూర్తి అవకాశాలివ్వబడ్డాయని, ఎప్పటికప్పుడు సమాచారంకోసం రిమైండర్లు కూడా పంపబడ్డాయని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వేజ్ బోర్డు "హితవాద" పత్రిక ప్రతినిధితో సహా 60 పత్రికా సంస్థల ప్రతినిధుల వాఙ్మూలాలు తీసుకుంది. ఈ 60 సంస్థలు విభిన్న స్థలాలనుంచి 82 దినపత్రికలను పెక్కు ఎడిషనులు ప్రచురిస్తున్నాయి. ఈలాటి వాటిని ఒక సంస్థగానే పరిగణించడం జరిగింది. ఆహ్వానించబడిన కొందరు యజమానులు వేజ్ బోర్డు ముందు హాజరుకాలేదు.

"వేజ్ బోర్డు నిర్ణయాల ఫలితాల పరిశీలనకు హైకోర్టు న్యాయమూర్తి చైర్మన్‌గా మరొక సంఘం నియమించాలనిపండిట్ కుంజ్రూ సూచించడం, విస్తృతానుభవంగల వాజీ హైకోర్టు జడ్జి చైర్మన్‌గా నియమించబడిన వేజ్ బోర్డుకు తన నిర్ణయాల ఫలితాలు తెలియవనే దృష్టితోనే. వేజ్ బోర్డు తన నిర్ణయాలకు కారణాలు ప్రకటించరాదని ఏకగ్రీవంగా నిర్ణయించింది. అంతమాత్రాన కారణాలు లేవని కాదు.

"కారణాలను తెలుపకపోవడం విదేశాలలోను వేజ్ బోర్డుల సంప్రదాయం కావడంమాత్రమే కాక, అలాటి కారణాల వివరణవల్ల పత్రికా పరిశ్రమలో అనవసరమైన కొత్త ఉద్రిక్తతకు కారణమౌతుందని, శాంతికి భంగకరం కాగలదని భావించబడింది.

"మరల కొత్తగా దర్యాప్తు చేయాలనేమాటలో దలకు పోక బోర్డు నిర్ణయాలను—అవసరమైతే సహేతుకమైన నిర్వహణ ద్వారా సాధువుతోను, తమ ఉద్యోగులతో సంప్రతించడం ద్వారాను—చిత్తశుద్ధితో అమలుపరచాలని పండిట్ కుంజ్రూను, పత్రికల యజమానులను కోరుతున్నాను.

"యజమానులు కోరినట్టు వేజ్ బోర్డులోని మైనారిటీ సభ్యుల ఆక్షేపణలను కూడా ప్రచురించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాటితో పాటే చైర్మన్ నోటును, జర్నలిస్టుల ప్రతినిధుల సంక్షిప్తాభిప్రాయాలను, నిర్ణయాల అనుబంధాలను ప్రకటించడం న్యాయం. వీటిని పార్లమెంటుకు కూడా అందజేసి, బోర్డు తీసుకున్న వాఙ్మూలాలను, మెమోరాండం మున్నగు వాటిని కూడా చదివే ఓపికగలవారికి అందజేయడం మంచిది."

జర్నలిస్టుల చట్టం, వేజ్‌బోర్డు నిర్ణయాల అపీలు

ఆపాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ, జూన్ 14— 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టంగాని, దానికింద ఏర్పాటు చేయబడిన వేజ్‌బోర్డు నిర్ణయాలుగాని రాజ్యాంగ రీత్యా చెల్లవని సవాలుచేస్తూ నిన్న సుప్రీంకోర్టులో ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ (ప్రయివేట్ లిమిటెడ్) పక్షాన శ్రీ రామనాథ గోయంకా పక్షాన చెరొక పిటిషన్ దాఖలు చేయబడింది.

భారత రాజ్యాంగం 32, 136 సూత్రాల ప్రకారం దాఖలు చేయబడిన ఈ పిటిషన్‌లలో వర్కింగ్ జర్నలిస్టు చట్టం అందరికీ సమానమైన రక్షణ కల్పించే ప్రాథమిక హక్కుకు సంబంధించిన ఫండమెంటల్ రైట్స్ ఆఫ్ ఈక్వల్ ప్రొటెక్షన్ అన్న 14 వ సూత్రానికి, వాక్‌భావ స్వాతంత్ర్యం, న్యాయమైన నిబంధనలకు లోబడి వ్యాపారం కొనసాగించే హక్కు ప్రసాదించే 19(1)(ఎ.జి.) సూత్రానికి భంగకరమని వాదించబడింది.

వేజ్‌బోర్డు నిర్ణయాలు చెల్లవని పిటిషన్ దారులు తెలిపిన కారణాలలో కొన్ని ఇవి:

(1) జర్నలిస్టుల చట్టం ప్రకారం ఎలాటి పారిశ్రామిక వివాదాల ప్రసక్తేమీ లేదు గనుక బోర్డుకు అలాటి నిర్ణయాలుచేసే అధికారం లేదు.

(2) బోర్డు ఈ చట్టంకింద తనకుగల అధికారాలను సరిగా అర్థం చేసుకోలేదు.

(3) తన నిర్ణయాలు ముందు నుంచి వర్తింపచేసే అధికారం బోర్డుకు లేదు.

(4) బోర్డు విధించిన నిర్బంధాలు నిరంకుశమైనవి, సహేతుకం కానివి, సామాన్య న్యాయ సూత్రాలకే విరుద్ధమైనవి.

రాజ్యాంగం 32 వ సూత్రంకింద దాఖలు చేయబడిన పిటిషన్‌లో భారత ప్రభుత్వం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, వర్కింగు జర్నలిస్ట్ ఫెడరేషన్, మద్రాసు జర్నలిస్టుల యూనియన్ ప్రతివాదులుగా పేర్కొనబడ్డాయి. వేజ్ బోర్డు నిర్ణయాలకు ప్రతికూలంగా అప్పీలు చేసుకొనడానికి ప్రత్యేకానుమతి కోరుతూ 136 వ సూత్రం ప్రకారం దాఖలు చేసుకున్న పిటిషనులో భారత ప్రభుత్వం, వేజ్ బోర్డు ప్రతివాదులుగా పేర్కొనబడ్డాయి.

ఈ దరఖాస్తులతోపాటు వర్కింగు జర్నలిస్టుల చట్టం అమలు వేజ్ బోర్డు నిర్ణయాల అమలు, తాత్కాలికంగా నిలుపుదల కోరుతూ చేయబడిన మరొక దరఖాస్తు వచ్చే సోమవారం వెకేషన్ జడ్జి విచారణకు వస్తుంది.

ఆంధ్ర మంత్రి ఎన్నిక వివాదం

పిటీషనర్ వాదన

హైదరాబాద్, జూన్ 13—హైదరాబాద్ నగరంలోని బేగమ్ బజారు నియోజక వర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి ఎన్నిక చెల్లనేరదని పేర్కొంటూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేసిన శ్రీ బద్రీ విశాల పిట్టీ తరఫున రెస్పాండెంట్ స్టేట్‌మెంటుకు సమాధానంగా ఎలెక్షన్ ట్రిబ్యునల్‌కు స్టేటుమెంటు దాఖలు చేయబడింది.

శ్రీ పిట్టీ తన సమాధానంలో ఎన్నికలలో పోటీ చేయడనికి నామినేషన్‌లను దాఖలు చేసినప్పుడు తను పిట్టీమలాని అండ్ కంపెనీ (ఫైన్ హోజియరీ మిల్స్ మేనేజింగ్ ఏజెంట్లు)లో సభ్యుడుగా లేనని ప్రకటించారు.

శ్రీ బద్రీ విశాలపిట్టీ ప్రభుత్వానికి కొన్ని సరకుల సప్లయికి కంట్రాక్టులు కుదుర్చుకున్న కంపెనీలో సభ్యుడన్న కారణాన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి పాఠకులకు విదితమే.

ఎలెక్షన్ ట్రిబ్యునల్‌కు ఈ కేసులో రెస్పాండెంటు అయిన ఇరిగేషన్‌మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి తరఫున నిన్న ఒక స్టేటుమెంటు దాఖలు చేయబడింది.

అందులో ప్రభుత్వానికి కొన్ని సరకులను సప్లయిచేయడానికి కంట్రాక్టులు కుదుర్చుకున్న ఒక హిందూ సమష్టి కుటుంబం సభ్యుడుగా వున్న విషయాన్ని రిటర్నింగ్ ఆఫీసర్‌ముందు పిటీషనర్ అంగీకరించినట్టు పేర్కొనబడింది. ఆ స్టేటుమెంటులోని ముఖ్యాంశాలు ఇవి:

ప్రభుత్వంతో కొన్ని కంట్రాక్టులు కలిగి వున్న కుటుంబంలో శ్రీ బద్రీ విశాల పిట్టీ ఒక సభ్యుడు. పిటీషనర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినప్పుడు పన్నాలాల్ మలాని అండ్ కంపెనీ సభ్యుడుకూడా. ఆ కంపెనీ ఫైన్ హోజియరీ మిల్స్‌కు మేనేజింగ్ ఏజెంట్స్‌గా వున్నారు. ప్రభుత్వానికి కొన్ని వస్తువులను సప్లయి చేయడానికి ఆ కంపెనీ కంట్రాక్టు ఏర్పరచుకున్నది.

అర్జీలతో పిటీషన్‌ను తోసివేయ వలసిందిగా రెస్పాండెంట్ శ్రీ నరసింగరావుగారు కోరినారు.

పిటీషనర్ తరపున ఎలెక్షన్ ట్రిబ్యునల్‌కు దాఖలు చేయబడిన రిజాయిండర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కొన్ని వస్తువులను సప్లయి చేయడానికి ఫైన్‌హోజియర్‌మిల్స్ కంపెనీవారు కంట్రాక్టు కుదుర్చుకున్నప్పటికి ఆ కంపెనీ సభ్యులలో ఎవ్వరూ కూడా ప్రజాప్రాతినిధ్య చట్టంక్రింద అర్హతలు కోల్పోలేదని పేర్కొనబడింది.

తను హిందూ సమష్టి కుటుంబంలోని సభ్యుడనుకానని, తను సమష్టి కుటుంబంలో సభ్యుడనే విషయాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ ముందు ఒప్పుకోలేదని పిటీషనర్ ప్రకటించాడు.

మీరట్‌లో హింద్–కాశ్మీర్ ఇత్తెహాద్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం సాయంత్రం జరిగిన సభలో దురాక్రమణ వంభవించగల పక్షంలో ఇండియా ప్రభుత్వాన్ని, కాశ్మీర్‌ను భారత ముస్లిములు పూర్తిగా సమర్థించగలరని తీర్మానించబడింది.

సంగ్రహ ప్రకటనలు

వేలం అమ్మకము

మాగాణి భూములు, డాబా ఇల్లు, గ్రౌండ్, ఖాళీ స్థలం, గన్నవరం తాలూకా ఇందుపల్లి గ్రామంలో, లాట్ నం. 2 (డాబా ఇల్లు) ఇందుపల్లి గ్రామం వద్ద 26–6–57 ఉ. 10 గం.లకు, ఎ. పి. నం. 59 ఆఫ్ 1956 విషయంలో అమ్మబడును. ముద్రేస్, మద్రాసు-1

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా అందమైన తొమ్మిది ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవం కల ఏజంట్లు కావాలి. మంచి కమిషన్. వివరాలకు: అజంతా ఆర్ట్‌క్యాలెండర్ మాన్యుఫ్యాక్చరింగ్ కం., పో. బా. 255, మద్రాసు—1.

కావలెను

WANTED for our Retail Stall in Vijayawada Exhibition, Smart Ladies and Gents as Sales Assistants. Candidates should be fluent in English, Hindi, Telugu and Tamil and must have experience of Retail Cloth Business. Apply giving full particulars and salary expected to the Executive, Calico Mills, C/o. M/s. Sultansingh Basantilal, Cloth Market, Vijayawada, immediately.

హిందూస్థాన్ షిప్‌యార్డు, రామకృష్ణా మిషన్ మిడిల్ స్కూలు, విశాఖపట్నం-5 కు దిగువ తెల్పిన వారు కావలెను :—

ఒక, పి. టి. ఇన్‌స్ట్రక్టరు, ఒక డ్రాయింగు టీచరు, ఒక క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టరు (వీవింగు). రాష్ట్ర ప్రభుత్వపు స్కేళ్ల ప్రకారము జీతము, డి. ఏ. దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చు మీద ఇంటర్‌వ్యూకు రావలసి యుందురు. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసరు, విశాఖపట్నం-1 కి ఒక కాపీ పంపుచు దరఖాస్తులను కరెస్పాండెంటుకు పంపండి.

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా ఇదివరకే యివ్వబడ్డవి. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి. POST-BAG No. 6901, Santa Cruz,—West BOBAY.

ప్రకటన

వివేకవర్ధిని కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్
హైదరాబాద్ దక్కన్

కాలేజి 21—6—57 తేదీ తిరిగి తెరవబడును. దిగువ కోర్సులలో ఇంగ్లీషుద్వారా బోధనజరుగును.

1. ప్రీ యూనివర్సిటీ కోర్స్ ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి.)
   ఏ. కామర్స్ అండ్ ఎకనమిక్స్
   బి. కామర్స్ అండ్ సివిక్స్
   సి. ఎకనమిక్స్ అండ్ హిస్టరి.
2. జూనియర్ బి.ఏ: ఎకనమిక్స్ (మెయిన్) హిస్టరి అండ్ పొలిటికల్ సైన్స్ (సబ్సిడియరి)
3. జూనియర్ బి. కాం: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగులో కామర్స్.
4. మూడేండ్ల డిగ్రీకోర్స్: బి. ఏ. మొదటిఏడు: ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి) ఏ. ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ అండ్ హిస్టరి. బి. [illegible] సైకాలజీ, పొలిటికల్ సైన్స్, ఎకనమిక్స్.
5. మూడేండ్ల డిగ్రీకోర్స్: బి.కాం. మొదటిఏడు: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగుతో కామర్స్.

స్త్రీలుకూడ చేర్చుకొనబడుదురు. అడ్మిషనులు 1—6—57 నుండి ప్రారంభము. ప్రాస్పెక్టస్ కాపీలు, అడ్మిషన్ ఫారం ఆఫీసు రోజులలో 0—25 న. పై. చెల్లించి, హైదరాబాద్ దక్కన్, గౌలిగూడ, కాలేజి ఆఫీసు నుండి పొందవచ్చును.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, విజయవాడ.

కృష్ణా పుష్కరము జరుగు దినములలో శ్రీ అమ్మవారికి ప్రతి దినము విశేష అలంకారము చేయబడును. ప్రతి దినము ఉదయము శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాముల వారిచే ప్రభాత సంకీర్తనము జరుపబడును. 23—6—57 తేదిన స్వాములవారి ఆధ్వర్యమున ఏకాహము (శ్రీ రామ నామ సంకీర్తనం) జరుపబడును. ప్రతి దినము హరికథ ఉపన్యాసము మొదలగు కాలక్షేపములు ఏర్పాటు చేయబడినవి. ఆలయము వద్ద యాత్రికుల సౌకర్యార్థము భోజన హోటలు ఏర్పాటు చేయబడినది. పుష్కరమునకు వచ్చు యావన్మంది భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించ ప్రార్థన. ఆలయమునకు వచ్చువారు ఎల్లరు శ్రీ అమ్మవారి మెట్లవద్ద దేవస్థానం వారిచే ఏర్పాటు చేయబడిన ఎంక్వయిరీ ఆఫీసు వద్ద వివరములు తెలిసికొనవచ్చును.

(సం) మాదిరెడ్డి మాధవరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

అద్దెకు సినిమా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణమైన హైదరాబాదులో జనాభా బహు దట్టంగా గల ప్రదేశంలో ఉన్న ఒక మిక్కిలి సుందరమైన వట్టి, ఆధునికమైనటి థియేటరు బాడుగకు (వారసిరి అద్దె పద్ధతిని) ఉన్నది. కొత్త ఫర్నిచరు, డబుల్ ప్రొజెక్టర్లు వగైరా కలవు. యథార్థముగ ఆసక్తి గల వారు దిగువ అడ్రసుకు సరాసరి వ్రాయండి:

బాక్సు నం. 271, కేరాఫ్ "ఆంధ్రప్రభ".

కావలెను

నెల్లూరు జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలో యీ క్రింది ఉద్యోగములు చేయుటకు, వాటికెదురుగా చూపబడిన యోగ్యతలతో, తెలుగు మాతృభాషగా గలవారు తమ అర్జీలను 30-6-57 తేదీ లోపుగా ఈ ఆఫీసు చేరునట్లు పంపుకొనవలయును.

ఉద్యోగము:

1. మేట్ వీవింగ్ అండ్ రోప్ మేకింగ్ ఇన్‌స్ట్రక్టర్లు.
యోగ్యతలు : బేపోర్ కాయిర్ స్కూలులో శిక్షణ పొందినవారు. (trained in Beypore coir school)
2. ఉర్దు హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు ఉర్దు హయ్యరు గ్రేడు ట్రయినింగు ప్యాసయినవారు.

(సం) పి. రంగయ్య నాయుడు,
స్పెషల్ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్
డిస్ట్రిక్టు బోర్డు, నెల్లూరు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, వెంట్రప్రగడ గ్రామ పంచాయితీ ఏరియాలో క్వారీ రబ్బీసు, మెటలు, పర్చుటకు తయారు చేయబడిన ఎస్టిమేట్ల మొత్తం రు. 9580-00 లు. సదరు ఎస్టిమేట్లు దాఖలా పనులు చేయుటకున్నూ, ఈ దిగువ నుదహరించిన ఫర్‌నేచర్ సప్లయి చేయుటకున్నూ, ది 27—6—1957 తేదీన ఉదయం 11 గంటల లోపల పంచాయితీ ఆఫీసులో సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి దాఖలు చేసుకొనవచ్చును. డిపాజిట్టు ప్రతి టెండరుకు రు. 5.00 లు మాత్రం. పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో వివరములు తెలుసుకొనవచ్చును.

1) [illegible] (టేకు స్టాండు) (48"×36"×24")—1
(2) కుర్చీలు (టేకువి) (28" ఎత్తు 50"×28"—2
(3) కుర్చీలు (టేకువి, చేతులు లేనివి) (20" ఎత్తుగలవి)—8
(4) టేబులు—టేకువి — — —2
(5) [illegible] స్టాండు (టేకువి) (గుండ్రపుగా) (60"×72")—1

ఎం. డి. గణపతిరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

శ్రీ గురుకుల విద్యావనం
పేరేచర్ల—గుంటూరు జిల్లా
ప్రారంభం 17-6-57.

1 నుండి 6 ఫారముల వరకు నిపుణులగు అధ్యాపకులు. అన్ని వసతులు గల హాస్టలు కలదు. వివరములకు :

కార్యదర్శి—గురుకుల విద్యావనం,
పేరేచర్ల పోస్టు—గుంటూరు జిల్లా.

ఎ. ఎం. ఎ. ఎల్. కాలేజి, అనకాపల్లి

ఈ కాలేజి 17—6—'57 న తిరిగి తెరువబడును. దిగువ కోర్సులలో బోధన గరపును:

1. ఆర్ట్సులోను, సైన్సులోను ప్రీ-యూనివర్సిటీ కోర్సు.
2. బి. ఏ.; హిస్టరీ (మెయిన్), ఎకనమిక్సు (మెయిన్).
3. బి. యస్‌సి.: కెమిస్ట్రీ (మెయిన్), మాథెమాటిక్సు, ఫిజిక్సు & బోటనీ (సబ్సిడియరీలు).
4. బి. కాం.: అడ్వాన్సుడు అక్కౌంటింగు అండ్ ఆడిటింగు స్పెషల్ సబ్జక్టుగ.

కాలేజి ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకొరకు రెండణాల స్టాంపులు పంపుచు వ్రాయండి. రిజిస్ట్రేషను ఫీ రు. 1 దరఖాస్తు ఫారంతోబాటు యం. ఓ. ద్వారా పంపవలెను.

యస్. పార్థసారథి, ప్రిన్సిపాల్.

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

పని పేరు : నాగార్జున సాగర్ కుడివైపు కాల్వ త్రవ్వుట.

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు లంప్‌సమ్ ఫారములో నాగార్జున సాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసు (విజయవాడ) లో జూలై 31 వ తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు గవర్నమెంటు ట్రెజరిలో నాగార్జున సాగర్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, విజయపురి సౌత్ పేరు పి. డబ్ల్యు. III రెమిటెన్స్ హెడ్‌లో చెల్లించి సదరు చలాన టెండరు డాక్యుమెంట్లుకు గాను పెట్టు దరఖాస్తులతో పంపవలయును. మిగతా వివరములు చీఫ్ ఇంజనీరు గారికి వ్రాసి తెలిసికొనవచ్చును. టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తులకు ఆఖరు తేది 1—7—57 సా. 5 గంటల వరకు.

	పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు డిపాజిటు అదనపు డిపాజిటు ఒక్కొక్కటి
1.	నాగార్జున సాగర్ కుడివైపు కాల్వ త్రవ్వుట 2250' మొదలు 2910' వరకు	రూ. న.పై. 8-12	12,500/-
2.	డిటో 2910' మొదలు 3570' వరకు	8-12	12,500/-
3.	డిటో M. 22/3-22-5-220 వరకు	8-12	8,800/-
4.	డిటో 22-5-220 మొదలు 23/0 వరకు	8-12	8,800/-
5.	డిటో 23/0 మొదలు 23/4 వరకు	8-12	6,900/-
6.	డిటో 23/4 మొదలు 24/0 వరకు	8-12	6,900/-
7.	డిటో 10361' మొదలు 11758' వరకు	16-25	50,000/-

జి. ఎ. నరసింహారావు,
చీఫ్ ఇంజనీరు, నాగార్జున సాగర్ కెనాల్సు, విజయవాడ-2.

అవామీలీగ్ కౌన్సిల్:

ఎప్పటిలాగే ఇండియాపై సుహ్రావర్ది అక్కసు, ఆరోపణ

విదేశాంగ విధానంపై పాక్ ప్రధానిపట్ల సభ్యులచే విశ్వాస ప్రకటన

ఢాకా, జూన్ 13—

పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్ది నేడు అవామీలీగ్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించినప్పుడు ఎప్పటిలాగే భారత ప్రభుత్వాన్ని విమర్శించాడట. అవామీలీగ్ కౌన్సిల్ ఇదివరకు అనుసరిస్తున్న తాటస్థ్య విధానాన్ని మానుకుని పాశ్చాత్య రాజ్యానుకూల విదేశాంగ విధానంపై సుహ్రావర్ది పట్ల విశ్వాసం ప్రకటించిందని తెలుస్తున్నది.

శ్రీ సుహ్రావర్ది సింధునది జలవినియోగం సమస్యను, కాశ్మీర్ సమస్యను కూడా తన ప్రసంగంలో ప్రస్తావించాడట. కాశ్మీర్‌పై మిత్రరాజ్యసమితి చేసిన తీర్మానాలకు కట్టుబడి వుండాలని తను భారత ప్రధానితో అన్నానని కూడా సుహ్రావర్ది ప్రసంగించాడట.

ఇండియా వందకు పైగా జెట్ బాంబర్లను కొంటున్నదని, ఈ బాంబర్లు ఎవరిపైన ప్రయోగించడానికో మీరే ఊహించండని అన్నాడట.

ఆఫ్ఘనిస్తాన్ ఇండియా "కుట్ర" వల్లనే పాకిస్తాన్‌కు ప్రతికూలంగా వుందని, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు ఇరుగుపొరుగున వున్నందున వ్యాపారపు ఒడంబడికల వల్లను, సాంస్కృతిక సంబంధాలవల్లనూ ఎంతో సన్నిహితంగా వుండవలసినవని అన్నాడట.

మౌలానా దృఢ విశ్వాసం

మౌలానాభషానీ తన ప్రసంగంలో తాటస్థ్య విధానంపట్ల, మిలిటరీ పొత్తుకు ప్రతిఘటన పట్ల దృఢవిశ్వాసం ప్రకటించాడని తెలుస్తున్నది. ఆయన ఇంకా యిలా అన్నాడట.

"ప్రస్తుత విదేశాంగ విధానం లోగడ లియాకత్ ఆలీఖాన్ ఖ్వాజానజీముద్దీన్ అనుసరిస్తున్నట్టిదికాదు. లోగావాసి ఆయిన మహమ్మద్ ఆలీ అమెరికా రాయబారిగా వుండి తిరిగి వచ్చిన తర్వాత అనుసరించినట్టిది.

"సుహ్రావర్ది ప్రతిపక్షంలో వున్నప్పుడు మహమ్మద్ ఆలీ విదేశాంగవిధానాన్ని అతితీవ్రంగా విమర్శించాడు.

ప్రాంతీయ స్వపరిపాలనాధికారం

"తూర్పు పాకిస్తాన్‌కు ప్రాంతీయ స్వపరిపాలనాధికారంకోసం నేను ఉద్యమం నడుపుతాను. రాష్ట్రంలోని ప్రతివారికీ దాని ప్రాధాన్యాన్ని తెలియజేస్తాను. దీనికోసం 10 వేల మంది ప్రాణాలు కోల్పోవలసివచ్చినా ఈ వుద్యమం కొనసాగుతుంది. ప్రాంతీయ స్వపరిపాలనాధికారం తూర్పు పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్య మాత్రమేకాక, పాకిస్తాన్ మొత్తం శ్రేయస్సు దృష్టితోను ఇది చాల ముఖ్యం.

"కాగ్మారీలో జరిగిన అవామీలీగ్ కౌన్సిల్ సమావేశం తర్వాత కరాచీలో పార్టీలో చీలికలు తేవడానికి నాకు ప్రతికూలంగా చేసిన కుట్ర సంగతి నాకు తెలుసు. నా తప్పు ఉంటే, నన్ను విచారణచేసి ఉరితీయండి. నన్ను కమ్యూనిస్టని, ఇండియా ఏజంటని రకరకాలుగా ఆరోపించారు."

తర్వాత మౌలానా యునైటెడ్ ఫ్రంట్‌ను విచ్ఛిన్నంచేసిన అభివృద్ధినిరోధక విచ్ఛిన్నశక్తుల వాన్నవోద్దేశ్యాన్నిగురించి హెచ్చరించాడు. అవామీలీగ్‌ను ఆ శక్తులే విచ్ఛిన్నం చేస్తాయన్నాడు.

మౌలానా భషానీ కౌన్సిల్ హాలు వదలిపెట్టి వెళ్ళిన తర్వాత తూర్పుపాకిస్తాన్ ముఖ్యమంత్రి అతావుర్ రహమాన్‌ఖాన్ సమావేశానికి అధ్యక్షత వహించాడని, తర్వాత సుహ్రావర్ది తన విదేశాంగ విధానంపై సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొనడానికి అధ్యక్షుడు అనుమతించాడని తెలుస్తున్నది.

నోటిమాట వోటుతో సుహ్రావర్ది పట్ల విశ్వాసం ప్రకటించబడింది. కాని, ప్రతిపక్షంవారున్నారేమో చూడాలని ఆయన పట్టుపట్టగా, 25 మంది లేచినిలబడ్డారట. మొత్తం 750 మంది సభ్యులలోను భషానీ అనుకూలవర్గంవారు, వెక్కిరింతలకు, వేళాకోళాలకూ విసుగెత్తి వెళ్లిపోయారు. ఒక భషానీ అనుకూల సభ్యునికి ప్రసంగించడానికి అనుమతి ఇవ్వలేదని, ఒకరిని కొట్టారని తెలుస్తున్నది.

సూయజ్‌కాల్వ రుసుముపై చర్చ

డలెస్ వివరణ

వాషింగ్టన్, 14—ఈజిప్టుకు, సూయజ్ కాల్వ వినియోగదారులకు మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలు కాల్వలో రాకపోకల విషయమై ఏర్పడివున్న ప్రతిబంధకాలను తొలగిస్తున్నవని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు అన్నాడు.

శ్రీ డల్లెస్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, క్రిందటి సంవత్సరం భద్రతా సంఘం సూచించిన ఆరు సూత్రాల పరంగా కొత్త పరిణామాలు ఏవీ యేర్పడలేదని, కాల్వ సమస్యను యే దేశం రాజకీయాలతోను ముడిపెట్టరాదన్నది విచక్షణ లేకుండా అన్ని నౌకల ప్రయాణాలకు అనుమతి యివ్వాలన్నది ఈ ఆరు సూత్రాలలోను ముఖ్యమైనవని శ్రీ డల్లెస్ అన్నాడు.

విదేశాలలో పని చేస్తున్న సాంకేతిక నిపుణులు

స్వదేశానికి పిలిపించి, ఉద్యోగాలివ్వాలని పథకం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 13—విదేశాలలో పని చేస్తున్న సుశిక్షితులైన భారతీయులకు దేశంలోనే తగు ఉద్యోగలిస్తామని చెప్పి పిలిపించాలని అంగబలసమీకరణకై నియమించబడిన మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

అలా విదేశాలలోవున్న భారతీయులను గురించిన భోగట్టా, కేంద్ర, రాష్ట్రాల మంత్రిత్వ శాఖలకు, యితర యజమానులకు కూడా అందజెయ్యబడుతుంది.

శిక్షణ పిమ్మట విదేశాలనుంచి స్వదేశానికి తిరిగివచ్చే భారతీయుల విషయంలో కూడా ప్రత్యేకంగా శ్రద్ధ వహించబడుతుంది. వీరిని గురించిన భోగట్టాను పూర్తిగా సేకరించి, ప్రభుత్వంలోనో, ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలోనో, ప్రయివేటు పరిశ్రమలలోనో వారు నియమించబడేటట్టు కృషి జరుగుతుంది.

మంత్రివర్గ నిర్ణయాలు అమలుపరచేటట్టు చూడడానికి హోంశాఖలో నియమించబడిన అంగబల సమీకరణ శాఖ వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలతోను, రాష్ట్ర ప్రభుత్వాలతోను సంప్రతింపులు జరుపుతున్నది.

కేంద్ర ప్రభుత్వ శాఖలు, పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు అంగబల సమీకరణ నిమిత్తం ఆఫీసర్లను నియమించినాయి. అస్సాం, బొంబాయి, కేరళ, మైసూరు రాష్ట్రాలలో అంగబల సమీకరణ నిమిత్తం మంత్రివర్గ సంఘాలు కూడా నియమించబడినాయి. ఇటువంటి సంఘాలనే నియమించాలని తక్కిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అర్థించబడినాయి.

పెక్కు రాష్ట్రాలలో డెవలప్‌మెంట్ కమిషనర్, లేక ప్లానింగ్ డిపార్టుమెంట్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్ అంగబల సమీకరణ ఆఫీసర్‌గా నియమించబడినాడు. ఇతడికి సహాయభూతంగా

(మిగతా 6 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

[illegible] ఒక్క హెల్త్‌ప్లైస్ ఆఫీసర్‌నైనా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించబడింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిమిత్తమేమి, తదుపరి అమలుజరిగే పంచవర్ష ప్రణాళికల నిమిత్తమేమి, అవసరంకాగల అంగబలాన్ని గురించి అంచనా వెయ్యడమే కేంద్ర రాష్ట్రాలలో నియమింపబడే శాఖల ప్రాథమిక కర్తవ్యం.

ఇప్పటివరకు ఇంజనీర్ల అవసరం గురించి, దేశంలో లభింపగల ఇంజనీర్లను గురించి మాత్రమే క్రమబద్ధమైన పరిశీలన జరుగుతున్నది. ఇలాగే వ్యవసాయశాస్త్ర నిపుణుల విషయమై పరిశీలన జరపడానికి ప్లానింగ్ కమిషన్ ఒక కమిటీని నియమించింది.

ఈలోపల వివిధ తరగతులకు చెందిన నిపుణుల అవసరాలను గురించి పరిశీలించే నిమిత్తం సమగ్రమైన అంగబల సమీకరణ పథకం సమగ్రమైన కార్యక్రమం రూపొందించింది.

ప్లానింగ్ కమిషన్ తాలూకు వివిధ శాఖల సహకారంతో ఈ పరిశీలన జరుగుతుంది.

ఒకే మండలంలోని వివిధ రాష్ట్రాలకు అవసరమైన సాంకేతిక నిపుణులను సమకూర్చుకోడంలోను, ఒక రాష్ట్రంలోలేని సాంకేతిక శిక్షణ సంస్థలను మరొక రాష్ట్రంలో నియమించడంలోను వివిధ రాష్ట్రాల మధ్య సహకారం సాగేటట్టు చెయ్యడానికి మండల సంఘాల సిబ్బంది వినియోగింపబడుతుంది.

సాంకేతిక నిపుణుల, వైజ్ఞానికుల జాబితాను సక్రమంగా నిర్వహించే విషయమై కూడా శ్రద్ధ వహించబడుతున్నది. ఇప్పటివరకు ఈ బాధ్యత వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధన సంస్థపై వున్నది.

అణ్వాస్త్ర పరీక్షల నిలుపుదల సమస్య:

అణుశక్తి రాజ్యాలలో తనిఖీ కేంద్రాల స్థాపనకు సోవియెట్ సుముఖత

హెల్సింకి, జూన్ 13—

అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిలుపుదలపై సమాధానం కుదరడానికి దోహదకరం కాగలపక్షంలో అణుశక్తి రాజ్యాల భూభాగాలపై తనిఖీ కేంద్రాల స్థాపనకు సోవియెట్ యూనియన్ సుముఖంగా వున్నదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నికిటా కృశ్చేవ్ నే డిక్కడ విశదం చేశాడు.

సోవియెట్ ప్రధాని బుల్గానిన్‌తో కలిసి ఫిన్లండ్‌లో వారంరోజులపాటు పర్యటన జరిపి స్వదేశానికి తిరిగివెళ్ళేముందు నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కృశ్చేవ్, తమ భూభాగాలను విమానాలనుంచి పరస్పరం తనిఖీ చేసుకోడానికి రష్యా, అమెరికాలు ఆమోదించాలనే ఐసెన్‌హోవర్ ప్రణాళికను విమర్శించాడు కూడ. ఈ అమెరికన్ ప్రణాళిక హాస్యాస్పదంగా వున్నదని ఆయన వర్ణించాడు.

ఆయుధ విసర్జనపై కుదరగల ఒడంబడిక ఏదైనా కఠినమైన కంట్రోల్ విధానంతో కూడుకున్నదైవుండాలని అమెరికా చూపుతున్న పట్టుదలపై వ్యాఖ్యానిస్తూ, ప్రపంచ దేశాల మధ్య పరస్పర విశ్వాసలోపం కలదనే విషయాన్ని [illegible] బడుతున్నదని ఈ సోవియెట్ నాయకుడు పేర్కొన్నాడు.

అగ్రరాజ్య చతుష్టయ సమావేశం ఏర్పాటుకు మీరు సుముఖులేనా? అని ప్రశ్నించగా, రష్యాకు సంబంధించినంతవరకు అట్టి సమావేశం ఎప్పుడు ఎక్కడ జరిగినా దానిలో పాల్గొనడానికి అది సిద్ధమేనని ఆయన తెలియజేశాడు. అయితే, అట్టి సమావేశం చర్చనీయ సమస్యలను పరిష్కరించాలనే పట్టుదలతో, చిత్తశుద్ధితో జరగవలసివుంటుందని ఆయన స్పష్టంచేశాడు. ఈ సందర్భంలో ఎదిరి పక్షానికి సంబంధించినంతవరకు ఆ సమావేశం ఏర్పాటుకు ఇంకా తరుణం రాలేదని తాను భావిస్తున్నానన్నాడు.

మీరు, మార్షల్ బుల్గానిన్ అమెరికాకు వెడతారా? అని ప్రశ్నించగా, "వెళ్లాలనే మేము కుతూహల పడుతున్నాము. అయితే, మమ్మల్ని ఆహ్వానించిన వారెవరూ లేరు" అని జవాబు చెప్పాడు.

ఉత్తర యూరప్‌లో శాంతి

ఉత్తర యూరప్‌లో సుస్థిర శాంతి నెలకొనగల అవకాశాలను గురించి ప్రశ్నించగా, అక్కడ నార్వే, డెన్మార్క్‌లు అనుసరిస్తున్న విధానం సోవియెట్ యూనియన్‌కు కొంచెం కలవరపాటును కలిగిస్తున్నవని శ్రీ కృశ్చేవ్ సమాధానమిచ్చాడు.

ఆయన యింకా ఇలా అన్నాడు:

"పర భూభాగంపై అన్యదేశం సైనిక స్థావరాన్ని స్థాపించుకోడానికి ఏ దేశం అనుమతించినా అది తప్పక ప్రమాదకరమే కాగలదు.

"నార్వే, డెన్మార్క్‌లలో విదేశీయ రాకెట్ అస్త్రాలను నిల్పడానికి సంబంధించి సంప్రతింపులు కొనసాగుతున్నట్టు సోవియెట్ యూనియన్‌కు తెలియవచ్చింది. శాంతికి విఘాతకరం కాగల ఇట్టి అనర్థకర చర్యలను తీసుకొనకుండా వుండడానికి ఆ దేశాల నాయకులకు తగు ధైర్యాన్ని దేవుడు ప్రసాదించుగాక.

జర్మనీ ఏకీకరణ సమస్య

"జర్మనీ సమస్యపై అమెరికా, రష్యాలు తగు నిర్ణయం [illegible]మైన విషయం. ఆ సమస్యను జర్మన్ ప్రజలే పరిష్కరించుకోవలసి వున్నది. అదే సబబు కూడా. దానిలో పైవారు జోక్యం కలిగించుకోవలసిన అగత్యమేమంత మాత్రం లేదు.

"ఇప్పుడు రెండు జర్మన్ రాజ్యాలువున్నాయి ఈ సంగతిని ముందు మనం గుర్తించాలి. సమస్యా పరిష్కారం సుగమమయేటట్టు తోడ్పడడానికి మేము సంసిద్ధంగా వున్నాము. కాని, జర్మనీ సమస్యను గురించి జర్మన్ ప్రజలతో నిమిత్తం లేకుండా, వారికి ప్రాతినిధ్యం లేకుండా మాత్రం ఎట్టి సంభాషణలు జరగరాదు."

నేడు రష్యన్ నాయకులు శ్రీ బుల్గానిన్, శ్రీ కృశ్చేవ్ కలిసి చేసిన ఒక ప్రకటన విలేకరుల సమావేశంలో చదివి వినిపించబడింది. దానిలో వారు ఇలా పేర్కొన్నారు:

"నార్డిక్ దేశాలన్నీ కూడా ఫిన్లండ్ వలెనే శాంతియుతమైన విదేశాంగ విధానాన్ని అనుసరించగల పక్షంలో, అవి సుస్థిర ప్రపంచ శాంతి సాధనకు అనల్పంగా దోహదం చేయగలవనడానికేమీ సందేహంలేదు.

"ఫిన్లండ్ ప్రజలు యుద్ధాన్ని కోరుకొనడంలేదనీ, వారు శాంతినే హృదయ పూర్వకంగా కాంక్షిస్తున్నారనీ, ఫిన్లండ్ శాంతియుతమైన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నదనీ మాకు పూర్తిగా నమ్మకం కుదిరింది."

"వత్ని సబ్బును వాడి ఎంత చల్లగా నుందురో చూడండి"

అని మధుబాల చెప్పుచున్నది.

ఈ ఉక్క పోత రోజులలో, మీరు అలసిపోయినప్పుడు, వత్ని సబ్బుతో స్నానము చేసినయడల మీకు కలుగునంత నూతనోత్సాహము మరేయితర సబ్బుతోను గలుగదు. అది భారతదేశపు స్వంతసబ్బు

ప్రఖ్యాత సినీతార మధుబాల, పుష్పమువలె తాజాగా వుండే వత్ని సబ్బును వాడుచున్నది. దీనినే అందరూ వాడుటకు సిఫారసు చేయుచున్నది. మీకు కూడ చౌకదరతో లోక ప్రసిద్ధయవున్న సబ్బులలో శుద్ధమగు వత్నికంటె మంచిసబ్బు మరొకటి దొరకదు. నేడే ఒక సబ్బును కొని అవ్యత్యానమును గ్రహించండ.



చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో కూడి వుంటుంది.

వత్ని వెలకూడ 14 నయా పైసలూ

100% స్వదేశీ

గోద్రెజ్ సబ్బులలో ఉత్తమమైన పేరు

ఎంట్రీలు ముగింపు తేదీ జూన్ 30

డ్యూమెక్స్ బేబీ ఫోటో కాంపిటీషను

2 సంవత్సరములు వయస్సులోపుగల పిల్లలకు

డ్యూమెక్స్ బేబీ వుడ్డు డబ్బాలలో వుండే 10 కూపనులతో మీ పిల్ల ఫోటోగ్రాఫ్ ఒకటి పంపుతూ, పంపించేవారి పూర్తి పేరు, చిరునామా పిల్లలయొక్క పూర్తి పేరు జన్మించిన తేదీ కూడ పంపించండి.

DUMEX

పూర్తి వివరములకు ;
డ్యూమెక్స్ ప్రయివేటు లిమిటెడ్
పో. బా. నెం. 667 బొంబాయి—1.

బహుమానములు

★ ఒక ఫియట్ 1100 కారు
★ ఒక మర్ఫీ రేడియోగ్రాము
★ ఒక ఫాయిట్ లేండరు "ప్రోమినెంటు" కెమేరా
★ ఒక మర్ఫీ రేడియో సెట్టు
★ ఒక ఫాయిట్ లేండరు "విటో II" కెమేరా
★ మరి 15 యితర బహుమానములు !

క్రొత్త కోడక్

'వెరిక్రోమ్' పాన్ ఫిల్ముతో

ఏ వెలుతురులోనైనా ఎంతో స్పష్టమైన స్నేపులను తీయవచ్చును!



ఎండలో, మసక వెలుతురులో, ఫ్లాష్ వెలుతురులో—ఏ వెలుతురులోనైనా—కోడక్ 'వెరిక్రోమ్' పాన్ ఫిల్ము వాడితే ఎంతో చక్కని చిత్రములు వచ్చును. దీనికి కారణము యీ ఫిల్ము అన్ని రంగులను గ్రహించగలదు! ఫోటోలను తీయుటయే పనిగా పెట్టుకున్న వారు వాడే రకమైన యీ ఫిల్ము మామూలు కెమేరాలతో వాడుటకు యిప్పుడు మొదటి సారిగా లభిస్తోంది.

కోడక్ 'వెరిక్రోమ్' పాన్ ఫిల్ము ఏ వెలుతురులోనైనా చిత్రములను తీయుటకు అనువైన ఫిల్ములలో సర్వ శ్రేష్ఠమైనది దీని విశేషాంశములు:

* రంగులన్నిటిని అద్భుతముగా గ్రహించగలదు—ఒకే రంగుయొక్క రెండు ఛాయలలో భేదమును కూడ అది చూపగలదు
* ఎక్కువ స్పీడ్—పగటి వెలుగులో ,, కృత్రిమపు వెలుగులో ,,
* సూక్ష్మమైన గ్రెయిన్—చక్కని ఎన్‌లార్జ్‌మెంట్లు తీయుటకు వీలుగా అతి స్పష్టమైన నెగటివ్‌లను తీయవచ్చును

మీ కెమేరాలో కోడక్ 'వెరిక్రోమ్' పాన్ ఫిల్ము ఉపయోగించి మీరు కూడ ఫోటో తీసే నిపుణులవలె అద్భుతమైన చిత్రములను తీయండి!

కోడక్ 'వెరిక్రోమ్' పాన్ ఫిల్ముమీద ఏ వెలుగులోనైనా సహజత్వము ఉట్టిపడే చిత్రములను తీయవచ్చును! నేడే ఒక ఫిల్ము రోలును కొనండి!



కోడక్ లిమిటెడ్ (ఇంగ్లండులో సంస్థాపితము: కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు

1908 నుంచి, తరాలని మంచి నాణ్యతగల కార్టర్‌వారి ఫ్రెంచి కాఫీ ఎల్లప్పుడూ ఆహ్లాదకరమైన పానీయమై యున్నది



కార్టర్ మేన్యుఫేక్చరింగ్, కొ.
82 క్లేర్ రోడ్డు, బొంబాయి 8
స్టాకిస్టులు కావలెను

లంకలో తగు మాత్రంగా తమిళ భాష ఉపయోగం

—గవర్నర్-జనరల్ హామీ

కొలంబో, జూన్ 13—

లంకలో తమిళ భాషను తగుమాత్రంగా ఉపయోగించబడేటట్లు చూడడానికి ప్రధాని శ్రీ భండారనాయకే చేసిన ప్రతిపాదనలకు నిర్దిష్ట స్వరూపమీయడానికి తగు చర్యలను తన ప్రభుత్వం త్వరలోనే గైకొనగలదని లంక గవర్నర్-జనరల్ సర్ ఆలివర్ గుణతిలకే నేడు ప్రకటించారు.

క్రిందటి సంవత్సరం ఎన్నుకొనబడిన లంక కొత్త పార్లమెంటు రెండవ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ సర్ ఆలివర్ గుణతిలకే ఈ హామీని యిచ్చారు.

ఈ సందర్భంలో లంక గవర్నర్-జనరల్ ఈ విధంగా అన్నారు:

"లంక ఎదుర్కొంటున్న అత్యవసర ఆర్థిక సమస్యలను సామరస్య సహకారాలతో పరిష్కరించుకొనడానికి వీలుగా అతి క్లిష్టంగా పరిణమించిన భాషాహక్కుల సమస్యను శాంతియుతంగా, విజ్ఞతాపూర్వకంగా పరిష్కరించడానికి యిది ఒక్కటే మార్గమని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

"పార్లమెంటు సమావేశం వాయిదా వేయడానికి ముందు ప్రధాని శ్రీ భండార నాయకే యిచ్చిన హామీల దృష్ట్యా సత్యాగ్రహోద్యమం వంటి చర్యలు తీసుకొనడం సమంజసం కాదనే నా ప్రభుత్వం నమ్ముతున్నది. ఈ సమస్యలను స్నేహపూర్వకమైన చర్చల ద్వారానే పరిష్కరించుకొనవలసివుంది. మైనారిటీల న్యాయ సమ్మతములైన కోర్కెలను తీర్చడానికి అవసరమైన చర్య లన్నిటినీ తీసుకోడానికి నా ప్రభుత్వం సిద్ధంగా వున్నప్పటికీ, మొత్తంమీద ప్రజల శ్రేయస్సు దృష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన సర్వ చర్యలను తీసుకోడానికి కృతనిశ్చయమై వున్నది."

తమిళ భాష మాట్లాడే లంక ఉత్తర, తూర్పు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే ఫెడరల్ పార్టీ సభ్యులు గవర్నర్—జనరల్ సింహళ భాషలో ఉపన్యసించ నారంభించగానే పార్లమెంట్ సమావేశం నుంచి వెళ్లిపోయారు. గవర్నర్—జనరల్ ప్రసంగం సింహళం, ఇంగ్లీషుభాషా పాఠాలతోపాటు తమిళంలోనికి తర్జుమా చెయ్యబడి, ముద్రించబడిన ప్రతులు కూడా సభ్యులకు పంచి పెట్టబడ్డాయి.

విదేశాలతో సంబంధాల విషయంలోను, అంతర్జాతీయ వాణిజ్యం విషయంలోను లంక ప్రభుత్వ విధానాలు వాణిజ్యాభివృద్ధికి, కొత్త మార్కెట్ల పరిశీలనకు వీలుగా సన్నిహితంగా సమన్వయించబడగలవని సర్ ఆలివర్ అన్నాడు.

వైదేశికనీతికి సంబంధించి లంక అన్నిరాజ్యాలతోను స్నేహపూర్వకసంబంధాలు పెంపొందించుకొంటూనే ఏ కూటంలోను చేరని విధానాన్నే అనుసరించగలదని, సోవియెట్ యూనియన్, చైనా, కెనడాలతో రాజకీయ సంబంధాలు ఏర్పాటు చేసుకొనబడినవనీ, యింకా మరికొన్ని దేశాలతో రాజకీయ సంబంధాలు ఏర్పాటు చేసుకొనడానికికూడా చర్యలు తీసుకొనబడుతున్నవనీ సర్ ఆలివర్ అన్నాడు.

బల్గేరియా, చైనా, చెకోస్లోవకియా, ఈజిప్టు, జర్మనీ, హంగరీ, ఐర్లెండ్, ఇటలీ, జపాన్, మాల్దీవులు, పాకిస్తాన్, పోలెండ్, రుమేనియా, స్పెయిన్, యూగోస్లేవియాలతో లంక వాణిజ్య సంధులు చేసుకొన్నదనీ, దీనివల్ల వివిధ రంగాలలో వాణిజ్యాభివృద్ధికి అవకాశం కలదని లంక గవర్నర్—జనరల్ వివరించాడు.

ఇటీవల లంకను దర్శించిన చైనా, ఇండియా, జపాన్‌ల ప్రధానులతో లంకప్రధాని శ్రీ భండార నాయకే జరిపిన చర్చలను గురించి పేర్కొని, సర్ ఆలివర్ గుణతిలకే ఈ విధంగా అన్నాడు:

"ఈ నాయకులతో మొత్తంమీద కుదిరిన ఒడంబడిక ఆ దేశాలతో లంకకుగల స్నేహపూర్వక సంబంధాలను బలపరచగలవనే నేను విశ్వసిస్తున్నాను. ఈ చర్చలన్నిటి పరంగా ప్రపంచశాంతికి, అంతర్జాతీయ సహకారవ్యాప్తికి దోహదమీయగల విధానాలనే లంక అనుసరించగలదు.

"విదేశాంగ శాఖాభివృద్ధికి త్వరలోనే తగు చర్యలు గైకొనబడగలవు.

"లంకలోని భారతీయుల పౌరసత్వం దరఖాస్తుల పరిశీలన యించుమించుగా పూర్తి అయినట్లే చెప్పవచ్చు. ఇండియా, లంకల మధ్య గల మైత్రి దృష్ట్యా ఈసందర్భాన త్వరలోనే తృప్తికరమైన పరిష్కారం సాధ్యపడగలదని నా ప్రభుత్వం నమ్ముతున్నది."

నిరశనదీక్ష విరమణ

తమిళ భాషకు లంక ప్రధాని వాగ్దానం చేసిన సౌకర్యాలను ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ లంక విశ్వ విద్యాలయం అధ్యాపకుడు శ్రీ పి. ఆర్. జయసూర్య, లోగడ పార్లమెంటు సభ్యుడుగా వున్న శ్రీ కె. ఎం. పి. రాజరత్న మంగళవారంనాడు ప్రారంభించిన ఆమరణ నిరశన దీక్షను విరమించుకొన్నారు.

గవర్నర్—జనరల్ ప్రసంగంలో ప్రధాని శ్రీ భండార నాయకే ప్రకటించిన చతుస్సూత్ర పథకం ప్రసక్తి లేనందువల్లనే వీరు తమ నిరశన దీక్షను విరమించుకొన్నారు.

ఈ నిరశన దీక్ష వహించినవారికి గవర్నర్—జనరల్ ప్రసంగంలోని అంశాలు తెలియజేయబడినవే కాని ఎట్టి హామీలు యివ్వబడలేదని ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

భూవసతి గరిష్ఠ ప్రమాణం

త్వరలోనే బిల్లు ప్రతిపాదనకు బీహార్ మంత్రి హామీ

పాట్నా, జూన్ 13—బీహార్ రెవిన్యూ మంత్రి పండిట్ వినోదానందఝా నేడు అసెంబ్లీలో "లాండ్ రెవిన్యూ" బడ్జెట్టు డిమాండ్‌ను ప్రతిపాదిస్తూ వ్యక్తికి వుండదగు భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయిస్తూ బీహార్‌లోని భూమిలేని నిరుపేదల సమస్యను పరిష్కరించడానికి వుపకరించగల సమగ్రమైన బిల్లును ప్రతిపాదించగలనని వాగ్దానం చేశాడు. ఈ బిల్లును తయారుచేసేటప్పుడు లోగడ ప్రతిపాదించబడిన భూస్వామ్య సంస్కరణల బిల్లుపై సభ్యులు వెలువరించిన అభిప్రాయాలు అన్నీ దృష్టిలో వుంచుకొనబడగలవని కూడా ఆయన హామీనిచ్చాడు.

డిమాండ్‌పై జరిగిన చర్చలలో పాల్గొన్న కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడా భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించి, అదనపు భూమిని భూమిలేని వారికి పంచి పెట్టాలని సూచించారు.

డిమాండ్‌పై చర్చ పూర్తి కాకుండానే నేటికి అసెంబ్లీ సమావేశం వాయిదా పడింది.

కెనడా, ఇండియాల భావి సంబంధాలు

కన్సర్వేటివ్ పార్టీ అధికారానికి రావడంతో ఢిల్లీ ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 13—కెనడాలో 22 సంవత్సరాలపాటు లిబరల్‌పార్టీ ప్రభుత్వం తర్వాత మొన్నటి ఎన్నికలలో కన్సర్వేటివ్ పక్షంవారు అధికారానికి రావడం, కెనడా ఇండియాల మధ్య ప్రస్తుతం వున్న సామరస్యం దృష్ట్యా భారత ప్రభుత్వానికి ఆందోళన కారణమైంది.

కామన్‌వెల్త్ సభ్యత్వం గల దేశాలలో గడచిన నాలుగైదు సంవత్సరాలుగా ఇండియా కెనడాలు అత్యంత సన్నిహితంగా వున్నాయి గనుక లిబరల్ పార్టీ అధికారంనుంచి వైదొలగడం ఢిల్లీ వర్గాలలో నైరాశ్యం కలిగించింది. అధికారానికి వచ్చిన కన్సర్వేటివ్‌లతోను ముందులాగే సన్నిహిత సంబంధంతో వుండడం సాధ్యమో కాదో ఒక సమస్యగా పరిణమించింది.

కామన్‌వెల్త్ సమావేశాలలోనే కాక ప్రపంచ వ్యవహారాలలోనే ఉదార పాత్రవహించిన

(మిగతా 4 వ కాలంలో)

ఆహార ధాన్యాలకు కనీసపు ధరలు

(1 వ పేజీ తరువాయి)

ఇండియా ప్రభుత్వం ఆహార వ్యవసాయశాఖ నేడొక ప్రకటన చేస్తూ, వ్యవసాయోత్పత్తులకు సరసమైన గిట్టుబాటు ధరలు నిర్ణయించే సంగతి ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిగణిస్తున్నదని పేర్కొన్నది. అయితే, ధరలు ఇంత ఎక్కువగావున్న ఈ తరుణంలో గిట్టుబాటు ధరలను నిర్ణయించి, ప్రకటించవలసిన అవసరంలేదనికూడా ఇందులో వివరించబడింది.

దేశప్రజలలో అత్యధిక సంఖ్యాకులు వ్యవసాయదారులని, వారిబాగోగులమైనే దేశక్షేమున్ను ఆధారపడి వుండగలదన్న సంగతి ప్రభుత్వానికి బాగా తెలుసుననికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

అమెరికానుంచి ఎక్కువగా దిగుమతులు

ఆహారశాఖ మంత్రి శ్రీ జైన్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 13—ప్రభుత్వం తీసుకొన్న అనేక చర్యల ఫలితంగా దేశంలో ఆహార పరిస్థితి కొంచెం మెరుగవుతున్న సూచనలు కానవస్తున్నవని ఇండియా ప్రభుత్వం ఆహార శాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

బొంబాయి, కలకత్తాల వంటి ముఖ్యమైన నగరాలలో గోధుమ, బియ్యం ధరలు తగ్గుముఖం పట్టినవని ఆయన చెప్పారు.

గోధుమ సరఫరాకు మండలాలను నిర్ణయించడం, అత్యవసర వస్తువుల చట్టాన్ని సవరించడం, ఆహార ధాన్యాలపై బ్యాంకుల అప్పులను పరిమితం చేయడం—వీ ప్రభుత్వం తీసుకొన్న చర్యలని ఆయన వివరించారు.

అమెరికాలోగల మిగులు వ్యవసాయోత్పత్తులనుంచి దీర్ఘవాయిదాల అప్పు పద్ధతిపై ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనే విషయమై అమెరికా ప్రభుత్వంతో ఇండియా ప్రభుత్వం రాయబారాలు జరుపుతున్నదని కూడా శ్రీ జైన్ వెల్లడించారు.

విరుడు జరిగిన ఒడంబడిక ప్రకారం అమెరికాలో మిగులుతేలిన వ్యవసాయోత్పత్తులనుంచి, 35 లక్షల టన్నులగోధుమ, రెండు లక్షల టన్నుల బియ్యం, 5 లక్షలబేళ్ల ప్రత్తి, 60 లక్షల పౌనుల పొగాకు దీర్ఘకాలపు అప్పుపై ఇండియాకు దిగుమతి కావలసి వున్నది. వీనిలో 10 లక్షల టన్నుల గోధుమ, బియ్యంలో అత్యధిక భాగం పోయిన మే నెలాఖరుకే ఇండియాకు దిగుమతి అయినవి.

బియ్యం సరఫరాకు మండలాలు

బియ్యం వాణిజ్యం గల ప్రాంతాలలో బియ్యం సరఫరాకు ఎన్ని మండలాలు ఏర్పాటు చేయబడగలవో వెల్లడించడానికి ఆహార శాఖా మంత్రి నిరాకరించారు. దక్షిణ భారతానికి ఆహార మండలాలు ఏర్పాటు గురించి ప్రభుత్వం వివరాలు తయారు చేస్తున్నదని, పంట కళ్లాలలో వున్నపుడుగాని, లేదా ఆ వెనువెంటనేగాని ఇలాంటి మండలాలను ఏర్పాటు చేయడానికి తగిన అదను అని ఆయన సూచించారు.

అత్యవసర వస్తువుల చట్టాన్ని సవరించడంలో వర్తకులవద్ద, మిల్లర్ల వద్దగల నిల్వల నుంచి మార్కెట్టుకు బియ్యం రావడం ప్రారంభమైందని ఆయన అన్నాడు. ఆంధ్ర ప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలు అయిదింటి నుంచి బియ్యం రవాణా పెద్ద ఎత్తున ప్రారంభమైందని, నిల్వసరుకు అప్పుడే మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది కనుక, ధరలు అప్పుడే తగ్గుముఖం పట్టినవి కనుక ఎవరివద్ద సరకును స్వాధీనం చేసుకొనవలసిన అగత్యం కలుగనే లేదని కూడా శ్రీ జైన్ అన్నాడు.

గోధుమ సరఫరా మండలాలు

న్యూఢిల్లీ, జూన్ 13—గోధుమ సరఫరాకు దేశంలో మూడు మండలాలను ఏర్పాటుచేస్తూ ఇండియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

మండలం సరిహద్దులలో వున్న గోధుమ సరఫరా స్వేచ్ఛగానే సాగవచ్చునుగాని ఆ మండలం లోనికి, ఇతర ప్రాంతంనుంచి తరలిన దిగుమతులు, ఆ ప్రాంతంనుంచి ఇతర ప్రాంతాలకు జరిగే ఎగుమతులు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిన తర్వాత మాత్రమే సాగించబడవలసి వుంటుంది.

పంజాబు, హిమాచల ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలు కలిసి ఒక మండలం; ఉత్తర ప్రదేశ్ మరో మండలం, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బొంబాయి నగరంమినహా మిగతా బొంబాయి రాష్ట్రం కలిసి—డవ మండలం.

కేరళకు 80 వేల టన్నుల బియ్యం

మద్రాసు, జూన్ 13—జూన్ నుంచి మూడు మాసాల వరకు దిగుమతి చేయబడిన బియ్యం నుంచి 80 వేల టన్నులు కేరళకు సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు నేడిక్కడ తెలిసింది.

బర్మానుంచి ఇండియాకు దిగుమతి చేయబడిన బియ్యంనుంచి మద్రాసు రాష్ట్రానికి 8 వేల టన్నులు జూన్ మాసంలో సరఫరా చేయబడగలవని తెలుస్తున్నది. ప్రస్తుతం 3 వేల టన్నుల ఉప్పుడు బియ్యం మద్రాసు రేవులో దిగుమతి అయివుంది. ఇది గాక అదనంగానే 8 వేల టన్నుల బర్మా బియ్యం మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడింది.

మైసూరు రాష్ట్రంలో తగినంతగా ఆహార పదార్థాల నిల్వలున్నవని, జులై, ఆగస్టు మాసాలలో మద్రాసు, కొచ్చిన్ రేవులలో దిగుమతి కాగల ఆహార ధాన్యాలను మైసూరుకు పంపడం ద్వారా అక్కడ నిల్వలను ప్రభుత్వం పెంచగలదని తెలుస్తున్నది.

కేరళ ప్రభుత్వం తనకు 1,25,000 టన్నుల బియ్యం కావలెనని కోరింది. ఇందుకుగాను మూడు మాసాలలో 80 వేల టన్నులను మాత్రమే సరఫరా చేయగలవని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. కేరళ రాష్ట్రంలో వి కేంద్ర ప్రభుత్వం గిడ్డంగులలో ఇప్పుడు 30 వేల టన్నులదాకా బియ్యం నిల్వవుంది. ఇదిగాక 80 వేల టన్నులను పంపడానికి కేంద్రం వాగ్దానం చేసిందన్నమాట. ఈ 80 వేల టన్నులలోను జూన్‌లోనే 27 వేల టన్నులు కేరళకు సరఫరా చేయబడగలవు.

జిల్లాలలో అదనంగా చౌకధాన్యం దుకాణాలను ప్రారంభించాలని మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తరువులు చేసింది.

షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

హైదరాబాద్, జూన్ 13—షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు తరగతుల, ఇతర వెనకబడిన తరగతుల స్కాలర్ షిప్పుల బోర్డువారు ప్రభుత్వంచే గుర్తింపబడిన విద్యా సంస్థలలో తొమ్మిది రకాల కోర్సులు చదివే షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు బహూకరించడానికి నిశ్చయించారు.

ఇండియా ప్రభుత్వం ఆమోదానికి లోబడి ఈ దిగువ కోర్సులు చదివే షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వబడగలవు:—

(1) వైద్యం, (2) ఇంజనీరింగ్, (3) వ్యవసాయ శాస్త్రం, (4) టెక్నాలజీ, (5) వైజ్ఞానికశాస్త్రం, (6) సాంఘిక విద్య, (7) కళలు (8) సాంఘిక విజ్ఞానశాస్త్రం, భాషలు, (8) వాణిజ్యశాస్త్రం, (9) న్యాయశాస్త్రం.

పాకిస్తాన్ పత్రికల పచ్చి అబద్ధం

కరాచీ, జూన్ 13—పాకిస్తాన్‌లోని హిందువులు ఏర్పాటు చేసిన రహస్య సమావేశంలో భారత ప్రతినిధివర్గం నాయకుడు పాల్గొన్నాడని, హిందువుల ఈ సమావేశంలో సంయుక్త నియోజకవర్గ విధానాన్ని ప్రతిఘటించడానికి నిశ్చయించారని కొన్ని పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్త నిరాధారమని, పచ్చి అబద్ధమని ఇండియా హైకమిషన్ ప్రతినిధి నేడు తెలిపాడు.

భారత ప్రతినిధివర్గ నాయకునికిగాని, సభ్యులకుగాని అలాటి రహస్య సమావేశం సంగతే తెలీదన్నాడు.

హిమాచల ప్రదేశ్ ప్రాంతీయ సంఘంలో స్వతంత్రులకు మొత్తం 17 స్థానాలు లభించవని సిమ్లావార్త.

జిల్లాల స్థాయిలో వ్యవసాయ పరిశోధనలు

కేంద్ర సంఘం తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 11—కేంద్ర ఆహారశాఖ కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖల సమన్వయ సంఘంవారు నేడిచ్చట కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. థాపర్ అధ్యక్షతను సమావేశమై, వ్యవసాయదారుల అత్యవసర సమస్యల పరిష్కారానికి సహాయపడే విధంగా వ్యవసాయ పరిశోధనలు జరిపించాలని నిర్ణయించారు. ఇందుకుగాను రైతులకు, అభివృద్ధి కేంద్రాలకు మధ్య కొన్ని ఏర్పాట్లు చేయదలచారు.

కేంద్ర కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖ కార్యదర్శి శ్రీ వి. ఆర్. టాండన్, ఉభయ శాఖల ఉన్నతోద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కొత్తగా జరగనున్న ఏర్పాట్ల ప్రకారం, వ్యవసాయ సలహా సంఘం వారు పరిశోధనల వివరాలను పరిశీలించి, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల ద్వారా రైతులకు వాటిని తెలియజేస్తారు. వాటి పట్ల రైతుల భావాలను, అభిప్రాయాలను బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తెలుసుకొని పరిశోధకులకు వాటిని తెలియజేస్తారు. పోతే, వ్యవసాయానికి సంబంధించిన విద్యాద్యోగ్యమలు ఏర్పాటు చేసి, రైతులను వానిలో పాల్గొనడానికి ఆహ్వానించాలని, ఆ విధంగా వ్యవసాయ పరిశోధనల ఫలితాలను ప్రచారంలో పెట్టాలని నిర్ణయించారు.

కొత్త వ్యవసాయ పద్ధతులలో పరిశోధనలు జిల్లాల స్థాయిలో జరగడాన్ని ప్రోత్సహించాలని, కొత్త వ్యవసాయ పద్ధతులను అనుసరించడానికి ముందు, రైతులు వాని మంచి చెడ్డలను పరిశీలించి తెలుసుకొనే అవకాశమివ్వాలని కూడా వీరు నిర్ణయించారు.

మధ్యప్రదేశ్‌లోని ఖండ్, మార్నె జిల్లాలలో బందిపోట్లపై తీసుకొనబడుతున్న చర్యల ఫలితంగా పోలీసులు ఏడుగురు బందిపోట్లను అరెస్టు చేశారు.

(5 వ కాలం తరువాయి)

ప్రస్తుత కెనడా ప్రధాని శ్రీ సెయింట్ లారెంట్ పట్ల భారత ప్రధానికి విశేష గౌరవాదరాలున్నాయి. ఆయన, శ్రీలెస్టర్ పియర్‌సన్ భారత దేశానికి వచ్చారు.

ఇకమీద కెనడా పాత్ర నుందుకన్న తక్కువ ఉదారంగా వుంటుందని భావించబడుతున్నది. లిబరల్ పార్టీవారు అధికారానికి వచ్చి వుంటే కమ్యూనిస్టు చైనాను గుర్తించి వుండేవారు. కాని, ఇప్పుడు అలాటి అవకాశాలు దూరమైనవి.

విపణవీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 14—

	రు. అ. పై.
సవరం చిల్లర	71-12-0
పాటా బంగారం	107-12-0
మూసా బంగారం	106-4-0
వెండి 100 తులాలు	185-8-0
వెండి తులం 1-4	1-14-6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	164.00
	సాదా రకం	160.00

వేరుసెనగ—నె బజారు ధర:—

3% ఎఫ్. ఎమ్. ఎ రెడీ (వస్తుతోసహా)	333.50
ఆముదం 500 తిరువత్తూరు	360.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బెండ్	31.00
రాజా బెండ్	30.50
ఆరోస్	30.00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	104.31

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 14—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182 8-0
పాట్నా బంగారం	106-0-0
సవరను	70-12-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 14—

	రు.న.పై.
వెండి 100 తులాలు	178.87
మైసూరు బంగారం రెడీ	107.00
సవరను	72.00

ఆదోని మార్కెట్

ఆదోని మార్కెట్ యార్డులో జూన్ 8 వ తేదీతో అంతమైన వారంరోజులలో ధరల వివరాలు:—

ప్రత్తి:—కాపస్, 392 పౌనులువున్న అరపుట్టి ధర.
ముంగారి—136 రూ. 140 రూ.
ఫారమ్—140 రూ. 146 రూ.
లక్ష్మి—180 రూ. 185 రూ.

ప్రత్తి:—(లింట్ 392 పౌనులువున్న అరపుట్టి ధర)
ముంగారి (తక్కువరకం) రూ. 280.
ఫారమ్—385 రూ. 392 రూ.
లక్ష్మి—385 రూ. 425 రూ.

ప్రత్తి:—(విత్తనాలు రూపాయికి పౌనులలో)
ముంగారి—.........
ఫారమ్—7 3/4 పౌనులు.
లక్ష్మి—10 1/2 పౌనులు.

వేరుశెనగ:—(కాయలు 68 పౌనుల మణుగుకు)
పీనట్ (గుత్తి)-6-11-6-6-13-0.
కోరమాండల్-6-10-6-6-12-0.
వేరుసెనగ గింజలు 531 పౌనుల పుట్టి 164 రూ. నుంచి 165 రూ.

నంద్యాల మార్కెట్

ప్రత్తి:—(కాపస్ - 1680 పౌనుల కుంట్లుంత్రమి...)
రెడ్ నార్దరన్స్—530 రూ—535 రూ.
వైట్......570 రూ—575 రూ.
ఎస్: 14......590 రూ—595 రూ.
లక్ష్మి—పారం 600 రూ—610 రూ.

ప్రత్తి:—(లింట్ 784 పౌనుల పుట్టి)

ఉప్పి	845 రూ.
రెడ్—నార్దరన్స్	800 రూ.
వైట్	825 రూ.
ఎస్—14	863 రూ.

లక్ష్మీపారం.........

ప్రత్తి:—(విత్తనాలు, 1200 పౌనుల కుంట్లుం)

ఉప్పి	160 రూ.
రెడ్—నార్దరన్స్	180 రూ.
వైట్	175 రూ.
ఎస్—14	180 రూ.
లక్ష్మి—పారం	120 రూ.

వేరుసెనగ:—(కాయలు, 28 పౌనుల మణుగు). 6-5-4 నుంచి 6-7-4. (పప్పు, 531 పౌనుల పుట్టి, (158 రూ. నుంచి 170 రూ.

ఎమ్మిగనూరు మార్కెట్

వేరుసెనగ:—(కాయలు 28 పౌనుల మణుగు) కె. జి. 6-9-0 నుంచి 6-11-0. ఎ. ఎస్. టి. 6-8-0 నుంచి 6-10-0.

కర్నూలు మార్కెట్

వేరుసెనగ:—(కాయలు, 28 పౌనుల మణుగు 5-13-4 నుంచి 6-6-0. పప్పులు 531 పౌనుల పుట్టి 165 రూ. నుంచి 166 రూ.

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 13—

వేటి ఓపెనింగ్	34.43
వేటి క్లోజింగ్	34.55

1957 జూన్ 15, శనివారం

హేమలంబునామ సంవత్సర జ్యేష్ఠ బహుళ తదియ

తదియ సా॥ 6-8 గంటలవరకు
ఉత్తరాషాఢ రా॥ 12-19 గంటలవరకు
వర్జ్యం: ప॥ 6-55 నుంచి 8-40 గం॥ వరకు
తిరిగి సా॥ 4-43 నుంచి



ఎక్లాట్ దక్షిణ భారతం అభిమానించే టాల్క్
ఉత్సాహంతోపాటు సువాసన వుండేట్టుగా తయారుచేయబడింది
దక్షిణాదిన ఎంత వేడివుంది, ఉక్కబోస్తూ వున్నప్పటికీ ఈ భరత నాట్యగత్తెవలె మీరు కూడా సర్వదా చల్లదనంతో, హాయిగా వుండవచ్చు.... బహు సువాసన లీనే ఎక్లాట్ రాసుకుంటే సరి. వర్ధనా తీతమైన గుణాలు కలిగివున్న ఈ టాల్కును తరుచు రాసుకుంటూ చల్లదనంతో పాటు, హాయిగొలిపే సువాసనను అనుభవించండి.
బహుసున్నితంగా తయారు చేయబడిన ఎక్లాట్ అదర్శప్రాయమైన ఫేస్ పౌడర్

కాల్గేట్ ఎక్లాట్ టాల్క్ పౌడర్

నేడే ప్రారంభము!
సాయంత్రం 6 గం.
కృష్ణా పుష్కరం పారిశ్రామిక సాంస్కృతిక వ్యాపారాయిక ప్రదర్శనం
విజ్ఞాన వినోదములతో
ప్రదర్శన ప్రారంభకులు: శ్రీ కె. వి. రంగారెడ్డి, హోమ్ మినిస్టరు.
అర్గనైజర్లు: కె. రాజగోపాల్ ప్రసాద్ అండ్ కో.



పాత్రుడుగారి
బాల సంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్లీన్ వ్యాధులను నివారించును
డాక్టరు పిళా పాపయ్యా పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణమాడ వీధి, మైలాపూరు, మదరాసు-4. ఫోన్ నెం: 71354
బ్రాంచి సారంగపాణి కోవెల తూర్పు వీధి, కుంభకోణం.
అన్ని మందుల షాపులలోను దొరకును

ఆ కౌ & గేట్ ముఖ విలాసము

కొట్టవచ్చే కళ్ళు, బొద్దయిన ఒళ్ళు, బాగా పెరిగిన ఎముకలను కమ్మివేసిన గట్టి మాంస కండరములు, వీటినిబట్టి కౌ & గేట్ బిడ్డను సులభంగా గుర్తుపట్టవచ్చును కౌ & గేట్ స్వభావసిద్ధమైన ఆహారము ఎముకలను, మాంస కండరములను స్వహాజసిద్ధముగా పెంపొందించును. అదిసులభంగా జీర్ణం అవుతుంది. బిడ్డ ఎల్లప్పుడూ సంతోషంగాను, సంతుష్టిగాను వుంటుంది. మీ బిడ్డకు కౌ & గేట్ మాత్రమే వాడండి.

5449
COW & GATE MILK FOOD
The FOOD of ROYAL BABIES

కాలాన్ని పోనివ్వకండి... ...కాలమే ధనం



స్విస్ "ఒమొడాక్స్" గడియారాలు కావాలనండి
కైసెన్సుపొందిన ఇంపోర్టర్లు మాకు వ్రాయండి:
M. L. SHAH, 3123|1, Gandhi Road, Ahmedabad.



V.150
PEARLINE-PARIS PRIVATE LTD.
P. O. Box 493 BOMBAY 1.

శిరోజములకు మెదడుకు బలము నిచ్చును.

...చర్మమును కాపాడి, జ్ఞాపకశక్తి హెచ్చిం...ను. సుఖనిద్ర పట్టించును. అన్ని ఋతువుల...ను ప్రతి ఒక్కరికీ ఉపయోగించును.

సీసా రు. 3-8-0. చిన్న సీసా రు. 2/-

ఆయుర్వేద ఔషధం

...రామతీర్థ బ్రాహ్మీ తైలము

ప్పెషల్ నం 1

...RI RAMTIRTH YOGASHRAM
Dadar, Bombay-14. (C Rly)
...ms: "PRANAYAM"
Phone 62899

...గాసనములు ఆరోగ్యంగాను, బలంగాను ...డానికి, యోగాసనములు చూపే ఆకర్షణీ...మైన మా చార్టు (పటము) కొరకు ...నుండి రు. 2/- ఎం ఓ ద్వారా చేరిన ...వాత పంపబడును. ఈ ఆసనములు ఇంటి సులభముగా చేసుకొనవచ్చును.

మద్రాసు డిపో. 4 441 మింట్ రోడ్డు, మద్రాసు - 3.

BELUR



GLASS WORKS Ld.
...03/1, HARRISON ROAD - CAL-7

వి. ఎస్. సి. డిగ్రీపొందుటకు

విద్యావిధానము

బాపట్ల, మద్రాసు నందలి వెటర్నరీ కాలేజీ లలో బి. వి. యస్. సి. డిగ్రీ కోర్సుకు ప్రవేశము పొందుటకై ఆంధ్ర అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశపు దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటర్నరీ కాలేజి, బాపట్ల, గుంటూరు జిల్లా వారికి 26—6—1957 తేది సాయంత్రము 5 గంటల లోగా చేరునట్లు, ఎంపవలెను. 0.50 నయాపైసలు మనియార్డరు ద్వారాగాని, లేక రొక్కంగాగాని కాలేజి ఆఫీసు పనివేళలలో చెల్లించి గాని దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ గల సెట్టు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటర్నరీ కాలేజి బాపట్ల, గుంటూరు జిల్లా, వారినుండి పొందవచ్చును. చెక్కుగాని పోస్టలు ఆర్డరుగాని అంగీకరింపబడదు. అభ్యర్థులు 9"×4" పరిమాణము గల కవరుమీద తమ అడ్రసు వ్రాసి 0.06 నయాపైసలు పోస్టు చీటి అంటించి ప్రిన్సిపాలుకు పంపవలయును. నిర్ణయించిన తేదీ తరువాతగాని లేక లోపలతో వచ్చిన దరఖాస్తులుగాని సాధారణముగా నిరాకరింపబడును.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర వెటర్నరీ కాలేజి బాపట్ల.

భారత ప్రభుత్వము
మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్
(ఆహారశాఖ)

మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (ఆహారశాఖ) **ST. I/60565/57/D** మద్రాసు, మైసూరు, **కేరళ స్టేట్లలో** ఆహారధాన్యములు నిలువ **చేయుటకు** అనుకూలమైన గిడ్డంగులను **అద్దెకిచ్చుటకు ఖామందులవద్ద నుండి భారత ప్రభుత్వం వారు ఆఫర్లు కోరుచున్నారు.** రాతి **కట్టడపు** గిడ్డంగులుగాని, సి. ఐ. షీట్ల నిర్మాణ **ములుగాని, తగినంత** వైశాల్యము, పొడినేల, నీరుచొరని పైకప్పు, గోడలు వున్నచో, అంగీక**రింపబడును.** గిడ్డంగుల ఎత్తు ఇంచుమించు 18' వుండవలెను. గిడ్డంగులు బాగుగా గాలి వచ్చునవై, చెమ్మ మచ్చలు లేకుండా వుండవలెను. గిడ్డంగుల స్పెసిఫికేషన్లను, సమీపమున వున్న రైలు స్థావరమునకు గల దూరము, రోడ్డు రవాణాకు గల సౌకర్యములు వివరించుచు వైశాల్యమున ప్రతి 100 చ. అ. లకు అద్దె రేటుతో సహా ఆఫర్లను రీజినల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజియన్, మంగళ విలాస్, 20, లజ్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు—4 కు 1957, జులై 13 వ తేదీ దాటకుండా పంపవలెను. అవసరమైన మరమ్మతులు చేసి, వుపయోగింపదగిన స్థితిలో ఆవరణలను ఒప్పగింపగల తేదీ కూడా తెల్పవలెను. ఏ ఆఫరునుగాని భారత ప్రభుత్వము అంగీకరించిన పిమ్మట, ఖామందులు ఒక అగ్రిమెంటు వ్రాసి ఇచ్చి ఆవరణలను ప్రభుత్వము కోరు తేదీలకు ఒప్పగించవలసి యుండగలరు.

DA-476 (12)

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

తగినంతగా విదేశ మారకం లేకుండా సాధ్యం కాదని మంత్రి శ్రీ రాజుగారి వివరణ

హైదరాబాద్, జూన్ 13—

పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సౌకర్యాలను కల్పించవలసిన అవసరాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నచ్చచెప్పినట్లు ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేడిక్కడ తెలియజేశారు.

పరిశ్రమల అభివృద్ధికి విదేశాలలో యంత్రాలు కొనుగోలు నిమిత్తం విదేశ మారకం సౌకర్యాలను తగినంతగా ఆంధ్రప్రదేశ్‌కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయనచెప్పారు.

వ్యవసాయ రాష్ట్రంగా వున్న ఆంధ్రప్రదేశ్ ఇప్పటివరకు పొందిన విదేశ మారక సౌకర్యాలు చాలా తక్కువని, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను క్రమేణా అభివృద్ధిపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని తలపెట్టిందని మంత్రి శ్రీ రాజుగారు పేర్కొన్నారు.

విదేశమారకం విషయంలోగల అసంతృప్తికరమైన పరిస్థితుల మూలంగా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పరిమితమైన కార్యక్రమాన్ని అమలుపరచడం కూడా సాధ్యం కాదేమోనన్న సందేహాన్ని మంత్రి శ్రీ రాజుగారు వ్యక్తపరచారు.

ఈ విషయాన్ని మంత్రి శ్రీ రాజుగారు ఉదాహరణ పూర్వకంగా వివరిస్తూ, ద్వితీయ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో సహకార పద్ధతిపై ఆరు పంచదార ఫ్యాక్టరీలను ప్రారంభించడానికి కార్యక్రమం తలపెట్టబడిందని, కాని, వాటిని స్థాపించడం సందేహాస్పదమేనని, విదేశ మారక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమే అందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.

అదేవిధంగా విద్యుచ్ఛక్తి సామగ్రి దిగుమతి కాకపోతే, గ్రామ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమాలను ఇప్పటి వలెనే త్వరితంగా కొనసాగించడానికి వీలుపడక పోవచ్చునని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళిక ప్రధాన అవసరాలకు—ఇనుము, ఉక్కు ప్రాజెక్టులకు, బొగ్గు పరిశ్రమకు, రవాణాకు, ఇతర ప్రధాన పరిశ్రమలను అభివృద్ధిపరచడానికి కావలసినసామగ్రిని దిగుమతి చేసుకోడానికి విదేశ మారకాన్ని యూనియన్ ప్రభుత్వం ప్రత్యేకించిందని ఆయన తెలిపారు.

1962 ఆఖరునాటికి సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి తలపెట్టిన కార్యక్రమాన్ని సాధించడం సింగరేణి బొగ్గు గనులకు అవసరమైన యంత్రసామగ్రి కొనుగోలు నిమిత్తం కావలసిన విదేశ మారకం మంజూరు చేయబడడంతో సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

సింగరేణి బొగ్గు గనులలో ప్రస్తుతం 1 5 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడుతున్నదని, 1962 నాటికి ఆ ఉత్పత్తిని మూడు మిలియన్ల టన్నులవరకు హెచ్చించడానికి కార్యక్రమం తలపెట్టబడిందని ఆయన తెలిపారు.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్

ఇంజన్ చెడిపోగా ఆరు గంటలు ఆలస్యం

విజయవాడ, జూన్ 14—నేడు విజయవాడ గుండా మద్రాసు వెళ్లవలసిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇక్కడికి తెల్లవారు జామున 4 గంటలకు రావలసి వుండగా, ఉదయం పది గంటలకు వచ్చింది. మార్గమధ్యంలో ఇంజన్ చెడిపోగా, ఈ రైలు ఇంత లేట్ అయినట్టు తెలుస్తున్నది.

గుంతకల్లులో శ్రీ బి. యన్. రెడ్డిగారికి సన్మానం

గుంతకల్లు, జూన్ 11—ప్రసిద్ధ ఫిలుం డైరెక్టర్ శ్రీ బి. యన్. రెడ్డిగారు 9 వ తేదీని గుంతకల్లు వచ్చిన సందర్భంలో ఆయనకు పుర ప్రముఖులు ఘనస్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మునిసిపల్ కమిషనర్ శ్రీ సయ్యద్ అహ్మద్ అధ్యక్షత వహించారు.

శ్రీ బి. వి. రాజుగారు (రాజ శ్రీ పిక్చర్స్) శ్రీ బి. యన్. రెడ్డిగారికి సన్మానపత్రం సమర్పించారు.

అనంతరం తేనీటివిందు జరిగింది. విందులో సినిమా రంగానికి సంబంధించినవారు పౌరులు కూడా పలువురు పాల్గొన్నారు.

సభలో ఫిల్ము పరిశ్రమకు సంబంధించిన ముఖ్య సమస్యలు చర్చించబడినవి.

తెనాలికి బెంచి కోర్టు

హైదరాబాద్, జూన్ 13—గుంటూరు జిల్లా తెనాలిలో తొమ్మిది మంది సభ్యులతో ఒక బెంచికోర్టు ఏర్పాటు చేయబడింది.

శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి, శ్రీ అబ్దుల్ రజాక్‌గార్లు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సాధారణ అధికారాలతో సభ్యులుగా నియమితులైనారు.

శ్రీ త్రిపురమల్లు నరసింహం, శ్రీ నల్లూరి గోపాలం, శ్రీ కె. కె. ఆశీర్వాదం, శ్రీ జెట్టి వెంకటరత్నం, శ్రీ జి. యానాది. శ్రీ వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీమతి కొల్లిపర రాఘవమ్మగార్లు మూడవక్లాస్ మేజిస్ట్రేట్ అధికారాలతో బెంచి కోర్టు సభ్యులుగా నియమితులైనారు.

హైదరాబాద్, జూన్ 13—ఆంధ్రప్రదేశ్‌లో మరి మూడు ట్రేడ్ యూనియన్లు రిజిస్టర్ చేయబడినాయి: జీవిత భీమా ఏజెంట్ల సంఘం (సౌత్ జోన్) రాజమండ్రి, నేషనల్ టొబాకో కంపెనీ అడుసుమిల్లి (బొంచి వర్కర్స్) యూనియన్, రామకృష్ణా సిమెంటు కంపెనీ ఉద్యోగుల సంఘం, మాచర్ల.

విజయవాడలో రైల్వే ఉద్యోగులకు శీత జ్వరాలు

విజయవాడ, జూన్ 13—454 మంది రైల్వే ఉద్యోగులు, వారిమీద ఆధారపడిన 290 మంది ఇన్‌ఫ్లూయెంజాతో బాధపడుతున్నారని యిక్కడ సదరన్ రైల్వే అధికారుల వల్ల తెలుస్తున్నది.

వీరిలో విజయవాడలోని రైల్వే ఉద్యోగులు 174 మంది. వారిపై ఆధారపడిన వారు 133 మంది. రాజమహేంద్రవరంలో ఇద్దరు రైల్వే డాక్టర్లు, బిట్రగుంటలో ఒక రైల్వే డాక్టర్, గుంటూరులో ఒకరు, విజయవాడలో ముగ్గురు డాక్టర్లు ఫ్లూలో బాధపడుతున్నారు.

ఈ పట్టణంలో కొన్ని వాణిజ్య సంస్థలు, బ్యాంకులు. రెస్టారెంట్లు మూసి వేయ్య బడినవి.

వ్యాధివ్యాప్తి నిరోధానికి విజయవాడ మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులు చర్య తీసుకుంటున్నారు.

వడదెబ్బకు ఇద్దరు బిడ్డల మృతి

ఏలూరులో

ఏలూరు, జూన్ 13—ఈ వూరిలో వడదెబ్బకు ఇద్దరు పిల్లలు మరణించినట్లు రిపోర్టు చెయ్యబడింది.

ఇక్కడ ఉష్ణోగ్రత 116 డిగ్రీలున్నది. ఈ సంవత్సర మిప్పటి కిక్కడ యిదే గరిష్ఠ పరిమితి.

ఉత్తర ప్రదేశ్‌లో ప్రస్తుతం వున్న పాకిస్తానీ పౌరులుగాని, ఇక ముందు ప్యాస్‌పోర్టులతో ఆ రాష్ట్రానికి వచ్చేవారుగాని న్యాయ చట్టం ప్రకారం విదేశీయులుగానే పరిగణించబడగలరని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం హోంశాఖ ఒక ప్రకటన చేసింది.

కోడూరు ఫల పరిశోధన కేంద్రం అభివృద్ధి

దానికి అనుబంధంగా పెక్కు ఉపకేంద్రాలు స్థాపించడానికి ఇండియా ప్రభుత్వ నిర్ణయం

కాకినాడలో ఉద్యాన ప్రదర్శన సభలో డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యం. థామస్ వివరణ

కాకినాడ, జూన్ 13—న్యూఢిల్లీలోని భారతీయ వ్యవసాయ కేంద్రంలో ఉద్యాన శాఖ 11 లక్షల 30 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చెయ్యబడగలదని ఇండియా ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడిక్కడ తెలియజేశారు.

వివిధ రాష్ట్రాలలో యిప్పుడున్న అయిదు ఫల పరిశోధక కేంద్రాలు, ప్రాంతీయ కేంద్రాలుగా రెండవ ప్రణాళికలో అభివృద్ధి చెయ్యబడగలవని, ఒక్కొక్క కేంద్రం అభివృద్ధికి అయిదు లక్షల రూపాయలు ఖర్చు చెయ్యబడగలవని, ఒక్కొక్క కేంద్రానికి అనుబంధంగా ఆయా ప్రాంతాలలో వీలైనన్ని ఉపకేంద్రాలు ఏర్పాటు చెయ్యబడగలవని ఆయన తెలియజేశారు.

కోడూరులోని ఫల పరిశోధన కేంద్రం ప్రాంతీయ కేంద్రంగా అభివృద్ధి చెయ్యబడగలదు.

శ్రీ థామస్ యిక్కడ అఖిలాంధ్ర ఉద్యాన కృషి నాల్గవ ప్రదర్శన ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో పైన పేర్కొన్న విషయాలు తెలియజేశారు. మొత్తం ఫలపుష్ప పరిశోధనకు, అభివృద్ధికి 13 కోట్ల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వెయ్య బడిందని డిప్యూటీమంత్రి చెప్పారు.

కూరగాయలు, పళ్లు నిల్వచేసే గిడ్డంగుల స్కీము క్రింద మంచులో నిల్వచేసే కేంద్రాలు దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ చోట్ల ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అట్టి కేంద్రం ఒకటి ఏర్పాటు చెయ్యబడగలదట.

అధికాహారోత్పత్తి సాధన

ప్రజల ఇతోధిక సహకారంతో పథకాల అమలుకు ఏర్పాట్లు

ప్లానింగ్ మంత్రి శ్రీ రాజుగారి వివరణ

హైదరాబాద్, జూన్ 13—

ప్రజల ఇతోధిక సహకారంతో ఆహారోత్పత్తి పథకాలను త్వరగా అమలుపరచడానికి అవసరమైన ఏర్పాట్లు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్, అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ఈ విషయాన్ని నేడిక్కడ తెలియజేస్తూ, పరిపాలనా యంత్రాంగము ఇందుకోసం సంసిద్ధపరచబడుతున్నదని తెలిపారు.

ద్వితీయ ప్రణాళిక క్రింద వచ్చే నాలుగు సంవత్సరాలలోను ఆహార ధాన్యాల ఉత్పత్తులను నాటికి 50 వంతులవరకు హెచ్చించడానికి సంబంధించిన కార్యక్రమాలను అమలు పరచవలసివున్నదని ఆయన అన్నారు.

అధికాహారోత్పత్తి కార్యక్రమాలను అనుకున్న ప్రకారం అమలు పరచడానికి తీసుకొనదలచిన చర్యలను గురించి ప్లానింగ్ మంత్రి శ్రీ రాజుగారు పేర్కొంటూ, ప్రజల సహకారాన్ని ఇతోధికంగా పొందడానికి వీలుగా వివిధ స్థాయిలలో ప్రణాళిక సంఘాలలో అనధికారులకు అధిక ప్రాతినిధ్య మివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని తెలిపారు.

ఈ నిర్ణయం ప్రకారం ఒక నెలలోపుగా రాష్ట్ర ప్రణాళిక, అభివృద్ధి సంఘాన్ని (బోర్డు) పునర్నిర్మించడంద్వారా తొలి చర్య తీసుకొనబడుతుందని, ప్రస్తుతం విడిగా పనిచేస్తున్న ఆంధ్ర, తెలంగాణా బోర్డులు విలీనం చేయబడగలవని మంత్రి శ్రీ రాజుగారు ప్రకటించారు.

అభివృద్ధి పథకాలను అమలుపరచే విషయమై ప్రభుత్వానికి సలహాలివ్వడానికిగాను కేంద్రంలో ఏర్పాటు చేయబడిన పార్లమెంటరీ సలహా సంఘం వలె రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులుగల సలహా సంఘాలను ఏర్పాటు చేయగలదని ఆయన చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రజా సహకారాన్ని ఇతోధికంగా పొందడానికి వీలుగా అనధికారులకు బాధ్యతాయుతమైన పదవులను అప్పగించాలనే ప్రతిపాదన కూడా వున్నది.

ఈ ప్రతిపాదన ప్రకారం బ్లాక్ డెవలప్‌మెంట్ కమిటీల అధ్యక్షులుగా అనధికారులను నియమించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ఏర్పాట్లు మొట్టమొదట పోస్టు—ఇంటెన్సివ్ బ్లాకులలో చేయబడుతాయి.

అధికాహారోత్పత్తిలో సత్వర ఫలితాలను సాధించడానికి తీసుకొనతగు చర్యల గురించి ప్లానింగ్ మంత్రి శ్రీ రాజుగారు తెలియజేస్తూ, రసాయనపు ఎరువులు సకాలంలో సప్లయి చేయబడగలవని, విత్తనాల ఉత్పత్తికి క్షేత్రాలు హెచ్చుగా ప్రారంభింపబడగలవని, వ్యవసాయదారులు పూర్తిగా వినియోగించుకోడానికి వీలుగా మైనర్ ఇరిగేషన్ ఆధారాలన్నీ సరియైన స్థితిలో వుంచబడగలవని తెలిపారు.

అధికాహారోత్పత్తి కార్యక్రమాల నిర్వహణపై శక్తి సామర్థ్యాలను కేంద్రీకరింప జేయవలసిందిగా ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం సూచనలు చేస్తున్నది.

రైతులకు ఇకనుంచి సహకార సంఘాలద్వారా ఎరువులు, విత్తనాలు, వ్యవసాయపు పనిముట్లు మున్నగువాటిని ప్రభుత్వం సప్లయి చేయగలదని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తులు హెచ్చినప్పుడు ధరలు తగ్గిపోవడానికి చాలా వరకు అవకాశాలు వుండగలవని, సత్వర ఫలితాలను సాధించడమే ప్రభుత్వ ముఖ్యోద్దేశమని, అధికాహారోత్పత్తి సాధించడానికి ప్రతి కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకుకు ప్రభుత్వం కోటాలను నిర్ణయిస్తున్నదని, ఆకోటాల మేరకు ఉత్పత్తులను హెచ్చించడానికి అవసరమైన కార్యక్రమాలను అమలు జరిగేటట్లు ప్రభుత్వం చూడగలదని ప్లానింగ్ మంత్రి శ్రీ రాజుగారు వివరించారు.

మంగళగిరిలో ధాన్యం ధరలు

మంగళగిరి, జూన్ 9—

మంగళగిరిలో ఆహార పదార్థాల ధరలు అధికంగా వున్నవి. చేనేత పారిశ్రామికులు, బీదలు, మధ్యరకం కుటుంబాలవారు ఈ ధరలకు కొనలేక అల్లాడిపోతున్నారు. ధాన్యం బస్తా 166 సౌలు 26—ల నుంచి రు. 29—లకు పెరిగింది. బియ్యం పెద్ద బస్తా రు 66—లు, చిల్లరగా రూపాయకు 13 గిద్దలు అమ్ముతున్నారు.

* * * *

మంగళగిరి, జూన్ 9—కృష్ణానది పుష్కరాలకు వచ్చు యాత్రికులకు జరుగుతున్న ఏర్పాట్లను తనిఖీచేసే నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీ జె. పి. ఎల్. గ్విన్ (ఐ. సి. యస్.), జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ రాజేశ్వరన్‌గార్లు సీతానగరం వచ్చారు. ఇప్పటికి చేసిన ఏర్పాట్లు కాక అదనంగా చేయవలసిన ఏర్పాట్లు, యాత్రికుల నిమిత్తం నిర్మించుచున్న పాకల ఏర్పాట్లను, ఆరోగ్య వసతులను గూర్చి అధికారులతో చర్చించారు.



శ్రేష్ఠరకం నూళ్లు

శ్రేష్ఠ రకపు వస్త్రాలను ఎప్పుడూ శ్రేష్ఠ రకపు నూళ్లతోనే తయారు చేస్తారు. "కావేరి" అనుపేరు ఉంటే, అది అత్యంత శ్రేష్ఠ రకం నూలని అర్థం చేసుకొనండి. అందుచేత, సాలీళ్లందరూ "కావేరి" నూళ్లేకావాలని కోరుటలో ఆశ్చర్యం ఏమీ లేదు.

కదుళ్ల రింగు	24,800
కదుళ్ల డబ్లింగు	5,112
ఉద్దేశింపబడ్డ విస్తరింపు	6,400 కదుళ్లు

వడకబడ్డ కౌంటు నెంబర్లు: ప్రత్తి, 32లు, 60లు & 2/60లు మరియు స్టేపిలు తంతువు 2/40లు

కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లిమిటెడ్.

మేనేజింగ్ ఏజంట్లు:
మెసర్సు యునైటెడ్ యిండస్ట్రీస్ (పుదుక్కోట్ట) ప్రైవేట్ లిమిటెడ్.
మిల్సు: పెల్లనూర్, కావేరి నగర్ P O

రిజిస్టర్డ్ ఆఫీస్:
మూడవ అంతస్తు ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్ మద్రాసు - 1.
ఫోన్ 55006 - మద్రాసు
టెలిగ్రామ్స్ "CAUVERIS"
ఫోన్: 7 పుదుక్కోట్ట
మద్రాసు & పుదుక్కోట్ట

CAUVERY SPINNING & WEAVING MILLS LTD.

EP

క్వింక్‌ను

బోరనిరోధక మూతగలది

పాల చేయబడిన మూత, క్వింక్ ఫేక్టరీలో తయారై వచ్చే అసలైన దనిన్ని, పీపా కర్తి వరకు గలిగి యుండదిగాదన్ని. మీకు భద్రతమైవున్నది. పార్కర్ క్వింక్ సాల్వ్—x ను గలిగియున్నది, అది మీరు వ్రాయునప్పుడు మీ పెన్‌ను శుభ్ర పరచును.

2 సైజులు 20 సైజులు సీసాలలో దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు,
ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

క్లాన్ లైన్

ఎస్. ఎస్. "క్లాన్ మేకెన్‌లే" మద్రాసు పోర్టులో

డైరెక్టు డిశ్చార్జి పోర్టులు: ఏడెన్, లండన్, హాంబర్గ్, సౌతాంప్టన్, అవన్‌మౌత్, లివర్‌పూల్, మాంచెస్టర్, బెల్‌ఫాస్ట్, గ్లాస్గో.

"క్లాన్ మాక్లీన్"

కాకినాడ	చేరునది	16-6-57	ఏడెన్, లండన్, అవన్‌మౌత్, మాంచెస్టర్,
విశాఖపట్నం	,,	18-6-57	లివర్‌పూల్, గ్లాస్గో.
పాండిచేరి	,,	26-6-57	

"క్లాన్ మాసిన్ టోష్"

కాకినాడ	చేరునది	28-6-57	ఏడెన్, లండన్, రాటర్‌డాం,
మద్రాసు	,,	1-7-57	లివర్‌పూల్.

తగినన్నిసరుకులువున్నచో ప్రీమర్లు యు.కే లేదా కాంటినెంటల్ ఏ యితర పోర్టులకుకూడా పోవును.

షిప్పింగ్ ఆర్డర్లకు: గార్డన్ ఉడ్‌రాఫ్ & కో (మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్.
పో. బా. నం. 42, మద్రాసు—1.

చూడండి! సన్‌లైట్ సగంబిళ్ల మాత్రమే ఈ బట్టలన్నిటేని ఉతికింది!



అట్లు చేసినట్టిది దాని అధికమైన నురగ!

అంత కొద్ది సన్‌లైట్‌తో మీరు అన్ని ఎక్కువ బట్టలను ఉతుకగలుగునట్లు చేసినట్టిది ఆ అధికమైన నురగ: మీరు ఎట్లు ఉతికినను, సన్‌లైట్‌తో చాలా బట్టలను మరీ శుభ్రముగా ఉతుకగలరు.

సన్‌లైట్‌తో ఉతుకబడిన బట్టలు ఎంతో సొగసైన తెల్లగాను కాంతివంతముగాను ఉండునట్లు చేయునట్టిది ఆ అధికమైన నురగ. శుద్ధమైనట్టి, మృదువైన సన్‌లైట్ నురగ మీ బట్టలను ఎంతో భద్రముగా నుంచునుకూడ.

సన్‌లైట్‌తో బట్టలను ఉతుకుట ఎంతో సులభమగునట్లు చేయునట్టిది ఆ అధికమైన నురగ, బాదనక్కర్లేదు. అనగా, సన్‌లైట్‌తో ఉతుకుటవల్ల మీ బట్టలు చాలా కాలము మన్నును.

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును

S. 248-X120 TL



మీ జీవితాంతం వరకూ నమ్మకమైన సేవ నియ్యగలిగి పూర్తి గ్యారంటీ యివ్వబడిన వెస్ట్-ఎండ్ గడియారం కొనడానికి యిదేసమయం. గుర్తుంచు కొండి వెస్ట్-ఎండ్ వాచీలు భారత దేశపు అత్యధిక ఉష్ణానికీ, తడికీ, మరియు తేమకు తట్టుకో గల్గేలా ప్రత్యేకంగా తయారు చేయబడినవి. అవి తక్కువ సరియైన విలువ నియ్యగలవు. ముందు రానున్న కాలానికి వెస్ట్-ఎండ్ వాచీని నమ్మకమైన స్నేహితునిగా చేసుకోండి.



సెకండ్స్ తోని ఎవర్ బ్రైట్ స్టీల్ — రూ. 135
రోల్డ్ గోల్డ్ స్టీల్ బాక్ — రూ. 154

WEST END WATCH CO.
BOMBAY · CALCUTTA
WEW-57-67L

కయిరోలోని జోర్డాన్ ఎంబసీ

ఈజిప్టు కుట్ర చేసినట్లు జరిగిన ఆరోపణలపట్ల ఆక్షేపణగా మూసివేయ బడవచ్చునట

అమ్మాన్, జూన్ 13—

జోర్డాన్ రాజకుటుంబంలోని సభ్యులను, ప్రభుత్వోద్యోగులను హత్య చేయించడానికి ఈజిప్టు కుట్ర పన్నినట్లు చెయ్యబడ్డ ఆరోపణలపట్ల ఆక్షేపణగా జోర్డాన్ కయిరోలోని తన రాయబారి కార్యాలయాన్ని మూసివేయవచ్చునని యిక్కడి అధికార వర్గాల వారు నేడు అన్నారు.

సవూదీ అరేబియా రాజు సవూద్ జోర్డానులో తన ఉనికిని శనివారం లేక ఆదివారంవరకు పొడిగించబడ్డదని ఒక జోర్డానియన్ ప్రభుత్వ ప్రతినిధి నేడు అమ్మాన్‌లో ప్రకటించాడు.

సవూద్‌రాజు ఆదిలో ఒక వారం రోజులే జోర్డాన్‌లో వుండాలనుకొన్నాడు. రేపటితో ఆయన సందర్శన పూర్తి కావలసివచ్చింది.

ఒకవైపున జోర్డాన్ రాజకుటుంబం సభ్యులను, ప్రభుత్వోద్యోగులను హత్య చేయించడానికి ఈజిప్టు కుట్రచేసినట్లు ఆరోపించబడిన సమయంలోనే సవూద్, హుస్సేన్ రాజుల మధ్య సంభాషణలు జరిగాయి.

జోర్డాన్‌లోని క్రైస్తవమతాధికారి నేడు 1500 సంవత్సరాలనాటి క్రీస్తు సమాధి పతకాన్ని సవూద్ రాజుకు సమర్పించి సన్మానించాడు.

జోర్డాన్ సైన్యంతో సహకరించినందుకు సవూదీ అరేబియన్ సైనికోద్యోగులు 15 మందికి హుస్సేన్‌రాజు జోర్డాన్ సైనిక పతకాలను బహూకరించాడు.

లెబనాన్‌లో ఈజిప్టుపట్ల అభిమానంగల నేషనల్ ఫ్రంట్ నాయకుడు శ్రీ అబ్దుల్లా యాఫీ, శ్రీ సాబ్ సలాం, హుస్సేన్ ఇవైనీ అనే యిద్దరు ప్రతిపక్ష నాయకులు నేడు అమ్మాన్‌కు వచ్చారు.

సవూద్‌రాజు తన ఉనికిని పొడిగించాడని తెలిసేసరికి యిక్కడకువచ్చినట్లు భావించబడుతూ వుంది.

ఈజిప్షియన్ సైనికాధికారిని జోర్డాన్ నుంచి బహిష్కరించడం జోర్డాన్‌లోని సమష్టి యుద్ధతంత్ర కార్యాలయంలోని తమ ప్రతినిధిని ఈజిప్టు ఉపసంహరించుకొనడం ఫలితంగానే ఉత్పన్నమైన చిక్కులను తొలగించడంలో జోర్డాన్, ఈజిప్టులమధ్య మధ్యవర్తిత్వం నెరపడం కోసమే వీరు యిక్కడకు వచ్చారని పరిశీలకులు అంటున్నారు.

లెబనీస్ నాయకులు హుస్సేన్ రాజును, సవూద్ రాజును, జోర్డాన్ మంత్రివర్గంలోని సీనియర్ మంత్రులను కలుసుకొంటారు.

సవూద్, హుస్సేన్ రాజుల సంయుక్త ప్రకటన

లండన్, జూన్ 13— జోర్డాన్ రాజు హుస్సేన్, సవూదీ అరేబియా రాజు సవూద్‌లు నేడు అమ్మాన్‌లో తాము జరిగిన సంభాషణలపై సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ తమ రెండు దేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి యిద్దరు రాజులు, నిశ్చయించుకొన్నారని మక్కా రేడియో ప్రకటించింది.

అకాబాసింధుశాఖపై అరబ్ యాజమాన్యాన్ని నిలుపుకొనడానికి వీరు నిశ్చయించుకొన్నారని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

అకాబా సింధుశాఖ అంతర్జాతీయ జలమార్గమన్న వాదాన్ని తాము గుర్తించబోమనీ, అరబ్ రాజాలన్నిటి సహకారంతోను అకాబా సింధుశాఖపై అరబ్ రాజ్యాల యాజమాన్యాన్ని పరిరక్షించుకొనడానికే తాము సంకల్పించుకొన్నామని వీరు అన్నారు.

ఇద్దరు రాజులు అల్జీరియా స్వాతంత్ర్య సమరాన్ని సమర్థించారనీ, అరబ్ లీగ్ ఒడంబడికకు, మిత్రరాజ్యసమితి ప్రణాళికకు, అరబ్ సమష్టి ఒడంబడికకు, బాండుంగ్‌సభ తీర్మానాలకు కట్టుబడి వుండడానికే ఇద్దరు రాజులు నిశ్చయించుకొన్నారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

జోర్డాన్, సవూదీ అరేబియాలమధ్య ఆర్థిక సహకారంపైన, పెట్టుబడులపైన ప్రత్యేక సంభాషణలు జరగగలవని, ఉభయ దేశాల రాజులు ధర్మనిష్ఠితమైన తాటస్థ్య విధానానికి కట్టుబడి వుండగలరని, విదేశాలతో ఒడంబడికలు చేసుకొనబోరని, అరబ్ రాజ్యాల రక్షణ బాధ్యతను అరబ్ రాజ్యాలే వహించాలనీ కూడా ఇద్దరు రాజులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కువాట్లీ, నాజర్‌ల సంభాషణ

కయిరో, జూన్ 13—సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ నేడు యిక్కడ ప్రెసిడెంట్ నాజర్‌తో పశ్చిమ ఆసియాలో సంభవించిన పరిణామాలను గురించి సంభాషించిన తర్వాత విమానంలో డమాస్కస్‌కు బయలుదేరి వెళ్లారు.

పాలస్తీనా సమస్య పరిష్కారం

ప్రధాని నెహ్రూ చర్చల మూలంగా కుదరగలదని సిరియా ప్రధాని ఆశాభావం

డమాస్కస్, జూన్ 13—పాలస్తీనా సమస్యను న్యాయంగా పరిష్కరించడానికి కొత్తగా జరగదగు కృషిని గురించి రేపు యిక్కడ భారత ప్రధాని నెహ్రూ సిరియా నాయకులతో సంభాషణలు జరపగలరని సిరియా ప్రధాని శ్రీ సబ్రీ ఎల్ అసాలీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశాడు.

లండనుకు ప్రయాణమైన పండిట్ నెహ్రూ రేపిక్కడకు రాగానే ప్రెసిడెంట్ కువాట్లీతోను, సిరియా పార్లమెంట్ స్పీకర్ డాక్టర్ నజీబ్ క్విక్బీతోను, సిరియా ప్రధాని అసాలీతోను, సిరియా విదేశాంగ మంత్రి సాలా బితర్‌తోను చర్చలు జరపనున్నారు.

పాలస్తీనాలోని లక్షలాది అరబ్ నిర్వాసితులు తమ తమ గృహాలకు తిరిగివచ్చేటట్టు చేసే విషయమై పరిష్కారం కుదర్చడానికి వారు తమ శక్తికొలదీ కృషి చెయ్యగలరని శ్రీ అసాలీ అన్నాడు.

"పాలస్తీనా సమస్య పరిణామాలను గురించి మేముకుణ్ణంగా చర్చించి, న్యాయమైన పరిష్కారాన్ని సాధిస్తాం" అని ఆయన అన్నాడు.

ఈజిప్టుపై ఆంగ్లో-ఫ్రెంచి దాడి జరిగినప్పుడు పండిట్ నెహ్రూ ధైర్యోపేతంగా ఈజిప్టును బలపరచిన ట్లే, ఈ నాడు ఆయన అరబ్ రాజ్యాలను సమర్థించగలరని సిరియా సంపూర్ణంగా విశ్వసిస్తున్నదని, ప్రపంచంలో తన కున్న ప్రతిష్ఠను ఆయన అరబ్‌లను సమర్థించడానికి వినియోగించగలరని సిరియా ఆశిస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

గత 48 గంటలలోను బ్రహ్మపుత్రానది నీటిమట్టం 8 అంగుళాలు పెరిగిందని డిబ్రూగర్‌లో గురువారం నాడు ప్రకటించబడింది.

సూయజ్‌లో ఫ్రెంచి నౌకల రాకపోకలపై నిషేధం రద్దు

ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటన

పారిస్, జూన్ 14—ఫ్రెంచి నౌకలు ఇంతటినుంచి సూయజ్ కాల్వలో యథాప్రకారం రాకపోకలు సాగించవచ్చునని ఫ్రెంచి ప్రభుత్వం నిన్నరాత్రి ప్రకటించింది.

ఫ్రెంచి నౌకలు సూయజ్ కాల్వను వినియోగించరాదనే నిషేధాజ్ఞ రద్దు చేయబడినట్లు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి తెలియజేశాడు. కాని, ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన ఇతర వివరాలను తెల్పడానికి అతడు నిరాకరించాడు.

ఫ్రెంచి నౌకా వాణిజ్యసంస్థ "మెస్సాజెరీస్ మారి టైమ్స్" తన ప్రయాణికుల నౌకలు, రవాణా నౌకలు కూడా జూన్ 21 వ తేదీనుంచి సూయజ్ కాల్వను యథాప్రకారం వినియోగించడం ప్రారంభించగలవని నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఈ కంపెనీకి చెందిన "ఫిలైక్" అనే నౌక నేడు, మరొక ప్రయాణికుల నౌక "పియర్ లోటీ" జూన్ 26 వ తేదీని మొంబాసానుంచి బయలుదేరి సూయజ్ కాల్వగుండా ప్రయాణం చేసి ఫ్రాన్సుకు వెళ్లగలవని ఒక మొంబాసా వార్త తెల్పుతున్నది.

వచ్చే పదిహేను రోజులలోను సుమారు మూడు ఫ్రెంచి నౌకలు సూయజ్ కాల్వలో రాకపోకలు సాగించగలవని పోర్టు సయ్యద్‌లోని నౌకా సంస్థల నిపుణులు అంచనా వేసి చెబుతున్నారు.

సెల్విన్‌లాయిడ్‌తో మాలిక్ నూన్ చర్చ

కాశ్మీర్ సమస్యను గూడా స్పృశించారట

లండన్, జూన్ 13— పాకిస్తానీ విదేశాంగ శాఖామంత్రి మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ నేడిక్కడ బ్రిటిష్ విదేశాంగశాఖామంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌తోను, కామన్‌వెల్త్‌శాఖామంత్రి ఎర్ల్‌హోంతోను సమష్టిగా చర్చలు జరిపాడు.

వీరు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో చర్చలు జరిపారు. వీరి చర్చలలో కాశ్మీర్ సమస్యకు సంబంధించిన కొన్ని అంశాలు కూడా వున్నవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 14—వేరుసెనగ పప్పు పుట్టిధర రెడీ జూన్ 165-50; సెనగనూనె 24 5/8 పా. రెడీ 16.12 జులై 15.73 ఆగస్టు 16.41. సెనగపిండి టన్నురేటు రె 215/8 నట్టు 6-11-6, కొరమాండల్ 6-12-6, పత్తి 392పా. ముంగారి 140-0-0, ఫారక్ 145-0-0, లక్ష్మి 185-0-0, పత్తి గింజలు లక్ష్మి పాపాయి 10 1/2పా, ఫారక్ 8 పా.



ఏఫార్ మంచిదానికొరకు అడగండి
ఏఫ్. రసిక్ అండ్ కో., ప్రయివేట్ లిమిటెడ్.
పోస్టు బాక్సు 1248, మదరాసు - 1.



ప్రత్యేక బహుమానం
2 సొగసైన ప్లాస్టిక్ గాజులు
హిమాలయా బుకే టాయ్‌లెట్ పౌడర్‌ను కొనువారికి
గాజులున్న...
HBT. 2-X23 TL

సంహరించండి
నల్లులు, బద్దంకులు, ఈగలు, దోమలు, తోట తదితర చెట్ల పురుగులు వగైరాలను

టై-ఫూన్
వాడి సంహరించండి.
దీనిని తయారుచేసే విధానం
మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్‌లో
ప్రమాణీకరించబడింది.
అన్ని పెద్ద స్టోరులలో దొరకును.

ఫ్రాన్సు, టునీసియాల మధ్య యుద్ధం: ప్రస్తుత సంఘర్షణలు కొనసాగితే తప్పదని బోర్గ్విబా హెచ్చరిక

టునిస్, జూన్ 13—

టునీసియన్ ప్రధాని శ్రీ హబీబ్ బోర్గ్విబా నేటి రాత్రి తన ప్రజల నుద్దేశించి రేడియోలో ఒక ప్రకటన చేస్తూ టునీసియన్, ఫ్రెంచి సైనికుల మధ్య యిటీవల సంభవించిన సంఘర్షణలు కొనసాగే పక్షంలో ఫ్రాన్సు, టునీసియాల మధ్య యుద్ధం చెలరేగే ప్రమాదం కలదని హెచ్చరించాడు.

శ్రీ బోర్గ్విబా ఇంకా ఇలా అన్నాడు:

"టునీసియా అధికారం సర్వ సత్తాక ప్రతిపత్తి ధిక్కరించబడడం యింకా కొనసాగే పక్షంలో అది యుద్ధానికి తప్పకదారితీయగలదు. తమపైనకనక యుద్ధం విధించబడే పక్షాన టునీసియన్ ప్రజలు అందుకు సిద్ధంగా వున్నారు.

"టునీసియా భూభాగంలో తమ సేనల రాకపోకలకు ఫ్రెంచి సైన్యాధికారులు నిరాకరించడంతోనే విషమ పరిస్థితి ఏర్పడ్డది. ఇటీవల సంఘర్షణలకు జవాబుదారీ పూర్తిగా ఫ్రెంచి సైన్యందే. ఈ సంఘర్షణలలోనే ఒక విదేశాంగ శాఖ సీనియర్ ఉద్యోగి శ్రీ తైమెన్ హేజరు తీవ్రంగా గాయపడడం, ఆరుగురు టునీసియన్ సైనికులు విహతులు కావడం జరిగింది.

శీతజ్వరం:

మద్రాసులో మరొక ముగ్గురి మరణం

మద్రాసు, జూన్ 14—నిన్న శీతజ్వరంవల్ల తండియార్పేటలోని అంటువ్యాధుల ఆసుపత్రిలో ఒకరు, మరొక ఇద్దరు పిల్లలు మరణించారు. నిరిలో మే 19 వ తేదీన ఈ అంటువ్యాధి ప్రారంభమైన లగాయతు మద్రాసులో మొత్తం 14 మంది మరణించారు.

గత రాత్రి 9 గంటలలోపున అంటువ్యాధుల ఆసుపత్రిలో మొత్తం 25 మంది రోగులు చేర్చబడినారు. 58 మంది విడుదలచేయబడినారు.

బుధవారంనాడు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి తగిలినవారి సంఖ్య పెరిగిందని, మంగళవారంనాడు మొత్తం 3150 మందికి చికిత్స జరిగితే బుధవారంనాడు 3489 మందికి చికిత్స జరిగిందని కార్పొరేషన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, జూన్ 14—గత 11 రోజులుగా ఢిల్లీలో ఉధృతంగా వున్న ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి కొంచెం తగ్గిన సూచన కానవచ్చింది. బుధవారంనాడు ఈ వ్యాధి సోకినవారి సంఖ్య తక్కువని, పరిస్థితి అలాగే నిలబడి వున్నదని ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు. బుధవారంనాడు 6196 మందికి మాత్రమే ఈ వ్యాధి సోకినట్టు రిపోర్టు అయింది. అంటే ఇది మంగళవారంనాటికంటె 273 తక్కువన్నమాట.

బర్మాలో వ్యాప్తి

రంగూన్, జూన్ 13—ఆగ్నేయ ఆసియాలోను, దూరప్రాచ్యంలోను ప్రస్తుతం విశేషంగా ప్రబలివున్న శీత జ్వరం బర్మాలో కూడా ప్రాకుతున్నదని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

హైదరాబాద్‌లో శీతజ్వరం

హైదరాబాద్, జూన్ 13—

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని జ్వరాల ఆస్పత్రులలో నేడు 19 మంది ఇన్‌ఫ్లుయెంజా రోగులు చేర్చబడినారు. ఇప్పటికి ఆ రెండు ఆస్పత్రులలో చికిత్స పొందిన ఇన్‌ఫ్లుయెంజా రోగుల సంఖ్య 216 కు పెరిగింది.

తెలంగాణా ప్రాంతంలో కూడా ఇన్‌ఫ్లుయెంజాను అంటువ్యాధిగా ప్రభుత్వం ప్రకటించింది.

ఇండియా, చైనాలు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులలో సామ్యం

ప్రధాని నెహ్రూ వివరణ

(మన ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 13—చైనా నేడు పర పోరాటానికి కాక శాంతియుత పద్ధతులకు, సమైక్య సాధనకు అమిత ప్రాముఖ్య మిస్తున్నదని ప్రధాని నెహ్రూ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు చైనాలోని పరిస్థితులను గురించి వివరిస్తూ విశదం చేశారు.

లండన్‌కు బయలుదేరి వెళ్లడానికి ముందు ముఖ్య మంత్రులకు వ్రాసిన ఒక లేఖలో ఆయన ఇంకా యిలా పేర్కొన్నారు:

"ఇండియా, చైనాల ఆర్థిక వ్యవస్థలు, ప్రభుత్వ వ్యవస్థలు పరస్పరం భిన్నమైన వైనప్పటికీ, చైనా కూడా నేడిక్కడ మన కాంగ్రెస్, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పోలిన సమస్యలనే ఎదుర్కొంటున్నది.

"చైనీస్ కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు లోపనిర్మూలన విధానాన్ని ఒకదానిని అమలు జరపడం ప్రారంభించింది. ప్రజలతో సంబంధం పెట్టుకొనకుండా వారికి దూరమైపోతున్నందుకు అది ప్రభుత్వోద్యోగులను విమర్శిస్తున్నది. చైనీస్ కమ్యూనిస్టు పార్టీ తమ వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నట్టు కొందరు మంత్రులే ఫిర్యాదు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వాధికారులుగా పనిచేస్తున్న పార్టీ వర్కర్లు సిద్ధాంత దృక్పథాన్ని విడిచిపెట్టలేకపోతున్నారు. ప్రస్తుత లోప నిర్మూలన విధానం తమ కేమసే ఉదాసీనభావాన్ని, గానుగ ఎద్దు తత్వాన్ని తొలగించడానికి ఉద్దేశించబడింది.

"క్రిందటి సంవత్సరంలో చైనా ఆర్థిక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి రావడానికి ప్లానింగ్‌లో లోపం ప్రధాన కారణమని చెప్పబడుతున్నది.

"చైనాలో భావ ప్రకటన స్వాతంత్ర్యం కూడా క్రమంగా ఎక్కువ అవుతున్నది. 'అన్ని పువ్వులు వికసించుగాక, అన్ని సిద్ధాంతాలు ప్రవర్తిల్లు గాక' అనే ప్రసిద్ధమైన మావో సే-టుంగు సూక్తిని ఈ సందర్భంలో ఉల్లేఖించవచ్చు. అక్కడ సాంస్కృతిక సంబంధమైన నిర్బంధాలు కూడా ఇప్పుడు కొంత సడలించబడ్డాయి.

"చైనాలో విద్యార్థుల సమస్య కూడా ఇప్పుడు క్లిష్ట ఘట్టంలో వున్నదనే చెప్పాలి. అప్పటి విద్యార్థులు మన విద్యార్థులవలెనే ముఖ్యంగా గుమాస్తా ఉద్యోగాలను ధ్యేయంగా పెట్టుకున్నవారై వున్నందున గ్రామాలకు తిరిగి వెళ్లడానికి ఇష్టపడడం లేదు.

"క్రిందటి సంవత్సరం పోలెండ్, హంగిరిలలో జరిగిన సంఘటనల ప్రభావం చైనాలో చాలమందిపై కానవచ్చినట్టు తెలుస్తున్నది. హంగేరియన్ విద్యార్థులను బలపరుస్తూ చైనీస్ విద్యార్థులు ప్రదర్శనాలు జరిపారు.

"మొత్తంమీద నేను చైనాలో శాంతియుత పద్ధతులకు, సమైక్య సాధన కృషికి అమిత ప్రాధాన్య మివ్వబడుతున్నది. లోపనిర్మూలన విధానాన్ని సంయతం ఉద్రేకంగా ఒక్కసారిగా పెట్టినకాక, నెమ్మది నెమ్మదిగా అమలుపరచడానికి తగు ఏర్పాట్లు తీసుకోబడుతున్నవి."

ట్రేయాన్స్ రేయాన్ నూలుతో తయారైన బట్టలు హొడిమి మన్నిక కలవి



"ట్రేయాన్స్" రేయాన్ నూలుతో తయారైన బట్టలు అందానికి, మన్నికకు పేరొందినవి.
"ట్రేయాన్స్" రేయాన్ నూలు 100, 120, 150 డీనియర్స్‌లో దొరకును.
"ట్రేయాన్స్" సెల్యులోస్ ట్రాన్స్‌పరెంట్ ఫిలిం ఆధునికమైన ప్యాకింగుకు సరైన సాధనము.
మీ సామగ్రిని ఆధునిక పద్ధతిలో ప్యాకింగ్ చేయండి.
"ట్రేయాన్స్" ట్రాన్స్‌పరెంట్ సెల్యులోస్ ఫిలిం 20"×30" సైజులో ఒక్కొక్కటి 500 పేట్ల రీములలో లభించును.

TRAYONS
స్టాకిస్టులు:
రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఫోన్: 2543. 27, కోరల్ మర్చంట్ వీధి, మద్రాసు-1. Grams : CELYARN
హైదరాబాద్‌కు సబ్ స్టాకిస్టులు: ఆర్. కుప్పుస్వామి అండ్ కో., సాస్ బజార్, సికింద్రాబాద్.

క్షణ మాత్ర కష్టము లేదు,
ఏలనన, వీడు లేక్టోజెన్ శిశువు
LG/G/18TE

లాక్టోజెన్ శిరించి బినాకా హిందీ పాటిగ్రామ్ సిలోన్ రేడియో నుండి వినండి.
ఆదివారం రాత్రి Kcs 7-45 నిమిషముల నుండి 8 ల వరకు
మరియు శుక్రవారం రాత్రి Kcs 8-30 లగాయితు Kcs 8-45 నిమిషముల వరకు
41 మీటరు బేండు ద్వారా వినండి

వివరములకు ఈ క్రింది వారికి వ్రాయుడి:
నాస్టిల్సు (ప్రొడక్టు) (ఇండియా) లిమిటెడ్
పో. బా. 396 కలకత్తా · పో. బా. 315 బొంబాయి · పో. బా. 180 మద్రాసు

గ్లోరీ సబ్బుతో స్నానం చేస్తే మీ సౌకుమార్యం ఇనుమడిస్తుంది.

మీరు అందంగా వుండడానికి, హాయిగా స్నానం చేయడానికి, మీ శరీరం అతి మృదువుగా వుండడానికి గ్లోరీ సబ్బును ఎంతగానో మీరు కాంక్షిస్తారు. సిల్కును పోలిన నురుగు, మంచి నురుగు, ఇంపైన సువాసన—ఇవన్నీ గ్లోరీ సబ్బులో సమకూరగలవు. ఇంకొటివుంది—అదే ...సబ్బు

ఉత్పత్తిదారులు: ది వెజిటబుల్ సోప్ వర్క్సు, కోజికోడ్.
ప్రొప్రయిటర్లు: సేట్ నాగ్‌జీ పురుషోత్తమ్ & కంపెనీ (ప్రయివేటు) లిమిటెడ్., కోజికోడ్-1, తెలిచేరి-2.
ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషన్‌లో సభ్యులు.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M 4475
ANDHRA PRABHA, MADRAS
సంపుటి 19 — సంచిక 22
10 పెజల్కు వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
16-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

బాపూజీ జాబులు, రచనలు

బొంబాయి, జూన్ 15—గాంధీజీ 1888 లో విద్యార్థిగా ఇంగ్లండ్‌కు వెళ్లినప్పటినుంచి 1896 లో దక్షిణాఫ్రికాకు వచ్చేవరకు ఆయన వ్రాసిన లేఖలు, యితర రచనలు, ఆయన చేసిన ప్రసంగాలు కలిపి తేదీలవారీగా ఒక సంపుటంగా ప్రకటింపబడగలవని, గాంధి జయంతి సందర్భంలో వచ్చే అక్టోబర్ రెండవ తేదీన యిది వెలువడగలదని డాక్టర్ భరతన్ కుమరప్ప నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. మొత్తం మీద ఆయన రచనలు, ప్రసంగాలు అన్నీ కలిపి 60, 70 సంపుటాల వరకు వెలువడవచ్చునట.

ధర్మనిష్ఠితమైన తటస్థ విధానం నిర్దేశించిన మహామహుడు

డమాస్కస్ పౌరసన్మానంలో భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు జోహార్లు

ప్రపంచ శాంతి సాధనకు సాగిస్తున్న కృషికిగాను నగర గౌరవ పౌరస్వత్వం

పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలపై సిరియా అగ్రనాయకులతో చర్చలు

డెమాస్కస్, జూన్ 14—

భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడకు వచ్చిన సందర్భంలో డెమాస్కస్ నగర గౌరవపౌరస్వత్వాన్ని ఆయనకిచ్చి సత్కరించినప్పుడు వేలాది సిరియన్‌లు బిగ్గరగా హర్షధ్వానాలు చేశారు. "ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాలను కాపాడే మహామహుడు" అని లిఖించబడిన తోరణాలతో వీధులన్నీ కళకళలాడినవి.

కామన్‌వెల్త్ ప్రధానుల సభకు హాజరయ్యే నిమిత్తం లండన్ వెళ్తూ ప్రధాని పండిట్ నెహ్రూ యిక్కడకు వచ్చారు.

డెమాస్కస్ విమానాశ్రయంనుంచి సిరియా ప్రెసిడెంట్ ప్రాసాదం వరకుగల నాలుగు మైళ్ల పొడుగునా వేలాది సిరియన్‌లు దారి కిరుప్రక్కలా నిలబడి సిరియా ప్రధానితో కలిసి పండిట్ నెహ్రూ ఓపెన్ కారులో వెళ్తుండగా హర్షధ్వానాలు చేశారు. ఆయన గౌరవార్థం దారి పొడుగునా తోరణాలు అమర్చబడినాయి. [illegible] "నెహ్రూ జిందాబాద్" అని [illegible] నినాదాలు చేశారు. [illegible]

[illegible] నెహ్రూ వచ్చారు. [illegible] విమానాశ్రయంలో [illegible] సిరియన్‌లు ఆయనకు [illegible]

ఇండియా రాయబారి కుమార్తె [illegible] మెడలో ఒక జరీదండ వేసింది. [illegible] ధరించిన పండిట్ నెహ్రూ [illegible] బడిపిల్లలు [illegible] చేశారు.

[illegible] ప్రయాణం మూలంగా కొంచెం [illegible] ప్రధాని మందహాసంచేస్తూ [illegible] నాయకులతో కరచాలనం చేశారు.

విమానంనుంచి దిగగానే భారత ప్రధానికి [illegible] రాయబారి శ్రీ ఎస్. కె. బెనర్జీ [illegible] సిరియా ప్రధానిని, సిరియా విదేశాంగ మంత్రిని, సిరియా పై నికరల నాయకుని, [illegible] ప్రముఖులను పరిచయం చేశారు.

అంతట భారత ప్రధాని సిరియా సైనిక [illegible] చేసిన సైనిక వందనాన్ని స్వీకరించారు.

తివర్ణపతాక ప్రాసాదానికి రాగానే పండిట్ నెహ్రూకు ప్రెసిడెంట్ కువాట్లీ స్వాగతమిచ్చారు. ఆయనతో పండిట్ నెహ్రూ కొంచెంసేపు మాట్లాడారు.

గౌరవ పౌరస్వత్వం

నేషనల్ మ్యూజియమ్‌లోని తోటలో జరిగిన సమావేశంలో ప్రధాని నెహ్రూకు డెమాస్కస్ నగర గౌరవ పౌరస్వత్వాన్ని కట్టబెట్టడం ద్వారా సిరియా ఆయనకు అపూర్వ మహాసత్కారం సల్పింది.

ఇండియన్ స్టాండర్డ్ టైమ్ ప్రకారం రాత్రి ఏమిమిది గంటలకు ఆయన యిక్కడకు వచ్చారు. విదేశీయులలో యిట్టి ఘన గౌరవం పొందినవారిలో పండిట్ నెహ్రూ రెండవవాడు. మొదటివాడు బ్రిటిష్ జనరల్ ఎడ్వర్డ్ స్పియర్స్. యీయనకు యిట్టి గౌరవ పౌరస్వత్వం మిచ్చిన [illegible] 1945 [illegible] ఫ్రెంచి పాలనను తరమడంలో సహాయపడినాడు.

ఈ గౌరవ పౌరస్వత్వాన్ని ప్రదానంచేసే రుసుములను ఒక పెట్టెలోపెట్టి డమాస్కస్ మేయరు పండిట్ నెహ్రూకు బహూకరించారు.

"సిరియా నేడు అవలంబిస్తున్న ధర్మనిష్ఠితమైన తటస్థ విధానాన్ని రూపొందించడంలోను, ఇండియా అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలలో అనుసరణకు దాని నొక కార్యక్రమంగా యేర్పాటు చెయ్యడంలోను ఆయన చేసిన సేవకు బహూకృతిగా ఈ గౌరవం కల్పించబడింది" అని దీనిలో పేర్కొనబడింది.

శాంతిసాధనకు, వలసనియంత్రణ నిర్మూలనకు పండిట్ నెహ్రూ చేస్తున్న కృషిని అంతర్జాతీయ చర్చలలో అరబ్ దేశాలను సమర్థించడం దీనిలో ప్రశంసించబడింది.

ఈ సంవత్సరారంభంలో సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ ఇండియా వెళ్లినప్పుడు ఆయనకివ్వబడిన ఘనస్వాగతం గురించి ప్రస్తావిస్తూ అరబ్ సంప్రదాయానుసారం తమ కృతజ్ఞత తెల్పుకోడానికే పండిట్ నెహ్రూకు ఈ సత్కారం చెయ్యబడుతున్నదని కూడా దీనిలో పేర్కొనబడింది.

డెమాస్కస్ మేయర్ తన స్వాగతోపన్యాసంలో యిలా అన్నాడు:

"పండిట్ నెహ్రూ నెల్ల డెమాస్కస్ నగర ప్రజల ప్రగాఢ గౌరవాభిమానాలకు నిదర్శనంగా ఆయనకీ గౌరవ పౌరస్వత్వమివ్వాలని నిర్ణయించబడింది. భారతస్వాతంత్ర్యంకోసమే కాక, మొత్తం ప్రపంచంలో స్వాతంత్ర్య ప్రతిష్ఠాపనకై మీరు సాగిస్తున్న పోరాటం పట్ల సిరియా ప్రజల మెప్పుగా ఈ చర్య తీసుకోబడింది.

"మిత్రుడుగా, సోదరుడుగా మీ పేరు డెమాస్కస్ పౌరుల పట్టికలో చేరుతున్నందుకు మేము చాలా హర్షిస్తున్నాం. ఇందువల్ల ఇండియా, సిరియాల మైత్రి దృఢతరం కాగలదని ఆశిస్తున్నాము.

"ఇండియావంటి తటస్థ్యవంతమైన ఆసియా దేశాల తోడ్పాటుతో సిరియా తన స్వతంత్ర విధానాన్ని అవలంబించగలదు.

సిరియా అగ్రనాయకులతో చర్చలు

వాషింగ్టన్, జూన్ 14—భారత ప్రధాని పండిట్ నెహ్రూ సిరియా అగ్రనాయకులతో పశ్చిమ ఆసియా సమస్యలను గురించి దాదాపు ఒక గంటసేపు మాట్లాడారు.

డెమాస్కస్ నగర గౌరవ పౌరస్వత్వం స్వీకరించిన పిమ్మట పండిట్ నెహ్రూ సగౌరవంగా ప్రెసిడెంట్ ప్రాసాదానికి వచ్చారు. అక్కడ ప్రెసిడెంట్ కువాట్లీతోను, సిరియా పార్లమెంట్ స్పీకర్‌తోను, సిరియా విదేశాంగ మంత్రితోను ఆయన సంభాషణలు జరిపారు.

ఆ ప్రాంతంలో క్షణక్షణం జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ఉత్పన్నమౌతున్న సిరియా ప్రత్యేక సమస్యలను గురించి వీరు చర్చించారట.

అనంతరం ప్రెసిడెంట్ కువాట్లీ యిచ్చిన విందుకు పండిట్ నెహ్రూ హాజరైనారు.

కరాచీ దుష్ప్రచారం: సిరియా పత్రికల వైముఖ్యం

డెమాస్కస్, జూన్ 14—ప్రధాని నెహ్రూ డెమాస్కస్‌కు రానున్న సందర్భంలో యిక్కడి పాకిస్తాన్ రాయబారి కార్యాలయంవారు ఇండియా వైదేశికనీతిని ముఖ్యంగా కాశ్మీర్‌పట్ల ఇండియా వైఖరిని నిశితంగా విమర్శించే పెక్కు కరపత్రాలను వ్యంగ్య చిత్రాలను పంచిపెట్టారు.

ప్రచురణార్థం ఈ కరపత్రాలు వార్తాపత్రికలకు సంయితం పంపబడినవి కాని, మొత్తం పత్రికలన్నీ వాటిని తోసిపుచ్చినాయి. పై పెచ్చు రెండవ రోజున కూడా సిరియా పత్రికలు పండిట్ నెహ్రూ వైదేశికనీతికి జోహార్లు అర్పిస్తూ ప్రత్యేక వ్యాసాలు ప్రకటించినాయి. పాకిస్తాన్ రాయబారి కార్యాలయంవారు ఈ కరపత్రాలు ప్రకటిస్తున్నందుకు "బరదా" అనే పత్రిక అభ్యంతరం తెలిపింది కూడా.

పాకిస్తాన్ తాను అవలంబించే విధానంవల్ల పశ్చిమ ఆసియాలో ప్రతిష్ఠ నంతా కోల్పోయిందని, వాస్తవ విషయాలను వక్రంగా చిత్రించడం పాకిస్తాన్‌కు ఎలా చేతనవునో ఈ కరపత్రాలవల్ల వ్యక్తమౌతున్నదని "బరదా" పత్రిక పేర్కొన్నది.

సూయజ్ సమస్యపై లండన్ సమావేశం జరిగినప్పుడు పాకిస్తాన్ బ్రిటన్‌ను సమర్థించిన విషయాన్ని ఈ పత్రిక పాఠకులకు జ్ఞాపకం చేసింది కూడా.

బాండుంగ్ సమావేశంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ అరబ్‌లను విడిచిపెట్టి ఇజ్రాయిల్‌ను సమర్థించినట్లు పాకిస్తాన్ కరపత్రంలో చెయ్యబడిన ఒక ఆరోపణను దృష్టిలో పెట్టుకొని కాబోలు ఈ పత్రిక చివరి పేజీలో ఈ విషయాన్ని వివరించింది.

"అల్ రీల్" అనే దినపత్రిక యిలా పేర్కొన్నది:

"ఇజ్రాయిలు సామ్రాజ్యవాదులు కుట్రలు పన్నుతున్న తరుణంలో ప్రధాని నెహ్రూ యిక్కడకు రావడం చాలా ముఖ్యమైన సంఘటన. ఈ క్లిష్ట పరిస్థితులలో ఇండియావంటి మిత్రదేశాలు మన అండన వుండడం శ్రేయస్కరం. పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలను గురించి పరిశీలించడానికి పండిట్ నెహ్రూ మరొక బాండుంగ్ సమావేశాన్ని యేర్పాటు చెయ్యడం అవసరం."

"అల్ నజర్" అనే మరొక దినపత్రిక యిలా పేర్కొన్నది:

"పశ్చిమ ఆసియాలో ఐక్ సిద్ధాంతంవల్ల మరొక యుద్ధం ప్రారంభం కావచ్చు. కనుక ఈ విషయమై మనకు ప్రధాని నెహ్రూ మార్గదర్శకత్వం వహించాలి."

భారత ప్రధాని పట్ల, భారతదేశంపట్ల సిరియాకు ప్రగాఢ విశ్వాస మున్నదని సిరియా అంతరంగిక వ్యవహారాలలో విదేశీయుల జోక్యం

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు జూన్ 6 వ తేదీని హైదరాబాద్‌లో జనతా పాలసీల ప్రారంభోత్సవ సమావేశంలో ఉపన్యసిస్తున్నారు

ఆయుధ విసర్జన చర్చలు:

మూడేళ్లవరకు అణ్వస్త్ర పాటవ పరీక్ష నిషేధం: సోవియెట్ రష్యా సూచన

లండన్, జూన్ 14—

రెండు, మూడేళ్ళ వరకు అణ్వస్త్ర పాటవ పరీక్షలన్నీ పూర్తిగా నిలిపివేయబడాలనీ, ఈ విషయమై జరిగగల ఒడంబడిక సక్రమంగా అమలు జరిగేటట్లు చూడడానికి ఒక కంట్రోల్ వ్యవస్థ స్థాపించబడాలని నేడు సోవియెట్ యూనియన్ ప్రతిపాదించింది.

నేడిక్కడ జరిగిన సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశంలో సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ మూడు అంశాలలో కూడిన ప్రతిపాదనను చేసినట్లు ఒక పాశ్చాత్య ప్రతినిధి వెల్లడించారు. ఆ మూడు అంశాలు ఇవి:

(1) అణ్వస్త్ర పాటవ పరీక్షలన్నింటిని రెండు మూడేళ్లదాకా పూర్తిగా నిలిపివేయడం.

(2) ఈ విషయమై జరిగే ఒడంబడిక సవ్యంగా అమలు జరిగేట్టు చూస్తూ, భద్రతా సంఘానికి, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి నివేదికలను సమర్పిస్తూ వుండడానికి ఒక అంతర్జాతీయ సంఘాన్ని నెలకొల్పడం.

(3) అణ్వస్త్రపరీక్షలు ఎక్కడా జరగకుండా చూడడానికి తగు విజ్ఞానశాస్త్ర సాధన సామగ్రితో కూడిన కంట్రోల్ కేంద్రాలను అమెరికా, రష్యా, బ్రిటన్‌లలోను, పసిఫిక్ ప్రాంతంలోను స్థాపించడం.

ఫ్రెంచి వైఖరి

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదలకు ఇప్పుడు అణుశక్తి రాజ్యాలుగా వున్న అమెరికా, రష్యా, బ్రిటన్‌లు మాత్రమే కాక ఏ ఒడంబడికకు కూడా ఫ్రాన్సు, తక్కిన దేశాలు కట్టుబడి వుండవలసి వుంటుందని శ్రీ జె. మోచ్ (ఫ్రాన్సు) నేడు పారిస్‌లో ప్రకటించినట్లు తెలుస్తున్నది.

సైనిక కార్యాలకై అణుశక్తి ఉత్పాదన ద్రవ్యాల ఉత్పత్తిని నిలిపివేయడానికి కూడా సోవియెట్ యూనియన్ సమ్మతించాలనీ, కేవలం పాటవ పరీక్షలను నిల్పివేసినంత మాత్రంచేత అణ్వస్త్ర నిర్మాణంలో పోటీ నిలిచిపోదని కూడా ఆయన స్పష్టం చేశాడట.

ఆయుధ విసర్జనకు సంబంధించిన అమెరికా క్రొత్త ప్రతిపాదనలను గురించి తక్కిన పాశ్చాత్య మిత్రరాజ్యాలతో సంప్రదించకుండానే వాటిని సరాసరి సోవియెట్ యూనియన్‌కు తాను సమర్పించినట్లు, అందుకు తనను అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ మందలించినట్లు చేయబడిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని లండన్ చర్చలలో పాల్గొంటున్న అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ వాషింగ్టన్‌నుంచి బయలుదేరడానికి ముందు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తెలియజేశాడు.

అమెరికన్ జాతీయ భద్రతా సంఘ సమావేశంలో పాల్గొని, ఆ వెనువెంటనే వాషింగ్టన్ విమానాశ్రయంలో విమానం ఎక్కి లండన్‌కు బయలుదేరి వచ్చాడు.

లండన్‌లో తిరిగి ఆయుధ విసర్జన చర్చలు జరుగనున్న సందర్భంలో శ్రీ స్టాసెన్ అనుసరించవలసిన వైఖరి శ్రీ డల్లెస్ ఆమోదాన్ని పూర్తిగా పొందిందని అమెరికన్ విదేశాంగ కార్యాలయానికి

ఒక ఏడాది వరకు వాయిదాకు అమెరికా సుముఖత

వాషింగ్టన్, జూన్ 14—అణ్వస్త్ర పాటవ పరీక్ష లన్నింటిని ఒక ఏడాది వరకు నిలిపివేసేటందుకు అమెరికా సంసిద్ధంగా వున్నదనీ, అయితే, సోవియెట్ యూనియన్ కూడా ఆ పరీక్షలను సంవత్సరం వరకు విరమించడానికి సమ్మతించాలని వాషింగ్టన్‌నుంచి వెలువడే "స్టార్" పత్రిక నేడు పేర్కొన్నది.

ఈ సూచనను గురించి అమెరికా ప్రభుత్వం బ్రిటన్, ఫ్రాన్సు, కెనడాలతో చర్చిస్తున్నదని, అవి కూడా అంగీకరిస్తే ఈ సూచన అప్పుడు లండన్‌లో జరుగుతున్న ఆయుధ విసర్జన సాధన చర్చలలో సోవియెట్ యూనియన్‌కు ప్రతిపాదించగలదని ఈ పత్రిక వివరించింది.

ఐసెనోవర్ ప్రకటన

వియన్నా, జూన్ 14—అమెరికా, రష్యా కూడా ఆయుధ విసర్జనను కోరుతున్నందున, లండన్‌లో చర్చలు జరుగుతున్న సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘం ఈ సమస్యను పాక్షికంగా కాక పూర్తిగా పరిష్కరించడానికి ప్రయత్నించాలని పశ్చిమ జర్మనీ వాన్సలర్ డాక్టర్

విదేశాలకు అమెరికా సహాయం

ప్రభుత్వపు బిల్లుకు సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, జూన్ 14—విదేశాలకు ఐసెన్‌హోవర్ ప్రభుత్వం కోరిన 36,370 లక్షల డాలర్ల సహాయానికి అమెరికన్ సెనేట్ నేటి రాత్రి ఆమోదించింది.

ఈ బిల్లుకు అనుకూలంగా 57 వోట్లు, వ్యతిరేకంగా 25 వోట్లు వచ్చాయి.

ఈ బిల్లులోని మొత్తాన్ని తగ్గించడానికి వేయబడిన ప్రతిపాదనలన్నీ కూడా వోడించబడ్డాయి.

ఈ ప్రతినిధుల సభ ఆమోదాన్ని పొందవలసి వున్న ఈ బిల్లు విదేశాలకు సైనిక సహాయం కనీసం మరి రెండేళ్లవరకు, విదేశాలకు ఆర్థికాభివృద్ధికై ధనసహాయం మరి మూడేళ్లపాటు కొనసాగించాలని ప్రతిపాదిస్తున్నది.

ఐసెనోవర్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నాడు.

కంట్రోల్‌తో కూడిన ఆయుధ విసర్జనను సాధించడమే నేడు ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన రాజకీయ సమస్య అనీ, లండన్ సంభాషణలు ఎంత దీర్ఘంగా సాగితే అవి ఫలప్రదం కావడానికి అంత ఎక్కువ అవకాశం వుండగలదనీ ఆయన అన్నాడు.

జర్మనీలో నిష్పక్షపాత ఎన్నికలు జరిగి అది ఏకీకరణ పొందాలన్న సూచనను పాతపడి పోయిందని [illegible] యుగంలో అది పని చేయదని ఆయన స్పష్టం చేశాడు.

తొలిచర్యపై ఒడంబడిక కుదిరినట్లేనట

లండన్, జూన్ 14—ఆయుధ విసర్జన చర్చలలో పాల్గొంటున్న అమెరికన్ ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నేడు విమానంలో వాషింగ్టన్‌నుంచి ఇక్కడకు తిరిగి రాగానే పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, "ఆయుధ విసర్జన సాధనకు సంబంధించిన తొలి చర్యపై గత 11 సంవత్సరాలలోను ఇప్పుడు ఒడంబడిక కుదరడానికి చాలా దగ్గర పట్టంలో వున్నా"మని అన్నాడు.

చైనాతో వాణిజ్యంపై నిర్బంధాల సడలింపు: నెదర్లాండ్స్ చర్య

హేగ్, జూన్ 14—

చైనీస్ రిపబ్లిక్‌తో వాణిజ్యంపై గల నిర్బంధాలను తాను సడలించగలనని హాలెండ్ నేడు ప్రకటించింది.

నెదర్లాండ్స్ విదేశాంగశాఖ చేసిన ప్రకటన ఈ విధంగా తెలుపుతూవుంది.

"చైనా ఉత్తర కొరియా, ఉత్తర వియత్‌నామ్‌లతోను, కొన్ని తూర్పు యూరోపియన్ దేశాలతోను వాణిజ్యం విషయంలో కంట్రోల్స్‌కు సంబంధించి యిప్పుడు వేర్వేరు దేశాలు తీసుకొన్న చర్యలను నెదర్లాండ్స్ పరిశీలించింది."

"బెల్జియం ప్రభుత్వంలో సంప్రదించినపిదప చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్‌నామ్‌లతో వాణిజ్యం రవాణాల విషయంలో అదేవిధం సడలించడానికి నిశ్చయించబడింది.

అట్లాంటిక్ రాజ్యాల పాటవం

రష్యాలో ఏ స్థావరాన్నైనా ధ్వంసం చెయ్యగలదట

వాషింగ్టన్, జూన్ 12—ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సర్వసేనాని జనరల్ నోర్‌స్టాడ్ నేడు కాంగ్రెస్ దర్యాప్తు సంఘం సభ్యులతో ప్రసంగిస్తూ ఉత్తర అట్లాంటిక్ బలాలకు యిప్పుడు సోవియెట్ యూనియన్‌లో సైనిక ప్రాధాన్యం కలదానిని దేనినైనా ధ్వంసం చేసే శక్తి కలదని, ఈ శక్తి తమకు కనీసంలో ఆయిదారేళ్ల పది సంవత్సరాలవరకువుండగలదని అన్నాడు.

"ఇటీవల సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ జనరల్ నోర్‌స్టాడ్ అమెరికా విదేశ సహాయ కార్యక్రమాన్ని సమర్థించాడు. ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకు 15 విమానాశ్రయాలు కలవని అట్లాంటిక్ రాజ్యాలకు చర్యలు జరిపే అవకాశాన్ని ఎక్కువగా యివ్వడమేగాక, ఎక్కువ భద్రత కూడా కలిగించునని, అట్లాంటిక్ రాజ్యాలలో ఎక్కడో లోపల వున్న స్థావరాలపై దాడి జరపడం సోవియెట్ యూనియన్‌కు బ్రహ్మాండమైన సమస్య కాగలదని కూడా జనరల్ నోర్‌స్టాడ్ అన్నాడు.

సైగాన్, జూన్ 14—లావోస్ ప్రధానిగా నియమించబడిన కాటేసనోరిత్ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేకపోయినాడని, లోగడ అనుకున్నట్టుగా నేడు నేషనల్ అసెంబ్లీకి మంత్రివర్గ సభ్యుల జాబితాను ప్రతిపాదించలేదని తాజావార్తలవల్ల తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యపై మరల పాక్ చర్య

బ్రిటిష్ ప్రధానిని పికాకు పెడుతున్నాడట

లండన్, జూన్ 13—న్యూయార్క్‌నుంచి ఇక్కడికి వచ్చిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ సమస్యాపరిష్కారానికి ఈనెల ఆఖరున కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభ పరిశీలించనున్న నూతన ప్రతిపాదనను ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో [illegible] చేయబోతున్నాడు. [illegible] కామన్‌వెల్త్ జరిపితీరాలనే పాకిస్తాన్ కోరిక కూడా ఇదే.

కాని, కామన్‌వెల్త్ [illegible] వివరణకుంగా కాశ్మీర్ సమస్యకు కలగజేసుకోవట్టు బ్రిటిష్ ప్రధాని స్థాలా చికాకుగా వున్న ఆయనను నచ్చచెప్పే ప్రయత్నం [illegible] భద్రతా సంఘంలో మరల ఫిరోజ్‌ఖాన్ ఈ సమస్యను తిరగదోడడం లేక్ హౌస్‌కు (బ్రిటిష్ ప్రభుత్వానికి) మొగ్గరాము [illegible] కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభ జరిగేవరకు భద్రతా సంఘంలో పాకిస్తాన్ మరల కాశ్మీర్‌ను పాకిస్తాన్ ప్రతిపాదించడం కామన్‌వెల్త్ చర్చలకు కూడా కొంత చిక్కు కలిగించవచ్చు. కాగా బ్రిటిష్ ప్రధాని నాక్ మిలన్ ఫిరోజ్ ఖాన్‌నూన్‌ను కామన్‌వెల్త్ మహాసభ పూర్తయ్యేవరకు భద్రతా సంఘంలో కాశ్మీర్ విషయమైన తీవ్ర చర్య తీసుకోవద్దని కోరనున్నాడని తెలుస్తున్నది.

కాశ్మీర్ 'విముక్తికి' క్రొత్త పార్టీ

కరాచీ, జూన్ 13—కాశ్మీర్‌ను ఇండియా ఆక్రమణనుంచి విముక్తి— కాశ్మీర్‌లో ఉద్యమం సాగించడానికి పాకిస్తాన్‌లో ఒక నూతన పక్షం నెలకొల్పబడింది. నాజీ మేజర్ జనరల్ అక్బర్‌ఖాన్ ఈ నూతన పక్షం స్థాపకుడు, వ్యవస్థాపకుడు.

నార్వీజియన్ నేషనల్ అసెంబ్లీ పైనిక వ్యవహారాల పరిశీలకసంఘం అమెరికా అస్త్రాలను స్వయంగనునాస్త్రాలను వార్పే స్వీకరించవచ్చునని తీర్మానించింది.

ఆంధ్రకు లెజిస్లేటివ్ కౌన్సిల్ - త్వరలో పార్లమెంట్‌లో బిల్లు

(మా ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 14—

ఆంధ్రప్రదేశ్‌కు లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి, రాష్ట్రాలలో యిప్పుడున్న కౌన్సిల్స్ సభ్యత్వాన్ని, వాటి అసెంబ్లీల సభ్యత్వంలో నాల్గవ వంతునుంచి మూడవ వంతుకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

బీహారు, బొంబాయి, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మద్రాసు మైసూరు రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్ పనిచేస్తున్నాయి.

గత ఏడాది పార్లమెంటు ఆమోదంపొందిన రాజ్యాంగ (ఏడవ) సవరణ ప్రకారం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యత్వాన్ని పెంచడానికి అధికారాన్ని కేంద్రం పొందింది.

ఇప్పుడు చేసిన నిర్ణయాన్ని కానునబద్ధం చేయడానికి గాను, అవకాశం వుంటే జూలై 15 వ తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెటు సమావేశంలో తగు బిల్లును ప్రతిపాదించగలరని చెప్పబడుతున్నది.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ [illegible] కోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) స్వయంగా చదువుకొనిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. హాస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ క్లాసులు ఏర్పాటు చేయబడును. పోస్టలుకలరు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారమునకు యీ క్రింది అడ్రసుకు పంపండి. మనీయార్డరుకూపనుమీద మీ విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Sweminaicken Street, Chintadripet, Madras-2.
సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.
కాలేజీ 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

వసంతకుసుమాకరం

అతిమూత్రము.
మధుమేహము (DIABETES)
మొదలగు వ్యాధులను
పోగొట్టి బలమునిచ్చును.

ఆయుర్వేదనిలయం

పెట్టూర్, మద్రాసు-3.

రామకృష్ణ ట్యుటోరియల్ కాలేజి, ఒంగోలు

ప్రిన్సిపాల్: కె. వి. నరసింహారావు, బి.ఏ., యల్.యల్.బి.
మెట్రిక్ & యస్. యస్. యల్. సి.
(ఒంగోలులో 1952 లో మొట్టమొదట స్థాపింపబడిన కాలేజి.)
క్రమశిక్షణ, లేబరేటరీ, విద్యార్థులను చదివించుట, పరిశుభ్రమైన హాస్టలు. మంచి ఫలితములు మా కాలేజి ప్రత్యేకతలు.
గమనిక: 3, 4, 5 ఫారములు వరకు చదివిన విద్యార్థులను ఒక్క సంవత్సరములో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులు అగునటుల చేయుదుము.
మే 1 వ తేదీనుండి క్లాసులు జరుగుచున్నవి.

ఓవర్సీర్స్ - డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ).

ఏలూరు రోడ్డు,	అమరావతి రోడ్డు,
విజయవాడ - 2	గుంటూరు
ప్రారంభం: 15-6-57	ప్రారంభం: 10-6-57

ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్ క్లాసులో చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజి గ్యారంటీగా సహాయపడును. మా కాలేజిలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో వున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్ సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టసుకు రు. 1/- మనీ యార్డరు పై చిరునామాలలో దేనికైనా పంపవచ్చును.

వాతినేని సూర్యనారాయణరావు, C. E. A'M. I. E. ప్రిన్సిపాల్.



ఏజంట్లు: నామా సత్యనారాయణ, బళ్లారి, సి. ఎ. కృష్ణన్, నెల్లూరు.

వెలువడినది! వెలువడినది !!

నయాపైస జంత్రి

(READY RECKONER)

(కొత్త దశాంశ నాణ్యముల పద్ధతి ప్రకారము నెలసరి, దినసరి జీతములు (Monthly and Daily wages) రూ. 5,000/-వరకు నెలసరి, దినసరి వడ్డీలను (Monthly and Daily Interests) సులభముగా తెలుసుకొనుటకు మిక్కిలి అనుకూలమైన కాల్క్యులేటరు. అడ్వాన్సు లేనిదే ఆర్డర్లు పంపబడవు. వెల రు. 2-8-0. (తపాలా ఖర్చులు ప్రత్యేకము).

వలయువారు: బాలసరస్వతీ బుక్కు డిపో, 6, సుంకురామచెట్టి వీధి, మద్రాసు-1.

సలహా ఉచితం

ఊపిరితిత్తులు, ఎముకలు, గ్రంథుల క్షయకు, కాన్సరుకు, మూత్రాశయవ్యాధి, పడిశం తిరగబెట్టుట, గొంతుకండలవాపు, కక్కు వాయిదగ్గు, మూలవ్యాధి, రక్తస్రావము, ముక్కు ఎముకల వాపు వగైరాలకు మంచి అమోఘమైన ఆయుర్వేద చికిత్స నిమిత్తం పోస్టుద్వారా మమ్ము సంప్రదించండి.

SHARMAN MEDICAL HOUSE, Ludhiana (P b)

గాలియాత గంధకర్త గారి యోగమార్గం (REGD) ... బలవర్థక ఆహారం

3-5-57 ఆంధ్రప్రభ

జవహర్‌లాల్ నెహ్రూ మొదలగు ...వారి యోగి యని కొనియాడబడిన డాక్టర్ ఎస్. రాధాకృష్ణయ్య ప్రశంసింపబడిన "గాలియాత" గ్రంథ కర్త యోగి యస్. వి. ఆచార్య గారిచే ...రీత్యా తయారు చేయబడినది. ...శ్వరులు ఆరోగ్యమునకు, బలమునకు ... వాడుచూ వచ్చిన పదార్థములతో నిండియున్న ఆహారము. మీ ఆరోగ్యము, బలము యే కారణము నశించినప్పటికీ దీనిని సేవించుట వలన మీరు బలారోగ్యములను పొందవచ్చును. ...అంతటా దొరకును. "దివ్యచూర్ణము" కేట్లాగుకు "గాలియాత" గ్రంథమునకు వ్రాయుడు. యోగవిద్య నేర్చుకొనుడు.

యోగి యస్. వి. ఆచార్య, శింగరాయకొండ, నెల్లూరుజిల్లా

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

అనంతలక్ష్మీ ఆయుర్వేద కళాశాల, వరంగల్లు (ఆంధ్ర)

1. కళాశాల ది 17-6-57 న తెరువబడును. ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉత్తీర్ణులై 16 సంవత్సరముల వయస్సు కలిగి తెలుగు భాషాజ్ఞానము కలిగినవారు ప్రవేశార్హులు. ఆంధ్ర ప్రభుత్వమువారి ఆయుర్వేద విశారద డిప్లొమా కోర్సునకు శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలము 4 సం. దరఖాస్తు నిబంధనావళులను కళాశాల కార్యాలయమునుంచి రు. 1-0 స్వయముగా కాని మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. దరఖాస్తు 20-6-57 తేదీలోగా చేరవలయును. 40 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశ మివ్వబడును. వెనుకబడిన తరగతులకు షెడ్యూల్డు తరగతులకు స్త్రీలకు సీట్లు కేటాయించబడినవి.

కావలెను

2. (1) అనాటమీ ఫిజియాలజీలు బోధించుటకు అనుభవముకల అధ్యాపకులు (సీనియరు గ్రేడు) నెల జీతము రు. 200-0 ఎం. బి. బి. ఎస్. లేక జి. సి. ఐ. ఎం. అర్హతలుండవలెను.

(2) ఆయుర్వేదా ధ్యాపకులు (జూనియరు గ్రేడు) నెలకి రు. 150-0 లు జీతం. ఆయుర్వేదాచార్య లేక తదితర అర్హతలు బోధనానుభవము, ఫార్మసీవర్కు అనుభవము కలిగి యుండవలెను.

(3) ఎకౌంటెంటు మరియు టైపిస్టు జీతము నెల 1 కి రు. 120-0 లు. ఎకౌంటెన్సీ, బుక్కీపింగు, టైపురైటింగ్ పరీక్షలయం దుత్తీర్ణులై యుండవలెను.

గమనిక:- అనుభవముకలిగి ... వారును దరఖాస్తులు చేయవచ్చును. ప్రస్తుతమునకు సదరీ కాలము ఒక సంవత్సరము మాత్రము. అర్హతగ సుస్థిత కలిగిన ఈ పదవులు ఖాయము చేయబడగలవు. దరఖాస్తులు 20-6-57 తేదీలోగా అధ్యక్షుని పేర పంపవలయును. దరఖాస్తు దారులు స్వంత ఖర్చులతో నిర్ణీత కాలమునందు—నిర్ణీత స్థలమునకు సంప్రదించుటకు రావలయును, నియామకము చేయబడి జులై 1 వ తేదీలోగా ఉద్యోగ నిర్వహణ చేయుటకు సిద్ధముగా నుండవలెను.

అధ్యక్షుడు, 3-6057.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 16, ఆదివారం

నెహ్రూ పర్యటన

మానవుని మనుగడకు హానికరమని నిర్ధారణ చేయదిన అణ్వస్త్ర పాటవ పరీక్షల తాత్కాలిక విరమణపైనే అగ్రరాజ్యాధిపతులకు తలలు కూడని ప్రస్తుత తరుణంలో, ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పశ్చిమ ఆసియా, స్కాండినేవియన్ దేశాలను శాంతిదూతగా సందర్శించడం నిరాశావాదులకు సాహసంగా తోచవచ్చు.

అయితే, అణ్వాయుధాల నిర్మాణంవల్ల గాక అన్యోన్య విశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా, ప్రచ్ఛన్న యుద్ధాలచే కాక, పంచశీల సిద్ధాంతాల మూలంగా ప్రపంచ శాంతిని, అంతర్జాతీయ సౌమనస్యాన్ని సాధించడానికి పాటుపడుతున్న ఇండియా సాధ్యమైనంత వరకు ఇతర రాజ్యాలను శాంతిపథానికి త్రిప్పడానికి, వానితో సంబంధ బాంధవ్యాలను బలపరచడానికి కృషి సల్పడం సహజమే.

ఈజిప్టు స్వాతంత్ర్యానికి భంగంలేకుండా సూయజ్ సమస్య సమరస పరిష్కారాన్ని సాధించడానికే శాంతికాముకలోకం సర్వశక్తులను ధారపోయవలసి వచ్చింది. సూయజ్ సమస్య పరిష్కారం సాధ్యమైనట్టు కన్పించినంతలోనే "ఐసెన్‌హోవర్ ప్రణాళిక" రూపంలో అరబ్ రాజ్యాలకు అమెరికా కల్పించిన భ్రమవల్ల, జోర్డాన్‌లో చెలరేగిన విప్లవం ఫలితంగా, బాగ్దాద్ ఒడంబడికకు అమెరికా ఇచ్చిన మద్దతు ద్వారా అరబ్ రాజ్యాల సమైక్యతకు భంగం వాటిల్లింది. పశ్చిమ ఆసియాలో తిరిగి అశాంతి తల చూపింది.

అగ్రరాజ్య వైరివర్గాల కలతలలో తలలు దూర్చక, ఇండియా వలె స్వతంత్ర విధానాన్ని అవలంబించడానికి నిశ్చయించుకున్న అరబ్ దేశాలలో ఈజిప్టు, సిరియాలు ప్రధానమైనవి. అందుచేత, భారత ప్రధాని సిరియా పర్యటనకు ప్రస్తుతం ప్రాముఖ్యం ఏర్పడింది. ఇటీవలనే ఈజిప్టులో ప్రెసిడెంట్ నాజర్, ప్రెసిడెంట్ కువాట్లీల మధ్య పరస్పర సంప్రతింపులు జరిగి వుండడంచేత, డమాస్కస్‌లో నిన్న నేడు జరిగిన నెహ్రూ-కువాట్లీల సంభాషణలకు మరింత ప్రాధాన్యం ఏర్పడక తప్పదు.

"ప్రపంచ ప్రజల స్వాతంత్ర్య రక్షకుడ"నీ, "అరబ్ దేశాల విశ్వాసానికి పాత్రుడ"నీ డమాస్కస్‌లో నిన్న సిరియా ప్రజలేమి, సిరియన్ పత్రికలేమి పండిట్ నెహ్రూపై కురిపించిన ప్రశంసలను బట్టి, డమాస్కస్‌లో ఇండియా ప్రధానికి జరిగిన గౌరవాదరణలను బట్టి ఇండియా, సిరియాల మైత్రి మరింత దృఢతరం కాగలదని ఆశించవచ్చు.

లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సభకు వెళ్ళడానికి ముందు ప్రధాని నెహ్రూ డెన్‌మార్క్, ఫిన్‌లెండ్, నార్వే, స్వీడెన్ దేశాలలో దాదాపు 12 రోజులు పర్యటన చేయగలరు. పై నుదహరించిన స్కాండినేవియన్ దేశాలు చిన్న రాజ్యాలైనా ఇండియా వీనితో సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను బలపరచుకొనడం, ఇండియా వైదేశిక విధానాలపట్ల పై దేశాల సహకార, సానుభూతులను పొందడం అత్యంత అభిలషనీయం.

సాంస్కృతికంగా పైన పేర్కొన్న దేశాలతో ఇండియాకు ఇదివరకే బాంధవ్యం ఏర్పడి వున్నది. నార్వే దేశస్థులు ఇబ్సన్, బారన్సన్, బారన్సన్, జాన్ బోయర్‌లేమి, స్వీడెన్ దేశీయులు స్ట్రిండ్‌బెర్గ్, సెల్మా లాగర్‌లావ్ లేమి, డెన్‌మార్క్ దేశపు ఆండర్సన్, హోల్‌బర్గ్ లేమి ప్రపంచ ప్రసిద్ధులైన కవులుగా, కథకులుగా, నాటక కర్తలుగా, నవలా రచయితలుగా సాహిత్యోపాసకులైన భారతీయులకు సుపరిచితులే.

పై దేశాలనుంచి ఈ మధ్య ఇండియాకు వచ్చిన సాంస్కృతిక, వాణిజ్య రాయబారాల మూలంగా బలపడిన ఈ బాంధవ్యానికి భారత ప్రధాని పర్యటన మరింత సహాయకారి కాగలదు.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో ముఖ్య సమస్యలపై నిర్ణయాలు జరుగకపోయినా, నిరాయుధీకరణం, హైడ్రోజన్‌బాంబు పాటవ పరీక్షలు, మిత్రసమితిలో నవచైనా సభ్యత్వం మొదలైన ప్రధాన సమస్యలపై ఇండియా వైఖరిని కామన్‌వెల్త్ రాజ్యాలకు విశదపరచడానికి మరొక అవకాశం ఏర్పడగలదు.

అంతేకాదు; భారత ఆర్థికాభ్యుదయానికి ప్రాణప్రదమైన ఆర్థిక ప్రణాళికల సందర్భంలో కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధులకు గల ఆక్షేపణలను, సందేహాలను నివారణ చెయ్యడానికి, కామన్‌వెల్త్ సభ్యుల కర్తవ్యాన్ని విశదపరచడానికి లండన్ సమావేశం ఉపకరించవచ్చు.



"కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు మిత్రరాజ్యసమితి సమర్థన విశేషంగా కలదు"—ఢాకాలో సుహ్రావర్దీ ప్రసంగం

పాకిస్తాన్‌కు మిత్రరాజ్య సమితి సమర్థన

కాశ్మీర్ విషయంలో విశేషంగా కలదని సుహ్రావర్దీ ప్రసంగం

ఢాకా, జూన్ 14—పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భద్రతా సంఘం కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో సఫలం కాకపోతే, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి వెళ్తానని, అక్కడ 70 నుంచి 81 మందివరకు పాకిస్తాన్‌ను బలపరచేవారున్నారని అన్నాడు.

శ్రీ సుహ్రావర్దీ తన ప్రసంగంలో ఎక్కువ భాగం వ్యాఖ్యానాలుగా భారత దేశం మీద, భారత ప్రధాని మీద విరుచుకు పడడంతోనే సరిపోయింది.

"పండిట్ నెహ్రూ అంతర్జాతీయ ధర్మ ప్రచారకుడుగాను, సామ్రాజ్యవాదాన్ని, వలస రాజ్యాలను ప్రతిఘటిస్తున్నట్టు నటిస్తారు. కాని, కాశ్మీర్ విషయంలో అంతర్జాతీయ నిర్ణయానికి విరుద్ధంగా నడిచేటట్టయితే, ప్రపంచ దృష్టిలో నేరస్థుడుగా పరిగణించ బడుతాడు." అని సుహ్రావర్దీ విమర్శించాడు. సుహ్రావర్దీ ఇంకా ఇలా అన్నాడు.

ముస్లింలకు ప్రతికూలుడని అందరూ అంటున్న సర్దార్ పటేల్‌కూడా కాశ్మీర్ పాకిస్తాన్‌కే భాగమే నన్నాడు. కాని నెహ్రూ ఆ సత్యాన్ని అంగీకరించడంలేదు.

"కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే ప్రపంచ శాంతికే ముప్పువాటిల్లగలదు.

"భారతదేశం తన బ్యారేజీల నిర్మాణంద్వారా తూర్పు పాకిస్తాన్‌ను ఎడారిగా తయారు చేయడానికో, వరదలతో ముంచివేయడానికో ప్రయత్నం చేస్తున్నది." (ఈ ఆరోపణను భారత ప్రభుత్వం ఖండించింది. పాకిస్తాన్ కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి శ్రీ అబుమన్‌సూర్ అహమద్ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ గడచిన సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ ఆరోపణలను ఖండించాడు కూడా.)

సింధు నదీజలాల వినియోగ విషయంలోను సుహ్రావర్దీ ఇదేశాన్ని తీవ్రంగా విమర్శించాడు.

తాను అఫ్ఘనిస్తాన్‌కు వెళ్ళగానే అక్కడ ప్రతికూల వాతావరణం పూర్తిగా మారిపోయిందని అన్నాడు.

పాకిస్తానీలు ఐకమత్యంతో వుండాలని కోరాడు. ముస్లింలీగ్ మత విద్వేషం వ్యాపింపజేయాలని ప్రయత్నిస్తున్నదని హెచ్చరించాడు.

తూర్పు పాకిస్తాన్ ఇదివరకే నూటికి 98 పాళ్ళు ప్రాంతీయ స్వయం పరిపాలనను సంపాదించిందని, అయితే నూటికి నూరుపాళ్ళ స్వయం పరిపాలనాధికారసంపాదనకు కృషిచేయాలని అన్నాడు. ఈ విషయమై పరిశీలించడానికి నియమించబడిన ప్రత్యేక సంఘం నివేదిక తయారవుతున్నదన్నాడు.

రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని ఆయన ప్రస్తావించి, తూర్పు పాకిస్తాన్‌కు నాలుగుకోట్ల మణుగుల ఆహార ధాన్యాలను సరఫరా చేయడానికి కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నాడు.

తూర్పు పాకిస్తాన్‌కు స్వయంపరిపాలన

అవామీలీగ్ కౌన్సిల్ పునరుద్ఘాటన

ఢాకా, జూన్13—రెండురోజుల చర్చ తర్వాత సమావేశమైన తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ కౌన్సిల్ తూర్పు పాకిస్తాన్‌కు ప్రాంతీయ స్వపరిపాలనాధికారం కావాలనే వాంఛను బలపరుస్తూ తీర్మానించింది.

రాజ్యాంగాన్ని ఆ మేరకు సవరించాలని పార్లమెంటు సభ్యులను కోరుతూ తీర్మానించింది.

తర్వాత సుహ్రావర్దీ విదేశాంగ విధానాన్ని సమర్థిస్తూ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని 46 మంది సభ్యులు సమర్థించారు. ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబుర్ రహమాన్ ప్రసంగిస్తూ తక్కిన 800 మంది ఈ తీర్మానాన్ని సమర్థించారన్నాడు.

కాశ్మీర్ ప్రజలకు ప్లెబిసైట్ జరుపుకునే హక్కు గలదని, భ[illegible]మం కాశ్మీర్ తీర్మానాన్ని అమలు పరచా[illegible]తూ తీర్మానించింది. ఈ విషయంలో ప్ర[illegible] ప్రజాభిప్రాయాన్ని విశేషంగానే సంపాదించినందుకు సుహ్రావర్దీని అభినందిస్తూ తీర్మానించింది.

...తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ అధ్యక్షపదవికి మౌలానా భషానీ ఇచ్చిన రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

అవామీలీగ్ సభ్యులు యూత్ లీగ్ సభ్యత్వానికి రాజీనామాయివ్వాలని కోరుతూ తీర్మానించింది.

ఇండియా ప్రధానికి సిరియా స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

చేసికొంటున్న విషయమై సిరియా నాయకులు ప్రధాని నెహ్రూకు తెలియజెప్పగలరని "అల్ బాత్" అనే పత్రిక పేర్కొన్నది.

ప్రధాని పర్యటనపై ఆలిండియా రేడియో ప్రసారాలు

న్యూఢిల్లీ, జూన్ 14—పశ్చిమ ఆసియా, యూరోప్ దేశాలలో ప్రధాని నెహ్రూ సాగించనున్న పర్యటన గురించి ప్రసారం చెయ్యడానికి ఆలిండియా రేడియో తాలూకు న్యూస్ సర్వీస్ డివిజన్‌వారు ప్రత్యేకమైన యేర్పాట్లు చేస్తున్నారు.

ఆలిండియా రేడియో ప్రత్యేక ప్రతినిధి ఒకరు ప్రధానితో పాటు పర్యటిస్తున్నారు.

ఈ దేశాలలో ప్రధాని పర్యటన గురించి వరుసగా కొన్ని వార్తా చిత్రాలను ప్రసారం చెయ్యడానికి కూడా యేర్పాట్లు జరుగుతున్నాయి.

జూన్ 15, 17, 19, 22, 24 తేదీలలో ఈ వార్తా చిత్రాలను ప్రసారం చెయ్యాలని సంకల్పించబడింది. ఈ కార్యక్రమం ప్రతిరోజు రాత్రి 8-30 గంటలకు ప్రారంభించబడుతుంది. ఆలిండియా రేడియోలోని అన్ని స్టేషన్లనుంచి అది "రిలే" చెయ్యబడుతుంది.

ఇండియా సమాచార శాఖకు చెందిన కెమెరామన్ కూడా ప్రధాని నెహ్రూవెంట వెళ్తున్నారు. పండిట్ నెహ్రూ పర్యటన యావత్తు ఫిలిం తీయడానికి ఫిలిమ్స్ డివిజన్ యేర్పాటు చేసింది.

లండన్‌లోని కామన్‌వెల్త్ ప్రధానుల—సభ దృశ్యాలను కూడా ఈ కెమెరామన్ "షూట్" చేస్తాడు.

రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు

జులై 15 నాటికి పూర్తి పరిష్కారం

హైదరాబాద్, జూన్ 14—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాజకీయ బాధితులందరికీ భూములు కేటాయించడానికి జులై 15 వ తేదీని, ఆఖరు గడువుగా నిర్ణయించింది.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడీ విషయాన్ని యిక్కడ వెల్లడిస్తూ, ఆఫీసులలో ఆలస్యాలవల్లను (రెడ్ టేపిజంవల్లను) కేటాయించిన భూములను రాజకీయ బాధితుల పేర్లు కలిగివున్నాయి ఇతరులు ఆక్రమించుకుని వున్నందున, ఈ సమస్య పరిష్కారం ఆలస్యమౌతూ వస్తున్నదన్నారు.

1953 అక్టోబరులో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన నాటినుంచీ, 3,500 మంది రాజకీయ బాధితులకు 17,300 ఎకరాల భూములు పంపిణీ జరిగినవి. ఇంకా పరిష్కారం కావలసిన అర్జీలు 2,200 వరకు వున్నాయి. వీనిని 1957 జులై 15 వ తేదీకి పరిష్కరించవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని కూడా శ్రీ వెంకటరావుగారు వివరించారు.

రాజకీయ బాధితులు కాక, హరిజనులతో సహా భూములులేని నిరుపేదలకు 2,30,000 ఎకరాలకుపైగా గవర్నమెంటు భూములను పంచిపెట్టారనికూడా ఆయన అన్నారు.

తాను ఈ మధ్యను గుంటూరుకు వెళ్ళినప్పుడు జరిగిన కృషిని రెవిన్యూ మంత్రి వివరిస్తూ 511 అర్జీలను తాను పరిష్కరించ గలిగానని, రాజకీయ బాధితులకు 2,552 ఎకరాలు పంచిపెట్టించానని అన్నారు. గుంటూరుజిల్లాలో పరిష్కారం కావలసిన అర్జీలు యింకా 1202 వరకు వున్నాయట. ప్రతి అర్జీని పరిశీలించి, అధికారులతోను, అర్జీ దారులతోను సంప్రతించి, ఆఖరుగా అర్జీల పరిష్కారానికి తాను ఆదేశాలు యిచ్చినట్టు వివరించారు.

అర్జీలలో కొన్ని యింకా పరిష్కారంకాకుండా వుండడానికి ఆఫీసులలో ఆలస్యం కొంత కారణంగా వుందన్నారు. కొందరు అర్జీదారులు భూములు కేటాయింపకపూర్వమే మరణించడమో, కేటాయించిన వానిని స్వాధీనంచేసుకొనకుండా చనిపోవడం జరిగితే, అలాంటివారిమీద ఆధారపడివున్న కుటుంబీకులకు ఆయాభూములను స్వాధీన పరచడంలో కూడా ఆలస్యం జరుగుతున్నదన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో 400 అర్జీలు, కృష్ణాజిల్లాలో 29 అర్జీలు యింకా పరిష్కారం కావలసివున్న వన్నారు.

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలోని నిజాంపట్నం బ్లాకులో 2,100 ఎకరాలు అభ్యం కాగలదని, దానిని నిరుపేదలకు, రాజకీయ బాధితులకు, మాజీ-సైనికులకు సమానంగా పంచిపెట్టవచ్చునని ఆదిలో భావించినట్టు రెవెన్యూ మంత్రి వివరించారు. అయితే, అధికారుల సర్వేవల్ల, ఆ బ్లాకులో 1,500 ఎకరాలు మాత్రమే అభ్యం కాగలదని తెలియవచ్చినప్పటికీ తమకు ఏడెనిమి వందల ఎకరాలు కావాలని ఈ మూడు వర్గాలవారు కోరుతున్నారని, అలా చేయడం ఏవిధంగాను సాధ్యపడదన్నారు. ఇలాంటి దాని వల్ల కూడా భూముల కేటాయింపు ఆలస్యమౌతున్నదన్నారు.

ఇద్దరు పాక్ నాయకులపై నిషేధాజ్ఞలు

శాంతి మహాసభకు వెళ్ళకుండగా

కరాచీ, జూన్ 14—పాకిస్తాన్ ప్రముఖ రాజకీయవేత్తలు ఇద్దరు నిన్న కొలంబోలో జరుగుతున్న శాంతి మహాసభలో పాల్గొనడానికి విమానం ఎక్కబోతూ వుండగా, వారి ప్రయాణాన్ని నిషేధిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువును జారీ చేసింది. ప్రస్తుతం అధికారంలోవున్న అవామీ లీగ్ మాజీ కార్యదర్శి మహమ్మదుల్ హక్ ఉస్మానీ, రిపబ్లిక్ పార్టీ మాజీ కార్యదర్శి మీర్ అబ్దుల్ క్వయ్యూంలు వీరిద్దరూ.

మిస్టర్ ఉస్మానీ అవామీలీగ్ గ్రూపులో సుహ్రావర్దీ నాయకత్వాన్ని ప్రతిఘటిస్తున్న వర్గానికి చెందినవారు. పశ్చిమ పాకిస్తాన్ డాక్టర్ ఖాన్ సాహెబ్ మంత్రివర్గం బరతరఫ్ చేయబడేవరకుండే రిపబ్లికన్ పార్టీనుంచి మిస్టర్ క్వయ్యూం రాజీనామా చేశారు.

శాంతి మహాసభలో పాల్గొనడానికి వెళ్తున్న 11 మంది సభ్యులు గల రాయబారవర్గంలో వీరిద్దరు సభ్యులు. వీరుగాక మరొక ఏడుగురు సభ్యులకు లోగడనే అనుమతులు నిరాకరించబడినవి. కాగా 11 మందిలోను ఇద్దరు మాత్రమే కొలంబో చేరగలుగుతారు.

కమ్యూనిస్టుల యాజమాన్యం జరిగే సభలు

పాల్గొనరాదని పాకిస్తాన్ ప్రభుత్వం నూతన విధానం

కరాచీ, జూన్ 14—కొలంబోలో జరుగుతున్న ప్రపంచ శాంతి మహాసభకు వెళ్తున్న ఇద్దరు పాకిస్తాన్ ప్రముఖ రాజనీతిజ్ఞులు నిన్న ఇక్కడ ఆపివేయబడ్డారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగే శాంతి కాంగ్రెస్‌లలోగాని, శాంతి మహాసభలలోగాని పాకిస్తానీలు పాల్గొనడాన్ని నిషేధించాలనే పాకిస్తాన్ ప్రభుత్వం నూతన విధానాన్ని అనుసరించి పైన పేర్కొన్న ఇద్దరు రాజనీతిజ్ఞులు ఆపివేయబడ్డారని అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు.

కొలంబో మహాసభకు మొత్తం 11 మంది పాకిస్తాన్ ప్రతినిధులు వెళ్లదలచారు. ఇద్దరు శ్రీ మహమ్మదుల్ హక్ ఉస్మానీ, మీర్ అబ్దుల్ క్వయ్యూం విమానం ఎక్కబోయే ముందు ఆపివేయబడ్డారు. మరి ఏడుగురికి మొదటనే మతి నిరాకరించబడింది.

ఇద్దరు ప్రతినిధుల ... మహమ్మద్, శ్రీ అ... ఖాన్ పాకిస్తాన్ ప్రభ... అనుసరించడానికి ముం...

...వేశారు ... లోకసభ 15 వ తేదీ

గఫ్ఫార్‌ఖాన్ నిర్బంధం జరిగినట్టు లోకవతి కార్యా... నేడొక పత్రికా ప్రకటన చేశారు.

కొలంబో ... నిరాకరించబడి, రెడ్‌షర్టు నాయ... అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ ... వీరు: షేక్ అబ్దుల్ ... 'బలూచిస్తాన్ గాంధీ' ఖాన్ ... అచక్‌జాయి, ప్రిన్స్ అబ్దు... వామపక్షమైన పాకిస్తాన్ ... సభ్యులు) శ్రీమతి ముంతాజ్ (రద్దు చేయబడిన పశ్చిమ పాకిస్తాన్ రిపబ్లికన్ సభ్యురాలు).

నేషనల్ పార్టీ నాయకులు శ్రీ మియా ఇఫ్తికారుద్దీన్ ప్యాస్‌పోర్టు కూడా రద్దు చేయబడింది.

కమ్యూనిస్టు దేశాలకు వెళ్లదలచిన ప్యాస్‌పోర్టులను ప్రభుత్వం నూతన విధానం అనుసరించి సూక్ష్మంగా పరిశీలిస్తున్నట్లు వర్గాలవారు తెలుపుతున్నారు.

ఈ విధానాన్ని అనుసరించి, ఈ నెల ఆఖరులో సోవియట్ యూనియన్‌కు వెళ్లనున్న ... ప్రతినిధివర్గం ప్యాస్‌పోర్టులు గూడా పరిశీలింపబడతాయి. ఇతర ప్రతినిధులకు త్వరలో రాబోయే ... గలవారు సోవియట్ యూనియన్‌కు వెళ్లడానికి అనుమతించబడరని వర్గాలవారు తెలిపారు.

ఉస్మానీ, కయూం సంయుక్త ప్రకటన

కొలంబోకు వెళ్లకుండా ఆపివేయబడిన పాకిస్తాన్ ప్రతినిధులు శ్రీ ఉస్మానీ, ...యూం నిన్న రాత్రి చేసిన సంయుక్త ప్రకటనలో పాకిస్తాన్ ప్రభుత్వం కొలంబో సభకు పోకుండా తమను అడ్డగించి కాశ్మీర్ సమస్యకు ద్రోహం ... ప్రభుత్వ చర్య 'అవివేకమైన...' సభలో పాకిస్తానీలు పాల్గొనకుండా ... సుహ్రావర్దీ ప్రజాస్వామ్య ప్రభు... నెత్తిందని వారన్నారు.

"... 10 మంది పాకిస్తాన్ ప్రతినిధి శాంతి సంఘ సమావేశాలలో పాల్గొన్నారు. ప్రతినిధులలో ఒకరు మినహా అందరూ అవామీ లీగ్ సభ్యులే. వారిలో చాలమంది అంతకు కేంద్రంలోనో, రాష్ట్రంలోనో పదవులలో వారే—తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి అతావుర్ రహమాన్‌ఖాన్, తూర్పు పాకిస్తాన్ పరిశ్రమలశాఖా మంత్రి షేక్ ముజీబుర్ రహమాన్, కేంద్ర విద్యాశాఖా మంత్రి ...జహీరుద్దీన్ మున్నగువారు.

తాము శాంతిమహాసభలో పాల్గొ...ంచడంతో పాకిస్తాన్ ప్రపంచ ఆరో...

రాజస్థాన్ మంత్రులు

జీతాలు తగ్గించుకొనడానికి నిర్ణయం

...ర్, జూన్ 14—రాజస్థాన్ ... రికాలో డిప్యూటీ మంత్రులు, కేంద్రంలోని మంత్రులు, డిప్యూటీ మంత్రులకు వలెనే, స్వచ్ఛందంగా జీతాలను తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని రాజస్థాన్ మంత్రులు, తమలోతాము యిష్టాగోష్ఠిగా సంప్రతించుకొని ఒక నిర్ణయానికి వచ్చినారట.

జీతాలు ఎంతగా తగ్గించుకొన దలిచింది తెలియదు కాని, ఆ తగ్గింపు అనేది నూటికి పదిరూపాయలకంటె తక్కువగా వుండదని తెలుస్తున్నది. బహుశా ఈ విషయమై అధికార ప్రకటన ఈ నెలలోనే రాగలదట కూడా.

రాజస్థాన్ మంత్రులు నెలకు 1000 రూపాయల జీతాన్ని, డిప్యూటీ మంత్రులు నెలకు 800 రూపాయల జీతాన్ని తీసుకుంటున్నారు.

మంత్రులలో డాబు, దర్పాలను తగ్గించడానికి కూడా రాజస్థాన్ మంత్రులు కొన్ని నిర్ణయాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి మినహా, మిగిలిన మంత్రులు, డిప్యూటీ మంత్రుల బంగళాలవద్ద కావలా దార్లను (సెంట్రీలను) తీసివేయదలచారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి బంగళాల వద్ద వుండే కావలాదార్లను ఇద్దరుకాక, ఒక్కరినే నియమించదలచారు.

మంత్రులు తమ భవనాలలో అయిదు రూపాయల కిమ్మతుకు మించిన ఫర్నిచర్ వుండరాదని నిర్ణయించారు. ప్రస్తుతం యిలాంటి పరిమితి లేదు.

మంత్రుల పర్యటనకు వచ్చినప్పుడు పౌరసన్మానాలు చేయవలదని, విందులు వగైరాలు కూడా ఏర్పాటుచేయవలదని రాష్ట్రంలోని స్థానిక సంస్థలన్నింటిని కోరుతూ, ప్రభుత్వం తరఫున ఒక సర్క్యులర్‌ను జారీచేస్తున్నారు కూడా.

"నవ భారత శిల్పాచార్యులు"

మద్రాసు వీడ్కోలు సభలో శ్రీ దేవీప్రసాద్‌రాయ్ చౌధురికి జోహార్లు

మద్రాసు, జూన్ 15—శ్రీ దేవీప్రసాద్ రాయ్ చౌధురి కళా ప్రతిభకు మద్రాసు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు నేడు జోహార్లు అర్పిస్తూ ఇటీవల నవ భారతంలో ప్రభవించిన శిల్పులలో ఆయన మహామహుడని పేర్కొన్నారు.

దాదాపు 25 సంవత్సరాలపాటు పని చేసిన మద్రాసు గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సు (క్రాఫ్ట్సు) ప్రిన్సిపాల్ పదవినుంచి విరమిస్తున్న చౌధురికి వీడ్కోలిచ్చే నిమిత్తం మైలాపూర్ ఉడ్‌లెండ్సు హోటలులో నిన్నసాయంత్రం కొంత మంది ప్రముఖులు విందు చేశారు.

ఆతిథేయుల పక్షాన మద్రాసు చీఫ్ జస్టిస్ శ్రీ రాజమన్నార్‌గారు మంచి గంధపు దిమ్మపై దంతంతో చేసిన అశోక స్తంభాన్ని శ్రీ చౌధురికి బహూకరించారు.

ఆయనకు తన శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ రాజమన్నార్‌గారు యిలా అన్నారు:—

"శ్రీ చౌధురి కార్యశూరుడు. ఆయన ఏ పనిచేసినా ఉదాత్త భావంతో చేసేవారు. ఇటీవల నవ భారతంలో ప్రభవించిన శిల్పులలో ఆయన మహామహుడు. లలిత కళల వికాసానికి ఆయన చేసిన సేవను భారత ప్రభుత్వం గుర్తించి, ఆయనకు లలిత కళా అకాడమీ అధ్యక్ష పదవిని అప్పగించింది."

డాక్టర్ బి. బి. డే మాట్లాడుతూ, స్కూల్ ఆఫ్ ఆర్ట్సుకు ఆయన తాను చేయగలిగినదంతా చేశారని, అటువంటి చక్కని కళా విద్యాలయం వున్నందుకు మద్రాసు నిజంగా గర్వపడవచ్చునని అన్నారు.

మన యువ కళాకారులు ఆయన నడవడి పెట్టిన ప్రత్యేక విధానాలను అవలంబించాలన్నారు.

తనను ప్రశంసించిన శ్రీ రాజమన్నార్‌గారికి, యితరులకు శ్రీ రాయ్ చౌధురి ధన్యవాదాలు అర్పించారు. శ్రీ ఎ. కె. ఘోష్ వందన సమర్పణ చేశారు.

ద్వితీయ ప్రణాళికకు సొమ్ము

కామన్‌వెల్త్ ప్రధానులతో నెహ్రూ చర్చించగలరట

లండన్, జూన్ 14—ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచడం ఇండియాకు ఎంతవరకు సాధ్యమవుతుందనే విషయమై భారత ప్రధాని నెహ్రూ కామన్‌వెల్త్ ప్రధానులతో చర్చించగలరని తెలుస్తున్నది. ఈ ప్రణాళిక సాఫల్య వైఫల్యాలవల్ల ఆసియాలో ప్రజాస్వామ్య ప్రతిష్ఠ సన్నగిల్లడమో యినుమడించడమో తేలగలదని భావిస్తున్నారు.

ద్వితీయ ప్రణాళిక కిందగల పారిశ్రామికాభివృద్ధి పథకాలు అమలు జరిగేటట్టు ఇండియాకు తోడ్పడడం బ్రిటన్‌కే శ్రేయస్కరమని ప్రధాని నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గట్టిగా అర్థించగలరని ఢిల్లీనుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి.

లండన్‌లోనే కాక యితర రాజధానులలో కూడా ఇండియా ఆర్థిక సమస్యలను గురించి పండిట్ నెహ్రూ చర్చించేటప్పుడు బ్రిటన్, అమెరికాలు దాదాపు 60 కోట్ల డాలర్ల వరకు స్వల్పకాలిక ఋణాలిస్తేనే ఈ చిక్కులు తీరగలవని స్పష్టపరచగలరట.

అయితే ఇండియా యెదుర్కొంటున్న ఈ తాత్కాలికపు చిక్కులను గురించి వివరించడానికి పండిట్ నెహ్రూ వెనకాడరు కాని ఢిల్లీ వార్తలు తెలుపుతున్నట్టు ఆయన బ్రిటిష్ ప్రధానిని గట్టిగా సహాయం అర్థించకపోవచ్చునని తెలుస్తున్నది.

* * * *

జామ్‌నగర్, జూన్ 14—భారత ప్రధాని పండిట్ నెహ్రూ న్యూఢిల్లీనుంచి డెమాస్కస్ వెళ్తూ నేటి ఉదయం యిక్కడ కొద్దిసేపు ఆగారు. ఆయన ప్రయాణిస్తున్న విమానం "రాజహంస" ఉదయం 9-17 గంటలకు యిక్కడ ఆగి, తిరిగి 10-17 గంటలకు బయలుదేరి వెళ్లింది.

విమానాశ్రయంలో ఆయనకు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్, జామ్‌నగర్ మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కె. పి. షా, బొంబాయి రెవిన్యూ మంత్రి శ్రీ ఆర్. యం. పటేల్, ఇండియా మాజీ సైనికదళ నాయకుడు జనరల్ రాజేంద్రసింహ్‌జీ, ఈ ప్రాంతానికి చెందిన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు స్వాగత మిచ్చారు.

పండిట్ నెహ్రూ విమానాశ్రయంలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్‌తో కలిసి అల్పాహారం పుచ్చుకొన్నారు.

తర్వాత అందరికీ వీడ్కోలు చెబుతూ పండిట్ నెహ్రూ మందహాసంతో యిలా అన్నారు:— "నేటినుంచి సరిగా నెలరోజుల తర్వాత తిరిగి యిక్కడకు వస్తాను."

యం. యస్‌సి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేర్, జూన్ 13—ఆంధ్ర విశ్వవిద్యాలయం యిజమానాన 1957 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన మాథమాటికల్ ఫిజిక్స్ యం. యస్‌సి. డిగ్రీ పరీక్షలో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడింది:

ఫస్ట్‌క్లాస్: 723 మరియు 732.

సెకండ్ క్లాస్: 724 726 729 730 మరియు 731.

722 725 మరియు 728 నెంబర్లు గల విద్యార్థుల పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటించబడగలవు.

హైదరాబాద్, జూన్ 14—కేంద్ర వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ఆంధ్రప్రదేశ్‌లో సహకారోద్యమ వ్యాప్తిని గురించి అధికార వర్గాలతో సమాలోచనలు జరిపేందుకు జూన్ 19 వ తేదీన యిక్కడికి వస్తున్నారు. కేంద్ర ఆహారశాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీ కృష్ణచంద్‌కూడా ఆయనవెంట వస్తారు.

తుంగభద్ర నదీ జలాల సద్వినియోగం

ఆనకట్ట ప్రాంతంలో రైతుల మహాసభ

బెంగుళూరు, జూన్ 14—తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో దిగువ కాలవ జలాలవల్ల సాగునీటి సౌకర్యాలు పొందుతున్న భూములలో తీసుకోదగు చర్యలను గురించి చర్చించేందుకు ఆంధ్ర, మైసూరు ప్రభుత్వోద్యోగుల సమావేశాన్ని ఆ ప్రాంతాల రైతుల మహాసభనూ వచ్చే నెల మొదటివారంలో ఆనకట్ట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప నిర్ణయించారు.

ఈ జలాలవల్ల సుమారు 7½ లక్షల ఎకరాల విస్తీర్ణానికి సేద్యపు నీటి సౌకర్యాలున్నా, ఒక లక్ష ఎకరాలు మాత్రమే ఇప్పుడు సేద్యం చేయబడుతున్నందువల్ల మిగిలిన విస్తీర్ణాన్ని కూడా సాగులోకి తీసుకురావడానికి కృషి జరగవలసివున్నందున ఉపమంత్రి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సేద్యపు నీటి సౌకర్యాలు లభ్యంకాగల అంత విస్తీర్ణాన్ని సాగులోకి తీసుకురావడంలో రైతులు ఎదుర్కొనవలసిన సమస్యను గురించి తెలుసుకొనుటకు శ్రీ కృష్ణప్ప ఆ ప్రాంతంలో పర్యటించనున్నారు. దేశావసరాల నిమిత్తం అధికంగా ఆహారాన్ని ఉత్పత్తి చేయవలసివున్నందువల్ల దేశంలోని ఇతర ప్రాజెక్టు ప్రాంతాలలో కూడా శ్రీ కృష్ణప్ప పర్యటనలు జరిపి సేద్యపు నీటి సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవలసిందని వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేస్తారు.

చేనేత సహకార బ్యాంకి స్థాపన

మంత్రి శ్రీ వెంకటరావుగారి హామీ

నిడుబ్రోలు, జూన్ 13—రాష్ట్ర చేనేత సహకార బ్యాంకి నిర్మాణానికి అవసరమగు చర్యలు తప్పక ప్రభుత్వం తీసుకొనగలదని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాల మిక్కడ తెలియజేశారు.

మంత్రి బాపట్లనుంచి గుంటూరుకు వెళ్తున్న సమయంలో శ్రీ ప్రగడ కోటయ్యగారు శ్రీ వెంకటరావుగారిని కలుసుకొని చేనేత బ్యాంకి స్థాపనకు ప్రభుత్వం వెంటనే నిర్ణయించడానికి సహాయపడవలసిందని కోరగా మంత్రి పైవిధంగా విడంగా చెప్పారు.

ఈ బ్యాంకి నిర్మాణావశ్యకతను గూర్చి చేనేత పారిశ్రామికులు, చేనేత సహకార సంఘాలు గత నాలుగేళ్లుగా ప్రభుత్వానికి తరుచుగా విజ్ఞప్తులు చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

మంత్రి శ్రీ నవాజ్ జంగ్ పర్యటన

హైదరాబాద్, జూన్ 14—రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ ఈ నెల 16 వ తేదీన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిని, చేనేత కేంద్రాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం విజయవాడనుంచి బయలుదేరి వుయ్యూరు వెళ్లి స్థానిక భూమి తనఖాబ్యాంకి రజతోత్సవంలో పాల్గొంటారు. 17 వ తేదీ గుంటూరు. అక్కడినుంచి నాదెండ్లకు వెళ్ళి సాయంకాలానికి గుంటూరు తిరిగివస్తారు. 18 వ తేదీ సహకార గృహ నిర్మాణ కంపెనీ సభ్యులను కలుసుకొని, విజయవాడవస్తారు. 19 వ తేదీకి హైదరాబాద్ చేరతారు.

వివిధవ్యాసానుబంధం

భూస్వామ్య సంస్కరణలు-6

కుటుంబ వ్యవసాయపద్ధతి

భూస్వామ్య సంస్కరణల ప్రస్తావన వస్తే చాలు. కొంత మంది వెంటనే అందరికీ సమానంగా పంచితే తలా ఒక ఎకరమైనా రాదు. ఎందుకీ సంస్కరణలని హేళనగా మాట్లాడతారు. ఇంకా కొంత మంది భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించిన తరువాత, తీసుకోదగిన మిగిలే భూములు చాలా తక్కువగా వుంటాయి కనక తొందరపడడం దేనికంటారు. మరి కొంత మంది, దున్నేవానిదే భూమి అంటే పాలేరు దున్నుతాడు. రైతూ దున్నుతాడు. వ్యవసాయం చేసే వారిలో భూమి దున్నకుండా వుండేవారెవరనే తర్కజ్ఞానాన్ని వ్యక్తం చేస్తారు. ఇలాంటి వాదనలు చేసే వారందరికీ భూస్వామ్య సంస్కరణను గురించి కొన్ని సొంత అభిప్రాయాలు వున్నాయే కాని సాంఘిక దృక్పథం లేదని ముందుగానే చెప్పుకోవలసి వుంటుంది.

దేశంలో అన్ని భూములు వ్యవసాయానికి పనికిరావు. అలాగే ప్రజలందరూ వ్యవసాయం చేయలేరు. కనక అందుబాటులో వున్న భూముల విస్తీర్ణాన్ని, మొత్తం జనసంఖ్య చేత భాగించి, తలా ఆరెకరమైనా రాదనే వాదన పరిశీలనకు నిలవదు. జనాభాలో రకరకాల వయస్సులతో వున్న పిల్లలు వుంటారు. వయస్సు మీరిన ముదుసలులూ వుంటారు. ఇల్లు కదలని స్త్రీలు వుంటారు. బస్తీలలో వుద్యోగాలు చేసుకొనేవారు, ఫ్యాక్టరీలలో కూలీలు, పల్లెలలోని రకరకాల ఇతర వృత్తుల వారు. ఇలా అనేక మంది తర్హాలవారిగా, వృత్తుల వారిగా, వయస్సుల వారీగా వుంటారు. వీరందరికీ భూములు పంచి పెట్టడమనేది ఎన్నటికీ భూస్వామ్య సంస్కరణ కాదు. అలా చేయాలని ఎవ్వరూ కోరరు.

అయితే మన దేశంలో రెవిన్యూ లెక్కలు పట్టాల వారీగా వున్నాయి. పట్టాదారుల సంఖ్య గ్రామాలవారీగా వుంటుంది. గ్రామం హద్దు మారినప్పుడు, పట్టాదారుల సంఖ్య పెరుగుతుంది. అందువల్లనే నాలుగైదు గ్రామాలలో భూవసతి వుండే చిన్న రైతులుగాని, పెద్ద రైతులుగాని రెవెన్యూ లెక్కలలో నలుగు రైదుగురు పట్టాదారులుగా జాబితాలలో కనిపిస్తారు. అలాగే సంప్రదాయంగా వున్న హక్కుల దృష్ట్యా కూడా తల్లికి, బిడ్డకు, భార్యకు, భర్తకు విడివిడిగా పట్టా హక్కులు వుంటున్నాయి. ఈ విధంగా రెవెన్యూ లెక్కలు తలసరిని వుంటున్నాయి. కాని, ఆచరణలో వ్యవసాయమనేది కుటుంబానికి సంబంధించిన వృత్తిగా వుంటున్నది. కుటుంబంలోని వారందరికీ వుండే పొలం [illegible] వ్యవసాయం [illegible] జరుగుతున్నది.

[illegible] కుటుంబ వ్యవసాయానికి [illegible] వున్న వ్యత్యాసాన్ని ముందుగా [illegible] సంస్కరణలతో మన దేశం [illegible] ప్రధానాంశం కావాలి. [illegible] వారిగా భూవసతులను [illegible] కుటుంబం అంటే ఏమిటో, [illegible] కుటుంబ సభ్యులు కాగలరో ముందు [illegible] నిర్వచనం చెప్పాలి. ఇలా చేసి [illegible] లో వున్న వ్యవసాయక కుటుంబాలున్నాయి. ఆ సంఖ్యతో అందు [illegible] భూముల విస్తీర్ణాన్ని భాగిస్తే, [illegible] సగటు కమతంగా పరిగణించడం, [illegible] న హేతుకం కాగలదు. వాస్త[illegible] వుండగలదు.

హక్కులు- పంపిణీలు

[illegible] అనేది కుటుంబ వ్యవసాయమేకాని, వ్యక్తిగత వ్యవసాయం కాదన్న వాదనను అంగీకరించిన తరువాత, భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం చేసినా, మిగులు భూములు తక్కువగా వుండగల [illegible]లకు అవకాశం వుండదు. భూవసతికి గరిష్ఠ ప్రమాణం వందల ఎకరాలలో వుండాలనే సూచనలకు వీలుపడదు. సామాన్య కుటుంబ వ్యవసాయ మనడంతోనే, ఇన్ని జతల ఎడ్లు, ఇన్ని జతల బళ్లు అనే అర్థం స్ఫురిస్తుంది. ఆ వెంటనే ప్రాంతాన్ని బట్టి ఎన్ని ఎకరాలు వుండవచ్చునో స్థూలంగా వూహించుకోవచ్చు. ఆయా ప్రాంతాల్లో అంతకు మించిన భూవసతి గలవి, అంతకు తక్కువ భూవసతిగలవి ఎన్ని కుటుంబాలు కలవో తెలిసిపోతుంది. అప్పుడు, ఎంత మిగులు భూమి అని కాక, ఎన్ని రైతు కుటుంబాలు అనే దానికి ప్రాధాన్యం వస్తుంది. కొన్ని కుటుంబాలకు అదనంగా మరి నాలుగైదు ఎకరాలు వుంటే, అది లాభదాయకమైన కమతంగా వుండవచ్చు. మరి కొన్ని కుటుంబాలకు అదనంగా వున్న నాలుగైదు ఎకరాలవల్ల, చేతికి మించిన కమతంగా వుండవచ్చు. కనక మొత్తంమీద పరిగణించవలసింది, ఎన్ని రైతు కుటుంబాలకు వ్యవసాయం చేసుకొనడంలో ఎంతగా సమానావకాశాలను భూసంస్కరణలవల్ల కలిగించామన్నదేకాని ఎంత భూమిని అదనంగా మిగిల్చి పంచిపెట్టామనేది కాదు.

సరే. ఇలా భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించారు. వ్యవసాయానికి సమానమైన అవకాశాలు చూపుతూ మధ్యమ తరగతి రైతాంగాన్ని అభివృద్ధి చేశారు. అయినా అంతటితో భూసంస్కరణలు సమాప్తమైనట్టు పరిగణించడానికి వీలులేదు. అలా భూములు పంచిపెట్టడమే భూస్వామ్య సంస్కరణల ప్రధాన లక్ష్యమూ కాదు.

కేవలం భూముల పంపిణీవల్ల జరిగేది పట్టా ట్రాన్స్‌ఫర్లు మాత్రమే అయితే అది భూసంస్కరణ అనిపించుకోదు. భూములు లేనివారికి ఎంతో కొంత భూమిమీద పట్టా హక్కు కలిగించడం భూసంస్కరణ కాదు. పట్టా హక్కు పొందిన భూమిమీద వ్యవసాయం చేయాలి. హెచ్చు పంటలు పండించాలి. అలా హెచ్చు మందిచేత ఎక్కువ పంటలు పండింపజేయడమే భూసంస్కరణల సాంఘిక లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరాలంటే, భూములమీద హక్కులకు కాక, సేద్యానికి అధిక ప్రాధాన్య మివ్వాలి. వ్యవసాయం చేయగలవారికే భూములు పంచిపెట్టాలి. అందువల్ల భూస్వామ్య సంస్కరణలకు ''హక్కు అను'' కాక ''సేద్యాన్ని'' ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి. ఈ సంగతిని గుర్తించినప్పుడు పాలేరు దున్నుతాడు. రైతూ దున్నుతాడు కూలీ దున్నుతాడు. వ్యవసాయం చేసే వారిలో భూమి దున్నకుండా వుండేదెవ్వరనే కుతర్కానికి అవకాశం వుండదు.

వ్యవసాయ మనేది కేవలం ఒక్కరు చేసేది కాదు. పంటలు పండించడమనేది కేవలం ఒక్క రైతు శక్తిమీదనే ఆధారపడి లేదు. భూమి సారవంతమైనదిగా వుండాలి. సకాలానికి వర్షాలు కురవాలి. పంట చేతికి వచ్చేవరకు గాలిపాటు సరిగా వుండాలి. ఇవి ప్రకృతిమీద ఆధారపడి వుంటాయి. వానిని రైతు మార్చలేడు. కాని భూమిని రైతు సారవంతం చేసుకోవచ్చు. అందుకు సహాయంగా ఎరువులు వున్నాయి. సకాలానికి వర్షాలు కురవనప్పటికీ, ఇరిగేషన్ సౌకర్యాలద్వారా తగు సహాయం పొందవచ్చు. ఇందుకు ప్రభుత్వం అండ కావాలి. మేలురకం విత్తనాలతో, కొత్త పద్ధతులలో పంటలు పండించాలి. ఇందుకుకూడా ప్రభుత్వ సహాయం మాత్రమేకాక ఆయా సమయాలలో కూలీల సహాయం కూడా అవసరంగా రైతుకు కావాలి. కనకనే వ్యవసాయమనేది వ్యక్తిగతం కాదు. అందువల్లనే దానిని కుటుంబపరంగా గుర్తించి కుటుంబ వ్యవసాయమని మన పెద్దలు అన్నారు. ఒక కుటుంబానికి సంవత్సరంలో కొన్ని నెలలు చేతినిండా పని చూపేవృత్తి వ్యవసాయం. అదే మన సంప్రదాయం. ఆ సంప్రదాయానికి లోబడే మన దేశంలో భూసంస్కరణలు జరగాలి.

కుటుంబ వ్యవసాయంలో, కేవలం కుటుంబంలో కొందరు వ్యక్తులు వుండి, పొలం పనిలో సహాయపడతా రనడంతో సరిపోదు. ఆ కుటుంబానికి వ్యవసాయానికి సంబంధించిన హంగులు కూడా వుండాలి. ఎడ్లు, బండి, నాగలి, కొన్ని పశువులు కనీసం ఒక పూరిపాక, ఒక నౌకరు అయినా కావాలి. ఇన్ని హంగులతో కుటుంబ పరంగా సాగేది వ్యవసాయం. ఈ హంగులు అన్నీ వుండికూడా జీవనోపాధికి కష్టంగా వున్న రైతు కుటుంబాలు ఈనాడు లెక్కకు మించి వున్నాయి. ఇలాంటి రైతు కుటుంబాలు నష్టపడకుండా చేయడమే భూసంస్కరణల ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని అంగీకరించినప్పుడు వ్యవసాయం అంటే దున్నడం, మేనేజిమెంటు చేయడం, పాలేర్లతో పని చేయించుకోవడం వంటి అర్థాలు చెప్పుకొనడానికి, వ్యవసాయాన్ని వ్యక్తిపరంగా పరిగణించడానికి ఏలాంటి అవకాశం వుండదు.

ఇక వ్యవసాయాన్ని కుటుంబ వృత్తిగా నిర్ధారణ చేసినప్పుడు, వ్యక్తిగతమైన పట్టా హక్కులకు పరిమితి ఏర్పడుతుంది. ఆచరణలో జరుగుతున్నది చట్టరీత్యా ధృవపడుతుంది. ఆచరణకు విరుద్ధంగా పట్టా హక్కులు విడిగా వున్నందున, రైతు కుటుంబాలలో ఇప్పుడు కానవచ్చే చీలికలు, వివాదాలు కొంతవరకైనా సమసిపోగలవు. ఆ విధంగా భూసంస్కరణలవల్ల కొన్ని సాంఘిక సమస్యలు పరిష్కారం కాగలవు.

పొలం-ఫ్యాక్టరీ

ఈ సందర్భంలోనే వ్యవసాయానికి, పరిశ్రమలకు వున్న వ్యత్యాసాన్నికూడా గమనించాలి. పరిశ్రమలకు ఫ్యాక్టరీ అనేది కీలకంగా వుంటుంది. ఆ ఫ్యాక్టరీలో పని చేయడం వ్యక్తిగతమైనదిగా వుంటుంది. కార్మికుడు ఒక రోజు పనికి వెళ్లకపోయినా పని సర్దుకుపోతుంది. యజమాని ఆ పని చేయవలసిన అవసరం వుండదు. కాని వ్యవసాయంలో అలా కాదు. పాలేరు పనికి రాకపోయినా, ఆ సమయంలో యజమాని నాగలి పట్టడానికి సిద్ధపడకపోయినా, పని దెబ్బతింటుంది. సమయం తప్పితే, తరుణం దాటిపోతే పంటకు నష్టం వస్తుంది. కనక కేవలం పని దృష్ట్యా చూస్తే, ఫ్యాక్టరీలలో పని వ్యక్తిగతం. పొలంలో పని కుటుంబపరం. అయినప్పటికీ పారిశ్రామికయుగ ప్రభావంవల్ల వచ్చిన వ్యక్తిగతమైన ఆస్తి హక్కులు, వ్యవసాయంలో కూడా ప్రవేశపెట్టినందువల్లనే, కుటుంబ వ్యవసాయమనేది మన దేశంలో దెబ్బతినిపోయింది. పట్టా హక్కుకు వున్న విలువ, వ్యవసాయం చేయడానికి లేకుండా పోయింది. పొలం అనేది పండించుకొనడానికి గాక, క్రయ విక్రయాలకు, పరపతి సౌకర్యాలకు వినియోగపడే ''వస్తువు''గా తయారైంది, వ్యవసాయకంగా సహజమైన విలువను, ప్రయోజనాన్ని కోల్పోయింది. ఈ స్థితిని మార్చడానికే భూసంస్కరణలు వుద్దేశించబడాలి. అంటే వ్యవసాయమే వృత్తిగా గల కుటుంబాలకు భూములపంపిణీజరగాలి. కుటుంబ వ్యవసాయం పునరుద్ధరించబడాలి. ఆ విధంగా మధ్యమ తరగతి రైతు కుటుంబాలు అభివృద్ధి కావాలి.

ఈ నాడు మధ్యమ తరగతి రైతు కుటుంబాలు పంపిణీలవల్ల దెబ్బతింటున్నాయి. పూర్వపు సంప్రదాయాల ప్రకారం కుటుంబ యజమాని జీవించివుండగా సామాన్యంగా పంపిణీలు జరిగేవి కావు. కనీసం పాతిక ముప్పయి సంవత్సరాలైనా జాయింటు కుటుంబం నడిచేది. ఇప్పుడు పది హేను, ఇరవై సంవత్సరాలు కూడా జాయింటు కుటుంబం నడవడం లేదు. పిల్లల వివాహాలు జరిగిన మరు సంవత్సరం నుంచి కుటుంబ విభాగాలు తయారౌతున్నవి. అందువల్ల సన్న రైతులు, చిన్న రైతులుగా, చివరకు భూవసతి లేక, భుక్తి గడవనివారుగా తయారౌతున్నారు. ఈ పరిణామాలను అరికట్టడానికిగాను భూవసతికి కనిష్ఠ ప్రమాణ మనేది ఉద్దేశించబడింది.

పంపిణీలవల్ల వ్యవసాయ కుటుంబాలు దెబ్బతింటూవుంటే, పంపిణీలు జరిగినా, జరగకపోయినా పాయకారీ భూస్వామ్యం అనేది పల్లెటూళ్లను మొత్తంగా దెబ్బ కొడుతున్నది. సొంతంగా వ్యవసాయం చేయని వారు, ఒక ఎకరం వున్నా వంద ఎకరాలు వున్నా, పాయకారీ భూస్వామే కాగలడు. పల్లెలో వుండే, పట్టణంలో వుండే పంటల సమయానికి తన పొలంమీద రావలసిన ఆదాయాన్ని తీసుకొని వెళ్లిపోయేవాడు పాయకారీ భూస్వామి. వీరివల్లనే కౌలుదారీ సమస్య అనేది కూడా ఏర్పడింది.

పల్లెలు-పట్టణాలు

పెద్దగా ఆస్తిపాస్తులు వున్నవారు పాయకారీ భూస్వాములుగా వుండడం సహజం. పారిశ్రామికులుగానో, వ్యాపారస్తులుగానో, డాక్టర్లుగానో లేదా విలాసాలకోసమో వారు పట్టణాలలో వుంటారు. తమ ఆదాయాలను అక్కడే ఖర్చు చేస్తారు. ఆ విధంగా పల్లెల నుంచి పట్టణాలకు వ్యవసాయాదాయం తరలిపోతున్నది.

ఇక మధ్యమ తరగతి కుటుంబాల యువకులు రకరకాల చిన్న వుద్యోగాలకోసం బస్తీలకు వెడుతూ, అక్కడి సంపాదన చాలక, భుక్తికోసం తిరిగి పల్లెలోని కుటుంబంమీద ఆధారపడుతున్నారు. ఆ విధంగా కూడా పల్లెల ఆదాయం పట్టణాలకు చేరుతున్నది.

ఇలా పల్లెల ఆదాయం పట్టణాలకు చేరడం వల్ల ఆర్థికంగా వస్తున్న కష్టనష్టాల సంగతి అలా వుంచి, పల్లె జీవితం నానాటికి కష్టమై పోతున్నది. పల్లెలలో పని చేయడానికి డాక్టర్ల కోసం, టీచర్లకోసం, రకరకాల ప్రభుత్వోద్యోగుల కోసం మనుషులను వెదకవలసిన దుస్థితి ఏర్పడుతున్నది. ఈ స్థితిని తప్పించడానికి కూడా భూస్వామ్య సంస్కరణలు తోడ్పడగలవు.

కుటుంబాల భూవసతికి గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణాలు నిర్ణయించడంతోపాటు, కుటుంబ వ్యవసాయాన్ని నిర్బంధం చేయడంతో (పట్టా హక్కులకు కాక, సొంత సేద్యానికి ప్రాధాన్య మిచ్చినప్పుడు) కనీసం విద్యావంతులలో కొందరైనా పల్లెలలో నివాసం వుండక తప్పదు. ఆ విధంగా డాక్టర్లు, టీచర్లు గ్రామాలలోనే గ్రామీణులకోసం లభ్యంకాగల అవకాశాలు ఏర్పడగలవు. కొంతవరకైనా పల్లెల ఆదాయం పల్లెల లోనే వుండి, అక్కడి సాంఘిక జీవితం కొంతవరకైనా అభివృద్ధి చెందుతుంది. యూరపియన్ దేశాల చరిత్ర ఈ విషయాన్ని రుజువు చేస్తున్నది.

పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలలో రవాణా, రహదారి సౌకర్యాలు పెరుగుతున్నకొలదీ పట్టణాలలో ఉద్యోగాలు చేసేవారికి పల్లెలలో నివసించే అలవాట్లు పెరిగాయి. రైళ్లమీద, బస్సులమీద, మోటారుకార్లమీద నలభై—ఏభై మైళ్ల దూరంనుంచి పట్టణాలకు ఉద్యోగానికి, వ్యాపారానికి వచ్చేవారు హెచ్చుమంది వుంటున్నారు. మన దేశంలో కూడా మద్రాసు, బొంబాయి, కలకత్తా వంటి నగరాలకు పరిసరాలలో పదిహేను, ఇరవై మైళ్ల వరకు పల్లెలు రకరకాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. అలాగే జిల్లా కేంద్రాలు, తాలూకా కేంద్రాల పరిసర ప్రాంతాలు కూడా (బైసిక్కిల్ పుణ్యమా అని) అభివృద్ధి చెందుతున్నాయి. ఇలా పట్టణాలకు అనుబంధంగా పల్లెలు అభివృద్ధి చెందడంలో కొన్ని నష్టాలు వున్నా, వ్యవసాయక వ్యవస్థనుంచి పారిశ్రామిక వ్యవస్థకు మార్పుచెందే మధ్య కాలంలో బస్తీల అభివృద్ధి అనే దానిని సమన్వయపరచనప్పుడు, ''బస్తీల అనాగరికత'' వల్ల యూరపియన్ దేశాలు అనుభవించిన బాధలనే మనమూ పొందవలసి వస్తుంది.

మన దేశంలో కూడా పూర్వంనుంచి వృత్తి-నివాసానికి దగ్గర సంబంధాన్ని భూము లివ్వడం ద్వారా నెలకొల్పారు. వైద్యునికి, పురోహితునికి, ఉపాధ్యాయునికి, మునసబుకు, కరణానికి, యింకా ఇతర వృత్తులవారికి గ్రామాలలో భూములు యివ్వడం ద్వారా, గ్రామంలోనే ఆ వృత్తుల వారిని (పారిశ్రామిక దేశాల మాటలో ''సర్వీసుల'' వారిని) నివసింప జేసేవారు. ఇప్పుడా పరిస్థితులలో మార్పులు వచ్చాయి. కాని, స్వీడన్ లాంటి దేశంలో యిదే సూత్రాన్ని ఈ నాడు పారిశ్రామికాభివృద్ధికి అవలంబిస్తున్నారు. పరిశ్రమలను పల్లె ప్రాంతాలలో వికేంద్రీకరింపజేసి, కార్మికులకు తలా కాస్త భూములను యివ్వడమో, లేక చాలని భూవసతి వున్న కుటుంబాలలోని వారికి ఫ్యాక్టరీలలో పని చూపడమో చేస్తున్నారు. అలా చేసినప్పుడు, మధ్యమ తరగతులకు భుక్తికి, నివాస గృహానికి గ్యారంటీ వుంటున్నది. కేవలం జీతం డబ్బుల మీదనే ఆధారపడి బతికే బస్తీ మనస్తత్వం తగ్గుతున్నది. పట్టణాలలో గృహ నిర్మాణానికి, రహదార్లకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వానికి తగ్గి, పల్లె ప్రాంతాలను అభివృద్ధి చేసే అవకాశం కలుగుతున్నది. పట్టణాలలో జీవన వ్యయం, పరిశ్రమలలో ఉత్పత్తి ఖర్చు అనేవి భారంగా తోచక, పారిశ్రామికాభివృద్ధి సులభమౌతున్నది.

మన దేశంలో కూడా భూసంస్కరణల ద్వారా కుటుంబ వ్యవసాయాన్ని పునరుద్ధరించి, పొలాలమీద పట్టా హక్కులకు కాక, సొంత సేద్యానికి హెచ్చు ప్రాధాన్యమిచ్చే ఏర్పాటు జరిగినప్పుడు పారిశ్రామికాభివృద్ధి సులభం కాగలదు. పల్లెలు అభివృద్ధి చెందగలవు. పారిశ్రామికాభివృద్ధితో పాటు జరగవలసిన వ్యవసాయక విప్లవం కూడా జయప్రదం కాగలదు.

ఈ విప్లవం వల్ల పాయకారీ భూస్వాములలో కొంతమంది వ్యవసాయ రంగంనుంచి పూర్తిగా తప్పనిసరిగా వైదొలగి పారిశ్రామికులు కాగలరు. జపాన్‌లో కూడా యిలా జరిగినందునే ఆ దేశంలో పరిశ్రమలు రకరకాలుగా గ్రామీణ పరిసరాలలో అభివృద్ధి చెందాయి. గ్రామీణులకు పని చూపగల పెక్కు రకాల చిన్న పరిశ్రమలను వీరు ప్రారంభించగలిగారు కూడా. ఇక మధ్యమ తరగతి కుటుంబాల యువకులు, ఎంతో కొంత ఆస్తి కలదు కనక, భుక్తికి ఫరవాలేదనే ధైర్యంతో ఏదో ఒక గుమాస్తా పనికి పట్టణాలకు తరలి వెళ్లడం తగ్గుతుంది. కనీసం ఆస్తికోసమైనా పల్లెలోనే వుండి కుటుంబ వ్యవసాయంలో చేరవలసి వుంటుంది. ఇలా పల్లీయులలో మానసికమైన మార్పు తీసుకొనివచ్చి, పనిమీద దృష్టి నిలిపి పట్టణాలనుంచి పొలాలకు మరలింప జేయుడానికిగాను, భూస్వామ్య సంస్కరణలు తప్పక అమలు జరగాలి.

—వి. వి. నరసింహారావు

టానిక్ ఎవరికి అవసరం?

ఆరోగ్యం కలిగివుండి దానిని ఎల్లప్పుడు [illegible]వించడానికి కృతనిశ్చయులై ఉన్నవారికి [illegible] ప్పుడే కోలుకుంటూ ఇంకా ను మంచి ఆరోగ్య[illegible] శక్తి, ఖాతుపుష్టి లోపించినవారికి. మానవ శరీరం కూడా ఒక యంత్రమే. [illegible]నికి ఆవిరి, నిప్పు, గ్రీజు ఎట్లా అవసరమో ఆ విధంగానే మానవ శరీరానికి వాతం, పిత్తం, కఫం అత్యవసరం. అవి మూడు సమానంగా ఉంటేనే జీవితం. లేకపోతే అవ్యవస్థత-వ్యాధి.

దాని తరువాత కలిగే దేమిటో—ఎవరు ఊహించగలరు?

నవరత్నకల్ప

ఇది స్వర్ణము, వెండి, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అద్వితీయమైన టానిక్.

[illegible]మైన ఆరోగ్యమును చక్కపెట్టును యనే సత్తువను చేకూర్చును.



[illegible] లేఖ వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India).
Grams: NAVRATNA

N. 3

సింధు కాల్వల నీటిపంపకం విషయంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వివాదం గురించి ప్రపంచబ్యాంకి ప్రతినిధులతో ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ యస్ కె పాటిల్ కేంద్ర ప్రభుత్వోద్యోగులు సోమవారంనాడు ఢిల్లీలో చర్చించారు

రోజుకొకతీరుగా మారిపోతున్న నాగార్జున సాగర ప్రాంతాలు

శ్రీ మాదల వీరభద్రరావు

ఆ మూడు నెలల తరువాత నాగార్జున సాగర్ ప్రాంతం చూడ్డానికి వెళ్లాను. ప్రాజెక్టు పనులు, త్వరితగతిని సాగుతున్నవి. ఇదివరకు పునాదులు మాత్రమే, ఉన్న వాటిపై భవనాలు లేచినవి. రైలు బ్రిడ్జి నిర్మాణము దాదాపు పూర్తిగా వచ్చింది. 32 ఖానాలకు 3 తప్ప పని ముగింపుకు వచ్చింది. డాము కట్టుబడి కవసరమైన సాధన సామగ్రి సమకూర్చు కుంటూ ఉన్నారు. బుల్‌డోజర్ల ద్వారా, కాల్వలు తవ్వడం సాగుతున్నది. మాచర్లనుండి రైలురోడ్డు వేయుట 11 మైళ్లు దాకా పని పూర్తగుతున్నది. బ్రిడ్జిల కట్టుబడి కొనసాగిస్తున్నారు. డీజల్ ఇంజనుల సరఫరా ఆయ్యే విద్యుచ్ఛక్తి నేడు మాచ్‌ఖండ్ ద్వారా సప్లయి చేయబోతూ వున్నారు. దక్షిణ విజయపురి, ఉత్తర విజయపురి, రెండు పట్టణాలు రూపం ధరిస్తున్నవి. మొత్తంమీద, ప్రాజక్టు ప్రారంభించిన మొదటి ఏడులోనే మహత్తరమైన మార్పు కన్పించింది. ఆఫీసర్లనుంచి కార్మికులదాకా, అనేక అసౌకర్యాల కోర్చి గూడా కష్టించి పని చేయడం కానవచ్చింది.

''ఉత్తర విజయపురి''

''డాం'' పునాదులు త్రవ్వడం 1200 అ. పూర్తి చేశారు. నదీగర్భంలో చక్కటి ''గ్రానైట్ రాయి'' బలమైన పునాదిగా వుంది. 10 అ. అంచులోతు [illegible] 20 అ. త్రవ్వవలసి వుంది. [illegible] రెండు బీచింగ్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అంటే సిమెంటు, కంకర, వీటిని కలిపి కాంక్రీటు చేసి డాము కట్టుబడికి సిద్ధం చేస్తున్నారు.

''హిల్ కాలనీ'' కొండమీద స్లాబు చేసి 600 ఇండ్లలోను 300 దాకా పూర్తయి, ఉత్తర విజయపురిలో 390 యిండ్లు నిర్మాణం గావించారు. మార్కెటు కోసం 90 యిండ్లు కట్టారు. వీటిని ''సింగిల్'' గది నెలకు రు 30 డబుల్ గదులు నెలకు రు. 50—లు చొప్పున అద్దె కిస్తున్నారు. రు. 35000 లు వెచ్చించి ఒక పెద్ద స్టేట్ బ్యాంకి పెట్టారు. పెద్ద వర్క్‌షాపులు మరమ్మతుల హాలులు గ్యారేజీ మున్నగునవి ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. లేబొరేటర్ (పరిశోధనాలయం) కట్టడం పూర్తయింది. ఇందులో ఇంజనీరింగు నమోనాలు పెట్టడం, నేలను పరిశీలించడం, మొదలగు సాంకేతిక పరిశోధనలు ఎప్పటి కప్పుడు చేస్తారు. జార్జి కల్లా ''డాం'' యొక్క మెషినరీ వర్కు ప్రారంభిస్తారు, హైదరాబాద్ వైపు పనిచేస్తున్న కూలీలు సుమారు 12000 మంది ఉంటారు. వీరు వివిధ ముఠాలుగా కొందరు ప్రయివేటు కంట్రాక్టర్ల క్రింద మరికొందరు డిపార్టుమెంటు కూలీలుగా వేరు వేరు ప్రాంతాల్లో వివిధ పనులు చేస్తున్నారు. ఒక హైస్కూలు, ఆస్పత్రి కూడా ఉంది.

''దక్షిణ విజయపురి''

'ఏ' క్వార్టర్‌లో 66 మంది ఇంజనీర్లు సూపర్ వైజర్లున్నా. 'బి' టైపు యిండ్లు 90 గుమాస్తాలకు, 'సి' టైపు మేస్త్రీలకున్నా కట్టించారు.

16 అసిస్టెంట్ యింజనీర్లకు, 6 గురు ఎగ్జికుటివ్ యింజనీర్లకు, మంచి భవనాలు నిర్మించారు. ఇదివరలో తాత్కాలిక షెడ్లులలో ఉన్నవారంతా వీటిల్లోకి ప్రవేశిస్తున్నారు. విద్యుత్పాదన జనరేటర్లు కేంద్రాఫీసులు కడుతున్నారు. పోస్టాఫీసు పోలీస్ స్టేషను [illegible] కడుతున్నారు. కో ఆపరేటివ్ స్టోర్సు ఉంది. దీనికే బాంచివిలవతలవైపు నెలకొల్పుతున్నారు. ప్రత్యేకంగా ఒక కో-ఆపరేటివ్ ఇన్స్‌పెక్టరు ను, దీని నిర్వాహణకు వేశారు. ఇచట ఒక మిడిల్ స్కూలు కట్టుటకు టెండర్లు పిలిచారు. సిబ్బందికి గాను హాస్టల్ ఏర్పరుస్తున్నారు. ఒక ఆస్పత్రి వుంది. చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యాన, ఒక లేడీడాక్టర్ నర్సులు, మిడి వైఫ్, ఉండి పని చేస్తున్నారు. ఒక ''ఐసోలేషన్'' ఏర్పాటు చేస్తున్నారు.

టనల్స్ యిదివరలో 29 అ. డయామీటర్‌తో భాగర్భంనుండి 1½ మైళ్ల పొడుగు టనల్స్ త్రవ్వుటకు నిశ్చయించి, దీని కవసరమైన డ్రిల్లింగు చేయించారు. ''డాం'' పైటున పెద్ద ప్రదర్శనలు కూడ పెట్టారు. ఇది చాలా కష్టమైనపని. వృధా ప్రయాసలతో కూడుకొన్న పనుకొన్నాము. అంతేకాదు. విదేశాలనుండి వచ్చే యంత్రాలపై యీ పని ఆధారపడి వుంది. ఈ పథకమును, మార్చి ''డాం'' ప్రక్కగా కొండను కట్టించు చేసి సింగరాయ కల గుండా, కాల్వను, మరలించే ఏర్పాటును క్రొత్తగా కనిపెట్టారు.

ఈ పరిశీలనకు ఇంజనీర్ల నెంతో అభినందించవలసి వుంది. 13 వ మైలు రోడ్డు దాటిన తర్వాత, తూర్పున అడవిలో 3 వ ఫర్లాంగు వద్ద ఒక చిన్న ''టన్నలు'' మాత్రమే చాలునని, అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. ఇచట 10 టెంట్లు వేసి డ్రిల్లింగు చేస్తున్నారు. ఇది వెనుకటి పథకంలో చేసిన ముఖ్యమార్పు. ఈ మార్పువల్ల ''టన్నల్ త్రవ్వుటకు'' ఖర్చు సుమారు 45 లక్షల రూపాయలు తగ్గినట్లు భావించవచ్చు.

దక్షిణవైపు ''కాపర్ డాం'' నిర్మాణము 40 లక్షల రూపాయలతో యిదివరకే పూర్తయింది. పునాదులు బాగు చేస్తున్నారు. ఇంత ''కాపర్‌డాం'' మరల కట్టనవసరం లేకుండానే, ఎడమ వైపు వరద వచ్చేవరకు కొంత పనిని సాగించి, రాబోవు ఎండకాలములో ''డాం'' పని చేయుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రాజక్టు పనులకు డబ్బు కేటాయింపు విషయములలో, కొంత సందిగ్ధత వచ్చినట్లు తెలిసింది. మొదటి ఏడు నిర్ణయించిన మొత్తం డబ్బు వ్యయపరచడం జరిగింది. ఈ ఏటికి గాను 1 లక్ష 50 వేలు కేటాయించినారని, అందులో 3వంతులు ఇప్పటికే ఖర్చయిపోయింది. ప్రాజెక్టు పనులు నిర్ణీత పద్ధతిని సాగుటకు మరికొంత అదనపు కేటాయింపు కావలసి ఉంటుందని తెలిసింది.

నాగార్జున కొండవద్ద ఘనన పరిశీలన మరుకుగా సాగుతున్నది. కాపర్ ''డాం'' కట్టుబడి ''డాం'' నిర్మాణ ప్రారంభంతో కృష్ణానదికి వెల్లువచ్చే ముందుగానే నది పొడ్డునున్న ప్రాంతాన ముందు కేంద్రీకరించి పనిచేస్తున్నారు. మొత్తం లోయలో త్రవ్వవలసిన ఏరియా లేవో గురుతు పెట్టినారు. ''ఆర్కి లాజికల్'' ఉద్యోగులకు అవసరమైన యిండ్లు 5, 6 వరుసలుగా కట్టారు. ఘనన పరిశీలన ఫలితంగా ఇప్పటికే చాల ప్రాముఖ్యమైనవి బయల్పడినవి. (1) విజయపురి మహా పట్టణమునకు కృష్ణనుండి మెట్లు, (2) పెద్ద రాతి గోడలు గలిగి రాజప్రసాదాల లాంటి స్టేడియం (3) బంగారు నెక్లెస్, చెవికి పెట్టుకొనే కుండలాలు మొదలైనవి ఆభరణాలు, రోమన్ నాణెములు (4) అశ్వమేధయాజనమున్న ప్రాంతాలు త్రవ్వకాల మూలంగా కనుగొనబడినవి ఇంకా విహారాలు, వస్తూపాలు, కానరావచ్చు.

ఈ లోయలో ప్రతి అంగుళము పవిత్రమైన బుద్ధుని అవశేషాలతో నిండియున్నవి. ఆంధ్రదేశ ప్రాచీన చరిత్రను రూపొందించుటలో ఇవి అత్యంత సహాయకారి కాగలవు.

నాగార్జున సాగర్ బోర్డు క్రిందనే ఈ త్రవ్వకం కార్యక్రమాలు సాగుతున్నవి. ఒక ఆస్పత్రికి, స్కూలుకు షెడ్లు వేయబడినవి. మ్యూజియం ప్రక్కనే ఉత్తరపు వైపున ఒక ''విజిటర్స్ షెడ్స్'' (యాత్రికులకు విశ్రాంతి మందిరం) ఒక దానిని నిర్మిస్తున్నారు. ఇది ఎన్నాళ్లనుండో అందరూ కావలనుకుంటున్న కోర్కె. ఇప్పటికైన నెరవేరినందులకు సంతోషించవలసినదే. మహాస్తూప విహారం దగ్గర నుండి క్రొత్త మ్యూజియం కట్టబోయే కొండపై భాగం వరకు ''ఎటవాలుగా ఒక రోడ్డు నిర్మించుటకు లక్ష రూపాయలకు టెండర్లు నిర్ణయమైంది. పని గూడా ప్రారంభమైంది.

నాగార్జున మ్యూజియం

డాం వద్దనుండి ఈ నాగార్జున మ్యూజియం వరకు వున్న సుమారు 5½ మైళ్ళ స్టీములాంచి ఏర్పాటు చేయడమా లేక మాచర్ల, నాగార్జున కొండ రోడ్డులో 11/3 వద్ద మైలు 590.00 రిజర్వాయర్‌నుండి దగ్గరగా వుండేటట్లు చేయటమా అనేది ఆలోచనాంశాలుగా వున్నవని తెలిసింది. నిండు రిజర్వాయరులో అంత దూరం ప్రయాణం చేయడంకంటే రెండవ పద్ధతే తేలిగ్గా వుంటుంది. నాగార్జున కొండ రోడ్డు కూడా చెడిపోయింది. మరమ్మతును కోరుతున్నది రోడ్డు గ్యాంగు కూలీలను తీసివేయటం సైతం ఈ శిథిలావస్థకు కారణభూతమైంది.

నాగార్జునకొండమీద మొదట్లో భవన నిర్మాణం సాగిస్తారని, తర్వాత నీటి వసతి, విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తారని, ఆ తరువాత కొత్త మ్యూజియం కట్టుబడి సాగిస్తారని తెలుస్తున్నది.

ఎత్తైన కొండపై మ్యూజియం, చుట్టు విశాలమైన లోయ అంతా రిజర్వాయర్‌తో నిండిపోవటం, ప్రకృతి రమణీయ కరమైన ఆ దృశ్యం వర్ణనాతీతంగా వుంటుంది. చక్కటి ప్రశాంత వాతావరణం, చల్లని శీతోష్ణ స్థితి కలిగివున్న ఈ ప్రదేశం ఏకాగ్రతగా వుండి, అధ్యయనం చేయుటకు, ఎంతయు తగి వుంటుంది.

ఇక్కడే నలందాలలో వలె ఒక ''రిసర్చ్'' ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయుటం అవసరం. చారిత్రక చిత్ర, కళా పరిశీలకులకు, అందుబాటులో మంచి పుస్తక భాండాగారం నెలకొల్పుట మంచిది.

ఈ నాగార్జున లోయలోని ప్రతిభాగం ఫోటోతీసి, వాటిని పురాతత్వ శాఖలో భద్ర పరచుట గూడా అవసరంగా తోస్తున్నది. కాంగర్భంలో రిజర్వాయరులో మునిగి పోయిన తర్వాత, చింతిల్లిన ఫలితం లేదుగదా. చారిత్రకులకు, ఒక వూహా చిత్రంగా వుండేటట్లు, ఈ భాగాన్నంతా ''ఫోటో ప్రదర్శనం''తో అమర్చాలి. నాణెములు, పాత్రలు, శిల్పాలు, మున్నగునవి వేరువేరు విభాగాలు చేయాలి. సాంచి సారనాథ్ మున్నగుచోట్ల, బౌద్ధ విహారాలు, స్థూపి శిలా వున్నవో అమరావతి, నాగార్జునస్తూపాలు, విహార శిలా వున్నవో, పోల్చుటకు వీలుగా, ఒకదాని పరసన మరొకటి ఏర్పాటు చేయాలి. భారత ప్రభుత్వం దీనిని గూడా ''టూరిస్టు కేంద్రంగా'' నిర్ణయించి 4 లక్షల రూపాయలు దీని వృద్ధికై వెచ్చించ తలపెట్టి నట్లు తెలిసింది. ఆ డబ్బు వెచ్చించి ఈ నాగార్జునకొండ మహా విజ్ఞాన కేంద్రంగా, మరల వెలయునట్లు చేయుట, బాధ్యత.

మాచర్లకు తిరిగి వచ్చి మహోత్సవమూ[illegible] వంకకు, చెన్నకేశ్వర, వీరభద్రేశ్వరాలయా[illegible] సందర్శించాను. అనేక సాధ్వ[illegible] లయంలోని పెయింటింగ్స్ [illegible] పోయాను. వీరభ[illegible] ముండి [illegible] వరండాలో సీలింగ్[illegible] చిత్రాలు చెక్కివున్నవి. ఇవి అజంతా కాలం తర్వాత ఆంధ్ర దేశంలో మొదటి యిల్ పెయింటింగ్స్. [illegible] చిత్రాల తప్ప ఈ దశకు సంబంధించినవి దక్షిణభారత దేశంలో మరెచటా లేవని విన్నాను. ఇటీవలనే శ్రీ హెచ్. సి. గద్రే శర్మ, ఆర్కియాలజికల్ సర్కిల్ ఆర్కి లాజికల్ సూపరింటెండెంట్ విచ్చేసి, ఈ చిత్రాలను చూసి ముగ్ధుడైనాడట. పురాతత్వ శాఖ కోరికపై వీటిని ఫొటోలు తీయించటమే కాక, జాగ్రత్తగా భద్ర పరచాలని గూడా అభిప్రాయ పడినారట.

ఇప్పటికే ఆనికాగడాల కారుచెమ, [illegible] చెడిపోయినవి. వున్న వాటిని యికనైనా భద్రపరచుటకు ''ఆర్కి లాజికల్'' డిపార్టుమెంటు వారు శ్రద్ధ తీసుకోవాలి.

ఇలా ఒక వైపు చిత్రాలు, [illegible] శాలు, మరొకవైపు నాగార్జున [illegible] విద్యుత్, పారిశ్రామికాభ్యుదయా[illegible]చిన, మన ఉజ్వల భవిష్యత్తుకు [illegible] వున్న నాగార్జునుడు, [illegible] పథంలో మెరుస్తూ వుండగా [illegible] పర్యటించి వచ్చాను.

జనతా భీమా పట్టాలు

-ప్రత్యేక సౌకర్యాల విస్తరణ

శ్రీ
పి. వి. ఎస్. రాజు
(అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్, లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ హైదరాబాద్)

జనతాసాంఘిక పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకొనే ఏటేన్నదు భీమా ఆవశ్యకత దాని ప్రయోజనాలు, భారతదేశంలో దాని విస్తరణ అభివృద్ధిని గురించి ముందుగా చెప్పవలసి వుంటుంది.

జీవిత భీమా వ్యక్తికి అవసరమగు ఆర్థిక రక్షణ కల్పించు ఒక వ్యాపార విధానము. ఇందలి ప్రయోజనములను జీవిత భీమా చేయు వ్యక్తికే గాక సమాజానికి, దేశానికి, ఆర్థిక సౌష్ఠవానికి తోడ్పడుచున్నవి. భీమా చేసిన వ్యక్తి నిర్ణీత కాల పరిమితి అనంతరము భీమా మొత్తమును తానే స్వయముగా పొంది, తన వృద్ధాప్యమును సుఖముగను, శాంతియుతముగను గడుపుకొనవచ్చును. ఇదిగాక తనపై ఆధారపడియున్న తన సంతతికి విద్యా, వైవాహిక సౌకర్యములు కల్పించి, కృతకృత్యుడై శాంతి సౌఖ్యములు పొందవచ్చును. ఆకస్మిక మరణము తటస్థించునెడ, తన దారాపుత్రులకు అనువగు ఆర్థిక రక్షణ కల్పించినవాడై, కనీస గృహస్థ ధర్మమును నిర్వర్తించుకొనగలడు.

జీవిత భీమా యీ రీతిగా వ్యక్తి లాభమునకు, కుటుంబ రక్షణకు ఉపకరించుటయేకాక, దేశ సౌభాగ్యమునకు తోడ్పడును. భీమా చేయువారు ప్రీమియముల రూపముగా చెల్లించు పైకము ఎప్పటి కప్పుడుగాని, ఒకేసారిగాగాని పట్టాదారులకు వినియోగింపబడవు. సదరు మొత్తము లన్నియు హెచ్చుగా భీమా సంస్థలలో నిలవలుగా నుండి పెట్టుబడి రూపముగా మన దేశ పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకును, గవర్నమెంటు పత్రములలోనుంచబడుటచేత దేశప్రజాహిత కార్య కలాపములకు పరోక్షంగా సహకరించుచున్నవి. కావున జీవిత భీమా వ్యక్తిగత ప్రయోజనములకే గాక, సంఘజీవనాభివృద్ధికి, దేశీయ ఆర్థిక సౌష్ఠవమునకు కూడా తోడ్పడుచుండుట గమనింపదగిన విషయం. ఇదిగాక ప్రజలలో పొదుపరితనమును అలవరచి, వ్యక్తులు తమ తమ ఆర్థిక బాధ్యతలను గుర్తించునట్లు చేయుచున్నది. అందువల్ల జీవిత భీమా సంస్థలు ప్రజోపయోగకర సంస్థలుగా పరిగణింపబడు చున్నవి.

భారతదేశంలో జీవిత భీమావ్యాపారము ప్రజలలో గల అవిద్య కారణముననూ, అనువైన ఆర్థిక స్తోమత లేకుండుటచేతనూ యింత వరకు అత్యధిక సంఖ్యాకులచే ఆకర్షింపబడి వుండలేదు. అయిననూ, గత పది సంవత్సరాలలోను—ముఖ్యముగా మన దేశ స్వాతంత్ర్యానంతరముననూ భీమా సంస్థల కృషి ఫలితముగను, జీవిత భీమా అభివృద్ధిగాంచి మన దేశ ఆర్థిక రంగమున ఉత్తమ వ్యవస్థగా రూపొందెను.

భీమా వ్యాపారము చాలభాగము వ్యక్తిగత సంస్థల హస్తగతమైయుండెను. భీమా కంపెనీల డైరెక్టర్లు, మేనేజర్లు వగయిరాలు పరిపాలనా విధానమున స్వార్థపరత్వమును చూపి, పట్టాదార్లకు నష్టము కల్గింపుటయేగాక, దేశ సౌభాగ్యమునకు ఆర్థికంగానూ, నైతికంగానూ, కొంత హాని కల్గించిరి.

భీమావ్యాపారము ప్రజోపకార సంస్థలగుట, యిందు అన్ని తరగతుల వారి ప్రయోజనములు యిమిడి యున్నవి. ఇట్టి ప్రజా సంస్థలు క్రమమైన పద్ధతిని తమ పరిపాలన నిర్వహించునట్లు చూచుట ప్రభుత్వము బాధ్యత అయివున్నది. ఇన్సూరెన్సు ఎక్వైరీ చట్టములు జీవిత భీమా కంపెనీలలో వ్యక్తుల మిగాలముగా యేర్పడ్డ ముళావారములను సమగ్రంగా అరికట్ట లేకపోయినవి. ఈ పరిస్థితులను భారత ప్రభుత్వం గమనించి, అవసరమైన పరిశీలనలు [illegible], దేశములోని జీవిత భీమా వ్యాపారమును జాతీయము గావించెను. ఈ రీతిగా జాతీయము గావింపబడిన భీమా సంస్థల ఆస్తులు, నిధులు, భీమా బాధ్యతలను గవర్నమెంటు యాజమాన్యమున నడుపబడు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ వహించుకొని, తదాది భారతదేశ జీవిత భీమా వ్యాపారమును కార్పొరేషనే, నిర్వహించుచున్నది. సుమారు 149 భీమా సంస్థలు వీటి తాలూకు ఆస్తులు, పట్టా బాధ్యతలు, నిధులు వ్యాపార నిర్వహణకు సంబంధించిన సిబ్బంది, ఆఫీసర్లు వగైరాలు సదరు కార్పొరేషనులో చేరి. యావద్భారత దేశమునకు లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషను ఏకైక జీవిత భీమా సంస్థగా ఏర్పడెను.

జాతీయము చేయు సందర్భంలో ప్రభుత్వం వారు ఆఫీసర్లకు సిబ్బందికి వారివారి వేతనములకు, యితర ప్రయోజనములకు ఎట్టి లోపములు జరుగకుండునట్లు హామీ యిచ్చారు. ఆరీతిగనే ప్రజాహితమును గుర్తించి వ్యక్తుల దురాచార దుష్పరిపాలనా విధానములకు గురియై దివాలా స్థితిలో నున్న భీమా కంపెనీల పట్టాదార్లకు కలిగిన సుమారు 70 లక్షల రూపాయల లోటును తామే పూర్తిచేసి పట్టా ప్రకారము పూర్తి క్లెయిములను యిచ్చుటకు హామీ యిచ్చిరి.

జాతీయమైన భీమా కంపెనీలకు షేరు హోల్డర్లుగా నుంటూ ప్రొప్రయిటర్లుగా వున్న వాటాదార్లకు తృప్తికరమైన పరిహారమును న్యాయసమ్మతముగా యేర్పాటు చేసిరి. ఈరీతిగా భారతదేశములో జీవితభీమా వ్యాపారము జాతీయము గావించి ప్రపంచమున ఆర్థికంగాను, రాజకీయంగాను, ఎంతో అభివృద్ధి చెందిన దేశములకు, ప్రజా పరిపాలనా విశ్వాసము మన ప్రభుత్వం బుజువు చేసెను.

వ్యాపార లక్ష్యాలు

జీవితభీమా వ్యాపారము యీ క్రింద ఉదహరించిన ప్రధాన ఆశయాలతో జాతీయం గావించబడినది.

''జీవితభీమా'' ఏ కొంత మందికి మాత్రం ప్రయోజనకారిగాక భారత ప్రజా బాహుళ్యమునకు అందుబాటులో వుండవలెను. అనగా జీవిత భీమా పట్టణ వాసులకు, ఉద్యోగస్థులకు, వ్యాపారస్థులకేగాక, గ్రామవాసులకు, వ్యవసాయకులకు, కార్మికులకుకూడా ఆర్థికరక్షణ సౌకర్యాలు కల్పించి, వారిలో పొదుపరి తనమును అభివృద్ధి చేయువలసి వున్నది. భారతదేశ ప్రజలలో సగటున 100 కి ఇద్దరుకూడా భీమాచేసివుండరు. అనగా 36 కోట్ల భారతీయులలో 45 లక్షల మంది మాత్రమే జీవిత భీమాను పొంది యుండిరి. ఇక అమెరికాలో వ్యక్తికి రు. 8,500 ల వరకు సగటున భీమా కలదు. ఇంగ్లండులో రు. 2,800 వరకు పరిమిత కలదు. కాని మన దేశములో వ్యక్తికి సగటున రు. 30 కంటె మించిన జీవిత భీమా

(మిగతా 7 వ పేజీలో)

దిం నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్,

379, నేతాజీ రోడ్డు, మద్రాసు-1.

దిగువవాటికి డిస్ట్రిబ్యూటర్లు:

స్కోడా	ఇంజన్లు, జెనరేటింగ్ సెట్లు, బాట్లింగ్ మరియు తయారీ ఎక్విప్‌మెంటు.
సిగ్మా	వ్యవసాయిక మరియు పారిశ్రామిక పంపులు.
మెటొకోవ్	కొయ్యపని యంత్ర సామగ్రి.
డేవిడ్‌బ్రౌన్	ట్రాక్టర్లు మరియు పనిముట్లు.

దిం ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము: 1907) హెడ్డాఫీసు: మద్రాసు.

మీ నిలవలను మా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లలో పెట్టుబడి చెయ్యండి

వడ్డీరేటు 1957, జులై 1 నుంచి సాలుసరి 2½% కు పెంచబడినది

ఇకనే తేదీనుంచి వడ్డీ లెక్కగట్టుటను గురించి ఇప్పుడున్న నిబంధన మార్చబడినది. ఇప్పటినుంచి నెల 6 వ తేదీకి కడపటి పనిదినమునకు మధ్య అక్కౌంటులో ఉన్న కనీసపు నిలవమీద వడ్డీ లెక్కగట్టబడును.

సెక్రటరీ, డి. వి. పార్థసారథి.



ఆన్ బత్తీలు కొనేవారికి వివిధ బహుమతులు ఇచ్చెదము

వివరములకు వ్రాయండి:

సారధి పర్ఫ్యూమరీ వర్క్స్

గనిగార్ పేట, బెంగుళూరు-2.

తారాబలం-చంద్రబలం

1957 జూన్ 16 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 22 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

మేషంలో కేతువు, వృషభంలో బుధుడు, మిథునంలో సూర్య శుక్రులు, కర్కాటకంలో కుజుడు, గురువు 19 వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల వరకు సింహంలో, తరువాత కన్యలో, తులలో రాహువు, వృశ్చికంలో శని, చంద్రుడు మకర, కుంభ, మీన, మేషాలలో.

° ° °

బంగారు ధర ఈ వారం మొత్తంమీద తేజీగా ఉంటుంది. 19, 22 తేదీలలో మాత్రం మందీ రాగల అవకాశాలు ఉన్నవి.

° ° °

వేరుశనగ పప్పు, నూనె ధరలు 16, 17, 18 తేదీలలో తేజీగాను, 19, 20, 21, 22 తేదీలలో మందీగాను ఉంటవి.

మేషం: [అశ్విని, భరణి కృత్తిక 1 వ పా.]

ఈ వారం మొదటి సగం అంతా బాగానే ఉంటుంది. ఈ కాలంలో మీ మాటకు అనుకూలంగా సహాయం చేసే స్నేహితులు ఎక్కువగా దొరుకుతారు. మీలో ఉన్న వ్యవహారపు ప్రజ్ఞ ఈ సమయంలో మీకు, ఇతరులకు కూడా ఉపయోగపడుతుంది. ఏ విషయంలోను లోటు పడకుండా పెద్ద బాధ్యత కల సంఘ కార్యాలను, శుభ కార్యాలను నిర్వహించగలుగుతారు. స్థిరాస్తి లేవాదేవాలలో వారం చివర రోజులలో కొంత నష్టం రాగల సూచనలు ఉన్నవి. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. అధికారులవల్ల సహాయం జరుగుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో లాభకరమైన మార్పులు వస్తవి. 16, 17 తేదీలలో ప్రయాణాలు, డబ్బు చిక్కులు.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

మీరు మీ పరివారాన్ని నమ్మి బాధ్యత గల పెద్ద కార్యకలాపాలను పైన పెట్టుకొని ముందుకు అడుగు వేస్తూవుంటే మీ పరివారంలోనివారే చాటు మాటున మీకు అపకారం చేయటానికి ప్రయత్నిస్తారు. ఈ విషయంలో మీరు తగినంత జాగ్రత్తగా ఉండటం అవసరం. మీరు అనుకొని ఉండని కోర్టు వ్యవహారాలు కొన్ని తల ఎత్తే సూచనలు ఉన్నవి. అయితే, వీటిలో చివరకు అనుకూలత కలుగుతుంది. కుటుంబంలో ముఖ్య ఆప్తులకు కొందరికి అనారోగ్యాలు చేయటం, కొందరితో కలతలు రావటం జరుగుతుంది. స్థిరాస్తి విషయంలో ప్రోత్సాహకరమైన సూచనలు కనబడుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో వృద్ధి, స్థిమితం వస్తవి. 20, 21 తేదీలలో ప్రయాణాలు, డబ్బు చిక్కులు, పుణ్య కార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

...ం. బాగా వుంది. అందువల్లనే, ...బాధ్యత గల పెద్ద వ్యవహారాలలో మీరు ...అవసరం లేకుండా మీ తరపున ...ఉన్న ఆప్తులు కొందరు బాధ్యత ...సహాయం చేస్తారు. ఏ సందర్భం లోను తొందరపడి ఎవరికీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేయవద్దు. మీరు మాటలలో తొందరపడితే డబ్బు నష్టపడవలసి వస్తుంది. అంతులేని కోరికలతో, ఆలోచనలతో మనస్సుకు విశ్రాంతి ఉండదు. మీరు ఇతరులకు ఉపకారం చేయటానికి పాటుపడతారు. కాని, అందువల్ల మీరు చివరకు నిందలు, నిష్ఠూరాలు పొందవలసిందే కాని, ఇంకొక ప్రయోజనం ఏమీ ఉండదు. ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. వ్యాపారంలో కొత్త మనుష్యులు చేరుతారు. 17, 18 తేదీలలో వృత్తి, శుభ కార్యాలను గురించి ప్రయాణాలు, సంతానంవల్ల సంతోషం.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

మీరు శ్రమపడుతూ, ఇతరులకు సహాయం చేస్తారు. మీ వల్ల డబ్బు సహాయం పొందినవారు కాని, మాట సహాయం పొందినవారు కాని మీకు అవసరమైన సహాయంలో కొంచెమైనా ఉపకరించరు. ఈ వారం మీరు ఒక దూర ప్రయాణం చేస్తారు. అయితే, తిరుగు ప్రయాణం మీరు పెట్టుకున్న కార్యక్రమం ప్రకారం నెరవేరదు. పిల్లల శుభ కార్యాలు మీరు ప్రయత్నించకుండానే అంది వస్తవి. స్థిరాస్తిమీద, వాహనాలమీద యంత్రాల మీద ఎక్కువగా డబ్బు వ్యయపరుస్తారు. కోర్టు వ్యవహారాలు ఇంకా అనామతుగానే ఉంటవి. కారణం లేకుండా నిందలు వచ్చిపడుతవి. 20, 21 తేదీలలో మనసు కుంగిపోవటం, నష్టం వచ్చే పనులు చేయటం, డబ్బు చిక్కులు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం చాలా చికాకుగా ఉంటుంది. ఒకనాడు మీరు కల్పించుకున్న వూహాల ఆనందం అంతా ఇప్పుడు మాయం అయిపోతుంది. కొన్ని ముఖ్య ప్రయత్నాలలో దిగక ముందు ఉన్నంత ఉత్సాహ లక్షణాలు తీరా ఆ ప్రయత్నాలలో దిగిన తరువాత కనబడవు. వ్యాపార, ఉద్యోగాల మార్పులకోసం మీరు చేసే ప్రయాణాలు, వడే శ్రమ, పెట్టే ఖర్చులు పెద్ద ప్రయోజనవంతంగా ఉండవు. స్థిరాస్తి వల్ల నష్టం రాగల అవకాశం ఉంది. వ్యాపారంలో భాగస్థులవలె ఉండేవారు తగాదా లాడుతారు. మీరు మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకొనవలసిన అవసరం ఉంది. ఉద్యోగంలో ఆదాయ, గౌరవాలు పెరుగుతవి. 18, 19 తేదీలలో ప్రయాణాలు, తీరని మనో వేదన.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

గత నాలుగైదు వారాలకన్నా ఈ వారం కొంత అనుకూలంగా కనబడుతుంది. గొప్పవారి మాట సహాయంతో మీ ఉద్యోగంలో అవసరమైన అనుకూలతలు కలుగుతవి. డబ్బు చిక్కు తగ్గుతుంది. చుట్టాలు, స్నేహితులు ఎక్కువగా సహాయం చేస్తారు. ఇంట్లో శుభ, సంతోష వాతావరణం నిండి ఉంటుంది. స్థిరాస్తిని అమ్మే ప్రయత్నాలు ఒక నిర్ణయానికి వస్తవి. అయితే, ఆ ప్రయత్నాలు కొంత ఆలస్యంమీద ఫలిస్తవి. అతి వేడివల్ల జ్వరం, కురుపులు మొదలైన ఉపద్రవాలు సంభవిస్తవి. వారం ప్రారంభంలో పుణ్యకార్యాలు జరుగుతవి. 16, 17 తేదీలలో కుటుంబంలో నష్టాలు, కలహాలు, దేవతా భక్తి.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం యోగప్రదమైన వారం. మీరు ప్రారంభించిన ప్రయత్నాలు ఈ వారం చాలవరకు పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నవి. డబ్బు పెద్ద మొత్తాలుగా చేతిలోకి వస్తుంది. వచ్చినది వచ్చినట్లుగా పూర్తిగా ఖర్చు అయిపోతుంది. శుభ, సంతోష కార్యాలు నెరవేరుతవి. ఈ నిమిత్తంలో దూరపు ప్రయాణాలు చేస్తారు. అప్పులు ఇవ్వటం, తేవటం—ఈ సందర్భాలలో ఈ వారం చాలా జాగ్రత్తగా ఉండటం అవసరం. స్థిరాస్తిని, విలువగల వస్తు వాహనాలను వృద్ధి చేసుకోటానికి ఈ వారం అనుకూలంగా ఉంటుంది. వ్యాపార, ఉద్యోగాలలో గత అయిదారు వారాల కన్నా ఈ వారం ప్రోత్సాహదాయకంగా ఉంటుంది. 20,21,22 తేదీలలో డబ్బు చిక్కు, అనారోగ్యం, తగాదాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గత రెండు మూడు వారాలకన్నా ఈ వారం కొంత మేలుగా ఉన్నట్లే కనబడవచ్చు. కాని, ఇది పూర్తిగా మంచికాలం అని చెప్పటానికి వీలులేదు. ఇంకా చిక్కులు, ఖర్చులు, ఆవేదన, ఆందోళన వెంటాడుతూనే ఉంటవి. ఏ విషయంలోను స్థిమితం చిక్కదు. ఇంకా ఒకటి రెండు వారాలపాటు మనస్సును చిక్కపట్టుకొని ఓర్పుతో ఉంటే ఇప్పుడు ఉన్న ఇబ్బందులు అన్నీ క్రమంగా తొలగిపోతవి. దైవికంగా ఒక గొప్ప స్నేహితుడు దొరుకుతాడు. అతను మీకు బహు ఆత్మీయుడుగా ఉంటాడు. ఇది జరగటానికి కొద్ది ఆలస్యం అవుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కనపడదు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు రాగల సూచనలు కనబడుతవి. 21, 22 తేదీలలో తెలియని వ్యవహారాలు, చదువు సంధ్యలమీద అధిక శ్రద్ధ, వ్యాపార ప్రయత్నాలు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

కుటుంబంలో శాంతి తక్కువ. కొన్ని సమయాలలో ముఖ్య వ్యక్తుల మధ్య మనస్పర్థలు కలుగును. పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. శుభ, సంతోష కార్యాల సమయాలలో అనుకోని తగాదాలు వస్తవి. ఉన్నట్లుండి దూరపు ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇన్ని చికాకులు వస్తున్నా వీటి సన్నిపాటినే నిగ్రహించుకొంటూ వీరు ముందుకు అడుగు వేస్తూ ఉంటారు. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో తొందరపాటు పనికి రాదు. తొందరపాటువల్ల డబ్బు వ్యర్థంగా ఎక్కువగా ఖర్చు అవుతుంది. అప్పులతో విరోధాలు వస్తవి. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటవి. వ్యాపార, ఉద్యోగాలలో మంచి మార్పులు రాగల సూచనలు కనబడుతవి. 17, 18, 19 తేదీలలో పిల్లలను గురించి ఆందోళన, అనారోగ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఈ వారం కూడా బాగా ప్రోత్సాహదాయకంగా ఉంటుంది. మీరు చేసే దూరపు ప్రయాణాలవల్ల శ్రమ ఏర్పడినా, వెళ్లిన ఆలోచనలు, పనులు తృప్తికరంగా నెరవేరుతవి. మీ బుద్ధిబలం, శరీర శ్రమ రాణింపుకు వస్తవి. సాటివారిలో మాన, మర్యాదలు పెరుగుతవి. ఈ సమయంలో ఉన్న గ్రహబలాన్ని బట్టి మీ చేతిలోకి పెద్ద మొత్తాలుగా చాలా డబ్బు వచ్చే అవకాశాలు ఉన్నవి. ఆ డబ్బు సక్రమంగా, ఉపయోగకరంగా ఖర్చు అయ్యేటట్లు చూచుకొనండి. అధికారులవల్ల అనుకూలత తక్కువ. కాబట్టి వ్యవహార సందర్భాలలో వీలున్నంతవరకు రాజీ పద్ధతులను అనుసరించటం మంచిది. పిల్లల శుభ కార్యాలు నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో గత నెలలో తలయెత్తిన చికాకులు ఈ వారం సర్దుబాటు అవుతవి. 21, 22 తేదీలలో శుభ, పుణ్య కార్యాలు, డబ్బు చికాకు, ప్రయాణాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ప్రయాణాల సందర్భాలలో చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం కనబడుతున్నది. ఆరోగ్యం చెడవచ్చు, లేదా దొంగలు మొదలైన వారివల్ల చిక్కులు రావచ్చు. ముక్కూ మొగం తెలియని వ్యక్తులతో తగాదాలు రావచ్చు. ఇది గాకుండా డబ్బు నష్టపడే సూచనలు కనబడుతున్నవి. వృత్తి, ఉద్యోగాలలో సౌఖ్యం తక్కువ. శ్రమ ఎక్కువ. ఎంత ఓర్పుతో ఉంటున్నా, రాతగని వారితో కలహాలు వస్తవి. రక్తంలో బలం తగ్గుతుంది. తద్వారా అనారోగ్యాలు ఏర్పడుతవి. లౌకిక రాజకీయాల సంబంధంలో అనుకూల వార్తలు వింటారు. ఉన్నత హోదాలలో ఉండే వ్యక్తులు ఒక రిద్దరు గొప్ప ఆదరాభిమానాలు చూపుతారు. శుభ, పుణ్య కార్యాలు నెరవేరుతవి. 20,21 తేదీలలో డబ్బు చిక్కులు, అసౌఖ్యవంతమైన గౌరవ మర్యాదలు.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

గత వారంలో మీరు ప్రారంభించిన ప్రయత్నాలు ఈ వారం చాలావరకు కార్యరూపానికి వస్తవి. మీరు ఎదురుచూచిన పెద్ద మొత్తపు డబ్బు ఎక్కువ శ్రమ లేకుండానే మీ చేతికి వస్తుంది. స్థిరాస్తి, స్థిరంగా రాబడి వచ్చే ఆధారాలు ఏర్పడుతవి. గొప్ప గౌరవ హోదాలలో ఉండే వ్యక్తులు మీకు స్నేహితులు అయి, కావలసిన సహాయం చేస్తారు. పిల్లల ఆరోగ్యం గురించి ఈ వారం ఎక్కువ జాగ్రత్తగా ఉండటం అవసరం. ఈ వారం రెండవ భాగంలో దూరపు పుణ్య క్షేత్రాలకు ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో పరిస్థితులు ప్రోత్సాహవంతంగా మారుతవి. వ్యాపారంవంటి వృత్తిలో అంత ప్రోత్సాహదాయకంగా ఉండదు. 16, 17, 18 తేదీలలో శుభ కార్యాల నిమిత్తంగా ప్రయాణాలు, డబ్బు రాబడి, కొద్ది అనారోగ్యం.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి. బాలాజీనగర్, మ॥ దాసు-14.

శ్రీ లక్ష్మీ భవన్
1-2/222, వాల్ టాక్స్ రోడ్,
మద్రాసు - 3.
Phone: 3240 Grams: SUKHLODGE
లాడ్జింగ్
ఆధునిక సౌకర్యములతో స్వంత ఇంట్లో మాదిరి మకాం చేయవచ్చును.
దివ్యమైన భోజనము
పి. ఆర్. మోహనరావు, ప్రొప్రయిటరు.

బొల్లి మహాపాడు
చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటీ
కేటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కో
గోపాలపురం, తూ॥గో॥జిల్లా రిజిష్టర్డు

బి. వి. ఎస్. సి. డిగ్రీపొందుటకు విద్యావిధానము

బాపట్ల, మద్రాసు నందలి వెటర్నరీ కాలేజీలలో బి. వి. యస్. సి. డిగ్రీ కోర్సుకు ప్రవేశము పొందుటకై ఆంధ్ర అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశపు దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటర్నరీ కాలేజి, బాపట్ల, గుంటూరు జిల్లా వారికి 26—6—1957 తేది సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు పంపవలెను.

0.50 నయాపైసలు మనియార్డరు ద్వారాగాని, లేక రొక్కంగాగాని కాలేజి ఆఫీసు పనివేళలలో చెల్లించి గాని దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ గల సెట్టు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటర్నరీ కాలేజి బాపట్ల, గుంటూరు జిల్లా వారినుండి పొందవచ్చును. చెక్కుగాని పోస్టలు ఆర్డరుగాని అంగీకరింపబడదు. అభ్యర్థులు 9"×4" పరిమాణము గల కవరుపైన తమ అడ్రసు వ్రాసి 0.06 నయాపైసలు పోస్టు స్టాంపు అంటించి ప్రిన్సిపాలుకు పంపవలయును. నిర్ణయించిన తేదీ తరువాతగాని లేక లోపాలతో వచ్చిన దరఖాస్తులుగాని సాధారణముగా నిరాకరింపబడును.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర వెటర్నరీ కాలేజి బాపట్ల.

రూపవాణి

హాలీవుడ్ చలన చిత్రాలలో బాల నటీ నటులు

హాలీవుడ్‌లో బాలనటీనటులు పెక్కు చిత్రాలలో పాల్గొంటున్నప్పటికీ వారి విద్యాభ్యాసం విషయంలో శ్రద్ధాసక్తులు పూర్తిగా వహించబడుతూవుంటాయి.

18 ఏళ్లలోపు పిల్లలను హాలీవుడ్ నిర్మాతలు తమ చిత్రాలలో నటించడానికి ఎన్నుకొంటే వారి సంరక్షణకు, విద్యాభ్యాసానికి అనేక కట్టుదిట్టాలు చెయ్యబడతాయి. వారు వారానికి వేలాది డాలర్లు సంపాదిస్తున్నా రోజుకు స్టుడియోలో వేషం వెయ్యడంతోపాటు నాలుగు గంటలు చదువుతున్నారు.

మామూలుగా పాఠశాలలో చెప్పే చదువంతా స్టుడియోలోనే వీరికి చెప్పడానికి లాస్ ఏంజెల్స్ ఎడ్యుకేషన్ బోర్డులో అర్హత, యోగ్యత సంపాదించుకున్న ఉపాధ్యాయులు వీరితో కూడావుండి చదువు చెబుతూ వుంటారు.

డోనాల్డ్ ఓ కానర్, షెర్లీ టెంపుల్, మికీ రూనీ మున్నగు వారంతా తమ బాల్యంలో స్టుడియోలో వేషధారణతోపాటే విద్యాభ్యాసం కూడా సాగిస్తూ వచ్చారు.

రిచర్డ్ ఇయర్, బిల్లీ చాపిన్, టామీ రెట్టిగ్‌ల విషయంలో ఈ నాడు యిదే జరుగుతూ వుంది.

11 ఏళ్ల ప్రాయం గల ఇయర్ 'ఫ్రెండ్లీ పెర్స్వేషన్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఇతని చదువు విషయంలో ఎంత జాగ్రత తీసుకొనబడుతూ వున్నదో తెలుసుకొంటే, హాలీవుడ్‌లో బాల నటీనటుల సంరక్షణకు ఎంత శ్రద్ధ వహించబడేదీ విదితమౌతుంది.

కాలిఫోర్నియా శాసనాలను బట్టి రిచర్డ్ రోజంతా స్టుడియోలో పనిచేస్తున్నపుడు కూడా "షెట్స్," మధ్యనే తన పాఠాలు చదువుకొంటూ వుంటాడు. "ఫ్రెండ్లీ పెర్స్వేషన్" చిత్రంలో గారీకూపర్, డరోతీ మెక్‌గైర్‌లు అతని తలిదండ్రులుగా నటించే దృశ్యంనుంచి రిచర్డ్ పరుగెత్తుకుపోవలసి వుంటాడు. అతడు ఆ దృశ్యంనుంచి తిన్నగా తన పాఠాలగదిలోకే పరుగెత్తాడు.

"ఇక్కడ ఏం నేర్చుకుంటావు?" అని ప్రశ్నిస్తే "చరిత్ర, లెక్కలు, సారసత్వం, రాజ్యాంగ విషయాలు" నేర్చుకొంటాను. పిల్లలందరూ ఎలాగూ అవి నేర్చుకోవలసేవున్నారుగా" అంటాడు రిచర్డ్.

ఆతనికి గత రెండు సంవత్సరాలనుంచి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డరోతీ గ్రీవ్స్ నతి ఆతడు కాలిఫోర్నియా వెస్ట్‌వుడ్‌లోని పాఠశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థులతో సమానంగా, చదువును కొనసాగిస్తున్నాడని అన్నది. సెంట్‌పాల్‌లోని అతని పాఠశాలకు, స్టుడియోలోని రిచర్డ్ ఇయర్‌కు సన్నిహిత సంబంధాలు వున్నాయి. ప్రతి సోమవారం అతని తల్లి బడికి వెళ్లి, ఆ వారంలో చెప్పబోయే పాఠాలు, లెక్కలు, చరిత్ర అన్నీ వ్రాసుకువస్తుంది. ఈ పాఠాలన్నీ ఆ ఉపాధ్యాయురాలు చెబుతుంది. అతని విద్యాభ్యాసంపై ప్రతి వారం ప్రభుత్వ విద్యాశాఖకు, పాఠశాలకు నివేదికలను అందజేస్తుంది.

పాఠాలలో వెనకబడిపోతే స్టుడియోలో పని చెయ్యడానికి ఇవ్వబడిన "పర్మిట్" ఉపసంహరించబడే ప్రమాదంవుంది. కాని యితని విషయంలో అటువంటి పరిస్థితి ఎప్పుడూ ఏర్పడలేదు.

గోళ్లు కొరుక్కోవటం ఎక్కువ అలసటకు చిహ్నం కనుక రిచర్డ్ గోళ్లు కొరుకొనడం వంటి పనులు ఏమైనా చేస్తాడేమో అని కూడా పాఠశాల అధికారులు తెలుసుకొంటూ వుంటారు.

భోజనల విషయంలో కూడా చాలా జాగ్రత వహిస్తారు. సరిగా మధ్యాహ్నం 12-30 కు భోజనానికి వెళ్లాలి. ఎనిమిదిగంటలపని పూర్తికాగానే స్టుడియోనుంచి వెళ్లిపోవాలి. ఇంటికి వెళ్లిపోగానే అతడు తోటిపిల్లలతో ఆడుకొంటాడు.

హాలీవుడ్‌లోని బాలనటీనటులందరి విషయంలోను కూడా యిదేపద్ధతి అవలంబింపబడుతూ వుంటుంది.

మనదేశంలో కూడా పిల్లలతో ఫిల్ములు తీసేటప్పుడు యింతజాగ్రత, యింత సంరక్షణ చెయ్యడానికి యత్నించడం అభిలషణీయం.

'—స్క్రీన్'లో వ్యాసం ఆధారంగా.

చిత్రజగతి

రిపబ్లిక్ పిక్చర్స్‌వారు శ్రీ నాగేశ్వరరావు, రేలంగి, సి. యస్. ఆర్, రమణారెడ్డి, డాక్టర్ శివరామకృష్ణయ్య మున్నగువారితో తయారు చేస్తున్న 'పెళ్లి సందడి' చిత్రం సగం వరకు పూర్తి అయింది. ఈ చిత్రానికి శ్రీ యోగానంద్ దర్శకులు. శ్రీ సముద్రాల రాఘవాచార్య మాటలు, పాటలు వ్రాస్తున్నారు. శ్రీ ఘంటసాల సంగీత దర్శకులు.

* * * *

శర్వాణివారు అమరనాథ్, కృష్ణకుమారి, సూర్యకాంతం మున్నగువారితో 'అక్కాచెల్లెళ్లు' చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

శ్రీ ఏ. ఎస్. ఫిలింస్‌వారి 'భక్త రామదాసు' చిత్రం చాలవరకు పూర్తి అయినట్లు తెలుస్తున్నది.

ఈ చిత్రానికి సంభాషణలు శ్రీ యడవల్లి వ్రాస్తున్నారు. పర్యవేక్షణ శ్రీ సముద్రాలవారు నిర్వహిస్తున్నారు.

శ్రీ నాగయ్య, రామశర్మ, శ్రీమతి కన్నాంబ, సూర్యకుమారి, ఎం. కుసుమకుమారి మున్నగువారు నటిస్తున్నారు.

న్యూఢిల్లీ, జూన్ 14—జూన్ 20 వ తేదీన భోపాల్ ...లో కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే భారీ ఎలక్ట్రిక్ యంత్రపరికరాల ఫ్యాక్టరీకి వాణిజ్యశాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం జరుపుతారు.



ఫిలిం డైరెక్టర్ శ్రీ బి. యస్. రెడ్డిగారికి గుంతకల్లు సంస్కార కళా మందిరంవారు ఇటీవల సన్మానం చేశారు

నటుడు, నాటక రచయిత

-సంఘంలో వారికిగల స్థానం

రచన
శ్రీ పి. యస్. రామారావు
(బి. ఏ.; ఎల్. ఎల్. బి.)

ఒక కళకు సంఘ జీవితంలో గల సంబంధాన్ని, ప్రజాభిరుచినిబట్టి ఆ కళోపాసకులకు సంఘంలో గౌరవ, ప్రతిపత్తులు ఏర్పడుతుంటాయి. దేశ, కాల, పరిస్థితులు ప్రజల ఆర్థిక, సాంఘిక వ్యవస్థలలో కలిగే మార్పులను అనుసరించి వారి అభిరుచులు కూడా మారుతుంటాయి. సువిశాలమైన మన భారత దేశంలో ఒక రాష్ట్రంలోని ప్రజల, వేరొక రాష్ట్రంలోని ప్రజల అభిరుచులలో ఈ వ్యత్యాసం ప్రత్యక్షంగా కలిపిస్తూనే వుంది. నాటక కళకు మెదడు, హృదయంలాంటి వారైన నాటక రచయిత, నటుంకు ఈ నాటి సంఘంలో గల స్థానం ఇదమిత్థమని తేల్చే ముందుగా అనాదినుంచీ ప్రజలకు నాటక కళపై ఎటువంటి అభిమానం, ఆదరణ వున్నదీ, నాటక రచయితా, నటుడూ విశ్వ సాంస్కృతిక, కళా జీవిత రంగాలలో విశిష్ట స్థానాన్ని ఎలా ఆక్రమించిందీ పరిశీలించటం అవసరం.

ఐరోపాఖండం

ఐరోపా ఖండంలో ... మొదటగా నాటక సాహిత్యాన్ని సృష్టించుకొన్న... ఈజిప్టు, గ్రీకు దేశాలు. వీరిలో క్రీస్తుపూర్వం. 41వ శతాబ్దం నాటికే గ్రీకునాటకాలుఒక విశిష్ట రూపాన్ని,రచనాశిల్పాన్ని పెంపొందించుకున్నాయి. ఆనాటి సోఫోక్లిస్, యూరిపిడీస్, అరిస్టోఫేన్స్ వంటి రచయితలు వ్రాసిన నాటకాలు నేటి విశ్వసాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని అందుకుని ప్రపంచంలోని నాగరికదేశాల్లోనూ ప్రచారంలో వుండడానికి నాటి సంఘం వారికి చూపిన ఆదరణ, ప్రభుత్వం వారి కిచ్చిన ప్రోత్సాహమే కారణం. ఏటేటా జరిగే "డయొనీసియస్"ఉత్సవాల్లో ప్రభువనక, బానిసనక అందరూ పాల్గొనే వారు. ఉత్సవాల్లో వినోద కార్యక్రమం ప్రధాన భాగాన్ని ఆక్రమించేది. బృందగానం (కోరస్)తో ప్రారంభమైన నత్యకార్యక్రమం నాటక రచనకు దారి తీసింది. ప్రతి ఏటా ఉత్సవం నాలుగురోజులూ నాటకపోటీలు జరిగేవి. ఈ పోటీ నాటక ప్రదర్శనకు, బహుమతి ప్రదానాని కయ్యే ఖర్చు ధనికులు భరించేవారు.

కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిని నియమించేది. ప్రదర్శనలు చూసి ఆనందించటానికి విదేశ రాయబారుల్ని ఆహ్వానించటమేకాకుండా ఖైదీలను కూడా విడుదల చేసేవారు. ఉత్తమ నాటకాలకూ, నటులకూ బహుమతీ ప్రదానం జరిగేది. ఆదిలో విషాదాంతాలకే ఈ గౌరవం లభించినా, అరిస్టోఫెన్సు కాలం నాటికి మోదాంతాలకుకూడా ఈ బహుమతిప్రదానం జరిగేది.

రాజాదరణ

నాటి ప్రభువులు రచయితల్ని, నటుల్ని చేరదీసి పోషించే వారు. ఒక పోటీ నాటక ప్రదర్శనంలో తన అభిమాన నటుడు ఓడిపోయినందుకు అలగ్జాండరు తానుగెలిచిన సామ్రాజ్యంలో కొంత భాగం శత్రు అధీనమైనంతగా బాధపడ్డాడట. వేరొక ప్రదర్శన సమయంలో తన పోషణ క్రింద నున్న నటుడు చేసిన పొరపాటుకు విధింపబడిన జుల్మానా 10 బంగారు నాణాలను తానే స్వయంగా చెల్లించాడట.

నాటక రచయితలు వాక్స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా అనుభవించారని, రాజుల్ని సయితం విమర్శించే భావ స్వాతంత్ర్యం వారి కుండేదనీ అరిస్టోఫేన్స్ వ్రాసిన మోద నాటకాలు పరిశీలిస్తే తెలుస్తుంది.

నాటక కళ ప్రజలకూ, ప్రభుత్వానికీ ఇంత ఆదరణీయమైనప్పుడు నాటక రచయిత, నటుడు ఆ నాటి సంఘ జీవితంలో ఒక విశిష్టతమైన స్థానాన్ని ఆక్రమించారని చెప్ప నవసరం లేదు.

నటాధిక్యం

నాటక ప్రదర్శనలు ప్రజా జీవితంపై చూపే ప్రభావం గాఢమైనదన్నట్టే రచయితకన్నా నటుడు ప్రజలకు అధిక ఆదరణీయుడైనాడని, రానురాను నటుల పలుకుబడినిబట్టి నాటక రచయితకుకూడా గౌరవ ప్రతిష్ఠలు ఏర్పడునని అరిస్టాటిలు తన గ్రంథంలో వ్రాసుకొన్నాడు. ఈ నాటకాధిక్యం రచయితకు విసుగు, విరక్తి కలిగించి నాటక రచనా వ్యాసంగానికి నిరుత్సాహకరంగా పరిణమించినదని కూడా ఆయన పేర్కొన్నాడు.

ఏస్కిలస్, సోఫోక్లిస్ వంటి రచయితలు తమ నాటకాల్లో తామే వేషధారణ చేసేవారని, కంఠస్వరం క్షీణించి... సోఫోక్లిస్ నటనా వృత్తినుండి విరమించుకొన్నాడని వ్రాయబడింది.

అంధకారయుగం

గ్రీకు, రోమన్ రాజ్యాల పతనానంతరం ... నాటక కళ ... రచయిత, నటుడు సంఘ జీవితంలో ప్రాధాన్యం కోల్పోయారు. దీనికి ... నాటక కళ మతాధికారుల వశంగతం కావటమే. క్రీస్తు సంబంధమైన కథలను, స్వర్గ, నరక దృశ్యాలను చర్చిలలోను, ఆరు బయట ప్రదర్శించే వారు. నటులు సమూహాలు(గిల్డ్)గాఏర్పడిదేశాటనచేస్తూ జీవితాలను వెళ్లబుచ్చేవారు. పదవ శతాబ్దంలో ఇంగ్లండులోని మత ఛాందసులు ఈ నటుల గుంపులను "దేశ ద్రిమ్మరులు, భ్రష్టులు"అని ఆక్షేపించే వారు. నాటక రచయిత, నటుడు సంఘ జీవితంలో ఎటువంటి స్థానమూ ఆక్రమించలేకపోగా వారికిగౌరవమర్యాదలుకూడాకరువైపోయాయని చరిత్రను పరిశీలించగా తెలుస్తోంది. అందువల్లనే ప్రపంచ నాటక చరిత్రలో దీనిని "అంధకార యుగము"అని అంటారు.

కళపై దురాక్రమణ చేసిన మత ఛాందసత్వం యూరప్ ఖండంలో పదిహేడవ శతాబ్దం వరకు కూడా సంఘ జీవితంలో పాతుకుపోయింది. దీనికి కారణం జర్మనీ దేశంలో ఉత్తర బవేరియాలోని "ఒబేరామర్గో"అనే గ్రామ ప్రజలే. వీరు క్రీస్తు జీవిత గాథను నాటక రూపంలో ప్రచారం చేయటానికి జీవితాలను కైంకర్యం చేశారని, పదిహేడవ శతాబ్దంలో ఈ ప్రదర్శనలు విశేష ప్రజాదరణ పొందాయని తెలుస్తోంది.

ఈ మత ప్రాబల్యానికి తోడు రచయితలు నాటకాలను విరివిగా వ్రాయటం మానుకొన్నారు. దానితో 'కామెడియా డెలార్టే' వంటి నాటక సంఘాలు నాటక ప్రతి లేకుండానే అప్పటికప్పుడు సంభాషణలుకల్పించి నాటక ప్రదర్శనలిచ్చేవారు. కాని ఈ నటులు నిరక్షరాస్యులు కావటం వలన సంఘంలోని విద్యావంతులు, ధనంతులు వీరిని ఆదరించే వారుకాదు.

నూతన ఉద్యమము

మత ప్రచారంలో విసిగెత్తిపోయిన ప్రజానీకం పదహారు, పదిహేడు శతాబ్దాలలో నాటక కళను ఇంకొక విభిన్న మార్గం పట్టించింది. వ్యాపార వాణిజ్యాలలో విశేష ధనాన్ని ఆర్జిస్తున్న ప్రజలు విలాస జీవితానికి అలవాటు పడ్డారు. ప్రజాభిరుచికి అనుగుణ్యంగా షేక్స్పియర్, మోలియర్ వంటి రచయితలు రమణీయ, అద్భుత నాటక రచనకు ఉపక్రమించారు. ప్రజలలో తిరిగి నాటక కళపట్ల సానుభూతి, ఆకర్షణ ఏర్పడ్డాయి. నాటక రచయితకు సంఘంలో తిరిగి ఒక ప్రత్యేక స్థానం సమకూరింది. 19 వ శతాబ్దం వచ్చేసరికి నటుడు కూడ సంఘ జీవితంలో విశిష్ట స్థానాన్ని ఆక్రమించుకొన్నాడు.

అభిప్రాయ భేదాలు

కాని రాను రాను గ్రీకు యుగంలో లాగునే ప్రజలలో నటుడి పలుకుబడి, గౌరవం హెచ్చిపోసాగాయి. డేవిడ్ గారిక్, హెన్రీ ఇర్వింగ్ వంటి నటులు ప్రదర్శన శాలలలో కిరీటంలేని రాజులైనారు. నాటక ప్రతిస్క్రిప్టుని కూడా వారు తమ ప్రతిభకు అనుగుణ్యంగా మార్పులు చేసికోవడము మొదలు పెట్టారు. ఈ మిడి మిడి అధికారం చాలా మంది నాటక రచయితలు సహించలేక పోయారు. షా వంటి రచయిత తననాటకాలలో ఒక్క అక్షరం కూడా మార్చటానికి అనుమతించలేదు. రచనలో కూడా ఇబ్సన్, చెకోవ్, స్ట్రిండ్‌బర్గ్, షా, ఓనీల్ వంటి రచయితలు, స్వంత అభిప్రాయాలను వ్యక్తం చేయటం మొదలు పెట్టారు.

రాజీ

నాటక రచయితకు, నటుడికీ కలిగిన ఈ అభిప్రాయ భేదాలు అనతికాలంలోనే సర్దుబాటు చేయబడ్డాయి. కాని, పిట్ట తగవు పిట్ట తగవు పిల్లి తీర్చినదన్నట్టుగా వీ రిరువురి మధ్య రాజీ కుదిర్చిన వ్యక్తి ఇరువురి ఆధిక్యతను తానే చెలాయించడము మొదలెట్టాడు. ఇతనినే పాశ్చాత్యులు 'రీగిసర్' (దర్శకుడు) అన్నారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన నాడు మొట్టమొదటగా జర్మనీ దేశంలోని 'డ్యూక్ ఆఫ్ మెనింజన్.' ఈ ఉద్యమ ఫలితంగా సంఘంలో నాటక రచయిత, నటుడు గాక 'దర్శకుడు' అనే వేరొక వ్యక్తికి కూడా స్థాన మేర్పడింది. కాని నాటక ప్రదర్శనలో నటుడు తన ప్రత్యేకతను కోల్పోయి యంత్రంలో ఒక భాగంగా తయారయినాడు. స్టానిస్లావిస్కీ, డాంచెంకో వంటి వ్యక్తులకు ఈ నట పతనము సహింపరానిదైంది. వారు 'మాస్కో ఆర్టు థియేటరు' సంస్థాపనము చేసి నటుడికి, రచయితకూ తిరిగి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు.

నాటక రచయిత, నటుని మధ్య ఇన్ని కీచులాటలు ఏర్పడినా సంఘంలో వారి పలుకుబడిమాత్రం క్షీణం కాలేదు. అది ఈనాటికీ కూడా అధికతరం మౌతూనే వుంది. నేటి పాశ్చాత్య దేశాలలో జాతీయ నాటకశాలలు స్థాపించబడి నాటక రచయితకు నటునికీ సంఘ జీవితంలో ప్రత్యేకస్థానం, గౌరవ ప్రపత్తులు ఏర్పడుతున్నాయి.

మనదేశంలో

భారత దేశంలో నాటక కళ గ్రీకు కళయంత ప్రాచీనమైన దైనప్పటికీ నాటక రచయిత, నటుడు సంఘ జీవితంలో ఎటువంటి ప్రాతినిధ్యం వహించేవారు, దేశ కాల పరిస్థితులతోపాటు వారి పురోభివృద్ధి ఎలా జరిగిందీ తెలిపే సమగ్రచరిత్ర లభ్యం కావటము లేదు. ప్రాచీన ఆలంకారికులు నాటకాన్ని దశరూపకాల్లో చేర్చారు. దానికి కావ్యత్వాన్ని ఆరోపించి 'కావ్యేషు నాటకం రమ్యమ్' అని నాటక రచయితను సాహిత్య ప్రపంచానికి సార్వభౌమను చేశారు. అందువలననే కాళిదాసు, భవభూతి వంటి మహాకవులుకూడా నాటక రచన చేసి తరించారు. సంస్కృత నాటక రచయిత ప్రజాబాహుళ్యంచే ప్రస్తుతింపబడక పోయినా కళాప్రియులైన రాజులు ఈ కవులను ఆదరించిపోషించారు. కాని వీరు రచించిన నాటకాలు ఎంతవరకు ప్రదర్శన యోగ్యంగా వుండేవీ నాటి ఆనాడు ప్రదర్శించిన నటులకు సంఘ జీవితంలో ఎలాంటి స్థానం కల్పించబడింది. ఇత్యాది వివరాలు తెలియటం లేదు.

సంస్కృత నాటక ప్రదర్శనాలు కాలాంతరపురాలకే అంకితం చేయబడి సామాన్య ప్రజానీకానికి స్వప్నలోకసందర్శనం కావటంవలనసంస్కృతనాటకాలు వెనుకబడడంతోనే ఈ కళ కూడా ప్రజానీకంచేత విస్మరింప బడినదని తెలుస్తుంది. అంతేగాక, ఆ నాటకాలలో ఉపయోగింప బడిన భాష జన సామాన్యానికి అర్థం కాకపోవటంవలన రాజప్రాసాదాలు దాటి ఈ కళ బయటకు వ్యాపించలేక పోయింది. భరతముని వంటి నాట్యాచార్యులు దీనికితోడుగా నటునికి అనేక కట్టుదిట్టాలు ఏర్పరచినారు. నటుడు తాను ధరించిన పాత్ర అవస్థను అనుకరించటమే గాని నిజ ఉద్రేకానుభూతులతో పాత్రకు రస వ్యాఖ్యానముచేసే హక్కు లేదని వీరు సిద్ధాంతీకరణం చేశారు.

దేశంలో అరాజకం

దేశం అతి విశాలమైనది కావటం వల్ల, సుస్థిరమైన ఏకరాజ్యం స్థాపించబడలేక పోవటం వలన పరస్పర కలహాలు, విదేశీయుల ఆక్రమణలతో ప్రజా జీవితం సంక్షుభితమై పోయి కళలు అడుగంటాయి. నటవృత్తి రానురాను నీచవృత్తిగా భావింపబడి నటుడు సంఘంచేత పంక్తి బాహ్యుడుగా కూడా పరిగణింపబడ్డాడు. ముసల్మానుల రాజ్యకాలంలో నాటక కళ పూర్తిగా విస్మరింపబడి నాటక రచయిత, నటుడు సంఘ జీవితంలో స్థావరం కోల్పోయారు. 'ఈస్టిండియా కంపెనీ' దేశంలో స్థిర సామ్రాజ్యాన్ని స్థాపించేవరకు ఈ అయోమయ స్థితి నాటక రచయిత, నటుడు ఎదుర్కోక తప్పింది గాదు. కాని జానపదులు మాత్రం ఈ కళను ఆదుకొని నిలవ నీడ కల్పించడానికి ఆంధ్రలోని"యక్షగానాలు", వంగదేశంలో 'జాత్ర'లు, మహారాష్ట్రలోని "లావణి", పవాడలు," సౌరాష్ట్రలోని 'భవై' ప్రదర్శనలు, అరవదేశంలోని 'కురవంజి' లాటి ప్రదర్శనాలు. పదిహేనవ శతాబ్దం నాటికి యక్షగానాలు విజయరాఘవ, రంగాజమ్మ వంటి రాజకుటుంబీకుల ఆదరాభిమానాలను పొందాయని తెలుస్తోంది. కాని ఈ ప్రదర్శనాలను నాటకాలుగాపరిగణించటానికి వీలులేదు.

పునర్జీవనం

1795 వ సంవత్సరంలో 'లిబిడావ్' అనే రష్యను వ్యాపారి ఒక ఆంగ్ల నాటకాన్ని బెంగాలీ భాషలో అనువదించి కలకత్తాలో మొట్టమొదటిసారిగా ప్రదర్శింప జేశాడు. అప్పటినుండీ దేశంలో నూతన చైతన్యం, నాటక కళకు పునర్జీవనం కలిగాయని చెప్పక తప్పదు. రచయితలు ఆదిలో ఆంగ్లేయ, సంస్కృత నాటకాలను అనువదించినా ఈ కళ త్వరలోనే ప్రజామోదాన్ని పొందగలిగి, స్వతంత్ర నాటక రచనకు ప్రోత్సహించినది. బెంగాలులో శ్రీ మధుసూదన దత్తు, టాగూరు, గిరీష్ చంద్రఘోష్, మహారాష్ట్రంలో శ్రీ మామావరేర్కర్, గుజరాత్‌లో చంద్రవదన మెహతా, ఆంధ్రలో శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులు మొదలైనవారు స్వతంత్ర నాటక రచన చేసి ప్రజామోదాన్ని పొందారు.

ఆంధ్రదేశంలో నాటకోద్యమం

ఆంధ్రదేశంలో మొట్టమొదటగా ప్రజాదృష్టిని నాటక కళపై మరల్చింది,ధార్వాడకంపెనీ వారు. ఈ కంపెనీ 1895 వ సంవత్సరంలో రాజమండ్రిలో స్థావరం ఏర్పరచుకొని శ్రీ జోషి ఆధ్వర్యం క్రింద ఇచ్చిన ప్రదర్శనలు శ్రీ కందుకూరి, చిలకమర్తి వంటి కవులను నాటక రచనకు ప్రోత్సహించాయి. స్వయంగా సంఘ సంస్కరణలో ఆసక్తిగల పంతులుగారి వంటి వక్తులు 'పంక్తిబాహ్యులని' యీసడింపబడ్డ నటులను ఆదరించి, చేరదీసి, తగిన శిక్షణ ఇప్పించి వారికి సంఘ జీవితంలో ఒక వ్యక్తిత్వాన్ని సమకూర్చారు. ప్రభుత్వంలో పలుకుబడి, పద్య రచనలో ఉపజ్ఞ కలిగిన వారవటంచేత ఈ నాటక రచయితలకు సంఘంలో గౌరవ మర్యాదలలో ఎటువంటి లోటూ కలుగలేదు. కాని నటుడు 19 వ శతాబ్దం ఆఖరి భాగంలో ప్రారంభమైన ఈ ఉద్యమంలో ఎటువంటి పాత్ర నిర్వహించాడు, సంఘంలో అతనికి ఎటువంటి పలుకుబడి వుండేదీ అన్నది విచారించటం అవసరము.

విద్యావంతులు, ధనవంతులు అయిన యువకులు ప్రారంభ దశలో నటించడం వలన నటవృత్తిని జీవన పోషణకుగా వారు స్వీకరించక పోవటం వలన సంఘంలో వారికి ఎటువంటి పరాభవం జరుగలేదు. శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులు, టంగుటూరి ప్రకాశం, పింగళి లక్ష్మీకాంతం, గోవిందరాజుల సుబ్బారావు, బందా కనకలింగేశ్వర రావు మొదలైన విద్యావంతులు పూనుకొని ఈ కళను ఉద్ధరించి నట వృత్తిని ప్రజాదరణీయం చేశారనటంలో అతిశయోక్తి ఏమీలేదు.

వృత్తి స్వీకరణ

1910, 20 సంవత్సరాల మధ్య నాటక కళ పొందిన విశేష ప్రజాదరణ చూసి మైలవరం, నత్యవోలు, మొగల్తూరు జమీందారులు నటులకుకూడా జీత భత్యాలిచ్చి... ఆ ఘట్టంలో ...యం జరిగినట్లు లోకప్రఖ్యాతిగాంచిన... ఏర్పడింది. ... నటులు ... అనేక మంది ... ఆకర్షించి ... అనేక మంది ... రంగాన్ని విసర్జి... చెయ్యటం మొదలు పెట్టారు.

ప్రస్తుత పరిస్థితి

ప్రజలకు వినోదం సమకూర్చటమే కాక విద్యావంతులను చేయడానికి గూడా ఉపయోగిస్తుందని ప్రజా ప్రభుత్వం గుర్తించాయి. రష్యాలో జరిగిన ... ప్రజా ప్రభుత్వం స్థాపించబడగానే లెనిన్ "కళాశాల" నేర్పరచి దానికొక ప్రత్యేక మంత్రిని నియమించాడు. దేశాభివృద్ధికీ, జాతి పురోగమనానికి పథకాలు, ప్రణాళికలు ఎంత అవసరమో నాటి పక్రమ నిర్వహణకు సంపూర్ణ సహకారాన్నిచ్చే కళా హృదయము ప్రజలకు ... అంత అవసరమని అతను గుర్తించాడు. ఒక జాతి సౌభాగ్యం, నాగరికత ఆ దేశంలోని నాటక ప్రద

(మిగతా 3 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

ర్శన శాలలో ప్రస్ఫుటమవుతాయి—అనేది కల్లబొల్లి సామెత కాదు. పశ్చిమ బెంగాల్, సౌరాష్ట్ర ప్రభుత్వాలు నాటక కళకు, సంఘ జీవితానికి గల అన్యోన్య సంబంధాన్ని, సన్నిహితను గుర్తించి ఆ కళా పోషణకు రచయితలకు, నటులకు శిక్షణనిచ్చే 'ఏకాడమీ' లను స్థాపించి కళోద్ధరణకు పాటుపడుతున్నాయి.

వైద్యశాలలు విద్యాలయాలు, ఆనకట్టలు, నిర్మాణం దేశ అభివృద్ధికి ఎంత అవసరమో ప్రకృతికీ, మానవునికీ సంబంధము జేసి జీవితానికి రసవ్యాఖ్యానం చేసే నాటక రచయిత, నటునకు గూడ స్థావరమైన ప్రదర్శనశాలలు నిర్మింపబడిననాడే నాటక కళ వృద్ధి పొందుతుంది. అప్పుడే నాటక రచయితకు, నటునికి సంఘంలో ఒక సుస్థిర స్థానం ఏర్పడుతుంది. ఆ పనిని "సంగీత, నృత్య, నాటక ఏకాడమీ" వంటి ప్రభుత్వ సంస్థలూ, రాష్ట్ర ప్రభుత్వాలూ నాట్యకళాపరిషత్తులు కొనసాగించాలి. "ఇది ముందు ఇది తర్వాత" అనే విచక్షణ భావంతో సమస్యలను పరిష్కరింపటం మానవునుండి మనస్సును, హృదయాన్ని వేరు చేయటంఅవుతుంది. రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్నరోజులలో గూడ అమెరికా, ఫ్రాన్సు, ఇంగ్లాండు, రష్యా వంటి దేశాలలోని ప్రజలు కళ, సాంస్కృతిక రంగాలలో ఏ విధంగా ముందడుగు వేసిందీ ఆ దేశ చరిత్రలు పరిశీలిస్తే తెలుస్తుంది.

యుద్ధ భయాలతోను, సంసార సంక్షోభాలతోను, నిరుద్యోగ సమస్యలతోను సతమతమయ్యే సామాన్య ప్రజానీకానికి సంగీతం, నృత్యం, నాటకము వంటి కళలు వారిలో జీవితంపట్ల ఉత్సాహాన్ని పెంపొందింపజేసి ఒకరినొకరు సరిగా అర్థం చేసుకొని విశ్వ సౌభ్రాత్రం పెంపొందించుకోవటానికి ఎంతైనా అవసరము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా త్వరలోనే సంగీత, నృత్య, నాటక ఏకాడమీని స్థాపించి అనుభవజ్ఞులు, పెద్దలు, విద్యావంతులైన వారిచే దానిని నిర్వహింపజేసి నాటక రచయితకూ, నటునికి సంఘంలో సుస్థిరస్థానాన్ని కల్పించటం సంఘ శ్రేయస్సుకు అవసరం. ఇంజనీరు, డాక్టరు, లాయరు వలెనే నాటక రచన, నటన గౌరవనీయమైన వృత్తులుగా పరిగణింపబడాలి.

కావలెను
సరసమైన ప్రీమియం రేట్లుగల మోటార్ ఇన్సూరెన్సుకు ప్రాతినిధ్యం వహించుటకు ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఫీల్డు ఆఫీసర్లు, ఏజంట్లు కావలెను.
వివరములకు:
MR. C. J. COLE,
The Motor Owners' Mutual Insurance Co., Ltd.,
103, Sarojini Devi Road, Upper Flat,
Secunderabad.
Madras Branch: 375, ESPLANADE, MADRAS-1.

జగత్ ప్రఖ్యాతిగాంచిన
శ్రీ రామజోగి ఆయుర్వేద నిలయము
(రిజిష్టర్డు)
పిఠాపురం, తూర్పు గోదావరి జిల్లా వారి
కుష్ఠారి

రిజిష్టర్డు రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
భావాజీగారి మూలికా వర్ప్రసాదము. సత్యములేని గొప్ప మందు. అనేక యోగ్యతా పత్రములు బడసినది.
గుణము:—బొల్లి, సమస్త మేహపొడలు (మచ్చలు), తిమ్మిరి, దురద, దద్దుర్లు, చర్మవ్యాధులు, దద్దుర్లు, చర్మము మొద్దుబారి చేతివ్రేళ్లు, ... మొదలగు కఠిన మహా చర్మవ్యాధులను నివారణ చేయుటలో ప్రసిద్ధిగాంచిన రాజము. వెల మందు సీసా రు. 5
పై ట్రేడ్‌మార్కు ఫోటోగల భావాజీగారిచే మా కుపదేశింపబడిన సిద్ధ మూలికలను, మాచే శాస్త్రీయముగ తయారుచేయబడిన 254 రకముల ఆయుర్వేద ఔషధములను యీ దిగువ బ్రాంచీ లన్నిటియందు లభించును. కేటలాగు, సలహా ఉచితము.
బ్రాంచీలు: 1. అనకాపల్లి, 2. నర్సీపట్నం, 3. ఏలేశ్వరం, 4. కిర్లంపూడి, 5. రామచంద్రపురం, 6. రాజమండ్రి (మెయిన్‌రోడ్డు), 7. భీమవరం, 8. ఏలూరు, 9. గుడివాడ, 10. గన్నవరం, 11. బెజవాడ (ఇంచిపేట), 12. గుంటూరు (అరండల్‌పేట 1 వ లైను), 13. నరసరావుపేట, 14. ఖమ్మంమెట్టు (కస్పా బజారు), 15. జగ్గయ్యపేట (కృష్ణాజిల్లా) 16. మాచర్ల (గుంటూరుజిల్లా). ఏజన్సీ:—చోడవరం

వ్యాసపీఠం

వర్ణ వ్యవస్థలోని దుర్నయాలు ★ ★ ★

మన వర్ణ వ్యవస్థ అనాటిదీ ఈనాటిదీ కాదు. తద్వారా జరిగిన దుర్నయాలూ అన్నీ యిన్నీ కావు.

ఆ వ్యవస్థ ధర్మబద్ధం కాదనీ, జన్మతః కాక కర్మతః మనుష్యుల ఉచ్చ నీచాలు ఏర్పడుననీ ఎదురు తిరిగి విమర్శించినవారూ చాలకాలంనుంచే వస్తున్నారు.

మనుష్యు లందరూ ఒకటే అనే కాదు, "శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః" అన్నంత దాకా వెళ్ళిన సర్వ సమదర్శనంతోపాటూ మన సాహిత్యంలో ఉన్నాయి.

ఉంటేనేం వానితోబాటూ—

"భూతానాం ప్రాణినః శ్రేష్ఠాః
ప్రాణినాం బుద్ధి జీవినః
బుద్ధి మత్సు నరా శ్రేష్ఠాః
నరేషు బ్రాహ్మణాః స్మృతాః".
(మనుస్మృతి 1-96)

వాక్యాలూ ఉన్నవి.

తొట్టతొలుత వృత్తులనుబట్టో, ఆర్యానార్య విభేదాలనుబట్టో ఏర్పడినా, తర్వాత తర్వాత నికరంగా, నిశ్చితంగా జన్మతః బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లనే చతుర్వర్ణాలూ ఏర్పడినవి.

ఆ ఏర్పాట్లు వాళ్ళటివలది కాదు. ఋగ్వేదంలో దాదాపు తుది ఘట్టంలో చేరిన దనుకునే దశమ మండలంలోని పురుష సూక్తంలోనే ఎలా ఉయితేనేం ప్రస్తావితమై ఉన్నది.

ఆ తర్వాత క్రీస్తుశకం ఆరంభంలో వెలువడిన దనుకునే మనుస్మృతిలో స్పష్టంగా ఉటంకితమైనది. ఇక తర్వాతి స్మృతుల మాటా, ధర్మ శాస్త్రాల మాటా చెప్పనక్కరలేదు.

అన్నిటా—మనం దాచుకొనే లాభంలేదు—బ్రాహ్మణాధిక్యమూ, శూద్రుల అధస్థితి వాక్రువ్వబడినది. అంతేకాదు వేదోక్త కర్మలన్నీ ద్విజ త్రయానికే, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకే పరిమితమై శూద్రులకు నిషిద్ధములైనవి.

ఇలాంటి స్థితిలో జాతి కుల మత విద్వేషాలు రెచ్చిపోవడం, సర్వనాశన హేతువన్న సత్యం గ్రహించిన పెద్దలు ఈ వ్యవస్థ నెదుర్కోవడమూ జరిగినది.

బౌద్ధం పూర్తిగా శ్రుతి స్మృతి వాక్యప్రమాణాన్ని అంగీకరించక, ప్రవర్తనపైనా శీలంపైనా తన దృష్టిని కేంద్రీకరించి, మనుష్య నిర్మాణం యజ్ఞ యాగాది క్రతు కర్మపరతలో గానీ, వర్ణాశ్రమ ధర్మ పరిపాలనలో గానీ లేదని [illegible] ... [illegible] వ్రాసికొన్నది.

[illegible] వాలు ముందే [illegible] దం ప్రబోధించే అనేక గీతాలను [illegible] వేసే వారు. భక్తి ప్రవర్తన [illegible] హనతులని చాటి [illegible] ంబం కూడా [illegible] ం నశించే వరా వాదులు ఏ కులమైనా [illegible] విర్వహించేవారు పరమ పూజ్యులేనని [illegible] లో వున్నా వారికే శూద్రులలోనే [illegible] అస్పృశ్యులయినా—ఉన్న కులాల మండి [illegible] భూములు. [illegible] గ్రహించిన జంగమ దేవ [illegible] కవలకుండిపోతే పరమపూజ్యులనీ వాక్కి [illegible] న హేమెడలికా వైదిక కర్మానుష్ఠా [illegible] వుండగలగా ధూలనూ పాటిస్తున్న నాటి [illegible] గురువులతో పేర్లు పెట్టి [illegible] వి.

[illegible] నది కు [illegible] స్పష్టంగా జాతి మత కుల విభేదాలు [illegible] ఒప్పుకోనివారు అజాగరికులుగా భావించే [illegible] ఏది.

[illegible] ఇంత గత చరిత్రకల వర్ణ వ్యవస్థ విష [illegible] ఎవరు ఏ కుల విభేదాలను ప్రోది [illegible] వారన్నా, ఎవరు ఏ కులాన్ని కించపజచారన్నా [illegible] కు ఏ కాలానికి చెందిన వారు? అప్పటి పరి [illegible] తు లేమిటి? అని పరిశీలించడం తప్పనిసరి అవు [illegible] న్నది.

ఇలాంటి చారిత్రిక దృష్టితో కాక, మోదం [illegible] గా చూస్తే అలా వ్రాసిన ప్రతివారూ [illegible] ఈ అనాహూతాలకు మూలకారణులే [illegible] అలాంటి దృష్టి న్యాయం కాదు.

[illegible] నిరవశేష పూర్వకమైన [illegible] తోనే మన విలాంటి అంశ [illegible] పలం.

[illegible] నే శంకరులు కొందరు వేద [illegible] ద్రులకు అనర్హతస్సు పాటలను [illegible] వ్రాసిన శ్రీ గోపదేవ్ కరపత్రం [illegible]

[illegible] రణము—శంకర భగవత్ [illegible] లు, ఒక పరీక్ష, రచన—పండిత గోపదేవ్, ప్రకాశకులు—ఆర్యసమాజము, కూచిపూడి, తెనాలి తాలూకా.

వేదాంత దర్శనానికి మూలాధారమైన ఉత్తర మీమాంసకు శంకర భగవత్పాదులు విరచించిన శారీరక భాష్యంలోని "శూద్రులు వేదము వినరాదు, చదువరాదు, ధారణ చేయరాదు" అన్న [illegible] లను ఖండిస్తూ శ్రీ గోపదేవ్ ఈ కరపత్రం [illegible]

[illegible] యణ రచితమైన ప్రసిద్ధములైనవి [illegible] సూత్రములు. వీనికే ఉత్తర మీమాంస [illegible] పూర్వ మీమాంసా కర్మ విచారం [illegible] "బ్రహ్మ జిజ్ఞాసా" అని ఆరం [illegible] మీమాంస బ్రహ్మ విచారం చేస్తుంది. [illegible] అట్టిదైన వేదాంత దర్శనాని [illegible] కలకు శ్రీ శంకర భగవ [illegible] భాష్యం రచించి అద్వైత [illegible] సారు. ఆ భాష్యానికి వాచస్పతి [illegible] మొదలైన అనేకులు అనేక వ్యాఖ్యలూ, [illegible] టీకలూ అనంతంగా వ్రాసినారు. [illegible] గున కున్న ప్రథమ బ్రహ్మ సూత్రం [illegible] కరుడే—కనీసం మిగిలి ఉన్న దదే. [illegible] ప్రయోజనమేమో మన వెరు [illegible]

గ్రంథంలో బ్రహ్మ విచారం కాక అందలి ప్రథమాధ్యాయంలో తృతీయ పాదంలో ఉన్న 34—38 సూత్రాలు మాత్రమే ప్రస్తుత విమర్శకు సంబంధించినవి.

ఈ అయిదు సూత్రాలకూ అప శూద్రాధికరణం అని భాష్యకర్త పెట్టిన పేరు. శూద్రులకు వేదపఠన నిషేధం వాని తాత్పర్యం.

ఆ సూత్రాలలో శూద్రుడన్న పేరు లేదు గానీ సూత్రాలన్న చెప్పుడూ అలా అధ్యాహరించుకోవలసినవే కదా.

"శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్ స్మృతేశ్చ" అన్న సూత్రం స్పష్టంగానే కొందరిని వేదశాస్త్ర వచనాలనుండీ దూరం చేస్తున్నది.

ఇంతకూ పైని భాష్యంలో శంకరులు దీనిని కల్పించినాడనీ, "శూద్ర జన్ములయెడ బ్రాహ్మణాచారులకు గల యసూయ, ద్వేషము నీయధికరణము చెప్పక చెప్పుచున్నది. శంకర స్వాములవంటి యాచార్యులకు శూద్ర జన్ముల యెడ నెంతటి ద్వేషమున్నదో స్పష్టముగా తెలిసుకొనవలయునిని—" అంటూ గోపదేవ్‌గారు, వేదం వింటే చెవులలో సీసం కరిగి పోయవలసినది—మొదలగు వాక్యములను ఉటంకించినారు. ఎంతకాలము మానవుల నిట్లు వంచింపగలరని ప్రశ్నిస్తున్నారు?

ఇలాంటి జాతి విద్వేషం తప్పన్నది నేడెవరూ కాదనలేరు. కానీ ఇదంతా అనిష్టానికి పాత్రుడు లచ్చిగాడు—అన్నట్లు శంకరులమీద త్రోయడం దేనికి?

శంకరులు 8 వ శతాబ్దిలోని వాడు. అప్పటి బౌద్ధాదులను ఖండించి, తిరిగి వైదిక ధర్మం ప్రతిష్ఠించినవాడు. లోకమంతా మాయాకల్పితమనీ, బ్రహ్మ సత్యమనీ, ఆ మాయ జ్ఞానం వల్లనే తొలగిపోతుందనీ, ఆ మాయావాగురనుండి విడివడగానే జీవుడు—ఆత్మ పరమాత్మ స్వరూపమై పోవునని అద్వైతం ప్రవర్తింప జేసినవాడు.

మరి ఆయన ఈ సూత్ర వ్యాఖ్యాన సందర్భంలో అంతదాకా ఉన్న స్మృత్యుక్తిశతములైన వానినే ఉటంకించడం తప్పితే అందుకు తగిన, అందులోనే అనుస్యూతములై ఉన్న వానిని వివరించడం తప్పితే, స్వయంగా పన్నిన కుట్ర ఏమీ నాకు కన్పించడం లేదు.

అసలీ వర్ణ వ్యవస్థ అతి దారుణంగా అనాటికి ముందేవాతో ఉన్నది. క్రీస్తుశకం తొలి ఏండ్ల లోనిదని పరిశోధకు లందరూ అంగీకరించిన మనుస్మృతిలో ఇంతకంటె దారుణంగానే ఉన్నది.

"శూద్రం తు కారయే ద్దాస్యం క్రీత మక్రీత మేవవా
దాస్యాయైవ హి సంసృష్టో
బ్రాహ్మణస్య స్వయంభువా"

శూద్రుడు బ్రాహ్మణుని దాస్యంకోసమే పుట్టాడన్నది ఆ మనువు చెప్పిన మాట—(మనుస్మృతి అధ్యాయం 8,413)

కులాన్నిబట్టి దండం కూడా మారే రోజులవి. బ్రాహ్మణ్ణి తిడితే శూద్రుని నాలుక కత్తిరించాలనీ, కాల్చిన కర్రను నోటిలో దూర్చాలన్నారు—ఆ కర్రకు పొడవు పదివ్రేళ్లుగా ఉండాలని కూడా వారు నిర్ణయించారు (మనుస్మృతి 8. 270—271)

ద్విజాతి సేవనం శూద్ర ధర్మంగా విర్ణయమూ—

"వరం స్వధర్మో విగుణో
న పారక్యః స్వనుష్ఠితః
పరధర్మేణ జీవన్హి
సద్యః పతతి జాతితః"

ఇతర ధర్మం చక్కగా నిర్వర్తించడంకన్నా స్వధర్మం పాడుగానైనాసరే చేయుమన్నారు. (మనుస్మృతి 10.97) దీనినే "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" అని భగవద్గీత అన్నది.

ఇలా ఎత్తి చూపాలంటే లక్షోప లక్షలున్నవి. అవి తిరిగి ఉటంకించడం, తద్వారా ఆ వేశాలు రేపడం కుల మత విద్వేషాలను రూపుమాపుటకు బదులు, మరింత ప్రోద్బలం చేయడ మవుతుం దేమో అనే మానివేస్తున్నాను.

నే చెప్పదలచుకున్న దింతకూ ఒకటి.

కుల వివక్ష ఈనాటిది కాదు. ఆ వివక్ష వైదిక మతం బ్రాహ్మణమతం అని మన మనుకుంటున్నదీ, హిందూమతమని పాశ్చాత్యు లనేదీ అయిన వ్యవస్థలోనే ఉన్నది.

ఆ వ్యవస్థను—దుర్వ్యవస్థను—తొలగించుటకు వో కాలంనుంచీ ఎందరో ఎదిరించి పోరాడుతూనే ఉన్నారు.

నేడు పూర్తిగా ఈ వివక్ష అనాగరకమనీ, పాశవమూ, రాక్షసమూ అని తేలిపోయింది.

"సూతుడనో సూత పుత్రుడనో ఎవడ్నైతే నేం? జన్మ దైవాధీనం, పౌరుషం నా అధీనం" (సూతోవా సూత పుత్రోవా యోవా కోవా భవామ్యహం. దైవాయత్తం కులేజన్మ, మదాయత్తంతు పౌరుషం) అని కర్ణుడనా డంటే, నేడటు కూడా కాక జన్మతః ఎవరూ ఎవరికన్నా తక్కువ కావక్కరలేదనీ, వృత్తులూ, విద్యలూ ఇవేవీ కూడా ఏ ఒక్కరినీ తక్కువవారుగానో ఎక్కువవారుగానో చేయుదని అందరూ అంగీకరిస్తున్నారు.

ఇలా చూచినప్పుడు చారిత్రకంగా అనాటి శంకరులు అతః పూర్వమున్న వ్యవస్థ ననుసరించే వ్రాశాడు కాని ఆయనకున్న ప్రత్యేక ద్వేషం కారణం కానక్కరలేదు.

శూద్రకుడు తపస్సుచేస్తే రాముడు అంత నొచ్చుకుంటూనూ ఎందుకు ఖండించవలసి వచ్చింది!

అనాటి వ్యవస్థను దూషించినా, ఆ వ్యవస్థ తిరిగి ప్రాచీనసంస్కృతిపేర— పునరిని స్వస్థానం అనడానికి ఉంకించే వైఖరిని ఖండించినా అందం చందం.

జన్మతః కాదు కర్మతః వర్ణాలు వున్నాయంటూ ఆ "వైదిక ధర్మాన్నే" తిరిగి ఆశ్రయిస్తే, అది కూడా అన్యాయమే అవుతుంది. ప్రతివారికీ వేదాధికారం, కర్మాధికారం, క్రతు యజ్ఞాధికారం ఇస్తేనాటుకు ఒరిగేదేమిటి?

మరి ఆ వేదాలు చదివి, అగ్నిచయనం చేసినవారు విగతవారికంటె అధికులని మరొక తారతమ్యం ఏర్పరిస్తే వచ్చే ప్రయోజన మేమిటి?

కాలక్రమేణా మనుష్య సంఘ వ్యవస్థ మారుతున్నది. ఇంకా మారాలి.

కులాలూ అవీ పోవాలి.

అందుకు అన లీలాంటి వ్యవస్థనే పునాదులదాకా కదిలించేవైనం వెదకాలిగాని, ఎక్కడో ఉన్న కొన్ని సమానతా ప్రబోధక ప్రవచనాలను తీసుకొని, అసమానతను చూపే వానిని విమర్శించి లాభం లేదు.

పండిత గోపదేవ్ కరపత్రం ఇలాంటి లక్ష్యంతో ఆ రీతిగా నడచి ఉంటే బాగుండును.

బ్రాహ్మణాధిక్యం తప్పంటూ తిరిగి, మనమంతా జందేలు వేసుకొని బ్రాహ్మలం కావాలనీ మన ఆధిక్యం పెంచుకోవాలనీ ఆశిస్తే, అది అపహాస్యాస్పదం కాగలదు.

అనాటి వ్యవస్థ అది. అది నేడు కూడదు—అంతేకాదు అదే నాడు ఏ రూపంలో కానవచ్చిన రూపు మాపవలసినదే—అది దారుణం.

అంతవరకూ నాకేవిధంగానూ ఆక్షేపణ లేదు. అయితే అందుకు ఏ ఒక్కరో వ్యక్తిగతంగా కారణం కారు.

ఆ ప్రాచీన వ్యవస్థా దుర్గాలలోనే వివక్షచూపి ఒకరిని దూషించి, ఆ ముందువారిని ఉగ్గడిస్తే లాభంలేదు. అంతా అనాడంతే—ఈనాడది తగదు అదిగదీ రహస్యం.

—విశ్వం

సిద్ధార్థ

హెర్మన్‌హెస్ నవలకు శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారి తెలుగు అనువాదం. వెల: 1—4—0.

ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్నం, సికింద్రాబాద్, మద్రాస్.

1946 లో నోబెల్ బహుమానాన్ని పొందిన స్విస్ [illegible] ఈ నవలను రచించారు. హిల్డా రోస్నర్ ఈ నవలను ఆంగ్లంలోనికి అనువదించారు.

ఈ నవలలోని ఇతివృత్తం చాల గొప్పది. బుద్ధ భగవానుని సమకాలీకుడిందలి కథానాయకుడు. అతని పేరు సిద్ధార్థుడు. వైదిక కర్మానుష్ఠానాలతో జీవితంయొక్క రహస్యాన్ని అర్థం చేసుకోలేక తన మిత్రుడైన గోవిందునితోపాటు సన్యాసి అవుతాడు.

వసితనమంతా దైవ ప్రార్థనలు. ఆ వెనుక వైరాగ్యం, తత్వవిచారం, వనవాసం, ఉపవాసం, ఇంద్రియ నిగ్రహం ఇవన్నీ అలవడినవి. బుద్ధ భగవానుని దర్శించినాడు కానీ అతని మతాన్ని స్వీకరించలేదు.

అనుభవంతోనే జ్ఞానం సిద్ధించాలని సిద్ధార్థుని నమ్మకం. మిత్రుడు గోవిందుడు బౌద్ధమతంలో చేరిపోయాడు.

తాను ఏకాకియై ఒక వేశ్యతో సమస్త భోగాలనూ అనుభవిస్తాడు. త్రాగుతాడు. వర్తకం చేస్తాడు. జూదమాడుతాడు. చివరికి అంతర్వాణి ఆదేశానుసారం అన్ని బంధనాలూ త్రెంచుకొంటాడు. ఆత్మహత్యకు పూనుకొని అది మహాపాపమని విరమించుకొంటాడా ప్రయత్నాన్ని. తుదకు ఒక పల్లెకారి సహవాసంతో జీవనది పరిశీలనతో జ్ఞాని అవుతాడు. "జ్ఞానం ఒకరివలన నేర్చుకొనేది కాదు. అనుభవంతో గ్రహించాలి." అని ఈ నవలలో సందేశం వినిపిస్తుంది.

అనువాదం సహజంగా, చక్కగా వున్నది. ప్రతి వాక్యంలోనూ ఏదో క్రొత్త జీవితం కన్పిస్తుంది. అడుగడుగునా పాఠకునిలో ఆతురత కల్గుతూ జ్ఞానతృష్ణను కల్గిస్తుంటుంది.

దక్షిణ భాషా పుస్తక సంస్థ వారు ఈ గ్రంథ ప్రచురణకు సహకరించారు.

గ్రంథం చదువుతున్నంతసేపు బుద్ధుని కాలంనాటి భారతదేశంలో ఉన్నట్లుగా భావన కల్గుతున్నది. ఇది ఉత్తమమైనది మాత్రమే కాదు. పవిత్రమైన గ్రంథంకూడ ప్రతి ఒక్కరూ చదువ తగింది. ప్రతి గ్రంథాలయంలోను వుండ తగింది.

ఈ గ్రంథాన్ని తెలుగువారికి అందించిన అనువాదకులు ధన్యులు.

* * * *

అభ్యుదయ గేయాలు

రచన: శ్రీ పి. సదాశివరావు. వెల: 0-8-0.
ప్రచురణ: సాహితీ ప్రచురణలు, వరంగల్.

"మా ఊళ్లో సినిమా తారల నాటక మొకటాడారు. భానుమతి, అంజలి, రేలంగి, నాగేశ్వరావు, జమునా, ఎన్. టి. రామారావు, వరలక్ష్మి, శ్రీరంజని, ఇంకా ఎవరో, ఎవరో అంతా దిగినవ్వారు. ముని తారలతో నాటకం. ఇంకేం కావాలి? రాత్రికి నాటకమనగా పగలే బుక్కింగు ముందు వేల మంది పోగయ్యారు."

ఈ పై విషయాన్ని క్రింది విధంగా [illegible] ప్రచురించారు.

మా ఊళ్లో సినిమాతారల
నాటక మొకటాడారు.
భానుమతి, అంజలి,
రేలంగి, నాగేశ్వరావూ,
జమునా, యన్. టి. రామారావూ,
వరలక్ష్మి, శ్రీరంజని
ఇంకా ఎవరో, ఎవరో
అంతా దిగినారు మరి.
తారలతో నాటకం.
ఇంకేం కావాలి?
రాత్రికి నాటక మనగా
పగలే బుక్కింగు ముందు
వేల మంది పోగయ్యారు..."

ఇది గేయరూపం:

ఈ గేయాలను గురించి రచయిత వ్రాసుకొన్న పీఠికలో యిలా అన్నారు.

"వీటిని అభ్యుదయ గేయాలన్నాం. ఎందుకంటే ఈ గేయాలు భావరీత్యా మార్క్సిస్టు పునాదిని కల్గి వివిధ సమస్యల నావరించివున్నాయి."

"ఇవి కొంచెం గేయాలే అనా అనేక విధాల శిల్పాలన్నీ ఆవరిస్తూనే ఉన్నాయి" అన్నారు.

ఇందులోని ముప్పై గేయాలు వారం రోజుల్లో వ్రాసి ముగించారట.

ముప్పై రోజులకు ఒక్క గేయం వ్రాసినా చాలు. అందులో అభ్యుదయం కన్పిస్తే అదే పది వేల గేయాల విలువ.

రచయిత ఉత్సాహం ప్రోత్సహించ దగినది. ఐనా ఎక్కడో ఒక్కొక్క చోట తప్ప కవిత్వం కన్పించడం లేదని చెప్పక తప్పదు.

గాలి, గ్రహాలు

రచన: శ్రీ వసంతరావు వేంకటరావు. విజయనగరం. వెల: 1—0—0.

గాలి, గ్రహాలు, చంద్రుడు, సూర్యుడు—ఈ నాలుగు పద్య భాగాలున్న విందులో సైన్సును కవిత్వంలో చెప్పడం కష్టం. చెప్పినా ప్రయోజనం స్వల్పమని కొందరి మతం.

కాని సైన్సు కంటెను అర్థంకాని విషయాలు కవిత్వంలో బోధ పరిచారు పూర్వీకులు. ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని కథలతోను పద్యాల రూపంలోనూ చెప్పడం ప్రోత్సహించదగిన దని నా ఉద్దేశం.

శ్రీ వసంతరావు వేంకటరావుగారి ప్రయత్నం ఫలించు గాక.

ఈ గ్రంథంలో విషయ వివిదీకరణకై బొమ్మలు కూడా ప్రచురించబడినవి.

మచ్చుకొక పద్యం.

"విద్యుదావేశ పూరిత వివిధ మేఘ
వాహికలు వేగరావడు కాలమందు
ఉరుము మెరుపు జనించు విద్యుత్ ప్రవహించి
ఫెళఫెళార్భటితో పడు పిడుగనంగ"

చిన్నమ్మ పలుకులు

ప్రకాశకులు: శాంతి కుటీరం. రేపల్లె. వెల: 0—8—0.

చిన్నమ్మగారి బోధనలను పద్యములుగను పాటలుగను రచించారు. ఆధ్యాత్మిక జిజ్ఞాసువుల కిది పఠనీయ గ్రంథం.

"జనన మరణంబులన్నియు సాగుచున్న
దేవుడెట్లుగు నాతడు తెలిసి కొనుడు
కాన, దేవుడు పుట్టుట కల్ల మాట"
"పందిగా పుట్టినాడని పలికినావు
చేపగా పుట్టినాడని చెప్పినావు
ఇట్టి పుట్టుక లతనికి కట్టకట్టి
నిందలించుచును చిన్నమ్మ పలుకుచుండు"

ప్రతి పద్యమూ ఆలోచనా శక్తిని కల్గించి సత్యాన్వేషణకు పురికొల్పుతుంది.

—కె. సభా



విశాఖజిల్లా కింతాడ కోటపాడు భారత్ సేవక్ సమాజ్ విద్యార్థి యువజన శిక్షణ శిబిర స్నాతకోత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ యస్. జె. కామత్‌గారి రాక సందర్భంలో తీసిన ఫొటో

శ్రీ ఎస్. ఎ. రావు

శ్రీ నెహ్రూ యూరపు పర్యటనను ఫిల్ము తీస్తున్న ఆంధ్రుడు

మద్రాసు, జూన్ 15—శ్రీ ఎస్. ఎ. రావు గారు, ఇండియా ప్రభుత్వం ఫిలిమ్స్ డివిజన్, న్యూస్ రీల్స్ కెమెరా మేన్, ప్రధాని నెహ్రూ యూరపు పర్యటనను ఫిల్ము [illegible] జానికిగాను, ఆయనవెంట నిన్న ఐ య [illegible] రి వెళ్లారు. ఇంగ్లాండులో జరుగుతున్న [illegible] మన్ వెల్తు రాజ్యాల ప్రధానుల సభను "న్యూస్ రీల్" గా ఫిల్ము తీస్తున్న తొలి భారతీయుడు (ఆంధ్ర) ఈయనే,

శ్రీ రావు గారు 1954 లో ప్రధాని నెహ్రూ తూర్పుదేశాలలో ([illegible], బర్మా, మలయా, సింగపూర్, ఇండోనేసియా లలో చేసిన పర్యటనను, బోగోర్‌లో జరిగిన కొలంబో రాజ్యాల సభనుకూడా ఫిల్ముగా తీశారు. విదేశాలలో విడుదలకుగాను, బెంగుళూరులో జరిగిన ఆగ్నేయ ఆసియా ఆర్థికసమితి సమావేశమునుకూడా ప్రభుత్వం తరఫున వీరు ఫిల్ము తీశారు కూడా.

జనతా భీమా

(3 వ పేజీ తరువాయి)

లేదు. ఈ పరిస్థితి భీమా వ్యాపారము పట్ల మన దేశీయులు ఇంతవరకు కనుపరచిన నిరాదరణను ఋజువుచేయుచూ, జీవితభీమా, విస్తరణావశ్యకతను కూడ ధ్రువపరచుచున్నది.

జీవితభీమా వ్యవస్థ క్రమ పద్ధతుల లోనూ, ఆదర్శ ప్రాయమైన పరిపాలనా విధానమున నిర్వహించబడి పట్టాదార్లకు కనీస ప్రీమియములకు హెచ్చు ఆర్థిక రక్షణ, ఇతర లాభ ప్రయోజనములు కల్పించి వారికి తృప్తికరమైన భీమా సేవను అందజేయుట యిది రెండవ లక్ష్యము.

కంపెనీ యాజమాన్యమున జీవిత భీమా నిర్వహించబడినప్పుడు సిబ్బంది వేతనములు, వ్యాపార సేకరణ ఖర్చులు, ట్రావెలింగులు బత్తాలు వగయిరా హెచ్చుగా నుండెడివి. ఇందలి దుబారా ఖర్చులను అరికట్టి పట్టాదార్ల ప్రయోజనములను పెంపొందింపజేయుట కార్పొరేషను లక్ష్యము. ఈ లక్ష్య సిద్ధికి కార్పొరేషనులో పని చేయు అన్ని తరగతుల సిబ్బంది, ముఖ్యంగా వ్యాపార సేకరణ రంగంలో పనిచేయువారు, పరిపాలనా దక్షులు మున్నగు వారు పొదుపరి తనమును, కార్య నిర్వహణపట్ల ఉత్సాహం, పట్టుదలను, సామర్థ్యమును చూపవలసివున్నది. క్రమబద్ధమైన పరిపాలనా విధానమును అమలు పరచి, మన భారత భీమా కార్పొరేషనుపై లక్ష్యమును తప్పక నిర్వహించగలదు.

"జీవితభీమా" ఆ శక్తిని ప్రజలలో పెంపొందింపజేసే వారిలో పొదుపు రీతన మును అల వర్చి తద్వారా నిర్వరు నిల్వలు, ప్రజాసేకరములగు కర్షక ఆర్థిక వ్యవస్థకుని వినియోగింపబడి భారత ప్రజా సౌభాగ్యమునకు తోడ్పడుట మూడవ లక్ష్యము.

[illegible] వెన ప్రభుత్వ ఆశయములలో అత్యుత్తమమైన రెండవ పంచవర్ష ప్రణాళికకు హెచ్చుగా పెట్టుబడి కావలసి వున్నది. అట్టి పెట్టుబడి కొంతవరకు పబ్లికు ఋణముల ద్వారా సేకరింపబడుచున్నది. మరికొంత [illegible] ఆర్థిక సహాయము ద్వారానూ, అప్పు రూపంగానూ కూడా పొందబడుచున్నది. ప్రజలు ప్రణాళికకు సన్నిహితులై కార్యక్రమమును ఆర్థికంగా పోషించవలెనన్న జీవిత భీమాద్వారా ప్రజలు పొదు క్రియించు నిలవలు చాల ముఖ్యము. ఇది ప్రజా పరిపాలనకు ఆదర్శము. అందువల్లనే ప్రభుత్వంవారు జీవితభీమా విస్తరణకు ప్రత్యేక కృషి గావించుచున్నారు. ఈ ప్రయత్నంలో కార్పొరేషను పరిపాలకులుగా ఏర్పడ్డ ఆర్థిక నేతలు తమ అనుభవమును, సామర్థ్యమును వినియోగించి, ప్రజాబాహుళ్యమునకు చక్కటి స్కీములను కార్పొరేషను ప్రారంభించిన అచిరకాలంలోనే నిర్మించి ప్రజలకు అందజేసి ప్రజల ప్రశంసలకు పాత్రులైరి. కర్షకులకు, కార్మికులకు, చిన్న తరగతి గుమాస్తాలకు అందుబాటులో వుండుటకు, ఆర్థికంగా అత్యంత ప్రయోజనకారిగా ఉండునట్లు నిర్మించబడిన స్కీములలో ఈ "జనతా భీమా" ఒక ప్రత్యేకమైన ప్రణాళిక.

జనతా భీమా పట్టా

(1) "జనతాపాలసీలు" రు. 250—లనుండి రు. 1000—ల వరకు మాత్రమే జారీచేయబడును.

(2) జనతా పాలసీ మామూలు జీవితభీమాకు గల అన్ని సౌకర్యములు ప్రయోజనములు కలిగి యుండును. కార్పొరేషను జారీచేయు భీమా పట్టాలకు వలెనే, భీమా మొత్తమునకు సంపూర్ణమైన ప్రభుత్వ హామీని కలిగి యుండును.

(3) "జనతాపాలసీ" తక్కువ వేతనము పొందు కర్షక కార్మికులు మొదలైన పాటక జనముకు అందుబాటులో నుండు ఆర్థికనిధి, అనువగు జీవిత రక్షణ.

(4) సం. 35 లు. నిండిన వయస్సు గల కార్మిక కర్షకులకు వైద్య పరీక్షలతో నిమిత్తము లేదు. అందుకు పైబడ్డ అనగా 35—45 సంవత్సరముల వయస్సు గల వారికి క్లుప్తమైన వైద్య పరీక్ష మాత్రము చాలును.

(5) జనతాపాలసీ ప్రస్తుతం ఎండోమెంటు (నిర్ణీత కాలభీమా) లాభము లతోనూ, లాభములు లేకుండాను, ఇయ్యబడును. నిర్ణీతకాలము, 10, 15, 20 లేక 25 సంవత్సరములు గాని పట్టాదారుని 60 వ ఏట వరకు గాని వుండును.

(6) ప్రీమియములు నెలకు ఒకతూరి గాని, 3 మాసములకు ఒక తూరిగాని, అర్ధ సంవత్సరమునకు, సంవత్సరమున కొకతూరిగాని చెల్లించవచ్చును.

(7) మొదటి ప్రీమియము రొక్క రూపంగా కార్పొరేషను ఆఫీసులో చెల్లించవలయును. మిగతా ప్రీమియములు, వెలనరివద్ద లేనప్పుడు కార్పొరేషను స్టాంపుల రూపముగా మీరు చెల్లింప వచ్చును. ఈ స్టాంపులు, 1—0—0, 2—0—0, 5—0—0, లు విలువగలిగి వుండును.

(8) జనతా పట్టాదార్లు ప్రీమియములు బ్యాంకిలలోను, కార్పొరేషను ఆఫీసులలోను ప్రత్యేక శ్రమకులోనై చెల్లించి రశీదు పొంద వలసిన అవసరం లేదు. ప్రీమియములు మొత్తమును క్రమ ప్రకారము నియమితుడైన ఏజెంటు పట్టాదారుని గడపలోనే వసూలు చేయును.

జనతాపాలసీపై చెల్లించిన మొత్తమును గురించిగాని, చెల్లించవలసిన మొత్తమునుగురించి గాని జనతాపాలసీదారు కార్పొరేషనును విచారించవలసిన అవసరం లేదు. "అద్దమువలె" వారి వద్దనున్న ప్యాసుబుక్కు ఈ తప్పొప్పులను చూపును. ప్రీమియమును వసూలు చేసినప్పుడెల్లా ఏజెంటు సదరు ప్యాసుబుక్కులో వసూలు వివరాలను వ్రాసి సంతకము చేయును.

(9) ప్రీమియం 2 సంవత్సరములు చెల్లించి తదుపరి చెల్లించక పోయినను, జనతాపాలసీపై నిర్ణీతమైన (సరెండరు) విలువను పొందవచ్చును.

(10) జనతాపాలసీపై ప్రీమియములు చెల్లించుటకు 6 మాసముల వ్యవధి ఉండును. నెలసరి ప్రీమియములు చెల్లింపు పద్ధతిలో మాత్రం ఇట్టి వ్యవధి మూడు మాసములు మాత్రమే. ఇట్టి ప్రత్యేక సదుపాయము మామూలు జీవిత భీమాలకు లేదు.

(11) ఇదిగాక ప్రీమియము చెల్లింపు అపుదల చేసిన 3 సంవత్సరాలలోపుగా బకాయి మొత్తమును, స్వల్ప వడ్డీని చెల్లించి పాలసీని పునరుద్ధరించ వచ్చును. ఇది కూడ జనతాపాలసీకి ప్రత్యేక సదుపాయము.

కావున భీమా కనీసము రు. 250—లనుండి రు. 1000—ల వరకును—రొక్క రూపములో గాని, స్టాంపు రూపంలో గానిచెల్లించు స్వల్ప ప్రీమియములు—తన గడపలోనే ప్రీమియము వసూలు రెండు సంవత్సరములు పాలసీ అమలులో మన్న సరెండరు వాల్యూ పాలసీ అక్కవుంటు—ప్రీమియము చెల్లించుటకు ఆరు నెలలు వ్యవధి—ఇబ్బందిపడి ప్రీమియము ఆపివేసిన 3 సంవత్సరముల లోపుగా స్వల్పవడ్డీతో పాలసీ పునరుద్ధరణ—యివి "జనతా పాలసీకి" గల ప్రత్యేక సదుపాయములై యున్నవి. ఈ రీతి కార్మిక కర్షక లోకమునకు హార్దదాయకమును ఆర్థిక ప్రయోజనములును ఈ "జనతా పాలసీ" కలిగిస్తుంది.

ఎర్నాకుళంలోని పోస్టల్ శాఖకు చెందిన సెంట్రల్ సార్టింగ్ ఆఫీసు సిబ్బందిలో నూటికి 50 మందికి పైగా ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగలడంచేత 30 వేల ఉత్తరాలు, పార్శిళ్లు మున్నగునవి కుప్పవేరినవని ఎర్నాకుళం వార్త.

టోకియోలోని పైలట్ పెన్ కంపెనీ ప్రెసిడెంట్ మిస్టర్ యస్. వాడా (మధ్య నున్నారు). డైరెక్టర్ మిస్టర్ టి. ఇవికి వ్యాపారం నిమిత్తం ఇండియా, పశ్చిమ దేశాలు పర్యటిస్తూ ఈనెల 12 వ తేదీన మద్రాసు వచ్చినప్పుడు వారికి పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎ. సంజీవిగారు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు

సంగ్రహ ప్రకటనలు

అద్దెకు సినిమా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణమైన హైదరాబాదులో జనాభా బహు దట్టంగా గల ప్రదేశంలో ఉన్న ఒక మిక్కిలి సుందరమైన నట్టి, ఆధునికమైనటి థియేటరు బాడుగకు (వారసరి అద్దె పద్ధతిని) ఉన్నది. కొత్త ఫర్నిచరు, డబుల్ ప్రొజెక్టర్లు వగైరా కలవు. యథార్థముగ ఆసక్తి గల వారు దిగువ అడ్రసుకు సరాసరి వ్రాయండి:

బాక్సు నం. 271, కేరాఫ్ "ఆంధ్రప్రభ".

కావలెను

మా ఆకర్షణీయమైన 1958 సంవత్సరపు బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించే నిమిత్తం ఏజంట్లు కావలెను. నియమ నిబంధనలకు వ్రాయండి. **Hindusthan Art Engraving Co., Private Ltd., Post Box 10832, Calcutta-9.**

WANTED for our Retail Stall in Vijayawada Exhibition, Smart Ladies and Gents as Sales Assistants. Candidates should be fluent in English, Hindi, Telugu and Tamil and must have experience of Retail Cloth Business. Apply giving full particulars and salary expected to the Executive, Calico Mills, C/o. M/s. Sultansingh Basantilal, Cloth Market, Vijayawada, immediately.

ఏజంట్లు కావలెను. అందరికీ మంచి వరుమానము. సరుకునందు నమ్మిక. ఇంగ్లీషులో వ్రాయండి. **INDIA BUTTON Co, Barabazar Calcutta-7.**

1958 సం. పు వివిధమైన క్యాలెండర్లకు ఏజన్సీ షరతులు వుచితముగ తెలిసికొనండి. **Imperial Calendar Manufacturing Co., 8, Colootola St, Calcutta-1.** (ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.)

నెల్లూరు జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలో యీ క్రింది ఉద్యోగములు చేయుటకు, వాటికెదురుగా చూపబడిన యోగ్యతలతో, తెలుగు మాతృభాషగా గలవారు తమ అర్జీలను 30-6-57 తేదీ లోపుగా ఈ ఆఫీసు చేరునట్లు పంపుకొనవలయును.

ఉద్యోగము.

1. మేట్ వీవింగ్ అండ్ రోప్ మేకింగ్ ఇన్‌స్ట్రక్టర్లు.
యోగ్యతలు: బేపోర్ కాయిర్ స్కూలులో శిక్షణ పొందినవారు. **(trained in Beypore coir school)**
2. ఉర్దూ హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు ఉర్దూ హయ్యరు గ్రేడు ట్రయినింగు ప్యాసైనవారు.

(సం) పి. రంగయ్య నాయుడు,
స్పెషల్ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డిస్ట్రిక్టు బోర్డు, నెల్లూరు.

ఏజంట్లు కావలెను

మా అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేసే నిమిత్తం మంచి కమిషన్ పైన ఏజంట్లు కావలెను. ఫ్రీ ఏజన్సీ షరతులకు ఒక శాంపిల్ ఆఫ్ సెట్ క్యాలెండరుకు వ్రాయండి. పోస్టు కార్డుకు జవాబు ఇవ్వబడదు.
Reliable Calendar Co., 170, Mahatma Gandhi Road, Calcutta-7.

తీరిక సమయంలో పనిచేయుటకు ధారాళమైన కమీషనుమీద ప్రతి గ్రామంలోను ఏజంట్లు కావలెను. సినీతారల కేలండర్లు, నమూనాలు ఉచితం. 0-1-0 తపాలబిళ్ల పంపండి. భవాని కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

ప్రకటన

బొంబాయిలో మిక్కిలి కేంద్ర స్థానమైన చర్చిగేట్ ప్రదేశంలో నిర్మింపబడిన క్రొత్త భవనంలో పెద్ద ఫరలాంగు కౌలు బాడుగ పద్ధతి మీద ఆఫీసు జాగా లభించగలదు. లిఫ్టులతోను, ఆధునికమైన పారిశుద్ధ్యపు ఏర్పాట్లతోను ఈ భవనము సొగసుగా నిర్మింపబడియున్నది. మొత్తం వైశాల్యం ఇంచుమించు 20,000 చ. అడుగులు, ప్రతి అంతస్తుకు ఇంచుమించు 3,400 చ. అడుగులు, పూర్తిగ గాని కొంతగాని ఇవ్వబడును. వివరములకు:
Mali Ram Mittal, 2nd Floor, 51, Mahatma Gandhi Road, Bombay-1.

టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్స్, రేడియో సర్వీసింగ్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సులకు అభ్యర్థులు కావలెను. (గవర్నమెంటు వారిచే రికగ్నైజు కాబడిన సంస్థ) ప్రాస్పెక్టస్ కొరకు 25 నయాపైసల స్టాంపులతో వ్రాయండి. ప్రిన్సిపాల్, రాయల్ టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, పెరుమాల్ పేట, వేపేరి, మద్రాసు-7.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, ఆదోని తాలూకా, ఎమ్మిగనూరు పంచాయతీయందు యీ క్రింద వివరింపబడిన పనులు చేయుటకై సీలువేయబడిన టెండర్లు 3—7—1957 వ తేదీ సాయంత్రం 3—0 గంటలకు లేక అంతకు లోపల, సదరు పంచాయతీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. టెండరుదారులు క్రింద తెలుపబడిన డిపాజిట్టు మొత్తములను పంచాయతీయందు చెల్లించి రశీదులను టెండర్లతో జతపరచి పంపవలయును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము:—

1. బస్సు స్టాండు పెట్టుట
ఎస్టిమేటు మొత్తం రు. 7,000
చెల్లించవలసిన డిపాజిట్టు మొత్తం రు. 350
2. బస్సు స్టాండు వద్ద ప్రయాణీకులకు వెయిటింగు హాలు కట్టుట
ఎస్టిమేటు మొత్తం రు. 6,300
చెల్లించవలసిన డిపాజిట్టు మొత్తం రు. 315

[illegible] రామచంద్రారెడ్డి,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, ఎమ్మిగనూరు పంచాయతీ.

కావలెను

1958 ఆఫ్‌సెట్ అండ్ ఇతర క్యాలెండర్లు మంచి కమీషన్ మీద ఏజంట్లు కావలెను.
Print & Block Concern, S. 9 P. B. No. 6738 Calcutta-7.

BUSINESS OFFERS

అమ్మకానికిగాని సేవకు గాని బుక్‌లెట్ మాచెస్ మీద ప్రకటన చేయండి. వివరములకు: మద్రాస్ బుక్‌లెట్ మాచ్ కంపెనీ, 10, పెరియనాయకన్ వీధి, మద్రాసు-1.

ప్రకటన

ఎ. యస్. రాజగోపాలన్ రేడియో ఇన్‌స్టిట్యూట్.
(గవర్నమెంటుచే రికగ్నైజు చేయబడినది)
నం. 1, స్మిత్‌లేన్, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.
(స్పెన్సర్సు దగ్గిర)

గవర్నమెంటు పోస్ట్ టెక్నికల్ పరీక్షలకును, ఆమోదింపబడిన లండన్ డిప్లమా పరీక్షలకును రేడియో ఇంజనీరింగు కోర్సులలో ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వబడును. ఉద్యోగములకు ఉత్తమమైన అవకాశములు—తప్పిన ఎస్. ఎస్. ఎల్. సి. లు కూడ ఒక సంవత్సరం వృథా చేయకుండా ఈ ఒక సంవత్సరపు కోర్సును చదువుకొనవచ్చును. ప్రాస్పెక్టసుకుగాను 50 న. పై. లు మనియార్డరు చెయ్యండి. ఫోన్: 86118.

నోటీసు

పుంగనూరు తాలూకా కురిజల గ్రామములో వుండే రెడ్డివారి సీతన్న వరము తెలియచేయుడము ఏమనగా శీతన్న స్వాధీనములో వుండే యానదాస్తి అతని స్వయార్జితము. అతని కొమార్లు పాపన్న, చెన్నప్ప, రామన్నకు హక్కుగాని, భాగముగాని లేదు. వారివలన యెవరున్ను విక్రయములు వగైరాలు చేసుకో కూడదు. ఆర్. సుబ్బాశాస్త్రి, ప్లీడర్,
మదనపల్లె, 12-6-57.

నా భార్య అయిన శ్రీమతి [illegible] సుబ్బమ్మకు 3 సం. రాలుగా మతి చెడిన [illegible] త్రులు చేయించినా ఆమెకు జబ్బు కుదరలేదు. ఆమెకు యేలాంటి ఆస్తి లేదు. ఆమెకు యెవరైనా అప్పు యిచ్చిన యెడల నాకు యేలాటి సంబంధం వుండదు. ఆమెకు అప్పులు యెవ్వరును యివ్వకూడదని హెచ్చరిక యివ్వడమైనది.
అచ్యుత వజ్జుల కుమార్సు,
చిన్నపుల్లయ్య, గుత్తి. 12-6-57.

నోటిఫికేషన్

ఈ మునిసిపాలిటీలో దిగువ ఉద్యోగములకు అర్హతలు కల వారినుండి 27-6-57 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. స్థానికసంస్థలకు వర్తించే జీతం స్కేల్సు, అలవెన్సులు ఇయ్యబడును.

1. ఒక శిక్షణం ఎల్. టి. అసిస్టెంటు (పు).
2. ఇద్దరు తెలుగు పండితులు.
3. ఒక క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టరు (కొయ్యపని).

పి. కృష్ణమూర్తి,
మునిసిపల్ హెల్తు ఆఫీసరు అండ్ కమిషనర్ ఇన్‌చార్జి, నెల్లూరు.

టెండరు నోటీసు

గుంటూరు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.
ఆర్. సి. నం. 112/57-పి.

గుంటూరులోని గుంటూరు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ వారి ఎక్స్‌టెన్షన్ కాలనీలో దిగువ పనులకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు దిగువ సంతకందారుకు 29-6-57 సా. 4 గంటలలోగా చేరవలెను. టెండర్లు అదే రోజు సా. 5 గం.కు తెరవబడును.

1. ఎక్స్‌టెన్షన్ కాలనీలో (బిల్డింగులు నెంబర్ III) బిల్డింగులకు ఎలెక్ట్రికల్ వైరింగు.
సుమారు ఎస్టిమేటు మొత్తము రు. 33,000
ధరావతు సొమ్ము రు. 1,000
2. ఎక్స్‌టెన్షన్ కాలనీలో సెప్టిక్ మరుగుదొడ్ల నిర్మాణము.
సుమారు ఎస్టిమేటు మొత్తము రు. 63,000
ధరావతు సొమ్ము రు. 1,600

ధరావతు సొమ్ము గుంటూరులోని గుంటూరు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ టెండరు డిపాజిట్లు క్రింద "కరెంట్ అకౌంట్ నం. 1767" హెడ్‌లో గుంటూరు నందలి గుంటూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ (బ్రాంచి) లో జమకట్టి సదరు రసీదును సీల్డు టెండరుతో జతపరచి పంపవలెను. సెక్యూరిటీ డిపాజిట్లు లేకుండా ఏ టెండరున్ను అంగీకరించ బడదు.

టెండరు షెడ్యూళ్లు దిగువ సంతకందారు ఆఫీసునందు ఆఫీసు రోజులలో ఉ. 11 గం.లు సాయంత్రం 5 గం.లు మధ్య ఒక్కొక్క దానికి రు. 10 లు చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం) సిహెచ్. సూర్యనారాయణ,
ప్రెసిడెంట్.

బాపట్ల వ్యవసాయ కళాశాల

ఆంధ్ర యూనివర్సిటీ మొదటి సంవత్సరం బి. ఎస్. సి. (Ag) కోర్సుకు బాపట్ల వ్యవసాయ కళాశాల 1—7—57 తేదీన తెరవబడును.

దరఖాస్తులు తీసుకోడానికి కడపటి తేదీ 22—6—57 వరకు పొడిగింపబడింది. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్, మనీయార్డరు ద్వారా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలుకు రు. 0.75 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. పోస్టు స్టాంపులు అంగీకరింపబడవు.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (దక్కన్).

కమ్యూనిజం నిరోధంతో సహకారోద్యమ ప్రాధాన్యం

నెల్లూరుజిల్లా సభలో శ్రీ గోపాలరెడ్డి వివరణ

ధర్మోత్సాహంతో కార్యకర్తలు కృషి చెయ్యాలని ప్రబోధం

(మన విలేకరి) నెల్లూరు, జూన్ 11—

మన దేశంలో సహకారోద్యమం జయప్రదం కాని యెడల కమ్యూనిజం బలపడ్డం తథ్యమని తోస్తున్నదని నిన్న సాయంకాలం నెల్లూరు పురమందిరంలో జరిగిన బహిరంగసభలో ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు హెచ్చరించారు.

సభకు శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యం నాయుడు (కో ఆపరేటివ్ రిజిస్ట్రార్), వంగల్లు కోదండరామిరెడ్డి (ఎం. ఎల్. ఎ.), ఒవేటి విశ్వనాథరావు, తిక్కవరపు రామిరెడ్డి గారలు వున్నారు. ప్రముఖులు కూడా సభకు హాజరైనారు. రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న నెల్లూరు జిల్లా సహకార మహాసభల సందర్భంలో ఈ సభ ఏర్పాటు చెయ్యబడింది.

శ్రీ గోపాలరెడ్డిగారు తన వుపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:—

"కేపిటలిజంకు, కమ్యూనిజంకు మధ్య మార్గంగా వున్నది సహకారోద్యమం. సహకారం సఫలంకాకుంటే మన సమస్యలు తీరవు. నేటి దారిద్ర్యం అలాగే మిగిలిపోతుంది. నేటి వలె ఈ వుద్యమం నిర్లిప్తంగా నడిచే పక్షంలో మన పుత్రుల భవిష్యత్తు నిర్మాణానికి వుపకరించదు.

"పరిణామం చెందుతున్న ఇతర రంగాలలో వలె ఈ సహకారోద్యమం కూడా వేగంతో ముందుకు చొచ్చుకొని రావాలి. ఇతర అభివృద్ధి [పథకాల] గమనంతోబాటు ఈ వుద్యమం సమంగా నడవాలి. ఇందు నిమిత్తం ఈ వుద్యమ కార్యకర్తలు ఆత్మ పరిశోధన చేసుకుని, దీనిని పటుతరంగా, విస్తృతంగా వ్యాప్తిలో తెచ్చుటకు పూనుకోవాలి. వారు దీనిని ధ్యేయబద్ధ కృతోత్సాహంతో నడిపించుటకు దీక్ష వహించవలసి వున్నది. అంతేగాని నేటివలె మందకొడిగా పనులు కొనసాగుటకు వీలులేదు.

"మనం బృహత్తర ప్రణాళికల నిర్వహణకు పూనుకున్నాము. ప్రస్తుతానికి ఇంకా మనం ప్రయత్నంలోని మొదటి దశలోనే వుంటున్నాము. మనం ఎంతో దూరం నడువవలసి వున్నది. [మనముందున్న] మార్గంలో అనేక కష్టనష్టాలను సహించవలసి వున్నది. ఈ పరిస్థితులలో సహకారోద్యమం ఇతోధిక ప్రాముఖ్యం వహించి, ఎర్పడినలకు ఉపయోగకరంగా రూపొందించుట అవసరం. బొంబాయి, అవిభక్త మద్రాసు రాష్ట్రాలలో ఈ వుద్యమం సంతృప్తికరంగా నడుపబడుతున్నట్లు విన్నాము. కొంతవరకు ఈ విషయం వాస్తవమే కనుక గ్రామ ప్రాంతాలలోని రైతులకు తగు సహాయం అందించుటలో వెనుకబడి వున్నది. ఈ విషయమై రిజర్వు బ్యాంకి వారు విచారణ జరిపించి, 10, లేక 15 సంవత్సరాలలోగా రైతుల అవసరాలలో సగభాగం ఈ సహకారోద్యమం ద్వారా తీర్చుటకు సంకల్పించబడినది. ఈ లక్ష్యం సాధించుట సులభసాధ్యంకాక పోయినప్పటికి కృతనిశ్చయంతో ముందుకు సాగిపోవాలి. మన లక్ష్య స్వరూపం చూచి భీతి చెందరాదు.

"నెల్లూరు జిల్లా ఈ వుద్యమంలో వెనుకబడి వున్నది. సర్కారు జిల్లాలలో వున్నంత వ్యాప్తి ఇచ్చట లేదు. మార్కెటింగ్ వసతులు లేని జిల్లా యిదొక్కటిగానే కనుపిస్తున్నది.

"ఈ సహకార సంస్థలు ఏ ఒక్కరి లేదా కొంత మంది వ్యక్తుల లాభం కొరకు వుద్దేశించబడినవి కావు. అవి ఏకొందరి చేతులలో చిక్కుకొని వుండరాదు."

శ్రీ గోపాలరెడ్డిగారు పిమ్మట ఈ సహకారోద్యమానికి ఋణాలు ఇచ్చే బాధ్యతను రిజర్వు బ్యాంకు నుంచి తప్పించి, స్టేట్ బ్యాంకికి అప్పగించే విషయమై ప్రస్తావించి, ఈ మార్పును గూర్చి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం తెలుపవలసిందని ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కోరలేదని అన్నారు. బహుశా త్వరలో బొంబాయిలో జరుగనున్న రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమావేశంలో దీని ప్రసక్తి రావచ్చునని, అది యెలా వున్నప్పటికి మరి కొంత కాలం రిజర్వు బ్యాంకు వారే ఈ బాధ్యతను వహించుట మంచిదని తాము అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు.

త్వరలో పదవీ విరమణ చేయవలసివున్న రిజిస్ట్రారు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారి పదవీ కాలం మరి రెండు సంవత్సరాలపాటు పొడిగించడానికి అవకాశం గలదని, కాబట్టి వారి ఆధ్వర్యాన ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ సహకారోద్యమం మరింతగా బలపడి, విస్తృతంగా వ్యాప్తి చెందగలదని తాము ఆశిస్తున్నామని చెప్పారు.

పిమ్మట సహకార విధానం ప్రాముఖ్యం గూర్చి బోధించే ఏకాంక నాటికలు ప్రదర్శింపబడినవి.

ప్రారంభోత్సవం

ఈ మహాసభకు ఆదివారం వుదయం పురమందిరంలో ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్యగారు అధ్యక్షత వహించారు.

నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు ప్రతినిధులకు, ప్రముఖ అతిథులకుం స్వాగతం చెబుతూ 14 సంవత్సరాల తర్వాత తిరిగి ఈ మహాసభ ఏర్పాటు చేయబడినదని చెప్పారు. తర్వాత జిల్లా బ్యాంకి అభివృద్ధిని సమీక్ష చేస్తూ, ఈ నాడు దీని ఆయవ్యయాలు 80 లక్షల రూపాయలకు పెరిగిన వన్నారు. కాని, పాతబకాయిల మొత్తం పెరిగిపోతున్నందుకు విచారం ప్రకటించారు. గడువు మీరిన ఋణములను వసూలుచేసే విషయంలో పంచాయతీదారులు బినామీ అప్పుల విషయంలో ఇన్‌స్పెక్టర్లు శ్రద్ధ వహించి సహకారం చూపవలసినదిగా కోరారు. అదే విధంగా చేనేత సహకార సంఘాలకు ఇవ్వబడుతున్న అప్పుల విషయంలో అనేక ప్రమాదాలకు, సందేహాలకు అవకాశం కలుగుతున్నదని, రద్దు చేయబడిన బాకీల మొత్తంలో సగభాగం రద్దు అయిన చేనేత సంఘాల నుండి రావలసి వున్నదని అన్నారు. ఈ సంఘాల వారు ఇకమీదట తమ సంఘాలను కట్టుదిట్టాలతో నడిపించడానికి పూనుకోవలెనని కోరారు.

సహకారోద్యమానికి ఋణములిచ్చు బాధ్యతను రిజర్వు బ్యాంకి నుంచి తప్పించి స్టేట్ బ్యాంకికి అప్పగించే విషయమై చాలా భేదాభిప్రాయాలు వున్నవని, ఈ క్రొత్త పద్ధతి ఆచరణ యోగ్యం కాదని ఎక్కువ లోపాలకు అనవసర వ్యయములకు దారితీసి చివరకు ఆశించిన ఫలితములు దక్కక పోవచ్చునని సహకారోద్యమంలోని వారు భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు తమ ప్రారంభోపన్యాసంలో, సహకారోద్యమ పరమావధి సహకార పద్ధతులపై వ్యాపార కార్యాలను నిర్వహించుట మాత్రమే కాదని, మానవ జీవితమునకు అన్నివిధములా సంబంధించిన సహకార సమాజిక సంస్థను నెలకొల్పుట దాని లక్ష్యమని పేర్కొన్నారు.

సాంఘిక, ఆర్థిక పరిస్థితులు అతి త్వరితంగా మారుతున్నవని, యింతవరకూ అభ్యుదయ సమాజంలో పాల్గొనుటకు ఎట్టి అవకాశములు లేని సామాన్య మానవులకు తమ ఆర్థికాభివృద్ధికి, దేశం పురోభివృద్ధికి సర్వశక్తులా పాటుబడుటకు అవకాశం కలుగ చేయవలసి వున్నదని చెప్పారు. అనగా ఆర్థికంగా వెనుకబడినవారు, చిన్న చిన్న రైతులు, భూమిలేనివారు ధనాభావం వలన అధికోత్పత్తికి తోడ్పడలేక పోవుచున్నారని, కాబట్టి అట్టి వారందరికి యీ సహకార సంస్థల ద్వారా వసతులు కల్పించబడవలెనని సూచించారు.

శ్రీ నాయుడుగారు, ఆంధ్రరాష్ట్రావతరణతో బాటు మనలను సహకార రంగంలో ఎదుర్కొన్న సమస్యలను, అటుపిమ్మట సాధించబడిన పురోభివృద్ధిని సమీక్షచేస్తూ, గత మూడు, నాలుగు సంవత్సరాలలో ఆంధ్రలో సహకారోద్యమం అభివృద్ధి, వ్యాప్తి గర్వించతగిన విషయమని పేర్కొన్నారు. 1953 జూన్ 30 తేదీ నాటికి ఆంధ్రలో 10,940 సహకార సంఘాలు, 14,07,000 సభ్యులు, 36 కోట్లు మూలధనం వుండగా 1955 జూన్ 30 నాటికి 11,200 సంసంఘాలు, 14,60,000 సభ్యులు, 46 కోట్ల మూల ధనం వున్నదని వివరించారు. వీటిలో సుమారు 6,700 వ్యవసాయ సహకార పరపతి సంఘములని, వీటి మొత్తం సభ్యత్వం 6½ లక్షలని చెప్పారు.

రసాయనిక ఎరువుల పంపకం ఈ సంఘాలకు ప్రత్యేకించినందుకు ప్రభుత్వమును అభినందించవలసి వున్నదంటూ, ఈ సందర్భంలో సంఘాలు వనిచేసిన తీరు సంతృప్తికరంగా వున్నదన్నారు. ఇప్పుడు విద్యుత్ మోటారుల దిగుమతి, పంపకం కూడా ఈ సంఘాలకు అప్పగించి వున్నారని, ముమ్మందు ఇనుము, ఉక్కు, సిమెంటు మొదలగు వస్తువుల పంపకమును కూడా యీ సంస్థలకు ప్రత్యేకించగలరని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎగుమతుల విషయంలో సహకార సంఘాలు లోగడకన్నా పట్టుదలతోను నిర్దిష్ట పద్ధతి ప్రకారం పనిచేయవలసి వున్నదని సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ఆంధ్రదేశంలోని గ్రామాలలో నూటికి 90,45 వంతులు గ్రామ కుటుంబములు సహకార సంఘాల్లో పాల్గొనునట్లు సంకల్పించబడినదని ఈ కాలంలో వివిధ అప్పుల క్రింద 20 కోట్ల రూపాయలు కేటాయించబడగలవని అన్నారు. ఈ లక్ష్య సాధన నిమిత్తం ఆంధ్రలో 500 పెద్ద తరగతి సంఘాలు, గ్రామీణ బ్యాంకులు నెలకొల్పుట, చిన్న సంఘాలను పునరుద్ధరించుట పరపతిని మార్కెటింగుతో సమన్వయపరుచుట జరుగగలదని చెప్పారు. గ్రామీణ బ్యాంకులను గూర్చి సనాతన సహకారులు కొన్ని సందేహములు వెలిబుచ్చినప్పటికీ, నూతన ప్రయోగాలు అవసరమని తాము భావిస్తున్నట్లు శ్రీ నాయుడుగారు చెప్పారు. భూ సమస్య, భూదానంతో పరిష్కరింపబడుతున్నదని, అదేవిధంగా సమాజంలోని ధనవంతులు, పెద్ద భూస్వాములు, వడ్డీ వ్యాపారస్థులు ధనం సామాజిక అధికోత్పత్తికి, సాంఘిక శ్రేయస్సుకు ఉపయోగపడవలసిన అవసరం కలదని అన్నారు. గ్రామీణ సహకార బ్యాంకులు ధనదానం కొరకు ఉద్దేశింపబడలేదని, కాని అవి ధనంగలవారిని, ధనావసరంగలవారిని ఒక సంస్థలో చేర్చి వారి మధ్య ఆర్థిక సామరస్య సంబంధాలు నెలకొల్పుటకు ఉద్దేశించబడినవని అన్నారు. వాటి ద్వారా కలిగినవారు తమ ధనమునకు తగిన ప్రతిఫలం పొందుటేగాక, గ్రామీణ సమాజమునకు సేవ చేయుటకు అవకాశం ఏర్పడుతున్నదని, ఉత్పత్తిదారుడు సరసమైన వడ్డీకి ధనం తెచ్చుకొని అధికోత్పత్తిచేసి సంఘసేవ చేయుచున్నాడని వివరించారు.

నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు, యిప్పటి సహకారవాదుల శ్రమ, సేవల ఫలితంగా ఈ ఉద్యమం యిటీవల చాల అభివృద్ధి చెందినదని, కాని, వెనుకబడిన తాలూకాలలోని పరిస్థితి సంతృప్తికరంగా లేదని, ముమ్మందు ఈ రంగంలోని యువక నాయకత్వం క్రింద ఈ వెనుకబడిన తాలూకాలను గూర్చి విశేషంగా శ్రద్ధచూపి, ఉద్యమ వ్యాప్తికి కృషి చేయగలరని తాము విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ఈ జిల్లాలోని 5 గ్రామీణ బ్యాంకులలో వున్న 4.5 లక్షల రూపాయల డిపాజిట్లలో, ఒక్క అల్లూరు బ్యాంకులో 3.84 లక్షలు కలదని అంటూ, యీ అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని గ్రామీణబ్యాంకులు అనుకరించవలెనని కోరారు.

ఈ సహకారోద్యమ వ్యాప్తికి సంఘ పంచాయతీదారులు నిర్దిష్టమైన కృషిసాగిస్తూ, వ్యక్తిగత, పార్టీ విచక్షణలు చూపకుండా, అలక్ష్యం లేకుండా అప్పులు మంజూరు చేయవలెనని ఉద్బోధించారు.

అధ్యక్షోపన్యాసం

సభాధ్యక్షులు శ్రీ వెంకటరంగయ్యగారు ఉపన్యసిస్తూ, ప్రజాస్వామ్య దృష్ట్యా సోషలిస్టు సమాజ నిర్మాణంలో సహకార సంఘాలకు ప్రధాన స్థానం కలదని, యీ సంఘములు బలపడితే మన ప్రజా స్వామ్యం కూడా బలపడినట్లని చెప్పారు. కాని, ఆచరణలో యీ సహకారోద్యమము యిప్పటివరకూ దాని స్థానమును అందుకోలేదని, అందువల్ల దానిద్వారా కలిగే ప్రయోజనములను కొంతవరకు మాత్రమే సాధించగలిగినామని అన్నారు. కాబట్టి యింతవరకు గడించిన అనుభవాన్ని పురస్కరించుకొని, లోపములను సవరించుకొని ఈ ఉద్యమం ద్వారా పొందగలిగిన ప్రయోజనములన్నిటిని పొందుటకు దీక్ష వహించుటే మన ముందున్న కర్తవ్యమని ఉద్బోధించారు.

శ్రీ వెంకటరంగయ్యగారు తమ ఉపన్యాసం ప్రారంభంలో నేడు ప్రపంచమంతటా సోషలిజంపట్ల ప్రజలు ప్రకటిస్తున్న అభిప్రాయం గూర్చి ముచ్చటిస్తూ, సిద్ధాంత దృష్ట్యా దీనిని ఖండించే అమెరికావారు కూడా ఆచరణలో సోషలిస్టులుగనే ఉన్నారని పేర్కొన్నారు. మనము నిర్మించదలచిన సోషలిస్టు సమాజము అధికోత్పత్తి, తరతమ భేదముల నిర్మూలనము, ప్రజాస్వామ్య సూత్రముల అనుసరణ, మిశ్రమ సాధనముల సమ్మేళనము—అను నాలుగు ప్రధాన లక్షణములతో కూడి ఉన్నదని వారు చెప్పారు.

అంతేగాక మనము తలపెట్టిన సోషలిస్టు విధానంలో సహకారోద్యమం మిక్కిలి ప్రధానమైన పాత్ర వహించనున్నందున ఈ ఉద్యమ నిర్వాహకులు దానిని విస్తరింపచేసి, చక్కగా నడిపించిన యెడల సోషలిస్టు విధాన సంస్థాపనము గట్టి పునాదులపై అనతికాలంలో నే పూర్తి కాగలదని వారు ఉద్ఘాటించారు. సహకారోద్యమ విశిష్టలక్షణములను గూర్చి వివరిస్తూ, దాని ద్వారా ప్రజాస్వామ్య పద్ధతుల్లో అనుభవం, వికేంద్రీకరణ విధానము, స్వయం శక్తి పెంపొందించుకొనుట, వర్గ వైషమ్య నిర్మూలనము, అధికోత్పత్తితో బాటు అందరికి పని సాధించబడగలవని చెప్పారు.

సహకార వ్యవసాయ పద్ధతిని గూర్చి ప్రస్తావించి శ్రీ వెంకటరంగయ్యగారు యిలా అన్నారు: "సహకార వ్యవసాయ స్వరూపము ఏలాటిదో ఎవరూ యింకా నిర్ణయించలేదు. ఇది మూడు రకములుగా ఉండవచ్చునని ప్రణాళిక గ్రంథకర్తలు సూచించారు. కాని, వీటిని గురించిన పూర్తి వివరణ ఎచ్చటను కనుపించదు. ఇదిగాక యిప్పటివరకూ సహకార విధానం ద్వారా మన దేశంలో సాగుతూ ఉండే వ్యవసాయం అంత ఫలప్రదంగా ఉన్నట్లు కనుపించలేదు. గత సంవత్సరం కొందరు నిపుణులు మన దేశం నుండి చైనాకు వెళ్ళి ఆ దేశంలోని సహకార వ్యవసాయ విధానమును పరిశీలించి, ఆ విధానమును మనముకూడా అనుసరిస్తే ఉత్పత్తి అధికం అవుతుందని వారి నివేదికలో సూచించారు. కాని, ఆ ప్రతినిధివర్గంలో మరికొందరు సభ్యులు ఈ విధానం మన పరిస్థితులకు తగినది కాదని, నిరంకుశ ప్రభుత్వం ఉంటే తప్ప దానిని ప్రవేశపెట్టడం సాధ్యం కాదని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు యిది విరుద్ధమైనదని, జపాన్ దేశంలో క్షేత్రాలు స్వల్ప విస్తీర్ణం కలవి అయినప్పటికీ సహకార పద్ధతితో నిమిత్తం లేకుండా ఎక్కువ పంటలు పండించ గలిగి వున్నారని చెప్పారు. దీనిని బట్టి సహకార వ్యవసాయం అధికోత్పత్తి విషయంలో ఎంతవరకు తోడ్పడగలదో యింకా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది. ఇట్టి సందర్భంలో తొందరపడి ఆ విధానాన్ని ప్రవేశపెట్టడం ప్రమాదకరమని తోచుచున్నది."

కాబట్టి ఈ పద్ధతిలోని సాధక బాధకాలను ప్రభుత్వంవారు తెలుసుకొనడానికి కాందిశీకుల సౌకర్యార్థం వారు నిర్మాణం చేయదలచిన వ్యవసాయ క్షేత్రాలలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టవచ్చునని సూచించారు. అంతే కాని సొంత భూములపై సంబంధాన్ని వదలుకొనుటకు యిష్టపడని రైతుల మధ్యన దీనిని ప్రవేశపెట్టుట లాభకరముకాజాలదని వివరించారు.

సహకార విధానము ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల శక్తి, సామర్థ్యములు ఉపయోగించుకొను నిమిత్తము గ్రామ పునర్నిర్మాణ పథకములు అమలు జరిపించవలెనని కోరారు. అదే విధంగా కార్మిక సంఘాలు స్థాపించి కంట్రాక్టరు మొదలగు మధ్యవర్తులు సంపాదించు అధిక లాభములు తగ్గించి తరతమ భేదములు పారద్రోలుటకు అవకాశము కలదన్నారు.

తీర్మానాలు

సిమెంటు, ఇనుము, ఉక్కు మొదలగు కంట్రోలు వస్తువుల పంపకం సహకార సంఘాలకు అప్పగించవలసినదిగాను, సంఘం నిధులను దుర్వినియోగపరచిన వారిపై తగు చర్య తీసుకొనుటకు సహకార బ్యాంకుల అధికారులకు అధికారములు యివ్వవలెనని, సహకార సంఘాల సభ్యులుగా చేరుటకు నిరాకరించబడిన దరఖాస్తులపై రిజిస్ట్రారుకు అప్పీలు చేసుకొనడానికి అవకాశం కలిగిస్తూ, చట్టాన్ని సవరించవలెనని, డైరెక్టర్లలో 3 వ వంతుకు మించి నామినేట్ చేయరాదని, గిడ్డంగులు నిర్మించుటకు ప్రభుత్వము సబ్సిడీ యివ్వవలెనని, ప్రాసెసింగ్ మిల్లులు నెలకొల్పుటను ప్రభుత్వం ప్రోత్సహించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.



ఆంధ్రప్రదేశ్ స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు జగ్గాపురంలో బోర్డు హైస్కూలు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ప్రజల సంఘటిత శక్తితో గ్రామ రాజ్య స్థాపన

శెట్టివారిపల్లెలో జరిగిన సాంఘిక పరివర్తన దినోత్సవంలో ప్రబోధం

మదనపల్లి, జూన్ 7—వాయల్పాడు తాలూకా శెట్టివారిపల్లె గ్రామంలో కమ్యూనిటీ బ్లాక్ అధికారులు ఆర్. జి. నారాయణ రాజుగారి ఆధ్వర్యాన సాంఘిక పరివర్తన దినోత్సవం జరుపబడింది.

ఈ సందర్భంలో అధికారులు, అనధికారులు అనే భేదభావం లేకుండా గ్రామాభ్యుదయానికి కృషి చేశారు.

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కూడా కొందరు ఈ కృషిలో పాల్గొన్నారు.

3 వ తేదీ ఉదయంనుండి గ్రామమును దళాలుగా విభాగించుకొని గ్రామ ప్రజలు గ్రామ నాయకులతో పాటు గ్రామంలో వున్న సుమారు 20 పెంటకుప్పలు తొలగించి, వాటిని నవీన పద్ధతులతో ఎరువుగా చేయించారు. సుమారు 2 ఫర్లాంగులు రెడ్డివారి పల్లెకు పోవుమార్గమును శ్రమదానంతో నూతనంగా రోడ్డు వేశారు. ఒక పాడుపడ్డ నూతిని గ్రామ ప్రజల అవసరానికి తగినట్లు చక్కబరచారు. గ్రామంలోని వీధులు పరిశుభ్రపరచారు. సాయంకాలం సభ ఏర్పాటు చేశారు. గ్రామానికి చుట్టు పరిసర ప్రదేశాలనుంచి జనులు గుంపులు గుంపులుగా సభకు వచ్చారు. సభకు భారత్ సేవక్ సమాజ తాలూకా కన్వీనర్ అవిలేపల్లి సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు గ్రామాభ్యుదయమునకు పాటుపడుతున్న యువక నాయకులగు పెద్ద వెంకటేశు, చిన్న వెంకటేశును ఎరుకపరచారు. తదనంతరం జిల్లా భూదాన సహాయ సంచాలక్ శ్రీయుతులు బి. కె. రామారావుగారు, మాట్లాడుతూ గ్రామాభ్యుదయమునకు నేటి జాతీయ పథకాలు వరప్రసాదమని, అది చక్కగా వినియోగపరుచుకుని ప్రజలు తమ శక్తిని తెలుసుకొని, ముందుకు వచ్చి గ్రామ పునర్నిర్మాణానికి కృషి చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఒక దారిని, భూదానోద్యమం మరొక దారిని, ప్రజల జీవితాలు వేరొక దారిని వుండరాదన్నారు. ఈ మూటిని సమన్వయపరచి బాపూజీ కలలు గన్న గ్రామ రాజ్యాన్ని స్థాపించాలని చెప్పారు.

బ్లాక్ అధికారి ఆర్. జి. నారాయణరాజుగారు సామాజిక పథకాలు విజయవంతం కావాలంటే ప్రజలు కొంతవరకు త్యాగంచేసి ముందుకు రావాలని సూచించారు.

శ్రీయుతులు జయచంద్రారెడ్డి గారు, సుబ్బనాచారిగారు, సీతాలక్ష్మమ్మగారు. తదితరులు వుపన్యసించారు. అధ్యక్షులు ఉదయంనుండి జరిగిన కార్యక్రమం సింహావలోకనం చేస్తూ ప్రజలు ఈ విధంగా తమ కార్యములు స్వశక్తితో నిర్వహించుకొంటూ ప్రభుత్వ తోడ్పాటు తీసుకున్నట్లయితే మన జాతి పిత బాపూజీ కలలు గన్న రామరాజ్యం తప్పక ఏర్పడగలదని చెప్పారు. ఈ గ్రామంలో జరుగుతున్న కృషికి నాయకులైన వెంకటేశ్వర సోదరులను, జనాబ్ ఫక్రుద్దీన్ గారిని కొనియాడారు. శ్రీయుతులు చిన్న వెంకటేశు, పెద్ద వెంకటేశుగార్లు కలిసి పది ఎకరముల భూమి వినోబాజీ వుద్యమానికి దాన పత్రం సమర్పించారు. జాతి కుల మత విచక్షత పాటించకుండా నాటి రాత్రి సాంఘిక పరివర్తన దినోత్సవం సూచనగా అందరు కలిసి భోజనం చేశారు. ఇది గ్రామ నాయకులు చిన్న వెంకటేశు, పెద్ద వెంకటేశు ఆధ్వర్యాన జరిగింది.

తదనంతరం సామాజిక పథకం నాటి విశిష్టత అభివృద్ధిని గురించి తెలిపే చలన చిత్ర ప్రదర్శనం. గ్రామీణుల వినోద నృత్యములతో తెల్లవారుజామువరకు గ్రామీణులు కలిసి కాలక్షేపం చేశారు.

సింగరాయికొండ

కందుకూరు తాలూకా ప్రథమికోపాధ్యాయ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం శ్రీ సరపది శేషగిరిరావుగారి అధ్యక్షతన 8 వ తేదీ సింగరాయకొండలో జరిగింది. కావలిలో జరిగిన నెల్లూరు జిల్లా ప్రథమికోపాధ్యాయ సంఘ మహాసభ తీర్మానాలు సమీక్షింపబడినవి. కందుకూరు తాలూకా ప్రథమికోపాధ్యాయ మహాసభ జూలై 27,28 తేదీలలో సింగరాయకొండలో జరుపునట్లు తీర్మానించారు.

పసుపు పంటకు విదేశాలలో మార్కెట్టులు

ఏర్పాటు చెయ్యాలని సూచన

న్యూ ఢిల్లీ, జూన్ 12—పార్లమెంటు సభ్యులు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"పసుపు ధర 1954—55 లో లాభసాటిగా వున్నందున రైతులు పసుపును హెచ్చుగా పండించిన మాట వాస్తవమే. 1954—55 లో 137,502 టన్నులు వుత్పత్తి కాగా, 55—56 లో 155,660 టన్నులకు పైగా వుత్పత్తి పెరిగింది. ఉత్పత్తి పెరుగుటవలన ధరలు చాలా హీనంగా పడిపోయినవి. స్వంత కష్టం వృథాకాగా వ్యవసాయ ఖర్చులు, ఎరువుల ఖరీదులో సగానికి సగం కూడా గిట్టలేదు.

"ఎక్కువ పండించి, నష్టపడుటకంటే, తక్కువ శ్రమతో కొద్దిగా పండించి లాభపడుట మేలని కన్నడులోంది. ఉత్పత్తి పెరిగేకొలది విదేశీ మార్కెట్టుల నన్వేషించి మంచి ధరలను తెచ్చిపెట్టుట ప్రభుత్వ కనీస ధర్మం.

"పసుపు ధర తగ్గుదలకు కారణ మేమనే నా ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మంత్రి సమాధానమిస్తూ, విదేశాలలో మన పసుపుకు మంచి మార్కెట్ కలదని చెప్పారు. మన పసుపును ఎక్కువగా పాకిస్తాన్, ఇరాన్ దేశాలు దిగుమతి చేసుకుంటున్నవి. బ్రిటన్, సిలోన్, కువైట్, అమెరికా దేశాల[తో] కలిసి సాలీనా 14 కోట్ల రూపాయల విలువ[గల] పసుపును కొంటున్నవి. టన్ను పసుపు 1,000 రూపాయల నుంచి 1,500 రూపాయల వరకూ అమ్ముడుపోతూ వుంది. ఇందులో పూర్తి మొత్తం రైతులకు, స్థానిక వ్యాపారులకు లభించడం లేదు.

"పసుపు వ్యవసాయం నేడు లోనైనంత అధ్వాన్న పరిస్థితి నుంచి బయటపడాలి. రైతుల చేతుల కష్టమట్టుండినచ్చి, వ్యవసాయపు ఖర్చులు ఎరువుల ఖరీదులో సగానికి సగం కూడా గిట్టలేదు. వీటన్నింటికీ తరుణోపాయం లేకపోలేదు.

"రైతులు ఆందోళన చేస్తే, ప్రభుత్వం విధిగా ఆదుకొంటుంది. అడిగే దిక్కు లేనపుడు యిక చేసేదెవరు? పసుపు వ్యవసాయం, వ్యాపారం ఎగుమతులు సవ్యంగా, గిట్టుబాటుగా కొనసాగాలి. అందుకు తగిన కృషి అవసరం నాకు తోచిన సూచన లివి:

"పసుపు పరిశోధన కేంద్రాన్ని స్థాపించి అధికోత్పత్తికి, తెగుళ్ల నివారణోపాయాన్ని సూచించాలి.

"సంవత్సరపు పంటను ముందుగానే అంచనా వేసి లాభసాటిగా వుండే విదేశ మార్కెట్‌ను, వి అన్వేషించాలి.

"ఉత్పత్తి చేసే వ్యవసాయదారులు, స్థానిక వ్యాపారులు కలిసి సహకార వ్యాపార సంస్థను నెలకొల్పి దళారీలకు చెందే లాభాలను అరికట్టాలి.

"ఎగుమతి వ్యాపారం ప్రయివేటు వ్యాపారస్థులకివ్వక, పైనుదహరించిన సంస్థల ద్వారా జరిపించాలి.

"ఇత్యాది వసతుల కొరకు తగిన విధంగా ఆందోళన చేసి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించక పోతే ప్రస్తుత దుస్థితి బాగుపడుట కల్ల.

"ఇందునిమిత్తం ఒక రాష్ట్ర మహాసభను త్వరలో జరుపబోతున్నాము. స్థలం, తేదీలు త్వరలో ప్రకటింపబడగలవు. పసుపు పండించే రైతులు, స్థానిక వ్యాపారులంతా సహకరించి జయప్రదం చేయాలి.

"వివిధ ప్రాంతాలలో పసుపు పండించే రైతులు, స్థానిక వ్యాపారులు లోనయ్యే ఇబ్బందులు, తదితర సమస్యలను గురించి నా అడ్రసుకు (కంభం పోస్టు, కర్నూలు జిల్లా) తెలియపరచ ప్రార్థన."

"బావుల సబ్సిడీల వసూళ్లు నిలుపుదల చెయ్యాలి"

శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి, శ్రీ డి. వి. రమణారెడ్డి (అసెంబ్లీ సభ్యులు) నారలీ క్రింది ప్రకటన చేశారు:—

"బావులు త్రవ్వుకొనుటకుగాను ఇదివరలో ప్రభుత్వం రైతుల కిచ్చిన సబ్సిడీలను, వడ్డీతో సహా వసూలు చేయుడానికి ఈమధ్య డిమాండులు జారీచేయుటం జరిగింది. ఈ విషయమై రైతులు చాలా ఆందోళన చెందారు. తీసికొన్న సబ్సిడీ కంటే, రెండు మూడు రెట్లు అప్పులు పడి, బావులు త్రవ్వినప్పటి రైతులు, ఈ డిమాండ్లను చూచి దిగ్భ్రమ చెందవలసి వచ్చింది.

"ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వెంటనే తగు చర్యలు తీసికొని, రైతులను కాపాడింపబడులకు మా ధన్యవాదా లర్పిస్తున్నాము.

"మేము వారితో కలిసికొని రైతు లెదుర్కొంటున్న పలు చిక్కులను గూర్చి చెప్పాము. చాలాసేపు చర్చించాము. ప్రస్తుతం వున్న చిక్కులను తొలగించుటయే గాక ఈ స్కీమును పునరుద్ధరించడానికి తన శక్తికొలది కృషిచేస్తానన్నారు. ఏలాటి నేరువులు, ప్రాజెక్టులు, కాలువల వలన నీటి పారుదల సౌకర్యం పొంద వీలు లేని ప్రాంతాల రైతులకు ఈ స్కీము అమృత భాండం వంటిది. ఈ స్కీముకు కేంద్ర ప్రభుత్వంచే మంజూరు చేయించుటకు తగిన కృషి చేస్తున్నాము.

"రైతుల కొక సలహా. ఇదివరలో తీసికొన్న సబ్సిడీలు తిరిగి చెల్లించవలసి డిమాండు నోటీసులు వస్తే, చెల్లించకుండా బావులు త్రవ్వితే వారు సూచించమే ఆ విషయం వెంటనే వ్యవసాయ మంత్రిగారికి, సహకార మంత్రిగారికి ఆర్జీ పంపి ప్రార్థన."

హరిజనులకు గృహవసతి

రాష్ట్రంలో ఈ సంవత్సరం 450 ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్, జూన్ 13—గత సంవత్సరం అమలులోకి వచ్చిన కేంద్రప్రభుత్వం పథకం క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హరిజనులకు ఆంధ్రప్రాంతంలో 250 ఇళ్లు, తెలంగాణా ప్రాంతంలో 200 ఇళ్లు నిర్మింపబడుతాయి.

ఈ పథకం క్రింద ఒక్కొక్క గృహ నిర్మాణానికి మంజూరు చేయబడిన ఖర్చు మొత్తం 1,000 రూపాయలు. అందులో ఇండియా ప్రభుత్వం 750 రూపాయలను గ్రాంటుగా మంజూరు చేయగలదు. తక్కిన 250 రూపాయలను హరిజనులు శ్రమ రూపంలో చెల్లించుకోవలసి వున్నది.

కేంద్రప్రభుత్వం స్కీము క్రింద ఆంధ్ర ప్రాంతంలో ద్వితీయప్రణాళిక కాలంలో మొత్తం 1,250ఇళ్లు నిర్మింపబడుతాయి. అంటే ఏటా 250 ఇళ్లు నిర్మింపబడగలవన్నమాట.

1956—57 లో అనంతపురం జిల్లాలో 50 ఇళ్లు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ఒక్కొక్కదానిలో 100 ఇళ్లు నిర్మించారు.

ఈ సంవత్సరంలో కర్నూలు, కడప, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాలలో మరి 250 ఇళ్లను కట్టడం ప్రారంభిస్తారు.

తెలంగాణా ప్రాంతంలో గత సంవత్సరం ఈ స్కీము క్రింద రెండువందల ఇళ్లు నిర్మించారు. అందులో వంద ఇళ్లు హైదరాబాద్‌కు ఏడు మైళ్లలో వున్న ఉప్పలలోను, మరి వంద ఇళ్లు వరంగల్లు జిల్లాలోని అశ్వరావు పల్లిలోను నిర్మింపబడినాయి.

ఈ సంవత్సరంలో మెదక్ జిల్లాలోని సంగారెడ్డిలో వంద ఇళ్లు చొప్పున, నల్లగొండజిల్లాలో మరి వంద ఇళ్లు చొప్పున మొత్తం రెండువందల ఇళ్లు క్రొత్తగా నిర్మించబడగలవు.

పళ్లతోటల పెంపకంలో పోటీలు

దేశ వ్యాప్తంగా జరపడానికి నిర్ణయం

కాకినాడ, జూన్ 13—వ్యవసాయ పరిశోధనకు ఇండియా ప్రభుత్వం నియమించిన "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్" దేశంమొత్తంలో పళ్లతోటల పెంపకంలో పోటీలు ఏర్పాటుచేస్తున్నది. ఎకరానికి అత్యధిక పంట పండించినవారికి "ఉద్యాన్ పండిట్" బిరుదు యివ్వబడుతుంది; ఐదువేల రూపాయల నిధి బహూకరించబడుతుంది.

ఈ పోటీకి సంబంధించిన నియమ నిబంధనలు దాదాపు "కృషి పండిట్" అవార్డుల నియమ నిబంధనల వంటివిగానే వుంటవి.

ఈ విషయం యూనియన్ ఆహార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యం. థామస్ యిక్కడ ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభోత్సవ సభలో తెలియజేశారు. ఈ పోటీ మామిడి, బనానా, బత్తాయి కమలా ఫలాల ఉత్పత్తికి మాత్రమే పరిమితం చెయ్యబడగలదని కూడా ఆయన చెప్పారు.

వివాహ మహోత్సవాలు

తెనాలి, జూన్ 10—శ్రీ పుతుంబాక శ్రీరాములు (యం. యల్. ఏ.) గారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ శ్రీనివాస మూర్తి, చిరంజీవి సౌభాగ్యవతి భ్రమరాంబగార్ల వివాహమహోత్సవ సందర్భంలో 8 వ తేదీ సాయంకాలం శ్రీ పుతుంబాక సీతారామయ్యగారు రచించిన మూలంతో కూడిన "తిరుప్పావై" తెలుగు పద్య కావ్యం ఆయన సోదరులు, శ్రీరాములు గారి జనకులును అయిన శ్రీ పుతుంబాక నరసయ్యగారికి అంకితంచేశారు.

శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు వివాహానికి వచ్చిన సుమారు రెండువేలమంది అతిథులకు సన్మానం చేశారు. గ్రామంలో హరిజనులతో సహా అన్ని వర్గాల వారికి భూరి సంతర్పణ చేశారు.

* * * *

తిరుత్తని, జూన్ 9 —చిత్తూరుజిల్లా, కేంద్ర బాలానంద సంఘాధ్యక్షులు శ్రీ ఏ. దామోదరం గారికి నెమలి వాస్తవ్యులు శ్రీ ఏ. వీరాస్వామి నాయుడుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి విష్ణుప్రియకు తిరుత్తని తెప్పగుంట సమీపంలో నున్న నాటుకోటవారి సత్రాలలో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. అధికార, అనధికార ప్రముఖులు పలువురు వచ్చి వధూవరుల నాశీర్వదించారు.

సాయంత్రం కళాక్షేత్రంతో శిక్షణ పొందిన చిరంజీవులు సుశీల, బాల నృత్య ప్రదర్శనం జరిగింది.

* * * *

నిడదవోలు, జూన్ 10—9 వ తేదీ వుదయం కొవ్వూరు తాలూకా మునిపల్లె గ్రామంలో హరిజనయువకులు, సంఘ సేవకులు శ్రీ ఇర్లపాటి వెంకన్నగారికి, చిరంజీవి సౌభాగ్యవతి నాగరత్నంకు వివాహం జరిగింది. శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు వివాహానికి ఆచార్యత్వం వహించారు. అనేకమంది బంధువులు, మిత్రులు వివాహానికి వచ్చి శుభాశీస్సులు అందజేశారు.

తెనాలి

8 వ తేదీ మధ్యాహ్నం తెనాలి బాలాజీరావుపేటలో భక్తులచే నిర్మింపబడిన ఆలయంలో శ్రీ హనుమత్సమేత సీతా రామ లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ఠ శ్రీ కారుమూరు శేషాచార్యులు గారి ఆధ్వర్యాన శ్రీ గాదేపల్లి వెంకటసుబ్బారావు, సీతారామమ్మగార్లు జరిపారు.


మీ జీవిత మిత్రయు
ఇంద్ర కుట్టుడు మెషిన్
* నిశ్శబ్దము * మెత్తగా తిరుగుటు * తక్కువ ధర
జీవితమునకు — మన్నికకు — ప్రశస్తమైన పనితనానికి గ్యారంటీ యివ్వగలము. ఇండియా అంతటనూ ప్రాతినిధ్యము లేని తావులలో ఏజంట్లు కావలెను.
ఇంద్ర సూయింగ్ మెషిన్ కంపెనీ,
చౌరా బజార్, లూధియానా.



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా హైదరాబాద్ (దక్కన్)

రినస్టా
ఆదర్శమైన కొత్త 'ఏంటికోల్డ్' ఔషధం
తుమ్ములు, ముక్కులు బిగతీసుకపోవుట, ముక్కువెంట చీమిడి కారుట, తల బరువు వగైరాలను పోగొట్టును.
మామూలుగా తనపని చేసుకోడానికి వీలు కలిగించును.
PHYTOSYNTH LABORATORIES
Post Box No. 65, COCHIN-2.

మచ్చలు మేహవాడలు కుష్ఠువ్యాధులకు
3 గొప్పమందులు
రుజహారి రుజధ్వంసి ...
శ్రీసూర్య ఆయుర్వేదనిలయం రిజిష్టర్డు ...

ఆంధ్రప్రభ 19-
సచిత్ర వార పత్రిక
ఇందులో....
★ యువకుడు జయంత్ శమీమ్ అనే విజాతి యువతిని ప్రేమించాడు. వీరిమధ్య సంఘం అడ్డుగోడగా నిలబడింది చివరికి వారి ప్రణయం యే విధంగా పరిణమిస్తుందో? చక్కని ప్రణయగాథ—ఆరంభం— అందని లోతులు
★ ప్రకృతినీ పరిసరాలనూ పరిశీలిస్తే ప్రపంచ పరిస్థితులు అవగతమౌతాయి. పోయినవారికై వాపోవడంకంటె వారి ఆత్మశాంతికై ప్రార్థన చేసినట్లయితే మనసులు కుదుటపడతాయి ప్రియురాలిని బాసిన అభాగ్యుని విషాద చరిత్ర— రాగ...
★ బస్సుస్టాండులో పరిచయమైన అమ్మాయి మంచి కథలుంటే యిమ్మంది. తీరా పుస్తకాలు పుచ్చుకొని నిరీక్షించినా ఆమె దర్శనం కాలేదు. హఠాత్తుగా చౌకలో కనిపించింది యిల్లాలై. ఇదీ కథ—
★ "ఉషాదేవి - ప్రెస్సుకొని నన్ను మేనేజరు చేరమని" ఇది వినగానే నా తల గిర్రున తిరిగింది. ఎప్పుడూ ... విషయం...." అంతో ముందడుగువేస్తున్న కంపోజిటర్ జీవితం అనాథ హృదయాలు [సీరియల్]
★ మరొక మూడు కథలు సీతమ్మ తల్లి; అభిమాన ధనుడు; అడవిలో దొరికిన అదృష్టం.
★ ప్రమోదావనం: కెనడా లేఖ; కొని... వంటల్లు పిన్‌కుషన్
★ బాలసభ: ఆంధ్ర ప్రతిభ; అమ్మా ఎల్లకు యోగము; రాబం దత్తకి శాస్త్రి.
★ చిత్రప్రభ: రంగస్థలం వీడని వెండితెర వ్యాసం.
★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలు
64 పేజీలు వెల 25 నయాపై.

లేఖలు

అమలాపురంలో ఫైర్ ఇంజన్ సదుపాయం

అర్యా!

6 వ తేదీని అమలాపురంలో అగ్ని ప్రమాదం సంభవించగా నాలుగు కాఫీ హొటళ్ళు, నాలుగు సోడా దుకాణాలు పూర్తిగా దగ్ధమైనవి. పదివేల రూపాయలు నష్టం సంభవించింది. దగ్గరలో నీరు లేనందున మంటలు ఆర్పటానికి ఎవరికీ శక్యం కాలేదు. మధ్యాహ్నం 1 గంటనుంచి మరునాటివరకు ఇళ్ళు కాలిపోయినవి హొటల్సులోని వారు కట్టు బట్టలతో బయటపడ్డం బ్రహ్మాండమైంది. పురపాలక సంఘ యాజమాన్యాన వున్న ఈ పట్టణంలో ఫైర్ ఇంజను లేకపోవడంవల్ల చాలా నష్టం కలిగింది. కనుక ఇకముందు ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే మంటలను ఆర్పడానికి ఒక ఫైర్ ఇంజన్ ఈ పట్టణంలో ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాము.

—కె. ఎల్. ఎన్. శాస్త్రి, అయినాపురం.

గ్నుడాయి నుంచి షేక్ మహ్మద్ పేటకు రోడ్డు

...డాయి నుంచి షేర్ మహమ్మద్ పేటకు ... మైళ్ల మట్టి రోడ్డును వేసి సుమారు ... వత్సరాలైంది. గం(డాయి నుంచి ఒక ... మూ(తం జిల్లాబోర్డు హయాంలో ... గారు ఇంతకు ముందు ప్రతి సంవత్సరం ... డ్డుకు మట్టి వేయించేవారు.

కాకిరాయి వచ్చినప్పటి నుంచి ... మట్టి వేయుట లేదు. అందుమూలమున ... రోడ్డుకున్న ఆరు తూములపగిలి మట్టిలో కలిసిపోయినవి. ఇప్పుడు రోడ్డు కంకర క్వారీ గోటలుగా మారిపోయినది. ఇచ్చటకు ప్రభుత్వాధికారు లెవ్వరును వచ్చుట లేదు. లారీలు కూడా ఈ రోడ్డు మీదుగా కాక పొలాల మీదుగా వస్తూ రైతులకు ఎనలేనిక్మైన నష్టము కలిగించుచున్నవి.

ఈ రోడ్డుమీదుగా దాదాపుగా 30 యెడ్ల బండ్లు ప్రతిదినం తెలంగాణా ప్రాంతమునుండి జగ్గయ్యపేటకు సరకులు అమ్ముటకు వస్తుంటవి. ఈ రోడ్డు మామూలుగా వానిలో చాలా బండ్లు బోల్తాపడ్డం, కాన్పు విరిగిపడ్డం జరుగుతున్నది. వాటి సంతకంకు వేరు మార్గములేదు. ... చెరువునీళ్లు కంకరవేసిన రోడ్డు మీదుగా పోవుటచే ... ఫర్లాంగు పొడవున రోడ్డు గుంటలుపడి మనిషి లోతు నీళ్ళు నిలుస్తున్నవి. ... వలన కాకిరాయి లారీల రాకపోకలు వర్షాకాలమందు ఆగిపోతున్నవి.

...దంతా గ్రామంలోని రైతు కూలీలకు ఆటంకంగామున్నది. షేరు మహమ్మద్ ... చెరువుకు వచ్చు ఏటి కాలువకూడా ఈ ... మీద కలదు. దీనికి పెద్ద తూము కట్టని ... ఈ ...పురం మాపూరినుంచే కాక ... నరసింహాపురం, రామచంద్రునిపేట ... గ్రామాలనుండి కాకిరాయి రవాణా ...

... యాములను గమ... తూములనుబాగుచేయుట ... సుకొనవలసిందని, మిగతా ... కంకర వేయించవలసిందని, ... నేలకొండపల్లి మీదుగా ... మార్గమును పరిశీలించ ... ప్రార్థిస్తున్నాను.

... శేషగిరిరావు, గం(డాయి.

...నికి అదనపు ...టు చెయ్యాలి"

... నెల 19 వ తేదీనుంచి ...నానికి లక్షల కొంది యాత్రి... పుష్కరానికి వచ్చే యాత్రికుల ...కర్యాల నిమిత్తం గుంటూరు ... సీతానగరం వరకు అదనపు బస్‌లు ... ప్రభుత్వం తగు ఏర్పాటు చేయ... కోరుచున్నాను.

—దామర్ల మార్కండేయులు,
(మంగళగిరి పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి)

"తిండిగింజల ధరలు తక్షణమే తగ్గించాలి"

... పరిస్థితి తీవ్రతను గుర్తించి అత్య...పుల చట్టాన్ని ధాన్యం నిల్వలను వశ...కు వీలుగా సవరించడం, దానిని ...మలులోనికి తీసుకురావడం బాగానే ...

...సిల్ మున్న విజయవాడలో ఆహార మంత్రి ...కోర్ట్ ఆంధ్రలో చౌకధాన్యం డిపోల ... అన్నారు. మండిపోతున్న ధరలకు ... అనేక ఎందరు బీదసాదలు, చేనేత ... మధ్యతరగతి ... ఉద్యోగులు ... మంత్రికి తెలియదు ...

ధాన్యం నిల్వలపై బ్యాంకులు అప్పు లిచ్చే పద్ధతిని ఆపివేసే విషయం కూడా ఆలోచించబడుతున్న దన్నారు. గత సంవత్సరం మామూళ్ల సమయంలో బ్యాంకులపై వున్న నిషేధాని తొలగించివేయుటవల్ల చట్టా వ్యాపారులు విజృంభించి ఈ పరిస్థితిని కల్పించారనేది తెలిసి కూడా యింకా ఈ విషయమై మౌన మేషాలు ...చడం ఏలనో తెలియదు. వెంటనే అత్య...వసరవస్తువుల చట్టం క్రింద ఆ నిల్వలను వశ...మో, లేక పక్షం రోజులలో ఆ నిల్వ...లించి డెలివరీ తీసుకోవాలని ... ఆజ్ఞాపిస్తే యిట్టే రాసుల కొద్దీ ... మార్కెట్టుకు వస్తుంది. ప్రభుత్వం ...నం ప్రకారం ధాన్యం కొని ... యిబ్బంది వుండేదిగాదు. ... ఎదుర్కొని వుండవచ్చును ... స్టాకు ప్రభుత్వవద్ద వుంటే ... చట్టా వ్యాపారులకు "సింహస్వప్నం"గా ...

...లేగాక విదేశాలనుండి వచ్చే తిండిగింజ... 1957–58 సంవత్స... కోట్ల రూపాయలను ఆర్థిక మంత్రి ... కేటాయించారు. కేవలం దుబారా ...మనుపోటల అర్భాటాలకు, తదితర ఖర్చులకు

ఉద్యోగులతో ప్రజల సహకారం

ప్రణాళికల సాఫల్యానికి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి హితవు

గుంటూరు, జూన్ 10—ఆంధ్ర ప్రదేశ్ స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మొన్న జగ్గాపురంలోని జిల్లా బోర్డు హైస్కూల్ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ హైస్కూల్ ఈ గ్రామస్థులకే కాక చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు గూడా వుపయోగపడగలదని, ఇక్కడ చదివిన విద్యార్థులు దేశం పురోభివృద్ధికి పాటుపడి, నాయకులు కాగలరనే ఆశాభావం ప్రకటించారు.

మంత్రి నరసరావుపేట నుంచి కారులో ఎడ్లపాడు వచ్చారు. వారి వెంట డిప్యూటీ కలెక్టర్ శ్రీ సి. పి. రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ రమణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. సి. రామారావు, కాసు వెంగళరెడ్డిగార్లు వున్నారు.

ఎడ్లపాడు నుంచి మంత్రి అలంకరింపబడిన రథంమీద జగ్గాపురం వెళ్లారు. కార్లు వెళ్ళుటకు వీలులేనందున ఇతరులు రెండెడ్లబండ్లమీద మంత్రితో వెళ్లారు. మంత్రికి దారిపొడుగునా పుష్పమాలలు సమర్పించి హారతులిచ్చారు.

జగ్గాపురం వద్ద శ్రీ ముద్దన రామయ్యగారు మంత్రిని పుష్పమాలాలంకృతుని చేసి, ఆ రథంమీద హైస్కూల్ భవనంవద్దకు తీసుకొని వెళ్లారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కందిమళ్ల రామయ్యగారు మంత్రి చేసిన సేవను ప్రశంసించారు.

శ్రీ ముద్దన రామయ్యగారు మంత్రికి గ్రామ ప్రజల తరపున, గ్రామ కాంగ్రెస్ సంఘం తరపున స్వాగతపత్రం సమర్పిస్తూ పాఠశాలలో బైఫర్‌కేటెడ్ ఇంజినీర్ కోర్స్ వున్నది గనుక, విద్యుచ్ఛక్తి చాల అవసరమనీ, లింగరావుపాలెం నుంచి విద్యుచ్ఛక్తి ఎడ్లపాడు మీదుగా ఈ గ్రామమునకు పొడిగించవలెనని పాఠశాలలో ఏడవ ఫారం తెరచుటకు విద్యాశాఖ వారికి తగు విధంగా సిఫార్స్ చేసి పుత్తరువు ఇప్పించవలసిందని కోరారు.

హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గొల్లపూడి సుబ్రహ్మణ్యంగారు వుపాధ్యాయుల తరపున స్వాగతపత్రం సమర్పించారు.

పంచాయతీ బోర్డు వారి సన్మాన పత్రంలో వారి గ్రామానికి మంచి ఆసుపత్రి, ఎడ్లపాడు నుంచి మెటల్ రోడ్డు వేయించవలసిందిగా కోరారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు సన్మాన పత్రాలకు సమాధానమిస్తూ తాము శాసనసభ్యులుగా వున్నప్పుడు ప్రారంభోత్సవం చేసిన పాఠశాల అభివృద్ధిలోకి వచ్చినందుకు సంతోషం ప్రకటించారు.

దేశాభివృద్ధికై నెహ్రూ నాయకత్వాన పంచవర్ష ప్రణాళికలు అమలుజరుపబడుచున్నవని, వాటివల్ల ఆహార కొరత లేకుండాపోయిందని, మొదటి ప్రణాళికకు రు. 2,500 కోట్లు ఖర్చుపెట్టారని పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించుకోగలిగారని, వాటివల్ల అనేక లక్షల ఎకరాలు సాగుబడిలోకి వచ్చి దేశ దారిద్ర్యాన్ని నిర్మూలించుకోగలుగుతారని శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చిన పది సంవత్సరాలలో భారతదేశం మన ప్రధాని నెహ్రూ అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిందని, ఆ ఖ్యాతికి మన ప్రధాని నెహ్రూ ప్రధాన కారకులని మంత్రి చెప్పారు. మన ప్రధాని నాయకత్వం కింద రాష్ట్ర ప్రభుత్వాలు రెండవ పంచవర్ష ప్రణాళిక అమలు జరుపుతున్నవని, ప్రణాళికలవల్ల గ్రామాభివృద్ధి తప్పక జరుగుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వం మంత్రులది, ఆఫీసర్లది కాదని, ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలు దేశసౌభాగ్యానికి ఆఫీసర్లతో కలిసి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. కాశి రాయారావుగారు జెండా ప్రతిష్ఠాపన చేసి వుపన్యసించారు.

శ్రీ ముద్దన రామయ్యగారు మాట్లాడుతూ ఈ పాఠశాలకు పోపూరివారు నాల విరాళాలిచ్చారని, ప్రభుత్వం వద్ద నుంచి 30,000 రూపాయలు గ్రాంటు రావాలని, తాము 32,000 రూపాయలు విరాళమిచ్చామని, మొత్తం సుమారు రు. 80 వేలు ఖర్చుపెట్టి ఈ భవనం వారి తండ్రిగారి ఆశయం ప్రకారం నిర్మించడం జరిగిందని చెప్పారు.

తరువాత మంత్రికి, తదితరులకు శ్రీ రామయ్యగారు విందు చేశారు.

వ్యాసరచన పోటీలు

మద్రాసు, జూన్ 12—మద్రాసులోని ఫైన్ ఆర్ట్ సెంటర్ యాజమాన్యాన "నవభారతంలో యువకుల పాత్ర" అనే అంశంపై ఇంగ్లీషులో వ్యాస రచన పోటీ నిర్వహింపబడుతున్నది. ఈ పోటీలో అందరూ పాల్గొనవచ్చు. ఈ పోటీకి పంపే వ్యాసాలు 7,500 పదాలకు మించి వుండకూడదు. పోటీలో రెండు ఉత్తమ వ్యాసాలను నిర్ణయించడానికి ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయబడగలదు. గంభీర రూపంలో బహుమతులు ఇవ్వబడతాయి. స్త్రీలకు రెండు ప్రత్యేక బహుమతులు వున్నాయి. ఈ పోటీలో పాల్గొనదలచేవారు తమ వ్యాసాలను జులై 8 వ తేదీలోగా ఫైన్ ఆర్ట్స్ సెంటర్ అధ్యక్షుడు శ్రీ టి. వి. హరిగారికి (రాయపేట హైరోడ్డు–185) పంపుకోవాలి.

గాను యింత పెద్ద మొత్తాన్ని గంగలో పోసే కంటే తిండిగింజలపైన గల "అమ్మకం" పన్ను తొలగిస్తే జన సామాన్యానికి కొంత తేలిక అవుతుంది. పనామాళ్ల సమయంలో ధాన్యం కొని వ్యాపారమూ చేయవచ్చును. ఇది ఉభయత్రా లాభదాయకం.

రవాణాను క్రమబద్ధం చేయాలి. అవసరప్రాంతాలకు, అవసరమైన చోట్లకు క్రిక్కిరిసేటంత స్టాకును రవాణా కాకుండాను, అత్యవసర మయిన చోట్లకు పంపడానికి వ్యాగన్‌ల లేని కొరత లేకుండా ధాన్యం రవాణాపై ఉచితమైన విధి నిషేధాలను ప్రయోగించడం అవసరం.

కాబట్టి పైన పేర్కొన్న చర్యలను తక్షణం ... ప్రభుత్వమును కోరుతున్నాను.

—బంకా ఎప్పరామప్ప, ఉరవకొండ.

శ్రమదానంతో పెక్కుచోట్ల రోడ్ల నిర్మాణం

—శిక్షణ శిబిరాల యాజమాన్యాన

కొవ్వూరు, జూన్ 10—"భారత దేశాన్ని ఇతర అభివృద్ధి దేశాలతో పోల్చి చూస్తే మనం ఎంత వెనుకబడి వున్నామో తెలుస్తుంది. ఈ విషయం గుర్తించి, భారతదేశ పునర్నిర్మాణ కార్యకలాపాలకు పూర్తి సహకారమిచ్చి యువకులు తోడ్పడాలని కోరుతున్నాను. దేశం పురోభివృద్ధికి భారత ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నది. దేశాభివృద్ధి కార్యక్రమాలు అనేక రంగాలలో జరుగుతున్నవి. వీటిలో ఒక రంగం భారత సేవక్ సమాజ్. కావున యువతీ యువకులు శ్రమదానం గౌరవాన్ని గ్రహించి మీ శాయశక్తులా పాటుపడగలరని ఆశిస్తున్నాను" అని పశ్చిమ గోదావరి జిల్లా భారత సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ వీరవాచినేని వెంకట నారాయణగారు కొవ్వూరు తాలూకా వేగేశ్వరపురం గ్రామంలో నిర్వహింపబడిన సమాజ్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంలో జరిగిన సభలో ప్రబోధించారు.

ఈ శిబిరం శిక్షితులు వందమంది మే 16 నుంచి జూన్ 8 వరకు గ్రామస్థుల సహాయంతో వేగేశ్వరపురం— అన్నదేవరపేట పుంతమట్టి రోడ్డు ఒక మైలు పొడవున నిర్మించారు.

సభకు శ్రీ కుంటముక్కుల వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు.

భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన నడుపబడిన శిక్షణ శిబిరంలో యువతీ యువకులు, విద్యార్థులు పాల్గొని ఈ రోడ్డు నిర్మించినందుకు శిబిరవాసులను శ్రీ వెంకటనారాయణగారు అభినందించారు.

అంతకు ముందు శిబిరం ప్రధాన నిర్వహణాధికారి శ్రీ ఎం. బి. వి. ఎ. ఆర్. శర్మగారు తమ నివేదిక సమర్పించారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ముప్పది గ్రామాలలోని విద్యార్థులు, యువకులు మొత్తం నూరుమంది పాల్గొన్నారని, ఈ శిక్షణ శిబిరం నడుపుటలో ముఖ్యంగా తమ పూర్తి సహకారమిచ్చిన వేగేశ్వరపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారికి తమ కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారు మాట్లాడుతూ, హైవేస్ శాఖ ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చగలదని ఆశిస్తున్నానని చెప్పి, శిబిరవాసులందరు రోడ్డు నిర్మాణంలో శ్రమదానం చేసినందుకు అభినందించారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) గారు శిక్షితులకు యోగ్యతా పత్రాలు ఇచ్చిన పిమ్మట మాట్లాడుతూ, ఆంధ్ర ప్రభుత్వం గ్రామ పునర్నిర్మాణ పథకాలు అనేకం వేసినదని, ధనాభావంచేత అమలుజరపలేక పోతున్నదని, కాని, గ్రామస్థులు, యువతీ యువకులు, విద్యార్థులు తమ తీరిక సమయాలలో ఆ పథకాల అమలుకు తోడ్పడవలసిందిగా వారికి హితవు పలికారు.

హైవేస్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ టి. సత్యనారాయణగారు రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు.

స్కూళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. సత్యనారాయణ, శ్రీ సి. నాగేశ్వరరావు, శ్రీ ఇ. ఆర్. బైనులు, మరి శ్రీ జి. రాజన్నగార్లు వుపన్యసించారు.

అధ్యక్షులు శ్రీ మంటముక్కల వీరభద్రరావుగారు ఈ రోడ్డు నిర్మాణంవల్ల చుట్టుప్రక్కల ఆరు గ్రామాదులకు రవాణా సౌకర్యం కలిగిందని, అందుకు తగిన ఏర్పాటు చేసినవారికి తమ కృతజ్ఞత తెలియపర్చారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జి. వి. రాయపరాజుగారు, తదితరులు సభకు వచ్చారు.

జిల్లాలో భారత సేవక్ సమాజ్ తరఫున శిక్షణ శిబిరం ఏర్పాటుచేయుట ఇదే ప్రథమమని, ఈ శిబిరం జయప్రదంగా నడిపించుటలో పాల్గొన్నవారందరికి కొవ్వూరు తాలూకా కన్వీనర్ శ్రీ కందికొండ భానుమూర్తిగారు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారు సభానంతరం భోజన సదుపాయాలు చేశారు.

(మ. వి.)

కోంపల్లి శిక్షణ శిబిరం యాజమాన్యాన

కోంపల్లి, జూన్ 6—హైదరాబాద్ జిల్లా యాజమాన్యాన కోంపల్లి గ్రామంలో మే 23 వ తేదీనుంచి జూన్ 1 వ తేదీ వరకు పెద్ద ఎత్తున సహాయ సైనిక శిక్షణ శిబిరం నిర్వహించబడింది. శిబిరం కమాండర్ కెప్టెన్ నారాయణ స్వామిగారు, అసిస్టెంట్ క్యాంపు కమాండర్ శ్రీ సి. డి. రామమూర్తి గారు.

పెదపులివర్రు యున్. యస్. సి. బోర్డు హైస్కూలు విద్యార్థులు ముందుగా 22 వ తేదీకి కోంపల్లి శిబిరం చేరుకున్నారు. పిదప చందోలు, వెల్లటూరు, పరుచూరు, తిమ్మసముద్రం, నరసారావుపేట, నిడుమోలు, నిడుబ్రోలు, బొల్లారం, వరంగల్లు, రాజోలు, సఖినేటిపల్లి, ఇంకొల్లు, పెడన, రేపల్లె మైన్, రేపల్లె ఓల్డ్ టౌన్ మున్నగు హైస్కూళ్లనుండి విద్యార్థులు వచ్చి చేరారు. మొత్తం 650 మంది విద్యార్థులు కోంపల్లి క్యాంపుకు చేరారు. వీరిని ఎ. బి. సి. అని మూడు జట్టులుగా విభజించారు.

వీరందరు ఉత్సాహంగా ఒక మైలు, అయిదు ఫర్లాంగుల రోడ్డును నిర్మించారు. రోడ్డు వెడల్పు తొమ్మిది అడుగులు. ఈ రోడ్డు నిజామాబాద్ రోడ్డును మెదక్‌పోయే రోడ్డుతో కలుపుతుంది. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ప్రజల కెంతో లాభదాయకము. ప్రభుత్వానికి కూడా చాలా ముఖ్యమైన రోడ్డు. ఇది కోంపల్లిలో ప్రారంభమై దూలపల్లితో అంతమవుగును. అరణ్యమును ఛేదించి దానిగుండా ఈ రోడ్డు వేయబడింది.

ఈ రోడ్డునకు ప్లాను వేసిన మిలిటరీ ఇంజి... నిపుణులు గలవారని ఈ రోడ్డును చూచిన ప్రతివారికి బోధపడగలదు.

కోంపల్లిలోని, దూలపల్లిలోను మిలిటరీ

కనకమ్మ సత్రం దగ్గర శిక్షణ శిబిరం ఆధ్వర్యాన

వారు శ్రమదానం చేసి ప్రజా సౌకర్యము కొరకు రెండు స్కూలు భవనాలు కట్టారు.

తిరుత్తని, జూన్ 9—తిరుత్తని తాలూకా, కనకమ్మ సత్రం గ్రామంలో చిత్తూరు జిల్లా భారతసేవక్ సమాజ్ వారి ఆధ్వర్యాన గత నెల 12 వ తేదీ నుంచి ప్రారంభించబడిన విద్యార్థి శిక్షణ శిబిరం 31 వ తేదీతో పూర్తి అయింది. శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులు కనకమ్మ సత్రంనుంచి పనపాకం గ్రామం వరకు 1½ మైలు రోడ్డు శ్రమదానంలో నిర్మించారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ వివిధ లలితకళలలో ప్రముఖులచే ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడినవి.

గత 31 వ తేదీని జరిగిన సభకు తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరు శ్రీ ఎల్. కె. గోవిందరాజులు గారు స్నాతకోపన్యాస మిచ్చారు.

శ్రీయుతులు ఎ. శ్రీనివాసులు నాయుడు, బూదూరు రామానుజులు రెడ్డి, సి. హెచ్. వెంకటరత్నంగార్లు మొదలగు వారు మాట్లాడారు.

శిబిర నిర్వహణకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ వి. గోవింద రాఘవులు నాయుడుగారు, తాలూకా భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ జి. మునిరత్నం నాయుడుగారు ఏర్పాటు చేశారు.

గ్రామాలలో నూతన సమాజ వ్యవస్థ స్థాపన

ప్రణాళికల లక్ష్యమని గంగన్నగూడెం శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో వివరణ

ఏలూరు, జూన్ 17—భీమడోలు జాతీయ విస్తరణ కేంద్రం యాజమాన్యాన గంగన్నగూడెంలో జరుపబడుతున్న ఆరవ గ్రామ నాయకుల శిక్షణ శిబిరానికి నిన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎన్. ప్రకాశరావుగారు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానికి ముందు జిల్లా కలెక్టర్ జాతీయ జెండా ఎగురవేసి ఇలా ముచ్చటించారు: "ఈ గ్రామ నాయకుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేయడానికి నాకు చాలా ఆనందంగా వున్నది. శిక్షణ శిబిరం నాలుగు రోజులు జరుపబడ్డుతుంది. ఈ నాలుగు రోజులలో వ్యవసాయం, పశుపోషణ, సహకారం, ప్రథమ చికిత్స మొదలగు విషయాలపై నిపుణులు వుపన్యాసాలిస్తారు. నాదుచెప్పేవిషయాలు శిక్షితులు చక్కగా అవగాహనచేసుకొని నాటిని గ్రామాలలో ఇతరులకు చెప్పడానికి ముందు తాము ఆచరణలో పెట్టాలని నేను కోరుతున్నాను."

గ్రామ నాయకులు సాముదాయక అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వహించవలసిన పాత్రను గురించి ముచ్చటిస్తూ కలెక్టర్ ఇంకా ఇలా అన్నారు.

"దేశాభివృద్ధికి ముఖ్యంగా అంతరాయాలు కలిగిస్తున్న మూడు విషయాలు: అవిద్య, బీదరికం, అనారోగ్యం. వీటిని దేశంలో లేకుండా చేయడంలో గ్రామ నాయకులు ప్రముఖపాత్ర వహించాలి. గ్రామాలలో నూతన సామాజిక వ్యవస్థను నిర్మించడమే సాముదాయక అభివృద్ధి కార్యక్రమం లక్ష్యం. ఈ నూతన సామాజిక వ్యవస్థలో హెచ్చు తగ్గులకు, కుల మత విచక్షణకు తావులేదని గ్రహించాలి. గ్రామసీమల అభివృద్ధికి, గ్రామసీమలలోని గృహ జీవితాంలోకి నూతన శోభ తీసుకురావడానికి ప్రయత్నిస్తానిని నేను కోరుచున్నాను."

భీమడోలు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ బాలకృష్ణగారు మాట్లాడుతూ దేశంలో వివిధ శిక్షణ శిబిరాలలో అనేక మంది గ్రామ నాయకులు తర్ఫీతుపొంది దేశాభివృద్ధి ప్రణాళికా కార్యక్రమాలలో పాల్గొంటున్నారంటే ప్రజా సముదాయంలో తోడి మానవుల అభివృద్ధికై ఎక్కువ కాలాన్ని వినియోగించడానికి సంసిద్ధు లవుతున్నారని చెప్పడమేనన్నారు.

భీమడోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య శాఖాధికారి డాక్టర్ మల్లికార్జునరావుగారు మాట్లాడుతూ ప్రజలు జాతీయ విస్తరణ కేంద్రాల ద్వారా తమకు కలుగుచున్న లాభాలను ఇప్పుడిప్పుడే గ్రహించుచుండుట ముదావహమన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకొనడానికిగాను ఆంధ్ర విశ్వవిద్యాలయంచే గ్రామ నాయక శిక్షణను పొందుటకు సెలక్టు చేయబడిన సర్ సి. ఆర్. ఆర్. కళాశాల అధ్యాపకుడు శ్రీ పోలూరి సత్యనారాయణగారు ముచ్చటిస్తూ గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూడడంచేత తనకు జాతీయ విస్తరణ కేంద్రాల అభివృద్ధి పనులపట్ల గల అన్ని సందేహాలు పటాపంచలయిపోయాయని అన్నారు. శ్రీమతి గారపాటి హైమవతీ దేవిగారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మీదనే దేశాభివృద్ధి ఆధారపడి వున్నదని, అందుచేత ప్రజలు, కేంద్రం వుద్యోగులు చేతులు కలిపి పరస్పర సహకారంతో సర్వతోముఖ దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ కె. దామోదర రెడ్డి, యూత్ లీగ్ సభ్యులు శ్రీ లంకపల్లి భూషణంగారు కూడా ముచ్చటించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎన్. ప్రకాశరావుగారు ఈ సందర్భమున ఏర్పాటుచేయబడిన వస్తు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

శిక్షణా శిబిరంలో పాల్గొనుచున్న స్త్రీ, పురుషులు 40 మందితోపాటు గ్రామస్థులు కూడా శ్రమదానమిచ్చి గ్రామ రోడ్డు నిర్మాణా

"అధిక పన్నుల భారానికి ప్రజలు సమ్మతించరాదు"

నిడదవోలు సభలో ప్రజా-సోషలిస్టుల ప్రసంగాలు

నిడదవోలు, జూన్ 11—నిడదవోలు ప్రజా-సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన నిన్న రాత్రి బహిరంగ సభ జరిగింది.

ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు, రాటకొండ నరసింహారెడ్డిగారు ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యక్రమాన్ని గురించి ప్రసంగించారు.

షేక్ నాగూర్ సాహెబ్‌గారు నాయకులకు స్వాగతం చెప్పారు. శ్రీ జి. సి. కొండయ్యగారు ఇలా ప్రసంగించారు:

"అధిక పన్నుల భారంవల్ల ప్రజానీకం అనేక కష్టాల నెదుర్కొనవలసి వస్తున్నది. 100 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ప్రాజెక్టులో 33 కోట్ల వరకు దుబారా అవుతుంది. ఈ సొమ్ము రాబట్టడానికి ప్రజలపై అధిక పన్నులు వేసి ధరలను పెంచి ప్రజలను ప్రభుత్వం పీడిస్తున్నది. ఇందుకు ప్రజలు ఆందోళన చేయాలి. దానివల్ల ఫలితం కలుగకపోతే సత్యాగ్రహం చేయాలి. దానివల్ల కూడా ఫలితం కలుగకపోతే, ప్రభుత్వం ముందుకు సాగకుండా ప్రతిష్టంభింపజేయాలి."

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రాటకొండ నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం అని చెప్పబడే నేటి పరిపాలనలో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందనీ, కొన్ని లక్షలు పెట్టి ఢిల్లీలో భోగలాలసత కొరకు కట్టిన అజంతా హొటల్ వంటి దుబారా ఖర్చులకుగాను ప్రజలనుంచి ధనాన్ని పన్నుల ద్వారా ప్రభుత్వం గుంజుతోందనీ, దీనికి తగిన పరిష్కారమార్గం ప్రజలు ఆలోచించాలని అన్నారు. రష్యాలోని కమ్యూనిస్టు రాజ్యంలో గల లోపాలను కూడా ఎత్తి చెప్పారు.

పిమ్మట ఆంధ్రకేసరి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు. అధిక పన్నుల భారం తగ్గించి, పేద, మధ్యతరగతి ప్రజానీకం ఇక్కట్లు బాపాలని, చౌక డిపోలను పెట్టించవలసిందని మరి రెండు తీర్మానాలు చేశారు.

పిమ్మట పట్టణ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి వందనములతో సభ ముగిసింది.

పార్లమెంటు ఆంధ్ర సభ్యులు

ఢిల్లీ ఆంధ్ర సంఘం సన్మానం

న్యూఢిల్లీ, జూన్ 10—లోకసభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారికి, మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారికి, డిప్యూటీ మంత్రి శ్రీమాన్ కె. రఘురామయ్య గారికి, పార్లమెంటు ... సభ్యులకు—ఢిల్లీ ఆంధ్ర సంఘమువారు, ... వనితా మండలి వారు, ఆంధ్ర పాఠశాల భవనములో సన్మానం చేశారు.

అల్పాహార విందు జరిగిన పిమ్మట సంఘాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు శ్రీ అనంతశయనం అయ్యంగారినీ, శ్రీ రఘురామయ్యగారినీ వేదిక పైకి ఆహ్వానించారు. శ్రీ కె. సి. రెడ్డిగారు అస్వస్థతగా నుండుటచే రాలేకపోయారు. శ్రీమతి వంగర వాజీబాయిగారు ప్రార్థన గీతం పాడారు పిమ్మట శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు ప్రసంగిస్తూ కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం గారి సేవను ప్రస్తుతించారు పిదప, మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు సుస్వాగత వచనములు పలికారు. తరువాత ఒక్కొక్కరినే సభికుల కెరుకపరిచి వారిని పూలమాలాలంకృతులను చేశారు. పిదప ఆంధ్ర సంఘం ఆశయములు, చరిత్ర తెలియజెప్పి, ఆంధ్ర పాఠశాల భవన నిర్మాణంలో పార్లమెంటు సభ్యుల సహాయాన్ని కోరారు.

శ్రీ కె. సుబ్బావధాని గారు పార్లమెంటు సభ్యులకు స్వాగత పద్యములు చదివారు. తరువాత శ్రీ మొసలికంటి తిరుమల రావుగారు, శ్రీ బి. ఎస్. మూర్తిగారు, శ్రీ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు శ్రీ హరిచంద్రహెడాగారు, శ్రీ కొత్త రఘురామయ్యగారు, శ్రీ అనంతసయనం అయ్యంగారు, శ్రీమతి డాక్టర్ కె. అచ్చమాంబ గారు శ్రీమతి రాణీ మంజులా దేవిగారు, కుమారి మోతే వేదవతీ దేవిగారు ఢిల్లీ ఆంధ్రులు తమకు చేసిన ఈ సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ ముందు ముందీ విధముగా తరచు అందరం కలుసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులే గాక, అస్సాం రాష్ట్రం నుండి ఎన్నుకోబడిన శ్రీమతి రాణి మంజులా దేవిగారు బొంబాయి నుండి ఎన్నుకోబడిన శ్రీ బి. ఎస్. స్వామిగారు, ఒరిస్సా నుండి ఎన్నుకోబడిన శ్రీ రావకొండ జగన్నాథ రావుగారు మొదలగు ఆంధ్రులకు కూడా సన్మానము జరుపబడినది.

శ్రీ మల్లిక్ గారి విచిత్ర వదన ప్రదర్శన జరిగిన పిమ్మట సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథ దాసుగారు వందన సమర్పణ చేశారు. తరువాత కుమారి మోతే వేదవతీదేవిగారి 'జనగణమనగణ' గేయంతో సభ ముగిసింది.

కృష్ణ ఆనకట్ట తలుపు మీదపడగా ఒకని మరణం

మంగళగిరి, జూన్ 9—రహదారి తిరిగి తెరచుటకు కృష్ణానది ఆనకట్ట తలుపులు ఎత్తుతుండగా తలుపుల బిగించే బోల్టు వేస్తూన్న సమయంలో బోల్టు పడక, తలుపు జారి ఒక కార్మికుని మీద పడింది. వెంటనే అతడు మరణించాడు. తాడేపల్లి పోలీసు వారు పంచాయతీ జరిపారు.

నికి హైడు కాల్వలను త్రవ్వడం ద్వారా సహకరించారు.

డాక్టర్ మల్లికార్జునరావుగారు ప్రథమ చికిత్సను గురించి, పశ్చిమ గోదావరి జిల్లా పల్లిసెటీ అసిస్టెంట్ శ్రీ ఎం. శ్యామలరావుగారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గూర్చి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నూతన వ్యవసాయ పద్ధతులను గురించి వుపన్యాసాలనిచ్చి గ్రామ నాయకుల సందేహాలను తీర్చారు.

"పొగాకు పంటపై అప్పు లిప్పించాలి"

మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారికి విజ్ఞాపన

నిడదవోలు, జూన్ 10—నేటి వుదయం కలకత్తా మెయిల్‌లో కాకినాడ వెడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారివద్దకు పశ్చిమ గోదావరి జిల్లా మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) గారి నాయకత్వాన పశ్చిమ గోదావరిజిల్లా నాటు పొగాకు ఉత్పత్తిదారులు రాయబారం వెళ్లి నిడదవోలు రైలు స్టేషన్‌లో మంత్రికి తమ కష్టాలు నివేదిస్తూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

రాయబారవర్గంలో శ్రీయుతులు చేకూరి వెంకటపతిరాజు, కిలపర్తి రామచంద్రరావు, వేగి వీరన్న, బిక్కిని సత్యనారాయణ, ముదునూరి నారాయణరాజు భూపతి వెంకట్రాజు, మహబూబ్ జానీ, చెన్నాప్రగడ భాస్కరరావు, టి. వెంకటేశ్వరరావుగార్లు కలరు.

మంత్రికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో నాటు పొగాకు ఉత్పత్తిలో ఈ జిల్లాకు గల ప్రముఖ స్థానాన్ని పేర్కొని 14 వేల ఎకరాలలో నాటు పొగాకు జిల్లాలోని వివిధ ప్రదేశాలలో పండుతున్న దన్నారు.

ప్రభుత్వం నాటు పొగాకుపై పౌనుకు ఆరు అణాల నుంచి ఎనిమిది అణాలవరకు ఎక్సైజ్ డ్యూటీని పెంచినందువల్ల పొగాకు వ్యాపారం మందగించినదనీ, పొగాకును వ్యవసాయ పంటగా ప్రభుత్వం పరిగణించక పోవడం మూలంగా పొగాకు పంటపై సహకార సంస్థలు అప్పు లివ్వడం లేదనీ, కావున పొగాకుపై కూడా అప్పు యిప్పించాలనీ, పొగాకు వ్యవసాయపు పనులకు ప్రభుత్వమిచ్చే అప్పు ఎకరానికి రు. 35ల నుంచి రు. 75 లకు పెంచాలనీ కోరారు.

మంత్రి తిమ్మారెడ్డిగారు, రాయబారవర్గ నాయకులు శ్రీ అల్లూరి బాపినీడుగారు తదితర సభ్యులు నివేదించిన విజ్ఞప్తులను సాకల్యంగా పరిశీలించి, నాటు పొగాకు ఉత్పత్తిదారుల కష్ట నివారణకు తగు విధంగా కృషిచేయుగలనన్నారు.

"శిస్తు వసూలు వగైరా పనులలో పాల్గొనరాదు"

నర్సరావుపేట ఫిర్కా గ్రామోద్యోగుల నిర్ణయం

నర్సరావుపేట, జూన్ 12—నర్సరావుపేట ఫిర్కా గ్రామోద్యోగులు శ్రీ కంచేటి బ్రహ్మయ్య గారి అధ్యక్షతన 9 వ తేదీని సమావేశమైనారు.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపడానికి ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

ఏప్రిల్ 21 వ తేదీన రాష్ట్ర గ్రామోద్యోగ సంఘం చేసిన తీర్మానం ప్రకారం శిస్తు వసూలు వగైరా పనులలో పాల్గొనరాదని తీర్మానించడమైనది.

గ్రామోద్యోగులకు తగిన వేతనాలు

రాజంపేట తాలూకా సభలో విజ్ఞప్తి

రాజంపేట, జూన్ 10— రాజంపేట తాలూకా గ్రామోద్యోగుల మహాసభ శ్రీ వి. ఆర్. సత్యనారాయణగారి అధ్యక్షతన కామిసెట్టివారి సత్రంలో 10 వ తేదీన జరిగినది.

శ్రీ ప్రకాశం పంతులుగారి ఆత్మ శాంతికై ఒక నిమిషము పాటు సభవారు మౌనం వహించారు.

శ్రీ సి. మృత్యుంజయరావు (కరణం, నగిరిపాడు) గారు ప్రసంగిస్తూ "జీవన వ్యయ ప్రమాణము నానాటికి అధిక మగుచున్నది. ప్రభుత్వాన్ని వేతనం ఎక్కువ చేయమంటే గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కులు వదలుకోమంటుంది. హక్కులు వదులుకుంటే, పరిహారం మాటేమిటి? గ్రామోద్యోగులకు ఈ కష్టకాలములో రు. 60 లు, నౌకర్లకు రు. 30 లు వేతనము లేకపోతే కుటుంబ పోషణ ఎలా జరుగుతుంది?" అన్నారు.

గ్రామోద్యోగులకు "ప్రయాణపు బత్తా" సౌకర్యాలు ఇంతవరకు అమలుపరచనందుకు అసంతృప్తి తెలియజేశారు.

శ్రీ కె. యల్. రావు (కరణం, వందలూరు) "విక్రయ దస్తావేజులు వ్రాసేవారు ప్రభుత్వ లైసెన్సు పొందవలెనన్న" ప్రకటనపై విమర్శించారు.

శ్రీయుతులు మాదిరాజు వెంకటశేషయ్య (కరణం, చిట్వేలు) యం. మల్లారెడ్డి గార్లు ఉపన్యసించారు.

మంగళగిరి, జూన్ 10—మంగళగిరి పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ దామెర్ల మార్కండేయులు గారు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:—

"ఈ పట్టణం జనాభా సుమారు 25 వేలు. ఈ జనాభాలో హెచ్చుమంది కాయకష్టము మీద జీవించే చేనేత పారిశ్రామికులు, బీదలు, మధ్యరకం కుటుంబాలవారు. ఆహార పదార్థాల ధరలు చాలా హెచ్చుగా వున్నవి. ప్రభుత్వం ... కొనబోవు దర్యల వలనగా ధరలు ... అవకాశం కనబడదు. బ్యాంకులవారు ... అప్పుల మీద ఎంత ధాన్యం నిలవ ... కొని ఆ నిలవలను ప్రభుత్వం ... బస్తా రు. 20 ... రైతులకు యిచ్చి ... కాదు. ... అందునట్లు ఏదారులకు ... ధరలను ... రైతులకు ... అగుచున్న ... పంచవలెనని కోరుచున్నాను."

రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాలలు

రెండింటిలోను సీట్ల సంఖ్య హెచ్చింపు

హైదరాబాదు, జూన్ 14—బాపట్ల వ్యవసాయ కళాశాలలోని సీట్లను 96 నుంచి 144 వరకు వెంటనే పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. ఇందుకు కనీసం 1,50,000 రూపాయలు ఖర్చు కాగలదు.

ఇండియా ప్రభుత్వం తగిన ధన సహాయం చేసి, ఆమోదించగల పక్షంలో వ్యవసాయ కళాశాలలోని సీట్లను 96 నుంచి 192 వరకు పెంచడానికి వ్యవసాయశాఖ లోగడ ఒక ప్రతిపాదనచేసి వుంది. ఇప్పుడు వేసంగి సెలవుల అనంతరం కాలేజీని తెరవగానే సీట్ల సంఖ్యను 96 నుంచి 144 వరకు పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

బాపట్ల వ్యవసాయ కళాశాల వేసంగి సెలవుల అనంతరం వచ్చేనెల మొదటి వారంలో తెరువబడుతుంది. ప్రభుత్వంచే నియమించబడనున్న సెలక్షన్ కమిటీ ఈ కాలేజీలో ప్రవేశించగోరిన విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి సెలక్షన్ చేస్తుంది.

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ కళాశాలలో సీట్ల సంఖ్యను 48 నుంచి 64 కు పెంచడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ద్వితీయ ప్రణాళిక కింద ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుపబడగల కార్యక్రమాల నిర్వహణకు వెయ్యిమంది వ్యవసాయ పట్టభద్రులు కావలసి వున్నారు. రెండు కాలేజీలలోని సీట్ల సంఖ్యను ఇప్పుడు అనుకున్న ప్రకారం పెంచినప్పటికీ, ఇందులో నూటికి 80 వంతులమంది మాత్రమే శిక్షణపొందిన విద్యార్థులు తయారు కాగలరు. ఇప్పటికే అర్హతలు పొంది వున్నవారు కొరవడినందున ఫైనల్ సంవత్సరంలో వున్న విద్యార్థులనే నియమాలను సడలించడం ద్వారా ఉద్యోగాలలో ప్రభుత్వం నియోగిస్తున్నది.

బాపట్ల వ్యవసాయ కళాశాలలో సీట్లు రెట్టింపు చేయబడినప్పటికీ ఆ కళాశాలలో ఉత్తీర్ణులైన వారందరికీ చాలాకాలం వరకు ఉద్యోగాలు దొరుకుతూనే వుండగలవని, అప్పటికే ఖాళీగావున్న అన్ని ఉద్యోగాలకు యోగ్యతలు కలవారు పూర్తిగా దొరకబోరని తెలుస్తున్నది.

వ్యవసాయ కళాశాలలో సీట్లకై దరఖాస్తులు పంపుకొనవలసిన తేదీ జూన్ 22 వ తేదీ వరకు హెచ్చించబడింది.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్
(స్థాపితము: 1923)
ప్రధాన కార్యాలయము: మచిలీపట్టణము
సీజన్ డిపాజిట్లు:
మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు 31–10–1957 తేదీతో గుణుస్తి యగునట్లు యీ దిగువ నుదహరించిన వడ్డీరేట్లకు 3 నుండి 4 మాసముల పరిమితికి తీసుకొనబడును.

1. రు. 1,000/–లు, ఆపై మొత్తములకు, నూటికి సం.కు రు. 3 ల చొప్పున.
2. రు. 5,000/–లు, ఆపై మొత్తములకు, నూటికి సం.కు రు. 3–4–0 ల చొప్పున.
3. రు. 10,000/–లు, ఆపై మొత్తములకు, నూటికి సం.కు రు. 3–8–0 ల చొప్పున.
4. రు. 25,000/–లు, ఆపై మొత్తములకు నూటికి సం. కు రు. 3–12–0 చొప్పున.
5. రు. 50,000/–లు, ఆపై మొత్తములకు నూటికి సం.కు రు. 4/–ల చొప్పున.

వీరేశ్వరరావు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., సి. ఏ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజరు.

నాణ్యతకు పరమావధి
కీ బ్రాండ్
REGD. TRADE MARK GUARANTEED STAINLESS STEEL C.C.
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు
ప్రతిచోట వాడబడుతున్నవి.
తయారుచేయువారు:
చిమన్‌లాల్ చగన్‌లాల్
91, కన్‌సార చాల్,
బొంబాయి-2.

Rs 750/- PER MONTH
139 జపానీస్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ పుస్తకము రు. 300 నుండి రు. 400 మిందనే స్వల్ప పెట్టుబడి. నెలకు రు. 750 గాని అంతకు మించిగాని సంపాదించండి.
వెల రు. 5/50. వివరాలకు
NEO-LITE PUBLISHE...
Dalhousie-(Pb)...

కాడ్ లివర్ ఆయిల్ తో కూడిన మాల్టు సారము

పుష్టికరమైన ఆహారము-మందు కాదు.
ఎ & డి విటమినులతో నిండిన మంచిరకపు కాడ్ లివర్ అయిల్ మరియు మాల్టు సారముల నుండి తయారు చేయబడినది ఈవిశిష్ట ఐ టి యల్ ఉత్పన్నముతో మొలకలెత్తె ధాన్యములందుగల ఆరోగ్యాభివృద్ధి దాయక నియోగములు గలవు.
తయారీ:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్.
మల్లేశ్వరము - బెంగుళూరు.3
ఒక ఐ.టి.యల్ ఉత్పన్నము
ITL
విక్రయ స్థానము:
35/37, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు - 1

ది సివిల్ ఇంజనీరింగ్
మచిలీపట్నం (కృష్ణా జిల్లా)
గవర్నమెంటుచే బి. ఇ. (B. E.) డిగ్రికు సమా...
ఎ. యం. ఐ. ఇ. (A. M. I. E.)...
ప్రొఫెసర్లు, అనుభవశాలురైన ఇంజ...
నుండి ప్రారంభము. ఇంటర్ ... రాలకు,
4 అణాల స్టాంపులతో ...

ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
...హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• సరసమైన ధార్జీలు • దివ్యమైన పాకములు • ఎయిర్ కండిషన్ గదులు
ఫోన్: 84170 లేదా 84173

మద్రాసులో మరొక బాలుని మరణం

శీతజ్వరం వల్ల

మద్రాసు, జూన్ 14—గురువారంనాడు మద్రాసు నగరంలోని వివిధ ఆసుపత్రులలోను 2659 మందికి మాత్రమే శీతజ్వరానికి చికిత్స జరిగింది. జూన్ 12 వ తేదీన 3489 మందికి, 11 వ తేదీన 3150 మందికి చికిత్స జరిగింది.

అంటువ్యాధుల ఆసుపత్రిలో 76 మంది మాత్రమే చేర్చబడినారు. గురువారంనాడు తండియార్పేటలోని అంటువ్యాధుల ఆసుపత్రిలో వాషర్‌మన్ పేటకు చెందిన పదేళ్ల కుర్రవాడు ఒకరు మరణించాడు.

శుక్రవారం రాత్రి 9 గంటల వరకు అంటువ్యాధుల ఆసుపత్రిలో 14 మంది చేర్చబడినారు. 98 మందిని ఇళ్లకు పంపించివేయబడినారు.

బెంగళూరులో

బెంగళూరు, జూన్ 14—బెంగళూరులో శీతజ్వరం ఏమాత్రం తగ్గుముఖం లేకుండా, విపరీతంగా వెలరేగుతూనే వుంది. నేడు 1805 మందికి కొత్తగా ఈ జ్వరం తగిలిందని, ఇందులో నలుగురు అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడినారని అధికార వర్గాలవారు వెల్లడించారు. నేటివరకు మొత్తం 7747 మందికి ఇన్‌ఫ్లుయెంజా తగిలింది.

గుర్రపు రేసులు, ప్రదర్శనాలు, సర్కస్ ప్రదర్శనలు, ఆటలపోటీలు, టోర్నమెంటులు, నిలిపివేయాలని, కార్పొరేషన్ సరిహద్దులలోపున గల హోటళ్లను మూసివేయాలని నేడు ఇక్కడ సమావేశమైన బెంగుళూరు కార్పొరేషన్ కౌన్సిల్ నేడు తీర్మానించింది.

ఇన్‌ఫ్లుయెంజా రోగులకు ఉచితంగా చికిత్సా సదుపాయాలు కలుగుజేయాలని, మందులు కూడా ఉచితంగా ఇవ్వాలని కార్పొరేషన్ మరొక తీర్మానం చేసింది.

రోగులకు వారి ఇళ్లలోనే చికిత్సా సదుపాయాలు ఏర్పాటు చేయడానికై నగరంలోని డాక్టర్ల సహకారాన్ని పొందడానికి నగరంలోని వైద్యులతో కార్పొరేషన్ హెల్త్ శాఖ అధికారులు రేపు చర్చలు జరుపుతారు.

ఈ అంటు వ్యాధి నగరంలో విశేషంగా వ్యాపించడంలో కార్పొరేషన్ సరిహద్దుల లోపున గల అన్ని విద్యా సంస్థలు మూసివేయబడినవి.

ఢిల్లీలో తగ్గుదల

[illegible] జూన్ 14—ఢిల్లీ నగరంలోను [illegible]ంతాలలోను శీతజ్వరం ఉధృతం తగ్గింది.

వ్యాధి వచ్చినవారి సంఖ్యలో 264 [illegible] 460 వరకు తగ్గింది.

[illegible]శేషంగా వ్యాధి వ్యాపించిన ప్రాంతాల సంఖ్య తగ్గిపోతూనేవుంది.

[illegible]కటవ తేదీన ఈ వ్యాధి ప్రారంభ[illegible] గాయతు మొత్తం 44,431 మందికి [illegible]. ఇందులో ఇద్దరు మాత్రమే మరణించాయి.

ఢిల్లీలో జూన్ 22 నుంచి 28 వ తేదీ వరకు జరుగవలసివున్న అఖిల భారత పోస్టు టెలిగ్రాఫ్సు శాఖల ఉద్యోగుల యూనియన్ల ఫెడరల్ కౌన్సిల్ సమావేశాలు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ప్రబలివున్నందున వాయిదా వేయబడినవి.

ఈ సమావేశాలు జులై 6 వ తేదీన జరుగగలవు.

బొంబాయి బ్యాంకుల తక్కువ పని గంటలు

బొంబాయి, జూన్ 14—బొంబాయిలో శీతజ్వర పరిస్థితి కొంచెం తగ్గినందున, వచ్చే సోమవారం నుంచి బొంబాయిలోని బ్యాంకులన్నీ మామూలుగా పనిచేయగలవని ప్రకటించబడింది. సిబ్బంది గైర్ హాజరు సంఖ్య ఎక్కువగా వున్నందున పదిరోజుల క్రితం పని గంటలు తగ్గించబడిన సంగతి పాఠకులకు విదితమే.

అమృతసర్, ఆగ్రా, లక్నో, జైపూర్, గ్వాలియర్‌లలో కూడా శీత జ్వరం ఉధృతమౌతున్నట్లు గ్వాలియర్‌లో మార్కెట్లు మూసివేయబడినట్లు నేడు వార్తలు చేరినవి.

డాక్టర్ లక్ష్మీపతిగారి సూచనలు

ఇన్‌ఫ్లుయెంజా నివారణకు

మద్రాసు, జూన్ 14—తిరువేంద్రం ఆయుర్వేద కళాశాల గౌరవ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు ప్రస్తుతం దేశమంతటా వ్యాపించిన ఇన్‌ఫ్లుయెంజా నిరోధానికి కింద పేర్కొన్న ఔషధయోగాలను తెలుపుతున్నారు.

(1) ఒక టీస్పూను పసుపు పొడిని ఒక గ్లాసు వేడి నీటిలో కలపాలి. దానిలో మిరియపు గింజంత సున్నం కలపాలి. ఎర్రని కషాయం తయారవుతుంది. (అంటే వసంతం). దానితో మొదట మూడు నాలుగుసార్లు పుక్కిలించి వుమ్మివేయాలి. తర్వాత రెండు మూడు గుక్కలు తీసుకోవాలి.

ఇది మాండల్ సొల్యూషన్ కంటె బాగా పనిచేస్తుంది. గృహవైద్యం. ఇది దగ్గు పడిశం పోగొట్టి ఇన్‌ఫ్లుయెంజాను నివారిస్తుంది.

(2) మిరియాలు అరపావు, ధనియాలు పావు పొడిచేసి అరగ్లాసు నీటిలోకాచి తెర్లించి వడపోసి, ఒకతులం బెల్లంకాని, చక్కెరకాని కలిపి రోజుకు మూడు నాలుగుసార్లు పుచ్చుకోవాలి. దీనివల్ల జ్వరం తగ్గుతుంది. దగ్గు, ఒంటి నొప్పులు పోతాయి. బాగా ఆకలివేస్తుంది.

"1918–19 లో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం దేశమంతా వ్యాపించినప్పుడు టింక్చర్ డిజిటాలిస్, టింక్చర్ సెనెగా మున్నగు అల్లోపతి మందులు దొరకలేదు, అప్పుడు నేను పైన పేర్కొన్న యోగాలతోను, ఒక [illegible] ఒక [illegible] కలిపి రోజుకు మూడు నాలుగుసార్లు ఇవ్వడంతోను అసంఖ్యాకులకు చికిత్సచేసి నిరోగులను చేశాను. ఈ విజయం నన్ను శాశ్వతంగా ఆయుర్వేదాభిమానిని చేశాయి.

"అంటురోగాల [illegible] ప్రజలకు [illegible] అని ఆయన సూచించారు.

ఇన్‌ఫ్లుయెంజా

అణ్వస్త్ర పరీక్షల దుష్ఫలితమా?

లండన్, జూన్ 14—క్రిందటి ఏప్రిల్ నుంచి ఆసియాలో అంటువ్యాధి రూపంలో దావానలంవలె వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం, పసిఫిక్‌లోను, సైబీరియాలోను జరుపబడిన అణ్వస్త్ర పాటవ పరీక్షల దుష్ఫలితాలలో ఒకటి అయివుండవచ్చునని ఒక రచయిత వైద్య విషయక పత్రిక "లాన్సెట్"లో నేడు వ్రాశాడు.

ఈ ప్రయోగాల ఫలితంగా విశేషంగా వెలపడిన రేడియో ధార్మిక శక్తి మున్నగునాటివల్ల ఈ వ్యాధిని కలిగించే 'వైరస్'ల ఉత్పత్తి ఎక్కువై వుండవచ్చునని ఈ రచయిత శ్రీ ఎస్. షైరీ వివరించాడు.

ప్రస్తుతంఆసియాలోవ్యాపించివున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ఇంతకుమును దెన్నడూ కనివిని ఎరుగని కొత్తరకం 'వైరస్'వల్ల కలుగుతున్నది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల ఫలితంగా వెలువడిన మృత్యుధూళివల్ల ఇంతవరకు తక్కినవన్నింటికంటె తూర్పు ఆసియా ఎక్కువగా దెబ్బ తిన్నదని తెల్పుతూ శ్రీ షైరీ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"దీనినిబట్టి ఈ ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి అణ్వస్త్ర ప్రయోగాలవల్ల ఏర్పడిన మరొక దుష్ఫలితం కావచ్చునని ఊహించడం అసమంజసం కాబోదు."

ఈ అంటువ్యాధి యూరప్‌కు కూడా వ్యాపించి, ఈ వేసవి కాలమంతా అక్కడ వుండవచ్చునని బ్రిటిష్ డాక్టర్లు విశ్వసిస్తున్నట్లు కూడా "లాన్సెట్" పత్రిక వ్రాసింది.

(యు. పి. ఐ.)

టీకాల మందు తయారైందట

రాయిటర్ విలేకరి ఇలా వ్రాస్తున్నాడు: ఇచ్చటి రైట్–ఫ్లెమింగ్ ఇన్‌స్టిట్యూట్‌లోని శాస్త్రజ్ఞులు ఒక టీకాల మందును తయారుచేశారనీ, అది ప్రస్తుతం అంటువ్యాధి రూపంలో వున్న ఇన్‌ఫ్లుయెంజాను నయం చేయడానికి ఉపకరించ వచ్చుననీ, అయితే, అది రోగుల కివ్వి పరీక్షించే ఘట్టానికి ఇంకా రాలేదనీ బ్రిటిష్ ఆరోగ్య శాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ విశదం చేశాడు.

ఈ టీకాల మందును వాడిచూడడానికి వాలంటీర్లను ముందుకు రావలసిందిగా ఈ ఇన్‌స్టిట్యూట్ ఆహ్వానించగలదనీ, వచ్చే శరత్కాలం నాటికి ఈ మందు వాడకం పెద్దపెట్టున ప్రారంభం కావచ్చుననీ, అప్పుడైనా మొత్తం ప్రజ అందరికీ ఈ మందుతో టీకాలు వేయడం సాధ్యం కాకపోవచ్చుననీ, డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది టీకాలు వేయించుకోవచ్చుననీ ఇతడు వివరించాడు.

శీతజ్వరానికి టీకాల మందు

కనిపెట్టడానికి అమెరికాలో పరిశోధనలు

ఆల్బనీ (న్యూయార్క్ రాష్ట్రం), జూన్ 14—ఇచ్చటి ఆరోగ్య శాఖా నిపుణులు ఇన్‌ఫ్లుయెంజా జ్వర నివారణకు టీకాల మందును కనిపెట్టడానికి పరిశోధనలు, ప్రయోగాలు ప్రారంభించారు.

ఇప్పుడు ప్రాచ్యదేశాలలో అంటువ్యాధిగా వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరాన్ని కలిగిస్తున్న 'వైరస్' తాలూకు మచ్చును తీసుకువచ్చి వీరు దానిని కోడిగ్రుడ్లలో పెంచుతున్నారు. ఈ విధంగా తయారుచేసిన టీకాల మందు శక్తిని ముందు పరీక్షించిన తరువాత దానిని పెద్ద ఎత్తున టీకాలకు వాడతారు.

ప్రపంచమంతటా అంటు వ్యాధిగా వ్యాపించగల ప్రమాదం

సిడ్నీ, జూన్ 14—ఆసియాలో ఇన్‌ఫ్లుయెంజాను వ్యాపింపజేస్తున్న క్రొత్తరకం "వైరస్" మొత్తం ప్రపంచంలో దాదాపు ప్రతి దేశంలోను కూడా ఈ జ్వరాన్ని అంటువ్యాధి రూపంలో వ్యాపింపజేయజాలినట్టిదని ఆస్ట్రేలియాలోని "వైరస్" వ్యాధుల నిపుణుడు సర్ మెక్‌ఫార్లేన్ బర్నెట్ నేడిక్కడ విశదం చేశాడు.

ఆసియాలో వ్యాపిస్తున్న ఈ "వైరస్" ఇన్‌ఫ్లుయెంజా వైరస్ రూపమంచి ఇంత మొండి రూపంలోనికి మారిపోవడానికి ప్రకృతి సిద్ధమైన కారణాలు కలవనీ, ఇప్పటికి నిపుణులకు తెలిసిన ఇన్‌ఫ్లుయెంజా "వైరస్"లపై రేడియో ధార్మిక శక్తిని ప్రసరింపజేయగా వాటిలో ఒక్కదానిలో కూడా ఎట్టి మార్పు రాలేదనీ సర్ మెక్‌ఫార్లేన్ వివరించాడు.

ఇన్‌ఫ్లుయెంజాకు చికిత్స

మద్రాసు, జూన్ 13—డాక్టర్ సూర్యభగవాన్‌గారు ఇలా వ్రాస్తున్నారు:

"ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా విషపూరితమైన అంటు వ్యాధిగా మారింది. ఈ వ్యాధికి ఎన్నోమందు లున్నవి. కాని, వ్యాధులు అంతరించడం లేదు. ఈ వ్యాధి కలరా, మశూచివలెగ ఘోరమూ, భయంకరమూ అయినది కాకపోయినా ఒక రోజు జ్వరంతో రోగిని పిండి పారేస్తుంది. రోగి నీరసపడిపోతాడు. జ్వరం చాల వుధృతంగా రావడంవల్ల రోగి నాడి దిగజారిపోతుంది. అందువల్ల ప్రజలలో భయాందోళనలు కలుగుతున్నవి.

"ఈ వ్యాధిని నిరోధించే గుణం హోమియోపతి మందులకు విశేషంగా వుంది.

"వాడదగిన మందులు: ఆకోనైటం 30, ప్రతి 3 గంటలకు వాడిన జ్వరం రాకుండా కాపాడుతుంది. ఒకవేళ వచ్చినా 24 గంటలలో పూర్తిగా పోతుంది. జ్వరం తీవ్రంగా, తలబాధ ఎక్కువగా వుంటే బెల్‌డోనా 30, ప్రతిగంటా యివ్వవచ్చును. సల్ఫర్ 30 కూడా వాడవచ్చు.

"ఇది నా అనుభవపూర్వకమైన సూచన. ప్రభుత్వం ఈ మందుల్ని ప్రజల్లో వ్యాపింపజేయడం సేవా ధర్మం. వ్యాధి నిర్మూలనకూ, దేశ క్షేమానికీ మంచిమార్గం."

Printed and Published by S Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

హైకోర్టులలో తేమలకుండా మిగిలివున్న కేసులు

శీఘ్రగతిని పరిష్కారానికి పంత్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 14–హైకోర్టులలో గల కేసులను సత్వరమే తేల్చివేసి, న్యాయాన్ని చేకూర్చడంలో విలంబనను తొలగించడానికి, వివిధ హైకోర్టులలోని ప్రస్తుతం నిల్వ తేలివున్న వాటి నన్నింటినీ కూడా వెంటనే పరిష్కరించడానికి సర్వ విధాలా కృషి జరుగగలదని తెలుస్తున్నది.

ఇటీవల వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీ వచ్చినపుడు ఈ సంగతి ఆలోచించవలసిందిగా వారిని హోంశాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

కొన్ని కొన్ని రాష్ట్రాలలో చాలా కేసులు పది సంవత్సరాల వరకు తేలకుండా వుండడం, అన్ని రాష్ట్రాలలోను కేసులను పరిష్కరించడంలో విలంబన జరుగుతూ వుండడం ఉదహరించి ఈ సంవత్సరం జనవరి ఒకటవ తేదీలోగా దాఖలైన కేసులన్నీ 1959 జనవరి ఒకటవ తేదీలోగా పరిష్కారమయ్యేటట్లు చూడవలసిందని రాష్ట్రాల ముఖ్య మంత్రులకు హోంశాఖా మంత్రి పండిట్ పంత్ చెప్పినట్లు తెలుస్తున్నది.

అనేకమంది ముఖ్యమంత్రులు కేసుల పరిష్కారంలో ఇంతగా విలంబన జరగడానికి కారణాలను వివరించినప్పటికీ, వారిలో చాలామంది సూత్రప్రాయంగా ఇందుకు ఆమోదించినట్లు కూడా తెలుస్తున్నది.

కేసులను పరిష్కరించడంలో జరుగుతున్న విలంబన పట్ల ఇండియా ప్రభుత్వం హోం శాఖకు కలిగిన ఆందోళన వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియజేయబడగలదు.

కేసుల పరిష్కారంలో ఇంత విలంబన జరుగుతూవుంటే న్యాయపరిపాలన పట్ల ఎవ్వరికీ ఏమాత్రం విశ్వాసం వుండకపోతే, అది పరిహాసన భాజనం కాగలదని, రెండేళ్లనుంచి కేసులను సత్వరమే పరిష్కరింపజేసేటట్లు చూడ్డానికి హోం శాఖ కృషిచేస్తున్నప్పటికీ, పేర్కొనదగినట్టి ఫలితాలు కనుపించేవేలేదని కూడా ముఖ్యమంత్రులకు హోంశాఖా మంత్రి పండిట్ పంత్ తెలియజేశారు.

కేసులను సత్వరం పరిష్కరించడానికి గల మార్గాన్నిగురించి ఆలోచించవలసిందిగా లా కమిషన్‌ను కోరగలవని ముఖ్య మంత్రులకు పండిట్ పంత్ చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

దేశంలో గల హైకోర్టులు అన్నీ ఒక్క శనివారంనాడు తప్ప, ఇతర రోజులలో ఉదయం 10–30 గంటలనుంచి సాయంత్రం 4 గంటలకు మధ్య ఒక అరగంట విరామంలో విచారణ జరిపేవచ్చునని దాస్ కమిటీ చేసిన సూచనను పండిట్ పంత్ ఉదహరిస్తూ, ఇప్పుడు ఒక్కొక్క హైకోర్టుకు ఒక్కొక్క టైము వున్నదని కనీసం నిల్వతేలివున్న కేసులన్నీ పరిష్కారమయ్యే వరకైనా ఈ టైములను అనుసరించవచ్చునని ఆయన అన్నాడట.

ఒక్కొక్క రాష్ట్రంలోని హైకోర్టులో వుండవలసిన జడ్జీలలో మూడింట ఒక వంతు మంది రాష్ట్రేతరులై వుండాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం చేసిన సిఫారసును గురించి ప్రస్తావించి, విజ్ఞులు, దక్షులు అయినవారు ఇలాంటి ఉద్యోగాలకు నియమించబడవలసివున్నది కనుక, అలాంటివారి జాబితాలను ఇండియా చీఫ్ జస్టిస్ తయారుచేసి వివిధ హైకోర్టులకు పంపవలెనని పండిట్ పంత్ సూచించారు.

సత్వరమే కేసులను పరిష్కరించి, త్వరితంగా ప్రజలకు న్యాయం చేకూర్చవలసిన బాధ్యత అందరికంటె ఎక్కువగా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులపై కలదని, అలాంటి పదవులలో వున్నవారు న్యాయ విచారణకు సంబంధం లేని కార్యక్రమాలలో పాల్గొనడంద్వారా అమూల్యమైన తమ కాలాన్ని వ్యర్థపుచ్చరాదని కూడా పండిట్ పంత్ విమర్శించినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్, జూన్ 14—విజయవాడకు గాని, దాని కైవారంలో 50 మైళ్ల ప్రాంతానికి గాని వెళ్లే ప్రయాణీకులు కలరా టీకాల, స్ఫోటకం టీకాల సరిఫికెట్లు చూపనిదే రైలు టికెట్లు ఇవ్వవద్దని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రైల్వే అధికారులకు నంపో ఇచ్చింది.

రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించడం కారణంగా, కృష్ణా పుష్కరాల సందర్భంగానూ ఈ ముందు జాగ్రత తీసుకోబడింది.

పుష్కరాల సందర్భంగా విజయవాడకు, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని తక్కిన 20 యాత్రాస్థలాలకు యాత్రికులు విశేషంగా రానున్నారు.

(4 వ కాలం తరువాయి)

పక్షంలో ఆల్జీరియన్ కార్మికులలోను, ఆఫ్రికన్ ప్రజలలోను అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రాబల్యం హెచ్చగలదని అన్నాడు.

చైనా ప్రాతినిధ్యంపై ఆక్షేపణల తిరస్కృతి

జెనీవా, జూన్ 14—అంతర్జాతీయ కార్మిక సంస్థ 40 వ సమావేశం నేడు పత్యత్రాల్లను ఉపసంఘం నివేదికను పరిశీలించింది. ఈ ఉపసంఘం కార్మిక సంస్థలో నేషనలిస్టు చైనా ప్రాతినిధ్యానికి చెప్పబడిన ఆక్షేపణలను తిరస్కరించింది.

నేషనలిస్టు చైనా ప్రాతినిధ్యానికి ఇండియా ప్రభుత్వ ప్రతినిధివర్గం, బల్గేరియా, బైలో రష్యా, చెకొస్లొవాకియా, యూక్రెయిన్ సోవియట్ యూనియన్ల ప్రతినిధివర్గాలు ఆక్షేపణ తెలిపాయి. ఈ ఆక్షేపణలు తెలిపినవారు నేడు చైనాకు పెకింగ్ ప్రాతినిధ్యమివ్వాలని వాదించారు.

క్రిందటి సంవత్సరం [illegible] అభ్యంతరాలు చెప్పబడిన తర్వాత కొత్త [illegible] ఏమీ ఏర్పడలేదని ఉపసంఘం అంది.

సింధునది జలాల వినియోగం

లాహోర్‌లో ప్రథమ ఘట్టం చర్చల సమాప్తి

లాహోర్, జూన్ 13—సింధునది జలాల వినియోగంపై ప్రపంచ బ్యాంకి, పాకిస్థాన్ ప్రతినిధుల మధ్య జరుగుతున్న చర్చలు రేపు పుదయానికి పూర్తికాగలవని తెలుస్తున్నది.

చర్చల ధోరణి చాల రహస్యంగా వుంచబడింది. కాని, 1954 నాటి ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలే ఇప్పటి చర్చలకు ప్రాతిపదికలని పాకిస్థాన్ వర్గాలవారు అంటున్నారు.

పాకిస్థాన్ ప్రతినిధులతో మొదటి దఫా చర్చల తర్వాత ప్రపంచ బ్యాంకి ప్రతినిధులు భారత నాయకులతో చర్చల కోసం న్యూఢిల్లీకి తిరిగి వస్తారు.

యంత్రాల వినియోగంతో ఏర్పడుతున్న సమస్యలు

సమగ్రంగా పరిశీలించబడాలని అంతర్జాతీయ కార్మిక సంస్థకు లంక ప్రతినిధి వినతి

జెనీవా, జూన్ 13—

అంతర్జాతీయ కార్మికసంస్థ 40 వ సమావేశంలో లంక కార్మికుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. తొండమన్ ప్రసంగిస్తూ, బడుగు దేశాలలో ముఖ్యంగా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను పెంపొందించుకొంటున్న ఇండియా, లంక వంటి దేశాలలో యంత్ర వినియోగం వల్లను, అణుశక్తి వినియోగం వల్లను ఉత్పన్నమయ్యే సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించవలసినదిగా విజ్ఞాపన చేశాడు.

సుమారు 80 దేశాల ప్రభుత్వాలకు, కార్మికులకు, యజమానులకు చెందిన 800మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశంలో శ్రీ తొండమన్ ఇలా అన్నాడు:

"బడుగు దేశాలలో అణుశక్తి వినియోగం వల్లను, యంత్ర వినియోగంవల్లను సర్వ సమృద్ధిని సాధించడానికి చేసే కృషి ఫలితంగా ఉత్పన్నమయ్యే సమస్యలన్నీ సమగ్రంగా పరిశీలించబడాలనే మేము కోరుతున్నాము. సాంకేతిక పురోభివృద్ధిని సాధించడంవల్లనే ముఖ్యమైన మార్పులు జరుగగలవని భావించరాదని తెలియజేయాలి. ఏ బడుగు దేశానికైనా యంత్రాలను వినియోగించవలసినదిగా నచ్చచెప్పడానికి ముందు నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకొనడానికి అదే ఉత్తమ మార్గమని చెప్పాలి. ఇది అనుభవంవల్లను, సమగ్ర పరిశీలనవల్లను, కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో యంత్రాల వినియోగం, అణుశక్తి ఉపయోగం, సాంకేతికకళాకౌశలాల ప్రయోజనాలను వివరించే పైలట్ స్కీములను ఏర్పాటు చెయ్యడంద్వారాను సాధ్యపడగలదు.

"ఇటువంటి సాంఘిక, ఆర్థిక విప్లవాన్ని, బడుగు దేశాలలో సాధించాలంటే ఎటామిక్ రియాక్టర్ల వంటివి వుండాలి. వీటికి భారీగా ద్రవ్యం పెట్టుబడులు అవసరం."

జపాన్ పరిస్థితి

జపాన్ కార్మిక మంత్రి శ్రీ మటారో మట్సుమారా ప్రసంగిస్తూ, యంత్రాల వినియోగం విషయంలో జపాన్‌కు గల అద్వితీయ పరిస్థితిని గురించి తాను వివరించదలచుకొన్నానన్నాడు.

శ్రీ మట్సుమారా ఇంకా ఇలా అన్నాడు:

"జపాన్‌లో యిప్పటికీ యంత్ర వినియోగం పూర్తి పరిణతిని అందుకోలేదు, అయితే పెట్రోల్, రసాయన పదార్థాల వంటి వాటిని పరిశుద్ధం చెయ్యడానికేగాక, మోటారు కార్ల నిర్మాణం, టెలికమ్యూనికేషన్స్, విద్యుచ్ఛక్తి వంటి వాటి విషయంలో కూడా యంత్ర సహాయం స్వీకరించబడుతూ వుంది.

"అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టర్–జనరల్ తన నివేదికలో పేర్కొన్నట్లు యంత్ర వినియోగంవల్ల ఉత్పత్తులు అధికమై, జీవన ప్రమాణాలు హెచ్చే అవకాశం దీర్ఘకాలికఫలితంగా కానవచ్చినప్పటికీ తాత్కాలికంగా మా దేశంలో నిరుద్యోగ సమస్య ఏర్పడవచ్చు."

పశ్చిమ నైజీరియా కార్మికమంత్రి శ్రీ డి. ఎస్. అడెగ్బెనో ప్రసంగిస్తూ, బడుగు దేశాలలో యంత్ర వినియోగం సమస్యలంతకంటే ముఖ్యమైన పారిశ్రామికాభివృద్ధి సమస్యనుంచి వేరు చెయ్యవచ్చునని అన్నాడు.

సిరియన్ కార్మిక ప్రతినిధి శ్రీ అంటకీ ప్రసంగిస్తూ, యంత్ర వినియోగం సిరియన్ కార్మికులకు భయాన్ని దిగ్భ్రాంతిని కలుగజేస్తున్నదన్నాడు.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ లూయీ సెలియంట్ మాట్లాడుతూ, ఆల్జీరియన్ ప్రజల హక్కులను మన్నించవలసిందిగా [illegible] ఆదేశించవలె[illegible]

(మిగతా 3 వ కాలంలో)

హిమాచల్ ప్రదేశ్ కౌన్సిల్

కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ

సిమ్లా, జూన్ 14—హిమాచల్ ప్రదేశ్ కౌన్సిల్‌కు, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గ్యాన్‌సింగ్ ఎన్నికతో, కాంగ్రెసు పార్టీకి కౌన్సిల్‌లో పూర్తి మెజారిటీవచ్చింది. ఇక ఒక్కసీటు ఫలితం మాత్రమే తెలియవలసివుంది. కౌన్సిల్‌లో పార్టీల బలాబలాలు యివి:—కాంగ్రెసు 21, స్వతంత్రులు 16, పి. ఎస్. పి. 1, షెడ్యూల్ కులాల ఫెడరేషన్ రెండు.

కాంగ్రెసు నియమావళి

ఏ. ఐ. సి. సి. ఉపసంఘం పరిశీలనలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 13—కాంగ్రెసు నియమావళి సవరణల పరిశీలనకు ఏ. ఐ. సి. సి. నియమించిన ఉపసంఘం నేడిచ్చట రెండు దఫాలు సమావేశమైనప్పుడు, కాంగ్రెసు కమిటీలకు [illegible] ఎన్నికలు, కాంగ్రెసు సభ్యత్వానికి కార్యాచరణ ప్రాతిపదికకు సంబంధించిన వివాదాల పరిష్కరణ జరిగింది.

ఈ ఉపసంఘంవారు యిప్పుడు ప్రదేశ్ కమిటీల అభిప్రాయాలకోసం ఎదురుచూస్తున్నారు. జులై 16 వ తేదీన ఈ ఉపసంఘం సమావేశమగులోగా ప్రదేశ్ కమిటీల అభిప్రాయాలు తెలియజేయవలసివుంటుంది. శ్రీ నెహ్రూ యూరపు పర్యటనను ముగించుకొని వచ్చిన తరువాత ఈ సంఘం తుది సమావేశం జరుగుతుంది.

ఇండియా ప్రభుత్వం హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి వైలెట్ ఆల్వా శుక్రవారంనాడు బొంబాయి చేరారు.

అమ్మకం పన్నునుంచి వెంటనే తిండి గింజల మినహాయింపు

—ఇండియా ప్రభుత్వం పట్టుదల

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జూన్ 14—

దేశంలో అమ్మకం పన్నుల వ్యవస్థను సమగ్రంగా సంస్కరించడానికి ఉద్దేశించిన మూడు పథకాలపై ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖవారికీ, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య చర్చలు జరుగుతున్నాయి. తిండిగింజలపై అమ్మకం పన్ను మినహాయించాలనే ప్రతిపాదన వీటిలో ప్రధానమైనదిగా వుంది.

టెక్స్టైల్స్, పొగాకు, పంచదార మీద విధించే అమ్మకం పన్నుకు ప్రత్యామ్నాయంగా ఎక్సైజు సుంకాన్ని అదనంగా విధించాలనే విషయంలో కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, విలాస వస్తువుల మీద దేశం మొత్తంమీద ఒకే విధంగా అమ్మకం పన్ను విధించాలని, తిండిగింజలమీద అమ్మకం పన్నును మినహాయించాలని కేంద్రం చేసిన సూచనలపై యింకా పరిశీలనలు, చర్చలు జరుగుతూనే వున్నాయని తెలుస్తున్నది.

కేంద్రం అమ్మకం పన్నుల చట్టం ప్రకారం "అత్యవసర వస్తువుల జాబితాలో" తిండిగింజలను, ఎరువులను, ఆహారంగా వాడుకొనే నూనెలను కూడా చేర్చే విషయంలో, వీనిమీద పన్ను విధించడంలో తమకు గల అధికారాలలో జోక్యం కలిగించుకొనడానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వంలో గట్టిగా చెబుతున్నట్లు తెలుస్తున్నది. అయితే, తిండిగింజలకు హెచ్చుగా వున్న ధరలను తగ్గింపజేయడానికిగాను ఈ ప్రతిపాదనపట్ల కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ చాలా శ్రద్ధ చూపుతున్నదని, అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వాలతో దీనిపై యింకా సమాలోచనలు కొనసాగించగలరని చెప్పబడుతున్నది.

ఈ ప్రతిపాదనలలో అంగీకారం కుదిరిన మొదటి పథకానికి సంబంధించిన బిల్లును జులై నుంచి ప్రారంభం కాగల పార్లమెంటు సమావేశాలలోనే ప్రభుత్వం ప్రతిపాదించదలుస్తున్నది. అయితే అమ్మకం పన్నుల స్థానే వసూలు చేసే ఎక్సైజు సుంకాన్ని రాష్ట్రాల మధ్య ఏ సూత్రాల ప్రకారం పంపిణీ చేయాలో ఫైనాన్సు కమిషన్ సూచించవలసి వున్నందున, దానినివేదిక రావడంమీదనే ఈ బిల్లును ఎప్పుడు శాసనం చేస్తారనేది ఆధారపడి వుంటుంది.

టెక్స్టైల్స్, పొగాకు, పంచదార మీద అమ్మకం పన్నువల్ల తమ కెంతెంత ఆదాయం వస్తున్నదో రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా చెప్పలేకుండా వున్నందున, ఫైనాన్సు కమిషన్‌కు ఈ విషయాన్ని అప్పగింత పెట్టవలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు "తాత్కాలిక అంచనాలు"గా అందజేసిన వివరాలు చాలా హెచ్చుగా కలవన్న అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి కలిగిందట. ఈ వస్తువుల మీద అమ్మకం పన్నువల్ల ప్రస్తుతం వస్తున్న ఆదాయం తగ్గకుండా చేయగలమనే గ్యారంటీతో కేంద్రం అదనంగా ఎక్సైజు సుంకాన్ని విధిస్తున్న కారణాన రాష్ట్రాలు యిచ్చిన తాత్కాలిక అంచనాలను ఆమోదించడానికి వీలులేదని నిర్ణయించారు. అందువల్ల ఈ విషయాన్ని ఫైనాన్సు కమిషన్ సూచనలద్వారా పరిష్కరించవలెనని ఈ వుద్దేశను జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారు.

పోతే, విలాస వస్తువులమీద దేశంఅంతటా ఒకేరకంగా అమ్మకం పన్ను విధించాలనే ప్రతిపాదనపై, విలాస వస్తువులుగా పరిగణించదగినవాని పేర్ల జాబితాను, వానిమీద విధించదగిన అమ్మకం పన్ను రేట్లను వివరిస్తూ కేంద్ర ఆర్థిక శాఖవారు అన్ని రాష్ట్రాలకు ఒక నివేదిక పంపించారు. వీనిలో వెండి, బంగారాలు, వానితో చేసిన వస్తువులు, నగలమీద నూటికి రూపాయి చొప్పున, బైసికిల్లు టాయిలెట్ సామానుల మీద నూటికి ఆరు రూపాయల చొప్పున, మోటారు బండ్లు, రిఫ్రిజిరేటర్లు, రేడియోలు, కెమెరాలు, గడియారాలు, నగలు, సిగరెట్టు కేసులు, ఉన్ని దుప్పట్లు, విదేశ మద్యాలు, దంతపు సామానులు వంటి వాని మీద నూటికి తొమ్మిది రూపాయల చొప్పున అమ్మకం పన్ను విధించాలనే సూచనలు వున్నాయి.

దీనికి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రి శాఖలు తమ వ్యాఖ్యానాలు పంపుతూ కొన్ని వస్తువులమీద విధిస్తున్న రేట్లు హెచ్చుకాగలవని తెలియజేశారట. విలాస వస్తువులుగా మరికొన్నింటి పేర్లు చేర్చాలని కొన్ని రాష్ట్రాలు సూచించాయట. ఈ విధంగా ఈ విషయంపై కేంద్రానికీ, రాష్ట్రాలకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు యింకా జరుగుతూనే వున్నాయి.

అస్సాంలో వెంటనే హైకోర్టు ఒకటి స్థాపించడానికి ఇండియా ప్రభుత్వంపై అస్సాం ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్న తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రతిపాదించడానికి శుక్రవారం నాడు స్పీకర్ ఆమోదించగా, ఆ తీర్మానం పైన అస్సాం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ విషయమై ప్రభుత్వం తాలింకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నా మన్నారు.

విపణివీధి

సవర్ను రేటు

మద్రాసు, జూన్ 15—

	రూ. అ. పై.
స్టాండర్డు విక్రయధర	71–12–0
సేటా బంగారం	108–6–0
మూపా బంగారం	107–4–0
వెండి 100 తులాలు	185–8–0
వెండి తులం 1-కి	1–14–0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	164.00
	పాత రకం	160.00

వేరుసెనగ—నె ఖజాను ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రేటి (వస్తుశోనకా) 333·00

ఆముదం 500 తిరువత్తూరు 360·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	31·00
రాజా బ్రాండ్	30·50
ఆరోస్	30·00

పంచదార

(పేర్రీటాక్, అండ్ గ్రాస్ ఫ్యాక్టరీస్)

అనకాపల్లి (2 కట్) 104·31

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 15—

	రూ. అ. పై.
3-8 100 తులాలు	182 3–0
సేటా బంగారం	106 10–?
నవరసు	70–12–0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 15—

	రూ. న. పై.
వెండి 100 తులాలు	178·81
మైసూరు బంగారం రేటి	107.50
నవరసు	72 00

న్యూయార్క్—ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 14—

పేటి ఓపెనింగ్	....	34·54
పేటి క్లోజింగ్	....	34·68

1957 జూన్ 16, ఆదివారం

హేమలంబనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ చవితి

చవితి రా॥ 7–55 గంటలవరకు

శ్రవణ రా॥ 2–49 గంటలవరకు

శేషవర్జ్యం ఉ॥ 6–30 గం॥లవరకు

లోకసభ సమావేశాలు

న్యూఢిల్లీ, జూన్ 14—లోకసభ 3 వ దఫా సమావేశాలు జులై 15 వ తేదీ [illegible] ప్రారంభంకాగలవని నిర్ణయం జరిగినట్లు లోకసభ నేడొక పత్రికా ప్రకటన [illegible]

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 141
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
17-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800 955

72 సంవత్సరాల ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ చరిత్ర

న్యూఢిల్లీ, జూన్ 15—అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ చరిత్రను ఆధునిక విషయాలతో చిన్న సైజులో సిద్ధపరుస్తున్నది. వచ్చే నెల మధ్యన ఈ చరిత్ర ప్రచురించబడుతుంది. కాంగ్రెస్ చరిత్రలోని విశిష్ట ఘట్టాలను వరించే నాలుగు భాగాలుగా రచించబడే ఈ చరిత్ర మొదటిభాగంలో 1885 నుంచి 1919 వరకు, రెండవ భాగంలో 1919 నుంచి 1935 వరకు, మూడవ భాగంలో 1935 నుంచి 1947 వరకు, ఆఖరు భాగంలో 1947 నుంచి 1957 వరకు చరిత్ర వర్ణించబడుతుంది.

"శాంతియుత పద్ధతులద్వారానే శాంతి సంస్థాపన సంభవం"

హింసా విద్వేషాలవల్ల, స్పర్థలవల్ల లోక కల్యాణం సిద్ధించదని ప్రధాని నెహ్రూ ప్రకటన

అశోకుని కాలంనుంచీ వస్తున్న సంప్రదాయమే ఇండియా మైత్రీ విధానానికి మూలమని వివరణ

డేనిష్ ప్రధాని జరిపిన విందులో ప్రజాస్వామిక వ్యవస్థపట్ల ప్రగాఢ విశ్వాస ప్రకటన

కోపెన్‌హాగన్ జూన్ 16—

ఏ కూటంలోను చేరకుండా అన్ని దేశాలతోను సఖ్యం నెరపుకొనే ఇండియా విధానం వర్తమాన భారత దేశ పరిస్థితులకు మాత్రమే కాక, అశోకుని కాలం నుంచీ అనూచానంగా వస్తున్న సంప్రదాయాలకు కూడా అనుగుణంగా వున్నదని భారత ప్రధాని నెహ్రూ నిన్న రాత్రి డేనిష్ ప్రధాని హాన్‌సెన్ తన గౌరవార్థం విందు చేసిన సందర్భంలో పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"మా దేశానికి, మా ప్రజలకు సేవ చెయ్యడమే మా అభిమతం. ఒడంబడికలలోను, కూటాలలోను చేరడం మా కిష్టంలేదు. అన్ని దేశాల మైత్రిని మేము అపేక్షిస్తున్నాం. మేము ఏకీభవించని దేశాల మైత్రిని కూడా మేము కోరుతున్నాం. కాని, మా విధానాలను మాత్రం మా యిచ్ఛవచ్చిన రీతిగానే రూపొందించుకొంటాం.

"మనం శాంతిస్థాపనను లక్ష్యిస్తే, మనం అవలంబించే విధానం, మన మానసిక వైఖరి కూడా శాంతియుతంగానే వుండాలి. హింసా, విద్వేషాలతో నిండివుండే విధానంవల్ల శాంతిస్థాపన ఎలా జరుగుతుందో నాకు తెలియడం లేదు.

"ప్రజాస్వామిక జీవిత విధానం పట్లనే నాకు ప్రగాఢ విశ్వాసం. ప్రజాస్వామిక పద్ధతిలో పురోగమించడానికి యింకా ఎక్కువ కృషి అవసరమైనా, యిందువల్ల యింకా ఎక్కువ చిక్కులు కలిగినా—చివరకు శీఘ్రగతిని అభివృద్ధి చెందడానికి యిదే ఉత్తమ మార్గమని నా విశ్వాసం.

"డెన్మార్కులో రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు, సాంఘికాభ్యుదయం కూడా కనబడుతుంది. ఇదే మా లక్ష్యం కూడా. అందువల్ల డెన్మార్కు వాతావరణం మాకు చాలా యిష్టం. డెన్మార్కుతోను, తక్కిన స్కాండినేవియన్ దేశాలతోను మా సాన్నిహిత్యం పెంపొందినకొద్దీ మా కెక్కువ ప్రయోజనం కలుగుతుంది."

డేనిష్ ప్రధాని తన ప్రసంగంలో ఇలా అన్నారు:—

"ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోను వ్యక్తిగతంగా పండిట్ నెహ్రూవలె ప్రతిష్ఠ నార్జించినవారు సమకాలిక ప్రపంచంలో మరెవ్వరూ లేరనే చెప్పవచ్చు. మీరాకకోసం డేనిష్ ప్రజలు అత్యాసక్తితో, అమితోత్సాహంతో ప్రతీక్షిస్తున్నారు.

"భౌగోళికంగా ఇండియా, డెన్మార్కుల మధ్య చాలా దూరం వున్నది. అయినా ఉభయ దేశాలను సన్నిహితం చేసే సాంస్కృతికమైన అనుబంధాలు చాలా వున్నాయి. ఇండియాకు యూరప్ నుంచి సముద్ర మార్గం యేర్పడినప్పటి నుంచీ, డేనిష్ ప్రజలు ఇండియాకు వెళ్తూ వచ్చారు. నాటితో చాలామంది ఇండియాకు సేవ చెయ్యడానికి వెళ్లారు. ఇన్నాళ్లుగా ఈ ఉభయ దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలు పెంపొందినాయి.

"ప్రపంచంలో ఇండియా ఈనాడు అనుభవిస్తున్న ప్రతిపత్తిని పొందేటట్లు చెయ్యడానికి వ్యక్తిగతంగా మీరు సాగించిన కృషికి మా జోహార్లు.

"కిందటి మార్చిలో నేను భారతదేశం వెళ్లినప్పుడు అక్కడ నాకివ్వబడిన ఘనస్వాగతానికి కృతజ్ఞత తెల్పుతున్నాను. అక్కడ జరిగిన సంభాషణలు నాకెంతో ఉత్తేజన మిచ్చినాయి. అవి యిక్కడకూడా కొనసాగగలవనే ఆశిస్తున్నాను.

"డెన్మార్కు, ఇండియాల మధ్య వాణిజ్య సంబంధ బాంధవ్యాలు కూడా పెంపొందుతున్నాయి. ఇకముందు కూడా యివి ఇలాగే వర్ధిల్లగలవని ఆశిస్తున్నాను."

కోపెన్‌హాగన్‌లో ఘన స్వాగతం

కోపెన్‌హాగన్, జూన్ 15—డెన్మార్కులో మూడు రోజులపాటు సుహృద్భావ పర్యటన చేసే నిమిత్తం భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడకు రాగానే 5,000 మందికి పైగా డేనిష్ ప్రజలు హర్షధ్వానాలతో ఆయనకు స్వాగత మిచ్చారు. డమాస్కస్‌నుంచి ఆయన వైకౌంట్ విమానం నిర్ణీతసమయానికి నాలుగు నిముషాలు ముందే కాస్ట్రప్ విమానాశ్రయంలో దిగింది.

పండిట్ నెహ్రూ చాలా ఉల్లాసంగా కనబడినారు. డేనిష్ ప్రధాని హన్స్ క్రిస్టియన్ హన్సెన్ ఆయనకు స్వాగతమిచ్చారు. ఇండియా రాయబారి శ్రీ ఖోస్లా సతీమణి ఆయనకు మువ్వన్నెల పూగుత్తిని బహూకరించింది.

వాతావరణం చాలా బాగున్నది. తన కివ్వబడిన స్వాగతానికి పండిట్ నెహ్రూ డేనిష్ ప్రధానికి కృతజ్ఞత తెలుపగా "ఇది మా ప్రాచీనాచారం" అని ఆయన సహాయకులతో పేర్కొన్నారు.

విమానాశ్రయంలో ఇండియా పతాకాలు, డేనిష్ పతాకాలు ఎగురవెయ్యబడినాయి. డెన్మార్కులో నివసిస్తున్న 11 ఏళ్ల భారతీయ బాలిక మరొక పుష్పగుచ్ఛాన్ని పండిట్ నెహ్రూకు బహూకరించింది.

పండిట్ నెహ్రూ మోకాళ్లవరకు వేలాడే తెల్ల గోధుమ వన్నెరంగు కోటు ధరించారు. గాంధి టోపీ పెట్టుకొన్నారు. తన కోటు బొత్తాములో గులాబి పువ్వు అలంకరించుకొన్నారు.

నాల్గవ డేనిష్ ఇన్‌ఫెంట్రీ రెజిమెంట్‌వారు భారత జాతీయ గీతాన్ని, డేనిష్ జాతీయ గీతాన్ని పాడుతుండగా పండిట్ నెహ్రూ "అటెన్షన్"లో నిలబడ్డారు.

మంత్రులు, సాయుధబలాల అధినేతలు, చీఫ్ ఆఫ్ ప్రొటోకోల్, విదేశ రాయబారులు విమానాశ్రయానికి వచ్చారు.

పండిట్ నెహ్రూతోపాటు ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ-జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్లె, ఆయన ప్రయివేటు సెక్రటరీ శ్రీ ఎమ్. ఒ. మత్తయ్ కూడా వచ్చారు.

జూన్ 26వ తేదీన లండన్‌లో ప్రారంభమయే కామన్‌వెల్తు ప్రధానుల సమావేశానికి వెళ్లబోయే ముందు పండిట్ నెహ్రూ స్కాండినేవియా దేశాల రాజధానులలో పర్యటిస్తారు.

స్వాగత వచనాల పిమ్మట పండిట్ నెహ్రూ హర్షధ్వానాల మధ్య విమానాశ్రయంనుంచి తాను బసచేసే హోటల్‌కు వెళ్లారు. విమానాశ్రయం నుంచి హోటల్ దాదాపు ఆరు మైళ్లు వున్నది.

అనంతరం పండిట్ నెహ్రూ [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా, ఫిన్లండుల ఒడంబడిక

సాంకేతిక సహాయం విషయంలో

న్యూఢిల్లీ, జూన్ 15—ఇండియా, ఫిన్లండు దేశాల సాంకేతిక సహాయ ఒప్పందంపై యీవాళ ఉదయం సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం క్రింద ఇద్దరు ఫిన్లండు నిపుణులు భారత దేశానికి వచ్చి పంజాబులోను, ఆ చుట్టుపట్ల అటవీ ప్రాంతాలను సర్వే చేసి అక్కడ అటవీ పరిశ్రమలను నెలకొల్పేందుకు గల అవకాశాలను పరిశీలిస్తారు.

ఇంతేకాక, ఫిన్లండులో ఒక ఏడాది పాటు వన విజ్ఞానంలో శిక్షణ పొందేందుకు గాను ఫిన్లండు ప్రభుత్వం నాలుగు ఫెలోషిప్పుల నిస్తుంది. ఈ ఫెలోషిప్పు పొందినవారికి 4 లక్షల మార్కుల సొమ్ము (ఒక రూపాయికి 48.30 మార్కులు) ఇవ్వబడుతుంది.

ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వం తరఫున కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. పటేల్, ఫిన్లండు ప్రభుత్వం తరఫున భారత దేశంలోని ఫిన్లండు రాయబారి, ఆరోపికాస్లాటీలు సంతకాలు చేశారు.

జోర్డాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం

తొలివాయిదాగా 50 లక్షల డాలర్ల చెల్లింపు

అమ్మాన్, జూన్ 15—జోర్డాన్‌కు ఆర్థిక సహాయం చేసే సందర్భంగా అమెరికా నేడు యాభై లక్షల డాలర్లు చెల్లించినట్లు జోర్డాన్ ప్రభుత్వ పత్రికా కార్యాలయం ప్రకటించింది.

జోర్డాన్ ఆర్థిక ప్రణాళికపై అమెరికా మొత్తం ఒక కోటి డాలర్లు (35,70,000 డాలర్లు) మంజూరు చేసింది.

ఈజిప్టుతో రాయబారాలకు హామర్‌షెల్డ్ తోడ్పాటు

—సూయజ్ కాల్వ కంపెనీ అభ్యర్థన

పారిస్, జూన్ 14—సూయజ్ కాల్వను జాతీయం చెయ్యడంతో వుత్పన్నమైన సమస్యల పరిష్కారాన్ని గురించి సూయజ్ కాల్వ కంపెనీకి, ఈజిప్షియన్ ప్రభుత్వానికి మధ్య ముఖాముఖి సంభాషణలు ఏర్పాటు చెయ్యవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వం మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను నేడు కోరిందని ఒక ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

సూయజ్ కాల్వ కంపెనీ డైరెక్టర్-జనరల్ శ్రీ జార్జెస్ పికాట్ ఈ సందర్భంలోనే ప్రస్తుతం న్యూయార్కుకు వచ్చివున్నాడని ఈ ప్రతినిధి అన్నాడు.

సూయజ్ కాల్వలోనుండి నౌకలు ప్రయాణం సందర్భంగా స్టర్లింగ్ రూపంలో గాక, మరింత సుకరమైన పద్ధతిలో రుసుం చెల్లించడం విషయమై ఒడంబడిక చేసుకొనడాన్ని గురించి ఫ్రెంచి ప్రభుత్వం స్విస్ ప్రభుత్వం ద్వారా ఈజిప్షియన్ ప్రభుత్వంతో రాయబారాలు కొనసాగిస్తూనే వున్నదని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

మాస్కోకు దగ్గరగా విమాన ప్రమాదం

తొమ్మండుగురు మృతి

మాస్కో, జూన్ 15—13 మంది ప్రయాణికులతో పయనం చేస్తున్న ఒక పోలిష్ విమానం మాస్కోకు పశ్చిమంగా 25 మైళ్ల దూరంలో నిన్న రాత్రి కూలిపోయిన సందర్భాన ఇద్దరు అమెరికనులు సహా తొమ్మండుగురు మరణించారని తెలుస్తున్నది.

వార్సా నుంచి వస్తున్న ఈ విమానంలో వైమానికులు, అమెరికనులు గాక మిగిలినవారు పోలీయులు, ఆల్బేనియనులు అని చెప్పబడుతూ వుంది.

బ్రిటన్, జపాన్‌లకు స్వేచ్ఛా వాణిజ్యం అగత్యం

ఐసెన్‌హోవర్ హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 14—అమెరికా సహాయంపై ఆధారపడ నవసరంలేకుండా జీవించడానికి అనువుగా బ్రిటన్, జపాన్‌లు మరింత స్వేచ్ఛగా వాణిజ్యం జరుపుకోడానికి అవకాశం వుండాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పేర్కొన్నాడు.

ప్రపంచ వాణిజ్యంద్వారా ఈ రెండు దేశాలు తమకాళ్లపై తాము నిలబడలేకపోతే అమెరికా చాలా ఇబ్బందిలో పడవలసి వుంటుందని నేడు వైట్‌హౌస్‌లో జరిగిన జాతీయ వాణిజ్య విధాన సంఘ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఐసెన్‌హోవర్ వివరించాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పైకి చెప్పకపోయినా, ఆయన చైనాతో వాణిజ్యంపై నిర్బంధాలను సడలించడానికి ఇటీవల బ్రిటన్ చేసుకున్న నిర్ణయాన్ని మనస్సులో పెట్టుకునే ఈ మాటలు అని వుంటాడని కొందరు సభ్యులు భావించారు.

ఎగుమతులపై ఆధారపడే దేశాలు తమ సరుకుల అమ్మకం విషయంలో అవసరమైన ప్రమాణాలను చేరలేకపోతే, అది తక్కిన ప్రపంచంతో వాటి రాజకీయ సంబంధబాంధవ్యాలకు దెబ్బగా పరిణమించగల ప్రమాదం కలదని అమెరికా ప్రెసిడెంట్ హెచ్చరించాడు కూడా.

టునిస్, జూన్ 14—దక్షిణ టునీసియాలో సంఘర్షణల ఫలితంగా ముగ్గురు టునీసియనులు మృతినొందారని టునీసియా ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది.



ఈ నెల 14 వ తేదీన యూరప్ పర్యటనకు వెళ్లుతున్న భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు న్యూ ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్, వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, పండిట్ గోవిందవల్లభ్ పంత్, శ్రీ కృష్ణమీనన్, శ్రీ డేబర్ మున్నగువారు వీడ్కోలిచ్చారు

"పంచశీల" ప్రాతిపదికగా ప్రపంచ శాంతి పరిరక్షణ

భారతీయ తత్త్వవేత్తల మహాసభలో సింహళ బౌద్ధ తాత్త్వికుని ప్రసంగం

శ్రీనగర్, జూన్ 16—

"పంచశీల" ప్రాతిపదికపైనే ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ సాధ్యమౌతుందని ప్రసిద్ధ సింహళ బౌద్ధ తత్త్వవేత్త డాక్టర్ జి. పి. మలలశేఖర నేడిక్కడ ప్రకటించారు.

మానవ జీవితానికి సహజ సిద్ధమైన ఈ సూత్రాలను వ్యక్తులు, దేశాలు కూడా అనుసరించడం అత్యావశ్యక మని ఆయన అన్నారు.

32 వ భారతీయ తత్త్వవేత్తల మహాసభ అధ్యక్ష పీఠంనుంచి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

దాదాపు 250 మంది డెలిగేట్లు హాజరైన ఈ మహాసభకు సదర్-ఇ-రియాసత్ కరన్ సింగ్ ప్రారంభోత్సవం చేశారు. మైసూరు గవర్నర్, ప్రొఫెసర్ హుమాయున్ కబీర్, ప్రముఖ భారతీయులు, విదేశీయులు దీనికి హాజరైనారు.

శ్రీ మలలశేఖర ఇలా అన్నారు:

"బుద్ధుడు ప్రతిపాదించిన "పంచశీల"కాని, యిటీవల పెక్కు అంతర్జాతీయ సమావేశాలలో ఆమోదించబడుతూ వచ్చిన "పంచశీల" కాని—వ్యక్తుల, దేశాల హక్కులకు, విధులకు ప్రాతిపదిక కావాలి. సంఘంతో తనకుగల సంబంధ మేమిటో, వ్యక్తి గ్రహించడంపైనే పంచశీల ఆధారపడుతుంది. సంఘం నుంచి వ్యక్తి విడిబడివుండరాదు. ప్రపంచం నడిచేటట్లు చేసేది వ్యక్తే!

"ప్రార్థనలవల్ల, త్యాగాలవల్ల కాక, తన సచ్చరితతో సామరస్యం కుదుర్చుకోడంపైనే వ్యక్తికి శాంతి లభిస్తుంది. వ్యక్తి ఈ సామరస్యాన్ని సాధించగలిగినప్పుడే అతడి ప్రభావం ప్రపంచంపై పడుతుంది."

"పంచశీల" పుట్టుపూర్వోత్తరాలను గురించి ప్రస్తావిస్తూ, మొట్టమొదటగా డాక్టర్ సోకర్నో (ఇండొనీసియా) వీటిని 1945లో రాజకీయరంగంలో ప్రవేశపెట్టారని, ప్రభుత్వం పాటించతగు పంచ సూత్రాలుగా ఆయన పేర్కొన్న "పంచశీల" అనంతరం ప్రపంచ వ్యవహారాలలో వివిధదేశాల ప్రవర్తనకు నియమావళిగా మారిందని ఆయన అన్నాడు.

తత్త్వ ప్రబోధితంకాని జీవితం అసహనానికి, అజ్ఞానానికి దారితీస్తుందని, మానవుని గొప్పతనాన్ని లెక్క కట్టేది అతడి శీలమేనని, మానవుడు నైతిక ధర్మం నుంచి తప్పించుకోజాలడని, విజ్ఞులైనవారు దీనిని గుర్తించి తత్త్వవేత్తలౌతారని ఆయన అన్నారు.

[illegible], జూన్ 15—దక్షిణ ఆఫ్ఘనిస్థాన్‌లో తీవ్ర భూకంపం సంభవించిందని సోవియట్ రేడియో నేడు [illegible]. [illegible] ఉదయం నుంచి [illegible] ప్రకంపం తాకినందున రిపోర్టు చేస్తున్నదని [illegible] రేడియో అన్నది. అయితే ఆఫ్ఘనిస్థాన్ [illegible] రాలేదట.

రష్యాలో బ్రహ్మాండమైన అణువిద్యుత్కేంద్రం

నిర్మాణం కొనసాగుతున్నదట

మాస్కో, జూన్ 15—సోవియట్ యూనియన్‌లో 4,20,000 కిలోవాట్‌ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల ఒక బ్రహ్మాండమైన క్రొత్త అణు విద్యుదుత్పాదక కర్మాగారం నిర్మించబడుతున్నట్లు సోవియట్ వార్తా సంస్థ "టాస్" నిన్న ప్రకటించింది.

ఈ కర్మాగార నిర్మాణంలో తొలి ఘట్టం 1960 నాటికి పూర్తి కాగలదనీ, ఇట్టి కర్మాగారాలు ఇంకా అనేకం నిర్మించబడగలవనీ ఈ వార్తా సంస్థ వివరించింది.

5,000 కిలోవాట్‌ల విద్యుచ్ఛక్తిని సప్లయి చేయగల ఒక అణు విద్యుదుత్పాదక కర్మాగారాన్ని రష్యా ఇదివరకే నిర్మించింది.

హాంగ్‌కాంగ్, జూన్ 14—చైనా ఇద్దరు అమెరికన్ కేథలిక్ మత గురువులను, వారి శిక్షా కాలం పూర్తి అయిన పిదప జైలునుంచి విడుదల చేసినట్లు నేడు న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

గూఢచారి చర్యలలో పాల్గొనడం మున్నగు నేరాల ఆరోపణతో ఈ ఇద్దరు అమెరికన్‌లు 1953 జూన్‌లో షాంగ్‌హైలో అరెస్టు చేయబడ్డారు.

నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం

జులైలో కేంద్ర మంత్రిచే రాతి పనికి శంకుస్థాపన

న్యూఢిల్లీ, జూన్ 15—దేశంలో పెద్ద ఆనకట్టలలో ఒకటి కాగల నాగార్జున సాగర్ ఆనకట్ట రాతిపనికి యూనియన్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జులై మొదటి వారంలో శంకుస్థాపన చేస్తారు.

ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన ప్రాథమికపు పనులు 1955 డిసెంబర్‌లో ప్రారంభించబడినాయి. 1963-64 నాటికి పూర్తి కాగలదని భావించబడుతున్న ఈ ప్రాజెక్టుకు 87 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది.

దక్షిణ మండల సంఘ సమావేశం

జులై 1 వ తేదీన

హైదరాబాద్, జూన్ 15—దక్షిణమండల సంఘ ప్రారంభోత్సవాన్ని జులై 1 వ తేదీన ఏర్పాటు చేసిన యెడల తనకు ఎట్టి ఆక్షేపణ వుండదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వానికి తెలియజేశారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టంలోని నిబంధన ననుసరించి మండల సంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ రాష్ట్రాల ప్రతినిధులతో దక్షిణ మండల సంఘం ఏర్పాటు కాగలదు.

దక్షిణ మండల సంఘంలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, హోం మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగార్లు వుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జూన్ 29 వ తేదీన హైదరాబాద్‌నుంచి బయలుదేరి, దక్షిణ మండల సంఘ ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి వెళతారు.

శ్రీ సంజీవరెడ్డిగారు [illegible] విశ్రాంతి తీసుకుంటున్నారు. పది పదిహేను రోజులు విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు సలహా యిచ్చారు.

దక్షిణ మండల సంఘ తొలి సమావేశంలో కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన విషయాలు చర్చకు రాగలవట.

విశాఖ పట్టణంలో కొత్త లైట్‌హౌస్ ప్రారంభోత్సవం

కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారిచే

విశాఖపట్టణం, జూన్ 16—కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గత రాత్రి ఇక్కడ మాట్లాడుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 100 లైట్‌హౌస్‌లు, 15 రేడియో స్టేషన్‌లు, మూడు హార్బర్ కంట్రోల్ రాడార్లు, ఎనిమిది డెకానావిగేటర్ స్టేషన్‌లు, 100 లైట్ బాయిస్, పది లైట్ బోట్లు, 1,500 టన్నుల లైట్ హౌస్ టెండర్ నిర్మాణం చేయాలన్న వుద్దేశ్యం కలదన్నారు.

ఇక్కడ తూర్పు కనుమల నుంచి బంగాళా ఖాతంలోకి చొచ్చుకొని వచ్చిన "డాల్ఫిన్స్ నోస్" అని ప్రసిద్ధి చెందిన కొండపై కొత్తగా నిర్మించిన లైట్ హౌస్‌కు మంత్రి శ్రీ శాస్త్రిగారు ప్రారంభోత్సవం చేస్తూ తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో లైట్ హౌస్‌ల నిర్మాణానికి మొత్తం ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు కాగలదన్నారు. కేవలం కోస్తా వెంట మాత్రమే కాక, అండమాన్, నికోబార్ లక్ష దీవులు, మినికాయ్ దీవులు వంటి లంకలలో కూడా లైట్ హౌస్‌ల నిర్మాణాన్ని వుద్దేశించామన్నారు.

తూర్పు కోస్తాలో కలకత్తా నుంచి విశాఖపట్టణంవరకు ఒక డెకా నావిగేటర్ చెయిన్, పశ్చిమ కోస్తాలో బొంబాయి నుంచి కాండ్లా, భావనగర్ వరకు మరొక నావిగేటర్ చెయిన్ ఏర్పాటు చేయాలనే వుద్దేశ్యం కలదన్నారు. ఒక్కొక్క చెయిన్‌తోను ఒక మాస్టర్ స్టేషన్, మూడు సబ్సిడియరీ స్టేషనులు వుంటాయట. మాస్టర్ స్టేషన్ టవర్ 550 అడుగుల ఎత్తు, సబ్సిడియరీ స్టేషన్ టవర్ ఎత్తు 360 అడుగులు వుంటుందట. ఇలా ఏర్పాటు చేసే ఈ రెండు చెయిన్‌లకు ఖర్చు 80 లక్షలు కాగలదట. ఇండియాలోనే కాక, ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో ఇంతవరకు ఇలాంటి ఏర్పాటు ఎక్కడా లేదట.

డాల్ఫిన్స్ నోస్ లైట్ హౌస్ నిర్మాణంతో, నౌకల ప్రయాణానికి దేశంలో చేస్తున్న రక్షణ ఏర్పాట్లలో మరొక అడుగు ముందుకు వేసినట్టైనన్నారు. ఇండియాకు ప్రాచీనమైన నౌకా సంప్రదాయాలు కొన్ని కలవని, పరాయి పాలనతో అవన్నీ నామమాత్రమైనవన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతనే వాణిజ్య నౌకల అభివృద్ధి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ వచ్చారని, దానితో లైట్ హౌస్‌ల అభివృద్ధికి ప్రోత్సాహం వచ్చిందన్నారు.

లైట్ హౌస్‌ల నిర్వహణ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతగా వుండేదని, ఇప్పుడా బాధ్యతలను కేంద్రం స్వాధీనం చేసుకొని, తొలి పంచవర్ష ప్రణాళికలోను, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోను కూడా లైట్ హౌస్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

డాల్ఫిన్స్ నోస్ లైట్ హౌస్ నిర్మాణాన్ని 7 లక్షల రూపాయలతో నాలుగు సంవత్సరాలలో పూర్తి చేశారు. తూర్పు కోస్తాలో ఇలాంటి లైట్ హౌస్ మరొకటి లేదు. దీనిలోని 70 లక్షల కాండిల్ పవర్ కలిగిన విద్యుద్దీపం కాంతి 40 మైళ్ల వరకు కనిపిస్తుంది. 1876 తుపానులో కొట్టుకుపోయిన పాత లైట్ హౌస్

(మిగతా 2 వ పేజీలో)

అభివృద్ధి పథకాల సత్వర నిర్వహణ

తెలంగాణాలో పనిచేస్తున్న ఆఫీసర్లకు ఇతోధిక అధికారాల అప్పగింత

హైదరాబాద్, జూన్ 15—

ఆంధ్రప్రాంతంలో సమాజాభ్యుదయ కార్యక్రమం క్రింద పనిచేస్తున్న ఆఫీసర్లకుగల అధికారాలను తెలంగాణా ప్రాంతంలో పనిచేసే ఆఫీసర్లకు కూడా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉత్తరువు చేశారు.

తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి పథకాలను త్వరితంగా అమలు పరచడానికి వీలుగా ప్రభుత్వంచే ఈ చర్య తీసుకొనబడింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకే విధానం అమలులో వుండేటట్లు చూడడానికి గాను ఈ చర్య ఉద్దేశింపబడింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ దిగువ పత్రికా ప్రకటన జారీ చేసింది:—

"ఆంధ్ర ప్రాంతంలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు అప్పగించబడిన ఆర్థిక, పరిపాలన అధికారాలలో కొన్ని తెలంగాణా ప్రాంతంలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు ప్రస్తుతం లేవు. తెలంగాణాలో ప్రస్తుతం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ప్రతి దానికి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నిర్ణయాలను కోరవలసి వస్తున్నది. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పెక్కు ఇతర కార్యక్రమాలను కూడా నిర్వహించవలసి వున్నది. అందువల్ల వారు సమాజాభ్యుదయ కార్యక్రమాల పట్ల తగినంత శ్రద్ధ వహించలేక పోతున్నారు. అంతే కాకుండా, ఆంధ్ర ప్రాంతంలోని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు అప్పగించబడిన అధికారాలన్నీ తెలంగాణా ప్రాంతంలోని అట్టి అధికారులకు అప్పగింప బడలేదు.

"అభివృద్ధి పనుల విషయంలో పరిపాలనా సంబంధమైన అనుమతి ఇవ్వడానికి, గ్రాంటులు మంజూరు చేయడానికి ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా కలెక్టర్లకు అధికారాలు వున్నాయి. ఇట్టి అధికారాలు తెలంగాణాలోని జిల్లా కలెక్టర్లకు లేవు. తెలంగాణాలో సమాజాభ్యుదయ కార్యక్రమాలు త్వరగా కొనసాగకపోవడానికి కొంత వరకు ఇవన్నీ కారణాలుగా వున్నాయి.

అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి గల ఏర్పాట్లలోని ఈ లోపాలన్నిటిని తొలగించి, రాష్ట్రమంతటా ఒకే విధానాన్ని ప్రవేశపెట్టడానికి గాను ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల క్రింద పనిచేసే వివిధ అధికారులకు గల అధికారాలను తెలంగాణా ప్రాంతంలోని అధికారులకు కూడా కల్పించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నిశ్చయించారు."

మైసూరుకు 9 కోట్లు లోటు బడ్జెట్టు

కొత్త పన్నులు విధించకుండా రాష్ట్రం అంతటికీ ఒకేరకం పన్నుల చట్టాలు

బెంగుళూరు, జూన్ 15—మైసూరు ఆర్థికమంత్రి శ్రీ టి. మరియప్పగారు 1957—58 సంవత్సరం రాష్ట్ర బడ్జెట్టును 935 లక్షల 99 వేల రూపాయల లోటుతో నేడు అసెంబ్లీకి సమర్పించారు.

ఇంతగా లోటు కనిపించడానికి [illegible] కారణాలను ఆయన వివరించారు:—

"ప్రణాళిక కింద జరగవలసిన మొత్తం ఖర్చు 823 లక్షల 32 వేల రూపాయలు. రెవిన్యూ ఖాతాలో చేర్చబడిన అప్పులు [illegible] తీర్చడానికి 505 లక్షల 37 వేలు [illegible] కేటాయించాము. ఈ రెండు మొత్తాలవల్లనే బడ్జెట్టులో యింత హెచ్చు లోటు కానవచ్చింది.

బొంబాయి, హైదరాబాద్, మైసూరు, కన్నడ ప్రాంతాలతో ఏర్పడిన కొత్త రాష్ట్రం అంతటికీ ఒకే రకమైన పన్నుల చట్టాలను వర్తింపజేయడం వల్ల, బడ్జెట్టులో వస్తున్న దాదాపు 936 లక్షల రూపాయల లోటులోను 200 లక్షలు ఖర్చు కాగలదు. మిగిలిన దానిని నగదుగా వున్న నిల్వలనుంచి, లేదా మార్కెట్‌లో అప్పుచేసి ఖర్చు చేయగలమన్నారు.

ఫైనాన్సు కమిషన్ చేయనున్న సూచనల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎదుర్కొంటున్న చిక్కులు చాలవరకు పరిష్కారం కావచ్చుననే ఆశాభావాన్ని ప్రకటించారు. బడ్జెట్టులో లోటును చూచి, నిరుత్సాహ పడవలసిన పనిలేదని, ఉత్సాహంగాను, దృఢ సంకల్పంతోను కృషిచేస్తే రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందగలదన్నారు.

1957—58 లో మైసూరు రాష్ట్రం ఆదాయం 5092 లక్షల 52 వేల రూపాయలు. ఖర్చు 6,028 లక్షల 51 వేల రూపాయలు. లోటు 935 లక్షల 99 వేల రూపాయలు. అయితే ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన 823 లక్షల 32 వేల రూపాయల ఖర్చు కూడా ఈ మొత్తంలో చేరివుంది.

ఇకనుంచి రాష్ట్రం అంతటా అమ్మకంపన్ను, పెట్రోలు అమ్మకంమీద పన్ను, మోటారు బండ్లపై పన్ను, వ్యవసాయాదాయం పన్ను, కోర్టు ఫీజులు, స్టాంపు ఫీజులు, ఇరిగేషన్ రేట్లు, నీటి తీరువా రేట్లు ఒకే విధంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున వీనివల్ల రెండు కోట్ల రూపాయల అదనపు ఆదాయం రానున్నది. ఇందుకు సంబంధించిన బిల్లులను ఈ అసెంబ్లీ సమావేశాలలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించదలుస్తున్నది. (ప. ఐ.)

యుగోస్లావియాకు శ్రీ కృపలానీ పయనం

పదివారాలపాటు యూరోపియన్ దేశాలలో పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 14—ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ ఆచార్య కృపలానీ నేడు పశ్చిమ జర్మనీ సహా కొన్ని యూరోపియన్ దేశాలకు, యుగోస్లావియాను సందర్శించే నిమిత్తం బొంబాయికి బయలుదేరి వెళ్లారు.

శ్రీ కృపలానీ పది వారాలపాటు విదేశాలలో గడుపుతారు. రైల్వేస్టేషన్‌వద్ద ఇండియాలోని యుగోస్లావ్ రాయబారి, రాయబారి కార్యాలయోద్యోగులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు ఆయనను వీడ్కొలిపారు.

శ్రీ కృపలానీ విదేశాలకు వెళ్లడానికి యిదే ప్రథమం. యుగోస్లావియాలోని సోషలిస్టు కార్మికసంస్థ ఆహ్వానంపైనే ఆయన అక్కడికి వెడుతున్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

అపూర్వ నాటక, నాటిక పోటీ ప్రదర్శనములు
చీరాల లలితకళాసమితి ఆధ్వర్యమున

చీరాల మునిసిపల్ హోపెన్ ఎయిర్ థియేటర్‌లో 6—7—57 మొదలు 12—7—57 వరకు జరుపబడును. ప్రవేశ రుసుము: నాటిక 1 కి రు. 5; నాటకము 1 కి రు. 10. ప్రదర్శన దినమున భోజన వసతులు ఉచితము.

బహుమతులు	నాటికలు	నాటకములు
ప్రథమ బహుమతి	రజతషీల్డు	రజతషీల్డు
రెండవ బహుమతి.	వెండికప్పు.	వెండికప్పు.

షరా: ప్రతి నాటిక, నాటకములలో ఉత్తమ ప్రథమ ద్వితీయ పాత్రలుగా నిర్ణయింపబడిన వారికి పతకములు బహూకరించబడును.

దరఖాస్తులకు ఆఖరు తేదీ 28—6—57. అంగీకరింపబడిన పోటీదారులకు 30—6—57 తేదీ లోగా నిర్ణయము తెలుపబడును.

కార్యదర్శి, లలితకళా సమితి,
చీరాల, 14—6—57.

ఆంధ్రా టెక్నికల్ కాలేజి
రాఘూటాకీస్‌ఎదుట, గాంధినగరం, విజయవాడ 2.

ఓవర్‌సీస్ మరియు డ్రాఫ్ట్సుమన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

శ్రీ గురుకుల విద్యావనం
పేరేచర్ల — గుంటూరు జిల్లా
ప్రారంభం 17-6-57.

1 నుండి 6 ఫారముల వరకు నిపుణులగు అధ్యాపకులు. అన్ని వసతులు గల హాస్టలు కలదు. వివరములకు:

కార్యదర్శి— గురుకుల విద్యావనం,
పేరేచర్ల పోస్టు —గుంటూరు జిల్లా.

వి. వి. యస్. కాలేజి, నిడుబ్రోలు.

ఈ కాలేజి 17—6—57 న తిరిగి తెరువబడును.
కోర్సులు: ప్రీ—యూనివర్సిటీ కోర్సు.
పార్టు I ఎ: ఇంగ్లీషు
బి: తెలుగు లేక హిందీ
పార్టు II: దిగువ తెల్పిన సబ్జక్టు కాంబినేషన్‌లు

గ్రూప్ ఎ: (1) మాథమాటిక్స్ 2 ఫిజిక్స్
గ్రూప్ బి: (1) ప్రపంచ చరిత్ర—ప్రాచీనము అండ్ ఆధునికము
(2) భారతదేశ చరిత్ర అండ్ సివిక్సు మరియు భారత రాజ్యాంగ ప్రాథమిక విషయములు.
(3) ఎకనమిక్సు మరియు జాగ్రఫీ
బి. ఎ. (ప్యాస్)
పార్టు I ఇంగ్లీషు
పార్టు II తెలుగు లేక హిందీ
పార్టు III గ్రూప్ IV—హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (హిస్టరీ మెయిన్)
గ్రూప్ V—హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (ఎకనామిక్స్ మెయిన్)

అడ్మిషనులు 17 వ తేదీ సోమవారంనాడు ప్రారంభించబడును. 25 న. పై. లు స్టాంపులు గాని, రొక్కముగాని చెల్లించి ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్‌గారి వద్దనుంచి పొందవచ్చును.

సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్.

టెండరు నోటీసు

గుంటూరు కో—ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.
ఆర్. సి. నం. 112/57—సి.

గుంటూరులోని గుంటూరు కో—ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ వారి ఎక్స్టెన్షన్ కాలనీలో దిగువ పనులకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు దిగువ సంతకందారుకు 29-6-57 సా. 4 గంటలలోగా చేరవలెను. టెండర్లు అదే రోజు సా. 5 గం.కు తెరవబడును.

1. ఎక్స్టెన్షన్ కాలనీలో (బిల్డింగుల సంఖ్య III) బిల్డింగుకు ఎలెక్ట్రికల్ వైరింగు.
సుమారు ఎస్టిమేటు మొత్తము రు. 33,000
ధరావతు సొమ్ము రు. 1,000
2. క్స్టెన్షన్ కాలనీలో సెప్టిక్ మరుగుదొడ్ల నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తము రు. 63,000
ధరావతు సొమ్ము రు. 1,600

సొమ్ము గుంటూరులోని గుంటూరు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమి టెండరు డిపాజిట్లు క్రింద "కరెంట్ ఖాతా నం. 1767" హెడ్‌లో గుంటూరులోని గుంటూరు డిస్ట్రిక్టు కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ (బ్రాంచి) లో జమకట్టి సదరు రసీదును సీల్డు టెండరుతో జతపరచి పంపవలెను. సెక్యూరిటీ డిపాజిట్లు లేకుండా ఏ టెండరున్నూ అంగీకరింప బడదు.

టెండరు షెడ్యూళ్లు దిగువ సంతకందారు ఆఫీసునందు ఆఫీసు రోజులలో ఉ. 11 గం.లు సాయంత్రం 5 గం.లు మధ్య ఒక్కొక్క దానికి రు. 10 లు చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం) సి.హెచ్. సూర్యనారాయణ,
ప్రెసిడెంట్.

1957 జూన్ 17, సోమవారం
హేమలంబినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి రా॥ 10—4 గంటలవరకు
ధనిష్ఠ పూర్తిగా
వర్జ్యం: ఉ॥ 7-17 నుండి 9-4 గం॥వరకు

పంజాబ్ హిందీ రక్షణ సమితికి చెందిన 8 మంది వలంటీరులను ఈ సవారంనాడు చండీఘర్‌లో పోలీసులు అరెస్టు చేసి, ఆ పట్టణానికి ఎంద మైళ్ల దూరంలో వదలివేశారు.

మంత్రికి విందు సన్మానంలో ప్రదర్శకులకు దెబ్బలు

దర్యాప్తుకు కృపలానీ సూచన

న్యూఢిల్లీ, జూన్ 14—ఇండియా ప్రభుత్వపు ఉక్కు, గనులు, పెట్రోల్ శాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ గత శనివారం జలంధర్‌కు వచ్చినప్పుడు ప్రజా—సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, షెడ్యూల్డ్ జాతుల ఫెడరేషన్ అనుచరులు ప్రదర్శన జరిపిన సంఘటనను గురించి దర్యాప్తు జరిపింపవలెనని ప్రజా—సోషలిస్ట్ నాయకుడు ఆచార్య కృపలానీ నేడు అన్నారు.

ప్రదర్శకులను సమావేశ వ్యవస్థాపకులు, వారి మిత్రులు 'గట్టిగా కొట్టారని' ఒక ప్రదర్శకుడు ఆసుపత్రికి గొనిపోబడ్డాడని, రాష్ట్ర పి.ఎస్.పి. కార్యదర్శి సర్దార్ హర్బజన్ సింగ్‌ను లోనికి ఈడ్చుకుపోయి స్మృతి తప్పి పడిపోయేవరకు కొట్టారని ఆచార్య కృపలానీ అన్నారు.

జలంధర్ పి. ఎస్. పి. కార్యదర్శి సన్మాన వ్యవస్థాపకులను ఈ కరువు రోజులలో పెద్ద ఎత్తున విందు సన్మానాలు చెయ్యవలదని కోరడమేగాక, విందుకు అంగీకరించవలదని మంత్రికి తంతి నివ్వాడనీ, స్నేహపూర్వకంగా చెప్పిన మాటల-వల్ల ప్రయోజనం కలగనందున క్లబ్బు వెలుపల శాంతియుత ప్రదర్శన జరిపారనీ ఆయన అన్నారు.

కేరళంలో విద్యా విధాన సంస్కరణలు

వచ్చే సంవత్సరంనుంచి జరుగుతాయట

తిరువేంద్రం, జూన్ 15—నేడు కేరళ అసెంబ్లీలో విద్యా శాఖా మంత్రి జోసెఫ్ ముండస్సేరీ విద్యాశాఖ పద్దు కింద గ్రాంటుల నిమిత్తం డిమాండును ప్రతిపాదిస్తూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇప్పటి విద్యా విధానంలో మార్పులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం పుద్దేశించిందన్నాడు.

విద్యా శాఖకు సంబంధించిన వివిధ వర్గాలతో సంప్రతించినమీదట ఈ మార్పులపై నిర్ణయం జరుగుతుందని, ప్రయివేటు పాఠశాలలలోని పుపాధ్యాయుల సర్వీస్ నిబంధనల విషయమై అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదించడానికి ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిందన్నాడు.

ఆరు కోట్ల 43 లక్షల రూపాయల ఈ డిమాండు రాష్ట్రం పద్దు కింద పార్లమెంట్ ఆమోదించిన రెండు కోట్ల 14 లక్షలకు అదనమైన మొత్తం.

ఇప్పటి ప్రభుత్వం విద్యా రంగంలో క్రమంగా 'షిఫ్టు' పద్ధతిని తొలగించడం, పాఠశాల భవనాల పునరుద్ధరణ, ప్రయివేటు టీచర్ల జీతాల మార్పు, అవసరమైన పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు మున్నగు చర్యలు తీసుకుంటుందని అన్నాడు.

సెకెండరీ పుపాధ్యాయుల జీతాలు సమానం చేయడానికి కూడా పుద్దేశించబడిందని, కాని నిర్ణయం మాత్రమింకా జరుగలేదని, ప్రయివేటు కాలేజీ పుపాధ్యాయుల జీతాల పెంపుకు సహాయం చెయ్యాలని కూడా ప్రభుత్వం పుద్దేశించిందని అన్నాడు.

తర్వాత ప్రతిపక్షాల మూడు కోత తీర్మానాలు తోసిపేసిన పిమ్మట డిమాండు ఆమోదింపబడింది.

పోలీసుల విధులు

కేరళ ముఖ్యమంత్రి వివరణ

తిరువేంద్రం, జూన్ 15—కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు "పోలీసు శాఖ" పద్దుకింద తాను ప్రతిపాదించిన కోటి, 20 లక్షల రూపాయల డిమాండుపై కోత తీర్మానాల చర్చలకు సమాధానం చెబుతూ, ప్రభుత్వమూ, కమ్యూనిస్టు పార్టీ కలిసి, పోలీసు శాఖను నిష్ప్రయోజనంగా చేస్తున్న దన్న ఆరోపణను ఖండించాడు. పోలీసుశాఖతో సహా ప్రభుత్వ వ్యవస్థ అంతటా లోపాలు, అవ్యవస్థ హెచ్చుగా పున్నాయని, ఈ లోపాలు సవరించడం శాసన సభలోని ప్రతి వర్గపు, ప్రభుత్వపు కర్తవ్యమని అన్నాడు.

కార్మికులను అణచివేసే స్వప్రయోజన పరులను సమర్థించడం ఇదివరకు పోలీసుల సంప్రదాయం. సమ్మె జరిగినప్పుడు 144 వ సెక్షన్ విధించడంపోలీసులను ప్రయోగించడంమామూలు. ఈలాటి మామూళ్లన్నీ పోవాలి. వ్యవసాయ, కార్మికవివాదాలు శాంతియుతంగా, పోలీసుల జోక్యంలేకనే పరిష్కారంకావాలి. పోలీసుల కర్తవ్యం దొంగతనం, హత్యలు, దోపిడీలు వంటి సంఘ విద్రోహ చర్యలను అరికట్టడం మాత్రమే" అని ముఖ్యమంత్రి అన్నాడు.

బస్సు ప్రమాదం

తిరువేంద్రం, జూన్ 15—కేరళంలో పునలూర్ సమీపంలో 30 మంది ప్రయాణికులతో నిన్నసాయంకాలం వెళ్లుతున్న ఒక బస్సు కల్లడనదిలో జారిపడి 15 మంది మునిగిపోయారని భయపడుతున్నారు.

14మంది మాత్రమే రక్షింపబడ్డారు. వారు ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

నాలుగు శవాలు దొరికాయి ఇంకా అన్వేషణ జరుగుతున్నది.

దుర్మరణం చెందిన వారిలో నెయ్యూర్ ఫ్యాక్టరీ అధికారులు శ్రీ ధారనేనాయర్, బాలచంద్రన్ వున్నారు. శ్రీ బాలచంద్రన్ కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెయిర్మన్ కుమారుడు.

దర్యాప్తు జరుపవలసిందిగా పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ — జనరల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

మద్రాసు, జూన్ 15—కలకత్తా మెయిల్ నేడు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు సకాలానికి వచ్చింది. గత మే 1 వ తేదీ లగాయితు కలకత్తా మెయిల్ సరియైన టైముకు రావడం ఇదే మొదటిసారి.

కలకత్తా మెయిల్ గత 45 రోజులుగా ఆలస్యంగా మద్రాసుకు చేరుకుంటున్నది.

రాష్ట్రాల పునర్నిర్మాణంతో నష్టపడిన ఉద్యోగులు

విజ్ఞప్తుల పరిశీలనకు సంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15—ఇండియా ప్రభుత్వంవారు కేంద్రంలో ఒకటి, పునర్నిర్మాణం చేయబడిన రాష్ట్రానికి కొకటి చొప్పున సలహా సంఘాలను, ఈమధ్య జరిగిన రాష్ట్రాల పునర్నిర్మాణంవల్ల కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వచ్చిన ఉద్యోగులనుంచి ప్రభుత్వానికి వస్తున్న విజ్ఞప్తుల పరిష్కారంలో ప్రభుత్వానికి సహాయంగా నియమించాలని నిశ్చయించారు.

కేంద్రంలో నియమించే సలహా సంఘానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులొకరు చెయిర్మన్‌గా వుంటారు. వీరు రాష్ట్ర సర్వీసులకు సంబంధించిన ఉద్యోగుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలిస్తారు. ఇక రాష్ట్రాలలో నియమించబడగల సలహా సంఘాలకు కూడా ఆయా రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యులు చెయిర్మనులుగావుండి రాష్ట్ర సర్వీసులకు చెందని ఉద్యోగుల నుంచి వచ్చే విజ్ఞప్తులను పరిశీలిస్తారు.

ఈ లోగా బొంబాయి ప్రభుత్వం ఉద్యోగుల లీనీకరణకు అందులోను సీనియారిటీలు పదవుల సంఖ్య నిర్ణయాలు, తదితర సర్వీసు నిబంధనల వంటి సమస్యలను పరిశీలిస్తున్నది.

హిందీ రక్షా సమితి ప్రదర్శనాలు

ఐదుగురు సన్యాసుల దళం అరెస్టు

చండీఘర్, జూన్ 15—హిందీ రక్షణసమితి ఉద్యమం సందర్భంగా నేడు ఐదుగురు సన్యాసులు అరెస్టు చేయబడ్డారు.

75 సంవత్సరాల వృద్ధు స్వామినరూపనంద్ నాయకత్వాన ఈ సన్యాసిదళం ప్రదర్శనం జరుపడం కోసం అసెంబ్లీ హాలు వైపు వెళ్తుండగా అసెంబ్లీ హాలుకు రెండు ఫర్లాంగుల దూరంలో పోలీసులు అడ్డుతగిలారు. తర్వాత వారిని మోసుకొనిపోయి వ్యానులో తోసి అజ్ఞాతస్థానానికి తీసుకొనివెళ్లారు.

రైల్వే పరికరాలు

మూడు కలకత్తా కంపెనీలకు కొత్త కంట్రాక్టులు

న్యూఢిల్లీ, జూన్ 14—రైల్వే బోర్డువారు, రైల్వేలకు కావలసిన రకరకాల సామగ్రులు సప్లయికి కలకత్తాలోని మూడు కంపెనీలకు 325 లక్షల రూపాయలు కిమ్మతుచేసే కంట్రాక్టులు యిచ్చారని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

కలకత్తాలోని ఒక కంపెనీని 240 బ్రాడ్ గేజ్, 300 మీటర్‌గేజ్ బోగీల కిందిభాగం చట్రాలు సప్లయిచేయమన్నారు. ఇలాగే మరొక కంపెనీనికూడా 288 మీటర్‌గేజ్ కోచీలను, మరొక కంపెనీని 260 బ్రాడ్‌గేజ్ కోచీలు సప్లయిచేయమని కంట్రాక్టులు యిచ్చారట.

మైసూరు సరిహద్దు సమస్యలు

అసెంబ్లీలో మంత్రి విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 15—మైసూరు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా గవర్నర్ ప్రసంగానికి అభివందన తీర్మానాన్ని నేడు చేశాయి. పబ్లిక్ వర్క్సు మంత్రి కౌన్సిల్‌లో జరిగిన చర్చకు సమాధానం చెబుతూ రాష్ట్రంలో రహదార్ల శాఖను విడిగా ఏర్పాటు చేయాలనే యోచన జరుగుతున్నదన్నారు.

అసెంబ్లీ చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ మరాప్ప సమాధానం చెబుతూ బెల్గాం, కార్వార్ జిల్లాల భవితవ్య సమస్యకు పార్లమెంటు తుది నిర్ణయం చేసిందన్నారు. ఒకవేళ సరిహద్దు సమస్యలు ఏవైనా వుంటే, మండల సంఘం వానిని పరిశీలించగలదన్నారు. ఈలోగా సరిహద్దు ప్రాంతాల ప్రజలను రెచ్చగొట్టడం తగదని విజ్ఞప్తి చేశారు.

రోడ్లపై రాకపోకలు

ఆటోమాటిక్ సిగ్నల్స్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15—భారత దేశంలోని రోడ్లపై రాకపోకలను ఆటోమాటిక్ సిగ్నల్సు ద్వారా అదుపులో పెట్టడానికి తలపెట్టబడింది. న్యూఢిల్లీలోని కేంద్ర రోడ్ల పరిశోధన సంస్థ కనిపెట్టిన క్రొత్త విధానం అమలు జరిపితే యిది సాధ్యమౌతుంది.

ఇప్పుడు డ్యూటీలోవున్న పోలీసు కానిస్టేబులు తన వ్యక్తిగత నిర్ణయాలమేరకు రోడ్లపై రాకపోకలను అదుపులో పెడుతున్నాడు. ఆటోమాటిక్ సిగ్నల్సు పద్ధతి ప్రవేశపెడితే, ఆకుపచ్చ, పసుపుపచ్చ, ఎరుపు సిగ్నల్సు ద్వారా రాకపోకలు అదుపులోకి తీసుకు రాబడతాయి.

ఇతర దేశాలలో పుపయోగించబడుతున్న పద్ధతులు ఈ దేశ పరిస్థితులకు సరిపడవు. ప్రయాణ శకటాలలో కొన్ని వడిగా వెళ్లేవి, మరికొన్ని నెమ్మదిగా వెళ్లేవి అనేక రకాలున్నాయి. క్రిక్కిరిసి వున్న సందడి ప్రాంతాలలో రాకపోకల సక్రమ నిర్వహణకు ఈ ఆటోమాటిక్ సిగ్నల్సు విశేషంగా తోడ్పడుతాయి.

చండీఘర్, జూన్ 15—పంజాబ్ చేనేత వస్త్రాల విక్రయం పెంపుకు పంజాబ్ ప్రభుత్వం శ్రీనగర్‌లోను, బొంబాయిలోను విక్రయ కేంద్రాలు నెలకొల్పడానికి నిర్ణయించుకొంది.

శ్రీ అనంతశయనం అయ్యంగార్

పూసా వ్యవసాయ సంస్థ ఆంధ్రుల సన్మానం

న్యూఢిల్లీ, జూన్ 10—డాక్టర్ సుందరరావుగారి అధ్యక్షతను భారతీయ వ్యవసాయ పరిశోధక సంస్థకు చెందిన ఆంధ్ర అధికారులు ఆంధ్ర విద్యార్థుల యాజమాన్యమున (పూసా ఇన్‌స్టిట్యూట్‌నందు) లోకసభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారికి సన్మానం జరుపబడింది.

అల్పాహార విందు జరిగిన పిమ్మట ఆయనకు సన్మానపత్రం సమర్పించబడింది. దానికి ఆయన సమాధాన మిస్తూ ఆంధ్రు లీవిధంగా రాజధాని నగరంలో ముఖ్యపదవులలో వుండి దేశ సేవ చేస్తున్నందుకు సంతోషంగా వున్నదని, అలాగే యువకులు బడికి వచ్చి పెద్ద చదువులు చదువుటకూడ చాల సంతసంగా వున్నదన్నారు. స్వాతంత్ర్య సముపార్జనములో గాంధిజీ నాయకత్వాన కృషిచేసిన వ్యక్తులెల్లరు మునలివా రగుచున్నారని, స్వాతంత్ర్యమును నిలుపుకొని, సర్వ విధాల దేశాభివృద్ధికి కృషిచేసే బాధ్యత నేటి యువకులపై వున్నదని అందుకు ముఖ్యంగా పెద్ద చదువులు చదువుకొన్న వారిపై మరింత బాధ్యత కలదని సూచించారు. పూసా సంస్థయందలి ఆంధ్రులీ విధముగా తనను సత్కరించి నందులకు కృతజ్ఞత తెలిపి, ఇక్కడ పనిచేయు వారు చదువుచున్న వారెల్లరు వృద్ధిలోకి రావలసిందిగా ఆశీర్వదించారు. తరువాత శ్రీ ఎస్. ఎల్. ఎన్. శాస్త్రిగారు కొన్ని గేయాలు పాడారు. శ్రీ డాక్టర్ సత్యనారాయణగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

లండన్, జూన్ 14—బ్రిటన్‌లో అమెరికన్ సైనిక స్థావరాల ఏర్పాటును గురించి తాను రాయబారాలు జరుపుతున్నట్లు వ్యాపించిన వదంతులు నిజం కావని లెబనాన్ ప్రభుత్వం అన్నట్లు బీరూట్ రేడియో నేడు ప్రకటించింది.

గవర్నర్ పదవుల ఆవశ్యకత

హైదరాబాద్ చేరిన డాక్టర్ పట్టాభిగారి వివరణ

హైదరాబాద్, జూన్ 15—రాష్ట్రానికి గవర్నర్ పదవి విధాయకమని, అన్ని ఉత్తరువులు ఆయనపేరిట జారీ అవుతూవుండడానికి అందువల్ల అవకాశంవుంటుందని మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ పట్టాభిసీతారామయ్యపంతులు గారు నేడిక్కడ ప్రకటించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా పదవీ విరమణచేసిన తర్వాత డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు నేటి ఉదయమే యిక్కడకు వచ్చారు.

వ్యయకర్తనం నిమిత్తం గవర్నర్ పదవులను రద్దు చెయ్యాలని కొందరు చేస్తున్న సూచనలను గురించి ప్రస్తావించి ఆయన యిలా అన్నారు:

"కొన్ని ప్రత్యేకపరిస్థితులు యేర్పడినప్పుడు గవర్నర్ నిర్వర్తించవలసిన విధులు అనేకం వుంటాయి. వ్యయకర్తనం అంత అవసరమైతే ఈ పదవులను జీతంలేని గౌరవ పదవులుగా వుంచవచ్చు. ప్రభుత్వాధికారమంతా గవర్నర్‌లోనే నిక్షిప్తమై వుంటుంది. కనుక, ఆ పదవిని రద్దు చెయ్యడానికి వీలుండదు. లేకపోతే మంత్రుల నిర్ణయాలను వారే అమలుపరచుకోవలసి వుంటుంది.

"మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నేను హాయిగా గడిపాను. మంత్రివర్గం నాకు అన్ని విషయాలలోను పూర్తి సహకార మిచ్చింది. రాష్ట్ర పరిస్థితులను బట్టి గవర్నర్ జీవితం చాలావరకు ఆధారపడివుంటుంది. రాష్ట్ర పరిస్థితులు సామాన్యంగా వుంటే సమస్యే వుండదు. కాని అది కేరళవంటి రాష్ట్రమైతే గవర్నర్ కొంత పూనికచూపి వ్యవహరించవలసివుంటుంది."

ప్రస్తుతం డాక్టర్ పట్టాభిగారు శ్రీ కళా వెంకటరావుగారి యింట బస చేస్తారు. త్వరలోనే ఆయన గడ్డిఅన్నవరంలోని సొంత బంగళాకు వెళ్తారు. తన భావి కార్యక్రమ మేమిటో తాను చెప్పలేనని అన్నారు. "మీ సారస్వత వ్యాసంగాన్ని పునరుద్ధరిస్తారా?" అన్న ప్రశ్నకు, "అది తనంతట అదే రావాలికాని, ప్రయత్నపూర్వకంగా వచ్చేదికాదు" అని బదులు చెప్పారు.

తెలంగాణా ప్రజలతో సాన్నిహిత్యం గడపుకోవాలని డాక్టర్ పట్టాభిగారు ఆకాంక్షిస్తున్నారు. ఈ ఉద్దేశంతోనే ఆయన తెలంగాణాజిల్లాలలో పర్యటన సల్పాలని సంకల్పించుకొన్నారట. ఆయన యింకా యిలా అన్నారు:

"అధికారం వదులుకోడానికి నైజాం నవాబ్ సిద్ధపడనందునే ఆంధ్రప్రదేశ్ అవతరణ ఆలస్యమైంది. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో యేర్పాటు చెయ్యబడిన విభజన సంఘం ఆంధ్ర రాష్ట్రానికి ప్రారంభ నిల్వల కింద తొమ్మిది కోట్ల రూపాయలు రావాలని నిర్ణయించినప్పుడే ఆంధ్రరాష్ట్రం అవతరించి వుండవలసింది కాని ఏకారణాన అయితేనేమి అది జరగలేదు. తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రతో చేర్చి ఒకే తెలుగు రాష్ట్రం యేర్పాటు చెయ్యాలని ఫజల్‌ఆలీ కమిషన్ సూచించింది. అంతట విశాలాంధ్ర అవతరణ అనివార్యమని నైజాం నవాబ్ గుర్తించి, ఆమోదమిచ్చాడు."

స్కాండినేవియన్ దేశాలలో నెహ్రూ పర్యటన

పుస్తకంలో సంతకాలు చేసే నిమిత్తం అమలీన్ బోర్గ్ కాసిల్‌కు వెళ్లారు. డేనిష్ రాజకుటుంబం కోపెన్‌హాగన్‌లో లేనప్పుడు అతిథులుగా వచ్చిన వారు యిలా సంతకం చెయ్యడం ఆచారం.

డెన్మార్క్ రాజు ఫ్రెడెరిక్ నిజ్, ఇంగ్లండ్ రాణి ప్రస్తుతం వేసవి మకాంలో వున్నారు. పండిట్ నెహ్రూకు వారు ఆక్కడనే సోమవారం నాడు స్వాగతమిచ్చి, ఆయన గౌరవార్థం విందు చేస్తారు.

పత్రికల ప్రశంసలు

కన్సర్వేటివ్ దినపత్రిక "డాగెన్స్ నైహెడర్" ఒక సంపాదకీయంలో యిలా పేర్కొన్నది:—

"ఇంతగా చర్చ జరిగిన వ్యక్తి, ఇంతగా మెప్పు పొందిన వ్యక్తి, ఇంతగా వాదోపవాదాలు జరిగిన వ్యక్తి మరొకరు లేరేమో—అయినప్పటికీ మహారాజనీతిజ్ఞులలో పండిట్ నెహ్రూ ఒకరనే మాట నిస్సందేహం. స్కాండినేవియా దేశాలలో ప్రజలు ఆయన వ్యక్తిత్వ విశేషానికి తగిన గౌరవమే చూపుతారు. అయితే యిటీవల ఆయన అవలంబిస్తూ వచ్చిన విధానం పట్ల వారు ఆమోదం తెలుపజాలరు కూడా. క్రియాత్మకమైన తాటస్థ్యం తనలో మూర్తిభవింప జేసికోడానికి ఆయన ప్రయత్నించాడు. కాని, ఈ ప్రయత్నంలో ఆయన రాజీలకు ఒడంబడుతూ కమ్యూనిజం పట్ల పక్షపాతం చూపే ప్రమాదానికి సన్నిహితుడైనాడు కూడా."

సోషల్ డెమొక్రాటిక్ దినపత్రిక "సోషల్ డెమొక్రాటెన్" యిలా పేర్కొన్నది:—

"ప్రపంచంలోని ప్రజాస్వామిక దేశాలలో ఇండియాగా పెద్దది. ఇండియాకు ఈ గౌరవం దక్కడానికి ఏ ఒక్క వ్యక్తి అయినా కారణభూతులైతే అది పండిట్ నెహ్రూ మాత్రమే."

నూతన ప్రపంచ వ్యవస్థ నిర్మాణం

పండిట్ నెహ్రూ ఆశాభావం

డమాస్కస్, జూన్ 15—బాండుంగ్ మహాసభ తీర్మానాలను మరింతగా అవగాహన చేసికొని, స్వతంత్ర దేశాలన్నీ పరస్పర సహకారం నేరపుకొనేటట్టు నూతన ప్రపంచ వ్యవస్థను యేర్పాటు చెయ్యాలని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ అర్థించారు.

డమాస్కస్‌లో సిరియా గౌరవ పౌరస్వత్వాన్ని స్వీకరించిన సందర్భంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

[ఈ పౌరసత్వ స్వీకార వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన వార్తా విశేషాలు దిగువ పొందుపరచబడినాయి. ఎడిటర్.]

"ఒక దేశం మరొక దేశ వ్యవహారాలలో జోక్యం చేసుకోడమే మన చిక్కులు పెక్కింటికి కారణం.

"ఆసియా దేశాలు ఇతర దేశాలతో కలిసి శాంతి సహకారాలతో వర్ధిల్ల గోరుతున్నాయి. కాని ఇతర దేశాలు మన వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదు. బాండుంగ్ మహాసభ ఇతర దేశాలకు చేసిన సూచన అదే.

"బాండుంగ్ మహాసభ నిర్దేశించినట్టు అన్యదేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదనే సూత్రాన్ని ప్రపంచ రాజనీతిజ్ఞులు అనుసరిస్తే ప్రపంచానికి ఎంతో మేలు కలుగుతుంది. శాంతి సాధనకు దోహద మవుతుంది.

"గొప్పతనమనేది సైనిక పాటవంవల్ల కాక, ఇతర విషయాలను బట్టి సంక్రమించగలదని అన్నిదేశాలు గ్రహించాలి. ఆధునిక ప్రపంచంలో కేవలం సైనిక బలమే వివిధ దేశాల భవితవ్యాన్ని నిర్ణయించడానికి అవకాశ మివ్వరాదు.

"యూరప్ దేశాలపై కాని, ఇతర ఖండాలపై కాని ఆసియా దేశాలకు ద్వేషం లేదు. తమ స్వాతంత్ర్యం సుస్థిరం కావాలని, ఇతర దేశాలతో కలిసి శాంతి సహకారాలతో జీవించాలని మాత్రమే అవి కోరుకొంటున్నాయి.

"ప్రపంచంలోని ఒక ప్రాంతం మరొక ప్రాంతంపై ప్రజాస్వామ్యం చెలాయించేటంతవరకు మనకు భవితవ్యం లేదు. ఆ భావాన్ని మనం తొలగించుకోవాలి. ఈనాడు ప్రజలు చైతన్యవంతులై వున్నారు.

"మీరు అనేక మందిని చంపవచ్చు—కాని ఒక దేశాన్ని మీరు లొంగదీసుకోజాలరు. బాండుంగ్ మహాసభలో పాల్గొన్న దేశాలు కూడా ఒక్కొక్కప్పుడు ఆ సూత్రాలకు కట్టుబడకపోవడం నాకు విచారం కలిగిస్తూ వుంటుంది.

'గతంలో దురదృష్టవశాత్తు ఆసియా దేశాల మధ్య సమైక్యం కొరవడుతూ వచ్చింది. ఇందువల్ల మన కెంతో హాని కలిగింది. ఉండుచేత ఇకముందుకూడా మన కెంతో హాని కలుగుతుంది.

"బాండుంగ్ మహాసభ నిర్దేశించిన శాంతియుత సహజీవనం, అన్యుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడం అనే సూత్రాలపైనే మనం ఆశించే నూతన ప్రపంచ వ్యవస్థను నిర్మించవచ్చు. స్పర్థలపైన, విద్వేషాలపైన, హింసాకాండపైన మనం భావి విధానాలను రూపొందించలేం. హైడ్రోజన్ బాంబుతో హింసాకాండ పరాకాష్ఠ పొందింది. హైడ్రోజన్ బాంబువల్ల కలిగే హింసాకాండ ముందు తక్కిన హింస యావత్తూ తేలిపోతున్నది. మానవజాతి సర్వనాశనం పొందడం తప్ప గత్యంతరం లేదు కనుక, ఇక మనం దీనికి స్వస్తి చెప్పాలి.

"నాకు సిరియా గౌరవ పౌరస్వత్వ మిచ్చినందుకు డమాస్కస్ ప్రజలకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఇది నాకు ఘనం."

గ్రామ సమగ్రాభ్యుదయంలో పంచాయతీల బాధ్యతలు

శ్రీకాకుళంజిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభను ప్రారంభిస్తూ మంత్రి శ్రీ బసవరాజుగారి సూచన

పంచాయతీ రాజ్య లక్ష్యాన్ని సాధించాలని అధ్యక్షుడు మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి అభ్యర్థన

శ్రీకాకుళం, జూన్ 15—"పంచాయతీలు తమ అధీనంలో వున్న గ్రామం, లేక గ్రామాల సాంఘికార్థిక చర్యల బాధ్యత లన్నిటినీ స్వీకరించాలి. అక్కడి ప్రజల దృక్పథాన్ని విస్తృతం చేయాలి. రాజకీయ సాంఘిక చైతన్యం రేకెత్తింప చేయాలి. వారి ఆర్థికస్థాయిని అభివృద్ధి పరచాలి" అని ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు నేడిక్కడ శ్రీకాకుళం జిల్లా పంచాయతీల అధ్యక్షుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

మహాసభకు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు అధ్యక్షత వహించారు. మహాసభ స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో ప్రత్యేకంగా వేసిన మండపంలో జరిగింది. మండపంలో వేదిక, సింహద్వారం సప్తాశ్వారూఢుడైన సూర్యుని చిత్రంతో అలంకరించబడింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పి. సగప్ నాయుడుగారు మంత్రులకు, సభ్యులకు స్వాగతమిచ్చారు. స్థానిక పరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డిగారు ప్రసంగిస్తూ, జిల్లా పంచాయతీ మహాసభ ఉద్దేశాలను వివరించి, ప్లానింగు, అభివృద్ధుల విషయంలో పంచాయతీలకు అధికారాలేమీ యివ్వలేదని, అధికారులు కూడా పంచాయతీ ఆధ్యక్షులతో సహకరించడం లేదని అన్నారు. పంచాయతీలకు అధికారం, బాధ్యతలు అప్పగించే పక్షంలో ప్లానింగ్, అభివృద్ధి శాఖలు ప్రారంభించిన పథకాలలో సమర్థంగా పని చేయగలవని అన్నారు.

మంత్రి శ్రీ బసవరాజుగారి ప్రసంగం

మంత్రి శ్రీ బసవరాజుగారు ప్రారంభోత్సవం జరుపుతూ, పదిసంవత్సరాల నాడున్న సమస్యలే నేడు మన దేశాన్ని ఎదుర్కొంటున్నాయని, ఈ సమస్యలు ఇంక ఎంతోకాలం వుంటాయని, అన్నారు. ఇది ప్లానింగ్‌సమస్యల యుగమని, కనుక వాటిని వ్యక్తిగతంగాకాక, ఈలాటి మహాసభలలో చర్చించి పరిష్కరించాలని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పంచాయతీలకు తగినంత అధికారా లివ్వలేదనడం పొరపాటు. తగినన్ని అధికారాలు వుండనేవున్నాయి. ఇంటిలో బాధ్యత వహించేవారు? పంచాయతీలు తాము ప్లానింగ్ పరిధికి వెలుపలివని భావిస్తూ, నాటకాన్ని చూస్తున్నట్టే వూరుకొంటున్నాయి. పంచాయతీలు తాముగూడా ప్లానింగ్‌లో భాగంగా భావించి, ఈ కార్యకలాపంలో పాల్గొనాలి.

"ప్రభుత్వ కార్యకలాపాలు నేడు మారాయి. ఇప్పటిది పోలీసు రాజ్యంకాదు సంక్షేమ రాజ్యం. సంఘం వ్యవస్థను సోషలిస్టు వ్యవస్థగా మార్చవలసి వుంది. సంఘాల, వర్గాలు మార్చవలసి వుంది. లోగడ ఒకవ్యక్తికి ప్రాధాన్యం, సంఘానికి విశేష ప్రాధాన్యముండేది. నేడు ఆస్థానం పంచాయతీలు స్వీకరించాలి.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ప్రసంగం

స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో రాష్ట్రంలో 9000 పంచాయతీలు వున్నవని, అందులో కక్షలు, తగాదాలు వున్న 600 పంచాయతీలు మినహా, మిగతావన్నీ అద్భుతంగా పనిచేస్తున్నవని, పంచాయతీ రాజ్యాన్ని సాధించవలసివున్నదని, ఆలక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ప్రస్తుతపు పంచాయతీల చట్టంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని తెలిపారు.

తమ పాల్గొన్న ప్రతి మహాసభలోను పంచాయతీలకు ఇతోధిక అధికారాలు కల్పించడానికి ప్రభుత్వం సందేహించరాదని విజ్ఞప్తులు చేయబడినవని, అయితే, పంచాయతీలు ఇతోధిక అధికారాలను పొందడానికి అర్హతలను సంపాదించవలసివున్నదని, అధికారాలు హెచ్చినప్పుడు బాధ్యతకూడా పెరగగలవని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పేర్కొన్నారు.

రాష్ట్ర పంచాయతీ సంఘ కార్యదర్శి శ్రీ ఏ. మధ్వాభావుగారు కూడా ప్రసంగిస్తూ [illegible]

పిమ్మట మంత్రి శ్రీ బసవరాజుగారు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎల్. ఎల్. దాసుగారు శ్రీ ఎ. రాఘవరెడ్డిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఆదర్శప్రాయంగా కృషిచేసిన పంచాయతీలకు బహూకరించడానికి 12 కప్పులను, నాలుగు అందమైన పథకాలను సంపాదించినందుకు జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ రాజారావుగారిని అభినందించారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నిన్న విశాఖపట్నం నుంచి ఇక్కడికి వచ్చారు. కార్యదర్శి శ్రీ వి. ఎస్. ఎస్. పట్నాయక్, ఉపాధ్యక్షుడు శ్రీ పి. విశ్వనాథంగార్లు, ఇతర అధికారులు మంత్రికి స్వాగతం చెప్పారు.

డమాస్కస్‌నుంచి పయనం

డమాస్కస్, జూన్ 16—భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడు డమాస్కస్ నుంచి బయలుదేరి కోపెన్ హాగన్ వెళ్లారు.

సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ మామూలు ఆచారాన్ని అతిక్రమించి, పండిట్ నెహ్రూకు వీడ్కోలిచ్చే నిమిత్తం విమానాశ్రయం వరకు వచ్చారు. సిరియా ప్రధాని, తక్కిన మంత్రులు, విదేశ రాయబారులు, ఇండియా రాయబారి, పెక్కు మంది భారతీయులుకూడా వచ్చారు.

పండిట్ నెహ్రూ వుల్లాసంగా కనబడినారు. విమానాశ్రయానికి వచ్చిన పిల్లలతో కొంచెం సేపు వెలగాటమాడారు. వారితో కరచాలనం చేశారు. కొంత మందికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు.

"శాంతి ప్రవక్త"

డమాస్కస్. జూన్ 14—"పశ్చిమ ఆసియా ప్రాంతానికి ఆశాసందేశ మిస్తున్న శాంతి ప్రవక్త (మెస్సయా) అని సిరియా యువకవి ఒకరు నేడు పండిట్ నెహ్రూను అభివర్ణించారు. పండిట్ నెహ్రూ రాక సందర్భంలో ఆయన పై విధంగా ఒక పద్యం రచించారు.

(1 వ పేజీ తరువాయి)

దగ్గరనే దీనిని కొత్తగా కట్టారు. దీని ఎత్తు సముద్ర మట్టం నుంచి 560 అడుగులు. మిత్రరాజ్యసమితి నిపుణులు కూడా దీని నిర్మాణంలో పాల్గొన్నారు. దీని నిర్మాణానికి కావలసిన సామానులను, రాళ్లను గాడిదలమీదను, నెత్తి మోత తట్టల ద్వారాను కొండమీదికు చేర్చారు. హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం కాలనీ నుంచి దీని వద్దకు మూడు మైళ్ల రోడ్డు కూడా వేశారు.

లైట్‌హౌస్‌ల శాఖ వారు కొత్త కొత్త పరిశోధనలు చేస్తున్నారని, దీనివల్ల విదేశాల నుంచి కొన్ని సామానులు దిగుమతి చేయవలసిన అవసరం తప్పుదన్నారు. ఈ పరిశోధనలను ప్రపంచ దేశాలవారు కూడా ప్రశంసించారన్నారు.

లైట్‌హౌస్‌ల డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. కె. లహరి ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ లైట్ హౌస్‌లోనే "వైర్‌లెస్ బీకాన్" ను కూడా ఏర్పాటు చేయదలుస్తున్నారని తెలియజేశారు.

బొంబాయి, జూన్ 14—భారత నౌకాదళ పతాకోద్యోగి రియల్ అడ్మిరల్ ఆర్. డి. కటారి పతాకను ఎగురవేస్తూ "రాజ్‌పుట్ రంజిత్," రాణా లనే మూడు భారత నౌకాశాఖ నౌకలు వేసవి విన్యాసార్థం ఈవాళ మధ్యాహ్నం బొంబాయి నుంచి తరలి వెళ్లాయి. పతాక నౌక "ఢిల్లీ" ఒకటి రెండు రోజుల్లో డెస్ట్రాయర్ దళాన్ని చేరుకుంటుంది. అయిదు వారాల పాటు ఈ విన్యాసాలుంటాయి. ఈ నౌకలు దారిలో కొన్ని తూర్పు ఆఫ్రికా రేవుల్లోను మరికొన్ని రేవుల్లోనూ ఆగుతాయి.

అమ్మకం పన్ను చట్టం అమలు

హైదరాబాద్ వస్త్ర వ్యాపారుల నిరసన

హైదరాబాద్, జూన్ 15—వస్త్రాలపై అమ్మకం పన్ను హెచ్చింపబడినందుకు నిరసనగా సికిందరాబాద్, హైదరాబాద్ నగరాలలోని టోకు వస్త్ర వ్యాపారులు నేడు హర్తాళ్ జరిపారు.

సికిందరాబాద్ వస్త్ర వర్తక సంఘం వారి విజ్ఞప్తి ననుసరించి నేడు హర్తాళ్ జరపబడింది.

ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న హెచ్చు అమ్మకంపన్ను రేట్లను తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేస్తూ ఆమోదింపబడిన అమ్మకం పన్ను చట్టాన్ని సవరించగలమని ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు హర్తాళ్ కొనసాగింపబడుతుందట.

తెలంగాణా ప్రాంతంలో అమలులో వున్న అమ్మకం పన్ను రేట్లను రాష్ట్రానికంతటికీ వర్తింపజేయాలని వర్తక సంఘం వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో వున్న అమ్మకం పన్ను శాసనాలను సమన్వయ పరచడానికి ఆమోదింపబడిన చట్టం నేడు రాష్ట్రంలో అమలులోకి వచ్చింది.

శ్రీ కొత్త రఘురామయ్యగారి పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 13—ఇండియా ప్రభుత్వ రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

ఈ నెల 17 వ తేదీని న్యూఢిల్లీలో బయలుదేరి 19 వ తేదీకి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వస్తారు. ఆ రోజునే విజయవాడలో బయలుదేరి సంగం జాగర్లమూడి వెళ్లి 22 వ తేదీవరకు అక్కడ వుంటారు. 23 వ తేదీని గుంటూరు వెడతారు. 25 వ తేదీ వరకు గుంటూరులో వుంటారు. 26 వ తేదీని బయలుదేరి సత్తెనపల్లి, 27 వ తేదీని మంగళగిరి, 28 వ తేదీని విజయవాడ వెడతారు. 29 వ తేదీని విజయవాడలో మకాం చేస్తారు. 30 వ తేదీని గన్నవరం వెళ్లి, అక్కడనుంచి విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు. జూలై 1 వ తేదీని విశాఖపట్టణంలో మకాం చేస్తారు. 2 వ తేదీని బయలుదేరి తాంబరం వెడతారు. 3 వ తేదీని మద్రాసులో మకాం చేస్తారు. 4 వ తేదీని తాంబరంలో బయలుదేరి కొచ్చిన్ వెడతారు. 5 వ తేదీని కొచ్చిన్‌లో వుంటారు. 6 వ తేదీని బయలుదేరి బేగంపేట వెడతారు. 7, 8 తేదీలలో హైదరాబాద్‌లో వుంటారు. 9 వ తేదీని బయలుదేరి పాలం వెడతారు.

టి. ఎస్. ఎల్. సి. పరీక్షలు

కర్నూలు, జూన్ 15—1957 ఏప్రిల్‌లో [illegible] సంబంధించినవి, ఏప్రిల్ పరీక్షలలో తప్పిన అభ్యర్థులు 1957 సెప్టెంబరులో జరుగనున్న పరీక్షలకు హాజరుకాగోరే పక్షంలో 'గవర్నమెంట్ ట్రెజరీలలో పరీక్ష రుసుము జమకట్టి, జూలై 23 వ తేదీ లోపుగా దరఖాస్తులను పంపుకోవాలని, ఈ పరీక్షలకు సంబంధించిన వివరాలు త్వరలో ఆంధ్ర ప్రదేశ్ గెజెట్‌లో ప్రకటింపబడగలవని పరీక్షల నిర్వహణ శాఖ వారు ప్రకటిస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లోని అమరావతి జిల్లాలో ఆయుధాలను వెంటబెట్టుకొని తిరగాడన్ని నిషేధిస్తూ డిప్యూటీ కమిషనర్ ఒక ఉత్తరువును జారీచేశాడని నాగపూర్ వార్త.

వేసవికి...
చల్లని...
ఆకర్షణీయమైన రంగు
రంగుల బట్టలు



ఫుల్ వాయిల్సు
పేన్సీఫుల్ వాయిల్సు
అమెరికన్ లేడీ వాయిల్సు
పేన్సీ లినెన్
షాక్ ప్రింటులు
MAFATLAL GROUP
సూపర్‌ఫైన్
మెర్సిరైజ్‌డ
ది మఫత్‌లాల్ ఫైన్
స్పిన్నింగ్ & మాన్యుఫాక్చరింగ్ కం. లి.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ

ముందంజ వేయాలని బ్రిటన్‌కు విజ్ఞప్తి

కార్లయిల్ (బ్రిటన్), జూన్ 14— హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలను విరమించడం ద్వారా సుస్థిర శాంతి సాధన కృషిలో ప్రపంచానికి మార్గదర్శకులు కావలసిందిగా కార్లయిల్ బిషప్ డాక్టర్ థామస్ బ్లూమర్ నేడు బ్రిటన్ పరిపాలకులకు విజ్ఞప్తి చేశాడు.

ఆయన యింకా ఇలా అన్నాడు:

"ప్రపంచ శాంతి సమస్యను ఆయుధ నిర్మాణంలో పోటీకి, బలదర్పాలకు అతీతంగాచేసే ధర్మం, ఋజువర్తనం, నైతిక బాధ్యత వుండే ఉన్నత స్థాయికి తీసుకుపోయే నిమిత్తం బ్రిటన్ హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలను వెంటనే విరమించుకొని తన గొప్పతనాన్ని ప్రదర్శించవలసిన తరుణం ఇది. అట్టి శాంతిసాధనకు మూడు ముఖ్యవిషయాలు అవసరం కాగలవు. అవి, (1) పరస్పర విశ్వాసాన్ని పెంపొందింపజేయడం, (2) ఇక అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరపకుండా ఒక ఒడంబడిక చేసుకోవడం; (3) అన్ని దేశాలు తమ సైన్యాలను తగ్గించుకోవడం.

"అట్టి తరుణంలో తగు దక్షతతో వ్యవహరింపగల నైతిక బలసంపన్నుడైన నాయకుడెవడైనా ఇప్పుడు బ్రిటన్‌లో వున్నాడా?"

ప్రపంచ దేశాలకు శాంతి సంఘం విజ్ఞప్తి

కొలంబో, జూన్ 14— ప్రపంచ శాంతి సంఘానికి చెందిన రెండు ఉపసంఘాలు రేపు సర్వసభ్య సమావేశానికి సమర్పించడానికి తమ నివేదికలను పూర్తిచేశాయి.

అణ్వస్త్రపాటవ పరీక్షల సమస్యను గురించి చర్చించిన ఉపసంఘం తన నివేదికలో శాంతి సంఘం అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిరమించవలసిందిగా అణుశక్తి రాజ్యాలు మూడింటికి (అమెరికా, రష్యా, బ్రిటన్‌లు) విజ్ఞప్తి చేయాలనీ, ప్రపంచ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రకటన చేయాలనీ, జాతీయ శాంతి సంఘాలచే అనుసరింపజేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించాలనీ సూచించింది.

ప్రపంచంలో ఉద్రిక్తత తొలగింపును గురించి చర్చించిన రెండవ ఉపసంఘం, ఒక దేశపు జాతీయ స్వాతంత్ర్యాన్ని మరొక దేశం పూర్తిగా గౌరవించిననాడు ఉద్రిక్తతలను తొలగింపజేయడం సుగమం కాగలదని తన నివేదికలో పేర్కొన్నది.

* * * *

నెవడా, జూన్ 14—అమెరికా ప్రస్తుతం కొనసాగిస్తున్న అణ్వస్త్ర పాటవ పరీక్ష పరంపరలో నేటి ఉదయం జరపడానికి ఏర్పాటు చేయబడిన నాలుగవ అణ్వస్త్రం (పేల్పు) వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేనందున రేపటికి వాయిదా వేయబడింది.

మరింతగా విజ్ఞతతోకూడిన ఆంగ్లో-సోవియెట్ సంబంధ బాంధవ్యాలు

—బుల్గానిన్‌కు మాక్మిలన్ సమాధానం

లండన్, జూన్ 15

అనేక మహత్తర సమస్యల విషయంలో బ్రిటన్, సోవియెట్ రష్యాల దృక్పథాలు పరస్పరం భిన్నంగా వున్నప్పటికీ, అది ఆ రెండు దేశాలమధ్య మరింత విజ్ఞతతో కూడిన సంబంధ బాంధవ్యాల స్థాపన కృషికి ప్రతిబంధకం కారాదని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌కు వ్యక్తిగతంగా వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నాడు.

ఏప్రిల్ 20వ తేదీని తనకు ప్రధాని బుల్గానిన్ వ్రాసిన లేఖకు ప్రధాని మాక్మిలన్ పంపిన ఈ సమాధానాన్ని మాస్కోలోని బ్రిటిష్ రాయబారి నిన్న అందజేశాడు.

శ్రీ మాక్మిలన్ ఈ లేఖలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"అత్యంత ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలలో సామాన్య ఆయుధాల విషయమై, అణ్వస్త్రాల నిషేధంపైన ముందు ముఖ్యంగా సమాధానం కుదరవలసివున్నది.

"జర్మనీ విభజన ప్రాతిపదికగా యూరప్‌లో ఒక సమష్టి రక్షణ సంధి జరగాలంటూ సోవియెట్ రష్యా చేసిన సూచన బ్రిటిష్ ప్రభుత్వానికి ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు.

"బ్రిటన్, రష్యాలమధ్య వాణిజ్యం విస్తృతి నందాలని నేను కోరుతున్నాను. ఈ రెండు దేశాలమధ్య ప్రస్తుతం వాణిజ్యం జరగడానికి అవకాశంవున్న వస్తువులలో ఇంకా విరివిగా వాణిజ్యం జరగాలని బ్రిటిష్ ప్రభుత్వం ఉవ్విళ్లూరుతున్నది."

పశ్చిమ ఆసియాలో రష్యా అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ శ్రీ మాక్మిలన్ ఇలా అన్నాడు:

"పశ్చిమ ఆసియాలో రష్యా, బ్రిటన్ శ్రేయోభివృద్ధికి హానికరమైన విధానాన్ని అనుసరిస్తున్నది. ఇది సోవియెట్ ప్రధాని తన లేఖలో బ్రిటన్ రష్యాల మధ్య మైత్రి అభివృద్ధి పొందాలంటూ పేర్కొన్నదానికి అనుగుణంగా లేదు. కాగా, ఆంగ్లో-సోవియెట్ సంబంధబాంధవ్యాలు క్షీణించడానికి దోహదంచేసినది పశ్చిమ ఆసియాలో రష్యా అనుసరిస్తున్న విధానం ఒక్కటిమాత్రమే కాదు.

"పోతే, హంగరీలో ప్రజల తిరుగుబాటును సోవియెట్ సేనలు అణచివేయడం బ్రిటిష్ ప్రజాభిప్రాయానికి పెద్ద ఆఘాతం కలిగించింది."

ఈజిప్టు, ఇజ్రాయల్ సరిహద్దు భద్రత

కయిరోలో జనరల్ బర్న్స్ చర్చల సమాప్తి

కయిరో, జూన్ 14— ఈజిప్టు—ఇజ్రాయల్ సరిహద్దు భద్రతను గురించి రెండు రోజులపాటు సంభాషణలకు పిమ్మట మిత్రరాజ్య సమితి అంతర్జాతీయ పోలీసుదళం నాయకుడు మేజర్ జనరల్ బర్న్స్ నేడిక్కడ నుంచి గాజాలోని తన ప్రధాన కార్యాలయానికి వెళ్లిపోయాడు.

ఇజ్రాయలీ నాయకులతో కూడా సంభాషణలు జరిపిన జనరల్ బర్న్స్ ఈజిప్షియన్ ప్రభుత్వంలోని పాలస్తీనా వ్యవహారాల శాఖాధికారి బ్రిగేడియర్ సాలా గోహర్‌తో మూడు ప్రధానాంశాలను గురించి చర్చించాడు.

మొదటిది: సరిహద్దు మీదుగా ఎవరూ చొచ్చుకుపోకుండా నిరోధించడానికి బందోబస్తు చర్యలు.

రెండవది: గాజా ప్రాంతం పొడుగునా తిగ కంచె ఏర్పాటు.

మూడవది: ఈజిప్టుకు సమితి అంతర్జాతీయ పోలీసుదళానికి మధ్య పరిపాలన సౌలభ్యానికి సంబంధించిన చర్యలు.

ఈ సంభాషణలపై ఏ ప్రకటనా చెయ్యబడలేదు. జనరల్ బర్న్స్ సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు తన నివేదికను అందజేస్తాడు.

అమ్మాన్, జూన్ 14—సవూదీ అరేబియా రాజు సవూద్ వారంరోజులపాటు జోర్డాన్‌లో పర్యటించి జోర్డాన్ రాజుతో చర్చలు జరిపి నేడు స్వదేశానికి తిరిగి వెళ్లాడు.

ఆదిలో అనుకున్న ప్రకారం ఆదివారం వరకు సవూద్ ఇక్కడే వుండవలసింది. కాని గతరాత్రి మనస్సు మార్చుకొని ఆయన స్వదేశానికి తిరిగి వెళ్లారు.

నైజీరియాకు స్వపరిపాలన

బ్రిటన్ నిర్ణయం ప్రకటన

లండన్, జూన్ 14—నైజీరియా ఫెడరేషన్‌లోని మూడు మండలాలలోను రెండైన తూర్పు, పశ్చిమ నైజీరియాలకు ఈ యేడు స్వపరిపాలనాధికారాన్ని ప్రదానం చేయడానికి బ్రిటన్ నేడు అధికారరీత్యా అంగీకరించింది.

నైజీరియా బ్రిటన్‌కుగల వలసదేశాలన్నింటిలోనికి మిక్కిలి పెద్దది.

నైజీరియా భవితవ్యాన్ని గురించి ఇక్కడ పన్నెండవ సమావేశం నేడు పూర్తి అయిన పిదప బ్రిటిష్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఈ విధంగా ప్రకటించింది.

అల్జీరియాలో పరిస్థితి

పరిశీలనకు భారతీయులు సహా విదేశ రాజకీయోద్యోగుల పయనం

పారిస్, జూన్ 15—

ఒక ఫ్రెంచి విదేశాంగ శాఖాధికారి నాయకత్వాన పారిస్‌నుంచి అల్జీరియాకు బయలుదేరివెళ్ళిన కొంతమంది విదేశ రాజకీయోద్యోగులలో పారిస్‌లోని ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులు కూడా కలరని నేడు తెలియవస్తున్నది.

ఈ ఉద్యోగులలో ఇండియా, నెదర్లాండ్స్, స్వీడన్, ఉరుగ్వే, జపాన్, జర్మనీల రాయబారి కార్యాలయాలకు చెందినవారు కలరు.

అల్జీరియాలోని ఫ్రెంచి మంత్రి శ్రీ రాబర్ట్ [illegible] అల్జీరియాలోని పరిస్థితులను పరిశీలించవలసినదిగా ఆహ్వానించారని వ్యక్తమౌతున్నది. (యు. పి. ఐ.)

ఈ సందర్భంలో రాయిటర్ విలేకరి ఈ విధంగా తెలుపుతున్నాడు:

"విదేశ రాయబారి కార్యాలయోద్యోగులను అల్జీరియాకు ఆహ్వానించినది ఆ సమస్యను అంతర్జాతీయం చెయ్యడంకోసమేనని సూచించే వార్తలు అసంబద్ధమైనవని ఫ్రెంచి విదేశాంగశాఖ నేడు అన్నది.

"విదేశాల రాజకీయోద్యోగులకు యిటువంటి అవకాశాలు ఎప్పుడూ సమకూర్చబడుతూనే వుంటాయి. పెక్కుమంది ఉద్యోగులు యింతకుముందే ఈ అవకాశాన్ని వ్యక్తిగతంగా వినియోగించుకున్నారు. ఇప్పుడింతమందిని గొనిపోవడం ప్రయాణ వసతి సౌకర్యాలు కలిసిరావడానికి మాత్రమే. వీరు కేవలం అక్కడి పరిస్థితులను గ్రహించడానికి మాత్రమే సందర్శిస్తున్నారు" అని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు."

...కులు నిహతులై 112 మంది గాయపడ్డారని ఫ్రెంచి మిలిటరీ అధికారులు నేడు అన్నారు.

విప్లవకారులు 23 మంది నిహతులైనారని, జూన్ 12 నుంచి జరిగిన సంఘర్షణలలో ఆయుధ సామగ్రినికూడా ఎక్కువగా నష్టపడ్డారనీ వీరు అన్నారు.

అల్జీర్స్‌కు దక్షిణంగావున్న బ్లిడా ప్రాంతంలో నిన్న 48 మంది విప్లవకారులు నిహతులైనారు. ముగ్గురు పట్టుబడ్డారు. మిగిలిన అల్జీరియా ప్రాంతాలలో జరిగిన చర్యల ఫలితంగా 60 మంది విప్లవకారులు నిహతులైనారు.

అల్జీర్స్‌కు, బ్లిడాకు మధ్య జరిగిన విప్లవకారుల దౌర్జన్య చర్యల ఫలితంగా ఇద్దరు ముస్లిములు నిహతులైనారు.

ఈశాన్య అల్జీరియాలో సంఘర్షణలు

11 మంది ఫ్రెంచి సైనికుల మృతి

అల్జీర్స్, జూన్ 15—ఈశాన్య అల్జీరియాలోని జిజ్‌జెల్లి ప్రాంతం దగ్గరగా వున్న కొల్లొ వద్ద అల్జీరియన్ ముస్లిమ్ విప్లవ కారులతో జరిగిన సంఘర్షణలలో 11 మంది ఫ్రెంచి సైని

200 హైస్కూళ్లలో సైన్స్ క్లబ్బుల సంస్థాపన

బాలుల వివిధాభిరుచులకు దోహదంకాగలదని సెకండరీ విద్యా విధాన సంఘం సూచన

సిమ్లా, జూన్ 15—

రెండు రోజులపాటు ఇక్కడ చర్చలు జరిపిన అఖిల భారత సెకండరీ విద్యా విధాన సలహా సంఘం (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్) దేశం మొత్తంమీద వివిధ ప్రాంతాల సెకెండరీ స్కూళ్లలో దాదాపు 200 సైన్స్ క్లబ్బులు నెలకొల్పాలని సూచించింది.

చిరుత వయసులోనే విద్యార్థుల అభిరుచిని నిర్ణయించడానికి ఈ క్లబ్బుల స్థాపన తోడ్పడగలదని, వారిని సక్రమమైన శిక్షణ పద్ధతిలో నడపడానికి తోడ్పడుతుందని ఈ సంఘం అభిప్రాయపడింది.

పరీక్షా విషయాలను సిద్ధపరచడం కోసం ఒక పరీక్షా దళాన్ని నియమించాలని, ప్రముఖ విద్యావేత్తలు ఎప్పటికప్పుడు పరీక్షల విషయమై తెలిపిన లోపాలను సరిదిద్దుకొనడానికి ఈ దళం సహాయకారి కాగలదని ఈ సంఘం అభిప్రాయపడింది.

శిక్షణ విధానంలో నూతన పద్ధతులను, వివిధ పాఠశాలల కార్యకలాపాల, క్లాస్‌రూమ్ కార్యక్రమాల వ్యాప్తీకరణను కనుగొనడంకోసం వివిధ పథకాలను పరిశీలించడానికి ఒక సంఘం నియమించాలని నిర్ణయించింది.

వివిధాభిరుచులు గల విద్యార్థుల ప్రయోజనం నిమిత్తం ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఒకటి రెండు బహుళార్థ సాధక పాఠశాలలు నెలకొల్పాలని సూచించింది. ఈ బహుళార్థ సాధక పాఠశాలలో ప్రభుత్వం నూతన భావాల ప్రయోగ పరిశీలనకు అవకాశమివ్వగలదని, ఇతర సంస్థలకు ఆదర్శప్రాయంగా వుంటాయని భావించబడింది.

డిటెన్షన్‌లను గురించి, మొదట బుద్ధిమంతులైనవారు ఆఖరు పరీక్షలో విఫలులు కావడానికి గల కారణాలను గురించి ఈ సంఘం చర్చించింది. ఈ సమస్యలను పరిశీలించి వీటిని తగ్గించడానికి తగు సూచనలు చేయాలని సమాజ వికాస శాఖ కోరబడింది.

డి. డి. టి. ద్రావకం తయారీ

న్యూఢిల్లీ, జూన్ 15—తెగుళ్ల నివారణకు రసాయనిక ఎరువులలో వుపయోగించే డి. డి. టి. ద్రావకం తయారీకి భారత ప్రమాణీకరణసంస్థ ప్రమాణాలను నిర్ణయించింది. ఈ ప్రమాణాల యొక్క ఖరీదు రెండున్నర రూపాయలు. ప్రతులు కావలసినవారు భారత ప్రమాణీకరణసంస్థ, 19 యూనివర్సిటీ రోడ్డు, ఢిల్లీకిగాని, మద్రాసు, కలకత్తా, బొంబాయిలలోని దాని ఉపకార్యాలయాలకుగాని వ్రాయాలి.

న్యూఢిల్లీ, జూన్ 14—1956–57 లో కాఫీ పంట ఉత్పత్తి 40,000 టన్నులు దాటగలదని అంచనా వేశారు. దేశంలో వినియోగార్థం 1957 వ సంవత్సరానికి 1958 కి కొంత మినహాయించిన తరువాత ఎగుమతికి 1956–57 పంటలో 14,050 టన్నులు కేటాయించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఇంతకుముందు నిర్ణయించిన కోటా 11,050 టన్నులమీద ఇపుడు 3,000 టన్నులు పెంచారు.

భూవసతికి గరిష్ఠ ప్రమాణం

బీహారుకు త్వరలో కొత్త బిల్లు

పాట్నా, జూన్ 13— బీహార్ రెవెన్యూ మంత్రి నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి, భూవసతి లేని నిరుపేదల సమస్యా పరిష్కారానికి సమగ్రమైన బిల్లును తాను త్వరలోనే సభవారికి అందజేయగలనని చెప్పారు.

రెవెన్యూశాఖ బడ్జెట్టు పద్దును ఆయన సభవారి ఆమోదానికి పెడుతూ, పూర్వపు బిల్లులపై సభలో జరిగిన విమర్శలను దృష్టిలో వుంచుకొని, తాను కొత్త బిల్లును రూపొందించగలవన్నారు.

కుటుంబకమతం అంటే యిస్తున్న నిర్వచనాన్ని మార్పు చేస్తూ, ప్లానింగ్ కమిషన్‌వారు ఈ మధ్యనే కొన్ని సూచనలు చేశారని, భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయంలో కొన్ని తరగతులను మినహాయింపు చేయాలని కోరారని, ప్రభుత్వం తీసుకున్న భూములకు చెల్లించదగు పరిహారం విషయంలో కొన్ని సూచనలు చేశారన్నారు. ప్లానింగ్ కమిషన్ చేసిన సిఫారసులకు అనుగుణంగా తాను కొత్త బిల్లును సిద్ధపరచగలనని, అది పూర్వపు బిల్లుకంటె హెచ్చుగా సభవారి ఆమోదాన్ని పొందగలదనే తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

చెన్నపట్టణం నుంచి వచ్చే ప్రయాణీకులపై మే 28వ తేదీ నుంచి ఇండొనీసియన్ ఆరోగ్యశాఖాధికారులు కలరాకు సంబంధించిన క్వారంటైన్ నిబంధనలను విధించినట్లు న్యూఢిల్లీలోని ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్‌కు సమాచారం చేరింది.

నూతన రాజకీయ పక్షం స్థాపనకు భషానీ యత్నం

పశ్చిమ పాకిస్తాన్ ప్రముఖులకు ఆహ్వానం

ఢాకా, జూన్ 14—తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానా భషానీ తనతో ఢాకాలో సంప్రతింపులు జరుపవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్ ప్రముఖ నాయకులను ఆహ్వానించాడు.

అఖిల పాకిస్తాన్ అవామీలీగ్ కార్యదర్శి పదవినుంచి ఇటీవల సుహ్రావర్దీచే బర్తరఫ్ చేయబడిన శ్రీ మహమూద్ ఉల్—హక్ ఉస్మానీకి భషానీ పంపిన తంతిలో పీర్ మస్కి షరీఫ్, మియా ఇఫ్తికారుద్దీన్, జి. ఎం. సైయద్, మియా అబ్దుల్ బారీలను మాత్రమే పిలుచుకొని రావలసిందిగా కోరాడట.

భషానీ తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చినప్పటి నుంచి అఖిల పాకిస్తాన్ ప్రాతిపదికపై నూతన రాజకీయ పక్షాన్ని నెలకొల్పాలని ఆలోచిస్తున్నాడు. ఉభయ పాకిస్తాన్‌ల ప్రజాస్వామ్య శక్తులతో ఒక సంస్థను నెలకొల్పడానికి పశ్చిమ పాకిస్తాన్ నాయకులను ఆహ్వానించదలచానని ఆయన ప్రకటించాడు కూడా.

తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ కౌన్సిల్ తన రాజీనామాను పునఃపరిశీలించుకోవలసిందిగా మౌలానా భషానీని నేడు కోరినప్పటికీ ఆయన అధ్యక్షుడుగా వుండడు.

మౌలానా భషానీ ఇప్పటి పాకిస్తాన్ విదేశాంగ విధానాన్ని ప్రతిఘటించాడు. ఆయన ఆదేశం ఉల్లంఘించి, కౌన్సిల్ విదేశాంగ విధానాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది. కౌన్సిల్ చర్య తన పట్ల విశ్వాసరాహిత్య ప్రకటనగా మౌలానా భావిస్తున్నాడని, ఆయనకు సన్నిహిత వర్గంవారు అంటున్నారు.

బొంబాయికి రాధాకృష్ణన్‌గారి రాక

బొంబాయి, జూన్ 15—ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్‌తో కలిసి నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చారు.

నేటి సాయంత్రం యిక్కడ జరగనున్న పండిట్ శుక్లా జీ సన్మానోత్సవానికి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు అధ్యక్షత వహిస్తారు. ఆయన న్యూఢిల్లీకి రేపు తిరిగి వెళ్తారు.

బురాన్‌ష్య (ఉత్తరరొడీషియా), జూన్ 13—రోవన్ ఆంటిలోప్ రాగిగనుల కార్మికులు చేస్తున్న సమ్మె నేడు ముగిసి, తిరిగి పని ప్రారంభించబడింది.

మంగళవారం ఉదయంనుంచి యిక్కడ సమ్మె జరుగుతూ వుంది.

For Iris INKS
CONTACT M/s. RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3

మైకో
లైసెన్స్ బాష్ స్పార్క్ ప్లగ్గులు
భారతంలో తొట్టతొలిది— లోకంలో మేటిది అన్నిందాలా సాటి
ఆల్‌లైట్ ఆటో లాంపులు
ఎంతకైనా ఒకే వెలుగే
పంపిణీదారులు: మదరాసు, ఆంధ్ర, మైసూరు, కేరళరాష్ట్రాలకు
రాణే (మద్రాసు) లిమిటెడ్.

ఆగ్నేయ రైల్వే

యథాప్రకారం విశాఖపట్టణం టౌన్-హౌరా ప్యాసెంజరు బండి రాక పోకల వేళలు

విశాఖపట్టణం టౌన్, విజయనగరం మధ్య మిక్సెడ్ బండిగా నడుస్తున్న నం. 326 డౌన్, 17-6-57 లగాయతు, దిగువ టైమింగుల ప్రకారం ప్యాసెంజరు బండిగా నడుచును.

విశాఖపట్టణం టౌన్	పోక 06.30 గం.
వాల్తేరు —	,, 06.55 ,,
విజయనగరం	రాక 08.42 ,,
	పోక 08.57 ,,

తరువాతనుంచి మార్పులేదు.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

సెంటు
దేవరపల్లి సత్యనారాయణరావు & కో.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పని పేరు : నాగార్జున సాగర్ కుడివైపు కాల్వ త్రవ్వుట.

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు లమ్‌సమ్ ఫారములో నాగార్జున సాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసు (విజయవాడ) లో జూలై 31వ తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో నాగార్జున సాగర్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, విజయపురి సౌత్ పేరు పి. డబ్ల్యు. III రెమిటెన్సు హెడ్‌లో చెల్లించి సదరు చలాన టెండరు డాక్యుమెంట్లుకు గాను పెట్టు దరఖాస్తుతో పంపవలయును. మిగతా వివరములు చీఫ్ ఇంజనీరు గారికి వ్రాసి తెలిసికొనవచ్చును. టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తులకు ఆఖరు తేదీ 1—7—57 సా. 5 గంటల వరకు.

పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు డిపాజిటు అదనపు డిపాజిటు ఒక్కొక్కటి
1. నాగార్జున సాగర్ కుడివైపు కాల్వ త్రవ్వుట 2250' మొదలు 2910' వరకు	రూ. న.పై. 8-12	12,500/-
2. డిటో 2910' మొదలు 3570' వరకు	8-12	12,500/-
3. డిటో M. 22/3-22-5-220 వరకు	8-12	8,800/-
4. డిటో 22-5-220 మొదలు 23/0 వరకు	8-12	8,800/-
5. డిటో 23/0 మొదలు 23/4 వరకు	8-12	6,900/-
6. డిటో 23/4 మొదలు 24/0 వరకు	8-12	6,900/-
7. డిటో 10361' మొదలు 11758' వరకు	16-25	50,000/-

జి. ఎ. నరసింహారావు,
చీఫ్ యింజనీరు, నాగార్జున సాగర్ కెనాల్సు, విజయవాడ-2.

అధికాహారోత్పత్తి కృషిలో కాంగ్రెస్‌వాదుల కర్తవ్యాలు

—పి. సి. సి. లకు సర్క్యులర్

న్యూఢిల్లీ, జూన్ 15—కాంగ్రెసు కార్యదర్శి శ్రీమన్ నారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు ఒక సర్క్యులర్ పంపుతూ కనీసం వచ్చే పన్నెండు నెలలవరకైనా అధికాహారోత్పత్తి సమస్యలకు పెద్ద ప్రాధాన్య మివ్వాలనికోరారు.

ఆహారోత్పత్తిపై ఈ మధ్యను ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానం ప్రదేశ్ కమిటీల దృష్టికి తెస్తూ శ్రీమన్ నారాయణ, అనుభవం కలిగిన ఒక సీనియరు కార్యకర్త కింద ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోను యిందుకుగాను ఒక శాఖను నెలకొల్పాలని, అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీలలో కూడా అనుభవజ్ఞుడైన కార్యకర్తకు ఈ బాధ్యతను అప్పగించాలని కోరారు. ఈ సర్క్యులర్‌లో యింకా యిలా వుంది:

"ఆరంభంలో, ఆయా ప్రాంతాలలోని కాంగ్రెసు కార్యకర్తలు, జిల్లా మొత్తం మీద వ్యవసాయాభివృద్ధికి గల అవకాశాల వివరాలను సేకరించాలి. ఈ వివరాలను సేకరించే సందర్భంలోనే కాంగ్రెసు కార్యకర్తలు విద్వద్గోష్ఠులను కూడా ఏర్పాటుచేసి, విషయాలను సాకల్యంగా తెలుసుకొని, అందుకు తగిన అనుభవ జ్ఞానాన్ని కూడా పొంది అధికోత్పత్తికి ప్రభుత్వం చేసే సహాయక పథకాలను కూడా సమగ్రంగా తెలుసుకోవాలి.

"ఈ విధంగా కాంగ్రెసు కార్యకర్తలు అనుభవాన్ని పొందడానికి, తగిన తర్ఫీదు పొందడానికి వీలుగా ప్రతి రాష్ట్రంలోని వ్యవసాయ శాఖవారు, తమ శాఖకు చెందిన సీనియర్ ఉద్యోగులను సహాయంగా యివ్వాలి.

అధికాహారోత్పత్తికి సంబంధించిన కృషికి ఒక ప్రాంతాన్ని, లేదా, కొన్ని గ్రామాలను ఒక్కొక్క కాంగ్రెసు కార్యకర్తకు అప్పగించి, నిర్దిష్టమైన ఫలితాలను చూపమని కూడా కోరవచ్చు. ఆ కార్యకర్త తన ప్రాంతంలో రైతులు అధికోత్పత్తి చేయడానికి గల చిక్కులను జిల్లా కమిటీలు, ప్రదేశ్ కమిటీల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావాలి. ప్రత్యేక సందర్భాలలో, అవసరమైతే ఈ విషయంలో ఎ. ఐ. సి. సి. సహాయాన్ని కూడా తీసుకోవచ్చు."

అధికాహారోత్పత్తి [illegible] పంటకు అనధికార సంస్థల సహాయ [illegible]రాలు లేకుండా ప్రభుత్వం మాత్రమే సాధించలేదనే విషయం కూడా నొక్కి వక్కాణిస్తున్న ఈ సర్క్యులర్‌లో యింకా యిలా వుంది.

"నేటి పరిస్థితులలో అధికాహారోత్పత్తి దేశానికి అత్యవసరం. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరపడం, దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం కూడా అధికాహారోత్పత్తి విజయంపైనే పూర్తిగా ఆధారపడివుంది."

బీహారులో క్లిష్ట పరిస్థితి

అసెంబ్లీలో మంత్రి వివరణ

పాట్నా, జూన్ 14—బీహారులో ఆహార పరిస్థితి క్లిష్టంగా వుందని డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. ఎన్. సిన్హా నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ పరిస్థితివల్ల ఎంతమంది ప్రజలు చిక్కుల పాలవుతున్నది చెప్పడం కష్టమని కూడా ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, జూన్ 14—పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులొకరు, నేడు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో ఆహారం కొరత అనేది దేవునివల్ల కాక, మనుష్యుల వల్ల ఏర్పడిందని, ప్రతిపక్షం దీనిని గురించివల్ల ఎన్ని హెచ్చరికలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తూ వచ్చిందని అన్నారు. ఈ పరిస్థితిని గురించి దర్యాప్తు చేసేలోగా ఆహారమంత్రిని భర్తరఫ్ చేయాలని కూడా పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ దేవన్‌సేన్ ఆరోపించారు.

ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈ ఆరోపణలకు సమాధానం చెబుతూ రాష్ట్రంలో పండిన పంటలన్నీ మార్కెట్‌కు వస్తే క్లిష్ట పరిస్థితి వుండదని, అయితే ఆచరణలో అలా జరగడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విడిగా ఆహార విధానమనేది లేదని, అఖిల భారత విధానం మాత్రమే కలదని కూడా వివరించారు. తరువాత తిండిగింజల సబ్సిడీకి, 102 లక్షల రూపాయలను అసెంబ్లీ మంజూరు చేసింది.


...వాళ్లను మనస్సులో పెట్టుకోండి
ఆహార వస్తువులు తయారుచేసే ప్రతి ఉత్పత్తిదారు ఎల్లప్పుడూ వినియోగదారుని గురించే ఆలోచిస్తాడు—ముఖ్యంగా పిల్లలను గురించి మనస్సులో పెట్టుకుంటాడు. ఎందువల్లనంటే వాళ్లకు శ్రేష్ఠమైనది అయితేనే సంతృప్తిగా వుంటుంది.
తునకు వాణ్యముకు తేల్చేది ముడి పదార్థములు.
స్ఫటికంవలె పరిశుభ్రంగావుండే గ్లూకానిల్ మాత్రమే కొనండి. సరైన PH తో సరైన ప్రమాణములకు అవి తయారుచేయబడ్డవి.
కొనుటలో మంచివి కొనండి
గ్లూకానిల్
తయారుచేసినవారు:
అనిల్ స్టార్చ్ ప్రాడక్ట్సు లి., అహమ్మదాబాద్
P. N. J.—AN/4
ANIL
సెల్ఫ్ ఆఫీసు: కంట్రాక్టర్ బిల్డింగ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి.

మీకు బాధా విముక్తి


లేక 12 నయాపైసలు
ఈ మిశ్రిత నాలుగు మందులతో
'అనాసిన్' నాలుగుమందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్యస్థానములందు తీవ్రమైన మిశ్రమ చర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్ర విముక్తిని కలిగించును.
1 క్వినైన్ : అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2 కెఫీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3 ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారిణి జ్వర నివారిణియని ఖ్యాతిచెందినది.
4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.
ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు లేక కడుపును అపకతపక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.
'అనాసిన్' లక్షలాది మందికి బాధా విముక్తిని కలిగించును
జెఫ్రి మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్., రిజిస్టర్డ్ యూజర్

ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే

కొరి కొనండి



వేలకొలది మోటారు కార్లకు, ట్రాక్టర్లకు మా

సూపర్ పవర్ బ్యాటరీలు

ఉపయోగింపబడుచున్నవి. సాధారణంగా దానినే అందరూ కోరుచున్నారు.

మీరుకూడా దానిని ఉపయోగించుకోవచ్చు

త్వరలో స్టార్టు చేయుటకు, ప్రకాశమైన దీపములకు ఉత్తరవాదముగా పనిచేయును. ఇప్పుడు నవీనముగా ద్రావకములచేత చెడనటువంటి "పెపర్ గ్లాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది.

తయారుచేయువారు :

SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD.,

మద్రాసు బ్రాంచి: 68, జెనరల్ పాటర్స్ రోడ్, మౌంట్ రోడ్, మద్రాసు-2.

హెడ్డాఫీసు: బొంబాయి

డిస్ట్రిబ్యూటరు :

రహీం & బ్రదర్స్, నార్సుబ్లాక్ నం. 21, కాశేశ్వరరావు మార్కెట్, విజయవాడ.

ట్రేడ్ మార్క్సు అక్టు 1940

ట్రేడు మార్కు హెచ్చరిక నోటీసు

అందరకు తెలియచేయున దేమనగా, 1940 ట్రేడ్ మార్క్సు అక్టు క్రింద 145430 మరియు 150537 మరియు 158800 రిజిస్ట్రర్డు నంబరులలో 5 క్లాసులో చేరిన ఆముదములకుగాను, ఆల్ ఇండియా పట్టుదలమీద మా పేర రిజిస్టరు కాబడిన ప్రక్కన చూపిన కాంపోజిట్ ట్రేడు మార్కును వుపయోగించుటకు బయ్యా సుబ్బారావు అండ్ కో, గుడివాడ (కృష్ణాజిల్లా) వారికి యింకొక 5 సంవత్సరములకు అధికార మివ్వబడినది. పై ట్రేడు మార్కునుగాని, దానిని బోలిన మార్కునుగాని, సదరు లేబిలు యందుండు రంగులుగాని, కత్తిరింపుగాని లేదా డిజైనుగాని, సదరు పైన తెలిపిన సరుకుల విషయములో, పై పార్టీ తప్ప, ఇండియన్ యూనియన్‌లో ఎప్పటనైనను యితరు లెవరైనా వాడినచో సదరు ట్రేడు మార్కు హెడకమునందు మాకుగల హక్కులను అతిక్రమించిన వారగుదురు. అట్టివారిపై ట్రేడు మార్క్సు అక్టు క్రిందనే కాక, మర్చండైజ్ మార్క్సు అక్టు, ఇండియన్ పీనల్ కోడ్, పీనల్ ప్రొవిజన్సు క్రింద గూడా తగిన చర్య తీసుకొనబడును. కావున అందరికి హెచ్చరిక చేయడమైనది.

స్వస్తిక్ ఏజన్సీ,

165, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు-1.

నవభారత టెక్నికల్ కాలేజి

3 వ లైను, బ్రాడీపేట గుంటూరు.

ఓవర్‌సీర్స్ & డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు



1. ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ తప్పినా, ప్యాసయినా కాంపోజిట్ లెక్కలు లేకపోయినా చదువవచ్చును.
2. పోస్టల్ ట్యూషను కలదు.
3. హాస్టలు వసతి కలదు.
4. ఆరితేరిన ఇంజినీర్లు.
5. రాత్రిపూట తరగతులు కలవు.
6. క్రమబద్ధమైన శిక్షణ. ప్రాస్పెక్టసు: 50 న.పై.

కె. ఎస్. రావు, ఎ. ఎస్. ఎం. ఇ.,

రిటైర్డ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.

ఆంధ్ర ప్రదేశ్‌లో చెరకు పరిశ్రమాభివృద్ధి

ప్రభుత్వానికి సలహా సంఘం సూచనలు

హైదరాబాద్, జూన్ 15—

చెరకు పంటపై సెస్సురూపంలో వసూలు చేయబడే సొమ్మును ప్రత్యేకమైన నిధిగా ఏర్పాటుచేసి, పరిశోధనల నిర్వహణకు, ఫ్యాక్టరీ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి, చెరకు ఉత్పత్తి దారులకు క్షేమదాయకంగా వుండగల ఇతర అవసరాలకు వినియోగించాలని చెరకు పరిశ్రమ సలహా సంఘంవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

రాష్ట్ర చెరకు పరిశ్రమ సలహాసంఘ సమావేశాలు నిన్న, నేడు ఇక్కడ జరిగాయి. వ్యవసాయ శాఖ డైరెక్టర్, సలహా సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఐ. జె. నాయుడుగారు సమావేశానికి అధ్యక్షతవహించారు.

1957 నవంబర్‌నుంచి 1958 జూన్‌వరకు రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలకు చెరకు సప్లయిచేయడాన్ని క్రమబద్ధంచేయడంగురించి, అంచుకోసం చెరకు ఉత్పత్తి ప్రాంతాలను ప్రత్యేకంచడంగురించి సలహాసంఘ సమావేశంలో ప్రధానంగా చర్చలు జరిగాయి.

పంచదార ఫ్యాక్టరీలు పనిచేసే కాలంలో ప్రతి దానికి కనీసంగా సప్లయి చేయవలసిన చెరకు మొత్తాల గురించి సలహా సంఘంవారు చర్చించారు. గత మూడు సంవత్సరాల సగటు మొత్తాన్నిగాని, లేదా, ఫ్యాక్టరీలకు కోరబడిన చెరకు మొత్తాలను గాని—వాటిలో ఏమొత్తం హెచ్చుగా వుంటే దానిని ప్రాతిపదికగా తీసుకుని ఫ్యాక్టరీకి సప్లయి చేయవలసిన కనీసపు చెరకు మొత్తాలను నిర్ణయించాలని సూచించబడింది.

అదనపు లాభాలను ఫ్యాక్టరీ ప్రాంతాలలోని చెరకు ఉత్పత్తి దారులకు పంచిపెట్టడం గురించి కూడా కమిటీవారు చర్చించారు. అదనపు లాభాలు రావడం పంచదార ధరలపై, ఫ్యాక్టరీలకు సప్లయి చేయబడిన చెరకునుంచి వచ్చే దిగుబడులపై ఆధారపడి వున్నది.

ఫ్యాక్టరీ ప్రాంతాలలో పక్కరోడ్లను నిర్మించడం అవసరమనే సూచనను కమిటీవారు అంగీకరించారు. రోడ్లనిర్మాణానికి కాగల ఖర్చులో సెస్సు ఫండునుంచి కేటాయించే కొంత సొమ్ము పోను, మిగతా ఖర్చును ప్రభుత్వం భరించాలని సూచించబడింది.

పంచదార ఫ్యాక్టరీలకు చేసేచెరకు సప్లయిలను క్రమబద్ధం చేయడానికి వెంకటసుబ్బారెడ్డి కమిటీవారు చేసిన సిఫారసులపై ప్రభుత్వం తుది నిర్ణయాలు తీసుకొనేవరకు ఫ్యాక్టరీ ప్రాంతాలలో అభివృద్ధి సంఘాలను (డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఏర్పాటు చేయాలని కమిటీవారు కోరినారు. చెరకు ఉత్పత్తిదారుల, ఫ్యాక్టరీ మేనేజిమెంటుల, విని యోగదారుల, వ్యవసాయశాఖ ప్రతినిధులకు అభివృద్ధి సంఘాలలో స్థానం కల్పించాలని సూచించబడింది. చెరకు పరిశ్రమ విషయంలో స్థానిక సమస్యలను పరిశీలించడానికి అట్టి సంఘాలు అవసరమని తెలియజేయబడింది.

చెరకు పంటను బాగా పండించే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. రాష్ట్రంలో ప్రస్తుతం పది పంచదార ఫ్యాక్టరీలు వున్నాయి. వాటిలో ఏటా 15 లక్షల టన్నుల చెరకు ఆడబడుతున్నది. రాష్ట్రంలో మరి ఎనిమిది పంచదార ఫ్యాక్టరీలను ప్రారంభించి, ప్రస్తుతం వున్న ఫ్యాక్టరీలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం అమలు జరిగినప్పుడు రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలకు సంవత్సరానికి 17 లక్షల టన్నుల చెరకు సప్లయి కావలసి వుండగలదు.

అస్సాం మంత్రివర్గం రాజీనామా సంభవం

పెట్రోల్ శుద్ధి కర్మాగారం స్థాపన ప్రయత్నం విఫలమైనందుకు నిరసన

షిల్లాంగ్, జూన్ 14—అస్సాంలో పెట్రోల్ శుద్ధి కర్మాగారం నెలకొల్పాలనే అభ్యర్థనను త్రోసివేసి బీహార్ రాష్ట్రంలోని బరౌనీలో స్థాపించడానికి భారత ప్రభుత్వం చేసినట్లు చెప్పబడిన నిర్ణయానికి నిరసనగా అస్సాం మంత్రివర్గం రాజీనామా ఇవ్వవచ్చునని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ప్రజలూ, ప్రభుత్వమూ సమష్టిగా చేసిన అభ్యర్థనను త్రోసివేసినందుకు అస్సాం మంత్రివర్గం తన ప్రతిష్ఠ కోల్పోయినట్లుగా భావిస్తున్నది.

ఇది ఇలా వుండగా బరౌనీలో పెట్రోల్ శుద్ధి కర్మాగారం నెలకొల్పడానికి నిర్ణయం జరిగిందని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తకు కేంద్ర ప్రభుత్వం నిరాకరణో, సమర్థనో ఇంకా జరుగవలసి వుంది.

రాష్ట్రపతికి ఎలిజబెత్ రాణి సందేశం

న్యూఢిల్లీ, జూన్ 14—"నా జన్మదినోత్సవంనాడు మీరు పంపిన అభినందనలకు మీకూ, మీ ప్రభుత్వానికీ, భారతీయ ప్రజలకూ నా కృతజ్ఞతాభివందనాలు" అని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు ఎలిజబెత్ రాణి సందేశం పంపింది.

దఫాలుగా చెల్లింపు పద్ధతిని విదేశ యంత్రాల దిగుమతి

—కేంద్ర ప్రభుత్వం కొత్త ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15—

ఇండియా పారిశ్రామికాభివృద్ధి సంస్థవారు (ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ వారు) యింతవరకు దేశంలోని పాత, కొత్త కంపెనీలకు కావలసిన యంత్రాలు, పరికరాలు కొనడానికి అప్పులు మంజూరు చేస్తున్నారు. వాయిదాలమీద డబ్బు చెల్లించే పద్ధతిని యంత్రాలు సప్లయి చేయడానికి యిష్టపడే విదేశ కంపెనీలకు యికనుంచి తగిన గ్యారెంటీని యివ్వడానికి కూడా ఈ సంస్థవారు సిద్ధపడగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పారిశ్రామికాభివృద్ధి సంస్థవారు విదేశ కంపెనీలకు యిలాంటి గ్యారెంటీలు యివ్వడానికి అనువుగా ఆ సంస్థకు సంబంధించిన చట్టాన్ని సవరించడానికి ఒక బిల్లును కూడా ప్రభుత్వం సిద్ధపరిచింది. జులై 15 వ తేది నుంచి ప్రారంభం కాగల పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నారు.

విదేశ కరెన్సీ నిల్వలు దేశానికి అంతగా లేని కారణాన, ప్రయివేటు కంపెనీలవారు, ప్రభుత్వము కూడా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కార్యక్రమాలకు కావలసిన యంత్రాలను, పరికరాలను, వాయిదాల పద్ధతిని డబ్బు చెల్లించే ఏర్పాటుతో పొందడానికి విదేశాలలోని పెక్కు ప్రముఖ కంపెనీలతో సమాలోచనలు జరుపుతున్నవి. ఇలా పొందిన పరపతి సౌకర్యంతో, ఏడు సంవత్సరాలమీద సొమ్ము చెల్లించడానికి అంగీకరించాలని ఇండియా కోరుతూ వుండగా, నాలుగు సంవత్సరాలలోనే సొమ్ము చెల్లించడానికి సమ్మతిస్తే, అవసరమైన యంత్రాలు సప్లయికి పెక్కు దేశాలు సిద్ధపడుతున్నవని తెలుస్తున్నది. ఈ సూచనలను ప్రభుత్వ మిప్పుడు పరిశీలిస్తున్నది. ఇందుకు సంబంధించిన మరికొన్ని చర్చలు త్వరలోనే ప్రారంభం కాగలవు కూడా.

ఇలా తాము యివ్వగల అప్పులు సకాలంలో చెల్లించగలరని ఇండియా ప్రభుత్వం గాని, దేశంలోని మరితర ప్రముఖ సంస్థలుగాని తమ గ్యారెంటీ యివ్వాలని కూడా విదేశ కంపెనీలు కోరుతున్నవట. దీని ప్రకారం పారిశ్రామికాభివృద్ధి సంస్థవారు, తమకు అర్జీ పెట్టుకున్న పారిశ్రామిక సంస్థలకు, వాని ఆర్థిక స్తోమతను బట్టి తగిన గ్యారెంటీని యికనుంచి ఇవ్వగలరట. తమకు అర్జీలు పెట్టుకున్నప్పటికీ, దేశంలోని పెద్ద బ్యాంకులు కనక గ్యారెంటీ ఇచ్చే సందర్భంలో అలాంటి పారిశ్రామిక సంస్థలకు కూడా వీరు గ్యారెంటీని య్యివదలచారట.

పారిశ్రామికాభివృద్ధి సంస్థవారు ఏప్రిల్ నెల చివరి వారం నుంచి, తాము యిచ్చే అప్పుల మీద వడ్డీని నూటికి ఆరు రూపాయల నుంచి ఆరున్నర రూపాయలకు పెంచారు. దేశంలో వడ్డీ రేట్లను బట్టి, బ్యాంకి రేటును బట్టి వారిలా అర్ధ రూపాయిని అదనంగా పెంచారు. అయితే ఏప్రిల్‌కు పూర్వం మంజూరు చేసిన అప్పులు యింకా వాడుకోకుండా వున్నప్పుడు అలాంటి వానికి పాత వడ్డీ రేటునే వసూలు చేస్తారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో కంపెనీలు

హైదరాబాద్, జూన్ 15—1957 మే నెలలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక లక్ష రూపాయల మేరకు అనుమతించిన మూలధనంతో ఒక ప్రైవేట్ కంపెనీ రిజిస్టరు చేయబడింది. అదే నెలలో రెండు పబ్లిక్ కంపెనీలు రద్దు చేయబడ్డాయి. వీనిలో ఒక దానికి చెల్లించబడిన మూలధనం రూ. 1,10,125, రెండవ కంపెనీకి చెల్లించబడిన మూలధనం లేదు.

560 సెక్షను క్రింద ఒక పబ్లిక్ కంపెనీని రద్దు చేశారు. మరియొక పబ్లిక్ కంపెనీ తను అనుమతించిన మూలధనాన్ని ఆ నెలలో కోటి రూపాయల దాకా పెంచింది.

మద్రాసు, జూన్ 14— తంతుల రాకపోకల మీద నిర్బంధాలు తీసివేయబడ్డాయని ఇప్పుడు మామూలుగానే సాగుతున్నాయని ఇరాక్ పరిపాలనా వ్యవస్థ ప్రకటించినట్లు విదేశ కమ్యూనికేషన్ల శాఖా డైరెక్టర్ జనరల్ తెలిపారు.

రాష్ట్రాలకు ఉక్కు కోటాలు

ఢిల్లీలో చర్చలు నేడే

న్యూఢిల్లీ, జూన్ 15—వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రంలోని వివిధ శాఖలకు ఉక్కు కోటాలను జూన్ 17 వ తేదీన యిక్కడ జరగనున్న సమావేశంలో నిర్ణయిస్తారు. ఈ సమావేశానికి ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం అధ్యక్షత వహిస్తాడు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, కేంద్ర శాఖల ప్రతినిధులు ఈ సమావేశాలలో పాల్గొంటారు.

గత ఏడాదివరకు సంవత్సరం మొత్తానికి ఒకే దఫా ఉక్కు కోటాలను కేటాయించేవారు. ఈ ఏడాదినుంచి నాలుగునెలల కొకదఫా కోటాలు నిర్ణయించి, వెసులుబాటుకు అవకాశమిచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టు పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ధనసహాయం

న్యూఢిల్లీ, జూన్ 16—పట్టు పరిశ్రమాభివృద్ధికి భారత ప్రభుత్వం ఆరు రాష్ట్రాలకు మొత్తం నాలుగులక్షల రూపాయలు గ్రాంటులను మంజూరు చేసింది. ఉత్తర ప్రదేశ్‌కు ఒకటిన్నర లక్షలు, ఒరిస్సాకు 50,000, మైసూరుకు 10,000, అస్సాంకు 22,000, మధ్యప్రదేశ్‌కు 36,000 రూపాయలు మంజూరు చేయబడ్డాయి.

రేడియో

(జూన్ 18, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. కె. మస్తానయ్య: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం.తె.వా); 2-0 సితార్: నిలయ విద్వాంసుడు; 2-15 సారంగి: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 కె. మస్తానయ్య: నాదస్వరం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? ఆధునికగేయం; వ్యవసాయగోష్ఠి: బి. అంజనేయులు; భారతస్వాతంత్ర్య ప్రథమ సమరం: పరాజయం, ఫలితములు—ప్రసంగం: ఎన్.ఇజాక్; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం – పురాణ కాలక్షేపం: పి. నాగభూషణం; 7-30 (న్యూ. రి); 9-0 (అం. వా); 9-15 సాహిత్యసంధిని – స్వీయకవిత: సామవేదం జానకిరామశర్మ; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం: 7-30 వి. ఎస్. శ్యామారావు (గా); మధ్యాహ్నం: 12-30 టి. ఎన్. కల్యాణం; 1-0 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 గోమతీ రామకృష్ణన్: 2-40 సారంగి: నిలయ విద్వాంసుడు; 2-50 పి. అన్నపూర్ణ (వీ); సాయంత్రం: 5-0 పాశ్చాత్య సంగీతం; 5-30 ఎస్. బాలకృష్ణ అయ్యర్ (వ); 6-15 వి. ఎస్. శ్యామారావు; 6-45 బి. ఎన్. రాజకోకిలం (గా); 7-30 (రి), 7-45 పల్లడం వి. ఎస్. రాజం: వేణువు (తిరుచ్చినుండి రిలే): 9-0 (న్యూ. రి); 9-15 హిందీపాఠం; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే): 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) - వాతావరణ సూచన; 7-15 (న్యూ. రి); 8-0 (అం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (న్యూ. రి); 1-30 (అం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (న్యూ. రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (అం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (అం. వా); 9-30 సుగమ సంగీత్ (తిరుచ్చినుండి రిలే), 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. కె. మస్తానయ్య: నాదస్వరం; 8-0 (ఆం. హిం. వా); 8-30 మీరా ఉదయవర్: ఖయాల్; 8-45 షావానా చటోపాధ్యాయ: గీత్, భజన్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా సమాజం — నా అనుభవాలు: సంగీతాధ్యాపికగా-ప్రసంగం: ఎస్. భానుమతి; ప్రశ్నావళి, ఇష్టాగోష్ఠి; 1-30 (రి); 1-50 (తె. వా): సాయంత్రం: 5-30 షావానా చటోపాధ్యాయ: గీత్, భజన్; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15, లయ విన్యాసం; 6-30 గ్రామసీమ—ఆంధ్రప్రదేశ్‌లో పండ్లపరిశ్రమ: ఆరటితోటలు—ప్రసంగం: గీతావళి: ఎమ్. కనకదుర్గాంబ వార్తలు: అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విపణివీధి. సమీక్ష: గీతావళి: ఎమ్. కనకదుర్గాంబ; 7-30 పుస్తక సమీక్ష (హిం) చంద్రదేవ్ శర్మ: 7-45 ఆప్ కా పత్ర్ మిలా—శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం. ఉ); 7-50 బిస్మిల్లా, బృందం: శహనాయ్; 9-0 (ఆం. ఉ. వా); 9-30 గరీ బౌర్ నరక్ నాటిక (హిం)—రచన: డాక్టర్ లక్ష్మీనారాయణ్‌లాల్; 10-0 మీరా ఉదయవర్: ఖయాల్; 10-30 ప్రసార సమాప్తి.



నమ్మకానికీ



చిరకాలపు మన్నికకూ



డనలప్ రోడ్‌స్టర్ యొక్క లోతైన జారిక లేని ట్రెడ్ విధము రోడ్డు పట్టుకు ఉత్తమమైనది — అంటే నమ్మకమైనది. అరిగిపోకుండా దట్టమైన ట్రెడ్ రబ్బరు ఎక్కువ ఉన్నది. ఎక్కువ రీట్రెడ్‌లకు అనుకూలముగాఅదనపు గట్టి తొడుగు బలిష్ఠముగా ఉండును — అంటే చిరకాలము పని చేయును.

డనలప్ రోడ్‌స్టర్

ట్రక్ & బస్ టైర్లు

భారతీయ రస్తాలకు శ్రేష్ఠమైనవి

DC 406 TG

పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము, నిస్సత్తువ, నరముల బలహీనత, ఉడ, బ్లడ్ ప్రెజర్, వాత రక్తము, ఆంగాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులను హరించును. రక్త పుష్టిని, గుండెకు బలము యిచ్చును. మూత్రదోషములను పోగొట్టును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయంగా తయారు చేయబడినది. కేటలాగు ఉచితం.

20 రోజులు పండు 40 పొట్లములు. రు. 15/-. వి. పి. రు. 1/-.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

ఫోన్: 312.

మిల్ బిల్డింగులకు, ఫ్యాక్టరీలకు, సినిమా థియేటర్లకు, చిమ్నీలకు, స్టేజింగ్ & స్టోరేజి టాంకులకు, ఉక్కు కట్టడపు పనుల డిజైను, నిర్మాణంఅమర్చకము చేయబడును.



తయారుచేసినవారు:

ది విక్రమ ఇంజనీరింగ్ కంపెని,

మెకానికల్ & స్ట్రక్చరల్ ఇంజనీర్లు

13, ఫస్టు మెయిన్ రోడ్డు, గాంధినగర్,

పి. బి. నం. 909, అడయార్, మద్రాసు-20.

నాలుగు మాసాలక్రితం మాకు నిలువనీడలేని స్థితికి వచ్చాము! నిజానికి కొందరు కటువుగా మా స్థితికి మించి మేము అభివృద్ధిగాంచినామన్న వారుకూడా లేకపోలేదు.—మేము అభివృద్ధిగాంచుతూవుండడం.

5-7, సెకండ్ లైన్ బీచ్‌లో మేము వుంటున్న భవనంలో, పెరిగిన సిబ్బందికి తగు సౌకర్యాల నిమిత్తమై మరమ్మత్తులు, క్రొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతూవుండడం దీనికి కారణం.

రాయపురంనుంచి తాంబరం వరకు మేము గాలించాము — బ్రతిమాలాము, భంగపడ్డాము—కాని మాకు వసతి దొరకలేదు. తుదకు ప్రతి భారతీయునికి అగ్రసోదరుడనదగిన కాంగ్రెసును — తమిళనాడ్ కాంగ్రెసు కమిటీని సహాయం వేడాము.

ఆశ్రయమిచ్చినందుకు

కృతజ్ఞతాభివందనాలు



వారు సహాయంచేశారు. నాలుగు మాసాలుగా తేనాంపేటలోని తమిళనాడ్ కాంగ్రెసు కమిటీ భవనంలో వుంటూ వచ్చాము. నేడు మేము తిరిగి మా పాత, శాశ్వతమైన భవనానికి మారుతున్నాము. అయితే, ఆలోగా మా మనస్సులో వున్నదానిని చెప్పడం కావ్య మనుకుంటున్నాము. 'సోదరా : కృతజ్ఞతాభివందనాలు"

GE/2

ఈసన్ ఇంజనీరింగ్ కంపెని లిడ్.

5-7, సెకండ్ లైన్ బీచ్,

టెలిఫోన్‌లు (మళ్లీ పాతవే:) 3946-8

మద్రాసు-1.

న్యూఢిల్లీ — బొంబాయి — కలకత్తా, బెంగుళూరు — మధురై

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 142
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
18-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800956

జపాన్ లో రేడియో ధార్మిక శక్తిగల వర్షం

టోకియో, జూన్ 16— నిన్న ప్రొంత జపాన్‌లో కురిసిన వర్షపు నీరు రేడియో ధార్మిక శక్తితో కూడివున్నట్లు హిరోషిమా వాతావరణ పరిశోధన కేంద్రం నేడు ప్రకటించింది.

ఆ నీటిలో రేడియో ధార్మికశక్తియుక్తమైన మృత్యు ధూళి కానవచ్చిందనీ, అది బహుశా దక్షిణ పసిఫిక్‌లో ఇటీవలం బ్రిటన్ ప్రేల్చిన హైడ్రోజన్ బాంబు నుంచి వెలువడినదై వుండ వచ్చుననీ ఈ ప్రకటనలో వివరించబడింది.

వరదల నిరోధానికి 12 కోట్లు అడగగా, 350 లక్షలు మంజూరు

1957-58 సంవత్సరానికి 49 లక్షలు మాత్రం శాంక్షన్ చేయడానికి ఢిల్లీ సమ్మతి

చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయ సంస్థ

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 16—చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సంస్థ విషయమై ప్రతిపాదనలను రూపొందించి, సమర్పించడానికి ఒక స్పెషల్ ఆఫీసరును కూడా ప్రభుత్వం నియమించింది.

తెలంగాణాలో చేనేత పారిశ్రామికులలో నూటికి 90 మంది, ఆంధ్రలో నూటికి 33 మంది సహకార సంఘాలలో సభ్యులుగా వున్నారు.

రాష్ట్రంలో దాదాపు 5 లక్షల చేనేతమగ్గాలు వున్నాయి.

ఈజిప్టులో ఎన్నికలు

1,320 మంది అభ్యర్థిత్వాలకు ఆమోదం

కయిరో, జూన్ 17—తొలి ఈజిప్షియన్ నేషనల్ అసెంబ్లీలోని 350 స్థానాలకు పోటీ చెయ్యడానికి ఆమోదించబడిన 1,320 మంది అభ్యర్థుల జాబితా నేడు యిక్కడ ప్రకటించబడింది. ఎన్నికలు జులై మూడవతేదీని ప్రారంభమౌతాయి.

ఎన్నికలలో పాల్గొనడానికి నమోదుపొందిన 2,528 మందినుంచి ఈ అభ్యర్థులు ఎన్నుకోబడతారు. ప్రెసిడెంట్ నాజర్ ఆధ్వర్యాన ఏర్పడ్డ ఒక కమిటీద్వారానే యీ ఎంపిక జరిగింది. ఈ కమిటీలో మంత్రులు జకరియా మోహీయుద్దీన్, మేజర్ జనరల్ హకీం అమెర్, శ్రీ అబ్దుల్ లతీఫ్ బోగ్‌డాడీ కూడా కలరు.

జనరల్ అమెర్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీలు మినహా మిగిలిన మంత్రులంతా అభ్యర్థుల జాబితాలో వున్నారట.

బుడమేరు ముంపుకు, గోదావరి వరద కట్టలకు ప్రాధాన్యం

విదేశీ మారకపు చిక్కులవల్ల ప్రాజెక్టుల పని మందగించదని ఇరిగేషన్ మంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 17—

ఆంధ్ర ప్రదేశ్‌లో వరదనిరోధక పథకాల అమలుకు రెండవ ప్రణాళికలో మూడున్నరకోట్ల రూపాయలు ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది.

విదేశీ మారకం చిక్కులు కారణంగా రాష్ట్రంలోని ఇరిగేషన్, హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల కార్యక్రమం మందగొడిగా సాగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నది.

ఈ విషయాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఇరిగేషన్‌శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు పత్రికా ప్రతినిధులకు తెలియజేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని 12 కోట్ల రూపాయలు కోరగా ఇండియా ప్రభుత్వం మూడున్నర కోట్లు మాత్రమే మంజూరు చేసిందని అన్నారు. ఆయన యింకా క్రింది విధంగా తెలియజేశారు:

"ఈ సంవత్సరం ఇండియా ప్రభుత్వం 49 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఇది వరద నిరోధానికి ప్రభుత్వం తలపెట్టిన ఎనిమిది కొత్త పథకాలపై ఖర్చుచెయ్యబడగలదు.

"ఈ ఎనిమిది పథకాలలో బుడమేరు డైవర్షన్ స్కీముకు 37.2 లక్షలు ఖర్చు చెయ్యబడుతుంది. ఈ స్కీమువల్ల కొల్లేరు కింద లోగడ జరిగే ముంపు నివారణ అవుతుంది. ఇప్పుడున్న 9,600 ఎకరాల భూమికి నీరు సరఫరా జరుగుతుంది. అదనంగా మరి 3,600 ఎకరాలకు కూడా నీరు సప్లయి కాగలదు.

"బుడమేరు డైవర్షన్ స్కీము ప్రయోగంగా అమలు జరుపబడుతున్నది. దీనిఫలితాలను చూచి ఆ అనుభవం ఇతర స్కీములు అమలు జరపడంలో వినియోగించబడగలదు.

"ఈ ఎనిమిది వరద నిరోధక పథకాలివి: బుడమేరు డైవర్షన్ స్కీము, పాతర్లగడ్డ కిరువైపుల గోదావరినదికి కట్టలు వెయ్యడం, నర్సాపురంలో గోదావరికి వరద కట్టలు. ఏనుగలపల్లి గౌతమినదికి వరద కట్టలు, కాకినాడ-యానాం రోడ్డు దగ్గర. యానాం నంతెన-తాలారేవు మధ్యకూడా కట్టలు.

"అంతా అనుకున్నట్లు జరిగితే 60 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పోచంపాడు ప్రాజెక్టు (గోదావరిపై) కూడా ఆంధ్రప్రదేశ్ రెండవ ప్రణాళిక కవనపటి పట్టంలో చేర్చవచ్చు. సవివరంగా ఈ ప్రాజెక్టు పరిశీలన ఒక సంవత్సరంలో పూర్తికాగలదని ప్రభుత్వం భావిస్తున్నది. కనుక దానిని కూడా మంజూరు చెయ్యవలసిందని ప్లానింగ్ కమిషన్‌ను కోరవచ్చు. నేను యిటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్రజల, విద్యుచ్ఛక్తి సభ్యుడు డాక్టర్ కె. యల్. రావుగారితో మాట్లాడాను. కాలువకు ఎగువగా పోచంపాడుకు మూడున్నర మైళ్ల దూరంలో హైదరాబాద్—నాగపూర్ రోడ్డువద్ద ఆనకట్ట నిర్మించాలని ప్రతిపాదించబడింది. అది నిజామాబాద్‌కు 33 మైళ్లలోను, హైదరాబాద్‌కు 130 మైళ్లలోను వుంది. ఈ ప్రాజెక్టువల్ల నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండజిల్లాలలో 16 లక్షల యకరాలు సాగుకాగలవు."

ఇచ్చంపల్లి హైడల్ ప్రాజెక్టు

ఆయన ఇంకా యిలా అన్నారు:—

"కరీంనగర్ జిల్లాలో గోదావరి నది పై ఇచ్చంపల్లి వద్ద 45 కోట్ల వ్యయంతో నిర్మించే హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు సర్వే ఇక 12 నెలలో సమాప్తం కాగలదు. ఈ ప్రాజెక్టు లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదు. ఇది తృతీయ ప్రణాళికలో చేర్చబడ

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా, ఫిన్లాండ్‌ల మధ్య జూన్ 14 న ఢిల్లీలో వాణిజ్య సంధిపై సంతకాలు జరిగినప్పుడు తీసిన ఫొటో. ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్ (ఎడమవైపు). ఇండియాలోని ఫిన్లాండ్ ప్రతినిధి శ్రీ ఆరో పకస్లాటీలు ఒడంబడిక పత్రాలను అందించుకొంటున్నారు

ఇండియా, డెన్మార్కులకు దృఢతర సంబంధాలు

—భారత ప్రధాని నెహ్రూ అభ్యర్థన

కోపెన్‌హేగన్, జూన్ 16—

ఆర్థిక కారణాలవల్ల నేకాక, ఆధ్యాత్మికమనిచెప్పదగు యితర కారణాలవల్లకూడా డెన్మార్కుతో గతంలోకంటె ఎక్కువ సంబంధ బాంధవ్యాలు పెట్టుకోవాలని తాను కాంక్షిస్తున్నట్టు ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

ఇండియా, డెన్మార్కుల మధ్య యిదివరలో వర్ధిల్లిన సంబంధ బాంధవ్యాలను గురించి డేనిష్ ప్రధాని చెప్పినదానిని ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—"అనేక యుగాలుగా సాగించిన కృషి ద్వారా డెన్మార్కులో మీరు నెలకొల్పిన వాతావరణాన్ని బట్టి ప్రయోజనం పొందాలని మేము ఆపేక్షిస్తున్నాం."

"సువిశాల దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పడానికి నవభారతం అవిచ్ఛిన్నంగా సాగిస్తున్న కృషిని మీ రెంతో గౌరవాభిమానాలతో పరికిస్తున్నాం" అని డేనిష్ ప్రధాని చెప్పిన దానిని పండిట్ నెహ్రూ సరిదిద్దారు కూడా. ఆయన యిలా అన్నారు:—

"భారత దేశంలో మేము ప్రజాస్వామిక రాజ్యాన్ని యిదివరకే నెలకొల్పాం. ఆర్థిక, సాంఘిక రంగాలలో కూడా భారతదేశపు అంతస్తును పెంచడానికే మేమిప్పుడు కృషిచేస్తున్నాం. ఇది మహత్తరమైన కార్యం."

ఇండియాలోకెల్లా తొలి క్షయరోగుల శానిటోరియమ్‌ను ఆంధ్ర ప్రదేశ్‌లోని మదనపల్లిలో ఒక డేనిష్ పౌరుడు—డాక్టర్ ఫ్రీమోడేముల్లర్ నిర్మించాడని చెబుతూ పండిట్ నెహ్రూ ఆయనకు జోహార్లు అర్పించారు.

డేనిష్ ప్రధాని తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ పై విధంగా అన్నారు.

[ఈ ప్రసంగాన్ని కొంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన వివరాలు దిగువ ప్రకటించబడినాయి—ఎడిటర్.]

డేనిష్ పార్లమెంట్ స్థానమైన క్రిస్టియన్స్‌బోర్గ్ రాజప్రాసాదంలో జరిగిన ఈ విందుకు డేనిష్ వాణిజ్య పారిశ్రామిక, రాజకీయ రంగాలకు చెందిన 70 మంది అతిథులు హాజరైనారు.

వీరిలో ఫ్రెడెరిక్ రాజు పినతండ్రి ఆక్సెల్, ఆయన సతీమణి మార్గరీటా, డెన్మార్కులోని ప్రసిద్ధ అణుశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ నీల్స్‌బోర్, డేనిష్ సైనిక దళనాయకుడు అడ్మిరల్ సి. వి. క్విస్టగార్డ్, విదేశ రాయబారులు వున్నారు.

విందు జరిగిన మందిరం సామ్రాజ్య సంప్రదాయానుసారం అలంకరింపబడింది.

సాంఘిక సంక్షేమ రాజ్య స్థాపనలో భారత ప్రజలు నిర్వర్తించవలసిన బృహత్కార్యక్రమాన్ని వివరిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"డేనిష్ ప్రజలంటే చిన్న జాతుల వారిని చూస్తే, నాకు తమరు అసూయ కలుగుతూ వుంటుంది. వివేకంతో, అనుభవంతో వ్యవహరిస్తూ ప్రజలను సముద్ధరించడ మెలాగనేది పెద్ద సమస్య.

"మాకు విశ్రాంతి వ్యవధిలేదు. అనేక పరిస్థితులు మమ్మల్ని తొందరిస్తున్నవి. అవునన్నా కాదన్నా మేము శీఘ్రగతిని పురోగమించక తప్పదు.

"ప్రపంచంలో ప్రతిదేశం నిర్వర్తించవలసిన పాత్ర వున్నది. ఇతర దేశాల సమస్యలలో చిక్కుపడడం మా కిష్టంలేదు. కాని ఇండో—చైనా వంటి విషయాలలో మేము మా పాత్రను నిర్వర్తించక తప్పదు. ఇండో—చైనాలో శాంతి సంస్థాపనే మా లక్ష్యం. దీనికై మేము చేయగలిగిన దంతా చేస్తాం.

"ఆధునిక ప్రపంచం అనేక తీవ్ర సమస్యలను యెదుర్కొంటున్నది. ముఖ్యంగా అణుశక్తి పరిశోధనల మూలంగా పెక్కు సమస్యలు ఉత్పన్నమయ్యాయి. రాజకీయ రంగంలో కూడా ప్రపంచం భయవిహ్వలతకు లోనైంది. భయం మనిషి చాలా ప్రమాదకరమైన శత్రువు. 2000 సంవత్సరాలకిందట ఒక భారతీయ చక్రవర్తి యుద్ధంవల్ల కలుగుతున్న మారణకాండను చూచి నడిమధ్యలో దానిని నిలిపివేశాడు. తర్వాత అతడే "ప్రతివక్తి అభిప్రాయాలను గౌరవించడం ప్రతి వ్యక్తి నేర్చుకోవాలని" మొత్తం దేశంలో శిలాశాసనాలు చెక్కించాడు. ప్రజాస్వామ్యంలో యిదే ప్రధాన సిద్ధాంతం.

"చిరకాలంగా కొనసాగుతూవచ్చిన ఆలోచనా దోరణికి అనుకూలంగానే యిప్పటి మా విధానం రూపొందించబడింది. మా దేశాన్ని అభివృద్ధి పరచుకోవాలని మేము కోరుకొంటున్నాం. ఇతరులను విమర్శించడం ద్వారా ప్రపంచాన్ని చక్కదిద్దలేమని మేము గుర్తించాం. అందువల్ల, మిత్రరాజ్యసమితిలోను, అన్యత్ర మా అభిప్రాయాలను మేము ప్రకటిస్తూనే వున్నప్పటికీ, యితరులను విమర్శించే పని మాత్రం పెట్టుకోలేదు.

"శాంతి స్థాపనమా, యుద్ధమా—ఈ రెంటిలో ఏది వరించబడుతుందనే విషయంపై ప్రపంచ భవితవ్యం చాలావరకు ఆధారపడివుంటుంది. విద్వేషాలతో శాంతి స్థాపన జరగదు. లక్ష్యాలు ముఖ్యమైనా, వాటిని పొందడానికి అవలంబించదగు విధానాలు కూడా ముఖ్యమైనవేనని మేము పాఠం నేర్చుకొన్నాం.

"ప్రపంచ సమస్యలు యెదుర్కొంటున్నప్పుడు నా అల్పత్వం నాకు గోచరిస్తూ వుంటుంది. అందువల్లనే వాటిని గురించి నే నెక్కువగా ప్రస్తావించలేదు. ప్రజాస్వామిక పద్ధతులలో సాంఘిక సంక్షేమాన్ని సాధించిన జాతినుంచి తెలిసికోగోరే విద్యార్థిగా నేను డెన్మార్కు వచ్చాను.

వ్యవసాయ క్షేత్రాల సందర్శనం

అనంతరం పండిట్ నెహ్రూ డేనిష్ వ్యవసాయ శాఖా మంత్రితో కలిసి, ఉత్తర జీలాండ్ వెళ్లి, అక్కడగల వ్యవసాయక్షేత్రాలను సందర్శించారు. వాతావరణం నిర్మలంగా, వెచ్చగా వున్నది.

పండిట్ నెహ్రూ 15 ఎకరాల చిన్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ తొమ్మిది ఆవులు, 13 పందులు వున్నాయి. అక్కడ 11 ఏళ్ల బాలిక ఒకామె ఆయనకు ఒక డైరీని బహూకరించింది.

వెళ్లబోయేముందు, పండిట్ నెహ్రూ అతిథుల పుస్తకంలో కృతజ్ఞత తెలుపుతూ నాలుగు మాటలు వ్రాశారు.

తర్వాత ఆయన 84 ఎకరాల వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. మూడేళ్ల కిందటనే అది పునర్నిర్మింపబడింది. అక్కడ పాడిపంటల ఆధునిక యంత్రాలను ఆయన పరీక్షించారు.

అక్కడనుంచి అణుశక్తి పరిశోధన కేంద్రానికి వెళ్లేముందు వ్యవసాయ క్షేత్రంలో పండించబడిన యాపిల్ పళ్ల రసాన్ని పుచ్చుకొన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

205 మంది అల్జీరియనుల మృతి

నెమెంచా పర్వత ప్రాంతంలో

అల్జీర్స్, జూన్ 16—గత 30 మాసాలుగా సాగుతున్న విప్లవంలో యింతవరకు జరిగివుండని అతితీవ్ర సంఘర్షణలో ఇద్దరు ముఖ్యులైన నాయకులు సహా 205మంది అల్జీరియన్ విప్లవకారులు నిహతులైనారని టునీసియా సరిహద్దుకు చేరువనున్న టెబెస్సా రంగంలోని ఫ్రెంచి సేనాని జనరల్ జీన్ డి. పాయిల్లీ నేడు అన్నాడు.

పోరాటంలో ఫ్రెంచి సైనికులు 13 మంది నిహతులైనారని, 42 మంది గాయపడ్డారనీ, ఈ సంఘర్షణలో తొమ్మండుగురు విప్లవకారులు ఖైదీలుగా పట్టుపడ్డారనీ, 136 రైఫిల్స్, 10 మరఫిరంగులు స్వాధీనం చేసుకోబడినవనీ కూడా జనరల్ డి. పాయిల్లీ అన్నాడు.

టెబెస్సాకు దగ్గర నెమెంచాపర్వత ప్రాంతంలో నిన్న ఈ సంఘర్షణ పది గంటలసేపు జరిగింది.

రాజీనామా తగదని అస్సాం ప్రభుత్వానికి శ్రీ దేబర్ సలహా

—నూనె శుద్ధి కర్మాగారం విషయమై పేచీ

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జూన్ 15—

అస్సాంలో లభ్యంకాగల క్రూడ్ ఆయిల్‌ను శుద్ధిచేసే కర్మాగారాన్ని బీహారులో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయడంవంటి చర్యను త్వరపడి తీసుకోవలదని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ నేటి మధ్యాహ్నం తనను కలుసుకున్న అస్సాం కాంగ్రెస్ ప్రతినిధి వర్గానికి సలహా చెప్పినట్లు తెలుస్తున్నది.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిమలప్రసాద్ చలిహా నాయకత్వాన యిక్కడికి వచ్చిన ఈ ప్రతినిధివర్గం శ్రీ దేబర్‌ను తిరిగి రేపు కలుసుకొననున్నారు.

నూనె శుద్ధి కర్మాగారం స్థాపన విషయమై రాష్ట్రంలోని కాంగ్రెసు వర్గాలలో మాత్రమే కాక, ప్రజలలోని యితర వర్గాలలో కూడా వున్న తీవ్రమైన భావాలను కాంగ్రెసు అధ్యక్షునికి వివరించడం జరిగినప్పటికీ, ఈ సమస్య పునఃపరిశీలనకు ప్రధాని శ్రీ నెహ్రూ వచ్చే నెలలో యూరపు పర్యటననుంచి తిరిగి వచ్చేవరకు వేచి వుండక తప్పదు.

కాంగ్రెసు అధ్యక్షుడు చెబుతున్న సలహాను వివరించడానికిగాను వచ్చే వారంలో అస్సాం కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశాన్ని శ్రీ చలిహా ఏర్పాటు చేస్తున్నారు. ఆ తరువాత ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం కూడా జరుగుతుంది.

బీహారులో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు ఎలాంటి పరిస్థితులలో కేంద్రం నిర్ణయించిందీ వివరిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అస్సాం ముఖ్యమంత్రికి లేఖలు వ్రాశారు. తొలి లేఖలో చేసిన నిర్ణయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ నిర్ణయంవల్ల రాగల తీవ్రమైన పరిణామాలను గురించి ముఖ్యమంత్రి శ్రీ మెహిధి వ్రాసిన లేఖకు సమాధానంగా ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసిన రెండవ లేఖ అస్సాం కాంగ్రెసు ప్రతినిధివర్గం ఢిల్లీకి బయలుదేరి వచ్చేవరకు శ్రీ మెహిధికి చేరలేదు. బహుశా రేపటి అస్సాం అసెంబ్లీ సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు, శ్రీ మెహిధి ఈ లేఖలో అంశాలు కొన్నింటిని బయటపెట్టడం సంభవం కావచ్చునని భావిస్తున్నారు.

నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు కేంద్రం చేసిన నిర్ణయాన్ని కాంగ్రెసు సంస్థ భవితవ్యం దృష్ట్యా శ్రీ దేబర్‌తో నేడు తాము చర్చలు జరిపినట్లు శ్రీ చలిహా వివరించారు. ఏమైనాసరే అస్సాంలో నూనె శుద్ధి కర్మాగార స్థాపన జరగాలనే విషయంలో రాష్ట్ర ప్రజలలోవున్న ఏకాభిప్రాయాన్ని కూడా ఈ చర్చలలో గుర్తించడం జరిగిందన్నారు.

నూనె శుద్ధి కర్మాగార స్థాపన నిర్ణయంలో మార్పు జరగనప్పుడు, రాష్ట్రంలో ఏర్పడగల పరిస్థితులను ప్రతిపక్షాలుతమ ప్రయోజనాలకు పూర్తిగా వినియోగించుకొనగలవని, తద్వారా రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ బలహీన పడగలదని భావిస్తున్నారు. ప్రజల వ్యతిరేకత నానాటికీ పెరిగిపోతూవుండగా, రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం పాలన ఎంతగా కష్టం కాగలదో తాను కాంగ్రెసు అధ్యక్షునికి వివరించినట్లుగాకూడా శ్రీ చలిహా చెప్పారు. అస్సాంలో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు, రవాణా యిబ్బందులు, హెచ్చుగా కాగల ఖర్చులు, అందుకు సంబంధించిన వాదనలు తనకు సంతృప్తి నివ్వలేదని కూడా శ్రీ చలిహా అన్నారు. అస్సాంలోని దిగ్‌బోయి నూనె శుద్ధి కర్మాగారం తక్కువ ఉత్పాదకశక్తితోనే అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలనుంచి లాభదాయకంగా పనిచేయడాన్ని ఆయన ఈ సందర్భంలో ఉదాహరించారు కూడా.

ఈ సమస్యపై రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేయడ మనే సమస్య అప్పుడే ఏర్పడలేదని, ఇలా చేయడానికి ముందు, కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమ్మతిని పొందవలసివుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ విషయంలోవున్న తీవ్రమైన అభిప్రాయాలను కాంగ్రెసు హైకమాండ్‌కు, కేంద్రమంత్రివర్గానికి కూడా తెలియదగు పద్ధతులు పెక్కులు కలవన్నారు.

తమ ప్రతినిధివర్గం యిక్కడికి వచ్చినప్పటికీ, రాష్ట్ర అసెంబ్లీలో యిందుకు సంబంధించిన తీర్మానంపై రేపు చర్చ జరగగలదన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో దేశంలోయితర ప్రాంతాలకు, అస్సాం రాష్ట్రానికి మధ్యవున్న వ్యత్యాసాన్ని తొలగించడానికి, రాష్ట్రంలోని ఆర్థిక వ్యవస్థలోవున్న లోటును కూడా భర్తీ చేయడానికి, రాష్ట్రంలో లభించే క్రూడ్ ఆయిల్‌ను రాష్ట్రంలోనే శుద్ధి చేయడం అవసరమని కేంద్రానికి సూచిస్తున్న ఈ తీర్మానాన్ని అస్సాం అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

బీహారులో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు కేంద్రం యిప్పుడు చేసిన నిర్ణయాన్ని మార్పించడానికి అస్సాం కాంగ్రెసు ముందుగా ప్రయత్నిస్తున్నది. ఇందుకు అవకాశం లేనప్పుడు, అస్సాం—బెంగాల్ నూనె గనుల అభివృద్ధి గనులకింద నెలకొల్పదలుస్తున్న రెండవ నూనె శుద్ధి కర్మాగారాన్ని కలకత్తాలో కాక, అస్సాంలోనే నెలకొల్పగలరనే పూచీని తీసుకొనడానికి ప్రయత్నించదలుస్తున్నది.

దిగ్‌బోయిలోని నూనె శుద్ధి కర్మాగారం ఉత్పాదక శక్తిని 450 వేల టన్నులవరకు పెంచడానికి ఉద్దేశించిన పథకంవల్ల గాని, నహరకటాయ్ నూనె ద్వారా లభించే యితర పదార్థాల వినియోగానికి నెలకొల్పదలుస్తున్న కొత్త ఫ్యాక్టరీ పథకంవల్ల గాని అస్సాం కాంగ్రెసు ప్రతినిధివర్గం సంతృప్తి చెందడం లేదు. వారు అస్సాంలో కొత్తగా నూనె శుద్ధి కర్మాగార స్థాపన కోరుతున్నారు.

కేంద్రంలో గనులు, నూనెలు శాఖా మంత్రి శ్రీ కేశవదేవ్ మాలవీయను అస్సాం ప్రతినిధివర్గం యింకా కలుసుకొనలేదు. ఆయన ప్రస్తుతం న్యూఢిల్లీలోనే వున్నారు. శ్రీ మాలవీయ ఆదినుంచి అస్సాంలోనే నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు సుముఖులుగా వున్నారు. అయితే, రాజకీయంగా కాక, యితరత్రా కారణాలవల్ల బీహారులోని బరౌనీలో కొత్తగా నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు కేంద్రం చివరకునిర్ణయించింది.

న్యూఢిల్లీ, జూన్ 17—పారిశ్రామిక రంగానికి, పరిశోధన రంగానికి మధ్య సన్నిహిత సంబంధాలను నెలకొల్పే నిమిత్తం శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా సంస్థ ప్రత్యేక సిబ్బందిని నియమించింది. కేంద్రంలో ఒక ప్రధానోద్యోగి, కలకత్తా, బొంబాయి, మద్రాసులలో ముగ్గురు ప్రాంతీయోద్యోగులూ నియమితులయ్యారు.

శాస్త్రీయ పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు పారిశ్రామికదార్లకు అందజేసేందుకు ఢిల్లీలో ఒక ప్రత్యేక సమాచార విభాగా నెలకొల్పబడింది కూడా.

భషానీ కొత్త పార్టీని స్థాపించబోతున్నాడా?

ఆయన పిలుపుపై కరాచీనుంచి ఢాకాకు ముగ్గురు నేషనల్‌పార్టీ అగ్రనాయకుల రాక

ఢాకా, జూన్ 16—

పశ్చిమ పాకిస్తాన్ నేషనల్‌పార్టీ అగ్రనాయకులు శ్రీయుతులు జి. ఎం. సైయద్, మియా ఇఫ్తికారుద్దీన్, మహమ్మదుల్‌హక్ ఉస్మానీ ఇక్కడికి వచ్చిన వెంటనే తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ అధ్యక్షుడు మౌలానా భాషానీతో చర్చలు ప్రారంభించారు.

మౌలానా భషానీ తంతి మూలకంగా ఆహ్వానించడంతో వీరు విమానంలో కరాచీనుంచి నేడిక్కడికి వచ్చారు.

అవామీ లీగు కౌన్సిల్ సుహ్రావర్దీ పాశ్చాత్య దేశానుకూల విదేశాంగ విధానం సమర్థిస్తూ, యూత్ లీగులను అవామీ లీగునుండి వేరు చేస్తూను తీర్మానించిన 48 గంటలలోగా మరొక మహాసభ జరుగనున్నది. మౌలానా భాషానీ సుహ్రావర్ది విదేశాంగ విధానాన్ని ప్రతిఘటించాడు. ఆయన పరోక్షంలో కౌన్సిల్ తీర్మానాలు ఆమోదించింది.

ఈ నూతన మహాసభ ఉద్దేశ మేమిటో సూచన లేమీ తెలియడం లేదు. కాని, పశ్చిమ పాకిస్తాన్‌లోని ఆరు రాజకీయ పక్షాల తరఫున ఉభయ పాకిస్తాన్‌లలోను అన్ని ప్రజాస్వామ్య శక్తులను ఉమ్మడి వేదికను నెలకొల్పడానికి భషానీతో చర్చించవలసిందిగా ఈ ముగ్గురు అగ్రనాయకులకు అధికారమిచ్చారని సూచనలు తెలుస్తున్నది.

అవామీలీగ్ కౌన్సిల్ తీర్మానాలపై మౌలానా భషానీ తీసుకున్న ప్రతి చర్య, మౌలానా ఆహ్వానం అందీ అందగానే పశ్చిమ పాకిస్తాన్ అగ్ర నాయకులు ఢాకాకు రావడం చూడగా, వారు నూతన అఖిలపాకిస్తాన్ రాజకీయ సంస్థను నెలకొల్పడంలో కాలహరణ చేయకుండా శ్రద్ధ చూపుతున్నారనేది స్పష్టమౌతున్నది.

శ్రీ జి. ఎం. సైయ్యద్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, నేషనల్‌పార్టీ 310 మంది సభ్యులున్న పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో ఆరు స్థానాలనుండి 25 స్థానాలు సంపాదించడంతో నానాటికి అభివృద్ధి చెందుతున్న దనడం స్పష్టమని అన్నాడు. సుహ్రావర్ది విదేశాంగ విధానంపై అవామీ కౌన్సిల్ విశ్వాసం ప్రకటించడంవల్ల తమకు ఆశ్చర్యం కలిగిందని, అలాటిది ఎలా జరిగిందో తెలుసుకొనడానికి తాము ఇక్కడికి వచ్చామని అన్నాడు. సుహ్రావర్ది వంటి రాజకీయానుభవశాలి, అవామీ లీగునుండి యూత్‌లీగును వేరు చేయడం తమకు మరింత ఆశ్చర్యం కలిగించిందని శ్రీ సైయ్యద్ అన్నాడు.

మౌలానా భషానీ అభిప్రాయాన్ని కౌన్సిల్‌లో సమర్థించినవారు అల్పసంఖ్యాకులే అయినా, అంతిమ విజయం సాధించగలరని, పార్టీ సిద్ధాంతాలను అతిక్రమించి వెళ్ళినవారు పశ్చాత్తాప పడవలసివుందని అన్నాడు.

సింధు జలాల సమస్య

మిత్రరాజ్యసమితికి పాకిస్తాన్ ఫిర్యాదు చేయబోతున్నదట

కరాచీ, జూన్ 15—ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ ప్రస్తుతం సింధునది జలాల వినియోగం విషయమై జరుపుతున్న చర్చలు సామరస్య పూర్వకమైన పరిష్కారానికి తోడ్పడకపోతే ఈ వివాదాన్ని పాకిస్తాన్ మిత్రరాజ్యసమితికి తీసుకు వెళ్లవచ్చునని కరాచీనుంచి వెలువడుతున్న దిన పత్రిక "డాన్" నేడొక వార్త ప్రకటించింది.

మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయడం సంభవమని నిన్న రాత్రి కొన్ని విశ్వసనీయవర్గాలవారు తెలిపినట్లు "డాన్" పత్రిక లాహోర్ విలేకరి ఈ వార్త పంపాడు. తొమ్మిది సంవత్సరాలుగా సాగుతున్న ఈ వివాదం నేడు ప్రమాదకర ఘట్టం చేరింది. గనుక పాకిస్తాన్ మిత్రరాజ్యసమితిలో ఫిర్యాదు చేసేదిలేనిదీ ఇండియా వైఖరిపై ఆధారపడి వుంటుందని ఈ వర్గాలవారు అంటున్నారు.

"ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం నాలుగు రోజులపాటు పాకిస్తాన్ నాయకులతో చర్చలు జరిపిన తర్వాత పాకిస్తాన్ వాదం వారికి నచ్చిందనీ, ఇండియా మంచి పొరుగుదేశంగా ప్రవర్తించి, పాకిస్తాన్ సమస్యలను, చిక్కులను గ్రహించవలసిందిగా నచ్చచెప్పగలదని ప్రపంచ బ్యాంకి తృప్తిచెందిందని" లాహోర్ విలేకరి తెలుపుతున్నాడు. సింధు నదీ జలాల సమస్య పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్య అని, పెక్కు సంక్షోభాలకు కారణం కాగలదని ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ గ్రహించాడని, పరిస్థితి తీవ్రతంగా పరిణమించకముందే పాకిస్తాన్‌తో ఒడంబడికకు రావలసిందని ఇండియాను కోరుతాడని ఈ విలేకరి తెలిపాడు.

ఈ చర్చలలో పాల్గొన్న పాకిస్తాన్ ఆర్థిక మంత్రి అంజాద్ అలీ పాకిస్తాన్ వాంఛలను సంతృప్తిపరచని ఎలాటి ప్రతిపాదనలను పాకిస్తాన్ ఆమోదించదని చర్చల సందర్భంలో అన్నట్టు, మరొక కరాచీ దినపత్రిక "ది మార్నింగ్ న్యూస్" లాహోర్ విలేకరి తెలుపుతున్నాడు.

న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య

న్యూయార్క్, జూన్ 16—"న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయంలో ఇండియా, పాకిస్తాన్‌లకు సింధునది జలాల ప్రాధాన్యం గురించి నొక్కి చెప్పింది.

"దాని ప్రాధాన్యం ఉభయ దేశాలకూ జాతీయ ప్రతిష్ఠకో, సరిహద్దులకో, వాదానికో, ప్రతివాదానికో సంబంధించిందికాదు. నేటి సంఘర్షణ నిజానికి లక్షలాది ప్రజల జీవిత సమస్యలకు సంబంధించి సింధు నది జలాలు భారత ఉపఖండంలోని వాయవ్య ప్రాంతాన్ని ఎడారిగా కాక, సారవంతంగా చేయగలిగినవి. ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒక విశాల ప్రాంతాన్ని సంయుక్తంగా అభివృద్ధిపరచడం ఉభయత్రా [illegible] ఈ సమస్య పరిష్కారం లాభదాయకం. అంతేకాక పైగా వారి కందరికీ ఈ నది జలాలు లభించే రీతిగా, న్యాయంగా, శాశ్వతంగా పరిష్కారం కావడం అంతకన్నా అతి ముఖ్యం." అని ఈ పత్రిక వ్రాసింది.

టెక్నికల్ క్వాలిఫికేషన్సు

ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయినా—తప్పినా, కాంపోజిట్ మేథమేటిక్సు ఉన్నా లేకపోయినా సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును.

హాస్టలు వసతి కలదు. ఆధునిక టెక్నికల్ లైబ్రరి అందుబాటులో ఉండును.
ఆడవారుకూడ చేరవచ్చును.

జూన్ 24 నుండి కాలేజి తెరువబడును.

ఒకరూపాయి మనియార్డరుద్వారా పంపి ప్రాస్పెక్టసు, అప్లికేషను ఫారములు పొందవచ్చును.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

పోస్టు బాక్సు నెం. 345, నాగేశ్వరరావు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ—2.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ పరీక్షలకు చేర్పు ఈకోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) వ్యయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. హాస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రైనింగు ఏర్పాటు చేయబడును. హాస్టలుకలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ఒకరూపాయి మనియార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మనియార్డరుకూపనుపై మీ పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
27, Swaminaicken Street, Chintadripet, Madras-2.
సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి 24-6-57 తేదీన తిరిగి తెరువబడును.

విద్యార్థులు
U. K. U. S. A.
ఇతర దేశములకు
ప్రయాణపు ఏర్పాట్లకు
ప్రపంచమంతటా అసోషియేట్ ఆఫీసులు కలిగిన
ట్రేడ్-వింగ్స్‌ను
సంప్రతించండి.
Tradewings (PRIVATE) LTD.
616, Abid Road Hyderabad,
Phone: 5646. Cable: TRAVEL

అమృకమైన సంజీవగుళికలు
బాలురకు నిత్యావశ్యకములు
కాసమస్ జ్వరమాత్రలు.
జింజిప్ జీర్ణవృద్ధికి, పిత్తశాంతికి.
క్రిమి జ్వరగ
బాలకి కాలరెక్సు
విరేచనమాత్రలు. కాలరా, అజీర్ణ భేదులకు.
తదితర మందులకై మాకు వ్రాయండి.
సంజీవగుళికలు-పళ్లపాడి
యునైటెడ్ కన్‌సరన్, మద్రాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

ప్రకటన

మద్రాసు, రీజినల్ డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ ఆఫీసు వద్ద 1957, జూన్ 18 తేదీన జరుగవలసిన వేలం అమ్మకము ఇందు మూలముగ రద్దుచేయడమైనది.

యస్. టి. సింగరాచారి,
అసిస్టెంట్ డైరెక్టర్ (డిస్పోజల్స్).

సంగ్రహ ప్రకటనలు

వేలం అమ్మకము

రాయచోటి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్,
డబ్ల్యు. నం. 509, రాయచోటి, కడప జిల్లా.
ఒక కొత్త బి. హెచ్. పి. కూపర్ ఆయిల్ ఇంజిన్ 10/11, ఒక సిమెంటు హోల్‌-బ్లాకు మెషిన్ మరియు ఓకు తుంపటం 30-6-57 తేదీన 4 గంటలకు రాయచోటి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ వారివల్ల వేలం వేయబడును.
సెక్రటరీ.

కావలెను

హయ్యర్ గ్రేడ్ ట్రయినింగు ప్యాసయిన ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు కావలెను. వెంటనే దరఖాస్తును పంపుకొనుచు ఒక కాపీ గుంటూరు నార్తు, డి. ఇ. ఒ. గారికిన్నూడ పంపు కొనవలయును. పాఠశాల 18-6-57 తేదీ ప్రారంభింపబడును. కరస్పాండెంటు,
సెంట్ క్జేవియర్స్ మిడిల్ స్కూల్,
ముట్లూరు. పి. ఒ. వయా చేబ్రోలు,
గుంటూరు జిల్లా.

తూర్పు గోదావరి జిల్లా, ధవళేశ్వరం పంచాయతీలో కౌంటరీ ఇన్‌స్పెక్టరుగా 45-2-85 స్కేలుపై పనిచేయుటకు అర్హతపొందిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులు 25-6-57 వరకు ఈ క్రింద సంతకము చేసినవారిచే తీసుకొనబడును.

సి. ధర్మారావు, బి.ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఏజంట్లు కావలెను

మా అందమైన బొమ్మల ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవం కల ఏజంట్లు కావాలి. మంచి కమీషన్. వివరాలకు: అజంతా ఆర్ట్ క్యాలెండర్ మాన్యు ఫాక్చరింగ్ కం., పో. బా. 255, మద్రాసు-1.

సవరణ

'ఆంధ్రప్రభ' జూన్ 16వ తేదీ ఆదివారం సంచిక 2వ పేజీలో వెలువడిన "అనంతలక్ష్మీ ఆయుర్వేద కళాశాల, వరంగల్లు" ప్రకటనలో దరఖాస్తులు చేరవలసిన తేది 20-6-57కి బదులు 25-6-57 అని చదువుకొనవలెను.

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 17—వేరుసెనగ పప్పు పుట్టి ధర రెడీ 166-00; సెనగనూనె 24 5/8 పా. రెడీ 16.12 జులై 15.84 ఆగస్టు 16.48. సెనగపిండి టన్నురేటు రెడీ 216, పీనట్సు 6-11-6, కోరమాండల్ 6-10-6. పత్తి 392పా. ముంగారి 140-0-0, పారస్ 145-0-0, లక్ష్మి 185-0-0, పత్తిగింజలు లక్ష్మి రూపాయికి 10 1/2పా, పారస్ 7 3/4 పా.

తెలంగాణా జిల్లాలలో బోద రోగ నివారణ

హైదరాబాద్, జూన్ 16—బోదరోగ నివారణకు తలపెట్టబడిన జాతీయ కార్యక్రమం క్రింద ద్వితీయ ప్రణాళిక కాలంలో తెలంగాణా ప్రాంతంలో మూడు వైద్యదళాలు ఏర్పాటు చేయబడుతాయి. తెలంగాణాలో నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్, కరీంనగర్ జిల్లాలు బోద రోగ ప్రాంతాలు. ఈ ప్రాంతాలలోనే వైద్యదళాలు ఏర్పాటు చేయబడుతాయి.

ఆంధ్ర ప్రాంతంలో ప్రథమ ప్రణాళిక కాలంలో రెండు సర్వే యూనిట్లు, ఒక బోద రోగ నివారణ దళం ప్రారంభింపబడినాయి.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు
1957 జూన్ 18, మంగళవారం

ప్రథమ కర్తవ్యం

అణ్వాయుధ విసర్జన సమస్యలపై అగ్రరాజ్యాల మధ్య జరుగుతున్న సంభాషణలలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ప్రదర్శిస్తున్న వైఖరులను బట్టి ఈ విషయంలో మొత్తం మీద పై రాజ్యాల చిత్తశుద్ధినే శంకించవలసి వస్తున్నది.

విమానాలలో నుంచి ఇతర దేశాల మిలిటరీ స్థావరాలను పరిశీలన చెయ్యడం విషయంలో నేమి, హైడ్రొజన్ బాంబు పాటవం పరీక్షల తాత్కాలిక విరమణ సందర్భంలో నేమి సోవియెట్ రష్యా ఒక అడుగు ముందుకు వేసిన కొద్దీ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు మరొక అడుగు వెనుకకు లాగుతున్నట్టు లండన్ సంప్రతింపుల ధోరణులు సూచిస్తున్నాయి.

మానవజాతి చావుబ్రతుకులకు సంబంధించిన ప్రధాన సమస్యలను గురించి ఆయుధ విసర్జన ఉపసంఘ సమావేశాలలో వ్యక్తమయ్యే దాధ్యతా రాహిత్యం మానవ సంక్షేమాన్ని కాంక్షించే వారికి, ఏపాటి అంతఃకరణ కల వారికైనా సంతాప కారణం కాక పోదు. బ్రిటిష్ కార్మిక పక్ష నాయకులు శ్రీ హఫ్ గెయిట్ స్కెల్, అనైరిన్ బెవన్‌లు కావించిన విమర్శలే చాలు పాశ్చాత్య అగ్రరాజ్య వైఖరులను అభిశంసించడానికి.

రెండు, మూడేళ్ల వరకు హైడ్రొజన్ బాంబు పాటవం పరీక్షలు పూర్తిగా ఆగిపోవాలనీ, ఈ విషయమై జరుగగల ఒడంబడిక షరతులు సక్రమంగా అమలు జరగడానికి ఒక కంట్రోల్ వ్యవస్థ నెలకొల్ప బడాలనీ మొన్నటి ఆయుధ విసర్జన ఉపసంఘ సమావేశంలో సోవియెట్ రష్యా ప్రతిపాదించింది.

ఒడంబడిక సక్రమంగా అమలు జరిగేట్టు చూస్తూ భద్రతా సంఘానికి, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి నివేదికలు సమర్పించడానికై ప్రత్యేక అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ సూచించాడు.

అణ్వాయుధాల సంపూర్ణ నిషేధంపై సమాధానం కుదరనప్పుడు, అణ్వస్త్రాల పాటవం పరీక్షలనైనా పూర్తిగా నిలిపివేయడానికి ఉభయ పక్షాలు సిద్ధంగా లేనప్పుడు, కనీసం రెండు మూడేళ్లపాటు వాని తాత్కాలిక విరమణకైనా సమ్మతించడం సహేతుకం.

ఆయుధ విసర్జనకు సంబంధించిన ఇతర సమస్యలన్నిటికంటె అణ్వాయుధాల నిషేధానికి విజ్ఞప్రపంచం అధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వడం సహజమే. బ్రిటిష్ కార్మిక పక్షం వామపక్ష నాయకుడు శ్రీ అనైరిన్ బెవన్ నుడివినట్టు అణ్వాయుధాల శకంలో యుద్ధం అవసరమా, కాదా అని నిర్ణయించేది ప్రభుత్వమే కాని ప్రజలు కారు; ప్రజా ప్రతినిధులు కారు. ప్రతీకార చర్యకు అవకాశం లేకుండా ప్రత్యర్థులపై హఠాత్తుగా అణ్వస్త్రాలను ప్రయోగించడం అవసరం కావడంచేత బహిరంగ చర్చలచే కాకుండా, రహస్య సమాలోచనల ద్వారా యుద్ధ ప్రకటనలు, అణ్వస్త్ర ప్రయోగాలు అనివార్యం కాగలవు. అందుచేత, శ్రీ బెవన్ సూచించినట్టు అణుయుగంలో పార్లమెంటులు, ప్రజా ప్రతినిధులు యుద్ధ నిర్ణయాధికారాన్ని కోల్పోయే అవకాశం కలదు.

అణ్వాయుధాలతో యుద్ధమే సంప్రాప్తమైన పక్షంలో స్వపక్ష పరపక్ష భేదం లేక సర్వనాశనానికి అది దారితీయగలదన్న విషయమై అనుమానంలేదు. అయితే యుద్ధం వరకుకూడా పోనక్కరలేదు, అణ్వస్త్రాల పాటవ పరీక్షలే మానవజాతిని, భావి సంతతులనుకూడా పీడించడానికి సమర్థమైనవని వైజ్ఞానిక లోకం ప్రకటించింది. మొదట అణ్వస్త్ర పాటవ పరీక్షల పీడనుంచి రక్షించుకొనడం ప్రపంచానికి ప్రథమ కర్తవ్యం. అందుచే, సోవియెట్ రష్యా ప్రతిపాదించిన తాత్కాలిక పరీక్షల విరమణకైనా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఒడంబడాలనీ, ఆయుధ విసర్జనకు సంబంధించిన ఇతర సమస్యలను దీనికి ముడిపెట్టరాదనీ అశేష ప్రపంచం ఆశిస్తున్నది.

నెవడాలో బెలూన్ నుంచి అణ్వస్త్రం ప్రేలుపు

తిరిగి రేపటికి వాయిదా

నెవడా, జూన్ 17—అణ్వస్త్ర పాటవ పరీక్ష ఫలితంగా అమెరికా నిన్నరాత్రి వాయిదా వేసిన బెలూన్ ప్రేలుడు రేపు ఉదయం 4-45 గంటలకు తాత్కాలికంగా నిర్ణయించ బడింది.

గాలి తీవ్రత ఎక్కువగా వున్నపుడు బెలూన్ నుంచి ప్రేల్చడం కష్టసాధ్యమని అణ్వస్త్ర పరిశీలక సంఘం అన్నది.

ప్రస్తుత పాటవ పరీక్షలలో ఈ నాల్గవ పరిశోధన 67 అడుగుల ప్లాస్టిక్ బెలూన్‌నుంచి 500 అడుగుల ఎత్తునుండి జరిపించ బడగలదు.

"సైనిక సంధుల సమర్థన హానికరం"

మౌలానా భషానీ విమర్శ

మౌలానా భషానీ నిన్న రాత్రి అవామీలీగ్ కౌన్సిల్ తీర్మానంపై వ్యాఖ్య చేస్తూ, మిలిటరీ ఒడంబడికలలో చేరిన దేశాలకు ఎన్నటికీ శాంతి వుండదని నొక్కి వక్కాణించాడు. సుహ్రావర్దీ విదేశాంగ విధానాన్ని సమర్థించినవారు తన ప్రకటనలోని సత్యాన్ని గుర్తించగలరని అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఈ గ్రహింపు ఇక 18 నెలలలోగా వస్తుంది. సవూదీ అరేబియా, సిరియా వంటి దేశాలు స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుండగా, పాకిస్తాన్ వంటి పెద్ద దేశం స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించకపోవడం విచారకరం, సిగ్గుచేటు. అదృష్టం మారినకొద్దీ నేను అభిప్రాయాలను మార్చుకొనే వాణ్ని కాను. అదే నాలో చిక్కు. నా పార్టీ ప్రభుత్వంలో వున్నా, ప్రతిపక్షంగా వున్నా నాకు ఫరవాలేదు.

"నేను అవామీలీగ్ కౌన్సిల్ ప్రథమదిన సమావేశం నుంచి వెళ్లిపోయిన తర్వాత విదేశాంగ విధానం తీర్మానంపై వోటు తీసుకోబడింది."

అవామీలీగ్ కౌన్సిల్ అభ్యర్థన మేరకు మీరు మీ రాజీనామాను ఉపసంహరించుకొంటారా? అని ప్రశ్నించగా, పరిస్థితి పరిశీలనకు రెండు నెలల కావాలని అన్నాడు.

తనతో సంప్రతించకనే కౌన్సిల్ తీర్మానాలు ఆమోదించిందని, కొందరు అధికారానికి వచ్చిన తర్వాత అవామీలీగ్ సిద్ధాంతాలనే విస్మరించారని అన్నాడు.

ఢాకా పత్రికా సంపాదకుని ప్యాస్‌పోర్టు జప్తు

భషానీని సమర్థించే బెంగాలీ దినపత్రిక "ఇత్తెహాద్" సంపాదకుడు కాజీ మహమ్మద్ ఇద్రిస్ ఇంటర్‌నేషనల్ ప్యాస్‌పోర్టును పోలీసులు నేడు స్వాధీనపరచుకున్నారు.

"ఇత్తెహాద్" అనవరతం సుహ్రావర్దీని, ముఖ్యంగా ఆయన విదేశాంగ విధానాన్ని విమర్శించే పత్రిక.

ఇటలీలో పో నదిలో వరదల ఉద్ధృతం

ఇప్పటికి పదిమంది మృతి: నూరు మందికి పైగా గాయలు

ట్యురిన్, జూన్ 17—ఇటలీ వాయువ్యభాగంలోని పోనదిలో పదం రోజులుగా ఏర్పడ్డ వరదలు పరిస్థితి అదుర్దాతో గమనించబడుతున్నది. ఈ వరదల మూలంగా యిప్పటికి పది మంది మరణించారు. నూరు మందికి పైగా గాయపడ్డారు.

పో నది గట్లు తెగి ప్రవహించే సూచన ఏదీ లేదని ఇటాలియన్ ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి అన్నాడు.

న్యూఢిల్లీ, జూన్ 14—1957 జూలై-డిసెంబర్ కాలంలో, కలకత్తా, బొంబాయి రేవులనుంచి రద్దు చేయబడిన సడ్డ్ మెన్నిల ఎగుమతి కోసం చిన్నకోటా ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. అని వాణిజ్య, పరిశ్రమలశాఖ ప్రకటిస్తోంది.

లైసెన్సులు ఇవ్వడం పద్ధతులు రేపు అధికారులవద్దనుంచి తెలుసుకోవచ్చు.

అస్సాంకు నూనె శుద్ధి కర్మాగారం

ఈ నెలలోనే తిరిగి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 17—ఇండియా ప్రభుత్వం బీహారులోని బరౌనిలో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు తాత్కాలికంగా చేసిన నిర్ణయం వచ్చే నెలలో కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్ ఏర్పాటు చేయగల సమావేశంలో పునఃపరిశీలన జరగనున్నది. ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వివరించడానికి అస్సాం ప్రభుత్వం ప్రతినిధులను, అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధులను కూడా ఆహ్వానిస్తారు.

అస్సాంలో లభ్యం కాగల క్రూడ్ ఆయిల్‌ను అస్సాం వెలుపల నెలకొల్పే నూనె కర్మాగారంలో శుద్ధి చేయాలని కేంద్రం చేసిన నిర్ణయంపై అస్సాం రాష్ట్రంలో ఏర్పడిన అసంతృప్తిని కాంగ్రెసు హైకమాండ్‌కు వివరించడానికిగాను ఇక్కడికి వచ్చిన అస్సాం కాంగ్రెసు ప్రతినిధి వర్గంవారు నేడు చేసిన ప్రకటనద్వారా పై విషయం తెలియవచ్చింది. వీరు నేటి ఉదయం మౌలానా ఆజాద్‌ను కలుసుకున్న తరువాత ఈ ప్రకటన చేశారు.

(తొలి వార్తలు 1 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్‌లో వరదల నిరోధం

(1 వ పేజీ తరువాయి)

గలదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వాసంతో వుంది.

"ఈ హైడల్ ప్రాజెక్టు ఇంద్రావతీ-గోదావరీ నది సంగమ స్థానానికి కిందుగా నిర్మించబడుతుంది. 6180 అడుగుల పొడవు, 175 అడుగుల ఎత్తు ఆనకట్ట నిర్మించబడుతుంది. ఈ విధంగా తయారయ్యే జలాశయం భారతదేశం మొత్తంమీద పెద్దదిగానూ, ప్రపంచంలో రెండవదిగాను వుండగలదు. ఈ జలాశయం కింద 555 చదరపు మైళ్ల భూభాగం మునిగిపోగలదు. ఇప్పటికి ప్రపంచంలోని పెద్ద రిజర్వాయర్ అమెరికాలోని "గ్రాండ్ కౌలీ రిజర్వాయర్."

"దీని నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు, జల విద్యుద్యంత్ర పరికరాలకు 20 కోట్లు ఖర్చుకాగలదు. ఈ ఆనకట్టకు 41 అడుగుల పొడవు 40 అడుగుల వెడల్పుగల 56 రేడియల్ గేట్లు గలతూములు వుంటాయి. వీటినుంచి 25లక్షల సెకూక్కుల వరకునీరు ప్రవహిస్తుంది ఈ ప్రాజెక్టు మొదటి దశలోనే విద్యుచ్ఛక్తి వుత్పత్తికి ఐదు జనరేటర్లు నెలకొల్ప బడుతాయి."

నాగార్జున సాగర్ కార్యక్రమం

భారత ప్రభుత్వం విదేశీ మారక నిలకర్యలను పొదుపు చేయడవల్ల ఇరిగేషన్, హైడల్ ప్రాజెక్టుల పనులు మందకొడిగా జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని శ్రీ నరసింగరావుగారన్నారు. ఆయన ఈ విషయమై చర్చిస్తూ, నాగార్జున సాగర రామగుండం ప్రాజెక్టుల కార్యక్రమాలు అవసరమైన యంత్రసామగ్రి దిగుమతిచేసుకొనడానికి ప్రభుత్వం అనుమతించిన విదేశ మారకం స్కేలు తక్కువగా వున్నందున ఈ ప్రాజెక్టు పనులు మంద కోడిగా సాగే అవకాశం వున్నది.

"ద్వితీయ ప్రణాళిక సమయంలో విద్యుచ్ఛక్తి పథకాలకు మాత్రం ఆంధ్ర ప్రాంతానికి అవసరమైన 113.4 లక్షల విదేశ మారకం అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మారకం మాత్రమే కేటాయించింది. తెలంగాణాలో విద్యుచ్ఛక్తి పథకాలకు 31.5 లక్షల విదేశ మారక ద్రవ్యం అవసరం. ఇదంతా మంజూరు కాలేదు.

"ఇరిగేషన్ పథకాలకు 153 లక్షల విదేశ మారక ద్రవ్యం అవసరం. దీని నింకా కేంద్రం మంజూరు చేయలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మాత్రం 50 లక్షల యంత్ర సామగ్రి కావాలి. కాని, కేంద్రం నాలుగు లక్షల 20 వేల రూపాయలు మాత్రమే మంజూరు చేసింది. ఈలాగే రామగుండం ప్రాజెక్టు పని కూడా దీని మూలంగా ఆగిపోతున్నది. కాని రాష్ట్ర ప్రభుత్వం విదేశ యంత్ర సామగ్రి స్థానంలో స్థానిక సాధన సామగ్రిని వాడి, పని నిలువకుండా కొనసాగించడానికి ఆలోచనలు జరుపుతున్నది."

చీఫ్ ఇంజనీర్ వివరణ

విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఆర్. సోమయాజులుగారు ప్రసంగిస్తూ, విదేశ మారకం చిక్కుల మూలంగా ఇరిగేషన్, హైడల్ ప్రాజెక్టులకు స్వదేశీ సామగ్రినే వాడాలని ఆలోచిస్తున్నదని, ఇనుము, ఉక్కు స్తంభాలకు మారు కరస్తంభాలను, హైటాన్స్‌మిషన్ టవర్సుకు దేశంలో తయారైన ఉక్కునే వాడాలని పబ్లిక్ వర్క్స్ శాఖ ప్రయత్నిస్తున్నదని అన్నారు.

వంశధార రిజర్వాయర్

హైదరాబాద్, జూన్ 17—వంశధార మీదుగా రిజర్వాయర్ నిర్మించడానికి ఒరిస్సా రాష్ట్రంలోని గుడారివద్ద ఒక కొత్త స్థలాన్ని పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలోనే పూనుకోగలదనీ, ఈ రిజర్వాయర్ వల్ల శ్రీకాకుళం జిల్లాలోని కొంతప్రాంతానికు ప్రయోజనం కలగనున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇరిగేషన్, పవర్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అన్నారు.

కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావుగారు సూచించిన ఈ కొత్త స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించడానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించిందని, అయితే ఈ పరిశీలన కయ్యే వ్యయం సుమారు మూడు లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే భరించాలని ఒరిస్సా ప్రభుత్వం పట్టుపట్టిందని మంత్రి అన్నారు.

కొత్త స్థలం పరిశీలన పూర్తి అయ్యేవరకు గొట్ట లేక సెన్నహైవద్ద ఆనకట్ట నిర్మించాలన్న ప్రతిపాదన నిలిపివుంచబడగలదని కూడా శ్రీ నరసింగరావుగారు అన్నారు.

శాంతియుతంగా దేశంలో మార్పులు

పారిశ్రామికులకు కేంద్ర మంత్రి శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 16—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ప్రసంగిస్తూ, ఉత్పత్తి, పంపిణీ, సంపదలు విల్వలు చేయడానికి సంబంధించిన కొత్త భావాలకు అనుగుణంగా పారిశ్రామిక వేత్తలు వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్తర బొంబాయిలో కొత్తగా నెలకొల్పిన ప్లాస్టిక్ ఫ్యాక్టరీకి మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో సంపదల అభివృద్ధికి తగినట్టుగా అధికోత్పత్తి అత్యవసరంగా జరగవలసి వుందన్నారు. కాని ఆలా అభివృద్ధి చెందే సంపదలు ఎవ్వరో కొందరు చేతులలోకి పోవడంకాక, దేశ ప్రజ లందరికీ సమానంగా పంపిణీ జరిగి, నిత్య జీవితావసర వస్తువులలో ఎవ్వరికి ఎలాంటి లోపం లేకుండా చూచుకోవలసి వుంటుందన్నారు. కనక ధన సంపాదన, అధికారాపేక్ష మాత్రమేకాక తదితర విషయాలను కూడా పారిశ్రామిక వేత్తలు మనసులో వుంచుకొని వ్యవహరించడం అత్యవసరమని హెచ్చరించారు.

ప్రయివేటు పారిశ్రామికులు త్వరితంగాను, నానాటికి హెచ్చుగాను అధికోత్పత్తి చేయాలని ప్రభుత్వం కోరుతున్నది కాని ధరలు మాత్రం సాధ్యమైనంత తక్కువ స్థాయిలో వుండి, సరుకుల నాణ్యం తగ్గకుండా వుండాలని కూడా ప్రభుత్వం పట్టుదలగా వుందన్నారు. తీవ్రమైన మార్పులు చేయాలని ప్రభుత్వం కోరడంలేదని, కాగా మార్పులు జరగడ మనేది మాత్రం తప్పనిసరి కనక, సాంఘిక సంక్షేమ దృక్పథంతో, కొన్ని లక్ష్యాలకు, ఆదర్శాలకు కట్టుబడి వుండి శాంతియుతంగా దేశంలో అవసరమైన మార్పులు కలిగించడంలో పారిశ్రామిక వేత్తల సహాయ సహకారాలను ప్రభుత్వం హృదయపూర్వకంగా కోరుతున్న దన్నారు.

ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక విధానాల పట్ల పూర్తి అసంతృప్తి పారిశ్రామికులలో వున్న సంగతి తనకు పూర్తిగా తెలుసునని కూడా శ్రీ దేశాయ్ చెబుతూ, ఇలాంటి అసంతృప్తికి అవకాశం లేకుండా, కొత్త లక్ష్యాలను సాధించడానికి అనువగు మెరుగైన పద్ధతులను, విధానాలను కనిపెట్టడంలో కూడా పారిశ్రామికుల సహాయ సహకారాలను ప్రభుత్వం కోరుతున్న దన్నారు. ప్రభుత్వం విధానాలు సరిగానే వున్నవనడానికి ఈ మధ్యను దేశంలో జరిగిన అధికోత్పత్తి తగిన నిదర్శనంగా వుందన్నారు.

మార్కెట్‌లో డబ్బుకు కటకటగా వుండడాన్ని గురించి కూడా దేశాయ్ ప్రస్తావిస్తూ, అందుకు ప్రభుత్వాన్ని నిందించి, విమర్శించి లాభం లేదన్నారు. డబ్బుకు కటకటగా ఉన్న కారణాన కూడా పరిశ్రమలు మరింత పట్టుదలగా పనిచేసి హెచ్చు సంపాదన చేయాలన్నారు. ఇండియాలోని కొందరు పారిశ్రామికులలో కానవస్తున్న గుత్తాధికార ధోరణులకు పూర్తి విముఖత్వాన్ని శ్రీ దేశాయ్ వ్యక్తం చేశాడు. ఇండియా వంటి బీద దేశంలో స్వార్థంతోకూడిన భావాలకు ఇక చోటు లేదన్నారు. పేదలకోసం త్యాగం చేయడానికి ధనికులు సిద్ధపడనప్పుడు, భవిష్యత్తులో వారు మరింతగా చిక్కులు ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు. పూర్వకాలపు యోచనలతో వ్యవహరించి లాభం లేదని, నేటి కాలపు పరిస్థితులకు అనుగుణంగా మార్పుచెంది, భవిష్యత్తుమీద దృష్టివుంచి కాలానికి తగినట్టుగా వ్యవహరించడం నేర్చుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ఈ ఫ్యాక్టరీ స్థాపనతో దేశంలో ప్లాస్టిక్ పరిశ్రమ పూర్తిగా అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని కూడా శ్రీ దేశాయ్ వ్యక్తంచేశారు. ఇతర దేశాలలోవలె ఇండియాలో ప్లాస్టిక్ పరిశ్రమ పూర్తిగా అభివృద్ధి చెందడం లేదన్నారు.

అంతకుముందు ఈ ఫ్యాక్టరీ చెయిర్మన్ శ్రీ రామదాస్ కిలాచంద్ ఒక అమెరికన్ కంపెనీతో కలిసి తామీ ఫ్యాక్టరీని ప్రారంభించామన్నారు. ప్లాస్టిక్ పరిశ్రమకు అత్యవసరంగా కావలసిన ఒక పిండి ఈ ఫ్యాక్టరీలో తయారుకాగల దన్నారు. ఈ పిండిని ఇంతవరకు విదేశాలనుంచి కోటి రూపాయలు చెల్లించి, 2,500 టన్నులు దిగుమతి చేస్తున్నారు. ఇకనుంచి ఈ పిండి దేశంలోనే సన్నయి కానున్నది.

డెన్మార్క్‌లో నెహ్రూ

(1 వ పేజీ తరువాయి)

అణుశక్తి పరిశోధన కేంద్రాన్ని ప్రొఫెసర్ నీల్స్ బోర్ ఆయనకు చూపించారు.

అనంతరం ఆయన వయోజన విద్యాకేంద్రాన్ని సందర్శించారు. విందులో పండిట్ నెహ్రూ నలుగురు విద్యార్థినులతో ఇంగ్లీషులో ప్రసంగించారు. ఈ కాలేజీ అధిపతి శ్రీ జోర్గిన్ జెస్సెన్ యిలా అన్నాడు:—

"ప్రపంచంలో నిజంగా స్వతంత్రమే వున్న ఒక మహత్తరదేశ ప్రతినిధి ఆయిన పండిట్ నెహ్రూ యిక్కడకు వచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఆయన ప్రారంభించిన ఈ సంప్రదాయాన్ని భావి తరాలవారు కొనసాగించగలరనే విశ్వసిస్తున్నాను.

డేనిష్ సహకారోద్యమం పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపిన పండిట్ నెహ్రూ నేటి సాయంత్రం బాకిల్డేల్‌లోని పాల సరఫరా కేంద్రాన్ని సందర్శించారు. ఇది విశిష్ట సహకార పద్ధతిపై సాగించబడుతున్నది. దాదాపు అరగంటసేపు ఆయన ఈ క్షేత్రాన్ని సందర్శించారు. ముఖ్యంగా జున్ను ఉత్పత్తి జరగడం ఆయన వీక్షించి, పెక్కు రకాలు రుచి చూశారుకూడా.

డెన్మార్క్‌లో ఉత్పత్తి అయ్యే పాలలో నాటికి 93 వంతులవరకు సహకార పాలకేంద్రాలకు పంపబడుతాయి. అనంతరం ఆయన మరొక వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ బడి పిల్లలు కొంతమంది ఆయనకు స్వాగతమిచ్చారు. ఒక ఆరేళ్ల బాలిక పండిట్ నెహ్రూకు పుష్పగుచ్ఛం బహూకరించింది.

పిమ్మట డెన్మార్క్‌లోని ప్రసిద్ధమైన రాస్కిడ్ కెథెడ్రల్‌ను ఆయన సందర్శించారు. ఇక్కడనే డెన్మార్క్‌లోని పెక్కుపురు రాజులకు ఖనన సంస్కారం జరిగింది.

నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం అక్కడనుంచి పండిట్ నెహ్రూ ప్రొఫెసర్ బోర్డ్ బసకు వెళ్లవలసి వున్నది. కాని ముందు హోటల్‌కు వచ్చి, అక్కడనుంచి వెళ్లాలని ఆయన సంకల్పించుకొన్నారు. దాంతో పండిట్ నెహ్రూ కారును చాలా వేగంగా నడిపి నిర్దిష్ట వేళకు ప్రొఫెసర్ బసకు వెళ్లవలసి వచ్చింది.

ప్రొఫెసర్ బోర్డ్, ఆయనసతీమణి, ముగ్గురు కుమారులు పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చారు. ఈయన పెద్ద కొడుకు కూడా అణుశాస్త్రజ్ఞుడే. రెండవకొడుకు సివిల్ ఇంజనీరు. మూడవ కొడుకు లాయరు.

ప్రత్యేకంగా బహూకరించబడిన భవనంలో వీరు బస చేస్తున్నారు. పండిట్ నెహ్రూతోపాటు డేనిష్ వ్యవసాయ శాఖామంత్రి, ఇండియా రాయబారి డేనిష్ ప్రధానికూడా వచ్చారు. పండిట్ నెహ్రూ వారందరితో కలిసి తేనీరు పుచ్చుకొన్నారు. తర్వాత అరగంటసేపటికి పండిట్ నెహ్రూ తనబసకు వచ్చారు. అక్కడ ఇండియా రాయబారి విందు చేశారు.

అంతకు ముందు 10 కార్యక్రమాలలో పాల్గొని అలసివున్నప్పటికీ పండిట్ నెహ్రూ ఇండియా రాయబారి తన గౌరవార్థం చేసిన విందులో దాదాపు ఒక గంటసేపు గడిపారు.

ప్రభుత్వోద్యోగుల సమేతంగా దాదాపు 300 మంది అతిథులు ఈ విందుకు హాజరైనారు.

పెక్కుమంది అతిథులతో పండిట్ నెహ్రూ ప్రసంగించారు. వీరిలో సోవియెటు రాయబారి కూడా వున్నారు.

తర్వాత పండిట్ నెహ్రూ డేనిష్ ప్రధాని ప్రయివేట్ బసకువెళ్లి కొంతసేపు విశ్రాంతి గైకొన్నారు. అక్కడనే ఆయన నేటి రాత్రి విందు చేస్తున్నారు.

"ప్రజా ధనం వినియోగంలో ధర్మచింత అవసరం"

—డాక్టర్ రాధాకృష్ణన్‌గారి ఉద్బోధ

బొంబాయి, జూన్ 15—భారతదేశం నేడొక విపత్కర పరిస్థితిలో పడిందని, భారతీయులు తమ సచ్ఛీలాన్ని నిరూపించుకోడానికి యిదొక అగ్నిపరీక్ష వంటిదని వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు నేడిక్కడ ప్రకటించారు.

సరైన నాయకులుంటే ప్రజలు దేశస్వభావాన్ని మార్చగలరని ఆయన అన్నారు. ప్రసిద్ధ సంస్కృత విద్వాంసుడు పండిట్ శుక్లాజీని సన్మానించడానికి ఏర్పాటు చెయ్యబడిన సభలో ప్రసంగిస్తూ ఆయన యిలా అన్నారు:—

"ప్రజా జీవనంలో విశుద్ధవర్తనం చాలా అవసరం. గ్రామపరిపాలనలో నేమి, ఫ్యాక్టరీల నిర్వహణలో నేమి, శాసనసభలలో నేమి, నిజాయితీ కావాలి. ప్రజా ధనాన్ని వినియోగించేటప్పుడు అది మనందరికీ చెందిన డబ్బుగా భావించుకోవాలి. ఈ సొమ్మును వినియోగించవలసిన వారందరు అది దుర్వినియోగం కాకుండ చూడాలి.

"ప్రజల మాటలకు, చేతలకు పొత్తు కుదిరినప్పుడే వారు దేశాన్ని పరివర్తితం చెయ్యగలుగుతారు.

"హైడ్రొజన్ బాంబువల్ల ఎన్నో విషమ పరిణామాలు కలుగుతాయి. ఇది అరిష్టదాయకం, వినాశకరం అనడంలో ఎట్టి సందేహంలేదు. అయినప్పటికీ దానివల్లనే భద్రత కలుగగలదని కొంత మంది ప్రముఖ రాజనీతిజ్ఞులు భావిస్తున్నారు."

సన్మాన సంఘం తరఫున వైస్-ప్రెసిడెంట్ 55,000 రూపాయలను ఆయనకు బహూకరించారు. సంస్కృతంలోను, గుజరాతీలోను ఆయన వ్రాసిన వ్యాసాలుగల సూడు సంపుటాలు కూడాఆయనకుబహూకరించబడినాయి. యు. పి. బెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర, మైసూరు ప్రాంతాలనుంచి 100మందికి పైగా సంస్కృత విద్వాంసులు ఈ సన్మానానికి హాజరైనారు.

ఇండియా వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

విజ్ఞాన పరిశోధనకే పండిట్ శుక్లాజీ తన జీవితాన్ని యావత్తు ధారపోశారని డాక్టర్ రాధాకృష్ణన్‌గారు జోహార్లు అర్పించారు.

16వ ఏటనుంచి పండిట్ శుక్లా ఆంధ్రదేశంలో పుట్టిన భారతీయ తత్త్వ శాస్త్రంలోను, సంస్కృత భాషలోను చాలా పరిశోధనలు చేశారు. కాశీ విశ్వవిద్యాలయంలోను, గుజరాత్ విద్యా పీఠంలోను, భారతీయ విద్యాభవన్‌లోను ఆయన 40 ఏళ్లపాటు సంస్కృతం ప్రొఫెసర్‌గా పని చేశారు.

ప్రధాని నెహ్రూ ఈ సందర్భంలో ఒక సందేశం పంపుతూ, పండిట్ శుక్లాజీ వంటి మహా విద్వాంసునికి సన్మానం జరగడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

పండిట్ శుక్లాజీ తనకు బహూకరించబడిన 55,000 రూపాయలు భారతీయ విజ్ఞానంలో పరిశోధనలకై వినియోగించబడుతుందని ప్రకటించారు.

అమ్మకం పన్ను చట్టం అమలు

18న హైదరాబాద్ వర్తకుల చర్చలు

హైదరాబాద్, జూన్ 16—తెలంగాణా అంతట వస్త్రాలపై హెచ్చు అమ్మకం పన్ను రేట్లను ఉపసంహరించుకోవాలనే కోరికను సాధించడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడానికి జూన్ 18వ తేదీన సికింద్రాబాద్‌లో హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని అన్ని వర్తక సంఘాల ప్రతినిధుల ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేయబడింది.

తెలంగాణాలో అమలులో వున్న అమ్మకం పన్ను రేట్లను, రాష్ట్రమంతటా వర్తింపజేయాలని కోరుతూ ఉభయ నగరాలలోని టోకు వస్త్ర వ్యాపారులు నిన్నటినుంచి వ్యాపారాన్ని నిలిపివేసి, హర్తాళ్ జరుపుతున్నారు. కరీంనగర్ జిల్లా టోకు వస్త్ర వ్యాపారులు కూడా హర్తాళ్‌లో చేరినారు.

ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టంక్రింద ఆంధ్ర ప్రాంతంలో వస్త్రాలపై అమలులో వున్న హెచ్చు అమ్మకం పన్ను రేట్లు తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయబడినాయి.

జర్నలిస్టుల వేతనాల బోర్డు నిర్ణయాలు

అమలు జరగకుండా సుప్రీంకోర్టుచే తాత్కాలికంగా నిలుపుదల

న్యూఢిల్లీ, 17—సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ శ్రీ సయ్యద్ జఫర్ ఇమాం వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల బోర్డు నిర్ణయాలు అమలు జరగడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ, ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్, శ్రీ రామనాథ్ గోయెంకా తరఫున దాఖలైన అర్జీపై నేడు తాత్కాలికంగా స్టే ఉత్తరువులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన విచారణ ఆగస్టు 26వ తేదీన జరగాలని కూడా నిర యించారు.

ఈ అర్జీతోపాటు, వేతనాల సంఘం నిర్ణయాలపై అప్పీలుకు రాజ్యాంగంలోని 136వ సూత్రం ప్రకారం అనుమతించాలని కూడా కోరుతూ ఈ అర్జీదారులే దాఖలు చేసిన మరొక అర్జీని కూడా ఆగస్టు 26వ తేదీనే విచారణకు కోర్టువారు నిర్ణయించారు.

ఈ అర్జీలను గురించి సుప్రీం కోర్టులో నేడు అరగంట సేపు విచారణ జరిగింది. ఇది చాలా ముఖ్యమైన, వివాదాస్పదమైన సమస్యగా వున్నందున, ఒక్క జడ్జి కంటె హెచ్చుమంది విచారణ జరపడం అవసరమనే అభిప్రాయాన్ని ఈ సందర్భంలో జడ్జి వ్యక్తం చేశారు. వేతనాల సంఘానికి విశేషమైన, తిరుగులేని అధికారాలను యిచ్చారని, దానివల్ల తమ వ్యాపార స్వేచ్ఛకు భంగం కలిగిందని అర్జీదారులు వాదిస్తున్నారు. అంతే కాదు. వేతనాల సంఘం నిర్ణయాలు ముగ్గురి వ్యతిరేకతతో నలుగురి ఆమోదంతో జరిగాయని సభ్యులు ప్రకటించిన విభిన్నాభిప్రాయాలను ప్రభుత్వం ప్రచురించలేదని కూడా అర్జీదారులు వాదిస్తున్నారు

వేతనాల సంఘం నిర్ణయాలపై అప్పీలుకు అవకాశాన్ని కోరుతూ పెట్టుకున్న అర్జీలో మద్రాసు వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌ను, ఇండియన్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌ను కూడా పార్టీలుగా చేర్చడానికి అర్జీదారు లంగీకరించారు. పార్టీలు అర్జీ పెట్టుకొనడానికి స్వేచ్ఛనుకూడా కోర్టువారు మంజూరు చేశారు.

జాయింటు కమిటీ చర్చల ప్రతిపాదన విరమణ

న్యూఢిల్లీ, జూన్ 14—వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలను అమలు జరపడంలో "ఏకాభిప్రాయానికి" రాగల అవకాశాలు కలవేమో పరిశీలించడానికిగాను పత్రికల యజమానుల ప్రతినిధులతోను వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులతోను ఒక కమిటీని నియమించడం సాధ్యపడదని తెలియవచ్చినట్టు ఇండియా ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఈ కమిటీ నియామకానికి చేసిన ఏర్పాట్లను రద్దుచేయాలని ఇండియన్, ఈస్టరన్ న్యూస్ పేపర్సు సొసైటీ అధ్యక్షుడు కోరినందున కమిటీ నియామకం సాధ్యపడదని తెలియవచ్చినట్టు ఈ ప్రభుత్వ ప్రకటనలో వివరణ జరిగింది.

ఈ సొసైటీ ప్రతినిధులు, వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రతినిధులు నిన్నను కార్మిక మంత్రి శ్రీ నందాతో సంయుక్త సమావేశమైనప్పుడు, ఈ కమిటీ నియామకం ద్వారా, నెల రోజులలో దాని నివేదికను పొందాలనే ఏకాభిప్రాయానికి వచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ ఒడంబడిక కుదిరిన తరువాత, సొసైటీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న శ్రీ యు. ఆచార్య కేంద్ర కార్మికమంత్రి కొక లేఖ వ్రాస్తూ, ఉభయులకు సంబంధించిన సమస్యలను పరస్పరం చర్చించుకొనడానికి కమిటీ నియామకం వల్ల ప్రయోజనం ఎంతమాత్రం వుండదని తమ సొసైటీ గట్టిగా విశ్వసిస్తున్నదని తెలియజేశారు. ఆ లేఖలో యింకా యిలా వ్రాశారు:

"ఈ మధ్యను మా సొసైటీ కార్యవర్గ సమావేశం బొంబాయిలో జరిగినప్పుడు, మా కష్టనష్టాలను ప్రభుత్వానికి నివేదించాలనే స్పష్టమైన నిర్ణయం జరిగినందున, ఆ పనికోసమే మేము ఢిల్లీకి వచ్చాము. అంతేకాదు, ఆ కార్యవర్గ సమావేశంలోనే ఒక లీగల్ కమిటీని కూడా నియమించి, వర్కింగ్ జర్నలిస్టుల చట్టం రాజ్యాంగ రీత్యా చెల్లుతుందా లేదా అనేది తెలుసుకొనడానికి అవసరమైతే అందుకు తగిన చర్యలు తీసుకొనడానికి తగిన అధికారంకూడా దానికి యివ్వడం జరిగింది."

పోతే వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులతో కలిసి పరస్పరం సుహృద్భావంతో సమస్యలను చర్చించుకొని, పరిష్కరించుకొనడానికై కమిటీ నియామకం జరగాలని కేంద్ర కార్మిక మంత్రి చేసిన సూచనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఆచార్య తన లేఖలో యిలా వ్రాశారు.

"ఈ కమిటీ ద్వారా జరిగే సమాలోచనల ఫలితాలు తెలుసుకొనేవరకు దావా వేయకుండా వేచివుండమని మా సొసైటీ సభ్యులను కోరడానికి వ్యవధి వుండగలదనే నమ్మకంతో ఆ కమిటీ చర్చలలో పాల్గొనడానికి మేము అంగీకరించాము. కాని ఆ వెంటనే, మా లీగల్ కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిందని, అప్పుడే సుప్రీం కోర్టులో దావా దాఖలైనదని మేము తెలుసుకున్నాం. ఆ దావాతో సంబంధాన్ని మా సొసైటీ వదులుకొనలేదు కూడా."

ఆహార పరిశోధన కేంద్రం

రాష్ట్రంలో ఈయేడు ప్రారంభం సంభవం

హైదరాబాద్, జూన్ 16—ప్రజారోగ్యానికి సంబంధించిన విషయాల గురించి ప్రజలలో ప్రచారం జరపడానికి ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో కేంద్ర ఆరోగ్య విద్యాసంస్థను (బ్యూరో) ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించబడింది. ఈ స్కీము ప్రకారం ఒక ఫిలిం లైబ్రరీ కూడా ఏర్పాటు చేయబడుతుంది.

రాష్ట్రంలో పుష్టికరమైన ఆహార పరిశోధనాలయాన్ని ప్రారంభించదలచారు. మద్రాసు రాష్ట్ర విభజనవల్ల ఆంధ్రలో పరిశోధనలు జరపడానికి అవకాశాలు లేకుండా పోయినవి. రాష్ట్రంలో ఈ సంవత్సరంలోనే పరిశోధనాలయం ప్రారంభించవచ్చునట.

దేశంలో శీత జ్వరం

కొన్ని చోట్ల ఉద్ధృతి, మరికొన్ని చోట్ల తగ్గుముఖం

మద్రాసు, జూన్ 16—తండియార్‌పేట ఐ. డి. ఆస్పత్రిలో నిన్నరాత్రి మరి యిద్దరు శీతజ్వరంవల్ల మరణించారు.

శనివారం అర్ధరాత్రివరకు మరి 21 మంది కొత్తగా చేర్చుకోబడ్డారు. 30 మంది పంపివేయబడ్డారు. 200 మందికి ఔట్ పేషెంటు వార్డులో చికిత్సచేయబడింది.

మరణించిన వారిలో ఒకరు అమింజికరేవారు, రెండవవారు తండియార్‌పేట వాస్తవ్యులు.

నేడు జనరల్ ఆస్పత్రిలో 20 మందికి చికిత్స చేయబడింది. నేడు తండియార్‌పేట ఆస్పత్రిలో ఎనిమిది మంది చేర్చుకోబడ్డారు 31 మంది విడుదల చేయబడ్డారు.

కలకత్తాలో ఆరుగురి మరణం

ఆదివారం రాత్రితో అంతమైన 24 గంటలలోను కలకత్తాలో ఆరుగురు శీతజ్వరంతో మరణించారు. దీనితో మూడు వారాలుగా యిక్కడ శీతజ్వరం ప్రారంభమైనప్పటినుంచి మరణించిన వారిసంఖ్య 84.

హజ్‌యాత్రకు పోతున్న ఒకబర్మా ముస్లిం శీతజ్వరంతో బాధపడుతున్నందున క్వారంటైన్‌లో వుంచబడ్డాడు.

ఢిల్లీలో తగ్గుదల

ఢిల్లీలో శుక్రవారంకన్న శనివారం శీతజ్వర రోగులసంఖ్య చాలతగ్గింది. శుక్రవారంనాడు ఈ రోగులసంఖ్య 5291 కాగా. శనివారంనాడు 4078, అంటే 1213 తగ్గింది. శనివారం వరకు ఈ జ్వరం తగిలిన వారి సంఖ్య 53,800.

యూనియన్ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ భారత్ సేవక సమితి వారు ఢిల్లీలో నడుపుతున్న కొన్ని డిస్పెన్సరీలను పరిశీలించారు. ఆయన వెంట హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ డాకర్ ఎం. ఎస్. చారీ వున్నారు.

బొంబాయికి బంగీల బుకింగు తిరిగి ప్రారంభం

బొంబాయికి బంగీల బుకింగు సోమవారం జూన్ 17వ తేదీనుంచి ప్రారంభం కాగలదని బొంబాయి పోస్టుమాస్టర్ జనరల్ నేడు ప్రకటించారు.

తపాలాఫీసులలో సిబ్బంది అనుకున్న విధంగా హాజరు రాకపోయినప్పటికీ, ప్రజలు అసౌకర్య పడుతున్నందున బంగీలబుకింగు చేయడానికి నిర్ణయించబడిందని అన్నారు.

తిరువేంద్రంలో 1,400 మందికి శీతజ్వరం

తిరువేంద్రంలో 1,400 మందికి శీతజ్వరం సోకిందని నేటి సాయంకాలం అధికార రీత్యా చేరిన అంకెలను బట్టి తెలుస్తున్నది.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ లెక్కలను బట్టి తిరువేంద్రంలో ఇంతవరకు శీతజ్వరం తగిలిన వారి సంఖ్య 5,000 కు పైగా.

కరాచీలో శీతజ్వరం ముమ్మరం

కరాచీ నగరంలో శీతజ్వరం మరింత విజృంభించింది. శనివారంనాడు కొత్తగా 500 మందికి తగిలింది.

ఇంతవరకు పాకిస్తాన్ రాజధానిలో ఈజ్వరం తగిలినవారి సంఖ్య 1,500. జ్వరం అట్టే వుధృతంగా లేదని ఆరోగ్యశాఖాధికారులు అంటున్నారు.

న్యూజీలాండులో టీకాలమందు తయారీ

వెల్లింగ్టన్, జూన్ 16—ఆస్ట్రేలియన్ కామన్‌వెల్త్ సీరం లేబరేటరీస్‌వారు ఇక కొన్ని వారాలలో శీతజ్వరం టీకాల మందును న్యూజీలాండ్ ప్రభుత్వం ఆరోగ్యశాఖకు అందజేస్తారని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

ఆసియాలో వ్యాపించిన శీతజ్వరం న్యూజీలాండ్‌లోవ్యాపించకుండానివారించడంకోసంన్యూజీలాండునుంచి వచ్చిపోయేవారికి ఈ టీకాలు వేయబడుతాయి.

ఆయుర్వేద వైద్యం

పేదలకు అందుబాటులో కలదట

ఒంగోలు, జూన్ 12—ఒంగోలు తాలూకా, అద్దంకిలో శ్రీ కోట లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన ఆయుర్వేద వైద్యుల మహాసభ జరిగింది. శ్రీ కవిరాజమోహన్ గారు మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు టి. యస్. మూర్తి, టి. సుబ్బయ్యగారలు ఆయుర్వేద వైద్య విధానమును గురించి ఉపన్యసించారు.

సాయంకాలం శ్రీ వరుల శేషగిరిరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ కవిరాజ మోహన్‌గారు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యం, బీదలకు అందుబాటులో వున్నదని, ఈ వైద్య విధానం తోను, వైద్య వృత్తిలోగల లోపాలను, సరిదిద్దుట సులభమని, ప్రజల సహకారంతో కృషి చేసినచో, ఈ విధానం బీదలకు లాభకారి కాగలదని చెప్పారు.

మలయాలో భారతీయ కమ్యూనిస్టులు

అత్యవసర పరిస్థితి పరంగా 107 మంది నిహతులైనారట

కౌలాలంపూర్, జూన్ 15—తొమ్మిది సంవత్సరాల క్రితం మలయాలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన తర్వాత 107 మంది 'భారతీయ కమ్యూనిస్టు విప్లవకారులు' బ్రిటిష్ సైనికులచే పరిమార్చబడ్డారని నేడు యిక్కడ వెలువడిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

మలయాలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన పిమ్మట 226 మంది భారతీయులు దౌర్జన్యవాదులచేతిలో తమ ప్రాణాలను కోల్పోయినారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఈ విచిత్రం అగస్టు 31 వ తేదీని మలయా స్వతంత్రరాజ్యంగా అవతరించనున్నందున ప్రభుత్వం, విప్లవకారులు కూడా "ఏం జరుగుతుందో చూదా"మన్న వైఖరినే అవలంబించినట్లు కనిపిస్తుంది.

ఇండొనీసియాకు నేషనల్ కౌన్సిల్

ప్రెసిడెంట్ సుకర్నో అధ్యక్షతను ఏర్పాటు

జకార్తా, జూన్ 15—ప్రెసిడెంట్ సుకర్నో అధ్యక్షతను ఒక నేషనల్ కౌన్సిల్ ఏర్పాటు చెయ్యబడ్డదనీ, ఈ కౌన్సిల్ మంత్రివర్గానికి అన్ని విషయాలలోను సలహాలను యిస్తూ వుండగలదనీ, ఇండొనేసియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కొన్ని మార్పులు చేసినపిదప ప్రెసిడెంట్ సుకర్నో అందజేసిన కౌన్సిల్ సభ్యుల జాబితాను మంత్రివర్గం ఆమోదించింది.

ఈ సమావేశానికి ప్రెసిడెంట్ సుకర్నో హాజరైనారు. మాజీ విదేశాంగ మంత్రి శ్రీ రస్లాన్ అబ్దుల్‌గని కౌన్సిల్‌కు కార్యదర్శిగాను, ఉపాధ్యక్షుడుగాను వుంటారు.

45 మంది సభ్యులుగల ఈ కౌన్సిల్‌లో లిష్టు, కమ్యూనిస్టు పార్టీలకు ఎక్కువమంది ప్రతినిధులు కలరు.

ప్రొఫెసర్ మహలనోబిస్ చైనా ప్రయాణం

కలకత్తా, జూన్ 17—ప్రొఫెసర్ పి. సి. మహలనోబిస్, ఇండియా గణాంకశాఖ డైరెక్టర్ గత రాత్రి యిక్కడనుంచి బయలుదేరి పెకింగ్ వెళ్లారు. చైనాలో ప్లానింగ్, గణాంకశాఖ ఏర్పాట్ల వగైరాల సమన్వయను పరిశీలించి ఇండియా ప్రభుత్వానికి తన నివేదికను అందజేస్తారు. ఇండియాలో జరుగుతున్న శాంపిల్ సర్వేలను గురించి తాను చైనా వారికి తెలియ[illegible]

ఢిల్లీ, జూన్ 14—రాజస్థాన్ కూడా [illegible] అల్వార్‌జిల్లాలోని [illegible] రాగిగనులలో ఎంత శాతం రాగి లభ్యం [illegible] పరిశీలించడానికి భారత భూగర్భ పరిశోధనా శాఖ సిఫార్సు చేసింది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఎస్. ఎం. టెక్నికల్ కాలేజి
(గవర్నమెంట్‌చే రికగ్నైజు కాబడింది)

ఇంటర్, ఎస్.ఎస్.ఎల్.సి. (స్త్రీలు, పురుషులు) అభ్యర్థులకు డిప్లమో అండ్ సర్టిఫికెట్ కోర్సు. (గవర్నమెంట్ స్కాలర్‌షిప్, రైల్వే కన్సెషన్ లభించును.)

1. (ఏ) టెలిగ్రఫీ (బి) టెలిఫోన్ ఆపరేటర్ (పోస్టల్ అండ్ రైల్వే స్టాండర్డ్) (సి) వైర్‌లెస్ టెలిగ్రఫీ, (డి) రేడియో సర్వీసింగు & ఇంజనీరింగు.
2. ఇంజనీరింగు (మద్రాసు గవర్నమెంటు పరీక్ష 1957—58) (ఏ) స్పెషల్ గ్రూప్ సర్టిఫికెట్‌కోర్సు (ఎల్.సి.ఇ.తో సమానమైనది.) (బి) ఓవర్‌సీర్ అండ్ డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సు ఉద్యోగములు తప్పక దొరుకును.

సీట్లు పరిమితం: ప్రవేశం 24-6-57 నుంచి వివరములకు: 25 న.పై. స్టాంపులతో వ్రాయుండి

ప్రిన్సిపాల్, ఎస్. ఎం. టెక్నికల్ కాలేజి.
(గవర్నమెంట్‌చే రికగ్నైజు కాబడింది)
హెడ్డాఫీసు: మధురై. లేదా బ్రాంచి: 15/17, వి. హెచ్. రోడ్డు, కోయంబత్తూరు.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, సూళూరుపేట తాలూకా, వేణుంబాక పంచాయితీబోర్డు ప్రెసిడెంటు వారిచే యీ క్రింద సుదహరించిన పనులకు సీలు వేయబడిన టెండర్లు 1957 సంవత్సరం జూన్‌నెల 24 వ తేది సాయంత్రము 4 గంటల వరకు పంచాయితీ ఆఫీసునందు తీసుకొనబడును. తదితర విషయములు ఆఫీసు పని చేయు కాలమునందు తెలుసుకొనవచ్చును. టెండర్లు ఆ దినము 5 గంటలకు తెరువబడును.

పనుల వివరము:—

1. మిట్టపాలెం నుండి, మాలవాడ వరకు మిట్టపాలెం వద్ద కల్‌వర్టు కట్టి రోడ్డు వేయుటకు ఎస్టిమేటు మొత్తము రు. 2,225-0-0 చెల్లింపవలసిన డిపాజిట్టు రు. 111-4-0
2. పచ్చిక దిబ్బనుండి గ్రామ చావడి వరకు కాపు వీధి రోడ్డు వేయుటకు రు. 400-0-0 రు. డిపాజిట్టు 20-0-0
3. బంగారంపేట నడివీధిలో యుండు గుంట పూడ్చుటకు రు. 1,600-0-0 రు. డిపాజిట్టు 80-0-0
4. మోదుగులపాళెం గ్రామ వీధి రోడ్డు వేయుటకు రు. 400-0-0 డిపాజిట్టు రు. 20-0-0

వేణుంబాక, 14-6-57
పూండ్ల వెంకటసుబ్బయ్య, ప్రెసిడెంటు పంచాయితీ.

అయిదేళ్లలో అశ్వాన్ ఆనకట్ట నిర్మాణం

సూయజ్ కాల్వపై రాబడి అంతా అందుకే వినియోగించబడగలదనీ అలిసబ్రీ ప్రకటన

కయిరో, జూన్ 16—సూయజ్ కాల్వనుంచి ఈజిప్టుకు లభించే ఆదాయం ఈజిప్షియన్ విప్లవ నాయక సంఘం తలపెట్టిన ప్రణాళిక లన్నిటిలోను ముఖ్యమైన అశ్వాన్ ఆనకట్ట నిర్మాణానికే వినియోగించబడగలదని ప్రెసిడెంట్ నాజర్ రాజకీయ సలహాదారు వింగ్ కమాండర్ ఆలీ సబ్రీ నేడు అన్నాడు.

తన నియోజక వర్గంలో జరిగిన ఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సబ్రీ ఇంకా ఇలా అన్నాడు:

"సూయజ్ కాల్వలో నౌకల రాకపోకలపై మాకు సాలీనా లభించే రుసుము 1,60,00,000 ఈజిప్షియన్ పౌండ్లు వుండగలదని క్రిందటి సంవత్సరం ఆదాయాన్ని బట్టి అంచనా వేస్తున్నాము. ఒక వేళ నౌకల ప్రయాణాలు, దానితో మా రాబడీ కూడా ఇంకా హెచ్చవచ్చు.

"అయితే సాలీనా కనీసంలో 1,60,00,000 పౌండ్లు (ఈజిప్షియన్) రాబడి తప్పదనే అనుకొంటున్నాము. ఈ రాబడి అంతా అశ్వాన్ ఆనకట్ట నిర్మాణానికే వినియోగించబడగలదు.

"అయిదు సంవత్సరాలలో దీని నిర్మాణం పూర్తి కాగలదు. దీనితో వ్యవసాయానికి యోగ్యమైన భూమి ఎక్కువ కాగలదు. చిన్న రైతుల మధ్య అది పంచిపెట్టబడగలదు కూడా.

"ఆనకట్ట నిర్మాణానికి అవసరమైన పరిశీలన అంతా పూర్తి అయింది. వచ్చే సంవత్సరంలో నిర్మాణం ప్రారంభం కాగలదు. ఆనకట్ట నిర్మాణంవల్ల సుమారు 20 లక్షల యకరాల భూమి సేద్యానికి రాగలదు. ఇటీవల కనుగొనబడిన పెట్రోలు గనులనుంచి లభ్యమయ్యే పెట్రోలు రెండు సంవత్సరాల వరకు మన అవసరాలు తీర్చగలదు."

"సూయజ్ కంపెనీతో చర్చలకు అవకాశం లేదు"

కయిరో, జూన్ 15—లోగడ సూయజ్ కెనాల్ కంపెనీగా వ్యవహరించిన సంస్థకు ఇప్పుడు న్యాయరీత్యా ఏ ప్రతిపత్తి లేదనీ, కాగా తన వాటాదారుల తరఫున రాయబారాలు జరిపే అధికారం దీనికి ఏమీ లేదనీ ఈజిప్షియన్ ప్రభుత్వ ఆర్థికమంత్రి కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

ఇక వాటాదారుల సమస్యా పరిష్కారం సంగతి సూయజ్ కాల్వను జాతీయం చేసిన శాసనంలోనే పేర్కొనబడ్డదనీ, ఆ పత్రాన్ని ఈజిప్టు మిత్రరాజ్య సమితివద్ద వుంచబడ్డదని అన్నాడు.

సూయజ్ కాల్వ కంపెనీకి, ఈజిప్షియన్ ప్రభుత్వానికి మధ్య ముఖాముఖి రాయబారాలు ఏర్పాటుచేయవలసినదిగా ఫ్రెంచి ప్రభుత్వం సమితి సెక్రటరీ-జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌ను కోరినట్లు వ్యాపించిన వార్తలనుగురించి పత్రికా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ పై విధంగా అన్నాడు.

సూయజ్ కాల్వలో తొలి ఫ్రెంచి నౌక

సూయజ్, జూన్ 16—పైకార్డన్ అనే ఫ్రెంచి నౌక నేడు సూయజ్ కాల్వలు ప్రవేశించింది. రాథర్‌డామ్‌కు వెళ్లే ఈ నౌక ఏజంట్లు స్టర్లింగ్‌లో చెల్లించారు. గత నవంబర్‌లో ఆంగ్లో-ఫ్రెంచి దాడికి పిమ్మట సూయజ్ కాల్వలో ఫ్రెంచి నౌక పయనించడాని కిదే మొదలు.

న్యూఢిల్లీ, జూన్ 14—దేశంలోని ఉపాధి కల్పనా కార్యాలయాలలో 1957 జనవరి—మార్చి మధ్యకాలంలో రిజిస్టరయినవారు 97,441. వీరిలో 13,074 మందికి కార్యాలయం ఉపాధి కల్పించింది. ఇంతకు ముందటి త్రైమాసిక పక్షంలో రిజిస్టరయిన వారు 103769. ఉద్యోగం పొందినవారు 13889.

కయిరోలోని జోర్డాన్ ఎంబసీ మూసివేత

అమ్మాన్, జూన్ 16—జోర్డాన్ రాయబారిని ఈజిప్టు బహిష్కరించినందుకు ప్రతిచర్యగా కయిరోలోని తన రాయబారి కార్యాలయాన్ని మూసివేసి, సిబ్బందిని ఉపసంహరించుకొనడానికే జోర్డాన్ ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని జోర్డాన్ విదేశాంగ మంత్రి సమీర్ రిఫాయ్ నేటి రాత్రి ప్రకటించాడు.

నాలుగు గంటలపాటు మంత్రివర్గం సమావేశం జరిపిన పిదప శ్రీ రిఫాయ్ ప్రసంగిస్తూ, "ఈ చర్య మూలంగా ఉభయ దేశాల రాజకీయ సంబంధాలు తెగతెంపులైనట్లు భావించరాదు" అని అన్నాడు.

ఈ సమావేశానికి హుస్సేన్ రాజు కూడా హాజరైనాడు. సమావేశం ముగియకుండానే వెళ్లిపోయాడు.

జూన్ 10 వ తేదీని అమ్మాన్‌లోని ఈజిప్షియన్ మిలిటరీ అధికారి మేజర్ ఫౌద్‌హిలాల్, జెరూసలెంలోని ఈజిప్షియన్ కాన్సల్ అబ్దుల్ అజీజ్‌లు అనభిలషితులని జోర్డాన్ ప్రభుత్వం ప్రకటించింది. మేజర్ హిలాల్‌ను తక్షణమే ఉపసంహరించుకోవలసినదని కోరింది.

మేజర్ హిలాల్ రెండు రోజులకు పూర్వం కొందరు జోర్డాన్‌లోని ఉద్యోగులను హత్య చెయ్యవలసినదిగా ఒక జోర్డానియన్‌కు చెప్పడానికి యత్నించాడని ప్రభుత్వ ప్రకటన ఆరోపించింది.

జోర్డాన్ శాంతి భద్రతలకు ప్రమాదకరమైన ఇతర వ్యవహారాలలో కూడా మేజర్ హిలాల్ జోక్యం పెట్టుకొన్నాడని ఈ ప్రకటన సూచించింది.

ఆ రోజుననే కయిరోలోని జోర్డాన్ రాయబారి అబ్దుల్ మునిం ఎల్ రిఫాయ్‌ని వెంటనే ఉపసంహరించుకోవలసినదిగా ఈజిప్టు జోర్డాన్‌ను కోరింది.

కయిరోలోని జోర్డాన్ రాయబారి, జోర్డాన్ విదేశాంగ మంత్రి శ్రీ సమీర్ రిఫాయ్ సోదరుడు.

నేటి ఉదయం జోర్డాన్ ప్రభుత్వం జోర్డాన్ యుద్ధ తంత్ర కార్యాలయానికి చెందిన ఇద్దరు మాజీ ఉద్యోగులు ఈజిప్షియనులను జోర్డాన్ వ్యవహారాలలో జోక్యం పెట్టుకోవలసినదిగా కోరుతూ కుట్ర చేసినట్లు నిరూపించే ఒక ఈజిప్షియన్ రహస్యపత్రాన్ని ఫొటో తీసిన కాపీలు పత్రికలకు అందజేసింది. జనరల్ ఆలీ హియారీ, జనరల్ ఆలీ నువార్ అనే ఆ యిద్దరు సైనికోద్యోగులకు ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జోర్డాన్ విషమ పరిస్థితి ఏర్పడి నపుడు సిరియా రాజకీయాశ్రమం ఇచ్చింది.

జోర్డాన్‌లోని ఇటీవలి సంప్రతింపులలో మేజర్ హిలాల్ జోక్యం పెట్టుకున్నాడనే ఈ పత్రంలో ఆరోపింపబడింది.

జోర్డాన్‌కు ఆర్థిక సహాయం

సిరియా, ఈజిప్టుల నిరాకరణ

డమాస్కస్, జూన్ 16—ఐసెన్‌హోవర్ ప్రణాళికపట్ల జోర్డాన్ పూర్తిగా మొగ్గుదల చూపడంపట్ల ఆక్షేపణగా బ్రిటిష్ సహాయం స్థానే అరబ్ రాజ్యాలు వాగ్దానం చేసిన సహాయంలోని తమ వంతు మొత్తాన్ని చెల్లించడానికి సిరియా, ఈజిప్టులు రెండూ నిరాకరించాయని ఇక్కడి అధికార వర్గాల వారిద్వారా నేడు తెలియుచున్నది.

జోర్డాన్ కొత్త వైఖరి ఈజిప్టు, సవూదీ అరేబియా, జోర్డాన్, సిరియాలు గత జనవరిలో సమావేశమైనపుడు నిర్ణయించుకొన్నట్లుగా ధర్మ నిష్పక్షపాతమైన తాటస్థ్య విధానానికి భిన్నంగా వుందని ఈ వర్గాలవారు అన్నారు.

ఈ సమావేశంలోనే జోర్డాన్‌కు సాలీనా 1,25,00,000 స్టర్లింగ్ చెల్లించడానికి ఈజిప్టు, సిరియా, సవూదీ అరేబియాలు అంగీకరించాయి.

జోర్డాన్ 'ధర్మ నిష్పక్షపాతమైన తాటస్థ్య విధానాన్ని' అనుసరిస్తేనేగాని తమ వంతు సహాయం మొత్తం 75,00,000 పౌనులు చెల్లించమని సిరియా, ఈజిప్టులు రెండూ జోర్డాన్‌కు తెలియజేశాయి కూడా.

సిరియా నిర్ణయాన్ని రక్షణ మంత్రి శ్రీ ఖలీద్ ఆల్ అజమ్ ప్రకటిస్తూ, సవూద్, హుస్సేన్ రాజులు ఇటీవల చేసిన సంయుక్త ప్రకటనను తీవ్రంగా విమర్శించాడు.

తాము ధర్మనిష్పక్షపాతమైన తాటస్థ్యాన్ని అనుసరిస్తామని వారు ప్రకటించినది సిరియా, ఈజిప్టులను ఆ సహాయం చెల్లించేటట్లు చెయ్యడం కోసం వేసిన ఎత్తు అనీ, సిరియా, ఈజిప్టులు ఈ వంచనకు లోబడి, సహాయాన్ని చెల్లించబోవని ఇతడు అన్నాడు.

సవూద్ రాజును బాహాటంగా విమర్శించడానికి తొలిసారిగా పెద్దపెద్ద సిరియన్ రక్షణ మంత్రి సవూదీ అరేబియా రాజు ఇటీవల పశ్చిమ ఆసియాలో అమెరికాకు అనుకూలంగా తోడ్పాటు సమకూర్చడానికి యత్నిస్తున్నాడని విమర్శించాడు.

హుస్సేన్, సవూదీ రాజుల ప్రకటనలు కయిరో సమావేశంలో జరిగిన ఒడంబడికల ప్రసక్తే లేదనీ, వారి ఉభయుల మధ్య జరిగిన రహస్య ఒడంబడికల విషయం కూడ ఆ ప్రకటనలో లేదని సిరియన్ మంత్రి అన్నాడు.

1600 మంది ఆఫ్రికనుల అరెస్టు

డర్బన్‌లో అక్రమంగా ప్రవేశించిన సందర్భంలో

జోహాన్స్‌బర్గ్, జూన్ 15—ఆఫ్రికనుల కోసం నిర్దేశించబడిన ఒక మునిసిపల్ శిబిరంపై డర్బన్ పోలీసులు దాడి జరిపి 1,600 మంది ఆఫ్రికనులను నేడు అరెస్టు చేశారు.

అనుమతి లేకుండా డర్బన్ ప్రాంతంలో పనిపాటులు చూసుకోడానికై ఆఫ్రికనులు అక్రమంగా ఎగబడకుండా వారించడానికి ఈ దాడి జరిగింది. డర్బన్‌లో నౌకరీల సంఖ్యను మించే ఇప్పటికి ఆఫ్రికనులకు అనుమతి ఇవ్వబడింది.

ఈ అరెస్టుల సందర్భంలో ఎట్టి సంఘర్షణలు జరగలేదు.

సోవియెట్ నాయకులు మాస్కోకు పునరాగమనం

లండన్, జూన్ 14—సోవియెట్ నాయకులు మార్షల్ నికొలాయ్ బుల్గానిన్, నికిటా కృశ్చెవ్‌లు ఫిన్లండ్ పర్యటన పూర్తిచేసుకొని నేడు రైలులో మాస్కోకు తిరిగి వచ్చినారని మాస్కో రేడియో వెల్లడించింది.

అణ్వస్త్ర పరీక్షల విరమణ:

సోవియెట్ సూచనను బ్రిటన్ ఆమోదించాలని అనైరిన్ బెవన్ విజ్ఞప్తి

డన్‌కాస్టర్, జూన్ 15—రెండు మూడేళ్లవరకు ఎవరూ అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపరాదని లండన్‌లో సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశంలో సోవియెట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను బ్రిటిష్ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని బ్రిటిష్ లేబర్‌పార్టీలోని వామ పక్ష నాయకుడు శ్రీ అనైరిన్ బెవన్ నేడిక్కడ విజ్ఞప్తి చేశాడు.

యార్క్‌షైర్ బొగ్గుగని పనివారి వార్షిక మహాసభలో ఉపన్యసిస్తూ శ్రీ బెవన్ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"అణ్వస్త్ర మహా యుద్ధం రాకుండా నివారించాలని మనంతగా ఆత్రపడుతున్నవారు మరెవరూ లేరు. అందుచేత, బ్రిటన్ ప్రభుత్వం సోవియెట్ సూచనను వెంటనే ఆమోదించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

"పది హైడ్రోజన్ బాంబులను ఎవరైనా బ్రిటన్‌మీద వేస్తే అది పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది. అప్పుడు మన దేశంలో నల్లగా మాడిపోయిన భూమి, కొండలు మాత్రమే మిగులుతాయి.

"మనం కామన్సు సభలో బ్రిటన్ యుద్ధం ప్రకటించాలా, వలదా అనే విషయమై కొన్ని రోజులపాటు వాదోపవాదాలు జరిపి, మొత్తం మీద యుద్ధం చేయడానికే నిర్ణయం జరిగి జరగడంతో శత్రు దేశంనుంచి ఒక అణ్వస్త్రం అమాంతంగా వచ్చి మన దేశంపై పడుతుంది.

"హైడ్రోజన్ బాంబు యుద్ధ ప్రకటన అధికారాన్ని ప్రజల చేతులనుంచి లాగివేసుకున్నది. ఇంతకుపూర్వం అయితే, ఒక దేశం యుద్ధానికి దిగాలా, వలదా అనే విషయాన్ని దాని ప్రజలు నిర్ణయించేవారు.

"ప్రస్తుత పరిస్థితి మొత్తం ప్రపంచ చరిత్రలోనే మిక్కిలి అపురూపమైనట్టిది. పూర్వం మానవాళి దారుణమైన ఆయుధాలను వినియోగించకపోలేదు. కాని, ఇంతటి సర్వ విధ్వంసాన్ని తెచ్చిపెట్టగల ఆయుధాలు ఎన్నడూ నిర్మింపబడలేదు. హైడ్రోజన్ బాంబును ప్రయోగించాలనే నిర్ణయాన్ని ఇప్పుడు ఆ ఆయుధం గల దేశపు ప్రభుత్వం రహస్యంగా తీసుకుంటుంది.

"కాగా, యుద్ధం చెయ్యాలా, శాంతి సుస్థిరతను కాపాడాలా అనే విషయాన్ని నిర్ణయించే అధికారం తిరిగి ప్రజలకు సంక్రమించేటట్లు చేయాలంటే ముందు మనం అతి భయంకరములైన ఈ అణ్వస్త్రాలను విధ్వంసం చేసివేయవలసి వుంటుంది. అంటే, అది అదృష్టవశాత్తు యుద్ధాన్నే నాశనం చేసివేయడం కాగలదు. ఇట్టి అణ్వస్త్రాలను ధ్వంసం చేసివేయడానికి ఒడంబడిక కుదిరిందంటే మొత్తం ప్రపంచంలోనే యుద్ధాన్నే బహిష్కరించా మన్నమాటే.

"లండన్‌లో ఆయుధ విసర్జనపై జరుగుతున్న సంభాషణల వివరాలు అందరికీ తెలిసేటట్లు చేయడం ఎంతైనా అవసరం. అవి ఇప్పుడు చాలావరకు రహస్యంగా జరుగుతున్నవి. అక్కడ ఏమి జరుగుతున్నదో నిజంగా ఎవరికీ తెలియదు.

"ఈ సమావేశం పూర్తిఅయిన పిమ్మట, రష్యాకు, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య సమాధానం కుదరకపోతే, అందుకు బాధ్యత ఎవరిదో మనకు తెలియాలి.

"మరొక ముఖ్య విషయం. ఈ సందర్భంలో మనం అమెరికన్‌లతో వీలైనంతవరకుసమాధానం కుదుర్చుకోవడం మిక్కిలి అవసరమే అయినప్పటికీ, మనం స్వతంత్రంగా ఆలోచించుకొని ధైర్యంతో నిర్ణయం చేసు కోవాలే గాని, ఎల్లప్పుడూ అమెరికాను అనుసరిస్తూ కూర్చోవడం ఎంతమాత్రం తగదు."

గెయిట్‌స్కెల్ సూచన

బ్రిటన్, హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షను విరమించాలనే రష్యన్ సూచన ఎంత చిత్తశుద్ధితో చేయబడిందో పరీక్షించాలే గాని, హైడ్రోజన్ బాంబుల పాటవాన్ని పరీక్షించరాదని బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హ్యూ గెయిట్‌స్కెల్ నేడిక్కడ సూచించాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"బ్రిటిష్ ప్రభుత్వం సోవియెట్ సూచనను ఆమోదించాలి. ఈ సూచన రష్యన్‌లు చిత్తశుద్ధితో చేసినట్టిది కాదనీ, వారిని నమ్మరాదనీ కొందరు అంటారు. ఏమైనా, హైడ్రోజన్ బాంబులను కాక, ఈ విషయంలో రష్యన్‌ల చిత్తశుద్ధిని పరీక్షించడమే సముచితమైన చర్య కాగల దనడాని కేమీ సందేహం లేదు.

"లండన్‌లో ఆయుధ విసర్జన సంభాషణలు మిక్కిలి మందకొడిగా, పరమ రహస్యంగా జరుగుతున్నవి. ఇందువల్ల రహస్యాలు అనుకొనబడుతున్నవి కొన్నిబయటపడడం, అనేక విధములైన వదంతులు బయలుదేరడం జరుగుతున్నది.

"తగు కంట్రోల్ విధానాలతో కూడిన సమగ్రమైన ఆయుధ విసర్జనను ప్రపంచం ఎందుకు సాధించజాలదు? దీనికి ఎవరు ప్రతిబంధకాలు కలిగిస్తున్నారు? రష్యన్‌లా, అమెరికన్‌లా, ఫ్రెంచివారా, బ్రిటిష్‌వారా? ఈ విషయాలను మనకు ఎందుకు చెప్పడం లేదు.

ఆందోళనకరమైన వదంతులు

"ముఖ్యంగా రెండు వదంతులు మనను ఆందోళన కలిగిస్తున్నవి. ముందు రాజకీయంగా సమాధానం కుదిరితే తప్ప ఆయుధ విసర్జన ఒడంబడికను చేసుకోవడానికి కొన్ని ప్రభుత్వాలు యిష్టపడడం లేదని కొందరు అంటున్నారు. రాజకీయంగా ఒడంబడిక అన్నప్పుడు జర్మనీ ఏకీకరణ సమస్యపై ఒడంబడిక కుదరాలని వీరి ఉద్దేశమైనట్టు తోస్తున్నది.

"నిష్పాక్షికంగా, యథేచ్ఛగా జరిగే ఎన్నికల ద్వారా జర్మనీ ఏకీకరణ జరగాలని నేను కోరుతున్నాను. కాని, ఇట్టి రాజకీయ సమస్య పరిష్కారమయేవరకు మొత్తం ఆయుధవిసర్జనపై ఒడంబడిక జరగకుండా ప్రతిబంధకాలను కల్పించం [illegible]

(మిగతా 2 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

"ఈ విధంగా మాట్లాడేవారు, సరిహద్దులలో మనం కోరిన మార్పులను తీసుకురావడానికి అవసరమైతే యుద్ధం చేయవచ్చుననీ, ఆయుధవిసర్జన జరిగితే యుద్ధం చేయడానికి వీలుండదు గనుక, రష్యన్‌లచే మనం కోరిన మార్పులకు అంగీకరింపజేసేవరకు ఆయుధ విసర్జనపై ఒడంబడిక జరగకుండా నిరోధించాలని సూచిస్తున్నారన్నమాట. ఇది చాలా అవివేకపూరితమైన, ప్రమాదకరమైన అసంగత వైఖరి అని నేను వేరే చెప్ప నక్కరలేదు.

"బ్రిటిష్ ప్రజలు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి. ఇతరులు ఒప్పుకుంటే మనంకూడా ఆకాశంలోను, భూమిమీద విధించబడాలనే అన్ని విధములైన కంట్రోల్స్‌కు సమ్మతించగలమని స్పష్టం చేయాలి. ఇందుకు సమ్మతించకుండా వున్న ప్రభుత్వాల పేర్లను బయటపెట్టి, వాటిని ప్రపంచ ప్రజాభిప్రాయానికి సమాధానం చెప్పమని నిగ్గదీయాలి."

అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడిక

ఖండాంతరాలకు పోయే రాకెట్ బాంబులకు వర్తించదని శ్రీ విల్సన్ అభిప్రాయం

క్వాంటికో (వర్జీనియా), జూన్ 15—అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధిస్తూ అంతర్జాతీయంగా జరగగల ఒడంబడిక ఖండాంతరాలపై ప్రయోగించడానికి ఉద్దేశించబడిన రాకెట్ బాంబులకు సంబంధించిన పరిశోధనకు, వాటి నిర్మాణానికి ప్రతిబంధకం కాగలదని తాను భావించడం లేదని అమెరికన్ రక్షణ శాఖామంత్రి శ్రీ చార్లెస్ విల్సన్ నేడిక్కడ పేర్కొన్నాడు.

పత్రికా విలేకరుల సమావేశంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా తన అభిప్రాయం ప్రకటించాడు.

ఇజ్రాయల్ తిరిగి దాడి జరిపితే ఈజిప్టుకు విదేశాల సహాయం తథ్యం - ప్రెసిడెంట్ నాజర్ ప్రకటన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 15—"పాశ్చాత్య రాజ్యాలతో తనకుగల సంబంధాలలో ఈజిప్టు ముఖ్య ఘట్టాన్ని ఎదుర్కొంటున్నది. ఇజ్రాయల్ ఈజిప్టుపై తిరిగి దాడిజరిపే పక్షంలో దానికి 'విదేశాల సహాయం' లభించగలదు" అని ప్రెసిడెంట్ నాజర్ "లుక్" పత్రికతో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

పది సంవత్సరాలలో సూయజ్ కాల్వ దానికదే మాకు స్వాధీనం కానుండగా దానిని మీరు ఎందుకు స్వాధీనం చేసుకోవలసి వచ్చిందని ప్రశ్నించగా కర్నల్ నాజర్ ఇలా అన్నాడు:

"అశ్వాన్ ఆనకట్ట నిర్మాణానికి మీరు సహాయం నిరాకరించినపుడు చిన్న దేశం అని ఈజిప్టును మీరు అవమానించడం తప్పని చూపించవలసి వుంది. ఈ అవమానాన్ని మేము సహించి వూరుకొంటే తిరిగి అవమానిస్తారు. పైగా ఆనకట్ట నిర్మాణానికి కూడా ద్రవ్యం కావలసి వుంది. కాల్వపై రాబడి మాకు మార్గంగా కనిపించడం సహజమే కదా!"

అమెరికా చేతి 'కీలుబొమ్మ' కావడం లేకుండానే ఆ దేశంతో సంబంధాల విషయంలో తాను 'ఆకాశ హర్మ్యాలు' నిర్మించుకొంటూ వచ్చాననీ, ఈజిప్టు ఒక్క నెలకు సరిపడ్డ గోధుమతో వుండగా, పెట్రోల్ విషయంలో కూడా కొరత నెదుర్కొంటున్న సమయంలో అమెరికా ఈజిప్టు కోరికను త్రోసివేసిందని కర్నల్ నాజర్ అన్నాడు.

ఈజిప్టుపై పాశ్చాత్య రాజ్యాలు ప్రాబల్యాధికారాలు చెలాయించడానికి అవకాశం లేకుండా సోవియెట్ యూనియన్ తోడ్పడ్డదని ఆయన అన్నాడు.

అమెరికా ఈజిప్టు విదేశ మారక ద్రవ్యాన్ని స్తంభింపజేయడమే గాక, ఈజిప్టుకు గోధుమను, మందులను అమ్మడానికి నిరాకరించిందని కర్నల్ నాజర్ వివరించాడు.

"మీకు, మీ మిత్రరాజ్యాలకు వున్న తేడా ఇది. మీ మిత్రరాజ్యాలు మాపై బాంబులు వేసి పరిమార్చడానికి యత్నించాయి. మీరు శాంతియుత మార్గాలద్వారా, ఆర్థికంగా ఒత్తిడిపెట్టి, మమ్మల మాడ్చి చంపివేయడానికి యత్నించారు. రెండు ప్రయత్నాలుకూడా విఫలమైనాయి.

"ఇక ఇజ్రాయల్ మాట. ఇజ్రాయల్ వినాశాన్ని నే నెన్నడూ తలపెట్టలేదు. అంటే శరణార్థులు తమ స్వస్థానాలకు తరలి పోవడానికి వీలిచ్చే పద్ధతినే ఈ సమస్య అంతా పరిష్కారం కావాలని నేను అన్నాను. పాశ్చాత్య రాజ్యాలను మేము విశ్వసించడం మాట—కత్తి చేతబట్టి జులిపించే వానిని మీరు నమ్ముతారా? మీ బ్రిటిష్, ఫ్రెంచి మంత్రులు మాపై దాడి జరిపారు. శ్రీ డల్లెస్ మమ్మల్ని బెదిరించాడు."

నెహ్రూకు సిరియా పౌరుని బహుమతి

డమాస్కస్, జూన్ 15—సిరియాలోని ఒక ప్రముఖ వైద్యునికుమారుడు శ్రీ గాంధీ ఎల్ అర్డ్ నేడు ప్రధాని నెహ్రూకు ప్రసిద్ధమైన సిరియా సిల్కుతో చెయ్యబడిన టేబుల్ కవర్లను బహూకృతిగా పంపించారు. ఆయన ఒక లేఖలో యిలా పేర్కొన్నారు:—

"1932 లో గాంధిమహాత్ముడు రౌండ్ టేబుల్ సమావేశంనిమిత్తం లండన్ వెళ్లినప్పుడు మా తండ్రి ఆయనను కలిసికొన్నాడు. అటు తర్వాత నేను పుట్టగా మా తండ్రి నాకు "గాంధిజీ" పేరు పెట్టారు.

"నేను బహుమతిని ఇండియాపట్ల నాకు గల ప్రేమాభిమానాలను పురస్కరించుకొని పంపుతున్నాను."

* * * *

ప్రధాని నెహ్రూ తనకు బహూకరించిన పలు రకాల మామిడిపళ్లను సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ ఆరగించారని తెలుస్తున్నది.

కీన్యా హోటళ్లలో జాతి విచక్షణ నిర్మూలన

ఆఫ్రికన్ సభ్యుని సూచనకు ప్రభుత్వం సమ్మతి

నైరోబి, జూన్ 13—హోటళ్లలోను, ఫలహారశాలలోను అన్ని తరహాల విచక్షణ క్రమక్రమంగా నిర్మూలించబడాలన్న ఒక ఆఫ్రికన్ సభ్యుని ప్రతిపాదనను కీన్యా ప్రభుత్వం నేడు ఆమోదించింది.

ప్రభుత్వ కార్యదర్శి శ్రీ రిచర్డ్ టర్న్‌బాల్ ఆఫ్రికన్ సభ్యులకు హోటళ్లలో సౌకర్యాల నిరాకరణ సంకుచిత మనస్తత్వాన్ని సూచిస్తుందని, హోటళ్లలో జనకు ప్రవర్తన, ఖర్చులు చెల్లించగల సమర్థత, వేషధారణ మాత్రమే ప్రమాణాలుగా వుండాలని అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆఫ్రికన్ సభ్యుడు తాను, యితర సభ్యులు హోటళ్ల నుంచి గెంటివేయబడ్డమన్నారు.

వాషింగ్టన్, జూన్ 14—అమెరికా విదేశ సహాయ కార్యక్రమం బిల్లు మొత్తం 363,70,00,000 డాలర్ల నుంచి తొమ్మిది కోట్ల డాలర్లు తగ్గించి వేయడానికి సెనెటర్ రస్సెల్ చేసిన ప్రతిపాదన నేడు సెనెట్ సమావేశంలో వీగిపోయింది.

ఆమె పిల్లవాని కాలేజీ చదువుకి డబ్బు నిలవవేస్తోంది

— 501 బారు సబ్బు డబ్బు పొదుపు చేయుటలో ఆమెకు సహాయపడుతోంది!

'అవును! టాటావారి 501 బారు సబ్బు కొనుటవల్ల మీరు డబ్బు పొదుపుచేయవచ్చును దీనిలో పనికిరాని సబ్బులలోవలె బట్టలను పాడుచేసే పదార్థములు లేవు. దీనితో బాదవక్కరలేకుండా ఉతుకుటవలన బట్టలు పాడయిపోకుండా చాలా కాలము మన్నును!

జనరల్ అష్యూరెన్స్ వ్యాపారములో న్యూ ఇండియా కంపెనీవారు అగ్రగణ్యులు!

'న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీవారు ఓడ మరియు అగ్ని ప్రమాదము మొదలు అపాయము మరియు కన్నపురోగతము వరకు అన్ని విధములైన జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారము చేయుటలో అగ్రగణ్యులు! మీకు రావలసిన డబ్బు సకాలములో చెల్లించుటలో, వారి అమూల్యమైన సలహా మరియు సహాయము యిచ్చుటలో మరియు రక్షణ, సేవలను గ్యారంటీగా చేయుటలో వీరు ఖ్యాతి గాంచిరి. న్యూ ఇండియా వారి పెద్దదే కాకుండా సర్వోత్తమమైనది కూడ!

న్యూ ఇండియా అష్యూరెన్స్, కంపెనీ లిమిటెడ్
మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి.
బ్రాంచి ఆఫీసు: 4/8, ఫస్ట్‌లైన్ బీచ్, మద్రాసు.

నవభారత టెక్నికల్ కాలేజి
కొత్తపేట, బ్రాడీపేట, గుంటూరు.
ఓవర్‌సీర్స్ & డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

1. ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ తప్పినా, ప్యాసయినా కాంపోజిట్ లెక్కలు లేకపోయినా చదువవచ్చును.
2. పోస్టల్ ట్యూషను కలదు.
3. హాస్టలు వసతి కలదు.
4. ఆరితేరిన ఇంజనీర్లు.
5. రాత్రివేళల తరగతులు కలవు.
6. క్రమబద్ధమైన శిక్షణ. ప్రాస్పెక్టసు: 50 న.పై.

కె. ఎస్. రావు, ఎ. ఎస్. ఎం. ఇ.,
రిజిష్టర్డ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.

ఫినిక్స్ ప్రింట్స్, వాయిల్సు మరియూ లెనోస్
మీరు ఎన్నడు ఎరుగనటువంటి మనోరంజకమైన రంగులలో వివిధరకములుగ తయారగుచున్నవి. ఇవి మీ సౌందర్యమును వెలిబుచ్చుటకు మిక్కిలి అనుగుణ్యముగా వుంటాయి. దినమంతయూ వాడినప్పటికి ఇవి నలిగిపోకుండా శుభ్రముగా వుంటాయి.

ఇవి అతిసుందరమైనవని మీరే భావించుదురు

ది ఫినిక్స్ మిల్సు లిమిటెడ్, లోయర్ పరేల్, బొంబాయి 13

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 15— మహబూబ్‌నగర్‌జిల్లా, కోయిలకుంట్లలోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎల్. గోపాలరావు వరంగల్లు జిల్లా, పరకాలలోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

శ్రీ కె. సంజీవరెడ్డి సెలవు అనంతరం కడపలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ ఎ. అహమ్మద్ హుస్సేన్ ఆడిషనల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా బదిలీ చేయబడినారు.

ఆ స్థానంలో వున్న శ్రీ సయ్యద్ అబ్దుల్ అజీజ్ అనంతపురం జిల్లాలో డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా రివర్టు అయినారు.

* * * *

హైదరాబాదు, జూన్ 14—శ్రీ ముషరఫ్ హుస్సేన్, మెదక్ డిప్యూటీ కలెక్టరు, ఆదిలాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ చేయబడ్డారు.

శ్రీ ఎ. సూర్యనారాయణ, కడప జిల్లా వెటర్నరీ ఆఫీసరు, ఏలూరుకు బదిలీ చేయబడ్డారు.

శ్రీ టి. రామమోహనరావుగారు, వెటర్నరీ అసిస్టెంటు సర్జన్, కడపలో జిల్లా వెటర్నరీ ఆఫీసరుగా నియమితులైనారు.

శ్రీ ఎస్. సి. సుందరాచారి చింతలదేవి పశుపోషణ కేంద్రంలో సూపరింటెండెంటు, జిల్లా వెటర్నరీ ఆఫీసరుగా యిప్పటి పదవికి భంగం లేకుండా నియమితులైనారు.

శ్రీ ఎ. నాగభూషణం, వెటర్నరీ అసిస్టెంటు సర్జను, కాకినాడలో జిల్లా వెటర్నరీ ఆఫీసరుగా, శ్రీ ఎస్. సి. సుదర్శనాచారిగారి స్థానే నియమించబడ్డారు.

* * * *

హైదరాబాద్, జూన్ 13—ప్లానింగ్, డెవలప్‌మెంట్ శాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఆర్. ఎన్. ప్రకాశరావు నిజామాబాద్ కలెక్టర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ సి. కె. మూర్తికి 90 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ బి. పి. ఆర్. విఠల్ సెలవు అనంతరం హైదరాబాద్‌లో సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిలో రిజర్వు డ్యూటీలోవున్న అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె. రాజమ్మ (వనూతి ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (కుమారి) తెరిసాదిసేకారాలో ఫెర్ అస్పత్రికి బదిలీ చేయబడినారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాశాఖలో జనరల్ మేనేజర్ శ్రీ గురుప్రసాద్‌కు జూన్ 19వ తేదీనుంచి సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం తిరిగి ఆదేపదవిలో చేరుతారు.

* * * *

హైదరాబాద్, జూన్ 12—గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ హెచ్. సాంబమూర్తి సర్వీసులు ఇండియా ప్రభుత్వం సమాజాభ్యుదయ శాఖకు అప్పగించబడినాయి. ఈయన యువజన నాయకత్వం డైరెక్టర్‌గా నియమింపబడుతారు.

సంఘ సంక్షేమ శాఖా డైరెక్టర్ తిరిగి ఉత్తరువులను జారీచేసేవరకు గిరిజన సంక్షేమ డైరెక్టర్ పదవిని పూర్తి అడిషనల్ ఛార్జిగా నిర్వహిస్తారు.

నల్లగొండజిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ మసూద్ అలీకి జూన్ 25వ తేదీనుంచి ఆరు మాసాల వరకు సెలవు మంజూరు చేయబడింది. ఈయన తర్వాత సర్వీస్‌నుంచి రిటైర్ అవుతారు.

గుంటూరు జిల్లాలో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ డి. శంకర గురుస్వామికి జూన్ 24వ తేదీనుంచి 25 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

కర్నూలు జిల్లా ఎంప్లాయ్‌మెంటు ఆఫీసర్ శ్రీ పి. ఏ. ఆర్. మూర్తి న్యూఢిల్లీలో మూడువారాలపాటు శిక్షణ పొందడం పూర్తి అయిన తర్వాత తిరిగి అదే పదవిలో నియమింపబడినారు.

హైదరాబాద్‌లో నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వీస్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. బి. షా అలీ సెలవు అనంతరం తిరిగి అదే పదవిలో నియమింపబడినారు.

గుడివాడ మునిసిపాలిటీ కమిషనర్ శ్రీ జె. రామారావు కాకినాడ మునిసిపాలిటీ కమిషనర్‌గా బదిలీ చేయబడినారు.

కడప జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్‌కు పరసనల్ అసిస్టెంట్ శ్రీ డి. రామచంద్రారెడ్డి, తాత్కాలికంగా గుడివాడ మునిసిపాలిటీ కమిషనర్ గా నియమితులైనారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. వి. సుబ్బయ్య చౌదరి సెలవు అనంతరం విజయ నగరం మునిసిపాలిటీలో పదవిలో చేరినారు.

డిజైన్స్ ఇన్వెస్టిగేషన్, సర్వే డివిజన్

ఇండియా, ఆఫ్ఘనిస్తాన్ వాణిజ్య సంధి

ఉభయ ప్రభుత్వాల అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 14—భారత ప్రభుత్వ ప్రతినిధులకు, ఢిల్లీ వచ్చిన ఆఫ్ఘనిస్తాన్ వాణిజ్య ప్రతినిధివర్గం సభ్యుల మధ్య జరిగిన సంప్రతింపులు నేటితో పూర్తయినవనీ, ఇండియా ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి అంగీకరిస్తూ, అంగీకార లేఖ పరస్పరం ఇచ్చుకొన్నారనీ కేంద్ర వాణిజ్య, పారిశ్రామికశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఈ రెండు దేశాలు 1952 లో చేసుకున్న మిత్రత్వ, వాణిజ్య సంధిలోని 15వ అధ్యాయం మేరకు వాణిజ్య రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి, ఆఫ్ఘనిస్తాన్‌లోని నమోదు చేయబడిన వ్యాపారులు, భారతదేశంలోని ప్రభుత్వ ఆమోదం పొందిన వ్యాపారులకు మొదటి సంవత్సరంలో 3.35 కోట్ల రూపాయల విలువగల పచ్చి పళ్ళు, ఎండు పళ్ళు ఇంగువ ఎగుమతి చేయడానికి అంగీకరించబడింది. భారత దేశం నుంచి నూలు వస్త్రాలు, తేయాకు, బీడీలు, పొగాకు, ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, జనపనార వస్తువులు, తోలు, తోలు వస్తువులు, పాదరక్షలు, ఫిల్ములు, భవన నిర్మాణ పరికరాలు, రబ్బరు వస్తువులు, సైకిళ్లు, మోటారు సైకిళ్ళు, కాగితం, స్టేషనరీ వస్తువులు, పంచదార భారతదేశం నుంచి దిగుమతి చేసుకోడానికి ఆఫ్ఘన్ ప్రభుత్వం సౌకర్యాలను కల్పిస్తున్నది.

(హైడ్రో ఎలెక్ట్రిక్ (ప్రాజెక్టులు) అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎం. ఎస్. దామోదరంకు 62 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

సర్వే, ల్యాండ్ రికార్డుల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. సత్యనారాయణ సర్వే, ల్యాండ్ రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమితులైనారు.

తహసీల్దార్ శ్రీ హెచ్. డబ్ల్యు. భట్‌కు రెండు సంవత్సరాలపాటు సెలవు మంజూరు చేయబడింది. డిప్యూటీ కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుకు ఆగస్టు 2వ తేదీవరకు సెలవు పొడిగించబడింది.

ధర్మవరం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, శ్రీ ఎం. చంద్రమౌళి రెడ్డి అనంతపురం జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ బి. నరసింగరావుకు సెలవు మంజూరు చేయబడింది.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ డబ్ల్యు. నరసింహరాజు సెలవు అనంతరం అనంతపురం జిల్లాలోని ధర్మవరంలో జనరల్ డ్యూటీలో నియమితులైనారు.

హైదరాబాద్‌లోని కుటుంబ సంక్షేమ కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ క్వాజా ఖలీలుద్దీన్ అహమ్మద్ రెగ్యులర్ కేడర్‌లోకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ ఎం. ఏ. హై సర్వీసునుంచి రిటైర్ అయినారు.

హైదరాబాద్, జూన్ 11—ప్రజారోగ్య శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. సి. ఎన్. నాయుడు సెలవునుంచి సిరిపించబడి, ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ ఆఫీసులో పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమింపబడినారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ ఘులామ్ అహమ్మద్ హైదరాబాద్ రీజియనల్ ప్రజారోగ్య శాఖ రీజియల్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ వి. డి. పరమశివం గుంటూరు డివిజన్‌కు బదిలీ చేయబడినారు.

గుంటూరులో ప్రజారోగ్యశాఖ రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. వల్లభరావు గుంటూరు మెడికల్ కాలేజీలో హైజియన్ ప్రొఫెసర్‌గా నియమితులైనారు. ఇప్పటివరకు ఆ పదవిని డాక్టర్ జి. ఎస్. ప్రకాశరావు అదనంగా నిర్వహిస్తున్నారు.

కృష్ణా పుష్కరం సందర్భంలో గుంటూరు రీజియన్‌లో ప్రజారోగ్య శాఖ రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి. డి. పరమశివంకు డాక్టర్ ఎం. వల్లభరావు తన విధులను నిర్వహిస్తూ తోడ్పడుతారు.

ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో వుమన్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. సుశీలాబాయ్ విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆస్పత్రికి బదిలీ చేయబడినారు.

శ్రీ వి. కె. రావు తనకు మంజూరు చేయబడిన సెలవులో మిగిలిన భాగాన్ని రద్దు చేసుకుని పబ్లిక్ వర్క్సు శాఖలో సెక్రటరీగా డ్యూటీలో తిరిగి చేరారు.

శ్రీ బి. జె. మథుర్ మహబూబ్‌నగర్‌లో అసిస్టెంట్ ఫిషరీస్‌ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఎస్. ఎన్. నాయక్ బొంబాయి రాష్ట్రానికి కేటాయింపబడినారు.



ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు జూన్ 6వ తేదీని హైదరాబాద్‌లో ఆంధ్ర ఇంజనీరింగ్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవంలో ప్రారంభోపన్యాసం చేస్తున్నప్పటి ఫొటో

"కలం" సత్యాగ్రహానికి రైల్వే గుమాస్తాల నిర్ణయం

—డాక్టర్ లంక సుందరం ప్రకటన

లక్నో, జూన్ 15—డాక్టర్ లంక సుందరం, అఖిల భారత రైల్వే గుమాస్తాల సంఘం అధ్యక్షులు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమ సంఘం కోర్కెలను రైల్వేశాఖవారు పరిశీలించలేకపోయిన కారణాన తాము "ప్రత్యక్ష చర్య" తీసుకొనక తప్పని పరిస్థితులు ఏర్పడినవన్నారు.

ఈ ప్రత్యక్ష చర్య అనేది ముందుగా మామూలు గుమాస్తాలతో ప్రారంభం కాగలదన్నారు. మూడవ గ్రేడుకు సంబంధించిన ఈ గుమాస్తాలు నోట్సు, డ్రాఫ్టులు వ్రాయడంలో ఆదనపు పనిని చేయడానికి నిరాకరించగలరన్నారు. "రొటీన్ క్లర్కులు" మామూలు ధోరణిలో కాగితాలు చూస్తారని, అదే గ్రేడ్‌లో కాస్త ఉన్నతమైన తరగతికి చెందిన "డిస్పోజల్ క్లర్కులు" నోట్సు, డ్రాఫ్టులు వ్రాయవలసి వుంటుంది. కాని ఆచరణలో మామూలు గుమాస్తాలు చేతకూడా ఈ పనిచేయిస్తున్నారు. "కలం సత్యాగ్రహం" (ప్రత్యక్ష చర్యకు మరొక పేరు) సందర్భంలో రొటీన్ గుమాస్తాలు తమ బాధ్యత ప్రకారం కాగితాలు చూచి, నోట్సు, డ్రాఫ్టులు వ్రాయకుండా ఫైళ్ళను డిస్పోజల్ గుమాస్తాలకు పంపిస్తారు. ఇలా కలం సత్యాగ్రహం చేయడంతో రైల్వే పరిపాలనా యంత్రం పూర్తిగా స్తంభించిపోగలదని డాక్టర్ లంక సుందరంగారు ఈ సందర్భంలోనే అన్నారు.

ఇలా కలం సత్యాగ్రహం చేసినప్పటికీ ప్రయోజనం లేనప్పుడు, పూర్తి సమ్మెతోసహా ఇతరత్రా చేయదగు ప్రత్యక్ష చర్యలను గురించి తమ సంఘం ఆలోచించగలదన్నారు. అయితే కలం సత్యాగ్రహమనేది ఎప్పుడు ప్రారంభం కాగలదో తానిప్పుడే చెప్పలేనని కూడా డాక్టర్ సుందరంగారు అన్నారు.

తమ సంఘం కోరికలను గురించి ఆయన వివరిస్తూ, వివిధ రైల్వేలలో పనిచేస్తున్న దాదాపు 65,000 మంది గుమాస్తాలు మూడవ గ్రేడ్‌లో చేరకుండా వుంటారని, వారిని 60 నుంచి 130 రూపాయలు జీతంగల ప్రారంభపు గ్రేడులో కాక, ఎలాంటి పరీక్ష లేకుండా 80 నుంచి 220 రూపాయల గ్రేడులో వీరిని చేర్చాలని తాము కోరుతున్నామన్నారు. మిగిలిన కోర్కెలలో కిందివి కూడా చేరివున్నాయి—స్టెనోగ్రాఫర్లను 160 నుంచి 330 రూపాయల గ్రేడుకు మార్చు; ట్రేడ్ యూనియన్ స్వాతంత్ర్యాలకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా వున్న 1956 నాటి రైల్వే ఉద్యోగుల నిబంధనావని రద్దు చేయడం, అఖిల భారత రైల్వే గుమాస్తాల సంఘాన్ని అధికారరీత్యా గుర్తించడం.

రైల్వే బోర్డువారు, రైల్వే ఉద్యోగుల ట్రేడ్ యూనియన్‌లతో రాజకీయ నాటకం ఆడుతున్నారని, రైల్వేలలోని వివిధ శాఖల యూనియనుల రైల్వే బోర్డువారు గుర్తించక పోవడం పూర్తిగా తప్పుకాగలదని కూడా డాక్టర్ లంక సుందరం గారు ఈ సందర్భంలోనే విమర్శించారు.

ఆర్. యం. ఎస్. సిబ్బంది కోర్కెలు

మద్రాసు, జూన్ 17—తంతి తపాలా ఉద్యోగుల నేషనల్ ఫెడరేషన్‌కు చెందిన తొమ్మిది శాఖల కార్యదర్శులు, తమ సంఘం కోర్కెలను తీర్చనప్పుడు ప్రత్యక్ష చర్యకు సిద్ధపడాలని చేసిన నిర్ణయాన్ని ఆల్ ఇండియా ఆర్. యం. ఎస్. ఉద్యోగుల సంఘం మూడవ తరగతి, మెయిల్ గార్డు, నాల్గవ తరగతి, ఆంధ్రా సర్కిల్, మూడవ సంయుక్త సమావేశంలో ధృవపరచారు.

ఈ సమావేశం నిన్న సాయంకాలం కిల్పాక్‌లోని యం. సి. రాజా మెమోరియల్ హాలులో జరిగింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆంథోనీ పిళ్లై ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యం. సభాపతి నివేదిక చదివారు.

గుంతకల్లు సర్కిల్ సెక్రటరీ శ్రీ యం. సభాపతి, విజయవాడ సర్కిల్ సెక్రటరీ శ్రీ పి. భవనారాయణగార్లు పై తీర్మానాన్ని ప్రతిపాదించి, బలపరచగా, సభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు.

వీరు తమ కనీసపు కోర్కెలను జూలై 31వ తేదీలోగా ప్రభుత్వం ఆమోదించేటట్లు చేయాలని అఖిల భారత సభకు మరొక తీర్మానం ద్వారా సిఫారసు చేశారు. ఆ ప్రయత్నం విఫలమైనప్పుడు ఆగస్టు నెలలో నిర్ణీతమైన తేదీ నుంచి రాజ్యాంగబద్ధంగా సమ్మెను ప్రారంభించాలని కూడా సూచించారు. ఇతర కోర్కెలలో ప్రధానమైనవి ఇవి:

ఆర్. యం. ఎస్. ఆఫీసులు విభాగించుటను నివారించడం, తపాలా సెలవులు, జాతీయపు సెలవులు కూడా ఆర్. యం. ఎస్. సిబ్బందికి వర్తింపజేయాలి.

తంతి-తపాలా సిబ్బంది సమ్మె నిర్ణయం

మచిలీపటణంవారి ఆమోదం

మచిలీపట్టణం, జూన్ 13—అఖిలభారత తంతి-తపాలా మూడవతరగతి ఉద్యోగుల సంఘం మచిలీపట్టణం శాఖ సర్వసభ్య సమావేశంలో జాతీయ ఫెడరేషన్ దేశవ్యాపితంగా సమ్మెకు చేసిన సూచనను సమర్థిస్తూ తీర్మానం జరిగింది.

ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

ఎప్లయిడ్ జియోఫిజిక్స్

వాల్తేర్, జూన్ 15—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1957వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన యం. యస్. సి. డిగ్రీ పరీక్షలో కింది రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారని ప్రకటించడమైనది.

(బ్రాంచి I—ఎప్లయిడ్ జియోఫిజిక్స్)

(కొత్త నిబంధనలు)

ఫస్ట్ క్లాస్: 806 మరియు 810.

సెకండ్ క్లాస్: 807 808 809 మరియు 811.

(బ్రాంచి 2—ఫిజిక్స్ ఆఫ్ ది ఎర్త్)

(పాత నిబంధనలు)

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 812 మాత్రమే.

పార్ట్ సర్టిఫికెట్టు కోర్సుల ఆవశ్యకత

డైరెక్టర్ శ్రీ డి. యస్. రెడ్డిగారి వివరణ

వాల్తేరు, జూన్ 14—నిన్న ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపాధ్యాయులు, డాక్టర్ వి. ఎస్. కృష్ణాగారి అధ్యక్షతను, ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖా డైరక్టర్ శ్రీ డి. యస్. రెడ్డిగారి సన్మాన సభ జరిగింది.

ఈ సందర్భాన "పార్టు సర్టిఫికేట్టు కోర్సు విద్యార్థి సంఘం" తరఫున శ్రీ కె. పుల్లయ్య నాయుడుగారు సభాధ్యక్షులను, శ్రీ రెడ్డిగారిని పూలమాలా అలంకృతులను చేయగా, శ్రీ ఆసమ్ శేషాచలంగారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ రెడ్డిగారు సమాధానమిస్తూ, ఆ కోర్సులో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయుల స్కేళ్ళ విషయం ప్రభుత్వానికి సిఫారసు చేశామన్నారు.

అధ్యక్షులు శ్రీ కృష్ణాగారు మాట్లాడుతూ 'ఆనర్సు కోర్సులలోని ముఖ్యాంశాలు ఇంత తక్కువ కాలంలో బోధించిన విశ్వ విద్యాలయోపాధ్యాయులను, అభ్యసించిన ఉపాధ్యాయ విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంలో వేసవి సెలవులు ఉపయోగించి తమ విద్యాభ్యాసం పెంపొందించుకున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులు సెలవు చెప్పాలని కోరారు.

పిమ్మట శ్రీ వి. యల్. నారాయణగారి ధన్యవాద సమర్పణతో సమావేశం ముగిసింది.

బంగాళా దుంపల అధికోత్పత్తికి కృషి

శ్రీ జైన్ ఉద్బోధ

సిమ్లా, జూన్ 15— శరీరానికి కావలసిన కార్బోహైడ్రేటులను సరఫరా చేయడంలో బంగాళాదుంపను మించిన ఆహారపదార్థం మేదీలేదనీ, శరీరానికి పుష్టి నివ్వడంలో అది తృణధాన్యాలకు మిన్నఅనీ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్ యీవాళ ఇక్కడ బంగాళాదుంప పంట పరిశోధకుల అఖిలభారత మహాసభ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీన ప్రారంభమయిన సమావేశం ఆరురోజుల పాటు జరుగుతుంది.

తృణ ధాన్యాలవల, శరీరానికి వచ్చే శక్తి కంటే, మూడింతల శక్తిని బంగాళాదుంపలు ఇవ్వగలవనీ, భారతదేశంలో మూడు శతాబ్దాల క్రితమే ఈ పంటకు బీజోత్పత్తి జరిగినా, పుష్టికరమైన ఆహారంగా బంగాళాదుంప ప్రాముఖ్యం గుర్తించబడలేదనీ, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ అవతరించిన తరువాతనే—అంటే 20 ఏళ్ళక్రితమే ఈ పంట అభివృద్ధి కార్యక్రమంపట్ల శ్రద్ధవహించబడిందని మంత్రి వెల్లడించారు.

దేశంలో ఇప్పుడు ఆరు లక్షల ఎకరాలలో మాత్రమే—అంటే మొత్తం సేద్యము భూమిలో నూరింట 1.2 వంతుల విస్తీర్ణంలో మాత్రమే ఈ పంట వేయబడిందనీ, నీటి పుత్పత్తి సాలుకు 6 కోట్ల మణుగులనీ మంత్రి తన ప్రసంగంలో తెలియజేశారు.

పాశ్చాత్య దేశాలలో ప్రతివ్యక్తి వాడకానికి నగటున 500 పౌనుల బంగాళా దుంపలు లభ్యమవుతూ వుండగా, భారతదేశంలో 30 పౌనుల దుంపలు మాత్రమే లభ్యమవుతున్నాయనీ, బంగాళా దుంపల పంట సాగుకు సంబంధించిన సాంకేతిక విషయాలలో బంగాళా దుంపల పంట కేంద్ర పరిశోధనా సంస్థ శాస్త్ర పరిశోధనలు సాగించాలనీ ఆయన అన్నారు.

బంగాళా దుంపల పుత్పత్తి, పంపిణీలకు సంబంధించిన విషయాలలో ప్రజా సహకారం కూడా ఎంతైనా అవసర మవుతుందని, అప్పుడే యీ పంట దేశంలో అభివృద్ధి చెందగలదని కూడా ఆయన అన్నారు.

భారతదేశంలో వ్యవసాయోత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 15—భారతదేశంలో 1951–52 తో అంతమైన అయిదు సంవత్సరాలలోనూ ఆహార ధాన్యాల (బియ్యం, గోధుమ, జొన్నధాన్యాలు, తదితర ధాన్యాలు, శనగలు, కాయధాన్యాలు) సాలుసరి సగటు ఉత్పత్తి 5 కోట్ల 18 లక్షల టన్నులు కాగా, 1956–57 తో అంతమైన ఐదేళ్లలోనూ ఆ ఉత్పత్తి 6 కోట్ల 46 లక్షల టన్నులకు పెరిగింది.

1956–57 తో అంతమయ్యే ఆయిదు సంవత్సరాలలోనూ 6 కోట్ల 7 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కావాలని లక్ష్యం నిర్ణయించబడగా, అసలు ఉత్పత్తి ఆ లక్ష్యాన్ని మించి సుమారు 49 లక్షల టన్నులు హెచ్చింది.

1956–57 తో అంతమైన అయిదేళ్లలోనూ చక్కెర సాలుసరి సగటు ఉత్పత్తి 16 లక్షల టన్నులు. 1951–52 తో అంతమైన అయిదేళ్లలోనూ చక్కెర సాలుకు సగటున 11 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది. అంటే ఆ ఉత్పత్తి నాటికి 45 వంతులు హెచ్చిందన్నమాట.

అలాగే పత్తి సగటు ఉత్పత్తి కూడా 1951–52 నాటికంటె 1956–57 వ సంవత్సరానికి నూటికి 65 వంతులు పెరిగింది.

గతమూడేళ్లలోనే అంటే1954, 1955, 1956 లలోనే కొద్ది మొత్తాలలో ఆహార ధాన్యాలను ఎగుమతి చేయడం సాధ్యపడింది. ఈ మూడేళ్లలోను భారతదేశం 165 వేల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతి చేసింది. అందువల్ల 8 కోట్ల 78 లక్షల రూపాయల ఆదాయాన్ని సంపాదించింది.

1954వ సంవత్సరంలో మనం 87 కోట్ల 2 లక్షల రూపాయల ఖర్చుతో 8 లక్షల 8 వేల టన్నుల ఆహార ధాన్యాలను, 1955 లో 33 కోట్ల 11 లక్షల రూపాయల ఖర్చుతో 7 లక్షల టన్నులను, 1956 లో 56 కోట్ల 34 లక్షల రూపాయల ఖర్చుతో 14 లక్షల 20 వేల టన్నుల ఆహార ధాన్యాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నాము.

గత మూడేళ్లలోనూ ఆహార ధాన్యాల మొత్తం దిగుమతులు అంతకు పూర్వం సంవత్సరాల సగటు దిగుమతులకంటె చాలా తక్కువ. ఈ మూడేళ్లలోనే భారతదేశం విదేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేయగలిగింది కూడా.

ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ పదేళ్ల ఉత్సవము ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్రభాషా భవనం (విజయవాడ)లో శ్రీ వేమూరి నాగేశ్వరరావు గారి (ఎం. ఎల్. ఏ.)గారి అధ్యక్షతన జరుగుతుంది.

రేడియో

(జూన్ 19, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం. 6-35 ప్రసార విశేషాలు; 6-40 (న్యూ. ఠి); 7-0 (తె. వా): 7-15 ఎమ్. వి. రమణమూర్తి; 7-45 సంగీత శిక్షణ; 8-0 (వా. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (ఠి); 1-30 (ఠి): 1-40 హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వే); సాయంత్రం: 5-30 జెహతా రాజారావు (వీ); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం - విశేషాలేమిటి? జానపదగేయం భారత్ సేవక్ సమాజ్ ప్రసంగం ఆపుల జయప్రద (ఠి) మర్రిచెట్టుక్రింద లోకాభిరామాయణం ప్రకటనలు, ధరలు, వాతావరణం: 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం - పురాణ కాలక్షేపం: 7-30 పోటీ ఆటల సమీక్ష (మద్రాసునుండి రిలే); 7-45 (న్యూ. ఠి): 8-0 సమాన ఉజ్జీలు నాటిక (మద్రాసునుండి రిలే); 8-30 ఢిల్లీవాణి; 8-50 (ఠి). 9-0 (ఆం. వా); 9-15 ఎస్. వి. రమణమూర్తి; 10-0 (ఠి): 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6.50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం: 7-30 ఎస్. రంగారావు (వీ): మధ్యాహ్నం: 12-30 టి. పి. జయరామ్ నాయుడు (వ); 1-30 (ఠి); 1-40 (హిం. వా); 1-50 (ఠి); 2-10 సి. ఎస్. రాజరత్నం: భక్తిగీతావళి; 2-40 నిలయ విద్వాంసుడు (గో); 2-50 ఎస్. కనకం; సాయంత్రం: 5-0 పాశ్చాత్యసంగీతం: 5-30 (న్యూ. ఠి); 6-15 (ఠి): 7-30 జంత్రవాద్యసమ్మేళనం; 8-0 రాజగోపాలశర్మ; 8-30 పార్వతీమహాదేవన్; 9-15 సేలం కె. ఎల్. రంగదాస్ (వే), 9-45 (ఠి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 (న్యూ. ఠి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (న్యూ. ఠి): 1-30 (ఆం. వా); 1-40 (ఠి); 1-50 (తె. వా); 2-0 (న్యూ. ఠి); సాయంత్రం: 5-30 న్యూటు ఎట్టుతాత విశక్షణం: జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం; మద్రాస్ ఎ. కణ్ణన్ (మృ); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పోటీ ఆటల సమీక్ష బి. సుబ్బారావు; 8-0 సమాన ఉజ్జీలు నాటిక రచన: రావూరి భరద్వాజ; 8-30 ఢిల్లీవాణి; 8-50 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-45 (ఠి); 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ఠి); 7-0 (తె. వా); 7-15 ఎస్. ఎ. రమణమూర్తి (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎ. హెచ్. గూంబ్‌కర్: రాగ్‌గుజ్‌కరీ (విలంబిత్, ద్రుత్); మధ్యాహ్నం: 12-30 (ఠి); 1-30 పట్టు రాజగోపాలన్; 1-45 (ఠి); 1-50 (తె. వా): సాయంత్రం: 5-30 గీతావళి; పి. విశ్వనాథం; 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 పట్టు రాజగోపాలన్; 6-30 గ్రామసీమ-కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ కేంద్రముల ప్రగతి పరిచయ ప్రసంగం (ఠి) వార్తలు: అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-రమ్యాలోకం కావ్యపఠనం: 7-30 పోటీ ఆటల సమీక్ష (మద్రాస్‌నుండి రిలే); 7-45 వార్తావ్యాఖ్యా సమీక్ష; 7-55 (ఠి) 8-0 సమాన ఉజ్జీలు నాటిక (మద్రాస్‌నుండి రిలే); 8-30 ఢిల్లీవాణి; 8-50 (న్యూ. ఠి) 9-30 (ఆం. ఉ. వా); 9-30 డి. పార్వతి; 10-0 హిందూస్థానీ గానసభ (బొంబాయి నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

నాన్-గవర్నమెంట్ లైబ్రరీలు

అఖిల భారత సంస్థగా ఏర్పడాలని సూచన

పూనా, జూన్ 13—ప్రభుత్వానికి చెందని పబ్లిక్ లైబ్రరీలన్నీ అఖిల భారత సంస్థగా యేర్పడి, కేంద్ర ప్రభుత్వానికి తమ తమ అవసరాలను గురించి తెలుపాలని, యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ సూచించారు.

పెద్ద నాన్-గవర్నమెంట్ లైబ్రరీలు ప్రజలలో విజ్ఞాన వ్యాప్తికి దోహద మిస్తున్నవని, అందువల్ల వాటికి ప్రభుత్వ సహాయం చెయ్యవలసి వున్నదని ఆయన అన్నారు.

నేషనల్ బుక్ ట్రస్ట్‌కు కూడా అధిపతులైన శ్రీ దేశ్‌ముఖ్ పూనా నగర వాచన్ మందిర్‌లో ప్రసంగిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

మలబార్ జడ్జీల యూనియన్

తిరువేంద్రం, జూన్ 16—మలబార్‌లోని న్యాయశాఖాధికారులు కేరళరాష్ట్ర ఏకీకరణవల్ల తమకు ఏర్పడిన చిక్కులను ప్రభుత్వానికి తెలపడం నిమిత్తం ప్రత్యేక సంఘంగా ఏర్పడడానికి కేరళ ప్రభుత్వ వాణ్యాలికంగా అనుమతి యిచ్చింది.

అనుమతి ఇచ్చినట్టుగా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

మద్రాసు, జూన్ 14— అనుభవ శిక్షణ స్వయంపోషకుల పథకం క్రింద దరఖాస్తులు పెట్టుకొని అభివాము దేశంలోని సాంకేతిక సంస్థల ప్రవేశ దరఖాస్తులను తెప్పించుకోవాలనీ, ఆ సాంకేతిక సంస్థల అధిపతులకు 1957 జూలై 8వ తేదీలోగా అందేటట్లు పంపాలని నేడు ప్రకటించబడింది.

సుఖంగా ఊపిరి పీల్చుకోండి!

'సాన్ఫొరైజ్‌డ్' ('Sanforized') ట్రేడు మార్కుగల బట్ట యిప్పుడు విరివిగా లభిస్తోంది కనుక మీ దుస్తులు కుంగిపోయి ఊపిరి సలపక బాధపడ అవసరము లేదు. మీరు కొనే బట్టలమీద 'సాన్ఫొరైజ్‌డ్' అని ఉన్న లేబిలు ఉంటే ఎన్నోసార్లు ఉతికినా కూడ అవి ఎల్లప్పుడూ సరిపోయేలా ఉంటాయి.

లేబిలుమీద 'SANFORIZED' REGD TO MK

ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ కుంగవు!

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్‌డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయెట్. పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో సంస్థాపితము) వారిచే ప్రచురించబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు కుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ ఆఫీసులకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. పట్నానికి రవాణా వసతులు కలవు.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రత్యేకమైన భోజన సదుపాయములు కలవు.

టెలిఫోన్: 84170

ఆంధ్రప్రభ 19-6-57

సచిత్ర వార పత్రిక

ఇందులో....

★ యువకుడు జయంత్ శమీమ్ అనే విజాతి యువతిని ప్రేమించాడు. వీరిమధ్య సంఘం అడ్డుగోడగా నిలబడింది. చివరికి వారి ప్రణయం యే విధంగా పరిణమిస్తుందో?........ చక్కని ప్రణయగాథ—ఆరంభం— **అందని లోతులు**

★ ప్రకృతినీ పరిసరాలనూ పరిశీలిస్తే ప్రపంచ పరిస్థితులు అవగతమౌతాయి. పోయినవారికై వాపోవడంకంటె వారి ఆత్మశాంతికై ప్రార్థన చేసినట్లయితే మనసులు కుదుటపడతాయి. ప్రియురాలిని బాసిన అభాగ్యుని విషాద చరిత్ర— **రాగబంధం**

★ బస్సుస్టాండులో పరిచయమైన అమ్మాయి మంచి కథల పుస్తకాలుంటే యిమ్మంది. తీరా పుస్తకాలు పుచ్చుకొని యెన్నాళ్లు నిరీక్షించినా ఆమె దర్శనం కాలేదు. హఠాత్తుగా ఒకనాడు చౌకులో కనిపించింది యిల్లాలై. ఇదీ కథ— **చౌకులో**

★ "ఉషాదేవి ప్రెస్సుకొని నన్ను సేనేజరును చేయాలంటోంది. ఇది వినగానే నా తల గిర్రున తిరిగింది. ఎప్పుడూ ఊహించని విషయం...." ఆశతో ముందడుగు వేస్తున్న కంపోజిటర్ జీవితం— **అనాథ హృదయాలు** [సీరియల్]

★ మరొక మూడు కథలు సీతమ్మ తల్లి; అభిమాన ధనుడు; అడవిలో దొరికిన అదృష్టం.

★ ప్రముదావనం: కెనడా లేఖ; కొన్ని వంటలు; పిన్‌కుషన్

★ బాలసఖి: ఆంధ్ర ప్రతిభ; అమ్మా ఎలుక; సువర్ణయోగము; రాబిం దత్తక శాస్త్రి.

★ చిత్రప్రభ: రంగస్థలం వీడని వెండితెర తారలు—వ్యాసం.

★ తెలుపు-నలుపు

మామూలు శీర్షికలన్నీ....

64 పేజీలు వెల 25 నయాపైసలు

శుద్ధమైన సువాసనగల మంచి కాఫీ

మీరు సులభంగా కొనగల ధరకు!



స్టేన్స్ ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ కోరిన రుచి, బలమేగాక ఎన్నో కప్పుల కాఫీ యిగును. ప్రతి ప్యాకేజీపై స్టేన్స్ పేరు చూచి కొనండి. అదే నాణ్యతకు మీ గ్యారంటీ. తాజా గాలిచొరనట్లు ¼; 1; 3; 7; 14 20 పౌ.గా డబ్బాలలో ప్యాక్ చేయబడింది.

ప్రతియొక్కరు కొనదగు చక్కని కాఫీ!

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.

కర్నూలు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు రామమడుగు కృష్ణయ్య శెట్టి & సన్స్ జనరల్ మర్చెంట్సు, కర్నూలు ఫోన్ 46.

ఆదోని డిస్ట్రిబ్యూటరు: మెసర్సు ఎం. హెచ్. గుప్త అండ్ కో. జనరల్ మర్చెంట్సు పో.బా. నెం. 8, ఆదోని

"కర్పూర వసంతరాయుము" కావ్యగానం

నెల్లూరు సభలో శ్రీ సి. నారాయణరెడ్డిగారిచే

నెల్లూరు, జూన్ 13—నెల్లూరు వర్ధమాన సమాజం యాజమాన్యాన విన్నకోట ...ంత్రం పురమందిరంలోని రేబాల పట్టాభిరామిరెడ్డి పఠనాలయంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ సి. నారాయణరెడ్డిగారు, తాము రచించిన 'కర్పూర వసంతరాయుము' అను అముద్రిత కావ్యం చదివి, వినిపించారు.

స్థానిక కవులు, న్యాయవాదులు, పత్రికా రచయితలు, పుర ప్రముఖులు అనేకులు సభకు హాజరైనారు. శ్రీ గుర్రం వెంకట సుబ్బరామయ్యగారు రచయితను పరిచయం చేశారు.

కావ్యంలోని ఇతివృత్తమిది: కొండవీటి భూపాలుడు కుమారగిరిరెడ్డి సంప్రదాయ సిద్ధమైన వసంతోత్సవములు జరిపి, చివరి రోజున మన్మధపూజ అనంతరం చైత్రశుద్ధ పూర్ణిమ దినంలో తన కోటలో ఏర్పాటు చేయబడిన నృత్య ప్రదర్శనమునకు పట్టమహిషితోను, మంత్రి కాటమ కమయ్యతోను హాజరౌతాడు. నృత్యం చేసిన నర్తకి "లకుమ" సౌందర్య లావణ్యములకు సమ్మోహితుడై ఆమెను రాజనర్తకిగాచేసి, చేర దీస్తాడు. కొన్నాళ్లకు కుమరగిరిరెడ్డి పూర్తిగా భోగలాలసుడై రాజ్యవ్యవహారములను విస్మరించగా, రాణికేళీ మందిరంలో ఉన్న రాజును దర్శించబోయి, ముందుగా కనుపించిన 'లకుమ' తో పరిస్థితుల నన్నిటిని వివరించి చెబుతుంది. సంఘ శ్రేయస్సుకొరకు ప్రాణత్యాగమునకైనా వెనుదీయనని 'లకుమ' రాణికి వాగ్దానంచేసి, రాణిని పంపించి వేస్తుంది. ఇంతలోకి మధుపానంవల్ల కల్గిన మత్తునుండి మేల్కాంచిన రాజు వద్ద అనుమతి పుచ్చుకొని, 'లకుమ' నృత్యం చేస్తుంది. ఆ రోజు నృత్యం రాజుకు యేదో క్రొత్తగా, బాధాకరంగా కనుపిస్తుంది. చివరన 'లకుమ' జాకుతో పొడుచుకొని చనిపోతుంది. రాజు జరిగిన పనికి విచారించి అంతఃపురం ప్రవేశిస్తాడు. తర్వాత పరిస్థితులన్నీ చక్కబడుతాయి.

శ్రీ నారాయణరెడ్డిగారు కావ్యపఠనమునకు ముందు మాట్లాడుతూ, ఈ కావ్యములోని కథాంశమును శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి సహాయంతో పొందగలిగామని, అందువల్ల తమ కృతజ్ఞత సూచకంగా ఈ కావ్యమును వారికి అంకితం చేయదలచుకున్నామని చెప్పారు.

చెవిటివారికి శుభవార్త

మా హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంటు శ్రీ వి. ఆర్. ఆచార్య దిగువ తేదీలలో ఆయా ... ఆయన్ను కలుసుకొని పరీక్షించడానికిఆయనవద్ద ఆడియో... పోగొట్టడానికి మైక్రో... సాధనాలు ఆయనవద్ద కలవు.

రావ్స్ ఎం. ఎల్. హైం, ...బెయన్‌రోడ్. 20, 21-6-57

రాజమండ్రి - శాంతి నివాస్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. 22, 23-6-57

ఏలూరు - వసంత మహల్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. 24, 25-6-57

మోడరన్ రేడియో కంపెనీ మద్రాసు-10.

ఎగ్జిమా గజ్జి 7 నిమిషాల్లో అంతరించును

మీ చర్మంమీది సన్నని సందుల రోమకూపములు కలవు. క్రిములు వీటిలో దాగి గజ్జి, పగుళ్లు, ఎగ్జిమా, మంట, దురద, కాసం, మొటిమలు, పాదముల గజ్జి, తదితర చర్మవ్యాధులను కలిగించును. సాధారణ చికిత్సలు తాత్కాలికముగా ఉపశమనము కలిగించును. ఎందువల్లననగా, అవి క్రిముల కారణమును రూపుమాపవు. క్రొత్తగా కనిపెట్టిన నిక్సోడెర్మ్ (NIXODERM) 7 నిమిషాల్లో క్రిములను సంహరించి ఒక వారములో మీ చర్మమును మృదులపరచును. ఇది పనిచేయనిచో ఖాళీప్యాకేజి వాపసుచేసిన వెంటనే తమ్ము తిరిగి ఇచ్చివేయబడును. నేడే మీ కెమిస్టులవద్దనుండి గ్యారంటీ నిక్సోడెర్మ్ (NIXODERM) తెచ్చుకొని చర్మవ్యాధుల మూలకారణమును నిర్మూలించండి.

Nixoderm నిక్సోడెర్మ్ చర్మవ్యాధులకు

బాపట్ల వ్యవసాయ కళాశాల

ఆంధ్ర యూనివర్సిటీ మొదటి సంవత్సరం బి. ఎస్. సి. (Ag) కోర్సుకు బాపట్ల వ్యవసాయ కళాశాల 1—7—57 తేదీన తెరవబడును.

దరఖాస్తులు తీసుకోడానికి కడపటి తేదీ 22—6—57 వరకు పొడిగింపబడింది. దరఖాస్తుల ఫారములు, ప్రాస్పెక్టస్, మనీయార్డరుద్వారా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలుకు రు 0.75 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. పోస్టు బిల్లులు అంగీకరింపబడవు.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (దక్కన్).

విజయవాడలో శీత జ్వరాలు

తీవ్రత తగ్గలేదట

విజయవాడ, జూన్ 14—విజయవాడలో ఫ్లూ పరిస్థితిలో ఇంతవర కెట్టి మార్పు కలుగలేదు. ఇప్పటికి ఇక్కడ, చుట్టుపక్కల అయిదు వేలమంది ఈ వ్యాధికి గురి అయినట్టు అనధికారుల అంచనాలవల్ల తెలుస్తున్నది.

వ్యాధి నివారణకు, చికిత్సకు, వ్యాధి విషయమై ప్రజలు తీసుకొనవలసిన జాగ్రత్తను గురించి ప్రచారం చెయ్యడానికి మునిసిపల్, జిల్లా ఆరోగ్య శాఖాధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

విజయవాడలో సదరన్ రైల్వే పార్శిల్ ఆఫీసు సిబ్బందిలో నూటికి 50 మంది వరకు ఫ్లూకు గురి అయినారు. ప్యాసింజర్ బుకింగ్ ఆఫీసు సిబ్బందిలో నూటికి 40 మంది వరకు జబ్బులో పడ్డారు.

ఫ్లూ తగిలి వాలీబాల్ ఛాంపియన్ మృతి

శ్రీ కొసరాజు వెంకయ్యగారు

(మన విలేకరి)

నిడుబ్రోలు, జూన్ 15—ఆంధ్రలో వాలీబాల్ ఛాంపియన్ శ్రీ కొసరాజు వెంకయ్యగారు ఇన్‌ఫ్లూయెంజాకు గురిఅయి గురువారంనాడు చనిపోయినారు.

బుధవారం ఫ్లూ సోకగానే ఆయనను తెనాలికి తీసుకువెళ్లి చికిత్స చేయించి మరునాడు తురుమెళ్ల తీసుకువచ్చారు. ఆయన అక్కడ చనిపోయినారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు వున్నారు.

ఈ వూరిలో ఫ్లూ తీవ్రరూపం దాల్చినది. సుమారు 300 మందికి వ్యాధి సోకినట్లు చెప్పబడుతున్నది. పొన్నూరు, నిడుబ్రోలులలో ప్రతి ఇంట ఒక రిద్దరు ఈ వ్యాధికి గురి అయి పడకవేశారు.

ఒంగోలులో ఇన్‌ఫ్లుయెంజా

ఒంగోలు ప్రయివేటు హాస్పిటలులో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధివలన బాధపడుతూ అనేకమంది చికిత్స పొందుతున్నట్లు తెలుస్తున్నది. వ్యాధి నివారణకు, వ్యాధి వ్యాప్తి నిరోధానికి సత్వర చర్యలు అవసరమని భావిస్తున్నారు.

బాపట్ల జనాభాలో నూటికి ముగ్గురు ఫ్లూ రోగులట

బాపట్ల, జూన్ 12—ఇచ్చట ఇప్పటికి సుమారు ఒక వారం రోజుల నుంచి ఇన్‌ఫ్లూయెంజా జ్వరము పట్టణమున వ్యాపిస్తున్నది. పట్టణ జనాభాలో నూటికి ముగ్గురికి హెచ్చిన వ్యాధిగ్రస్తులైనారు. స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రైవేటు ఆసుపత్రులు ఇన్‌ఫ్లూయెంజా రోగులు నిండిపోయినవి. (మ. వి.)

పత్తికొండలో ఫ్లూ

పత్తికొండ, జూన్ 15—నిన్న పత్తికొండలో శీతజ్వరానికి పదిమంది గురిఅయినట్లు చెప్పబడుతున్నది.

ఆదివారం గుంతకల్లు సంతకువెళ్లి వచ్చినవారివల్ల ఈ వ్యాధి యిక్కడ వచ్చినట్టు చెప్పబడుతున్నది.

పొన్నూరులో శీతజ్వరం

నిడుబ్రోలు, జూన్ 14—పొన్నూరులోను, నిడుబ్రోలులోను ఇన్‌ఫ్లుయెంజాతో బాధపడుతున్నవారి సంఖ్య రోజురోజుకు ఎక్కువవుతున్నట్టు చెప్పబడుతున్నది. ఇంతవరకు ఆసుపత్రులలో 80 మందికి ఔట్ పేషంట్లుగాను, 12 మందికి ఇన్ పేషంట్లుగాను చికిత్స చెయ్యబడింది. ప్రయివేటు డాక్టర్లచేత చికిత్స చేయించుకుంటున్నారు. చుట్టుపట్ల కొన్ని గ్రామాలకు ఈ వ్యాధి వ్యాపిస్తున్నట్టు చెప్పబడుతున్నది.

రాజంపేటలో "ఇన్‌ఫ్లూయెంజా"

రాజంపేట, జూన్ 13— రాజంపేటలో ఇన్‌ఫ్లూయెంజా జ్వరం రోజు రోజుకు వ్యాపిస్తున్నది. రెండు రోజులలో 80 మందికిపైగా ఈ జ్వరంతో బాధపడుతున్నారు. స్థానిక గవర్నమెంటు హాస్పిటల్ డాక్టర్ శ్రీ రంగారావుగారు వ్యాధి నివారణకు శ్రద్ధవహిస్తున్నారు.

పుల్లంపేటలో ఇన్‌ఫ్లూయెన్జా

పుల్లంపేట, జూన్ 14—పదిరోజులనుంచి ఈ ప్రాంతంలో ఇన్‌ఫ్లూయెన్జా వ్యాధి వ్యాపిస్తున్నది. పుల్లంపేటలోనేదాదాపు 50 మందికి ఈ వ్యాధి సోకింది. కొన్ని కుటుంబాలలో ఈ వ్యాధి అందరికీ సోకింది. ఇంతవరకు తగ్గుముఖం పట్టలేదు.

తిరుపతిలో స్కూళ్ళు, కాలేజీలు జులై 1 వ తేదీన తెరవడానికి నిర్ణయం

తిరుపతి, జూన్ 15—ఇక్కడ ఫ్లూ తీవ్రంగా వ్యాపిస్తున్నందున తిరుపతిలోని దేవస్థానం వారి విద్యా సంస్థలు జులై 1 వ తేదీని తెరవడానికి నిర్ణయించారు. కనుక యిక్కడి కాలేజీలో విద్యార్థులను చేర్చుకోడానికి దరఖాస్తులు పంపవలసిన గడువు కూడా ఈ నెల 25 వ తేదీ వరకు పొడిగించబడింది.

పిడుగుపాటుకు ఇద్దరి మరణం

గుండవరం, జూన్ 13—గుంటూరు తాలూకా చేబ్రోలు పరిసర గ్రామమగు గుండవరం గ్రామంలో 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పిడుగు పడగా పొలంలో పనిచేస్తున్న రైతులు తుపాకుల పానకాలు, తుపాకుల నృసింహారావు మరణించారు. మరి ఇద్దరికి గాయాలు తగిలినవి.

హైదరాబాద్, జూన్ 14—శీతజ్వరం కారణంగా రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ కార్యాలయంలో జూన్‌లో జరుగవలసిన వివిధ సాంఘిక సేవాసంస్థల ప్రతినిధుల సమావేశాన్ని తేదీ నిర్ణయించకుండా వాయిదావేశారు.



ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు జూన్ 10 వ తేదీని షాద్‌నగర్‌కు చేరువగా కొందుర్గ్‌లో కొత్త జాతీయ వికాస కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి ఫొటో

గ్రామోద్ధరణ కృషిలో పోలీసు భటుల శ్రమదానం

దెందులూరు సమీప గ్రామంలో స్కూలు భవన నిర్మాణం

ఏలూరు, జూన్ 11—"పోలీసు వారు గ్రామోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొనడం దేశానికి శుభసూచకం. ప్రజలు లోగడ తమకు పోలీసువారిపట్ల గల భావాలను మార్చుకొని, వారిని తమ స్నేహితులుగా పరిగణించి నేరస్థులను పట్టుకొనుటలో వారికి సంపూర్ణ సహకార మివ్వాలని నేను కోరుతున్నాను" అని నిన్న సాయంకాల మిక్కడ ఆరు మైళ్ల దూరంలో ఉన్న దెందులూరు శివారు సత్యనారాయణపుర గ్రామంలో పోలీసుల గ్రామోద్ధరణ ప్రణాళికకు ప్రారంభోత్సవం జేస్తూ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి ఆంధ్రప్రదేశ ప్రభుత్వ వ్యవసాయ విస్తరణ సలహాదారు శ్రీ యఫ్. హెచ్. షర్మన్, గ్రామ నాయకుల శిక్షా శిబిరాల డైరెక్టర్ శ్రీ వై. యం. సర్దార్‌ఖాన్, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ కె. దామోదర రెడ్డి, ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దాసరాజు వెంకట్రావు, కమిషనర్ శ్రీ టి. కమలనిమ్మ, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. రామకోటారెడ్డి, కమాండర్ శ్రీ కె. విశ్వనాథ్, డిప్యూటీ కలెక్టర్ శ్రీ డబ్ల్యు. జె. నికొడెమస్, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ పి. బాలకృష్ణ, జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ పి. రామనాధన్, భీమడోలు బ్లాక్ డెవలప్‌మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ తోలుగంటి వెంకట్రామయ్య, గారపాటి చిన కనకయ్య, మాగంటి రఘువేంద్రరావు, కె. యస్. వి. ప్రకాశరావు, గుండుగొలను పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ భోగరాజుకోటరాజు, శ్రీమతి గారపాటి హేమావతీదేవిగార్లు ఇంకా చాలామంది హాజరైనారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వై. యం. రోషన్‌గార్ని సత్యనారాయణ పురం రాగానే మాజీ అసెంబ్లీ సభ్యులు, దెందులూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ యం. ఖాసీమ్మగారు, గ్రామస్థులు మేళ తాళములతో ఎదురేగి స్వాగతమిచ్చి పూల మాలలు వేసి సత్కరించారు.

రిజర్వు పోలీసు దళంవా రిచ్చిన స్వాగతం స్వీకరించి జిల్లా కలెక్టర్ పూజచేసి, రిజర్వు పోలీసువారు గ్రామోద్ధరణ ప్రణాళిక క్రింద ప్రప్రథమంగా పశ్చిమ గోదావరి జిల్లాలో తలపెట్టిన గ్రామ పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు.

తదుపరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వై. యం. రోషన్‌గారు పలుగును చేతబట్టుకొని మొదటి పెల్లను పెల్లగించారు. తదుపరి రిజర్వు పోలీసులు స్కూలు భవనమునకు పునాదులను త్రవ్వడాని కారంభించి శ్రమదానం చేశారు. గ్రామస్థులు కూడా వారికి శ్రమదాన పూర్వకంగా సహాయపడ్డారు.

తరువాత ప్రత్యేకంగా నిర్మించబడిన పందిరిలో శ్రీ వై. యం. రోషన్‌గారి అధ్యక్షత క్రింద సభ జరిగింది.

ప్రార్థనానంతరం శ్రీ వై. యం. రోషన్‌గారు ఇలా ముచ్చటించారు.

"పోలీసువారు గ్రామోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొనడానికి అనువుగా నుండునట్లు నొక ప్రణాళికనువిర్పాటు చేసుకొన్నాము. ఆ ప్రణాళిక క్రింద పశ్చిమ గోదావరి జిల్లాలో నొక గ్రామాన్ని ఏరుకొని ప్రణాళికను ఆచరణలో పెట్టడానికి నిశ్చయించుకొన్నాము. జిల్లాలో చాలా గ్రామాలను చూసి, చివరకు జిల్లా కేంద్రానికి సమీపంలో వుండి గ్రామోద్ధరణ కార్యక్రమాలను ఆచరణలో పెట్టడానికి వీలుగా నున్న మీ గ్రామమును పశ్చిమ గోదావరిలో ప్రప్రథమంగా నిశ్చయించుకొన్నాము. మీ గ్రామ పాఠశాల భవన నిర్మాణమునకు మా పోలీసులు కాయకష్టం చేసి, అంటే శ్రమదాన మిచ్చి భవన నిర్మాణమును పూర్తిచేయ నిశ్చయించుకొన్నాము.

"మాకు ప్రభుత్వం భీమడోలు బ్లాక్ డెవలప్‌మెంటు ఉద్యోగస్థులు, పంచాయతీబోర్డూ, జిల్లా పంచాయతీ ఆఫీసరు అందరి సహాయం లభించగలదు. అందరికంటే ముఖ్యంగా గ్రామస్థుల సహాయ సహకారాలతో ఈ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తయారు చేయడానికి తోడ్పడవలెననే మా ప్రణాళిక ఉద్దేశం.

"పోలీసులంటే గ్రామస్థులకు చాలా భయంగా ఉండే రోజులు గతించిపోయాయి. వారిపట్ల మీకు లోగడ వున్న అభిప్రాయములను మార్చుకోవాలి. పోలీసులు కూడా మీ స్నేహితులే అని, సోదరులే అనుకొని, వారు కూడా మీతో చేతులు కలిపి మీ గ్రామోద్ధరణ కార్యక్రమాల్లో భాగం వహించడానికి సిద్ధంగా నున్నారని గ్రహించండి. పోలీసువారికి నేరములను పట్టుకొనుటన్ల సంపూర్ణ సహకార మివ్వవలసినదని ప్రజలను ముఖ్యంగా గ్రామస్థులను కోరుచు మా ప్రణాళికకు ప్రారంభోత్సవం చేయవలసినదిగా కలెక్టర్‌ను కోరుచున్నాను"

జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు పోలీసు గ్రామోద్ధరణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జేసి ఇలా ఉపన్యసించారు.

"నేడు చాలా శుభదినం. పోలీసువారు ఈ జిల్లాలో మీ గ్రామాన్ని ఏరుకొని, వారి గ్రామోద్ధరణ కార్యక్రమాన్ని ఇక్కడ అమలుపరచడానికి నిశ్చయించుకోవడం చాలా శుభం. మీకే కాదు. ఇది దేశానికే శుభ సూచకం. ఉద్యోగులన్నా, ముఖ్యంగా పోలీసువారన్నా ప్రజలకు చాలా భయం, భీతిగా ఉండేది. వారితో ఏ విధమైన సంబంధం ఉంచుకోక దూరంగా ఉండేవారు. ఉద్యోగస్థులు, పోలీసులు కూడా ప్రజలతో కలిసి మెలిసి ఉంటే తమ ఉద్యోగాలకు భంగం వస్తుందనే భయంతో ప్రజలకు సాధ్యమైనంతవరకు దూరంగా వుండేవారు. ఆ రోజులు గతించిపోయాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందాక ఆ మనోభావాల కిప్పు డుండడానికి ఆస్కారం లేదు. ఇది ప్రజా రాజ్యం. ప్రజల శ్రేయస్సు కోరియే ప్రభుత్వం ఉద్యోగస్థులు పరిపాలన చేయవలసి వుంది. అందుచేత ఉద్యోగస్థులన్నా, పోలీసువారన్నా లోగడ మీకు వారిపట్ల గల దృక్పథాన్ని మార్చుకొని వారితో కలసి, మెలసి సోదరులవలె పని చేయవలసినదని మిమ్ములను కోరుచున్నాను.

"సత్యనారాయణపుర గ్రామస్థులను నేను అభినందించుచున్నాను. కొద్దికాలంలోనే మీ గ్రామాన్ని మీరంతట మీరే పరస్పర సహకారంతో, ఏవిధమైన కలహాలు లేకుండా అభివృద్ధి చేసుకొన్నారు. మీ శ్రమదానంతో నిర్మించిన మట్టిరోడ్డునుచూడగా నాకు ఆనందం కలుగుతోంది. ఇక మీ కష్టాలు చాలామట్టుకు తీరిపోతాయి. పంచాయతీబోర్డువారు, భీమడోలు బ్లాక్ డెవలప్‌మెంటువారు ముఖ్యంగా పోలీసువారు మీ గ్రామాన్ని వరించారు. కనుక అచిరకాలంలోనే మీ గ్రామం జిల్లాకు ఒక ఆదర్శ గ్రామంగా తయారవుతుందని నా నమ్మకం. గ్రామస్థుల సహకారం సంపూర్ణంగా ఇక్కడ లభించగలదనే నమ్మకంతో శ్రీ రోషన్‌గారు మీ గ్రామాన్ని సెలెక్టు చేసుకొన్నందుకు నే నభినందించుచున్నాను. ఉద్యోగస్థులు, పోలీసులు మాకు, మా గ్రామోద్ధరణ కార్యక్రమాలకు సంపూర్ణంగా సహాయం చేస్తారని, గ్రామస్థులు కూడా వారి కన్నివిధాల సహకరిస్తారని నమ్ముచు, భగవంతుడు మీ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తయారగునట్లు ఆశీర్వదించుగాక."

జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ సి. రామనాధన్, శ్రీ యం. సీతారామాంజనేయులు, శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ యం. కూనిరావు, శ్రీ యం. కోటేశ్వరరావు, శ్రీమతి గారపాటి హేమావతీదేవిగార్లు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. బాలకృష్ణగారు మాట్లాడుతూ బ్లాకు డెవలప్‌మెంటు తరపున ఈ గ్రామాభివృద్ధికి కావలసిన పనులన్నీ చేయడానికి పథకాలను ఏర్పరచుకొన్నామని, ఇప్పుడే జరిగిన కమిటీ సమావేశంలో మీకు మంచినీటి సదుపాయానికిగాను నూతిని త్రవ్వడానికి తీర్మానించబడినదని, వినోద కాలక్షేపాలకుగాను గ్రామానికి ఒక రేడియో సెట్టును దెందులూరు గ్రామస్థుల బహూకరించడానికి వాగ్దానం చేశారని, మీ గ్రామ యువకులచే స్థాపించిన గ్రంథ పఠనాలయానికి కావలసిన పుస్తకాలు, ఇతర పరికరాలు బ్లాక్ డెవలప్‌మెంటువారిచే త్వరలో ఇవ్వబడుతాయని జిల్లా కలెక్టర్ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేయవలసినదిగా గ్రామస్థుల తరపున కోరారు.

జయ జయధ్వానాలమధ్య కలెక్టరు గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బాలకృష్ణగారి వందన సమర్పణలో, పోలీసు బ్యాండు జనగణమన గేయ వాయింపుతో సభా కార్యక్రమం పూర్తి చేయబడింది.

సత్యనారాయణపుర గ్రామస్థులు సమావేశానికి వచ్చిన పెద్దలకు తేనీటి విందు చేశారు.

"సహకార సంస్థల ప్రయోజనం పూర్తిగా పొందండి"

పాపానాయుడుపేట రూరల్ బ్యాంకిప్రారంభోత్సవంలోహితవు

కాళహస్తి, జూన్ 13—కాళహస్తి తాలూకా, కాటూరు జాతీయ విస్తరణ కేంద్రంలో చేరిన పాపానాయుడుపేట గ్రామంలో, గ్రామీణ బ్యాంకి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.

బ్యాంకి ఆవరణలో శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు (ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్) గారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమాన్ యం. అనంతశయనం అయ్యంగార్ (లోక సభ స్పీకర్) సభకు అధ్యక్షత వహించారు. జిల్లాలో సహకార అధికారులు, సహకార సంఘాధ్యక్షులు సభకు హాజరైనారు.

అధ్యక్షునికి, సభా ప్రారంభకులకు మేళతాళాలతో స్వాగత మిచ్చారు. తేనీటి విందు అనంతరం శ్రీ ఆర్. కృష్ణమ నాయుడు ఆర్గనైజరు సభికులకు స్వాగత వచనము పలికారు. శ్రీ ఎ. వి. గోపాలు నాయుడుగారు శ్రీ నాయుడుగారికి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ ప్రసంగంలో చిత్తూరు జిల్లాలో ప్రథమముగా గ్రామీణ బ్యాంకి పాపానాయుడు పేటలో స్థాపించడంలో ఈ ఫిర్కా రైతులు చేసిన ముందంజకు తన హర్షము తెలిపారు. ఈ బ్యాంకి స్థాపనకు తన కృషి, ప్రభుత్వ ఔదార్యమును కొనియాడారు. డైరెక్టర్ల మాత్రమేగాక, ప్రతి సభ్యుడు, ఈ బ్యాంకి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు బ్యాంకికి ప్రారంభోత్సవం చేస్తూ సహకార సంస్థ గత 50 సంవత్సరాలుగా పొందిన అభివృద్ధి తెలియజేశారు. మన దేశంలో ఈనాటి వరకు నూటికి ముగ్గురు మాత్రమే సహకార సంస్థల నుపయోగించుకొంటున్నారని, తక్కావి ఋణములను నూటికి ముగ్గురు ఉపయోగించుకొంటున్నారని చెప్పారు.

ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో 36 రూరల్ బ్యాంకులు ప్రారంభించబడినవని, మరి పది త్వరలో ఏర్పాటు చెయ్యబడగల వన్నారు. ఈ బ్యాంకుల కార్యక్రమమే మన మార్కెటింగు కో ఆపరేటివ్ సొసైటీలో స్థాపించుట, వాటిని బలపరచుట, రైతులకు ధాన్యంపై అప్పులు ఇవ్వడము, ఈ బ్యాంకి నేడు 25,000 వాటాధనం రు. 17,000 డిపాజిట్లు 542 మంది సభ్యులతో స్థాపించుకొన్నామన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం కూడ, రూరల్ బ్యాంకులలో షేర్లు కొనుటకు నిశ్చయించినదన్నారు. రు. 170 లక్షలు కేటాయించినదన్నారు. ఈ బ్యాంకి అభివృద్ధికి ప్రతి రైతు తోడ్పడి, డిపాజిట్లు యెక్కువ చేయవలయునని అర్థించారు. వారి కోర్కె ననుసరించి, అప్పటనే గుండకమ్మ రైతు రు. 1000 డిపాజిట్టు వారివద్ద సభలో చెల్లించారు.

శ్రీ పి. రాజగోపాలు నాయుడు (ఎం. ఎల్. ఏ.) గారు బ్యాంకి స్థాపనకు తోడ్పడిన మిత్రులకు వందనము తెలియజేశారు.

శ్రీ బలరాంరెడ్డి (యం. పి.) గారు మాట్లాడుచూ, యింత మొత్తం మిత్రులు వసూలు చేయుట ప్రశంసనీయమని, ముఖ్యముగా రిజిస్ట్రార్‌ను వడ్డీరేటు తగ్గించుటకు, రిజర్వు బ్యాంకినుంచి సరాసరి అప్పులు ఇప్పించిన రైతులకు తక్కువ వడ్డీలలో అప్పు లివ్వవచ్చునని చెప్పారు. ఈ ఫిర్కాలో రైతులు ఎలక్ట్రిక్ పంప్ సెట్లు కొనలేక వున్నారని వాటికి అప్పు లిచ్చిన చాల ఉపయోగపడగలదని, అన్నారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ మాట్లాడుచూ, జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద రైతులకు ఋణములను యిచ్చుచున్నామని, మల్టి పర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ స్థాపించినావని తెలిపారు. కాటూరు బ్లాక్ అధికారుల ప్రోత్సాహముతో యీ బ్యాంకి స్థాపించ బడినదన్నారు.

శ్రీ కె. ఆదికేశవులు నాయుడుగారు మాట్లాడిన తర్వాత రిజిస్ట్రార్‌గారు, అనంతశయనం ప్రభృతులు, బ్యాంకి భవనములో ప్రవేశించారు.

శ్రీ ఆర్. కృష్ణమనాయుడుగారు, ఆర్గనైజరు, అతిధులకు, ఆహ్వానితులకు యీ కార్యక్రమము జయప్రదముగా జరిపించినందులకు వందన శతములు అర్పించుచు, బ్యాంకి స్థాపన విశేషవివరములు తెలియచేశారు.

కృష్ణా జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ విస్తృత సమావేశం జూన్ 22,23 తేదీలలో నూజివీడులో శ్రీ, దేవరం వెంకట్రామయ్య (సంఘాధ్యక్షులు) గారి అధ్యక్షతను జరుగుతుంది. (మ. వి.)

చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వం స్థాయిని బ్యాంకి స్థాపించాలని సూచన

(మన విలేకరి)

నిడుబ్రోలు, జూన్ 13—ఈ నెల 18 వ తేదీన విజయవాడలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో హైదరాబాద్, ఆంధ్ర చేనేత కాంగ్రెసు సంఘాల విలీనీకరణ గూర్చి, చేనేత పరిశ్రమకు వలసిన పెట్టుబడిని సమకూర్చుట కవలంబించవలసిన విధానాన్ని గూర్చి చర్చ జరుగగలదని కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు తెలియజేశారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"చేనేత పరిశ్రమకు కావలసిన పెట్టుబడిని సమకూర్చుకొనుటకై ప్రత్యేకంగా ఒక ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పవలసిందని చేనేత పారిశ్రామికులు చాలకాలంగా కోరుతున్నారు. అట్టి సంస్థను నెలకొల్పుటకు పథకాన్ని రూపొందించుటకై ఒక ప్రత్యేకోద్యోగి గత సంవత్సరం నియమించబడ్డాడు. ఆయన తన నివేదికను గత పది మాసాల క్రితం ప్రభుత్వానికి అందజేసి యున్నాడు. ఈ నివేదికలో వివరించిన విధంగా రాష్ట్ర చేనేత సహకార బ్యాంకి ఏర్పాటు చేయవలసి వుంది. కాని, ఇంతవరకు నిర్ణయం జరుగలేదు. ఇంతవరకు సెస్సునుంచి చేనేత సహకార సంఘాలకు కొంతగానైనా అప్పులు ఇవ్వబడుతున్నాయి. ఆ విధానం గత ఏప్రిల్ నుంచి రద్దు చేయబడింది.

"ఇక చేనేత సహకార సంఘాల కవసరమగు పెట్టుబడి రిజర్వు బ్యాంకునుంచి తీసికోవలసిందే నని ఇండియా ప్రభుత్వం స్పష్టపరిచింది. ఆ సందర్భంలో రిజర్వు బ్యాంకి తయారుచేసిన పథకం ప్రకారం ఏ అండ్ బి క్లాస్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులు తమ వాటా ధనం, రిజర్వు ఫండు మేరకు మాత్రమే రిజర్వుబ్యాంకు నుంచి ఋణం తీసుకొని చేనేత సహకార సంఘాలకివ్వాలి.

"చేనేత సహకార సంఘాలకు కావలసిన మొత్తానికి, సెంట్రల్ బ్యాంకులు ఋణంగా తీసుకొనగల మొత్తమునకు ఎట్టి సంబంధం వుండదు. అందువల్ల చేనేత సహకార సంఘాలకు కావలసిన దానిలో సగం మేరకైనా ఋణం లభించక పోవచ్చు. అంతేకాక శ్రీకాకుళం, కడప సెంట్రల్ బ్యాంకులు 'సి' క్లాసుకు చెంది వున్నందున ఆ బ్యాంకులద్వారా రిజర్వు బ్యాంకు నుంచి ఆ జిల్లాలలోని చేనేత సహకార సంఘాలు ఋణాలు పొందే అవకాశం లేదు. ఈ చిక్కు పరిస్థితులను అధిగమించుటకు రాష్ట్రస్థాయిలో చేనేత బ్యాంకును నెలకొల్పుటే మార్గంగా కన్పిస్తున్నది. కానప్పుడు ఋణ సౌకర్యం లేక చేనేత సహకారోద్యమం కుంటుపడే ప్రమాదం వుంది."

శ్రీ సూర్యప్రకాశరావుగారి నిరశనదీక్ష కొనసాగింపు

రాజమహేంద్రవరం, జూన్ 14—ఆటంబాంబుల పరీక్షకు నిరసనగా ఈ నెల 8 వ తేదీనుంచి పదిరోజులపాటు నిరశన వ్రతంచేస్తాని ప్రముఖులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారి దీక్ష సాగుతున్నది. ఆయన కొద్దిగా నీరసించినా ఉల్లాసంగానే కనిపిస్తున్నారు. పెక్కుమంది పురప్రముఖులు రోజూ సూర్యప్రకాశరావుగారిని చూచివస్తున్నారు.

ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలతో దీక్షసమాప్తం కాగలదు.

వివాహమహోత్సవాలు

నెల్లూరు, జూన్ 13—నెల్లూరు వాస్తవ్యులు శ్రీ ఆమంచర్ల రామనాధరావు (అడ్వకేటు) గారి జ్యేష్ఠపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి పద్మావతిని, నెల్లూరు వాస్తవ్యులు శ్రీ ముంగమూరి విశ్వనాథరావుగారి తృతీయ పుత్రుడు శ్రీ లక్ష్మీనరసింహారావు (బి. ఇ. సివిల్) గారికి యిచ్చి కన్యాదాత స్వగృహంలో 13 వ తేదీని వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగింది.

అధికార, అనధికార ప్రముఖులు అనేకమంది వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * * *

చీరాల, జూన్ 10—గవర్నమెంటు సెంట్రల్ సర్వే ఆఫీసరు శ్రీ ఖాగొలను రంగారావుగారికి, చిరంజీవి సౌభాగ్యవతి ఉమా నిర్మలకుమారికి (చీరాల పురపాలక మాజీ అధ్యక్షులు ఏ. పి. సి. సి. సభ్యులు బర్మాషెల్ కంపెనీ ఏజెంటు, చీరాల పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రావుల హరిప్రసాదరావుపంతులుగారి రెండవకుమార్తె) వివాహం నిన్న మధ్యాహ్నం వైభవోపేతంగా వివాహం జరిగింది. వివాహానికి సుమారు 500 మంది అధికార, అనధికార ప్రముఖులు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులు, తదితర ప్రముఖులు వధూవరులను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపారు. ఆ రాత్రి వివాహ పందిరిలో మిస్ శారద భరత నాట్య ప్రదర్శనం జరిగింది.

ఆధునిక ప్రమాణమునకు సరిపడినవి—

చార్మినార్ ఆస్బెస్టాస్ సిమెంట్ వస్తువులు

ఇంటి పైకప్పులకు [అర్ధ గోడలకు, ప్రహరీలకు]





"చార్మినార్" ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్, దృఢత్వమునకు, మెదుపునకు, సులభముగా మోయుటకే కాక, వాతావరణము, దానిలో నుండే సూక్ష్మ జీవులను విరోధించుటకు కూడ పేరుపడినవి. మీ స్థానిక వ్యాపారిని చూడండి, లేదా మాకు వ్రాయండి.

రేకులు • ఎక్సెసరీలు • వెంటిలేటర్లు • పొగ గొట్టములు మొదలగునవి

హైదరాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సనత్ నగర్, హైదరాబాద్ - 18.

కాకినాడ, విశాఖపట్టణం తప్ప ఆంధ్రప్రదేశ్‌కు చీఫ్ ఏజంట్లు:

సౌత్ ఇండియన్ ఏజన్సీస్,

6-బి, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ (దక్కన్).

ఫోన్: 6827 — తంతి: "SOUTHIND"

జిల్లాలు: — డీలర్లు: — తాలూకాలు:

నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కృష్ణా, కరీంనగర్, నిజామాబాద్, కమ్మంమెట్టు; కడప. | ఒంగోలు, గుడివాడ, తుని, రామచంద్రపురం, విజయనగరం పేట, ఏలూరు, ఆదోని, కాకినాడ, రాజమండ్రి.

అజీర్ణము మరియు కడుపు నొప్పి రోగములకై **'గ్యాస్ట్రో పిల్' ఉపయోగించండి.**

ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం, అజీర్ణం, ఆమ్లజని అధికమవడం, నొప్పి, కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో ఊపిరి పీల్చుకోలేకపోవడం, కడుపు పొంగడం, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలికాకపోవడం, మలబద్ధం నాశనమై ఇలాంటి అనేక రోగములకు గ్యాస్ట్రోపిల్ ఎంతో ఉపయోగకరమైనది. ఒకసారి సేవించినచో లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగావున్నా వెంటనే మాయమగును. జీర్ణకోశం స్వచ్ఛమై ఎక్కువ ఆకలి పుట్టించును. 50 మాత్రలుగల చిన్న సీసా రు. 3/-. 100 మాత్రలు గల పెద్ద సీసా రు. 5/- తపాలా ఖర్చులు ప్రత్యేకం.

దయచేసి ఉత్తరములు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.

మధుసూదన అండ్ కంపెనీ, P. B. 91, జాంనగర్, (సౌరాష్ట్ర)

ఆధునిక జపాన్‌నుంచి అత్యుత్తమమైనది!

"SUPER FUJICA SIX"



రు. 380/- ఎవరెడి తోలు కేస యెల్లో ఫిల్టర్, తోలు సంచిలో లెన్స్‌హుడ్‌తో సహా.

ఫుజినార్ ఎఫ్. 3.5/75 ఎం ఎం లెన్స్ & కపుల్డు-రేంజి-వ్యూ-ఫైండర్

అవసరమైన పరికరాలతో ఇటువంటి అత్యద్భుతమైన కెమెరా ఇంతటి సరసమైన ధరకు యిదివరకెన్నడు అమ్మబడలేదు. పరిచయంచేయడానికి ఉద్దేశింపబడిన ఈ ప్రత్యేక ధర పరిమితంగా కొంతకాలంవరకు మాత్రమే వుంటుంది. ఆలస్యం చేయవద్దు... మీ ఫుజి డీలరును నేడే చూడండి!

★ దృఢమైనది. అయినా అందంగా వుంటుంది.

★ గట్టిది. అయినా శ్రేష్ఠమైనది.

★ స్లిం లైను & స్లిక్.

Use FUJI FILM and Walz Filter for Sparkling Pictures!

Distributors: CHOWGULE & CO., (HIND) PRIVATE LTD.

Bombay P. O. 1478. — New Delhi P. O. 486.
Calcutta P. O. 8943. — Madras P. O. 1743.

అపక్వకాలంలో బ్యాటరీ చెడిపోవడానికి గల సాధారణ కారణాలను పోర్ విక్ తొలగించింది



★ పోర్‌విక్ సపరేటర్లు: ఇవి మన్నికలో ఏమాత్రం నాశనం కాని సూక్ష్మాతి సూక్ష్మమైన రంధ్రములు కల ప్లాస్టిక్.

★ సిబి 95 మిశ్రమ లోహపు ప్లేట్ తగడులు: ఇవి పోర్‌విక్‌తో కలిసి తమ దీర్ఘకాలపు మనుగడ శక్తిని నేడు ప్రదర్శింపగలవు.

★ గట్టి రబ్బర్ కంటెయినర్: బిరుసుగా వుండి, లీక్ కాకుండ, ఎట్టి విద్యుత్ ఆఘాతాలను అయినా తట్టుకోగలవు.

ఈ బ్యాటరీ సరి కొత్తది

ఇప్పుడు భారతదేశంలో చేయబడుతున్నాయి

క్లోరైడ్ అండ్ ఎక్సైడ్ తయారీ

సిల్వర్ ఎక్సైడ్

మామూలు ఖరీదుకే

దక్షిణ ఇండియాలో అన్ని స్టేట్స్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగళూరు మరియు సికింద్రాబాద్.

GECZ-8

హరిజన విద్యార్థులకు ప్రభుత్వ సహాయం

ఆంధ్రలో ఈ సంవత్సరం అదనంగా 500 స్కాలర్‌షిప్పుల మంజూరుకు ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 16— ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రాంతంలో హరిజనుల, ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అదనంగా 8,400 స్కాలర్ షిప్పులను మంజూరు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నిశ్చయించారు.

ప్రథమ ప్రణాళిక కాలంలో అట్టి తరగతుల విద్యార్థులకు 8200 స్కాలర్ షిప్పులు మంజూరు చేయబడినాయి.

ద్వితీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 40,000 రూపాయల ఖర్చుతో అదనంగా 250 స్కాలర్ షిప్పులు మంజూరు చేయబడినాయి. 1956 — 57 లో స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడానికి దాదాపు 9.5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది.

ఈ స్కాలర్ షిప్పులు అన్ని రకాల కోర్సులు చదివే విద్యార్థులకు మంజూరు చేయబడినాయి. హైస్కూలు విద్యార్థుల విషయంలో కుటుంబ ఆదాయం 1200 రూపాయలకు మించనప్పుడు, కాలేజి విద్యార్థుల విషయంలో కుటుంబఆదాయం 1500 రూపాయలకు మించనప్పుడు హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల పిల్లలకు నిండు జీతం మినహాయింపు సౌకర్యాన్ని కూడా విద్యాశాఖ వారు కల్పించారు.

స్కాలర్ షిప్పు పొందడానికి అర్హతలు గల ప్రతి హరిజన విద్యార్థి దరఖాస్తు పెట్టుకోగా, స్కాలర్‌షిప్పు మంజూరు చేయబడినట్టు తెలుస్తున్నది.

1957—58 లో దాదాపు 7300 రూపాయల ఖర్చుతో అదనంగా 500 స్కాలర్ షిప్పులు మంజూరు చేయడానికి నిశ్చయింపబడింది.

మెట్రిక్యులేషన్‌కు పై కోర్సులు చదివే షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు ఇండియా ప్రభుత్వం మంజూరుచేసే స్కాలర్‌షిప్పులు కాక, ఈ పైన పేర్కొన్నవి అదనంగా ఇవ్వబడుతాయి.

హరిజనులలోను, ఇతర వెనుకబడిన తరగతులలోను బడికి వెళ్లే పిల్లల సంఖ్య హెచ్చిన కారణంగా, ద్వితీయ ప్రణాళిక కాలంలో అవసరమైన చోట్ల, క్రొత్త హాస్టళ్లను గుర్తించి, మొత్తంలో హాస్టళ్లకు మంజూరుచేసే గ్రాంటులను హెచ్చించడానికి ప్రతిపాదన జరుపబడింది.

శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో హరిజనులకు హాస్టళ్లు తక్కువగా ఉన్నవట. ఈ జిల్లాలలోను, ఇతర వెనుకబడిన ప్రాంతాలలోను గల హాస్టళ్లకు మంజూరు చేసే గ్రాంటుల సంఖ్య హెచ్చింపబడుతుందట. ద్వితీయ ప్రణాళిక కాలంలో అదనంగా బోర్డింగు గ్రాంటులు మంజూరు చేయడానికి 6 లక్షల రూపాయల సొమ్ము ప్రత్యేకించబడింది కూడా.

1957—58 లో కొత్త హాస్టళ్లను ప్రారంభించడానికి, 1956—57 లో ప్రారంభించబడిన వాటిని నడపడానికి మొత్తం 1.56 లక్షల రూపాయల సొమ్ము ఖర్చుచేయబడగలదట.

ప్రయివేట్ సంస్థలు ప్రభుత్వ సహాయంతో హాస్టళ్లు ప్రారంభించడానికి ముందుకు రాని వెనుకబడిన ప్రాంతాలలో మాత్రమే ప్రభుత్వపు హాస్టళ్లు ప్రారంభింపబడుతాయి. వాటిలో కొన్ని ప్రత్యేకంగా విద్యార్థినులకు ఏర్పాటు చేయబడుతాయి.

కొత్త పాఠశాలలు

ద్వితీయ ప్రణాళిక క్రింద ఆంధ్రప్రాంతంలో హరిజనులు, వెనుకబడిన తరగతులకు 200 కొత్త పాఠశాలలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రారంభించ దలచారు. ప్రథమ ప్రణాళిక పూర్తి అయేనాటికి మొత్తం 465 పాఠశాలలు వున్నాయి.

1956—57 లో పాఠశాలలకు భవనాలు నిర్మించడానికి 10,000 రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది. 1957—58 లో 72,000 రూపాయల మేరకు భవనాల నిర్మాణం నిమిత్తం గ్రాంటులు మంజూరు చేయబడగలవట.

ఈ పాఠశాలలలో చదివే హరిజన విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నపు భోజనం సప్లయి చేయబడుతుంది.

ఇళ్ళ స్థలాలు

ఆంధ్ర ప్రాంతంలో ఇప్పటివరకు హరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన దాదాపు 41,900 కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు కల్పింపబడినవి.

క్రైస్తవ మతం స్వీకరించిన షెడ్యూల్డు జాతులతోసహా హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారు 31.6 లక్షలమంది ఉన్నారు. ఆరు లక్షలకు పైగా గల కుటుంబాలలో కనీసం అయిదు లక్షల కుటుంబాలకు గృహ వసతిని కల్పించవలసి వున్నది. ఈ కుటుంబాలకు మొట్టమొదట ఇళ్ల స్థలాలను కల్పించడానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని అనులుపరుస్తున్నది.

1956—57 లో హరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి 6.12 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది. 1957—58 లో అందు నిమిత్తం 3.53 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయ దలచారు. ఇదే స్కీమును అమలు పరచడానికి మామూలు బడ్జెట్టు క్రింద కేటాయింపబడిన 2 లక్షల రూపాయల సొమ్ముకూడా ఖర్చు చేయబడుతుంది.

హరిజనులకు గృహాల నిర్మాణానికి తలపెట్టబడిన కొత్త పథకం క్రింద ద్వితీయ ప్రణాళిక కాలంలో మొత్తం 6350 ఇళ్లను నిర్మించ దలచారు. వాటిలో 735 ఇళ్లు హరిజనులు, హరిజనేతరుల మధ్య విచక్షణ లేకుండా గృహవసతి కోరుతున్న పేద వర్గాలకు నిర్మింపబడుతాయి.

హరిజనులు వేరుగా నివాసం వుండే పద్ధతికి స్వస్తి చెప్పి, హరిజనులతో ఇతర వర్గాలవారు కలిసి వుండడాన్ని ప్రోత్సహించడానికి హరిజనులు, ఇతర వర్గాల మధ్య విచక్షణ లేకుండా గృహ వసతి కోరుతున్న పేద వర్గాలకు సగం అప్పు, మిగతా సగం సబ్సిడీ పద్ధతిపై గృహ వసతి కల్పించడానికి కార్యక్రమం తలపెట్టబడింది. ఈ స్కీము 1956—57 లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలలో ప్రారంభింపబడింది.

1957—58 లో 3.13 లక్షల రూపాయల ఖర్చుతో 626 ఇళ్లు నిర్మించ దలచారు.

ఆంధ్రలో కొత్తగా 18 పంచాయతీలు

కడప, అనంతపురంజిల్లాలలో త్వరలో ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 15—కడప జిల్లాలో 14 గ్రామాలకు, అనంతపురం జిల్లాలో 4 గ్రామాలకు కొత్తగా పంచాయతీలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు నోటిఫికేషన్ జారీచేశారు.

ఈ కొత్త పంచాయతీలను 1958 జనవరి 2 వ తేదినాటికి అధికారంలోకి తీసుకొనిరావాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

కడప జిల్లాలో ఈ దిగువ 14 గ్రామాలకు పంచాయతీలు ఏర్పాటు చేయబడుతాయి: కమలాపురంతాలూకా—ఐదెన, దక్షిణపాలగిరి, కోడూరు, నిడుజువ్వి, ఇల్లూరు, ఉప్పలూరు, వెదురూరు. సిద్ధవటం తాలూకా—ఎప్పిరాల, కమలకూరు, కొత్తూరు. పులివెందల తాలూకా—ఆలిరెడిపల్లె, లోమాడ, ఉదయగుండ్ల, సుంకేసుల.

అనంతపురం జిల్లా గ్రామాలు: అనంతపురం తాలూకా—ధాయాపురం, గార్లదిన్నె, దిప్పరాచెర్ల, ఎల్లనూరు.

రాజకీయ బాధితుల సమస్యల పరిష్కారం

గుంటూరు జిల్లాలో మంత్రి శ్రీ వెంకటరావుగారి పర్యటన

బాపట్ల, జూన్ 13—రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న సాయంకాలం మంతెనవారిపాలెం నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయన వెంట గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెలిగళ్ల సత్యనారాయణరావు, మంతెన వెంకటరాజు, (యం. యల్. ఏ.) జిల్లా కలెక్టరు ఆర్. సి. యల్. గ్యయన్, తెనాలి ఆర్. డి. ఓ. శ్రీ కె. సత్యనారాయణగార్లు వచ్చారు.

అపరిష్కృతముగ వున్న రాజకీయ బాధితులకు భూముల మంజూరు సమస్యను, పూర్తిగా పరిష్కరించడానికి రెవిన్యూ మంత్రి గుంటూరు జిల్లాలో స్వయముగ పర్యటన చేస్తున్నారు. ఆ సందర్భంలో మంత్రి ఇప్పటికి వచ్చారు.

బాపట్ల గ్రామంలో వున్న ఖగ్గావారి రిజర్వు అని పిలవబడు రెండు వందల ఎకరముల ప్రభుత్వ భూమిని పరిశీలించి దానికి సంబంధించిన దరఖాస్తుదారుల విన్నపాల నాలించారు. ఇక్కడ జిల్లా కలెక్టరు, ఒంగోలు సబ్ కలెక్టరు, రెంపేరు రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ ప్రభృతులతో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

బాపట్ల పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు మంత్రి గౌరవార్థము అల్పాహార విందు చేశారు. పిమ్మట మంత్రిగారు సపరివారముగ గుంటూరు వెళ్లారు.

ఖాదీ పరిశ్రమకు గ్రాంటులు, ఋణాలు

న్యూఢిల్లీ, జూన్ 16—1956—57 లో అంబర్ చరఖాల సమేతంగా ఖాదీ పరిశ్రమకు 6 కోట్ల 35 లక్షల రూపాయలు గ్రాంటుగాను, దాదాపు 4 కోట్ల 82 లక్షల రూపాయలు ఋణాలుగాను భారత ప్రభుత్వం మంజూరు చేసింది.

కిందటి సంవత్సరం దాదాపు 5 కోట్ల 14 లక్షలు గ్రాంటుగాను, 1 కోటి 87 లక్షలు ఋణాలుగాను మంజూరు చెయ్యబడినాయి.

1956–57 లో మామూలు నూలు (అంబర్ చరఖాలపై కాకుండా తీసింది) 240 లక్షల గజాలకు పైగా ఉత్పత్తి అయింది. అంటే 4 కోట్ల 93 లక్షల రూపాయల విలువగల నూలు అన్నమాట.

కిందటి సంవత్సరంలో మొత్తం 4 కోట్ల 26 లక్షల రూపాయల ఖాదీ విక్రయింపబడగా ఈఏడు 5 కోట్ల 95 లక్షల రూపాయల ఖాదీ అమ్మబడింది.

ఇది కాక, కేవలం సొంత ఉపయోగంకోసం నూలు వడికే వారిచే 1 కోటి 26 లక్షల రూపాయల విలువగల ఖాదీ వస్త్రాలు ఉత్పత్తి చేయబడినాయి. అట్టివారి సంఖ్య 38,000 నుంచి (1953-54) 5,87,000 కి (1956-57) పెరిగింది.

ఖాదీ ఉత్పత్తి కార్యక్రమంలో పనిచేస్తున్న [illegible] 13,83,000 [illegible] 1955-56 లో [illegible] 4,39,000 [illegible] 1956-57 లో [illegible] 73,000 [illegible]

Printed and Published by S. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

ప్రఖ్యాత హిందుస్థాన్ షహనాయి గాయకులు, కాశీ వాస్తవ్యులు, బిస్మిల్లాఖాన్‌గారు విజయవాడ వచ్చిన సందర్భంలో ఆయనను రామమోహన్‌రాయ్ స్టుడియోలో మిత్ర బృందం సన్మానించినప్పటి ఫొటో

కాంగ్రెస్, ప్రభుత్వాల మధ్య సన్నిహిత సంబంధం

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దర్యాప్తు సంఘం సూచనలు

అహమదాబాద్, జూన్ 16— కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలను పరిశీలించి, తగు సిఫార్సులు చేయడానికి గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించిన దర్యాప్తు సంఘం నేడు అందజేసిన నివేదిక కాంగ్రెస్ సంస్థ ప్రజలను, ప్రభుత్వాన్ని కలిపే కొలికిగా వుండాలని, కాంగ్రెస్ సంస్థ పరిపాలన విధానానికి ఆదేశాలివ్వాలని తెలిపింది.

ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీన ఏడుగురు సభ్యులతో నియమించబడిన ఈ దర్యాప్తు సంఘానికి బొంబాయి పబ్లిక్‌వర్క్స్ శాఖ మాజీ మంత్రి శ్రీ బి. డి. పటేల్ అధ్యక్షతవహించాడు. ఈ సంఘం నేడు నివేదికను అందజేసింది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ నివేదికను పూర్తిగా అమలుపరచడానికి నిర్ణయించింది. వివిధ రంగాను, నిష్పక్షికంగాను, న్యాయంగాను దర్యాప్తు జరిపినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం దర్యాప్తు కమిటీని అభినందిస్తూ తీర్మానించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్య నిర్వాహకులు తమ కార్య కలాపాలను విభజించుకోవాలని, కార్యదర్శులలో ఒకరు ఈ నివేదికను పార్టీలోనిఅన్ని స్థాయిలలోను అమలుపరచడం విషయమై సవివరంగా నివేదిక అందజేయాలని కార్యవర్గం ఆదేశించింది.

ప్రస్తుతం అహమదాబాద్ సిటీ, మెహసానాలలోని జిల్లా కాంగ్రెస్ సంఘాల స్థానంలో ఈ ప్రాంతాల కమిటీలు సమర్థంగా పని చేయగలిగే హోదాతో అడ్‌హాక్ సంఘాలను నియమించడానికి అధ్యక్షునికి అధికారమిస్తూ మరొక తీర్మానం చేయబడింది. ఈ రెండు జిల్లాల వ్యవహారాల దర్యాప్తు సంఘం ప్రకటించిన నివేదికను బట్టి మాత్రమే కాక "రహస్యపు నివేదికను" పరిశీలించిన మీదట కార్యవర్గం ఈ చర్య తీసుకుంది. ఈ రెండు జిల్లా సంఘాలూ మహా గుజరాత్ ఉద్యమం మూలంగా ఏర్పడిన విభేదాలవల్ల పూర్తిగా దుర్బలమైపోయాయి. ఈ విభేదాలవల్ల వీటిలో ఐకమత్యం కూడా లేకపోయింది.

దర్యాప్తు సంఘం తన నివేదికలో క్రింద పేర్కొన్న విధంగా అంటున్నది:

"ప్రజలు తరచు ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు మధ్య గల భేదాన్ని విస్మరిస్తున్నారు. పరిపాలనా యంత్రాంగంలోని లోపాలపై ప్రజల నిరసను కాంగ్రెస్ ప్రతికూల వర్గాలవారు దుర్వినియోగం చేసుకుంటున్నారు. కనుక కాంగ్రెస్ పరిపాలనలోని లోపాలను తొలగించి ప్రజల అసంతృప్తిని పోగొట్టాలి." సమర్థతకు అవకాశం.

ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌లో ఏర్పడిన వివిధ వైఖరులను దర్యాప్తు సంఘం పరిశీలిస్తూ కాంగ్రెస్‌ను గ్రామ కమిటీ స్థాయినుంచి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్థాయి వరకు ఇతోధికంగాసమర్థంగా చేయడానికి అవకాశం శాలు వాలవున్నవని తెలిపింది.

మత విద్వేషం, స్వప్రయోజనపరత్వం మున్నగు లోపాలు తొలగించడానికి గ్రామ కమిటీలు, మొహల్లా (పేట) కమిటీలు నెలకొల్పడం అవసరమని, కాంగ్రెస్‌వారు సహకారోద్యమంలోను, అభివృద్ధి కార్యక్రమంలోను పాల్గొనాలని, భూదానోద్యమానికి తోడ్పడాలని, జాతీయ సాంఘికాది పుత్సవాలు చేయాలని దర్యాప్తు సంఘం సూచించింది.

కాంగ్రెస్‌లో పదవులలో వున్నవారు ఇతర సంస్థలలో పదవులు నిర్వహించరాదని, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తాసంఘ సభ్యులకు కూడా పనులు విధించి, ఇతర సభ్యులకు కూడా పనులు పంచిపెట్టాలని, జిల్లా కమిటీల రికార్డులను సంవత్సరానికి కొకసారి ప్రదేశ్ కమిటీ తనిఖీ చేయాలని, కాంగ్రెస్ 'పత్రిక'ను వారం వారం ప్రచురించాలని సూచించింది.

కాంగ్రెస్ కార్యకర్తలకు, నిర్మాణ కార్యకర్తలకు మధ్య చాల ఎడం వుండిపోతున్నందుకు దర్యాప్తు సంఘంవారం ప్రకటిస్తూ, కాంగ్రెస్ సంస్థ అభివృద్ధిదృష్ట్యా ఇద్దరూ సహకరించాలని, కార్మిక సంస్థలను ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ ద్వారా సమర్థించాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరింది.

వ్యవసాయ కార్మికుల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను చక్కబరచడంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర శ్రద్ధ చూపాలని మరొక సూచన చేసింది.

పుణ్యానికి పోగా పాపం ఎదురు

గంగలో మునిగిపోయిన ఎనమండుగురి విషాదగాథ

లక్నో, జూన్ 16—నిన్న కాన్పూర్‌లో ఒక వృద్ధురాలి దహన సంస్కారానికి గంగా తీరానికి వెళ్లిన వారిలో ఎనమండుగురు గంగలో జారిపడి ప్రాణాలు కోల్పోయిన విషాదగాథ నేడు తెలుస్తున్నది.

మునిగిపోయిన వారిలో ముగ్గురు ఆ వృద్ధురాలి కుమారులే. ఆమె భౌతిక కాయాన్ని బారాబంకీ జిల్లా కరౌలీ నుంచి దహన సంస్కారం కోసం గంగా తీరానికి తెచ్చారు.

శవాన్ని చితిపై పెట్టడానికి ముందు స్నానం చేయించడంకోసం పాడెను పట్టుకున్న ఎనమండుగురు గంగ బ్రిడ్జి వద్ద గంగలో దిగారట. శవానికి స్నానం చేయిస్తుండగా పాడెను పట్టుకున్న ఒక బాలుడు కాలుజారి లోతునీటిలో పడి ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయాడు. ఆ బాలుని రక్షించనిడాకి నీటిలోకి వురికిన మరొక వ్యక్తి కూడా ప్రవాహ వేగానికి కొట్టుకు పోయాడు.

వారిని కాపాడడానికి తక్కిన ఆరుగురు ఒకరివెంబడి మరొకరు నీళ్లలోకి దిగారు. అందరూ ప్రవాహ వేగానికి కొట్టుకుని పోయారు.

కొట్టుకుని పోయిన ఈ ఎనమండుగురిలోను ముగ్గురి శవాలు మాత్రం చాలా దూరాన నదిదిగువన తేలాయి.

భారీ విద్యుత్ యంత్రాల ప్రాజెక్టు

సాంకేతికులకు శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 14—కేంద్ర ప్రభుత్వం నిర్వహించు భారీ విద్యుత్ యంత్రాల ప్రాజెక్టులో శిక్షణశాలను, కార్ఖానాను నిర్మించేందుకు 1957 జూన్ 20 వ తేదీన శంకుస్థాపన జరుగుతుంది. భోపాల్ నగరానికి నాలుగు మైళ్ల దూరాన ఈ ప్రాజెక్టు ప్రాంతంలో ఈ భవనాలు నిర్మించబడతాయి.

ఈ నిర్మాణాలకు కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి, శ్రీ మొరార్జీ దేశాయి శంకుస్థాపన జరుపుతారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ కె. యన్. కట్జూ ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

అకస్మాత్తుగా కోసినది పొంగు

వరదనీటిచే పెక్కు గ్రామాల చుట్టివేత

ఫోర్బిస్‌గంజ్ (బీహార్), జూన్ 16— బీహార్ "కష్టనది" కోసీలో వరదనీటి మట్టం క్రమంగా హెచ్చడం ప్రారంభించిందని నేడిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

కోసీ ఇరు గట్టులలోను పెక్కు గ్రామాలను వరదనీరు చుట్టుముట్టిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అకస్మాత్తుగా కోసీలో నీరు హెచ్చడం హిమాలయాలలో వర్షాలు హెచ్చుగా పడడంవల్ల కావచ్చునని పరిశీలకులు అంటున్నారు. నీరు ఎర్రగా వుండడాన్ని బట్టి ఇంకొ వరద హెచ్చవచ్చునని భావించబడుతున్నది.

పరిశ్రమలకు సున్నపురాయి వినియోగం

ప్రభుత్వానికి నిపుణుల నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 14—సున్నపు రాయి నిర్మాణ పరిశ్రమలలోను, గాజు పరిశ్రమలలోను, ఖనిజ పరిశ్రమలలోను రసాయన పరిశ్రమలలో కూడా ఇది ప్రాతిపదిక ముడి పదార్థంగా ఎంతో ఉపయోగపడుతుంది. గంధకికామ్లం తరువాత ఈ పరిశ్రమలకు విశేషంగా అవసరం వాగల ముడి పదార్థం ఇదే. పరిశ్రమలలో దీని ఉపయోగాలు అనేకం.

పారిశ్రామిక రంగంలో సున్నపు రాయికి ప్రముఖ స్థానం ఉండిన్న విషయాన్ని గుర్తించి పూనాలోని జాతీయ రసాయనిక పరిశోధన సంస్థ దేశంలో సున్నపురాయి విస్తారంగా లభించగల ప్రాంతాలను సర్వే జరిపింది. ఈ సర్వేను నిర్వహించిన విజ్ఞానులు డాక్టర్ హెచ్. సి. బిజావట్, డాక్టర్ ఎస్. ఎల్. శాస్త్రి ఒక తాత్కాలిక నివేదికను సమర్పించారు. దేశంలో సుమారు 50 రకాల సున్నపురాయి లభించగలదని అందులో పేర్కొనబడింది.

హైదరాబాద్ గ్రంథాలయం

హైదరాబాద్, జూన్ 15—హైదరాబాద్ లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి గత మేనెలలో వచ్చి చదువుకున్నవారి సంఖ్య 29800. మొత్తం 14923 గ్రంథాలు జారీ చేయబడినవి. బాలబాలికల విభాగానికివచ్చి చదువుకున్నవారి సంఖ్య 1990. మొత్తం 1780 పుస్తకాలు జారీచేయబడినవి.

విపణివీధి

సవరను రేటు

[illegible], జూన్ 17—

	రు. అ. పై.
సవరం/[illegible]	71-6-0
పాటా బంగారం	108-2-0
మూసా బంగారం	10[illegible]-8-0
వెండి 100 తులాలు	185-4-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	165.00
	సాదా రకం	160.00

వేరుసెనగనూనె బజారు ధర:—
3% ఎస్. ఎస్. ఎ. రెడీ (వస్తుతోసహా) 332, 333·00

ఆముదం 500 తిరుపత్తూరు 355·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	30·80
రాజా బ్రాండ్	30·25
ఆరోస్	30·00

పంచదార
(సేల్సుటాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)
అనకాపల్లి (2 బస్తా) 104·31

1957 జూన్ 18, మంగళవారం
హేవలంబనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
షష్ఠి రా॥ 12-23 గంటలవరకు
ధనిష్ఠ ఉ॥ 5-36 గంటలవరకు
వర్జ్యం: ప॥ 1-41 నుండి 3-29 గం॥వరకు

రాష్ట్రేతరాంధ్ర మహాసభ

సెప్టెంబర్ 23, 24 తేదీలలో

ఖరగ్‌పూర్, జూన్ 15—రాష్ట్రేతరాంధ్ర మహాసభ నాల్గవ సమావేశం ఖరగ్‌పూరులో సెప్టెంబర్ 23, 24 వ తేదీలలో జరపాలని కార్యవర్గం నిన్నను కటకంలో సమావేశమై తీర్మానించింది.

రాష్ట్రాల పునర్విభజన దృష్ట్యా, భాషా అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణకు ఫజల్ ఆలీ కమీషను వారు చేసిన సిఫార్సుల మేరకు పర రాష్ట్రాలలో నివసిస్తున్న ఆంధ్రుల రాజకీయ, సాంఘిక సాంస్కృతిక హక్కులను కాపాడే నిమిత్తం ముఖ్యమైన తీర్మానాలు ఈ సమావేశంలో చేయబడుతాయి.

ఇన్ఫ్లూయంజా హెచ్చరికము

ఈ క్రింద సూచనలనుండి జాగ్రత్త పడుము.

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు-వీనినుంచి మీరు బాధకష్టపడుదురు.

మిక్కిలి శక్తివంతమైన 'ఆస్ప్రో' వీటి మీద త్వరితముగా పనిచేయును —

రెండు చిన్న విధులను అనుసరించండి

1. 'ఆస్ప్రో' ను సేవించండి :— ఇది మీరు ఇన్ఫ్లూయంజా వచ్చే సూచనలు కలిగి నపుడు ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను సేవించండి. ఇది ఎక్కువ ముఖ్యము.

2. విశ్రాంతి :— ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను వేడినీటితో సేవించుచు అలసటపడకుండా విశ్రాంతి తీసుకొనవలెను.

'ఆస్ప్రో'
ఫ్లూను అవు చేయును

గుండెకు హాని చేయదు



...కత
...గన
వస్త్రాలలో
రెండు ప్రసిద్ధి
వహించిన
బ్రాండులు

సపేరా బ్రాండు

కోకటూ బ్రాండు

MAFATLAL GROUP

ది స్టాండర్డ్ మిల్స్ కో. లిమిటెడ్!
స్టాండర్డ్ మిల్స్ బొంబాయి 13.
న్యూ చైనామిల్స్ బొంబాయి 15.

SM-3-5



జమున ఇలా చెప్పుచున్నది

"దాని తెలుపు లక్స్ టాయ్‌లెట్ సబ్బు శుద్ధమైనది అని ధృవపరచుచున్నది!"

ఆంధ్రదేశంలో జన్మించిన జమున అమోఘమైన పాటకురాలు, మరియు ఇంగ్లీషు, తమిళం, కన్నడం, తెలుగు భాషలతోపాటు, హిందీ ధారాళంగా మాట్లాడుతుంది. 1952లో తెలుగు చలన చిత్రమందలి ఆమె నటనా కౌశల్యం, త్వరలోఆమెను దక్షిణ భారతీయ చలన చిత్రములందు సుప్రసిద్ధ నటిగా స్థిరపరచినది, నేడు ఆమె అనేక ప్రఖ్యాత చలన చిత్రములందు నటించియున్నట్టి అఖిల భారత సినీమాతారయైవున్నది. ఆమెయొక్క ప్రకాశమాన యౌవన చర్మసౌందర్యము తన వృత్తియందు ఆమెకు చాల యెక్కువగా సహకరించిందని ఆమె ఎరుగును. "నా చర్మమును ఎంతో మృదువుగాను యౌవనవంతముగాను ఉంచుచున్నందుకు లక్స్ టాయ్‌లెట్ సబ్బుకు అభివందనాలు" అని ఆమె చెప్పుచున్నది. మీ చర్మమును శుద్ధమైన, తెల్లని పరిమళమును లక్స్ టాయ్‌లెట్ సబ్బుతో సంరక్షించుకొనుడు...

లక్స్ టాయ్‌లెట్ సబ్బు

శరీరమంతటి సౌందర్యము కొరకు— పొంకమైన పెద్దసైజును వాడుడు

సినీమాతారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 529-X96 TL

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 143
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
19-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నౌకరు ఆఖరు కోరిక

కలకత్తా, జూన్ 18—ఇక్కడ స్థానిక పాఠశాలలో దాదాపు 20 సంవత్సరాలపాటు పనిచేసిన ఒక నౌకరు కష్టార్జితమైన తన సర్వస్వం 11 వేల రూపాయలు విద్యార్థుల, యువకుల సంక్షేమంకోసం అప్పగించాడు. ఈ నౌకరు పేరు శ్రీ కాళీకాంత్ సర్కార్, బ్రహ్మచారి. చాల పొదుపుగా జీవితం గడిపేవాడు. తన కొద్దిపాటి జీతంలోను పొదుపు చేసి ఈ మొత్తం సేకరించాడు. ఈయన ప్రావిడెంటు ఫండు, ఆస్తిలోని కొంతభాగం [illegible] పరగణా జిల్లాలోని స్వగ్రామంలో విద్యార్థులకు ఒక హాస్టలు నిర్మాణానికి విరాళ మివ్వబడింది. ఈ సంగతి శ్రీ కాళీకాంత్ సర్కార్ గడచిన శనివారంనాడు (50వ ఏట) మరణించినప్పుడు బయటపడిన వీలునామావల్ల తెలియవచ్చింది.

ప్రచ్ఛన్న యుద్ధం కంటె హైడ్రోజన్ బాంబులే మేలని నెహ్రూ ప్రకటన

శాంతి ప్రియత్వం ఆసియా దేశాల మనుగడకే అత్యావశ్యకమని వివరణ

డేనిష్ ఇండియన్ సొసైటీవారు చేసిన విందులో ప్రసంగం

డెన్మార్క్‌నుంచి హెల్సింకీకి పయనం

కోపెన్‌హాగన్, జూన్ 17—

"శాంతి ప్రియత్వ మనేది కేవల మొక ఉత్తమ ధర్మమని మాత్రమే మేము భావించడం లేదు; అది మా దేశ ప్రజల—మా యిరుగు పొరుగు దేశాల—మనుగడకే అత్యావశ్యకం" అని భారత ప్రధాని పండిట్ నెహ్రూ నే డిక్కడ ఫ్రెడరిక్స్‌బర్గ్ టౌన్‌హాల్‌లో తన గౌరవార్థం డేనిష్ ఇండియన్ సొసైటీవారు చేసిన విందులో ప్రకటించారు.

యూరప్‌లో ప్రజలకు ప్రాథమిక జీవితావసరాలకు కొరతలేదని, అందువల్ల వారికి యితర విధమైన చిక్కులున్నా, ప్రాథమిక జీవితావసరాల విషయంలో బాధవుండదని, ఇండియాలోను తక్కిన ఆసియా దేశాలలోను మాత్రం ప్రాథమిక జీవితావసరాలైన అన్న వస్త్రాలు, గృహవసతి మున్నగు వాటినే రాజకీయాలు ఆశ్రయించి వుంటవని, కనక యూరప్ రాజకీయాలలోని సున్నిత విషయాలను గురించి ఆలోచించడానికి తమకు వ్యవధి వుండదని ఆయన అన్నారు. పండిట్ నెహ్రూ యింకా యిలా అన్నారు:—

"శాంతిపట్ల నాకు ప్రగాఢమైన ఆసక్తి వున్నందువల్లనే నేను శాంతినిగురించి మాట్లాడుతున్నాను. మా దేశం శాంతియుతంగా అభివృద్ధి చెందడానికి ఎట్టి ఆటంకం నేను కలగనివ్వను. శాంతి ప్రియత్వం మాకు కేవల మొక ఉత్తమ ధర్మం మాత్రమే కాదు, అది మా దేశ ప్రజల—మా యిరుగుపొరుగు దేశాల మనుగడకే అత్యావశ్యకం.

"పశ్చిమ ఆసియావంటి ప్రాంతాలలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించని ప్రభుత్వాలను నిలబెట్టడానికి కొన్ని రాజ్యాలు ప్రయత్నిస్తున్నాయి. కాని, లాలన ద్వారానో, బెదిరింపుల ద్వారానో ఆ యా ప్రభుత్వాలను వొత్తిడి చెయ్యడం ద్వారా కోట్లాది ప్రజల అభిప్రాయాలను అణచివుంచడం సాధ్యం కాదని వాటికి నా హెచ్చరిక.

"ప్రచ్ఛన్న యుద్ధం అరిష్టం — దీనివల్ల ఎవరికీ ఏ మేలూ కలగదు. ప్రచ్ఛన్న యుద్ధం కంటె హైడ్రోజన్ బాంబు మంచిదని నా అభిప్రాయం.

"ప్రచ్ఛన్న యుద్ధంతో భయవిద్వేషాలు కలుగుతాయి. ఇందువల్ల మానవుని దృష్టి చెదురుతుంది. ప్రత్యక్ష యుద్ధానికి సన్నాహంగా, ప్రచ్ఛన్న యుద్ధం జరిగితే దానికి కొంత అర్థం వుండివుంటుంది. కాని, ప్రత్యక్ష యుద్ధానికే అవకాశం లేనప్పుడు, ప్రచ్ఛన్న యుద్ధమనే దానికి అర్థంపర్థం లేదు."

(మిగతా 2 వ పేజీలో)

కమ్యూనిటీ ప్రాజెక్టుల తీరు

ఆంధ్రప్రదేశ్‌లో ప్లానింగ్ కమిటీ సభ్యుల పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 17—దేశంలో కమ్యూనిటీ ప్రాజెక్టులు పనిచేస్తున్న తీరును పరిశీలించడానికి లోకసభ సభ్యుడు శ్రీ బలవంత్ రాయ్ మెహతా అధ్యక్షతను ప్లానింగ్ కమిషన్‌చే నియమించబడిన కమిటీవారు ఈ నెలలోనే ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో పర్యటించ నున్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులవల్ల స్థానికంగా ప్రజలలో కలిగిన ఉత్సాహం, చొరవ, వారికి నాయకత్వం వహించడానికి అభివృద్ధి చెందుతున్న సంస్థలు, వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి, వివిధ శాఖల మధ్యను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యను వీని విషయంలో వున్న సమన్వయం, ప్రాజెక్టులకు సిబ్బంది సమీకరణ, వారికి గల శిక్షణ సౌకర్యాలు వగైరా సమస్యలను కమిటీవారు పరిశీలిస్తారు.

జూన్ 18 వ తేదీనుంచి ఆంధ్రప్రదేశ్‌లో వీరి పర్యటన ప్రారంభమౌతుంది. ముందుగా సామర్లకోట, రాజమండ్రి కేంద్రాలను సందర్శించి 20 వ తేదీకి మద్రాసు చేరి, అక్కడ మద్రాసు ముఖ్యమంత్రితోను, తదితర మంత్రులతోను సమాలోచనలు జరుపుతారు. ఆ తరువాత మద్రాసు రాష్ట్రంలోని కొన్ని కేంద్రాలలో పర్యటించి, తిరిగి హైదరాబాదు వెళ్లి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారితో మరికొన్ని చర్చలు జరిపి, అక్కడనుంచి ఢిల్లీ వెళ్లిపోతారు.

పాకిస్తాన్‌లో లంక హైకమీషనర్‌గా శ్రీ టి. బి. జయాస్థానే శ్రీ ఎం. ఎం. మహారూఫ్ నియమించబడ్డారు.



యూనియన్ రవాణా, రహదారిశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ నెల 15 తేదీన విశాఖపట్టణంలో కొత్త లైట్ హౌసుకు ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం

బొంబాయి నడివీధిలో పట్టపగలే దోపిడి

బొంబాయి, జూన్ 17—బొంబాయిలో ఠాకుర్‌ద్వార్ రోడ్డు, క్వీన్స్ రోడ్డు కలిసే చోట నేడు పట్టపగలే జరిగిన దోపిడీ ఫలితంగా కొన్ని సంవత్సరాలుగా కనివిని ఎరుగని రీతిగా దోపిడి దొంగల కోసం గాలింపు జరుగుతున్నది.

తుపాకులు ధరించిన ఐదుగురు దుండగులు ఈ రెండు రోడ్లు కలిసే చోట ఒక వ్యానుపై ఆకస్మాత్తుగా దాడిచేసి, డ్రైవరును కాల్చి చంపి, 15 వేల రూపాయలు అపహరించారు.

ఈ దోపిడి మధ్యాహ్నం 2-35 గంటలకు ఠాకుర్‌ద్వార్ రోడ్ మలుపులో జరిగిందని బొంబాయి పోలీసు ఉన్నతాధికారులు తెలుపుతున్నారు.

మిల్క్ కమిషనర్ ఆఫీసుకు కారులో తీసుకుని వెళ్లుతున్న 84 వేల రూపాయలను దోపిడీ చేయడం ఈ దుండగుల ఉద్దేశం. ఈ డబ్బును

(మిగతా 2 వ పేజీలో)

తుంగభద్ర ఎగువకాల్వ

నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే తొలి వాయిదాగా 16.98 లక్షలు మంజూరు

హైదరాబాద్, జూన్ 17—

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక కార్య కలాపాన్ని ప్రారంభించే నిమిత్తం 16.98 లక్షల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ కార్యక్రమం నిమిత్తం రాష్ట్ర తాత్కాలిక బడ్జెట్టులో కేటాయించబడిన 45 లక్షలలోను యిది మొదటి దఫా మొత్తమన్నమాట.

ఎగువ కాల్వకింద 21.4 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, యిందువల్ల రాయలసీమలో 2,77,100 ఎకరాలు, మైసూరు రాష్ట్రంలో 1,02,900 ఎకరాలు సాగులోకి రాగలదని అంచనా.

ఈ కాల్వ తుంగభద్ర ఆనకట్టవద్ద పుట్టుతుంది. ఈ కాల్వకు తుంగభద్ర ఆనకట్ట కుడివైపు చివరి భాగంలో పది తూములు వుంటాయి. దీనివల్ల బళ్లారి, అనంతపురం, కడప జిల్లాలలోని ప్రాంతాలకు ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడుతాయి. ఈ కాల్వ పొడవు 166 మైళ్లు. ఈ కాల్వ 166 మైళ్ల తర్వాత పెన్నా నదిలోకి 250 అడుగుల ఎత్తునుంచి ప్రవహిస్తుంది. ఈ కాల్వ పెన్నా నదిలో కలిసిన చోట 20,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి అవకాశాలు వుంటాయి. ఈ కాల్వ చివరిభాగంలో నిర్మించే రెగ్యులేటర్‌నుంచి ఒక ఉపకాల్వ త్రవ్వబడుతుంది. ఈ ఉపకాల్వ గుంతకల్లు వరకు త్రవ్వబడుతుంది. గుంతకల్లు తర్వాత కొన్ని మైళ్లలో అది చిన్న ఏటిలో కలుస్తుంది. అందువల్ల పెక్కు చెరువులకు నీరు సప్లయి కాగలదు.

తుంగభద్ర ఎగువ కాల్వ పెన్నా నదిలో కలిసిన తర్వాత దాని నీటి వినియోగానికి మొట్టమొదట కోనసూనయాని పల్లి సమీపాన మధ్య—పెన్నా రెగ్యులేటర్ నిర్మింపబడుతుంది. ఈ రెగ్యులేటర్‌నుంచి ఇరు వైపులకు రెండు కాల్వలు త్రవ్వబడుతాయి. దక్షిణ కాల్వలో ప్రవహించే నీటిలో కొంత భాగం చిత్రావతీ నదిలోకి ప్రవహించగలదు. ఈ నీటిని కడప జిల్లాలోని పులివెందుల బ్లాకును సాగుకు వినియోగించడానికి గొడ్డుమర్రి సమీపాన ఆనకట్ట నిర్మింపబడగలదు. తక్కిన నీరు పెన్నా, చిత్రావతి నదులలో ప్రవహిస్తుంది. ఈ నీటి వినియోగానికి మైలవరం సమీపాన గండికోట ఆనకట్ట వద్ద సౌకర్యాలు కల్పింపబడతాయి. ఈ ఆనకట్టనుంచి ఇరువైపుల రెండు కాల్వలు త్రవ్వబడుతాయి.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌కు కొత్త మిలిటరీ సెక్రెటరీగా మేజర్ జనరల్ శ్రీ హరి నారాయణసింగ్ జూన్ 25 నుంచి పనిచేస్తారు.

శిక్షించబడ్డ కమ్యూనిస్టు పార్టీ నాయకుల విడుదల

అమెరికా సుప్రీంకోర్టు ఉత్తరువు

వాషింగ్టన్, జూన్ 17—అమెరికన్ ప్రభుత్వాన్ని దౌర్జన్యమార్గాల ద్వారా కూలద్రోయడానికి ప్రేరేపించారనే ఆరోపణపై ఐదుగురు కమ్యూనిస్టు పార్టీనాయకులపై విధించబడిన శిక్షను అమెరికా సుప్రీం కోర్టు నేడు తారుమారు చేసింది.

ఇట్టి ఆరోపణలపైనే శిక్షించబడ్డ తొమ్మండుగురు కమ్యూనిస్టుపార్టీ ఉద్యోగుల పునర్విచారణకు కూడా ఉత్తరువు చేసింది.

అయిదుగురు కమ్యూనిస్టు పార్టీ నాయకులు విడుదల చెయ్యబడ్డారు.

14 మంది కమ్యూనిస్టులకు లాస్ ఏంజిలిస్‌లో న్యాయమూర్తి విలియం మాథెస్ అయిదేసి ఏళ్ల ఖైదు, 10,000 డాలర్ల వంతున జరిమానా విధించాడు. ఈ శిక్ష 1952 ఆగస్టు అయిదో తేదీని విధించబడింది. ఆర్నెల్లపాటు వీరిపై కేసు విచారణ జరిగింది.

రాష్ట్రాల ఆరోగ్య మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 17—రాష్ట్రాల ఆరోగ్యశాఖా మంత్రులు, కార్యదర్శులు కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కర్మార్కర్ అధ్యక్షతను జూన్ 29, 30 తేదీలలో ఇక్కడ సమావేశమైనప్పుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆరోగ్య పథకాలకు సంబంధించిన విషయాలను గురించి చర్చలు జరుపుతారు. ఈ సమావేశానికి ఎజెండా ఇంకా తయారుకావలసి వుంది. మురికిపేటల అభివృద్ధి, గ్రామాలలోను, బస్తీలలోను నీటి సప్లయి ప్రణాళికలు కూడా ఈ సమావేశంలో చర్చనీయాంశాలు [illegible] తెలుస్తున్నది.



విడుదల!
"శిల్లముసుగులో హంతకుడు"
రచన: మిసెస్. జి. సావిత్రి.
ఇంతకు ముందు చదివి వుండని, క్రొత్త పద్ధతిలో వుంటుంది. డిటెక్టివ్ నవల. వెల: 8 అ.
రూపవాణి కార్యాలయం, మద్రాసు—1.

బేకింగ్ & అమోనియా పౌడర్లకు
మాకు వ్రాయుండి.
శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్.,
మద్రాసు—30.

ఉబ్బస వ్యాధులా?
హిమ్రోడ్స్ క్యూర్, ఉబ్బసవ్యాధి వల్లగలుగు దేహపు నొప్పి ఈరుపులను శీఘ్రంగాను గుణకరంగాను నివారించుటలో 87 ఏళ్లకు మించి ఖ్యాతిపడియున్న శక్తివంతమైన ఓషధుల మిశ్రమం.
హిమ్రోడ్స్ క్యూర్
మా 87వ సంవత్సరము ఉబ్బసపు ఔషధములందు ప్రత్యేకత గల్గిన నిపుణులచే తయారు చేయబడినది.

ప్రకటన
పేరొందిన మా ప్లాస్టిక్ వస్తువులు "జే బటన్స్" అండ్ హెండ్ లాంతర్లకు ముఖ్యమైన నగరములలో పేర్పేరు స్టాకిస్టులు కావలెను. వ్యాపారం గ్యారంటీ ఇవ్వగలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను. వ్యాపారపు గ్యారంటీ తెలియు షరతులకు నిబంధనలకు
...AN PLASTICS LTD.
...dar Chambers, Fort,
BOMBAY-1

శ్రీనగర్‌కు చౌక రిటర్న్ టిక్కెట్లు

మద్రాసు, జూన్ 1'—దక్షిణ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఇలా వ్రాస్తున్నారు. "పఠాన్‌కోట మీదుగా శ్రీనగర్‌కు రైలు రోడ్డు మీదుగాను, రైలు—విమానం మీదుగాను పోను, పోస్తు ప్రయాణమునకు చౌక టిక్కెట్లు ప్రస్తుతం దక్షిణ రైల్వేలో కొన్ని స్టేషన్లలో జారీ చేయబడుతున్నవి.

"ఈ సందర్భంలో కాశ్మీర్‌కు వెళ్ళేందుకు పర్మిట్ కావాలని ప్రజలు తెలుసుకోవాలి. ఇట్టి పర్మిట్ మద్రాసు సిటీలో ఉండేవారు (భారతీయులు) మద్రాసు పోలీస్ కమిషనర్ వద్ద నుంచి పొందవచ్చు. ఇతర చోట్లలోని వారు ఆయా జిల్లా మేజిస్ట్రేటుల వద్ద నుంచి పొందవచ్చు.

"విదేశాలకు చెందిన టూరిస్టులు ఈ పర్మిట్లను మద్రాసులోని రీజినల్ టూరిస్టు ఆఫీసర్ వద్దనుంచిగాని, న్యూఢిల్లీలో భారత ప్రభుత్వపు డిఫెన్స్ మినిస్ట్రీ వద్దనుంచిగాని పొందవచ్చు.

భార్య తప్పుకు భర్త శిక్ష

తిరుచ్చూర్, జూన్ 18— ఇక్కడికి 40 మైళ్ళలోని ఎడపిల్లి అనే గ్రామంలో ఒకవ్యక్తి ముగ్గురు పిల్లలున్న తన భార్యను ఆమెను ప్రేమించిన మరొక వ్యక్తికి ఇచ్చి హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేయించాడని స్థానిక దినపత్రికలో ప్రకటింపబడింది.

ఆమె తన జీవితంలో మరొక వ్యక్తిని భర్తగా ఎన్నుకునే అవకాశం కల్పించుకోదని ఆశిస్తున్నానని "పెండ్లి కూతురును" ఆయన ఆశీర్వదించాడు.

కొత్త మగడు భార్య కంటె చిన్నవాడు. వారందరూ ఎజవ (హరిజన) కులంవారు. వివాహానికి పాత మొగుడే ఆధ్వర్యం వహించాడు. ఎజవ కులం సంక్షేమం కోసం పనిచేసే శ్రీ నారాయణ గారు ధర్మపరిపాలనయోగం యాజమాన్యాన జరిగింది.

ఇటీవల ఒకనాడు పగలు ఎక్కడికో వెళ్లిన భర్త సాయంకాలం ఇంటికి వచ్చినప్పుడు తన భార్య ఒక యువకునితో సరసాలాడడం చూశాడట. వెంటనే ఆయన వారిద్దరిని ఒక గదిలోపెట్టి తాళంవేసి, తొందరగా గ్రామపెద్దల పంచాయతీ ఏర్పాటు చేసి, ఆమెను ఆ యువకునికి ఇచ్చి వివాహం చేయడానికి నిర్ణయించుకున్నానని ప్రకటించాడు. తన అత్త మామలకు కూడా ఈ సంగతి చెప్పాడు.

వారందరి సమ్మతి మీద గ్రామ దేవాలయంలో వివాహం జరిగింది.

ఆగస్టులో హైదరాబాద్‌లో జర్నలిస్టుల మహాసభ

హైదరాబాద్, జూన్ 16—నేడిక్కడ జరిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రథమ మహాసభకు హైదరాబాద్ మేయర్ చైర్మన్‌గా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది. ఆ మహాసభ ఆగస్టులో హైదరాబాద్‌లో జరుగుతుంది.

ఆ మహాసభకు తేదీలు నిర్ణయించడానికి, సభ్యులను కో-ఆప్ట్ చేసుకోడానికి, మహాసభకు ఏర్పాట్లు జరపడానికి వివిధ ఉపసంఘాలను నియమించడానికి ఆహ్వాన సంఘానికి అధికారాలు ఇవ్వబడినాయి.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 19, బుధవారం

రాష్ట్రావసరాలు

పరిమితమైన విదేశ మారకపు సౌకర్యాల దృష్ట్యా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని భారీ పరిశ్రమలకు, ఇనుము, ఉక్కు, విద్యుచ్ఛక్తి యంత్రాగారాలకు, వానికి అవసరమైన యంత్ర సామగ్రి దిగుమతులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్లానింగ్ కమిషన్ సంకల్పించడం సమంజసమే. భారీ పరిశ్రమల నిర్మాణం ఆగిపోయినా, ఆ కార్యక్రమంలో ఏపాటి విలంబం జరిగినా ప్రణాళిక ప్రధాన లక్ష్యాలకే భంగం ఏర్పడవచ్చు.

అయితే, ఇండియా వంటి దేశంలో పరిశ్రమల నిర్మాణానికి పాటుబడడం ఎంత అవసరమో, వ్యవసాయాభివృద్ధిని ఉపేక్షించడం కూడా అంత దోషమే. పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయం తల్లి వేరు వంటిదనీ, పంటల అధికోత్పత్తి జరిగినప్పుడే పరిశ్రమలకు అనువైన పునాది ఏర్పడగలదనీ ప్రధాని నెహ్రూ ఇటీవల ఏ. ఐ. సి. సి. సమావేశంలో నుడివిన మాటలనుబట్టి వ్యవసాయ సంబంధమైన పథకాలకు ప్రభుత్వం తక్కువ ప్రాముఖ్యం ఇవ్వదనడం స్పష్టం.

అంతేకాదు; వ్యవసాయోత్పత్తి తగ్గిన పక్షంలో ఆమేరకు పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన భారాన్ని ప్రజలు హెచ్చుగా మోయవలసివుంటుందని కూడా భారత ప్రధాని పై సందర్భంలో హెచ్చరించాడు. విశేషించి, ఆహార ధాన్యాల విషయంలో అధికోత్పత్తిని ప్రోత్సహించి అచిరకాలంలో స్వయంసమృద్ధిని సాధించుకొనడం, పరావలంబనను తొలగించుకొనడం అత్యవసరం.

ఆహార విషయంలో దేశం వెనకబడినంతవరకు, విదేశాల నుంచి ఏటేట తిండిగింజలను దిగుమతి చేసుకొనవలసిన దుస్థితి తప్పనంతవరకు విదేశమారకం విషయంలో చిక్కులు తప్పవు. అందుచేతనే ఆహారోత్పత్తికి, దానిని సాధించడానికి ఉపకరించే పథకాలన్నిటికి పరిశ్రమల నిర్మాణంతోపాటు సమధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వడం అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధికి తగు ప్రోత్సాహం కల్పించినపక్షంలో, మొత్తం ఇండియాకు కాకపోతే కనీసం దక్షిణ భారతం వరకైనా తిండిగింజలకు కరువుండదు. పై దృష్టితో చూచినప్పుడు కృష్ణా, గోదావరీ నదులపై నిర్మించగల పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులకే కాక వరదల నిరోధానికి సంబంధించిన చిన్న చిన్న స్కీములకు తోడ్పడడం కూడా చాలా అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో వరదల నిరోధక పథకాలకుగాను రాష్ట్రప్రభుత్వం మొత్తం 12 కోట్ల రూపాయలను కోరగా, ద్వితీయ ప్రణాళిక కింద కేంద్రం 3½ కోట్ల రూపాయలను మాత్రమే మంజూరు చేసిందనీ, బుడమేరు డైవర్షన్ స్కీముకు, గోదావరి వరద కట్టలకు సంబంధించిన 8 పథకాలకు మాత్రమే పై మొత్తం వినియోగించబడగలదనీ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నిన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

బుడమేరు ముంపు వల్ల, గోదావరి వరదల ద్వారా తరుచు రైతులకు జరుగుతున్న అపార నష్టాన్నిబట్టి పై నుదహరించిన పథకాలకు ప్రాధాన్యం ఇవ్వడం సముచితమే. అయినా, తక్కిన స్కీములను కూడా త్వరలో అమలు జరిపితే ప్రజలకు లాభించడమే కాకుండా, అధికోత్పత్తిని ప్రోత్సహించినవారు కాగలరు. ఆ కారణంచేత ఎక్కువ మొత్తాన్ని మంజూరుచేసి కేంద్రం ఇతర స్కీముల అమలుకు తోడ్పడాలని కోరుతున్నాము.

ఇదే సందర్భంలో వంశధార ప్రాజెక్టు నిర్మాణం విషయంలో, తుంగభద్ర మరలింపు కాలవకు సంబంధించిన సమగ్ర పథకం సందర్భంలో కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కాలహరణం జరగకుండా తగు శ్రద్ధ వహించడం వాంఛనీయం.

వంశధారనదిపై శ్రీకాకుళంలోని గుట్ట వద్దకంటె ఒరిస్సా రాష్ట్రంలోని గుడారివద్ద రిజర్వాయర్‌ను నిర్మించడం ఎక్కువ ప్రయోజనకరమని ప్రభుత్వం అభిప్రాయపడడంచేత దాని పరిశీలనకు కాగల మూడు లక్షల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వమే భరించాలని ఒరిస్సా పెట్టిన షరతును ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందనీ, త్వరలో నే పరిశీలన ప్రారంభం కాగలదనీ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు వెల్లడించారు.

ప్రధానంగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికిగానే ఉద్దేశించబడిన తుంగభద్ర ఆనకట్ట రాష్ట్ర పునర్విభజనకారణంగా మైసూరు రాష్ట్రంలో చేరిపోవడంవల్ల ఆంధ్రులకు కల్గిన అసౌకర్యాలు విదితమే. అయినా, ఇదివరకే మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి స్కీము ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో బాంధవ్యాన్ని కలుపుకున్న ఉత్కళ రాష్ట్రం వంశధార ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో తగుమైన సహకారాన్ని అందజేస్తుందని ఆశిస్తున్నాము.

విదేశ మారకం చిక్కుల మూలంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల కార్యక్రమానికి భంగం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదని ఇరిగేషన్‌మంత్రి హామీ ఇవ్వడం ముదావహం. విద్యుచ్ఛక్తి స్కీములలో ఇనుము, ఉక్కు స్థంభాలకు మారు క్రర స్థంభాలను, హైటాన్స్‌మిషన్ టవర్స్‌కు దేశంలో తయారైన ఉక్కును వాడడానికి పబ్లిక్‌వర్క్స్ శాఖ ప్రయత్నిస్తున్నట్టు విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజినీర్ వెల్లడించారు. పారిశ్రామికంగా చాలా అభివృద్ధి నందిన పశ్చిమ జర్మనీలోనే విద్యుచ్ఛక్తి సరఫరాకు క్రర స్థంభాలను వాడుతున్నప్పుడు ఇండియావంటి దేశంలో అట్టి విధానాలను అవలంబించడం అభిలషణీయమే కాదు, అవసరం కూడా.

ఇండియాలో పశ్చిమ జర్మనీ రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 17—ఇండియాలో పశ్చిమ జర్మనీ రాయబారిగా నియమించబడిన డాక్టర్ విల్హెల్మ్ మెల్‌చర్స్ నేడు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌కు తన ఉద్యోగ నియామక పత్రాలను సమర్పించారు.

నల్లగొండలో పంచాయతీ ఎన్నికలు

హైదరాబాదు, జూన్ 17—తెలంగాణాలోని నల్లగొండ తాలూకాకు చెందిన 65 గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జూలై 14 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నవి. వీనికి 670 మంది సభ్యులు ఎన్నికకావలసి వున్నారు. వీనిలో 18 సీట్లు షెడ్యూల్ తరగతులకు, షెడ్యూల్ జాతులకు రిజర్వు చేశారు. ఈ గ్రామాలలోని ఓటర్ల సంఖ్య 52,230. వీరిని 252 నియోజక వర్గాలుగా విభజించారు.

పండిట్ నరేంద్రజీ

హైదరాబాద్, జూన్ 17—పండిట్ నరేంద్రజీ, ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులు త్వరలోనే ఇక్కడనుంచి బయలుదేరి పదిహేను రోజులు తూర్పు పంజాబులో పర్యటనకు, హిందీ సత్యాగ్రహం సందర్భంలో వెడుతున్నారు. పంజాబులో జరుగుతున్న హిందీ సత్యాగ్రహానికిగాను వలంటీర్లను, నిధులను సమీకరించడానికి హైదరాబాద్‌లో ఒక కమిటీని ఏర్పాటు చేశారుకూడా.

కృష్ణా రెగ్యులేటర్, రోడ్ బ్రిడ్జి నిర్మాణం

1958 సంవత్సరాంతానికి పూర్తి కాగలదట

హైదరాబాద్, జూన్ 17—విజయవాడ దగ్గర 2,84,00,000 రూపాయల ఖర్చుతో నిర్మించబడుతున్న కృష్ణా రెగ్యులేటర్ — రోడ్ బ్రిడ్జి 1958 సంవత్సరాంతానికి పూర్తి కాగలదని, అప్పటినుంచి రోడ్డు వంతెనపై రాకపోకలు ప్రారంభం కాగలవని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అన్నారు.

రెగ్యులేటర్—రోడ్డు వంతెన నిర్మాణం మరుకుగా కొనసాగుతున్నదని, ఆనకట్టలోని ప్రస్తుతపు తలుపులకు పైన 59 అడుగులలో బ్యారేజి వుండగలదని, రోడ్డు వంతెన వెడల్పు 24 అడుగులు వుండగలదని, రోడ్డు వంతెనకు రెండు వైపుల అయిదు అడుగుల కాలిబాటలు వుంటాయని, వంతెన నిర్మాణం నూటికి 80 వంతుల వరకు ఇప్పటికే పూర్తి అయిందని మంత్రి శ్రీ నరసింగరావుగారు చెప్పారు.

ఈ బ్యారేజి పూర్తి అయినప్పుడు కృష్ణా, గుంటూరు జిల్లాలలో అదనంగా ఒక లక్ష ఎకరాలకు పైగా భూమి సాగులోకి రాగలదని అంచనా వేయబడింది.

అణ్వస్త్ర పరీక్షల విరమణపై రష్యా కొత్త ప్రతిపాదనలు

పరిమితంగా ఆయుధ విసర్జన సాధనకు దోహదమీయగలవని పాశ్చాత్యరాజ్యాల విశ్వాసం

లండన్, జూన్ 17—అంతరాతీయ కంట్రోల్ క్రింద అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సోవియెట్ యూనియన్ చేసిన కొత్త ప్రతిపాదనలను పరిమితమగు ఆయుధ విసర్జన సాధించే కృషిలో ముఖ్యమైన చర్యగా భావించవచ్చునని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు నేడు అన్నారు.

మిత్రరాజ్య సమితి నియమించిన ఆయుధ విసర్జన సాధక సంఘం సమావేశంలో అమెరికా, కెనడా, బ్రిటన్‌ల ప్రతినిధులు శ్రీ హెరాల్డ్ స్టాసెన్, శ్రీ డేవిడ్ జాన్సన్, శ్రీ సెల్విన్ లాయడ్‌లు నేడు చేసిన ప్రసంగాలలో ఈ మాటనే అన్నారని సమావేశవర్గాలవారు అన్నారు.

శుక్రవారం నాటి సమావేశంలో సోవియెట్ ప్రతినిధి శ్రీ వెలెరిన్ జోరిన్ చేసిన ప్రతిపాదనలలో రెండు లేక మూడు సంవత్సరాల వరకు నిలిపివేయాలన్నాడు. ఈ నిషేధాజ్ఞ ప్రకటనను ఒక అంతర్జాతీయ సంస్థ వహించి, మిత్రరాజ్య సమితికి నివేదించాలని, రష్యాసహా అణ్వస్త్రాలు కల రాజ్యాల భూభాగంలో తనిఖీ స్థావరాలు ఏర్పాటు చేయ్యబడాలని శ్రీ జోరిన్ సూచించాడు.

తలవని తలంపుగా సమావేశానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయడ్ హాజరైనాడు. సాధారణంగా బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి కమాండర్ అలాన్ నోబులే ఈ సమావేశాలలో పాల్గొంటున్నాడు.

దీనివల్ల సోవియెట్ యూనియన్ కొత్త ప్రతిపాదనలకు బ్రిటన్ ఎంత ప్రాధాన్య మిచ్చినదీ వ్యక్తమౌతున్నదని, అమెరికన్ ప్రతినిధివర్గం త్వరలోనే తమ కొత్త ప్రతిపాదనలను అందజేయనుండడందృష్ట్యాకూడా దీనిప్రాధాన్యం తేటపడుతున్నదని రాజకీయ పరిశీలకులు అన్నారు.

వాషింగ్టన్‌లో సంప్రతింపులు జరిపినపిమ్మట అమెరికన్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ హెరాల్డ్ స్టాసెన్ లండన్‌కు క్రిందటి శుక్రవారం నాడే వచ్చాడు. తాత్కాలికంగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించాలనే అమెరికా కొత్త ప్రతిపాదనలు కూడా సూచించగలవని అనుకొంటున్నారు.

నేటి సమావేశం ప్రారంభం కావడానికి ముందు అమెరికా, బ్రిటన్, కెనడాల ప్రతినిధులు అంతరంగిక సమావేశం జరిపారు. నేడు 75 నిమిషాలపాటు సమావేశం జరిపిన పిదప ఉపసంఘం సమావేశాన్ని గురువారానికి వాయిదా వేసింది.

నేటి సమావేశంలో ముందుగా అమెరికన్ ప్రతినిధి శ్రీ హెరాల్డ్ స్టాసెన్ మాట్లాడుతూ పరిమితంగా ఆయుధ విసర్జనపై ఒడంబడిక సాధించడానికి సోవియెట్ ప్రతిపాదనలను ప్రధాన చర్యగా పేర్కొనవచ్చునన్నాడు.

రష్యాతోను, అణ్వస్త్రాలు కల ఇతరరాజ్యాలతోను కంట్రోలు పద్ధతికి రష్యా అంగీకరించడం ముఖ్యమని, ఇప్పటికీ పెక్కు ముఖ్య సమస్యలు పరిష్కారం కావలసి వున్నప్పటికీ, ఇంకా పెక్కు విషయాలపై రాయబారాలు జరగవలసి వున్నప్పటికీ పరిస్థితి ఆశావహంగా ఉన్నదని శ్రీ స్టాసెన్ అన్నాడు.

కెనడా ప్రతినిధి శ్రీ జాన్సన్ శ్రీ స్టాసెన్ ప్రకటన పట్ల హర్షం వెలిబుచ్చుతూ తన ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తున్న ఈ ప్రకటన ముఖ్యమైనదనే తాను భావిస్తున్నానని అన్నాడు.

ఉపసంఘం చర్చలు ముఖ్య ఘట్టంలో పడ్డందువల్లనే తాను స్వయంగా వచ్చానని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్ అన్నాడు.

రష్యా ప్రతినిధి శ్రీ జోరిన్ సభ్యులందరూ తన ప్రతిపాదనలపై తెలిపిన సదభిప్రాయాన్ని హర్షిస్తూ కంట్రోల్స్‌కు ఫ్రెంచి, కెనడియన్ ప్రతినిధు లిస్తున్న ప్రాధాన్యంతో తాను ఏకీభవించజాలనని, కంట్రోల్ చర్యల పరిమితిపైనే ఒడంబడికకు రావడం సాధ్యమని అన్నాడు.

ఇరాక్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

అలీ జాదాత్‌కు రాజు ఆహ్వానం

బాగ్దాద్, జూన్ 17—అనారోగ్యకారణాలచే ప్రధానమంత్రి పదవిని కొనసాగించడానికి జనరల్ నూరి అలిసయ్యద్ అంగీకరించనందున ఫైజాల్ రాజు సెనెటర్ అలీ జాదాత్‌ను ఆహ్వానించినట్లు నేడు యిక్కడ ప్రకటించబడింది.

ఈయన లోగడ పెక్కుసార్లు ప్రధాని పదవిని నిర్వహించాడు.

ప్రచ్ఛన్న యుద్ధం: నెహ్రూ ఖండన

(1 వ పేజీ తరువాయి)

పండిట్ నెహ్రూ తన ప్రసంగం కొనసాగిస్తూ నవ భారత నిర్మాణం గురించి ఆసియా ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు.

వంద సంవత్సరాలుగా అణచివేయ్యబడిన శక్తి ఒక్కసారిగా పెల్లుబికి వస్తున్నదని ఆయన అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తి చెప్పాలని కూడా ఆయన అన్నారు.

వివిధ దేశాల మధ్య సహకారం సాగినప్పుడు మాత్రమే ప్రపంచానికి నిజంగా భద్రత ఏర్పడుతుందని చెబుతూ, ప్రచ్ఛన్న యుద్ధమంటే అనుదినం విద్వేషానలం రగల్చడమే నని ఆయన అన్నారు.

తర్వాత ఇరువురు రాజ నర్తకులు 19 వ శతాబ్దపు ఫ్రెంచి నృత్యాన్ని ప్రదర్శించారు. కోపెన్‌హాగన్‌లో నివసిస్తున్న ఒక భారతీయ వనిత ఒక బెంగాలీ గీతాన్ని పాడింది. జానపద నృత్యాలను ప్రదర్శించింది.

అంతట డేనిష్ జాతీయ వేషధారణ చేసిన ఈ సొసైటీ సభ్యుడు పండిట్ నెహ్రూకు ఒక వెండి కూజా సమర్పించారు.

పండిట్ నెహ్రూ డెన్మార్క్ పర్యటనలో ఏర్పాటు చెయ్యబడిన ప్రయివేటు కార్యక్రమం ఇదొక్కటే.

టౌన్ హాలునుంచి బయటికి వచ్చిన తర్వాత కార్యక్రమంలో లేకపోయినప్పటికీ భారత ప్రధాని, డేనిష్ ప్రధాని కలిసి కోపెన్‌హాగన్‌లో ప్రసిద్ధమైన టివోలిప్లెజర్ పార్క్‌కు వెళ్లారు. టాయ్ రేడియో కారులో వా రుభయులు ఆ పార్కు అంతా చుట్టివచ్చారు.

ఈ పార్కు 1843 లో నిర్మించబడింది. దీనిని చూడాలని పండిట్ నెహ్రూ కోరినందువల్లనే వారు అక్కడకు రావడం జరిగింది.

తుట్టతుది క్షణంలో పండిట్ నెహ్రూ ఈ పార్కుకు వస్తున్నట్టు తెలియగానే, ప్రత్యేక సందర్భాల నిమిత్తం ఏర్పాటు చెయ్యబడిన దీప అన్నిటినీ అధికారులు వెలిగించారు.

రంగు రంగు దీపాల మధ్య అమర్చబడిన ఫౌంటెన్‌లను, పూల శయ్యలను, ఇతర దృశ్యాలను చూచి పండిట్ నెహ్రూ చాలా మెచ్చుకొన్నారు. అవన్నీ చూచిన తర్వాత టాయ్ రేడియో కార్ల వద్దకు వారు వచ్చారు. దానిలో ఎక్కాలని పండిట్ నెహ్రూ కోరగా ఉభయ ప్రధానులు దానిలో ఎక్కి పార్కు చుట్టివచ్చారు. ప్రధానులు తోటలగుండా నడుస్తున్నప్పుడు ప్రజలు బిగ్గరగా హర్షధ్వానాలు చేశారు.

దాదాపు గంటన్నర సేపు వీరి పార్కులో గడిపారు. తర్వాత పండిట్ నెహ్రూ తన హోటల్‌కు తిరిగి వచ్చారు.

కొంతసేపు ఆయన డేనిష్ ప్రధానితోను, డేనిష్ విదేశాంగ మంత్రితోను ముచ్చటించారు.

సోవియెట్ రాయబారిని, చైనా రాయబారిని ఆయన చిరునవ్వుతో పల్కరించారు.

భారత విమానదళానికి చెందిన వైకౌంట్ విమానంలో ఎక్కే ముందు పండిట్ నెహ్రూ మెట్లపై నిలబడి వెనక్కు తిరిగి తన ఆతిథేయులకు వీడ్కోలు చెప్పారు.

ఇక్కడనుంచి హెల్సింకికి రెండు గంటల ప్రయాణం.

హైడ్రోజన్ బాంబుల మృత్యుధూళి

వెనకబడిన దేశాలకు మరింత ప్రమాదకరమని నెహ్రూ ఆందోళన

కోపెన్‌హాగన్, జూన్ 17—శరీరంలో కాల్షియమ్ ఎక్కువగావున్న ప్రజలకంటె పేద దేశాల ప్రజలకు "స్ట్రాంటియం—90" వల్ల ఎక్కువ ప్రమాదా లున్నవని ఈ విషయాన్ని ఎవరూ పూర్తిగా గ్రహించడం లేదని భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు. పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, హైడ్రోజన్ బాంబుల వల్ల రాలే మృత్యుధూళి విషయంలో ఇండియాలో ప్రజలు చాలా ఆందోళనపడుతున్నారని తెలియజేశారు.

డెన్మార్క్‌లో మూడు రోజుల పర్యటన పిమ్మట హెల్సింకికి వెళ్ళబోయేముందు పండిట్ నెహ్రూ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"స్ట్రాంటియమ్—90"ని గురించిన విషయం పూర్తిగా గ్రహించబడలేదు. సరైన పోషణలేని—ఎక్కువగా తృణ ధాన్యాలపైన, కాయగూరలపైన ఆధారపడే— వెనకబడిన దేశాల ప్రజలకు "స్ట్రాంటియమ్—90"వల్ల ఎక్కువ ప్రమాదాలు దాపురిస్తాయి. ఎక్కువ ఆరోగ్యవంతులుగా వుండి, శరీర పాటవంగల ప్రజలకు ఈ ప్రమాదాలు అంతగా లేకపోవచ్చు. అయితే హెచ్చుగానో, తక్కువగానో అన్ని దేశాలకు అణ్వస్త్రాల ప్రమాదం దాపురించిందని చెప్పవచ్చు. ఈ ప్రమాదం విషయంలో ఇండియా చాలా ఆందోళన పడుతున్నది."

డెన్మార్క్‌ను గురించిన తన అభిప్రాయం చెబుతూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"ప్రజాస్వామిక పద్ధతులలో ఎంతో అభివృద్ధి చెందడమే కాక ప్రపంచంలో నేడు కానవచ్చే సంఘర్షణలు కాని, ఉద్రిక్త పరిస్థితులు కాని లేని సమరస దేశంగా ఇది వర్థిల్లుతున్నది."

ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులను తగ్గించడంలో స్కాండినేవియన్ దేశాలు నిర్వహించగల పాత్రను గురించి ప్రశ్నించగా పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"ప్రపంచ ఉద్రిక్త పరిస్థితులను తగ్గించడంలో స్కాండినేవియన్ దేశాలు ప్రముఖ పాత్ర వహించగలవనే నా విశ్వాసం. ఎలనంటే అవి అగ్రరాజ్యాల అధికార ప్రాబల్య సాధన ప్రయత్నాలలో చిక్కుకోలేదు. ఇవి

(మిగతా 5 వ పేజీలో)

ఇండియా, డెన్మార్క్‌ల విమానయానపు ఒడంబడిక

కోపెన్‌హాగన్, జూన్ 17—ఇండియా, డెన్మార్క్‌ల ప్రధానులు జరిపిన సంభాషణల ఫలితంగా ఉభయ దేశాల మధ్య విమానయానపు ఒడంబడిక కుదుర్చుకొనే విషయమై రాయబారాలు ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

ఈ సంభాషణలను గురించి సంయుక్త ప్రకటన ఏదీ చెయ్యబడలేదు కాని, సమావేశానంతరం డేనిష్ రాయబారి కార్యాలయ ప్రతినిధి క్రింది విధంగా తెలిపారు:

"ఉభయ ప్రధానులు రాజకీయ సమస్యలను గురించి చర్చించారు. కాని, విమానాల రాకపోకలపై ఒడంబడిక కుదుర్చుకొనే విషయమై ప్రధానంగా పరిశీలన జరిగింది."

ఈ విషయమై తక్కిన స్కాండినేవియన్ దేశాలతోకూడ సమాలోచనలు సాగగలవని తెలుస్తున్నది. విమానయాన నిర్వహణలో డెన్మార్క్‌కు నాటితో సంబంధం వుండడమే దీనికి కారణం.

హెల్సింకికి పయనం

కోపెన్‌హాగన్, జూన్ 18—భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడు హెల్సింకికి విమానంలో బయలుదేరి వెళ్లారు. స్కాండినేవియన్ దేశాలలో పర్యటన ముగించుకొన్న తర్వాత ఆయన లండన్ వెళ్తారు.

ఇండియన్ స్టాండర్డ్ టైమ్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటల 5 నిముషాలకు ఆయన విమానం హెల్సింకికి బయలుదేరింది.

బయలుదేరేముందు ఆయన తన పర్యటనలో తన వెంటనున్న డేనిష్ పోలీస్ అసిస్టెంట్ శ్రీ ఆర్. సోలోల్‌మార్క్‌కు చందనపు చెక్కతోచేసిన చేతికర్ర నొకదానిని బహూకరించారు.

నిన్న ఆయన నిర్విరామ కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ నేడు ఆయన చాలా ఉల్లాసంగా కనబడినారు.

అమ్మకం పన్ను చట్టం అమలు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 18—అమ్మకంపన్ను చట్టం క్రింద (1957) అప్పగింపబడిన బాధ్యతలను నిర్వహించడానికి ఆంధ్ర ప్రాంతంలోని కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లకు, వాణిజ్యం పన్నుల డిప్యూటీ కమిషనర్లకు తగు అధికారాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు కల్పించారు.

తెలంగాణా ప్రాంతంలోని సేల్స్‌టాక్స్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సేల్స్‌టాక్స్ ఆఫీసర్లు అమ్మకం పన్ను చట్టంక్రింద కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లుగా, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లుగా పని చేయడానికి అధికారాలు కల్పింపబడినాయి. అట్టి ఆఫీసర్లు అందరు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లుగా, లేదా డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లుగా నియమింపబడినట్టు పరిగణింప బడుతారు.

అమ్మకంపన్ను చట్టాన్ని (1957), ఇతర వాణిజ్యం పన్నుల చట్టాలను అమలుపరచడానికి తెలంగాణా ప్రాంతంలో ఈ దిగువ డిప్యూటీ కమిషనర్ల డివిజన్లు ఏర్పాటు చేయబడినాయి:

హైదరాబాద్ డివిజన్— హైదరాబాద్ రెవిన్యూ జిల్లా దీనికి హైదరాబాద్ ప్రధాన కేంద్రం.

నిజామాబాద్ డివిజన్—మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ రెవిన్యూ జిల్లాలు. దీనికి కూడా హైదరాబాద్ ప్రధాన కేంద్రం.

వరంగల్లు డివిజన్—వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ రెవిన్యూ జిల్లాలు. దీనికి కూడా హైదరాబాద్ ప్రధాన కేంద్రం.

అప్పిలేట్ ట్రిబ్యునల్

అమ్మకంపన్ను చట్టం క్రింద రాష్ట్రానికి అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ ట్రిబ్యునల్ చెయిర్మన్‌గా శ్రీ వి. సత్యనారాయణ, సభ్యులుగా శ్రీ పి. ఎస్. నారాయణరావు, శ్రీ డి. ఎల్. రామదాసుగార్లు నియమితులైనారు.

హైదరాబాదు వర్తకుల ఆందోళన

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో హెచ్చు అమ్మకంపన్ను రేట్లను అమలులోకి తీసుకొని వచ్చినందుకు గత నాలుగు రోజులుగా హర్తాళ్ జరుపుతున్న టోకు వస్త్ర వ్యాపారులు వస్త్రాలపై అమ్మకంపన్ను రేట్లను హెచ్చించినందుకు ఆందోళన కొనసాగించడానికి నిశ్చయించుకున్నట్లు ప్రకటించ బడింది.

సికిందరాబాద్ వస్త్ర వర్తక సంఘాధ్యక్షుడు శ్రీ బి. కుమారస్వామిగారు మాట్లాడుతూ, హెచ్చు అమ్మకంపన్ను రేట్లను అమలులోకి తీసుకొని వచ్చిన ఫలితంగా వర్తకులకు కలిగిన ప్రతిబంధకాల గురించి ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి సమస్త వర్తక వర్గాల సానుభూతిని పొందడానికి వస్త్ర వ్యాపారులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

సన్న రకం వస్త్రాలపై రూపాయకు తొమ్మిది నయాపైసల చొప్పున అమ్మకంపన్ను విధింపబడిందని, ఇందువల్ల వ్యాపారానికి దెబ్బ తగులగలదని, వస్త్రాల మామూలు ధరకు పైన నూటికి 9 వంతులవరకు అదనంగా కొనుగోలుదార్లు చెల్లించవలసి రావడమే అందుకు కారణమని శ్రీ కుమారస్వామిగారు పేర్కొన్నారు.

టోకు వర్తకులు తమ వ్యాపారాన్ని నిలిపివేసినప్పటికీ మార్కెట్టులో వస్త్రాల కొరత ఏమీ ఏర్పడబోదని, టోకు వర్తకులకు చెందిన గిడ్డంగులలో 50 లక్షల రూపాయల విలువగల వస్త్రాలు నిల్వ వున్నవని, చిల్లర వర్తకులవద్ద ఒక నెలకు చాలగల సరకు వున్నదని, కాబట్టి, ధరలు పెరగవని, అవసరమైతే, చిల్లర వర్తకులు ఉత్పత్తి కేంద్రాలనుంచి సరకును తెప్పించుకోగలరని శ్రీ కుమారస్వామిగారు తెలిపారు.

హెచ్చు అమ్మకంపన్ను రేట్ల ఫలితంగా పన్నుల ఎగవేతలు హెచ్చుగలవని, అందువల్ల అమ్మకం పన్ను రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పడిపోగలదని, వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో సరిగా అంతే జరిగిందని, దాని ఫలితంగా న్యాయమైన రేట్లను విధించినప్పుడే పన్నులను ఎక్కువగా వసూలు చేయడం సాధ్యమనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దున గల బొంబాయి మైసూరు రాష్ట్రాలలోని మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలలో వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో అమలులో వున్న అమ్మకంపన్ను రేట్లు ఇప్పుడు కూడా అమలులో వున్నవని, ఇందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లర వర్తకులు, ధనికులైన కొనుగోలుదార్లు సరిహద్దు దాటి వెళ్ళి, వస్త్రాలను కొనుగోలుచేసి, ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొని వచ్చి చౌక ధరలకు అమ్మవచ్చునని, అందువల్ల దొంగ వ్యాపారం పెరిగిపోయి, ప్రభుత్వానికి విశేషంగా ఆదాయం తగ్గిపోగలదని ఆయన అన్నారు.

అమ్మకంపన్ను బిల్లు ఆమోదించక పూర్వం తాము ఆందోళన ప్రారంభించలేదని, తమ వాదన గురించి ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి ప్రయత్నించినందువల్లనే ఆందోళన జరుపలేదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

వేసవి సెలవుల తర్వాత తిరిగి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 17—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు వేసవి సెలవుల అనంతరం తిరిగి తెరవబడింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు, న్యాయమూర్తి శ్రీ అన్సారిగార్లు సమావేశమైన ఫస్టు కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ శ్రీ ఎం. శేషాచలపతిగారు వెనుకటి హైదరాబాద్ హైకోర్టు రిటైర్డు జస్టిస్ నవాబ్ అక్బర్ యార్‌జంగ్ మృతికి సంతాపం ప్రకటించారు. నవాబ్ అక్బర్ యార్‌జంగ్ గత శనివారంనాటి రాత్రి ఇక్కడ మరణించారు.

నవాబ్ అక్బర్ యార్‌జంగ్ చేసిన సేవలకు శ్రీ శేషాచలపతిగారు జోహార్లు సమర్పించారు. శ్రీ శేషాచలపతిగారు వ్యక్తపరచిన విషయాలతో ప్రధాన న్యాయమూర్తి ఏకీభవించారు.

రాణి దీనాకు జోర్డాన్ రాజు విడాకులు

కయిరో పత్రిక ప్రకటన

కయిరో, జూన్ 17—జోర్డాన్ రాజు హుస్సేన్ రాణి దీనాకు విడాకు లిచ్చాడని, ఈ నిర్ణయాన్ని రాజు కిందటి వారంలోనే ఆమెకు తెలియజేశాడని "అల్ అహ్రాం" పత్రిక నేడు అన్నది.

తన కుటుంబ వ్యవహారాలను పరిష్కరించుకొనడానికి తన బిడ్డ ఆల్యాభావిని గురించి నిర్ణయించుకోడానికి ఆమె బాగ్దాద్‌కు విమానంలో వెళ్లిందని కూడా ఈ పత్రిక అన్నది.

రాణి దీనా కేంబ్రిడ్జిగిర్టన్ కళాశాలలో చదువుకొంటున్నప్పుడే హారో స్కూల్లో చదువుకొంటున్న హుస్సేని రాజాను కలుసుకొంది. 1955 ఏప్రిల్ 20 వ తేదీని వీరి వివాహం జరిగింది.

పట్టపగలు దోపిడి

(1 వ పేజీ తరువాయి)

తీసుకొని పోతున్న వ్యాను ఠాకూర్‌ద్వార్ రోడు నుంచి క్వీన్స్‌రోడ్డుకు తిరుగుతూవుండగా మారణాయుధాలు ధరించిన దుండగులు ఆ కారును ఆపి, అకస్మాత్తుగా 50 సంవత్సరాల వయస్సుగల కారు డ్రైవరు శ్రీ ఎఫ్. హెచ్. కొవిల్‌హోపై పడి రివాల్వరు కాల్చి చంపివేశారు. కొందరు ఆయనను కత్తితో పొడిచారు కూడా.

దుండగుల దెబ్బలకు గురి అయిన రెండవ వ్యక్తి కారులోవున్న గూర్ఖా దిల్లీసింగ్ దల్ బహదూర్. ఈయన డ్రైవరు పక్కనే ఫ్రంట్ సీటులో కూర్చున్నాడు.

దుండగులు పెద్దకారులో వచ్చారు. వారి వద్ద రివాల్వర్లు, కత్తులు వున్నాయి. వారు 14,784 రూపాయలుగల ఒక్క పెట్టెను మాత్రమే లాక్కుపోగలిగారు. దుండగుల కారు డ్రైవరు కారునుంచి దిగలేదు. దుండగులు తిరిగి చేరుకోగానే కారు శరవేగంగా నడిచిందట.

మిల్క్ కమిషనర్ కార్యాలయానికి వెళ్తున్న వ్యానులో రెండు క్యాష్ బాక్సులువున్నాయి. వీటిలో మొత్తం 84 వేల రూపాయలున్నాయి.

ఈ రోడ్డు జంక్షన్ చార్నీ రోడ్డు రైల్వే స్టేషనుకు చాల దగ్గరగా వుంది. దుండగులు తమ కారును మిల్క్ వ్యానుకు అడ్డుగా పెట్టి వ్యానును ఆపారని తెలుస్తున్నది.

డ్రైవరును, గూర్ఖా వాచ్‌మెన్‌ను హుటాహుటిగా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. డ్రైవరు అక్కడ మరణించాడు.

శాసనసభామందిరంలో బొంబాయి కాంగ్రెసు సభ్యుని హఠాన్మరణం

బొంబాయి, జూన్ 17—అమ్రేలీ జిల్లా కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. డాక్టర్ హెచ్. వి. భట్ నేడు ఉదయం నూతన బొంబాయి శాసనసభల ప్రప్రథమ సమావేశం ప్రారంభంలో శాసనసభ్యుల హాజరుపట్టీలో సంతకం చేస్తున్న సమయంలో గుండెజబ్బువల్ల పడిపోయి ప్రాణాలు కోల్పోయారు.

ఐదుగురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఈ విషాద వార్తను ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ ప్రకటించాడు. దుఃఖసూచకంగా సమావేశాన్ని అరగంట వాయిదా వేయవలసిందిగా ముఖ్యమంత్రి చెయిర్మన్ శ్రీ కల్యాణ్‌జీ మెహతాను కోరాడు. సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి డాక్టర్ భట్ మరణానికి సంతాపం ప్రకటిస్తూ, సమావేశాన్ని వాయిదా వేయాలనే విషయంలో ముఖ్యమంత్రితో ఏకీభవించారు.

తర్వాత చెయిర్మన్ శాసనసభ సమావేశాన్ని అరగంట వాయిదా వేశాడు.

శాసనసభ అరగంట తర్వాత సమావేశమైన పిదప ప్రమాణస్వీకారం కొనసాగింది. రోజంతా ప్రమాణస్వీకారం జరిగింది.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కింద పేర్కొన్న విధంగా తెలుపుతున్నది:

డాక్టర్ భట్ అసెంబ్లీహాలు ప్రవేశించే ముందుహాజరు పట్టీలో సంతకం చేయబోతూ ఏమీ తోచకుండావుందని, గుండెలోనొప్పిని అన్నాడట. వెంటనే అక్కడే కుప్పగా కూలిపోయారు. ఆయనను తక్కిన సభ్యులు లౌంజ్‌లో తీసుకువెళ్లి సోఫాపై పడుకోబెట్టారు. అసెంబ్లీ సభ్యులలో డాక్టరుగవున్న ఒకరు ప్రథమ చికిత్స చేశారు. ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా ఈ వార్త వినగానే హుటాహుటిగా చికిత్స చేయడానికి వచ్చాడు. కాని, చికిత్సచేసే లోపుగానే డాక్టర్ భట్ కాలధర్మం చెందారు.

కాంగ్రెస్ పార్టీ పెద్దలలో ఒకరైన డాక్టర్ భట్ నేడు మధ్యాహ్నం 2-0 గంటలకు కౌన్సిల్ హాలుకు వచ్చి సరాసరి హాజరుపట్టీలో సంతకం చేయడానికి రిజిస్ట్రేటర్ల గదిలోకి వెళ్లారు. డాక్టర్ భట్ కూలిపోయినప్పుడు ఆయన తమ్ముడు శ్రీ సి. వి. భట్ దగ్గరవున్నారు. తమ అన్న ప్రమాణస్వీకారం చేయడం చూడడానికి ఆయన వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ చావన్ ప్రమాణస్వీకారం చేయడం సమాప్తం కామునుండగా ఈ దుర్వార్త ఆయన చెవిన బడింది. వెంటనే ఆయన భట్ పడుకుని వున్న లౌంజ్ వద్దకు వచ్చారు. అప్పటికే డాక్టర్ భట్ కాలధర్మం చెందారు. డాక్టర్ భట్ మిత్రులు పలువురు కౌన్సిల్ హాలునుంచి ఆదుర్దాతో ఆయనను చూడడానికి వచ్చారు.

శ్రీ చావన్ తిరిగి కౌన్సిల్ హాలులోకి వెళ్లిన పిమ్మట, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అడ్డుతగిలి, దుఃఖవార్తను వినిపించారు.

డాక్టర్ భట్ అమ్రేలీలో వైద్య వృత్తిలో వున్నారు. ఐదు సంవత్సరాలకు పైగా అమ్రేలీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వున్నారు.

ఈయన 1930 లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని పెక్కుసార్లు జైలుకు వెళ్లారు. గడచిన ఎన్నికలలో ఈయన సౌరాష్ట్రలోని లాఠీ—దామనగర్ నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడ్డారు. ఈయన వయస్సు 52 సంవత్సరాలు. భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు. నేడు రాత్రి అంత్యక్రియలు జరిగాయి.

రాష్ట్ర ప్రణాళికలకు కేంద్రం నిధులు

వ్యయంకాని మొత్తాలు రద్దు కావడం ఇక జరగదట

మద్రాసు, జూన్ 17—కొన్ని స్కీముల అమలుకు కేంద్రం ఇచ్చే నిధులు, ఆ స్కీముల అమలు జరగనప్పుడు ఖర్చు కాకుండా మిగిలిపోవడ మంటూ జరగదని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో చెప్పారు.

ఇంతవరకు అమలులో వున్న ఏర్పాట్ల ప్రకారం కేంద్రం ఒక స్కీముకు కేటాయించిన సొమ్ము ఆ సంవత్సరంలో ఆ స్కీముకు ఖర్చు కానప్పుడు రద్దు కావడం జరిగేది. ఇకనుంచి ఇలా జరగదని మద్రాసు ఆర్థిక మంత్రి నేడు వివరించారు.

ఇప్పటి ఏర్పాటువల్ల ఎన్నున్న చిక్కులను ఈ మధ్యను జరిగిన జాతీయాభివృద్ధి సంఘంలో మద్రాసు ప్రభుత్వం వివరించగా, కేంద్రం కేటాయించే నిధులు రద్దు కారాదనే ఏర్పాటుకు కౌన్సిల్‌లో అంగీకారం కుదిరిందన్నారు.

నేటి ఉదయం మద్రాసు సెక్రటేరియట్‌లో ప్రారంభమైన రాష్ట్ర అభివృద్ధి సంఘం రెండు రోజుల సమావేశానికి ఆర్థిక మంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ పై విషయాన్ని వెల్లడించారు. ముఖ్య మంత్రి శ్రీ కామరాజ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇతర మంత్రులు కూడా హాజరైనారు.

న్యూఢిల్లీ, జూన్ 17—నిర్మాణాలలో ఉపయోగించే పరికరాలను ప్రమాణాలను నిర్ణయిస్తూ భారత ప్రమాణీకరణ సంస్థ నేడొక పత్రికా ప్రకటన చేసింది. వంతెనలు, ఆనకట్టలు, బాంధులు నిర్మించడానికి యీ రాయి వుపయోగిస్తారు. ఈ ప్రమాణాలపై అభిప్రాయాలు తెలుపదల్చినవారు 1957 ఆగస్టు 29 లోగా భారత ప్రమాణీకరణ సంస్థ 19, యూనివర్సిటీ రోడ్డు, ఢిల్లీ–8 అనే చిరునామాకు వ్రాయాలి.

అస్సాంలో నూనె శుద్ధి కర్మాగారం స్థాపించాలని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం

(మన విలేఖరి) - షిల్లాంగ్, జూన్ 17—

అస్సాం అసెంబ్లీ, తన రాష్ట్రంలో లభ్యం కాగల క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేయడానికిగాను ఒక కర్మాగారాన్ని కొత్తగా తన రాష్ట్రంలోనే నెలకొల్పడానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని నలుగురు కాంగ్రెసు సభ్యులు ప్రతిపాదించారు. జూన్ 13 వ తేదీన ప్రతిపాదించిన ఈ తీర్మానంపై మొత్తం నాలుగు రోజులు తీవ్రమైన చర్చలు జరిగాయి.

అస్సాంలో లభ్యమవుతున్న క్రూడ్ ఆయిల్‌ను శుద్ధిచేసే కర్మాగారం బీహారులోని బరౌనీలో స్థాపించాలని కేంద్రం తాత్కాలికంగా చేసిన నిర్ణయం గత నాలుగు రోజుల అసంబ్లీ చర్చలలోను ప్రధాన చర్చనీయాంశమైంది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గోస్వామి అసలు తీర్మానానికి ఒక సవరణ తెచ్చారు. కాని మంత్రులతో చర్చించిన పిమ్మట తీర్మానం రూపాన్ని మార్పుచేసి, సభవారు దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు. కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు దాదాపు ఉదనుమంది ఈ చర్చలలో పాల్గొని, నూనె శుద్ధి కర్మాగార స్థాపన విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభిమతాన్ని పూర్తిగా ధిక్కరించి, వ్యవహరించిందనే ఏకాభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ, విమర్శలు చేశారు.

తీర్మానం ఆమోదించబడిన తరువాత ఆర్థిక మంత్రి శ్రీ దేవేశ్వరశర్మ మాట్లాడుతూ, కాంగ్రెసు హైకమాండ్‌వద్దకు ఈ విషయంలో రాయబారం వెళ్ళిన అస్సాం కాంగ్రెసు ప్రతినిధి వర్గం నాయకుడు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సిద్ధానాథ శర్మనుంచి వచ్చిన ఒక వర్తమానాన్ని ప్రకటించారు. కేంద్రం చేసింది "తాత్కాలిక" నిర్ణయం మాత్రమేనని, ప్రధాని నెహ్రూ యూరపు పర్యటననుంచి తిరిగి వచ్చిన తరువాత తుది నిర్ణయానికి గాను అస్సాం మంత్రులను, అధికారులను ఢిల్లీలో సమావేశపరచగలరని పబ్లిక్ వర్క్సు మంత్రి పంపిన సందేశం సారాంశంగా వుంది

కనక అస్సాంకు వ్యతిరేకంగా నిర్ణయం జరిగినప్పుడు మంత్రివర్గం రాజీనామా చేయాలా లేక మరే పద్ధతులను అవలంబించాలనేది నిర్ణయించు కొనడానికి మరొక నెలరోజులు వేచి వుండా లన్నమాట.

ఢిల్లీలో సమాలోచనలు

అస్సాంలోనే నూనె శుద్ధి కర్మాగార స్థాపన జరగాలని, అలా చేయనప్పుడు రాష్ట్రంలో ఏర్పడగల పరిణామాలను గుర్తించాలని కాంగ్రెసు హైకమాండ్‌కు గట్టిగా చెప్పడానికి గాను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిమల ప్రసాద్ చలిహా, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సిద్ధానాథ్ శర్మ, ఎక్సయిజు శాఖామంత్రి శ్రీ చత్రసింగు, శ్రీ వో. కె. దాస్ (యం. యల్. ఏ) శ్రీ ఫరూకుద్దీన్ అలీ అహమ్మద్ (యం. యల్. ఏ)లతో అస్సాం కాంగ్రెసు ప్రతినిధివర్గం ఢిల్లీలో నేటి ఉదయం మౌలానా ఆజాద్‌ను కలుసుకొని, పరిస్థితులను వివరించింది.

మౌలానా ఆజాద్ ఈ ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ, టెక్నికల్‌గాను, తదితరంగాను వున్న చిక్కులను కూడా పరిశీలించి, పరిష్కార మార్గాన్ని కనుగొనవలసి వుంటుం దన్నారట. తాత్కాలికంగా కేంద్రం చేసిన నిర్ణయం అస్సాం ప్రభుత్వంనుంచి వస్తున్నసూచనల దృష్ట్యా పునః పరిశీలన జరగవలసి వుందని, అందుకుగాను జులై నెలలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని అన్నారట. అస్సాంకున్న కేంద్రానికి పూర్తి సానుభూతి కలదని, ఆ రాష్ట్రంలో నూనె శుద్ధి కర్మాగారం ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సంతోషించగలదని కూడా హామీ యిచ్చారట.

బీహారులో నూనె శుద్ధి కర్మాగార స్థాపన జరగాలని తాత్కాలికంగా మాత్రమే నిర్ణయం జరిగిందని మౌలానా ఆజాద్ చెప్పిన విషయం అస్సాం కాంగ్రెసు ప్రతినిధి వర్గానికి సంతృప్తిని కలిగించింది. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సాధించవచ్చుననే ఆశాభావంతో వారిప్పుడు వున్నారు.

అస్సాం కాంగ్రెసు ప్రతినిధివర్గంవారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ నేటి సాయంకాలం చివరి దఫా కలుసుకొని, మౌలానా ఆజాద్ యిచ్చిన వాగ్దానానికి సంతృప్తిని ప్రకటించారు.

ఆ తరువాత రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవనరాంను కూడా కలుసుకొని, అస్సాంకు విడిగా రైల్వే మండల నిర్మాణాన్ని గురించి, కొన్నిచోట్ల అవసరంగా నిర్మించవలసిన వంతెనలను గురించికూడా వివరించారు.

ఈ ప్రతినిధివర్గం మంగళవారంనాడు ఢిల్లీ నుంచి, అస్సాంకు బయలుదేరుతున్నారు.

అస్సాం— బీహారు—బెంగాలు ప్రాంతాల నూనె గనులను పరిశీలించిన నిపుణుల సంఘంవారు, వరసగా కలకత్తా, బరౌనీ, గౌహతీలలో నూనె శుద్ధి కర్మాగారాల స్థాపనకు అవకాశాలు కలవని సూచించినట్లు తెలుస్తున్నది. గౌహతీలో అయితే 48 కోట్లు, కలకత్తాలో అయితే 68 కోట్లు, బరౌనీలో అయితే 50 కోట్ల రూపాయలు పెట్టుబడి అవసరం కాగలదని కూడా వీరు అంచనా వేశారట. అయితే కర్మాగారానికి సాలీనా నిర్వహణ ఖర్చులు గౌహతీలోకంటె కలకత్తాలో చాలా తక్కువగా కాగలవన్నారట.

దీనిపై బరౌనీలో ఈ నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు తాత్కాలిక నిర్ణయాన్ని కేంద్రం ఏ పరిస్థితులలో చేసిందో తెలియదు కాని, అస్సాం నూనె గనుల అభివృద్ధిలో ప్రభుత్వంతో భాగస్వామిగావున్న అస్సాం ఆయిల్ కంపెనీవారు మాత్రం, గౌహతీలో కాక కలకత్తాలో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు సముఖులుగా వున్నారని తెలుస్తున్నది.

గౌహతిలో "నిరసన" దినోత్సవం

గౌహతి, జూన్ 17—నూనె శుద్ధి కర్మాగార స్థాపనలో కేంద్రం నిర్ణయంపట్ల అసంతృప్తి ప్రకటనకుగాను జూన్ 22 వ తేదీన రాష్ట్రం అంతటా "నిరసన దినోత్సవం" జరపాలని అస్సాంలోని ప్రతిపక్షాలన్నీ కలిసి తీర్మానించాయి. ఇందుకోసం నియమించిన కార్యాచరణ సంఘం నా ఈ నిర్ణయం చేశారు. అవసరమైతే మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ, ఈ విషయంలో ఉద్యమం నడపడానికి భవిష్యత్తులో తీసుకొనవలసిన చర్యలను గురించి ఆలోచించడానికి గాను జూన్ 28 వ తేదీన ఒక సభ జరపాలని ఈ కార్యాచరణ సంఘంవారు తీర్మానించారు కూడా.

తొలి పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 17—తొలి పంచవర్ష ప్రణాళికకు పబ్లిక్ రంగంలో పెట్టిన 1960 కోట్ల రూపాయల పెట్టుబడిని కింది విధంగా సమకూర్చినట్లు ప్లానింగ్ కమిషన్ వారు అంచనా వేశారు.

పన్నుల విధింపు, రైల్వేలలో మిగులు మొత్తాలు 752 కోట్ల రూపాయలు (నూటికి 38 వంతులు.)

కరెన్సీ నోట్ల చెలామణిని పెంచడం ద్వారా (లోటు బడ్జెట్టు ద్వారా) 420 కోట్ల రూపాయలు (నూటికి 21 వంతులు.)

స్మాల్ సేవింగ్స్, నిధిగా ఏర్పాటు చేయని అప్పులవల్ల 304 కోట్ల రూపాయలు (నూటికి 16 వంతులు.)

మార్కెట్‌లో అప్పులవల్ల 205 కోట్ల రూపాయలు (నూటికి పది వంతులు.)

ఇతర పెట్టుబడులమీద ఆదాయాలు 91 కోట్ల రూపాయలు (నూటికి 5 వంతులు)

విదేశ ఆర్థిక సహాయంవల్ల 188 కోట్ల రూపాయలు (నూటికి 10 వంతులు.)

పరిపాలనలో సామర్థ్యం పెంపుదల

కేంద్రంలో కొత్త ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 17—ఇండియా ప్రభుత్వంవారు, కేవలం వ్యయకర్తనానికి మాత్రమే కాక, చిత్తశుద్ధితో, సమర్థతతో పరిపాలన జరిగేటట్లు చేయడానికి కూడా త్రివిధ సన్నాహాలను చేస్తున్నారని ఉన్నత వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఉన్నత స్థాయిలో ఇందుకు జరిగిన నిర్ణయం ప్రకారం ప్రతిశాఖలోని మంత్రి, కార్యదర్శి కూడా తమ శాఖలో వ్యయకర్తనకు, చిత్తశుద్ధికి, దక్షతకు బాధ్యత వహించి, తగిన చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఇలా చేయడానికి ప్రతి శాఖకు వ్యయకర్తన సంఘం అనేది విడిగా ఏర్పాటు చేయబోరట కూడా. కాగా ఈ మూడు విషయాలలోను తమ తమ శాఖలు చేస్తున్న కృషిని గురించి నెలసరి నివేదికలు పంపించాలని ప్రతి మంత్రివర్గ శాఖను కోరినారట. ఈ నివేదికలను ఆయా శాఖల మంత్రులు, కార్యదర్శులు కలిసి తయారు చేయవలసి వుంటుంది.

అయితే ఆర్థిక శాఖలో మాత్రం వ్యయకర్తన సంఘం అనేది విడిగా వుంటుందట. దానిలో ఆర్థిక శాఖ, హోం శాఖ, ఖర్చుల శాఖ కార్యదర్శులు సభ్యులుగా వుంటారు. వివిధ శాఖలనుంచి వ్యయకర్తనకు వచ్చే ప్రతిపాదనలను, ఆయా శాఖల కార్యదర్శులతో కలిసి ఈ సంఘం పరిశీలించి, అమలు జరపవలసిన సిఫారసులు కొన్ని చేస్తారు.

చివరకు శాఖలవారీగా జరిగిన ఖర్చుల తగ్గింపును గురించి కేంద్ర మంత్రి వర్గానికి నివేదిక సమర్పిస్తారు. పాత వ్యయకర్తన సంఘాన్ని ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ అధ్యక్షతను నియమించారు. దాని నూతన ప్రకారం, సర్దార్ ఇంద్రజిత్ సింగ్ కింద పని చేస్తున్న ఖర్చుల పరిశీలన శాఖ ఇకనుంచి వ్యవహరిస్తూ వుంటుంది.

న్యూఢిల్లీ, జూన్ 15—శైదిల శిక్షానంతర విధానాలను పొందుపరుస్తూ ఒక అఖిలభారత జైళ్ల నిబంధనావళిని తయారుచేయడానికిగాను, తొమ్మిదిమంది సభ్యులుగల ఒక నిపుణసంఘాన్ని కేంద్రం ఏర్పరచింది. జూన్ 24 నుండి రెండు రోజులపాటు ప్రథమ సమావేశం జరుగుతుంది. దీన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

లంకలో తమిళ భాషకు తగు స్థానం: ప్రధాని సూచనకు ప్రజల సుముఖత్వం

("ఆంధ్రప్రభ" విలేకరి) కొలంబో, విమానటపాద్వారా

లంకలో తమిళభాషకు తగినస్థాన మివ్వడానికి వీలుగా ప్రధాని శ్రీ భండారనాయకే ప్రతిపాదించిన చతుస్సూత్ర ప్రణాళికకు వ్యతిరేకంగా ఆవేశకావేషాలను రెచ్చగొట్టే అభిప్రాయంతో సింహళీయ తీవ్రవాదులు చేసిన యత్నం విఫలంకావడంతో ఏడాదిగా లంక తమిళులకు ఆందోళన కలిగిస్తున్న భాషాసమస్యను పునః పరిశీలించడానికి రాజకీయ నాయకులకు సావకాశం లభించింది.

ఫెడరల్ పార్టీ ఆగస్టులో సత్యాగ్రహోద్యమం తలపెట్టడంతో యిప్పటి సమస్య పరిష్కారం మరింత ఆవశ్యకమవుతుంది.

సింహళ భాషా పెరుముఖ నాయకులు శ్రీ కె. ఎం. పి. రాజరత్న, ప్రొఫెసర్ కె. ఆర్. జయసూర్య, ప్రధాని శ్రీ భండరనాయకే సింహళ భాషకు అనుకూలంగా తొందరపడి చర్య తీసుకొంటారనే అభిప్రాయాలతో ప్రారంభించిన ఆ మరణ నిరశన దీక్ష ప్రయత్నం విఫలం కావడం మేలైందని అభిజ్ఞ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ భండారనాయకేకు తోడ్పడడానికి లంక ఫ్రీడం పార్టీ వాగ్దానం చేసింది. సింహళ తీవ్రవాదుల ప్రయత్న వైఫల్యాన్ని బట్టి సింహళం ప్రజలు తమిళ భాషకు కొన్ని సౌకర్యాల నివ్వడం అవసరమనే గుర్తించినట్లు వ్యక్తమౌతున్నది. ఇది లంక ప్రధానికి కొంత అండను చేకూరుస్తున్నది.

ఏ పార్టీకి చెందని సింహళీయులు, తమిళులు, ముస్లిములు, బర్మర్లు (మన దేశంలోని ఆంగ్లో ఇండియనుల వంటివారు) ఈ సందర్భంలో అన్ని పార్టీల ప్రజల నాయకులు భాషా వివాదపరిష్కారాన్ని గురించి రౌండ్‌టేబుల్ సమావేశం జరపడం యుక్తమని భావిస్తున్నారు.

ఈ చతుస్సూత్ర ప్రణాళికకు శాసనరూపమివ్వడంలో ప్రధాని శ్రీ భండారనాయకే చేసిన కాలహరణమే తీవ్రవాదులకు సదవకాశం కలిగించిందని అభిప్రాయపడుతున్నారు. ఈ సమన్వయమట్ల ప్రభుత్వానికి గల సుహృద్భావానికి తార్కాణంగా ఏదైనా చర్య జరగని పక్షంలో ఫెడరేషన్ సూత్రానికి వ్యతిరేకులైన తమిళులకు ఫెడరల్ పార్టీ శిబిరంలో చేరక మార్గాంతరం లేదని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

ఇదే సమయంలో ఫెడరల్‌పార్టీ శాసనోల్లంఘనోద్యమానికి 25,000 మంది వలంటీర్లను చేర్చుకొనడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది.

సింహళ భాషతోపాటు తమిళభాషకు సమాన ప్రతిపత్తిని సాధించడానికే, ముందు ఉద్యమాన్ని పరిమితం చేసి ఆతరవాత లంక భారతీయులు పౌరసత్వం, ఫెడరల్ సిలోన్‌లో స్వపరిపాలనాకారంతో తమిళ రాష్ట్రం ఏర్పాటులను సాధించడానికి ఉద్యమం కొనసాగించవచ్చునని లంకలోని కొందరు తమిళులు భావిస్తున్నారు.

ఆగస్టు 20 న ప్రారంభం కావడానికి కొంది రోజులు ముందుగా మాత్రమే ఫెడరల్‌పార్టీ సత్యాగ్రహోద్యమం తీసుకొనే చర్యలు వెల్లడికాగలవని ఉప్పుమడుల నుంచి అనుమతి లేకుండా వుప్పుసేకరణ రైళ్లలో టిక్కెట్టులేకుండా ప్రయాణాలు చెయ్యడం పన్నుల నిరాకరణవంటివి జరగవచ్చునని భావించబడుతూవుంది.

లంక ప్రధాని

కామన్వెల్తు సభకు హాజరుకాడట

కొలంబో, జూన్ 17—లంక ప్రధాని శ్రీ భండారనాయకే కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరుకాడని, ఆయన స్థానే న్యాయ మంత్రిఎం. డబ్ల్యు. హెచ్. డి సిల్వా సమావేశానికి వెడతారని లండన్‌లోని లంక హైకమీషనర్ సర్ క్లాడ్ కోరియా తోడ్పడుతారని యిక్కడి అధికార వర్గాలవారు అంటున్నారు.

భాషా సమస్యపై ఆగస్టులో సత్యాగ్రహోద్యమం వంటి సంఘటనలు ప్రారంభం కానుండడమే దీనికి కారణమట.

డేనిష్ ప్రధానితో నెహ్రూ సంభాషణలు

కోపెన్‌హాగన్, జూన్ 16—డేనిష్ ప్రధానితోను, డేనిష్ విదేశాంగ మంత్రితోను భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడొక గంటసేపు సంభాషణలు జరిపారు.

క్రిష్టియన్స్ బోర్గ్ ప్రాసాదంలోని ప్రధాని బసలో ఈ సంభాషణలు జరిగినాయి. పార్లమెంట్ కూడా ఈ ప్రాసాదంలోనే వున్నది. సంభాషణలు ముగిసిన తర్వాత పండిట్ నెహ్రూకు ఈ ప్రాసాదాన్ని చూపించారు.

నేటి కార్యక్రమం ప్రకారం పండిట్ నెహ్రూ ఒక సాంకేతిక పాఠశాలను, రాయల్ డేనిష్ పోర్సిలేన్ ఫ్యాక్టరీని సందర్శించి, అనంతరం డెన్మార్క్ రాజుతోను, రాణితోను కలిసి విందు ఆరగించవలసి వున్నది.

లండన్, జూన్ 17—హిందూ మహాసభ నాయకుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ ఆరోగ్యం కోసం బ్రిటన్‌లోను, యూరోప్‌లోను పర్యటించే అభిప్రాయంతో నేడు యిక్కడకు వచ్చారు.

"ఇండియా ద్వితీయ ప్రణాళిక విజయం పాశ్చాత్య రాజ్యాలకే శ్రేయస్కరం" - లండన్ పత్రిక సూచన

లండన్, జూన్ 17—

ఇండియా ద్వితీయ ప్రణాళిక విజయం పొందడం పాశ్చాత్య రాజ్యాలకే శ్రేయస్కరమనీ, ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ తలపెట్టిన 50 కోట్ల డాలర్ల అభివృద్ధి నిధి ప్రతిపాదనను కాంగ్రెస్ ధ్రువపరిచే పక్షంలో అమెరికన్ ప్రభుత్వం ఇండియాకు తన సహాయాన్ని హెచ్చించవచ్చుననీ లండన్ 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక నేడు వ్రాసింది.

"ఫైనాన్షియల్ టైమ్స్" పత్రిక తన సంపాదకీయ వ్యాసంలో ఈ విధంగా పేర్కొన్నది:

"స్వాతంత్ర్య సిద్ధికి పిమ్మట ఇండియా తొలిసారిగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలోనే ప్రధాని పండిట్ నెహ్రూ కామన్వెల్తు ప్రధానుల సమావేశానికై లండన్ రావడం తటస్థించింది.

"క్రిందటి వారంలోనే ఇండియా అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి తనకు లభ్యమైన 20 కోట్ల డాలర్ల మొత్తంలోను చివరి వాయిదా మొత్తం 7,20,00,000 డాలర్లను తీసుకొంది. ఇండియా స్టర్లింగు నిల్వ 34 కోట్ల పౌనులకు దిగిపోయింది. అంటే కరెన్సీ మద్దతుకు అవసరమైన కనీసపు నిల్వకు పైన నాలుగు కోట్ల పౌనులు మాత్రమే వుంది.

"కనీసం 30 కోట్ల పౌనులు స్టర్లింగు ఆస్తుల రూపంలో రిజర్వులో వుంచడానికి అంగీకరిస్తూ ఇండియా బ్రిటన్‌తో చేసుకున్న ఒడంబడిక గడువు ఈ మాసాంతంతో ముగుస్తుంది. ఇండియా ప్రభుత్వాధికారులు ఈ నిల్వ 30 కోట్ల పౌనులకు దిగిపోకుండా వారించాలని కోరడానికి కారణా లున్నాయి. ఇంచుమించుగా ఒక సంవత్సరంలో ఇండియా స్టర్లింగు నిల్వలు సగానికి తగ్గిపోయాయి. ఇదే ఒరవడిలో ఖర్చు జరిగితే ప్రణాళిక కాలంలో యింకా మూడు సంవత్సరాలు మిగిలివుండగానే ఇవి ఖర్చు అయిపోతాయి. రూపాయి విలువలు విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఈ స్టర్లింగువ్యయాన్ని నిలుపు చెయ్యడం అవసరం

"ఇండియా ఎదుర్కొంటున్న చిక్కులలో ఒకటి ఇన్‌ఫ్లేషన్. క్రిందటి సంవత్సరం యిది అదుపు దాటిపోయినా వూరుకోవడం జరిగింది. టోకు ధరలు నూరింట 20 వంతులు హెచ్చిపోయాయి. ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించిన బడ్జెటు ఫలితంగా దేశంలో విపరీతంగా కొనసాగుతున్న ఖర్చు తగ్గవచ్చు. దీనికి తోడు దిగుమతులపై సెన్సు పద్ధతి కూడా కట్టుదిట్టం చెయ్యబడింది.

"ఇండియా ఎదుర్కొంటున్న చిక్కులు అది తలపెట్టిన బ్రహ్మాండమైన అభివృద్ధి కార్యక్రమంలోనే గర్భితమై వున్నాయి. 1956—60 లో పూర్తి చెయ్యడానికి ఇండియా తలపెట్టిన ప్రణాళికకు విదేశాలనుంచి సుమారు 90 కోట్ల పౌనుల సహాయం కావలసివుంది. ఆదిలో ప్రణాళికకు అవసరమైన విదేశ మారకద్రవ్యాన్ని గురించి తక్కువ అంచనాలు వేయడం వల్లను, విదేశాలలో పెట్టుబడుల సేకరణ ఆశించిన దానికంటె ఎక్కువ కష్టసాధ్యం కావడం వల్లను యిప్పుడు లోటు ఏర్పడ్డది.

"ఈ లోటు తొలగాలంటే వెంటనే 20 కోట్ల పౌనుల ఋణ సహాయం లభించాలి. ఇంత మొత్తం బ్రిటన్‌నుంచి లభించే అవకాశం లేదు. తిరిగి చెల్లించడం విషయంలో తగిన షరతులకు అంగీకరించలేని పరిస్థితిలో వున్నప్పటికీ, ప్రపంచం బ్యాంకినుంచి ఈ ద్రవ్యం సేకరించే అవకాశం వుంది. ప్రపంచం బ్యాంకి యిప్పుడు విశేషంగా ప్రయివేటు బాండ్ హోల్డర్లమీదనే ఆధారపడివుంది అయితే ప్రయివేటు పెట్టుబడిదారులకు ఇండియా విషయంలో అంత మొగ్గు కనిపించకపోవడం పెద్ద చిక్కుగా వుంది అయితే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తలపెట్టిన 50 కోట్ల డాలర్ల అభివృద్ధి కార్యక్రమాన్ని కాంగ్రెసు ధ్రువపరిచే పక్షంలో, ధ్రువపరిచే అవకాశం కూడా కనిపిస్తున్నది కనక, అమెరికన్ ప్రభుత్వం తన సహాయాన్ని హెచ్చించవచ్చు."

హెచ్చరిక

నాసిరకపు లిక్విడ్ గ్లూకోన్ అనిల్‌వారి గ్లూకానిల్ క్రింద వంపకం చెయ్యబడుచున్నది. మరియు తరచుగా విదేశపు గ్లూకోన్ క్రింద గ్లూకానిల్ విపరీతమయిన హెచ్చు ధరలకు వంపకం చెయ్యబడుచున్నది.

సరైన సరుకు సరసమయిన ధరకు నిశ్చయంగా పొందటానికి అనిల్‌వారి గ్లూకానిలే కావాలనండి. డ్రం నంబర్లు సరైనవని ఫ్యాక్టరీనుండిగాని, అధికారంపొందిన స్టాకిస్టులనుండిగాని తెలుసుకొనండి. ANIL STARCH PRODUCTS LTD., AHMEDABAD-2.

నవభారత టెక్నికల్ కాలేజి
శివశైను, బ్రాడీపేట, గుంటూరు.
ఓవర్‌సీర్స్ & డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

1. ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ తప్పినా, ప్యాసయినా కాంపొజిట్ లెక్కలు లేకపోయినా చదువవచ్చును.
2. హాస్టల్ ట్యూషను కలదు.
3. హాస్టలు వసతి కలదు.
4. అరితేరిన ఇంజినీర్లు.
5. రాత్రిపూట తరగతులు కలవు.
6. క్రమబద్ధమైన శిక్షణ. ప్రాస్పెక్టసు: 50 న.పై.

కె. ఎస్. రావు, ఎ. ఎమ్. ఐ. ఇ.,
రిటైర్డ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.



స్లాట్ వాటర్‌ప్రూఫ్, సెల్ఫ్ వైండింగ్ మరియు కాలెండర్ వాచీలు. పేరొందిన వాచ్ డీలర్లందరివద్ద దొరకును.
Agents: GUPTA & GOEL, Bombay-3.

మెక్లీన్సు యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!
MTY 44 TEL

మెక్లీన్సుతో తెలుపు చేయబడిన పళ్లు చాలా ఆరోగ్యవంతమైనవి. దంతక్షయం నుండి సురక్షితము!

మీ కలం కాపాడడానికి

స్వాన్ ఇంక్
వాడండి
ఏజంట్లు:
విల్సన్ & కో., (ప్రైవేట్) లిమిటెడ్
పోస్టుబాక్సు నం. 2, రాయపురం, మద్రాసు-1.

పూర్తి గల సవర బంగారు ఆభరణాలు
నాణ్యమైన వజ్రాలు ప్రఖ్యాతి చెందినవి
ఆదివారం వీకం సీపనిరోజ
మద్రాసు-1
ఫోన్ 2572 గ్రాము HERO | తెరచి యుండు కాలము | ఉ॥ 10 నుండి సా॥ 7 గం॥ వరకు

అందంగా పొడుగుగా వొత్తుగా జుట్టు పెరగటానికి
పామొలివ్
పెర్ ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్
ఆదాయకరమైన పెద్ద సీసా మీకు అతి వచ్చి డబ్బు ఆదా అవుతుంది! మరులు గొలిపే మూడురకాల వాసనలు గల సీసా లున్నవి.
లావెండర్
మల్లె
గులాబి
కుటుంబం మొత్తానికి ఆదర్శమైనది.

ఇప్పుడు వారానికి
బొంబాయి నుంచి లండన్‌కు
4 సర్వీసులు



పూర్తిగా పండుకొన దగిన "స్లంబరెట్టి" లేక "స్లీపర్ చైర్" లతో నున్న బి.ఒ.ఎ.సి. నాలుగు ఇంజనులుగల కాన్‌స్టలేషన్, లేక క్వాన్‌టాస్ సూపర్-జి కాన్‌స్టలేషన్ విమానంలో 'సుఖమైన' మొదటి తరగతి యందు ప్రయాణంచేయుడు. విశాలమగు పూర్తిగా ప్రెషరైజ్ చేయబడిన గదులు గలవు. భోగ్యమైన ఆహారం మరియు మద్యపానీయములు, అచ్చంగా ప్రత్యేక సేవ.

తక్కువ-చార్జి టూరిస్టు తరగతి కూడ గలదు. మీ ఖర్చును తగ్గించుకొని సౌకర్యములను గలిగి యుండుడు. శ్రేష్ఠమైన ఉచిత భోజనములు రాత్రింబవళ్లు శ్రద్ధయిన సేవ, లంచాలు గాని లేక అదనపు చార్జీలుగాని అక్కర్లేదు. భారత దేశమునుండి బైలుదేరు మా విమానములన్నింటియందున్ను ముందుగా తెలిపిన యెడల రుచియైన భారతీయ భోజనము సమకూర్పబడును.

మీ స్థానిక ట్రావెల్ ఏజంటుతో గాని లేక బి.ఒ.ఎ.సి. ఆఫీసు, 35/4 మౌంటు రోడ్డు, మద్రాసు 2. టెలిఫోన్: 85394 తో గాని సంప్రదించుడు.

FLY BY B·O·A·C AND QANTAS
బి.ఒ.ఎ.సి మరియు క్వాన్‌టాస్ విమానంలో ప్రయాణంచేయుడు
క్వాన్‌టాస్ ఎంపైర్ ఎర్‌వేస్ లిమిటెడ్ తో చేరియున్నట్టి బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎర్‌వేస్ కార్పొరేషన్

దక్షిణ రైల్వే

ప్రకటన

ఆర్కోణం, బెంగుళూరు కంటోన్మెంటు, గుంటూరు రైల్వే స్టేషన్లలోని రిఫ్రెష్‌మెంట్ స్టాల్ కంట్రాక్టులు.

ఆర్కోణం, బెంగుళూరు కంటోన్మెంటు, గుంటూరు రైల్వే స్టేషన్లలోని రైల్వే ప్లాట్‌ఫారం రిఫ్రెష్‌మెంట్ స్టాళ్లను 3 సంవత్సరముల కాలము నడుపుటకు అనుభవము కలిగి కేటరింగు వృత్తి కాగల కేటరర్లవద్ద నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఒక్కొక్క స్టేషనులో ఉన్న స్టాలును నడుపుటకు దరఖాస్తులు వేరు వేరుగ పంపవలెను. ఆర్కోణం, బెంగుళూరు కంటోన్మెంటు, గుంటూరు రైల్వే స్టేషన్లలోని ప్లాట్‌ఫారం స్టాలుకు స్టాలుసరి లైసెన్సు రుసుము వరుసను రు. 9,000, రు. 2,000, మరియు రు. 6,000.—

ఆర్కోణంలోని స్టాలును నడుపుటకు సెలెక్టు కాబడు దరఖాస్తుదారు ఆర్కోణం రైల్వేస్టేషనులో ఐస్‌క్రీం పార్లర్ పెట్టుకొనుటకు కూడ అనుమతించబడును. ఇందుకుగాను సాలు సరి రు. 1,600 ల అధనపు లైసెన్సు రుసుమును, నీరు, ఎలెక్ట్రిసిటీ ఛార్జిలును విధింపబడును. ఇంకను వివరము లేవైనను కావలసి యున్నచో దక్షిణ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు గారికి వ్రాసి పొందవచ్చును.

దరఖాస్తుదారు యొక్క పూర్వానుభవము యొక్క పూర్తి వివరములు తెల్పుచు దరఖాస్తును యోగ్యతా పత్రములయొక్క నకళ్లు, ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటుతో సహా సీలు వేసిన కవరులో చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుకు హెడ్‌క్వార్టర్సు ఆఫీసు, కమర్షియల్ బ్రాంచి, దక్షిణ రైల్వే, పెర్కుటౌన్, మద్రాసు—3, కు 3—7—57 గాని ఆ లోపునగాని చేరునట్లు పంపవలెను.

మద్రాసు, 15—6—57. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా ఇదివరకే యివ్వబడ్డవి. వరతులకు ఇంగ్లీషులో వ్రాయుండి. POST-BAG No. 6901, Santa Cruz,—West BOMBAY.

నోటీసు

తత్సంబంధముకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునది ఏమనగా, కడలూర్ ఓ. టి. మెస్సర్స్ ప్యారీ అండ్ కో లిమిటెడ్ పేరుతో లైసెన్సులున్న నం. 105, 93, 131, 115, 85 నంబర్ల కడలూరు పడవలలో సరుకుల రవాణాకు ఏర్పాటు చేసుకొన్నవారు సదరు బోటు నిర్వహిస్తున్న టిండల్ లేదా ఇతర వ్యక్తుల పూర్తి బాధ్యతమీద చేసుకోవలెను. అంతేగాని, అట్టి ఏర్పాట్లవల్ల ఎవరికైనా ఎట్టి నష్టము కలిగినను అందుకు కడలూరు ఓ. టి. మెస్సర్స్ ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ వారు ఏ విధం గాను బాధ్యత వహింపరు.

ప్యారీ, కడలూరు ఓ. టి.

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లాబోర్డు యాజమాన్యములో నున్న ఉన్నత పాఠశాలలకు నేత పరికరములు (వీవింగు ఎక్విప్‌మెంటు) సరఫరా చేయుటకుగాను 10—7—1957 తేది సాయంకాలము 4 గం. లోగా సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. వివరములు: శ్రీకాకుళం జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు వారికి దరఖాస్తు చేసి తెలిసికొనవచ్చును.

కె. నరసింహరాజు. స్పెషల్ ఆఫీసరుకుగాను.

ప్రకటన

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, చేబ్రోలు పంచాయతీలో ఈ క్రింద వుదహరించిన పనులు చేయుటకు, వస్తువులు సరఫరా చేయుటకు గాను 25—6—1957 తేది సాయంత్రం గం. 4—0 ల వరకు సీలు వేయబడిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే పంచాయతీ ఆఫీసులో స్వీకరించబడును. సదరు తేదీన గం. 4—30 నిమిషములకు టెండర్లు తెరువబడును. ముందుగా అయిటమునకు చూపబడిన మొత్తమును డిపాజిట్టుగా చెల్లించి రసీదు పొంది, సదరు రసీదును టెండరుతో జతపరిచి పనేగాని టెండర్లు అంగీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనుల వివరము.

1. రూధర్‌ఫర్డుపేట డొంకలో 3'0" అడుగుల వెంటువేగం (Ventway) రోడ్డు కల్వర్టు కట్టుట
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 40.00.
2. పంచాయతీ లైబ్రరీకి గోడ గడియారము సప్లయి చేయుట
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25-00
3. (ఏ) పంచాయతీ మీనియల్, మరియు ఇన్‌ఫీరియర్ సిబ్బంది పురుషులకు ధోవతులు 8 జతలు, ఉత్తరీయ్యములు 8 జతలు, నిక్కర్లు 9 జతలు, లాజరు 1 జత, షర్టులు 18 జతలు, చెప్పులు 18 జతలు
   (బి) పంచాయతీ మీనియల్ సిబ్బంది—స్త్రీలకు చీరెలు 5 జతలు, జాకెట్లు 5 జతలు, చెప్పులు 5 జతలు.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 60.00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, చేబ్రోలు పంచాయతీ.

భారతదేశంలోని కుటీర పరిశ్రమలు

1956—57 లో సాధించిన అభ్యుదయం

న్యూఢిల్లీ, జూన్ 16—ఖద్దరు, గ్రామ పరిశ్రమలు, చేతి తయారీ వస్తు పరిశ్రమ, పట్టు పరిశ్రమల అభివృద్ధి పథకం 1956—57 లో క్రమబద్ధమైన విజయాన్ని సాధించింది.

ఖద్దరు పరిశ్రమకు, అంబర్ చరఖాతో కలుపుకొని ఈ సంవత్సరం 6 కోట్ల 35 లక్షల రూపాయలు గ్రాంటుల రూపంలోను, 4 కోట్ల 82 లక్షల రూపాయలు ఋణ రూపంలోను మంజూరు చేయబడ్డాయి.

1955—56 వ సంవత్సరంలో అంతమైన నాలుగు సంవత్సరాలలోను ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి భారత ప్రభుత్వం 12 కోట్ల 86 లక్షల రూపాయలు మంజూరు చేయగా 12 కోట్ల 32 లక్షల రూపాయలు మాత్రం వ్యయపరచబడ్డాయి.

1956—57 లో 5 కోట్ల 40 లక్షల గజాల ఖద్దరు తయారు చేయబడింది. దాని విలువ 4 కోట్ల 93 లక్షల రూపాయలు. ఖద్దరు వస్త్రాల అమ్మకం 5 కోట్ల 95 లక్షల రూపాయలు. స్వంతానికి ఖద్దరును ఉత్పత్తి చేసుకొనే వారి సంఖ్య 5,87,000 మందికి పెరిగింది. స్వంత వాడకానికి 1 కోటి 26 లక్షల రూపాయల విలువ గల ఖద్దరు ఉత్పత్తి చేయబడింది.

ఖద్దరు పరిశ్రమలోని పనివారి సంఖ్య 13 లక్షల 83 వేలకు పెరిగింది. ఈసంఖ్య 1955—56 వ సంవత్సరం నాటి సంఖ్య కంటె 4 లక్షల 29 వేలు ఎక్కువ. ఇదిగాక ఈ సంవత్సరం ప్రారంభించబడిన అంబర్ చరఖా కార్యక్రమం క్రింద మరో 53 వేల మందికి ఉపాధి దొరికింది. గ్రామ నూనె పరిశ్రమ, సబ్బుల పరిశ్రమ, దంపుడు బియ్యం పరిశ్రమ, తాటిబెల్లం పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, తేనె పరిశ్రమ, కుండల పరిశ్రమలకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేయబడ్డాయి.

ఈ సంవత్సరంలో 45 నమూనా నూనె ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. అగ్గిపెట్టెల తయారీకి 186 'డి' తరగతి ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. చేతి కాగితం పరిశ్రమకు 25 క్రొత్త ఉత్పత్తి కేంద్రాలు, శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. చేతి తయారీ వస్తువుల పరిశ్రమను అభివృద్ధి చేయడానికి 34.4 లక్షల రూపాయలు గ్రాంటుల రూపంలోను, 16.6 లక్షల రూపాయలు ఋణాల రూపంలోను రాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరు చేయబడ్డాయి. అఖిల భారత చేతి తయారీ వస్తువుల సంస్థ 18 నమూనా కేంద్రాలను నెలకొల్పింది. భారతీయ చేతి తయారీ వస్తు ప్రదర్శనాలు ప్రేగ్, జాగ్రెబ్, లండన్, పారిస్, అక్రా, నైరోబీ, సిటిల్‌లలో నెలకొల్పబడ్డాయి. రష్యా, చెకొస్లోవాకియాల నుంచి చేతి తయారీ వస్తువులకు ఆర్డర్లు వచ్చాయి.

పట్టు పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సిబ్బంది ఎక్కువ చేయబడింది. ఈ సంవత్సరం 33 లక్షల 21 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడ్డాయి.

కృష్ణా పుష్కరం

విజయవాడలో ప్రదర్శనానికి ప్రారంభోత్సవం

విజయవాడ, జూన్ 15—కృష్ణా పుష్కరం సందర్భంలో ఇక్కడ ఏర్పాటు చేయబడిన పారిశ్రామిక, సాంస్కృతిక, వ్యవసాయ ప్రదర్శనానికి ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు నేడు ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ పి. చంద్రశేఖరన్, పుష్కర సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి (ఓ. ఎస్. పి.) కార్యదర్శి శ్రీ బి. కె. రావు గార్లు ముందుగువారు మంత్రికి స్వాగతం చెప్పారు.

ఎగ్జిబిషన్ గ్రౌండులో దాదాపు 800 దుకాణాలు పెట్టడానికి ఏర్పాట్లు చేయబడినవి. కాని, ఇప్పటివరకు 200 దుకాణాలకు మాత్రమే దరఖాస్తులు వచ్చినవట. దరఖాస్తులు పెట్టుకొబడిన దుకాణాలు కూడా అన్నీ తెరవబడలేదట.

ఇందుకు ప్రధానంగా ఆంధ్రలో, ప్రత్యేకంగా విజయవాడలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ప్రబలి వుండడమే కారణం.

పుష్కరం యాత్రికులకు ఏర్పాటు చేయబడిన స్పెషల్ రైళ్లు, అదనపు బస్సులు రద్దు చేయబడినప్పుడు, మాటినీ సినిమా ప్రదర్శనలు నిషేధింపబడినప్పుడు ప్రదర్శనాన్ని నిర్వహించిన పక్షంలో నష్టాలు రాగలవని, ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తికి అవకాశాలు ఏర్పడగలవని దుకాణదారులు అభిప్రాయబడినట్టు తెలుస్తున్నది.

సదరన్ రైల్వే విజయవాడ డివిజన్ సిబ్బందిలో 1028 మందికి ఇన్‌ఫ్లుయెంజా సోకినట్టు వార్తలు వచ్చాయి. ఒక్క విజయవాడలోనే 500 మంది రోగులు కలరట. ఇన్‌ఫ్లుయెంజా వచ్చిన వారిలోకృష్ణాపుష్కరానికి ఏర్పాట్లు చేయడానికి స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సదరన్ రైల్వే బెజవాడ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ సి. వి. ఇ. మీనన్‌గారు కూడా వున్నారు.

రైల్వే సిబ్బందిలో చాలామందికి ఇన్‌ఫ్లుయెంజా వచ్చినందున ప్యాసింజర్, పార్శెల్, గూడ్సు సర్వీసులను మామూలుగా నడపడమే, కష్టసాధ్యంగా వుంటున్నదట.

అహమ్మదాబాద్‌లోని ఒక కొయ్యపనుల ఫ్యాక్టరీలో సంభవించిన అగ్నిప్రమాదం ఫలితంగా సోదువారం ఉదయం ఒకరు మరణించారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
కండపుష్టికి. వీర్యవృద్ధికి
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మద్రాసు-17

17 వ తేదీ ఉదయం ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక సంఘం కార్యవర్గ సమావేశంలో మద్రాసు ప్రభుత్వ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ప్రారంభోపన్యాసం చేస్తున్న దృశ్యం. భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సతీశ్ చంద్రను (ఎడమవైపునుంచి రెండవవారు). సంస్థ కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్‌ను (కుడివైపునుంచి మూడవవారు) చిత్రంలో చూడవచ్చు.

పాదరక్షల ఉత్పత్తి పరిశోధన కేంద్రం

మద్రాసులో స్థాపించడానికి ఢిల్లీ నిర్ణయం

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల పరిశీలక సంఘం తాలూకు సమావేశం ప్రారంభం

మద్రాసు, జూన్ 17—

మద్రాసులో పాదరక్షల ఉత్పత్తి పరిశోధన కేంద్ర మొకదానిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ మిత్రరాజ్య సమితికి చెందిన ఆసియా దూరప్రాచ్య రాజ్యాల వ్యవహారాల పరిశీలక సంఘం తాలూకు చిన్న పరిశ్రమల, చేతి వృత్తుల కార్యవర్గం సమావేశంలో ప్రకటించారు.

ఈ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. ఇండియాలోను, ఉత్తర ఆసియా, దూరప్రాచ్య ప్రాంతాలలోను తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికిగల అవకాశాలను గురించి వివరిస్తూ ఈ పరిశ్రమకు సహాయపడడానికి ప్రభుత్వం తలపెట్టిన వివిధ పథకాలను శ్రీ వెంకట్రామన్ ఉల్లేఖించారు.

వెనకబడిన దేశాల ప్రయోజనం నిమిత్తం తోళ్ళ పరిశ్రమ అభివృద్ధిని గురించి ప్రత్యేకంగా పరిగణించాలని ఆయన అన్నారు.

మిత్రరాజ్య సమితికి చెందిన ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం వెనుకబడ్డ దేశాల ఆర్థిక పరిస్థితిని పెంపొందించడానికి నెలకొల్పబడింది. ఆయా ప్రాంతాలలోని ఆర్థిక సమస్యలనుగురించి పరిశీలన జరిపి, అభివృద్ధి చర్యలను సూచించి, వాటిని అమలు జరపడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలి. ఆ ప్రాంతాల ఆర్థిక పురోభివృద్ధికి సమష్టిగా, సామరస్య పూర్వకమైన కృషిని కొనసాగించాలి.

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘంతాలూకు చిన్న రకం పరిశ్రమలు, చేతి వృత్తుల మార్కెటింగు కార్యకలాపాలను నిర్వహించే కార్యవర్గం పంచమ వార్షిక సమావేశం నేటినుంచి 24 వరకూ మద్రాసులోని కేంద్ర తోళ్ళ పరిశోధనా సంస్థలో జరుగుతుంది. సుమారు 50 మంది ప్రతినిధులు సభ్యత్వ దేశాలనుంచి వచ్చారు.

ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బర్మా, కంబోడియా, సింహళం, చైనా, ఫ్రాన్స్, ఇండియా, ఇండొనేసియా, జపాన్, కొరియా, లావోస్, నేపాల్, నెదర్లాండ్స్, న్యూజిలెండు, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, థాయ్‌లెండ్, సోవియట్ రష్యా, బ్రిటన్ అమెరికా, వియత్‌నామ్‌ల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యవర్గ సమావేశం తోళ్ళ పరిశ్రమకు సంబంధించిన సమస్యలను చర్చిస్తుంది. ఈ ప్రాంతంలోని తోళ్ళ పరిశ్రమకుగల ప్రాముఖ్యాన్ని ఆసియా దూర ప్రాచ్య ఆర్థిక సంఘం గుర్తించింది. ప్రపంచ పశు సంపద మొత్తంలో ఈ ప్రాంతపు వాటా నూటికి 32 వంతులు. గేదెల సంఖ్య ప్రపంచ సంఖ్యలో నూటికి 93 వంతులు. పశువులు, గేదెల తోళ్ళు ఈ ప్రాంతంలో మూడున్నర కోట్ల ముక్కలు తయారవుతున్నాయి. అంటే ప్రపంచం మొత్తంమీద తోళ్ళ ఉత్పత్తులలో ఈ ప్రాంతపు ఉత్పత్తులు నూటికి 21 వంతులు.

ఈ సమావేశంలోపాల్గొంటున్న వివిధ దేశాల ప్రతినిధులు తమ దేశాలలోని చిన్నరకం పరిశ్రమలను గురించి, తోళ్ల పరిశ్రమను గురించిన నివేదికలు సమర్పుతారు. ఈ కార్యవర్గం సాంకేతిక సమావేశాలన్నింటికీ ప్రజలకు, పత్రికల వారికి ప్రవేశం కల్పించబడింది.

కేంద్ర తోళ్ళ పరిశోధన సంస్థ 1957 జూన్ 19 వ తేదీన ఒక గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది. తోళ్లు, చర్మాలు, తోళ్లను పదునుచేసే పరికరాలు, తోలు వస్తువులు మొదలైన వాటిని గురించి ఈ గోష్ఠిలో విపులంగ చర్చ జరుగుతుంది.

కేంద్ర తోళ్ల పరిశోధనసంస్థ తోలు వస్తువుల ప్రదర్శనానికి మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు. జూన్ 17 నుంచి 22 వరకూ ప్రతిరోజూ ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకూ కేంద్ర తోళ్ళ పరిశోధన సంస్థలో ప్రజలకు ప్రవేశ మివ్వబడుతుంది. నివరైనా సరే ఈ ప్రదర్శనాన్ని, పరిశోధనా సంస్థను యుచేస్పగా దర్శించవచ్చును.

పరిశోధన శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్. ఎస్. థాకర్ ఈ సమావేశానికి ఒక సందేశం పంపుతూ ఇండియాలో సాగుతున్న పరిశోధనల ఫలితాలను ఈ ప్రాంతంలోని అన్ని దేశాలకు ఎట్టి మినహాయింపు లేకుండా తెలియజెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు.

ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల పరిశీలక సంఘం కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్ డెలిగేట్లకు స్వాగతం చెబుతూ, పశుపోషణ, రసాయనికపు పరిశ్రమలు, ఇంజనీరింగు, టెక్నాలజీ మున్నగు వాటి ప్లానింగు సమన్వితపద్ధతులలో జరిగేటట్టు చేయడం అవసరమని పేర్కొన్నారు.

వేదికపై శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ సి. వి. నరసింహన్ మరి పెక్కుమంది ప్రముఖులు ఆసీనులైనారు.

భారత ప్రభుత్వం తరపున శ్రీ సతీష్‌చంద్ర డెలిగేట్లకు స్వాగత మిచ్చారు.

కేంద్ర తోళ్ల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వై. నాయుడమ్మ ప్రసంగిస్తూ, ఈ సమావేశం తమ సంస్థలో జరగడం గర్వ కారణమని తెలిపారు. ప్రొఫెసర్ థాకర్ పంపిన సందేశాన్ని ఆయన చదివారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"1951 లో ఈ కార్యవర్గం నెలకొల్పబడిన దాది ఆసియా, దూరప్రాచ్య దేశాలలో లఘు పరిశ్రమల అభివృద్ధికి, చేతిపనుల అభివృద్ధికి ఎంతో దోహద మిచ్చింది. తోళ్ల ఉత్పత్తిలోను, ఎగుమతిలోను ప్రాముఖ్యం వహించే మద్రాసు రాష్ట్రంలో ఈ సమావేశం జరగడం ఎంతో తగివున్నది. తోళ్లను పరిశుభ్రపరచడానికి సంబంధించిన వివిధ సాంకేతిక విషయాలను ఈ కార్యవర్గం పరిశీలించవలసి వున్నది.

"18 వ శతాబ్దాంతంనుంచే తోళ్ల పరిశ్రమకు సంబంధించిన వైజ్ఞానిక అంశాలపై కొంత పరిశీలన ప్రారంభమైంది. 50 సంవత్సరాల క్రిందట మాత్రమే ఎక్కువ నాణ్యమైన తోళ్లు ప్రవేశపెట్టబడినాయి. తోళ్ల పరిశ్రమకు సంబంధించిన విజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా, మన తోళ్ల పరిశ్రమ మాత్రం ఇంకా పాత ధోరణిలోనే సాగుతున్నది. పాశ్చాత్య దేశాలలో తోళ్ల పరిశ్రమను గురించిన పరిశోధనలు విశేషంగా జరుగుతున్నాయి. కాని, అమెరికా, యూరప్‌లలో సాగిన పరిశోధన ఫలితాలు ఇండియాకు ... అందుబాటులోకి రావలసి వుంటుంది.

"ఈ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను ఈ కార్యవర్గం పరిశీలించి తగు సూచనలు చెయ్యగలదని ఆశిస్తున్నాను."

బర్మా ప్రతినిధివర్గం నాయకుడు యువిన్‌బా వందన సమర్పణ చేశారు.

శీతజ్వరం కారణంగా హైదరాబాద్‌లో కాలేజీల పునఃప్రారంభం వాయిదా

హైదరాబాద్, జూన్ 17—హైదరాబాద్ నగరంలో కాలేజీల పునఃప్రారంభం శీతజ్వరం మూలంగా ఈ నెల ఆఖరుకు వాయిదా వేయబడింది. మామూలుగా కాలేజీలు ఈ నెల 21 వ తేదీన తెరువవలసి వుంది.

అది, సోమవారాలలో నగరంలోని ఆస్పత్రులలో శీతజ్వరగ్రస్తుల సంఖ్య ఎక్కువైంది. ఆదివారం 134 మంది, సోమవారం 200 మంది చేర్చుకోబడ్డారు.

కార్పొరేషన్ మొబైల్ వ్యానుల ద్వారా 947 మందికి చికిత్స జరిగింది.

జూలై 1 వ తేదీన తిరుపతి కాలేజీ పునఃప్రారంభం

తిరుపతి, జూన్ 16—తిరుపతిలో శీతజ్వరం ప్రబలంగా వున్నందున శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీ ఈ నెల ఆఖరు వరకు మూసి వుంటుందని, జూలై 1 వ తేదీకి తెరవబడుతుందని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ కారణంగా కాలేజీకి దరఖాస్తులు అందుకునే గడువు ఈనెల 25 వ తేదీ వరకు పొడిగించబడింది.

శ్రీ రాజాజీకి శీతజ్వరం

మద్రాసు, జూన్ 17—శ్రీ సి. రాజగోపాలాచారి శీతజ్వరంతో బాధపడుతున్నారు. నేడు ఈయన పురశాకంలో శ్రీ కృపానందవారియార్ జరిపే కంబ రామాయణ ప్రసంగాలకు ప్రారంభోత్సవం జరుపవలసివుంది. కాని, జ్వరం వల్ల రాలేకపోయారు.

చెన్నపురిలో ఇంతవరకు 17 మంది మరణం

చెన్నపురిలో ఇన్‌ఫ్లుయెంజా తగిలిన ది మొదలు నేటివరకు దీనివల్ల మరణించినవారి సంఖ్య 17. ఐ. డి. ఆస్పత్రిలో శీతజ్వరంవల్ల నిన్న ఇద్దరు మరణించినట్టు తెలుస్తున్నది.

నిన్న ఐ. డి. ఆస్పత్రిలో కొత్తగా 4 మంది చేర్చుకోబడ్డారు. 20 మంది విడుదల చేయబడ్డారు.

నిన్న నగరంలోని ఆస్పత్రులలో 384 మందికి, ఐ. డి. ఆస్పత్రిలో 583 మందికి, ఇతర ప్రభుత్వ ఆస్పత్రులలో, కార్పొరేషన్ డిస్పెన్సరీలలో 1,253 మందికి, ...

ఢిల్లీలో మరొక మరణం

భారత రాజధానిలో శీత జ్వరంవల్ల మరొకరు మరణించారు. దీనితో మొత్తం మరణాల సంఖ్య 4.

మొత్తంమీద ఢిల్లీలో శీతజ్వరం తగ్గుముఖం పట్టిందని, శనివారంనాడు 4,078 మందికి జ్వరం తగులగా, ఆదివారం 3,057 మందికే తగిలిందని అధికార వర్గాలవారు అంటున్నారు.

ఢిల్లీలో 30 పైచిలుకు సినిమా హాళ్ళు నేడు కూడా మూసివేయబడ్డాయి. పరిస్థితి తగినంత మెరుగయితే ఈ వారం అంతంలో సినిమాలపై నిర్బంధము పాక్షికంగా సడలింపవచ్చునని ఆరోగ్యశాఖ దికారులు తెలిపారు.

గుడివాడలో శీతజ్వరాలు

ప్రతియింట రోగులట

గుడివాడ, జూన్ 14—గుడివాడను ఇన్‌ఫ్లుయెంజాజ్వరం ప్రవేశించింది. ప్రతి యింటా ఈ జ్వరంతో బాధపడే వ్యక్తులు ఒకరో యిద్దరో వుంటూనే వున్నారు. కొన్ని సంసారములలో మందు ఇచ్చే దిక్కు లేకుండ వున్నారు. ఈ జ్వరం చాలా హఠాత్తుగా 103, 104 డిగ్రీలతో ప్రారంభమై వాళ్ళు, ఒళ్లునొప్పులు, పడిశంభారంతో ప్రారంభిస్తుంది. వెంటనే చికిత్స పొందినవారికి 3 లేక 4 రోజులలోనే తగ్గిపోతుంది. కాని, రోగి తరువాత ఆరు పిరిపంపిన వెంటనే కోలుకోవటంలేదు.

... పరీక్షాలయము, ... ప్రత్యేక ... హోం; ఆంధ్ర హోమియోపతి ... వైద్యాలయంలో కొన్ని ... ప్రత్యేక ... ఏర్పాట్లు ... కాలేజి, ... 15 ...

కాలికట్‌లో ఇద్దరి మృతి

ఇన్‌ఫ్లుయెంజా చాలా ఉద్ధృతంగా వుందట

కాలికట్, జూన్ 18—ఇక్కడ స్త్రీల ఆస్పత్రిలోను, పిచ్చి ఆస్పత్రిలోను నిన్న మొన్నల్లో ఇన్‌ఫ్లుయెంజావల్ల ఇద్దరు మరణించినట్టు ప్రకటించబడింది. గత పది రోజులుగా అంటువ్యాధిగా ప్రబలివున్న ఇన్‌ఫ్లుయెంజా ఇప్పుడు చాలా ఉద్ధృతంగా వున్నదని, ఇప్పట్లో తగ్గిపోయే సూచనలు కనిపించడంలేదని జిల్లా మెడికల్ ఆఫీసర్ ప్రకటించారు. ఆస్పత్రి సిబ్బందిలో కూడా కొందరు ఆ వ్యాధితో బాధపడుతున్నట్టు తెలియవచ్చింది.

నిన్న మునిసిపల్ అధికారులకు దాదాపు 460 కేసుల గురించి రిపోర్ట్లు వచ్చాయి. తాత్కాలికంగా నగరంలో ఏర్పాటు చేయబడిన మునిసిపల్ డిస్పెన్సరీకి నిన్న చాలామంది మందులకోసం వచ్చారు. 30 మంది రోగులకు చికిత్స జరపడానికి కావలసిన ఏర్పాట్లను కూడా మునిసిపల్ అధికారులు చేశారు.

నగరంలోను, పరిసర ప్రాంతాలలోను ఇన్‌ఫ్లుయెంజా వచ్చినవారు 10,000 మందికి పైగా వున్నట్టు అనధికార రీత్యా తెలుస్తున్నది.

అస్సాం మంత్రులకు శీతజ్వరం

గౌహతి, జూన్ 17—అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాంమేధీ, మరి ముగ్గురు మంత్రులు కూడా శీతజ్వరగ్రస్తులయ్యారు. షిల్లాంగ్‌లో 2,000 మందికి శీతజ్వరం తగిలింది.

ముఖ్యమంత్రి కోలుకుంటున్నారని తెలుస్తున్నది.

గౌహతిలో 5,000 మందికి శీతజ్వరం తగిలింది. ఒకరు మాత్రమే మరణించారు.

కూచ్—బిహార్ నుంచి వస్తున్న ఫుట్‌బాల్ జట్టు—తన తాలూకు ఆటగాళ్లు 18 మందికి శీతజ్వరం తగిలినందున ఆటలపోటీ క్వార్టర్ ఫైనల్ దశలో ఉపసంహరించుకోవలసి వచ్చింది.

వరకు వాయిదావేసిన ఈ వ్యాధి ఎక్కువ వ్యాప్తి కాకుండా అరికట్టవచ్చునని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు.

నందిగామ తాలూకాలో ఇన్‌ఫ్లుయెంజా

నందిగామలో శీతజ్వరం దాదాపు 60 మందికి సోకినట్లు ప్రయివేటు డాక్టర్లవల్లన తెలుస్తున్నది. ఇది రామేశ్వర యాత్రనుండి వచ్చిన వారినుంచి గ్రామంలో వ్యాపించినట్లు చెప్పు కొబడుతున్నది.

ఇప్పటికి అయిదు మైళ్ల దూరంలోని కమ్మవారి పాలెం గ్రామంలో ఫిర్కా డెవలప్‌మెంటు ఉద్యోగులకు, గ్రామ నాయక శిక్షణ శిబిరంలోని వారికి, గ్రామస్థులకు సోకింది. 11 వ తేదీనుంచి ఇప్పటికి, మూడు వందల మందికి పైగా వ్యాధి వ్యాపించింది. ఇందులో కొందరు ఉద్యోగులు. గవర్నమెంటు ఆసుపత్రిలోను, మరి కొందరు కంచికచర్ల ఆసుపత్రిలోను చికిత్స నిమిత్తం పంపబడినారు.

"నెల్లూరు ఫ్లూ ప్రాంతం"

జిల్లాకలెక్టర్ ప్రకటన

నెల్లూరు, జూన్ 18— నెల్లూరు పట్టణం ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించిన ప్రాంతముగా నేడు జిల్లా కలెక్టర్ ప్రకటించారు, ఈ పట్టణంలోని విద్యా సంస్థలన్నీ ఈ నెలాఖరు వరకు తెరవకూడదని ఉత్తరువు చేశారు.

సినిమాలు రోజు కొక్కటి కంటె ఎక్కువ ప్రదర్శనాలు చూపరాదని కూడా కలెక్టర్ ఆదేశించారు. ఆ ఒక ప్రదర్శనమైనా రాత్రి 8 గంటలకు మాత్రమే చూపాలని కూడా ఉత్తరువులో పేర్కొన్నారు.

వ్యాధిని గురించి ప్రజలకు విరివిగా ప్రచారం చెయ్యవలసిందని, రోగుల చికిత్సకు అయిదు వేలు మంజూరు చెయ్యవలసిందని కలెక్టర్ మునిసిపాలిటీని కోరారు.

* * * *

హోం శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు యిక్కడికి, గూడూరుకు రావడానికి లోగడ నిర్ణయించిన కార్యక్రమం రద్దుచెయ్యబడింది.

* * * *

ఆంధ్రప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు రాజమండ్రిలో శీతజ్వర బాధితుడై, తన పర్యటన కార్యక్రమం రద్దుచేసుకొని యిక్కడికి వచ్చారు.

రాజంపేటలో 500 మందికి శీతజ్వరం

రాజంపేట, జూన్ 15—స్థానిక పంచాయతీ ఏరియాలో, 500మంది శీతజ్వరంతో బాధపడుతున్నారు. స్థానిక గవర్నమెంటు ఆస్పత్రి, ప్రయివేటు డిస్పెన్సరీలలో వ్యాధి పీడితులు గుంపులు గుంపులుగా మందు కొరకు ...గుతున్నారు. దేశీయ వైద్యుల వద్ద అనేక మంది చికిత్స పొందుతున్నారు. రోజు రోజుకు వ్యాధి తీవ్రతరమగుచున్నది.

ఈ తాలూకాలో పలు ప్రదేశములకు పైవ్యాధి వ్యాపించుచున్నట్లు వార్తలు అందుచున్నవి.

నగరిలో ఫ్లూ వ్యాప్తి

నగరి, జూన్ 15—పుత్తూరు తాలూకాలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ఉధృతంగా ఉన్నట్లు వైద్యులు తెలియజేస్తున్నారు.

నగరిలో ఈ వ్యాధి సోకిన వారి సంఖ్య రోజుకురోజు పెరుగుతున్నది.

బరంపురంలో ఫ్లూ

బరంపురం, జూన్ 15—సర్వత్రా వ్యాపించిన ఇన్‌ఫ్లుయెంజా ఈ ప్రాంతానికికూడా వ్యాపించింది. ఇంటింటా ఒకరో, ఇద్దరో దీనికి గురియై ప్రయివేటు డాక్టర్ల వద్దను, ఆసుపత్రులలోను మందులు తింటూ బాధపడుతున్నారు. ఇది తగ్గుముఖం పట్టే సూచన కనిపించడంలేదు. అయినప్పటికి, తెరవబోయే పాఠశాలలు గాని, కోర్టులు గాని, తమ గడువు కాలంలో తిరిగి ప్రారంభించుబడుతున్నట్లు తెలుస్తుంది.

టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రయినింగ్ డిపార్టుమెంటు

ఆంధ్రప్రదేశ్

రాష్ట్రమందలి పాలీ టెక్నిక్స్‌లోను, మైనింగ్ ఇన్‌స్టిట్యూషన్లలో డిప్లమా కోర్సులకు ప్రవేశములు

1. ఈ దిగువ పేర్కొనబడిన ఇన్‌స్టిట్యూషన్లలోని డిప్లమా కోర్సులకు ప్రవేశమునకు అర్హతలుగల అభ్యర్థుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇన్‌స్టిట్యూషనులు 1—7—57 తేది తిరిగి తెరవబడును. నిర్ణీత ఫారములో దరఖాస్తులు 5—7—57 వ తీసుకొనబడును.

2. మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు, పాలీటెక్నిక్, తిరుపతి మినహా ఆంధ్రప్రాంతములోని అన్ని ఇన్‌స్టిట్యూషన్లలోనికీ ప్రవేశమునకు దరఖాస్తులు ఆయా ప్రిన్సిపాల్ పంపవలెను. పై రెండు ఇన్‌స్టిట్యూషన్ల విషయమున దరఖాస్తులు అనంతపురం, ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌కు పంపవలెను. తెలంగాణా ప్రాంతములోని ఇన్‌స్టిట్యూషన్లన్నిటిలో ప్రవేశమునకు దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, గవర్నమెంటు టెక్నికల్ కాలేజి ప్రిన్సిపాల్‌కు పంపవలెను. నిర్ణీతమైన దరఖాస్తుఫారము 1 కి ఖరీదు 50 న. పైసలు. 9"×4" ల సైజు కవరును, కవరుపీద తమ అడ్రసువ్రాసి 75 న. పైసల పోస్టేజి స్టాంపులు అంటించి పంపుచు పైన తెల్పిన ఆఫీసర్లకు వ్రాసి ఈ ఫారములను పొందవచ్చును. దరఖాస్తు ఫారముల ఖరీదు యం. ఓ. ద్వారా పంపి ఆ యం. ఓ. రసీదును తమ ఉత్తర (requisition) తో చేర్చి పంపవలెను. లేదా సదరు సంస్థయొక్క కౌంటరువద్ద నగదు చెల్లించవలెను. పోస్టల్ ఆర్డరును, పోస్టేజి స్టాంపులును అంగీకరింపబడవు. పైన తెల్పిన విధానమును అనుసరించక పంపు రెక్విజిషనులు గమనింపబడవు. దరఖాస్తు ఫారము ఖరీదు ఒకసారి చెల్లింపబడినది ఏ కారణమువల్లగాని వాపసు చేయబడదు.

3. ఇన్‌స్టిట్యూషన్ల పేర్లు, వీటిలో గల కోర్సులు, నిర్ణీతమైన అర్హతలు:—

(ఏ) ఆంధ్రప్రాంతము

(1) ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ.
- (ఏ) ఆటోమొబైల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (బి) సివిల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (డి) ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నావిగేషన్ (3 సం. లు.)
- (ఇ) మెకానికల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (ఎఫ్) రేడియో ఇంజనీరింగు (3 సం. లు.)

(2) పుయ్యూరు పాలిటెక్నిక్, పుయ్యూరు.
(3) విశాఖపట్నం పాలిటెక్నిక్, విశాఖపట్నం.
(4) తిరుపతి పాలిటెక్నిక్, తిరుపతి.
(5) అటాచ్డ్ పాలిటెక్నిక్, ఇంజనీరింగు కాలేజి, కాకినాడ.
(6) అటాచ్డ్ పాలిటెక్నిక్, ఇంజనీరింగు కాలేజి, అనంతపురం.
- (ఏ) సివిల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (బి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (సి) మెకానికల్ ఇంజనీరింగు (3 సం. లు.)

(7) మైనింగు ఇన్‌స్టిట్యూట్, గూడూరు. మైనింగు ఇంజనీరింగు (3 సం. లు.)

ప్రవేశమునకు అర్హతలు

- (ఏ) ఆటోమొబైల్ ఇంజనీరింగు.
- (బి) సివిల్ ఇంజనీరింగు.
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు.
- (డి) మెకానికల్ ఇంజనీరింగు.
- (ఇ) రేడియో ఇంజనీరింగు.
- (ఎఫ్) మైనింగు ఇంజనీరింగు.

(ఏ) 1950 లో గాని ఆ లోపునగాని ప్యాసయిన వారి విషయమున మాథెమాటిక్సు, ఫిజిక్సు గాని కెమిస్ట్రీగాని ఆప్షనల్ సబ్జక్టుగ ఎస్.ఎస్.ఎల్.సి పరీక్ష ప్యాసయి, యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు ఎలిజిబిలిటీ కలిగి యుండవలెను; లేక,

(బి) 1951 లో ప్యాసయినవారి విషయమున — ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ—టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశమునకు ఎలిజిబిలిటీ కలిగి యుండవలెను; లేక,

(సి) 1952 లో గాని, ఆ పిమ్మటగాని ప్యాసయిన వారి విషయమున — కాంపోజిట్ మాథెమాటిక్సుతో ఎకడమిక్ కోర్సునుగాని, బైఫర్‌కేటెడ్ కోర్సుల క్రింద ఇంజనీరింగుతో ప్రీ—టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి యూనివర్సిటీ కోర్సెస్ ఆఫ్ స్టడీకి అర్హత కలిగి యుండవలెను.

(జి) ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నావిగేషన్.

(ఏ) 1950 లోగాని, ఆ లోపునగాని ప్యాసయిన వారి విషయమున—ఫిజిక్సుగాని, కెమిస్ట్రీగాని, బాటనీగాని, జువాలజీగాని ఆప్షనల్ సబ్జక్టుగ ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు ఎలిజిబిలిటీ కలిగి యుండవలెను; లేక,

(బి) 1951 లోప్యాసయినవారి విషయమున ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ—టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి యూనివర్సిటీ కోర్సెస్ ఆఫ్ స్టడీకి ప్రవేశమునకు అర్హత కలిగి యుండవలెను; లేక

(సి) 1952లో కాని, తరువాతకాని ప్యాసైన వారివిషయమున జనరల్‌మాథెమాటిక్సుతోనైనా, కాంపోజిట్ మాథమాటిక్సుతోనైనా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ—టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ప్యాసయి యూనివర్సిటీ కోర్సెస్ ఆఫ్ స్టడీకి అర్హత కలిగి యుండవలెను.

ప్రవేశ మిచ్చుటలో పార్టు III క్రింద మాథెమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ గ్రూపుతో ఇంటర్మీడియెట్ పరీక్ష ప్యాసయిన అభ్యర్థులకు కొంత ప్రాధాన్యత ఇవ్వబడును.

4. **వయోపరిమితులు**:—అభ్యర్థులు 1—7—1957 నాడు వయసు 15 సంవత్సరములు నిండి యుండవలెను. కాని 21 సంవత్సరములు నిండి యుండకూడదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు, మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల విషయమున పై వయసు ఎగువ పరిమితి ఒక సంవత్సరము వరకు సడలించబడవచ్చును.

5. **ట్యూషన్ ఫీజు**:—సాలుకు డెబ్బదిరెండు రూపాయలు, రెండు సమాన వాయిదాలలో చెల్లించవలెను. కాషన్ ఫీజు, స్పోర్ట్సు ఫీ వగైరా అదనము.

6. **స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్లు**:—తగిన విద్యార్థులకు కొన్ని స్కాలర్‌షిప్‌లు ఉన్నవి. ఆ యా ఇన్‌స్టిట్యూషన్‌లకు ప్రవేశమునకు పిమ్మట దరఖాస్తులు పెట్టుకొనవలెను.

(బి) తెలంగాణా ప్రాంతము

7. ఇన్‌స్టిట్యూషన్ల పేర్లు, వీటిలో గల కోర్సులు, నిర్ణీతమైన అర్హతలు:—

(1) గవర్నమెంట్ టెక్నికల్ కాలేజి, హైదరాబాదు.
- (ఏ) ఆటోమొబైల్ ఇంజనీరింగు (3 సం.లు.)
- (బి) సివిల్ ఇంజనీరింగు (3 సం.లు.)
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (డి) మెకానికల్ ఇంజనీరింగు (3 సం. లు.)
- (ఇ) టెలి—కమ్యూనికేషన్ ఇంజనీరింగు (3 సం. లు.)

(2) పాలిటెక్నిక్, ... సివిల్ ఇంజనీరింగు (3 సం. లు.)
(3) మైనింగు ఇన్‌స్టిట్యూట్, కొత్తగూడెం. మైనింగు ఇంజనీరింగు (3 సం. లు.)

ప్రవేశమునకు అర్హతలు

మెట్రిక్యులేషన్‌గాని, మాథెమాటిక్సు లేక సైన్సు ఆప్షనల్ సబ్జక్టులుగ హెచ్. ఎస్. సి. లేక హెచ్. ఎస్. సి. టెక్నాలజీ ప్యాసయి యుండవలెను.

8. **వయోపరిమితులు**:—కనీసము: 1—7—1957 న 15 సంవత్సరములు నిండి యుండవలెను. గరిష్ఠము: 1—7—1957 నాడు 21 సంవత్సరములు నిండి యుండకూడదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు వెనుకబడిన తరగతుల అభ్యర్థుల విషయమున వయసు ఎగువ పరిమితి ఒక సంవత్సరము వరకు సడలించబడవచ్చును.

9. **ట్యూషన్ ఫీజు**:—నెల 1 కి రు. 6/- లు. కాషన్ ఫీ, స్పోర్ట్సు ఫీ వగైరా అదనము.

10. **స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్లు మరియు బర్సారీలు**:—తగిన విద్యార్థులకు కొన్ని స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్లు మరియు బర్సారీలు వున్నవి.

11. ఆయా ప్రాంతములలో నివసించుచున్న అభ్యర్థులు మాత్రమే ఆ ప్రాంతములలోని ఇన్‌స్టిట్యూషన్‌లలో ప్రవేశమునకు దరఖాస్తు చేయ నర్హులు.

గమనింపు:—ఆంధ్రప్రదేశ్ ... ప్రాంతములకు బదిలీ చేయబడిన ప్రభుత్వోద్యోగులయొక్క ప్రత్యక్ష ఆశ్రితులు (Direct dependants) కూడ ఆయా ప్రాంతముల ఇన్‌స్టిట్యూషన్‌లలో ప్రవేశమునకు దరఖాస్తు చేయవచ్చును. అయితే అట్టి ఉద్యోగియొక్క ఆఫీసు పై అధికారి ... సర్టిఫికెట్ ఒకటి పంపవలెను.

(సి. వి. డి. మూర్తి)
డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

ప్రతిచోట దొరకును.
డిస్ట్రిబ్యూటర్లు: దాదా. అండ్ కో., (ఆంధ్ర), విజయవాడ—1.
Behala I. D. I. Private Ltd., Behala, Calcutta-34.

ప్రసవించే దాకా ప్రెగ్నిటోన్ ఉపయోగము (రిజిష్టర్డు)
మ మాసముల వేవిళ్ల బాధలు, సుధ్య మాస ... అకాల గర్భస్రావ భయము, నీరసము, దడ, ... త మాసముల నీరుచూపుట, రక్తక్షీణము ... నుంచి గర్భిణీస్త్రీలను రక్షించును. సుఖ ... వమునకు అనుకూలించును. అన్ని మందుల ... లలో దొరకును. ఓషధి ఫార్మస్యుటికల్స్, గుడివాడ లంక్ విజయవాడ—2.

సూర్యహాస్ సెంటు
5 రోజులు పరిమళమంపును
అన్నిచోట్ల దొరకును.
దేవరపల్లి సత్యనారాయణరావు & కో.

15 పండ్లకు పైబడిన స్త్రీపురుషులకు శక్తినిచ్చును
... యోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతో కూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో ఇప్పుడే. యీ రోజే మీ మందుల షాపుకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, కండ్లను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతో కూడిన పనులన్నియు ఉత్సాహములో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పాల్పడకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చి సేవించి త్వరగా యౌవ్వనులుకండి. ... తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

సగంకంటె తక్కువ ధరకు
ంకా 15రోజులు వరకు యాత్రమే ... వాచీలు పేరొందిన ఫ్యాక్టరీలలో తయారింపబడెవి.
ప్రతిది 10 సం.లు గ్యారంటీ
... ఒకేసారి 3 రిస్టువాచీలుకొంటే ఒక ... వాచి, రెండు రిస్టువాచీలకు ఒక పాకెట్ ... ఒక రిస్టువాచీకి ఒక ఫౌంటెన్ పెన్ ... తము.

పాకెట్ వాచ్ 18/- 13/-
రేడియం పాకెట్ వాచ్ 32/- 15/-
జర్మనీ క్లైఫేసు 32/- 15/-
సుపీరియర్ అలారం 36/- 17/-
NO. 994 SIZE 9¾
21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 20/- 39/-
21 జా. రోల్డుగోల్డు 84/- 42/-
15 జా. వాటర్ ప్రూఫ్ 75/- 36/-
NO. 995 SIZE 8¾
21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 88/- 42/-
21 జా. రోల్డుగోల్డు 95/- 45/-
17 జా. వాటర్ ప్రూఫ్ 76/- 37/-
NO. 996 SIZE 7¾
15 జా. రోల్డుగోల్డు 72/- 35/-
15 జా. 10 క్లై క్రోం 75/- 38/-
NO. 500 SIZE 7¾
15 జా. రోల్డుగోల్డు 78/- 36/-
15 జా. 10 క్లై క్రోం 80/- 39/-
NO. 961 SIZE 10½
5 జా. రోల్డుగోల్డు 50/- 24/-
15 జా. రోల్డుగోల్డు 63/- 32/-
H. DAVID & CO.
POST BOX No. 1424 CALCUTTA

రేడియో

(జూన్ 20, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్టూ. రి); 7-0 (తె. వా); 7-15 వేణువు (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళామండలి (మద్రాసు నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్, వీణ; నిలయ విద్వాంసులు; సాయంత్రం: 5-30 టి. ఎల్. ప్రసూన్యాబ (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం - విశేషమేమిటి? సావిరహే: అష్టపది: వ్యవసాయ గోష్ఠి: పి. సోమసుందరం; కీర్తన; అంబర్ చర్ఖా, దాని ప్రయోజనాలు - సంభాషణ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తె.వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం - గీతావళి: వి. బి. కనకదుర్గ; 7-30 చర్చనీయాంశము: జాతీయత-చర్చ (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము; 8-0 (రి); 8-15 రాగం, తానం, పల్లవి-టి. ఎస్. మరియానందం (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: వి. బి. కనకదుర్గ; 9-30 (స్టూ. రి); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం: 7-30 కె. వి. లక్ష్మి (గా); మధ్యాహ్నం: 12-30 నీలా సుబ్రహ్మణ్యం (వీ); 1-0 మహిళామండలి—కొత్తనాణెములు: అనుభవములు—ప్రసంగం; సాగరిక: సంగీతరూపకము; మంగళం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 పి. బి. రంగాచారి; 2-40 నిలయ విద్వాంసుడు (వే); 2-50 ఎమ్. ఎస్. విజయా నటరాజన్; సాయంత్రం: 5-0 (రి); 5-30 ఎస్. కె. దొరైస్వామిపిళ్ళె నాదస్వరం; 6-15 ఎస్. జి. ఎస్. మణి; 6-45 కె. వి. లక్ష్మి (గా); 7-45 రాగమాలిక: వీణ, క్లారినెట్; 8-15 రాగం, తానం, పల్లవి-టి. ఎస్. మరియానందం (తిరుచ్చినుండి రిలే); 9-0 (రి); 9-45 (స్టూ. రి); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); 3-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (స్టూ. రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చర్చనీయాంశము: జాతీయత, అంతర్జాతీయత-చర్చ (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 (స్టూ. రి); 9-0 (ఆం. వా); 9-30 రాగ్గ్రసదర్శిని: లలిత, సంధ్యావందనం శ్రీనివాసరావు; 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 వేణువు; 8-0 (ఆం. హిం. వా); 8-30 పాండురంగ్ పరాటే: సితార్; 8-45 డెబ్బీదయాన్: ఘజల్, గీత్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 గ్రామసంగీతం; 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 కె. రాజ్యలక్ష్మి: జయదేవ అష్టపదులు; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 మహమూద్ బేగ్; 6-30 గ్రామసేవ-(స్త్రీలకు), ఎల్లమ్మ అనుభవాలు: పుస్తకాలో-ప్రసంగం; పురాణ కాలక్షేపం గీతావళి; వార్తలు: అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసేవ-(పిల్లలకు), చిలుక. గోరింక: కథ; భజన మందిరం పాటలు; ఏమిటి విశేషం? 7-30 చర్చనీయాంశము: జాతీయత, అంతర్జాతీయత-చర్చ; 7-45 (రి), 7-50 మహమ్మూద్‌బేగ్: తుమ్రీ; 8-0 కె. రాజ్యలక్ష్మి: గీతావళి; 8-15 రాగం, తానం, పల్లవి-టి. ఎస్. మరియానందం (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అన్నమాచార్య కీర్తనలు (వ్యాఖ్యా సహితము)—వింజమూరి వరదరాజ అయ్యంగార్; 10-0 పాండురంగ్ పరాటే: సితార్; 10-30 ప్రసార సమాప్తి.

శ్రీ చేబియ్యం వెంకట్రామయ్యగారి మృతి

తిరుపతి, జూన్ 12—నిన్న హఠాత్తుగా తిరుపతిలో శ్రీ చేబియ్యం వెంకట్రామయ్య గారు 63 వ యేట మృతి చెందారు. శ్రీ వెంకట్రామయ్యగారు తిరుపతిలో పేరుపొందిన ప్రజాసేవకులు. తిరుపతి పురపాలక సంఘంలోను, ఆనరరీ బెంచి కోర్టులోను సభ్యులుగా పని చేశారు. వీరికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె వున్నారు.

పెద్ద కుమారుడు అడ్వకేటు శ్రీ చేబియ్యం శ్రీనివాసన్‌గారు.

కాంగ్రెస్‌వాది శ్రీ రావు వెంకట రాయణంగారి మృతి

రేపల్లె, జూన్ 13—పేటేరు వాస్తవ్యులు, ప్రముఖ కాంగ్రెస్‌వాది శ్రీ రావు వెంకట రాయణంగారు హృద్రోగం వల్ల 9 వ తేదీన స్వగ్రామంలో పరమపదించారు. 1921 వ సంవత్సరంనుంచి వీరు కాంగ్రెస్ ఉద్యమంలో ప్రవేశించి, 1930 సంవత్సరము 32 సంవత్సరాలలో రెండుపర్యాయాలు జైలుకు వెళ్ళారు. గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగాను, జిల్లా బోర్డు, తాలూకాబోర్డు మెంబరుగాను పేటేరు పాఠశాల కో-ఆపరేటివ్ సొసైటీకి 9 సంవత్సరాలు అధ్యక్షులుగానుండి ప్రజాసేవ చేశారు.

ఈయన వయస్సు 70 సంవత్సరాలు. ఈయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు గలరు.

ఆంధ్ర రాజధానికి హెచ్చుగా నీటి సరఫరా

అక్టోబర్‌నాటికి ఇప్పటి సప్లయి నూటికి 20 వంతులు అధికం కాగలదట

హైదరాబాద్, జూన్ 17—

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు గల నీటి సప్లయి, ఈ సంవత్సరం అక్టోబర్‌లో మీర్ అలాం చెరువువద్ద కొత్త వడపోత యంత్రాలను నెలకొల్పడం పూర్తికావడంతో నూటికి 20 వంతుల వరకు పెరగగలదని తెలియవచ్చింది.

ఈ విషయాన్ని ఇక్కడ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు పత్రికావిలేకరులకు తెలియజేస్తూ, ప్రస్తుతం హిమాయత్‌నగర్ కేంద్రంనుంచి రోజుకు 30 మిలియన్ గ్యాలన్ల నీరు సప్లయి అవుతున్నదని, మీర్‌అలాం కేంద్రంనుంచి అదనంగా రోజుకు 6 మిలియన్ గ్యాలన్ల నీరు సప్లయి కావడం అక్టోబర్‌లో ప్రారంభం కాగలదని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరానికి నీటి సప్లయిని హెచ్చించడానికి ఉద్దేశింపబడిన దీర్ఘకాలిక ప్రణాళికల గురించి మంత్రి శ్రీ నరసింగరావుగారు వివరిస్తూ, 12 కోట్ల రూపాయల ఖర్చుతో మెదక్ జిల్లాలో మంజీర నదిపై దేవనూరువద్ద హైడల్—వాటర్ సప్లయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయిన పిమ్మట హైదరాబాద్ నగరానికి అదనంగా రోజుకు 45 మిలియన్ గ్యాలన్ల నీరు సప్లయి కాగల దన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రథమ దశకు సంబంధించిన కార్యక్రమాలు మూడు సంవత్సరాలలో పూర్తి కాగలవని, అప్పుడు ఈ రిజర్వాయర్ నుంచి రోజుకు 15 మిలియన్ గ్యాలన్ల నీరు సప్లయి కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టులో విద్యుచ్ఛక్తి పథకానికి 220 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

హైదరాబాద్‌లో ప్రస్తుతం రోజుకు తలసరి 24 గ్యాలన్ల చొప్పున నీరు సప్లయి అవుతున్నదని, బొంబాయిలో 100 గ్యాలన్లు, కలకత్తాలో 80 గ్యాలన్లు, మద్రాసులో 40 గ్యాలన్ల చొప్పున నీటి సప్లయి జరుగుతున్నదని, దేవనూరు ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు హైదరాబాద్‌లో రోజుకు తలసరి నీటి సప్లయి 40 గ్యాలన్లవరకు హెచ్చుగలదని మంత్రి శ్రీ నరసింగరావుగారు ప్రకటించారు.

దివి తాలూకాలోని పెదముత్తేవి పంచాయతీకి 18 ఏళ్ళ తర్వాత జరిగిన ఎన్నికలలో అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన శ్రీమతి కె. సరోజనీదేవిగారు

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

మోరంపూడిలో

తెనాలి, జూన్ 10—మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు తెనాలి తాలూకా మోరంపూడి గ్రామంలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య యం. యల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో గ్రామంలో విద్యుచ్ఛక్తి సప్లయికి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ వెలగల సత్యనారాయణగారు (గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) మంత్రికి స్వాగతం చెబుతూ, శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు కాంగ్రెసు ఉద్యమంలోను, ప్రభుత్వంలోను చేసిన సేవను ఉగ్గడించారు. పంచాయతీ బోర్డు వారు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు సమాధానం చెప్పుచూ, విద్యుచ్ఛక్తిని గ్రామీణులు వ్యవసాయ పనులకు కూడా వినియోగించుకొని అధికాహారోత్పత్తికి తోడ్పడవలెననీ, దేశాభ్యుదయానికి తలపెట్టబడిన పంచవర్ష ప్రణాళిక జయప్రదమగుటకై ప్రజలు సహకరించవలెననీ కోరారు. శ్రీ వెనిగళ్ల సత్యనారాయణగారి కృషివల్ల ఈయూనిలో జాతీయవికాస కేంద్ర స్థాపన జరిగినదనీ, దానివల్ల గల సదుపాయములను గ్రామస్థులు వినియోగించుకోవలెనని విజ్ఞప్తి చేశారు. శ్రీ సి. నాగేశ్వరరావు (పంచాయతీ బోర్డు అధ్యక్షులు) అతిథులకు వారింటిలో తేనీటి విందు చేశారు.

విజయవాడలో బ్రహ్మయజ్ఞం, తులసిపూజ చెయ్యడానికి ప్రముఖుల సహాయం

విజయవాడ, జూన్ 10—విశ్వశాంతికై శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘం అధ్వర్యాన జూన్ 23 వ తేదీనుంచి జులై 4 వ తేదీ వరకు చతుర్వేద స్వాధ్యాయాత్మక జ్ఞాన యజ్ఞ రూప "బ్రహ్మ యజ్ఞం", "కోటి తులసి పూజ" విజయవాడలో శ్రీ కోదండరామస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాలలో జరుపబడుతవి. ఇందులకు దేశమందలి సంపూర్ణ స్వాధ్యాయవేత్తలగు వేదపండితులను ఆవకాశ ముస్సంత హెచ్చుమంది ఆహ్వానించబడుచున్నారు.

ఈ యజ్ఞమున ప్రతి రోజు సుమారు పదివేలమందికి చొప్పున మొత్తం ఒక లక్షమందికి అన్నదానం జరుగుతుంది. రోజుకు సుమారు ఒక వేయిమంది శిశువులకు చొప్పున మొత్తము పదివేలమంది శిశువులకు పాలు పంచిపెట్టబడుతవి. ఉచిత వైద్యసహాయం చేయుటకు కూడా సంకల్పింపబడినది. ఒక్కొక్క రోజు అన్నదానానికి సుమారు 25 బస్తాల బియ్యం, అందులకు తగు పై ఖర్చులు, పాలదానమునకు సుమారు 100 సౌనుల పాలపొడి, అందులకు తగు పంచదార ఖర్చు అగును.

బరంపురం నాగలోక రోజాస, బ్రాహ్మణతర్ల—పహాసా ప్రాంతీయు లోక రోజాస, కళింగపట్టణం—సోలా ప్రాంతీయ లోక రోజాస, ఆమదాలవలస—శ్రీకాకుళం ప్రాంతీయ లోక రోజాస, కొత్తూరు ప్రాంతీయ లోక రోజాస, కంబుమెట్టు, ఏలూరు, పరిటివెట్టణం, కొత్తపేట, పుల్లడిగుంట, చావలి, కల్పసాములు మున్నగు గ్రామస్థులును, అన్న—పాల దానములు చేయుటకు వాగ్దానం చేశారు. ఇంకను ఎవరైనను పరిపూ, తమ తమ శక్త్యనుసారంగా ద్రవ్యరూపముగను ద్వారా ధన రూపముగాని, బియ్యము, పప్పులు రూపముగాని ఇందుకు పంపవచ్చును.

"జోనల్ పద్ధతి ఉత్పత్తి దారులకు హానికరం"

గుడివాడ డివిజన్ రైస్ మిల్లర్ల విజ్ఞాపన

గుడివాడ, జూన్ 14—గుడివాడ డివిజన్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిన్న సాయంత్రం శ్రీ కొండపల్లి బ్రహ్మానంద రెడ్డిగారి అధ్యక్షతను శ్రీ హరిహర కృపా సదనములో జరిగింది.

ప్రభుత్వం అమలు పరచదలచుకొన్న ఆహారధాన్యాల జోనల్ పద్ధతి ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తిదారులకు నష్ట దాయకమనీ, ప్రభుత్వానికి కావలసిన బియ్యం మూడు మాసాల సరాసరి రేట్లుకు సప్లయికి సిద్ధంగా ఉన్నామనీ జోనల్‌పద్ధతి విరమించుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రధానికి కేంద్ర ఆహార శాఖామంత్రికి, రాష్ట్ర ఆహార శాఖామంత్రికి టెలిగ్రాంలద్వారా తెలియజెయ్యడానికి తీర్మానించారు.

నూతన సంవత్సరానికి శ్రీ కొండపల్లి బ్రహ్మానంద రెడ్డిగారిని అధ్యక్షులుగాను, శ్రీ సుంకర వీరబ్రహ్మం నాయుడు, శ్రీ అద్దుమిల్లి సుబ్బారావుగార్లను ఉపాధ్యక్షులుగాను, శ్రీ యలమంచిలి రామకోటయ్యగారిని కార్యదర్శిగాను, శ్రీ బులుసు విశ్వేశ్వరరావుగారిని సహాయ కార్యదర్శిగాను, శ్రీ యం. వి. యస్. బ్రహ్మానందంగారిని కోశాధికారిగాను, శ్రీ వల్లూరుపల్లి రామచంద్రరావు, శ్రీ పొట్లూరి శేషాద్రి శ్రీ అద్దుమిల్లి కుటుంబరావు, శ్రీ ఉప్పలపాటి శ్రీవెంకటేశ్వర కుటుంబరావు, శ్రీ కానూరు శివరామ కృష్ణయ్య, శ్రీ కోడాలి వెంకట సుబ్బారావుగార్లను కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొన్నారు.

ఫతేపూర్ సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు కార్యాలయంముందు సత్యాగ్రహం చేస్తున్న నలుగురు యు. పి. సోషలిస్టులను సోమవారంనాడు పోలీసులు అరెస్టు చేశారు.

ప్రచ్ఛన్న యుద్ధం: నెహ్రూ ఖండన

(1 వ పేజీ తరువాయి)

పురోభివృద్ధి చెందిన దేశాలే. అన్యదేశాల వ్యవహారాలలో యివి జోక్యం చేసికోవు. తమ వ్యవహారాలలో అన్యులు జోక్యం చేసికోడాన్ని అవి సహించవు. అట్టి పరిస్థితిలోవున్న దేశం ప్రభావం యితర దేశాలపైకూడా ప్రసరిస్తూ వుంటుంది. ఏలనంటే పెద్ద దేశాల చిత్తశుద్ధిని శంకించినట్టు ఈ చిన్న దేశాల చిత్తశుద్ధిని శంకించడం సామాన్యంగా జరగదు."

ఆయుధ విసర్జనమునుంచి కాశ్మీర్ సమస్యవరకు అనేక విషయాలపై అడిగిన ప్రశ్నలకు ఆయన కింది విధంగా సమాధాన మిచ్చారు:

ఆయుధ విసర్జన:—"ఆయుధ విసర్జన జరగాలనే నేను పూర్తిగా కోరుకొంటున్నాను. కాని, దానిలోవున్న చిక్కులు నాకు తెలుసు. పూర్తిగా సమగ్రంగా ఆయుధ విసర్జన జరగాలని నేను సూచించజాలను. కాని, యిందుకు ఎట్టి చిన్న చర్య గైకొన్నా "ఉద్రిక్త పరిస్థితులను అది తగ్గిస్తుంది. అనంతరం తదుపరి చర్య గైకొనవచ్చు."

పశ్చిమ ఆసియా:—పశ్చిమ ఆసియా దేశాల ప్రజలు, ఆసియా, ఆఫ్రికాలలోని యితర దేశాల ప్రజలు నేడు జాతీయత, సాంఘికాభ్యుదయం అనే భావాల ప్రభావానికి లోనై వున్నారు. వారి దృష్టిలో జాతీయత అంటే, అన్యదేశాలు తమ వ్యవహారాలలో జోక్యం చేసికోకపోవడం. పశ్చిమ ఆసియా దేశాలకు కమ్యూనిజం వస్తున్నదని తరుచు చెప్పబడుతున్నది. కాని, పశ్చిమ ఆసియా దేశాలకంటె కమ్యూనిజానికి దూరంగావున్న దేశా లేవీ ప్రపంచంలో లేవు.

ఇండియా పంచవర్ష ప్రణాళిక:—ఎట్టి భారాన్ని అయినా వహిస్తూ పంచవర్ష ప్రణాళికను అమలుపరచడానికి ఇండియా కృతనిశ్చయమై వున్నది. అందువల్లనే మా ఆర్థిక మంత్రి అన్ని వర్గాల ప్రజలపైన ధైర్యోపేతంగా అదనపు పన్నులు విధించాడు.

కాశ్మీర్:—కాశ్మీర్‌ను గురించి బోలెడు తికమక వున్నది. కాని, స్థూలంగా ఈ విషయాలను అందరూ గుర్తించాలి. తక్కిన రాష్ట్రాలవలెనే కాశ్మీర్ కూడా న్యాయశాస్త్రరీత్యాను, రాజ్యాంగరీత్యాను ఇండియాలో చేరింది. కాశ్మీర్ లీనీకరణను కాశ్మీర్ మహారాజా మాత్రమే కాక, కాశ్మీర్ స్వాతంత్ర్య సమరం సాగించిన జాతీయ మహాసభ కూడా బలపరచింది. కాశ్మీర్‌పై దాడి చెయ్యడం ద్వారా పాకిస్తాన్ దురాక్రమణ సల్పింది. ఆ దురాక్రమణ యింకా కొనసాగుతున్నది.

డేనిష్ ప్రధానితో సంభాషణలు

ప్రధాని నెహ్రూ నేడు డేనిష్ ప్రధానితోను, డేనిష్ విదేశాంగ మంత్రితోను ఒక గంటసేపు సంభాషణలు జరిపారు. డేనిష్ ప్రధాని బసవున్న క్రిస్టియన్స్ బోర్గ్ ప్రాసాదంలో ఈ సంభాషణలు జరిగినాయి.

గడచిన రెండు రోజులుగా యిష్టాగోష్ఠి సంభాషణలు ముగిసిన పిమ్మట ఈ ఉభయ ప్రధానుల మధ్య అధికారరీత్యా సమావేశం జరగడం యిదే మొదలు. ఇంతవరకు జరిగిన ఇష్టాగోష్ఠి చర్చలు ద్వారానేమి, నేడు జరిగిన సమావేశంవల్లనేమి, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఉభయ దేశాలమధ్య యితోధిక సహకారం పొసగడానికి ఎన్నో అవకాశాలు కలిగినాయి.

తమ తమ దేశాల విదేశాంగ విధానాలను గురించి ఉభయ నాయకులు ఒకరి అభిప్రాయాలను ఒకరికి చెప్పకున్నారట. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో డెన్మార్కుపై జర్మన్‌లు దాడి చేసేసరికి తమకు రక్షణ లేకుండా పోయిందని ఆ విషాదానుభవం దృష్ట్యానే తాము ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిలోపాలుపంచుకోవలసి వచ్చిందని డేనిష్ ప్రధాని తెలియజేశాడట.

అలాగే ఇండియాకూడా తన రక్షణ అవసరాల దృష్ట్యాను, తన ఆర్థిక వ్యవస్థ దృష్ట్యాను ఈ ఒడంబడికల విషయంలో తన యిచ్చి వచ్చిన వైఖరిని అవలంబించక తప్పదని తాను గుర్తిస్తున్నట్టు కూడా ఆయన తెలిపాడు.

సైనిక ఒడంబడికల విషయంలో తమ తమ దేశాలకుగల ఈ భేదాభిప్రాయాలనుగురించి వారు ప్రసంగవశాత్తు మాత్రమే ముచ్చటించుకొన్నారని తెలుస్తున్నది. ప్రధానంగా వారు ప్రజాస్వామిక జీవిత విధానాన్ని, సాంఘిక న్యాయాదర్శాన్ని ఆమోదించడంతో ఉభయ దేశాలకు గల సామ్యాన్ని గురించి మాత్రమే చర్చించుకొన్నారట.

ఇండియా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక [illegible]

దేశం మొత్తంమీద తిండి గింజల ధరలు తగ్గుదల

మణుగుకు రూపాయి మొదలు రెండువరకు

న్యూఢిల్లీ, జూన్ 17—

దేశంమొత్తంమీద ముఖ్యమైన అన్ని మార్కెట్లలోను గోధుమలు, బియ్యంవంటి తిండిగింజల ధరలు తగ్గుముఖం పట్టినవని అధికార వర్గాలద్వారా చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

మొత్తంమీద గోధుమ, బియ్యం ధరలు మణుగుకు రూపాయినుంచి రెండు రూపాయలకు తగ్గినట్టు చెబుతున్నారు.

ధరలు పెరిగిపోకుండా అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న పెక్కు చర్యల ఫలితంగా ఈ మార్పు వచ్చినట్టు చెప్పబడుతున్నది.

గోధుమల రవాణాలకుగాను దేశాన్ని మూడు మండలాలుగా విభజించడంతో, గోధుమల ధరలో తగ్గుదల ప్రముఖంగా కానవచ్చినట్టు చెప్పబడుతున్నది.

బియ్యం మిగులుగావున్న ఆంధ్ర ప్రదేశ్‌లో బియ్యం ధర, నిజామాబాద్‌లో 20—8—0 నుంచి 19 రూపాయలవరకు తగ్గినట్లు వార్తలు వచ్చాయి.

బియ్యం సప్లయి తరుగుగావున్న కేరళ రాష్ట్రంలో కూడా, ధరలు తగ్గుముఖంపట్టాయి. కోట్టాయంలో మే 31 వ తేదీన మణుగు 21—10—0 అమ్మిన బియ్యం జూన్ 15 వ తేదీన 20—12—0 అమ్ముతున్నాయి. ఆలప్పీలో మణుగు 20—15—0 నుంచి 20 రూపాయలకు తగ్గిపోయినవి.

దృష్ట్యా ఉభయ దేశాలమధ్య వాణిజ్య సంబంధ బాంధవ్యాలను, యితర సంబంధ బాంధవ్యాలను దృఢతరంచేసే విషయమై కొంత పరిశీలన జరిగింది.

స్కాండినేవియన్ దేశాలలో సాగిస్తున్న ఈ పర్యటనలో సంయుక్త ప్రకటన లేవీ చెయ్యబడేటట్టు కానరాదు.

డేనిష్ ప్రధాని నేటి రాత్రి ప్రధాని నెహ్రూకు రెండు వైద్యోపకరణాలను, 17 వ శతాబ్దపు డెన్మార్క్ దేశ పటాన్ని బహూకరించారు.

అంతకుముందు పండిట్ నెహ్రూ ఫ్రెడరిక్స్ బోర్గ్ ప్రాసాదంలోగల నేషనల్ హిస్టరీ మ్యూజియమ్‌లో డేనిష్ చరిత్రను చదివారు. ఈ మ్యూజియం 1602 లో నిర్మించబడింది. ఈనాడిక్కడ డేనిష్ రాజుల చిత్రరువులు, ప్రాచీనకాలపు ఆసనాలు వగైరా సామగ్రి వున్నాయి.

డేనిష్ ప్రధానితో సంభాషణలు ముగిసిన తర్వాత, పండిట్ నెహ్రూకు ఆ భవనమంతా చూపింపబడింది. దానిలోనే పార్లమెంట్ సభా మందిరం కూడా వున్నది. పార్లమెంట్ స్పీకర్ శ్రీ గస్టవ్ పెడర్సన్ ఆయనకు హృదయపూర్వక స్వాగత మిచ్చారు. స్పీకర్ పండిట్ నెహ్రూకు సభా మందిరాన్ని, లైబ్రరీని, లాబీ హాల్‌ను చూపించారు. ఆయన స్వాగత వచనాలకు పండిట్ నెహ్రూ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"మా పార్లమెంట్ భవనంలో ప్రవేశించగానే మా సంస్థలతో కొంత సామ్యం గోచరిస్తున్నది. మేము కూడా ఈ ప్రజాస్వామిక సంస్థలకు చాలా ప్రాధాన్య మిస్తూవుంటాం.

"డెన్మార్క్‌లో మీ వలెనే భారతదేశంలో మేము కూడా వ్యక్తి స్వాతంత్ర్యానికి ప్రాధాన్యమిస్తాం. భారత స్వాతంత్ర్యాన్ని మేము అమూల్యంగా పరిగణించే మాట నిజమే. కాని, వ్యక్తి స్వాతంత్ర్యం కల్పించడానికి, రాజకీయంగానే కాక, ఆర్థికంగా కూడా ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి మేము భారత స్వాతంత్ర్యాన్ని అమూల్యంగా భావిస్తున్నాము."

శ్రీ పెడర్సన్ మాట్లాడుతూ, డెన్మార్క్‌కు దిగువ శాసనసభ వుండేదని, కాని దిగువ శాసనసభ కార్యకలాపం పునరావృత్తం కావడం తప్ప దిగువ శాసనసభవల్ల ప్రయోజనం కనిపించకపోవడంవల్ల దానిని రద్దు చేశామని తెలిపాడు.

అంతట పండిట్ నెహ్రూ మందహాసంతో యిలా అన్నారు: "ఇండియాలో ఎగువ శాసనసభ లున్నాయి. అయితే, అవి కలకాలం వుంటాయో, లేదో నేను చెప్పలేను."

అనంతరం పండిట్ నెహ్రూ కోపెన్‌హాగెన్‌లోని డేనిష్ టెక్నికల్ సొసైటీ పాఠశాలలను సందర్శించారు. వీటిపై కొంతవరకు మాత్రమే ప్రభుత్వేతర వ్యక్తుల యాజమాన్యం వుంటుంది. వీటికి కాగల ఖర్చులో సగభాగాన్ని ప్రభుత్వం భరిస్తుంది. విద్యార్థులు కొద్దిగా మాత్రమే జీతాలు చెల్లిస్తారు. ప్రభుత్వపు గ్రాంట్లకోసం వారు దరఖాస్తు పెట్టుకోవచ్చు.

కంపోజింగ్, పెయింటింగ్, బుక్ బైండింగ్ డిపార్టుమెంట్లు ఆయనకు చూపబడినాయి.

రాజుతో విందు

రాయల్ డేనిష్ పోర్సిలేన్ ఫ్యాక్టరీని సందర్శించిన తర్వాత పండిట్ నెహ్రూ డేనిష్ రాజుతోను, రాణీతోను వారివేసవి మకాంలో విందు ఆరగించారు. పండిట్ నెహ్రూ అక్కడకు వచ్చినప్పుడు రాజు, రాణీ ఆయనకు స్వాగత మివ్వడం చూడడానికి అనేకమంది జనం గుమిగూడారు.

విందుకు హాజరైనవారిలో డేనిష్ ప్రధాని, యితర మంత్రులు, అణుశాస్త్రజ్ఞుడు శ్రీ నీల్స్ బోర్ మున్నగువారు వున్నారు.

నెహ్రూను తమనుంచి దూరంచేసే పోలీసులు

డేనిష్ ప్రజల నిరసన

కోపెన్‌హాగన్, జూన్ 17—"ప్రధాని నెహ్రూను మీరు రక్షించ పూనుకో నక్కరలేదు. ఆయన కిక్కడ ఎవరూ హాని చెయ్యబోవడం లేదు." అని ఇక్కడ ఒక కార్మికుడు రాయల్ డేనిష్ పోర్సిలేన్ ఫ్యాక్టరీని సందర్శించవచ్చిన పండిట్ నెహ్రూనుంచి, జనాన్ని దూరం చెయ్యడానికి ప్రయత్నిస్తున్న పోలీసులను హెచ్చరించాడు.

ఈ ఫ్యాక్టరీలో పండిట్ నెహ్రూ దాదాపు అరగంటసేపు గడిపారు.

డేనిష్ లాతలోరిదృశ్యం చిత్రితమైన ఒక పూలకుండి ఆయనకు యిక్కడ బహూకరించబడింది. ఈ ఫ్యాక్టరీలోని నాలుగు ప్రధాన శాఖలలోను ఒక్కొక్క కార్మిక స్త్రీ ఆయనకు ఒక్కొక్క రోజా పుష్పాన్ని బహూకరించింది.

పండిట్ నెహ్రూ అక్కడనుంచి వెళ్తుండగా కార్మికు లందరు చేరి, చప్పట్లు కొట్టి ఆయనకు వీడ్కోలిచ్చారు.

కారు వెళ్లబోతుండగా ఒక బాలిక ఒక పుష్పగుచ్ఛం పుచ్చుకొని తన కారువద్దకు పరుగున వస్తున్నట్టు పండిట్ నెహ్రూ పరికించారు. అంతట ఆయన కారును ఆపించి, ఆమెవద్దనుంచి ఆ పుష్పగుచ్ఛం స్వీకరించారు.

అలజడికి దారితీసిన పొరబాటు

కోపెన్‌హాగన్, జూన్ 17 డేనిష్ ప్రధానితో సంభాషణలు జరిపే నిమిత్తం భారత ప్రధాని వచ్చిన తర్వాత సరిగ్గా ఒక నిముషం గడిచేసరికి డేనిష్ విదేశాంగశాఖ కార్యాలయంలో పొరబాటున "అలారం" మ్రోగడంతో అందరు అలజడి చెందారు. అన్ని తలుపులు వాటంతట అవి మూసికొనిపోయినాయి. పోలీసు కార్లన్నీ సింహద్వారం వద్దకు పరుగెత్తినాయి.

ఒక గుమస్తా పొరబాటున మీట నొక్కడంవల్లనే ఈ అలారం మ్రోగినట్టు తర్వాత తెలిసింది.

పండిట్ నెహ్రూ యిదేమీ గమనించినట్టు లేదు.

గ్లాస్గో, (స్కాట్లెండ్) జూన్ 17—లండన్ గ్లాస్గో ఎక్స్‌ప్రెస్ రైలు నేటి రాత్రి యిక్కడకు ఏడు మైళ్ల దూరంలో ప్రమాదానికి లోబడడం ఫలితంగా ఒకరు మరణించి, నలుగురుకు పైగా గాయపడ్డారని పోలీసులు అన్నారు.

రెండు పెట్టెలు పట్టాలనుంచి తొలగిపోవడంవల్లనే ఈ ప్రమాదం సంభవించిందట.

murphy radio

SUNLIGHT Banians

సన్‌లైట్‌బనియన్లు శ్రేష్ఠమైనవి: ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా వాడబడుతున్నవి. ఏజంటు:
కె. ఎస్. రంగనాయకులు, టెక్స్‌టైల్‌ఇండెంటు ఏజంటు, విజయవాడ—1.
SUNLIGHT KNITTING CO TIRUPUR

"విక్రమ"
హెవీడ్యూటి హాక్‌సా మెషిన్
బెల్ట్ డ్రైవుతుకాని, మోటారైజ్‌గాకాని కావలసినచో కూలంట్ పంపు, ఆటో సప్లయి చేయబడుతు.

తయారుచేసినవారు:
ది విక్రమ ఇంజనీరింగ్ కంపెనీ
మెకానికల్ & స్ట్రక్చరల్ ఇంజనియర్
13, ఫస్ట్ మెయిన్ రోడ్, గాంధినగర్, పి. బి. నం. 909, అడయార్, మద్రాసు - 20.



QUALITY PENCIL MAKERS
F. N. GOOPTU & CO.
CALCUTTA
ఏజంట్లు: లాలా గోపీకృష్ణ గోకుల్‌దాస్, 114, మింట్‌స్ట్రీట్, మద్రాసు—1.



ఎంతోమంది చెలాకైన కాలేజీ విద్యార్థినులవలె

ఆమె కూడా మోహక పరిమళముగల
జై
టాయిలెట్ సబ్బును ఎన్నుకొనును
తాతా తయారు
నూటికి నూరు పాళ్లు భారతీయ • పెట్టుబడి • నిర్వహణ • పనివాళ్ల పాటు

బాగా ఆదా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు
దంతక్షయం దుర్గంధం కలిగించే క్రిములను తొలిగిస్తుంది!


సత్ఫలితాలకు సర్వదా వాడండి
కాల్గేట్ టూత్ బ్రష్
OCG/24R2

టీ గర్ల్


టీ
ఇది మంచి చిక్కని టీ ఇచ్చును
LIPTON LTD. (Incorporated in England)
LTGC-33 TG

అణ్వస్త్ర పరీక్షలకు స్వస్తి చెప్పించడానికి కృషి

పట్టుదలతో సాగించవలసిందిగా ప్రపంచ ప్రభుత్వాలకు శాంతి సంఘం విజ్ఞప్తి

కొలంబో, జూన్ 17—

మానవాళి శ్రేయస్సును లక్షించి అణ్వస్త్ర పాటవ పరీక్షలను వెంటనే విరమింపజేయడానికి యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేయవలసిందిగా ప్రపంచశాంతి సంఘం నేడు ప్రపంచంలోని సమస్త దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

ఇక్కడ ఏడు రోజులుగా జరుగుతున్న ప్రపంచ శాంతి సంఘ సమావేశాలు నేటితో పరిసమాప్తమైనాయి. నేటి కడపటి సమావేశంలో పై విజ్ఞప్తి ఆమోదించబడింది.

ఈ విజ్ఞప్తిలో ఇంకా క్రింది విధంగా పేర్కొనబడింది:

"ప్రపంచ ప్రజాభిప్రాయం పూర్తిగా వ్యతిరేకంగా వున్నప్పటికీ లక్ష్యపెట్టకుండా అణ్వస్త్ర పాటవ పరీక్షలు కొనసాగించబడుతూనే వున్నవి. మానవాళి భవితవ్యానికే మహానర్థం తెచ్చిపెట్టగల విధంగా గాలి, భూమి, నీరు విషపూరితంగా చేసివేయబడుతూనే వున్నవి.

"ప్రస్తుతం ఆయుధ నిర్మాణంలో కొనసాగుతున్న పోటీకి పర్యవసానమే ఈ అణ్వస్త్ర పరీక్షలు. ఇవి మహా భయంకరమైన అణ్వస్త్ర యుద్ధానికి దారి తీయడం తథ్యం.

"కనుక, అణుశక్తి రాజ్యాలు వెంటనే ఈ ప్రయోగాలను విరమించడంపై ఒక సమాధానానికి వచ్చి, వీటిని శాశ్వతంగా నిషేధించడానికి ఒడంబడికకై సంప్రతింపులను మరింత చురుకుగా సాగించాలి.

"అణ్వస్త్ర పరీక్షలు పరిమితంగా జరగాలని, ఆ ప్రయోగాలనుగురించి ముందుగా మిత్రరాజ్య సమితిలో నమోదుచేయించుకోవాలనీ చేయబడుతున్న సూచనలు ఈ సమస్యా పరిష్కారానికి ఉపకరించబోవు. వాటివల్ల ఈ ప్రయోగాలకు స్వస్తి జరగబోదు.

"కాగా, అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై ఒడంబడిక జరిగితే, అది పరస్పర విశ్వాసం కుదురుకొనడానికి, తద్వారా ఉద్రిక్తతలు తొలగి అంతర్జాతీయ పరిస్థితి చక్కబడడానికి తప్పక దోహదకారి కాగలదు. అప్పుడు అమానుషములైన ఈ అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధింప జేయడానికి, ఆయుధ విసర్జన సమగ్రంగా జరగడానికి మార్గం నిష్కంటకం కాగలదు."

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధింపజేయడానికి సమిష్టిగా చర్య తీసుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న మరొక తీర్మానాన్ని కూడా ప్రపంచ శాంతి సంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ ప్రయోగాలకు స్వస్తి చెప్పించడానికి కృషి చేస్తున్న సంస్థలతోను, ఉద్యమాలతోను సంబంధం పెట్టుకోడానికి ప్రపంచ శాంతి సంఘం సంసిద్ధంగా వున్నదని ఈ తీర్మానంలో విశదం చేయబడింది.

మిత్రరాజ్య సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు పంపడానికి వేరొక విజ్ఞప్తిని కూడా శాంతి సంఘం ఆమోదించింది. అమెరికా, రష్యా, బ్రిటన్‌లను సమావేశపరచి అణ్వస్త్ర పరీక్షల విరమణపై అవి వెంటనే ఒక ఒడంబడిక చేసుకొనేటట్లు తన పలుకుబడినంతను వినియోగించి ప్రయత్నించవలసిందిగా ఈ విజ్ఞప్తి శ్రీ హామర్‌షెల్డ్‌ను కోరుతున్నది.

శాంతి సంఘం అణ్వస్త్ర ప్రయోగాలకు సంబంధించిన రెండు ప్రకటనలు కూడా చేసింది. వీటిలో ఒకటి అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలకై తీసుకొబడే ప్రతిచర్యను శాంతి సంఘం బలపరచగలదని హామీ ఇవ్వబడింది. రెండవదానిలో లక్ష్యాన్ని సాధించడానికి శాంతి శక్తిని రూపొందించడానికి తీసుకోవలసిన చర్యలు వివరించబడ్డాయి.

ప్రపంచంలో ఉద్రిక్తతల తగ్గింపుకు సంబంధించిన తీర్మానంలో ప్రపంచంలో ఏర్పడివున్న రెండు ప్రత్యర్థి రాజ్య కూటాలకు స్వస్తి చెప్పడానికి కృషి చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది. మానవ జాతిలో అత్యధిక భాగానికి స్వాతంత్ర్యం, ప్రాథమిక స్వత్వాలు లేకుండా చేయబడుతున్నవనీ, ఈ పరిస్థితికి, అవిశ్వాస విద్వేషాల వ్యాప్తికి, దౌర్జన్యానికి, అనవసర జోక్యానికి, అణ్వస్త్ర నిర్మాణంలో పోటీకి, విదేశాలలో సైనిక స్థావరాల స్థాపనకు స్వస్తి చెప్పించడానికి కూడా కృషి జరగాలని కోరబడింది.

కలోనియలిజంకు, సైనిక సంధులకు, యుద్ధ సన్నాహాలకు, ఆర్థిక సహాయం పేర జరుగుతున్న పరపీడనకు, విచక్షణకు కూడా స్వస్తి చెప్పించాలని సూచించబడింది.

మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం లభించేటట్లు, అల్జీరియాలో యుద్ధ విరమణ జరిగేటట్లు, సైప్రస్‌లో దమననీతి తొలగేటట్లు చేయడానికి దీక్షతో కృషి చేయవలసిందిగా ఈ తీర్మానం ప్రజలను కోరుతున్నది కూడా.

పంచశీలను గురించి, బాండుంగ్ ప్రకటనను గురించి ప్రస్తావించి అంతర్జాతీయ వివాదాలు బలప్రయోగంద్వారా పరిష్కారం కాబోవనీ, శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కారం కాబోని సమస్య అంటూ వుండబోదనీ ఇది స్పష్టం చేస్తున్నది.

తరవాత శాంతి సంఘం ఇద్దరు క్రొత్త ఉపాధ్యక్షులను, ఆరుగురు కార్యదర్శులను ఎన్నుకొన్నది.

1958 ఏప్రిల్, జూన్ మాసాల మధ్య ప్రపంచ శాంతి మహా సభను జరపడానికి నిర్ణయించింది.

ప్రపంచశాంతి సంఘానికి వినోబాజీ సందేశం

కొలంబో, జూన్ 17—మొత్తం మానవ కోటికే సర్వ నాశనం తెచ్చిపెట్టగల అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమింపజేయడానికి తమ యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేయడం విజ్ఞులైనవా రందరికి విధ్యుక్తధర్మమై వున్నదని ఆచార్య వినోబాభావే నిన్న ప్రకటించారు.

ప్రస్తుతం ఇక్కడ సమావేశాలు జరుపుతున్న ప్రపంచ శాంతి సంఘానికి పంపిన ఒక సందేశంలో ఇట్టి ఘోర ప్రమాదాలకు తావులేని పద్ధతులలో ప్రపంచాన్ని పునర్వ్యవస్థీకరించడం అవసరమని ఆయన స్పష్టం చేశారు కూడా.

సేలంలో ఉక్కు ఫ్యాక్టరీ

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, జూన్ 17—సేలంజిల్లాలో పెద్ద ఇనుము, ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన తుదినిర్ణయం సేలంలో లభ్యం కాగల ముడిఇనుముపై జంషెడ్‌పూర్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిశోధనల ఫలితాలు తెలియవచ్చిన వెంటనే జరుగుతుందని మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ పరిశోధనల ఫలితాలు తెలియడానికి కొంతకాలం పట్టవచ్చునట. అప్పటికి నెయ్‌వెల్లిలోని ఎర్రబొగ్గు గనుల సప్లయిల సంగతి కూడా పూర్తిగా తెలియవస్తుందని, అప్పుడు పెద్ద ఇనుము, ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పడానికి తుదినిర్ణయం సులభంగా చేయవచ్చునని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

ఈలోగా చిన్న తరహా పిగ్-ఐరెన్ ఫ్యాక్టరీలు సేలం ప్రాంతంలో నెలకొల్పడానికి ఒకరిద్దరు ప్రయివేట్ పారిశ్రామికులు ముందుకు వచ్చారు. సాలీనా 15 వేల టన్నుల ఉత్పాదక శక్తి గల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి కనీసం 40 40 లక్షల రూపాయల పెట్టుబడి కావాలి. కేంద్ర ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వంతో సంప్రతించి కోయంబత్తూరు ప్రాంతంలో ఇలాంటి ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఒక కంపెనీకి లైసెన్సును యిచ్చివున్నారు కూడా. ఇంకా ఇలాంటి ఫ్యాక్టరీలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది కూడా.

సేలం ప్రాంతంలో లభ్యం కాగల ముడి ఇనుము తక్కువ రకానిది. దానిని ఇనుముగా తయారుచేయడానికి సున్నం, బొగ్గు విరివిగా కావాలి. సున్నంరాయి సేలం ప్రాంతంలో లభ్యమైనా బొగ్గు మాత్రం బీహారు, బెంగాల్, సింగరేణి నుంచి రావలసి వుంటుంది. అందుకు హెచ్చు ఖర్చు కాగలదు. కనక కొత్త పద్ధతులలో ఇనుము తయారుచేయడాన్ని గురించి జెమ్‌షెడ్‌పూర్‌లోని ఇనుము పరిశోధనా కేంద్రంలో యిప్పుడు పరిశోధనలు జరుగుతున్నాయి.

బొగ్గు గనుల కార్మికులు

వేతనాల వివాద పరిష్కారానికి కేంద్రం యత్నం

న్యూఢిల్లీ, జూన్ 17—బొగ్గు గనుల కార్మికులకు, లేబర్ అప్పీల్ ట్రిబ్యునల్ సూచించిన ప్రకారం హెచ్చు జీతాలను చెల్లించే విషయంలో గనుల యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన అభిప్రాయ భేదాలను పరిష్కరింపజేయడానికి గాను ఇండియా ప్రభుత్వంవారు ఉభయ పక్షాల ప్రతినిధులను జూన్ 25, 26 తేదీలలో ఢిల్లీకి రప్పిస్తున్నారు. వీరు ముందుగా కేంద్ర కార్మిక శాఖ ఉద్యోగులను, ఆ తరువాత కేంద్ర కార్మిక మంత్రిని కలుసుకోవలసి వుంటుంది.

కార్మికులకు హెచ్చు వేతనాలు చెల్లిస్తున్న కారణాన ఉత్పత్తి వ్యయం పెరిగిపోగలదు గనక, బొగ్గు ధరను పెంచడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించడం సంభవం కావచ్చునని ఈ సందర్భంలోనే భావిస్తున్నారు.

ఒకవేళ బొగ్గు ధరను పెంచుతూ ప్రభుత్వ ప్రకటన జరగడం సంభవమైతే బొగ్గు ధర పెంపుదల యిప్పటికి రెండుసార్లు జరిగినట్లు కాగలదు. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అవార్డు రాగానే, బొగ్గు గనుల ప్రతినిధుల విజ్ఞప్తిపై బొగ్గు ధరను టన్నుకు రెండు రూపాయల నుంచి అయిదు రూపాయలకు రకాలవారీగా కేంద్ర ఉత్పత్తి శాఖవారు పెంచారు.

బొగ్గు గనుల యజమానులకు కార్మికులకు మధ్యవున్న పెక్కు వివాదాలను 1954 లో ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ పరిశీలనకు పెట్టారు. దాని అవార్డు గత ఏడాది మే నెలలో వచ్చింది. ఈ అవార్డులో, చివరి తరగతి కార్మికులకు 26 రోజుల నెలకు 69—1—0 చొప్పున జీతం చెల్లించాలని సిఫార్సు చేశారు.

ఈ అవార్డులోని కొన్ని లోపాలను వివరిస్తూ కార్మికుల తరఫున అప్పీల్ ట్రిబ్యునల్‌కు అప్పీలు జరగగా, వారి తీర్పు ఈ ఏడాది జనవరిలో వచ్చింది. ఈ తీర్పులో చివరి తరగతి కార్మికుల జీతాలను 74—4—4 వరకు పెంచడమే కాక, అదనంగా మరికొన్ని సౌకర్యాలను కార్మికులకు మంజూరు చేశారు. ఆడ, మొగ కార్మికులకు సమాన జీతాలు యివ్వాలన్నారు. ఇలా తాము సూచించిన హెచ్చు జీతాలు తొలి అవార్డు యిచ్చిన తేదీనుంచి చెల్లించాలన్నారు. దీనివల్ల బొగ్గుగనుల పరిశ్రమకు అదనంగా 420 లక్షలు ఖర్చు కాగలదని దాని ప్రతినిధులు చెబుతున్నారు.

రాష్ట్రానికంతా ఒకే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

బొంబాయిలోని కాంగ్రెస్ కమిటీల ఆలోచన

అహ్మదాబాద్, జూన్16 —బొంబాయి రాష్ట్రంలోని ఆరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల కార్యకర్తలు కలిసి, రాష్ట్రానికి ఒకే కాంగ్రెస్ కమిటీని చివరికి ఏర్పాటు చేయడానికి అనువుగా ముందు "సమైక్య సంఘాన్ని" ఏర్పాటు చేయాలని చేసిన నిర్ణయాన్ని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా ధ్రువపరిచింది.

ఈ సమైక్య సంఘంలో సభ్యులుగా ప్రెసిడెంట్ శ్రీ మగన్‌భాయ్‌పటేల్‌ను, కార్యదర్శులు శ్రీ ఠాకోర్‌భాయ్ దేశాయ్‌ని, శ్రీ మగన్‌భాయ్ రంచోడ్‌భాయ్ దేశాయ్‌ని, శ్రీ జదే మోడీని గుజరాత్ కాంగ్రెసు కమిటీనుంచి నియమించారు.

ఈ సమైక్య సంఘంవారు కాంగ్రెసు సంఘాల సమైక్యతను గురించి మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ విధానాల విషయంలో కూడా శ్రద్ధ చూపగలరని తెలుస్తున్నది.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాన్ని గురించి తన అభిప్రాయాలను ఒక తీర్మానం ద్వారా నేడే బహిరంగపరచింది.

అయిదవ ఫారంనుంచి ఇంగ్లీషు భాషాబోధన తిరిగి ప్రవేశపెట్టడమనేది ప్రధాన సమస్యకనక, యిప్పటి విధానాలను మార్పు చేయడమనేది సమగ్రంగా ఆలోచించిన పిమ్మటనే జరగవలసి వుంటుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే విధానాన్ని రాష్ట్రంలోని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ లన్నింటికి కలిపి ఏర్పాటుచేసే సమైక్య సంఘం పరిశీలించాలని కూడా కోరారు.

శాసనరీత్యా ఫ్రెంచి స్థావరాల బదిలీ

అంత ప్రధాన సమస్య కాదని ఫ్రెంచి రాయబారి వివరణ

పుదుచ్చేరి, జూన్ 16—ఇండియాలో ఫ్రెంచి రాయబారి కౌంట్ ఆస్ట్రోరోగ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఆచరణరీత్యా ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల బదిలీ జరిగిన తర్వాత అంతా సవ్యంగానే వుందని, చట్టరీత్యా బదిలీ జరుగవలసి వుండడం స్వల్ప విషయమని అన్నాడు.

ఫ్రాన్స్ నేడు ఆల్జీరియా, టునీసియా, సూయెజ్, పశ్చిమ జర్మనీ, ఆయుధ విసర్జనం వంటి ప్రధాన సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నదని, చట్టంరీత్యా పుదుచ్చేరి బదిలీ వంటి చిన్న సంగతులను వాయిదా వేయడం అవసరమని అన్నాడు.

ఈ నెలాఖరులో తాను పారిస్‌కు వెళ్ళినప్పుడు చట్టరీత్యా ఫ్రెంచి స్థావరాల బదిలీ విషయమై ఫ్రెంచి విదేశాంగశాఖ కార్యాలయంతో చర్చిస్తానన్నాడు.

తాను ప్రస్తుతం ఇక్కడికి రావడంలో ఏలాటి అంతర్యము లేదని అన్నాడు. ఇక్కడి ఫ్రెంచి పౌరుల హక్కుల రక్షణకు అన్ని విధాల ఏర్పాట్లు చేయబడ్డాయని అన్నాడు.

కౌంట్ ఆస్ట్రోరోగ్ నిన్న ఇక్కడికి వచ్చాడు. పుదుచ్చేరిలోని మెడికల్ కాలేజి, ఫ్రెంచి కాలేజీలవంటి సంస్థల విషయమై చర్చలకు భారత ప్రభుత్వం, విద్య ఆరోగ్య శాఖలకు చెందిన ఇద్దరు అధికారులుగల ప్రతినిధివర్గాన్ని పారిస్‌కు పంపదలచిందన్నాడు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 18— రు. అ. పై.

సవరం చిల్లరధర	71-12-0
పాటా బంగారం	107-8-0
మూసా బంగారం	106-0-0
వెండి 100 తులాలు	184-12-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

(531 సౌనులు) కొత్త రకం	164.00
సాదా రకం	160.00
వేరుసెనగనూనె బజారు ధర:— 3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా)	332, 333·00
ఆముదం 500 తిరువత్తూరు	355·00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బేండ్	30·80
రాజా బేండ్	30·25
ఆరోస్	30·00

పంచదార
(సేల్సుటాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	104·31

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 18— రు. అ. పై.

వెండి 100 తులాలు	181-8-0
పాటా బంగారం	105-12-0
సవరను	70-4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 18— రు.న.పై.

వెండి 100 తులాలు	177·56
మైసూరు బంగారం రెడీ	107.50
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 17—

నేటి ఓపెనింగ్	34·74
నేటి క్లోజింగ్	34·78

1957 జూన్ 19, బుధవారం
హేమలంబనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ సప్తమి
సప్తమి రా॥ 2-46 గంటలవరకు
శతభిష ఉ॥ 8-34 గంటలవరకు
వర్జ్యం: సా॥ 3-44 నుండి 5-32 గం॥వరకు

అక్రమంగా నల్లమందు వర్తకం: హైదరాబాద్‌లో ఒకని అరెస్టు

హైదరాబాద్, జూన్ 17—హైదరాబాద్ సిటీ పోలీసుకు చెందిన క్రయిమ్ బ్రాంచివారు నిన్న నగరంలోని జాంబగ్ ప్రాంతంలో అక్రమంగా నల్లమందును కలిగివున్న నేరంపై ఒక పండ్లవర్తకుని అరెస్టు చేశారు. ఆ వ్యక్తి వద్ద మూడుసేర్ల నల్లమందుకూడా స్వాధీనం చేసుకొన బడింది.

ఈ వ్యక్తి బయట పండ్లవ్యాపారం చేస్తూ ఇంటిదగ్గర నల్లమందు దుకాణం నడుపుతున్నట్లు పోలీసులు ఆరోపించారు. అతనివద్ద స్వాధీనం చేసుకున్న నల్లమందు విలువ వెయ్యి రూపాయలవరకు వుంటుందని అంచనా వేయబడింది.

"మీ దంతముల జాగ్రత్త పర్చండి!"
విజ్‌డమ్ దంత వైద్యుడు అది యెట్లో మీకు తెల్పును.

మంచి ఆరోగ్యములో నున్నా కూడా కొన్ని సమయముల్లో చిగుళ్ళ వాపుల వలన, పళ్లు కదలి వూడి పోయినాయి. అందుచేత ఉదయం, సాయంత్రం క్రమంగా "విజ్‌డమ్" టూత్ బ్రష్‌తో తోమి, మీ దంతములను, చిగుళ్ళను రక్షించుకోండి!
దంతానికి చుట్టియున్న యెముకను అంటి పెట్టుకొని యున్న అనేక వేల సున్నితమైన నరాలవల్ల పన్ను దాని స్థానములో నిలిచి యున్నది. చెడిన చిగుళ్ళ గుండా లోనికి ప్రవేశము పొందిన క్రిములు ఈసున్నితమైన నరాల నాశనముచేయును.

దీనిని (పైయోరియా) వెంటనే ఆపుచేయాలి. లేకుంటే దంతాలు కదలిపోయి, ఊడి పోవచ్చును. నెత్తురు కారడము, వాపు, చిగుళ్లు ముడుచుకొని పోవుట - యివి పైవ్యాధికి ప్రారంభ అంశాలు.
ఈ లక్షణాలు కనుపించిన, వెంటనే డాక్టరువద్దకు వెళ్లి మీ దంతాలు కాపాడుకొను మందు పుచ్చుకోండి. మీ చిగుళ్లు సామాన్యంగా బాగా యున్నా, రోజూ టూత్‌బ్రష్‌తో రుద్దిన వాని ఆరోగ్యం బాగుండును.

వంపులు తిరిగే విజ్‌డమ్ నిలన్ కుంచె చిగుళ్లను మర్దించును. పండ్లమధ్య, మట్టుగాగలపళ్లలోకి పోయి శుభ్రపరుస్తుంది. విజ్‌డమ్ వాడడం తేలిక దాని చిన్న కుంచెకు, శాస్త్రోక్తంగా తయారైన పిడికి మనకృతజ్ఞులము. ఈ గుణాలు విజ్‌డమ్‌కు "సరియైన ఆకారంగల టూత్‌బ్రష్" అని పేరు తెచ్చినవి.
మీ దంత వైద్యుని క్రమంగా కలుసుకొనుచుండండి.


ఎక్కువ మన్నిక గల టూత్ బ్రష్
79A

మాజ్డా
దీపములు
(ఇండియా తయారీ)
ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును


బి టి హెచ్ పారంపరకు చెందిన దీపములు
అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
కలకత్తా – బొంబాయి – న్యూఢిల్లీ – మద్రాసు – బెంగుళూరు – కోయంబత్తూరు–నాగపూర్.

ప్రభాత్ పిక్చర్సు, విజయవాడ
అతిత్వరలో సమర్పించనున్న మహోజ్వల చిత్రాలు

నేడే చూడండి!
సాధనావారి
సంకల్పం
ఎన్. టి. రామారావు, కుసుమ, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, రాజసులోచన వగైరా.
డైరెక్షన్: రంగనాధదాసు

అనుపమావారి
ప్రొడక్షన్ నెం. 2.
జగ్గయ్య, సావిత్రి, గిరిజ వగైరా.
డైరెక్షన్: తిలక్

కల్యాణీవారి
ప్రొడక్షన్ నెం. 1.
ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, కన్నాంబ, రేలంగి, రమణారెడ్డి వగైరా.
డైరెక్షన్: తిలక్

త్వరలో!
నందీవారి
కృష్ణగారడి
జగ్గయ్య, అమరనాథ్, ఏ. వి. సుబ్బారావు, మిక్కిలినేని, సూర్యకళ, రేవతి వగైరా.
డైరెక్షన్: వై. వి. రావు

నందీవారి
మోహినీ రుక్మాంగధ
ప్రముఖ తారాగణంతో
డైరెక్షన్: జంపన

అనుపమావారి
ఉన్నవ లక్ష్మీనారాయణగారు రచించిన
మాలపల్లి
ప్రముఖ తారాగణంతో
డైరెక్షన్: తిలక్

బుకింగ్‌కు సిద్ధంగాయున్న చిత్రాలు
మేనరికం. ఆడబిడ్డ, సంతానం, ముద్దుబిడ్డ, టౌన్‌బస్ వగైరా

నాలో ప్రేమ పొంగిపోతోంది
నేనిప్పుడు సంతుష్టితో ఆనందంగానున్న వ్యక్తిని. నాకు మా అమ్మయందుండే ప్రేమ అపారము. ఆమె తెలివైనది. ఆమె నాకు శుద్ధమైన, పుష్టికరమగు, పాల-ఆహారము అనదగువంటి 'గ్లాక్సో'ను ఇస్తూవున్నది. ఎముకలను పండ్లను దృఢపరచుటకు విటమిన్ డి యున్నూ, రక్తవృద్ధికి ఐరన్, దీనిలో చేర్చబడినవి. నేను సుఖంగా నిద్రిస్తూవుండుట ... నా బరువు క్రమేపీ హెచ్చుచుండుట, నేను రోజంతా ఆనందంగా వుంటూ ఉండుట — ఆశ్చర్యంకాదు.
నేను గ్లాక్సోను సిఫారసు చేయుచున్నాను
Glaxo
ఇది పసిబిడ్డలకు శుద్ధమైన పాల-ఆహారము


గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., బొంబాయి • కలకత్తా • మద్రాసు • న్యూఢిల్లీ

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 144
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
20-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

శాంతి జీవనం నేర్పిన నెహ్రూ

కోపెన్‌హాగన్, జూన్ 18—"సంక్షుభిత ప్రపంచంలో శాంతియుతంగా జీవించడమనే కళను ప్రధాని నెహ్రూ మనకు నేర్పారు"అని డేనిష్ కన్సర్వేటివ్ పత్రిక "బెర్లింగ్‌స్కే టిడెండే" నేడు తన సంపాదకీయంలో వ్రాసింది. విజ్ఞానప్రదమైన, ప్రాచీన సంస్కృతీయుతమైన మహత్తరదేశానికి ప్రతినిధిగా నెహ్రూ ఇక్కడకు వచ్చారనీ, ఇక్కడ మూడు రోజులుగా" జరిగిన సంభాషణల ఫలితంగా ఆయన, మనం కూడా అమితలాభం పొందా"మనీ ఈ పత్రిక వివరించింది.

"యుద్ధ నివారణకు ప్రపంచానికి పంచశీల ఒక్కటే శరణ్యం"

హెల్సింకీ విందులో భారత ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ పునరుద్ఘాటన

ఫిన్లెండ్ రాజధానీ నగరంలో సమధిక ఆనందోత్సాహాలతో స్వాగత సమ్మానాలు

హెల్సింకీ, జూన్ 18—

ప్రధాని నెహ్రూ నేటిరాత్రి ఇక్కడ తన గౌరవార్థం ఫిన్లెండ్ ప్రభుత్వం చేసిన పెద్ద విందులో ఉపన్యసిస్తూ, యుద్ధం రాకుండా నివారించాలంటే 'పంచశీల' అనబడుతున్న శాంతియుత సహజీవనాది సూత్రపంచకాన్ని అనుసరించడం ఒక్కటే మార్గమని పునరుద్ఘాటించారు.

"అదృష్టవశాత్తు మనం 'పంచశీల' అంటున్న ఈ శాంతియుత సహజీవనాది పంచసూత్రాలను అన్ని దేశాలు కూడా ఆమోదించడమే జరిగితే అంతర్జాతీయ సంఘర్షణకు గల ప్రధాన కారణం తొలగిపోగలదనడానికి కెట్టి సందేహంలే" దని ఆయన ప్రకటించారు.

పండిట్ నెహ్రూ ఇంకా క్రింది విధంగా వివరించారు.

'పంచశీల' అనే పదాన్ని కేవలం పునశ్చరణ చేయడం ద్వారా ప్రపంచమంతా భవ్యమై పోతుందని నేను చెప్పను. అది సంభవం కాదు. మనం సర్వదా జాగరూకతతో అప్రమత్తులమై మెలగవలసివుంటుంది. ఏమైనా, ఈ 'పంచశీల'కు సుముఖంగా కొంత ప్రపంచ ప్రజాభిప్రాయం ఏర్పడి, అదిక్రమంగా విస్తృతి నందితన ప్రభావాన్ని పాపశక్తులమైన నయితం ప్రసరిస్తుంది. అప్పుడు ఈ ప్రభావం ఆ పాప శక్తులు వక్రమార్గాలలో విజృంభించి మహానర్థాన్ని తెచ్చిపెట్టకుండా నివారిస్తుంది.

"భవిష్యత్తును గురించి ఎవరూ రూఢిగా ఏమీ చెప్పలేరు. ఈ ప్రపంచంలో మనం ఎట్టి పరిస్థితులనైనా సాహసంతో ఎదుర్కొనడానికి ఎల్లప్పుడూ సిద్ధంగావుండాలి. నిజానికి, ప్రస్తుతం ప్రపంచం నడుస్తున్న ధోరణిని ఎదుర్కొనడానికి అన్నింటికంటె ఎక్కువ సాహసం అవసరం.

"తటస్థ విధానంలోగల - ఉత్కృష్టతను తెలుసుకొనలేక దానిని కొందరు అపహసిస్తున్నారు. స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించలేనివారికి ఇతరుల అభిప్రాయాలకు, నిర్ణయాలకు తలవొగ్గడం తప్ప గత్యంతరం వుండదు. ఇది ఎంతమాత్రం ఆరోగ్యప్రదమైన, అభిలషణీయమైన పరిస్థితి కాదు. ఏమైనా, ఇది ప్రజాస్వామిక దృక్పథం మాత్రం కానేరదు.

"దురదృష్టవశాత్తు నేడు అంతర్జాతీయ రంగంలో ప్రజాస్వామిక దేశాలు నయితం ఈ అభ్యుదయదాయకమైన ప్రజాస్వామిక దృక్పథాన్ని విస్మరిస్తున్నవి."

ఫిన్లెండ్ ప్రధాని శ్రీ సుక్సెలాయ్‌నెన్ ప్రసంగిస్తూ ఇండియా, ఫిన్లెండ్‌ల దృక్పథాలు ప్రధానంగా ఒకే తీరుగా వున్నవని తెల్పి, ఇంకా యిలా పేర్కొన్నాడు:

"మిత్రరాజ్యసమితి సమర్థంగా పని చేయాలంటే ప్రపంచ దేశాలన్నింటికి కూడా దానిలో పూర్తిగా ప్రాతినిధ్యం వుండి తీరాలని ఇండియా వలెనే ఫిన్లెండ్ కూడా ప్రబలంగా విశ్వసిస్తున్నది. నమస్త దేశాలమధ్య స్నేహ సామరస్య సహకారాలు నెలకొనేటట్టు చేయడానికే మేము మనసా వాచా కర్మణా కృషి చేస్తున్నాము.

"తటస్థ దేశమైన మా ఫిన్లెండ్ అంతర్జాతీయ సంఘర్షణకు దారితీయగల ఎట్టి చర్యను తీసుకొనకుండా వుండడానికి పట్టుదలతో ప్రయత్నిస్తున్నది. అది విభేదాలను తొలగించి సామరస్యాన్ని పెంపొందించడానికి సర్వ విధాల కృషి చేస్తున్నది."

అణ్వస్త్ర పాటవ పరీక్షలపై ప్రధాని నెహ్రూ అభిప్రాయాలను తమదేశం పూర్తిగా హర్షిస్తున్నదని తెల్పుతూ "పాటవ పరీక్షార్థం జరపబడుతున్న అణ్వస్త్ర ప్రయోగాలపట్ల మీరు ప్రకటిస్తున్న వైఖరి మాకు పూర్తిగా సంతృప్తికరంగావున్న"దని ఫిన్నిష్ ప్రధాని విశదం చేశాడు.

అడవుల అభివృద్ధి సాధన విషయంలో ఫిన్లెండ్ ఇండియాకు చేస్తున్న సహాయాన్ని గురించి ముచ్చటిస్తూ ఈ విషయంలో స్వల్పమే అయినా తనకు చేతనైన సహాయాన్ని ఇండియాకు చేసే అవకాశం లభించినందుకు ఫిన్లెండ్ ఎంతో సంతసిస్తున్నదని ఆయన పేర్కొన్నాడు.

ఫిన్నిష్ ప్రధానికి కృతజ్ఞత తెల్పినపిమ్మట శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ఇండియాకు రాజకీయ ప్రజాస్వామ్యం కలదు. దాని పార్లమెంటు నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామికమైనట్టిది. ఇండియా యిప్పుడు ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపుకొనడంలో నిమగ్నమై వున్నది. ఈ సందర్భంలో ఇతర దేశాల సహాయ సహకారాలను అది తప్పక సంతోష పూర్వకంగా స్వీకరిస్తుంది.

"కాని, అన్నింటికంటె ముఖ్యంగా మాకు ఇతర దేశాలకు మధ్య ఈ సుహృద్భావాన్ని, సహకార పూర్వక వాతావరణాన్ని మేము విశేషంగా కోరుకుంటున్నాము. నా పట్ల ఈ స్నేహ సహకార భావాలు మీ ఫిన్లెండ్‌లో ఎక్కువగా కానవస్తున్నందుకు మీకు మరింత ప్రత్యేకంగా కృతజ్ఞత తెల్పుతున్నాను."

హెల్సింకికి నెహ్రూ ఆగమనం

సమధికానందోత్సాహాలతో ఫిన్నిష్ ప్రజల ఘన స్వాగతం

హెల్సింకి, జూన్ 18—

ప్రధాని నెహ్రూ నేడు కోపెన్‌హేగన్‌నుంచి విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంవద్ద తండోప తండాలుగా వేచివున్న జనం మిన్నుముట్టేటట్టు జయజయ ధ్వానాలుచేస్తూ సమధికానందోత్సాహాలతో ఆయనకు బ్రహ్మాండంగా స్వాగత మిచ్చారు.

ఆయన విమానాశ్రయంనుంచి తనకు బస ఏర్పాటుచేయబడిన హోటల్‌కుకారులోవెళుతూవుండగా రోడ్డుకు రెండు వైపుల గుంపులు గుంపులుగా నిలిచివున్న పౌరులు ఆయనను చూడగానే పెద్దపెట్టున సమాదర గౌరవాలతో హర్షధ్వానాలు చేశారు.

శ్రీ నెహ్రూ ప్రయాణం చేసివచ్చిన ప్రయివేటు విమానం అనుకొన్నదానికంటె 12 నిమిషాలు ముందుగా వచ్చినందున, స్వాగతపు ఏర్పాటులలో ఒడుదుడుకులు రాకుండా చేసే నిమిత్తం ఆ విమానం ఆ 12 నిమిషాలసేపు విమానాశ్రయం చుట్టూవున్న ప్రసిద్ధమైన సరస్సులపైన, అరణ్యాలపైన చక్కర్లుకొట్టి సరిగా సమయానికి క్రిందికి దిగింది.

విమానం దిగడంతోనే ప్రధాని నెహ్రూకు ఫిన్లెండ్ ప్రధాని శ్రీ సుక్సెలాయ్‌నెన్, విదేశాంగ మంత్రి శ్రీ విరోలాయ్‌నెన్, స్టాక్‌హోం, హెల్సింకిలలోని ఇండియా రాయబారి శ్రీ చోప్రా ఎదురేగి స్వాగతమిచ్చారు.

తరవాత, పండిట్ నెహ్రూ సైనిక వందనం స్వీకరించారు.

అనంతరం ఆయన తనకు బస ఏర్పాటు చేసుకుండిన హోటల్‌కు కారులో బయలుదేరి వెళ్లారు.

ఆయన హోటల్‌కు చేరడంతోనే హోటల్‌లో బసచేస్తున్న వారందరు బాల్కనీల మీదకు వచ్చి, క్రింద వేచివున్న ప్రజా సందోహంతో పాటు దిక్కులు పిక్కటిల్లేలాగ జయ జయ ధ్వానాలు చేశారు.

కొంతసేపు గడచిన పిదప ప్రధాని నెహ్రూ ఫిన్నిష్ ప్రధాన మంత్రిని కలుసుకొన్నారు. ఆయన భారత ప్రధానిని తన మంత్రివర్గంలోని తక్కిన సభ్యులకు పరిచయం చేశారు. తరువాత, శ్రీ నెహ్రూ ప్రధాని సుక్సెలాయ్‌నెన్‌తో కలిసి వెళ్లి ఫిన్లెండ్ ప్రెసిడెంట్ శ్రీ కెకొనెన్‌ను కలుసుకున్నారు.

నేటి మధ్యాహ్నం ప్రెసిడెంట్ కెకొనెన్ ప్రధాని నెహ్రూ గౌరవార్థం తన భవనంలో విందు చేశాడు.

ప్రధాని నెహ్రూ ఫిన్లెండ్‌లో రెండు రోజులు గడుపుతారు.

ఆయన నేడు ఫిన్నిష్ పార్లమెంట్ భవనాలను సందర్శించారు. ఇండియా మిత్రుల సంఘంవారు ప్రభుత్వం ఆధ్వర్యంక్రింద నడపబడుతున్న "ఫిషర్‌మెన్స్ కాటేజ్" అనే రెస్టారెంట్‌లో శ్రీ నెహ్రూకు విందు చేశారు. పిమ్మట ఆయన పిల్లల ఆస్పత్రిని సందర్శించారు.

భారత దేశంలో వలెనే ఇక్కడ కూడా ప్రధాని నెహ్రూ ఎక్కడకు వెడితే అక్కడ ప్రజలు గుంపులు గుంపులుగా చేరి సంతోషాతిశయంతో మిన్ను ముట్టేటట్టు జయజయ ధ్వానాలు చేశారు.

"ఆశాదీపం"

ఫిన్నిష్ పార్లమెంట్ స్పీకర్ శ్రీ ఫాగర్‌హోమ్ ప్రధాని నెహ్రూ గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఫిన్లెండ్‌ను "ప్రపంచ దేశాల మధ్య శాంతి సద్భావాల పరిరక్షణకు గల ఆశాదీపాలలో ఒకటి" అని వర్ణించాడు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"శాంతిపట్ల, ప్రజాస్వామ్యంపట్ల, సాంఘికాభ్యుదయం పట్ల మీరు అనుసరిస్తున్న వైఖరిని మేము పూర్తిగా హర్షిస్తున్నాము. మీ దేశాన్ని, మీ ధైర్య సాహసోపేతమైన మీ ప్రజలను మేమెంతో మెచ్చుకుంటున్నాము. మీరు అనేక విధములైన కష్టనష్టాలను అసమాన ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొన్నారు."

ఇంతకు ముందు స్పీకర్ ఫాగర్‌హోమ్ పండిట్ నెహ్రూకు స్వాగతం చెబుతూ ఇలా అన్నాడు:

"ఇతర దేశాలతో మనస్ఫూర్తిగా సహకరించాలనే యిచ్ఛ, శాంతి ప్రియత్వం పుట్టినపుడుతూ అంతర్జాతీయ రాజకీయాలలో సహన సద్భావాలను కల్పించడానికి నిర్విరామంగా కృషిచేస్తున్న ఇండియాపట్ల మనకు అపార గౌరవాదరాలు కలవు. అట్టి మహత్తర దేశపు అగ్రనాయకునకు మన మిప్పుడు స్వాగత మిస్తున్నాము."

ఫిన్లెండ్ ప్రజలకు జోహార్లు

ఇండియా మిత్రుల సంఘ సమ్మానంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అభిభాషించారు:

"ఫిన్లెండ్ ప్రజలకు నేను జోహారు అర్పిస్తున్నాను. మీరు అనేక విధములైన చిక్కులను ఎదుర్కొనవలసి వున్నమాట నాకు తెలుసు. అయితే, ఫిన్లెండ్ ప్రజలు ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా ధైర్యంతో ఎదుర్కొని నిగ్రహించుకొని రాగలరని నేను నిస్సందేహంగా చెప్పగలను."

హెల్సింకీ పత్రికల జోహార్లు

హెల్సింకీ పత్రికలన్నీ నేడు ప్రధాని నెహ్రూ ఆగమన వార్తకు ప్రత్యేక ప్రాముఖ్యమిచ్చి తమ మొదటి పుటలలో ప్రకటించి, ఆయనకు స్వాగతం చెబుతూ సంపాదకీయాలను వ్రాశాయి.

కన్సర్వేటివ్ పత్రిక "ఉసీ సుహోమీ" ఇలా పేర్కొన్నది:

"ప్రధాని నెహ్రూకు అంతర్జాతీయ కీర్తి ప్రాముఖ్యాలను తెచ్చినది ఆయన భారత రాజకీయాలలో అత్యంత ప్రముఖ స్థానం నిర్వహించడం మాత్రమే కాదు. శాంతియూతగా, తటస్థ రాజ్యాల నాయకుడుగా ఆయన ఆర్జించుకున్న అఖండ యశస్సు ఆయనకు ప్రధాన కారణం. ఈ కారణంగా ఆయన ప్రపంచం మన్ననలను చూరగొన్నాడు. కొందరి నిశిత విమర్శలకు ఆయన గురి అయినాడు కూడా. ఆయనను

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ భీమసేన్ సాచార్

వచ్చేనెల ఆఖరున గవర్నర్ పదవీ స్వీకారం

హైదరాబాద్, జూన్ 18—శ్రీ భీమసేన్ సాచార్ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌గా వచ్చే నెల ఆఖరు వారంలో పదవీ స్వీకారం చేస్తారని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది. శ్రీ సాచార్ ప్రస్తుతం ఒరిస్సా గవర్నర్‌గా వున్నారు.

భారత రక్షణశాఖకు చెందిన కొందరు ప్రముఖులు: ఎడమ నుంచి కుడివైపు: ఎయిర్ మార్షల్ శ్రీ ఎస్. ముఖర్జీ, శ్రీ ఓ. పుల్లారెడ్డి ఐ. సి. ఎస్., శ్రీ కొత్త రఘురామయ్యగారు, జనరల్ కె. ఎస్. తిమ్మయ్య, ఓ. పుల్లారెడ్డిగారి సతీమణి, వైస్-అడ్మిరల్ ఎస్. హెచ్. కార్లిలోలను ఈ చిత్రంలో చూడవచ్చు

"శ్రీ పటాస్కర్ నిర్ణయాలకు ఉభయులు నైతికంగా కట్టుపడి వుండాలి"

—ఆంధ్ర ముఖ్యమంత్రి అభిప్రాయం

(మన ప్రత్యేక విలేకరి) హైదరాబాద్, జూన్ 18—

ఆంధ్రప్రదేశ్-మద్రాసు సరిహద్దు వివాదాల విషయంలో శ్రీ హెచ్. వి. పటాస్కర్ సూచించగల పరిష్కారానికి "మనం నైతికంగా కట్టువడి వుండా"లని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నే డిక్కడ తెలియజేశారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతోనే సరిహద్దు వివాదాలలో మధ్యవర్తిత్వం వహించడానికి శ్రీ పటాస్కర్ పూనుకున్నారని, ఆయన ఉభయ పక్షాలవారు చేసిన సమగ్రమైన విజ్ఞప్తులను పరిశీలించే బాధ్యతలను కూడా వహించారని చెప్పారు. శ్రీ సంజీవ రెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రులు ఇప్పటివరకు ఒక ప్రాంతం తర్వాత మరొకటి కోల్పోయారు. ఇదే వారు లోగడ పొందిన అనుభవం. ఫజల్ ఆలీ కమిషన్ వారు కోలారును మైసూరులోనే వుంచి బళ్లారిని ఆంధ్రకు ఇచ్చివేయాలని సిఫారసు చేశారు. అయితే, ఆచరణలో జరిగిందేమిటి? ఆంధ్రులకు కోలారు రాకపోగా బళ్లారిని కూడా వారు కోల్పోయారు.

ఆఖరుకు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలోని బీదర్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో వుంచబడలేదు.

"లోగడ పొందిన ఈ అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని, యావత్తు దక్షిణ సరిహద్దు గురించి మద్రాసుతో వున్న వివాదాలన్నిటిని శ్రీ పటాస్కర్ పరిశీలించి, శాశ్వత పరిష్కారాన్ని ఒకేసారి సూచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టుపట్టింది. సరిహద్దు సమస్యల పట్ల ఈ విధానాన్ని అనుసరించడానికి మద్రాసు ప్రభుత్వం చివరకు ఆమోదించడం ముదావహం.

సాధారణ సూత్రాలు

"ఆంధ్రప్రదేశ్—మద్రాసు సరిహద్దు వివాదాలన్నిటి పరిష్కారానికి వర్తించగల సూత్రాలను శ్రీ పటాస్కర్ సూచించిన పక్షంలో ఒక రాష్ట్రం తనకు రావలసిన దాన్ని పొందకుండా సర్వం పోగొట్టుకోవడ మనేది జరగబోదు."

దక్షిణ మండల సంఘ సమావేశం

దక్షిణ మండల సంఘ ప్రథమ సమావేశాన్ని జూలై 1 వ తేదీన జరిపితే తనకు వీలుగా వుండదని ఇండియా ప్రభుత్వం తెలియజేసిందని, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ ప్రభుత్వాలు మూడూ ఆ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేస్తే అనువుగా వుండగలదనే అభిప్రాయాన్ని ప్రకటించినవని, అయితే, ఆ సమావేశాన్ని మద్రాసులో జూలై 11 వ తేదీన జరుపవచ్చునని ఇండియా ప్రభుత్వం సూచించిందని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

జూలై 3 వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం మొదలుకానున్నందున జరుగగలదన్ని, అందువల్ల కేంద్రప్రభుత్వం సూచించిన తేదీ తమకు అనువుగా వుండదని శ్రీ సంజీవ రెడ్డిగారు తెలిపారు.

అయితే, మద్రాసు వెళ్లి రావాలని తాను ఎంతో కాలంనుంచి అనుకుంటున్నానని, అందుచేత జూన్ 29 వ తేదీన బయలుదేరి వెళ్లడానికి వేసుకున్న కార్యక్రమంలో మార్పు వుండదని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణ

యూగోస్లావ్ పార్లమెంట్ విజ్ఞాపన

బెల్‌గ్రేడ్, జూన్ 15—అణ్వస్త్ర పరీక్షలను విరమించవలసినదిగా కోరే ఒక ప్రకటనను యూగోస్లావ్ పార్లమెంటు నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

వీటిని కల రాజ్యాలు తమకు తామై వాటి పాటవ పరీక్షలను విరమిస్తామని ప్రకటించవలసినదిగా యూగోస్లావ్ పార్లమెంటు అగ్రరాజ్యాలకు విజ్ఞాపనచేసింది.

ఈ విషయంలో శాశ్వతమైన ఒడంబడిక కుదరనిపక్షంలో తాత్కాలికంగా నిర్ణీతకాలం విరమించడం ఉపయుక్తం కాగలదని అన్నది.

ఈ ప్రకటనను పార్లమెంటులో ప్రభుత్వం తరఫున యూగోస్లావియా వైస్-ప్రెసిడెంట్ అలెగ్జాండర్ రాంకోవిక్ ప్రవేశపెడుతూ, ఈ పరీక్షలను కొనసాగించిన బాధ్యత పూర్తిగా అగ్రరాజ్యాలదే అని అన్నాడు.

ఢాకా, జూన్ 18— స్త్రీలపై దుండగుల దౌర్జన్యాలను అరికట్టడానికి వెంటనే "గూండాల శాసనాన్ని" అమలుజరపవలసిందని ఢాకా మహిళలు నిన్న ప్రభుత్వాన్ని కోరారు.

కృష్ణా పుష్కరాలు ప్రారంభం

స్పెషల్ రైళ్లు, బస్సులు రద్దుచేసిన కారణాన చాలా తక్కువ మంది యాత్రికుల రాక

విజయవాడ, జూన్ 19—

కృష్ణా పుష్కరాలు, కొందరు సిద్ధాంతుల లెక్కప్రకారం నేటినుంచి ప్రారంభం కనక, దాదాపు వెయ్యిమంది హిందూ యాత్రికులు కృష్ణానదిలో నేటి ఉదయం పుణ్యస్నాన మాచరించారు.

మరికొందరు సిద్ధాంతుల లెక్క ప్రకారం, కృష్ణా పుష్కరాలు జూన్ 21 వ తేదీన, మరి కొందరి లెక్క ప్రకారం జూన్ 25 వ తేదీన ప్రారంభం కాగలవు.

కృష్ణానది ఒడ్డున పుష్కర్ నగర్‌లో పూర్తి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.

శీతజ్వరం కారణాన స్పెషల్ రైళ్ళను, బస్సులను రద్దు చేసినందున యాత్రికులు హెచ్చుగా రాలేదు. స్నాన ఘట్టాలన్నీ దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి.

పుష్కరానికి వచ్చే యాత్రికులు ఆరోగ్యకరమైన పరిసరాలలో వుండడానికి అనువుగా శిబిరాల ఏర్పాటు ద్వారా కృష్ణా జిల్లా కలెక్టరు చేయవలసిన ఏర్పాట్లన్నింటిని చేశాడు. స్నాన ఘట్టాలను తగ్గించాడు. ఇంకా అవసరమైన చర్యలన్నింటిని తీసుకున్నారు.

శీతజ్వరం వ్యాపించిన సందర్భాలలో పరిస్థితులకు తట్టుకొనడానికి అనువుగా స్థానికాధికారులు వెయ్యిమంది రోగులకు తగిన ఏర్పాట్లు చేశారు. స్థానికంగావున్న సివిల్, రైల్వే ఆసుపత్రులలో లభ్యం కాగలవి కాక, అదనంగా ఈ సౌకర్యాలు చేశారు.

రైళ్లలో యాత్రికుల పన్ను వసూలు

[illegible], జూన్ 18— రైల్వే ప్రయాణీకుల [illegible] ఇండియా ప్రభుత్వం [illegible] ప్రత్యేకంగా కృష్ణా పుష్కరాల సందర్భంలో జూన్ 20 నుంచి జూలై నాలుగవ తేదీవరకు [illegible] జరుపుతున్నారు.

దీని ప్రకారం బెజవాడ, సత్యనారాయణపురం, కృష్ణా కెనాల్, తాడేపల్లి స్టేషనులకు ప్రయాణం చేసేవారు అంచెలవారీగా మదింపు పద్ధతిని కొంత పన్ను చెల్లించవలసి వుంటుంది. అయితే ఈ స్టేషనులకు పది మైళ్ళ చుట్టుపట్లనుండు వారికి యిలాంటి పన్ను విధించరు.

ఈ చట్టం ప్రకారం మొదటి తరగతి, ఏర్ కండిషన్ తరగతి ప్రయాణీకులు అర్ధరూపాయి చొప్పున, రెండవ తరగతి ప్రయాణీకులు నాలుగు అణాలు చొప్పున మూడవ తరగతి ప్రయాణీకులు రెండు అణాలు చొప్పున కొంత పన్ను చెల్లించాలి. 150 మైళ్ళకు మించిన దూరంనుంచి వచ్చేవారు రెట్టింపు రేట్లు చెల్లించాలి. మూడునుంచి పన్నెండు సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలకు సగం రేట్లు వసూలు చేస్తారు.

ఇలా వసూలుచేసిన సొమ్మును ఆయా యాత్రా స్థలాలలోని స్థానిక సంస్థలు యాత్రికులకు అదనంగా ఆరోగ్య సౌకర్యాలు వగైరాలు కల్గించడానికి వినియోగిస్తారు.

పశ్చిమ అల్జీరియాలో సంఘర్షణలు

అల్జీర్స్, జూన్ 18—పశ్చిమ అల్జీరియా [illegible] సంఘర్షణలలో 26 మంది అల్జీరియన్ తిరుగుబాటుదారులు నిహతులై, 37 మంది ఖైదీలుగా పట్టుబడ్డారని ఫ్రెంచి సైనిక వర్గాలవారు నేడు అన్నారు.

పాకిస్తాన్‌లో అమెరికా కొత్త రాయబారి లాంగ్లీ

జులై మధ్యలో కరాచీ వస్తారట

వాషింగ్టన్, జూన్ 17—అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ నేడు పాకిస్తాన్‌లో కొత్త రాయబారిగా నియమించిన జేమ్సు ఎం. లాంగ్లీకి కొత్త అధికార పత్రాలు ఇస్తూ, అమెరికా—పాకిస్తానుల మధ్యగల స్నేహపూర్వకమైన సన్నిహిత సంబంధాలను పేర్కొన్నారు.

జులై నెల మధ్యలో తాను పాకిస్తాన్ వెళ్ళగలననుకొంటున్నట్టు కొత్త రాయబారి లాంగ్లీ చెప్పారు. కరాచీలో అమెరికా రాయబారి పదవికి రాజీనామా ఇచ్చిన హోరేస్ ఎ. హిల్‌డ్రెత్ స్థానే ఆయన రాయబార పదవి స్వీకరిస్తారు.

దొంగచాటుగా వచ్చిన ఇద్దరు పాకిస్తాన్ దుండగుల కాల్చివేత

ఫజిల్కా (ఇండో—పాక్ సరిహద్దు), జూన్ 18— పాకిస్తాన్ పౌరులని భావించబడుతున్న ఇద్దరు దుండగులు దొంగచాటుగా నిన్నరాత్రి ఇండియన్ ప్రాంతానికి వచ్చి భావల్పూర్ (పశ్చిమ పాకిస్తాన్) ప్రాంతంలోకి జారుకుంటుండగా, సరిహద్దులోని పంజాబు (ఇండియా) పోలీసులు వారిని ఎదిరించినప్పుడు తుపాకి పోరు జరిగింది.

ఇండియా పోలీసులు ఎదిరించగానే పాకిస్తానీలు ఇండియా ప్రాంతంలోని రూప్ నగర్ కాపలా తానాకు సమీపంలోని ఒక గ్రామంనుంచి సరిహద్దుకు 500 గజాల లోపుగా కాల్పులు సాగించారు. ఇండియా పోలీసులు ఎదురు కాల్పులు సాగించగా వారు నిహతులయారు. [illegible] వారి వద్ద 2,100 ఇండియా కరెన్సీ, నాటుపిస్తోళ్లు, తూటాలు దొరికాయి.

ద్వితీయ ప్రణాళిక లక్ష్యం అమెరికా నమూనా సంఘమట

డాక్టర్ లోహియా విమర్శ

కరూర్, జూన్ 16—సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ఈ నెల 14 వ తేదీన పట్టణ సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, విప్లవానికి విభేదాలేమీ లేవని, ఉత్తరాది దక్షిణాది విభేదం అర్థం లేనిదని, ఉత్తరాపథం దక్షిణాపథంనుంచి కళ సంస్కృతులను వేర్పుకోవాలని అన్నారు.

డాక్టర్ లోహియా ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విమర్శిస్తూ, ద్వితీయ ప్రణాళిక గ్రామ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచడానికిమారు మనదేశ ప్రజలు ఆర్థిక పరిస్థితులకు సంబంధంలేని అమెరికా నమూనా సంఘాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నాడు.

ఆయన భూమి సంస్కరణలను తీవ్రంగా విమర్శిస్తూ, ప్రభుత్వం నిషేధాత్మకమైన విధానంద్వారా భూస్వాములకూ, రైతులకూమధ్య విద్వేషం కలిగిస్తుందని అన్నాడు. తను దేశం మొత్తంమీద జరుపనున్న సత్యాగ్రహాన్ని ప్రజలు హృదయపూర్వకంగా సమర్థించాలని కోరాడు.

నాజర్‌కు ఐసెన్‌హోవర్ సందేశం

వాషింగ్టన్, జూన్ 18—ఈజిప్టు జాతీయ దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రెసిడెంట్ నాజర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని అందజేశాడు.

ఈజిప్టుకు రష్యన్ జలాంతర్గాములు

కయిరో, జూన్ 18—ఈజిప్టు రష్యానుంచి కొన్న మూడు జలాంతర్గాములు ఈజిప్షియన్ నౌకాదళాన్ని చేరుకొన్నవని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ తెలుపుతూవుంది.

జోర్డాన్ పార్లమెంటు

మూడు నెలల రద్దుకు ప్రభుత్వం ఉత్తరువు

అమ్మాన్, జూన్ 18—

జోర్డాన్ మంత్రివర్గం నేటి రాత్రి మూడు నెలలవరకు పార్లమెంటును రద్దు చేసింది. రద్దు చేసిన కారణాన్ని మంత్రివర్గం వివరించలేదు కూడా.

మంత్రివర్గం నేడు జరిపిన అత్యవసర సమావేశానికి హుస్సేన్‌రాజు అధ్యక్షత వహించాడు. మంత్రివర్గం నేటి సాయంకాలం ప్రభుత్వ భవనంలో తిరిగి సమావేశం జరిపింది.

ఇది ముఖ్య సమావేశమని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ఉపప్రధాని, విదేశాంగ మంత్రియైన సమీర్ రిఫాయ్ మంత్రివర్గం సమావేశానంతరం ఒక ప్రకటన చేస్తూ గెజెట్‌లో అధికారపూర్వకంగా ప్రకటించబడినది మొదలు మూడు నెలల వరకు పార్లమెంటు సమావేశాన్ని రద్దు చెయ్యాలనే నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదించిందని అన్నాడు.

జోర్డాన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి మరి రెండు సైనిక న్యాయస్థానాలను ఏర్పా చెయ్యడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించిందని శ్రీ రిఫాయ్ అన్నాడు.

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రథమముగా స్థాపించబడిన సంస్థ).

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2	అమరావతి రోడ్డు, గుంటూరు
ప్రారంభం: 15-6-57	ప్రారంభం: 10-6-57

ఎస్.ఎస్.ఎల్.సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్స్‌తోసహా చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- మొదలు రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ స్వయంగా సహాయపడును. మా కాలేజిలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో వున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడా చదువవచ్చును. ప్రాస్పెక్టసుకు రు. 1/-మనీ యార్డరు పై చిరునామాలలో దేనికైన పంపవచ్చును.

తాతినేని సూర్యనారాయణరావు, C. E. A. M. I. E. ప్రిన్సిపాల్.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగ్‌లో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు సెప్టెంబ[illegible]కు చేర్పు ఈకోర్సును ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని) స్వయంగా హాజరయిగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ ట్రెయినింగు ఏర్పాటు చేయబడును. హాస్టలుకలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు ఒకరూపాయి మనీయార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మనీయార్డరుకూపనులో మీ పేరు, అడ్రసు పెద్దఅక్షరాలలో వ్రాయండి.

Principal, Madras College of Engineering,
97, Swaminaicken Street, Chintadripet, Madras-2.
సి. జి. బిందు మాధవరావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్
కాలేజి **24-6-57** తేదీన తిరిగి తెరువబడును.

BANARAS MATRIC

వయః పరిమితి లేదు. స్కూల్ సర్టిఫికెట్ అక్కరలేదు. లెక్కలు విడువవచ్చును. 4 వ ఫారం Standard కలవారు చేరవచ్చును.

ANDHRA MATRIC

ఇంగ్లీషు తప్ప తక్కిన సబ్జక్టులు తెలుగులో చదివి పరీక్ష తెలుగులో వ్రాయవచ్చును. 4 వ ఫారం Standard కలవారు చేరవచ్చును.

సమక్షమునగాని, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పరీక్షలో జయమున కుత్తరువాదము. అతిసమర్థులు, అనుభవజ్ఞులును 60 మంది అధ్యాపకులు. ఆదర్శనీయమగు హాస్టల్.

పూర్తి వివరములకు 40 న.పై. స్టాంపులతో వ్రాయవలయును.

MURTHY'S TUTORIAL INSTITUTE,
Luz, Mylapore, Madras-4.

ప్రవేశ పరీక్షలు

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు యాజమాన్యమున నున్న అన్ని సెకండరీ పాఠశాలలలోను ఈ సంవత్సరము క్రొత్తగా ఒకటవ ఫారములో చేరదలచు విద్యార్థులందరకును 25-6-57 వ తేదీన తెలుగు, జనరల్ నాలెడ్జిలోను, 26-6-57వ తేదీన లెక్కలలోను ఉదయం 10 గం॥ నుండి ప్రవేశ పరీక్షలు జరుపబడును. ఈ సంవత్సరము ఈ ప్రవేశ పరీక్షలు తప్ప మరి రెండవసారి పరీక్షలు జరుపబడవు.

అనుమోలు వెంకటప్పయ్య,
సెక్రటరీ, పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు,
కామన్ ఎగ్జామినేషన్ బోర్డు, కొవ్వూరు.

JHANKAR



ఝున్ కార్
మోడల్ న్యూ పాపులర్
5 వాల్వులు 3 బ్యాండ్సు
ఏసి. ఏసి/డిసి & డ్రై బ్యాటరీ
కొయ్య పెట్టె.
ధర రు. 195/- నికరం.
దక్షిణ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జే-ఓ-ఫోన్ కంపెనీ,
13, మింట్ వీధి, మద్రాసు-3.

నాగార్జున సాగర్ ఎడమకాల్వ
టెండరు నోటీసు

ఎడమ కాల్వ 7, 8, 9, 10, 15 మైళ్లలో త్రవ్వకాలకు గాను టెండర్లు ది. 20-6-57న స్వీకరింపబడునని మొదట తెలియజేయబడినది. కాని ఈ తేదీ వాయిదా వేయబడినది. కాగా టెండర్లు ఈ క్రింద సంతకం చేసిన వారు 1957, జూలై 3వ తేదీ సాయంత్రం 3 గంటలకు స్వీకరిస్తారు.

(సం.) ఎం. రంగస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ సర్కిల్.

సంగ్రహ ప్రకటనలు

పబ్లిక్ నోటీసు

(1) కొప్పారం లక్ష్మీనారాయణ చెట్టియార్, (2) సుంకు అశ్వర్థ నారాయణయ్య చెట్టియార్, (3) టి. వెంకటరాయ చెట్టియార్ గార్లతో బంగారపేట యందు ఏర్పడిన మెసర్సు శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ పార్టనర్ షిప్ వ్యాపారము, శ్రీ సుంకు అశ్వర్థ నారాయణయ్య చెట్టియార్ పేర కొప్పారం లక్ష్మీనారాయణ చెట్టియార్ తన పార్టనర్ షిప్ హక్కులను సంక్రమింప చేసినందున 5—6—57 తేదీన డిసాల్వు చేయబడింది. అందువల్ల ఫరంయొక్క ప్రస్తుతపు పార్టనర్సులో (1) సుంకు అశ్వర్థ నారాయణయ్య చెట్టియార్, (2) టి. వెంకటరాయ చెట్టియార్ చేరివున్నారు. ఈ ఫరములో శ్రీ కొప్పారం లక్ష్మీనారాయణ చెట్టియార్‌కు ఎట్టి హక్కు లేదని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

(సం) (1) సుంకు అశ్వర్థ నారాయణయ్య చెట్టియార్.
(సం)(2) టి. వెంకటరాయ చెట్టియార్.
పార్టనర్లు.
శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ, బంగారపేట.

"ఫ్లూ" నివారణకు మందు బిళ్లలు

ఇండియాకు ఇటలీ కంపెనీచే సహాయం

మద్రాసు, జూన్ 18—ఇండియాలో ఇన్‌ఫ్లుయెంజా—నిమోనియా వ్యాధిని నివారించడానికి దాదాపు 20,000 రూపాయల విలువగల అంబ్రా-సీంత్ బిళ్లలను (క్యాప్సూల్సు) 10,000 దాకా లెపెటిట్ ఎస్. పి. ఏ., మిలాన్, (ఇటలీ) కంపెనీ తరఫున రాన్‌బాక్సీ అండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ భాయ్ మోహన్‌సింగ్ (న్యూఢిల్లీ) విరాళ మిచ్చారు.

ఈ బహుమతి ఇండియా ప్రభుత్వం ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్‌కు జూన్ 15వ తేదీన సమర్పింపబడింది.

ప్రావిడెంటు ఫండు పథకం మరికొన్ని పరిశ్రమలకు వర్తింపు

న్యూఢిల్లీ, జూన్ 18—ప్రావిడెంటు ఫండు చట్టాన్ని మరికొన్ని రసాయనిక పరిశ్రమలకు కూడా వర్తింప జేయడంతో జూలై 31 వ తేదీనుంచి దేశంలోని 3,600 మంది కార్మికులకు కొత్తగా ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు సమకూరగలవని నేడొక అధికార ప్రకటన జరిగింది. ఈ కార్మికులు, యజమానులు కలిసి 97,000 రూపాయల వరకు ఈ నిధికి జమ కట్టగలరట. 1952 నవంబరు నుంచి అమలులో వున్న ప్రావిడెంటు ఫండు పథకం దేశంలోని ఆరు రకాల పరిశ్రమలకు వర్తింపజేయబడింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 20, గురువారం

భావ స్వాతంత్ర్యం

దౌర్జన్యంగా అమెరికన్ ప్రభుత్వాన్ని కూలతోయడానికి కుట్ర పన్నినారన్న నేరంపై (జుల్మానాలతో సహా) దీర్ఘ కారాగార శిక్షలు విధించబడిన 14 మంది అమెరికన్ కమ్యూనిస్టు నాయకులలో ఐదుగురిపై శిక్షలను రద్దు పరిచి, తొమ్మిది మంది విషయంలో పునర్విచారణకు ఉత్తరువు చెయ్యడంలో అమెరికా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడిన అమెరికన్ సంప్రదాయాలను సముద్ధరించడమే కాకుండా, భావ స్వాతంత్ర్య రక్షణ విషయంలో న్యాయస్థానాల ప్రతిష్ఠను కూడా కాపాడింది.

కమ్యూనిస్టు సిద్ధాంతాలలో విశ్వాసం కలవారిని, లేదా కమ్యూనిస్టులుగా అనుమానించబడినవారిని విచారించడంలో అమెరికన్ సెనెటర్ల సంఘం అవలంబించిన విధానాలను సుప్రీంకోర్టు ఆక్షేపించింది. విచారణ నిర్వహణలో సెనెటర్ల సంఘం అనుసరించిన పద్ధతి రాజ్యాంగ నిబద్ధమైన వాక్స్వాతంత్ర్యానికి తగు రక్షణ చేకూర్చడం లేదని ప్రధాన న్యాయమూర్తి ఎరల్ వారన్ అభిప్రాయం వెలిబుచ్చాడు.

తక్కిన దేశాలలోకంటె అమెరికాలో కమ్యూనిస్టు సిద్ధాంతాలపట్ల, విధానాలపట్ల ఎక్కువ వైరుధ్యం—వైరుధ్యమే కాదు, తీవ్రఅసహనం — వ్యాపించిన మాట వాస్తవమే. ఆ అసహనాన్ని మరింత ప్రబలంచేసి చివరకు ప్రజల వాక్స్వాతంత్ర్యానికే ప్రమాదం తెచ్చిపెట్టిన వారిలో ఇటీవలనే గతించిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు సెనెటర్ జోసెఫ్ మెకార్థీ ముఖ్యుడు.

సెనెటర్ల విచారణ సంఘాధ్యక్షుడుగా మెకార్థీ అనుసరించిన కఠిన పద్ధతులవల్ల అమెరికాలో ప్రభుత్వ వర్గాలలో నేమి, ఇతర పౌరులలో నేమి ధీమంతులనేకులు తీవ్ర మనోవ్యధలకు లోనైనారు. ఎందరో నిరపరాధులు దుస్సహబాధల ననుభవించారు. ప్రజల దేశభక్తిని పరీక్షించడంలో మెకార్థీ అవలంబించిన దారుణ విధానాల వల్ల తుదకు ఆంగ్ల భాషలో "మెకార్థీజం" అన్న కొత్త పదమే వాడుకలోకి వచ్చింది.

ఈజిప్టులో కెనడా రాయబారి హెర్బర్ట్ నార్మన్ సుమారు రెండు నెలల క్రిందట కయిరో నగరంలో ఏడంతస్థుల మేడపై నుంచి కిందికి దూకి బలవంతంగా ప్రాణత్యాగం చేసుకోడానికి "నీవు కమ్యూనిస్టువు" అంటూ అమెరికాలో ఆయనపై కొనసాగించబడిన విపరీత దుష్ప్రచారమే కారణం.

అంతే కాదు; నిన్న కాక మొన్న కాలిఫోర్నియాలో డాక్టర్ విలియం షెర్‌వుడ్ అనే ప్రముఖ వైజ్ఞానికుడు కూడా మానసికవ్యధకు తాళలేకనే బలవన్మరణం పాలైనాడు. గతించిన అయిదారేళ్లలో అమెరికాలో ఇట్టి సంఘటనలు ఎన్నో జరిగాయి.

14 మంది కమ్యూనిస్టుల విషయంలో మొన్న అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల, పై తీర్పు సందర్భంలో న్యాయమూర్తులు వెల్లడించిన అభిప్రాయాల మూలంగా, సెనెట్ సంఘం అనుసరిస్తున్న సంకుచిత విధానాలనూ, వానివల్ల ప్రజాస్వామిక సూత్రాలకు జరుగుతున్న అపచారాన్ని అమెరికన్ ప్రజలు గమనించగలరనే విశ్వసిస్తున్నాము.

సమష్టి క్షేమాన్ని సాధించాలన్న కమ్యూనిస్టు సిద్ధాంతం నిరాక్షేపణీయమే. అయితే, వ్యక్తి స్వాతంత్ర్యం సమష్టి శ్రేయోసాధనకు విరుద్ధం కాదు. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని బలిఇవ్వకుండా పై రెంటిని సమన్వయించి సమతా సూత్రంపై శ్రేయోరాజ్యాన్ని స్థాపించడమే ప్రజాస్వామిక సోషలిజం పరమలక్ష్యం.

ప్రజాస్వామ్య వాదులే కాదు, చివరకు కాచి వడపోసిన కమ్యూనిస్టులు సయితం భావ స్వాతంత్ర్యం విలువను గ్రహించగలుగుతున్నారనడానికి చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ మావో సె-టుంగ్ గత ఫిబ్రవరిలో చేసిన దీర్ఘోపన్యాసంలో "నూరు పువ్వులు వికసించాలి; నూరు భావాలు వ్యక్తం కావాలి" అన్న సూత్రాన్ని ప్రతిపాదించడమే ప్రబల నిదర్శనం.

"సిద్ధాంతాలకు సంబంధించిన వివాదాలను, లేదా ఉచితానుచితాలను నిర్ణయించవలసిన సమస్యలను ప్రభుత్వం ఉత్తరువుల ద్వారా కాని, నిర్బంధ చర్యల మూలంగా కాని పరిష్కరించడానికి యత్నించడం నిరుపయోగమే కాకుండా హానికరం కాగలదు" అని పై సందర్భంలో నే మావో ప్రకటించడం విశేషం.

కమ్యూనిస్టులు గ్రహించజాలిన ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని ప్రజాస్వామికానికి పెట్టని కోటగా పేరొందిన అమెరికా అనుసరించలేదా?

ఇండో-నేపాల్ వాణిజ్య సంధిలో సవరణలు

జులై 1 నుంచి అమలు

ఖట్మండూ, జూన్ 19—ఇండియా, నేపాల్ వాణిజ్య సంధిలో ఉభయ ప్రభుత్వాలూ ఆమోదించిన మార్పులపై ఈ నెలలో సంతకాలు జరుగుతాయి. జులై 1వ తేదీ నుంచి ఇవి అమలులోకి వస్తాయి. ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ ప్రతినిధివర్గం ఇటీవల ఖట్మండూకు వచ్చినప్పుడు ఈ మార్పులు చర్చించబడ్డాయి.

ఈ సవరణలలో ఒకదాని ప్రకారం నేపాల్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం కంట్రోలు అవసరం లేకనే ఇండియా స్టేట్ బ్యాంకిలో ప్రత్యేకమైన విదేశీ మారకం ఖాతా వుండగలదు.

నేపాల్ ఆర్థిక మంత్రి సర్దార్ గాంగ్ మాన్‌సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, జులై 1వ తేదీకి ఉన్న కొద్దిపాటి మొత్తంతోనే కొత్త ఖాతా ప్రారంభించదలచామని, ఈ మార్పులు, సవరణలు వచ్చే నెలనుంచి అమలు కావడానికి ఈ నెలలో సకాలంలో ఒడంబడికపై సంతకాలు జరుగుతాయని ఆశిస్తున్నానని అన్నాడు.

ఒడంబడికలో జరిగిన మరొక ముఖ్యమైన సవరణ ఇండియా ప్రభుత్వం విధించిన షరతులు తొలగడమని. దీనివల్ల నేపాల్ ప్రభుత్వం ఇండియా ఎగుమతి దిగుమతులపై పన్ను విధించే అధికారం వుందని అన్నాడు. ఈ షరతు నుంచి నేపాల్ విముక్తి చెందినమీదట తన ఎగుమతి దిగుమతులకు లాభదాయకమైన పన్ను విధించుకొనడానికి అవకాశం వుందని అన్నాడు. నేపాల్ సరాసరి ఇతర దేశాలతో విదేశీ వాణిజ్యం సాగించడానికి అవకాశం వుండగలదని అన్నాడు.

ప్రస్తుతం నేపాల్‌కు కావలసిన విదేశీ మారకద్రవ్యాన్ని ఇండియా ప్రభుత్వమే సరఫరా చేస్తున్నది.

పంజాబులో జాగీర్లు రద్దు

అసెంబ్లీలో బిల్లు ఆమోదం

చండీఘర్, జూన్ 17—పంజాబులోని మత, ధర్మ సంస్థలు మినహా, మిగిలిన ముహాఫీలు (ఈనాములు) జాగీర్లు కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి అధికార మిచ్చిన బిల్లును ఆమోదించిన తరువాత పంజాబు అసెంబ్లీ ఉభయ సభల సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడింది. జాగీర్దార్లకు చెల్లించవలసిన మొత్తాన్ని నష్ట పరిహారం ఇరవై సంవత్సరాలలోగా చెల్లించడానికి ఈ బిల్లులో ఏర్పాటు జరిగింది. కొన్ని జాగీర్లకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం లేదని కూడా రెవిన్యూ మంత్రి గ్యానీ కర్తార్ సింగ్ అసెంబ్లీలో చెప్పారు. పంజాబు మొత్తంమీద 13,868 జాగీర్లున్నాయి.

న్యూఢిల్లీ, జూన్ 18—[illegible] ఏడాది కాలానికి కొంత మొత్తం [illegible] డిపాజిట్ చేయడానికి వ్యవధిని ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించినట్లు ఇండియా ప్రభుత్వం నేడొక అధికార ప్రకటన చేసింది.



కొత్త పన్నులకు నిరసనగా రాజాజీ సత్యాగ్రహం ప్రారంభించి అరెస్టుకావాలని సోషలిస్ట్ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా సేలం సభలో అభ్యర్థించారు

అధికోత్పత్తి కృషిలో పారిశ్రామికుల పాత్ర

బెంగుళూరు సభలో మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వివరణ

బెంగుళూరు, జూన్ 18—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిచ్చట మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు గవర్నమెంటు ప్రణాళికలను గురించి ఆందోళన చెందకుండా, తమ పరిశ్రమలలో శక్తికొలది హెచ్చు ఉత్పత్తిని కొనసాగిస్తూ వుండాలని కోరారు.

కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ కంపెనీలో ట్రాన్స్‌ఫార్మర్ల భాగం విస్తరణకు మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ప్రారంభోత్సవం చేస్తూ దేశం అభివృద్ధి అనేది యిక నెమ్మదిగా జరగడానికి వీలులేదన్నారు. ప్రజలు కోరుతున్న వానిని సాధ్యమైనంత తక్కువ కాలంలో వేగంగా ఉత్పత్తి చేయనప్పుడు, ప్రజలకు సంతృప్తిని కలిగించడం చాలా కష్టం కాగలదని కూడా అన్నారు.

దేశంలో పెట్టుబడులకు, విదేశ కరెన్సీ నిల్వలకు సంబంధించిన చిక్కులు కొన్ని వున్నమాట నిజమని, వానికి ప్రభుత్వం కారణమని కొందరు విమర్శిస్తున్నారని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సందర్భంలో వివరించారు. ప్రతి రంగంలోను శక్తికి మించిన విస్తరణ జరిగిందని చెబుతూ భారీ పరిశ్రమలు మాత్రం శక్తికి మించినంతగా అభివృద్ధి చెందవలసిందేనని, అవి లేకపోతే దేశానికి సంపదలు అనేవి సమకూరవని అన్నారు.

సంపద అనేది అభివృద్ధి చెందినప్పుడు, కేవలం ప్రయివేటు లాభంగా మాత్రమే అది వుండిపోరాదని, అందరి సంక్షేమంకోసం అది సమానంగా సంపిణీ జరగడం అవసరమని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ నొక్కి వక్కాణించారు. దేశంలో వాంఛనీయమైన మార్పులను శాంతియుతంగాను, నచ్చజెప్పడం ద్వారాను సాధించాలని కూడా ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి అభివృద్ధికి అనువగు పరిస్థితులు దేశంలో కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వంమీదను ప్రయివేటు రంగంమీదను సమానంగా కలదని పారిశ్రామికులకు గుర్తు చేశారు. కిర్లోస్కర్ ఫ్యాక్టరీ సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతున్నందుకు అభినందించారు.

ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ గుర్జర్ మంత్రికి స్వాగతం చెప్పారు. ఫ్యాక్టరీలో తయారైన యంత్రాలు వగైరాలతో ఈ సందర్భంలోనే చక్కని ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్‌వారికి శ్రీ మొరార్జీ సలహా

"లోపాలు తెలుసుకుని ప్రతిక్రియకు పూనుకోవాలి"

బెంగుళూరు, జూన్ 18—యూనియన్ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, సమైక్యంతో పని చేయడం నేర్చుకోవాలని, తమ ప్రధానమైన లోపాలను గుర్తించి, వాటికి వెంటనే నిర్భయంగా ప్రతిక్రియ చేయాలని సలహా ఇచ్చారు.

"కాంగ్రెస్ సంస్థ నేడు చిక్కులలో పడుతున్నది. ఈ చిక్కులన్నీ కాంగ్రెస్ స్వయంగా చేసుకున్నవే. వీటి కారణంగానే మనం ప్రజలను ముందులాగా కాంగ్రెస్‌వైపు ఆకర్షించుకోలేక పోతున్నాము. అన్ని ప్రదేశ్ కాంగ్రెస్‌ల విషయంలోను యిది యథార్థం. చిక్కులు ప్రతిచోట ఒకే విధంగా వున్నాయి. ఈ చిక్కులు పెరుగు [illegible] ప్రధానమైనవి. మనం మన ప్రధాన లోపాన్ని గుర్తించకపోతే, నాటి ప్రతిక్రియను కనుగొనలేము. కనుగొన్న తర్వాత కూడా ఖచ్చితంగా దానిని అమలు పరపలేము" అంటూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాంగ్రెస్ తన లోపాలను గ్రహించినా, ప్రతి వ్యక్తి తన లోపాన్నింకా గ్రహించలేదు. కాంగ్రెస్‌వారు ఏ రంగంలో—శాసన సభలోనో, స్థానిక ప్రభుత్వ సంస్థలలోనో, కాంగ్రెస్ కమిటీలలోనో—ఎక్కడ ఉన్నా [illegible] కాంగ్రెస్‌వారి [illegible] కాంగ్రెస్‌వారు గాంధీజీ నిర్వహించిన సిద్ధాంతాలకు కట్టుబడి వుండాలని కోరుతున్నాను."

వాసుపిళ్లే మరణశిక్ష తగ్గింపు సంభవం

త్వరలో ఇండియా ప్రెసిడెంట్ ఉత్తరువు

న్యూఢిల్లీ, జూన్ 18—కేరళంలో ఒక కాంగ్రెస్ కార్యకర్తను హత్య చేసిన ఆరోపణపై కొంతకాలం క్రితం మరణదండన విధించబడిన వాసుపిళ్ళేను కనికరించవలసిందిగా కేరళ ప్రభుత్వం అభ్యర్థించడం కారణంగా ఆయన మరణశిక్షను తగ్గిస్తూ ఇండియా ప్రెసిడెంట్ త్వరలో ఉత్తరువులు జారీ చేయనున్నారని తెలుస్తున్నది.

ఈ విషయం ప్రస్తుతం నైనిటాల్‌లో వున్న హోం శాఖా మంత్రి పండిట్ పంత్ తీవ్ర పరిశీలనలో వుందని తెలుస్తున్నది. శిక్ష తగ్గింపు మంజూరు కావచ్చుననే అందరు భావిస్తున్నారు.

ఈ శిక్ష తగ్గింపు విషయమై త్వరలో నిర్ణయించడానికి యూనియన్ ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని తిరువేండ్రంనుంచి ఇక్కడికి ఏకధారగా వార్తలు వస్తున్నాయి. ప్రెసిడెంట్ కనికరించకపోయే పక్షంలో ఈ నెల 21వ తేదీన వాసుపిళ్లే ఉరితీయబడుతాడని ఈ వార్తలు సూచించడం నిరాధారమని, అలాటి తేదీ నిర్ణయానికి అవకాశం లేదని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు. ప్రెసిడెంట్ కనికరించడం నిరాకరించే పక్షంలో మూడు వారాల తర్వాతనే ఉరిశిక్ష అమలు పరచవలసి వుండడం మామూలు.

ప్రెసిడెంట్ నిర్ణయం జరిగేవరకు ఎలాటి ఊహాపోహలు ఉచితం కాదని యూనియన్ ప్రభుత్వం కేరళ ప్రభుత్వానికి ఈ వారం వర్తమానం పంపిందట.

మే 21వ తేదీన హోం శాఖ మంత్రి లోకసభలో ప్రసంగిస్తూ, ఇండియా ప్రెసిడెంట్‌కు కనికరపు దరఖాస్తు పెట్టుకున్నవారి మరణశిక్షను తగ్గించడానికి కేరళ ప్రభుత్వానికి అధికారం లేదని స్పష్టపరచడం పాఠకులకు విదితమే. కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారానికి వచ్చినమీదట 10 మంది మరణశిక్షను తగ్గిస్తూ ఉత్తరువుచేసింది. ఈ పదిమందిలో ఒకడు వాసుపిళ్లే. ఇంతకు ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాసుపిళ్లే మరణశిక్ష తగ్గించాలనే పిటిషన్‌ను తోసేవేసింది. తర్వాత ప్రెసిడెంట్‌కు కనికరించాలనే దరఖాస్తు పంపబడింది. కాని, ప్రెసిడెంట్ కూడా నిరాకరించారని తెలుస్తున్నది. కాని, ఈ నిర్ణయం కేరళ ప్రభుత్వానికి అందజేసే లోపుగానే కమ్యూనిస్టులు అధికారానికి వచ్చి, ఖైదీల ఉరిశిక్షను తగ్గించారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇటీవల నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీవచ్చినప్పుడు యూనియన్ హోం శాఖా మంత్రిని కలుసుకోగా, ఆయన రాజ్యాంగ పరిస్థితిని వివరించినమీదట, కేరళ ముఖ్యమంత్రి వాసుపిళ్లేను కూడా కనికరించాలని కోరుతూ కొత్తగా మరొక దరఖాస్తు పంపాడు. ఈ దరఖాస్తుపై ప్రెసిడెంట్ నిర్ణయం జరగవలసి వుంది.

అమెరికన్ నౌకలచే 'రాకెట్' ప్రయోగం

దక్షిణ చైనా సముద్రంలో

హాంకాంగ్, జూన్ 19—అమెరికా సప్తమ నౌకాదళం 'రెగ్యులస్' అనే రేడియో తరంగ చోదితమైన రాకెట్ బాంబును దక్షిణ చైనా సముద్రంలో 'హెలెనా' అనే పతాక నౌకనుంచి నిన్న ప్రయోగించిందని "న్యూచైనా న్యూస్ ఏజెన్సీ" ప్రకటించింది.

సప్తమ నౌకాదళం బహిరంగంగా రాకెట్ విన్యాసం జరుపడానికి ఇదే మొదలని ఈ ప్రకటన తెలుపుతున్నది.

సప్తమ నౌకాదళం క్రిందటి వారంలో దక్షిణ చైనా సముద్రానికి తన నౌకలను పంపిందని, దానివిమానాలు క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని శ్వాటో ప్రాంతంపై "పొట్టుకు వచ్చిన" వని "న్యూచైనా న్యూస్ ఏజెన్సీ" అన్నది.

"రెగ్యులస్" రాకెట్ బాంబు 1950 లో భూమిమీదనుంచే ప్రయోగించబడేది. దీని నిడివి 32 అడుగులు. 51 అంగుళాల వలయం కల ఈ రాకెట్ 1954 లో ప్రయోగించబడినప్పుడు కొన్ని వందల మైళ్ల దూరం వెళ్లినదట.

జోహాన్స్‌బర్గ్, జూన్ 18— దక్షిణాఫ్రికా లోని కొన్ని ప్రాంతాలలో వేసిన మంచుల ఫలితంగా ఏడుగురు మరణించారని తెలుస్తున్నది. జోహాన్స్‌బర్గ్, డర్బన్‌ల మధ్య టెలిఫోన్ సౌకర్యాలు దాకపోకలు నిలిచిపోయినవి.

కేరళ అసెంబ్లీలో ప్రభుత్వానికి మరొక విజయం

పరిశ్రమల పద్దుపై కోత తీర్మానం వోటింగులో 17 వోట్ల మెజారిటీ

తిరువేండ్రం, జూన్ 18—నేడు కేరళ ప్రభుత్వం అసెంబ్లీ వోటింగులో మరొక విజయం సంపాదించింది. పరిశ్రమల పద్దుపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పౌల్ ప్రతిపాదించిన కోత తీర్మానంపై పోలింగ్ జరగగా 17 వోట్ల మెజారిటీతో ప్రభుత్వం గెలిచింది. కోత తీర్మానం వోడిపోయింది.

కోతతీర్మానానికి అనుకూలంగా 47 వోట్లు, ప్రతికూలంగా 64 వోట్లు వచ్చాయి. నామినేట్ చేయబడిన ఆంగ్లో-ఇండియన్ సభ్యుడు శ్రీ క్రజ్, స్వతంత్ర సభ్యుడు శ్రీ ఉమేష్ రావ్ తటస్థంగా వున్నారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నారాయణ కురుప్ ముస్లిం లీగ్ సభ్యుడు శ్రీ ఎ. పి. యు. కాగర్ కుట్టి సహా ప్రతిపాదించిన రెండు కోతతీర్మానాలు చేతులెత్తడం ద్వారా తోసివేయబడ్డాయి.

పరిశ్రమ ఖాతాకింద 1,13,24,800 రూపాయల డిమాండు ఆమోదించబడింది.

కోత తీర్మానాలపై జరిగిన చర్చలకు పరిశ్రమ శాఖామంత్రి శ్రీ కె. పి. గోపాలన్ సమాధానం చెబుతూ, కేరళ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోగలదని హామీ యిచ్చాడు.

రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ప్రారంభించడం విషయమై ప్రభుత్వం వెలుపలి పారిశ్రామికులతో సంప్రతింపులు జరుపుతున్నదని, ఈ సంప్రతింపుల ఫలితంగా కొన్ని కొత్త పరిశ్రమలు స్థాపించే అవకాశం కనిపిస్తున్నదని అన్నాడు.

రాష్ట్రంలో ఖాదీపరిశ్రమను ఆయన ప్రస్తావించి, మలబారులోని పాయ్యన్నూరులో ఒక అద్దకం, రంగుల కార్ఖానాను నెలకొల్పదలచామని, తిరువేండ్రం, కోయిలాన్ జిల్లాలలో చెరి ఒక అద్దకం కేంద్రాన్ని, తిరువేండ్రం జిల్లాలో ఒక కేలెండరింగ్ యంత్రాన్ని నెలకొల్పదలచామన్నారు.

కేరళలో నౌకా నిర్మాణ కేంద్రం స్థాపించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని, జులై నెలలో కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్రం స్థలాన్ని పరిశీలించడానికి వస్తుందని అన్నాడు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అమ్మతమీనన్ 78 లక్షల 84 వేల రూపాయల వ్యవసాయపు పద్దుపై చర్చలకు సమాధానం చెబుతూ, రైతుల ఋణభార విమోచనానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రశ్నల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, కేరళ రాజధాని మార్పును గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదన్నాడు.

ఇటలీలో కొత్త మంత్రివర్గం స్థాపన

సీనార్ ఫాన్ ఫానీకి ప్రెసిడెంట్ ఆదేశం

రోమ్, జూన్ 18—ఇటలీలో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రెసిడెంట్ గియోవన్నీ గ్రోంచీ నేడు క్రిస్టియన్ డెమోక్రాట్ పార్టీ నాయకుడు అమిన్‌టోర్ ఫాన్ ఫానీకి ఆదేశించాడు.

పది సంవత్సరాల పాటు ఇటలీని పాలించిన నాలుగు పార్టీల మంత్రివర్గాన్ని పునరుద్ధరిస్తానని సీనార్ ఫాన్ ఫానీ అన్నాడు.

ఇటలీలో యిక పది మాసాలలో కొత్త ఎన్నికలు జరగవలసివున్నందున యిప్పుడు ఏర్పడే కొత్త ప్రభుత్వం ఆపద్ధర్మ ప్రభుత్వంగానే వ్యవహరించగలదు.

రాయపూర్, జూన్ 17—కేంద్ర సమాచార మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉక్కు ఫ్యాక్టరీ [illegible] దండం తగదన్నారు.

ప్రధాని నెహ్రూకు ఫిన్లెండ్ స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

దూషణ భాషణాయి రెండూ కూడా లభించాయి."

సోషలిస్టు పత్రిక "సుమోమెన్ సోషియాలి-డెమొక్రాటి" ఇలా అంది.

"తక్కిన నార్డిక్ దేశాల వలెనే ఫిన్లెండ్ కూడా ఇండియాకు సుపరిచితమే. నెహ్రూ అనేక విషయాలలో తన దేశానికి నార్డిక్ దేశాలను ఒరవడిగా వినియోగించుకున్నాడు. ఈ కారణంగా ఇక్కడకు ఆయన రాక మనకు అత్యంత హర్షదాయకం కాగలదు."

కమ్యూనిస్టు పత్రిక "కాన్సాన్ ఉటిసెట్" ఇలా వ్రాసింది.

"ఫిన్లెండ్ ఇండియాలు ఒకదాని కొకటి భౌతికంగా చాలా దూరంగా వున్నవి. అయినప్పటికీ ప్రపంచశాంతి పరిరక్షణ అనే ఏకైక లక్ష్యాన్ని సాధించడానికి కంకణం కట్టుకొని కృషి చేస్తున్నందున అవి అత్యంత సన్నిహితమైనవి. ఈ విషయంలో నెహ్రూ అపారమైన పలుకుబడిని గడించుకొన్నాడు. అందుచేతనే ఆయనకు మనం మరింత ఆప్యాయంగా స్వాగత మిస్తున్నాము."

ఆయుధ విసర్జన సమస్య

ఏ చిన్న చర్యనైనా హర్షించగలనని ప్రధాని నెహ్రూ ప్రకటన

కోపెన్‌హాగన్, జూన్ 18—ప్రపంచ పరిమితంగానైనా ఆయుధ విసర్జనకు ఏ చిన్న చర్య తీసుకోబడినప్పటికీ అది తనకు సమ్మతమే కాగలదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ఆయుధవిసర్జనకు తాను పూర్తిగా సుముఖుడననీ, అయితే, ఆ లక్ష్య సాధనలోగల చిక్కులు తనకు తెలియకపోలేదని, అందుచేత తక్షణం సమగ్రమైన, సంపూర్ణమైన ఆయుధ విసర్జన జరిగితీరాలని తాను హఠాత్తుగా సూచించజాలననీ ఆయన పేర్కొన్నారు. ఆయుధ విసర్జన సందర్భంగా ఏ చిన్న చర్య తీసుకోబడినప్పటికీ, అది ఉద్రిక్తత తగ్గడానికి ఉపయోగపడగలదనీ, ఆ తరువాత పై చర్యను తీసుకోవచ్చునని ఆయనవివరించారు.

పండిట్ నెహ్రూ అనేక విషయాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

ఇండియా ఎంతటి వ్యయప్రయాసలకైనా వోర్చి తన పంచవర్ష ప్రణాళికను పూర్తిగా అమలుజరపడానికి కంకణం కట్టుకున్నదనీ, అందుచేతనే తమ ఆర్థిక మంత్రి ధైర్యంచేసి అన్నివర్గాల ప్రజలపైన అదనపు పన్నులను విధించాడనీ ఆయన తెలియజేశారు.

కాశ్మీర్‌ను గురించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"కాశ్మీర్ సమస్యను గురించి అనేక విధములైన అపోహలు వున్నవి. దానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులు ఇవి: కాశ్మీర్ రాజ్యాంగ రీత్యా, న్యాయశాస్త్ర సమ్మతంగా ఇండియాలో విలీనమైంది. కాశ్మీర్ విలీనకరణను దాని మహారాజా మాత్రమేకాక, కాశ్మీర్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహత్తర ప్రజా సంస్థ కూడా పూర్తిగా బలపరిచింది. కాగా, కాశ్మీర్‌పై దండయాత్ర జరిపి పాకిస్తాన్ దురాక్రమణకు ఒడిగట్టింది. ఆ దురాక్రమణ ఇప్పటికీ కొనసాగుతూనే వున్నది కూడా."

పశ్చిమ ఆసియా ప్రజలలోను, ఆసియా ఆఫ్రికా ఖండాలలోని తక్కిన దేశాల ప్రజలలోను కూడా జాతీయ చైతన్యం, సాంఘికాభ్యుదయ సాధనేచ్ఛ వెల్లివిరుస్తున్నవని, ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనకపోవడమే జాతీయత అని వారి తాత్పర్యమనీ, పశ్చిమఆసియా దేశాలలో కమ్యూనిజం ప్రవేశిస్తున్నదని కొందరు అంటున్నారని, నిజానికి కమ్యూనిజంకు పశ్చిమ ఆసియా దేశాలు వున్నంత దూరంగా ప్రపంచంలో మరే దేశాలు లేవని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

డెన్మార్క్‌లో తన పర్యటనానుభవాలను [illegible] దేశంగా ఎవరికైనా ఆనందాశ్చర్యాలను కలిగించక మానదని ఆయన అన్నారు.

రాష్ట్రానికి గిడ్డంగుల కార్పొరేషన్

సెప్టెంబరు నాటికి స్థాపన

హైదరాబాదు, జూన్ 19—కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్, నేడిచ్చట ప్రభుత్వ ప్రతినిధులను, సహకార సంఘాల ప్రతినిధులను కలుసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో 15 లక్షల రూపాయల ప్రారంభపు పెట్టుబడిలో గిడ్డంగుల కార్పొరేషన్ స్థాపించడానికి సంబంధించిన సమస్యలపై సమాలోచనలు జరిపారు.

ఈ కార్పొరేషన్ బహుశా సెప్టెంబరు నాటికి ఏర్పాటు కావచ్చునని తెలుస్తున్నది.

1956—57 నుంచి రాష్ట్రంలో సహకార రంగంలో జరిగిన కృషికూడా ఈ సమావేశంలో పరిశీలన జరిగింది. మార్కెటింగు, ప్రాసెసింగు సొసైటీలను సరైన పద్ధతులలో ఏర్పాటు చేయడాన్ని గురించి కూడా చర్చించారు.

కేంద్రం చేసిన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గిడ్డంగుల కార్పొరేషన్ స్థాపన జరుగుతుంది. దీనికి పెట్టుబడి 15 లక్షల రూపాయలు. దీనిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెరి సగం వాటా వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధి ఒకరు దీనిని గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పుడున్న గిడ్డంగులకు పెద్దమొత్తం కట్టి, రాష్ట్రప్రభుత్వం వంతు వాటా ధనం కింద దానిని జమకడతా రన్నారు.

ఈ కార్పొరేషన్ నిర్వహణకు సంబంధించిన నిబంధనావళిని రాష్ట్రప్రభుత్వం సిద్ధపరుస్తున్నదట.

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారు, సహకార మంత్రి శ్రీ మొహిదీననవాజ్ జంగ్, తదితర అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.

యం.ఏ.,బి.ఒ.యల్. పరీక్షా ఫలితాలు

ఉస్మానియా యూనివర్శిటీ యాజమాన్యాన

హైదరాబాద్, జూన్ 19—ఉస్మానియా విశ్వ విద్యాలయం యాజమాన్యాన 1957వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన యం. ఏ. డిగ్రీ పరీక్షలలో (ఉర్దూ, కన్నడ, జాగ్రఫీ) దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది.

యం. ఏ. (ఫైనల్)

ఉర్దూ: యోగ్యత ననుసరించి ఫస్ట్ క్లాసు రోల్ నెంబరు—297 296
థర్డ్ క్లాస్ 298
కన్నడ—యోగ్యత ననుసరించి ఫస్ట్ క్లాసు రోల్ నెంబరు. 303 304 301.
థర్డ్ క్లాస్—రోల్ నెంబరు. 302
జాగ్రఫీ: యోగ్యత ననుసరించి ఫస్ట్‌క్లాస్—రోల్ నెంబరు—405 406 407 404 403.
యోగ్యత ననుసరించి సెకండ్ క్లాస్—రోల్ నెంబర్లు—398 నుంచి 402 వరకు, 408.
థర్డ్‌క్లాస్—రోల్ నెంబరు 409.

యం. ఏ. (ప్రీవియస్)

కన్నడ—రోల్ నెంబర్లు 104 నుంచి 107 వరకు 109 110 113.
జాగ్రఫీ—రోల్ నెంబర్లు—245 నుంచి 256 258 260.

బి. ఒ. యల్. పరీక్షా ఫలితాలు

సంస్కృతంలో బి. ఒ. యల్. పరీక్షలోను, సంస్కృతంలోను, తెలుగులోను డిప్లమా ఒ. యల్. పరీక్షలోను, సంస్కృతం, తెలుగు, హిందీ ఉర్దూలలో ఎంట్రెన్సు పరీక్షలలోను దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఒ. యల్. (సంస్కృతం)—రోల్ నెంబర్ల క్రమంలో సెకండ్‌క్లాసు—5 6 9 12.
థర్డ్‌క్లాసు—రోల్ నెంబర్లు—1 నుంచి 4 వరకు, 7.
10 వ నెంబరు విద్యార్థి గ్రూపులు 1, 2 లో ఉత్తీర్ణుడైనాడు.
డిప్లమా హారిజెంటల్ టెర్నింగ్ సంస్కృతం—రోల్ నెంబర్లు వరుస ప్రకారం సెకండ్‌క్లాసు 3 4 6 12 13.
రోల్ నెంబర్లు క్రమంలో థర్డ్‌క్లాస్—రోల్ నెంబర్లు—1 2 7 9.
10 11 నెంబర్లుగల వారు పరీక్ష పూర్తి చేశారు.

డిప్లమా ఒ. యల్. (తెలుగు)
ఫస్ట్‌క్లాసు—27.
సెకండ్‌క్లాసు—22 నుంచి 24 వరకు, 28 31 32 34 36.
థర్డ్‌క్లాసు—17 33 35.
క్రింది నెంబర్లుగల విద్యార్థులు గ్రూపు "యస్"లో ఉత్తీర్ణులైనారు.
18—హిందీ, సంస్కృతం.
26—సంస్కృతం, సాహిత్యం.
30—హిందీ, సంస్కృతం.

ఎంట్రెన్సు టెస్ట్

దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు హారిజెంటల్ టైటిల్స్ ఎంట్రెన్స్ టెస్ట్, సంస్కృతంలో ఉత్తీర్ణులైనారు.
1 6 8, 9 నుంచి 12 వరకు 17 18 26 27.
తెలుగులో 33 36 37, 39 నుంచి 4[illegible] వరకు, 49 నుంచి 53 వరకు 55 58 నుంచి 60 వరకు 62 64 65 6768 70 నుంచి 79 వరకు 81 82.
హిందీలో 83 85 నుంచి 96 వరకు 98 నుంచి 102 వరకు 105 107 110 నుంచి 113 వరకు.
ఉర్దూ 117 నుంచి 120 వరకు 122 123 నుంచి 125 వరకు 127 నుంచి 129 వరకు 131 నుంచి 135 వరకు.

రాజమహేంద్రవరం, జూన్ 15—పెదమల్లు [illegible] గంగరాజు అనే 18 సంవత్సరాల యువకుడు 12 వ తేదీన గోదావరినదిలో బ్రిడ్జి వద్ద స్నానం చేస్తూ ప్రవాహవశాత్తు మునిగిపోయి మరణించాడు. ఇతడు వైశ్య కులస్థుడనీ, అయిదవఫారం ప్యాసయినాడనీ తెలుస్తోంది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఆంధ్రా టెక్నికల్ కాలేజి

…టాకీస్ ఎదుట, గాంధీనగరం, విజయవాడ 2. …సస్ మరియు డ్రాఫ్ట్స్‌మన్‌లకు కావలసిన …ర్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు …ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి …డి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 …వి తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ …కి వ్రాయుము.

…గ్రాఫ్ సిగ్నలర్స్, వైర్లెస్ ఆపరేటర్స్, …యో సర్వీసింగ్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్స్ …లకు అభ్యర్థులు కావలెను. (గవర్నమెంటు …చే రికగ్నైజు కాబడిన సంస్థ) ప్రాస్పెక్టస్ …కు 25 నయాపైసల స్టాంపులతో …యుండి. ప్రిన్సిపాల్, రాయల్ టెలిగ్రాఫ్ వైర్లెస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, …మాల్ పేట, వేపేరి, మద్రాసు-7.

ఏజంట్లు కావలెను

…గా దిగుమతి చేసిన మా గ్యారంటీ స్విస్ జర్మన్ రిస్టు వాచీలకు, టైంపీసులకు, గడి… రములకు మంచి కమిషన్‌మీద …ర్లు బుక్ చేయడానికి ఏజంట్లు కావలెను.

వివరములకు:
VIJAYARAJAN WATCH Co.
P. B. 3068, BOMBAY-3

కావలెను

…కృష్ణ గీర్వాణ పాఠశాలకు సంస్కృత ప్రవేశ (…trance) మరియు హైయ్యర్ (గ్రేడునందు …ర్ణశైశ ఉపాధ్యాయులు కావలెను. రాదల వారు తమ దరఖాస్తులను 30—6—57 లోగా పంపుకొనుము, దరఖాస్తు నకలును …స్పెక్టరు ఆఫ్ ఓరియంటల్ స్కూల్సు, …ాడకు నహా పంపవలయును.

వామా యెరికలయ్య, మేనేజరు,
…శ్రీ కృష్ణ గీర్వాణ పాఠశాల, ప్రొద్దుటూరు.

…పై జలలో నల్లరాయి (Granite Store) …గా సప్లయి చేయగల నమ్మకమైన వారు …లెను. కనీసపు ధరలు, రాయి పుటక మొద …ర పూర్తి వివరాలతో వ్రాయండి. బాక్స్ 273 కేర్ ఆఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు.

…ప్పు కత్తిరింపులు వేలం నోటీసు

…మ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా ద్వారకా …మల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంక …శ్వరస్వామివారికి 1367 వ ఫసలీలో యాత్రి …చే సమర్పింపబడు కొప్పు కత్తిరింపులు తమ …చేసుకొనుటకుగాను ది 15-7-57 తేదీన …ధ్యాహ్నము 2 గం॥ల నుండి దేవస్థానం …ంలో బహిరంగముగా వేలం పాటపాడబడును …వ్యాపారస్థులు మొదలగు వారెల్లరు వచ్చి పాడుకొనవలసినదిగా కోరబడుచున్నారు. వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొన వచ్చును.

వంకాయలపాటి సత్యనారాయణమూర్తి,
ఇన్‌ఛార్జి మేనేజరు,
దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

వెండి బంగారములు వేలం నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా ద్వారకా తిరుమల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి డిబ్బిలో నిలువయున్న బంగారము సుమారు తు 57-6-0 లు తూకము గల వస్తువులున్నూ, వెండి సుమారు తు. 2925-4-0 తూకముగల వస్తువులున్నూ, రాగి, లక్కతోసహా ది 14-7-57 తేదీన మధ్యాహ్నము 2 గం॥ల నుండి శ్రీ స్వామివారి డిబ్బి మండపంవద్ద బహిరంగముగా వేలం వేయబడును గాన భక్తులు, వ్యాపారస్థులు మొదలగువారు వచ్చి వేలంపాట పాడుకొనవలసినదిగా కోరబడుచున్నారు. పాట నిబంధనలు వగైరా దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వంకాయలపాటి సత్యనారాయణమూర్తి,
ఇన్‌ఛార్జి మేనేజరు,
దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

వేలం నోటీసు

తూర్పు గోదావరి జిల్లాలో, కోటిపల్లి పిరవల్లిపాలెం, చింతలలంక గ్రామములలోయున్న శ్రీ విజయనగరం మహారాజావారి వేలం లంకలు ఒక సంవత్సరమునకు 1367 వ ఫసలీకి, ఏకసాలు వాను ఆక్యుపెన్సీలీజులు 1957 వ సం. జూలై నెల 8 వ తేదీన పగలు 11 గంటలకు కోటిపల్లి పి. డబ్ల్యు. డి. ఇంస్పెక్షను బంగళాలో వేలం వేయబడును.

వేలం షరతులున్నూ, వేలంకుయున్న … వివరములున్నూ, కోటిపల్లి లంకల రివెన్యూ ఇన్‌స్పెక్టరు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

( ) సి. లక్ష్మీనారాయణశాస్త్రి, ఎం.ఏ. …రు, జాయింటు ఫ్యామిలీ ప్రాపర్టీస్ ఆఫ్ రాజా సాహెబు ఆఫ్ విజయనగరం,
క్యాంపు: విజయనగరం, 28-5-57.

నోటీసు

ఇందుమూలముగ తెలియపరచునది చిత్తూరు జిల్లా తిరుపతి నం. 209 వీధి యుండిన కార్లు వెంకటరాజు …యుడు కుమారుడు శ్రీ కె. ఏ. రాధాకృష్ణన్ ఏజన్సీ జాబితానుండి ఇదివరకే తొలగింప…ను. మా ఫరమునకు ఆర్డర్లు సంపాదించుటకు ఆయనకు అధికారం లేదు. ఎవరైన ఆయన ద్వారా మాకు ఆర్డర్లు ఇచ్చేయెడల అది వారి స్వంత బాధ్యతమీద చేసినను రగును. వాటికి ఫరం ఎట్టి బాధ్యత వహింపదు.

శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, …
…

అమెరికా కాంగ్రెస్ దర్యాప్తు సంఘం పద్ధతులు

—సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నిశిత విమర్శ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూయార్క్, జూన్ 18— సెనెట్ అమెరికా వ్యతిరేక చర్యల దర్యాప్తు సంఘం తన విచారణలను సాగించే పద్ధతిని అమెరికా సుప్రీమ్‌కోర్టు నిన్న తీవ్రంగా విమర్శించింది.

సంఘం ప్రస్తుతం తన దర్యాప్తుకు అనుసరిస్తున్న విధానం రాజ్యాంగరీత్యా ప్రజలకుగల వాక్స్వాతంత్ర్యాధికారానికి తగినంత రక్షలను సమకూర్చలేదని అమెరికా ప్రధాన న్యాయమూర్తి ఎరల్ వారెన్ అన్నాడు.

విచారణలు జరిపించడానికి కాంగ్రెస్‌కు గల అధికారానికి పరిమితి వున్నప్పటికీ చాలా ఎక్కువనే ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికన్ ప్రభుత్వంపై కుట్ర పన్నినట్లు నేడు ఆరోపించబడిన అయిదుగురు కమ్యూనిస్టు నాయకుల విడుదలకు సుప్రీం కోర్టు నిన్న ఉత్తరువు చేసింది.

1954 ఏప్రిల్‌లో అమెరికా వ్యతిరేక చర్యల దర్యాప్తు సంఘంముందు యునైటెడ్ ఆటో వర్కర్స్ యూనియన్ సంస్థాపకుడు శ్రీ వాట్కిన్స్ విచారణలో కొందరి పేర్లు వెల్లడించడానికి నిరాకరించినందుకు ఏడాది జైలు శిక్ష, 500 డాలర్ల జరిమానా విధించబడింది.

విదేశాంగ కార్యాలయంలోని చైనా వ్యవహారాల నిపుణుడు శ్రీ జాన్ స్టువార్ట్ సర్విస్ తన ఉద్యోగంనుంచి అక్రమంగా తొలగించబడ్డాడని కూడా సుప్రీంకోర్టు నిర్ణయించింది.

దేశ శ్రేయస్సు నిమిత్తం తన కివ్వబడిన అధికారాల దృష్ట్యా అప్పట్లో విదేశాంగ మంత్రిగా వున్న శ్రీ డీన్ ఆచెసన్ శ్రీ జాన్ స్టువార్ట్ సర్విస్‌ను పనినుంచి తొలగించాడు.

సినీతార మెర్లిన్ మన్రో భర్త ఆర్థర్ మిల్లర్ కూడా శ్రీ వాట్కిన్స్ వైఖరినే అనుసరించినందుకు శిక్షించబడ్డాడు.

సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా శ్రీ మిల్లర్‌కు విధించబడ్డ శిక్ష యిప్పుడు రద్దు కాగలదు. ఏమైనప్పటికీ సుప్రీంకోర్టు కొత్త రూలింగు పరంగా శ్రీ మిల్లర్ అప్పీలు చెయ్యవచ్చు.

అమెరికన్ ప్రజా జీవనానికి సంబంధించిన ముఖ్య నిర్ణయాలు నేడు ప్రజలు అనుకొంటున్నట్లు వైట్‌హౌస్‌నుంచి గాని, కాంగ్రెస్‌నుంచి గాని రావడం లేదు. అమెరికన్ సుప్రీంకోర్టులోని తొమ్మండుగురు న్యాయమూర్తులనుంచే వస్తున్నవి.

అమెరికా రాజ్యాంగం ప్రతి వ్యక్తికీ తగు రక్షణలను సమకూర్చుతున్నదని సుప్రీంకోర్టు పదే పదే ప్రజలను హెచ్చరించడమే గాక తన తీర్పు ప్రభావం అమెరికన్ ప్రజా జీవనంపై విస్తృతంగా ప్రసరించేటట్లు చేసుకొన్నది.

డాక్టర్ విలియం షెర్వుడ్ దుర్మరణం

ప్రసిద్ధ అమెరికన్ రసాయన శాస్త్రవేత్త

మాంటెరి, (కాలిఫోర్నియా) జూన్ 15— ప్రఖ్యాత అమెరికన్ రసాయన శాస్త్రవేత్త డాక్టర్ విలియం షెర్వుడ్ ఆదివారం నాడు విషం త్రాగి మరణించిన తరువాత ఆయన సతి బార్బరా షెర్వుడ్ సతి ఒక ప్రకటన చేస్తూ అమెరికా వ్యతిరేక చర్యల సంఘం పెట్టిన "హింస" ఫలితంగానే తన భర్త మరణించాడని అన్నది. డబ్బు ఇబ్బందులలో తాపత్రయ పడుతున్న తన భర్త ఈ సంఘంముందు తాను నిలిచి సాక్ష్యం ఇవ్వడంవల్ల కలిగే ప్రచారంతో తన పేరు దెబ్బతినగలదని ఎంతో భయపడ్డాడని, సంఘం తనకోసం ఎందుకు 'సమన్సు' పంపిందో ఆయనకు తెలియదని ఆమె అన్నది.

అమెరికా వ్యతిరేక చర్యల సంఘంవల్ల తన ప్రాణానికి, జీవనానికి ముప్పు వచ్చిందని, వచ్చే కొలది సంవత్సరాలలో పరిశోధనలలో మునిగి తేలాలని కోరుకొంటున్న తాను జైలులో మగ్గవలసి వస్తుందని ఆయన వ్రాసిన ఒక లేఖ ఇంటిలో కనుపించింది.

రాచపుండుకు, కొన్ని గుండె జబ్బులకు, మధ్య గల దైహిక సాన్నిహిత్యాన్ని కనుగొన్న ధీశాలి అని ఆయన సహచరులు ప్రశంసిస్తారు.

కెనడాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

గవర్నర్-జనరల్ ఆహ్వానానికి జాన్ డైఫెన్ బేకర్ సమ్మతి

అట్టావా, జూన్ 17— ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు శ్రీ జాన్ డిఫెన్ బేకర్ నేడు కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందన్న గవర్నర్ జనరల్ ఆహ్వానాన్ని అంగీకరించాడని ప్రభుత్వ భవనంనుంచి ప్రకటించబడింది.

కొత్త మంత్రివర్గం ఈ సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చెయ్యగలదని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

దీనికి ముందు ప్రభుత్వ భవనం ఒక ప్రకటన చేస్తూ శ్రీ లూయీ సెంట్ లారెంట్ తన ప్రధాని పదవికి రాజీనామాను గవర్నర్ జనరల్‌కు అందజేశాడని గవర్నర్-జనరల్ దానిని ఆమోదించాడని అన్నది.

శ్రీ సెంట్ లారెంట్ ఆ తర్వాత ఒక ప్రకటన చేస్తూ తాను తన సహచరులు సర్వవిధాల సహకరించగలమని అన్నాడు.

…, జూన్ 18— సిమ్లా, ఆగ్రా, … ప్రాంతాలలోని … …

ఇండియాలో కాశ్మీర్ ప్రవేశం

ఒత్తిడి పెట్టడం జరగలేదని రష్యాకు త్వరలో వెళ్ళనున్న లంక రాయబారి ప్రకటన

శ్రీనగర్, జూన్ 18— సోవియట్ యూనియన్‌లో లంకరాయబారిగా నియమించబడిన డాక్టర్ జి. పి. మలలశేకర నిన్న రాత్రి ఇక్కడ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ ఇండియాలో కాశ్మీర్ ప్రవేశాన్ని పునర్విచారించవలసిందిగా కాశ్మీర్ ప్రజలను ఎవరూ నిర్బంధించడం లేదని తాను అభిప్రాయపడుతున్నానని అన్నాడు.

"నాకు తెలిసినంతవరకు ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని సమర్థించవలసిందని కాని, వద్దని కాని ఎవరూ కాశ్మీర్ ప్రజలను నిర్బంధించడంలేదు. ఈ విషయంలో కాశ్మీర్ ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుందనే నేను భావిస్తున్నాను" అని అన్నాడు.

కాశ్మీర్ సమస్యను రాజనీతిజ్ఞతతో పరిష్కరించడం సాధ్యమని భావిస్తున్నానని, ఈ విధంగా పరిష్కారం కావడం పెక్కు పర్యాల దూషణకు పాత్ర మౌతున్న భారతదేశం ప్రతిష్ఠకే కారణం కాగలదని అన్నాడు. కాశ్మీర్ సమస్య అన్ని రకాల అంతర్జాతీయ మహాసభలలోను ప్రస్తావించబడుతున్నదని, ఇది అశాంతిని రేకెత్తిస్తున్నదని అన్నాడు.

కాశ్మీర్‌లో అభివృద్ధికి కావలసిన గర్భిత శక్తులు అపారంగా వున్నవని, కల్పనా కలితమైన పథకాలతో కాశ్మీర్‌ను స్విట్జర్లాండ్‌గా చేయవచ్చునని అన్నాడు.

సోవియట్ ప్రభుత్వం నిరాయుధీకరణకు నూతనంగా ప్రతిపాదించిన సూచనలను శ్రీ మలలశేకర ప్రస్తావిస్తూ, ఈ సూచనలు చేయడంలో రష్యా చిత్తశుద్ధి కనిపిస్తున్నదని, రష్యాకు ఈ విషయంలో విశ్వాసం వుంటే ఇతర దేశాలు కూడా చిత్తశుద్ధితో నిరాయుధీకరణను నమ్ముతాయని, రష్యా, ఇప్పటి సూచనలకన్న ముందడుగు వేయగలదని అన్నాడు.

ప్రాచ్య పాశ్చాత్య రాజ్యకూటాలు పరస్పరం అనుమానంతో చూచుకుంటున్నప్పటికీ, రెండూ శాంతినే వాంఛిస్తున్నాయని, కనుక నిరాయుధీకరణకు, అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి తగ్గించడానికి చాలా అవకాశం వుందని అన్నాడు.

ఇండియా—లంక సమస్య

లంక భారతీయుల సమస్యను ఆయన ప్రస్తావించి, ఈ సమస్య స్వార్థపరులైన రాజనీతిజ్ఞులు సృష్టించినదేనన్నాడు. భారత, లంకల సంబంధ బాంధవ్యాలు సామరస్యపూర్వకంగా వున్నవని, పరస్పర గౌరవ సద్భావాలు కలవని అన్నాడు. ఈ అనుకూల పరిస్థితిలో ఈ సమస్యపై ఒడంబడిక అసంభవం కాదన్నాడు.

సమితి సైనికులచే ఇద్దరు అరబ్‌లపై కాల్పులు

గాజా సరిహద్దు ప్రాంతంలో

కయిరో, జూన్ 18— ఈజిప్టులోని మిత్ర రాజ్యసమితి అత్యవసర సైనిక దళ ప్రధాన కార్యాలయం నేడు ఒక ప్రకటన చేస్తూ, గాజాలోని యుద్ధ విరమణ రేఖవైపు చొచ్చుకు వచ్చిన అరబ్‌లలో ఇద్దరిని సమితి సైనికులు పరిమార్చి, ఒకనిని ఖైదీగా పట్టుకొన్నారని అన్నది. ఈ చర్య డేనిష్. నార్వీజియన్ పటాలంచే గైకొనబడినదట.

ఈ పటాలం యుద్ధ విరమణ రేఖవైపు వచ్చిన ఆరుగురు అరబ్‌లను సవాల్ చెయ్యగా, వారు మీదికి వచ్చి, ఒక వాకును కూడా వినరడంతో సమితి గస్తీదళం కాల్పులు జరిపిందని, ఇద్దరు అరబ్‌లు నిహతులై, ఒకరు పట్టుపడ్డారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఇద్దరు లెబనీస్ మంత్రుల రాజీనామా

ఎన్నికలలో చూసిన దారుణ పరిస్థితి పట్ల నిరసనగా

బీరూట్, జూన్ 17— లెబనాన్‌లో జనరల్ ఎన్నికల మూలంగా ఏర్పడ్డ 'దారుణ పరిస్థితి' పట్ల నిరసనగా యిద్దరు మంత్రులు నేడు రాజీనామా యిచ్చినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది.

వీరిలో ఒకరు శ్రీ మహమ్మద్ అలీబైహూం, మరొకరు డాక్టర్ జోసెఫ్ హిట్టీ, ఇద్దరు ప్రతిపక్షానికి చెందినవారు. ఎన్నికలు న్యాయంగా జరిగేటట్లు చూడవలసిందని కోరుతూ ప్రభుత్వం వీరిని మంత్రులుగా నియమించింది.

లెబనాన్‌లో ఎన్నికల పేరున యిప్పటికి 40 మంది ప్రాణాలు పోగొట్టుకొన్నారని వీరు ఆరోపించారు. ప్రభుత్వం ఈ సంఖ్య చాలా తక్కువ అని అంది.

మనీలా సంధిలో బర్మా చేరబోదట

బర్మా ఉప ప్రధాని ఉ బా స్వే ప్రకటన

హాంగ్‌కాంగ్, జూన్ 19— బర్మా ఆగ్నేయ ఆసియా రక్షణ సంధిలో ఎప్పటికీ చేరబోదని బర్మీస్ ఉప ప్రధాని ఉబాస్వే నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పాడు.

బర్మా, మలయా, సింగపూర్‌లలో పర్యటన సందర్భంగా యిక్కడకు వచ్చిన బర్మా ఉప ప్రధాని "ఉద్రిక్తతకు కారణం కాగల సైనిక సంధులకు మేము వ్యతిరేకులలో" అని కూడా అన్నాడు.

న్యూఢిల్లీ, జూన్ 18— ఔరంగాబాద్-మన్మాడు మధ్యవున్న మీటర్‌గేజ్ రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్పు చేయడం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో సాధ్యపడదనే అభిప్రాయాన్ని రైల్వే బోర్డువారు వ్యక్తం చేశారు.

జోర్డాన్‌కు ఇరాక్ ఆర్థిక సహాయం

తొలి వాయిదాగా 2,50,000 పౌనుల చెల్లింపు

అమ్మాన్, జూన్ 18— జోర్డాన్ ఖానిజ వనరుల ప్రాజెక్టు క్రింద, ఆర్థిక సహాయ కార్యక్రమం క్రింద ఇరాక్ నిన్న జోర్డాన్‌కు 2,50,000 స్టర్లింగ్ మొదటి వాయిదాగా అప్పు యిచ్చింది.

డెడ్‌సీలోని ఖనిజాలను వెలికితీసే నిమిత్తం తలపెట్టిన ప్రాజెక్టు క్రింద తన వంతుకు 6 25,000 పౌనులు, ఆర్థిక సహాయం క్రింద పది లక్షలు స్టర్లింగ్ యివ్వడానికి ఇరాక్ వాగ్దానం చేసింది. మిగిలిన మొత్తం జోర్డాన్ ప్రభుత్వం కోరినప్పుడు వాయిదాల రూపంలో చెల్లించబడగలదట.

బ్రిటన్‌లో శ్రీ భాభా పర్యటన

భారతీయ అణుశక్తి వైజ్ఞానికుడు

లండన్, జూన్ 17— భారతీయ అణుశాస్త్రవేత్త శ్రీ ఆర్. సి. హెచ్. భాభా బ్రిటన్‌లోని అణుశక్తి కేంద్రాలను, పరిశోధన కేంద్రాలను దర్శించే నిమిత్తం నేడు యిక్కడకు వచ్చారు. ప్రముఖ బ్రిటిష్ అణు—విజ్ఞానికులను కూడా వీరు కలుసుకొని 15 రోజులకు పిమ్మట ఇండియాకు తిరిగి వస్తారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో మంత్రివర్గ పునఃస్థాపన: సుహ్రావర్దీ వైముఖ్యం

కరాచీ, జూన్ 18— పశ్చిమ పాకిస్తాన్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు డాక్టర్ ఖాన్ సాహెబ్‌తో పాక్ ప్రధాని సుహ్రావర్దీ నేడు రెండున్నర గంటలపాటు చర్చలు జరిపిన సందర్భంలో కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ పాకిస్తాన్‌లో మంత్రివర్గాన్ని పునరుద్ధరించే పరిస్థితిలో లేదని తెలిపినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పశ్చిమ పాకిస్తాన్‌లో గడచిన మార్చి 22 వ తేదీన రాజ్యాంగం రద్దు చేయబడింది. ఈ రద్దు వచ్చే సెప్టెంబర్ 21 వ తేదీ వరకు అమలులో వుంటుంది.

డాక్టర్ ఖాన్ సాహెబ్ నాయకత్వంలో వున్న రిపబ్లికన్ పార్టీకి గడచిన … సమావేశంలో మెజారిటీ లేకపోయింది. ముస్లిం లీగ్, నేషనల్ పార్టీ ఉమ్మడిగా తమకు మెజారిటీ వుందని ప్రకటించాయి. కాని, కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు మంత్రివర్గం స్థాపించడానికి అవకాశమివ్వక రాజ్యాంగం రద్దు చేసింది.

ఈ లోగా రిపబ్లికన్ పార్టీ నుంచి ఒకరిద్దరు వైదొలగి ముస్లిం లీగ్‌లోను, అవామీ లీగ్‌లోను చేరడంతో రిపబ్లికన్ పార్టీ బలం మరింత తగ్గింది. రిపబ్లికన్ పార్టీలోని అత్యధిక సంఖ్యాకులు అవామీలీగ్‌లో చేరడానికి సుహ్రావర్దీతో సంప్రతింపులు జరుపుతున్నారు.

డాక్టర్ ఖాన్‌సాహెబ్ రాజకీయాల నుంచి వైదొలగడానికి నిర్ణయించుకున్నాడు. కాని, ప్రముఖులైన రిపబ్లికన్ పార్టీ నాయకుల బలవంతంమీద కరాచీకి వచ్చి, మరల తన పార్టీ మంత్రివర్గాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు. శ్రీ సుహ్రావర్దీ … ఉన్నాడు.

"నూరు పువ్వులు వికసించాలి, నూరు భావాలు ప్రభవించాలి"

చైనా విధానంపై మావోసే-టుంగ్ వివరణ

పెకింగ్, జూన్ 18— చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ మావో సే-టుంగ్ గత ఫిబ్రవరిలో ప్రభుత్వ విధానాన్ని వివరించే ముఖ్యమైన ఉపన్యాసం చేస్తూ ప్రజల మధ్య ఏర్పడే అభిప్రాయ భేదాలను ప్రజాస్వామిక నిర్ణయాల మూలంగానే పరిపరిష్కరించాలన్న సూత్రాన్ని ప్రకటించాడు.

కొన్ని విషయాలు అదనంగా చేర్చబడిన పిమ్మట నేడు ప్రచురింపబడిన ఈ 15 000 పదాల ఉపన్యాసంలోను మావోసే-టుంగ్ "నూరు పుష్పాలు వికసించనీయండి—నూరు భావాలు ప్రభవించనీయండి" అని పేర్కొన్నాడు.

విపరీతమైన వైరుధ్యాలతోను, వర్గ పోరాటంతోను కూడుకొన్న కాపిటలిస్టు వ్యవస్థలు గల విభేదాలకు, పరస్పర వైరుధ్యం లేకపోయినా సోషలిస్టు వ్యవస్థలో గల విభేదాలకు గల వ్యత్యాసాన్ని ఆయన వివరించాడు.

న్యూ చైనా న్యూస్ ఏజన్సీ ఆయన ఇంకా ఈవిధంగా అన్నాడని తెలుపుతూ వుంది:

"మా దేశం ఇప్పు డున్నంతగా ఇదివరలో ఎన్నడూ సమైక్యమై వుండలేదు. అలా అని మా సంఘ వ్యవస్థలో ఎలాంటి విభేదాలు లేవని భావించరాదు.

"చైనాలో కార్మిక, బూర్జువా వర్గాలకు మధ్యవర్గ పోరాటం జరుగుతూ వుంది. అయితే, తగినంత జాగ్రత్తతో వ్యవహరించి ఈ విరుద్ధ వాతావరణాన్ని శాంతియుత మార్గాలద్వారా అనుకూలం కావించవచ్చు.

"చైనా ప్రజాస్వామిక నియంతృత్వ దేశం. ఇది నిర్దిష్టంగా కొంతకాలంపాటు భూస్వాములకు, బూర్జువా ధనిక వర్గాలకు వోటుహక్కు, వాక్స్వాతంత్ర్యం లేకుండానే చెయ్యవలసివుంది. విద్రోహక శక్తులనుంచి, విదేశాల దురాక్రమణనుంచి కూడా దేశాన్ని కాపాడవలసి వుంది.

"సిద్ధాంతాలకు సంబంధించిన వివాదాలను ప్రభుత్వం తన ఉత్తరువులద్వారాగాని, ఒత్తిడి ద్వారాగాని పరిష్కరించడానికి యత్నించడం ప్రయోజనకరం కాకపోవడమే గాక హానికరంగా కూడా పరిణమించగలదు."

మావోసే—టుంగ్ ప్రసంగంలోని తొలి విభాగానికి 'రెండు వైరుధ్యాలు' అని శీర్షిక పెట్టబడింది. మిగిలిన 11 విభాగాలు దేశంలోని ప్రతిఘాత విప్లవ నిర్మూలనకు వ్యవసాయ సహకారం, పరిశ్రమలు, వ్యాపారస్థులు, మేధావులు, జాతీయ మైనారిటీలు, నూరు పూవులు పూచి నూరు భావాలు ప్రభవించడం, దీర్ఘకాలిక సహజీవనం మున్నగు వాటికి సంబంధించినవి.

ద్వివిధ వైరుధ్యాలను గురించి మావోసే—టుంగ్ ఇలా అన్నాడు:

"ఇప్పుడున్నంతగా మాదేశం లోగడ ఎన్నడూ ఏకమై వుండలేదు. అలా అని మా సంఘ వ్యవస్థలో విభేదాలు లేవని భావించరాదు. రెండు తరహాల సాంఘిక వైరుధ్యాలను ఎదుర్కొంటున్నాము. మాకు, శత్రువుకు మధ్య గల వైరుధ్యాలు కొన్ని—మా ప్రజలలోనే గల విభేదాలు కొన్ని. ఈ రెండింటి తరహాయే వేరు.

"సోషలిస్టు వ్యవస్థను మేమునిర్మించుకొంటున్న ఈ ఘట్టంలో సోషలిస్టు పునర్నిర్మాణాన్ని సమర్థించే వారంతా ప్రజలు. సోషలిస్టు విప్లవాన్ని వ్యతిరేకించి సోషలిస్టు పునర్నిర్మాణ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు ప్రజావిరోధులు.

"మాకు, మా శత్రువుకు మధ్య గల విభేదాలు వైరుధ్యంతో కూడుకొన్నవి. ప్రజలలో కార్మిక వర్గాల మధ్య గల విభేదాలు వైరుధ్య రహిత మైనవి.

"ప్రభుత్వం పూర్తిగా ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. వారి శ్రేయస్సుకే కృషి చేస్తుంది—అయితే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కొన్ని విభేదాలున్నవి. ఈ విభేదాలు ప్రజాస్వామిక, కేపిటలిస్టు వ్యవస్థలమధ్య నాయకత్వం వహించేవారికి—వహించబడినవారికి మధ్య ఏర్పడేవి. ప్రజలతో తమకు గల సంబంధాల సందర్భంగా అనుసరించబడే నిరంకుశ విధానాల మూలంగా ఉత్పన్న మయ్యేవి.

"మా దేశంలో కార్మిక వర్గాలకు, జాతీయ బూర్జువా వర్గాలకు మధ్యగల వైరుధ్యం ప్రజలకు సంబంధించినది. వీరి మధ్య సాగే వర్గ పోరాటం—ప్రజలలో ప్రజలకే సాగే పోరాటమన్నమాట.

"స్వప్రయోజనంకోసం ప్రజాపీడన చేసే బూర్జువా వర్గానికి, కార్మిక వర్గాలకు మధ్య సాగే పోరాటం వైరుధ్యంతో కూడినది. తగు జాగ్రత్తతో వ్యవహరిస్తే శాంతియుత మార్గం ద్వారానే అవి పరిష్కారం కాగలవు.

"మాది కార్మిక ప్రజల నాయకత్వంలోను, కార్మిక కర్షక సంబంధాలు ప్రాతిపదికగాను కల ప్రజాస్వామిక నియంతృత్వ దేశం. అభివృద్ధి నిరోధక వర్గాలను, సోషలిస్టు విప్లవాన్ని వ్యతిరేకించే ప్రజాపీడన తత్పరులను నిర్దిష్టంగా కొంత కాలంపాటు అణచివేయడమే దీని ప్రథమ కర్తవ్యం. విద్రోహక చర్యలనుంచి, దురాక్రమణనుంచి దేశాన్ని కాపాడడం ఈ నియంతృత్వం ద్వితీయ కర్తవ్యం. ఈ నియంతృత్వాన్ని అమలు జరిపే దెవరు? కార్మిక వర్గం, అది నాయకత్వం వహిస్తున్న ప్రజలూను.

"పౌరస్వత్వాలంటే రాజకీయ, స్వాతంత్ర్య, ప్రజాస్వామికాధికారాలని మా అభిప్రాయం. ఈ స్వాతంత్ర్యానికి ఒక నాయకత్వం వుంది. ఈ ప్రజాస్వామికానికి ఒక మార్గదర్శకత్వం వుంది. ఇది అరాచకం కాదు.

"చైనాలో కొందరు హంగేరిలోని సంఘటనల పట్ల హర్షం వెలిబుచ్చారు. అటువంటివి చైనాలో కూడా జరుగగలవని ఆశించారు. అయితే అటువంటి ఆశలు ప్రజల శ్రేయస్సుకు వ్యతిరేకమైనవి. ప్రజల అండదండలలో వాటికి … లేదు.

"పశ్చిమ ప్రజాస్వామికత్వంలో స్వాతంత్ర్యం హక్కు అని, పాశ్చాత్య దేశాలలోనే ఎక్కువ స్వాతంత్ర్యం కలదని, వీరి విశ్వాసం … …

మైన అధికార కేంద్రీకరణ అంటే ప్రజాస్వామ్య అధికార కేంద్రీకరణలను, స్వాతంత్ర్యాన్ని కట్టుబాటును, సమైక్యం చెయ్యడమన్నమాట. ఈ పద్ధతిలో ప్రజలు సోషలిస్టు కట్టుబాటులకు లోబడి ఇతోధికంగా స్వాతంత్ర్య మనుభవిస్తూ వుంటారు.

"సిద్ధాంతాలకు సంబంధించిన సమస్యలను ఉత్తరువుల ద్వారా గాని, ఒత్తిడి పెట్టడం ద్వారా గాని పరిష్కరింపబూనడం నిష్ప్రయోజనమేకాక, హానికరం కూడా.

"మతాన్ని మనం ప్రభుత్వోత్తరువుల ద్వారా రద్దు చెయ్యలేం. దానిని విశ్వసించవలదని ప్రజలను నిర్బంధింపజాలం. మార్క్సిజాన్నే నమ్మాలని మనం వారిని ఏ విధంగా నిర్బంధించలేమో, అలాగే తమ సిద్ధాంతాలను వదులుకోమనికూడా నిర్బంధించలేము.

"సోషలిస్టు వ్యవస్థలోని వైరుధ్యాలకు, కేపిటలిస్టు వ్యవస్థలవంటి పాత వ్యవస్థలలోని వైరుధ్యాలకు తేడా వున్నది. సోషలిస్టు వ్యవస్థలోని వైరుధ్యాలు ఒక్కొక్కటిగా సోషలిస్టు విధానంవల్లనే పరిష్కారం కాగలవు.

"చైనా అభ్యున్నతికి సోషలిజం ఒక్కటే మార్గం. అదే మనదేశం సత్వరాభివృద్ధికి కారణమని మన శత్రువులు కూడా గుర్తించివున్నారు.

"ఈ వ్యవస్థ బలపడి, ప్రజలు ఈ కొత్త విధానానికి అలవాటుపడడానికి, ప్రభుత్వ కార్యకర్తలు దీనిని పరిశీలించి, గ్రహించి, అనుభవం సంపాదించుకోడానికి వ్యవధి అవసరం."

ఈజిప్టు జాతీయ దినోత్సవం

ఇండియా ప్రెసిడెంట్, ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జూన్ 18— ఈజిప్టు జాతీయ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి, భారతప్రధాని ఈ క్రింది అభినందన సందేశాలు పంపారు:

"మీ దేశం జాతీయ దినోత్సవం సందర్భంలో మీకు, మీ ప్రభుత్వానికి, ప్రజలకు, నా తరపున, భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున హృదయపూర్వకమైన శుభాకాంక్షలను పంపుతూ మీరు, మీ ప్రజలు ఆయురారోగ్య సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను. ఈజిప్ట్—భారత దేశాలమధ్య పెంపొందుతున్న స్నేహ సంబంధాలు ప్రపంచ శాంతాభ్యుదయాల సాధనకు తోడ్పడగలవని విశ్వసిస్తున్నాను" అని ప్రెసిడెంట్ శుభాకాంక్షలు పంపారు.

ప్రధాని సందేశం

"మీ జాతీయ దినోత్సవ సందర్భంలో నా తరపున, భారత ప్రభుత్వంలోని నా సహచరుల తరపున మీకు, మీ ప్రజలకు, ప్రభుత్వానికి హృదయపూర్వకాభినందనలను అందజేస్తున్నాను. మన ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు దృఢతరమై ప్రపంచ శాంతి సాధనకు తోడ్పడగలవని విశ్వసిస్తున్నాను."

అమ్రేలీ ప్రాంతంలోని చావండ్ గ్రామానికి దగ్గరగా వరదలలో వున్న ఒక ఉపనదిలో ఇద్దరు 17 వ తేదీన మునిగిపోయినారని రాజకోట వార్త.



క్రొత్త ఫ్యూజీ నియోపాన్ SSS ఫిలిం (ASA 200)

హెచ్చు వేగానికీ, సూక్ష్మమైన గ్రెయిన్‌కూ కూడ ఈ ఫిలిం నేడు సర్వోన్నతమై, సర్వ ప్రశస్తమైన స్థాయిని ఏకైకంగా వహించియున్నది.

ఆధునిక జపాన్‌నుండి వస్తున్న ఈ ఫ్యూజీ ఫిలింలు సరసమైన ధరలలో ఉత్తమమైనవి!

F 120 & F 620 Rs. 2.44 | F 135 Rs. 3.75 | F 127 Rs. 2.19

సోల్ ఏజంట్లు:

CHOWGULE & CO. (HIND) PRIVATE LTD.

BOMBAY I. P. O. BOX 1478. — NEW DELHI P. O. BOX 486.
CALCUTTA P. O. BOX 8943. — MADRAS I. P. O. BOX 1743.



శీతజ్వరం నివారణకు ఆంధ్రలో మరింత తీవ్రంగా చర్యలు

ఎక్కువమంది గుమిగూడకుండా నిషేధించడానికి జిల్లా కలెక్టర్లకు ప్రత్యేకాధికారాలు

హైదరాబాద్, జూన్ 18—

రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని నివారించడానికి ముందుగా తీసుకోవలసిన చర్యలను మరింత కట్టుదిట్టం చెయ్యడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఈ సందర్భంలోనే 50 మంది వ్యక్తులు లేదా అంతకంటె ఎక్కువమంది వ్యక్తులు ఒకచోట గుమికూడడాన్ని నిషేధిస్తూ ఉత్తరువులు జారీ చేయడానికి జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం అధికారాలు కల్పించింది. ఈ విషయమై ఉత్తరువులు జారీ చేయడం కలెక్టర్ల నిర్ణయానికి విడిచిపెట్టబడింది.

పాఠశాలల పునఃప్రారంభాన్ని జులై 1 వ తేదీ వరకు వాయిదా వేయాలని ఆరోగ్య శాఖాధికారులు ప్రభుత్వాన్ని కోరినారు. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో మాటినీ సినిమా ప్రదర్శనాలపై నిషేధిస్తూ జారీ చేయబడిన ఉత్తరువు గడువును జులై 1 వ తేదీవరకు పొడిగించాలని కూడ వారు సిఫారసు చేశారు.

ఆరోగ్యశాఖా కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా నేటి సాయంకాలం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మాటినీ సినిమా ప్రదర్శనాలను నిషేధిస్తూ, పాఠశాలల పునః ప్రారంభాన్ని వాయిదావేస్తూ జారీ చేయబడిన ఉత్తరువు గడువు జూన్ 23 వ తేదీతో పూర్తి కాగలదని, తిరిగి ఈ సమస్యలపై ప్రభుత్వం అప్పుడే నిర్ణయం తీసుకోగలదని చెప్పారు.

ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా అంత ఉద్ధృతంగా లేదని, గత మే 23 వ తేదీనుంచి హైదరాబాద్‌లో ఈ వ్యాధి వుంటున్నదని, ఇప్పటికి దాదాపు 700 మందికి ఇన్‌ఫ్లుయెంజా వచ్చిందని, ఇప్పటికి ప్రాణ నష్టం లేదని శ్రీ గుప్తాగారు ప్రకటించారు.

ఇన్‌ఫ్లుయెంజా వచ్చినవారు కొనుక్కోడానికి వీలుగా మార్కెట్టుకు మందులు బాగా సప్లయి అయేటట్టు చూడడానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకున్నది.

50 మంది వ్యక్తులు, లేదా అంతకంటె ఎక్కువమంది వ్యక్తులు ఒకచోట సమావేశం కావడాన్ని నిషేధిస్తూ కలెక్టర్లు ఉత్తరువులు జారీ చేయడమంటే సినిమా ప్రదర్శనాలను మూసివేసినట్టే కాగలదని, జులై 1 వ తేదీ వరకు ఈత క్రీడా కేంద్రాలను మూసివేయవలసిందిగా ఇదివరకే ఉత్తరువులు జారీ చేయబడినవని శ్రీ గుప్తాగారన్నారు.

ఇన్‌ఫ్లుయెంజా చాలా తేలికగా వ్యాపించగలదని, కాబట్టి, ఆ వ్యాధి సోకినవారికి చాలా దూరంగా వుండడం అవసరమని ఆయన చెప్పారు.

వైద్య, ప్రజారోగ్యశాఖల డైరెక్టర్లు ఇద్దరూ ఇన్‌ఫ్లుయెంజాతో బాధ పడుతున్నట్టు తెలియవచ్చింది.

కృష్ణా పుష్కరం సందర్భంలో విజయవాడలో ఇన్‌ఫ్లుయెంజా, కలరా, మశూచి వ్యాధుల నివారణకు తీసుకొనబడుతున్న చర్యల గురించి శ్రీ గుప్తాగారు తెలియజేస్తూ ఉత్తమ సందర్భంలో జనసందోహాలు తక్కువగా వుండేటట్టు చూడడానికి ప్రతి చర్య తీసుకొనబడుతుందని, మామూలుగా ఇట్టి ఉత్సవాలప్పుడు ఒక లక్షమందివరకు జనం వుండడం సహజమేనని, అయితే, ఈ సంవత్సరం ఎక్కువ వుండకపోవచ్చునని చెప్పారు.

దాదాపు అన్ని జిల్లాలతోను ఇన్‌ఫ్లుయెంజా ప్రబలిందని, కడప జిల్లాలో ఇప్పటికి 946 కేసుల గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు.

విజయవాడ పట్టణంలో దాదాపు 5,000 మందికి ఇప్పటికే ఇన్‌ఫ్లుయెంజా వచ్చినట్టు రిపోర్టులు వచ్చాయి.

హైదరాబాద్‌లో వైద్య సౌకర్యాలు

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఇన్‌ఫ్లుయెంజా రోగులకు ఇళ్ళవద్ద చికిత్స జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఆరు వైద్య దళాలను ఏర్పాటు చేశారు.

రాజమండ్రిలో ఫ్లూ

రాజమహేంద్రవరం, జూన్ 14— రాజమండ్రిలోకూడా ఇన్‌ఫ్లుయెంజా జ్వరం యిప్పుడిప్పుడే వ్యాపిస్తున్న సూచనలు కనబడుతున్నాయి. ప్రయివేటు డాక్టర్లు తమ వద్దకు వచ్చే కేసులలో చాలా భాగం ఫ్లూ జ్వరానికి సంబంధించినవని చెబుతున్నారు. అయితే యిప్పటికి 8 మంది మాత్రం ఈవ్యాధివల్ల తీవ్రంగా బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

కడపలో ఇన్‌ఫ్లుయెంజా

కడప, జూన్ 17—కడపలో ఇన్‌ఫ్లూయెంజా ఎక్కువగానే వుంది. ప్రతి ఇంటికి ఒకరిద్దరు రోగు లున్నారు. ఆసుపత్రులు రోగులతో నిండి పోతున్నవి. దీనికితోడు పట్టణంలో నీటి ఎద్దడి వున్నది, అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొనకపోతే ఈ వ్యాధి ప్రబలిపోయే ప్రమాదం చాలావున్నది.

వ్యవసాయ పనులకు ఫ్లూ అవరోధం

అనంతపురంజిల్లాలో

అనంతపురం, జూన్ 18—అనంతపురం జిల్లాలోని పెక్కు ప్రాంతాలలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాపించి వున్నది. వ్యవసాయ దారులు పలువురు ఈ వ్యాధికి గురి అయి అస్వస్థతగా వుండడం చేత అనేక గ్రామాలలో మునగాలి జొన్న పైరు, వేరుశనగ పైరు వెయ్యవలసిన పనులు ప్రారంభించలేదు.

వెంటనే ఈ జిల్లాలోని గ్రామాలకు వైద్య సహాయం అందజెయ్యకపోతే ఆహారోత్పత్తి పై...

ధర్మవరం, పెనుకొండ, హిందుపురం తాలూకాలలో పత్రికా ప్రతినిధులు పర్యటించగా వారికి పైన పేర్కొన్న విషయం సువిదితమైంది.

...షంగా కుంటుపడేమాట తథ్యం. వైద్య సహాయం వెంటనే లభించకపోతే గ్రామీణులు ఆరోగ్యాన్ని కోల్పోవలసి వస్తుంది.

వ్యాధికి గురి అయిన వ్యవసాయదారుల చికిత్సకు ఆయుర్వేద ఔషధాలు గాని, అలోపతి ఔషధాలుగాని లేవు.

* * * *

హగిరి చెరువు కట్టల గండ్లు పూడ్చడానికి, కట్టను బలపర్చడానికి సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్, నలుగురు సూపర్‌వైజర్లు ప్రత్యేకంగా నియమించబడ్డారు.

ఒంగోలులో డాక్టర్లకు ఫ్లూ

ఒంగోలు, జూన్ 16—ఈ వూరిలో ఇద్దరు ప్రయివేటు డాక్టర్లు, గవర్నమెంటు హాస్పిటల్ డాక్టర్ ఒకరు, పార్లమెంటు సభ్యులు శ్రీ వి. సి. కేశవరావుగారు, శీత జ్వరాలతో బాధపడుతున్నారు.

ఇక్కడ శీత జ్వరం అంతకంతకు ఎక్కువవుతున్నది. హాస్పిటల్సులోను, డిస్పెన్సరీలలోను ప్రయివేటు డాక్టర్ల దగ్గర చికిత్స పొందుతున్న ఫ్లూ రోగులు రెండువేల మందికి తక్కువ కాకుండా వున్నారని చెప్పబడుతున్నది.

పుల్లంపేటలో శీతజ్వరాల ఉధృతం

పుల్లంపేట, జూన్ 17—పుల్లంపేటలో గత మూడు రోజులనుంచి ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు తీవ్రంగా వ్యాపిస్తున్నవి. ఈ మూడు రోజులలో మరి 50 మందికి ఈ వ్యాధి సోకినట్లు చెప్పబడుతున్నది. అంటే ఇప్పటికి వంద మందికిపైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారన్న మాట.

చాగలమఱ్ఱిలో ఫ్లూ ఉధృతం

చాగలమఱ్ఱి, జూన్ 19—గత వారం రోజుల నుంచి చాగలమఱ్ఱి, ఆళ్ళగడ్డ గ్రామాలలో ఇన్‌ఫ్లూయెంజా జ్వరాలు రోజురోజుకు వ్యాపిస్తున్నవి. చాగలమఱ్ఱిలో దాదాపు 100 మందికిరా వ్యాధి సోకింది.

దీనివల్ల పెండ్లి ముహూర్తాలు నిర్ణయించి వది నిలిచిపోయినవి. కొన్ని కుటుంబాలలో ఈ వ్యాధి అందరికీ సోకింది. "న్యూ స్టూడెంట్స్ కేఫ్"లోని సర్వర్లకు, క్లీనర్లకు, హోటలు యజమాను అందరికీ "ఫ్లూ" రావడంవల్ల గ్రామంలోని హోటళ్లు మూసివేయబడ్డాయి.

స్థానిక డాక్టర్ శ్రీ వనంరాజు, ఆళ్ళగడ్డ అసిస్టెంటు సర్జన్ శ్రీ జె. ఎ. పీటర్‌గార్లు, యింకా ప్రయివేటు డాక్టర్లు వ్యాధి నివారణకు శ్రద్ధ వహిస్తున్నారు. ఆళ్ళగడ్డ గ్రామంలో బేస్తవారం జరిగే సంతకు గ్రామాలనుంచి ప్రజలు రావడానికి భయపడుతున్నారు.

ఇంతవరకు వ్యాధి తగ్గుముఖం పట్టలేదు. కాని, మరణాలు లేవు.

"హిందూపురాన్ని శీతజ్వర ప్రాంతంగా ప్రకటించాలి"

హిందూపురం, జూన్ 17—హిందూపురంలో ఇన్‌ఫ్లూయెంజా తీవ్ర స్వరూపం దాల్చినది. వేలకొలదిమంది ఈ వ్యాధికి గురిఅయినారు. ఈ వూరిలో ఫ్లూ రోగులు లేని ఇల్లు లేదు. విద్యార్థు లనేకమంది ఈ వ్యాధితో బాధ పడుతున్నారు. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రయివేటు డాక్టర్లు రాత్రింబగళ్ళు నిర్విరామంగా రోగులకు చికిత్స చేస్తున్నారు.

ఈ వూరు "ఫ్లూ ప్రాంతం"గా ప్రకటించి వ్యాధి నిరోధానికి గట్టి చర్యలు తీసుకొనవలసిందని ప్రజలు కోరుతున్నారు.

పుష్కరం యాత్రికులకు ఆయుర్వేద చికిత్స

విజయవాడలో సదుపాయాలు

విజయవాడ, జూన్ 14—ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి విజయవాడలో శ్రీకృష్ణానది పుష్కర సందర్భంలో యాత్రికుల కందుబాటులో వున్న స్థలంలో ఆయుర్వేద ధర్మ వైద్యశాలలు నడుపుటకు పూనిక వహించింది. ఆయుర్వేదం ప్రచారవే. ప్రధానాశయంగా భావించు మండలి నిర్మాణ కార్యక్రమా న్నుసరించి ఏర్పాట్లు చేయుచున్నాము. కాన, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆయుర్వేద నిర్మాణ సంస్థలు, సంఘాలు, వైద్యులు, అభిమానులు ఎవరికి వారే శక్తివంచన లేకుండా ఔషధ రూపంగా, ధన రూపంగా సహకరించవలసిందని, వైద్యశాలలలో పనిచేయుటకు తోడ్పడవలసిందని మహామండలి ప్రధాన కార్యదర్శి కవిరాజ్ మోహన్ విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయనగరంలో ఫ్లూ

విజయనగరం, జూన్ 18—ఈ పట్టణంలో ఫ్లూ జ్వరం ఎక్కువగా వున్నది. కొన్నిచోట్ల ప్రతి యింటికి ఇద్దరు ముగ్గురు జ్వరములతో పడివున్నారు.

"రెండు వారాలపాటు స్కూళ్లు మూసి వెయ్యాలి"

విద్యాశాఖ డైరెక్టర్‌కు కర్నూలు డాక్టర్ల సమావేశం విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 17—"ఇన్‌ఫ్లుయెంజా మనకు కొత్తది కాదు. అది యిక్కడ సర్వ సాధారణంగా వస్తుండే జబ్బు కూడా కాదు. దీని వ్యాప్తిని గురించి ఆందోళన చెందడం తగదు. స్థిమితంగా దీని లక్షణాలను, కారణాలను, నిర్మూలన విధానాన్ని గురించి తెలుసుకొనడం ఎక్కువ ఉపయోగకరం" అని కర్నూలు జనరల్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ పినాకపాణిగారు యిక్కడ జరిగిన డాక్టర్ల సమావేశంలో చెప్పారు.

ఇన్‌ఫ్లుయెంజా నిరోధాన్ని గురించి చర్చించే నిమిత్తం ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడింది.

సమావేశానికి ప్రజారోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వై. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు. సమావేశం జనరల్ హాస్పిటల్‌లో ఏర్పాటు చెయ్యబడింది. హాస్పిటల్ సిబ్బంది మాత్రమే కాక, పట్టణంలోని ప్రయివేటు డాక్టర్లు చాలామంది హాజరైనారు.

డాక్టర్ పినాకిపాణిగారు తన ప్రసంగంలో యింకా ఇలా చెప్పారు:—

"క్రీస్తుశకం 786 లో ఇటలీలో ఒక సైనిక దళానికి ఇన్‌ఫ్లుయెంజా సోకినట్టు మనకు తెలుసు. గత ఆయిదు శతాబ్దాలలో ఎనిమిది పర్యాయాలు మహాజాడ్యంగా ఉధృత రూపంలో వ్యాపించింది. అనేకపర్యాయాలు పరిమితమైన ప్రాంతాలలో సామాన్య జాడ్యంగా వ్యాపించింది.

"1889-92 లోను, 1918-19 లోను వచ్చిన జాడ్యాలను పరిశీలిస్తే ఈవ్యాధి ద్వరూపంలోమూడుదశలుగావస్తుందని తెలుస్తుంది. మొదటిసారి వచ్చినప్పుడు అనేకమందికి.

ఈ వ్యాధి సోకుతుంది. అయితే, వ్యాధి ఉధృతంగాను వుండదు; ఎక్కువ కాలమూ వుండదు. రెండు మూడు నెలలలో పోతుంది.

"కొంత వ్యవధి యిచ్చి, రెండవ పర్యాయం ఉధృతంగా వచ్చి అనేకమందిని లొంగదీస్తుంది. అది పెక్కుమంది ప్రాణాలను బలిగొంటుంది. రెండు మూడు మాసాలలో తగ్గిపోతుంది. మరి కొంత వ్యవధి యిచ్చి, మరల దాడి చేస్తుంది. మూడవ పర్యాయం ఈ వ్యాధికి గురిఅయ్యేవారు కొంతమంది మాత్రమే. కాని, మూడవసారి వచ్చేది ప్రమాదకరమే. కనుక, వ్యాధి వ్యాప్తి నిరోధానికి, చికిత్సకు మన మందరం కలిసి గట్టి చర్యలు తీసుకోవాలి.

కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. వెంకటరామయ్యగారు, కర్నూలుజిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ యస్. హుస్సేన్ కూడా ప్రసంగించారు.

రెండు వారాలపాటు స్కూళ్ళు మూసివెయ్యవలసిందని విద్యాశాఖ డైరెక్టర్‌ను కోరడానికి సమావేశంలో తీర్మానించారు.

సినిమా మేటనీ ప్రదర్శనాలు నిలుపుదల చెయ్యాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఏలూరులో ఫ్లూ నిరోధానికి మునిసిపల్ కౌన్సిల్ చర్యలు

ఏలూరు, జూన్ 16—ఏలూరులో అయిదారు రోజులనుంచి అక్కడక్కడ ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకుతున్నది. రోగులు ప్రయివేటు డాక్టర్ల వద్ద చికిత్స పొందుతున్నారు.

నిన్న సాయంకాలం చెయిర్మన్ శ్రీ దామరాజ వెంకటావుగారి అధ్యక్షత క్రింద ఏలూరు పురపాలక సంఘ అత్యవసర సమావేశం జరిగింది. ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి వ్యాపించకుండా అరికట్టడానికి గాను తీసుకోవలసిన అత్యవసర చర్యలను గురించి చర్చించి క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు:

మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారి తమ సిబ్బందితో పట్టణంలో తిరుగుతూ, కాఫీ భోజన హోటళ్లను తనిఖీ చేస్తూ ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి నివారణకు, ఆపుదలకు తగిన సత్వర చర్యలను తీసుకోవలసినదని, వ్యాధిని గురించి కరపత్రాల ద్వారా పురజనులకు తెలియజేయవలసినదని, మునిసిపల్ కమిషనర్ విద్యాసంస్థల నన్నింటిని జూన్ నెలాఖరు వరకు మూసివేయవలసిందని ఉత్తర్వులను జారీ చేయవలసినదని, జిల్లా కలెక్టర్ గారిని పట్టణంలోని అన్ని సినిమాలలోను మ్యాటనీ ప్రదర్శనములను నిషేధించాలని, ప్రభుత్వం వెంటనే మునిసిపల్ ఆరోగ్య కేంద్రాలలోను, ఆసుపత్రులలోను పంపి పెట్టగానికిగాను మందులను పంపవలసినదని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

50 మంచాలు గల ఐసొలేషన్ షెడ్డును రోగుల వసతికి గాను సిద్ధంగా వుంచాలని, ఈ ఖర్చులకుగాను రు. 1000 లు మంజూరు చేస్తూ పురపాలక సంఘం తీర్మానించింది.

'విశాఖ జిల్లా ఫ్లూ ప్రాంతం'

కలెక్టర్ ప్రకటన

విశాఖపట్నం, జూన్ 16— విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ కామత్ విశాఖపట్టణంజిల్లా, శీతజ్వరం విస్తరించిన ప్రదేశంగా ప్రకటించారు. ఆయన జిల్లాలోని విద్యాసంస్థలు ఈనెల 30వ తేదీ వరకు తెరువరాదని ఆదేశించారు. ... మరో పక్షం రోజులపాటు సినిమా ప్రదర్శనాలను నిషేధించారు.

భారత దేశంలో కొత్త జర్మన్ రాయబారి

ప్రెసిడెంట్‌కు అధికారపత్ర సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 17—ఈవాళ, రాష్ట్రపతి భవన్‌లో జర్మన్ రిపబ్లిక్ తరఫున భారతదేశానికి రాయబారిగా నియమించబడిన డాక్టర్ విల్హెల్మ్ మెల్చర్స్, రాష్ట్రపతికి తమ అధికార పత్రాలను సమర్పించాడు.

ఆయనకు స్వాగతమిస్తూ రాష్ట్రపతి ఇలా అన్నారు:

"వివిధ కళా రంగాలలోనూ, సాహిత్యంలోనూ, గణిత, ఖగోళ, వైద్య రసాయనిక శాస్త్రాలవంటి వైజ్ఞానిక శాస్త్రాలలోనూ ఆధ్యాత్మిక చింతనలోనూ, మా ప్రాచీనులు సాగించిన కృషిని సాధించిన అభివృద్ధినీ, గత 15 ఏళ్ళుగా జర్మన్ పండితులూ, విజ్ఞానులూ శ్రద్ధగా పరిశీలిస్తూ వచ్చారు. వారికి మే మెంతో కృతజ్ఞులం. కానీ ప్రస్తుతం ముఖ్యంగా చెప్పవలసినది మా దేశంలో పరిశ్రమాభివృద్ధికి, సాంకేతిక విజ్ఞానం పెంపొందడానికీ మీ దేశం అందజేస్తున్న హృదయపూర్వకమైన సహకారం.

జర్మన్ రిపబ్లిక్ అధ్యక్షుడు పంపిన శుభాకాంక్షలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ విల్హెల్మ్ మెల్చర్సుకు కృతజ్ఞత తెలిపారు. ప్రత్యభివందనాలు చెప్పారు.

అధికార పత్రాలు సమర్పిస్తూ డాక్టర్ విల్హెల్మ్ మెల్చర్స్ ఇలా అన్నారు:

"ఈమధ్య భారత, జర్మన్ దేశాల ప్రభుత్వాల తరఫున పలువురు ప్రముఖులు ముఖాముఖి కలుసుకొని ఉభయ దేశాలమధ్య ఉన్న సంబంధాలను మరింత సన్నిహితం చేసినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. నా దేశం తరఫున కూడా నా ఆనందాన్ని వెలిబుచ్చుతున్నాను. ప్రధాని నెహ్రూ అధికార హోదాలో మా దేశానికి వచ్చినప్పుడు వారి రాకను మా దేశ ప్రజలు అమితంగా హర్షించారు. ఎంతో ఉత్సాహంతో స్వాగతం చెప్పారు. ఉభయ దేశాల మధ్య స్నేహ బాంధవ్యాలను పెంపొందించే గొప్ప బాధ్యత మా రిపబ్లిక్ అధ్యక్షుడు నా మీద ఉంచినందుకు నేనెంతో గర్విస్తున్నాను. ఈ బాధ్యత నిర్వహణ శిరసావహిస్తాను. ఉభయ దేశాలమా ఇంకా దగ్గరకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా పాటుబడతాను.

శాంతి స్థాపన విధానాన్ని అవలంబిస్తున్న మన ఉభయ దేశాలయొక్క మిత్రత్వం ప్రపంచమంతటా శాంతి నెలకొల్పడానికి ఎంతయినా సాయపడగలదు.

రాజకీయ రంగంలోనే కాకుండా, ఆర్థిక రంగంలో కూడా స్వాతంత్ర్యం సంపాదించడానికి మీరుచేసిన కృషిని మేమూ, మా ప్రభుత్వం చాలా శ్రద్ధగా గమనిస్తూ వచ్చాం. మీ ప్రణాళిక విజయ సాధనకు మా సాధ్యమైనంతవరకూ మీకు సహాయం చేస్తాం.

మీ దేశం అన్నా, కొన్ని శతాబ్దాలనుంచి వర్ధిల్లుతున్న మీ గొప్ప సంస్కృతి అన్నా జర్మన్ దేశ ప్రజలకు ఎంతో గౌరవం. ఈ దేశాలమధ్య ఆధ్యాత్మిక సంబంధాలు కూడా పెంపొందించడం చాలా ముఖ్యం. దీని సాధనకు కూడా నేను కృషి చేస్తా."

ఉభయ దేశాల జాతీయ పతకాలు ఉన్న "అశోక" గదిలో విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎన్. దత్, రాష్ట్రపతి, డాక్టర్ మెల్చర్స్‌ను పరిచయం చేశారు. డాక్టర్ మెల్చర్స్ జర్మన్ రాయబార కార్యాలయాధికారులను రాష్ట్రపతికి పరిచయం చేసిన పిదప శ్రీ ఎన్. దత్ భారతదేశ విదేశాంగ శాఖ కార్యాలయాధికారులను పరిచయం చేశారు.

మార్గోసా సెంట్స్
ప్రతిజాతుపదిమందికుముందుగ అన్నిచోట్లదొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొ....

సెంట్రల్ కాలేజి ఆఫ్ కర్నాటక మ్యూజిక్ "బ్రాడీకాసెల్" అడయార్, మద్రాసు-28.

1957—58 లో కాలేజి నాల్గవ సంవత్సరపు కోర్సునందు చేరడానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. అర్హతలు :

(ఎ) అభ్యర్థులు దిగువ డిప్లమో లేదా డిగ్రీలలో ఒకదానిని కలిగి వుండవలెను.

1. అన్నామలై యూనివర్సిటీ సంగీత కళాశాల, "సంగీత భూషణం"
2. మద్రాసు, అడయార్ కళాక్షేత్ర "సంగీత శిరోమణి"
3. తిరువనంతపురం, స్వాతి తిరునాళ్ అకడమీ ఆఫ్ మ్యూజిక్, "గాయక"
4. మద్రాసు యూనివర్సిటీ సంగీతంలో గ్రాడ్యుయేట్లు,
5. మద్రాసు అండ్ ఆంధ్ర యూనివర్సిటీల సంగీతంలో డిప్లమో.

బి. కర్నాటక సంగీతంలో ప్రాక్టికల్ పరీక్ష ద్వారా నిర్ణయింపబడు ప్రత్యేక ప్రజ్ఞా విశేషాలు కలిగి వున్నవారు.

(బి) క్లాజు క్రింద దరఖాస్తులు పెట్టుకొనే అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణంకానీ, హైయ్యర్ కానీ సాధారణ విద్యార్హతలు కూడా కలిగి వుండాలి. అభ్యర్థులు సంగీతంలోను, సంస్కృతిలోను మంచి ప్రతిభ కలిగివున్న ప్రత్యేక సందర్భములలో ఈ షరతు సడలింపబడును.

2. వయో పరిమితి :

నాల్గవ సంవత్సరపు కోర్సుకు ప్రవేశం కోరే అభ్యర్థులు 18 మరియు 35 సం. ల మధ్య వయస్సు కలిగి వుండాలి.

3. జనరల్.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములు మరి యితర వివరములు ప్రిన్సిపాలు నుండి పొందవచ్చును.

దరఖాస్తులు 29—6—57 ని లోపుగా కాని కాలేజికి చేరవలెను.

ప్రిన్సిపాల్.

బొంబాయి దోపిడీలో ఇద్దరి అరెస్టు

15 వేలతోపాటు కారుకూడా దొరికిందట

బొంబాయి, జూన్ 18—సోమవారం సాయంకాలం మిల్క్ కమిషనర్ కార్యాలయం వ్యాను నడ్డగించి లూటీ చేసిన దోపిడీ దొంగలు వాడిన పెద్ద కారు నేడు మధ్యాహ్నం 3-30 గంటలకు ఫోర్ట్ ప్రాంతంలో ఒక గొందిలో అనుమానం కలుగడానికి అవకాశం లేనివిధంగా నిలబెట్టివుంది.

ఈ కారు కనిపించిన కొన్ని గంటలలోగా బొంబాయి నగరం పోలీసులు, సోమవారంనాటి దోపిడీలో పాల్గొన్నట్టు నమ్మబడుతున్న ఇద్దరిని కస్టడీలోకి తీసుకున్నారు. 15 వేల రూపాయల చిన్న కరెన్సీనోట్లు కూడా పట్టుబడ్డాయి.

ఈ కారుకు తగిలింపబడిన దొంగ నెంబరు ప్లేటు ఈనెల 13 వ తేదీన గన్‌దేవిలో ఒకరి కారు నుంచి దొంగిలించబడిందట.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఇలా తెలుపుతున్నారు:

కారు కనిపించిన రెండు గంటలలోనే పోలీసులు ఫోర్ట్ ప్రాంతంలో ఆ కారుకు సమీపంలోని ఒక భవనంపై దాడిచేసి, ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. అరెస్టయిన వ్యక్తి ఒక పఠాను. అతని వద్ద లైసెన్సులేని రివాల్వరు కనిపించింది.

ఫోర్ట్ ప్రాంతానికి మూడు మైళ్ల దూరంలోని బైకుల్లా ప్రాంతంలో పోలీసులు మరొకనిని అరెస్టు చేశారు. అరెస్టు చేసినప్పుడు ఈ వ్యక్తి తాగి వున్నాడట.

ఈ దోపిడీతో సంబంధం వున్న మరి ఇద్దరు ముగ్గురికోసం పోలీసులు గాలిస్తున్నారు. కాని నేటి అర్ధరాత్రివరకూ ఎవరినీ అరెస్టు చేయలేదు.

బొంబాయి అసెంబ్లీ స్పీకర్ పదవి

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ శీలంగారి నియామకం

బొంబాయి, జూన్ 18—నేడు రెండవ రోజున కూడా బొంబాయి అసెంబ్లీ సమావేశం నిరాఘాటంగా కొనసాగలేదు. సంయుక్త మహారాష్ట్ర సమితి సభ్యుడు ప్రమాణ స్వీకారం చేస్తూ "సంయుక్త మహారాష్ట్రం నెలకొల్పాల" అని నినాదం చేయడంవల్ల అల్లరి జరిగింది.

తాత్కాలికపు చెయిర్మన్ ఈ విషయాన్ని గమనించకుండానే తర్వాతి సభ్యుని ప్రమాణ స్వీకారం చేయవలసిందని కోరారు.

సభ్యులందరు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చావన్ నిన్న హఠాత్తుగా మరణించిన శాసన సభ్యుడు డాక్టర్ హరిప్రసాద్ భట్, మరణించిన సభ్యురాలు శ్రీమతి సోఫియాజాబేర్‌ల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం ప్రతిపాదించారు.

అసెంబ్లీ స్పీకరు పదవికి శ్రీ ఎస్. ఎల్. శీలంగారు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించబడ్డారు.

సంయుక్త మహారాష్ట్రసమితి మాజీమంత్రి శ్రీ ఎల్. ఎం. పాటిల్‌ను అభ్యర్థిగా నిలబెట్టింది.

మొత్తం 394 మంది సభ్యులు గల అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులబలం 160.

శాంతియుతంగానే లక్ష్య సాధనకు అస్సాం ప్రజల కృషి

నూనె కర్మాగార వివాదంపై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జూన్ 18—అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బిమలప్రసాద్ చలిహా నేడిక్కడ మాట్లాడుతూ అస్సాంలోనే నూనె శుద్ధి కర్మాగారం స్థాపన జరగాలని రాష్ట్ర ప్రజలకు గల కోర్కెను పరిగణించేటట్టు చేయగల మన్నారు. తమ కోర్కెకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించేటట్టుగా చేయడానికి అస్సాం వాసులందరూ శాంతియుతంగా సాధ్యమైన అన్ని పద్ధతులను అవలంబించగల రన్నారు.

ఢిల్లీ వెళ్ళిన అస్సాం కాంగ్రెసు ప్రతినిధివర్గం వారు నేటి మధ్యాహ్నమే అస్సాంకు తిరిగివెడుతూ యిక్కడికి వచ్చారు. నూనె శుద్ధి కర్మాగార స్థాపన సమస్య పునఃపరిశీలన జరగగలదని మౌలానా ఆజాద్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ చేసిన వాగ్దానం దృష్ట్యా జూన్ 22 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా జరగనున్న నిరసన దినోత్సవంలో ప్రతిపక్షాలతో తాము కూడా చేరేదీ లేనిదీ యింకా నిర్ణయించుకోలే దన్నారు.

దేశంలో వెనకబడివున్న ప్రాంతాలను ముందుగా అభివృద్ధి చేయాలని కేంద్రం పెట్టుకున్న లక్ష్యాన్ని అమలు జరపాలని మాత్రమే అస్సాం కోరుతున్నదని, నూనె శుద్ధి కర్మాగారం వంటిది నెలకొల్పినట్టయితే అస్సాంవంటి పారిశ్రామికంగా వెనకబడివున్న రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందగలదని కూడా శ్రీ చలిహా ఈ సందర్భంలో చెప్పారు కూడా.

ముఖ్య సవరణ

మద్రాసు, జూన్ 19:—ఈ నెల 6 వతేదీ "ఆంధ్రప్రభ"లో ప్రకటించబడ్డ స్కూల్ ఫైనల్ పరీక్ష ఫలితాలపై చెయ్యబడ్డ వ్యాఖ్య ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినదికాదు. అది మద్రాసు యూనివర్సిటీకి సంబంధించినది. పొరబాటున ఆంధ్రప్రాంతానికి సంబంధించినదిగా పేర్కొనబడినది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాము. ఎడిటర్.

ఇండియా, ఆసియా దేశాల ... అభివృద్ధులకు ముఖ్య సమాలోచనలు జరుగుతున్నట్లు న్యూఢిల్లీ వార్త.

త్వరలో సెకండరీ స్కూలు టీచర్ల వేతనాల హెచ్చింపు

—రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జూన్ 18—

సెకండరీ స్కూల్సులోని టీచర్ల జీతాలు పెంచడానికి అత్యధిక ప్రాధాన్య మివ్వాలని ఇండియా ప్రభుత్వం, ఇప్పుడే పంపించిన ఒక వర్తమానం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇందుకు కాగల అదనపు ఖర్చులో నూటికి 50 వంతుల ఈ ఆర్థిక సంవత్సరం నుంచి (1957-58 నుంచి) కేంద్ర ప్రభుత్వం భరించనున్నది కూడా.

ఉపాధ్యాయుల వేతనాలను పెంచడానికి సంబంధించిన స్కీమును ఈ సంవత్సరానికి మాత్రమే కాక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని మిగిలిన సంవత్సరాలకు కూడా సిద్ధపరచాలని, యిందుకు గాను తనవంతు ఖర్చుకు తగిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించగలవనే ఆశాభావాన్ని కూడా ఇండియా ప్రభుత్వం వ్యక్తం చేసింది.

ప్రయిమరీ టీచర్లకు, యూనివర్సిటీ టీచర్లకు జీతాలు పెంచడానికి తీసుకున్న చర్యలను కూడా ఈ సందర్భంలోనే ఉదాహరిస్తూ, సెకండరీ స్కూలు టీచర్ల జీతాలను కూడా పెంచడానికి ఏదో ఒక చర్య తీసుకోవలసిన అవసరం ఏర్పడిన కారణాన, ప్రస్తుతం ఆర్థికంగా ఎటువంటి చిక్కులు వున్నప్పటికి, ఉపాధ్యాయుల జీతాలలో కానవచ్చే వ్యత్యాసాలను తొలగించాలనే నిర్ణయం జరిగినట్టుగా కూడా రాష్ట్రాలకు పంపిన వర్తమానంలో స్పష్టీకరణ జరిగింది.

ఇందుకుగల ఖర్చులకు సొమ్ము సేకరించడానికి గల అవకాశాలను కూడా కేంద్ర ప్రభుత్వం స్థూలంగా సూచించిందట. 1957—58 సంవత్సరానికి సంబంధించిన విద్యా ప్రణాళికలను సర్దుబాటు చేయడం ద్వారాను, కొత్తగా సొమ్ము వచ్చే విధానాలను అవలంబించడం ద్వారాను ఖర్చులో కొంతభాగం యివ్వాలని ఆయా స్థానిక సంస్థలను, ప్రయివేటు మేనేజిమెంటులను కోరడం ద్వారాను, అదనపు ఖర్చులను భర్తీ చేయవచ్చునని సూచించినదట. విద్యా ప్రణాళికల బడ్జెట్టులో కేటాయించే మొత్తాలలో సాలు, చివరకు ఖర్చు కాకుండా మిగిలిపోగల సొమ్ము నుంచి కూడా 1957-58 లో బడ్జెటులోనే తగిన సర్దుబాటులు చేయవచ్చునన్నారు.

సెకండరీ స్కూలు టీచర్ల జీతాలు పెంచడంలో తన వాటా ఖర్చు 1957—58 లోను ఆ తరువాత ప్రణాళిక సంవత్సరాలలోను ఎంతెంత కాగలదో పూర్తి వివరాలను రాష్ట్రాలనుంచి త్వరగా కేంద్ర ప్రభుత్వం తెలుసుకొన దలుస్తున్నది.

స్థానిక పరిస్థితులనుబట్టి అన్ని రకాల ఉపాధ్యాయులకు న్యాయంగా పరిగణించదగిన జీతాల వివరాలు, ఆ ప్రకారం 1957—58 లోను, ఆ తరువాత ప్రణాళిక కాలంలోను అదనంగా కాగల ఖర్చుల వివరాలను ప్రతి రాష్ట్ర ప్రభుత్వం త్వరగా కేంద్రానికి పంపించవలసి వుంది. ఇలా యిచ్చే వివరాలలోనే ట్రెయినింగు పొందిన ఉపాధ్యాయులు, ట్రెయినింగు పొందని ఉపాధ్యాయుల వివరాలు వేర్వేరుగాను, జీతాలు పెంచినందువల్ల అదనంగా కాగల ఖర్చులను గురించి అంచనా వేస్తున్న పద్ధతులను కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలనుంచి కోరుతున్నది.

ఎలిమెంటరీ విద్యకు సెంట్రల్ కౌన్సిల్

జులై 1 వ తేదీకి స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 18— 1960 నాటికి దేశంలోని పిల్ల లందరికీ ఉచితంగాను, విధిగాను ఎలిమెంటరీ విద్యా బోధన జరగాలని రాజ్యాంగంలో వున్న నిబంధనను ఆచరణలో పెట్టదగు మార్గాల పరిశీలనకు అఖిల భారత ఎలిమెంటరీ విద్యా సంస్థను జులై ఒకటో తేదీకి స్థాపించ మన్నారు.

ఇండియా ప్రభుత్వం విద్యా సలహాదారు చెయిర్మన్‌గా 21 మంది సభ్యులతో ఏర్పడే ఈ కౌన్సిల్‌లో 14 రాష్ట్రాల తరఫున రాష్ట్రానికొక ప్రతినిధి చొప్పున వుంటాడు.

రాజ్యాంగంలోని 45 వ సూత్రాన్ని అమలు జరపడానికి, దేశంలోని వివిధ ప్రాంతాలలో ఎలిమెంటరీ విద్యా సౌకర్యాలు పెంచడానికి యిలాంటి కౌన్సిల్ స్థాపన అవసరమని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది. ఈకౌన్సిల్‌వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానికసంస్థలకుకూడా ఎలిమెంటరీ విద్యకు సంబంధించిన సలహాలు చెబుతారు. 1960 నాటికి ఉచితంగా, విధిగా పిల్ల లందరికీ ఎలిమెంటరీ విద్యాబోధనకు తగు ప్రణాళికలు సూచిస్తారు. ఎలిమెంటరీ విద్యకు సంబంధించిన విషయాలలో దర్యాప్తులు, పరిశోధనలు జరిపిస్తారు. ఎప్పటికప్పుడు, ఎలిమెంటరీ విద్యాభివృద్ధికి జరిగిన ఏర్పాట్లను సమీక్షిస్తారు. విద్యాభివృద్ధికి గాను తనకు చేరిన పథకాలను సమీక్షించడం మాత్రమే కాక, తాను కూడా సొంతంగా తగిన ప్రణాళికలను సిద్ధపరుస్తారు.

ఈ కౌన్సిల్‌లోని 21 మంది సభ్యులకు తోడు కమిటీలను నియమించడానికి ఎలిమెంటరీ విద్యలో నిపుణులైనవారిని యిద్దరిని సభ్యత్వమివ్వకుండా చేర్చుకొనడానికి అధికారాన్ని కలిగివున్నారు. ఈ కౌన్సిల్‌లో అనధికార సభ్యులు రెండేసి సంవత్సరాలు సభ్యత్వం కలిగివుంటారు. అధికార సభ్యులు శాశ్వత సభ్యత్వాన్ని కలిగివుంటారు. దీని కార్యాలయం ఢిల్లీలో వుంటుంది. విద్యా శాఖలోని సాంఘిక విద్య, బేసిక్ విద్యకు సంబంధించిన అధికారి ఈ కౌన్సిల్‌కు కార్యదర్శిగా వుంటారు.

ఈ కౌన్సిల్‌లో రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు 14 మందికి తోడు కేంద్ర విద్యా సలహా సంఘం ప్రతినిధి ఒకరు, ప్లానింగు కమిషన్ ప్రతినిధి ఒకరు, సెకండరీ విద్యా సంఘం ప్రతినిధి ఒకరు, ట్రెయినింగు కాలేజీ ప్రిన్సిపాల్ ఒకరు, బేసిక్ విద్యా నిపుణులు యిద్దరు సభ్యులుగా వుంటారు.

... జూన్ 19 ... ప్రధాని ... దక్షిణ ఆఫ్రికా మహాసభలో ... జి. టి. ఎం. సి. ... కమిటీ ... గురించి వర్తులు ...

ఆగస్టు 15, 16 తేదీలు

జీతంతో కూడిన సెలవు ఇవ్వాలని ఢిల్లీ సూచన

న్యూఢిల్లీ, జూన్ 17— ఇంతకుపూర్వం జరిగిన భారత స్వాతంత్ర్య వార్షికోత్సవాల సందర్భంలో కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ సూచన మేరకు కార్మికులకు జీతంతో కూడిన సెలవు యివ్వబడుతున్నదనీ, యీ సంవత్సరం ఆగస్టు 15, 16 తేదీలు రెండూ భారత దేశమంతటాను, పుదుచ్చేరి రాష్ట్రంలోను శలవు దినాలుగా పరిగణించాలని భారత ప్రభుత్వం ప్రకటించినదని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది: "ఈ సంవత్సరం స్వాతంత్ర్య వార్షికోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్య మున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయినాయి. అంతే గాక తొలి స్వాతంత్ర్యోద్యమ శత వార్షికోత్సవాలు కూడా జరుపుకోనున్నందున, ఈ సంవత్సరం ఆగస్టు 15, 16 తేదీలు రెండూ జీతంతో కూడిన శలవు దినాలుగా ప్రయివేటు యజమానులు ప్రకటించగలరని ఆశించబడుతున్నది. స్వాతంత్ర్య వార్షికోత్సవం యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించిన అనేకమంది ప్రయివేటు యజమానులు ఆగస్టు 15 జీతంతో కూడిన శలవు దినంగా ప్రకటించారు. ఇదే విధంగా ఆగస్టు 16 కూడ అదనపు శలవు దినంగా (జీతంతో) పరిగణించాలనీ, దానికి ప్రత్యామ్నాయంగా మరొక రోజు పని చేయించరాదని ప్రభుత్వం కోరుతున్నది."

వేలం నోటీసు

ఈ క్రింద వ్రాయబడిన వివరములు గల లారీని పోలీసులవారి కాకినాడజిల్లా పోలీసు 24-6-57 తేదీ ఉదయం పది గంటలకు జిల్లా పోలీసు పరేడ్ అసిస్టెంట్ సమక్షమందు వేలం వేయబడును. సదరు లారీ ఎవరు హెచ్చుగా పాడుకొందురో వారు పాట సొమ్ములో నాల్గవవంతు సొమ్ము పోలీసు ఆఫీసులో జమకట్టవలయును. కట్టని యెడల మునుపు కట్టబడిన ధనము కోల్పోవుటయేకాక తిరిగి వేలం వల్ల గవర్నమెంటువారికి కలిగే నష్టము బాధ్యులగుదురు.

లారీ వివరములు:

లారీ వివరము	—	ఫో...
ఎప్పుడు కొన్నది	—	19...
ఎన్నిమైళ్లు తిరిగినది	—	91...

ఎల్. విక్టరు, జిల్లా పోలీసు శాఖాధికారి, తూర్పు గోదావరిజిల్లా,

పల్లపు సాగుకిందకు రాగల పొలాల అమ్మకం

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా ప్రస్తుతం మెట్టసాగులో వున్న రకం పొలాలు అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూలకంగా పల్లపు సాగుకి రాగల ఈ భూముల వివరాలను నెలలోగా దిగువ చిరునామాకు వ్రాసి కనుక్కోండి.

తంగెళ్ళ రామారావు, బందరు రోడ్డు, విజయవాడ. ఫోన్:

బాపట్ల వ్యవసాయ కళాశాల

ఆంధ్ర యూనివర్సిటీ మొదటి సంవత్సరపు బి. ఎస్. సి. (Ag) కోర్సుకు బాపట్ల వ్యవసాయ కళాశాల 1—7—57 తేదీన తెరువబడును.

దరఖాస్తులు తీసుకోడానికి కడపటి తేదీ 22—6—57 వరకు పొడిగింపబడింది. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్, మనీఆర్డర్ ద్వారా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్‌కు రు. 0.75 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. పోస్టు బిళ్లలు అంగీకరింపబడవు.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

ఇదిగో మీకు గొప్ప అవకాశం

ట్రక్కులు, లారీలు, 695 టన్ పడవ వేలం అమ్మకము.

1. జూన్ 25 తేదీ 1957 ఉ. 11-30 గం.
ఐ. ఎన్. డాక్‌యార్డు వద్ద, బొంబాయి.
ఇండియన్ నావల్‌షిప్ "రాజపుటానా" మొత్తంబరువు 694·92 టన్నులు, పొడవు 171'—6"—వెడల్పు 28'—6"

2. జూన్ 26 వ తేదీ 1957 ఉ. 10-30 గం.
వెహికల్ డిపోవద్ద, దేహు.
ట్రక్కులు 15 cwt 4×2 చెవ్రలెట్ — 80

3. జూన్ 27 వ తేదీ 1957 ఉ. 10-30 గం.
వెహికల్ డిపోవద్ద, దేహు.
లారీలు 3 టన్ 4×2 చెవ్రలెట్ — 120

నం. 1, 2, 3 అంశములు వేలం కేటలాగులు వరుసగా మెసర్స్ పి. స్టాన్లీ మాల్, మహాత్మ గాంధి రోడ్డు, కాన్పూర్ వద్దను, మెసర్స్ గుర్‌దిత్ సింగ్ బీంటీసింగ్ 251/1, నానాపేట, పూనావద్దను, మెసర్స్ శంకర్ రామచంద్ర & బ్రదర్స్, 128, మహాత్మా గాంధిరోడ్, పూనా వద్దను దొరకును.

కేటలాగులు, మిగతా వివరములు దిగువచోటనుండి కూడ లభించును:

భారత ప్రభుత్వము
డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్,
నవల్ బిల్డింగ్, గ్రాహంరోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

DGD

DA-57/6 8—

కావలెను

సరసమైన ప్రీమియం రేట్లుగల మోటార్ ఇన్సురెన్సుకు ప్రాతినిధ్యం వహించుటకు ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఫీల్డు ఆఫీసర్లు, ఏజంట్లు కావలెను.

వివరములకు:

MR. C. J. COLE,
The Motor Owners' Mutual Insurance Co., Ltd.
103, Sarojini Devi Road, Upper Flat,
Secunderabad.
Madras Branch: 375, ESPLANADE, MADRAS-1.



ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, వెల్లింగ్టన్‌రోడ్డు.

... బుకింగ్ ఆఫీసు ఎదురుగా

* ... * ... * సరసమైన ఛార్జీలు

ఫోన్: 84170 లేదా 84173

ఆంధ్రలో రేవుల అభివృద్ధి

20 లక్షలు కేటాయించడమైనదని ఇండియా డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యం. థామస్ ప్రకటన

కాకినాడ, జూన్ 15—"ధాన్యం ధరలు హెచ్చినవని ఆందోళన చేస్తున్నారు. బస్తా 9 రూపాయలకు ధాన్యం ధర పడినప్పుడు, రైతు క్షేమాన్ని గమనించినవారు లేరు. ఏ వృత్తి చేసే వానికి, ఆ వృత్తిలో ప్రతిఫలం లభించటం, ఎక్కువ లాభసాటి వ్యాపారాన్ని సాగించటం సహజం. ధాన్యం ధరలు తగ్గాలంటే ప్రభుత్వాన్ని ధరలు తగ్గించాలంటూ - కోరటం కాదు—ఇరిగేషన్ సౌకర్యాలు కలుగజేసి, రైతుకు ప్రోత్సాహమిచ్చిననాడు ధరలు తగ్గుతవి. రేషనింగ్ పద్ధతి, కంట్రోల్స్‌ను అమలు జరపటం, వాంఛనీయం కాదు. అది అనేక అవినీతులకు దారితీస్తుంది" అంటూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు యిటీవల యిక్కడ కాకినాడ పురపాలక సంఘంవారు తనకు పౌరసన్మానం చేసిన సందర్భంలో చెప్పారు.

కాకినాడ పురపాలక సంఘం, యూనియన్ ప్రభుత్వపు, ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యం. థామస్‌కు, ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగార్లకు స్వాగతపత్రాలు సమర్పించారు.

చెయిర్మన్ శ్రీ దంటు భాస్కరరావుగారు మంత్రులకు స్వాగతం చెప్పారు.

కేంద్ర ఆహారశాఖ డిప్యూటీ మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో కాకినాడ మ్యునిసిపల్ కౌన్సిల్ కాకినాడ రేవును అభివృద్ధిపరచాలని, ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతు వ్పందున వాటిని సరసమైన ధరలకు లభించేటట్లుగా కేంద్రప్రభుత్వం చర్య తీసుకోవాలని, కాకినాడ రైల్వే స్టేషన్‌లను పునర్నిర్మించాలని, టౌన్ రైల్వే స్టేషనువద్ద రాక పోకలు నిరాఘాటంగా జరిగేందుకు ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

యూనియన్ డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

"ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్టులో 5 కోట్ల రూపాయలు రేవు పట్టణాల అభివృద్ధికి కేటాయించింది. దేశం మొత్తంమీద 150 మైనరు పోర్టులను అభివృద్ధి పరచడానికి నిర్ణయించుకొన్నది. అందులో 18 రేవులను ముఖ్యమైనవిగా పరిగణించినది. ఆ 18 రేవులలో కాకినాడ ఒకటి.

"నేను ఈ దినం కాకినాడ రేవు చూచాను. దీని అభివృద్ధికి చాలా అవకాశము లున్నవి. 20 లక్షల రూపాయలు ఆంధ్రలో రేవు పట్టణాలకు కేటాయించాము."

ఓవర్ బ్రిడ్జిని గురించి ప్రస్తావిస్తూ, అది యూనియన్ ప్రభుత్వానికి పూర్తిగా సంబంధించినది కావని, రాష్ట్ర ప్రభుత్వమూ, మ్యునిసిపల్టీ౦ఈ రెండూ ఆ నిర్మాణానికి పూనుకుంటే కేంద్రం దానికి సహాయం చేయగలదని డిప్యూటీ మంత్రి అన్నారు. రైల్వే స్టేషను భవనముల పునర్నిర్మాణం గురించి తాము రైల్వేశాఖ మంత్రితో చెపుతామని వాగ్దానం చేశారు.

"భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రకు ప్రత్యేక ప్రాముఖ్యత కలదు. ఆహారోత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఆదనపు ఏర్పాట్లు చేసుకుంటే కేంద్రప్రభుత్వం అందుకు సహకరిస్తుంది. ఆంధ్ర మిగులు ప్రాంతం. ఇది లోటు ప్రాంతమైన కేరళకు సరిపడినంత ఆహార ధాన్యం రైల్వేద్వారా ఎగుమతి అయినది—దక్షిణ మండలంలో కేరళను కూడా చేర్చుకొనుటకు ఆంధ్ర మంత్రివర్గంలో సుముఖత ఉన్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను." అని శ్రీ థామస్ తమ ఉపన్యాసంలో అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు తమ ప్రసంగంలో ధాన్యం ధరలు తగ్గటానికి రైల్వే రవాణా సదుపాయాలు ఎక్కువగా ఉండాలని అన్నారు. ఆంధ్రలో 8 నుంచి 11 లక్షలవరకు లెక్కలుబట్టి ధాన్యం నిలవ ఉండిపోయినదని, దీనికి రవాణా సౌకర్యాలు కలిగిస్తే పరిస్థితి చాలా మెరుగవుతుందని అన్నారు.

కాకినాడ పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వట్ల నారాయణస్వామిగారి వందన సమర్పణతో సన్మాన సభ ముగిసినది.

"భాషా పరిశోధకులను విశ్వ విద్యాలయం ప్రోత్సహించాలి"

తిక్కన జయంత్యుత్సవంలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి సూచన

నెల్లూరు, జూన్ 13—గత మంగళవారం యిచ్చట తిక్కన జయంతి సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఇతర భాషలలో రావాలాయకానికి గల ప్రాశస్త్యం భారతానికి లేదని, తెలుగుదేశంలో మాత్రం అది మన సాహిత్యానికి అది పీఠంగా వెలుగొందుతున్నదని, ఇందుకు తిక్కన కవితాశక్తి కారణమని పేర్కొన్నారు. 800 సంవత్సరాల పిమ్మట కూడా తిక్కన కవిత్వం ఆంధ్రులకు వీరోచితమైన ఉత్సాహం కలిగించేదిగా ఉన్నదని, ఆంధ్ర మహాభారతము సాహిత్య మకుటమని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

నెల్లూరు వర్ధమాన సమాజం యాజమాన్యం క్రింద పుర మందిరంలో జరిగిన ఈ కార్యక్రమం శ్రీ శ్రీనివాసులుగారిచే దైవప్రార్థనతో ప్రారంభమైనది. సమాజం అధ్యక్షులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (యం. పి) సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"నెల్లూరు సాహిత్య రంగంలో తిక్కన జయంతి ప్రముఖపాత్ర వహిస్తున్నది. 1914 నుంచి ఏటా తప్పకుండా ఈ జయంతిని జరుపుతున్నందుకు వర్ధమాన సమాజం వారిని అభినందిస్తున్నాను. ఒక ప్రాచీన కవి జయంతిని ఇంత శ్రద్ధతో జరపడం, ఆ సందర్భమున సిద్ధహస్తులైన పెద్దలను ఆహ్వానించి సన్మానించడం మరెచ్చటా లేదనుకుంటాను. ఈ సన్మానానికిగాను ఏటా శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు రు 116 లు యివ్వడం మూలంగా జయంతి కార్యక్రమం మరింత ప్రాముఖ్యం వహించింది.

"నెల్లూరు, గుంటూరు జిల్లాలవారికి తిక్కన అంటే అభిమానం ఎక్కువగా ఉన్నది. ఇందుకు మాండలిక అభిమానం కూడా కారణం కావచ్చు. వర్ధమాన సమాజంవారు అట్టి భావమును విస్మరించి తిక్కన జయంతివలె యితర కవులనుకూడా గౌరవించుట అవసరం. నెల్లూరుకు సాహిత్య రంగంలో ఒక విశిష్ట స్థానం ఉన్నది. మన విశాల హృదయమును ఋజువు చేసుకోవాలి.

"ఇట్టి జయంతుల సందర్భంలో తిక్కయజ్వ కవిత్వమును గూర్చిన ఏదో ఒక అంశముపై ఉపన్యాసం లిప్పించుట గాక,కొంత పరిశ్రమతోపరిశోధన చేసిన వారిని ఆహ్వానించుట బాగుంటుంది. ఆవిధమైన పరిశోధనలను మన విశ్వవిద్యాలయములవారు కూడా ప్రోత్సహించుట ఉచితంగా ఉంటుంది.

"ఈ సంవత్సరం జయంతికి మరికొంత విశిష్టత సమకూరింది. ఏమనగా ప్రప్రథమంగా తెలంగాణాకు చెందిన ఒక యువక రచయితను ఆహ్వానించాము. శ్రీ నారాయణరెడ్డిగారు ఆంధ్రవని అంతటా పేరు గాంచినవారు. వారి పేరుతో బాటు శ్రీ దాశరథి పేరు కూడా ప్రతిహోటా విన బడుతున్నది. సత్ప్రవర్తన, శీలం కలిగిన యువకులు వీరు. రాజకీయ పరంగా ఆంధ్ర, తెలంగాణాలు ఏకమైనవి.దీనితోబాటు సారస్వత సాంస్కృతిక రంగాలలో కూడా మనం ఉభయులమూ కలుసుకోవలసి ఉన్నది. తెలంగాణమువారికి తెనుగు సాహిత్యంపట్ల విపరీతమైన అభిమానం, శ్రద్ధగలవారు అనేకులు ఉన్నారు. శతాబ్దాల తరబడిగా అణగద్రొక్కబడిన ఈ అభిమానం ఇప్పుడిప్పుడే పెల్లుబుకుతున్నది. ఈ మేలుకొలుపుకు శ్రీ నారాయణరెడ్డి, శ్రీ దాశరథిగార్లు వైతాళికులుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు సాహిత్యంలో వసించే ముస్లింలకు తమ ఉర్దూ సాహిత్యంపట్ల కూడా అపూర్వమైన అభిమానం కనపిస్తున్నది. దీనికి నిదర్శనకు అచ్చటి 'ముషాయిరా' లు జయప్రద మగుట. ప్రవేశ రుసుము చెల్లించి కూడా పలువురు స్త్రీలు, పురుషులు ప్రత్యేక శ్రద్ధాసక్తులతో ఇట్టి కవిసమ్మేళనములకు హాజరు అవుతుంటారు. అలాంటి పద్ధతిని ఇక్కడ అనుసరిస్తే ఎంతవరకు జయప్రద మౌతుందనేది సందేహాస్పదమైన విషయం. ఏమైనప్పటికి ఈనాడు మనం తెలంగాణా వారిని ఆహ్వానించడంతో అచ్చట తెలుగు సాహిత్యంపట్ల వెల్లివిరుస్తున్న నూతనోత్సాహమునకు స్వాగతమిస్తున్నాము. శ్రీ నారాయణ రెడ్డిగారు ముందు ముందు సారస్వత రంగంలో విశేషంగా కృషిచేసి ఉచిత స్థానం అలంకరించగలరని ఆశిస్తున్నాను."

పిమ్మట ఉస్మానియా యూనివర్శిటీ ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ సి. నారాయణరెడ్డిగారు కవి బ్రహ్మను గూర్చి మాట్లాడుతూ, తిక్కన అచ్చమైన తెనుగు మనిషి అని, తమ రచనలో నిత్యం మాట్లాడుకునే పద్ధతిని ఛందోబద్ధం చేసిన ప్రజ్ఞావంతుడని స్తుతించారు.

రాజరాజనరేంద్రుడు నన్నయను భారతమును తెనిగింపుమని కోరినపుడు, వారు ఈ కార్యం "బ్రహ్మకేనితరప్"అన్నట్లు, వివరణ కవిబ్రహ్మ ఆ పనిని నెరవేర్చారని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

కవి తిక్కన భారత రచనా సమయంలో ఒక క్రొత్త దేవతను తమ దృక్పథంలో నిలుపుకున్నారని, ఆ దేవతను పంస్తుతి చేస్తూ వారు రచించిన పద్యములు ఉన్నత స్థాయికి చెందినవని, వాటి కన్నిటికీ క్రోడీకరించి 'హరిహరనాథ శతకం'గా ప్రచురించుటకు వర్ధమాన సమాజం వారు పూనుకోవాలని కోరారు.

తిక్కన సంస్కృతం వ్రాసినప్పటికీ దానిలో తెనుగుదనం ప్రతిబింబించినదని, వారి కవిత్వం విశాలమైనది. గంభీరమైనది అని శ్రీ నారాయణ రెడ్డిగారు వివరించారు. జాగుప్సావహములైన పట్టములను, యుద్ధ సహాయములను కూడా రమణీయంగా రచించి చదువరులకు జుగుప్స కలుగనీయకుండా, పులకరింపు కలిగించినవారని, ఉపమానముల విషయంలో ఉదాత్తమైన పద్ధతి, ప్రతిభా సంజాతమైన విధానం అనుసరించిన మహాకవి అని పేర్కొన్నారు.

ఇట్టి జయంతులద్వారా సాహిత్యాన్ని ఉద్యమ రూపంలో నడుపవలసివున్న [illegible] రెడ్డిగారు అన్నారు.

తర్వాత శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు తమ తండ్రి స్వర్గీయ లక్ష్మీనారాయణ రెడ్డిగారి పేరిట నూతవస్త్రాలు, ఫల, పుష్పములు శ్రీ నారాయణ రెడ్డిగారికి సమర్పించి సన్మానించారు.

తెలంగాణా అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

ప్రాంతీయ సంఘం ఏర్పాటు విషయమై సందేహాలు వలదని శ్రీ సంజీవరెడ్డి హితవు

హైదరాబాద్, జూన్ 18—తెలంగాణాకు ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వహిస్తున్న శ్రద్ధ విషయమై ఎవ్వరూ అపోహ పడవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ అన్నారు.

తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చే యూవత్తు ఆదాయాన్ని ఆ ప్రాంతం అభివృద్ధికే వినియోగించడమేకాక, దాని సమగ్రాభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాయశక్తులా తోడ్పడగల దని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పునరుద్ఘాటించారు.

తెలంగాణాకు సంబంధించినంతవరకు ఆంధ్రప్రాంతంలోని వారి కెవరికైనా స్వార్థాన్ని ఆపాదించడం అనుచితమని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

హైదరాబాద్ వర్తకుల విజ్ఞప్తుల పరిశీలన

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి హామీ

కాని, ఒకే రాష్ట్రంలో భిన్నమైన పన్నుల రేట్లు వుండాలనడం సబబు కాదని వివరణ

హైదరాబాద్, జూన్ 18—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో టోకు వస్త్ర వ్యాపారులు తమ వ్యాపారాన్ని నిలిపి వేయడంపై ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ, ఈ సందర్భంలో చేయబడిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించ గలదని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అన్ని అంశాలను పరిశీలించిన పిమ్మట అమ్మకం పన్ను బిల్లును ఆమోదించిందని, ఈ చట్టంలో ఏవైనా మార్పులు చెయ్యవలసి వస్తే అసెంబ్లీయే చేయగలదని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

రాష్ట్రమంతటా ఒకే విధమైన రేట్లను వర్తింప జేయడానికి ఉద్దేశింపబడిన ఈ చట్టానికి ప్రతికూలంగా ఆందోళన చేయడాన్ని తను హర్షించ జాలనని, ఒకే రాష్ట్రంలో భిన్నమైన పన్నుల రేట్లు ఎల్లకాలం వుండాలనుకోడం సహేతుకం కాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

వర్తకుల హర్తాళ్

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని టోకు వస్త్ర వ్యాపారులు నేడుకూడా హర్తాళ్ కొనసాగించారు. హెచ్చు అమ్మకం పన్ను రేట్ల విధింపుపట్ల నిరసనగా వారు గత నాలుగు రోజులుగా తమ వ్యాపారాన్ని నిలిపివేసి హర్తాళ్ జరుపుతున్నారు.

సికిందరాబాద్ వస్త్ర వ్యాపారుల సంఘం వారు నేడొక ప్రకటనలో వరంగల్లు, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వనపర్తి పట్నాలలోని టోకు వర్తకులు కూడా హర్తాళ్ ప్రారంభించినారని, ఆదిలాబాద్, వనపర్తి పట్టణాలలోని చిల్లర వర్తకులు కూడా తను అమ్మతిని ప్రకటించడానికి దుకాణాలను మూసివేశారని తెలియజేశారు.

అమ్మకం పన్ను చట్టంపట్ల నిరసనగా హర్తాళ్ జరుపుతున్నందుకు టోకు వర్తకులను అభినందిస్తూ సోషలిస్టు పార్టీవారు ఒక లేఖ వ్రాశారట.

ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న అమ్మకం పన్ను రేట్ల స్థాయిలోకి తెలంగాణాలో అమలులో వున్న రేట్లను హెచ్చించినందుకు అసమ్మతి ప్రకటిస్తూ నిజామాబాద్ వస్త్ర వ్యాపారుల సంఘం వారు ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారికి ఒక టెలిగ్రాం కూడా పంపినారట.

తెలంగాణాలో పూర్వపు హైదరాబాద్ రేట్లనే వుంచాలని వారు కోరినారట. అమ్మకం పన్ను రేట్లను హెచ్చించడం మూలంగా వ్యాపారానికి దెబ్బ తగలగలదని వారు ప్రకటించారట.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రి

హైదరాబాదు, జూన్ 18—ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి ముందు భాగాన్ని నదిప్రక్క రోడ్డుతోసహా,జూన్ 25వ తేదీనుంచి "సైలెన్స్ జోను"గా ప్రకటించారు. ఆ ప్రాంతంలో ఇకనుంచి మోటారుకారు హారన్లు వగైరా మోతలు చేయడానికి వీలుపడదు. తూర్పు వైపు గేటు నుంచి బండ్ల రాక పోకలను నిషేధించారు. పడమర వైపునవున్న గేటును బండ్ల రాకపోకలకు ఇకనుంచి వినియోగించవలసి వుంటుంది. అంబ్యులెన్సు కార్లు, మెడికల్ ఆఫీసర్ల కార్లు, యికనుంచి అవుట్—పేషెంట్స్ గేటువరకు మాత్రమే పోవడానికి వీలుంటుంది.

మధురైలో త్వరలో ఒక ఇంజనీరింగ్ కాలేజీ నెలకొల్పబడుతుంది. త్యాగరాజర్ కాలేజీ ఎండోమెంట్ ట్రస్ట్ యాజమాన్యాన నెలకొల్పబడే ఈ కాలేజీ అవసరాల పరిశీలనకోసం ఒక నిపుణ సంఘం త్వరలో మధురైకు వెళ్లనుంది.

ఈ సందర్భంలో శ్రీ రామిరెడ్డిగారు మాట్లాడుతూ, తాము ప్రతి ఏటా ఇందుకు పూనుకోవడంలో మాండలిక అభిమానమునకు తావిచ్చేరు [illegible] కట్టనుంచి రామలింగారెడ్డిగారు పేర్కొన్న సంగతిని ఉదహరించారు.

సమాజం కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, జూన్ 17—భారత ప్రభుత్వపు పునరావాస శాఖలో స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ శ్రీ ఆర్. ఎల్. అగర్వాల్, (ఐ. సి. ఎస్) గారు ఢిల్లీనుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో జూన్ 23వ తేదీన హైదరాబాదు వచ్చి 26వ తేదీ వరకు ఇక్కడ ఉంటారు.

* * * *

బేగంపేటలోని అఖిల భారత విమాన ఇంజనీర్ల సంఘం 1956 నాటి భారత ట్రేడ్ యూనియన్ల చట్టం క్రింద రిజిస్టరు చేయబడింది. అధ్యక్షులు శ్రీ పి. జె. లాల్వాని విమాన ఇంజనీరు, సంయుక్త కార్యదర్శులు శ్రీ పి. వి. ముత్తుస్వామి, శ్రీ హెచ్. ఎన్. రావుగార్లు.

* * * *

1926 సంవత్సరపు భారత ట్రేడ్ యూనియన్ల చట్టం క్రింద 726 నెంబర్లో రిజిస్టరు చేయబడిన అఖిల భారత ఇ. ఎం. ఇ. భారతీయ సుపీరియర్ సిబ్బంది సంఘం బొంబాయిరాష్ట్రంలోని పూనా రస్తాపేట్‌లో గల ప్రధాన కార్యాలయం సికింద్రాబాదులోని 52 వైట్‌రోడ్ బొలారంకు మార్చబడింది. ఈ సంఘం ఆంధ్రప్రదేశ్‌లో ది 3-6-57 గల నెం. 436 గ రిజిష్టరు చేయబడింది. సంఘం పేరు 'అఖిలభారత ఇ. ఎం. ఇ. సివిలియన్ సిబ్బంది సంఘం' అని మార్చబడింది.

హైదరాబాదులోని అమెరికా సహచార గ్రంథాలయం

హైదరాబాద్, జూన్ 17—ఉస్మానియా యూనివర్శిటీ వైస్—ఛాన్సలరు ప్రొఫెసర్ యం. ఎస్. దొరైస్వామిగారు, నే డిచ్చట అమెరికా సమాచార శాఖ లైబ్రరీ పంచమ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ అమెరికా హైడ్రోజన్ బాంబులను తక్కువగా తయారుచేసి, హెచ్చుగా గ్రంథాలయాలను, సమాచార కేంద్రాలను ప్రారంభిస్తే ఎంతో సేవ చేసినవారు కాగలరన్నారు. అమెరికన్ ప్రజలకు యితర దేశాల సంస్కృతి, సంప్రదాయాలు, జీవిత విధానాల పట్ల హెచ్చు శ్రద్ధ వుండడాన్ని ప్రశంసించారు.

లైబ్రరీ ఆఫీసరు శ్రీ పి. ఎస్. రావుగారు మాట్లాడుతూ ప్రపంచ మొత్తంమీద 60 దేశాలలో అమెరికా ప్రభుత్వం 262 సమాచార కేంద్రాలను నిర్వహిస్తున్న దన్నారు. హైదరాబాదులో గత అయిదు సంవత్సరాలలోను 435 వేలమంది లైబ్రరీకి వచ్చారని, 11,000 మంది పుస్తకాలు తీసుకొనే కార్డులు కలవారున్నారన్నారు.

శ్రీయుతులు ఆబిద్ అలీఖాన్, శ్రీ మతి చూమన్, శ్రీ బి. ఎస్. దొబాయ్ ప్రభృతులు గ్రంథాలయంవల్ల కలుగుతున్న సౌకర్యాలను ప్రశంసించారు. కుమారి లలితాసింగ్ అభినందనాలతో సమావేశం సమాప్తమైంది.

న్యూఢిల్లీ, జూన్ 16—డిశంబరు 1956లో జరిగిన ఐ. ఎ. ఎస్. (ప్రత్యేక ఎన్నిక) పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని ఇంతవరకూ సిమ్లాలో ఇంటర్వ్యూచేస్తున్న—ఐ. ఎ. ఎస్. ప్రత్యేక ఎన్నిక సంఘం 1957 జూన్ 28వ తేది తరువాత ఢిల్లీకి మారుతుంది. ఈ సంఘంలో నలుగురు సభ్యులున్నారు.

ఢిల్లీలో జూన్ 4 నుంచి ఇంటర్వ్యూ ప్రారంభిస్తారు.

రేడియో

(జూన్ 21, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా. రి); 7-0 (తె. వా); 7-15 శిష్ట్లు శ్రీరామశాస్త్రి (వీ); 7-45 గాంధీ భక్తి-భజనావళి; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0(రి); 1-40 (హిం.తె.వా); 2-0 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 కుంకలగుంట లాల్ సాహెబ్. నాదస్వరం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-సీలాటిరేవు: పాట; సుద్దులు; శ్రీ ధర్మము: ద్రౌపది-ప్రసంగం: ఎమ్. వి. కమల; వీణావాద్యము; ఇది విన్నారా?; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — రంగులరాట్నం; 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 మధుకారాలు: నాటిక — రచన: ఆర్. దివ్యప్రభాకర్: 9-30 (రి); 10-0 శిష్ట్లు శ్రీరామశాస్త్రి (వీ); 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం: 7-30 కుంభకోణం ఎస్. పక్కిరిస్వామి పిళ్లై: నాదస్వరం (తిరిచ్చినుండి రిలే); మధ్యాహ్నం 12-30 టి. ఎస్. సుబ్రహ్మణ్యం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 రాము, శారద: భక్తి గీతావళి; 2-40 నిలయ విద్వాంసుడు (వ); 2-50 ఎస్. ఎల్. జానకిరామ్ (గ్లా); సాయంత్రం: 5-0 (రి); 5-30 ఆల్. ఆర్. మూర్తి (గా); 6-15 భవాణీ గణేశన్ (వీ); 6-45 రుక్మిణీ సంజీవి; 7-30 ఎ. నారాయణయ్యర్: గోటువాద్యం, ఆర్. కె. వెంకట్రామశాస్త్రి: వయొలిన్, మద్రాసు ఎ. కన్నన్: మృదంగం; 9-0 (స్వా. రి): 9-30 (స్వా. రి); 9-50 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) -వాతావరణ సూచన; 7-15 (స్వా. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి): 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 10-30 ప్రసారణ సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 శిష్ట్లు శ్రీరామశాస్త్రి: వీణ (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 (రి); 8-45 అహమ్మద్ రషీద్: ఘజల్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 స్త్రీసంసార్ (హిం. ఉ); 1-40 (రి); 1-50 (తె.వా); సాయంత్రం: 5-30 టి. ఎస్. తారాదేవి: భజన్; 5-45 హిందుస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 ఘులామ్ మొయినుద్దీన్: సారంగి; 6-30 గ్రామసీమ—ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు; గీతావళి: ఉప్పద్రష్ట కృష్ణమూర్తి, వార్తలు: అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - అల్లూరి మనుషులు: ప్రసంగం; గీతావళి; ఉపద్రష్ట కృష్ణమూర్తి; 7-30 ఎ. నారాయణ అయ్యర్:

(మిగతా 5వ కాలంలో)

(6వ కాలం తరువాయి)

గోటువాద్యం (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. ఇ. వా); 9-30 (స్వా. రి); 9-50 కమలాబాయ్ పోతదార్: రాగ్‌ఖాద్‌కల్యాణ్—విలంబిత్ (ఏక్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.











"జాతీయాదాయం పెరిగినా ఫలితం ప్రజానీకానికి దక్కలేదు"

—తొలి పంచవర్ష ప్రణాళిక ఫలితాల పరీక్ష

న్యూఢిల్లీ, జూన్ 17—

తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో జాతీయాదాయం నూటికి పదిహేడున్నర వంతులు హెచ్చినప్పటికీ, ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలోను ప్రజాబాహుళ్యం జీవన ప్రమాణం పెరగలేదు. శోచనీయమైన ఈ విషయం తొలి ప్రణాళికను సమీక్షచేస్తూ ప్లానింగ్ కమిషన్ సిద్ధపరచిన నివేదికలో పేర్కొనబడింది.

త్వరలోనే ప్రచురణ కానున్న ఈ నివేదికతోనే, ప్రణాళిక చివరి సంవత్సరమైన 1955–56 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రిపోర్టు కూడా చేరివుంటుందని తలంచబడుతున్నది.

1955–56 సంవత్సరానికి సంబంధించిన గత నవంబరులో పునర్నిర్మాణం చేయబడిన రాష్ట్రాల బడ్జెట్టు అంచనాలు మాత్రమే ప్రస్తుతం తెలియవస్తున్నాయి. వీని ప్రకారం చూస్తే ప్రణాళికకు మొత్తం పెట్టుబడి 2,013 కోట్లుగా వున్నట్టు తెలుస్తున్నది. అయితే ప్రణాళికకు పబ్లిక్ రంగంలో ఉద్దేశించిన పెట్టుబడి 2,386 కోట్ల రూపాయలు కాగా, ఆచరణలో చివరకు పెట్టిన పెట్టుబడి 1960 కోట్ల రూపాయలుగా వుంటుందని ప్లానింగు కమిషన్‌వారు అంచనా వేస్తున్నారు. పోతే ప్రయివేటు రంగంలో ప్రణాళికలో ఉద్దేశించినట్టు పారిశ్రామికాభివృద్ధికి 233 కోట్ల రూపాయల పెట్టుబడి పూర్తిగా పెట్టినట్టేనని కూడా అంచనా వేస్తున్నారు.

వ్యవసాయోత్పత్తి, ప్రణాళిక చివరికి నూటికి 19 వంతులు హెచ్చుగా వుంది. పారిశ్రామికోత్పత్తి కూడా నూటికి 40 వంతులు పెరిగింది. ఆర్థికాభ్యున్నతికి సహాయపడగల ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలు పూర్తిగా పెరిగాయి కూడా. వీటన్నింటివల్ల జాతీయాదాయం నూటికి పదిహేడున్నర వంతులు హెచ్చిందని అంటూ ప్లానింగు కమిషన్‌వారు తమ నివేదికలో యిలా వ్రాశారు:

"జాతీయాదాయాభివృద్ధి జరిగిన రేటు మొత్తంమీద సంతృప్తిని కలిగిస్తున్నప్పటికీ, అది అన్ని సంవత్సరాలలోను సమానంగా జరగలేదు. వ్యవసాయోత్పత్తి పెరిగిన కారణాన 1953—54 లోను 1954—56 లోను జాతీయాదాయాభివృద్ధి హెచ్చుగా వుంది. ఆ విధంగా ప్రణాళిక మూడవ సంవత్సరంలో జాతీయాదాయాభివృద్ధి నూటికి 13 వంతులుగా వున్నట్టు కానవస్తున్నది. ఆ తరువాత రెండు సంవత్సరాలలోను అభివృద్ధి రేటు తగ్గింది. 1955—56 లో నామమాత్రమైన అభివృద్ధి కానవచ్చింది."

"ప్రణాళిక కాలంలో, తలసరి ఆదాయాలు నూటికి పదిన్నర వంతులు పెరిగినట్టు లెక్కలవల్ల తెలుస్తున్నది. ఇక తలసరి వాడకం మాత్రం నూటికి ఎనిమిది వంతులకు మించి హెచ్చలేదు. వాస్తవానికి, ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలోను హెచ్చు మొత్తాలను పెట్టుబడి పెట్టడాన్నిబట్టి చూస్తే, 1953—54 నుంచి తలసరి వాడకంలో ఎంతమాత్రం పెరుగుదల కనిపించడం లేదు కూడా.

"ప్రణాళిక చివర దశలో పెట్టుబడి క్రమక్రమంగా పెరుగుతున్న కొలదీ దేశం మొత్తంమీద ఉత్పత్తి తగ్గింపజేయడం జరిగినందున, ప్రణాళిక కాలంలో మొత్తం పెట్టుబడికి, మొత్తం ఉత్పత్తికి మధ్య సరాసరి సంబంధాన్ని చూపెట డం సాధ్యపడదు. వర్షాలమీద హెచ్చుగా ఆధారపడివున్న వ్యవసాయం ప్రధానంగా వున్న దేశంలో జాతీయాదాయం సంవత్సరాని కొక విధంగా మార్పు చెందుతూ వుండడం తప్పనిసరి కాగలదు. అలాగే ప్రణాళిక కాలంలో పెట్టిన కొన్ని పెట్టుబడుల ఫలితం ముందు సంవత్సరాలలో కాని స్పష్టంగా కానరాదు. అయితే ప్రణాళిక కాలంలో కొన్ని రంగాలలో కానవచ్చిన అధికోత్పత్తి అనేది నిజంగా అదృష్టమనే అనుకోకుండా జరిగిందనే చెప్పుకోవాలి. మొత్తంమీద ఆర్థిక వ్యవస్థ పునాదులు గట్టిపడి, అనేక రంగాలలో స్థిరత్వం నెలకొన్నప్పుడుగాని, నిరాఘాటంగా అభివృద్ధికి యిక అవకాశాలు కలవని చెప్పడం సాధ్యపడదు. దీనినిబట్టి తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలిగిన ప్రయోజనాలను ఆచరణలో అభివృద్ధికి అనువైన అవకాశాల విస్తరణగా భావించాలే కాని, అదే శాశ్వతమైన అభివృద్ధిగా తలంచరాదు."

పబ్లిక్ రంగంలోను, ప్రయివేటు రంగంలోను పెట్టిన పెట్టుబడివల్ల ఉద్యోగ వసతులు తప్పక పెరగగలవని, అయితే అందుబాటులో వున్న అంకెలనుబట్టి ఎంతవరకు ఉద్యోగ వసతులు పెరిగాయో చెప్పడం కష్టమని కూడా ప్లానింగు కమిషన్‌వారు తమ నివేదికలో స్పష్టం చేశారు. దేశంలోని ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో రిజిస్టరు చేయించుకున్నవారి సంఖ్య 1951 మార్చి ఆఖరుకు 337 వేలు కాగా, 1956 మార్చి నాటికి వున్నవారి సంఖ్య 705 వేలుగా పెరిగిందని వీరి నివేదికలో వివరించారు. అయితే బస్తీలలోని నిరుద్యోగ సమస్యను మాత్రమే ఈ అంకెలవల్ల స్పష్టమవుతున్నదని, పని సంపాదించడంలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనే ప్రయత్నాలు పెరుగుతున్న ధోరణి కూడా దీనివల్ల కానవస్తున్న దన్నారు.

ప్లానింగు కమిషన్‌వారు విడిగా జరిపించిన పరిశోధనలనుబట్టి చూడగా, దేశీ ప్రజలలో పనులు చేయడానికి సిద్ధపడుతున్నవారి సంఖ్యకు తగినట్టుగా ఉద్యోగావకాశాలు పెరగడం లేదని తెలియవచ్చిం దన్నారు. కనక దేశంలో నిరుద్యోగం, చేతినిండా పని లేకపోవడమనేది, ప్రణాళిక కాలంలో తగినంతగా పరిష్కారం కాకపోవచ్చునని, అన లీ సమస్యకు మూల కారణం దేశంలోని ఆర్థిక వ్యవస్థలోనే కలదని కూడా ప్లానింగు కమిషన్‌వారు వివరించారు. కాని కొన్ని రంగాలలో ముఖ్యంగా సాంకేతిక నిపుణులలో రక రకాలుగా కొరతలు కానవస్తున్నవని కూడా ఉదాహరించారు.

'కొత్త పన్నులపై రాజాజీ ఉద్యమం నడపాలి'

డాక్టర్ లోహియా సూచన

సేలం, జూన్ 17—డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఈ నెల 8 వ తేదీన ఇక్కడ సోషలిస్ట్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ సి. రాజగోపాలాచారి అరెస్టు కావడం ద్వారా కొత్త పన్నుల పట్ల తన ప్రతిఘటనను ప్రదర్శించాలని కోరారు. ఆయన అలా అరెస్టయితే 80 ఏళ్ల అమహామేధావి నాయకత్వంలో విప్లవం బయలుదేరగలదని డాక్టర్ లోహియా అన్నారు.

"సేలంజిల్లా వాస్తవ్యులైన శ్రీ రాజగోపాలాచారి మహామేధావి. 1923 లో గయ కాంగ్రెస్ మహాసభలో శ్రీ సి. ఆర్. దాస్ వంటి ప్రజ్ఞావంతులతో మేధావి అని మెప్పు పొందినవారు. ఈయన పండిట్ నెహ్రూ కన్నా తెలివిగలవారు. కాని, ఈయన తన మేధా విశేషానికి తగిన పనులు చేయడంలేదు. ప్రస్తుతం ఈయన కొత్త పన్నులను ప్రతిఘటిస్తున్నారు. దీనిని ఆచరణలో పెట్టాలి. కాంగ్రెస్ సర్కారును ప్రతిఘటిస్తూ ఈయన జయిలుకు వెళ్ళితే విప్లవం తప్పకుండా వస్తుంది" అని డాక్టర్ లోహియా అన్నారు.

పండిట్ నెహ్రూ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ గాంధీపథంలో నడవడంలేదని, కుంఫిణీవారి లార్డ్ క్లైవ్ మార్గాన్ని అనుసరిస్తున్నారని లోహియా విమర్శించారు.

జీతాల తగ్గింపుకు యు. పి. మంత్రుల సమ్మతి

నైనిటాల్, జూన్ 17—ఉత్తరప్రదేశ్ మంత్రులు కూడా ప్రభుత్వంలో వ్యయకర్తనం దృష్ట్యా, స్వచ్ఛందంగా జీతాలు తగ్గించుకొనడానికి సమ్మతిస్తున్నారని, మంత్రివర్గానికి సన్నిహితమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది. దీనితోపాటు వ్యయకర్తనకు సంబంధించిన మరి కొన్ని నిర్ణయాలు వచ్చేనెలలో లక్నోలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో జరగగలవట.

ఆర్థికాభివృద్ధి కృషిలో ప్రభుత్వంతో సహకారం

వణిక్ప్రముఖులకు టి. టి. కె. అభ్యర్థన

కలకత్తా, జూన్ 18—

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేడిచ్చట తనను కలుసుకొనడానికి వచ్చిన వణిక్ప్రముఖులను దేశాన్ని ముందుకు తీసుకొనిపోవడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా కోరారు.

ప్రయివేటు రంగంపట్ల ఇండియా ప్రభుత్వం విధానాలలో గత సంవత్సరం, లేదా, ఒకటిన్నర సంవత్సరంలో వచ్చిన మార్పులు ఏమీ లేవని కూడా శ్రీ కృష్ణమాచారిగారు అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలలోను ఉద్ధృతంగా జరిగిన ఆర్థికాభివృద్ధి కృషి ఫలితంగానే ఈనాడు ఇంతగా ఆర్థిక రంగంలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింద న్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఇన్‌ఫ్లేషన్ అనేది అంతర్గతంగా ఎప్పుడూ వుంటుందని కూడా సూచించారు.

భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ ప్రెసిడెంటు శ్రీ బాబూభాయ్ చినాయ్ అధ్యక్షతను పారిశ్రామిక ప్రతినిధివర్గ మొకటి నేడిచ్చట ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారిని కలుసుకొన్నది. ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు జి. డి. బిర్లా, శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయ్, శ్రీ ఎస్. పి. జెయిన్, శ్రీ బి. యల్. జలాన్, శ్రీ బి. పి. సింఘానియా, శ్రీ జి. పి. కపాడియా, శ్రీ బి. డి. గవార్, శ్రీ యం. ఆర్. రుయా, శ్రీ డి. పి. గోయెంకా ప్రభృతులు వున్నారు. రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ యం. యం. పటేల్, స్టేట్ బ్యాంకి చెయిర్మన్ శ్రీ పి. సి. భట్టాచార్య కూడా ఈ సమాలోచనల సందర్భంలో హాజరై వున్నారు.

వీరితో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు మాట్లాడుతూ ఇంతవరకు దేశంలో పెట్టుబడులు హెచ్చుగా పెట్టినందునే ఈనాడు డబ్బుకు కటకట అనేది ఏర్పడిం దన్నారు. అందువల్ల పారిశ్రామికాభివృద్ధికి భంగం కలగకుండా చేయడానికి తగిన చర్యలు తీసుకోగల మన్నారు. మార్కెట్‌లో డబ్బుకు ఏర్పడిన కటకటను తగ్గించడాన్ని గురించి రిజర్వు బ్యాంకివారు, స్టేట్ బ్యాంకివారు నిరంతరం పరిశీలన జరుపుతూ, పరిస్థితులను గమనిస్తూ వున్నారని కూడా తెలియజేశారట.

కొత్త పన్నుల ప్రతిపాదనల పూర్వాపరాలను వివరిస్తూ, ప్రణాళిక కాలానికి ఉద్దేశించిన సమగ్రమైన పథకంలో అవి అంతర్భాగంగా కలవన్నారట పోతే, ఈ ప్రతిపాదనల ప్రాతిపదికలలో మార్పులు లేకుండా, కొత్త పన్నుల వివరాలలో అవసరమైన సర్దుబాట్లకు అవకాశం ఎప్పుడూ వుంటుందన్నారు. సంపదలను అధికోత్పత్తికి హెచ్చుగా వినియోగింపజేయడ మనేదే ఈ ప్రతిపాదనల మూల సూత్రంగా కలదన్నారట కూడా. ధనికుల వ్యయంపై విధించ దలుస్తున్న పన్నులో కూడా సర్దుబాట్లకు అవకాశంకలదని, పార్లమెంటు సెలక్టు కమిటీవారు ఈ విషయాన్ని పరిశీలించగల రన్నారట. కొత్త పన్నుల ప్రతిపాదనలలో పారిశ్రామికుల ఉత్సాహాన్ని, చొరవను తగ్గించే దేమీ లేదన్నారట.

శ్రీ చినాయ్ చర్చలను ప్రారంభిస్తూ తాము యిలా కలుసుకొనే అవకాశాన్ని కలిగించినందుకు ఆర్థిక మంత్రిని అభినందించారు. మార్కెట్‌లో డబ్బుకు ఏర్పడిన కటకట, విదేశ కరెన్సీ లోటు, ధరల పెరుగుదల వంటి సమస్యలను కూడావివరించి, సంపదలమీద విధించే పన్నును కంపెనీలకు కూడా వర్తింపజేస్తున్నందున పారిశ్రామికుల ఉత్సాహాన్ని, చొరవను అది తగ్గిస్తున్న దన్నారట. బోనసు షేర్లమీద హెచ్చు రేట్లలో పన్ను విధించడాన్ని కూడా యిందుకు ఉదాహరణగా సూచించారట.

శ్రీ జి. డి. బిర్లా మాట్లాడుతూ మార్కెట్‌లో డబ్బుకు ఏర్పడిన కటకటను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలకు హర్షం ప్రకటించారట. ఆ విధంగా ప్రణాళికలోని ఉత్పత్తి కోటాలను సాధించడంలో ప్రయివేటు రంగం సహాయ సహకారాలను ప్రభుత్వంపొంది పలచడం కూడా శుభ సూచనగా కలదన్నారట. డబ్బు చిక్కులు కారణంగా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పరిమితిని కాని, వ్యవధిని కాని తగ్గించడానికి వీలులే దన్నారట. తొలి ప్రణాళికలో ప్రయివేటు రంగం తన కోటాలను పూర్తి చేయడంలో శ్రీ కృష్ణమాచారి వాణిజ్యం, పరిశ్రమల మంత్రిగా వుండి ఎంతో సహాయపడినారని, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సమయంలో ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ కృష్ణమాచారిగారు యిప్పుడు కూడా ప్రయివేటు రంగానికి సహాయపడా లన్నారు.

కంపెనీలపై సంపదల పన్ను విధించడాన్ని శ్రీ బిర్లా వ్యతిరేకించారు. ఆదాయం పన్నుదారులలో ఆఫీసర్ల బాధలు హెచ్చుగా వుండడాన్ని వివరించారు. సంపదలు అంచనా వేయడంలో రాగల చిక్కులను సూచిస్తూ, వ్యయం మీద విధించే పన్నులో మరికొంత వెసులుబాటు అవసరం కాగల దన్నారట. ప్రణాళిక కాలానికి కొత్త పన్నుల పద్ధతిని ప్రవేశపెట్టినట్టుగా ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనకు దేశంలో తగినంతగా ప్రచారం జరగా లన్నారట.

రాష్ట్రపతి భవనంలో వ్యయకర్తనం

సాలుకు రెండు లక్షలు పొదుపు

న్యూఢిల్లీ, జూన్ 15—ఇండియా ప్రెసిడెంట్ తన జీతంలో వెయ్యి రూపాయలను స్వచ్ఛందంగా తగ్గించుకొనడానికి నిర్ణయించుకొనడంతోపాటు, ఆయన నివసించే రాజభవన్‌లో కూడా ఖరుసులు తగ్గించడానికి, పొదుపరితనానికి యోచనలు ప్రారంభమైనాయి.

కొన్ని రకాల రక్షణ ఏర్పాట్లను, అధికార లాంఛనాలను తగ్గించడం, విందులు వగైరాలలో జాగ్రత్త, ప్రెసిడెంట్ పర్యటనలలో ఖరుసులు తగ్గింపువంటివి త్వరలోనే జరుగగలవని, వీనివల్ల సాలీనారెండు లక్షలు, అంతకు మించిన సొమ్ము పొదుపుకాగలదని భావిస్తున్నారు. వ్యయకర్తనకు సంబంధించిన విషయాలన్నీ ఆలోచనలో కలవని, బహుశా వచ్చే వారానికి తుది నిర్ణయం జరగగలదని కూడా భావిస్తున్నారు.

హుందాతనానికి భంగం కలగని విధంగా, ప్రస్తుతం వున్న హంగామాను చాలావరకు తగ్గించవచ్చునని ప్రెసిడెంట్ భావిస్తున్నారట. రక్షణ ఏర్పాట్లకు విపరీతంగా ఖర్చు జరుగుతున్నది. ఇందులో కూడా పొదుపరితనానికి అవకాశం కలదని, అలాగే పుత్సవ సమయాలలో కొన్ని అధికార లాంఛనాలను తగ్గించడంవల్ల కూడా ఖరుసులు తగ్గగలవని అభిప్రాయపడుతున్నారట.

రాజభవన్‌కు కొత్తగా మోటారుకార్లు వగైరాలు కొనడం పూర్తిగా తగ్గించాలని, పాతవాని స్థానే ఎంతో అవసరమైన వానిని మాత్రమే కొనాలని కూడా భావిస్తున్నారట.

రాజభవన్ సిబ్బంది ప్రస్తుతం వుచిత వసతి సౌకర్యం, విద్యుచ్ఛక్తి సప్లయి పొందుతున్నారు. ఇకనుంచి ఈ సౌకర్యాన్ని వుపసంహరించాలనే యోచనకూడా కలదట. దీనితోపాటు రాష్ట్రపతి భవన్ సిబ్బందిని తగ్గించడానికి గల అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారట. ప్రస్తుతం ఖాళీగా వున్న పదవులకు కొంతకాలం వరకు ఎవ్వరినీ నియమించరట.

ప్రెసిడెంట్ పర్యటనకు ఇంతవరకు స్పెషల్ రైళ్లును వినియోగిస్తున్నారు. ఇక నుంచి స్పెషల్ రైలులో కాక, మామూలు రైళ్లకు తగిలించే స్పెషల్ సెలూన్‌లో ప్రెసిడెంట్ పర్యటించగలరు న్నారు. పర్యటన సందర్భంలో ప్రెసిడెంట్ వెంట వుండే సిబ్బందిని కూడా చాలావరకు తగ్గించగలరట. కూడా.

శ్రీ విశ్వనాథంగారి జీతం

కంపెనీల సలహా సంఘం చెయిర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తన జీతంలో నూటికి పది వంతులు తగ్గించుకొనడానికి స్వచ్ఛందంగా తాను అంగీకరిస్తున్నట్టు ప్రభుత్వానికి లేఖ వ్రాశారు. శ్రీ విశ్వనాథంగారికి ప్రస్తుతం రెండు వేల రూపాయల జీత మిస్తున్నారు.

1957 జూన్ 20, గురువారం

హేమలంబనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి

అష్టమి తె॥ 4–54 గంటలవరకు
పూర్వాభాద్ర ప॥ 11–27 గంటలవరకు
వర్జ్యం:రా॥ 10–6 నుండి 11–52 గం॥వరకు

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 19—వేరుసెనగ పప్పు పుట్టి ధర రెడీ 166–00; సెనగనూనె 24 5/8 పౌ. రెడీ 16.12 జులై 15.83 ఆగస్టు 16.43. సెనగపిండి టన్నురేటు రెడీ 217, పీనట్సు 6–11–6, కోరమాండల్ 6–10–6, పత్తి 392పౌ. ముంగారి 140–0–0, ఫారన్ 143–0–0, లక్ష్మి 183–0–0, పత్తి గింజలు లక్ష్మి రూపాయికి 10 1/2పౌ, ఫారన్ 7 3/4 పౌ.

యూగోస్లావియా పర్యటనకు బయలుదేరిన పి. ఎస్. పి. నాయకుడు ఆచార్య కృపలానీ సోమవారంనాడు బొంబాయి చేరారు. బుధవారంనాడు యిక్కడనుంచి బయలుదేరి బెల్‌గ్రేడ్ వెడతారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 19— రు. అ. పై.

సవరం విల్వరధర	71–0–0
పాటా బంగారం	107–10–0
మూసా బంగారం	106–0–0
వెండి 100 తులాలు	185–4–0
వెండి తులం 1-కి	1–14–6

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	165.00
	పాత రకం	160.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ రెడీ (పన్నుతోసహా) 332, 334·00

ఆముదం 500 తిరుపత్తూరు 350·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	30·80
రాజా బ్రాండ్	30·25
ఆరోన్	30·00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 బస్తాలు) 107·53

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 18—

నేటి ఓపెనింగ్	34·80
నేటి క్లోజింగ్	34·65

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 19— రు. అ. పై.

వెండి 100 తులాలు	182-4-0
పాత్లా బంగారం	106-2-0
సవరను	70-6-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 19— రు.న.పై.

వెండి 100 తులాలు	178·50
మైసూరు బంగారం రెడీ	107.00
సవరను	72.00

ఇన్‌ఫ్లూయంజా హెచ్చరికము

ఈ క్రింది సూచనలనుండి జాగ్రత్త పడుడు

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు-వీనినుంచి మీరు బాధపడుదురు.

మిక్కిలి శక్తివంతమైన 'ఆస్ప్రో' వీటి మీద త్వరితముగా పనిచేయును —

రెండు చిన్న విధులను అనుసరించండి

1. 'ఆస్ప్రో' ను సేవించండి :— ఇది మీరు ఇన్‌ఫ్లూయంజా వచ్చే సూచనలు కలిగి వున్నపుడు ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను సేవించండి. ఇది ఎక్కువ ముఖ్యము.

2. విశ్రాంతి :— ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను వేడివీరుతో సేవించుచు అంటనడక కుండా విశ్రాంతి తీసుకొనవలెను.

'ఆస్ప్రో'

ఫ్లూను ఆపు చేయును



గుండెకు హాని చేయదు

నోటీసు

బేకరీలనుండి, సేమ్యాలు తయారుచేసేవారినుండి తరచుగా అనేక ఫిర్యాదులు వస్తున్నందువల్లనున్నూ, పేరొందిన మా టవర్ బ్రాండ్ మైదా సులభంగా లభింపజేసే ఉద్దేశ్యంతోనూ మేము 19–6–57 లగాయితు మా స్టాకిస్టులను అందరినీ రద్దుచేస్తున్నాము. అయినా గవర్నమెంటువారు అప్రూవు చేసిన ధరకు పేరొందిన మా టవర్ బ్రాండ్ మైదా సులభంగా లభించేట్టు ప్రత్యామ్నాయంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నాము.

సౌత్ ఇండియా ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు.



3 కారణాలు ఎందుచేత ప్రజలు దీప్తి

సంతోషంతో కొంటారు

20% కిరసనాయిల్ వాడకం తగ్గుతుంది

చిక్కులు లేకుండా వెలుగుతుంది

దిట్టంగా తయారు చేయబడింది ఆకర్షవంతమైన స్వల్పధర

దీప్తి లాంతర్లు ఆరు బ్రిటిష్ కొవ్వొత్తులు ఒక్క సారిగా వెలిగించినపుడు వచ్చే కాంతి నివ్వగలవని, పొగ వుండకే వుండదని తెలుగా ప్రభుత్వమిచ్చిన సర్టిఫికేటులో వుంది.

లాంతర్లు కొనేటప్పుడు దీప్తి లాంతర్లనే కోరండి. దీప్తి లాంతర్లు చిక్కులు లేకుండా చక్కగా వెలగడమే కాకుండా, కిరసనాయిల్ వాడకం నూటికి 20 వంతులు తగ్గి అలా ఆటి వస్తుంది. దిట్టమైనదే గాక చూడ్డానికి అందమైనది కూడా. ఎలాంటి వాతావరణంలోనైనా ఆగగల మంచి గుణముకూడా వుంది.

దీప్తి లాంతర్లు లక్షలాది గృహాలకు

ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లి.

హెడ్ ఆఫీసు: 77, బెంటింక్‌స్ట్రీట్, కలకత్తా-12. ఫ్యాక్టరీ: అగర్పారా ఎస్టేట్.

OM.3.Telu

ఏజంట్లు: అల్యూమినియం అండ్ స్టెయిన్‌లెస్ ఎంపోరియం, 289, నేతాజీరోడు, మద్రాసు-1.

నేషనల్-ఎక్కో

కంపెనీవైన

రెండు దివ్యమైన రేడియోలు

స్వర మాధుర్యమునకు సాటిలేనివి



మోడలు 187: 8 వాల్వులు, 8 బ్యాండులు: 13, 16, 19, 25, 31, మరియు 41 మీటర్ల బ్యాండ్‌స్ప్రెడ్ చేయబడినవి. సొగసైన కర్ర క్యాబినెట్. ఎ-187 ఏసి కరెంటుతోను, యు-187 ఏసి లేక డిసి కరెంటుతోను పనిచేయును. ధర రు. 450/- నెట్



మోడలు 241: ఏసి/డిసి సెట్. 5 వాల్వులు. 8 బ్యాండుల మీటర్లు యిమిడియున్న 2 బ్యాండులు. 4 వాల్వులుగల డ్రై బ్యాటరీ సెట్ కూడ ఉంది. ఆకర్షణీయమైన ప్లాస్టిక్ క్యాబినెట్. మీడియమ్ వేవ్ మరియు షార్టు వేవ్ బ్యాండుమీద 19, 25, 31, 41, 49, 60, 80-90 మీటర్లపై ప్రసారములను విన వచ్చును. ధర రు. 195/- నెట్

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి —అవి మాన్‌సూనైజ్* చేయబడినవి

* భారతదేశమువంటి ఉష్ణదేశములలో అన్ని శీతోష్ణస్థితులలోను బాగుగా పనిచేయుటకు మామూలుగా జరుపుతున్న కన్న 16 సార్లు ఎక్కువ సురక్షితముగా చేయబడినవి

ఏ నేషనల్-ఎక్కో వ్యాపారియైనా వీనిని మీకు ఉచితముగా పెట్టి వినిపించుటకు సిద్ధమే. ఈ రేడియోలతో 12 నెలల గ్యారంటీ కలదు. స్థానిక పన్నులు అదనము. సులభమైన వాయిదాల పద్ధతిలో కొనుక్కోవచ్చును.

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు • 36/79 సిల్వర్ జూబ్లీ పార్కు రోడ్, బెంగుళూరు • హార్డింజ్ కాలనీ, చాందినీ చౌక్, ఢిల్లీ

GRA. 5348

లక్షలాదిమంది కండల నొప్పినుండి బాధావిముక్తిని పొందుచున్నారు

మీరెందుకు పొందకూడదు?

శోధించబడి, ధృవపరచబడిన ఔషధము యింతటిది మరేదీ లేదు. కుషన్ తరతరాలనుండియు కండల నొప్పివల్ల బాధపడుచున్న లక్షలాదిమందికి సహకరించింది. ఈ ముక్కలు, కండల నొప్పులు మిమ్ములను ముందుగానే ముసలివారిగునట్లు చేయనీయకుడు. ప్రతి దినమున్ను కుషన్ సాల్ట్సు మిమ్ములను ఆరోగ్యవంతులుగా నుంచును.

కుషన్ యందలి ఖనిజ లవణములయొక్క నియమ బద్ధమైన కూడిక, కండ నొప్పులను గలిగించు మూలకారణమును తక్కువ క్రమముగా తొలగించు పద్ధతిని సక్రమముగా ... పనికిమాలిన ఆమ్లములను శరీర ప్రకృతినుండి బైటకు త్రోసివేయును. మీరు కుషన్ నుతీసుకొని ప్రతిరోజూను సేవించుచున్న యెడల-జీవితమును దుఃఖకర మొనర్చునట్టి ఆ బాధలున్ను, నొప్పులున్ను మీకు గల్గవు.

కుషన్ అన్ని మందులషాపులందును, స్టోరులందును దొరకును.



1936 "దొంగను పట్టుకో! దొంగను పట్టుకో!" అని జనం కేకలు పెట్టింది. వెంటనే రఘురామ్ తన కొత్త హెర్క్యులిస్ ఎక్కి దొంగ వెంటపడ్డాడు. వాడు ఎలా పారిపోగలడు! నమ్మకమైన హెర్క్యులిస్‌ను తప్పించుకోవడం దొంగకు సాధ్యమా!

నేడు రఘురామ్ తిరిగి ఇరుగుపొరుగువారికి ప్రియమైనాడు. పొరుగింటి పిల్లవానికి సుస్తీచేయగా, వెంటనే డాక్టరును పిలుచుకొనివచ్చి ఆ పాపను కాపాడాడు. ఆ రోజున పాత హెర్క్యులిస్‌ను సగర్వంతో అతడు పాలిష్ చేయుచున్నాడు.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది; అది జీవిత భాగస్వామి

హెర్క్యులిస్ యజమానిని అడగండి. అది జీవితాంతం వుంటుందని ఆయన చెబుతాడు. దాదాపు 50 సంవత్సరాలుగా మేలురకం సైకిళ్ల ఉత్పత్తిలో అనుభవం గడించినవారి సహాయంతో సునిశితమైన ఈ హెర్క్యులిస్ సైకిల్ ఇప్పుడు టి. ఐ. సైకిల్స్‌వారి అత్యధునాతనమైన ఫ్యాక్టరీలో తయారు చేయబడుతున్నది. దాని అందం, మెత్తదనం, అతి తేలికగానే దానిని త్రొక్కడానికి వీలుండడం మీరు తప్పక మెచ్చుకుంటారు. మీరు కొనగలిగినవాటిలో హెర్క్యులిస్ బహుమేలైనది. అయినా దాని ధర సరసమైనదే.

మీ సైకిల్ మీరు పెట్టుబడి - మీరు ఖర్చు చేసే డబ్బుకు పూర్తి విలువ నిచ్చే హెర్క్యులిస్

ఇండియాలో ఉత్పత్తిదారులు: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు.

TIC 34

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 146
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
22-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800959

కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద నూరు కోట్ల రూపాయల వ్యయం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 20— ఇండియా ప్రభుత్వం నాలుగేళ్లక్రితం కమ్యూనిటీ ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత క్రిందటి సంవత్సరాంతానికి వాటికి నూరు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడింది. ఈ మొత్తంలో ప్రభుత్వం వెచ్చించిన మొత్తం 60.04 కోట్ల రూపాయలు. దేశంలోని గ్రామాలలో సుమారు సగానికిపైగా ఈ ప్రాజెక్టులవల్ల లాభం పొందాయి.

వ్యయకర్తనానికి ఇండియా ప్రభుత్వం కొత్త చర్యలు

సమర్థతకు, చిత్తశుద్ధికి ప్రాధాన్యమివ్వాలని వివిధ శాఖలకు ఆదేశం

పొదుపరితనం సాధించడానికి వివిధ శాఖల ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక సంఘాలు

యూరోప్ యాత్రకు వెళ్లేముందు ప్రధాని నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 20— ప్రభుత్వ పాలన వ్యవహారాలలో సామర్థ్యాన్నీ, నిజాయితీనీ, పొదుపునూ పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని యూనియన్ ప్రభుత్వం అన్ని శాఖల మంత్రులను, కార్యదర్శులను కోరిందని ఇక్కడ తెలియవచ్చింది.

ప్రభుత్వ శాఖలలో అన్ని స్థాయులలోనూ జరుగుతున్న పనులను సమీక్షించి, ఆ శాఖలు అవలంబిస్తున్న పద్ధతులలోనూ, వ్యవస్థలోనూ ఉన్న యీ లోపాలను నివారించి, పొదుపును సాధించడానికి కృషి సాగుతుంది.

కేంద్ర ఆర్థిక శాఖలో నెలకొల్పబడిన పొదుపు వ్యవహారాలశాఖ ఇంకా విస్తృతం చేయబడుతుంది. వ్యవస్థీకరణ, పద్ధతుల విభాగంతో సహకరించి పనిచేస్తూ యీ శాఖ ఆయా మంత్రిత్వశాఖలకు తగు సలహాలనిస్తుంది.

కేంద్ర మంత్రివర్గం యీ నిర్ణయాలను చేసి, అతి ప్రధానమైన విషయాలను పరిష్కరించేందుకు ఒక కమిటీనికూడా నియమించింది. ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎ. వి. పాయ్, పరిపాలన నిర్వహణశాఖల కార్యదర్శి, వ్యవస్థీకరణ, పద్ధతులశాఖ డైరెక్టర్ యీ కమిటీలో సభ్యులుగా వుంటారు.

ఈ కమిటీ పొదుపు వ్యవహారాల విభాగంచేసే పనిని కూడా పర్యవేక్షిస్తుంది.

ఈ సందర్భంలో ఈ కమిటీ చేసిన కృషినీ, వివిధ ప్రభుత్వ శాఖలు చేసిన కృషినీ వివరిస్తూ ప్రతి నెలా కేంద్ర మంత్రి మండలికి నివేదికలు సమర్పించవలసిందని వ్యవస్థీకరణ, పద్ధతుల విభాగం డైరెక్టరును కోరడం జరిగింది.

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం మేరకు హోం శాఖ అప్పుడే ఒక పొదుపు సంఘాన్ని నియమించింది. దానికి శ్రీ ఎ. వి. పాయ్ అధ్యక్షులు. సంయుక్త కార్యదర్శులుగా పనిచేస్తున్న శ్రీ వి. విశ్వనాథన్, శ్రీ ఆర్. సి. దత్, శ్రీ హరిశర్మ అందులో సభ్యులు.

హోం శాఖ కార్యదర్శి అనుమతిలేనిదే 1957 జూన్ తరువాత హోం శాఖలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయరాదనీ, లేదా కొత్త ఉద్యోగాలను కల్పించరాదనీ ఈ శాఖ ఉత్తరువు జారీ చేసింది. హోం శాఖ కార్యదర్శి కూడా యీ విషయమై పొదుపు వ్యవహారాల సంఘంతో సంప్రదించి, హోం శాఖా మంత్రి వ్యయంగా ఇచ్చే ఉత్తరువుల మేరకు నిర్ణయాలు చేస్తారు.

ప్రభుత్వాలకు పండిట్ నెహ్రూ లేఖ

భారత ప్రధాని పండిట్ నెహ్రూ యూరోప్ పర్యటనకు వెళ్లడానికిముందు కేంద్ర రాష్ట్ర మంత్రివర్గాలకు వ్రాసిన లేఖలో వ్యయకర్తనం చేయదగు పెక్కు పద్దులను సూచించారు.

ప్రభుత్వవ్యయం తగ్గించడం అవసరమన్న విషయమై ఆయన సుదీర్ఘంగా వ్రాస్తూ, చిన్న చిన్న ఖర్చు పద్దులు చాల వుంటాయని, విడివిడిగా చూస్తే ఇవి కొద్దిపాటి ఖర్చుగానే కనిపించినా, మొత్తంగా చూస్తే ఎంతో భేదం కనిపిస్తుందనీ అన్నారు.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మితిమీరిన మోటారు కారులను వాడుతున్నాయని అనుకుంటున్నాను. వీటిని తగ్గిస్తే ఏమీ నష్టం వుండదు" అని ప్రధాని తన లేఖలో అంటూ, "మోటారు కార్లను కొనడం మానివేసి, మాకు వున్నట్టి వాటితోనే గడుపుకోవాలి" అని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రులకు సలహా యిచ్చారట.

పెక్కు కార్యాలయాలలోను, ఇళ్లలోను విద్యుచ్ఛక్తి వ్యర్థమై పోతున్నదనీ, అలా జరుగకుండా ప్రభుత్వ శాఖలు శ్రద్ధ వహించాలనీ, విదేశాలకు పంపే తంతులను పైనచెప్పిన పద్ధతిగా పెట్టాలని, కాగితాల వాడకంలోను ఎంతో పొదుపుగా వుండాలని అన్నారట.

ఆడంబరాలు మానుకోవాలన్న విషయమై అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశాలలోను, ఇటీవల ఢిల్లీలో జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలోను జరిపిన చర్చలను ప్రధాని

(మిగతా 2 వ పేజీలో)

అల్జీరియాలో ఫ్రెంచి చర్య

ఆఫ్రోషియన్ రాజ్యాల విమర్శ

న్యూయార్క్, జూన్ 19—మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఈ సంవత్సరారంభంలో సూచించిన విధంగా న్యాయసమ్మతమైన, శాంతియుతమైన ప్రజాస్వామికబద్ధమైన పరిష్కార మార్గానికి బదులు అల్జీరియాలో సైనిక చర్యలను ఫ్రాన్సు తీవ్రం చేసినందుకు సమితిలోని ఆఫ్రో ఏషియన్ రాజ్యాలకూటం నేడు ఫ్రాన్సును నిందించింది.

ఈ కూటంలోని 27 రాజ్యాలు నేడు ఇక్కడ అంతరంగికంగా సమావేశమై సంఘం అధ్యక్షుడు డాక్టర్ మెండీబెన్ అబోద్ (మొరాకో) యిటీవల సమితి సెక్రటరీ జనరల్‌తో జరిపిన సంభాషణలను గురించి నివేదించాడు.

సమావేశానంతరం వెలువడిన ప్రకటన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మాన లక్ష్యసాధనకు తీసుకోదగు చర్యలను గురించి యోచించవలసిందిగా ఇండియా, పాకిస్తాన్, ఇండొనేసియా, ఈజిప్ట్, ఇథియోపియాలతో కూడిన ఉపసంఘంకోరబడిందని పేర్కొన్నది.

ఆఫ్రోషియన్ రాజ్యాలకూటం తిరిగి జూన్ 27 న సమావేశం కాగలదట.

దక్షిణ కొరియాకు ఆధునిక ఆయుధాలు

వెంటనే సప్లయికి అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, జూన్ 21— దక్షిణ కొరియాకు తాను ఆధునిక ఆయుధాలను పంపించడం వెంటనే ప్రారంభించబోతున్నానని, కొరియా యుద్ధ సమయంలో మిత్ర రాజ్య సమితి సైన్యాలకు నాయకత్వం వహించిన దేశం హోదాలో అమెరికా నేడిక్కడ ప్రకటించింది.

కొరియాలో యుద్ధ విరమణ శ్రేణికి ఇరువైపుల ఆయుధాల ఆధునికీకరణ జరగరాదనే యుద్ధ విరమణ సంధిలోని నిబంధనకు తానిక కట్టుబడివుండ నవసరం లేదని తాను పరిగణిస్తున్నానని సమితి సమష్టి సైనిక ప్రధాన కార్యాలయం నేడు కొరియన్ యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘానికి తెలియపరుస్తున్నట్టు అమెరికన్ రక్షణశాఖ ప్రకటించింది.

కొరియాలోని పాన్‌మున్‌జాన్‌లో సరిగా యుద్ధ విరమణ సైనిక పర్యవేక్షణ సంఘం సమావేశమవుతున్న సమయంలో చేయబడిన ఈ అమెరికన్ రక్షణశాఖ ప్రకటనలో "ఉత్తర కొరియన్ కమ్యూనిస్టులు యుద్ధ విరమణ ఒడంబడికకు ఆదినుంచి కూడా ఎడతెగకుండా విఘాతం కలిగిస్తూనే వున్నందున ఈ చర్య అవసరమైం"దని పేర్కొనబడింది.

ఉత్తర కొరియా వాడుతున్న ఆయుధాలకు, దక్షిణ కొరియా వాడే ఆయుధాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తొలగించి, వాటిని సరిసమాన ఉజ్జీలుగా చేసే నిమిత్తం ఇప్పుడు దక్షిణ కొరియాకు ఆధునిక ఆయుధాలను సప్లయి చేయడానికి అమెరికా నిర్ణయించుకున్నదని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ముర్రే స్నైడర్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో వివరించాడు.

ముఖ్యంగా దక్షిణ కొరియాలోని విమానాలు పాసిరకంగా వున్నవనీ, అమెరికా ఇప్పుడు తనకు ఒకినావా, జపాన్ మున్నగుచోట్ల గల ఆధునిక జెట్ విమానాలను అక్కడకు తరలిస్తున్నదనీ ఆయన విశదం చేశాడు.

ప్రస్తుతానికి దక్షిణ కొరియాకు అణ్వస్త్రాలను సప్లయిచేసే తలంపు లేదని ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలియజేశాడు.

హంగరీపై సమితి సంఘం నివేదిక

మాస్కో రేడియో నిశిత విమర్శ

లండన్, జూన్ 20—హంగరీపై మిత్రరాజ్యసమితి విచారణ సంఘం సమర్పించిన నివేదిక మొరటుగాను, అసత్యాల పుట్టగా, అసహ్యకరంగాను వున్నదనీ, అది రష్యాపై అమెరికా దుర్వ్యవహారానికి మచ్చు తునక అని వేరే చెప్ప నవసరంలేదనీ మాస్కో రేడియో నేడు తీవ్రంగా విమర్శించింది.

సభ్య రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనరాదనే సమితి ప్రణాళికలోని అతి ముఖ్య సూత్రానికి, న్యాయ శాస్త్రానికి విరుద్ధంగా ఈ విచారణ సంఘం నియమించబడిందని ఒక వ్యాఖ్యాత ఈ రేడియో ద్వారా గ్రీకు భాషలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

లండన్, జూన్ 19—శ్రీ ఆర్. బి. బి. టాలింగ్టన్ స్థానే నేపాల్‌లో కొత్త బ్రిటిష్ రాయబారిగా శ్రీ లియొనార్డ్ స్కాప్ నియమించబడ్డట్లు నేడు యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

కోపెన్‌హేగన్‌లోని కాస్ట్రప్ విమానాశ్రయంలో డేనిష్ ప్రధాని హాన్సెన్‌తో ప్రధాని నెహ్రూ

విభిన్న విధానాలు అనుసరించినా ఇండియా, నార్వేల సహకారం

ఆస్లోలో జరిగిన విందులో ఉభయ దేశాల ప్రధానుల ప్రకటన

తెంపులేని ప్రచ్ఛన్న యుద్ధంవల్ల ఏ దేశానికీ భద్రత చేకూరదని పండిట్ నెహ్రూ ప్రకటన

ఆస్లో, జూన్ 20— భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడు ఇండియన్ విమానదళానికి చెందిన వైకౌంట్ విమానంలో హెల్సింకీనుంచి నార్వే వచ్చారు. ఇక్కడ ఆయన మూడు రోజులపాటు పర్యటన చేస్తారు.

సైనిక కూటాల పట్ల ఇండియా, నార్వేలు అవలంబిస్తున్న విధానాలు విభిన్నమైనవైనా ఈ ఉభయ దేశాల మధ్య ప్రయోజనవంతమైన సహకారం పొసగగలదని పండిట్ నెహ్రూ గౌరవార్థం నేడిక్కడ జరిగిన విందులో ఉభయ ప్రధానులు ఆశాభావం ప్రకటించారు.

నార్వేకు పండిట్ నెహ్రూ రావడం యిది రెండవసారి. 1910లో కేంబ్రిడ్జి యూనివర్శిటీలో డిగ్రీ తీసికొన్న తర్వాత ఆయన యిక్కడకు వచ్చారు. అప్పుడే ఆయన ఒక చోట కొండ కొనలు ఎక్కుతుండగా, ప్రక్కనున్న ప్రవాహంలో జారిపడే ప్రమాదం సంభవించింది. కాని కాస్తలో తప్పిపోయింది.

పండిట్ నెహ్రూ విమానం యిక్కడి ఫోర్నెబూ విమానాశ్రయంలో దిగేసరికి నార్వీజియన్ బడిపిల్లలు బ్యాండు వాద్యం వాయించారు. నార్వే ప్రధాని శ్రీ ఎయినార్ జెరార్డ్సెన్, నార్వే విదేశాంగమంత్రి శ్రీ హాల్వర్డ్ లాంగే, ఇండియా, డెన్మార్క్, స్వీడన్‌ల రాయబారులు, ఫిన్లండ్, బ్రిటన్, కెనడాల చార్జి డి అఫైర్స్, నార్వీజియన్ సీనియర్ ఉద్యోగులు విమానాశ్రయంలో పండిట్ నెహ్రూకు స్వాగత మిచ్చారు.

శ్రీ జెరార్డ్సెన్‌తో కలిసి ప్రధాని నెహ్రూ తాను బసచేసే గ్రాండ్ హోటల్‌కు వెళ్తుండగా విమానాశ్రయంలో చేరిన దాదాపు 2,000 మంది పిల్లలు "హుర్రా" అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఇండియాలోపుట్టిన ఒక నార్వీజియన్ బాలిక పండిట్ నెహ్రూకు ఒక పుష్పగుచ్ఛాన్ని బహూకరించింది.

పండిట్ నెహ్రూ ఆయుధ విసర్జన సమస్య గురించి, ఉభయులకు సంబంధించిన యితర సమస్యలను గురించి నార్వే ప్రభుత్వంతో చర్చించగలరని నార్వే విదేశాంగమంత్రి నేటిరాత్రి ఒక విందులో పేర్కొన్నారు. పండిట్ నెహ్రూకు స్వాగతమిస్తూ ఆయన యింకా యిలా అన్నారు:

"వ్యక్తిగతంగా యేర్పడే పరిచయాలవల్ల భావిలో ఉభయ దేశాల మధ్య యితోధిక సహకారం పొసగుతుంది.

"ఆసియాలోని అగ్రరాజ్యాలలో ఇండియా ఒకటి. ప్రపంచ దేశాల సంప్రదింపులలో ఇండియా అభిప్రాయాలకు చాలా ప్రాధాన్య మివ్వబడుతున్నది. ముందు ముందు దాని పలుకుబడి యింకా ఎక్కువ కాగలదు కూడా.

"ప్రాంతీయ రక్షణ కూటంలో చేరడం ద్వారా తన భద్రతకు సంబంధించిన సమస్యలను నార్వే పరిష్కరించుకుంటున్నప్పటికీ ఏ కూటానికీ చెందని రాజ్యం ఒకటి కలదని తెలిసికోడం సంతోషంగా వున్నది.

"ఆ విధంగా విభిన్న సాంఘిక వ్యవస్థలు, సంస్కృతీ సంప్రదాయాలు గల ప్రజల మధ్య సంబంధ బాంధవ్యాలు నెలకొల్పుకొనే అవకాశం కనబడుతున్నది. ఈ విషయంలో ఇండియా నిర్వర్తించవలసిన ప్రత్యేక కర్తవ్య మున్నది."

నార్వే విదేశాంగ మంత్రి తన ప్రసంగంలో యిలా అన్నారు:

"పండిట్ నెహ్రూ విద్యార్థిగా వుండగా నార్వే పశ్చిమ ప్రాంతంలో కొండకొనలు ఎక్కుతూండగా, ప్రమాదవశాత్తు ఒక వాగులో జారి పడేవారు—కాని కాస్తలో ప్రమాదం తప్పింది.

"ప్రజాస్వామిక సంప్రదాయం ఆధునిక ప్రగతినీ, సమస్తాన్నీ నేను ఎంతో మెచ్చుకుంటున్నాను. నార్వేలో మేము ఇండియాతో ఎంతగానో సన్నిహితంగా వున్నాము, మీరు సాధిస్తున్న అద్భుత కృషిలోని ముఖ్యాంశాలే మా ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు ఒక చెంప కాపాడుకుంటూనే, మరొక చెంప భారతదేశాన్ని ఆధునిక రాజ్యంగా మార్చడానికి మీరు పాటుపడుతున్నారు. ప్రపంచం భయ విద్వేషాలతో, స్పర్థలతో సంక్షుబ్ధమై వున్న తరుణంలో ఇండియా తన ప్రజాబాహుళ్యపు పరిస్థితులను చక్కదిద్దడానికి యత్నిస్తున్నది.

"ఇండియా నేడు ప్రపంచంలో ప్రబల రాజ్యంగా అవతరించింది. ప్రపంచ వ్యవహారాలలో అది ప్రముఖపాత్ర వహిస్తున్నది. ప్రమాద భరితంగా వున్న నేటి ప్రపంచంలో భారతదేశం పండిట్ నెహ్రూ నాయకత్వం కింద అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితులను తగ్గించడానికి సహాయపడడం తన ప్రత్యేక బాధ్యతగా పరిగణిస్తున్నది.

"ఇండియా, నార్వేలు తమ తమ భద్రతకై విభిన్న విధానాలు అవలంబిస్తున్నప్పటికీ పరస్పర సహకారం నెరపుకోడానికి చాలా అవకాశాలు గోచరిస్తున్నాయి.

"ఆయుధ విసర్జన చర్చలు విషమఘట్టంలో పడినాయి. ఏ ఒకదేశమైనా కేవలం జాతీయ ప్రయోజనాలకోసం సమస్యా పరిష్కార సాధనకు అడ్డు తగిలితే, అది మొత్తం ప్రపంచానికే చాలా ఆశాభంగం కలుగుతుంది. ఇండియా, నార్వేల ప్రజలు ఈ అభిప్రాయంతోనే వున్నారని నా విశ్వాసం.

"నార్వేలో ఇండియా శాశ్వత రాయబారి కార్యాలయం యేర్పాటు చెయ్యడంతో ఇండియా, నార్వేల ప్రజల మైత్రి దృఢతరం కాగలదని ఆశిస్తున్నాను.

నెహ్రూ సమాధానం

పండిట్ నెహ్రూ సమాధానమిస్తూ యిలా అన్నారు.

"హైడ్రోజన్ బాంబులవల్లకాని, తెంపులేని ప్రచ్ఛన్న యుద్ధంవల్లకాని ప్రపంచ భద్రతకు సంబంధించిన సమస్యలు పరిష్కారంకావు.

"ఇక్కడకు రావాలని నాకు చిరకాలంగా కోర్కె—అది యిప్పటికి తీరింది. ఇక్కడనుంచి నేను మధురస్మృతులతో తిరిగి వెళ్తాను. ఇక్కడ కలిగిన పరిచయాలు పెంపొంది భావిలో ఇండియా నార్వేల మైత్రికి దోహదంచెయ్యగలవని ఆశిస్తున్నాను.

"ఇండియాను అగ్రరాజ్యంగా మీరు అభివర్ణించారు. దానితో నేను ఏకీభవించ జాలనందుకు మన్నించండి. సైనిక పాటవాన్ని బట్టి ఈ నాడు దేశాలకు అధిక్య మివ్వబడుతున్నది. అట్టి సైనిక పాటవం మాకులేదు. మాది అగ్రరాజ్యమని మేము చెప్పుకోడమూ లేదు.

"ఆసియాలో కాని, మరొక చోట కాని మేము నాయకుల మని భావించడంలేదు. నిజానికి మా సొంతే సమస్యలు మా కున్నాయి. అంతేకాక, ఇతరులకు సలహా లివ్వాలనే కోర్కె మాకు లేదుకూడా. మరొక విధమైన భౌగోళిక పరిస్థితుల ఆలోచనా ధోరణి, సమస్యలుగల దేశాలకు వేరొక దేశం సలహాలివ్వడం ఎట్లా సాధ్యం."

సభ్యభారతం అభివృద్ధిని గురించి ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు.

"గాంధీ మహాత్ముని కృషిప్రభావం. జాతి

(మిగతా 2 వ పేజీలో)

కోపెన్‌హేగన్‌లో ప్రఖ్యాత డేనిష్ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీ నీల్స్ బోర్‌ను కలుసుకొని, ఆయనతో సంభాషిస్తున్న పండిట్ నెహ్రూ

దక్షిణ మండల సంఘ ప్రారంభ సమావేశం

తేదీ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ప్రశ్న

మద్రాసు, జూన్ 21—"దక్షిణ మండల సంఘ ప్రారంభ సమావేశానికి జులై 11 వ తేదీ మీకు అనుకూలమేనా?" అని కేంద్ర ప్రభుత్వం హోం శాఖ ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించిందని తెలుస్తున్నది.

ఈ మూడు ఈ మండల సంఘంలో సభ్యత్వం కల ప్రభుత్వాలు ఇది తప్పకా తేదీ అనుకూలమని అంగీకరిస్తేనే జులై 11 న మండల సంఘం ప్రారంభోత్సవం జరుగుతుంది. ప్రారంభ సమావేశానికి హోంశాఖామంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ అధ్యక్షత వహిస్తారు.

మాస్కో, జూన్ 20—సుప్రీం సోవియట్ (పార్లమెంట్) సభ్యులు వచ్చే సెప్టెంబరులో చైనాను దర్శించవచ్చునని సోవియెట్ న్యూస్ ఏజన్సీ "టాస్" నేడు అన్నది.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం

తన మంత్రులతో బ్రిటిష్ ప్రధాని చర్చ

లండన్, జూన్ 20—బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు తన మంత్రులలో కొందరు ముఖ్యులను, ఉన్నతోద్యోగులను ఆహ్వానించి సమావేశం జరిపి, వచ్చే బుధవారం నాడు ఇక్కడ ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం వివిధ అంశాలపై బ్రిటన్ అనుసరించవలసిన వైఖరి మున్నగు సమస్యలను గురించి వారితో చర్చించారు.

రేపు వీరు మళ్లీ సమావేశమై ఈ కామన్‌వెల్త్ సభకు చేయవలసిన ఏర్పాటులను గురించి చర్చిస్తారు.

ఆయుధ విసర్జనకు అమెరికా కొత్త పథకం

అణ్వస్త్ర పాటవ పరీక్షల ఒడంబడికకు అనుగుణంగా సాయుధబలాల తగ్గింపు

లండన్, జూన్ 20— అమెరికా, రష్యాలు తమ సాయుధ బలాలను ఇరవై అయిదేసి లక్షలకు తగ్గించుకోవాలనే ప్రతిపాదనను షరతుకు లోబడి సమ్మతించడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు అమెరికా నేడిక్కడ సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశంలో ప్రకటించినట్టు ఆ సమావేశానికి చెందిన పాశ్చాత్య వర్గాలవారు విశదం చేశారు.

ఆయుధవిసర్జనకు సంబంధించిన ఈ చర్య అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై తగు క్లాజులతో కూడుకొని జరగగల ఒడంబడికలో భాగంగా వుండాలన్నదే ఆ షరతు అనీ, అయితే దీనికి రాజకీయ సంబంధమైన ఎట్టి షరతులతోను ముడిపెట్టరాదనీ అమెరికా వివరించిందట.

ఇందుకు సంబంధించి జరిగే సంధిపై సంతకాలు చేసిన ఒక ఏడాదిలోపున ఈ సేనల తగ్గింపు కార్యక్రమం పూర్తి చేయబడాలని అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ ఆయుధవిసర్జన ఉపసంఘంలో ప్రతిపాదించినట్టు తెలుస్తున్నది.

సోవియెట్ యూనియన్ కూడా కలిసివచ్చే మాట వుంటే, ఇరవై అయిదేసి లక్షలకంటె కూడా ఇంకా చాలా తక్కువ ప్రమాణానికి సైన్యాలను తగ్గించుకోవడాన్ని గురించి ఆలోచించడానికి అమెరికా సిద్ధంగా వున్నదనీ, అయితే అది రాజకీయ సమస్యల పరిష్కారంపై ఆధారపడి వుంటుందనీ, మరింతగా జరిగే ఈ సాయుధ బలాల తగ్గింపు కూడా ఆయుధ విసర్జన ఒడంబడికలో తొలి ఘట్టంగా పరిగణించబడగలదనీ శ్రీ స్టాసెన్ విపులీకరించాడట కూడా.

నేటి సమావేశంలో అందరికంటె ముందుగా శ్రీ స్టాసెన్ మాట్లాడనీ, అమెరికా ప్రతిపాదనలను, వైఖరిని గురించి వివరిస్తూ కొన్ని అతి ముఖ్యమైన ప్రకటనలు చేశాడనీ సమావేశానంతరం పాశ్చాత్య వర్గాలవారు విశదం చేశారు.

అయిదు రాజ్యాలకు (బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, కెనడా, రష్యాలకు) ప్రాతినిధ్యం గల ఈ సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘంలో పాక్షికమైన ఆయుధ విసర్జన సాధనకు తాను రూపొందించిన ప్రణాళికను అమెరికా నేడు తొలిసారిగా వివరించింది.

నేటి సమావేశంలో శ్రీ స్టాసెన్ ఉపన్యసించిన పిమ్మట బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ టూకీగా ప్రసంగించాడు. పాక్షికమైన ఆయుధ విసర్జన ఒడంబడికపై జరిగే చర్చలో సైన్యాల తగ్గింపు ఒక భాగంగా వుండవలసిన అగత్యాన్ని ఆయన వివరించాడు.

కెనడా ప్రతినిధి శ్రీ డేవిడ్ జాన్సన్ శ్రీ స్టాసెన్ ప్రకటనను మెచ్చుకుంటూ, ఆయుధ విసర్జన విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించి సోవియెట్ యూనియన్‌తో ఒక సమాధానానికి రావడానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని ఈ ప్రకటన నిరూపిస్తున్నదని పేర్కొన్నాడు.

తరవాత, ఏయే దేశాలకు సైన్యాలు ఏయే ప్రమాణాలలో వుండాలనే అంశంపై చర్చ జరిగింది. నేటి సమావేశం సుమారు రెండు గంటలసేపు జరిగింది. శ్రీ స్టాసెన్ అధ్యక్షత వహించాడు.

ఆయుధ విసర్జన ఉపసంఘం తిరిగి వచ్చే మంగళవారం నాడు సమావేశం కాగలదని అధికారరీత్యా ప్రకటించబడింది.

మెడిటరేనియన్‌కు రష్యన్ యుద్ధ నౌకలు ప్రయాణం

ఇస్తాంబుల్, జూన్ 20— మూడు సోవియెట్ యుద్ధ నౌకలు—ఒక క్రూయిజర్, రెండు డిస్ట్రాయర్లు నల్ల సముద్రం నుంచి నేటి పురయం బోస్పరస్ మీదుగా మెడిటరేనియన్‌కు బయలుదేరి వెడుతున్నాయి.

రేపు మరి మూడు యుద్ధ నౌకలు మెడిటరేనియన్ వైపే వెడతాయి.

ఇటీవల నల్ల సముద్రంలోని బ్రిటిష్ రేవులను దర్శించినందుకు బదులుగా తమ బల ప్రదర్శనకే సోవియెట్ నౌకలు ఈ విధంగా వెడుతున్నట్లు తెలుస్తున్నది.

జగన్, బర్న్‌హాంలతో ఇండియా రాయబారి చర్చ

జార్జిటౌన్, జూన్ 19—బ్రిటిష్ కరిబియన్ ప్రాంతానికి ఇండియా కమిషనర్‌గా వున్న డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ నేడు పీపుల్స్ పార్టీ ప్రత్యర్థి నాయకులు డాక్టర్ చెడ్డి జగన్, శ్రీ ఎల్. ఎఫ్. ఎస్. బర్న్‌హాంలతో రహస్య సమాలోచనలు జరిపాడు. వీరితో శ్రీ రాజకుమార్ సమావేశం జరపడానికి యిదే మొదలు.

సురినామ్‌నుంచి ట్రినిడాడ్‌లోని తన ప్రధాన కార్యాలయానికి తిరిగి వచ్చిన సందర్భంలోనే ఆయన ఈ సమావేశం జరిపాడు.

కల్యాణ కారకం కన్నడ వ్యాఖ్యానం

మైసూరు, జూన్ 19—పూజ్యపాదుడు రచించిన కల్యాణ కారకమనే వైద్యగ్రంథం కన్నడవ్యాఖ్యానంతో ఇటీవలనే ఓరియంటల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారికి లభించింది.

600 శ్లోకాలుగల ఈ గ్రంథం 300 తాళపత్రాలపై వ్రాయబడివుంది. ఇంతవరకు కన్నడ వ్యాఖ్యానంతో ప్రకటించబడలేదు. ఇది మైసూరు రాష్ట్రంలోని మయకొండ అనేచోట దొరికింది.

తంతి: "శాంతా" తిరుచ్చి. ఫోన్: 724. ఫ్యాక్టరి: తిరుచ్చి.



ఒరిజినల్ శాంతా వజ్రములు
రాయల్ స్టార్ వజ్రములు
Prop: ఏ. పి. నరసిమ్ములు నాయుడు
షరాపు వ్యాపారము, పెద్ద బజారు, తిరుచిరాపళ్ళి-8.
V. P. P. ఆర్డర్లు వెంటనే గమనించబడును.



నంజనగూడు పండితాదివారి
జ్వరేగ్
సకల జ్వరములను అద్భుతముగా నివారించును
క్యాటలాగు ఉచితము
పోస్టుబాక్సు: యునైటెడ్ కమర్షియల్, మదరాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

శ్రీ కాఫ్
మంచి రుచికలది.
అన్నివిధముల దగ్గులకు వెంటనే శమనమిచ్చును.
శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్ మద్రాసు-30.



సవరణ

వరంగల్లులోని పాలీ టెక్నిక్ భవనం విషయంలో ప్రకటించబడిన టెండరు నోటీసులో యీ క్రింది సవరణలు గమనించవలెను.

1. డిపార్టుమెంటువారు సప్లయిచేసే ఉక్కు ఖరీదుకాక కంట్రాక్టు మొత్తం రు. 4.69 లక్షలు.
2. పూర్తిచేయవలసిన గడువు—వార్క్ ఆర్డర్ జరిగిన తేదీ నుండి 18 నెలలు.
3. టెండర్లు స్వీకరించుటకు చివరి రోజు 29-6-57.

(సం) వై. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. వరంగల్లు.

ప్రకటన

ఇందుమూలముగా శ్రీ బెజవాడ వెంకన్న అండ్ సన్సు వారి తాలూకు కష్టమర్లు యావన్మందికి తెలియచేయునది యేమనగా-7-4-1957 తేదీ నుంచి అంతవరకు శ్రీ బెజవాడ వెంకన్న అండు సన్సు పేరుతో శ్రీ బెజవాడ వీర్రాజుగారు చేయుచున్న వ్యాపారములో రాజమండ్రి కాపురస్థులు శ్రీ దేవనశెట్టి నాగేశ్వరరావుగారిని భాగస్వామిగా చేర్చుకోవడమైనది. ఆ తేదీనుంచి జరుగుచున్న పార్టనరు షిప్పు వ్యాపారమని తెలియజేయడమైనది. పాత వ్యాపారం తాలూకు ప్రజలకు రావలసిన, యివ్వవలసిన బాకీలు యీ కొత్త ఫరమువారు తీసుకొని యున్నారు.

1. బెజవాడ వెంకన్న,
2. దేవనశెట్టి నాగేశ్వరరావు.

వరిసాగులో ఆధునిక పద్ధతులు

బాపట్ల రోటరీ క్లబ్ సమావేశంలో వివరణ

బాపట్ల, జూన్ 11—బాపట్ల రోటరీ క్లబ్‌వారు నిన్న సాయంకాలం శ్రీ బెండపూడి నారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమైనారు. డాక్టర్ జి. వి. చలం (బోటానిస్టు, ఒరిస్సా గవర్నమెంట్)గారు ప్రసంగిస్తూ, వరిపంట వ్యవసాయంలో జరుగుచున్న నూతన పద్ధతులను గూర్చి చెప్పారు.

ఇండియాలో వరి ధాన్యం రకాలకు, జపాన్ వరి ధాన్యల రకాలకుగల భేదాలను పేర్కొన్నారు.

జపాన్ ధాన్యం, ఇండియా ధాన్యాల సంయోగం వల్ల ఉద్భవించు కొత్తరకం రకపు ధాన్యం గురించి పరిశోధనలు జరుగుతున్నవని, ఈ విత్తనముల వల్ల ఎక్కువ పంట పండగలదని ఆయన చెప్పారు. అధ్యక్షుని వందనసమర్పణతో సభ ముగిసింది.

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 21—వేరుసెనగ పప్పు పుట్టి ధర రెడీ 166-00; సెనగనూనె 24 5/8 పా. రెడీ 16.23, జులై 15.99, ఆగష్టు 16.55, సెనగపిండి టన్నురేటు రెడీ 217, పీనట్సు 6-13-0, కోరమాండల్ 6-11-0, పత్తి 392 పా. ఉంగారి 142-0-0. ఫారమ్ 142-0-0, లక్ష్మి 175-0-0, పత్తి గింజలు లక్ష్మి రూపాయికి 10¼ పా. ఫారమ్ 7 3/4 పా.

శ్రీ జొన్నలగడ్డ శివసుందరరావుగారి మృతి

తెనాలి, జూన్ 17—తెనాలి తాలూకా హైస్కూలు ఉపాధ్యాయ సంఘం నాడు శ్రీ బి. బి. వి. సుబ్బరాయశాస్త్రి (ప్రధానోపాధ్యాయులు) గారి అధ్యక్షతను సమావేశమై తెనాలి తాలూకా హైస్కూలులో 20 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా పనిచేసి రిటయిరైన దైవసమానులైన జొన్నలగడ్డ శివసుందరరావుగారి మృతికి సంతాపం ప్రకటించారు. సామూహిక సూచకంగా హైస్కూలుకు సెలవు యివ్వబడింది. జొన్నలగడ్డ శివసుందరరావుగారు 68 వ ఏట ఒంగోలు తాలూకా రావినూతల గ్రామంలో తన రెండవ కుమారుని ఇంటివద్ద 9 వ తేదీ రాత్రి పరమపదించారు. ఆయనకు అనేకమంది శిష్యులు కలరు. వారిలో ను ఒకరు శ్రీ భాగవతుల [illegible] శాస్త్రి (తిరుపతి దేవస్థానం [illegible]) గారు. శ్రీ శివసుందరరావుగారికి భార్య, యిద్దరు కుమారులు, ఒక కుమార్తె గలరు.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 22, శనివారం

హంగరీలో రష్యా జోక్యం

“పచ్చి అబద్ధాలతో నిండివుంది” అంటూ హంగరీలో గడచిన శరదృతువులో చెలరేగిన జాతీయ విప్లవం లో సోవియెట్ జోక్యాన్ని గురించి మిత్రరాజ్య సమితి ఉపసంఘం నిన్న ప్రచురించిన నివేదికను మాస్కో రేడియో కొట్టి పారవేయవచ్చు. “అమెరికన్ ప్రచారం” అంటూ దాన్ని అది నిందించనూవచ్చు. అయినా, లోకంమాత్రం ఆ నివేదికను చులకనగా త్రోసివెయ్యలేదు.

నిన్నటి నివేదికను సమర్థించిన ఉపసంఘ సభ్యులు అయిదుగురిలో ఒక్కరైనా యునైటెడ్ స్టేట్సుకు సంబంధించినవారు కారు. ఇంతేకాక, ఆ సభ్యులలో నలుగురు చిన్న రాజ్యాలకు చెందినవారు. ఇంతకంటె కూడా ముఖ్యవిషయం,— చిన్న రాజ్యాలకు చెందిన ఆ నలుగురు సభ్యులలో ఇద్దరు ఆఫ్రికాకు (టునీసియా), ఆసియాకు (సింహళం) చెందినవారు కావడం. ఆస్ట్రేలియా, ఉరుగ్వే, డెన్మార్కులకు చెందిన తమతోటి సభ్యులతో చేరి వీరిద్దరు కూడా ఏకగ్రీవమైన నివేదికను సమర్పించారంటే, దాని నిష్పాక్షిక దృష్టికి అంతకంటె ప్రబలమైన తార్కాణం వేరొక్కటి అక్కరలేదు.

సమితి ఉపసంఘ నివేదికలో పేర్కొనబడిన సంఘటన లన్నీ సరిగా అదే క్రమంలో జరిగి వుండకపోవచ్చు; వాటికి సంబంధించిన వివరాలను గురించి విభిన్నాభిప్రాయా లుండవచ్చు. హంగరీలోకి ప్రవేశించడానికి, హంగరియన్ ప్రజలనుంచి సత్యాసత్యాలను తెలుసుకోడానికి ఆ ఉపసంఘానికి అనుమతి నిరాకరించబడింది కాబట్టి, వివరాల విషయంలో నివేదికలో ఏవైనా లోపా లుంటే, అందుకు తప్పు పట్టవలసింది దాన్ని సిద్ధపరచిన వారిని కాదు; హంగరీలో ప్రవేశించడానికి వారికి అనుమతి నిరాకరించినవారినే!

సమితి ఉపసంఘం దీర్ఘ నివేదికలోని వివరాలను గురించి— ఇంతకు ముందే మేము పేర్కొన్నట్టు—భిన్నాభిప్రాయాలకు వీలున్నా, అది తేల్చిన ప్రధాన సారాంశాలను (సోవియెట్ రష్యా ఎంతగా కాదన్నప్పటికీ) లోకం సత్య సమ్మతములైనవిగా గుర్తించి తీరుతుంది. సంగ్రహంగా ఆ ప్రధాన సారాంశా లివి:

(1) హంగరీలో చెలరేగినట్టిది ప్రజావిప్లవమే కాని, బయటివా రెవరో ప్రేరేపించిన ప్రభుత్వ వ్యతిరేకోద్యమం కాదు.

(2) కమ్యూనిజంపట్ల విరోధభావంతో కాక, సోవియెట్ రష్యా చెప్పుచేతలలో వున్న ప్రభుత్వ గూఢచారిశాఖ కిరాతక చర్యల పట్ల, సోవియెట్ రష్యాకు తమ దేశం కేవల మొక ఉపగ్రహరాజ్యంగా మెలగడం పట్ల జుగుప్స కారణంగానే జాతీయ విప్లవం ప్రారంభమైంది.

(3) కమ్యూనిజాన్ని అభిమానించే విద్యార్థులే, ఇతర యువకులే జాతీయ విప్లవానికి నాయకత్వం వహించగా, ప్రజాసామాన్యం వారి సరసను స్వచ్ఛందంగా నిలిచింది.

(4) తన సాయుధ బలాలను పూర్తిగా వినియోగించి, విప్లవకారులను సోవియెట్ రష్యా ఊచకోత కోసి వుండకపోతే, హంగరియన్ జాతీయ విప్లవం తప్పక జయప్రదమై వుండేది.

తిరుగులేని ఈ విషయాలను కాదని, గత శరదృతువులో హంగరీలో ప్రజ్వలించిన విప్లవాన్ని ఇంపీరియలిస్టుల కుట్రగా సోవియెట్ రష్యా చిత్రించడం ఆత్మవంచనే కాగలదు. అది కమ్యూనిజం కానివ్వండి; సోషలిజం కానివ్వండి; మరొక “ఇజ” మేదైనా కానివ్వండి. ఏ దేశానికి ఆ దేశం తన గత చరిత్రకు, తన చిరసంస్కృతికి, తన జాతీయ సంప్రదాయాలకు, తన స్థానిక స్థితిగతులకు అనుగుణమైన నూతన వ్యవస్థను సంస్థాపించుకోడానికి పూర్తి స్వాతంత్ర్యాన్ని కలిగివుండాలి. అంతే తప్ప, ఎంతటి ఉత్తమ సిద్ధాంతమైనా, ఎట్టి న్యాయబద్ధమైన నవ సమాజమైనా, విజాతీయులచేత బలవంతంగా ప్రతిష్ఠాపించబడినప్పుడు, అది ఒక జాతిని సముద్ధరించడానికి బదులు, దాన్ని బానిస సంఘంగా మార్చి, అధోగతిపాలు చేస్తుంది. హంగరీలో అనుభవం తర్వాతనైనా, ఈ నగ్నసత్యాన్ని సోవియెట్ రష్యా గుర్తించ నొల్లకపోతే, అది ఆత్మవంచన చేసుకొంటున్నదని అనడం తీవ్రవిమర్శ కాబోదు.

హంగరీలో తాత్కాలికంగా సోవియెట్ విధానం జయప్రదమై వుండవచ్చు. కాని, సాయుధబల సంపత్తితో కలకాలానికీ అక్కడ తన ఉపగ్రహ ప్రభుత్వాన్ని నిలబెట్టగలనని అనుకుంటే మాత్రం అంతకంటె పొరపాటు వుండబోదు. దాస్య జీవితంకంటె ప్రవాస క్లేశాలే ఎంతో నయమని నమ్ముతుండబట్టే కొంపా గోడూ విడిచిపెట్టుకుని పర దేశాలకు వెళ్లిపోయిన 19,000 మంది హంగరియనులు కాదర్ ప్రభుత్వం ఎన్ని విజ్ఞప్తులను చేసినా, స్వదేశానికి తిరిగి రావడానికి నిరాకరిస్తున్నారు. జాతీయ స్వాతంత్ర్య సమరం ఒకసారి ప్రారంభమైన తర్వాత విజయసిద్ధి వరకు నిలిచిపోదనడానికి ఇదొక సరికొత్త నిదర్శనం.

హంగరియన్ జాతీయ విప్లవం, దాని నాయకత్వం లోని లోపాలవల్ల, కొంత “అతిగా” పోయివుండవచ్చు, పోలెండ్ జాతీయోద్యమం ప్రదర్శించిన సామర్థ్యాన్నికాని, సంయమనాన్ని కాని అది ప్రదర్శించి వుండకపోవచ్చు. అంతమాత్రంచేత పోలెండ్ విషయంలో ప్రదర్శించగలిగినపాటి దూరదృష్టినైనా హంగరీ విషయంలో సోవియెట్ రష్యా చూపలేకపోతే, తనకు ప్రాబల్యంవున్న ప్రాంతాలలో ఒకవేయిమంది టిటోలను అది సృష్టించుకొనగలదనడం తథ్యం.

వ్యయకర్తనం

(1 వ పేజీ తరువాయి)

ప్రస్తావించి, కొత్త పన్నులవల్ల ప్రజలకు కలిగిన కొత్త అసౌకర్యాలున్నను, చిక్కులనూ దృష్టిలో వుంచుకోవాలని సలహాయిచ్చారట.

“రాజ్‌భవన్‌లో ఒకరకమైన గాంభీర్యం, ప్రతిష్ఠ అవసరమే అయినా పూర్వం నుంచి వస్తున్న ఆడంబరయుతమైన కొన్ని రీతి రివాజులను మార్చడం ఎలాగన్న విషయమై కూడా చర్చ అవసరమే. అలాగే ఇక్కడుండు మంత్రులకు గాని, అధికారులకుగాని, మరొకరికిగాని పెద్ద పెద్ద భవనాలు కట్టవలసినదే వాంఛనీయంకాదు. మనిషి అంతస్తు, ఆయన నివసించే ఇంటినిబట్టి వుండదు.” అని ఆయన లేఖలో హెచ్చరించారు.

ప్రధాని తన లేఖలో విదేశ మారక ద్రవ్య స్థితిని గురించి ప్రస్తావించి, ఎప్పటి కప్పుడు కలిగే విదేశ మారకావసరాలకు తగు ఏర్పాట్లు చేయలేకపోతే, తీవ్ర సంక్షోభానికి గురికావలసివస్తుందని, అత్యంత ప్రధానమైతే తప్ప విదేశీ మారకానికి సంబంధించిన ఊసుకు పోగూడదని ఆయన స్పష్టపరిచారు.

కాగా, విదేశాలకు వెళ్ళుతున్న ప్రతినిధివర్గాలపైన, రాయబారాలపైన తీవ్రమైన అదుపు అవసరమని, విదేశాలకు కొత్త విద్యార్థులు వెళ్ళడాన్ని కూడా నియంత్రణచేయాలని ఆయన కోరారు.

తాడికొండ గ్రామంలో “ఫ్లూ”

తాడికొండ, జూన్ 19—గుంటూరు తాలూకా తాడికొండ గ్రామంలో గత నెలనుంచి కోరలుగా ఫ్లూ వ్యాధి వ్యాపిస్తున్నది. వ్యాధిగ్రస్తుల నికర సంఖ్య తెలియలేదు. వ్యాధి వ్యాప్తి నిరోధానికి సత్వర చర్య ఆరోగ్య శాఖాధికారులు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రీ-యూనివర్సిటీ కోర్సు

స్కూళ్ళలోగల అవకాశాలనుబట్టి అనుమతి నివ్వగలమని విద్యామంత్రి వివరణ

బాపట్ల, జూన్ 18—ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు యిక్కడికి రాగా ఆయనకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు, స్థానిక శాసనసభ్యులు శ్రీ మంతెన వెంకటరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యల్. బి. మనోహరరావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి. రామలింగంగార్లు స్వాగత మిచ్చారు.

బాపట్ల చిత్రకళా మందిరంలో మునిసిపాలిటీవారు మంత్రికి సన్మానసభ ఏర్పాటు చేశారు. సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ శీరం రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించి, మంత్రిగారికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ మంతెన వెంకటరాజుగారు మంత్రిని సభికులకు ఎరుకపరిచారు.

మంత్రి సన్మానానికి సమాధానమిస్తూ ఏడవ ఫారం (పి) యూనివర్సిటీ కోర్సు) స్థాపన విషయంలో ప్రభుత్వం వివిధ పాఠశాలలలోగల భవన వసతి, పాఠాలు నేర్పుటలో స్కూలులోగల శిక్షణ వగైరా విషయాల పర్యాలోకించి పర్మిషన్ యిస్తున్నదని, క్రమశః చాల స్కూళ్ళలో అనుమతి యివ్వబడగలదని తెలిపారు. స్కూళ్ళలో క్రమ శిక్షణ తగ్గినదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు యిండ్లవద్ద ప్రయివేటు ట్యూషన్‌లు చెప్పడం తగదని అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం సాధించిన పనులను మంత్రి పేర్కొన్నారు. గోదావరిపై భద్రాచలానికి ఎగువన ఆనకట్ట కట్టే విషయం ప్రభుత్వం ఆలోచించే ఆ విషయం పరిశీలించడానికి ఒక చీఫ్ ఇంజనీర్‌ను నియమింపబడ్డారని తెలియజేశారు. గోదావరిపై రామపాద సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగినచో గోదావరి జలాలను కృష్ణలోకి, అక్కడనుంచి పెన్నా నదిలోకి, పిమ్మట కావేరీ నదిలోకి పారుదల చేయించి దక్షిణ దేశానికి కంతకు నదితో యాలనందగలవని అప్పుడు లక్షలాది ఎకరాల భూమి వరి సాగునకు లాయకు కాగలదని, మనదేశంలో బియ్యం బడుగు పరిస్థితి తొలగి మనం బియ్యమును ఎగుమతిచేయు పరిస్థితికి రాగలవనియు నుడివారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు నర్సాయపాళెం వచ్చినప్పుడు వారి గౌరవార్థం స్థానిక పంచాయితీ బోర్డువారు సన్మానపత్రం సమర్పించారు.

అధ్యక్షులు శ్రీ అమిరినేని వెంకటాద్రి సన్మాన పత్రం చదువుతూ నర్సాయపాళెం గ్రామంలో మిడిల్ స్కూలు రోడ్డుల నిర్మాణం చేయుండగలందులకు ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రి సన్మానానికి సమాధానం తెలుపుతూ, ఈ ప్రాంతంలోని గ్రామములు సుభిక్షముగను, ఐశ్వర్యవంతంగను వున్నవని, ప్రభుత్వం తమకు తాము ప్రజాహిత కార్యములు రాష్ట్ర మంతటా చేయవలెనన్న ప్లాను ప్రకారం వెనుకబడిన ప్రాంతములలోను, బీద ప్రాంతములలోను ముందు శ్రద్ధ చూపవలసి వస్తుందని కలిగిన గ్రామములవారు స్థానికముగ ధనం వసూలుచేసిన ప్రభుత్వం కూడ కొంతలో కొంత సహాయంజేసి కార్యసాధన చేయించెదమనియు తెల్పుచూ, అన్ని పనులు నిర్వహణకు కేవలం ప్రభుత్వం పైననే ఆధారపడవల దనియు సలహా నిచ్చారు. శ్రీ మంతెన వెంకటరాజు (యం. ఎల్. ఎ) మాటలాడుతూ, ప్రజలు కాంగ్రెసు సంస్థను బలపరుప గోరారు.

కంకటపాళెంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

నిన్న రాత్రి విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు వెంకటపాళెం గ్రామంలో విద్యుచ్ఛక్తి మీటను నొక్కి విద్యుద్దీపములకు ప్రారంభోత్సవం జేశారు. ఈ సందర్భంలో ప్రత్యేకముగ సభకు ఏర్పాటులు చేయబడినవి. ఆ వేదికపై మంత్రిగారికి కంకటపాళెం ప్రజల తరఫున పంచాయితీ స్పెషల్ ఆఫీసరు శ్రీ వెంకటేశ్వర్లుగారు సన్మాన పత్రమును సమర్పించారు.

మంత్రి సన్మానానికి సమాధాన మిస్తూ, కలిగిన ప్రాంతాలవారు స్థానికముగ ధనం సేకరించి, వారి అవసరములకు వినియోగించవలెనని ప్రజల నుద్బోధించారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ మంతెన వెంకటరాజు మాటలాడుచు, ప్రజలు కాంగ్రెసును బలపరుపగోరారు. కమ్యూనిస్టులు యితరులు కేవలం వివాదములతోనే ప్రజలను తప్పుదారిని పెట్టుచున్నారని, సోషలిస్టు సిద్ధాంతం కాంగ్రెసు ఆచరణలోనికి తెచ్చుచున్న ఈ కాలంలో ప్రజలు యితర పార్టీలవారి ప్రబోధమునకు వశము కావలదని తెలిపారు.

రాజమహేంద్రవరం

ఈ నెల 9 వ తేదీ రాత్రి రాజమండ్రి జాంపేటలో ప్రజాసోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. శ్రీ జి. యస్. కృష్ణగారు సభకు అధ్యక్షత వహించారు. పన్నుల హెచ్చింపును గురించి, దేశస్థితిగతులనుగురించి శ్రీయుతులు రాటకొండ నరసింహారెడ్డి, సాతూరి వెంకటేశ్వరరావు, బుద్ధవరపు సూర్యనారాయణ మరి కొందరు ప్రసంగించారు.

* * * *

రాజమండ్రిలోని ఆంధ్రా పేపరు మిల్లు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఈ నెల 9 వ తేదీన శ్రద్ధానందఘాట్‌లో బహిరంగ సభ జరుపబడింది. శ్రీ మంచిరాజు చంద్రశేఖరంగారు అధ్యక్షత వహించిన ఈ సభలో పేపరు మిల్లు వర్కర్సు సమ్మె చేయడానికి అవలంబం కలుగుతున్న పరిస్థితులను వివరిస్తూ శ్రీయుతులు ఎ. వి. రఘునాయ్య, బుద్ధవరపు సూర్యనారాయణగార్లు ఉపన్యసించారు. కార్మికులను బలపరచవలసిందిగా ప్రజల నభ్యర్థించారు.

ప్రాజెక్టుల నిర్వహణకు సాంకేతిక నిపుణులు

దీర్ఘకాలంపాటు వుండి పనిచేసే పద్ధతిని పంపాలని చాలా దేశాలు కోరుతున్నవట

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 20-వివిధ దేశాలలో ప్రాజెక్టుల అమలు సందర్భంలో పంపబడే నిపుణులు, ఆ ప్రాజెక్టులు జయప్రదమయేటట్టు చేయడానికి దీర్ఘకాలం అక్కడ వుండి పని చేసే పద్ధతిని పంపబడాలని ఆయా దేశాల ప్రభుత్వాలు కోరు తున్నట్టు మిత్రరాజ్యసమితి సాంకేతిక సహాయ సంఘం నేడు తన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

అంతర్జాతీయ సాంకేతిక శాస్త్ర నిపుణులు నిర్వహించిన కార్యక్రమాలపై 30 దేశాల నుంచి వచ్చిన సమాచారాన్ని పరిశీలించిన మీదట ఈ సాంకేతిక సహాయ సంఘం సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘానికి సమర్పించిన నివేదికలో పైవిధంగా పేర్కొన్నది.

నివేదికలో ఇంకా యిలా వున్నది:

“ఈ నిపుణులు తమకు అప్పగించబడిన కార్యక్రమాలను మొత్తంమీద సంతృప్తికరంగానే నిర్వహించినట్టు పరిగణించబడుతున్నది.

“ఏవో కొద్దిపాటి సందర్భాలలో తప్ప, వీరు తమ పరిసరాలకు, పరిస్థితులకు తొందరగానే అలవాటుపడి, స్థానిక సిబ్బందితో కలిసి మెలిసి సహకరిస్తూ తమ సాంకేతిక శాస్త్ర నైపుణ్యాన్ని చక్కగా ప్రదర్శించారు.

“ప్రాజెక్టులను అమలుజరపడానికి, శిక్షణ నివ్వడానికి పంపే నిపుణులను తాత్కాలికంగా కాక, ఆ ప్రాజెక్టులు జయప్రదంగా అమలు జరిగేటట్టు చూడడానికి దీర్ఘకాలం పాటు అక్కడవుండి పనిచేసే పద్ధతిని పంపించాలని చాలా ప్రభుత్వాలు కోరుతున్నవి.

“సాంకేతిక సహాయసంఘం చేస్తున్న సేవను, సహాయాన్ని సమితి సభ్యదేశాలు క్రమంగా గుర్తిస్తున్నవి. సమితిలో సభ్యత్వం గల 81 దేశాలలో 30 దేశాలు ఈ సంఘం కార్యక్రమాలకై తమ విరాళాలను హెచ్చించాయి కూడా. వీటిలో ఇండియా ఒకటి. ఇండియా ఈ యేడు నిరుటికంటె 50,000 డాలర్లను అదనంగా విరాళంగా యిచ్చింది.

“పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో ప్రముఖ పాత్రను నిర్వహించిన కలకత్తాలోని స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ సమితి సాంకేతిక సహాయ సంఘం నుంచి సహాయం పొందుతున్నది.

“వెనుకబడ్డ దేశాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి జరగాలి. ఇందుకు ప్రతిబంధకంగా పరిణమిస్తున్న ధనాభావం ముందు తొలగించబడాలి.

“సమితి సాంకేతిక సహాయ సంఘానికి విరాళాలు విరివిగా వస్తున్నమాట నిజమే కాని, బడుగు దేశాలన్నింటికి అది ఇంకా పూర్తిగా సహాయాన్ని అందజేయలేకపోతున్నది.

“మొత్తంమీద ఈ సంఘం కార్యక్రమాలు ప్రోత్సాహకరంగానే కొనసాగుతున్నవి. 1957 లో 80 దేశాలు దానికి వాగ్దానం చేసిన విరాళాల మొత్తం దాదాపు 310 లక్షల డాలర్లకు పెరిగింది. ఇండియా మున్నగు 30 దేశాలు తమ విరాళాలను హెచ్చించాయి కూడా.

“1956 లో ఈ సంఘం 56 స్వతంత్ర దేశాలకు, 47 పరతంత్ర దేశాలకు సాంకేతిక సహాయం అందజేసింది.”

రాజమహేంద్రవరంలో నేత్ర రోగ చికిత్సాలయం

రాజమహేంద్రవరం, జూన్ 18—రాజమండ్రిలో నేత్రరోగ చికిత్సాలయాన్ని నెలకొల్పే విషయమై స్థానిక ప్రముఖులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం బీహారు అంధ నివారణ సంఘ స్థాపకులు డాక్టర్ ఆర్. డి. శర్మగారు ఈ నెల 12 న ఇక్కడికి వచ్చారు.

డాక్టర్ భావరాజు రామచంద్రరావు (రొటేరియన్), శ్రీయుతులు బచ్చు సత్యానందం, పోతాప్రగడ సూర్యనారాయణ, (రెడ్‌క్రాస్), ప్రభృతులతో 13 వ తేదీ రాత్రి డాక్టర్ శర్మగారు నేత్ర చికిత్సాలయ స్థాపనను గురించి చర్చలు జరిపారు.

రోటరీ క్లబ్‌వారు లోగడ వాగ్దానం చేసిన 5,000 రూపాయలు విరాళ మివ్వగానే ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయుడానికి నిర్ణయింపబడింది.

ఈ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీ ప్రాంతంలో ఈ వైద్యాలయం నెలకొల్పడానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌చే గాని, ఆయనకు వీలు కుదరకపోతే ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమించబడిన శ్రీ భీమసేన్ సాచార్‌చేగాని ప్రారంభోత్సవం జరిపించడానికి కూడా నిశ్చయించబడినట్లు తెలియవచ్చింది.

హైదరాబాద్: జూన్ 21—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది వాల్తేర్‌ను జూన్ 25 వ తేదీకి హైదరాబాద్‌కు వస్తారు.

విశాఖపట్నం, జూన్ 16—శ్రీమతి కుసుమ త్రివేది విశాఖపట్టణంలోని జాలారిపేటలో కొత్తగా పాలు సరఫరా కోసం కట్టిన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆమె జాలారిపేట రాగానే కలెక్టర్ శ్రీ కామత్‌గారు, విశాఖజిల్లా రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు శ్రీమతి శాంతి కామత్ స్వాగత మిచ్చారు.

శ్రీమతి త్రివేది యీ భవన నిర్మాణానికి రూ. 150 ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపి భవనానికి అయిన ఖర్చు రు. 900 అన్నిన్ని, ఇంకా రు 600 అప్పు చెయ్యబడినదన్నీ, ఈ సొమ్ము మునిసిపాలిటీ భరించవలసిందిగా కోరారు. శ్రీమతి త్రివేదిగారు మరి రు. 10 ఇచ్చి తక్కిన సొమ్ము ఆ ప్రాంత ప్రజలవద్దనుంచి వసూలు చేయవలసిందిగా కోరారు. తరువాత పిల్లలకు మిఠాయి, పాలు పంచిపెట్టారు.

విజయవాడకు 18 వేల మంది యాత్రికుల రాక

విజయవాడ, జూన్ 21—విజయవాడలో ఇన్‌ఫ్లూయెంజా తీవ్రంగా వున్నప్పటికీ నేడు దాదాపు నాలుగువేలమంది పావన కృష్ణా నదిలో అఘమర్షణ స్నాన మాచరించారు. అనేక వందల మంది తమ పితృదేవతలకు తర్పణాలు విడిచారు.

ఇతర ప్రాంతాలనుంచి రమారమి 18 వేల యాత్రికులు పుష్కరాలకు యిక్కడికి వచ్చారు.

నిన్నటి వరకు ఖాళీగా వున్న దాదాపు 50 షెడ్లులలో నేడు యాత్రికులు దిగారు.

ఈ రోజు ఉదయం 8 గంటలనుంచి 9 గంటల వరకు కుంభ వర్షం కురిసింది. నాలుగు అంగుళాల వర్షం పడ్డట్టు రికార్డు చెయ్యబడింది.

హిమాచల్ ప్రదేశ్‌లో అధికాహారోత్పత్తికి కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, జూన్ 20—హిమాచల్ ప్రదేశ్‌లో అధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింద 1957-58 లో 13 పథకాలను నిర్వహించడానికి భారత ప్రభుత్వం 35 లక్షల 99 వేల రూపాయలను మంజూరుచేసింది. రసాయనిక ఎరువులు మేలు రకం విత్తనాల సరఫరా, వ్యవసాయ పనిముట్లు కొనుగోలు, మత్స్య పరిశ్రమాభివృద్ధి, సేద్యపు నీటి సౌకర్యాల పెంపుదల మొదలైనవి నిర్వహించబడతాయి.

కొత్త బడ్జెట్టుపై ఆంధ్ర మంత్రివర్గం చర్చ

హైదరాబాద్, జూన్ 21—ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు 1957-58 సంవత్సరపు బడ్జెట్‌పై చర్చ జరిపింది. ఈ బడ్జెట్ జులై మూడవ తేదీని ప్రారంభంకాగల రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబడగలదట.

రెవిన్యూ గ్రామం ప్రాతిపదికగా కాంగ్రెస్ సంస్థ పునర్నిర్మాణం

—హైదరాబాద్ సభ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 21—కాంగ్రెస్ సంస్థ పునర్నిర్మాణంలో రెవిన్యూ గ్రామం ప్రాతిపదికగా వుండదగునని నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన ఆంధ్ర, హైదరాబాద్ కాంగ్రెస్ కార్యవర్గాల సంయుక్త సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

సమావేశానికి 45 మంది హాజరైనారు. వీరిలో ప్రత్యేకాహ్వానంపై వచ్చినవారు కూడా కలరు.

ఎ. ఐ. సి. సి. నిబంధనావళికి సవరణలు సూచించవలసిందని గత ఎ. ఐ. సి. సి. సమావేశంలో నియమింపబడిన ఉపసంఘం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపిన ప్రతిపాదనలను గురించి సమావేశంలో చర్చించారు.

మండల కాంగ్రెస్ సంఘాలు కాంగ్రెస్ సంస్థకు ప్రాతిపదికగా వుండాలని ఎ. ఐ. సి. సి. సబ్-కమిటీ సూచించింది.

ప్రాతిపదిక సంఘాలకు తప్ప తక్కిన వాటికి పరోక్షంగా ఎన్నికలు జరగాలన్న అభిప్రాయాన్ని నిన్నటి సంయుక్త సమావేశంలో ప్రకటించారు.

మండల కాంగ్రెస్ కమిటీ 75 వేల నుంచి లక్ష 25 వేల జనాభా గల రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గ మంతటిదిగా వుండాలని నిన్నటి సమావేశం సూచించింది. తాలూకా కాంగ్రెస్ కమిటీలు వుండదగునని కొందరు సభ్యులు సూచించారు.

మండల కాంగ్రెస్ కమిటీలకు సభ్యులను ప్రాథమిక సభ్యులు రెండువేల మందికి ఒకరు చొప్పున ఎన్నుకోవాలన్న ఎ. ఐ. సి. సి. సబ్ కమిటీ సూచన అమలు పరిస్తే గ్రామాల విభజనకు, జటిలమైన చిక్కులకు దారితీర్పడగలదని, సమర్థంగా సంస్థను నిర్వహించాలంటే గ్రామమే ప్రాతిపదికగా వుండదగునని సూచించారు.

పి. సి. సి. కి సభ్యులను మండల కాంగ్రెస్ సంఘాలచేత, జిల్లా సంఘాలచేత కంపల్సరీ డిస్ట్రిబ్యూటివ్ వోటు పద్ధతిని ఎన్నుకోవాలన్న ఎ. ఐ. సి. సి. సబ్ కమిటీ సిఫారసుకు ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ కార్యవర్గాల సంయుక్త సమావేశం అసమ్మతి తెలియజేసింది. ప్రతి ప్రాంతానికి ప్రాతినిధ్యం లభించే విధంగా ఎన్నికలు జరుగాలని సూచించింది.

ప్రత్యేక వర్గాలనుంచి కో ఆప్టు చేసుకునే సభ్యుల సంఖ్య, ఏ కమిటీలకు కో ఆప్టు చేసుకోబడుతారో ఆ కమిటీల మొత్తం సభ్యులలో నూటికి 15 వంతుల మంది కంటె ఎక్కువ వుండరాదని మరొక సూచన నిన్న చెయ్యబడింది.

ఇప్పుడు నూటికి 5 వంతులు స్త్రీలకు, మరి 5 వంతులు మైనారిటీవర్గాలకు రిజర్వు చెయ్యబడినవని కూడా పేర్కొనబడింది.

విస్తృత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలో 301 మంది సభ్యులు వుంటారు. ఇది రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల సంఖ్యతో సమానమౌతుంది.

నిన్నటి సమావేశంలో వ్యక్తం చెయ్యబడిన అభిప్రాయాలు, సూచనలు ఎ. ఐ. సి. సి. కి అందజెయ్యబడగలవు.

న్యూఢిల్లీ, జూన్ 21— జమునా బజార్ ప్రాంతంలో గుడిసెల ఎక్కువ, పేవ్‌మెంట్లమీద ఉండే వారిని అక్కడనుంచిపంపేసి ఆ ప్రాంతం సుభ్రంగా ఉంచడానికి నిర్ణయించబడింది. ఆ ప్రాంతానికి ఢిల్లీ అభివృద్ధి సంఘం జిల్మిలా, షాదారా, కిల్లోకిలలో మొత్తం 1600 ఇళ్ళు నిర్మించింది. ఈ ఇళ్ళు వీరికి చాలా తక్కువ అద్దెకు ఇస్తారు.

“రష్యావంటి పరాయిదేశాల అనుకరణం ప్రమాద కారణం”

మొత్తం ప్రజాబాహుళ్యాన్ని సోషలిజం దెసగా పురోగమింప జెయ్యాలని నెహ్రూ ఉద్బోధ

(“ఆంధ్రప్రభ” ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 20—నిర్బంధ పూర్వకంగా పనులు జరిగిన రష్యావంటి దేశాలను అనుకరించడంకంటె, మొత్తం ప్రజలందరు అభివృద్ధి చెందేటట్లుగా సోషలిజం దెసగా పురోగమించాలని ఇండియా కోరుతున్నదని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీల కాంగ్రెస్ మహిళా శాసనసభ్యుల గోష్ఠిలో పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ, సోషలిజం విజయం పొందాలంటే అది ప్రజల మనస్సులలో ప్రవేశించాలని, కేవలం శాసనాల ద్వారా అది ప్రవర్తిల్లజాలదని పేర్కొన్నారు. ఇంతవరకు అముద్రితమైన ఈ ప్రసంగంలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:—

“ధనవంతుల వద్దగల డబ్బును, ఫ్యాక్టరీలను స్వాధీనంచేసికొని, దానిని అందరికీ పంచిపెట్టాలని కొందరు చెబుతూ వుంటారు. ఇందువల్ల దేశానికి చాలా మేలుకలుగుతుందని వారి వాదం. ఇలాచేస్తే మనచేతిలో కొంతడబ్బు మిగలవచ్చు. కాని మరొక విషయాన్నికూడా మనం జ్ఞాపకంపెట్టుకోవాలి. ఇందువల్ల మనదేశంలో ఉత్పత్తి యావత్తు దెబ్బతినవచ్చు. ఇందువల్ల దేశంలో సంక్షోభం బయలుదేరుతుంది. చివరకు దేశం దివాళా తియ్యవచ్చుకూడా. సంపద అంటే ఎక్కడో పడి మూలుగుతున్నట్టిదని భావించరాదు. ఏటా జరిగే ఉత్పత్తియే దేశసంపద.

“ఇండియాను మనం సౌభాగ్యవంతం చెయ్యాలంటే, అధికోత్పత్తిని సాధించాలి. నిజానికి మనం అన్నిటి ఉత్పత్తిని పెంపొందించాలి. అధికోత్పత్తి అవసరమనేమాట నిజమే. ఆదికాక, ఇండియాకు ఈనాడు అవసరమైన వస్తువులన్నిటినీ ఉత్పత్తి చెయ్యాలి. దారిద్ర్యాన్ని నిర్మూలించి సంపదను అధికంగా ఉత్పత్తి చెయ్యాలంటే మనం ఎక్కువ ఉత్పత్తి సాధించాలి. సంపద అంటే వెండి, బంగారాలు కావు. దైనందిన జీవితంలో ఉపయోగపడే వస్తువులు.

“సోషలిజం గురించి మనం మాట్లాడుతున్నామంటే దేశంలో అధికోత్పత్తి జరగాలని లక్షిస్తున్నామన్న మాట. అన్నిటికంటె ముఖ్యమైనవి అన్నవస్త్రాలు, గృహవసతి—ప్రతి వ్యక్తికీ విద్యాభ్యాసం చెయ్యడానికి అవకాశం వుండాలి. పౌరులందరి ఆరోగ్యాన్ని కాపాడాలి. ప్రతి వ్యక్తికీ పనిపాటులు కల్పించాలి. సంపదదుత్పాదన దానంతట అది జరగదు. మానవుడు ఉపకరణాలతో పని చేస్తేనే సంపదుత్పాదనం జరుగుతుంది.”

ఇండియా జనాభా ప్రతి సంవత్సరం 50 లక్షల చొప్పున పెరుగుతున్నదని చెబుతూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—“ఏ దేశమైనా ఎంత ఉత్పత్తిచేస్తున్నది, ఎంత వినియోగిస్తున్నది, ఎంత మిగులు తేలుతున్నది అనే విషయంపైనే ఆ దేశాభ్యుదయాన్ని అంచనావెయ్యడానికి వీలౌతుంది. ప్రతి సంవత్సరం మిగులు తేలుతూవుండే దేశం అభివృద్ధిచెందుతున్నట్లు లెక్క—మిగులు తేలేటట్టు ఉత్పత్తి జరగని దేశాలు అభివృద్ధిచెందనట్టు లెక్క. అందువల్ల ఇండియా నేడు చిక్కుకొన్న సుడిగుండంనుంచి బయట పడాలంటే, మనం అధికోత్పత్తిని సాధించాలి. కొంతకాలంపాటు స్వార్థత్యాగం, వ్యయకర్తనం అవలంబించాలి. మనం మోసే ఈ భారంవల్ల భావిలో మనకు, భావితరాలవారికి కూడా మేలుకలుగగలదని జ్ఞాపకం వుంచుకోవాలి.

“ప్రజలను సౌభాగ్యవంతులను చెయ్యడమే సోషలిజం ప్రధాన లక్ష్యం. నూరేళ్ళకిందట మార్క్స్ వ్రాసిన విషయాలకు ఈనాడు ప్రాముఖ్యంలేదు. ఈ మధ్యకాలంలో సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో అనేక పరివర్తనాలు కలిగినాయి. మార్క్స్ ఈనాడు జీవించివుంటే ఆయన మరొవిధంగా ఆలోచించి, మరొక పుస్తకం వ్రాసేవాడని నా విశ్వాసం. మన కమ్యూనిస్టు మిత్రులుమాత్రం అనేక విషయాలు చెబుతూవుంటారు. వారు చెప్పేవి కొన్ని మంచివే. కాని అనేక విషయాలలో వారు కళ్ళుమూసుకొని వ్యవహరిస్తూ వుంటారు. మార్క్స్ నూరేళ్లనాడు వ్రాసినవి ఈనాడు ఇండియాకుకాని, చైనాకుకాని మొత్తం ప్రపంచానికికాని సరిపడవు.

“ప్రజలలో ఆలోచనాశక్తిని పూరించి వారికి ఆత్మ విశ్వాసాన్ని పూరించడమే సోషలిజానికి ఉత్తమసాధనం. లక్ష్యసాధనకు నిర్బంధం పనికిరాదని నిర్దేశించే రాజ్యాంగం ఇండియాలో ప్రవర్తిల్లుతున్నది. మన దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొనివున్నది. అందువల్ల మన బలప్రయోగానికి పూనుకొంటే ఈ ప్రభుత్వవ్యవస్థ తొలగి, మరొక ప్రభుత్వవ్యవస్థ యేర్పడుతుంది. అందువల్ల మనం రష్యావంటి యితర దేశాలను అనుకరించజాలం. ఆటువంటి విధానాలను అవలంబించడమంటే, మన దేశానికి వినాశాన్ని ఆహ్వానించడ మన్నమాట.”

నార్వేలో నెహ్రూ

(1 వ పేజీ తరువాయి)

యోధ్యమప్రభావం, ఇండియాపై విశేషంగా కనబడుతుంది. అలాగే మీరు మరికొన్ని పరిస్థితుల ప్రభావానికి లోనైనారు.

“మా దేశం యింకా చిన్నదిగా, తక్కువ జనాభాతో వుండివుంటే చాలా బాగుండేది. అప్పుడు మా సమస్యలు కూడా అల్పంగా వుండేవి. సువిశాలమైనంతమాత్రాన ఏ దేశం ప్రబలంగా వుందని అనుకోడానికి వీలులేదు. చిన్న చిన్న దేశాలే ఎక్కువ ప్రబలంగా వుండడం మనం చూస్తున్నాం.

“ఇండియా భావి అభివృద్ధి గురించి నేను ఆశాభావంతోనే వున్నాను. ఒక జాతి అభివృద్ధి చెందడానికి పంచవర్ష ప్రణాళికలకంటె ముఖ్యమైన విషయాలు కొన్నివుంటాయి.

“నార్వే ఉత్తర అట్లాంటిక్ రక్షణసంధిలో చేరిన విషయం నేనుకూడా ఆలోచిస్తున్నాను. మీకే సమస్యలున్నాయో నేనుఅర్థం చేసికోగలను. విభిన్న విధానాలను అనుసరిస్తున్నందుకు ఒకరినొకరు విమర్శించ నక్కరలేదు.

“ఆయుధ విసర్జన కూడా మానవుల మనస్సులలోనే బయలుదేరాలి. ప్రత్యక్ష యుద్ధానికి నాందిగా ఉపకరిస్తే ప్రచ్ఛన్న యుద్ధానికి కొంత అర్థం వుంటుంది. కాని ప్రత్యక్ష యుద్ధాన్ని నేడెవరూ కోరడంలేదు. ఇక ప్రచ్ఛన్న యుద్ధం దేనికి?

“నేను మన యుగంలోని అహింసా ప్రవక్తకు శిష్యుడను అయినప్పటికీ, ఎట్టి పరిస్థితులలోను యుద్ధం పనికి రాదనే వాణ్ణి మాత్రంకాదు.”

డేనిష్ ప్రజలకు నెహ్రూ కృతజ్ఞత

డేనిష్ ప్రధానికి భారత ప్రధాని పండిట్ నెహ్రూ కింది టెలిగ్రామ్ పంపించారు:—

“మిమ్మల్ని తిరిగి కలిసికోగలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను. మీదేశానికి వచ్చే అవకాశం కలిగించినందుకు మీకు, డేనిష్ ప్రభుత్వానికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

“నా కివ్వబడిన హృదయపూర్వక స్వాగతానికి నా దేశం పట్ల అన్నిచోట్ల చూపబడిన ప్రేమాభిమానాలకు ముగ్ధుడనయ్యాను. మన ఉభయ దేశాలమధ్య మైత్రి, సద్భావాలు పెంపొందాలని కోరుతున్నాను.”

లండన్‌లో నెహ్రూకు బ్రిటిష్ ప్రధాని ఆతిథ్యం

లండన్, జూన్ 20—భారత ప్రధాని నెహ్రూ జూన్ 28 వ తేదీ శుక్రవారంనాడు సాయంత్రం బ్రిటిష్ ప్రధాని బస చెకర్స్‌లో ఆయన ఆతిథ్యం స్వీకరిస్తారని నేడిక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

కామన్‌వెల్త్ ప్రధానుల సభ జరిగే తొలి వారాంతానికి పండిట్ నెహ్రూ చెకర్స్ వెళ్తారు. అక్కడ ఆయన ఎన్నాళ్లు వుంటారో, ఆయన కార్యక్రమ మేమిటో యింకా తెలియలేదు.

గ్రామస్థుల సహకారంతో స్కూలు భవన నిర్మాణం

రాయవరపువానిపాలెంలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆధ్వర్యాన

రాయవరపువానిపాలెం, జూన్ 18—13 వ తేదీని విశాఖపట్నం తాలూకా రాయవరపువానిపాలెం గ్రామంలో పెందుర్తి బ్లాక్ డెవలప్‌మెంటు ఆధ్వర్యాన గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మింపబడిన స్కూలు భవనానికి విశాఖపట్నం జిల్లా కలెక్టరు శ్రీ యు. జె. కామత్‌గారు ప్రారంభోత్సవం చేశారు.

స్కూలు భవనమునకు కావలసిన సుమారు ఒకటిర ఎకరం భూమి రాజయ్యపేట మోతుదారులగు శ్రీ పిల్లా సీతారామ పాత్రుడుగారు దాన మిచ్చారు. సమావేశానికి విద్యార్థులు, గ్రామ ప్రజలు సుమారు 500 మంది హాజరైనారు. సమావేశంలో శ్రీ కామత్‌గారు విద్య ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. తదనంతరం అల్పాహార విందు చేయబడింది.

శ్రీ పిల్లా సీతారామ పాత్రుడుగారి అభివందనములతో సభ ముగిసినది.

బాన్, జూన్ 19—మే 31 వ తేదీ బ్రిటన్ చేసిన నిర్ణయానికి అనుగుణంగానే పశ్చిమ జర్మని కూడా చైనాతో వాణిజ్యంపై నిర్బంధాలను సడలించినట్లు నేటి రాత్రి యిక్కడ తెలియవచ్చింది.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్ది కూడా జూన్ 29 వ తేదీ శనివారంనాడు చెకర్స్ వస్తాడు. ఆ మరుసటి రోజున బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో కలిసి విందు ఆరగించిన పిమ్మట ఆయన లండన్‌కు తిరిగి వస్తాడు.

చెకర్స్‌లో భారత ప్రధాని, పాకిస్తాన్ ప్రధాని ఒకే ముహూర్తంలో తటస్థపడే అవకాశం వున్నదేమో యింకా తెలియడం లేదు.

శ్రీ సుహ్రావర్ది వచ్చే సోమవారంనాడు యిక్కడకు రావలసివున్నది. పండిట్ నెహ్రూ కూడా ఆ మరుసటి రోజున విమానంలో యిక్కడకు వస్తారు. కామన్‌వెల్త్ ప్రధానుల సభ బుధవారంనాడు ప్రారంభమౌతుంది.

గొంతు నొప్పి
శమనానికి
పెప్స్ను సేవించుడు

గొంతునొప్పి, దగ్గులు, జలుబులు, ఇన్‌ఫ్లుయంజ మరియు రొమ్ము పడిసెముకు వారి దివ్యౌషధం — మీరు తక్షణం పెప్స్‌ను సేవించకపోతే. పెప్స్‌లోని శమనకర, అంటు నిరోధక ఔషధ సారముల, గుండెలు ఊపిరితిత్తులలోకి శ్వాసగా పొర్లి, తపమును పలుచనజేసి మంటతో గూడిన వాపును శమనపర్చును. డాక్టర్లు పెప్స్‌ను శిఫారసుచేసియున్నారు, హానికర ఓషధులు ఇందు లేవు.



PEPS

పెప్స్ గొంతు మరియు గుండెలు అంటు నిరోధక బిళ్లలు

FPY-40-TEL

సోల్ ఏజంట్లు : దాదా అండ్ కో.,- ..., నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.

ప్రకటన

హైదరాబాద్‌లోని పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాలలో ప్రవేశంకొరకు ముల్కీ—(తెలంగాణా నివాసులు) లైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. జీవన శాస్త్రం, రసాయన శాస్త్రం (మెడికల్ గ్రూప్) తీసుకొని ఇంటర్మీడియెటు ఆర్ట్స్, సైన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ కోర్సులో ప్రవేశం లభించగలదు. అయితే సైన్స్ సబ్జెక్ట్స్‌లో మెట్రిక్యులేషన్ పరీక్షతో కృతార్థులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సులో ప్రవేశంకొరకు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు. కోర్సు రెండు సంవత్సరాలది. అభ్యర్థుల వయస్సు 1-7-57 నాటికి 22 సంవత్సరాలకు మించిగాని లేక 1-7-57 నాటికి 17 సంవత్సరాలకు తక్కువగా వున్నట్లయితే వారు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు కారు.

దరఖాస్తు ఫారాలను, పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాల (పశువైద్యశాల, సీతారాంపేట, హైదరాబాద్—దక్కన్) ప్రిన్సిపాలునుంచి 8 అణాలను మణియార్డరు కూపనుద్వారా చెల్లించి పొందవచ్చును. అభ్యర్థులు 9 అంగుళాలు × 4 అంగుళాల పైజాగల కవరుపై తమ చిరునామా వ్రాసి తపాలా బిళ్లలు అంటించి పంపవలెను. నిర్దిష్ట ఫారములపై వ్రాసిన దరఖాస్తులు చేర 1957 జూలై 8 వ తేదీ.

ఈ రెండు సంవత్సరాల శిక్షణను విజయవంతంగా పూర్తిచేయు అభ్యర్థులు పశుపోషణ, మత్స్యశాఖలో రు. 60—3—120 ల వేతనంపై నియమించబడుటకు అర్హులగుదురు. అయితే ప్రారంభ వేతనం బహుశా హెచ్చించబడవచ్చును.

(సం) ప్రిన్సిపాలు,
పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాల,
హైదరాబాద్, (దక్కన్)

అందమైన బహుమతి
3 సం.ల గ్యారంటీ.



క్రైట్‌క్రోం, రోల్డుగోల్డు కేసులలో దొరకును.

జూయల్డ్ మూమెంట్	రు. 23.
15 జూయల్స్	,, 30.
17 జూయల్ వాటర్‌ప్రూఫ్	,, 36.
21 జూయల్స్	,, 40.

పోస్టేజి అండ్ ప్యాకింగ్ రు. 2 అదనం.

PRIMA WATCH CO.
Post Box No. 983 Calcutta-1.



మీ అభిమాన పాత్రమైన
నేషనల్ కాష్మీర్ స్నో
పరిశుభ్రత,తాజాదనం కాపాడడానికి
పిల్‌ఫర్‌ప్రూఫ్ కాప్‌తో
త్వరలోనే మార్కెటులో దొరకును.
● నకిలీలు జాగ్రత.

National's KASHMIR SNOW

నేషనల్ ట్రేడింగ్ కంపెని,
బొంబాయి-2. & మద్రాసు-1.

జోహాన్స్‌బర్గ్‌లోని భారతీయులు

22,000 మంది నిర్వాసితులు కాగల ప్రమాదం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 20—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతివిచక్షణను అమలు జరపడం మూలంగా సుమారు నాలుగుకోట్ల పౌనుల మేరకు ఆస్తిగల 22,000 మంది భారతీయులు తాము స్థిరంగా నివసిస్తున్న చోట్లనుండి సమూలంగా వెళ్లగించబడగలరని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీసుకొంటున్న ఈ చర్యను గురించి, భారతీయులకు వ్యతిరేకంగా గైకొనబడుతున్న యితర చర్యలను గురించి ఇండియా ప్రభుత్వం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి తెలియజేసింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం 1950 లో అమోదించిన జాతి ప్రాంతాల శాసనాన్ని యింకా అమలు జరుపుతున్నది. ఈ శాసనం యిటీవల జోహాన్స్‌బర్గ్ నగరంలో ప్రకటించబడింది. గెజెట్‌లో వేయబడిన ఈ ప్రకటన ఫలితంగా జోహాన్స్‌బర్గ్ నగరం పడమటి భాగంలో నివసిస్తున్న 9,000 మంది భారతీయులకు ఆ ప్రాంతాన్ని ఖాళీ చెయ్యవలసిందని నోటీసు లివ్వబడ్డాయి. ఈ 9,000 మందిలోను 750 మంది వ్యాపారస్థులు. వీరు ఆర్థికంగా వినాశాన్ని ఎదుర్కొంటున్నారు.

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ జూన్ 20 వ తేదీని 'ఆక్షేపణ, ప్రార్థనదినం'గా పరిగణించవలసినదిగా ఒక విజ్ఞాపన చేసినట్లు జోహాన్స్‌బర్గ్ నుంచి వచ్చిన వార్త తెలుపుతూవుంది.

ఆఫ్రికన్‌పై కాల్పు

జోహాన్స్‌బర్గ్, జూన్ 20— 300 మంది ఆఫ్రికనులు యిక్కడి రైల్వేస్టేషన్‌వద్ద అరెస్టు చెయ్యబడిన ఉద్యోగిని విడిపించడానికి యత్నించిన సందర్భంలో ఒక యూరోపియన్ పోలీసు కానిస్టేబుల్‌ను కాల్చి చంపివేశాడు.

సిరియాలో నెహ్రూకు స్వాగతం దృశ్యాలు

భారతీయ వార్తా చిత్రం విడుదల

బొంబాయి, జూన్ 20—భారత ప్రధాని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూకు డమాస్కస్‌లో ఇవ్వబడిన ఘన స్వాగతం, ప్రపంచంలోని నగరాలలోకల్లా ప్రాచీనమైన డెమాస్కస్ నగర గౌరవ పౌరసత్వం శ్రీ నెహ్రూకు కల్పించిన సందర్భంలోని ఉత్సాహభరిత దృశ్యాలు ఈ వారాంతంలో విడుదల కానున్న భారతీయ వార్తా చిత్రంలో పొందుపరచబడ్డాయి.

స్కాండినేవియన్ దేశాలలోని శ్రీ నెహ్రూ పర్యటన విశేషాలు, కామన్వెల్తు ప్రధానుల సభ దృశ్యాలను ఫిల్ము తీయడానికి ప్రధాని వెంట భారత ఫిల్ము శాఖకు చెందిన ఒక ప్రత్యేక ఛాయాగ్రాహకుడు వెళ్లాడు.

కాశ్మీర్ ముస్లింల మక్కా ప్రయాణం, దామోదర లోయ కార్పొరేషను నుంచి కలకత్తాకు తొలిసారిగా విద్యుచ్ఛక్తి సరఫరా, మద్రాసులోని కోట్రాసు వంతెన ప్రారంభోత్సవం మొదలైనవి కూడా ఈ వార్తా చిత్రంలో చూడవచ్చును.

థాయ్ ప్రభుత్వ పక్షమైన సెరిమంగశిలాకు చెందిన తొమ్మండుగురు సభ్యులు, ప్రభుత్వాభిమాన లంగ ధమదిలిపట్ సభ్యులు నలుగురు న్యూ యూనియనిస్టు పార్టీలో చేరడానికి రాజీనామా యిచ్చినట్లు బ్యాంగ్‌కాక్ వార్త.

(6 వ కాలం తరువాయి)

విచారణ సంఘంలోని ఆసియన్ సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. ఎస్. గుణవర్ధనే నేడు నివేదికను సమర్థిస్తూ, విచారణ సంఘం సేకరించిన సాక్ష్యానికి తిరుగు లేదని అన్నాడు.

వార్సా సంధిని శ్రీ ఇమ్రీ నాగీ ప్రభుత్వం రద్దుచేసి హంగరిని తటస్థ రాజ్యంగా ప్రకటించడంతో అది పాశ్చాత్య రాజ్యాలతో సంబంధం పెట్టుకోవచ్చుననే సోవియెట్ యూనియన్ భయాందోళనకు లోనైవర్తించిందని శ్రీ గుణవర్ధనే అన్నాడు. కాదర్ ప్రభుత్వం సంహాపై రష్యన్ నాయకులు తమ ప్రాబల్యం తగ్గిపోగలదన్న భయంతోనే తొందరగా చర్య తీసుకొన్నట్లు కనిపించిందని కూడా ఆయన అన్నాడు.

ఇండియా, రష్యాలతో సహా సమైక్య ఆయుధ విసర్జన సాధనోద్యమం

శ్రీ నికిటా ఖ్రుశ్చేవ్ సూచన

టోకియో, జూన్ 19—సోవియెట్ యూనియన్, చైనా, ఇండియా, జపాన్‌లతోను, తక్కిన సోషలిస్టు దేశాలతోను కలిపి ఒక సమైక్య ఆయుధవిసర్జన సాధనోద్యమాన్ని ఏర్పాటు చేయాలని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నికిటా ఖ్రుశ్చేవ్ ఒక ఇంటర్వ్యూలో సూచించాడు.

జాపనీస్ పత్రిక "ఆషీ" మేనేజింగ్-ఎడిటర్ హీరూ హిరోకాకు జూన్ 18 వ తేదీని యిచ్చిన ఈ ఇంటర్వ్యూలో శ్రీ ఖ్రుశ్చేవ్ ఈ ఉద్యమ సభ్యులు అన్ని రకాల అణ్వస్త్రాలను నిషేధింపజేయడానికి, శాంతియుత సహజీవనాన్ని నెరపడానికి ప్రతిజ్ఞను స్వీకరించాలని అన్నాడు.

ఏదో ఒక పక్షం అణ్వస్త్ర పాటవపరీక్షలను విరమిస్తే చాలదనీ, పైగా అది హానికరంగా కూడా పరిణమించగలదనీ, రష్యాలోను, అమెరికా, కెనడా, బ్రిటన్‌లలోను సమానాల మంచి తనిఖీ చేయడానికి స్థావరాలను కేటాయించాలనే సూత్రాన్ని తాను ఆమోదించగలననీ ఆయన విశదం చేశాడు.

జపాన్-చైనాల సంబంధాలు

జపాన్‌ను ప్రబలమైన శత్రువుగా పేర్కొంటూ రష్యా, చైనాలు చేసుకొన్న సంధి సవరించబడాలనీ, అయితే ముందు జపాన్ పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించాలనీ, చైనా, జపాన్‌ల మైత్రి, ఆర్థిక సంబంధ బాంధవ్యాలు పెంపొందవలసిన అగత్యం నేడెంతైనా కలదనీ ఆయన స్పష్టం చేశాడు.

"హంగరీ వ్యవహారాన్ని" గురించి ప్రస్తావించి అట్టి దురదృష్టకర సంఘటనలు ఇక జరగబోవనీ, విదేశాలలోని తమ సైనిక స్థావరాలను ఖాళీచేసి వైదొలగడానికి పాశ్చాత్యరాజ్యాలు సమ్మతించడంతోనే రష్యా కూడా విదేశ స్థావరాల నుంచి వైదొలగడానికి సంసిద్ధంగావున్నదనీ శ్రీ ఖ్రుశ్చేవ్ పేర్కొన్నాడు. (యు. పి. ఐ.)

ఆహార పదార్థాల నిల్వకు రేడియో ధార్మిక శక్తి

అమెరికాలో పరిశోధనలు

వాషింగ్టన్, జూన్ 20—రేడియో ధార్మిక శక్తిని ప్రసరింపజేసి ఆహార పదార్థాలను నిల్వ చేయడం 1960 నాటికి వ్యాపార రీత్యా ప్రారంభం కావచ్చునని రేడియో ధార్మిక కిరణ ప్రసరణవల్ల ఆహార పదార్థాలను నిల్వ చేయడాన్ని గురించిన ఇంటర్ గవర్నమెంటల్ కమిటీ ప్రకటించింది.

ఆహార పదార్థాల రుచిని గమనించ తగినంతగా ఈ నూతన పద్ధతి మార్చదని ఇంతవరకు జరిగిన రేడియో ధార్మిక కిరణ ప్రసరణ పరీక్షలు సూచించాయని ఆ కమిటీ సూచించింది. కొన్ని ఆహార పదార్థాల పైన మరింత నిర్దిష్ట సమాచారాన్ని సేకరించాలని 1957 ఆర్థిక సంవత్సరంలో శ్రద్ధగా కృషి జరిగిందని ఆ ప్రకటనలో తెలియజేయబడింది. ఆహార పరిశోధన కార్యక్రమంలో 70 కి పైగా అమెరికా పారిశ్రామిక సంస్థలు, విద్యా సంస్థలు పాల్గొంటున్నాయి.

క్రెమ్లిన్ పునాదులను కదలించిన మావో

(శ్రీ బోరిస్ క్రైడెల్)

వియన్నా, జూన్ 19—క్రెమ్లిన్ ప్రచారం చేస్తున్న కమ్యూనిస్టు మూల సూత్రాల పునాదులను చైనీస్ రిపబ్లిక్ ఛైర్మన్ మావో సే-టుంగ్ ఒక్కసారిగా కదలించి వేశాడు. దీనితో తూర్పు యూరప్‌లోని సోవియెట్ ఉపగ్రహ రాజ్యాలలో తీవ్రమైన తర్జన భర్జనలు చెలరేగాయి. మావో సోవియెట్ సామ్రాజ్యంలో పెద్ద చీలికను తీసుకు వచ్చాడు.

చైనా ప్రకటిస్తున్న ఈ నూతన వైఖరి ఇంతవరకు కమ్యూనిస్టు ప్రవక్తగా పరిగణించబడుతున్న రష్యాకు ఒక పెద్ద సవాల్‌గా పరిణమించింది. ఈ క్రొత్త చైనీస్ దృక్పథాన్ని ఆహ్వానం చేసుకొనడంలో కమ్యూనిస్టు రాజ్యాలమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఏర్పడడమే ఇందుకు కారణం.

కమ్యూనిస్టులలో మితవాదులైనవారికి 'నూరు పూవులు వికసించాలి, నూరు భావాలు ప్రభవించాలి' అనే మావో నినాదం పట్టుగొమ్మవలె లభించింది. మాస్కో అడుగులకు మడుగులొత్తుతూ దానిని గుడ్డిగా అనుకరించాలనే మూఢ విశ్వాసాన్ని ఛేదించడానికి వీరు దీని నొక అస్త్రంగా వినియోగిస్తున్నారు.

కేపిటలిజంలో వలెనే కమ్యూనిజంలో కూడా పరిపాలకులకు, పాలిత ప్రజలకు మధ్య సంఘర్షణలు కలవని ఈ వసంత కాలంలో రెండు సార్లు రహస్య సమావేశాలలో చేసిన ఉపన్యాసాలలో మావో ఒప్పుకొన్నాడు. ఆయన దమన నీతిని నిరసించాడు. భావ స్వాతంత్ర్య పూర్వకంగా యథేచ్ఛగా చర్చలు కొనసాగాలన్నాడు. కమ్యూనిస్టు రాజ్యంలో చిన్న ఎత్తున జరిగే సమ్మెలు లాభదాయకం కాగలవని సయితం గుర్తించాడు. హంగరీలో రష్యా ఎత్తులపట్ల ఆయన తన అసంతృప్తిని, అసమ్మతిని సూచించాడు కూడా.

పోలెండ్‌కు ప్రోద్బలం

పోలెండ్ విషయం తీసుకుందాం: సోవియెట్ యూనియన్ ప్రత్యక్ష అధిపత్యంనుంచి విమోచనం పొందడానికి జరిపిన పోరాటంలో పోలిష్ ప్రజలకు చైనా విధానం మంచి ప్రోద్బలం సమకూర్చింది. దానిని చూసి వారు ధైర్యం తెచ్చుకున్నారు. వార్సా పత్రిక "జైకిల్ వార్సావీ" డిప్యూటీ ఎడిటర్ శ్రీ జాన్ హోల్బర్న్ ఇటీవల ఒక ప్రభుత్వ ప్రతినిధి వర్గంతో పెకింగ్‌కు వెళ్లిరాగానే ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉద్యమం బయలుదేరతి... తన పత్రికలో వ్రాశాడు. చైనాలో జరుగుతున్న ప్రతి సంఘటన ప్రభావంకూడా ఒక్క అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంపై మాత్రమేకాక, మొత్తం ప్రపంచ పరిస్థితిపై కూడా స్పష్టంగా కానవస్తున్నదనీ, మొత్తం ప్రభుత్వ, ఆర్థిక, సాంస్కృతిక వ్యవస్థలలో మార్పులు తీసుకురావడానికి చైనా మార్గదర్శకం కావలసి వున్నదనీ ఆయన పేర్కొన్నాడు.

హంగరీలో తమ మనుగడకు సోవియెట్ సైన్యంపై ఆధారపడుతున్న కమ్యూనిస్టులు సోవియెట్ విధానాలపట్ల తమ వైముఖ్యాన్ని ఎట్టి దాపరికంలేకుండా వెల్లడిస్తూనే వున్నారు.

హంగరియన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "నెప్సాబాడ్సాగ్"కు దాని పెకింగ్ విలేకరి ఇటీవల ఒక వార్త పంపుతూ, భావస్వాతంత్ర్య పూర్వకమైన చర్చలకు మావో యిస్తున్న అవకాశం కమ్యూనిస్టు వ్యతిరేకులు విజృంభించడానికి ఏ విధంగా ఉపకరిస్తున్నదో వివరించడానికి ప్రయత్నించాడు. పెకింగ్‌లో జరిగిన ఒక సమావేశంలో ఒక పక్ష "చైనా కమ్యూనిస్టు ... విరమించి ... మాట అది విప్లవ విరోధ ... నచ్చి... 60 కోట్ల మంది ప్రజలను ..." దని ... తెల్పి, ఆ విలేకరి అంటిని తీవ్రంగా ...

విప్లవ ప్రతికూల శక్తుల నిర్మూలనం

మావో ప్రసంగంలోని మరికొన్ని వివరాలు

పెకింగ్, జూన్ 18—ప్రజలలోగల వైరుధ్యాలను ప్రజాస్వామిక పద్ధతుల ద్వారానే పరిష్కరించాలనే సూత్రాన్ని ప్రకటిస్తూ, చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మావో సే-టుంగ్ గడచిన ఫిబ్రవరిలో చేసిన ప్రసంగంలోని మరి కొన్ని భాగాలు దిగువ పొందుపరచబడినాయి:

విప్లవ ప్రతికూల శక్తుల అణచివేత:—మన అభిప్రాయాలతో ఏకీభవించనివారు రెండు తరగతులవారు వున్నారు. దక్షిణ పక్షీయుల ధోరణితో ఆలోచించేవారు మనము, మన శత్రువులుకుగల భేదాన్ని గుర్తించక, మన శత్రువులనే మన ప్రజలుగా పొరబడుతున్నారు. ఇక వామ పక్షీయుల ధోరణిలో అవలంబించేవారు మనము, మన శత్రువులకుగల వైరుధ్యాలను గౌరవించలు కొందింతలుచేసి నిజంగా విప్లవ ప్రతికూలురు కానివారిని ఆ విధంగా జమ కడుతున్నారు.

చైనాపై హంగరీ సంఘటనల ప్రభావాన్ని దృష్టి విప్లవ ప్రతికూల శక్తులను అణచివేసే కుమ్యూనిస్టు ప్యాసెంజరాన్నే అవగతం చేసుకోవాలి ...

"1956 వరకు చైనా ... విప్లవ ... మార్పు ... మొత్తం ... విప్లవ ప్రతికూల శక్తి నిర్మూలనమైనట్లు ...

హంగరిపై తీసుకోదగు కొత్త చర్యల నిర్ణయం

త్వరలోనే 24 రాజ్యాల సమావేశం ఏర్పాటు చేస్తామని అమెరికన్ ప్రతినిధి లాడ్జి ప్రకటన

న్యూయార్క్, జూన్ 20—

హంగరీలో పరిస్థితిని గురించిన మిత్రరాజ్యసమితి విచారణసంఘం నివేదికపై మిత్రరాజ్య సమితిలోని అమెరికన్ ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ప్రసంగిస్తూ "సోవియెట్లు ఒకచోట చేసిన పనిని మరొకచోట చెయ్యడానికి కూడా ప్రయత్నించగలరని" అన్నాడు.

విచారణ సంఘం ఏర్పాటుకు కారణభూతమైన తీర్మానాన్ని ప్రతిపాదించిన 24 రాజ్యాలతోను తాను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాననీ, ఈ సమావేశంలో ఇటుపై తీసుకోదగు చర్యలు నిర్ణయించబడగలవనే తాను ఆశిస్తున్నానని శ్రీ లాడ్జి అన్నాడు.

సోవియెట్ యూనియన్‌ను, హంగరీ ప్రభుత్వాన్ని విమర్శించిన విచారణ సంఘం నివేదికపై చర్చకు జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరపబడదనే శ్రీ లాడ్జి ప్రకటన సూచిస్తుందని ఇక్కడి రాజకీయ వర్గాలవారు అన్నారు.

నివేదికను గురించి చర్చించడానికై సమితి జనరల్ అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరచాలన్న సూచనను బలపరచడానికి అమెరికా అంత సుముఖంగా లేదనే తెలుస్తున్నది.

నివేదికపై చర్చకు సుముఖత్వం వెలిబుచ్చిన రాజ్యాలలో బ్రిటన్, ఆస్ట్రేలియాలు, కొన్ని దక్షిణ అమెరికన్ రాజ్యాలు, ఇటలీ, స్పెయిన్‌లు కలవు.

హంగరీపై విచారణ సంఘం ఏర్పాటుకు తీర్మానాన్ని ప్రతిపాదించిన 24 రాజ్యాల ప్రతినిధులు త్వరలో సమావేశం కావాలనే బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నట్లు లండన్‌లో నేడు ప్రకటించబడింది. విచారణ సంఘం నివేదికలోని అంశాలను బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరిస్తున్నదని ఒక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

హామర్ షెల్డ్ వ్యాఖ్య

మిత్రరాజ్య సమితి పత్రికా ప్రతినిధులు చేసిన విందులో సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ప్రసంగిస్తూ, ప్రపంచ వ్యవహారాలలో నిర్మాణాత్మక శక్తులకు అనుకూలంగా పరిస్థితులను శాంతంగా వుండనివ్వడమే విజ్ఞతా పూర్వకమైన మార్గమని అన్నాడు.

నివేదికపై చర్చకు జనరల్ అసెంబ్లీ సమావేశం జరిపించాలన్న ప్రతిపాదనపట్ల శ్రీ హామర్ షెల్డ్ ప్రతికూలంగా వున్నాడనే సూచిస్తుందని కొందరు పరిశీలకులు అన్నారు.

అయితే, శ్రీ హామర్‌షెల్డ్ విచారణ సంఘం నివేదికను గురించి తన ప్రసంగంలో స్పష్టంగా పేర్కొనలేదు. ఆయన ప్రసంగించే సమయానికి విచారణ సంఘంలో నివేదిక ప్రచురించబడనే లేదు.

హంగరీనుంచి అమెరికన్ నైమానికోద్యోగి బహిష్కృతి

బుడాపెస్ట్, జూన్ 20—బుడాపెస్ట్‌లోని అమెరికన్ రాయబారి కార్యాలయానికి చెందిన నైమానికోద్యోగి కర్నల్ వెర్విన్ పి. థాలన్ సైనిక లక్ష్యాలను ఫొటో తీశాడనే ఆరోపణపై ఆరు రోజులు లోపుగా దేశంనుంచి వెళ్లిపోవలసినదిగా హంగరీ ప్రభుత్వం ఉత్తరువు చేసిందని ఇక్కడి అమెరికన్ వర్గాలవారు నేడు అన్నారు.

శ్రీ ఇమ్రీ నాగీ ఉనికి

శ్రీ కీత్ షాన్ అభిప్రాయం

న్యూయార్క్, జూన్ 19—మాజీ హంగరియన్ ప్రధాని శ్రీ ఇమ్రీ నాగీ యిప్పటికీ రుమేనియాలోనే, ఏదో ఒకవిధమైన నిర్బంధంలో వున్నాడనే తాను అభిప్రాయపడుతున్నానని మిత్రరాజ్యసమితి విచారణసంఘంలోని ఆస్ట్రేలియన్ సభ్యుడు శ్రీ కీత్ షాన్ నేడు అన్నాడు.

శ్రీ నాగీ, ఆయన పరివారం బుడాపెస్ట్‌లోని యుగోస్లావ్ రాయబారి కార్యాలయంలో తలదాచుకున్న సమయంలోనే సోవియెట్ సైనికాధికారులు ఒక బస్సులో ఎక్కడికో గొనిపోయారని విచారణ సంఘం తన నివేదికలో పేర్కొన్నది.

(మిగతా 2 వ కాలంలో)

భావించాలి. ఉత్పాదక శక్తులకు విముక్తి కలిగించడం యిక యిప్పుడు మన ప్రధాన కర్తవ్యం కాదు. ఉత్పత్తిలోని నూతన సంబంధ బాంధవ్యాల దృష్ట్యా వాటిని కాపాడడం, విస్తరింపచెయ్యడమే మన కర్తవ్యం.

"విప్లవ ప్రతికూల శక్తుల పరిస్థితిని గురించి ఈ ఏడో వచ్చే ఏడో సమగ్ర పరిశీలన జరపాలని నేను కోరాను.

"ఇంక దేశంలో విప్లవ ప్రతికూలురు, అమెరికా ఏజెంట్లు, చాంగ్‌కై—షేక్ ముఠా వారు వున్నారు. వీరందరినీ నిర్మూలించాలి.

వ్యవసాయ రంగంలో సహకారం

"ఈ విషయంలో పరిస్థితి సౌష్ఠవంగానే వున్నదని నా అభిప్రాయం. కొన్ని పొరబాట్లు జరిగినా అవి తీవ్రమైనవి కావు. ఈ ఉద్యమం మొత్తంమీద సవ్యంగానే వున్నది.

"ఈ సహకార సంఘాలకు ఉదాత్త లక్షణాలు లేవని కొంతమంది వాదిస్తున్నారు. కాని యిది నేను అంగీకరించను. మన సహకార సంఘాలను సంఘటితం చెయ్యడానికి ఎంతకాలం పడుతుంది? అయిదేళ్ళు పట్టవచ్చు—అంతకుమించి పట్టవచ్చు. మన సహకార సంఘాలలో అనేకం నెలకొల్పి ఏడాది కూడా కాలేదు. ఈ స్వల్పకాలంలోనే అవి ఏవో ఘనకార్యాలు సాధించలేదని విమర్శించడం సబబు కాదు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో సహకార సంఘాలను నెలకొల్పి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1958–62)వాటిని సంఘటితం చెయ్యగలిగితే చాలు.

"కార్మికుల పరిస్థితి చక్కబడింది కాని, కర్షకుల పరిస్థితి యథాపూర్వంగానే వున్నదనే ఆరోపణలు నిజమైనవి కావు.

వ్యాపారస్థులు

వ్యాపారస్థులను గురించి, పరిశ్రమాధిపతులను గురించి మావో యిలా అన్నారు:

"పరిశ్రమాధిపతులు, వ్యాపారస్థులు ఇంకా అధ్యయనంలో పాల్గొని సిద్ధాంత పరివర్తనం పొందాలి. కార్మికులు శ్రమపడి జీవిస్తున్నట్లుగానే వీరు కూడా తమ తమ కార్యకలాపాలలో పాల్గొంటునప్పటికీ, సిద్ధాంతంలో, అభిప్రాయాలలో, జీవితపు అలవాట్లలో వీరికీ, కార్మికులకు చాలా భేద మున్నది. అయితే, వీరిలో చాలా మంది అధ్యయనానికి సిద్ధపడినారు. మరికొందరు చాలా అభివృద్ధి సాధించారు.

మేధావుల సమస్య:—సోషలిస్టు పునర్నిర్మాణ కార్యక్రమం సాగించడానికి చైనాకు సాధ్యమైనంత ఎక్కువమంది మేధావులు కావాలి. సోషలిజంకు దోహద మిచ్చే మేధావులను మనం విశ్వసించాలి. వివిధ సమస్యలను పరిష్కరించడంలో నారికి మనం సహాయపడాలి."

"నూరు పుష్పాలు వికసించాలి, నూరు సిద్ధాంతాలు వర్ధిల్లాలి" అనే విషయంపై మావో యిలా అన్నారు:

"దేశం ఆర్థికంగా, సాంస్కృతికంగా చాలా పురోగమించవలసి వున్నది కనక ఈ నినాదాలు ప్రతిపాదించబడినాయి. పరిమళ భరితమైన పుష్పాలకు, కలుపుకు వున్న తేడాను గుర్తించడానికి ఆరు సూత్రాలున్నాయి. స్థూలంగా చెప్పాలంటే, మాటలు కాని, చేతలు కాని కింది విధంగా వుంటే అవి సక్రమంగా వున్నవని భావించవచ్చు. (1) వివిధ జాతులవారిని సమైక్యం చెయ్యడానికి దోహద మివ్వాలి కాని, చీలదియ్యడానికి కాదు. (2) సోషలిస్టు పరివర్తనానికి, సోషలిస్టు నిర్మాణానికి దోహదకరం కావాలి కాని, హానికరం కాకూడదు. (3) ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వాన్ని పటిష్ఠం చెయ్యాలి కాని, దుర్బలం చెయ్యకూడదు. (4) ప్రజాస్వామిక కేంద్రీకరణను పటిష్ఠం చెయ్యాలి కాని, దుర్బలం చెయ్యకూడదు. (5) కమ్యూనిస్టు పార్టీ నియంతృత్వాన్ని పటిష్ఠం చేసేటట్లు చూడాలి కాని, దుర్బలం చేసేటట్లు చూడకూడదు. (6) అంతర్జాతీయ సోషలిస్టు సంఘటనకు ప్రపంచంలోని శాంతి ప్రియ ప్రజల సంఘటనకు దోహద మివ్వాలి కాని, హానికరం కాకూడదు.

"ఈ ఆరు సూత్రాలలోను, సోషలిస్టు మార్గం, నాయకత్వం ముఖ్యమైనవి. ఈ సూత్రాలను ఆమోదించలేనివారు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. ప్రజలు వారి వాదాలను, ... ఈ సూత్రాల ప్రకారమే ...

సిద్ధాంతం, కళ

"ఒక సిద్ధాంతాన్ని కాని, ఒక కళా ... ప్రభుత్వ ... ద్వారా ... ఆభిప్రాయం.

"... సిద్ధాంతాలు ...

(మిగతా 4 వ పేజీలో)

దిగువవాటికి డిస్ట్రిబ్యూటర్లు :

ది నేషనల్ ఇంజినీరింగ్ కంపెనీ., (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్,
379, నేతాజీ రోడ్డు, మద్రాసు-1.

స్కోడా	ఇంజన్లు, జెనరేటింగ్ సెట్లు, బాట్లింగ్ మరియు డయిరీ ఎక్విప్‌మెంటు.
సిగ్మా	వ్యవసాయిక మరియు పారిశ్రామిక పంపులు.
మెటొకోవ్	కొయ్యపని యంత్ర సామగ్రి.
డేవిడ్‌బ్రౌన్	ట్రాక్టర్లు మరియు పనిముట్లు.

అభివృద్ధిపరచబడిన అంబర్ చర్ఖాకు బహుమతి

కుటీరపరిశ్రమగా జయప్రదంగా నూలువడికే ఉపయుక్త సాధనం కనిపెట్టే నిమిత్తం రు. 1,00,000 బహుమతి యివ్వడానికి నిర్ణయింపబడిందని భారత ప్రభుత్వం పూర్వపు అఖిలభారత ఖాదీ అండ్ గ్రామపరిశ్రమల బోర్డు వారితో సంప్రదించి, గత జనవరిలో ప్రకటించింది. బహుమతి ఇవ్వడంలో పాటించవలసినముఖ్య షరతు లివి:

1. కనిపెట్టిన సాధనం ఉపకరణములు బాగానిప్పడానికి, శుభ్రం చేయడానికి, చుట్టడానికి వీలుగా వుండాలి. చర్ఖాతోపాటు నాలుగు కాని, అంతకు ఎక్కువ కాని కదుర్లు కలిగివుండాలి.
2. సెట్టు అతి చిన్న కుటీరాలలో గ్రామీణ ప్రాంతాలలో చేతితోకానీ, పాదంతో కాని పనిచేయడానికి వీలుగా వుండాలి.
3. పూర్తిసెట్టు ధర, ఖారీ స్కేలులో తయారు చేసేప్పుడు, రు. 150/- లకు మించకూడదు.
4. వగాడ్, విజే, బ్లోన్ విజే, (ప్రత్తి) లేదా దేశంలో సాధారణంగా పండే ఇతర రకాల ప్రత్తి నుంచి నూలు వడకడానికి సెట్టు వీలుగా వుండాలి.
5. సదరు సాధనంలో 12 నెంబరు నుంచి 18నెంబరుకు, 18 నుంచి 20 కి, 20 నుంచి 32 కి, 32 నుంచి 40 కి, 40 నుంచి 60 కి ఒకేమాదిరి పురితో, నూలు వడకడానికి వీలై, కౌంటు మార్పు, వివిధ పురులు తృప్తికరంగా వుండి, నిర్ణయించిన యితర పరీక్షలకు అనుగుణంగా వుండాలి.
6. సెట్టు మొత్తం కార్యింగులో గంటకు కనీసము 14 నుంచి 15 తులాలు ఉత్పత్తిచేసే కెపాసిటీయున్ను, చుట్టడంలో గంటకు 5 నుంచి 8 తులాల కెపాసిటీయున్ను, 8 గంటల పని కాలంలో 12 కండెల నూలుతీసే కెపాసిటీ యున్ను (ప్రత్తినుంచి నూలు) కలిగి వుండాలి.
7. దానిని పనిచేసేవారుకానీ గ్రామంలోని వృత్తి పనివారు కానీ, గ్రామాలలోనే వాటిని స్వయంగా అమర్చడానికీ, మరమ్మతు చేయడానికీ, సర్దను చేయడానికీ వీలుగా వుండాలి.

కావలసిన సదరు కాటేజి స్పిన్నింగు యూనిట్ సెట్టుపు గురించిన పేపరు డ్రాయింగులతో, వాటికి సంబంధించిన వివరములు, స్పెసిఫికేషనులు, పనిచేసే శక్తి సామర్థ్యముల పరీక్షా నివేదికలు,దానిని తయారు చేయడానికి లభింపగల ముడి సామగ్రి వగైరాల వివరములు, వాటి భాగాలు నిర్మించడానికి గల అవకాశాలు మొదలైనవి జతపరిచి పంపవలెను. పై ప్రకటన ప్రకారం, మోడల్సు డిజైనులు, వివరములు, అవసరమైన యితర సమాచారము యావత్తు 30—6—57 లోగా పంపాలని తెలియజేయబడింది. యిదివరకే డజన్ ఎంట్రీలకు పైగా చేరినవి. వారివారి మోడల్సు, డిజైనులు, వివరములు, అవసరమైన యితర సమాచారము పంపదలచిన వారి సౌకర్యార్థం ఈ తేదీ ఇప్పుడు 31–7–57 తేదీకి పొడిగించబడింది.

బహుమతి స్కీము గురించిన పూర్తి వివరములు లిఖితపూర్వకంగా దరఖాస్తు మీద చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఖాదీ అండ్‌విలేజి ఇండస్ట్రీస్‌కమిషన్ (పైజా స్కీం) మిస్త్రీ భవన్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి—1 నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఎనిమిది అణాలు చెల్లించవలెను.

DA-324 (1)

కారు టయరు అరుగుదలతో జారిపోవటం సహజమే



కాని. మరీ మరీ అరిగిపోతేనే అపాయం సంభవిస్తుంది. క్రొత్త టయరు కొనాలంటేనూ ఖర్చులు ఎక్కువే. ఇంచు మించు ఎనిమిది పదివేల మైళ్లు వాడిన తరువాత అరిగిపోయిన టయర్లను సుందరం (TVS) క్రొత్తపరచి,కొన్నప్పుడువలె వినూత్నం చేస్తారు. ఖర్చుల్ని సగానికి సగం తగ్గించి, క్రొత్త టయరు కొనుగోలువల్ల కలుగు అధిక వ్యయాన్ని తొలగించుకోవచ్చు. కొనుగోలు ధరలు పెచ్చు పెరిగిపోయిన ఈ రోజుల్లో మితవ్యయ పద్ధతియే మంచి పద్ధతి. పదిహేను సంవత్సరాల్లో కోట్లకొద్ది మైళ్ల ప్రయాణానుభవంతో ప్రసిద్ధిచెందినది



సుందరం TVS క్రొత్తపరచు పద్ధతి

ఖర్చులు చాల తక్కువ — మన్నిక ఎంతో ఎక్కువ
సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టి. వి. ఎస్. స్థాపనం.)



ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు–1.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

విజయనగరంలో విజయనగరం రాజాసాహెబ్ వంశపారంపర్యంగా ట్రస్టీగావున్న "ఉత్తర దేవాలయములు" నిర్వహించే నిమిత్తం ఒక ఎగ్జిక్యూటివు ఆఫీసర్ కావలెను. రు. 100—5—150 జీతం స్కేలు యివ్వబడును. అర్హతలు: గ్రాడ్యుయేటు కానీ, ఎం. కాం. కానీ అయివుండాలి. బి. ఎల్. అర్హత కూడ కలిగి వున్నవారికి ఎక్కువ ప్రారంభ జీతం యిచ్చే విషయం ఆలోచింపబడును. వయస్సు: 25 మరియు 35 సం. ల మధ్య వయస్సు కలిగి వుండాలి. ప్రత్యేకంగా తగివున్న అభ్యర్థుల విషయంలో ఈ నిర్బంధములు సడలింపబడును. దరఖాస్తులు దిగువ సంతకందారు ఆఫీసుకు 15—7—57 లోగా చేరవలెను.

విజయనగరం రాజాసాహెబుగారి దివాన్,
ఫోర్ట్, విజయనగరం.

శ్రీ వై. ఆర్. హైస్కూలు, పరుచూరు (గుంటూరు జిల్లా)కు పూర్తి యోగ్యతగల జానియర్ తెలుగు పండితుడు. అప్లికేషను వెంటనే క్రింది అడ్రసునకు పంపుచూ కాపీని శ్రీ డి. ఇ. ఒ. బాపట్ల గారికి పంపవలెను. జిల్లాబోర్డు స్కేలు యివ్వబడును. కరస్పాండెంటు.

రేపల్లె మునిసిపాలిటీ

విద్యార్హతలు గల ఒక టౌను ప్లానింగు బిల్డింగు ఓవర్సీరు వెంటనే కావలయును. స్కేలు రు. 90–3–120 + (మామూలు బత్తెములు)—పోస్టు ఖాయం. వయస్సు, విద్యార్హతలు, అనుభవము తెల్పుతూ 1957 జూన్ 27 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకొనవలెను.

స్పెషలు ఆఫీసరు, మునిసిపల్ ఆఫీసు, రేపల్లె.

సాల్వేషన్ ఆర్మీ హైస్కూలు, బాపట్ల పి. ఓ

1. 6 వ ఫారమునకు బోధించిన అనుభవముగల సోషల్ స్టడీస్ అసిస్టెంటు.
2. గ్రేడు I తెలుగు పండితుడు.
3. గ్రేడు II తెలుగు పండితుడు—లోయరు ఫారములలో హిందీ నేర్పగల్గి యుండవలయును.
4. కుట్టు ఉపాధ్యాయిని—గ్రూపు సర్టిఫికేటు కలిగియుండవలయును.
5. డ్రాయింగు మాస్టరు — డిప్లమోగలిగి, హైయ్యరు టి. టి. సి. కలిగియుండవలెను. సీవింగు మాస్టరు—లోయరు టి. టి. సి. కలిగియుండవలెను.

గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతము లుండును. దరఖాస్తులు కరస్పాండెంటు గారికి 26—6—57 లోగా చేరవలయును. దరఖాస్తు నకలు డి. ఇ. ఓ. గుంటూరు సౌత్, బాపట్లకు పంపవలయును.

శ్రీ వీరరాజు హైస్కూలు, పెద్దాపురం,
తూ. గో. జిల్లా.

వెంటనే యిద్దరు లెక్కల బి. ఇడి. లు కావలెను. కరస్పాండెంటుకు దరఖాస్తు చేస్తూ, కాపీలు డి. ఇ. ఓ. కు పంపవలెను. రిటైరయిన లెక్కల బి. ఇడి. లు 60 సం. లోపు వయస్సుకలవారు కూడా దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

ప్రకటన

ఆంధ్ర అనాలా కాలేజి, విజయవాడ.
జూనియర్ అండ్ సీనియర్ తరగతులకు కాలేజి 5—7—57 తేదిన తిరిగి తెరవబడును.

ప్రిన్సిపాల్.

అమ్మకము

రెడీ స్టాకులలో నుండి దొరకును. 75, 80, 100, 140, 165, 200 హా. ప. సరికొత్త ఇంగ్లీషు తయారి స్లిప్రింగ్ ఏ సి ఎలెక్ట్రిక్ మోటార్లు 960/1440 RPM —ఇంకను ఇతర వివిధ మోటార్లు దొరకును. వివరములకు: **Manohar Brothers, 4, Commerce House, Medows Street, Fort, Bombay 1. Phone: 34496 and also at 57, Errabalu Chetty Street, Madras.**

కోర్టు నోటీసు

చిత్తూరుజిల్లా కోర్టులో
ఓ. పి. నం. 17 ఆఫ్ 1957

మైనరు జె. గోకులదాసుయొక్క సొత్తులకు గార్డియనును నియమించుటకుగాను పి. కుప్పమ్మ పై నెంబరు మనుపును దాఖలు చేసియున్నది. యీ విషయమై ఎవరికైనను ఆక్షేపణలున్న యెడల వాయిదా తేదీ అయిన 24-6-57 వ తేదీ సదరు కోర్టులో హాజరై తెలుపుకోవలసినది.

కె. రామనాథయ్య,
మనుపుదారు అడ్వకేటు, చిత్తూరు.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

ఇంజనీరింగు కాలేజి లేబరెటరికి ఫర్నిచరు పని నిమిత్తం సీల్డు టెండర్లు 5—7—57 శుక్రవారము సా. 4 గంటల వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే తీసుకొనబడును.

షెడ్యూల్స్, స్పెసిఫికేషన్స్, వాటి వివరాలు క్రింద రు. 6/– చెల్లించి, దరఖాస్తుపై రిజిస్ట్రారు నుండి పొందవచ్చును. వి. సంపత్కుమారాచార్యులు,
డిప్యూటీ రిజిస్ట్రారు.

ఎడ్యుకేషనల్

శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల మరియు ఓరియంటల్ హైస్కూలు పొన్నూరు పై కళాశాల, హైస్కూలు 24—6—57 వ తెరువబడును. యీ దిగువ కోర్సులు ఉచితముగా బోధింపబడును.

1. విద్యాప్రవీణ – ప్రిలిమినరీ అండ్ ఫయినలు.
2. భాషా ప్రవీణ " " "
3. భాషా ప్రవీణ యంట్రన్సు పరీక్ష 1 సం. శిక్షణ హైస్కూలు.

1 నుంచి 5 ఫారములు.

కళాశాల కోర్సులు చదువు బీద విద్యార్థులకు ఉచిత భోజనవసతి గలదు.

కె. ఎ. పి. చౌదరి, కరస్పాండెంటు.

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా యిదివరకే యివ్వబడ్డవి. షరతులకు ఇంగ్లీషులో వ్రాయండి. **POST-BAG No. 6901, Santa Cruz,—West BOMBAY.**

ప్రకటన

వివేకవర్ధని కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ హైదరాబాద్ దక్కన్

కాలేజి 21—6—57 తేదీ తిరిగి తెరవబడును.

దిగువ కోర్సులలో ఇంగ్లీషుద్వారా బోధనజరుగును.

1. ప్రీ యూనివర్సిటీ కోర్స్ ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి.)
   ఏ. కామర్స్ అండ్ ఎకనమిక్స్
   బి. కామర్స్ అండ్ సివిక్స్
   సి. ఎకనమిక్స్ అండ్ హిస్టరి.
2. జూనియర్ బి.ఏ: ఎకనమిక్స్(మెయిన్)హిస్టరి అండ్ పొలిటికల్ సైన్స్ (సబ్సిడియరి)
3. జూనియర్ బి. కాం: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగులో కామర్స్.
4. మూడేండ్ల డిగ్రీ కోర్స్: బి. ఏ. మొదటిఏడు: ఆప్షనల్స్: (దిగువ గ్రూపులలో ఏదైనా ఒకటి) ఏ. ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ అండ్ హిస్టరి. బి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, ఎకనమిక్స్.
5. మూడేండ్ల డిగ్రీకోర్స్: బి.కాం. మొదటిఏడు: అడ్వాన్సుడు అకౌంటెన్సీ అండ్ ఆడిటింగుతో కామర్స్.

స్త్రీలుకూడ చేర్చుకొనబడుదురు. అడ్మిషనులు 1—6—57 నుంచి ప్రారంభము. ప్రాస్పెక్టస్ కాపీలు, అడ్మిషన్ ఫారం ఆఫీసు రోజులలో 0—25 న. పై. చెల్లించి, హైదరాబాద్ దక్కన్, గౌలిగూడ, కాలేజి ఆఫీసు నుండి పొందవచ్చును.

థియొసాఫికల్ సెకండరీ గ్రేడ్ ట్రైనింగు స్కూలు, ఏలూరు.
(సెకండరీ గ్రేడ్ నాన్-బేసిక్)

పై పాఠశాలలో ప్రవేశమునకు పూర్తి అర్హత గలవారు, అనగా స్కూలుఫైనల్ ఎలిజిబిలిటీతో ప్యాసగుట, లేక మెట్రిక్యులేషన్ ప్యాసగుట లేక సర్వీసు కమిషన్ మార్కులు స్కూలుఫైనల్‌లో పొందినవారు స్కూలులో చేరునాటికి (15-7-57) వయస్సు 15 సం. లకు మించి 25 సం. లు దాటనివారు 1—7—57 లోపుగా రు. 2/- రిజిస్ట్రేషన్ రుసుము యం. ఒ. ద్వారా పంపుతూ దరఖాస్తులు నియమిత ఫారములో మార్కులతో సహా పంపుకొనవలెను.

భోగరాజు బుచ్చిరామయ్య, కరస్పాండెంటు.

థియోసాఫికల్ సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు స్కూలులో ఈ దిగువ నుదహరించబడిన విషయములందు ఉపాధ్యాయులుగా పనిచేయుటకు అర్హత కలిగినవారు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

(1) తెలుగు (ట్రైనింగు పొందిన బి.ఏ. తెలుగు)
(2) లెక్కలు, సైన్సు. బి.ఏ. లేక బి. యస్‌సి., బి. ఇడి.
(3) సోషల్‌స్టడీస్. (బి.ఏ. బి. ఇడి.)

ఇంగ్లీషు బోధించుటకు కూడ అర్హత కలిగినవారై యుండవలెను.

(4) పి. టి. ఐ. హయ్యరు గ్రేడు.

దరఖాస్తులు కరస్పాండెంటుగారికి 1—7—57 లోపుగా చేరునట్లు పంపవలెను.

భోగరాజు బుచ్చిరామయ్య, కరస్పాండెంటు.

నోటీసు

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా చీమకుర్తి పంచాయతీ తాలూకు స్టేషనరీ ఖర్చు రివాళ్లు, వీధి దీపములు, నూనె స్తంభములు మొదలైనవి 29-6-57 వ తేదీనుండి వేయబడు బహిరంగ వేలమందు ఎక్కించబడును. మరియు ఈ పంచాయతీకి 1957-58 సం.నకు కావలసిన స్టేషనరీ సామాను సరఫరాకు 29-6-57 వ తేదీ సా. 4 గంటల వరకు క్రింది సంతకం చేసినవారికి టెండర్లు స్వీకరింపబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు వద్ద తెలుసుకొనవచ్చును. (సం) వి. సుబ్బారాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, చీమకుర్తి.

పోలీసులకు ప్రయాణికుల సహాయం

బ్రేక్‌వ్యాన్ దొంగను అరెస్టు చేయడంలో

కల్యాణ్, జూన్ 19—నిన్న రాత్రి కాశీ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు, బ్రేక్ వ్యానును పగులగొట్టి సరకులు దొంగిలించడానికి ప్రయత్నించిన ఒక దుర్మార్గుని అరెస్టు చేయడంలో సహకరించారు.

ఈ దొంగ కాశీ ఎక్స్‌ప్రెస్‌ను రాత్రి 9-30 గంటలకు కల్యాణ్‌లో ఎక్కాడని, బండి థానా స్టేషను వైపుకు వెళ్లుతుండగా, పెక్కు పార్సిళ్లు బండి నుంచి విసరివేస్తుండడం కొందరు ప్రయాణికులు చూచి, గొలుసు లాగి బండి ఆగిన వెంటనే బ్రేక్‌వ్యాన్ దొంగ వ్యాను నుంచి దూకి పరిగెత్తిపోవడానికి ప్రయత్నించాడు. కాని కొందరు ప్రయాణికులు వెన్నంటి పట్టుకుని, పోలీసులకు అప్పగించారు.

20 వేల రూపాయలు విలువగల బంగీలు రైలు పట్టాలపై పడి వుండడం తర్వాత పోలీసులు చూచారు.

భారీ పరిశ్రమల ఆవశ్యకత

శ్రీ మొరార్జీ స్పష్టీకరణ

భోపాల్, జూన్ 20—యూనియన్ వాణిజ్య, పరిశ్రమ శాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ ట్రెయినింగ్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన చేస్తూ, దేశ సంక్షేమం నిమిత్తం భారీ పరిశ్రమల స్థాపన అత్యవసరమన్నారు.

భోపాల్–రెయిసన్‌రోడ్డులో నెలకొల్పే ఈ వర్క్‌షాప్, 40 కోట్ల ఖర్చుతో నిర్మించబోయే భారీ విద్యుచ్ఛక్తి పరికరాల కార్ఖానాకు కావలసిన 9,000 మంది సాంకేతిక నిపుణులకు శిక్షణ యిస్తుంది.

విద్యుచ్ఛక్తి గ్రామాలకుకూడా సరఫరా చేయాలంటే, విద్యుచ్ఛక్తి, పరికరాలకోసం విదేశాలపై ఆధారపడి వుండడం భావ్యంకాలేదు గనుక, అవసరమైన పరికరాలు స్వదేశంలోనే తయారు చేయాలని, ఈలాటి భారీ కార్ఖానాకు ఎక్కువ ఖర్చు, ఇతర చిక్కులు వుండడంవల్ల ప్రైవేటు పరిశ్రమదారులు నిర్వహించలేరని, కనుక ప్రభుత్వమే నిర్వహించవలసి వుందని అన్నారు.

సుగంధ తైల పరిశ్రమాభివృద్ధి

జమ్మూ-కాశ్మీరులో సుగంధ వనస్పతుల సర్వే

న్యూఢిల్లీ, జూన్ 20—ఒకప్పుడు భారతదేశంలో సుగంధ తైల పరిశ్రమ మహోన్నత దశలో ఉండేది. భారతదేశపు పరిమళద్రవ్యాలూ, సువాసన తైలాలూ, ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందాయి. అయితే ఆ పరిస్థితి ఇటీవలి కాలంలో వాలా మార్పు చెందింది.

మంచి గంధం నూనె, నిమ్మగడ్డి నూనె, మొదలైన సుగంధ తైలాలు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి. సాలీనా మైసూరు రాష్ట్రంలో సుమారు 100 టన్నుల చందన తైలం, కేరళ రాష్ట్రంలో సుమారు 750 టన్నుల నిమ్మగడ్డి నూనె, ఖాండేష్, హైదరాబాద్, మధ్యప్రదేశ్‌లలో 85 టన్నుల కామంచి గడ్డి (పామ రోజా) నూనె ఉత్పత్తి అవుతున్నాయి.

అయితే మన దేశానికి విదేశాలనుంచి సుమారు 75 లక్షల రూపాయల విలువైన సుగంధ తైలాలూ, 40 లక్షల రూపాయల విలువైన కృత్రిమ సువాసన తైలాలూ సాలీనా దిగుమతి చేయబడుతున్నాయి.

భారతదేశంలో సుగంధ తైల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకుగాను అనేక పరిశోధనాలయాలలో పరిశోధనలు సాగుతున్నాయి. జమ్మూలోని ఔషధ పరిశోధనా సంస్థలో ఈ సుగంధ వనస్పతులను గురించిన శాస్త్ర పరిశోధనలు దేశంలో సుగంధ తైల పరిశ్రమాభివృద్ధి నిర్వహించబడుతున్నాయి. జమ్మూ — కాశ్మీరు రాష్ట్రంలో ఇలాంటి మొక్కల పెంపకానికి ఎన్నో అవకాశాలున్నాయి.

శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంస్థవారి పత్రిక మే నెల సంచికలో పై వివరాలన్నీ వున్నాయి.

కరాచీ, జూన్ 19— తొమ్మిది ఆసుపత్రి నౌకలను ఖరీదు చెయ్యడం విషయమై పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికాతో అధికారపూర్వకంగా సంప్రతిస్తున్నదని యిక్కడి అధికారవర్గాలవారు నేడు అన్నారు.

"ఆయుధ సేకరణలో కరాచీతో ఢిల్లీ పోటీ"

—ఆచార్య కృపలానీ విమర్శ

బొంబాయి, జూన్ 19—

ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య జె. బి. కృపలానీ నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ, శక్తిమంతమైన విదేశంతో పొత్తు పెట్టుకుని, దానినుంచి ఆయుధసహాయం పొందుతున్న ఒక పొరుగు దేశంతో భారతదేశం నిరర్థకంగా ఆయుధ సేకరణలో పోటీపడుతున్నదని ఆరోపించాడు.

"దీనివల్ల అభ్యమైన రాబడి అంతా ఖర్చవుతున్నది. ప్రభుత్వం అసలే బీదలైపోయిన ప్రజలపై అదనంగా పన్ను విధించవలసి వస్తుంది. దీనితో ప్రజాసామాన్యానికి ఆగ్రహం, అసంతృప్తి హెచ్చుతాయి. ప్రజలు ఆగ్రహపరవశులైనప్పుడు ప్రణాళికల విజయానికి సహకరించవలసిందని కోరడం కష్టం" అని అంటూ ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ప్రజాస్వామ్యంలో ప్రణాళికలు విజయవంతంగా కొనసాగడం కష్టం. వెట్టిచాకిరీ లేనిదే ఏదేశమూ తన ప్రణాళికలను విజయవంతంగా కొనసాగించుకోలేదు. కార్మికులకు తక్కువ జీతాలు, ఆహార పదార్థాలకు తక్కువ ధరలు, ప్రాథమికావసర వస్తువులు ప్రణాళికలు పూర్తి కావడానికి మొదట కావలసినవి.

"స్వాతంత్ర్య సంపాదనం తర్వాత మనం "స్వదేశీ" ధర్మాన్ని విస్మరించి, అన్నిరకాల విదేశీ వస్తువులు రావడానికి తలుపులు తెరుచుకుని కూచున్నాము. ఇదే మన ఆర్థిక సంక్షోభానికి కారణం. ప్రభుత్వం రాబడి విషయంలో అశ్రద్ధ చేస్తూ, సివిల్, మిలిటరీ పరిపాలన వ్యయాన్ని హెచ్చు చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ కేవలం వ్యవసాయం మీదే ఆధారపడి వుండకూడదు. మనం పరిశ్రమలను అభివృద్ధిపరచుకోవాలి. దిగుమతులపై ఆదుపులేనిదే పరిశ్రమలను అభివృద్ధి చేయడం కష్టం. విచక్షణ లేకుండా దిగుమతిలైసెన్సులను జారీ చేయడం వల్ల మన విదేశీ మారకం సాధనాలు వట్టిపోయాయి.

"ప్రథమ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించిన మీదట ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమలకు ప్రాధాన్య మివ్వబడింది. భారీ పరిశ్రమలు నిరుద్యోగ సమస్యను అంతగా తీర్చవు గనుక వాటికి నేను ప్రతికూలుణ్ణి. ఈ భారీ పరిశ్రమలకు పెద్ద పెట్టుబడులు ఖర్చవుతాయి. కాని, కొందరు కార్మికులు పనిచేయడానికి అవకాశం వుంటుంది.

"యూనియన్ ప్రభుత్వం ఆర్థిక విధానం ప్రజల కొనగోలు శక్తిని అభివృద్ధి చేయలేకపోవడమే కాక, వెనుకబడిన వారి వాస్తవమైన అవసరాలను గూడ గుర్తించడంలేదు.

"పెద్ద పెద్ద భవనాలు—హోటల్సు, విలాసయుతమైన అతిథి గృహాలు మున్నగునవి—కట్టడానికి కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టబడ్డాయి. వీటిని మానుకుని ప్రణాళికలకు విని...గించి వుండవచ్చు."

ఆచార్య కృపలానీ ఈ బహిరంగ సభ జరిగిన తర్వాత విమానంలో యూరోప్‌కు బయలుదేరారు. ఈయన యూగోస్లావియాలో పర్యటన జరుపుతాడు. జులై 2 వ తేదీనుంచి వియన్నాలో జరిగే అంతర్జాతీయ సోషలిస్టు మహాసభలో పాల్గొంటాడు.

బెంగాల్ అసెంబ్లీలో ఇతరులపై ఆరోపణలు

స్పీకరు ఆక్షేపణ

కలకత్తా, జూన్ 19—శాసనసభ్యుడూ, ప్రభుత్వం సమర్థించదగినవాడూ కాని వ్యక్తిని శాసనసభలో వివరాలేమీ ఇవ్వకుండా తృణీకరించడం న్యాయమా?—అన్న విషయమై బెంగాల్ అసెంబ్లీ స్పీకరు శ్రీ శంకర్‌దాస్ బెనర్జీ నేడు తన రూలింగ్‌ను రేపటివరకు రిజర్వు చేసుకున్నారు.

ప్రస్తుతం యూనియన్ మంత్రిగా వున్న ఒక సభ్యుడు ఇదివరకు జరిగిన ఎన్నికలలో పూర్తిగా ఓడిపోయి, మొన్నటి ఎన్నికలలో విజయంకోసం తనకున్న టాక్స్ పర్మిట్లు జారీ చేసే సంఘం సభ్యత్వాన్ని వినియోగించుకున్నాడని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. కె. దాస్ అన్నమాటలకు సోషలిస్ట్ యూనిటీ సెంటర్ సభ్యుడు శ్రీ సుబోధ్ బెనర్జీ ఆక్షేపణ తెలిపాడు. ఈ సందర్భంలో స్పీకర్ శ్రీ దాస్ రుజువు లేకుండా చేసిన విమర్శన తీరుకు తన అసమ్మతి తెలిపాడు.

ఆమీదట ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబసు ప్రసంగిస్తూ, ఈ విషయం చాల తీవ్రమైనదని, ఈ విషయం సభ్యులు నిర్భయంగాను, నిర్మొగమాటంగాను తమ అభిప్రాయాలు ప్రకటించడానికి సంబంధించింది గనుక స్పీకర్ బాగా ఆలోచించి తన అభిప్రాయం చెప్పాలని కోరాడు. శాసనసభను కోర్టుగా మార్చడానికి అవకాశం లేదన్నాడు.

స్పీకర్ రేపు రూలింగ్ ఇవ్వడానికి అంగీకరించాడు.

(3 వ పేజీ తరువాయి)

...పడి, విమర్శలకు గురి వాదం నోడిపోయిన పక్షంలో ఆది నిరుపయోగ మవుతుంది.

"మేధావులపట్ల, ప్రజాస్వామిక పక్షాల దీర్ఘకాలిక సహజీవనంపట్ల మన విధానం మన దేశంలోని ప్రత్యేక పరిస్థితులనుబట్టి రూపొందించబడింది. వివిధ సోషలిస్ట్ దేశాలలోని పరిస్థితులు విభిన్నంగా వుంటవి కనకను, ఆయా కమ్యూనిస్ట్ దేశాల పరిస్థితులు కూడా విభిన్నంగా వుంటవి కనుకను ఏ దేశం తైసిన్ విధానాన్ని అనుసరించ నక్కరలేదు.

"దీర్ఘ కాలిక సహజీవనపునేనావం కొన్నాళ్ళగా ప్రవర్తిల్లుతున్నది. కాని కిందటి సంవత్సరమే యిది స్పష్టంగా నిర్వచించబడింది.

సోషలిజం నిమిత్తం ప్రజలందరిని సమైక్యం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనే ప్రజాస్వామికపక్షాల విషయంలో దీర్ఘకాలిక సహజీవన విధానాన్ని అవలంబించడంలో తప్పులేదు.

"చిరకాలం పాటు యితర ప్రజాస్వామిక పక్షాలతో పాటు సహజీవనం సాగించడమే కమ్యూనిస్టు పార్టీ విధానం. ... ప్రజాస్వామిక పక్షాలు చిరకాలం వర్థిల్లుతాయా లేదా అనేది వేరే విషయము."

పంజాబులో అటవీ పరిశ్రమ

పరిశీలన నిమిత్తం ఫిన్‌లెండ్‌తో ఇండియా ఒప్పందం

హెల్సింకీ, జూన్ 19—పంజాబులో అడవుల పరిశ్రమను నెలకొల్పడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఇండియా, ఫిన్‌లెండ్ ప్రభుత్వాలు నేడొక ఒడంబడికలో సంతకాలు చేశాయి.

ఈ ఒడంబడిక ప్రకారం నలుగురు నిపుణులు పరిశీలన నిమిత్తం పంజాబుకు పంపబడుతారు.

అల్జీర్సు, జూన్ 19—అల్జీరియాలో నేడు బ్లిడా పర్వత ప్రాంతంలో ... ... నం మూలిపోవడం ఫలితంగా ఆయుగురు మరణించారు.

హైదరాబాద్ వర్తకుల ఆందోళన

మరికొన్ని పట్టణాలలోకూడా దుకాణాల మూసివేత

హైదరాబాద్, జూన్ 20—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని బోకు వస్త్ర వ్యాపారులు నేడు ఆరవరోజున కూడా వ్యాపారాన్ని నిలిపివేసి, ఆందోళనను కొనసాగించారు.

తెలంగాణా ప్రాంతంలో వస్త్రాలపై పాత అమ్మకం పన్ను రేట్లనే వుంచాలని కోరుతూ బోకు వస్త్ర వ్యాపారులు ఆందోళన జరుపుతున్న సంగతి పాఠకులకు విదితమే.

సికిందరాబాద్ వస్త్ర వర్తక సంఘంవారు నేడొక ప్రకటనలో మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల, జడ్చర్ల టోకువర్తకులు హర్తాళ్ ప్రారంభించినట్లు వార్తలు వచ్చినవని, హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో 250 దుకాణాలు, తెలంగాణాజిల్లాలలో 300 దుకాణాలు మూసివేయబడినవని తెలియజేశారు.

సంఘసేవలో స్త్రీల కర్తవ్యం

శ్రీమతి కుసుం త్రివేది ప్రబోధం

అనకాపల్లి, జూన్ 17—గత శనివారం సాయంత్రం గాంధీనగరంలో అనకాపల్లి మహిళా సమాజంవారు నూతనంగా నిర్మింపబూనిన భవనానికి ఆంధ్ర గవర్నర్ సతీమణి శ్రీమతి కుసుం త్రివేదిశంకుస్థాపన చేశారు.

జిలా కలెక్టర్ సతీమణి శ్రీమతి శాంతికామత్ సభకు అధ్యక్షత వహించారు. మహిళాసమాజం అధ్యకురాలు శ్రీమతి మోహన్‌రావ్‌గారు సన్మానపత్రం సమర్పించి ఆహూతులకు స్వాగతం పలికారు.

శ్రీమతి కుసుం త్రివేది మాట్లాడుతూ మహిళా సమాజంపక్షాన స్త్రీల పాదుపు ఉద్యమం, బాలల సంక్షేమం, స్త్రీ సంక్షేమం, రెడ్‌క్రాస్‌లోని "వర్కుస్పాట్" మొదలగు సాంఘిక సేవా కార్యములలో కూడా ముందంజ వేసి అనకాపల్లి పురోభివృద్ధికి కృషి గావించవలసిందిగా చెప్పారు.

మహిళా సమాజం నూతన భవన నిర్మాణానికిగాను ఖాళీ స్థలాన్ని శ్రీ ఉప్పు సత్యనారాయణగారు వారి సతీమణి జ్ఞాపకార్థం విరాళ మిచ్చారు. భవన నిర్మాణమునకై సభలోనే రెండు వేల రూపాయలకుపైగా విరాళములు వసూలు అయినవి. మహిళా సమాజ పక్షాన శ్రీమతికుసుం త్రివేదిగారికి గుజరాత్‌లోని బాలల ఆసుపత్రి నిధికిగాను రు 200 విరాళ మిచ్చారు.

శ్రీమతి కుసుం త్రివేది రాగానే మహిళా సమాజ స్థాపన కారకులలో ముఖ్యులు శ్రీమతి అమ్మాజీ బాపారావుగారు స్వాగతం చెప్పి శ్రీమతి సుభద్రమ్మ సుబ్బరాజు, శ్రీమతి రాజకుమారి రంగారావు, తదితర ముఖ్యసభ్యులను పరిచయం చేశారు. అనంతరం మహిళా సమాజ సభ్యురాండ్రు ఏర్పాటుచేసిన అన్నపూర్ణ ఫలహారశాలను వీక్షించి తమకు ప్రియమైన అనేక వంటకములను ఆప్యాయతగా తినుకున్నారు.

బేసిక్ స్కూలు విద్యార్థులచే 'సమాధి' అను నాటకమును మహిళా సమాజ బాలికలచే సంగీత నృత్య ప్రదర్శనలు జరుపబడినవి. శ్రీమతి సుభద్రమ్మగారు వందన సమర్పణ చేశారు.

స్వయంకృషితో కాలువల నిర్మాణం

బోడ్డేడ్డిపల్లె సమీప గ్రామస్థుల నిశ్చయం

ఎర్రగొండపాలెం, జూన్ 14—బోడ్డేడ్డిపల్లెలో ఎర్రగొండపాలెం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అధ్యక్షత క్రింద 10 లేక 12 గ్రామాల నుంచి వెయ్యి యకరాల తరీ ఆయకటుకు సంబంధించిన రైతు ప్రముఖుల సమావేశమై భారత సేవక్ సమాజం ఆధ్వర్యాన తోకపల్లిగండి వద్ద తిగలేరు అనే ఒక పెద్ద వాగునుంచి 5, 6 మైళ్ళు పొడవుగల ఒక కాలువ త్రవ్వి, బోడ్డేడ్డి చెరువుకు దూసాడు, గొల్లపల్లె చెరువులకు నుండి రెండు కుంటలకు అదనపు నీటి సప్లయి చేసుకొనుటకు ప్రభుత్వంవద్ద కొంతవరకు ద్రవ్య సహాయం పొందుటకు, శ్రమదాన రూపంలో రైతులు యింటింటికి వాటాల ప్రకారం పురుషులు, స్త్రీలు స్వయంగాపచ్చి పని చేయుటకు నిశ్చయించుకున్నారు.

తాలూకా భారత సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ యిక్కలి రామయ్యగారు సభకు ప్రారంభోత్సవం చేసినమీదట తాలూకా కాంగ్రెస్ తరపున శ్రీ కాసుతనాటి వెంకయ్య, శ్రీ అన్నపురెడ్డి నాగి కోటయ్యగార్లు, ఆయకటు దార్ల తరపున జనాబ్ కాశింబేగు సాహెబుగారు మాట్లాడారు.

బొమ్మలాపురం గ్రామం చెరువుకు గూడ వాళ్ళు వాగునుండి ఒక మైలు పొడవున కాలువ త్రవ్వి, అదనపు నీటి సప్లయి చేసుకొని 40 యకరములు తరీ ఆయకట్టును 200 యకరములవరకు పెంచుకొనుటకు రైతులు సిద్ధంగా వున్నారు. కొంతకు కొంత ప్రభుత్వ సహాయం అభ్యర్థిస్తున్నారు.

"మొత్తం కడప జిల్లా ఫ్లూ ప్రాంతం"

కలెక్టర్ ప్రకటన

కడప, జూన్ 19—మొత్తం కడప జిల్లా ఇన్‌ఫ్లూయెంజా వ్యాపించిన ప్రాంతంగా కడప జిల్లా కలెక్టర్‌చే నిన్న సాయంకాలం ప్రకటించబడింది. వెంటనే వ్యాధిని అరికట్టుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆరోగ్య శాఖాధికారులకు ఉత్తర్వులు కూడా ఇవ్వబడినవి.

ఈ ప్రకటన జిల్లా కలెక్టర్ ఆరోగ్య శాఖాధికారులతోను, మునిసిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్లతోను, విద్యాశాఖాధికారితోను సంప్రదించిన పిదప గావింపబడినది. ఈ ఉత్తరువు నిన్నటి నుంచి 30 రోజులు గాని, లేదా ఉత్తర్వును ఇంతలోగా ఉపసంహరించుకొనేవరకు గాని అమలులో వుంటుంది.

ప్రస్తుతం జిల్లా ఆరోగ్య శాఖాధికారి పదవికి ఇన్‌చార్జిలో వున్న కడప మునిసిపల్ హెల్తు ఆఫీసర్ పట్టణంలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని గురించి, జిల్లాలో తాలూకాలు, గ్రామాలలో వ్యాప్తిని గురించి సమాచారమును జిల్లా కలెక్టరుకు నివేదించారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో 90 మంది రోగులు మాత్రమే చేర్చుకోబడ్డారని, జిల్లాలోని తాలూకా గ్రామాలలో కూడా ఈ వ్యాధి వ్యాపించిందని, ప్రొద్దుటూరు తాలూకాలో 500 మందికి, రాయచోటి తాలూకాలో 402 మందికి వ్యాధి సోకిందని తనకు రిపోర్టులు వచ్చినవని తెలిపారు. పట్టణంలో సినిమా మ్యాటనీ షోలు నిషేధించవలసినదిగాను, రాత్రిపూట చూపబడే సినిమా ప్రదర్శనాలు 7 గంటల తరువాతనే ప్రారంభించవలసినదిగా చెప్పిన మునిసిపల్ హెల్తు ఆఫీసర్ సలహాను అంగీకరించారు.

ఫ్లూ వ్యాధికి ప్రత్యేక ఔషధం లేనికారణాన హెల్తుఆఫీసర్ మ్యాండాల్ సొల్యూషన్,—సల్ఫర్ మందులను పట్టణంలో ప్రజలకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేశారు. ఇందుకుగాను మునిసిపాలిటీ వారు రు 500లు కూడా వెంటనే మంజూరు చేశారు.

జిల్లాలో పాఠశాలలు మూసివేయడం గురించి జిల్లా వైద్యాధికారి ప్రసంగిస్తూ, ఎలిమెంటరీ స్కూళ్లను మాత్రమే మూసివేయుటకు తనకు అధికారంకలదని, సెకండరీ స్కూళ్లను మూసే అధికారము డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌ను వారికి కలదని తెలియజేశారు.

జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలోని ఐసొలేషన్ వార్డులో నిర్ణీతమైన సంఖ్య రోగులకు మాత్రమే అవకాశం వుండుటచే, హెచ్చుమంది రోగులను చేర్చుకొనే అవకాశం లేక, రోగులు, వారి వారి ఇండ్లలోనే ఐసొలేట్ చేయబడుతున్నారన్నారు.

ఫ్లూ వ్యాధి ప్రతి ఇంటికి వ్యాపించినప్పటికి వాటివల్ల చావులు మాత్రం లేవని తెలిపారు.

ఉరవకొండలో ఇన్‌ఫ్లూయెంజా

ఉరవకొండ, జూన్ 19—ఉరవకొండ పట్టణంలో శీత జ్వరం ప్రాకింది. చాలమంది దీని మూలంగా బాధపడుతున్నారు. స్పష్టంగా సంఖ్య తెలియడంలేదు. ఆస్పత్రులకు సందు లేదు.

పట్టణ కమ్యూనిస్టు కమిటీవారు డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారి ప్రకటనను కరపత్రాలుగా పునర్ముద్రించి పంచారు.

ఆస్పత్రులలో సమర్థమయిన 'స్ట్రెప్టో పెన్సిలిన్' లాంటి మందు లేనందున బీదసాదలు బాధపడుతున్నారు.

నేటినుండి స్థానిక హైస్కూలు మూసివేయబడింది.

అధికారులు మంచి మంచి మందులు సప్లయి చేసి దీన్ని నివారించవలెనని ప్రజానీకం కోరుతున్నారు.

తిరుత్తణిలో ఫ్లూ తీవ్రత

తిరుత్తణి, జూన్ 17—తిరుత్తణి పట్టణంలో గత రెండు వారాలుగా ఇన్‌ఫ్లూయెంజా జ్వరం తీవ్రరూపం దాల్చింది.

ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం రోజు 100 మందికి పైగా ఈ జ్వరానికి చికిత్స పొందుతున్నారని ఆసుపత్రి డాక్టర్ శ్రీ పి. దొరైరాజుగారు "ఆంధ్రప్రభ" ప్రతినిధికి తెలియజేశారు. సిరుగాక ప్రయివేటు డాక్టర్ల వద్ద నందలాది రోగులు చికిత్స పొందుతున్నారని గూడ తెలియవస్తున్నది. స్థానిక పంచాయతీ బోర్డు ఆరోగ్యశాఖవారి అంచనాల ప్రకారం ప్రస్తుతం ఈ వ్యాధితో 500 మందికి పైగా బాధపడుతున్నారని ఆరోగ్య శాఖాధికారి శ్రీ జి. దొరస్వామి నాయుడుగారు తెలియజేశారు.

స్థానిక హైస్కూలు, ఎలిమెంటరీ స్కూళ్లకు జులై 1 వ తేదీ వరకు సెలవులు ప్రకటించి, మూసివేయవలసిందిగా జిల్లా ఆరోగ్య శాఖాధికారికి వారు నివేదిక పంపారు.

పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. లక్ష్మయ్యగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆరోగ్య శాఖద్వారా ప్రతి ఇంటికి వ్యాధినివారణకు మాత్రలు పంచిపెడుతూ, ఆరోగ్య విషయాలలో కృషి చేస్తున్నారు.

ఈ వ్యాధి రోజుకు రోజు ఈ పట్టణంలో తీవ్రంగా వ్యాపిస్తున్నది.

మధిర సమీప గ్రామాలలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తి

మధిర, జూన్ 20—ఇక్కడ గత వారం రోజులుగా ఇన్‌ఫ్లూయెంజా ఉత్కృతంగా వున్నది. మధిరలోను, పరిసర గ్రామాలలోను కొన్ని వేలమందికి ఆ వ్యాధి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మధిరలోనే దాదాపు 400 మంది రోగులున్నారు.

దాదాపు 30 గ్రామాలలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాపించింది. ఇంతవరకు ప్రాణ నష్టం జరగలేదు. మధిరలో పాఠశాలలు జూన్ 26 వ తేదీ వరకు మూసివేయడానికి ఉత్తరువులు జారీ చేయబడినాయి.

జీతం తగ్గింపుకు మధ్యప్రదేశ్ మంత్రుల నిర్ణయం

భోపాల్, జూన్ 19—మధ్యప్రదేశ్ మంత్రులు తమ జీతాలను స్వచ్ఛందంగా తగ్గించుకోవడానికి నిర్ణయించుకొన్నారని తెలుస్తున్నది. కాని ఏది ఎంత తగ్గించుకొనేదీ ఇంకా తెలియలేదు. కాని నూటికి 10 వంతుల ...న్నా తక్కువ వుండదని భావింపబడుతున్నది.

శీతజ్వరంవల్ల ఒక బాలిక మృతి

అనకాపల్లిలో

అనకాపల్లి, జూన్ 17—అనకాపల్లిలో వారం రోజులుగా వ్యాపిస్తున్న శీతజ్వరం ఇంకా ఉధృతంగానే వుంది. ఇప్పుడు చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా బాగా వ్యాపించింది. గత వారంలోనే గాంధీ నగరంలో 13 సంవత్సరాల బాలిక మరణించింది. కొందరు తీవ్ర పరిస్థితిలో వున్నారు. మొత్తంపై జ్వర బాధితులలో చనిపోయిన వారి శాతం బహు తక్కువే.

ఈ రోజు తెరువవలసిన కాలేజి జూలై 1 వ తేదీన తెరవడానికి నిర్ణయించారు. రెండు హైస్కూళ్ళు కూడా జూన్ 30 వ తేదీవరకు మూసివేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఉత్తరువు చేసినట్లుగా తెలుస్తున్నది. బేసిక్ స్కూల్ విద్యార్థులలో 30 మందికి పైగా జ్వరంతో బాధపడుతున్నారు. మిగతా విద్యార్థులు స్కూల్ మూసివేయవలసిందిగా ప్రిన్సిపాల్‌ను కోరారు.

అనేక ఆఫీసులలోని పనివారు, వర్తక వాణిజ్య సంస్థలలోనివారు చాలమందికి "ఫ్లూ" రావడం వల్ల తమ పనులలోనికి వెళ్లడం లేదు. మునిసిపల్ అధికారులు పట్టణ ఆరోగ్య పరిస్థితి విషయంలో హెచ్చు శ్రద్ధ తీసుకోవడం చాల అవసరంగా కనపడుతుంది. ఇంతవరకు ఏమి ఏర్పాట్లు చేసినదీ తెలియలేదు.

భారత ప్రభుత్వం బెంగుళూరులో వైమానిక శాఖ ఉద్యోగులకు ఒక వైద్య కళాశాలను నెలకొల్పింది. వైమానిక దళానికి చెందిన వైద్య ఉద్యోగులకు, బోధకులు, నావిగేటర్లు, వైద్య శాఖకు చెందిన వైమానిక సిబ్బందికి ఇందులో వేర్వేరు తరగతులు నిర్వహించబడతాయి. ప్రారంభంలో వైమానిక దళ వైద్య ఉద్యోగులకు 12 వారాల కోర్సు ప్రారంభించబడుతుంది. బోధకులకు, నావిగేటర్లకు, నర్సులకు ఒక ప్రత్యేక కోర్సు నిర్వహించబడుతుంది.

శీత జ్వర నిరోధానికి చర్యలు

పూనా సాయుధ దళాల వైద్య కళాశాలలో టీకాల మందు తయారీ

న్యూఢిల్లీ, జూన్ 20—1957 మే రెండవ వారంనుంచీ శీత జ్వరం భారత దేశమందంతటా వ్యాపిస్తున్నట్లు స్పష్టమైనప్పటినుంచీ పూనాలోని సాయుధ దళాల వైద్య కళాశాలలో టీకాల మందు తయారు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. ప్రస్తుతం ప్రబలమైన అంటువ్యాధిగా పరిణమించిన ఈ శీత జ్వరానికి కారణమైన క్రిముల స్వభావం తెలియగానే వాటి నిరోధానికి టీకాల మందు తయారు చేయడం ప్రారంభించబడింది.

జూన్ 15 వ తేదీనుంచి పూనాలోని సాయుధ దళాల వైద్య కళాశాలలో తయారైన టీకాల మందు త్రివిధ బలాలకు చెందిన ముఖ్య ఉద్యోగులకు, శీత జ్వర రోగులకు సపర్యలు చేస్తున్న నర్సులకు, చికిత్స చేస్తున్న వైద్యులకు యివ్వబడుతుంది. అయితే ఈ టీకాలు వేయించిన కొన్ని వారం, పదిరోజులకు గాని ఆ మందు పట్టివ్వనందున, అంటువ్యాధిగా పరిణమించిన సందర్భాలలో ఈ టీకాల మందు ప్రయోజనం కలిగించదు.

పశ్చిమ యూరప్‌లోని విశ్వకళా పరిషత్తులన్నిటిలోను ఎంతమంది విదేశ విద్యార్థులున్నారో అంతమంది ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్నారని న్యూయార్కులోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ప్రకటించింది. 30 సంవత్సరాల క్రిందట అమెరికాలో విదేశ విద్యార్థులు ఎంతమంది వుండేవారో అంతమందికంటె పది దేశాలలో మూడురెట్లు ఎక్కువమంది వుండేవారు. 1955–56 లో అమెరికాలో విదేశ విద్యార్థులు 36,500 మంది వున్నట్లు నిర్ణయించబడింది.

మీరూ
మరియు ఈ కొత్త
ఎక్సైజు సుంకాలూ

టీ మరియు
కాఫీ మీద
పెరుగుదలలేదు.

1957-58 బడ్జెట్ ప్రకారం టీ, కాఫీమీద పెంచ దలచుకొన్న యూనియన్ ఎక్సైజు సుంకం ఇప్పుడు ఉపసంహరించుకొనబడింది.

అందువల్ల టీ, కాఫీకి 16-5-1957 కు పూర్వం మీరు చెల్లిస్తున్న దానికంటె ఎక్కువ చెల్లింప నవసరంలేదు.

న్యాయమైనంతే చెల్లించండి
అది మీకూ దేశానికీ
లాభసాటిగా వుంటుంది.

సెంట్రల్‌బోర్డు ఆఫ్ రెవెన్యూవారిచే ప్రకటింపబడింది.

DA-57/71

ఆంధ్రప్రభ 26-6-57

సచిత్ర వార పత్రిక

ఇందులో....

★ "నీకు నా ఇంట్లో స్థానంలేదు పో" గర్జించాడు తండ్రి. "ఇదేమి సుందరం" బావురుమన్నది తల్లి. "ఈ సంకుచితభావాలు మనుష్యులమధ్య నే నుండను" వెళ్లిపోతూ అంటాడు కొడుకు. ఆ కుటుంబం ఏమౌతుంది?.... క్షణికో ద్రేకం

★ "ఉత్తమా యిల్లాలినోయీ నన్ను ఉసురుపెడితే దోషమోయి" రాగం తీస్తుంది భార్య. "ఏలనే కోకిలా ఇంత తీయని పా..." అందుకొన్నాడు భర్త. ఇంతకూ ఆనాడు.... ఆదివారం

★ రిటైర్డు పోలీస్ సూపరింటెండెంటు రాఘవయ్యగారింట్లో వారి లేచేసరికి ఇనప్పెట్టె తెరువబడి ఉంది. నగలూ నగ... ఏమైనట్టు? అల్లుడు మూర్తి ఆరంభించాడు పరిశోధన. ఆ... చిక్కాడు. ఆ వెనుక? ... స...

★ ఉషాదేవి ఆదరణతో ప్రెస్ కంపోజిటర్ జీవితం మారిపో... ఒండొరుల హృదయాలలో ప్రేమాంకురాలు మొలకలె... చివరికి ఆశ్చర్యకరమైన విచిత్ర ఘట్టంతో సమాప్తమవుతున... అనాథ హృదయాలు [సీరియ...

★ అందని లోతులు (పెద్ద కథ)

★ మరో రసవత్తర గాథ: మూడు బ్రతుకులు

★ వేసవిలో... (ఫోటోలు)

★ అలంకరణ-వ్యాసం; చిన్న పిల్లలకు (ప్రమదా...

★ చిట్టిబాబు ఉద్యోగం-గేయం; ఎవరు గొప్ప; ... దాన మహిమ; నే నెక్కడ దాక్కునేది?; వర్తన; మాట తప్పింది (బాల...

★ శ్రీ ఎ. నాగేశ్వరరావు చిత్ర పత్రోత్సవం-వ్యాసం; ముందు తారలు (చిత్ర...

★ తెలుపు-నలుపు

మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల 25 నయాపైసలు

ఇన్‌ఫ్లూయంజా
హెచ్చరికము

ఈ క్రింద సూచనలనుండి జాగ్రత్త పడుడు.

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు-వీనినుంచి మీరు బాధపడుదురు.

మిక్కిలి శక్తివంతమైన 'ఆస్ప్రో' పీటి మీద త్వరితముగా పనిచేయును —

రెండు చిన్న విధులను అనుసరించండి

1. 'ఆస్ప్రో' ను సేవించండి :— ఇది మీరు ఇన్‌ఫ్లూయంజా వచ్చే సూచనలు కలిగి నపుడు ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను సేవించండి. ఇది ఎక్కువ ముఖ్యము.

2. విశ్రాంతి :— ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను సేవిసిరిగా సేవించుచు అలసటపడకుండా విశ్రాంతి తీసుకొనవలెను.

'ఆస్ప్రో'
ఫ్లూను అవు చేయును



గుండెకు హాని చేయదు

హైదరాబాద్‌లో దొంగతనాలు

పెక్కు కేసులలో వున్న ఒక వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, జూన్ 20—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో జరిగిన పెక్కు దొంగతనాలతో సంబంధం వున్నట్లు ఆరోపించబడుతున్న ఎలీప్పుద్దీన్ అనే వ్యక్తిని హైదరాబాద్ సిటీ పోలీసుకు చెందిన క్రయిమ్ బ్రాంచివారు నిన్న అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వ్యక్తి చెప్పిన సమాచారంపై పెక్కుచోట్లను సోదా చేయగా రెండు రేడియో సెట్లు, దాదాపు వెయ్యి రూపాయల విలువగల బట్టలు దొరికినవట.

అరెస్టు చేయబడిన ఎలీప్పుద్దీన్ గత ఆరు మాసాలుగా పట్టపగలే ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు ఆరోపించారు. పగలు అంతా తాళం వేసివుండే ఇళ్లలోనే అతడు దొంగతనాలు చేసేవాడట. ఈ ప్రకారం దొంగతనాలు చేయబడిన ఇళ్లలో ముఖ్యమంత్రికి ప్రయివేట్ సెక్రటరీగా వున్న శ్రీ నరసింహాలుగారి ఇల్లు కూడా ఒకటి. శ్రీ నరసింహాలుగారి ఇంటిలో దొంగతనం జరిగినప్పుడు పోలీసులు పరీక్షించగా వేలి గుర్తులు కనిపించాయి. ఆ గుర్తులనుబట్టి పోలీసులు నేరస్థులను పట్టుకోగలిగారు.

ఆ వేలి గుర్తులను ఆధారంగా తీసుకొనే పోలీసులు ఎలీప్పుద్దీన్‌ను అరెస్టు చేశారు. ఇప్పటికి రెండు రేడియో సెట్లు, కొన్ని విలువగల బట్టలు స్వాధీనం చేసుకోబడినాయి. ఇంకా పెక్కు సామానులు కూడా దొరకగలవని భావింపబడుతున్నది.

హైదరాబాద్‌లో సైకిళ్ల దొంగతనాలు: ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, జూన్ 20—హైదరాబాద్ నగరంలో దొంగిలించబడిన ఆరు సైకిళ్లను సిటీ పోలీసుకు చెందిన క్రయిమ్ బ్రాంచివారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో మహమ్మద్ మహమూద్, మోతీసింగ్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలోని ఒక జర్నలిస్టు ఇంటిలో గత రాత్రి దొంగతనం జరిగింది. ఒక రేడియో సెట్టు, కొన్ని పాత్రసామానులు దొంగిలింపబడినవట. పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు.

మార్గహన్ సెంటు
5 రకముల పరిమళములందు
అన్నిచోట్ల దొరకును.
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

తెలంగాణా జిల్లాలలో మంత్రి శ్రీ రాజుగారి పర్యటన

హైదరాబాద్, జూన్ 19—ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు జూన్ 24 వ తేదీనుంచి అయిదురోజులవరకు తెలంగాణా జిల్లాలలో పర్యటిస్తారు.

శ్రీ రాజుగారు జూన్ 24 వ తేదీన హైదరాబాద్‌నుంచి బయలుదేరి షాద్‌నగర్ వెడతారు. ఆ రోజు సాయంకాలం షాద్‌నగర్‌లో ఆయన సహకార సంఘాల కార్యదర్శుల, అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తారు. ఆయన ఆ రాత్రికి తిరిగి హైదరాబాద్ వస్తారు.

జూన్ 25 వ తేదీన ఆయన మూసీ ప్రాజెక్టు ప్రాంతం సందర్శిస్తారు. ఆ రోజు సాయంత్రం ఆయన నల్లగొండలో జిల్లా ప్లానింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తారు.

26 వ తేదీన జనగామ వెళ్లి పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ రోజు సాయంకాలానికి వరంగల్లు వెళ్లి ప్లానింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ రాత్రికి ములుగు చేరుకుంటారు. 27 వ తేదీన లక్నవరం ప్రాంతాలు సందర్శించి తిరిగి ములుగు వెడతారు.

జూన్ 28 వ తేదీన వరంగల్లు మీదుగా సాకాల వెడతారు. నరసంపేటలో జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ రోజు సాయంకాలానికి మంత్రి శ్రీ రాజుగారు తిరిగి హైదరాబాద్ వస్తారు.

న్యూఢిల్లీ, జూన్ 19— భారతదేశంలో సింహళ హైకమీషనరుగా నియమితులయిన సర్ రిచర్డ్ అలూ విహారే యీనాడు రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు తమ పదవీ నియామక పత్రాలు సమర్పించారు.

చక్కని శిరోజములకు
ప్రెశిడెంటు వెజిటబుల్ హేర్-ఆయిల్
RATHOD TRADING CO.
SOWCARPET - MADRAS

మైకో
లైసెన్సు బాష్
స్పార్కు ప్లగ్గులు
భారతంలో తొట్టతొలిది...
లోకంలో మేటికి అన్నిందాలా సాటి

ఆల్‌లైట్
ఆటో లాంపులు
ఎంతకైనా ఒకే వెలుగే
డిస్ట్రిబ్యూటర్లు: మదరాసు, ఆంధ్ర, మైసూరు, కేరళరాష్ట్రాలకు
రాణే (మద్రాసు) లిడ్.,
5, పట్టుల్లోస్ రోడ్,
మౌంట్‌రోడ్డు, మదరాసు-2.
బ్రాంచీలు: బెంగుళూరు & కోయంబత్తూరు

ఉత్పత్తి దారులకు గిట్టుబాటైన ధరలు

వ్యాపారపు పంటలకు కమిటీల ఏర్పాటుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యోచన

హైదరాబాద్, జూన్ 20—

ఆంధ్రప్రదేశ్‌నుంచి ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వ్యవసాయపు పంటలను ఎగుమతి చేయడం గురించి, ఇనుము, ఉక్కు, సిమెంటులను సహకార సంఘాల ద్వారా సప్లయి చేయడం గురించి నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారుల, సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో చర్చించారు.

సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంనాయుడుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉత్పత్తిదారులు న్యాయమైన ధరలకు తమ పంటలను అమ్ముకొనేటట్లు చూడడానికి వ్యాపారపు పంటలలో ఒక్కొక్కదానికి రాష్ట్రస్థాయిని ఒక కమిటీని ఏర్పాటు చేసే ప్రతిపాదన విషయమై సమావేశంలో తీవ్రంగా పరిశీలన జరుపబడిందన్నారు.

ఈ ప్రతిపాదనకు నిరుద్దిష్టమైన రూపమివ్వడానికి వివరంగా పరిశీలింపబడగలదని, ఆ కమిటీలలో ఉత్పత్తిదారులు, వర్తకులు, అధికారులు సభ్యులుగా వుండగలరని, వాణిజ్యాభివృద్ధికి సంబంధించిన వివిధాంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వానికి ఆ కమిటీలు సలహాలివ్వవలసి వుంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పండించబడుతున్న వ్యాపారపు పంటలలో పొగాకు, పసుపు, ఉల్లిపాయలు, జనుము, మిర్చి, వేరుసెనగ, పత్తిగింజలు ప్రధానమైనవి.

నేడు జరిగిన సమావేశానికి హాజరైన వారిలో వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సహకార శాఖామంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఐ. జె. నాయుడుగార్లు వున్నారు.

పొగాకు పండించే ప్రాంతాలలో పొగాకు క్యూరింగ్ మార్కెటింగ్ విషయాలలో ప్రాసెసింగ్ కార్యక్రమాల నిర్వహణకు సహకార సంఘాలను ఏజెంట్లుగా వినియోగించే విషయమై సాధ్యాసాధ్యాల గురించి పరిశీలించవలసిందిగా సమావేశంలో తనకు సూచించబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యనాయుడుగారు తెలియచేశారు.

వేరుసెనగ పంటవిషయంలో ఎగుమతులకు కోటాలను పొందడానికి ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపాలని సమావేశంలో నిశ్చయింపబడిందని, ఇందునిమిత్తం ఢిల్లీకి త్వరలో ఒక ప్రతినిధివర్గం పంపింపబడుతుందని ఆయన చెప్పారు.

పసుపుధర తగ్గుదల

పసుపుధర విపరీతంగా పడిపోయినందుకు తీవ్రమైన ఆందోళన వ్యక్తపరచబడింది. పసుపుధర 500 పౌనుల పుట్టి 500 రూపాయల నుంచి 70 రూపాయలకు పడిపోయిందట.

పసుపుధరలు విపరీతంగా పడిపోవడానికి గల కారణాల గురించి పరిశీలించి, పరిస్థితులను చక్కపరచడానికి తగు మార్గాలను సూచించాలని స్టేట్ మార్కెటింగ్ ఆఫీసర్‌ను మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు కోరినారు.

జిల్లా మార్కెటింగ్ సహకార సంఘాల కార్యక్రమాలను సమన్వయపరచి, వ్యవసాయపు పంటల ఎగుమతులను అభివృద్ధి పరచడానికి కృషిచేసే నిమిత్తం స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌ను నెలకొల్పాలనే సూచన గురించి కూడా ఆ సమావేశంలో చర్చించబడింది.

ఈ విషయంలో తగు చర్యలను త్వరితంగా తీసుకోవాలని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు సూచించారు.

బర్మాకు ప్రతినిధివర్గం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయపు పంటలకు, ముఖ్యంగా, మిర్చి, ఉల్లిపాయ, పసుపు పంటలకు మార్కెట్లు సంపాదించడానికి గల అవకాశాల గురించి పరిశీలించడానికి బర్మాకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపించాలని సహకారసంఘాల ప్రతినిధులు సూచించారు.

ధాన్య సేకరణ

ఇండియా ప్రభుత్వం ఏజెంట్లుగా సహకార సంఘాలు ధాన్య సేకరణపట్ల సందేహాలు తెలుపబడినాయి. యూనియన్ ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు చేసిన ఈ ప్రతిపాదనను అంగీకరించకుండా వుండేదానికి బదులు, ఇండియా ప్రభుత్వంవారి షరతులు న్యాయంగా వున్నట్లయితే సహకార సంఘాలు దానిని గురించి పరిశీలించాలన్న అభిప్రాయం వ్యక్తపరచబడింది.

రసాయనపు ఎరువుల విషయంలో వలె ఉక్కు, ఇనుము, సిమెంటులను సప్లయి చేసే బాధ్యతలను సహకార సంఘాలకు పూర్తిగా అప్పగించాలని సమావేశంవారు సూచించారు.

ఈ వస్తువుల విషయంలో సహకార సంఘాలను రిజిస్టర్డు స్టాకిస్టులుగా గుర్తింపజేయడానికి చర్యలు తీసుకొనబడుతున్నవని శ్రీ నాయుడుగారు అన్నారు.

రాష్ట్రానికి వచ్చే సిమెంటుకోటాలో కొంతభాగాన్ని కనీసం గ్రామ ప్రాంతాలలో పంచిపెట్టడానికి సహకార సంఘాలకు అనుమతి ఇవ్వాలని సహకార సంఘాల ప్రతినిధులు కోరినారు.

ప్రస్తుత ధాన్యం ధరల ప్రయోజన మెవరికి?

పేద రైతులకు మాత్రం కాదని శాసనసభ్యుని వివరణ

నిడుప్రోలు, జూన్ 17—ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ధాన్యం ధరల విషయమై చేస్తున్న వాదంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు ఇలా తెలియజేస్తున్నారు:

"ప్రస్తుతం ధాన్యానికివున్న ధరలు రైతులకు అందుతున్నాయని శ్రీ తిమ్మారెడ్డిగారు అభిప్రాయ పడుతూవుంటే అది సరికాదు. రైతులలో నూటికి 80 మంది పంట కళ్లాలలోనే తమ ధాన్యాన్ని తక్కువధరలకు అమ్ముకున్నారు. పండిన ధాన్యాన్ని మాత్రమేకాక, కొని నిల్వచేసిన పెద్ద పెద్ద రైతులు మధ్యవర్తకులు మాత్రమే ప్రస్తుతం ధాన్యానికి వున్న అధిక ధరలవలన వస్తున్న లాభాలను అనుభవిస్తున్నారు. రైతులు పండించే పంటకు సరైన ధర రావలసిందే. కాని రైతు పేరుతో యితరులు చేస్తున్న దోపిడీని అరికట్టరా దనడం సరికాదు.

"ప్రజల కొనుగోలుశక్తికి మించి పెరిగివున్న ధాన్యాల ధరలను అదుపులో పెట్టాలని కోరడంలో తప్పులేదు. ఈ కోర్కెను ప్రభుత్వం మన్నించని యెడల ప్రజలలో అసంతృప్తి పెరగడమే కాక, చాల చిక్కు సమస్యలు ఏర్పడగల ప్రమాదం వుంది. అట్టి ప్రమాదాన్ని సంభవింపకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. అటి బాధ్యతనుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించి ప్రయోజనం లేదు." (మ. వి.)

మొత్తం రాష్ట్రానికి ఒకే మెడికల్‌బోర్డు

డైరెక్టర్ సూచనకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్, జూన్ 19—ఆంధ్రప్రదేశ్‌కు స్టాండింగ్ మెడికల్ బోర్డును, హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో నెలకొల్పడానికి, మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడానికి వైద్యశాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్‌కు మెడికల్‌బోర్డు ఏర్పాటు చేయబడినప్పుడు ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో విడిగా పనిచేస్తున్న బోర్డులు రద్దు చేయబడుతాయి.

కుటుంబ నియంత్రణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే బోర్డు ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 20—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు రాష్ట్రానికి 11 మంది సభ్యులతో కుటుంబ నియంత్రణ బోర్డును ఏర్పాటు చేశారు. జాతీయ అభివృద్ధి సంఘంవారు చేసిన సూచన ననుసరించి ఈ బోర్డు ఏర్పాటు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ బోర్డులో సహకార శాఖా మంత్రి శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ వున్నారు. శ్రీమతి ఎన్. సరోత్తమరెడ్డి, శ్రీమతి ప్రేమలతగుప్త, కర్నూల్ కె. ఎస్. వ్యాఘేగార్లు కూడా బోర్డులో వున్నారు.

బోర్డులో వున్న అధికార సభ్యులపేర్లు: ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త, వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు; ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ సి. ఎల్. అహ్లూవాలియా, డాక్టర్ (శ్రీమతి) ఎ. మాథెన్, డాక్టర్ (శ్రీమతి) పి. ఎం. నాయుడు, వుమన్స్ వెల్‌ఫేర్ ఆఫీసర్ కుమారి జమునాబాయ్, ప్రజారోగ్యశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ (శ్రీమతి) బి. మకీబాల్ ఆలీగార్లు.

ప్రతి రాష్ట్రానికి కుటుంబ నియంత్రణ అధికారిని నియమించాలని కూడా జాతీయ అభివృద్ధి సంఘంవారు సిఫారసు చేశారు.

కొత్త వైద్యశాలలను ప్రారంభించడానికి, పాతవాటిని నిర్వహించడానికి డాక్టర్లకు, ఇతర కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి, పరిశోధనలు జరపడానికి సంబంధించిన పథకాలను అమలుపరచే నిమిత్తం 1957-58 వ సంవత్సరానికి ఇండియా ప్రభుత్వంవారు 25 లక్షల రూపాయల సొమ్మును కేటాయించారు.

తంగెళ్లమూడికి నీటివసతి

పైప్‌లైను విస్తరింపచెయ్యడానికి ఏలూరు కౌన్సిల్ నిర్ణయం

ఏలూరు, జూన్ 11—నిన్న సాయంకాలం చెయిర్మన్ శ్రీ దామరాజు వెంకట్రావుగారి అధ్యక్షత క్రింద జరిగిన ఏలూరు పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో తంగెళ్లమూడికి పైపు లైను విస్తరింపజెయ్యడానికి రు. 40,350 లు ఖర్చు పెట్టడానికి మంజూరు చేస్తూ, సదరు పనిని పబ్లిక్ హెల్తు, ఇంజనీరింగు శాఖను వెంటనే ప్రారంభించవలసిందని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

సుమారు 5 వేల జనాభా గల తంగెళ్లమూడి మంచినీటి వసతి లేక చాలా బాధలు పడుచుండె నని, ఏలూరు పట్నానికి తంగెళ్లమూడికి మధ్య తమ్మిలేరు ఉండుటచేత పైపు లైను విస్తరింపజేసే విషయం పెద్ద సమస్యగా పరిణమించి ఇప్పటికి సుమారు 6 లేక 7 వత్సరాలనుంచి శానిటరీ చీఫ్ ఇంజనీరు పరిశీలనలో వున్నది. ఇటీవలనే స్కీము, ఎస్టిమేట్లు మంజూరు చెయ్యబడినవి.

పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాల తెలుగు ప్రాంతాలు

ఆంధ్రప్రదేశ్‌లో చేర్చాలని సూచన

మద్రాసు, జూన్ 19—హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సమస్య పరిష్కారం గురించిన చర్చలలో పాల్గొని నిన్న సాయంత్రం తిరిగి వచ్చిన ఆంధ్రరాష్ట్ర దక్షిణ సరిహద్దు సంఘాధ్యక్షులు శ్రీ పి. వి. సుందర వరదులుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"సరిహద్దు సమస్యలను గురించి శ్రీ హెచ్. వి. పటాస్కర్‌గారు సంప్రతింపులు జరిపారు. ఈ సంప్రతింపులలో పాల్గొన్న ఇరు పక్షాలవారికి సంతృప్తికరంగా సమస్య పరిష్కారం కాగలదనే నమ్మకం కలిగింది.

"దక్షిణ సరిహద్దు సంఘంవారు ఏ ఒక్క ప్రాంతం గూర్చిగాని పక్షపాత బుద్ధితో తమ విధానాన్ని దిద్దుకోలేదు. ఆంధ్ర—మద్రాసు సరిహద్దు యావద్భాగమును దృష్టిలో పెట్టుకొని, పరిస్థితులను కూలంకషంగా సింహావలోకనం చేసుకొని ఎక్కువ మంది ఆంధ్రుల హక్కు భుక్తములను రక్షించే వుద్దేశ్యంతోనే తమ విధానమును ఈ దక్షిణ సరిహద్దు సంఘం రూపొందించుకొంది.

"యావద్భారత దేశంలోను అవలంబింపబడిన తాలూకా ప్రాతిపదికను సూచిస్తూ స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రాంతీయ మార్పులను చేసుకొనవలసిందిగా పేర్కొనబడింది. కేవలం 49 మంది, 51 మంది ప్రాతిపదికమీద గాక అంతకంటె మించిన భాషా ప్రాబల్య సూత్రం మీద పరిష్కార యత్నమును ప్రాంతీయంగా గావింపవలసిన అవసరాన్ని సోపపత్తికంగా దక్షిణ సరిహద్దు సంఘం నిరూపించినది.

"మద్రాసు ప్రభుత్వంచే తయారు చేయబడిన భాషలవారీ జనసంఖ్యలు నిర్దుష్టములు కావు, కాని, అన్యథా నిర్ణయించడమునకు వీలు లేకపోయినది. ఆ సంఖ్యలను ననుసరించియే, తిరుత్తని తాలూకాలో తమిళుల ప్రాబల్యం గల కొన్ని భాగాలు మద్రాసు నకిచ్చివేయుటకును, వాటికి బదులుగా చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలలో తెలుగు ప్రాబల్యం గల వుత్తర పడమర ప్రాంతాలను ఆంధ్రలో చేర్చుటకును సూచనలు గావింపబడినవి. అట్లే చిత్తూరు తాలూకాలోని మేల్పాడి, ఫిర్కాలోని కొన్ని గ్రామాలకు బదులుగా కృష్ణగిరి తాలూకాలో వేపనపల్లి ఫిర్కా తెలుగు గ్రామాలను కోరడము జరిగినది. అందువల్ల కలయిక లేదనుకొన్న హోసూరు తాలూకాకు చిత్తూరు జిల్లాతో సంబంధం ఏర్పడ్డం తాలూకా ప్రాతిపదికమీద హోసూరు తాలూకా ఆంధ్రకు రావడానికి బలమైన వాదం చేకూర్చబడినది.

"ఈ సూత్రాలు నిర్దుష్టములును, సార్వజనీనములు నగుటవల్లనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు వాని నామోదించి వారి నివేదికకు బీజప్రాయ ప్రాతిపదికలు గావించుకొనడం జరిగింది. లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అంతటివారు కూడా ఈ విధానమును సమర్థించడంతో ఇక ఏ వర్గంవారికినీ ఆక్షేపణీయములుకాని సూత్రాలే మేము అవలంబించినవి.

"గ్రామ ప్రాతిపదిక, సింపిల్ మెజారిటీ సూత్ర మవలంబింపబడినయెడల చెంగల్పట్టులోని ఆరణియారు ప్రాజెక్టు మొత్తం ఆంధ్రకు రావలసి వున్నది. కాని, మద్రాసు రాష్ట్ర క్షేమదృష్ట్యా వారు దానిని వదులుకోవడానికి ఇష్టపడడంలేదు. అట్లే తిరుత్తని పట్టణంలో 10 వ శాతంలో అరవలకును, ఆంధ్రులకును తేడాలున్నా, చుట్టుప్రక్కల గ్రామాలు తెలుగువగుటవల్లను, ఇది తాలూకాకు ముఖ్యపట్టణంగా శతాబ్దాలుగా వుండడంవల్లను, ఈ తాలూకా కేంద్రంగా వుండడానికి అర్హత కలిగినందువల్లను తిరుత్తని ఆంధ్రలోనే వుండవలసినట్లు కోరడం జరిగింది. ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో వ్యవహారం సాగితే ఈ సమస్యలు సులభంగానే పరిష్కారం కావచ్చు.

"సరిహద్దు సమస్యా పరిష్కార విషయంలో మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చూపిన శ్రద్ధాసక్తులు, విషయగ్రహణం, నేర్పు మమ్ములను ముగ్ధులను గావించినవి. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తమకు తటస్థించిన చిన్ని యస్వస్థతా కారణమున పడకపైనుండియు ప్రతిక్షణం ఈ సమస్యా పరిష్కారంలో వుప్పతిల్లుచుండిన విషయు సమస్యలను తెలుసుకొంటూ, తగు విధానమును నిర్దేశించుటలో నైకొన్న శ్రద్ధ ఆంధ్రులు మరువరానిది. మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ గోపాలరెడ్డి ప్రభృతులుగూడ శ్రీ కళావారికి దోహదముగా నుండి కార్యాసక్తిని జూపినారు.

"శ్రీ పటాస్కర్ ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో, వుపపత్తికలను, వాద ప్రతివాదులకుగల ఆధారములను పరిశీలించినారు. ఏ విషయంలోను ఆందోళనకు, ఆవేశమునకు చోటిచ్చే ప్రవృత్తి వారిలో కన్పడలేదు. వోర్పుకూ, న్యాయ పరిశీలనా దృష్టికీ ఆయనను చెప్పి మరొకరిని చెప్పాలి. సందేహం వచ్చినచో మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి శ్రీ వెంకటేశ్వరన్ గారి వల్ల ఎప్పటికప్పుడు ప్రతివాదమును తెలుసుకొంటున్నారు. మద్రాసుకు,—హైదరాబాద్‌కు మధ్య టెలిఫోన్ వార్తలు, తంతి సందేశాలు విరివిగా సాగినవి. ఆంధ్రుల వాదములోని సత్యమును మద్రాసు వారు కించపరుచుటకు ఆధారములే దొరకలేదన్న అతిశయోక్తి కాదు. కాగా పోగా తుదకు వారు చెప్పిందంతా రాష్ట్ర పునర్విభజనవల్ల మద్రాసు రాష్ట్రం ఆకారంలో చాలా కృంగిపోయినదని, అందువల్ల వారికి మరి కొంత ప్రాంతం చేకూర్చే విషయం సానుభూతితో ఆలోచించడం అవసరమని మాత్రమే.

"నేను హైదరాబాద్ వదులునప్పటికి వున్న పరిస్థితి ననుసరించి నాకు కలిగిన భావమేమనగా, "న్యాయంగా తెలుగు ప్రాంతాలన్నవి ఆంధ్రకూ, అరవ భాగాలన్నవి మద్రాసుకూ పోతవి. అయితే, ఆరణియార్ ప్రాజెక్టు ప్రాంతంలో ఈ సూత్రానికి మినహాయింపు జరుగవచ్చు."

తెనాలి డిప్యూటీ కలెక్టర్ పదవికు శ్రీ నన్నపనేని వెంకట్రావు (మునిసిపల్ చెయిర్మన్), శ్రీ కొటగిరి వీరయ్య ప్రభృతులు 9 వ తేదీన ఆకలియాత్ర చేశారు. వారు సమర్పించిన మెమొరాండంలో వెంటనే చౌక డిపోలు తెరవవలసిందిగా కోరారు.

రేడియో

(జూన్ 23, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (రి); 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం (మద్రాసునుండి రిలే); మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి (మద్రాసు నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 (న్యూ. రి); 2-15 బాలవినోదం (హైదరాబాద్‌నుండి రిలే); 3-0 బర్సాత్ - సంక్షిప్త శబ్దచిత్రము (హిం) (మద్రాసునుండి రిలే); సాయంత్రం: 5-30 ఈదర నాగరాజు (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—ఒక గ్రామమునుండి ప్రసారమయ్యే కార్యక్రమం; ప్రకటన; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—ఒక గ్రామమునుండి ప్రసారమయే కార్యక్రమం; 7-30 గీతావళి: ఎమ్. పద్మ; 7-45 (న్యూ. రి); 8-0 ఈదర నాగరాజు (గా); 8-30 ఢిల్లీవశి; 8-45 (రి); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: ఎమ్. పద్మ; 9-30 రసమయి—తొలకరి: పద్యన్యాసం (మద్రాసునుండి రిలే); 9-45 (రి) 10-0 నిరాఘాటం శ్రీరామకృష్ణకోవి (వ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 (రి); 8-0 వసంతా రాఘవేందర్ (గా), వి. ఎల్. వేదగిరి (వ), తంజావూర్ ఆర్. నారాయణస్వామిపిళ్లై (మృ); మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 (న్యూ. రి); 3-0 బర్సాత్—ఆర్. కె. ఫిల్మ్సువారి సంక్షిప్త శబ్ద చిత్రం (హిం)—నటీనటవర్గము: రాజ్‌కపూర్, నర్గీస్, నిమ్మీ, ప్రేమ్‌నాథ్ మున్నగువారు; సాయంత్రం: 5-0 (రి); 5-30 ఎస్. నీలాయతాక్షి (గా); 6-15 (న్యూ. రి); 6-35 మీనాక్షి. కృష్ణన్ (వీ); 7-30 (రి); 7-45 కె. శంకరరామ అయ్యర్: వీణ (తిరుచ్చినుండి రిలే); 8-30 వరాహూర్ ఎస్. ముత్తుస్వామి అయ్యర్ (వ); 9-0 టి. కె. రామస్వామి; 9-30 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 8-0 (ఆం. వా); 8-30 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం—భర్తృహరి సుభాషితములు: నీతి శతకము—శ్లోకపఠనము: ఆర్. కృష్ణమూర్తి; మధ్యాహ్నం: 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 వేణువు: విలయనిద్వాంసుడు; 2-15 బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 8-30 ఢిల్లీవశి; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 రసమయి: తొలకరి—పద్యన్యాసం: జి. జామువ; 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 కర్ణాటక సంగీతపాఠం; 7-30 గీతావళి: ఎస్. చిత్తరంజన్; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందుస్థానీ సంగీతపాఠం; 8-45 పకీరా బావా: ఘజల్; 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); 9-45 నేటి వినోదకార్యక్రమం—నాయనమ్మ నిద్రలేచింది: నాటిక; 10-15 (రి); 10-20 అబ్దుస్సకూర్: ఘజల్; 10-30 జయలక్ష్మి సంతానం; 11-0 సి హెచ్. భీమశంకరరావు: ఖయాల్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-45 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-15 బాలవినోదం — పిలుపుపాట; కనకతార: నాటిక; నక్క, ద్రాక్షపళ్లు: పాటకథ; బృందగానము; గూగూగువ్వన్న: అమ్మమ్మకథ; ఉత్తరాలపెట్టె; మీ కథలూ, అవీ; 3-0 బర్సాత్ — సంక్షిప్త శబ్దచిత్రం (హిం); (మద్రాసునుండి రిలే); సాయంత్రం: 5-30 అబ్దుస్సకూర్: ఘజల్; 5-40 ఎస్. నరహరి: తబ్లా; 5-50 ఎల్. రాయన్న: క్లారినెట్; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 ఎస్. ఎ. సుందరం: వేణువు; 6-30 గ్రామసీమ—సుభద్రాకల్యాణం: హరికథ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ – గీతావళి: ఎస్. చిత్తరంజన్; వాతావరణ సూచన; 7-30 సి హెచ్. భీమశంకరరావు: ఖయాల్, ఎస్. నరహరి: తబ్లా; 8-30 ఢిల్లీవశి; 8-45 నాగమణి అయ్యంగార్: భజన్; 9-0 (ఆం. ఉ. వా); 9-30 రసమయి—తొలకరి: పద్యన్యాసం (మద్రాసు నుండి రిలే); 9-45 గీతావళి: ఎస్. చిత్తరంజన్; 10-0 జయలక్ష్మి సంతానం; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ భూదాన సమితి

భూముల పంపిణీ కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 19—హైదరాబాద్ భూదాన సమితి వారు భూదానంగా వసూలు చేయబడిన ఒక లక్ష ఎకరాలకు పైగా భూమిని ఈ నెల ఆఖరు లోపుగా భూమిలేని కుటుంబాలకు పంచిపెడతారు.

గత మాసంలో సమితివారు 3000 యకరాల భూమిని 600 కుటుంబాలకు పంచిపెట్టారు. మొత్తం భూమిలో మూడింట ఒకవంతువరకు హరిజనులకు పంచిపెట్టబడింది.

భూదాన కార్యకర్తలు తెలంగాణాలో గల తొమ్మిది జిల్లాలలో ప్రతి తాలూకాలోను వచ్చే నెలలో ఒకవారం రోజులపాటు గ్రామదానోద్యమాన్ని గురించి ప్రచారం జరుపుతారు.

న్యూఢిల్లీ, జూన్ 19—ఇండియా—యూగోస్లావ్ వాణిజ్య ఒడంబడిక గడువు పరిమితి కొన్ని మార్పులలో వచ్చే డిసెంబర్ 31 వ తేదీవరకు పొడిగించబడింది.

విశిష్టమైన
ఎం పి ఎఫ్ పెన్సిళ్లు
MPF Pencils



మెర్క్యురి
బ్లాక్ లెడ్
ఇంపీరియల్
కాపీయింగ్
అకౌంటెంట్
కలర్
చెకింగ్
కలర్
స్పెక్ట్రం
12, రంగులు
Manufactured by
THE MADRAS PENCIL FACTORY
3, STRINGER STREET, MADRAS.1.

ఎఫర్



శ్రేష్ఠమైన
దానిని కూడ
మించినది
ఎఫ్. రసిక్ అండ్ కో.,
ప్రయివేట్ లిమిటెడ్.
పోస్టు బాక్స్ 1248,
మదరాసు - 1.

క్వింక్‌ను
బోరనిరోధక మూతగలది
సీల తెరువబడిన మూత, క్వింక్ సీసాలో వరుసలో నల్లి అవసరమైనంత, సీసా కన్నీ సరకును గరిగియుండకుండానేనిర్చి, మీకు లభ్యమైనంతైనది. పార్కర్ క్వింక్ సాల్వ్-X ను గలిగియున్నది, అది మీ కలమును శుభ్రపర్చును.
2 అవున్సులు 20 బిన్నులు సీసాలలో దొరకును.
పార్కర్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

GEVACOLOR
గెవాకలర్
మహోజ్వలమైన రంగుః!

ఎరుపు — బంగారు పచ్చం — ఆకుపచ్చ — నీలం — మహోజ్వలమైన రంగులు. గెవాకలర్ ఫిలిములతో జీవితంయొక్క రంగుల తమాషాను సంగ్రహించండి. దీనికి ప్రత్యేక నైపుణ్యం అవసరంలేదు. డెవలపింగ్, ప్రింటింగ్, ఎన్‌లార్జింగ్ ఖరీదుకూడ చాలా సరసంగా వుంటుంది.

"రంగులలో బొమ్మలు తీయడం" అనే గెవాకలర్ ఫోటోగ్రఫీమీద వ్రాయబడ్డ 40 పేజీల పుస్తకము 65 న. పై. స్టాంపులు పంపికాని, 65 న. పై. చెల్లించికాని మీ సమీపమున గల ఏ పి ఎల్ డీలరు వద్దనుంచి పొందండి.

GEVAERT
'గెవాకలర్' నెగెటివ్ ఫిలిం 120
ఎన్ 5-120 & 620 రోల్ ఫిలింలో (రు. 9-50) దొరకును.
35 ఎం ఎం మినియేచర్ ఫిలిం, 20 ఎక్స్‌పోజర్లకార్ట్రిడ్జి (రు 12.75)



ALLIED PHOTOGRAPHICS PRIVATE LIMITED
అలైడ్ ఫోటోగ్రాఫిక్సు ప్రయివేట్ లిమిటెడ్
కస్తూరి బిల్డింగ్, జంషెడ్జీ టాటా రోడ్డు, బొంబాయి-1.

కాలాన్ని పోనివ్వకండి...
...కాలమే ధనం

స్విస్ "ఒమెండాక్స్" గడియారాలు కావాలనుండి
M. L. SHAH, 3123/1, Gandhi Road, Ahmedabad.

కాగితంపై
వ్రాయడమే
ఆనందం



మెత్తగా, హాయిగా వ్రాయడమే ఒక్కొక్కసారి సమస్య అవుతుంది. వ్రాయడానికి తగిన ఉత్సాహం, మంచి కాగితం మాత్రమేగాక వీటికి తగినట్టు చక్కగా వ్రాయడానికి తగిన పెన్ను కూడా కావాలి. చక్కగా, హాయిగా, వ్రాయడానికి తగినట్లుగా ప్లాటో పెన్నులు తయారుచేయబడి వవి. సునిశితంగాను, శాశ్వతంగాను వుండే పాళీలు వాటికున్నవి. చిట్లవు, సిరా కారదు. అందుచేత రీముల కొలదీ వ్రాయవలసి వచ్చినపుడు అది ఆనందదాయకంగా వుంటుంది.

plato

అంటే కాగితంపై వ్రాయడం ఆనందదాయకమన్న మాట।

వెల రు. 6/-ల మొదలు రు. 18/-ల వరకు

మాత్రేవారి ఉత్పత్తి PLATO REGD.

హోల్‌సేలు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ మా హోల్.డిస్ట్రిబ్యూటర్సుకే వ్రాయాలి :—
బెస్ట్ ఫౌంటెన్ పెన్ డిపో
79, దేవకరణ్ మేన్షన్
ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 2
shilpi-mp-468 Telugu

ఓవర్సీర్ డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు

ఎస్. ఎస్. ఎల్. సి. / మెట్రిక్యులేషన్ తప్పినా — ప్యాసయినా, కాంపోజిట్ లెక్కలు ఉన్నా లేకపోయినా, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు మా ద్వారా చదువవచ్చును.

జూన్ 24 నుండి ప్రారంభము

హాస్టలు వసతి లైబ్రరి కలవు. కొద్దిసీట్లుమాత్రమే ఉన్నవి.

ప్రిన్సిపాల్ : బి. జానకిరామయ్య, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు పి.డబ్ల్యు.డి.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధీనగరం, నాగేశ్వరరావు రోడ్డు, విజయవాడ—2. Publicity Arts

కాల్గేట్ క్లోరోఫిల్* టూత్ పౌడర్

వాడితే

సచైతన్య క్లోరోఫిల్ వల్ల పొందే పూర్తి ప్రయోజనాలు



మీకే మైనా మంచి జరిగితే సచైతన్యక్లోరోఫిల్ ఒక్కదానివల్లనే!

దుర్గంధ నివారణ! నోటిలో చెడు వాసన పుట్టనివ్వదు. త్వరగా, పూర్తిగా పనిచేసి, నోటిని శుభ్రంగా వుంచుతుంది.

దంతక్షయంనుంచి రక్షణ! ప్రమాదకరమైన ఆమ్లాలను తొలగిస్తుంది.

చిగుళ్లను గట్టి పరుస్తుంది! చిగుళ్ల రక్షణ క్లోరోఫిల్ వల్ల చేకూరుతుంది.

జెయింట్ సైజు కొంటే మీకు ఆదా!

* నీళ్ళలో కరిగిపోయే క్లోరోఫిలిన్‌ల కలయిక

CTP/6/1

చల్లనైన, తెల్లని

బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి

★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ వర్ణమును, తళతళ మెరుపు కనపడేలాగ చేయును.
★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. అది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా వుంచును.
★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ చేసుకొండి.



హామ్‌చంద్ — ఈ ప్రఖ్యాతి గాంచిన భారతీయ టెస్ట్ క్రికెటర్. ఎక్కువ మెరుగైన, నల్లని కేశములకు ఉన్నతి పొందేవారు వాడే బ్రిల్‌క్రీమ్ వాడును.

ఇహ ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్ (సూపి. లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లి.)

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

బంగారం దొంగ రవాణాతో పాక్ ఉన్నతోద్యోగులకు సంబంధం కలదా?

కరాచీ, జూన్ 20—విదేశాలనుంచి వస్తువులను దొంగతనంగా చేరవేయడంలో పలువురు పాకిస్థాన్ ఉన్నతోద్యోగులకు సంబంధం వున్నట్టు అనుమానించబడుతున్నదని పాకిస్థాన్ స్పెషల్ పోలీసు అధికారులు నేడు తెలిపారు.

పోలీసులు కొన్ని రోజులక్రితం పాకిస్థాన్ విమాన దళానికి చెందిన ఒక స్క్వాడన్ లీడరు బసను సోదాచేయగా ఉన్నత ప్రభుత్వాధికారులకు సంబంధమున్న కొన్ని ఉత్తరాలు, కాయితాలు పట్టుబడ్డాయి.

నగరంలోని అతివిలాసయుతమైన ప్రాంతంలో ఇటీవల ఒక అరబ్ షేక్‌ను అరెస్టు చేసిన తర్వాత ఈ వైమానికోద్యోగి ఇల్లు సోదా చేయబడింది. షేక్ అరెస్టు చేయబడిన బంగాళాలో కొందరు పాక్ ప్రభుత్వోద్యోగులకు పెద్ద పెద్ద మొత్తాలు చెల్లించబడినట్టు లెక్కలు తెలిపే 100 ఫైళ్లు దొరికాయి.

ఈ కాయిత పత్రాలనుబట్టి బంగారు దొంగరవాణా కొన్ని సంవత్సరాలుగా పర్షియన్ సింధుశాఖలోని పెక్కు వోడరేవులనుంచి కొనసాగుతున్నదని తెలుస్తున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన లంచాలు మొత్తం కోట్లతరబడి అని తెలుస్తున్నది.

పోలీసులు దొంగరవాణా ప్రతికూల శాసనం కింద, విదేశీమారకం నిబంధనల చట్టం కింద కేసుపెట్టారు.

భారత దేశంలో గనుల అభివృద్ధి

ఈ నెల 26 వ తేదీన బిల్లు ముసాయిదాపై చర్చ

న్యూఢిల్లీ, జూన్ 20—సిమ్లాలో జూన్ 26 న జరుగనున్న ఖనిజ పరిశ్రమ సలహా సంఘ ఐదవ సమావేశంలో, భారత దేశంలోని గనులను క్రమబద్ధం చేయడానికి, ఖనిజ పరిశ్రమాభివృద్ధికి ప్రవేశపెట్టిన, పునః పరిశీలితమైన ముసాయిదా బిల్లు గురించి సమాలోచనలు జరుపుతారు.

పంజాబ్ గవర్నరు శ్రీ సి. పి. ఎన్. సింగు సమావేశాన్ని ప్రారంభిస్తారు. గనులు, నూనె పరిశ్రమల కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా అధ్యక్షత వహిస్తారు.

పోయిన సంవత్సరం బెంగుళూరులో జరిగిన సలహా సంఘ సమావేశంలో మొదటి ముసాయిదా బిల్లును గురించి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వాలవద్ద నుంచీ,గనుల పరిశ్రమకు సంబంధించిన సంస్థల వద్ద నుంచీ వచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లు సవరించారు.

ప్రస్తుత సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ వాణిజ్య, పారిశ్రామిక శాఖ, ఆర్థిక శాఖ, న్యాయ శాఖ, విద్యాశాఖ, శాఖల విజ్ఞాన పరిశోధనా కేంద్ర మంత్రుల ప్రతినిధులూ ప్రణాళికా సంఘ ప్రతినిధులూ హాజరవుతారు.

భారతీయ భూగర్భ పరిశోధనా సంఘం, భారతీయ గనుల సమాచార శాఖలయొక్క ఖనిజ పరిశీలనా కార్యక్రమాలలో చేర్చవలసిన విషయాల గురించి ప్రతిపాదనలు కూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది.

1949 లో భారత ప్రభుత్వం చేసిన ఖనిజ పరిశ్రమ కన్సెషన్ నిబంధనావళిలో కొన్ని సవరణలు చేయడం, పారిశ్రామిక విధాన తీర్మానం, షెడ్యూల్ 'ఏ' లో చేర్చబడ్డ ఖనిజాల వినియోగార్థం ప్రాతిపదిక రంగానికి కొన్ని సౌకర్యాలివ్వాలంటూ బొంబాయి ప్రభుత్వం చేసిన సూచనలు కూడా ఈ సంఘ సమావేశంలో పరిశీలిస్తారు.

ఖనిజాల ఉత్పత్తి, దేశంలో వాటి రవాణా, వాటి వినియోగం గురించి భారత ప్రభుత్వానికి సలహా లివ్వడానికిగాను, 1953 జనవరిలో ఈ ఖనిజ పరిశ్రమ సలహా సంఘాన్ని నెలకొల్పారు. ఖనిజాలు, వాటినుంచి ఉత్పత్తి అయ్యే సరకుల ఎగుమతి దిగుమతులకు, ఖనిజాలమీద టారిఫ్‌లకు సంబంధించిన విధానాలను కూడా ఈ సంఘం సమీక్షిస్తుంది.

గనుల పరిశోధనా సంఘాల స్థల పరిశీలనా కార్యక్రమాలమీదా, దేశంలోని ఖనిజ పరిశ్రమాభివృద్ధి గురించీ, ఈ సంఘం ప్రభుత్వానికి సలహాదారుగా పని చేస్తుంది.

పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకి వడ్డీ

నూటికి ¼ వంతు హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 20—పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో నిలవలపై యిచ్చే వడ్డీని 1957 జూన్ 1 వ తేదీనుంచి నూటికి అరవంతు హెచ్చిస్తూ భారత ప్రభుత్వం ప్రకటించినదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా ఇలా వున్నది:

"అంటే వ్యక్తిగత ఖాతాలలో 10,000 రూపాయల వరకూ, 20,000 రూపాయల వరకూ వుండే నిలవలపై సంవత్సరానికి నూటికి 2½ వంతుల వడ్డీ, అంతకు మించిన మొత్తాలకు, పబ్లిక్ ఖాతాలలో సహా నూటికి 2 వంతుల వడ్డీ ఇవ్వబడుతుంది. ఇంతకు పూర్వం మొదటిదానికి నూటికి 2 వంతులు, రెండవదానికి నూటికి 1½ వంతులు వడ్డీ యివ్వబడేది. ఇతర సేవింగ్స్ బ్యాంకు ఖాతాల విషయంలో కూడా 1957 జూన్ 1 వ తేదీ పూర్వం ఇవ్వబడే వడ్డీపై నూటికి ¼ వంతు ఎక్కువ ఇవ్వబడుతుంది.

ఆహార మండలానికి వెలిగా వుండడానికి మద్రాసు సంసిద్ధత

వచ్చే ఆరు నెలలకు కేంద్రం లక్షన్నర టన్నుల బియ్యం సరఫరా చేయాలని షరతు

మద్రాసు, జూన్ 20—1958 జనవరితో అంతమయ్యే ఆరు నెలలకు లక్షన్నర టన్నుల బియ్యాన్ని కేంద్రం మద్రాసు రాష్ట్రానికి సరఫరా చేసేపక్షంలో ముమ్ముందు నెలకొల్పబోయే దక్షిణాహార మండలానికి వెలుపలవుండడానికి తాను సిద్ధంగా వున్నట్టు మద్రాసు ప్రభుత్వం అభిప్రాయం ప్రకటించినట్టు తెలుస్తున్నది.

దక్షిణాహార మండలానికి కేరళ రాష్ట్రం వెలిగా వుండదలచినందుకు ప్రత్యామ్నాయంగా మద్రాసు ఈ సూచన చేసిందట.

మద్రాసు ప్రభుత్వం మొదట మద్రాసు, ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలతో దక్షిణ ఆహార మండలాన్ని నెలకొల్పాలని సూచించడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఆ ప్రతిపాదన కింద కేరళం అవసరాలను తీర్చే బాధ్యతను దక్షిణ ఆహార మండలానికి లేకుండా కేంద్రమే వహించింది.

ఈ సూచనకు ప్రతిగా ఇప్పటిలాగే ధాన్యం లోటును కేంద్రం తీర్చే షరతుపై కేరళంతో పాటు దక్షిణ ఆహార మండలం నెలకొల్పడానికి మరొక సూచన జరిగింది.

మద్రాసు కోరిన లక్షన్నర టన్నుల బియ్యం ఈ రాష్ట్రం నుంచి లోగడ తీసుకువెళ్లిన దానిని పూడ్చడం మాత్రమే.

ప్రస్తుతం విదేశాలకు వెళ్లినభారత ప్రధాని వచ్చే నెలలో తిరిగి వచ్చే వరకు ఆహార మండలాల నిర్మాణం వంటి పెద్ద నిర్ణయాలు జరుగవని భావించబడుతున్నది.

అత్యవసర పరిస్థితిగాని, ఒత్తిడి గాని లేదు గనుక వెంటనే ఆహార మండలాలు నెలకొల్పవలసిన అవసరం మేమీ లేదని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఆహార ధాన్యాల ధరలు దిగు ముఖం పట్టడం ప్రారంభమైందని కూడా భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఆహార మండలాల నిర్మాణావశ్యకత ధరలు ఇప్పటి స్థాయి నుంచి పెరిగితేనేగాని వుండదు. ఇప్పట్లో ధరలు పెరుగుతాయని భావించ నక్కరలేదు.

సాధ్యమైనంతవరకు గోధుమ వాడకం హెచ్చించి, బియ్యం డిమాండును తగ్గించి, బియ్యం గోధుమ సమానంగా వాడేట్టు చూడాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చిందట.కనుక మద్రాసు ప్రభుత్వానికి కేంద్రం వచ్చే నెలలో ఎంత గోధుమ పంపడానికైనా సంసిద్ధత ప్రకటించిందట. మద్రాసులోని కేంద్ర ప్రభుత్వం గిడ్డంగులలో గోధుమ కావలసినంత నిలవవుండడం మాత్రమే కాక ఈ వారంలోగా 15 వేల టన్నులగోధుమ మద్రాసు ఓడరేవుకు చేరుతుంది.

ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం మద్రాసులో 9½ అణాలువడి గోధుమ, జిల్లాలలో కేంద్రం డిపోల వద్ద 14 రూపాయలు మణుగు అమ్ముతుంది.

కేరళానికి గోధుమ

తిరువేంద్రం, జూన్ 20—బియ్యంపైనే ఆధారపడి వుండడంమాని, ఇతర తృణధాన్యా కూడా వాడకం అవసరమనే దృష్టితో గోధుమ వాడకాన్ని విరివిగా సాగించడానికి కేరళ ప్రభుత్వం తలపెట్టిందని నేడొక ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

కొబ్బరి నార ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 20—కొబ్బరి నార ఉత్పత్తికి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను తయారు చేసింది. వాణిజ్య వర్గాలు ప్రస్తుతం నార ఉత్పత్తికి అములు జరుపుతున్న పద్ధతులను ఈ సంస్థ పరిశీలించింది. నార ముక్క రంగు, పొడవు, మొదలైనవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి.

ఈ ప్రమాణాల ముద్రిత ప్రతి ఖరీదు 1½ రూపాయలు. కావలసినవారు భారత ప్రమాణీకరణ సంస్థ, 19, యూనివర్సిటీ రోడ్డు, ఢిల్లీ—8 లేక బొంబాయి, కలకత్తా, మద్రాసులలోని దాని ఉపకార్యాలయాలకుగాని వ్రాయాలి.

భారతదేశంలో మొదటి వ్యాయామ కళాశాల

గ్వాలియర్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 20—దేశంలో కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తున్న మొదటి వ్యాయామ కళాశాల 1957 ఆగస్టు నెలనుంచీ పని ప్రారంభిస్తుంది. ఈ కళాశాలకు 1857 వ సంవత్సరపు స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి పేరుపెట్టారు. ఝాన్సీరాణీ మరణించిన గ్వాలియరు పట్టణంలో యీ కళాశాలను నెలకొల్పారు.

ఈ కళాశాల మూడేళ్ల శిక్షణ తరగతులను నిర్వహించి వ్యాయామ విద్యలో పట్టము నిస్తుంది. హయ్యర్ సెకండరీ స్కూలు పరీక్షలో ఉత్తీర్ణులైన వారూ లేదా ఇంటర్‌మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారూ యీ తరగతులలో చేరవచ్చును.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు

హైదరాబాద్, జూన్ 19—తెలంగాణా ప్రాంతంలోని ల్యాండ్ రెవిన్యూ అడ్వయిజరీ బోర్డును రద్దు చేయడానికి రెవిన్యూబోర్డు వారు చేసిన సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆమోదించారు.

దక్షిణ చైనాలోని క్వాంగ్సి రాష్ట్రంలో క్రిందటి సంవత్సరారంభంలో 150 మంది మరణించారని పెకింగ్‌లోని చైనీస్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" జూన్ 18 న ప్రకటించింది.

ఆసియాలో పశుసంపద

సమితికి చెందిన ఆసియా దేశాల ఆర్థికసంస్థ సమావేశంలో చర్చ

మద్రాసు, జూన్ 19—సమితి ఆసియా దేశాల ఆర్థికసంస్థ తోళ్ల పరిశ్రమ సలహాదారు ఎర్నెస్ట్ గెర్హెక్, లమ పరిశ్రమల గురించి చర్చించడానికి జరిగిన ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘసమావేశంలో మాట్లాడుతూ, ఆసియా దేశాలలో పశుసంపదను అభివృద్ధి చెయ్యడానికి ఎన్నో నా అవకాశాలున్నాయి అన్నారు. పాలూ, మాంసమూ సమృద్ధిగా ఇచ్చే పశువులనూలంగా మనకు, ఉత్తమ తరగతి తోలు కూడా లభ్యమవుతుంది అన్నారు.

ఈ ఆర్థికసంస్థ సమావేశం ఈ సంవత్సరం తోళ్ల పరిశ్రమాభివృద్ధికి కృషి చేస్తుంది. అందుకని, ఆసియా దేశ ప్రభుత్వాలను ఉత్తమ తరగతి ముడిసరుకులు తయారుచేయడానికిగాను తమతమ దేశాల్లోని తోళ్ల పరిశ్రమల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకునేట్లు ప్రోత్సహించాలి. ఆసియా దేశాల్లో పశుసంపద విశేషంగా వుంది. ఈ దేశాల్లో పశువుల నుంచి తయారుచేసే పాలు, మాంసం, తోళ్లులాటి పదార్థాల ఉత్పత్తి ఎరసగా, జపాన్, పాకిస్థాన్, ఇండొనేసియా దేశాల్లో ఎక్కువగా ఉంది.

సంస్థ సమావేశంలో పరిశ్రమకు సంబంధించిన పరిశీలనలు, అభివృద్ధి విధానాలు మొదలగు వాటిని గురించి, పాదరక్షల పరిశ్రమ అభివృద్ధి చేయడం గురించి చర్చించారు.

హజ్‌యాత్ర

న్యూఢిల్లీ, జూన్ 19—జూన్ 17 న 'సఫూదీ' అనే యాత్రానౌక 1097 యాత్రికులతో జెడ్డాకు బయలుదేరింది. ఈ జూన్ తరువాత జెడ్డాకు ప్రయాణం చేస్తున్న నౌకల్లో ఇది ఏడవది. ఇంతవరకూ హాజ్‌యాత్రకు వెళ్లిన భారతీయ యాత్రికులు 9468.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 21—

	రు. అ. పై.
సవరం విల్లరథర	70–12–0
సొట్టా బంగారం	107–12–0
మూసా బంగారం	106–12–0
వెండి 100 తులాలు	184–21–0
వెండి తులం 1-కి	1–14–6

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	166.00
	సాదా రకం	161.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా)	338.00
ఆముదం 500 తిరుపత్తూరు	350.00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బేండ్	31.00
రాజా బేండ్	30.25
ఆరోన్	30.00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైస్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 బస్తా)	107.56

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 21—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182-6-0
సొట్టా బంగారం	106-3-0
సవరను	70-0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 21—

	రు.న.పై.
వెండి 100 తులాలు	178.56
మైసూరు బంగారం రెడీ	107.50
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 20—

నేటి ఓపెనింగ్	34.66
నేటి క్లోజింగ్	34.62

1957 జూన్ 22, శనివారం
హేమలంబనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ నవమి
నవమి ఉ॥ 6–36 గంటలవరకు
రేవతి సా॥ 4–10 గంటలవరకు
వర్జ్యం: లేదు

కంపెనీల వాటాల బదిలీ

నిబంధనలను వివరించే కరపత్రం ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 19—పబ్లిక్ కంపెనీగానీ, ప్రైవేటు కంపెనీగానీ, తమ వాటాలను బదిలీచేసి ఆ బదిలీ రిజిష్టరుచేయ నిరాకరించినప్పుడు, అందుకై కేంద్ర ప్రభుత్వానికి కంపెనీల చట్టం 1956 లో 111 వ విభాగం క్రింద ఏవిధంగా దరఖాస్తు పెట్టుకోవాలో తెలియజేస్తూ భారత ప్రభుత్వం గత సెప్టెంబరులో ఒక ప్రకటనచేసింది. ఇప్పుడు ఆ పద్ధతి వివరించే కరపత్ర మొకటి భారతప్రభుత్వంచే ప్రచురించబడింది.

ఇందుకు సంబంధించిన నిబంధనలన్నీ అందులో పొందుపరచబడ్డాయి. ఇకపైన ప్రభుత్వానికి వచ్చే అప్పీళ్లన్నీ యీ నిబంధనలు సూచించిన ప్రకారమే ఉండాలి.

ఈ కరపత్రం ప్రతి ఖరీదు 12 నయాపైసలు. ఢిల్లీలోని ప్రభుత్వ ప్రచురణలశాఖ మేనేజరుకుగాని, లేదా ఆ శాఖ తరపున పనిచేసే స్థానిక పుస్తక విక్రేతలవద్ద నుంచిగాని ఆ కరపత్రాన్ని తెప్పించుకోవచ్చును.

రక్షణ శాఖలో పొదుపు

న్యూఢిల్లీ, జూన్ 19—రక్షణ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించి, సామర్థ్యాన్ని పెంపొందిస్తూ అనవసర వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కృషి ప్రారంభించారు. ఇందుకు తీసుకోదగు చర్యలను గురించి ఆయన రక్షణశాఖ కార్యదర్శితోనూ, సేనా ప్రధానాధికారితోనూ తదితర ఉన్నతోద్యోగులతోను ప్రతిరోజూ చర్చలు జరుపుతున్నారు.



చాలాకాలం మన్నునట్లు కనిపించుచున్నది

శక్తి మిల్సుచేత తయారుచేయబడిన సిల్కులను చూడండి, జార్జట్లు, క్రేపులు, టఫేటాలు, అద్భుతమైన వివిధ రంగులవి మరియు నగిషీ నమూనాలవి మీరు చూచెదరు. అయితే అవి చూచుటకు సొగసుగా మాత్రము వుండుటయేకాదు. శక్తి సిల్కులు ఆధునిక మానవ-నిర్మిత నూలునుంచి తయారు చేయబడినవి. ఆనూలు వాటిని ఎక్కువగా తరచు-ధరించు నట్లును ఎక్కువగా మాయకుండాను ముడతలు పడకుండానుండు నట్లును, సహజ నూలు నుంచి తయారుచేయబడిన సిల్కులకంటె ఎక్కువ సులభంగా ఉతుక బడునట్లును చేయును. మీరు శక్తి సిల్కులను కొన్నప్పుడు మీరు బట్టలన్నిట్లో అతి సొగసైనవిన్ని చాలాకాలం ధరింప దగినట్టివిన్ని పొందుచున్నట్లు రూఢిగా నమ్మవచ్చును.

శక్తి ఒక్క శ్రీ పోదార్ ఉత్పత్తి

జార్జట్లు ★ క్రేప్‌లు ★ సాటిన్‌లు ★ టఫేటాలు

శ్రీ శక్తి మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

SSM-ITEL

యుగోస్లవ్ లైన్

క్రమం తప్పకుండా సరుకుల రవాణా సర్వీసు
ఏడ్రియాటిక్ పోర్టులు/హాంగ్‌కాంగ్

ఎం. వి. రొమానిజ

మద్రాసుకు చేరేది దాదాపు 4–7–57 ప్రాంతంలో
దిగువచోట్ల డైరెక్టు డిశ్చార్జికి సరుకులు లోడింగు చేసుకొనబడును.

పెనాంగ్ సింగపూర్ జకర్తా హాంగ్‌కాంగ్

ప్రయాణీకులకు పరిమితంగా స్థలంకూడా దొరకును.
మీకు కావలసిన చోటుకు దిగువవారిని సంప్రదించండి.

సదరన్ షిప్పింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
159/160, మూర్ స్ట్రీట్, మద్రాసు-1.
ఫోన్: 3503. Grams: SOUTHSHIP

అమూల్ వెన్న

తాజాయైనది, మీగడనిండినది, మిక్కిలి రుచికలది!





విశేష గుణములుగల వెన్న ఇదిగో—పరిశుభ్రమైన ఉప్పులేని మనోహర వాసన గలది. ఇండియాలో అతి ఆధునిక పాడి కర్మాగారంలో తయారు చేయబడి, అతి ఆరోగ్య పరిస్థితులలో ప్యాకు చేయబడినది. అమూల్ వెన్న మీగడ నిండినది. మిక్కిలి రుచి గలది మరియు తృప్తికరమైనది. ఆరోగ్యవంతమైన సరిపుష్టి ఆహారములో, దీనిని ఒక ముఖ్య భాగముగా చేసికొనుడు... నేడే అమూల్ వెన్న కొనండి.

అమూల్-నమ్మ తగిన నామము

కేరా జిల్లా కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.
పోల్ డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు, ఆంధ్ర, మైసూర్, కేరళ రాష్ట్రాలలో M/s స్పెన్సర్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు, మద్రాసు
అన్ని ముఖ్య స్టోరులలో లభించును.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 19 — సంచిక : 23
10 పేజీలు : వెల 13 నయాపైసలు
మద్రాసు : ఆదివారం
23-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వర రావు

800960

ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం తపాలా బిళ్లలు

న్యూఢిల్లీ, జూన్ 22—ప్రథమ భారత స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవ సందర్భంగా తంతి, తపాలా శాఖ ప్రత్యేకమైన టపా బిళ్లలను జారీ చేస్తున్నదని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది. రెండు రకాల టపా బిళ్లలు జారీచేయబడుతాయి. ఒక బిళ్లమీద ఝాన్సీ మహారాణి బొమ్మ, మరొకదానిమీద స్వాతంత్ర్య చిహ్నం ముద్రించబడుతాయి. ఇవి రెండూ నాసిక్‌లోని సెక్యురిటీ ప్రెస్‌లో ముద్రించబడుతాయి.

తెలంగాణాకు రక్షణలు: మంత్రుల ఉపసంఘం చర్చ

ప్రాంతీయ సంఘం కొద్దికాలం వరకు మాత్రమే వుండనగునని ఇద్దరు తెలంగాణా మంత్రుల అభిప్రాయం

పాత ఒడంబడిక మార్పులేకుండా అమలు జరగాలని ఒక సీనియర్ సభ్యుని ఉద్దేశ్యం

హైదరాబాద్, జూన్ 22—

తెలంగాణా ప్రాంతీయ సంఘం నిర్మాణం, దాని అధికారాలు మున్నగు వాటికి సంబంధించిన చిత్తునియమావళిని ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గ ఉపసంఘం నిన్న సాయంత్రం కొంత చర్చించింది. తెలంగాణా ప్రాంతీయ సంఘం తాత్కాలికంగా కొద్దికాలం మాత్రమే వుండాలని తెలంగాణా మంత్రులు అందరు అభిప్రాయపడుతూ వుండగా వారిలో ఒక్కరు మాత్రం పెద్దమనుషుల ఒడంబడిక యథాతథంగా అమలు జరగాలని, దానిలో మార్పులు అంటూ జరగరాదని అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘ సంస్థాపనకు సంబంధించిన చిత్తు నియమావళిని ఆంధ్ర ప్రదేశ్ మంత్రులతో నియమించబడిన ఉపసంఘం నిన్న సాయంత్రం కొంత తడవు చర్చించింది. మిగతా చర్చను జులై 5 వ తేదీకి వాయిదా వేసింది. ఉపసంఘం లోని ఆరుగురు మంత్రులలోను ముగ్గురు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు; మరి ముగ్గురు తెలంగాణా ప్రాంతంవారు.

ఆంధ్ర ప్రాంత ప్రతినిధులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ కళా వెంకటరావు, శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గార్లు.

తెలంగాణా ప్రతినిధులు శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ నల్లూరు బసవరాజు, శ్రీ జె. వి. నరసింగరావుగార్లు.

ఈ చిత్తు నియమావళిని మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు తయారుచేశారు. వెనుకటి చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారి హయాంలో వివిధ శాఖల కార్యదర్శులు కూడా దీనిని పరిశీలించారు.

ఈ చిత్తు నియమావళిని పరిశీలించిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు దీనిని ఇండియా ప్రభుత్వానికి పంపేముందు ఆంధ్ర, తెలంగాణాల ప్రతినిధులు చేరినమానంగా వుండగల మంత్రుల ఉపసంఘం దీనిని జాగ్రత్తగా పరిశీలించడం మంచిదని నిర్ణయించారు. ఆ ప్రకారమే మంత్రుల ఉపసంఘం నియమించబడింది. నేడు కొంతతడవు ఈ సంఘం చర్చించి, పిమ్మట, మిగతా చర్చను జులై 5 వ తేదీకి వాయిదా వేసింది.

ఈ కమిటీ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతీయ సంఘ నిర్మాణం, దాని నిర్వహణాధికారాలు మున్నగునవి తెలంగాణా, ఆంధ్ర నాయకుల మధ్య జరిగిన "పెద్ద మనుష్యుల ఒడంబడిక" ప్రాతిపదికగానే రూపొందించబడగలవని అన్నారు. ఈ పెద్దమనుష్యుల ఒడంబడిక రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లుతోపాటు పార్లమెంట్‌లో ప్రతిపాదించబడిన సంగతి పాఠకులకు విదితమే.

తెలంగాణా రక్షణలు అయిదేళ్ళు అయిన పిమ్మట సమీక్షించబడాలని కూడా దానిలో షరతు గలదు.

తెలంగాణా ప్రాంతం ఆదాయాన్ని తెలంగాణాలో అభివృద్ధికి వుపయోగించాలని, జనాభా ప్రాతిపదికపైనే ఉద్యోగాలకు ఉభయ ప్రాంతాల నుంచి నియామకాలు జరగాలని ఈ ఒడంబడికలో ప్రధానాంశం.

తెలంగాణా ప్రాంతీయ రక్షణ సంఘం కేవలం తాత్కాలికమైనదేనని, కొద్దికాలం వరకు మాత్రమే అది వుండవచ్చునని తెలంగాణా మంత్రులు అభిప్రాయపడుతూ వుంటే, వారిలో సీనియర్ సభ్యులు ఒక్కరు మాత్రం పెద్ద మనుష్యుల ఒడంబడిక షరతుల ప్రకారం తెలంగాణా ప్రాంతీయ సంఘం వుండాలని, ఆ ఒడంబడికలో మాత్రం ఎలాంటి మార్పు జరగరాదని అభిప్రాయపడుతున్నారు.

లండన్‌కు శ్రీ కృష్ణమీనన్ పయనం

న్యూఢిల్లీ, జూన్ 21—ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ నుంచి విమానంలో బొంబాయి, కయిరోల మీదుగా లండన్‌కు బయలుదేరి వెళ్లారు.

ఆయన రేపు బొంబాయి నుంచి కయిరో వెడతారు. కయిరోలో ఒక్కరోజువుండి ఆయన ఈజిప్షియన్ ప్రెసిడెంట్ కర్నల్ నాజర్‌తో పశ్చిమ ఆసియాలో తాజాగావచ్చిన పరిణామాలనుగురించి చర్చిస్తారు.

శ్రీ కృష్ణమీనన్ లండన్‌లో జూన్ 26 వ తేదీని కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం ప్రారంభమయేనాటికి అక్కడవుంటారు. అప్పుడే అక్కడ మిత్రరాజ్య సమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘంలో చర్చలు అతి సున్నితమైన ఘట్టానికి చేరగలవు కూడా.

బొంబాయికి రాక

బొంబాయి, జూన్ 21—శ్రీ కృష్ణమీనన్ నేటి సాయంత్రం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. భారత సైన్యాధిపతి జనరల్ తిమ్మయ్య కూడా వచ్చారు.

కయిరో రేడియో ప్రకటన

లండన్, జూన్ 21—ఇండియా రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ వచ్చే ఆదివారంనాడు [illegible] ఆయనను ప్రెసిడెంట్ [illegible] కయిరో [illegible] ప్రకటించింది.

మీనన్ కామన్‌వెల్త్ సమావేశానికి పోవు నిమిత్తం కయిరో నుంచి సోమవారం లండన్‌కు బయలుదేరి వెడతారని కూడా ఆ [illegible] వివరించబడింది.

[illegible] బీహార్ రాష్ట్రంలోని గయ [illegible] ఉధృతంగా వ్యాపించివున్న ఇన్‌ఫ్లూ[illegible] 187 మందికి సోకగా ఇద్దరు [illegible] వారు.

బల్గేరియా వాణిజ్య ఒడంబడిక

గడవు పొడుగింపు

న్యూఢిల్లీ, జూన్ 20—ఇండియా, బల్గేరియాల మధ్య 1956 ఏప్రిల్ 18 వ తేదీన సంతకాలు జరిగిన వాణిజ్య ఒడంబడిక షెడ్యూళ్లను, కొలది మార్పులతో, డిసెంబరు 31 వ తేదీని వరకూ పొడుగిస్తూ భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ ఐ. సి. యస్, ఇండియాలోని బల్గేరియా యూత్య మంత్రి శ్రీ ఇవాన్ పెట్రోవ్ పాస్కలాట్ అంగీకార లేఖను నేడు న్యూఢిల్లీలో అందచేసుకొన్నట్టు భారత వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన చేసింది.

కంబోడియన్ ప్రధాని రాజీనామా

నాంపెన్, జూన్ 21—కంబోడియన్ ప్రధాని ప్రిన్స్ సిహానౌక్ అనారోగ్యం కారణంగా నేడు తన పదవికి రాజీనామా యిచ్చినట్లు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

సింధు జలాల సమస్య

ప్రపంచం బ్యాంకి సూచించిన పథకాన్ని పాకిస్తాన్ ఇప్పటికీ ఆమోదించలేదట

న్యూఢిల్లీ, జూన్ 21—

సింధు జలాల వినియోగసమస్యా పరిష్కారానికై ప్రపంచం బ్యాంకి 1954 లో సూచించిన ప్రతిపాదనలను పాకిస్తాన్ ఇంకా అంగీకరించలేదని నేడు తెలియవచ్చింది.

శ్రీ డబ్ల్యు. ఎ. బి. ఇలిఫ్ నాయకత్వాన ప్రపంచం బ్యాంకి ప్రతినిధివర్గం నేడు యూనియన్ ఇరిగేషన్ పవర్ శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తోను, ఉన్నతోద్యోగులతోను, దాదాపు 90 నిమిషాల పాటు చర్చలు జరిపిందట.

ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను తాను అంగీకరించే ముందు తాను లెక్కలు కట్టిన లింకు కాలువల తాలూకు ఖర్చు చెల్లించాలని పాకిస్తాన్ పట్టుబడుతున్నదని ఇలిఫ్ శ్రీ పాటిల్‌కు తెలియజేశాడట.

ఈ లింకు కాలువల నిర్మాణానికి 170 కోట్ల రూపాయల ఖర్చవుతుందని పాకిస్తాన్ అంచనా వేసినట్టు పాక్ పత్రికలు తెలుపుతున్నాయి. ఇండియా అంచనాల ప్రకారం సుమారు 60 కోట్ల రూపాయలకు మించదని తెలుస్తున్నది.

కాని, పాకిస్తాన్ సూత్రప్రాయంగా సన్నా 1954 నాటి ప్రతిపాదనలను పాకిస్తాన్ అంగీకరించేట్టు బలవంతం చేయగలమని ఇలిఫ్ శ్రీ పాటిల్‌తో అన్నాడట. ఇండియా ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను ప్రకటించిన వెంటనే అంగీకరించింది.

ఇండియా వైఖరి

నేడు ప్రపంచం బ్యాంకి ప్రతినిధివర్గంతో జరిగిన రెండవదఫా చర్చలలో శ్రీ పాటిల్ సింధునదీ జలాల పంపిణీకి ప్రపంచ బ్యాంకి ప్రతిపాదించిన సూచనలకు పాకిస్తాన్ మొదట అంగీకరించాలని స్పష్టపరిచాడట. లింకు కాలవల విషయం పాకిస్తాన్ మొదట ఈ ప్రతిపాదనలను అంగీకరించినమీదటనే చర్చకు వస్తుందని శ్రీ పాటిల్ స్పష్టపరచాడట.

పాకిస్తాన్ ఈ సమస్యను ఈ విధంగానే ఆలసించడం తగదని, ఆలసించడంవల్ల ఇండియా ఇరిగేషన్ పథకాలు ఆగిపోయి, ఆహార పరిస్థితి దెబ్బతింటుందని తెలిపాడట.

తనకు కేటాయించిన పంజాబు నదులనుంచి ఇండియా కోటి ఐదులక్షల యకరాలు అడుగుల నీటిని పాకిస్తాన్‌కు సరఫరా చేయాలి. తన విదేశ మారకం పరిస్థితి అంత అనుకూలంగా లేని ఈ పరిస్థితిలోనే ఆహారధాన్యాలనుకూడా దిగుమతి చేసుకోవలసి వుంటుంది.

మధ్యవర్తిత్వం లేక పరిష్కర్త తీర్పు

ప్రపంచం బ్యాంకి సూచనలను సూత్రప్రాయంగా పాకిస్తాన్ అంగీకరించి, భారత ప్రభుత్వంతోపాటు ఒడంబడిక వివరాలు సిద్ధపరచడానికి చర్చలు ప్రారంభిస్తే, భారత ప్రభుత్వం ఏవో వివరాలను తయారుచేయడంలో అభిప్రాయభేదం ఏర్పడితే మధ్యవర్తిత్వానికో, పరిష్కర్త తీర్మానానికో అంగీకరించకపోవడమనే దేమీ లేదని అభిజ్ఞులు అంటున్నారు.

ప్రతిపాదనలను సూత్రప్రాయంగా పాకిస్తాన్ అంగీకరించేట్టు ప్రపంచం బ్యాంకి ప్రతినిధులు చేయగలిగితే, మంత్రుల స్థాయిలో తటస్థ దేశంలో సమావేశం జరుగవచ్చునని, ఇదంతా పాకిస్తాన్ ఈ ప్రతిపాదనలను అంగీకరించడం పైన ఆధారపడి వుంటుందని అంటున్నారు.

సమావేశం అఖరులో శ్రీ ఇలిఫ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తనకి మరల శ్రీ [illegible]

'మొదట పాకిస్తాన్ అంగీకరించాలి'

న్యూఢిల్లీలో నేడు జరిగిన చర్చల దృష్ట్యా పాకిస్తాన్‌తో చర్చలు జరుపడం నిమిత్తం ప్రపంచంబ్యాంకి ప్రతినిధివర్గం ఈ నెల 24 వ తేదీన నేడు జరిగిన చర్చల సారాంశంకింద పేర్కొన్న విధంగా చెప్పవచ్చు.

(1) పడమటి నదులు మూడు—కాశ్మీర్ రాష్ట్రం అవసరాలను కొద్దిగా నీటిసరఫరా మినహాగా—పాకిస్తాన్‌వేనని, మూడు తూర్పునదులు ఇండియా వేనన్న ప్రపంచబ్యాంకి పథకాన్ని పాకిస్తాన్ సూత్రప్రాయంగా మొదట అంగీకరించాలి.

(2) తూర్పు నదులనుంచి ప్రస్తుతం పాకిస్తాన్ వాడుకుంటున్న కోటి 5 లక్షల ఎకరాల అడుగులనీటికి ప్రత్యామ్నాయంగా కొన్ని లింకు కాలువలను పాకిస్తాన్ కట్టుకొనడానికి అయ్యే ఖర్చుకు భారత ప్రభుత్వం పరిహారమివ్వడానికి సిద్ధంగావుంది.

(3) ఈ కాలువలు చాలిపోడువుగా కట్టాలి. తూర్పునదుల నుంచి పాకిస్తాన్ వాడుకుంటున్న నీటికి తగినంత నీటిసరఫరా చేసే లింకు కాలువల ఖర్చుకు మించి భారత ప్రభుత్వం ఆచ్చుకోదు. ఈ ఖర్చు 40 నుంచి 50 కోట్ల రూపాయలకు మించగూడదు. కాని పాకిస్తాన్ అంచనా 170 కోట్లు.

(4) ఈ కాలువలు కట్టే గడువు వరి ఐదు సంవత్సరాల వరకు పొడిగించడానికి గూడా ఇండియా సిద్ధమే. కాని, పాకిస్తాన్ మొదట ప్రపంచంబ్యాంకి ప్రతిపాదనలను అంగీకరించాలి.

దక్షిణ కొరియాకు కొత్త ఆయుధాలు

సమితి సైన్యాధికారుల నిర్ణయం

పాన్‌మున్‌జాన్, జూన్ 21—1953 వ సంవత్సరపు యుద్ధ విరమణ సంధిని కమ్యూనిస్టులు పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడంతో దక్షిణ కొరియాకు "పాతబడిపోయిన" ఆయుధాల స్థానే కొత్త ఆయుధాల నివ్వడానికి నిశ్చయించుకొన్నామని కొరియాలోని మిత్రరాజ్య సమితి సైన్యాధికారులు యుద్ధవిరమణ సంఘంలోని ఉత్తర కొరియన్, చైనీస్ సభ్యులకు నేడు తెలియజేశారు.

యుద్ధ విరమణ సంధి కాలంనాటి ఆయుధ విస్తరణను నిషేధించే క్లాజును నిరసించడమే ఈ ప్రకటన ఆంతర్యం. ఈ నిర్ణయాన్ని ఉత్తర కొరియన్, చైనీస్ ప్రతినిధులు అధికారపూర్వకంగా ఆక్షేపణ తెలిపారు.

యుద్ధవిరమణను పాటించడమే తమ అభిప్రాయమని సమితి సైన్యాధికారులు పునరుద్ఘాటించారు.

హైదరాబాద్‌లో ముక్కిపోతున్న బియ్యపు నిల్వలు

దాదాపు 2,000 టన్నుల మేరకు

హైదరాబాద్, జూన్ 21—ఇక్కడ వున్న కేంద్ర ప్రభుత్వం నిల్వలలో 2,000 టన్నుల బియ్యం మూడు సంవత్సరాలుగా మూలవుండి తుప్పుపట్టిపోయినవని ఒక అధికార ప్రతినిధి బయటపెట్టిన విషయాన్ని వార్తాపత్రికలు ప్రచురించడంతో, యిక్కడ ప్రజలలో ఆదికంవరపాటు కలిగించింది.

బియ్యం ధరలు విపరీతంగా పెరిగినందున చిక్కుల పాలైన బీద ప్రజానీకానికి సహాయపడవలసిన పనిలో అత్యవసరంగా నిమగ్నం కావలసిన అధికార వర్గాలు, ఈ వార్త బయటికి పొక్కడంతో ఆందోళన చెంది, కొన్ని వార్తాపత్రికల ఆఫీసులకు పదే పదే టెలిఫోనులుచేసి, ఈ విషయాన్ని బయటపెట్టిన "అధికార ప్రతినిధి" పేరును చెప్పమని కోరడం జరిగిందిట కూడా.

పైన వివరించిన వార్తలో పేర్కొన్న 2,000 టన్నుల బియ్యాన్ని హోల్ డిపోలద్వారా పంపిణీ చేయడానికి గాను కొనాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆహార శాఖాధికారులతో చర్చలు జరుపుతున్నది. కాని, నిల్వలోవున్న ఈ బియ్యం తుప్పు వగైరాలు పట్టి దెబ్బతిని వున్నందున, వానికి చెల్లించవలసిన ధర విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రతినిధుల మధ్య సమాధానం కుదరక, సమాలోచనలలో ప్రస్తుతం ప్రతిష్టంభన ఏర్పడింది.

వాడకానికి పనికి రాగల బియ్యానికి మాత్రమే ధర చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం యిష్టపడుతూ వుండగా, కేంద్ర ప్రభుత్వం నిల్వ బియ్యాన్ని మొత్తంగా యిప్పటి ధరకంటే కాస్త తక్కువకు అమ్మజూపుతున్నదట.

హైదరాబాద్, జూన్ 21—హైదరాబాద్‌లోని సెంట్రల్ లెబొరేటరీసును యికనుంచి "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అండ్ సెంట్రల్ లెబొరేటరీ" అని వ్యవహరిస్తారు.

గ్రామోద్యోగుల వైఖరి

బెదరింపులను పాటించరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

సమర్పించిన రాజీనామాలు స్వీకరించవలసిందిగా జిల్లా కలెక్టర్లకు మంత్రివర్గం ఆదేశం

హైదరాబాద్, జూన్ 21—

రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో కొందరు గ్రామోద్యోగులు రాజీనామాలు సేకరించి, ప్రభుత్వాన్ని బెదరించడానికి యత్నించడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తూ, వారి రాజీనామాలను ఆమోదించవలసిందనీ, లేదా వారు జమాబందీ పట్ల అలక్ష్యం వహిస్తూ వస్తే తగు చర్య తీసుకోవలసిందనీ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.

నేటి మధ్యాహ్నం జరిగిన మంత్రివర్గ సమావేశానికి పిమ్మట ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, గ్రామోద్యోగుల వ్యవస్థ పునర్నిర్మాణ సమస్యల పరిశీలనకు, హెచ్చు జీతాల విషయంలో వారు చేస్తున్న సూచనలను, వారి యిబ్బందులను పరిశీలించడానికై ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని అన్నాడు.

గ్రామోద్యోగులు పనిపాటులలో విశిష్టతను సాధించే మార్గాలను గురించి, కొత్త పన్నుల వసూళ్ల దృష్ట్యా శిస్తు వసూళ్లను గురించి తీసుకోదగు చర్యలను ఈ కమిటీ సూచించగలదని, ఈ కమిటీ పరిశీలనాంశాలపై ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చెయ్యగలదని కూడా ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ఈ దర్యాప్తు కమిటీ సూచనలు ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతానికే పరిమితం కాగలవని, తెలంగాణా ప్రాంతానికి దానితో సంబంధం వుండదని కూడా ఆయన అన్నారు.

గ్రామాధికారులకు కావలసిన కాగితాలు (స్టేషనరీ) వెంటనే సప్లయి చేయమని అందుకు సంబంధించిన ఆఫీసర్లకు ప్రభుత్వం తగిన ఆదేశాలను పంపించిందని కూడా చెప్పబడుతున్నది.

గత ఏడాది కర్నూలు నుంచి జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం విద్యా సౌకర్యాలు, ప్రయాణపు బత్తేములు, తదితర అలవెన్సుల విషయంతో పూర్తి సౌకర్యాలు గ్రామాధికారులకు ఇవ్వాలని కూడా జిల్లాలలోని గెజెటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఉత్తరువులు పంపించింది.

జమాబందీ లెక్కలు తయారుచేయడానికి గాను గ్రామాధికారులకు జులై 15 వ తేదీ వరకు వ్యవధి నివ్వాలని కూడా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరింది.

గ్రామాధికారుల ప్రతినిధులు ఈమధ్యను వచ్చి ప్రభుత్వాన్ని కలుసుకున్న తరువాత పైన వివరించిన సౌకర్యాలను కలిగించినప్పటికీ, గ్రామాధికారులు తమ విధ్యుక్త ధర్మాల నిర్వహణకు నిరాకరిస్తున్నారని, జమాబందీ లెక్కలు తయారుచేయడంపట్ల అశ్రద్ధ చూపుతూ పదవులకు రాజీనామా పత్రాల సేకరణకు ప్రయత్నాలు చేస్తున్నట్టుగా కొన్ని జిల్లాలనుంచి ప్రభుత్వానికి వార్తలు చేరాయని ఆ ప్రభుత్వ ప్రతినిధి వివరించాడు. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించక తప్పదని, అందువల్లనే ఈ విషయాన్ని తీవ్రమైనదిగా పరిగణించాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మంత్రివర్గం ఈ రోజున నిర్ణయించిందని కూడా ఆయన వివరించారు.

గ్రామోద్యోగులు ఇచ్చే రాజీనామాలను ఆమోదించమని, జమాబందీ పనికి అభ్యంతరాలు కలిగిస్తే అత్యవసర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపాలని మంత్రివర్గం నేడు తీర్మానించింది.

కయిరోలో అమెరికన్ పురాతత్వ శాస్త్రజ్ఞుని అరెస్టు

కయిరో, జూన్ 21—అమెరికన్ పురాతత్వ శాస్త్రజ్ఞుడు శ్రీ చార్లస్ అర్థర్ మ్యూజెన్ నిన్నరాత్రి కయిరో విమానాశ్రయంలో అరెస్టు చేయబడినట్టు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించబడింది.

దాషార్‌లో ఇటీవల క్రొత్తగా కనుగొనబడిన పిరమిడ్‌ను త్రవ్వించడంలో శ్రీ మ్యూజెన్ తోడ్పడ్డాడు.

ఈ క్రొత్తగా కనుగొనబడిన పిరమిడ్ త్రవ్వకాలలో వెలువడిన పురావస్తువులతో కూడిన నాలుగు బస్తాలతో అమెరికాకు వెళ్ళడానికి విమానం ఎక్కబోతున్న సమయంలో శ్రీ మ్యూజెన్ అరెస్టు చేయబడ్డాడని ఈ ప్రకటనలో వివరించబడింది.

దాషార్ సమీపంలో వున్న ఆయన గృహాన్ని పోలీసులు సోదా చెయ్యగా కుప్పలు కుప్పలుగా వున్న ఈజిప్షియన్ వెండినాణెములు, అనేక పురావస్తువులు, 500 గుండ్లతో ఒక పిస్తోలు వారికి పట్టుబడినట్టు తెలుస్తున్నది.

నిన్నరాత్రి పోలీసులు ప్రశ్నలువేస్తూ వుండగా శ్రీ మ్యూజెన్ స్పృహ తప్పిపడిపోయాడు. ఆయన నిన్నరాత్రి ఆస్పత్రిలో గడిపాడు. నేటి ఉదయం ఆయన కొంచెం తేరుకున్న తరవాత పోలీసులు ఆయనను మళ్లీ ప్రశ్నలు వేశారు.

ఆయుధ విసర్జనపై చర్చలకు అమెరికా సెనెట్ ప్రతినిధులు

వాషింగ్టన్, జూన్ 21—లండన్‌లో జరుగుతున్న ఆయుధ విసర్జన సంభాషణలు పాల్గొనడానికి ఇద్దరు సెనెటర్ల ప్రతినిధివర్గాన్ని పేర్కొనవలసినదిగా అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ సెనెట్ నాయకులను నేడు అడిగాడు.

"అయితే యిప్పుడే పేరిని పంపడం తొందరపాటు కాగలదు" అని కూడా శ్రీ డల్లెస్ అన్నాడు.

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు

టీ టెక్నికల్ కాలేజి

స్థాపితము : 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ.

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2	అమరావతి రోడ్డు, గుంటూరు
ప్రారంభం : 15-6-57	ప్రారంభం : 10-6-57

ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్స్‌తోసహా చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో నున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేక తరగతులలో ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుతూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టస్‌కు రు. 1/-మని యార్డరు పై చిరునామాలో దేనికైన పంపవచ్చును.

తాతినేని సూర్యనారాయణరావు, C.E., A.M.I.E., ప్రిన్సిపాల్.

శుభ కార్యములలో మీ మనస్సుకు రంజితము కలుగచేయు మా

చంద్రకాంతా

CHANDRAKANTA AGARBATHI

అగర్‌వత్తులనే ఉపయోగించండి

బి.వి. అశ్వత్థయ్య అండ్ బ్రదర్సు
పోబాక్స్ నం. 86, బెంగళూరు 2
ఫోన్: 4363.

వసంతకుసుమాకరం.

అతిమూత్రము. మధుమేహము (DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం

చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరి జిల్లా

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు

మద్రాసు ఏజన్సీ : 2, రత్తన్ బజార్, మద్రాసు-3.

ఓవర్‌సీర్ కోర్సు

సివిల్ ఇంజనీరింగులో మద్రాసు ప్రభుత్వపు, మద్రాసు ప్రభుత్వపు [illegible] ఎస్.ఎస్.ఎల్.సి. అభ్యర్థులు (ప్యాసయినవారుగాని, తప్పినవారుగాని స్వయంగా పాఠశాలలో, పోస్టుద్వారాగాని చదువవచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడ ప్రాక్టికల్ [illegible] ఏర్పాటు చేయబడును. హాస్టలు కలదు. ప్రాస్పెక్టసుకు, అప్లికేషను ఫారముకు [illegible] మనియార్డరుద్వారా దిగువ అడ్రెసుకు పంపండి. మనియార్డరు కూపనులో పేరు, అడ్రసు విడిఅక్షరములలో వ్రాయండి.

Principal, Madras College of Engineering.
Swaminaicken Street, Chintadripet, Madras-2.

సి. డి. బిందు మాధవరావు,
బి. ఏ., బి. ఇ., ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి 24-6-57 తేదిన తిరిగి తెరువబడును.

విజయగోపాల్ ప్రొడక్షన్స్ వారి
ప్రప్రథమ కళాఖండం
గంగాగౌరీ సంవాదం
పాటలు, మాటలు · సంగీతం · ఛాయాగ్రహణం & దర్శకత్వం · నృత్యం · కళ
పరశురాం · పెండ్యాల · వి.యస్. రెడ్డి · వెంపటి · తోట
నాగయ్య. నారాయణరావు. రమణారెడ్డి. కాంతారావు. సీతారాం. చంద్రశేఖర్. కృష్ణకుమారి. పి.హేమలత. ఋష్యేంద్రమణి. సీతారామమ్మ.
నిర్మాత: చెంచురామయ్య · స్టూడియో: వాహిని.

కినిమా నాగేశ్వరరావు 60 చిత్రాల పండుగ ప్రత్యేక సంచిక జులై 6 వ తేదీన వెలువడుతుంది. నాగయ్య, రంగారావు, ఎన్. టి. ఆర్., రేలంగి, జగ్గయ్య, అంజలి, సావిత్రి, ఆదినారాయణరావు, వేదాంతం రాఘవయ్య, బి. ఏ. సుబ్బారావు, సముద్రాల, డి. మధుసూదనరావు, డైరెక్టర్ ప్రసాద్, కె. వి. రెడ్డి, రహమాన్, పి. పుల్లయ్య, సంగయ్య, పేకేటి, తాతినేని, ప్రతిభా శాస్త్రి రచనలు, 60 చిత్రాలతో బొమ్మలతో సమీక్ష, నాగేశ్వరరావు దంపతుల త్రివర్ణ చిత్రం, అభిమానుల లేఖలు ఇంకా ఎన్నెన్నో ఆకర్షణలు. వెల 56 నయాపైసలు. ఏజెంట్లు వెంటనే కాపీలు రిజర్వు చేసుకోవాలి. కినిమా, మద్రాసు-17.

కొత్త డిటెక్టివ్ నవల! నేడే చదవండి!!

దయ్యం చేతిలో కత్తి

రచన: డి. భవానీప్రసాద్

కాపీ వెల 8 అణాలు. ఏజంట్లకు 25% కమీషను.

భవానీ పబ్లికేషన్స్,
12, ఫ్రాన్సిస్ జోసెఫ్ వీధి, మద్రాసు—1.

వేలం నోటీసు

2—7—1957 తేదీన పగలు 11 గంటలకు ఈ క్రింద వివరింపబడిన మోటారు బండ్లు ఈస్టరన్ రేంజి వర్కుషాపు, విజయవాడవద్ద కృష్ణాజిల్లా ఫైర్ ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలం వేయబడును. పాడ దలచినవారు పై తేదీకి రావలసినదిగా కోరడమైనది.

(1) మొబైల్ టాంక్ యూనిట్—షెవర్లెట్ 1945 మోడలు—ఎ డి జి 250.
(2) ట్రైలరు పంపు—క్లైస్లర్—1945 మోడలు—ఎ డి జి. 247.

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు, కృష్ణాజిల్లా.

ఓరియంటల్ కాలేజి
విజయవాడ-2.

ఈపట్టణములో ఇన్‌ఫ్లుయెంజా జ్వరములు మిక్కుటముగా వుండుటచే ప్రకటించిన ప్రకారం 24-6-57 వ తేదిని కాక కాలేజి 2-7-57 వ తేదీని తిరిగి తెరువబడును.

వి. వి. ఆర్. సోమయాజి,
ప్రిన్సిపాల్.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

"తిరిచి గాంధి మార్కెట్టు సమీపమున, టి. ఎ. అబ్దుల్ అజీస్, జి. కొండయ్యరాజు అండు కో" అను పేరుట పండ్ల కమిషన్ వ్యాపారమునకు, తిరిచి టి. ఎ. అబ్దుల్ అజీస్, కోడూరు శ్రీ సి. నారాయణరాజు, కోడూరు లేట్ జి. కొండయ్య రాజుగారి, జి. జయరామరాజు, జి. జనార్దన రాజు అను ఇరువురు మైనరు కుమారులు కలిసి భాగస్థులుగాయుండి జరిపినకంపెనీని 31-3-57 తేదీతో, రిజిస్ట్రేషన్‌ద్వారా రద్దుచేయబడిన దేమ విషయమును ఇందు మూలమున తెలి పించడమైనది."

(సం) టి. ఎ. అబ్దుల్ అజీస్,
పండ్ల కమిషన్ వ్యాపారము,
తిరుచ్చిరాపల్లి-8.

కోర్టు నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నం. 809 ఆఫ్ 1957

వాది: సి. మల్లయ్య.

ప్ర. వాది: నార్ల రామస్వామి, యేటూరు గ్రామం, సూర్యాపేట తాలూకా, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

రు. 142—8—0 ఖర్చులతో రాబట్టుకొ డానికి తేబడిన పై దావా తుది పరిష్కారమునకు 8—7—57 ఉ. 11 గం.లకు మద్రాసు, స్మాల్ కాజు కోర్టు, మూడవ జడ్జిగారి సమక్షమునకు వాయిదా వేయబడింది.

జి.వి. సుబ్రహ్మణ్య అయ్యర్, వాదితరపు కాన్సెల్,
7, కొండిచెట్టి వీధి, మద్రాసు—1.

తి శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాద్, జూన్ 21—ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు 25 వ తేదీన నాగార్జున సాగర్‌కు వెడతారు. 26 వ నెల్లూరు వెళ్ళి 29 వ తేదీకి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు. ఆత్మకూరు, నెల్లూరు పవర్ హౌస్‌లను సందర్శిస్తారు.

బుగ్గారం ఎన్నికల అర్జీ

హైదరాబాద్, జూన్ 20—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కరీంనగర్ జిల్లా బుగ్గారం నియోజక వర్గంనుంచి శ్రీ మోహన రెడ్డిగారి ఎన్నిక చెల్లదని వచ్చిన అర్జీ విచారణకు శ్రీ కె. ఉమాపతిరావు, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సెకండ్ అడిషనల్ జడ్జిని ఎలెక్షన్ ట్రిబ్యునల్ సభ్యులుగా ఇండియా ఎలక్షన్ కమిషన్ నియమించింది. శ్రీ నీలగిరి మురళీధరరావుగారు ఈ అర్జీని దాఖలు చేశారు.

(8 వ కాలం తరువాయి)

కాక, న్యాయ బద్ధమైన నియమ సూత్రాలను సూత్రమే మార్గదర్శకంగా పరిగణించవలసి వుంటుంది కనక, కంపెనీ కోరిన విధంగా, పార్టీలకు విరాళా లివ్వడానికి అనువుగా అసోసియేషన్ మెమోరాండం సవరణకు న్యాయమూర్తి సమ్మతించడం న్యాయశాస్త్ర బద్ధమే నన్నారు. కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు పార్టీ పాలన దేశానికి అవసరం కనక, ఆ పార్టీయే అధికారంలో వుండాలని ఆ కంపెనీ కోరుతూ ఆ పార్టీ నిధికి విరాళ మివ్వవలసిన అవసరం ఏర్పడిం దన్నారు. వ్యక్తులకువలెనే, కంపెనీలు యిలా చేయడంతో చట్టరీత్యా ఎంతమాత్రం తప్పు కాదన్నారు. ఒకవేళ కోర్టువారు మెమోరాండం సవరణకు నిరాకరించినా, కొత్త కంపెనీల చట్టం ప్రకారం పార్టీలకు నిధు లివ్వడానికి అనువుగా కొత్త మెమోరాండాన్ని కంపెనీ తయారు చేసుకొనే అవకాశాలు కూడా కల్పు కనక ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని అంగీకరిస్తూ, అప్పీలును న్యాయమూర్తులు త్రోసివేశారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 23, ఆదివారం

గొంతెమ్మ కోరికలు

నదీజలాల పంపిణీ విషయంలో పాకిస్తాన్‌తో సమాధానం కుదుర్చుకొనడం ఇండియా ఆశయమైనా, పాకిస్తాన్ కోరికలకు కొంత పరిమితి అంటూ వుండాలి. ఇరుగు పొరుగు రాజ్యాల సఖ్యతను కాంక్షించి పాకిస్తాన్ పట్ల ఇండియా కొంత ఔదార్యాన్ని కనపరచవచ్చు; కొంత నష్టాన్ని భరించనూవచ్చు. అంతేకాని, పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలన్నిటిని తీర్చడం ఇండియా శక్తికి మించిన పని.

సింధు నదీ ప్రాంతంలోని నదీ జలాలను ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య పంపిణీ చేస్తూ 1954 లో ప్రపంచ బ్యాంకి చేసిన నిర్ణయం ప్రకారం ఇండియా వినియోగించుకో జాలిన నీరు పాకిస్తాన్‌కు లభ్యమైన దానిలో సగానికి తక్కువే అయినా, పొరుగు దేశంతో వివాదం పెంచుకోడానికి ఇష్టంలేక ప్రపంచ బ్యాంకి నిర్ణయాన్ని ఇండియా మూడేళ్ళ క్రితమే అంగీకరించింది.

అంతేకాదు; పాకిస్తాన్ భాగానికి వచ్చిన ఇండస్, జీలం, చీనాబ్ నదీజలాలను వినియోగించుకోడానికి అది తగు ఏర్పాట్లు చేసుకునే వరకు తాత్కాలికంగా పాకిస్తాన్ భూములకు నీటిని సరఫరా చెయ్యడానికి సమ్మతించడమే కాక, కాలవల నిర్మాణానికి పాకిస్తాన్ వెచ్చించు కోవలసిన ఖర్చు తాను భరించడానికి నయితం ఇండియా అంగీకరించింది.

ఇంత త్యాగం చెయ్యడానికి సిద్ధపడి ఇండియా ప్రపంచ బ్యాంకి నిర్ణయాన్ని మూడేళ్ళ క్రితమే ఆమోదించగా, నేటి వరకు పాకిస్తాన్ 'ససేమిరా' అంటూ సమాధానానికి అడ్డు తగిలింది. పైపెచ్చు, ఒక్క నీటిచుక్కైనా తనకు దక్కనీకుండా నదులను ఎండ కట్టుతున్నదని ఇండియాపై పాకిస్తాన్ దుష్ప్రచారాన్ని కూడా కొనసాగించింది.

ఆహారం విషయంలో ప్రస్తుతం ఇండియా చిక్కుల నెదుర్కొనవలసిరావడం, విదేశ మారక పరిస్థితులు అనుకూలంగా లేని తరుణంలోనే పరదేశాల నుంచి తిండిగింజలను దిగుమతి చేసుకొనవలసిన అవసరం ఏర్పడడం అందరికీ తెలిసిన విషయాలే. నదీ జలాల పంపిణీ సందర్భంలో పాకిస్తాన్ అవలంబించిన వైఖరి కొంతవరకైనా ఇందుకు కారణం. ఇండియాకు చెందిన రావి, బియాస్, సట్లెజ్ నదుల నీటిలో విశేష భాగం ప్రస్తుతం పాకిస్తాన్ భూములకు పారుదల అవుతున్న కారణంగా ఇండియా తన నదీ జలాలను సొంత ప్రయోజనాలకు వినియోగించుకోడానికి కాని, ఆహార స్వయం సమృద్ధిని సాధించుకోడానికి కాని సాధ్యం కావడం లేదు. సమాధానం పొసగకుండా ఒక్కొక్క సంవత్సరం పాకిస్తాన్ కాలహరణం చేస్తున్న కొలది, అధికాహారోత్పత్తి సాధనకై ఇండియా సంకల్పించిన ప్రణాళికలు ఏ యేటి కా యేడు వెనకబడుతున్నాయి.

ఈ ఒక్క విషయంలోనే కాదు; కాల్వల నిర్మాణానికి తాను పెట్టుకోవలసిన ఖర్చు విషయంలో కూడా పాకిస్తాన్ పేచీ పెట్టుతున్నది. తాత్కాలికంగా ఇండియా పాకిస్తాన్‌కు సరఫరా చెయ్యడానికి అంగీకరించిన రవి, బియాస్, సట్లెజ్ నదీజలాలు ఉపసంహరించబడినప్పుడు, ఆ కొరత మేరకు కాల్వల నిర్మాణానికై పాకిస్తాన్ పెట్టుకోవలసిన ఖర్చును ఇండియా భరించడానికి అంగీకరించిన మాట నిజమే. అయితే, కాల్వల నిర్మాణానికి 40 లేదా 50 కోట్ల రూపాయలవరకు ఖర్చు కాగలదని ఇండియా అంచనా వెయ్యగా, 170 కోట్ల రూపాయలు ఇండియా తనకు చెల్లించుకోవలసిందని పాకిస్తాన్ వాదిస్తున్నది!

ఈ సందర్భంలో పాకిస్తాన్ వైఖరి "మెత్తని వాని చూచిన మొత్త బుద్ధి" అన్న సామెతను జ్ఞప్తికి తెస్తున్నది. సమాధానాన్ని, సామరస్యాన్ని ఆశించి ఇండియా పాకిస్తాన్‌ను తృప్తి పరచడానికి యత్నించిన కొద్దీ పాకిస్తాన్ తన కోరికలను మరింత పెంచుతున్నది. అందుచేత, ఇండియా తన షరతులను అసందిగ్ధంగా స్పష్టపరిచి, వాని అమలు విషయంలో పట్టుదల వహించడం అవసరం.

నదీ జలాల పంపిణీ విషయంలో ప్రపంచ బ్యాంకి నిర్ణయాన్ని పాకిస్తాన్ అంగీకరించిన పక్షంలోనే కాల్వల నిర్మాణానికి ఇండియా పాకిస్తాన్‌కు డబ్బు ఇవ్వడం సమస్య ఉదయించగలదనీ, అందుచే మొదట పాకిస్తాన్ ప్రపంచ బ్యాంకి నిర్ణయాన్ని అంగీకరించడం అవసరమనీ కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఇల్లిఫ్‌కు స్పష్టపరచడం సముచితం. కాల్వల నిర్మాణపు ఖర్చుల విషయంలోనైనా పాకిస్తాన్ కోరికలు సహేతుకమైనప్పుడే ఇండియా వానిని ఆమోదించగలదు.

లండన్‌లో నెహ్రూ కార్యక్రమం

లండన్, జూన్ 20—ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం జూన్ 25 వ తేదీ మంగళవారం సాయంత్రానికి స్టాక్‌హోం నుంచి విమానంలో లండన్‌కు వస్తున్నారు.

జూన్ 26 వ తేదీ సాయంత్రం శ్రీ నెహ్రూ బకింగ్‌హామ్ రాజభవనానికి వెళ్ళి ఎలిజబెత్ రాణిని సందర్శిస్తారు. ఆనాటి రాత్రి బ్రిటిష్ రాణి విండ్సర్ కోటలో కామన్వెల్త్ దేశాల ప్రధాన మంత్రులకు విందు చేస్తుంది.

జూన్ 27 వ తేదీని భారత ప్రధాని ఇండో—బ్రిటిష్ పార్లమెంటరీ వర్గంవారిని కలుసుకుంటారు. ఇండియా, బ్రిటన్‌ల మధ్య మైత్రిని పెంపొందించే నిమిత్తం బ్రిటిష్ పార్లమెంటు సభ్యులతో క్రిందటి ఏప్రిల్‌లో ఈ వర్గం ఏర్పడింది. ఈ వర్గానికి బ్రిటిష్ పార్లమెంటులోని కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు సర్ పాట్రిక్ స్పెన్స్ అధ్యక్షుడు. లేబర్ పార్టీ సభ్యుడు శ్రీ హెర్బర్ట్ మారిసన్ ఉపాధ్యక్షుడు.

జూలై 3 వ తేదీని ప్రధాని నెహ్రూ వెస్ట్‌మినిస్టర్ సెంట్రల్ హాలులో ఇండియా లీగ్ వారు ఏర్పాటుచేస్తున్న సమావేశంలో ఉపన్యసిస్తారు.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ జూలై 2 వ తేదీ రాత్రి తక్కిన కామన్‌వెల్త్ ప్రధానులకు విందు చేస్తున్నాడు.

ఆనాటి సాయంకాలం బ్రిటన్‌లోని ఇండియా హై కమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ భారత ప్రధాని గౌరవార్థం తోట విందుచేస్తారు.

జూలై 2 వ తేదీని బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖా మంత్రి లార్డ్ హోమ్ లంకాస్టర్ హౌస్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల గౌరవార్థం విందుచేస్తాడు.

శ్రీ నెహ్రూ జూలై 4 వ తేదీ ఉదయం ఇండియా హౌస్‌లో పత్రికా విలేకరుల సమావేశం జరుపుతారు. ఒక గంట తరువాత ఆయన భారత కార్మికుల సంఘం సభ్యులను కలుసుకుంటారు. ఆనాటి సాయంకాలం లండన్‌లోని కామన్‌వెల్త్ హై కమిషనర్ లందరు కలిసి కామన్‌వెల్త్ ప్రధానుల గౌరవార్థం గిల్డ్ హాలులో చేస్తున్న విందుకు హాజరవుతారు.

కామన్‌వెల్త్ ప్రధానుల కడపటి సమావేశం జూలై 5 వ తేదీ ఉదయం జరుగుతుంది. ఆనాటి సాయంకాలం శ్రీ నెహ్రూ ఇండియా హౌస్‌లో బ్రిటన్‌లోని భారతీయ విద్యార్థులను కలుసుకుంటారు.

ప్రధాని నెహ్రూ ఆదివారం గ్రామీణ ప్రాంతంలో గడుపుతారని తెలుస్తున్నది. ఆయన హాలెండ్‌లో పర్యటించడానికి జూలై 8 వ తేదీని లండన్‌నుంచి విమానంలో ఆమ్‌స్టర్‌డాంకు బయలుదేరి వెడతారు.

హైదరాబాద్, జూన్ 21—హైదరాబాదులోని నిర్మల్ సమీపంలో పనిచేస్తున్న దాదాపు వందమందికిపైగా కార్మికులు, అనేక యితర విషయాలతోపాటు తమ యూనియన్‌ను గుర్తించాలని, కరువు భత్యం చెల్లించాలని కోరుతూ పనులు మానివేశారు. చట్ట విరుద్ధంగా పరిశ్రమను మూసివేసి, కార్మికుల వేతనాలు తగ్గిస్తున్నారని కార్మికులు తమ మెమోరాండంలో ఆరోపించారు.



పండిట్ నెహ్రూ వెళ్ళిన తర్వాత ఆచార్య కృపలానీ కూడా యూరప్‌లో పర్యటన నిమిత్తం పయనమై వెళ్లారు.

కరాచీకి లక్ష టన్నుల అమెరికా ధాన్యం

ఒడంబడికకోసం పాక్ ఆర్థికమంత్రి పయనం

లండన్, జూన్ 21—వచ్చే సంవత్సరానికి పాకిస్తాన్‌కు కావలసిన 10 లక్షల టన్నుల అమెరికా గోధుమ, బియ్యం ఖరీదు ఒడంబడిక సంప్రతింపుల నిమిత్తం పాకిస్తాన్ ఆర్థికశాఖా మంత్రి శ్రీ అమ్జాద్ ఆలీ నేడు వాషింగ్టన్‌కు బయలుదేరాడు.

శ్రీ అమ్జాద్ ఆలీ పాకిస్తాన్ పునర్నిర్మాణం అభివృద్ధిని గురించి ప్రపంచ బ్యాంకి ప్రతినిధులతో చర్చలు జరుపుతారని కూడా అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

పాకిస్తాన్ ఈ ఆహారధాన్యం ఖరీదును తన కరెన్సీలోనే చెల్లించవచ్చునని ఆశిస్తున్నది. ఈ ఒడంబడిక ఈ సంవత్సరానికి కూడా ఒకటి ఉంది.

హైదరాబాద్, జూన్ 21—సింగ్‌గుప్త, సర్వదేశిక భాషాస్వతంత్ర సమితి అధ్యక్షుడు శ్రీ ఘనశ్యామ నే డిక్కడ మాట్లాడుతూ, చివరకు హిందీ భాషనైనా సరే, నేర్చుకు తీరాలనే నిర్బంధం చేయడానికి ఎవ్వరికీ అధికారం లేదన్నారు. ఏ భాష నేర్చుకోవాలనేది విద్యార్థుల, వారి తల్లిదండ్రుల స్వేచ్ఛకు వదిలిపెట్టాలన్నారు.

"హంగరీలో ఫాసిస్టు విప్లవ చర్యను కప్పిపుచ్చడమే సమితి నివేదిక ఆంతర్యం"

—మాస్కో రేడియో విమర్శ

లండన్, జూన్ 21—

హంగరీపై నివేదికను అందజేసిన మిత్రరాజ్యసమితి విచారణ సంఘం "ఏర్పాటే అక్రమ"మని, ఆ నివేదిక హంగరీలోని ఫాసిస్టు విప్లవోద్యమ నిర్వాహకులను కప్పిపుచ్చడానికే నిర్దేశించబడిందని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

ప్రజాభిమత వ్యతిరేకంగా విప్లవం నడిపి, వైఫల్యం పొందిన పక్షంనుంచి మాత్రమే సేకరించబడిన సాక్ష్యాన్ని ప్రకటించిన ఈ నివేదిక నిష్పాక్షికమైనదని చెల్లునా అని మాస్కో రేడియో ప్రశ్నించింది.

ఉత్తర అమెరికాను ఉద్దేశించి ఇంగ్లీషులో నివేదికపై వ్యాఖ్యానిస్తూ మాస్కో రేడియో ఇంకా ఈ విధంగా అన్నది:

"హంగరీలోని వాస్తవిక పరిస్థితికి సంబంధించిన వార్తను తెలుసుకొనడానికి మిత్రరాజ్య సమితి కార్యాలయోద్యోగులు యత్నించి వుంటే అది నాలకాలం క్రితమే వారికి లభించి వుండేది.

"హంగరీ ప్రభుత్వం చాలకాలంగా సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌ను తమ దేశానికి రావలసినదిగా ఆహ్వానిస్తూ వుంది. అయితే, శ్రీ హామర్ షెల్డ్ తన ప్రయాణాన్ని చాల రోజులుగా వాయిదావేస్తున్నాడని తెలుస్తూ వుంది.

"హంగరీలో జరిగినది ప్రతీఘాత విప్లవోద్యమం కాదని నిరూపించడానికే విచారణ సంఘం నివేదిక నిర్దేశించబడినట్లు కనిపిస్తుంది. ఇంతకు ప్రచురించబడిన దానినిబట్టి వారు కొత్త విషయాలను తెలుసుకొనడానికి ఏ ప్రయత్నం చెయ్యలేదనే తేటపడుతుంది.

"తమ నేరాలకు శిక్షించబడకుండా దేశం నుంచి పారిపోయిన వారు చెప్పినదే ఈ సాక్ష్యం. వీరిలో చాలా మంది రాబడి సోషలిస్టు దేశాలలో విద్రోహకర చర్యలకు అమెరికన్ కాంగ్రెస్ వేరేటా యించబడిన మొత్తమే అయినపుడు వీ రిచ్చే సాక్ష్యం తరహా ఎలా వుంటుందో వేరుగా చెప్పనగత్యం లేదు.

"డల్లెస్ నాయకత్వంలోని విదేశాంగ శాఖ, కేంద్ర రహస్య పరిశోధనలశాఖ ఏం చెప్పుతుందో అదే వీరు చెబుతారు.

'ఒక్క సంగతి, కేవలం ఒక్క పక్షం సాక్ష్యాన్ని మాత్రమే' అందులోను ప్రజాభిమత వ్యతిరేకంగా ప్రతీఘాత విప్లవ చర్యను జరిపి వైఫల్యం పొందిన పక్షం సాక్ష్యం మాత్రమే ప్రకటించిన నివేదిక నిష్పక్షమైనదని చెప్పగలమా?

"విదేశాంగ శాఖ ఆదేశంపై అక్రమంగా ఏర్పడ్డ మిత్రరాజ్యసమితి విచారణ సంఘం అంతర్జాతీయ వాతావరణాన్ని కలుషితం చేసే అభిప్రాయంతోనే, ఎవరో స్వయంగా కూశామంటున్నవారి సాక్ష్యాన్ని ప్రచారం చేస్తున్నది.

"ప్రపంచంలో ఏర్పడివున్న ఉద్రిక్తతను తొలగించడమే మిత్రరాజ్యసమితి అభిప్రాయమై వుంటే జాతీయకోశాగారంలోని ద్రవ్యాన్ని సోషలిస్టు దేశాలనుంచి పారిపోయినవారితో సాయుధ వర్గాలను ఏర్పాటుచెయ్యడానికి వినియోగించడం ఎంతవరకు న్యాయతః సమర్థనీయ మో దర్యాప్తుచేసి వుండాలి. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమైన యిటువంటి చర్యను మిత్రరాజ్యసమితి ఎందుకు గమనించదు? స్వతంత్ర రాజ్యాలలోని న్యాయబద్ధమైన ప్రభుత్వాలతో పోరాడడానికి తలపడిన విదేశీయులైన సాయుధ ముఠాలకు శిక్షణ నివ్వడం సమంజసమని అమెరికన్ నాయకులు ఏ విధంగా భావిస్తున్నారు? ఈ ప్రశ్నలన్నీ దర్యాప్తు చెయ్యబడవలసినవే.

"ఈ నివేదిక హంగరీలో ఫాసిస్టు విప్లవాన్ని ప్రేరేపించిన వారిని గురించి, వాషింగ్టన్‌లో వారిని సమర్థించిన వారిని గురించి కప్పిపుచ్చడానికే ఉద్దేశించబడింది. అయితే, నలుపును తెలుపుగ చెయ్యడం సంభవమా?"

హంగరీ ప్రభుత్వ విమర్శ

బుడాపెస్ట్, జూన్ 21—హంగరీపై మిత్రరాజ్య సమితి విచారణ సంఘం నివేదిక "రాజకీయ సాహసికులు, నేరస్థులు, దేశద్రోహులైన నిర్వాసితుల సాక్ష్యాల నుంచి రూపొందించబడిన "అబద్ధాల పుట్ట" అని హంగరియన్ ప్రభుత్వం నేడు అన్నది.

హంగరియన్ విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేస్తూ, విచారణ సంఘం నివేదిక తన ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యంగా హంగరీ పరిగణిస్తుందని, దాని అధికారాన్ని ఎప్పటికీ గుర్తించబోదనీ అన్నది.

విదేశాంగ శాఖ ఈ నివేదిక సారాంశం తప్పితే సాంతం యింతవరకు అందలేదని,

(మిగతా 8 వ కాలంలో)

పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

32 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జూన్ 22—బొంబాయి—పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్ ఇక్కడికి 70 మైళ్ల దూరంలో వున్న చాటా స్టేషన్‌లలో గూడ్సు రైలుతో ఢీకొన్నందున 32 మందికి గాయాలు తగిలినవని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

తెల్లవారే వేళ 4-48 గంటలకు సంభవించిన ప్రమాదంతో గాయపడిన వా రిద్దరు అతి ప్రమాదకరమైన స్థితిలోవున్నట్లు తెలుస్తున్నది.

ఎక్స్‌ప్రెస్ ఇంజన్, గూడ్సు ఇంజన్ కూడా పట్టాలు తొలగినవి.

ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ప్రయాణీకుల పెట్టె ఒకటి తుత్తునియలై పోయింది. మరొకటి కూడ నష్టమైంది.

ఈ ప్రమాదం సంగతి తెలియగానే రైల్వేల డిప్యూటీ మంత్రి షా నవాజ్ ఖాన్, రైల్వేబోర్డు అడిషనల్ సభ్యుడు, నార్తరన్ రైల్వే జనరల్ మానేజరు కలసి ప్రమాదం సంభవించిన ప్రాంతానికి వెళ్లారు.

ప్రమాదం సంభవించిన ప్రాంతానికి ఆగ్రా నుంచి ఒక రిలీఫ్ ట్రెయిన్ బయలుదేరి వెళ్లింది.

హైదరాబాద్, జూన్ 21—ఉస్మానియా యూనివర్శిటీలోని మెహబూబ్ కాలేజీలో సెన్సు సెక్షనులలో చేరడానికి అర్జీలు జూన్ 25 వ తేదీలోగా దాఖలు కావలసి వుంటుందని ప్రకటన జరిగింది.

ఇండియా తటస్థ వైఖరిపట్ల స్కాండినేవియన్ దేశాల హర్షం—ఆస్లోలో నెహ్రూ మంతనాలు

ఆస్లో, జూన్ 21—

భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడు నార్వేజియన్ ప్రభుత్వ నాయకులతో "ఉభయ దేశాలకు ఆందోళన కలిగిస్తున్న అంతర్జాతీయ సమస్యలను గురించి" ఒక గంటసేపు చర్చించినట్టు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి తెలియజేస్తున్నాడు.

ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులను తగ్గించడం పైనే ప్రధానంగా ఈ చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

కేరళలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి నార్వే చేసిన సహాయంపట్ల పండిట్ నెహ్రూ హర్షం ప్రకటించారట.

ఇండియా ప్రతినిధివర్గంలో ప్రధాని నెహ్రూ నార్వేలోని ఇండియా రాయబారి కచ్ మహారాజు, ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ—జనరల్ శ్రీ ఎస్. ఆర్. పిళ్లై వున్నారు.

నార్వే తరఫున నార్వే ప్రధాని, విదేశాంగ మంత్రి, వాణిజ్యమంత్రి, సాంఘిక వ్యవహారాల మంత్రి చర్చలలో పాల్గొన్నారు.

నేషనల్ అసెంబ్లీ భవనంలో ఈ సంభాషణలు జరిగిన పిమ్మట పండిట్ నెహ్రూకు అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ ఆస్కార్ టర్ప్ స్వాగత మిచ్చారు.

అసెంబ్లీ తరఫున శ్రీ టార్ప్ పండిట్ నెహ్రూకు "పర్వతప్రాంతమైన నార్వే" అనే గ్రంథం బహూకరించారు. అనంతరం భారత ప్రధానికి అసెంబ్లీహాల్ చూపించారు.

పండిట్ నెహ్రూ నేడు నార్వే నాయకులతో జరిపిన సంభాషణలు, అదివరలో కోపెన్‌హాగన్, హెల్సింకీలలో సాగిన చర్చల ధోరణిలోనే జరిగినట్టు అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

ప్రజాస్వామిక పద్ధతులలోనే ఉన్నత జీవన ప్రమాణాలను సాధించినందుకు ఉత్తర యూరోపియన్ దేశాలపట్ల పండిట్ నెహ్రూ హర్షం ప్రకటించారు.

ఎక్కువ సాధన సంపద గల యితర పాశ్చాత్య రాజ్యాలకంటె స్కాండినేవియన్ దేశాలు సాంఘిక రంగంలో ఎక్కువ అభివృద్ధి సాధించినందుకు ప్రధాని నెహ్రూ హర్షించారు.

ఈ ఉత్తర యూరప్ దేశాల నాయకులు ఇండియా విదేశాంగ విధానం ప్రధాన సూత్రాల పట్ల హర్షం ప్రకటించారు. వీటిలో రెండు దేశాలకు ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిలో సభ్యత్వ మున్నది. ఫిన్లండ్ మాత్రం దానిలో చేరలేదు.

తమ తమ ప్రత్యేక పరిస్థితులను బట్టి తాము ప్రాంతీయ రక్షణ కూటాలలో చేరినప్పటికీ యిటువంటి ఒడంబడికలకు దూరంగా వుంటూ కూడా ఇండియా నిర్వహించగల పాత్రను తాము గుర్తించామని డేనిష్, నార్వేజియన్ నాయకులు అవకాశ మున్నప్పుడల్లా చెబుతూ వచ్చారు. ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగించడంవల్ల కలిగే ప్రమాదం గురించి, ఆయుధ విసర్జన ఆవశ్యకతను గురించి వీరి అభిప్రాయాలు భారత ప్రధాని అభిప్రాయాలకు చాలా సన్నిహితంగా వున్నాయి.

ప్రజాస్వామిక వ్యవస్థను అంటిపెట్టుకొని వుంటూనే తనను తాను సముద్ధరించుకోడానికి ఇండియా సాగిస్తున్న కృషి చూచి వీరు ముగ్ధులైనారు. ఇనివరలో కంటె యికముందు ఈ ఉత్తర యూరోపియన్ దేశాలకు, ఇండియాకు మధ్య సన్నిహిత సంబంధ బాంధవ్యాలు నెలకొనగలవని వీరు ఆశాభావం ప్రకటించారు.

రాయిటర్ విలేకరి యింకా ఇలా తెలియజేస్తున్నాడు:—

"ఉభయ ప్రధానుల మధ్య జరిగిన సంభాషణలలో పెక్కు సమస్యలు చర్చించబడినవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ ఇండియా అభివృద్ధి గురించి, పంచవర్ష ప్రణాళిక ప్రధాన సూత్రాలను గురించి స్థూలంగా ఉల్లేఖించారు.

ఆయుధ విసర్జన గురించి చర్చించబడింది. లండన్‌లో ఈ సమస్యపై జరుగుతున్న సంభాషణల వల్ల ఈసారి సత్ఫలితాలు కలుగగలవని పండిట్ నెహ్రూ ఆశాభావం ప్రకటించారు.

ఇండియాకాని, నార్వేకాని ప్రత్యేక ప్రతిపాదనలు చేసినట్టు ఉల్లేఖించబడలేదు.

పశ్చిమ ఆసియా పరిస్థితి కూడా చర్చించబడిందని ఈ వర్గాలవారే తెలిపారు.

న్యూఢిల్లీ, జూన్ 20—1957—58 సంవత్సరకాలంలో విదేశాలలో విద్యాభ్యాసార్థం పూర్తి స్కాలర్ షిప్పులు ఇచ్చే భారత ప్రభుత్వ పథకం క్రింద, అమెరికాలో వైద్యం అభ్యసించడానికి శ్రీ సురాజ్ ప్రకాశ్ అహూజా ఎన్నిక అయ్యారు. ఈ పథకం క్రింద ఎన్నికలయిన 19 అభ్యర్థుల పేర్లు ఇంతకుముందే ప్రకటించారు.

రాజకీయ పక్షాలకు వాణిజ్యసంస్థల విరాళాలు

తగవని బొంబాయి హైకోర్టు సూచన

బొంబాయి, జూన్ 21

రాజకీయ పక్షాలకు విరాళా లివ్వడానికి కంపెనీలకు అవకాశ మివ్వడంలో అంతర్గతంగావున్న ప్రమాదాలు, అందులోను ప్రజాస్వామ్యం శైశవావస్థలోవున్న ఇండియావంటి దేశంలో సంభవించగల ప్రమాదాలను గురించి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా, న్యాయమూర్తి శ్రీ దేశాయిగార్లు నేడు కేంద్ర ప్రభుత్వాన్ని తమ తీర్పుద్వారా హెచ్చరించారు.

రాజకీయ పక్షాలకు కంపెనీలు విరాళా లివ్వడానికి సంబంధించిన విషయాలను కట్టుదిట్టం చేయడానికి వీలుగా పార్లమెంటు తగిన శాసనం చేయాలని కూడా వీరు సూచించారు. రాజకీయ పక్షాలకు హెచ్చు మొత్తాలను విరాళంగా యివ్వడానికి ముందు, అలా యివ్వదలుస్తున్న కంపెనీలు కోర్టు అనుమతిని పొందవలసి వుంటుందనే ఏర్పాటునైనా పార్లమెంటు కనీసంగా చేయాలన్నారు.

టాటా ఐరన్, స్టీల్ కంపెనీవారు, రాజకీయ పక్షాలకు ఒక షరతుమీద విరాళాలు యివ్వడానికి అనువుగా ఆ కంపెనీ అసోసియేషన్ మెమొరాండాన్ని సవరించడానికి అనుమతిస్తూ బొంబాయి హైకోర్టు జడ్జీలు పై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కంపెనీవారు ఏ రాజకీయ పక్షానికి కేదా, సంస్థకు ఎంతెంత మొత్తాలను విరాళంగా యిచ్చారో పూర్తి వివరాలతో కూడిన జాబితాను ప్రతి సంవత్సరం ఆఖరుకు కనీసం రెండు ప్రముఖ వార్తా పత్రికలలో, అందులోను ఒకటి బొంబాయి దానిలో ప్రచురించాలనే షరతు కూడా పెట్టారు.

ఈ కంపెనీ వాటాదార్లు ముగ్గురు తెచ్చిన అప్పీలు మీద హైకోర్టు వారు నే డీ తీర్పు చెప్పారు. దేశంలోని పరిశ్రమలను ముఖ్యంగా తమ పరిశ్రమకు ప్రయోజనకరమైన పద్ధతిలో వ్యవహరించగలదని కంపెనీ విశ్వసించే రాజకీయ పార్టీల నిధులకు విరాళా లివ్వడానికి అనువుగా కంపెనీ అసోసియేషన్ మెమొరాండం సవరణకు కంపెనీ తరఫున వచ్చిన అర్జీని ఆదిలో జస్టిస్ టెండూల్కర్ ఆమోదించాడు. దీనిపై కంపెనీ వాటాదార్లు ముగ్గురు అప్పీలు చేయగా, ఈ రోజున హైకోర్టువారు ఆ అప్పీలును కొట్టివేశారు.

ఈ అప్పీలు వ్యవహారాన్ని, కంపెనీ మెమొరాండం సవరణ సమస్యను బాధతో కూడిన హృదయంతోను, చింతిస్తున్న మనస్సుతోను తాము పరిశీలించినట్టుగా చెబుతూ న్యాయమూర్తులు యిలా వ్యాఖ్యానించారు:—

"ఈ దేశంలో ప్రజాస్వామ్యం శైశవావస్థలో వుంది. ఇది తగు రీతిని అభివృద్ధి చెందడానికి అనువుగా, దానిని చక్కగా పోషిస్తూ, పెంచుతూ జాగ్రత్తగా కాపాడుకుంటూ రావాలి. కనక అలాంటి ప్రజాస్వామ్యానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టగల ఎలాంటి ప్రతిపాదనైనా, తటపటాయిస్తూ మాత్రమే కాక, అగినన్ని అనుమానాలతో పరిశీలించాలి.

"ఏ ఒక్కరైనా ఏ రాజకీయ పక్షానికైనా డబ్బు పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నించడం వల్ల, ప్రజాస్వామ్యం తల్లివేరుకే దెబ్బ తగలగలదనే అభిప్రాయం ముందుగా తప్పక కలుగుతుంది.

"ప్రజాస్వామ్యంలో నిర్ణయాలను, ఫలితాలను ఆయా సమస్యల మంచి చెడ్డలను బట్టి కాక, చెల్లించిన డబ్బునుబట్టి ఆయా నిర్ణయాలు జరిగినపక్షంలో ప్రజాస్వామ్యం తలకిందులౌతుంది. ప్రజాస్వామ్యానికి సంబంధించిన హంగులు, పద్ధతులు యథాతథంగానే వున్నప్పటికీ, ప్రజాస్వామ్య సంస్థలకు ప్రాణప్రదమైన మూలశక్తి అంతర్ధానమై పోతుంది."

"కొన్ని యితర దేశాలలోని ప్రజాస్వామ్య పరిస్థితులబట్టి చూస్తే, ఆ దేశాల ప్రజాస్వామ్య సంస్థలు పనిచేయుచుంటలోను, అవి చేసే నిర్ణయాలలోను పెద్ద వ్యాపారులు, ధనికుల ప్రాబల్యంవల్ల ప్రజాస్వామ్యం ఎంతగా విచ్ఛిన్నమైనదో తెలియవస్తున్నది. కనక దేశంలోని రాజకీయవేత్తలకు, పౌరులకు మాత్రమే కాక, న్యాయస్థానాలకు కూడా, వానికి గల అధికారాల మేరకు, అక్రమమైన పలుకుబడి వోటరుమీద పడకుండా చేయడం, లేదా అలా చేయడాన్ని అవినీతిగా పరిగణించవలసిన బాధ్యత వుంది. వోటరు యొక్క, అతని ప్రతినిధియొక్క విచక్షణను రక్షించుకుంటూ వుండడంమాత్రమే కాక, ప్రపంచ దేశాల పరిస్థితులను, ప్రజాస్వామ్య సంస్థలు ప్రవర్ధమానం కావడాన్ని కూడా వీరు పరిగణించవలసి వుంటుంది.

"ఈ కాలంలో లక్షలకొలదిమంది వోటర్లున్నా పుంటున్నారు. పెద్దపెద్ద సంస్థలు, రాజకీయ పక్షాలు, ఆధునిక పద్ధతులలో ప్రచారాలకు హెచ్చుడబ్బు కావాలి. మామూలుగా ఈ సొమ్మును ఆయా పక్షాలు తమ సానుభూతిపరుల నుంచి, తమకు ఎలకరిచేవారినుంచి సేకరించుకుంటూ వుంటాయి. అయితే, డబ్బు గల పలుకుబడి పెరిగిపోయి... లను తీవ్రంగా అణచివే...

అయితే ఇలాంటి విషయాలలో న్యాయస్థానాలు రాజకీయమైన నైతిక

(మిగతా 1 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

అమెరికా కల్పించిన వార్తను ప్రచురించి కోసం కొన్ని అగ్రరాజ్యాల నుంచి విచారణ సంఘానికి ఒత్తిడి తగిలిందని, ప్రవాసంలోవున్న అన్నా కెల్లీ, బిలాకిరాలీ, ఒక సోషల్ డెమొక్రాట్ సాక్ష్యం నుంచి, సుమారుగా మరి మూడు రాజకీయ సాహసికులు దేశద్రోహులు చెప్పింది, నుంచి ఈ నివేదిక తయారు చెయ్యబడ్డదని విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొన్నది.

ఈ నివేదికలోని అంశాలను సమితి సభ్యత్వం గల రాజ్యాలు నమ్మవనే హంగరీ ఆశిస్తున్నదని, ఒకవేళ యిది సమితి జనరల్ అసెంబ్లీలో చర్చకు ప్రవేశపెట్టబడితే వక్షంలో తగువిధంగా హంగరీ సమాధానం చెప్పగలదనికూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

బుధవారంనాడు 21 రాజ్యాల సమావేశం

న్యూయార్క్, జూన్ 21—హంగరీ పరిస్థితి దర్యాప్తుకు విచారణ సంఘం నిర్ధారించిన అంశాల లోగడ తీర్మానం ప్రతిపాదించిన 21 రాజ్యాలు వచ్చే బుధవారంనాడు ప్రత్యేక సమావేశానికి హాజరు కావలసినదిగా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు నేటిరాత్రి ఆహ్వానించాయి.

హంగరీపై విచారణ సంఘం నివేదికను గురించి చర్చించడానికి 81 రాజ్యాల జనరల్ అసెంబ్లీ పునస్సమావేశం జరిగితే తాము "సంతోషించగల" మని అమెరికన్ ప్రతినిధివర్గం అన్నది.

ఆస్ట్రేలియా సూచన

కాన్‌బెర్రా, జూన్ 21—హంగరీపై నివేదికను గురించి చర్చించేనిమిత్తం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని త్వరలో జరిపించవలసినదిగా ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి శ్రీ రిచర్డ్ కేసీ నేడు అన్నాడు.

కార్మిక సంస్థ సభనుంచి రష్యన్ ప్రతినిధి 'వాకౌట్'

జెనీవా, జూన్ 20—నేటి అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో అమెరికన్ కార్మికుల ఫెడరేషన్, పారిశ్రామిక సంస్థల కాంగ్రెస్‌ల ప్రతినిధి శ్రీ జార్జి పి. డెలానీ నేడు ఉపన్యాసమిస్తూ హంగరీలో రష్యా 'అమానుష్య'త్వాన్ని గురించి విమర్శించినపుడు సోవియట్ శ్రీ అముజాన్ అయుష్పియన్ వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది.

సమావేశంలో యితర కమ్యూనిస్టు నిధులు కూర్చునే వున్నందున సోవియట్ వీధి అమెరికన్ ప్రతినిధి ప్రసంగంపట్ల గానే వెళ్లిపోయాడో లేదో స్పష్టంకాలేదు.

అమెరికన్ ప్రతినిధి ఉపన్యాసవేదిక యోగం చేశాడని హంగరీ ప్రతినిధి చాడు.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

తథాగతుని మహాభినిష్క్రమణం—నాగార్జునకొండ శిల్పం

నాగార్జునకొండ నిక్షేపం - బయల్పడిన విధానం

ఇక్ష్వాకుల నాటి సంగతులన్నీ ఈనాడు బయటపడుతున్నవి. నాగార్జున కొండవద్ద బౌద్ధారామాలు, విజయపురివద్ద వివిధ చారిత్రక చిహ్నాలు ఈనాడు విరివిగా బయటపడుతున్న వంటే అందుకు వోం ప్రథమం ఎవరు కారకులు? మన చరిత్రని మనం సమగ్రంగా నేడు తెలుసుకొనడానికి ప్రథమ సోపానా లనదగ్గ ఈ చిహ్నాలు వెల్లడవడానికి నిమిత్త మాత్రమైనా ఎవరు కారణభూతులు? ఎవరిని మనం అభినందించాలి?

ఇటీవల నేను నాగార్జున కొండకి యాత్ర వెళ్ళినప్పుడు ఈ ప్రశ్నలన్నీ నాలో రేకెత్తాయి. అక్కడ స్థలజ్ఞుల్నీ, స్థానిక చరిత్రని చెప్పగలవారిని కలుసుకొని ప్రశ్నించాను. మళ్ళా చెన్నపట్నం చేరుకొన్నాక వివిధ పుస్తకాలు చదివాను. మొదట నాలో రేకెత్తిన ప్రశ్నలకు సమాధానాలు సేకరించాను. ఆ వివరాల సంపుటీకరణమే ఈ వ్యాసం.

నాగార్జునకొండ గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలోని మాచెర్లకి సమీపాన ఉన్నది. అరవై నాలుగు గ్రామాల మాచెర్ల పరగణా సముతులు యావత్తూ ఒకనాడు రామిరాజు వీరభద్రరావు దేశాయిగారి కింద ఉండేవి. ఈ దేశాయిగారు ఒకానొక సూర్యగ్రహణంనాడు ఈ పరగణాని పుష్పగిరి పీఠాధిపతులైన శంకరాచార్యుల వారికి అగ్రహారంగా దానం ఇచ్చారు. ఇది మున్నూయేళ్ల యకరాలు ఉంటుందట. దానాన్ని స్వీకరించిన తరువాత పీఠాధిపతులు కొన్నాళ్ళకి కొన్ని భూముల్ని సర్వీసు ఈనాములుగా వృత్తుల వాళ్ళకి కేటాయించి, మిగతా భూముల్ని వ్యక్తులకు కౌలుకి ఇచ్చారు. ఈ పరగణాలో పుల్లారెడ్డిగూడెం అనేది చిన్న పల్లె. దీనికి అతి సమీపాన నాగార్జునకొండ ఉన్నది.

ఈ చుట్టుపక్కల పాలరాతి బొమ్మలు రకరకాల శిల్పాలు గ్రామస్థులకి కనబడుతూ ఉండేవి. అయితే, వాటి విలువ గాని, చారిత్రక ప్రాముఖ్యంగాని ఎవరూ గుర్తించలేదు. పైగా, ఈ పరిసర గ్రామాలలోని ఇల్లాళ్ళు ఈ రాళ్ళు ముగ్గు రాళ్ళుగా భావించి ఎన్నో విగ్రహాలను, శిల్పాలను పిండికొట్టి వాకిళ్ళ ముందు ముగ్గులు పెట్టేవారట.

పంధొమ్మిది వందల ఇరవయ్యో సంవత్సరం నాటికి ఈ ప్రదేశమంతా దుర్గమంగా ఉండేది. బయట ప్రపంచంతో అతి కొద్దిగా సంబంధాలు ఉండేవి. రాకపోకలు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకొన్నవి. గాడిదలమీద బరువులు వేసుకొని సాగితేనే గాని వ్యాపారం సాగేది కాదు.

మూడు పక్కల కొండలు, ఒక పక్క కృష్ణ నది పరివేష్టించిన ఈ లోయ అనాడు అపారమైన చిట్టడవి. దీనికి ఈశాన్య భాగాన పశువేముల రిజర్వు ఫారెస్టు కూడా ఉంది; చిరుత పులులకు స్థావరం. ఈ లోయకి మరొక పక్కన కర్నూలు జిల్లాలోని నల్లమల కొండలు చొచ్చుకొన్నాయి. ఆ చరియలలోనుండే పెద్ద పులులు అప్పుడప్పుడు ఈ ప్రాంతాలకి వచ్చి ఒకటి రెండు పశువుల్ని వేటాడి పోతూ ఉండేవి.

ఆనాటి అక్కడి జనాభాలో నిరక్షరాస్యులైన చెంచులు, లంబాడీలు హెచ్చుమంది. తదితరులు కూడా అంతంత మాత్రమే. నిజ దార సుతోదర పోషణార్థం జీవయాత్రలో నిత్యం సతమతమయ్యే వీళ్ళకి అక్కడి చారిత్రక ప్రాముఖ్యం తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు.

బయట ప్రపంచంలో విజృంభించి, ఆంధ్రలో కూడా విస్తరించిన నాగరికత ఈ ప్రాంతాలను ఆలస్యంగా నైనా చేరుకోలేదు. పరదేశ ప్రభువుల పాలనలోని మంచితనం కొంచెం కూడా ఇక్కడికి సోకలేదు. రైలుదారి, బస్సు సర్వీసు మొదలైనవి మాచెర్ల గ్రామంతో ఆఖరు. మాచెర్లనుండి నాగులవరం దాకానే బళ్ళు వెళ్ళేవి. అక్కడనుండి నాటు దారిని నాగార్జునకొండ వద్దకు ఆ రోజుల్లో వెళ్ళాలి. అయినా ఆలా వెళ్ళేవాళ్ళు కూడా ఆ రోజుల్లో అరుదు.

ఈ నాగులవరం నాగార్జునకొండకి నాలుగు మైళ్ళ దూరంలో ఉంది. ఈ వూరికి విద్యా సౌకర్యాలు ఎలాగో వచ్చాయి. పంధొమ్మిది వందల పంధొమ్మిదిలో ఇక్కడ లోకల్ బోర్డు వారు స్కూలు నడిపేవారు. పల్లెకు యిటూ అటూ కొన్ని మైళ్ళ పరిసరాలలో ఉండే పిల్లలు ఈ స్కూలులో తమ యిష్టం వొచ్చినప్పుడు చదువుకొనేవారు. ఆనాడు ఆ స్కూల్లో టీచరు పేరు సూరపరాజు వెంకటరామయ్య.

ఈయనకు దైవభక్తి హెచ్చు. దానికితోడు పాత తెలుగు శాసనాలు చదవడంలో ఆసక్తి జాస్తి. నాగార్జున కొండకి చుట్టుప్రక్కల నున్న గ్రామాలలో శాసనాల లభ్యతకి కొదవ ఏమిటి? అయితే చాలా శాసనాలు భూగర్భంలో ఉండేవి. అక్కడక్కడ చెల్లా చెదురుగా కొన్ని దొరికేవి.

ఈ వెంకటరామయ్యగారు శాసనాల కోసం గాలించేవారు. దొరికిన వాటిని శ్రద్ధగా చదవడానికి ప్రయత్నించేవారు. అర్థం చేసుకోడానికి పాటుపడేవారు. తనకు కనబడ్డ వాటిని యితరుల దృష్టికి తెచ్చేవారు. వాళ్ళ సహాయాన్ని అర్థించేవారు. పెద్దలకు వీటి గురించి అభిరుచి పుట్టేటట్టు కృషి చేసేవారు.

ఈయన తనంతటు తాను శాసనాలకోసం తిరగడమే కాక, ఎవరికైనా లటువంటివి కనిపిస్తే తనకు చెప్పమనేవారు. తన బడిలో చదువుకొనే చెంచు, లంబాడీ పిల్లలను కూడా హెచ్చరించేవాడు. వాళ్ళతో ''ఒరేయ్! ఎక్కడైనా బండమీద అక్షరాలుంటే నాతో తప్పకుండా చెప్పండిరా'' అని స్కూలు పిల్లలని పురమాయించేవారు.

ఒకనాడు ఒక లంబాడీ కుర్రవాడు వచ్చి ''పంతులుగారూ ఆడ వో బండమీద అచ్చరాలుండాయండీ'' అని చెప్పాడు. ''ఏద నాకు చూపించు'' అన్నాడు ఆయన.

నాగులవరానికి నాలుగు మైళ్ళ దూరాన ఉన్న ఒక దిబ్బ దగ్గరకు లంబాడీ కుర్రవాడు టీచరుని

శ్రీ ఆరుద్ర

తీసుకెళ్ళాడు. ఆ ప్రాంతాన్ని ఆ రోజుల్లో దుర్గం అని పిలిచేవారు. ఆ దిబ్బ గవళ్ళవాళ్ళ చేనులోని ఇటుకల దిబ్బ. దానిమీద రాళ్ళు రప్పలు, ఏనుగు పల్లేరు కాయలు, కంప మొదలైనవి గజిబిజిగా దట్టంగా ఉన్నవి.

ఆ దిబ్బమీద అడుగున్నర ఎత్తులో ఒక పాలరాతి స్తంభం కనబడింది. ఆ స్తంభంమీద ఏదో భాషలో అక్షరాల వంటి గీత లున్నాయి. అవి ఏ అక్షరాలో దగ్గరకు వెళ్ళి చూడడానికి కూడా ఆస్కారం లేదు. చుట్టూ రాళ్ళూ ముళ్ళూ ఉన్నవి.

సూరపరాజు వెంకటరామయ్యగారు అపక్కనే ఉన్న కొండవాడిని పిలిచి ఆ దిబ్బమీద ఉన్న కంప నంతా తీసి శుభ్రం చేయమన్నారు. ఆకొండవాడు తనకు ఒక ధోవతి కూలిగా అడిగాడు. ఈయన ఇచ్చాడు. వాడు మర్నాటికి శుభ్రం చేస్తా నన్నాడు.

ఆ నాటి తారీఖు 22 ఫిబ్రవరి 1920కొండవాడు శుభ్రం చేసిన దిబ్బమీదికి నిచ్చెన వేసుకొని ఎక్కి సూరపరాజు వెంకటరామయ్యగారు ''బండమీద అక్షరాలు'' చదివారు. ఏమీ బోధ పడలేదు. ఆ భాష మన భాష కాదు. అయినా, ఆయన తెలివిగా ఆ రాతనంతా ఒక కాగితంమీద యథాతథంగా రాసుకొన్నారు.

ఈ సంగతిని చుట్టుపక్కలవా ళ్ళందరికీ చెప్పాడు. ''ఈ దిబ్బకింద ఏదో దేవాలయం ఉండవచ్చు. మనం తవ్వించి చూద్దాం'' అని ఎందరికో చెప్పాడు. ఒక్కరూ అంతగా పట్టించుకోలేదు. అది ఒక్కడివల్ల అయ్యే పని కాదు.

పల్నాటి తాలూకా ముఖ్య పట్టణం గురజాల. అక్కడే తాలూకా ఉద్యోగు లందరూ ఉంటారు. సూరపరాజు వెంకటరామయ్య ఒక ఆదివారం నాడు గురజాల వెళ్ళారు. అప్పుడు స్కూళ్ళ ఇన్‌స్పెక్టరుగా బులుసు సత్యనారాయణ అనే ఆయన ఉండేవారు. వారి దర్శనం చేసుకొని వెంకటరామయ్య గవళ్ళవాళ్ళ చేలో ఉన్న స్తంభం గురించి చెప్పారు.

కుతూహలంతో విన్నారు గాని ఈ ఇన్‌స్పెక్టరు గారు ఆట్టే పట్టించుకో లేదు. ''ఎందుకొచ్చింది లెద్దూ, తరవాత చూద్దాం లెండి'' అని పూరుకొన్నారు. వీరికి ఈ శాసన స్తంభంలో ఆసక్తి జనించేలోగానే బదిలీ అయిపోయింది. సూరపరాజు వెంకటరామయ్యగారు పది నెలల నుంచీ పడుతున్న శ్రమ వృథా అయిపోయింది.

అయితే అదృష్టవశాత్తూ లింగముల్లు ధర్మపురి సెట్టిగారు అనే ఆయన ఆ ప్రాంతానికి డిప్యూటీ స్కూళ్ళ ఇన్‌స్పెక్టరుగా 1921 లో వచ్చారు. వీరిని కూడా వెంకటరామయ్యగారు కలుసుకొన్నారు. శాసన స్తంభం గురించి చెప్పారు. ధర్మపురి సెట్టిగారికి వెంటనే ఆసక్తి జనించింది. ''తప్పకుండా ఆ శాసనం ఏమిటో చూద్దాం, కొద్ది రోజుల్లో మీ వూరు వస్తా'' అన్నారు సెట్టిగారు.

చెప్పినట్టుగానే నాగులవరం వెళ్ళారు. అప్పటికే వెంకటరామయ్యగారు ఒక స్నేహితుణ్ణి అక్కడ సిద్ధం చేశారు. ఈయన పేరు పెల్లంకి పిచ్చయ్యగారు. ఆ పరిసర గ్రామం తుమ్మరకోడులో టీచరుగా ఉంటున్నారు. ఈయనకు ఫోటోలు తీయడం వచ్చు.

ఈ పెల్లంకి పిచ్చయ్యగారూ, వెంకటరామయ్యగారూ వెంట రాగా, ధర్మపురి సెట్టిగారు గవళ్ళవాళ్ళ చేనులోని ఇటుకల దిబ్బవద్దకు వెళ్ళారు. శాసన స్తంభం చూశారు. దానికి ఫోటోలు తీయించారు. శాసనానికి నకలు ఎత్తించారు. వీటిని మద్రాసులో ఉన్న శాసన పరిశోధకులకి పంపిస్తామని వెంకటరామయ్యగారికి చెప్పారు.

అధికారుల దృష్టిలోనికి తాను తీసుకొచ్చేనన్న సంతృప్తి వెంకటరామయ్యగారికి దక్కింది. నాగార్జున కొండదగ్గర శిల్పాలు లోకానికి వెల్లడి అవడానికి వీరు ఈ విధంగా ఇంతవరకు కారణభూతులు. ఇందుకు వీరు అంధ్రులకు చిరస్మరణీయులు.

(ఇప్పుడు ఈ వెంకటరామయ్యగారు మాచెర్లలో కాపుర ముంటున్నారు. వయస్సు అరవైమూడు సంవత్సరాలు. ఇద్దరు కుమారులున్నారు. వీరిద్దరికీ నాగార్జున కొండవద్ద ప్రస్తుతం సాగుతున్న త్రవ్వకాలలో పని దొరికింది గాని అ ఉద్యోగాలు నిలువలేదు. వెంకటరామయ్యగారికి ఆస్తి లేదు. చాలా నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఉదారులు చేతనైన సహాయం చేస్తే మంచిది.)

1921 లో లింగముల్లు ధర్మపురి సెట్టిగారు శాసనానికి తీయించిన ఫోటోలు ఎత్తించిన నకళ్ళు మద్రాసులో ఎవరికి చేరాయో, విజ్ఞులను కలుసుకొని వివరాలు సేకరించితేనేగాని తెలియదు. అయితే 1924 వ సంవత్సరంలోగాని ప్రభుత్వం వారి పురాతత్వ శాఖవారికి ఈ ప్రాంతంలో శాసనాలు వున్నట్టు రిపోర్టు రాలేదు. 1925—26 సంవత్సరపు పర్యటన కార్యక్రమంలో ఈ ప్రాంతాన్ని సందర్శించి దర్యాప్తు చేసి శాసనాలు సేకరించడానికి గాను పురాతత్వ శాఖవారు తమ తెలుగు అసిస్టెంటుని పంపించాలని 1924—25 లో నిర్ణయించారు.

ఈ తెలుగు అసిస్టెంటుగారి పేరు శ్రీ ఏ. రంగస్వామి సరస్వతి. (వీరిప్పుడు కీర్తిశేషులు) ఈయన 1926 మార్చి నెలలో గుంటూరు కృష్ణా జిల్లాలలోని అయిదు చెదురు గ్రామాలకు వెళ్ళి పరిశోధించారు. 32 శాసనాలు సేకరించారు. వాటిలో మూడు నాగార్జున కొండవద్దవి. ఆ శాసనాల ప్రాముఖ్యాన్ని వారు ఆనాడే గుర్తించారు. పెన్న పట్నం వెళ్ళారు.

1925—26 ల సంవత్సరపు నివేదికలో శాసనాల అసిస్టెంటు సూపరింటెండెంటుగారు ఇలా రాశారు. ''గుంటూరు జిల్లా లోని నాగార్జున కొండవద్ద మా తెలుగు అసిస్టెంటుగారు సేకరించిన మూడు బ్రాహ్మీ లిపి శాసనాలు ఈ సంవత్సరపు ప్రప్రముఖ ''డిస్కవరీ.'' ఈ కొండ సానువులో సహజ గుహ ఒకటి ఉంది. దీనిని సిద్ధుల సరి అంటారు. ఇక్కడ రెండు యక్షి విగ్రహాలు దొరికాయి. ఒకటి విరిగిపోయిన స్థితిలో ఉంది. విష్ణు అలయంవద్ద తలలేని బుద్ధ విగ్రహం, ముత్యాలమ్మ గుడి ముందర భాగంలో బుద్ధుని జీవితంలోని ఒక సన్నివేశాన్ని చిత్రించే శిలా శిల్పం దొరికాయి. అవి దొరకడంవల్ల చేసిన భోగట్టాల మూలంగా మూడు పెద్ద ఇటుక దిబ్బలు, గ్రామంలోని వివిధ ప్రాంతాలలో కనబడ్డాయి. ఈ యిటుక దిబ్బలు బౌద్ధ స్తూపాలకు గుర్తు. వాటివద్ద పాలరాతి స్తంభాలు కనబడ్డాయి. ఇవి కొన్ని ఒరుగ్గా ఉన్నవి. కొన్ని పడిపోతూ ఉన్నవి. ఇంకా ఇటువంటివి చాలా ఈ ప్రాంతాల్లో చెల్లా చెదురుగా ఉన్నట్లు తెలుస్తోంది. నదికి అద్దరిని (నైజాంలో) కూడా అనేకం ఉన్నట్టు వినికిడి. ఈ ప్రాంతాలలో త్రవ్వకాలు మొదలెడితే విలువైన ఫలితాలు తప్పకుండా లభ్యమవుతాయి.''

ఈ విధంగా వార్షిక నివేదికలో అధికారులు వ్రాసినా 1926—27 సంవత్సరపు పర్యటనకార్యక్రమంలోగాని ఈ ప్రాంతాన్ని వాళ్ళు చేర్చుకొన లేదు. అయితే ఆ సంవత్సరం కూడా అధికార శాసన పరిశోధకులూ, పురాతత్వ శాఖ తాలూకు తదితరులు నాగార్జున కొండవద్ద తమ దృష్టిని కేంద్రీకరించకపోలేదు. సంపూర్ణమైన పరిశోధన చేశారు. 1926—27 వ సంవత్సరపు నివేదికలో సుదీర్ఘంగా ఈ పరిశోధనల ఫలితాలు గురించి వ్రాశారు.

అయితే ఈలోపున నాగార్జున కొండవద్ద రకరకాలుగా రసవంతమైన సంఘటనలు జరిగాయి. ఈ ప్రాంతపు ప్రాముఖ్యం ప్రజల దృష్టిలోకి రావడానికి ఈ సంఘటనలే ప్రబల కారణం.

శిల్పాల బందిపోటు

నాగార్జున కొండవద్ద బౌద్ధ శిల్పాలు, పురాతన శాసనాలూ ఉన్నవని మద్రాసులోని అధికారులకు 1924 లో ఎలా తెలిసిందో, అలాగే పుదుచ్చేరిలో ఉన్న ఫ్రెంచి వాళ్ళకి కూడా తెలిసింది. వీళ్ళలో ప్రముఖుడు, ప్రఖ్యాత చరిత్రకారుడు డాక్టర్ జూవో డూబ్రియల్. ఈయన అంతకు ముందు ఆంధ్రదేశంలో విస్తారంగా పర్యటించాడు. క్రిందటి శతాబ్దంలో మనవాళ్ళ దుస్తులు, వస్తువులు, అలంకార సామగ్రి, ఆభరణాలు, ఆయుధాలు మొదలైనవి ఎన్నో సేకరించాడు. అపురూప శిల్పాలు ఖరీదు చేసికొన్నాడు. ఘంటసాలవద్ద దొరికిన బౌద్ధ శిల్పాలను ఒక్కొక్కటి నాలుగయిదు వందల రూపాయలు ఇచ్చి కొన్నాడు. పాండుచేరీ పట్టుకుపోయాడు.

ఈ డూబ్రియల్ దొర దక్కన్ ప్రాచీన చరిత్ర రచించాడు. అందులో ఆంధ్రుల ప్రాచీన రాజవంశాల గురించి, నాగార్జునకొండవద్ద శాసనాలు దొరికి చాలా విషయాలు చరిత్రకారులకి లభించడానికి ముందే 1920 లో వ్రాశాడు. అది ఎంత కొద్దిగా ఉంటేనేం, అదే ఆ రోజుల్లో ఘనం.

ఘంటశాల బౌద్ధ శిల్పాలను డూబ్రియల్ దొర పుదుచ్చేరికి తరలించుకు వెళ్ళాక, అక్కడి ఫ్రెంచివాళ్ళు చాలామంది అలాగే ఆంధ్రదేశంలోని శిల్ప సంపదనంతా చేజిక్కించుకోవాలని ప్రయత్నించారు. అప్పుడే వెలుగులోకి వస్తున్న నాగార్జునకొండవద్దకు తమ ఏజెంట్లని పంపించారు. శిల్పాలను సేకరించ మన్నారు. డబ్బిచ్చి కొనమన్నారు. అవసరమైతే ఎత్తుకు రమ్మన్నారు.

ఈ వచ్చిన ఫ్రెంచివాళ్ళ ఏజెంట్లకూ డూబ్రియల్ దొరకూ ఏ మాత్రం సంబంధం లేదని మన ప్రఖ్యాత ఆంధ్ర చరిత్రకారులు ఒకరు నాతో చెప్పారు. ఆ రోజుల్లో ఏ ఫ్రెంచివాడు శిల్పాలకోసం వచ్చినా ప్రజలు డూబ్రియల్ అనే పొరపడేవారట.

మన ప్రభుత్వాధికారులు జల్దుకొని, మేలుకొని నాగార్జునకొండవద్ద త్రవ్వకాలు మొదలెట్టడానికి ముందే ఫ్రెంచివాళ్ళ ఏజెంటులు అక్కడికి వెళ్ళారు. మొదట మాచెర్ల గ్రామానికి వచ్చి అక్కడి స్థానికుల పరిచయం చేసుకొని వాళ్ళ సహాయంతో నాగార్జునకొండవద్దకు వెళ్ళారు. అక్కడి పుల్లారెడ్డిగూడెంలో మకాం చేశారు.

అలా బసచేసిన ఒక ఏజెంటు గ్రామస్థుల నందరినీ పిలిపించాడు. పాలరాతి విగ్రహం గాని, చెక్కడం గాని, పలక గాని ఫలానాచోట ఉందని చెప్పిన ప్రతి ఒక్కడికి పది రూపాయల నోటు చొప్పున యిచ్చాడు. ఎంద రెందరో శిల్పాలు దొరికే ప్రదేశాలు చూపెట్టారు. వాటి నన్నిటిని ఏజెంటు సేకరించాడు.

అలా సేకరించిన శిల్పాలన్నీ ఒక మంచం అంత పొడుగు ఉంటాయి. (మాచెర్ల పరగణాలో మంచం పొడుగు ఏడు జానలు) ఈ బరువు నంతటినీ అరవైమంది కూలీల నుపయోగించి ఒక్కొక్కడికీ రూపాయి కూలి యిచ్చి మాచెర్లకి తీసుకుపోయాడు ఏజెంటు.

ఇలా ఎన్నిసార్లు ఫ్రెంచివాళ్ళ ఏజెంట్లు ఎత్తుకుపోయారో గాని కొన్ని శిల్పాలు పారిస్‌లోని మ్యూజియం చేరుకున్నాయి. 1930 వ [illegible] 3 తారీఖున ''హిందూ'' సచిత్ర వార పత్రికలో చరిత్రకారుడు కె. ఆర్. సుబ్రహ్మణ్యంగారు వ్రాస్తూ, పారిస్ ''గైమె'' మ్యూజియం తాలూకు సూపరింటెండెంటు ఆ ప్రదర్శన శాలలో నాగార్జున శిల్పాలు ఉన్నట్టు అతనకు తెలియజేశారని ప్రకటించారు. వీటిని తాము ప్రత్యక్షంగా పారిస్ వెళ్ళినప్పుడు చూశామని మిత్రులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావుగారు చెప్పారు.

మన నాగార్జున శిల్పాలు ఒక్క పారిస్ నగరానికే కాక అమెరికాకు కూడా చేరుకొన్నాయి. ఇటీవల బుద్ధ జయంతిని పురస్కరించుకొని మన ప్రభుత్వం వారు నిర్వహించిన చిత్ర ప్రదర్శనంలో వివిధ దేశాలలోని బౌద్ధ శిల్పాల జాబితా ఒకటి ప్రకటించారు. అందులో న్యూయార్క్‌లోని ''మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్సు'' అనే ప్రదర్శన శాలలో నాగార్జున శిలా శిల్పమైన ''మార చాంచల్యం, మహాభినిష్క్రమణం'' పేర్కొన్నారు.

మొత్తంమీద ఏమైతేనేం, 1927 లో మన ప్రభుత్వంవారు త్రవ్వకాలకై పని మొదలెట్టడానికి ముందే అనేక శిల్పాలు పరదేశాలు పట్టాయి. సాహసమున్న విదేశీయులు, వాళ్ళ ఏజెంట్లు ఆ దుర్గమ ప్రదేశానికి వ్యయ ప్రయాసల కోర్చి వెళ్ళారు. డబ్బుకోసం మన వాళ్ళు వాటిని రహస్యంగానో బహిరంగంగానో అమ్మారు.

అయితే మొట్ట మొదటిసారి పరాసువాళ్ళ ఏజెంటు పుల్లారెడ్డిగూడెం వచ్చి శిల్పాలను తీసుకుపోయిన తరువాత ఆ గ్రామంలో ఉండే ద్వంద్వోద్యోగి (మునసబు కరణాల పనులను రెండింటినీ చేసే వ్యక్తి) ''ఎవరో ఇక్కడకు వచ్చారు. ఈ ప్రాంతాలలో ఉండే పాలరాతి విగ్రహాలను సేకరించి, కొనుక్కొని పట్టుకుపోయారు.'' అని ప్రభుత్వానికి రిపోర్టు వ్రాశారట. ఈద్వంద్వోద్యోగి పేరు వెంకయ్యగారు.

ఈయన మరెవరో కాదు. మొట్ట మొదటి సారిగా గవళ్ళవాళ్ళ చేలోనున్న ఇటుక దిబ్బనీ దాని మీద ''అచ్చరాలున్న బండ''నీ చూసి దాన్ని గురించి ధర్మపురి సెట్టిగారికి తెలియజేసిన సూరపరాజు వెంకటరామయ్యగారి తండ్రిగారే! వాస్తవానికి సూరపరాజువారి వంశం తరతరాలుగా ఆ ప్రాంతానికి దేశ పాండ్యాలు. తరువాత ద్వంద్వోద్యోగులు. ఆదిలో రామరాజు వీరభద్ర దేశాయిగారు మాచెర్ల పరగణాని దానం ఇచ్చినప్పుడు సూరపరాజు వెంకటరామయ్య, పట్టాభిరాముడు అనే ఇద్దరు అన్న దమ్ములు సంతకం పెట్టారట.

1927 వ సంవత్సరంలో మరొకసారి ఫ్రెంచి వాళ్ళ ఏజెంటు నాగార్జున కొండవద్దకు వచ్చాడు. శిల్పాలను సేకరించాడు. వాటిని మాచెర్లకు తీసుకువెళ్ళాడు. రైలు కోసం ఎదురు చూస్తున్నాడు.

అంతలో అదృష్టవశాత్తూ ఒక సంఘటన జరిగింది. దాని మూలంగానే ఈ ప్రాంతాలలో ఈ శిల్పాల గురించి బ్రహ్మాండమైన ఆందోళన, అభిలాష, ఆసక్తి, ఉత్తరోత్తరా ఇనుమడించాయి. ఆ సంఘటనవల్లనే మన శిల్పాలు కొన్ని కాకపోతే కొన్నయినా మనకు దక్కాయి. పరదేశాలకే కాక, ఇండియాలోని యితర ప్రాంతాలకు కూడా ఈ శిల్పాలు తరువాత తరలిపోకుండా ఆగడానికి ఆదిలో జరిగిన ఆ సంఘటనే మూల కారణం.

మాచెర్లకి ప్రక్కన [illegible] అనే ఏరు పారుతున్నది. దీనినే చంద్రభాగ అని కూడా పిలుస్తారని తెలుస్తోంది. ఆ పూరిలోని ఉద్యోగస్థులు, ధనికులు, సంస్కారులు సాయంకాలం వేళ నదీ తీరాన పోతూ ఉంటారు.

ప్రఖ్యాత ఆంధ్ర చిత్రకారులు, ప్రాచీన వాస్తువ్యులు శ్రీ గుర్రం మల్లయ్యగారు కూడా 1927 వ సంవత్సరంలో ఆనాడు సాయంకాలం పూట షికారుకి బయలుదేరారు. అప్పటి వరకూ వారప్పుడు మాచెర్లలో ఉన్నారు. అది దసరా సెలవు రోజులు. మల్లయ్యగారు ఆ కాలంలో కలకత్తాలో ఉన్న ''ఇండియన్ సొసైటీ ఫర్ ఓరియంటల్ ఆర్ట్సు'' అనే సంస్థలో ఉంటున్నారు. మనకి సంక్రాంతి ఎంత ముఖ్యమైన పండుగో, బెంగాలీవాళ్ళకి దసరా అంత ముఖ్యమైన పండుగ కాబట్టి సెలవులు దొరికాయి మల్లయ్యగారు స్వగ్రామం వచ్చారు.

ఆయన ఆ సాయంకాలం షికారు వెళుతూ వుండగా, చంద్రవంక తీరాన చెట్టుకిందనున్న పాలరాతి శిల్పాలను, విగ్రహాలను చూశారు. అది బౌద్ధ శిల్పం అని వారు వెంటనే కనిపెట్టారు. కలకత్తాలో ఉన్న ఆర్టు సంపుటాలని వారు అప్పటికే కూలంకషంగా పఠించి ఉండడంవల్ల వీటి ప్రాశస్త్యం, విలువ తెలుసుకొన్నారు. ఈ శిల్పాలు గాంధార, అమరావతీ సంస్కృతులకి దగ్గరిలో ఉన్నవని పోల్చుకొన్నారు.

శిల్పాల పక్కనే చెట్టుకిందనున్న ఫ్రెంచి ఏజెంటుని మల్లయ్యగారు ప్రశ్నించారు. ఈ శిల్పాలు ఎక్కడివి? మీ రెవరు? వీటిని ఎక్కడికి తీసుకెళుతున్నారు? ఎవరి అనుమతైనా తీసుకొన్నారా?—అని వివిధ ప్రశ్నలు వేశారు.

ఆ ఫ్రెంచి ఏజెంటు తనకు పెర్మిషన్ ఉందని చెప్పాడు. అయితే మల్లయ్యగారు అంతమాత్రాన సంతృప్తి చెందలేదు. ఇటువంటి శిల్పాలను సేకరించడానికి ప్రభుత్వంవారి పురాతత్వశాఖ వ్యక్తులకు అనుమతి ఇవ్వదని వారికి తెలుసు. అందుచేత మరీ గుచ్చి గుచ్చి ప్రశ్నించారు. ఏజెంటు సంతృప్తికరంగా సమాధానాలు ఇవ్వలేదు.

వెంటనే మల్లయ్యగారు ఆ వూళ్ళో అప్పుడు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుగా ఉంటున్న సుదర్శనరావుగారి వద్దకువెళ్ళి రిపోర్టు ఇచ్చారు. ఆయన చర్య తీసుకొంటానని చెప్పారు.

మల్లయ్యగారు అంతతో వూరుకొనక తాసీల్దారుగారికి కూడా ఈ విషయం చెప్పారు. ఈ విలువగలకళాఖండాలనిపాండిచేరికి పట్టుకుపోతున్నారనీ, అక్కడనుండి సీమ మార్కెట్టులో వేలకొద్ది రూపాయలకు అమ్ముకొంటారని చెప్పారు. పాశ్చాత్య దేశాలలో యిటువంటి కళాఖండాల వ్యాపారం జోరుగా వుంటుందని, అపురూపమైన అనాది శిల్పాలను ఎంత డబ్బయినా యిచ్చి కొనుక్కొనేవా ళ్ళున్నారనీ, మనదేశ శిల్ప సంపదపరుల పాలవరాదని మల్లయ్యగారు అధికారులకి తెలియజేశారు.

స్థానిక ఉద్యోగులు ఏమరు అలక్ష్యం చేశారో గానిమర్నాడు ఆ శిల్పాలు చెట్టుకింద లేవు. ఫ్రెంచి ఏజెంటు అంతకన్నా లేడు. మల్లయ్యగారు నిర్ఘాంత పోయారు. వాకబు చేయగా తెలిసింది ఆ రాత్రికి రాత్రే బళ్ళు కట్టించుకొని ఫ్రెంచి ఏజెంటు శిల్పాలతో వెళ్ళిపోయాడని. మల్లయ్యగారు వాపోయారు. కొందరు స్థానిక అధికారులు ''పోనీలెండి, అవి ఏవో బొమ్మలు. మన పరగణాలో చాలా ఉన్నవి. ఇవి ఎత్తుకుపోతే మన కొచ్చిన లోటేమిటి?'' అన్నారట.

మల్లయ్యగారికి కళ్లనీళ్ళు తిరిగాయి. ఒళ్లు జలదరించింది. ఉడుకెత్తింది. ఆవేశం వచ్చింది. వెంటనే నాగం పుట్లపల్లిగారు, ఇల్లిందల వెంకటశివయ్యగారు మొదలైన ప్రముఖులతో ఒక సభ సమావేశపరచి ఈ శిల్పాల గురించి తెలియచేశారు. వాటిని కాపాడుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సెలవులు అయిపోయాయి కనుక తాము కలకత్తా వెళ్ళిపోతున్నారు కాబట్టి ఉమ తాలూకాలోని కళాఖండాలను రక్షించుకొని, ఆంధ్రదేశపు హద్దులను దాటి ఆ అపూర్వ శిల్పాలు పోకుండా చూడమని వారందరికి ప్రబోధించారు. మల్లయ్యగారు చెప్పిన దంతా విన్నాక వా రందరూ తమ కర్తవ్యాన్ని గుర్తించారు. ముందు ముందు తగు జాగ్రత్తలు తీసుకొంటామని మల్లయ్యగారికి హామీ ఇచ్చారు. ఆయన కలకత్తా వెళ్ళిపోయారు.

మల్లయ్యగారి ప్రబోధం ఆ చుట్టుప్రక్కల బాగా వ్యాపించింది. అందుచేతనే ఒక నెల తరువాత ఆ ఫ్రెంచి ఏజెంటు మళ్ళా వచ్చినప్పుడు ప్రజలు మేలుకొని అతడి ఆటలు సాగనివ్వలేదు.

ఈసారి ఈ ఏజెంటు నాగార్జునకొండ వద్దకు రాలేదు. ఆ తాలూకాలోనే ఉన్న రెంటచింతలకు నాలుగుమైళ్ల దూరంలోగల గోలి గ్రామం వద్దకు వెళ్లాడు. అక్కడ ఒక అలంకృత స్తూపం ఉంది. ఆ శిల్పాలను తీసుకొని ఈ ఏజెంటు పోతూవుండగా స్థానిక ప్రముఖులు వందలాది ప్రజలతో అడ్డగించి ఆపు చేశారు. పడుగురాళ్లలో ఉన్న జిల్లా కలక్టరుకి రిపోర్టు ఇచ్చారు. కలకత్తాలో ఉన్న మల్లయ్యగారికి జాబు వ్రాసి తెలియచేశారు.

వెంటనే మల్లయ్యగారు బెంగాలులో ఆందోళన ప్రారంభించారు. విశ్వ విఖ్యాతి పొందిన శ్రీ అవనీంద్రనాథ ఠాకూరుగారికి శ్రీ వో. ఆర్. గంగూలీ గారికి ఈ బౌద్ధ శిల్పాల బందిపోటును గురించి చెప్పారు. ఈ ప్రముఖులు వెంటనే ఢిల్లీలోవున్న పురాతత్వ శాఖడైరక్టరు జనరల్‌గారికి అధికారంగా, అనధికారంగా ఉత్తరాలు రాశారు. చర్య తీసుకోమని ప్రార్థించారు.

అయితే ఈ ఉత్తరాలు రాసేలోగా అడ్డగించి ఆపుచేసిన శిల్పాలు ఆంధ్రదేశాన్ని దాటి వెళ్ళిపోయాయి. ఎలాగంటే, వాటిని ఆపు చేశాక ఆ గ్రామస్థులు ఆ శిల్పాలను ఒక మిద్దె ఇంటిలో ఉంచి గోడలు పెట్టి బిగించారు. వాటిని ఆరాధించడానికి అనువైన చోటనే పెట్టారు. అయితే ఆ స్థలాన్ని గుర్తు ఉంచుకొని, ఒక రాత్రికి రాత్రి ఫ్రెంచి ఏజెంటు అద్దె కారులో వచ్చాడు. గడ్డపారలు గునపాలు తీసుకొని వచ్చి పెళ్లగించుకొని ఆ శిల్పాలను పట్టుకొని పోయాడు.

ఈ వైనం విన్నాక ప్రజలలో మరింత పట్టుదల పెరిగింది. ఏమైనా సరే ఈ కళా ఖండాలను రక్షించుకోవాలని నిర్ణయించుకొన్నారు. ఫ్రెంచివాడిచ్చే డబ్బుకు ఆశపడి అపూర్వ శిల్పాలను దొంగతనంగా అమ్ముకునే ద్రోహులను పట్టుకొని ప్రభుత్వానికి పట్టి యివ్వడం మొదలెట్టారు.

మాచెర్ల గ్రామంలో రెండు దేవాలయాలున్నవి. ఒకటి చెన్నకేశవ స్వామిది. రెండవది వీరభద్రేశ్వరస్వామిది. ఈ రెండు దేవాలయాల నడుమ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఒకటి చాలా శిథిలావస్థలో ఉంది. స్తంభాలు గోడలు అన్నీ పడిపోయి భూగర్భంలో కప్పబడిపోయాయి. అయినా, ఒక శిలా ద్వారం మటుకు ఇప్పటికీ రెండు ముక్కలుగా విరిగి కనబడుతూ ఉంది. ఇది హొయసళ బాణీలో ఉన్న అతి చక్కని శిల్పం. ప్రతిఅంగుళం నగిషీ చెక్కారు. ఆకుపచ్చ రంగులో ముద్దుల మూట కడుతూ కన్నుల పండుగ చేస్తూ ఉంటోంది. ఈ శిలాద్వారం యొక్క రెండు స్తంభాలనీ ఫ్రెంచి ఏజెంటు బేరమాడాడట. ఒక్కొక్కదానికి పదిహేను వందలు ఇస్తానని ఆశ పెట్టాడట. అయినా ''వాటిని ప్రాణం పోయినా

(మిగతా 7 వ పేజీలో)

ఒక రోడ్డు ఎంతదూరం చేరగలదు ?

అది తిన్నగా భవిష్యత్తులోనికి చేరగలదు .... అది ఒంటరి పాటును నిర్మూలింప గలదు.... అది చొరవీలుగాని ప్రదేశమున ప్రవేశింపగలదు... అది పొదుపును వృద్ధి జేయగలదు. కాని ఆధునిక రోడ్డు నూనె లేకుండా దూర ప్రాంతము చేరజాలదు! శక్తి నిర్మాణక యంత్రములకు నూనె; రోడ్డు పైపూతకు తారు; బస్సులు, ట్రక్కులు, కార్లకు, ప్యూయెల్సున్ను లూబ్రికెంట్లున్ను. విశాఖపట్నంలో నిర్మాణం పూర్తి కావచ్చినట్టి కాల్‌టెక్స్ రిఫైనరీ, భారతదేశమునకు శ్రేష్ఠమైన కాల్‌టెక్స్ పెట్రోలియమ్ ఉత్పత్తులను సమకూర్చుట వల్ల ప్రయాణ సౌకర్యముల అభివృద్ధియందు ముఖ్యకార్యసాధనను నిర్వహించును.

నూనె అభివృద్ధికి జీవ ప్రవాహము



కాల్‌టెక్స్ పెట్రోలియమ్ (ప్రాడక్ట్స్)

తారాబలం-చంద్రబలం

1957 జూన్ 23 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 29 వ తేదీ శనివారంవరకు.

గ్రహస్థితి:

మేషంలో కేతువు, బుధుడు 25 వ తేదీ సాయంత్రంవరకు వృషభంలో, తరువాత మిథునంలో. మిథునంలో సూర్యుడు, శుక్రుడు 26 వ తేదీ ఉదయంవరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో, కర్కాటకంలో కుజుడు, కన్యలో గురువు, తులలో రాహువు, వృశ్చికంలో శని, చంద్రుడు మేష, వృషభ, మిథున, కర్కాటకాలలో.

* * * *

బంగారు ధర, 26, 27, 28 తేదీలలో తగ్గి ఉండి 29 వ పెరిగే సూచన లున్నవి.

వేరుశనగ పప్పు, నూనె ధరలు 25, 26 తేదీలలో మందీగా ఉండవచ్చు.

మేషం: [అశ్విని, భరణి కృత్తిక 1 వ పా.]

ఈ వారం డబ్బు యిబ్బందులు ఎక్కువ అయ్యే సూచనలు కనబడుతున్నవి. గత వారం మీ యింట్లో లేని వ్యక్తులు కొందరు యీ వారం మీ యింటికి వస్తారు. ఉన్నవారిలో కొందరు వెళ్ళిపోవటం కూడా జరుగుతుంది ఈ రెండు రీతులలోను మీరు డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుంది. గత నాలంవరకు మొండిగా నిలిచిపోయివున్న లౌకిక వ్యవహారాలలో యీవారం సంచలనం వస్తుంది. ఈ సంబంధంలో ప్రజ్ఞావంతులయిన పెద్ద మనుష్యులు కొందరు సహాయం చేస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 27, 28 తేదీలలో ప్రయాణాలు, అనారోగ్యం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం బాగా యోగదాయకంగా వుంటుంది. ఈ సమయంలో మీరు కొంత ఒర్పుతో మెలగవలసిన లవసరం వుంది. ఎన్నాళ్ళనుంచో ప్రయత్నించి సుముఖతకు రాని పెద్ద ప్రయత్నాలు కొన్ని ఈ వారంలో అకస్మాత్తుగా కలిసి వచ్చే అవకాశా లున్నవి. ఈ పరిస్థితులలో మీరు వినుగుపడి, పెడమొగం పెట్టితే పశ్చాత్తాప పడవలసి రావచ్చు. లౌకిక వ్యవహారాలలో ఈ వారం బాగా జయప్రదంగా వుంటుంది. అధికారులు మొదలయిన వారు చాలా సహాయం చేస్తారు. పదిమందివల్ల ఆదరాభిమానాలు పొందగలుగుతారు. పిల్లల శుభ కార్యాల సంబంధంలో అశాంతి ఏర్పడుతుంది. వృత్తిలో లాభం పెరుగుతుంది. 23, 24 తేదీలలో ప్రయాణాలు, పుణ్య కార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం మీ యింటిలో శుభ సంతోష వాతావరణం వ్యాపిస్తుంది. మీ ప్రయత్నం లేకుండానే పెద్ద కార్యాలు అనుకూలించి వస్తవి. పెద్ద మనుష్యులు కొందరు తగినంత సహాయం చేస్తారు. మీరు ఈ వారం కావలసినంత డబ్బు పుట్టించుకొని రాగలుగుతారు. ఆ తెచ్చినది ఎట్లా ఖర్చు అవుతున్నది లన్న విషయంమీద మీరు తగినంత జాగ్రత్త తీసుకొనకపోతే, డబ్బు యిబ్బందితోపాటు అన్ని యిబ్బందులు ఎదురవలసి వస్తుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం అనుకూలమైన మార్పుకు సూచనలు కనబడుతవి. స్థిరాస్తి వృద్ధిఅవుతుంది. 27, 28 తేదీలలో వ్యవహార విజయం, మృష్టాన్నం, సజ్జన మైత్రి.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

లోకులు మోసగించటానికి ప్రయత్నిస్తారు. మంచి మాటలతో ఆశలు చూపి, తలకుమించిన పెద్ద పనులలోకి మిమ్ములను లాగి, మీరు యిబ్బందులు పడుతూవుంటే, తాము విష్కవటంగా కూర్చుంటారు. వీలయితే, మీ మంచితనాన్ని, మీ గుడ్డి విశ్వాసాన్ని ఆధారంగా తీసుకొని తాము లాభం పొందటానికి ప్రయత్నిస్తారు. శుభ కార్యాల నిమిత్తంలో ప్రయాణాలుచేస్తారు. స్థిరాస్తి కోసం విలువగల వస్త్రాలకోసం ఆభరణాల కోసం విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. కోర్టు వ్యవహారాల కోసం ఈ వారం తాపత్రయ పడకుండా వుండటం మంచిది. వ్యాపార, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువ. 25, 26 తేదీలలో అనారోగ్యం, దుబారా ఖర్చులు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

గ్రహబలం ఈ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. లౌకిక వ్యవహార రంగంలో చాలా జయప్రదంగా వుంటుంది. మీరు అనుకొన్న దానికన్నా ఎక్కువగా లాభం పొందుతారు. దూర దేశాలనుంచి అప్పుఅవద్దనుంచి అనుకూల వార్తలు వింటారు. పది మందికి ఉపకారంజరిగే పనులను నిర్వహించుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండండి. కుటుంబంలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. సుఖం తక్కువ. స్థిరాస్తి, నిలకడగా ఆదాయం ఎచ్చే వసతులు ఏర్పాటు చేసుకొనటానికి ఈ వారం వీలు కలుగుతుంది. వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తవి. 27, 28 తేదీలలో శుభవార్తలు; ప్రయాణాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీ సంఘంలో మీకు పెద్దరికం ఏర్పడుతుంది. అందరూ మీ మాటను గౌరవిస్తారు. ఈ సందర్భంలో మీకు చాటు మాటున అసూయా భావంతో అపకారం చేయడానికి కొందరు కనిపెట్టుకొని కూర్చున్నారు అన్న విషయాన్ని మనస్సులో వుంచుకొని, మెలకువతో మెలగటం అవసరం. డబ్బు విషయంలో గడచిన అయిదారు వారాలకన్నా, యీ వారం చాలా తృప్తికరంగా వుంటుంది. విలువగల వస్తు వాహనాలు కొనగలుగ తారు. స్థిరాస్తిని పెంపు చేసుకొనటానికి కూడా ఈ వారం వీలు కలుగుతుంది. ఉద్యోగ,వృత్తులలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 23, 24 తేదీలలో కుటుంబంలో మొండి చిక్కులు, బంధువులతో విరోధాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం కొన్ని విధాల ప్రోత్సాహకరంగా వుంటుంది. దూర ప్రదేశాలకు పోవటం, దూర ప్రదేశాలనుంచి డబ్బు రావటం జరుగుతుంది. శుభ కార్యాలు, పుణ్య కార్యాలు నెరవేరుతవి. గౌరవ, మర్యాదలు విశేషంగా పొందగలుగుతారు. వృత్తి, వ్యాపార సందర్భాల అభివృద్ధి కనబడుతూ వుంటుంది. అయితే, కొందరు మంచి మాటలతో దగ్గరచేరి డబ్బుకు, గౌరవానికి చిక్కులు కలిగించటానికి ప్రయత్నిస్తారు కాబట్టి జాగ్రత్తగా వుండండి. ఇతరులకు అప్పులు యివ్వటంగాని, యితరులవద్ద అప్పులు తేవటం గాని చేయవద్దు. స్థిరాస్తిమీద ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి. 27, 28 తేదీలలో అధికారులవల్ల అనుకూల వార్తలు; ప్రయాణాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

చాలా రోజులనుంచి ఒక దారికి రాకుండా వుంటున్న చిక్కు వ్యవహారాలు యిప్పుడు ఒక విధంగా పరిష్కారానికి వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో యోగప్రదంగా వుంటుంది. అయితే, ప్రారంభంలో కొంత చికాకు ఏర్పడిన తరువాత స్తిమితం ఏర్పడుతుంది. చేతిలోకి చాలా డబ్బు వస్తుంది. కాని, ఖర్చులు మీరు నిర్ణయించుకొన్న మాదిరిగా జరగవు. వచ్చిన డబ్బంతా యత్రతగా పోతుంది. ఈ వారం కుటుంబంలో ఆడవాళ్ళ ఆరోగ్యం సరిగా వుండదు. ఆరోగ్యం విషయంలో మీరున్నూ జాగ్రత్తగా వుండవలసిందే. స్థిరాస్తి అభివృద్ధి చేసుకోటానికి అవకాశాలు వస్తవి. అయితే శ్రమ ఎక్కువ. 26, 27తేదీలలో సంబంధంలేని వివాదాలు; దండగ చాకిరీ.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఆరోగ్యం విషయంలో ఈ వారం మీరు విశేషంగా శ్రద్ధ చూపాలి. నరాల బలం తగ్గుతుంది. జఠరాగ్ని బలం కూడా తగ్గుతుంది. అందువల్ల ఆహార, పానీయాలను చాలా జాగ్రత్తగా తీసుకోవాలి. లేని పోని వ్యవహారాల చికాకులను తలలోకి ఎక్కించుకొని బాధపడవద్దు. అనేక సందర్భాలలో మీరు పెట్టుకొని వున్న భయ సందేహాలు ఈ వారం వదలిపోతవి. శుభ కార్యాల నిమిత్తంగా రెండు మూడు ప్రయాణాలు సాగుతవి. స్థిరాస్తి మూలకంగా ఏర్పడిన చికాకులు తగ్గుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో గత వారంకన్నా ఈ వారం తృప్తికరంగా వుంటుంది. 25, 26 తేదీలలో బంధు, మిత్ర సమావేశం; గౌరవం; అనారోగ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఈ వారం సంతోషదాయకంగా వుంటుంది. మీరు ఎన్నో రోజులనుంచి కలుసుకోండాము అని అనుకొంటున్న ప్రాణ మిత్రులను కలుసుకొంటారు. శుభ కార్యాలు నెరవేరుతవి. ఈవారం రెండవ భాగంలో ముఖ్య వ్యవహార విషయంలో దూరపు ప్రయాణం చేస్తారు. వెళ్ళిన పనులు నెరవేరుతవి. స్థిరాస్తిని కొంటారు. విలువగల వాహనాలు, పాడి పశువులు కొంటారు. సంఘ నాయకత్వం వంటి గౌరవపదం లభిస్తుంది. వ్యాపారం విషయంలో మీకు కొత్త మనుష్యులు సహాయం చేస్తారు. ఈ నిమిత్తంలో కావలసిన డబ్బు మొదలయిన హంగులు అన్నీ సమకూరుతవి. ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. ఆ మార్పు సుఖకరంగాను, లాభకరంగాను వుంటుంది. 27 28 తేదీలలో అనారోగ్యం; చోర భయం.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలాలు ఎక్కువ అనుకూలంగా వుంది. మీ ఆలోచనలు అన్నీ కార్యరూపం పొందుతవి. లౌకిక వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. అధికార పదవులలో వున్నవారు మీకు కావలసిన సహాయం అంతా చేస్తారు. మీ ఆలోచనా బలంవల్ల వ్యవహారపు చిక్కులు విడిపోతవి. పిల్లల శుభ సంతోష కార్యాలు నెరవేర్చ గలుగుతారు. జూదం వంటి సాహసపు పనులలో ప్రవేశించకుండావుంటే డబ్బు యిబ్బందులు కూడా రావు. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమ, ప్రతికూల వాతావరణం కనబడుతవి. 27, 28 తేదీలలో బంధు మిత్రుల రాకడ తాకిడి; వ్యవహార అనుకూలత.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం మీ సహవాసంలోకి వచ్చే కొత్త మనుష్యుల విషయంలోచాలా జాగ్రత్తగా వుండాలి. వారు చల్లని మాటలతో మిమ్ములను తప్పు దోవలలోకి లాగవచ్చు. అంతే కాదు. మీచేత దండగ ఖర్చులు పెట్టించవచ్చు. ఈ ఒక్క విషయంలో హుషారుగావుంటే, మిగతా అన్నివిధాలా ఈ వారం యోగదాయకంగానే వుంటుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకొనటానికి వీలు ఏర్పడుతుంది. ఈ సందర్భంలో మొదట కొన్ని చిన్న వ్యవహారాలు ఏర్పడి, తరువాత ఆ చిక్కులు తీరిపోతవి. పిల్లల ఆరోగ్యం విషయంలో చికాకు ఏర్పడుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూలత కలుగుతుంది. 25, 26 తేదీలలో డబ్బు రాబడి; శుభ కార్యాలకై ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు—14.





ఆంధ్రప్రదేశ్‌కు గ్రంథాలయ చట్టం

కొలకలూరు సభ విజ్ఞప్తి

తెనాలి, జూన్ 18—గుంటూరుజిల్లా గ్రంథాలయ మహాసభ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారి అధ్యక్షతను కొలకలూరు గ్రామంలో 14 వ తేదీ సాయంకాలం సమావేశ మైనపుడు శ్రీ వి. వెంకటామయ్య (బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఈమని)గారు, యూస్నీలక్ష్మి (సోషల్ ఎడ్యుకేషను అర్గనైజరు) గార్లు జాతీయ వికాస కేంద్రములో జరుగుచున్న వివిధ శాఖలనుగూర్చి ప్రజలు వాటి అభివృద్ధికై తోడ్పడవలసిన తీరుసుగూర్చి చెప్పారు.

ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, నేతి వెంకటాచలపతి, నండూరి సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్యగార్ల మృతికి సభలో సంతాపం ప్రకటించారు.

ఆంధ్రప్రభుత్వాన్ని ప్రస్తుతమున్న మద్రాస్, హైదరాబాద్ గ్రంథాలయ చట్టాలను సమీకరించి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టం చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

గుంటూరులో రీజినల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వం చేసిన తీర్మానానికి హర్షం ప్రకటించి, వెంటనే దానిని ప్రారంభించవలసిందిగా కోరారు.

ఇండియన్ సొసైటీస్ చట్టం క్రింద రు 50—లు చెల్లించి ప్రతి గ్రంథాలయం రిజిస్టర్ కావలెననే నిబంధనను తొలగించి రు 5 ల ఫీజుతో గ్రంథాలయం రిజిస్టర్ చేయుటకు వీలుగా పుత్తర్వులు చేయవలెనని కోరారు.

గ్రంథాలయాలకు గ్రాంటులు యివ్వనందుకు విచారం ప్రకటించారు. వచ్చే సంవత్సరానికైనా తప్పక యిప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా లైబ్రరీ అధారిటిని వెంటనే ఏర్పాటు చేయాలనీ, లైబ్రేరియన్‌లను రెండు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం ప్రకటించిన స్కేలు వెంటనే మంజూరు చేయవలసిందని కోరుతూ తీర్మానించారు. సంవత్సరానికి ఒకసారి పాఠకుల అభిప్రాయాలు సేకరించి, గ్రంథాలయాలకు సాలుకు నాలుగు పర్యాయాలు గ్రంథాలు కొనవలెనని తీర్మానించారు.

నూతన కార్యవర్గానికి శ్రీ శరణు రామస్వామి చౌదరిగారు (అధ్యక్షులు) శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (ఉపాధ్యక్షులు), శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావుగారు (కార్యదర్శి), మరి 15 మంది ఎన్నుకోబడ్డారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

మాస్కోలో జూలై 30 నుంచి ఆగస్టు 10 వరకు ఏర్పాటు

మాస్కో, జూన్ 15—ఆరవ ప్రపంచ యువజనోత్సవ కార్యక్రమంలో అత్యంత ఆసక్తి జనకమైన హంశాలలో అంతర్జాతీయ యువజన చలన చిత్రోత్సవం కూడా ఒకటి.

వివిధ దేశాలల్లోని యువజనుల పరిస్థితులనూ, జీవితాన్ని తెలియజేస్తూ అక్కడ తయారైన చలనచిత్రాలను ప్రేక్షకులకు చూపడం యీ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం యొక్క లక్ష్యం. ఈ చలన చిత్రోత్సవం జూలై 30 వ ప్రారంభమై ఆగస్టు 10 వరకు వుంటుంది. ఆరవ యువజనోత్సవం పూర్తి కావడానికి రెండురోజులముందు యిది పూర్తి అవుతుంది. మాస్కోలోగల సెంట్రాల్నీ, ఖుడోజెస్ట్వెన్నీ, రోడినా, ఉరిన్, మోస్క్వా తదితర అత్యుత్తమ సినీమా మందిరాలు పదిహేనింటిలో, వివిధ దేశాలనుండి వచ్చిన చలన చిత్రాలు ప్రదర్శించబడుతాయి.

మాస్కో అంతటికీ పెద్దదైన ఉదార్నిక్ సినీమా హాలులో యీ సందర్భంలో అంతర్జాతీయ చలన చిత్ర పోటీ జరుగుతుంది. ఇటలీ ఫ్రాన్సు, బ్రిటన్, చెకొస్లొవాకియా, పోలెండు, ఇండియా, సోవియెట్ యూనియన్, ఈజిప్టు తదితర అనేక దేశాలకు చెందిన ప్రముఖ ఫిల్ము వర్కర్లు, కళా చలన చిత్ర విమర్శకులతో కూడిన నిర్ణయ సంఘం ఉత్తమ చిత్రాల నిర్మాతలకు బహుమతులను నిర్ణయిస్తుంది.

ఈ పోటీకి ఎటువంటి ఫిల్ములు వస్తాయి?

నిబంధనల ప్రకారం ఏ కంపెనీలైనా, సంస్థ అయినా, సంఘమైనా, వ్యక్తి అయినా సరే యీ పోటీకి ఎన్ని చిత్రాలైనా పంపవచ్చును ఫీచర్ ఫిల్ములు, సులభ విజ్ఞాన, డాక్యుమెంటరీ చిత్రాలు, కార్టూన్ చిత్రాలు (35, 16, 18 మిల్లీ మీటర్ల ఫిల్ములు) స్టీరియో ఫోనిక్, సాధారణ శబ్ద చలన చిత్రాలు (35 మిల్లీ మీటర్ ఫిల్ములు) యీ ఉత్సవంలో ప్రదర్శించబడుతాయి.

35 సంవత్సరాల వయస్సుకు లోపు యువకులైన ఫిల్ము వర్కర్లు, సినీమా అభిమానులు ఏ విషయం మీదనైనా ఫిల్ములను పోటీకి పంపవచ్చు గాని అవి గత రెండేళ్ళలో తీసినవై వుండాలి. ఏ వయసుకు చెందిన ఫిల్ము వర్కర్లయినా ఏ దేశంలోని యువజనుల ప్రస్తుత జీవితం గురించి అయినా ఫిల్ములను యీ ఉత్సవానికి పంపవచ్చు. యువజనుల గురించిన ఫిల్ములైతే అవి ఎప్పుడు తయారైనవి అయినా పరవాలేదు. ఇది యువజన చలన చిత్రోత్సవం కాబట్టి నిబంధనలా విధంగా వున్నాయి.

ఈ చలన చిత్రోత్సవంలో నాటక ,సినీమా నటీనటులు, సినీమా అభిమానుల అంతర్జాతీయ సమావేశం జరుగుతుంది. వారు మాట్లాడుకోవడానికీ, చర్చించుకోడానికీ, ఒకరి అనుభవాల నొకరికి తెలియజేసుకోడానికి అనేక విషయా లుంటాయి. వీటికి తోడు సినీమా కళాశాలల విద్యార్థుల అంతర్జాతీయ గోష్ఠి (యిది ఉత్సవంలో కొద్దిరోజులపాటు జరుగుతుంది) ప్రముఖ ఫిల్ము వర్కర్లతో యువజనుల సమావేశాలు, అంతర్జాతీయ విద్యార్థి క్లబ్బులో చాలా దేశాలకు చెందిన జాతీయ సినీమా వేడుకలు, వీటన్నిటినీ కలసి యువజన చలన చిత్రోత్సవం ఒక గొప్ప ప్రపంచ చలన చిత్ర కళోత్సవంగా రూపొందుతుంది.

ఈ చలన చిత్రోత్సవంలో పాల్గొనడానికి, తమ సంసిద్ధతను మొదట తెలియ జేసినవారిలో జపనీస్ ఫిల్ము వర్కర్లొకరు. వారు "మధ్యాహ్నపు చీకటి" అనే ఫీచర్ ఫిల్మును ప్రదర్శిస్తారు. మద్రాసు ఉత్సవ సన్నాహక సంఘం వారు (భారతదేశం) తమ ప్రతినిధివర్గం ఆరు పెద్ద ఫిల్ములను తీసుకు వస్తుందని తెలియజేశారు.

సోవియెట్ యూనియన్, జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్, అర్జెంటైనా తదితర దేశాల ఫిల్ములు కూడా చలనచిత్ర పోటీలో ప్రదర్శించబడతాయి.

ఇటీవల అంతర్జాతీయ ఉత్సవ సన్నాహక సంఘానికి, అంతర్జాతీయ సినీమా క్లబ్బుల సమాఖ్య, యీ చలన చిత్రోత్సవానికి హర్షిస్తూ అందులో పాల్గొనడానికి తన సంసిద్ధతను వెల్లడిస్తూ ఒక లేఖ వ్రాసింది. ఇంకా దరఖాస్తులు వస్తూనే వున్నాయి. నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ జూన్ 15; ఉత్సవానికి ఫిల్ములు చేరవలసిన తేదీ 1957 జూలై 1, ఫిల్ములను ఆయా దేశాలకు తిరిగి పంపడాని కయే ఖర్చులు అంతర్జాతీయ చలన చిత్రోత్సవ నిర్వాహక సంఘం భరిస్తుంది.

పెద్ద ఎత్తున వేడుకలు, కార్నివాల్స్, కళా పోటీలు, సంగీతకచేరీలు, చలన చిత్రోత్సవం, క్రీడలు—వీటన్నిటితో ఆరవ ప్రపంచ యువజనోత్సవం ఒక మరపురాని అద్భుతమైన ఉత్సవ మవుతుంది.

"సుప్రభాతం!"

(5 వ పేజీ తరువాయి)

చేరుకున్నాక గానీ ఉత్తరీయం లేకుండా వచ్చాననే స్పృహ కలగలేదు.

చల్లని కృష్ణవేణమ్మ ఒడిలో విదరోతున్నంత వూపులో వొడ్డుదాకా నడిచి వెళ్ళాము. కాని అక్కడ ఎన్నొక దృశ్యం కదిలించింది—అక్కడే మకాము పెట్టిన పడవవాళ్ళల్లో ఒకడు అప్పన్న. అతగాడు అప్పుడప్పుడూ కట్టెపుల్లలు నెత్తి మోపులుగా తెచ్చి మాకు ఇచ్చి వెళ్ళుతూవుండడం అలవాటు. ఒక మూలగా వాడు స్నానం చేస్తుంటే అతగాడి భార్య ఒళ్ళు రుద్దుతూంది. ఆ పారవశ్యంలో వాడు ఏవో లోకాలు చూస్తూ అవాచ్యమైన సుఖం చూరగొంటున్నట్టున్నాడు. నేను ముందుకు నడిచి వస్తూన్నట్టు పెళ్లాం చెప్పిన మాటతో గభాలున ఇటు చూసి, "ఏం బాబూ కట్టెపుల్లలు కావాలా?" అని అడిగాడు. "ఇప్పుడు అక్కర్లేదులే" అని మరొక పెడగావెళ్లిపోయాను. ఆమె చెంబుతో వేడినీళ్ళు నెత్తిన కుమ్మరించుతుంటే అతడు పసివాడులా అల్లరిగా స్నానం చేస్తున్నాడు. వారు కిలకిలా నవ్వుతూంటే గాలి వాటాన నాదాకా వినబడుతున్నయి. ఈ కుత్సిత ప్రపంచాన్ని లెక్కచేయనంతటి హుందాగా నవ్వుకుంటున్నారు వాళ్ళు. అవును మరి. పరస్పర ప్రేమ, అన్యోన్యత అనేవి పెంపొందాలంటే ఇలాటి అమాయకపు జీవులే తార్కాణ మనిపించింది నాకు. చదువుకొన్నా మనుకొన్న సంసారాల్లో ప్రతి నిత్యమూ ఏవో పొగలు రాజి కళ్ళు కాయలు కాస్తూనే వుంటయ్. స్వాతిశయం, అహంభావం అనేవి ఆ అమాయకులికి బొత్తిగా తెలియవు. ఒంటిపై వున్న ఆ చిరికి పాతల్లోనే వారికి పరమానందం. త్రాగే గంజి పరమాన్నం కంటే పరమ రుచ్యంగా వుంటుంది. వారి నరాల్లో ప్రవహించే రక్తంలో పవిత్రత, ప్రశాంతత అనేవి జీవకళలుగా పెంపొందుతూనే వుంటయ్. ఇలాగే కొంతసేపు ఆలోచించుకుంటూ వుండగా, నాలో ఇందాకటి ఆవేశం కొంత తగ్గుముఖం పట్టి ఆయినా యింకా కొంతకాలం బ్రతుకుదా మన్నంత ఆశ పెంపొందింది. ఇంక ఆ ప్రయత్నం నుండి విరమించుకుని తిరిగి యింటివేపుకే నడిచాను.

అనుకున్నంతపనీ చెయ్యకపోతే మా యావిడ త్రిపురసుందరి శిష్యురా లెలా అవుతుంది! నేను ఇంటికి చేరుకునేసరికి గుండె ఆలిసిపోయే దృశ్యం మరొకటి ప్రత్యక్ష మయింది. జీతం డబ్బులంతా అక్కడ పడేసి వచ్చినందుకు నాకు శాస్తి బాగానే జరిగింది.

ఆమె అనుకున్న నాలుగు చీరలూ, జాకెట్టు గుడ్డలతో సహా కొనివేసి, ఒక చీర సింగారించుకుని మూడు ఎదురుగా వున్న దండెం మీద ప్రేలాడదీసింగి. గడపలో అడుగు పెట్టగానే అవి నాకు కనబడాలని కావున్ను. అవసరాన్ని, అవకాశాన్నిబట్టి ఆడవారు అనేక వుపాయాలు పన్నుతూ వుంటారు. నోటితో చెప్పకుండానే చేతల్లోనే తమ ప్రయోజకత్వాన్ని ప్రదర్శించుకొనే వాళ్ళ లో యీ ప్రక్రియ ఒక భాగం కాబోలు! అవి కంట బడగానే నాకు అత్తరువులో కారం కలిపి రాచినట్లయింది. ఆమె చీర సింగారించుకుని వయ్యారంగా నా యెదటికి రాలేయింది. అటు చూసే తలంపు నాకు కలగనే లేదు. భోజనాదిక మంతా ముభావంగానే నిర్వర్తించుకుని వాకిట్లోకి వచ్చి వరండాలో కటిక నేలపై మేను వాల్చాను.

ఆ దెబ్బనించి నేను కోలుకొనేసరికి మూడు నెలలు పట్టింది. అందుకని మా యావిడ శివయ్యగారి యింటికి వెళ్ళిన రోజున నాకు గుండెలు గుబ్బట్లు. తరచుగా డాక్టరుగారి యింటికి వెళ్లుతూ వుండమని పోరుతూ వుంటాను.

ఈవాడు అవధానిగారు పంపిన పెనల సంచి వొకమూల పెట్టె దొడ్డి తలుపు తీసి చూసేసరికి దూరంగా ఒకగోడమూలనిలబ్డి త్రిపురసుందరితో మంతనాలు సాగించుతోంది మా యావిడ. ఆ తరువాతి ఫలితం మీకే వదులుతాను. ఆ మొన్నాడు ఉదయాన్నే అవధానిగారికి ఆ సంచి పంపివేశాను. అందుకనే ఆయన యిప్పుడు నా మాట కంత విలువ కట్టాడు. దానికి శాస్త్రీవంత పలికాడు. అవును మరి! నేను అన్నమాట నిలబెట్టలేనివాడనని వారి అభిప్రాయం!

యథార్థం వారికేం తెలుస్తుంది? నాలాంటివాడు వాస్తవం చెప్పినా విని అభినందించకపోగా, జాలి తలచేవారు మాత్రం ఎంతమంది? అయినా నేను చెప్పితీరతాను. అవకాశం దొరికినప్పుడు నా జీవితేతిహాసం నేనే చదువుకొనా లన్నంత కుతూహలంతోనే యిలా వ్రాసుకుంటున్నాను.

స్నానాదికం ముగించుకుని యింటికి చేరుకొనేసరికి తెల్లగా తెల్లవారింది. ఇంకా యెవ్వరూ నిద్రమంచాల మీదనించి లేవలేదు. వేసవికాలం కావడం మూలాన మంచాలన్నీ వాకిట్లోనే వేసుకుంటున్నాం. నేను మాత్రం పేపర్లు దిద్దుకుని అప్పుడప్పుడూ సావిట్లో ఒత్తిగిల్లుతూవుంటాను. మా యావిడకు సహజంగానే ఆలస్యంగా నిద్రలేచే అలవాటు. తూరుపు తెల్లవారగానే వాకిట్లోనించి లేచిపోయి గదిలో పరుస్తూ వుంటుంది. పనిమనిషి వచ్చి వాకిట్లో ముగ్గువేసి పిల్చాకగానీ కళ్ళు నలుముకుంటూ బైటకు రాదు. ఈమధ్య ఆమెను నిద్ర మేల్కొల్పే పని నేనే నిర్వర్తించుకోవాల్సి వస్తోంది. పనిమనిషితో పోట్లాడి మాన్పించడమే అందుకు కారణం.

తడికొల్లాయి దండెంమీద ఆరవేసి వోర వాకిలిగా వేసివున్న తలుపుతోసుకుని లోపలికి వెళ్లాను. నా రాకను గురించి ఆమె ఏమాత్రమూ పట్టించుకున్నట్లు లేదు. ముఖం నిద్రాముద్రితమై వున్నది. ఆవిడకి రాత్రే చెప్పాను. రేపణ్ణించీ ఉదయానే స్కూలుకు వెళ్లాలనీ, పండ్రెండు గంటలదాకా తిరిగివచ్చే వీలుండదనీ, గుక్కెడు కాఫీతాగి వెళ్లితే అంతసేపూ ఆ పోవడం కష్టమనీ, వాతో పాటే లేచి ఒక అత్తెసరు పెట్టి వుంచితే నాలుగు ముద్దలు తిని వెళ్లగలననీను. నేను ఏటికి వెళ్ళేటప్పుడు ఆమెను నిద్రలేపి వెళ్లాను. గదిలోకి వచ్చి చిరిచాపమీద పరుపు పరుచుకుని పడుకుంది. నే నిప్పుడు పొయ్యి ముట్టించి అన్నం వండుకుంటానా, సమయం చాలదు. కాఫీ కూడా త్రాగాను. అయితే కడుపు కాల్చుకుని యెవ్వరిని ఉద్ధరించనట్లు అంటారు. నేను ఒక మగడుగా పుట్టినందుకు నా కిది ప్రాయశ్చిత్తం—ఇప్పు డామెకు మేలుకొలుపులు పాడడం నావంతు కాదు. బట్టలు వేసుకొని బడికి పోతున్నాను. రోజూ తెల్లవారుతూనే వుంటుంది నా డ్యూటీ. నేను మరచిపోలేను. మరి శలవు!!—

న్యూఢిల్లీ, జూన్ 21—మైకా (అభ్రకం) పరిశ్రమకు సంబంధించి 1945 అక్టోబర్‌లో స్థాపించబడిన సలహా సంఘాన్ని రద్దు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం యోచిస్తూ వుంది.

గ్రామోద్యోగుల సాధకబాధకాలు

—ప్రభుత్వానికి కొన్ని సూచనలు

శ్రీ
ముప్పాళ రంగారెడ్డి
బి. ఏ.
(మాజీ—రెవిన్యూ ఆఫీసర్,
తిరుపతి దేవస్థానం)

మన పరిపాలనా వ్యవస్థ మౌర్య చంద్రగుప్త అశోకుల కాలము నాటినుండి గ్రామాధికారులపై ఆధారపడియున్నది. పూర్వకాలమున రాజులు ఆ గ్రామాధిపతులను ఎన్నుకొనుటలో మర్యాదస్తులను, నిజాయితీపరులను, వంశ గౌరవముగల వారిని, విచారించి యెన్నుకొనువారు. గొప్ప వంశస్తులు సాధారణంగా నీచమునకు పాలువడరని నాటికీ, నేటికీ మన కొక నమ్మకం. ఆ నాటి వారు గ్రామాధికార్లకు ప్రభుత్వ పన్నుల వసూలు చేయు పనినేగాక, గ్రామములందు జరుగు వ్యవహారములు (సివిల్, క్రిమినల్) విచారించు నధికారము గూడా వారికే యొసంగిరి. గ్రామ పారిశుధ్యము, గ్రామాభివృద్ధి, గ్రామ సమష్టి సౌకర్యములు యీయనయే చూచుకొనవలయును. గ్రామ స్వయంపోషకత్వం ఆ నాటి లక్ష్యం.

గ్రామాధికారి చేయు ప్రతి పనికి సరియైన వ్రాతమూలకమగు రూప మిచ్చువాడు గ్రామ కరణము. ఈయనకు వ్రాయసకాడను మరియొక పేరుకూడా కలదు. గ్రామాధికారి నిర్వహించు ప్రతి పనిని రికార్డు చేయుట ఈయన పని. గౌరవనీయులగు ఈ ఇరువురు గ్రామ పరిపాలనా భాధ్యతల నిర్వహించుచు స్వార్థరహితముగ, దేశసేవ చేయుచు ఆ నాటి రాజులకు కుడి భుజములై యుండిరి. రాజులు దేశమును, వీరు గ్రామములను పరిపాలించుచుండి రన్న అతిశయోక్తి గాదు.

కాలము మారిన కొలది దేశ ఆర్థిక పరిస్థితులు గూడా మారుచు వచ్చినవి. ప్రజల జీవన ప్రమాణము తగ్గుచు వచ్చిన ఆ మధ్య యుగమున యెన్నో మార్పులు రాజ్యాంగములందు వచ్చినవి. ఆ నాటి పరిస్థితుల ననుసరించి గ్రామాధికారులకు రికార్డు ఖర్చులకు ప్రయాణములకు గాను ప్రభుత్వపు రాబడుల నుండి స్వల్ప మొత్తములు కేటాయించబడి గ్రామాధికారు దానిని స్వేచ్ఛగా వినియోగించుకొనుటకు అధికార మివ్వబడినది. ఇప్పటికి తెలంగాణా ప్రాంతములందు ప్రభుత్వ శిస్తులనుండి రు. 100 కి రు. 10%—గ్రామాధికారులు వినహాయించుకొనుచున్నారు.

కాలము మారుకొలది యెన్నో రకముల ప్రభుత్వములు వచ్చినవి. దురదృష్ట వశమున ఇతరులు మనలను పాలించు పరిస్థితులు వచ్చినవి. ఈ తారుమారులో ప్రజల జీవన ప్రమాణము తగ్గిపోయినది. స్వార్థరహితత్వము సన్నగిల్లిన కారణమున గ్రామాధికారులకు గౌరవవృత్తిక్రింద ప్రతి నెల 5, 8 బాజా ఖర్చులకు యివ్వబడుచు వచ్చినది. గౌరవనీయులగు వీరు జీతముల కొరకుగాక, గౌరవము కొరకు ఈ విధులు నిర్వహించుచు, వారి ఆఫీసు ఖర్చులకు మాత్రం ఈ స్వల్ప రొక్కముము గ్రహించుచు వచ్చిరి.

బ్రిటిషు వారి హయాములో ప్రారంభమై 1917 యుద్ధానంతరం ఆర్థికంగా దేశము నలిగిపోయినది. ఆంగ్లేయులు వారి స్వార్థము కొరకు భారతదేశమును ఆనాటి యుద్ధమున స్వేచ్ఛగా వినియోగించుకొనిరి. ఆనాటి మన ప్రజానాయకులు మొరలు విఫలమైనవి. ప్రజల జీవన పరిమాణం చాలా తగ్గినది. ఆ అఘాతమునుండి దేశం కోలుకొనక ముందే మరల ద్వితీయ ప్రపంచ సంగ్రామము 1939 లో ప్రారంభమైనది. భారతదేశం అక్రమంగా ఆ యుద్ధంలోనికి ఈడ్వబడినది. ఆ కల్లోల పరిస్థితులలో ప్రజల ఆర్థిక పరిస్థితులు సీరసించి, జీవన ప్రమాణం పూర్తిగా పడిపోయినది. క్రమక్రమముగా మారుచు వచ్చిన ఈ పరిస్థితుల ననుసరించి గ్రామాధికారుల కివ్వబడు స్వల్ప మొత్తములు నలుగురితోపాటు పెంచబడినవి. స్వార్థరహితులగు వీరికి నాటికీ నేటికీ యిచ్చు మొత్తములు ఆఫీసు కాగితములు, సిరా, కలములు, పెద నల్లు, ప్రయాణపు ఖర్చులకే గాని మాస వేతనం మాత్రము కాదు.

ఇక యిప్పుడు శ్రీనెహ్రూ నాయకత్వంక్రింద మన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వ్యవహారములు నిర్వహిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను పూర్తిచేయు ముందండుగు వేయుచున్నారు. ఎన్నో ప్రాజెక్టులు మనం కట్టుకొనవలసివున్నవి. దేశాభివృద్ధి పథకము లెన్నో ఈనాడు మున్ముందున్నవి. కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రప్రభుత్వంవరకు లోటు బడ్జెట్టుతో నడుపుతున్నవి.

ప్రజల ఆర్థిక వ్యవస్థ తారుమారు కాకుండా చూచి దేశాభివృద్ధికి పాటుపడవలసిన బాధ్యత మన ప్రభుత్వముపైనే యున్నది. ఇందుకు ఎంతో డబ్బు కావలసి యున్నది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వమునకు వెన్నెముక వంటి గ్రామోద్యోగులు సహాయ నిరాకరణమునకు బూనుట తొందరపాటనుట సాహసము గాదు. ప్రజలు ప్రభుత్వముతో సహకరించి దేశమును ఆర్థికంగా పుష్టిపొందించినగాని మన జీవన ప్రమాణము పెరిగి, మన కోర్కెలు నెరవేరవు. గ్రామోద్యోగుల కోర్కెలు సహేతుకములు గావచ్చు గాని, సహాయ నిరాకరణమునకు సమయ మిదిగా దందురు.

మన ప్రభుత్వము లోపము లేదని, వారి విధులు వారు చక్కగా నిర్వహించుచున్నారని నేననను. ఎన్ని లోపములు వారియందున్నను, వారు ప్రజా ప్రతినిధులను మాట మనము మరువకూడదు. వారి లోపముల నెత్తి చూపి వారు సక్రమముగా నడచునట్లు మనము ప్రయత్నించవలయును. రాజీనామా నిచ్చి ప్రభుత్వ పనులకాటంకం కలుగజేసి, వారి విధులను వారు సక్రమంగా నెరవేర్చుటకు వీలులేని పరిస్థితుల గల్పించుట భావ్యం కాదు. ప్రభుత్వ మీనాడు వంశపారంపర్యహక్కులనుపదలుకొనిన జీతములు పెంచెదననుచున్నది. వంశ గౌరవమును పురస్కరించుకొనియే ఆనాడు వీరికి ఈ పదవులు ఇవ్వబడినవి. పెద్ద వంశస్థులు నిజాయితీ పరులుగా మందురని వంశపారం పర్య హక్కు వీరి కానాడు ప్రసాదించబడినవి. అధిక వేతనముకొరకు ఈ నాడు ఆ హక్కును వదలుకొనుట ఆత్మహత్యా సదృశము.

ఈ సమయమున ప్రభుత్వము దృష్టికి తేదగిన ముఖ్యాంశములు కొన్ని వున్నాయి. "గ్రామోద్యోగులు గౌరవనీయులగు కొరుల్లు, వాళ్ళు, గ్రామాధికారులని' ప్రభుత్వమునకు తెలియును." వరలో గ్రామోద్యోగులను ఆఫీసర్లతో సమముగా గౌరవించవలయును. వారిని ఏకవచనంతో మాట్లాడ్డగూడదు. వారు మీకు గుమాస్తాలు గారు అని ఆఫీసర్లకు ఎన్ని సర్క్యులర్లు పంపినను వారు తమ నైజ గుణమును మానక తమకు లేని అధికారమును గూడా గ్రామోద్యోగులపై చెలాయిస్తూ, ఆధికారులు చేయవలసిన పనులన్నియు వీరిచేతచేయమని నిర్బంధించుచు, నిరంకుశంగా ప్రవర్తించుచున్నారు. ఇదిగాక గ్రామోద్యోగులు ప్రతి జమాబందికి గ్రామమునకు కనీసము 100 వంతున మామూళ్ళ పేరుతో పై వారికి సమర్పించుకొనుచున్నారు. ఇది అందరికి తెలిసిన సత్యము.

గ్రామోద్యోగులు గౌరవోద్యోగులని వారి కివ్వబడు రొక్కము వేతనముగాక ఆఫీసు ఖర్చులకవి

(మిగతా 6 వ పేజీలో)

'సెంట్రల్'	6/7 హా. వ., 8 హా. వ., 10/12 హా. వ. హారిజంటల్ యింజన్లు.
'రస్టన్'	11 హా. వ., 14 హా. వ. హారిజంటల్ ఇంజన్లు.
'యాన్మార్'	3 హా. వ. హారిజంటల్ ఇంజన్లు.
'పెట్టర్'	5 హా. వ. వర్టికల్ ఇంజన్లు.
'లిస్టర్'	6 హా. వ. వర్టికల్ ఇంజన్లు.
'లిస్టర్'	2 హా. వ. కెరోసిన్ ఇంజన్లు.
	ఎలెక్ట్రిక్ మోటార్లు 10 హా. వ. వరకు
పంపులు & పంపు సెట్లు	వ్యవసాయమునకు, ఇంటికి.

రెడీస్టాకులనుండి, రాబోవు కన్‌సైన్‌మెంట్ల నుండి దొరకును.

ది విక్రమ ఇంజనీరింగ్ కంపెని (ఏజన్సీస్)

వెస్ట్ బౌలెవార్డ్ రోడ్, తెప్పకులం పి. ఓ., తిరుచునాపల్లి, (తిరుచి బ్రాంచి)	పి. బి. నం. 909, అడయార్, మద్రాసు-20. (హెడ్డాఫీసు)	1/11,ఎర్రబాలుచెట్టివీధి, జి.టి. మద్రాసు-1. (మద్రాసు సిటీ బ్రాంచి)

రూపవాణి

విదేశాలలో జాపనీస్ ఫిల్ముల ప్రదర్శనకు కృషి

"జపాన్‌లో తయారయ్యే చిత్రాలను విదేశాలలో ప్రదర్శింప జేయడానికి కృషి చేసే సందర్భంలో వాటికి సంబంధించిన యావత్తు సమాచారాన్ని అందజేయడంకోసం 'యూని జపాన్ ఫిలిం' అనే సంస్థ ఏర్పాటు చెయ్యబడింది.

"ఈ చిత్రాలను విదేశాలలో ప్రదర్శింపజేయాలనే అభిప్రాయం జాపనీస్ ఫిలిం నిర్మాతలకు తలవని తలంపుగా కలగలేదు. జాపనీస్ చిత్ర నిర్మాతలు చాలకాలంగా దీనికోసం కలలు కన్నారు. విశేషంగా కృషి చేశారు" అని జపాన్‌లోని పెద్ద ఫిలిం కంపెనీలలో ఒకటైన టోహో డైరెక్టర్, "టోవావిల్గా" సంస్థ ప్రెసిడెంట్ అయిన నగమసా కవాసిటా తెలుపుతున్నాడు.

శ్రీ కవాసిటా ఇంకా ఈవిధంగా తెలియజేస్తున్నారు:—

"క్రిందటి సంవత్సరంలో జపాన్ 513 ఫీచర్ చిత్రాలను, చిన్న చిత్రాలను తయారుచేసింది. 32 వర్ణచిత్రాలను నిర్మించింది. వీటిలో ఒకటి వైడ్‌స్క్రీన్ చిత్రంకూడా వుంది.

"ఈ సంవత్సరం ఫీచర్ చిత్రాల నిడివిగల వర్ణచిత్రాలు 113 మార్కెట్‌లో ప్రవేశపెట్టబడితే చిత్రనిర్మాణం సంఖ్యలో అమెరికా తరవాత ద్వితీయ స్థానం జపాన్‌కే లభించగలదు. విదేశాలకు ఎక్కువగా చిత్రాలను పంపే అభిప్రాయంతో జాపనీస్ ఫిలిం స్టుడియోలు "వైడ్ స్క్రీన్" చిత్రాలను విశేషంగా నిర్మించడానికి పూనుకోవచ్చు.

"నిర్మాతలు తయారుచేసే చిత్రాలన్నీ విదేశాలలో ప్రదర్శనకు యోగ్యం కాకపోయినప్పటికీ తగిన కృషిచేసి ప్రచారం యిస్తే కొన్ని చిత్రాలైనా విదేశాలలో తయారయ్యే ఉత్తమ చిత్రాలతో తులతూగి బహుమతులనుపొందవచ్చు.

1951 లో జపాన్ ఫిలిం పారిశ్రామికులు తమ చిత్రాలను విదేశాలలో జరిగే ఫిలిం ప్రదర్శనోత్సవాలకు పంపితే ఏమౌతుందో చూడాలనుకున్నారు. 'రషోమన్' చిత్రానికి వెనిస్ ఫిలిం ప్రదర్శనోత్సవంలో గ్రాండ్ ప్రిక్స్ బహుమతి రావడంతో జాపనీస్ ఫిలిం నిర్మాతలకు విదేశాలలో తమ చిత్రాలను ప్రదర్శింపజేయాలనే ఆసక్తి కలిగింది. పరస్పరంగా ఒకరి నొకరు అర్థం చేసుకోనడానికి చలన చిత్రాలను మించిన ఉత్తమ సాధనం లేదని మేధావులు కూడా అంగీకరించి వున్నారు.

"జాపనీస్ ప్రజలు దేశభక్తులు. వారికి తమ దేశంపట్ల అభిమానం మెండు. అయితే వెనుక తమ సంప్రదాయాలను, సంస్కృతిని విదేశీయులు గ్రహించలేరనే అభిప్రాయం జపాన్ ప్రజలలో వుండేది. ఇప్పుడు ఆ వైఖరి మారింది.

'రషోమన్'చిత్రమేగాక, మరికొన్నిచిత్రాలు కూడా ప్రజాదరణ పొంది, అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో బహుమతులు పొందడంతో, తమ చిత్రాలు ఇంకా ఎక్కువగా అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో బహుమతులు పొందగలవని, విదేశాలలో వ్యాపార సరళిలో ప్రదర్శించడానికి కూడా అవకాశాలు కలవని జపాన్‌లో ఫిలిం నిర్మాతలు విశ్వసించసాగారు.

"జపాన్‌లోని ఆరు పెద్దఫిలిం కంపెనీలు, నిగుమతిదారులు, దిగుమతిదారులు, డాక్యుమెంటరీ, వార్తా చిత్రాల నిర్మాతలు ఈ 'యూని జపాన్ ఫిలిం' సమాచార సంస్థను బలపరచడానికి గట్టిగా సంకల్పించుకొన్నారు.

"ఈ సంస్థలో జపాన్ వాణిజ్య పరిశ్రమల సంఘం అధ్యక్షుడు ఐచిరో ఫుజియామా, వాషింగ్టన్‌లోని మాజీ జపాన్ రాయబారి సదావో ఇగుచి, నికాట్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ క్యుసాకు హోరీ, నేను సభ్యులం."

"జపాన్‌లో తయారయ్యే చిత్రాలకు సంబంధించిన భోగట్టా ఎవరు కోరినా యివ్వడానికి ఈ సంస్థ సర్వదా సంసిద్ధమై వుంటుంది."

చిత్రజగతి

శ్రీ సుదర్శన్ ఫిలింసువారు శ్రీ ఎన్. టి. రామారావు, సి. హెచ్. నారాయణరావు, రఘురామయ్య, శ్రీ ఎస్. వరలక్ష్మి, మాలతి మున్నగు వారితో "పార్వతీ గర్వభంగం" (గంగావతరణం) చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

చందమామవారి "దొంగల్లో దొర" చిత్రం పూర్తికావస్తున్నది.

* * * *

రాజశ్రీవారి కొత్త చిత్రం "కృష్ణ రాయబారం" షూటింగ్ వీనస్ స్టుడియోలో శ్రీ వేదాంతం రాఘవయ్యగారి దర్శకత్వాన వచ్చే వారంలో ప్రారంభమౌతుంది.

* * * *

రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' చిత్రం తయారవుతూ వుంది. ఈ చిత్రానికి శ్రీ సి. పుల్లయ్యగారు దర్శకులు.

మద్రాస్‌లో ట్యూబ్ (ప్రోడక్ట్స్) ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంనాడు మైసూర్ గవర్నర్ మహారాజా శ్రీ జయచామరాజవడియార్ ప్రసంగిస్తున్నప్పటి ఫోటో. సర్ ఏ. రామస్వామి మొదలియార్, శ్రీ ఏ. ఎమ్. ఎమ్. మురుగప్పచెట్టియార్, శ్రీ జి ఆర్. మెక్డొనాల్డ్‌గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు



చిన్నకథ

శర్మా, నిద్ర మేలుకో! తూరుపు తెల్లవారుతోంది. బడికి పోవద్దూ! ఇవ్వాళనించీ ఉదయం పూటే బడికి పోవాలని తెలియదూ! నిద్ర లేచాక నీవు నిర్వర్తించుకోవలసిన కార్యక్రమం చాలా వుంది. ఒకరిపై ఆధారపడితే నీ బతుకుఎన్నాళ్లకు తెల్లవారును? నీకునీవు స్వతంత్రుడివి. ఇన్నాళ్ళూ అలాగే గడుపుకొచ్చావు. ఈనాడూ తొందరగా కానీయి! ఇంటిదగ్గర జాగుచేసి యేవో సాకులు చెప్పి అధికార్ల చేత మాటలు పడేకంటే యింకొక్క గంట ముందుగా మేల్కోవడం ఉత్తమం కూడా.

—అయినా బి. ఏ. బి. ఇడి., చదివిన నీకు బోధచేయ నవసరంలేదనుకో! ముందు గత్తకోసం చెబుతున్నా. అలవాటు చేయడం కోసం లేవుతున్నా—అన్నట్టు ఈమధ్య నీ గడియారం అలారం కొట్టడం మానివేసింది కదూ? పెద్దలో మాట—ప్రాణం విసిగి నీవే ఆ పని చేశావు. నేను అనడంలో తప్పేమున్నది? అవునులే మరి, ఇంట్లో పోరు విని విని తల వాచిపోయి రాత్రి మూడు గంటలకో పేపర్లు దిద్దుకొని పడుకున్న నీకు గడియారం కొట్టే అలారం గంటలు పగల హోర్లు యెలా వుంటుందిలే. అరువు తెచ్చుకున్న రేడియో వాగించుదామంటే దానికీ బ్యాటరీ అయిపోయింది కదూ! అందుకనే నీకు కాలజ్ఞానం తెలియదని ముందుగా వచ్చి నిద్ర లేపుతున్నాను. పిచ్చి శర్మా! నిద్ర మెలకువ రాలా? ఇంకా కలలు కరిగిపోలేదా? నీకు కలలు కనే పాటవయుని విద్రమత్తు ఎక్కడిది? ఆత్మవంచనలా! నీ భావాలు నీలోనే జీర్ణించుకుని ప్రపంచపు తీరు తెలిపినా అర్థం చేసుకొనడానికి ప్రయత్నించే శక్తి ధైర్యంలేక, ఒకవేళ ఉన్నా దానిని కనబడనీక ఎక్కడికి తిరుగుతుండే నీకేమి కలలు వస్తయ్? శర్మా! నీ సంగతి నీవే ఆలోచించుకో! మరొకసారి చెబుతున్నా. పరాయివారు నిన్నెవరూ గట్టెక్కించలేరు. నీ మోహం నీవు కడుక్కున్నట్టు అన్నీ స్వయంగా చేసుకున్నవాడే వేళకు బడికి పోగలవు. అయినా, యివ్వాళనించీ ఉషఃకాలంలో లేచి నదికి పోయి స్నానంచేసి రావాలనుకున్నారు కూడదూ! నీకోసం అవధానిగారు అక్కడ వేచి వుంటారు. ఆయనకీ నీకూ సాపత్య మేమిటిలే! ఆయన ఇంటా—బయటా పులి. నీకు ఇంట్లోనే పులి!

కండలు కరిగించి చాకిరీ చేసినా, మెదడు కరిగించి చదువులు సంపాదించినా నిన్ను అభినందించేవాళ్ళెవరు? మెరమెచ్చులకు పోయి ముందుకు పొర్లపడే స్వభావం నీదికాదు కనక, ముక్కుకు సూటిగా మాత్రమే పోతూ నీకోసం తక్కినవారి దారి చూపులోకి తీయడానికి ఆరాటపడవు కనక, నీ శక్తి యుక్తులు, భక్తి ప్రపత్తులు, వినయ సౌశీల్యాలు నీలోనే పుటపాకం తేరిపున్నయ్. ఒక్కసారి యేటిదరికి వెళ్లి అన్నీ జ్ఞాపకం తెచ్చుకో! ఇంటి దగ్గర నీ కంత తీరుబడి యెక్కడిది?

ఆరుగో! అవధానిగారు వెళ్ళిపోతున్నారు. కొత్తడి చెంబు చేత బట్టుకుని బయల్దేరారు. మోహం పుల్లలు వారే తెచ్చారులే. నీకు కొన్నక్షణాలపాటైనా తోముకోవడం అలవాటుగా! విగుల్లకుండా నిదానంగా కానీయి! నీ పిచ్చి కాకపోతే నువు మూటంయరవై రూపాయలు సంపాదించినంత మాత్రాన బ్రష్‌తో పళ్లు తోముకోగలవా? అదీ ఒక హోదా! యోగ్యతా యోగ్యతలను అధారంగా నడుస్తూ వుంటుంది. నీ వ్యక్తిత్వం నీవు నిలబెట్టుకోవడమే ముఖ్యం కా—కచ్చికలో ఉప్పుపొడి కలుపుకుంటే వీటికి పనికొచ్చే మంచి పని చేస్తుందికదూ! బొగ్గు పొడి అంటతే సర్వోత్తమం.

—ఇంకా లేవనేలేదూ! చూస్తే నీది మొద్దు నిద్ర కాదు. దొంగనిద్రలా వుంది. పిచ్చివాడా! వెంట్రువని కాళ్లు డొక్కలో పెట్టుకుని అవన్నీ యవాటు కుంచించుకుంటావ్, నీకు నువ్వే ద్రోహం చేసుకుంటావా? చేతులారా కొనితెచ్చుకున్న దానికి యిప్పుడు విచారించి లాభంలేదు. నీ సంగతులు అన్నీ వినడానికి అందరూ కనిపెట్టుకున్నార్లున్నారు. కాలాతిక్రమణం నీకూ మంచిది కాదు. తెల్లగా తెల్లవారక ముందే యేటిదరికి వెళ్ళకొంటే చల్లని గాలి నీ మనసుకు కొంచెం ప్రశాంత పరుస్తుంది. అసలే నీది వేడి తత్వం. అందులో యీ సావిట్లోకి అంతకంటే గాలి రాదు. నీకిప్పుడు కావలసింది ఉష్ణంకాదు. సాధ్యమైనంత యెక్కువ మొత్తంలో చల్లదనం కూడ పట్టుకున్న నాడే నీ గుండెలూ చల్లబడుతయ్. ఈమధ్య కాఫీ మానివేసి చద్ది అన్నం తినే కార్యక్రమం ప్రారంభించా అనుకొన్నావుగా!

—వెర్రి తండ్రీ! అటు ఒత్తిగిలావు, అంతే వాలు. ఎబ్బెబ్బే! ఇదేం మంచం, ఇదేమి అవతారం? సగం తెగిన కుక్కి. మంచంతొట్ల కుంభకర్ణుడి మీసాలలా నేలమీద జీరాడుతున్నయ్. ఎర్ర చీమలు పైకి బారులుతీర్చి వున్నట్టున్నయ్. చూడు! ఇన్నాళ్ళూ నీ బుద్ధే అనుకున్నాను, శరీరం కూడా మొద్దుబారిం దన్నమాట. ఇంత చదివి, యింత సంపాదిస్తూ శయ్యా సౌఖ్యం లేనివాడిని నిన్నే చూశాను. ఈ మంచం, యీ గొంగళీ చలి కాలంలో మాత్రమే ఉపయోగించ దగ్గవి. నీ జీవితంలో ఋతు ధర్మాలు కూడా మార్చివేస్తున్నావన్నమాట! అవున్లే, వసంతం వచ్చిందని నీకు పొరిగిందేమిటి? నీ జీవితం యెప్పుడూ గ్రీష్మ, హేమంతాలలోనే వుంటుంది? ఉన్న ఆకులు రాలిపోవడమే గాని కొత్తవి చిగిర్చేపాటి సౌభాగ్యం జీవన లతకు ఎన్నడూ కలగలేదుగా! యువావస్థలో వున్నా శరీర పాటవం తగ్గి పళ్ళు గుంటలు పడి చిరజట్టు జేగిన పిచ్చి శర్మా! బడికి వేళ అయింది మేలుకో!

2

శర్మ

నేను నిద్రలేచి యేటిదరికి చేరుకునేసరికే, అవధానిగారూ, శాస్త్రీ సిద్ధంగా వున్నారు. తెల్లగా చల్లగా వున్న యిసుకలో వారితోపాటు నేనూ కూర్చున్నాను. పరాకు ఒత్తిగిలించి మెల్లగా వచ్చే చల్లగాలికి ఒళ్లు మరచిపోతున్నారు. అసలు ఏటొడ్డు ఇసుకలో నడవడమంటే నాకు సరదా. కాళ్లు లోతుగా దిగ యిస్కే పైకి ఎచ్చేస్తూ వుంటయ్ పాడి హడిగా. ముందుకు నడిచిపోతూ వెనక్కు తిరిగి అడుగులు చూసుకోవడం నాకు అలవాటు. పిడుములు లోతుగా దిగడం, పాదాలు పైకి తేలుతూ వుండటం అదొక వింత అప్పుడప్పుడూ అరికాళ్లల్లో వున్న గీతలు కూడా ఇసుకలో ముద్రలు పలుతూ వుంటయ్. ఇసుకలో కూర్చున్నప్పుడు అందులోనూ యిలాటి సమయాలలో రెండు కాళ్లూ జాపుకుని చేతులతో ఇసుక తొడల కిందికి తోసుకోవడం ఇంకొక సరదా. నే నిలా చేస్తూవుంటే అవధాన్లుగారు నవ్వాడు. 'పిల్లల్ని యెక్స్‌కర్షన్‌కి తీసుకువచ్చి యిదైనా నేర్పు' అన్నాడు. 'అవును అదీ ఒక పెన్నే!' అంటూ వత్తాసు పలికాడు శాస్త్రి— అతడు స్వతంత్రంగా మాటాడకపోనా యిలాటి అదను కనిపెట్టి తన మీదకు ఏమీ రాకుండా మాటలు వదలడంలో ఘనుడు. నేనూ ముఖ్యంగా సైన్సు బోధించే వాడిని కావడంవల్ల చారిత్రక పరిశోధకులైన వా రిద్దరికీ అలుసు, ఇలాటి ఘట్టాలలో మరీను.

అవధానిగారికి అనుష్ఠానం వుండడంవల్ల మా కంటే ముందుగానే రేవులో దిగారు. నాకూ కొన్నాళ్లపాటు వుండేది గానీ, సొగక యీమధ్యనే మానుకొన్నాను. ఇంక శాస్త్రి యెటు పడితే అటు ఒడ్డిగిరిపోయే మనిషి. అత డీ గ్రామానికి వచ్చాక అలాటి స్వభావం మరీ పెంపొందించుకున్నాడు. నాకూ అతడి దగ్గిర వున్న చనువు అవధానిగారి దగ్గిర లేదు. ఆయన యెదటివాళ్లని పరాచికాలు పట్టించగలడు కాని తిరిగి అంటే కొంచెం మోహాన గంటు పెట్టుకునే మనిషి. శాస్త్రికి అలాటిది లేదు. ఎన్ని అన్నా ఎవ్వి పూరుకుంటాడు. అదీగాక నాకు మల్లేనే అతడూ కొత్తగా సర్వీసులోకి వచ్చినవాడు కావడంవల్ల, ఉద్యోగ ధర్మానికి సంబంధించిన కొన్ని ముఖ్య సూత్రాలను తెలుసుకోవడానికి గురుభావం ఉంచి అవధానిగారి దగ్గర చేరుతూ వుంటాడు. అందుకని కూడా నాకు శాస్త్రి అంటే చనువు.

అవధానిగారు తూర్పుగా తిరిగి అర్ఘ్యం వదులు

శ్రీ ఘంటి కృష్ణమూర్తి

తుంటే మే మిద్దరం నడుములకి కొల్లాయిలు బిగించాము. 'రండయ్యా రండి! తొలి రోజునే 'లేటు' మార్కు గియించుకుంటారా యేమిటి?' అన్నారు అవధానిగారు. శాస్త్రి నవ్వాడు. నేను ఆపనీ చేయలేదు. ముఖభావంగానే ముందుకు నీళ్లలోకి వెళ్లాను. గుండెల లోతుకి చేరుకోగానే 'గంగేచ యమునే కృష్ణే' అని కుడిచేతి బొటన వ్రేలితో నీటిపై సున్నా చుట్టుతూ వుండగా ప్రక్కనించిఅవధానిగారు అందుకుని ఇలాఅన్నాడు: 'నీటిపై వ్రాతలు నీకు బాగా అలవాటల్లే వున్నదని.' శాస్త్రి తిరిగి నవ్వాడు. అంతమాత్రాన నాకు చిన్నతనం లేకపోయినా మనసులో కొంచెం కలుక్కుమన్నది. 'నీటిపై వ్రాత, అనే మాట వింటే నా కసలు అర్థంకాదు. అది యెలా సాధ్యమూ అని ఒకప్పుడు విచారించేవాడిని. కాని అర్థం తెలియక అదీ మానివేశాను. బజారునుంచి వచ్చేటప్పుడు తెస్తానన్నది తీసుకురావప్పుడు మా యింటావిడ ఇలాటి మాటలతోనే—అచ్చంగా యీ మాటతోనే— నన్ను మెప్పించుతూ వుంటుంది. అంటే తనకు తాను విఫల మనోరథుడు అయినప్పుడు కాకపోయినా ఎదటివాళ్లను అలా చేసినప్పుడు యీ మాట మన ఆంధ్ర భూమిలో యెక్కువగా వాడుతూ వుంటారు. అప్పట్లో నే నామెకు తాత్కాలికంగా సమాధానం చెప్పుకున్నా మనసులో కొంచెం వేధించుతూనే వుండేది. అదేమాట మా పెద్ద అబ్బాయి నోటి వెంట కూడా ఒకటిరెండుసార్లు రావడం విన్నాను. బహుశా అ తల్లినించే వాడికీపట్టు బడి వుంటుంది. పెద్దవాళ్ల మాటలు చిలకపలుకుల్లా అనడం కంటె వారికి స్వతంత్ర శక్తి యేమి వుంటుంది కనక!—అయితే యిప్పుడు అన్యాపదేశంగా అవధానిగారి మాట అనడానికి సందర్భశుద్ధి కూడా వున్నది.

3

అవధానిగారికి మూడు ఇంక్రిమెంట్లు ఒక్కసారిగా వచ్చినయ్యని ఒక టీ పార్టీ యేర్పాటు చేశారు. మా వుద్యోగాలలో హఠాత్తుగా ఇలాటి సంపత్తి దానాలుమామూలే లేండి! ఆ టీ పార్టీకి సంబంధించినంతవరకూ వస్తువులన్నీ ఆయనే తెప్పించి యిచ్చుకొనేటట్టు, పదార్థాలు మాత్రం ఏ ఒకరి యింట్లోనో తయారు చేయించి ఇచ్చేటట్లు వారం రోజులనాడు జరిగిన స్టాఫ్ మీటింగులో ఒడంబడిక కుదిరింది. ప్రస్తుతం వారి యింటివారు పురిటికంటూ పుట్టినింటికి చేరుకోవడంవల్ల యీ యేర్పాటుచేయించాల్సి వచ్చింది. అందులోనూ వంతుగా పెసరట్లు కేటాయించారు. అవధానిగారికి పెసరట్లు అంటే వున్న ముక్కువ మరే వంటకంపైనా లేదనవచ్చును. ఎప్పుడు టీ పార్టీ చేసినా—ఆదిసాయంత్రమైనా సరే—యీ అంశాన్ని మాత్రంమర్చిపోరు. ఆయనే స్వయంగా పొయ్యిదగ్గర కూర్చుంటేగాంతర్లు దొంతర్లుగా వేసియిచ్చేయ గలరు కూడా. అనాడు నేను యీ విషయం యింటికి వచ్చి ప్రస్తావించగానే మా యావిడ శీఘ్ర వైముఖ్యం చూపింది. కానీలే, వారం రోజుల నాటికీమెను ప్రసన్నురాలిని చేసుకోలేకపోతానా అన్నంత ధీమాతోనే యీ విషయం వారితో ప్రస్తావించక కిమ్మనకుండా పూరుకున్నాను.—అయితే మా యావిడ చిత్తచాంచల్యం గల మనిషి. ఒకప్పుడు ఎక్కడలేని అహంభావం ప్రదర్శించినా యింకొకప్పుడు అంతులేని వినయం పొలకబోసి నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తూ వుంటుంది. అప్పుడప్పుడు మోతాదుకు మించిన వలపులో తేలించిన ఘడియలు కూడా వున్నయ్. అదంతా చల్లారాక అనిపిస్తూ వుంటుంది నాకు 'ఈమెకు ఆగ్రహం వచ్చినా, అనుగ్రహం వచ్చినా పట్టడం కష్టమేనని, కాని, యేం చేయను?' ఆమె స్వభావమే అంత. మార్చినా మారదు. అందుకు ప్రయత్నమూ చెయ్యను.

ఈ గతుకులబండీ యిలా నడుస్తూ వుండగా టీ పార్టీ రోజు అనే మజిలీ రానే వచ్చింది. అ క్రిందటిరోజు రాత్రికే పిల్లవాడిచేత రెండుసేర్లు ముడి పెసలూ, అల్లం, పచ్చిమెరపకాయలూ, కొత్తమెరి వగైరా పెసరట్ల సరంజామా అంతా పంపించివేశారు అవధాన్లుగారు. అప్పటికి మా సతీదేవి యింట్లో లేదు. ఎడపిల్లని చంకనేసుకుని షికారుకి పోయింది. నేను వరండాలో కూర్చుని పేపర్లు దిద్దుకుంటున్నాను. ఆ పిల్లవాడు సంచీ తెచ్చి నా ముందు పెట్టి అవధాన్లుగా రీయమన్నారని చెప్పి వెళ్లిపోయాడు. నా ఖుర్ర గిర్రున తిరిగింది. మనస్సు ఉగ్గబట్టుకుని 'ఇంట్లో వున్నావా?' అని పిలాను, జవాబు లేదు. బహుశా డాక్టరుగారి యింటికి వెళ్లివుంటుందని కొంత సంతోషించాను. ఎందుకనంటే ఆ యింటి ఆవిడ— అంటే డాక్టరు భార్య కొంచెం చదువుకొన్నదీ, సంస్కారం కలదీను. చక్కగా తంబుర మీటినట్లు మాట్లాడుతుంది. ఎంత కోపంతో యింటికి వచ్చినా యిట్టే ప్రసన్నుర్ని చేసుకొంటుంది ఆ గొంతు. ఈ నారీ లోకానికి ముందుగా అదే అవసరం అని నేను కలలు కంటూ వుంటాను. అది అలా వుండనీయండి!—

మా వధూమణి కూడా ఆమె పుట్టినింటి వూరినించే వచ్చింది కావడంవల్ల ఇద్దరూ చాలా సన్నిహితంగా మాట్లాడుకుని అంతర్యాలు పంచుకుంటూ వుంటారు. అదీకాక డాక్టరు నాకు ఇంటర్‌మీడియేట్‌లో సహాధ్యాయి. ఎంత లేదన్నా స్నేహితుల భార్యలు అయినప్పుడు పరస్పరం కొంత మన్నన, మర్యాద ఉంటూ వుంటయ్. సరసంగా మాట్లాడుకోవాలనే ఆరాటం కూడా వుంటుంది. ఇవన్నీ ఆనుకోకుండా ఒనగూడి రావడంవల్ల నా సతీతిలకం వారి యింటికి తరచుగా వెళ్లుతూవుండడమే నాకు యిష్టం. కొత్తగా నే నీ వూరికి బదిలీ అయి వచ్చిన రోజులలో నాలు గైదు రోజులపాటు డాక్టరు ఇంట్లోనే వుండడం కూడా జరిగింది. అంతవరకూ అత నిక్కడ ప్రాక్టీసు పెట్టినట్టే తెలియదు. ఇదీ వొకందుకు మంచిదే అనుకున్నాను.

పరిసరాలను బట్టి మనుషుల బుద్ధులు మారుతూ వుంటయ్యని నాకు గట్టి నమ్మకం. అందుకని నా అర్ధాంగిని డాక్టరుగారి యింటికి వెళ్లమని ప్రోత్సహిస్తూ వుంటాను. ఆమె అక్కణ్ణించి వచ్చేటప్పుడు నవ్వు మొగంతో పిల్లను యెగరవేసి ముద్దుపెట్టుకుంటూ కేరింతాలుగా వస్తుంది. ఆ దృశ్యం చూస్తే నాలో జీతించిపోయిన వేయి సంవత్సరాల భావాలు పైకి పెల్లుబికి వస్తూ వుంటయ్. ఒక్కసారి లేచి ఆమెతో పాటు నాలు గడుగులు సరసనే నడుస్తాను. ఈ క్షణంలో యీమె మనస్సు నింత తేటపరచినందుకు ఆ సాధ్విని వెయ్యిసార్లు మొక్కుకుంటాను. క్షణ కాలం గడిచేసరికే మూషూలు పూబిలో దిగబడిపోతూ వుంటాను.

ఆమె యింట్లో బడుయిపలకర పాయేసరికి అనాడు కూడా డాక్టరుగారి యింటికే వెళ్లి వుంటుందని అనుకున్నాను. ఒళ్లు పొంగినంత పనయ్యింది. వెధవ పేపర్లు కింద విసిరికొట్టాను. పెన్సిలు ముక్క పుటుక్కు మన్నది. నా మనసు చిపుక్కు మన్నది.

అయినా ఉత్సాహం కోల్పోకుండా లేచి సంచీ యింట్లో పెట్టి నాలు గడుగులు నేనే ముందుగా యెదురు వెళ్లి ఆ సంతోషంలోనే యీ మాట చెవిని వేసి ఒప్పించుదామనే ఆలోచన రాగా నాలో నాకే పారవశ్యం కలిగింది.

వారం రోజులనాడు అంచిరి ముందిరా అన్న మాట పొల్లు కాదని నిరూపించుకొనే సమయం యీనాటికి వచ్చిందని పొంగిపోయాను.

సంధి సావిట్లో మూల వుంది గుమ్మంలోనే వస్తూవుండగా మరొక్క ఆలోచన నన్ను గబిబిజి చేసింది. 'ఈమె డాక్టరుగారి యింటికి వెళ్లి వుంటే నాతో చెప్పకుండా వెళ్లుతుందా,? అని. ఈ ఆలోచన ఎందుకు వచ్చిందో మరి, నాకు నవనాడులూ కుంగిపోయినంత పని అయింది. వెనక్కు తిరిగి చూశాను. దొడ్డి తలుపు లోపల గడియ వేయకుండా దగ్గరగా వేసివున్నది. నాకు గుండెల్లో రాయి పడింది.

4

మా యావిడ దొడ్డిదారిని వెడితే శివయ్య గారి యింటికే మాత్రమే వెళ్లుతుందని నాకు తెలుసు. ఆమె ఆ యింటికి వెళ్లడం నాకు అంత క్షేమకరం కాదు; పైపెచ్చు ప్రాణ కంటకం కూడాను. దానికి అనేక కారణాలు వున్నయ్, వాటిల్లో ముఖ్యమైనది యిది వొకటి—

ఆ వాకిట ఆమె యింట్లో ప్రవేశిస్తుంటే మొహం ధుమధుమలాడుతూ బుస్సుమ్మని పొద్దు కూకినట్లుంటుంది. పిండిరగిని దొట్టిలా లాటితే కాలునాసే ఉట్టు ఉంటుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఉద్ధృతం రెండు గజాల మేర నిల్చున్నవారికి కూడా వడగాడ్పులా తాకుతుంది. చంకన వున్న యెడపిల్ల గుక్కపట్టి యేడుస్తూ వుంటుంది. పైటకొంగు స్థానం తొలగి వాటిని భుజంమీంచి క్రిందికి దిగజారుతూ వుంటుంది. చెవి ఉన్న ముడిముచ్చు ఉంగరాలుగా ఉన్నుకుని నా గుండెలపై తగిల్చిన ట్లుంటుంది. ఆ పిల్ల చంకన లేకపోతే సత్యభామ కోపగృహంలో అడుగుపెట్టుతున్నట్టు ఆమె దొడ్డివాకిటగుండా యింట్లోకి ప్రవేశించుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే నే నింతకు ముందు చెప్పిన మోహానికీ దీనికీ స్వర్గ నరకాల కున్నంత తేడా వుంటుంది. మరేం జెయ్యాలి? అలాటి సమయాలలో ఆ మోహం చూడాలంటేనే నాకు ప్రాణ కంటకం—

అసలు మా యావిడ మోహం ఎదురుగా వెళ్లి చూడాలని నాకు వుండదు. వెడల్పాటి దొప్ప చెవులు, సన్నని ముక్కు, చిన్న నాలుక, గుంటలు పడినట్టున్న కళ్లు, జానెడు జెడ, గుప్పెడు మెడ —ఫణీంద్రుడు పడగ విప్పినట్టుంటుంది నా కా మోహం. అందుకే ఒక్క చెవ్వు, ఒక్క తెంప, ఒక్క కన్ను కనబడేటట్టు ప్రక్క వాటంగానే చూడాలని కుతూహలపడుతూ వుంటాను. అయితే, ఆమె సౌశీల్యాన్ని గురించి నే నెన్నడూ శంకించలేదు. మరి యిలాటి అవతారం దాల్చి ప్రత్యక్షం కావడానికి కారణం యేమిటంటారు కదూ!

శివయ్య భార్య చిన్నప్పట్నించీ వొకలాంటి మనిషి. అంటే—అహంభావమే అపోరంగా తీసుకుంటూ, పటాటోపం పానీయంగా త్రాగి ఇంతటి దేహాన్ని పెంచుకుని పుష్టిగా కాలం గడుపుకుంటున్న వ్యక్తి. ఈ దినచర్యలో యెక్కడ యేలాటి లోటు వాటిల్లినా, యెదటి వాళ్లను విరుచుకు తినే శక్తి, అందులోనూ శివయ్యను చెరువు చెరువునా నీరు త్రాగించగల యుక్తి ఆమెకు ఉగ్గు పాలలోనే అలవడింది. అదీగాక మేనరికం. మొదట్నించీ యెవర్నీ లెక్కజెయ్యని మనిషికి యిలాటి అయిన సంబంధం కూడా కలిసిరావడం కాకి కర్పిలపైన కిరసనాయిలు కుమ్మరించినట్లే. ఆవిడ తోలే బండీ యేమీ వొడుదుడుకులు లేకుండా నల్లేరుమీద నిటారుగా, నిరాఘాటంగా సాగిపోతోంది. ఆవిడా నలుగురు పిల్లల తల్లి. అయినా తనవిలాసాలకు ఏలోటూ రానీయకుండా, సిగపూవు వాడకుండా సంసారం చక్కదిద్దగల బాధ్యత శివయ్యపైనే వున్నదని యీనాటికీ ఘంటాపథంగా చెబుతూ వుంటుంది. అందినంత వరకూ, అనువుగా వున్నంతవరకూ అవసరాలు గడుపుకోవడంలో ఆమెకు ఉచ్చనీచాల తారతమ్యం గానీ, కష్ట సుఖాల అనుభవం గానీ, లోకం తనను చూసి యేమనుకుంటున్నదీ అనే ఆలోచన గానీ యేమీ బాధించవు. ఆమె నిఘంటువులో తనకు కావలసిన వస్తు సామగ్రి సమకూర్చి పెట్టలేనివాడు వట్టి చవట! దానికి వెనకనున్న ఆర్థిక కారణాల అసంతృప్తులు ఆమె మనసుకి పట్టవు. అలాటి పంద తనలాటి ఉత్తమ వంశ సంజాతను వివాహం చేసుకోక పోవడమే యుక్తమంటుంది. కోరిన చీరలు, కోరిన నెలలో, కోరిన సంఖ్యలో కొనిపెట్ట లేనివాడూ వొక మొగుడేనా అని ఆమె కలలో కూడా నవ్వుకుంటుంది. నగల విషయంలో అమె కొక నిశ్చితాభిప్రాయం లేకపోయినా అవి తన హోదాకు తగిన రీతిలో మాత్రం వుండాలని వాపోతూ వుంటుంది—

శివయ్య స్వభావం చల్లగా సిమెంటు రోడ్డు మీద పోయే కొత్త ఫెడ్‌ఫోర్డ్ కారులాంటిదైతే ఆమె స్వభావం కటిక బంజర్లు దున్నే ట్రాక్టర్ లాంటిది. శివయ్య హృదయం తియ్యని ద్రాక్ష పండు వంటిదైతే, ఆమెది పులుపు రొడ్డు మామిడికాంక వంటిది. చెప్పడం మరిచాను, శివయ్య అర్ధాంగి పేరు త్రిపురసుందరీదేవి— శివయ్య సహజంగా కొంత సంస్కారం గలవాడు; మరికొంత చదువుకొన్నవాడూను. అయినా, అతడి బుద్ధి విద్యానిష్యకమైన చర్చల్లో కంటే సొంతే తికవిద్యలో యెక్కువ పదును తేలింది. చెడిపోయిన ఒక్క గడియారము, మరొక్క రేడియో అతని ముందు ఉంచితే చాలు— మానవ శరీరానికి నాడి నన్ని జీవనాడుల అమరిక అన్నీ వాటికీ సమకూర్చి పెట్టగలడు. ఒక కొత్త చైతన్యం వాటికి చేకూర్చి వాటిపై మనకున్న యాంత్రికభావం పోగొట్టి మనతో మాట్లాడించగలడు. ఇంతకు సంబంధించినంతవరకూ అతడు మరొక విశ్వకర్మ అని చెప్పాలి!

అతని పెదవులపై యెప్పుడూ చిరునవ్వు చిందులాడుతూ వుంటుంది. ఏ మాట చెప్పబోయినా అతడికంటే ముందు పలకరించేది ఆ నవ్వే. అయితే, అది గ్రహించినవారికి మాత్రమే చిరునవ్వు. త్రిపురసుందరికి మాత్రం అది వొక రక్కిస నవ్వు. సహజంగా ఆమెలో జీర్ణించిన భావాలను ఆ నవ్వు కదల్చలేదు, కొత్త సంచలనాన్ని రేకెత్తించలేదు. ఆమె అమర్చుకున్న నగల తళతళల్లో అదీ వొక ముచ్చెవు చిప్ప మెరుగు. ఆమె కట్టుకున్న చీరల మెరమెరల్లో అదీ వొక గొంరిటపువ్వు శివయ్య నవ్వు—.

5

స్వాతిశయంతో బ్రతకా అనుకొనేవారికి, కనీసం అందుకై ప్రయత్నించేవారికి అందరూ తమలాగే వుండాలని వుంటుంది. అవసరం పట్టినప్పుడు అందుకే ప్రయత్నిస్తూ వుంటారు కూడా. త్రిపురసుందరితో సహవాసం మరిగాక మా సుందరి అదొక తీరుగా మారిపోవడం మొదలుపెట్టింది. నడకలో, నడతలో, మాటల్లో, ముఖ భంగిమల్లో తేడా కనిపెట్టాను. కాని, దేనికీ తొందరపడే స్వభావం కాదు నాది. ఏది చెప్పినా ఆలోచించి చెప్పాలని నా వుద్దేశ్యం. పదింటికి ఒక్కటి మాత్రమే సమాధానంగా వదలడంలో నాకు ఆనందం వుంటుంది. తొందరపడి మా యావిడతో ఆ విషయమై ప్రస్తావించలేదు సరిగదా, ఆమె వాంఛితమేమిటో, దేనివల్ల యీ అసంతృప్తి ఆవరించిందో కూడా అడగలేదు. నిలకడమీద నిజం తెలుతుం దనుకున్నాను.

ఉన్నట్టుండి ఒకనాడు బిళ్ల బీటుగా నా నెత్తిన పిడుగుపడ్డ ట్టయింది—.

అది నెలసరి జీతాలు వచ్చిన రోజు. సాయంత్రం యింటికి వచ్చి సర్ది యిన్తపులసిన బాకీలు పద్దు రాసుకుంటున్నాను. పెడేలుమని దొడ్డి గుమ్మం తెరచిన చప్పుడయింది. పెన్సు రుల్లు మన్నది. గుండెలు గుబగుబ లాడుతూంటే నే వెనక్కు తిరిగి చూచాను. త్రిపురసుందరి తులసి కోట దగ్గర నిల్చుని యేదో పెద్ద పార్సెల్ చేతకిచ్చి మా యావిడ్ని బుజంమీద చేయివేసి ముందుకు నెట్టుతోంది. నన్ను చూసి యిద్దరూ పెళపెళా నవ్వారు. ఆడువారు కూడా అలా నవ్వుతారని నా కప్పుడే తెలిసింది. నున్నం గానుగ తిప్పినట్టు నాగుండెల్లో యేదో గుండ్రని రాయివంటిది గిరగిరా వేగంగా తిరగడంలో పాల సముద్రం మర్దించినట్లయింది. అక్కడ ముందుగాపుట్టిందే యిక్కడా ప్రత్యక్ష మయింది. నే నిప్పుడు కరకంఠుడ నన్నమాట—.

త్రిపురసుందరి యెత్తుగా నడినెత్తి పరకూ చుట్టిన బర్మా ముడిపైన అర్ధ చంద్రవంకగా అమర్చిన చేమంతి పూలదండను రెండు చేతులా సవరించుకుంటూంది. నడుం కొంచెం వెనక్కు వంగడంవల్ల ముందుకువచ్చిన వక్షంపై గాలికి రెపరెప లాడుతున్న వాయులు చీర పైటను కూడా సవరించుకోక నిర్లక్ష్యంగా గాలికి వదిలింది—.

మా సుందరి వాలుజడ వేసుకొంటేనే కొంత కొంటెకు చూసి సహించగలం. ఆ వున్న జానెడు బెత్తెడు పరకలూపిరిసుట్లూ చుట్టితే పిడక వంట గోడకు కొట్టినట్లు, దొడ్డింకలు కిటికీ కమ్ములకు పట్టినట్లు, పులుసు పిసికిన చింతపండు దొడ్డి కిటికీ వంచన ముద్దగా పెట్టినట్లు ఉండి అప్పటికి అయిదు గంటలలోపున అన్నం తిన్నవారికి పెద్ద ప్రమాదం సంభవింపజేస్తూ వుంటుంది. ఆ దృశ్యం పగవారికి కూడా వద్దు. అందుకని ఆ విషయంలో ఆవిడ జాగ్రత్త పడుతూనే వుంటుంది. అసలు జీవితంలో పడుతున్న జాగ్రత్త కూడా అది వొక్కటే నేమో....

త్రిపురసుందరిముం దీమె నిల్చుంటే తల్లీ పిల్లల సామ్యంగా వుంది. కానీ ఆ న్యాయం యిప్పుడు తల్చుకోవడం మహాపరాధం. ఏ తల్లీ తన పిల్లని యిలాటి ప్రోద్బలంతో ముందుకు నెట్టదు కనక. లేదా నాలాటి దైవోపహతులకే యిలాటి జంటలు దాపురించుతూ వుంటయ్! చూస్తూవుండగానే వారి యిద్దరిలోనూ ఆ నవ్వు రేఖలు మాయమై ఆ రెండు మోహాలూ పూడిక తీయించే నూతి పళ్లాలలా యేవో భావాల ఒంట్రు మట్టితో కప్పబడి పోయినై. మా యావిడ అప్పుడు అచ్చంగా ఫణీంద్ర సంతతికి చెందిందే అనిపించింది నాకు. త్రిపురసుందరి రెండడుగులు ముందుకువేసి యేదో చెవులో చెప్పడంతో ఒక్క బిగువున గేరు వదలిన రోల్సు రాయిస్ కారులా ముందు వురికింది మా యావిడ. త్రిపురసుందరి కదలకుండా రెండు చేతులూ వెనక్కు కట్టుకుని అక్కడే నిలబడి వుంది. చీర సింగారంలో ఆమె నిర్లక్ష్యానికి చిహ్నంగా రవికె ముడికీ పోక ముడికీ మధ్య వున్న వళిత్రయం స్పష్టంగా కనబడుతూంది. అప్పుడు నేను నిల్చున్న చోటుకీ దొడ్డి గుమ్మానికీ యిరవై గజాల మేర వుంటుంది.

6

రావణాసురుని గుండెల్లో అమృత కలశం వున్నట్టు విభీషణుడు చెబితేనే శ్రీరామచంద్రుడి నికి తెలిసింది. మా యావిడ గుండెల్లో దైవ్యేబాయిలర్లో వున్నంత రాక్షసిబొగ్గు వున్నట్టు నా అంతట నాకే తెలుసు. అయితే అది రాజుకుండా వుండడానికే నా జీవిత కాలమంతా ప్రయత్నించుతున్నాను. ఆ పని జరిగితే యింక దానిపై ఎంతటి వర్షధారలు కుమ్మరించినా అది చల్లారక పోగా మరింత రగుల్కొంటూ వుంటుంది. ఈమధ్య ఎందుకనో అది కొంత పల్లారినట్లే వుండి యీనాడు త్రిపురసుందరి వెలిగించిన మతాబాతో రగుల్కొంది. మా యావిడ వేసే ప్రతి అడుగులోనూ ఆ రగిలిన చిప్పలు నా కగుపించ సాగినై.

తను ఇన్నాళ్ళూ శ్రమించి కనిపెట్టిన అణ్వస్త్రం ప్రపంచంపై ప్రేలి భస్మీపటలం చేస్తుంటే దూరాన్నించి చూసి సఫలత చేజిక్కించుకొన్న సంతోషంతో ప్రళయాట్టహాసం చేస్తున్న సంకుచిత శాస్త్రవేత్తలాగా దొడ్డి గుమ్మం వారగా నిలబడి చూస్తోంది త్రిపురసుందరి. ఆమె అక్కడ నిల్చుంటే యిక్కడ జరిగే బీభత్సమంతా కళ్లకు గట్టినట్లు కనబడుతూనే వుంటుంది. పచ్చగా పెరిగిన శాద్వలంలో కారుచిచ్చు వ్యాపించినట్లు మా యావిడ నా ముందుకు వచ్చింది.

మూనే చేతిలో వుండే పొట్లం నా ముందు విసిరికొట్టి 'ఇది విప్పిచూడు!' అన్నది. ఒక్కసారి నా నరాలన్నీ జివ్వుమన్న ట్లయింది. ఈమె ప్రారంభించబోయే రగడలో ముందరి ఆయుధం ఏకవచన ప్రయోగం కాబోలు అనుకున్నాను. అప్పుడప్పుడూ ఏకవచనంలో పిలవడం ఆమెకు అలవాటు పడివుండడం నాకూ పరిపాటి అయిపోయింది. కాని అది ఎంతో తారస్థాయి అందుకున్న పట్టంలో వంతాలు నెగ్గించుకొనే పట్టుదలలు వచ్చినప్పటి సంభాషణలో మాత్రమే యింత వరకూ ప్రయోగింపబడడం మామూలయింది. ఇప్పుడు ఉపక్రమంలోనే యిలా పిల్చినందుకు బేజారైపోయాను. నా నిచ్చిన మొదటి శబ్ద యుధం లక్ష్యంలో ప్రయోగింపబడినందుకు ఒక అతిరథుడు ప్రదర్శించే ఉత్సాహోద్రేకాలను ముఖ భంగిమల్లో వెళ్లగక్కుతున్నది త్రిపురసుందరి వెనకనించి. మరి నా కార్యక్రమ మేదో నిర్వర్తించుకోవడానికని అక్కడే వున్న బల్లపై కూర్చుని పొట్లం విప్పుదామని చేతబట్టుకొన్నాను. అది ట్వైన్ దారంతో కట్టబడింది. నిదానంగా ముడి విప్పుతుండగా మా యావిడ రెండడుగులు వెనక్కు వేసి దొడ్డివేపుకి తల తిప్పి చూసింది. త్రిపురసుందరి బొటనవ్రేలు మడిచి నాలుగు వేళ్లూ పైకెత్తి చూపించుతూంది. 'అవును ఆ మాత్రమైనా లేకపోతే యెలా, అన్నట్టు అంగీకార సూచకంగా మా యావిడ తల పంకించింది. నేను పొట్లం విప్పి ముందు పెట్టుకొని ఒక్కొక్కటే పైకి తీస్తున్నాను. అందులో వున్నవి అయిదు కోయంబత్తూరు చీరలు! వాటిపైకి తగినంత ఖరీదులో వున్న జాకెటు గుడ్డలూను!! ఒకొక్కటే తీస్తూవుంటే పాములబుట్ట తెరచినప్పుడు నల్ల త్రాచుల్లా కనబడుతున్నయ్. అన్నీ పరీక్షగా చూసి 'అయితే ఏమంటావ్?' అన్నట్టు ప్రశ్నార్థకంగా మా యావిడ మోహంలోకి చూశాను. ఇంతసేపూ ఆవిడ తన రెండు చేతులూ నడుముపై పెట్టుకొని అక్కడే నిలబడి వున్నది. 'అవి నాకు కావాలి' అన్నది ఆజ్ఞాపించే ధోరణిలో. 'నీకు కావలసిం దొకటి యేరి తీసుకో!' అన్నాను. 'ఒక్కటి కాదు, నాలుగు' అన్నది మా యావిడ అస లామె గొంతులో సహజమైన మార్దవం తక్కువ. అందులోనూ యిలాటి ఉద్రిక్త పరిస్థితుల్లో మాట్లాడుతున్నప్పుడు ఆమె గొంతు ఎలాగో మారిపోతూ వుంటుంది. ఒక సీనారేకు డబ్బాపై మరమేకు పెట్టి గట్టిగా రాచినట్టు ఆమె గొంతు వినబడింది నాకు.

'ఒక్కసారే నాలుగు ఎలా కొనగలను?' అన్నాను నా ఆదాయాన్ని అంచనా వేసుకుంటూ. ఆ లెంకు నేను జమకట్టవలసిన పద్దులన్నీ యిచినా రూపాయల పరిమితి దాటినై. ఇదిగాక నాలుగు రోజుల క్రితమే త్రిపురసుందరి తోపాటు మా యావిడ బజారుకు వెళ్లి అప్పట్టుంది పాతిక రూపాయల వంట గిన్నెలు మొదలైన సామగ్రి కొనుక్కు వచ్చింది. ఇవన్నీ తీర్చినా నా దగ్గర మిగిలిన దాంతో నెల పొడుగునా చిల్లర మల్లర ఖర్చులు సరిపెట్టుకోవాలి. ఆ మాత్రం చేతులో అనుకుపోతే తొలాగ అనుకుంటూ పై మాట అన్నాను. అయినా ఒక చీర కొనియిద్దామనే తలంపు నాకుకూడా కలిగింది. ఏదో ఒక సమయంలో ప్రసన్నంగా వున్నప్పుడు ఆ చీర కట్టుకుంటే చూడాలని నా అభిలాష. ఇదంతా ఆమెకు నచ్చజెప్పనూ లేను; చెప్పినా వినేపాటి స్థిమితం ఆమెకు లేదు.

'కాదు నాకు నాలు గైనా కావాలి' అన్నది గద్దించే ధోరణిలో. అప్పుడు అర్థమయింది నాకు. ఇందాక త్రిపురసుందరి నాలుగు వేళ్లు చూపించడానికి కారణం. ఆ నాలుగూ కలిసి జాకెటు గుడ్డలతో సహా డెబ్భై రూపాయలదాకా దేకుతుంది. పై రాబడి కలవాడినైతే వచ్చే జీతాన్ని లెక్క చేయకుండా 'సరే' అనగలిగే వాడిని. నాకు అదనపు ఆదాయం లేదని మా ఆ విడకూ తెలుసు. ఐతే మరి యీ పట్టుకు కారణం? కొంత సహజం, మరికొంత త్రిపురసుందరీదేవి ప్రభావం. అప్పుడామె కట్టుకున్న నీలిరంగు వాయిల్ చీర క్రిందటి నెలలోనే గదా కొనియిచ్చాను! ఆమెను ఆ మంకు పట్టునించి మరల్చాలనే సదుద్దేశ్యంతోనే "అది కాదే....క్రిందటి నెలలోనే కదా...." అని యేదో చెప్పబోయాను. "ఏమిటి కాదు?" అని నామాటను పిదరించుకున్నది మా యావిడ. అదే ధోరణిలో యిలా చెప్పుకుపోతోంది: "ఈ తంత్రం ఎప్పుడూ వుండేదే. నా దాకా వచ్చేసరికి నిలువుగుడ్డు వేస్తూ వుంటారు. తమరైతే తెల్ల గుడ్డలు కట్టుకుని పేటంచు ఉత్తరీయాలు వేసుకు తిరగొచ్చు.... ఏమైనా సరే, నాకు నాలుగు చీరలైనా కొనాల్సిందే. దాపుడుకి అమాత్రం వుండొద్దూ? తోటివాళ్లు కొనియిస్తున్నారని సిగ్గయినాలేదు మొహానికి" అంటూ కుడిచేత్తో నాబుగ్గ మీద పొడిచింది.

ఈ పై మాటలకు సంజాయిషీ చెప్పుకోవలసిన అవసరం నాకు వున్నది. నే నామెకంటే ఎప్పుడూ వెలపొడుగు వస్త్రాలు కొనుక్కోనూ లేదు సరిగదా—నాకలాటి ఆరాటం కూడా లేదు. పటాటోపంగా వుంటుందని వున్న రెండుపాంట్లూ నా తమ్ముడికి యిచ్చేశాను. ఇక నామె అలా ఎందుకు అన్నదంటే అది స్వభావం అనుకోవాల్సిందే. తీరువు పెట్టకూయడానికికారణం ఏమిటి? కొంగ రెట్ట వేయడానికి హేతు వేమిటి?—ఎప్పటి కప్పుడే పరగడుపైతే ఎవ్వరు మాత్రం తృప్తి పరచగలరు? నాకు ఉన్నది ఒకటే ఒకటి పేటంచు ఉత్తరీయం. దానినే మడతలు విప్పి మూడు వారాలపాటు ఏకబిగువున వాడుతూ వుంటాను. తెల్ల గుడ్డపైన కూడా నా కంత మోజు లేదు—మరి తోటివాళ్లు కొనియిచ్చా రన్నది నూటికి నూరుపాళ్ళూ నిజం కాదు. శివయ్య ఆదాయానికీ, నా సంపాదనకీ పోలిక లేదు. అతగాడు శ్రమించి రోజుకు పది రూపాయలదాకా సంపాదించిన రోజులు కూడా వున్నయ్. అయినా త్రిపురసుందరీదేవికి ఆహుతి చాలక వచ్చిందంతా రెట్టికీ రేణికీ రాకుండా చేస్తుంది. అతడు ఏమీ అనలేక అంతరంగికుల దగ్గర యిదంతా వెళ్లబోసుకుంటూ వుంటాడు. ఇంత ఖర్చు చేసినా తనకోసం కష్టపడి సంపాదిస్తున్నాడనే మెప్పు ఆమెకు ఏ కోశానా లేదని శివయ్య అప్పుడప్పుడూ వాపోతూ వుంటాడు. ఆమెగారూ అలాగే పూదరబెట్టి కైకమ్ములా తరం సంపాదించి వుంటుంది. ఆగంతా యీవిడపైకి ఆవేశించజేసి నాపైకి పంపకంచేసి వుంటుంది. మరి కర్తవ్యం?—అయినా నాలాటివాడికి ఒక కర్తవ్యమంటూ యేమిటి? సమయానికి ఉచితంగా తోచినది చేయడమే గాని. అయితే ఇప్పుడీ యేవలసిన పద్దులలో దేనిని తగ్గించడము? అన్నీ అన్నిగానే ఉన్నయ్. పాలవాళ్లతో పెద్ద పేచీ. దారిన పోతూవుంటే ఎంతమందిలో వున్నా పిల్చి అడుగుతారు. చాకిరికొట్టు, సగానికి సగం ఇచ్చినా షావుకారికి పూర్తిగా జమకట్టకపోతే వచ్చేసారి బియ్యం కొలవడు. కట్టెలవాడూ అందుకు సకలే. —ఆఖ్కే ఆలోచించినకొద్దీ నా సంసారపు విలువల్ని గురించి నాకే అసహ్యం వేసింది. నాపైనా నాకే రోత పుట్టింది.

దొడ్డివైపుకి చూసేసరికి త్రిపురసుందరి మెల్లగా యింట్లోకి నడిచి వస్తోంది. తను చెలికత్తె యింతటి ఘన గౌరవం సంపాదించబోతున్నదనే ధీమా ఆమెలో పెల్లుబికి వస్తోంది. వెంటనే నాకు నేను తమాయించుకున్నాను. "నీ యిష్టం వచ్చినట్టు చేసుకో!" అని జేబులో వున్న జీతండబ్బూ, పద్దుల పుస్తకమూ నేలపై విసిరి కొట్టి గబగబా వాకిట్లోకి నడిచాను. ఏటిగట్టుకు

(మిగతా 4 వ పేజీలో)

కాకినాడలో 10 వ తేదీని అఖిలాంధ్ర చతుర్థ ఫలపుష్ప ప్రదర్శనానికి మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఇండియా డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. జె. థామస్‌ను ఎడమప్రక్క చివరన చూడవచ్చు

ఫలపుష్ప ప్రదర్శనలో వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఐ. జె. నాయుడుగారి అధ్యక్షతను జరిగిన సభలో జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి ఇందిర కృష్ణస్వామిగారు బహుమతులు పంచిపెడుతున్న దృశ్యం

పైలట్ పెన్ను యొక్క శ్రేష్ఠతకు ఒక ప్రత్యక్షమైన నిదర్శనము యిదిగో!





పైలట్ పెన్ను ధర చాల తక్కువ అయినా అది మీరు యిచ్చే ధరలో దొరకే వాటిలో ఉత్తమమైనదని దానిమీద జరపబడిన విశేషమైన పరీక్షలలో నిరూపించబడినది! దానిలో చాల సిరా పడుతుంది మరియు దానితో గాజా కాగితముపై వ్రాసినా లేక ధావిని మెత్తని కజ్జ టేబిలుమీద గుచ్చినా పాడవకుండా ఉంటుంది. పైలట్ పెన్ను కారదని గ్యారంటీ కూడ చేయబడినది!

పైలట్ పెన్నుతో ఏ కాగితము మీదైనా ముత్యాల కోవాల్లా వ్రాయవచ్చును. ధర రు. 4/8 నుండి రు. 27/- వరకు దొరకుతున్న పైలట్ పెన్నులలో మీకు సరిపోయే మోడలుని ఎన్ను కొనండి. ప్రతి మోడలు పెన్ను మీరు యిచ్చే ధరకు దొరకే వాటిలో అత్యుత్తమమైనది!

పైలట్ పెన్నులో ఒక సారి సిరా పోసిన తరువాత అది కారకుండా, సిరా ఎక్కువ పడకుండా లేక ఆగిపోకుండా 40 ఫుల్‌స్కేప్ పేజీలు వ్రాసింది. పైలట్ పెన్ను చాల కాలము పనిచేస్తుందనుటకు యింతకంటె వేరే ఏమి నిదర్శనము కావాలి?

చికాకులు లేకుండా ఏళ్ల తరబడి వ్రాయుటకు ఒక పైలట్ పెన్నును నేడే కొనండి

ట్రేడు (P) మార్కు

పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కేథొలిక్ సెంటర్, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు 1

అమ్మకము మరియు సర్వీసు చేయువారు:
జెమ్ అండ్ కంపెనీ
325/326 నేతాజీ సుభాష్ చంద్ర బోస్ రోడ్డు, మద్రాసు 1

'పైలట్' పెన్నుకు ఉత్కృష్టమైన సిరా 'పైలట్' సిరాయే

సన్‌లైట్టు బనీనులు
• గారంటీఅయిన సరుకు.
• చాలా రోజులకు వచ్చును
SUNLIGHT KNITTING CO, TIRUPUR
AGENTS:
K.S. RANGANAYAKULU
BEZAWADA-1

సలహా ఉచితం

ఊపిరితిత్తులు, ఎముకలు, గ్రంథుల క్షయకు, క్యాన్సరుకు, మూత్రాశయవ్యాధి, పడిశం తిరగబెట్టుట, గొంతుకండలవాపు, కక్కువాయిదగ్గు, మూలవ్యాధి, రక్తస్రావము, ముక్కు ఎముకల వాపు వగైరాలకు మంచి అమోఘమైన ఆయుర్వేద చికిత్స నిమిత్తం పోస్టుద్వారా మమ్ము సంప్రదించండి.

SHARMAN MEDICAL HOUSE,
Ludhiana P b)

గాలియాత గంధకర్తగారి యోగచూర్ణం (REGD)
అత్యద్భుత బలవర్ధక ఆహారము
26—5—57 ఆంధ్రప్రభ

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదలగు వారిచే గాలియాత యోగి యని కొనియాడబడినట్టియు, డాక్టర్ ఎస్. రాధాకృష్ణయ్య ప్రభృతులచేత శ్లాఘింపబడిన "గాలియాత" గ్రంథము రచించిన యోగి యస్. వి. ఆచార్య గారిచే యోగశాస్త్ర రీత్యా తయారు చేయబడినది. ప్రాచీన యోగీశ్వరులు ఆరోగ్యమునకు, బలమునకు, దీర్ఘాయుర్దాయమునకు వాడుచూ వచ్చిన అత్యధిక పోషక పదార్థములతో నిండియున్న ఆహార విశేషము. మీ ఆరోగ్యము, బలము యే కారణము వల్ల నశించినప్పటికీ దీనిని సేవించుట వలన మరల మీరు బలారోగ్యములను పొందవచ్చును.
అంతటా దొరకును. "దివ్యచూర్ణాలు" కేటలాగుకు "గాలియాత" గ్రంథమునకు వ్రాయుడు.
యోగవిద్య నేర్చుకొనుడు.
యోగి. యస్. వి. ఆచార్య శింగరాయకొండ, నెల్లూరుజిల్లా

సగంకంటె తక్కువ ధరకు
ఇంకా 15 రోజులు వరకు మాత్రమే అన్ని వాచీలు పేరొందిన ఫ్యాక్టరీలలో తయారింపబడ్డవి.
ప్రతిదీ 10 సం.లు గ్యారంటీ
ఉచితం: ఒకేసారి 3 రిస్టువాచీలుకొంటే ఒక టిన్ని వాచి, రెండు రిస్టువాచీలకు ఒక పాకెట్ వాచి, ఒక రిస్టువాచీకి ఒక ఫౌంటెన్ పెన్ ఉచితము.



పాకెట్ వాచ్ 30/- 13/-
రేడియం పాకెట్ వాచ్ 32/- 15/-
జర్మని టైంపీసు 32/- 15/-
సుపీరియర్ అలారం 36/- 17/-


NO. 964 SIZE 9 3/4"
21 జా. వాటర్‌ప్రూఫ్ క్రోం 80/- 39/-
21 జా. రోల్డుగోల్డు 86/- 42/-
15 జా. వాటర్‌ప్రూఫ్ 75/- 38/-

NO. 995 SIZE 8 3/4"
21 జా. వాటర్‌ప్రూఫ్ క్రోం 84/- 42/-
21 జా. రోల్డుగోల్డు 95/- 45/-
17 జా. వాటర్‌ప్రూఫ్ 75/- 37/-


NO. 996 SIZE 7 1/4"
15 జా. రోల్డుగోల్డు 73/- 35/-
15 జా. 10 మై క్రోన్సు 78/- 38/-


NO. 500 SIZE 7 1/4"
15 జా. రోల్డుగోల్డు 75/- 36/-
15 జా. 10 మై క్రోన్సు 80/- 39/-


NO. 961 SIZE 10 1/2"
5 జా. రోల్డుగోల్డు 50/- 24/-
15 జా. రోల్డుగోల్డు 68/- 32/-

PIONEER WATCH Co.
POST BOX NO. 11428 CALCUTTA 6





దరిశి తాలూకా కురిచేడు జాతీయ సేవా విస్తరణ కేంద్రానికి జిల్లా కలెక్టర్ శ్రీ మొహిబుల్లాగారు ప్రారంభోత్సవం చేశారు

సాహిత్యగోష్ఠి

సాహిత్యంలో నారీలోకం

శ్రీమతి కె. రామలక్ష్మి

అతి ప్రాచీనకాలం నుంచి అత్యాధునిక యుగం దాకా రచనల్లో స్త్రీలు రకరకాలుగా రాణించారు. కావ్యాల్లో, ప్రబంధాలలో, నాటకాలలో—ఒకటేమిటి. అన్ని తరహాల రచనలలోనూ స్త్రీమూర్తి చిత్రితం అయివుంది. చిత్ర, శిల్ప, కళా రంగాలలో యీ మూర్తి వైవిధ్యం ఎంతగా వుంటుందో వాఙ్మయ ప్రపంచంలో కూడా అంతగానూ వుంటుంది.

ప్రబంధ నాయికలు—వరూధిని, గిరిక, కళాభాషిణి, గోదాదేవి....ఎవరి తరహా వారిదిగా మానవ మాత్రుల కత్యున్నతంగా కన్పిస్తారు. వారిచేతలూ, మాటలూ కూడా అంతే. అలాగే ఆ కాలపు తదితర రచనలలోని స్త్రీలూ.

ఆధునిక కాలం అనేది వచ్చేసరికి తదనుగుణంగానే వీరి చిత్రములలో మార్పులువచ్చాయి. కాంతం, వటీరావు వంటి ఎందరో నాయికలు రూపం దిద్దుకున్నారు. ప్రబంధ కన్యలూ వీరూ కూడా రచనల్లో మనుషులే అయినా, వారి హావభావాలలో, పోకడలలో ఎంత తేడా!

నిజమే. కాలానుగుణం అయిన యిలాంటి మార్పు రాకుండా ఆనాటి వరూధినే ఈనాటికీ వస్తుంటే వినుగెత్తేది. అంతేకాదు. ఎంతో అసహజంగా వుండేది. అందుకే ఏ రంగంలో అయినా మార్పు సహజం అవుతుంది అనడం.

ఆనాటి 'వాస్తవికత' అనబడే దానికీ, ఈనాటి దానికీ తేడా వుండక తప్పదు. అదీకాక, ఆనాటి రచనలు వాస్తవికతా చిత్రణ చేయ లేదు. కాని యీనాటి పరిస్థితి వేరు. రచనలకి ప్రయోజనాన్ని సృష్టించారు. రచనలకి వాస్తవికత ఆవశ్యం అన్నారు. పాత్రలూ సంఘటనలూ సన్నివేశాలూ అన్నీ కూడా మానవాతీతతని కాక సామాన్య మానవుడి కందుబాటులో వుండేవిగా వుండాలని ఎక్కడా రూలు లేదు కాని, ఉంటేనే చదువరుల నాకర్షిస్తున్నాయి. రచనలు అన్నది మటుకు నిజం.

స్త్రీ చిత్రణలో వాస్తవికత ఎంతవరకూ పాటించబడుతూంది అని ప్రశ్నించుకుంటే, వాస్తవికత కంటే కూడా అటు ఆదర్శాలకేసనో, యిటు 'నైతిక' దృక్పథం వల్లనో మొత్తానికి స్త్రీ పాత్రలు గమ్మత్తుగా వుంటున్నాయి.

గత రెండు దశాబ్దాలలోనూ స్త్రీ జనాభ్యుదయం యితోధికంగా సాధింపబడింది. పూర్వం అంత సంకుచితదృష్టి నారీలోకం పట్ల ప్రదర్శింపబడడం లేదు. ఎక్కడో అంధకారంలో బతుకుతూ ప్రాచీన సంప్రదాయాలకీ, ఆచారాలకీ, చిహ్నాలకీ మళ్ళీ ఒకటే అని కుటుంబాలు ఉన్నాయేమోగాని, మొత్తానికి స్త్రీలపట్ల దృక్పథ వైశాల్యాన్ని ప్రదర్శించేవారి సంఖ్య ఎక్కువే—దానికి కారణం కందుకూరివారి ఉద్యమాలు అవండి. గురజాడ వారి రచనలు అవండి. రాజకీయమైన ఆందోళనలు అనండి. ఏది కారణం అయినా ఫలితాలు మటుకు హర్షించతగ్గవి.

రాజకీయంగా రంగంలోకి స్త్రీలు దిగటం మన రాజ్యాంగం సర్వవిధాలా సమాన హక్కులని ప్రసాదించడం—ఆస్తి హక్కులు రావడం—యివన్నీ కూడా ఆడవారి స్థితిగతులలోనూ, సాంఘిక ప్రతిపత్తిలోనూ ఎంతో మార్పు రావడానికి దోహదం అయాయి. కాని యింత 'వెల్గు' చూసిన మహిళలు యీనాటి రచనల్లో మనకి కన్పిస్తున్నారా? అని ప్రశ్నించుకుంటే సమాధానం లేదు. ఎందుకంటే వివిధ పరిస్థితులలోనూ—మహిళలు అటు వ్యంగ్యంగానో, యిటు అత్యాదర్శవంతంగానో చిత్రించబడుతారు, లేదా అటు మహాపతివ్రతల అంశనుంచి పుట్టినవారి లాగనో, యిటు బజారుతనాన్ని పుణికి పుచ్చుకున్నట్లుగానో చిత్రింపబడుతున్నారు. అంతేగాని వాస్తవం అయిన రూప చిత్రణ జరగడం లేదు.

దీనికి కారణం నా కొకటిగా తోస్తుంది. అదే చీకటిని ఉట్టనే తిట్టుకుంటూ కూర్చునే అలవాటు. అస్తమానూ చెడ్డని తిట్టుకుంటాం. సంఘంలో కుళ్ళుని కడిగేయాలని గట్టిగా అరుస్తాం. ఏదో ఏదేదో అభ్యుదయం సాధించాలి. (ఆ చేయవలసినది తమరు కానట్టూ, ఎవరో అయినట్టూ!) అంటూ ప్రబోధిస్తాం. అంతే గాని యీ అరిచేవాళ్ళ ప్రమేయం లేకుండానే ఏదో కొంత అభ్యుదయం సాధింపబడుతూనే వుందనీ, సంఘపు కుళ్ళుకి బలి అయిపోకుండా వ్యక్తులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటూనే వున్నారనీ గుర్తించరు. అందుకే మన రచనల్లోనూ సాధింపబడ్డ అభ్యుదయం కాక, సాధింపబడవలసిన ఎన్నెన్నో అంశాలు కన్పిస్తాయి. ఇందువల్లనే రచనలు వాస్తవంగా కాక, ఏవో ప్రబోధాత్మకాలుగానో, మామూలుగానో వున్నట్టు తోచడం. అందుకే సంఘంలో ముఖ్యాంగాలైన స్త్రీలు కూడా అంతంత మాత్రంగానే వుంటున్నారు.

అయితే స్త్రీ పాత్రలని సహజంగా చిత్రించ కల్గేవారు ఎవరు? అంటే స్త్రీలే అని కొందరంటారు. కాని నిజం ఆలోచిస్తే స్త్రీలే స్త్రీ పాత్రల కెక్కువ హాని కల్గించగలరేమో. ఎందుకంటే సహజం అయిన దాపరికం మొదలైనవి నిజం చెప్పనివ్వవు. దీనికి తోడు నైతిక బోధన చెయ్యడం. "మంచి" గౌరవప్రదం అన్నీ, ప్రాచీన సంప్రదాయాలని గౌరవించడమే ఒక ఫాషన్‌గా ఎంచే యీ రోజులలో సాధారణ గృహిణుల కష్టసుఖాలూ పట్టించుకోవడం హాస్యాస్పదంగా తోస్తుంది. ఇలాంటివారు "వాస్తవ చిత్రణ" సంగతి దేవు డెరుగు. వాస్తవ పరిస్థితినేనా గుర్తిస్తారంటే నమ్మడం సాధ్యంకాని పని. అంచేత స్త్రీ రచయితలైతే స్త్రీ పాత్రలకి ప్రాణం పొయ్యకలరన్నది అంత నిజంకాదు.

ఇక మిగిలిన రచయితలు: వారి సంస్కృతిని బట్టి నారీలోకం పట్ల వారి దృక్పథం వుంటూ వుంటుంది. వాస్తవికత పేరిట అసభ్యతనే చిత్రించేవారూ, అభూత కల్పనలు చేసేవారూ ఎక్కువ. వీరికి మంచికీ, చెడ్డకీ మధ్య యింకో రంగు కన్పించదు. చెడ్డవాళ్ళంతా....సంఘానికి దూరంగా వుండాలి. మంచివాళ్ళంతా సంఘాన్ని పిక్షైతే యీ చెడ్డవాళ్ళనీ ఉద్ధరించాలి. అంతే కాని వీరికి మనుషుల్లో—ప్రతివాళ్ళలోనూ దైవత్వమూ దానవత్వమూ కూడా వుంటాయనీ సమయాన్నిబట్టీ, అవకాశాలనుబట్టీ యివి విజృంభిస్తూ వుంటాయనీ తట్టదు. ఇంకొక రకం కళ్ళంటారు: వారికి నీరికి వాస్తవిక పరిస్థితుల గమనింపూ, కాలప్రభావపు గొడవా...ఏం పట్టించుకోరు. ఇలాంటివాళ్ళ రచనలని అంత పట్టించుకోరు చదువరులు—ఎందుకంటే రచయితలు కేవలం వినోదం కోసం, కాలక్షేపం కోసం రాస్తారు కనుక. కాని యిలాంటి రచనలు చేసేవారికి రచనల్లో పాత్రలు చాలా గమ్మత్తుగా వుంటాయి. పట్టభద్రురాలైన యౌవనాంగి ప్రేమికుడి సాన్నిధ్యంకోసం వాళ్ళింట్లో వంటలక్కగా ప్రవేశిస్తుంది, అంద చందాలు చిందే యింకో సుందరాంగి ఆఫీసరుగారి యింట్లో హమేషా వుంటూ వుంపుడుకత్తెగా గోచరిస్తుందే గాని సెక్రటరీగా మటుకు ఏ కోశానా తట్టదు. ఇలాంటి పాత్రలూ యింతకంటె వింతైన సన్నివేశాలూ కల రచనలు కేవలం వినోదంకోసం కాక మరెందుకు?

నారీలోకం సినిమాల్లోలాగే రచనల్లో కూడా ప్రతిబింబించడం ముదావహం. సినిమా నాయికలందరూ అందకత్తెలు, ఆగర్భ శ్రీమంతుని కూతుర్లైతే అలాగా లేకుంటే, కడు బీదగానూ వుండి అందుకు తగ్గట్టు ప్రవర్తిస్తుంది. కారు డ్రైవు చేసుకుని క్లబ్బుకి వెడుతుంది. స్నేహితులని కూడగట్టి నాటకాలు వేస్తుంది. అలా కాకుంటే కష్టపడి బట్టలు కుట్టి, పిండి విసిరి కాలక్షేపం చేస్తుంది. కష్టాలు గట్టెక్కించమని తులసెమ్మని ప్రార్థిస్తుంది. ఏ కోణం నుంచి చూసినా వీరి ప్రవర్తనా, మాటలూ—ఒక్కటీ నిత్య జీవితంలో కన్పించేవిగా, వినిపించేవిగా వుండవు......

సరిగ్గా దరిదాపు అన్ని రచనలలోనూ స్త్రీలు యిలాగే చిత్రింపబడుతూంటారు. పతిత అయితే స్త్రీ—అయ్యో నేను పతితని, నన్ను దూరంగా వుంచండి, అన్నట్లు ప్రవర్తిస్తుంది. అలాంటి వారి పట్ల ఉన్నత కుటుంబీకురాలి ప్రవర్తన మరీ గమ్మత్తుగా వుంటుంది—ఇంత యిదిగా బతికేకంటె చావకూడదూ అన్నట్లు. అంతేకాని, యిద్దరూ ఒకే సంఘంలోని వ్యక్తు లన్నట్లు వారి విభిన్నత మధ్య కూడా ఏదో అంతర్వాహినిగా ఏకత్వం వుంటుం దన్నట్లూ సూచనమైనా చెయ్యరు.

దీని కంతటికీ ఒకటే విరుగుడు. వాస్తవ పరిస్థితులని గమనించి చూడడం, తదుపరి రచనసాగించడం. నిత్య జీవితంలో వివిధ అంతస్తుల మహిళల జీవితం ఎలా గడుస్తోంది అన్నది యోచించి కన్నారా చూసిన తరువాత తెలుస్తుంది. ఈ రచనల్లోని వెలితి. మధ్య తరగతివాళ్ళ యీతి బాధలు, చదువుకున్న అమ్మాయిల వివాహ సమస్య—మొదలైన అభ్యుదయ సంఘటనలు చిత్రితం అవుతున్నంత అసహజంగా వుంటున్నాయా?.....మా యింటిపక్క ఒక గుమాస్తా కుటుంబం వుంది. పధ్నాల్గురు సంతానం. అయితే—ఆడపిల్లలు, నేటి కాలపు ఉన్నతవిద్య నభ్యసించే స్థితికి వచ్చారు. చదువుకుంటున్నారు. తల్లి టీచరుపని చేస్తోంది. ఇదే నిజంగా కథలో చిత్రిస్తే!....నిజం అని నమ్మరు. కథలో అయితే—ఆ కుటుంబపు యజమానికి జబ్బు పెళ్ళాం, రోగిష్టి పిల్లలు వుండాలి...కథ క్లైమాక్సు నందుకోవాలంటే—ఆఖరుకి ఏ అన్నంలోనో విషం పెట్టి—అందర్నీ నూతులో తోసేసి పీడ విరగడైనట్లు భావించాలి; ఆ కుటుంబీకుడు! వాస్తవికతకీ కథల్లో చిత్రితం అవుతున్న వాతావరణానికీ యింత తేడా వుంటోందంటే ఆశ్చర్యమే.

రచయితలు — యింతవరకూ సాధింపబడిన చిన్న మెత్తు అభ్యుదయాన్నేనా, రచనల్లో స్త్రీల పట్ల ప్రదర్శిస్తే బాగుంటుంది. ఎప్పుడూ వెధవాడబొడుచూ, అజమాయిషీ చెలాయించడమూ; లేకుంటే అందమైన లబ్బీదాని తాగుబోతు భర్త ఎన్నాళ్ళని వాళ్ళని గురించి వినడం? అలా అంటే ఆయా రోజుల పరిస్థితులు చిత్రితం కావడంలేదా అని గదిమేస్తేనే చెయ్యగల్గిందిలేదు: చదువుకున్న అమ్మాయి అనేసరికి తలతిక్క, అసహ్యంగా అసభ్యంగా ప్రవర్తిస్తుంది. పెద్దవాళ్ళకు పెళ్లి చేసుకున్న వాడన్నా గౌరవం వుండదు. లేకుంటే, సనాతనాచారపరులైన తల్లితండ్రుల పంచని పడి మగ్గిపోతుంది. ప్రేమించినవాడికి దూరం అయి అష్ట కష్టాలూ పడి పూరుకుంటుంది.

ఇలా కాకుండా, ఆడవాళ్ళు కూడా యీ రోజుల్లో కుటుంబంలో ప్రాముఖ్యం వహిస్తున్నారనీ, వారికీ కుటుంబ పెద్ద సాధక బాధకాలతో సంబంధం వుంటుందనీ చిత్రించితే ఎంత బాగుండును! చమటోడ్చి కష్టపడినా కడుపు నిండని జీతం తెచ్చే భర్త కనకాంబరం చీర తేలేదని యీ ఆధునిక యువతి అలగదు. వేధించదు. అయ్యో! ఆయనకి సహాయంగా నేనేం చెయ్యలేకపోతున్నానే అని బాధపడుతుంది. పలుముఖాల ఈ నిజం ప్రతిబింబించాలి. అప్పుడే సాహిత్యం—ఆధునిక సాహిత్యం నారీ లోకానికి న్యాయం చేకూర్చినట్లు. అంతమాత్రంచేత "ఎంత చేసినా ఆడది ఆడదే" అనిపించే తత్వం రూపుమాసిపోవాలని కాదు. ఆయా పరిస్థితులలో స్త్రీ ఎలా ప్రవర్తిస్తుందో అది చిత్రించితే చాలు. ఆడది మగరాయుడిలా ఎలాగా చేయలేదు, బ్రతకనూ లేదు.

కన్నడ నవల-నూరేండ్ల దాని అభివృద్ధి

శ్రీ కె. సుబ్బరామప్ప (ఎం.ఏ., బి. ఇడి.)

సాహిత్య సాంస్కృతికోత్సవాల సందర్భంలో తెలుగువారు తమ ఇరుగు పొరుగు వారైన కన్నడిగుల సాహిత్యంలోని వివిధ ఘట్టాలను తెలుసుకోవడం సముచితం.

కన్నడంలో ఆధునిక నవలా రచన (మన తెలుగువారిలో మాదిరి) బ్రిటిష్ వారు మన దేశానికి వచ్చి పరిపాలన ప్రారంభించడంతో మొదలైందని చెప్పవచ్చు. దేశంలో అప్పుడు రేకెత్తిన మత, సాంఘికనాగరికత, విద్యా సమన్వయంతో పాటు బంగాళా దేశంలో ఈ నవలా రచన శ్రీ బంకించంద్ర చటర్జీతో ప్రారంభమైంది. ప్రాంతీయ భాషలవారికీ దీన్ని అనుకరించాలని ఆశ పుట్టింది. ఆంధ్రదేశంలో వీరేశలింగంగారూ, మహారాష్ట్రంలో హరినారాయణ ఆప్టే, కన్నడ దేశంలో బి. వెంకటాచార్యులగారు ఈ పంథాలో నడిచారు. "ఆనంద మఠ", "దుర్గేశ నందిని", "దేవీ చౌదురాణి" అనేవి ఈతని ఉత్తమ రచనల్లో కొన్ని. వెంకటాచార్యులవారు ప్రభుత్వోద్యోగిగా వుండటంతో స్వతంత్ర రచన చేయడానికి వీలుగాకపోయినా అనువాదించిన నవలనే ప్రకటించారు. వీరే కన్నడ నవలా రచనకు పునాది వేసిందని చెప్పవచ్చు. ఇటు మైసూరు ప్రాంతంలో వెంకటాచారిగారు బంగాళీ గ్రంథాలనూ, అటు ఉత్తర కర్ణాటకంలోని గళగనాథ్ గారు మరాఠీ గ్రంథాలనూ అనువదించి పాఠకులకు ఉపదేశాలనూ, దేశ ధర్మ నిష్ఠలనూ, రోమాంచకమునైన దేశీయ చరిత్రలనూ అందిస్తూ వచ్చారు. పిమ్మట కెరూరు వాసుదేవాచార్యులవారు "ఇందిరా" అనే నవలలో సుశిక్షితమైన సంఘముయొక్క కార్యసిక చిత్రణను స్వతంత్ర రచనగా వెలిసింది. వీరి తర్వాత గుల్వాడి వెంకట్రావు, బోళార్ బాబూరావుగార్లు ప్రసిద్ధికి వచ్చారు. వీరంతా సామాజిక సమస్యల్ని నవలా రూపంలో చర్చిస్తూ వచ్చారు. ఈ స్వతంత్ర రచనలను మరింత పుష్టికరిస్తూ శ్రీ ఎం. ఎస్. పుట్టణ్ణగారు "మాడిద్దుణ్ణో మహారాయ" అనే నవలను సృష్టించారు.

మొదట అనువాదకులుగా పేరు గాంచిన శ్రీ గళగనాథ్‌గారు స్వతంత్రంగా కూడ నవలల్ని రచిస్తూ వచ్చారు. ఈ నవయుగారంభానికి సమాజమే ముఖ్యమైన వస్తువైంది. తమను అన్ని విధాలా ఆవరించుకొన్న జన జీవితాన్ని ఆధారంగా చేసుకొని స్వతంత్ర దర్శనాలతో ఇతరుల్ని నవలల్లో చిత్రిస్తూ వచ్చారు. ముఖ్యంగా సంపన్న కుటుంబాలనూ, మధ్యవర్గము వారి జీవిత సమస్యల్ని ఎక్కువగా చిత్రించారు. దరిద్రులూ జనసామాన్యమూ వీరి దృష్టికి వచ్చినా కూడా పై వర్గాలవారి చిత్రణలో లీనమైపోయారు. కల్పనకూడా ఎక్కువైంది. సమాజాన్ని తాము చూచింది చూస్తూ వుండేది ఏ రీతిగా సంస్కరింపబడితే బాగుంటుంది అనే విషయాలు కూడా చర్చిస్తూ వచ్చారు. సంఘంలో ఒకరికొకర్తి సుఖదుఃఖాలే అందరికీ అన్వయిస్తూ వుంటాయనే విశ్వాసంతో రచనలు బయలుదేరాయి. నవలా రచనల్లో అనేకులు మొట్టమొదట చిన్న కథలు వ్రాస్తూ ప్రసిద్ధికి వచ్చారు.

ఈ స్వతంత్ర యుగంలో మార్గదర్శకులు దక్షిణ కన్నడ ప్రాంతంలో శ్రీ శివరామ కారంత్, మైసూరు ప్రాంతంలో శ్రీ అ. న. కృష్ణారావు ప్రధానంగా కనిపిస్తారు. శివరామ కారంత్‌గారి "మరళి మణ్ణిగె", "బెట్టద జీవ" మొదలైనవి ఉత్తమమైనవిగ పరిగణింపబడ్డాయి. "మరళి మణ్ణిగె" నవల్ని సాహిత్య అకాడమీవారు 13 భాషల్లోకి అనువాదం చేసేందుకు ఎన్నుకొన్నారు. ఈతడు అనేక నవలలు వ్రాశాడు. అన్నింటిలోనూ కృతకృత్యుడైనాడనే చెప్పవచ్చు. విమర్శకులు కూడా మెచ్చుకొన్నారు. శ్రీ అ.న. కృష్ణరావుగారు 'ఉదయరాగ', 'సంధ్యారాగ', 'మంగళసూత్ర' మొదలైన తన ఉత్తమ నవలల్లో సమాజంలోని కుళ్ళును బహిరంగంగా క్షాళనం చేసి పేరు సంపాదించారు. చక్కని చిత్రణాలు చేశాడు. కానీ పిమ్మట బయలుదేరిన ఆయన "నగ్నసత్య", "శనిసంతాన", "సంజెగత్తలు"—ఇలాంటి నవలల మూలాన ఆర్థిక సమస్య, మనో వ్యాపారము, వేశ్యావృత్తి మొదలైన సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో అశ్లీలమైన వర్ణనలకు దిగి యువతీ యువకులను పెడదారిని పట్టించాడని విమర్శనలు బయలుదేరాయి. ఈ విమర్శనలను సరిగా బట్టిచూస్తే తెలుగు దేశంలో శ్రీ గుడిపాటి వెంకటాచలంగారి రచనలు జ్ఞాపకం వస్తాయి.

అ. న. కృష్ణరావుగారి తరువాత వ్రాసిన "గృహలక్ష్మి", "రుక్మిణి", "తాయి మక్కళు" మొదలైన నవలల్లో పూర్వపు పేరు నిలబెట్టుకొన్నారు. ఆటుతర్వాత యీ నవలా రచన కన్నడ దేశంలో సర్వతోముఖంగా అభివృద్ధికి వచ్చింది. "పెరుగుట విరుగుట కొరకే" అన్నట్లు తప్పుదారిని పట్టిందని కూడా చెప్పవచ్చు. ప్రజల అభిరుచులు కదా యిందుకు తార్కాణం! ఈకాలంలో ఉత్తమమైనవీ, మధ్యరకమైనవీ, తీరా చచ్చురకం కూడా బయలుదేరాయి; బయలుదేరుతూ వున్నాయి కూడా. మైసూరు విద్యాలయం ఇప్పటి వైస్ ఛాన్సలర్‌గారైన కె.వి. పుట్టప్పగారు "కానూరు సుబ్బమ్మ హెగ్గడితి" అనే ఒకే ఒక నవల వ్రాసినా చిరస్థాయిగా నిల్వగలిగే రచనే చేశారు. ఇది మలెనాడు జీవితచరిత్రాన్ని కంటికి కట్టినట్లు వర్ణిస్తుంది.

ప్రసిద్ధికి వచ్చిన నవలా రచయితల్లో శ్రీ గోకాక్, మాస్తి వెంకటేశయ్యంగారు, ఆనంద కంద, దేవుడు నరసింహశాస్త్రి, శ్రీరంగ, త. ర. సుబ్బరావు, బసవరాజ కట్టిమణి, ఇనాందార్, వా. కమ్మారి, చదురంగ, కె. వి. అయ్యర్, యం. వి. సీతారామయ్య, ముగళి, వీరకేసరి సీతారామశాస్త్రి, యం. ఆర్. శ్రీ, కృష్ణమూర్తి, పురాణిక, నిరంజన, సేడి నమిరాజ మల్ల, కొరటి శ్రీనివాసరావు, దాశరథి దీక్షిత్, నాడిగేర కృష్ణారావు, బళ్లారి బీ. వి, మిర్జి అణ్ణారావు, వ్యాసరాయబల్లాళ, వరకిరివంద, భారతి, గోపాలకృష్ణ అడిగ మొదలైనవారు పేర్కొనదగినవారు.

ఉత్తమ రచనల్లో మాస్తిగారి "చెన్న బసవ నాయక", కె. వి. అయ్యర్‌గారి "శాంతల" అనే నవలల్ని ఢిల్లీ సాహిత్య అకాడమీవారు 13 భాషల్లోకి అనువాదం చేయడానికి ఎన్నుకొన్నారు. కన్నడం మాతృభాషగా లేని శ్రీ మాస్తి, కె. వి. అయ్యర్, దేవుడు, వీరకేసరి, త. ర. సుబ్బరావు, 'కన్నడంలోనే పుట్టి పెరిగి' ఉత్తమ రచయితలని అనిపించుకొన్నారు. శ్రీదేవుడు, త. ర. సు, వీరకేసరి—వీరంతా తెలుగువారు.

ఈ యుగంలో అర్థికంగాను, ప్రకటనకర్తల ధనతృష్ణవల్లా, సినిమాల ప్రదర్శనయొక్కువ కావడంవల్లా, ప్రజల్లోని అభిరుచులు మారినట్లల్లా నవలా రచయితల్లో కూడ కొందరు కేవలం ధనాశకు లొంగి మరీ నాశికమైన రచనలకు దిగారు. ఒక సంపుటంలో ముగించే కథాంశాన్ని రెండు మూడు భాగాలుగా పెంచడం, అగ్గువగా విక్రయించడం ఈ మూలంగా చవుబారకమైన, కామ ప్రబోధకమైన విషయాలను తీసుకొని వ్రాయడం వానిని త్రివర్ణములైన యువతీ యువకుల చిత్రాలతో అలంకరించి ప్రకటించి పాఠకులను ఆకర్షించడం జరుగుతూ వుంది. దీని మూలాన విద్యార్థి లోకంలో కూడ శీలప్రవర్తనాలకు భంగం కలుగుతూ వుంది. ఇటువంటి పరిస్థితే ఆంధ్రదేశంలో తల యెత్తింది. విజృంభిస్తోంది కూడా. నవలలు ఒకప్పుడు రు. 4—8—0 లకు అమ్మ చూపినవి ఈనాయి రు. 1—8—0 1—4—0, 0—10—0, 0—6—0 లకు దిగినాయి. దీన్ని ప్రగతిశీల సాహిత్యంలో చేర్చాలో లేక అంతిమ వర్గంలో చేర్చాలో అర్థం కావడం లేదు.

చరిత్రాత్మకమైన నవలల్ని, హాస్యభరితమైన వాటిని రచించిన వారు వున్నారు. అపరాధ పరిశోధక నవలలూ వున్నాయి. చరిత్రాత్మక మైన వాటిలో శ్రీ కొరటి శ్రీనివాస రావుగారు కృష్ణదేవరాయల జీవిత విశేషాలను ఆధారంగా చేసుకొని "శాంతివాది", "జగన్మోహిని", "రాజద్రోహి", అనే మూడు నవలలు వ్రాశారు. టిప్పుసుల్తాన్ చరిత్రాంశాన్ని తీసుకొని వీరకేసరి సీతారామ శాస్త్రి గారు "దౌలత్" వ్రాశారు. నిరంజన అనే యువక నవలా రచయిత కేవల చారిత్రక సత్యాలనే ఆధారంగా టిప్పుసుల్తాన్ చరిత్రను నవలా రూపంగా వ్రాశారు. అచ్చులో వుంది. వీరు అనేక సామాజిక నవలల్ని వ్రాశారు. ఈతడు అనుపమా అనే నవలా రచయిత్రిని పెండ్లి చేసుకొన్నాడు. నవలా రచయితల్లో ఈమెకూ పేరు వుంది. ఇది ఒక అనుపమమైన కలయిక. డాక్టర్ వృత్తి చేసుకొంటూ ఈమె నవలలు వ్రాస్తూ వుంటుంది. కథా వస్తువుకు ఈమెకు కొరత వుండదు. దృక్పథం కూడా కష్టజీవుల వైపు మరలుతుంది. స్త్రీలలో "వాణి" ఉత్తమ రచనల్ని వ్రాసింది. "బిడుగడె", "చిన్నదవరక" ఈమెయొక్క కొన్ని ఉత్తమ రచనలు. ఉత్తమ ఇల్లాలుగా వుంటూ చక్కగా స్త్రీ సమస్యల్ని ఈ నవలల మూలకంగా చర్చించి పరిష్కరించింది. త్రివేణి "బెక్కిన కణ్ణు", "అపస్వర", "అపజయ" మొదలైన మంచి నవలల్ని వ్రాసింది. కమలమ్మ, సరోజమ్మ, యం. కె. జయలక్ష్మి, సావిత్రమ్మ, గౌరమ్మ మరి కొందరు రచయిత్రులు. హాస్యభరితమైన నవలా రచయితల్లో ఎక్కువగా పేర్కొనదగిన వారు శ్రీ నా. కస్తూరి. వీరి "గాళిగోపుర", "వక్రదృష్టి", "గృహదారణ్యక" బాగున్నాయి. వీరి తర్వాత గోరూరు రామస్వామి అయ్యంగారు వస్తారు. కొత్త కన్నడంలో ఇవి కొత్త పంథాలో నడిచినాయి. బళ్లారి బీచి, దాశరథి దీక్షిత్, నాడిగేర కృష్ణారావ్—మరి కొందరు హాస్య భరిత నవలా రచయితలు. వీరిని తెలుగువారిలో మునిమాణిక్యం, నరసింహారావు, భమిడిపాటి కామేశ్వరరావుగార్ల రచనలతో పోల్చవచ్చు.

ఉత్తమమైన నవలలను విశ్వవిద్యాలయం వారు మన్నించక పోలేదు. శ్రీ కం. వెం. పు., కె. వి. అయ్యర్, శివరామ కారంత్, త. రా. సు, బసవరాజు కట్టిమణి, వా. కమ్మారి మొదలైన వారి నవలలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించారు. సుప్రసిద్ధ నవలా రచయితలైన శరత్, బంకిం చంద్ర, టాగూర్ వారి అనువాదాలు కన్నడంలో కూడా కొల్లలుగా వచ్చాయి. వీనిని ఎంతమంది అనువాదం చేసినా అన్నింటికీ గిరాకీ వుంటూ వచ్చింది. వీరిదేగాక పాశ్చాత్యుల్లోని హ్యూగో, పుల్‌బర్క్, వాల్టర్ స్కాట్, డికెన్స్, టాల్‌స్టాయ్, గోర్కీ—వీరి కృతుల అనువాదాలు కూడా వచ్చాయి.

అపరాధ పరిశోధక నవలల్లో యం. రామమూర్తి, నరసింహయ్య, జాగీర్‌దార్ మొదలైన వారు వ్రాస్తున్నారు. విపరీతంగా అమ్ముడుపోతున్నాయి. కానీ ఇవన్నీ క్షణికాలు. చాలకాలం నిలవవు. చాలమట్టుకు ఇవి పాశ్చాత్య నవలల అనుకరణ. స్వతంత్రమైనవి తక్కువ. శ్రీ వెంకటాచార్యులవారు ఈవరకే ప్రసిద్ధమైన అపరాధ పరిశోధక నవలలు "మాయావి", "మనోహర" లాంటివి అనువాదం చేశారు.

ఇప్పుడిప్పుడు నవలా రచయితలూ, ప్రకటనకర్తలూ, పాఠకులూ కూడా ఎవరెవరి సత్తా యెంతెంత అని తెలుసుకొన్నారు. అభిరుచులు కూడా కొంతవరకు మారుతున్నాయి. ముందు ముందు అశ్లీల అవినీతి పంథాలకు నవలా రచయితలు పోకుండా సమాజాన్ని, పాఠకులను, (ముఖ్యంగా విద్యార్థి లోకాన్ని) చక్కని మార్గంలో పోయేటట్టు చేయవలసిన బాధ్యత తమమీద వుందని గ్రహించుకోవాలి.

వ్యాసపీఠం

రాయలసీమ రాజకీయ పితామహుడు

శ్రీ కల్లూరు సుబ్బారావుగారు రాయలసీమకు రాజకీయ పితామహులు. ఆయన షష్టిపూర్తి కిందటి నెలలో వైభవంగా అనంతపురంలో జరిగింది. "అది నిజానికి వారి షష్టిపూర్తి కాదు. రాయలసీమ రాజకీయ జీవితానికే షష్టిపూర్తి," "దీనికి కారణం రాయలసీమ రాజకీయ జీవితం శ్రీ సుబ్బారావుగారి జీవితం కావడమే.

శ్రీ సుబ్బారావు కేవలం రాజకీయ వాది మాత్రమే కాదు. సాంఘిక సేవకుడు. కళాపిపాసువు. అందువల్లనే శాసన సభ్యత్వం స్వీకరించడానికి యిచ్చిన విలువనే సేవామందిరస్థాపనకు దానిఅభివృద్ధికికూడాయిచ్చారు. రాజకీయ ప్రబోధాలతోపాటు, లేపాక్షి కళా విశిష్టతను ప్రజలలో ప్రచారంచేశారు. కనకనే రాయలసీమ ప్రజానీకానికి శ్రీ సుబ్బారావుగారు నాలుగు దశాబ్దాలుగ చేసిన సేవ మరువరానిది.

శ్రీ సుబ్బారావుగారు రాయలసీమను, రత్నాలసీమగా చేయడానికిముందు సమగ్రమైన రాజకీయాల సీమగా ఎలా చేయగలిగారో వివరిస్తూ, శ్రీ కల్లూరు సుబ్బారావు షష్టిపూర్తి సన్మాన సమితి (అనంతపురం) వారు చక్కని సన్మాన సంచికను ప్రకటించారు. శ్రీ సి. రాజగోపాలాచారిగారు మొదలు శ్రీ కడవీడు శ్రీనివాసాచార్యులుగారివరకు 39 మంది పెద్దలు, శ్రీ సుబ్బారావుగారి గుణగణాలను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖలు, వ్యాసాలు, సందేశాలు పద్యాలు దీనిలో చేర్చారు. సుందరంగా 84 పేజీలతో ఈ సంచికను రాయలసీమ రాజకీయ పర్యాలోకన సంచికగా ప్రచురించిన సన్మాన సమితివారు అభినందనీయులు.

గుంటూరు జిల్లా సహకార జీవి

ఆంధ్ర రాజకీయాలకు అగ్రతాంబూలం గుంటూరు జిల్లాది. అఖిలభారత నాయకులు ఈ జిల్లాలోనే హెచ్చుమంది వున్నారు. వారిలో సమసులలో గంభీరులమే కాక, మనస్సులలో వినయదనం, ఆకారాలలో మాత్రమే కాక అంతర్యంలోను ఆదర్శాలలోను కూడా ఆకర్షణశక్తి హెచ్చుగా వుంటుంది. అలాంటి జిల్లాలో "ఆదర్శ సహకార జీవి" శ్రీ అలపాటి గుంటూరు జిల్లాలోనేకాదు. రాష్ట్రం మొత్తం మీద యువక నాయకశ్రేణిలో చేరిన శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారిలో ఒక విశిష్టత వుంది. సహకార సంఘాల ద్వారా ప్రజాసేవచేసి, ప్రసిద్ధిచెంది, పైకి వచ్చిన రాజకీయ వేత్త ఆయన. ప్రజాసేవ అనేదానికి కొత్త అర్థం, ప్రజాభిమానం సంపాదించడానికికొత్త మార్గాలు, ప్రజానాయకునికి కొత్త విలువలు ఏర్పడిన తరంలో ముందుకువచ్చిన మార్గదర్శి శ్రీ అలపాటి. ఆయనకు 28—4—57 న తెనాలిలో జరిగిన సన్మానం సందర్భంలో ప్రచురించిన ఆదర్శ సహకారజీవి—శ్రీ అలపాటి మధుమయ జీవితము" అనే సచిత్ర కరపత్రం మా కార్యాలయానికి చేరింది.

—వి. వి. నరసింహారావు

ఆంధ్రమహా భక్త విజయం

రచన: శ్రీ పంగులూరి సీతారామయ్యలు. భగవద్భక్తి ఉగ్గుపాలనాటినుంచి పిల్లలకు అలవరచబడుతుంది. గుళ్ళోకి తీసుకువెళ్ళినపుడు తల్లి బిడ్డ చేతులుజోడించి నమస్కరింపజేస్తుంది. ఇదే ఆ బిడ్డ హృదయంలో గాఢంగా హత్తుకుపోతుంది.

భక్తికి ఏకాగ్రత ముఖ్యం. ఏకాగ్రత వల్లనే మనస్సును అరికట్టి మానవుడు కర్మభక్తి జ్ఞానములను సులభంగా సాధించగలుగుతాడు, ఆత్మశక్తిని పెంపొందించుకోగలుగుతాడు. ఈ విధంగా ఆత్మశక్తిని పెంపొందించుకొని, అధ్యాత్మికోన్నతి నంది, మోక్షం సాధించిన మహా భక్తులెందరో కలరు.

బమ్మెర పోతన, యోగి వేమన, రామదాసు, రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, కోటంరాజు నాగేశ్వరదాసు, తూము లక్ష్మీనృసింహదాసు, వెంకటరమణబ్రహ్మచారి, తూమాటి దాంబొట్లు, అల్లూరి వెంకటాద్రిస్వామి, ఆంధ్ర వాల్మీకి వాసుదాసస్వామి, తామయోగి, శ్రీ ఆంజనేయవరమహంస మున్నగువారు 47 మంది ఆంధ్ర దేశపు భక్తవర్యుల జీవితాలు యిందు కలవు.

ఇందరు భక్తుల జీవిత గాథలు సేకరించి చక్కని శైలిలో రచించి గ్రంథ రూపములో వెలయించిన రచయిత కృషి అత్యంత ప్రశంసనీయమనక తప్పదు, భక్తుల చిత్రపటములు కూడా చేర్చబడినవి.

క్రౌన్ సైజు, 500 పేజీలు. మూల్యం ఇదు రూపాయలు, ప్రాప్తిస్థానం: భాగవత సేవా మందిరం, అప్పికట్ల బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

—రాధాకృష్ణ

"నల్లాచారి"

డిటెక్టివ్ నవల: పాకెట్ సైజు రచన: కె. వి. ఆర్. ఆచార్య. ప్రచురణ: చిత్రశ్రీ కార్యాలయం 22 మోతీలాల్ వీధి మద్రాసు—17 వెల: అర్ధ రూపాయి.

శీతజ్వరాలకు హోమియో చికిత్స

అంబాజీపేట, జూన్ 18—"హోమియో మార్గదర్శి" ఎడిటర్ డాక్టర్ కె. వీరాస్వామి నాయుడుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కలరా, మశూచి, ప్లేగు మొదలగు వ్యాధుల కన్న ఇన్‌ఫ్లూయెంజా ప్రజానీకాన్ని ఎక్కువగా కలవరపెడుతోంది. కారణం—ఆసేతు హిమాచల పర్యంతం— కాదు ప్రపంచంలోని పెక్కు దేశాలలో ఇది దావానలం వలె విజృంభించుటయే!

"అయితే, దీనిని గురించి అంతగా కలియ దొక్కుకోవలసిన పనిలేదు. పారాశ్యౌషధ (హోమియో) చికిత్స ద్వారా కలరా, మశూచి మొదలగు వ్యాధుల వలెనే దీనినికూడా పుణికి పారేయగలం. చరిత్ర దీనినే బుజువుపరుస్తోంది. అందుచేత ఈ వ్యాధికి సంబంధించిన చికిత్స, ఉపచర్యలు, వ్యాధి నిరోధక చర్యలు సంక్షిప్తంగా ఇచ్చుట పొందుపరుస్తున్నాను.

"ఇన్‌ఫ్లూయెంజా వ్యాధినే శీతజ్వరమని, విష పడిశమని అంటారు. ఇది రక్త దోషముతో కూడిన ఒక విధమైన అంటువ్యాధి. ఆకస్మికంగా వస్తుంది. జ్వరము, విపరీతమైన తలనొప్పి, ఒళ్లంతా నలుపు, అమితమైన నిస్త్రాణ, పడిశము సాధారణంగా గోచరించు లక్షణములు. జ్వరం నాలుగు రోజుల వరకు వుంటుంది. కొన్ని కేసులలో 12 రోజుల వరకు వుంటుంది. ఇందులో శ్వాసకోశ సంబంధమైన, జఠర సంబంధమైన దోషాలు సంభవిస్తాయి.

"ఈ జ్వరంఅనంతరం కూడా బ్రాంకైటిస్, ప్లూరసీ, మనోవ్యాకులత, నరాల నిస్త్రాణ మొదలగు వ్యాధులు కలుగుతాయి.

"చికిత్స:— ఇన్‌ఫ్లూయెంజా రోగికి విశ్రాంతి ఎక్కువ అవసరం. జలుబు చేయు పదార్థాలను విసర్జించాలి. సులభంగా జీర్ణమగు ద్రవరూపంలో ఆహారం ఇవ్వాలి.

"వ్యాధి నిరోధానికి తగు శ్రద్ధ వహించాలి. మండుటెండల్లో తిరుగుతూ కూల్‌డ్రింక్సు అమితంగా తాగేస్తుంటారు. ఇది శరీర యంత్రానికి చాల హానికరమని గుర్తించాలి. వీటితో జలుబు రొంప తయారవుతుంది. ఈ వ్యాధి ప్రబలంగా ఉన్న రోజులలో అసలు రొంప కలగకుండానే జాగ్రత్త పడాలి. వేడి పానీయాలు శ్రేష్ఠమైనవి.

"పగలు నిప్పులు చెరిగే గాడ్పులు, రాత్రులు చలి కలిగించునంతటి చల్లదనం—వాతావరణం వుంటున్నప్పుడు ఆరు బయట చాలామంది పడుకుంటారు. దానితో పగలు, రాత్రి వాతావరణ వ్యత్యాసాలకు కొన్ని తత్వాలు తట్టుకోలేవు. జలుబు, మెళ్ళ లాగటం, తల దిమ్ము, ఆయాసం సంభవిస్తాయి. కావున ఇలాంటి వాటికి దేనికీ అవకాశ మివ్వకూడదు.

"స్వచ్ఛమైన, పరిశుభ్రమైన కాచిన నీటిని తీసుకోవాలి. శుభ్రమైన గాలిని వినియోగించుకోవాలి.

"ఈ వ్యాధిలో ఎక్కువగా సూచించబడు ఔషధాలు, వాటి ముఖ్య లక్షణాలు:—

"దగ్గు రొంప, జ్వరంతో అస్థిమితంగాను, మృత్యు భయంతోను విదాహంగాను వుంటారు. పగలు రాత్రి వాతావరణ వ్యత్యాసం యున్నప్పుడు "ఎకొనైటమ్ ప్రయోగిస్తే అద్వితీయంగా పని చేస్తుంది.

"జలుబు, విపరీతమైన తుమ్ములు, కళ్ల నుండి నీరు కారుట, వున్నప్పుడు 'ఏలియం'సెపా దివ్యౌషధము.

రాత్రి దగ్గు ఎక్కువగా ఉంటూ ముక్కు దూలం బరువుగా ఉన్నప్పుడు 'స్టిక్టా' అను మందును ప్రయోగించాలి.

"ఉద్ధృతమైన తుమ్ములు విడిచి, విడిచి వస్తుంటాయి. బహిరంగమైన గాలిలో కళ్లనుండి నీరు కారుతుంటాయి. వెచ్చని గాలిలో కుదురుగా వుంటుంది. ఈ రోగికి 'సెబాడిల్లా' ఎక్కువ ఉపయోగపడుతుంది.

"శరీరమంతా నొప్పులు, ఆకలి లేమి, సలుపుగా చెమటలు పట్టుట, తీవ్రమైన నిస్త్రాణ, వణుకు వున్నప్పుడు—'జల్సీమియం'.

"ఒరుపును కలిగించే రొంప, తుమ్ములు, గొంతుక బొంగురు, ముక్కులు దిబ్బడ, గిలిగింతలుపెట్టు దగ్గు వున్నవారికి— 'ఆరంట్రిఫిలం' అద్భుతంగా పనిచేస్తుంది.

"బాధలు రాత్రు లుద్రేకించుతూ గొంతుక నొప్పి, నోరు వాసన, చమట విస్తారంగా పట్టినా కుదురుకులేక పోవుట వున్నప్పుడు—'మెర్క్యూరియస్'.

"రొంపతో రుచి వాసన తెలియదు, ఆకు పచ్చని స్రావాలు, దగ్గు వున్నవారికి 'పల్సటిల్లా'ను ప్రయోగించాలి.

"ఛాతీ బరువు, రొంప, తుమ్ములు, గిలిగింతలు పెట్టే దగ్గు, బ్రాంకియల్ గాలిగొట్టాలు, స్వరపేటిక దోషాలతో నున్నవారికి 'ఫాస్ఫరస్'.

"వొళ్ళంతా నొప్పులు,నోరు వాసన, జఠర సంబంధమైన దోషములు గోచరించిన వారికి 'బాప్టీషియా' మంచి మందు.

"విపరీతమైన అస్థిమితం—వ్యాధిని మించిన నీరసం, క్షణ క్షణానికి నోటిని తడుపుకోవలసిన దాహం, మృత్యు భయం వున్నవారికి 'ఆర్సెనికం ఆల్బం' ప్రాణభిక్ష పెడుతుంది.

"అదురుతున్న తలనొప్పితోను, పొంగరించిన ముఖముతోను, దగ్గు వున్నప్పుడు పిల్లలు ఏడ్చుట ఉన్నప్పుడు—'బెల్లడోనా' ను ప్రయోగించాలి.

"పొడిగాను, వేడిగాను వుండుగాలి తడిగాను, చల్లగాను మారినప్పుడు కలిగినవారికి 'డల్కామారా.'

పగటివేళ ముక్కునుండి యెడతెగని స్రావం, రాత్రులమో ముక్కు దిబ్బడలు వుంటాయి. విరేచనానుమానం వుంటుంది గాని విరేచనం లేదు. ఇటువంటి వారికి 'నక్సువామికా.'

"చలిగాలి తగిలినప్పుడల్లా ముక్కు దిబ్బడ వేస్తుంది. గొంతుకలో పుడకతో గుచ్చుతున్నట్లుగా వుంటుంది—'హెపార్‌సల్ఫ్' [illegible].

"ఈ పై నుదహరించిన మందులన్నీ ఆయా లక్షణాలను సరిగా పోల్చుకొని ప్రయోగించి నయెడల అద్భుతమైన ఫలితాలను చూడగలరు. ఈ మందులన్నీ చాలా పొటెన్సీలలో దొరుకుతాయి. వీటిని 30 లేక 200 పొటెన్సీలలో అందు స్వేచ్ఛగా వుపయోగించుకోవచ్చును.

"మోతాదు :—రెండేసి గంటలకు మోతాదు. రెండు ఔన్సుల కాచి చల్లార్చిన నీళ్లలో యెందుకొన్న ఔషధాన్ని అయిదు చుక్కలవరకు వేసి నాలుగు మోతాదులు ఇవ్వవచ్చును. వ్యాధి తీవ్రతను బట్టి మోతాదులను ఇంకనూ తక్కువ వ్యవధుల్లో ఇవ్వవచ్చును.

గ్రామోద్యోగుల సాధక బాధకాలు

(4 వ పేజీ తరువాయి)

తెలుపబడినది. స్వార్థరహితంగా, దేశసేవ చేసినదని వారికి విజ్ఞప్తి గావింపబడినది. వారు ఆఫీసు పనులకు పోయినపుడు జమాబంది కాలమందు ఒక జిల్లాబోర్డు సభ్యునిబత్తా వారికి యిచ్చునట్లు ప్రభుత్వము తక్షణం ఉత్తర్వు చేయవలయును.

ఇకనుండి జమాబంది కాలమున గ్రామోద్యోగులనుండి పై ఆఫీసర్లు మామూళ్లు పేరుతో తీసుకొను లంచముల నరికట్టి యికపై ఆ పరిస్థితులు కలుగకుండ తక్షణం ప్రభుత్వము గట్టి చర్య తీసుకొనవలయును.

ఆఫీసర్లు గ్రామోద్యోగులను తమతో సమానముగా గౌరవించుచు యికపై వారిని నీచముగా మాట్లాడకుండా, లేని అధికారములు చెలాయించకుండ కట్టుదిట్టమగు ఉత్తర్వు పంపవలయును.

దేశ స్వాతంత్ర్యముకొరకు శ్రమించినవారిని ప్రభుత్వము రాజకీయ బాధితులలో చేర్చి వారికి భూములు మంజూరు చేయుచున్నది. పూర్వ కాలమునుండి గ్రామోద్యోగులు యే మార్పున కోరక స్వల్ప రొక్కముతో తృప్తిపడి సేవ చేయుచున్నారు. వీరిని రాజకీయ బాధితులలో చేర్చి ప్రతి గ్రామోద్యోగికి 5 ఎకరముల సర్వ హక్కులతో శాశ్వత పట్టా యిచ్చేటట్లు తక్షణం ఉత్తరువులు జారీ చేయవలయును.

నాన్—గెజెటెడ్ వుద్యోగుల కుటుంబములకు ఇవ్వబడు వుచిత విద్యా వైద్య సహాయము వీరికి శాశ్వతముగా యిచ్చునట్లు చర్య గైకొనవలయును.

గ్రామోద్యోగులు పంచాయతీ ఎన్నికలలో పాల్గొనుటకు ఈనాడు తమ హక్కును కోల్పోయియున్నారు. ప్రతి వోటరు పాల్గొనుటకు హక్కు కలిగిన ఈ రోజులలో వీరికి ఈ హక్కు లేకుండుటకు కారణము లేదు. ఇంకమీద వీరును ఎన్నికలలో పాల్గొనుటకు హక్కును కల్పింపవలయును.

తెలంగాణాలో గ్రామోద్యోగులు ప్రభుత్వ శిస్తులనుండి రు 100 కి రు 100 ఖర్చులక్రింద మినహాయించుకొనుచున్నారు. ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగులతోపాటు వారికి సమాన వేతనం నిర్ణయింపవలయును. (బి) తెలంగాణాలో గ్రామోద్యోగులు యేదైనా తప్పిదమును చేసినవారు స్వపక్ష సమర్థనకు వకీలును [illegible] కొను హక్కును కోల్పోయినారు. ఇది అన్యాయము, అమానుషము. కాన, ప్రభుత్వము తక్షణం ఈ ఆంక్షను తొలగించి వారికి వకీలును నియమించుకొను హక్కును ప్రసాదించుటతోపాటు పై నుదహరింపబడిన సౌకర్యము అన్నియు కలుగజేయవలయును.



వెలువడినది! వెలువడినది !!
సమయాపైన జంత్రి
(READY RECKONER)
కొత్త దశాంశ నాణ్యముల పద్ధతి ప్రకారము నెలసరి, దినసరి జీతములు (Monthly and Daily wages) రూ. 5,000/-వరకు నెలసరి, దినసరి వడ్డీలు (Monthly and Daily Interests) సులభముగా తెలుసుకొనుటకు మిక్కిలి అనుకూలమైన కాల్క్యులేటరు. [illegible] వెల రు. 2-8-0. (తపాలాఖర్చులు ప్రత్యేకము).
కావలయువారు:
TAGORE PUBLISHING HOUSE,
20, Vyaya Hostel Buildings,
Kachiguda Railway Station Road,
HYDERABAD (Andhra Pradesh),



సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేసే నిమిత్తం మంచి కమిషన్ మీద ఏజంట్లు కావలెను. ఫ్రీ ఏజన్సీ షరతులకు ఒక శాంపిల్ ఆఫ్ సెట్ క్యాలెండరుకు వ్రాయండి. పోస్టు కార్డుకు జవాబు ఇవ్వబడదు.

Reliable Calendar Co., 170, Mahatma Gandhi Road, Calcutta-7.

1958 ఆఫ్‌సెట్ అండ్ ఇతర క్యాలెండర్లకు మంచి కమీషన్ మీద ఏజంట్లు కావలెను.

Print & Block Concern, S. 9 P. B. No. 6738 Calcutta-7.

మా ఆకర్షణీయమైన 1958 సంవత్సరపు బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించే నిమిత్తం ఏజంట్లు కావలెను. నియమ నిబంధనలకు వ్రాయండి. **Hindusthan Art Engraving Co., Private Ltd., Post Box 10832, Calcutta-9.**

కావలెను

మిక్కిలి ఆకర్షణీయమైన ఆఫ్ సెట్ అండ్ తదితర రకాల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేసే నిమిత్తం మంచి కమిషన్‌మీద ఏజంట్లు కావలెను.
వివరములకు:
Janata Calendar Mfg., Co., Post Box No. 6888. Calcutta-7.

ఏజంట్లు కావలెను. అందరికి మంచి వరుమానము. సరుకునందు నమ్మిక. ఇంగ్లీషులో వ్రాయండి. **INDIA BUTTON Co, Barabazar Calcutta-7.**

నిర్మాణ్నైజులలో నల్లరాయి (Granite Store) భారీగా సప్లయి చేయగల నమ్మకమైన వారు కావలెను. కనీసపు ధరలు, రాయి పుటక మొదలైన పూర్తి వివరాలతో వ్రాయండి. బాక్సు నెం. 273 కేర్ ఆఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు.

విశాఖపట్టణం జిల్లాబోర్డు.
క్రింది ఉద్యోగములకు అర్హతలు కలవారి నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.
హెల్తు అసిస్టెంటులు: రు. 45/- మరియు మామూలు అలవెన్సులు అర్హత కల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దరఖాస్తు పెట్టుకోవలెను.
2. వెటర్నిటీ అసిస్టెంటులు: రు. 35/- మరియు మామూలు అలవెన్సులు, మిడ్ వైఫరీ సర్టిఫికెట్టు పరీక్ష ప్యాసైనవారు దరఖాస్తు పెట్టుకోవలెను.
3. హెల్తు విజిటర్లు: రు. 60/- మరియు మామూలు అలవెన్సులు.
హెల్తు విజిటర్సు కోర్సు ప్యాసైనవారు దరఖాస్తు పెట్టుకోవలెను.
డిస్ట్రిక్టు హెల్తు ఆఫీసరు, విశాఖపట్టణం.

శ్రీ వై. ఆర్. హైస్కూలు, పరుచూరు ... పూర్తి యోగ్యతగల బానియన్ తెలుగు పండితుడు. అప్లికేషను వెంటనే క్రింది అడ్రసునకు పంపుచూ కాపీని శ్రీ డి. ఇ. ఓ. బాపట్ల గారికి పంపవలెను. జిల్లాబోర్డు స్కేలు ఇవ్వబడును కరస్పాండెంటు.

గుంటూరు జిల్లాబోర్డు వారి యాజమాన్యమున నడుపబడుచున్న, ఉర్దూ ప్రాథమిక పాఠశాలలందు పని చేయుటకుగాను ఉర్దూ భాషలో సెకండరీ గ్రేడు, హయ్యరు గ్రేడు టి. టి. సి. లను పొందినవారు తమ దరఖాస్తులను 10—7—1957 తేదీలోగా ఈ ఆఫీసుకు చేరులాగున పంప గోరడమైనది. గుంటూరు జిల్లాబోర్డు ఎలిమెంటరీ ఎడ్యుకేషను ఫండ్సుకు ఒక రూపాయి చెల్లించి, చెలాను పంపినయెడల, నిర్ణీతమైన ... ఫారము పొందవచ్చును.
(సం) ఆర్. సి. మాణిక్యం, పర్సనల్ అసిస్టెంట్.
జిల్లాబోర్డు కార్యాలయము, గుంటూరు.

టెలిగ్రఫీ అండ్ వైర్‌లెస్ ఇన్‌స్ట్రక్టర్లు కావలెను. అప్లికేషన్ ఫారముకు రు. 1 ఎం. ఓ. ద్వారా పంపవలెను. **Superintendent, Andhra Telegraphy & Wireless Training College Seelamvari St., GUNTUR-1**

పుస్తకములు

గ్రామ కరణం, మునసబు పరీక్షల పుస్తకములు కావలసినవారు: బాలేమర్తి నాగభూషణరావు, **(S/o Late Lakshminarasimham)** బాలేమర్రుపోస్టు, గుంటూరు జిల్లా అని వ్రాయవలెను.

ప్రకటన

టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, వైర్లెస్ ఆపరేటర్స్, రేడియో సర్వీసింగ్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సులకు అభ్యర్థులు కావలెను. (గవర్నమెంటు వారిచే రికగ్నైజు కాబడిన సంస్థ) ప్రాస్పెక్టస్ కొరకు 25 నయాపైసాల స్టాంపులతో వ్రాయండి. ప్రిన్సిపాల్, రాయల్ టెలిగ్రాఫ్ అండ్ వైర్లెస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, పెరుమాళ్‌పేట, వేపేరి, మద్రాసు–7.

"విజయ టుటోరియల్ కాలేజి, చీరాల ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి. (మెట్రిక్యులేషన్) పరీక్షలకు తర్ఫీదు ఇవ్వబడును. వివరములకు 25 నయాపైసలు పంపవలెను."

శ్రీమతి రాధాబాయ్ పల్‌నిట్‌కార్ మెడికల్ స్కూల్, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (ఎ. పి.) ఇందులో మెడిసిన్‌లో ఎల్. ఎం. అండ్ ఎస్., ఎల్. ఎం. పి. డిప్లమో కోర్సులు జరుపబడును. రాబోవు తరగతులు 1—10—57 నుంచి ప్రారంభమగును. దరఖాస్తులు 1-8-57 లోగా ఆనరరీ సెక్రటరీకి చేరవలెను. ప్రాస్పెక్టస్ కాపీలు, దరఖాస్తు ఫారములు ఒక రూపాయి 40 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. కొన్ని షరతులమీద సీట్లు ముందుగా రిజర్వు చేయబడును.
డాక్టర్ వి. బి. పటన్‌కార్, సెక్రటరీ.

ప్రకటన

ఆంధ్రా టెక్నికల్ కాలేజి
రామాటాకీస్‌ఎదుట, గాంధినగరం, విజయవాడ 2.
ఓవర్‌సీస్ మరియు డ్రాఫ్ట్స్‌మన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

టవున్ ప్లానింగ్

(నిడదవోలు పంచాయితీ యొక్క నోటిఫికేషన్ ఫారం నెం. 16.

1920 మదరాసు టౌను ప్లానింగు చట్టము యొక్క సెక్షను 12 యొక్క ప్రచురణ నోటీసు (మదరాసు టౌను ప్లానింగు రూల్సు యొక్క రూలు నెం. 49 (క్రింద) ఈ క్రింద ఉదహరించిన నోటిఫికేషను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచేత 18 ఏప్రిల్, 1957 తేదీని ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో ప్రచురించబడినది.

నిడదవోలు పంచాయతీలో "పార్కు టౌను ప్లానింగు స్కీము" తయారుచేసి ప్రచురించి గవర్నమెంటువారి శాంక్షనుకొరకు పంపించవలసినదిగా-ఇచ్చిన జి. ఒ. నం. ఎం. ఎస్. 596 ఎల్.ఎ. 30–3–1957 తేదీ.

నోటిఫికేషన్

1920 మద్రాసు టౌన్ ప్లానింగు చట్టము యొక్క సెక్షను 12 లో గల అధికారములు పురస్కరించుకొని (1920 మద్రాసు చట్టము 7) ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు. ఇందుమూలముగా నిడదవోలు పంచాయతీని యీ క్రింద వుదహరించిన టౌను ప్లానింగు స్కీము తయారుచేసి ప్రచురించి 15—10—57 తేదీకి ముందుగా డ్రాఫ్టు టౌను ప్లానింగు స్కీము ఈ క్రింద ఉదహరించిన హద్దుల లోపలగల ప్రదేశములకు ప్రపోజల్సు పంపించవలసినదిగా యిచ్చిన ఆదేశం.

పార్కు టౌను ప్లానింగు స్కీము

స్కీము ప్రదేశమునకు హద్దులు:
ఉత్తరం: నిడదవోలు— యర్నగూడెం రోడ్డు మరియూ మాలపల్లి.
తూర్పు: సింగవరం రోడ్డు, మరియూ డెడ్ హవుస్ రోడ్డు కలిపే పుంత మరియూ డెడ్ హవుస్ రోడ్డు భాగము.
దక్షిణం: ఆర్. ఎస్. నంబర్లు 191, 197 మరియు 180.
పడమర: హరిజనులు మరియూ క్రైస్తవుల బరియల్ గ్రౌండు ఆర్. యస్. నం. 182.
(సం) జగ్‌జీవన్‌చంద్, గవర్నమెంటు సెక్రటరీ.

2. 1920 మదరాసు టౌను ప్లానింగు చట్టము సెక్షన్ 17 ననుసరించి పైన దెలిపిన స్కీము ప్రదేశములందు ఈపంచాయతీవల్ల గాని లేక బాధ్యత గలిగిన అధికారివల్లగాని అనుమతి పొందనిదే ఏ వ్యక్తి అయినను గృహము కట్టుట గాని, ప్రదేశమునకు కంట్రాక్టునందు ప్రవేశించుట గాని, కంట్రాక్టు నడుపుట గాని చేయకూడదు.

3. పైన తెలియచేసిన టౌను ప్లానింగు చట్టము 23 సెక్షను ననుసరించి పైన తెలియచేసిన స్కీము ప్రదేశముల యొక్క విలువ హెచ్చిన గాని, హెచ్చుట గాని జరిగిన యెడల సదరు ఆస్తి పయిన సంవత్సరములకు గాని నిర్దేశించిన కాలపరిమితికి గాని, గవర్నమెంటువారు సదరు చట్టము యొక్క సెక్షను 14 క్రింద స్కీము శాంక్షను చేయుచూ ప్రచురించిన తేదీ లగాయితు సదరు ఆస్తిదారు వద్దనుంచి అభివృద్ధి విరాళము సమానముగా విధించి రాబట్టుటకు యీ పంచాయతీకి అధికారముకలదు. మరియు సెక్షను 25 యొక్క సబ్ సెక్షన్ 1 క్రింద ఆ విధమయిన అభివృద్ధి విరాళము సదరు ఆస్తిమీద మొదట విధింపుగా పరిగణింపబడును. అదియు ప్రభుత్వమునకు చెల్లించవలసిన భూమి శిస్తు బకాయిలు సదరు మొదటి విధింపుకు ముందుగనే చెల్లించవలెను. ఆ విధముయిన పన్ను అర్ధ సంవత్సరపు వాయిదాల మీద నిర్ణయించబడిన సగము మొత్తము చెల్లించవలెను.

4. (1) మరియు సదరు చట్టము 66 రూలు ననుసరించి అభివృద్ధి విరాళము చెల్లించవలసిన వ్యక్తి సదరు ఆస్తిని మరియొకరికి గవర్నమెంటు రిజిస్ట్రరు ద్వారా బదలాయింపు చేసిన, సదరు బదలాయింపు జరిగిన 3 నెలలలోగా ఈ పంచాయతీకి తెలియపరచవలెను. లేక అట్టి బదలాయింపు పత్రము ద్వారా జరుగని యెడల ఆ విషయము కూడా పంచాయతీకి వ్రాత మూలకంగా నోటీసు ఇవ్వవలెను.

(2) ఏ వ్యక్తి అయినను పై విరాళము చెల్లించవలసియుండి చనిపోయిన అతని వారసులు వ్రాతమూలకముగా తమకు సదరు ఆస్తి సంక్రమించినదిగా సదరు వ్యక్తి చనిపోయిన ఒక సంవత్సరం లోపున ఈ పంచాయతీకి వ్రాత మూలకముగా తెలియపర్చవలెను.

(3) సదరు పై రూలు ననుసరించి యివ్వవలసిన నోటీసు ఈ పంచాయతీ కార్య నిర్వాహకాధికారి సూచించిన ఫారములో తెలుపవలెను. మరియు ఈ బదలాయింపుదారు, లేక ఎవరికి ఈ హక్కు సంక్రమించినదో వారు సదరు విధముగా కార్యనిర్వాహకాధికారి వలన సదరు హక్కును నిరూపించుటకు తనకు బదలాయింపుగాని, సంక్రమించుటగాని బలపరచు వ్రాత మూలకమయిన పత్రములను దాఖలు చేయుటకు బద్ధులయి ఉందురు.

(4) ఆస్తి బదలాయింపు జరిపిన ప్రతి వ్యక్తి పైన చెప్పబడిన విధముగా ఈ పంచాయతీ కార్యనిర్వాహకాధికారికి నోటీసు మూలకముగా సదరు ఆస్తి యందలి బాధ్యతలకు అదనముగా విధించిన అభివృద్ధి విరాళము బదలాయింపు ఈ పంచాయతీ రిజిస్టరులో నమోదు చేయించబడువరకు ఇవ్వవలసిన విరాళములకు బాధ్యులయి యుందురు.

(ఎ) పైన చెప్పిన విరాళము బదలాయింపు పొందిన వ్యక్తి చెల్లించుటకు బాధ్యుడు.

(బి) పై చటము యొక్క రూలు 25 (1) క్రింద యీ పంచాయతీ యొక్క ముందుగా యున్న హక్కు.

పంచాయతీ కార్యనిర్వాహకాధికారి, పంచాయతీ ఆఫీసు, నిడదవోలు, 14-6-57.

భూస్వామ్య సంస్కరణలు–7

ప్రజాస్వామ్యంలో రైతు స్వామ్యం

భూస్వామ్య సంస్కరణలను ప్రతిఘటించేవారు రెండు రకాలుగా వున్నారు. అసలు భూస్వామ్య సంస్కరణలు అవసరంలేదని నిర్మొహమాటంగాను, బహిరంగంగాను వాదించేవారంతా ఒక రకానికి చెందుతారు. వీరిది ప్రత్యక్ష ప్రతిఘటన కనక ఇబ్బంది లేదు. ఇక భూస్వామ్య సంస్కరణలు అవసరమే కాని ఇప్పుడే అందుకు తొందరపడ తగదని సవాలక్ష కారణాలు చెప్పేవారంతా మరొక రకంగా వున్నారు. వీరిది పరోక్షపు ప్రతిఘటన కనక వీరి వాదనలను పరిశీలించడం అవసరమవుతున్నది.

వెంటనే భూస్వామ్య సంస్కరణలు అమలు జరపడంవల్ల భూస్వాములకు నష్ట పరిహారంగా చాలా పెద్ద మొత్తాలు చెల్లించవలసి వస్తుంది కనుక, ప్రభుత్వ మిప్పుడు ఆర్థికంగా చిక్కులలో వున్నది కనక, తొందరపడకుండా జాగ్రత్తగా, విషయాలన్నీ సాకల్యంగా ఆలోచించిన తరువాతనే సంస్కరణలు జరపాలని వీరు వాదిస్తారు. అంతే కాదు. భూ వసతికి గరిష్ఠ ప్రమాణమంటూ నిర్ణయించిన తరువాత భూస్వాములనుంచి తీసుకొనడానికి మిగిలే భూములు చాలా తక్కువని, హెచ్చుమంది రైతులకు తక్కువ భూ వసతులు కలవని కూడా వీరు అంటూ వుంటారు. మొత్తం మీద వీరి వాదన సారాంశం: భూస్వామ్య సంస్కరణలకు త్వరపడరాదు. త్వరపడితే తగిన నష్ట పరిహారం చెల్లించగల శక్తి ప్రస్తుతం ప్రభుత్వానికి లేదనేదిగా వుంది.

నిజంగా భూస్వామ్య సంస్కరణలకు త్వరపడరాదా? భూస్వామ్య సంస్కరణలు ఆలస్యమైతే వచ్చే నష్ట మేమిటి? నష్ట పరిహారాన్ని నిజంగా ప్రభుత్వమే చెల్లిస్తుందా? ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లించవలసివస్తే ఎంత చెల్లించాలి?— ఇలాంటి ప్రశ్నలను స్థూలంగా నైనా పరిశీలించినప్పుడు కాని, పరోక్షంగా భూస్వామ్య సంస్కరణలను ప్రతిఘటించేవారి స్వార్థ దృష్టి బయట పడదు.

భూస్వామ్య సంస్కరణలకు త్వరపడనప్పుడు రాగల కష్ట నష్టాల సంగతి ముందు తెలుసుకుంటే, నష్ట పరిహారం చెల్లింపు సమస్యకూడా సుబోధకమవుతుంది. దేశంలో ఈనాడు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి కృషి జరుగుతూ వుంది. కొన్ని కోట్ల రూపాయలను వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఖర్చుచేస్తూ వుంది. దీనివల్ల వ్యవసాయానికి సంబంధించినంతవరకు, అందులోను వ్యవసాయపు భూములకు సంబంధించినంతవరకు కొన్ని మార్పులు కలుగుతున్నవి.

అనుభవంలోవున్న కొన్ని విషయాలను ఉదాహరణగా తీసుకుంటే, ఇంతవరకు మెట్ట ప్రాంతంగావున్న గ్రామాలకు పంట కాల్వలు త్రవ్వడంతోనే యిరిగేషన్ సౌకర్యాలు కలగడంతోనే భూముల విలువలు పెరిగిపోతున్నాయి. ఇక పెద్ద పెద్ద ఆనకట్టలు కట్టడంవల్ల కొన్ని జిల్లాలలోని భూముల విలువలు విపరీతంగా హెచ్చిపోతున్నాయి. గ్రామాలకు రహదారి సౌకర్యాలు ఏర్పడినందున, విద్యుచ్ఛక్తి సప్లయివల్ల పరిసరాలలో పరిశ్రమల అభివృద్ధివల్ల కూడా భూముల విలువలు పెరుగుతున్నాయి. ఒక పంచదార ఫ్యాక్టరీ లేదా ఒక వనస్పతి ఫ్యాక్టరీ, లేదా ఒక నూలు మిల్లు స్థాపనవల్ల కూడా భూముల విలువలు పెరుగుతున్నాయి.

ఇలా ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలవల్ల భూముల విలువలు పెరుగుతున్నాయి. ఈ విలువ పెరుగుదల ఫలితాన్ని రైతు అందరూ సమానంగా అనుభవించడం లేదు. హెచ్చుగా ఆస్తిపాస్తులు కలవారు హెచ్చు ధర పలికినప్పుడు కొంత ఆస్తిని అమ్మికొని సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే కొందరు చిన్న రైతులు కూడా తక్కువ ఎకరాలు అమ్ముకొని మరొకచోట ఎక్కువ ఎకరాలు కొనుక్కొంటున్నారు; లేదా చిన్న చిన్న వ్యాపారులతో న్నారు. అయితే, భూమిని నమ్ముకొని, జన్మ స్థలమైన గ్రామంలోనే వుంటూ, వ్యవసాయమే జీవనాధారంగా కలవారికి మాత్రం ఈ విలువల పెరుగుదలవల్ల ప్రయోజనం ఎంతమాత్రం లేకుండా వుంది. మొత్తంమీద చెప్పాలంటే, ప్రభుత్వం అమలు జరుపుతున్న ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలవల్ల గ్రామీణులలో కొందరికి "ఆర్జించని ఆదాయాలు" వస్తున్నవి. దానివల్ల వ్యవసాయం దెబ్బ తింటున్నది. సొంత సేద్యం తగ్గుతున్నది. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి గ్రామాలలో ఇలా తలకిందు లౌతున్నది.

కంపెనీ ఎస్టేట్లు

అభివృద్ధి ప్రణాళికల ఫలితం అలా వుండగా, ప్రభుత్వం అనుసరించే విధానాల ఫలితం మరి కొన్ని కొత్త పరిణామాలను తెస్తున్నది. మన రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం, వ్యవసాయ సంపద అనేవి రాష్ట్ర ప్రభుత్వాల అధికారం కింద వుంటున్నవి. ఆదాయం పన్నులు వగైరాలలో వ్యవసాయంమీద వచ్చే ఆదాయాలు చేర్చడంలేదు. కొత్తగా విధించిన సంపదలమీద పన్ను కూడా వ్యవసాయ సంపదలకు మినహాయించారు. దీనితో వ్యవసాయ భూములను "ఆస్తులు"గా పారిశ్రామికులు కూడా వుంచుకొనడానికి వీలు కలుగుతున్నది. రాజ్యాంగరీత్యా వున్న ఈ అవకాశాల ఫలితంగా ధనికులు పెక్కుమంది గ్రామాలలో భూములు కొనే ధోరణి ఈనాడు దేశంలో పెరిగింది.

దీనివల్ల కొత్త రకాల పరిణామాలు సంభవిస్తున్నవి. వాస్తవంగా సేద్యం చేసేవారు కౌలుదారులైపోతున్నారు. ప్రత్యక్షంగా పాయకారీ భూస్వామ్యం బలపడుతున్నది. స్థిరపడుతున్నది. వ్యవసాయపు భూములు పారిశ్రామికుల— భూస్వాముల కలయికకు నిలయాలుగా తయారౌతున్నవి. ఈ సంబంధంవల్లనే వ్యవసాయపు భూములు "కంపెనీల ఆస్తులు"గా తయారౌతున్నవి. బస్తీలలోని పారిశ్రామికులు, గ్రామాలలోని కొందరు భూస్వాములు చేరి, ఏ పంచదార ఫ్యాక్టరీనో స్థాపించి, తమ తాలూకు వందల ఎకరాల భూముల కిమ్మతును ఆ ఫ్యాక్టరీ తాలూకు కంపెనీలలో వాటా ధనంగా చూపి, తిరిగి ఆ భూములను తామే కౌలుకు తీసుకుంటున్నట్లు కంట్రాక్టులు సృష్టిస్తున్నారు. ఆ పరిసరాలలోని చిన్న చిన్న రైతుల భూములను కొని, కొత్త రకం "ఫ్యాక్టరీ ఎస్టేట్లను" అభివృద్ధి చేస్తున్నారు. ఈ విధంగా కొత్త రకం భూమాందారీ విధానం పెంపొందుతున్నది.

ఈ పరిణామం ఫలితంగానే బ్యాంకులు కూడా గ్రామాలలో తమ వ్యాపారాన్ని విస్తరింపజేయుటకు అవకాశం కలిగింది. ఈ బ్యాంకులతో గ్రామాలలోని భూస్వాములకు వాటాలు వుంటున్నాయి. భూముల "విలువ"నుబట్టి ఈ బ్యాంకులలో అప్పులు—అడ్వాన్సులు పొందుతూ,— కొందరు భూస్వాములు వ్యవసాయపు పంటల మార్కెట్‌ను కంట్రోలు చేస్తున్నారు. దీనివల్ల చిన్న రైతులు పూర్తిగా దెబ్బతినిపోతున్నారు. వ్యవసాయపు ఆదాయాలకు నిలకడ లేకుండా పోతున్నది. గ్రామాలలో పరపతి సౌకర్యాలను దర్యాప్తు చేసిన రిజర్వు బ్యాంకి సంఘంవారు, తమ నివేదికలో ఈ విషయా లన్నింటిని సవిస్తరంగా వివరించారు.

ఈ విధంగా అభివృద్ధి ప్రణాళికలవల్ల కాని వుండి, ప్రభుత్వ విధానాలవల్ల కానివ్వండి స్వయ సాయపు భూములు, కష్టపడి సేద్యం చేసుకొనే వారికి "జీవనాధారంగా" కంటె, వర్తక వ్యాపారాలు చేసుకొనేవారికి పరపతికి, తనఖాలకు హెచ్చుగా ఈనాడు ఉపయోగపడుతున్నవి. దీనివల్ల పొలాలలో కష్టించి పనిచేసి, హెచ్చు పంటలు పండించా లనడంకంటె, పొలాల "విలువ"కు అధిక ప్రాధాన్యం వచ్చింది. అంటే పొలం అనేది మార్కెట్‌లో విలువ కలిగిన "సరుకు" కింద తయారైం దన్నమాట.

భూస్వామ్య సంస్కరణలకు త్వరపడనప్పుడు ఈ పరిణామాలు మరింతగా హెచ్చి యింకా విషమ పరిస్థితులు తెచ్చిపెట్ట గలవు. భవిష్యత్తులో సంస్కరణలు మరింత కష్టం కాగలవు. మంచి ధర వస్తున్నదనే భ్రమతో చిన్న రైతులు తమ పొలాలను అమ్మకోగలరు. ఆవిధంగా మాగాణి గ్రామాలనుంచి మెట్ట గ్రామాలకు, గ్రామాలనుంచి బస్తీలకు పల్లీయుల వలసలు యిప్పటికంటె హెచ్చిపోగలవు. బహుశా కంపెనీ ఎస్టేట్లనేవి గ్రామాలలో అభివృద్ధి చెందినప్పుడు సన్నరైతుల కుటుంబాలన్నీ ఆ ఎస్టేట్లలోను, వాటి ఫ్యాక్టరీలలోను కౌలుదారులుగా, కార్మికులుగా, గుమాస్తాలుగా బతకవలసిన దుర్గతి సంభవిస్తుంది. లేదా దేశం మొత్తం మీద నిరుద్యోగం ప్రబలిపోతుంది.

నేడు పారిశ్రామికాభివృద్ధిని పొందివున్న యూరోపియన్ దేశాలన్నీ యిలాంటి బాధలను ఆరంభదశలో అనుభవించాయి. అయితే అలాంటి బాధలు ఆ దేశాలు అనుభవించడానికి రాజకీయమైన కారణాలు కూడా సహాయపడ్డాయి. మనకువలె ప్రయోజన వోటింగు హక్కు అనేది ఆనాడు ఆ దేశాలకు లేదు. మనకువలె అయిదేసి సంవత్సరాల కొక దఫా పాలకులను నిర్ణయించు కొనే అవకాశం కూడా ఆ దేశాల పౌరులకు లేదు. కనక మనదేశంలో ప్రజలకు రాజకీయంగా కొన్ని హక్కులు వున్నందున, వానిని వినియోగించుకొనడం ద్వారా పారిశ్రామికాభివృద్ధిని అందుకొనే దశలో యూరోపియన్ దేశాలు అనుభవించిన బాధలనుంచి మనం తప్పించుకొనే వీలు వుంది. అందుకు నిదర్శనంగా, దేశం నలుమూలలా ఏదో ఒక రకంగా భూస్వామ్య సంస్కరణలు అనేవి అమలు జరుగుతూ వున్నాయి కూడా.

భూస్వామ్య సంస్కరణలు ఆలస్యమైనప్పుడు సాంఘికంగా రాగల ప్రమాదాల సంగతి ఇలా వుండగా, వెంటనే భూస్వామ్య సంస్కరణలు అమలు జరపడం ద్వారా భూస్వాములకు చెల్లించవలసిన నష్ట పరిహార సమస్యలతో గర్భితమైన ఆర్థిక ప్రమాదాలు మరికొన్ని వున్నాయి.

మన రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు నిర్ణయించిన మొత్తాలను భూస్వాములకు పరిహారంకింద చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవచ్చు. అంటే ఎంతకు మించి వున్న భూవసతులను ఎంత పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకోవా లనేది రాజకీయ సమస్యగా వుండన్నమాట. అయితే సాంఘిక, ఆర్థిక దృక్పథాలతో ఈ సమస్యను పరిశీలించి, పరిష్కరించనప్పుడు, భూస్వామ్య సంస్కరణలవల్ల ఆశించిన ఫలితాలు కలగకుండా పోయే ప్రమాదం వుంది.

స్వార్జితం-పిత్రార్జితం

మన సంప్రదాయం ప్రకారం ఆస్తిపాస్తులను పిత్రార్జితమని, స్వార్జితమని చెప్పుకుంటాము. ఇందులో పిత్రార్జితానికి కిమ్మతు అనేది దాని యజమానికి నామ మాత్రంగా వుంటుంది. పూర్వులనుంచి అది సంక్రమిస్తుంది. అందువల్లనే అది అమూల్యమైనది. ఇక స్వార్జిత మనేది తన కాలంలో తాను సంపాదించుకున్న సొమ్ముతో మార్కెట్టులో కొనుక్కున్నదిగా వుంటుంది. దీని కిమ్మతు నామమాత్రం కాదు; యదార్థం. పరిమితమైన మూల్యం కల దది. ఈ విధంగా వ్యవసాయపు భూముల "విలువ"లో వ్యత్యాసం వుంది. అయితే, సంఘంలో వుండే పరపతి యజమాని అనుబట్టి ఈ విలువకు ప్రత్యేకత వస్తున్నది. బ్యాంకులు, తనఖాలు, సహకార సంఘాలు వున్నప్పుడు ఈ "విలువ"నుబట్టే పరపతి వుడుతుంది. ఆస్తిగల యజమానిగా ప్రయివేటు వ్యవహారాలలో దీనికి పరిగణన వుంటుంది. దీనినే మార్కెట్ విలువ అంటున్నారు. అభివృద్ధి ప్రణాళికలవల్ల భూములకు ఈ మార్కెట్ విలువ పెరుగుతున్నది.

భూస్వామ్య సంస్కరణలు అమలు జరిపినప్పుడు, ఈ మార్కెట్ విలువ ప్రాతిపదికగా తీసుకొని నష్ట పరిహారం చెల్లించాలని కొందరు వాదిస్తారు. అందువల్లనే భూస్వామ్య సంస్కరణలు అసలు జరిపినప్పుడు కోట్లకొలది రూపాయలు నష్ట పరిహారంగా చెల్లించవలసి వుంటుందనే అడ్డుపుల్ల వేస్తారు.

ప్రభుత్వానికి నిర్ణీతమైన శిస్తును చెల్లిస్తున్నందునే భూమిమీద దాన దనునయాది సమస్త హక్కులు ఏర్పడినవి. శిస్తు సరిగా చెల్లించనప్పుడు భూమిమీద సమస్త హక్కులు రద్దు కాగలవు. అదీకాక ఈ శిస్తు రేట్లు అనేవి భూసారాన్నిబట్టి, ధరల స్థాయినిబట్టి స్పష్టమైన సూత్రాల ప్రకారం తరం రేట్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రేట్లు చాలాకాలంగా మారడంలేదు. కనక శిస్తుగా చెల్లిస్తున్న దానికి ఎన్నో కొన్ని రెట్లుగా మాత్రమే నష్ట పరిహారం చెల్లిస్తే సరిపోతుందని, అలా ప్రభుత్వం చేసినప్పుడు భూ సంస్కరణలు సులభం కాగలవని యింకా కొందరు తేల్చిగా వాదిస్తారు.

సొంతంగా వ్యవసాయం చేయనివారు కౌలుకు యిచ్చుకున్నప్పుడు వ్యవసాయాన్నిబట్టి కౌలు రేటు తీసుకుంటారు. భూ సంస్కరణలు అమలు జరిపినప్పుడు అసలు భూముయి కౌలుదార్లకే ఏలాగా పంచిపెడతారు. కనక కౌలు రేటుకు యిన్నేసి రెట్లు అనే పద్ధతిని పరిహారం నిర్ణయించాలని మరికొందరు సూచిస్తారు. కౌలుదారు తాను సాగుచేస్తున్న భూమిని భూస్వామినుంచి కొనుక్కోడానికి యిలాంటి ధర నిర్ణయపు ఏర్పాటు జరగాలని కూడా వీరు అంటారు.

భూములకు మార్కెట్ విలువ అనేది, కొనే వారు వున్నప్పుడే కాయమౌతుంది. అందులోనూ వాస్తవంగా చెల్లించుకొనే మొత్తాలు, ఊహా వేలంలో చూపించే మొత్తాలకు మారా తేడా వుంటుంది. కనక మార్కెట్ ధరను స్థిరపరచడం కష్టం. అందువల్ల ఆయా ప్రాంతాలలో నగటు ధరలునిర్ణయించి, వానిమీద సాలుసరి బ్యాంకువడ్డీరేటు కట్టి, ఆ మొత్తాన్ని కొన్ని రెట్లింపులుచేసి, నిర్ణీతమైన సాలుసరి వాయిదా లలో చెల్లించేఏర్పాటు న్యాయం కాగలదని ఇంకా కొందరు సూచిస్తారు.

ఇక అతివాదులు మాత్రం అసలు భూస్వాములకు నష్ట పరిహారమే చెల్లించరా దంటారు. ఒకవేళ చెల్లించినా, నామమాత్రంగా భూస్వామి స్తోమతనుబట్టి పరిహారపు మొత్తం నిర్ణయించాలంటారు.

భూస్వామ్య సంస్కరణలు అమలుజరిపినప్పుడు నష్ట పరిహారం చెల్లింపుకు సంబంధించిన సమస్యలు యిన్ని రకాలుగా వున్నాయి. వీనిలో ఏదో ఒక పద్ధతిని ప్రభుత్వం అనుసరించవలసి వుంటుంది. పరిపాలనా సంబంధమైన కొన్ని ఏర్పాట్లను చేయవలసి వుంటుంది. అంతే కాని, కొందరు వాదిస్తున్నట్టు కోట్లకొలది రూపాయల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం సొంతంగా చెల్లించడ మనే సమస్యే రాదు. ఆ కారణాన సంస్కరణలు వాయిదావేయ వలసిన అవసరం లేదు కూడా.

వెంటనే భూస్వామ్య సంస్కరణలు అమలు జరిపినప్పుడు స్వాధీనం చేసుకున్న భూములకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం పాటించవలసిన కొన్ని మూల సూత్రాలు కలవన్నమాట నిజం. అవి కూడా రెండు రకాలుగా వున్నాయి. ప్రభుత్వమే పరిహారం చెల్లించ దలిస్తే శిస్తు రేట్లకు రెట్టింపులు కట్టి యివ్వాలి. కౌలుదార్ల చేత పరిహార మిప్పించ దలిస్తే, మార్కెట్ ధరమీద వడ్డీని లేదా కౌలు రేటుకు రెట్టింపులు కట్టి యిప్పించాలి. ఈ రెండు సూత్రాలలోను ఏది అమలు జరుగుతుందనేది రాష్ట్రంలో అధికారం వెలయించే సాంఘికవర్గంమీద ఆధారపడి వుంటుంది.

పరిహారం చెల్లింపు పద్ధతి

ఏ సూత్రం ప్రకారం భూస్వాములకు నష్ట పరిహారం చెల్లింపజేసినా, ఏదో ఒక విధంగా కొంత భూస్వామ్య సంస్కరణలు మాత్రం అమలు జరుగుతాయి. అయితే హానిపిల్ల కలిగే ఇబ్బంది, సాంఘిక ప్రయోజనా లనేవి మాత్రం పరిహారంగా చెల్లించే సొమ్మును ఎలా వినియోగించుకొంటారనే దానిమీదనే హెచ్చుగా ఆధారపడి వుంటున్నవి. భూస్వామ్య సంస్కరణ అనేది ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలో అంతర్భాగం కావాలంటే, పరిహారంగా చెల్లించే సొమ్మును "పెట్టుబడి"గా మార్చడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసితీరాలి. జపానులోను, కొన్ని లాటిన్ అమెరికన్ దేశాలలోను యిలా చేసినందునే పారిశ్రామికంగా ఆ దేశాలు కొంతవరకు ముందుకు పోయాయి.

భూస్వాములకు పరిహారంగా చెల్లించవలసిన సొమ్మును సాలుసరి వాయిదాలుగా కొన్ని సంవత్సరాలలో చెల్లింపజేస్తారు. ఈ సొమ్మును నగదుగాను యివ్వవచ్చు. బాండుల రూపంలోను యివ్వవచ్చు. తనఖా బ్యాంకీలను, సహకార బ్యాంకులను అభివృద్ధి చేయడం ద్వారా, ఈ సొమ్మును కంట్రోలు చేయవచ్చు. ఇలా చేయనప్పుడు భూస్వాములకు నష్ట పరిహారంగా చెల్లించే సొమ్ము సాంఘికంగా దుర్వినియోగమవుతుంది. ఇండియాలో జమీందారులకు, సంస్థానాధిపతులకు చెల్లిస్తున్న పరిహారం దుర్వినియోగమవుతున్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఈ సొమ్మును సద్వినియోగం చేయగల మార్గాలను కూడా వారు సూచిస్తున్నారు.

భూస్వాములకు గరిష్ఠ భూవసతి ఎలాగా వుంటుంది. డబ్బురూపంలో నిల్వలు కూడా వారికి వుంటాయి. కనక పరిహారంగా వారికి చెల్లించవలసిన సొమ్మును, సహకార బ్యాంకులలో వాటాల రూపంగా యిచ్చి, గ్రామాలలో పరపతి సౌకర్యాలను అభివృద్ధి చేయాలనేది ఒక సూచనగా వుంది. ప్రభుత్వం స్థాపించే కొన్ని పరిశ్రమలలో వాటా ధనంగా దీనిని జమకట్టి, గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయించా లనేది మరొక సూచనగా వుంది. ఇలా భూస్వాములకు చెల్లించవలసిన నష్ట పరిహారాన్ని "పెట్టుబడి"గా మార్చు చేసే పద్ధతులను ప్రభుత్వం అనుసరించినప్పుడు భూస్వామ్య సంస్కరణలవల్ల ఆర్థికంగాను, సాంఘికంగాను సత్ఫలితాలు కలుగగలవని, పారిశ్రామికాభివృద్ధి కూడా సులభం కాగలదని, ఆర్థిక శాస్త్రజ్ఞులు అనుభవంమీద చెబుతున్నారు.

వ్యవసాయక దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి కావలసిన మూలధనం వ్యవసాయంనుంచే రావలసి వుంటుం దనేది అభివృద్ధి చెందిన అన్ని దేశాల అనుభవంగా వుంది. అయితే వ్యవసాయంనుంచి మూల ధనాన్ని ఏ విధంగా రాబట్ట గలరనే విషయంలో రెండు మార్గాలు కనిపిస్తున్నవి. అందులో ఒకటి నియంతల పద్ధతి. ఈ పద్ధతికింద వ్యవసాయాన్ని సమష్టిగా నిర్వహింపజేసి, రైతుల ఆదాయాలను తొక్కిపట్టి, వ్యవసాయపు పంటలను చౌకరేట్లకు బస్తీలకుసప్లయిచేసి, పరిశ్రమలఅభివృద్ధికి ప్రాధాన్య మిస్తారు. సోవియట్ రష్యాలోను, తూర్పు యూరోపియన్ దేశాలలోను ఈ పద్ధతి అమలు జరిగింది. ఇందుకు విరుద్ధమైనది ప్రజాస్వామ్య పద్ధతి. దీని ప్రకారం జనాభాలో ఎగిని సంతమందికి (కనీసం నూటికి50 మందికి మించకుండా) వ్యవసాయాన్ని జీవనాధారంగా చేస్తారు. రైతు స్వామ్యాన్ని బలపరచి, హెచ్చు పంటలు పండింపజేసి, తద్వారా రైతుల ఆదాయాలను పెంచి, దానినుంచి ప్రభుత్వానికి శిస్తుల రూపంలోను, భూములకు పరిహారం రూపంలోను కొంత రాబట్టి, దానిని పారిశ్రామికాభివృద్ధి పెట్టుబడిగా వినియోగిస్తారు. ఇలా చేయడానికి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అనుసరించే ఒక మార్గమే భూస్వామ్య సంస్కరణలు.

కనక భూస్వామ్య సంస్కరణలు కేవలం భూములకు గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణాల నిర్ణయానికి మాత్రమే కాదు. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని సమకూర్చడానికి కూడా అవి ప్రధానంగాఉద్దేశింపబడ్డాయి. ఈవిషయాన్ని గుర్తించక, భూస్వామ్య సంస్కరణలకు త్వరపడరాదని, కోట్లకొలది రూపాయల నష్ట పరిహారం చెల్లించలేమని చెప్పేవారు, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి, వ్యవసాయక ప్రాంతాలు ప్రజాస్వామ్య పద్ధతిలో పారిశ్రామికంగా ముందుకు రావడానికి వ్యతిరేకులు కాగల రన్నమాట.

—వి. వి. నరసింహారావు

న్యూఢిల్లీ, జూన్ 21— విమానాలలోని ప్లైవుడ్‌పైన వేసే వస్త్రాల తయారీకి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించింది. నూలుయొక్క నాణ్యం, పొడుగు, వెడల్పు, బరువు, మొదలైనవాటికి ప్రమాణాలు నిర్ణయించబడ్డాయి. ఈ ప్రమాణాల ప్రతులు అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. ఒక్కొక్క ప్రతి ఖరీదు 1½ రూపాయలు. కావలసినవారు భారత ప్రమాణీకరణ సంస్థ, 19, యూనివర్సిటీ రోడ్డు, ఢిల్లీ—8 కి గాని, మద్రాసు, కలకత్తా, బొంబాయిలలోని శాని ఉపకార్యాలయాలకు గాని వ్రాయాలి.

నాగార్జున కొండ నిక్షేపం

(3 వ పేజీ తరువాయి)

త్తువ్వం" అని ప్రెంచి ఏజెంటుకి కచ్చితంగా తెలియచేసినట్లు ఆ దేవాలయం పారపత్యపు ధర్మకర్త కాంచనపల్లి జగన్నాధరావు గారు చెప్పారు.

గుర్రం మల్లయ్యగారి ఆందోళన, స్థానిక ప్రజలు పెట్టిన ఆటలో అధికారుల కిచ్చిన రిపోర్టులు బెంగాలి ప్రముఖులు వ్రాసిన ఉత్తరాలు అన్నీ కలిసి ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. 1928 ఏప్రిల్‌లో అధికారులు చర్య తీసుకొన్నారు.

అప్పుడు పురాతత్వ శాఖ దక్షిణ కేంద్రంలోని ఉద్యోగి జనాబ్ హమీద్ ఖురేషీగారిని నాగార్జున కొండ ప్రాంతాలలో పర్యటించి ఒక నివేదికను సమర్పించమని ప్రభుత్వం నియమించింది.

ఆ సంవత్సరపు వేసవి సెలవులకు స్వగ్రామం వచ్చిన శ్రీ గుర్రం మల్లయ్యగారు కూడా జనాబ్ ఖురేషీగారితోపాటు నాగార్జునకొండ వద్దకు వెళ్లి తోడ్పడ్డారు.

ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది. పురాతత్వ శాఖలోని ఉన్నత అధికారి లాంగ్‌హర్స్టు దొర 1928 లో నాగార్జున కొండకు వచ్చి త్రవ్వకాలు మొదలెట్టాడు.

ఏళ్లో కిందట ఏదైనా తెలుగు శాసనం కొత్తది దొరుకుతుందేమో అని ఉబలాటపడి పరిశ్రమించిన సూరపరాజు వెంకటరామయ్య ఒం ప్రథమంగా ఏ స్తంభాన్ని చూశారో అక్కడే త్రవ్వకం మొదలెట్టారు.

ఇది నాగార్జునకొండ శిల్పాల వెల్లడి చరిత్రలో ప్రథమ సోపానం. ఈ మెట్టు కట్టిన సూరపరాజు వెంకటరామయ్య గారికి, గుర్రం మల్లయ్య గారికి ధన్యవాదాలు సమర్పించు తున్నాను. నాగార్జునకొండ వద్ద మొదటి పరిశోధన చేసిన కీర్తిశేషులురంగస్వామి సరస్వతిగారిని సంస్మరించుతూ ఈ ప్రథమ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

సైప్రస్ ప్రతికారచయితపై ఉరిశిక్ష ధ్రువీకరణ

నికోసియా, జూన్ 21—సైప్రస్ సుప్రీం కోర్టు నేడు, ఈ మాసారంభంలో పత్రికా ప్రతినిధి శ్రీ నికోస్‌శాంపునకు విధించబడిన మరణ దండనను సైప్రస్ సుప్రీమ్‌కోర్టు నేడు ధ్రువపరిచింది.

తోటాలు దట్టించిన ఒక తుపాకిని యితడు దగ్గర అట్టే పెట్టుకొని పోలీసులవంక చూపించాడు.

వియాంటియెన్ (లావోస్), జూన్ 20— లావోస్‌యన్ అసెంబ్లీ నేడు క్రొత్త ప్రధాని శ్రీ కాటదన్ శశిరోత్‌కు అనుకూలంగా వోటు వెయ్యడానికి నిరాకరించింది.

మేము బుద్ధిమంతులైన మంచి జనులతో వ్యాపారము చేయుదుము...

ఇంకా విశేషమేమనగా, మేము ఈ బుద్ధిమంతులైన మంచి జనులపట్ల చాలా శ్రద్ధ వహింతుము — అనగా మీపట్ల: మీ యిష్టములను అయిష్టములను, మీ అలవాట్లను అభిప్రాయములను, మీరు ఏ సరుకైనా కొనుటకు — లేక కొనకుండుటకు కారణములను, విచారణచేసి తెలిసికొంటూ మా మార్కెట్ రీసెర్చి శాఖ వారు సంవత్సరంతమున్నూ తీరిక లేకుండా పనిచేస్తుంటారు. ఎందుచేతననగా, కాలం మార్పుతోపాటు మీ అగత్యతలు కూడా, త్వరితంగా మారుచూ ఇంకా హెచ్చుచున్నవి. గనుక వాటిని ఎల్లప్పుడూ యేర్పాటుగా గ్రహించుచుండుట, మీకు కావలసిన సరకులను సమకూర్చుటలో మాకు తోడ్పడుచున్నది.

మీ అనేక ఇచ్ఛలను గురించి తెలుసుకొనే నిమిత్తం మిమ్ములను కలుసుకొంటూ వుండే మా ప్రతినిధులు, ప్రతి పట్టణంలోను, నగరంలోను, గ్రామంలోను, పని చేస్తూ దేశమంతటా విస్తారంగా పర్యటిస్తుంటారు. ఉదాహరణగా, లక్స్ టాయిలెట్ సబ్బు సంగతి తెలుసుకుందాం. 1955లో మేము దాని పరిమళమును మార్చాము. అయితే అలా చేసేముందు అందరూ ఏ పరిమళము మేలైనదని ఎన్నుకొందురో తెలుసుకొనుటకు మా ప్రతినిధులు 20 పట్టణములకున్నూ, నగరములకున్నూ వెళ్లి 6,000 కుటుంబాలను — అనగా భారతదేశమంతటా లక్స్ టాయిలెట్ సబ్బును వాడుచున్న అసంఖ్యాక జనబృందములలో కొంత భాగమును — కలుసుకొన్నారు.

కాబట్టి ఈ వివరములను కనుగొనుచుండు విధానము సరకులందలి నాణ్యతను వృద్ధిచేయుచూ మా ఖాతాదారులకు ఈ నవనాగరిక కాలానుసారం మా సేవను నడుపుచున్నది. మేము ఒక క్రొత్త ఉత్పత్తిని బజారుకు ప్రవేశపెట్టుచున్నప్పుడుగాని లేక వాడుకలోనున్న దానిని ఏ విధంగానైనా — గుర్తు పేరు, రంగు, సైజు, పరిమళం, ప్యాకింగు లేక ధర — వీటిని మార్చుచున్నప్పుడుగాని, ఏమి చేయవలెనో, ఎట్లు చేయవలెనో నిర్ణయించుటలో మా మార్కెట్ రీసెర్చి శాఖ మాకు అమోఘంగా తోడ్పడుచున్నది.

బహుశా, మా అనేక సరకులు, ఇప్పటికే మీ గృహములందు రోజువారీగా వాడుకలో నుండవచ్చును. ఇంక మిమ్ములను కల్సుకుంటూవుండే మా ప్రతినిధులచేత పంపబడుచుండునట్టి వివరములందున్నూ జాబితాలయందున్నూ మీరు ప్రాముఖ్యతగా కనిపించుచుండవచ్చును. అయితే ముఖ్యంగా ఈ అసలైన వివరాలకంటే మాకు మీరేగొప్ప, చాలా గొప్ప... మేము వ్యాపారం చేయదగినట్టి జనులు మీరే. మేము ఎంత శ్రమైనపడి మీకు కావలసిన సరకులను సొమ్ముకు తగిన విలువైనట్టివి శ్రేష్ఠతలో వేరు లేకుండా సమకూర్చుటకు యత్నించుచున్నాము.

హిందుస్థాన్ లీవర్
గృహ సేవ చేయుచున్నది

HLL. 4-378 TE.

భగవద్గీతా సందేశం విశిష్టత

వరంగల్ సప్తాహంలో శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి వివరణ

వరంగల్లు, జూన్ 14—కేరళ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు 10 వ తేదీని హైదరాబాద్ నుంచి వరంగల్ నగరానికి "భగవద్గీతా సప్తాహం" ప్రారంభించే నిమిత్తం వచ్చారు. ఆయన వెంట మిలిటరీ కార్యదర్శి, ఆంతరంగిక కార్యదర్శి మొదలగు వారున్నారు.

గవర్నర్‌కు హన్మకొండ రహదారి బంగళావద్ద శ్రీయుతులు టి. హయగ్రీవాచార్యులు, (నగర పాలక సంఘాధ్యక్షులు,) చెరుకు కాంతయ్య (ఉపాధ్యక్షులు), మీర్జా షుకూర్ బేగ్ (ఎం.ఎల్.ఏ.), కాళోజీ రామేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శ్రీ అనిల్ జే, ఏ. ఎన్. బాలరాజ్ మొదలియార్ గార్లు, తతిదితర అధికార, అనధికార ప్రముఖులు స్వాగతమిచ్చారు.

శ్రీ హయగ్రీవాచారిగారు వెంట రాగా డాక్టర్ రామకృష్ణరావుగారు గీతా సప్తాహ మంటపానికి వచ్చారు. శ్రీ మహాలక్ష్మి విష్ణు మహా యజ్ఞానికి అధ్యక్షత వహించారు. ఈ యజ్ఞాన్ని శ్రీ సుందర రాజయ్యంగార్ ప్రారంభించారు.

డాక్టర్ రామకృష్ణారావుగారు యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హన్మకొండ టౌన్ హాలులో ఆయన గౌరవార్థం వరంగల్‌లోని రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. రోటరీ క్లబ్ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావుగారు ఇలా అన్నారు:

"రోటరీ సంస్థ సూత్రాలు చాలా మంచివి. దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికై ప్రతి రోటరీ క్లబ్ సభ్యుడు పాటుపడాలి. కేరళంలో రోటరీ క్లబ్ కార్యక్రమం చాలా పటిష్ఠంగా వున్నది."

సమావేశానికి వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ రఘునాథ్ త్రికంజీగారు అధ్యక్షత వహించారు. మొదట శ్రీ రంగనాథన్ డాక్టర్ రామకృష్ణరావుగారిని ఆహ్వానించారు. శ్రీ చిన్ని కృష్ణారావుగారు ధన్యవాదాలు సమర్పించారు.

సాయంత్రం శ్రీ టి. హయగ్రీవాచారిగారు డాక్టర్ రామకృష్ణరావుగారి గౌరవార్థం హన్మకొండ టౌన్ హాల్‌లోని తోటలో తేనీటి విందు చేశారు. తర్వాత ఆయన భగవద్గీతా సప్తాహ సభలను ప్రారంభించటానికి వరంగల్ వచ్చి, భగవద్గీతా సప్తాహ సభలకు ప్రారంభోత్సవం చేశారు. గీతా శాస్త్రం చాలా పురాతనమైందన్నారు. ద్వాపర యుగాంతంలో భారత యుద్ధం జరిగిందనీ, ఆ సందర్భంలో గీతా శాస్త్రం చెప్పబడిందని అన్నారు.

కురు యుద్ధం ప్రారంభించడానికి ముందు కృష్ణార్జునులకు జరిగిన వాగ్వాదమే ఈ గీతా శాస్త్రంగా రూపొందిన దన్నారు.

అర్జునుడు కురు సైన్యంలోని తన బంధు వర్గంతో యుద్ధం చేయడానికి అంగీకరించక పోవటంవలన శ్రీ కృష్ణ భగవానుడు అతనికి చేసిన ఉపదేశం, భక్తిమార్గం శాస్త్రంగా ఏర్పడిం దన్నారు.

గీతా శాస్త్రంమీద వుపన్యాసాలు చెప్పటము సకు కష్టంగా దానిని అర్థం చేసుకొననవాతే ఆది సాధ్యమవుతుం దన్నారు.

గీతా పఠనంవల్ల మానవునికి మోక్షం లభించగలదని చెప్పారు. గీతా శాస్త్రం మన భారతీయ సంస్కృతిని తెల్పుతున్న దన్నారు. మన సంస్కృతిని అభివృద్ధి పరచుటకు ఇటువంటి సమావేశాలు దేశంలో జరగటం చాలా అవసర మన్నారు. సమావేశాలకు నలుమూలల నుంచి చాలా మంది హాజరైనారు.

సమావేశానికి వరంగల్లు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యులుగారు అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరు కావలసిన శ్రీ నీలం సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి) గారు అస్వస్థత కారణంగా రాలేక పోయారు.

ప్రారంభంలో శ్రీ ఎం. రామానుజాచార్యులు గారు డాక్టర్ రామకృష్ణరావుగారికి సంస్కృత భాషలో సన్మానపత్రం సమర్పించారు.

తర్వాత శ్రీ రామకృష్ణరావుగారు సపరివారంగా సంస్కృత కాలేజి (అనంతలక్ష్మి) లో జరిగిన సమావేశంలో కూడా పాల్గొన్నారు. రాత్రి శ్రీ కొండూరి సోదరుల గృహంలో విందు జరిగింది.

డాక్టర్ రామకృష్ణరావుగారు, వారి బృందం ఈ రోజు తిరిగి హైదరాబాద్‌కు పయనమై వెళ్ళారు.

శ్రీ టి. హయగ్రీవాచార్యులుగారు శ్రీ శ్రీమన్నారాయణ జియ్యర్‌స్వామి వారి చిత్రపటావిష్కరణను సమావేశానికి ముందుగా చేశారు.

సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు ఇ. మధుసూదన్‌రావు (ఎం.పి.), మీర్జా షుకూర్ బేగ్ (ఎం. ఎల్. ఎ.), కాళోజీ రామేశ్వరరావు, పి. గోవిందరావు, జె. లక్ష్మీనారాయణ, హజారీ వెంకటరావు, చెరుకు కాంతయ్య, దే. చంద్రమౌళి, ఇంకా జిల్లా కలెక్టర్ శ్రీ అనిల్ జే, జిల్లా పోలీసు అధికారి శ్రీ బాలరాజ్ మొదలియార్‌గార్లు మున్నగువారు కలరు.

శ్రీ ఆముంచ వెంకటరావుగారు గీతా తత్త్వ ప్రచారం చేశారు. రాత్రి శ్రీమతి ఎన్. రాధాబాయిగారి గాత్ర సంగీత కచ్చేరి జరిగింది. శ్రీ అమర్‌నాథ్‌గారు కూడా (ఆర్య సమాజం), హాజరైనారు.

సమావేశానికి దాదాపు 10 వేల మంది హాజరైనారు.

విశాఖపట్నం, జూన్ 16—గ్రామ సేవికుల శిక్షణ డైరెక్టర్ శ్రీ ఖానుగారు అరకులోని బహుముఖ ప్రయోజనకారి అయిన ప్రాజెక్టు ఎందు రెండవ గ్రామ సేవకుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. శిబిరాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఖానుగారు గ్రామాలలో శిక్షితులు చేయవలసిన పనులను విపులంగా చెప్పారు. ఆయన శిక్షితులను గ్రామ పునర్నిర్మాణంలో తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరారు.

శ్రీ యం. శివాజీ (ప్రాజెక్టు ఆఫీసరు) శ్రీ

ప్రజాసామాన్యంలో విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాల కృషి

గుంటూరుజిల్లా సభలో ప్రసంగాలు

తెనాలి, జూన్ 17—26 వ గుంటూరు జిల్లా గ్రంథాలయ మహాసభ తెనాలి తాలూకా కొలకలూరు గ్రామంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (యం. యల్. ఎ.) గారి అధ్యక్షతన బోర్డు హైస్కూలు భవనంలో 14 వ తేదీన జరుపబడింది.

జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి ప్రతినిధులు వచ్చారు. డాక్టర్ నాగలింగం సుబ్బారావుగారు జెండా ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ తాళ్ళూరి రాఘవయ్య (ఆహ్వాన సంఘాధ్యక్షులు)గారువివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీ పుతుంబాక శ్రీరాములు (ఎం. ఎల్. ఏ) గారు సభకు ప్రారంభోత్సవం చేశారు. గ్రంథాలయం గ్రామానికి దేవాలయం వంటిదనీ,దానిని పార్టీల కతీతంగా వుంచాలనీ, ప్రతి వ్యక్తి గ్రంథాలయ ప్రయోజనం పొటించాలనీ వుద్బోధించారు. గుంటూరు జిల్లాలో జి. ఎల్. ఎల్. ఎ. ఆధ్వర్యాన 25 గ్రంథాలయాలు స్థాపించగలిగినందులకు దాని అధ్యక్షులు శ్రీ శరణు రామస్వామి చౌదరిగారు అభినందనీయు లన్నారు. ప్రస్తుత గ్రంథాలయ చట్టంలోపభూయిష్ఠంగా వుందని, దానిని ప్రజలకుపయోగపడేటట్టు చేయాలంటే తగు మార్పులు చేసితీర్మానాలను ప్రభుత్వదృష్టికి తెచ్చి, తగు కృషి చేస్తా నన్నారు. బడ్జెట్టులోటువల్ల ఆంధ్రదేశంలో గ్రంథాలయాలకు గ్రాంటులు యివ్వబడుట లేదని, ప్రజలు గ్రంథాలయాలకు విరాళా లివ్వాలని కోరారు. వెనుకబడ్డ ప్రాంతాలకైనా ప్రభుత్వం గ్రాంటు లివ్వాలని, ఖమ్మంమెట్టు సభలలో ఆంధ్రా, తెలంగాణా గ్రంథాలయ సంఘాలను లీనం చేయడం ముదావహమని జాతీయ వికాస కేంద్రం తాలూకు వుద్యోగుల సహకారంతో గ్రామాలు అభివృద్ధి పొందారని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తన అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రదేశం రాజకీయ చైతన్యం కలిగి వుండటానికి ముఖ్య కారణం గ్రంథాలయోద్యమం అభివృద్ధి గాంచుటయే నన్నారు. 'వచ్చిందాకా వల్లించాలి, వచ్చిందాకా చదవాలి అనే నినాదం మరచిపోకూడదని చెప్పారు. గ్రంథాలయం రాచకీయాలకు కుదురులాంటిది. మన భావాలు, రాచకీయ అభిప్రాయాలు మనకు గ్రంథాలయంలో లభించే గ్రంథాలపై చాలా వరకు ఆధారపడి వుంటవన్నారు.

యావద్భారత దేశంలోని గ్రంథాలయ వుద్యమాలను సమీక్ష చేస్తూ, ఆంధ్రలో గ్రంథాలయ వుద్యమం, ప్రజా వుద్యమం, పంజాబులో ఆది పాఠశాల గ్రంథాలయాల వుద్యమం, బెంగాల్‌లో కథాశాల గ్రంథాలయాల వుద్యమం, తమిళ దేశంలో జిల్లాబోర్డు గ్రంథాలయాల ఏకీకరణ వుద్యమం లాంటివని ఆయన చెప్పారు. బరోడాలో గ్రంథాలయోద్యమం ప్రభుత్వంచేత దోహద మివ్వబడినప్పటికీ అక్కడ చదివేవారు తక్కువ అని, ఆంధ్రలో ప్రజలచేత ఈ వుద్యమం చాలా కాలం నుంచి నిర్వహిస్తున్నారని, లైబ్రేరియన్ డాక్టరులాగా పనిచేయా లన్నారు. అఖిలభారత గ్రంథాలయాల పరిషత్తులో మన ఆంధ్రలో గ్రంథాలయోద్యమం సమస్యలు చక్కగా చర్చించబడ్డవి. జిల్లా గ్రంథాలయ సంఘాలలో సభ్యులు చాలామంది వుత్సాహంగా పని చేయడంలేదు.

ప్రభుత్వం పండిగ్వాన్ష్‌లో చేసిన నిర్ణయాలు ఎట్లు నష్టానికి దారితీయుచున్నదీ తెల్పుచూ గుంటూరులో కేంద్ర గ్రంథాలయం స్థాపించే ఉద్దేశంతో కొన్ని లక్షల రూపాయల సామగ్రి వేలం వేయవలసి వచ్చినదనీ, యిప్పుడు హైదరాబాద్‌లో కేంద్ర గ్రంథాలయం స్థాపించి రీజినల్ లైబ్రరీ గుంటూరులో పెట్టుట వుచితమనీ తెలిపారు. మనకు ధ్యేయమైన సోషలిస్టు వ్యవస్థ స్థాపించవలెనంటే గ్రంథాలయ వుద్యమం ద్వారా ప్రజానీకంలో చైతన్యం కలిగించాలని, ప్రజలకు విజ్ఞానం కలిగించాలనీ సూచించారు.

సాయంకాలం సభలో శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీ శరణు రామస్వామి చౌదరి, శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావుగార్లు మరికొందరు వుపన్యసించారు.

ఈమని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వి. వెంకటాచయ్యగారు వారి సిబ్బందితో వచ్చి సభలలో పాల్గొన్నారు. శ్రీ కె. నాగేశ్వరరావు తెనాలి జి. ఎల్. ఎల్. ఎ లైబ్రేరియన్.) గారు సభికులకు అతిథులను యెరుకపరచి వందన సమర్పణ గావించారు.

"మైథిలీ" కావ్యం ఆవిష్కరణ

కొత్తపల్లిలో ప్రముఖుల సమక్షాన

ఘంటశాల, జూన్ 13—సుప్రసిద్ధ కవులు, పండితులు శ్రీ వల్లూరి లక్ష్మీనారాయణ శాస్త్రి గారు రచించిన "మైథిలీ రామాయణము, అయోధ్య కాండకు 10 వ తేదీని కొత్తపల్లి (దివి తాలూకా)లో శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య గారి భవనంలో ఆవిష్కరణోత్సవం జరిగింది.

శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్యగారి కోర్కెపై శ్రీ వేమూరి వెంకయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ చింతలపాటి లక్ష్మీనరసింహశాస్త్రి, శ్రీ తుమ్మల వెంకటరత్నంచౌదరి, శ్రీ మూల్పూరి వెంకయ్య, శ్రీ తుమ్మల రంగయ్య, శ్రీ మూల్పూరి రామస్వామి గార్లు, పండితులు, పెద్దలు సభలో పాల్గొన్నారు.

అతిథులను శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య గారు సత్కరించారు.

శ్రీ లక్ష్మీనారాయణ శాస్త్రిగారు కృతిపతి శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్యగారి సౌజన్యము నుగ్గడించుచూ రచించిన పద్యాలు చదివారు. తరువాత రామాయణ ప్రాశస్త్యం గూర్చి శ్రీ వల్లూరి రాధాకృష్ణ శర్మగారు ఉపన్యసించారు. ఈ సందర్భంలో ఆయన ఇలా చెప్పారు:

"ఆంధ్రదేశమున కవిత్రయమువారి భారత రచనకు లభించిన రాజాదరము రామాయణమునకు లభింపకపోవుట, భారత కవులవలె రామాయణ కవులు ప్రతిభాశాలురు కాకపోవుట మొదలయిన కారణాలవలన రామాయణ కావ్యానికి ప్రచుర ప్రచారము లభింపక పోయినను రామ గాథకు మాత్రము బహుళ ప్రచారమే కలదు. అంధులకు మన పసిపిల్లలకు వారి తల్లు లిచ్చు శ్రీరామ రక్షయే ప్రబల నిదర్శనము. వాల్మీకి కథ ననుసరించి దేశ భాషలలో రామాయణములు వెలసినను, వాటితో అవాల్మీకములు కూడ స్థానము సంపాదించుకొన్నవి. అట్టివాటిలో నేడు మనము చెప్పుకొనుచున్న అహల్యా వృత్తాంత మొకటి.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రిగారి రామాయణమునందలి రచనా విధానము సభివర్ణిస్తూ ఇందలి సంభాషణలు, నాటకీయ పద్ధతిని నడిపించారనియు, పాత్రోచిత భాష నుపయోగించా రన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ శాస్త్రిగారు వాల్మీకి భాస, భవభూతుల రామాయణ నాటక కథలకు, శ్రీ శాస్త్రిగారి రామాయణ విషయమునకు గల సంబంధం గురించి చెప్పారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు తమ ప్రసంగంలో రామాయణ కథలో ఉత్తమ పాత్రలకేగాక గుహుడు, శబరి, మొదలగు పాత్రలకు గూడ ప్రాధాన్యం కల్పించి వాల్మీకి మానవుని సమాజ జీవితమునకు, ఆదర్శ మార్గమును జూపాడన్నారు. రామాయణం చదవడం కేవలం కథను తెలుసుకొనుటకు గాదని, అందలి యాదర్శాలను సవిమర్శకముగ దెలిసికొని నప్పుడే మన మా గ్రంథ ప్రాశస్త్యము గ్రహింపగలుగుతా మన్నారు. శ్రీ శాస్త్రిగారు అట్టి శక్తిని పొంది రామాయణమును రచించుటచేతను, ఆ గ్రంథమును శ్రీ గోపాలకృష్ణయ్యగారు కృతి పొందుటచేతను, ఉభయులు ధన్యులైనా రన్నారు.

అధ్యక్షులు శ్రీ వెంకయ్యగారు మైథిలీ రామాయణమున, కేవలము జాతీయములు, నాటకీయ భాషణములే గాక సుబోధకములగు వేదాంత విషయములు గూడ వివరింపబడినవని సోదాహరణముగ నిరూపించుచూ, శ్రీ శాస్త్రిగారి ప్రతిభను కొనియాడారు.

కృతిభర్త శ్రీ గోపాలకృష్ణయ్యగారు, కృతికర్త శ్రీ శాస్త్రిగారికి చందన తాంబూలము లను, నూతన వస్త్రములను, సమర్పిస్తూ గ్రంథ ముద్రణమున కగు ధనమును గూడ నిచ్చారు.

శ్రీ బ్రహ్మయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసినది.

దక్షిణ ఆహారమండలం

కేరళంతో సహా ఏర్పాటు చేయాలని సూచన

గుడివాడ, జూన్ 18—గుడివాడ తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ రావెళ్ళ హనుమంతరావుగారు ఇలా వ్రాస్తున్నారు:

"దక్షిణ ఇండియాలో ఆహార మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చెయ్యలేకపోవడానికి గల కారణ మేమిటి? ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ మెందుకు అలస్యం జేస్తోంది? ఆంధ్రప్రదేశ్—మైసూరు—మదరాసు రాష్ట్రాలను కలిపి ఒక ఆహార మండలంగా ఏర్పరచాలని, కేరళ రాష్ట్రాన్ని ఈ మండలంనుండి మినహాయించాలని మదరాసు ప్రభుత్వం గట్టిగా పట్టుపట్టింది.

"దక్షిణ ఆహార మండలంనుండి కేరళ రాష్ట్రాన్ని మినహాయించుటకు వీల్లేదని, ఆంధ్రప్రదేశ్—మైసూరు—మదరాసు—కేరళ రాష్ట్రాలను కలిపి ఒకే ఆహార మండలం ఏర్పాటు చెయ్యాలని, ఈమండలంలో చేరడానికి ఇష్టం లేకపోయినట్లయితే వేరుగా వుండేందుకు తగిన స్వేచ్ఛ మదరాసు రాష్ట్రాని కివ్వాలని కేరళ ప్రభుత్వం వాదిస్తోంది.

"దీనితో దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటు చేసే విషయంలో ప్రారంభమైన వాదోపవాదాలు తారాపథాన్ని అందుకున్నాయి. ఉత్తర హిందూదేశాన్ని మూడు గోధుమమకడలాలుగా నిర్ణయిస్తూ, ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటు చేయడంలో ఎలాంటి నిర్ణయానికి రాలేక తికమకలు పడుతోంది. ఎడతెగని ఆలోచనలతో కాలయాపన చేస్తున్నది.

"దక్షిణ హిందూదేశంలోగల మదరాసు—మైసూరు—కేరళ రాష్ట్రాలు మూడూ తరుగు రాష్ట్రాలే. ఈ మూడు రాష్ట్రాలలోనూ మదరాసుకంటే కేరళ—మైసూరు రాష్ట్రాలలో ఆహార కొరత మరింత అధికం. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రం. కనుక ఆంధ్రప్రదేశ్‌నుండి పై మూడు తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను స్వేచ్ఛగా ఎగుమతి చేసెడి అవకాశం కలుగునట్లుగా మండలాన్ని ఏర్పరచాలి.

"అట్లా గాకుండా తరుగు రాష్ట్రాలలో ఒకటియైన కేరళ రాష్ట్రానికి ఆహార పదార్థాలు రవాణా జేసేందుకు అవకాశం కలిగించకుండా మండలాన్ని ఏర్పాటు చేయాలనెడి మదరాసు ప్రభుత్వ వాదంలో న్యాయ మేమాత్రం గూడా లేదు. మదరాసువారి స్వార్థము మాత్రమే ఈ వాదంలో ప్రత్యక్షమవుతోంది.

"రాజకీయంగా చూసినట్లయితే ఆంధ్ర—మదరాసు—కేరళ రాష్ట్రాలు దక్షిణ మండల సంఘంలో సభ్యులు. మైసూరు పశ్చిమ మండలంలో వుంది. ఇలాంటి పరిస్థితులలో సహజ వ్యాపార—రాజకీయ సంబంధాలు ఇదివరకే ఏర్పడి వున్న కేరళ రాష్ట్రాన్ని దక్షిణ ఆహార మండలం నుండి మినహాయించా లనడం రాజకీయంగా పశ్చిమ మండలంలోనున్న మైసూరు రాష్ట్రాన్ని దీనిలో చేర్చాలని వాదించుతూన్న మదరాసు ప్రభుత్వ వాదంలో న్యాయ మేమాత్రం లేదు.

"కేరళ రాష్ట్రాన్ని కలుపుకొని వెంటనే దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పరచాలి. ఆంధ్ర ప్రదేశ్—మదరాసు—మైసూరు—కేరళ రాష్ట్రాలను కలిపి దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పరచాలి. అయినప్పుడు కేరళ—మదరాసు—మైసూరు రాష్ట్రాలలోవున్న తరుగు నంతటినీ ఆంధ్ర సరఫరా జేసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. బొంబాయి—కలకత్తా—బీహారులకు గోధుమలు సరఫరా జేసెడి బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా తీసుకొన్నదో, అదే విధంగా కేరళ—మదరాసు—మైసూరు రాష్ట్రాలకు తరుగయ్యేడి ఆహార పదార్థాములను కేంద్రమే సరఫరా చేయాలి."

"మనోవికాస సాధనమే సాహిత్య ప్రయోజనం"

గూడూరులో కవుల సన్మానసభలో ప్రసంగాలు

వైభవోపేతంగా సంస్కృతీ సమ్మేళనం వార్షికోత్సవాలు

గూడూరు, జూన్ 18—శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రిగారికి, శ్రీ దుర్భా రామమూర్తి గారికి, శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారికి గూడూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ గోసెల నరసింగారావుగారి అధ్యక్షతన వైభవోపేతంగా గూడూరు సంస్కృతీ సమ్మేళనం వారిచే శ్రీ సరస్వతీ టాకీసులో గతవారం సన్మానం జరుపబడింది.

ఇక్కడ సంస్కృతీ సమ్మేళనం మూడు రోజులపాటు వైభవంగా జరిగినవి.

అధ్యక్షులు శ్రీ జి. వి. నరసింగారావుగారు సాహిత్య చరిత్రను సమీక్షించారు. సంఘంలో అభ్యుదయకరమైన మార్పులు తీసికొని వచ్చుటకు సాహిత్యం శక్తివంతమైన సాధన మన్నారు.

సన్మానితులైన కవివరేణ్యులను ప్రత్యేకంగా ఏర్పరుపబడిన "పూల బాటలలో" నడిపించి సభా వేదికపైకి గొనివచ్చారు.

ఆహ్వానసంఘ సభ్యులు శ్రీ కె. వి. రమణారెడ్డి గారు సభాసదులకు కవులను వరుసగా పరిచయం చేస్తూ, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు పండిత దిగ్దంతుల యుగానికి చెంది, బ్రహ్మశ్రీ వేదం వెంకటరాయశాస్త్రి వంటి మహా పండితుల సమాన స్థాయిలో నిలువగలిగి, చేమకూర వెంకట కవి "సారంగధర చరిత్ర"కు ఆధికారిక విపుల వ్యాఖ్యను, కాళిదాసకృత "మేఘ సందేశ", "ఋతు సంహార", రఘువంశ" అనువాద రచనలను, "చాటు పద్యమణి మంజరి"ని వ్రాసిన ఘనులని, శ్రీ దుర్భా రామమూర్తిగారు "సాహిత్య స్థాపక", "అభినవ తిక్కన" బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మకు తగిన పుత్రులై, పాండిత్య ప్రకర్షకు తోడు కవిత్వ వ్యవసాయము నుపక్రమించి "కర్ణుడు", "స్వప్నానుభూతి" కావ్యములను రచించిన మృదు మధుర శైలీ శోభితులని చెప్పారు.

శ్రీ గండవరం రామచంద్రారెడ్డిగారు శ్రీ మిక్కిలినేనిగారిని పరిచయం చేస్తూ శ్రీ రాధాకృష్ణమూర్తిగారి బహుముఖ కళా ప్రకర్షకు—ముఖ్యంగా నాటకరంగానికి చేసిన సేవకు అంజలి ఘటించారు.

శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారిని, శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి గారు శ్రీ దుర్భా రామమూర్తిగారిని, శ్రీ గండవరం రామచంద్రారెడ్డిగారు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారిని సభావేదిక పైకి గొనివచ్చి పుష్పమాలాలంకృతుల గావించి, చందన తాంబూలాలతో సత్కరించి "శాలువలను" కప్పి కవులను, కళాకారుని గౌరవించారు.

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు తమ సమాధానంలో ఈనాడు తమకు జరిగిన సన్మానం అపూర్వమని, యింత శాస్త్రోక్తమైన సన్మానాలు తాముకూడా చూడలేదని అన్నారు. ప్రాచీన, నవీన సాహిత్య ధోరణులను విదర్శన పూర్వకంగా సవిమర్శిస్తూ, భాష తర్వాతనే వ్యాకరణమని, నన్నయాదుల కావ్య భాషకు, నేటి కావ్యభాషకు ఎంతో భేద మున్నదని తెల్పారు. ఛందస్సు ప్రయోజనం శ్రవణ సుఖమేనని, యతిప్రాసల వలన ఆ ప్రయోజనం సిద్ధిస్తున్నదని, అనేక జానపద గేయాలలో కూడా గేయకారులకు తెలియకుండానే యతిప్రాసలు పడినవని చెప్పారు. కవిత్వం పద్యంతోనే కాక, గద్యంలోను, గేయంలోను కూడ వుండవచ్చునని, నవీన సాహిత్య రీతులను సానుభూతితో అర్థం చేసుకోవలెనని ఆదేశించారు.

శ్రీ దుర్భా రామమూర్తిగారు తమకు జరిగిన గౌరవమునకు సమాధాన మిస్తూ, కవి సత్యశీలుడై హృదయంగమంగా కవితను ప్రజానీకానికి అందజేయా లన్నారు. ఆత్మను వంచించి ఎవడు ఏది వ్రాసినను తృటికాలం కూడా నిలువ దన్నారు. భారత, భాగవతం, రామాయణములు ప్రజలను సరిదిద్దగల శక్తివంతమైన ఉద్గ్రంథములని తన ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. ఎల్లరూ వీటిని పఠించాలని ఉద్బోధించారు. వీరు ఆంగ్ల సాహిత్యంలోని "మాక్‌బెత్" అనే ప్రఖ్యాత షేక్స్పియరియన్ నాటకమును "రాజ్య కాంక్ష" అనే పేరుతో సాహిత్య అకాడమీ వారికి ఆంధ్రీకరించారని అన్నారు. ఉన్నతమైన భావంతోకూడ అధునాతనమైన భాష మిళితమై సంఘాన్ని అభ్యుదయ పథంలోకి నడిపించా లన్నారు. ఇటు ప్రాచీనులకు, అటు ఆధునికులకు మధ్యస్థంగా తాను ప్రవర్తిస్తున్నా నన్నారు. ఆధునికత అన్నా తనకు హేయభావం లేదన్నారు.

కళాకారులు, సినీనటులు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారు తమకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞత తెలిపారు.

"ఉత్తమ సంస్కృతికి పాత కొత్తల సమన్వయం అవసరం"

సంస్కృతీ సమ్మేళనం, తృతీయ వార్షికోత్సవమున నాటక కళా ప్రదర్శనాలు జరిగిన సందర్భంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి గారు పాశ్చాత్యదేశ పర్యటనకు వెడలినందున ర్భంతో ఆయన ఉపన్యాసం ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు గారు చదివి వినిపించారు. ప్రారంభోత్సవ మహాసభకు శ్రీ సిద్దయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు.

ఆచార్య ఆత్రేయగారు నాటక కళా ప్రదర్శనములకు ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు:

"పాత కొత్తల సమ్మేళనమే ప్రస్తుత సంస్కృతీ సమ్మేళనం లక్ష్యం. ఈ దృష్టితో చూస్తే నేటి సమ్మేళనం కొంత ప్రయోజనాన్ని సాధించినదని భావిస్తున్నాను.

"సంస్కృతిని నిర్వచించడం సులభం కాదు. అయినా, స్థూలంగా చెప్పాలంటే మానవ సంఘం అభ్యున్నతికి గీటురాయి సంస్కృతి. పరిపూర్ణ మానవత్వ సాధనకు మనం చేసే కృషి ప్రతిబింబమే సంస్కృతి. ఒక జాతి సంస్కృతి వికాసం దాని వివిధ కళా రూపాలలో ద్యోతక మవుతూ వుంటుంది.

"భారతీయ సంస్కృతి అతి ప్రాచీనమైనది. అది మన నర నరాలలో, రక్తాణువులతో జీర్ణించి పోయింది. మన కీ నాడదే గర్వకారణ మయింది. పాతదైనంత మాత్రాన గొప్పది కాజాలదు. కాలానుగుణమైన మార్పు చెందాలి. మానవ జీవితావసరాలకు అభివృద్ధి తోడ్పడాలి. అప్పుడే అది బ్రతుకుతుంది. భారతీయ సంస్కృతి అలాటి మార్పుల నెన్ని టినో తీసుకున్నది. మార్పు కూడదనే వారు ఆనాడూ, ఈనాడూ కూడ లేకపోలేదు. కాని, వా రన్నంతమాత్రాన కాలగతి ఆగిపోలేదు.

"ఇప్పుడు మనం స్వతంత్రులం. స్వాతంత్ర్యం అంటే విచ్చలవిడితనం కాదు. అది గ్రహించుకోకుండా మనం ఎవరికి వారైపోయి ఏం చెయ్యాలి, ఏ దారి త్రొక్కాలి—నిర్ణయించుకోలేకుండా అయోమయపు స్థితిలో పడ్డాం. ఆ అయోమయమే ఈనాటి కళారూపాలలో కూడా కనిపిస్తున్నది. అభ్యుదయ అనభ్యుదయాలకు సరియైన నిర్వచనం చెప్పలేక, చెప్పుకోలేక దోబూచులాడుకొంటున్నాము. పాతనంతా విస్మరించలేము. కొత్తనంతా గొప్పనలేము. ఈ రెండు ఎక్కడో కలియాలి. కలిసిననాడే మన సంస్కృతికి మహోజ్జ్వల భవిష్యత్తు వుంది, ఉందని గ్రహించగలం. కాని ఎట్లా కలియాలి? ఎవరు ఎవరితో కలియాలి? పాతక్రొత్తలు రెండూ దగ్గరదగ్గరగా ఉన్న ట్లున్నాయి. రెండూ చాలా సులభంగా ఒకటిలో ఒకటి లీనమైపోయేటట్టే కన్పిస్తాయి. కాని, ఏదో అడ్డు తగులుతూంది. ఈ అడ్డును తొలగించి దారి తీర్చవలసిన బాధ్యత కళాకారుల మీద వున్నది. ఆ బాధ్యతను ఏకమత్యంతోను, ఒకరి నొకరు అర్థం చేసుకోవడంతోను అనతికాలంలో కళాకారులు నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను."

పిదప నెల్లూరు 'జ్యోతిర్మయి బాలి' సంఘం వారు "ఒటి కుండలు", కావలి అమెచ్యూర్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ వారు "వెంకన్న కాపురం", తిరుపతి నవోదయ ఆర్టు థియేటర్సు వారు "మానవుడు" అను నాటికలను ప్రదర్శించారు.

నాటక ప్రదర్శనాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల పంపకం

ఇక్కడ "సంస్కృతీ సమ్మేళనం" తృతీయ వార్షిక కళోత్సవాలు ఏర్పాటుచెయ్యబడిన నాటక పోటీలలో తెనాలినుంచి తిరుపతివరకు దాదాపు 16 నాటక సంఘాలు పాల్గొన్నవి. శ్రీ కె. వీరయ్య బృందంవారు, థియేటర్ బృందంవారు వేణుగానం చేశారు.

తెనాలి జనతా ఆర్ట్సు థియేటర్స్‌వారి నాటకం "ఇదా ప్రపంచం", నాటిక "పీరకుంకుమ", కావలి అమెచ్యూర్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌వారి నాటిక "వెంకన్న కాపురం", నెల్లూరు యంగ్ ఆర్టిస్ట్సు అసోసియేషన్‌వారి నాటకం "కప్పలు", నెల్లూరు జ్యోతిర్మయిబాలివారి నాటకం "ఒటి కుండలు", గూడూరు ఆంధ్రాభ్యుదయ మండలివారి నాటకం "నాటకం", నాటిక "చీకటి దొంగలు" చెన్నూరు శాలివాహన కళామందిర్‌వారి నాటకం "పునర్నవ్మ", తిరుపతి నవోదయ ఆర్ట్సు థియేటర్స్‌వారి నాటిక "మానవుడు", తెనాలి అభ్యుదయ కళాసమితివారి నాటిక "సమర్పణ" తదితర నాటికా నాటకాలు ప్రదర్శింపబడ్డాయి.

శ్రీయుతులు మనుబోలు వెంకటకృష్ణారెడ్డి, తూములూరు శివకామయ్య, మిక్కిలినేని రాధాకృష్ణగార్లు జడ్జీలుగా వ్యవహరించారు.

నాటకాలకు బహుమతులు:—ప్రథమ బహుమతి: "కప్పలు" (రచయిత: ఆత్రేయ); స్వర్గీయ పర్వతరెడ్డి (కబీరు) రామచంద్రారెడ్డి గారి ఎవర్ రోలింగ్ షీల్డు: స్వర్గీయ పసుపులేటి పిచ్చయ్యనాయుడుగారి ఎవర్ రోలింగ్ కప్).

ద్వితీయ బహుమతి:—"ఇదా ప్రపంచం" (రచయిత: కణ్వశ్రీ) (శ్రీ పెనుమల్లి రమణారెడ్డి గారి ఎవర్ రోలింగ్ షీల్డు) ఉత్తమనటుడు:—"ఇదా ప్రపంచం"లో రమరయ్య పాత్రధారి శ్రీ బి. వీరరాజు (తెనాలి), ఉత్తమనటి:—"కప్పలు"లో పంకజమ్మ పాత్రధారిణి శ్రీమతి కళ్యాణి (నెల్లూరు), ఉత్తమ రచన:- "పునర్నవ్మ" రచయిత శ్రీ బెల్లంకొండ రామదాసు (ఆచార్య ఆత్రేయగారి కప్పు.)

నటనా సామర్థ్యానికి ప్రత్యేక బహుమతులు:—నాటకములలో "పునర్నవ్మ"లో శ్యామల పాత్రధారిణి వరలక్ష్మి (చెన్నూరు), "కప్పలు"లో కమల పాత్రధారిణి సుశీల (నెల్లూరు), "పునర్నవ్మ"లో 'చిన్న' పాత్రధారిణి కుమారి అమరా అనూరాధ (చెన్నూరు), "నాటకం" లో శివశంకరం పాత్రధారి శ్రీ ఏ. శ్రీనివాసరావు (గూడూరు), పెరుమాళ్ళు పాత్రధారి శ్రీ ఏ. రమణయ్య, రఘుపతి పాత్రకు వి. యస్. శాస్త్రి గార్లకు యివ్వబడినవి.

నాటిక పోటీలలో ప్రథమ బహుమతి "పీరకుంకుమ" (రచన—సుంకర)—స్వర్గీయ కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారి ఎవర్ రోలింగ్ షీల్డు, ద్వితీయ బహుమతి:—"చీకటి దొంగలు" (రచన—పి. వేణు) (డాక్టర్ సుంకర రామచంద్రరావుగారి ఎవర్ రోలింగ్ కప్) ఉత్తమ రచన: "వెంకన్న కాపురం" రచయిత శ్రీ ముదిగొండ లింగమూర్తిగారు, ఉత్తమ నటుడు:—"చీకటి దొంగలు" లో దాసు పాత్రధారి శ్రీ ఐతా బలరామయ్య (గూడూరు), ఉత్తమ నటీమణులు:— "చీకటి దొంగలు"లో దుర్గ పాత్రధారిణి కుమారి ప్రభావతి (గూడూరు).

నటనా సామర్థ్యానికి ప్రత్యేక బహుమతులు: "వెంకన్న కాపురం"లో ప్రకాశం పాత్రధారి పై. సుబ్రహ్మణ్యం, "చీకటి దొంగలు"లో డాక్టర్ పాత్రధారి పి. వేణు, "మానవుడు"లో కనకచలం పాత్రధారి సి. పి. నాయుడు, "వెంకన్న కాపురం"లో వెంకటేశ్వర్లు పాత్రధారి పి. వెంకటేశ్వర్లు, "పీరకుంకుమ"లో మోహన్‌బాబు పాత్రధారి రాధాకృష్ణమూర్తి, "పురోనా పెద్దలు"లో బాపనయ్య పాత్రధారి కృష్ణారెడ్డి గార్లకు శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డిగారిచే బహుమతు లివ్వబడినవి.

శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డిగారిని సంఘాధ్యక్షులు శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు పరిచయం చేస్తూ, నెల్లూరు జిల్లా బోర్డు అధ్యక్షుడుగా మండలానికి అఖండ సేవ చేసిన స్వర్గీయ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డిగారి పుత్రుడైన శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు వదాన్యులని, గూడూరులో "టౌన్‌హాలు"ను తమ తండ్రిగారి స్మృత్యంకంగా కట్టించి యిస్తామని వాగ్దానం చేశారని చెప్పారు.

తుపాకి కాల్పుల పోటీలలో బహుమతుల పంపకం

ఏలూరు శిక్షణ కేంద్రం వార్షికోత్సవంలో

ఏలూరు, జూన్ 10—ఏలూరు తుపాకి శిక్షణ కేంద్రం ప్రథమ వార్షికోత్సవం నిన్న వుదయం జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావుగారి అధ్యక్షతను అలంకరింపబడిన సెంటర్ ఆవరణలో జరుపబడింది.

ప్రప్రథమంలో శిక్షణ పొందిన సభ్యులకు తుపాకి కాల్పులలో పోటీలు ఏర్పాటుచేయబడినవి. ఈ పోటీలలో చాలామంది సభ్యులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం వుపాధ్యక్షులు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వై. యం. రోషన్ గారు శిక్షణ కేంద్రం స్థాపనోద్దేశ్యాలను గురించి ఇలా తెలియజేశారు:

"కేంద్ర ప్రభుత్వం ప్రజలకు తుపాకి కాల్పులలో శిక్షణ యిచ్చుటకు గాను ఒక స్కీము ఏర్పాటు చేశారు. ఆ ప్రణాళిక క్రింద ఏలూరులో గత సంవత్సరం మే 17 వ తారీఖున 51 మంది సభ్యులతో రైఫిల్ శిక్షణ కేంద్రం ప్రారంభించబడింది. స్లోరాపిడ్, స్నాప్ షూటింగు అనే మూడువిధాల తుపాకి కాల్పుటలో సభ్యులకు శిక్షణయివ్వబడింది.

"ప్రతి ఆదివారం వుదయం 6 గంటల నుంచి 8 గంటలవరకు సభ్యులకు తుపాకిని ఉపయోగించే విధానాలను గురించి ఉపన్యాస లివ్వడమే కాకుండా ప్రత్యక్షంగా తుపాకులనిచ్చి కాల్చే విధానాలను నేర్పబడినవి. ఇందుకు గాను కేంద్రప్రభుత్వం, 8 రైఫుల్స్ శిక్షణ కేంద్రానికిచ్చింది. ఇందులో ప్రతివారు సభ్యులుగా చేరవచ్చు. సభ్యత్వ రుసుం క్రింద సాలుకు చందా 3 రూపాయలు, మందుగుండు సామానుల ఖర్చుల క్రింద 8 రూపాయలు యివ్వవలసి వుంటుంది.

"ఈ సంవత్సరం 51 మంది ఈ కేంద్రంలో సభ్యులుగా చేరి శిక్షణ పొందినారు. వీరి శిక్షా కాల పూర్తి అయినది. ఇప్పుడు రెండవ జట్టుకు శిక్షణ యివ్వబడుతుంది. అందుచేత సభ్యు లందరు ఈ కేంద్రానికి పూర్తి సహకారమిచ్చి తమ బంధువులను స్నేహితులను రైఫిల్ ట్రెయినింగు సెంటర్‌లో సభ్యులుగా చేరుటకు ప్రోత్సహించి, భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఉద్యమాన్ని జయప్రదంగా చేయాలని సభ్యులను కోరుతూ ఈ నాడు తుపాకి కాల్పుల పోటీ పరీక్షలలో జయమొందిన సభ్యులకు రజత పాత్రలను బహూకరించవలసినదిగా జిల్లా కలెక్టర్ ప్రకాశరావుగారి సతీమణిని కోరుచున్నాను."

పిదప కలెక్టరు సతీమణి జయమొందిన యీ క్రింది పోటీ దారులకు రజత పాత్రలు బహూకరించారు.

స్లోఫైర్:—శ్రీ డి. సత్యనారాయణగారు. 1 శ్రీ మోతే అంజరత్న రాజకుమార్ 2, శ్రీ బర్కర్ 3, శ్రీ కె. యస్. ప్రకాశరావు (కలెక్టరు) 4.

రాపిడ్ ఫైర్:—డాక్టర్ ఆర్. ప్రభాకర్ 1 శ్రీ మాగంటి చిన సీతారామదాసు 2, శ్రీ వి. రామకోటారెడ్డి 3.

స్నాప్ షూటింగు:—డాక్టరు ఆర్. ప్రభాకర్ 1, శ్రీ వి. కృష్ణమూర్తి 2, శ్రీ డి. సత్యనారాయణ 3, శ్రీ మాగంటి చిన సీతారామదాసు. 4.

సార్జెంటు కె. సోలాపురిగారి కార్యదక్షతకు మెచ్చి ఒక వెండి కప్పు కూడా బహూకరించారు.

తరువాత అంతా కలసి శ్రీ కలెక్టరుగారి బంగళాకు వెళ్లారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావు గారు, ఆయన సతీమణి రైఫిల్ ట్రెయినింగు కేంద్ర సభ్యులకు, పత్రికా విలేకరులకు తమ బంగళాలో విందు చేశారు.

డాక్టర్ తంగిరాల వేంకటనారాయణశాస్త్రి జరిపిన ఆంధ్రభాషా పరిశోధనకు ప్రశంస

విజయనగరం, జూన్ 12—తెనుగున భాషాశాఖలో మొట్టమొదటగా పి. హెచ్. డి. డిగ్రీని పొందిన డాక్టర్ శ్రీ తంగిరాల వేంకటనారాయణశాస్త్రి (యమ్. ఏ.పి.హెచ్. డి. భాషా ప్రవీణ) గారిని సన్మానించడానికి, ఆయన ప్రాచీనాంధ్ర శాసనములు—ఛందోవికాసము అను థీసిస్ అచ్చు వేయించడంలో సహాయం చెయ్యడానికి సమాలోచనలు జరిపేందుకు విజయనగర పుర ప్రముఖులు కొందరు 6 వ తేదీని ఉపనిషద్విహారంలో సమావేశమైనారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వసంతరావు వెంకటరావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు, విద్వాన్ శ్రీ ఆకెళ్ల అరుణాచల శాస్త్రిగారు డాక్టర్‌గారిని గూర్చి పరిచయవాక్యాలు పలికారు. శ్రీ వెమురుమూడి వెంకటరావుగారు, శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు, శ్రీ అనంతు వేంకటరంగారావుగారు, శ్రీ ముట్నూరి అనంత శర్మగారు (రాజాం) డాక్టర్‌గారి థీసిస్ అమూల్యమైనదని, అపూర్వమైనదని ప్రశంసించారు.

డాక్టర్‌గారు తన పరిశోధన గూర్చి ముచ్చటించారు. 15 మంది సభ్యులతో కార్యవర్గ మేర్పడినది. ఈ సభ్యులు డాక్టర్‌గారిని సన్మానించడానికి ఆయన గ్రంథముద్రణకు సహాయపడ్డానికి ఒక కమిటీని నియమించాలని నిర్ణయించారు.



తయారించువారు:- కూడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కలకత్తా
దక్షిణ ఇండియా సోల్ ఏజంట్లు:- షాఫట్ జమాల్ & సన్సు
బ్రాడ్వే, మద్రాస్-1.
బ్రాంచులు:- బ్రాడ్వే, యర్నాకులం. 58, రామగోపాలపేట, సికందరాబాద్ (DN)


హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్ బ్యాంకి ఆఫ్ ఇండియా ఎదురుగా హైదరాబాద్ (దక్కన్)

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సులకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
* హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ గదులు—ప్రశస్తమైన భోజన సదుపాయములు కలవు.
టెలిఫోన్: 84170

ఆంధ్రప్రభ 26-6-57
సచిత్ర వార పత్రిక
ఇందులో....
★ "నీకు నా ఇంట్లో స్థానంలేదు పో" గర్జించాడు తండ్రి. "ఇదేమిట్రా సుందరం" బావురుమన్నది తల్లి. "ఈ సంకుచితభావాలు గల మనుష్యులమధ్య నే నుండను" వెళ్లిపోతూ అంటాడు కొడుకు. ఆ కుటుంబం ఏమౌతుంది?.... క్షణికోద్రేకాలు
★ "ఉత్తమా యిల్లాలినోయీ నన్ను ఉసురుపెడితే దోషమోయీ" రాగం తీస్తుంది భార్య. "ఏలనే కోకిలా ఇంత తీయని పాట" అందుకొన్నాడు భర్త. ఇంతకూ ఆనాడు.... ఆదివారం...
★ రిటైర్డు పోలీస్ సూపరింటెండెంటు రాఘవయ్యగారింట్లో తెల్లవారి లేచేసరికి ఇనప్పెట్టె తెరువబడి ఉంది. నగలూ నగదూ ఏమైనట్టు? అల్లుడు మూర్తి ఆరంభించాడు పరిశోధన. అంతు చిక్కదు. ఆ వెనుక? ... సబల
★ ఉషాదేవి ఆదరణతో ప్రెస్ కంపోజిటర్ జీవితం మారిపోయింది. ఒంటొరుల హృదయాలలో ప్రేమాంకురాలు మొలకలెత్తినవి. చివరికి ఆశ్చర్యకరమైన విచిత్ర ఘట్టంతో సమాప్తమవుతున్న.... అనాథ హృదయాలు [సీరియల్]
★ అందని లోతులు (పెద్ద కథ)
★ మరో రసపుత్తర గాథ: మూడు బ్రతుకులు
★ వేసవిలో... (ఫోటోలు)
★ అలంకరణ-వ్యాసం; చిన్న పిల్లలకు (ప్రమదావనం)
★ చిట్టిబాబు ఉద్యోగం-గేయం; ఎవరు గొప్ప; ఆదర్శ దాన మహిమ; నే నెక్కడ దాక్కునేది?; పరివర్తన; మాట తప్పింది (బాలప్రభ)
★ శ్రీ ఎ. నాగేశ్వరరావు చిత్ర వజ్రోత్సవం-వ్యాసం; తెర ముందు తారలు (చిత్రప్రభ)
★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ....
64 పేజీలు వెల 25 నయాపైసలు

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 20—కడపలో స్పెషల్ జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ వి. కుమార స్వామికి మూడు మాసాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ డి. హనుమంతరావు సెలవు తీసుకొనేతరం గుంటూరు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుగా తిరిగి నియమితులైనారు.

గుంటూరులో ఆఫీషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సి హెచ్. మల్లికార్జునరావు సెలవు అనంతరం తిరిగి అదే పదవిలో నియమింపబడినారు.

శ్రీ శామియుద్దీన్ సెలవు అనంతరం శ్రీ విఠల్‌రావు కొర్టాట్కర్ స్థానే హైదరాబాద్ జిల్లా స్పెషల్ జడ్జిగా తిరిగి నియమింపబడినారు.

రాజమండ్రి సబ్—జడ్జి శ్రీ ఎం. రామమూర్తి తాత్కాలికంగా చిత్తూరులో అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జిగా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ పి. మోహనరావునాయుడు చిత్తూరు జిల్లా సెషన్స్ జడ్జిగా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ కె. వి. ఎల్. నరసింహం డిసిప్లినరీ ప్రొసీడింగ్స్‌కు ట్రిబ్యునల్‌గా నియమితులైనారు.

శ్రీ డి. ఆర్. వెంకటేశ అయ్యర్ సెలవు అనంతరం కృష్ణా జిల్లా సెషన్స్ జడ్జిగా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ జె. సాంబశివరావు చౌదరి జులై 1 వ తేదీన సర్వీస్‌నుంచి రిటైర్ అవుతున్నారు.

శ్రీ కె. పి. కృష్ణన్ జూన్ 10 వ తేదీనుంచి రోడ్లు రవాణా శాఖలో లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌గా తిరిగి నియమింపబడినారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఖుర్షిద్ యూసఫ్ తిరిగి తన శాఖకు రివర్టు అయినారు.

ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ కె. కళ్లైముల్లాకు జూన్ 11 వ తేదీనుంచి 20 రోజులపాటు సెలవు పొడిగించబడింది.

కరీంనగర్‌లోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సి. మోహన్‌రెడ్డి కరీంనగర్ జిల్లా మంథనిలోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ డి. యాదగిరిరావుకు సెలవు మంజూరు చేయబడింది.

డాక్టర్ సయ్యద్ అబ్దుల్ అలీ హాషిమి హైదరాబాద్‌లో టి. బి. డొమిసిలియరీ స్కీముకింద టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (కుమారి) సలీమ్ అథర్, పుమన్ అసిస్టెంట్ సర్జన్, హైదరాబాద్‌లోని ప్రసూతి ఆస్పత్రికి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (శ్రీమతి) ఏ. సి. సిలే హైదరాబాద్ నగరంలోని దబీర్‌పురాలో గల గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు.

డాక్టర్ (కుమారి) బిల్‌క్విస్ ఎం. ఏ. హుస్సేన్ హైదరాబాద్‌లో ఘోషా మహల్‌లోని ఇ. ఎస్. ఐ. డిస్పెన్సరీలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడినారు.

డాక్టర్ రమాకాంతరావు ఆదిలాబాద్‌లోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడినారు.

డాక్టర్ పి. జయరామాచారి మహబూబ్ లింగాలలోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడినారు.

డాక్టర్ (కుమారి) జనాబ్ ఎం. ఏ. హుస్సేన్ నిజామాబాద్‌లోని టి. బి. వైద్యశాలలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడినారు.

డాక్టర్ ఎస్. ఏ. షైక్ తురాబ్ మొహియుద్దీన్ ఆదిలాబాద్ జిల్లా లింగాపురంలోని ప్రాజెక్టు డిస్పెన్సరీలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులైనారు.

డాక్టర్ వి. సుకేందర్‌రెడ్డి హైదరాబాద్ జిల్లా ధరూరులోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో టెంపరరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులైనారు.

హైదరాబాద్ నగరంలో క్యార్వాజల్‌లోని గవర్నమెంట్ డిస్పెన్సరీలో అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ టి. జి. విశ్వనాథంపిళ్ళై నల్లగొండ జిల్లా రామన్నపేటలోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. యూసుఫుద్దీన్ సెలవులో వున్నారు.

ఆఫీషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ డి. నాగ దస్తగిరి రెడ్డికి జూన్ 19 వ తేదీనుంచి 15 రోజులపాటు సెలవు పొడిగించబడింది.

తహసీల్దార్ శ్రీ టి. సత్యనారాయణస్వామి నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా నియమితులైనారు.

నిజాం సాగర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ గురుదాస్ హైదరాబాద్ భవాని శిస్తు చట్టంలోని 6 వ నిబంధనక్రింద నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు లభ్యగించబడిన బాధ్యతలను నిర్వర్తించడానికి నియమింపబడినారు.

టెంపరరీ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమ్మద్ జియాఉద్దీన్ సెలవు అనంతరం తాత్కాలికంగా విశాఖపట్నంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న శ్రీ కె. ఎల్. నారాయణ సెలవు కోరారు.

శ్రీ విజయకుమార్ దార్ కృష్ణా జిల్లాలో ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులైనారు.

డాక్టర్ పి. ప్రభాకరరావు వరంగల్లు జిల్లా, ములుగులో మెడికల్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ ఎం. ఏ. అజీజ్ అమీర్పేట డిస్పెన్సరీకి బదిలీచేయబడినారు.

భువనగిరిలో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ టి. రాజుకు 25 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం అదే పదవిలో వుంటారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రాక్టికల్ శిక్షణ పొందుతున్న శ్రీ ఎన్. కె. విశ్వనాథ్ ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా ఆరు మాసాలపాటు సబ్—డివిజన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ స్థానంలోవున్న శ్రీ ఎ. రామకోటిరెడ్డి గూడూరులో ఆఫీషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయబడినారు. ఈ స్థానంలోవున్న శ్రీ ఐ. భాస్కరరెడ్డి కావలి బదిలీ చేయబడినారు.

శ్రీ ఎం. నాగభూషణం సెలవు అనంతరం పార్వతీపురం సబ్—డివిజన్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా తిరిగి నియమితులైనారు.

రెవిన్యూ బోర్డులో సెక్రటరీ శ్రీ డి. ధనసింగ్‌కు 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ మహమ్మద్ రహతుల్లాఖాన్ తాత్కాలికంగా హైదరాబాదులో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ క్యురేటర్‌గా నియమింపబడినారు.

శ్రీ ఎన్. బి. బాలసుబ్రహ్మణ్యం కడపజిల్లాలో మేజిస్ట్రేట్‌గా నియమితులైనారు.

శ్రీ ఎం. అప్పారావు సెలవు అనంతరం అనంతపురంలో సబ్— రీజియనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా తిరిగి నియమితులైనారు.

కాకినాడలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ ఎస్. నవాబ్, శ్రీకాకుళంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ ఎం. బాపన్న వ్యాపేస్మిష్లో శిక్షణ పొందడం పూర్తి అయిన తర్వాత తిరిగి కాకినాడ, శ్రీకాకుళంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్లుగా నియమింపబడినారు.

కెమికల్ ఎగ్జామినర్‌కు సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ ఎస్. ముకుంద తాత్కాలికంగా ప్రమోట్ చేయబడి, కెమికల్ ఎగ్జామినర్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లోని ప్రసూతి ఆస్పత్రిలో పుమన్ సివిల్ సర్జన్ డాక్టర్ (శ్రీమతి) సల్‌మా బేగమ్ హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో స్త్రీల అవుట్—పేషంట్ డిపార్టుమెంట్‌లో ఫిజిషియన్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లోని ప్రసూతి ఆస్పత్రిలో పుమన్ సివిల్ సర్జన్ డాక్టర్ (శ్రీమతి) ఎం. కె. నాయుడు వరంగల్లు గ్రూపుకు చెందిన ఆస్పత్రులలో అబ్‌స్టెట్రీషియన్, గైనాలజిస్టుగా హనుమకొండలోని గవర్నమెంట్ ఆస్పత్రిలో సివిల్ సర్జన్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లోని ప్రసూతి ఆస్పత్రిలో పుమన్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ (కుమారి) పి. చూడామణి హైదరాబాద్‌లోని రేడియం ఇన్‌స్టిట్యూట్, కేన్సర్ ఆస్పత్రిలో నియమింపబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (శ్రీమతి) షీర్‌ఆతి సుల్తాన్ నగరంలోని గవర్నమెంట్ డిస్పెన్సరీకి బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (శ్రీమతి) ఎం. జి. కొర్తు ఖమ్మంలోని హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో నియమితులైనారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ (కుమారి) టి. సుశీలాబాయి బదిలీ చేయబడినారు.

ఆదిలాబాద్ జిల్లా, కాగజంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ ఎం. సి. అప్పారావుకు 30 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం అదే పదవిలో చేరుతారు.

ఆసియాలో ప్రబలిన శీతజ్వరం 1899 నాటి అంటు వ్యాధి వంటిదా?

జెనీవా, జూన్ 21—ప్రస్తుతం ఆసియా ఖండంలో అంటువ్యాధి రూపంలో దావానలంవలె అలముకొంటున్న ఏషియన్ ఇన్‌ఫ్లుయెంజా జ్వరాన్ని కలిగిస్తున్న 'వైరస్'ను పోలినవే రెండు క్రొత్తరకం ఇన్‌ఫ్లుయెంజా 'వైరస్' లు అమెరికన్ అట్లాంటిక్ నౌకా దళానికి చెందిన నౌకల నావికులనుంచి వేరుచేయబడినట్లు నేడిక్కడి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ఈ జ్వరంతో బాధపడుతున్న నావికులు పనిచేస్తున్న రెండు నౌకలు గాని, వాటిలో గల తక్కిన నావికులు గాని ఆసియాలో ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి రూపంలో వున్న ప్రాంతానికి ఈమధ్య ఎన్నడూ వెళ్లివుండలేదని ఈ వార్తలు వివరిస్తున్నవి.

ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో వున్న మరికొన్ని నౌకలు తమ నావికులను శ్వాసావయవములకు సంబంధించిన ఒక వ్యాధి ఒక్కపెట్టున అంటువ్యాధి రూపంలో పట్టుకొని పీడిస్తున్నదని వార్తలు పంపుతున్నవి. అయితే, ఈ వ్యాధిని కలిగిస్తున్న 'వైరస్' ఇంతవరకు ఇంకా రోగినుంచి వేరుచేసి పరీక్షించబడలేదని అమెరికాలోని వాల్టర్ రీడ్ సైనికపరిశోధన కేంద్రం నుంచి వచ్చిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది.

ఆసియాలో అంటువ్యాధి రూపంలో వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజాకు కారణభూతమైన క్రొత్త 'వైరస్' కు 1889 లో మహా భయంకరంగా విజృంభించిన ఇన్‌ఫ్లుయెంజాను కలిగించిన 'వైరస్' తో సంబంధం వుండి వుండవచ్చునని లేడెన్ (హాలెండ్) నుంచి నేడు అందిన ఒక వార్తలో సూచించబడుతున్నది.

క్రొత్తగా బయలుదేరిన ఏషియన్ ఇన్‌ఫ్లుయెంజా 'వైరస్' ను నిగ్రహించగలిగిన కణాలు 70,84 ఏళ్ల మధ్య వయస్సు గల వృద్ధుల రక్తంలో మాత్రమే కానవస్తున్నందున, ప్రస్తుత వ్యాధికి 1889 లో చెలరేగిన వ్యాధితో సంబంధం వుండి వుండవచ్చునని తోస్తున్నదని ఈ వార్తలో వివరించబడింది.

ఈ వార్తలో ఇంకా క్రింది విధంగా వుంది:

''జకార్తా (ఇండొనీసియా) నుంచివచ్చిన ఒక ప్రయాణికు నుంచి వేరు చేయబడిన ఏషియన్ ఇన్‌ఫ్లుయెంజా 'వైరస్' లు ప్రయోగాలకోసం ముంగిసలకు పట్టించబడ్డాయి. ఆ ముంగిసలకు ఆహారాదులను యిస్తూ వాటిని తాకిన ఒక లేబొరేటరీ పనివానికి వెంటనే ఆ ఇన్‌ఫ్లుయెంజా పట్టుకున్నది. ఈ క్రొత్త ఏషియన్ ఇన్‌ఫ్లుయెంజా 'వైరస్' ఎంత ప్రబలమైనదో, అది మనుష్యులపై ఎంత శీఘ్రంగా పని చేస్తుందో దీనినిబట్టి తెలుసుకోవచ్చు.''

ఆసియా ప్రాంతాలలో ఇప్పుడు ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి ఏ స్థితిలో వున్నదో తాజావార్తలు తెల్పుతున్న ఈ క్రింది సమాచారాన్నిబట్టి తెలుసుకోవచ్చు.

బ్రూనై, తైవాన్ (ఫార్మోజా), కంబోడియా వియత్నామ్—అంటువ్యాధి పూర్తిగా అంతరించింది.

బర్మా, లావోస్, థాయ్‌లెండ్ రాష్ట్రాలు—ఇన్‌ఫ్లుయెంజా ఇంకా వ్యాపిస్తున్నది.

దక్షిణ మలయా, బొంబాయి, ఢిల్లీ ప్రాంతాలు, బ్యాంగ్‌కాక్ ప్రాంతం (థాయ్‌లెండ్)—ఫ్లూ ఇంకా తీవ్రంగా విజృంభిస్తూనే వున్నది.

కొరియా, పశ్చిమన్యూగినీ, సింహళం, తూర్పు పాకిస్తాన్—ఇంతవరకు ఈ వ్యాధికి గురికాలేదు.

ప్రస్తుతం వ్యాప్తిలో వున్న ఇన్‌ఫ్లుయెంజా వల్ల మరణాల సంఖ్య ప్రత్యేకం ఏమీ ఎక్కువకాలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఒక ఉద్యోగి నిశనం చేశాడు.

శీతజ్వరవ్యాప్తి నిరోధం

హైదరాబాద్‌లో ఏర్పాట్ల పట్ల సంతృప్తి

హైదరాబాద్, జూన్ 21—నేటి రాత్రి 9 గంటలతో అంతమైన 24 గంటలలోను హైదరాబాద్ నగరంలో 339 మందికి శీతజ్వరం తగిలింది. ఇందులో 102 మంది నగరంలోని ఆసుపత్రులలో చేర్చబడినారు. 55 మందికి ఔట్ పేషెంట్స్ వార్డులలో చికిత్స చేశారు. 182 మందికి మందులిచ్చి పంపించివేశారు.

శీతజ్వర పీడితులకు చికిత్స చేయడానికి ఉచితంగా మందులను కార్పొరేషన్ సరఫరా చేయగలదని, కార్పొరేషన్ తరఫున పౌరులకు చికిత్స చేయవలసిందని ప్రయివేట్ డాక్టర్లకు కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

సివిల్, మిలిటరీ, రైల్వే, మునిసిపల్ అధికారులు ప్రతినిధులుగా లోగడ నియమించబడిన కో—ఆర్డినేషన్ కమిటీ నిన్న సమావేశమై హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో శీతజ్వర వ్యాప్తి నిరోధానికి తీసుకొనబడుతున్న చర్యలు సంతృప్తికరంగానే వున్నవని నిర్ణయించింది.

రోగులను చేర్చుకొనడానికి వివిధ ఆసుపత్రులలోను చేయబడిన ఏర్పాట్లు మాత్రమే గాక, క్షయ వ్యాధి పీడితులకు చికిత్సనచేస్తే నగరాలలో పర్యటిస్తున్న ఆరు సంచార వైద్యబృందాలను ఇన్‌ఫ్లుయెంజా రోగులకు వారివారి ఇళ్లలోనే చికిత్స చేయవలసిందిగా ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆదేశించారు. ఆరు బృందాలు కాక ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన మరొక నాలుగు బృందాలు కూడా శీతజ్వర పీడితులకు చికిత్స చేస్తూ నగరంలో సంచరిస్తున్నవి.

అసెంబ్లీ సభ్యునికి ఇన్‌ఫ్లూయెంజా

విశాఖపట్నం, జూన్ 21—కమ్యూనిటీ ప్రాజెక్టు, జాతీయ విస్తరణ కార్యక్రమ కేంద్రాలను సందర్శిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సభ్యుల ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి గత శుక్రవారంనాడు ఆకస్మాత్తుగా శీతజ్వరం సోకింది. ముగ్గురు సభ్యులు గల ఈ ప్రతినిధివర్గం జూన్ 19, 20 తేదీలలో అరకులోయ, మాచ్‌ఖండ్ ప్రాంతాలను సందర్శించింది.

వ్యాధి తగ్గినా మృతుల సంఖ్య పెరుగుదల

మద్రాసు, జూన్ 21—దేశం మొత్తంలో శీతజ్వరం కొంతవరకు అదుపులోనికి వచ్చినట్లు కనుపిస్తున్నా, చాలా ప్రాంతాల నుంచి మరణాలు సంభవిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నవి. నేడు మైసూరు రాష్ట్రంలో నలుగురు, పూనాలో ఇద్దరు, వారణాసిలో ముగ్గురు మరణించారు.

నాగపూర్‌లో కూడా నేడు మరణించిన ముగ్గురు ఇన్‌ఫ్లూయెంజావ్యాధి ముదిరి నిమోనియాలోనికి దించి మరణించివుంటారని భావింపబడుతున్నది.

పాకిస్తాన్ రాజధాని కరాచీలో ఆరేళ్ల బిడ్డ నేడు మరణించింది. కరాచీలో శీతజ్వరం వల్ల సంభవించిన మొదటి మరణ మిదే.

ఢిల్లీలో శీతజ్వరం ఉద్ధృతం కొంత తగ్గినందున నగరంలోని అతి సమ్మర్దమైన, ఈ వ్యాధికి కేంద్రాలుగా వున్నచోట్ల వున్న అయిదు సినిమా హాళ్ళు తప్ప, మిగతా 25 సినిమా హాళ్ళను రేపటినుంచి తెరవడానికి ఆరోగ్యశాఖాధికారులు అనుమతి నిచ్చారు. 15 రోజుల క్రితం నగరంలోని అన్ని సినిమా హాళ్ళు మూసివేయబడిన సంగతి పాఠకులకు విదితమే. రేపటినుంచి తెరువబడగల సినిమా హాళ్ళలో ప్రేక్షకుల సంఖ్యలో సగం వరకు మాత్రమే టిక్కెట్లు అమ్మాలని నిర్బంధం పెట్టబడింది. విద్యా సంస్థలు, స్విమ్మింగ్ పూల్స్ మున్నగు వాటిని మూసివేస్తూ లోగడ జారీచేయబడిన ఉత్తరువు ఇంకా అలాగే వుంది.

27,000 మందికి శీతజ్వరం

బెంగుళూరు, జూన్ 21—మైసూరు ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ యస్. శేషగిరిరావుగారు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మైసూరు రాష్ట్రం మొత్తంలో 27,000 మందికి ఈ అంటువ్యాధి సోకిందని అన్నారు.

ఇందులో 15,990 మంది బెంగుళూరు పట్టణంలోని వారేనని, నేడు బెంగుళూరులో 1669 మందికి ఫ్లూ తగిలిందని కూడా ఆయన వివరించారు.

బెంగుళూరు జిల్లా అనేకాల్ పట్టణంలో ఇద్దరు, ధార్వార్ జిల్లాలో ఇద్దరు మరణించారు. మైసూరు పట్టణంలో కూడా మరణాలు సంభవించినట్లు వదంతులు కల్పుగాని అది ధ్రువపడలేదు.

జూలై ఒకటవ తేదీవరకు విద్యాసంస్థలను మూసి వుంచాలని ప్రజారోగ్య శాఖా డైరెక్టర్ నేడు ప్రకటించారు. ఉదయం, మధ్యాహ్నం పూటల సినిమా ప్రదర్శనాలపై నిషేధం మరి కొంత కాలం నిలిపి వుంచవలెనని బెంగుళూరు జిల్లా మేజిస్ట్రేటుకు కూడా ఆయన సిఫారసు చేశారు.

నెల్లూరుజిల్లాలో శీతజ్వరం వ్యాప్తి

వెంటనే వ్యాధిని నిరోధానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆరోగ్యశాఖాధికారి సూచన

నెల్లూరు, జూన్ 20—నెల్లూరుజిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యస్. దేశయ్యగారు నిన్న ఒక పత్రికా ప్రకటన చేస్తూ, నెల్లూరు జిల్లా అంతటా ఇన్‌ఫ్లూయెంజా వ్యాపించి వున్నదని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవలసిందని జిల్లా కలెక్టర్‌కు వ్రాసినట్లు తెలియజేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ఆరోగ్య శాఖాధికారి తన ప్రకటనలో ఇలా తెలియజేశారు:—

''పట్టణ ప్రాంతాలలో అనేక గ్రామాల్లో ఈ వ్యాధి సోకినది. కొన్ని చోట్ల ఇది తీవ్రంగా ఉండగా, వారు మూల గ్రామాలకు ఇప్పుడిప్పుడే ప్రాకుతున్నది. ఇప్పటివరకు రిపోర్టు చేయబడిన ఫ్లూ కేసులు 1,888 మాత్రమే అయినప్పటికీ, రిపోర్టు చేయని కేసులు వేల సంఖ్యలో వుండవచ్చు. ఇప్పటి పోకడలను బట్టి ఏ ఒక్క గ్రామం కూడా దీని తాకిడినుంచి తప్పించుకొనజాలదని భావించవలసి వుంటుంది.''

ఈ వ్యాధి నివారణ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఉద్యోగు లెల్లరు వినియోగింపబడుతున్నారని, తాలూకా కేంద్రాలలోని కార్య నిర్వాహకోద్యోగులు, మెడికల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయితీల, ప్రెసిడెంట్లు కూడా ఫ్లూ నిరోధం విషయమై త్వరితగతిని తగు చర్యలు తీసుకొనేందుకు సలహాలు ఇవ్వబడినవని ఆయన పేర్కొన్నారు. వ్యాధి నివారణకు అవసరమైన ఔషధాలు మద్రాసునుంచి చాలినంతగా తెప్పించబడినట్లు కూడా జిల్లా ఆరోగ్య శాఖాధికారి తెలియజేశారు.

ఈ వ్యాధి జిల్లాలో విస్తృతంగా, తీవ్రంగా ఉన్నప్పటికీ దీనివల్ల ప్రమాదం లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అగత్యం లేదని ఆయన వివరించారు.

నెల్లూరు మునిసిపల్ ఆరోగ్యశాఖ వారి లెక్కలనుబట్టి ఈ నెల 10 వ తేదీనుంచి అంటు రోగ చికిత్స శాలలో 57 మంది అడ్మిట్ చేయబడగా, వారిలో 44 మంది తర్వాత డిస్చార్జి చేయబడినట్లు తెలుస్తున్నది. ఇదిగాక 1,200 మందికి హెల్త్ డిపార్టుమెంటు సిబ్బందిద్వారా నివారణ ఔషధములు పంచిపెట్టబడినవి.

తిరువూరు తాలూకాలో ఫ్లూ వ్యాప్తి

గోపనపీడు, జూన్ 20—కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో ఇన్‌ఫ్లూయెంజా జ్వరాల వ్యాప్తివల్ల ప్రజలు భయవిహ్వలు లగుచున్నారు. తిరువూరు, గంపలగూడెం పట్టణాలేకాక పల్లెలకు సహితం బ్రహ్మజెముడు పురుగు మోస్తరుగా ఈ వ్యాధి వ్యాపిస్తున్నది.

గ్రామాలకు రహదారీ సౌకర్యంగాని, వైద్య సౌకర్యంగాని లేని ఈ తాలూకాలో ''ఫ్లూ'' వ్యాప్తివల్ల ప్రజల బాధలు అరణ్యరోదనా లవుతున్నవి.

నిడదవోలులో

నిడదవోలు, జూన్ 21—నిడదవోలులో అనేక కుటుంబాలు శీతజ్వరంతో బాధపడుతున్నవి.

కాతేరు గ్రామంలో

కాతేరు, జూన్ 17—నేటికి వారం రోజులనుంచి సుమారు 350 మంది వరకు శీతజ్వరాలతో బాధపడుతున్నారు. వ్యాధి సూచనలు కనుపిస్తూవున్నవి. ఆరోగ్యశాఖవారు గట్టి చర్యలు తీసుకొనవలసిందిగా యిక్కడి వారు కోరుతున్నారు.

బాపట్లలో ఇంటింట ఫ్లూ రోగులే

బాపట్ల, జూన్ 20—బాపట్లలో శీత జ్వరం ఇంటింటికి ప్రాకుతున్నది. జ్వరం ప్రవేశించని యిల్లు లేదని చెప్పవచ్చు. ఈ వారం తెరువబడవలసిన విద్యా సంస్థలు జూలై 1 వ తేదీన తెరువవలసిందని అధికారులు ఉత్తరువు చేశారు. వ్యవసాయ కళాశాల 17 వ తేదీన తెరువబడి వలసివుండగా, జులై 1 వ తేదీన తెరువబడుతున్నది. అన్ని వర్గాలలోని ప్రజలు శీత జ్వరం తగిలి బాధపడుతున్నారు. శీత జ్వరాన్ని అరికట్టుటకు పంపుయి కట్టు దిట్టాలను ప్రభుత్వం తీసుకొనవలసి వున్నది. తగు ఔషధములను కూడా తెప్పించి ప్రజలకు అందజేసి ప్రజల బాధలను తొలగించవలసి వున్నది.

బిట్రగుంటలో ఫ్లూ తగ్గుముఖం

బిట్రగుంట, జూన్ 20—బిట్రగుంటలో ఫ్లూ, జ్వరాలు క్రమంగా తగ్గుతున్నది. ఫ్లూ కేసులు 300 నుంచి 180 కి తగ్గినవి.

ఒక ఫ్లూ రోగి మరణించినట్లు రిపోర్టు చెయ్యబడింది. వ్యాధి నిరోధానికి డాక్టర్ కె. వెంకటేశ్వరరావుగారు కృషి చేస్తున్నారు. ఇక్కడి స్కూళ్లు జులై 1 వ తేదీ వరకు తెరవరాదని రైల్వే జిల్లా మెడికల్ ఆఫీసర్ ఉత్తరువుచేశారు. స్పెషల్ ఆఫీసర్ దగ్గరనుంచి ఉత్తరువులు లేనందున స్థానిక బోర్డు స్కూళ్లు పని చేస్తున్నవి.

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, జూన్ 21—శీత జ్వరం బాధ్య రూపంలో ఈ వూరిలో వ్యాపిస్తున్నందున యిక్కడి మునిసిపల్ స్కూళ్లు, తదితర స్కూళ్లు ఈ నెలాఖరు వరకు మూసివేయబడినవి.

విశాఖ పట్టణంలోని మెడికల్ కాలేజీకి దరఖాస్తులు పెట్టుకునే గడువు ఈ నెలాఖరు వరకు పొడిగింపవలసిందిగా శాసన సభ్యులు శ్రీ కె. రామయ్యగారు (బహ్మనపుడుగు) ప్రభుత్వాన్ని కోరారు.

నర్సాపురంలో శీత జ్వరం

నర్సాపురం, జూన్ 18—నర్సాపురంలో సుమారు వంద మందికిపైగా శీత జ్వరంతో బాధపడుతున్నారు. ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఆరు మైళ్ల దూరంలో వున్న మొగలితుర్రు గ్రామంలో లోకల్ ఫండ్ డాక్టర్ ఇంట్లో పదిమంది మంచం పట్టారు.

రాజమండ్రిలో పదివేలకు పైగా శీతజ్వర రోగులు

రాజమండ్రి, జూన్ 20—రాజమహేంద్రవరంలో శీత జ్వరబాధితుల సంఖ్య పదివేలకు దాటిందని చెప్పబడుతున్నది.

పట్టణంలో దాదాపు ప్రతియింట ఈ వ్యాధి కాలుపెట్టింది.

సెంట్రల్ జెయిలు హాస్పిటల్‌లో వందమంది రోగులు చికిత్స పొందుతున్నట్లు రిపోర్టు చెయ్యబడింది. జీవకారుణ్య సంఘం ఆసుపత్రిలో వెయ్యి మందికి పైగా చికిత్స చెయ్యబడింది. గవర్నమెంటు హాస్పిటల్‌లో 1,500 మంది చికిత్స పొందారు. వీరిలో 15 మంది పోలీసు కానిస్టేబిల్సు కూడా కలరు. హాస్పిటల్‌లో ఒక వార్డు శీతజ్వర రోగులకు ప్రత్యేకించబడింది.

ఇక్కడ జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజమండ్రి బ్రాంచి సమావేశంలో ఫ్లూ వ్యాధి చికిత్సను గురించి చర్చించారు.

పట్టణంలోని స్కూళ్లను మూసి వెయ్యవలసిందిగా మునిసిపాలిటీని కోరుతూ సమావేశం తీర్మానించింది. సినిమా మేటినీ ప్రదర్శనాలు కూడా మూసివెయ వలసిందని తీర్మానంలో పేర్కొనబడింది. మెడికల్ అసోసియేషన్ చేసిన సూచనలన్నిటినీ చెయిర్మన్ శ్రీ వి. వీరభద్రరావుగారు అంగీకరించారు.

మార్టేరులో శీత జ్వరం

మార్టేరు, జూన్ 21—ఇక్కడ 12 మందికి పైగా ఫ్లూతో బాధపడుతున్నట్లు రిపోర్టు చెయ్యబడింది. అరుంట గవర్నమెంట్ హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. వి. కృష్ణరావుగారు యిక్కడికి సమీప గ్రామమైన వెలమంచిలిలో కొందరు ఫ్లూ రోగులకు చికిత్స చేశారు.

వేంపల్లెలో ఫ్లూ, మశూచి

వేంపల్లె, జూన్19—పులివెందుల తాలూకా వేంపల్లె గ్రామంలో కొందరు ఇన్‌ఫ్లూయెంజా జ్వరంతోను, మరికొందరు మశూచితోను బాధపడుతున్నారు.

ఈ వ్యాధులు రోజు రోజుకు ఎక్కువవుతున్నవి.

''పశ్చిమ గోదావరిజిల్లా శీతజ్వర ప్రాంతం''

కలెక్టర్ ప్రకటన

ఏలూరు, జూన్ 22—మొత్తం పశ్చిమ గోదావరిజిల్లా ''శీతజ్వర ప్రాంతంగా'' కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రభాకరరావుగారు నిన్న ప్రకటించారు.

జిల్లాలోని అన్ని సినిమా హాళ్ళలోను మేటినీ ప్రదర్శనాలు నిలుపుదల చెయ్యవలసిందిగా కలెక్టర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాధి నివారణకు జిల్లాలోని ఆరోగ్యశాఖ సిబ్బంది దీక్షతో పనిచెయ్యాలని కూడా కలెక్టర్ ఆదేశించారు.

విశాఖపట్టణంలో ప్రేమ సమాజం కృషి

విశాఖపట్టణం, జూన్ 20—విశాఖపట్టణంలో సుమారు 15 రోజులనుంచి ఇన్‌ఫ్లూయెంజా అనే శీతజ్వరం ప్రబలి అనేక మందిని పీడిస్తోంది. వందలాదివ్యాధిగ్రస్తులు కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

స్థానిక ప్రేమ సమాజం వారు మురికిపేటలు శుభ్రపరచి వ్యాధి నిరోధానికి ఉపకరించే ఆరోగ్య సూత్రాలు పట్టణమంతా ప్రచారం చేస్తున్నారు.

శ్రీ నూతక్కి చంద్రమౌళీశ్వర ప్రసాద్ కాలధర్మం

హృదయగతి నిరోధంతో

మద్రాసు, జూన్ 22—ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ సెక్రటరీ శ్రీ నూతక్కి చంద్రమౌళీశ్వరప్రసాద్ (ఎం. కామ్., ఎల్.ఎల్.బి.) గారు నేటు ఉదయం చెన్నపురిలో హృదయగతి నిరోధంతోఅకస్మాత్తుగా కాలధర్మం చెందారు.

ఈయన తెనాలి తాలూకా చిలుమూరు వాస్తవ్యులు; శ్రీ నూతక్కి రామశేషయ్యగారి అన్నకుమారులు. ఈయన వయస్సు సుమారు 44 సంవత్సరాలు. నిన్న సాయంకాలంవరకు ఆఫీసులో పని చేస్తున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్యవున్నారు.

కొత్త పన్నులకు నిరసనగా ఆందోళన

ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి ప్రకటన

నెల్లూరు, మే 20—కేంద్ర ప్రభుత్వం విధించిన కొత్త పన్నులకు నిరసనగా ఆంధ్రలోని ప్రజా సోషలిస్టు పార్టీ యూనిట్లు బహిరంగ సభలు, ప్రదర్శనాలు, సంతకాల సేకరణ జరిపించవలసిందిగా కోరుతూ, ఆంధ్రప్రదేశ్ పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కేంద్రం విధించిన పన్నులుగాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా కోటి రూపాయల మేరకు పన్నులు విధించబోతున్నదని పేర్కొంటూ ప్రభుత్వంలోని దుబారా, సమ్మెల విగివేత మొదలగు సమస్యలను పరిష్కరించనిదే కొత్త పన్నుల విధింపు సబబు కాదన్నారు.

సామాన్య ప్రజల సౌకర్యార్థం వెంటనే పౌరడిపోలు ప్రారంభించడానికి కూడా ఆందోళన సాగించవలెనని వారు కోరారు.

ఖమ్మంలో డిమాండ్‌ను బీహార్ అసెంబ్లీ శుక్రవారంనాడు ఆమోదించింది.

రేడియో

(జూన్ 24, సోమవారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం: 6-35 ప్రసార విశేషాలు; 6-40 (మా. ర); 7-0 (తె. వా); 7-15 కమలా రాఘవన్ (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 (ర); 1-40 (హిం.తె.వా); 2-0 వీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 సి. కె. సరోజ (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమి ప్రాంతీయం: ప్రబోధగేయం; పల్లెల జాగృతి: స్వయంకృషి, విద్యావిష్కృతి—ప్రసంగం: పి. జి. రామారావు; నేనువాద్యము; గ్రామప్రణాళికలు: నిరుద్యోగ నిర్మూలనము—ప్రసంగం: పి. హనుమయ్య; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గోష్ఠీగానం; 7-30 రెండవ ప్రణాళికలో వైద్యపరిశోధన: మనస్తత్వ పరిశోధన—ప్రసంగం హైదరాబాద్‌నుండి రిలే); 7-45 (ర); 8-0 అపురూప కీర్తనలు: నిలయవిద్వాంసులు; 8-30 సి. కె. సరోజ (గా); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (ర); 9-45 పద్మవ్యూహం—కథా కాలక్షేపం: కూచిభొట్ల కామేశ్వరభాగవతర్; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 తిరువారూర్ ఎస్. రాజరత్నం: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 12-30 హేమలతా రామచంద్రన్; 1-30 (ర); 1-40 (హిం. వా); 1-50 (ర); 2-10 చిత్తూర్ వి. రామచంద్రన్: భక్తి గీతావళి; 2-40 క్లారినెట్: నిలయవిద్వాంసుడు; 2-50 కె. ఎ. వీరయ్య (వ): సాయంత్రం: 5-0 (ర); 5-30 (స్పో. ర); 6-15 మద్రాసు పి. రఘుపతి (గా); 6-45 చంద్రా సంపత్; 7-30 ఆంత్రసమ్మేళనం: అనూర్వ రాగ కీర్తనలు; 8-0 మద్రాసు పి. రఘుపతి (గా); 8-30 మధురై ఎస్. కృష్ణ అయ్యంగార్; 9-15 హిందీపాఠం; 9-30 కె. సుబ్రహ్మణ్యం: వీణ, ఎస్. ఏ. ఎస్. నారాయణన్: మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (స్పో. ర); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమము; 1-0 (ర); 1-30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 (ర); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రెండవ ప్రణాళికలో వైద్యపరిశోధన; మనస్తత్వ పరిశోధన—(ప్ర) (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 నవ్వపది: సీరియల్ నాటిక — రచన: కొడవటిగంటి కుటుంబరావు; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ర); 7-0 (తె. వా); 7-15 కమలా రాఘవన్; 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎస్. బి. దేశ్‌పాండే: రాగ్ ఆసావేరి—(విలంబిత్: ఏక్‌తాళ్): (దృత్: తీన్‌తాళ్): మధ్యాహ్నం: 12-30 (స్పో. ర); 1-0 (ర); 1-50 (తె. వా): సాయంత్రం: 5-30 జానకీ ప్రసాద్, బృందం: భజన్; 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 జానకీ ప్రసాద్; బృందం: భజన్; 6-30 గ్రామసీమ — సాహిత్య పరిచయము; గీతావళి: టి. విష్ణుప్రియ; వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — ప్రసంగం: గీతావళి: టి. విష్ణుప్రియ; 7-30 రెండవ ప్రణాళికలో వైద్యపరిశోధన: మనస్తత్వ పరిశోధన — ప్రసంగం: 7-45 పర్వతనేని వీరయ్య చౌదరి; 8-45 (స్పో. ర); 9-0 (ఆం. ఉ. వా); 9-30 జానకీ ప్రసాద్, బృందం: భజన్; 9-45 ఎస్. బి. దేశ్‌పాండే: రాగ్ మార్వకేదార్—విలంబిత్ (ఏక్‌తాళ్), దృత్ (తీన్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

క్రాంప్టన్ కంపెనీ డైరెక్టర్‌కు వీడ్కోలు

మద్రాసు, జూన్ 17—క్రాంపటన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) డైరెక్టర్, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. టి. విక్స్, ఆయన సతీమణి గౌరవార్థం కంపెనీ అసిస్టెంటులు గత రాత్రి ''కన్నెమెరా'' హోటలులో విందు చేశారు. శ్రీ విక్స్ పదవీ విరమణ సందర్భంలో ఈ విందు ఏర్పాటు చేయబడింది.

శ్రీ మల్లిక్, ఆయన సతీమణి విక్స్ దంపతులకు పూలదండలు వేశారు. కంపెనీ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటరామన్ సన్మాన పత్రాన్ని చదివారు. శ్రీ జి. కె. రామమూర్తి సన్మాన పత్రాన్ని శ్రీ విక్స్‌కు సమర్పించారు.

క్రాంప్టన్స్‌కు మేనేజింగ్ ఏజెంటుగావున్న తెల్స్లెండ్ కంపెనీ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎన్. కింగ్ రజత పతకాన్ని బహూకరించారు.

శ్రీ విక్స్ తనకు శుభాకాంక్షలు తెల్పుతూ చేసిన ప్రసంగాలకు సముచితరీతిని సమాధానమిచ్చారు. శ్రీ జి. కె. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

నేరస్థులను సంస్కరించి, వారిలో హృదయపరివర్తనం తీసుకు వచ్చేందుకు తగిన పద్ధతులను రూపొందించడానికిగాను భారత ప్రభుత్వం దేశీయాంగ మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. త్వరలోనే యీ శాఖ పని ప్రారంభిస్తుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయమై సాగిస్తున్న కృషిని నిర్వహిస్తున్న కార్యకలాపాలనూ పరిశీలించి యీ విభాగం వాటికి తగు సలహా కూడా ఇస్తుంది.

కాష్మీర్ బొకే టాల్కమ్ పౌడర్

ప్రపంచంలో పేరెన్నికగన్న పరిమళం!

మహత్తర అభివృద్ధి

31 డిశెంబరు, 1956

డిపాజిట్లు ...106 కోట్ల రూపాయలపైగా
వర్కింగ్ ఫండ్స్ ...141 కోట్ల రూపాయలపైగా

1956 సంవత్సరంలో ఇండియాలోని అన్ని షెడ్యూల్డ్ బ్యాంకుల అదనపు డిపాజిట్లులలో సుమారు నూటికి 20 వంతులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేకరించింది.

చెయిర్మన్
శ్రీ ఎస్. పి. జెయిన్

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: ఢిల్లీ

అరవై రెండు సంవత్సరాల మహత్తర సేవ

ఏ. యం. వాకర్ — జనరల్ మేనేజర్

ఏజంట్లు కావలెను

ఆయుర్వేద శాస్త్రానుభవము కల్గిన సీనియరు వైద్యులు మా బ్రాంచీలు స్థాపించి 254 రకముల ఆయుర్వేద ఔషధములను, నాన్ పేటెంటు మందులను అమ్ముటకు యీ దిగువపేట్ల ఏజంట్లు కావలెను.

రిజిస్టర్డు ప్రోడక్టులు 1. శ్రీకాకుళం, 2. విజయనగరం, 3. వరంగల్, 4. సికింద్రాబాద్, 5. హైదరాబాద్ (దక్కన్), 6. నెల్లూరు, 7. తెనాలి, 8. గురజాల.

కస్తూరి (రిజిస్టర్డు) నపుంసక మేహ పొడలు, రసికారే చర్మవ్యాధులకు నెలమందు సీసా 1 కి రు. 5/-

బ్రాంచీలు: 1. అనకాపల్లి, 2. పర్వీపట్నం, 3. ఏలేశ్వరం, 4. కిర్లంపూడి, 5. రామచంద్రపురం, 6. రాజమండ్రి, 7. భీమవరం, 8. ఏలూరు, 9. గుడివాడ, 10. గన్నవరం, 11. బెజవాడ, 12. ఖమ్మంమెట్టు, 13. జగ్గయ్యపేట, 14. గుంటూరు (1 వ లైను, అరండల్‌పేట), 15. నర్సారావుపేట, 16. మాచర్ల. ఏజన్సీలు— చోడవరం, కాకినాడ.

పూర్తి వివరములకు: శ్రీ రామజోగి ఆయుర్వేద నిలయం (రిజిస్టర్డు) పిఠాపురం, (తూ. గో. జిల్లా.)

బి. ఐ. యస్. యన్. కంపెనీ, లిమిటెడ్



S. S. "RAJULA" (యస్. యస్. "రజూలా")

మద్రాసు – నాగపట్టణం – పెనాంగ్ – సింగపూరు

పై నౌక ప్రయాణపు వివరములు:

మద్రాసునుండి	నాగపట్నంనుండి
14 జూలై 1957	15 జూలై 1957

బంకులతోను, కొయ్యలు లేకుండగను, ''భోజనముతో'' గాని, ''భోజనము'' లేకుండగాని కావలసినన్ని టిక్కెట్లు దొరకును. ప్రయాణపు డాక్యుమెంట్లు చూపించి నరాసరి కంపెనీ ఏజంట్లవద్ద టిక్కెట్లు కొనవచ్చును. అప్ కంట్రీ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ టిక్కెట్లు కంపెనీ ఏజంట్లచే రిజర్వు చేయబడును. అందుకుగాను ప్రయాణీకులు ముందుగా పూర్తి ప్యాసేజ రుసుము మనిఆర్డరుద్వారాకాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాకాని పంపవలెను. అట్టి సందర్భములలో ప్యాసెజి టిక్కెట్లు ప్రయాణం రోజుకు నీసం మూడు రోజులు ముందుగా పూర్తి ప్రయాణం డాక్యుమెంట్లు చూపించి ఏజంట్ల ఆఫీసులో ప్రయాణీకులు తీసుకోవలెను.

రజూలాలో యిటీవలనే పునర్నిర్మాణపు మార్పులు జరిగినవి. బెర్తులు లేకుండా బంకులు కోరే ప్రయాణీకులు అదనంగా లైటు, ఫాను, ఎయిర్ బ్లోయర్స్, షవర్ వాటర్ సాలర్స్ సౌకర్యాలు పొందగలరు. విశాలమైన భోజనశాల. శాకాహారం కోరేవారి ప్రత్యేక స్థల సదుపాయం. అందరు ప్రయాణీకులకు తమిళ, హిందీ చిత్రాల ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యబడినవి.

పెనాంగ్, పోర్టు స్వెట్టెన్‌హామ్, సింగపూర్‌లకు నరాసరియున్న, సింగపూర్‌వద్ద ట్రాన్‌షిప్‌మెంటుతో బాంగ్‌కాక్‌కున్ను నరుకులు తీసుకొనబడును. ప్రయాణం గురించి, సరుకుల బుక్కింగ్ గురించి మిగిలిన వివరాలకు ఈ దిగువ అడ్రసులకు వ్రాయండి:

బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.	కంపెనీ ప్రైవేట్ లి॥ మధుర బీచ్ రోడ్డు, నాగపట్నం.

మచ్చలు నొప్పులు కుష్టువ్యాధులకు స్వప్నమందులు
...రోడి దుజద్ధ్వంసి దొమోగదత్త
...ఆయుర్వేదనిలయం రిజిష్టర్డు పిఠాపురం

మా బ్రాంచీలలో వివరములు తెలుసుకొనవచ్చును.

రెడీ స్టాకులలో మంచి ధరలకు
రస్టన్ హారిజంటల్
ఆయిల్ ఇంజన్లు
(గవర్నమెంట్ అప్రూవుడు బజారులో వున్నవి)
ఇంకను
రస్టన్ సెంట్రిఫ్యూగల్ పంపులు
అండ్
ఫెన్నర్ కాటన్ అండ్
హెయిర్ బెల్టింగులు
వివరములకు:
గ్రీవ్స్ కాటన్ & కో. లిమిటెడ్.,
19, సెకండ్‌లైన్ బీచి, మద్రాసు-1.

సి. యు. ఆర్.
ఓరియంటల్ మిడిల్ స్కూలు,
పెదపూడి, గుంటూరు జిల్లా.
మా స్కూలులో పని చేయుటకు ఈ క్రింది అర్హతలు గల ఉపాధ్యాయులనుండి 29-6-57 తేదీ లోపల దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు నకలును ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్స్, ఆంధ్రప్రదేశ్, కాకినాడ వారికి కూడా పంపవలెను.
1. ఒక బి. ఏ. బి. ఇడి. (సంస్కృతం మెయిన్‌గా గలవారికి ప్రాముఖ్య మివ్వబడును.)
2. ఒక పి. టి. బి. (హిందీ తెలిసిన వారికి ప్రాముఖ్య మివ్వబడును.)
3. ఒక సంస్కృత పండితుడు—(సాహిత్య విద్యా ప్రవీణ.)
(సం) సి హెచ్. వీరయ్యచౌదరి,
సెక్రటరీ అండ్ కరస్పాండెంటు, పెదపూడి.

బ్రాహ్మి మహాప్రసాద్
చర్మవ్యాధులకు చికిత్సగ్రంథం కేటలాగు సలహాలు ఉచితం
జి. వి. రెడ్డి & కో
గోపాలపురం, తూ. గో. జిల్లా.

బ్రిటన్ నుంచి ఇండియా ఋణం కోరలేదట

—స్టర్లింగ్ నిల్వల తగ్గింపుకు ఆలోచన

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 21—

ఇండియాకు విదేశ కరెన్సీ నిల్వలలో ప్రస్తుతం ఏర్పడిన లోటును భర్తీ చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నుంచి అప్పు తీసుకొనాలని కాక, దేశంలోని కరెన్సీ నోట్లకు పూచీగాల స్టర్లింగ్ రూపంలో బ్రిటన్‌లో నిల్వ వుంటున్న మొత్తాన్ని తగ్గించాలనే యోచన జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితులలో విదేశాల నుంచి రాగల ఎలాంటి ఆర్థిక సహాయాన్ని అయినా హర్షామోదాలతో స్వీకరించగలరు. కాని ఇంతవరకు ఇండియా ప్రభుత్వం మాత్రం తనకు అప్పుకావాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరివుండలేదని అధికార వర్గాలద్వారా తెలియవస్తున్నది.

బ్రిటన్‌నుంచి అప్పుకోరగల సూచనలు కనిపిస్తున్నాయని బ్రిటిష్ పత్రికలు ప్రకటించిన వార్తలలో నిజంలేదని కూడా ఈ సందర్భంలోనే తెలియవచ్చింది. ఇండియా 20 కోట్ల పౌనుల నుంచి 100 కోట్ల పౌనులవరకు అప్పు కోరనున్నట్టుగా కూడా అతిశయోక్తులతో కూడిన అంకెలను బ్రిటిష్ పత్రికలు ప్రచారం చేస్తున్నాయి.

ఇండియా రిజర్వు బ్యాంకి చట్టాన్ని గత సంవత్సరమే సవరించారు. దీని ప్రకారం దేశంలో చెలామణిలో వున్న కరెన్సీ నోట్లకు పూచీగా విదేశ కరెన్సీ రూపంలో వుండవలసిన నిల్వలను, అవసరమైన పరిస్థితులలో 400 కోట్ల రూపాయలనుంచి 300 కోట్ల రూపాయలకు తగ్గించడానికి ఇండియా ప్రభుత్వానికి అధికారం కలిగింది.

స్టర్లింగ్ నిల్వల వాడకం విషయంలో 1947 ఆగస్టు 14వ తేదీన ఇండియా బ్రిటన్‌ల మధ్య జరిగిన ఒడంబడిక ఈ నెలాఖరుతో రద్దు అవుతున్నప్పటికీ, తిరిగి అధికారరీత్యా మరొక ఒడంబడిక జరగవలసిన అవసరం లేనప్పటికీ, స్టర్లింగ్ నిల్వల మొత్తాన్ని తగ్గించజేసే సందర్భంలో ఇండియా ప్రభుత్వం వారు బ్రిటన్‌తో సంప్రతించగలరని తెలుస్తున్నది కూడా.

అత్యవసర పరిస్థితులలో వాడకానికి అనువుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి 725 లక్షల డాలర్లను గతవారంలోనే ఇండియా అప్పుగా తీసుకొని వున్నందున, దిగుమతులను తగ్గించడానికి యిదివరకే తీసుకున్న కొన్ని చర్యలు, యికముందు తీసుకోదలుస్తున్న చర్యల దృష్ట్యా, బ్రిటన్‌తో సంప్రతించడానికి తగిన వ్యవధి, వెసులుబాటు కలుగుతున్నది.

వచ్చే కొన్ని నెలలోను విదేశ కరెన్సీ నిల్వలలో రాగల మార్పులనుబట్టి, స్టర్లింగ్ నిల్వలను ఎంతవరకు, ఏ విధంగా తగ్గించాలో నిర్ణయించే అవకాశం ప్రభుత్వానికి కలుగుతుంది. ఈ లోగా యిందుకు నిర్ణయాలు జరగకుండావున్నప్పుడు, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు అక్టోబర్‌లో బ్రిటన్‌కు వెళ్లినప్పుడు, ఈ విషయమై బహుశా బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో సమాలోచనలు జరపగలరనికూడా భావిస్తున్నారు.

కేంద్రంలో వ్యయకర్తనం

ఆహార, వ్యవసాయ శాఖలో

న్యూఢిల్లీ, జూన్ 21—కేంద్ర ప్రభుత్వం ఆహార వ్యవసాయశాఖ పని చేస్తున్న పద్ధతులను పరిశీలించి, ఖర్చులను తగ్గించడానికి తగిన సూచనలు చేయడానికిగాను వ్యయకర్తన సంఘం నియమించబడింది.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. థావర్ దీనికి చెయిర్మన్‌గా వున్నారు. ఆర్థిక సలహాదారు, పరిపాలనా వ్యవహారాలు చూసే జాయింటు సెక్రటరీ సభ్యులుగా వున్నారు. ప్రభుత్వ శాఖలలోని ఆయా విభాగాలను గురించి వీరు చర్చించినప్పుడు, ఆ విభాగానికి సంబంధించిన జాయింటు సెక్రటరీని కమిటీలో కో-ఆప్టు చేసుకుంటారు. ఆయా శాఖల విభాగాలకు కూడా యిలాగే మరికొన్ని కమిటీలు ఏర్పాటు కాగలవట కూడా.

కేరళ అసెంబ్లీ సమావేశం వాయిదా

తిరువేంద్రం, జూన్ 20—కేరళ అసెంబ్లీ నేడు 1957—58 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ నిధులనుంచి 46 కోట్ల, 11 లక్షల రూపాయల చెల్లింపుకు అధికారమిచ్చే అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించిన మీదట సమావేశాన్ని జులై 13వ తేదీకి వాయిదా వేసింది.

తిరువేంద్రంలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను శీతజ్వరం తీవ్రంగా వ్యాపించడం కారణంగా శాసనసభకు ఈ కొద్దిపాటి విరామం అవసరమైంది.

వచ్చే అసెంబ్లీ సమావేశం ఏడు రోజులపాటు జరుగుతుందని స్పీకరు ప్రకటించాడు.

న్యూఢిల్లీ, జూన్ 20—అంధులకు, క్షయరోగులకు ప్రయాణపు చార్జీలు తగ్గిస్తామని పార్లమెంటులో రైల్వేల మంత్రి గత మాసం చేసిన ప్రకటన జులై మొదటి తేదీనుంచి అమలులోకి వస్తుందని రైల్వేశాఖ అధికారరీత్యా ప్రకటిస్తోంది.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 22—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	70-12-0
పాటా బంగారం	107-12-0
మూసా బంగారం	106-0-0
వెండి 100 తులాలు	185-0-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

531 వీసులు)	కొత్త రకం	166.00
	సాదా రకం	161.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎన్. ఎన్. ఎ. రెడీ (పన్నుతోసహా)	337·00
ఆముదం 500 తిరుపత్తూరు	350·00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బ్రేండ్	31·00
రాజా బ్రేండ్	30·25
ఆరోన్	30·00

పంచదార

(పేర్‌బ్రాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 కట్స్)	107·53

న్యూయార్కు ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్కు, జూన్ 21—

నేటి ఓపెనింగ్	....	34·62
నేటి క్లోజింగ్	....	34·83

1957 జూన్ 23, ఆదివారం

హేమలంబనామ సంవత్సర

జ్యేష్ఠ బహుళ దశమి

దశమి ఉ॥ 7-41 గంటలవరకు
అశ్విని సా॥ 5-39 గంటలవరకు
వర్జ్యం: ప॥ 1-24 నుంచి 3-6 గం॥ వరకు
తిరిగి రా॥ 3-33 నుంచి 5-12 గం॥ వరకు

ఎగుమతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

పరిశీలక సంఘం తాత్కాలిక సూచనలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 21— సాలుకు నూరు కోట్ల రూపాయలు చొప్పున అదనంగా విదేశ కరెన్సీ నిల్వను సంపాదించడానికి అనువుగా ఎగుమతులను ప్రోత్సహించడానికి తాత్కాలికంగాను, దీర్ఘకాలికంగాను అత్యవసరంగా తీసుకోవలసిన చర్యలను గురించి ఎగుమతుల ప్రోత్సాహక సంఘం వారు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు.

ఇందుకు ఆర్థికంగా చూపవలసిన సౌకర్యాలు, వెసులుబాటులతోపాటుగా కేంద్ర ఎగుమతుల సంఘాన్ని ప్రత్యేకంగా స్థాపించాలని కూడా ఈ కమిటీవారు సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

మైసూరు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. డీ సౌజా అధ్యక్షతను నియమించబడిన ఈ కమిటీలో శ్రీయుతులు టి. సి. కపూర్, కరంచంద్ థాపర్, శ్రీ జి. బి. కోటక్, శ్రీ ఎల్. యం. గాంధి, శ్రీ నజీర్ హుస్సేన్, శ్రీ వెంకటేశ్వరరావుగార్లు సభ్యులుగా వున్నారు.

ఇండియా ఎగుమతి—దిగుమతి వ్యాపారంలో లాభం తీయడానికి అనువుగా ఎగుమతులను ప్రోత్సహించడానికి వీరు చేసిన సిఫారసులలో, పరపతి సౌకర్యాలు, వాయిదాల చెల్లింపు పద్ధతిని వాణిజ్య నౌకలను సమకూర్చడం, ధరలు హెచ్చుగా వచ్చే కొన్ని వస్తువులను ఎగుమతికి ప్రత్యేకించడంవంటివి చేయాలనేవి కూడా వేరి వున్నట్టు తెలుస్తున్నది.

ప్రపంచ దేశాలలో నిత్యమూ జరుగుతూ వుండే మార్పుల దృష్ట్యా ఇండియా ఎగుమతులకు ప్రపంచ మార్కెట్లలో గల చిక్కులను వీరు ప్రముఖంగా తమ నివేదికలో వివరించారట. ఇకనైనా ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వంచేసే ప్రయత్నాలకు అనువుగా, అందరూ ప్రభుత్వంతో సహకరించడానికి వీలుగా "ఎగుమతులు పెంచే వాతావరణం" దేశంలో ఏర్పరచడం ముందుగా జరగాలని వీరు సూచించారట.

ఎగుమతి చేయడానికి అవకాశంవున్న సరుకులకు రైల్వే రవాణా చార్జీలు తక్కువ చేయాలని కూడా కోరారట. అలాగే అమ్మకంపన్ను, ఎక్సయిజు సుంకాలలో కూడా తగు మినహాయింపులు చేయాలన్నారట. అదికాక ఎగుమతి సుంకాలను విధించే విధానం సమర్థంగాను, సర్దుబాట్లకు అనువుగాను, సాధ్యమైనంతవరకు స్థిరంగాను వుండేటట్టు చూడాలని కూడా వీరు ప్రభుత్వాన్ని కోరినారట.

విదేశాలతో చేసుకొనే వాణిజ్యపు ఒడంబడికల విషయంలో, మామూలుగా జరిగే వర్తక వ్యాపారాలకు అనుబంధంగా ఆయా దేశాలతో పరస్పరం ఒడంబడికలు జరగాలన్నారట. ఇందుకుగాను ఇప్పుడున్న ఒడంబడికలు పునఃపరిశీలన జరిగి, కొత్త ఒడంబడికలు చేసుకోవలసిన అవసరం కలదన్నారట.

ఎగుమతి వ్యాపారుల పేర్లు రిజిస్టరు చేయాలని, నౌకలలో రవాణాల అజ్మాయిషీకి, సర్వే చేయడానికి ఏర్పాటు జరగాలని, ఎగుమతుల-దిగుమతుల డైరెక్టరీని ప్రచురించాలని, విదేశాలకు పంపించే వ్యాపార ప్రతినిధులకు ఎగుమతి వాణిజ్యంలో తగిన అనుభవం కలిగించాలని, గ్రామీణుల పరిశ్రమను ప్రోత్సహించాలనికూడా ఈ కమిటీవారు సిఫారసు చేశారట.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు

29 వ తేదీన మద్రాసు ఆగమనం

హైదరాబాద్, జూన్ 21—ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జూన్ 29 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు విమానంలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు మద్రాసు చేరి, దేసెకోలోని స్టేట్‌గెస్ట్ హౌస్‌లో బస చేస్తారు.

జులై ఒకటవ తేదీవరకు మద్రాసులోనే వుండి, 2వ తేదీ ఉదయం మద్రాసు నుంచి బయలుదేరి తిరుపతి వెళ్లి, ఆ రాత్రి 9 గంటలకు తిరిగి మద్రాసుచేరి, 3వ తేదీ ఉదయం బయలుదేరి 9 గంటలకల్లా విమానంలో హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

శ్రీ జైశుక్‌లాల్ హాథీ

నెల్లూరుకు జూన్ 27 న ఆగమనం

నెల్లూరు, జూన్ 20—సోమశిల ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించడానికి, కావలి-కనుపూరు కాల్వల విషయం పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ జైశుక్‌లాల్‌హాథీ ఈ నెల 27 తేదీన నెల్లూరుకు వస్తున్నారు. 28వ తేదీ ఉదయం ప్రాజెక్టు స్థలాన్ని చూస్తారు. సాయంత్రం నెల్లూరులో జరిగే సోమశిల ప్రాజెక్టు మహాసభలో ఆయన పాల్గొంటారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో మంత్రికి సమర్పించబోవు విజ్ఞప్తిని గూర్చి ఆలోచించడానికి సోమశిల ప్రాజెక్టు సంఘ సభ్యులు శనివారం సమావేశమవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు ఒక ప్రకటన చేస్తూ, మంత్రి శ్రీ హాథీరాకను పురస్కరించుకొని జిల్లా రైతులు తమ చిరకాల వాంఛితమైన సోమశిల ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను నిరూపించే నిమిత్తం వేనకువేలుతోన పొడవునా, ప్రాజెక్టు స్థలం వద్ద చేరి విజ్ఞప్తులు సమర్పించవలెనని కోరారు.

న్యూఢిల్లీ, జూన్ 21—కాశ్మీర్ చేతిపనుల వస్తు సామగ్రి ఎగుమతుల పెంపు నిమిత్తం జమ్ము కాశ్మీర్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం 12,360 రూపాయలను మంజూరు చేసింది.

నెహ్రూ గురించి బ్రిటిష్ పత్రికలలో అసత్య వార్తలు

హంగరీపై సమితి సంఘం నివేదికపై ఆయన వ్యాఖ్య చేయకపోయినా చేసినట్టు ప్రకటన

ఆస్లో, జూన్ 21—ప్రధాని నెహ్రూ కార్యాలయం నుంచి నేటిరాత్రి కింది ప్రకటన చెయ్యబడింది:—

"హంగరీ సంఘటనలపై మిత్రరాజ్యసమితి సంఘం నివేదిక తనకు చాలా దిగ్భ్రాంతి కలిగించినట్టు లండన్‌లోని "డెయిలీ మెయిల్" పత్రిక ప్రకటించిన వార్తను గురించి విని ప్రధాని నెహ్రూ అత్యంత విస్మయ చకితులైనారు."

"డెయిలీ మెయిల్" వార్త పూర్తిగా నిరాధారమైనది. ప్రధాని నెహ్రూ మిత్రరాజ్యసమితి సంఘం నివేదికను—కనీసం ఆ నివేదిక సంగ్రహాన్ని అయినా చూడలేదు, దానిని గురించి ఆయన ఎవరితోను ఏమీ చెప్పలేదు. ఇటువంటి అసత్య వార్తలు ప్రచారం కావడం ఆయనకు చాలా విచారం కలిగిస్తున్నది."

"డెయిలీ మెయిల్" వార్త

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

లండన్, జూన్ 21—మిత్రరాజ్యసమితి సంఘం నివేదికలో బహిర్గతమైన విషయాలు చూచి ప్రధాని నెహ్రూకు దిగ్భ్రాంతి కలిగిందని తమ రాజకీయ విలేకరి తెలియజేస్తున్నట్టు "డెయిలీ మెయిల్" పత్రిక ప్రకటించింది. ఈ విలేకరి యింకా యిలా పేర్కొన్నాడు:—

"అభివృద్ధి నిరోధక శక్తులు అధికారాన్ని హస్తగత మొనర్చుకోడానికి చేసిన ప్రయత్నమే హంగరీ విప్లవమని శ్రీ బుల్గానిన్ స్వయంగా చెప్పిన దానినిబట్టి తాను మోసపోయానని పండిట్ నెహ్రూ యిప్పుడు గుర్తిస్తున్నారు.

"మిత్రరాజ్యసమితిలో రష్యాను ఖండించే ప్రయత్నాలలో ప్రధాని నెహ్రూ యికముందు ప్రముఖపాత్ర వహించవచ్చునని ఆయనకు ఎన్ని హితవర్గాలద్వారా తెలుస్తున్నది.

"ప్రస్తుతం బ్రిటన్‌కాని, అమెరికాకాని మిత్రరాజ్యసమితిలో యిట్టి చర్యకైకొనడం పండిట్ నెహ్రూకు యిష్టంలేదు. ఏలనంటే అందువల్ల లండన్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆయుధ విసర్జన చర్చలకు వ్యాఘాతం కలగవచ్చు.

"సింహళంకాని, డెన్మార్కుకాని—ఈ రెండు కూడా మిత్రరాజ్యసమితి విచారణ సంఘంలో సభ్యదేశాలే—యిందుకు పూనుకోవాలని పండిట్ నెహ్రూ సూచించవచ్చునని తెలుస్తున్నది.

"వచ్చే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పండిట్ నెహ్రూ తన ప్రతిపాదన చెయ్యవచ్చునని తెలుస్తున్నది."

ఇతర వ్యాఖ్యలు

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి యింకా కిందివిధంగా తెలియ జేస్తున్నాడు:—

మరొక కన్సర్వేటివ్ పత్రిక "డెయిలీ టెలిగ్రాఫ్" హంగరీపట్ల ఇండియా వైఖరిని వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. అది యిలా పేర్కొన్నది:—

"రష్యా ద్రోహానికి, పశుత్వానికి, కుత్సితత్వానికి ఈ నివేదిక ఒక నిదర్శనం. అయితే తూర్పు బెర్లిన్‌లోనో, పోజ్నాన్‌లోనో, బుడాపెస్ట్‌లోనో జరిగిన అల్లర్లపై తిరిగి మిత్రరాజ్య సమితిలో చర్చ జరిగితే ఎవరు తాటస్థ్యం వహించగలరు?—ఇండియా తాటస్థ్యం వహిస్తుందా?"

"స్కెచ్" పత్రిక తన సంపాదకీయంతో కింది విధంగా ప్రశ్నించింది:—"ఏదైనా—ఎన్ని వాస్తవ విషయాలు చూపినా, తటస్థ దేశాలు చెవిని పెడతాయా?"

లార్డ్ బీవర్‌బ్రూక్ తాలూకు "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక తొలిపుటలో పతాక శీర్షికకింద కింది విధంగా ప్రకటించింది:—"వచ్చే కామన్ వెల్త్ ప్రధానుల సమావేశంలో పండిట్ నెహ్రూ బోనులో నిలబడి సంజాయిషీ చెప్పుకోవలసి వుంటుంది. ఈ సమావేశంలో ఆర్థిక వ్యవహారాలకు ప్రాధాన్య మివ్వబడుతుంది. స్టర్లింగ్ ప్రాంతపు పరిస్థితి విషమంగా వుండడమే దీనికి కారణం. స్టర్లింగ్ నిల్వలను ఇండియా విశేషంగా వినియోగించుకొని వుండకపోతే స్టర్లింగ్ ప్రాంతంలో యిప్పటికి రెండు మూడు కోట్లు మిగులు తేని వుండేది. కొన్ని కామన్‌వెల్త్ దేశాలు—ముఖ్యంగా పాకిస్థాన్—ఈ పరిస్థితి విషమించకుండా చూడాలని కోరవచ్చు.

ప్రధానుల సమావేశం ఎజెండా

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

లండన్, జూన్ 21—వచ్చేవారం నెం 10, డౌనింగ్ స్ట్రీట్‌లో జరగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జులై అయిదవ తేదీన సమాప్తమౌతుంది. ఈలోపల అది అయిదు విషయాలను గురించి చర్చించగలదని తెలుస్తున్నది. కామన్‌వెల్త్ పెట్టుబడి, సమష్టి మార్కెట్టు, ఆర్థిక సమస్యలు, హైడ్రోజన్ బాంబు, దేశరక్షణ—ఇవీ ఆ అయిదు విషయాలు.

గత సంవత్సరం వివిధ రాజ్యాల బలాబలాలలో జరిగిన మార్పులను గురించి చర్చ కొనసాగగలదని తెలుస్తున్నది. రోమ్ ఒడంబడికవల్లను, యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతపు ప్రతిపాదనలవల్లను ఆర్థికంగా కలుగగల ప్రతిపాదనలను గురించి కామన్‌వెల్త్ దేశాలపై అందువల్ల కలుగగల పరిణామాలదృష్ట్యా—చర్చ జరగగలదు. యూరోపియన్ పథకాలలో ఫ్రెంచి కాలనీ ప్రాంతాలు పాల్గొనడమనేది సభ్యదేశాలకు చాలా ఆసక్తి కలిగిస్తుంది.

స్టర్లింగ్ ప్రాంతపు సమస్యలను గురించి, కామన్‌వెల్త్ అభివృద్ధి పథకాలకు ద్రవ్యాదికం సమకూర్చడం గురించి, కామన్‌వెల్త్ వాణిజ్య సమావేశం జరిపే విషయమై కొత్త కెనడా ప్రధాని చెయ్యగల ప్రతిపాదనలను గురించి ఈ సమావేశం చర్చించగలదని తెలుస్తున్నది. బ్రిటన్ కొత్త రక్షణ విధానంవల్ల పెక్కు కామన్‌వెల్త్ దేశాల రక్షణావసరాలు మారిపోవలసి వచ్చింది. ఈ విషయమై కూడా ప్రత్యేకంగా చర్చ జరగగలదని తెలుస్తున్నది. పశ్చిమ ఆసియాలో యేర్పడిన కొత్త పరిస్థితిని గురించి, మలయా స్వాతంత్ర్య సిద్ధితో ఆగ్నేయ ఆసియాలో కలుగగల పరిణామాలను గురించికూడా చర్చ జరగవచ్చు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి యింకా కింది విషయాలు తెలియజేస్తున్నాడు:—

ఎజెండా ఏమీ లేకుండానే కామన్‌వెల్త్ దేశాల ప్రధానులు సమావేశమౌతారు. కిందటి సారి సమావేశం జరిగినప్పటినుంచీ కలిగిన వివిధ పరిణామాలను గురించి ప్రధాన మంత్రులు సమీక్షించుకొంటారు. స్థూలంగా ఆయా విషయాలపై నిర్ణయాలు జరుగుతాయి. విధానం నిర్ణయించుకోడం మాత్రం ఆయా కామన్‌వెల్త్ దేశాల ప్రత్యేక బాధ్యతలుగా వుంటుంది. ఈ సమావేశం జులై అయిదవ తేదీన సమాప్తమౌతుంది. అప్పుడే తుది ప్రకటన వెలువడుతుంది.

బ్రిటిష్ ప్రభుత్వం తరపున శ్రీ మాక్మిలన్, శ్రీ పీటర్ థార్నీక్రాఫ్ట్, శ్రీ సెల్విన్‌లాయిడ్, శ్రీ ఎం. డంకన్ సాండిస్, సర్ డేవిడ్ ఎకిల్స్ ఈ సమావేశంలో పాల్గొంటారు.

మామూలు ఆచారం ప్రకారం ఈ సమావేశం వివిధ విషయాలను గురించి చర్చించడానికి విభిన్నపర్వాలుగా చీలిపోతుంది. సమావేశం ప్రారంభమయ్యేముందు శ్రీ మాక్మిలన్ వివిధ ప్రధానులను స్వయంగా కలిసికోడానికి వీలుగా యేర్పాట్లు జరుగుతున్నాయి.

జీతం తగ్గింపునకు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి నిర్ణయం

ఏలూరు, జూన్ 20—మన ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జీతాల కోతనుగురించి ఇటీవల చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, ఏలూరు వాస్తవ్యులు, రాజ్యసభ సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఐచ్ఛికంగా తమ రాజ్య సభాసభ్యుని వేతనంలో నూటికి పది రూపాయలను జూన్ 1వ తేదినుంచి తగ్గించి పుచ్చుకొనడానికి నిర్ణయించుకొన్నట్టు నేడు యిక్కడ తెలియచేశారు.

శ్రీ సూర్యనారాయణగారు లోగడ రాజకీయ బాధితులుగా ప్రభుత్వం తమ కివ్వనున్న ఆరెకరముల భూమిని కూడా తమకక్కరలేదని వదలుకొన్నట్టుగా ప్రకటించిన సంగతి మన పాఠకులకు విదితమే.

అలంపురంలో రెండువేల మందికి అన్నదానం

అలంపురం, జూన్ 20—పశ్చిమ గోదావరి జిల్లా అలంపురం గ్రామంలో ఈ నెల 17వ తేదీ సోమవారంనాడు అలంపురం గ్రామం అసిస్టెంట్ కరణం శ్రీ సూరంపూడి తిరుపతిరావుగారు సుమారు రెండువేల మంది బీదవారికి అన్నదానం (శాంతి సంతర్పణ) చేశారు.

వచ్చే అక్టోబర్‌లో కృష్ణాష్టమి సందర్భంగా ఉత్తర ప్రదేశ్ మొత్తంలో 400 పశు వైద్యశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది.

మీ వూరులో ఇన్‌ఫ్లుయెంజా!!
కోహినూర్ నీలగిరి తైలం

జ్వరమునకు జలుబుకు సర్వనొప్పులకు
వ్యాధినుండి తప్పుకొనుటకు వెంటనే
1. మీచేతి రుమాలులో రెండు బొట్లు కోహినూరు నీలగిరి తైలం వేసి వాసన చూస్తూ వుండండి.
2. మీ యింటిలో కుంపటిమీద కాగుతున్న నీళ్ళలో కొన్ని బొట్లు కోహినూరు నీలగిరి తైలం వేసి ఆ ఆవిరి యిల్లంతా ప్రాకనివ్వండి.
ఇన్‌ఫ్లుయెంజాతో యిప్పటికే బాధపడుతుంటే
1. నొప్పులున్న ప్రతి శరీర భాగము మీదను కోహినూరు నీలగిరి తైలంతో రుద్దండి.
2. రోజుకు రెండు పర్యాయములు 1 గ్లాసు వేడినీళ్ళలో 2 బొట్లు కోహినూరు నీలగిరితైలం వేసుకొని సేవించండి.
ఏజంట్లు: నామా సత్యనారాయణ, బళ్ళారి; పి. ఎ. కృష్ణన్, నెల్లూరు.
అన్ని ముఖ్య ప్రదేశములలోను ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను.

PHILIPS
ఫిలిప్స్ రేడియో

.... మీ ఇంటికి అవసరమైన వస్తువుగా గుర్తెంచండి.
బహు శ్రావ్యమైన ధ్వనితో విశ్వాసముతో పనిచేయును.
బి.సి.ఎ. 435 ఎ. 6 వాల్వు రు. 425/- నికరం.
వైజాగ్ రేడియో కో.,
విశాఖపట్టణము-1.

నీటి సరఫరా సమస్య అయితే ప్రతి అవసరానికి తగిన డెమింగ్ వుంది


● గృహాలు, పరిశ్రమలు, హోటళ్లు, ఆసుపత్రులు, గ్రామాలు మున్నగువాటి అన్నింటికీ విస్తృతంగా నమ్మకమైనవి, సరసమైన ధరలో అవసరమైన సైజులలో లభ్యంకాగల నీటి సరఫరాకు ఉపయోగపడే వస్తువులున్నవి.
● అన్ని మోడల్స్‌లోను, అన్ని రకాలలోను స్టాకువున్నవి. ఇంకా స్టాకులు దిగుమతి అవుతున్నవి.
● నీటిసప్లయిగింపజేసే విడిభాగాలుకూడా సర్వదా లభ్యంకాగలవు.
● నీటి అన్నింటికీ అమర్చడానికి మాత్రమేగాక నగరంలోను, జిల్లాలలోనుకూడా అవసరంగా పనిచేసేటట్టు సర్వీసు చేయడానికి తగినంత సిబ్బంది మాకు వుంది.
● డెమింగ్ వాటర్ సిస్టమ్‌తో లైన్‌వేసి చూపడానికి, మీకేమైనా పంపింగ్ సమస్యలు ఎదురైతే వాటినిగూర్చి మీతో చర్చించడానికి మేము సర్వదా సంసిద్ధులం.
మీ నీటి సరఫరా సమస్యలు పరిష్కారానికి నమ్మండి.
EEC ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్.
5-7, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు.

ఉడుపులు, ఉసూరు మనుకొనడం
సరుకులు మంచివి అనుభవమే. ఒక చీద్రు అందరికీ సామాన్యంగా కలిగే నిలవని రంగులవి ఎన్నిసారంలో ఒక ఉతుక్కు కూడా నేత కలవి, వెలవెలపోయే నివుంటూరు? మీకు నచ్చని వుండలేదా? అటువంటి నంకి ఇదివరకు మీరు కొని యుకూ, భారతీయ చేనేత పరిశ్రమీకుండా వుండేం నిలబెట్టడానికి హాండ్‌లూం హౌస్ ప్రతిష్ఠలను కంట్రోలు ధరలలో మీ అభిరుచికి తగబడింది. చేనేత సరుకులు—దేశంలో అన్నిచోట్లను లభించిన బట్టవి—మీకు లభిస్తాయి. చిరకాలం అందంగా వుండే హాండ్‌లూం హౌస్‌వంటి చోటు లేనేలేదు
హాండ్‌లూం హౌస్ 9, రత్తన్ బజార్, మద్రాసు

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 147
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
24-6-1957

24-6-57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80096/

ఇండియా విశిష్ట విధానం

స్టాక్‌హోం, జూన్ 23—ఇతరులను అనుకరించకుండా స్వయంగా ప్రయత్నించి, పొరపాటులు జరిగితే వాటిని దిద్దుకుంటూ క్రొత్త విషయాలు నేర్చుకోవడానికి, ఇతర దేశాల అనుభవాలనుంచి లాభం పొందడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని ప్రధాని నెహ్రూ నిన్న రాత్రి ఇక్కడికి సమీపంలోని హార్ప్‌సండ్‌లో ఆయ గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఇండియా, స్వీడన్ విధానాలు ఒకే తీరుగా వున్నవనీ, ఇండియా స్కాండినేవియన్ దేశాలనుంచి నేర్చుకోతగినవి చాలా వున్నవని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రలో భూస్వామ్య సంస్కరణలకు ప్రధాన ప్రాతిపదికలు

మంత్రివర్గంలోను, అసెంబ్లీలోను వాటిని చర్చకు పెట్టగలనని శ్రీ వెంకట్రావుగారి ప్రకటన

ఆ తరువాతనే అవసరమైన బిల్లులను సిద్ధపరచగలరట

హైదరాబాద్, జూన్ 22—ఆంధ్రప్రదేశ్‌లో ఉద్దేశిస్తున్న సమగ్రమైన భూస్వామ్య సంస్కరణలకు ప్రాతిపదికగా వివరాలతో కూడిన ఒక మెమొరాండాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రస్తుతం తయారు చేస్తున్నారు.

ఈ మెమోరాండం, రాష్ట్ర మంత్రివర్గం పరిశీలనకు అనువుగా వచ్చే నెలాఖరుకు సిద్ధం చేయబడగలదని మంత్రి శ్రీ వెంకటరావుగారు నేడిచ్చట చెప్పారు.

భూస్వామ్య సంస్కరణలకు గాను తీసుకోదలచిన చర్యలను గురించి ప్లానింగు కమిషన్‌లో కూడా సంప్రదించగలమని ఆయన అన్నారు.

ఈ మెమోరాండాన్ని చివరకు అసెంబ్లీలో కూడా చర్చకు గాను ప్రతిపాదించగలరట.

ఈ విధంగా భూస్వామ్య సంస్కరణలకు సంబంధించిన ప్రాథమిక విషయాలు, ప్రధాన సూత్రాలమీద చర్చలు పూర్తి కావడంతో, అందుకు సంబంధించిన బిల్లును సిద్ధపరచడం త్వరితంగా పూర్తి చేయవచ్చు నన్నారు. ప్రధాన సూత్రాలను ఆరంభంలోనే సమగ్రంగా చర్చించి వున్న కారణాన, అసెంబ్లీ కూడా ఈ బిల్లులను త్వరితంగా ఆమోదించడానికి వీలు కలుగుతుందన్నారు.

సింధు జలాల పంపిణీ సమస్య

కేంద్ర ప్రభుత్వాధికారులతో ఇలిఫ్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 22—ప్రపంచ బ్యాంకి వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఇలిఫ్ నేడు భారత ప్రభుత్వాధికారులతో సింధునదీ జలాల పంపిణీ సమస్యను గురించి చర్చించాడు.

నిన్న శ్రీ ఇలిఫ్ కేంద్ర మంత్రి శ్రీ పాటిల్‌తో రెండవదఫా చర్చలు జరపడం పాఠకులకు విదితమే.

మొదటిదఫా చర్చల తర్వాత ఇలిఫ్ పాకిస్థాన్‌కు వెళ్లి చర్చలు జరిపాడు. ఉభయ ప్రభుత్వాలతోను ఇంతవరకు జరిగిన చర్చల పర్యవసానంగా సోమవారంనాడు కరాచీకి వెళ్లేముందు ప్రకటన చేస్తాడు.

హెల్సింకీలో వుండగా ఫిన్నిష్ పార్లమెంట్‌ను ప్రధాని నెహ్రూ సందర్శించారు. ఆయన వెంట స్పీకర్, వైస్ స్పీకర్ కూడా వున్నారు

ఇన్‌ఫ్లుయెంజాకు కూనూర్‌లో తయారైన టీకాల మందు: ఆగస్టు 1 వ తేదీని విడుదల

మద్రాసు, జూన్ 22—కూనూర్‌లోని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఇన్‌ఫ్లుయెంజా సెంటర్‌వారు తొలిసారిగా తయారుచేసిన ఇన్‌ఫ్లుయెంజా టీకాల మందు ఆగస్టు 1 వ తేదీని ఇండియా ప్రభుత్వానికి అందజేయబడుతుంది.

ఈ విషయాన్ని "ఆంధ్రప్రభ" విలేకరికి నేడు కూనూర్‌లో ప్రత్యేకంగా యిచ్చిన ఇంటర్వ్యూలో వివరించేస్తూ, ఇండియా ప్రభుత్వపు ఇన్‌ఫ్లుయెంజా సెంటర్ అధికారి, పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ అయిన డాక్టర్ ఐ. జి. కె. మీనన్ తమ సెంటర్‌లో ఈ టీకాల మందు పరిమితంగా మాత్రమే తయారుచేయబడిందనీ, అది ఆదిలో ఇన్‌ఫ్లుయెంజా అగిలే ప్రమాదంగల డక్టర్లు, రేవు అధికారులు, విమానాశ్రయాధికారులు మున్నగు వారికి మాత్రమే వస్లయి చేయబడుతుందనీ వివరించారు.

ఈ ఇన్‌ఫ్లుయెంజా సెంటర్ ఫ్లూ జ్వరాన్ని కలిగించే "వైరస్"ను జయప్రదంగా వేరుచేసి పరిశీలించి, ప్రయోగాలు చేసిన పిమ్మట ప్రభుత్వపు ఆదేశంపై ఈ క్రొత్త టీకాల మందుకు దక్షిణ వాటికంటె ఎక్కువ ప్రాధాన్యమిచ్చి తయారు చేసింది.

ఇప్పుడు దేశంలో చాలా ప్రాంతాలలో తగుముఖం పట్టిన ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి 1918 లో జరిగినట్లు శీతకాలంలో తిరిగి ద్విగుణీకృతమైన తీవ్రతతో వ్యాపించగల అవకాశం కలదా? అని ప్రశ్నించగా, ప్రస్తుతానికి ఆ విషయాన్ని తాను చూడగా చెప్పలేననీ, ఆకస్మికంగా అంటువ్యాధిగా వ్యాపించే పీరోగాన్ని మనం నిరోధించజాలమని డాక్టర్ మీనన్ జవాబు చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"ఇన్‌ఫ్లుయెంజా ఓం ప్రథమంగా 1889-90 లో స్వల్ప వ్యవధులలో తెరలు తెరలుగా వ్యాపించింది. అది ఆయేడు అక్టోబర్‌లో సైబీరియా మ, డిసెంబర్‌లో స్వీడన్, డెన్మార్క్, జర్మనీలను, మరి మూడువారాల మొత్తం యూరప్ ఖండాన్నంతను, డిసెంబర్‌లో న్యూయార్క్‌ను, తరవాత ఉభయ అమెరికాలను భయంకరమైన అంటువ్యాధి రూపంలో చుట్టుముట్టింది. మరి మూడు మాసాలలో అది ఒపెస్, సౌత్ సీ దీవులు, దక్షిణాఫ్రికా, ఇండియా, ఆస్ట్రేలియాలకు వ్యాపించింది.

ఇలాగే, 1918-19 లో ఈ ఇన్‌ఫ్లుయెంజా అంటువ్యాధి రూపంలో కోట్లాది ప్రజలను పీల్చి పిప్పిచేసి, కనీసం రెండుకోట్ల మంది ప్రాణాలను బలిగొన్నది. ఈసారికూడా అది తెరలుతెరలుగా వచ్చి ఫ్రాన్సు, స్పెయిన్, ఇటలీ, బ్రిటన్ హాలెండ్, స్విట్జర్లెండ్, డెన్మార్క్, జర్మనీ ఆస్ట్రియా, నార్వే, స్వీడన్, ఈజిప్టు, మెసపొటేమియా, ఇండియా, న్యూజిలెండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఉత్తర, దక్షిణ అమెరికాలు, సౌత్‌సీ దీవులు మున్నగుదేశాలను చుట్టబెట్టింది."

దక్షిణ కొరియాకు క్రొత్త ఆయుధాలు

శ్రీ వి. కే. కృష్ణమీనన్ ఆందోళన

బొంబాయి, జూన్ 22—దక్షిణ కొరియాకు ఆధునిక ఆయుధాలు సరఫరా చెయ్యడానికి మిత్రరాజ్య సమితి సైన్యాధికారులు చేసిన నిర్ణయం తనకు ఆందోళన కలిగిస్తున్నదని ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు అన్నారు.

లండన్‌కు బయలుదేరి వెళ్లడానికి ముందు బొంబాయిలోని పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఈ విషయంలో తాను మరేమీ చెప్పబోనని ఆయన అన్నారు.

తాను ఈ విషయాన్ని పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టే గ్రహించాననీ, సమితి సైన్యాధికారుల నిర్ణయాన్ని గురించి ప్రధాని నెహ్రూతో చర్చించే అవకాశం తన కింకా కలగలేదని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

కొరియా సమస్య మిత్రరాజ్య సమితిముందున్నదనీ, అక్కడి పరిణామాలు సంభవించినప్పటికీ అవి దానిముందు చర్చకు రాగలవనీ, కాగా ఈ విషయంలో తొందరపాటుగ నిర్ణయాలు చెయ్యవలసిన అవసరం లేదనీ, అటువంటి నిర్ణయాల వల్ల ప్రయోజనమేదీ వుండబోదనీ శ్రీ మీనన్ సూచించారు.

ఆయుధ విసర్జన సమస్యను గురించి చర్చిస్తూ, మిత్రరాజ్య సమితి ఆయుధ విసర్జన సాధక సంఘ సమావేశంలో అమెరికా, రష్యాలు చేసిన ప్రతిపాదనలకు సంబంధించిన వార్తలను తాను చూశాననీ, యివి గత రెండు మూడు సంవత్సరాలుగా ఇండియా చేస్తూ వచ్చిన ప్రతిపాదనల తీరులోనే వున్నవని శ్రీ మీనన్ అన్నారు.

అయితే, ప్రధాని పండిట్ నెహ్రూ కొంతకాలం క్రితం అన్నట్లు, ప్రతిపాదనలు అదిపర్యాలోచన చేసేవరకు మనం అనుకోవడానికి తప్పిన అడ్డంకులు వాటిలో ఎంతవరకు గర్భితమై వున్నదీ తాము చెప్పజాలమని కూడా శ్రీ మీనన్ వివరించారు.

ఆయుధ విసర్జనపై ఈ క్షణంలో అంగీకారం ఎంతవరకు కుదరడం సంభవమో, ఆ తరువాత ప్రతి ఘట్టంలోను ఎంతవరకు సమాధానం కుదరగలదో, దానికి సమ్మతిస్తూనే వుండాలని ఇండియా అభిప్రాయపడుతూ వుందనీ, దీనివల్ల ప్రస్తుతం ఆయుధాల నిర్మాణానికై సాగుతున్న పోటీ విరమించబడగలదని శ్రీ మీనన్ సూచించారు.

ఒడంబడిక సాధనకు యత్నిస్తున్నా మంటున్న సోవియట్, అమెరికన్ నాయకుల మధ్య సమాధానం కుదురగలదనే మనం ఆశించవచ్చు నని కూడా ఆయన అన్నారు.

"కంపెనీల రిజర్వులనుంచి డిపాజిట్లు, డివిడెండులమీద పన్ను విధింపు తాత్కాలికమే"

—కేంద్ర ఆర్థిక మంత్రి హామీ

బొంబాయి, జూన్ 22—కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేడిచ్చట బొంబాయిలోని ప్రముఖ పారిశ్రామికులతోను వ్యాపారులతోను మాట్లాడుతూ కంపెనీల డివిడెండులమీద పన్ను విధించడం కంపెనీల రిజర్వు నిధులనుంచి విధిగా కొంత మొత్తాన్ని డిపాజిట్‌గా తీసుకోవడం తాత్కాలికంగా ఉద్దేశించినవేనని, పరిస్థితులు మార్పు చెందినప్పుడు వీనిలో తగిన మార్పుల చేసుకో వచ్చునని సూచించారు.

అయితే సంపదలమీద పన్ను, ధనికులు చేసే వ్యయంమీద పన్ను అనేవి, పన్నుల వ్యవస్థలో అంతర్భాగంగా వుండిపోగలవని, వాని ప్రాతిపదికలను, మూలసూత్రాలను మాత్రం మార్పు చేయడం సాధ్యపడదని కూడా ఆర్థిక మంత్రి స్పష్టం చేశారట. పోతే, ఈ కొత్త పన్నులను అమలు జరపడంలో అవసరమైన సర్దుబాట్లకు పూర్తి అవకాశాలు మాత్రం కలవన్నారట.

పారిశ్రామికుల, వ్యాపారుల ప్రతినిధివర్గాలు రెండు నేడు ఆర్థిక మంత్రిని కలుసుకున్నాయి. అందులో మొదటి ప్రతినిధి వర్గానికి, ఇండియన్ మర్చంట్స్ చాంబర్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. పి. కపాడియా నాయకుడుగా వున్నాడు. 20 మంది సభ్యులు దీనిలో వున్నారు. రెండవ ప్రతినిధివర్గం ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ హెచ్. పి. మోదీ నాయకత్వాన తొమ్మిదిమంది సభ్యులతో వుంది. రహస్యంగా జరిగిన ఈ చర్చల సారాంశాన్ని మర్చంట్స్ చాంబర్‌వారు పత్రికా ప్రకటన ద్వారా వివరించారు.

ఆర్థికమంత్రి జూన్ 18వ తేదీన మొదటి దఫాగా పారిశ్రామికవేత్తల ప్రతినిధులతో సమాలోచనలు జరిపారు. ఇప్పుడు బొంబాయిలో కొనసాగిస్తున్న రెండవ దఫా సమాలోచనలలో ఆర్థిక మంత్రి శ్రీకృష్ణమాచారిగారు మాట్లాడుతూ ఇప్పుడు పన్నుల విధానం జయప్రదమైనప్పుడు క్రొత్తగా యివ్వదగిన ప్రోత్సాహాలను గురించి ప్రభుత్వం ఆలోచించగలదని సూచించారట.

సంపదల పన్ను, ధనికులు వ్యయంమీద పన్ను మదింపులోను, వసూలులోను కూడా అధికారుల ద్వారా ఎలాంటి కష్ట నష్టాలు రాకుండా చేయడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయగలదని ఆర్థికమంత్రి సూచించారట. ఈ పన్నుల వల్ల కొత్త భారం పడిన మాట నిజమేనని ఆర్థిక మంత్రి అంగీకరిస్తూనే, ప్రణాళిక బద్ధంగా కొనసాగించే అభివృద్ధిలో, ప్రజలవద్ద అదనంగా మిగిలివున్న సొమ్మును రాబట్టడానికి ఈ కొత్త పన్నులు విధించడంతప్పనిసరి అవుతున్నదన్నారట.

ప్రణాళికకు కావలసిన పెట్టుబడులనుగురించి ఆర్థికమంత్రి ప్రస్తావిస్తూ ప్రణాళికకింద అక్షిస్తున్న ఖర్చుకు అందుబాటులోవున్న సొమ్ముకు మధ్యవున్న లోటును సాధ్యమైనంతవరకు అప్పుల ద్వారాను, విదేశ సహాయం ద్వారాను, దేశంలోనే పొదుపరితనం ద్వారాను భర్తీ చేయాలనే యోచన కలదన్నారు. పొదుపరితనాన్ని పెంచుకున్నప్పుడు కొత్తగా పన్నులు విధించవలసిన అవసరం వుండకపోవచ్చు నన్నారు.

ప్రతినిధి వర్గాల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి ముందుగా సమాధానం చెబుతూ ప్రయివేటు రంగాన్ని కుంచింప చేయాలనే యోచన ప్రభుత్వానికి లేదన్నారు. ప్రయివేటు రంగం స్థానే పబ్లిక్ రంగాన్ని విస్తరింపజేయాలనే సంకల్పం కూడా ప్రభుత్వానికి లేదని, ఆదికోత్పత్తికి తగినట్లు ప్రభుత్వం ప్రయివేటు వ్యాపారులను ప్రోత్సహించగల దన్నారు. ఆర్జించడానికి ప్రోత్సాహ మివ్వడం ద్వారా ఆదాయాలు పెరుగగలవని, తద్వారా పెట్టుబడులు సమకూరగలవని ఆ విధంగా దేశాభివృద్ధి త్వరితం కాగలదన్నారు.

ప్రణాళిక బద్ధంగా సాగుతున్న అభివృద్ధిని అందరికీ సమానంగా కలిగిస్తున్న అవకాశాలను, సంపదలలోను, ఆదాయాలలోను విపరీతంగా కానవస్తున్న వ్యత్యాసాలను తొలగించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి దృష్ట్యా కొత్తపన్నుల ప్రతిపాదనలను పారిశ్రామికులు, వ్యాపారులు పరిశీలించాలని కూడా కోరారు. ప్రణాళిక కాలానికి గాను ఈ కొత్త పన్నుల పద్ధతిని ఉద్దేశించామని కూడా చెప్పారట.

విదేశాలనుంచి యంత్రాలు వగైరాలను వాయిదాల చెల్లింపు పద్ధతిని దిగుమతి చేసుకొనడంలో కలుగుతున్న చిక్కులను గురించి పారిశ్రామికులు చేసిన ఫిర్యాదులను గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావిస్తూ ఇవి తాత్కాలికమైన చిక్కులు మాత్రమే నని, త్వరలోనే ఈ యిబ్బందులు తొలగిపోగల వన్నారు.

పారిశ్రామికుల, వ్యాపారుల అభిప్రాయాలను పార్లమెంటుకు తెలియజేయగలనని ఆర్థిక మంత్రి చెబుతూ ప్రభుత్వంతో పూర్తిగా సహకరించమని ప్రతినిధి వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సూచన

కలకత్తా, జూన్ 22—కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిచ్చట భారత్ వాణిజ్యమండలిలో ప్రసంగిస్తూ, ప్రభుత్వ వాణిజ్యసంస్థను వ్యాపారులకు సహాయంగానే నెలకొల్పారని, కనక పారిశ్రామికవేత్తలు వానినిగురించి ఎలాంటి అపోహలు పెట్టుకొనక, దానిద్వారా పూర్తి సహాయాన్ని పొందాలన్నారు.

పెద్ద పెద్ద ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు చేయడం వ్యక్తిగతంగా వేర్వేరు కంపెనీలకు సాధ్యపడదని, అయితే ఈ సంస్థ వహిస్తున్నందువ ఎగుమతి, దిగుమతి వ్యాపారస్థులు నష్టపడరనికూడా అన్నారు. వర్తక, వాణిజ్యాలకు సంబంధించిన విషయాలలో ప్రాంతీయింగ్‌కు తగిన సంస్థను నెలకొల్పాలని, వర్తక, వాణిజ్యవేత్తలు ఒకే సంస్థగా ఏర్పడి, సమైక్యంగా ప్రభుత్వంతో సహకరించాలని కూడా సూచించాడు.

కయిరోలో బ్రిటిష్ గూఢచారులకు శిక్షలు

కయిరో, జూన్ 22—బ్రిటన్ తరపున ఈజిప్టుకు వ్యతిరేకంగా గూఢచారి చర్యలు జరిపినందుకు ముగ్గురు బ్రిటిష్ పౌరులకు, తొమ్మండుగురు ఈజిప్టియనులకు నేడు యిక్కడ ఒక న్యాయస్థానంమూడు సంవత్సరాలనుంచి జన్మఖైదు వరకు శిక్షలను విధించింది.

మరి ఐదుగురు బ్రిటిష్ పౌరులు, ఒక యుగోస్లావ్, ఒక ఈజిప్షియన్ విడిచిపెట్టబడ్డారు.

61 ఏళ్ల వయస్సుగల జేమ్స్ స్వెన్‌బర్న్‌కు మాత్రం అయిదేళ్ల కఠిన ఖైదు విధించబడింది. కయిరోలో అరబ్ న్యూస్ ఏజెన్సీ మేనేజరుగా పేర్కొనబడ్డ యితడే గూఢచారి దళానికి నాయకుడట.

స్వెన్‌బర్న్‌కు మరణ దండన విధించవలసినదని ప్రాసిక్యూటర్ కోరాడు కాని న్యాయమూర్తి అబ్దుల్ లతీఫ్ కేసు దర్యాప్తులో ఈజిప్టియన్ అధికారులకు స్వెన్‌బర్న్ సహాయం చేసినందున కోర్టు ఆయన పట్ల దాక్షిణ్యం చూపదలచిందని పేర్కొన్నాడు.

జేమ్స్ జార్జ్ అనే మాల్టీస్ వ్యాపారస్థునకు అలెగ్జాండర్ రైనాల్డ్స్ అనే బ్రిటిష్ పౌరునికి 10 సంవత్సరాల కఠిన ఖైదు విధించబడింది. అలెగ్జాండర్ రైనాల్డ్స్ పరోక్షంలోనే శిక్ష విధించబడ్డది.

కోర్టు యింతకుముందు జరిపిన సమావేశంలో సయ్యద్ అమీన్ మహమ్మద్ అనే ఈజిప్షియన్ హెడ్మాస్టరుకు విధించిన మరణదండనను ధ్రువపరిచింది. ఆయన కుమారుడు కెప్టెన్ అహ్మద్ అమీన్ మహమ్మద్ (వయస్సు 24 ఏళ్లు) కు జన్మ ఖైదు విధించబడింది.

ఈ తండ్రి, కుమారులకు స్వెన్‌బర్న్ నాయకత్వంలోని గూఢచారి దళంతో సంబంధం కలదని ప్రాసిక్యూషన్ అధికారులు అన్నారు.

సర్ హస్సెన్ బెడియర్ అనే 32 ఏళ్ల ఆర్మీ మెకానిక్కుకు, యూసుఫ్ మెగాలీ హాస్ అనే ఆర్మీ టెక్నిషియన్‌కు జన్మఖైదు విధించబడ్డది.

మూడేళ్లనుంచి 15 ఏళ్ల వరకు ఖైదు శిక్షలు మరి ఆరుగురు ఈజిప్షియనులకు విధించబడ్డాయి.

స్వెన్‌బర్న్, మరికొందరు బ్రిటిష్ గూఢచారి శాఖ ఉద్యోగులు ఈజిప్షియన్ రక్షణలను గురించిన రహస్యాలను ఈజిప్టులోని తమ ఏజంట్ల ద్వారా సేకరించారని ప్రాసిక్యూషన్ అధికారులు ఆరోపించారు.

"అమిత విషాదకర సంఘటనలలో హంగరీ విప్లవం ఒకటి"

రష్యన్‌లు దానిని అణచివేశారనడానికి ఎట్టి సందేహం లేదని నెహ్రూ ప్రకటన

ఓస్లో, జూన్ 22—హంగరీలో క్రిందటి శరత్కాలంలో వచ్చిన తిరుగుబాటు మైనారిటీ జాతీయ విప్లవమే ననీ, దానిని సోవియట్ సైన్యాలు అణచివేసినవనడంలో ఎట్టి సందేహం లేదనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

ఆస్లోలో మూడు రోజులు గడిపిన పిమ్మట బయలుదేరి వెళ్ళేముందు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, హంగరియన్ విప్లవం మన కాలంలో జరిగిన అత్యంత విషాదకర సంఘటనలలో ఒకటి అని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధాన్ని గురించి ప్రస్తావించి "ఇండియా కామన్‌వెల్త్‌లో భాగస్వామిగా వున్నది. అది కామన్‌వెల్త్‌లో తన సభ్యత్వాన్ని యథాపూర్వకంగా కొనసాగించడానికి కృతనిశ్చయమై వున్నది" అని ఆయన స్పష్టం చేశారు.

హంగరియన్ విప్లవాన్నిగురించి ముచ్చటిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ఆ విప్లవంలో చాలా ఇతర విషయాలు కూడా యిమిడి వున్నవి.

"హంగరియన్ విషాదాంతగాథను గురించి ఇతరులు కూడా గట్టిగా ఆలోచించవలసిందే. అయితే, అది ప్రధానంగా హంగరియన్‌లకు సంబంధించిన వ్యవహారం. అందువేత, హంగరీని గురించి అంతర్జాతీయ చదరంగంలో ఒక పావుగా కాక, హంగరియన్ ప్రజల శ్రేయోభివృద్ధిని దృష్టిలో వుంచుకొని అందరు ఆలోచించవలసి వున్నది.

"ఇట్టి విషయాలలో మొత్తంమీద ఇండియా దృక్పథం ఇది: హంగరీమాట అటుంచి ఏ దేశంలోను కూడా విదేశ సైన్యాలు నిలిచివుండకూడదన్నదే ఇండియా సదుద్దేశాభిప్రాయం. ఒక దేశంపై అన్యదేశం ఆధిపత్యం చెలాయిస్తున్నదనడానికి అక్కడ ఆ విదేశ సైన్యాల ఉనికే ఒక చిహ్నం. ఈ సూత్రం ఇతర దేశాలకు వలెనే హంగరీ విషయంలో కూడా వర్తిస్తుంది."

అంతట, హంగరీలో రష్యా తీసుకున్న చర్యను ఖండించాలని మీరు కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో ప్రతిపాదించదల్చుకున్నట్లు "లండన్ డెయిలీ మెయిల్" పత్రిక ప్రచురించిన వార్త ఎంతవరకు నిజమని ఒక విలేకరి ప్రశ్నించాడు. ఈ వార్త పూర్తిగా సత్యదూరమైనదని ప్రధాని నెహ్రూ కార్యాలయం నిన్న రాత్రే ఖండించింది కూడా.

పై ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రధాని నెహ్రూ ఇలా పేర్కొన్నారు:

"డెయిలీ మెయిల్' పనిచేస్తున్న పద్ధతిని గురించి నేను ఆట్టే వ్యాఖ్యానించదల్చుకోలేదు.

"మిత్రరాజ్యసమితి విచారణసంఘం హంగరీపై ప్రకటించిన నివేదిక పంగ్రహ పాఠాన్ని నేను తొలిసారిగా నిన్నరాత్రి చూచాను. దానిని గురించి సహజంగా నేను నార్వీజియన్ మంత్రులతో చర్చించలేదు. అసలు మా సంభాషణలలో దాని ప్రసక్తే రాలేదు. కాని, 'డెయిలీ మెయిల్' పత్రిక పూర్తిగా అభూత కల్పనచేసి, విస్మయకరంగా ఈ వార్తను సృష్టించింది. ఏ వార్తకైనా కనీసం కొంచెమైనా ఆధారమనేది వుండి వుండాలి. కాని, ఈ పత్రిక కథనానికి అట్టి ఆధారం అణుమాత్రంకూడా లేదు. ఈ వార్తను సృష్టించడంలో 'డెయిలీ మెయిల్' ప్రదర్శించిన భావనా పటిమ నాకు ఎంతగా విస్మయం కలిగించింది."

"పశ్చిమ ఆసియాలో పరిస్థితి అంతా అయోమయంగా వున్నది. ప్రస్తుతానికి అక్కడ పై వారి జోక్యమేమీ లేకుండా చేయడమే ఉత్తమోత్తమమైన విధానం.

"పశ్చిమ ఆసియాలో వున్నవి చాలా వరకు ఫ్యూడల్ రాజ్యాలు. వాటి రాజులలో చాలామందిని ప్రజారంజకులని చెప్పడానికి వీలులేదు."

యూరప్‌కు ఒక సమష్టి మార్కెట్టును ఏర్పాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను గురించి తన అభిప్రాయం తెల్పమని ఒక విలేకరి కోరగా, యూరోపియన్ రాజ్యాలు ఆర్థిక పరస్పర సహకారాన్ని పెంపొందించుకోడానికి ప్రయత్నించడం సహజమూ, సముచితమూ అని తాను భావిస్తున్నాననీ, అయితే, ఈ ప్రయత్నం ఫలితంగా ఈ యూరోపియన్ రాజ్యాలకు గల వలస దేశాలలో ఎట్టి పరిణామాలు రాగలవో, ఈ యూరోపియన్ దేశాలతో పరస్పర సహకారం నెరపడం ప్రభావం వలస దేశాల ప్రజల స్వాతంత్ర్యోద్యమంపై ఏ విధంగా వుండగలదో చూడవలసివున్నదనీ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

"గోవా విషయంలో బలప్రయోగం తలంపు లేదు"

ఇండియా పశ్చిమ కోస్తాలో వున్న పోర్చుగీస్ వలసలను గురించి ప్రశ్నించగా, కొరితే ఇండియన్ సైన్యాలు గోవాను కొద్ది రోజులలో ఆక్రమించి వేసుకోగలవనీ, అయితే, బలప్రయోగంచేసే ఉద్దేశం ఇండియాకు ఎంతమాత్రం లేదనీ ఆయన స్పష్టంచేశారు. ఫ్రాన్సు చేసినట్టే పోర్చుగల్ కూడా గోవా విషయంలో తన విధానాన్ని మార్చుకోగలదనే ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

"కాశ్మీర్ విషయంలో పరిష్కర్త నియామకానికి సమ్మతించబోము"

కాశ్మీర్ సమస్యనుగురించి ఒక విలేకరి వేసిన ప్రశ్నకు జవాబు చెబుతూ కాశ్మీర్ విషయంలో పరిష్కర్త నియామకానికి ఇండియా ఒక్కనాటికి సమ్మతించబోదనీ, ఏ దేశంకూడా తన సొంత భూభాగం విషయంలో పరిష్కర్త నియామకానికి అంగీకరించజాలదనీ పండిట్ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఎనిమిదేళ్ల క్రిందట మిత్రరాజ్యసమితి కాశ్మీర్ విషయంలో అనుసరించడానికి ఇండియా ఆమోదంతో ఒక కార్యక్రమాన్ని నిర్ణయించిందనీ, దానితో తొలివర్యగా దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ మునుముందుగా కాశ్మీర్‌ను ఖాళీచేసి వైదొలగాలని పేర్కొనబడిందనీ, కాగా ఈ ఎనిమిది, తొమ్మిదేళ్లనుంచి కూడా పాకిస్తాన్ దురాక్రమణను కొనసాగిస్తూ కాశ్మీర్‌లో తాదాపు సగం భాగాన్ని ఆ క్రమంగా ఆక్రమించుకొని కూర్చున్నదనీ, ఈ దురాక్రమణను ఉపేక్షిస్తూ తన సొంత భూభాగం విషయంలో ఏదో చర్య తీసుకోవాలంటూ ఇండియాను కోరడం అసంగతం గాను, చిత్రంగానువున్నదనీ ఆయన వివరించారు.

విదేశ పత్రికలలో ఇండియా వార్తలు

పాశ్చాత్యదేశాల పత్రికలలో ఇండియాకు సంబంధించిన వార్తలు విద్వేషపూరితంగా, విస్తృతంగా ప్రచురించబడుతున్నవనే మీరు భావిస్తున్నారా? అని ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"పాశ్చాత్య పత్రికలు ఇండియా వార్తలను విద్వేషపూర్వకంగా, పూర్తిగా ప్రచురిస్తున్నవని నేను భావించడంలేదు. ఆ వార్తలు ఒక్కొక్కప్పుడు విద్వేషపూర్ణంగాను మరికొన్ని సందర్భాలలో తప్పుల తడకలుగాను వుంటున్నవి. ఏమైనా, ఇండియాకు సంబంధించిన వార్తలకు ఆ పత్రికలు విస్తృతంగా ప్రచార మివ్వడంలేదని మాత్రం నేను ఘంటాపథంగా చెప్పగలను."

రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, జూన్ 22—హంగరీపై మిత్రరాజ్య సమితి విచారణ సంఘం ప్రకటించిన నివేదికవల్ల, దానిపై బయలుదేరిన ఉపాయ

(మిగతా 2 వ పేజీలో)

అస్సాం కాంగ్రెస్‌కు హైకమాండ్ ఆదేశం

పెట్రోల్ శుద్ధికర్మాగారంకోసం ప్రదర్శనాలలో పాల్గొనవదని

షిల్లాంగ్, జూన్ 22—అస్సాంలో పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడం విషయమై ఆయిల్ రిఫైనరీ కార్యాచరణ సంఘం పిలుపుపై రాష్ట్రం మొత్తంమీద జరిగే సభలకు ప్రదర్శనాలకు వెలిగావుండాలని అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్తపడి, రాష్ట్రంలో హింసాచర్యలు జరుగకుండా తగుచర్యలు తీసుకుంది.

గడచిన బుధవారం రాత్రి జరిగిన అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ అత్యవసర సమావేశంలో ఈ ప్రదర్శనాలలో పాల్గొనరాదని నిర్ణయించబడింది.

కయిరోలో శ్రీ కృష్ణమీనన్

కయిరో, జూన్ 23—ఇండియా ప్రభుత్వం రక్షణశాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రెసిడెంట్ నాజర్‌తో మాట్లాడి వెళ్ళడానికి నేడు ఇక్కడికి వచ్చారు.

కోపెన్‌హాగెన్‌లో డెన్మార్క్ రాజు ఫ్రెడ్రిక్‌తో ప్రధాని నెహ్రూ

సెలవులో వున్న సైనికుల పిలిపింపు

సోల్ (దక్షిణ కొరియా). జూన్ —22 సెలవులో వున్న దక్షిణకొరియన్ సైనికు లందరు దక్షిణ కొరియా రక్షణ మంత్రి కిమ్ యుంగ్ ఊ ఉత్తరువు ప్రకారం నేడు పిలిపింపబడ్డారు.

సమితి సైన్యాధికారులు దక్షిణ కొరియన్ సైన్యానికి కొత్త ఆయుధాలను సరఫరా చెయ్యగలరని నిన్న ప్రకటించబడడం వెంటనే రక్షణ మంత్రి ఈ చర్యను తీసుకొన్నాడు.

దీనికి ముందు ఆయన ప్రెసిడెంట్ సింగ్మన్ రీని కలుసుకొన్నాడు.

దక్షిణ కొరియన్ రక్షణశాఖ ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ, "యిదిముందు జాగ్రత్తకోసమే తీసుకోబడిన చర్య" అనీ, దక్షిణ కొరియాపై ఉత్తర కొరియా దాడి జరిపే అవకాశాలు ఎప్పుడూ ఎక్కువగానే వున్నవని కూడా ఆయన అన్నాడు.

భారత రాజ్యాంగం పురుషులతో సమానంగా స్త్రీలకు ప్రసాదించిన హక్కులను పరిరక్షించుకొనడానికై స్త్రీలు స్వచ్ఛందంగా సాంఘిక సేవా కార్యక్రమాలలో ఇతోధికంగా పాల్గొనవలెనని షోలాపూర్‌లో ఇండియా ప్రభుత్వం డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రోత్సహించారు.

3,000 రూపాయలకు మించిన వ్యవసాయాదాయంపై పన్ను

అన్ని రాష్ట్రాలలోను ఒకే రేటున వసూలు జరగాలని కేంద్ర ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ, జూన్ 22—ఇండియా ప్రభుత్వంవారు అన్ని రాష్ట్రాలలోను వ్యవసాయాదాయాలపై విధించే పన్నులరేట్లు, పరిమితులు ఒకరకంగా వుండాలని, 3,000 రూపాయలకు పైబడిన ఆదాయాలమీద అన్ని రాష్ట్రాలు విధిగా పన్ను విధించి తీరాలని సూచించినట్టు తెలుస్తున్నది.

చాలా రాష్ట్రాలలో వ్యవసాయాదాయాలమీద పన్నులు విధిస్తున్నారు. కాని పన్నుల రేట్లు, మినహాయింపు యిస్తున్న మొత్తాలు రకరకాలుగా వుంటున్నవి. ఇతర పన్నులకు వలెనే ఈ పన్నుల వసూలు కూడా పూర్తిగా జరగడంలేదు.

తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పన్నుల ద్వారా అనుకున్న ప్రకారం ఆదనపు మొత్తాలను వసూలు చేయలేకపోయినవి. ప్రణాళికకు కొత్త పన్నుల కింద 230 కోట్లు సేకరించాలని లక్షించగా 80 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగినవి. ఇక కేంద్రం మాత్రం కొత్త పన్నుల ద్వారా 175 కోట్లు సేకరించింది.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

చెవిటివారికి శుభవార్త

మా హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంటు శ్రీ వి. ఆర్. ఆచార్య దిగువ తేదీలలో ఆయా చోట్ల మకాం చేయుదురు. ఆయన్ను కలుసుకోండి. మిమ్ము పరీక్షించడానికి ఆయనవద్ద ఆడియో మీటరు, మీ చెవుడు పోగొట్టడానికి మైక్రో అండ్ ఎలెక్ట్రానిక్ సాధనాలు ఆయనవద్ద కలవు.

గుంటూరు-ఉడిపి శ్రీ కృష్ణా భవన్, రైల్ రోడ్డు, 26, 27-6-57
బెజవాడ - వెల్కం హోటల్, గాంధీనగర్, 28, 29-6-57
నెల్లూరు-నేషనల్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, జి. టి. రోడ్డు, 30-6-57, 1-7-57
మోడరన్ రేడియో కంపెనీ
మద్రాసు-10.

షార్పన్ సెంట్లు
5 రోజులపరిమళముండును
అన్నిచోట్లదొరుకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కాకినాడ

WORLD SERVICE GUARANTEE



Watex

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జె. సి. మెండెస్ అండ్ సన్స్
గ్రేట్ సోషల్ బిల్డింగ్, 4వ అంతస్తు, సర్ పి. మెహతా రోడ్డు, బొంబాయి-1.
స్టాకిస్టుల మాత్రం:
కె. వి. రావు అండ్ సన్స్, రాజమండ్రి.
షేక్ మీరా అండ్ సన్స్, విజయవాడ.
గిరి సీతారామయ్య, విశాఖపట్టణం.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజి, విజయవాడ.

కాలేజి 24-6-57 సోమవారంనాడు తిరిగి తెరవబడును.

సబ్జెక్టులు

ప్రీ-యూనివర్సిటీ (ఒక సంవత్సరపు కోర్సు)
పార్టు I—ఎ. ఇంగ్లీషు.
పార్టు I—బి. తెలుగు, సంస్కృతము, హిందీ.
పార్టు II—దిగువ సబ్జెక్టులలో ఏ రెండు సైన్సు సబ్జెక్టులూ, లేక ఆర్ట్సు సబ్జెక్టు అయినా, లేదా ఏ రెండు ఆర్ట్సు సబ్జెక్టులూ ఒక సైన్సు సబ్జెక్టు అయినా,
లెక్కలు, ఫిజికల్ సైన్సులు, బయాలాజికల్ సైన్సులు, ఎకనమిక్సు అండ్ జాగ్రఫీ, అక్కౌంటెన్సీ, జనరల్ కమ్మర్షియల్ నాలెడ్జి, ఇండియన్ హిస్టరీ, వరల్డు హిస్టరీ, అక్కౌంటెన్సీ, లాజిక్.
బి. ఎ. (రెండు సంవత్సరముల కోర్సు)
పార్టు I— ఇంగ్లీషు.
పార్టు II—తెలుగు, హిందీ, సంస్కృతము.
పార్టు III—మాథమాటిక్సు, ఫిలాసఫీ, హిస్టరీ (మెయిన్) ఎకనమిక్స్ (మెయిన్) తెలుగు, సౌత్ఇండియన్ హిస్టరీ, లేదా రిలేటెడ్ సబ్జెక్టుగా సంస్కృతము.
బి. కాం. (రెండు సంవత్సరముల కోర్సు)
పార్టు I—ఇంగ్లీషు.
పార్టు II—హిందీ.
పార్టు III—స్పెషల్ సబ్జెక్టులు.
(1) అడ్వాన్సుడు అక్కౌంటెన్సు అండ్ ఆడిటింగ్.
(2) కరెన్సీ అండ్ ఎక్చేంజి.
బి. యస్‌సి. (రెండు సంవత్సరముల కోర్సు)
పార్టు I—ఇంగ్లీషు.
పార్టు II—కెమిస్ట్రీ (మెయిన్) మాథమాటిక్సు, ఫిజిక్సు (సబ్సిడియరీ) లెక్కలు (మెయిన్) ఫిజిక్సు, కెమిస్ట్రీ (సబ్సిడియరీ)

ప్రవేశములు 17-6-57 సోమవారం నుంచి ప్రారంభమైనవి. పోస్టలు వసతి కలదు. ఒక అణా లేదా 6 నయాపైసలు పోస్టేజి స్టాంపులు పంపుతూ దరఖాస్తు ఫారం ప్రాస్పెక్టసు పొందవచ్చును.
డి. వి. కృష్ణయ్య,
బి. కాం. (ఆనర్సు), ఆక్టింగ్ ప్రిన్సిపాల్.

వివాహమహోత్సవం

మర్రిపాడు, జూన్ 20—చిత్తూరుజిల్లా మర్రిపాడు గ్రామ ప్రముఖులు శ్రీ తుమ్మల సరసారెడ్డిగారి కుమారుడు శ్రీ చిన్నప్పరెడ్డి గారికి కలిచెర్ల గ్రామ ప్రముఖులు శ్రీ పి. హరిరెడ్డిగారి కౌమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సరస్వతమ్మకు కలిచెర్లలో ఒక సందడిలోని పెద్ద బొట్టుయ్యగారి సన్నిధిలో ఈ నెల 17వ తేదీ పురుషం వివాహమహోత్సవం వైభవంగా జరిగింది.

విజయవాడలో శీతజ్వరం తగ్గుదల

పుష్కరానికి స్పెషల్ రైళ్ళ ఏర్పాటుకు తిరిగి యోచన

విజయవాడ, జూన్ 22—విజయవాడలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగ్గుముఖం పట్టినట్టు నేడు అధికార, అనధికార వర్గాలద్వారా తెలియవచ్చింది. నిన్న ప్రభుత్వం ఆస్పత్రిలో 28 మంది రోగులు చేర్చబడినారు. 54 మంది రోగులు బయటవుండి చికిత్స పొందారు. ఆరు సంచార వైద్యదళాలు 480 కేసులకు చికిత్స జరిపాయి. నిన్న ఇక్కడ ప్రయివేట్ డాక్టర్లు 565 కేసులకుమాత్రమే చికిత్స జరిపినట్టు ఆరోగ్యశాఖవారు సేకరించిన లెక్కలనుబట్టి తెలుస్తున్నది.

నిన్న యిక్కడ వర్షం బాగా కురిసింది. ఆయినప్పటికీ, పుష్కరం సందర్భంలో కృష్ణానదిలో అయిదువేలమందికిపైగా యాత్రికులు పుణ్యస్నాన మాచరించారు.

డాక్టర్ జి. సి. నాయుడుగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇన్‌ఫ్లుయెంజా తగ్గుముఖం పట్టిందని, ఈ అంటువ్యాధి నివారణకు ఆరోగ్యశాఖవారు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను కలిగించినవని చెప్పారు.

డాక్టర్ నాయుడుగారు ఇక్కడ ఆరోగ్యసిబ్బందికి తగుసూచనలు చేస్తున్నారు. ఆయనకు నిన్న ఇన్‌ఫ్లుయెంజా వచ్చింది.

భారత వైద్య సంఘం విజయవాడశాఖాధ్యక్షుడు డాక్టర్ సి. సూర్యనారాయణమూర్తిగారు నేటి ఉదయం ఇక్కడ మాట్లాడుతూ, ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించకుండా నిరోధించబడిందన్నారు.

ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. సి. నాయుడుగారు మాట్లాడుతూ, స్పెషల్ రైళ్లను, బస్సులను ఏర్పాటు చేయడం గురించి రెండు, మూడు రోజులలో తిరిగి పరిశీలించబడగలదని, ఇన్‌ఫ్లుయెంజా తగ్గిపోయిన దృష్ట్యా ఈ విషయమై ప్రభుత్వంతో సంప్రతింపులు జరపగలనని చెప్పారు.

శీతజ్వరం నివారణకు కర్నూలులో చర్యలు

కర్నూలు, జూన్ 22—కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ పి. పి. జేమ్సు నేటొక నోటిఫికేషన్ ద్వారా ఉస్మానియా కాలేజీ, గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీలు మినహాగా, కర్నూలు, నంద్యాల పట్టణాలలో వున్న తక్కిన విద్యాసంస్థలన్నిటిని పది రోజులవరకు మూసివేయాలని ఉత్తరువు చేశారు.

ప్రజారోగ్య చట్టం క్రింద కర్నూలు, నంద్యాల పట్టణాలకు అంటువ్యాధిగా ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించే ప్రమాదంగల ప్రాంతాలుగా జిల్లా కలెక్టర్ శ్రీ జేమ్సు ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జేమ్సుగారు ఇక్కడ నేటి ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌ఫ్లుయెంజా నివారణకు తీసుకోవలసిన క్రొత్త చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశానికి ప్రజారోగ్యశాఖ రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం, జిల్లా ఆఫీసర్ శ్రీ ఎం. నరసింహం, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీ టి. లక్ష్మణాచార్యులు, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్‌కు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ సత్యనారాయణగార్లు హాజరైనారు.

కర్నూలు, నంద్యాల పట్టణాలలో మాటినీ ప్రదర్శనాలను పదిహేను రోజులవరకు నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ జేమ్సు నిన్న ఉత్తరువుచేశారు.

కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ఇన్‌ఫ్లుయెంజా ఉధృతంగావున్నట్టు అధికారులు తెలియజేశారు. రోగులకు ఉచితంగా సప్లయి చేయడానికి సల్ఫాడైజీన్, యాక్రోమైసిన్ బిళ్లలను కావలసినంతగా తెప్పించి నిల్వచేయాలని ప్రజారోగ్యశాఖాధికారులకు సూచనలు చేయబడినాయి.

కర్నూలు పట్టణంలో ప్రయివేట్ డాక్టర్లు కొన్ని వందల మంది ఇన్‌ఫ్లుయెంజా రోగులకు చికిత్స జరుపుతున్నారు. ఆస్పత్రులలోను, స్థానిక జనరల్ ఆస్పత్రిలోను ఇన్‌ఫ్లుయెంజా రోగులకు చికిత్స జరపడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడినాయి.

వరంగల్లులో ఇన్‌ఫ్లుయెంజా

ఇంతవరకు దాదాపు 150 మందికి శీతజ్వరం సోకినట్లు స్థానిక ఆరోగ్యశాఖాధికారుల ద్వారా తెలుస్తున్నది. వీరు స్థానికంలోగల మూడు దవాఖానాలలో చికిత్స పొందుతున్నారు. కొంతమంది ప్రయివేటు డాక్టర్లవద్ద చికిత్స పొందుతున్నారు. ఇదివరంగల్లులో గత ఆరురోజుల నుండి వున్నది.

రామేశ్వరం హత్యకేసు

మరణశిక్ష కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, జూన్ 20—రామేశ్వరం హత్యకేసులో మరణశిక్ష విధిస్తూ తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి చెప్పిన తీర్పుపై ముద్దాయి మంతెన వెంకటపతిరాజు చేసుకున్న అప్పీల్‌ను అంగీకరిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచివారు నిన్న తీర్పు చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ సయ్యద్ కామర్‌హసన్‌గార్లు రామేశ్వరం హత్యకేసులో తమ తీర్పు చెబుతూ, ఈ కేసులో పరిస్థితుల గురించి చెప్పబడిన సాక్ష్యం సృష్టిమమైనదని, అవిశ్వాసనీయమైనదని పేర్కొన్నారు. ఆ కారణాలవల్ల మరణశిక్షను కొట్టివేసి, ముద్దాయిని విడుదల చేయడానికి నిశ్చయించినామని వారు తమ తీర్పులో చెప్పారు.

అప్పీలెంట్ తరఫున అడ్వకేట్లు శ్రీ ఏ. రామారావు, శ్రీ పి. ఆర్. రామచంద్రరావు, శ్రీ బి. జగన్నాథరావుగార్లు వాదించారు. ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. మునిస్వామయ్యగారు వాదించారు.

తెనాలిలో స్కూళ్లు మూసివేత

శీతజ్వరం తీవ్రత కారణంగా

తెనాలి, జూన్ 22—తెనాలిలో శీతజ్వరం ఉధృతంగా వున్నందున తెనాలిలోని మునిసిపల్ స్కూళ్ళు అన్నిటిని మూసివెయ్యవలసిందిగా కమిషనర్ ఆదేశించారు.

ఈ స్కూళ్లు ఈ నెల 30వ తేదీవరకు మూసివెయ్యబడగలవు. సినిమాల మేటినీ ప్రదర్శనాలు నిషేధించబడినవి.

ఇప్పటి గవర్నమెంటు హాస్పిటల్‌లో సుమారు ఆరుమంది ఫ్లూ రోగులు చికిత్స పొందుతున్నారు. మునిసిపల్ ఆయుర్వేద డిస్పెన్సరీలో వెయ్యి మందికిపైగా చికిత్సత చేయబడింది. ఈ పూరిలో ప్రతియింట ఫ్లూరోగులున్నారు.

అయిదుగురు కానిస్టేబిల్స్ సస్పెన్షన్

కొత్తగూడెంలో

కొత్తగూడెం, జూన్ 21—కొంతకాలం క్రితం రామవరం మునసబు మేజిస్ట్రేటు కోర్టులో వుంచబడిన పేరుపొందిన దొంగ సికిందర్ పారిపోయిన సంఘటనను పురస్కరించుకొని అయిదుగురు కానిస్టేబిల్స్‌ను అధికారులు సస్పెండ్ చేశారు.

విచారణ జరిగేవరకు వీరు సస్పెన్షన్‌లో వుంచబడుతారు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు సర్దార్ కేశవసింగ్ దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాదులో హర్తాళ్ ప్రయత్నాలు

వస్త్రాల టోకు వ్యాపారులపట్ల సానుభూతిగా

హైదరాబాదు, జూన్ 22—అమ్మకం పన్నును పెంచినందుకు నిరసనగా తెలంగాణాలోని వస్త్రాల టోకు వ్యాపారస్తులు వ్యాపారాన్ని కట్టిపేసిన దానికి సానుభూతిగా హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలలో హర్తాళ్ జరపాలని, పెక్కు వ్యాపార సంస్థల ప్రతినిధులు తగు సన్నాహాలు చేస్తున్నారు. వీరిలో కొందరు నేడు సమావేశమై వచ్చే మంగళవారం నాడు హర్తాళ్ చేయడానికి సుముఖత్వాన్ని ప్రకటించారు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

గోదావరి జిల్లాలలో రెవిన్యూ మంత్రి పర్యటన

హైదరాబాదు, జూన్ 22—రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రేపటినుంచి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రారంభం కానున్న తన పర్యటనతో, ఆంధ్రలోని పదకొండు జిల్లాలను ఏడు జిల్లాలలో రాజకీయ బాధితుల సమస్యలను పరిశీలనను తాను పూర్తి చేయగలనన్నారు.

అనంతపురం, కర్నూలు, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాలలో రెవిన్యూ మంత్రి యిదివరకే పర్యటించారు. ఇక కడప, చిత్తూరు, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటించవలసివుంది. ఈ జిల్లాలో పరిష్కారం కాకుండా మిగిలివున్న అర్జీలు కూడా అంత హెచ్చుగా లేవట.

నెల్లూరు జిల్లాలోని అర్జీలు జూలై 15వ తేదీకి, మిగిలిన జిల్లాలలోని అర్జీలు ఆగస్టు వ తేదీకి పరిష్కారం కాగలవని, కోర్టు దావాలలో వున్నవి మాత్రం యిందులో చేరవని కూడా మంత్రి శ్రీ వెంకటరావుగారు ఈ సందర్భంలో చెప్పారు.

శ్రీ వెంకటరావుగారు మద్రాసు రాష్ట్రంలో రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు 1947 ఆగస్టు 15వ తేదీన రాజకీయ బాధితులకు భూములను మంజూరుచేసే పథకాన్ని ప్రారంభించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రెవిన్యూ మంత్రిగా 1957 ఆగస్టు 15వ తేదీకి ఆ పథకం అమలు జరగడాన్ని పూర్తి చేయ దలుస్తున్నారు.

విద్యారంగంలో ప్లానింగ్ కమిషన్‌కు సలహాసంఘం

25 మందితో నియామకం

న్యూఢిల్లీ, జూన్ 22—దేశంలో విద్యావిషయమైన ప్లానింగును గురించి ప్లానింగు కమిషన్‌కు సలహా లివ్వడానికి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో విద్యారంగం వృద్ధిని సమీక్షించడానికి డాక్టర్ జె. సి. ఘోష్ చెయిర్మన్‌గా 25 మంది సభ్యులతో ఒక సంఘం నియమించబడింది.

సభ్యుల పేర్లివి: శ్రీయుతులు ఏ. ఎన్. బసు, జి. కె. చందిరమణి, సి. డి. దేశ్‌ముఖ్, ఆర్. ఎ. గోపాలస్వామి, జకీర్‌హుసేన్, హుమాయూన్ కబీర్, ఎ. ఎన్. ఖోస్లా, డాక్టర్ ఎ. ఎల్. ముదలియార్, హెచ్. ఎన్. ముఖర్జీ, జె. ఎన్. ముఖర్జీ, శ్రీమన్నారాయణ్, జె. పి. నాయిక్, ఇ. ఎ. పైరెస్, జి. రామచంద్రన్, వి. కె. ఆర్. వి. రావు, కె. జి. సయిదైన్, డి. కె. సన్యాల్, ఎన్. కె. సిద్ధాంత, శ్రీరామ్, ఎం. ఎస్. థాకర్, శ్రీమతి కె. ఎల్. జోషి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీమతి లక్ష్మీమీనన్.

ద్వితీయ ప్రణాళిక కాలంలో ఉద్యోగావకాశాలను పెంచడానికి గాను మాజీ సైనికులకు "గ్రామ సేవకులు"గా శిక్షణ నివ్వడానికి ఇండియా ప్రభుత్వం ఒక స్కీమును తయారుచేసినట్లు గ్వాలియర్ వార్త.

శీతజ్వరం రెండవసారి జపాన్‌లో ప్రారంభం

ఈసారి అత్యంత ప్రమాదకరంగా వున్నదని మైసూరు ఆరోగ్యశాఖామంత్రి హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 22—శీతజ్వరం అంటువ్యాధి రెండవదఫా అప్పుడే జపాన్‌లో ప్రారంభమైందని, ఇది పశ్చిమ దిశగా వ్యాపిస్తున్నదని, ఈసారి ఇది బహు ప్రమాదకరంగా కూడా వుందని మైసూరు ఆరోగ్య శాఖామంత్రి ఆర్. యం. పటేల్ నేటి ఉదయం పత్రికా విలేకరులతో అన్నారు.

మొదటిసారికంటె రెండవసారి, మూడవసారి ఈ అంటువ్యాధి వ్యాపించినపుడు అది చాలా ప్రమాదకరంగా వుండగలదని, మరణాల సంఖ్య కూడా ఎక్కువగానే వుండగలదని మైసూరు ఆరోగ్య శాఖామంత్రి హెచ్చరించారు.

బెంగుళూరులో ఈ అంటువ్యాధి ఉధృతం తగ్గిన సూచనలు కానవస్తున్నవని చెబుతూ, అయితే తాత్కాలికంగా దాని ఉధృతం తగ్గినంత మాత్రంచేత ప్రజలు ప్రమాదం తప్పిందని భావించరాదని కూడా ఆయన అన్నారు.

ఈ వ్యాధి రెండవసారి, మూడవతూరి వ్యాప్తి చెందినప్పుడు అది మరింత ప్రమాదకరమని కూడా ఆయన అన్నారు.

జపానులో అప్పుడే రెండవసారి ఈ అంటువ్యాధి బయలుదేరి, పశ్చిమ దిశగా వ్యాపిస్తున్నదని వెల్లడిస్తూ ఈసారి మృతుల సంఖ్య ఎక్కువగా వున్నదని, జపాన్‌లో ముఖ్యంగా బడి పిల్లలకు ఇది చాలా ప్రమాదకరంగా పరిణమించిందని ఆయన అన్నారు.

రెండవసారి ఈ అంటువ్యాధి బయలుదేరకుండా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు గైకొనగలదని వివరిస్తూ, వైద్యులు, ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని మైసూరు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

50 వేల రూపాయల ఖరీదు చేయగల యాంటిబయోటిక్ మందులను మైసూరు రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు.

తిరిగి ఇన్‌ఫ్లుయెంజా సోకడం ప్రారంభమైనట్లు అన్ని రాష్ట్రాలకు హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్—జనరల్ హెచ్చరికచేస్తూ, యాంటిబయోటిక్ మందులను నిల్వచేసి వుంచవలసిందని శీతజ్వరం తగిలినవారిని విడిగా వుంచి, చికిత్సలు చేయించవలసిందని, అత్యవసర నిబంధనలకు అమలులో పెట్టవలసిందని కూడా సూచించారన్నారు. ఆయన సూచించిన హెచ్చరికలు అన్నీ పాటించబడుతున్నవని కూడా మైసూరు ఆరోగ్య మంత్రి అన్నారు.

అంటువ్యాధి ఇతరులకు సోకకుండా నివారించగల మార్గాలు రెండుగలవని శ్రీ పాటిల్ వివరిస్తూ, ముద్దు పెట్టుకోవడంవల్ల ఈ వ్యాధి సోకవచ్చునని చెప్పి, తుదకు బిడ్డలను కూడా ముద్దు పెట్టుకోకుండా వుండాలన్నారు.

దగ్గేటప్పుడు గాని, పీడేటప్పుడు గాని నోటికి, ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకోవడం మంచిదని కూడా ఆయన అన్నారు.

1918 నాటి రికార్డులవల్ల 30 ఏళ్ళ కొకసారి ఈ వ్యాధి వస్తున్నట్లు తేలిందని, అయితే ఈసారి మాత్రం పది సంవత్సరాలు ఆలస్యంగా వచ్చిందని మంత్రి అన్నారు. యాటం బాంబులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని కూడా శ్రీ పాటిల్ వివరించారు.

మైసూరు రాష్ట్రంలోకల్లా బెంగుళూరు లోనే ఎక్కువమందికి ఈ వ్యాధి సోకిందని, అదృష్టవశాత్తు మృతుల సంఖ్య రెంటితోనే నిలిచిపోయిందని అన్నారు.

వ్యాధి నివారణకు తీసుకొనబడిన ఏర్పాటులను వివరిస్తూ, వైద్యుల గోష్ఠిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఆ గోష్ఠిలో వ్యాధి నివారణ మార్గాలు చర్చించబడిన వన్నారు.

యాంటి బయాటెక్స్, ఇతర మందులు 29,000 రూపాయల ఖరీదుగల వాటిని ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ నిలవచేసి వుంచినారని మంత్రి అన్నారు.

బెంగుళూరులో శీతజ్వరం ప్రారంభమైనప్పటినుంచి గత ఆదివారంనాడు ఈ వ్యాధి తగిలినంత ఎక్కువమందికి ఇంతవరకు ఏ ఒక్క రోజూనా సోకలేదు. ఆ రోజున 2,159 మందికి ఈ వ్యాధి సోకింది.

చైనా విధానంపై మావో సె-టుంగ్ ప్రసంగం

తూర్పు యూరోప్‌లో కమ్యూనిస్టు దేశాల హర్షం

లండన్, జూన్ 22—"నూరు పుష్పాలను వికసించనివ్వాలి. నూరు భావాలను ప్రభవించనీయాలి" అంటూ చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మావో-సె-టుంగు చైనా ప్రభుత్వ విధానంపై చేసిన ఉపన్యాసంపట్ల తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు రాజ్యాలు హర్షం వెలిబుచ్చాయి.

గత ఫిబ్రవరిలో చెప్పబడి, క్రిందటివారంలో ప్రచురించబడిన ఈ ప్రసంగానికి పోలెండ్, యూగోస్లావియా, హంగరీ, చెకోస్లావేకియా, తూర్పు జర్మనీలలో విస్తృత ప్రచారం ఇవ్వబడింది.

వార్సాలో పోలిష్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ట్రిబ్యునాలుడా" మావో ప్రసంగాన్ని పూర్తిగా ప్రచురిస్తూ 1956 లో మాస్కో కాంగ్రెస్‌కు పిమ్మట గత కొంది సంవత్సరాల సమస్యలు, అనుభవం ప్రాతిపదికగా సోషలిసు సిద్ధాంతాలను అభివృద్ధి చెయ్యడానికి ఈ ప్రసంగవ్వే తీవ్ర ప్రయత్నంగా పేర్కొనవచ్చునని వ్రాసింది.

మావో ప్రసంగం హంగరియన్ కమ్యూనిస్టులకు అమూల్యమైనదని హంగరియన్ కమ్యూనిస్టు పత్రిక 'నెప్సజాబాద్‌సాగ' వ్రాసింది.

బుడాపెస్ట్ పత్రికలన్నీ మావో ప్రసంగం పూర్తి పాఠాన్ని ప్రకటించాయి.

యుగోస్లావ్ కమ్యూనిస్టు పత్రిక 'బోర్బా' మావో ప్రసంగం యుగోస్లావియాలో ఎంతో ఉత్సాహం కలిగించిందని అన్నది.

ఒరిస్సాలో బియ్యం సప్లయి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

భువనేశ్వర్, జూన్ 22—ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, ఒరిస్సాలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రం నుంచి తిండి గింజల ఎగుమతిమీద కంట్రోలు వుండడం అవసరమేనని అన్నారు.

రాష్ట్రంలో మిగులు బియ్యం వున్నమాట నిస్సందేహమని, అయితే పొరుగున వున్న ధనిక రాష్ట్రాలు హెచ్చు ధరలు ఆశచూపి, రాష్ట్రం నుంచి బియ్యాన్ని తీసికొనిపోతున్నవని, ఆ దృష్ట్యా కంట్రోలు అవసరమౌతున్నదన్నారు. రాష్ట్రంలో వాడకందార్లకు బియ్యం సప్లయి అవుతున్న ధరకు, రాష్ట్రం నుంచి ఎగుమతి కాగల బియ్యానికి మధ్య కొంత సమన్వయాన్ని సాధించడం అవసరం కాగలదన్నారు. ఇందులోనే రైతులకు కూడా తగిన ధర గిట్టింపు చేయవలసివుంటుందన్నారు కూడా.

బియ్యం ఎగుమతికి ఆంక్షలు విధించిన తరువాత, రైలు స్టేషనులు వున్న కేంద్రాలలో ప్రస్తుతం 70 వేల టన్నుల బియ్యం నిల్వలో కలవన్నారు. ఈ నిల్వలను ఇండియా ప్రభుత్వం తీసుకోగలదని, అయితే ధర నిర్ణయం యింకా జరగలేదని, ఈ సందర్భంలోనే కేంద్ర మంత్రి శ్రీ జెయిన్ కటక్‌కు వస్తున్నారని తెలియజేశారు.

సబ్సిడీ మీద బియ్యం అమ్మించరాదని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. లాభం—నష్టం లేని పద్ధతిని బియ్యం అమ్మకాలు జరిపించాలని ప్రభుత్వం కోరుతున్నదని. బియ్యం ధరను మాత్రం రూపాయికి రెండుంబావు శేర్లుగా స్థిరపరచాలన్నది ప్రభుత్వం అభిప్రాయంగా కలదన్నారు.

సప్లయిశాఖ పద్దుపై బడ్జెట్టు చర్చను ప్రారంభిస్తూ, సప్లయి మంత్రి శ్రీ నీలమణిరౌత్‌రాయ్ ముందుగా ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఆహార పరిస్థితి మొత్తం మీద సంతృప్తికరంగానే వుండన్నారు. ఈ ఏడాది రెండు లక్షల టన్నులు మిగులు వుండగలవని, అందులో మార్చి నాటికి 95 వేల టన్నులు ఎగుమతి జరిగినట్టు అంచనాలవల్ల తెలుస్తున్నది.

దేశంలో తయారైన మరమగ్గాలు

ఒక నెలలోగా వాడితీరాలని బట్టల మిల్లుల యజమానులకు శ్రీ సంజప్ప హెచ్చరిక

అహమదాబాద్, జూన్ 22—ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైల్ కమిషనర్ శ్రీ నంజప్ప నేడిక్కడ తనవద్దకు రాయబారం వచ్చిన బట్టలమిల్లుల ప్రతినిధులతో ముచ్చటించిన సందర్భంలో మరమగ్గాలను స్థాపించుకొనడానికి అనుమతించబడిన బట్టల మిల్లులు వచ్చే జూలై 17వ తేదీలోపుగా దేశంలో దొరికిన మరమగ్గాలను స్థాపించుకొనకపోతే లైసెన్సులు రద్దు చేయబడుతాయని హెచ్చరించాడు.

శ్రీ సంజప్ప నేడు 20 బట్టల మిల్లుల ప్రతినిధులతో మరమగ్గాల స్థాపనకు సంబంధించిన చిక్కులను గురించి చర్చించాడు.

విదేశాలనుంచి మరమగ్గాలు దిగుమతి చేసుకొనే ముందు దేశంలో తయారయిన 24 మరమగ్గాలను స్థాపించుకోవాలని కేంద్ర ప్రభుత్వం విధించిన షరతు మిల్లుల ప్రయోజనాలకు నష్టకరమని, దేశంలో తయారయిన మరమగ్గాలు విదేశ మరమగ్గాలకు దీటురావడంలేదని మిల్లుల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఈ ఆరోపణను శ్రీ సంజప్ప నిరాకరించి, ఇండియా మరమగ్గాలకు ఇండియా పుత్పత్తిదారులే గ్యారంటీలను అంగీకరించాలని సలహా యిచ్చాడట.

బౌద్ధం స్వీకరించిన షెడ్యూల్ తరగతులు

పూనా, జూన్ 23—షెడ్యూల్ తరగతుల వారు, బౌద్ధమతాన్ని స్వీకరించిన వెంటనే, రాజ్యాంగరీత్యావారు ప్రత్యేకంగా పొందుతున్న అన్ని హక్కులను అవకాశాలను, ప్రయోజనాలను పూర్తిగా కోల్పోగలరని ఇండియా ప్రభుత్వానికి గల అభిప్రాయాన్ని హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎ. వి. పాయ్, అఖిల భారత షెడ్యూల్ తరగతుల ఫెడరేషన్ మహారాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ బి. కె. గయక్వాడ్‌కు వ్రాసిన లేఖలో వివరించారు. ఈ సందర్భంలోనే శ్రీ గయక్వాడ్‌కు 28వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్న సందర్భంలో, హోంశాఖ నుంచి ఈ లేఖ ఆయనకు వెళ్ళిందట.

పండిట్ నెహ్రూకు నార్వే యువరాజు విందు

ఓస్లో, జూన్ 21—భారత ప్రధాని పండిట్ నెహ్రూ గౌరవార్థం నేడు నార్వే యువరాజు విందు చేశారు. ఈ విందులో పండిట్ నెహ్రూ మిత్రరాజ్యసమితి మాజీ సెక్రటరీ—జనరల్ శ్రీ ట్రిగ్విలీని కలిసికొన్నారు. విందు తర్వాత ప్రెస్ ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసుకొనే నిమిత్తం పండిట్ నెహ్రూను, నార్వే యువరాజును, రాజ కుటుంబం వారిని పది నిముషాల పాటు కదలనివ్వలేదు.

రకరకాల పోజులకోసం కెమెరామన్ బలవంత పెడుతుండగా పండిట్ నెహ్రూ కొంత చికాకుపడడం చూచి, నార్వే యువరాజు "అందంగా నవ్వు మొహం పెట్టవలసిందని" పండిట్ నెహ్రూను కోరారు. ఆయన అలాగే నవ్వారు.

ఇండియా రాయబారి విందు

ఓస్లో, జూన్ 21—ఓస్లోలోని ఇండియా రాయబారి పండిట్ నెహ్రూ గౌరవార్థం నేటి రాత్రి విందుచేశారు.

దాదాపు 250 మంది అతిథులు హాజరైనారు. నార్వే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్, నార్వే మంత్రులు, అమెరికా రాయబారి, సోవియట్ రాయబారి, ఇతర దేశాల రాయబారులు, ఓస్లోలోని భారతీయులు వీరిలో వున్నారు.

రేపటితో నార్వేలో పండిట్ నెహ్రూ పర్యటన సమాప్తమౌతుంది. పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తారు. ఆయన మధ్యాహ్నం ఓస్లోనుంచి బయలుదేరి స్టాక్‌హోమ్ వెళ్తారు. అక్కడితో స్కాండినేవియన్ దేశాలలో ఆయన పర్యటన పరిసమాప్తమౌతుంది. ఆటు తర్వాత ఆయన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం లండన్ వెళ్తారు.

స్టాక్‌హోమ్‌లో నెహ్రూ కార్యక్రమం

స్టాక్‌హోమ్, జూన్ 21—భారత ప్రధాని పండిట్ నెహ్రూ స్వీడన్‌లో మూడు రోజుల పాటు పర్యటన చేసేనిమిత్తం రేపు మధ్యాహ్నం ఓస్లోనుంచి ఇక్కడకు వస్తారు.

విమానాశ్రయంనుంచి ఆయన ఇండియా రాయబారి కార్యాలయానికి వెళ్తారు. అక్కడ కొంచెంసేపు వున్న తరువాత పండిట్ నెహ్రూ హెలికాప్టర్‌లో స్టాక్‌హోమ్‌కు దక్షిణాన 150 కిలోమీటర్ల దూరంలో గల స్వీడిష్ ప్రధాని గృహానికి వెళ్తారు. అక్కడ స్వీడిష్ ప్రధాని పండిట్ నెహ్రూ గౌరవార్థం విందు చేస్తారు. ఆ రాత్రి ఆయన అక్కడ వుండి, ఆదివారం నాటి ఉదయం స్టాక్‌హోమ్‌కు రోడ్డు మార్గం మీదుగా వస్తారు.

మార్గ మధ్యంలో ఆయన ఒక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తారు.

సాయంత్రంపూట సిటీ హాల్‌లో ఆయనకు పౌర సన్మానం జరుగుతుంది. టౌన్‌హాల్‌నుంచి ఆయన విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్తారు. అక్కడ స్వీడిష్ మంత్రివర్గం ఆయన గౌరవార్థం విందు చేస్తుంది. విందు తర్వాత అందరు కలిసి ఒక జానపద గాన ప్రదర్శనానికి హాజరవుతారు. విదేశాంగ శాఖ కార్యాలయంలో ఇట్టి కార్యక్రమం జరగడం ఇదే మొదలు.

సోమవారం ఉదయం పండిట్ నెహ్రూ స్టాక్‌హోమ్ వద్ద గల మూడు ఫ్యాక్టరీలను సందర్శిస్తారు. తర్వాత స్టాక్‌హోమ్ నిర్మించబడిన దీవులగుండా బోటులో ప్రయాణం చేస్తారు. స్టాక్‌హోమ్ శివార్లలో గల ఒక పార్కులో పండిట్ నెహ్రూ గౌరవార్థం స్వీడిష్ ఎగుమతుల సంఘం వారు విందు చేస్తారు.

సోమవారం మధ్యాహ్నం ఇండియా రాయబారి కార్యాలయంచేసేవిందుకు హాజరవుతారు. తర్వాత ఆయన స్టాక్‌హోమ్‌నుంచి 20 మైళ్ల దూరాన గల సాల్ట్స్‌జోబేడెన్ వెళ్తారు. అక్కడ ఆయన స్వీడిష్—ఇండియన్ సొసైటీ వారు, ఇంటర్నేషనల్ క్లబ్ వారు చేసే విందుకు హాజరవుతారు.

మంగళవారం ఉదయం స్టాక్‌హోమ్‌కు వెలుపల 12 కిలోమీటర్ల దూరంలో వున్న వాయిర్లింగ్‌బీని సందర్శిస్తారు. అక్కడనుంచి విమానాశ్రయానికి వెళ్లి, విమానంలో దక్షిణ స్వీడన్‌లోని మాల్మోకు వెళ్తారు. అక్కడ స్వీడన్ రాజు గెస్టావ్ ఎడాల్ఫ్‌తో కలిసి ఆయన విందు ఆరగిస్తారు. ఆ విందు తర్వాత పండిట్ నెహ్రూ లండన్‌కు విమానంలో వెళ్తారు.

స్టాక్‌హోమ్‌కు నెహ్రూ ఆగమనం

స్టాక్‌హోమ్, జూన్ 22—ప్రధాని నెహ్రూ ఓస్లోనుంచి నేడు తన సొంత విమానంలో ఇక్కడకు వచ్చారు. ఆయన స్వీడన్‌లో నాలుగు రోజుల పాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో భారత ప్రధానికి స్వీడిష్ ప్రధాని శ్రీ టాగే ఎర్లాండర్, విదేశాంగ మంత్రి శ్రీ ఈస్టెన్ ఆన్డెన్, ఇండియాలోని స్వీడిష్ రాయబారి మిసెస్ అల్వా మిర్డల్, స్టాక్‌హోంలోని ఇండియా రాయబారి శ్రీ చోప్రా స్వాగత మిచ్చారు.

పత్రికా విలేకరిపై పోలీసుల దౌర్జన్యం

చండీఘర్ జర్నలిస్టుల నిరసన

చండీఘర్, జూన్ 21—చండీఘర్ పత్రికా విలేకరులు నేడు సమావేశమై గడచిన బుధవారం ఆర్య సమాజంవారి హిందీ సత్యాగ్రహం సందర్భంగా పంజాబ్ పోలీసులు తమతోటి జర్నలిస్టులనుతొలగి కొట్టినందుకు నిరసన తెలుపుతూ తీర్మానించారు.

ఈ దౌర్జన్యం చేసిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలనీ, ఇలాంటి ఘటన జరగకుండా తగు కట్టుదిట్టాలు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ విషయమై తగు చర్య తీసుకోవలసిందిగా ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ను కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సమర్థమైన స్థానిక స్వపరిపాలన

దేశాభ్యుదయానికి ఆధారమని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, జూన్ 22—వివిధ స్థానిక సంస్థలు పని చెయ్యడంపైనే మొత్తం దేశాభ్యుదయం ఆధారపడగలదని స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నిన్న రాత్రి ప్రకటించారు.

స్థానిక స్వపరిపాలనా శిక్షణ సంస్థలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఇలా అన్నారు:

పంచాయతీలనుంచి మునిసిపల్ కార్పొరేషన్ల వరకు స్థానిక సంస్థలన్నీ ప్రజా సంక్షేమానికి సంబంధించినవే. ఆదర్శప్రాయంగా వ్యవహరించడం ద్వారా ఇవి దేశంలోని తక్కిన పరిపాలనా సంస్థలకు నమూనాలు కాగలవు.

విద్యార్థులకు సిద్ధాంత సంబంధమైన శిక్షణ గరిపితే చాలదు. మునిసిపల్ సర్వీసుకు సంబంధించిన వివిధ రంగాలలో ప్రాక్టికల్ ట్రెయినింగ్ వారికి ఇవ్వాలి. ప్రజల మనస్తత్వం గ్రహించి వారికి తగు సౌకర్యాలు కల్పించడమే తమ కర్తవ్యమని విద్యార్థులు గ్రహించాలి.

"విద్యార్థులు చిత్తశుద్ధితోను, నిజాయితీగాను పనిచేసి, ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలి. పంచాయితీలవంటి కొన్ని స్థానిక సంస్థలలో కక్షలు వుండడం సహజం—అట్టి పరిస్థితులలో సిబ్బంది మరింత జాగరూకతతో వుండాలి. నిజాయితీగాను, నిష్పక్షికంగాను, సమర్థంగాను పని చెయ్యాలి. పంచాయతీ సభ్యులలో ఏ ఒక వర్గంవారి నిందలకు వారు గురి కాకూడదు.

"ఎన్నుకోబడే సభ్యులకు, సిబ్బందికి మధ్య పూర్తిగా సామరస్యం కుదరడం చాలా అవసరం. ఉభయులు కూడా, ఒకరి వ్యవహారాలలో ఒకరు జోక్యం చేసుకోకుండా వుంటే స్థానిక సంస్థలు బాగా పని చేస్తాయి."

ప్రారంభంలో హైదరాబాద్ మాజీ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే మాట్లాడుతూ, పాత శాసనాలను సవరించడంవల్ల కాని, కొత్త శాసనాలను నిర్మించడంవల్లకాని ప్రయోజనంలేదని, స్థానిక సంస్థల పరిపాలనా సిబ్బందికి, ఎన్నుకోబడే సభ్యులకు సామరస్యం యేర్పడడమే ముఖ్యమని, మునిసిపల్ సర్వీసుకు సంబంధించిన ప్రతి శాఖనుగురించి సిబ్బందికి క్షుణ్ణంగా తెలిసివుండాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నుకోబడేవారు నిబంధనలు, తీర్మానాలు చేసిన తర్వాత, వాటి అమలులో ఇక జోక్యం చేసుకోరాదని ఆయన అన్నారు.

అనంతరం స్థానిక స్వపరిపాలన శాఖ డైరెక్టర్—జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డిగారు ఇలా మాట్లాడారు:

"తగినంతగా జీత భత్యాలు లేకపోయినా మునిసిపల్ సిబ్బంది చిర కాలంగా చేసిన సేవ ప్రశంసనీయం. ఎక్కువ జీత భత్యాల కోసం స్థానిక సంస్థల సిబ్బంది చేసికొన్న విజ్ఞప్తులు ఇటీవల మా[illegible]ంచబడుతూ వచ్చాయి."

"ఈ సంస్థలో శిక్షణ పొంది డిప్లొమాల తీసికొనే విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రెయినింగ్ కూడా ఇవ్వాలి."

(1వ పేజీ తరువాయి)

ఫలితంగాను, ప్రస్తుతం లండన్ ఆయుధ విసర్జన సంభాషణలలో అమెరికాకు, రష్యాకు మధ్య సామరస్యం కుదరడానికి ప్రబలంగా వాన వస్తున్న అవకాశాలు భగ్నం కాబోవనే తాను ఆశిస్తున్నానని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అమెరికాపై రష్యా ఆరోపణ

లండన్, జూన్ 22—మిత్రరాజ్యసమితి పేతాకం క్రింద హంగరీలో జోక్యం కలిగించుకొనే ఉద్దేశంతోనే ఆ విషయమై అమెరికా పెద్ద తుఫాను బయలుదేరదియ్యడానికి ప్రయత్నిస్తున్నదని నేడు మాస్కో రేడియో ఆరోపించింది.

సోవియట్ కృషి ఫలితంగా అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గిపోతున్నందున అమెరికా ప్రభుత్వ వర్గాలవారు చాలా ఇరుకులో పడ్డారని, అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిషేధించబడాలని సైనిక మిత్రత్వ సంధులు రద్దు చెయ్యబడాలని, కమ్యూనిస్టు చైనాతో వాణిజ్యం విస్తృతం చేయబడాలని ప్రపంచ వ్యాప్తంగా బయలుదేరిన ప్రజోద్యమాన్ని చూసి వారు భయపడుతున్నారనీ, అందుచేతనే ఇప్పుడు హంగరీని సాకుగా తీసుకొని రష్యాకు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించారనీ మాస్కో రేడియో పేర్కొన్నది కూడా.

సమితిలో చర్చ ఏర్పాటుకు ప్రయత్నాలు

న్యూయార్క్, జూన్ 22—సోవియట్ యూనియన్ పైన, హంగరియన్ ప్రభుత్వం పైన నిన్న మోపిన నిందారోపణలను కొనసాగించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడానికి, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు సమితిలో హంగరీపై తీర్మానాన్ని తమతో కలిసి ప్రవేశపెట్టిన తక్కిన 21 దేశాలను ఆహ్వానించి వచ్చే బుధవారం నాటికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాయి.

హంగరీపై సమితి విచారణ సంఘం సమర్పించిన నివేదికపై చర్చ జరపడానికి సమితిలో సభ్యత్వం గల మొత్తం 81 దేశాలతోను కూడిన జనరల్ అసెంబ్లీ తిరిగి సమావేశపరచబడితే తాము మిక్కిలి సంతోషించగలమని అమెరికన్ ప్రతినిధి వర్గంవారు అన్నారు.

"అబద్ధాల పుట్ట": హంగరీ ప్రభుత్వం విమర్శ

బుడాపెస్ట్, జూన్ 21—హంగరీపై సమితి విచారణ సంఘం సమర్పించిన నివేదిక "అబద్ధాల పుట్ట" గా వున్నదనీ, అది రాజకీయపు జూదరులు, తే. డి. లు, దేశ ద్రోహులైన శరణార్థులు ఇచ్చిన సాక్ష్యాలను ఆధారంగా చేసుకొని తయారుచేయబడిందని హంగరియన్ ప్రభుత్వం నేడు నిశితంగా విమర్శించింది.

సమితి విచారణ సంఘం ఈ నివేదికను తయారు చేయడం తన ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడమే ఏని హంగరీ పరిగణిస్తున్నదనీ, అసలు నివేదికను రూపొందించే అధికారం ఆ సంఘానికి కలదని హంగరీ ఎన్నడూ గుర్తించబోదనీ హంగరియన్ విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

నాజర్ హంగరీ ప్రయాణం

వియన్నా, జూన్ 21—ప్రెసిడెంట్ నాజర్ త్వరలోనే హంగరీకి రాగలడని బుడాపెస్ట్‌లోని ఈజిప్షియన్ రాయబారి మొన్న ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

అంతర్జాతీయ పరిస్థితి ఎక్కువడడంతోనే ఆయన రాగలడని ఈ రాయబారి వివరించాడు.

షెడ్యూల్ తరగతి అభ్యర్థులకు ఉద్యోగాలు

ఉద్యోగ సాధక కార్యాలయాల కృషి

న్యూఢిల్లీ, జూన్ 21—షెడ్యూల్డు తరగతి, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులకూ, నిర్వాసితులైన అభ్యర్థులకూ దేశంలోని ఉద్యోగ సాధక కార్యాలయాలు 1957 ఏప్రిల్ నెలలో ఎక్కువగా ఉద్యోగాలను సాధించిపెట్టాయి.

సమీక్షా కాలంలో యీ కార్యాలయాలలో ఉద్యోగాలను కోరుతూ 15,969 మంది షెడ్యూల్డు తరగతి అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోగా 2,389 మంది షెడ్యూలు తరగతి అభ్యర్థులకు ఉద్యోగాలు దొరికాయి. ఈ కార్యాలయాలలో తమ పేర్లను నమోదు చేసుకున్నవారి సంఖ్య ఏప్రిల్ నెలాఖరుకు 75,747 ఉంది. మార్చి నెలాఖరునాటికి యీ సంఖ్య 76,377.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి కార్యాలయాల ద్వారా మార్చి నెలలో ఉద్యోగాలు సాధించుకున్నవారి సంఖ్య 475 కాగా, ఏప్రిల్ నెలలో ఆ సంఖ్య 548 కి పెరిగింది.

ఏప్రిల్ నెలలో యీ కార్యాలయంలో నిరాశ్రయులైన 4,330 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోగా, వారిలో 683 మందికి ఉద్యోగాలు దొరికాయి. సమీక్షా కాలంలో 5,021 మంది మాజీ సైనికులు ఉద్యోగాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోగా, వారిలో 877 మందికి ఉద్యోగాలు లభించాయి.

శాస్త్రవేత్తల విదేశ యాత్రలు

ప్రభుత్వ ధన సహాయం

న్యూఢిల్లీ, జూన్ 22—ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తలు విదేశాలక వెళ్లి పరిశోధన సంస్థలను, ప్రయోగ కేంద్రాలను దర్శించడానికి, సమావేశాలలో పాల్గొనడానికి తోడ్పడే నిమిత్తం భారత ప్రభుత్వ ధన సహాయ పథకం క్రింద 1957—58 వ సంవత్సరానికి ఈ క్రింది ఆర్గురు శాస్త్రవేత్తలకు ఒక్కొక్కరికి 2,500 రూపాయలు గ్రాంటును యివ్వడానికి నిర్ణయించినదని కేంద్ర విద్యా వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ నేడు పత్రికా ప్రకటన చేసింది.

శాస్త్రవేత్తల పేర్లు: డాక్టర్ బి. డి. నాగ చౌదరి (కలకత్తా విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రి (ఢిల్లీ విశ్వవిద్యాలయం), డాక్టర్ విశ్వనాథ్ (పంజాబ్ విశ్వవిద్యాలయం), శ్రీ దినేష్‌మోహన్ (కేంద్ర భవన పరిశోధన సంస్థ, రూర్కి), డాక్టర్ ప్రేమనాథ్‌వాహి (ఆగ్రా విశ్వవిద్యాలయం).

తోళ్ల పరిశ్రమ

సాంకేతిక సహాయాల గురించి 'ఇకేఫ్' సమావేశంలో చర్చ

మద్రాసు, జూన్ 21—సమితికి చెందిన ఆసియా దేశాల ఆర్థిక సంస్థ (ఇకేఫ్) సమావేశంలో ఈనాటి తోళ్లను పదును చేయడానికి కొత్త విధానాలను ప్రథమంగా గ్రామాలలో ఎలా ప్రవేశపెట్టాలి అన్న విషయం చర్చించారు.

ప్రస్తుత సమావేశం లఘు పరిశ్రమాభివృద్ధికి చెందిన విషయాలను, ముఖ్యంగా తోళ్ల పరిశ్రమ గురించి పరిశీలిస్తోంది.

గ్రామాలలో తోళ్లు తయారుచేసే వారికి తోళ్లు పదును చేయడంలో కొత్త విధానాలు నేర్పించాలనీ, ఈ విధానాలు ఇప్పుడున్న వారు అనుసరిస్తూ వస్తున్న వాటికంటె ప్రయోజనకరమైనవని వారికి నచ్చచెప్పాలనీ, ఇందుకోసం శిక్షణ దళాలను అవసరం పరికరాలతో ఆయా గ్రామాలకు పంపించి గ్రామీణులకు ప్రత్యక్షంగా ఈ విధానాలను అమలులో పెట్టడం నేర్పించాలని యీ విషయంలో ప్రభుత్వం కూడా శ్రద్ధ వహించాలని ఈ చర్చలలో చెప్పబడింది.

దేశాలు సహాయం కావలసి వస్తే వారి వారి ప్రభుత్వాల ద్వారా సమితిని అభ్యర్థించవచ్చునని సూచన చేయబడింది.

సమితికి చెందిన నిపుణ సంఘాల ప్రతినిధులు లఘు పరిశ్రమలకు వారి సంఘాలు అందిచేస్తున్న సాంకేతిక సహాయాన్ని గురించి చెప్పారు.

నిన్నటి మధ్యాహ్నం 'ఇకేఫ్' కార్యవర్గ సంఘం వారు తోళ్లపై చిన్న వైద్యశాల లాటిది ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మద్రాసు వర్తకులూ, పరిశ్రమకు చెందినవారూ ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఇక్కడ వైద్యులకు, రోగులు తమ తమ రోగ లక్షణాలు చెప్పుకుని సలహాలు తీసుకున్నట్లే, తోళ్ల వర్తకులు, ఉత్పత్తిదారులూ తాము తయారుచేసే సరకుల నమూనాలు ఈ సంఘం నిపుణులకు చూపించి, తమ తమ సమస్యలు వారితో చెప్పుకుని సలహాలు పొందారు.

ఆయా దేశాల తోళ్ల సరకుల నమూనాల ప్రదర్శనంలో భారతదేశపు నమూనాలు చూసి నిపుణ సంఘం భారతదేశంలో దూడ చర్మాలు ఉత్తమ తరగతికి చెందినవి అన్నారు. (ఈ చర్మాలు పదును చేసిన తరువాత అతి మెత్తగానూ నాజుగ్గానూ వుంటాయి.) తూర్పు ఇండియా తోళ్ల—పదును సంస్థలోని పని ఉత్తమంగా ఉందని ప్రశంసించారు.

'ఇకేఫ్' కార్యవర్గం సంఘం, సమావేశ సందర్భంలో మద్రాసులోని తోళ్ల పరిశ్రమకు చెందిన ఎస్టేట్లను సందర్శించారు.

ఈజిప్ట్, సిరియాలకు తిరిగి రష్యా ఆయుధాలు

ఇజ్రాయలీ అధికారి విమర్శ

టెల్అవివ్ (ఇజ్రాయల్), జూన్ 21— ఈజిప్ట్, సిరియాలకు సోవియెట్ ఆయుధాల రవాణా తిరిగి పెద్ద పెట్టున ప్రారంభమైనట్లు ఇజ్రాయిల్ రక్షణశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ షిమన్ పెరేస్ నేటిరాత్రి యిక్కడ అన్నాడు.

శ్రీ పెరేస్ ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ సోవియెట్ యూనియన్ యిటీవల ఈ రెండు అరబ్ రాజ్యాలకు రవాణా చేసిన యుద్ధ సామగ్రిలో జలాంతర్గాములేగాక వేగంగా ప్రయాణించెయ్యగల టార్పెడో నావలు, జెట్ ఫైటర్ విమానాలు కూడా వున్నవని అన్నాడు. జెట్ విమానాల వైమానికులకు ఈజిప్ట్‌కు వెలుపల శిక్షణ యివ్వబడుతున్నదనీ, మూడు మూడు నెలల క్రితం జరిగిన పెద్ద ఆయుధాల బేరం ఫలంగానే రష్యా ఈజిప్ట్‌కు జలాంతర్గాములను అందజేసిందనీ శ్రీ పెరేస్ అన్నాడు.

ఐక్యరాజ్యసమితి నిషేధాజ్ఞను పురస్కరించుకొని ఇజ్రాయిల్‌కు కొన్ని తరహా ఆయుధాల సరఫరాకు బ్రిటన్ నిరాకరించి వున్న సమయంలో పశ్చిమ ఆసియాకు ఆయుధాల రవాణాను నిషేధించాలన్న సమితి తీర్మానాలకు భిన్నంగా రష్యా ఆయుధాల సరఫరా పశ్చిమ ఆసియాలో ప్రస్తుతం శాంతి స్థాపనకు జరిగే ప్రయత్నాలకు ప్రమాదం తెచ్చిపెడుతున్నదని కూడా ఈయన అన్నాడు.

లావోస్‌లో కొత్త మంత్రివర్గం: ఫౌమీసననికోన్‌కు రాజు ఆదేశం

వియాంటియేన్ (లావోస్), జూన్ 21— లావోస్‌రాజు సిసవాంగ్‌వాంగ్ అటు వారాలుగా దేశంలో రాజకీయంగా ఏర్పడివున్న విషమ స్థితిని తొలగించే నిమిత్తం కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా శ్రీ ఫౌమీసననికోన్‌ను కోరాడు.

ఫ్రాన్సు, ఉత్తరాఫ్రికాల యూనియన్

అల్జీరియా సమస్యా పరిష్కారానికి మార్గమని బోర్గీబా సూచన

పారిస్, జూన్ 21— అల్జీరియా సమస్యా పరిష్కారానికి ఫ్రాన్సు– ఉత్తరాఫ్రికాల యూనియన్‌ను రూపొందించడమే ఉత్తమ మార్గమని టునిసియన్ ప్రధాని హబీబ్ బోర్గీబా నిన్న ఒక పత్రికతో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ఫ్రెంచి వారపత్రిక "ఎక్స్‌ప్రెస్"తో నిన్న జరిపిన ఇంటర్వ్యూలో మూడు ఉత్తరాఫ్రికా దేశాల (మొరాకో, టునిసియా, అల్జీరియా) మధ్య సహకారం పెంపొందడానికి, మొరాకో, టునిసియాలతో పాటు అల్జీరియాకు కూడా సమాన స్వాతంత్ర్య ప్రతిపత్తి లభించడానికి వీలుగా ఒక కొత్త ఏర్పాటును చెయ్యడమే అల్జీరియా సమస్యా పరిష్కారానికి ఉత్తమ మార్గమైనట్లు తాను తలపోస్తున్నానని శ్రీ బోర్గీబా అన్నాడు.

"ఫ్రాన్సు ఉత్తరాఫ్రికాల యూనియన్‌ను రూపొందించడంవల్ల ఫ్రాన్సు అల్జీరియాలోని తన వలసలను కోల్పోయినప్పటికీ, మూడు దేశాల ప్రజల సహకారాన్ని పొందగలదు. అల్జీరియా కూడా టునిసియా, మొరాకోల వలెనే స్వతంత్రరాజ్య ప్రతిపత్తిని పొందిన సంతృప్తి నందగలదు. మనం చెయ్యగలిగిన దిదే" అని కూడా శ్రీ బోర్గీబా పేర్కొన్నాడు. (యు. పి. ఐ.)

జోర్డాన్ రాజు ఇరాక్ సందర్శన

బాగ్దాద్, జూన్ 21—జోర్డాన్ రాజు హుస్సేన్ మూడు రోజులపాటు ఇరాక్‌ను అధికార పూర్వకంగా సందర్శించే అభిప్రాయంతో రేపు మధ్యాహ్నానికి యిక్కడకు రాగలడని నేటి రాత్రి ఇక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

ఇటీవల బ్రిటన్ చేస్తూ వచ్చిన 1,20,00,000 పౌనుల సహాయం స్థానే సవూదీ అరేబియాతో పాటు ఇరాక్ కూడా ఆ సహాయం చెయ్యడానికి గల అవకాశాలను గురించి హుస్సేన్ రాజు చర్చించవచ్చునుకొంటున్నారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సభ్యులు

13 మంది ఎన్నిక చెల్లనేరదని దరఖాస్తులు

కలకత్తా, జూన్ 22—పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్, ప్రజా–సోషలిస్టు నాయకుడు డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోషులు సమేతంగా మొత్తం 13 మంది పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సభకు ఎన్నిక చెల్లనేరదని సవాలు చేస్తూ ఎలెక్షన్ కమిషన్ వాదులు నేడు దరఖాస్తులు దాఖలు చేయబడినవి.

ఈ కమిషన్ చెయిర్మన్ శ్రీ యం. సి. సెల్వాడ్ ఉదకమండలంలో శనివారంనాడు మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరుకు కమిషన్ కార్యక్రమం పూర్తికాగలదని, జనవరి ప్రారంభంతో కమిషన్ నివేదికను ప్రజలలోనికి పంపగలదని అన్నారు.

అవామీ లీగ్‌నుంచి రాజీనామా

పబ్నా జిల్లానుంచి పెద్ద ఎత్తున

ఢాకా, జూన్ 21—20మంది తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ కౌన్సిల్ సభ్యులు నేడు చేసిన సంయుక్త ప్రకటనలో అవామీలీగ్ కౌన్సిల్ గడచిన వారం అనుసరించిన విధానాన్ని విమర్శించారు

పార్లమెంటరీ బోర్డు నిర్మాణంలో అధ్యక్షుడు మౌలానా భషానీ అభిప్రాయాన్ని అవామీలీగ్ నిరాకరించడంతో గవర్నమెంట్ లీగ్‌గామారి పోయిందని, అవామీలీగ్ మౌలానా వాంఛితాలను నిరాకరించి, సంస్థ సిద్ధాంతాలనుగాలికి వదలి, ప్రజాస్వామ్య లక్షణాన్నే కాలదన్నిందనివారు విమర్శించారు.

సంయుక్త ప్రకటనలో సంతకాలు చేసిన వారందరూ సిల్హట్ జిల్లా వారు. వీరిలో సిల్హట్‌జిల్లా అవామీలీగ్ ఉపాధ్యక్షుడు మౌలానా సాదికుర్ రహమాన్, మరికొందరు ప్రముఖులు వున్నారు.

నూతన అఖిల పాకిస్తాన్ రాజకీయ పక్షం నిర్మాణం నిమిత్తం వచ్చేనెల మహాసభ జరపాలని మౌలానా భషానీ, నేషనల్ పార్టీ నాయకులు, పాకిస్తాన్ గణతంత్ర దళ నాయకులు నిర్ణయించింది మొదలు పబ్నా జిల్లానుండి పెద్ద ఎత్తున అవామీలీగ్‌నుంచి రాజీనామాలు జరిగాయి.

సిరియా ప్రభుత్వంపై అమెరికా కుట్రలు

—ఈజిప్షియన్ పత్రిక ఆరోపణ

కైరో, జూన్ 22— అమెరికన్ అధికారులు సిరియాలో ప్రస్తుతం అధికారానవున్న ప్రభుత్వాన్ని తొలగించడానికి, పెక్కుమంది సిరియన్ నాయకులను హత్య చేయించడానికి యోచిస్తున్నారని ఈజిప్షియన్ పత్రిక 'అల్‌షాబ్' నేడు ఆరోపించింది.

డమాస్కస్‌లోని అమెరికన్ రాయబారి కార్యాలయానికి చెందిన మిలిటరీ అధికారి ఈ కుట్రను జరుపుతున్నాడనీ, దీనికింద అప్పుడే కొన్ని లక్షల డాలర్లు ఖర్చుపెట్టబడినవనీ ఈ పత్రిక ఆరోపించింది:

ఆయుధాలు, సాయుధులైన ఏజంట్లు కూడా సిరియన్ సైన్యంలో అశాంతిని రేపే నిమిత్తం లెబనాన్ నుంచి రహస్యంగా రప్పించబడ్డారని "అల్ షాబ్" పత్రిక మొదటి పేజీలోనే ఒక వార్తను ప్రకటించింది.

ఈ కుట్రలో అమెరికాకు అరబ్ రాజ్యాలలోని అమెరికా పట్ల అభిమానం గల రాయబారి కార్యాలయాలు సహాయం చేస్తున్నవట.

చైనాతో వాణిజ్యంపై నిర్బంధాల సడలింపు: మరికొన్ని రాజ్యాల సంసిద్ధత

లండన్, జూన్ 21—పారిస్‌లోని 15 రాజ్యాల సలహా సంఘంలో పెక్కు రాజ్యాలు చైనాతో వాణిజ్యంపై నిర్బంధాలను బ్రిటన్ పద్ధతినే సడలించడానికి నిర్ణయించుకొన్నట్లు చైనా ఉపసంఘానికి అధికార పూర్వకంగా తెలియజేసినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నేటి రాత్రి వెల్లడించింది.

ఈ ఉపసంఘం ఇవ్వాళ కంట్రోల్‌వున్న వస్తు సామగ్రికి సంబంధించిన 'రెండవ జాబితా' కోటాలను గురించి చర్చిస్తూ వుంది.

న్యూఢిల్లీ, జూన్ 20—అంధులకు పాఠశాల విద్యానంతరం సాంకేతిక వృత్తి శిక్షణలో ఉన్నత విద్య నభ్యసించడానికి భారత ప్రభుత్వం స్కాలర్ షిప్పులు ఇస్తోంది. ఏండ్లు పైబడ్డ అంధ విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకోవచ్చునని కేంద్ర విద్య, విజ్ఞాన పరిశోధనా శాఖ అధికారరీత్యా తెలుపుతోంది.

జోర్డాన్‌కు ఇరాక్ సహాయం

హుస్సేన్, ఫైజాల్ రాజుల మధ్య చర్చలు ప్రారంభం

బాగ్దాద్, జూన్ 22—జోర్డాన్‌కు ఆర్థిక సహాయంపైన, యితర అరబ్ సమస్యలపైన ఇరాక్‌రాజు ఫైజాల్, జోర్డాన్‌రాజు హుస్సేన్‌లు, ఉభయదేశాల మంత్రులు నేటిరాత్రి యిక్కడ సంభాషణలను ప్రారంభించారని అధికారవర్గాలవారు అన్నారు.

హుస్సేన్‌రాజు, ఆయన పరివారం నేటిఉదయం బాగ్దాద్‌కు మూడురోజులపాటు అధికారరీత్యా సందర్శించే నిమిత్తం వచ్చారు.

జోర్డాన్ ప్రధాని ఇబ్రహీం హాషీం, ఆయన మంత్రులు నేటి ప్రథమ సమావేశంలో జోర్డాన్‌కు తన సరిక్రొత్త శ్రామిక, వ్యవసాయక ప్రాజెక్టుల నిర్వహణకు కావలసిన ఆర్థిక సహాయాన్ని గురించి చర్చించారు.

జోర్డాన్ ఆర్థిక ప్రాజెక్టుల నిర్వహణకు ఇరాక్ 16,25,000 స్టర్లింగ్ సహాయం చెయ్యడానికి వాగ్దానం చేసింది. ఈ సందర్భంలోనే తొలి వాయిదా క్రింద 2,50,000లస్టర్లింగ్ క్రిందటి వారంలో ఇచ్చింది.

బ్రిటిష్ సహాయం స్థానే వాగ్దానం చెయ్యబడిన 12,15,00,000 స్టర్లింగ్ సహాయం చెయ్యడానికి ఈజిప్ట్, సిరియాలు నిరాకరించే పక్షంలో సవూదీ అరేబియా ఇరాక్ నుంచే ఆ సహాయం పొందడానికిగల అవకాశాలను గురించి కూడా జోర్డాన్ రాయబారవర్గం చర్చించవచ్చునని తెలుస్తున్నది

తేయాకు పెరిగే ప్రాంతాలలోని నాగరికతను పరిశీలించడానికై ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న రష్యన్ శాస్త్రవేత్తల రాయబారవర్గం శుక్రవారంనాడు కూనూరు చేరింది.

మీరూ మరియు ఈ కొత్త ఎక్సైజు సుంకాలూ | వనస్పతి నూనెలు

1957-58 బడ్జెట్ ప్రకారం వనస్పతి నూనెలమీద పౌనుకు 2 న.పై. మాత్రమే యూనియన్ ఎక్సైజ్ సుంకం పెరిగింది.

ఘనీస్ చేతను, చిన్న ఉత్పత్తిదారుల చేతను తయారుచేయబడే వనస్పతి నూనెలు ఈ సుంకం నుంచి మినహాయింపబడ్డవనీ, అవి వెనుకటికంటె ధరలో హెచ్చులేదనీ కూడా మీరు తెలుసుకోవాలి.

పెద్ద మిల్లులు వాటి మొదటి 75 టన్నులు సుంకం లేకుండ అమ్ముకోడానికి అనుమతింపబడినవి.

క్రిందటి సంవత్సరం పట్టణ ప్రాంతాలలో వనస్పతి నూనెల ధరలు పౌనుకు 10 న.పై. నుంచి 20 న.పై. వరకు పెరిగినవి. ఫినేనల్ సౌకర్యాల దృష్ట్యాను, ఇదివరకే అమలులో వున్న హెచ్చు ధరల దృష్ట్యాను- మిల్లుల ఉత్పత్తి విషయంలో సుంకం పౌనుకు 2 న.పై. వంతున కొద్దిగా విధిస్తే, వ్యాపారస్తులు ఎందుకు సమ్మతింపరో అర్థం కావడం లేదు. ఏది యెట్లాగైనా, ఘనీ నూనెకు మాత్రం ఎక్కువ డబ్బు చెల్లింపవద్దు.

న్యాయమైనంతే చెల్లించండి
అది మీకూ దేశానికి
లాభసాటిగా వుంటుంది.

సెంట్రల్‌బోర్డు అఫ్ రెవెన్యూవారిచే ప్రకటింపబడింది.

DA-57/72

"జపాన్ కమ్యూనిస్టు రాజ్యంగా ఎన్నటికీ మారబోదు"

ప్రధాని కిషీ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 21— జపాన్ కమ్యూనిస్టు రాజ్యంగాగాని, తటస్థ రాజ్యంగా గాని ఎన్నటికీ మారబోదని జపాన్ ప్రధాని శ్రీ కిషీ నేడిక్కడ ప్రకటించాడు.

ఇక్కడ నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా అన్నాడు

"మేము సర్వదా స్వాతంత్ర్య ప్రియ ప్రపంచం పక్షానే వుంటాము స్వాతంత్ర్య ప్రియమైన మా జపాన్ భద్రత స్వాతంత్ర్య ప్రియ ప్రపంచం భద్రతపై ఆధారపడి వున్నదని మేము గుర్తిస్తున్నాము.

"వాషింగ్టన్‌కు నా రాకవల్ల సత్ప్రయోజనం చేకూరిందనీ,దీనితో జాపనీస్–అమెరికన్ సంబంధ బాంధవ్యాలలో ఒక నూతన శకం ప్రారంభమైందనీ నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను."

డల్లెస్‌తో సంభాషణలు

నేటి ఉదయం ప్రధాని కిషీ అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌తో సంభాషణలు జరిపిన సందర్భంలో అమెరికాతో భావిసహకారానికి జపాన్ సుదృఢమైన పునాదులను నిర్మించుకొనగోరుతున్నదని ఆయనకు తెలియజేశాడు.

అయితే, కేవలం కాగితాలమీద వుండే ఒడంబడికలు, సంధులు ఈ లక్ష్యసాధనకు చాలవని ఆయన అమెరికన్ నాయకులతో రెండవనాటి సంభాషణలలో స్పష్టంచేశాడట.

ఈ విషయాన్ని ఒక జాపనీస్ అధికార ప్రతినిధి వివరం చేశాడు.

జపాన్ ఆర్థిక పరిస్థితిని గురించి, కమ్యూనిస్టు చైనాతో దాని సంబంధాలను గురించి, ముఖ్యంగా వాణిజ్య సంబంధాలను గురించి, ఆగ్నేయ ఆసియాలో ఆర్థిక పరస్పర సహకారానికి జపాన్ రూపొందించిన ప్రణాళికను గురించి శ్రీ కిషీ అమెరికన్ నాయకులతో చర్చించాడనీ, ఎట్టి నిర్ణయాలు జరగలేదనీ ఈ ప్రతినిధి వివరించాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి అప్పుకు జపాన్ ప్రయత్నం

వాషింగ్టన్, జూన్ 21—తన విదేశమారకం నిల్వలను బలపరచుకోడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి 1,250 లక్షల డాలర్లను అప్పుచేయడానికి జపాన్ రాయబారాలు జరుపుతున్నట్లు నేడిక్కడ విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ విషయమై ద్రవ్యనిధి తన నిర్ణయాన్ని వచ్చేవారంలో ప్రకటించవచ్చునని వీరు అన్నారు.

వ్యయకర్తన సంఘం నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—భారత ప్రభుత్వం ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన వ్యవసాయ శాఖలో ఒక పొదుపు వ్యవహారాల సంఘం నెలకొల్పబడింది. వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న విధానాలను సమీక్షించి, ఈ సంఘం వ్యయకర్తన చర్యలను సూచిస్తుంది.

కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ పి యస్ థాపర్ ఈ సంఘానికి అధ్యక్షులు. సంయుక్త కార్యదర్శి, ఆర్థిక సలహాదారు సభ్యులు. వ్యవసాయశాఖ క్రింద పనిచేస్తున్న అన్ని కార్యాలయాలలోనూ ఇట్టి పొదుపు వ్యవహారాల శాఖలను నెలకొల్పాలని తలపెట్టబడింది.

(8 వ పేజీ తరువాయి)

కౌన్సిల్స్ (నిర్వహణ సంఘాలు) నెలకొల్పాలని కూడా సలహాయిస్తుంది. ఈ సంఘాలు వుత్పత్తితో చిక్కులను తొలగిస్తాయి. ప్రభుత్వ యాజమాన్యంలోవున్న పరిశ్రమలలోను ఇలాటి నిర్వహణ సంఘాలు నెలకొల్పడానికి ఆలోచనలు జరుగుతున్నాయి.

దేశార్థిక వ్యవస్థ నానాటికి అభివృద్ధి అవుతున్న దానిదృష్ట్యా, క్రమబద్ధమైన జాతీయాభివృద్ధిలో ప్రైవేటు పరిశ్రమల అభివృద్ధికి హెచ్చు అవకాశం వుంది

ప్రభుత్వం తన పారిశ్రామిక శాంతి విధానాన్ని యజమానుల మీద కాని, కార్మికుల మీదగాని బలవంతంగా రుద్దదు. కాని, యజమానులు, ఉద్యోగులు ఈ విషయంలో దేశభక్తియుతమైన, బాధ్యతాయుతమైన అవసరాన్ని గుర్తించి, తన కృషికి తోడ్పడగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది

ప్రభుత్వం తనవరకు తాను పెద్ద ఎత్తు, మధ్యరకం, చిన్న పరిశ్రమలను ఉత్సాహంతో అభివృద్ధికి తోడ్పడగలదని నొక్కి చెబుతున్నది

పారిశ్రామిక పాటవం

ఈ కేరళ రాష్ట్రంలోని పరిశ్రమాభివృద్ధికిగల అవకాశాలు పరిశీలిద్దాం. కేరళ రాష్ట్రం భారతదేశంలోని రబ్బరులో నూటికి 93 వంతులు వుత్పత్తి చేస్తున్నది. [illegible], వెదుళ్లు, కలప, ఖనిజాలున్న ఇసుకలు, చైనా అంకమట్టి రాష్ట్రంలో విరాళంగా దొరుకుతున్నాయి. రకరకాల పరిశ్రమలకు తగిన ముడిపదార్థాలు కొల్లలుగా దొరుకుతాయి.

పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి రాష్ట్రంలో ప్రతిచోట చవకరేటులో లభిస్తుంది. హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులు ఎప్పుడూ పనిచేస్తుంటాయి. సంవత్సరం పొడుగున విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

రాష్ట్రంలో విద్యాస్థాయి హెచ్చుగా వుండడం వల్ల మామూలుగాను, సాంకేతికంగాను అర్హతలు గలవారు తగినంతమంది దొరుకుతారు. తెలివితేటలు, దేహదార్ఢ్యం, పట్టుదల దృష్టిలో పెట్టిచూస్తే రాష్ట్రంలో వుత్తమ కార్మికులు దొరుకుతున్నారు

మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందిన. పారిశ్రామిక వ్యవసాయక ఆర్థిక వ్యవస్థగా రూపొందడానికి వీలుగా వాణిజ్య, వ్యాపార పరిశ్రమాది ఆర్థిక రంగాలలో తమ పాత్ర నిర్వహించదలచిన పెట్టుబడిదారులను ప్రోత్సహించి తోడ్పడడం కార్మికులకు, ఇతర ప్రజలకు [illegible]

కరాచీలో మూడవపహారు ప్రభుత్వం రికార్డుల చోరీ

పోలీస్ ఇన్‌స్పెక్టర్–జనరల్ గదినుంచి లియాకత్ హత్యకేసు ఫైళ్లు మాయం

కరాచీ, జూన్ 22—పాకిస్తాన్ స్పెషల్ పోలీసు ఇన్‌స్పెక్టర్–జనరల్ ఇంటినుంచి ఇటీవల కొన్ని ఫైళ్లు అపహరించబడ్డాయి. ప్రభుత్వోద్యోగులకుకూడా సంబంధం వుందని అనుమానించబడిన అంతర్జాతీయ దొంగ రవాణా ముఠా ఈ ఫైళ్లను అపహరించినట్లు పత్రికలు ప్రకటించాయి.

పాకిస్తాన్ ప్రథమ ప్రధాని శ్రీ లియాకత్ అలీఖాన్ హత్యకు సంబంధించిన ఫైళ్లుగూడా అపహరించబడ్డాయి. గడచిన శనివారం రాత్రి దొంగలు పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ ఎస్. ఎన్. ఆలం గది తలుపుల బద్దలుకొట్టి కాయితపత్రాలు పట్టుకుపోయారు. ఆ సమయంలో ఇంట్లో లేడు. లాహోరుకు వెళ్లారు.

దొంగలు గదిలోవున్న వెండి, బంగారు వస్తువులను తాకలేదు. దొంగల అడుగుజాడలు పోలీసులకు సహాయపడ్డాయి. వీరు కరాచీ వెలుపలనుంచి వచ్చినవారని అడుగుజాడలనుబట్టి తెలుస్తున్నది.

శ్రీ ఆలం ఇంట్లో జరిగిన దొంగతనాలలో ఇది మూడవది. ఇంతకుముందు జరిగిన దొంగతనంలో విదేశమారకం కేసుకు సంబంధించిన కాయితపత్రాలు పోయాయి.

ప్రభుత్వపు రికార్డుల అపహరణ సందర్భంగా ఈ నెల 19 వ తేదీన పాకిస్తాన్ విమాన దళానికి చెందిన ఒక స్క్వాడ్రన్ లీడర్ జాడ పోదాచేయబడిందన్న వార్త నిరాధారమని పాకిస్తాన్ పౌర సంబంధశాఖ తెలుపుతున్నది.

కార్మికులకు గృహవసతి

బొంబాయిలో కొత్త పరిశ్రమలకు షరతు కాగలదట

బొంబాయి, జూన్ 20—బొంబాయి గృహనిర్మాణ, సివిల్ సరఫరా శాఖామంత్రి శ్రీ ఎస్. జి. బార్వే నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ, ఇకమీద ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు అనుమతి ఇచ్చేముందు, కొత్త పరిశ్రమలు ప్రారంభించిన రెండు సంవత్సరాలలోగా దానిలో పనిచేసే కార్మికులకు తగు గృహవసతి కల్పించబడాలని నిర్బంధిస్తుందని అన్నారు.

ఇప్పుడున్న పరిశ్రమలలోను ప్రభుత్వం ఇలాటి షరతులనే తీసుకుంటుందని అన్నారు.

తక్కువ రాబడిగల వారికి గృహవసతి కల్పించడంలో చిక్కులు తొలగించడం కోసం వివేకవంతాలు. స్వాధీనపు నిబంధనలు సరళం చేయడానికి కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

ప్రెసిడెంట్ నాజర్: త్వరలోనే హంగరీ సందర్శన

వియెన్నా, జూన్ 21—బుడాపెస్ట్‌లోని ఈజిప్షియన్ రాయబారి అబ్దుల్ హమీద్ నాజెర్ ప్రెసిడెంట్ నాజర్ త్వరలోనే హంగరీ దర్శిస్తాడని అన్నాడు.

జూన్ 19 వ తేదీని హంగరియన్ పత్రిక 'ఎస్టీహిర్లాప్'తో ఒక ఇంటర్వ్యూ జరుపుతూ "అంతర్జాతీయ వాతావరణం కొంత తెరిపిన పడగానే ఆయన రాక సాధ్యపడగలదు" అని ఈజిప్ట్ రాయబారి అన్నాడు.

చైనా ఉప్పు పారిశ్రామిక ప్రవీణుల ప్రతినిధివర్గం

స్వదేశానికి ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 21—చైనా ప్రజా రిపబ్లిక్‌కు చెందిన ఉప్పు పారిశ్రామిక ప్రవీణుల, సాంకేతిక శాస్త్రజ్ఞుల ప్రతినిధివర్గం భారతదేశంలోని ఉప్పు ఉత్పత్తి ప్రాంతాలలో అయిదు వారాలపాటు పర్యటించి నేడు ఢిల్లీనుంచి స్వదేశానికి వెళ్లింది.

ఈ ప్రతినిధివర్గంవారు మే14వ తేదీన భారతదేశానికి వచ్చి కుండి, హ్యాళార్, సౌరాష్ట్ర, బొంబాయి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు మద్రాసు రాష్ట్రంలోని తూత్తుకుడి దర్శించారు.

తర్వాత న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ సాల్టు కమిషనరుతోను, కేంద్రవాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖతోను సంప్రతింపులు జరిపారు.

తను భారతదేశ పర్యటన విజ్ఞానప్రదమైనదనీ, భారతదేశ ఉప్పు ఉత్పత్తి విధానాలలో కొన్ని చైనాలో అములు జరుపుతాయనీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ యంగుమెన్ చెబో వెల్లడించారు. ఈ పర్యటనను ఏర్పాటు చేసినందుకు ఆయన భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు.

ఇన్‌ఫ్లూయంజా హెచ్చరికము

ఈ క్రింద సూచనమును జాగ్రత్త పడుడు

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు వీనినుండి మీరు జాగ్రత్తపడుడు.

మిక్కిలి శక్తివంతమైన 'అస్ప్రో' వీటి మీద త్వరితముగా పనిచేయును —

రెండు చిన్న విధులను అనుసరించండి

1 'అస్ప్రో' ను సేవించండి :—
ఇది మీకు ఇన్‌ఫ్లూయంజా వచ్చే సూచనలు కలిగి నపుడు ప్రతీ మూడు గంటలకు రెండు 'అస్ప్రో' బిల్లలను సేవించండి. ఇది ఎక్కువ ముఖ్యము.

2 విశ్రాంతి —
ప్రతి మూడు గంటలకు రెండు 'అస్ప్రో' బిళ్లలను వేడినీటితో సేవించుడు అలసట కుండా విశ్రాంతి తీసుకొనవలెను.

'అస్ప్రో'
ఫ్లూను అవు చేయును

గుండెకు హాని చేయదు

అమ్మకమునకు సిద్ధముగా యున్నది

తెనాలి కోర్టురోడ్‌లోని సుమారు చ.గ. 3500 స్థలమునగల ఆవరణలోని పెద్ద మేడ, 9 పెంకుటిళ్లు, 2 మోటారు షెడ్లు కలిగిన (ప్రస్తుతం శ్రీ. పువ్వుల సుందరరామయ్యగారు అద్దెకు వుంటున్నది) 6/171 నుంచి 185; 6/227 నుంచి 232 డోర్ నెంబర్లు కలిగిన కట్టడములు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి వివరములకు:

కాకుమాను వరప్రసాద్, కాకుమాను ఈశ్వరప్రసాద్
కొత్తపేట, (తాళి నాగేశ్వరరావుగారి యింటి ప్రక్కన)
తెనాలి, ఆంధ్రప్రదేశ్.

జెఫ్రి మేనర్స్
అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
మెగ్నట్ హౌస్, డగల్ రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి 1.
జెనిత్ బ్లేడ్లకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడినట్లుగా తెలియజేయడానికి సంతోషిస్తున్నారు.
10 బ్లేడ్లుగల ఒక ప్యాకెట్టు 60 నయాపైసే
భారతదేశంలో తయారుచేయువారు.
ది హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
వర్లీ, బొంబాయి.
ZENITH STANDARD



ఇండియాలో రత్నాలకు ప్రసిద్ధికెక్కినది సురాజ్‌మల్స్

Surajmals
PIONEERS OF INDIA'S DIAMOND TRADE

అగ్రగాములు అభ్యుదయపథంలో వుండాలన్నది సురాజ్‌మల్స్‌కు నగరాలలోను మేలిరకం తెలుసు. ఇండియాలోని అన్ని వజ్రాలకు సురాజ్‌మల్స్ అన్న పేరును సంపాదించుకోగలిగారు.
అమ్మే వస్తువులన్నిటికి గ్యారంటి ఇవ్వబడును.
సురాజ్‌మల్స్ 313 ఎస్ప్లనేడ్, మద్రాసు - 1.
టెలిగ్రామ్సు : మొరాంటి   టెలిఫోన్ : 2250

ఇండియాలో నగలకు ప్రసిద్ధికెక్కినవారుకూడా సురాజ్‌మల్స్

వేతన నిర్ణయంలో బోర్డులు అనుసరించ దగిన సూత్రాలు

కార్మిక మహాసభ చర్చనీయాంశాలలో ఒకటట

న్యూఢిల్లీ, జూన్ 20—జులై 11, 12 తేదీలలో జరుగనున్న భారత కార్మిక మహాసభ 15 వ సమావేశంలో చర్చకు రానున్న ముఖ్య విషయాలలో వేజ్ బోర్డులు వేతనాలను నిర్ణయించడంలో అనుసరించవలసిన సూత్రాలు కూడా ఒకటని తెలుస్తున్నది.

యజమానుల, ఉద్యోగుల, కొనుగోలు దారుల ప్రతినిధులతో త్రైపాక్షికమైన వేజ్ బోర్డులు వెలకొల్పడానికి ద్వితీయ ప్రణాళికలో ఉద్దేశించడి. ఈ విషయమై మహాసభ నిర్ణయాలు చేయడంకోసం తోడ్పడడానికి ప్లానింగ్ కమిషన్ నియమించిన అధికార పరిశీలక సంఘం కొన్ని అంశాలు అందజేసింది. ఈ నిర్ణయాలు వేజ్ బోర్డులకు వేతన నిర్ణయంలో తోడ్పడడంకోసం ఆ ఏజెయబడుతాయి.

1948-53 మధ్య కార్మికుల ఆదాయం పెరిగినా, ఉత్పత్తి హెచ్చులేదని, ఫ్యాక్టరీల ఉత్పత్తి 1948 లోను, 1949-50 లోను హెచ్చుగా, తర్వాత మూడు సంవత్సరాలు తగ్గిపోయిందని ప్లానింగ్ కమిషన్ నియమించిన పరిశీలక సంఘం తెలిపింది. ఈ సంఘం తెలుపుతున్న మరికొన్ని వివరా లివి:—

పరిశ్రమల వారిగా కార్మికుల వేతనం పరిశీలిస్తే టెక్స్టైల్ పరిశ్రమలో ఉత్పత్తి వేతనం నిష్పత్తిని బట్టి చూస్తే వేతనం హెచ్చు—నూటికి 62.42 వంతులు. తమ జీతం సిమెంటు పరిశ్రమలో నూటికి 23.31 వంతులు.

చక్కెర పరిశ్రమలో ఈ శాతం 1950 లో క్రమంగా హెచ్చింది. సిమెంటు పరిశ్రమలో తగ్గుతూ వచ్చింది.

వేతన నిర్ణయ విధానం కార్మికుల జీవన ప్రమాణం అభివృద్ధి పరచే విధంగాను, యజమానుల న్యాయమైన ప్రతిఫలాన్ని సంఘపు ఆర్థిక సాంఘిక ప్రయోజనాలనుబట్టి రూపొందాలి. ఇన్ని అన్యోన్యాశయాలు సిద్ధాంతరీత్యా వాటిమధ్య సంఘర్షణ లేమీలేదు కాని, అనుభవాన్ని బట్టి చూడగా కార్మికుల యజమానులతో [illegible] ఈ మూడు అంశాలకు సమానమైన ప్రాధాన్యం ఇవ్వడంకోసం త్రైపాక్షికమైన వేజ్ బోర్డులు నియమించాలి.

సాంకేతిక పద్ధతి వంతు నిర్మాణం ప్రభుత్వ లక్ష్యంగా నిర్ణయించడంవల్ల ప్రోత్సాహితులయిన కార్మికుల న్యాయమైన వేతనాల వాంఛ పరిశ్రమ శక్తి సామర్థ్యాలపై ఆధారపడి వుంది.

1957 జూన్ 24, సోమవారం
హేమలంబనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ ఏకాదశి
ఏకాదశి ఉ॥ 8-5 గంటలవరకు
భరణి సా॥ 6-25 గంటలవరకు
వర్జ్యం:

హాయిగా నుండుడు

హమామ్‌తో ప్రతిరోజూ స్నానము చేయుడు అప్రాతఃకాంపు బడలికను తొలగించుకొనుడు. పగటియందు మీరు అలసినట్లున్నప్పుడు, హమామ్‌తో స్నానము చేసిన మీకు హాయిని గలిగించును. హమామ్ పరిశుభ్రమైన హాయిని గలిగించు గుణములతో నున్నట్టి శుద్ధమైన సబ్బు.

టాటావారి హమామ్ టాయిలెట్ సబ్బు



100% భారతీయమూలధనం-యాజమాన్యం-శ్రమ

19 కేంద్రాలలో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ పథకం – ఆంధ్రలో 13; తెలంగాణాలో 6

హైదరాబాద్, జూన్ 22—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గిడ్డంగుల కార్పొరేషన్ స్థాపన జరిగిన తరువాత వచ్చే ఆయిదు సంవత్సరాలలోను ఆంధ్రలో 13 కేంద్రాలలోను, తెలంగాణాలో ఆరు కేంద్రాలలోను గిడ్డంగులను నిర్మించగలదని తలంచబడుతున్నది.

గిడ్డంగుల నిర్మాణానికి అంచెలవారీగా సిద్ధపరచిన కార్యక్రమ మిది:—

తొలి సంవత్సరంలో విజయనగరం, కడప, ఆముదాలవలస.

రెండవ సంవత్సరంలో కనిగిరి, గుడివాడ, నెల్లూరు, వరంగల్లు.

మూడవ సంవత్సరంలో ద్వారపూడి, చిత్తూరు హిందూపురం, ఖమ్మం, భువనగిరి.

నాలుగో సంవత్సరంలో భీమవరం, కర్నూలు, నరసారావుపేట, పెద్దిపల్లి, సదాశివపేట.

అయిదో సంవత్సరంలో దుగ్గిరాల, మంచిర్యాల.

రాష్ట్ర పునర్నిర్మాణం ఫలితంగా గిడ్డంగుల నిర్మాణానికి సంబంధించిన కేంద్రాలలో చేయదగు మార్పు లేవైనా కలవేమో సూచించాలని ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందట. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, ఇదివరకే నిర్ణయమైన కేంద్రాలలో మార్పులు చేయవలసిన అవసరం లేదని నిర్ణయించిందట.

ఈ కార్యక్రమం ప్రకారం గిడ్డంగుల నిర్మాణానికి గాను తొలి సంవత్సరానికి 15 లక్షల రూపాయలు ప్రత్యేకించారు. నిర్మాణం ఖర్చులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరించనున్నవి.

గిడ్డంగుల కార్పొరేషన్, దానికి సంబంధించిన ఆరంభపు ఏర్పాట్లు, నిబంధనల ప్రకటన, దానిపై అజ్మాయిషీ చేయవలసిన శాఖ, మేనేజింగ్ డైరెక్టరు నియామకంవంటి విషయాలు పరిష్కారమైన వెంటనే పని ప్రారంభించగలదట. ప్రస్తుతం ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి.

గ్రామాధికారుల సమస్యల దర్యాప్తు

సంఘంలో వారి ప్రతినిధులకు ప్రాతినిధ్యం కూడా

హైదరాబాదు, జూన్ 22—గ్రామోద్యోగుల ఉద్యోగ పరిస్థితులను పరిశీలించి, గ్రామాధికార్లను తయారు చేయడానికి, వానిని సర్వీస్ స్థితిలో వుంచడానికి తీసుకోవలసిన చర్యలను కూడా సూచించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించదలచిన సంఘంలోని సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటించగలరట.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమలోని, కోస్తా ఆంధ్ర ప్రాంతంలోని గ్రామాధికారుల సంఘాల ప్రతినిధులు కూడా ఈ దర్యాప్తు సంఘంలో వుండగలరని చెప్పారు. రాయలసీమ సంఘంవారు అప్పుడే తమ ప్రతినిధి పేరును సూచించారని, రెండవ సంఘం నుంచి ప్రతినిధి పేరు యింకా ప్రభుత్వానికి చేర లేదన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటనకు వెళ్ళినప్పుడు తాను ఈ విషయాన్ని గురించి ఆలోచించగల నన్నారు.

గ్రామాధికారుల సంఘాల ప్రతినిధులతో పాటు కొందరు అధికారులు, అనధికారులు కూడా ఈ దర్యాప్తు సంఘంలో సభ్యులుగా వుండగలరని రెవెన్యూమంత్రి ఈ సందర్భంలోనే వివరించారు.

విద్యార్థుల అభివృద్ధికి తల్లి దండ్రుల సహకారం

పిఠాపురం రేంజి ప్రాథమిక ఉపాధ్యాయుల సభలో సూచన

పిఠాపురం, జూన్ 18—పిఠాపురం రేంజి ఎలిమెంటరీ స్కూలు టీచర్ల సంఘం వార్షికోత్సవం 13 వ తేదీని యిక్కడ హైస్కూలు భవనంలో స్కూళ్ల సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్ట్రెస్ కుమారి కె. ప్రభాకరమ్మగారి సహాయంతో జరిగింది.

శాసన సభ్యులు శ్రీ వి. గోపాల కృష్ణయ్యగారు పతాకోత్సవం చేశారు. బేసిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీ యస్. సుబ్రహ్మణ్యంగారు విద్యావిషయక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆటల పోటీలు కూడా ఏర్పాటు చెయ్యబడినవి. పోటీలలో చిన్నవారు పెద్దవారు, స్త్రీలు పురుషులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం 3 గంటలకు పద్మావతి హాలులో మహాసభ ప్రారంభమైంది. సభకు పదివేలమంది వరకు హాజరైనారు.

కుమారి కె. ప్రభాకరమ్మగారు సదస్యులకు స్వాగతం చెబుతూ విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి, క్రమశిక్షణకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సహకరించవలసిందిగా కోరారు.

సభకు అధ్యక్షత వహించిన స్కూళ్ల డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. సిమ్హాద్రయ్యగారు తమ ఉపన్యాసంలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మధ్య సద్భావ సహకారాలు వృద్ధికావాలని చెప్పారు.

అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాకాలపు దుర్గాప్రసాదరావుగారు సంఘం కార్యకలాపాలు తెలియజేస్తూ, నివేదిక సమర్పించారు.

శ్రీ బి. వి. నరసింహారావుగారు (పెంటపాడు బేసిక్ ట్రెయినింగ్ కాలేజీ) తాను రచించిన బాలగేయాలు గానంచేశారు.

తరువాత బుర్రకథ చెప్పబడింది. నాటికలు ప్రదర్శించ బడినవి.

23 గ్రామీణ బ్యాంకులు

ఆంధ్రలో 1956-57 లో ప్రారంభం

హైదరాబాద్, జూన్ 21—ఆంధ్ర ప్రాంతంలో 1956—57 లో 23 గ్రామీణ బ్యాంకులు ప్రారంభింపబడినవి. ఆ సంవత్సరంలో ప్రారంభించదలచిన బ్యాంకుల సంఖ్య 20.

ఆ సంవత్సరంలో పెద్ద రకం సహకార సంఘాలను, గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయడంద్వారా, చిన్న రకం సహకార సంఘాలను పునరుజ్జీవింప జేయడం ద్వారా గ్రామీణ పరపతి సంఘాల కార్యక్రమాలను విస్తరింపజేయడానికి కార్యక్రమం నిర్వహింపబడింది.

1956—57 లో 23 గ్రామీణ బ్యాంకులు కాక, 56 పెద్ద రకం సహకార సంఘాలు, 292 చిన్న రకం సొసైటీలు కూడా ప్రారంభింపబడినాయి.

గ్రామీణ పరపతి సమన్వయ పథకం క్రింద ఆంధ్ర ప్రాంతంలో ఎన్నుకోబడిన మూడు పైలట్ ప్రాజెక్టులలో 87 పెద్ద రకం సొసైటీలు ప్రారంభింపబడినాయి.

ఆంధ్ర ప్రాంతంలో 1957 మార్చినాటికి గ్రామాలలో నూటికి 66.7 గ్రామాలకు గ్రామీణ జనాభాలో నూటికి 2 మందికి గ్రామీణ పరపతి సంఘాలు సేవ చేస్తున్నాయి.

స్వల్పకాలపు, మధ్యకాలపు అప్పులు లక్ష్యాలకు మించి మంజూరు చేయబడినాయి. స్వల్ప కాలపు అప్పులను 536 లక్షల మేరకు మంజూరు చేయాలని అనుకోగా, 558.48 లక్షల మేరకు మంజూరు చేయబడినాయి. మధ్యకాలపు అప్పులను 50 లక్షల వరకు మంజూరు చేయాలని నిర్ణయించుకోగా, 84.94 లక్షల రూపాయల మేరకు ఇవ్వబడినాయి.

1957 మే ఆఖరు నాటికి 6,320 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వున్నాయి వాటిలో 189 పెద్ద రకం సొసైటీలు, గ్రామీణ బ్యాంకులు వున్నాయి.

ఈ సొసైటీలు గ్రామాలలో 70.1 వంతుల గ్రామాలకు, గ్రామీణ కుటుంబాలలో నూటికి 21.7 వంతుల వాటికి విస్తరించాయి.

పెద్ద రకం సొసైటీలకు 73.50 లక్షల రూపాయలను, సెంట్రల్ కో—ఆపరేటివ్ బ్యాంకులకు 22 లక్షల రూపాయలను వాటా పెట్టుబడిని సమకూర్చడానికి 35.50 లక్షల రూపాయల సొమ్మును దీర్ఘకాలపు అప్పుగా మంజూరు చేయాలని రిజర్వు బ్యాంకి కోరబడింది.

తెలంగాణాలో 1957 మే ఆఖరు నాటికి 33 పెద్దరకం సొసైటీలు ప్రారంభింపబడినాయి. పెద్ద రకం సొసైటీలకు, కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు వాటా పెట్టుబడిని సమకూర్చడానికి 11.43 లక్షల రూపాయల సొమ్మును దీర్ఘకాలపు అప్పుగా మంజూరు చేయాలని రిజర్వు బ్యాంకి కోరబడింది.

తెలంగాణాలో వ్యవసాయ పరపతి సహకార సంఘాలు 1957 మే ఆఖరునాటికి 73.63 లక్షల రూపాయల మేరకు వ్యవసాయదారులకు అప్పులు ఇవ్వబడినాయి. మొత్తం 3,184 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు పని చేస్తున్నాయి. గ్రామాలలోనూటికి 38.4 వంతులకు అవి విస్తరించాయి.

గ్రామీణ కుటుంబాలలో నూటికి వంతుల వరకు వాటివల్ల సహాయం పొందుతున్న వన్న మాట.

1957—58 లో దిగువ కార్యక్రమాలు నిర్వహింపబడుతాయి:

ఆంధ్రలో 130 పెద్ద రకం సొసైటీలు, (20 గ్రామీణ బ్యాంకులతో సహా) తెలంగాణాలో 50 పెద్ద రకం సొసైటీలు ప్రారంభించబడుతాయి.

అన్ని స్థాయిలలోను పరపతి సహకార సంఘాలకు ప్రభుత్వం 58.07 లక్షల మేరకు వాటా పెట్టుబడి సమకూర్చగలదు. అందులో ఆంధ్రలో 39.50 లక్షలు, తెలంగాణాలో 18.57 లక్షలు ప్రత్యేకించబడినాయి.

1957—58 ఆఖరు నాటికి వ్యవసాయ పరపతి సంఘాల కార్యక్రమాలు గ్రామాలలో నూటికి 70 వంతులకు, గ్రామీణ కుటుంబాలలో 28 వంతులకు విస్తరింపజేయబడుతాయి.

ఆంధ్రలో 700 లక్షల మేరకు స్వల్పకాలపు ఋణాలు, 108 లక్షల మేరకు మధ్యకాలపు ఋణాలు, తెలంగాణాలో 85 లక్షల మేరకు స్వల్పకాలపు అప్పులు, 16 లక్షల మేరకు మధ్యకాలపు అప్పులు మంజూరు చేయబడుతాయి.

అదనపు సిబ్బంది నియామకానికి పెద్ద రకం సొసైటీలకు, సెంట్రల్ కో—ఆపరేటివ్ బ్యాంకులకు ప్రభుత్వం సబ్సిడీలను మంజూరు చేయగలదు. ఈ స్కీముక్రింద ఆంధ్రలో 5.28 లక్షలు, తెలంగాణాలో 2.71 లక్షలు ఖర్చుచేయబడుతాయి.

డాక్టర్ కె. అచ్చమాంబగారు

న్యూఢిల్లీ, జూన్ 22—ఆల్ ఇండియా మెడికల్ సైన్సు ఇన్‌స్టిట్యూట్‌లో లోకసభ ప్రతినిధులుగా డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ, డాక్టర్ జి. ఎస్. మేల్కోటే (లోకసభ సభ్యులు) గార్లు ఎన్నికైనట్లు నేడు అధికార ప్రకటన జరిగింది.

కాకినాడ, అనంతపురం ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశం

నిర్ణయానికి డాక్టర్ వి. ఎస్. కృష్ణ చెయిర్మన్‌గా ప్రత్యేక సంఘం

హైదరాబాద్, జూన్ 22—కాకినాడ, అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రవేశానికి అభ్యర్థులను నిర్ణయించడం నిమిత్తం ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్ డాక్టర్ వి. ఎస్. కృష్ణగారు చెయిర్మన్‌గా నలుగురు సభ్యులు గల ప్రత్యేక సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

ఈ ప్రత్యేక సంఘంలో రిటైర్డ్ స్కూళ్ల డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇస్మాయిల్ శ్రీ జె. చంద్రమౌళి (ఎం. ఎల్. ఎ.), కాకినాడ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. ఎల్. రావుగార్లు సభ్యులు శ్రీ రావుగారు కార్యదర్శి కూడా.

వాల్తేరులోని యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజిలో ప్రవేశం కోరే అభ్యర్థులను ఆంధ్ర యూనివర్శిటీ అధికారులే ఎన్నుకుంటారు.

భారత ప్రభుత్వం ఇటీవల ఈ ఇంజనీరింగ్ కాలేజీలో 70 సీట్లు హెచ్చించింది. దీనితో ఈ మూడింటి మొత్తం సీట్లు 360.

ఈ విధంగానే భారత ప్రభుత్వం హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ కాలేజీలో సీట్లు కూడా పెంచాలని ఉస్మానియా యూనివర్శిటీని కోరింది. తెలంగాణాలో వున్న ఇంజనీరింగ్ కాలేజి ఇదొక్కటే. దీనిలోని సీట్లను 100 నుంచి 230 కి పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ కాలేజీలో ప్రవేశానికి అభ్యర్థులను ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులే ఎన్నుకుంటారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీ, గాంధీ మెడికల్ కాలేజీల్లో ప్రవేశం కోరేవారి దరఖాస్తులు రెండుగా—రాష్ట్ర రాజధాని నుంచి వేసేవారివి, తెలంగాణా జిల్లాల నుంచి వచ్చినవి అని—విడదీయబడుతాయి. రెండు కాలేజీలకు అభ్యర్థులను సమానంగా పంపిణీచేసే పుద్దేశంతో ఈ పద్ధతి అవలంబించబడిందట.

"ప్రజా సౌభాగ్యంకొరకే ప్రణాళికలు"

అధికాహారోత్పత్తికి ప్రతిపౌరుడు బాధ్యత వహించాలని మంత్రి శ్రీ బసవరాజుగారి ప్రబోధం

శ్రీకాకుళం, జూన్ 20—ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు 15 వ తేదీని జిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభలో ఏర్పాటు చేయబడిన పంచాయతీ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ పంచాయతీ ప్రదర్శనంలో వివిధ ప్రభుత్వ శాఖలవారు వారి వారి ప్రదర్శనాలు ఏర్పాటు చేసుకొన్నారు. మంత్రి బసవరాజుగారు మంత్రి బ్రహ్మానంద రెడ్డిగారితో, కలెక్టర్‌తో ప్రదర్శనం చుట్టూ తిరిగారు. వ్యవసాయ శాఖ; మత్స్య పరిశ్రమ శాఖ, జిల్లా పరిశ్రమల శాఖ, గ్రామోద్యోగ ఖాదీ బోర్డువారు, గర్ల్స్ అన్ సర్వీసు, జిల్లా కేంద్ర సమాజ కళ్యాణ బోర్డువారు, వాగేశ్వర ఫొటో స్టూడియోవారు వారి వారి వస్తువులు ప్రదర్శించారు.

తర్వాత మంత్రి ప్లానింగ్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు కూడా హాజరైనారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ భాస్కరరావుగారు రిపోర్టు చదువుతూ మంత్రి బసవరాజుగారిని వరి పంటలో ఎకరానికి 10,290 పౌనుల వరి పండించిన పార్వతీపురం తాలూకా ఆర్తాం గ్రామ వాస్తవ్యులు శ్రీ కె. జానకిరామరాజుకు, చెరుకు పంటలో ఎకరానికి 74 టన్నుల 2040 పౌనులు పండించిన బొబ్బిలి గ్రామ వాస్తవ్యులు శ్రీ ఎస్. రంగయ్యకు ప్రభుత్వం వారు కేటాయించిన బహుమతులు ఇప్పించవలసిందిగా కోరారు.

మంత్రి బసవరాజుగారు జానకిరామరాజుకు రు. 200, రు. 100, 50 రూపాయలు విలువ చేసే బంగారు పతకం, ఎస్. రంగయ్యకి రు. 100 బహూకరించి అభినందించారు.

మంత్రి బసవరాజుగారు ప్లానింగు సభ్యులను ఉద్దేశించి ఇలా అన్నారు:

"ఇల్లు కట్టేటపుడు పునాదులు వేస్తాం. కంటికి కనబడదు కాని, మనం వెచ్చించిన ధనం భూమిలో ఉండిపోతుంది. పునాది ఉంటేనే గాని ఇల్లు నిలవదు. అదే ప్రకారంగా మొదటి ప్లాను పునాదుల క్రింద వెచ్చించాం. రెండవ ప్లానులో సౌధాలు నిర్మిద్దాము. ముఖ్యంగా రెండవ ప్లానులో ప్రతి సభ్యుడు అధిక ఆహార ఉత్పత్తి గురించి శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలి. ప్లాను అంటే అది ప్రజల ప్లాను అని అర్థం చేసుకోవాలి. అన్ని శాఖలవారు కలిసిమెలిసి పని చేయవలసి వుంటుంది. నాయకులు కూడా వారి శక్తి అపమార్గంలో పెట్టక రెండవ ప్లాను విజయానికి కృషి చేయాలి. అప్పుడే మన లక్ష్యం సిద్ధించి మన దేశం ముందుకు పోగలదు. క్రితంలో వనమహోత్సవంలో చెట్లు నాటడంలో శ్రీకాకుళం జిల్లాకు ప్రభుత్వం వెండి కప్పు ఇచ్చింది. ఆ కప్పు మంత్రి బహూకరించగా కలెక్టరు అందుకొన్నారు.

మంత్రులు జిల్లా కాంగ్రెసు ఆఫీసులో ఏర్పాటు చేసిన వర్కర్ల సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో గ్రూపులు, పోటీలు వుండవచ్చు కాని, ఆ క్షణం అయిపోయిన తర్వాతనుండి దేశాభ్యుదయం లక్ష్యంలో పెట్టుకొని పని చేసిన నాడు భేదాలు సమసిపోగలవని మంత్రులు చెప్పారు. మంత్రులకు ఆఫీసుకార్యదర్శి శ్రీ పోలాకి సూర్యనారాయణగారు స్వాగతమిచ్చారు.

శ్రీకాకుళం మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సూర్యనారాయణ, (ఎం. ఎల్. ఎ.) మంత్రి బసవరాజు గారికి మెమొరాండం సమర్పిస్తూ మ్యునిసిపల్ హైస్కూలును సకలార్థ సాధక హైస్కూలుగా మార్చవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ ప్రొ-ఛాన్సలర్

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారి నియామకం

హైదరాబాదు, జూన్ 22—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు 1957 జూన్ 26వ తేదీనుంచి మూడు సంవత్సరాలవరకు ఆంధ్ర యూనివర్శిటీ ప్రో—ఛాన్సలర్‌గా నియమించబడ్డారు. యూనివర్శిటీ చట్టంలోని అధికారాల ప్రకారం ఛాన్సలర్ హోదాలో గవర్నరు శ్రీ త్రివేది ఈ నియామకాన్ని చేశారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రస్తుతం ప్రో—ఛాన్సలర్‌గా వున్నారు. ఆయన ఇప్పటికి రెండు దఫాలు ఈ పదవిని నిర్వహించారు. ఆయన స్థానే శ్రీ పట్టాభిరామారావుగారు యిప్పుడు నియమించబడ్డారు.

కళారాధకులకు సన్మానం

ఒంగోలు తాలూకా కళాసమితి వార్షికోత్సవాలలో

మద్దిపాడు, జూన్ 18—ఒంగోలు తాలూకా కళా సమితి ద్వితీయ కళాభ్యుదయోత్సవాలు మద్దిపాడువద్ద ప్రత్యేకంగా నిర్మించబడిన కళామందిరంలో 12 వ తేదీనుంచి 15 వ తేదీ వరకు వైభవంగా జరిగినవి.

15 వ తేదీ సాయంత్రం జనాబ్ షేక్ మౌలానా సాహెబ్, శ్రీ ఈమని రాఘవయ్యగార్ల నాదస్వర కచ్చేరి జరిగింది. అనంతరం శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారి అధ్యక్షత వహించిన సభలో చీరాల కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టేకుమళ్ల రామారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు. కళాసమితి కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు కార్యదర్శి నివేదికను సమర్పించారు. శ్రీ మండవ వేంకటేశ్వర్లు స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ రామారావుగారు దేశాభ్యుదయమునకు కళల ప్రాముఖ్యాన్ని గూర్చి ముచ్చటించి ఈకళా సమితి చేస్తున్న కృషిని ప్రశంసించారు. శ్రీ దారా రామనాథ శాస్త్రిగారు కళలను—ప్రజలు పోషించవలసిన ఆవశ్యకతను గూర్చిచెప్పారు.

13 వ తేదీని మహోపాధ్యాయ శివశంకరస్వామి అధ్యక్షతన ఏర్పాటు చెయ్యబడిన సాహిత్య సభలో శ్రీయుతులు జమ్ములమడక మాధవరామశర్మ, వేదుల సత్యనారాయణ శాస్త్రి, ఔట్ల ప్రభాకర శాస్త్రి, దారా రామనాథశాస్త్రి గార్లు ప్రసంగించారు.

14 వ తేదీని ఫిల్ము డైరెక్టర్ రామకృష్ణ, శ్రీమతి భానుమతి గార్ల సన్మాన సభ జరిగింది. డాక్టర్ జి. రాఘవాచారిగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పోతుల వెంకటేశ్వర్లుగారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ రామకృష్ణగారు కళా సమితి కృషిని ప్రస్తుతించి సన్మానమునకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీమతి భానుమతిగారు ఈ రోజున తనకు జరిగిన సన్మానం ఆంధ్ర ప్రభుత్వం జరిపిన సన్మానం కంటె సంతోష కారణ మైనదన్నారు; ఒంగోలు తాలూకాను తానెన్నడూ మరచిపోజాలనని, ముందు ముందు ఈ కళాసమితి కార్యక్రమాలు ఎక్కువగా జరగాలని ఆశిస్తున్నానని అన్నారు.

కార్యవర్గంవారు దంపతులకు నూతన వస్త్రములు బహూకరించారు. నటరాజ విగ్రహంతోపాటు మద్రాసు శిల్పి శ్రీ పొన్నా సుబ్బారావుగారు చక్కగా తయారుచేసిన ఒంగోలు తాలూకా కళా సమితి షీల్డును తర్వాత బహూకరించారు. శ్రీ పదాల సుబ్బారావుగారి వందన సమర్పణ చేశారు.

తర్వాత త్రోవగుంట హస్సేన్ సాహెబు బృందం వారి నాదస్వరం, కుమారి జోసెఫిన్ నృత్య ప్రదర్శనలు జరిగినవి.

15 వ తేదీని శ్రీ చీరాల వెంకటేశ్వర్లు గాత్ర కచేరీ, తరువాత నటులు శ్రీ ముదిగొండి లింగమూర్తిగారు స్నాతకోపన్యాస మిచ్చారు. సభకు శ్రీరంగం నారాయణబాబుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ద్వారం భావనారాయణగారు సంగీతమును గూర్చి ఉపన్యసిస్తూ, సాహిత్యంలోని భావాన్ని సంగీతం చక్కగా వ్యక్తం చేస్తుందని, విదేశ సంగీతంలోని విశిష్టతను అనువైన సందర్భాలలో చేర్చుకొని సంప్రదాయసిద్ధమైన సంగీతంతో మేళవించవచ్చునని అన్నారు.

స్నాతకోపన్యాసంలో సినిమా నటులు శ్రీ ముదిగొండ లింగమూర్తిగారు పల్లెటూరులో జరుగుచున్న ఈ కళాభ్యుదయోత్సవముల కెంతయో సంతసమందిరి. రాజకీయజ్ఞులు లలితకళలను గూర్చి చేసే వికృత ప్రకటనలను ఖండించారు.

అనంతరం సంగీత రత్న పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి, ఆయన కుమార్తె శ్రీమతి మంగతాయారులకు ఘన సన్మానం జరిగింది. సభకు శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. సన్మానితులను గూర్చి శ్రీయుతులు ముదిగొండ లింగమూర్తి, దారా రామనాథశాస్త్రిగార్లు, అధ్యక్షులు ప్రసంగించారు.

శ్రీ పదాల సుబ్బారావుగారు సన్మాన పత్రం సమర్పించారు.

కార్యదర్శి శ్రీ పోతుల వెంకటేశ్వర్లుగారు శ్రీ నాయుడుగారికి ఒక కాశ్మీరు శాలువ, శ్రీమతి మంగతాయారు గారికి ఒక చేతి గడియారమును బహూకరించారు. ద్వారంనాయుడుగారు శ్రీ చీరాల వెంకటేశ్వర్లు గారికి నూతన వస్త్రములు బహూకరించారు.

తరువాత శ్రీ ద్వారం నాయుడుగారు, శ్రీమతి మంగ తాయారు, శ్రీ ద్వారం భావనారాయణ గార్లు రాత్రి రెండు గంటల వరకు వయొలిన్ వాయించి శ్రోతలను తన్మయులనుచేశారు. శ్రీ ఈమని రాఘవయ్యగారు కంజరా వాయించారు.

ద్వితీయ కళాభ్యుదయోత్సవంలో పోటీ నాటకములు వర్షం కారణంగా పూర్తిగా జరుగక "అన్నా చెల్లెలు", "కూలి పిల్ల" నాటకములు మాత్రమే ప్రదర్శింపబడుటచే బహుమతి ప్రదానం వాయిదా వేయబడినది. తిక్కన్న—తెలుగు తల్లి, నాగేశ్వరరావు—తెలుగు తల్లి, మాయల మరాఠి ఏకపాత్రల ప్రదర్శనలు మాత్రమేజరిగెను. శ్రీ పదాల సుబ్బారావుగారి వందన సమర్పణతో ద్వితీయ కళాభ్యుదయోత్సవాలు ముగిసినవి. ఈ కార్యక్రమాలలో శ్రీయుతులు వేదుల సత్యనారాయణ శాస్త్రి, దారా రామనాథ శాస్త్రి గార్ల సహాయం, కృషి ప్రశంసనీయం.

రేడియో

(జూన్ 25, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (సూ. రి); 7-0 (తె. వా); 7-15 మిర్తిపాడు పిచ్చుళ్ళ మీరాదాసు: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 సితార్: నిలయ విద్వాంసుడు; 2-15 సారంగి: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 మిర్తిపాడు పిచ్చుళ్ళ మీరాదాసు: నాదస్వరం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషాలేమిటి? నంజనీరెండ: ఆధునికగేయం; వ్యవసాయగోష్ఠి: కొబ్బరిచెట్ల పోషణ – పరిచయ ప్రసంగము: ఉప్పర్ల లక్ష్మీనారాయణ; వయొలిన్‌వాద్యము; చిన్నమొత్తాల ప్రణాళికలు—ప్రసంగం: సి హెచ్. సుదక్షిణాదేవి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—పురాణకాలక్షేపం: కొండూరి నరసింహం; 7-30 వయొలిన్ త్రయం: ఎ. రామస్వామి, ఎస్. సి హెచ్. కృష్ణమాచార్యులు. టి. కేశవులు; డి. రామమోహనరావు(మృ): 9-0 (ఆం.వా); 9-15 సాహిత్యనందిని—భ్రమరగీతాలు—కావ్యపఠనము (వివిధ కావ్యములనుండి) గురుజాడ రాఘవశర్మ; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి (గా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 అల్లగాము ఎస్. రామచంద్రన్ (గా); మధ్యాహ్నం: 12-30 కె. ఎస్. ఎ. మజీద్; 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 ఎమ్. కె. కనకాంబాళ్ (వీ); 2-40 సారంగి: నిలయ విద్వాంసుడు; 2-50 నిర్మలా విశ్వనాథన్; సాయంత్రం: 5-0 పాశ్చాత్యసంగీతం; 5-30 ఎస్. వేదవల్లి (వ); 6-15 అల్లగాము ఎస్. రామచంద్రన్; 6-45 డి. పట్టమ్మాళ్; 7-30 (రి); 7-45 మన్నార్‌గుడి రాజగోపాల్ పిళ్లై: (తిరుచ్చి నుండి రిలే); 9-0 (న్యూ. రి); 9-15 హిందీపాఠం; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం (విజయవాడనుండి రిలే); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) - వాతావరణ సూచన; 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (న్యూ. రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (న్యూ. రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-30 సుగమ సంగీత్ (తిరుచ్చినుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 మిర్తిపాడు పిచ్చుళ్ళ మీరాదాసు: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 మహ్మద్ సుభాన్‌ఖాన్: తబ్లా; 8-45 రాజమణి: భజన్, గీత్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళాసమాజం—శకుంతలా విలాసం: ఏకపాత్రాభినయం; స్త్రీల పాటలు, [illegible] డైరీ, ఇష్టాగోష్ఠి; 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 భాస్కర్ లక్ష్మణ్ కేల్కర్, బృందం: భజన్; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 వాద్యగోష్ఠి; 6-30 గ్రామసీమ—వచ్చేమాసానికి వ్యవసాయదారులకు సూచనలు; గీతావళి: వసంతా శంకర్; వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - విపణివీధి: సమీక్ష; గీతావళి: వసంతా శంకర్; 7-30 కవివాణి: పద్మావతీ—ప్రసంగం (హిం) ఆర్యవ్రతశాస్త్రి; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం. ఉ): 7-50 భాస్కర్ లక్ష్మణ్ కేల్కర్; బృందం: భజన్; 8-0 మహమ్మద్ సుభాన్‌ఖాన్: తబ్లా; 8-10 రామలింగం: సితార్; 8-30 వల్మీకి సేవా ప్రబంధం: సంగీతరూపకం—నిర్వహణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్; 9-0 (ఆం. ఉ. వా); 9-30 అజంతా సంగీతరూపకం (ఉ) 10-0 మహ్మద్ సుభాన్‌ఖాన్: తబ్లా; 10-10 రామలింగం: సితార్; 10-30 ప్రసార సమాప్తి.

శ్రీ కొసరాజు వెంకయ్యగారి మృతికి సంతాపం

నిడుబ్రోలు, జూన్ 15—అఖిలభారత వాలీబాల్ ఆంధ్ర ఛాంపియన్ శ్రీ కొసరాజు వెంకయ్యగారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ గుంటూరు జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంజయ్యగారు ఇలా తెలియజేస్తున్నారు:

"శ్రీ వెంకయ్యగారి ఆకస్మిక మరణం మమ్ముల నెంతో గాయపరిచింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్‌కు ఆయన తలమానికంవంటివారు. అఖిల భారత ఆటల పోటీలలో గుంటూరు జిల్లానుంచి వెళ్లిన ఛాంపియన్ అనిపించుకొన్న ప్రఖ్యాతిగాంచిన యువకుడు. ఆయన ఇప్పుడు యింకా బలియగుట మా దురదృష్టం. మేము ఒక రత్నాన్ని పోగొట్టుకొన్న అభాగ్యులం. మాకు ఈ లోటు తీరేదికాదు. మా అసోసియేషన్ తరఫున వారి ఆత్మకు భగవంతుడు శాంతి గూర్చాలని ప్రార్థిస్తున్నాము. వారి కుటుంబానికి మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము." (మ.వి.)

అసమానమైన!



(ప్రభాత్ స్టవ్ అండ్ లాంప్) ప్రొడక్ట్స్ కం. ప్రైవేట్ లిమిటెడ్

చిరకాలం మన్నికకు శ్రేష్ఠమైనవి —

చార్మినార్ ఆస్బెస్టాస్ సిమెంట్ వస్తువులు



మరమ్మత్తుల కేకుండా, చిరకాలం మన్నికకు, "చార్మినార్" ఆస్బెస్టాస్ సిమెంటు వస్తువులనే భారతీయ ఇంజనీరులు, కంట్రాక్టరులు ఎన్నుకుంటారు. మీ సమీపంలో వున్న డీలర్‌ను చూడండి, లేదా మాకు వ్రాయండి.

రేకులు, ఫెన్సింగులు వెంటిలేటర్లు. పొగగొట్టాలు మున్నగునవి.



హైదరాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, సనత్‌నగర్, హైదరాబాద్-18.

కాకినాడ, విశాఖపట్టణం తప్ప ఆంధ్రప్రదేశ్‌కు ఏజంటు

సౌత్ ఇండియన్ ఏజన్సీస్,
6-బి, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ (దక్కన్)
ఫోన్: 6827 టెలి: "SOUTHIND"

డీలర్లు:
జిల్లాలు: నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కృష్ణా, కరీంనగర్, నిజామాబాద్, కమ్మంమెట్టు; కడప.
తాలూకాలు: ఒంగోలు, గుడివాడ, తుని, రామచంద్రపురం, విజయనగరం సిటి ఏలూరు, ఆదోని, కాకినాడ, రాజమండ్రి.

ఆంధ్రప్రభ 26-6-57

సచిత్ర వార పత్రిక

ఇందులో....

★ "సీత నా ఇంట్లో స్థానంలేదు పో" గర్జించాడు తండ్రి. "ఇదేమిటీటా సుందరం" బావురుమన్నది తల్లి. "ఈ సంకుచితభావాల గల మనుష్యులమధ్య నే నుండను" వెళ్లిపోతూ అంటాడు కొడుకు, ఆ కుటుంబం ఏమౌతుంది?.... క్షణికోద్రేకాలు

★ "ఉత్తమా యిల్లాలినోయీ నన్ను ఉసురుపెడితే దోషమోయీ" రాగం తీస్తుంది భార్య. "ఏలనే కోకిలా ఇంత తీయని పాట" అందుకొన్నాడు భర్త. ఇంతకూ ఆనాడు.... ఆదివారం...

★ రిటైర్డు పోలీస్ సూపరింటెండెంటు రాఘవయ్యగారింట్లో తెల్లవారి లేచేసరికి ఇనప్పెట్టె తెరువబడి ఉంది. నగలూ నగదూ ఏమైనట్టు? అల్లుడు మూర్తి ఆరంభించాడు పరిశోధన. అంతు చిక్కదు. ఆ వెనుక?... సబ[...]

★ ఉషాదేవి ఆదరణతో ప్రెస్ కంపోజిటర్ జీవితం మారిపోయింది. ఒండొరుల హృదయాలలో ప్రేమాంకురాలు మొలకెత్తినవి. చివరికి ఆశ్చర్యకరమైన విచిత్ర ఘట్టంతో సమాప్తమవుతున్న.... అనాథ హృదయాలు [సీరియల్]

★ అందని లోతులు (పెద్ద కథ)

★ మరో రసవత్తర గాథ: మూడు బ్రతుకులు

★ వేసవిలో... (ఫోటోలు)

★ అలంకరణ-వ్యాసం; చిన్న పిల్లలకు (ప్రమదావనం)

★ చిట్టిబాబు ఉద్యోగం-గేయం; ఎవరు గొప్ప; అదృ[...] దాన మహిమ; నే నెక్కడ దాక్కునేది?; [...] వర్తన; మాట తప్పింది (బాల పత్రిక)

★ శ్రీ ఎ. నాగేశ్వరరావు చిత్ర వర్జోత్సవం-వ్యాసం; తె[...] ముందు తారలు (చిత్రపత్రిక)

★ తెలుపు-నలుపు

మామూలు శీర్షికలు

64 పేజీలు వెల 25 నయాపైసే

తిరుపతి దేవస్థానం బడ్జెట్టు నిర్వహణ

ధర్మకర్తల బోర్డు సమావేశంలో నిర్ణయం

తిరుపతి, జూన్ 16— నిన్న తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డు సమావేశం, బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగింది.

సభకు శ్రీయుతులు పంచాగ్నుల సూర్యనారాయణ, ఆలపాటి వెంకట్రామయ్య, ఒ.యే. సుబ్బారావు, ఆర్. నాదమునిరెడ్డిగార్లు హాజరైనారు. దేవస్థానం నిర్వాహకోద్యోగి శ్రీ చెరికాని అన్నారావు, పేష్కార్ శ్రీ సి. రామస్వామిరెడ్డిగార్లు సమావేశానికి హాజరైనారు.

1366 ఫసలీ రివైజ్డు బడ్జెట్టు, 1377 ఫసలీ బడ్జెట్టుపైన చర్చ జరిగింది. పిదప అవి ఆమోదించబడినవి.

1365 ఫసలీ రివైజ్డు ఎస్టిమేటు రు. 1,17,263 లో అంతిమ నిలువగా ఎంచబడినది. కాని, 30-6-56 వ తేదీ నాటికి రు. 9,85,452-5-9 నిజమ ఏర్పడింది. ఈ నిల్వ ఫసలీ 1366 వ బడ్జెట్టుకు ఆరంభ నిల్వగా తీసుకోబడింది. రివైజ్డు బడ్జెట్టు మేరకు మొత్తం రాబడి రు. 80,42,710 లు. కడపటి నిల్వ రు. 1,88,022 లు యేర్పడింది. ఇదే 1366 వ ఫసలీకి ఆరంభ నిల్వగా తీసుకోబడింది.

1365 ఫసలీకి సాధారణ రాబడి క్రింద రు. 40,01,800 లు అంచనా వేయబడింది. కాని, నికరంగా వచ్చిన మొత్తం రు 47,90,436 లు. ఈ అధిక రాబడికి ముఖ్య కారణం దేవస్థాన కానుకలుగా రు. 3½ లక్షలు రావడం బస్సు ట్రాన్స్‌పోర్టుతో రు 3 లక్షలు రావడం, కేంటీన్ మొదలగు వాటి నుంచి రు. 60,000 లు రావడంవల్ల ఏర్పడింది.

1365 ఫసలీ బడ్జెట్టులో కేపిటల్ ఖర్చు అనుభవించు నిమిత్తము 25 లక్షల రూపాయలకు ప్రత్యేకంగా పెట్టుబడి నిలువచేసుకొనవలసినదిగా నిర్ణయించబడినది. కాని, అధిక రాబడి వచ్చినందువల్లను, కేపిటల్ ఖర్చులు తగ్గినందువల్లను, ఇన్వెస్టుమెంటు ధనమునుండి తీసుకోబడలేదు. ఇదియుగాక 7.255 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టబడినది.

మే 22 వ తేదీనుంచి విద్యుచ్ఛక్తి శాఖలు ప్రభుత్వానికి అప్పగించబడినది. దానిలో 3 లక్షల రూపాయలుకూడా ప్రభుత్వానికి అప్పగిస్తూ, ప్రభుత్వం స్వాధీనంచేసుకొనుటకు మునుపు నిర్ణయించిన ఎనుబంధగా వారు కోరవలసినదిగా చెప్పబడినది. మునుపే ఈ శాఖకు దేవస్థానంవారు 19 లక్షల రూపాయలు అప్పు యిచ్చివున్నారు.

1367 ఫసలీ బడ్జెటు అంచనా

1366 ఫసలీ రివైజ్డు ఎస్టిమేటులో రు 1,88,022లు కడపటినిల్వగా యేర్పడింది. ఇదే 1367వ ఫసలీకి ఆరంభ నిల్వగా తీసుకోబడింది.

1366 రివైజ్డు ఎస్టిమేటులో సాధారణ ఖర్చు క్రింద రు. 36,82,460లు వేయబడెను. కాని, 1367వ ఫసలీ బడ్జెట్టు ఎస్టిమేటులో రు 51,56,650 లు ఆదే ఖర్చులకుగాను వేయబడింది. ఇంత అధికంగా ఖర్చు పెట్టుటకు కారణం క్రింద కనినవి.

తిరుపతిలో ఆసుపత్రి కట్టుటకు దేవస్థానంవారి విరాళం రు 10,00,000లు, డాక్టర్ మోదిగారి నేత్రచికిత్సకుగాను రు 10,000లు, శ్రీనివాసుని చిన్నప్రతిమలు చేయుటకు రు 20,000లు, విద్యుచ్ఛక్తి దీపాలకుగాను అధికఖర్చు రు40,000లు, అదనంగా నియమింపబోవు ఉద్యోగులు, దేవస్థానం ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వు మేరకు అదనంగా రు 6 లక్షరుపు ... రు 1,00,000లు, కపిలతీర్థం రోడ్డు మరమ్మత్తు రు 20,000లు, బస్ ట్రాన్స్‌పోర్టులో అధికంగా బస్సులు నిర్వహణ రు. 1,00,000, కాంటీన్‌లో అధిక ఖర్చు భరించుటకు రు. 50,000, జంతు ప్రదర్శనశాల బొటానికల్ గార్డన్సు నిర్వహణకు రు 45,000, శ్రీ వెంకటేశ్వర అనాధ శరణాలయంలో 159 శరణార్థుల నుండి 200 కి అధిక పరుచుటకు కావలసిన ఖర్చు రు. 15,000, ఆర్జిత రాబడిలో అధిక అంచనాలకు అనుగుణంగా పడితరాలలో అధిక ఖర్చుకుగాను రు. 60,000.

ధర్మకర్తృ బోర్డువారు అప్పుడప్పుడు మంజూరు చేసిన పనులలో అనేకం నిర్వహింపబడుతున్నవి. 1367 ఫసలిలో కేపిటల్ వర్క్సుకుగాను రు. 29,01,500 అంచనా వేయబడివున్నది. ఆర్డినరి ఖర్చులలో అధికం ఏర్పడినందున నిల్వ యేమీ లేకపోయింది. రు. 7.39 లక్షలు కేపిటల్ ఆదాయానికి తీసుకొన్నచో రు. 20 లక్షలు లోటు యేర్పడివున్నది. ఇన్వెస్టుమెంటు నిలువ రు 45 లక్షలు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం యూనివర్శిటీవారికి అప్పగించబడినది. దానికిగాను వుంచిన రు. 6.25 లక్షలు యూనివర్శిటీకి మార్చబడింది.

తిరుమల మురికినీటి కాల్వలు నిర్మించడం, పాపనాశనానికి రోడ్డు నిర్మించడం, తిరుమలలో కొత్త సత్రం కట్టడం మొదలగు పనులకుగాను మొత్తం ఖర్చు ఈ బడ్జెట్టులో యేర్పాటు చేయలేదు. ఈ సంవత్సరానికి కావలసిన మొత్తమే కేటాయించబడినవి.

1367 వ ఫసలీలో తీసుకొనబడు కేపిటల్ పనులు: సిబ్బందులకుగాను యిండ్లు కట్టుటకు రు. 1 లక్ష, స్థలము కొనుటకు రు. 15 వేలు, ఆనందనిలయ విమానపనులకుగాను రు. 5 లక్షలు, వాహనాలు, మరామత్తుకు రు. 20 వేలు, తిరుమలలోస్వామి పుష్కరిణిచుట్టు వున్న చోటును స్వాధీనం చేసుకోడానికి రు. 50 వేలు, జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకుగాను రు. 55 వేలు, బొటానికల్ గార్డెనునికి రు. 55 వేలు, తిరుపతి, తిరుమలలోని సత్రమునకు రు. 8 లక్షలు, కొత్త సత్రమునకు నీటిసరఫరా యేర్పాటుకు రు. 30 వేలు, నీటిసరఫరాకు పైప్‌లైన్ వెయ్యడానికి రు. 30 వేలు, ఏన్సులకుగాను కొట్టాయి నిర్మించడం రు. 17 వేలు, డ్రైనేజి ఫారం రు 25 వేలు, తిరుమల మురికి నీటి కాలువ రు 50 వేలు, పాపనాశనం రోడ్డు రు. 1 లక్ష, శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాలకు కట్టడం రు. 2 లక్షలు, స్త్రీల కళాశాలకు రు. 2 లక్షలు, హాస్పటల్‌కు రు. 1 లక్ష, బీదల శరణాలయంలో అధికంగా కట్టడం రు. 3½ [illegible].

నిర్మాణ కృషితో దేశ సంపద అభివృద్ధి

శ్రీ కూర్మంలో ప్రాథమిక ఆరోగ్య మందిరానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ బసవరాజుగారి హితవు

శ్రీకాకుళం, జూన్ 18—"ఒక కాలంనాటి ధర్మం, మరొక కాలానికి ధర్మంగాదు. కొన్ని సంవత్సరాల క్రితం దేశంకోసం జైలుకు వెళ్ళడం ధర్మం. కాని, ఈనాడు జైలుకు వెళ్ళితే రాజకీయ ప్రాముఖ్యం వస్తుందని కొన్ని రాజకీయ పార్టీలు అనుకోవడం పొరపాటు—ఈనాడు కావలసినది—ప్రజలకు ఉత్సాహం కలిగించి, వారిచే సృజనాత్మకమైన పనులు చేయించి, తద్వారా దేశ సౌభాగ్యాన్ని పెంపొందించడం" అని ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ వల్లూరి బసవరాజుగారు నేడు శ్రీ కూర్మంలో ప్రాథమిక ఆరోగ్య మందిరానికి శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

గార బ్లాకులో చేరిన శ్రీ కూర్మంలో ఈ శంకుస్థాపనోత్సవంలో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ బెండి కూర్మన్నగారు సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ఈ సభలో పాల్గొన్నారు. శ్రీ టి. పాపారావు (ఎం. ఎల్. ఎ)గారు పతాకోత్సవం గావించారు.

ఈ ఆరోగ్య మందిరానికి పెద్ద మొత్తం విరాళ మిచ్చిన శ్రీ కోరాడ పెంటన్నగారు మంత్రులకు సన్మాన పత్రం సమర్పించారు. పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ కృష్ణన్నగారు స్వాగతపత్రం సమర్పిస్తూ, "దశావతారములలో రెండవ అవతారం శ్రీ కూర్మావతారం. ఈ అవతారమూర్తి కోవెల శ్రీ కూర్మంలో తప్ప భారతదేశంలో ఎక్కడా లేదు. కాబట్టి అమాత్యశేఖరులు ఈ పుణ్య క్షేత్రాభివృద్ధికి శాశ్వత పథకం వెయ్యాలి" అని విజ్ఞప్తి చేశారు.

మంత్రి బసవరాజుగారు మాట్లాడుతూ "విష్ణుమూర్తి అవతారం ఎత్తాడు. అది శాశ్వతంగా నిలిచిపోయింది. మేము మంత్రులుగా అవతారం ఎత్తాం కాని శాశ్వతములు కావు. అయినప్పటికి ప్రజాభ్యుదయ కార్యక్రమాలు జరిపిస్తూ శక్తివంచన లేకుండా ప్రజాసేవ చేయాలి. ఈనాడు గ్రామీణులలో నూతన చైతన్యం కలబడుతూంది. గ్రామాలకు కావలసిన మంచి నీళ్ళు, విద్య, ఆరోగ్యం—మొదలైనవి కనీసపు సౌకర్యాలు లేకపోతే సాధించిన స్వరాజ్యం సఫలం కానేరదు" అన్నారు.

ఇంకా యిలా చెప్పారు:

"తెలంగాణాలో కొన్ని కొన్ని గ్రామాలలో త్రాగడానికి మంచినీళ్ళు లేవు. అయితే, ఇన్ని గ్రామాలకు ఇన్ని అవసరాలు ఒకే రోజులో ప్రభుత్వం తీర్చడం కష్టం. అయితే దీనికి ప్రజా సహకారం ఉండాలి. ఎక్కడైతే రైతు బలంగా దబ్బుతో ఉన్నాడో అక్కడ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే ధనంలేని గ్రామాలలో శరీర కష్టం యిచ్చి అయినా ఈ కార్యక్రమాలు జరిపించుకోవాలి. మన పెద్దలు త్యాగంచేసి స్వరాజ్యాన్ని సాధించారు. అయితే మన పిల్లలకు మనం ఏం యివ్వబోతున్నాం. మనం త్యాగంచేసి మన పిల్లలకు దేశ సౌభాగ్యం అప్పగించాలి. రాబోయే కాలం చాల మంచి కాలం. మనం దారిద్ర్యం 15 సంవత్సరాలలో పోగొట్టుకోగలమని నెహ్రూ చెప్పారు. ఈ అవకాశం తీసికొని నెహ్రూ నాయకత్వాన మనమంతా కృషిచేస్తే మనం ముందుకు పోతాం; లేకుంటే ప్రపంచంలో మనం వెనక బడిపోతాం. అంటూ ఇటువంటి పుణ్య క్షేత్రంలో వాచే శంకుస్థాపన చేయబడిన ఆరోగ్య కేంద్రం అందరికి ఉపకరించేటట్టు భగవంతుడు తోడ్పడుగాక."

మంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి విశాలాంధ్ర నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన తెలంగాణా నాయకులు బసవరాజుగారు శంకుస్థాపన చెయ్యడం సంతోష మన్నారు. గ్రామాలని అభివృద్ధిచేసి ముందుకు తీసికొని వెళ్ళడమే ప్రభుత్వ లక్ష్యమని, కాబట్టి గ్రామస్థులు ప్రభుత్వ ప్రణాళికలు విజయవంతం చేసిననాడు దేశం సుభిక్షంగా ఉండగలదని చెప్పారు.

అధ్యక్షులు శ్రీ కూర్మన్నగారు మాటాడుతూ బసవరాజుగారు విశాలాంధ్ర నిర్మాణంలో చేసిన కృషి మరువరాని దన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్లానింగ్ మంత్రి కావడం గ్రామాభ్యుదయానికి శుభోదయమని చెప్పారు. శ్రీకూర్మంలో ఆరోగ్య కేంద్రం ఉన్నా దుర్గ బ్లాకు ప్రజలందరికీ వైద్య సౌకర్యం అందేలాగు డాక్టర్ సంచారం చేస్తూంటారని, కాని, యాత్ర వేళలో ఈ కేంద్రం ఎంతేనా సేవ చేయవచ్చునని చెప్పారు.

శ్రీ తిమ్మరాజు వెంకట శివరావుగారు శంకుస్థాపన సందర్భంలో వ్రాసిన గేయాన్ని చదివారు.

మంత్రులు శ్రీ కూర్మనాధుని దర్శించారు. కలెక్టర్ సుందరేశన్ ప్లానింగ్ ఆఫీసర్ శివసుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖాధికారి భాస్కరరావు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, ఆరోగ్య కేంద్ర డాక్టర్ శ్రీ ఆంజనేయులుగార్లు, శాసనసభ్యులు, పైడి నరసింహారావు తదితర ఆఫీసర్లు వెంబడి ఉన్నారు.

తర్వాత మంత్రులు ఆదర్శ గ్రామం సింగుపేట చూచారు. మంత్రి బసవరాజుగారు ఈ ఆదర్శగ్రామం అసంపూర్ణంగా ఎందుకు నిలిచిపోయిందో ఆఫీసర్లను ప్రశ్నించారు. ఆఫీసర్లు ఏవో ఫైల్స్ చూపించారు. కాగితాలు లేవు. కార్యాలు ద్వారా చేసి చూపెట్టాలంటూ కొన్ని సూచనలు చేశారు.

తెనాలి, జూన్ 21—తెనాలి వాస్తవ్యులు ప్రసిద్ధ కవులు అగు శ్రీ కొండూరు మల్లికార్జునశాస్త్రిగారు 20వ తేదీ ఉదయం తెనాలిలో వారి వసతి భవనంలో మరణించినారని తెల్పుటకు విచారమగుచున్నది. "శ్రీ రామ జననము", "వీరబ్రహ్మేశ్వర చరిత్రము" మొదలగు హరికథలను వ్రాశారు. పెక్కురు శిష్యులను తయారుచేసి యున్నారు. సరస్వత సేవ చేసి వున్నారు. సంగీతంలో "లని" నీరికి చెడ్డ పాండిత్యం వున్నది. వీరి ఎనుబది సంవత్సరాలు.

... యాదాయాలమీద ఆనాధశరణాలయం ... కాని పన్నుల రేట్లు, దేవస్థానం ... యున్నవి మొత్తాలు ... 75 శాతమున్నవి. ఇతర పన్నులకు ... పనులు కూడా పూర్తిగా జరగడంలేదు.

తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో తొ...

వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో విలంబన

స్థల నిర్ణయంలో ఇంజనీర్ల అభిప్రాయభేదాలే కారణమని మంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

టెక్కలి, జూన్ 17—ఆంధ్ర ప్రభుత్వ స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు, శ్రీయుతులు బొడ్డేపల్లి రాజగోపాలరావు (యం.పి.), పైడి నరసింహప్పారావు (యం. యల్. ఎ.), బెండి కూర్మన్న, టంకాల శిఖామణి గుప్త, పోలాకి సూర్యనారాయణ గారలు వెంటరాగా టెక్కలినుంచి నిన్న సాయంత్రం మోటార్లపై బ్రాహ్మణతర్లకు వెళ్ళారు.

లోకసభ సభ్యుడు శ్రీ రాజగోపాలరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో బ్రాహ్మణతర్ల హరిజన సంఘం, నెచ్చర్ల రాములు (యం. యల్. ఎ.), శివాజీ (ప్రముఖ ప్రజా సేవకుడు) పంచాయతీ సంఘం మంత్రిని బ్రాహ్మణతర్లలో మాధ్యమిక పాఠశాల నెలకొల్పవలసిందిగా అర్థించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ క్రింద బ్రాహ్మణతర్లను చేర్పించవలసిందని కోరారు. స్టాంపులు, కోర్టు ఫీజు స్టాంపులు అమ్మకం పంచాయతీలకు అప్పచెప్పి కొంత ఆదాయం వాటికి ముట్టేటట్లు ఏర్పాటు చేయించవలసిందిగా శ్రీరాములు (యం. యల్. ఎ.) గారు విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఉచిత రీతిని సమాధానం చెప్పి, సపరివారంగా పలాస వెళ్ళారు. పలాసలో పంచాయతీబోర్డు, సోషలిస్టు పార్టీ కార్యకర్తలు, శ్రీ నెచ్చర్ల రాములు (యం. యల్. ఎ.) గారు పాతపట్నం తాలూకా గ్రామాలు కొన్ని విడదీసి పలాసకు చేర్చి నూతనంగా పలాస తాలూకా నిర్మించవలసిందని, సివిల్ అసిస్టెంటు సర్జన్ గల ప్రభుత్వ వైద్యాలయంగా స్థానిక డిస్పెన్సరీని అభివృద్ధి చెయ్యాలని కోరారు. నీటి సరఫరా, డ్రెయినేజి ప్రణాళిక పలాసలో అమలు జరపవలసిందిగాను, ప్రసూతి కేంద్రం నెలకొల్పవలసిందని, పంచాయతీ శాసనములో మార్పులు చేయవలసిందని కూడా కోరారు. శ్రీ రాజగోపాలరావు (యం. పి.) గారు సభకు అధ్యక్షత వహించారు.

మంత్రి—తన సమాధానంలో ఇలా చెప్పారు. 1950 వ సం. చట్టమును ఇప్పుడు తెలంగాణా ప్రాంతానికి సమన్వయం చేయవలసి వుంది. పంచాయతీబోర్డుల కార్యనిర్వాహకోద్యోగులు విధులు, ఆవశ్యకతలను గూర్చి, పరిమితి గూర్చి, ప్రతి ఒక్కరు అభిప్రాయములు ఇవ్వవలసి వస్తుంది. ఇంజనీర్ల అభిప్రాయ భేదాల వల్ల వంశధార ప్రాజెక్టు స్థలం నిర్ణయంలో అలస్యమౌతున్నది. అంతేగాని, ప్రాజెక్టునిర్మాణం ఆగిపోయిందని భ్రమ చెందవలసిన పని లేదు. వంశధార ప్రాజెక్టు ఏదిగా రాగలదు."

సోంపేటకు మంత్రి రాక

బహిరంగ సభలో శ్రీయుతులు గోడా నరసింహం, దుర్గమహంతి దాసన్న పట్నాయక్, వారణాసి భానుమూర్తి, కొత్తపల్లి నర్సయ్య, సిందిరి రామస్వామి గారలు పాడిగాం ప్రాజెక్టు నిర్మాణం, మేజర్ పంచాయతీలకు నాలుగవ పాలు రాబడి కేటాయింపు, ముంపుల్ని తప్పించడం, రాజకీయ బాధితులకు అందు ముఖ్యంగా స్థిరాస్తులు లేని వారికి భూములు బాగుచేయించుకొనుటకై అప్పు లిప్పించవలసిందిగా అర్థించారు.

శ్రీ భానుమూర్తిగారి సూచనను మన్నించి ఆంధ్రకేసరి స్మృతికి సంతాపం ప్రకటించారు.

తరువాత మంత్రి ఇలా చెప్పారు:

"స్వల్ప కాలంలో భారీ ప్రాజెక్టులు నాగార్జున సాగర్ కృష్ణ ఆనకట్ట ప్రారంభించ గలిగాము. త్వరలో వంశధార ప్రాజెక్టు ప్రారంభం కానున్నది. ఈ అభ్యుదయ కార్యక్రమంలో ప్రభుత్వంతో సహకరించాలి."

పంచాయతీబోర్డు కార్యాలయాన్ని, మిషనరీ వైద్యాలయాన్నీ మంత్రి తిలకించారు. పంచాయతీ బోర్డువారు కోరిన అగ్నిమాపక యంత్రం మంజూరుచెయ్యడం విషయం హోం శాఖ మంత్రికి తెలియచేస్తానని వాగ్దానం చేశారు.

అనంతరం ఉద్యానవనానికి కేంద్ర మనదగు కవిటకు మంత్రి సపరివారంగా వెళ్ళారు. పంచాయతీ బోర్డు, యువజన కాంగ్రెసు, తాలూకా కాంగ్రెసు, కిసాన్ సమ్మేళన మున్నగు సంఘాలు "కరువు రోడ్లను పక్కా రోడ్లుగా మార్చిడి, విద్యుచ్ఛక్తి సరఫరా, పజీరియా—ఇచ్ఛాపురం రోడ్డు మరమ్మత్తు, బహుదానది ఆనకట్టు నిర్మాణం, గొణపంద—పస్సాకి గెడ్డలు మరమ్మత్తులు, మరసేట వంతెన, కొబ్బరిపీచు పరిశ్రమకు తోడ్పాటు" జరిపించాలని విజ్ఞప్తి చేసినవి.

మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఇలా చెప్పారు :—

"ఒక్క రోజులో మన అవసరాలన్నీ తీర్చు కొనలేము. అదనంగా పన్నులు విధించకుండా ప్రభుత్వం ప్రజాహిత కార్యాలు సాధించగలదా? బాధ్యత వహించవలసిన రోజులివి? కష్టించి పని చెయ్యవలసిన సమయ మిది. ఏది ఏది "సానేళ్ళు కష్టపడినచో రానున్న తరాలవారికి సుఖ జీవనానికి సదుపాయాలు కల్పించినవారం కాగలం. అర్థంలేని వ్యర్థ విమర్శలకుపోక దేశాభ్యుదయానికి గట్టి ప్రయత్నములు సాగించాలి. ద్వితీయ ప్రణాళికలో రోడ్ల ఖర్చుకు తక్కువ సొమ్ము మంజూరు చెయ్యబడగలదు. ఆహార, సేద్య, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలను గూర్చి ప్రాధాన్య మివ్వబడింది."

సభాధ్యక్షుడు శ్రీ బెండి కూర్మన్నగారు ఇలా అన్నారు:

"సమస్యలు కలవు. అన్నీ ఒక్కసారిగా తీరవు. ఒక్కొక్క విషయంపై కేంద్రీకరించి సాధించ ప్రయత్నిద్దాం" పిదప ఇచ్ఛాపురం ఉన్నత పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఉప్పాడ నగబాబు (యం. యల్. ఎ.) పట్టణ కాంగ్రెస్ ... బుద్ధిమ (పంచాయతీ ప్రెసిడెంట్) నీలాద్రి ... (హైస్కూలు డెవలప్‌మెంటు కమిటీ అధ్యక్షుడు) గారలు తమ ఇచ్ఛాపురం స్కూలులో ... ఫారం నెలకొల్పాలని ప్రసూతి శిశు రక్షణ కేంద్రం స్థాపించాలని, ఉపాధ్యాయులకు వసతి కొంపలు నిర్మించాలని, మంచినీటి సరఫరా, బాహుదానది ఆనకట్ట, ఉద్యానం గిరుపు రోడ్డు బాగుచేయాలని అర్థించారు.

మంత్రి తన జవాబులో "ప్రతి తాలూకా కేంద్రమున గల వైద్యాలయం ప్రభుత్వమే నిర్వహించు సను సిద్ధాంతం ఇచ్ఛాపురానికి కూడా వర్తిస్తుంది. పిదప సారం గూర్చి తగిన కృషి జరగాలి. జాతీయ, గ్రామీణ, నీటి సరఫరా. పారిశుద్ధ్యం ప్రణాళిక అమసనది ఒకటి గలదు. గుంటూరుజిల్లా పల్నాడు, కదిరి తాలూకాలలో నాలుగు యూనిట్లు, నెల్లూరులో గద్వాల ప్రాంతంలో రెండు యూనిట్లు ఈ ప్రణాళికలో ఉన్న వనుకుంటాను. ఇచ్ఛాపురం కూడ ఇటుపై దానిలో చేర్చడానికి ప్రయత్నించ వచ్చును. డ్రెయినేజీ స్కీము గురించి ఆశ వద్దు. కాకినాడ, విశాఖపట్నంలకు 190 లక్షలు రెండవ ప్లానులో కేటాయించబడింది."

రాత్రి పంచాయతీబోర్డు సభ్యులు, పుర ప్రముఖులు డాక్ బంగళాలో మంత్రికి విందు చేశారు.

నేటి ఉదయం కలకత్తా మెయిలులో హైదరాబాద్‌కు శ్రీ రెడ్డిగారు వెళ్ళారు.

బ్లాకుల అభివృద్ధికి రైతుల తోడ్పాటు

ఆయాపరిస్థితులనుబట్టి ప్రభుత్వం ప్రోత్సహించాలని శ్రీ గోపాలకృష్ణయ్యగారి సూచన

శ్రీకాకుళం, జూన్ 18—జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకు నిజ స్వరూపం చూచి తెలుసుకొని చెప్పడానికి గాను ప్రభుత్వం శాసన సభ్యుల జట్టు ఒకటిని నియమించింది. ఈ జట్టుకు నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు. ఈయన జర్నలిస్టు శ్రీ మాదల వీరభద్రరావుగారితో కలిసి శ్రీకాకుళంవచ్చారు. ఆమదాలవలస బ్లాకులో ఆదర్శ గ్రామం తిమ్మాపురం. ఆదర్శ సేరీ గ్రామం తాళవలస చూచి నారాయణపురం ప్రాజెక్టు సందర్శించి గార బ్లాకులో గ్రామాలను పరిశీలించారు.

ఈ సందర్భంలో "ఆంధ్రప్రభ" ప్రతినిధి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని కలుసుకొని "మీ అభిప్రాయ మిమ్మ"ని కోరగా ఆయన క్రింది విధంగా చెప్పారు:

"బ్లాకులలోవున్న ప్రాంతం, ఎస్టేటు ప్రాంతం, రైతుకు పట్టా యివ్వడం లేదు—అందుచేత ... లేకుండా ఉన్నాడు. డెవలప్‌మెంట్ ప్రాంతంలో హెచ్చుగా యివ్వబడిన మొత్తం అప్పు సరిగా వినియోగింపబడకుండా ఉండిపోతున్నది. కాబట్టి పరిస్థితి చూచి రైతుకు పట్టా యిస్తే, రైతు బ్లాకు విషయమై శ్రద్ధ వహించ కలుగుతాడు. ధన రూపంగాను, శ్రమదానం గాను యిచ్చి బ్లాకులో అభివృద్ధి పథకాలకు తోడ్పగలడు. ప్రభుత్వ ప్రణాళిక విజయం కాగలదు"

ముఠా రాజకీయాలలో మునిగిపోయిన వంశధారా ప్రాజెక్టు గురించి యిలా చెప్పారు.

"వంశధార ప్రాజెక్టు నిర్మాణం సత్వరం జరగాలి. అది కేవలం నీటి సరఫరా కొరకే కాదు. ఏర్పాధారమైన ప్రాంతమంతా శాశ్వతంగా పండుకుంది కాబట్టి. తర్వాత వంశధార నదివల్ల దెబ్బ తింటూన్న కళింగపట్నం మొదలగు ప్రాంతములు కూడా రక్షింపబడతాయి. ఒకవైపు అధికతరమైన పంటకు—ఇంకొకవైపు వంశధారకు ఆహుతి అవకుండా గ్రామాల రక్షణకు ఉపకరించగలదు. కాబట్టి రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్టు నిర్మించబడాలి."

వావిలాల గోపాలకృష్ణయ్యగారు వంశధారా ప్రాజెక్టు స్థలం చూచారు. మరి కొంతవారం వెళ్ళుదామంటే బ్రహ్మాండమైన వర్షం వచ్చినది.

బౌద్ధ విజ్ఞానానికి ఒకనాడు ఆలవాలమైన సాలిహుందాం చూచి వావిలాల యిలా అన్నారు. "విజిటర్స్ బుక్" ఒకటి ఉండాలి ఎందుకంటే బౌద్ధ విజ్ఞానం వైశిష్ట్యం తెలుసుకొందుకు, సాలిహుందాంలో త్రవ్వకాలలో దొరికిన విశేషములు. అక్కడే ఉంచబడాలి. ప్రదర్శనాలు కట్టాలి"

వావిలాల అండ్ పార్టీ విశాఖకు వెళ్ళిపోయారు.

వివాహ మహోత్సవాలు

తిరుత్తణి, జూన్ 18—స్థానిక వణిక్ప్రముఖులు శ్రీ మోదుగూరు కృష్ణమసెట్టిగారి పుత్రుడు శ్రీ పురుషోత్తమశెట్టికి, శ్రీ కుందా శేషయ్యసెట్టి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి కమలమ్మకు నిన్న ఇచట సూరావారి సత్రంలో వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది.

బంధు మిత్రులు అనేకులు వచ్చి, వధూవరులను ఆశీర్వదించారు. సాయంత్రం భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

* * * *

బాపట్ల, జూన్ 16—నర్సాయపాలెం గ్రామంలో శ్రీ కామేపల్లి తిరుపతిరాయుడుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి పుష్పమునకు, శ్రీ వాసిరెడ్డి రంగనాయకులుగారి కుమారుడు శ్రీ వెంకటప్పయ్యకు వైభవోపేతంగా వివాహ మహోత్సవం నిన్న జరిగింది.

పెండ్లికుమారుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం ... శ్రీ వి. యస్. కృష్ణగారి సోదరుని కుమారుడు. వివాహానికి ఆంధ్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ మంతెన వెంకటరాజు (యం. యల్. ఎ.), బాపట్ల పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యల్. బి. మనోహరరావు, గోల్డెన్ టొబాకో కంపెనీ ఆఫీసర్ శ్రీ వి. సీతాపతిరావు గార్లు, ఇతర ప్రముఖులు వచ్చి వధూవరుల నాశీర్వదించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి చిత్రపటా విష్కరణ

చెరుకుపల్లి పంచాయతీబోర్డు భవనంలో మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారిచే

రేపల్లె, జూన్ 17—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు రేపల్లె తాలూకాలో పర్యటనచేసే నిమిత్తం నిన్న సాయంత్రం చెరుకుపల్లి వచ్చినారు. తాలూకా కాంగ్రెస్ తరపున కార్యదర్శి శ్రీ తంగిరాల పిచ్చయ్యశాస్త్రిగారు మంత్రిని పుష్పమాలా అలంకృతులను గావించి స్వాగత మిచ్చినారు.

అనంతరం చెరుకుపల్లి పంచాయతీబోర్డు వారి స్వంత భవనంవద్ద ఏర్పాటుచేసిన సభకు వెళ్ళారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుగారు జాతీయ జెండా ప్రతిష్ఠ గావించారు. పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రావుగారిని పుష్పమాలా అలంకృతులను గావించి స్వాగతపత్రం సమర్పించి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి తైల వర్ణ చిత్రపటం ఆవిష్కరింపవలసినదిగా కోరారు.

మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు చిత్రపట ఆవిష్కరణ గావించి ఇలా అన్నారు:

"శ్రీ సంజీవరెడ్డిగారు ప్రజా విశ్వాసము పొందిన ప్రజా నాయకులు. పరిపాలనా దక్షత కలిగిన రాజకీయ చతురులు. నిర్విరామంగా పని చెయ్యడం ఆయనకు మొదటినుంచి అలవాటు. ఆయన ప్రజా విశ్వాసానికి పాత్రులైనారు. శ్రీ సంజీవరెడ్డిగారి క్రింద మంత్రిగా పనిచేసే అవకాశం నాకు కలిగినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. ఆయన చిత్రపటం ఆవిష్కరించే అవకాశం నాకు మీరు కల్పించినందుకు మీకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను."

మంత్రికి ప్రాథమిక ఉపాధ్యాయ సంఘంవారు మెమోరాండం యిచ్చారు.

సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు.

నడింపల్లిలో స్వాగతం

పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ రామకోటయ్యగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. మంత్రి దీనికి సమాధానం చెప్పి తన గౌరవార్థం యిచ్చిన అల్పాహార విందులో పాల్గొన్నారు.

గూడవల్లితో

గూడవల్లి హైస్కూలులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రికి పంచాయతీ బోర్డువారు ఉపాధ్యాయ సంఘంవారు స్వాగత పత్రాలు సమర్పించినారు. మంత్రి తమ కిచ్చిన స్వాగతపత్రాలకు ఉచితరీతిని సమాధానాలు చెప్పినారు.

భట్టిప్రోలు హైస్కూలులో జరిగిన సభకు శ్రీ మంతెన వెంకటరాజుగారు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించినారు. స్కూలు కమిటీవారు ... సమర్పించినారు. సభాధ్యక్షులు ఇలా అన్నారు:

"ఈ జిల్లాలో వున్న హైస్కూళ్ళు మరెవ్వటను లేవన్నారు. ఎలిమెంటరీ స్కూళ్ళు కూడా 4 వేల వరకు వున్నవన్నారు. ప్రభుత్వం ఈ జిల్లాలో విద్యాభివృద్ధికి ఖర్చు చాలా ఎక్కువగానే చేస్తున్నది. ఇంకా ప్రభుత్వాన్ని అర్థం కోరకు అర్థించటం సబబుకాదు. భూసంస్కరణలు త్వరలో రాబోతున్నవి గాన భూస్వాములు, శ్రీమంతులు తమ తమ ధనాన్ని విద్యాసంస్థలలో దాచుకొనటం ఇహపర సాధ్యమైన మార్గం."

"స్వర్గీయ తుమ్మల మల్లిఖార్జునరావుగారి దాతృత్వంతో ఈ పాఠశాలాభవనం నిర్మించడం సంతోషదాయకం. ఇందుకు ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక వందనములు తెలియ జేస్తున్నాను. మీరు కోరిన కోరికలకు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మీకు తెలియనిది కాదు. ఇక పరి వెనుకబడిన ప్రాంతముల విద్యాభివృద్ధికి ప్రాధాన్య మివ్వడం అవసరం. కాని, పిలుసుబట్టి వెనుకా ముందు చూచుకొని మీకు తగిన సహాయం ప్రభుత్వం చెయ్యగలదు."

అనంతరం అల్పాహార విందులో మంత్రి పాల్గొన్నారు.

రేపల్లెకు మంత్రి రాక

రేపల్లెకు రాత్రి పది గంటలకు వచ్చారు. శ్రీ ఉన్నవ చింపయ్యగారు మంత్రి గౌరవార్థం విందు చేశారు. మంత్రి విందులో పాల్గొని తరువాత రహదారీ బంగళాలో విశ్రాంతి తీసుకున్నారు. మరునాటి ఉదయం మంత్రి పట్టణ ప్రముఖులకు దర్శనమిచ్చి రేపల్లె హైస్కూలు కాలేజీ చేయుటకుగాను పట్టణ ప్రముఖులు స్థానిక శాసన సభ్యులతో గోష్ఠి జరిపారు. కాలేజీ స్థాపనకు అయిదారు లక్షలు ఖర్చు అవుతుందని, అందువల్ల ఇప్పుడు వున్న హైస్కూలులో ఏడవఫారం పెట్టి హయ్యర్ సెకండరీ హైస్కూలుగా మార్చుటకు గాని లేక బహుశాఖ సాధక ఉన్నత పాఠశాలగా మార్చడానికిగాని ఏర్పాటు చేసుకుంటే బాగుండునని శ్రీ మంతెన వెంకటరాజుగారు యిచ్చిన సలహాలను అందరు ఆమోదించారు. ఈవిధంగా జరిగే హైస్కూలుకు డాక్టర్ మురహరి అండ్ పుష్పవతీ మెమోరియల్ పేరు వుంచుటకు ఇందుకు డాక్టర్ మురహరి కుటుంబంనుంచి 35 వేల రూపాయలు యిచ్చుటకు నిర్ణయం జరిగింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 35 వేల రూపాయలు ఇస్తుందట.

మంత్రి యిందుకు తగిన సహాయం చేస్తానన్నారు. జులై నుండే ప్రారంభించుటకు తగిన పనులు అన్నీ ప్రారంభింపబడినవి.

అనంతరం శ్రీ ఉన్నవ చింపయ్యగారు చేసిన అల్పాహార విందును స్వీకరించారు. మంత్రి సంచారంలో ఆర్. డి. ఓ. శ్రీ కె. సత్యనారాయణగారు శ్రీ ఎండలి వెంకటకృష్ణారావు (ఎం. పి). శ్రీ మంతెన వెంకటరాజు(ఎం. ఎల్. ఏ), శ్రీ అనగాని భగవంతరావు(ఎం. ఎల్. ఏ), జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు, తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ తంగిరాల పిచ్చయ్యశాస్త్రిగార్లు పాల్గొన్నారు.

టెక్కలి, జూన్ 20—ఇచట కనీసం పదిమందికైన శీతజ్వరం (ఇన్‌ఫ్లూయెంజా) సోకినట్లు తెలిసింది. ఇనాక్యులేషన్ షెడ్యూలు ఏర్పాటుచేయబడనున్నవి.

"ధాన్యం నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి"

మణుగు రు. 15 లకు మించకుండా అమ్మించాలని అభ్యర్థన

చీరాల, జూన్ 15—ధాన్యపుమిల్లులవద్ద, మిల్లర్లవద్ద, వ్యాపారస్థులవద్ద నిల్వవున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేసి, మణుగు బియ్యం రు. 15 లకు మించని ధరతో ప్రజలకు అమ్మకం చేయాలని కోరుతూ ఈ రోజు చీరాల ట్రావెలర్సు బంగళాలో మకాం చేసి వున్న ఒంగోలు సబ్ కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ గారిని సందర్శించిన రాయబార వర్గంవారు ఒక విజ్ఞప్తిని అందజేశారు.

స్థానిక శాసన సభా సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ అక్కల కోటయ్య, జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గంధి వీరరాఘవులు, (కార్యదర్శి, బట్టల వర్తక సంఘం) శ్రీ వేమవరపువెంకటేశ్వర్లు (కార్యదర్శి, రజకజనసేవా సంఘం) గార్లు హెచ్చు ధరలకు బియ్యాన్ని కొనలేక, కటకటపడుతున్న ప్రజల దురవస్థలను గూర్చి కలెక్టరుకు తెలియజేశారు.

కలెక్టరు చీరాల ప్రాంతంలో చేతి వృత్తుల వల్ల జీవనము జేసే పేదలైన వినియోగదారులు హెచ్చుగా వున్నారన్న విషయము తనకు తెలుసునని, ఈ విషయం ఇదివరకే ప్రభుత్వానికి వ్రాసివున్నామని, ప్రస్తుతము రాయబార వర్గంవారు తెలియపరచిన గడ్డు పరిస్థితులను గూర్చి ప్రభుత్వానికి వెంటనే తెలియజేసి, తగిన సహాయము జరిగేటట్లు చూడగల మన్నారు.

రైతుకు గిట్టుబాటైన ధర ముట్టడం న్యాయమే. కాని, రైతు పేరుతో, ధనవంతులు, లాభాన్ని పొందడం సరియైన పద్ధతి కాదని, శ్రీ ప్రగడ కోటయ్యగారు కలెక్టరు గారితో చెప్పారు.

"ధాన్యం కొనుగోలుతో చిన్న, పెద్ద రైతుల మధ్య విచక్షణ చూపించాలి. మొదటి నూరు బస్తాల కొనుగోలుకు పూర్తి గిట్టుబాటు ధర ఇచ్చి, తరువాత కొనే ప్రతి వంద బస్తాలకు ధర తగ్గించవచ్చు నన్నారు. వినియోగదారులకు అమ్మవలసిన మణుగు బియ్యం రు. 15 లకు అదనంగా రైతుకు ఇవ్వవలసిన ధర సబ్సిడీగా ప్రభుత్వం ఇవ్వాలి" అని కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వ విధానం వల్ల దేశంలో కొందరికి మాత్రమే కొనుగోలు శక్తి పెరిగినది గాని మధ్య తరగతి, పేద ప్రజల కొనుగోలు శక్తిలో మార్పు ఏమీ లేదని, చేతి వృత్తులవారు, కూలీ ప్రజలు, గుమాస్తాలు, చిన్న వ్యాపారస్థులు, మొదలైన వారి ఆదాయము పెరిగిక పోవడము చేతనే, వారు ఆహార ధాన్యాలను హెచ్చు ధరలు పెట్టి కొనలేక, రోజులో ఒక పూట పస్తు వుండవలసి వస్తుందని శ్రీ అక్కల కోటయ్యగారు కలెక్టరుతో చెప్పారు.

రాయబార వర్గములో కలరు మర్చంట్సు, సర్వ మిత్ర వ్యాయామ సంఘం పట్టణ కాంగ్రెస్, చీరాల చేనేత సహకార సంఘం, ప్రింటర్సు అసోసియేషన్ సంఘాల తరపున కూడా శ్రీ ద్రాక్షారం యల్లంశెట్టి, గంధి వెంకయ్య, అద్యుతుని సుబ్బారావు, అందె శాస్త్రులు, మద్దు లక్ష్మయ్య, కె. వాసుదేవరావు, కొత్తమాసు కృష్ణమూర్తి, గార్లు మద్దు సుబ్బారావు కూడా పాల్గొని ప్రజల కష్టాలు నివేదించారు.

నిన్న సాయంత్రం 6 గంటలకు గంటస్తంభంవద్ద జరిగిన సభకు శ్రీ ప్రగడ కోటయ్య గారు (ఎమ్. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. శ్రీ అక్కల కోటయ్య, శ్రీ గంధి వీరరాఘవులు గుప్త, మద్దు సుబ్బారావు గిరిని వెంకటేశ్వర్లు గార్లు ఆహార ధాన్యాల ధరలు హెచ్చుగా వుండడంవల్ల ప్రజలు ... బాధలు పడుతున్నారని, ప్రభుత్వం ధాన్యం నిల్వలను వెంటనే బయటకు లాగి, సరసమైన ధరలకు ప్రజలకు అమ్మించాలని, చౌక డిపోలు పెట్టించాలని కోరారు.

అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్యగారు, ఆహార ధాన్యముల ధరల తగ్గింపు విషయములో తాము చేసిన కృషిని వివరించి, ఏమైనప్పటికీ, ప్రజలు, శాంతియుతంగా, ఇంకా తీవ్రంగా, ఆందోళన సాగించి తమ కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

ధాన్యపు నిల్వలను కొని, మణుగు రు. 15 చొప్పు ప్రజలకు బియ్యం అమ్మించాలని, చౌక డిపోలను పెట్టించాలని, ఒక తీర్మానాన్ని, ఏకగ్రీవంగా ఆమోదించడమే గాక, ఈ విషయంలో ప్రభుత్వంతో రాయబారములు జరపడానికి తంతులు, పిటిషన్లు పంపి, ప్రభుత్వం, తక్కువ ధరకు ప్రజలకు బియ్యం అమ్మించే వరకు తగిన ఆందోళన సాగించాలని కూడా ప్రజలను హెచ్చరిస్తూ, మరొక తీర్మానం చెయ్యబడింది.

శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారి అభినందనములతో సభ ముగిసింది.

ఏగరి, జూన్ 22—భారత్ సేవక్ సమాజ్ రాయలసీమ సమ్మేళనం, యీనెల 29, 30 తారీఖులలో, ఇప్పురాళ్ళపల్లిలోని ఆనందాశ్రమంలో జరుగుతుంది.

ఈ సందర్భంలో భారత్ సేవక్ సమాజ్ నిర్మాణ కార్యకర్తల సభలుకూడ ఏర్పాటుచేయ బడినవి.

ప్రఖ్యాతి

శుభ్రపరచే గుణానికి, అంగరాగాన్ని రక్షించడానికి, శరీరాన్ని అంటి ఉండే సుగంధ కస్‌కస్ సౌరభానికి కస్‌రాజ్ సబ్బు పేరు పడింది. రోజంతా ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

కస్‌రాజ్ సోపు
రోజంతా నవనవలాడుతూండడానికి

తయారీ: మోడల్ సోప్ కంపెనీ, పోస్టు బాక్సు నం. 2287, కలకత్తా.

శమనకారి, నిరపాయమైనది, శీఘ్రంగా గుణం ఇస్తుంది.

సపట్ మలాం
*తామర *గజ్జి *కురుపులు
తదితర చిరు చర్మవ్యాధులకు

Manufacturers:
SAPAT & CO., Bombay-2.

ఆంధ్రకు ఏజంట్లు: ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, పి. ఓ. బాక్సు నం. 350, విజయవాడ-2.



వైద్యులు-అతిలోకోత్సాహము
బై-కోలేట్సును

కొత్త ఖాదీ బహుమతి స్కీము

అంబర్ చర్ఖా అవతరణంతో ఖాదీ పనికి నూతన ఉత్తేజం లభించింది. దానిని ఇంకను సమర్థంగా చేతితో వడికే సాధనంగా అభివృద్ధి చేయడానికి పరిశోధనలు, సాధనాలు చేసేనిమిత్తం సాంకేతిక ప్రవీణులకు ప్రోత్సాహం దొరికింది. అయితే ఈ ప్రయత్నాలు, కృషి కేవలం అంబర్ చర్ఖాకు, దాని ఉపకరణాలకు మాత్రమే పరిమితం కాగూడదనీ, వాటిని ఖాదీ ఉత్పత్తి రంగం అంతటికీ విస్తరింపజేయాలనీ ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ కమిషన్ వారు అభిప్రాయ పడుతున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వస్త్రముల ఉత్పత్తికై పూర్వకాలంనుంచి వాడుకలో వున్న రాట్నం ఇంకా ప్రముఖస్థానం వహించివున్నదనీ, దేశమంతటా అది పల్లె ప్రాంతాలలో పని చేస్తూనే వుండాలనీ కమిషన్ భావిస్తున్నది. పూర్వం సంప్రదాయంగా వున్న రాట్నం అభివృద్ధి పరచడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకొనబడింది. దానికి ఫలితంగా, కొత్త మోడళ్ళు, రకాలు, సర్దుబాట్లు, అనుకరణలు బయలుదేరి చేపడుకు దార్లకు ఉపయోగమైన రాట్నాలు ప్రసాదించినవి. సంప్రదాయంగా వాడకంలో వున్న మామూలు రాట్నం అంత సులభంగా కొత్త సాధనాన్ని కనిపెట్టడానికీకానీ, దానిని అభివృద్ధిపరచడానికీకానీ చేసే ప్రయత్నాలకు అంబర్ చర్ఖా అవతరణ ఏమాత్రం ప్రతిబంధకంగా వుండకూడదు.

ఖాదీ పని విస్తరణ కార్యక్రమంలో ఈ కృషి ముఖ్యమైనదే అయినప్పటికీ, జీవనోపాధి నిమిత్తం చేపడుకుదార్లు రాట్నంమీద నూలు తీయడం కానీ, తమకు తామే గుడ్డలు నేయుటంకానీ, వారికి ఆకర్షణగా వుండేట్లు కృషి చేయడం కూడ అవసరమైనదే. అట్టి ప్రయత్నాలకు దోహదంగా అంబర్ లేదా సంప్రదాయకమైన మామూలు రాట్నం పనిముట్లు జయప్రదంగా అభివృద్ధి పరచేందుకు, కొత్త రకాలు కనిపెట్టేందుకు ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ కమిషన్ వారు రు. 5,000 మించకుండా నగదు రూపేణా బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించారు. అటువంటి అభివృద్ధులు, కొత్తగా కనిపెట్టినవి, నూతన పద్ధతులు మొదలైనవి పరిశీలించి, బహుమతుల ప్రదానానికి శిఫారసు చేసేనిమిత్తం కొంతమంది జడ్జీలు నియమింపబడుతారు. ఇవన్నీ ఒకేదృష్టితో పరిశీలింపబడాలి. అదేవిధంగా, అది ఖాదీశత్వానికి ప్రాతిపదికగా వుండాలి. అనగా ఈ అభివృద్ధులూ, కొత్త పద్ధతులు ... మనుష్యులచేత చేయబడేట్లు వుండాలి. అట్టి సాధనం చేతితోకానీ, పాదంతోకానీ సులభంగా పనిచేసేట్లు, ఉత్పత్తిని ఎక్కువ చేసేట్లు, ఎక్కువ కాయకష్టంతో అవసరంలేకుండా వుండేట్లు రూపొందించబడాలి. అన్ని విషయాలలోను జడ్జీల నిర్ణయమే ఖాయమైనది. అందరూ దానికి బద్ధులై వుండాలి.

పరిశోధనా క్రమము, సాధనలు, వాటివలన అభివృద్ధుల పద్ధతులు మొదలైన వివరములు దరఖాస్తుమీద, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, (ఖాదీ ప్రైజు స్కీము) ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ కమీషన్, పో. బా. నం. 482, బొంబాయి-1 నుండి పొందవచ్చును. ఈ బహుమతి స్కీముతో ఖాదీకి సంబంధించిన ప్రతి అంశము ... ప్రత్తిని పండించే కార్యకలాపం మొదలుకొని నూలువడికే పనివరకు చేర్చబడింది.

ఇప్పుడు వాడుకలోవున్న ఉపకరణముల వివరణ జాబితా పుస్తకం రూపంలో వున్నది. అది చాలా ఉపయోగకరంగాను, మార్గదర్శనంగాను వుండగలదు. సదరుపుస్తకము రు. 1 చెల్లించి దరఖాస్తుమీద ఖాదీ అండ్ విల్లేజి ఇండస్ట్రీస్ కమిషన్ నుంచి పొందవచ్చును. జడ్జీలచే ఆమోదింపబడిన అన్ని అభివృద్ధులు, నూతన పద్ధతులు, సర్దుబాట్లు, కమిషన్ వారికే ... వుండును. వారు వాటిని ... ఉపయోగించుకొనవచ్చును.

DA-924(2)

రక్తదోషాంతక్
చాలా కాలమునుంచి
రక్త పరిశుద్ధతకు
ప్రఖ్యాతిగాంచిన నమ్మికగల ఔషధము
APHALI
తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, లిమిటెడ్, అహమద్‌నగర్

సైనిక కళాశాలలో "సుబేదార్ డ్రిల్" ఉద్యోగం

మొదటి సారిగా భారతీయుని నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—డెహ్రాడూన్‌లోని సైనిక కళాశాలలో సుబేదార్ డ్రిల్ ఉద్యోగానికి మొట్టమొదటి సారిగా భారతీయుడు నియమితులయ్యారు. ఆయన దక్షిణ భారతదేశంలో మధుర జిల్లాలో బోదినాయకనూర్ గ్రామ వాస్తవ్యులైన సుబేదార్ ఎస్. ఎస్. మహమ్మద్. ఇంత వరకు ఈ ఉద్యోగాన్ని బ్రిటిష్ వారంట్ ఆఫీసర్ నిర్వహిస్తూ వచ్చారు.

సుబేదార్ మహమ్మద్ అబ్దుల్ కాదర్ 1942 వ సంవత్సరంలో సైనిక దళంలో చేరి, మద్రాసు దళంలో పని చేశారు. స్వయం శక్తివల్ల, ప్రతిభవల్ల ఆయన, యీ ఉన్నతోద్యోగాన్ని సాధించుకోగలిగారు.

ఇండియాలోని యాత్రిక కేంద్ర కార్యాలయాలున్న అ. సరిస్తున్న విధానం పూర్తిగా మారవలెనని కేంద్ర మంత్రి రాజ్ బహదూర్ శనివారంనాడు సభలో అన్నారు.

ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి



నొప్పు, కాలినపుండ్లు, బొబ్బలు, గాయాలనివారణకు మిక్కిలి సంపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తాయిగనుక ఎల్లప్పుడూ జామ్-బక్‌ను అందుబాటులో ఉంచుకోండి. జామ్-బక్ బాధోపశమనకారిణి. జామ్-బక్ క్రిమి విధ్వంసిని. గాయాలపై ప్రమాదకరమైన క్రిములను చేరనివ్వదు. జామ్-బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది. దీనిలో అమూల్యమైన అనేక ఔషధవస్తువులతోపాటు బాధానివారణశక్తి, క్రొత్త చర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరసుగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నివారణకు, ఒరిసి, అలిసి, పుండు పడిన పాదాల బాధోపశమనం, బాధానివారణ నిమిత్తం. మూలశంక బాధను తీవ్రను ఆణిచి వేయుటకుకూడా జామ్-బక్ వాడండి. జామ్-బక్‌లో జంతువులకొవ్వు చేరలేదని హామీకండు.

జామ్-బక్ మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది.

సోల్ ఏజంట్లు: దాదా లండ్ కొ., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

రిఫరెన్సు: 1220
40 మైక్రోన్స్, ఆర్.జి. st ఆల్‌ప్రూఫ్ c/s 17 జా. ఇన్‌కాబ్లాక్ రు. 160/-
రిఫరెన్సు: 225
ఆల్ స్టీల్ ఆల్‌ప్రూఫ్ c/s 17 జా. ఇన్‌కాబ్లాక్ .... రు. 150/-
డిటో 40 మైక్రోన్స్ ఆర్. జి. st రు. 160/-

THE ORIENTAL
WATCH & GRAMOPHONE CO.
DADAR-BOMBAY 28. GRAM: TIKAM. BOMBAY-DADAR

దక్షిణ రైల్వే - నోటీసు

రెండవ తరగతి వసతి ఉపసంహరణం

1—7—57 ఆగాయిటు దిగువ బండ్లలో రెండవ తరగతి సౌకర్యం తీసివేయబడును.

బండి నెం.	స్టేషన్ నుంచి	స్టేషనుకు
86 ప్యాసింజరు	ఆర్కోణం	వారపు రోజులలో విల్లివాకం
	ఆర్కోణం	ఆదివారాలలో మాత్రమే తిరువళ్ళూరు
90 ప్యాసింజరు	ఆర్కోణం	మద్రాస్ సెంట్రల్
30 ప్యాసింజరు	ఆర్కోణం	మద్రాస్ సెంట్రల్
39 ప్యాసింజరు	మద్రాస్ సెంట్రల్	ఆర్కోణం
91 ప్యాసింజరు	మద్రాస్ సెంట్రల్	ఆర్కోణం
33 ప్యాసింజరు	మద్రాస్ సెంట్రల్	ఆర్కోణం

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాల అభివృద్ధి

—వివిధ శాఖలలో కొత్త ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 22—

హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీని అభివృద్ధి పరచడానికి ఉద్దేశింపబడిన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆమోదించారు.

ఈ స్కీముతోపాటు ఉస్మానియా జనరల్ ఆస్పత్రి అభివృద్ధి పథకం కూడా ప్రారంభింపబడింది.

ఉస్మానియా మెడికల్ కాలేజీని, ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని అభివృద్ధిపరచడానికి తలపెట్టబడిన కార్యక్రమాలు రెండు భాగాలుగా విభజింపబడినాయి. అదనంగా అంత ఎక్కువగా ఖర్చు చేయవలసిన అవసరం లేని స్కీములు తొలి భాగంలో చేర్చబడినాయి. అదనపు ఖర్చుతో కూడివున్న స్కీములు రెండవ భాగంలో వున్నాయి. ఇందులో తొలి భాగంలోని స్కీములను అమలు పరచడం పూర్తిఅయింది. భవనాలను నిర్మించడం వంటి కార్యక్రమాలు గల రెండవ భాగం క్రింద కార్యక్రమాలు ప్రారంభింపబడుతున్నాయి.

ఉస్మానియా మెడికల్ కాలేజీకి చెందిన ప్రీ—క్లినికల్ శాఖలలో బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ పదవి మంజూరు చేయబడింది. నాన్—క్లినికల్ శాఖలలో ప్రొఫెసర్లు వుండగల మూడు యూనిట్లు ఏర్పాటు చేయబడినాయి. ఆ మూడు యూనిట్లు ఇవి: బాక్టీరియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, సోషల్, ప్రివెంటివ్ మెడిసిన్.

క్లినికల్ శాఖలలో ఏడు యూనిట్లు ఏర్పాటు చేయబడినాయి. ఈ ఏడింటిలో ఆరు యూనిట్లకు ప్రొఫెసర్లు వుంటారు. ఈ ఆరు యూనిట్లు ఇవి: మెడిసిన్, థెరాప్యూటిక్స్, క్లినికల్ మెడిసిన్, పెడియాట్రిక్స్, మానసిక సంబంధమైన వ్యాధులు, నిరోలజీ. మెడిసిన్‌తో ఆనరరీ ప్రొఫెసర్ కూడా వుంటాడు.

పిచ్చి ఆస్పత్రి సూపరింటెండెంట్ మానసిక సంబంధమైన వ్యాధుల ఎక్స్—అఫీషియో ప్రొఫెసర్‌గా వుంటాడు. ఆయన నిరాలజీ శాఖను కూడా నిర్వహించవలసి వుంటుంది.

పెడియాట్రిక్స్ ప్రొఫెసర్ నిలోఫర్ ఆస్పత్రిలోని శిశు వ్యాధుల చికిత్సా కేంద్రంలో సివిల్ సర్జన్‌గా వుంటాడు.

ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా పోస్టు—గ్రాడ్యుయేట్ మెడికల్ యూనిట్‌కు, పోస్టు—గ్రాడ్యుయేట్ స్టడీస్‌కు సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తారు.

సర్జికల్ డిపార్టుమెంట్‌లో ఏడు యూనిట్లు వుంటాయి. సర్జరీ, ఆపరేటివ్ సర్జరీ, ప్రిన్సిపుల్స్ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ సర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీ, నిరో—సర్జరీ, థొరాసిక్ సర్జరీ, సర్జరీకి అడిషనల్ ప్రొఫెసర్.

గవర్నమెంట్ మెటర్నిటీ ఆస్పత్రిలో ఆబ్‌స్టెట్రిషియన్ మిడ్‌వైఫరీ ప్రొఫెసర్‌గాను, మెటర్నిటీ ఆస్పత్రిలో గైనకాలజిస్టు క్లినికల్ అబ్‌[illegible] రికార్డులను తయారు చేయడానికి, వానిని సరైన [illegible] వాటిలో 189 పెద్దలు [illegible] స్టెట్రిక్స్ ప్రొఫెసర్‌గాను వుంటారు.

ఆప్తాల్మాలజీ డిపార్టుమెంట్‌లో ఆప్తాల్మాలజీ ప్రొఫెసర్ సరోజినీదేవి ఆస్పత్రిలో ఆప్తాల్మిక్ సర్జన్‌గా వుంటారు. అనాస్థీసియా ప్రొఫెసర్ ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చీఫ్ అనాస్థీసిస్టుగా వుంటారు.

ఎర్రగడ్డ క్షయ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో లెక్చరర్‌గా వుంటారు. దబీర్‌పురం క్షయ చికిత్సా కేంద్రంలోని సీనియర్ ట్యూబర్‌కులోసిస్ ఆఫీసర్ కూడా ట్యూబర్‌కులోసిస్‌లో లెక్చరర్‌గా వుంటారు.

రేడియాలజీలో ఒక ప్రొఫెసర్ పదవి, చెవి, ముక్కు మున్నగు వాటికి సంబంధించిన శాస్త్రంలో ఒక లెక్చరర్ పదవి కూడా మంజూరు చేయబడినాయి.

పోస్టు—గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రసూతం మెడిసిన్, మిడ్‌వైఫరీలలో ఎం. డి. కోర్సులు, సర్జరీలో ఎం. ఎస్. కోర్సులు వున్నాయి. ఈ కోర్సులు చదువుతున్న తొలి జట్టు విద్యార్థులు వచ్చే ఏప్రిల్‌లో పరీక్షలకు హాజరౌతారు.

పెథాలజీ, ఫార్మకాలజీలలో ఎం. డి. కోర్సును, ఐ. ఎన్. టి. లోను, ఆర్థోపెడిక్స్‌లోను ఎం. ఎస్. కోర్సును ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతాయి.

వెనిరియాలజీ, మెటర్నిటీ, శిశు సంక్షేమంలో డిప్లొమా కోర్సులను, ప్రజారోగ్యంలో సర్టిఫికేట్ కోర్సును కూడ ప్రారంభించ దలచారు. ప్రజారోగ్యం (పబ్లిక్ హెల్త్)లో ఏర్పాటు చేసే సర్టిఫికేట్ కోర్సు మూడు మాసాల కోర్సుగా వుండగలదు. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్లుగా నియమింపబడగల వైద్య పట్టభద్రులకు ఈ కోర్సు ఉద్దేశింపబడింది.

ఉస్మానియా మెడికల్ కాలేజీని అభివృద్ధి పరచడానికి కావలసిన సాధన సామగ్రిని అమెరికా సాంకేతిక సహకార సంఘంవారు సప్లయి చేస్తున్నారు. అమెరికా వెళ్ళి ఉన్నత విద్యతో శిక్షణ పొందడానికి ప్రొఫెసర్లకు ఆ సంఘంవారు ఫెలోషిప్పులను కూడా మంజూరు చేస్తున్నారు. అమెరికా సాంకేతిక సహాయ ప్రణాళిక క్రింద అమెరికానుంచి బయో కెమిస్ట్రీ, సోషల్, ప్రివెంటివ్ మెడిసిన్ ప్రొఫెసర్లు ఇండియాకు వస్తున్నారు. వారు హైదరాబాద్ కూడా సందర్శిస్తారు.

1958—59, 1959—60 సంవత్సరాలకు ఫెలోషిప్పులను మంజూరు చేయడానికి అభ్యర్థులను ఎన్నుకోడానికి ఇంటర్వ్యూలు జరిపే నిమిత్తం అమెరికా సాంకేతిక సహకార సంఘానికి చెందిన శ్రీ బేకర్ జూన్ 27 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు.

అమెరికా సాంకేతిక సహకార సంఘానికి చెందిన మరొక ఉద్యోగి ఆయన శ్రీ చుక్ వచ్చే వారంలో హైదరాబాద్ వచ్చి వివిధ శాఖలకు సప్లయి చేయబడిన సాధన సామగ్రి గురించి పరిశీలిస్తారు.

ప్రసూతి ఆస్పత్రిలో మిడ్‌వైఫరీలోను, గైనకాలజీలోను అండర్ గ్రాడ్యుయేట్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడుతాయి. ఇందువల్ల ఓ. జి. ఒ., ఎం. ఓ. కోర్సులకు అభ్యర్థులను ఎక్కువగా ఎన్నుకోడానికి అవకాశాలు ఏర్పడతాయి.

రేడియాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో డి. ఎం. ఆర్. (మెడికల్ రేడియాలజీలో డిప్లొమా) కోర్సులు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత సంఘ సేవాసభ తాలూకు హైదరాబాద్ శాఖవారు చర్మ వ్యాధుల ఆస్పత్రిని ప్రారంభించడానికి ఒక ప్రతిపాదన చేశారు.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి చెందిన అవుట్—పేషెంట్ డిపార్టుమెంట్‌లో కొన్ని ప్రత్యేకమైన వైద్య శాలలు ఏర్పాటు చేయబడినాయి. నిరో—సైకియాట్రిక్, డయాబెటిక్, థీరాపెన్, గ్యాస్ట్రో—ఎంటరాలజీ, జెరియాట్రిక్ యూనిట్లు.

కొత్తగా ఆర్థోపెడిక్, రక్తాల్స్ థొరాసిక్, నిరో—డెంటల్ సర్జికల్ యూనిట్లు ప్రారంభింపబడుతాయి.

సరోజినీదేవి ఆస్పత్రిలో ఆప్తాల్మిక్—లేరింగాలజీ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయబడింది.

గుంటూరు, విజయవాడ పురపాలక సంఘాలు

మరి ఆరు మాసాలవరకు పునర్నిర్మాణం వాయిదా

హైదరాబాదు, జూన్ 22—గుంటూరు, విజయవాడ పురపాలక సంఘాల పునర్నిర్మాణాన్ని నేటినుంచి మరి ఆరు మాసాలవరకు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది.

విజయవాడ, గుంటూరుమునిసిపాలిటీల పరిపాలన సంతృప్తికరంగా లేని కారణాన గత సంవత్సరం జూన్ 22 వ తేదీన ఆ పురపాలక సంఘాలు రెండూ ఒక ఏడాదివరకు రద్దు చేయబడినవి. నిన్నటితో ఆ సంఘాల రద్దు గడువు పూర్తిఅయింది.

గుంటూరు పురపాలక సంఘం రద్దు చేయబడిన తర్వాత ఈ సంవత్సరంలోను ఆ మునిసిపాలిటీ ఆదాయంలో తగినంత అభివృద్ధి సాధించబడినప్పటికీ, పట్టణంలో మునిసిపల్ పరిపాలన సాధారణ ప్రమాణానికి ఇంకా పునరుద్ధరింపబడలేదని ప్రభుత్వం భావించింది.

విజయవాడ మునిసిపాలిటీ విషయంలోకూడా దాని ఆదాయంలోను, అక్రమణ కేసులను పరిష్కరించడంలోను, ఇతర కార్యక్రమాలలోను సర్వతోముఖాభివృద్ధి సాధించబడినప్పటికీ, మునిసిపల్ పరిపాలన విషయమై ప్రభుత్వానికి గుంటూరు మునిసిపాలిటీ పరిపాలన గురించి ఏ అభిప్రాయం వున్నదో అదే అభిప్రాయాన్ని వ్యక్తపరచింది.

రద్దు చేయబడిన పురపాలక సంఘాల పరిపాలనలోని లోపాలను, ఇతర అక్రమాలను తొలగించి సాధారణ స్థాయిలోకి తీసుకొని రావడానికి స్పెషల్ ఆఫీసర్‌కు అవకాశమివ్వడానికి ఆ సంఘాల పునర్నిర్మాణాన్ని మరి ఆరు మాసాలవరకు వాయిదా వేయడం అవసరమని ప్రభుత్వం భావించింది.

ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్ పరీక్ష

ఫలితాల ప్రకటన

హైదరాబాద్, జూన్ 21—గత ఏప్రిల్‌లో జరిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ (మెన్)లో టీచర్స్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్‌లో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

హైయ్యర్ గ్రేడ్

సెకండ్ క్లాసు: 1 2 3 6 7 9 13 15 16 17 20 21 22 23 24 28 32 33 34 36 42 43 44 45.

థర్డ్ క్లాసు: 4 5 8 10 11 12 14 18 19 25 26 27 29 30 31 35 37 38 39 40 41 46 47 48 135 136 137 138 139 141.

నానికి ప్రారంభోత్సవం చేశారు.

[illegible]

సెకండ్ క్లాసు: 49 55 63 79 80 85 92 99 113 124 133 134.

థర్డ్ క్లాసు: 51 53 54 56 57 59 60 62 64 65 66 68 71 72 74 75 76 78 81 82 83 84 86 87 88 89 91 93 95 97 98 100 101 102 103 104 106 109 110 111 112 114 115 116 117 118 119 120 121 122 123 125 126 127 128 130 131 132 144.

సాంఘిక విద్యా కార్యకర్తలకు శిక్షణ కేంద్రాలు

న్యూఢిల్లీ, జూన్ 23—ద్వితీయ ప్రణాళికా కాలంలో వివిధ పథకాల నిర్వహణకు సాంఘిక విద్యా కార్యకర్తలు చాలామంది అవసరం కావడం చేత, వారికి తర్ఫీదు నిచ్చేందుకు దేశంలో మరో మూడు కేంద్రాలు కోయంబత్తూరు, కొల్హాపూర్, ఇండోర్‌లలో నెలకొల్పబడుతున్నాయి.

గ్రామీణ ప్రజల దృక్పథంలో మార్పు తీసుకువచ్చి, వారికి వారి హక్కులను గురించీ, బాధ్యతలను గురించి తెలియజెప్పడానికీ, ప్రణాళిక అవసరాల దృష్ట్యా ప్రజలలో పొదుపు ఉద్యమాన్ని ప్రచారం చేయడానికి సాంఘిక విద్యా కార్యకర్తలు కృషి చేయవలసి ఉంది.

వీటితో దేశంలో సాంఘిక విద్యా కార్యకర్తల శిక్షణ కేంద్రాల సంఖ్య 12 కు పెరుగుతుంది. కోయంబత్తూరు, కొల్హాపూర్ శిక్షణ కేంద్రాలలో ఎనభై యేసి మంది అభ్యర్థులకూ, ఇండోరులో 49 మంది స్త్రీ కార్యకర్తలకూ శిక్షణ సౌకర్యాలు కల్పింపబడుతున్నాయి.

దేశంలో ఇదివరకటినుంచి పని చేస్తున్న తొమ్మిది కేంద్రాలలోనూ వచ్చేనెల 11 వ తేదీనుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. వీటిలో 749 మంది శిక్షణ పొందుతారు. వారిలో పురుషుల సంఖ్య 434, స్త్రీల సంఖ్య 315.

సమాజ వికాస, జాతీయ వికాస కార్యక్రమ ప్రాంతాలలో పని చేసేందుకుగాను ఇంతవరకూ శిక్షణ పొందినవారి సాంఘిక విద్యా కార్యకర్తల సంఖ్య 1860. మహిళా కార్యకర్తల సంఖ్య 744. ఆదివాసి ప్రాంతాలలో పని చేసేందుకుగాను మరో 70 మంది అభ్యర్థులకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇవ్వబడింది.

కేరళంలో పరిశ్రమల జాతీయకరణ సమస్య

కేంద్రం నిర్ణయించిన వాటిని మాత్రమే జాతీయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

న్యాయమైన నష్టపరిహారం వుండగలదని హామీ

తిరువనంతపురం, జూన్ 22—

భారత ప్రభుత్వం పారిశ్రామిక విధాన తీర్మానం ఎ. బి. షెడ్యూల్సులో చేర్చబడని పరిశ్రమలు—ఫలానా పరిశ్రమ నిర్వహణ జాతీయ సంపదకు నష్టకరంగా సాగుతున్నప్పుడు గాని, ఉద్యోగుల జీవిత పరిస్థితుల విషయంలోను, పని పరిస్థితుల విషయంలోను ప్రభుత్వ విధానాలకు పరిశ్రమల నిర్వాహకులు బుద్ధిపూర్వకంగా కట్టుబడక పోయినప్పుడు గాని - మినహాగా, జాతీయం చేయబడవని కేరళ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఏ కారణంచేతనన్నా జాతీయం చేయదలచిన పరిశ్రమలకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వబడుతుందని కూడా కేరళ ప్రభుత్వం స్పష్టపరచింది.

ఈ నష్టపరిహారం చెల్లింపు విదేశీ యజమానుల పెట్టుబడులలోవున్న తేయాకు, రబ్బరు తోటలను కేంద్ర ప్రభుత్వం అనుమతితో జాతీయం చేసినప్పుడుకూడా వర్తిస్తుందని ప్రభుత్వం వివరించింది.

"కేరళ ప్రభుత్వం పారిశ్రామిక విధానం" అన్నపేరుతో నేడు ప్రచురించబడిన చిన్న పుస్తకంలో పైన పేర్కొన్న నిర్ణయాలు వున్నాయి. ఆ పుస్తకం ఇంకా ఇలా అంటున్నది:

రవాణా విషయంలో ప్రభుత్వం దశల వారీగా జాతీయం చేయాలనే అభిప్రాయాన్ని ఇదివరకే ప్రకటించింది.

పారిశ్రామికులకు సహాయం

కేరళ ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికి తోడ్పడే పారిశ్రామికులకు అన్ని విధాల ప్రోత్సాహం వుండగలదని ప్రభుత్వం హామీ యిస్తుంది.

పరిశ్రమలను నెలకొల్పడంలోను, నిర్వహించడంలోను కేరళప్రభుత్వం పారిశ్రామికులకు అన్ని విధాల సహాయం చేస్తుంది. పారిశ్రామికులు న్యాయమైన రేటున పెట్టుబడులు పెంచుకోడానికి, న్యాయమైన లాభాలు పొందడానికి వీలుగా పన్నుల, ధరల విధానం రూపొందించబడుతుంది.

ఇక కార్మికుల విషయంలో, ప్రభుత్వం కార్మికులకూ యజమానులకూ మధ్య శాంతియుతమైన సంబంధాలు అభివృద్ధి పరచడానికి ప్రయత్నిస్తుంది. న్యాయమైన వేతనాలు అదనపు బోనసులకు లోబడి దీర్ఘకాల, సమష్టి ఒప్పందాలు ప్రోత్సహించబడతాయి.

యజమానులు కార్మికుల న్యాయమైన వాంఛితాలు అంగీకరిస్తే, దీర్ఘకాలికమైన ఒప్పందాలను అంగీకరించడం ఉభయ శ్రేయస్కరమైన విధానమని కార్మికులు గ్రహించగలరని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఉభయపక్షాల స్వేచ్ఛాపూర్వకమైన సహకారంతో, శాశ్వత పారిశ్రామిక శాంతి నెలకొనగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

సెంట్రల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుంచి, ఇతర పరపతి సంస్థలనుంచి, ప్రైవేటు పారిశ్రామికులు పరపతి పొందడానికి ప్రభుత్వం అన్ని సహాయాలు చేస్తుంది. పారిశ్రామికులు పెట్టుబడిదార్లు, ఇతర పరికరాలు సంపాదించుకొనడంలో ప్రభుత్వం సహాయపడుతుంది. దేశంలోను, విదేశాలలోను సరుకు అమ్ముడు కావడానికి కూడా తోడ్పడుతుంది.

నిర్వహణ సంఘాలు

పారిశ్రామిక శాంతి విషయంలో కార్మికుల న్యాయమైన వాంఛితాలు సంపాదించుకుని ఉత్పత్తి నిరాటంకంగా సాగడానికి వీలుగా ట్రేడ్ యూనియనిజంను పెరిగించడానికి, అన్ని స్థాయిలలోను సంఘర్షణ నివారించడం నిమిత్తం పరస్పరం సంప్రతింపులు ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనికోసం ప్రభుత్వం సంయుక్త సలహా సంఘాలను, త్రిపాక్షిక సంఘాలను వినియోగిస్తుంది. యాజమానులు మేనేజ్‌మెంట్

(మిగతా 3 వ పేజీలో)

వెట్టిచాకరి నిషేధం ఒడంబడిక

అంతర్జాతీయ కార్మిక మహాసభ ఆమోదం

జెనీవా, జూన్ 21—అంతర్జాతీయ కార్మిక సంస్థ 40 వ మహాసభ నేడు వోటింగు తీసుకో అవసరం లేకుండానే వెట్టిచాకరి నిషేధపు ఒడంబడిక పాఠాన్ని ఆమోదించింది. మహాసభలో దాదాపు 80 దేశాల ప్రభుత్వాల ప్రతినిధులు, పారిశ్రామిక యజమానుల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు వచ్చి పాల్గొంటున్నారు. దీనిపై వచ్చేవారం లాంఛనానికి వోటింగు తీసుకోబడుతుంది.

నేడు ఆమోదింపబడిన ఈ ఒడంబడిక సారంలో ఉపోద్ఘాతం, ఈ క్రింది రెండు ఆర్టికల్స్ వున్నవి.

ఒకటవ ఆర్టికల్: ఈ ఒడంబడికను ధృవపరచే అంతర్జాతీయ కార్మిక సంస్థలో సభ్యత్వం గల ప్రతి దేశం కూడా వెట్టిచాకరిని ఏ రూపంలోను వినియోగించుకోకుండా దానిని అణచివేయడానికి ప్రతిజ్ఞను స్వీకరించాలి. రాజకీయంగా ఒత్తిడి పెట్టడానికిగాని, సొంత రాజకీయ అభిప్రాయాలను కలిగివుండి వాటిని వ్యక్తం చేసినందుకు, సమ్మెలలో పాల్గొన్నందుకు, అమలులో వున్న ఆర్థిక, రాజకీయ, సాంఘికసిద్ధాంతాలకు విరుద్ధమైన అభిప్రాయాలను కల్గి వున్నందుకు శిక్షగాని, ఆర్థికాభివృద్ధి సాధన సందర్భంలో కార్మికులను సేకరించడానికిగాని, కార్మికులకు క్రమశిక్షణ గరపే ఉద్దేశంతో గాని, జాతి మత వివక్షను పాటించడానికిగాని వెట్టిచాకరిని ఎవరూ వినియోగించుకో కూడదు.

రెండవ ఆర్టికల్: ఈ ఒడంబడిక ఒకటవ ఆర్టికల్‌లో పేర్కొనబడిన రూపాలలో వుండే వెట్టిచాకరిని వెంటనే పూర్తిగా రద్దు చేయించే నిమిత్తం తగు చర్యలను తీసుకొనగలనని అంతర్జాతీయ కార్మిక వ్యవస్థలో సభ్యత్వంగల ప్రతిదేశం స్పష్టమైన హామీ నివ్వాలి.

పోలీసు కాల్పులు

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ విచారణ

బొంబాయి, జూన్ 22—మూకలపై పోలీసు కాల్పులు జరిపినప్పుడెల్లా, జనసమ్మర్దం సంభవించినా, సంభవించకపోయినా కాల్పులను గురించి మేజిస్ట్రేటు చేత విచారణ జరిపించాలన్నది న అభిప్రాయంగా ప్రభుత్వం అంగీకరించగలదని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ నేడు రెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చకు సమాధానమిస్తూ అన్నాడు.

అవసరమైతేనే న్యాయవిచారణ జరిపించవలెనని కూడా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు శ్రీ చావన్ వివరించాడు.

ఫిల్ము నిర్మాతలకు, ఆర్టిస్టులకు సన్మానం

"నవ్యకళా నికేతనం" యాజమాన్యాన

సికింద్రాబాదు, జూన్ 20—1956 వ సంవత్సరంలో ఇండియా ప్రెసిడెంట్ బహుమతులు పొందిన "తెనాలి రామకృష్ణ", "ఏది నిజం" సినిమాల నిర్మాతలకు సన్మానం చేసే నిమిత్తం సదరన్ రైల్వే ఉద్యోగుల "నవ్యకళా నికేతన్" యాజమాన్యాన సదరన్ రైల్వేల డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీ టి. యస్. పార్థసారథి గారి అధ్యక్షతను సౌందర్యమహల్‌లో ఇటీవల సభ ఏర్పాటు చెయ్యబడింది.

"రైలు ప్రమాదం" నాటిక ప్రదర్శనంతో కార్యక్రమం ప్రారంభమైంది. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యస్. సీతారామారావుగారు ఫిల్ము నిర్మాతలు శ్రీ యస్. రంగాగారికి, శ్రీ జి. కృష్ణమూర్తిగారికి, ఆర్టిస్టులు శ్రీమతి జానకిగారికి, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుగారికి శ్రీ టి. యస్. పార్థసారథిగారికి, శ్రీ ఆర్. నాగరాజ పిళ్ళెగారికి, శ్రీ వి. జి. నాయుడుగారికి, తదితరులకు స్వాగతం చెప్పారు. తరువాత కార్యదర్శి అసోసియేషన్ కార్యకలాపాలు తెలియజేస్తూ నివేదిక చదివారు.

సన్మాన సంఘం తరఫున శ్రీ టి. రామచంద్రరావుగారు ఫిల్ము నిర్మాతలకు, ఆర్టిస్టులకు సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీయుతులు బి. యస్. రంగా. జి. కృష్ణమూర్తిగార్లు తమకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

సన్మానితులైన ఆర్టిస్టులు శ్రీమతి జానకి, శ్రీ వెంకటేశ్వరరావుగార్లు తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ "రైలు ప్రమాదం" నాటిక ప్రదర్శనంలో నటుల కళాకౌశలాన్ని ప్రశంసించారు.

ఫిల్ము నిర్మాత శ్రీ జి. కృష్ణమూర్తిగారు తన తండ్రి శ్రీ బలరామయ్యగారి స్మారకార్థం సంఘానికి 251 రూపాయలు విరాళం ప్రకటించారు.

అనంతరం శ్రీ ఆర్. నాగరాజపిళ్ళె, ఆచార్య ఆత్రేయ, యం. సులేమాన్‌గార్లు ప్రసంగించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. సీతారామారావుగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

న్యూఢిల్లీ, జూన్ 22—సాంఘిక సంక్షేమ రంగంలో పరిశోధనలు సాగించే నిమిత్తం విశ్వవిద్యాలయేతర సంస్థలకు కూడా ధన సహాయం కోరుతూ దరఖాస్తులు పెట్టుకోవచ్చునని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ నిర్ణయించింది. సాంఘిక సంక్షేమ సలహా సంస్థతో సంప్రదించిన మీదట, యీ దరఖాస్తులను గురించిన నిర్ణయాలు జరుగుతాయి.

"...కాని డాక్టరుగారూ, హార్లిక్స్ దొరకడము కష్టమండీ!"

జబ్బుగానున్నవారికి లేక జబ్బుపడి కోలుకొంటున్న వారికి డాక్టర్లు తరుచుగా హార్లిక్సును సిఫార్సు చేస్తారు. ఎందుకంటే అది తేలికగా జీర్ణమయ్యే ఆహారము. శుద్ధమైన, పూర్తిమీగడగల ఆవు పాలను తోడు పిండి చేయబడిన గోధుమ మరియు మాల్టెడ్ బార్లీల సత్తువనిచ్చు సారములు గలిగిన హార్లిక్స్ సరియైన పాళ్లలో పోషణ నిచ్చును. ఇంతేకాక, శుద్ధమైన పాల ఆహారమగు హార్లిక్స్ జబ్బుపడినవారుకూడ జీర్ణము చేసుకోకలిగేలా తయారుచేయబడినది.

హార్లిక్స్ ఎందుకు కావలసినంత లభించదు? హార్లిక్సును విదేశ నాణెములు ఖర్చుపెట్టి విదేశములో కొనాలి. దురదృష్టవశాత్తు, ప్రస్తుతము మన దేశమునకు కావలసినన్ని విదేశ నాణెముల నిలవలు లేవు. ఉన్నవాటిలో ఎక్కువ భాగము రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద కావలసిన యంత్రములను మరి సరకులను కొనుటకు ఖర్చుపెట్టాలి. కనుక నిత్యావసరములకు కావలసిన సరకులను, హార్లిక్సువంటి అవసరమైనవాటినికూడ, కొంత కాలము దిగుమతి చేయడము తగ్గించాలి.

జబ్బుగానున్నవారు, జబ్బునుండి కోలుకొంటున్నవారు, పసిపిల్లలుగల తల్లులు మరియు చంటి పిల్లలు మొదలైనవారికి హార్లిక్సు ఎంతో అవసరమైనది కనుక దానిని ప్రభుత్వము కొద్దిగా దిగుమతి చేయనిస్తున్నారు. ఈ కొంచెము దిగుమతులు ముఖ్యంగా కావలసినవారికి లభించేలా సరఫరా చేయబడుచున్నవి. మనమందరము హార్లిక్సును మనకు కావలసినంత మాత్రమే కొందామని అనుకొంటే ప్రస్తుతపు పరిస్థితిని దాటవచ్చును. ప్రతి నెల మీకు ఎంత హార్లిక్స్ ...లో మీ కొట్టువానికి చెప్పి ఉంచితే దానిని మీకు ... సాయశక్తులా ప్రయత్నము చేస్తాడు.

HL 1317

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 148
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
25-6-1957

25-6-57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 200962

నెహ్రూ పాల్గొన్న స్వీడిష్ నృత్యం

స్టాక్‌హోమ్, జూన్ 23—నేడిక్కడ హెూమ్రూ వ్యవసాయ క్షేత్రంలో భారత ప్రధాని పండిట్ నెహ్రూ, స్వీడిష్ ప్రధాని ఎర్లాండర్, యితర ఉద్యోగులు, రాయబారులు, జర్నలిస్టులు స్వీడిష్ జానపద నృత్యంలో పాల్గొన్నారు. స్థానిక సంప్రదాయానుసారం వేషధారణ చేసిన యువతులు పండిట్ నెహ్రూను చేయిపుచ్చుకొని లాగారు. వయొలిన్ వాద్యాలు వాయిస్తుండగా, పండిట్ నెహ్రూ వారితోపాటు కలిసి నృత్యం చేశారు. పండిట్ నెహ్రూ గౌరవార్థం వారు "ఆయన శతాయుష్మంతుడు కావాలి" అనే గీతాన్ని పాడారు.

"సైనిక కూటాలలో చేరక పోవడానికి ప్రతి దేశానికీ హక్కు వున్నది"

బెదిరింపులతోను, విద్వేషాలతోను ప్రస్తుత ప్రపంచ సమస్యలను పరిష్కరించలేమని నెహ్రూ ప్రకటన

వేతనాల తగ్గింపుకు ఆంధ్ర మంత్రుల సంసిద్ధత

—నూటికి పది వంతులు చొప్పున

హైదరాబాద్, జూన్ 24— ఆంధ్రప్రదేశ్ మంత్రులు కూడా, ప్రభుత్వంలో ఖర్చులు తగ్గించడానికి ప్రధాని చేసిన విజ్ఞప్తిని పాటించడంలో ఇతర రాష్ట్రాల మంత్రులతోపాటు తగు రీతిని వ్యయకర్తనానికి సిద్ధపడగలరని తలంచబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ నంజీవరెడ్డిగారు అప్పుడే ఈ విషయాన్ని గురించి తన మంత్రులతో సమాలోచనలు జరిపారని, వారు వేతనాలలో నూటికి పది వంతులు తగ్గించుకొనడానికి వారు అంగీకరించారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ మంత్రులు ఒక్కొక్కరు నెలకు వెయ్యి రూపాయల వేతనం తీసుకొంటున్నారు.

వేతనం తగ్గింపుకు సంబంధించిన అధికార నిర్ణయం త్వరలోనే జరగగలదని తలంచబడుతున్నది.

ఇండో పాక్ వాణిజ్యం ఒడంబడిక

పాకిస్తాన్ భంగపుచ్చిన వైనం

కలకత్తా, జూన్ 23—తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీలను ఇండియాకు వలసరాకుండా ప్రోత్సహించరాదన్నదే ఇండియా ప్రభుత్వం విధానమని పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

ఢాకా వెళ్తూ విమానాశ్రయంలో దిగిన శ్రీ దేశాయ్ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, [illegible] వీసాలు అతి జాగ్రత్తగా పరిశీలనలు జరిగిన పిమ్మటనే జారీచేయబడవని కూడా వివరించాడు.

గత జనవరిలో పాకిస్తాన్‌కు సిమెంట్ సరఫరా గురించి జరిగిన ఇండో—పాక్ వాణిజ్య ఒడంబడిక గురించి శ్రీ దేశాయ్ ముచ్చటిస్తూ, తూర్పు పాకిస్తాన్‌కు ఇండియా సరఫరా చేసిన 11,000 టన్నుల సిమెంట్‌ను పాకిస్తాన్ పూర్తిగా తిరిగి ఇచ్చివేసిన తర్వాతనేగాని, పాకిస్తాన్‌కు ఇండియా కొత్తగా సిమెంట్‌ను సరఫరా చేసే సంగతి ఆలోచించ లేదన్నారు.

ఈ 11,000 టన్నులలోను ఇంతవరకు 3 వేల టన్నులను మాత్రమే పాకిస్తాన్ తిరిగి ఇచ్చిందని కూడా ఆయన వివరించాడు. ఇందువల్ల ఈ ఒడంబడికను అమలుజరపని దోషం పాకిస్తాన్‌దే కాగలదని కూడా ఆయన హెచ్చరించాడు.

25 వ తేదీన శ్రీ దేశాయ్ ఇక్కడినుంచి ఢాకా వెళ్తారు.

చైనాతో వాణిజ్యం హెచ్చింపు సమస్య

ఆస్ట్రేలియా రెండు వారాలలో నిర్ణయించగలదట

మెల్‌బోర్న్, జూన్ 23—చైనాతో వాణిజ్యాన్ని హెచ్చించడమా, మానడమా అనే విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి ఆస్ట్రేలియా వచ్చే రెండు వారాలలోను యత్నించగలదని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ రిచర్డ్ కేసీ నేడు అన్నాడు. ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చైనాతో వాణిజ్యం పెక్కు దేశాలకు ఆసక్తి కలిగిస్తున్న మాట నిజమని ఆయన అన్నాడు.

ఇటీవల మావో సేటుంగ్ చేసిన ప్రకటనల వల్ల ఏమైనా ఆశాభావం కలిగిందా అని ప్రశ్నించగా "నాకు చాలా అనుమానంగానే వుంది" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనాకు ఆర్థిక సమస్య వున్నదని మావో సేటుంగ్ ప్రకటనలకు కారణాన్ని ఎవరైనా ఊహించుకొనగలరని శ్రీ కేసీ అన్నాడు.

ఆయుధ విసర్జనపై రష్యాతో ఏర్పాటును గురించి ఆశాభావం కలుగుతున్నదనీ రష్యా యుద్ధం ప్రారంభించే ప్రమాదం చాలామట్టుకు తగ్గిందనీ శ్రీ కేసీ పేర్కొన్నాడు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను గురించి పేర్కొంటూ బ్రిటన్, అమెరికాలనుంచి ఆస్ట్రేలియాకు మంచి సలహా లభిస్తున్నదనీ, ప్రస్తుతం అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరుగుతున్న పద్ధతిని బట్టి మృత్యు ధూళి చాలా తక్కువగా రాలుతున్నదనే చెప్పవచ్చునని కూడా ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి అన్నాడు.

కెనడా ప్రధాని పయనం

అట్టావా, జూన్ 23—కెనడా కొత్త ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్ నేడు విమానంలో లండన్‌లో జరగనున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లాడు. ఆయనతో రక్షణ మంత్రి మేజర్ జనరల్ జి. ఆర్. పియర్క్స్ కూడా వున్నాడు.

జకార్తాలో మున్సిపల్ ఎన్నికలు

మసుజుమి ముస్లిం పార్టీకి ఎక్కువ వోట్లు రాగల సూచన

జకార్తా (ఇండోనీసియా), జూన్ 23— జకార్తాలో తొలిసారిగా జరిగిన మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మొదటి రోజు వోట్లు లెక్కింపుకు పిమ్మట అధికారపూర్వకంగా ప్రకటించబడిన అంకెల ప్రకారం ఇండోనీసియాలోని ప్రధాన ముస్లిమ్ పార్టీ మసుజుమీకి కమ్యూనిస్టుల కంటె ఎక్కువ వోట్లు లభించినట్లు తెలుస్తున్నది.

1840 లోను, 1054 బాలెట్ పెట్టెల నుంచి లెక్కించబడిన వోట్ల ప్రకారం మసుజుమీకి 96,286 వోట్లు, కమ్యూనిస్టులకు 81,335. నేషనలిస్టులకు 77,918 వహదతుల ఉలామాకు 59,305 వోట్లు వచ్చినట్టు విదితమౌతూ వుంది.

విమాన ప్రమాదం

పోర్ట్‌హార్డీ, (బ్రిటిష్ కొలంబియా) జూన్ 23— 15 మంది ప్రయాణీకులు, ముగ్గురు వైమానికులు వున్న ఒక పసిఫిక్ వెస్టర్న్ ఎయిర్ లైన్స్ డకోటా నేటిరాత్రి యిక్కడనుంచి బయలుదేరగానే కూలిపోయి, తగులబడి పోయినట్లు తెలుస్తున్నది.

నలుగురు ప్రయాణీకులు, ఒక స్టివార్డెస్ బ్రతికి బయటపడ్డట్టు విమానాల కంపెనీ ప్రతినిధి అన్నారు.

అంతర్జాతీయసమస్యలపట్ల ఇండియా, స్వీడన్‌ల విధానాల సామ్యంపై స్వీడిష్ ప్రధాని వివరణ

తనను "మిత్రుడు" అని ఆయన అభివర్ణించినందుకు నెహ్రూ హర్షం

స్టాక్‌హోమ్, జూన్ 24— ప్రతి దేశానికీ స్వీయమార్గం అవలంబించడానికి హక్కు కలదని, ప్రస్తుత ప్రపంచ సమస్యలను బెదరింపులతోను, విద్వేషాలతోను పరిష్కరించడం సాధ్యంకాదని భారత ప్రధాని పండిట్ నెహ్రూ నిన్న రాత్రి యిక్కడ ప్రకటించారు.

స్వీడిష్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ విదేశాంగ కార్యాలయంలో తన గౌరవార్థం చేసిన విందులో ఆయన ప్రసంగి[ంచుచు] యిలా అన్నారు:—

"ఏ ఒక అగ్రరాజ్య కూటంలోను చేరక పోవడానికి ప్రతిదేశానికి హక్కు కలదనే విషయాన్ని ఎవరైనా ఏల అర్థంచేసుకోరో నాకు ఆశ్చర్యంగా వున్నది. ఏలనంటే ఏదేశమైనా తన వాక్కులను పురస్కరించుకొని స్వతంత్రంగా వ్యవహరిస్తున్నదంటే, ఏ కూటంలోను చేరక పోవడం దాని సహజ పరిణామమౌతుంది.

"ఒక కూటంలో చేరడమంటే, తనకిష్టంలేని పనులను విధిగా చెయ్యవలసి రావడం, తన స్వతంత్ర విచక్షణ శక్తిని కోల్పోవడం అన్న మాట."

150 సంవత్సరాలుగా స్వీడిష్ తటస్థ విధానాన్ని ఎలుగెత్తి చాటిన స్వీడిష్ రాజనీతిజ్ఞుల చిత్తరువుల కింద నిలబడి ఆయన మాట్లాడుతూ యిలా అన్నారు:—

"ప్రతిదేశానికీ స్వీయమార్గం అవలంబించే హక్కు వున్నది. బెదరింపులవల్లనూ హింసా విధానాలవల్లనూ, విద్వేషాలవల్లనూ ప్రస్తుత ప్రపంచ సమస్యలను పరిష్కరించడం సాధ్యంకాదు."

స్వీడిష్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ భారత ప్రధానిని మంచి మిత్రుడని చెబుతూ, అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాల విషయంలో పెక్కు ప్రధాన ప్రపంచ సమస్యలపట్ల ఇండియా స్వీడన్‌లు అవలంబించే విధానాలలో సామ్యం వున్నదని పేర్కొన్నాడు.

ఆయన యింకా యిలా అన్నాడు:—

"ఈ పృథ్వీ మండలంలో నాగరిక జీవనం కొనసాగాలంటే మన మాటలలోను, చేతలలోను శాంతియే ప్రధాన సూత్రం కావాలి."

తనను "మిత్రుడు" అని ఆయన అభివర్ణించినందుకు తాను ముగ్ధుడైనానని చెబుతూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"మీరు అన్న ఆ ఒకమాట నన్ను ముగ్ధుణ్ణి చేసింది. నన్ను "మిత్రుడు" అని పేర్కొనడం కంటె మీరు నాకు చెయ్యగలిగిన గౌరవంలేదు.

"భారతదేశం సువిశాలమైనది. దాని అనంత వైవిధ్యం చూచి నేను ఆనందిస్తూ వుంటాను. భారతదేశంలో కొత్త విషయాలు, కొత్త అంశాలు ఎల్లప్పుడు నాకు గోచరిస్తూ వుంటాయి. భారత దేశం ఏక రూపత కాంచాలని నేనెన్నడు కోరడంలేదు. భారతదేశం తన వైవిధ్యాన్ని కాపాడుకోవాలనే నా కోర్కె.

"భారతదేశం ఎలానే, ప్రపంచం కూడా అనంత వైవిధ్యాలతో విలసిల్లాలని నా కోర్కె. ప్రపంచం తన వైవిధ్యాన్ని కోల్పోవడం శ్రేయస్కరంకాదు. వైవిధ్యం వల్లనే ప్రపంచానికి సౌందర్యం—శోభ నగుడుతున్నది. మనం ఒకరి నొకరం ద్వేషించుకోవచ్చు. ఒకరి నొకరం ప్రేమించుకోవచ్చు. కాని, "మనవలెనే అందరూ మారాలనే" కాంక్షమాత్రం మంచిదికాదు.

"అందరు ఒకే విధంగా ఏల వుండాలి ఎవరి స్వధర్మం ప్రకారం ఎవరి స్వభావం ప్రకారం వారేల వ్యవహరించరాదు?

"ప్రజాస్వామ్యం అంటే ఏకరూపతకాని, ఏటాలాపు పద్ధతి కాని కాదు. వ్యక్తులు స్వధర్మాన్ని అనుసరించి పురోగమించడమే దాని లక్షణం. ప్రపంచ సమస్యలపట్ల ప్రస్తుతం [illegible] విధానం [illegible] దిశకు కలగిస్తున్నది. అవకాశంతో, ఉద్రేకాలతో, విద్వేషాలతో ఈ విధానం అవలంబించబడుతున్నది. కాని శాంతియుత విధానం అవలంబించాలని గాంధీజీ బోధించాడు. శాంతియుతంగా సాగిందనే కారణాన భారత విప్లవం అసలు విప్లవమేకాదని ఎవరూ భావించకుండెదరు గాక. ఈ యుగంలో యిదే పెద్ద విప్లవం. శాంతియుతంగా సాగినందువల్లనే ఆ విప్లవానంతరం విద్వేషాలు మిగులలేదు."

ఇండియా పంచవర్ష ప్రణాళికను ప్రశంసిస్తూ స్వీడిష్ ప్రధాని చెప్పిన విషయాలను గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"ఇది కేవలం ఒక పథకం మాత్రమేకాదు—భారత దేశానికి మరింత ప్రధానమైనది కూడా. ఇది భారతదేశం మనుగడకోసం సాగించే పోరాటం. కేవలం మనుగడ కోసమేకాక, ప్రజాస్వామిక పద్ధతిలో శాంతియుతంగా అభివృద్ధి చెందాలని కూడా మేము అభిలషిస్తున్నాం. వ్యక్తి స్వాతంత్ర్యం నష్టమైతే యిక జీవితం ఆస్వాద్యంగా వుండదు.

"పెక్కు దేశాలు ఇండియాకు సహాయ పడుతున్నాయి. అయినా ఇండియా స్వయంగా సాధించవలసిన దానితో పోలిస్తే యిది చాలా స్వల్పం. స్వీడన్ మున్నగు యితర దేశాలు భౌతికంగా సాధించిన విజయాలను మాత్రమేకాక వాటి ఆధ్యాత్మిక చరిత్ర గురించి కూడా తెలిసికోవాలని ఇండియా ఆశిస్తున్నది. చిన్న దేశాలు కావడంవల్ల అనేక విపరిణామాల నుంచి యివి తప్పించుకొని ప్రజాస్వామిక పురోగతిని సాధించగలుగుతున్నాయి."

ఇండియా, స్వీడెన్ విధానాలలో సామ్యం

పండిట్ నెహ్రూ హర్షం

స్టాక్‌హోమ్, జూన్ 22— ఇండియా, స్వీడన్‌లు అనుసరిస్తున్న విధానాలలో సామ్యం, స్వీడన్‌పట్ల తనకు ఆకర్షకమైన అనేక విషయాలలో ఒకటి అని నేటి రాత్రి స్వీడిష్ ప్రధాని తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అన్నారు.

స్వీడిష్ ప్రధాని టాగే ఎర్లాండర్ ప్రధాన మంత్రుల గ్రామీణ నివాసమైన హార్ప్‌సండ్ మనోర్‌లో ఈ విందు చేశారు.

ఆస్లోనుంచి హెలికాప్టర్‌లో పండిట్ నెహ్రూ ఈ విందుకు వెళ్లారు. వేసవికాలం మధ్యలో స్వీడన్‌లో వసంతోత్సవం జరుగుతుంది. గ్రామాలలో ప్రజలు అందరూ అమితోల్లాసంతో జరుపుకునే ఈ వేడుక, పండిట్ నెహ్రూ పర్య[టన] [illegible]

ఈ విందుకు ఆహ్వానించబడిన 15 మంది స్వీడిష్ అతిథులలోను స్వీడిష్ ట్రేడ్ యూనియన్‌ల కాన్ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఒకరు.

పండిట్ నెహ్రూకు స్వాగతమిస్తూ శ్రీ ఎర్లాండర్ యిలా అన్నారు:—

"ప్రపంచ చరిత్రగతిపై ప్రత్యక్షంగా తమ ప్రభావం ప్రసరింపజేసిన కొద్దిమంది వ్యక్తులలో మీ రొకరు. భారతదేశం స్వాతంత్ర్యసిద్ధి పొందిన పిమ్మట తొలి వినువ ఘట్టంలో మీరు దానికి నాయకత్వం వహిస్తున్నారు. మీ విధానం వల్ల యిదివరకే ఇండియాకు ఎంతో మేలు కలిగింది. ఆధునిక సమాజానికి విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విషయాలు ఎంత ముఖ్యమైనవైనా మానవ శ్రేయమే సమాజ ప్రధాన లక్ష్యమని, మానవుని పరిస్థితులు శీఘ్రగతిని మారిపోతున్నవి కనక, ఎవరూ కూడా ఏ ఒక సిద్ధాంతాన్నో అంధప్రాయంగా అనుసరించరాదని మాకంటె మీరు బాగా గ్రహించారు. ఏసిద్ధాంతాన్నిఅంధప్రాయంగా అనుసరించనందువల్లనే మీరు గత విద్వేషాలను విస్మరించగలుగుతున్నారు."

ఆనందదాయకమైన పరిసరాలుగల స్వీడన్‌కు తాను రాగలిగినందుకు చాలా సంతోషిస్తున్నానని పండిట్ నెహ్రూ తన సమాధానంలో పేర్కొన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:—

"పొరబాట్లు చేస్తూ, వాటిని దిద్దుకుంటూ మేము పురోగమిస్తున్నాం. ఇతర దేశాల అనుభవాలవల్ల కూడా మేము ప్రయోజనం పొందాం. స్వీడన్ నుంచి తక్కిన స్కాండినేవియన్ దేశాల నుంచి మేము నేర్చుకోవలసింది చాలా వున్నది."

ఇండియాలోని స్వీడన్ ప్రతినిధి మిసెస్ అల్వామిర్డాల్‌కు పండిట్ నెహ్రూ జోహార్లు అర్పించారు కూడా.

పత్రికల స్వాగతం

పండిట్ నెహ్రూ స్వీడన్ వచ్చినందుకు అన్ని వర్గాల పత్రికలు స్వాగతం తెలిపినాయి. ఆయనకు, ఇండియాకు అవి జోహార్లు అర్పించాయి.

సోషల్ డెమొక్రాటిక్ పత్రిక (స్వీడిష్ ప్రధాని విదేశాంగ మంత్రి కూడా సోషల్ డెమొక్రాట్లు) యిలా పేర్కొన్నది:—

"స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు ప్రాతిపదికగా భారత జాతీయ కాంగ్రెస్ పండిట్ నెహ్రూ నాయకత్వంకింద ప్రాబల్యం పొందింది. ఇండియా ప్రజాస్వామిక పథంలో పురోగమించడం—కేరళలో యిటీవల కమ్యూనిస్టులు గెలవడంవల్ల కొన్ని ప్రమాదాలు గోచరించినా—ప్రధానంగా పండిట్ నెహ్రూ వ్యక్తిగత కృషి మూలంగానే.

ఫిన్లెండ్‌లోని భారత రాయబారి తన గౌరవార్థం చేసిన విందులో ఫిన్నిష్ ప్రెసిడెంట్‌తోను, ఆయన సతీమణితోను ప్రధాని నెహ్రూ

జపాన్ అమెరికా సంబంధాలలో కొత్త ఘట్టం

ప్రధాని కిషీ ప్రకటన

పారిస్, జూన్ 23—జపాన్ ప్రధాని శ్రీ నొబుసుకె కిషీ నేడు యిక్కడ ఒక ప్రకటన చేస్తూ, జపాన్, అమెరికాల సంబంధాలలో ఒక నూతన ఘట్టం ఏర్పడనున్నదనే తాను విశ్వసిస్తున్నానని అన్నాడు.

కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ థియొడోర్ రూజ్‌వెల్ట్ భవనం ఆవరణలో జరిగిన వనమహోత్సవంలో పాల్గొంటూ శ్రీ కిషీ ఈ విధంగా అన్నాడు.

"వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తోను, యితర అమెరికన్ ప్రభుత్వ నాయకులతోను చర్చలను పూర్తి చేశాను. జపాన్ అమెరికాల మధ్య ఇతోధిక సహకార వ్యాప్తికి పునాదులను వేయడమే ఈ సంభాషణల లక్ష్యం" అని కూడా శ్రీ కిషీ అన్నాడు.

కలకత్తా, జూన్ 23—ఎయిర్ కంపెనీలను మోసపుచ్చిన ఫిర్యాదుపై హాంగ్‌కాంగ్‌లో అరెస్టు చేయబడిన చైనీస్ ట్రావెల్ ఏజెంట్ నెల్సన్‌లూ నేడు పోలీస్ కావలాతో ఇక్కడికి తీసుకొని రాబడినాడు. అతనికి కలకత్తాలోనే ఆఫీసు వున్నది. కలకత్తా నేర పరిశోధన శాఖవారి సూచన ప్రకారం జూన్ 17 వ తేదీన ఆవ్యక్తి హాంగ్‌కాంగ్‌లో అరెస్టు చేయబడినాడు.

సింధు జలాల వినియోగం

ఢిల్లీ, కరాచీలకు ఇలిఫ్ కొత్త సూచనలు

పాకిస్తాన్‌లో రెండవ దఫా చర్చలకు బయలుదేరుతూ ప్రపంచం బ్యాంకి ఉపాధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24—ప్రపంచం బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ సింధు నది జలాల పంపిణీ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో రెండవ దఫా చర్చలకు కరాచీకి వెళ్లే ముందు పత్రికా ప్రతినిధులకు అందజేసిన వ్రాత పూర్వకమైన ప్రకటనలో సింధు నదీ జలాల వినియోగము విషయమై 1954 లో ప్రపంచం బ్యాంకి చేసిన ప్రతిపాదనల పద్ధతినే ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలకు కొన్ని పరిష్కారమార్గాలు సూచించానని, ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులతో తాను జరిగిన చర్చల సందర్భంలో తనకు కలిగిన భావాల ఫలితంగా ఈ సూచనలు చేశానని అన్నాడు.

ఈ సూచనలపై ఉభయ ప్రభుత్వాల ప్రత్యుత్తరాలను ప్రపంచం బ్యాంకి ఎదురు చూస్తుందని ఆయన అన్నాడు.

ఈ ప్రకటనపై ప్రశ్నలకు సమాధానమివ్వడానికి ఇలిఫ్ నిరాకరించాడు.

శ్రీ ఇలిఫ్ తన సూచనలుగాగల లేఖను ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ పవర్‌శాఖ కార్యదర్శి, వాషింగ్టన్‌లో జరిగిన ఈ చర్చలలో భారత ప్రతినిధివర్గ నాయకుడు అయిన శ్రీ ఎన్. డి. గులాటీకి సఫ్దర్‌గంజ్ విమానాశ్రయంలో అందజేశాడు. నేడు కరాచీలో ఆయన పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులను కలుసుకున్నప్పుడు ఈలాటి లేఖనే అందజేస్తాడు. రేపు సాయంకాలం వాషింగ్టన్‌కు బయలుదేరుతాడు.

ఉభయ ప్రభుత్వాలకు చేసిన సూచనల వివరాలు తెలియకపోయినా, అవి ప్రపంచం బ్యాంకి లోగడ చేసిన ప్రతిపాదనల అమలు విధానానికి సంబంధించినవని తెలుస్తున్నది. ఉభయ ప్రభుత్వాల సమాధానానికి కొంత వ్యవధి—బహుశా ఒక నెల నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. ఈ చర్చలకు ఉభయ ప్రభుత్వాలు నిర్ణయించిన ఆఖరు గడువైన సెప్టెంబర్‌లోగా, మరల చర్చలు కొనసాగడానికి ఈ గడువు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రభుత్వాలకూ ఇలిఫ్ లేఖను పంపడంలోని అంతర్యం, ఉభయ ప్రభుత్వాలు తనతో ఇటీవల జరిపిన చర్చలలో చేసిన సూచనలను ప్రాతిపదికగా చేయించాలనే ఉద్దేశంతోనేనని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం 1954 ప్రపంచబ్యాంకి ప్రతిపాదనలను అవి వచ్చిన నెలలోనే అంగీకరించింది. పాకిస్తాన్ ఇంతవరకు అంగీకరించలేదు. పాకిస్తాన్ ఏ మాటకూ అంగీకరించకుండా, లింకుకాలువలనే చిన్న చిన్న సమస్యలను సాకుపెట్టుకుని తప్పించుకొంటూ, పరిష్కారానికి ఎంతో ఆతురతతో వుంటున్నామని అంటున్నది. పాకిస్తాన్ ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను మొదటలంగీకరించనిదే లింకుకాలువల గురించి తాను మాట్లాడనని భారత ప్రభుత్వం ఈ చర్చలలో కచ్చితంగా చెప్పింది.

బీహారు కాంగ్రెసు వ్యవహారాలు

ఏ. ఐ. సి. సి. కార్యదర్శి వివరణ

పాట్నా, జూన్ 23— ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ యం. యు. చౌదరి, బీహారు కాంగ్రెసు కమిటీని రద్దు చేయడానికిగాను తా నిచ్చటికి వచ్చినట్టుగా కొన్ని పత్రికలలో ప్రచురించబడిన వార్తలను ఖండించారు.

శ్రీ చౌదరి నేడిచ్చట పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని అది మామూలు బాధ్యతలను నిర్వహించ నప్పుడు మినహా రద్దు చేయడ మంటూ జరగదన్నారు. కావలసినంత బలంగా బీహారు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రస్తుతం పనిచేయడం లేదని, అందుకు సంబంధించిన విషయాలు తెలుసుకొనడానికే బీహారు రాష్ట్రంలో తన వారం రోజుల పర్యటన ఉద్దేశించబడిన దన్నారు.

జనరల్ ఎన్నికలకు ముందుగాను, ఆ తరువాతను కూడా బీహారు కాంగ్రెసులో అనేక విషయాలు జరిగాయని, నామినేషనుల తరువాత చాలా మంది కాంగ్రెసు వాదులు తిరుగుబాటు చేశారని, ఎన్నికలలో ఫలితాలు కూడా కాంగ్రెస్ ఆశించినంతగా లేదని, పార్టీ నాయకత్వానికి జరిగిన పోటీవల్ల కూడా పరిస్థితులు చక్కబడలేదని స్పష్టపడుతున్న దన్నారు.

ఎన్నికలు, పోటీలు అనేవి ప్రజాస్వామ్య వ్యవస్థలో వాంఛనీయమని, కాని బీహారులో అధోకవింతగా తయారైనదని, ఎన్నికల వాతావరణం వాంఛనీయంగా వుండడం లేదన్నారు. కాంగ్రెస్ వాదులు ప్రజలతో సన్నిహితంగా మెలగవలసి వుంటుందన్నారు.

శ్రీ చౌదరి నేటి సాయంకాలం రైలులో బయలుదేరి కలకత్తా వెళ్లి పోయారు.

ఖాట్మండూ, జూన్ 23—[illegible] దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకున్నట్టుగా నేపాల్ ప్రభుత్వం త్వరలోనే అధికార ప్రకటన చేయవచ్చు.

నేపాల్‌తో దౌత్యసంబంధాలను ఏర్పాటు చేసుకొనడానికి అనేక ఆసియన్ రాజ్యాలు ప్రతిపాదించినవని, త్వరలో ఇతర ప్రతిపాదనలను గురించి యోచించే ఉద్దేశ్యం నేపాల్ ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒక రన్నారు.

భాషాసమస్యపై సత్యాగ్రహానికి ముందు రాయబారాలు

—లంక ఫెడరల్ పార్టీ నిర్ణయం

కొలంబో, జూన్ 24— లంకలోని తమిళ మైనారిటీకి భాషాహక్కులను సాధించే నిమిత్తం ఆగస్టులో శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించడానికి పూర్వం శాంతియుత రాయబారాలకు గల అవకాశాలను పరిశీలించడానికి ఫెడరల్ పార్టీ నిర్ణయించుకొంది.

జాఫ్నాలో నిన్న పార్టీ కార్యవర్గం రెండు రోజులుగా సమావేశం జరిపిన తర్వాత ఫెడరల్ పార్టీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.

అను ప్యాతంగా తమిళ భాష ఉపయోగింపడానికై లంక ప్రధాని శ్రీ బండారనాయక సూచించిన పద్ధతుల ప్రణాళికను అంగీకరిస్తూ సింహళ ప్రజలతో సమానమైన ప్రతిపత్తినే తమిళం విషయంలో కూడా దేశంతటా గుర్తించాలని ఫెడరల్ పార్టీ అన్నది.

లంకలోని వేర్వేరు జాతుల ప్రజలకు చెందిన సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి రాయబారాలు, చర్చలు విశేష సాధనమని సంగతిని తాము గ్రహించక పోలేదనీ, ప్రభుత్వ నాయకుడుగా లంక ప్రధానిపైనే ఈ సందర్భంలో చర్య తీసుకోవలసిన బాధ్యత కలదనీ పార్టీ హెచ్చరించింది.

భాషా విషయంపై రాయబారాలకు తోడ్పడేందుకు ఫెడరల్ పార్టీ అవకాశం ఇచ్చిందని రాజకీయ పరిశీలకులు అన్నారు.

పార్టీ [illegible] తాను [illegible] లంకలో [illegible] వ్యాఖ్యానించడానికి [illegible] ప్రధాని నిరాకరించాడు.

8,00,000 మంది [illegible] పౌరసత్వం యివ్వాలని, ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ నివ్వాలని కోరుతూ పార్టీ ప్రతిపాదనలు [illegible] ప్రస్తుతం [illegible] భాషా వివాదంపైనే రాయబారాలకు ఫెడరల్ పార్టీ అంగీకరించే పక్షంలో పరిష్కారం సంభవమని రాజకీయ వర్గాలు అన్నాయి.

నార్వే యువరాజు ఆస్లోలో ప్రధాని పండిట్ నెహ్రూ గౌరవార్థం విందు చేశారు. ఈ విందుకు వచ్చిన స్వతంత్రపార్టీ నాయకురాలు మాజీ కార్యదర్శి బ్రిగ్వే [illegible] కూడా ఈ ఫోటోలో వున్నారు

ఓవర్సీర్స్ కోర్సు

టెక్నికల్ కాలేజి, ఏలూరు

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు వెళ్ళినవారు ఈ కోర్సు చదువ వచ్చును. ఫెయిలైనవారు కూడా చదువవచ్చును. కాంపోజిట్ మాథమెటిక్స్ అవసరములేదు. ఈ కోర్సు ప్యాసయిన వారు పబ్లిక్ వర్క్సులో ఉద్యోగములు పొందవచ్చును. జీతము రు. 90/-నుంచి 230 వరకు పొందవచ్చును. [illegible] ఉద్యోగములలో వున్నారు.

(No pass/No Fee.) ప్రాస్పెక్టస్‌కు 0-8-0 మనియార్డరు పంపవలయును.

కాలేజి ప్రారంభము 1-7-57

ప్రిన్సిపాల్.

నూర్జహాన్ సెంట్సు
5 రోజులు పరిమళించును
అన్నిచోట్ల దొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ
(ఆహార శాఖ)

టెండరు నోటీసు నం. ఎస్‌టి. 1/33798/57–జి. హైదరాబాద్ సెంట్రల్ స్టోరేజి గిడ్డంగులవద్ద 1–8–57 లగాయితు ఒక సంవత్సరం వరకు ఆహార ధాన్యములు, పిండి, ఎరువులు, చక్కెర, ఇతరసరుకులు గోనె/బ్యాన్ బేళ్లు, వగైరాలకు సంబంధించిన పనులు చేసే నిమిత్తం కార్మికులను, ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్లను నియమించడానికి సీల్డు టెండర్లు కోర బడుతున్నవి. టెండర్లు నిర్ణీత ఫారములలో 8–7–57 సా. 4 గం. లోగా మద్రాసు–4, మైలాపూరు నం. 20, లజ్ అవెన్యూ, మంగళ విలాస్, సదరన్ రీజియన్, రీజనల్ డైరెక్టరు, (ఆహార శాఖ) గారికి చేరవలెను. రు. 5/–లు నగదు చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) టెండరు ఫారములు ఆయన ఆఫీసునుండి పొంద వచ్చును. సదరు రశీదును టెండరుతో జత పరచి పంపవలెను. లేనిచో టెండర్లు విచారింప బడవు.
DA-483 (3)

మి మధురానందం కొరకు
Nutrine Quality SWEETS

న్యూట్రిన్
శ్రేష్ఠతగల మిఠాయిలు NCZ 5 TO
ది న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కొ., లిమి.
చిత్తూరు (ఆంధ్ర)

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

రెడీ స్టాకులలో నుండి దొరకును. 75, 80, 100, 140, 165, 200 హా. ప. సరికొత్త ఇంగ్లీషు తయారీ స్లిప్పింగ్ ఏ సి ఎలెక్ట్రిక్ మోటార్లు 960/1440 RPM –ఇంకను ఇతర వివిధ మోటార్లు దొరకును. వివరములకు: **Manohar Brothers, 4, Commerce House, Medows Street, Fort, Bombay 1. Phone: 254496 and also at 57, Errabalu Chetty Street, Madras.**

ఏజంట్లు కావలెను

మా అందమైన బొమ్మల ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవంకల ఏజంట్లు కావలెను. మంచి కమిషన్. వివరాలకు: అజంతా ఆర్ట్ క్యాలెండర్ మాన్యుఫాక్చరింగ్ కం., పో. బా. 255, మద్రాసు–1.

ప్రకటన

ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి, గుంటూరు. తరగతులు జులై 2వ తేదీ లగాయితు ప్రారంభమగును. ఈ లోపుగా అడ్మిషనులు కొనసాగుచుండును. ప్రీ-యూనివర్సిటీ తరగతికి చాలా సీట్లు లభింపగలవు.
T. S. PAULUS, Principal.

ఆర్. వి. యస్. సి. వి. యస్. హైస్కూలు, చిలకలూరిపేట, (గుంటూరుజిల్లా)లో 1957-58 సం.లో సెకండరీ గ్రేడు ట్రెయినింగు తరగతి 1–7–57 నుండి తెరువబడును. V, VI ఫారములలో టీచింగు ప్రాక్టీసు తీసుకొని ఎస్. ఎస్. యల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన వారు, అర్హత గల మార్కులు గల విద్యార్థులు అప్లికేషనులు యీనెల లోపుగా పెట్టుకొన వలెను.
హెడ్మాస్టరు.

టెండరు నోటీసు

పెదపూడి పంచాయతీ తాలూకు యీ దిగువ పనులు వగైరాలకు సీలువేయబడిన టెండర్లు యీ దిగువ సంతకముచేసిన వారివల్ల పెదపూడి పంచాయతీ ఆఫీసునందు 2–7–57 తేదీ సాయంకాలం 4 గంటల వరకు తీసుకొనబడును. వివరములు పంచాయతీ ఆఫీసునందు సదరు ఆఫీసు పనిచేయుకాలములలో తెలుసుకొనవచ్చును.

రెండు పాయఖానాలకు యిటుక గోడలు కట్టుట. రు. 6,800/–
మంచినీటి చెరువుకు పావంచాలు కట్టుట రు. 2,000/–
ఇతర చిన్నపనులు రు. 2,000/–
నూటికి రు. 5/–లు చొప్పున ధరావతు కట్టవలెను.
స్పెసియర్లు 3 గేంప్సు పెట్టునవి 2 రు. 25/–లు ధరావతు
స్పెసియర్లు 2 గేంప్సు పెట్టునవి 2 రు. 25/–లు ధరావతు
మలేరియా బి. ఆయిలు రు. 25/–లు ధరావతు

కె. శివప్రసాదరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పెదపూడి పంచాయతీ,
కాకినాడ తాలూకా, తూ. గో. జిల్లా.

దక్షిణ కొరియాలోని పూసాన్ పట్టణంలో ఆదివారం ఒక బస్సు స్టేషన్ వద్దగల పెట్రోల్ పంపులైన్ కారడం ప్రారంభమై, దానికి నిప్పంటుకొనగా 12 మంది మరణించారు. 50 మందికి గాయాలు తగిలినవి.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 25, సోమవారం

సంకుచిత దృష్టి

రాష్ట్ర పునర్నిర్మాణ సందర్భంగా తలయెత్తిన కలతలు సమసిపోయి ప్రజానుకూల ప్రభుత్వం నెలకొల్పబడిన తరవాత పంజాబు రాష్ట్రంలో తిరిగి హిందీ–పంజాబీ భాషలకు సంబంధించిన ఆందోళన తీవ్రరూపం దాల్చడం శోచనీయం. మత, సాంస్కృతిక శాఖలకు పరిమితం కావలసిన ఆర్యసమాజం భాషాభిమానం పేరుతో రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం కలిగించుకొనడం మరింత విచారకరం. హిందీ రక్షణ విషయమై ఆందోళన కర్తల అనుమానాలు నిర్హేతుకమనీ, 'సత్యాగ్రహ' రూపంలో జరిగే ప్రతిఘటనోద్యమం పెక్కు అనర్థాలకు దారితియ్యగలదనీ ఆర్యసమాజం నాయకుడు స్వామి ఆత్మానంద సరస్వతికి సమాధానంగా ప్రధాని నెహ్రూ చేసిన సమంజసమైన సలహాను త్రోసిపుచ్చి, పంజాబ్ హిందీ రక్షసమితి సత్యాగ్రహాన్ని కొనసాగించడానికే తీర్మానించడం అత్యంత సంతాపకరం.

భారత ప్రధాని లేఖలో పేర్కొన్న అంశాలనుబట్టి ఆర్యసమాజం నాయకుడు శ్రీ స్వామి ఆత్మనంద సరస్వతేమి, ఆయన అనుయాయులేమి హిందీ సంరక్షణవిషయమై అపోహల పాలై వుండడమో, లేదా పంజాబు రాష్ట్రంలోని ప్రస్తుత మంత్రివర్గ ప్రతికూల శక్తులు భాషా వివాదం చాటున తమ రాజకీయ ప్రయోజనాలను సాధించుకోడానికి చూడడమో–రెంటిలో ఒకటి సంభవమని రూఢి అవుతున్నది.

హిందీ భారత దేశానికి జాతీయభాష మాత్రమే కాదు; పంజాబు రాష్ట్రంలో ప్రధాన భాష. పంజాబులోని వివిధ పక్షాల మధ్య రాజీగా ఆమోదించబడిన "ప్రాంతీయ ప్రణాళిక" ననుసరించి మొత్తం రాష్ట్రంలో హిందీ నిర్బంధ పఠనీయం. అయినప్పుడు, హిందీ రక్షణను గురించి ఆర్యసమాజం నాయకుని అనుమానం నిరాధారం కాదా?

పంజాబు రాష్ట్ర ప్రజలలో హిందీతోపాటు పంజాబీ కూడా కొందరికి మాతృభాష. ప్రస్తుతం అమలులో వున్న "ప్రాంతీయ ప్రణాళిక" ననుసరించి పంజాబీ మాతృభాషగా గల ప్రాంతంలో హిందీవలె, హిందీ మాతృభాష గాగల ప్రదేశాల్లో పంజాబీ రెండవ భాషగా విద్యార్థులందరకు నిర్బంధ పఠనీయం. మాతృభాష ఏదైనా, పంజాబు రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికూడా హిందీభాషను విధిగా నేర్చుకోవలసినప్పుడు హిందీ భాషకు వచ్చిన ముప్పేమిటి?

పంజాబీ భాషపై గల అభిమానంలో తామెవ్వరికీ తీసిపోమని ఆర్యసమాజం నాయకుడు, హిందీ రక్షసమితి అధ్యక్షుడు స్వామి ఆత్మానంద తన లేఖలో అంగీకరించారు. పంజాబీ భాషకు అభ్యంతరం లేనప్పుడు, ప్రస్తుతం ఆ భాషకు ఉపయోగించబడుతున్న గురుముఖి లిపిని గురించి ఇంతటి విపరీతమైన ఆందోళన సాగించడం సహేతుకమా?

భారత రాజ్యాంగం గుర్తించిన భాషలలో గురుముఖి లిపితోటి పంజాబీ భాష ఒకటి. అంతేకాదు; హిందీ, గురుముఖి లిపులకు గల అంతరం కూడా కొన్ని అక్షరాలకు మాత్రమే పరిమితం. ఇట్టి సందర్భంలో పంజాబీ వల్ల హిందీకి హాని వాటిల్లగలదనడం కేవలం అర్థరహితం.

పంజాబీ పరభాష కానప్పుడు, హిందీ, గురుముఖి లిపులకు గల భేదం స్వల్పమైనప్పుడు రాష్ట్ర ప్రజల సమైక్యతను, పరస్పర సహకారాన్ని అపేక్షించి అయినా, ప్రధాని నెహ్రూ సూచించినట్టు పంజాబు రాష్ట్ర ప్రజలు రెండు లిపులను నేర్చుకొనడం సముచితం.

లోగడ శాసనసభచే ఆమోదించబడిన "ప్రాంతీయ ప్రణాళిక" ననుసరించి పంజాబులో హిందీ, పంజాబీ భాషలకు రెంటికీకూడా సమానాదరణ లభించింది. జాతీయ భాషగా హిందీకి గల ఆధిక్యత ఉండనే వున్నది. పరిపాలనా విషయాలలో ద్విభాషా విధానానికి సంబంధించిన చిన్న చిన్న చిక్కులు సమరసంగా పరిష్కరించుకోడానికి అసాధ్యం కావు. అందుచేత భాషాభిమానం పేరుతో, రాజకీయాందోళనను రెచ్చగొటడం, మత, సాంఘిక కలహాలను ప్రేరేపించడం భావ్యం కాదు. మత, సంస్కృతుల పరిరక్షణకై ఏర్పడిన ఆర్య సమాజం రాజకీయ స్వప్రయోజనపరుల చేతులలో కీలుబొమ్మ కావడం వాంఛనీయం కాదు.

ఆర్య సమాజంవారి సత్యాగ్రహం ప్రస్తుతం సమసిపోయిన అకాలీల (పంజాబీ సుబా) ప్రత్యేక రాష్ట్రోద్యమం తిరిగి తల ఎత్తడానికి తోడ్పడగలదు. సరిహద్దు రాష్ట్రమై, భారత దేశానికి తలమానికమైన పంజాబు రాష్ట్రం మత కలహాల పాలు కావడం దేశాభిమానులు సహించలేరు.

ఇంతటనైనా ఆర్యసమాజ్ నాయకులు సంకుచిత దృష్టిని వీడి దేశసమైక్యతకొరకు తమ కర్తవ్యం గుర్తిస్తారని ఆశిస్తున్నాము.

రూపాయ విలువ తగ్గింపు సమస్య

కేంద్ర ఆర్థికమంత్రి అభిప్రాయం

బొంబాయి, జూన్ 23—కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలను తగ్గించాలనే దానికంటె కూడా ఇండియా రూపాయ విలువను తగ్గించాలనడానికి సమర్థనీయమైన కారణాలు చాలా తక్కువగా కలవన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మార్పు చేయడం, లేదా తగ్గించడం అనే వాదనను విధంగాను సమర్థించడానికి వీలు లేదన్నారు.

తాజ్‌మహల్ హోటలులో పత్రికా విలేకరులతో యిష్టగోష్ఠిగా మాట్లాడుతూ విలేకరులు అడిగిన యెందుకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానంగా ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు పైన వివరించిన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

విదేశ కరెన్సీ నిల్వల పరిస్థితిని గురించి ప్రశ్నించగా, జనవరి తరువాతనే తాని విషయాన్ని గురించి వ్యాఖ్యానించగలనన్నారు.

కార్మికులకు వసతి గృహ నిర్మాణం

ఢిల్లీ సభలో చర్చకు రానున్న ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జూన్ 22—వచ్చే నెలలో న్యూఢిల్లీలో జరగనున్న భారతీయ కార్మిక మహాసభలో పారిశ్రామిక వసతిగృహ నిర్మాణ పథకం క్రింద యజమానులు, సహకార సంఘాలు కార్మికులకు ఇంకా ఎక్కువగా ఇళ్లు కట్టించి యివ్వాలన్న ప్రతిపాదనలు ప్రోత్సహించబడగలవని తెలుస్తున్నది.

గత మార్చి 31వ తేదీ వరకు నిర్మాణానికి అనుమతించబడిన ఇళ్లలో 12,257 ఇళ్లు యజమానులు నిర్మించినవి. 1669 సహకార సంఘాలు నిర్మించినవి.

వసతి గృహ నిర్మాణంలో యజమానులకు చేసే ద్రవ్య సహాయాన్ని నూటికి 62½ వంతుల నుంచి 75 వంతుల వరకు, నూరింట 50 వంతులు ఋణరూపంలోనూ 25 వంతు సబ్సిడీ రూపంలోను చెయ్యాలనే ప్రతిపాదన కలదు.

రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ రాబడిగల వారికి స్కీము క్రింద గృహ నిర్మాణానికి అనుగుణంగా అభివృద్ధి చెయ్యబడిన స్థలంతో కొంత భాగాన్ని లాభం నష్టం లేని పద్ధతిని అమ్మివేయడానికి కేంద్రం, రాష్ట్రీయ ప్రభుత్వాలను అనుమతించాలనే సూచనకూడా చెయ్యబడింది.

పారిశ్రామిక వసతి గృహ నిర్మాణం స్కీము క్రింద కార్మికులకు 'వాయిదాల పద్ధతిని ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి యూనియన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు యీవరకే అనుమతించింది. గృహ నిర్మాణ వ్యయంలో నాలుగో వంతు పైకం ముందు చెల్లించలేని వ్యక్తులు చాలమంది వున్నందున, కొందరు కార్మికులకు వారు కోరినట్లయితే తమ ప్రావిడెంట్ ఫండునుంచి నూరింట 25 వంతులు దీని నిమిత్తం తీసుకోడానికి అనుమతించాలని కూడా ఒక ప్రతిపాదన చెయ్యబడింది.



"రెండు జలాంతర్గాములు (బహుశా సోవియెట్ రష్యాకు చెందినవి) కెనడా పశ్చిమతీరంలో కనిపించినవి"—వార్త

గ్రామాలలో చౌకరేట్లకు ఔషధాల సప్లయి

హైదరాబాద్ సభలో కెమిస్టులకు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి సూచన

హైదరాబాద్, జూన్ 23—ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడిక్కడ ఒక సభలో మాట్లాడుతూ, ఔషధ వ్యాపారులు (కెమిస్టులు, డ్రగిస్టులు) ప్రజారోగ్య సంరక్షకులుగా ఉన్నత లక్ష్యాలతో ఉత్తమ సంప్రదాయాల ననుసరించి తమ వ్యాపారాన్ని నిర్వహించాలని ఉద్బోధించారు.

గ్రామ ప్రాంతాలలో బూటకపు మందుల వర్తకులు కృత్రిమపు మందులను విక్రయించడాన్ని నివారించడానికి కెమిస్టుల సంఘాలు తమ బ్రాంచీలను ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టుల, డ్రగ్గిస్టుల అసోసియేషన్ 11వ వార్షిక మహాసభను మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జె. డీకాస్టా ఫెర్నాస్ మహాసభకు అధ్యక్షత వహించారు.

ఈ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ రమేష్‌గాంధి మంత్రికి, ఇతరులకు స్వాగతం చెబుతూ, రాష్ట్రంలో ఫార్మసీ కాలేజీని ప్రారంభించవలసిన అవసరాన్ని గురించి స్పష్టీకరించారు.

మందులపై అమ్మకం పన్నును మినహాయించాలని, మందులపై అమ్మకం పన్నులను విధించడానికి వివిధ రాష్ట్రాలు వేర్వేరుగా చట్టాలు చేయడం బదులు దేశానికంతటికీ వర్తించగల శాసనాన్ని కేంద్ర ప్రభుత్వమే నిర్మించడం ఉత్తమమని ఆయన పేర్కొన్నారు.

మంత్రి శ్రీ నరసింగరావుగారు సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యానికి అనుగుణంగా ప్రజల దృక్పథంలో మార్పులు రావడం అవసరమని, బలప్రయోగం లేకుండా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పంచవర్ష ప్రణాళికల ప్రధాన లక్ష్యమదేనని తెలిపారు.

ఔషధ వ్యాపారులు ఉత్తమ సంప్రదాయాలను పరిరక్షించాలని, ప్రజల అవసరాలను ఔషధ వ్యాపారులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొని విపరీతమైన ధరలకు మందులను అమ్మడానికి ప్రయత్నించరాదని సాధ్యమైనంత వరకు తక్కువ ధరలకు మందులను అమ్మడానికి ముందుకు రావాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సమావేశంలో కొత్త సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. వార్షిక నివేదికను, లెక్కలను సమావేశంవారు ఆమోదించారు.

మద్రాసులో కలరా

రెండురోజులలో 11 మంది మృతి

మద్రాసు, జూన్ 24—ఉత్తర మద్రాసులోని పుదుమానికుప్పం, బేవర్‌కుప్పం, కాశీపురంలలో 22వ తేదీ రాత్రినుంచి కలరా వ్యాధి బయలుదేరగా, ఆరో జూన, మర్నాడు కలిసి మొత్తం 56 మంది అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడినారు. వారిలో 11 మంది ఆసుపత్రిలో మరణించారు.

కలరావ్యాధి వ్యాపించకుండా, దానిని నిరోధించడానికై కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యాధి బయలుదేరిన ప్రాంతాలలో అప్పుడే 1500 మందికి కలరా నిరోధానికి ఇనాక్యులేషన్స్ చేశారు.

న్యూగినీలో భూకంపం?

సిడ్నీ, జూన్ 24—వాయవ్య న్యూగినీ రాష్ట్రంలో పెద్ద భూకంపం సంభవించినట్టు నిన్న సెస్మోగ్రాఫ్ కార్యాలయంలో రికార్డు అయింది.

న్యూగినీలో ఇలాంటి భూకంపం సంభవించినట్టు ఇంతవరకు ఆస్ట్రేలియాకు సరాసరి ఎలాంటి వర్తమానం చేరలేదు.

ఒక్కొక్కటి దానికి 400 టన్నుల పరిమాణం వుండగల నాలుగు డిస్ట్రాయర్ నౌకలను [illegible] జర్మనీ నిర్మిస్తున్నది.

"భారత సేవక్ సమాజ్ నిరర్థకం కారాదు"

దానికి గల అవకాశాలపై శ్రీ నందా వివరణ

బొంబాయి, జూన్ 22—ఆదిలో భావించినట్టు భారత్ సేవక్ సమాజ్ స్వచ్ఛందంగా పనిచేసే కార్యకర్తలుగల మహాసంస్థగా రూపొందడమో లేక నిరర్థక సంస్థగా మారిపోవడమో తేలవలసిన సమయం ఆసన్నమైందని భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ సమాజ్ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు.

సమాజ్‌ను పునరుజ్జీవింప జెయ్యడానికి ప్రస్తుతం కృషిచేస్తున్న శ్రీ నందా కింది అయిదు సూత్రాలను అత్యవసరంగా పరిశీలించాలని సూచించారు:—మురికి పేటల నిర్మూలన కృషి, జాతీయ సంఘటన కృషి, అంటువ్యాధులవంటి విపరీత విపత్కర పరిస్థితులను యెదుర్కోడానికి సంసిద్ధత, ఉత్పత్తిని అధికం చెయ్యడం, దుబారాను నివారించడం.

గ్రేటర్ బొంబాయిలో భారత్ సేవక్ సమాజ్ శాఖ కన్వీనర్‌గా మిసెస్ జాన్‌మత్తాయ్ స్థానంలో బొంబాయి అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎస్. ఎల్. శీలం నియమించబడినట్టు ఈ సమావేశంలో ప్రకటించబడింది.

శ్రీ నందా యిలా అన్నారు:

"స్వాతంత్ర్యకాలంలో సాంఘిక సేవ చెయ్యడానికి సిద్ధపడేవారిని, ఆరాటపడుతున్నవారిని వినియోగించుకొనేటట్టు చెయ్యడమే ఈ సమాజ్ లక్ష్యం. సంఘసేవకు అవకాశం కలుగడమే తప్ప దీనివల్ల వేరే ప్రతి ఫలమేమీ కలగదు. ప్రపంచంలోకెల్లా ఇండియా చాలా పేదదేశం కావచ్చు. కాని సాంఘిక లక్ష్యంకోసం ఇచ్చికంగా సేవచేసేవారు యిక్కడ అసంఖ్యాకంగా వున్నారు. అందువల్ల ఈ సమాజ్ కార్యకలాపాలకు ఇండియాలో చాలా అవకాశమున్నది.

"ఇటువంటి ప్రజాస్వామిక కృషి విషయంలో ప్రభుత్వం ఎక్కువగా జోక్యం చేసుకోరాదు. ప్రజలే ఎక్కువ పూనిక చూపి వ్యవహరించాలి."

ఎవరెస్టు శిఖరం

తిరిగి అధిరోహణకు అమెరికన్ జట్టు యత్నం

ఖట్మండు, జూన్ 23—ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి, మంచు మనిషిని అన్వేషించడానికి గాను వచ్చే వసంతకాలంలో హిమాలయ పర్వతాలకు ఒక జట్టును పంపాలని అమెరికన్ పర్వతారోహకుల సంఘం నిర్ణయించింది.

తను నిబంధన లన్నింటికీ సమ్మతించి, ఇందుకు చెల్లించవలసిన రుసుము లన్నింటినీ చెల్లిస్తే ఈ సొసైటీ దరఖాస్తును ఆమోదించడానికి నేపాల్ ప్రభుత్వం విదేశాంగ శాఖా కార్యాలయం ఆమోదించడానికి నిర్ణయించింది.

యతి (మంచు మనిషి) అన్వేషణకు 5,000 రూపాయలు, ఎవరెస్టు శిఖరారోహణకు 3,000 రూపాయలు రాయల్టీల కింద చెల్లించడానికి, నేపాల్ ప్రభుత్వం విధించగల అన్ని షరతులను పాటించడానికి కూడా ఈ సొసైటీ అంగీకరించినట్టు తెలుస్తున్నది.

కిందటి వసంతకాలంలో యతి అన్వేషణ యత్నంలో కొన్ని జాడలు కనిపెట్టగలిగిన అమెరికన్ కోటీశ్వరుడు టామ్ స్లిక్ వచ్చే సెప్టెంబర్‌లో పెద్ద జట్టులో అన్వేషణ సాగించడానికి నేపాల్ ప్రభుత్వం అనుమతిని కోరాడు.

నెహ్రూ లేఖ

(4వ పేజీ తరువాయి)

భాషలను నేర్చుకోడంలో నాకేమీ కష్టం కలుగలేదు. అయితే నేను ఏ భాషలోనూ పండితుణ్ణి కాకపోయినా, వాటిలో ఒకరకమైన జ్ఞానం సంపాదించాను.

"పిల్లలకు బలవంతంగా ఏ భాష నేర్పినా, అది అభివృద్ధికి రావనే మీ సిద్ధాంత విధానానికి విరుద్ధంగా వుంది పంజాబులో మీ భాషా విధానం – అని మీరు మీ లేఖలో వ్రాశారు. మీరు దేనిని వుద్దేశించి ఇలా అన్నారో నాకు అర్థం కావడంలేదు. మా భాషా విధానం ప్రారంభ దశలో మాతృభాషలో శిక్షణకు సంబంధించింది. ఇతర భాషల సంగతి తర్వాతి మాట. కాగా, ఇతర భాషలు తప్పనిసరిగా నేర్పవలసి వుంటుంది. ఎందుకంటే ఒకే భాష నేర్చుకొన్నవారిని ఈ కాలంలో ప్రజలు విద్యావంతులనిగా పరిగణించరు. ప్రపంచంలో సంబంధం కోరేవారు, ప్రపంచ భావగతి తెలియగోరేవారు కనీసం ఏదో ఒక విదేశభాష—ఇంగ్లీషో, ఫ్రెంచో, జర్మనో, రష్యనో, చైనానో, స్పానిషో—నేర్చుకోవాలి. సాధ్యమైనంత ఎక్కువమంది మన మనుగడకు, మన సంస్కృతికి పునాది అయిన సంస్కృతాన్ని నేర్చుకోవాలని నా వ్యక్తిగతమైన వాంఛ. దీనికంతా ఎక్కువ చిక్కులు పడవలసిన అవసరంలేదనే నా అభిప్రాయం. ఎక్కువ భాషలు నేర్చిన కొద్దీ స్వభాషను బాగా తెలుసుకోగలుగుతారు.

"మరి ఈ విషయంలో నిర్బంధం అనేదేముంది? పిల్లలు గణితమో, రేఖా గణితమో నేర్చుకోమనడం బలవంతమా?

"మీరు ముఖ్యమంత్రికి తెలిపిన కొన్ని అంశాలను చూశాను. నూతన పంజాబు రాష్ట్రానికంతా ఒకే భాషా విధానం వుండాలనేది మీ మొదటి అంశం. ఇది పైకి సహేతుకంగా కానవస్తుంది. కాని, పెక్కు సహేతుకమైన విషయాలు నిజానికి వివేకంతో చేసినవో, తరువాతనికి తగినవో కాకపోవచ్చు. క్రమంగా పరిస్థితులు మారవచ్చు. పాత పెప్సూ యూనియన్‌లోని ఏర్పాట్లు కొంతకాలం ఎలాటి వివాదం లేకనే జరిగాయి. మన శక్తినంతా జాతినిర్మాణ కార్యక్రమాలకు వినియోగించవలసిన ఈ సమయంలో ఈ వివాదం ఎందుకు ఏర్పడాలి?

"ఏ భాషలో బోధించాలనేది పిల్లల తల్లిదండ్రుల నిర్ణయానికి వదలాలనేది మీ రెండవ అంశం. ఇది సాధారణసూత్రం, లేక ఇన్స్టిట్యూటరీజనల్ ఫార్ములాకు అనుగుణమైంది. ఇది మా అఖిల భారత విధానంకూడా. కనుక ఈ విషయంలో మనకు అభిప్రాయభేద మేమీలేదు.

"ఏ రెండు భాషలు నేర్పడంతోగాని, ఒక్క దశలో రెండవభాషగా బోధించడంతోగాని నిర్బంధం తగదనేది మీ మూడవ అంశం: ఈ విషయమై ఈ లేఖలోనే ముందు దీర్ఘంగా చర్చించాను. రెండవ భాషను నేర్పడానికి సంబంధించినంతవరకు అది ఒక్క పంజాబుతోనేకాక, దేశమంతటాకూడా వర్తించాలని నా అభిప్రాయం. రెండవ భాష ఎప్పుడు నేర్పాలన్న విషయంలో తిరుగులేని నిర్ణయ మేమీ వుండనక్కరలేదు. దీనిని విద్యావేత్తలలో సంప్రదించిన పిదట నిర్ణయించుకోవచ్చు."

"ఇది సాకు మాత్రమే"

దేశంలో ఇంగ్లీషు స్థానం గురించి ఆర్యసమాజ నాయకుని లేఖలోని నాల్గవ అంశాన్ని ఐదు, ఆరు, ఏడు అంశాలకు ప్రధాని సమాధానం చెబుతూ ఇలా అన్నారు:

"ఈ విషయాన్ని ఆలోచించినకొద్దీ ఈ వివాదానికి కారణం భాషకాదని, భాష కేవలం సాకేనని తోస్తున్నది. భాషా విషయమై పెద్ద వివాదం నాకు కనిపించడంలేదు. మీరు నాతో సంభాషించినప్పుడు నేను చెప్పిన వాటితో ఏకీభవించారు. తర్వాత ఏదో జరిగింది. అయినప్పుడు నిజమైన సమస్య ఏమిటి? ఇది పూర్తిగా రాజకీయమేనని, భాషతో ఏ సంబంధమూ లేనిదని భావించవలసివుంది. ఇది చాలా తీవ్రమైన సమస్య. దీని పరిణామాలు కూడా తీవ్రంగా వుంటాయి.

"రాజకీయమైన అభిప్రాయ భేదాలుండే—వుండడం సహజం కనుక—వాటిని రాజకీయ స్థాయిలో చర్చించి, పరిష్కారానికి మార్గం చూడాలి. వాటినీ—వాటితో సంబంధం లేని ఇతర సమస్యలతో కలగాపులగం చేయగూడదు."

ప్రత్యేక బాధ్యత

"ప్రస్తుత దేశ పరిస్థితిని, ప్రపంచ పరిస్థితిని మీకు జ్ఞాపక పరుస్తాము. మనం ఘోరమైన ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాము. ద్వితీయ ప్రణాళిక సాఫల్యానికి కృషిచేస్తూ నవభారత నిర్మాణానికి నడుం కట్టాము. ఇక ప్రపంచంలో హైడ్రోజన్ బాంబు కరాళనృత్యాలు మనపైన వ్యాపించాయి. అప్పుడప్పుడు జరుగుతున్న యాటం బాంబుల పాటవ పరీక్షలు ప్రపంచాన్ని విషకలుషితం చేస్తున్నాయి. ఇవి దేశంలోను, ప్రపంచంలోను వున్న పరిస్థితులు. ఈ పరిస్థితిలో మన కర్తవ్యమేమిటి? ప్రతి భారతీయుని కర్తవ్యమేమిటి? ఈ సహోదర సమస్యలను విస్మరించి, సహేతుకంకాని వివాదాలలో పాల్గొని, రాష్ట్ర సమైక్యాన్ని, దేశసమైక్యాన్ని ధ్వంసం చేయడమా? కాదు. పంజాబు మన దేశంలో అగ్రగామి రాష్ట్రాలలో ఒకటి. మీరు మిక్కిలి సరిహద్దులో వుంది. ప్రత్యేక బాధ్యతలు దాని కున్నాయి. ఐక్యమత్యం లేనిదే ఏ బాధ్యతా నిర్వర్తించబడదు.

"ఈ విషయాలన్నిటినీ మీరు, మీ సహచరులూ పరిశీలించి, నిష్ప్రయోజనమూ, అందరికీ హానికరమూ, అయిన ఈ వుద్యమాన్ని ఉపసంహరింప జేయడంతో పలుకుబడిని వినియోగించాలని కోరుతున్నాను."

కైరాన్ ప్రకటన

పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ ప్రధాని సమాధానాన్ని విడుదల చేస్తూ, వారం రోజులు వేచివుండి, నిష్ప్రయోజనమైన ఈ వుద్యమం విషయమై ప్రధాని చూపిన భావాలను ప్రజలకు తెలియజేయడంకోసం లేఖను ప్రకటించానని; హిందీరక్షణ సమితి నాయకులు బుద్ధిపూర్వకంగా వ్యాపింపజేసిన అపోహలను ఇది తొలగించగలదని ఆశిస్తున్నానని అన్నాడు.

సోషలిస్టు పద్ధతి సమాజం

లక్ష్యాన్ని గురించి ప్రచారం జరగాలని శ్రీ గాడ్గిల్ సూచన

జబల్‌పూర్, జూన్ 23—కాంగ్రెస్ ప్రభుత్వము లక్ష్యించిన సోషలిస్టు పద్ధతి సమాజాన్ని గురించి, ఆ లక్ష్యంలో ఇమిడివున్న భావాన్ని గురించి, అట్టి సమాజ స్థాపనవల్ల సంభవించగల ఫలితాలను గురించి ప్రజలలో పూర్తిగా ప్రచారం చేయడానికై ఒక స్థానును తయారు చేయడం అవసరమని, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ యన్. వి. గాడ్గిల్ నేడు ఇక్కడ సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యాలేమిటో పూర్తిగా ప్రజలు అర్థం చేసుకుంటేనే తప్ప, లేని పక్షంలో ఈ లక్ష్యసాధనకై ప్రభుత్వం అనుసరించగల కార్యక్రమాలతో ప్రజలు పూర్తిగా సహకరించక పోవచ్చునని, ప్రజా సహకారాన్ని పూర్తిగా పొందడానికై ఈ ప్రచారం అవసరమని శ్రీ గాడ్గిల్ అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకొన్న సెలెక్టు కమిటీ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రజలలో సాన్నిహిత్యం పెంపొందించుకోడానికి కాంగ్రెస్ వాదులు ఇతోధికంగా కృషి సాగించాలని కూడా ఆయన అన్నారు.

జిల్లా, తాలూకాల ప్రధాన కేంద్రాలకు ఒక్కొక్కదానికి 50 మంది కాంగ్రెస్ వర్కర్ల జట్లను పంపి, ఈ జట్టు తన ప్రాంతంలో గల ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అర్థం చేసుకోవాలని, ఇలాంటి జట్టు ఒక్కొక్కటి ఆ ప్రాంతంలో కనీసం ఆరు నెలలైనా పర్యటించాలని కూడా ఆయన సలహా నిచ్చారు. ప్రజలతో కాంగ్రెసుకు సాన్నిహిత్యాన్ని వృద్ధిపొందించడానికి ఇది ఒక్కటే మార్గమని కూడా ఆయన సూచించారు.

దేశంలో బాలభటోద్యమం

పంచవర్ష ప్రణాళిక

బొంబాయి, జూన్ 23—భారత్ స్కౌట్స్, గైడ్స్ (బాలభట సంఘం) నేషనల్ కౌన్సిల్ నేడిక్కడ శ్రీ మంగళదాస్ పక్వాసా అధ్యక్షతను సమావేశమై దేశంలో ఈ ఉద్యమ వ్యాప్తికిగాను పంచవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచేశారు.

ఈ ప్రణాళిక గడువు పూర్తి అగు నాటికి దేశంలో పదిలక్షలమంది బాలభటులు వుండగలరని, దేశంలో పెక్కు చోట్ల నీరికి శిక్షణకేంద్రాలు కూడా అభివృద్ధి చెందగలవని భావిస్తున్నారు. బాలభటుల ఉద్యమ సందేశాన్ని కనీసం 10,000 గ్రామాలకు విస్తరింపజేయడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా వుంది. పచ్మారీ ట్రెయినింగు సెంటరు అభివృద్ధి, ఢిల్లీలో జాతీయ కేంద్రం స్థాపన, బాలభట శాఖల అభివృద్ధి కూడా ఈ ప్రణాళికలో భాగంగా వుంది.

మద్రాసులో శీతజ్వరం వ్యాప్తి తగ్గుదల

మద్రాసు, జూన్ 23—దేశం మొత్తంలోని వివిధ ప్రాంతాలనుంచి ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి ఉధృతం తగ్గినట్టు, ఈ వ్యాధి సోకినవారి సంఖ్య కూడా తగ్గుతున్నట్టు వార్తలు వచ్చినవి.

మద్రాసు నగరంలో శీతజ్వరం వ్యాప్తి తగ్గినందున రేపటినుంచి నగరంలో తిరిగి చికిత్సా సదుపాయాలు చేస్తున్న సంచార వైద్య బృందాలను నిలిపివేయాలని కార్పొరేషన్ అధికారులు నిర్ణయించారు.

కార్పొరేషన్ ఆసుపత్రులలో 726 మందికి, గవర్నమెంట్ ఆసుపత్రులలో 79 మందికి శీతజ్వరానికి నిన్న చికిత్స చేయబడింది. సంచార వైద్య బృందాలు 308 మందికి చికిత్స చేసినవి.

అంటువ్యాధుల ఆసుపత్రిలో శీతజ్వరం రోగులు ఒకరు కూడా నిన్న చేరలేదు.

అంటువ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హెహోదీ గత రెండు రోజులనుంచి శీతజ్వరంవల్ల బాధపడుతున్నారు.

ఢిల్లీలో ఒకరి మృతి

న్యూఢిల్లీ, జూన్ 23—శీతజ్వరం తగిలిన 14 ఏళ్ల బాలిక నేడు ఇక్కడ మరణించింది. దీనితో ఈ వ్యాధివల్ల ఢిల్లీలో మరణించినవారి సంఖ్య 9-వరకు పెరిగింది.

కొత్తగా ఈ జ్వరం తగిలినవారి సంఖ్యమాత్రం బాగా తగ్గింది. శుక్రవారంనాడు 2,249 మందికి ఈ జ్వరం తగులగా, శనివారంనాడు 1761 మందికి మాత్రమే తగిలింది. శనివారం వరకు ఢిల్లీలో మొత్తం 70,360 మందికి ఈ జ్వరం తగిలింది.

పాత ఢిల్లీలో మరీ జనసమ్మర్దంగా వుండే ప్రాంతాలలోని అయిదు సినిమా హాల్స్ [illegible] మినహా తక్కిన అన్నింటిలోను 15 రోజుల తర్వాత తిరిగి సినిమా ప్రదర్శనాలు అన్నీ మామూలుగా ప్రారంభమైనప్పటికీ, మూసివేయబడిన విద్యాసంస్థలు, స్విమ్మింగుపూల్స్ మున్నగువాటి విషయంలో నిషేధపు ఉత్తరువులు సడలించబడలేదు. సినిమా ప్రదర్శనాలకు అమ్మవలసిన టిక్కెట్ల విషయంలోను, క్యూలలో నిలబడ తగిన ప్రేక్షకుల విషయంలోను జారీచేయబడిన నియమాలు అన్నీ యథాతథంగా అమలు జరుపబడుతున్నవి.

హైదరాబాద్‌లో వ్యాధి తీవ్రత

హైదరాబాద్, జూన్ 23—హైదరాబాద్‌లో శీతజ్వరం ప్రారంభమై 30 రోజులు అయినప్పటికీ, నేటికీ వ్యాధి ఉధృతం తగ్గలేదు. నేడు నగరంలోని వివిధ ఆసుపత్రులలోను 261 మందికి చికిత్స జరిగింది. ప్రయివేటు డాక్టర్లు మరో 700 మందికి చికిత్సచేసి వుంటారు.

అయితే, హైదరాబాద్‌లో ఇంతవరకు ఈ జ్వరంవల్ల ఒక్కరు కూడా మరణించలేదు.

శీతజ్వరం రెండవతేర రాకుండా నిరోధించడానికై రేవులలోను, విమానాశ్రయాలలోను తదితర కేంద్రాలలోను తగు చర్యలు అన్నీ గైకొనబడుతున్నప్పటికీ, ఈ రెండవతేర మనదేశానికి రాగలదని ఇప్పుడు చెప్పడం చాలా త్వరపడి చెప్పడమే కాగలదని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. సి. నాయుడుగారు పత్రికా విలేకరులతో అన్నారు.

అయితే, రెండవతేర రాకుండా నిరోధించడానికి జరిగిన ఏర్పాట్లు అన్నీ గట్టిగా అమలు జరగాలని కూడా ఆయన అన్నారు.

23వ తేదీని ఆసుపత్రులలో నూరుమంది ప్రవేశం

హైదరాబాద్, జూన్ 23—గత 24 గంటల లోపల నగరంలోని అయిదు ఆస్పత్రులలో కొత్తగా 100 మంది ఇన్‌ఫ్లుయెంజా రోగులు చేర్చబడినారని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఆరోగ్య శాఖాధికారులు ప్రకటించారు. మరి 111 మంది రోగులకు ఇంటివద్దనే చికిత్స జరుపబడిందట.

గత మే 23వ తేదీన నగరంలో ఇన్‌ఫ్లుయెంజా ప్రబలిన నాటినుంచి ఇప్పటివరకు అయిదు ఆస్పత్రులలోను మొత్తం 1220 మంది రోగులు చికిత్స పొందినట్టు ప్రకటించబడింది. సికిందరాబాద్ జ్వరాల ఆస్పత్రిలో నేడు అయిదుగురు రోగులు చికిత్స పొందారు.

ఒంగోలులో చెదురుగా శీతజ్వరాలు

ఒంగోలు పట్టణంలో శీతజ్వరం అంటువ్యాధి రూపం పొందలేదని, ఒంగోలు మునిసిపాలిటీ హెల్త్ ఆఫీసర్ ఒక ప్రకటన చేశాడు.

అక్కడ కూడా చెదురుగా కొంత మందికి ఈ వ్యాధి తగిలిందని, మొత్తం 124 మందికి ఈ వ్యాధి తగిలిందని, ఒక్కరు మాత్రమే మరణించారని, ఆయన శ్రీ నేతి చలపతిరావుగారని, నెల్లూరులో ఈ వ్యాధి తగులగా, అక్కడినుంచి గుంటూరు వెళ్లి ఇక్కడికివచ్చి, ఆయన మరణించినాడని కూడా ఈ ప్రకటనలో హెల్త్ ఆఫీసర్ వివరించారు.

కర్నూలులో విద్యాలయాల మూసివేత

ఉస్మానియా కాలేజి, గవర్నమెంట్ ట్రెయినింగు కాలేజి తప్ప, కర్నూలు, నంద్యాల పట్టణాలలోని అన్ని విద్యాసంస్థలను ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి నిరోధక చర్యగా మూసివేయవలెనని కర్నూలు జిల్లా కలెక్టర్ నేడు ఉత్తరువు జారీ చేశాడు.

నేటి ఉదయం ప్రజారోగ్యశాఖ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వై. సుబ్రహ్మణ్య, జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యం. నరసింహం, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల పర్సనల్ అసిస్టెంట్ శ్రీ సత్యనారాయణగార్లతో అంటువ్యాధుల వ్యాప్తి నిరోధానికి తీసుకొనదగు చర్యలను గురించి చర్చలు జరిపిన తర్వాతనే జిల్లా కలెక్టర్ ఈ ఉత్తరువు జారీచేశాడు.

అలహాబాదు, జూన్ 24—అలహాబాదుజిల్లా, సిరతహితాలూకా గ్రామాలలోని గత నెల రోజులలోను 48 మంది పిల్లలను సివంగులు ఎత్తుకుపోయినట్లు జిల్లా అధికారులకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఈ పిల్లల గతి యింతవరకు తెలియదు. ఈ ప్రాంతీయులు భీతిచెందుతున్నారు. వెంటనే తగినచర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఈ గ్రామీణులు విజ్ఞప్తి చేశారు కూడా.

క్వెమోయ్‌పై తిరిగి కమ్యూనిస్టు శతఘ్నుల కాల్పులు-ఫార్మోజాలో ఉద్రిక్తపరిస్థితి

తైపే, జూన్ 23—

చైనా కోస్తాలో కోమిన్‌టాంగ్ బలాలు కాపాడుకొంటున్న క్వెమోయ్ దీవులపై చైనీస్ కమ్యూనిస్టు శతఘ్ని దళాలు 1954 సెప్టెంబర్‌కు పిమ్మట తిరిగి నేడు అతిభీషణమైన కాల్పులు జరపడంతో ఫార్మోజా జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తత హెచ్చింది.

ఈ దాడి క్వెమోయ్‌పై ముట్టడికి నాందిగా భావించదగు సూచనలేమీ యింతవరకు కానరాలేదని మిలిటరీ వర్గాలవారు అన్నారు. అయితే చైనీస్ నేషనలిస్టు యుద్ధ నౌకలు, విమానాలు కూడా హెచ్చరించబడ్డాయి.

ఇదే సమయంలో చైనీస్ నేషనలిస్టుల ప్రధాన సైనిక ప్రతినిధి రియర్ అడ్మిరల్ లియూ హొటూ నేడు ఒక ప్రకటన చేస్తూ క్వెమోయ్ చుట్టూగల ప్రమాద ప్రాంతానికి పరిసరంలోనే వున్న ఆమోయ్ రేవుకు దూరంగా ప్రయాణం చెయ్యవలసిందని అన్ని విదేశ నౌకలు హెచ్చరించబడ్డాయన్నారు.

1954 సెప్టెంబర్ మూడవ తేదీని-ఫార్మోజా జలసంధిలో సంఘర్షణకు పిమ్మట క్వెమోయ్ దీవులపై భీషణమైన దాడి జరగడానికిదే మొదలు. ఆ సమయంలో కొమిన్‌టాంగ్ విమాన, నౌక దళాలు క్వెమోయ్‌కి-అభిముఖంగా చైనా కోస్తానున్న సైనిక స్థావరాలను ముట్టడించడం ద్వారా వెంటనే చర్య తీసుకొన్నాయి.

నేడు క్వెమోయ్‌పైన, ఇంకా ఉత్తరంగా వున్న మట్సూ దీవులపైన గస్తీ చర్యలకు జెట్ ఫైటర్ విమానాలు వెళ్లాయి గాని అవి ముట్టడి చర్యలను జరపలేదు.

కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్

వార్షిక సమావేశం

లండన్, జూన్ 23—కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ సమావేశం రేపు ఇక్కడ ప్రారంభమై ఏడురోజులపాటు జరుగనున్నది. ఈ సమావేశానికి కామన్‌వెల్త్ రాజ్యాలకు చెందిన 370 వార్తా పత్రికల ప్రతినిధులు హాజరవుతున్నారు.

కామన్‌వెల్త్ రాజ్యాలలోను, వలస రాజ్యాలలోనుగల వార్తా పత్రికల యజమానులు ఏర్పరుచుకొన్న ఈ యూనియన్ కామన్‌వెల్త్ మొత్తంలో పత్రికల ప్రయోజనాల రక్షణకు, పత్రికా స్వాతంత్ర్య రక్షణకుగాను కృషి చేయాలన్న లక్ష్యాలలో నిర్వచించబడింది.

ప్రారంభంకానున్న 47 వ వార్షిక సమావేశంలో కార్యదర్శి ప్రతిపాదించనున్న వార్షిక నివేదికలో మాల్టా, సింగపూర్, సైప్రస్, స్విట్జర్లండ్‌లలో పత్రికా స్వాతంత్ర్య రక్షణకై ఈ సంవత్సరం యూనియన్ కృషి చేసినట్టు వివరించబడింది.

వచ్చే సంవత్సరం కామన్‌వెల్త్‌లోని వీలైనన్ని ఎక్కువ రాజ్యాలకు సెక్రటరీ జనరల్ ఏవర్స్ బార్లర్ వెళ్లి యూనియన్‌లో సభ్యత్వం గలవారిని కలుసుకొని, వారితో చర్చలు జరిపి రావాలని కౌన్సిల్ నిర్ణయించింది.

కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, ఇండియాలలోని యూనియన్ శాఖలు పంపిన ఆహ్వానాలను సెక్రటరీ జనరల్ ఆమోదించాడు. ఈ ఏడాది ఆ దేశాలను సందర్శిస్తాడు.

కరాచిలో ఒక్క రోజున 3 వేల మందికి శీతజ్వరం

[illegible] జూన్ 23—పర్యాటకులకు ఇన్‌ఫ్లుయెంజా వ్యాపించకుండా నిరోధించడానికి ఒకచర్యగా [illegible]లకు వీసాలను పర్యాటక నిలిపివేసింది.

అయితే, ఈ ఉత్తరువులు జారీచేయబడక పూర్వమే వీసాలు పొందిన వారిని మాత్రం పర్య[illegible] రానివ్వగలరు.

జూన్ 26 వ తేదీనుంచి ఒక నెలరోజుల వరకూ లాహోర్‌లోని విద్యాసంస్థ లన్నింటిని మూసివేయాలన్న ఉత్తరువునుంచి మెడికల్ కాలేజీలను మినహాయించాలని లాహోర్ అధికారులు నిర్ణయించారు. [illegible]స్కూళ్లలోను, పరిసర [illegible]లోను అంట అదుపులోనికి [illegible] మాత్రం నిన్న 3,500 మందికి శీతజ్వరం తగిలింది. దీనితో వ్యాధిసోకినవారి సంఖ్య మొత్తం 14,600 వరకు పెరిగింది.

నైజీరియాకు స్వాతంత్ర్యం

వచ్చే మూడేళ్ల లోపుగా యివ్వడానికి బ్రిటన్ సమ్మతి

లండన్, జూన్ 22—వచ్చే మూడు సంవత్సరాలలోను నైజీరియాలోని 3,30,00,000 మంది ప్రజలకు స్వాతంత్ర్యమీయడానికి బ్రిటన్ సిద్ధంగా వుందని అధికార వర్గాలవారు నేడు అన్నారు.

ఈ స్వాతంత్ర్య ప్రదాన నిర్ణయం నైజీరియా రాజ్యాంగంపై జరుగుతున్న సమావేశానికి సోమవారంనాడు అందజేయబడవచ్చునని అనుకొంటున్నారు. అయితే, బ్రిటిష్ కామన్వెల్త్‌లో కొత్తగా సభ్యత్వం పొందే నైజీరియాలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలనే షరతును పెట్టగలదట.

బ్రిటిష్ కాలోనియల్ కార్యాలయానికి, మూడు నైజీరియన్ ప్రాంతాల (ఉలాసీ ఫెడరల్ కామరూన్స్) లాగోస్ ఫెడరల్ భూభాగం, రాజధాని నహో) ప్రధానులు సహా నైజీరియన్ నాయకులతో ఇక్కడ నెల రోజులుగా చర్చలు జరుగుతున్నాయి.

చర్చల పర్యవసానంపై బుధవారం నాటికి తుది ప్రకటన వెలువడగల దనుకొంటున్నారు.

ఈ సంవత్సరంలో బ్రిటన్ నైజీరియాలోని తూర్పు పశ్చిమ ప్రాంతాలకు స్వపరిపాలనాధికారాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

తైపేకు తిరిగి విమానం స్వాధీనం

హాంగ్ కాంగ్ అధికారులపై పెకింగ్ తీవ్ర విమర్శ

పెకింగ్, జూన్ 22—చైనీస్ కమ్యూనిస్టు అధికారులచే ఏడాది క్రితం దెబ్బతీయబడిన చైనీస్ నేషనలిస్టు ఫైటర్ విమానాన్ని హాంగ్ కాంగ్‌లోని బ్రిటిష్ అధికారులు చైనీస్ నేషనలిస్ట్ ప్రభుత్వానికి యిటీవల తిరిగి యిచ్చివేసిన సందర్భంలో చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఆక్షేపణ తెలిపింది.

చాంగ్ కై షేక్ ముఠా చైనా భద్రతకు భంగం కలిగించే అభిప్రాయంతో హాంగ్ కాంగ్‌ను స్థావరంగా ఉపయోగించుకొంటున్న చైనీస్ నేషనలిస్టులకు హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ అధికారులు బాహాటంగా సమ్మతించారని చైనీస్ ప్రభుత్వం అన్నది.

1950 జనవరి 31 వ తేదీని చైనాలోని క్యాంటుంగ్, ఫ్యూకిన్ రాష్ట్రాలపైకి చొరబడ్డ ఒక చైనీస్ నేషనలిస్టు విమానం చైనీస్ విమానాలు తరుముగా అది హాంగ్‌కాంగ్‌లో దిగింది.

హాంగ్‌కాంగ్‌లో చైనీస్ నేషనలిస్టులు జరుపుతున్న చర్యలకు సమ్మతించడం మూలంగా ఏర్పడగల పరిణామాలకు బ్రిటిష్ అధికారులే జవాబుదారీ వహించవలసి వుంటారని కూడా ఈ ఆక్షేపణ సందేశంలో పేర్కొనబడ్డట్లు ఒక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

మిత్రరాజ్యాలకు అమెరికాచే ఆహార ధాన్యాల సప్లయి

వాషింగ్టన్, జూన్ 22—అమెరికాలో మిగిలి ఉన్న ఆహార ధాన్యాలలో మరొక 1000 మిలియన్ డాలర్ల (దాదాపు 356,000,000 పౌనులు) విలువగల ఆహార ధాన్యాలనుమిత్రరాజ్యాలకు సప్లయి చేయడానికి అధికారమిచ్చే బిల్లును ప్రజా ప్రతినిధుల సభ నిన్న ఆమోదించింది.

సెనేట్‌కు పంపించబడిన ఈ బిల్లు ఫలితంగా ప్రభుత్వ యాజమాన్యాన గల ఆహార ధాన్యాల నిల్వల విలువ 4000 మిలియన్ డాలర్లకు పెరిగింది.

విదేశాలకు కానుకల రూపంలో అదనంగా 300,000,000, డాలర్ల విలువగల ఆహార ధాన్యాలను సహాయం చేయడానికి కూడా ఈ బిల్లు ఫలితంగా అధికారం కల్పించబడింది.

మిగిలివున్న ఆహార ధాన్యాల విషయంలో వాణిజ్యపు ఒడంబడికలను ఏర్పరచుకోడానికి, కమ్యూనిస్టు రాజ్యాలతో రాయబారాలు జరపడానికి ప్రెసిడెంట్‌కు గల అధికారాని పరిమితం చేసే ప్రతిపాదనను సభ తిరస్కరించింది.

డేనిష్ బాల బాలికలతో ముచ్చటలాడుతున్న భారత ప్రధాని

కామన్వెల్త్‌లోని ఇతర రాజ్యాలకు అణ్వస్త్రాలు

—బ్రిటన్ సరఫరా చెయ్యవచ్చునట

లండన్, జూన్ 23—

అణ్వస్త్ర నిర్మాణమేమి, హైడ్రొజన్ బాంబులను జాగ్రత్త పెట్టుకొనడమేమి యుద్ధప్రేరేపకులకు నిరుత్సాహం కలిగించగలదన్న అంశం ప్రాతిపదికగా బ్రిటన్ రూపొందించుకొన్న కొత్త రక్షణ విధానాన్ని బుధవారంనాడు యిక్కడ సమావేశమౌతున్న కామన్వెల్త్ ప్రధానులు పరిశీలించగలరని తెలుస్తున్నది.

బ్రిటన్ రక్షణకు సంబంధించిన వేర్వేరు అంశాలపై చర్చలో ఇండియా, సింహళాలు పాల్గొనవు కనక ఈ చర్చలు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో గాక ప్రత్యేకంగా చర్చించబడవచ్చునని పెక్కు పత్రికలు సూచించాయి.

యుద్ధతంత్రరీత్యా అవసరమైన యాటం బాంబులను, అణ్వస్త్రాలను బ్రిటన్ తన కొత్త రక్షణ కార్యక్రమంలో భాగంగా కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లకు యివ్వడానికి యోచిస్తున్నదని కూడా ఈ పత్రికలు వూహాగానం చేస్తున్నాయి.

బ్రిటన్ పెట్రోల్ సరఫరాను, [illegible] రవాణా మార్గాలను కాపాడుకొనడానికి కీన్యాలో ఒక స్థావరాన్ని నిర్మించే అవకాశం వుందని కూడా ఈ వార్తాపత్రికలు సూచించాయి.

నెహ్రూ, నిక్రూమాలు సమష్టి యత్నం చెయ్యవచ్చు

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, ఘనా ప్రధాని డాక్టర్ క్వామెన్క్రూమాలు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో అణ్వస్త్రాలపై నిషేధానికి యితర రాజ్యాల సమర్థనను సమకూర్చుకొనడానికి యత్నించవచ్చునని 'రైనాల్డ్స్' న్యూస్ పత్రిక నేడు అన్నది.

ఇటీవల హైడ్రొజన్ బాంబుల పాటవ పరీక్షలను జరిపించడం ద్వారా బ్రిటన్ ప్రపంచ నాయకత్వావకాశాన్ని కోల్పోయిందని, హైడ్రొజన్ బాంబును తన దగ్గర వుంచుకొని, ప్రేల్చకుండానే వుంటే నైతికంగా బ్రిటన్ గౌరవం హెచ్చివుండేదని కూడా ఈ పత్రిక అన్నది.

హైడ్రొజన్ బాంబుకు వ్యతిరేకంగా ఫొటోల ఉద్యమం

వాన్‌నూస్ (కాలిఫోర్నియా), జూన్ 23—వాన్‌నుయస్‌లోని జె. గలాల్ ఎర్న్‌హాం నటి ఆగస్టు ఆరవతేదీలోపుగా 10,000మంది బిడ్డల ఫొటోలను అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేక్యమ చర్యగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు, శ్రీ మాక్మిలన్‌కు, శ్రీ క్రుశ్చెవ్‌కు పంపడానికి ఆశిస్తున్నానని అన్నది.

"ఆగస్టు ఆరవతేది హిరోషిమాపై యాటం బాంబుల దాడి వార్షిక దినం రోజున. తను బిడ్డల ఫొటోలపై "అణ్వస్త్ర పాటవ పరీక్షలనాపివేయండి" అని వ్రాసి ఆ బిడ్డ పేరు క్రింద వ్రాయవలసినదిగా తలిదండ్రులు కోరబడుతున్నారు" అని కూడా ఆమె అన్నది.

పాకిస్తాన్‌నుంచి దొంగ రవాణాలు

అమృతసర్ వ్యక్తులపై చర్యలు

అమృతసర్, జూన్ 23—అమృతసర్‌లోని 25 మంది వర్తకుల ఆస్తులను జప్తు చేయడానికి అమృతసర్ సిటీ మేజిస్ట్రేటు నేడు ఉత్తరువులు జారీచేశాడు. సరిహద్దులకు అవల ప్రాంతాలనుంచి బంగారం, నల్లమందు దొంగతనంగా తరలిస్తున్నారన్న ఆరోపణలపై కేసులు పెట్టబడినవారి [illegible]. వీరందరూ ప్రస్తుతం పరారీలో వున్నారు.

అమృతసర్ జిల్లాలో సరిహద్దు సమీప ప్రాంతంలో మొత్తం 90 మంది ఈ ఆరోపణలపై అరెస్టు గావించబడినారు.

దొంగరవాణా నడుపుతున్న వర్తకులతో షరీకు అయినారన్న ఆరోపణలపై ఇద్దరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఐదుగురు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సస్పెండ్ చేయబడినారు.

[illegible] న్యూయార్క్‌లోని యం. టి. సినాయి ఆస్పత్రిలో గల డాక్టర్లు రూపొందించినారట [illegible].

బుడాపెస్ట్‌లో అమెరికా లెగేషన్ ఉద్యోగుల చర్యలు

హంగరియన్ పత్రిక నిందారోపణ

బుడాపెస్ట్, జూన్ 22—"ఇజ్ జాసాగ్" అనే హంగరియన్ పత్రిక నేడు బుడాపెస్ట్‌లోని ఐదుగురు అమెరికన్ రాజకీయోద్యోగులు "సందేహాస్పదమైన వారితో" సంబంధాలు పెట్టుకొని తమ విధుల నిర్వహణను విస్మరిస్తున్నారని వారిని పేరుపెట్టి ఆరోపించింది.

బుడాపెస్ట్‌లోని అమెరికన్ ఛార్జి డిఅఫైర్స్ శ్రీ స్పెన్సర్ బార్నెస్, మిగిలిన ఉద్యోగులు హంగరీ జాతీయ దినోత్సవాలను బహిష్కరించడమేగాక, ప్రభుత్వ కార్యాలాపాలకు కమిటీకి హాజరుకావడం లేదని, లెగేషన్‌లోని ప్రథమ కార్యదర్శి శ్రీ థామస్ రోజర్స్ ప్రతిఘాత విప్లవోద్యమం సమయంలో సందేహాస్పద వర్తనులైన వారితో పెద్ద ఎత్తున సంబంధాలు పెట్టుకొన్నాడనీ ఈ పత్రిక అన్నది.

లెగేషన్ ఉద్యోగులకు విప్లవోద్యమ నాయకులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనడమేగాక, రహస్య రేడియో నడిపిందని, ఏడు మాసాలుగా కార్డినల్ మిన్‌జెంటికి లెగేషన్‌లో ఆశ్రయమిచ్చిందనీ, ఈ కారణాలను పురస్కరించుకొనే లెగేషన్ సిబ్బందిలో మూడింట ఒకవంతు పైగా తగ్గించబడాలని హంగరీ ప్రభుత్వం కోరిందనీ కూడా ఈ పత్రిక అన్నది.

"పశ్చిమ యూరప్‌పై రష్యా దాడి చేయదు"

అమెరికన్ సేనాని నిశ్చితాభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 22—యూరప్‌పై దండయాత్ర చేయడానికి రష్యా నిర్ణయించడము అసంభవం కాకపోయినప్పటికీ. సర్వసాధారణంగా అలాంటి నిర్ణయానికి అది రాకపోవచ్చునని ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సుప్రీం కమాండర్ జనరల్ లారిస్ నోర్‌స్టాడ్ నేడు అమెరికన్ విదేశ వ్యవహారాల సంఘానికి సాక్ష్యమిస్తూ చెప్పాడు.

పశ్చిమ యూరప్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను నిలపరాదని, ఈ సహాయాన్ని కొనసాగించవలెనని విదేశ వ్యవహారాల కమిటీని కోరుతూ జనరల్ నోర్‌స్టాడ్ స్థిరంగా అన్నాడు.

జూన్ 11వ తేదీన ఆయన చెప్పిన సాక్ష్యం నేడు ప్రకటించబడింది.

సోవియట్ రష్యాలో ఇప్పుడు 20,000 విమానాలు, 175 డివిజన్ల సైన్యం వున్నదని ఆయన అంచనా వేశారు.

లోగడ రష్యన్‌లు ఇచ్చిన హామీలను వారు పాటించి వుండనంత మాత్రం చేతనే ఆయుధ నిషేధానికి ఇప్పుడు రష్యా చేస్తున్న ప్రతిపాదనలను నైరాశ్యంతో పరిశీలించరాదని కూడా ఆయన సలహానిచ్చారు.

కెనడా పశ్చిమతీరంలో రష్యన్ జలాంతర్గాములు

విక్టోరియా (బ్రిటిష్ కొలంబియా), జూన్ 22—ఈ నెలారంభంలో కెనడా పశ్చిమ తీరానికి సమీపంలో క్వీన్ షార్లొట్ దీవులవద్ద రెండు రష్యన్ జలాంతర్గాములు [illegible] కనిపించినవని కెనడియన్ నౌకా దళాధికారి [illegible] వెల్లడించారు.

ఇటలీ ప్రభుత్వంలో విషమ స్థితి

సెనేటర్ అడోనె జోలీకి తిరిగి ప్రెసిడెంట్ ఆహ్వానం

రోమ్, జూన్ 22—57రోజులుగా ఇటలీ ప్రభుత్వంలో ఏర్పడిన విషమ స్థితిని పరిష్కరించడానికి ప్రెసిడెంట్ గియోవన్ని గ్రోంచి ప్రసంగిస్తూ, పార్లమెంటులో వోటమికి పిమ్మట రెండువారాల క్రితం రాజీనామాయిచ్చిన సెనేటర్ అడోనె జోలిని నేటిరాత్రి తన ప్రాసాదానికి పిలిపించాడు.

సెనేటర్ జోలి రాజీనామా చేసిన సమయంలో తనకు మరొక ప్రధాని లభించివ పరిస్థితిలో ఆ రాజీనామాను తిరస్కరించే అధికారాన్ని ప్రెసిడెంట్ గ్రోంచి అట్టే పెట్టుకొన్నాడు.

కామన్వెల్త్ పట్ల కెనడా విశ్వాసం

కొత్త ప్రధాని ప్రకటన

ఒట్టావా, జూన్ 23—కెనడా కొత్త ప్రధాని శ్రీ జాన్ డిఫెన్ బేకర్ నిన్న రాత్రి లండన్ కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి బయలుదేరడానికి ముందు ఒక ప్రకటన చేస్తూ కామన్వెల్త్ పట్ల కెనడా తన విశ్వాసాన్ని ప్రకటించ గలదనీ, కామన్వెల్త్‌లో ఇంకా ఎక్కువ అభివృద్ధి పొందలేని దేశాలకు సహాయం చెయ్యగల శక్తి కెనడాకు కలదని కూడా సమావేశానికి చెప్పగలదనీ అన్నాడు.

మైనారిటీ ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్ ప్రభుత్వానికి నాయకుడైన శ్రీడిఫెన్ బేకర్ బుధవారంనాడు ప్రారంభం కానున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి నేటి రాత్రి బయలుదేరి వెడుతున్నాడు.

చెవిటివారికి, మూగవారికి 1957-58లో స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 22—వికలాంగులకుస్కాలర్‌షిప్పు పథకం కింద ఈ క్రింద పేర్కొన్న వారికి స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయని, కేంద్ర విద్యా, వైజ్ఞానిక పరిశోధన శాఖ అధికారరీత్యా ప్రకటించింది.

శ్రీ ఎస్. జె. ఢక్కర్, శ్రీ జగదీశ్‌చంద్, శ్రీమతి వి. ఫెలోమినా, శ్రీ ఐసాక్ పి. జార్జి, శ్రీ జి. రాజేంద్రన్, కుమారి అరుణా రాజకిషోర్ అరోరా, శ్రీ జగదీ అల్లుభాయ్ రాజీభాయ్, శ్రీ తినాలాల్, చునిలాల్ వ్యాస్, శ్రీ ఇ. ఎ. స్కారియా శ్రీ జగదీశ్ ప్రసాద్, శ్రీ విజయశంకర్ మధుర్, శ్రీ వి. ఎస్. శివరాయన్, శ్రీ చతుర్భుజ్ మోహంతా, కుమారి పారుకుట్టి అమ్మ, శ్రీ ఎమిలి, జె. డేనియల్, శ్రీ సి. సేవ్‌చంద్ పటేల్ శ్రీ కె. ఎల్. శివలింగయ్య, శ్రీ బి. ఎస్. త్రివేది, కుమారి ఎస్. కె. లక్ష్మణన్, శ్రీ కేశవ్ చందరల్, శ్రీజి. కృష్ణాని, శ్రీనర్మకృష్ణ మోహన్ ప్రసాద్, శ్రీ సి. బొల్లమ, శ్రీ జె. ఎల్. దరువాల, శ్రీ లవుతర్ కృష్ణన్‌గంజు, శ్రీఎం. సి. వర్గీస్, శ్రీ మోహమహనీఫా, శ్రీ ఒ. ఎస్. చర్మా, శ్రీ పి. గోపాలకృష్ణన్ నాయర్, శ్రీ కె. అచ్యుతన్, శ్రీ జి. టి. వర్గీస్, శ్రీ సతీష్‌చంద్, కుమారి గ్యాన్ దేవి, శ్రీ జె. ఎ. శంచాజ్, కుమారి విజయలక్ష్మి, శ్రీ నరేంద్రకుమార్, శ్రీ కె. నటరాజన్, శ్రీ ఎస్. సి. కుటి నాయర్, శ్రీ సి. గణప్పన్, శ్రీ రిషిలాల్, శ్రీ జి. భస్కరరాజు, శ్రీ పి. సి. కతార్య, కుమారి డి. పద్మకుమారి అమ్మ, శ్రీ సి. పి. సింగు, శ్రీ హెచ్. కేశవశర్మ, శ్రీ సి. ఎస్. హెద్వాల్, శ్రీ బి. సుకుమారన్ నాయర్, శ్రీ డి.బి. కృష్ణన్, శ్రీ కె. బి రవీంద్రన్ నాయర్, శ్రీ హర్కిరాత్ సింగు, శ్రీ పీరీనరన్ మోహంతి, శ్రీ సంతోష్‌కుమార్, శ్రీ అర్. కె. శ్రీవాత్సవ, శ్రీ బి. ఎస్. సతీష్, శ్రీ జోసెఫ్ లారెన్స్, శ్రీమతి పూర్ణిమలాకుమారి, శ్రీ ఎస్. సీను, శ్రీ మహరాజ్ క్రిష్ణజైన్, శ్రీమతి సవితాబెన్ బి. దేశాయ్, శ్రీమతి క్రిష్ణకౌర్, శ్రీ బి. ఎం. ఖడి, శ్రీ సిద్ధగౌడ, శ్రీ రామ్‌బక్స్‌సింగు, శ్రీమతి ఎస్. లక్ష్మీ అమ్మాళ్, శ్రీ కె. కె. జనార్దన్, శ్రీ మునిరత్నం, శ్రీమతి రజనీ మధుకర్‌స్వామి, శ్రీ ఎల్. కుడియురను, శ్రీ ఎం. సి. గౌండర్, శ్రీమతి వి. ఎం. జోషి, శ్రీ కె. అయ్యర్ సిరసాని, శ్రీ రామస్వామి.

[illegible] 26,00,000 [illegible] ఆమోదించింది. [illegible] చేస్తుంది.

లండన్‌కు శ్రీ మీనన్ పయనం

కయిరోలో ప్రెసిడెంట్ నాజర్‌తో చర్చలకు పిదప

కయిరో, జూన్ 24—ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న బొంబాయి నుంచి యిక్కడకు వచ్చిన పిదప ప్రెసిడెంటు నాజర్‌తో అరున్నర గంటసేపు సంభాషణలు జరిపి, నేడు విమానంలో లండన్‌కు వెళ్లిపోయారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, పశ్చిమఆసియాలో శాంతిస్థాపనకు వీలుగా సూయజ్ కాల్వ సమస్యపై ఒక అంతర్జాతీయ యూనియన్ ఏర్పాటు పట్ల ఈజిప్ట్ అనుకూల వైఖరి దోహదకారిగా వున్నదని అన్నారు.

అల్జీరియాను గురించి ప్రశ్నించగా అక్కడ ఫ్రెంచివారి వైఖరి నిర్మాణాత్మకంగా లేదన్నారు.

రాయిటర్ విలేకరి ఈ విధంగా తెలుపుతున్నాడు:

శ్రీ వి. కె. మీనన్ లండన్‌లో ఇండియా ప్రధానిని కలుసుకొని, పశ్చిమ ఆసియా పట్ల, ఆంగ్లో—ఈజిప్షియన్ సంబంధాల పట్ల ప్రెసిడెంట్ నాజర్ అభిప్రాయాలను తెలియజేయగలరని ఇక్కడి విదేశ రాజకీయోద్యోగులు భావిస్తున్నారు.

జులై 10 వ తేదీని పండిట్ నెహ్రూ కయిరోలో సందర్శించినప్పుడు రోమ్‌లో బ్రిటిష్, ఈజిప్షియన్ ప్రతినిధులు క్రిందటి నెల తొలిసారిగా సంభాషణలు ప్రారంభించినది మొదలు ఏర్పడ్డ ప్రతిష్టంభన తొలగించడానికి కృషి చెయ్యగలడని కూడా ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

ఆంగ్లో—ఈజిప్షియన్ సంబంధాల పునరుద్ధరణను గురించి, ఇండియా ప్రధాని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో అంతరంగిక సమావేశం జరిపిన సందర్భంలో చర్చించవచ్చునని ఒక అధికార వర్గంవారు అన్నారు.

శీత జ్వరానికి టీకాల మందు

ఫిలడల్ఫియా, జూన్ 24—ప్రస్తుతం ఆసియాలో వ్యాపించివున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం రాకుండా నిరోధించగల టీకాల మందును నిన్న తాను కూడా కనిపెట్టగలిగినట్లు మెర్క్‌షార్ప్ అండ్ డొహొమ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రకటించింది. ఈ టీకాల మందును ప్రజలందరికి అందజేయడానికి వీలుగా పెద్ద ఎత్తున తయారు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఈ మందు ప్రస్తుతం నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ వారిచే పరిశీలించబడుతున్నదని కూడా ఈ కంపెనీ పేర్కొన్నది.

శక్తి మరియు పనికొరకు
రూపొందించబడి నట్టిది



నిపుణుడైన స్వారీచేయువానికి అత్యధిక వేగమును శక్తిని ఎట్లు అందుబాటులో నుంచవలెనో మోటార్ సైకిలు రూపొందించినవారికి తెలియును — అలాగే కాల్‌టెక్స్ ఉత్పత్తుల విషయంలోకూడ. ప్రతి కాల్‌టెక్స్ ఉత్పత్తి తయారీలోనుగల మిశ్రమం చేయుటలో నేర్పును సాంకేతిక నైపుణ్య అనుభవమును అధిక శక్తి, వేగము, నమ్మిక, సుఖమైన స్వారీ మరియు తక్కువ ఖర్చు, వీటిని కలిగించుటకు మీకు హామీ ఇయ్యున్నది.

మీ కార్‌కు కాల్‌టెక్స్ 1 2 3 అను వాడుడు

1 కాల్‌టెక్స్ బిసి - ప్లస్ పెట్రోల్ శక్తి మరియు వేగముకొరకు

2 కాల్‌టెక్స్ ఆర్‌పిఎమ్ మోటార్ ఆయిల్ నమ్మకము మరియు తక్కువ ఖర్చుకొరకు

3 కాల్‌టెక్స్ మారఫక్ చాసిస్ లూబ్రికేషన్ సుఖమైన స్వారీ కొరకు



మీ మైత్రి గల కాల్‌టెక్సు వ్యాపారివద్దకు మీ కారును నడుపుకొని వెళ్లుడు.

ఒక బీమా ఏజెంటు డైరీనుండి

బస్సు చాలా ఆలస్యంగా వచ్చింది...



ఆయన పైకి చూచాడు. వర్షపు మేఘాలు ఆవరిస్తున్నాయి. తళుక్కుమని ఒక్క మెరుపులో చెట్టుక్రింద నిల్చున్న ప్రయాణీకులను వెలుగులోకింపింది. "ఈ బస్సు అసలు ఎప్పటికైనా వస్తుందా?" వినపడీ వినపడకుండా అన్నాడు.

గోపాల్‌సింహ్ ఉచ్చరించిన ఆఖరి మాటలు అవే. నిజంగా బస్సు వచ్చిన సమయానికి, పిడుగు దెబ్బతో చెట్టు పెకలించి వేయబడింది. అక్కడ చాలామందికి అపాయం సంభవించింది. అందులో ఒక ప్రాణ నష్టంకూడా కలిగింది.

కొన్ని నెలల తర్వాత, గోపాల్ తండ్రి నన్ను చూడ్డానికి వచ్చాడు. "మా కుటుంబంలో గోపాల్ ఒక్కడే సంపాదించేవాడు" అన్నాడాయన ఓదార్పులేని విచారంతో. "మరి యిప్పుడిక ఆతని బీమా పాలసీకూడా విలువలేనిది అయినది." ఆ ముసలాయన చూపించిన కాగితాలను జాగ్రత్తగా చదివాను. చివరి రెండు ప్రీమియమ్‌లు చెల్లింపబడలేదు. పాలసీ నిజంగానే విలువలేనిదిగా అయివుంటుంది.

సరిగా పేపర్లు తిరిగి యిచ్చివేస్తున్న సమయానికి నాకు హఠాత్తుగా ఒక ఆలోచన తట్టింది. ఆతురతతో మళ్లీ పాలసీని ఒక్కసారి తిరిగేశాను. అవును: నేను ఆశించిన విధంగా వున్నది. ఆటోమేటిక్, నాన్-ఫోర్‌ఫీచర్ వాక్యం వుంది. అంటే దానర్థం కొంతకాలం వరకు ప్రీమియమ్‌లు చెల్లించకపోయినప్పటికీ పాలసీ అమలులోనే వుంటుంది.

డబ్బు పరిష్కారానికి క్లెయిమ్ సమర్పించి, గోపాలు యొక్క డబ్బు వారికి ఇప్పించాను. ఇన్స్యూరెన్సు ఏజెంటుగా ఎవరైనా, అవసరంలో వున్న యితరులకు సహాయపడి ఉపకారం చేసే పరిస్థితిలో వుంటాడు. అది ఒక ఆధిక్యత మరియు ధర్మము.

• ఇందులో చేర్చబడిన వ్యక్తుల ఆత్మగౌరవ సంరక్షణకై, యీ పేర్లు కల్పితమే. కాని యీ కథ మాత్రం నిజమైనది.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP-LIC-16

నోటీసు

గవర్నమెంటునుంచి గోధుమలు సప్లయి కాని కారణమున మా 'బి' మిల్లు 25-6-57 మంగళవారం నుంచి, మా 'ఏ' మిల్లు 26-6-57 బుధవారం నుంచి మూసివేయబడునని మా ఖాతాదారులకు యిందు మూలమున తెలియజేయ చింతించుచున్నాము.

సౌత్ ఇండియా ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్.
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
నోటిఫికేషన్

17-5-57 తేదీన, 19-5-57 తేదీన వార్తాపత్రికలలో ప్రచురింపబడిన ప్రకటనకు సవరణగా, ఇందు మూలమున తెలియపరచునదేమన, పిడుగురాళ్ల సబ్ స్టేషన్‌వద్ద నివాస గృహములు, నివాసేతర గృహములు నిర్మించడానికి టెండర్లు తీసుకొనే కడపటి తేదీ 10-7-57 వరకు పొడిగింపబడింది. చేరిన టెండర్లు అదే రోజు సా. 3 గం. లకు తెరవబడును.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్, విశాఖపట్టణం.
Grams: CONSENGER

కాఫీ బోర్డు
బెంగుళూరు
1957 జులై—పూల్ అండ్ లోకల్ కాఫీ అమ్మకములు

పూల్ కాఫీ అమ్మకములు, లోకల్ కాఫీ అమ్మకములు దిగువ తెలిపినచోట్ల ఆయా తేదీలలో జరుపబడును.

పూల్ అమ్మకములు

కోయంబత్తూరు— 3-7-57 బుధవారం
మైసూరు — 23-7-57 మంగళవారం

పై పూల్ అమ్మకముల ఫలితములు కోయంబత్తూరు విషయంలో అవటనే 1957 జులై 5 వ, సా. 3 గం.లకు, మైసూరు విషయంలో 25-7-57 తేదీ సా. 3 గం. లోగా ప్రకటింపబడును. హండ్రడ్ వెయిట్ 1 కి రు. 20/- డిపాజిట్టు చెల్లించేనిమిత్తం 48 గంటల కాలం కోయంబత్తూరు పూల్ అమ్మకముల విషయములో 1957 జులై 5 సా. 3 గం. నుంచి, మైసూరు పూల్ అమ్మకముల విషయంలో 25-7-57 వ తేదీ సా. 3 గంటల నుంచి ప్రారంభముగును. అమ్మకం షరతుల ప్రకారము సొమ్ము చెల్లించే నిమిత్తం గడువు తేదీ నిర్ణయించడానికి అమ్మకం తేదీ కోయంబత్తూరు పూల్ అమ్మకము విషయంలో 1957 జులై 8, మైసూరు పూల్ అమ్మకముల విషయంలో 27-7-57 అవుతుంది.

లోకల్ అమ్మకములు

1. తంజావూరు, 2. మైసూరు, 3. కొట్టాయం — 10-7-57 బుధవారం
4. తిరుచిరాపల్లి—13-7-57 శనివారం
5. మదుర, 6. మద్రాసు, 7. బెంగుళూరు, 8. బళ్ళారి — 16-7-57 మంగళవారం
9. పాలంకోట, 10. గుంటూరు — 18-7-57 గురువారం

లోకల్ కాఫీ అమ్మకముల ఫలితములు సాధ్యమైనచో అదేరోజున గాని, మరునాడు కాని అమ్మకం కేంద్రంవద్ద ప్రకటింపబడును.

ఎం. ఆర్. పార్థసారథి,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.
బెంగుళూరు, 20-6-1957.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

1-7-1957 అగాయితు 30-6-1958 వరకు "పెంకులు, హవర్‌డిప్ బ్లాకులు వగైరా" బెజవాడ డివిజన్‌కు సప్లయిచేసే నిమిత్తం సీల్డు టెండర్లు 15-7-57 తేదీ మ. 12 గం.లకు మించకుండా చేరునట్లు బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటుగారిచే కోరబడుతున్నవి.

టెండరు నిర్ణీతఫారములో పంపవలెను. మద్రాసు, చీఫ్ కాషియరుకుగాని, దక్షిణ రైల్వే మీద ఏ స్టేషన్ మాస్టరుకు కానీ, రు. 5. (అయిదు రూపాయలు) చెల్లించి సదరు రసీదు చూపించినమీదట బెజవాడ, దక్షిణ రైల్వే వర్క్సు బ్రాంచి, డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారం కొరకు చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండరు ఫారం ఒకరిది మరియొకరికి బదిలీ చేసుకోకూడదు.

టెండరు ఫారములు 11-7-57 మ. 12 గం. వరకు జారీచేయబడును.

టెండరుదారు తన టెండరుతో ఒరిజనలులో ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ కానీ, ఆథరైజ్డు కాపీకానీ, సన్ను వేయతగినంత ఆదాయం లేనిచో ఆ విధంగా ప్రమాణ పూర్వకమైన అఫిడవిటును, ఇన్‌కంటాక్స్ ఆఫీసరుచేత కూడా ప్రతిసంతకం చేయించిగాని పంపవలెను.

ధరావతు సొమ్ము రు.500 (అయిదువందల రూపాయలు మాత్రం) ముందుగా మద్రాసు, దక్షిణరైల్వే, చీఫ్ కాషియరుకు 12-7-57 మ. 12 గం.లు మించకుండా చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టుకాపి, చెక్కుకాని టెండరుతో జతపరచి పంపకూడదు.

టెండర్లు బెజవాడ డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసులో 15-7-57 మ. 2 గం. లకు తెరవబడును.

ఏ టెండరుగాని, ప్రతి టెండరుగాని, దానిలో భాగంగాని యెట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు డివిజనల్ సూపరింటెండెంటుకు అధికారముకలదు. తక్కువ టెండరుగాని, అందులో భాగమును గాని అంగీకరింపవలసిన బాధ్యత ఆయనకు లేదు.

మంత్రుల పర్యటన సందర్భంలో ఆడంబరాల తగ్గింపు

ప్రభుత్వ వ్యయకర్తనకు కేంద్ర హోంశాఖవారి సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 22—ప్రధాని శ్రీ నెహ్రూ రెండు నాణాలకిందట ప్రభుత్వం వ్యయకర్తనకు, ప్రభుత్వ వ్యవహారాలలో ఆడంబరాన్ని తగ్గించడానికి చూపిన శ్రద్ధను హోంశాఖవారు యిప్పుడు మరికొంత ముందుకు కొనిపోయి, కేంద్రంలో వివిధ శాఖలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా యిందుకు సంబంధించిన పెక్కు సూచనలు చేశారు.

మంత్రుల ప్రయాణాలకుగాను రైల్వే సెలూన్సును తక్కువగా వాడడం, మంత్రులు కొందరు ఆఫీసర్ల కార్లమీద జాతీయ పతాకాలను తీసివేయడం, కేంద్ర ప్రభుత్వం సెక్రటేరియట్‌లోని నాల్గవ తరగతి ఉద్యోగులు ధరించే ఎర్రని రంగు పటకాలను తీసివేసి, గుండీలతో వుండే చిన్న కోటు, లాగు వేసుకొనే ఏర్పాటు చేయడంవంటి వానిని కేంద్ర హోంశాఖవారు సూచించారు.

ఈ విషయంలోనే నేడు జరిగిన అధికార ప్రకటనలో వీనిని గురించి కింది వివరణ జరిగింది.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారం కేంద్ర మంత్రులు ప్రయాణాలకు రైల్వే సెలూన్సును ఉపయోగించవచ్చు. అయితే మంత్రి వానిలో ప్రయాణం అవసరమని భావించి అందుకుగాను సొంతంగా ఉత్తరువులు జారీచేస్తే, మినహా మామూలు రైలు పెట్టెలలో నిబంధనలరీత్యా వున్న ఏర్పాట్ల ప్రకారం ప్రయాణం చేయాలని యిప్పుడు సూచన జరిగింది.

"గార్డ్సు ఆఫ్ ఆనర్" అనేది సాధ్యమైనంత వరకు రద్దు చేయాలి. కాని ప్రధాని విషయంలో, అందులోను మారుమూల ప్రాంతాలకు ఆయన వెళ్ళినప్పుడు మాత్రం యిది తప్పనిసరి ఏర్పాటు కాగలదు. ఆయనకూడా రాష్ట్ర రాజధానులకు, యితర ముఖ్య ప్రాంతాలకు వెళ్ళినప్పుడు యిలాంటిది అవసరం వుండదు.

ప్రత్యేకమైన ఉత్సవ సందర్భాలలో మినహా మంత్రులకు సన్మానాలు వగైరాలకోసం చాలా తక్కువ ఏర్పాట్లు చేయాలి. మంత్రికి స్వాగతం చెప్పడానికి రైలు స్టేషనువద్దకు లేదా విమానాశ్రయంవద్దకు, ఒక సీనియర్ అధికారి లేదా పోలీసు ఆఫీసరు మినహా మరితర అధికారులు హాజరు కావలసిన అవసరం లేదు.

మంత్రులు తమ మోటారు కార్లమీద జాతీయ పతాకాలు ఎగరవేయడాన్ని విరమించాలి. జాతీయ దినోత్సవంవంటి ప్రత్యేక సందర్భాలలో మాత్రం, హుందా తనానికి తగినట్టుగా జాతీయ పతాకాన్ని వుంచుకోవచ్చు. చీఫ్ కమీషనర్లు, కమీషనర్లు, డిప్యూటీ కమీషనర్లు కూడా తమ మోటారు కార్లమీద జాతీయ పతాకాలను ఎగరవేయవలసిన అవసరం లేదు. అయితే జాతీయ పతాక మనేది ప్రభుత్వ చిహ్నం కనక, నిబంధనల ప్రకారం మంత్రులు, ఆఫీసులు, ప్రభుత్వ భవనాలమీద వానిని ఎగురవేయవచ్చు.

మంత్రుల వెంట పర్యటనలలో పాల్గొనే సిబ్బందిని సాధ్యమైనంతవరకు తగ్గించాలి. సెక్రటేరియట్‌లోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఎర్రని పటకాలు వేసుకోవలసిన అవసరం లేదని, గుండీలుపెట్టేచిన్న కోటు, లాగు వేసుకోవాలని హోం శాఖవారు యిదివరకే నిర్ణయించారు. మంత్రుల వెంట వుండే జవాదార్లు వగైరాలకు కూడా యిలాంటి దుస్తులనే యికనుంచి యివ్వవచ్చు.

రాజభవన్‌లు వగైరాలలో జరిగే సన్మానాలు, విందులు వగైరాలలో మితిమించిన ఖర్చులకు సంబంధించిన ఏర్పాటు తగ్గించాలి. ప్రభుత్వాధినేతకు కొంత హుందాతనం, ఆయా సమయాలకు తగిన కొంత ఆడంబరం వుండడం అవసరమైనప్పటికీ అందులో బ్రిటిష్‌వారి కాలానికి అనువైన కొన్ని ఏర్పాటు ప్రస్తుతం తగవు కనక, వానిని విరమించాలి.

పౌర సంఘాలు, ప్రజా సన్నద్ధలు మంత్రులను కలుసుకొనడానికి చేసే విందులు వగైరాలను నిరుత్సాహపరచరాదు కాని యివి సాధ్యమైనంత నిరాడంబరంగా జరిగేటట్టు జాగ్రత్త తీసుకోవాలి. వంటకాలు వృధా కాకుండాను, అనవసరమైన ఆడంబరం లేకుండాను తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

ఇండియా ఫిలిం డైరెక్టర్ సర్హదీ

పాకిస్తాన్‌లో గడువుకు మించివున్నాడని నేరం

కరాచీ, జూన్ 22—సుప్రసిద్ధ భారతీయ ఫిలిం దర్శకుడు శ్రీ జియా సర్హదీపై పాకిస్తాన్ పోలీసులు సక్రమమైన అనుమతి లేకుండా పాకిస్తాన్‌లో హెచ్చుకాలం నివసించాడనే కేసుపెట్టారు. శ్రీ సర్హదీ ప్రస్తుతం లాహోర్‌లోవున్నాడు.

ఈయన పాకిస్తాన్‌లో వున్నప్పుడు కరాచీలో కొన్ని ఫిలిముల దర్శకుడుగా పనిచేశాడు. పాకిస్తాన్ ప్రభుత్వం డాక్యుమెంటరీ ఫిలింకు కూడా దర్శకత్వం వహించాడు.

తాను పాకిస్తాన్ పౌరుడు కావాలనే కోరికతో పౌరసత్వంకోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. ఈలోగా పోలీసులు గడువుమించి పాకిస్తాన్‌లో వున్నాడని ఈయనపై కేసుపెట్టారు. ఈయన మిత్రులు ఈయనకు పాకిస్తాన్ పౌరసత్వం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నారు.

రేడియో నాటికలు: బెంగుళూరులో విద్వద్గోష్ఠి

బెంగుళూరు, జూన్ 23—ఇండియా ప్రభుత్వం రేడియో, సమాచార శాఖామంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ గత రాత్రి ఇక్కడికి వచ్చారు. ఆయన రేపు ఇక్కడ రేడియో నాటికలు, వ్యాసాలపై ఆలిండియా రేడియో యాజమాన్యాన యేర్పాటు చేయబడిన విద్వద్గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ గోష్ఠి జూన్ 26 వ తేదీ వరకు నిర్వహింపబడుతుంది.

"పంజాబులో హిందీ ఉద్యమం అంతర్యం రాజకీయాలే"

భాష కేవలం సాకుగా తోస్తున్నదని హిందీ రక్షా సమితి నాయకునకు స్వామీ ఆత్మానంద సరస్వతి లేఖకు ప్రధాని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 23—

పంజాబ్‌లో శాసనాన్ని ఉల్లంఘించి జరుపుతున్న హిందీ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవలసిందని భారత ప్రధాని పండిట్ నెహ్రూ హిందీ రక్షసమితి నాయకులకు వ్రాసిన లేఖలో కోరారు.

ఇతర ప్రయోజనాలను—బహుశా ఏవో రాజకీయ ప్రయోజనాలను, మనస్సులో పెట్టుకొని భాషా సమస్య కేవల మొకసాకుగా ఈ ఉద్యమం కొనసాగిస్తున్నారని ఈ లేఖలో ప్రధాని అన్నారు.

"భారతీయులు తమ ప్రాంతీయ భాషకాక కనీసం ఇతర భారతీయ భాషల నన్నా నేర్చుకొనడానికి ప్రోత్సాహించడం భారత ప్రభుత్వ విధానం. ఉత్తర భారతంవారు కనీసం ఒక్క దక్షిణాది భాషను, సాధ్యమైతే పెక్కు భారత భాషలు నేర్చుకోవాలి. స్విట్జర్‌లెండ్‌లో మూడు భాషలు—జర్మన్, ఫ్రెంచి, ఇటాలియన్—ప్రతి విద్యార్థి విధిగా నేర్వాలి. వీటికి తోడు ఇంగ్లీషు కూడా నేర్పించబడుతున్నది. యూరోప్‌లోని అన్ని దేశాలలోను కనీసం ఒక్క విదేశభాష కొన్ని సమయాలలో ఒకటికి మించిన భాషలు నేర్పబడుతున్నాయి" అని ఆయన వివరించారు.

ప్రతివారు తన మాతృభాష మినహాగా తక్కిన భాషలను నేర్వాలని అంటూ తన చిన్ననాటి ఒక అనుభవాన్ని ఉదహరించారు.

"నా చిన్నతనంలో నేను హిందీ, కొద్దిగా సంస్కృతం, కొద్దిగా ఇంగ్లీషు నేర్చుకున్నాను. నేను ఇంగ్లండ్‌లో బడిలో చేరినప్పుడు ఇంగ్లీషు కాక లాటిన్, ఫ్రెంచ్, జర్మన్ భాషలు విధిగా నేర్వవలసి వచ్చాయి. ఇది మామూలు పాఠ్య పద్ధతి. మామూలు ఇంగ్లీషు పిల్లలు వీటికి అదనంగా గ్రీకుభాషగూడ నేర్చుకోవలసి వచ్చేది. గ్రీకు కూడా నేను నేర్చుకోడానికి అనుమతి యిచ్చారు. రకరకాల ప్రాచీన, నవీన భాషలను నేర్చుకోడంలో నాకేమీ చిక్కు కలుగలేదు. నేను దేనిలోను పండితుణ్ణి కాదనుకోండి. అయినా వాటిలో కొంత జ్ఞానం సంపాదించాను" అని ఆయన అన్నారు.

పంజాబ్ హిందీ రక్షణ సమితి నాయకుడు శ్రీ స్వామీ ఆత్మానందజీ తనకు వ్రాసిన బహిరంగ లేఖకు జవాబుగా భారత ప్రధాని యూరప్ యాత్రకు వెళ్లేముందు వ్రాసిన 3,000 పదాల ఈ లేఖ నేడు విడుదలచేయబడింది.

"ఈ విషయమై ఆలోచించినకొద్దీ, ఈ వివాదానికి ప్రధానమైనది కాదని, మరొకటి ఏదోనని, భాషా సమస్య దానికి కేవలం పేరికేనని నాకు తోస్తుంది. భాషావిషయమై పెద్ద పేచీ నాకేమీ కనిపించడంలేదు. మీరు నన్ను చూడడానికి వచ్చినప్పుడు మీరు నాతో ఏకీభవించారు. తర్వాత కొన్ని సంఘటనలు జరిగాయి. అయితే నిజమైన సమస్య ఏది? భాషకు ఏమీ సంబంధం లేని రాజకీయ సమస్యలకు ఆర్యసమాజ్‌ను దుర్వినియోగం చేయనున్నారా? ఇది చాల తీవ్రమైన విషయం. దీని పరిణామాలు ఉత్తరోత్తర గాఢంగా నాటుకుంటాయి" అని ప్రధాని హెచ్చరించారు.

ప్రధాని జూన్ 13 వ తేదీన వ్రాసిన ఈ లేఖ పంజాబ్ ముఖ్యమంత్రి నేడు ప్రచురించారు. ఆయనద్వారానే ఇది ఆర్యసమాజ నాయకునికి అందజేయబడింది.

ఈ విషయమై సత్యాగ్రహం జరపడాన్ని ఆయన నిరసిస్తూ, ఈ సందర్భంలో ఆచార్య వినోబాభావే తెలిపిన అభిప్రాయాలను ఉదాహరించారు.

ఆర్యసమాజంవంటి మత సంస్థలు రాజకీయ స్థాయిలో వ్యవహరించడం వాంఛనీయం కాదని, అలా వ్యవహరించడం మత విద్వేషానికి దారితీసి, ఇండియాకు ఘోరమైన అపకృతి కాగలదని అన్నారు.

పంజాబ్ సరిహద్దులో వుండడంవల్ల దేశ సమైక్య రక్షణలో దానికి విశేషబాధ్యత వుందని అన్నారు.

ప్రధాని నెహ్రూ లేఖ పూర్తి పాఠమిది:

"మీరు నాకు వ్రాసినట్టు చెప్పబడుతున్న ఒక బహిరంగ లేఖను మూడు నాలుగు రోజుల క్రితం పత్రికల్లో చదివాను. ఈ ఉత్తరం కోసం వేచిచూశాను. కాని నాకు అందలేదు. బహుశా ఈ ఉత్తరం వ్రాయడంలో వుద్దేశం పత్రికలకు పంపడమేగాని నాకు పంపడం కాదేమో! అసలు లేఖ నాకు అందుతుందో లేదోకూడా చెప్పలేను. నేను రేపు భారతదేశం వదలి దాదాపు నెలరోజులపాటు విదేశాలలో వుండవలసి వుంది గనుక ఆ ఉత్తరంకోసం వేచివుండలేను.

"పత్రికల్లో ప్రచురించబడిన లేఖ మీదే అయి వుంటుందనే నమ్మకంతో నేను విదేశయాత్ర సందర్భంలో జవాబు వ్రాస్తున్నాను. నేను మీ జాబుకు సమాధానం మీరు న్యాయంలేదని భావించ గూడదని నా కోరిక ఆలాజరగడం మర్యాదకాదు.

"నేను మీ లేఖ జాగ్రత్తగా చదివాను. పంజాబులో చెలరేగిన భాషా వివాదం వివరాలు నేను పూర్తిగా సేకరించాలని మీరు సలహా యిచ్చారు. ప్రజలను కదిలించే ప్రతివిషయం లోను నేను ఆ సక్తికలవాణ్ని గనుక ఈ విషయం లోను వివరాలు సేకరించడానికి ప్రయత్నించాను. ఇలా వివిధ విషయాలు సేకరించడం మాత్రమే కాక, నేను మిమ్మల్ని, పలువురు మీ సహచరులను కలుసుకునే అవకాశంకూడా నాకు కలిగింది మీతో జరిపిన సుదీర్ఘ సంభాషణంలో మీ అభిప్రాయాలు తెలుసుకొనడానికి ఉత్తమ విధానం మరొక టేమిటి?

"ఆ సంభాషణలో మీకు ఆక్షేపణకరమైన పెక్కు అంశాలు తెలియచేశారు. వాటిలో కొన్ని కేవలం అపోహతో ఏర్పడినవని, నిజానికి మీరు చెప్పినదానికి, పంజాబు ప్రభుత్వం పక్షాన వివరించిన దానికి భేదం లేదని నేను స్పష్టపరిచాను. ఇక మిగిలిన ఒకటి రెండు అంశాలు కేవలం ఏ విద్యావేత్త అయినా విద్యాబోధన తత్వదృష్టితోనే చూడదగినవి. బహుశా మనిద్దరికీ పూర్తిగా ఏకాభిప్రాయం లేదనుకుంటాను. కాని పెక్కు అంశాలలో ఏకాభిప్రాయం కుదిరి,

సత్యాగ్రహం

"కనుక ఈ స్నేహ పూర్వకమైన సంభాషణ తర్వాత గూడ ఈ వుద్యమం కొనసాగి, మరింత అధ్వాన్న పరిస్థితికి రావడం, సత్యాగ్రహం అనబడేది జరగడం చూచి నాకు ఆశ్చర్యం కలిగింది. ఇది నాకు చాల విచారం కలిగించింది.

"నన్ను మీరు సక్కా, పాత సత్యాగ్రహి అనడం సంతోషం. ఈ వర్ణనకు నేను ఎంతవరకు తగినవాణ్నో చెప్పలేను. కాని, సత్యాగ్రహం గురించి నా కంటే బాగా తెలిసినవారు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సత్యాగ్రహం అనబడేదానిని గురించి తమ అభిప్రాయాలు తెలిపారు. ఆచార్య వినోబాభావే ఈ విషయమై స్పష్టంగా మాట్లాడారు. మీరు ఆయన మాటలు, అభిప్రాయాలు చదివే వుంటారు.

"నాకు కష్టం కలిగించే మరొక విషయం కూడా వుంది. ఆర్యసమాజ్ మత, సాంస్కృతిక సంస్థ. అలాటిది తప్పనిసరిగా రాజకీయమైన రంగంలో శాసనోల్లంఘనం చేయడం ఇదే తొలిసారి. మతసంస్థలు ఈ రంగానికి రావడం వాంఛనీయం కాదనడం మీరు గ్రహిస్తారని ఆశిస్తున్నాను. ఇది మతానికీ, సంస్థకు, రాజకీయాలకూ కూడా మంచిది కాదు. ఈ కారణం తోనేమనం ఎప్పుడూ రాజకీయ రంగంలో మతం జోక్యం తగదంటున్నాము. ఉద్దేశ్యాలు ఏమైనా, ఈ సందర్భంలో మత సంస్థల సంబంధం మత విద్వేషానికి కారణమై, భారత దేశానికి అపకృతి కాగలదు. ప్రతికల వార్తలు, ఇతర అభిప్రాయాలు నిజమే అయితే మీతోను, ఆర్యసమాజ్ తోను ఈ విషయంలో కొన్ని కరుడుగట్టిన మత వర్గాలు సహకరిస్తున్నవనడం స్పష్టం. ఇదే మీ విధానం ఎంత అపాయకరమైందో, దీని పరిణామాలు ఎంత హానికరమైనవో స్పష్టపరుస్తున్నవి. మీ ఉద్దేశ్యాలు ఏమైనా, ఇతరులు వాటిని స్వప్రయోజనానికి వినియోగించుకొంటున్నారు. కాని, మీ లక్ష్యానికీ, ఆర్యసమాజంవంటి మహా సంస్థకు హానికలిగించి, దాని నిరాజకీయాలకు దిగజారిపోయేంతటి సంకుచిత మనస్కులముతాగాము, దేశ సమైక్యానికి భంగకరంగాను చేస్తున్నారన్నది ఎవరైనా శంకించగలరా?

"మీరు మీ లేఖలో పలువురు పెక్కు చోట్ల చేసిన ప్రసంగాలను ప్రస్తావించి వాటిని ఖండించారు. వాటిని నేను చూడలేదు. బహుశా వాటిలోని కొన్ని మాటలు అవాంఛనీయాలు కావచ్చు. ఇతరుల ప్రసంగాలనో, వ్రాతలనో సమర్థించడం నా పనికాదు. ఒక తప్పటడుగు వేస్తే ఫలితాలూ తప్పగానే వుంటాయనడం నాకు తెలుసు. సత్యాగ్రహమనేది ప్రత్యర్థిని నచ్చజెప్పి, ఆత్మీయుని చేసుకొనడమన్నమాట. ఇది జరగకపోతే సత్యాగ్రహంలో లోపముందన్నమాటే.

"నేను మీకూ, ఇతరులకూ, పంజాబు ముఖ్యమంత్రికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను చూచాను. మీరు పంజాబ్ ముఖ్యమంత్రితో మాట్లాడిన సంగతి కూడా నాకు తెలుసు. ఈ వార్తలనుబట్టి మీరు పంజాబు ముఖ్యమంత్రి చెప్పినది స్నేహపూర్వకంగా, సమాశ్వాసకరంగాను వున్నవని గ్రహించారని గూడా నేను విన్నాను. నిజానికి ఆయన చెప్పిన దానితో మీరు చాలవరకు ఏకీభవించారు కూడా. అయితే, నేను పంజాబు ముఖ్యమంత్రికి చెప్పిన వివరాలను, పంజాబు ప్రభుత్వం పక్షాన చెప్పిన వివరణలను మీరు అంగీకరించినా, మీ సహచరులను అంగీకరింపచేయలేక పోయారని తోస్తున్నది. వారు కొంత తీవ్రమైన విధానం అవలంబించారు. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల పంజాబు ప్రభుత్వం మీ వాంఛితాలను సాధ్యమైనంతవరకు గౌరవించాలనే తీవ్రమైన వాంఛితం స్పష్టమౌతున్నది. పంజాబు ప్రభుత్వం తాను వాగ్దానం చేసిన "రీజినల్ ఫార్ములాను" ఇంతవరకు త్రోసిరాజన లేదు.

"హిందీ సురక్షితంగా ఉంది"

ఈ రీజినల్ ఫార్ములా ఏకపక్ష నిర్ణయంతో తయారయిందికాదు. వివిధవర్గాల భావాలు సేకరించి ఎంతో శ్రద్ధతో చర్చించిన మీదట తయారు చేయబడింది. ఇది పరస్పర విరుద్ధాభిప్రాయాలను ఏకోన్ముఖం చేయడానికి, మాను న్యాయమని, అత్యధిక సంఖ్యాకులకు అంగీకారమని తోచిన పద్ధతిని రూపొందించడానికి చేసిన ప్రయత్నం. ఈ విషయమై ఆలోచించిన మీదట, హిందీ వివాదం ఇంకా జరగడానికి కారణం ఏదో అపోహో, అవిశ్వాసానికి కారణమైన విముఖత్వమో నని అనవచ్చునని విశ్వసిస్తున్నాను.

"హిందీ పట్ల భక్తి శ్రద్ధలుగల వారెవరైనా మన జాతీయభాష అయిన హిందీ అభివృద్ధికి హానికరమైన పనిచేస్తారని మీరు విశ్వసిస్తారా? రీజినల్ ఫార్ములా హిందీ అభివృద్ధికి భంగకరమని మీరు విశ్వసిస్తారా? హిందీ జాతీయభాష మాత్రమేకాదు; ముఖ్యంగా పంజాబులో పెద్ద భాష. దానిని ప్రతివారూ నేర్వాలి. ఇంతకంటే హిందీకి ఏమి కావాలంటారు?

గురుముఖిని ప్రేమించడంలో మేము ఎవరికీ తీసిపోమని మీరే మీ లేఖలో తెలిపారు నామమాత్రంగా గురుముఖి లిపి తెలియును. కాని, మనం గురుముఖి లిపిలో వ్రాయబడే పంజాబీ భాషను రాజ్యాంగంలో గౌరవస్థాన మిచ్చాము. రాజ్యాంగంలో పేర్కొనిన భాషలను అభివృద్ధి పరచడం కూడ మా విధానం. ఎందుకంటే, పిల్లలకు వారి మాతృభాషలోనే—అది ఏ భాష అయినాసరే—శిక్షణ ఇవ్వాలని విశ్వసిస్తున్నాము. ఈశాన్యపు సరిహద్దు ఏజెన్సీలో మేము గిరిజనుల భాషలనుకూడ ప్రోత్సహిస్తున్నాము.

"అంతేకాక, ఒక భాష మరొక భాషకు సంపూర్ణంగాకాక, తన సత్తాతోను, ఇతర భాషల సహకారంతోను అభివృద్ధి అవుతుందని నా విశ్వాసం. నేను సాహిత్య అకాడెమీ అధ్యక్షుడనయ్యే గౌరవం కలిగింది. సాహిత్య అకాడెమీ ఉద్దేశం హిందీని మాత్రమే కాక, భారత దేశంలోని అన్ని భాషలను ప్రోత్సహించడం. ఇంతకు ముందు జరుగుతున్న హిందీ-ఉరుదూ వివాదాన్ని కూడా నేను ఈసడించాను. దానివల్ల ఈ రెండు భాషలకూ ప్రయోజనం లేదు. ఒకభాష ఇతర భాషలనుంచి సారాన్ని గ్రహిస్తుంది. యూరోపులోని సంఘం యూరోపులోలాగ తరుచు పెక్కు భాషలను నేర్చుకొని వుంటుంది.

"కనుక పంజాబులో హిందీకి ఎలా, ఎంత మేర నష్టం కలుగుతున్నదో నాకు అర్థం కావడంలేదు. హిందీకి పంజాబులో ప్రాంతీయ భాషగాను, జాతీయ భాషగానూ గూడ గౌరవప్రదమైన గర్వకారణమైన స్థానం వుంది. హిందీకి నష్టం కలిగేదల్లా హిందీ ఇతర భాషలకు ప్రత్యర్థి అని సంఘర్షణ పడడం వల్లనే.

అత్యల్ప విషయం

"నాకు తెలిసినంతవరకు పంజాబులో పంజాబీ మాట్లాడడంలో ఏపేచీలేదు. చిక్కల్లా తరచు వచ్చేది లిపివిషయంలోనే. లోగడ పంజాబీని ఉరుదు లిపిలో వ్రాసేవారు. హిందీలిపిలోను వ్రాయవచ్చు. కాని, ప్రస్తుతం మామూలుగా గురుముఖిలోనే వ్రాస్తున్నారు. కనుక సమస్య లిపికి సంబంధించిందే. గురుముఖిలోను హిందీలో వున్నన్ని వర్ణాలు వున్నవని, కొన్ని మాత్రం భేదిస్తాయని విన్నాను. కాగా, ఇప్పుడు తేలిందేమిటంటే—ఈ పేచీఅంతా గురుముఖిలోని కొన్ని అక్షరాలను గురించేనని. వీటిని బుద్ధిమంతు లెవరైనా కొన్ని గంటలలో నేర్చుకోవచ్చు. ఈ విషయాన్ని సిద్ధాంతంగా ప్రజలు ఎందుకు భావించాలో నాకు అర్థం కావడంలేదు.

"భారతీయులు తమ ప్రాంతీయ భాషలనే కాక కనీసం ఒక్క ఇతర భారతీయ భాషనన్నా నేర్చుకోవాలనడం మా విధానం. ఉత్తరాదివారు కనీసం ఒక్క దక్షిణాది భాషను, సాధ్యమైతే పెక్కు భారత భాషలను నేర్చుకోవాలని మా అభిప్రాయం.

"స్విట్జర్‌లెండులో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మూడు భాషలు—జర్మన్, ఫ్రెంచి, ఇటాలియన్ నేర్చుకోవాలి. వీటికి తోడు ఇంగ్లీషు కూడా చెబుతారు. యూరోపులోని అన్ని దేశాలలోను ఒక విదేశ భాష విధిగా నేర్వాలి. ఒకప్పుడు ఒకటికి మించిన భాషలు నేర్వవలసి వుంటుంది.

"పంజాబీ విదేశ భాషకాదు. గురుముఖి లిపి కొద్దిగా హిందీ కంటే భిన్నమైంది మాత్రమే. స్నేహ సహకారాలకోసమన్నా, పంజాబు రాష్ట్రప్రజలు పంజాబీ, హిందీలిపులు నేర్వడం సముచితం.

"ముఖ్యమైన విషయ మేమిటంటే హిందీ అభివృద్ధికి అన్ని విధాల అవకాశాలున్నాయి. ప్రాథమిక విద్యాబోధకు సంబంధించినంతవరకూ మాతృభాషలోనే—అది ఏదైనా—జరగాలని మా సిద్ధాంతం. కనుక రెండవ ప్రాంతీయ భాష నేర్చుకోవాలా, వద్దా, నేర్చుకుంటే ఏ దశలో నేర్చుకోవాలి—అన్నది ప్రశ్న.

"ప్రతివారూ తన మాతృభాష కాక ఇతర భాషలు నేర్చుకోవాలని నా విశ్వాసం. ఏమైనా, కనీసం మరొక భాష నేర్చుకోవాలి. మరొకభాషను పాఠశాలల్లో నేర్పడం నిర్బంధించడమూ, అప్రజాస్వామికమూ అవుతుందా? అలా అయితే ప్రపంచంలో ప్రజాస్వామిక దేశమనేదే వుండదు. నాకు తెలిసినంతవరకు నిర్బంధంగా ఇతర భాషలు నేర్పని దేశమే ప్రపంచంలోలేదు. ఇక్కడకూడా మనం ఇతర భారత భాషలతోపాటు ఇంగ్లీషును ప్రోత్సహిస్తున్నాము.

"పంజాబులో మెట్రిక్యులేషన్ పరీక్షకు వెళ్ళే విద్యార్థి హిందీ, పంజాబీ భాషలలోను—ఇతర భాషలూ, విషయాలూ కాక—ఉత్తీర్ణుడు కావాలని అంగీకరించబడిందని నా విశ్వాసం. విద్యార్థి తన మాతృభాషలోనే విద్యాభ్యాసం ఆరంభించడం అవసరం. ఏ దశలో రెండవ, మూడవభాషలు నేర్పడం అనేదే ప్రశ్న. దీనిని విద్యావేత్తలు నిర్ణయించాలి. ఎంత త్వరగా, రెండవ, మూడవ భాషలను నేర్పడం ప్రారంభిస్తే అంత సులభమని విద్యావేత్తల అభిప్రాయమైనట్టు నమ్ముతున్నాను. కాని ఈ విషయమైతే నేనేమీ కచ్చితంగా చెప్పలేను. నాకు తెలిసినంతవరకు ఈ విషయాన్ని సమర్థులైన, ప్రామాణికులైన విద్యావేత్తలే నిర్ణయించాలి.

"నా అనుభవం"

"నా అనుభవాన్ని గురించి చెప్పవలసివస్తే, నేను నా చిన్నతనంలో హిందీ, కొద్దిగా సంస్కృతం, కొద్దిగా ఇంగ్లీషు నేర్చుకున్నాను. నేను ఇంగ్లండుకువెళ్ళి స్కూల్లో చేరినప్పుడు ఇంగ్లీషు, లాటిన్, ఫ్రెంచి, జర్మన్ భాషలు కాక నిర్బంధ విషయాలు చాల వుండేవి. ఇది మామూలు పద్ధతి. మామూలుగా ఇంగ్లీషు పిల్లలు అదనంగా గ్రీకుకూడా చదవాలి. దీనికి బదులు నేను సైన్సు చదవడానికి అనుమతించారు. ఇలా రకరకాల ప్రాచీన అర్వాచీన

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయి రేవు చేరిన తిండి గింజల ఓడలు

కార్మికులు వెంటనే సరుకు దింపకపోతే యంత్రాలను వినియోగిస్తామని కార్మిక మంత్రి శ్రీ నందా హెచ్చరిక

బొంబాయి, జూన్ 23—

రేవు కార్మికులు ప్రస్తుతం ఓడలలోనుంచి దింపుతున్న దానికంటె, నూటికి 50 వంతులకు పైగా ఎక్కువ సరుకు దింపడానికి ఇచ్ఛికంగా కృషిచేస్తే తప్ప, రేవులకు చేరిన తిండిగింజలను ఓడలనుంచి దింపడానికి ప్రభుత్వం ఆటోమాటిక్ యంత్రాలను వినియోగించవలసి వస్తుందని ఇండియా ప్లానింగ్ కార్మికశాఖల మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడు హెచ్చరించారు.

ప్రస్తుతం బొంబాయి రేవు కార్మికులు రోజుకు దాదాపు 5,000 టన్నుల సరకును—ముఖ్యంగా తిండిగింజలను వోడలనుంచి దింపుతున్నారు. తిండిగింజల దిగుమతుల కార్యక్రమం సక్రమంగా అమలు జరగాలంటే రోజుకు కనీసం 8,000 టన్నుల చొప్పున అయినా వోడలనుంచి సరకు దింపాలని ఆహారశాఖ ఉద్యోగులు చెబుతున్నారు.

శ్రీ నందా నేటి ఉదయం బొంబాయి రేవును సందర్శించారు. తీసివెయ్యని సరకులతో—ముఖ్యంగా తిండిగింజలతోను, రసాయనికపు ఎరువులతోను అది నిండివున్నది. శ్రీ నందా బొంబాయి పోర్ట్ ట్రస్ట్ పనివారల సంఘం ప్రతినిధులతోను, రవాణా, రేవు కార్మికులసంఘం ప్రతినిధులతోను, బొంబాయి స్టెవెడోర్ల, రేవు కార్మికుల సంఘం ప్రతినిధులతోను సంభాషణలు జరిపారు.

దేశానికి అత్యవసరంగా తిండిగింజలు కావలసి వున్నవని, అందువల్ల దేశ శ్రేయస్సు దృష్ట్యా తిండిగింజలను వోడలనుంచి దింపడానికి ప్రభుత్వం ఆటోమాటిక్ యంత్రాలను వినియోగించవలసి వస్తుందని శ్రీ నందా కార్మిక నాయకులకు తెలియజేశారు. కార్మికుల అసమంజస వైఖరివల్లను, అవరోధాలవల్లను దేశం నష్టపోగూడదు.

వోడలనుంచి తిండిగింజలు దింపే రెండు ఆటోమాటిక్ యంత్రాలు యిదివరకే బొంబాయి చేరినాయి. ఇవి రెండూ కలిసి రోజుకు 3,000 టన్నుల ధాన్యాలను దింపగలవు. ఈ యంత్రాలు ఆటోమాటిక్‌గా ధాన్యాన్ని సంచులలో నింపడం, సీలు వెయ్యడం, నెంబరు వెయ్యడం మున్నగు పనులన్నీ చేస్తాయి.

శ్రీ నందా అనంతరం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ రేవులో యిప్పుడున్న కార్మికులు పరస్పర సహకారంతో సమన్విత పద్ధతులలో పనిచేస్తే రోజుకు 8,000 టన్నులు దింపవచ్చునని తెలియజేశారు.

కార్మికులు యింకా ఎక్కువ సరుకు దింపేటట్టు చెయ్యడానికి రేవు కార్మిక నాయకులు సమ్మతించాలని, ఈ సందర్భంలో వారు పెక్కు సూచనలు చేశారని ఆయన అన్నారు.

అయితే ఆటోమాటిక్ యంత్రాల వినియోగాన్ని వారు వ్యతిరేకించారట. ఇప్పటివలె రోజుకు 5,000 టన్నులు కాక, 8,000టన్నుల ఆహార ధాన్యాలను దింపేటట్టు చూడడానికి వారు వాగ్దానం చేశారట.

1956 సంవత్సరం మొత్తంమీద ఆరు లక్షల టన్నులకు పైగా తిండిగింజలు బొంబాయి రేవు ద్వారా సరఫరా కాగా, 1956 వ సంవత్సరంలో మొదటి ఆరు నెలలలోను ఏడు లక్షల టన్నులు సరఫరా అయినవి. ఈ నెల నుంచి సగటున నెలకు, 2,50,000 టన్నుల తిండిగింజలు సరఫరా అవుతాయి.

ప్రతినెలా వచ్చే 2,50,000 టన్నులలోను 40,000 టన్నులు మాత్రమే బొంబాయి నగరంలో వినియోగించబడుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ భద్రతను, సుదూర ప్రాంతాలలో వుంటున్న ప్రజల క్షామాన్నను గమనించవలసిందిగా శ్రీ నందా రేవు కార్మికులను కోరారు.

ప్రతి నెలా 25,000 టన్నుల రసాయనికపు ఎరువులు కూడా దిగుమతి కాగలవని ఆయన అన్నారు.

రేవులో స్థలంలేని కారణంగా ఎనిమిది తిండిగింజల వోడలు, రసాయనికపు ఎరువులతో ఒక వోడ సముద్రంలోనే నిలిచివున్నాయి. వీటిలో 81,000 టన్నుల తిండిగింజలు, 9,000 టన్నుల రసాయనికపు ఎరువులు వున్నాయి. రేవులో స్థలంలేని కారణాన సగటున 30, 35 వోడలు సముద్రంలోనే వేచివుండవలసి వస్తున్నది. బొంబాయి రేవులో జరుగుతున్న విలంబన మూలంగా నౌకా సంస్థలకు "డెమరేజి" కింద భారత ప్రభుత్వం నెలకు అయిదు లక్షల రూపాయలను చెల్లించవలసి వస్తున్నది.

తర్వాత శ్రీ నందా క్లియరింగ్ కాంట్రాక్టర్లతోను, పోర్ట్ ట్రస్ట్ ఉద్యోగులతోను, రైల్వే ఆహారశాఖ ఉద్యోగులతోను సంభాషణలు జరిపారు.

శాంతియుత ప్రయోజనాలకు ఎటమిక్ శక్తి సదుపయోగం సందర్భంలో సంభవించగల ప్రమాదాల నుంచి రక్షణకు భీమాపట్టాలు జారీచేయడానికి స్విట్జర్లెండ్‌లోని ఇన్సూరెన్స్ కంపెనీలు ఒక నిర్ణయానికి వచ్చినవి.

ప్రజారోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ

రాష్ట్రాలకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, జూన్ 22—జాతీయ నీటి సరఫరా, పారిశుద్ధ్య ప్రణాళికను సమర్థంగా అమలు పరచడానికి, ప్రజారోగ్య శాఖకు చెందిన ఇంజనీరింగ్ సిబ్బందికి శిక్షణ గరపడానికి 50 లక్షల రూపాయల సొమ్ము కేటాయించబడింది.

ఈ సందర్భంలో రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సహాయం చేయగలదు. కేంద్రం చేసే సహాయం ప్రతి ఇంజనీరుకు నెలకు 150 రూపాయల వరకు వుండగలదు. ఇంజనీరింగ్ సబార్డినేట్లకు, ప్లాంట్ ఆపరేటర్లకు ఒక్కొక్కరికి నెలకు 100 రూపాయల చొప్పున, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఒక్కొక్కరికి నెలకు 76 రూపాయల చొప్పున సహాయం చేయబడుతుంది.

సహాయ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంవారు పరీక్ష రుసుమను, ట్యూషన్ ఫీజులను కూడా చెల్లిస్తారు. భవనాలకు గ్రాంటుల ఇవ్వబడుతాయి. విద్యా సంస్థలకు సాధనా కాగల ఖర్చులు కూడా చెల్లింపబడుతాయి.

అస్సాంలో రైళ్ల రాకపోకలు బంద్

రెండు నదులు హఠాత్తుగా పొంగిన ఫలితం

గౌహతి, జూన్ 23—అస్సాంలోని బగ్గిడియా నౌగాయ్ నదుల నీటిమట్టం హఠాత్తుగా పెరిగినందున రాష్ట్రానికి రైళ్ళ రాకపోక లన్నింటిని రద్దు చేశారు. కొన్ని ప్రాంతాలలో ఈనదుల నీరు రైలు పట్టాలమీదుగా ప్రవహిస్తున్నదట.

శుక్రవారం సాయంకాలంనుంచి నార్త్ ఈస్టర్న్ రైల్వేలో నల్బరీ, రంగియా స్టేషనులు మధ్య రైళ్ళ రాకపోకలు నిలిచిపోయినట్లు రైల్వే శాఖవారు నేడు ప్రకటించారు. కథల్‌కూచ్, తిహూ స్టేషనుల మధ్య 284 వ మైలులో వున్న డైవర్షన్ వంతెన పశ్చిమ భాగం కొట్టుకొనిపోయినట్టు శనివారంనాడు ప్రకటించారు. పాఠశాల — సరూపేట స్టేషనులక మధ్య రైలు పట్టాలమీద నీటిమట్టం పెరగడంతో రైళ్ళ రాకపోకలు నిలిపివేసినట్టుగా కూడా ఈ ప్రకటనలో వివరణ జరిగింది.

మద్రాసు బ్యాంకుల పనివేళలు

మద్రాసు, జూన్ 23—మద్రాసు బ్యాంకర్ల క్లియరింగ్‌హౌస్ అధ్యక్షుడు నేటొక ప్రకటనలో బ్యాంకులకు ఇప్పుడు ఎక్కువమంది ఉద్యోగులు వస్తున్నారని, కాబట్టి జూన్ 24 నుంచి బ్యాంకులు మామూలు వేళల ప్రకారం ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం ... గంటలవరకు పనిచేయగలవని తెలియజేశారు.

వైద్య సౌకర్యాల అభివృద్ధి

కేంద్ర మంత్రి శ్రీ కర్మార్కర్ వివరణ

షోలాపూరు, జూన్ 22—కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడిచ్చట వాడియా ఆస్పత్రిలో 16 గదులతో కొత్తగా నిర్మించి అవుట్—డోర్— పేషంటుల డిపార్టుమెంటుకు ప్రారంభోత్సవం చేశారు. దీనిని 8 వేల రూపాయలతో కట్టారు. జాతీయాభివృద్ధి కృషిలో ప్రభుత్వంతో సహకరించాలని మరల శ్రీ కర్మార్కర్ ఈ సభలోనే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఆరోగ్యసౌకర్యాలను, ఆరోగ్య శాఖ మంత్రి వివరిస్తూ 1947 లో ఆసుపత్రులు, డిస్పెన్సరీలు 6,000 వుండగా 1956 నాటికి వీని సంఖ్య 10,000 లకు పెరిగిందన్నారు. అలాగే ఆసుపత్రులలో మంచాల సంఖ్య 80 వేల నుంచి 125 వేలకు పెరిగిన వన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరకు (1960 నాటికి) మంచాల సంఖ్య రెండున్నర లక్షలు కాగలదన్నారు. అప్పటికి జనాభాలో వెయ్యమందికి ఒక మంచంలెక్కన కూడా వుండదని, ఆధునిక ... తులు ప్రకారం ఈ సౌకర్యాలు చాలవన్నారు.

మలేరియా, క్షయవంటి వ్యాధుల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా సంగ్రహంగా శ్రీ కర్మార్కర్ ఈ సందర్భంలో వివరించారు.

పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

47 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జూన్ 22—నేటి ఉదయం బొంబాయి—పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం సంభవించిన సందర్భంలో మొత్తం 47 మందికి గాయాలు తగిలినవి.

వీరిలో నలుగురికి చాలా తీవ్రమైన గాయాలు తగిలినట్లు వున్నదని, ఆనలుగురిలోను ఒకరు రైల్వే ఉద్యోగి అని తెలుస్తున్నది.

మధ్యాహ్నందాకా రైళ్ళ రాకపోకలు నిలిచి పోయినవి. ఆ తర్వాత రైలు మార్గం బాగుచేసిన తర్వాత రైళ్ల రాకపోకలు ప్రారంభమైనవి.

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * ... * ...
ఫోన్: 84170 లేదా 84173

ఆంధ్రప్రభ 26-6-57
సచిత్ర వార పత్రిక
ఇందులో....
★ "నీకు నా ఇంట్లో స్థానంలేదు పో" గర్జించాడు తండ్రి. "ఇదేమి... సుందరం" వాపురుమన్నది తల్లి. "ఈ సంకుచితభావాలు ... మనుష్యులమధ్య నే నుండను" వెళ్లిపోతూ అంటాడు కొడు... ఆ కుటుంబం ఏమౌతుంది?.... క్షణికో[ద్రేకం]
★ "ఉత్తమా యిల్లాలినోయీ నన్ను ఉసురుపెడితే దోషమోయి..." రాగం తీస్తుంది భార్య. "ఏలనే కోకిలా ఇంత తీయని పా..." అందుకొన్నాడు భర్త. ఇంతకూ ఆనాడు.... ఆదివారం.
★ రిటైర్డు పోలీస్ సూపరింటెండెంటు రాఘవయ్యగారింట్లో ... వారి లేచేసరికి ఇనప్పెట్టె తెరువబడి ఉంది. నగలూ నగ... ఏమైనట్టు? అల్లుడు మూర్తి ఆరంభించాడు పరిశోధన. ... చిక్కాడు. ఆ వెనుక? ... స...
★ ఉషాదేవి ఆదరణతో ప్రెస్ కంపోజిటర్ జీవితం మారిపోయి... ఒంటరుల హృదయాలలో ప్రేమాంకురాలు మొలకలెత్తి... చివరికి ఆశ్చర్యకరమైన విచిత్ర ఘట్టంతో సమాప్తమవుతున్న... అనాథ హృదయాలు [సీరియల్]
★ అందని లోతులు (పెద్ద కథ)
★ మరో రసవత్తర గాథ: మూడు బ్రతుకులు
★ వేసవిలో... (ఫోటోలు)
★ అలంకరణ-వ్యాసం; చిన్న పిల్లలకు (ప్రమదావనం)
★ చిట్టిబాబు ఉద్యోగం-గేయం; ఎవరు గొప్ప; ఆద... దాన మహిమ; నే నెక్కడ దాక్కునేది?; ప... వర్తన; మాట తప్పింది (బాలప్రభ)
★ శ్రీ ఎ. నాగేశ్వరరావు చిత్ర వజ్రోత్సవం-వ్యాసం; ... ముందు తారలు (చిత్రప్రభ)
★ తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ
64 పేజీలు వెల 25 నయాపైసలు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితం: 1923

హెడ్డాఫీసు: మచిలీపట్టణము

ఆంధ్రప్రదేశ్ అంతటా, మదరాసులోను, బళ్ళారిలోను మా బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు.

సేవింగ్సు బ్యాంకు అక్కౌంటు

1. రు. 10 ఆ పై మొత్తముంతో సేవింగ్సు బ్యాంకు అక్కౌంటు ప్రారంభించవచ్చును.
2. వారమునకు రు. 1,000 వరకు సొమ్ము ఎక్కౌంటులోనుండి తీసుకొనవచ్చును.

చెక్కుద్వారా సొమ్ము తీసుకొనుట ఒక ప్రత్యేక సౌకర్యము.

3. సంవత్సరమునకు రు. 100 కి రు. 2½ చొప్పున నెలవారి కనీసపు మొత్తములపై రు. 25,000 వరకు వడ్డీ ఇవ్వబడును.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఎ., సి. ఎ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.

ప్రకటన

హైదరాబాద్‌లోని పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాలలో ప్రవేశంకొరకు ముల్కీ—(తెలంగాణా నివాసులు) లైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. జీవన శాస్త్రం, రసాయన శాస్త్రం (మెడికల్ గ్రూప్) తీసుకొని ఇంటర్మీడియేటు ఆర్ట్సు, సైన్సు పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ కోర్సులో ప్రవేశం లభించగలదు. అయితే సైన్సు సబ్జెక్ట్సులో మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సులో ప్రవేశంకొరకు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు. కోర్సు రెండు సంవత్సరాలది. అభ్యర్థుల వయస్సు 1-7-57 నాటికి 22 సంవత్సరాలకు మించిగాని లేక 1-7-57 నాటికి 17 సంవత్సరాలకు తక్కువగాని వున్నట్లయితే వారు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు కారు.

దరఖాస్తు ఫారాలను, పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాల (పశువైద్యశాల, సీతారామ్ బాగ్, హైదరాబాద్—దక్కన్) ప్రిన్సిపాలునుంచి అణాలను మణియార్డరు కూపనుద్వారా చెల్లించి పొందవచ్చును. అభ్యర్థులు 9 అంగుళాలు × 4 అంగుళాల పైజుగల కవరుపై తమ చిరునామా వ్రాసి తపాలా బిళ్ళలు అంటించి పంపవలెను. నిర్ణీత-ఫారములపై వ్రాసిన దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జులై 6 వ తేదీ.

ఈ రెండు సంవత్సరాల శిక్షణను విజయవంతంగా పూర్తిచేయు అభ్యర్థులు పశుపోషణ, మత్స్యశాఖలో రు. 60—3—120 ల వేతనంపై నియమించబడుటకు అర్హులగుదురు. అయితే ప్రారంభ వేతనం బహుశా హెచ్చించబడవచ్చును.

(సం) ప్రిన్సిపాలు,
పశువైద్య శాస్త్రం, పశుపోషణ పాఠశాల,
హైదరాబాద్, (దక్కన్)

అస్పృశ్యతా నిర్మూలన

ఆంధ్ర ప్రభుత్వం కృషి

హైదరాబాద్, జూన్ 23—ద్వితీయ ప్రణాళిక పూర్తి అయేలోగా రాష్ట్రంలో అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘ సంక్షేమ శాఖవారు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

హరిజన సేవక్ సంఘం, గిల్డు ఆఫ్ సర్వీస్, రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్బులు వంటి స్వచ్ఛంద సంస్థలు హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొంటున్నాయి. ఈ సంస్థలు తమ కార్యక్రమాలను విస్తరింపజేయడానికి తగినంతగా ఆర్థిక సహాయం చేయబడుతుంది. ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రాంతంలో ఒక లక్ష రూపాయలు, తెలంగాణా ప్రాంతంలో మరొక లక్ష రూపాయలు స్వచ్ఛంద సంఘ సేవా సంస్థలకు సహాయం చేయబడుతుంది.

అస్పృశ్యతను అనధికార సంస్థల ద్వారానే సమర్థంగా నిర్మూలించడం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు. అస్పృశ్యతా నిర్మూలనానికి సంబంధించిన కార్యక్రమాలలో కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించి గ్రామ ప్రాంతాలలో ప్రదర్శించడం ఒక భాగం.

ఆంధ్రలో పోస్టర్లపై, స్లయిడులపై 1955—56 లో 12000 రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది. నాటకాలు ఏర్పాటు చేయడం, బుర్ర కథలు చెప్పించడంవంటి కార్యక్రమాలను కూడా నిర్వహించా లనుకుంటున్నారు.

తెలంగాణా ప్రాంతంలో ద్వితీయ ప్రణాళిక కాలంలో ప్రచారానికి మొత్తం 75000 రూపాయల సొమ్ము కేటాయింపబడింది. ద్వితీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో (1956—57) హరిజన దినోత్సవాలపై, సమష్టి విందులపై 3455 రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది. ఈ కార్యక్రమాలపై 1957—58 లో 20,000 రూపాయల సొమ్మును ఖర్చు చేయా లనుకుంటున్నారు.

ఆంధ్రప్రాంతంలో కూడా ప్రతినెల 30 వ తేదీన అన్ని జిల్లాలలోను హరిజన దినోత్సవాలు జరుపబడుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంలో సమష్టి విందులు, ఉత్సవాలు, దేవాలయప్రవేశం, సమాజపు బావులలో హరిజనులు నీళ్ళుతోడడం వంటి కార్యక్రమాలు ప్రోత్సహింపబడుతున్నాయి. హరిజన దినోత్సవాలు జరపడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నది. ద్వితీయ ప్రణాళిక కాలంలో ప్రచార కార్యక్రమాల నిర్వహణకు ఏటా ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయడానికి ఏర్పాటు జరుపబడింది.

హరిజనుల సాంఘిక, సాంస్కృతిక అభ్యున్నతికి తెలంగాణాలో సమాజం మందిరాలను ప్రారంభించడానికి ద్వితీయ ప్రణాళికలో 50,000 రూపాయల సొమ్ము ప్రత్యేకించబడింది. ఈ కార్యక్రమంపై 1956—57 లో 19,000 రూపాయలు ఖర్చుచేయబడినాయి. హైదరాబాద్ వరంగల్లు, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలలో అయిదు సమాజ మందిరాలు నిర్మింపబడినాయి.

భోపాల్‌లో గత డిసెంబరులో ఇంజనులో ఒక్కరు కూడా లేకుండా పోతున్న రైల్వే ఇంజన్‌ను చూసి దానిలోకి ఎక్కి దాని నాపి, ప్రమాదన్ని నివారించిన రైల్వే ఉద్యోగి వోంకార్ కౌర్ వంద్‌కు సెంట్రల్ రైల్వే జనరల్ మానేజర్ బహుమాన మిచ్చారు.



త్వరగా మరియు నిశ్చయముగా పనిచేసే
లిండేన్‌గల ఫ్లిట్ వాడండి

అభివృద్ధి చేయబడిన యీ కీటక నాశినిలో డి.డి.టి.తో శక్తివంతమైన లిండేన్ కూడ కలదు. లిండేన్‌గల ఫ్లిట్‌ను నేడే కొనండి!

స్టాన్‌వాక్ వారిచే సరఫరా చేయబడుచున్నది
స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(యు.ఎస్.ఏ.లో సంస్థాపితము; కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)



పెడ్యూల్డు జాతుల సంక్షేమానికి కృషి

ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 40 లక్షల రూపాయల వ్యయానికి పథకాలు

హైదరాబాద్, జూన్ 23—

షెడ్యూల్డు జాతుల సంక్షేమానికి ఇండియా ప్రభుత్వం సూచించిన పథకాలపై ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రాంతంలో 34 లక్షల రూపాయలు, తెలంగాణా ప్రాంతంలో ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేయబడుతాయి.

కేంద్రప్రభుత్వం సహాయం చేయగల సొమ్ములో ఆంధ్రలో 1250 ఇళ్ళను నిర్మించడానికి అయ్యేదగిన 12.50 లక్షల రూపాయిలు కూడా చేరివున్నాయి.

1956-57 లో 250 ఇళ్ళు కట్టడానికి 2.50 లక్షల రూపాయలసొమ్ము మంజూరు చేయబడింది. అయితే, 90,000 రూపాయలు ఖర్చు కాగల 210 ఇళ్ళను నిర్మించే కార్యక్రమం మాత్రమే ప్రారంభింపబడింది. 1957-58 సంవత్సరానికి మొత్తం 4.10 లక్షల రూపాయల సొమ్ము కేటాయింపబడింది.

ఇందులో 1.20 లక్షల రూపాయల సొమ్ము 1956–57 లో ప్రారంభింపబడిన 210 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయడానికి వినియోగింపబడుతుంది. తక్కిన 2.90 లక్షల రూపాయల సొమ్ముతో 290 ఇళ్ళు వుండగల అయిదు కాలనీల నిర్మాణం ప్రారంభింపబడుతుంది.

ఆంధ్రలో బావుల నిర్మాణానికి 7.50 లక్షల రూపాయల సొమ్ము కేటాయింపబడింది. ఈ సొమ్ము ఒక్కొక్క బావికి 2000 రూపాయల చొప్పున 375 బావుల నిర్మాణానికి ఉపయోగింపబడుతుంది. 1956–57 లో ఈ కార్యక్రమానికి 1.75 లక్షల రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది. 7 బావులు పూర్తి చేయబడినాయి. 68 బావులు నిర్మాణంలో వున్నాయి. 1957–58 వ సంవత్సరానికి 2.79 రూపాయలు కేటాయింపబడినాయి. ఇందులో 1·25 లక్షల రూపాయలు 1956–57 లో ప్రారంభింపబడిన 78 బావులను పూర్తి చేయడానికి, తక్కిన 1.54 లక్షల రూపాయలు 77 కొత్తబావుల నిర్మాణం ప్రారంభించడానికి ఉపయోగింపబడుతాయి.

ఆంధ్రలో ఆర్థికంగా షెడ్యూల్డు జాతుల అభివృద్ధికి అమలు పరచబడుతున్న పథకాలలో వ్యవసాయంలో ఉత్పత్తి-శిక్షణ కేంద్రాలను నడపడానికి స్టైపెండ్‌లో శిక్షణకు సంబంధించిన పథకాలు వున్నాయి. 1957-58 వ సంవత్సరానికి వ్యవసాయంలో మూడు పాత ఉత్పత్తి-శిక్షణ కేంద్రాలను నిర్వహించడానికి 1.59 లక్షల రూపాయల సొమ్ము కేటాయింపబడింది. నంద్యాలలో మరొక కేంద్రం ప్రారంభించడానికి 43000 రూపాయలు కేటాయింపబడినాయి. 1956–57 లో రెండుబుట్టల అల్లిక కేంద్రాలు, 11 కుట్టు పని కేంద్రాలు ప్రారంభింపబడినాయి. 1957–58 లో పాత కేంద్రాలు నిర్వహింపబడుతాయి. కుట్టు పని కేంద్రాలలో కొందరు అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి కుట్టు యంత్రాలు సప్లయి చేయబడుతాయి. ఈ కేంద్రాలలో ఒక్కొక్కరికి నెలకు 25 రూపాయల చొప్పున స్టయిపెండులు ఇవ్వబడుతాయి.

తెలంగాణాలో 1956–57 లో షెడ్యూల్డు జాతులకు 200 ఇళ్ళు నిర్మించడానికి 1.32 లక్షల రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది. ఇందులో 1957 మార్చి ఆఖరునాటికి 35000 రూపాయల వరకు ఖర్చు చేయబడింది హైదరాబాద్ జిల్లాలోని ఉప్పలలో 16 ఇళ్ళు, వరంగల్లు జిల్లాలోని అశ్వారిపల్లిలో 50 ఇళ్ళు నిర్మించడం ప్రారంభించారు. 1957–58 లో నల్లగొండ, మెదక్ జిల్లాలలో ఒక్కొక్క దానిలో 100 ఇళ్ళ చొప్పున మొత్తం 1.32 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగల 200 ఇళ్ళ నిర్మాణం ప్రారంభం కాగలదు.

1956–57 లో హైదరాబాద్, వరంగల్లు జిల్లాలలో నాగళ్ళు, విత్తనాలు సప్లయి చేయడం వల్ల షెడ్యూల్డు జాతులకు చెందిన 100 కుటుంబాలకు ప్రయోజనాలు కలిగాయి. 1957–58 లో నల్లగొండ, మెదక్ జిల్లాలలోని 100 కుటుంబాలకు నాగళ్ళు సప్లయి చేయడానికి 30,000 రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు.

విముక్త జాతుల సంక్షేమం

విముక్తజాతుల సంక్షేమానికి ఇండియా ప్రభుత్వం ప్రారంభించిన పథకాలపై ద్వితీయ ప్రణాళికాలంలో ఆంధ్ర ప్రాంతంలో 5.50 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. 1957–58 లో కాళహస్తి తాలూకా, ఎర్రంరెడ్డి పల్లిలో 50 విముక్త జాతి కుటుంబాలకు నివాస సౌకర్యాలను కల్పించడానికి 1.13 లక్షల రూపాయలు మంజూరు చేయబడినాయి. 1956–57 లో 59,495 రూపాయల సొమ్ము ఖర్చు పెట్టబడింది. 1956–57 లో ప్రారంభింపబడిన కాలనీల స్కీములను పూర్తి చేయడానికి, కొత్త పథకాలను ప్రారంభించడానికి 1957–58 లో 1.63 లక్షల రూపాయల సొమ్ము కేటాయించబడింది. కాలనీల స్కీములలో వ్యవసాయానికి భూవసతిని కల్పించడం వ్యవసాయపు పనిముట్లను సప్లయి చేయడం, ఇరిగేషన్ బావులు, చెరువులు త్రవ్వడం, పాఠశాలలు ప్రారంభించడం, మహిళా సంక్షేమ కేంద్రాలు నిర్వహించడం, సహకార సంఘాలుఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు ముఖ్యమైనవి.

తెలంగాణా ప్రాంతంలో విముక్త జాతులకు ఒక్కొక్క కాలనీలో 50 ఇళ్ళ చొప్పున గూడు కాలనీలు 12,3,900 రూపాయల ఖర్చుతో ఇండియా ప్రభుత్వం ప్రారంభించిన పథకాల క్రింద నిర్మింపబడుతాయి. ద్వితీయ ప్రణాళిక కాలంలో మొత్తం 150 కుటుంబాలకు కాలనీలలో సౌకర్యాలు కల్పింపబడుతాయి 1956–57 లో హైదరాబాద్ జిల్లాలో 50 ఇళ్ళు నిర్మించడానికి 41,300 రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది. ఇంకనూ 1,7375 రూపాయిల సొమ్ము ఖర్చు చేయబడింది.

హైదరాబాద్ జిల్లాలోని మదనపల్లిలో 16 ఇళ్ళు నిర్మింపబడినవి. 1957–58 లో మహబూబ్ నగర్ జిల్లాలో 50 యిళ్ళు వుండగల ఒక కాలనీని నిర్మించడానికి 41,300 రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు.

కుటీర పరిశ్రమలు

ఆంధ్ర ప్రాంతంలో విముక్త జాతుల సముద్ధరణకు కుటీర పరిశ్రమలను ప్రారంభించడానికి దాదాపు 34 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగల పథకాలు రూపొందింప బడినాయి. ఈ పథకాలు ద్వితీయ ప్రణాళిక కాలంలో అమలు పరచబడుతాయి.

విముక్త జాతుల సంక్షేమానికి తలపెట్టబడిన ఇతర పథకాలలో వైద్య, విద్యా ప్రజారోగ్య వ్యవసాయ, గృహ నిర్మాణ పథకాలు, స్వచ్ఛంద సంస్థలకు సహాయ ప్రణాళిక మున్నగునవి వున్నాయి.

ఆంధ్ర ప్రాంతంలో విముక్త జాతులకు వైద్య, ఆరోగ్య సౌకర్యాలను కల్పించడానికి ఉద్దేశింపబడిన పథకాలను అమలు పరచడానికి 2.43 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈ పథకాల ప్రకారం ఆస్పత్రులలో చికిత్స పొందడానికి ఆ జాతులకు చెందిన సభ్యులకు గ్రాంటులు మంజూరు చేయబడగలవు. ప్రజారోగ్య పథకాల క్రింద మంచి నీటి బావుల నిర్మాణం, స్నానాల గదుల, మరుగుదొడ్ల ఏర్పాటు మున్నగు సౌకర్యాలు కల్పింపబడుతాయి.

వ్యవసాయ రంగంలో సీతానగరం సెటిల్మెంట్‌లో ఆయిల్ ఇంజన్లు నెలకొల్పబడుతాయి. దాదాపు 120 ఎకరాలలో పంటలు పండించడానికి ఆకాలనీలోనివారికి అవకాశాలు కల్పింపబడుతాయి. ఈ జాతులకు భూములు లభించిన చోట్ల ఇరిగేషన్ బావులను నిర్మించడానికి కూడా కార్యక్రమాలు రూపొందింపబడినాయి.

తెలంగాణా ప్రాంతంలో విముక్త జాతుల సముద్ధరణకు ద్వితీయ ప్రణాళిక కాలంలో 5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు. 1956–57 లో స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికి, కొత్త పాఠశాలలను ప్రారంభించడానికి, పాఠశాలలకు, హాస్టళ్లకు గ్రాంటులు మంజూరు చేయడానికి 80,000 రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది. నల్లగొండలో ఒక పాఠశాల, మెదక్‌జిల్లాలో మరొకటి చొప్పున రెండు పాఠశాలలు ప్రారంభింపబడినవి. ఆ సంవత్సరంలోనే విముక్త జాతిగా పరిగణింపబడిన బంజారులకు చెందిన 17 కుటుంబాలకు నాగళ్ళు, సప్లయి చేయబడినాయి. ఆ కుటుంబాలకు ఎడ్లను కూడా కొనియిచ్చారు. 1957–58 లో విముక్త జాతులకు చెందిన 110 కుటుంబాలకు 33,000 రూపాయలఖర్చులతో ఎడ్లు, నాగళ్ళు సప్లయి చేయబడుతాయి. మరి 150 కుటుంబాలకు 15,000 రూపాయల ఖర్చుతో విత్తనాలు, వ్యవసాయపు పని ముట్లు సప్లయి చేయబడుతాయి.

కుటీర పరిశ్రమల విషయంలో తెలంగాణా జిల్లాలలో ఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి చొప్పున తొమ్మిది సొసైటీలు ప్రారంభింపబడుతాయి. ఇందు నిమిత్తం 10,000 రూపాయల సొమ్ము కేటాయింపబడింది.

గాంధి స్మారక నిధి విరాళాలు

దరఖాస్తుల తేదీ పొడిగింపు

పటమటలంక, జూన్ 20— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు ఇట్లు వ్రాస్తున్నారు.

"గాంధీ సాహిత్యం కొనుగోలు నిమిత్తం గాంధీ స్మారక నిధివారు గ్రంథాలయాలకు ఇవ్వదలచిన విరాళం నిమిత్తం దరఖాస్తులు జులై 3 వ తేదీ లోపల తప్పక చేరునట్లు పంపవలెను. గత సంవత్సరములో ఈ విరాళాలను పొందిన గ్రంథాలయాలకు ఈ సంవత్సరం అవకాశ ముండనని తోచదు కనుక వారికి దరఖాస్తు ఫారాలను పంపలేదు. ఏదైనా అవకాశంవున్న యెడల అవసరమైనప్పుడు ఫారాలు పంపగలము."

పుష్కర యాత్రికులకు సౌకర్యాలు

జగ్గయ్యపేట, జూన్ 21—నేటి ఉదయం 7 గంటలకు కృష్ణా పుష్కర సందర్భంలో నందిగామలోని శ్రీ గిల్డు ఆఫ్ సర్వీసు, ముక్త్యాల, వేదాద్రి గ్రామాలలో బీదలకు ఉచితంగా అన్నదానం, యాత్రికులు తమ సామాన్లు జాగ్రత్త పరచే ఆఫీసుకు శ్రీ బి. బి సింగ్ జగ్గయ్యపేట తాలూకా తహసీల్‌దార్) గారిచే ప్రారంభోత్సవం చేయబడినది. గిల్డు ఆఫ్ సర్వీసు కార్యదర్శి శ్రీ షేక్ వలిగారు యాత్రికులకు గిల్డు ఆఫ్ సర్వీసు వారిచే ఏర్పాటుచేయబడిన సౌకర్యములను గురించి ఉపన్యసించారు. శ్రీ స్వామినేని విశ్వనాథం (ప్రెసిడెంటు, జగ్గయ్యపేట పంచాయతి,) జనాబ్ లాల్‌మహమ్మద్ (జగ్గయ్యపేట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్), జనాబ్ జాన్‌మహమ్మద్ సాహెబ్ (ముక్త్యాల)యింకా అధికార, అనధికార ప్రముఖులు హాజరయ్యారు.

విశాఖపట్నం, జూన్ 20— శ్రీమతి కుసుమ త్రివేది నేవల్ ఆఫీసర్ల భార్యల సమావేశంలో మాట్లాడి వారు చేస్తున్న సాంఘిక సేవను ప్రస్తుతించారు.

వ్యవసాయపు పరపతి సహకారాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు

హైదరాబాదు, జూన్ 23 —ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు, కేంద్రం నెలకొల్పే వ్యవసాయ పరపతి నిధిని వినియోగించుకొనడంలో అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపగల నిబంధనావళిని తయారు చేయుమని కేంద్ర వ్యవసాయ శాఖను, ఇండియా రిజర్వు బ్యాంకికి సూచించారు.

ముందుగా మూడు లక్షల రూపాయలతో వ్యవసాయపు పరపతి నిధిని, రెండు లక్షల రూపాయలతో సహకారాభివృద్ధి నిధిని వేర్వేరుగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ఇదివరలో ఆంధ్ర ప్రభుత్వం నాయుదా వేసింది. అయితే హైదరాబాదు ప్రభుత్వంవారు 1956–57 లోనే రెండు లక్షల రూపాయలతో సహకారాభివృద్ధి నిధిని, లక్షన్నర రూపాయలతో వ్యవసాయపు పరపతి నిధిని ఏర్పాటు చేసింది. అయితే ఈ మొత్తాలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలా లేదా అన్నది ఇంకా నిర్ణయం కావముందే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1957–58 సంవత్సరానికి సహకారాభివృద్ధికి లక్ష రూపాయలు, వ్యవసాయపు పరపతి నిధికి లక్షన్నర రూపాయలు జమ కట్టడానికి ఆమోదించింది.

తాడికొండ గ్రామీణపు బ్యాంకి

శాశ్వత భవనానికి ప్రారంభోత్సవం

తాడికొండ, జూన్ 18—గుంటూరు తాలూకా తాడికొండలోని గ్రామీణపు బ్యాంకి శాశ్వత భవనానికి నిన్న శ్రీ మేడూరి నాగేశ్వర రావు (యం. యల్. ఏ.)గారు ప్రారంభోత్సవం జరుపుతూ పంచవర్ష ప్రణాళికలో సహకార సంఘాలొకసోపానమని ప్రజల సహకారంతో, ప్రభుత్వంసహకార శ్రేయోరాజ్యం స్థాపించగలదని సహకారసంస్థల ప్రయోజనాలను, గ్రామస్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.

స్థానిక యస్. వి. వి. హైస్కూలులో జరిగిన తేనీటి విందు తరువాత బ్యాంకి భవన మందు జరిగిన సభకు, శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభకు సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. వెంకటస్వామి నాయుడు, చేబ్రోలు హనుమయ్య, ఎలెక్ట్రికల్ ఇంజనీరు శ్రీ యం. రోశయ్య, బేసిక్ విద్యా శాఖాధికారి శ్రీ డి. రామమూర్తి, గ్రామ పెద్దలు బ్యాంకు పాలకవర్గ సభ్యులు వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ నవాబ్ మెహది నవాజ్ జంగ్ బహదూర్ "అస్వస్థత కారణంగా ప్రయాణము సాగించుటకు వలనుపడదను వైద్యుల సలహాపై ప్రారంభోత్సవానికి రాజాలనైతి" నని టెలిగ్రాం పంపారు.

ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు ఈ బ్యాంకి అభివృద్ధి చెందగలదని ఆశీస్సులను పంపారు.

బ్యాంకి కార్యదర్శి శ్రీ యస్. యం. సుబాని స్వాగత పత్రాన్ని చదివి, ప్రస్తుతం ఈ బ్యాంకి 94 వేల వాటా ధనంతోను, 500 మంది సభ్యులతోను పని చేస్తున్న దన్నారు. శ్రీ పి. హెచ్. జగన్నాథరావు 1906 నుండి సహకార సంస్థలు పొందిన అభివృద్ధిని సింహావలోకన చేస్తూ, బ్యాంకి అభివృద్ధికి ధనికులు ఎక్కువగా డిపాజిట్లు చేయాలని కోరారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి బ్యాంకు స్థాపనలోని విశేషాలను వివరంగా చెప్పి, అధ్యక్షులకు, అతిథులకు కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులకు వందనా లర్పించారు.

విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

తాడికొండ ఏరియాలోని విద్యుద్దీపాలకు ఈ 25 న కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

గీతా సప్తాహం పరిసమాప్తం

వరంగల్లు, జూన్ 18—గత వారం రోజుల నుంచి వరంగల్లులో జరుగుతున్న గీతా సప్తాహం నేటితో పరిసమాప్తమైంది. నేటి సమావేశంలో శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు గీతా ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు. 16 వ తేదీన సికింద్రాబాద్ మేయర్ శ్రీ యం. యం. రామారావుగారు గీతా ప్రవచనం గురించి ప్రసంగించారు. 14 వ తేదీ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు గీతకూడా ఉపనిషత్తులలోనిదే నన్నారు.

ఈ సమావేశాల విజయాన్ని కోరుతూ ప్రెసిడెంట్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, లోకసభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారలు శుభాకాంక్షలు పంపించారు.

అన్ని సమావేశాలలో శ్రీ రామానుజాచారిగారు ధన్యవాదము లర్పించారు. ఈ సమావేశాలు విజయవంతం కావడానికి శ్రీ యం. రామానుజాచారిగారి కృషి చాలా శ్లాఘనీయమైనది. ఆహ్వాన సంఘ సభ్యులు, అధ్యక్షులు శ్రీముదుబు చెల్వె ముకుందం, ఏజెంట్లు సర్వయ్య, నార్ల నాగయ్య, వైకుంఠం గుప్త, గన్ను రామానుజం, ఆకినేపల్లి జగన్నాథం, యాదా నారాయణ, గోతా అగర్వాల్లు తదితరులు గీతా సప్తాహ విజయానికి చాలా కృషిచేశారు.

అమ్మకంపన్నుపై నిరసన

వరంగల్లు హన్మకొండ కాజీపేటలలోగల అన్ని బట్టల షాపులు అమ్మకంపన్ను ఎక్కువ వేసినందుకు వ్యతిరేకంగా మూసివేశారు.

రేడియో

(జూన్ 26, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 సుప్రోదయం, 6-35 ప్రహార విశేషాలు; 6-40 (స్వా. ర); 7-0 (తె. వా); 7-15 హరి త్యాగరాజరామ నరసింహశాస్త్రి (గా); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (ర); 1-30 (ర); 1-40 (హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వే); సాయంత్రం: 5-30 ఎ. వి. ఆర్. కృష్ణవేణమ్మ (వీ); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? జానపదగేయం సాంఘిక సేవ—ప్రసంగం (ర) ఖ్యరిబెయ్యక్రింద లోకాభిరామాయణం, ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — పురాణకాలక్షేపం: కొండిగారి నరసింహం; 7-30 ఈ ప్రకటనలు నాకెంతో ఇష్టం: వ్యక్తిగత ప్రకటనలు ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-45 (ర); 8-0 తెరతీయగరాదా—నాటిక (హైదరాబాద్‌నుండి రిలే); 8-30 ఢిల్లీనవెలే; 8-50 (ర); 9-0 (ఆం. వా); 9-15 హరి త్యాగరాజరామ నరసింహశాస్త్రి; 10-0 (ర); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 కె. కాంత (వీ); మధ్యాహ్నం: 12-30 ఎస్. రాజగోపాల అయ్యర్ (వ); 1-30 (ర); 1-40 (హిం. వా); 1-50 (ర); 2-10 కాంచీపురం పి. జానసుందరం: భక్తిగీతావళి; 2-40 నిలయ విద్వాంసుడు (గో); 2-50 ఎస్. రాజాంబాళ్; సాయంత్రం: 5-0 పాశ్చాత్యసంగీతం; 5-30 (స్వా. ర); 6-15 కె. వి. కృష్ణన్; 7-30 జాతీయ సమ్మేళనం; 8-0 కె. వి. కృష్ణన్; 8-30 కళ్ళిడైకుఱిచి ఎస్. లక్ష్మీసుబ్రహ్మణ్యం; 9-15 సి. ఆర్. రంగనాథన్ (వే); 9-45 (ర); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) -వాతావరణ సూచన; 7-15 (స్వా. ర); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (స్వా. ర); 1-30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 (స్వా. ర); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఈ ప్రకటనలు నాకెంతో ఇష్టం: వ్యక్తిగత ప్రకటనలు ప్రసంగం కె. రామలక్ష్మి; 8-0 'తెరతీయగరాదా' నాటిక — (హైదరాబాద్‌నుండి రిలే): 8-30 ఢిల్లీనవెలే; 8-50 నిరామ సంగీతం; 9-0 (ఆం. వా). 9-45 (స్వా. ర); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ర); 7-0 (తె. వా); 7-15 హరి త్యాగశంకరరామ నరసింహశాస్త్రి; 8-0 (ఆం. హిం. వా); 8-30 ఉషూశరి బాలేరావ్: రాగేజాన్‌పురి (విలంబిత్, ద్రుత్); మధ్యాహ్నం: 12-30 (ర); 1-30 వీణా వాద్యము; 1-45 (ర); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 (ర); 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రాత సంగీతం; 6-30 గ్రామసీమ - సాంఘికసేవ ప్రసంగం డి. సంజీవయ్య, సాంఘిక సంక్షేమ శాఖమంత్రి, ఆంధ్రప్రదేశ్ (ర) వార్తలు, లభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - గ్రామ ఆరోగ్యము నాటిక; 7-30 ఈ ప్రకటనలు నాకెంతో ఇష్టం: వ్యక్తిగత ప్రకటనలు ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-46 (స్వా. ర); 8-0 'తెరతీయగరాదా' నాటిక రచన: త్రిపురనేని గోపీచంద్; 8-30 ఢిల్లీవెలే; 8-50 (స్వా. ర); 9-0 (ఆం. ఉ. వా); 9-30 కె. శాంత; 10-0 హిందూస్థానీ గాన సభ (బొంబాయినుండి 11-0 ప్రసార సమాప్తి.

బాలానంద ఉత్సవాలు

రేపల్లె, జూన్ 17—శ్రీ చంద్రమౌళి భవనంలో నిన్న బాలానంద ఉత్సవాలు చాలా ఉత్సాహంగా జరిగినవి. ఉదయం శ్రీ మద్దు బారి రామకృష్ణారావుగారు చిత్రాల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం గావించినారు. సాయంత్రం జరిగిన సభకు మునిసిపల్ ఛైర్మన్ సభకు శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణగారు (హైస్కూలు హెడ్మాష్టరు, రేపల్లె) సభను ప్రారంభిస్తూ పిల్లల భవిష్యత్తుకుగాను కొన్ని సూచనలుచేసి బాలానంద సంఘాలవల్ల కలుగగల ఫలితాలను వివరించారు:—

శ్రీ పెద్దులూరి రామకృష్ణారావుగారు మాట్లాడారు. శ్రీ వేదాంతం సాంబశివరావుగారు తాము రచించిన బాలగేయాలను పాడినారు. అనంతరం రేపల్లె బాలానంద సంఘ సభ్యుల నాటికలు, గుంటూరు బాలానంద సంఘ సభ్యులచే నృత్యప్రదర్శనాలు జరుపబడినవి.

దివి తాలూకా కాంగ్రెసు కమిటీ

చల్లపల్లి, జూన్ 15—దేవరాయుం పంటపాలెం శ్రీ వేమూరి సి ప్ప య్య సా రి బ్రహ్మయ్యగారి మేడమీద శ్రీ సన్నివేని వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన దివి తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ కొల్లి లక్ష్మినారాయణగారిని కార్యవర్గ సభ్యులుగా చేర్చుకొనుటకు అధ్యక్షుడు కోరగా అంగీకరించబడింది. దివి తాలూకాలో వెనుకబడ్డ గ్రామాలకుగాను 2 జాతీయ వికాస కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ప్రవేశపెట్టిన మద్యపాన నిషేధాన్ని/హార్దికముగా బలపర్చుతున్న తీర్మానాన్ని ఆమోదించారు.



జీవితమును మలబద్ధకము

భారముగా చేయనీయకండి

తలనొప్పులు, కోపిష్టితనము, ఆకలిమాంద్యము, నిస్పృహ, మందగొడితనము ఇవన్నీ, శరీరములోని అపరిశుద్ధతకు నిదర్శనము కావచ్చును. కాని మలబద్ధకము మీ జీవితాన్ని పెద్ద భారముగా చేయనవసరము లేదు. బ్రూక్‌లాక్సు సేవించగనే రుచిగా వుండే యీ చాకొలెట్ విరేచనకారి మలాశయము నుండి పరిపూర్తిగా విసర్జన కలిగించును. ఎంత పెద్ద మోతాదు ఐనా బ్రూక్‌లాక్సు బాధ లేకుండా చేయును. రేపు ఎంత హుషారుగా వుంటుందో గమనించండి కాని తప్పక బ్రూక్‌లాక్సు అని మాత్రం అడిగి కొనుక్కొండి.

బ్రూక్‌లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి సరిదిద్దును

ఏజంట్లు: ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సి, 99-ఏ, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.
బ్రాంచి: 17/117, నాగేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2.



దక్షిణ రైల్వే — టెండరు నోటీసు

దిగువ పనులకు విడివిడిగా సీలువేసిన పర్సెంటేజి షెడ్యూలు టెండర్లు మద్రాసు—8, ఎగ్మూరులోని దక్షిణరైల్వే, ఇంజనీర్—ఇన్—చీఫ్ గారిచే కోరబడుతున్నవి.

పనిపేరు	పని మొత్తం సుమారు విలువ	ధరావతు సొమ్ము	టెండరుఫారం ఖరీదు
బెజవాడ వాల్తేరు సెక్షన్.	రు.	రు.	రు.
1. హంసవరంగుట్టులో నిటమైన గ్రేడియంట్ తొలగించడానికి 417 మైలు నుంచి 421 మైలువరకు డైవర్షనరీ లైను వేసేందుకు మట్టిపని.	3,88,600	11,700	10
2. గుల్లిపాడు, నరసపట్నంరోడ్డుమధ్య 250 లో 1 కి రీగ్రేడింగ్ నిమిత్తం మట్టిపని.	3,49,100	10,500	10

పై టెండర్లు మద్రాసు—8, ఎగ్మూరులోని దక్షిణరైల్వే, ఇంజనీర్—ఇన్—చీఫ్‌కు 25—7—57 గురువారము మ. 1 గం.కు మించకుండా చేరేట్లు పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములోనే పంపవలెను. ఒక్కొక్క సెట్టు టెండరు ఫారముకు మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణరైల్వే, చీఫ్ కాషియరుకు కానీ, దక్షిణరైల్వేలో ఏ స్టేషన్ మాస్టరుకు కానీ రు. 10 (పది రూపాయలు మాత్రం) చెల్లించి సదరు రశీదు చూపించిన మీదట మద్రాసు—8, ఎగ్మూరు, దక్షిణరైల్వే, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోను టెండరు ఫారం ఖరీదు వాపసు చేయబడదు. అవి ఒకరిని మరియొకరికి బదిలీ చేసుకొనగూడదు.

టెండరు ఫారములు 22—7—57 సోమవారము మ. 12 గం.ల వరకు జారీచేయబడును.

పైన తెలిపినమొత్తపు ధరావతు సొమ్ము ముందుగా చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు—3 కు 22—7—57 సోమవారం మ. 12 గం.కు మించకుండా చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. చెక్కుకానీ, డిమాండ్ డ్రాఫ్టుకానీ, టెండరుకు జతపరచకూడదు. ఈ రైల్వేవద్ద రు. 25,000 ధరావతు సొమ్ము క్రింద చెల్లించిన కంట్రాక్టర్లు పైన తెలిపిన ధరావతు సొమ్ము తిరిగి కట్ట నవసరం లేదు. అయితే ఈ విషయం టెండరులో తెలియజేయవలెను. ఈ మొత్తంలో నుంచి సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద సర్దుబాటు చేసుకొనబడును.

టెండరుదారులు తమ టెండరుతో హరిజనులలో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు వాఖలు చేయవలెను. అది లభించనిచో ఏదైనా ఆటంకమును ఏ టెండరుతో జతపరచబడనిచో ఆ వివరాలు తెలియజేయవలెను.

కంట్రాక్టు విలువలో 3% వంతును ధరావతు సొమ్ము నిర్ణయింపబడింది. గెలుపొందిన టెండరుదారు సెక్యూరిటీ డిపాజిట్టుక్రింద అంగీకరింపబడిన తన టెండరు విలువలో 10% సొమ్ము చెల్లించవలెను.

టెండర్లు మద్రాసు—8, ఎగ్మూరు, దక్షిణరైల్వే, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసువద్ద 26—7—57 శుక్రవారం ఉ. 11 గం.కు తెరవబడును.

ఏ టెండరుకానీ, ప్రతి టెండరుకానీ, దానిలో భాగంకానీ, ఏట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు ఇంజనీర్—ఇన్—చీఫ్‌కు అధికారం కలదు. తక్కువ టెండరుకానీ, ఏ టెండరుకానీ, దానిలో భాగంకానీ అంగీకరించవలసిన బాధ్యత ఆయనకు లేదు.

రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌లో ఋణం చేయడానికి స్వేచ్ఛ

కాని, స్మాల్ సేవింగ్స్ ఉద్యమం మీద హెచ్చుగా ఆధారపడదగునని కేంద్రం సలహా

బొంబాయి, జూన్ 23—

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏడాది మార్కెట్‌లో ఋణం చేయడానికి సంబంధించిన సమస్యలపై రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, రిజర్వు బ్యాంకి, స్టేట్ బ్యాంకి ప్రతినిధులు, ఇండియా ప్రభుత్వం అధికారులు నేడిచ్చట సమావేశమై చర్చలు జరిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, మార్కెట్‌లో ఋణం చేయడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛ కలదు కాని, కొద్ది మొత్తాల పొదుపు ఉద్యమంమీద అవి ఎక్కువగా ఆధారపడడం మంచిదని సలహా చెప్పారట.

ఇండియా ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్టు కింద నూరుకోట్ల రూపాయలను మార్కెట్‌లో ఋణం చేయడానికి సంకల్పించిందని కూడా ఆర్థిక మంత్రి ఈ సమావేశంలో వివరించారు. ఇందులో పాత ఋణాన్ని కొత్త ఋణంగా మార్పు చేయగల మొత్తం 32 కోట్ల రూపాయల వరకు కలదట. పోగా మిగిలిన 68 కోట్ల రూపాయలను నగదుగా మార్కెట్‌లో ఋణం చేయదలుస్తున్నారు.

రాష్ట్రాలు కూడా మార్కెట్‌లో ఋణం చేయదలచుకుంటే, అందుకు పూర్తి స్వేచ్ఛ వానికి కలదని, అయితే స్మాల్ సేవింగ్స్ ఉద్యమము (స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమం) ద్వారా అవసరమైన మొత్తాలను రాబట్టమని మాత్రం వానికి తాను సలహా చెప్పదలుస్తున్నానని శ్రీ కృష్ణమాచారిగారు అన్నారు. భవిష్యత్తులో స్మాల్ సేవింగ్స్ ఉద్యమం అనేది క్రమక్రమంగా అభివృద్ధి చెందగలదని, మార్కెట్‌లో ఋణం చేయడానికి సంబంధించినంతవరకు ఆ ఉద్యమం రాష్ట్రాలకు "పునాదిరాయి" వంటిది కాగలదన్నారు.

హెచ్చువడ్డీ రేట్లు యిస్తూ, రకరకాలుగా నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లను ప్రభుత్వం జారీచేసిందని, పెట్టుబడి సంస్థలుకాక (బ్యాంకులు, భీమా కంపెనీల వగైరాల) ద్వారా కాక, ప్రజలనుంచి ఋణం చేయడానికి ఈ సర్టిఫికేట్లు చక్కగా వినియోగపడగలవన్నారు. ఈ సూచనను గనక రాష్ట్రాలు ఆమోదిస్తే, నేషనల్ సేవింగ్స్ కింద రాగల మొత్తాలలో నూటికి 66 2/3 వంతులవరకు రాష్ట్రాల వాటా పెరగవచ్చునని, మిగిలిన 33 1/3 వంతులు కేంద్రానికి చెందగలదని కూడా కేంద్ర ఆర్థిక మంత్రి అన్నారు.

ప్రస్తుతం స్మాల్ సేవింగ్స్‌లో రాష్ట్రాల వాటా, క్రితం ఏడాది వసూళ్లలో నూటికి 25 వంతులు, కోటాకు మించి వసూలు జరిగిన మొత్తంలో నూటికి 50 వంతులుగాను వుంది. గత ఏడాది స్మాల్ సేవింగ్స్ కింద 62 కోట్ల 70 లక్షలు వసూలు జరిగింది. ఈ ఏడాదికి 83 కోట్లు వరకు వసూలు కావచ్చునని భావిస్తున్నారు. రాష్ట్రాలు కనక పూర్తిగా సహకరించినప్పుడు, 120 కోట్ల రూపాయల వరకు ఈ మొత్తం పెరగవచ్చునని ఆశిస్తున్నారు. ఇలా స్మాల్ సేవింగ్స్ ద్వారా హెచ్చు మొత్తాలను వసూలు చేసినప్పుడు, దేశంలో అంతర్గతంగా వున్న ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాలను నివారించ వచ్చునని కూడా కేంద్ర ఆర్థిక మంత్రి విశ్వసిస్తున్నారు.

ఆ తరువాత జరిగిన చర్చలలో మరి రెండు కొత్త సూచనలు కూడా జరిగాయి.

(1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన ఋణాన్ని మొత్తంగా కేంద్రమే మార్కెట్టులో వసూలు చేయాలి. అందులో కేంద్రానికి కావలసిన 70 కోట్లు పోను, మిగిలిన మొత్తాన్ని కోరిన దానికిమించి అభ్యమైనప్పుడు, రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలి.

(2) రాష్ట్ర ప్రభుత్వంలో సొంతంగానే తమకు కావలసిన ఋణాలను మార్కెట్‌లో సేకరించాలి. కాని అలా చేసినప్పుడు స్మాల్ సేవింగ్స్ కింద వసూలు కాగల మొత్తంలో 33 1/3 వంతులు మాత్రమే వానికి రాగలదు. మిగిలిన 66 2/3 వంతులు కేంద్రానికి చెందవలసివుంటుంది.

దీనిపై రాష్ట్రాల ఆర్థిక మంత్రులు తమ మంత్రి వర్గాలతో సంప్రతించుకొన్న పిమ్మట చేసుకున్న నిర్ణయాలను జులై మొదటివారంలోగా ఇండియా ప్రభుత్వానికి తెలియజేయగలరని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు పత్రికా విలేకరులకు చెప్పారు.

నేటి చర్చలలో ఆంధ్ర, బొంబాయి, కేరళ మద్రాసు, మధ్యప్రదేశ్, మైసూరు, రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు, బీహారు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. రిజర్వు బ్యాంకు హెచ్. వి. ఆర్. అయ్యంగార్ కేంద్ర ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యం. యం. పటేల్, స్టేట్‌బ్యాంకి చెయిర్మన్ శ్రీ పి. సి. భట్టాచార్యకూడా హాజరైనారు.

మధ్యాహ్నం సమావేశంలో రిజర్వు బ్యాంకి డిప్యూటీ గవర్నర్ శ్రీ వెంకటప్పయ్యగారు, నేషనల్ సేవింగ్స్ కమిషనర్ శ్రీ నాయుడుగారు రాష్ట్రాల ఆర్థిక మంత్రులతోను అధికారులతోను కలిసి నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్ ఉద్యమానికి సంబంధించిన ఆర్గనైజేషన్ ఏర్పాట్లను చర్చించారు.

విదేశ సహాయం

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు పత్రికా విలేకరులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు అవసరమైన విదేశ కరెన్సీని అప్పుగా పొందడానికి బ్రిటన్‌తోగాని, అమెరికాతోగాని ఇండియా ఇంతవరకు అధికారరీత్యా ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. విదేశాల నుంచి దీర్ఘకాలపు అప్పులను కోరుతున్నట్టు ప్రభుత్వం పెక్కు దఫాలు చెప్పారని, అంతకు మినహా ఏ విధంగాను ఈ విషయాన్ని గురించి మరే దేశంతోను ప్రస్తావించలేదన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, అంతర్జాతీయ బ్యాంకి వార్షిక సమావేశాలలో పాల్గొనడానికి తాను సెప్టెంబరులో వాషింగ్టన్‌కు వెళ్లదలుస్తున్నామన్నారు. అక్కడనుంచి తిరిగివస్తూ కొన్ని రోజులు బ్రిటన్‌లో వుండగలనన్నారు. ఆ సమయంలోనే విదేశాలతో పరపతి సౌకర్యాలు పొందడానికివున్న అవకాశాలను తాను పరిశీలించగలనని వివరించారు.

వాయిదాల చెల్లింపు పద్ధతిని విదేశాలనుంచి యంత్రాల దిగుమతి అమలు జరుగుతున్న పథకాన్ని గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావిస్తూ, పరిస్థితులనుబట్టి పరిశ్రమలలోవున్న అవకాశాలనుబట్టి అవసరమైన మార్పులకు అందులో అవకాశాలు కలవన్నారు. ఈ పథకం వల్ల సత్ఫలితాలు కలుగుతున్న సూచనలు కనిపిస్తున్నవని చెప్పారు. ఈ పథకంవల్ల దేశానికి నూటికి 40 నుంచి 50 వంతులవరకు నష్టం కలదని కొందరు చేస్తున్న వాదనకు ఆయన సమాధానం చెబుతూ నూటికి అయిదు నుంచి పదివంతులకు మినహా నష్టం సంభవించదన్నారు. ఇంతకు మించిన నష్టంవస్తే, ఇది మంచి వ్యాపారం కాబోదన్నారు.

కేంద్ర ప్రభుత్వం జులై నెలాఖరుకుగాని, లేదా ఆగస్టు నెలారంభంలోని మార్కెట్‌లో నూరు కోట్ల రూపాయలు ఋణం చేయగలదన్నారు. అయితే ఏ షరతులతో ఈ ఋణం చేస్తుందో చెప్పడానికి ఆయన నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వాలుకూడా దాదాపు 60 కోట్ల రూపాయలను మార్కెట్‌లో ఋణం చేయగల అవకాశాలు కలవనికూడా ఆయన సూచించారు.

శ్రీ కృష్ణమాచారిగారు తన కొత్త పన్నుల ప్రతిపాదనలను, ఆదాయంపై ప్రత్యక్షపు పన్నుల ప్రతిపాదనలను గట్టిగా సమర్థించారు. తను ప్రయివేటు వ్యాపారాన్ని కుంచింప జేయాలనే సంకల్పంలేదని, కాగా నిరుపయోగంగా వుంటున్న సంపదలను దేశంలో ఉత్పాదక శక్తిని పెంపొందచేయడానికి వినియోగించడమే తన లక్ష్యంగా కలదన్నారు. కంపెనీల రిజర్వు నిధులను, దుర్వినియోగ పరచకుండా నివారించడానికిగాను కంపెనీల రిజర్వు నిధులనుంచి నిర్బంధపు డిపాజిట్ల పద్ధతిని ఉద్దేశించామన్నారు.

ఇకనుంచి ఇండియాలో పన్నుల విధానానికి సంపదల పన్ను, ఖర్చు సుంకాలు ధనికుల వ్యయంపై పన్ను, పెట్టుబడుల విలువ పెరుగుదలపై పన్ను అనేవి ప్రధాన ప్రాతిపదికగా వుండగలవన్నారు. పోతే కంపెనీల డిపాజిట్లు, లాభసపు డివిడెండ్లపై పన్ను అనేవి వచ్చే రెండు మూడు సంవత్సరాలలోను అవసరాన్ని బట్టి తాత్కాలికంగా మా తమ ప్రభుత్వం విధించగలదన్నారు. కంపెనీల రిజర్వు నిధుల విషయంలో అమెరికా ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే తాను అనుసరిస్తున్నా నన్నారు. ఈ డిపాజిట్లు మామూలుగా ఆయా కంపెనీల అభివృద్ధికే అందుబాటు కాగలవన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్‌లో ఋణం చేయడంద్వారా కాక, స్మాల్ సేవింగ్స్ ఉద్యమం ద్వారా అవసరమైన మొత్తాలను ప్రజలనుంచి సేకరించాలని తాను చేసిన సూచనను రాష్ట్రాలు ఆమోదించగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పోతే గృహనిర్మాణ పథకాలకు స్టేట్ బ్యాంకిద్వారా వున్న పరపతి సౌకర్యాలను పూర్తిగా రాష్ట్రాలు వినియోగించుకోవాలని కూడా శ్రీ కృష్ణమాచారిగారు వివరించారు.

గత ఏడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మార్కెట్‌లో 214 కోట్లు అప్పు చేశాయి. (అందులో కేంద్రం 150 కోట్లు, రాష్ట్రాలు 64 కోట్లు. అయితే అడిగిన దానికిమించి 17కోట్ల 80లక్షలవరకుఅప్పులు జమపడినందున కేంద్రం, రాష్ట్రాలు కలిసి చివరకు తీసుకున్న అప్పు 226 కోట్ల 26 లక్షలైనది. ఈ అప్పులో కొంతభాగం పాత అప్పును కొత్త అప్పుగా మార్పు చేసింది కూడా చేరివుంది.

ఈ అప్పులమీద కేంద్రం యిచ్చే వడ్డీ నూటికి మూడుంబావలానుంచి మూడు ముప్పావలావరకు రకాలవారీగా వుంది. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు నూటికి నాలుగు రూపాయల చొప్పున వడ్డీ యిచ్చాయి. అయితే ఈ ఏడాదిలో మార్కెట్‌లో డబ్బుకు కటకట హెచ్చుగావుంది. దేశం మొత్తంమీద వడ్డీరేటు పెరిగాయి. కనక ఈ ఏడాది ప్రభుత్వంచేసే అప్పులకు గత ఏడాదింటె హెచ్చు వడ్డీని చెల్లించవలసి వస్తుందని అంటున్నారు.

రాష్ట్రాలు మార్కెట్‌లో అప్పులు చేయడానికి సంబంధించిన సమస్యలపై మొన్నను న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రాల ముఖ్య మంత్రులు కొంత వరకు చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్న అప్పులను, కేంద్ర ప్రభుత్వానికి సంబంధంవున్న రిజర్వు బ్యాంకి, స్టేట్ బ్యాంకి జీవిత భీమా కార్పొరేషన్ వంటి సంస్థలు కూడా పూర్వానికివలెనే తీసుకోనివ్వాలని, లేదా, కేంద్రమే తనకూ, రాష్ట్రాలకు కావలసిన అప్పును ఒకే మొత్తంగా వసూలుచేసి రాష్ట్రాలకు పంపిణీ చేయాలని రాష్ట్రాల ముఖ్య మంత్రులు సూచించారట. అయితే కేంద్ర ఆర్థికమంత్రి మాత్రం రాష్ట్రాలు కేంద్రానికి సంబంధించిన సంస్థల జోలికి రాకుండా స్వశక్తిమీద కావలసిన అప్పులు మార్కెట్‌లో తీసుకోవాలని చెప్పారు. అయితే కేంద్రానికి సంబంధంవున్న సంస్థల సహకారం లేనిదె రాష్ట్రాలు అప్పు చేయడానికి మార్కెట్‌లో చేసే ప్రయత్నాలు ఫలించవని కొన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు అప్పుడు చెప్పారట కూడా.

మొత్తం అస్సాంలో ప్రదర్శనాలు

పెట్రోల్ శుద్ధికర్మాగారం స్థాపన విషయమై ఢిల్లీ వైఖరికి నిరసనగా

గౌహతి, జూన్ 22—అస్సాంలో నెలకొల్పదలచిన పెట్రోలు శుద్ధి కర్మాగారాన్ని బీహారు రాష్ట్రంలోని బరౌనిలో నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా నేడు అస్సాం అంతటా సభలు, సమావేశాలు, ప్రదర్శనాలు, వూరేగింపులు జరిగాయి. ఇవన్నీ వామపక్షాలతో నెలకొన్న అస్సాం ఆయిల్ రిఫైనరీ కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన జరిగాయి.

అస్సాంలోనే పెట్రోల్ శుద్ధి కర్మాగారం నెలకొల్పాలని ఈ ప్రదర్శనాలలోను, సభలలోను అభ్యర్థించబడింది.

గౌహతి నగరంలోని ప్రధాన వీధులలో పెద్ద వూరేగింపు, పైన పేర్కొన్న వాంఛితానికి అనుగుణమైన నినాదాలతో జరిగింది. తర్వాత జరిగిన బహిరంగ సభలో అస్సాం మంత్రివర్గం రాజీనామా యిచ్చి, పెట్రోల్ శుద్ధికర్మాగారాన్ని అస్సాంలో నెలకొల్పాలనే వుద్యమంలో చేరాలని కోరుతూ తీర్మానించబడింది. పెట్రోల్ శుద్ధికర్మాగారం నెలకొల్పబడకపోతే కలిగే అత్యయిక పరిస్థితికైనా సిద్ధంగా వుండాలని ప్రజలను హెచ్చరిస్తూ తీర్మానించింది.

ఈ బహిరంగ సభకు శ్రీ కాళీపాదసేన్ అధ్యక్షత వహించారు. శ్రీ హేమ్‌బారువా (ఎం. పి.), శ్రీ హరేశ్వర్ గోస్వామి (ఎం.ఎల్. ఏ.) మున్నగువారు ప్రసంగించారు.

జోర్హాట్‌లో జరిగిన వూరేగింపులోను, బహిరంగ సభలోను వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు. అస్సాం పారిశ్రామికాభివృద్ధి పట్ల భారత ప్రభుత్వం నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ తీర్మానించబడింది.

బార్‌పేటలో విద్యార్థులు వూరేగింపు జరిపారు. అస్సాంలోనే పెట్రోల్ శుద్ధికర్మాగారాన్ని నెలకొల్పాలని నినాదాలు చేశారు.

ఇలాంటి ప్రదర్శనాలే అస్సాంలోని ఇతర పట్టణాలలోను జరిగాయని వార్తలు వచ్చాయి.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 24—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	70-10-0
పాటా బంగారం	107-8-0
మూసా బంగారం	106-4-0
వెండి 100 తులాలు	184-4-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	166.00
	పాత రకం	161.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ (పన్నుతోసహా)	336·00
ఆముదం 500 తిరుపట్నూరు	350·00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బ్రేండ్	31·00
రాజా బ్రేండ్	30·25
ఆరోస్	30·00

పంచదార

(సేల్స్‌టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

హరిన్ "ఎన్" (2 కట్స్)

హోల్ సేల్	107·53
చిల్లర	107·53
అనకాపల్లి (2 కట్స్)	107·56

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 24—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182 0-0
పాటా బంగారం	106 1-0
సవరను	70-0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 24—

	రు.న.పై
వెండి 100 తులాలు	178·00
మైసూరు బంగారం రెడీ	107.50
సవరను	72.00

1957 జూన్ 25, మంగళవారం

హేమలంబనామ సంవత్సర

జ్యేష్ఠ బహుళ ద్వాదశి

ద్వాదశి ఉ॥ 7-41 గంటలవరకు

కృత్తిక సా॥ 6-25 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 6-25 నుండి 3-1 గం॥వరకు

న్యూఢిల్లీ, జూన్ 22—పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యానీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ అమృత్‌సర్ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికకావడాన్ని సవాలుచేస్తూ శ్రీ బనార్సీచందర్ అనే వోటరు ఎన్నికల అర్జీ దాఖలు చేశాడు. ఈ అర్జీ నేటి ఇండియా గెజెట్‌లో ప్రకటించారు. అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ వాంగ్మూలాలు చేసి వోట్లు సంపాదించాడని, వోట్లు కొన్నాడని ఈ అర్జీదారు ఆరోపిస్తున్నాడు.

మహా వట వృక్షం వలె



కొట్టూ అనేక గజాలమేర చల్లని గాలిని ఓరియంట్ ఫ్యాన్ ఇస్తుంది. గాలి బాగా రావడానికి తగిన విధంగా, సరియైన కోణంలో తయారు చేయబడిన రెక్కలతో ఓరియంట్ పంకా సాటిలేనిది. చక్కగా పనిచేస్తుంది ....ఇతర పంకాలకంటే ఎక్కువ మేర చక్కగా గాలిని కొట్టుతుంది.

Orient

ఓరియంట్—నిశ్శబ్దముగా తిరుగు పంకా

ఏ.సి. లేదా డి.సి. సీలింగ్ మరియు ఏ.సి. టేబుల్ ఫ్యాన్

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 6, హేర్ బీటీ లేన్, కలకత్తా 1.

డిస్ట్రిబ్యూటర్లు:

హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్,

4, స్ప్రింగర్ వీధి, మద్రాసు.

Grams: DEALHIND

Phone: 3658.

పాదముల గజ్జి

3 రోజులలో నయమగును

మీకు వ్రేళ్ళ మధ్య మెత్తింకేంతగా మీ పాదములకు గజ్జి, జిల, మంట అధికంగా వున్నదా? చర్మము పగిలి, పొట్టులేచి, నెత్తురు కారుతుంటుందా! ఈ చర్మ వ్యాధులకు నిజమైన కారణము సామాన్యంగా పిలవబడే అత్లెట్ పాదాలు, సింగపూరుగజ్జి, డోబీగజ్జి మున్నగు వాటిని ప్రపంచమంతటా వ్యాపింపజేయు ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. కొత్తగా కనిపెట్టబడిన నిక్సోడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 8 రోజులలో తిరిగి చర్మమును మామూలుగా బాగుపరచును. నిక్సోడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జేకాక అది శరీరంమీది మొండిరకం ఎగ్జిమా, మొటిమలు, ఆక్నె, బొబ్బలు, తామర మున్నగువాటినికూడా కుదుర్చును. లేనిచో ఖాళీ అట్టపెట్టె పంపిన యెడల డబ్బు వాపసు చేయబడును. నేడు మీ కెమిస్టును నిక్సోడెర్మ్ (NIXODERM) కోరండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి పంపిన మీ సొమ్ము వాపసు చేయబడును.

Nixoderm నిక్సోడెర్మ్ చర్మ వ్యాధులకు.

CONCESSION SALE

సగంధరకంటె తక్కువ

ఒకవారం మాత్రమే.

ప్రతీదిర్సం.గ్యారంటి

జర్మన్ ఆలారం	30/-12/-
సుపీరియర్	34/-14/-
పాకెట్ వాచి	28/-11/-
సుపీరియర్ రేడియం	26/-13/-
NO.57 SIZE 10½	
5 జా. రోల్డుగోల్డు	42/-20/-
15 జా. రోల్డుగోల్డు	62/-30/-
15జా. రో.గో. 10 సం. (క్రోమ్)	72/-35/-
NO.58 SIZE 7¾	
5 జా. రోల్డు గోల్డు	92/-30/-
15 జా. రోల్డుగోల్డు	72/-35/-
15జా. రో.గో. 10 సం. (క్రోమ్)	96/-40/-
NO.59 SIZE 10½	
15 జా. వాటర్ ప్రూఫ్	80/-35/-
21 జా. వాటర్ ప్రూఫ్	96/-45/-
51 మోడల్ ఫౌంటెన్‌పెన్	18/-7/-
రాజా పెన్ జర్మని	14/-6/-
పైలట్ మోడల్	30/-12/-DOZEN
ఎవర్ షార్ప్ మోడల్	16/-6/-DOZEN

FREE INDIA WATCH CO.

PO.BAG NO.6724.CAL.7

ద్రవ్యమానముల మార్పులు-

మార్పుబడిన పట్టిక

1 అణా		= 6 నయా పైసలు	2 అణాలు		= 12 నయా పైసలు
1 అ.	1 పైసా	= 7	2 అ.	1 పైసా	= 13
1 అ.	2 పైసా	= 7	2 అ.	2 పైసా	= 14
1 అ.	3	= 8	2 అ.	3	= 14
1 అ.	4	= 8	2 అ.	4	= 15
1 అ.	5	= 9	2 అ.	5	= 15
1 అ.	6	= 9	2 అ.	6	= 16
1 అ.	7	= 10	2 అ.	7	= 16
1 అ.	8	= 10	2 అ.	8	= 17
1 అ.	9	= 11	2 అ.	9	= 17
1 అ.	10	= 11	2 అ.	10	= 18
1 అ.	11	= 12	2 అ.	11	= 18

మన ద్రవ్యమానం ఏ పేరుతో పిలవబడ్డా — అణాలు పైసలుకాని — నయాపైసలు కాని—ముఖ్యమైనవిషయం ఏమంటే దాన్ని ప్రయోజనకరంగావెచ్చించాలి.

మీరు ఆహార పానీయాలు కొనేప్పుడు ఇది జ్ఞాపకం వుంచుకోండి —'ఓవల్టైన్' కొనండి! 'ఓవల్టైన్' ప్రకృతి సిద్ధమైన ఉత్తమ ఆహారముల కేంద్రీకరణము. 'ఓవల్టైన్' ప్రతి గ్రెయిను పుష్టికరమైనది. అందువల్ల 'ఓవల్టైన్' కొంచెం తీసుకున్నా అది ఎంతో పనిచేస్తుంది. అరపౌను సైజు డబ్బాలో కనీసం 24 కప్పుల రుచికరమైన పుష్టి వుంటుంది. అదే నిజమైన పొదుపు! ఏ ఇతర ఆహార పానీయంకూడా 'ఓవల్టైన్'తో సమానం కాదు. దీన్ని మీ స్టోరుల్లో అడగండి.

డిస్ట్రిబ్యూటర్లు: (గ్రహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.)



ఓవల్టైన్

పోడిమిగల పానీయము!

సిలోన్ రేడియోమీద ఓవల్టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి. (హిందీ—41·72 మీటర్లు) శనివారాలు రా. 8 గం.నుంచి 8-30 గం.లు (ఇంగ్లీషు—9520 కిలోసైకిల్స్, 31 మీటర్లు) ఆదివారాలు రా. 8 నుంచి 8-30 గం.లు.

IV.518

ఆరోగ్యమునందు ప్రీతిగలవారు ఎల్లప్పుడూ లైఫ్‌బాయ్‌తో స్నానము చేయుదురు

ఆరోగ్యము కొరకు ఆటలు ఆడుట ఆవశ్యకమైయున్నది — అయితే ఆటయందుగాని లేక పనియందుగాని మనము ఎల్లప్పుడూ మురికిగా నగుదుము. మురికిలో వ్యాధి కారకములగు క్రిములున్నవి, వాటివల్ల మన ఆరోగ్యమునకు ఎడతెగని ప్రమాదమున్నది. లైఫ్‌బాయ్ సబ్బు మురికిలోని క్రిములను కడిగివేసి మిమ్ములను రక్షించును. లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేయుటవల్ల మీరు మరల హాయిగా నుందురు. అలసట మటుమాయమగును.

లైఫ్‌బాయ్ సబ్బుతో ప్రతిరోజూ స్నానము చేయుడు—మురికిలోని క్రిముల బారి నుండి మీ ఆరోగ్యమును కాపాడుకొనుడు.



L. 265-X120 TL

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

26-6-57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 149
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
26-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800963

ప్రధాని నెహ్రూ పాటవం

స్టాక్‌హోమ్, జూన్ 24—ప్రధాని నెహ్రూ దేహదార్ఢ్యాన్ని, ధీశక్తినిచూచి ఒక స్వీడిష్ ఇంజనీరు అచ్చెరువొందాడు. పండిట్ నెహ్రూ నేడు మూడు స్వీడిష్ ఫ్యాక్టరీలను సందర్శించిన తర్వాత ఈ ఇంజనీరు భారతీయ పత్రికా విలేకరులతో యిలా అన్నాడు:— "మీ ప్రధాని చకచకా నడుస్తారు—మంచి ఆటగానివలె పరుగెత్తుతారని కూడా చెప్పవచ్చు. ఆయన అడిగే ప్రశ్నలను బట్టి, ఆయన చాలా చురుకుగా ఆలోచిస్తారని తోస్తుంది."

పోచంపాడు ప్రాజెక్టు పరిశీలన—ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ హథీ హామీ

ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉక్కు, సిమెంటుల సప్లయి

త్వరలో పూర్తికాగల స్కీములకు ప్రాధాన్యమివ్వగలమని ప్రకటన

హైదరాబాద్, జూన్ 24—

అదనంగా భూములను సాగులోకి తీసుకొని రావడంద్వారా దేశంలో ఆహారోత్పత్తిని హెచ్చించడానికి వీలుగా ఉక్కు, సిమెంటుల సప్లయిలో పూర్తి కావచ్చిన ప్రాజెక్టులకు ప్రాధాన్య మివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్టు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైశుక్‌లాల్‌హథీ నేడిక్కడ తెలియజేశారు.

నేడిక్కడ శ్రీ హథీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రాజెక్టులకు ఉక్కు, సిమెంటుల సప్లయి విషయంలో ముందు వెనుకలు సూచించే జాబితాను తయారుచేయడానికి వీలుగా పూర్తి కావచ్చిన ఇరిగేషన్ ప్రాజెక్టుల జాబితాను తనకు అందజేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని తాను కోరినట్టు ప్రకటించారు.

యూనియన్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ హథీ నేడే యిక్కడికి వచ్చి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జి. వి. నరసింగరావుగారు, పబ్లిక్ వర్క్సుశాఖలో కార్యదర్శి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, పబ్లిక్ వర్క్సు శాఖలోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

దేశంలో ఆహార ధాన్యాల కొరత దృష్ట్యా, వ్యవసాయోత్పత్తులను హెచ్చించడానికి తోడ్పడగల ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరలో పూర్తి అయేటట్టు చూడడానికి ప్రభుత్వం ఆతృత పడుతున్నదని శ్రీ హథీ అన్నారు.

అట్టి ప్రాజెక్టు లేవో నిర యింపబడిన తర్వాత ఉక్కు, సిమెంటుల సప్లయిలో వాటికి ముందువెనుకల స్థానాలు ఇవ్వబడగలవని ఆయన చెప్పారు.

వివిధ ప్రాజెక్టుల విషయంలో సాధించబడిన అభివృద్ధికి సంబంధించిన 'రిపోర్టు'లను, ఉక్కు, సిమెంటులు సప్లయి చేయబడిన పక్షంలో ఆ ప్రాజెక్టులు ఎంతకాలంలో పూర్తి కాగలవన్న అంశానికి గురించిన లోగట్టాను అందజేయాలని కూడా తాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినానని శ్రీ హథీ తెలిపారు.

త్వరలో పూర్తిచేయడానికి వీలున్న స్కీములకు ఉక్కు, సిమెంటులను సప్లయి చేయడానికి గాను అవసరమైతే కొత్త ప్రాజెక్టుల నిర్మాణాన్ని మందగింపజేయవచ్చునని ఆయన సూచించారు.

ఈ విధంగా కొన్ని ప్రాజెక్టులకు ఉక్కు, సిమెంటుల సప్లయిలో ప్రాధాన్యమివ్వడం మూలంగా, అదనంగా భూములను త్వరలో సాగులోకి తీసుకొనిరావడానికి వీలు కలిగి, ఆహారోత్పత్తిని హెచ్చించడానికి దోహదమివ్వగలదని, అప్పుడు దేశంలో ఆహారధాన్యాల కొరత లేకుండా పోగలదని ఆయన వివరించారు.

ఈ లక్ష్యంతోనే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడ ప్రభుత్వం ప్రాధాన్య మిచ్చిందని, ఒక్కొక్కటి దాదాపు ఒక కోటి రూపాయలు ఖర్చు కాగల 146 మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు ద్వితీయ ప్రణాళికలో చేర్చబడగా, ఒక్కొక్కటి 30 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు కాగల మేజర్ ప్రాజెక్టులను ఏడింటిని మాత్రమే ప్రభుత్వం ప్రణాళికలో చేర్చిందని శ్రీ హథీ స్పష్టీకరించారు.

ఉక్కు, సిమెంటుల సప్లయి కొరతవల్ల, విదేశీ మారకపు సౌకర్యాలు తక్కువ కావడంవల్ల పూర్తి కావచ్చిన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం కుంటుపడ నీయదని ఆయన చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు

ఇక్కడికి సుమారు 130 మైళ్ళలో పోచంపాడువద్ద గోదావరి నదిపై ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన స్కీము విషయమై ప్రస్తుతం జరుపబడుతున్న సమగ్రమైన దర్యాప్తుల ఫలితంగా దానిని నిర్మించడం సాంకేతికంగా సాధ్యమేనని తేలితే ఈ ప్రాజెక్టును కూడా ప్రణాళికలో చేర్చేవిషయమై ఇండియా ప్రభుత్వం పరిశీలించగలదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జై శుక్‌లాల్ హథీ నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రాజెక్టు విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరుపుతున్నది. ఈ దర్యాప్తు సుమారు ఆరు మాసాలలోపలనే పూర్తి కాగలదని భావింపబడుతున్నట్టు

(మిగతా 2 వ పేజీలో)

ఉస్మానియా యూనివర్సిటీ

ఇప్పటి చార్టరు స్థానే శాసనంచేయడానికి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 25—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు నేడిచ్చట మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీ చార్టరు స్థానే సమగ్రమైన శాసనాన్ని, మార్పుచెందిన పరిస్థితులకు అనువుగా ఆ యూనివర్సిటీ పనిచేయడానికి తగినట్టుగా తయారుచేసి, అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టుగా చెప్పారు.

ఉస్మానియా యూనివర్సిటీ యింతవరకు ఒక చార్టరు కింద పనిచేస్తున్నది. అది ఈ కాలానికి తగినట్టుగా లేదు. యూనివర్సిటీ చట్టాన్ని చేయాలనే యోచన చిరకాలంగా వుంది. ఇప్పుడు న్యాయశాఖవారు ఆ చార్టరును పరిశీలించి, దాని స్థానే ప్రవేశపెట్టవలసిన బిల్లును సిద్ధపరుస్తారు. ఆ చిత్తు బిల్లును మంత్రివర్గం పరిశీలించి, తుది నిర్ణయాన్ని చేస్తుంది.

భారత దేశంలో కమలా విత్తులనూనె వృద్ధి చెందుతున్నది. ఇది రంగుల, వార్నీషుల తయారీలో బాగా ఉపయోగపడుతుంది. ఈ నూనెలో రంగులను త్వరగా ఆరబెట్టే గుణం ఎక్కువ లేనందువల్ల ఇంతవరకు ఆ గుణం గల తంగనూనెను ఉపయోగిస్తూ వచ్చారు.

(8 వ కాలం తరువాయి)

ప్పుడు ఉద్యమ ప్రారంభానికి ఆయన ఆదేశించాలని కూడా తీర్మానించబడింది.

ఉద్యమాన్ని నడిపించడానికై మధురాంతకానికి చెందిన శ్రీ ఓ. యస్. దురై బాబు నియమించబడినారు.

పార్టీ ప్రాథమిక సంఘాలు జులై 8 వ తేదీన ప్రదర్శనాలు, బహిరంగ సభలు జరిపి ఉద్యమ నిర్వహణకు ప్రజల సహాయ సహకారాలను సాధించాలని, ప్రాథమిక సంఘాలు కనీసం రెండువేల మంది సత్యాగ్రహులనైనా చేర్చి, ఉద్యమానికి సుముఖంగా అయిదు లక్షలమంది సంతకాలనైనా సేకరించాలని కూడా తీర్మానించబడింది.

తిండి గింజల ధరలు ఎందుకు పెరిగినవి?

పరిశీలనకు శ్రీ అశోకమెహతా అధ్యక్షుడుగా విచారణ సంఘం ఏర్పాటు

భవిష్యత్తులో ఏర్పడగల అవసరాలు, వాడకందారుకు, ఉత్పత్తిదారుకు న్యాయంగా వుండదగు ధరలపై దర్యాప్తు

న్యూఢిల్లీ, జూన్ 24—

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక్‌మెహతా అధ్యక్షతను ఒక ఉన్నతాధికార సంఘాన్ని, ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతూ వుండడానికి గల కారణాలను దర్యాప్తుచేసి, వాడకందార్లకు అందుబాటులోవుండే విధంగాను, ఉత్పత్తిదారుకు తగిన ప్రోత్సాహ మివ్వదగినట్టుగాను ఆహార ధాన్యాల ధరలను ఒక స్థాయిలో వుంచడానికిగాను తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేయడానికిగాను ఇండియా ప్రభుత్వం నియమించింది.

ఈ సంఘంలోని సభ్యుల పేర్లు యివి:— శ్రీయుతులు అశోక మెహతా (చెయిర్మన్), శ్రీ మొసలికంటి తిరుమలరావు, శ్రీ ఎస్. ఎన్. బి. త్యాజ్జి (లోకసభ సభ్యులు), రాజా సురేంద్రసింగు (యం. యల్. ఏ. పంజాబు), వెంకటేశ నారాయణతివారి (యు. పి.) బి. కె. మదన్ (రిజర్వు బ్యాంకి ఆర్థిక సలహాదారు) డాక్టర్. ఎస్. ఆర్. సేన్ (ఆహార శాఖ ఆర్థిక సలహాదారు), సంఘ కార్యదర్శి.

ఇలాంటి కమిటీ నియామకం జరుగగలదని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ అజిత ప్రసాద్ జెయిన్, మే 14 వ తేదీన లోకసభలో ఆహార సమస్యను సమీక్షిస్తూ చేసిన ప్రకటనలో సూచించారు. దేశంలోని ఆహార సమస్యలో కొన్ని విషయాలను దర్యాప్తు చేయడానికిగాను యిప్పుడీ సంఘాన్ని నియమించారు.

ఈ సంఘం పరిశీలనాంశాలు యివి:—

(1) 1955 సంవత్సరం ఉత్తరార్ధంనుంచి ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్న ధోరణులకు గల కారణాలు పరిశీలన, దేశంలోని ప్రస్తుతం వున్న ఆహార పరిస్థితి పర్యాలోకన.

(2) వచ్చే కొన్ని సంవత్సరాలలోను దేశంలో తిండిగింజలకు వుండగల గిరాకీ, అందుబాటు కాగల సప్లయిలను (ఎ) అధికాహారోత్పత్తికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, ఇకముందు తీసుకోగల చర్యల దృష్ట్యాను (బి) అభివృద్ధి ప్రణాళికల ఖర్చు పెరిగిపోతున్నందునను, బస్తీలు అభివృద్ధి చెందుతున్నందున, మార్కెట్‌లో తిండి గింజలకోసం పెరిగిపో గల గిరాకీ దృష్ట్యాను, (సి) అవసరానికి తగినట్టు గాను, విదేశ కరెన్సీ నిల్వల పరిస్థితిని బట్టి విదేశాలలో లభ్యం కాగల ఆహార ధాన్యాలను అంచనా వేయడం.

(3) వాడకందారుకు అందుబాటుగా వుంటూ ఉత్పత్తి దారుకు తగిన ప్రోత్సాహమివ్వగల విధంగాను, దేశంలో దినసరి ఖర్చులను ఒక స్థాయిలో వుంచడానికి వీలుగా ఆహార ధాన్యాల ధరలను, ఒక స్థాయిలోనిల బెట్టడానికి తీసుకోవలసిన చర్యలు.

ఈ విషయాలను పరిశీలించి మూడు నెలలలో తగిన నివేదికను అందజేయాలని ఈ సంఘాన్ని ఇండియా ప్రభుత్వం కోరింది.

కాశ్మీర్ సమస్యపై నెహ్రూకు కామన్‌వెల్త్ ప్రధానులు సచ్చుజెప్పగలరట

—సుహ్రావర్దీ ఆశాభావం

లండన్, జూన్ 24—

పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభలో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించదలచుకోలేదని అన్నాడు.

"కాని, ప్రపంచ ప్రజాభిప్రాయం కాశ్మీర్ విషయమై స్పష్టంగా తెలపవే తెలిపింది. దానినిబట్టి ఏ పక్షాన న్యాయంవుందో ఎవరూ సందేహించ నక్కరలేదు." అని ఆయన అన్నాడు.

కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభలో పాల్గొనడంకోసం సుహ్రావర్దీ బుధవారం ఇక్కడికి వచ్చాడు.

"పాకిస్తాన్ కాశ్మీరసమస్యను ఐక్యరాజ్య సమితిలో ఫిర్యాదుచేసింది. అది అంతర్జాతీయ సంస్థ చర్చలలోనే వుండగ ప్రపంచ ప్రజాభిప్రాయం భారతప్రధానిని మార్చుతుందేమో చూద్దాం" అని ఆయన అన్నాడు.

ప్రధాన మంత్రుల సహకారం

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల మహాసభ కాశ్మీర్ సమస్య న్యాయంగా పరిష్కారం కావడానికి తోడ్పడుతుందా?—అని ప్రశ్నించగా "కామన్‌వెల్త్‌లో సభ్యత్వంగల ఒక దేశం తక్కిన సభ్యులందరినీ ధిక్కరిస్తున్నట్టు తోస్తుంది. ఈ అందరు సభ్యులూ ఒక్కటయి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఎలా మన్నించాలో తెలియచెబితే బాగుండును. అప్పుడు భారత ప్రధానికి కార్యకారణభావం గోచరమవుతుంది" అని సుహ్రావర్దీ అన్నాడు. అలా వింటే భారత ప్రధాని ప్రతిష్ఠ కూడా ప్రపంచంలో ఇనుమడిస్తుందని అన్నాడు.

పండిట్ నెహ్రూ లండన్‌కు వచ్చినప్పుడు ఆయనతో మీరు కాశ్మీర్ విషయమై వైయక్తికమైన చర్చలు జరుపుతారా?—అని ప్రశ్నించగా, నాతో ఆయన వైయక్తికంగా సంప్రదిస్తారో లేదో నాకు తెలీదు. ఇది చాల నాజూకైన విషయం గనుక వ్యక్తిగతమైన చర్చలు ఎంతవరకూ వుపయోగపడుతాయో చెప్పలేను" అని సుహ్రావర్దీ సమాధానమిచ్చాడు.

ఈ మహాసభలో స్టెర్లింగ్, డాలర్లు రిజర్వు ప్రాంతాల ప్రశ్న చర్చించబడబడ వచ్చునని మరొక ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చాడు.

సింధుజలాల సమస్య

సింధు నదిజలాల వినియోగ సమస్యను మీరు కామన్‌వెల్త్ ప్రధానులతో వ్యక్తిగతంగా చర్చిస్తారా?—అని ప్రశ్నించగా, తప్పక చర్చిస్తానని; ఇది పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్యవంటిదని అన్నాడు.

ఇండియా, పాకిస్తాన్‌లు రెండు కామన్‌వెల్త్‌లో సభ్యత్వంగల దేశాలు గనుక ఈ విషయమై హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో ఫిర్యాదు చేసే అవకాశం లేదని ఒక పాకిస్తాన్ పత్రికా ప్రతినిధి అనగా, సుహ్రావర్దీ సమాధానం చెబుతూ, ఇది అభిప్రాయ భేదమని, అంటూ "వీరు చెప్పే అభిప్రాయం చాలవరకూ సమంజసంగానే వుంది" అని అన్నాడు. "ఇంతకూ ఇండియాకుకామన్‌వెల్త్‌లో సభ్యత్వం గలదన్నంత మాత్రాన సింధు జిలాలను అడ్డగించి మమ్మల్ని నాశం చేయవచ్చునని అనుకోను" అని ఆగ్రహించాడు. సింధునదీ జలాలను అడ్డగిస్తే పశ్చిమ పాకిస్తాన్ నీరు లేక మాడి చస్తుందన్నాడు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడం ఉభయ దేశాలకు విషాదకర పరిణామాలు కలిగిస్తుందని బ్రిటిష్ కార్మిక నాయకుడు అన్యూరిన్ బెవాన్ ఒక వ్యాసంలో ప్రకటించిన భావాలపై వ్యాఖ్య చేయవలసిందని మరొక పాకిస్తాన్ పత్రికా ప్రతినిధి కోరగా సుహ్రావర్దీ సమాధానం చెబుతూ "బెవాన్ ఇలా నిజంగా అని వుంటే నాకు చాల విచారం కలిగింది. ఇది నెహ్రూ అన్నట్టుగా వుంది. నేను బెవాన్‌ను పాకిస్తాన్‌లో కలుసుకున్నప్పుడు ప్లెబిసైట్‌వల్ల కలిగే సాధకబాధకాలు తెలియజేశాను. కాని ప్లెబిసైట్ పట్ల ప్రపంచం మొగ్గు కనిపిస్తుండడం నిస్సంశయం" అని అంటూ ఇంకా ఇలా అన్నాడు.

"భారతదేశం ప్రపంచాభిప్రాయానికి కట్టుబడి వుంటుందా అన్నదే ఇప్పటి అసలు ప్రశ్న. అలా కట్టుబడకపోతే, చిన్నదేశాల హక్కులకూ, న్యాయానికీ ఆస్కారమేముంది? ప్రపంచాభిప్రాయాన్ని ఒకదేశం నిరాకరించవచ్చా? ప్లెబిసైట్‌వల్ల ఎలాటి విషాదకర పరిణామాలు ఏర్పడుతాయనుకోను. అలాటి ప్రకటన (బెవాన్ వ్యాసం) మమ్మల్ని బెదిరించడంతప్ప మరేమీ కాదు."

కేంద్రంలో వ్యయ కర్తనం: ఇంచుమించు రెండు కోట్ల రూపాయలు పొదుపు

న్యూఢిల్లీ, జూన్ 25—

ఇండియా ప్రభుత్వంలో వ్యయకర్తనకుగాను యింతవరకు తీసుకున్న చర్యల ఫలితంగా, బడ్జెట్‌లో అంచనా వేసిన సివిల్ పరిపాలన ఖర్చు 40 కోట్ల రూపాయలలోను రెండు కోట్లు పొదుపు కావచ్చునని తాత్కాలింగా అంచనా వేస్తున్నారు.

ఇంతమొత్తం పొదుపు కాగలదని స్పష్టంగా చెప్పడం యిప్పుడే సాధ్యపడదంటున్నారు.

వేతనాల తగ్గింపు విషయంలో, ప్రభుత్వం అధికార రీత్యా తుది నిర్ణయం చేసినప్పుడు, కలిసిరాగల మొత్తం కాకుండానే ఇంత మొత్తం పొదుపు కాగలదని భావిస్తున్నారు.

ఇంతగా ఖర్చులు కలిసిరావడం గమనీయమే కాని సొమ్ముకంటె కూడా, వృథా ఖర్చులు తగ్గింప జేయడంలో కొత్తగా కలిగిన శ్రద్ధ, అందుకు సంబంధించిన జాగ్రత్త చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ, యూరపు పర్యటనకు బయలుదేరి వెళ్ళడానికి ముందు, అనవసరమైన ఖర్చులు తగ్గించడానికి సాధ్యమైనంత హెచ్చు శ్రద్ధను చూపాలని మంత్రులకు, కార్యదర్శులకు తగు హెచ్చరికను చేశారు.

న్యయకర్తనం విషయంలో మంత్రుల మధ్య పోటీ వాతావరణాన్ని కలిగించడానికిగాను, కేంద్రంలోని ప్రతిశాఖ నెలనెలకి, తాను పొదుపు చేసిన మొత్తం, వచ్చే నెలలో తగ్గించదలుచుకుంటున్న ఖర్చులను వివరిస్తూ మంత్రివర్గానికి నివేదికను అందజేయవలసి వుంది.

వ్యయకర్తనకు సంబంధించిన ప్రతిపాదనలపై ఆయాశాఖలకు, ఆర్థిక శాఖకు మధ్య అభిప్రాయభేదం వచ్చినప్పుడు, ఆ విషయాన్ని ఆర్థికశాఖ, హోంశాఖ, పునర్నిర్మాణశాఖ కార్యదర్శులతో కూడిన ఉన్నతాధికారసంఘం పరిశీలించి, పరిష్కరిస్తుంది. ఇలా చేసినా ఆయాశాఖలు తమ ఖర్చులు జరగాలని పట్టుబట్టినప్పుడు మంత్రివర్గ స్థాయిలో తుది నిర్ణయం జరుగుతుంది.

ప్రభుత్వంలో వ్యవహారసరళి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కూడా జరగడానికి అనువుగా, సామర్థ్యం, పనితనం తగ్గకుండా మొత్తం సెక్రటేరియట్ పునర్నిర్మాణానికి కృషి జరుగుతున్నది. ఇందుకు ప్రత్యేకంగా ఏర్పడిన పునర్నిర్మాణ శాఖవారు అన్ని శాఖలలోను కొన్ని మార్పులు ప్రవేశ పెట్టారు. అయినప్పటికీ ఇంకా మెరుగు పరచదగిన విషయాలు యింకా వున్నాయి.

అన్ని శాఖలలోను ఫైళ్ళమీద అనవసరంగా నోట్సు, రిఫరెన్సులు వ్రాయడం, ఇతర సెక్షనులకు, బ్రాంచీలకు, మంత్రివర్గ కార్యాలయాలకు పంపించడం విపరీతంగా జరుగుతున్నది. బ్రిటిష్ వారినుంచి వచ్చిన ఈ అలవాటువల్ల ఆఫీసులలో పనులు త్వరగా తెములక పోగా, పెక్కు రకాల ఆలస్యాలకు యిది మూలకారణంగా వుంటున్నది. అందువల్ల ఇప్పుడు ఆఫీసులలో కొత్తపద్ధతులు ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం సెక్షను ఆఫీసరు ఇప్పటికంటె హెచ్చుగా ఫైళ్ళను పరిష్కరిస్తూ, అవసరాన్నిబట్టి పెద్ద ఆఫీసర్లకు కనీసపు నోట్సుతో రిఫర్ చేస్తుండర్ని పంపుతారు. ప్రజలు విషయాలు తెలుసుకోకుండ చేసే విమర్శలు, మంత్రులు ప్రతివిషయాన్ని పరిశీలనకు పంపడమనే దానివల్ల ఆఫీసులలో ఆలస్యాలు, ఫైళ్ళు అటూ యిటూ తిరగడం హెచ్చుగా జరుగుతున్నదట. ఇకనుంచి ఈ ధోరణిని అరికట్ట దలుస్తున్నారు. ఇవన్నీ వ్యయకర్తనకు సంబంధించిన పరోక్షపు చర్యలుగా వున్నాయి.

ఇక ప్రత్యక్షపు చర్యలలో ఆయా శాఖలు తలపెడుతున్న భవన నిర్మాణ పథకాలను జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు. విదేశ కరెన్సీ అవసరంవున్న భవనాల నిర్మాణం విరమించా లన్నారు. అత్యవసరం కాని ఖర్చులు పూర్తిగా తగ్గించాలని హెచ్చరించారు. ఉదాహరణకు ప్రణాళిక పబ్లిసిటీకి కోటి రూపాయల ఖర్చును ఉద్దేశించారు. దీని విషయం పునః పరిశీలన చేస్తారట.

సెక్రెటేరియట్‌లో నాల్గవ తరగతి ఉద్యోగులను కొత్తగా నియమించరు. ఇప్పుడున్న చప్రాసీలు, ప్యూనులు ఎంతవరకు అవసరమో పరిశీలించి, మిగులుగా వున్నవారిని యితర్త్రా వినియోగించటానికి కావలసిన కొత్త నియామకాలను నిలిపివేశారు. ఆలాగే ఇటువంటి తరగతి ఉద్యోగులను గురించి కూడా పరిశీలనలు జరిపి, మిగులుగా వున్నవారిని కొత్తగా ఏర్పడుతున్న వినియోగిస్తారు.

రష్యన్ డిస్ట్రాయర్లు

సూయజ్ కాల్వలో ప్రయాణం

కయిరో, జూన్ 24—నిన్న పోర్ట్ సయ్యిద్‌కు చేరిన రెండు రష్యన్ డిస్ట్రాయర్‌లు నేటి ఉదయం సూయజ్ కాల్వ గుండా ప్రయాణం చేసి ఎర్రసముద్రం చేరినవి.

గత ఏప్రిల్‌లో సూయజ్ కాల్వ తిరిగి తెరువబడిన తర్వాత దీనిలో ప్రయాణం చేసిన మొదటి రష్యన్ నౌక లివే.

గాంధేయ తత్వ వ్యాఖ్యాత భరతన్ కుమరప్ప నిర్యాణం

మెదడురక్తనాళాలు తెగిపోయి హఠాత్తుగా

న్యూఢిల్లీ, జూన్ 25—

సుప్రసిద్ధ గాంధేయ తత్త్వ వ్యాఖ్యాత డాక్టర్ భరతన్ కుమరప్ప నేడు పుదయం అస్తమించారు. మెదడులోని రక్తనాళాలు తెగిపోవడంవల్ల హఠాత్తుగా ఈ దుర్ఘటన జరిగింది.

మరణ సమయంలో ఈయన వయస్సు 60 సంవత్సరాలు.

యూనియన్ ప్రభుత్వం సమాచార ప్రసార శాఖ తలపెట్టిన గాంధీజీ అశేష రచనల ప్రచురణకు ఈ యన చీఫ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఈ రచనల మొదటి సంపుటం సిద్ధమై ముద్రణ కానున్నది.

డాక్టర్ కుమరప్ప కేరళంలో 1896 న ఒక పేరు మోసిన క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. ఈయన సోదరులలో ఒకరు డాక్టర్ జె. సి. కుమరప్ప కూడా గాంధీజీ శిష్యుడు; గాంధేయార్థిక నిపుణుడు.

డాక్టర్ భరతన్ కుమరప్ప చెన్నపురిలోను, ఇంగ్లండులోను విద్యాభ్యాసం చేశారు. ప్రాచ్య, పాశ్చాత్య తత్త్వశాస్త్రంలో డాక్టర్ డిగ్రీ పుచ్చుకున్నారు. నాగూర్ లోను, చెన్నపురిలోను కొంతకాలం తత్త్వశాస్త్రాచార్యుడుగా వుండిన తర్వాత అఖిల భారత గ్రామ పరిశ్రమల సంఘానికి కార్యదర్శి అయ్యారు. ఈయన నవజీవన్ ట్రస్టువారికోసం గాంధీజీ ఆత్మకథ సంగ్రహాన్ని, మరికొన్ని గాంధీజీ రచనలు ఎడిట్ చేశారు.

ఇజ్రాయల్‌పై సవూదీ అరేబియా ఫిర్యాదు

న్యూయార్క్, జూన్ 24—అకాబా సింధుశాఖ ప్రాంతంలో ఇజ్రాయల్ సరిహద్దులను అతిక్రమించి వ్యవహరించిందని సవూదీ అరేబియా నేడు తిరిగి ఫిర్యాదు చేసింది. ఇటీవల సవూదీ అరేబియా ఇలాంటి ఫిర్యాదులు చేయడం ఇది ఆరవసారి.

భద్రతాసంఘం అధ్యక్షునికి, మిత్రరాజ్యసమితి కార్యదర్శికి కూడా ఈ ఫిర్యాదులు పంపబడినవి.

మద్రాసు, జూన్ 25—ఇండియా ప్రభుత్వం సమాచార బ్రాడ్‌కాస్టింగు శాఖల మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేటి ఉదయం బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన మద్రాసులో నాలుగు రోజులు వుంటారు.

మద్రాసు రాష్ట్రంలో శాసనోల్లంఘనం

ఆగస్టునుంచి ప్రారంభించడానికి సోషలిస్టుపార్టీ నిర్ణయం

మద్రాసు, జూన్ 24—వచ్చే ఆగస్టు ఒకటవ తేదీనుంచి మద్రాసు రాష్ట్రంలో శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించాలని సోషలిస్టు పార్టీ (లోహియా గ్రూప్) నేడు నిర్ణయించింది.

ప్రస్తుత పరిస్థితులకు నిరసనగా ఈ ఉద్యమం తలపెట్టబడింది. ఇట్టి ఉద్యమాన్ని ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లో ఈ పార్టీ నిర్వహిస్తున్నది.

సోషలిస్టు పార్టీ మద్రాసు రాష్ట్ర శాఖ నిన్న, నేడు ఇక్కడ సమావేశమై చర్చలు జరిపిన అనంతరం నేడు తుది నిర్ణయానికి వచ్చింది.

ఈ చర్చలలో పాల్గొన్న డాక్టర్ లోహియా తమ పార్టీ లక్ష్యసాధనకై రాష్ట్రం మొత్తంలో అహింసాయుతంగా ఉద్యమాన్ని ప్రారంభించవలసిన ఆవశ్యకతను వివరించినారని తెలుస్తున్నది.

ప్రాథమిక సంఘాలను ఏర్పాటు చేయాలని, కొత్త సభ్యులను పార్టీలో చేర్చాలని, ఉద్యమానికి అనుకూలంగా ప్రజలవద్ద సంతకాలు సేకరించాలని పార్టీ సభ్యులపై కొన్ని షరతులు పెట్టబడినవి.

ఈ షరతులు అన్నీ నెరవేర్చబడిననాడే ఉద్యమం ప్రారంభించబడగలదు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రబలమైన ప్రతిఘటనోద్యమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తున్నది ఒక్క సోషలిస్టు పార్టీయేనని, తాము ఉద్దేశిస్తున్న ఉద్యమం ఎలాంటి సందర్భంలోను హింసాచర్యలకుగాని, విద్వేషానికిగాని దారితీయరాదని డాక్టర్ లోహియా హెచ్చరించినట్టు కూడా తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీ మద్రాసు శాఖ చెయిర్మన్ శ్రీ యస్. సి. సి. ఆంథోనీపిళ్లై ఉద్యమ నిర్వహణాధికారాన్ని స్వీకరించాలని, ఉద్యమ ప్రారంభానికి పెట్టబడిన షరతులు అన్నీ అమలుజరుపబడిన

(మిగతా 1 వ కాలంలో)

"గోదావరి పడవ ప్రమాదానికి ఏ ఒక వ్యక్తినీ నిందించజాలము"

రామకృష్ణరాజు కమిటీవారి నిర్ణయం

భద్రాచలంవద్ద నదిపై వంతెన నిర్మాణం విషయమై కొన్ని ముఖ్య సూచనలు

హైదరాబాద్, జూన్ 24—

గోదావరి నదిలో గత ఏప్రిల్ 10 వ తేదీన పడవ ప్రమాదం జరిగి, 201 మంది వ్యక్తులు మరణించిన సంఘటన గురించి దర్యాప్తు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయిదుగురు సభ్యులతో నియమించిన విచారణ సంఘంవారు ఆ ప్రమాదానికి ఏ ఒక ఆఫీసరును నిందించజాలమని నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రవైపున జిల్లాబోర్డువారు, హైదరాబాద్ వైపున రెవిన్యూశాఖవారు నది దాటింపు హక్కులను వేలం వేయడానికి అమలులో వున్న విధానం లోపభూయిష్ఠమైనదని, నది దాటించడానికి ఉపయోగించే పడవలను తనిఖీ చేయడానికి నిర్ణీతమైన పద్ధతి అంటూ రెండువైపులా కూడా ఏదీ అమలులో లేదని విచారణ సంఘంవారు పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

పడవవాళ్ళు పనక నది దాటింపు పడవలను ప్రవాహం మధ్యలో ఆపివేసి, ప్రయాణీకులనుంచి హెచ్చు చార్జీలను వసూలు చేయడానికి ప్రయత్నించి వుండకపోతే ప్రమాదాన్ని తప్పించుకోడం సాధ్యమై వుండేదన్న అభిప్రాయాన్ని కమిటీవారు వ్యక్తపరచారు.

ఆనాడున్న పరిస్థితులలో పడవలలోకి పరిమితిని మీరి ఎక్కడాన్ని అరికట్టడానికి శాయశక్తులా ప్రయత్నించిన కారణాన బందోబస్తు డ్యూటీలో వున్న పోలీసుల లోపమేమీ లేదన్న అభిప్రాయాన్ని కమిటీవారు ప్రకటించినట్టు తెలుస్తున్నది.

దాదాపు 300 మంది ప్రయాణీకులు వున్న—భద్రాచలంలోని సుప్రసిద్ధ శ్రీ రామ దేవాలయంలో సీతా కళ్యాణోత్సవం అనంతరం తిరిగి వెడుతున్న యాత్రీకులువున్న రెండు నదిదాటింపు పడవలు—ఒకదానితో మరొకటి కట్టివేయబడి వున్న రెండు పడవలు ఏప్రిల్ 10 వ తేదీన గోదావరి నది మధ్యలో బోల్తాపడగా 201 మంది వ్యక్తులు మరణించారు.

రాష్ట్రంలో ఇదివరకు కనీవినీ ఎరుగని విధంగా జరిగిన ఈ ప్రమాదం కారణాల గురించి విచారణ జరిపి, భవిష్యత్తులో అట్టి ప్రమాదాలు జరుగకుండా చూడడానికి తగు చర్యలను సూచించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంవారు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (ఎం. ఎల్. సి.) గారు చయిర్మన్‌గా ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీలో దిగువ పేర్కొన్నవారు సభ్యులుగా వుని చేశారు: శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి (ఎం. పి.), (హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు), కన్సల్టింగ్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్, పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ పి. కె. కె. నంబియార్, రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ములాహిమ్ హైదర్ గార్లు.

ఈ ప్రమాదం జరిగిన చోటును, హైదరాబాద్‌లోను ఈ కమిటీవారు మొత్తం 75 మంది సాక్షులను విచారించారు. ఆ కమిటీవారు ఈ వారాంతంలో ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించారు.

వంతెన నిర్మాణం

భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన నిర్మించాలని ఆ కమిటీవారు ఒక ముఖ్య సూచన చేసినట్టు తెలుస్తున్నది. భద్రాచలంలోని శ్రీరామదేవాలయంలో ఉత్సవాలు జరిగేటప్పుడు యాత్రికులు విశేషంగా రావడం అటుంచి, పొగాకు ప్రాసెసింగ్‌కు, అమ్మకానికి సౌకర్యాలు వున్న ఆంధ్ర వైపుకు హైదరాబాద్ వైపునుంచి పొగాకు హెచ్చుగా రవాణా చేయబడుతున్నందున ఆ ప్రాంతంలో దినసరి రాకపోకలు పెరిగిన కారణాన వంతెన నిర్మాణం అవసరమని సూచించబడిందట.

ఆ స్థలంవద్ద నది వెడల్పు ఎక్కువగా వున్నందున మామూలు వంతెనను నిర్మించడానికి చాలా ఎక్కువ ఖర్చు కాగలదట. నది ప్రవాహం ఉధృతంగా వున్నప్పుడు మునిగిపోయినా పరవాలేని వంతెనను 75 లక్షల రూపాయల ఖర్చుతోనే నిర్మించవచ్చునట. ఆ వంతెన సంవత్సరంలో కనీసం ఎనిమిది, తొమ్మిది మాసాలపాటు రాకపోకలకు ఉపయోగపడగలదట.

నది దిగువ భాగాన రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించకపోతేనే వంతెన నిర్మాణానికి పూనుకోవాలని కమిటీవారు తెలియజేశారట. ఇప్పటి ప్లానుల ప్రకారం రామపాదసాగర్ ప్రాజెక్టును నిర్మించినప్పుడు వంతెన, దేవాలయంవరకు గల ప్రాంతం మునిగిపోగలవట.

గోదావరి నదీజలాల వినియోగానికి కొత్త ఆలోచనల గురించి పరిశీలన జరుగుతున్నందున రామపాదసాగర్ ప్రాజెక్టు స్కీములో కొన్ని మార్పులు చేయడం జరగగలదని భావింపబడుతున్నది.

నదికి ఎగువ భాగాన ఇచ్చంపల్లి పోచంపాడుల వద్ద రెండు ప్రయోజనకరమైన స్కీములను గురించి రాష్ట్ర ప్రభుత్వంవారు ఇదివరకే సర్వే ప్రారంభించారు. ఈ స్కీములను అమలుపరచడానికి నిర్ణయాలు జరిగితే రామపాదసాగర్ ప్రాజెక్టు స్కీములో కొన్ని మార్పులు జరగవచ్చు.

ఈ నివేదికను ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారు. (పి.టి.ఐ.)

షాదీలాల్ కపూర్‌కు 12 ఏండ్ల కఠినశిక్ష

విదేశీ ఏజంట్లకు దేశరహస్యాలు చేరవేసిన ఢిల్లీ ఉద్యోగి

న్యూఢిల్లీ, జూన్ 25—భారత ప్రభుత్వం విదేశాంగ శాఖ మాజీ వుద్యోగి షాదీలాల్ కపూర్‌కు ఢిల్లీ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ పి. డి. శర్మ అఫిషియల్ సీక్రెట్స్ చట్టాన్ని వుల్లంఘించిన నేరానికి 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించాడు.

యూనియన్ విదేశాంగ కార్యాలయపు కొన్ని ఫైళ్ళలోని రహస్యాలను వెల్లడి చేసిన మరొక నేరానికి అడిషనల్ జడ్జి మరి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కూడ విధించాడు. ఈ రెండు శిక్షలూ ఏకకాలంలోనే అమలుఅవుతాయి.

షాదీలాల్ కపూర్‌తోపాటు ఆతని భార్య శకుంతల కూడా విచారణ చేయబడింది. ఆమెపై సాక్ష్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించబడింది. కాని, ఈ ఆరోపణ అనుమానాస్పదమనే కారణంగా జడ్జి ఈమె నిర్దోషి అని విడుదల చేశాడు.

షాదీలాల్ కపూర్, ఆయన భార్య శకుంతల 1956 సెప్టెంబర్ 8 వ తేదీన అరెస్టు చేయబడ్డారు. పోలీసులు వారి ఇంటిని సోదా చేయగా సగం కాలిన ఫైళ్ళు దొరికాయి.

ఓవర్సీర్స్ కోర్సు

టెక్నికల్ కాలేజీ, ఏలూరు

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు వెళ్ళినవారు ఈ కోర్సు చదువ వచ్చును. తప్పినవారు కూడా చదువవచ్చును. కాంపోజిట్ మాథమెటిక్స్ అవసరములేదు. ఈ కోర్సు ప్యాసయినవారు మాద్వారా వుద్యోగములు పొందవచ్చును. జీతము రు. 90/—నుంచి 230 వరకు పొందవచ్చు. యీ కాలేజీలో చదివిన వారందరు వుద్యోగములో వున్నారు.

(No pass/No Fee.) ప్రాస్పెక్టస్‌కు 0-8-0 మనియార్డరు చేయవలయును.

కాలేజి ప్రారంభము 1-7-57

ప్రిన్సిపాల్.

సవరణ

ఈనెల 22 వ తారీఖు ఆంధ్రప్రభలో బెజవాడ వెంకన్న అండు సన్సు రాజమండ్రీవారి ప్రకటనలో క్రింది సంతకములలో బెజవాడ వీర్రాజు అనుటకు బదులు బెజవాడ వెంకన్న అని పొరబాటున పడినది.

హైదరాబాద్ పిలుపు

పండిట్ చు. శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధిగాంచిన
నవరత్న కల్ప
కనిపెట్టినవారు

హైద్రాబాద్:
ప్రతి నెల 27 వ తేదీ
తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591
యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు; సా॥ 4 నుండి రా॥ 7-30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
సేవించండి:
ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
మీ పురాణ వ్యాధులన్నిటినీ కుదుర్చును.
తిరిగి ఆరోగ్యమును కూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY.
Jullundur City. (India).
N. 28 A

రాష్ట్రానికి ఇనుము, సిమెంటు కోటా

కేంద్రం కేటాయింపు

హైదరాబాద్, జూన్ 24—ఆంధ్ర ప్రదేశ్‌కు జులై నుంచి సెప్టెంబరు వరకు 29,000 టన్నుల సిమెంటును, 5,000 టన్నుల ఉక్కును కోటాగా ఇండియా ప్రభుత్వంవారు కేటాయించారు.

కిందటి మూడు నెలలకు యిచ్చినదానికంటె తక్కువగావున్న ఈ సిమెంటు కోటాను కోటి రూపాయలకంటె తక్కువఖర్చు జరిగే స్కీముల కోసం ఉద్దేశించారు. కోటిరూపాయలకు మించివ ఖరీదుచేసే స్కీములకు కావలసిన సిమెంటును కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖవారు సరాసరిని పొందుతారు.

ఉక్కు కోటాను కిందివిధంగా పంపిణీ చేస్తారు. మామూలు అభివృద్ధి పథకాలకు 1500 టన్నులు; ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్‌కు 700 టన్నులు; వ్యవసాయేతర స్కీములకు 1100 టన్నులు; వ్యవసాయపు స్కీములకు 1000 టన్నులు; చిన్నపరిశ్రమలకు 700.

మద్రాసులో కలరా వ్యాధి

మొత్తం 12 మంది మరణం

మద్రాసు, జూన్ 25— ఉత్తర మద్రాసులోనిపుదుపూనికుప్పం, బౌవర్‌కుప్పం, కాసిపురాల నుంచి కలరా వ్యాధి పీడితులని అనుమానించబడినవారు 88 మంది అంటువ్యాధుల ఆసుపత్రిలో నిన్న చేర్చబడగా, ఇందులో 23 మందికి కలరా తగిలినట్టు నిర్ధారణ అయింది.

గత శనివారంనాడు ఈ ప్రాంతాలలో కలరా వ్యాధి బయలుదేరినప్పటినుంచి మొత్తం 12 మంది మరణించారు. ఇప్పటికి 8,000 మందికి ఇనాక్యులేషన్స్ వేయబడినవి.

నేటి మధ్యాహ్నం 12 గంటలలోపున 10 మంది దాకా కలరా రోగులు అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చబడినారు.

నిన్న శీత జ్వర రోగులు అయిదుగురు కూడా చేర్చబడినారు.

బ్రస్సెల్స్, జూన్ 24—స్వతంత్రరాజ్యాల ట్రేడ్ యూనియన్‌ల సమాఖ్య హంగరీలో విప్లవాన్ని రష్యా అణిచివేయడం గురించి మిత్రరాజ్య సమితి స్పెషల్ కమిటీ సమర్పించిన నివేదికను సమర్థించింది.

నేడు ఈ సమాఖ్య తరఫున జారీచేయబడిన ప్రకటనలో హంగరీలో గత నవంబరులో జరిగిన సంఘటనలను నిస్సంకోచంగా ఈ కమిటీ వెల్లడించినందుకు హర్షం వెలిబుచ్చింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1957 జూన్ 26, బుధవారం

కాంగ్రెస్ పునరుజ్జీవనం

గడచిన ఎన్నికలలో కేరళ రాష్ట్రంలో జరిగింది కమ్యూనిస్టు పార్టీకి విజయం కాదు, కాంగ్రెస్‌కు అపజయమని ఫిన్లెండ్ దేశ పర్యటన సందర్భంలో ఇటీవల ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అక్కడి పత్రికా విలేకరుల గోష్ఠిలో నుడివిన మాటలు అక్షరాలా నిజం.

కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలని కేరళ రాష్ట్ర ప్రజలు ఆశించా రనడం కంటె, అంతకు పూర్వం అధికారం చేపటిన కాంగ్రెస్‌వాదుల లోపాలే కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణను కోల్పోవడానికి కారణ మనడం ఎక్కువ సత్యం.

కమ్యూనిస్టులు అధికారం వహించిన ఒక్క కేరళ రాష్ట్రంలోనే కాక, కాంగ్రెస్ విజయం కాంచిన మిగతా అన్ని రాష్ట్రాలలో కూడా కమ్యూనిస్టులకు లభించిన వోట్లకు కారణం కమ్యూనిజంపై ప్రజలకు గల అభిమానం కాదు; కాంగ్రెస్ పక్షంలోని వ్యక్తులపై లేదా వా రనుసరించిన పద్ధతులపై ప్రజానీకానికి కల్గిన అయిష్టతే.

కాంగ్రెస్ సంస్థలో, దాని కార్యక్రమ నిర్వహణంలో, వివిధ రాష్ట్రాలకు వ్యాప్తమైన దాని శాఖోపశాఖల నిర్మాణంలో పెక్కు లోపాలు పొడకట్టడంచేతనే ఈనెల మొదటి వారంలో ఢిల్లీలో జరిగిన ఏ. ఐ. సి. సి కాంగ్రెస్ సంఘాల పునర్నిర్మాణానికి కొన్ని సంస్కరణలను సూచించింది.

కాంగ్రెస్‌వాదులలో ఆత్మ పరిశీలనను రేకెత్తించడానికి, కాంగ్రెస్ పునరుజ్జీవనావశ్యకతను దేశం గుర్తించడానికి పై సమావేశంలో పండిట్ నెహ్రూ చేసిన భావుకమైన ప్రసంగాన్ని మించింది లేదు.

సంకుచిత రాష్ట్ర, కుల, మతాభిమానాలకు కాంగ్రెస్‌వారు దాసులు కారాదని నెహ్రూ హెచ్చరించారు. పేరుకు కాంగ్రెస్ వాదులుగా కోట్ల సంఖ్యలో కాంగ్రెస్ సభ్యులుండడం కంటె చిత్తశుద్ధి గలవారు కొద్దిమంది ఉన్నా సంస్థకు శ్రేయస్కరమని సూచించారు. అనైక్యతను, క్రమశిక్షణా రాహిత్యాన్ని తొలగజేసుకుని కాంగ్రెస్ కార్యకర్తలు జనసామాన్యంతో సన్నిహిత సంబంధాన్ని పునరుద్ధరించాలని ఆయన ఉద్బోధించారు.

కాంగ్రెస్ అంగ నిర్మాణానికి సంబంధించిన లోపాలను సవరించడం, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సభ్యులందరు క్రమశిక్షణకు లోబడివుండేటుచూడడం వాంఛనీయమే. కాని, అంతకంటె ప్రధానంగా, నిన్న కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీర్మానించినట్టు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో కార్మిక జనసంక్షేమానికి పాటుబడడమేమి, యువకులలో, కిసాన్‌లతో సాన్నిహిత్యం సాధించి, వారి ఉద్యమాలను ప్రోత్సహించడమేమి, మొత్తం మీద సృజనాత్మకమైన కార్యక్రమాల ద్వారా ప్రజాదరణను చూరగొనడమేమి చాలా అవసరం.

అయితే, ఇట్టి సర్వతోముఖ కార్య విధానాన్ని అమలు జరపడానికి, దేశ స్వాతంత్ర్యం వలె కాంగ్రెసువారి నుత్తేజపరచగల ఉత్తమ లక్ష్యం ఇప్పుడేదని నిరుత్సాహం చెందనక్కరలేదు. 40 కోట్ల సోదర దేశీయులకు సమృద్ధిగా అన్నవస్త్రాలను కల్పించడం కంటె, దేశ సంపదను పెంపొందించి వారి ఆర్థిక స్థితిని బాగుపరచడం కంటె, న్యూనతాధిక్యతలు లేని, జాతి, మత, వర్గ విభేదం కానని సమతా సిద్ధాంతంపై నవ సమాజాన్ని మన సొంత చేతులతో నిర్మించడం కంటె, దానిని సాధించుట కనువైన పంచవర్ష ప్రణాళికల నిర్వహణకు సాయపడడం కంటె మహత్తర లక్ష్యమేది?

ప్రస్తుత పరిస్థితులలో ఇట్టి కార్యభారాన్ని వహించడానికి కాంగ్రెస్ సంస్థ సమర్థమేనా అని శంకించవలసిన అవసరం లేదు. ఒక్క రాష్ట్రం మినహాగా ఇండియా మొత్తంలో ఎన్నికలలో గెలుపొంది, వెనుకటి కంటెకూడా కేంద్రంలో ఎక్కువ బలం సంపాదించి, పది సంవత్సరాలుగా పరిపాలనను కొనసాగిస్తున్న కాంగ్రెసు సంస్థ నిర్దాక్షిణ్యమైన ఆత్మ పరిశోధనకు పూనుకొనడమే దాని చైతన్యానికి, జవసత్వాలకు నిదర్శనం.

రాష్ట్రంలో ఎరువుల సప్లయి సమస్యలు

సొసైటీలను ఎదుర్కొంటున్న చిక్కుల పరిశీలన

హైదరాబాద్, జూన్ 24—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో రసాయనిక ఎరువుల పంపిణీలో సహకార సంఘాలు ఎదుర్కొంటున్న చిక్కులను శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

ఆంధ్రలో ఎరువుల పంపిణీ సహకార సంఘాల ద్వారా జరుగుతున్నది. వెంటనే నగదు చెల్లించి ఈ ఎరువులను అవి కొనవలసి వుంది. ఇందుకుగాను రిజర్వు బ్యాంకి వారు 130 లక్షల రూపాయలను ఆంధ్రరాష్ట్ర కో—ఆపరేటివ్ బ్యాంకికి అప్పుగా యిస్తున్నది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ కూడా వుంది.

1956 డిశంబరునాటికి 83,724 టన్నుల కిమ్మతు చేసే అమ్మోనియం సల్ఫేటును పంపిణీ చేశారు. 1957-58 లో 1,10,000 టన్నులు పంపిణీ చేయవలసి వుంది.

ఈ విషయాలను గురించి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిచ్చట మాట్లాడుతూ ఆగస్టు లేదా సెప్టెంబర్ వరకు ఎరువుల వినియోగానికి వ్యవధి కలదని, అంతవరకు ఎరువులకు పెట్టిన పెట్టుబడి అలా వుండిపోతుందని, ఈ దృష్ట్యానే 200 లక్షల రూపాయల వరకు స్టేట్ బ్యాంకి నుంచి రాష్ట్ర కో—ఆపరేటివ్ బ్యాంకి అప్పు తీసుకొనడానికి తగిన గ్యారెంటీని యివ్వవలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

దిగుమతి చేస్తున్న ఎరువులలో కొరతలవల్ల సహకార సంఘాలు పెద్దగా నష్టపోవలసి వస్తున్నదని, ఎరువుల ప్యాకింగ్ సరిగా జరగనందున, రైల్వేల పూచీమీద రవాణా ఏర్పాట్లు జరగాలని కూడా ప్రభుత్వానికి సూచన జరిగిందన్నారు. సరిగా తూకంవేసిన, ప్యాక్ చేసిన ఎరువుల బస్తాలను మాత్రమే సప్లయి చేసేటట్టు చూడవలసిందిగా ప్రాంతీయ అహార శాఖాధికారికి ఆదేశాలు పంపాలని కూడా కేంద్రాన్ని కోరమని ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారట.

ప్రయివేటు ఏజెన్సీలకు అమ్మోనియం సల్ఫేటు, అందులోను సింద్రీ ఎరువులు 'మిక్సర్ల' పేరుతో సప్లయి జరుగు తున్నందున, సహకార సంఘాల అమ్మకాలతో అవి పోటీపడుతున్నవని కూడా ఫిర్యాదు చేస్తూ, ఇకముందు యిలా జరగకుండా చూడాలని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినారట.

గ్రామోద్యోగులకు ప్రభుత్వం హెచ్చరిక

విధులను ఉపేక్షిస్తే క్రమశిక్షణ చర్య తప్పదని

హైదరాబాద్, జూన్ 25—గ్రామోద్యోగులు క్రమశిక్షణకు భంగకరంగా ప్రవర్తించినా, విధులను వుపేక్షించినా సహించబోమని హెచ్చరిస్తూ నేడు ప్రభుత్వం ప్రకటన చేసింది. ఏ గ్రామోద్యోగి అయినా ఇకమీద జమాబందీలో పాల్గొనకపోతే వెంటనే అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయని కూడ ప్రభుత్వం ఈ ప్రకటనలో స్పష్టపరచింది.

ప్రకటన వివరా లివి:

"ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం ప్రతినిధుల అభ్యర్థనపై గ్రామోద్యోగులు తమ లెక్కలను సిద్ధపరచడానికి తగినంత వ్యవధి ఇవ్వడంకోసం ఇప్పటి వరకీ మించకుండా జమాబందీని వాయిదా వేయవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేసింది. గ్రామోద్యోగుల సంఘం సూచనలు ఆధారంగా గ్రామాల లెక్కలు వ్రాయడం విషయంలోను వుత్తరువులు చేయబడ్డాయి.

"పెక్కు తాలూకాలలో జమాబందీ వాయిదా వేయబడినప్పటికీ, కొందరు గ్రామోద్యోగులు రాజీనామా యిస్తామని, జమాబందీకి హాజరుకాబోమని బెదరిస్తున్నారు. గ్రామోద్యోగుల సంఘాలు సూచించిన చిక్కులను పరిశీలించడానికై తేనేమి, వారి పరిస్థితిని చక్కబరచడానికై తేనేమి ప్రభుత్వం సంసిద్ధత ప్రకటించినప్పటికీ, గ్రామోద్యోగులు క్రమశిక్షణకు భంగకరంగా ప్రవర్తించినా, తమ విధులను వుపేక్షించినా సహించబోమని ప్రభుత్వం స్పష్టీకరిస్తున్నది.

"కాగా, ఏ గ్రామోద్యోగి అయినా రాజీనామా యిస్తే, వెంటనే వాటిని అమోదించడానికి, ఇకముందు జమాబందీలో పాల్గొనకపోతే వెంటనే క్రమశిక్షణ చర్యగా ఉద్యోగంనుంచి తొలగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది."

కామన్‌వెల్త్ ప్రధానులసభలో కాశ్మీర్, సింధు జలాల సమస్యలను చర్చకు ప్రతిపాదించక పోయినా, వాటిని గురించి ప్రయివేటుగా ప్రధానులతో చర్చించగలనని పాక్ ప్రధాన మంత్రి సుహ్రావర్దీ సూచించారు—వార్త

రేడియో నాటక రచనలో కొత్త తెన్నుల ఆవశ్యకత

బెంగుళూరులో దాక్షిణాత్య భాషల నాటక కర్తల గోష్ఠిలో మంత్రి డాక్టర్ కేస్కర్ సూచన

సంగీత నాటకం విశేషంగా ప్రజాదరణ పొందుతున్నది గనుక దాని అభివృద్ధి అవసరమని అభ్యర్థన

బెంగళూరు, జూన్ 24—యూనియన్ సమాచార ప్రసార శాఖా మంత్రి డాక్టర్ కేస్కర్ నేడిక్కడ దక్షిణ భారత భాషల రేడియో నాటక రచయితల గోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతూ, రేడియో నాటకాలు ప్రజాదరణ పొందడానికి వీలుగా వాటి రచనా విధానం అభివృద్ధి కావలసిన అవసరం వుందని అన్నారు.

"సంగీత రూపకం రేడియో కార్యక్రమం అంతటిలోను విశేష ప్రజాదరణ పొందే విషయమని ప్రపంచంలోని అన్ని రేడియోల అనుభవాన్ని బట్టి తెలుస్తున్నది. దీనిని చక్కగా, సుస్పష్టంగా నిర్వహించవలసిన అవసరం వుంది" అని ఆయన అన్నారు.

రేడియో నాటకాలకు చాల అవకాశం వుందని ఆయన అంటూ, ఈ విద్వద్గోష్ఠి భావప్రేరకంగా వుండగలదని, రచయితలు రేడియో నాటకాల రచనను ప్రోత్సహించేదిగాను వుండగలదని ఆశిస్తున్నానని అన్నారు.

రేడియో నాటక రచయితలు చర్చలు జరిపి, పరస్పరం అభిప్రాయాలు తెలుసుకుని, రేడియో నాటకలు, ఇతర రూపకాలు రచనా విధానంలో నూతనత్వం సంతరించడానికి, ఇతరులకు నూతన భావాలిచ్చి, ఇతరుల నూతన భావాలు తాము తీసుకొనడానికి అవకాశం కలిగించాలనే దృష్టితో ఆల్ ఇండియా రేడియో ఈ విద్వద్గోష్ఠిని ఏర్పాటు చేసిందని, ఈలాటి సాహిత్య చర్చ మన దేశంలో తరచు జరుగదు గనుక ఈ ఏర్పాటు అవసరమైందని అన్నారు.

మూడు నాలుగు సంవత్సరాలనుంచి ఆల్ ఇండియా రేడియో ఉత్పత్తి శాఖను నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు.

దేశవిభజన తర్వాత ఆల్ ఇండియా రేడియో కొత్త స్టేషనులను సరికొత్తగా నెలకొల్పడంలో ఎదుర్కొన్న సమస్యలను ఆయన సమీక్షిస్తూ, ఆ పనిలోనే చాలవరకు తమ కాలం వ్యయమైపోయేదని, రేడియో సంస్థకు వెన్నెముక వంటి ప్రోగ్రాం స్టేషనులను నెలకొల్పడానికే ఎంతోకాలం పట్టిందని, దీనికి కారణం బుద్ధిపూర్వకమైన ఉపేక్షకాక, తీరిక లేకపోవడమేనని అన్నారు. ఆల్ ఇండియా రేడియో చేసిన ఉత్తమ కృషికి తన్నుతానే అభినందించుకోవలసి వుంటుందని, ఇప్పుడు మనకు 26 స్టేషను లున్నాయని, ఇదివరకే వున్న ముఖ్యమైన స్టేషనులు చాలా పెరిగాయని, ట్రాన్సుమీటర్ స్టేషనులు కూడా మూడు రెట్లు, నాలుగు రెట్లు ఆయాయని అన్నారు. కనుక ఆల్ ఇండియా రేడియో న్యాయమైన గర్వంతో తను సాధించిన అభ్యుదయానికి తన్ను తాను అభినందించు కోవచ్చునని అన్నారు.

ఆల్ ఇండియా రేడియో భాషల అభివృద్ధికి కూడ ఒక సాధనంగా వినియోగపడుతున్నదని అన్నారు. కాశ్మీరునుంచి మలయాళంవరకు, అస్సాంనుంచి గుజరాతీ వరకు రేడియోలు విన బడుతున్నాయని అన్నారు.

ఈ సందర్భంలోనే ఆయన రేడియో కార్యక్రమాలకు సంబంధించిన వివిధశాఖలకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించడానికి సంబంధించిన సమస్యలను గురించి ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాలనుంచి ప్రజా పరిపాలనా శాఖ సిబ్బందిలోకి రావడంవల్ల వారికి వివిధ విషయాలను తయారుచేసే కార్యక్రమం కూడా అప్పగించి వారికి మరింత బరువు మోపడం కష్టమైందనీ, ఉదాహరణకు కన్నడ శాఖ కారులు జలంధర్‌కో లక్నోకో వచ్చినప్పుడు, అక్కడివారు కన్నడ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇతర నిపుణుల సహాయం తీసుకోవలసి వుంటుందని, ఈ చిక్కును తొలగించుకొనడానికి కార్యక్రమం తయారు చేయడానికి ఇతరులను నియమించుకోవలసి వచ్చిందని అన్నారు. అలాటివారు ఈ పనిలో అభివృద్ధి సాధించడానికి కొంత కాలంపట్టడం అవసరమనడం నిస్సందేహమైనా, పనికొనసాగిపోతున్నదని ప్రముఖరచయితలు నాటక కర్తలు తమ సిబ్బందిలో వున్నారని ఆల్ ఇండియా రేడియో న్యాయంగా గర్వించ వచ్చునని అన్నారు.

ఈ విద్వద్గోష్ఠి పుద్దేశాలను డాక్టర్ కేస్కర్ వివరిస్తూ, ఆయన ఇలా అన్నారు. రేడియో కార్యక్రమం తయారు పనిని సుసంఘటితం చేయడం, నాటక కర్తలను, రచయితలను రేడియో నాటక రూపక రచనకు సంబంధించిన వివిధాంశాలను చర్చించడం ఈ గోష్ఠి వుద్దేశం. రంగస్థలంలోని నాటక ప్రదర్శనానికి, రేడియో నాటక ప్రదర్శనానికి భేదం వుంది. రంగస్థల నాటకం చక్షుశ్శ్రోత్రాలకు సంబంధించిందైతే, రేడియో నాటకం శ్రోత్ర మాత్ర గోచరం. మనకేమీ కనిపించదు. కనుక పాత్రలు శ్రోతను ప్రత్యక్షంగా చూస్తున్నవిధంగా రేడియో నాటకం రూపొందవలసివుంటుంది. ఇది చాల కష్టమైన పని. రేడియో నాటక రచనావిధానం కొంత భేదిస్తుంది. మామూలు నాటకాన్ని రేడియోకు అనుగుణంగా సవరించడమున్నమాట. ఈ విషయాన్నే ఈ విద్వద్గోష్ఠి ప్రధానంగా చర్చించనున్నది.

బహుభాషా విద్వద్గోష్ఠి

"దక్షిణాని పోయిన కొద్దీ నాటకాలు పెద్దవిగా వుంటాయని నాకు తెలిసింది. రాత్రంతా నాటకం జరిగితేనేగాని తమిళనాడులో ప్రజలు సంతృప్తిపడరని నాతో కొందరన్నారు. రేడియో అంత పెద్దనాటకాలను ప్రసారం చేయజాలదు. రేడియో దళంలో వున్న సమయం చాల కొద్ది. శ్రోతలకు రకరకాల కార్యక్రమం వినిపించవలసి వుంటుంది. నిజానికి మేము 10, 15 నిమిషాలు వచ్చే రూపకాలను కూడా ప్రోత్సహిస్తున్నాము. రేడియో కార్యక్రమాలన్నిటిలోకి సంగీత రూపకం హెచ్చుగా ప్రచారం పొందుతున్నదనేది ప్రపంచమంతటా రేడియో నిర్వాహకుల అనుభవం. కనుక ఈ విషయమై విద్వద్గోష్ఠి ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది. ఈ రచన సాధ్యమైనంత సంపూర్ణంగాఅభివృద్ధి కావడం అవసరం. ఇదే ఈ విద్వద్గోష్ఠి ప్రధానోద్దేశం.

"దక్షిణ భారతంలోను ఇలాటి గోష్ఠులు పెడితే అక్కడి మూడు నాలుగు ప్రధాన భాషల నాటక కర్తలు సమావేశమై నాటక రచనకు సంబంధించిన సమస్యలు చర్చించడానికి అవకాశం కలుగుతుందని ఢిల్లీలో జరిగిన గోష్ఠిలో అభిప్రాయం కలిగింది. బహు భాషా విద్వద్గోష్ఠి ఏర్పాటు చేయడానికి కారణం నాటక రూపకమో ఒక భాషలో కంటే మరొక భాషలో అభివృద్ధి చెందింది గనుక. కొన్ని భాషలలో నాటకాలు, మరి కొన్నిటిలో సంగీతం, ఇంకా కొన్నిటిలో కవిత్వం అభివృద్ధి చెందింది. ఈ గోష్ఠిలో వివిధభాషా రచయితల అనుభవాలను గుదిగుచ్చి పరస్పరం అభిప్రాయ వినిమయం చేసుకోవచ్చు."

ఈస్టరన్ న్యూస్‌పేపర్స్ సొసైటీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25—ఇండియన్, ఈస్టరన్ న్యూస్‌పేపర్స్ సొసైటీ కార్యవర్గ అత్యవసర సమావేశం జూన్ 28 వ తేదీ శుక్రవారంనాడు న్యూఢిల్లీలోని సొసైటీ కార్యాలయంలో జరుగగలదని నేడు ప్రకటించబడింది.

హిందీ రక్షా సమితి ఉద్యమాన్ని ఉపసంహరించుకోదట

అంబాలా, జూన్ 23—పంజాబ్ హిందీ రక్షా సమితి కార్యవర్గం నేడు సమావేశమై భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రక్షా సమితి అధ్యక్షుడు స్వామి ఆత్మానంద సరస్వతికి వ్రాసిన లేఖలో వివాదానికి సంబంధించిన ప్రధానాంశాలు అమోదింపబడలేదు గనుక హిందీ రక్షోద్యమాన్ని ఉపసంహరించవలసిన అవసరం లేదని తీర్మానించింది.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. స్వామి ఆత్మానంద అధ్యక్షత వహించారు.

కాశ్మీర్ మంత్రివర్గం ఉత్తరువు

హైకోర్టుచే రద్దు

శ్రీనగర్, జూన్ 23—ప్రభుత్వ పరిపాలన నిర్వహణలోనేమి, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యానేమి కులాలను పరిగణించడం ఇండియా రాజ్యాంగానికి, కాశ్మీర్ రాజ్యాంగానికి కూడ విరుద్ధమని జమ్మూ, కాశ్మీర్ హైకోర్టు జడ్జి జస్టిస్ జైలాల్ కిలామ్ గత శుక్రవారంనాడు రిట్ పిటిషన్‌ను అమోదిస్తూ తీర్పు చెప్పారు.

కాశ్మీర్ ఆడిట్, అక్కౌంట్స్ డిపార్టుమెంట్ చెందిన 12 మంది ఉద్యోగులు నవంబరు 8 వ తేదీన కాశ్మీర్ మంత్రివర్గం జారీచేసిన ఉత్తరువు, ఆ ఉత్తరువు ఆధారంగా 12 మందిని ఆడిట్ ఎక్కౌంట్స్ డిపార్టుమెంట్‌లో సూపరింటెండెంట్స్‌గా మంది జూనియర్ ఉద్యోగులను ఎక్కౌంటెంట్ జనరల్ నియమించడం చెల్లనేరదని రిట్ పిటిషన్ పెట్టుకున్నారు. ఇలా నియమించబడినవారు 12 మందికి ఆ ఉద్యోగాలకు కావలసిన కనీసపు అర్హతలు లేవని, తమకు ఆ అర్హతలు వున్నప్పటికీ, తమ యోగ్యతలను గమనించకుండా, కేవలం మత దృక్పథంతో తమను నెటి వేసి, ఆ పన్నెండుమంది ప్రతివాదులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఈ పిటిషన్‌లో వాదులు పేర్కొన్నారు.

ఈ పిటిషన్‌ను అంగీకరిస్తూ ఈ పన్నెండు సూపరింటెండెంట్ పదవులకు వాదులు 12 మంది నియమించబడాలని సూచిస్తూ జస్టిస్ కిలామ్ ఇలా పేర్కొన్నారు:

"నిజంగా మంత్రివర్గం వెనుకబడిన తరగతులవారి పట్ల ఆందోళన వ్యక్తపరచి, ఆ తరగతులకు చెందిన వారి నిమిత్తమై కొన్ని పదవులను కేటాయించి వున్నట్లయితే, మంత్రివర్గం చేసిన పని ఎన్నటికీ ఎంచడానికి వీలై వుండేదికాదు. కాని మంత్రివర్గం ఉత్తరువు అలా లేదు. పైగా కులాల మధ్య వ్యత్యాసం చూపించరాదని తాను భావిస్తున్నట్టు కూడా మంత్రివర్గం పేర్కొన్నది."

మంత్రివర్గం ఉత్తరువు, అది ప్రాతిపదికగా ఎక్కౌంటెండెంట్ జనరల్ తీసుకున్న చర్య కూడా రాజ్యాంగంలోని 16 వ సూత్రానికి పూర్తిగా విరుద్ధమైనవని వివరిస్తూ, ఒక కులానికి చెందినవాడైనంతమాత్రంచేత ఎంత యోగ్యతలు కలిగివున్న వ్యక్తినైనా, ఆ కులానికి ఇప్పటికే ఎక్కువ ప్రాతినిధ్యం కలదన్న సాకుతో త్రోసివేయడం సబబుకాదని, ఇది పూర్తిగా విచక్షణ చూపడమే కాగలదని కూడా తీర్పులో జస్టిస్ కిలామ్ పేర్కొన్నారు.

తిరుత్తణి తాలూకా విభజన జరిగితే....

ప్రతిఘటిస్తామని తమిళ అరసుకజగం నాయకుని ప్రకటన

మద్రాసు, జూన్ 23—మద్రాసు—ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు వివాదాలపై పటాస్కర్ నివేదిక త్వరలో ప్రకటింప బడగలదన్న ఆశాభావాన్ని తమిళ అరసు కజగం నాయకుడు, ఉత్తర సరిహద్దు రక్షణ సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఎం. పి. శివజ్ఞాన గ్రామణి నేడిక్కడ వ్యక్తపరచారు.

1951 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొని నివేదిక సమర్పించబడితే తమిళులు దానిని హర్షించగలరని, శ్రీ పటాస్కర్ నిర్ణయాలు పార్టీలన్నీ కట్టుపడివుండే అవార్డుగా వుండజాలవని, మైసూరుకు సంబంధించిన వివాదాన్ని తన పరిశీలనాంశాలలో ఒకటిగాచేర్చే అధికారం శ్రీ పటాస్కర్‌కు లేదని, అది మూడు రాష్ట్రాల మధ్య వున్న వివాదమని శ్రీ శివజ్ఞాన గ్రామణి అన్నారు.

తిరుపతికి దక్షిణానగల తాలూకాల గురించి ప్రస్తావిస్తూ, చారిత్రక, సాంస్కృతిక కారణాలను ప్రధాన ప్రాతిపదికగా తీసుకొని ఈ విషయంలో పరిష్కారాన్ని సూచిస్తే తిరుపతికి దక్షిణానగల తాలూకాలన్నీ తమిళనాడులో చేర్చబడగలవని ఆయన చెప్పారు. చిత్తూరు తాలూకాలోని చిత్తూరు ఫిర్కా, కులపాడి ఫిర్కా, పుత్తూరు, నగరి ఫిర్కాలలోని కొన్ని గ్రామాలు కూడా మద్రాసుకు రావలసివున్నవి.

తిరుత్తణి తాలూకాను ఏమాత్రమైనా విభజించాలని సూచింపబడితే, తాను నివేదికను పూర్తిగా ప్రతిఘటించి, తమిళులకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగించగలనని ఆయన అన్నారు.

రాజధానిలోని విద్యాసంస్థలు

జులై 2 వ తేదీవరకు మూసి వుంచాలని ఉత్తరువు

హైదరాబాద్, జూన్ 24— హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో శీతజ్వరం ఇంకా వ్యాపించి వున్నందున ఈ రెండు నగరాలలోని విద్యాసంస్థలు అన్నింటినీ జులై 2 వ తేదీ దాకా మూసివుంచాలని, జులై 3వ తేదీ నుంచి వాటిని తెరువవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

నేడు హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలోని ఆసుపత్రులలో శీతజ్వర రోగులు 150 మందికి పైగా చేర్చబడినారు. ప్రయివేట్ డాక్టర్లు 235 మందికి చికిత్స చేశారు. సంచార వైద్యబృందాలు మరొక 223 మందికి చికిత్స చేసినవి.

సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న చౌక మందుందుకాణాలో శీతజ్వరం రోగులకు ఉచితంగా మందులు పంచిపెట్టడానికి కార్పొరేషన్ ఏర్పాటులు చేసింది.

బందరు, గుడివాడ పట్టణాలలోని విద్యాలయాలు

బందరు, జూన్ 24—ఇన్‌ఫ్లూయెంజా కారణంగా బందరు, గుడివాడ పట్టణాలలోని విద్యాసంస్థలు అన్నీ జులై 5 వ తేదీవరకు మూసివుంచబడగలవు.

బందరులో శీతజ్వర పీడితుల సంఖ్య పెరిగినట్టు తెలుస్తున్నది. అయితే, ఈ జ్వరం అంత ప్రమాదకరమైనదికాదు కనుక ప్రజలు భయాందోళనలు చెందవలసిన అవసరంలేదని స్థానికాధికారులు ప్రకటించారు.

కర్నూలు మునిసిపాలిటీ నిర్ణయం

కర్నూలు, జూన్ 24—అంటువ్యాధుల నిరోధానికి, శీతజ్వర వ్యాప్తి నిరోధానికి ఉపకరించగలదులకై మూడువేల రూపాయలు ఖరీదుచేయగల మందులను ప్రజలకు పంచి పెట్టడానికి కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ నేడు తీర్మానించింది. శీతజ్వర వ్యాప్తి నిరోధానికి తీసుకొనదగు చర్యలను గురించి ప్రజలకు తెలియజేయడానికై కరపత్రాలను పంచిపెట్టాలని కూడా మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

మైసూరులో మరొక ముగ్గురి మృతి

బెంగుళూరు, జూన్ 24—శీతజ్వరంవల్ల మైసూరు రాష్ట్రంలో నేడు మరొక ముగ్గురు మరణించారు. ఇందులో ఒకరు మైసూరు పట్టణంలోను, మరొక ఇద్దరు హరిహర్ పట్టణంలోను మరణించారు. వీరితో ఈ రాష్ట్రంలో శీతజ్వరంవల్ల మరణించిన వారి సంఖ్య ఏడువరకు పెరిగింది.

బెంగుళూరులో తిరిగి శీతజ్వరం తగిలినవారి సంఖ్య పెరిగింది. నిన్న 1527 మందికి మాత్రమే ఈ వ్యాధి సోకితే నేడు 1814 మందికి సోకింది. నేటితో బెంగుళూరులో ఈ వ్యాధి సోకినవారిసంఖ్య 21,498 వరకు పెరిగింది.

మైసూరురాష్ట్రంలో ఈ అంటువ్యాధి బయలుదేరి నప్పటినుంచి మొత్తం 36,900 మందికి ఈ వ్యాధిసోకింది.

బెంగుళూరు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బోపుబోర్‌కుకూడా నేడు ఈ జ్వరం తగిలింది.

అన్ని జిల్లాలలోకంటే కోలారులో ఈ వ్యాధి బాగా ప్రబలంగావుంది. కోలారు బంగారు గనుల ప్రాంతం ఒక్కదానిలోనే 4985 మందికి ఈ వ్యాధి సోకింది. జిల్లా మొత్తంలో 8,387 మంది ఈ వ్యాధికి గురి అయినారు.

కోలారు పట్టణంలో ఈ జ్వరం తగిలి ఇద్దరు మరణించారు. ఈ పట్టణంలో వ్యాధి ప్రబలుతున్నట్టుగా వార్తలు వస్తున్నవి. జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా వ్యాధి ప్రబలతరంగా వున్నట్టే తెలుస్తున్నది. కోలారులో విద్యాసంస్థలు మూసివేయబడలేదు. కాని, విద్యార్థులు చాలామంది విద్యాలయాలకు రావడంలేదు.

న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, జూన్ 24— ఢిల్లీ నగరంలో శీతజ్వరం ప్రారంభమై నిన్నటికి మూడు వారాలు పూర్తి అయి నాలుగవవారం కూడా ప్రారంభమైంది. గత రాత్రి మరొకరు ఈ వ్యాధివల్ల మరణించారు. దీనితో ఈ వ్యాధివల్ల ఢిల్లీలో మరణించిన వారి సంఖ్య పదివరకు పెరిగింది.

ఢిల్లీలోను, దాని పరిసర ప్రాంతాలలోను ఆదివారంనాడు 806 మందికి కొత్తగా ఈ వ్యాధి సోకింది. 141 మంది రోగులు ఆసుపత్రులలో చేరారు. వ్యాధి తగ్గినందున 127 మంది ఆసుపత్రులనుంచి విడుదల చేయబడినారు. ఈ అంటువ్యాధి మొత్తం 72,166 మందికి సోకింది.

నగరంలోని షార్ట్‌హేండ్, టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్సును నేటినుంచి తిరిగి ప్రారంభించడానికి ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ అనుమతి నిచ్చారు.

అయితే విద్యాసంస్థలు అన్నీ ఇంకా మూసి వేయబడే వున్నది.

అలహాబాద్, లక్నో, ఆగ్రా, జైపూర్‌లలో కూడా శీతజ్వరం ప్రబలంగానే వున్నట్లు వార్తలు చేరినవి.

చెన్నపురిలోని విద్యాసంస్థలు

మద్రాసు, జూన్ 24— మద్రాసులో శీతజ్వరం వల్ల జూన్ నెలలో వేసంగి సెలవుల అనంతరం తెరువవలసిన విద్యాసంస్థ లన్నింటినీ, జులై ఒకటవ తేదీన తెరువవలసిందని లోగడ మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన కారణంగా విద్యాసంస్థలు జూన్ నెలకు విద్యార్థులవద్ద తీసుకొనవలసిన జీతాలు, తర్వాత వసూలు చేయవలెనా లేదా అన్నసమస్య ఉత్పన్నమైంది.

ఇందుమీద మద్రాసు ప్రభుత్వం నేడొక ప్రకటనచేస్తూ, విద్యాసంస్థలు అన్ని జూన్ నెలకుకూడా విద్యార్థులవద్ద జీతాలు వసూలు చేయవచ్చునని, అయితే జూన్ నెల జీతాన్ని ఒక్క సారిగాగాని, లేదా మొదటి ఆరు నెలలమీద పంచిగాని వసూలు చేయవచ్చునని ప్రభుత్వం వివరించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఇష్టమైతే జూన్ నెల జీతాన్ని జులైలోనే చెల్లించవచ్చునని కూడా రాష్ట్రప్రభుత్వం వివరించింది.

పాతపట్నంలో ఫ్లూ

పాతపట్నం, జూన్ 23— శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ఫ్లూ వ్యాధి చాల ఎక్కువగా వున్నది. ప్రతి యింటిలోను ఇద్దరు, ముగ్గురు ఫ్లూ వ్యాధితో బాధపడుతున్నారు.

పంచాయతీ బోర్డు సభ్యులు డాక్టర్ బోడ దేశయ్యగారు, స్థానిక అధికారులు వ్యాధి నిర్మూలనకై చర్యలు తీసుకుంటున్నారు.

పశ్చిమతీరానికి తుపాను ప్రమాదం

బొంబాయి, జూన్ 25—బొంబాయినుంచి ఉత్తర బెంగుళూరు వరకు గల పశ్చిమతీర ప్రాంతంలో తుపాను ప్రమాదాన్ని సూచించే సిగ్నల్స్ నేడు కట్టబడినవి.

ఉత్తర కొంకణం తీరానికి ఎదురుగా తూర్పు అరేబియా సముద్రంలో వాయుగుండం వెరావల్‌కు 120 మైళ్ల దూరంలోనికి వచ్చిందని, ఇది వాయవ్యదిశగా పోవచ్చునని కొలాబా అబ్జర్వేటరి నేడు ప్రకటించింది. దీని ప్రభావంకింద గుజరాత్, దక్షిణ సౌరాష్ట్రాలలో నేడు వర్షం బాగాగురుస్తున్నవి.

జమ్మూ, జూన్ 24—శ్రీనగర్‌లో డిటెన్షన్‌లో వుండగా మరణించిన జనసంఘ నాయకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ నాలుగవ వర్ధంత్యుత్సవాన్ని ప్రజాపరిషత్ వారు జరిపారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో జనసంఘ నాయకునికి పెక్కుమంది వక్తలు జోహార్లు అర్పిస్తూ ఇండియా, కాశ్మీరుల మధ్య మైత్రిని పెంపొందించడానికి డాక్టర్ ముఖర్జీ తన జీవితాన్ని త్యాగం చేశాడని చెప్పారు.

(1 వ పేజీ తరువాయి)

అధికార వర్గాలు తెల్పుతున్నాయి. ఈ ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళికలోనే చేర్చబడేట్టు చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది.

ఈ స్కీము ప్రకారం హైదరాబాద్ — నాగపూరు రోడ్డుమీద హైదరాబాద్‌కు ఉత్తరాన సుమారు 130 మైళ్ళలో గోదావరిపై ఆనకట్ట నిర్మించబడగలదు. ఈ ఆనకట్ట పొడవు 39,800 అడుగులు వుండగలదు. పునాది మట్టానికి పైన దానిఎత్తు 135 అడుగులు వుండగలదు. ఈస్కీము అమలు పరచబడినప్పుడు నిజామాబాద్, కరీంనగర్, వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో దాదాపు 16 లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగలదు. ఈ స్కీము ప్రకారం త్రవ్వబడగల కాల్వ పొడవు 233 మైళ్ళు వుండగలదు. దాని పారుదల శక్తి 13,300 క్యూసెక్కుల వరకు వుండగలదు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు 60 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు సంతృప్తికరంగా జరిగిన పక్షంలో 1957-58లో ఆ ప్రాజెక్టుకు హెచ్చు సొమ్మును కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు చేసిన విజ్ఞప్తిని కేంద్రం ఆమోదించగలదని శ్రీ హాఫీ నేడిక్కడ తెలిపారు.

ఢిల్లీనుంచి నేడిక్కడికి వచ్చిన శ్రీ హాఫీ రేపు నాగార్జున సాగర్ ఆనకట్ట స్థలంవద్దకు వెళ్లి ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఇంతవరకు సాధించబడిన అభివృద్ధిని పరిశీలిస్తారు.

1957-58 లో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 5.5 కోట్ల రూపాయల సొమ్మును కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు అదనంగా 2.5 కోట్ల రూపాయలను కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరింది కూడా.

దాదాపు 17 కోట్ల రూపాయలు ఖర్చుకాగల తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టు గురించి త్వరలో పరిశీలనను ముగించవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌కు చెందిన టెక్నికల్ కమిటీని ఇండియా ప్రభుత్వం కోరిందని శ్రీ హాఫీ చెప్పారు.

టెక్నికల్ కమిటీవారు ఒకనెల రోజులలోపలనే పరిశీలన జరపడం పూర్తిచేయగలరని ఆశిస్తున్నానని, ఆ కమిటీవారు తమ రిపోర్టును పంపిన వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం సాంకేతికపు అనుమతిని ఇవ్వగలదని ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు త్వరలో టెక్నికల్ శాంక్షను మంజూరు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేస్తున్నదని శ్రీ హాఫీ తెలిపారు.

కాశ్మీర్‌లో సగభాగం కరాచీ దురాక్రమణలో ఉండగా మిత్రరాజ్యసమితి మిన్నకున్నదేమి?

ప్రత్యక్షంగా కానవచ్చే విషయాలపై పరిష్కర్త నియామకం దేనికని ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ సూటి ప్రశ్న

హంగరీలో ప్రజ్వరిల్లింది జాతీయ విప్లవమేనని పునరుద్ఘాటన

స్టాక్‌హోమ్, జూన్ 24— కాశ్మీర్ సమస్యపట్ల భారత ప్రభుత్వ విధానం గురించి ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో విపులీకరించారు. ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన పత్రికా ప్రతినిధులు దాదాపు నూరుమంది ఈ సమావేశానికి హాజరైనారు.

కాశ్మీర్‌పై దురాక్రమణ సల్పిన పాకిస్తాన్ బలాలు అక్కడనుంచి వైదొలగినట్టు ఇండియాకు మిత్రరాజ్య సమితి తెలియజేసిన పిమ్మటనే కాశ్మీర్ ప్రజాభిమత నిర్ణయానికి ప్లెబిసైట్ జరపడం గురించి, లేదా అందుకు మరొక పద్ధతి గురించి ఆలోచించవలసి వుంటుందని పండిట్ నెహ్రూ స్పష్టపరిచారు.

75 నిముషాలపాటు సాగిన ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్య గురించే ప్రధానంగా చర్చ జరిగింది. పాకిస్తాన్‌లోని ఒక పత్రిక తరఫున వచ్చిన ఒక విలేకరి మాత్రం ప్రధాని నెహ్రూను అనేక ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడిగాడు.

"కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ సల్పిన విషయం ప్రకటించడానికి మిత్రరాజ్యసమితి ఏల వెనకాడాలి?" అని ప్రశ్నిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"కాశ్మీర్‌లో దాదాపు సగం ప్రాంతం ఇప్పుడు పాకిస్తాన్ బలాల ఆక్రమణకింద వున్నదని స్పష్టంగా అందరికీ తెలుస్తూనే వున్నది. పాకిస్తాన్ పత్రికలు, పాకిస్తాన్ నాయకులు కూడా నిరంతరం "జిహాద్" ప్రచారం చేస్తున్న సంగతి కూడా అందరికు తెలుసు. పాకిస్తాన్ తన సైనిక బలాన్ని పెంపొందించుకొనడంలో కూడా ఎట్టి సందేహం లేదు. ఈ మూడు విషయాలలోను కూడా పాకిస్తాన్ మిత్రరాజ్యసమితి తీర్మానాలను అమలు పరచలేదు—నిజానికి ఆ తీర్మానాలకు అది వ్యతిరేకంగా వ్యవహరించిందని చెప్పాలి.

"కాశ్మీర్‌పై దురాక్రమణ సల్పిన పాకిస్తాన్ బలాలు వైదొలగినవని, యితర బాధ్యతలను కూడా పాకిస్తాన్ నిర్వహించిందని మిత్రరాజ్య సమితి ఇండియాకు తెలియజేసిన పిమ్మట గాని కాశ్మీర్ ప్రజాభిమత నిర్ణయానికి ప్లెబిసైట్ జరపడం గురించి లేదా, యితర మార్గాలు అనుసరించడంగురించి ఆలోచించడం సాధ్యం కాదు.

"మేము ప్లెబిసైట్ జరపలేదని మాత్రం విమర్శలు వినవస్తూ వుంటాయి. కాని మిత్రరాజ్య సమితి నిర్దేశించిన కొన్ని విస్పష్టమైన షరతులకు లోబడి మాత్రమే ప్లెబిసైట్ జరగగలదని ఆ షరతులలో ఒక్కదానిని కూడా పాకిస్తాన్ అమలుపరచలేదని ఈ విమర్శించేవారు గ్రహిస్తున్నట్టు తోచదు. మేము ఎల్లకాలం యిందాకా నిరీక్షించజాలము. పాకిస్తాన్ ఈ షరతులను అమలు పరిస్తే ఈ విషయమై అప్పుడు మేము పరిశీలిస్తాం.

"కాశ్మీర్‌వచ్చి అక్కడి పరిస్థితులను స్వయంగా పరికించవలసిందిగా పత్రికా విలేకరులను కోరుతున్నాను. కాశ్మీర్‌లో స్వయం నిర్ణయాధికార మున్నది. కొన్ని విషయాలలో మాత్రం ఇండియాతో పొత్తు కుదుర్చుకున్నా కాశ్మీర్‌లో పూర్తిగా స్వపరిపాలనమే సాగుతున్నది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో రెండుసార్లు ఎన్నికలు జరిగినాయి. కాని కాశ్మీర్‌లో ప్లెబిసైట్‌ను గురించి యితర విషయాలను గురించి మాట్లాడే పాకిస్తాన్‌లో యింతవరకు ఎన్నికలు కాని, ప్లెబిసైట్ కాని, రెఫరెండం కాని జరగలేదు. ఎప్పటి కప్పుడు "ఒకటి రెండేళ్లలో ఎన్నికలు జరగగలవని చెబుతూ వుంటారు. అయితే పదేళ్లుగా ఒక్కసారి అయినా ఎన్నికలు జరగలేదు."

"కాశ్మీర్‌లో అధిక సంఖ్యాకులు ముస్లిములు కనక, కాశ్మీర్ పాకిస్తాన్‌కు ఏల చెందరాదు?" అని ఒక విలేకరి ప్రశ్నకు పండిట్ నెహ్రూ యిలా సమాధాన మిచ్చారు:—

"మత ప్రాతిపదికపై దేశ విభజనకు మేము ఎట్టి పరిస్థితులలోను అంగీకరించం. ఏ మతస్థులైనప్పటికీ భారత ప్రజలు జాతీయోద్యమాన్ని నిర్మించి, స్వాతంత్ర్యం సాధించారు. పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత కూడా నాలుగుకోట్లమంది ముస్లిములు ఇంకా ఇండియాలో నివసిస్తున్నారు. మతాన్నిబట్టి జాతులు యేర్పడుతవనే భావం మధ్యయుగం నాటిది.

"తూర్పు పాకిస్తాన్‌నుంచి దాదాపు 40 లక్షలమంది నిర్వాసులు ఇండియాకు తరలి వచ్చారు. భారతీయులపై యిది పెద్ద భారమైంది. కాశ్మీర్‌లో ఏదైనా విషమ పరిస్థితి ఏర్పడితే, యింకా ఎక్కువమంది తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇండియాకు వలస వస్తారు. 80, 90 లక్షల మంది వరకు అలా రావచ్చు. ఇందువల్ల భీకరమైన సమస్య ఉత్పతిల్లుతుంది."

"పరిష్కర్త నియామకంగురించి శ్రీ జారింగ్ చేసిన ప్రతిపాదనను ఇండియా ఏల ఆమోదించలేదు?" అన్న ప్రశ్నకు పండిట్ నెహ్రూ యిలా జవాబిచ్చారు:—

"మిత్రరాజ్యసమితి తీర్మానాలను పాకిస్తాన్ అమలుపరచిందా లేదా అనే స్వల్ప విషయం గురించి నిర్ణయించడానికి పరిష్కర్తను నియమించాలని మాత్రమే శ్రీ జారింగ్ సూచించాడు. కాశ్మీర్‌లో సగభాగం యింకా పాకిస్తాన్ ఆక్రమణ కిందనే వున్న విషయం స్పష్టంగా అందరికీ తెలుస్తూనే వున్నది. ఈ విషయంలో వేరే సందేహమే లేదు. మిత్రరాజ్యసమితి ఈ విషయం పరిశీలించి అవునో, కాదనో ఏల చెప్పదు?

"ఏ విషయం గురించి పరిష్కర్త తీర్పు చెబుతాడు? మిత్రరాజ్యసమితియే ఈ విషయం పరిశీలించి, తన తీర్మానాలు అమలుజరిగినాయో, లేదో పేర్కొనవచ్చు. అంతేకాక, పరిష్కర్త నియామకం గురించి ఆలోచించే ముందు అతడు ఏ విషయం పరిష్కరించాలనే విషయం ముందు స్పష్టంగా తేలాలి. తానే విషయం పరిష్కరించాలో పరిష్కర్తే నిర్ణయించుకోవాలని శ్రీ జారింగ్ ప్రతిపాదించాడు.

"చారిత్రకంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగం. ఏ దేశమైనా, తనకు చెందిన ప్రాంతంపై పరిష్కర్త తీర్పు స్వీకరించడానికి సిద్ధపడిన ఉదంతం యింతవరకు నేను వినలేదు."

"హంగరీలో ప్రజ్వరిల్లింది జాతీయ విప్లవమే"

స్టాక్‌హోమ్, జూన్ 24— హంగరీలో జరిగింది ప్రధానంగా జాతీయ విప్లవమేనని, అది అణచి వెయ్యబడిందని భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

"అది బయటివారి ప్రేరణవల్ల ప్రారంభమై వుండవచ్చు. కాని ప్రధానంగా అది జాతీయ విప్లవమే. ఆ విషయమై ఎట్టి సందేహంలేదు. కాని అది అణచి వెయ్యబడింది. ఇది అత్యంత విషాద సంఘటన" అని ఆయన అన్నారు.

"మా సానుభూతి చాలావరకు హంగిరీ ప్రజలపట్లనే వున్నది. తమ యిష్టవచ్చిన పద్ధతులలో వారు జీవించ గలగాలి." అని కూడా ఆయన అన్నారు.

"ఇది ఎలా జరగగలదు?" అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"నేను చెప్పలేను. ఇది చాలా క్లిష్టమైన సమస్య. కాని యిది యితర పరిస్థితులతో సంబంధంలేని సమస్య కాదు. దీనికి ప్రచ్ఛన్న యుద్ధంతో సంబంధమున్నది. దురదృష్టవశాత్తు కొన్ని దేశాలకు దీంతో సంబంధమున్నది.

"వారికి ఎలా సహాయ పడాలో నాకు తోచడం లేదు. కాని సహాయం మాత్రం జరిగి తీరాలి."

ఆయుధ విసర్జన సమస్యపై ఆయన ఇలా అన్నారు:—

"ఈ విషయంలో ఒక్కొక్క అడుగే వెయ్యాలి—కొంతకాలంవరకు అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపి వెయ్యడం యిందుకు తొలి చర్య కాగలదు.

"ఇది పెద్ద చర్య కాకపోయినా, ఆయుధ విసర్జనగురించి అందరూ ఆలోచించేటట్టు చెయ్యడానికి ఉపకరించగలదు. కనక యిది ముఖ్యమైన చర్య అని మాత్రం చెప్పవలసివున్నది.

"అయితే దీని తర్వాత మరికొన్ని యితర చర్యలను కూడా చేపట్టవలసి వుంటుంది— అణ్వస్త్రాలను, సామాన్య ఆయుధాలను కంట్రోల్ చెయ్యడంవంటి చర్యలవన్నమాట.

"సామాన్య ఆయుధాల వినియోగంతో పరిమిత యుద్ధం జరగగలదని నేను భావించడం లేదు.

"సామాన్య ఆయుధాలతో జరిగే యుద్ధం చివరకు అణ్వస్త్ర యుద్ధంగామారవచ్చు."

"మిత్రరాజ్య సమితికి శాశ్వతంగా ఒక సైనిక దళం వుండాలనే ప్రతిపాదనను మీరు ఏల వ్యతిరేకిస్తున్నారు?" అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ మిత్రరాజ్యసమితికి పోలీసు దళం వుండవచ్చునని, కాని శాశ్వత సైనిక దళాన్ని వుంచుకోడం ప్రమాదకరమని, అటువంటి దళంలో పెద్ద రాజ్యాల బలాలు, చిన్న రాజ్యాల బలాలు కూడా వుంటవి కనక, అగ్ర రాజ్యాలు తమ ప్రాబల్యం చెలాయించే ప్రమాద మున్నదని అన్నారు.

సూయజ్ కాల్వ సమస్యపట్ల మీ వైఖరి ఏమిటనే ప్రశ్నకు జవాబిస్తూ, అన్ని దేశాల నౌకలు ఈ కాల్వగుండా ప్రయాణించే అవకాశం వుండాలని ఎట్టి నిర్బంధాలు లేకుండా స్వేచ్ఛగా నౌకల రాకపోకలు జరగాలని పేర్కొన్నారు.

చైనా పట్ల ఇండియా విధానం గురించి పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"మిత్రరాజ్య సమితిలో సభ్యత్వమివ్వాలనే చైనా అభ్యర్థనను ఇండియా బలపరుస్తున్నది. చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రభుత్వమే చైనాపై సర్వ స్వతంత్రాధికారాలు చెలాయిస్తున్నది.

"ఫార్మోజా చైనాకాదు. ఫార్మోజా ప్రభుత్వం చైనా ప్రభుత్వం కాదనే వాస్తవిక విషయాన్ని మనం విస్మరించజాలం.

"చైనీస్ ప్రభుత్వానికి మిత్రరాజ్య సమితి సభ్యత్వ మివ్వకపోవడం అవాస్తవికమని చెప్పాలి. చైనా ఉనికిని మిత్రరాజ్య సమితి గుర్తించక, పోతే, చైనాకు కూడా మిత్రరాజ్య సమితి పట్ల బాధ్యత వుండదు. ఇందువల్ల ఆయుధ విసర్జన వంటి విషయాలలో మిత్రరాజ్య సమితికి చైనాపై ఎట్టి పలుకుబడి లేకుండా పోతుంది."

మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు

మద్రాసు ప్రభుత్వం విముఖత్వం

మద్రాసు, జూన్ 24—మద్రాసు ప్రభుత్వము, బహుశా ఈ సంవత్సరం మార్కెట్‌లో ఋణం చేయకపోవచ్చునని, స్మాల్ సేవింగ్స్ కింద హెచ్చు మొత్తాలను వసూలు చేయడానికి పూనిక చూపవచ్చునని తెలుస్తున్నది. ఇందుకు సంబంధించిన తుది- నిర్ణయాన్ని మద్రాసు మంత్రివర్గం త్వరలోనే చేయగలదట. రెండురోజులలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనున్నది కూడా. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని జులై మొదటి వారంలో కేంద్ర ఆర్థిక శాఖకు తెలియజేయవలసి వుంది.

బొంబాయిలో జరిగిన రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు నేడే యిక్కడికి తిరిగి వచ్చారు.

రాష్ట్రాలు మార్కెట్‌లో ఋణం చేయడానికి స్వేచ్ఛకలదని కేంద్ర ఆర్థికమంత్రి ఈ సమావేశంలో ప్రకటించారు. అయితే ఇలా ఋణం చేయడంకంటె స్మాల్ సేవింగ్స్‌ద్వారా హెచ్చు మొత్తాలను వసూలు చేస్తే అందులో నూటికి 66 2/3 వంతులు రాష్ట్రాలకు యివ్వగలమని, మార్కెట్‌లో ఋణం చేసినప్పుడ స్మాల్ సేవింగ్స్‌గా వసూలైన దానిలో 33 1/3 వంతులు మాత్రమే రాష్ట్రాలకు యివ్వగలమని, ఈ రెండింటిలో ఏదో ఒక పద్ధతిని అనుసరించడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛ కలదని కూడా ఆయన ప్రత్యామ్నాయంగా సూచన చేశారు.

మద్రాసు ప్రభుత్వానికి గత ఏడాది స్మాల్ సేవింగ్స్ కింద రెండున్నర కోట్లు వసూలు వచ్చింది. కనక ఋణం చేయడంకంటె స్మాల్ సేవింగ్స్ కింద హెచ్చు మొత్తాలను వసూలు చేయడం మంచిదని భావిస్తున్నారట. కాని ఇలా చేసినప్పుడు రాష్ట్రానికి అవసరమైన మేరకు సొమ్ము లభించగలదో లేదో కూడా పరిశీలించవలసి వుంది.

న్యూస్ ప్రింట్ వాడకం స్వచ్ఛందంగా తగ్గింపు

కేంద్ర ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ, జూన్ 24—వార్తా పత్రికలను ప్రచురించేవారు, స్వచ్ఛందంగా న్యూస్ ప్రింట్ వాడకాన్ని నూటికి 15 వంతులు తగ్గించుకోవాలని ఇండియా ప్రభుత్వం కోరినట్టు తెలుస్తున్నది. ఈ విధంగా న్యూస్ ప్రింట్ వాడకంలో వ్యయకర్షణం జరగాలని తమ సభ్యులకు సూచించవలసిందిగా న్యూస్ పేపర్సు ఆర్గనైజేషనులకు కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖవారు తగు సూచనలు పంపినట్టు తెలుస్తున్నది.

అయితే కొన్ని వార్తా పత్రికలు పూర్వంనుంచి తక్కువ న్యూస్ ప్రింట్‌ను వాడుకుంటున్న పత్రికలకు, అన్నింటికి సమానంగా వర్తింపజేసేయిలాంటి సూచన అన్యాయం కాగలదు కనక, పార్లమెంటు ఆమోదం పొందిన ప్రకారం ధర—పుట షెడ్యూల్‌ను అమలుజరపాలని కేంద్ర వాణిజ్య శాఖకు సూచించినట్టు చెప్పబడుతున్నది.

ఈ లోగానే కేంద్ర సమాచార శాఖవారు ధర—పుట షెడ్యూల్‌ను సిద్ధపరుస్తున్నారని, పార్లమెంటు ఆమోదించిన శాసనంలో సూచించిన విధంగా, "యిందుకు సంబంధించినవారిని" బహుశా త్వరలోనే సమావేశపరచగలరని తెలుస్తున్నది కూడా.

"బుద్ధిస్థాన్" స్థాపనకు కొందరి యత్నం

బొంబాయి ముఖ్యమంత్రి ఆరోపణ

బొంబాయి, జూన్ 22—బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై రెండు రోజుల చర్చకు సమాధానం చెబుతూ బౌద్ధమతాన్ని స్వీకరించిన షెడ్యూల్ తరగతుల సభ్యులు కొందరు "బుద్ధిస్థాన్" అనే సొంత రాష్ట్ర స్థాపన చేసుకొనే ఆలోచనలు చేస్తున్నారనిఆరోపించారు. షెడ్యూల్ తరగతుల వారిలో కొందరు బౌద్ధమతాన్ని స్వీకరించడం కేవలం ఆధ్యాత్మికమైన కారణాలవల్ల జరగడం లేదని, కొత్తగా ఆ మతం పుచ్చుకున్నవారు ప్రత్యేక రాష్ట్ర స్థాపనకు యోచనలు చేస్తున్నారని అంటూ ఇందుకు నిదర్శనంగా కొందరు నాయకుల ప్రసంగాల పాఠాలు తనవద్ద కలవని, యిది చాలా ప్రమాదకరమైన ధోరణిని సూచిస్తున్నదన్నారు.

శ్రీ చవాన్ చేస్తున్న ఈ ఆరోపణలు అబద్ధాలని ప్రతిపక్ష సభ్యులు కొందరు బిగ్గరగా ఈ సందర్భంలోనే కేకలువేశారు. వీరికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ తాను చేసిన ఆరోపణలు అబద్ధం కావాలనె తాను కూడా కోరుకుంటున్నప్పటికీ, తనవద్ద సాక్ష్యాధారాలు అందుకు వ్యతిరేకంగా అసలు విషయాన్ని ధ్రువపరుస్తున్నవన్నారు. బుద్ధిస్తాన్ స్థాపించాలని వాంఛ తమకులేదని షెడ్యూల్ తరగతుల నాయకులు యిప్పటికైనా ప్రకటించవచ్చు నన్నారు.

అమెరికాలో ఇండొనేషియా [illegible] పని స్వీకరించడానికి నెహ్రూ ఇండొనేషియా [illegible] ప్రధాని డాక్టర్ అలి శాస్త్రోఅమిజోజో [illegible] వారింకా కొలంబో చేరాడు.

కుజ మండలంలో జీవరాశి

భూమిపైగల జీవరాశికంటె భిన్నమైనది కావచ్చునని శాస్త్రజ్ఞుల అనుమానం

లండన్, జూన్ 21—కుజమండలం పరిశీలన నిమిత్తం 12 దేశాల ఖగోళ శాస్త్రజ్ఞులతో ఏర్పడిన సంఘం కుజమండలంలో ఒకరకమైన జీవరాసులు వుండడం సంభవమే అయినా, భూమిలోని జీవరాసులవంటివి మాత్రం కావని అభిప్రాయ పడ్డారు.

ఈ విషయమై జరిగిన చర్చలు నిన్నటితో సమాప్తమైనవి. ఇండియా, జపాన్, అమెరికా, జావా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, అర్జంటీనాలలోని వివిధ గ్రహ పరిశీలన కేంద్రాల నుంచి నిరుడు కుజమండలం తీసుకున్న దాదాపు లక్ష ఫొటోగ్రాఫులను వీరు పరిశీలించారు. నిరుడు కుజగ్రహం భూమికి అసాధారణ పరిస్థితిలో చాల దగ్గరికి వచ్చింది.

సంఘంలో సభ్యత్వంగల దేశాల ప్రతినిధులు అందజేసిన నివేదికలనుంచి కింద పేర్కొన్న విషయాలు బయల్పడ్డాయని సంఘం చైర్మన్ డాక్టర్ ఇ. సిల్పర్ తెలిపాడు.

(1) కుజమండలంలోని వాతావరణ పరిస్థితి భూమిలోని వాతావరణంతో సమానమైనదే. కాని, శీతోష్ణ స్థితి వైపరీత్యాలు హెచ్చు. (2) కుజమండలంలో వర్షాలు పడుతున్నట్టు తోస్తుంది. (3) అప్పుడప్పుడు నీలపు కాంతి కుజమండలాన్నంతా ప్రకాశవంతం చేస్తుంది. కాని, ఈ కాంతి భూమిపైని విభిన్న పరిశీలన కేంద్రాలకు ఏకకాలంలో కనిపించదు. (4) కుజమండలం ధ్రువాగ్రం మూడు పొరలతో తయారయినట్టు తోస్తుంది. భూమిలో వున్నట్టే మొదటిది ఖనిజాలతో తయారైంది. రెండవది మంచు పొర. మూడవది మేఘాల పొర.

ఫైనాన్స్ కమిషన్

మద్రాసు, జూన్ 23—ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ కె. సంతానం నిన్న ఢిల్లీ నుంచి ఇక్కడికివచ్చారు. ఆయన నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి తిరువేండ్రం వెళ్లారు. కమిషన్‌లోని ఇతర సభ్యులు నిన్నరాత్రి తిరువేండ్రం వెళ్లారు.

తిరువేండ్రంలో జూన్ 24వ తేదీ నుంచి ఒకవారం రోజులవరకు ఫైనాన్స్ కమిషన్ సమావేశాలు జరుగుతాయి, ఈ సమావేశాలతో కమిషన్ సాక్ష్య సేకరణ కార్యక్రమం పూర్తికాగలదు.

ఫైనాన్స్ కమిషన్‌వారు తమ నివేదికను వచ్చే ఆగస్టులో ఇండియా ప్రభుత్వానికి అందజేయగలరని భావించబడుతున్నది.

జోర్డాన్‌కు ఇరాక్ ఆర్థిక సహాయం

బాగ్దాద్‌లో చర్చల సమాప్తి

అమ్మాన్, జూన్ 23—జోర్డాన్ రాజు హుస్సేన్‌కు, ఇరాక్‌రాజు ఫైజాల్‌కు ఉభయదేశాల ప్రధాన సంబంధాల మధ్య నిన్న రాత్రి ప్రారంభమైన సంభాషణలు ముగిశాయని, ఈ చర్చలపై ఒక సమష్టి ప్రకటన రేపు సకాలమందే బాగ్దాద్, అమ్మాన్‌లనుంచి జరగవచ్చునని నేడు యిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

జోర్డాన్‌కు ఇరాక్ ఆర్థిక సహాయం చెయ్యడం పైన నేటి ఉదయం ఉభయదేశాల నిపుణులు జరిపిన చర్చలలో ఫైజాల్‌రాజు, హుస్సేన్‌రాజులు కొంతసేపు పాల్గొన్నారు. ఇరాక్ యువరాజు అమిర్ అబ్దుల్ ఇల్లాకూడా ఈ చర్చల సమయంలో హాజరైనాడు.

జోర్డాన్ పారిశ్రామిక, వ్యవసాయ, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణకు కావలసిన 70 లక్షల దీనార్‌ల సహాయాన్ని గురించే ముఖ్యంగా ఈ సంభాషణలు జరిగాయి. తన ఆర్థిక పరిస్థితికి ప్రమాదం వాటిల్లదని తోచిన సందర్భంలో జోర్డాన్ ఆర్థికావసరాలను పూర్తిగా తీర్చడానికి ఇరాక్ సిద్ధంగా వుందని యిక్కడి అధికార వర్గాలవారు అన్నారు.

పాట్నా, జూన్ 22—ఇండియా ప్రభుత్వం కమ్యూనికేషన్స్ శాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడిక్కడ మాట్లాడుతూ, టెలిగ్రాముల స్వీకారానికి బట్వాడాకు సంబంధించిన వివరాలను సూచించే రిజిస్టర్‌లను నిర్వహించవలసిందిగా పోస్టు మాస్టర్ల జనరల్‌కు తాను ఆదేశించినట్టు తెలియజేశారు.

బీహార్ వాణిజ్య మండలి ప్రతినిధులు తనను కలుసుకొని టెలిగ్రాములు ఆలస్యంగా అందజేయబడుతున్నవని ఫిర్యాదు చేసినప్పుడు మంత్రి శ్రీ శాస్త్రి ఆ విషయాన్ని తెలియ చేశారు.

B·I

ఎస్. ఎస్. "రజూలా"

పై స్టీమరు మద్రాసు నుంచి **13-7-57** నాగపట్టణం నుంచి **14-7-57**

అనగా యిదివరకు ప్రకటించిన తేదీకి ఒకరోజుముందుగా బయలుదేరును.

బిన్నీ అండ్ కో, (మద్రాస్) లిమిటెడ్., 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మధుర కంపెని ప్రైవేట్ లిమిటెడ్., ఫస్ట్‌లైన్ బీచి రోడ్, నాగపట్టణం.



323 వాటర్ ప్రూఫ్ పూర్తిగా జ్యూయల్స్— రేడియం డయల్—రు. 28/- ఇతర వాచీలకు సచిత్రమైన ఉచితపు క్యాటలాగుకు వ్రాయండి.

INDO SWISS CORPORATION,
229 Masjid Bunder Rd., BOMBAY-3

దిగువవాటికిగాను మీ ఎంక్వయిరీలను, ఆర్డర్లను పంపగోరెదము.

కాపర్ సల్ఫేట్
డి. డి. టి. ఇన్సెక్టిసైడ్స్
ఎప్సం సాల్ట్స్
గ్లూకోజ్
హైపో
లిక్విడ్ పారఫిన్
ఫ్లేక్స్ సోప్ ఎస్సెన్స్

శ్రీ వత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు - 30.

LEARN
నేర్చుకొనండి
జపానీస్ లఘు కుటీరపరిశ్రమలు"

పోస్టుద్వారా నేర్చుకోండి. కొద్ది పెట్టుబడి- మంచి లాభాలు. గవర్నమెంటువారు పరిశ్రమకు అప్పులు యిస్తారు. పోస్టల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ ట్రెయినింగ్ యివ్వబడును. అపూర్వమైన అవకాశం. ప్రాస్పెక్టస్ 8 అ.లు. వివరములకు ప్రిన్సిపాల్.

PING—CHOO INDUSTRIAL SCHOOL (A P) DALHOUSIE.

ఉబ్బస పీడితులా?

హిమ్‌రోడ్స్ క్యూర్‌ను తీసుకోండి. అది గుణకరంగా శ్వాసనివారణను గలిగించును ... 87 ఏళ్లకు మించి ప్రపంచమంతటా లక్షలాది మందిచే వాడబడుచున్నది.

హిమ్‌రోడ్స క్యూర్

మా 87వ సంవత్సరము ఉబ్బసపు ఔషధములందు ప్రత్యేకతగన్న నిపుణులచే తయారు చేయబడినది.

ఇన్‌ఫ్లూయంజా హెచ్చరికము

ఈ క్రింద సూచనలనుండి జాగ్రత్త పడుడు.

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు-వీనినుంచి మీరు బాధకష్టపడుదురు.

మిక్కిలి శక్తివంతమైన 'ఆస్ప్రో' పిల్ మీద త్వరితముగా పనిచేయును —

రెండు చిన్న విధులను అనుసరించండి

1. 'ఆస్ప్రో' ను సేవించండి :— ఇది మీరు ఇన్‌ఫ్లూయంజా వచ్చే సూచనలు కలిగి వున్నప్పుడు ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను సేవించండి. ఇది ఎక్కువ ముఖ్యము.

2. విశ్రాంతి :— ప్రతి మూడు గంటలకు రెండు 'ఆస్ప్రో' బిళ్లలను వేడిపానీయంతో సేవించుడు అంతకుపైన కంతా విశ్రాంతి తీసుకొనవలెను.

'ఆస్ప్రో'

పూను అవ చేయుము (?)



గుండెకు హాని చేయదు

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్సమన్ కోర్సు

సిటీ టెక్నికల్ కాలేజి

స్థాపితము: 1951— (ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడిన సంస్థ.

ఏలూరు రోడ్డు, విజయవాడ - 2	అమరావతి రోడ్డు, గుంటూరు
ప్రారంభం : 15-6-57	ప్రారంభం : 10-6-57

ఎస్.ఎస్.ఎల్.సి. గాని, హెచ్. ఎస్. సి గాని, Matric గాని (ప్యాసయినా, తప్పినా) ఈ కోర్సు స్వయముగాని, పోస్టుద్వారాగాని (ప్రాక్టికల్స్‌తోసహా) చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులోగాని, ఇతర సంస్థలలోగాని నెలకి రు. 100/- నుండి రు. 230/- వరకు సంపాదించగలరు. ప్యాసయినవారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో నున్నారు. 1957 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు మా ప్రత్యేకి తరగతులలో ఎస్.ఎస్.ఎల్.సి. అక్టోబరు పరీక్షకు తర్ఫీదు పొందుచూ పై కోర్సుకూడ చదువవచ్చును. ప్రాస్పెక్టస్‌కు రు. 1/-మనియార్డరు పై చిరునామాలో దేనికైనా పంపవచ్చును.

తాతినేని సూర నారాయణరావు, C.E., A.M.I.E., ప్రిన్సిపాల్.

ఆ దగ్గును మేన్నర్స్* కాఫ్ సిరప్‌తో నిలుపుడు

ఇది క్రొత్త అధునిక ఔషధము – మేన్నర్స్ కాఫ్ సిరప్, ఇది మీ గొంతు, ఊపిరి తిత్తులందలి ఉబ్బిన పొరలను శమనపర్చి, ముద్దకట్టిన కళ్లెను తగ్గించి, అసలైన శాశ్వతమైనట్టి నివారణను కలిగించును. మేన్నర్స్ కాఫ్ సిరప్‌ను సేవించుడు .... ఆ దగ్గును నిలుపుడు !

ఎల్లప్పుడూ మేన్నర్స్ కాఫ్ సిరప్‌ను ఇంట్లో ఉంచుకొనుడు. ఇది కమ్మని రుచిగలది, శమనకరమైనది, గుణకరమైనది. కుటుంబములందలి ప్రతివారూ — పిల్లలు సహా — మేన్నర్స్ కాఫ్ సిరప్‌ను సేవించవచ్చును.

* ఇది మేన్నర్స్ ఉత్పత్తి

జాఫ్రీమేన్నర్స్ అండ్ కో. (ప్రైవేట్) లిమిటెడ్. బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు



■ రోడ్డు మీదనే దృష్టి నిలిపి, ముందువైపే చూస్తు వుండడం

■ అప్పుడప్పుడు బ్రేకులు పరీక్ష చేయిస్తూ వుండడం

■ స్పీడ్ పరిమితులను దాటకుండా వుండడం

ది మద్రాసు మోటార్ ఇన్సూరెన్స్ కం. లిమిటెడ్.
(టి. వి. యస్. సంస్థ)
మద్రాసు

రోడ్డు మీద జాగ్రత్తగా ప్రయాణం-లాభదాయకం-మీకే క్షేమదాయకం

MN:/105

హైదరాబాద్‌లో నేరాల తగ్గుదల

డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ వేణుగోపాల్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 24—డిప్యూటీపోలీస్ కమిషనర్ శ్రీ వేణుగోపాల్ నేడిక్కడ మాట్లాడుతూ, హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో గత కొన్ని మాసాలలో నేరాల సంఖ్య తగ్గిందని చెప్పారు.

గత వారంలో సిటీ పోలీసులకుచెందిన క్రయిమ్ బ్రాంచి వారు పెక్కు కేసులలో వున్న ముగ్గురు నేరస్థులను అరెస్టు చేసినారని, ఆ ముగ్గురిలో ఇద్దరు పాత నేరస్థులేనని, గత ఆరు మాసాలలోపల ఆ ముగ్గురు వ్యక్తులు 15 ఇళ్లలో నైనా దొంగతనాలు జరిపి వుంటారని, రేడియో సెట్లు, చీరెలు, సిల్కు వస్త్రాలు, కెమెరాలు, వెండి సామానులు మున్నగువాటితోసహా దాదాపు 6000 రూపాయల విలువ గల ఉస్తులు స్వాధీనం చేసుకోబడినవని. ఆయన తెలిపారు. మరి కొన్ని వస్తువులను కూడా స్వాధీనం చేసుకోడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

ప్లానింగ్ మంత్రి పర్యటన

హైదరాబాద్, జూన్ 24—ప్లానింగ్‌శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు జూన్ 25 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి నల్లగొండ వెడతారు. ఆయన ఎండ్లపల్లి, సూర్యాపేట, జనగామ, ములుగు, పాకాల, నరసంపేట, వరంగల్లు ప్రాంతాలను సందర్శించి జూన్ 28 వ తేదీకి తిరిగి హైదరాబాద్ వస్తారు.

కాశ్మీర్ జమా ఖర్చులపై భారత ప్రభుత్వం అదుపు

—త్వరలో ప్రెసిడెంట్ ఉత్తరువు సంభవం

న్యూఢిల్లీ, జూన్ 24—

కాశ్మీర్ రాష్ట్రింపై యూనియన్ ప్రభుత్వం ఆడిటర్-జనరల్ అధికారం విస్తరించడానికి వీలుగా భారత రాజ్యాంగం 149, 150 సూత్రాలను, 151 వ సూత్రం 2 వ క్లాజును ఆ రాష్ట్రానికి వర్తింప జేయడానికి ఇండియా ప్రెసిడెంట్ త్వరలో పుత్తరువు చేయనున్నారని తెలుస్తున్నది.

ఈ వుత్తరువు ఫలితంగా ఆడిటర్-జనరల్ నిర్ణయించిన ప్రకారం కాశ్మీర్ ప్రభుత్వం తన లెక్కలు నిర్వహించుకోవలసి వస్తుంది. ఆడిటర్-జనరల్ చేసే ఆదేశాలను ప్రెసిడెంట్ ఆమోదించవలసి వుంటుంది.

దీని మరొక ఫలిత మేమిటంటే కంప్ట్రోలర్, ఆడిటర్-జనరల్ కాశ్మీర్ ఆర్థిక విషయాల జమా ఖర్చులపై సదర్-ఇ-రియాసత్‌కు నివేదిక అందజేస్తాడు. సదర్-ఇ-రియాసత్ ఈ ఆడిట్ నివేదికలు రాష్ట్ర శాసనసభకు అందజేసే ఏర్పాటు చేస్తాడు.

కాశ్మీర్ ప్రభుత్వం జమా ఖర్చుల పద్ధతి అక్కడ ప్రజాస్వామ్యం ఏర్పడి నప్పటికీ, మహారాజ్ పరిపాలన కాలం నాటి పద్ధతిలోనే వుంటున్నాయి. కనుక ఈ పద్ధతి వెయ్యి సార్లు విమర్శనకు గురి అయింది.

భారత ప్రభుత్వం కాశ్మీర్ అభివృద్ధి నిమిత్తం రక రకాల ఆర్థిక సహాయం చేస్తున్నది. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లెక్కలను నిర్వహించేవిధంగానే కాశ్మీర్‌లోను నిర్వహించాలని భారత ప్రభుత్వం భావించడం ఎంతైనా సముచితం.

కాశ్మీర్‌కు కూడ కంట్రోలర్-జనరల్ అధికారం వర్తింపజేయడానికి కేంద్ర, కాశ్మీర్ ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలఫలితంగా ఈ వుత్తరువు జారీచేయబడుతున్నది. అవసరమైతే ఈ మార్పు తీసుకురావడానికి రాజ్యాంగంలోను సవరణలు చేయబడుతాయి.

గ్రామాలలో ఉన్నత విద్య

జాతీయ సంస్థ మూడవ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 24—గ్రామాలలో ఉన్నత విద్యను పెంపొందించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ 1956 మార్చిలో స్థాపించిన జాతీయ సంస్థ జులై 3, 4 వ తేదీలలో న్యూఢిల్లీలో సమావేశ మవుతుంది. ఇది యీ సంస్థ మూడవ సమావేశం. ఈ సమావేశంలో గ్రామ సంస్థల అభివృద్ధికి చెందిన ముఖ్య సమస్యలను పరిశీలిస్తారు. ఈ గ్రామ సంస్థలు వివిధ రాష్ట్రాలలో మొత్తం పది వున్నాయి. ఈ సంస్థలు గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధతో,సులభ మార్గాలలో ఉన్నత విద్యను గరపడానికి కృషి చేస్తున్నాయి.

ఈ జాతీయ సంస్థ రెండవ సమావేశం 1957 జనవరి 8, 9 తేదీలలో గాంధిగ్రామ్‌లో జరిగింది.

గ్రామీణ ఉన్నత విద్య అభివృద్ధి విషయం పరిశీలించడానికి ఏర్పాటుచేసిన కమిటీ శ్రీ మోలి కమిటీ నివేదిక ననుసరించి, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రెండవ ప్రణాళికా కాలంలో గ్రామాలలోని ఉన్నత విద్యా సంస్థల అభివృద్ధికోసం రెండు కోట్ల రూపాయలు కేటాయించింది.

ఈ గ్రామ సంస్థలు గ్రామీణ ఇంజినీరింగ్ లోనూ, వ్యవసాయ శాస్త్రంలోనూ, డిప్లొమా తరగతులు, సర్టిఫికేట్ తరగతులు ఏర్పాటు చేస్తాయి. ఇంతవరకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పట్టణాలనుంచి వచ్చేవారికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. కాని, ఇకమీద గ్రామ సంస్థలు జరిపే తరగతులలో శిక్షణ పొందేవారికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వబడుతుంది. ముందు ముందు యీ సంస్థలలో ఇచ్చే శిక్షణ ఉన్నత ప్రమాణంలో ఉండేట్లు శ్రద్ధ తీసుకోబడుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మద్రాసు ప్రయాణం

హైదరాబాద్, జూన్ 24 – ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జూన్ 29 వ తేదీన ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి మద్రాసు వెడతారు. ఆయన జూలై 3 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు. ఆయన తన పర్యటనలో ఒకరోజున తిరుపతిలో మకాం చేస్తారు.

సర్వవినాశనంనుంచి మానవాళి రక్షణ

ప్రెసిడెంట్ ప్రసాద్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 24—మానవజాతి సర్వవినాశనానికి గురికాకుండా వుండవలెనంటే కాలక్రమంలో అనేక పరీక్షలకు నిలిచిన జీవిత ప్రాథమిక సూత్రాలను ప్రజలందరు పాటించడం అత్యవసరమని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిచ్చట ఉద్ఘాటించారు. అఖిలభారత మత విషయక మహాసభల కార్యవర్గం రెండు రోజులుగా యిక్కడ జరిపిన సమావేశాలు నేడు పూర్తికానుండగా, ముగింపు సమావేశంలో ప్రెసిడెంట్ ప్రసాద్ ఉపన్యసించారు.

మానవులు ఒకరిని మరొకరు ప్రేమించవలెనన్నదే సర్వమత సిద్ధాంతమని, ప్రజలు సమైక్యంతో, పరస్పర సుహృద్భావంతో జీవించి పరమాత్మును చేరవలెనన్నదే సకల మత పరమార్థమని వివరిస్తూ, అయితే నేడు మతం పేరుతో అనేక అమానుష కృత్యాలు జరుగుతూ వుండడం శోచనీయమని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

మతం అంత ప్రధానమైన విషయం కాదని, దానిని విడనాడవచ్చునన్న భావం కూడా ప్రబలతరమవుతున్నదని ప్రెసిడెంట్ అన్నారు.

సకల మతాలలోని సద్ధర్మాలను అన్నింటినీ సేకరించవలసిన ఈ యుగంలో మతాల ప్రాతిపదికలను, ప్రాథమిక పాత్రలను విస్మరించి వ్యవహరిస్తూ సర్వ వినాశనంనుంచి మానవజాతిని రక్షించగల సాధనం వుండబోదని, అప్పుడు మానవునికి, మృగానికి వ్యత్యాసం వుండదని కూడా ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

ఇలాంటి పరిస్థితులలో ప్రజలను సమైక్యపరిచి, వారికి ప్రేమ తత్వాన్ని, సహనాన్ని బోధించడానికి ప్రయత్నించడం హర్షణీయమని, అది నిజానికి మానవజాతికి మహత్తరమైన సేవ కాగలదని కూడా ప్రెసిడెంట్ అన్నారు.

అంతకుముందు కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ, పరమాణు శక్తి ప్రయోగ పరీక్షలను నిలిపివేయవలసిందిగా అగ్రరాజ్యాలకు వినతి చేసింది.

ప్రజలు అందరూ సద్ధర్మవర్తనులు కావడం మానవజాతి శ్రేయస్సుకు అత్యవసరమని వివరిస్తూ, అన్ని మతాల నాయకులు, ప్రచారకులు ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కూడా మరొక తీర్మానంలో పేర్కొన్నది.

రాజస్థాన్ ఆర్థిక మంత్రి హరిబాబు ఉపాధ్యాయ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

రేడియో

(జూన్ 27, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రచార విశేషాలు; 6-40 (స్మా. ఠి); 7-0 (తె. వా); 7-15 వయొలిన్ వాద్యము (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 (ఠి); 1-40 హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వ); సాయంత్రం: 5-30 ఎమ్. ఆర్. రాజమణి (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? గోవింద సుందరం: కీర్తన; వ్యవసాయగోష్ఠి: పాగాకు పంట—చర్చ: పి. బ్రహ్మానందం: క్షీణమై తిరుగ—ముఖారి: త్యాగరాజకీర్తన; అంటరానితనము: సభుత్వకృషి—ప్రసంగం: ఎమ్. సత్యనారాయణ శాస్త్రి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గీతావళి: టి. రామకృష్ణశాస్త్రి; 7-30 ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యానకృషి: చర్చ (హైదరాబాద్ నుండి రిలే); 7-45 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము; 8-0 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు; 8-15 రాగం, పల్లవి—టి. ఆర్. మహాలింగం: వేణువు (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: టి. రామకృష్ణ శాస్త్రి; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం సదారమ: నాటిక; 11-0 ప్రచార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 కోయంబత్తూర్ శకుంతలాదేవి (గా); మధ్యాహ్నం: 12-30 జానకీ కృష్ణస్వామి (వీ); 1-0 మహిళామండలి—స్వాతంత్ర్యానంతర ప్రగతి-ప్రసంగం: డి. సుభద్రా వెంకయ్య; స్త్రీలకు ఆటలు — ప్రసంగం: జి. శారదాంబ; మంగళం; 1-30 (ఠి); 1-40 (హిం.వా); 1-50 (ఠి); 2-10 టి. ఎన్. ఇనార్దన భాగవతర్; 2-40 నిలయ విద్వాంసుడు (వే); 2-50 ఎన్. రాజలక్ష్మి సేతురామన్; సాయంత్రం: 5-0 (ఠి); 5-30 వి. చిన్నస్వామి నాదస్వరం; 6-15 ఆర్. రాజగోపాలన్; 6-45 కోయంబత్తూర్ శకుంతలాదేవి; 7-45 రాగమాలిక: వీణ, వేణువు; 8-0 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు; 8-15 రాగం, పల్లవి—టి. ఆర్. మహాలింగం (వే), ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ (వ); కె. బంగారు అయ్యర్ (మృ); 9-0 (ఠి); 11-0 ప్రచార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 (ఠి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (ఠి); 1-30 (ఆం. వా); 1-40 (ఠి); 1-50 (తె. వా); 2-0 (స్మా. ఠి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానకృషి: చర్చ (హైదరాబాద్ నుండి రిలే); 7-45 (ఠి); 9-0 (ఆం. వా), 9-45 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము — సదారమ: నాటిక; 11-0 ప్రచార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ఠి); 7-0 (తె. వా); 7-15 వయొలిన్ వాద్యము; 8-0 (ఆం. హిం. వా); 8-30 ముస్తాఠీబాయ్ అగ్రేవాలీ: తుమ్రీ, దాద్రా; 8-45 గణపత్‌రావ్ చౌహాన్: భజన్, గీత్; మధ్యాహ్నం: 12-30 (ఠి); 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 కె. నవనీతంరాజాలు (వీ): 1-45 (ఠి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 డి. శకుంతల: గీతాలు; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 ముస్తాఠీబాయ్ అగ్రేవాలీ: తుమ్రీ, దాద్రా; 6-30 గ్రామసీమ – మావూరు చూస్తారా?, పద్యపఠనము, గీతావళి; వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ – (పిల్లలకు) పుల్లయ్య గ్రామాయణం; 7-30 ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానకృషి: చర్చ; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-50 ముస్తాఠీబాయ్ అగ్రేవాలీ: దాద్రా; 8-0 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు (మద్రాసునుండి రిలే); 8-15 రాగం, పల్లవి - టి. ఆర్. మహాలింగం: వేణువు (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. ఇ. వా); 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం – సదారమ: నాటిక; 11-0 ప్రచార సమాప్తి



టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు & ట్రెయినింగ్ ఆంధ్ర ప్రదేశ్

నోటిఫికేషన్

మద్రాసు సిటీలోని సంస్థలలో కొన్ని రిజర్వుడు సీట్లకు ఆంధ్ర విద్యార్థుల అడ్మిషన్

మద్రాసు సిటీలో దిగువ సంస్థలయందు ఆంధ్ర విద్యార్థులకు రిజర్వు చేయబడ్డ సీట్లకు అడ్మిషన్ నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్‌నుండి అర్హతలు గల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. గవర్నమెంట్ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్, మద్రాసు-21.

(అన్ని కోర్సులలో మొత్తము 44 సీట్లు రిజర్వు చేయబడినవి)

కోర్సుపేరు :	అడ్మిషనుకు అర్హతలు.
(1) చేనేతలో ఇన్‌స్ట్రక్టర్ కోర్సు (10 నెలలు)	8 వ తరగతి కానీ, 3 వ ఫారం కానీ ప్యాసు కావలయును.
(2) చేతితో గుడ్డలు నలవ చేయడం, అద్దకం వేయడం, ప్రింటింగు (10 నెలలు)	వయస్సు: 16 సం. కు తక్కువ కాకుండ వుండవలెను.
(3) చేనేతలోను, జాకర్డ్ వీవింగులోను చేనేత పనివాండ్రకు స్పెషల్‌కోర్సు (10 నెలలు)	వంశపారంపర్యంగాను, లేదా వృత్తిరీత్యాగాను నేత పనివాండ్రయి వుండి తమ మాతృభాషలో వ్రాయను, చదువను తెలిసి వున్న వారికి మాత్రమే అడ్మిషన్ మితపరుపబడింది.
(4) చేతితో గుడ్డలు చలవచేయడం, అద్దకం వేయడం, ప్రింటింగులలో, నేతపనివాండ్రకు ప్రత్యేక కోర్సు (10 నెలలు)	వయస్సు: 20 మరియు 30 సం.ల మధ్య.
(5) మరమగ్గముల నేతలో ప్రత్యేక కోర్సు (3 నెలలు.)	తమ మాతృభాషలో చదువను, వ్రాయను తెలిసి వుండవలెను. వయస్సు: 20 మరియు 30 సం.ల మధ్య.
(6) అల్లికలో ఆర్టిసన్ కోర్సు.	8 వ తరగతి కానీ, 3 వ ఫారం కానీ పూర్తి చేసి వుండవలెను. వయస్సు: 16సం.కుతక్కువకాకుండవుండవలెను
చెల్లించవలసిన ట్యూషన్ రుసుములు:	లేవు

2. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ, మద్రాసు-21.

(ఒక్కొక్క కోర్సులో 4 సీట్లు రిజర్వు చేయబడినవి)

కోర్సు పేరు :	అడ్మిషనుకు అర్హతలు :
(1) లెదర్ టెక్నాలజీలో డిప్లమోకోర్సు (3 సం.లు)	కాలేజీ కోర్సుకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎల్. సి. కానీ, లేదా దానికి తగిన పరీక్ష కానీ ప్యాసు కావలెను. తోళ్ల వృత్తి పరిశ్రమకు సంబంధించినవారికి ప్రాముఖ్య మివ్వబడును.
(2) తోళ్ల సామానుల తయారీలో డిప్లమో కోర్సు (3 సం.లు)	వయస్సు: 1—7—57 తేదీకి కనీసము 14 సం.లు గరిష్ఠ పరిమితి 19 సం.లు. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు, వెనుకబడిన తరగతులకు వయో గరిష్ఠ ప్రమాణములో 2 సం.లు సడలింపబడును.
(3) ఆర్టిసన్ కోర్సు (2 సం.లు)	మాతృభాషలో చదువను, వ్రాయను తెలిసి వుండవలెను. వయస్సు: 16 సం.కు తక్కువ కాకుండ వుండవలెను. పాదరక్షల గురించి కాని, తోళ్ల సామానుల తయారీ గురించి కానీ, ప్రాథమిక పరిజ్ఞానముకల హరిజన బాలురకు, మాదిగ కులం బాలురకు ప్రాముఖ్య మివ్వబడును.

చెల్లించవలసిన ట్యూషన్ రుసుము:

డిప్లమో కోర్సుకు:	సాలుకు రు. 24/-
సర్టిఫికెట్ కోర్సుకు:	లేదు.

3. సదరన్ రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్ టెక్నాలజీ, మద్రాసు.

(ఒక్కొక్క కోర్సులో 4 సీట్లు రిజర్వు చేయబడినవి)

కోర్సుల పేరు:	అడ్మిషనుకు అర్హతలు :
(1) చేతి కంపోజింగ్	
(2) లినోటైప్ అండ్ ఇంటర్ టైప్.	తెక్స్టర్లు అర్థం చేసుకొనగల ఇంగ్లీషు భాషా జ్ఞానం కలిగివుండి, పరిశ్రమలోవున్న అప్రెంటిసులు, జూనియర్ వర్కుమెన్ ఈ కోర్సులో చేరవచ్చును.
(3) లెటర్ ప్రెస్ ప్రింటింగు.	
(4) బైండింగు అండ్ ప్యాకింగు. (బైండింగు, స్టేషనరీ,ప్యాకేజి మాన్యుఫాక్చర్)	
(5) లిథోగ్రాఫ్ ప్రింటింగు.	
(6) లిథోగ్రాఫ్ స్టోన్ అండ్ ప్లేట్ తయారీ.	
(7) ఫోటో—ఎంగ్రేవింగు.	
(8) జనరల్ ఆపరేషన్.	
(9) లిథోగ్రాఫిక్ ఆర్టు వర్కు.	
(10) మోనో—కీబోర్డు.	
(11) మోనో కాస్టింగు.	

(అన్నీ 3 సం.ల పార్ట్ టైం కోర్సులు)

కావలసినప్పుడు అప్రెంటిస్‌షిప్ సంపాదించడానికి మద్రాసులోని వాణిజ్య పరిశ్రమల కొ సహాయం చేస్తుంది.

ట్యూషన్ రుసుము రు. 36/- 2 సమాన వాయిదాలలో చెల్లించవలెను.

2. దిగువ తెలిపినమాదిరి ఖరీదు చెల్లించి ఆయా ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సు నుం లభింపగల నిర్ణీత ఫారముతో దరఖాస్తులు ఈ ఆఫీసుకు 7—7—57 తేదీ మించకుం చేరునట్లు సంపవలెను.

ఇన్‌స్టిట్యూషన్ పేరు :	దరఖాస్తు ఖరీదు:
1. గవర్నమెంట్ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్ మద్రాసు-21.	19 నయా పైసా.
2. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ, మద్రాసు-21. (డిప్లమో కోర్సుకు ఫారం)	50 ,, ,,
(సర్టిఫికెట్ కోర్సుకు)	లేదు.
3. సదరన్ రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్ టెక్నాలజీ, మద్రాసు.	13 ,, ,,

దరఖాస్తు ఫారముల కొరకు వ్రాసుకొనేప్పుడు స్వంత అడ్రసు వ్రాసి, స్టాంపు అంటించి కవరుపంపవలెను. 3—7—57 తరువాత చేరు రిక్వెజిషనులు గమనింపబడవు.

డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

వివిధపై ఖాలలో నల్లరాయి (Granite Stone) భారీగా సప్లయి చేయగల నమ్మకమైన వారు కావలెను. కనీసపు ధరలు, రాయి పుటక మొదలైన పూర్తి వివరాలతో వ్రాయండి. బాక్స్ నం. 273, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు.

రేడియో ఇంజనీరింగ్ కోర్సు చదవడానికి అభ్యర్థులు కావలెను. నెలకు రు. 150 నుంచి రు. 300 ల వరకు ఆదనంగా సంపాదించుకొనండి. సీట్లు చాలా మితంగా వున్నవి. వెంటనే మీ సీట్లను బుక్ చేసుకొనండి. అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. కాని దానికి సమానమైన పరీక్ష కాని (ప్యాసైనా, తప్పినా చేరవచ్చును) ప్రాస్పెక్టసుకు, దరఖాస్తు ఫారముకు 75 న. పై. పంపండి. వివరములకు: ప్రిన్సిపాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో (కాప్ట్స్), బ్రాడీపేట రోడ్డు, గుంటూరు—1.

ఆంధ్రధనలంద, ప్రాచ్య కళాశాల, గుడివాడ, (కృష్ణా)

1. ప్రిన్సిపాల్, యం. ఏ., 2. సంస్కృత బోధనాచార్యుడు, 3. ఆంధ్రభాషా బోధకుడు. దరఖాస్తులు 10-7-57 లోగా ప్రెసిడెంటుగారికి అందవలెను.

భాషాప్రవీణ, విద్యాప్రవీణ (సాహిత్య) ప్రిలిమినరీ తరగతులు ప్రారంభింపబడును. విద్యార్థులకు ఉచిత భోజనవసతులు ఏర్పాటు చేయబడును.

(సం) డా. ఆద్దుమిల్లి నారాయణరావు, యం. బి. బి. యస్., ప్రెసిడెంటు.

అమ్మకము

లిక్విడేషనులో వున్న సౌత్ ఇండియా షీట్ మెటల్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ తాలూకు, అమెరికన్ తయారీ లైట్ ప్రెస్ (నం. 0, 1, 2 అండ్ 3) మోటార్ అండ్ స్టార్టర్‌తో కంప్లీటుగా వున్నది, మాస్టర్ సెంటర్ లేతు. కటింగ్ అండ్ ఇతర మెషిన్లు, డైస్, పనిముట్లు వగైరా, మద్రాసు, హైకోర్టు అఫిషియల్ లిక్విడేటరుగారి ఇన్‌స్ట్రక్షన్స్ క్రింద, సెయింట్ తామస్‌మౌంట్, నం. 9, గ్రేట్ సదరన్ ట్రంకు రోడ్డు వద్ద 6-7-57 ఉ. 10-30 గం.కు వేలంలో అమ్మబడును. ముగ్రేన్, మద్రాసు—1.

వేలం అమ్మకము

సయూనాన్ ప్రింటింగ్ ప్రెస్, ఫర్నిచరు, ఉపయోగకరమైన యితర అయిటములతో సహా కుట్టి అండ్ రావ్ తండియార్పేట వర్కుషాపుకు సంబంధించిన విలువైన మెషినరీ 6-7-57 ఉ. 11 గం.కు మద్రాసు, తండియార్పేట, కుప్పం రోడ్డు, నం. 24-ఎల్, కుంబాలమ్మన్ కోయిల్ వీధి, వద్ద వర్కుషాపు ఆవరణలో మద్రాసు 3, లైట్ అండ్ కంపెనీ వారిచే, కుట్టి అండ్ రావు, (ఇంజనీర్స్) లిమిటెడ్, (లిక్విడేషనులో వున్నది.) విషయంలో మద్రాసు, హైకోర్టు, అఫిషియల్ లిక్విడేటరుగారి ఇన్‌స్ట్రక్షన్స్ క్రింద వేలంతో అమ్మబడును. 1957 జులై 4,5 తేదీలలో ఉ. 11 గం. నుంచి సా. 4 గం. వరకు సామానులను తనిఖీ చూచుకోవచ్చును.

టెండర్లు

ఆంధ్ర విశ్వ విద్యాలయము, వాల్తేరు, న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్టుమెంటుకు ఫర్నిచరు సప్లయిచేసే పనికి సీల్డు టెండర్లు 10-7-57 బుధవారం సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు నాట ఖరీదు క్రింద రు. 9 చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎన్. ఎల్. నరసింహం, అసిస్టెంట్ రిజిస్ట్రార్, (అక్కౌంట్స్).

మెషినరీ అమ్మకము

రెడీ స్టాకులలో నుండి దొరకును. 75, 80, 100, 140, 165, 200 హా. ప. సరికొత్త ఇంగ్లీషు తయారీ స్లిప్‌రింగ్ ఏ సి ఎలెక్ట్రిక్ మోటార్లు 960/1440 RPM -ఇంకను ఇతర వివిధ మోటార్లు దొరకును. వివరములకు: **Manohar Brothers, 4, Commerce House, Medows Street, Fort, Bombay 1. Phone: 34496 and also at 47, Errabalu Chetty Street, Madras.**

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా యిదివరకే యివ్వబడ్డవి. షరతులకు ఇంగ్లీషులో వ్రాయండి. **Post-Bag No. 6901, Santa Cruz,—West Bombay.**

ప్రకటన

శ్రీ గౌతమీ విద్యాపీఠం — రాజమహేంద్రవరం. ఆంధ్ర యూనివర్సిటీ వారిచే రికగ్నిషన్ కాబడిన సంస్కృత విద్యాలయం. (కాలేజి) నూతనంగా 3-7-1957 న తెరువబడును. భాషాప్రవీణ, సాహిత్య విద్యాప్రవీణ, ప్రిలిమినరీ కోర్సులు, ఎంట్రెన్సు (రాజమండ్రి, సీతంపేట, శ్రీ రాజా కాండ్రేగులవారి భవనములో) ప్రారంభింపబడును. విద్యార్థులు దరఖాస్తు పెట్టి చేరవలెను. బీద విద్యార్థులకు భోజన సదుపాయమున్నూ, విద్యాప్రవీణ చదువుకునే వారికి నెలకు రు. 4 సహాయమున్నూ చేయబడును. ఉపాధ్యాయులుగా రాదలచినవారు దరఖాస్తు చేసి సెక్రటరీని కలుసుకోవలెను. కాం. జ. గోపాలరావు, సెక్రటరీ, రాజమహేంద్రవరం.

తెనాలి తాలూకా, కొండముది శివారు ఆలూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానములో వాహనశాల నిర్మించుటకు రు. 3,600 లు శాంక్షను అయియున్నది. సీల్డు వేయబడిన టెండర్లు 3-60-57 సా. 4 గంటలకు తీసుకొనబడును. టెండర్లు వేయబడేముందు ట్రస్టీగారికి రు. 150 లు డిపాజిట్టు కట్టి క్రమమైన రశీదుపొంది టెండర్లలో పాల్గొనవలయును. సీల్డు టెండర్లు తెనాలి తాలూకా హెచ్. ఆర్. అండ్ సి ఇ. ఇన్‌స్పెక్టరుగారి యెదుట తెరువబడును. లోయస్టు టెండరుదారుకు యివ్వబడును. వివరములు టెండర్లు వేయబడేముందు ట్రస్టీగారు చెప్పగలరు.

(సం) మర్రివాడ ఆంజనేయులు, ట్రస్టీ.

కారంచేడు పంచాయతీ ఆఫీసులో రెండవ బిల్లు కలెక్టరుగా పనిచేయుటకుగాను అప్లికేషన్లు 2-7-57 తేదీలోగా యీ క్రింద సంతకము చేయబడినవారి విలాసమునకు పంపవలెను. పోస్టు ఖాయమైనది. జీతము స్కేలు 25—1—35 మరియు అమలునందున్న కరువు భత్యము. విద్యార్హత-మూడవ ఫారమునకు తక్కువకాకుండా ప్యాస్‌అయి వుండవలెను. రొక్కహామీ రెండు వందల రూపాయలు. పర్సనల్ సెక్యూరిటీ వెయ్యి రూపాయలకు యివ్వవలెను.

(సం) జి. అమరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కారంచేడు, 21—6—57.

ఆంధ్రా టెక్నికల్ కాలేజి

రామాటాకీస్‌ఎదుట, గాంధినగరం, విజయవాడ 2. ఓవర్‌సీస్ మరియు డ్రాఫ్ట్స్‌మన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

పోస్టల్ మరియు రైల్వే టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను పని చేయుటకు ట్రెయినింగ్‌కు అభ్యర్థుల (స్త్రీలు, పురుషులు) వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు—ఎస్. ఎస్. ఎల్. సి. వరకు. నాలుగు అణాల (25 న.పై.) తో వ్రాయండి, **"Selection Committee" Telegraph and Wireless Training College, Guntur-2.**

బ్రహ్మపుత్ర వరద ప్రమాదం

గౌహతి, జూన్ 24— ప్రతి సంవత్సరం వరదలతో లక్షలాది ప్రజలను నిరాశ్రయులను చేసే బ్రహ్మపుత్రానదికి కొన్ని వారాలుగా అతి తీవ్రమైన వరదలు వస్తున్నాయి. వరద నీరు అస్సాం పారిశ్రామిక నగరమైన డిబ్రూగర్ రక్షణ నిమిత్తం వేసిన అడ్డుకట్టలను తాకుతున్నదని తెలుస్తున్నది.

మైజన్ వద్ద ఉన్న రాతి అడ్డుకట్ట తీవ్రమైన పరీక్షకు గురి అయింది. కట్ట తెగిపోకుండా కార్మికులు అహోరాత్రం పనిచేసి గట్టి పరుస్తున్నారు.

కేరళలో కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనం

కార్మిక, కర్షక, యువజన వర్గాలలో ఇతోధికంగా సాన్నిహిత్యానికి కృషి

కార్యవర్గం నిర్ణయాలపై శ్రీ మాధవన్ నాయర్ వివరణ

ఎర్నాకులం, జూన్ 24:—

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పునరుద్ధరింపజేయడానికై అనేక చర్యలను కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న నిర్ణయించింది.

పారిశ్రామిక, వ్యవసాయక కార్మికులను సమీకరించి యువజనులతోను, రైతులతోను ఇతోధిక సాన్నిహిత్యంతో కేరళ కాంగ్రెసు కృషి చేయగలదని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. ఎ. దామోదరమీనన్ నేడు ఇక్కడ వెల్లడించారు.

నిర్మాణ కార్యక్రమ నిర్వాహకశాఖను, సేవాదళ్‌ను కూడా ఇతోధికంగా శక్తిమంతం చేసి, సాంస్కృతిక కార్యక్రమాలపట్ల ఎక్కువ శ్రద్ధ నక్తులను ప్రదర్శించడానికి కూడా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పునరుద్ధరింప జేయడానికి ప్రాథమిక చర్యగా ప్రజలతో సాన్నిహిత్యంవృద్ధి చేసుకొనడానికి రాష్ట్రంలో కాంగ్రెసు కార్యక్రమాన్ని పటిష్ఠం చేయడానికి కేరళ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించిందని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. పి. మాధవన్ నాయర్ అన్నారు.

కాంగ్రెసు అధికారంలో వున్నా, లేకపోయినా సేవానిరతితో ప్రజలకు సేవజేయడమే కాంగ్రెసు కార్యక్రమమని, ప్రజాసామ్యంపట్ల దానికిగల విశ్వాసమే దీనికి కారణమని కూడా శ్రీ మాధవన్ నాయర్ అన్నారు.

కాంగ్రెసుపార్టీని శక్తిమంతం చేయడానికై ప్రజల కష్టాలను సాకుగా తీసికొని, వాటిని గోరంతలు కొండంతలుగా చేసి ప్రచారంచేయడం కాంగ్రెసు విధానంకాదని పత్రికా విలేకరులతో శ్రీ మాధవన్ నాయర్ అన్నారు. ఇతర పార్టీల తప్పులనుగాని, ఇతరుల అసమర్థతనుగాని అవకాశంగా తీసికొని పైకిరావాలన్న ఉద్దేశ్యం కూడా కాంగ్రెసుకు లేదని, అది స్వశక్తిపైనే ఆధారపడదలచిందని కూడా కాంగ్రెసు కార్యదర్శి అన్నారు.

కేరళరాష్ట్రంలో మ్యూనిస్టుపార్టీ అధికారంలో వున్నంతమాత్రంచేత, తనకు నిశ్వాసం లేని మార్గాలను అనుసరించి, ఆందోళన సాగించడంకూడా కాంగ్రెసు అభిమతం కాదన్నారు.

అయితే, అధికారంలోవున్న పార్టీ సక్రమంగా వ్యవహరించకుండా, తమ పార్టీ సభ్యులకు మాత్రమే లాభదాయకంగా వుండగల విధంగా, ధర్మానికి విరుద్ధంగా వ్యవహరించగల సన్నంలో, ఆందోళన సాగించవలసిన పరిస్థితి అప్పుడు రావచ్చునని ఆయన సూచించారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు ఇద్దరిలోను ఒకరు ప్రచార, సమాచార శాఖలను నిర్వహిస్తారని, మరొకరు ఎన్నికలశాఖను నిర్వహిస్తారని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దామోదర మీనన్ అన్నారు. తను ప్రచార, సమాచార శాఖలను నిర్వహించగలనని, మరో కార్యదర్శి శ్రీ ఉదయభాను ఎన్నికల శాఖను నిర్వహించగలరని కూడా శ్రీ దామోదర మీనన్ వివరించారు.

ఒక ఆర్థిక వ్యవహారాల సంఘాన్ని, మరొక న్యాయ సహాసంఘాన్ని కూడా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నియమించింది.

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీచేనియమించబడి, ప్రస్తుతం కాంగ్రెసు నియమావళి సవరణలను పరిశీలిస్తున్న ఉపసంఘానికి కేరళ ప్రదేశ్ అభిప్రాయాలను తెలియజేయడానికై శ్రీ దామోదరమీనన్ కన్వీనర్‌గా నలుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని కూడా కార్యవర్గం నియమించింది.

సరసమైన ధరలకు సరుకులు సప్లయి

శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయి సూచన

అహమ్మదాబాద్, జూన్ 24—ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయ్ నేడిచ్చట సెంట్రల్ ఇండియా బ్యాంకి బ్రాంచీకి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో సరుకుల కొరత ఏర్పడగలదనే యోచనతో ధరలు పెంచవలదని, అలాచేయడంవల్ల విదేశ కరెన్సీ నిల్వలలో దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని వర్తక వాణిజ్య వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలోని ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాలను నివారించడంలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు ప్రభుత్వంతో సహకరించినప్పుడు, దేశానికి మాత్రమేకాక, తమకు కూడా హానిని కలిగించుకున్నవారు కాగలరని శ్రీ లాల్‌భాయ్ హెచ్చరించారు.

గత ఆరు నెలలుగా విదేశ కరెన్సీ నిల్వలలో వచ్చిన చిక్కులు కారణంగా దేశంలోని ఏర్పడగల చిక్కులు, విదేశీయులు మనకు సరసతి సౌకర్యాలు కలిగించే వరకు పరిష్కారం కాకపోవచ్చునని, దేశంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పి, ప్రజలకు అవసరమైన వస్తువుల ఉత్పత్తికి కూడా అవరోధాలు కలగవచ్చునన్నారు. కనకనే అందుబాటులో వున్న సరుకుల నన్నింటిని సమానంగా, న్యాయమైన ధరలకు సప్లయి చేయవలసిన బాధ్యత వర్తకులమీద, పారిశ్రామికులమీద కలదన్నారు.

దీనికి ముందు సెంట్రల్ ఇండియా బ్యాంకి వైస్—చెయిర్మన్ శ్రీ పి. హెచ్. బాభా అతిథులకు స్వాగతం చెప్పారు.

నెల్లూరు, జూన్ 21—శ్రీ రామగిరి సుందరమ్మ అనే 23 ఏండ్ల యువతి శవం గత బుధవారం సర్వేపల్లి రిజర్వాయర్ సప్లయ్ ఛానల్‌లో కనుగొనబడింది. తల్లి పేరిట ఒక జాబు కూడా వ్రాసిపెట్టి ఈ దేహత్యాగమునకు పూనుకున్నదట. నవాబుపేట పోలీసులు పంచనామా జరిపించారు.

పార్లమెంటులో వ్యయకర్తనం

స్పీకర్, చెయిర్మన్ వేతనాలు, ఆఫీసు ఖర్చులు తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 24—రాజ్యసభ చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్, లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ జూన్‌నుంచి తమ వేతనాలలో నూటికి పదివంతులు తగ్గించుకొనడానికి నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.

లోకసభ డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావుగార్లు కూడా యిదేవిధంగా తమ వేతనాలను తగ్గించుకొనడానికి నిర్ణయించుకున్నారు.

రాజ్యసభ చెయిర్మన్, లోకసభ స్పీకర్‌కూడా కేంద్రమంత్రులతో సమానంగా నెలకు 2,250 రూపాయల వేతనం తీసుకుంటున్నారు. డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చెయిర్మన్ జీతం నెలకు 2,000 రూపాయలు.

ప్రభుత్వంలో వ్యయకర్తనకు కేంద్ర మంత్రులు చేసిన నిర్ణయం దృష్ట్యా స్పీకర్, చెయిర్మన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

రాజ్యసభ సభ్యులలో కొంతమంది నెలకు 400 రూపాయలు చొప్పున తాము తీసుకుంటున్న వేతనాలలో నూటికి పదివంతులు తగ్గించుకొనడానికి స్వచ్ఛందంగా అంగీకరించారు. ఒక సభ్యుడు నెలకు 50 రూపాయలు తగ్గించడానికి కూడా తాను అంగీకరించగలనని తెలియజేశారట.

ఇంతేగా, రాజ్యసభ, లోకసభ కార్యదర్శులు తమ కార్యాలయాలు పనిచేయడంలో దక్షతను పెంచడం మాత్రమే కాక, వ్యయకర్తనకు కూడా, స్టేషనరీని (కాగితాలు) తదితర పరికరాలను వాడడంలో పొదుపరితనానికి వీలుగా కొన్ని ఏర్పాట్లు చేశారు. ఈ చర్యలవల్ల లోకసభ సెక్రటేరియట్ సాలీనాచేసే 15 నుంచి 16 లక్షల రూపాయల ఖర్చులోను కనీసం రెండు లక్షల రూపాయలైనా పొదుపు కాగలదని భావిస్తున్నారు.

లోకసభ సెక్రటేరియట్‌లో వ్యయకర్తనకు తీసుకున్న చర్యలలో ముఖ్యమైనవి యివి:—కాగితాల వాడకం తగ్గింపు; గ్లేజ్ పేపరు స్థానే మామూలు కాగితం వాడడం; విద్యుచ్ఛక్తి వాడకంలోనం, సామానుల వినియోగంలోను పొదుపరితం; టెలిఫోనుల సంఖ్య తగ్గింపు; కమిటీ మీటింగ్‌లు, విదేశాల పెద్దలు వచ్చినప్పుడు సన్మానాలకు, విందులకు చేసే ఖర్చుల కత్తిరింపు.

సెక్రటేరియట్‌లోని ప్రతి గెజెటెడ్ ఆఫీసరు ఒక గంట అదనంగా పనిచేయాలని, ఆఫీసు ఉద్యోగి ప్రతి ఒక్కరు మామూలుకంటె నూటికి పది హేనువంతులు అదనంగా పనిచేయాలనికూడా ఒక సర్క్యులర్ మ జారీచేశారు.

మద్రాసు రాష్ట్రంలో చేనేత పరిశ్రమ

కేంద్ర ప్రభుత్వ ధనసహాయం

బొంబాయి, జూన్ 22—భారత ప్రభుత్వ టెక్స్‌టైల్ కమిషనర్ నెలకొల్పిన ప్రభుత్వ సంఘం అయిదు చేనేత పథకాలను అమలు జరపడానికి మద్రాసు ప్రభుత్వానికి 83 వేల రూపాయల గ్రాంటు, 4,05,500 రూపాయల ఋణం మంజూరు చేసింది. సుమారు 19,500 మంది చేనేత వారిని సహకార రంగంలోకి తీసుకు రావడానికి ఒక పథకం అమలు జరుపబడుతుంది.

మద్రాసు కార్మికమంత్రి

కౌన్సిల్‌కు ఎన్నిక

మద్రాసు, జూన్ 24—మద్రాసు పరిశ్రమ, కార్మిక శాఖల మంత్రి శ్రీ ఆర్. వెంకటామన్ గారు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నిక అయినట్లుగా నేడు అధికార ప్రకటన వెలువడింది.

శ్రీ యం. భక్తవత్సలంగారి రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీకి ప్రకటించబడిన బై-ఎలెక్షన్‌లో శ్రీ వెంకటామన్‌గారు ఒక్కరి నామినేషన్ మాత్రమే దాఖలు అయింది.

కిందటి జనరల్ ఎన్నికలలో పోటీచేయని శ్రీ వెంకటామన్‌గారు మద్రాసు మంత్రిగా నియమింపబడ్డారు. అందువల్ల కౌన్సిల్‌కు ఎన్నిక కావడానికి నామినేషన్ దాఖలు చేయడం పాఠకులకు విదితమే.

బియ్యం ధరలు తగ్గుదల

చీరాల, జూన్ 13—గతవారంలో ఉన్న ధరలకన్న నిన్న ధరలకు కుసుమ, సన్నాలు బియ్యం 144 బస్తా 1 కి రు. 1-8-0 తగ్గినది. ఇంకను తగ్గునని ప్రజలు ఆశిస్తున్నారు. చౌడిపోలు వెంటనే ప్రభుత్వంవారు ఏర్పాటు చేయవలెనని బీదప్రజలు ఆశిస్తున్నారు. అట్లు చేయుచో బియ్యం ధరలు యింకను తగ్గునని ప్రజ అనుకొంటున్నారు. (మ. వి.)

వేసవి విశ్రాంతి కేంద్రంగా అరకులోయ అభివృద్ధి

మంత్రి శ్రీ బసవరాజుగారి అభిభాషణ

విశాఖపట్నం, జూన్ 20—ఆంధ్రప్రదేశ్ ప్లానింగు డెవలప్‌మెంటు మంత్రి శ్రీ పి. బి. రాజుగారు 16 వ తేదీని అరకు లోయకు వచ్చారు

ఆ సాయంత్రం గ్రామ నాయకుల శిక్షణ శిబిరం సందర్శించారు. అచ్చటి కొండజాతి ప్రజల అభ్యుదయానికి అందరూ కృషి చేయాలని ఆయన అక్కడి వారికి ప్రబోధించారు.

17 వ తేదీని మంత్రి అచ్చటి పండ్ల తోట, పట్టు పరిశ్రమ కేంద్రం, వ్యవసాయాభివృద్ధి కేంద్రం దర్శించారు.

సాయంత్రం కమ్యూనిటీ డెవలప్‌మెంటు, కాలనైజేషన్ స్కీము గురించి ఉద్యోగులతో చర్చించారు. వివిధ శాఖలమధ్య సహకారం ఉండాలని, అన్నారు. అరకులోయ అభివృద్ధికి కృషి చేయబడుతున్నప్పుడు దానినిఒక వేసవి విశ్రాంతికేంద్రంగా కూడా చేయటానికి ప్రయత్నించాలని మంత్రి చెప్పారు. అచ్చట మంచినీటి సరఫరా విషయమై శ్రద్ధ వహించాలని చెప్పారు.

తర్వాత మంత్రి విశాఖపట్నం వచ్చి పెందుర్తి, సింహాచలం వెళ్లారు. సింహాచలంలో వరాహ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించారు.

19 వ తేదీ ఉదయం మంత్రిగారు కింగు జార్జి ఆస్పత్రి, ఆంధ్రా యూనివర్శిటీ చూశారు. మంత్రి ఆ రోజునే కలకత్తా మెయిలులో తిరిగి హైదరాబాదు వెళ్లారు.

తిక్కన జయంతి

పామర్రు, జూన్ 18—నిన్న సాయంకాలం విద్వాన్ శ్రీ తిపిర్నేని వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను తిక్కన సోమయాజి జన్మ దినోత్సవం జరిగింది. ఆంధ్ర భాషకు తిక్కన మహాకవి గావించిన మహోపకారం గురించి శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, తుర్లపాటి తిరుమల రావుగార్లు ప్రసంగించారు.

నూర్జహాన్ సెంట్సు. 5 రోజులుపరిమళముండును అన్నిచోట్లదొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

టాన్సిల్ పైంటు
ఈ మందు రెండు పూటల రాయుచుండిన గొంతులోని ఉండలను (Tonsils) వాపును, నొప్పులను తగ్గించి ... వెలుపలను తెల. సీసా రు. 2. అన్ని మందులషాపులలో దొరుకును.
ఔషధి ఫార్మస్యూటికల్స్, గుడివాడ.

సగంకంటె తక్కువ దరకు
జూలై 15రోజులు వరకు మాత్రమే
స్విస్ వాచీలు పేరొందిన ఫ్యాక్టరీలలో తయారింపబడ్డవి.
ప్రతిదీ 10 సం.లు గ్యారంటీ
ఉచితం: ఒకేసారి 3 రిస్టువాచీలకొంటే ఒక రిస్టువాచి, రెండు రిస్టువాచీలకు ఒక పాకెట్ వాచి, ఒక రిస్టువాచికి ఒక ఫౌంటెన్ పెన్ ఉచితము.



పాకెట్ వాచ్ 38/- 13/-
రేడియం పాకెట్ వాచ్ 38/- 15/-
జర్మనీ టైంపీసు 38/- 15/-
సుపీరియర్ అలారం 36/- 17/-



21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 80/- 39/-
21 జా. రోల్డుగోల్డు 85/- 42/-
15 జా. వాటర్ ప్రూఫ్ 75/- 36/-



21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 88/- 42/-
21 జా. రోల్డుగోల్డు 95/- 45/-
17 జా. వాటర్ ప్రూఫ్ 75/- 37/-



15 జా. రోల్డుగోల్డు 73/- 35/-
15 జా. 10 మైక్రోన్సు 75/- 38/-

15 జా. రోల్డుగోల్డు 75/- 36/-
15 జా. 10 మైక్రోన్సు 80/- 39/-



5 జా. రోల్డుగోల్డు 50/- 24/-
15 జా. రోల్డుగోల్డు 68/- 32/-
H. DAVID & CO.
POSTBOX No. 11424, CALCUTTA

"వివిధశాఖల మధ్య సహకారం అత్యంత ముఖ్యం"

విశాఖ జిల్లా ప్లానింగ్ కమిటీ సమావేశంలో మంత్రి శ్రీ బసవరాజుగారి హితవు

విశాఖపట్టణం, జూన్ 20—విశాఖపట్టణం కలెక్టరు ఆఫీసులో ప్లానింగ్, డెవలప్‌మెంటు కమిటీల ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశానికి ప్లానింగ్‌మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు అధ్యక్షత వహించారు. సభ్యులు డెవలప్‌మెంటు కృషి వివరాలను తెలియజేశారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు మాట్లాడుతూ పనులు చాలా చురుకుగా జరుగుతున్నవనీ, ప్రజలు, ఆఫీసర్ల సహకారం లభిస్తున్నదనీ అన్నారు. ప్రజల ఉత్సాహానికి తగినంత డబ్బు ప్రభుత్వం యివ్వటం లేదన్నారు. ఉరతం ప్రాంతంలో సుమారు 52 రోడ్లు శ్రమదానంతో వేయబడినవనీ, వాటిని నిర్వహించే బాధ్యత ప్రభుత్వం వహించాలనీ కోరారు. శ్రీ రామయ్య చెట్టిగారు మాట్లాడుతూ నీటి వనరులను అభివృద్ధి చెయ్యాలన్నారు. సబ్బవరం బ్లాకు ప్రతినిధి శ్రీ సత్యన్నారాయణగారు మాట్లాడుతూ సబ్బవరం, పరవాడా, భీమునిపట్టణం ప్రాంతాలు చాల వెనుకపడినవనీ, అందలి ప్రజలు చాల బీదవారు కనుక ప్రభుత్వం హెచ్చు ధనం యివ్వాలనీ అన్నారు. శ్రీ నాగయ్యగారు మాట్లాడుతూ వస్తువుల ధరలు క్రమబద్ధం చెయ్యాలనీ, బంజరు భూములు తొందరలో పంచిపెట్టాలనీ, చిన్నతరహా నీటి సదుపాయాలకోసం ఇంకా ధనం ఖర్చు పెట్టాలనీ చెప్పారు.

శ్రీ బసెట్టి అప్పారావు (యం.యల్.ఏ.) గారు మాట్లాడుతూ లోకల్ డెవలప్‌మెంటు ప్రణాళికలు మునిసిపల్ ప్రాంతాలకు కూడ వర్తింప చెయ్యవలసిందని కోరారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ జె. వి. కె. వల్లభరావుగారు మాట్లాడుతూ సాంఘిక, కల్చరల్ వాటికి డబ్బు తక్కువగా ఖర్చుపెట్టి ఎక్కువ డబ్బును అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చు చెయ్యవలసిందిగా కోరారు. శ్రీ వీరన్న పడాలు (యం.యల్.ఏ.) గారు మాట్లాడుతూ కొండ ప్రాంతాల వారిని ఎక్కువ అభివృద్ధి చెయ్యాలని కోరారు.

శ్రీ బసవరాజుగారు మాట్లాడుతూ, ప్రజల కార్యక్రమాలలో తప్పులు జరుగుతున్నట్లు వినటం తనకు ఇది మొదటసారి అన్నారు. ఈ పరిస్థితి వెంటనే తొలగిపోవాలన్నారు. వల్లభరావుగారు చెప్పినట్లు సాంఘిక, కల్చరల్ పనులకు తక్కువ డబ్బు ఖర్చుపెట్టడం అవసరం అన్నారు. ప్రజల కోరికలు చాల ఉన్నాయి. అవి కొంతవరకైనా నెరవేరకపోతే వారిలో నిస్పృహ కలుగుతుందన్నారు. ప్రజలు ఇప్పుడు నాగరికతా వాతావరణంలోకి వస్తున్నారు. జీవన ప్రమాణం పెంచుకోవాలని, సుఖాలు అనుభవించాలని కోరికలు కలుగుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాలలో ప్రజలు చాల ముందుకు వస్తున్నారని వారికోసం ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టడం మంచిది కాదన్నారు. జాతీయ విస్తరణ బ్లాకులు తదితర అభివృద్ధి పనులు ప్రజల ఉపయోగం కొరకేనని వారికి తెలియబర్చాలన్నారు. ప్రజల ఉత్సాహాన్నిబట్టి ఆ ప్రాంతపు పనులు జరుగుతూ ఉంటాయన్నారు. ప్రజల సహకారం ఎంత అధికంగా ఉంటే, ఆ ప్రాంతంలో పనుల అంత తొందరగా అవుతాయన్నారు. ఉద్యోగులు ప్రజల ఉత్సాహాన్ని కనిపెట్టి వారికి అండదండలుగా ఉండి వారికి సహాయం చెయ్యవలసిందని కోరారు.

రెడ్‌క్రాస్ భవనం

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ త్రివేది ఈరోజు రెడ్‌క్రాస్ భవనానికి శంకుస్థాపన చేశారు. భవనం ఖరీదు 15,000 ఉంటుందని తేలింది. శంకుస్థాపన స్థలానికి రాగానే గవర్నరు దంపతులను కలెక్టరు దంపతులు, రెడ్‌క్రాస్ సంఘ సభ్యులు ఆహ్వానించారు. ఇందులో శ్రీ టలట్‌సన్ నూనె కర్మాగారం యజమాని), శ్రీ జి. యస్. యస్. మూర్తి (కింగ్‌జార్జి హాస్పిటల్ సూపరింటెండెంటు), శ్రీ దిగుమర్తి రామస్వామి, పాండురంగ నరసింగరావు గారలు కలరు.

శ్రీమతి కుసుమ త్రివేది పూజచేసిన తరువాత గవర్నరు భవనానికి శంకుస్థాపన చేశారు తరువాత భారతీయ స్త్రీ సమాజం వారి భవనంలో ఇండియా రెడ్‌క్రాస్ సొసైటీవారి యాజమాన్యమున శ్రీ పాండురంగ నరసింగరావుగారిచే గవర్నరు దంపతులకు ఫేరువెల్ ఎడ్రసు చెప్పబడింది.

గవర్నరు మాట్లాడుతూ తనని సభ్యుల మాటలు చాల కదిపినాయని, తను నాలుగు సంవత్సరాలలోను సుమారు 9 నెలలు విశాఖపట్టణంలో గడిపానని అందువల్ల తను చాలమంది స్నేహితులను సంపాదించుకొన్నానన్నారు. ఈ విధమైన భవనం ఎంతో అవసరం అని, తన స్నేహితులకు వందనములు చెప్పారు. కలక్టరు శ్రీ కామత్‌గారు వందన సమర్పణ చెప్పారు.

కోటిపల్లిలో మంత్రులకు స్వాగతం

కోటిపల్లి, జూన్ 20—విద్యాశాఖా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు, స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ఇటీవల కోటిపల్లికి రాగా వారికి రాజమండ్రి కలెక్టర్ శ్రీరామమూర్తిగారు, తహసీల్దార్ కె. యస్. ప్రకాశరావుగారు, పంచాయతీ అధ్యక్షులు పి. రాజభూషణంగారు స్వాగతమిచ్చారు.

అనంతరం మంత్రులు పంచాయతీ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ పంచాయితీ వారు మంత్రులను సన్మానించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై మంత్రు లిరువురుకూడా మాట్లాడారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

పుదుచ్చేరి, జూన్ 24—కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, యూనివర్శిటీ గ్రాంటుల కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్‌లు జులై 4 వ తేదీన ఇక్కడికి వస్తారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఆ రోజు ఉదయానే సంఘ సంక్షేమ కేంద్రాలను సందర్శించి రెండు కొత్త సంక్షేమ కేంద్రా భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

తెలుగునాడు

యలమంచిలి

ఈ గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి, మాలినీ దుర్గా నవగ్రహ ఆలయ ప్రతిష్ఠాపకులు శ్రీరామ మహాసామ్రాజ్య, సత్ర, రుద్ర, మహేంద్రాది యాగములు, కోటిపత్రి, కుంకుమ పూజలాది యాగాలు చేసిన శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణగారు ఈ నెల 4 వ తేదీని తురీయాశ్రమోపదేశాలను పొంది సన్యాసం స్వీకరించారు. ప్రణవోపదేశమును పొందిన శ్రీ సచ్చిదానంద భారతీ స్వాములవారు వీరికి ఉపదేశము గావించి శ్రీ జ్ఞానానందభారతి యను నామధేయ మొసగారు.

* * * *

ఉత్తర ఆంధ్ర మండలికి చెందిన హిందీ ప్రేమీ మండలి శాఖ నొకటి సదరు మండలి వ్యవస్థాపకులైన శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారు ఈ వూరిలో నెలకొల్పారు. మండలికి కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు శ్రీ పి. వి. సూర్యనారాయణరాజు. ఉపాధ్యక్షులు శ్రీ గుంటూరు శ్రీహరిగారు, శ్రీ జెట్టి సూర్యారావుగారు. కార్యదర్శి శ్రీ ఆవాల వెంకట్రావుగారు, సహాయక కార్యదర్శులు : శ్రీ గుంటూరు కామేశ్వరరావుగారు, శ్రీ వడ్లమాని వెంకటసుబ్బారావుగారు. మరి ఎనిమిది మంది సభ్యులు.

విజయనగరం

మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డిగారికి రాజమండ్రికి బదిలీ అయిన సందర్భంలో ఆయనకు స్థానిక శ్రీ గీతా నృత్య కళా మందిర సభ్యులు శ్రీ ఆరిసెట్టి జగన్నాథరావుగారి భవనంలో తేనీటి విందు చేశారు. విందులో అనేకమంది పుర ప్రముఖులు పాల్గొన్నారు. విందు జరిగిన పిమ్మట మందిర బాలలచే పాటకచ్చేరి జరిగింది.

పుల్లంపేట

స్థానిక సబ్—ఇన్స్‌పెక్టర్ మిస్టర్ కాసిం సాబ్ ఇక్కడినుండి బదిలీచేయబడ్డ సందర్భంలో ఆయనకు శ్రీ రామకృష్ణారెడ్డిగారు (మాజీ పుల్లంపేట పంచాయతీబోర్డు అధ్యక్షులు) పోలీస్ స్టేషన్ ఆవరణలో జూన్ 12 వ తేదీని అల్పాహార విందు చేశారు. ఆ విందులో స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. అప్పుడు జరిగిన సమావేశానికి శ్రీ నల్లప్ప నాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ రామకృష్ణారెడ్డిగారు మరి కొందరు ఉపన్యసించారు. శ్రీ ఒ. యస్. రెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

రేపల్లె

శ్రీ పిసుపాటి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు తాము రచించిన "శ్రీమదాంధ్ర పద్మ పురాణ"మును ఇచ్చట జరిగిన సభలో వినిపించారు. సభకు శ్రీ జనస్వామి నరసింహశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. రచయిత తమ గ్రంథాన్ని అచ్చు వేయించుటకు 21 వేల రూపాయలపైన విరాళ మిచ్చిన శ్రీ పిసుపాటి లక్ష్మీనారాయణగారి దాతృత్వమును ప్రశంసించారు. శ్రీ చిట్టి సూర్యనారాయణమూర్తిగారు వందన సమర్పణం గావించారు.

భీమవరం

శ్రీ అడబాల చెన్నకేశవ రావుగారిచే స్థాపింపబడిన శ్రీ సాయి చంద్ర నికేతన్ లైబ్రరీ ప్రథమ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరుపబడినది. శ్రీ పొడూరి జోగయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కొండూరు నరసింహం (ఉగ్రశ్రీ) గారు గ్రంథాలయం పురోగమనం గురించి, వ్యాయామ క్రీడలనుగురించి ఉపన్యసించారు. తదుపరి వివిధ ఆటల, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. శ్రీ ఎ. సి. హెచ్. కేశవరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

అడివివరం

అడివివరం పూర్వ విద్యార్థి సంఘ చతుర్థ వార్షికోత్సవం ఇటీవల సంఘాధ్యక్షులు శ్రీ బవిరిసెట్టి, అప్పల నరసయ్యగారి యాజమాన్యాన జరుపబడింది. శ్రీ దివాకర్ల రామమూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు. నాటి సభలో శ్రీ దివాకర్ల రామమూర్తిగారు, శ్రీ నండూరు వెంకటప్పలాచార్యులుగారు, శ్రీ కువ్వాండారి రాఘవాచార్యులుగారు, శ్రీ మంధా మల్లిఖార్జునరావుగారు ప్రసంగించారు. 8 వ తేదీ రాత్రి విశాఖ రాఘవ కళా నికేతన్ వారిచే "కుక్కపిల్ల దొరికింది", "వాపస్" అనే నాటికలు, అడివివరం పాత విద్యార్థులచే "నా విధి" అనే నాటికలు ప్రదర్శింపబడినవి. 9 వ తేదీ రాత్రి 10 గంటలకు శ్రీ తాతా జగన్నాథరావుగారిచే రచింపబడిన "అభ్యుదయము" అనే నాటకం ప్రదర్శింపబడింది. పండిత సన్మానములు, బహుమతుల పంపకం జరిగిన పిమ్మట శ్రీ యస్. కన్నబాబుగారి కృతజ్ఞతాభివందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రంథాలయ చట్టాల సవరణ

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి శ్రీకాకుళంజిల్లా గ్రంథాలయ సంఘం విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూన్ 17—శ్రీకాకుళంజిల్లా గ్రంథాలయసంఘంవారు మొన్న యిక్కడ, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారిని రహదారీ బంగళాలో కలుసుకుని ఒక మెమోరాండం సమర్పించారు.

వెంటనే మద్రాసు, హైదరాబాదు పౌర గ్రంథాలయ చట్టాలనుసమన్వయపరచి సవరించడానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, గ్రంథాలయాల రిజిస్ట్రేషన్ రుసుము పది రూపాయలకు తగ్గించాలనీ, స్థానిక గ్రంథాలయ సంస్థలలో నామినేషన్ పద్ధతి తొలగించాలనీ, [illegible] గ్రంథాలయాలకు ప్రభుత్వ ఖర్చుతో గ్రంథాలయ నిర్వాహకులను నియమించాలనీ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారు నిర్వహించే గ్రంథాలయ శిక్షణ తరగతులను ప్రభుత్వం గుర్తించాలనీ వారా మెమోరాండంలో కోరారు.

బాపట్ల

బాపట్లలోని మూడవ వార్డులో కస్తూర్బా హరిజన బాలికావసతి గృహానికి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యల్. బి. మనోహరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో శ్రీ కోన ప్రభాకరరావు, (అడ్వకేటు) జాతీయ జెండా ఎగురవేశారు. హాస్టల్ మేనేజర్ శ్రీ దారా రామస్వామిగారు అతిథులకు స్వాగతం చెబుతూ వసతి గృహం పుట్టుపూర్వోత్తరాలు తెలియజేశారు. శ్రీ మనోహర రావుగారు మాట్లాడుతూ హరిజనులకు – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఉపకారం గురించి చెప్పారు. ఈ వసతి గృహాల నిర్వహణ సరిగా లేదనే ఒక అభిప్రాయం కలదని, అలాంటి విమర్శకు తావు లేకుండా ఈ హాస్టల్ సక్రమ పద్ధతులపై నడుపబడుతుందని ఆశిస్తున్నానని అన్నారు. స్కూలు హెడ్మాస్టరుగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

నెల్లూరు

నెల్లూరు రాయజి వీధిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 1 వ తేదీ నుంచి 18 రోజులు శ్రీ వాడరేవు సీతారామాంజనేయులు గారు మహాభారత హరికథా కాలక్షేపం జరిపారు. చివరి రోజున పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరుపబడినది. పౌరుల తరఫున శ్రీ ముంగమూరు సుబ్బారావు గారు కథకులను అభినందిస్తూ, ఉచిత రీతిని సత్కరించారు.

షెడ్యూల్డు తరగతిలో చేర్చబడిన విముక్త జాతుల అభివృద్ధి

సంక్షేమ కార్యక్రమం అమలు జరపవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ దాతర్ లేఖ

నెల్లూరు, జూన్ 22—కేంద్రప్రభుత్వం హోం శాఖకు సంబంధించిన మంత్రి శ్రీ బి. యన్. దాతర్ శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యగారికి ఒక లేఖ వ్రాస్తూ, లోగడ విముక్త జాతులుగా వుండి నేడు షెడ్యూల్డ్ తరగతుల జాబితాలో చేర్చబడిన వారి సంక్షేమంకోసం కార్యక్రమంకొనసాగించ వలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి సలహా యిచ్చినట్లు తెలియజేశారు.

ఈ ప్రణాళికలకు అవసరమైన ద్రవ్యం షెడ్యూల్డు తరగతుల అభివృద్ధి నిధినుండికాని, లేదా లోగడ విముక్తజాతుల సంక్షేమానికి కేటాయించబడిన మొత్తం నుంచి ఎంతమంది ఆ జాతులనుంచి వేరుచేయబడినారో ఆనిష్పత్తిలో ధనం ప్రత్యేకించికాని ఖర్చు పెట్టవలసినదిగా సలహా యిచ్చినట్లు వివరించారు.

శ్రీ రాఘవయ్యగారు కేంద్రప్రభుత్వానికి వ్రాసిన లేఖలో ఆంధ్రకు సంబంధించి 3 లక్షలమంది విముక్త జాతులు నేడు షెడ్యూల్డు తరగతుల క్రింద పరిగణింపబడుతున్నప్పటికీ, ఈ అదనపు సంఖ్యకు ప్రత్యేకమైన కేటాయింపు లేనందువ, విముక్తజాతులుగా ప్రస్తుతంగుర్తింపబడనందున వీరి అభివృద్ధి కార్యక్రమంస్తంభించి పోయి ఉన్నదని తెలియజేశారు.

చల్లపల్లి పంచాయతీ కాంగ్రెసుపక్ష నాయకుడు

చల్లపల్లి, జూన్ 20—దివి తాలూకా, చల్లపల్లి పంచాయతీలో కాంగ్రెసు పక్షనాయకుడుగా చల్లపల్లి ఫిర్కా కాంగ్రెసు సభ్యుడు డాక్టరు వేములపూరి సుబ్బకృష్ణ సూరిగారిని దివితాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిద్ధినేని వెంకట సుబ్బారావుగారు నియమించారు.

చల్లపల్లి పంచాయతీ కాంగ్రెసు గౌరవ ప్రతిష్ఠలను అభివృద్ధి చేయుటకు కృషిచేయవలసిందిగా డాక్టర్ సూరిగారిని కోరుతూ వారి కిచ్చిన నూతన నాయకత్వానికి మిత్రులు అభినందించారు.

మోసం చేసి, అన్యాయంగా ప్రభుత్వపు సొమ్మును కాజేసినందుకు గాను భోపాల్ పురాతన వస్తు శాస్త్ర కార్యాలయానికి చెందిన ఒక అక్కౌంటెంట్‌కు మూడేళ్ల కఠిన శిక్ష విధింపబడింది.

అభివృద్ధి కార్యక్రమాలలో యువకుల సహాయం

మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారి ప్రబోధం

(మన విలేకరి)

రేపల్లె, జూన్ 20—రేపల్లెనుంచి మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు పసరివారంగా బొబ్బర్లంక వెళ్లారు. ఇచ్చట జరిగిన సభకు శ్రీ మంతెన వెంకటరాజుగారు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు (ఎం. పి.) శ్రీ అనగాని భగవంతరావుగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షులు ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణులకు చేస్తున్న సౌకర్యాలను, ఇంకను దేశాభివృద్ధికి తలపెట్టిన ప్రణాళికల వివరాలను తెలియజేసి, వాటి నిర్వహణకు తగిన సహకార మిచ్చి దాని ఫలితమును పొందవలెనని విజ్ఞప్తి చేశారు. మంత్రికి స్థానిక పంచాయతీబోర్డు తరఫున అధ్యక్షులు శ్రీ సజ్జా వెంకటసుబ్బారావుగారు స్వాగతపత్రం సమర్పించారు. గ్రామ కాంగ్రెస్ సంఘం కూడా స్వాగతపత్రం సమర్పించింది. మంత్రి స్వాగత పత్రాలకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"నేను రైతు ప్రాంతాలు అన్ని చూడవలెనని వచ్చాను. నాగార్జున సాగర్‌కు నెహ్రూజీ ప్రారంభోత్సవం చేశారు. దానికి 160 కోట్లు ఖర్చు అవుతుంది. యువకులంతా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలి. స్కూలు విషయంలో కొంత బాధ్యత ప్రజలు వహిస్తే మరికొంత ప్రభుత్వం వహించగలదు." అల్పాహారవిందు స్వీకరించి ఆయన వల్లూరు వెళ్లారు. ఇచ్చట జరిగినసభకు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు (యం. పి.) అధ్యక్షత వహించారు. అధ్యక్షులు ఇలా అన్నారు:

"ఈ వెనుకపడిన ప్రాంతాలు మంత్రిగారితో సహా మేము అందరం చూచి మీ కష్టసుఖాలు తెలుసుకుని తగిన సహాయం చేయడానికి వచ్చినాము." శ్రీ అనగాని భగవంతరావు (ఎం. ఎల్. ఏ.), శ్రీ మంతెన వెంకటరాజు (ఎం. ఎల్. ఏ.) గార్లు మాట్లాడినపిమ్మట మంత్రి ఇలా అన్నారు.

"మీ గ్రామానికి రావటం మిమ్ములను చూడటం చాల సంతోషమైనది. జరుగుతున్న కార్యక్రమాలలో మీరంతా తగిన కృషి చేయవలసిందిగా కోరుతున్నాను."

పెదపులివర్రులో శ్రీ కనగాల శంకరరావుగారు చేసిన విందులో మంత్రి పాల్గొని నాదెళ్ల వెంకటసుబ్బయ్యచౌదరి హైస్కూలుకువెళ్లినారు. ఇచ్చట జరిగిన సభకు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు (యం. పి)అధ్యక్షత వహించారు. మంత్రి విద్యాభివృద్ధికి కొన్ని సూచనలు ఇచ్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వుండవలసిన సంప్రదాయములను తెలియజేశారు. శ్రీ భగవంతరావుగారు కూడా మాట్లాడినారు.

వెల్లటూరులో జరిగిన సభకు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు (యం. పి.) అధ్యక్షత వహించారు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యలేశ్వరపునాగేశ్వరరావుగారు స్వాగతపత్రమును చదివి సమర్పించారు. ఉపాధ్యాయ సంఘంవారు మెమోరాండమును, పంచరతాలు సమర్పించారు. అధ్యక్షులు శ్రీ వెంకటరాజుగారు మాట్లాడిన మీదట శ్రీ మంత్రి అమితమైన వడగాల్పులలో రెండు రోజులు ఇక్కడ చేసిన సంచారంలో కొంచెంగా వడకు దప్పినందున స్వాగతపత్రాలకు మెమోరాండాలకు ఉచితరీతిని సమాధానం చెప్పి కృతజ్ఞతను తెలియపరచారు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు(ఎం.ఎల్.ఏ) మంత్రికి స్వాగత మిచ్చి వారినితెనాలి తాలూకా పర్యటనకు తోడ్కొని వెళ్లారు.

జమాబందీలో పాల్గొనడానికి ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

ఏలూరు, జూన్ 22—పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కె. యస్. ప్రకాశరావుగారి కృషి ఫలితంగా మే నెలనుంచి జమాబందీకి హాజరు కాకుండా సమ్మె చేస్తున్న ఏలూరుతాలూకా గ్రామోద్యోగులు తమ సమ్మె విరమించుకొని జులై 6 వ తారీఖునుంచి జరుగనున్న ఏలూరు తాలూకా జమాబందీ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్ణయించుకొన్నట్లు రూఢిగా తెలియవచ్చింది.

ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 24—సబ్-జడ్జి శ్రీ విఠల్‌రావు కొరాట్కర్ నల్లగొండ జిల్లా సెషన్సు జడ్జిగా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ మసూద్ ఆలీకి సెలవు మంజూరు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్–జనరల్ శ్రీ జె. ఎల్. రాన్‌సన్‌కు ఒక సంవత్సరం ఎనిమిది మాసాల 24 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన తర్వాత సర్వీసునుంచి రిటైర్ అవుతారు.

హోం శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఎల్. శ్రీరాములుకు సెప్టెంబర్ 14 వ తేదీ వరకు సెలవు మంజూరు చేయబడింది. ఈయన తర్వాత సర్వీస్‌నుంచి రిటైర్ అవుతారు.

దిండిలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ జమాల్ హసన్ నిజామాబాద్ బదిలీ చేయబడినారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ రఫీ అహమ్మద్ నాగార్జున సాగర్ ఆనకట్ట స్థలం వద్ద అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్‌గా బదిలీ చేయబడినారు.

పరిశ్రమలు, వాణిజ్య శాఖలో టెంపరరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు తాత్కాలికంగా సిరమిక్స్, పోటరీలలో ఫీల్డు ఆఫీసర్‌గా నియమితులైనారు.

ఆంధ్ర షెడ్యూల్డు జాతుల సహకార, ఆర్థిక సహాయ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ వై. రామమూర్తికి 41 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈయన సెలవు అనంతరం విశాఖపట్నంలో అదే పదవిలో వుంటారు. ఈయన సెలవులో వున్నప్పుడు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (విశాఖపట్నం) ఆ పదవిని కూడా అదనంగా నిర్వహిస్తారు.

న్యాయ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ జె. వీరాస్వామి సెలవు అనంతరం అదే పదవిలో చేరుతారు.

న్యాయ శాఖలో పర్మనెంట్ సూపరింటెండెంట్ శ్రీ వి. సత్యనారాయణ ప్రస్తుతం ఆ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా పని చేస్తున్నారు. ఆయన తిరిగి ఉత్తరువులను జారీ చేసే వరకు అదే శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా పని చేస్తారు.

రాజమండ్రి పేపర్ మిల్స్ కార్మికుల సమ్మె

రాజమండ్రి, జూన్ 24—రాజమహేంద్రవరం పేపర్ మిల్స్ కార్మికులు 600 మంది నేటి ఉదయం నుంచి సమ్మె చేస్తున్నారు.

జీతం, కరువుభత్యం హెచ్చించవలసిందని, 1955—56 సంవత్సరం బోనస్ యివ్వవలసిందని కార్మికులు కోరుతున్నారు.

కార్మికుల యూనియన్ మే 18 వ తేదీని యజమానులకు సమ్మె నోటీసును యిచ్చింది. కాని, వారికి యజమానులు సమాధాన మివ్వలేదు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ విద్యాసాగర్, జాయింటు డైరెక్టర్ శ్రీ ఏ. ఎన్. రాజు, మిల్లు జనరల్ మేనేజర్ శ్రీ యస్. కె. మూర్తిగార్లు కార్మికుల ప్రతినిధులతో దీర్ఘ చర్చలు జరిపారు. కాని, యింతవరకు ఫలితం కలగలేదు.

గ్రామ నాయకుల శిక్షణ శిబిరం

పుల్లంపేట, జూన్ 14—నిన్నసాయంకాలం స్థానిక 'సభా' హైస్కూలులో కోడూరు జాతీయ విస్తరణ సేవాకేంద్రంవారిచే ఏర్పాటు చేయబడ్డ మేలా ఉత్సవాలు, తృతీయ గ్రామ నాయకుల శిక్షణ శిబిరం శ్రీ యం. రావ్‌సింగ్ (జిల్లా ప్లానింగ్ ఆఫీసర్) ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ కాసల సుబ్బరాయుడు (పంచాయతీబోర్డు అధ్యక్షులు)గారు అధ్యక్షత వహించారు.

శ్రీ రావ్‌సింగ్‌గారు మేలా ఉత్సవాల ప్రాముఖ్యంగురించి, గ్రామనాయకుల శిక్షణ ఆవశ్యకతను గురించి మాట్లాడారు. శ్రీ బి. రంగారావు (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆ రాత్రికి కుమారి యస్. కుసుమకుమారి బృందవారిచే వినోద కార్యక్రమాలు, పంచవర్ష ప్రణాళిక నిరూపించే బుర్రకథ, నాటికలు ప్రదర్శింపబడ్డాయి. పెక్కుమంది బాలబాలికలు, స్త్రీ పురుషులు ఉత్సాహముతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించారు.

పూచీ గల సవరు బంగారు ఆభరణాలు నాణ్యమైన వజ్రాలు ప్రఖ్యాతి చెందినవి
ఆదివారం వీకంసీ పనిరోజు
మద్రాసు-1
ఫోన్ 2672 గ్రామ్సు HERO
తెరచి యుండుకాలము ఉ॥ 10 నుండి సా॥ 7 గం॥ వరకు

ఆనందించండి!
మీ యింట్లోని రేడియో ఆనందజగత్తును మీరుండే గదిలోకి తెస్తుంది. మీకు ప్రియమైన స్టేషనును ట్యూను చెయ్యటమూ, హాయిగా విశ్రమించటమూనూ: విద్యుచ్ఛక్తిలేని చోట మీరుండినా, డ్రైబ్యాటరీతో పనిచేసే రేడియో అత్యుత్తమ శ్రవణానందాన్నిచ్చి, చక్కగా వినపడి, ఏ యిబ్బంది యివ్వకుండా సేవ చేస్తుంది.
ఆధారపడతగినవి, గొప్పగా పని చేసేవి అయిన "ఎవరెడీ" బ్యాటరీలు మీ రేడియోకు అత్యుత్తమమైనవి.

EVEREADY "NINE LIVES" RADIO BATTERIES
NCR 1272
నేషనల్ కార్బనువారిచే తయారైనవి.
నేషనల్ కార్బన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

కొత్త అమెరికన్ హైడ్రోజన్ బాంబు

రేడియో ధార్మిక శక్తిని స్వల్పంగా మాత్రమే ప్రసరింప జేస్తుందని ఐక్కు నివేదిక

వాషింగ్టన్, జూన్ 24—

నూటికి దాదాపు 95 పాళ్ళవరకు రేడియో ధార్మిక శక్తి యుక్తమైన మృత్యుధూళి లేకుండా వుండే హైడ్రోజన్ బాంబును ఇప్పుడు అమెరికా నిర్మించగలదని అణుశక్తి శాస్త్రజ్ఞులు నేడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తెలియజేశారు.

కాలిఫోర్నియా విశ్వ విద్యాలయానికి చెందిన ముగ్గురు పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌ను కలుసుకొని, ఆయనకు పై విధంగా తెలియ జేశారు. ఈ సమావేశానికి అమెరికన్ పరమాణు శక్తి వ్యవహారాల సంఘం అధ్యక్షుడు లూయీ స్ట్రౌస్ కూడా హాజరైనాడు.

ఇంతకుముందు నిర్మింపబడిన వాటికంటె ఇప్పుడు నిర్మించబడుతున్న హైడ్రోజన్ బాంబులనుంచి వెలువడే మృత్యుధూళి పదింట తొమ్మిది వంతులు తగ్గివుండగలదని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ జూన్ 5వ తేదీని ప్రకటించిన తరువాత హైడ్రోజన్ బాంబు నిర్మాణంలో గణనీయమైన అభివృద్ధి సాధించ బడిందని శ్రీ స్ట్రౌస్ పత్రికా విలేకరులకు తెలియజేశాడు.

"శ్రీ ఐసెన్ హోవర్ పై విధంగా ప్రకటన చేసిన సమయానికే హైడ్రోజన్ బాంబునుంచి మృత్యుధూళిని పదింట పదిపాళ్లుకూడా తగ్గించడానికి పరిశోధనలను చాలా వరకు పూర్తి చేశాము" అని ఆయన వివరించాడు.

ప్రెసిడెంట్‌కు పై విశేషాన్ని నివేదించిన శాస్త్రజ్ఞులు ముగ్గురు వీరు: డాక్టర్ ఎర్నెస్ట్ డి. లారెన్స్, డాక్టర్ మార్క్ మిల్స్, డాక్టర్ ఎడ్వర్డ్ టెల్లర్.

రేడియోధార్మికశక్తివల్ల కలిగే అపాయాలకు పరిహారం

బ్రిటిష్ భీమా నిపుణుల నివేదిక

లండన్, జూన్ 25—రేడియో ధార్మిక శక్తివల్ల కలిగే అపాయాలకు, హానికి ఎటామిక్ రియాక్టర్‌ల యజమానులే పూర్తిగా జవాబుదారీ వహించవలసి వుంటుందని ఒక భీమా వ్యాపార నిపుణులసంఘం నేడిక్కడ ప్రకటించింది.

అణుశక్తి అభివృద్ధి ఫలితంగా భీమా కంపెనీలు తమ పట్టాదార్ల విషయంలో వహించవలసిన కొత్త పూచీని గురించి ఈ నిపుణులు [illegible] విధంగా ప్రకటించారు.

"అయితే, రేడియో ధార్మిక శక్తివల్ల కలిగే హాని దృష్ట్యా తమ జీవితాలను భీమా చేయించుకోవలసిందిగా ప్రజలను కోరరాదని, బ్రిటన్‌లో ఎటామిక్ రియాక్టర్లన్నీ కూడా బ్రిటిష్ అణుశక్తి సంస్థ యాజమాన్యం క్రిందవున్నందున, రేడియో ధార్మిక శక్తివల్ల ప్రజలకు కలిగే హానికి ఆ సంస్థే బాధ్యత వహించి వారికి పరిహారం చెల్లించవలసి వుంటుందని ఈ నిపుణులవర్గం అభిప్రాయం ప్రకటించింది.

బ్రిటిష్ హైడ్రోజన్ బాంబు ప్రయోగాలు ఎవరికీ హాని కలిగించలేదట

వెల్లింగ్టన్, (న్యూజిలెండ్), జూన్ 24—బ్రిటన్ ఇటీవల పాటవ పరీక్షార్థం పసిఫిక్‌లో జరిపిన హైడ్రోజన్ బాంబు ప్రయోగాలవల్ల మనుష్యులకు గాని, మరే జీవులకుగాని ఎట్టి హాని కలగలేదని బ్రిటిష్ వైమానిక శాఖకు చెందిన కమాండర్ ఎయిర్ మార్షల్ డబ్ల్యు. ఇ. ఔల్టన్ నేడిక్కడ ప్రకటించాడు.

క్రిస్మస్ దీవులవద్ద జరిగిన ఈ బాంబు పాటవ పరీక్షలలో పాల్గొన్న శ్రీ ఔల్టన్ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ "హైడ్రోజన్ బాంబు ప్రయోగాలవల్ల ఎవరికీ ఏ విధమైన హాని కలగబోదని ఇప్పుడు నిరూపించబడిం"దని అన్నాడు.

అణ్వస్త్ర పరీక్షలు తెచ్చిపెట్టగల అనర్థకర పరిణామాలు

న్యూఢిల్లీ, జూన్ 24—ఆల్ ఇండియా రేడియో జూన్ 26వ తేదీని తన జాతీయ కార్యక్రమం పరంగా బ్రాడ్‌కాస్ట్ చేసే ప్రసంగాలలో అణ్వస్త్ర ప్రయోగాలవల్ల కలుగగల పరిణామాలను గురించి ప్రసిద్ధులైన భారతీయ విజ్ఞాన శాస్త్రజ్ఞుల అభిప్రాయాలను ప్రసారం చేస్తుంది.

ఈ కార్యక్రమంలో నేషనల్ ఫిజికల్ లెబొరేటరీ డైరెక్టర్ డాక్టర్ కె. ఎస్. కృష్ణన్, రక్షణశాఖ సలహాదారు డాక్టర్ డి. ఎస్. కొఠారీ, ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ పి. మహేశ్వరి, డాక్టర్ వి. ఆర్. ఖనోల్కర్ పాల్గొంటారు.

దాదాపు 25 నిమిషాలసేపు ప్రసారమయే ఈ కార్యక్రమాన్ని జూన్ 26 తేదీ రాత్రి 8–30 గంటలకు ఢిల్లీ 'ఏ' 'బి' స్టేషన్‌లనుంచి వినవచ్చు; దీనిని ఆల్ ఇండియా రేడియో స్టేషన్లన్నీ కూడా రిలే చేస్తాయి.

జూన్ 22వ తేదీన బొంబాయి రేవు నుంచి 1,613 ముస్లిమ్ యాత్రికులతో 'ఇస్లామి' అనే నౌక జెడ్డాకు బయలుదేరింది.

అమెరికాచే మరొక అణ్వస్త్రం ప్రేల్పు

ఇంతవరకు జరిగిన వాటిలో ఇది మిక్కిలి పెద్దదట

లాస్ వేగాస్, జూన్ 24—ప్రస్తుతం అమెరికా కొనసాగిస్తున్న అణ్వస్త్ర పాటవ పరీక్ష పరంపరలో అయిదవ అణ్వస్త్రం ఇక్కడకు సమీపంలో వున్న ఫ్రెంచి మన్ ఫ్లాట్ స్థావరంలో నేటి వేకువజామున ప్రేల్చబడింది.

ఇంతకుముందు ప్రేల్చబడిన నాలుగు అస్త్రాలకంటె కూడా నేడు ప్రేల్చబడినది మిక్కిలి పెద్దదనీ, బ్రహ్మాండమైన ధ్వనితో ఇది ప్రేలినప్పుడు వెలువడిన అగ్నిగోళం మరొక సూర్యోదయంవలె కనిపించిందనీ స్థావరానికి 40 మైళ్ళ దూరంలోవుండి చూసిన పరిశీలకులు తెలియ జేశారు.

సాంఘిక విద్యా నిపుణుల శిక్షణ కేంద్రాలు

న్యూఢిల్లీ, జూన్ 23—సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వడానికి కొత్తగా కోయంబత్తూరు, కొల్హాపూరు, ఇండోరులలో శిక్షణ కేంద్రాలు ప్రారంభింపబడుతున్నాయి. ఈ మూడింటిని ప్రారంభించడంతో దేశంలోగల అట్టి శిక్షణ కేంద్రాల సంఖ్య 12కు పెరగగలదు. కోయంబత్తూరు, కొల్హాపూరు కేంద్రాలలో ఒకొక్కదానిలో 80 మంది చొప్పున సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు, ఇండోరు కేంద్రంలో 40 మంది వుమన్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వబడగలదు. 1957 ఆగస్టులో ఈ కేంద్రాలలో కోర్సు ప్రారంభం కాగలదు.

సికిందరాబాద్‌కు దక్షిణ ప్రాంతం ప్రధాన సైనికాధికారి రాక

హైదరాబాద్, జూన్ 24—దక్షిణ ప్రాంతం ప్రధాన సైన్యాధికారి లెఫ్టినెంట్-జనరల్ పి. ఎన్. థాపర్ జూన్ 25వ తేదీ నుంచి 28వ తేదీవరకు సికిందరాబాద్‌లోని సైనిక దళాలను తనిఖీ చేస్తారు. ఈయన పదవీ స్వీకారంచేసిన తర్వాత సికిందరాబాద్‌లోని దళాల తనిఖీకి రావడం ఇదే ప్రథమం.

"సూయజ్ దండయాత్ర దుష్ఫలితం తాత్కాలికమే"

—మిత్రరాజ్యసమితి నివేదిక

న్యూయార్క్, జూన్ 24—

క్రిందటి సంవత్సరం ఈజిప్టుపై జరిగిన దండయాత్ర ఫలితంగా పశ్చిమ ఆసియా ప్రాంతపు ఆర్థిక వ్యవస్థకు కలిగిన దుష్పరిణామాలు తాత్కాలికమైనవి మాత్రమేననీ, అవి క్రమంగా అంతర్హితమై పోయినవనీ నేడిక్కడ ప్రకటించబడిన ఒక మిత్రరాజ్య సమితి నివేదిక విశదం చేస్తున్నది.

"1955–56లో పశ్చిమ ఆసియాలో ఆర్థికాభివృద్ధి" అనే శీర్షికతో ప్రచురించబడిన ఈ నివేదికలో ఇంకా క్రిందివిధంగా వివరించబడింది:

"ఈయేడు మొదటి మూడుమాసాలు పూర్తి అయేసరికి ఈజిప్టుపై దండయాత్రవల్ల కలిగిన దుష్ఫలితాలు చాలావరకు సమసిపోయాయి.

"ఈ సైనిక చర్యలవల్ల ఈజిప్టుకు, గాజా ప్రాంతానికి విపరీతమైన నష్టం సంభవించింది. అయితే, ఈ నష్టాల పరిమితి ఎంతవరకు వున్నదో తెల్పే సరియైన అంచనాలు ఇంకా లభించలేదు. ఇలాగే ఈజిప్టుకు పరోక్షంగా సంభవించిన నష్టాలు కూడా చాలా ఎక్కువగానే వున్నవి.

"సూయజ్ కాల్వ మూసివేతతో, ఆ కాల్వలో ప్రయాణాలకు నౌకల రుసుముల చెల్లింపు నిలిచిపోయింది. తత్ఫలితంగా అంతవరకు ఆ రుసుముల మొత్తంలో ఈజిప్టుకు కొంత వాటా యివ్వబడుతూ వుండేది. కాల్వ మూసివేతతో అది ఆగిపోయింది. సూయజ్ కాల్వలో పని చేస్తున్న పనివారు సుమారు అయిదువేల మందికి పని లేకుండా పోయింది. ఈ విధంగా ఈజిప్టుకు ఆదాయం బాగా తగ్గిపోయింది.

ఇజ్రాయల్ పరిస్థితి

"ఈజిప్టుపై దండయాత్ర ఫలితంగా ఇజ్రాయల్‌లో ఇన్‌ఫ్లేషన్ ఏర్పడింది. వస్తువుల ధరలు పెరిగి పోయాయి.

"సూయజ్ కాల్వ మూసివేత ఫలితంగానేమి, సిరియాగుండా వున్న పైప్‌లైన్ ద్వారా పెట్రోల్ సరఫరాకు అవరోధం ఏర్పడినందున నేమి 1956వ సంవత్సరం కడపటి రెండు మాసాలలోను, 1957 సంవత్సరారంభ మాసాలలోను పెట్రోల్ ఉత్పత్తి, సప్లయి, సరఫరా పద్ధతులన్నీ తారుమారైపోయాయి. పశ్చిమ ఆసియాకు పెట్రోల్ వల్ల లభిస్తున్న ఆదాయం బాగా పడిపోయింది. క్రిందటి అక్టోబర్, నవంబర్‌లలో క్రూడ్‌ఆయిల్ ఉత్పత్తి, అంతకు పూర్వపు మాసాలలో జరిగినదానికంటె నూటికి 38 వంతుల వరకు తగ్గిపోయింది. పైప్‌లైన్ల ద్వారా మెడిటెరేనియన్‌కు సరఫరా చేయబడే ఆయిల్ సప్లయి నూటికి 64 వంతులు తగ్గిపోయింది.

"అయితే, సూయజ్ క్లిష్ట పరిస్థితివల్ల పశ్చిమ ఆసియాలో అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి చెప్పుకోదగినంతగా కుంటుపడలేదు. అయినప్పటికీ, ఆదాయం, విదేశాలనుంచి సహాయం తగ్గినందున నేమి, పెట్రోల్ ద్వారా వచ్చే ఆదాయం పడిపోయినందున నేమి, 1956 నవంబర్, డిసెంబర్‌లలోను, 1957 జనవరి, ఫిబ్రవరి, మార్చినెలలలోను ఈజిప్టు, ఇజ్రాయల్, సిరియాలు తమ అభివృద్ధి కార్యక్రమాల వ్యయాన్ని తగ్గించుకోవలసివచ్చింది.

"సూయజ్ కాల్వకు తూర్పున రేవులు గల దేశాల వాణిజ్యం, యూరప్‌తో వాటి వాణిజ్య నౌకలు గుడ్‌హోప్ అగ్రాన్ని చుట్టి ప్రయాణం చేయవలసివచ్చినందున, విశేషంగా దెబ్బతిన్నది.

కాల్వ జాతీయకరణ ఫలితం

"సూయజ్ కాల్వను ఈజిప్టు జాతీయం చేయడంతో విదేశాలలోని దాని ఆస్తిపాస్తులు స్తంభింపజేయబడిన కారణంగా విదేశాలతో ఈజిప్టు వాణిజ్యం దెబ్బతినవలసిందే. కాని, అలాగ జరగకుండా కొన్ని సందర్భాలు ఈజిప్టుకు తోడ్పడ్డాయి. 1956 జులై నెలాఖరునాటికే వ్యాపారపు లావాదేవీల రీత్యా తూర్పు యూరోపియన్ రాజ్యాలు ఈజిప్టుకు 96 లక్షల ఈజిప్షియన్ పౌనుల మొత్తాన్ని యివ్వతేలాయి. ఈ మొత్తాన్ని ఈజిప్టు తూర్పు, పశ్చిమ యూరపుల నుంచి తాను తెప్పించుకునే దిగుమతులకు చెల్లించడానికి వినియోగించుకున్నది. ఇదికాక, ఇండియా, ఇండోనీసియా, జపాన్‌లు ఈజిప్టుకు అప్పు పెట్టాయి. మరికొన్ని దేశాలు ఈజిప్టుకు తాము ఎగుమతి చేసే సరుకు విలువను ఈజిప్షియన్ పౌనులలో స్వీకరించడానికి సమ్మతించాయి. చైనీస్ రిపబ్లిక్ ఈజిప్టుకు స్విస్ ఫ్రాంకులలో అప్పు యిచ్చింది. వీటి అన్నింటి ఫలితంగా ఈజిప్టుకు అవసరమైన విదేశీమారకం చాలావరకు లభించింది.

"ఇంతేకాదు, ఈజిప్టు క్రిందటి సెప్టెంబర్‌లో 150 లక్షల డాలర్లను అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి, తరవాత మరి 150 లక్షల డాలర్లను సవూదీ అరేబియానుంచి అప్పు చేసింది. ఈ చర్య లన్నింటి ఫలితంగా ఈజిప్టు తనకు అవసరమైన దిగుమతులను నిరాఘాటంగా తెప్పించుకొనగలిగింది."

అమెరికా నౌకలచే అకొబా సింధుశాఖ వినియోగం

వాషింగ్టన్, జూన్ 24—అకొబా సింధుశాఖలో సమస్త దేశాల నౌకలు యథేచ్ఛగా రాకపోకలు సాగించవచ్చుననే సూత్రాన్ని తాను బలపరుస్తున్నట్టు అమెరికన్ విదేశాంగ కార్యాలయం నేడు అమెరికన్ నౌకా వాణిజ్య సంస్థ లన్నింటికి అధికారరీత్యా తెలియపరచినట్టు ఆ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి ప్రకటించాడు.

అకొబా సింధుశాఖ, తైరాన్ జలసంధి కూడా, ప్రపంచ న్యాయస్థానం మరొకవిధంగా తీర్పు చెపితే తప్ప, అంతర్జాతీయ జలమార్గాలుగా పరిగణించబడగలవనే అమెరికా విధానాన్ని విశదీకరిస్తూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పదే పదే చేస్తూ వచ్చిన ప్రకటనలను పురస్కరించుకొనే ఈ చర్య తీసుకోబడిందని ఆయన వివరించాడు.

బ్రిటిష్ వస్తువుల దిగుమతికి ఇండియాకు పరపతి సౌకర్యాలు

—లండన్ పారిశ్రామికవర్గాల యోచన

లండన్, జూన్ 24—లండన్ పారిశ్రామిక వేత్తలు, ఇండియాకు చేసే ఎగుమతులకు, పెట్టుబడిగా నిరంతరం వినియోగపడే పరపతి నిధిని ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు "ఒక కొలిక్కి" వచ్చినట్టు లండన్ "టైమ్సు" పత్రిక సిటీ ఎడిటర్ నేడిచ్చట చెప్పాడు.

కోటి పౌనులు లేదా రెండుకోట్ల పౌనుల ఈ నిధిని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి యింకా సమాలోచనలు కొనసాగుతున్నవని కూడా ఆయన వివరించాడు.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంలో స్టర్లింగ్ ప్రాంతానికి సంబంధించిన పెక్కు సమస్యలపై అభిప్రాయాలను ముందుగా తెలుసుకొనడం కూడా సంభవం కావచ్చునని ఆయన అన్నాడు.

బ్రిటన్‌తో స్టర్లింగ్ నిల్వల సమస్యపై ఇండియా యిదివరకు చేసుకున్న ఒడంబడిక ఈ వారం చివరితో రద్దు కాగలదు. ఈ ఒడంబడిక ప్రకారమే ఇండియా కాతాను వినియోగించడానికి వీలులేకుండా వుంచిన 31 కోట్ల పౌనులను, ఇండియాలో చెలామణీలో వున్న కరెన్సీ నోట్లకు పూచీగా, ఇండియా కాతాను వినియోగించుకొనడానికి అవకాశం వున్న కాతాను యింతవరకు జమకట్టి వుంచారు. ఇండియా స్టర్లింగ్ నిల్వలు జూన్ 7వ తేదీకి 33½ కోట్ల పౌనులకు తరిగిపోయాయి. అప్పుడే రిజర్వుగా వుండవలసిన 31 కోట్ల పౌనులకు దగ్గరగా చేరుతున్నవి. కనక వీని విషయంలో ఇండియా అధికారులు చాలా ముఖ్యమైన నిర్ణయాలను చేసుకోవలసి వుంటుంది.

బ్రిటిష్ ప్రభుత్వాన్ని కనీసం 20 కోట్ల పౌనులు అప్పుగా యివ్వమని ఇండియా అధికారులు అడగదలుస్తున్నారనే వార్తలుకూడా ఈ సందర్భంలోనే పదేపదే వినవస్తున్నవి.

ఇండియా గత-పక్షంలో జులులోను అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి అత్యవసరంగా వినియోగానికి తీసుకున్న 720 లక్షల డాలర్లవల్ల బ్రిటన్‌లోని స్టర్లింగ్ నిల్వలను 31 కోట్ల పౌనులుగా మరికొన్ని వారాలవరకు నిలబెట్టి వుంచడానికి వీలుకలుగుతున్నది. కాని నెలకు మూడుకోట్ల పౌనుల చొప్పున గత కొన్ని నెలలుగా జరుగుతున్న నిల్వల వాడకం యిక ముందుకూడా జరిగితే, స్టర్లింగ్ నిల్వలను 81 కోట్ల పౌనులుగా కాక, 22½ కోట్ల పౌనులు రిజర్వు కింద వుంచాలన్న నిర్ణయాన్ని ఇండియా అధికారులు చేయవలసి వుంటుంది.

జూన్ 30వ తేదీ తరువాతనే, ముందు నోటీసు యివ్వవలసిన అవసరం లేకుండా ఈ రిజర్వుల విషయంలో ఇండియా ప్రభుత్వం, తగు నిర్ణయానికి రాగలుగుతుంది. ఇండియా రిజర్వు బ్యాంకి చట్టం ప్రకారం, కరెన్సీ నోట్లకు పూచీగా స్టర్లింగ్‌ల రూపంలో వుంటున్న 31 కోట్ల పౌనులను ఆరునెలలపాటు 22½ కోట్ల పౌనులవరకు తగ్గించడానికి వీలు కలుగుతుంది. ఇంతకుమించి తగ్గించాలంటె తిరిగి శాసనం సవరించవలసి వుంది.

[illegible] "[illegible]" [illegible] "టైమ్సు" పత్రిక సిటీ ఎడిటర్ అన్నాడు.

ఇలాంటి తగ్గింపువల్ల రాగల ఫలితాలను అట్టి కొనడానికి అనువుగా పరపతి సౌకర్యాలు పొందగలగడమేనే దానివివాద కూడా యిందుకు సంబంధించిన తుది నిర్ణయం ఆధారపడి వుండగలదన్నారు.

ఈ సందర్భంలోనే లండన్‌లో పరపతి సౌకర్యాలు పొందడానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల అంతగా ఉత్సాహం కనిపించి నప్పటికీ, కనీసం కోటి లేదా రెండుకోట్ల పౌనులతో పరపతినిధిని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి యింకా సమాలోచనలు జరుగుతున్నవని ఆయన అన్నాడు.

ఇందులో గమనీయమైన ప్రధానాంశం, ఈ స్టర్లింగ్ నిధిని ప్రభుత్వం ద్వారా, లండన్ నుంచి లేదా కొలంబో ప్రణాళికనుంచి సేకరించదలచడంగా వుంది. మొత్తంమీద అవసరమైన మేరకు ఇండియా యిక్కడ అప్పు పొందగల అవకాశాలు చాలా తక్కువగా వున్నవని, అందువల్ల ఇండియా తన ద్వితీయ పంచవర్ష ప్రణాళికను పది సంవత్సరాలకు విస్తరింప జేయడమో లేదా ప్రణాళికనుతగ్గించడమో చేయడ మొక్కటే మార్గం కాగలదని కూడా టైమ్సు పత్రిక, సిటీ ఎడిటర్ ఈ సందర్భంలో వ్యాఖ్యానించాడు.

కొత్తపన్నులవల్ల పెక్కు చిక్కులు

కేంద్ర ఆర్థిక మంత్రికి పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 22—బొంబాయిలోని పారిశ్రామికుల, వాణిజ్యవేత్తల ప్రతినిధి వర్గాలు రెండు నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారిని కలుసుకొని, కొత్త పన్నుల వల్ల తమకు కలగగల కష్టనష్టాలను వివరించారు. వీరికి కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ కొత్త పన్నుల ప్రతిపదికలలో మార్పుయుండవని, అయితే వాటివల్ల ఆచరణలో రాగల ప్రత్యేకమైన చిక్కులను, కష్టనష్టాలను సర్దుబాటు చేయడానికి తాను సిద్ధపడగలనన్నారు.

ఈ చర్చలలో మర్చంట్స్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. పి. కపాడియా, కొత్త పన్నుల ద్వారా 93 కోట్ల రూపాయలను వసూలు చేయడంవల్ల వర్తక వాణిజ్య వర్గాలకు తలకుమించిన భారం కాగల దన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రయివేటు రంగం తన పాత్రను సమర్థతో నిర్వహించడానికి వీలు లేకుండా పోతున్నదన్నారు. సంపదమీద పన్ను సమర్థనీయం కావాలంటె, వ్యక్తిగతమైన ఆదాయాలమీద విధించే ఆదాయం పన్నురేటు పూర్తిగా తగ్గించవలసి వుంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు సమకూర్చడాన్ని, కంపెనీల ఆదాయాలను పెంచడాన్ని ప్రోత్సహించాలని, [illegible] విధించడంతో సమానం కాగలదన్నారు. ధనికుల వ్యయంలో, వైద్యం ఖర్చులు, ధర్మసంస్థలకు విరాళాలు, బంధువులు వగైరా ఆధారపడి బతికే వారికి చేసే ఖర్చులను కూడా మినహాయించి పన్ను విధించాలన్నారు.

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ సి. హెచ్. భాభా మాట్లాడుతూ దేశంలో పొదుపరితనం, ఆదాయాలు పెరగడం అనేది యిప్పటికే తక్కువగా కలదని, కొత్త పన్నులవల్ల పూర్వపు పెట్టుబడులు కూడా తరిగి పోగల ప్రమాదం కలదన్నారు. పొదుపు అవుతున్న మొత్తాలలో హెచ్చు భాగం ప్రభుత్వం తీసుకుంటున్నందున, పబ్లిక్ రంగానికి కావలసిన సొమ్ము మార్కెట్‌లో లభ్యంకావడం లేదన్నారు.

నౌకా వాణిజ్యంలో ప్రసిద్ధి చెందిన శ్రీ యం. ఎ. మాస్టర్, కొత్తపన్నులవల్ల ఇండియా నౌకా కంపెనీలు విదేశపు కంపెనీలతో పోటీపడగల శక్తి తగ్గుతుందన్నారు.

భారత వాణిజ్యమండలుల ఫెడరేషన్ అధ్యక్షుడు బాబూభాయిషినాయ్, కంపెనీల నిధుల డిపాజిట్ల స్కీమును ఆరు నెలలు వాయిదా వేయాలన్నారు. కంపెనీల డివిడెండులను ఆర్జించిన ఆదాయంగా పరిగణించాలన్నారు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి ప్రెసిడెంటు శ్రీ మున్నిలాల్ మెహతా, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న జీవిత భీమా కంపెనీల వాటాదార్లకు చెల్లించే పరిహారం మీద నష్టపరిహారాన్ని విధించరాదని కోరారు.

మిల్లు యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ రామనాథ పోదర్, శ్రీ ఆర్. జి. సరయ్యా, శ్రీ ప్రేమ్‌జీ, శ్రీ ధీరజ్‌లాల్ మగన్‌లాల్ ప్రభృతులు కూడా తమ అభిప్రాయాలను ప్రకటించారు.

శ్రీ [illegible] నాయకత్వాన [illegible] ప్రతినిధివర్గం [illegible] ప్రతిపాదనల పట్ల [illegible] అభిప్రాయాలను ప్రకటించారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 25—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	70–12–0
పాటా బంగారం	107–10–0
మూసా బంగారం	106–0–0
వెండి 100 తులాలు	185–8–0
వెండి తులం 1-కి	1–15–0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	168.00
	సాదా రకం	163.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా) 336·00

ఆముదం 500 తిరుపత్తూరు 350·00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రేండ్	31·00
రాజా బ్రేండ్	30·25
ఆరోన్	30·00

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి 'ఎ' కట్స్ 108·10

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 25—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	182 10 0
పాట్నా బంగారం	106 1–0
సవరను	70-0–0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 25—

	రు.న.పై.
వెండి 100 తులాలు	178·94
మైసూరు బంగారం రెడీ	107.50
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 24—

నేటి ఓపెనింగ్	34·93
నేటి క్లోజింగ్	35·02

1957 జూన్ 26, బుధవారం

హేమలంబనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ త్రయోదశి

త్రయోదశి ఉ॥ 6–33 గంటలవరకు

రోహిణి సా॥ 5–42 గంటలవరకు

వర్జ్యం: ప॥ 9–56 నుంచి 11–29 గం॥కు

రా॥ 10–59 నుంచి 12–30 గం॥వరకు

సింధు నదీ జలాల వినియోగ సమస్య

పరిష్కారకృషిపై ఇలిఫ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 24—సింధు జలాల ఎంపికి వివాద పరిష్కారంకోసం వచ్చిన ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ నేడు కరాచీకి వెళ్లేముందు సఫ్దర్‌గంజ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులకు అందజేసిన వ్రాతమూలకమైన ప్రకటన సంగతి 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే. దానిలోని వివరా లివి:—

భారత ఉపఖండానికి తాను వచ్చిన కారణాన్ని ఇలిఫ్ తన ప్రకటనలో ఇలా వివరించాడు:—

"ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు పెక్కు సంవత్సరాలుగా సింధునదీ జలాల సమస్యపై ప్రపంచ బ్యాంకి ప్రతినిధుల సహకారంతో చర్చలు జరుపుతూ వుండడం అందరికీ తెలిసిందే. ఈ చర్చలు ప్రయోజనకరం అయ్యాయి. ఈ దశలో ప్రపంచ బ్యాంకి ప్రతినిధికి, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలకూ మధ్య ప్రత్యక్ష చర్చలు జరగడం వాంఛనీయమని ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ ఈజీన్ బ్లాక్ అభిప్రాయపడ్డారు. ఆ కారణంగా నేను ఈ భారతోపఖండానికి వచ్చాను.

"నేను ఇక్కడ వున్న రోజుల్లో భారత, పాకిస్తాన్ ప్రధానులతోను, తక్కిన మంత్రులతోను, సీనియర్ అధికారులతోను చర్చలు జరిపాను. అవి చాల ప్రయోజనకర మయ్యాయి. సింధు జలాల వివాదానికి ఉభయపక్షాలకు అంగీకారమైన పరిష్కారానికి ఉభయ ప్రభుత్వాలు ఆసక్తి ప్రకటించాయి.

"మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ప్రపంచ బ్యాంకి ప్రతినిధి బాధ్యత అత్యున్నతమైనది గనుక ఇంతకు మించిన వివరాలు చెప్పలేనందుకు పత్రికలు నన్ను మన్నిస్తాయని ఆశిస్తున్నాను."

ఉద్యోగ భవన్

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యాలయం

న్యూఢిల్లీ, జూన్ 23—కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యాలయం కింగ్ ఎడ్వర్డ్ వీధిలో నున్న పెద్ద భవనంలో వున్నది. ఇకమీదట ఈ భవనాన్ని 'ఉద్యోగ భవన్' అని వాడుతారు.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ అన్ని విభాగాలు, ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోలర్ కార్యాలయం ఈ భవనంలోనే పని చేస్తున్నాయి. ఇంతకు ముందు ఈ కార్యాలయాలన్ని విడివిడిగా వేరే భవనాలలో పని చేస్తూ వుండేవి.

మంత్రిత్వ శాఖల పునర్నిర్మాణానికి పూర్వం ఉత్పత్తి శాఖ కింద వుండి తరువాత వాణిజ్య, పరిశ్రమల శాఖ కిందికి వచ్చిన విభాగాల కార్యాలయాలు కూడా 'ఉద్యోగ భవన్'కు మార్చబడుతున్నవి.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం ప్రాంతంలో 1957 మే నెలలో కొత్తగా భూములు స్వాధీనం చేసుకోబడ్డాయి. కర్మాగారం నిమిత్తం 539.7 ఎకరాల భూమిని, ఆ ప్రాంతంలో చిన్న పట్టణం నిర్మించేందుకు 808.39 ఎకరాల భూమిని ఖరీదు చేయడం జరిగింది.

మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు
తాతావారి
సుగంధిత కొబ్బరి తలనూనె,
మరియు షాంపూ

హెచ్చరిక
నాసిరకపు లిక్విడ్ గ్లూకోస్ అనిల్‌వారి గ్లూకానిల్ క్రింద పంపకం చెయ్యబడుచున్నది. మరియు తరచుగా విదేశపు గ్లూకోస్ క్రింద గ్లూకానిల్ విపరీతమయిన హెచ్చు ధరలకు పంపకం చెయ్యబడుచున్నది.
సరైన సరుకు సరసమయిన ధరకు నిశ్చయంగా పొందటానికి అనిల్‌వారి గ్లూకానిలే కావాలనండి. డ్రం నంబర్లు సరైనవని ఫ్యాక్టరీనుండిగాని, అధికారంపొందిన స్టాకిస్టులనుండిగాని తెలుసుకొనండి. ANIL STARCH PRODUCTS LTD., AHMEDABAD-2.



ఓవర్సీర్ డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు
ఎస్. ఎస్. ఎల్. సి. / మెట్రిక్యులేషన్ తప్పినా, ప్యాసయినా, కాంపొజిట్ లెక్కలతో పనో అయినా కాకపోయినా, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు మా కాలేజీలో చేరి చదువవచ్చును. హాస్టలు, లైబ్రరీ కలవు. ఆడవారు చేరవచ్చును. కృష్ణా పుష్కర హడావిడివలనను తీవ్ర ఫ్లూ జ్వరములవలనను, కాలేజి ప్రారంభము 4 జూలైకు మార్చబడినది. ప్రాస్పెక్టసు అప్లికేషను ఫారముల కొరకు ఒక రూపాయి మనియార్డరు పంపవలెను.
ప్రిన్సిపాల్: ఐ. జానకిరామయ్య, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.
ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
గాంధీనగరం, విజయవాడ-2. Publicity Arts

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్. మద్రాసు. 17

నీరసమును విడువుడు....
అమిత బలంగా నుండుడు



మీరు నీరసమైన "బలహీనత" స్థాయిను అతిగమించగలరు. అది సామాన్యంగా శరీర ప్రకృతియందు పనికిమాలిన పదార్థము పూర్తిగా విసర్జింపబడక, అధికంగా పెరుగుచుండుటచేత కలుగుచున్నది. ఇందువల్ల రక్తంలో విషం ఉత్పత్తియై బాధలు, నొప్పులు కలిగి నీరసము యేర్పడుచున్నది.
కుషన్ సాల్ట్సు ప్రతిదిన వాడి చూడుడు. ఈ లవణ అవయవముల కూడిక. విసర్జక ఇంద్రియములను సరియైన దర్శ్య స్థితియందుంచును. మూత్ర కుహ్యములను సంపూర్ణ చర్యలో నుంచును, క్రమంగా, మిమ్ములను శృంగదీయుచున్నట్టి లిరకాలపు బాధలను మీరు వదలించుకొనెదరు.
ఒక కుషన్ సాల్ట్స్ సీసాను నేడే కొనుడు.
కుషన్ అన్ని మందుల షాపులందును, స్టోరులందును దొరకును

మీరూ మరియు ఈ కొత్త ఎక్సైజు సుంకాలూ | నిప్పుపెట్టెలు

1957-58 బడ్జెట్ ప్రకారం నిప్పుపెట్టెలమీద 40 పుల్లల పెట్టెకు 9/10 న. పై. వంతున, 60 పుల్లల పెట్టెకు 1.2/5 న. పై. వంతున యూనియన్ ఎక్సైజ్ సుంకం పెంచబడింది.

న్యాయమైన చిల్లరధర ప్రకారం, మీ నిప్పుపెట్టెలు 40 పుల్లల పెట్టె 4 న. పై. కు, 60 పుల్లల పెట్టె 6 న. పై. కు అమ్మాలి. ఈ విధంగా అయితే ఉత్పత్తిదారులకూ, వ్యాపారస్థులకూ న్యాయమైన లాభం వుంటుంది.

చిన్న ఎత్తు ఫ్యాక్టరీల ఉత్పత్తులు మీకు ఎక్కువ ఖరీదు కాగూడదు. రోజుకు 100 గ్రోసులు అంతకు తక్కువ పెట్టెలు తయారుచేసే ఈ ఫ్యాక్టరీలకు మంజూరుచేసిన ముదరాలు ఇప్పుడు హెచ్చింపబడినవి. అందువల్ల సుస్థాపితమైన యూనిట్లతో ఏర్పడే పోటీ సందర్భంలో ఈ సౌకర్యంవల్ల వాటి పరిస్థితి చక్కబడి, పైన తెలిపిన ప్రామాణికమగు చిల్లర ధరలకు మించకుండా వాటి సరుకులను స్థానికంగా అమ్మగలిగిన స్థితిలో వుండాలి.

న్యాయమైన ధరలు	
40 పుల్లల పెట్టె 4 న. పై.	
60 పుల్లల పెట్టె 6 న. పై.	

న్యాయమైనంతే చెల్లించండి

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవెన్యూవారిచే ప్రకటింపబడింది.

DA-7/73

Printed and Published by S. Ramaswami Iyer, B.A. B.L. at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 150
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
27-6-1957

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పర్షియాకు ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి

జెనీవా, జూన్ 25—అంటువ్యాధి రూపంలో తూర్పు ఆసియాను దావానలంవలె అలుముకొంటున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం ఇప్పుడు పర్షియాకు చేరినట్టు ఇచ్చటి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయానికి నేడు అందిన ఒక కేబుల్ తెల్పుతున్నది.

"లండన్‌కు నేను వచ్చింది కాశ్మీర్‌పై చర్చల కోసం కాదు"

ఆ విషయమై శ్రీ సుహ్రావర్దీ మాట్లాడగోరితే ఢిల్లీ రావచ్చునని ప్రధాని జవాహర్‌లాల్ ప్రకటన

కామన్‌వెల్త్ ప్రధానుల సభకు కాశ్మీర్ వివాదంతో సంబంధం లేదని స్పష్టీకరణ

లండన్ సభలో తాను ఋణ సహాయమై ప్రస్తావించబోనని వివరణ

లండన్, జూన్ 25—

"పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ కాశ్మీర్ సమస్యను గురించి నాతో చర్చించ దలచుకుంటే ఢిల్లీకి వచ్చి చర్చించవచ్చు. ఇక్కడికి నేను కాశ్మీర్ సమస్యను గురించి మాట్లాడడానికి రాలేదు." అని భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ నేడు ఇక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఒక బ్రిటిష్ పత్రికా ప్రతినిధి ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

"కాశ్మీర్ విషయమై పండిట్ నెహ్రూతో సంభాషించడం ప్రయోజనకరంగా వుండగలదని శ్రీ సుహ్రావర్దీ అంటున్నారుగదా? మీరు ఏమంటారు?" అని ఆ పత్రికా ప్రతినిధి ప్రశ్నించాడు.

ప్రధాని నెహ్రూ ప్రయాణం చేసిన విమానం నిర్ణీతకాలంకంటే 20 నిమిషాలు ముందుగా రావడంవల్ల ఆయనకు స్వాగత మివ్వడానికి రావలసిన లార్డ్ హోం ఆలస్యంగా వచ్చారు. "మీతో మరొకమారు వోడిపోయాను." అని క్షమాపణ చెప్పుకున్నారు. లండన్‌లో నేటి రాత్రి మూడు కార్యక్రమా లున్నందున విమానం ముందుగానే దించడానికి విమానాశ్రయం కమాండెంటును నెహ్రూ అనుమతి కోరారు.

తెల్లగులాబీ తన అంగరఖాకు చెక్కుకున్న పండిట్ నెహ్రూను లార్డ్ హోం "మీరు తరచు ధరించే ఎర్రగులాబీ పూవును ధరించడంలేదేం?" అని ప్రశ్నించగా, పండిట్ నెహ్రూ మందహాసం చేస్తూ "ఈ తెల్ల గులాబీ – చాల సుందరమైంది. ప్రశాంతమైంది—స్వీడన్ రాజు తమ ఉద్యానవనం నుంచి కోసి తెచ్చి, నాకు బహూకరించినది. నా కెంతో ప్రియంగా వుంది" అని అన్నారు.

స్కాండినేవియన్ ప్రజలు ప్రశాంతచిత్తులని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు. స్కాండినేవియాలో సోషల్ డెమోక్రసీ ఆచరణలో వుండడం తనకు చాల సంతోషం కలిగించిందన్నారు.

"పెద్ద అప్పు సంపాదించడానికి మీరు ఇక్కడికి వచ్చారనే వార్తలు వ్యాపించాయే" అని పత్రికా ప్రతినిధులు అనగా, ఆ వార్తలను ఆయన నిరాకరిస్తూ, "మేము చిక్కులలో వున్నాము. వాటిని అధిగమించడానికి మార్గాలు చూస్తాము. మా ఆర్థిక కార్యక్రమాన్ని తప్పక కొనసాగిస్తాము. మేము గొప్ప అభ్యుదయం సాధిస్తున్నాము" అని అన్నారు.

కామన్‌వెల్త్ ప్రధానులలో చివరకు వచ్చింది పండిట్ నెహ్రూ. స్కాండినేవియన్ దేశాలలో పర్యటన ముగించుకొని ఆయన స్టాక్‌హోమ్ నుంచి లండన్ వచ్చారు.

సమావేశానంతరం పండిట్ నెహ్రూ స్వదేశానికి తిరిగివెళ్తూ హాలెండ్, ఈజిప్టు, సూడాన్‌లను సందర్శిస్తారు.

లండన్ విమానాశ్రయంలో పండిట్ నెహ్రూ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, ఇండియాను సందర్శించవలసిందిగా ఫిన్లాండ్, నార్వే, స్వీడన్‌ల ప్రధానులను తాను ఆహ్వానించానని పేర్కొన్నారు. డేనిష్ ప్రధాని యిటీవలనే ఢిల్లీ వచ్చారని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కామన్‌వెల్త్ ప్రధానులు ఎలా తోడ్పడవచ్చుననే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ యిలా అన్నారు:—

"కాశ్మీర్ ఇండియాలో చేరిపోయిందని, యిప్పుడు అది ఇండియాలో అంతర్భాగమని కాశ్మీర్‌పై దురాక్రమణ సల్పిన పాకిస్తాన్ యింకా అక్కడనే వున్నదని ప్రధానంగా గ్రహించాలి.

"మిత్రరాజ్యసమితి నిర్ణయాలను పాకిస్తాన్ ప్రభుత్వమే ఆమోదించలేదు. అక్కడనుంచి వైదొలగాలని సమితి ఆదేశించినప్పటికీ యింకా అది అక్కడనే తిష్ట వేసుకొని వున్నది.

"సమితి నిర్ణయాలను ఇండియా మొదటి నుంచీ ఆమోదిస్తూనే వున్నది. కాశ్మీర్ సమస్యకు కామన్‌వెల్త్ ప్రధానుల సభకు సంబంధమే లేదు."

హంగరీపై మిత్రరాజ్యసమితి నివేదికను గురించి ఆయనను విలేకరులు పెక్కు ప్రశ్నలు అడిగారు. ఆ నివేదిక సంగ్రహాన్ని మాత్రమే చదివే వ్యవధి తనకు చిక్కిందని ఆయన అన్నారు.

ఆ నివేదిక ఆయనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఒక లండన్ పత్రికలో యిటీవల ప్రకటించబడిన వార్తపై వ్యాఖ్యానించవలసిందని కోరగా పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"అది నిజంకాదు. దానిని నేనింకా చదవనేలేదు. నేను చదవని నివేదిక నాకు ఎలా దిగ్భ్రాంతి కలిగిస్తుంది? ఆ నివేదిక కాకుండా అసలు సంఘటనలు నాకు దిగ్భ్రాంతి కలిగించినమాట నిజమే."

హిందీలో మాట్లాడుతూ, ఆయన యిలా అన్నారు:—

"స్కాండినేవియా ప్రజలను కలిసికో గలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆ ప్రాంత ప్రజలపట్ల నా కెంతో ప్రేమానురాగాలున్నవి."

"సూయజ్ సమస్య యేర్పడిన తర్వాత కామన్‌వెల్త్ పాటవంలో కలిగిన మార్పును గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించగా ఆయన యిలా అన్నారు:—

"మరొక దేశం కామన్‌వెల్త్‌లో చేరినందువల్ల కామన్‌వెల్త్ పాటవం పెంపొందింది. అంటే కామన్‌వెల్త్ దేశాల సంఖ్య పెరగడం వల్లనేకాక, మరొక రకం దేశం చేరడం కూడా దీనికి కారణం."

ఘనా కామన్‌వెల్త్‌లో చేరడంపై ఆయన అలా వ్యాఖ్యానించారు.

"పెక్కు క్లిష్ట పరిస్థితులను, ఉద్రిక్త పరిస్థితులను అధిగమించిన కామన్‌వెల్త్‌లో కొన్ని విశిష్ట లక్షణాలు కలవనే తోస్తున్నది" అని ఆయన అన్నారు.

ఇండియా కామన్‌వెల్త్ నుంచి వైదొలగగలదని ఇటీవల వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించవలసిందని కోరగా పండిట్ నెహ్రూ తనకా విషయం తెలియదని, తనకు తెలిసినంతవరకు అటువంటి ఆలోచన లేదని తెలిపారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, కామన్‌వెల్త్ నుంచి ఇండియా వైదొలగవలసిన పరిస్థితి ఏల కలగాలో తనకు అర్థం కావడం లేదని అన్నారు. "కాని ఎల్లకాలానికీ ఎలా హామీ ఇవ్వగలను?" అని కూడ ఆయన ప్రశ్నించారు.

హిందీలో మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, కామన్‌వెల్త్‌లో ఇండియా సభ్యత్వంపై తాము ఇండియా పార్లమెంట్‌లో చాలాసార్లు ప్రసంగించామని తెలిపారు.

ఇండియా తన ఆర్థికాభివృద్ధి ప్రణాళికల నిమిత్తం పెద్ద ఋణం కోరనున్నదనే వార్తలను గురించి ప్రశ్నించగా పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"మేము అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నాం. శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్నాం. కొన్ని దిగుమతులు చేసికొంటున్నాం. వాటికి డబ్బు చెల్లిస్తున్నాం. విదేశ మారకపు సొమ్ముల విషయంలో కొంత చిక్కు యేర్పడినమాట నిజమే. కాని పురోగమనం సాగిస్తున్న ప్రతి దేశానికీ ఈ చిక్కులు తప్పవు."

"మరి ఏమిటి చెయ్యడం?" అనే ప్రశ్నకు సమస్యను పరిష్కరించి, ముందుకు సాగడమని ఆయన బదులు చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, కామన్‌వెల్త్ ప్రధానుల సభలో ఋణ సహాయం గురించి తాను ప్రస్తావించబోవడం లేదని, ఋణాల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వంతోను, అన్యత్రా కూడా తమ కుండే లావాదేవీలు ఎప్పటిలాగా వున్నవని పేర్కొన్నారు.

"అన్యత్ర" అంటే ఏమిటి మీ అభిప్రాయం?" అని ప్రశ్నించగా, ఆయన యిలా అన్నారు:

"యూరప్, అమెరికా, ప్రపంచ బ్యాంకి వంటివి ఏవైనా కావచ్చునని నా అభిప్రాయం.

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాదు కార్పొరేషన్

మేయరుపదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. కిషన్‌లాల్

హైదరాబాద్, జూన్ 26—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషను కాంగ్రెసు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాజధానీనగరానికి మేయరు ఎన్నికకు అభ్యర్థిగా శ్రీ వి. కిషన్‌లాల్‌నే రెండవ దఫా నిలబెట్టాలని నిర్ణయించింది.

ఈ సందర్భంలోనే జరిగిన సమావేశానికి మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ మక్బూల్ అహ్మద్ జమాయ్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిగారు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

డిప్యూటీ మేయరు పదవికి అభ్యర్థిగా శ్రీ లో షెన్ ఆలీఖాన్‌ను నిర్ణయించారు. పార్టీ నాయకుడుగా శ్రీ జమాయ్‌నే తిరిగి ఎన్నుకున్నారు.

కార్పొరేషన్ స్థాయి సంఘాలకి శ్రీయుతులు బి. రామదేవ్, బాబూరావు, గులాం అఫజల్ బియాబానీ, రంజిత్‌సింగ్, లక్ష్మీనారాయణ, అహమ్మదుల్లాఖాద్రీలను నామినేట్ చేశారు. మిగిలిన కమిటీలకు కింది వారిని నియమించారు.

(శ్రీవై. సత్యనారాయణ (వర్క్సు కమిటీ), శ్రీ చంద్రభానుజదేవ్ (లైసెన్సుల కమిటీ) శ్రీ అబ్దుల్ యూసఫ్ (ఆరోగ్య కమిటీ), శ్రీమతి సుశీలాదేవి వర్మ (విద్య), శ్రీమతి హైజన్నిసాబేగం (పబ్లిసిటీ), శ్రీ భక్తావర్‌సింగ్ (లేబర్), డాక్టర్ అక్తార్ అహ్మద్(పరిపాలన), శ్రీ ఆజమొద్దీన్ (స్థాయి సంఘం చెయిర్మన్ పదవి).

అలహాబాద్, జూన్ 25—అలహాబాద్ జిల్లాలో కలరా, మశూచి, శీతజ్వరం, ప్లేగు మున్నగు అంటువ్యాధులవల్ల వెయ్యిమందికి పైగా మరణించారని స్థానిక సోషలిస్టు పార్టీ నాయకుడు ఆరోపించాడు.

నిన్న ఇక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ, జిల్లాలో ప్రస్తుత పరిస్థితులపట్ల ఆయన అత్యంత ఆందోళన వ్యక్తపరిచాడు.

స్వీడిష్ ప్రజల ప్రేమాభిమానాలు చూరగొన్న నెహ్రూ

స్టాక్‌హోమ్, జూన్ 26—భారత ప్రధాని నెహ్రూ యిక్కడనుంచి లండన్‌కు విమానంలో వెళ్ళిన తర్వాత స్వీడిష్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పండిట్ నెహ్రూ స్వీడన్ ప్రజల హృదయాలను చూరగొన్నారని పేర్కొన్నారు.

ఆయన పర్యటన యావత్తూ అత్యంత విజయవంతంగా ముగిసిందని స్వీడిష్ ప్రధాని పేర్కొన్నారు.

తాను, స్వీడిష్ విదేశాంగశాఖా మంత్రి ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై వచ్చే శీతకాలంలో ఇండియా వెళ్తున్నానని కూడా ఆయన తెలిపారు.

బొంబాయి, జూన్ 23—ఇతియోపియా చక్రవర్తి హైలీ సెలాసీ, ఇతియోపియా భాషలో వున్న ఒక బైబులు, బంగారపు శిలువను కేరళలోని చిపాడ్‌లోవున్న పురాతన క్రైస్తవ చర్చికి బహుమతిగా పంపించారు. గత ఏడాది ఆయన ఆ చర్చిని సందర్శించారు.

ప్రజల కష్టనిష్ఠురాలు కాంగ్రెసు ప్రభుత్వాలకు తెలపడానికి ఏర్పాట్లు

(మన విలేఖరి) న్యూఢిల్లీ, జూన్ 25—

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఇకమీదట తన సభ్యులు తమ నియోజకవర్గాలలో కొనసాగించిన కార్యక్రమాలను వివరిస్తూ నెలసరి కరపత్రాలను ప్రచురిస్తూ వుండగలదని తెలుస్తున్నది.

పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యులకు పంపించిన సర్క్యులర్‌లో పార్టీ కార్యదర్శి శ్రీ అల్గురాయ్ శాస్త్రిగారు, సభ్యులు తమ నియోజకవర్గాలలో జరిపించిన రాజకీయ సభలు యువజన సభలు, ప్రజా సంఘాల సమావేశాలు, శిక్షణ శిబిరాలు వగైరాలను గురించి వివరంగా రికార్డులు పంపించాలని కోరినారట.

కాంగ్రెసు నియమావళి సవరణపై పార్టీ సభ్యుల సూచనలను, వ్యాఖ్యానాలను పంపించాలని కూడా విడిగా మరొక సర్క్యులర్ ద్వారా శ్రీ శాస్త్రి పార్టీ సభ్యులను కోరారు.

తమ నియోజక వర్గాలలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కూడా పార్టీ కార్యాలయానికి పంపించాలని కూడా కోరారు. ఈ ఫిర్యాదులను గురించి కేంద్రం ద్వారాను, లేదా, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాను తగిన పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ఈ ఏర్పాటును ఉద్దేశించారట.

ప్రపంచం మొత్తంపై ఆర్గురు ప్రముఖులలో నెహ్రూ ఒకడు

న్యూయార్క్, జూన్ 24—ఈ తరంలోని మహాశక్తి సమన్వితులైన మహాపురుషులు ఆరుగురిలోను భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఒకరు అని హెచ్. ఐ. వి. కాల్టెన్ బారన్ పేర్కొన్నాడు. ఒకప్పుడు ఈ కాల్టెన్ బారన్ అమెరికాలో "వార్తా పరిశీలకుల అధిపతి" అని ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి.

79 సంవత్సరాల వయోవృద్ధుడైన కాల్టెన్ బారన్ 'పెరేడ్' అనే పత్రికలో వ్రాసిన ఒక వ్యాసంలో ప్రపంచంలోకెల్లా శక్తి సమన్వితులైన ఈ ఆరుగురు మహాపురుషులను పేర్కొన్నాడు. ఆదివారం అనుబంధంలో ప్రచురితమైన ఈ వ్యాసం అమెరికాలో వందలాది పత్రికలలో పునర్ముద్రితమైంది. "పెరేడ్" దాదాపు 70 లక్షల కాపీలు అమ్మే విస్తృత ప్రచారం గల పత్రిక.

"పండిట్ నెహ్రూ ఒక మహా దేశానికి నాయకుడు గనుకనూ, ప్రపంచమంతా ఆయనను గౌరవిస్తుంది గనుకనూ నిస్సంకోచమైన

(మిగతా 8 వ కాలంలో)

సహకార సంఘాలద్వారా రైతులకు 80 కోట్ల రూపాయల పరపతి

1957-58 లో కొత్త స్కీమును అమలు జరపడానికి ఢిల్లీ నిర్ణయం

అర్జీ పెట్టుకున్న వారం పది రోజులలో సొమ్ము చేతికి వచ్చే ఏర్పాట్లు

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జూన్ 25—

ఇండియా ప్రభుత్వంవారు ప్లానింగ్ కమిషన్‌తోను, రిజర్వుబ్యాంకితోను సంప్రతించిన పిమ్మట విరివిగా వ్యవసాయం చేయడానికి, అధికంగా పంటలు పండించడానికీ రైతులకు సహకార సంఘాల ద్వారా 1957-58 లో 80 కోట్ల రూపాయల పరపతి సౌకర్యం కలిగించాలని నిర్ణయించారు.

కృష్ణప్ప కమిటీ వారు చైనాలోను తదితర తూర్పు దేశాలలోను పర్యటించి పొందిన అనుభవంతోను, సేకరించిన వివరాలతోను వ్యవసాయోత్పత్తిని పెంచడానికిగాను చేసిన పెక్కు సిఫారసులలో, పరపతి సౌకర్యాలకు సంబంధించిన ఈ సిఫారసును అమలుజరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుగా నిర్ణయించింది.

పోతే, రైతులకు పరపతి సౌకర్యాలు ఇవ్వడంలో సహకార సంఘాలు అనుసరించే పద్ధతులు సులభంగా వుండేటట్టు చేయడానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖవారు రాష్ట్రాలతో విడివిడిగా సమాలోచనలు కొనసాగిస్తున్నారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలపు అప్పులు మంజూరు చేయడానికిగాను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 200 కోట్ల రూపాయలను ప్రత్యేకించారు.

కృష్ణప్ప కమిటీ వారు మాత్రం రైతుల పరపతి సౌకర్యాలకు ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని ఇంకా హెచ్చుగా పెంచాలని, సాధ్యమైన-చోట సహకార సంఘాలద్వారాను, సాధ్యపడనిచోట గవర్నమెంటు ఏజన్సీల ద్వారాను పరపతి సౌకర్యాలను విరివిగా కలిగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు.

అంతేకాదు. రైతులు తాము కోరుతున్న అప్పును వారం రోజులు లేదా రెండు వారాల లోపుగా ప్రభుత్వ గుమస్తాల దయా ధర్మాల మీద ఆధారపడకుండా పొందడానికి అనువుగా సహకార సంఘాలు అప్పులు మంజూరుచేసే పద్ధతులను తగు రీతిని మార్పు చేయవలసిన అవసరాన్ని కూడా సూచించారు.

అధికాహారోత్పత్తి కృషిలో గ్రామ పంచాయతీలు, సహకార సంఘాల ద్వారా ప్రజా సంస్థలు ఏర్పడి పని చేయడానికి కమ్యూనిటీ ప్రాజెక్టుల కేంద్ర శాఖ వారు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. 1952 అక్టోబర్ నుంచి 1956 మార్చి నాటికి కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలోను, జాతీయ వికాస కేంద్రాలలోను కొత్తగా 33,000 సహకార సంఘాలను ఏర్పాటు చేశారు. వీనిలో 16.8 లక్షల మందిని కొత్త సభ్యులుగా చేర్పించారు.

పరపతి సంఘాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద 10,400 పెద్ద తరహా పరపతి సంఘాలు ఏర్పాటు చెయ్యాలని ఒక కార్యక్రమం తయారు చేశారు. ఈ సంఘాలు నిర్వహించే బాధ్యతలు [illegible] సహకార సంఘాల బాధ్యతల [illegible] వుంటాయి. చిన్న సంఘాలను [illegible] మధ్యనే నిర్ణయించారు. పెద్దతరహా సంఘాలు, ఇతర రకాల సంఘాలు నెలకొల్పడంలో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలకు, జాతీయ వికాస కేంద్రాలకు ముందు అవకాశమిస్తున్నారు.

కృష్ణప్ప కమిటీచేసిన సిఫారసులలో రెండు—సహకార వ్యవసాయం, భూసంస్కరణలకు సంబంధించినవి ముఖ్యమైనవిగా వున్నాయి. వీటిని అమలుజరపడానికి కేంద్రం తన విధానాన్ని స్పష్టంగా నిర్వచించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వాల హృదయపూర్వకమైన సహకారాన్ని పొందవలసి వుంటుంది.

చైనాకు వెళ్ళిన కృష్ణప్ప కమిటీ వారు దేశంలో సామాన్య రైతులు ఇప్పటికంటె ఎక్కువగా కష్టించి పని చేయడానికి, స్థానికంగా లభ్యం కాగల అంగబలాన్ని, అర్థబలాన్ని పూర్తిగా సమీకరించడానికి, గ్రామీణుల నుంచి దక్షత కలిగిన నాయకత్వం పెంపొందడానికి, గ్రామీణులందరి సంక్షేమానికి ఉమ్మడి బాధ్యతలు స్వీకరించడానికి అనువైన వాతావరణాన్ని ముందుగా కలిగించవలసి వుంటుందని నొక్కి వక్కాణించారు. ఈ విషయాలన్నింటికి చివరకు రాష్ట్ర ప్రభుత్వాలే తగు రీతిని శ్రద్ధ చూపవలసి వుంటుంది.

అయితే, కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖవారు పరిష్కరించవలసిన సాంకేతిక సంబంధమైన సమస్యలు కొన్ని వున్నాయి. వాని పట్ల వారిప్పుడే శ్రద్ధ చూపుతున్నారు కూడా. ప్రాంతాల వారీగా ఈ సంవత్సరంలో రెండు మూడు పంటలకు ఉత్పత్తి కోటాలను నిర్ణయించాలని రాష్ట్రాలకు వర్తమానాలు పంపించారు కూడా.

మేలురకం పంటలు

ముందుగా జొన్న, మొక్కజొన్న పంటలను మెరుగుపరచడానికి రాక్‌ఫెల్లర్ ధర్మ సంస్థ సహాయంతో ఇండియా వ్యవసాయ పరిశోధక సంస్థ వారు ఒక పూచీ పథకాన్ని సిద్ధపరచారు. పోతే తిండిగింజలకు సంబంధించిన ప్రధానమైన పంటలు గోధుమ, వరి వంటివాటిని మేలురకం విత్తనాలను కనిపెట్టారు. ఇక ఇప్పుడు బార్లీ, వోట్స్, మొక్కజొన్న విత్తనాలలో పరిశోధనలు జరుపుతున్నారు. వరి పంటకు మేలురకం విత్తనాలను దిగుమతిచేసి, దేశంలోని వివిధ ప్రాంతాలలోని పరిశోధక కేంద్రాలలో వానిని పండించి, ఫలితాలు చూస్తున్నారు.

మద్రాసు రాష్ట్రంలో పండించి, ఫలితాలు చూడడానికిగాను చైనా నుంచి 50 రకాల వేరుసెనగ విత్తనాలను దిగుమతి చేశారు. ఇంగ్లాండుపంటకు సంబంధించిన పరిశోధనలకుగాను దేశంలో అదనంగా అయిదు కేంద్రాలు నెలకొల్పారు కూడా.

కృష్ణప్ప కమిటీవారు సూచించిన ప్రకారం ఎరువుల వినియోగంలో కూడా పరిశోధనల కోసం కొన్ని పథకాలను తయారుచేసి అమలు జరుపుతున్నారు. ఇప్పటికి 14 కేంద్రాలలో ఈ పరిశోధనలు జరుగుతున్నాయి. ఏ రకం భూములకు ఎలాంటి ఎరువులను వాడదగునో నిర్ణయించడానికిగాను అమెరికా సహాయంతో వివిధ రాష్ట్రాలలో 24 భూసార పరిశోధన కేంద్రాలను నెలకొల్పుతున్నారు. వీనిలో పదకొండు కేంద్రాలు అప్పుడే పని ప్రారంభించాయి కూడా.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రకరకాల ఎరువులను ఎంతగా ఏ భూములలో వాడితే ఎలాంటి ఫలితాలు కలుగగలవో తెలుసుకొనడానికిగాను దేశంలో 200 జిల్లాలలో పరిశోధనలు జరపదలచారు. కటక్ ప్రాంతాలలో అప్పుడే ఇందుకు సంబంధించిన పరిశీలనలు ప్రారంభించారు.

కేవలం భూములను బట్టి మాత్రమే కాక, పంటలను బట్టి కూడా ఎరువుల వాడకం పద్ధతులు నిర్ణయించడానికి మెట్ట, మాగాణి ప్రాంతాలలో దఫాలవారీగా పంటలు పండింపజేయడానికి సంబంధించిన సమస్యలను కూడా పరిశీలింపజేస్తున్నారు.

కృష్ణప్ప కమిటీ సిఫారసు చేసిన ప్రకారం, వ్యవసాయపు పనిముట్లను గురించి కూడా కేంద్ర వ్యవసాయ పరిశోధక సంస్థవారు దర్యాప్తు జరిపించారు. ఎడ్ల ద్వారా వినియోగించే వ్యవసాయ పనిముట్లలో పరిశోధనలకు గాను నాలుగు ప్రాంతీయ పరిశోధన కేంద్రాలను నెలకొల్పారు. ప్రాంతాలవారీగా అనువైన వ్యవసాయపు పనిముట్లను గురించి, వాని డిజైనులను గురించి ఇప్పుడు పరిశోధనలు జరుపుతారు. రాష్ట్రాల నుంచి, ప్రయివేటుగా వ్యక్తుల నుంచి వచ్చే కొత్త రకం పనిముట్లను కూడా పరిశీలిస్తారు.

లాహోరు, జూన్ 25—ఇండో-పాకిస్తాన్ సరిహద్దులలోని నాగ్ దగ్గర సోమవారం రాత్రి ఒకరిని కాల్చి చంపివేశారు. చనిపోయిన వ్యక్తి వద్ద 41,000 ఇండియా కరెన్సీ నోట్లు కలవని పోలీసుల వార్తలను బట్టి తెలుస్తున్నది.

రెడ్‌షర్ట్ కేంద్రం "సర్‌దర్యాబ్"

పునరుద్ధరణకు ప్రతిజ్ఞ: గఫార్‌ఖాన్

కరాచీ, జూన్ 24—ఇది వెంటనే ముస్లింలీగ్ ప్రభుత్వ సర్‌దర్యాబ్‌లోని రెడ్‌షర్ట్ కేంద్రం నేషనల్ పార్టీ కార్యకర్తల శిక్షణ నిమిత్తం మరల ప్రారంభింపబడనున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమ పాకిస్తాన్‌లోని పంజాబ్ మారుమూలలలో పర్యటించి [illegible] వచ్చిన రెడ్‌షర్ట్ నాయకుడు ఖాన్ గఫార్‌ఖాన్ రెడ్‌షర్ట్ కేంద్రం పునరుద్ధరణకు తుది పథకాలు సిద్ధపరచి, నేషనల్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

రెడ్‌షర్ట్ సంస్థ చట్టవిరుద్ధమని ప్రకటించబడినప్పుడు సర్ దర్యాబ్ కేంద్రాన్ని 1948 లో ముస్లింలీగ్ ప్రభుత్వం స్వాధీనపరచుకొని కేంద్రం కట్టడాలను ధ్వంసం చేసింది. అప్పుడే చార్ సద్దాలో జరిగిన కాల్పులలో పంధొమ్మిది రెడ్‌షర్ట్ వాలంటీర్లు చంపివేయబడ్డారు. కాని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ విడుదల తర్వాత అక్కడ ఒక షెడ్డు వేశారు. రెడ్‌షర్ట్ సంస్థ కార్యక్రమం మరల ప్రారంభం కావడంతో సర్‌దర్యాబ్ మరల రాజకీయ కేంద్రంగా ప్రాధాన్యం పొందుతున్నది.

పంజాబులో పి. ఎస్. పి. ఆందోళన

జలంధర్, జూన్ 25—పంజాబు ప్రజా సోషలిస్టు పార్టీ చెయిర్మన్ శ్రీ ప్రేమభసీన్ నేడిచ్చట మాట్లాడుతూ కేంద్ర మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌కు విందుచేసిన సందర్భంలో పి. ఎస్. పి. వలంటీర్లపై జరిగిన లాఠీచార్జీకి నిరసనగా జిల్లా మొత్తంమీద నేటినుంచి ఆందోళన జరిపిస్తున్నట్టు ప్రకటించాడు.

న్యూఢిల్లీ, జూన్ 25—మద్రాసు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు ఎక్స్‌ప్రెస్‌లో తాత్కాలికంగా ఉన్నతాధికారి పదవికి ప్రొఫెసర్ గో రోలాండ్ హిల్ నియమించబడ్డారు. సియాటిల్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీలో పనిగా వున్నారు. ఇండియాతో సాంకేతికానికి అమెరికా చేసుకున్న ఒడంబడిక [illegible] అక్కడ సెలవుపెట్టి [illegible] ఇక్కడకు వస్తున్నారు. గురువారానికి చేరుకుంటారు.

ఓవర్సీర్స్ కోర్సు

టెక్నికల్ కాలేజీ, ఏలూరు

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు వెళ్ళినవారు ఈ కోర్సు చదువ వచ్చును. తప్పినవారు కూడా చదువవచ్చును. కాంపోజిట్ మాథమేటిక్స్ అవసరములేదు. ఈ కోర్సు ప్యాసయినవారు మద్రాసు ఉద్యోగములు పొందవచ్చును. జీతము రు. 90/-నుంచి 230 వరకు పొందవచ్చు. యీ కాలేజీలో చదివిన వారందరు వుద్యోగములో వున్నారు.

(No pass/No Fee.) ప్రాస్పెక్టస్‌కు 0-8-0 మనియార్డరు చేయవలయును.

కాలేజి ప్రారంభము 1-7-57

(ప్రిన్సిపాల్)

ఆయుధ విసర్జన చర్చలు:

ఘట్టాల వారీగా సాయుధ బలాల తగ్గింపుకు అమెరికా ప్రతిపాదన

—రాజకీయ సమస్యల పరిష్కారం జరగాలని షరతు

లండన్, జూన్ 25—

ఆయుధ విసర్జన ఒడంబడికలో తొలి ఘట్టం క్రింద రష్యా అమెరికాలు తమ సాయుధ బలాలను ఇరవై అయిదేసి లక్షలకు తగ్గించుకోవాలనీ, తరవాత వాటిని రెండవ ఘట్టంలో చెరి 21 లక్షలకు, మూడవ ఘట్టంలో చెరి 17 లక్షలకు అవి తగ్గించుకోవాలనీ అమెరికా నేడు ప్రతిపాదించింది.

మిత్రరాజ్యసమితి ఆయుధ విసర్జన సాధన ఉపసంఘ సమావేశంలో అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ నేడు ఈ ప్రతిపాదనను చేశాడు. ఈ ప్రతిపాదనలో పేర్కొనబడిన రెండు, మూడు ఘట్టాలు, ఇంతవరకు అపరిష్కృతంగా నిలిచివున్న రాజకీయ సమస్యల పరిష్కార కృషి ఫలప్రదం కాగల పక్షంలో మాత్రమే అమలులోనికి రావాలని శ్రీ స్టాసెన్ షరతుపెట్టాడు.

శ్రీ స్టాసెన్ క్రిందటి గురువారంనాడు, తాను చేయదలచిన ముఖ్య ప్రకటనల ఏకరువులో తొలి ప్రకటనచేస్తూ అమెరికా, రష్యాలు తమ సైన్యాలను వెంటనే ఇరవై అయిదేసి లక్షలకు తగ్గించి వేసుకోవాలని ఎట్టి రాజకీయపు షరతులను విధించకుండా ప్రతిపాదించిన సంగతి పాఠకులకు విదితమే.

నేడు అదనంగా చేసిన సూచనలతో ఆయన కొత్త అమెరికన్ పాక్షిక ఆయుధవిసర్జన ప్రణాళికను మరింత బహిర్గతంచేశాడు.

ఆయుధవిసర్జన ఒడంబడికకు సంబంధించిన రెండు, మూడు ఘట్టాల అమలుకు షరతుగా ముందు రాజకీయ సమస్యలు పరిష్కారం కావాలని శ్రీ స్టాసెన్ పేర్కొనడంలో ఆయన తాత్పర్య మేమిటో తాను స్పష్టంగా తెలుసుకోదలచి వున్నదనీ, అందుచేత ఈ అమెరికన్ ప్రతిపాదనపై తన అభిప్రాయాలను తరవాత వ్యక్తం చేయదల్చుకున్నాననీ నేటి సమావేశంలో సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ ప్రకటించినట్టు ఒక బ్రిటిష్ ప్రతినిధి విశదం చేశాడు.

రెండు, మూడేళ్ల వరకు అణ్వస్త్ర పాటవ పరీక్షలు పూర్తిగా విరమించబడాలని ఇటీవల రష్యా చేసిన ప్రతిపాదనపై శ్రీ స్టాసెన్ తన అభిప్రాయాలను ఇంకా తెల్పనే లేదని కూడా శ్రీ జోరిన్ అన్నాడట.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై రష్యా చేసిన సూచనపట్ల బ్రిటిష్ ప్రతినిధివర్గం వెంటనే హర్షం ప్రకటించినట్టుగానే రష్యా కూడా సాయుధ బలాల తగ్గింపుపై అమెరికా చేసిన సూచనపట్ల శ్రీ జోరిన్ వెంటనే హర్షం ప్రకటించకపోవడం తనకు ఆశాభంగం కలిగించిందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ పేర్కొన్నట్టు బ్రిటిష్ ప్రతినిధి తెలియజేశాడు.

ఆయుధ విసర్జన ఒడంబడికలో భాగంగా బ్రిటన్, ఫ్రాన్సులు తమ సాయుధబలాలను తొలి ఘట్టంలో చెరి ఏడున్నర లక్షలకు, రెండవ ఘట్టంలో చెరి ఏడేసి లక్షలకు, మూడవ ఘట్టములో చెరి ఆరున్నర లక్షలకు క్రమంగా తగ్గించుకోవాలని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ మోచ్, బ్రిటిష్ ప్రతినిధి శ్రీ లాయిడ్ సమానంగా ప్రతిపాదించినట్టు కూడా ఈయన విశదం చేశాడు.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, కెనడా, రష్యాలు ప్రాతినిధ్యంగల ఈ సమితి ఉపసంఘం మళ్లీ రేపు సమావేశమవుతుంది.

సైన్యాల గరిష్ఠ ప్రమాణాల నిర్ణయం విషయంలో పాశ్చాత్య రాజ్యాల తరఫున నేడు తాను చేసిన ప్రతిపాదనలపై సోవియట్ వైఖరిని తాను ముందు తెలుసుకొన గోరుతున్నాననీ, అటుపిమ్మట వివరాలపై చర్చ జరపవచ్చుననీ శ్రీ స్టాసెన్ పేర్కొన్నాడట.

విదేశాలలోని అమెరికన్ సేనలు: మార్పులు అవసరం కావచ్చునట

వాషింగ్టన్, జూన్ 25—ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా విదేశాలలోని అమెరికన్ సేనలలో కొన్ని మార్పులు, బదలాయింపులు అవసరం కావచ్చునని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశాడు.

జపాన్ నుంచి అమెరికన్ సైన్యాలను పెద్ద సంఖ్యలలో ఒక ఏడాదిలోగా తగ్గించుకొనడానికి అనువుగా క్రిందటి వారంలో జపాన్ ప్రధాని కిషీకి అమెరికాకు మధ్య కుదిరిన ఒడంబడికపై విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, దీనినిబట్టి ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ రాజ్యాలనుంచిగాని, జర్మనీనుంచిగాని అమెరికా తన సైన్యాలను ఉపసంహరించుకొనబోతున్నదని భావించరాదని శ్రీ డల్లెస్ స్పష్టం చేశాడు కూడా.

"ఈజిప్టుకు రష్యా సబ్మరీన్‌లను విక్రయించడం శోచనీయం"

సోవియట్ యూనియన్ ఈజిప్టుకు మూడు జలాంతర్గాములను విక్రయించిందనీ, అది మిక్కిలి శోచనీయమనీ అమెరికన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నాడు.

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత, యుద్ధ ప్రమాదం తగ్గిపోకుండా వుంచే ఉద్దేశంతోనే రష్యా అసాధారణ ఆయుధాలను, ఇట్టి నౌకలను ఈజిప్టుకు కావాలనే సప్లయి చేస్తున్నదని అమెరికాకు తోస్తున్నదని కూడా ఆయన తెలియజేశాడు.

సిమ్లా, జూన్ 25—కేంద్రంలో నూనె గనుల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడిచ్చట ఖనిజాల సలహా సంఘానికి అధ్యక్షత వహిస్తూ, రాజస్థాన్‌లోని జైసాల్మీర్ ప్రాంతంలో ఇనుప గనులు కలవని కెనడా నిపుణులు గత ఏడాది కనిపెట్టినట్టు వెల్లడించారు.

(8 వ కాలం తరువాయి)

ఆయన సుహృదయ భావాలవల్లనూ, తాటస్థ్య విధానాలకి ఆయన అతి కీలకమైన స్థానం ఆక్రమిస్తున్నాడు గనుకనూ ప్రపంచ శాంతి విషయంలో నిర్దిష్టమైన పలుకుబడిని వినియోగించగలిగిన శక్తి సమన్వితుడుగా ఆయన నిలచి వున్నాడు" అని ఆ వ్యాసంలో కాల్టెన్ బారన్ పేర్కొన్నాడు.

కాల్టెన్ బారన్ ప్రపంచ మహాపురుషులుగా పేర్కొన్న వారిలో నెహ్రూతోపాటు, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, మార్షల్ టిటో, నికిటా క్రుశ్చేవ్, మావో సెటుంగ్, పోప్ పీయస్ [illegible] కలరు.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసయినవారు లేదా కొద్ది మార్కులలో తప్పినవారు) ప్రవేశమునకు అర్హులు. శిక్షణ ఒక సంవత్సరము. మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వముల పరీక్షలకు తరిఫీదు చేయబడుదురు. గవర్నమెంటు ఉద్యోగములు గ్యారంటీ. ప్రాస్పెక్టస్‌కు:

PRINCIPAL,
MADRAS COLLEGE OF ENGINEERING,
97, SWAMI NAICKEN STREET, CHINTADRIPET, MADRAS-2.



C.A.Q

REGD. TRADE MARK

స్పెన్సర్ అండ్ కో లిమిటెడ్ వారు సి. ఏ. క్యు. కాప్ సూల్స్ (ఎమర్జెన్సీ ప్యాకింగ్‌లో) గాను, లిక్విడ్‌గాను ఎంతకావలసినా సప్లయిచేయ డానికి ఏర్పాటుచేసివున్నారు.

సరుకు కొరతలేదు - దరలో మార్పులేదు.

మైకో ⊛

లైసెన్స్ బాష్ స్పార్క్ ప్లగ్గులు

భారతంలో తొట్టతొలిది— లోకంలో మేటికి అగ్గిందదాల సాటి

"సొలైట్" లాంపులు

...నా ఒకే వెలుగే

JHANKAR



ఝంకార్

మోడెల్ న్యూ పాపులర్

5 వాల్వులు 3 బ్యాండ్స్
ఏసి. ఏసి/డిసి & డ్రై బ్యాటరీ
కొయ్య పెట్టె.

ధర రు. 195/- నికరం.

దక్షిణ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జే-ఓ-ఫోన్ కంపెనీ,
13, మింట్ వీధి, మద్రాసు-3.

ది వెటరినరి కాలేజి,
బాపట్ల.

బీ. వి. ఎస్సి. డిగ్రీ కోర్సుకు దరఖాస్తులు వెటరినరీకాలేజీ, బాపట్లలో 30-6-57 [illegible] గడువు పొడిగించడమైనది.

—6—57 ప్రిన్సిపాల్.

...డ్‌తో మీనన్ సమావేశం

లండన్, జూన్ 25—బ్రిటిష్ రక్షణ శాఖా మంత్రి శ్రీ డంకన్ సాండీస్, ఇండియా రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేటి [illegible] సమావేశమయ్యారు.

[illegible]

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1957 జూన్ 27, గురువారం

కామన్‌వెల్త్ సమాలోచనలు

నేడు ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఇండియా ప్రధాని నిన్న లండన్ విమానాశ్రయంలో అడుగు పెట్టిన వెంటనే పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇండియాకు కామన్‌వెల్త్ నుంచి విడిపోయే ఉద్దేశం ఉన్నట్టు తనకు తెలియదనీ, ప్రస్తుతం కామన్‌వెల్త్ నుంచి భారతదేశం చీలిపోవలసిన కారణం తనకు కన్పించదని కూడా స్పష్టం చేశాడు.

"ఇండియా కామన్‌వెల్త్ నుంచి చీలిపోనున్నదా?" అని లండన్ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలో "కామన్‌వెల్త్‌లో చేరివుండడం వల్ల ఇండియా పొందగల ప్రయోజన మేమి? విడిపోవడంవల్ల దానికి కలిగే నష్టమేమి? ఇండియా కామన్‌వెల్త్ నుంచి తొలగిపోవలసిన పరిస్థితు లేవైనా ఇటీవల సంభవించాయా?" అన్న ప్రశ్నలు గర్భితమై వున్నవని చెప్పవచ్చు.

బి. బి. సి. రేడియో ప్రసంగంలో నిన్న రాత్రి పండిట్ నెహ్రూ వివరించినట్టు ఆర్థిక, రాజకీయ రంగాలలో కామన్‌వెల్త్‌వల్ల అనేక సౌకర్యాలు సిద్ధించవచ్చు. కాని, వానికంటె ప్రధానమై, భౌతిక లాభాల రూపంలో విలువ కట్టడానికి వీలు లేని ఇతర ప్రయోజనా లెన్నో వున్నాయి. బ్రిటిష్ జాతితో ఏర్పడిన శతాబ్దాల సంబంధం ఫలితంగా ఇండియా ప్రజాస్వామిక సూత్రాధారమైన పార్లమెంటరీ సంప్రదాయాన్ని, బ్రిటిష్ న్యాయశాస్త్ర విధానాలను చాలావరకు అవలంబించింది. అందుచేత, కామన్‌వెల్త్ సమావేశాలలో ఇండియా సర్వస్వతంత్ర రాజ్యంగా పాల్గొంటున్నా, ప్రజాస్వామ్య సిద్ధాంతాల విషయంలో భావ పరివర్తనకేమి, భావ సమన్వయానికేమి, లక్ష్య నిరూపణకేమి కామన్‌వెల్త్ రాజ్యాల పొత్తు తోడ్పడగలదన్న విషయాన్ని సందేహించ నవసరం లేదు.

నేటికి కూడా కామన్‌వెల్త్‌కు బ్రిటనే కేంద్రమై ఉండవచ్చు. కాని, క్రమంగా కామన్‌వెల్త్ స్వరూపం మారుతున్నది. స్వరూపంతోపాటు దాని స్వభావంలో సయితం మార్పు రాక తప్పదు. అయిదు ఖండాలకు చెందిన పది రాజ్యాలు నేడు కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగి వున్నాయి. ఈ పది రాజ్యాలలోని మొత్తం జనాభాలో శ్వేతజాతి ప్రజలు 9 కోట్లు కాగా, శ్వేతేతరులు 60 కోట్లమంది వున్నారు. కామన్‌వెల్త్ చరిత్రలో ఓంప్రథమంగా నీగ్రో జాతికి చెందిన ఘానా రాజ్యం ఇటీవలనే భాగస్వామి అయింది. ఘానా ప్రధాని డాక్టర్ క్వామేన్క్రూమా స్వయంగా నేటి లండన్ సమావేశానికి హాజరైనారు. అంతేకాదు; అచిరకాలంలో మలయా, నైగిరియాలు కూడా స్వతంత్ర రాజ్యాలుగా కామన్‌వెల్త్‌లో సభ్యులైనప్పుడు కామన్‌వెల్త్ లోని శ్వేతేతర రాజ్యాల సంఖ్య ఇంకా అధికం కాగలదు.

కామన్‌వెల్త్ భాగస్వాములలో శ్వేతేతర రాజ్యాల సంఖ్య పెరిగినంత మాత్రాన కామన్‌వెల్త్‌కు సంబంధించిన సమస్యలన్నీ శ్వేతేతరులకు అనుకూలంగా నిర్ణయం కాగలవని కాదు. అనయు కామన్‌వెల్త్ సమావేశాలలో ఏ విషయంపైనైనా సంఖ్యా బలంతో నిర్ణయం జరగడం, దానికి అందరూ విధిగా బద్ధులు కావడం అన్న ప్రశ్నే లేదు. అయినప్పటికీ, వివిధ దేశాలకు సంబంధించిన ప్రధాన సమస్యలపై సభ్యులు పరస్పరం సంప్రతించుకొనడంవల్ల అనుమానాలు రహితం కావచ్చు. విభేదాలు తగ్గిపోవచ్చు. కొంతవరకైనా సమైక్యత సిద్ధించవచ్చు.

అయితే, సూయజ్ వివాదం సందర్భంలో కామన్‌వెల్త్ సభ్య రాజ్యాల మధ్య ఇట్టి సమాలోచనలు, సంప్రతింపులు జరగకపోవడం, కామన్‌వెల్త్‌లోని రాజ్యాలను లాంఛనంగానైనా సంప్రతించకుండా, ఫ్రాన్సుతో మాత్రం రహస్య సంభాషణలు కొనసాగించి బ్రిటన్ ఈజిప్టుపై దురాక్రమణ చేయడం వాస్తవమే. ఇండియా కామన్‌వెల్త్ నుంచి విడిపోవాలన్న ఆందోళన బయలుదేరడానికి ఇదే ప్రధాన కారణమన్న మాట కూడా నిజమే.

కామన్‌వెల్త్ సమైక్యతను, దాని పురోగతిని కోరిన పక్షంలో ఇకమీదటనైనా ఇట్టి సంఘటనలు జరగకుండా చూడడం అవసరం.

లండన్ విలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ నుడివినట్టు పెక్కు క్లిష్టపరిస్థితులను, విషమ సమస్యలను ఎదుర్కొని వానిని అధిగమించడం చేతనే కామన్‌వెల్త్‌లో కొన్ని విశిష్ట లక్షణా లున్నాయని భావించ డానికి అవకాశం కలుగుతున్నది. అట్టి చైతన్యాన్ని, సమన్వయ శక్తిని కోల్పోనంతవరకు కామన్‌వెల్త్‌వల్ల దానిలోని సభ్య రాజ్యాలకు, ప్రపంచానికి మేలే చేకూరవచ్చు.

ప్రభుత్వపు దావాలకు ఖర్చులు తగ్గింపు

కేంద్ర న్యాయశాఖ పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 25—ఇండియా ప్రభుత్వం న్యాయ శాఖవారు, వివిధ రాష్ట్రాలలోను, సుప్రీం కోర్టులోను ప్రభుత్వం తరఫున దావాల నిర్వహణలో ఖర్చులను తగ్గింపజేయడానికిగాను న్యాయ శాఖ వ్యవస్థను మొత్తంగా పునర్నిర్మాణం చేసే యోచనలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

న్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ ఈ విషయాన్ని స్వంతంగా పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంలోనే ముందుగా కలకత్తాకు, ఆ తరువాత బొంబాయికివెడుతున్నారు. ఆయనకుసహాయకారిగా బహుశా ఒక కమిటీ నియామకం కూడా జరగవచ్చునని తలంచబడు తున్నది.

ఇలా ముందుగా పరిశీలనచేసి వివరాలు సేకరించిన తరువాత, ప్రభుత్వంలో జరిగే కోర్టు ఖర్చులను తగ్గించడానికి నిర్దిష్టమైన సూచనలు చేయగలరట. ఆ సూచనలను రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు పంపించగలరట కూడా.

విద్యామంత్రి మౌలానా ఆజాద్, విదేశాలతో సాంస్కృతిక సంబంధాల కోసం వెళ్లే ప్రతినిధి వర్గాలు, అందుకు సంబంధించిన యితర కార్యక్రమాలకింద ఖర్చులను సాధ్యమైనంత తక్కువ చేయాలని తన శాఖకు ఆదేశించారు. ఇంకా తగ్గించవలసిన ఖర్చులను గురించి విద్యా మంత్రి తన శాఖలోని ఉన్నతాధికారవర్గాలతో చర్చలు జరుపుతున్నారు కూడా.

రాజ్య సభలో మధ్యప్రదేశ్ సభ్యురాలు శ్రీమతి రుక్మిణీదేవి, తాను తీసుకొనే జీతాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకో దలచినట్టు నేడిచ్చట ప్రకటించింది. ప్రభుత్వంలో వ్యయకర్తృత్వం దృష్ట్యా యిలా చేసిన తొలి మహిళా ప్రతినిధి ఈమెయే.

(1 వ పేజీ తరువాయి)

వచ్చే సంవత్సరం పాటో, ఆరు నెలల పాటో ఇండియాకు డబ్బు అవసరం వచ్చేమాట నిజమే. మా ఎగుమతులను ఎక్కువ చేసికోడంవల్లనో, ఋణాలు తీసికోడంవల్లనో, దిగుమతులను తగ్గించుకోడం వల్లనో ఈ పరిస్థితిని మేము అధిగమించవచ్చు."

"మీరు పదవీ విరమణ చెయ్యనున్నారనే వదంతులలో నిజ మేమైనా కలదా?" అనే ప్రశ్నకు ప్రధాని నెహ్రూ నవ్వి, "నేను అలా కనబడుతున్నానా?" అని బదులు చెప్పారు.

విమానాశ్రయంలో పండిట్ నెహ్రూకు బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి లార్డ్ హోమ్, ఇండియా రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ స్వాగత మిచ్చారు.

స్వీడన్ పర్యటన

స్వీడన్‌లో తాను చేసిన పర్యటన సంతృప్తిని అనుభవమని స్వీడన్‌నుంచి లండన్ బయలు దేరబోయేముందు పండిట్ నెహ్రూ పేర్కొన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:

"మీవల్ల నా కెంతో హాయి కలిగించినందుకో నా కెట్టి సందేహంలేదు. ఇందుమూలంగా స్వీడన్, ఇండియాల మధ్య సన్నిహితసంబంధాలు ఏర్పడతాయని నా విశ్వాసం."

"సోవియెట్ రష్యా రెండు నాల్కలతో మాట్లాడుతున్నది"—టిటో ఆరోపణ

కామన్‌వెల్త్ ప్రధానుల సభ ప్రారంభం

లండన్, జూన్ 26— పది కామన్‌వెల్త్ దేశాల ప్రధానులు, రాజనీతిజ్ఞులు నేడిక్కడ సమావేశమై ప్రపంచ సమస్యలపైన చర్చలు ప్రారంభించారు.

బ్రిటిష్ ప్రధాని కార్యస్థానమైన నెంబరు 10, డౌనింగ్ స్ట్రీట్‌లోవారు సమావేశమైనారు. రష్యాతో సంబంధ బాంధవ్యాలు, హైడ్రోజన్ బాంబుల పాటవ పరీక్షలు, ఆయుధ విసర్జన, పశ్చిమ ఆసియా పరిస్థితి మున్నగు విషయాలపై వారు వారం రోజుల పాటు ఇష్టాగోష్ఠిగా చర్చిస్తారు.

సమావేశం కార్యక్రమం

లండన్, జూన్ 26—నేడిక్కడ ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో వాణిజ్య సమస్యలను గురించి ప్రధానంగా చర్చ జరగగలదని నేడిక్కడ అతి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చినది.

ఈ రెండు ప్రధాన విషయాలను గురించి చర్చించడానికి రెండు సమావేశాలు ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడుతాయి.

పది కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధులు మొత్తం గురువారమంతా కిందటి సంవత్సరం ఈజిప్టుపై దాడి జరిగిన తర్వాత పశ్చిమ ఆసియాలో ఏర్పడిన సమస్యలను గురించి చర్చిస్తారు.

స్టర్లింగ్ ప్రాంతపు సమస్యలను గురించి వుదయం పూట, సాయంత్రంపూట కూడా చర్చలు జరుగుతాయి. ఈ చర్చలలోనే యూరప్‌లో పారిశ్రామిక స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతాన్ని ఏర్పాటు చేసే విషయమై జరిగిన కృషి గురించి బ్రిటిష్ ప్రతినిధి వర్గం తెలియజేస్తుంది.

సోవియెట్ యూనియన్‌తో సంబంధ బాంధవ్యాలను గురించి, కమ్యూనిస్టు దేశాల విధానాలలో ఇటీవల కలిగిన మార్పులను గురించి కూడా వీరు చర్చిస్తారు.

రేపు మధ్యాహ్నం ప్రధానంగా ఈ విషయమై చర్చ జరుగుతుంది. ఉదయం పూట జరిగే ప్రారంభ సమావేశంలో ఎజెండా ఆమోదింపబడుతుంది.

దూరప్రాచ్యం

శుక్రవారంనాడు కామన్‌వెల్త్ నాయకులు ఆగ్నేయ ఆసియా, దూరప్రాచ్య వ్యవహారాలను గురించి పర్యాలోచిస్తారు. ఈ ప్రాంతాలను గురించి సమీక్ష చేసేటప్పుడు వియట్నామ్, కంబోడియా, లావోస్‌లలో ఏర్పడిన తాజా పరిస్థితిని గురించి వీరు పర్యాలోచించగలరని భావించబడుతున్నది.

ఈ మూడు ప్రాంతాలలోనే యుద్ధ విరమణను పర్యవేక్షించే సంఘాలలో పోలెండ్‌తో పాటు రెండు కామన్‌వెల్త్ దేశాలు—ఇండియా, కెనడాలు కూడా—సభ్యత్వం వహించి వున్నాయి.

దూరప్రాచ్య పరిణామాలను సమీక్షించే టప్పుడు కొరియాలో ఆధునిక సైనిక ఆయుధ సామగ్రిని ప్రవేశపెట్టాలని ఐక్యరాజ్యసమితి దళం ఇటీవల చేసిన నిర్ణయం గురించి కూడా ఆలోచించగలరని తెలుస్తున్నది.

వచ్చే వారాంతంలోగా లండన్ వచ్చిన ప్రధానులందరు శ్రీ మాక్మిలన్‌తోను, కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రితోను ప్రయివేటుగా సంభాషణలు జరుపుతారు.

వచ్చే సోమవారంనాడు వుదయంపూట జరిగే సమావేశంలో క్లిష్టమైన ఆయుధ విసర్జన సమస్య పరిశీలనకు వస్తుంది. ఈ సందర్భంలో వినాశకరమైన హైడ్రోజన్ బాంబుల పాటవ పరీక్షల సమస్య కూడా చర్చకు రాగలదని తెలుస్తున్నది.

తొలిసారిగా కామన్‌వెల్త్ దేశాల పతాకాలు

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం సందర్భంగా తొలిసారిగా డౌనింగ్ స్ట్రీట్‌లో కామన్‌వెల్త్ దేశాల పతాకాలు ప్రదర్శించబడుతు న్నాయి. పదకొండింటా కామన్‌వెల్త్ దేశాల పతాకాలతోపాటు ఘానా ప్రధాని కూడా బ్రిటిష్ యూనియన్ జాక్‌తో పాటు [illegible]

సింధు జలాల సమస్య:

ప్రపంచ బ్యాంకి సూచనకు సుహ్రావర్దీ నిరాకరణ

మూడు తూర్పునదుల నీటిని ఇండియాకు కేటాయించడం తగదట

వివాద పరిష్కారంవల్ల ఇప్పటికన్నా హెచ్చు నీరు పాకిస్తాన్‌కు లభించాలట

కరాచి, జూన్ 26—సింధునదీ వ్యవస్థకు సంబంధించిన మూడు తూర్పు నదుల నీటిని భారతదేశానికి ప్రత్యేకించాలని 1954 లో ప్రపంచ బ్యాంకి చేసిన సూచనను పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ నిరాకరించినట్టు స్థానిక పత్రికలు ప్రకటించాయి.

నిన్న లండన్‌లో సుహ్రావర్దీ పాకిస్తాన్ పత్రికారచయితలతో ముచ్చటిస్తూ, "వివాద పరిష్కారం ఏ హేతువుకంగా వుండాలిగాని, నదులను [illegible] ఎగువ భాగాలకు వర్తించే సూత్రాలే తర్వాత ప్రాంతాలకు కూడా వర్తించాలి. మేము చారిత్రకంగా అనుభవిస్తున్న నీరు నేడు అనుభవించడానికి అవకాశం వుండాలనేదే న్యాయసూత్రం. న్యాయమైన ప్రతిపాదన ఏమిటంటే పాకిస్తాన్‌కు ఊహించినట్టు, లోగడ అంగీకరించబడినట్టు నేటి సరఫరాలు వుండాలనేది. పరిష్కారంఎలావుండాలంటే, ఇప్పుడుమేముపొందుతున్న దానికన్నా హెచ్చు నీరు కావాలనే విధంగా నదుల ఎగువ భాగాలలో నీరుహెచ్చితే వానిని ఎగువ దిగువ రాష్ట్రాల మధ్య పంచాలి" అని అన్నాడు.

ఇలిఫ్ చర్చలు

ప్రపంచ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్ పాకిస్తాన్ అధికారులతో దాదాపు నాలుగు గంటల పాటు చర్చ జరిపాడు. ప్రపంచ బ్యాంకి ఆధ్వర్యాన జరిగే ఈ చర్చలు ఇండో—పాకిస్తాన్ ఉపసంఘానికి వెలుపల జరగాలనే సూచనను పాకిస్తాన్ అంగీకరించవచ్చునని ఇక్కడి అభిజ్ఞుల సూచనలవల్ల తెలుస్తున్నది. శ్రీ ఇలిఫ్ జులై మొదటి వారంలో ప్రపంచ బ్యాంకి నివేదికను అందజేస్తాడని తెలుస్తున్నది.

ఇలిఫ్ ఇక్కడ చర్చలు జరుపుతున్న సందర్భంలో సుహ్రావర్దీ లండన్‌లో ఆ విధంగా అనడం ఇక్కడి పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. సుహ్రావర్దీ మాటలు గడచిన మూడు సంవత్సరాలుగా ప్రపంచ బ్యాంకి జరుపుతున్న చర్చల ప్రాతిపదికనే తారుమారు చేస్తున్నాయి.

బొంబాయి, జూన్ 25—బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా, న్యాయమూర్తి శ్రీ ఎస్. టి. దేశాయ్‌గార్లు నేడొక కేసులో తీర్పు చెబుతూ బార్ కౌన్సిల్ చట్టంలో వలెనే, చార్టర్డ్ అక్కౌంటెంట్స్ ఇన్‌స్టిట్యూట్ కౌన్సిల్ చట్టం కింద కూడా, రిజిస్టరు అయిన సభ్యుడు క్రమశిక్షణకు సంబంధించిన దర్యాప్తులో సాక్షిగా తప్పనిసరిగా హాజరు పెట్టే అధికారాను యివ్వవలసి వుంటుందని సూచించారు. ఇలాంటి అధికారం లేనప్పుడు ఈ కౌన్సిల్ సరిగా వ్యవహరించలే దన్నారు.

స్ట్రీట్‌కు ఇరువైపులా అయిమేసే పతాక స్తంభాలు ప్రతిష్ఠించబడినాయి.

గడచిన 12 నెలలోను కామన్‌వెల్త్ దేశాల వ్యవస్థలో ఎన్నో మార్పులు కలిగినాయి. ఇప్పుడు సమావేశానికి హాజరవుతున్నవారిలో ఇరువురు మాత్రమే—పండిట్ నెహ్రూ, ఆర్. జి. మెంజీస్‌లు వెనుకటి సమావేశాలకు కూడా వచ్చారు.

ఇప్పటి సమావేశానికి బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ అధ్యక్షత వహిస్తున్నాడు.

ప్రధాని నోదారో ఈయన ఈ సమావేశానికి హాజరుకావడం ఇదే తొలిసారి. అలాగే కెనడా కొత్త ప్రధాని శ్రీ డిఫెన్ బేకర్, పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ, న్యూజీలాండ్ ప్రధాని శ్రీ హాల్యాండ్(?) ... [illegible] ఈ సమావేశానికి రావడం ఇదే మొదలు.

ముగ్గురు ప్రధానులు హాజరు కాలేదు. శ్రీ సిడ్నీ హాలెండ్ (న్యూజీలెండ్) అస్వస్థతవల్లను, శ్రీ భండారునాయకే (సింహళం) స్వదేశంలో వినయి ఒత్తిడివల్ల రాలేకపోయినారు. దక్షిణాఫ్రికా ప్రధాని శ్రీ స్ట్రైడం కూడా రాలేదు.

శ్రీ ప్రకాశంగారికి మద్రాసు సిటీ కౌన్సిల్ జోహార్లు

మద్రాసు, జూన్ 26—మద్రాసు సిటీ కౌన్సిల్ నిన్న సాయంకాలం జరిగిన సమావేశంలో కార్పొరేషన్ మొదటి ఆల్డర్‌మెన్‌లో ఒకరైన ఆంధ్రకేసరి శ్రీ టి. ప్రకాశంగారి మృతికి గాఢమైన సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది. శ్రీ ప్రకాశంగారు దేశానికి, ముఖ్యంగా మద్రాసు నగరానికి చేసిన గొప్ప సేవలను సిటీ కౌన్సిల్ వారు తమ తీర్మానంలో ప్రశంసించారు.

శ్రీ ప్రకాశంగారి త్యాగానికి, సేవలకు జోహార్లు అర్పిస్తూ పెక్కు మంది కౌన్సిలర్లు ప్రసంగించిన పిదప ఆయన పట్ల గౌరవ సూచకంగా కౌన్సిల్ సమావేశం వాయిదా వేయబడింది.

కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ నాయకుడు శ్రీ ఎం. రాధాకృష్ణ పిళ్లే తీర్మానాన్ని ప్రతిపాదించారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. రాజమన్నార్ తీర్మానాన్ని బలపరచారు.

శ్రీయుతులు ఎం. కన్నియప్పన్, ఏ. ఎం. బిజపూరి, సి. ఆర్. రామస్వామి, ఎం. ఏ. కరీమ్, నాగేంద్రన్, పి. ఇ. రామసులు చెట్టి, కె. పెరుమాళ్ ఒడయార్ ప్రభృతులు శ్రీ ప్రకాశం గారికి జోహార్లు అర్పించారు.

డాక్టర్ కె. వి. స్వామిగారు మాట్లాడుతూ శ్రీ ప్రకాశంగారికి సముచితమైన స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని సూచించారు.

డిప్యూటీ మేయర్ కూడా ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, శ్రీ ప్రకాశంగారి అడుగుజాడల ననుసరించడమే ఆయనను గౌరవించడానికి ఉత్తమ మార్గమని చెప్పారు.

ఆ తీర్మానానికి సభ్యులందరూ లేచి నిల్చొని ఆమోదాన్ని తెలిపారు. తర్వాత కౌన్సిల్ సమావేశం మరునాటివరకు వాయిదా వేయబడింది.

పచ్చి ఆకు ఎరువు

బండి నాలుగు అణాలుగా ధర నిర్ణయం

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పచ్చిఆకు ఎరువును బండికి నాలుగు అణాలు చొప్పున రాష్ట్ర మంతటికీ ఒకే ధరను నిర్ణయించింది. ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం రకరకాల ధరలు, ఆంధ్ర ప్రాంతంలో పన్నెండు అణాలనుంచి రూపాయి వరకు, తెలంగాణా ప్రాంతంలో అర్ధ రూపాయినుంచి రెండు రూపాయల వరకు వున్నాయి.

అధికాహారోత్పత్తి కార్యక్రమానికి ప్రోత్సాహంగా, రాష్ట్రంలోని రిజర్వు అడవులనుంచి పచ్చి ఎరువును రైతులు తీసుకొని వెళ్లడానికి అనుమతించవచ్చునా లేదా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించింది. ఇందుకు అనువుగా రేట్లను కూడా తగ్గించాలని అసెంబ్లీలో పెక్కు సూచనలు వచ్చాయి. ప్రజా సంస్థలనుంచి కూడా విజ్ఞప్తులు చేరాయి. వీని ఫలితంగానే ప్రభుత్వం ఇప్పుడు బండి బరువు పచ్చి ఆకు ఎరువులకు నాలుగు అణాల రేటును నిర్ణయించింది.

రైతులు కంచెలు వగైరాలు వేసుకొనడానికి కావలసిన ముళ్ల కంపను అడవులనుంచి ఉచితంగా రైతులు తీసుకొని వెళ్లడానికి కూడా ప్రభుత్వం అనుమతించింది.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ వర్కింగ్ సభ్య సమావేశం జూన్ 30 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కాంగ్రెసు కార్యాలయం (గవర్నరు పేట, విజయవాడ)లో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో సంఘ సంక్షేమం

ప్రయివేట్ సంస్థల సహాయానికి రాష్ట్ర సంఘం సిఫారసులు

హైదరాబాద్, జూన్ 26—ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ సలహా సంఘ ద్వితీయ సమావేశం హైదరాబాద్‌లో జూన్ 18,19 తేదీలలో జరిగింది. అధ్యక్షురాలు శ్రీమతి ఏ. సి. కృష్ణారావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆ సమావేశంలో 67 స్వచ్ఛంద సంఘసేవా సంస్థలు గ్రాంటుల కోసం పెట్టుకున్న దరఖాస్తులు పరిశీలించబడినాయి. 1957–58 వ సంవత్సరానికి 20,760 రూపాయల మేరకు గ్రాంటులను మంజూరు చేయాలని కేంద్ర సంఘ సంక్షేమబోర్డుకు సిఫారసు చేయబడింది. మూడువత్సర సంవత్సరాల ప్రాతిపదికపై 1,02,500 రూపాయలమేరకు గ్రాంటులను (గ్రాంట్సు–ఇన్–ఎయిడ్) 32,000 రూపాయలమేరకు బిల్డింగ్ గ్రాంటులను మంజూరు చేయాలనికూడా సిఫారసు చేయబడింది.

ఈ సమావేశాలకు కేంద్ర సంఘ సంక్షేమ సంస్థ సభ్యురాలు శ్రీమతి అచ్చమ్మ జాన్ మత్తాయ్, వుమన్ వెల్‌ఫేర్ డైరెక్టర్ కుమారి జి. జమునాబాయ్, ఆంధ్ర ప్రదేశ్ కార్మిక, సంఘ సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ పెన్‌తోంజీ గార్లు మున్నగువారు హాజరైనారు.

గ్రామ సేవికల శిక్షణ

రాజమండ్రి, నెల్లూరు, హైదరాబాద్‌లలో ఈ నెలలో గ్రామసేవికా శిక్షణ అభ్యర్థినుల నిర్ణయం జరిగింది. దాదాపు 15,000 దరఖాస్తులువచ్చినవి. 603 మంది అభ్యర్థినులు ఇంటర్వ్యూకు పిలువబడినారు.

ఈ మూడు కేంద్రాలలోను 356 మంది అభ్యర్థినులు ఇంటర్వ్యూకు వచ్చారు. 60 మంది అభ్యర్థినులు ఎన్నుకోబడినారు. వారికి సీతానగరంలో శిక్షణ ఇవ్వబడుతుంది. హైదర్‌షకోట్‌లో శిక్షణ ఇవ్వడానికి మరి 50 మంది అభ్యర్థినులు నిర్ణయింప బడినారు.

రాష్ట్ర సంఘ సంక్షేమ సలహా బోర్డు కార్యాలయంలో జూన్ 17 వ తేదిన గ్రామసేవికా శిక్షణ అభ్యర్థినుల నిర్ణయం జరపబడింది. 125 మంది అభ్యర్థినులు ఇంటర్వ్యూకు పిలువబడగా, 75 మంది హాజరైనారు. 50 మంది అభ్యర్థినులు ఎన్నుకోబడినారు.

సంఘ సేవకుల సభ

ఆంధ్ర ప్రదేశ్‌లోని సంఘ సేవకుల సభ హైదరాబాద్‌లో జులై 13 వ తేదీన జరుగుతుంది. ఈ సభలో కేంద్ర సంఘ సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్‌గారు ప్రసంగిస్తారు. స్వచ్ఛంద సంఘ సేవా సంస్థల ప్రతినిధులు, రాష్ట్రంలోని జిల్లా ప్రాజెక్టు నిర్వహణ సంఘాల ప్రతినిధులు సభకు వస్తారు.

రాష్ట్రంలో పండ్లతోటల అభివృద్ధి

పండు నిల్వచేసే పద్ధతులలో రైతులకు శిక్షణ స్కీము

హైదరాబాద్, జూన్ 26—ప్రొఫెసర్ మహమ్మద్ అలీఖాన్ నాయకత్వాన ఉస్మానియా యూనివర్సిటీలో మూడుసంవత్సరాల బి. ఎస్‌సి. కోర్సును ఈ సంవత్సరంనుంచి ప్రారంభించడానికి సంబంధించిన సన్నాహాల పరిశీలనకుగాను ఇన్‌స్పెక్షన్ కమిషన్‌వారు నేడు న్యూ సైన్సు కాలేజీని సందర్శించారు. కాలేజీ ఏర్పాట్లకు ఈ కమిషన్ సంతృప్తి చెందిందని, కొత్త కోర్సుల ప్రారంభానికి సమ్మతించగలదని తెలుస్తున్నది.

ఈ కమిషన్‌లో డాక్టర్ ఎం. ఎ. సలాం, డాక్టర్ ఆర్. సత్యనారాయణ, ప్రొఫెసర్ ఖలీలుల్ రహమాన్, ప్రొఫెసర్. ఫజలుల్ హక్, డాక్టర్ ఇ. తోపే (కార్యదర్శి) సభ్యులుగా వున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మెహ్దీ నవాజ్‌జంగ్ కమిషన్ సభ్యులకు తోడ్పడినారు. ముఖ్యంగా కొత్త సైన్సు కోర్సుల ప్రారంభంవల్ల తెలంగాణా ప్రాంతం విద్యార్థుల అవసరాలు పూర్తిగా తీరగలవన్నారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం జూన్ 30 వ తేదీ ఉదయం 11 గంటలకు అనంతపురం పేట మెమోరియల్ హాలులో జరుగుతుంది.

రైళ్లలో మితిమీరి పోతున్న రద్దీ

ప్రత్యక్షచర్యకు పూనుకోవలసి వస్తుందని అహమదాబాద్ సభలో సూచన

అహమదాబాద్, జూన్ 25—రైల్వే ప్యాసింజర్స్ అసోసియేషన్ (గుజరాత్, సౌరాష్ట్ర) అధ్యక్షుడు, నేషనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు శ్రీ పారాభాయి కాశీపరేఖ్ నేడిక్కడ పైన పేర్కొన్న అసోసియేషన్ 19 వ వార్షికసమావేశంలో ప్రసంగిస్తూ రైల్వేల నిర్వాహకులు తరచు మూడవ తరగతి ప్రయాణీకులను ఇబ్బంది పెడుతున్నారని, రైళ్లలో రద్దీని తగ్గించడానికి అధికారులు చర్యలు తీసుకొనకపోతే ప్రయాణీకులు ప్రత్యక్ష చర్యను పూనుకోవలసి వుంటుందని అన్నాడు.

"రైల్వేశాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఇటీవల బొంబాయిలో ప్రసంగిస్తూ, రైళ్లలో రద్దీ తగ్గించడం సాధ్యంకాదని అన్నారు. హెచ్చు డబ్బు చెల్లిస్తూ, చిక్కులు పడుతున్న ప్రయాణీకులకు ఈ మాటలు చాల ఆశాభంగం కలిగించింది" అని శ్రీ పారాభాయి అన్నాడు.

ఎయిర్ కండిషన్ పెట్టెలు తయారు చేయడాన్ని రైల్వేలు ఆపివేయాలని, చాలా కొద్ది మంది మాత్రమే దీనిని వాడుతున్నారని, ఒక ఎ...ర్ కండిషన్ పెట్టె కయ్యే ఖర్చుతో మూడు మూడవ తరగతి పెట్టెలు నిర్మించవచ్చునని అన్నాడు.

ప్రయాణీకుల వార్షీలపై సర్ ఛార్జి విధింపడాన్ని ఆయన విమర్శిస్తూ, ఛార్జి పెంచడానికి అనుగుణంగా సౌకర్యాలు చేయనప్పుడు ఛార్జీలు పెంచడం అనవసరమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జొన్నపంట

ఈ సంవత్సరంలో 10 లక్షల టన్నులకు పైగా ఉత్పత్తి

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ సంవత్సరం 10,51,500 టన్నుల జొన్న పండగలదని అంచనా వేయబడింది. గత సంవత్సరంలో 11,23,800 టన్నుల జొన్న పండింది. అంటే, ఈ సంవత్సరం నాటికి 6 వంతుల వరకు రాలుబడి తగ్గిందన్నమాట.

ఈ సంవత్సరం రాష్ట్రంలో ఫిబ్రవరి ఆఖరు నాటికి 61,80,200 ఎకరాలలో జొన్న పంట వేయబడింది.

గత సంవత్సరంలో 63,16,800 ఎకరాలలో జొన్నపంట వేసుబడిది.

రాష్ట్రంలోని జొన్నపంట ప్రాంతంలో నూటికి 82 వంతుల భాగం అనంతపురం, కడప, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలోనే వున్నది.

హైదరాబాద్‌లో వర్తకుల ఆందోళన

అమ్మకం పన్ను రేట్ల హెచ్చింపుపట్ల నిరసనగా

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెచ్చు అమ్మకం పన్ను రేట్లను విధించినందుకు నిరసనగా దాదాపు 20 వర్తక సంఘాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి ననుసరించి నేడు సికిందరాబాద్, హైదరాబాద్ నగరాలు రెండింటిలోను పూర్తి హర్తాళ్ జరుపబడింది.

సికిందరాబాద్, హైదరాబాద్ నగరాలలో టోకు వస్త్రవ్యాపారులు జూన్ 15 వ తేదినుంచి దుకాణాలను మూసివేసి, అమ్మకం పన్ను సమస్యపైనే ఆందోళన జరుపుతున్నారు. వారిపట్ల సానుభూతి ప్రకటించడానికి నేడు హర్తాళ్ జరపబడింది.

సవరించబడిన అమ్మకం పన్ను చట్టం జూన్ 15 వ తేదీన అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న అమ్మకం పన్ను రేట్లు తెలంగాణాకు వర్తింప జేయబడినాయి.

జర్నలిస్టుల బకాయి మొత్తాలు వసూలు

నిర్ణయాధికారుల నియామకం

మద్రాసు, జూన్ 25—వర్కింగు జర్నలిస్టుల చట్టం ప్రకారం, పత్రికల యజమానులనుంచి రావలసిన సొమ్ము రాబట్టడానికి గాను అర్జీ పెట్టుకోవలసిన అధికారులను, ఆ చట్ట నిబంధనల ప్రకారం మద్రాసు ప్రభుత్వం నేడు నియమించింది.

మద్రాసు రాష్ట్రానికి, మద్రాసు, కోయంబత్తూరు పట్టణాలలోని లేబర్‌కోర్టులను, వార్తా పత్రికల ఉద్యోగులకు రావలసిన సొమ్మును నిర్ణయించడానికి, ఆ సొమ్ము రాబట్టడానికి అందుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను జారీ చేయడానికి అధికారులుగా మద్రాసు గవర్నరు నియమించినట్టు నేడు ప్రకటన జరిగింది.

హైదరాబాద్, జూన్ 24—ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 20,000 ఎకరాలలో జీడిపప్పు తోటలు పెంచడానికి గల అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కోస్తా ఆంధ్రలోను, తెలంగాణాలోను ఇసుక ప్రాంతాలలో జీడిపప్పును హెచ్చుగా పండించవచ్చునని భావిస్తున్నారు. ఆంధ్ర కోస్తా వెంట ఇసుక మెట్ల మేరలో ఇప్పటికే ఈ పంట పండిస్తున్నారు. కొన్ని జీడిపప్పు ఫ్యాక్టరీలు కూడా వున్నాయి. అవి జీడిపప్పును విదేశాలకు ఎగుమతి చేస్తున్నవి కూడా.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి (ప్రపంచప్రసిద్ధిగాంచిన) నవరత్న కల్ప కనిపెట్టినవారు

హైద్రాబాద్:
ప్రతి నెల 27వ తేదీ
తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్డు,
ఫోన్: 5591
యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.
ఉ॥ 7–30 నుండి మ॥ 12–30 వరకు
సా॥ 4 నుండి రా॥ 7–30 గం.ల వరకు సంప్రదించండి. వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న కల్ప
సేవించండి:
ఇది శ్రమములు, కెంపులు, ముత్యములు మొదలగు నవరత్నముల మిశ్రమము.
ధాతుల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఫిమ్మలా, బోదకాలు, రక్తం విషదోషాలు, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.
మీ ఆరోగ్యమును కూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City, (India).
N. 28

ఉబ్బసం–జలుబు రొమ్ముపడిశెం వార్త వేలాదికి సంతోషదాయకం

ఉబ్బసము, రొమ్ము పడిశెము, జలుబులతో బాధపడే వేలాది మెండాకో (Mendaco) సేవించడంవల్ల పెంపొందే శ్వాసకోశం. దగ్గు, శ్వాసకోశ విశ్రాంతి, ... కొని ఉండడం మొన్నటినుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త ఔషధం అమెరికన్ కొవరం కర్మాగారంలో తయారైనది. అక్కడి నుంచి శ్వాస నాళాల ద్వారా రక్తంలో కలిసిపోయి కఫాన్ని వదలకొట్టి, ఊపిరితిత్తుల గ్రహింపు కలిగించేస్తుంది. అప్పుడు హాయిగా నిద్ర పట్టుతుంది. వసినట్లవుతారు. మీరు మెండాకో (Mendaco) తెప్పించండి. తృప్తి లేనట్లయితే డబ్బు వాపసు ఇవ్వబడునను హామీ కూడా వుంది.

నార్వహాన్ పెంట్సు
వరిఅచ్చుగా పరిమళముండును
అన్నిషాపుల్లో దొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్,
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
నోటిఫికేషన్

17–5–57 తేదీన, 19–5–57 తేదీన వార్తాపత్రికలలో ప్రచురింపబడిన ప్రకటనకు సవరణగా, ఇందు మూలమున తెలియపరచున దేమన, పిడుగురాళ్ల సబ్ స్టేషన్‌వద్ద నివాస గృహములు, నివాసేతర గృహములు నిర్మించడానికి టెండర్లు తీసుకొనే కడపటి తేదీ 10–7–57 వరకు పొడిగింపబడింది. చేరిన టెండర్లు, అదే రోజు సా. 3 గం. లకు తెరవబడును.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్, విశాఖపట్టణం.
Grams: CONSENGER

“హైడ్రోజన్ బాంబులు వున్నంత మాత్రాన వివేకం వుంటుందా?”

పండిట్ నెహ్రూ ప్రశ్న

స్టాక్‌హోమ్, జూన్ 24—ప్రజలు, దేశ నాయకుల సుహృద్భావం ప్రాతిపదికగా ప్రపంచ సమస్యలను పరిష్కరించే నూతన విధానం అవసరమని ప్రధాని నెహ్రూ నేటిరాత్రి పేర్కొన్నారు.

ప్రపంచంలోని పలు ప్రాంతాలలో తాను సాగిస్తున్న పర్యటనలో ఎక్కడలా ఈ సుహృద్భావం పుష్కలంగా కనబడుతున్నదని, విడివిడిగా పలువొట్ల వ్యక్తమయ్యే ఈ సుహృద్భావ సహకారాలను చేరిస్తే ఎన్నో సత్ఫలితాలు కలుగగలవని ఆయన అన్నారు.

స్వీడిష్ ఇండియన్ సొసైటీ, ఇంటర్నేషనల్ క్లబ్‌లు తన గౌరవార్థం చేసిన విందులో ఆయన మాట్లాడుతూ, వ్యతిరేకాభిప్రాయులతో తాను చర్చించేటప్పుడు అభిప్రాయభేదాలున్న విషయాలకంటె ఏకీభావమున్న విషయాలే ఎక్కువగా వున్నట్టు తనకు కనబడుతూ వుంటుందని ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:—

“అభిప్రాయభేదాలకు కూడా ప్రాధాన్యమున్న మాట నిజమే. కాని, అభిప్రాయభేదాల కంటె ఏకీభావమున్న విషయాలు ఎక్కువ వున్నప్పుడు దానిని అవకాశంగా తీసికొని, సత్ఫలితం సాధించాలి. ఎప్పుడూ అభిప్రాయభేదాలకు ప్రాధాన్యమివ్వడంతో చిక్కు కలుగుతున్నది.”

పండిట్ నెహ్రూ మృదువుగా మాట్లాడినా, ఇండో–చైనాను ప్రచ్ఛన్న యుద్ధంలోకి లాగడానికి జరుగుతున్న ప్రయత్నాలను మాత్రం కింది విధంగా నిశితంగా విమర్శించారు:

“యూరప్, అమెరికాలు బలవద్రాజ్యాలుకావచ్చు కాని, వివేకం కూడా వాటికే కలదని భావించనక్కరలేదు. హైడ్రోజన్ బాంబు లుంటే వివేకంకూడా వుంటుందనుకోనక్కరలేదు. వాకు హైడ్రోజన్ బాంబులు లేవనే కారణాన కాని, యితరులకు అవి వున్నవనే కారణానకాని నా వివేకాన్ని నే నేల కోల్పోవాలో నాకు తెలియడంలేదు.”

“అమెరికాను శ్రీ మీనన్ ఆయుధసహాయం కోరలేదు”

స్టాక్‌హోమ్, జూన్ 25—ఇండియా రక్షణ శాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్, అమెరికా రక్షణ శాఖామంత్రి శ్రీ విల్సన్‌ను ఆయుధ సహాయం కోరినట్టు ఒక అమెరికన్ పత్రికలో ప్రకటించబడిన వార్తను ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఖండించారు.

“మిత్రరాజ్యసమితికి చెందిన ధర్మకర్తృత్వ సంఘం సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం శ్రీ మీనన్ అమెరికా వెళ్లారు. లాంఛనంగా ఆయన శ్రీ విల్సన్‌ను సందర్శించారు. ఇండియా ఏనాడూ ఏ దేశంనుంచి ఆయుధ సహాయాన్ని కోరలేదు” అని ఆయన అన్నారు.

“సోవియట్ యూనియన్ నుంచి ఇండియా ఆయుధాలు కొనే అవకాశం కలదా?” అనే ప్రశ్నకు పండిట్ నెహ్రూ కిందివిధంగా జవాబిచ్చారు.

“ఇండియా సాయుధబలాలు మొదటినుంచి బ్రిటిష్ పద్ధతిలో సంఘటితమౌతూవచ్చినవి కనక, బ్రిటన్‌నుంచి ఆయుధ సామగ్రిని కొనడం ఇండియాకు యిష్టం. అమెరికానుంచి, ఫ్రాన్స్‌నుంచి కూడా ఆయుధ సామగ్రిని కొంటున్నాం. ఆయుధసామగ్రిని సరఫరాచెయ్యగలనని రష్యా మాకు సూచించనూ లేదు; మేము ఆయుధ సామగ్రిని కావాలని రష్యాను కోరనూ లేదు. అయితే రష్యానుంచి కాని, మరో దేశం నుంచి కాని ఆయుధాలను కొనగూడదనే కట్టుబాటు మాత్రం ఇండియాకు లేదు. ప్రస్తుతానికి రష్యానుంచి ఆయుధాలను కావాలని మాకనిపించలేదు; కొంటంలేదు.”

* * * *

స్టాక్‌హోమ్, జూన్ 24—ప్రధాని నెహ్రూ నేడు అట్లాస్కాప్ కో స్టీల్ వర్క్సును సందర్శించినప్పుడు అక్కడ రాళ్లు తొలిచే పని తాను కూడా కొంత చేసి చూశారు.

అక్కడ గల ఇంజనీర్లను ఆయన అనేక ప్రశ్నలు అడిగారు. అనంతరం ఆయన గనిలోకి వెళ్లి, రాళ్లు తొలిచే పని కొంత చేశారు.

పండిట్ నెహ్రూ కారమొంట్ ఫ్యాక్టరీని కూడా సందర్శించారు. ఈ ఫ్యాక్టరీలకు ఆయన వచ్చినప్పుడు పెక్కుమంది కార్మికులు తమ తమ యంత్రాలను వదిలిపెట్టి ఆయన చుట్టూ మూగారు.

ఈ ఫ్యాక్టరీలో ముగ్గురు భారతీయులు పని చేస్తున్నారని ఆయనకు తెలియజేశారు. వీరు—శ్రీ శరత్ టాండన్ (ఢిల్లీ), శ్రీ కె.సి. చిత్ర (కలకత్తా), శ్రీ జంగ్ బహదూర్ (బొంబాయి): ఈ ముగ్గురు పండిట్ నెహ్రూకు పరిచయం చెయ్యబడినారు. వారి ఉద్యోగ పరిస్థితులను గురించి పండిట్ నెహ్రూ వాకబ్ చేశారు. స్వీడిష్ కార్మికులతో పోల్చి చూస్తే వీరిలో ఎక్కువ పటిమనమే కనపడుతున్నదని అధికారులు పండిట్ నెహ్రూకు తెలియజేశారు.

కామన్‌వెల్త్‌వల్ల కలిగే బహువిధ ప్రయోజనాలు

—పండిట్ నెహ్రూ బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం

లండన్, జూన్ 25—

కామన్‌వెల్త్‌వల్ల కలిగే ప్రయోజనాలు ఆర్థిక రాజకీయ రంగాలకు సంబంధించినవి చాలా కలవని, కాని నిజంగా ఈ స్థూల ప్రయోజనాలకంటె అతి ముఖ్యమైన సూక్ష్మప్రయోజనాలు మరికొన్ని కామన్‌వెల్త్‌ద్వారా కలుగుతున్నవని భారత ప్రధాని పండిట్ నెహ్రూ బి. బి. సి. వారు రికార్డ్ చేసిన బ్రాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నారు.

ఒకేవిధంగా ఆలోచించడమేమి, ఒకే విధమైన ఆదర్శాలు వుండడమేమి యిటువంటి సూక్ష్మ ప్రయోజనాల కిందకే వస్తాయని ఆయన వివరించారు. ప్రజాస్వామిక వ్యవస్థ, ఆంగ్ల సారస్వతం నుంచి ఇండియా పుణికిపుచ్చుకొన్న పెక్కు భావాలు మున్నగునవి ఇతర కామన్‌వెల్త్ దేశాలలో కూడా కనబడుతున్నవని ఆయన అన్నారు. ఈ భావాల ప్రభావానికి లోనైన భారతీయులలో ఇందువల్ల మార్పు కలిగినప్పటికీ, ఇండియాలోని జనసామాన్యంలో యిందువల్ల మార్పు కలిగిందని చెప్పలేమని ఆయన అన్నారు.

“జనసామాన్యం–కామన్‌వెల్త్” అనే విషయంపై ఈ బ్రాడ్‌కాస్ట్ ఈ మాసారంభంలోనే ఇండియాలో రికార్డు చెయ్యబడింది. పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

“జనసామాన్యం సహజంగాను ప్రధానంగాను తమ ఆర్థికాభివృద్ధిని గురించి మాత్రమే ఆలోచిస్తూ వుంటారు. ప్రపంచంలో శాంతియుత పరిస్థితులున్నప్పుడే ఈ అభ్యుదయం సాధ్యమౌతుంది.

“ఆ శాంతికి భంగం కలిగించే ఏ చర్యలైనా వారికి ఆందోళన కలిగిస్తవి. అందువల్లనే ఆయుధధారణకు, సైనిక ఒడంబడికలకు వచ్చేవ్వ యుద్ధానికి భారతీయులు తీవ్ర ప్రాతికూల్యం తెలుపుతూ వుంటారు. గాంధీజీ హయాంలోను యితర విధాల మేము పెరిగిన సంప్రదాయాలకు, పరిస్థితులకు యివన్నీ కూడా విరుద్ధమే.

“ప్రజలలో హింసా విద్వేషాలు ప్రేరేపించే వైఖరిని వివిధ సమస్యల పట్ల అవలంబించడంవల్ల యుద్ధానికి దారి తీసే పరిణామాలు కలుగగలవని మేము భయపడుతూవుంటాం.

“ఒక్కొక్కప్పుడు కొన్ని కామన్‌వెల్త్ దేశాలు మాకు సమ్మతం కాని అభిప్రాయాలను ప్రకటించడం, విధానాలను అవలంబించడం తటస్థిస్తూ వుంటుంది.

“అటువంటి అభిప్రాయాలకు, విధానాలకు మొత్తం కామన్‌వెల్త్ బాధ్యత వహించదు. మొత్తం కామన్‌వెల్త్ వాటికి బాధ్యతవహిస్తే మాకు చాలా కష్టమయ్యేది. అందువల్ల కామన్‌వెల్త్‌లోని సభ్యదేశాలు విడివిడిగా చేసే పనులకు, మొత్తం కామన్‌వెల్త్ బాధ్యతవహించరాదని నా అభిప్రాయం.

“ఈ సందర్భంలోనే అనేక క్లిష్ట పరిస్థితులు ఉత్పన్నమౌతూ వుంటాయి. అట్టివాటి నెన్నింటినో మనం అధిగమించాం. ఎప్పుడు ఏ దేశంలో ఏ క్లిష్టపరిస్థితివచ్చి, ఆ ప్రభుత్వంపై వొత్తిడి కలుగుతుందో ఎవరూ చెప్పలేరు.

“కాని, ప్రధాన లక్ష్యంలో సౌహార్దం జరుగుతువుంటవరకు మాత్రం ఈ చిక్కులను, ఉద్రిక్త పరిస్థితులను మనం అధిగమించవచ్చు. అందువల్ల మనకు నచ్చని విషయాల పట్ల మరీ అసహనంతోను కోపంతోను వ్యవహరించకూడదు.

“చారిత్రక కారణాలవల్లనేమి, యితర కారణాలవల్లనేమి ఇంగ్లండ్ కామన్‌వెల్త్‌లో ప్రముఖ పాత్ర వహించింది—కెనడా కూడా మరింత ప్రముఖ పాత్రను వహిస్తున్నది—అది నైశిత్యాన్ని బట్టి, భౌతిక సంపదను బట్టి కాకపోవచ్చు. ఇతర కారణాలవల్ల యిది యిలా జరుగుతున్నది.

“అందువల్ల కామన్‌వెల్త్ దేశాలు యికముందు తమ తమ ప్రాంతాల విషయంలోకాని, కొన్ని భావాల విషయంలోకాని ముఖ్యమైన పాత్రను నిర్వహించవున్నాయి. అంతే భావ ప్రచారం విపులంగా జరుగుతుందన్నమాట.

“ఏమైనా కామన్‌వెల్త్ ఆయా విషయాలను కేవలం వోట్ల ద్వారా నిర్ణయించదు. కామన్‌వెల్త్ చర్చలు జరుపుతుంది. ఈ చర్చల ప్రభావం ప్రతివ్యక్తి ఆలోచనా ధోరణిపైన, ప్రతి దేశం ఆలోచనా ధోరణిపైన కనబడుతుంది. కామన్‌వెల్త్ భవితవ్యాన్ని గురించి మనం మాట్లాడేటప్పుడు, ప్రపంచ భవితవ్యాన్ని గురించి కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రపంచంలో కామన్‌వెల్త్ ఒక భాగమే.

“అందువల్ల ప్రపంచంలో కలిగే పరిణామాల వల్ల, వాటిపట్ల కామన్‌వెల్త్ దేశాలు ప్రకటించే అభిప్రాయాల వల్ల కామన్‌వెల్త్ దేశాల ఆలోచనా ధోరణి కూడా సహజంగానే మారుతూ వుంటుంది.”

మదురై, జూన్ 25—నాలుగు రోజులపాటు లాక్–అవుట్ జరిగిన తర్వాత నిన్న ప్రారంభింపబడిన మధుర మిల్లులను తిరిగి నేటి ఉదయం మూసివేస్తూ మేనేజిమెంటువారు ఒక నోటీసు జారీచేశారు.

ప్రధాని పదవిలో వరసగా పదేళ్లు

ఇండియా, స్వీడన్‌ల సామ్యంపై నెహ్రూ ఛలోక్తి

స్టాక్‌హోమ్, జూన్ 24—పలు విషయాలలో ఇండియా, స్వీడన్‌లకు సామ్యమున్నదని ప్రధాని నెహ్రూ చెబుతూ, ప్రధానులు, ప్రధాన మంత్రులు తరుచుగా మారిపోతూ వుండే ఈ ప్రపంచంలో ఇండియా, స్వీడన్‌లలో ప్రధాని పదవులను చాలాకాలం అన్యులకు శే నిర్వహించడకూడా ఒక సామ్యమని చెప్పేసరికి విందుకు హాజరైన వారందరు ఫెళ్ళున నవ్వారు. ఈ ఇరువురు ప్రధానులకూడా ఆ పదవుల్లో వున్న కాలపరిమితి కూడా దాదాపు పదేళ్లేనని ఆయన అన్నారు.

ఆయుధ విసర్జన చర్చలు సఫలం కావాలంటే....

‘తల బిరుసు’ ప్రకటనలు తగవని అట్లాంటిక్ సర్వసైన్యాధ్యక్షునికి గ్రొమికో హెచ్చరిక

—మాస్కో, జూన్ 25—

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రొమికో నేడు ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ నార్‌స్టడ్ ఇటీవల చేసిన ప్రకటనలను విమర్శిస్తూ, పాశ్చాత్య రాజ్యాలు ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న ఆయుధ విసర్జన సంభాషణలను ఆయుధ నిర్మాణంలో పోటీకి ఒక “ముసుగు”గా వినియోగించు కొంటున్నావా? అని ప్రశ్నించాడు.

జనరల్ నార్‌స్టడ్ ఇటీవల అమెరికన్ ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల సంఘంలో చేసిన ప్రకటనలను విమర్శిస్తూ, సోవియట్ పత్రికా విలేకరులు, పాశ్చాత్య పత్రికా విలేకరులు హాజరైన సమావేశంలో అందజేసిన ఒక ప్రకటనలో శ్రీ గ్రొమికో జనరల్ నార్‌స్టడ్‌ను “ప్రచ్ఛన్న యుద్ధ ప్రేరేపకు” డని వర్ణించాడు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నాడు:

“జనరల్ నార్‌స్టడ్ అట్లాంటిక్ వ్యవస్థ తన సైన్యాలకు ఇతోధికంగా ధనాన్ని కేటాయించాలని కోరాడు. సోవియట్ యూనియన్‌పై తన దురాక్రమణోద్దేశాలను కార్యరూపం పొందించడంకోసమే ఆయన ఈ ధనాన్నంతను కోరుతున్నా డనడాని కేమీ సందేహం లేదు.

“ఒక అమెరికన్ సైనిక నాయకుడు ఈ విధంగా సైన్యాభివృద్ధికి ధనాన్ని కోరడం లండన్‌లో జరుగుతున్న ఆయుధ విసర్జన సంభాషణలకు ఎంతమాత్రం అనుగుణంగా లేదు.

“ఈ లండన్ సంభాషణలలో ముఖ్యంగా సోవియట్ యూనియన్ తన క్రొత్త ప్రతిపాదనలను చేసిన పిమ్మట ఆయుధ విసర్జనపై పాక్షికంగా కొన్ని చర్యలపై సమాధానం కుదరగల అవకాశాలు కానవచ్చాయి. ఈ సోవియట్ సూచనలు అగ్రరాజ్యాల మధ్య ఒడంబడిక కుదరడానికి అనుగుణంగా వున్నవని ప్రపంచ ప్రజాభిప్రాయం తెల్పుతున్నది కూడా.

“ఈ పరిస్థితులలో లండన్ సంభాషణలు జయప్రదంగా కొనసాగడానికి అనువైన వాతావరణం నెలకొని వుండేటట్లు చేయడానికి ఆయుధ విసర్జన సంభాషణలలో పాల్గొంటున్న వారందరుకూడా విగ్రహాన్ని ప్రదర్శిస్తూ కడు జాగ్రత్తగా వ్యవహరించవలసి వున్నది.

“కాగా, జనరల్ నార్‌స్టడ్, అట్లాంటిక్ వ్యవస్థకు చెందిన తక్కిన నాయకులు ప్రకటిస్తున్నవి వారి ప్రభుత్వాల అభిప్రాయాలు కావేమో అనుకుందామంటే, ఆ ప్రభుత్వాలు వారి ప్రకటనలను ఖండించబడి వుండవలసింది. కాని, అట్టి దేమీ జరగలేదు.

“సరే, నార్‌స్టడ్ మున్నగు అట్లాంటిక్ వ్యవస్థ సైనిక నాయకులు చేస్తున్న ప్రకటనలలో వ్యక్తం చేయబడుతున్నవి పూర్తిగా వారి ప్రభుత్వాల అభిప్రాయాలు కావని మనం భావించినప్పటికీ, వారు యుద్ధ ప్రేరకంగా చేస్తున్న ప్రకటనవల్ల కలుగగల ప్రమాదం ఏమీ తగ్గబోదు.

“లండన్ ఆయుధ విసర్జన సంభాషణలలో పాల్గొంటున్న అమెరికా అగ్రరాజ్యాల మధ్య అవసరమైన ఒడంబడిక జరగాలని హృదయ పూర్వకంగానే కోరుతున్నట్లయితే, ఇట్టి కయ్యానికి కాలుదువ్వే యుద్ధ ప్రేరేపకమైన ప్రకటనలకు తావు వుండబోదు.

“సోవియట్ యూనియన్‌లో సైనిక ప్రాముఖ్యం గల ప్రతిదాన్ని కూడా విధ్వంసం చేసివేయగల సామత అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు పూర్తిగా కలదని జనరల్ నార్‌స్టడ్ ప్రగల్భాలు పలికాడు. సైనిక విమానాలు ఒక్క సోవియట్ యూనియన్ వైపు మాత్రమే కాక అన్ని దిశలకు కూడా ఎగిరి వెళ్లగలవని, తలబిరుసుతనంతో ఇట్టి ప్రకటనలు చేస్తున్న అట్లాంటిక్ వ్యవస్థ సేనానులను నేను హెచ్చరించగోరుతున్నాను.

“ఈ రోజులలో మరొక మహా యుద్ధాన్ని ప్రారంభించడానికి సాహసించగల ఏ దురాక్రమణదారుడైనా, తాను సముద్రాంతర ప్రాంతంలో ఎంత దూరంగా వున్నప్పటికీ, సర్వవిధ్వంసాన్ని తప్పించుకొని సురక్షితంగా చూస్తూ కూర్చొనజాలడనే నిర్వివాదమైన సత్యాన్ని అందరికంటె ఎక్కువగా సైనిక నాయకులు స్పష్టంగా అర్థం చేసుకోవలసి వుంటుంది.”

పత్రికా స్వాతంత్ర్యం

కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ సమావేశంలో ప్రసంగాలు

లండన్, జూన్ 24—కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ వార్షిక మహాసభ నేడు ఇక్కడ ప్రారంభం కాగా, పత్రికా స్వాతంత్ర్యం గురించిన చర్చను ప్రముఖ రచయిత, నాటక కర్త అయిన సర్ ఆలెన్ హెర్బర్ట్ ప్రారంభించారు.

కామన్‌వెల్త్‌లోని రాజ్యాలలోను, వలసరాజ్యాలలోను గల పత్రికా సంఘాల యజమానులకు చెందిన ఈ యూనియన్ అధ్యక్షుడు లార్డ్ ఆస్టర్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

సర్ ఆలెన్ హెర్బర్ట్ అమెరికాలో పత్రికా స్వాతంత్ర్యానికి రాజ్యాంగ చట్టంలో తగు రక్షణ కలదని, బ్రిటన్‌లో అలాంటి రక్షణ లేదని అన్నారు.

జుగుప్సాకరమైన చిత్రాలను ప్రకటించడాన్ని కూడా విమర్శిస్తూ బాధ్యతగల పత్రికలు ఇలాంటి చిత్రాలను ప్రకటించరాదన్నారు.

“వార్తా పత్రికలు” అన్న పదాన్ని సరిగా నిర్వచించాలని చెబుతూ, వార్తా పత్రికలనే ఈ తరగతి కింద చేర్చవలెనని, మిగతా పత్రికలను కూడా ఈ తరగతి కిందకు చేర్చరాదని, అవి కనీసం పూర్తి పోస్టల్ చార్జీలనైనా చెల్లించడం అవసరమని సర్ అలెన్ అన్నారు.

పత్రికలకు, టెలివిజన్, బ్రాడ్‌కాస్టింగులకు గల సంబంధం కూడా ఈ సమావేశంలో చర్చించబడింది.

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్ సర్ ఇయాన్ జాకోబ్ ప్రసంగిస్తూ బ్రాడ్‌కాస్టింగు గాని, టెలివిజన్ గాని పత్రికలకు ఎన్నటికీ పోటీ కాజాలవని అన్నారు. అయితే, వీటి ప్రాబల్యం అధికమై వార్తా పత్రికల్లో చాలా మార్పులు రావచ్చును గాని, అంతమాత్రం చేతనే పత్రికలకు బ్రాడ్‌కాస్టింగు ఎన్నటికీ పోటీ కాజాలదన్నారు.

“లండన్ టైమ్స్” సంపాదకుడు సర్ విలియం హేలీ మాట్లాడుతూ వార్తా పత్రికలు కేవలం వార్తలను మాత్రమే ప్రచురించే, తమ పాత పద్ధతిని తిరిగి ప్రారంభించాలని అన్నారు.

క్రొత్త ఫ్రెంచి ప్రభుత్వంపట్ల నేషనల్ అసెంబ్లీ విశ్వాస ప్రకటన

పారిస్, జూన్ 24—పన్నెండు రోజుల క్రితం శ్రీ మారిస్ బర్జెస్—మానోరీ ప్రధానిగా ఏర్పడిన క్రొత్త ఫ్రెంచి మంత్రి వర్గం పట్ల నేడు ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ తొలిసారిగా విశ్వాసాన్ని ప్రకటించింది.

పన్నుల భారాన్ని హెచ్చించడానికి మంత్రివర్గానికి అధికారాన్ని ప్రసాదిస్తూ అసెంబ్లీ ఈ విశ్వాస ప్రకటన చేసింది. ఈ సందర్భంలో జరిగిన వోటింగులో ప్రభుత్వానికి 41 వోట్లు ఎక్కువ వచ్చాయి.

దక్షిణ కొరియాపై కమ్యూనిస్టు విమానాలు

సోల్, జూన్ 24—నేటి ఉదయం 19 కమ్యూనిస్టు మిగ్‌జెట్ ఫైటర్ విమానాలు మధ్య కొరియాలో కుమ్హా సమీపంలోని విసైన్యీకృత శ్రేణిని అతిక్రమించి దానికి దక్షిణంగా ఎగిరి యుద్ధవిరమణ ఒడంబడికకు విఘాతం కలిగించినవని దక్షిణ కొరియన్ రక్షణ మంత్రి ప్రకటించాడు.

అయితే, ఈ కమ్యూనిస్టు విమానాలు శత్రు చర్యలకు ఒడిగట్టలేదని కూడా ఆయన తెలియజేశాడు.

దక్షిణ కొరియా ప్రభుత్వం నేడు దేశంలో దాదాపు అత్యయిక పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించింది.

కొరియా తటస్థ మండలంలోని పాన్‌మున్‌జాన్ సమీపంలో సుమారు 2,000 మంది ఉత్తర కొరియన్లు “కొరియానుంచి విదేశీ సైన్యాలు వైదొలగాలి” “శాంతియుతంగా కొరియా ఏకీకరణ జరగాలి” అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శనం జరిపినట్టు నేడు దక్షిణ కొరియన్ రక్షణ శాఖ ప్రకటించింది.

బర్మా ప్రభుత్వ కోర్కెపై బర్మా రైల్వే అకౌంట్స్ శాఖకు చెందిన ఆరుగురు ఉద్యోగులకు భారత రైల్వేల అకౌంట్ విధానాలలో శిక్షణ సౌకర్యాలు కల్పించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. ఈ ఆరుగురు ఉద్యోగులు వరుసగా ఒకరి తరువాత ఒకరు భారత దేశానికి వచ్చి మూడు నెలల శిక్షణ పొందుతారు. ఈ బృందంకు చెందిన మొదటి ఉద్యోగి భారత దేశానికి వచ్చి కలకత్తాలో శిక్షణ పొందుతున్నారు.

పశ్చిమ ఆసియా ఆర్థికాభివృద్ధి

అగ్రరాజ్యాలకు శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

కయిరో, జూన్ 24—పశ్చిమ ఆసియా శ్రేయస్సుపట్ల శ్రద్ధాసక్తులు గల అగ్రరాజ్యాలు ఆ ప్రాంత దేశాలతో విడివిడిగా ఒడంబడికలు చేసుకొని వాటి ఆర్థికాభివృద్ధికై పాటుపడాలని ఇండియా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రాంతంలో సంఘర్షణను నివారించడానికి అరబ్ జాతీయతత్వాన్ని అగ్రరాజ్యాలు ఆమోదించడమే ఉత్తమోత్తమమైన మార్గమని ఆయన స్పష్టం చేశారు.

బ్రిటన్, ఫ్రాన్సులు వైదొలగడంవల్ల పశ్చిమ ఆసియాలో ఏదో శూన్య పరిస్థితి ఏర్పడగలదనే అభిప్రాయంతో ఇండియా ఎంతమాత్రం ఏకీభవించజాలదని నేడు ఉదయం లండన్‌కు విమానంలో బయలుదేరేముందు కయిరో విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ శ్రీ మీనన్ ప్రకటించారు.

శ్రీ మీనన్ నిన్న ఇక్కడ ప్రెసిడెంట్ నాజర్‌తో సంభాషణలు జరిపారు.

ఐసెన్‌హోవర్ సిద్ధాంతం వల్ల పశ్చిమ ఆసియాలో శాంతికి ముప్పు రాగల అవకాశం కలదా? అని ప్రశ్నించగా, “ఐసెన్‌హోవర్ సిద్ధాంతంపై పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు కలవు. అమెరికా లోనే దానిపై వ్యాఖ్యానాలు ఒక్క తీరుగా వుండడం లే”దని శ్రీ కృష్ణమీనన్ బదులు చెప్పారు.

మీరు ఎట్టి సహాయం చేసినా దానిని నిర్నిబంధంగా ఏ విధమైన షరతులు విధించకుండా చేయాలన్నదే ఇండియా అభిమతమని ఆయన వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు:

“పశ్చిమ ఆసియా ప్రాంతంలో శాంతికి ఏర్పడిన ప్రమాదకర పరిస్థితి పూర్తిగా తొలగిపోయిందని నేను భావించడం లేదు. సూయజ్ కాల్వనిర్వహణకు తగుసూత్రాలను పేర్కొంటూ ఈజిప్టు సమర్పించిన మెమొరాండం అక్కడ సుస్థిర శాంతి సాధనకు విశేషంగా దోహదం చేయగలదనడానికి కేమీ సందేహంలేదు.

సూయజ్ కాల్వలో ఇప్పుడు నౌకల రాకపోకలు తిరిగి యథాపూర్వ ప్రకారం సాగుతూ వుండడం ముదావహమైన విషయం.

“అయితే, ఆ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా వున్నవి. అరబ్—ఇజ్రాయిలీ సమస్య వీటిలో ముఖ్యమైనది.”

లండన్‌కు శ్రీ కృష్ణమీనన్ ఆగమనం

లండన్, జూన్ 24—కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో ప్రధాని నెహ్రూకు చేదోడు వాదోడుగా వుండే నిమిత్తం శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కయిరో నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

లండన్ విమానాశ్రయంలో పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ, కయిరోలో ప్రెసిడెంట్ నాజర్‌తో తాను మొత్తం అంతర్జాతీయ పరిస్థితిని గురించి స్థూలంగా చర్చించానని శ్రీ కృష్ణమీనన్ విశదం చేశారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం

సత్వరంగా ఒడంబడిక జరగాలని జపాన్ ప్రధాని విజ్ఞప్తి

వాషింగ్టన్, జూన్ 25—మానవాళిని మహానర్థం బారినుంచి రక్షించే నిమిత్తం శీఘ్రంగా అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఒడంబడిక జరగాలని జపనీస్ ప్రధాని శ్రీ నొబుసుకే కిషీ నేడు ప్రపంచాన్నంతను ఉద్దేశించి చేసిన ఒక బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో విజ్ఞప్తి చేశాడు.

మిత్రరాజ్య సమితి రేడియో ద్వారా ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా అన్నాడు:

“ప్రపంచానికి ఇతోధికంగా సౌఖ్య సౌభాగ్యాలను సంతరించే నిమిత్తం కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తి వినియోగించ బడగలదని నేను ఆశిస్తున్నాను.

“మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రింద సమగ్రమైన ఆయుధ విసర్జన కార్యక్రమం అమలు జరగ గలదు. అది ప్రపంచంలో ఉద్రిక్తతలు తగ్గడానికి చాలావరకు తోడ్పడుతుంది.

“సమతా స్వాతంత్ర్యాలు, న్యాయం ప్రాతిపదికలుగా సుస్థిర శాంతిని సాధించడమే ప్రపంచం ప్రధాన లక్ష్యం. మొత్తం ప్రపంచానికంతటికీ ఒకే ప్రభుత్వం లేకపోవడం మిక్కిలి దురదృష్టకరం. ప్రజాస్వామ్యయుక్తమైన వసుధైక ప్రభుత్వ స్థాపన ఇప్పటికీ ఆదర్శంగానే మిగిలివున్నది. ఆ ఆదర్శాన్ని మనం మిత్రరాజ్యసమితి ద్వారా చేరవచ్చు.”

చైనాతో జపాన్ వాణిజ్యం

చైనీస్ రిపబ్లిక్‌తో వాణిజ్యం విషయంలో అమలులో వున్న నిర్బంధాలను బ్రిటన్ వలెనే జపాన్ కూడా త్వరలోనే సడలించబోతున్నదని జపనీస్ ప్రధాని కిషీ వైట్ హౌస్ సంభాషణల సందర్భంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తెలియపరిచినట్టు నిన్న ఇచ్చట విశ్వసనీయవర్గాల వారు విశదం చేశారు.

జపాన్ ఈ విషయమై తన నిర్ణయాన్ని కొద్ది వారాలలో ప్రకటించగలదట.

శ్రీ జైశుక్‌లాల్ హథీ

నెల్లూరుకు జూన్ 27న రాక

నెల్లూరు, జూన్ 25—ఇండియా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హథీ నెల్లూరుకు వచ్చే కార్యక్రమంలో మార్పు జరిగింది. మా వినకార్యక్రమం ప్రకారం ఆయన నెల్లూరుకు 27వ తేదీ ఉదయం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారు.

ఆ సాయంకాలమే ఆయన సోమశిల ప్రాజెక్టు స్థలాన్ని సందర్శిస్తారు. మరునాటి ఉదయం ఆయన కనుపూరు చెరువు చూస్తారు. ఆ సాయంకాలం మద్రాసుమీదుగా ఢిల్లీ వెడతారు.

సోవియట్ రష్యా ‘కుత్సితో ద్దేశాలు’

మార్షల్ టిటో విమర్శ

బెల్‌గ్రేడ్, జూన్ 25—కమ్యూనిస్టు కూటమి రాజ్యాలు యూగోస్లావ్ విధానాలను, “మత్సరంతో, కుత్సితోద్దేశంతో” విమర్శిస్తున్నవని ప్రెసిడెంట్ టిటో నేడు సోవియట్ యూనియన్‌పైన, తూర్పు యూరోపియన్ రాజ్యాలపైన కొత్తగా నిందారోపణ చేశాడు.

ఈ రాజ్యాల నాయకులు ఒక వైపున తాము యూగోస్లావియా స్నేహ సహకారాలను కోరుతున్నామని అంటూనే మరొక వైపున యూగోస్లావియా సంస్కరణ వాదానికి, ఆరాజకానికి, కేపిటలిజానికి నెలవుగా వుంటున్నదని ఆరోపిస్తున్నారని మార్షల్ టిటో వివరించాడు.

1,800 మంది ప్రతినిధులు పాల్గొంటున్న కార్మిక మహాసభలో ఉపన్యసిస్తూ ఆయన ఇంకా యిలా పేర్కొన్నాడు:

“ఈ విధంగా ఆరోపించడం స్నేహధర్మం ఎంతమాత్రం కాబోదు. పైగా అది కుత్సితోద్దేశంతో కూడిన కువిమర్శ అనిపించుకుంటుంది.

“మాటలతో మనలను ఎవరూ మభ్యపెట్టజాలరు.

“సోవియట్ ఆధ్వర్యం క్రింద యూగోస్లావియాకు వ్యతిరేకంగా సాగుతూ వచ్చిన దుష్ప్రచారం సుమారు నెల రోజుల క్రిందట నిలిచిపోయింది. అప్పటినుంచి ఉభయ దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలు క్రమంగా చక్కబడుతూ వచ్చాయి.

“కాని, నేడో? కొన్ని కమ్యూనిస్ట్ దేశాలలో వాటి నాయకులు ఒక వైపున యూగోస్లావియా నుంచి స్నేహ సహకారాలను తాము కోరుతున్నామని పైకి ప్రకటిస్తూనే, మరొక వైపున యూగోస్లావియా సంస్కరణ వాదానికి, ఆరాజకానికి, కేపిటలిజానికి నెలవై వున్నదని దుష్ప్రచారం చేస్తున్నారు.

“స్నేహ ధర్మంతో చేసే విమర్శ వుండవలసింది ఇలాగేనా? ఇది ఎంతమాత్రం సుహృద్భావ పూర్వకమైన పద్ధతికాదని మనం చెప్పకతప్పదు. ఇది పూర్తిగా స్నేహవిరుద్ధమైన వైఖరి. సద్భావసంబంధబాంధవ్యాలు వాస్తవ పరిస్థితులు ఆధారంగా ఏర్పడాలి.

“మన దేశపరిస్థితినిగురించి అపోహలేర్పడేటట్లు ప్రచారంచేయవలదని ఈ నాయకులను మనం కోరుతున్నాము. మన దేశంలో మంచిని గురించి, మనం సాధించిన విజయాలనుగురించి వీరు చెప్పడం మంచిది. అప్పుడే సోషలిజంకు, కమ్యూనిస్టు ప్రజాస్వామ్యం అమలులో వున్న దేశాల కుమధ్య సద్భావ సంబంధాలు సాధ్యం కాగలవు.”

ఈ మహాసభకు సోవియట్ రష్యా, చైనాల నుంచి, ఇతర కమ్యూనిస్టు దేశాల నుంచి ట్రేడ్ యూనియన్ సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

మార్షల్ టిటో తన ఉపన్యాసంలో సోవియట్ యూనియన్ పేరునుగాని, ఇతర కమ్యూనిస్టు దేశాల పేర్లనుగాని ఒక్కసారి కూడా ఉచ్చరించలేదు. రష్యా, యూగోస్లావియాల మధ్య సద్భావ సంబంధాల పునస్థాపనకు కొత్త ప్రయత్నం జరగాలంటూ క్రిందటి ఏప్రిల్‌లో విజ్ఞప్తి చేసిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ క్రుశ్చేవ్ పేరును కూడా ఆయన పేర్కొనలేదు.

సోవియట్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు విక్టర్ గ్రిషిన్ ప్రెసిడెంట్ టిటో ఉపన్యసిస్తూ వుండగా విదేశీ ప్రతినిధుల స్థానంలో నిశ్చలంగా వింటూ కూర్చున్నాడు.

యూగోస్లావియాలో అమలులో వున్న, పరిశ్రమలను కార్మికులే నిర్వహించే విధానాన్ని ప్రశంసిస్తూ మార్షల్ టిటో ఇలా అన్నాడు:

“ఈ విధానంపట్ల సిద్ధాంతవాదులు కుతంత్రాలను వెళ్లబుచ్చుతూ దీనిని అరాజకం అంటే మనం దీనిని ప్రత్యేకంగా సమర్థించవలసిన పని లేదు.

“మనం మన దేశంలో సోషలిస్టు వ్యవస్థను నిర్మించుకుంటున్నాము. మన పద్ధతిని ఇతరులచేత బలవంతంగా ఆమోదింపజేయాలనే ఉద్దేశం మనకెంతమాత్రం లేదు. అయితే ... తెలుసుకోడానికి నిరాకరించేవారి ... మనం రక్షించుకోవలసివుంటుంది.”

అరబ్ లీగ్‌కు ఇరాక్, జోర్డాన్‌ల సమర్థన

బాగ్దాద్, అమ్మాన్‌లనుంచి అధికార ప్రకటన

బాగ్దాద్, జూన్ 23—అరబ్ లీగ్ సూత్రాలను, మిత్రరాజ్యసమితి సూత్రాలను, అరబ్ ఒడంబడికలను బలపరచడమే తమ ప్రభుత్వాల అభిమతమని ఇరాక్ రాజు ఫైజల్‌కు, జోర్డాన్ రాజు హుస్సేన్‌కు మధ్య మూడు రోజులపాటు జరిగిన సంభాషణల అనంతరం నేడు వెలువరించబడిన అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

బాగ్దాద్ నుంచి, అమ్మాన్ నుంచి ఏక కాలమందే విడుదలచేయబడిన ఈ ప్రకటనలో అరబ్ రాజ్యాల భద్రతారక్షణ విషయంలో ఇరాక్, జోర్డాన్‌లు పూర్తిగా సహకరించగలవని, ఫ్రెంచి ఇంపీరియలిజంకు వ్యతిరేకంగా పోరాడుతున్న అల్జీరియన్‌లను అవి బలపరచగలవని వక్కాణించబడింది.

రేడియో, టెలివిజన్ కార్యక్రమాల మార్పిడి

రష్యాకు అమెరికా సూచన

వాషింగ్టన్, జూన్ 24—సెన్సార్ చేయని రేడియో, టెలివిజన్ బ్రాడ్‌కాస్ట్ కార్యక్రమాలను అమెరికా, రష్యాలు పరస్పరం ప్రసారం నిమిత్తం పంపుకుంటూ వుండాలని సూచిస్తూ అమెరికా నేడు సోవియట్ యూనియన్‌కు ఒక లేఖను అందజేసింది.

వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ జరూబిన్‌కు అమెరికా విదేశాంగ కార్యాలయం అందజేసిన ఈ లేఖలో ముఖ్యమైన ప్రపంచపరిణామాలపై ఒక దేశపు అభిప్రాయాలు మరొక దేశానికి చక్కగా తెలిసేటట్లు చేయడమే ఈ సూచన అభిప్రాయమనీ, ఇది అమెరికన్‌లు, రష్యనులు ఒకరి నొకరు బాగా అర్థం చేసుకోడానికి తోడ్పడగలదనీ తెల్పబడింది.



కిర్లోస్కర్
కల్యాన్
పవర్
డికార్టికేటర్ సేటింపడు
గరిష్ఠ ప్రమాణం కెపాసిటీకలదు. గంటకు 75/80బస్తాల వేరుశనగప్పు తీస్తుంది. 6/8 హా. ప. కావలెను. చిన్న పై జాలలో కూడా దొరకును.
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్ వాడి డిస్ట్రిక్టు ఎస్. సతారా.

ప్యారీ అండ్ కో లిమిటెడ్.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.



సీఎల్/ఎస్‌టి రు. 66.
20 మై. రో. గో. ఎస్. బి. రు. 80.
ఆల్ స్టీల్ కేసు రు. 85.
21 జా.కు రు. 3 అదనం.
Leader
Ask for free Catalogue
THE ORIENTAL
WATCH & GRAMOPHONE CO.
DADAR–BOMBAY 28. GRAM: 'TIKAM' BOMBAY–DADAR

చిప్పలోని పరిశుద్ధత



అలాగే భద్రపరచబడింది.

తుషార్
విటమిన్‌లుగల వనస్పతి కాయలో వున్నట్టే పరిశుద్ధంగా సీలు వేసిన డబ్బాలలో వుంటుంది.



2, 5, 10 పౌనుల డబ్బాలలో దొరుకుతుంది

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు

రాజమహేంద్రవరంలో శీతజ్వర నిరోధ చర్యలు

డాక్టర్ల సూచనలు

రాజమహేంద్రవరం, జూన్ 23— రాజమండ్రిలో విపరీతంగా వ్యాపిస్తున్న శీతజ్వర సమస్యను గురించి చర్చించే నిమిత్తం ఏర్పాటు చేయబడిన సభలో అధ్యక్షులు కర్నల్ డి. యస్. రాజ (యం. పి.) గారు ప్రసంగిస్తూ, వ్యాధి వ్యాపించకుండా అరికట్టడానికై సినిమా పగలాటలు విరమించాలనీ, రాత్రిళ్లకూడా టిక్కెట్లు తక్కువగా అమ్మాలనీ, పాఠశాలలను వెంటనే మూయించాలనీ, బహిరంగ సభలు జరగనీయరాదనీ, భోజన, కాఫీ హోటళ్ళు సక్రమస్థితిలో వుండేటట్లు చూడాలనీ, ప్రజలలో అందోళన కలగనివ్వరాదనీ కోరారు.

స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మునిసిపల్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన మునిసిపల్ మ్యూజియం హాలులో సభ 20 వ తేదీని ఏర్పాటు చేయబడింది.

నగరంలోని శీతజ్వరాన్ని నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ శ్రీయుతులు బి. ఎస్. బాలాజీదాస్, డాక్టర్ వి. వి. ఆర్. దీక్షితులు, బి. రామమూర్తి (మునిసిపల్ హెల్త్ ఆఫీసర్), డాక్టర్ జి. రామారావు, డాక్టర్ కె. యల్. నరసింహారావు, డాక్టర్ భావరాజు రామచంద్రరావు ప్రభృతులు మాట్లాడారు. సభలో వైద్యులు చేసిన సూచనలను పురపాలక సంఘం అమలు జరిపేటట్లు చూడగలవని మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారు హామీ ఇచ్చారు.

రాజమండ్రిలో వ్యాపించిన శీతజ్వర నిరోధానికి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంవారు ఉచితంగా వైద్య సహాయం చేస్తున్నారు. సంఘంవారు తమ కార్యాలయం వద్దనేగాక నగరంలోని వివిధ ప్రదేశాలకు వెళ్లి, ఆయా పేటలలోని రోగులకు మందులు అందజేస్తున్నారు. ఇంతవరకు వీరు సుమారు నాలుగువేల మంది రోగులకు ఉచితంగా మందులు యిచ్చారు.

దక్షిణ రైల్వే

నోటీసు

మాచూరుపేట స్టేషన్‌లో కంబైండ్ ఫలహారశాల, శాకాహార లఘు ఫలహారశాల.

మాచూరుపేట రైల్వే స్టేషన్‌లో మూడు సంవత్సరములపాటు ఫలహారములు, పండ్లు, పానీయములు, భోజనము, భోజనం పొట్లాలు వగైరా అమ్మే నిమిత్తం రిఫ్రెష్‌మెంట్ స్టాల్, శాకాహార లఘు ఫలహారశాల నడపడానికి వృత్తి అనుభవంకల కాటరర్స్ నుంచి ధరఖాస్తులు కోరబడుచున్నవి.

లఘు ఫలహారశాల, ప్లాట్‌ఫారం ఆటోమేటిక్ కంట్రాక్టుకు లైసెన్సు ఫీజు రు. 1,600/- (పదహారు వందల రూపాయలు) సెక్యూరిటీ అయిన ధరఖాస్తుతో లైసెన్సు రుసుము ముందుగా చెల్లించవలెను.

లైసెన్సు రుసుముతోపాటు, సెక్యూరిటీ ధరఖాస్తుదారు, వీళ్ల చార్జీలుకూడా చెల్లించవలెను స్టాలులోను, రూములోను నివసించి వాడుకొనే బేడీమంచి, ఎలెక్ట్రిసిటీ చార్జీలు కూడా అతడు చెల్లించవలెను.

ధరఖాస్తుదారుని లోగడ అనుభవం గురించిన పూర్తి వివరములు, యోగ్యతాపత్రముల కాపీలు, (వస్తుతవు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టు వగైరాలతో ధరఖాస్తులు సీల్డు కవరులో చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ అడ్రెసుకు, మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే, కమర్షియల్ (బ్రాంచి హెడ్‌క్వార్టర్స్) ఆఫీసులో 10—7—57 లోగా చేరులాగున పంపవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్,
మద్రాసు, 24—6—57.

సచిత్ర ప్రకటనలు

ఏజంట్లు కావలెను

కొత్తగా దిగుమతి చేసిన మా గ్యారంటీ స్విస్ అండ్ జర్మన్ రిస్టు వాచీలకు, ఫౌంటెన్‌పెన్నులకు, గోడ గడియారములకు మంచి కమిషన్ మీద ఆర్డర్లు బుక్‌చేయడానికి ఏజంట్లు కావలెను.

వివరములకు:
VIJAYARAJAN WATCH Co.
P. B. 1468, BOMBAY-5

ప్రకటన

టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, వైర్లెస్ ఆపరేటర్స్, రేడియో సర్వీసింగ్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సులకు అభ్యర్థులు కావలెను. (గవర్నమెంటువారిచే రికగ్నైజు కాబడిన సంస్థ) ప్రాస్పెక్టస్ 25 నయాపైసల స్టాంపులతో వ్రాయండి. ప్రిన్సిపాల్, రాయల్ టెలిగ్రాఫ్ అండ్ వైర్లెస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, పెరుమాళ్‌పేట, వేపేరి, మద్రాసు—7.

దక్షిణ ఇండియాలో అభివృద్ధి చెందుతున్న ఒక మోటార్ ఇన్సూరెన్సు కంపెనీకి హైదరాబాద్, విజయవాడ, కర్నూలు, విశాఖపట్టణములలో పని చేయడానికి ఇన్‌స్పెక్టర్లు కావలెను. సరిగా పని చేసేవారికి మంచి ప్రోత్సాహమివ్వబడును. లోగడ అనుభవమున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

వివరములకు: బాక్స్ నం. 274,
C/o ఆంధ్రప్రభ, మద్రాసు—2.

... నమలి బ్రాండ్ ఆఫీసు ఫైల్సు, కవర్లకు ... కావలెను. శాంపిల్సుకు రు. 3/- మణి ... చేయండి.
...ARAPPA INDUSTRIES,
...Moola St., MADURAI.

హైదరాబాద్‌లో శీతజ్వరం వ్యాప్తి

అకస్మాత్తుగా రోగుల సంఖ్య 1022కు పెరుగుదల

హైదరాబాద్, జూన్ 25—హైదరాబాద్‌లో ఇన్‌ఫ్లూయెంజాఆకస్మాత్తుగా మరింత ఉద్ధృతమైంది. నిన్న ఇక్కడనివిధ ఆస్పత్రులలోను, ప్రయివేట్ వైద్యశాలలలోను వెయ్యి మందికి పైగా రోగులు చికిత్స పొందారు.

ఈ విషయాలను నే డిక్కడ కార్పొరేషన్ అధికారులు తెలియజేస్తూ, నేటి వుదయం 9 గంటలతో అంతమైన 24 గంటల రోజున 1022 మంది రోగులు చికిత్స పొందినారని, వారిలో 106 మంది ఆస్పత్రులలో ప్రవేశించినారని, 198 మంది ప్రయివేట్ వైద్యశాలలలో చికిత్స పొందారని, సంచార వైద్యదళాలు 134 మంది రోగులకు చికిత్స జరిపినవని, 584 మంది ఔట్ పేషెంట్లుగా చికిత్స పొందారని ప్రకటించారు.

నిన్న ఆస్పత్రుల నుంచి దాదాపు 88 మంది రోగులు వచ్చేశారు.

ఇప్పటివరకు ఇక్కడ రోజుకు సాధారణంగా రెండు వందల మంది రోగులు చికిత్స పొందుతున్నారట. అకస్మాత్తుగా రోగుల సంఖ్య పెరిగే సరికి ఆందోళన చెందుతున్నారు. అయితే, ఇంతవరకు ఆ వ్యాధివల్ల మరణాలు లేవు. అంతేకాకుండా ఆ వ్యాధి సోకినా పైపైన వచ్చిపోతున్నదట.

కార్పొరేషన్ ఆరోగ్య శాఖోద్యోగులు, ప్రభుత్వఆరోగ్య శాఖాధికారులు ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని నిరోధించడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఇళ్ల వద్ద రోగులకు చికిత్స జరపడానికి మరి రెండు వైద్యదళాలు ప్రారంభింపబడినాయి.

ఇదివరకు ఆరు దళాలు ఏర్పాటు చేయబడినాయి.

బెంగుళూరులో

బెంగుళూరు, జూన్ 25—బెంగుళూరులో ఇన్‌ఫ్లూయెంజా రోగుల సంఖ్య మరికొంత పెరిగింది. నేడు 189 మందికి ఆ వ్యాధి వచ్చిందట. నిన్నటి కంటెనేడు ఇన్‌ఫ్లూయెంజా రోగుల సంఖ్య 200 వరకు అధికమైందట. ఈ వ్యాధి ప్రబలిననాటి నుంచి ఇప్పటివరకు 25,776 మంది వ్యక్తులకు ఆ వ్యాధి వచ్చిందట.

ఇన్‌ఫ్లూయెంజా నుంచిఇప్పుడే కోలుకొన్న మేయర్ శ్రీ జీనాభాయ్ దవిడన్ నేడు రిటైర్డు డాక్టర్లకు ఒక విజ్ఞప్తి చేస్తూ ఇన్‌ఫ్లూయెంజా అంటువ్యాధిని వ్యాపించకుండా నిరోధించడానికి అధికారులతో సహకరించాలని కోరారు.

బెంగుళూరులోని రెస్టారెంటులలో గాలి, వెలుతురు సరిగా రానివాటిని మూసివేయించడానికి కార్పొరేషన్ నిశ్చయించిందని ఆయన చెప్పారు. 'ఫ్లూ' కేసులకు వుచితంగా చికిత్స జరపడానికి కార్పొరేషన్ 20 కేంద్రాలను ప్రారంభించిందట.

పాఠశాలల పునః ప్రారంభం

విజయవాడ, గుంటూరు, నెల్లూరులలో కూడా వాయిదా

హైదరాబాద్, జూన్ 25—విజయవాడ, గుంటూరు, నెల్లూరు పట్టణాలలోను, హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోను జూలై 2 వ తేదీ వరకు పాఠశాలల పునఃప్రారంభాన్ని ఆ ప్రాంతాలలో ఇన్‌ఫ్లూయెంజా ప్రబలివున్న దృష్ట్యా వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ విషయాన్ని నే డిక్కడ విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు తెలియజేస్తూ, విద్యా, వైద్యశాఖల డైరెక్టర్ల రిపోర్టులను పరిశీలించినమీమ్మట ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్పారు.

ఆయా జిల్లాలలో ఇన్‌ఫ్లూయెంజా ఉద్ధృతాన్నిబట్టి ఈ విషయంలో తగు చర్యను తీసుకోడానికి కలెక్టర్లకు విచక్షణాధికారాలు ఇవ్వబడినవి ఆయన తెలిపారు.

శీతజ్వరంవల్ల ఇద్దరి మరణం

అనంతపురం జిల్లాలో

అనంతపురం, జూన్ 24—గుంతకల్లు, కొనకొండ్ల గ్రామాలలో శీతజ్వరంవల్ల ఇద్దరు మరణించినట్లు వార్తలు వచ్చినవి. ఈ వార్తలు అధికారరీత్యా ధృవపడలేదు.

తాలూకా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ అన్నింటిలోను సగటున రోజుకు 600 మంది శీతజ్వరం రోగులకు చికిత్స చెయ్యబడుతున్నదని, అంతకు రెట్టింపు రోగులు ప్రయివేటు డాక్టర్ల దగ్గర చికిత్స పొందుతున్నారని యిక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇచ్చటి హోమియోపతి ఉచిత చికిత్సాలయంలో రెండువేలమంది శీతజ్వరం రోగులు చికిత్స పొందారు.

రాజంపేట తాలూకాలో 6000 మందికి శీత జ్వరం

రాజంపేట, జూన్ 22—కడపజిల్లా, రాజంపేట తాలూకాలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరాలు ప్రతి ఇంట వ్యాపించినవి.

ఈ తాలూకాలో ఇన్‌ఫ్లుయెంజాతో బాధపడు వారుతున్నసుమారు6,000మందివున్నారు. ప్రభుత్వ వైద్యశాలలలో, ఇతర వైద్యశాలలలో ఈ జబ్బు వ్యాపించిన వారి రాక చాల ఎక్కువ అగుచున్నది.

ఈ తాలూకాలో పేద ప్రజానీకము, కూలీలు, చేనేత కార్మికులు చాలా ఎక్కువ ఈ జ్వరమువల్ల ప్రజలు భయభ్రాంతులలై చికిత్స చేయువారు లేక చాలా కష్టములు పడుచున్నారు.

ఈ తాలూకాకు వెంటనే ఒక ప్రత్యేక వ్యైద్య దళాన్ని పంపి ప్రతి గ్రామమునకు మందులు దొరికే చేయునట్లు ఏర్పాట్లు గావింపవలెను.

ప్రాథమిక ఉన్నత పాఠశాల బాలబాలికలు ఇన్‌ఫ్లుయెంజాతో బాధపడుచున్నందున పాఠశాలకు హాజరగుట కష్టముగా వున్నది గాన ఒక మాసము వరకు పాఠశాలలను మూసివేయడం ఉచితమని యిక్కడి వారు ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పిఠాపురంలో ఇన్‌ఫ్లుయెంజా

పిఠాపురం, జూన్ 22—పిఠాపురంలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం వ్యాపిస్తున్నది. ఇప్పటికి వంద మందికి ఇన్‌ఫ్లుయెంజా తగిలింది. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌రు నిరోధక చర్యలు తీసుకుంటున్నారు.

కాళహస్తిలో శీత జ్వరం

కాళహస్తి, జూన్ 22—కాళహస్తి పట్టణంలోను, పరిసర ప్రాంతాలలోను, శీతజ్వరం విపరీతంగా వున్నది. ప్రతి ఇంటిలో కొంత మందికి సోకింది. సుమారు 2,000 మందికి శీతజ్వరం తగిలినట్లు వైద్యులు చెబుతున్నారు. స్థానిక హెల్త్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా జ్వరము తగిలినది. ప్రాణనష్టమేమీ లేదు.

వైద్య కళాశాలాచార్యులకు దేశం మొత్తానికి ఒకే సర్వీసు

కేంద్ర ప్రభుత్వ పథకానికి ఆంధ్ర ప్రదేశ్‌తో సహా నాలుగు రాష్ట్రాల సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 25—

వైద్యకళాశాలలలో ఉపాధ్యాయులకు, పరిశోధకులకు ఆల్ ఇండియా సర్వీసును నెలకొల్పే పథకానికి ఆంధ్ర, మద్రాసు, కేరళ, పంజాబు ప్రభుత్వాలు అంగీకరించాయని తెలుస్తున్నది.

యూనియన్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలతో వుత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది.

భారత దేశంలో వైద్య కళాశాలలలో విద్యా స్థాయిని, వైద్యశాస్త్ర పరిశోధన స్థాయిని హెచ్చించడం నిమిత్తం ఒక అమెరికా ప్రొఫెసర్ చేసిన సిఫార్సులపై ఈ పథకం ఆధారపడి వుంది. సిఫార్సులను ప్లానింగ్ కమిషన్ పరిశీలించి, అలాటి అఖిల భారత సర్వీసును నెలకొల్ప వలసిన అవసరాన్ని గుర్తించింది.

ద్వితీయ ప్రణాళికలో ఈ పథకం అమలుకు అయ్యే అదనపు ఖర్చులో కొంత కేంద్ర ప్రభుత్వం—ఆటుతర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించే పక్షంలో — భరించగలదని యూనియన్ ఆరోగ్య శాఖ ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపేటప్పుడు తెలియజేసిందట.

నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలు — ఆంధ్ర, కేరళ, మద్రాసు, పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి అంగీకరించాయని, మరికొన్నిటినుంచి జవాబులు రావలసివుందని తెలుస్తున్నది. ఆర్థిక కారణాలవల్ల బొంబాయి ప్రభుత్వం దీనిని అంగీకరించలేదు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తనకీ పథకంలో ఆసక్తేమీ లేదని జవాబు పంపిందట.

ఎగువ సభల సభ్యత్వం హెచ్చింపు

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 25—రాష్ట్ర ప్రభుత్వాలు ఎగువ శాసనసభ్యుల సంఖ్యను దిగువ శాసనసభ సభ్యుల సంఖ్యలో నాల్గింట ఒక పాలు నుంచి మూడింట ఒక పాలుకు పెంచడానికి అధికారమిచ్చే బిల్లు జూలై 15 వ తేదీనుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించబడునుందని నేడు తెలుస్తున్నది. (ఈ విషయమై "ఆంధ్రప్రభ" ఇదివరకే సూచనాప్రాయంగా వార్త తెలుపడం పాఠకులకు విదితమే.)

మంత్రుల పదవీ విరమణకు వయఃపరిమితి

వినోబాజీ సూచన

పూనా, జూన్ 24—హైకోర్టు జడ్జీలు యితర ఉన్నత ప్రభుత్వోద్యోగులు పదవీ విరమణ చెయ్యదగు వయః పరిమితిని నిర్దేశించినట్లే మంత్రులు శాసన సభ్యులు కూడా పదవీ విరమణ చెయ్యడానికి ఏదో వయః పరిమితిని నిర్దేశించాలని ఆచార్య వినోబా భావే పేర్కొన్నారు.

ఒకసారి పదవిలోకి వచ్చిన తర్వాత ఇక కలకాలం దానినే అంటిపెట్టుకుని వుండే వైఖరిని ఆయన విశితంగా విమర్శించారు. "భూదాన్" వార్తాపత్రికలో ఆయన ఒక వ్యాసం వ్రాస్తూ అటువంటి వైఖరి మొత్తం దేశంలో వున్న దౌర్బల్యమని, అటువంటి అకర్మకత్వాన్ని వదిలించుకోవాలని ఉద్బోధించారు.

కాంగ్రెస్ పార్టీలో యిటీవల ప్రారంభమైన ఆత్మ సంశోధన గురించి, కాంగ్రెసు వాదులలో ప్రారంభమైన పదవీ వ్యామోహాన్ని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం గురించి ప్రస్తావిస్తూ వినోబాజీ యిలా పేర్కొన్నారు:-

"ఏ వ్యక్తి అయినా ఒకసారి పదవీ స్వీకారం చేస్తే దానినే అలదు అంటిపెట్టుకుని వుండే వైఖరి కానవస్తున్నది. ఇది మొత్తం జాతిలోనే వ్యక్తమౌతున్న దౌర్బల్యం. సామరితనమే ఈ రూపంలో వ్యక్తమౌతున్నది. హైకోర్టు జడ్జీలకు, యితర ఉన్నత ప్రభుత్వోద్యోగులకు, పదవీ విరమణ చెయ్యతగు వయః పరిమితి వున్నప్పుడు మంత్రులకు, శాసన సభ్యులకు మాత్రం అట్టి నిబంధన ఏల వుండరాదు?

"ఈ వైఖరి రాజరికపు సంప్రదాయం వంటిది. మనం తిరిగి ఈ సంప్రదాయాన్నే అనుసరిస్తున్నాం. రాజ సింహాసన పరిత్యాగం చెయ్యడమనేది అతడు చనిపోయినప్పుడు మాత్రమే జరుగుతుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి 80 ఏళ్ల వయస్సులో ముఖ్యమంత్రి పదవి నిర్వహిస్తూ చనిపోయారు. ఆయనను కించపరచడం నా ఉద్దేశంకాదు. కాని, మనం పాతను పట్టుకు ప్రాకులాడుతామని, కొత్తను చూచి భయపడుతామని మాత్రమే చెబుతున్నాను.

"మనలో చాలా అకర్మకత్వమున్నది. కేవలం ధర్మసన్నాలు చెప్పినందువల్ల లాభంలేదు. మనది చాలా మందగమనం. సంప్రదాయం మనకు ప్రతి బంధకంగా వున్నది. కొత్త భావాలు బాగానే వున్నవని అంటాం. కాని, ఆ భావాన్ని ఆచరణలో పెట్టం. మన మాటలకు, చేతలకు ఎంతో అంతరముంటున్నది. దీనిని మనం తొలగించుకోవాలి. ప్రజలలో ఈ అకర్మకత్వాన్ని తొలగించడానికి మనం హనుమంతుణ్ణే ఆదర్శంగా పెట్టుకుని కృషి చెయ్యాలి. వేగం శక్తి సామర్థ్యాలు ఆయనలో మూర్తీభవించినాయి. రాముడికి మారుగా శక్తివంతుడైన హనుమంతుని మనం ఆరాధించడం మంచిది.

"భూదాన శాసనాన్ని శాసన సభ్యులచేత చేయించాలని కొందరు సూచిస్తున్నారు. శాసనాల ద్వారా ప్రజలకు సచ్ఛీలం అలవడుతుందా? ఇటువంటి వైఖరివల్ల శాసనసభల పట్లనే నాకిక సంపూర్ణ విశ్వాసమున్నట్టు వ్యక్తమౌతున్నది. ఇది అకర్మకత్వ లక్షణం. ఎట్టి బాధ్యతను నాగు స్వీకరించరు.

"స్వరాజ్యమంటే బాధ్యత. ప్రతి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అనుభవించాలి. వసువాసు నిర్మాణంలో పాల్గొనాలి. మనం స్వాతంత్ర్యాన్ని గురించి మాట్లాడుతాం కాని, భావదాస్యాన్ని వదులుకోము. నిజమైన పరివర్తనం మానవుని మనస్సులో కలగాలి. గ్రామదానం స్వజనాత్మకమైన విప్లవం. వ్యక్తి పూనికపైనే అది ఆధారపడుతుంది. అదే ఆచరణలో స్వరాజ్య మన్నమాట."

సుప్రసిద్ధ కర్నాటక సంగీత విద్వాంసుని కాలధర్మం

పాలఘాట్, జూన్ 25—సుప్రసిద్ధ కర్నాటక సంగీత విద్వాంసుడు శ్రీ పాలఘాట్ రామ భాగవతార్ ఇక్కడికి సమీపంలోని స్వగ్రామమైన ముండైలో నేటి వుదయం కాలధర్మం చెందారు. ఈయన వయస్సు 65 సంవత్సరాలు.

కర్నాటక సంగీత విద్వాంసులలో ఈయనకు చాల గౌరవ ప్రతిష్ఠలున్నాయి. ఈయన కీర్తిశేషులు పాలఘాట్ అనంతరామభాగవతార్ వద్ద సుమారుకుల విద్యతిని సంగీత శాస్త్రం అభ్యసించిన వారు.

దేశీయాభివృద్ధి కృషిలో ఉద్యాన వనాల పాత్ర

డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ వివరణ

సిమ్లా, జూన్ 22—ఉద్యాన వనాల ద్వారా పండించే వాటిలో పళ్ళు, కాయలు, పువ్వులు కాయకూరలు మొదలైనవి అనేక రకాలున్నాయనీ, దేశీయాభి వృద్ధి కృషిలో ఉద్యాన కృషి ప్లానింగు కమిషన్ గుర్తించి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కొంత మొత్తాన్ని కేటాయించినదనీ కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ ఉద్యానవన పరిశోధకుల తృతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ వెల్లడించారు.

న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి కృషిని జరుపుతున్నదని కూడా ఆయన చెప్పారు. వ్యవసాయ పరిశోధన సంస్థ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద మొత్తాలలో ధన సహాయం చేస్తున్నదనీ 1955—56 వరకూ 58 లక్షల రూపాయలు యివ్వబడ్డాయనీ మంత్రి అన్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల పెంపుదల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదనీ, యూరప్ దేశాలకు చెందిన కూరగాయల విత్తనాలను, తయారు చేయడానికి పళ్ల నిలవ కేంద్రాన్ని నెలకొల్పడానికి రెండు పథకాల అమలు జరుపబడ్డాయనీ అన్నారు. కులూ లోయలో కూరగాయల విత్తనాలు తయారీ కేంద్రం నెలకొల్పబడినదని, ఆయన అన్నారు.

ఇవిగాక పరిశోధన పథకాలకు సాలీనా, 5,6 లక్షల రూపాయలు వ్యయపరుచ బడుతున్నాయనీ, భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో ఫల, పుష్ప తోటల పరిశోధన విభాగాన్ని నెలకొల్పడానికి 1955—56 లో భారత ప్రభుత్వం నిర్ణయించినారనీ ఆయన చెప్పారు.

మామిడి, నిమ్మ, అనాస, ద్రాక్ష మొదలైన పళ్లకు సంబంధించిన పరిశోధనలు జరపడానికి అనేక పథకాలు ప్రారంభించబడ్డాయనీ, వివిధ రాష్ట్రాలలో గల5 పళ్ల పరిశోధన కేంద్రాలను ప్రాంతీయ కేంద్రాలుగా విస్తరింప జేయడానికి 30 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయనీ ఆయన చెప్పారు.

పళ్ల ఉత్పత్తిని పెంపొందించి, పళ్లనాడకం పట్ల ప్రజా సక్తిని అభివృద్ధి చేయడానికి అఖిల భారత పళ్ల ప్రదర్శనల పతి సంవత్సరం నిర్వహించబడుతున్నాయనీ, పళ్లు, కాయ కూరల ఉత్పత్తి కార్యక్రమాలను సమన్వయ పరచడానికి ఒక అభివృద్ధి సంఘం కూడా నెలకొల్ప బడిందనీ మంత్రి చెప్పారు.

విద్యుచ్ఛక్తి నీటివనరుల శాఖమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు జూలై 1 వ తేదీన హైదరాబాద్‌నుంచి రామగుండం వెళ్తారు. ఆయన జూలై 2 వ తిరిగి వస్తారు.

వ్యవసాయ కళాశాలకు అభ్యర్థుల నిర్ణయం

బాపట్ల కాలేజీకి సెలెక్షన్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 25—బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థులను నిర్ణయించడానికి ముగ్గురు సభ్యులుగల ఒక కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ కమిటీ సభ్యుల పేర్లు ఇవి: శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి (చెయిర్మన్), శ్రీ ఎం. పల్లంరాజు (ఎం. ఎల్. ఏ)గార్లు, బాపట్లలోని వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్.

బాపట్లలోని పశువైద్య కళాశాలకు అభ్యర్థులను నిర్ణయించడానికి శ్రీ ఎస్. బి. పి. సత్యనారాయణరావుగారు చెయిర్మన్‌గా మరొక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో శ్రీ వి. రామస్వామిరెడ్డి, పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ సభ్యులుగా వున్నారు.

హైదరాబాద్ హైస్కూళ్ళలో తమిళం సెక్షన్‌లు

హైదరాబాద్, జూన్ 25-తమిళ విద్యార్థుల కోసం హైదరాబాద్ నగరంలోని ఒక హైస్కూలులో తమిళం సెక్షన్‌ను ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ విషయాన్ని నే డిక్కడ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు తెలియజేస్తూ, ఆరుగురు కంటె ఎక్కువ మంది తమిళ విద్యార్థులు వున్నప్పుడు పాఠశాలలో తమిళం సెక్షన్ ప్రారంభించడానికి ఏర్పాట్లు జరపాలని ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు.

కాచిగూడ లేదా నాంపల్లి హైస్కూల్‌లో వసతినిబట్టి తమిళం సెక్షన్ ప్రారంభింపబడగలదని ఆయన అన్నారు.

నేరాలసంఖ్య తగ్గుదల

కేంద్ర హోంశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 23—భారతదేశంలో నేరాల సంఖ్య 1952 నుంచి తగ్గుముఖం పట్టగలదనీ, 1955 లో మరికొంత తగ్గిందనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రచురించిన 1955 వ సంవత్సరపు వార్షిక నివేదిక తెలుపుతున్నది. అందులో యింకా యిలా వున్నది:

"1954 లోని నేరాల సంఖ్య5,56,912 కాగా 1955 లోని సంఖ్య 5,35,236 అంటే నాటికి 3. 9 వంతులు తగ్గిందన్నమాట. బొంబాయి, ఉత్తర ప్రదేశ్, బీహారు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఈ తగ్గుదల కన్పిస్తున్నది.

బందిపోటు కేసుల సంఖ్య నూటికి 11.4 వంతులు తగ్గినందున రాష్ట్ర పోలీసు శాఖల కృషి విజయవంత మవుతున్నదని స్పష్ట మవుతున్నది. పేరుపొందిన బందిపోటు దొంగ మాన్ సింగ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వ పోలీసు సిబ్బందితో జరిగిన సంఘర్షణలో మరణించాడు.

పోలీసు శాఖ నష్టాలు

పోలీసు శాఖ ఉద్యోగులు, తదితర సిబ్బంది మొత్తం 60 మంది తమ విధి బాధ్యతల నిర్వహణలో హతులైనారు. సుమారు 1570 మంది గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో పై సంఘటనలు సంభవించాయి.

రాష్ట్రాల పునర్విభజనకు ముందు పార్టు 'ఏ' రాష్ట్రాలలో మొత్తం నేరాలలో నూటికి 79.9 వంతులు, పార్టు 'బి' రాష్ట్రాలలో నూటికి 16.4 వంతులు పార్టు 'సి' రాష్ట్రాలలో నూటికి 3.7 వంతులు సంభవించాయి.

ఈ సంవత్సరంలో దొంగతనాలు నూటికి 11.7వంతులు తగ్గాయి. అయితే, కొట్లాటల కేసులు నూటికి 3.7 వంతులు, వ్యక్తుల అపహరణ కేసులు నూటికి 0.3 వంతులు పెరిగాయి.

అయితే కొట్లాటల కేసులు దాదాపు అన్ని రాష్ట్రాలలో ఎక్కువైనా, బొంబాయి, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, నెప్సు, వింధ్యప్రదేశ్, అండమాన్, నికోబారు దీవులలో తగ్గాయి.

వ్యక్తుల అపహరణ కేసులు పెరగడానికి కారణాలు అవాంఛనీయ సాహిత్యం, ఫిల్ములు ఎక్కువ ప్రచారంలో వుండడం, పాకిస్తాన్ నుంచి వచ్చిన వలసల కారణంగా కుటుంబ జీవితాలు విచ్ఛిన్నం కావడం అని పేర్కొనబడింది.

కలకత్తాలో దోపిడి చేయడానికి ప్రయత్నం

కలకత్తా, జూన్ 24—నేడు సెంట్రల్ కలకత్తాలోని ఒక బ్యాంకుకు వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి డబ్బు గుంజుకుపోవడానికి వచ్చిన ముఠాను చెదరగొట్టడానికి పోలీసులు ఆరుసార్లు తుపాకులు కాల్చారు.

ఈ సందర్భంలో ఒకరిని అరెస్టు చేశారు. దోపిడిదారులలో నలుగురు తుపాకులు కాలుస్తూ, పారిపోయారు.

ముందుగా డిటెక్టివ్ పోలీసులు హెచ్చరించగా ఆ బ్యాంకు ముందు బే ద్రుస్తుతో వున్న పోలీసులు చాలామందిని అధికారులు కావలా వుంచారు. దోపిడిగాండ్రు వచ్చేసరికి వారిని పోలీసులు సవాలు చేయగా, వారిలో ఒకరు పోలీసు ఆఫీసరును పొడవడానికి కత్తి లాగాడు. దానితో ఇతర పోలీసులు కాల్పులు సాగించగా దోపిడిగాండ్రు కూడా తిరిగి కాల్పులు సాగించారు. ఆ హడావిడిలో దోపిడిగాండ్రు దాదాపు అందరూ పారిపోయారుగాని ఒక్కడు మాత్రం తుదకు దొరికాడు.

స్థానిక పరిపాలన మంత్రి పర్యటన

హైదరాబాద్, జూన్ 24—స్థానిక పరిపాలనశాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు జూన్ 29 వ తేదీన కర్నూలు వెళ్లి జూన్ 30 న తిరిగి వస్తారు.

హైదరాబాద్, జూన్ 25—హైదరాబాదు రోగుల కేంద్ర పరిశోధనాలయం (సెంట్రల్ ఆబొరేటరిస్) పేరు "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అండ్ సెంట్రల్ లేబొరేటరీస్" అని మార్చబడింది.

8,000 మంది యాత్రికుల అఘమర్షణస్నానం

కృష్ణా పుష్కరం సందర్భంలో

విజయవాడ, జూన్ 23—కృష్ణాపుష్కరం సందర్భంలో ఈరోజు యిక్కడ 8,000 మంది యాత్రికులు నదిలో స్నాన మాచరించారు. వీరిలో చాలామంది కృష్ణా, గోదావరి జిల్లాల వారు.

నది గట్టున అనుమాన పరిస్థితులలో చరిస్తున్న 12 మందిని పోలీసువారు అరెస్టు చేశారు.

నిన్నరాత్రి తలుపులు బద్దలు కొట్టి, యింటిలో ప్రవేశించిన చోరునికి ఒకరు అరెస్టు చెయ్యబడ్డారు.

తప్పిపోయిన ఇద్దరు పిల్లలు తల్లిదండ్రుల దగ్గరకు చేర్చారు.

హోటళ్లలో భారతీయ వాతావరణం

సలహా సంఘం సమావేశంలో శ్రీ రాజబహదూర్ విజ్ఞప్తి

సిమ్లా, జూన్ 22—భారతదేశంలోని హోటళ్లలో భారతీయ వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత హోటలు యజమానులమీద వున్నదని, వారు అందుకు ప్రయత్నించాలనీ, భారత ప్రభుత్వ షిప్పింగ్ మంత్రి శ్రీ రాజబహదూర్ కేంద్ర యాత్రిక సలహా సంఘం పదకొండవ సమావేశంలో మాట్లాడుతూ ఒక విజ్ఞప్తి చేశారు.

భారతీయ సంప్రదాయాల కనుగుణంగా భారతీయ సంగీతం, భారతీయ పద్ధతులు మొదలైనవి ప్రవేశపెట్టి, తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలనీ, కొన్ని హోటళ్లు యీ విషయమై చర్యలు తీసుకుంటున్నా, భారతదేశంలోని అధిక సంఖ్యాక హోటళ్లు అంతర్జాతీయ వాతావరణం కలిగివున్నాయని శ్రీ రాజబహదూర్ అన్నారు.

భారతీయ యాత్రిక సంఘాల ప్రతినిధులు, భారతీయ హోటళ్ల సమాఖ్య ప్రతినిధులు హోటళ్ల పట్ల భారత ప్రభుత్వ విధానం విషయంలో కొన్ని సందేహాలు వెలిబుచ్చారనీ, హోటళ్లను జాతీయంచేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదని, ప్రయివేటు రంగం తీర్చలేని కొరతలను ప్రభుత్వం తీర్చవలసి వున్నదని, అయితే ప్రయివేటు రంగం అట్టి లోపాలను వుంచదని తా మాసిస్తున్నామనీ అన్నారు.

యాత్రికుల పెరుగుదల

శ్రీ రాజబహదూర్ యింకా ఇలా అన్నారు:

"విదేశ యాత్రికుల సంఖ్య 1956 లో విపరీతంగా పెరిగింది. 1956 లో 75,550 మంది విదేశ యాత్రికులు భారత దేశానికివచ్చారు. హోటళ్లలో వసతి సౌకర్యాలు పెంపొందించబడుతున్నాయి. ఢిల్లీలోని హోటళ్లలో 300 మందికి వసతి సౌకర్యాలు అదనంగా కల్పించబడ్డాయి.

"ఒకటి రెండు సంవత్సరాలలో ముఖ్యం యాత్రిక కేంద్రాలైన ఖాజురహో, భువనేశ్వర్, కోనార్క్, ఔరంగాబాద్, మండూ, మధుర, ఉదయపూర్‌లలో వసతి సౌకర్యాలు పెంపొందించబడగలవు. భారత ప్రభుత్వం ఔరంగాబాద్‌లో ఇటీవలే ఒక క్రొత్త భవనాన్ని సేకరించింది. మధ్యమాదాయ వర్గాలవారికి అది హోస్టలుగా నడుపబడుతుంది. భారత ప్రభుత్వం రవాణా శాఖకు చెందిన యాత్రిక వ్యవహారాల శాఖ కొన్ని కొత్త విశ్రాంతి కేంద్రాల నిర్వహణ బాధ్యతను స్వీకరించగలదు. భారతదేశంలోని యాత్రిక సౌకర్యాలను గురించీ విదేశాలలో ప్రచారం చేయడానికి, భారతదేశానికి వచ్చే యాత్రికులకు అవసర సమాచారాన్ని అందజేయడానికి ప్రభుత్వ యాత్రి సంస్థ కృషి చేస్తున్నది. భారత ప్రభుత్వానికి విదేశాలలో ఏడు యాత్రిక సమాచార కేంద్రాలున్నాయి. అమెరికా రెండు, యూరప్‌లో మూడు సింహళంలో ఒకటి, ఆస్ట్రేలియాలో ఒకటి వున్నాయి. ఇవిగాక రాష్ట్ర ప్రభుత్వాలు మరి కొన్నింటిని ప్రారంభించాయి."

రూప్‌కుండ్‌లోని అస్థిపంజరాలు

650 ఏళ్ళనాటివి కావచ్చునని అమెరికా శాస్త్రజ్ఞుని నిర్ణయం

లక్నో, జూన్ 24—హిమాలయాలలో 18 వేల అడుగుల ఎత్తున త్రిశూల్‌శిఖరం మొదట్లో వున్న రూప్‌కుండ్ సరోవరం వద్ద కనిపించిన అస్థిపంజరాలు 12 వ శతాబ్దికన్న ముందువని, 15 వ శతాబ్దికన్న తర్వాతవి కావని ఒక అమెరికన్ శాస్త్రజ్ఞుడు నిర్ణయించాడు.

1955 లో రూప్‌కుండ్‌లో యు. పి. ప్రభుత్వాధికారుల దళం కొన్ని అస్థిపంజరాలు కనుగొన్నది. అప్పటినుంచి పెక్కు దళాలు రూప్‌కుండ్‌కు వెళ్లి అక్కడ అంత ఎత్తున అస్థిపంజరాలు కనుపించినందుకు రకరకాల కారణాలూ, సిద్ధాంతాలూ చెప్పారు. ఇటీవల లక్నో విశ్వవిద్యాలయం మానవజాతి శాస్త్రాచార్యులు డాక్టర్ డి. ఎన్. మజుందార్ రూప్‌కుండ్‌నుంచి కొన్ని ఎముకలు సేకరించి మిషిగాన్ (అమెరికా) లోని ఆంత్రోపాలజీ మ్యూజియానికి పరిశీలనార్థం పంపాడు.

వీటిని ఆమ్యూజియం డైరెక్టర్ డాక్టర్ జేమ్స్ బి. గ్రిఫిన్ "రేడియో కార్బన్‌డేటింగ్" పద్ధతిని పరిశీలించి ఇవి 150 సంవత్సరాలుఅటూ ఇటూగా 650 సంవత్సరాల నాటివని నిర్ణయించారని డాక్టర్ మజుందార్ నేడొక ప్రకటనచేశాడు.

1957—58 మధ్య కాలంలో త్రిపురలోని అధికాహారోత్పత్తి కార్యక్రమంలో వ్యవసాయదారులకు ఋణాలు, మంచి విత్తనాలు సంచి పెట్టడం, చేనుల సంరక్షణ అభివృద్ధి చెయ్యడం ముఖ్యంగా వుంటాయి.

ఈ పథకాలకుగాను కేంద్రం 4.11 లక్షల రూపాయలు కేటాయించింది. ఇందులో 2.65 లక్షల రూపాయలు అప్పుగాను, 1.46 లక్షలు సబ్సిడీగాను ఇవ్వబడుతుంది.

దక్షిణ రైల్వే - టెండరు నోటీసు

బెజవాడ డివిజన్ నార్త్ ఈస్ట్ లైన్ మీద క్రిందగువ తెలిపిన వివరముల ప్రకారం కంకరరాయి పోగుచేసి రైలులో వేసి పంపే నిమిత్తం విడివిడిగా సీలువేసిన టెండర్లు 22—7—57 సోమవారము పగలు 12 గం. ల వరకు మద్రాసు—3, దక్షిణ రైల్వే, చీఫ్ ఇంజనీర్‌గారిచే కోరబడుతున్నవి.

వరుస సం.	వివరములు	సుమారు మొత్తం విలువ	ధరావతు సొమ్ము
		రు.	రు.
1.	ముస్తాబాద స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	2,54,200	7,600
2.	చేబ్రోలు స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	1,59,000	4,800
3.	రాజమండ్రి స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	3,16,800	9,500
4.	గోదావరి నార్త్ సైడింగ్ వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	4,96,300	14,900
5.	కడియం స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	4,39,500	13,200
6.	దుర్గాడ స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	3,97,700	11,900
7.	కాశింకోట స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	1,92,900	5,800
8.	అనకాపల్లి స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	1,18,100	3.600
9.	దువ్వాడ స్టేషన్ యార్డు వద్ద కంకర రాయి పోగుచేసి రైలులో వేసి పంపుట.	5,62,300	16,900

2. టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. ఒక్కొక్క ఫారముకు ఒక్కొక్క పదిరు. 10/— (పది రూపాయలు మాత్రం) మద్రాసు—3, దక్షిణ రైల్వే చీఫ్ కాషియర్‌కుగాని, మైసూరు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌కుగాని, దక్షిణ రైల్వే ఏ స్టేషన్‌మాస్టర్‌కుగాని చెల్లించి, సదరు రశీదు చూపించినమీదట చీఫ్ ఇంజనీర్ ఆఫీసు నుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. టెండరు ఫారం ఒకరిది మరియొకరికి బదిలీ చేసుకోగూడదు.

4. టెండరర్లు తమ టెండర్లతో ఒరిజనలులో ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు కాపీ, ఆథరైజ్డు కాపీ కానీ, రాబడిపన్ను చెల్లింప తగ్గ ఆదాయం లేనిచో ఆయా ఇన్‌కంటాక్స్ ఆఫీసర్‌చే కూడా కౌంటర్ సంతకం చేయబడిన ప్రమాణపూర్వకమైన అఫిడవిటును కానీ జతపరచి పంపవలెను.

5. టెండరు ఫారములు 15—7—57 సోమవారం సా. 3 గం.ల తరువాత జారీచేయబడవు.

6. పైన తెలిపిన ధరావతు సొమ్ము ముందుగా మద్రాసు, దక్షిణ రైల్వే చీఫ్ కాషియర్‌కుగాని మైసూరు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌కుగాని చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. డిమాండు డ్రాఫ్టుకాని, చెక్కుకాని టెండరుతో జతపరచి పంపకూడదు.

7. ఇదివరకే రైల్వేలో రు. 25,000/—ల అంప్పం ధరావతు సొమ్ము డిపాజిట్ చేసిన కంట్రాక్టర్లు ఈ పనులకు వేరే ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు. అట్టివారు రు. 25,000/—ల అంప్పం డిపాజిట్ చెల్లింపబడిన రశీదు నంబరు వగైరా టెండరులో పుదహరించవలెను.

8. ధరావతు సొమ్ము 16—7—57 మంగళవారం సా. 3 గం. తరువాత అంగీకరింపబడదు.

9. టెండర్లు 23—7—57 మంగళవారం ప. 12 గం. లకు మద్రాసులో చీఫ్ ఇంజనీర్ ఆఫీసులో తెరువబడును.

10. ఏ టెండరుగాని, ప్రతి టెండరుగాని దానిలో కొంత భాగంగాని ఎట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు చీఫ్ ఇంజనీర్‌కు అధికారం కలదు. తక్కువ టెండరుగాని, ఏ టెండరుగాని, దానిలో కొంత భాగంగాని అంగీకరించవలసిన బాధ్యత ఆయనకు లేదు.

1957-58 లో మీ అదృష్టము



మీ పేరు, అడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు పోస్టేజి అదనం. రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్స్‌ఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్టగ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్ జ్యోతిషి,(ఎం-13)జలంధర్‌సిటీ,
Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * దివ్యమైన సౌకర్యములు * పరిశుభ్రమైన భోజనము
ఫోన్: 84170 లేదా 84173

ఆంధ్రప్రభ 3-7-57

సచిత్ర వార పత్రిక

ఇందులో

ఒకే తోటలో పెంపుకు గులాబి పూలు. ఒకటి గిరిని వాసనలను వెదజల్లుతోంది. మరొకటి వచ్చి తిరిగి నిప్పనో ఉంది. పరిస్థితులు ప్రభావాలకు లోనైన మానవ జీవితాలు కూడా అంతే అంటున్నది రచన— జంటపూలు

మరో ఐదు రసవత్తరమైన కథలు:
ప్రేమ పరిత్యాగం; బ్రతుకు బాటలు; బాబాయిలు; కన్నీరు; వింత ప్రణయం.

వ్యంగ్య రచన:
ప్రిన్సిపాల్ ఎన్నిక.

ప్రహసనం:
సాఫ్ట్ టాయ్స్.

బాలప్రభ:
సుశీల; మాయ జూదం వగైరా.

చిత్రప్రభ.
సినిమా రంగంలో శీతజ్వరం.

తెలుపు-నలుపు — హాస్యావళి కల్పన

64 పేజీలు — వెల 25 నయాపై

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

1-7-1957 లగాయతు 30-6-1958 కు "టెంకులు, ఆర్డర్ బ్లాంకులు వగైరా" వాడ డివిజన్‌కు సప్లయిచేసే నిమిత్తం సీల్డు టెండర్లు 15-7-57 తేదీ మ. 12 గం.లకు అందేటట్లు బెజవాడలోని దక్షిణ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటుగారిచే పిలువబడుతున్నవి.

టెండరు నిర్ణీతఫారములో పంపవలెను. దానును, చీఫ్ కాషియరుకుకాని, దక్షిణ రైల్వే ఏ స్టేషన్ మాస్టరుకు కాని, రు. 5. (ఐదు రూపాయలు) చెల్లించి సదరు రసీదు పంపినమీదట బెజవాడ, దక్షిణ రైల్వే బ్రాంచి, డివిజనల్ సూపరింటెండెంట్ నుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారం కొరకు చెల్లించిన సొమ్ము ఏ స్థితులలోను వాపసు చేయబడదు.

టెండరు ఫారం ఒకరిది మరియొకరికి బదిలీ కాకూడదు.

టెండరు ఫారములు 11-7-57 మ. 12 వరకు జారీచేయబడును.

టెండరుదారు తన టెండరుతో ఒరిజనలులో ... యిరెవెన్యూ సర్టిఫికెట్ కాపీ, ... పన్ను వేయుతగినంత ఆదాయం లేనిచో ఆ విధంగా ప్రమాణ పూర్వక ఆఫిడవిటును, ఇన్‌కంటాక్సు ఆఫీసరుచేత ధృవ ప్రతిసంతకం చేయించిగాని పంపవలెను.

ధరావతు సొమ్ము రు. 500 (అయిదువందల రూపాయలు మాత్రం) ముందుగా మద్రాసు, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియరుకు 12-7-57 మ. 12 గం.లు మించకుండా చెల్లించి సదరు రసీదు టెండరుతో జతపరచి పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టుకాని, చెక్కుకాని టెండరుతో జతపరచి పంపకూడదు.

టెండర్లు బెజవాడ డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసులో 15-7-57 మ. 2 గం. లకు తెరవబడును.

ఏ టెండరుగాని, ప్రతి టెండరుగాని, దానిలో భాగంగాని యెట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు డివిజనల్ సూపరింటెండెంటుకు అధికారముకలదు. తక్కువ టెండరు గాని, అందులో భాగము గాని అంగీకరింపవలసిన బాధ్యత ఆయనకు లేదు.

ప్రత్యేకత గల్గిన వస్త్రాలలో రెండు ప్రసిద్ధి వహించిన బ్రాండులు

నవేగా బ్రాండు

కోకటూ బ్రాండు

ది స్టాండర్డ్ మిల్స్ కో., లిమిటెడ్,
స్టాండర్డ్ మిల్స్ బొంబాయి 13.
న్యూ చైనామిల్స్ బొంబాయి 15.

కొన్ని వస్తువులపై అమ్మకం పన్ను మినహాయింపు

ఆంధ్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జూన్ 25—అమ్మకంపన్ను నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఒక అసాధారణ గెజెట్టులో ప్రకటించారు.

అమ్మకం పన్ను చట్టం క్రింద విధించగల పన్ను నుంచి కొన్ని వస్తువుల అమ్మకాలు మినహాయించబడినాయి.

ఈ నిబంధనల క్రింద సేల్స్ టాక్స్ ఆఫీసర్లు పన్నులను విధింపుచేయుడానికి దిగువ విధంగా వ్యాపారపు పరిమితులు నిర్ణయింపబడినాయి:

అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, సాలుకు 50,000 రూపాయలకు టర్నోవర్ మించనప్పుడు; డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు—సాలుకు 50 వేలకు పైన, 5 లక్షల రూపాయలకు లోపుగా టర్నోవర్ వున్నప్పుడు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు—సాలుకు 5 లక్షల రూపాయలకు మించిన టర్నోవర్ వున్నప్పుడు.

అమ్మకం పన్ను చట్టం క్రింద విధించబడగల పన్నునుంచి ఈ దిగువ పేర్కొన్న వస్తువుల అమ్మకాలు మినహాయించబడినాయి:

మొక్కజొన్న కండెలు, పచ్చగడ్డి, ఎండుగడ్డి, కేడ్‌బీ, పాలు, పెరుగు, మజ్జిగ, పూలు, గుడ్లు, మాంసం—(డబ్బాలలో భద్రపరచనవి), కొబ్బరి కాయలు మినహాగా పళ్ళు (డబ్బాలలో భద్రపరచనవి), బంగాళాదుంపలు, ఉల్లిపాయలు మినహాగా కాయగూరలు (ప్రత్యేకంగా భద్రపరచబడనవి), చేపలు (ప్రత్యేకంగా భద్రపరచబడనవి), చరఖాలు వాటి విడిభాగాలు, స్లయివర్లు, గట్స్, బొగ్గు గనుల పనులు, మట్టి పనులు, క్వారీ పనులకు సంబంధించిన కంట్రాక్టులు, ఎక్స్—రేడియేషన్ ఎక్స్—రే ఫోటోలు, డయాగ్నస్టిక్ ఎక్స్—రే ఫోటోలు, ప్రయివేట్ డాక్టర్లు ... డిస్‌పెన్సరీలలో ఇచ్చిన మందులు, పలకలు, బలపాలు, ఇండియా ప్రభుత్వం ప్రచురణలు, శాస్త్ర ప్రభుత్వానికి చెందిన స్టేషనరీ శాఖవారు ప్రభుత్వానికి చెందిన ఇతర శాఖలకు సప్లయి చేసిన గ్రంథాలు, కాగితాలు వగైరాలు, యూనివర్శిటీలు ప్రచురించిన గ్రంథాలు, ఫారిన్ బైబిల్ సొసైటీ ప్రచురించిన మత గ్రంథాలు, కురాన్ షేరీఫ్‌లు, పురాణాలు, వైదికవాఙ్మయం, (సవ్యాఖ్యానంకాని, వ్యాఖ్యానరహితంకాని), వేదాంత గ్రంథముమాత్రమే అమ్మే సంస్థల వేదాంత గ్రంథాలు, వడకునూలు, ఆ నూలుతో నేసిన చేనేత వస్త్రాలు.

బంగాళాదుంపల విషయంలో వర్తకం జరిపినప్పుడు దిగువ పేర్కొన్న తక్కువరేట్ల ప్రకారం పన్నులు వసూలు చేయబడుతాయి. టర్నోవర్ 15,000 రూపాయలకు మించనప్పుడు—96 రూపాయలు, టర్నోవర్ 15 వేలకుపైన, 20 వేలకు లోపుగా వున్నప్పుడు—144 రూపాయలు.

ఉల్లిపాయల విషయంలో దిగువ రేట్ల ప్రకారం పన్నులు వసూలుచేయబడుతాయి: టర్నోవర్ 12,500 రూపాయలకు మించనప్పుడు—48 రూపాయలు, టర్నోవర్ 12,500 రూపాయలకు పైన, 20 వేలకు పైన వున్నప్పుడు—72 రూపాయలు.

అస్పృశ్యతా నిర్మూలన

నెల్లూరు జిల్లాలో ప్రబోధం

నెల్లూరు, జూన్ 22—నెల్లూరుజిల్లా అస్పృశ్యతా నివారణ ప్రచారక సంఘం సభ్యులు శ్రీయుతులు వడియారం శాయన్న, ఇన్నా చెంచయ్య బి. పి. నరసింహంగారలు ఈ నెల 4 వ తేదీనుంచి 14 వ తేదీవరకు బుజ బుజ నెల్లూరు, చెముడుగుంట, దొంతాలి గ్రామం, కందలపాడు, బూరాన్‌పూడి, ఏర్లపాడు, ముద్దమూడి, చెరుకుమూడి, కొమ్మలపూడి, బండేపల్లి, జట్లకొండూరు గ్రామములలో పర్యటించి అస్పృశ్యతా నివారణ ప్రబోధం చేశారు.

ప్రతి గ్రామంలోను అచ్చటి పెద్దల అధ్యక్షతన బహిరంగ సభలు జరిపి అస్పృశ్యతా నివారణ చట్టం గూర్చి ప్రసంగాలు చేశారు. ఆయా చోట్ల హరిజనులు, యితర వెనుకబడిన జాతుల పరిస్థితిస్థితులను విచారించి వారి అవసరములను, కష్టసుఖములను గూర్చి ప్రభుత్వమునకు ఒక నివేదిక సమర్పించబోతున్నారు.

రాజకోట్‌లో ప్రైమరీ స్కూల్‌పై సలేకు తిరిగి జూన్ 28 వ తేదీనుంచి నిర్వహించబడనున్న పరీక్షలకు హాజరు కారాదని విద్యార్థుల యూనియన్ నిర్ణయించింది.

ఉపాధ్యాయుల పరిస్థితులు చక్కబరచడానికి చర్యలు

ఇంతవరకు అంతగా తీసుకొనక పోవడం శోచనీయమని శ్రీ డి. ఎస్. రెడ్డిగారి ప్రకటన

తిరుపతి, జూన్ 24—"ఉపాధ్యాయుల పరిస్థితులను చక్కబరచడానికి నేనేమీ చెయ్యలేకపోయినాననే తీవ్రమైన అసంతృప్తితోను, ఆశాభంగంతోను ఉద్యోగ విరమణ చేస్తున్నాను." అని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి. యస్. రెడ్డిగారు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కాలేజీలో లెక్చరర్లు, ఫిజికల్ సైన్సులలో సర్టిఫికెట్ కోర్సులలో ట్రెయినింగ్ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్లు తనకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ అన్నారు.

శ్రీ డి. యస్. రెడ్డిగారు సుమారు రెండు వారాలలో ఉద్యోగ విరమణ చేస్తున్నారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు:—

"కనీసం మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు (ఇంక యితర పొరుగు రాష్ట్ర ప్రభుత్వాలు చేసినంత వేలుఅయినా ఉపాధ్యాయులకు చెయ్యలేకపోవడం దురదృష్టం. ఉపాధ్యాయుల అవసరాలను పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం గుర్తించినందున మన ఆంధ్ర ప్రభుత్వం యు టీ వి యన్. జి. వో—లతోపాటు ఉపాధ్యాయులకిచ్చిన నెలకు ఆరు రూపాయల అలవెన్సుతో తృప్తి చెందక ఎక్కువగా సహాయపడగలదని ఆశిద్దాము."

సభకు వచ్చిన వారిలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ యం. రామానుజరావు, మాథమాటిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ వైద్యనాథస్వామి, ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ యస్. రావు, మాథమాటిక్స్ రీడర్ డాక్టర్ ఎన్. వి. సుబ్బారావు. ఫిజిక్సు రీడర్ డాక్టర్ భీమసేనాచార్, కెమిస్ట్రీ రీడర్ డాక్టర్ నీలకంఠన్ ప్రభృతులు కలరు.

సామర్లకోట హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ కె. సోమసుందరశాస్త్రిగారు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి. యస్. రెడ్డిగారికి సన్మానపత్రం సమర్పించారు. సర్టిఫికెట్ ట్రెయినింగ్ పొందిన వారికి ఈ సంవత్సరం నుంచి అయినా హెచ్చు జీతా లిప్పించవలసిందని, ఉపాధ్యాయ వృత్తిలోకి సమర్థులైన వారిని నియమించవలసిందని ఆయన కోరారు.

శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ భైరవిశాస్త్రిగారు మాథమాటిక్స్ శిక్షితుల తరపున, శ్రీ మల్లేశుగారు ఫిజికల్ సైన్సు శిక్షితుల తరపున యూనివర్శిటీ కాలేజీ అధ్యాపకులకు కృతజ్ఞత తెలియజేస్తూ తెలుగులో పద్యాలు చదివారు.

శ్రీ డి. యస్. రెడ్డిగారు, తన సమాధానంలో ఇలా చెప్పారు:

"ఈ యూనివర్శిటీలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను కలుసుకొనడం నాకు సంతోషంగా వున్నది. ఉపాధ్యాయులకు నేను సహాయం చెయ్యగలుగుతానన్న పెద్ద ఆశతో విద్యాశాఖ డైరెక్టర్ పదవి స్వీకరించాను. పెద్ద ఆశాభంగంతో, అసంతృప్తితోను పదవీ విరమణ చేస్తున్నానని ఒప్పుకొనక తప్పదు. ఇందుకు కారణాలనేకం. పరిపాలనకు సంబంధించిన కారణాలు కొన్ని; ఆర్థిక కారణాలు మరికొన్ని; వ్యక్తిగతమైన కారణాలు వేరు కొన్నివున్నవి.

"మన రాష్ట్రంలో ఉపాధ్యాయవృత్తి తరుచు చెప్పుకుంటున్నంతగా గౌరవించబడ్డం లేదు.

"శిక్షితుల జీతాలపెంపు విషయమై రాష్ట్ర సలహాసంఘం శిక్షితులు హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పనిచెయ్యక పోయినా అదనపు అలవెన్సులు యివ్వవలసిందేనని చెప్పింది. ఈ సలహాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించగలదని ఆశిస్తున్నాను.

"సెకండరీ స్కూళ్ళ టీచర్లకు, కాలేజీల అధ్యాపకులకు సాన్నిహిత్యం వుండాలి. అది ఉభయులకు ఉపయోగకరం. ఈ కోర్సు ఆంధ్ర ప్రభుత్వమే ప్రారంభించింది. ఇందుకు కేంద్రం ఆమోదించడమే కాక యితర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో ఆంధ్రను అనుసరించవలసిందిగా ఆదేశించింది."

శ్రీ వెంకటాచలంచెట్టిగారు వందన సమర్పణ చేశారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది వాల్తేరులోని వేసవి విడిదినుంచి శ్రీమతి కుసుం త్రివేది, ఏ. డి.సి.ల సమేతంగా రాజభవన్‌కు తిరిగి వచ్చారు.

3,500 మంది రాజకీయ బాధితులకు 17,000 ఎకరాలు

ఇప్పటికి మంజూరు చెయ్యడమైనదట

విజయవాడ, జూన్ 25—ఇక్కడికి వచ్చిన రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి వద్దకు నిన్న తూర్పు గోదావరి జిల్లా రాజకీయ బాధితులు రాయబారం వచ్చారు. వీ రిదివరలో తమకు భూములు మంజూరు చెయ్యవలసిందిగా కోరుతూ దరఖాస్తులు పెట్టుకున్నారు.

తరువాత మంత్రి కలెక్టరుతో చర్చించి, రాజకీయ బాధితులకు భూములు త్వరలో మంజూరు చెయ్యవలసిందని ఆదేశించారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 3,500 మంది రాజకీయ బాధితులకు 17 వేల యకరాల భూమి పంచిపెట్టింది.

ఉయ్యూరులో హిందీ ప్రేమీమండలికి ప్రారంభోత్సవం

ఉయ్యూరు, జూన్ 20— డాక్టర్ కె. రంగారావుగారి అధ్యక్షతను ఉయ్యూరు పాలిటెక్నిక్ భవనంలో సాయంత్రం హిందీ ప్రేమీ మండలి ప్రారంభోత్సవం జరిగింది. మండలికార్యదర్శి శ్రీ వంగల కృష్ణదత్తు శర్మగారు మండలి కార్య వివరణ చదివారు. అనంతరం ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవరాజగోపాలకృష్ణయ్య గారు మండలిని ప్రారంభిస్తూ హిందీ భాషా ప్రాముఖ్యమును గురించి నేటి విద్యావిధానంలో హిందీ భాషకున్న స్థానమును గూర్చి చెప్పారు. శ్రీ దశిక సూర్య ప్రకాశరావుగారు తమ ఉపన్యాసంలో భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకొని పోవుటలో హిందీ భాష ఎట్లు ఉపకరించుచున్నదో స్పష్టీకరించారు. ఈ సందర్భంలో హిందీ విద్యాలయము శ్రీ రాజగోపాలకృష్ణయ్యగారిని సన్మానించింది. హిందీ పరీక్షలలో నెగ్గిన విద్యార్థులకు యోగ్యతా పత్రాలను శ్రీ సూర్యప్రకాశరావుగారు ఇచ్చారు. బాలభారతి చేనేత బుర్రకథ "వెర్రి గారాబం" అను నాటిక ప్రదర్శింబడింది.

బదిలీ అయిన ఆఫీసర్లకు గూడూరు పౌరుల వీడ్కోలు

గూడూరు, జూన్ 20—గూడూరు పట్టణ ప్రముఖులు ... ఒక కమిటీ నిర్పాటు అయి, గూడూరు నుండి నెల్లూరుకు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరుగా బదిలీ అయి వెళ్లుతున్న కెప్టెన్ డాక్టరు సుంకర రామచంద్రరావుగారికి, గూడూరునుండి కావలికి బదిలీ అయిన డి. వై. యస్.పి. శ్రీ వో. భాస్కరరెడ్డిగారికి ఘనమైన వీడ్కోలు యిచ్చారు. బోర్డు ఉన్నత పాఠశాల భవనంలో నిన్న సాయంత్రం తేనీటి విందు, జరిగింది. సన్మాన సభకు శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు పూడి వీరరాఘవయ్య డి. యస్. రెడ్డిగార్లు అధ్యక్షులకు, ఇద్దరు ఆఫీసర్లకు స్వాగతమిస్తూ పుష్పమాలలు సమర్పించారు. అధ్యక్షులు, ఉపన్యాసకులు శ్రీ శ్రీకంఠం కృష్ణారావు పంతులు, మునుబోలు రంగారెడ్డి, సి. వి. కృష్ణయ్య ఇ. జాన్, డి. ఎస్. రెడ్డిగార్లు గూడూరు ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసి పేద, మహరాజు అనే భేదం లేకుండా అందరికి అసమానమైన సేవ చేసి,గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, రాపూరు, నెల్లూరు తాలూకాల ప్రజల అభిమానాన్ని పొంది, ఖ్యాతి గడించిన శ్రీ రామచంద్రరావుగారి "ఉచిత వైద్యసేవ" మరువరానిది అని అన్నారు.

స్థానిక అస్పత్రి వార్డుల నిర్మాణంలో శ్రీ రామచంద్రరావుగారి కృషిని ప్రశంసించారు. డి. వై. ఎస్. పి. శ్రీ వో. భాస్కరరెడ్డిగారి సేవను కూడ ప్రశంసించారు.

డాక్టరు రామచంద్రరావుగారు, భాస్కరరెడ్డిగార్లు ఉచితరీతిని సమాధాన మిచ్చారు.

శ్రీ డి. ఎస్. రెడ్డిగారి వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా జరిగింది.

ప్రజాసామాన్యం విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాల కృషి

వరంగల్లు సభలో విద్యామంత్రి ప్రసంగం

వరంగల్లు, జూన్ 24— ఓరుగల్లు శబ్దానుశాసన ఆంధ్రభాషానిలయం 40 వ వార్షికోత్సవం నిన్న జరిగింది. ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఉత్సవాన్ని ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

"ఆంధ్రదేశంలో గ్రంథాలయాలు చాలా వెనుకబడి వున్నవి. విదేశ గ్రంథాలయాలతో పోల్చిచూచినచో మన దేశంలోని గ్రంథాలయంలో వున్న కాల సంఖ్య చాలా తక్కువ. పెద్ద గ్రంథాలయాలలో కూడా ఒక లక్షకంటే మించి గ్రంథములు లేవు.

"పురాతన కాలంలో మన సంస్కృతిని తెల్పు గ్రంథాలతో కూడిన ఒక పెద్ద గ్రంథాలయము "నలందా"లో ఉన్నట్లు కానవస్తున్నది. కాని, నేడు అటువంటి గ్రంథాలయములు లేకపోవటం వల్ల విద్యారంగంలో మనం చాలా వెనుకబడివున్నాము.

"గ్రంథాలయాల అభివృద్ధికి ఆంధ్రప్రభుత్వం అయిదుగురితో కూడిన ఒక సంఘం నియమించింది. ఈ సంఘం తెలంగాణాలో గల గ్రంథాలయ కార్యక్రమాలను వాటి నడవడిని పరిశీలించి, ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాలకు అనుగుణంగా ఒక శాసనం తయారు చేయుటకు కొన్ని సూచనలు గావించగలదు.

"గ్రంథాలయాలు చక్కగా పనిచేయాలి. గ్రంథాలయములు ప్రజల విజ్ఞానానికై పాటుబడుతుండాలి.

"గ్రంథంవల్ల కనీసం ఒక వ్యక్తి అయినాబాగుపడి విజ్ఞానం సంపాదించేటట్లు గ్రంథాలయాధికార్లు చూడాలి. అప్పుడే దేశం విద్యారంగంలో ముందుకు వేయగలదు."

ఈ సమావేశానికి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు అధ్యక్షత వహించారు. ఆయన తన అధ్యక్షోపన్యాసంలో హైదరాబాద్—గ్రంథాలయోద్యమమును పునరావృత్తం చేశారు. తెలంగాణాలో—ఆంధ్రలో స్థాపించిన మొట్టమొదటి గ్రంథాలయాలలో, శ్రీ కృష్ణదేవరాయల గ్రంథాలయం హైదరాబాద్, శ్రీ రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషానిలయం కలవన్నారు.

ఈ సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ఉపన్యాసకులు శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు, శ్రీ కాళోజీ రామేశ్వరరావు గారు, గ్రంథాలయములను గురించి వాటి విశిష్టతను గురించి ప్రసంగించారు.

శ్రీ దేవులపల్లి దామోదరరావుగారు, కార్యదర్శి నివేదిక సమర్పించగా, డాక్టర్ టి. యన్. మూర్తిగారు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు ఇ. మధుసూదన రావు, సాదత్ ఆలీఖాన్, (యం. పి. మరియు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి), శ్రీమతి కె. కె. రత్నమ్మ (ఎం. ఎల్. ఎ), శ్రీ టి. హయగ్రీవాచారి, యం. ఎల్. ఏ.), శ్రీ చెర్కు కాంతయ్య, (తాత్కాలికాధ్యక్షుడు వరంగల్ పురపాలక సంఘం), మరియు ఇతర అధికార అనధికార ప్రముఖులు ముఖ్యులు.

తర్వాత కుమారి విజయలక్ష్మి బృందంవారిచే భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

ఉర్దూ భాషాభివృద్ధికి ఇతోధిక కృషి

ఖమ్మంమెట్టు సభలో సూచనలు

ఖమ్మంమెట్టు, జూన్ 17—అఖిలాంధ్ర ఉర్దూ భాషా సమ్మేళనం 15, 16 తేదీలలో యిక్కడ జయప్రదంగా నిర్వహింపబడింది. ఉస్మానియా యూనివర్శిటీ ఉరుదూ శాఖాధిపతి జనాబ్ అబ్దుల్ ఖాదర్ సర్వరీ సమ్మేళనమునకు అధ్యక్షత వహించారు.

సమ్మేళనానికి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారిలో 'పయాం' దినపత్రిక సంపాదకులు శ్రీ అఖ్తర్ హుస్సేన్, నిజాం కళాశాలాచార్యులు ఆలంఖుంద్ మేరీ, హైదరాబాద్ మేయర్ శ్రీ కిషన్ లాల్, జనాబ్ షహాబుద్దీన్, వహీద్ అఖ్తర్, సర్వర్‌దండాగార్లు తదితర ప్రముఖు లున్నారు.

సమ్మేళనం ప్రథమ సమావేశంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు ఖమ్మం సెషన్స్ జడ్జి శ్రీ హమీద్ బిన్‌షబీర్ స్వాగతోపన్యాసం యిచ్చారు. ఉరుదూ భాషావిశిష్టతనుగురించి, ప్రస్తుతాంధ్రప్రదేశ్‌లో ఉరుదూభాష స్థితిగతులను గురించీ శ్రీయుతులు అఖ్తర్ హుస్సేన్, షహాబుద్దీన్, నరసింహారావు జ్యోతి, శ్రీ కృష్ణలాల్, యం. యల్. నరసింహారావు, ఆలంఖుంద్ తదితరులు ఉపన్యసించారు. అధ్యక్షులు శ్రీ అబ్దుల్‌ఖాదర్ సర్వరీ తమ సందేశంలో ఉర్దూ అభివృద్ధికి కృషి సాగించాలనీ ప్రభుత్వం మీదనే కేవలం ఆధారపడి వుండరాదనీ తెలిపారు.

రెండవనాటి సమావేశంలో ఉర్దూ భాషా సమస్యలను గురించి గోష్ఠి జరిగింది. చాలామంది ప్రముఖులు ఉర్దూ పుట్టుకను గురించి ప్రసంగించారు. శ్రీ అబ్దుల్‌ఖాదర్ సర్వరీ తన ప్రసంగంలో ముస్లిం పరిపాలనకు పూర్వంనుండి కూడా హిందూస్థానంలో ఉర్దూభాష వున్నదనీ, యిది ప్రజా జీవితంలో సమ్మిళితమైనదనీ అన్నారు.

సమావేశంలో శ్రీ కొమరగిరి నారాయణరావు గారు క్రింది తీర్మానం ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ హిరాలాల్ మోరియా తదితరులు బలపరిచిన మీదట ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తీర్మాన సారాంశమిది:

"భారత రాజ్యాంగం గుర్తించిన భాషలలో ఒకటి అయిన ఉరుదూ బోధకు దేశంలో ఏర్పాటు జరగాలి. ఉరుదూ మాతృభాషగా గల ప్రాంతాలలో విద్యాబోధకు తరగతులు ఏర్పాటు చేయబడాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ కార్యాలయాలూ, తదితర బహిరంగ స్థలాల పైను బోర్డుల మీద తెలుగుతోపాటు ఉరుదూ కూడా వ్రాయింపబడాలి. ప్రభుత్వ దైనందిన వ్యవహారాలలో ఉరుదూకి తగిన ప్రాముఖ్య నివ్వాలి. అభిమానులు దీని అభివృద్ధికై కృషి చేయాలి.

సాయంత్రం ఉర్దూ కవి సమ్మేళనం జయప్రదంగాజరిగింది. శ్రీ రాయ్ హిరాలాల్ మోరియా కృతజ్ఞతాభి వందనాలతో సమ్మేళనోత్సవాలు జయప్రదంగా ముగిసినవి.

జనతా జీవిత బీమాపట్టాలు

కాకినాడలో ప్రారంభం

కాకినాడ, జూన్ 15—లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆధ్వర్యమున జనతా ఇన్సూరెన్సు పథకానికి యిక్కడ ప్రారంభోత్సవం జరిగింది. ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు దీనికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు అధ్యక్షత వహించారు.

"ఇన్సూరెన్సు కంపెనీలు ఆదిలో బ్రోకర్ల చేతుల్లో ఒక జూదంగా రూపొందినవి. ఈ వ్యవస్థ ఉత్తమ లక్ష్యాలను గుర్తించి భారత ప్రభుత్వం వ్యయమునకు లెక్క చేయకుండా ఇన్సూరెన్సు వ్యవస్థలను జాతీయం చేసింది. జనతా ఇన్సూరెన్సు స్కీము సామాన్య పౌరునకు శ్రేయోదాయకము.రూ 250 నుంచీ రూ 1000 ల వరకు పాలసీల పరిమాణాలు నిర్ణయించటం, ప్రతివ్యక్తి ఇందులో పాల్గొనడానికి అవకాశం యిస్తుంది. ఇన్సూరెన్సు కార్పొరేషన్ సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేస్తే, మన రాజ్యాంగ లక్ష్యమైన సోషలిస్టు సమాజ నిర్మాణానికి యిది దోహదం చేస్తుంది"అంటూ అధ్యక్షులు శ్రీ తిరుమలరావు ప్రసంగించారు. శ్రీ పట్టాభి రామారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో గ్రామీణ వ్యవసాయ కూలీలకు, నగర కారికులకు, పేద రైతాంగానికి ఈ ఉద్యమం ఎక్కువ సహాయకారి అని చెప్పారు.

"పేదప్రజల వివాహకార్యాలకూ, విద్యాభివృద్ధికీ, వృద్ధాప్యంలో రక్షణకు యీ జనతా ఇన్సూరెన్సు ఉద్యమం తోడ్పడుతుంది. గ్రామీణులకు ఉద్యమంలోని విశిష్టతను నచ్చచెప్పటంలో ఇది ఎక్కువ వ్యాప్తి కాగలదు. ఈ కర్తవ్యాన్ని ఇన్సూరెన్సు కార్పొరేషను సిబ్బంది, గ్రామ పెద్దలూ, మిల్లు యజమానులూ నిర్వహించవలసి వున్నదని మంత్రి పట్టాభిరామారావుగారు అన్నారు. ఆయన యింకా తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, యీ స్కీమును తొలిసారిగా తంజావూరు జిల్లాలో ప్రవేశపెట్టారని, తంజావూరు వలె పంటలకు ప్రసిద్ధి పొందిన తూర్పు గోదావరిలో దీన్ని ప్రారంభించడం ఎంతైనా తగివుందని మంత్రి అన్నారు. రీజినల్ ఆర్గనైజరు, శ్రీ వెంకటచలం గారు ఈ వ్యవస్థ లక్ష్యములను, పద్ధతులను వివరించారు.

జోనల్ కమిటీ సభ్యుడు శ్రీ దంటు భాస్కరరావుగారు ప్రసంగిస్తూ, ఇన్సూరెన్సు వ్యవస్థలను ఆదిలో బ్రిటిష్ ప్రభుత్వం స్వార్థ లక్ష్యాలకు ప్రోత్సహించిందని చెపుతూ వీటిని జాతీయం చేయటం దేశ సౌభాగ్యమని అన్నారు. ఇలా జాతీయం చేయడంవల్లను స్వలాభాపేక్ష తగ్గి ఈ వ్యవస్థ పూర్తిగా ప్రజలకు అందుబాటులోనికి వచ్చింది. జనతా ఇన్సూరెన్సు స్కీము జనసమూహం క్షేమమునకు సంబంధించినది అని శ్రీ భాస్కరరావుగారు ప్రసంగించారు. శ్రీ చెరుకువాడ నరసింహంగారు ప్రసంగిస్తూ, జనతా ఉద్యమం వ్యాప్తి పొందటానికి సూచనలు చేశారు. గ్రామాల్లో గ్రామోద్యోగులు ఈ స్కీమును నిర్వహిస్తే, వారికి కొంత ఆర్థిక సదుపాయముల లభించడమే కాక, యీ స్కీము కట్టుదిట్టంగా నడుస్తుందని ఆయన అన్నారు.

అసిస్టెంటు బ్రాంచి మేనేజరు, శ్రీ వై. నారాయణరావు కృతజ్ఞతా సమర్పణతో సభ ముగిసింది.

వోటర్ల జాబితాల సవరణపై సూచన

కొవ్వూరు, జూన్ 21—కొవ్వూరు తాలూకా కాంగ్రెసు సంఘం ఆర్గనైజర్ శ్రీ కందికొండ భానుమూర్తిగారు ప్రభుత్వం తాలూకా కాంగ్రెస్ సంఘంఆఫీసునకు వోటర్ల లిస్టు సవరణ ప్రకటన మొదలగు వాటి గురించి పంపించిన ఉత్తరంపీద ఈ రోజున ఒక ప్రకటన చేస్తూ 1956 సంవత్సరపు కొవ్వూరు ద్విసభ్య నియోజకవర్గ వోటర్ల లిస్టు, తప్పుల తడకగా వున్నదని ఒకే కుటుంబంలో వోటర్ల పేర్లు కొన్ని వుండి మరికొన్ని లేక పోవుటజరిగింది గాన ప్రభుత్వం ప్రస్తుతం లిస్టు సవరణ చేయడానికి సంకల్పించిన విషయం గ్రామాలలోను, పట్టణాలలోను దండోరా ద్వారా తెలియపరుస్తూ ఆయా గ్రామ పంచాయతీ ఆఫీసులలో పాత లిస్టులు పెట్టి క్రొత్తగా వోటర్లుగా చేరే ఫారాలు కూడా అచ్చటనే నుంచడం అవసర మన్నారు. వోటర్ల లిస్టు కూర్పు, చేర్పుల తగ్గింపులను సరిచూచుటకు ప్రజాసేవ సంస్థలలో నున్న వారినే కాక ఈవిషయంలో ప్రభుత్వమునకు సహాయం చేయదల్చిన యువకుల సహాయం కూడా తీసుకొనవలసినదని కోరారు.

రేడియో

(జూన్ 28, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా. రి); 7-0 (తె. వా); 7-15 టి. సి హెచ్. కృష్ణమాచారి (వ); 7-45 గాంధీ సర్వ-భజనావళి; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (క్లా); సాయంత్రం: 5-30 టి. ఆదినారాయణ(క్లా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం – ముచ్చటలు; నీలాటిరేవు: పాట; బాపూ పరిచితపలుకులు: సరోజినీదేవి ప్రసంగం: వావిలి జ్ఞానాంబ; వీణావాద్యము; ఇదివిన్నారా?; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రంగులరాట్నం; 7-30 పాలఘాట్ కె. వి. నారాయణస్వామి (గా), వి. సేతురామయ్య (వ), పాలఘాట్ కె. కుంజుమణి (మృ) (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 వరద కృష్ణమ్మ-కృష్ణాపుష్కరసమయ విశేష నాటిక-రచన: 'పైడిపాటి'; 9-30 గీతావళి: ఆర్. జానకి (హైదరాబాద్ నుండి రిలే); 9-50 (రి); 10-0 టి. సి హెచ్. కృష్ణమాచారి (వ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 (స్వా. రి); మధ్యాహ్నం: 12-30 పార్వతీ రాజన్; 1-30 (రి); 1-40 (హిం.వా); 1-50 (రి); 2-10 ఎస్. రాజం; 2-40 నిలయ విద్వాంసుడు (వ): 2-50 కె. బలరామయ్య (వే); సాయంత్రం: 5-0 (రి); 5-30 మన్నార్‌గుడి ఎస్. నాగనాథ అయ్యర్ (గా); 6-15 టి. జి. లింగప్ప (వీ); 6-45 సరస్వతీ బలరామన్; 7-30 పాలఘాట్ కె. వి. నారాయణస్వామి (గా), వి. సేతురామయ్య (వ), పాలఘాట్ వి. కుంజుమణి (మృ); 9-0(స్వా.రి); 9-30(స్వా.రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15

(మిగతా 6 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

(స్వా. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-45 వివిధ సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 టి. సి హెచ్. కృష్ణమాచారి: వయొలిన్ (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 జవీద్ లతీఫ్: సితార్; 8-45 రఫ్‌లక్ష్మీబాయ్: గీత్, భజన్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 ఫ్రీసంసార్ (హిం. ఉ); 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 వీరమతి: గీత్, భజన్; 5-45 హిందూస్థానీ సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 నాదర్ ఆలీఖాన్: గజల్; 6-30 గ్రామసీమ - పశుపోషణ విషయమున శ్రోతల ఉత్తరాలకు జవాబులు; గీతావళి: ఆర్. జానకి; వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ – ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు—ప్రసంగం; గీతావళి: ఆర్. జానకి; 7-30 పాలఘాట్ కె. వి. నారాయణస్వామి (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా); 9-30 గీతావళి: ఆర్. జానకి; 9-50 నాదర్ ఆలీఖాన్: ఠుమ్రీ; 10-0 మేఘదూత్—సంగీత రూపకం; 10-30 ప్రసార సమాప్తి.

1908 నుంచి, తేడాలేని మంచి నాణ్యతగల కార్టర్‌వారి ఫ్రెంచి కాఫీ ఎల్లప్పుడూ అహ్లాదకరమైన పానీయమై యున్నది

కార్టర్ మేన్యుఫేక్చరింగ్, కొ.
82 క్లేర్ రోడ్డు, బొంబాయి 8

స్టాకిస్టులు కావలెను

తెలుగునాడు

టెక్కలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాసుగారి అధ్యక్షతను స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయ ధర్మకర్తల సమావేశం యిచ్చట జరిగింది. దేవాలయ ఆధీనంలో గల గృహాలు, అవాసాలకు విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు, 1366 ఫసలీ ఆదాయ వ్యయ పట్టిక, దేవాలయం ముందు భాగమున గల విశాల స్థలము చుట్టును తీగకంచె లేదా గోడకట్టుటకు తీర్మానములను ఆమోదించబడినవి. దేవాలయ భూములు ఇటుపై అంబ—విధానాల పద్ధతినికాక లీజు పద్ధతి నెలకొల్పుటకు నిశ్చయించబడింది. దేవాలయమునకు శ్రీ నరసింహాచారిగారికి జరిగిన రాజీ ఆమోదించబడింది. మేనేజింగ్ ట్రస్టీ శ్రీ టంకాల జగన్నాథమూర్తిగారు కృషి అభినందించబడింది.

జాడుపల్లి

చారుఫెర్కా గ్రామోద్యోగుల సంఘం జాడుపల్లిలో శ్రీ చౌదరి వేంకటేశ్వర్లు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమైంది. సర్వీసు పోస్టేజి జిరాయితీ గ్రామాలకు నాలుగు రూపాయలు చొప్పున, ఈనాం గ్రామాలకు ఒక రూపాయ చొప్పున మంజూరు చేయాలని, స్టేషనరీ కూడా సప్లయి చేయించాలని తీర్మానించబడింది. ఖమా ఖర్చుల పట్టి ఆమోదించబడింది.

రాజమహేంద్రవరం

రాజమండ్రికి బదిలీచేయబడిన మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి, ఇక్కడనుంచి బదిలీ అయిన కమిషనర్ శ్రీ జి. నరసింహస్వామి గార్ల గౌరవార్థం మున్సిపల్ ఉద్యోగులు అల్పాహారవిందు జరిపారు. ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ చింతా సూర్యనారాయణమూర్తిగారు పరిచయవాక్యాలు పలికిన పిమ్మట మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారు ఇద్దరు కమిషనర్లను అభినందిస్తూ త్వరలోనే రాజమండ్రి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ కాగలదన్న ఆశను ప్రకటించారు. శ్రీయుతులు వనం నాగేశ్వరరావు, జి. యస్. బాలాజీదాస్, చప్ప అప్పలస్వామిగార్లు (కౌన్సిలర్లు) మాట్లాడారు. నరసింహస్వామి, విశ్వనాథ రెడ్డి గార్లు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

వినయాశ్రమం, జూన్ 14—గత 12 వ తేదీన వినయాశ్రమ ధర్మకర్తలు చేసిన సభలో ఇదివరకు కార్యదర్శిగాను వుండి శ్రీ నేతి వెంకటచలపతిగారు చేసిన అపార సేవకు కృతజ్ఞత ప్రకటించారు. శ్రీ కె. వైద్యనాథన్‌గారిని నేతి చలపతిగారిస్థానే ఆశ్రమ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు, టంగుటూరి ప్రకాశంపంతులు, శీరం వెంకటసుబ్బారావు, నేతి వెంకటాచలపతి గార్ల పేరిట శ్రీ తిలక్ జాతీయ నవీన విద్యాలయములో (రాపూరు) నాలుగు బహుమతులు ఇచ్చుటకు తీర్మానించారు.

రాజమహేంద్రవరంలో నీరా కేంద్రానికి ప్రారంభోత్సవం

రాజమహేంద్రవరం, జూన్ 23—రాజమండ్రి గోదావరి స్టేషన్ సమీపంలో గల శ్రీ పెన్మెత్స భాస్కరరంగారి కొట్లలో నెలకొల్పబడిన నీరా కేంద్రానికి 19 వ తేదీని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసాని అప్పారావుగారు ప్రారంభోత్సవం చేశారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సలుమూరు పోతరాజుగారు సభకు అధ్యక్షత వహించారు.

నీరా అండ్ తాటిబెల్లం సహకార సంఘంవారు కాసాని అప్పారావుగారికి కొక సన్మాన పత్రం సమర్పిస్తూ 1952 నుంచి యిప్పటివరకూరాష్ట్రంలో 304 నీరా సొసైటీలు నెలకొన్నవనీ, శ్రీ యిందుకు అప్పారావుగారే కారకులనీ అన్నారు.

అప్పారావుగారు స్థానిక కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ యు. వి. గోపాలరావుగారి కొక సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీయుతులు కె. మార్కండేయులు యామున వెంకటస్వామి, మారిసెట్టి వెంకటరత్నంగార్లు మాట్లాడిన పిమ్మట శ్రీ యం. నరసింహారావుగారు వందన సమర్పణ గావించారు.

ఇప్పుడు భారతదేశములో తయారగుచున్న



క్రొత్త రకములైన ట్రాక్షన్ హై-మైలర్

గుడ్‌ఇయర్

ఒకటికాదు 17 రకాల సువాసనలు మిమ్ము ఉత్తేజపరచి ఆనందపరచగలవు!

ఉత్తమమైన 17 సెంట్సు నుంచి నైపుణ్యంతో తయారు చేయబడినందున పామోలివ్ టాల్కం డీలక్సు విరజిమ్మే సువాసన మిమ్ము ఆనందపరుస్తుంది ... గంటల తరబడి చల్లగా, హాయిగా వుంటుంది!



పామోలీవ్ టాల్కమ్ డీలక్స్

అమ్మకానికి సిద్ధముగా వున్నవి

జపాన్ కొత్త చాండ్లర్ రకము
ప్రింటింగ్ ట్రెడిల్
రెండు సైజులు— 8"×12"; 11"×15"
అమెరికన్ రీ బిల్టు చాండ్లర్స్
3 సైజులు— 8"×12"; 10"×15"; 12"×18"
ఇంగ్లీష్ రీబిల్ట్, ఆరబ్, గోల్డింగ్ జూబర్, క్రాపర్
ఇంకను
సిలెండర్ మెషిన్లను, పేపర్ కటింగ్ మెషిన్లు 32"
పైని ఫరం అర్డర్లమీద సప్లయి చేయగలము.
కే. ఇ. నాయకర్ అండ్ కో,
260/1, లింగిచెట్టి వీధి, మద్రాసు - 1.

గ్రామాభివృద్ధికి మూలకందంగా భూదాన గ్రామాల వ్యవస్థీకరణ

— సహకార వ్యవసాయ విధానం అమలుకు పథకాలు

న్యూఢిల్లీ, జూన్ 25— భూదానోద్యమంలో దానమివ్వబడిన గ్రామాల అభివృద్ధిని గ్రామ పునర్నిర్మాణ పథకంలో ప్రధానాంశంగా అధికారులు పరిగణించి, శ్రద్ధ వహిస్తారని భావించబడుతున్నది.

గ్రామదానోద్యమం రకరకాల సహకార వ్యవసాయ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తున్నదని కమ్యూనిటీ అభివృద్ధి అధికారులు భావిస్తున్నారు.

సహకార వ్యవసాయ విధానం వల్ల ఇతర ప్రాంతాలకు కూడ ప్రయోజనం వుండగలదని తెలుపడంకోసం దానం పొందిన గ్రామాలలో సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించడానికి కమ్యూనిటీ అభివృద్ధి అధికారులు నిర్ణయించారని తెలుస్తున్నది.

కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులు నెలకొల్పడంలో గ్రామాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఈలాటి గ్రామాలలో గ్రామ సహకార సంఘమో, పంచాయతీయో, మరొకటో నెలకొల్పబడినప్పుడు, వాటికి కమీషన్ పద్ధతిని శిస్తు వసూలు చేసే అధికారం ఇవ్వాలని, ఆ కమీషన్‌ను ఆ సలస్త ఖర్చు భరించడానికి, అభివృద్ధి కార్యక్రమానికి వినియోగించబడాలని సూచించబడింది.

ఈలాటి పెక్కు గ్రామాలున్న ప్రాంతాలలో కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకును ప్రారంభించే పక్షంలో కమ్యూనిటీ బ్లాకు స్థాయిలో దానం ఇవ్వబడిన గ్రామాల ప్రతినిధులు, సర్వోదయ కార్యకర్తలుగల ఒక సంఘం నియమించబడాలని, ఈ సంఘానికి ఈ బ్లాకు అభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో విశేషాధికారాలుండాలని గ్రామదాన కార్యక్రమంలో నిర్ణయించబడింది. ఈ గ్రామదాన బ్లాకులో ప్రభుత్వోద్యోగులు ఈ సంఘం అధీనంలోనే పని చేయాలి.

దాన మివ్వబడిన ఈ గ్రామాల బదిలీ మున్నగునవి చట్టబద్ధంగా జరిగిన తర్వాతనే ఈ గ్రామాలలో ప్రభుత్వాధికారులు పని ప్రారంభించడం అవసరమని ఇటీవల జరిగిన డెవలప్‌మెంట్ కమిషనర్ల మహాసభలో సూచించబడింది. ఈ గ్రామాలలో న్యాయశాస్త్ర రీత్యా జరగవలసిన పనులు త్వరితగతిని జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నవి.

బొంబాయి మునిసిపల్ ఉద్యోగులు

సమ్మె యత్నం విరమణ

బొంబాయి, జూన్ 24—జీతాల హెచ్చింపును, తమ యూనియన్‌కు పరిగణన కోరుతూ ఈ 15 నిముషాలలో సమ్మెను ప్రారంభించవలసి వున్నదనగా, సమ్మెను విరమించడానికి బొంబాయి మునిసిపల్ మజ్దూర్ యూనియన్ నిర్ణయించింది.

నేటి సాయంత్రం 6 గంటలకు తుది ప్రయత్నంగా యూనియన్ నాయకులకు, మునిసిపల్ అధికారులకు జరిగిన చర్చల పర్యవసానంగా సమ్మె యత్నం విరమించబడింది. తక్కువ తరగతి ఉద్యోగుల జీతాల స్కేల్స్‌ను పెంచడానికి మునిసిపల్ అధికారులు అంగీకరించారు.

ఆరు వారాల లోపున యూనియన్‌ను కార్పొరేషన్‌లో పరిగణించేటట్లు చేయగలనని కార్పొరేషన్ అధికారంలో వున్న సంయుక్త మహారాష్ట్ర సమితి పార్టీ నాయకుడు హామీ నిచ్చారు.

హైదరాబాద్, జూన్ 24—సికిందరాబాద్‌లోని ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కార్పొరేషన్ మేనేజిమెంటుకు, కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా హైదరాబాద్‌లోని లేబర్ కోర్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. తొమ్మిది మంది కార్మికులను పనిలో నుంచి తొలగించిన సందర్భంలో ఆ వివాదం ఏర్పడిందట.

బొంబాయి బడ్జెట్టు

రెవిన్యూ ఖాతాను 317 లక్షల రూపాయల లోటు

బొంబాయి, జూన్ 25—బొంబాయి రాష్ట్రానికి 1957—58 బడ్జెట్టును రెవిన్యూ ఖాతాను 317 లక్షల రూపాయల లోటుతో ఆర్థిక మంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు. ఈ లోటును భర్తీ చేయడానికి కొత్త పన్నులను ఆయన విధించలేదు.

1957—58 లో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం 109 కోట్ల 44 లక్షలు. రెవిన్యూ ఖర్చు 112 కోట్ల 61 లక్షల రూపాయలు.

ఆదాయం పన్నుశాఖ సిబ్బంది కోర్కెలు

బొంబాయిలో ప్రదర్శనాలు

(మన విలేకరి)

బొంబాయి, జూన్ 24——కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు ఆదాయం పన్ను అధికారులతో సమాలోచనలకుగాను నేటిఉదయం క్వీన్స్‌రోడ్‌లోని ఆయకార్ భవనానికి వచ్చినప్పుడు, హెచ్చు వేతనాలు, నివాసభవనాలు రెండవ వేతన నిర్ణాయక సంఘం కావాలనే నినాదాలు ఆ భవనంచుట్టు ప్రక్కల ప్రతిధ్వనించాయి.

సెంట్రల్ రెవిన్యూబోర్డు గుమాస్తాల సంఘం (ఆదాయంపన్నుల శాఖ) నేడొక పత్రికా ప్రకటన చేస్తూ, తమనుంచి మెమోరాండం స్వీకరించడానికి, తమ ప్రతినిధివర్గాన్ని కలుసుకోవడానికి కేంద్ర ఆర్థికమంత్రి నిరాకరించారని వివరించారు.

శ్రీ కృష్ణమాచారిగారు "ఆయకార్ భవన్"కి వచ్చినప్పుడు, వరండాలో నిలబడిన కొందరు గుమాస్తాలు తమ మెమోరాండం స్వీకరించాలని ఆయనను కోరగా, అందుకు ఆర్థిక మంత్రి నిరాకరించారు. ఆ తరువాత కొన్ని వందలమంది గుమాస్తాలు తమ బల్లలను వదిలిపెట్టి బయటికి వచ్చి నినాదాలు చేశారు. అంతట శ్రీ కృష్ణమాచారి బయటకు వచ్చి, చేయవలసిన పద్ధతి ... చెప్పారు. కాని నినాదాలు యింకా జరిగినందున, శ్రీ కృష్ణమాచారిగారు యితర ఆఫీసర్లతో కలిసి బయటికి వెళ్లిపోయారు. అంతలోకే ఎలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికిగాను పోలీసులు అక్కడకు వచ్చారు కూడా.

నేటి సంఘటనపై అధికార వర్గాలలో విచారించగా, గుమాస్తాల సంఘంచేసిన ప్రకటన సరైనది కాదన్నారు. మామూలు పద్ధతిలో కోర్కెలను పై వర్గాలద్వారా తనకు తెలియజేయమని ఆర్థిక మంత్రి కోరారని, ... గుమాస్తాలు నిరాకరించి, చిత్తం వచ్చినట్టు వ్యవహరించారని వివరించారు.

శ్రీ కృష్ణమాచారిగారు నేడిచ్చట ఆదాయం పన్ను ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, సంపదల పన్ను, ధనికుల వ్యయంమీద పన్ను మదింపువేసి, వసూలు చేయడంలో వున్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ బాధ్యతలను జాగ్రత్తగాను, నమ్రతతోను నిర్వహించాలని, అయితే కావాలని పన్నులు ఎగవేసేవారి పట్ల, దేశశ్రేయస్సు దృష్ట్యా, గట్టిగా వ్యవహరించవలసిన అవసరం కలదని నొక్కి వక్కాణించారట.

డాక్టర్ భరతన్ కుమరప్ప నిర్యాణం

ప్రెసిడెంట్ ప్రసాద్ సంతాప సందేశం

మధురై, జూన్ 25—డాక్టర్ భరతన్ కుమరప్ప మరణానికి సంతాపం ప్రకటిస్తూ, ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ శ్రీ జె. సి. కుమరప్పకు సందేశం పంపారు.

"డాక్టర్ భరతన్ ఆకస్మిక మరణానికి దిగ్భ్రాంతి చెందాను. మీకు, తక్కిన మీ కుటుంబం వారికి హృదయపూర్వకమైన సానుభూతి తెలుపుతున్నాను. ఆయన మరణం మీకేకాక, ఆయన పనితో సంబంధమున్న అందరికీ తీరని నష్టం, దుఃఖం కలిగిస్తున్నది" అని ఆయన తెలిపారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు, కోయంబత్తూరు రామకృష్ణమఠ్ విద్యాలయం కార్యదర్శి శ్రీ టి. ఎస్. అవినాశిలింగంచెట్టి, డాక్టర్ జె. సి. కుమరప్పకు పంపిన సంతాప సందేశంలో తాను కొన్ని వారాల క్రితం ఢిల్లీలో చూచినప్పుడు ఆయన ఆరోగ్యంగా వున్నారని అన్నారు. అన్నిటికన్న ఎక్కువగా గాంధేయ సాహిత్య ప్రచారానికి ఆయనే ఎక్కువగా బాధ్యుడని, గాంధేయ సాహిత్యాభిమానులు ఒక ఉత్తమ వ్యాఖ్యాతను కోల్పోయారని అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ డాక్టర్ భరతన్ నిర్యాణానికి చాలా విచారం ప్రకటించారు ఆయన అస్తమయంవల్ల ఒక మహా విద్వాంసుని గొప్ప సంఘ సేవకుని కోల్పోయామని అన్నారు.

భారతదేశం ఒక మహా ప్రజా సేవకు ఉత్తముని కోల్పోయింది. నేను నా ఆప్త మిత్రులలో ఒకరిని కాల్పోయాను అని పశ్చిమ బెంగాల్ ప్రజా సోషలిస్ట్‌పార్టీ నాయకుడు డాక్టర్ పి. సి. ఘోష్‌అన్నారు.

రాజాజీ సంతాపం

"డాక్టర్ భరతన్ కుమరప్ప మరణవార్త నాకు ఆశ్చర్య దుఃఖాలు కలిగించింది." అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు కుమరప్ప మరణ వార్త విన్న వెంటనే అన్నారు.

ఇక్కడున్న డాక్టర్ కుమరప్ప రక్త సంబంధులు సోదరి శ్రీమతి నరసయ్య, ఆయన అన్న కుమారుడు, హిందూ అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ జె. బి. అప్పాస్వామి మరి యిద్దరు రేపు వుదయం అంత్యక్రియలలో పాల్గొనడానికి విమానంలో ఢిల్లీ వెళ్తున్నారు.

డాక్టర్ కుమరప్ప భౌతిక దేహం ఆయన వాంఛితం ప్రకారం ఖననం చేయబడుతుంది.

IT. 3660


సూపర్ ఇండియా స్పెషల్
ఎటువంటి గతుకుల రోడ్ల మీదైనా
ధక్కాముక్కీలకు ఓర్చే టయరు
... అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

PHILIPS
ఫిలిప్స్ రేడియో

.... మీ ఇంటికి అవసరమైన వస్తువుగా గుర్తించండి.
బహు శ్రావ్యమైన ధ్వనితో విశ్వాసముతో పనిచేయును.
బి.సి.ఎ. 435 ఏ. 6 వాల్వు రు. 425/- నికరం.
వైజాగ్ రేడియో కో.,
విశాఖపట్టణము-1.

పోలెండు నుంచి యంత్రాల దిగుమతికి యోచనలు

పూర్తి ఫ్యాక్టరీలను తెచ్చుకొనడానికి వార్సాలోని ఇండియా ప్రతినిధుల చర్చలు

వార్సా, జూన్ 25—పోజ్‌నాన్‌లో జరిగిన పారిశ్రామిక ప్రదర్శనంలో పాల్గొన్న ఇండియా ప్రతినిధి వర్గంవారు, పోలెండు నుంచి కోటి డాలర్ల కిమ్మతు చేసే పూర్తి పారిశ్రామిక కర్మాగారాలను దిగుమతి చేసుకొనడానికి తమ ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలనే భావంతో స్వదేశానికి తిరిగివచ్చి వెళ్లారని పోలిష్ పత్రికలలో వచ్చిన వార్తలపై, ఇక్కడ వున్న ఇండియా అధికారులు "ఈ సమస్య యానత్తు యింకా చర్చల దశలోనే వుంది" అని మాత్రమే వ్యాఖ్యానించారు.

పోలెండులోని కొన్ని ఫ్యాక్టరీలను కొనాలనే అభిప్రాయం వున్నప్పటికీ, ఇండియా సరుకులు పోలెండులో అమ్ముడు పోవడాన్నిబట్టి ఇందుకు సంబంధించిన యోచనలు కార్యరూపం పొందగలవని ఇండియా వర్గాలు సూచిస్తున్నవి. వారింకా యిలా అంటున్నారు:—

"ఇండియా సరుకులు, అందులోని వున్ని, వస్త్రాలు, జంపఖానాలు, చేతితో తయారుచేసిన వస్తువులు, శిల్కుదుస్తులు, పాదరక్షలు, తేయాకు, మిరియాలు వంటివి దాదాపు మూడు కోట్ల రూపాయలు కిమ్మతుచేసేవానిని మేము అమ్మగలిగాము. ఇండియా సరుకులు యిలా పోలెండు మార్కెట్టుకు రానడం యిదే ప్రథమం. ఇక నుంచి ఇండియా వస్తువులుయింకా విరివిగా కొనగలరనే మేము ఆశిస్తున్నాము."

ఇండియా అమ్మిన సరుకులకు వచ్చిన సొమ్మును పోలెండులోనే మరికొన్ని వస్తువులు కొనడం ద్వారా ఇండియా ఖర్చు చేయాలని పోలెండు ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు కూడా.

బొంబాయి, జూన్ 24—వేరుసెనగ, అవిసె వత్తి, కొబ్బరి చెక్క మినహా మిగిలిన రకాల నూనె పిండి ఎగుమతికి 25,000టన్నులను కోటాగా ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. 1957 డిశంబరు వరకు లేదా ఈ కోటా పూర్తి అగు వరకు, ఏది ముందు అయితే అవరకు వీని ఎగుమతికి లయిసెన్సులు మివ్వగలనని నేడు ప్రకటించింది.

ఒరిస్సా ఆహార సమస్య

కటక్‌లో కేంద్రమంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ చర్చలు

భువనేశ్వర్, జూన్ 24—కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ నేడిచ్చట ఒరిస్సా ప్రభుత్వంతో రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

మార్చి పదిహేనవతేదీ నుంచి ఒరిస్సానుంచి తిండిగింజల ఎగుమతులపై ఆంక్షలు విధించారు. జూన్ అయిదవ తేదీనుంచి కేంద్రం ఉత్తరువు ప్రకారం ఎగుమతులను పూర్తిగా నిషేధించారు. వ్యక్తులవద్ద వున్న ధాన్యం నిల్వలను స్వాధీనం చేసుకొనే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి వున్నప్పటికి, ధరల విషయంలో నిల్వదారులతో సంప్రతించాలని ఒరిస్సా ప్రభుత్వం కోరుతున్నది. ముతక, మధ్యరకం, సన్నని బియ్యానికి వరసగా 17—4—0, 18—4—0, 19—4—0 చెల్లించాలని కూడా సూచిస్తున్నదట.

ఒరిస్సాలో సాలుకు రెండు లక్షల టన్నుల బియ్యం మిగులుగా వుండగలవని అంచనా వేస్తున్నారు. బియ్యం ఎగుమతుల నిషేధం ఫలితంగా రైల్వే కేంద్రాలలో 70 వేల టన్నుల వరకు బియ్యం నిల్వవుండి పోయినట్టు తెలుస్తున్నది.

ఈ విషయాలను గురించి చర్చలకుగాను కేంద్ర ఆహార మంత్రి శ్రీ జైన్ నేడిచ్చటికి వచ్చారు. రేపు మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లిపోతారు.

ప్రధాని జాతీయ సహాయ నిధికి 1957 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మే 31 వరకు 70,712.31 రూపాయలు వసూళ్లైనవి.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 26— రు. అ. పై.

సవరం ఉల్లిరథర	70-12-0
పెటా బంగారం	107-0-0
మూసా బంగారం	105-8-0
వెండి 100 తులాలు	185-0-0
వెండి తులం 1-కి	1-14-6

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	కొత్త రకం	168.00
	సాదా రకం	164.00

వేరుసెనగనూనె బజారు ధర:—
3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 336·00
ఆముదం 500 తిరువత్తూరు 350·00
కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రేండ్	31·00
రాజా బ్రేండ్	30·25
ఆరోస్	30·00

పంచదార
(సేల్స్‌టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)
అనకాపల్లి 2 కట్స్ 108·10

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 26— రు. అ. పై.

వెండి 100 తులాలు	181-11-0
పెట్లా బంగారం	105-10-0
సవరను	69-14-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 26— రు.న.పై.

వెండి 100 తులాలు	178·50
మైసూరు బంగారం రెడీ	170·37
సవరను	70·00

న్యూయార్కు ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్కు, జూన్ 25—

నేటి ఓపెనింగ్	35·03
నేటి క్లోజింగ్	34·99

1957 జూన్ 27, గురువారం
హేమలంబనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ అమావాస్య
అమావాస్య రా॥ 2–23 గంటలవరకు
మృగశిర సా॥ 4 22 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12–8 నుంచి 1–37 గం॥ కు

ఖమ్మంసీటుకు ఎన్నిక వివాదం: విచారణకు ట్రిబ్యునల్ ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 24—ఖమ్మం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారి ఎన్నిక చెల్లనేరదని పేర్కొంటూ ... చేయబడిన ఎన్నికల పిటిషన్‌ను విచారించడానికి ఎలెక్షన్ ట్రిబ్యునల్ సభ్యుడుగా హైదరాబాద్‌లోని సిటీ సివిల్‌కోర్టు అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ కె. ఉమాపతిరావుగారిని ఎలెక్షన్ కమిషన్ నియమించింది. శ్రీ వి. కృష్ణయ్యగారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ హైదరాబాద్‌లోనే విచారణ జరుపబడుతుంది.



అనారోగ్యానికి అతి సులభమైన ముందు జాగ్రత్త తాతావారి నహాన్ అంటు నిరోధక సబ్బుతో స్వయం పరిశుభ్రతా రక్షణయే అని నేను నా రోగులకు చెప్పెదను.
తాతావారి
నహాన్
యాంటిసెప్టిక్ సబ్బు


"దుమ్ము, మరియు మురికి క్రిములను, వ్యాధులను చేరవేయునట్టివి. ఈ హానికర క్రిములను ధ్వంసపరుచుటకు నహాన్ మంచి అంటు నిరోధక సబ్బు అని నాకు, తెలిసినది. ప్రతి వారున్ను నహాన్ అంటు నిరోధక సబ్బుతో ఒళ్లు కడుగుకొని స్నానము చేయుట ప్రతిదిన అలవాటుగా చేసుకొనవలెను."
100% స్వదేశి · ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.
SISTAS TOM 24 TEL





అతను పారీస్ మిఠాయికోసం వెళ్లాడు
అది ఆశ్చర్యంకాదు! ప్యారీ వారి మిఠాయి ఎంతో కమ్మగా, ఎంతో స్వచ్ఛంగా వుంటుంది కనుక దానిమీదికి మనస్సు పోకుండా నిగ్రహించుకోలేము.... నేడే ప్యారీ మిఠాయి ఇంటికి తీసుకువెళ్లండి. మీ కుటుంబీకులందరికీ పండుగగా వుంటుంది.
ఉత్పత్తిదారులు: పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 151
8 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
28-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800965

స్వయంకృషితో పాఠశాల

న్యూఢిల్లీ, జూన్ 26— రత్నగిరి జాతీయ విస్తరణ కేంద్రానికి 12 మైళ్ల దూరంలో గల టాండా అనే గ్రామంలోని పాఠశాల నిమిత్తం స్థానిక ప్రజలందరు చేరి కేవలం స్వయంకృషితో ఒక భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వం నుంచి కాని, ఇతరుల వద్ద నుంచి కాని విరాళాలు తీసికోలేదు. గ్రామస్థులే యిందు నిమిత్తం 3000 రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ నిర్మాణం నిమిత్తం గ్రామంలోని 150 కుటుంబాలవారు ఒక్కొక్క మనిషి చొప్పున పనికి పంపారు. రెండు నెలలో యిది పూర్తి అయింది.

1959-60 నాటికి కృష్ణా డెల్టా ప్రాంతానికి నాగార్జునసాగర్ నీరు

దాదాపు ఒక లక్ష ఎకరాలకు సప్లయి కాగలదని యూనియన్ ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ హాథీ సూచన

ప్రాజెక్టు పూర్తి అయేవరకు వేచి వుండకుండా అంచెలవారీగా నీటి వినియోగానికి పథకం

(మన కార్యాలయంనుంచి) హైదరాబాద్, జూన్ 26—

కృష్ణా డెల్టాలో అదనంగా ఒక లక్ష ఎకరాలను సాగు చేయడానికి కావలసినంత నీటిని 1959-60 నాటికే నాగార్జునసాగర్ ఆనకట్ట వద్ద నిల్వ గట్టడానికి వీలు కాగలదని యూనియన్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నేటి సాయంకాలం ఇక్కడ చెప్పారు.

ఆనకట్ట నిర్మాణం పూర్తి కాకముందే ఎంతవరకు వీలుంటే అంతవరకు ప్రయోజనం పొందడానికి దేశంలో అధికాహారోత్పత్తి సాధన దృష్ట్యా అత్యంత ప్రాధాన్యం వుండగలదని పేర్కొనబడింది.

ఆనకట్ట నిర్మాణం, దానికి కుడివైపున, ఎడమ వైపున రెండు కాల్వలను త్రవ్వడం అనుకున్న ప్రకారం 1963—64 నాటికి పూర్తి కాగలవని ఆయన ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు చేయబడిన కేటాయింపులు దానిని అనుకున్న ప్రకారం పూర్తి చేయడానికి కావలసిన అవసరాలకు అనుగుణంగా వున్నావా? అని ప్రశ్నించగా శ్రీ హాథీ సమాధానమిస్తూ, హెచ్చు కేటాయింపులు జరపడంలో ప్రస్తుతం వున్న చిక్కులు కేవలం తాత్కాలికమైనవేనని, ఇప్పటి పరిస్థితి క్రమేణా సడలి ఆశిస్తున్నానని చెప్పారు.

1957—58వ సంవత్సరానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు కోరిన ఆర్థిక మొత్తం మంజూరు చేయబడగలదా? అని ప్రశ్నించగా, అదనంగా ఒకటి, రెండు కోట్ల రూపాయల సొమ్మును మంజూరు చేయడానికి వీలు చిక్కు వుండబోదని శ్రీ హాథీ బదులు చెప్పారు.

1957—58వ సంవత్సరం ఖర్చుల క్రింద ఈ ప్రాజెక్టుకు ఇదివరకు 5 కోట్ల రూపాయల సొమ్ము కేటాయింపబడింది. ఈ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు వారు అదనంగా 2.5 కోట్ల రూపాయలను కేటాయించాలని కోరారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన యంత్రాలు సప్లయి కాకపోవడంవల్ల పనులు కుంటుపడిపోవా అనే ప్రశ్నకు శ్రీ హాథీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రకటించడానికి నిరాకరించారు. ఈ విషయం సెంట్రల్ డైరెక్టరేట్ వారు (అదనపు యంత్రాల సప్లయి శాఖ) ప్రాజెక్టుకు అవసరమైన యంత్రాలను సప్లయిచేయడంపై ఆధారపడి వుండగలదని ఆయన పేర్కొన్నారు.

హీరాకుడ్ ప్రాజెక్టునుంచి అదనపు యంత్రాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సప్లయి చేయబడడం సంతోషకరమైన విషయమని, ఈ అదనపు యంత్రాల విలువ ఇప్పటి మార్కెట్ రేట్ల ప్రకారం ఇంచుమించు 70 లక్షల రూపాయలవరకు వుండగలదని అంచనా వేయబడిందని శ్రీ హాథీ తెలిపారు.

శ్రీ హాథీ నాగార్జున సాగర్ ప్రాజెక్టును సందర్శించిన తర్వాత నేటి సాయంకాలం ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభింపబడిన తర్వాత ఈ పది నెలల కాలంలోను చాలా అభివృద్ధి సాధించబడిందని ఆయన పేర్కొన్నారు.

ప్రాథమిక కార్యక్రమాలు అన్నీ పూర్తి అయినవని, ఆనకట్ట స్థలానికి దిగువన కృష్ణానదిపై రోడ్డు వంతెన నిర్మాణం మూడు వారాల లోపుగానే పూర్తి అయి, మనుష్యుల రాకపోకలు ప్రారంభం కాగలవని, ప్రాజెక్టుకు సంబంధించిన వ్యవస్థ కూడా చక్కగా రూపొందిందని శ్రీ హాథీ ప్రకటించారు.

ప్రాజెక్టు ప్రాంతంలో కార్మికులకు వైద్య సహాయాన్ని, ఇతర సౌకర్యాలను కల్పించడానికి, శానిటరీ ఏర్పాట్లకు ప్రాజెక్టు అధికారులు ఇతోధిక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

ఆనకట్ట రాతి కట్టడం ప్రారంభించినప్పుడు తాపీ పనివారు చాలా మంది నియమింపబడగలరని ఆయన తెలిపారు.

ఎడమ కాల్వ త్రవ్వకం

హైదరాబాద్ వైపున ఎడమ కాల్వ త్రవ్వకం పనిలో భారత్ సేవక్ సమాజ్ వారు నిర్వహిస్తున్న దాని విషయంలో సాధించబడిన అభివృద్ధి గురించి ప్రశ్నించగా, భారత్ సేవక్ సమాజ్ వారు ఇతర చోట్ల నిర్వహించిన పనులతో పోల్చి చూస్తే, ఇక్కడ జరిపిన పని సంతృప్తికరంగా లేదని శ్రీ హాథీ తెలిపారు.

భారత్ సేవక్ సమాజ్ వారు కోసీ ప్రాజెక్టు పనులకు దాదాపు 40,000 మంది కార్మికులను సమీకరించగలిగినారని, స్థానిక ప్రజలు జాతి నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనేటట్లు ఉత్సాహపరచడమే ఈ విధమైన పనులను నిర్వహించడానికి భారత్ సేవక్ సమాజ్ వారు ఉద్యమించడంలో లక్ష్యమని, భారత్ సేవక్ సమాజ్ వారు కుడికాల్వ త్రవ్వకం పనిలో కొంత భాగాన్ని కూడా నిర్వహించడానికి ఉద్యమించగలరని, కోసీ ప్రాజెక్టు వద్ద భారత్ సేవక్ సమాజ్ కార్యక్రమాలను నిర్వహించిన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద కూడా భారత్ సేవక్ సమాజ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో తోడ్పడగలరని శ్రీ హాథీ తెలియజేశారు. వంట కాల్వలు త్రవ్వేటప్పుడు స్థానిక ప్రజలు వుత్సాహంతో సహకరించగలరనే ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద సాంకేతిక సిబ్బంది కొరత లేక పోవడంపట్ల శ్రీ హాథీ సంతృప్తి ప్రకటించారు.

పి. టి. ఐ. విలేకరి ఇలా వ్రాస్తున్నారు:—

యూనియన్ ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నేడిక్కడ మాట్లాడుతూ అనుకున్న దానికంటె రెండేళ్ళ ముందుగా, 1959—1960 నాటికే సాగు నిమిత్తం నాగార్జున సాగర్ ఆనకట్ట నుంచి నీరు వదలడానికి కార్యక్రమం వుద్దేశింపబడుతున్నదని తెలిపారు.

ఆదిలో అనుకున్న ప్రకారం ఈ ప్రాజెక్టు వల్ల 1963 నాటికి గాని, ఫలితాలు లభించవనీ, కాని, దేశంలో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆహారధాన్యాల అధికోత్పత్తిని సాధించే నిమిత్తం ప్రాజెక్టు సాంతం పూర్తి అయేవరకు వేచివుండకుండా అంచెలవారీగా సాగుబడి నిమిత్తం నీరు వదలడానికి ప్రతిపాదన చేయబడిందని, ఈ ప్రతిపాదన ప్రకారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద కృష్ణా జిల్లాలో అదనంగా ఒక లక్ష ఎకరాల భూమి 1959—60 నాటికి సాగులోకి తీసుకొని రాబడగలదని శ్రీ హాథీ ఇక్కడ పత్రికా విలేకరులతో తెలిపారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టును అనుకున్న ప్రకారం పూర్తి చేయడానికి కావలసిన సొమ్మును కేటాయించడం సాధ్యం కాగలదని ఆశిస్తున్నానని, ఈ కొన్ని సంవత్సరాలలో హీరాకుడ్, దామోదర్, భాక్రా ప్రాజెక్టులు పూర్తి కాగలవని, కాబట్టి, నిర్మాణంలో వున్న ఇతర ప్రాజెక్టులకు హెచ్చుగా సొమ్మును కేటాయించడం జరగవచ్చునని, ఒక ప్రాజెక్టు నుంచి మరొక దానికి అదనపు యంత్రాలను మళ్ళించడానికి ఇండియా ప్రభుత్వం ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసిందని, హీరాకుడ్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఇదివరకే 37 లక్షల రూపాయల విలువగల యంత్రాలు తరలించబడినవని, ... 70 లక్షల రూపాయల ... ఏర్పాటు ఫలితంగా ... కలిగి వచ్చిందని శ్రీ హాథీ వివరించారు.

ఒకరూపాయి కొత్త కరెన్సీనోట్లు

స్వల్పమైన ఒక మార్పు

న్యూఢిల్లీ, జూన్ 26—ఇండియా ప్రభుత్వం ఒకరూపాయి కరెన్సీనోట్లు "ప్రిన్సిపల్ సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్" అనే మాటలతో వున్నది. కొత్త నోట్లు త్వరలోనే చెలామణిలో పెట్టగలరని నేడు కేంద్ర ఆర్థిక శాఖవారు ప్రకటించారు. స్వల్పమైన ఈ మార్పు మినహా, కొత్త నోట్లు యిప్పుడున్న ఒకరూపాయి నోట్లు డిజైనులోనే వుంటాయి.

ఘనా ప్రధానితో నెహ్రూ మంతనాలు

లండన్, జూన్ 26—భారత ప్రధాని నెహ్రూ, కొత్తగా స్వతంత్రమైన కామన్‌వెల్త్ రాజ్యమైన ఘనా ప్రధాని డాక్టర్ క్వామే క్రూమా కలిసి నేటి ఉదయం యిక్కడ ఫలహారాలు తీసికొన్నారు.

ఈ ఉభయ నాయకులు కలుసుకోడం యిదే తొలిసారి.

బ్రిటన్‌లోని ఇండియన్ హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌కు అతిథులుగా ఆమె బసలో వీరి అల్పాహారం తీసికొని, కొంతసేపు సంభాషణలు జరిపారు.

ఈ సమావేశం కోసం ఘనా ప్రధాని కౌతుకంతో నిరీక్షిస్తున్నట్టు డాక్టర్ క్రూమాకు సన్నిహితమైన వర్గాలవారు తెలిపారు.

ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ కూడా ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ మీనన్ డాక్టర్ క్రూమా యిదివరకే కలిసికొన్నారు.

పండిట్ నెహ్రూతో జరిగిన ఈ తొలి సమావేశం డాక్టర్ క్రూమాకు చాలా ఆనందం కలిగించిందని, వారు అనేక విషయాలను గురించి మాట్లాడుకొన్నారని ఘనా వర్గాలవారు తెలిపారు.

వచ్చే ఒకటి రెండు వారాలలోను ప్రధాని నెహ్రూ సాహచర్యం కోసం ఘనా ప్రధాని నిరీక్షిస్తున్నాడని కూడా వీరు తెలిపారు.

ప్రధాని నెహ్రూ అనంతరం నెంబరు 10 డౌనింగ్ స్ట్రీట్‌కు వెళ్లి, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌ను కలిసికొన్నారు. శ్రీ మాక్మిలన్ ప్రధాని పదవి స్వీకరించిన తర్వాత వీరుభయులు కలిసికోడం యిదే మొదలు.

నేటి సాయంత్రం ఎలిజబెత్ రాణి బకింగ్‌హామ్ ప్రాసాదంలో పండిట్ నెహ్రూకు స్వాగతమిస్తుంది. నేటిరాత్రి ఎలిజబెత్ రాణి యిచ్చే విందుకు తక్కిన కామన్‌వెల్త్ ప్రధానులతోపాటు పండిట్ నెహ్రూ కూడా హాజరౌతారు.

భారత్ స్కౌట్స్ నేషనల్ కమిషనర్ డాక్టర్ హెచ్. యన్. కుంజ్రూ ... బుధవారం నాడు మాట్లాడుతూ ప్రతి ఏటా వెయ్యిమంది స్కౌట్స్‌కు జాతీయ కేంద్రంలో శిక్షణ ఇవ్వబడగలదన్నారు.

భారత ప్రధాని యిటీవల డెన్మార్కులో పర్యటించినప్పుడు ఒక చిన్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ ఆయన అతిథుల పుస్తకంలో సంతకం చేస్తున్న దృశ్యం

లండన్ చర్చలలో ఆయుధ విసర్జన సమస్యకు ప్రాధాన్యం

—తొలినాటి చర్చల వివరాలు

లండన్, జూన్ 26—

కామన్‌వెల్త్ ప్రధానులు నేడు సమావేశం కాగానే ఆయుధ విసర్జన సమస్యపై ప్రస్తుతం పాశ్చాత్య రాజ్యాలకు, సోవియట్ యూనియన్‌కు మధ్య జరుగుతున్న సంప్రతింపులను గురించి చర్చ ప్రారంభించారు.

నేటి ఉదయం జరిగిన తొలి సమావేశంలో ప్రారంభోపన్యాసాలు జరగడం, ఎజెండా ఆమోదించబడడం పూర్తవగానే జరగవలసి వున్నది. కాని ఆయుధ విసర్జనపై జరుగుతున్న సంప్రతింపులు అతి ముఖ్యమైనవని భావించబడినందువల్ల శ్రీ సెల్విన్ లాయిడ్ ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న ఐక్యరాజ్యసమితి ఉపసంఘ సమావేశాలలోని చర్చల పోకడ గురించి కామన్‌వెల్త్ ప్రధానులకు తెలియజేశారు.

అంతట ఈ సంప్రతింపులకు సంబంధించిన కొన్ని అంశాలను గురించి వివరణ కోరుతూ పెక్కుమంది కామన్‌వెల్త్ ప్రధానులు శ్రీ లాయిడ్‌ను కొన్ని ప్రశ్నలు అడిగారని తెలుస్తున్నది.

కొంతవరకు ఆయుధ విసర్జన జరగడానికి వీలుగా ఒడంబడిక కుదరవచ్చునని కామన్‌వెల్త్ ప్రధానులు నిగ్రహంతో కూడిన ఆశాభావాన్ని వ్యక్తపరచారట.

క్లిష్టమైన ఈ ఆయుధ విసర్జన సమస్యను గురించి వచ్చే సోమవారంనాడు ప్రధానమంత్రులు సావకాశంగా చర్చించగలరు.

సోవియట్ విధానాలు

కొంతసేపటి ప్రధానుల సమావేశం జరిగిన తర్వాత సోవియట్ యూనియన్ విధానాలలో కలిగిన పరిణామాలను గురించి శ్రీ లాయిడ్ అంతట చర్చ ప్రారంభించారు. ఈ చర్చ సాయంత్రం పూట సమావేశంలో కూడా కొనసాగించబడింది.

నేటి సమావేశానికి ప్రధానులు వస్తుండగా దాదాపు 200 మందికి పైగా డౌనింగ్ స్ట్రీట్‌లో గుమిగూడారు. వీరిలో చాలామంది భారతీయులు, పాకిస్తానీలు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఘానా దేశీయులు.

ఇది దేశాల పతాకాలు—కెనడా, పాకిస్తాన్, సింహళం, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, దక్షిణాఫ్రికా, ఘానా, రొడీషియా, న్యాసాలెండ్‌ల ఫెడరేషన్‌ల పతాకాలు—ప్రత్యేకంగా నెలకొల్పబడిన ధ్వజస్తంభాలపైనుంచి ఎగురుతున్నాయి.

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానులు ... 200 ... 90 ... పండిట్ నెహ్రూ మందహాసంతో కారునుంచి దిగగానే జనం ముందుకు తోసుకొని వచ్చి, హర్షధ్వానాలు చేశారు.

20 నిముషాల తర్వాత పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ వచ్చాడు. ఆయనవెమ్మట సింహళం న్యాయశాఖా మంత్రి సేనానాయకె, న్యూజిలెండ్ విదేశాంగశాఖా మంత్రి శ్రీ థామస్ మెక్డొనాల్డ్, దక్షిణాఫ్రికా విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ ఎరిక్ లౌ లు వచ్చారు.

ఈ మూడుదేశాల ప్రధాన మంత్రులు ఈ సమావేశానికి హాజరుకాలేక పోయినందువల్ల వారికి మారుగా వీరు వచ్చారు.

ఘానా ప్రధాని డాక్టర్ క్వామే క్రూమా తన ...

(మిగతా 2 వ పేజీలో)

"కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో ఇండో-పాక్ వివాదాల ప్రసక్తి తగదు"

—పాక్ ప్రతినిధివర్గానికి స్పష్టీకరణ

లండన్, జూన్ 26—

ఇండో-పాకిస్తాన్ వివాదాలను వేటిని గురించీ కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో ప్రస్తావించరాదని పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి తెలియజెయ్యబడిందట.

అందరు ఏకగ్రీవంగా ఆమోదిస్తే తప్ప ఏ సమస్యను గురించీ కామన్‌వెల్త్ ప్రధానుల సభలో ప్రస్తావించరాదని యింతకాలం అనుసరిస్తూవస్తున్న సంప్రదాయాన్ని గురించి పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి తెలియజెయ్యబడింది.

ఇండో-పాక్ వివాదాలను గురించి ఈ సమావేశంలో చర్చించడానికి ఇండియా సుతరామూ అంగీకరించడం లేదు కనక, వేటిని గురించి యిక్కడ పాకిస్తాన్ ప్రతినిధివర్గం ప్రస్తావించ దలచుకొంటే, ముందుగా పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ ప్రధాని నెహ్రూతో ఆ విషయమై అనుమతిని పొంది వుండవలసి వుంటుందనికూడా తెలియజెయ్యబడిందట.

ఈ సరిలో కాల్వల నీటి వివాదం గురించి ప్రస్తావించాలని పాకిస్తాన్ పట్టుదలతో వున్నట్టు తెలుస్తున్నది. కామన్‌వెల్త్‌లో సభ్యత్వమున్న ఒక దేశం మరొక దేశంపై అంతర్జాతీయ న్యాయస్థానానికి ఫిర్యాదు చెయ్యగోరితే ముందు ఆ ఉభయదేశాలు అందుకు సమ్మతించవలసి వుంటుంది కనుక, ఆ అభ్యంతరం తొలగించుకోడానికే పాకిస్తాన్ ఈ విధంగా పట్టుదల చూపుతున్నట్లు భావించబడుతున్నది. ప్రస్తుతం ప్రపంచ బ్యాంకి పరిశీలనలోవున్న కాల్వల నీటి వివాదం గురించి అంతర్జాతీయ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసే విషయమై పాకిస్తాన్ వర్గాలవారు తర్కించుకొంటున్నారు. సింధు జలాల పంపకంపై ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను తిరస్కరించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించడంతో తిరిగి ఈ సమస్యకు ప్రతిష్టంభన యేర్పడిందని యిక్కడ భావించబడుతున్నది.

ఇండో-పాక్ వివాదాలను గురించి కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో ప్రస్తావించడానికి కిందటిసారి కూడా పాకిస్తాన్ యిలాగే తెరవెనక ప్రయత్నాలు చేసిందని పరిశీలకులు చెబుతున్నారు. అప్పుడు పాకిస్తాన్ ప్రధానిగావున్న చౌధురి మహమ్మద్ ఆలీ మొదట కాశ్మీర్ వివాదంపై కామన్‌వెల్త్ ప్రధానుల మధ్య మధ్యవర్తిత్వంకోసం ప్రయత్నించాడు. అది విఫలం కాగా రౌండ్ టేబుల్ చర్చలు జరగాలని సూచించాడు. అదీ జరగలేదు. చివరకు ప్రధాని నెహ్రూతో ప్రయివేటు సమావేశం కావాలనికోరి, ఆయనతో మాట్లాడాడు. అలాగే శ్రీ సుహ్రావర్దీ కూడా ఇక్కడ వుండగా ఇండో-పాక్ వివాదాలను గురించి చర్చించే నిమిత్తం పండిట్ నెహ్రూతో సమావేశాన్ని ఆపేక్షిస్తారో, లేదో తెలియదు. అందులో శ్రీ సుహ్రావర్దీ త్వరలోనే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను కలిసికోనున్నాడు కూడా.

అయితే మంగళవారంనాడు శ్రీ సుహ్రావర్దీ యిక్కడకు వచ్చినప్పుడు "కాశ్మీర్‌పై పండిట్ నెహ్రూతో ప్రయివేటు సంభాషణలు జరపడం మీ అభిమతమా?" అన్న ప్రశ్నకు ఆయన యిలా సమాధానమిచ్చాడు:—

"నాతో ప్రయివేటు సంభాషణలు జరపడం ఆయనకు ఇష్టమో, కాదో నాకు తెలియదు. ఇది చాలా సున్నితమైన విషయం. ఇటువంటి ప్రయివేటు సంభాషణలవల్ల సమస్యా పరిష్కారం కుదురుతుందో, లేదో కూడా నేను చెప్పజాలను."

బ్రిటిష్ రాణితో నెహ్రూ సమావేశం

లండన్ జూన్ 26—ప్రధాని నెహ్రూ నేడు బ్రిటిష్ రాణిని బకింగ్‌హామ్ రాజప్రాసాదంలో సందర్శించారు.

అంతకు ముందు ఆయన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరైనారు.

జపాను నుంచి యంత్రాల దిగుమతి

వాయిదాలపై చెల్లింపు పద్ధతిని

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 26—జపాను ఎగుమతి-దిగుమతుల బ్యాంకి అధ్యక్షుడు హెచ్. కావో ఈ నెలాఖరులో ఇండియా నుంచి వెళ్లిన తరువాత టోకియోలోని జపాను పారిశ్రామిక వేత్తలతో వాయిదాలపై చెల్లింపు పద్ధతిని స్టీల్, ఎలెక్ట్రిక్, టెక్స్టైల్ మెషినరీని ఇండియాకు ఎగుమతి చేయడానికి గల అవకాశాలను గురించి సమాలోచనలు కొనసాగించారు.

ఇండియా రైల్వేల అభివృద్ధి ప్రణాళికకు ప్రపంచ బ్యాంకి నుంచి అప్పు పొందడానికిగాను ప్రస్తుతం వాషింగ్టన్‌లో సమాలోచనలు జరుపుతున్న ఆర్థికశాఖ జాయింటు కార్యదర్శి శ్రీ బి. కె. నెహ్రూ త్వరలోనే జపాన్ వచ్చి మిస్టర్ కావోతో చర్చలు జరపగలడని తెలుస్తున్నది.

నాసిక్‌లోగల ఇండియా సెక్యూరిటీ ప్రెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ఇళ్లను 30 వంకు బుధవారంనాడు 300 మంది పోలీసులు సోదా చేశారు. గత సంవత్సరం ఈ ప్రెస్ నుంచి గల్లంతు అయిన కరెన్సీనోట్లు తర్వాత ఢిల్లీలో మారకానికి వచ్చిన సందర్భంలోనే ఈ దాడులు జరిగినవి.

రష్యా విధానాల సడలింపు

దానిని ప్రోత్సహించాలని ప్రధానుల అభిప్రాయం

లండన్, జూన్ 26—సోవియట్ విధానంలో యిటీవల కలిగిన మార్పులను గురించి కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం చర్చిస్తూ, సోవియట్ విధానం వెనకటికంటె సరళితేతి మార్పును ప్రోత్సహించాలని సూచించినట్టు సమావేశం వర్గాలవారు తెలిపారు.

మాస్కో విధానాలలో యిటీవల కలిగిన మార్పులు లక్ష్యాలకు సంబంధించినవి కావని, అవి ఎత్తుగడలో మాత్రమే మార్పులని, పాశ్చాత్య రాజ్యాలవారు చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని పెక్కుమంది ప్రధానులు అభిప్రాయపడినారట.

న్యూజిలెండ్, దక్షిణాఫ్రికా, రొడీషియా, న్యాసాలెండ్ తప్ప తక్కిన ప్రతినిధి వర్గాలన్నీ రష్యాతో సంబంధ బాంధవ్యాలను గురించి తమ అభిప్రాయాలను ప్రకటించినవట. ఇవి చాలా వరకు హంగరీ విప్లవాన్ని రష్యా అణచి వెయ్యడాన్ని ఖండించినాయి.

స్వేచ్ఛాయుతమైన ఎన్నికల ద్వారా జర్మనీ ఏకీకరణకు సోవియట్ రష్యా నిరాకరణ తెలిపిన దానినిబట్టి అంతిమ లక్ష్యాల విషయంలో రష్యా వైఖరి మారలేదని తెలుస్తున్నదని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ మెంజిస్ పేర్కొన్నాడట.

ఆఫ్రికా సమస్యలు

ఆఫ్రికాకు సంబంధించినంతవరకు ప్రజలలో అసంతృప్తి తొలగించడమే అసలు సమస్యఅని, లేకపోతే అక్కడి ప్రజలు తమ జాతీయ ప్రయోజనాల నిమిత్తం కమ్యూనిజం వైపుకు తిరిగే అవకాశమున్నదని డాక్టర్ క్రూమా తెలియజేశాడు.

సోవియట్ యూనియన్‌తో సంబంధ బాంధవ్యాలను గురించి చర్చ రేపటి సమావేశంలోకూడా కొనసాగింపబడుతుంది. నేడు మాట్లాడని నాయకులు రేపు తమ అభిప్రాయాలను ప్రకటిస్తారు.

ప్రజలలోగల వైరుధ్యాలను సవ్యంగా పరిష్కరించాలనే విషయంపై చైనా నాయకుడు మావో సే-టుంగ్ చేసిన ప్రసంగాన్ని గురించి కామన్‌వెల్త్ ప్రధానులు శుక్రవారం నాడు చర్చించవచ్చు. ఏలనంటే ఆనాడే వారు దూరప్రాచ్య వ్యవహారాల పరిశీలన సాగిస్తారు.

ఈ ప్రసంగం మొత్తం ప్రపంచంలో ఆసక్తి రేకెత్తించింది. చైనీస్ కమ్యూనిజం ఆలోచనా ధోరణిలో ఎక్కువ సహనమున్నట్లు ఈ ప్రసంగంవల్ల వ్యక్తమైంది.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరగడమనేది ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలిసికోడానికే కాని, వెనువెంటనే కొన్ని నిర్ణయాలుచేసి వెయ్యడానికి కాదు. ఉత్తరోత్తరా వివిధ సమస్యలు తలెత్తినప్పుడు ఆయా ప్రభుత్వాలు తగు నిర్ణయాలు చెయ్యడానికి వీలుగా యిప్పటి చర్చలు దోహదమిస్తాయి.

సమావేశంలో జరిగిన చర్చలు ముందుగా తయారుచేసికొనివచ్చిన ఉపన్యాసాల ధోరణిలో సాగలేదు. ముఖ్యంగా ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలిసికోడమే యిక్కడ జరుగుతుంది. మొత్తం ప్రపంచం మూడు మండలాలుగా—పశ్చిమ ఆసియా, దూర ప్రాచ్యం, యూరప్—విభజింపబడుతుంది. ఒక్కొక్క దానిపై విడివిడిగా చర్చ జరుగుతుంది.

కామన్‌వెల్త్ ప్రధానులు రేపు జరిగే రెండు సమావేశాలలోను, ఈజిప్టుపై దాడి తర్వాత పశ్చిమ ఆసియాలో యేర్పడిన పరిస్థితిని గురించి ప్రధానంగా చర్చ జరుపుతారు.

ఓవర్సీర్స్ కోర్సు
టెక్నికల్ కాలేజీ, ఏలూరు

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు వెళ్ళినవారు ఈ కోర్సు చదువ వచ్చును. తప్పినవారు కూడా చదువవచ్చును. కాంపొజిట్ మాథమేటిక్స్ అవసరము లేదు. ఈ కోర్సు ప్యాసైన వారు మాధ్యాహ్న ఉద్యోగములు పొందవచ్చును. జీతము రు. 90/- నుంచి 230 వరకు పొందవచ్చు. యీ కాలేజీలో చదివిన వారందరు ఉద్యోగములో వున్నారు.
(No pass/No Fee.) ప్రాస్పెక్టస్‌కు 0-8-0 మనియార్డరు చేయవలయును.
కాలేజీ ప్రారంభము 1-7-57
ప్రిన్సిపాల్.





అమ్మకము

ఓల్డు స్మో బోయిల్ మోటార్ వేన్ 1938 మోడల్ బస్సు బాడీ 14 సీటర్లు నుంచి అర్ధరులో నుండి పనిచేయుచున్నది. ప్రస్తుతం మా కవసరంలేక అమ్మివేయ దలంచుచున్నాము. సుమారు ఐదువేల రూపాయల ఖరీదుండును. వలయువారీ క్రింది యడ్రసునకు వివరముల నిమిత్తం ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను. మోటారు విప్పుటకు వచ్చి చూచుకొనవచ్చును.

శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ కార్యాలయం, విడముక్కులవారి రామానుజకూటం, విజయువాడ—1.

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ వర్కుస్ డిపార్టుమెంటు

పని పేరు:—10/4 మండి 10/6 వరకు నాగార్జున కుడికాల్వ త్రవ్వుటకు పై పనికి సీలు వేసిన టెండర్లు తీసికొనుట 10—7—57 తేది సా. 4 గం. ల వరకు పొడిగించడమైనది.

టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషనులు 1—7—57 తేదీలోపల పంపవలెను.

(సం) యం. వి. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఎన్. ఎస్. ఆర్. సి. సర్కిల్.

ఇండియాకు మావో సిద్ధాంతాలు
అన్నీ అనువైనవి కావని
శ్రీ అజయఘోష్ ప్రకటన

న్యూ ఢిల్లీ, జూన్ 26—ఇండియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టు చైనా చెయిర్మన్ మావ్—సే—టుంగ్ ఈ మధ్యను కొత్తగా చెప్పిన సిద్ధాంతం "వంద పుష్పాలు వికసించనివ్వండి. వంద రకాల భావాలు ప్రభవించనివ్వండి" అనేది—చైనా సమాజానికి సంబంధించినంతవరకు సరిగ్గా నదిగానే కనిపిస్తున్నది కాని, "దానిని యంత్రవతుగా యథాతథంగా సరాసరిని ఇండియాలో అమలు జరపడానికి వీలులేదు" అని స్పష్టం చేశారు.

మావో చెప్పిన సిద్ధాంతంలో మార్క్సిజం మూల సూత్రాల మార్పును సూచించేదేమీ లేదన్నారు. అయితే అది అమూల్యమైనదని, అందులో ఏ భాగాలు ఎంతవరకు తమకు అన్వయం కాగలవో ప్రతి దేశం దానిని స్వయంగా పరిశీలించుకోవలసి వుంటుందన్నారు.

చైనా సిద్ధాంతాన్ని ఇండియాకు కూడా అన్వయింపజేయగలరేమో చెప్పమని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ ఘోష్ సమాధానం చెబుతూ "పీపుల్స్ డెమొక్రాటిక్ గవర్నమెంటు అనేది అధికారంలోకి వచ్చిన తరువాత, చైనాలో వలెనే ఇది కూడా ఇక్కడ వ్యవహరించగలదా అన్నది [illegible] వుంటే, అప్పటికి వుండే పరిస్థితులమీద ఆ విషయం ఆధారపడి వుండగలదనే సమాధానం చెప్పగలను" అన్నారు.

ఇండియా చైనాలలో ఆర్థిక స్థితిగతులు ప్రస్తుతం ఒకే విధంగా వున్నప్పటికీ, రాజకీయ పరిస్థితులు మాత్రం పూర్తిగా విభిన్నమైన తీరులో కలవని కూడా శ్రీ అజయఘోష్ అన్నారు. చైనాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన శ్రామికులు అధికారంలో వున్నారు. ఇండియాలో అలాంటిది లేదు. కనక ఇండియా కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేదు. కనక దేశంలో సోషలిజం స్థాపనకు, చైనా సామాజిక పరిస్థితులలో మావో సూచించిన ప్రకారంగా, నచ్చి జెప్పే ప్రాతిపదికపై తన పోరాటాన్ని కొనసాగించలేదన్నారు.

చివరకు కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకున్నారు. చైనా సోషలిజం వైపుకు ముందుకు సాగిపోతూ వుండగా, కేరళలో కమ్యూనిస్టులు "ప్రజాస్వామ్య సంస్కరణలు" అమలు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కరాచీ కాంగ్రెస్ మహాసభ కాలం నుంచి వాగ్దానం చేస్తున్న వాటినే తాము ఆచరణలో పెట్టగలమని కమ్యూనిస్టులు స్పష్టంగా చెబుతున్నారన్నారు. ఇలా చేయడంలో కూడా, కాంగ్రెస్‌లో చిత్తశుద్ధి కలిగినవారితో సహా అందరి సహకారాన్ని వారు కోరుతూ, సహజంగానే నచ్చజెప్పే విధానాలను, పద్ధతులను కూడా వారు అవలంబిస్తున్నారని, మావో ప్రవచనం ప్రచురించక పూర్వం నుంచి కేరళలో వున్న పరిస్థితులను బట్టి వారీ విధానాన్ని అనుసరిస్తూ వున్నారని కూడా స్పష్టం చేశారు.

కేరళ కమ్యూనిస్టులు, అక్కడొక ఏనాన్ను (కమ్యూనిస్టు తిరుగుబాటు కేంద్రాన్ని) నెలకొల్పదలుచున్నారని కొందరు భావిస్తూ వుండడాన్ని గురించి డాక్టర్ ఘోష్ ప్రస్తావిస్తూ, కేరళ కమ్యూనిస్టులు చాలా వివేకంగా వ్యవహరిస్తున్నారని ప్రధాని శ్రీ నెహ్రూ ఈ మధ్య చేసిన ప్రకటన, కేరళ ప్రభుత్వంమీద అనేక రకాల ఆరోపణలు చేస్తున్నవారందరినీ ఇక నోరెత్తకుండా చేస్తున్నదన్నారు.

ఆసియా దేశాల కమ్యూనిస్టు పార్టీలకు నాయకత్వం వహించడంలో మావో, క్రుశ్చేవ్‌ల మధ్య పోటీగా వుందని విదేశ పత్రికలలో వస్తున్న వార్తలను గురించి శ్రీ అజయఘోష్ వ్యాఖ్యానిస్తూ, బయటివారెవ్వరూ ఏ దేశపు కమ్యూనిస్టు పార్టీని నడిపించరన్నారు. అదీ కాక ఆసియా దేశాలన్నింటికి సంబంధించిన వుమ్మడి సంగతులు కొన్ని కలవని, కనక చైనా గుణపాఠాలు కొన్ని యూరోపియన్ దేశాలకంటె ఆసియా దేశాలకు అందుబాటులో వుండడంలో అసహజమేమ్మీ వుండదన్నారు. కనకనే నాయకత్వం విషయంలో మావో—క్రుశ్చేవ్‌ల మధ్య పోటీ అనే సమస్యే అసలు ఏర్పడదని కూడా శ్రీ అజయఘోష్ వివరించారు.

యానాంలో శీతజ్వరం

యానాం, జూన్ 23—యానాంలో 20 వ తేదీ నాటికి సుమారు 150, మందికి పైగా శీతజ్వరంలో బాధ పడుతున్నారు. ప్రజలు ప్రభుత్వోద్యోగులు చాలా ఆందోళన చెందుతున్నారు. యానాంకు ఐదుదు మైళ్ల దూరంలో వున్న తాళ్ళరేవు, మల్లవరం, నీలపల్లి లాంటి చిన్న గ్రామాముల ప్రజలు కూడా చాలా ఆందోళన చెందుతున్నారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్. నార్ల వెంకటేశ్వరరావు
1957 జూన్ 28, శుక్రవారం

కొత్త పేచీ

లండన్‌లోని పాకిస్తానీ పత్రికా విలేకరుల గోష్ఠిలో నిన్న పాక్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ బయట పెట్టిన కొత్త పేచీవల్ల నదీజలాల పంపిణీ సందర్భంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ప్రపంచ బ్యాంకి ద్వారా ఇది వరకు జరిగిన రాజీ ప్రయత్నమంతా విఫలమైనట్టే.

సింధునది ప్రాంతంలో పడమటనున్న మూడు నదులను పాకిస్తానుకు, తూర్పు దిక్కునందున్న మూడు నదులను ఇండియాకు నిర్ణయించి, కాల్వల నిర్మాణానికై పాకిస్తానుకు ఇండియా సహేతుకమైన కొంత మొత్తం చెల్లించవలసిందిగా 1954 లో ప్రపంచ బ్యాంకి చేసిన రాజీ ప్రతిపాదనను ఇండియా వెంటనే అంగీకరించడం, పాకిస్తాన్ మాత్రం ఎప్పటి కప్పుడు ఏదొక కొత్త పేచీ లేవదీసి కప్పదాట్లు వెయ్యడం పాఠకులకు విదితమే.

కాలవల నిర్మాణానికి సుమారు 40 లేక 50 కోట్ల రూపాయలకు లోపుగా ఖర్చు కాగలదని ఇండియా అంచనా వెయ్యగా, పాకిస్తాన్ అధికారులు 170 కోట్ల రూపాయలకు అంచనాను పెంచి అంత మొత్తాన్ని ఇండియా చెల్లించవలసిందని కోరడంలోనే ఏదో ఒక విధంగా వివాదాన్ని సాగతీయాలన్న వారి దురుద్దేశం స్పష్టమైంది.

అయినప్పటికీ, నదుల విభాగం గురించి ప్రపంచ బ్యాంకి చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ మొదట అంగీకరించిన పక్షంలో కాలవల నిర్మాణపు ఖర్చుల విషయమై రాయబారాలకు కానీ, మధ్యవర్తి పరిష్కారానికి కానీ ఇండియా సిద్ధపడగలదని కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇటీవల న్యూఢిల్లీలో ప్రపంచ బ్యాంకి ప్రతినిధి శ్రీ ఇలిఫ్‌కు సూచించారు.

సూత్రప్రాయంగా నైనా ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను పాకిస్తాన్ ఆమోదించగలదన్న నమ్మకం తమకు కలదని ప్రపంచ బ్యాంకి ప్రతినిధులు శ్రీ పాటిల్‌తో చెప్పినట్లు కూడా తెలిసింది. అంతేకాదు, న్యూఢిల్లీనుంచి కరాచీకి వెళ్ళడానికి ముందు శ్రీ ఇలిఫ్ పత్రికా విలేకరుల సమక్షంలో మాట్లాడినప్పుడు కూడా సింధు నదీజలాల పంపిణీ విషయంలో తక్షణ పరిష్కారాన్ని వాంఛిస్తున్నామని ఉభయ ప్రభుత్వాలవారు పదే పదే తమకు తెలియ చేశారనీ, ఇరుకక్షలవారి అభిప్రాయాల ననుసరించి, ప్రపంచ బ్యాంకి 1954 లో చేసిన ప్రతిపాదనలు ప్రాతిపదికగా పరిష్కారానికి తోడ్పడగల కొత్త సూచనలను కొన్నిటిని తాము ఉభయులకు నివేదించామనీ వారు విశద పరిచారు.

ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను అంగీకరించే విషయమై పాకిస్తాన్ శ్రీ ఇలిఫ్‌కు ఇంతటి నమ్మకం కలిగించిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే లండన్‌నుంచి పాక్ ప్రధాని ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను నిరాకరిస్తూ ప్రకటన చెయ్యడం ఇండియాకే కాదు, ప్రపంచ బ్యాంకి ప్రతినిధులకేకాదు, సమస్త విజ్ఞ ప్రపంచానికి విస్మయ కారణం కాక తప్పదు.

పడమటి నదుల మాత్రమే కాక, తూర్పునవున్న మూడు నదుల నీరు కూడా ఇండియా తమకే సమర్పించు కోవాలని పాక్ ప్రధాని ప్రకటించడంచేత ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనల మూలసూత్రానికే విచ్ఛేదం జరిగింది. 1954 లో ప్రపంచ బ్యాంకి ప్రతిపాదన వెలువడి మూడు సంవత్సరాలు గడచిన తరువాత ఓంప్రథమంగా నిన్నటిదినం పాక్ ప్రధాని ఇట్టి నైఖరిని వెల్లడించడంలో నదీజలాల పరిష్కారం విషయమై ఇంతవరకు పాకిస్తాన్ ఆడినదంతా నాటకమే ననీ, వివాదం పరిష్కారం కాకుండా కాలహరణం చెయ్యడమే దాని ఉద్దేశ్యమనీ తేలుతున్నది.

కాల్వల నిర్మాణం ఖర్చు విషయంలో ఇండియా చెల్లించవలసిన మొత్తం పరిష్కారమైన పిమ్మటనే ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలను తాను అంగీకరించడం జరగగలదని ఇంతవరకు పాకిస్తాన్ చేసిన వాదం మృషావాదమనికూడా నేడు తెల్లమైంది. అంతేకాదు; కాల్వల నిర్మాణం ఖర్చును ఇండియా చెల్లించగలదా అని పాక్ ప్రధాని ప్రశ్నించడాన్ని బట్టి పరిష్కారం సాధ్యం కాకుండా చెయ్యడానికే పాకిస్తాన్ కావలెనని కాల్వల నిర్మాణం ఖర్చుల అంచనాను 170 కోట్ల రూపాయలకు పెంచిన దనడం సుస్పష్టం.

చెన్నపురిలో శ్రీ సంజీవరెడ్డిగారి కార్యక్రమం
మూడు రోజులపాటు అనేక సన్మాన సభలు

మద్రాసు, జూన్ 27—ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జూన్ 29 వతేదీన మద్రాసువచ్చి, జులై 3 వ తేదీ ఉదయంవరకు ఇక్కడవుంటారు.

29 వ తేదీ సాయంత్రం మద్రాసు చేరిన వెంటనే శ్రీ వై. రామకృష్ణ ప్రసాద్‌గారు హోటల్ ఓషియానిక్‌లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొంటారు.

జూన్ 30 వ తేదీ ఉదయం తెలుగు భాషా సేవక సమితివారు శ్రీ తిరుమల రామచంద్రగారు రచించిన "మన లిపి పుట్టుపూర్వోత్తరాలు" అన్న గ్రంథాన్ని శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారికి కృతి సమర్పణ సందర్భంలో ఏర్పాటు చేస్తున్న సభలో శ్రీ సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తారు. ఆ సాయంత్రం 3-30 గంటలకు శ్రీ పొట్టి శ్రీరాములు మిషన్, తెలుగు మహాజన సభలు సంయుక్తంగా జార్జిటౌన్‌లో ఏర్పాటు చేస్తున్న సన్మాన సభలో పాల్గొంటారు. ఆ సాయంత్రం 6-30 గంటలకు చెన్నపురి ఆంధ్ర మహాసభవారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సన్మానం చేస్తారు. ఆ రాత్రి 8-30 గంటలకు తెలుగు రచయితల సంఘం మైలాపూర్‌లోని వుడ్‌లాండ్స్‌లో ఏర్పాటు చేస్తున్న విందుకు శ్రీ సంజీవ రెడ్డిగారు హాజరవుతారు.

జులై ఒకటవతేదీ సాయంత్రం 5-30 గంటలకు ఆంధ్రవాణిజ్య మండలివారు ఏర్పాటు చేస్తున్న సన్మానసభలో పాల్గొని సాయంత్రం 6-30 గంటలకు దక్షిణ భారత జర్నలిస్టుల ఫెడరేషన్ హాలులో ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఆవిష్కరిస్తారు.

2 వ తేదీ ఉదయం ఆయన తిరుపతి వెళ్లి, ఆ రాత్రి 9 గంటలకు మద్రాసు తిరిగివస్తారు. 3 వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు విమానంలో బయల్దేరి వెడతారు.

హైదరాబాద్, జూన్ 27—కృష్ణా జిల్లాలో విజయవాడ డివిజన్‌లోని తిరువూరు తాలూకాను నూజివీడు డివిజన్‌లో చేర్చాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ కొత్త ఏర్పాటు జులై 1 వ తేదీ నుంచి అమలులో వుండగలదు.

(3 వ పేజీ తరువాయి)

ఈ అమెరికన్ ప్రతిపాదనను కొన్ని షరతులు పెట్టి ఆమోదించినవట.

సోవియెట్ వైఖరి

మాస్కో, జూన్ 26—అగ్రరాజ్యాలు మట్టాలవారీగా తమ సాయుధ బలాలను తగ్గించు కోవాలంటూ అమెరికన్ ప్రతినిధి శ్రీ స్టాసెన్ నిన్న లండన్ ఆయుధ విసర్జన సంభాషణలలో చేసిన ప్రతిపాదన స్పష్టంగా లేదని ఆ విషయమై సభలో పాల్గొంటున్న సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ తెలియజేసినట్టు సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నేడు పేర్కొన్నది.

సాయుధ బలాల తగ్గింపుకు సంబంధించి నిన్న అమెరికా సూచించిన మట్టాలలో ఒకదాని నుంచి మరొక దానిని చేరడానికి ఏయే రాజకీయ సమస్యలు పరిష్కారం కావాలో తెల్పవలసిందిగా శ్రీ స్టాసెన్‌ను శ్రీ జోరిన్ కోరాడనీ, అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ జరగకుండా పాశ్చాత్య రాజ్యాలు లేనిపోని షరతులను విధిస్తూ సమస్యను క్లిష్టతరంగా చేస్తున్నవని ఆయన పేర్కొన్నాడనీ, అణ్వస్త్ర పరీక్షల విరమణపై బ్రిటన్, అమెరికా, రష్యాలు చేసుకోనగల ఒడంబడికకు తనిఖీలు కట్టుబడి వుండనవసరం లేదని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ మోచ్ చేసిన ప్రకటన పట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించాడనీ "టాస్" వివరించింది.



"ఇండియాకు మావో సిద్ధాంతాలు అన్నీ అనువైనవి కావు"—శ్రీ అజయఘోష్ ప్రకటన

"దక్షిణ భారతానికే వీరవరుడైన నాయకుడు"
ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారికి మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ జోహార్లు

మద్రాసు, జూన్ 27—వీరవరుడైన దక్షిణ భారత నాయకుడుగా శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారికి మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ నేడు, జోహారు అర్పించి, ఆయన మృతికి సంతాప సూచకంగా ఇతర కార్యక్రమాన్ని చర్చించకుండానే నేటికి సమావేశం వాయిదా వేయబడింది.

1946—47 సంవత్సరంలో మద్రాసు ముఖ్యమంత్రిగా పని చేసిన శ్రీ ప్రకాశంగారి మృతికి అసెంబ్లీ సంతాపం ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఒక తీర్మానాన్ని చేసింది.

ఈ తీర్మానాన్ని అసెంబ్లీ సభా నాయకుడు మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ప్రతిపాదిస్తూ, భారత రాజకీయ రంగంలో శ్రీ ప్రకాశంగారు అత్యంత ప్రముఖులని, ఆది నుంచి ఆయనాజీవితం విశిష్టమైనదేగాక [illegible] మైనదని అన్నారు.

19 వ సంవత్సరంలోనే సిం. బి. డిగ్రీ పొందిన శ్రీ ప్రకాశంగారు, న్యాయవాద వృత్తిని స్వీకరించడానికి తగిన వయస్సు ఇంకా రానందున కొంతకాలం వేచివుండవలసి వచ్చిందని, ఇంగ్లండు వెళ్లి బారిస్టర్ పరీక్షలో వుత్తీర్ణులై రావడానికి ముందు కొంతకాలం ఆయన రాజమండ్రిలో న్యాయవాద వృత్తి నిర్వహించినారని, ఇంగ్లండు నుంచి తిరిగి వచ్చిన తరువాత మద్రాసులోనే స్థిరపడిపోయి, మద్రాసులోని న్యాయవాదులలో అగ్రగణ్యులై వెలుగొందినారని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు. న్యాయవాదిగా ఆయన ప్రతిభా విశేషాలు ఇప్పటికీ ఆ వృత్తిని ప్రారంభిస్తున్నవారు ఆదర్శంగా గైకొంటున్నారని, వాదించేటప్పుడు ఆయన ప్రదర్శించిన ధైర్యం, కేసును డొంకతిరుగుళ్లు లేకుండా సరాసరి ఆయన వాదించిన తీరు, న్యాయాన్ని వాదించి చూపడంలో ఆయన ప్రదర్శించిన పట్టుదల ఇప్పటికీ కొత్తవారికి ఎంతగానో మార్గదర్శకములుగా పరిగణించబడుతున్నవన్నారు.

ఎంతటి త్యాగమైనా వ్యక్తిని మించినది కాదనే తత్వం ఆయనదని, న్యాయవాదిగా ఆర్జిస్తున్న లెక్కలేని సంపాదనను ఆయన తృటిలో విసర్జించి, మహాత్ముని నాయకత్వం కింద దేశ సేవకు సన్నద్ధం కావడం మహా త్యాగమని, అలాంటి నిర్ణయాన్ని సర్వసాధారణంగా అందరూ చేయలేరని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

న్యాయవాది వృత్తిని విడనాడి, దేశ సేవకు జీవితాన్ని అంకితం చేసి, మరణించేవరకు దేశ సేవలోనే గడిపినారని, స్వాతంత్ర్య సమరంలో సర్వదా అగ్రగామిగా వుండి, ఇతరులకు మార్గదర్శిగా నిలిచినారని అన్నారు.

మద్రాసు నగరంలో సైమన్ కమిషన్ బహిష్కరణోద్యమం సందర్భంలో శ్రీ ప్రకాశంగారు ప్రదర్శించిన ధైర్య సాహసాలు అప్పుడు విద్యార్థిగా వున్న తమకు ఇప్పటికీ కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నట్టే వున్నవని, విశృంఖలంగా, స్వైరవిహారం చేస్తున్న ప్రభుత్వాన్ని, భయోత్పాదనలు కల్పించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వోద్యోగులను నిషేధాజ్ఞలను ధిక్కరించడం ద్వారా ఆయన నిర్జించగలిగినారని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించదలుచుకున్న సంగతి ఆయన రహస్యంగా వుంచుకోలేదని, తుపాకి గుండ్లు కాల్చవలసిందిగా కోరుతూ, ఆయన లాల్చీ తీసివేసి, గుండె చూపించి, ముందుకు నడిచినారని, శ్రీ ప్రకాశంగారి పేరు తలుచుకోగానే జ్ఞాపకానికి వచ్చే ధీరత్వానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

శ్రీ ప్రకాశంగారి పరిపాలనా సామర్థ్యాన్ని వివరిస్తూ, 1937 లో ఏర్పడిన మొదటి కాంగ్రెస్ మంత్రివర్గంలో రెవిన్యూ మంత్రిగా ఆయన చేసిన కృషి సర్వదా సంస్మరణీయం కాగలదన్నారు. అయితే 1946 లో ఆయన మద్రాసు రాష్ట్రానికి ముఖ్య మంత్రి కాజాలకపోవడం, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినాక ఆయన ముఖ్య మంత్రి కావడం ప్రజలకు అత్యంత ఆశ్చర్యం కలిగించిన విషయాలని, కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసి, అసెంబ్లీలో ఆయన కొంత మాత్రం మెజారిటీ లేనప్పుడు, ఆయన పార్టీకి నామమాత్రమైన సంఖ్యాబలం మాత్రమే వున్నప్పుడు ఆయన ముఖ్య మంత్రి కావడం ఆశ్చర్యకరమైన విషయమేనని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కూడా ఆంధ్ర ప్రజ మొత్తం ఆయనే తమకు ముఖ్య మంత్రి అయి, క్లేశదశలో వున్న తమ రాష్ట్ర పరిపాలనకు భద్రంగా సాగించాలని కోరినందునే ఆయన ముఖ్య మంత్రి అయినారని, ముఖ్య మంత్రి పదవిని వదలివేసిన తర్వాత కూడా ఒక్కటి అయినా తప్పకుండా ప్రతి అసెంబ్లీ సమావేశానికి ఆయన హాజరయ్యేవారని, అంత వార్ధక్యంలో కూడా ఆయనకు గల పట్టుదలకు అది నిదర్శనమని అన్నారు.

పోటిలేని ధైర్యసాహసాలు, కార్యదీక్ష—ఇవే ఆయన జీవితమని, ఆశయాన్ని నిర్ణయించుకున్న తర్వాత ఆయనకు ఎంతటి ప్రతిబంధకమైనా అవరోధంగా తోచేదికాదని శ్రీ సుబ్రహ్మణ్యం గారు అన్నారు.

అసెంబ్లీలో ప్రతిపాదించబడిన తీర్మానంలో శ్రీ ప్రకాశంగారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్టు సంప్రదాయానుగుణంగా పేర్కొనబడినప్పటికీ, దేశం మొత్తం ఆ కుటుంబమేనని, ఆయన మృతితో దేశం ఒక మహా నాయకుని, మహనీయ వ్యక్తిని కోల్పోయిందని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. కె. రామస్వామి మొదలియార్ తీర్మానాన్ని సమర్థిస్తూ, శ్రీ ప్రకాశంగారు బహుముఖ ప్రతిభాశాలి అని, పత్రికా రచయితగా, న్యాయవాదిగా, దేశ భక్తుడుగా, పరిపాలనాదక్షుడుగా ఆయన ఎవరేని పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోగలిగారని, భూస్వామ్య సంస్కరణలు, పంచాయతీ చట్టం ఆయన రూపొందించినవేనని అసమాన్య ధైర్య సాహసాలతో ఆయన దేశానికి చేసిన సేవలో "ఆంధ్రకేసరి" అన్న బిరుదాన్ని సార్థక్యం చేసుకున్నారని అన్నారు.

ద్రావిడ మున్నేత్ర కజగం తరపున శ్రీ కె. అన్‌బళగన్ మాట్లాడుతూ; తాను విశ్వసించిన ధర్మం కోసం ప్రాణాలకైనా తెగించి కృషి చేసే వీరవరుడని, ఆయన దక్షిణాది గౌరవ ప్రతిష్ఠను పదే పదే నిలబెట్టుతూ వచ్చారని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాలను తుదివరకు విడనాడకుండా వానికొరకే పోరాడే నాయకు డెవరైనా వుంటే, ఆయన ఒక్క ప్రకాశంగారేనని శ్రీ అన్‌బళగన్ అన్నారు.

తాదాపు తన జీవితమంతా గడిపిన పార్టీని సైతం నిజానికితేనేగాని, దేశానికి సేవ చేయజాలననుకున్నపుడు అరమరిక లేకుండా ఆయన ఆ పార్టీని విడనాడగలిగినారని, దేశం మొత్తం ఆయనకు ఋణపడి వున్నప్పటికీ, తమ ప్రియతముడైన నాయకుని కోల్పోయిన ఆంధ్రులకు సానుభూతి తెలపడం సమంజసమని అన్నారు.

ద్రావిడనాడు ప్రజల తరపున, శ్రీ ప్రకాశంగారు చేసిన సేవలకు ఆయనకు జోహారులర్పిస్తున్నానని, శ్రీ ప్రకాశంగారి వంటి వీరవరుడు ద్రావిడనాడుకు నాయకత్వం వహించడానికి లేక పోయినందుకు తాను చింతిస్తున్నానని కూడా అన్నారు.

శ్రీ ఎస్. వరనిస్వామి (కమ్యూనిస్టు) మాట్లాడుతూ శ్రీ ప్రకాశంగారి ప్రజాసేవానురక్తి వర్ణించ శక్యంకానిదని, విషమ పరిస్థితులలో ప్రజలకు ఎలా నాయకత్వం వహించవలెనో తెలుసుకోడానికి ప్రకాశంగారి జీవితం ఆదర్శమైనదని అన్నారు.

స్పీకర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు తమ తరఫున ప్రసంగిస్తూ సభ్యులు వెలువరించిన అభిప్రాయాలతో ఏకీభవించి, కాంగ్రెస్ వాదిగా 29 ఏళ్లుగా తాము శ్రీ ప్రకాశంగారితో కలిసి పని చేశామన్నారు.

ఆయన న్యాయవాదిగా గాని, ప్రజా నాయకుడుగా గాని, పరిపాలనా నిర్వహణాధికారిగా గాని, ఏ పని చేసినా—అప్పుడు ఆయనతో తులతూగ గలిగినవారు బహు అరుదని, ఆంధ్రకేసరి అస్తమయం ఆంధ్ర దేశానికీ, మద్రాసుకు మాత్రమేగాక, సమస్త దేశానికే తీరని నష్టమని కూడా స్పీకర్ అన్నారు.

తర్వాత సభ్యులందరు లేచి నిలబడి తీర్మానాన్ని ఆమోదించి, ఒక నిమిషం సేపు మౌనంగా ప్రార్థించారు. పిమ్మట అసెంబ్లీ సమావేశం వాయిదా వేయబడింది.

వాల్తేరు-వాడి ఎక్స్‌ప్రెస్
హైదరాబాదుకు వేగంగా రైలు ప్రయాణాలకు
రైల్వే మంత్రి శ్రీ జగజీవనరాం నిర్ణయం

(మన విలేకరి) హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్‌లోని నిర్ణీతమైన రైలుమార్గాలలో ప్రయాణీకుల యిబ్బందులను తొలగించే దృష్టితో, కొన్ని రైళ్ళను వేగంగా నడిపించడానికి, మరి కొన్నింటిలో ప్రయాణీకుల పెట్టెల సంఖ్యను పెంచడానికి నేటి ఉదయం యిక్కడ రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవనరాంతో రాష్ట్రమంత్రులు, రైల్వే అధికారులు సమావేశమైనప్పుడు తాత్కాలిక నిర్ణయాలు కొన్ని జరిగాయి.

అక్టోబరు 1 నుంచి వాడి—వాల్తేరు రైలు ప్రయాణించేసే వ్యవధిలో ఆరేడు గంటలు తగ్గింపజేయుటంద్వారా, ఈ మార్గాన వేగంగా రైలు ప్రయాణాలు జరిగే సౌకర్యం కలిగించాలని నిర్ణయం జరిగింది. కనక వాడి—వాల్తేరు ప్యాసింజరు రైలును యిక నుంచి ఎక్స్‌ప్రెస్ రైలుగా మార్పు చేస్తారన్నమాట.

హైదరాబాదు—మద్రాసు మధ్య సరాసరి ప్రయాణాలకు కూడా త్వరలోనే కేంద్ర రైల్వే అధికారులు సౌకర్యాలు పెంచగలరని తెలుస్తున్నది. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాదు—మద్రాసు కాంపోజిట్ క్యారేజీ అదనంగా మరొకటి కాజీపేటలో తగిలిస్తారట. ప్రస్తుతం రెండు పెట్టెలు మాత్రమే, అందులో ఒకటి మూడవ తరగతిది, మరొకటి కాంపోజిట్ క్యారేజీ (ఒకటి, రెండు, మూడు తరగతుల ప్రయాణీకుల పెట్టెలు వుండేది) హైదరాబాదు నుంచి మద్రాసుకు నడిపించబడుతున్నవి. వీనిలో సరాసరి ప్రయాణం కు వీలుంటుంది. ఇప్పుడు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు "డైనింగ్ కార్" (భోజన సౌకర్యాలు వున్న రైలు పెట్టె) స్థానే నాలుగవ కాంపోజిట్ క్యారేజీని అదనంగా తగిలించగలరని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

హైదరాబాదునుంచి బెంగుళూరుకు సరాసరి ప్రయాణాలకుగాను ఎయిర్‌కండిషన్ కోచీనికూడా ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం మీటర్ గేజ్ లైనుమీద ద్రోణాచలంమీదుగా బెంగుళూరుకు, గుంతకల్లులో మార్పుకో ఒక కాంపోజిట్ బోగీని బెంగుళూరు ప్రయాణీకులకుగాను ఏర్పాటు చేశారు. హైదరాబాదు—ఔరంగాబాదు మధ్య యాత్రికులకోసం ఏర్పరచిన ఎయిర్‌కండిషన్ కోచీని ఉపసంహరించి, బెంగుళూరు ప్రయాణీకులకు దానిని వినియోగించాలని రైల్వే అధికారులు యిప్పుడు అంగీకరించారట.

స్వల్ప వ్యవధిలోనే ఈ సౌకర్యాలు రైల్వే ప్రయాణీకులకు అందుబాటు కాగలవని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. స్వల్ప వ్యవధి అంటే, అవసరమైన రైలుపెట్టెలు అందుబాటు కావడాన్నిబట్టి పదిహేనురోజులనుంచి మూడు నెలలలోగా అనే అర్థం చెప్పుకోవలసి వుంటుందన్నారు.

రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవనరాం నేటి చర్చలలో, కొత్త రైళ్లను నడిపించడం కొంతకాలం వరకు సాధ్యపడదని స్పష్టం చేశారట.

రైల్వే ప్రయాణాల సమస్యల పరిష్కారానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక రైల్వే అధికారులు తరుచుగా సమావేశమౌతూ వుండాలని కూడా నేటి సమావేశంలోనే నిర్ణయం జరిగింది.

బెంగుళూరులో శీతజ్వరం ఉద్ధృతం
ఉత్తరప్రదేశ్‌లో కూడా ఇద్దరి మరణం

బెంగుళూరు, జూన్ 27—బెంగుళూరులో ఇన్‌ఫ్లుయెంజా కేసుల సంఖ్య మళ్లీ పెరిగింది. మొన్నటికంటె 300 మందికి మించి నిన్న శీతజ్వరం తగిలింది. నిన్న ఈ వ్యాధిసోకిన వారిసంఖ్య 2500. ఈ వ్యాధి ప్రారంభమైన నాటినుంచి బెంగుళూరులో మొత్తం 28,229 మందికి సోకింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో 21,471 మందికి సోకింది.

హాస్పిటల్‌లో ఒకరు, కోలార్‌లో మరొకరు ఈ వ్యాధివల్ల నిన్న మరణించారు.

ఈ వ్యాధి వున్నంతకాలం నగరంలోని బస్సులలో ప్రయాణీకులు నిలుచుండి ప్రయాణం చేయడానికి వీలులేకుండా నిషేధించవలెనని బెంగుళూరు ట్రాన్స్‌పోర్ట్ సర్వీసును ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ సూచించారు.

ఉదయంపూట, మధ్యాహ్నంపూట మ్యాటినీ సినిమా ప్రదర్శనాలపై అమలులో వున్న నిషేధాన్ని జూన్ 25 వ తేదీ నుంచి మరొక ఆరు రోజుల వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది.

బొంబాయి అసెంబ్లీ సభ్యులు
30 మందికి జ్వరం

బొంబాయి, జూన్ 26—ప్రస్తుత ఆం గవర్నమెంట్ హాస్టల్‌లో వున్న బొంబాయి అసెంబ్లీ సభ్యులు 30 మంది శీతజ్వరంలో బాధపడుతున్నారు. గత రెండు రోజులుగా వీరు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేకపోతున్నారు. వీరికి చికిత్సా సదుపాయాలను యేర్పాటు హాస్టల్‌లో ఒక డిస్పెన్సరీ స్థాపించబడింది. ప్రస్తుతం ఈ హాస్టల్‌లో 90 మంది సభ్యులు వున్నారు.

ఢిల్లీలో తగ్గలేదట

న్యూఢిల్లీ, జూన్ 26—ఇంకా శీతజ్వరం తగ్గిన సూచనలు ఏమాత్రం కనుపించడంలేదు. సోమవారంనాడు 1860 మందికి ఈ వ్యాధి సోకితే నిన్న 1,871 మందికి తగిలింది.

నిన్న మరొక ఇద్దరు ఈ వ్యాధివల్ల మరణించారు. వీరితో మరణించిన వారిసంఖ్య 15 వరకు పెరిగింది.

ఢిల్లీలోను, పరిసర ప్రాంతాలలోను ఇంతవరకు 75,847 మందికి ఈ వ్యాధి తగిలింది. ఇది ప్రారంభమై నేటికి 25 రోజులు.

కాశీలో ఇద్దరి మృతి

లక్నో, జూన్ 26—శీతజ్వరం తగిలి నిన్న కాశీలో మరొక ఇద్దరు మరణించినందున రాష్ట్రంలో ఈ వ్యాధివల్ల మరణించిన వారి సంఖ్య 3 వరకు పెరిగింది. నేడు రాష్ట్రం మొత్తంలో కొత్తగా 50 వేల మందికి ఈ వ్యాధి తగిలినటు వార్తలు వచ్చినవి.

రాష్ట్రం మొత్తంలో విద్యా సంస్థలన్నింటికీ వేసంగి సెలవులను మరొక 15 రోజులపాటు పెంచవలసిందిగా ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ సూచించారు.

వ్యాధి ప్రబలంగావున్న పట్టణాలలో 15 రోజులవరకు సినిమా ప్రదర్శనాలను నిషేధించవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటులకు కూడా ఆయన సూచించారు. ఆగ్రా, కాశీ, ఫైజాబాద్, కాన్పూర్, లక్నో, మధుర, రాంపూర్‌లలో ఈ వ్యాధి ప్రబలంగా వుంది.

కడప, ప్రొద్దుటూరు పట్టణాలలో పాఠశాలల మూసివేత
శీతజ్వర కారణంగా

కడప, జూన్ 23—కడపజిల్లాను ఇన్‌ఫ్లుయెంజా ప్రబలిన ప్రాంతంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు. వ్యాధి నిరోధక చర్యలు తీసుకొనుటలో తొలి చర్యగా కడప, ప్రొద్దుటూరు పట్టణాలలోని యావత్తు పాఠశాలలు, సినిమా మేటనీ ప్రదర్శనాలు మూసివేయవలసినదిగా వుత్తర్వు చెయ్యబడినది. జిల్లాలోని జిల్లాబోర్డు స్కూళ్ళను కూడా మూసివేయాలని వుత్తర్వు చేయబడనున్నట్లు తెలుస్తున్నది.

ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి రమారమి జిల్లాలో ప్రతి యింట ప్రబలంగా వున్నది. కొన్ని ఇండ్లలో మందులా చెప్పేవారు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కడప పట్టణానికి నూటికి పదిమంది వరకు ఈ వ్యాధికి గురి అయినారు.

పట్టణంలోని ప్రతి ఆసుపత్రి రోగుల నిండిపోతున్నవి. ఒక మునిసిపల్ ఆయుర్వేద ఆస్పత్రిలోనే రోజుకు సుమారు 500 మంది వరకు [illegible] వుస్తున్నారు. [illegible] 50 మందికి [illegible]. మునిసిపల్ [illegible] వచ్చిన [illegible] పనిచేయుచున్నారు. ఈ దానామందికి ఇన్‌ఫ్లుయెంజా రోగుల వరకు బాధ ఉపశమింప జేస్తున్నది. డాక్టర్లకు ఈ సీజన్‌లో విరామమే లేదు. [illegible] అయిదారుగురు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి పడుతున్నప్పుడు [illegible] డాక్టరు [illegible] ముఖ్యంగా ప్రకటించరాదు.

గుడివాడలో శీతజ్వ[illegible]
ఇంకా తగ్గుముఖం పట్ట[illegible]

గుడివాడ, జూన్ 24—గుడివాడలో ఫ్లుయెంజా యింకా తగ్గుముఖం పట్టలేదు. [illegible]పల్ ఆరోగ్యశాఖ సిబ్బంది, స్థానిక [illegible] వ్యాధి నిరోధానికి కృషి చేస్తున్నారు. [illegible] నేటినుండి ప్రదర్శనాలు ఆపివేయబడినవి. గుడి[illegible] కళాశాల జూలై 1 వ తేదీవరకు, స్థానిక [illegible] శాలలు జూలై 6 వ తేదీవరకు మూసివేయునట్లుగా నేడు ఆయా అధికారులు ప్రకటించారు.

తాడిపత్రిలో

తాడిపత్రి, జూన్ 24—ఈ పట్టణంలో నానాటికి శీత జ్వరంవల్ల రోగుల సంఖ్య పెరుగుతున్నదేకాని తగ్గడం లేదు. ఈ గ్రామంలో హైస్కూల్, ఎలిమెంటరీ పాఠశాలలు జూన్ 30 వ తేదీవరకు మూసివేయవలసిందని అధికారులు ఉత్తరువులు జారీచేశారు.

తిరువేంద్రంలో తగ్గుదల

తిరువేంద్రం, జూన్ 27—తిరువేంద్రంలో శీతజ్వరం తగ్గింది.

కేరళ రాష్ట్రంలోని అనేక పట్టణాలలో ఈ వ్యాధి తగ్గుముఖం పట్టుతున్నదని ప్రజారోగ్య శాఖాధికారులు అన్నారు. అయితే, గ్రామాలలో మాత్రం ఈ వ్యాధి ఇంకా ప్రబలంగానే వున్నదని వారు అన్నారు.

మద్రాసులో పరిస్థితి

మద్రాసు, జూన్ 27—మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ నిన్న సమావేశమై నగరంలో శీతజ్వర పరిస్థితిని గురించి చర్చించింది.

ఈ వ్యాధిని నివారించడానికి తీసుకోవలసిన మార్గాలను గురించి అన్నివిధాలా పరిశీలనలు జరపడానికి కౌన్సిల్ తీర్మానించింది.

జూన్ 23 వ తేదీ వరకు మద్రాసులో మొత్తం 70,603 మందికి శీతజ్వరం తగిలినట్లు కమిషనర్ కౌన్సిల్‌కు వెల్లడి చేశారు. ఇక్కడ ఈ వ్యాధి తగ్గింది. అక్కడక్కడ నామమాత్రంగా మాత్రమే ఇది తగులుతున్నదనికూడా ఇందులో కమిషనర్ వివరించారు.

ఆదోనిలో ఫ్లూ ఉద్ధృతం
స్కూళ్ళు, హోటళ్ళు, సినిమాలు మూసివేయించడానికి మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

ఆదోని, జూన్ 26—సుమారు వారం రోజులుగా ఈ పూరిలో ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికి ఈ పూరిలో నాలుగువేల మందికిపైగా శీతజ్వరానికి గురి అయినారు.

ఈ పూరిలో స్కూళ్ళు, హోటళ్ళు, సినిమాలు మూసివేయవలసిందని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఇక్కడ రోగుల సంఖ్యకు సరిపడినంత మంది డాక్టర్లు లేనందున చిక్కిలి ఇబ్బందిగా వుంది.

(1 వ పేజీ తరువాయి)

కారునుంచి దిగేసరికి జనం దిగ్గరగా హర్షధ్వానాలు చేశారు. ఆయున పెద్ద సుందహాసంతో జనాన్ని చూచి చేతులు వూపారు.

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ మెంజీస్ ఒక్కడే డౌనింగ్ స్ట్రీట్‌లో నడచి వచ్చాడు. ఆయన వచ్చినప్పుడే రొడేషియా—న్యాసాలెండ్ ఫెడరేషన్ ప్రధాని కూడా వచ్చాడు. వీరుభయులు అక్కడ కరచాలనం చేసికొన్నారు.

చివరకు వచ్చింది కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్ బేకర్.

ఎజెండా ఆమోదం

నేటి ప్రారంభ సమావేశం బ్రిటిష్ మంత్రి వర్గపు గదిలో జరిగింది. ఎజెండా ఆమోదించబడింది.

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సమావేశ అధ్యక్షత వహిస్తూ, అందరికీ స్వాగతం చెప్పాడు.

శ్రీ మాక్మిలన్ [illegible] ప్రత్యేకించి స్వాగతం చెప్పారు. [illegible] ప్రధానుల తరఫున డాక్టర్ [illegible] సమాధానం మిచ్చాడు.

ఉదయం పూట సమావేశం దాదాపు రెండు గంటలలో ముగిసింది.

సమావేశానంతరం ప్రకటన

నేడు ప్రారంభ సమావేశాలు ముగిసిన తర్వాత ఈ క్రింది ప్రకటన విడుదలైంది:

"కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశాలు లండన్‌లో నేడు డౌనింగ్ 10 డౌనింగ్ స్ట్రీట్‌లో జరిగినాయి. బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, ఇండియా, పాకిస్తాన్, ఘానా, రొడేషియా, న్యాసాలెండ్ ఫెడరేషన్ ప్రధాన మంత్రులు, న్యూజిలెండ్, దక్షిణాఫ్రికా, సింహళాల సీనియర్ మంత్రులు హాజరైనారు.

"సభకు అధ్యక్షత వహించిన శ్రీ మాక్మిలన్ బ్రిటిష్ ప్రభుత్వం తరఫున అందరికి స్వాగతం [illegible]. [illegible] డాక్టర్ [illegible].

అంతర్జాతీయ పరిస్థితిని గురించి ఈ సమావేశం చర్చ ప్రారంభించింది. మరికొన్ని సమావేశాలలో దీనిపై చర్చ జరగవచ్చు."

Stanes

ప్రథమ సమర్పణ

ఇన్‌స్టెంట్ కాఫీ

నేడే ఈ క్రొత్తరకపు కాఫీని వాడిచూడండి. స్టేన్స్ ఇన్‌స్టెంట్ కాఫీ కొనదగిన శ్రేష్ఠమైన కోఫీయని మీరే చెప్పెదరు. 2 ఔన్సు మరియు 4 ఔన్సుల డబ్బాలలో లభించును

- కల్తీలేనిది - ఇతర పదార్థములు కలియలేదు.
- కాఫీ అతిత్వరలో తయారగును — అంసౌకర్యమునకు, గడబిడలేదు.
- ఎప్పుడైనను — ఒక డబ్బా మీకెన్నాళ్ళో వచ్చును.

Stanes

స్టేన్స్ ఇన్‌స్టెంట్ కాఫీ

యునైటెడ్ కాఫీ

వప్లై కంపెనీ లిమిటెడ్.

కోయంబత్తూరు - దక్షిణ ఇండియా

హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

(1935లో ఇండియాలో స్థాపింపబడినది)

రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్నం

వాటాదార్లకు నోటీను

ఇందుమూలముగ తెలియజేయునది ఏమన, ఈ కంపెనీ వాటాదార్ల 21 వ వార్షిక సర్వసభ్య సమావేశము 1957 జూలై, 26, శుక్రవారం సా. 3 గంటలకు కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు, నం. 21/271, మెయిన్ రోడ్డు, మచిలీపట్నం వద్ద జరుగును. సమావేశపు ఎజెండా దిగువ తెల్పబడినదీ :

1. డైరెక్టర్ల నివేదిక, రెవెన్యూ అక్కౌంట్సు, లాభ నష్టముల అక్కౌంటు, లాభ నష్టముల అప్రాప్రియేషన్ అక్కౌంటు, 1956 డిశంబర్ 31 వ తేదీనాటి బాలెన్సు షీటులను స్వీకరించి ఆమోదించుట.

2. డివిడెండు ప్రకటనను మంజూరుచేయుట.

3. రిటైరు అగుచున్న (1) శ్రీ యన్ ఆర్. వై. శివరామ ప్రసాద్ బహదూర్, యం. యల్. ఏ., (2) శ్రీ ఆర్. యం. శేషాద్రి. ఐ. సి. యస్. (రిటైర్డు) (3) శ్రీ ఏ. ఆర్. అద్వైతప్ప చెట్టియార్ గార్ల స్థానే ముగ్గురు డైరెక్టర్లను ఎన్నుకొనుట. రిటైరు అగుచున్న వీరు తిరిగి ఎన్నికకు అర్హులు, ఎన్నుకొనబడ గోరుచున్నారు.

4. 1957 వ నం. నకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికమును నిర్ణయించుట. రిటైరు అగుచున్న ఆడిటర్లు మెసర్సు బ్రహ్మయ్య అండ్ కంపెనీ, ఛార్టర్డు అక్కౌంటెంట్సు, మద్రాసు.

5. దిగువ తెల్పిన ప్రత్యేక తీర్మానమును విచారించి, ఉచితమని తోచినచో సవరణతో గాని సవరణ లేకుండగాని ప్యాసుచేయుట.

ఈ కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు 1957 ఆగస్టు వ మొదలు మచిలీపట్నం నుంచి హైదరాబాదుకు 1మార్చుటకు తీర్మానించడమైనది.

వివరణ: కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు ఇప్పుడు మచిలీపట్నంలో ఉన్నది. జీవిత బీమా వ్యాపారము జాతీయము చేసిన పిమ్మట కంపెనీ యొక్క జనరల్ వ్యాపారమును హైదరాబాదునుంచి నడపుటకు ఎక్కువ వసులుబాట్లు ఉండగలవని డైరెక్టర్లు తలచుచున్నారు.

కంపెనీ షేరు ట్రాన్సుఫరు పుస్తకములు 1957 జూలై, 5నుంచి 1957 జూలై 26 వరకు ఈ రెండు రోజులు సహా మూసియుంచబడును.

సమావేశమునకు హాజరై వోటుచేయుటకు హక్కు ఉన్న సభ్యునకు తన బదులు హాజరై వోటు చేయుటకుగాను ఒక ప్రాక్సీ లేక అనేక ప్రాక్సీలను నియమించుటకు హక్కు గలదు. ఆ ప్రాక్సీ కంపెనీ సభ్యుడై ఉండనక్కరలేదు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తరువున.

ఎస్. రామాచార్,

జనరల్ మానేజరు,

మద్రాసు, 22—6—1957.

గమనింపు:—డివిడెండ్లు, మంజూరు చేయబడినచో, 1957 జూలై 5 వ తేదీన కంపెనీ రిజిష్టర్లలో తమ పేర్లు రిజిష్టరు కాబడియున్న వాటాదార్లకు చెల్లించబడును. ఇవి 1957 జూలై, 27 తేదీ మొదలు ఆరు నెలల వరకు మచిలీపట్నం, ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ వద్దను, ఆ పిమ్మట కంపెనీ రిజిష్టర్డు ఆఫీసువద్దను చెల్లింపబడగలవు.

For Iris INKS

CONTACT

M/s. RESEARCH CHEMICAL LABORATORIES.

MADRAS-4 BANGALORE-3

LEARN

నేర్చుకొనండి

తపాలుద్వారా నేర్చుకొండి. కొద్ది పెట్టుబడి — మంచి లాభాలు. గవర్నమెంటువారు పరిశ్రమకు అప్పులు యిస్తారు. స్థానిక విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ ట్రెయినింగ్ యివ్వబడును. అపూర్వమైన అవకాశం. ప్రాస్పెక్టస్ 8 అ.లు. వివరములకు ప్రిన్సిపాల్.

PING—CHOO INDUSTRIAL SCHOOL (A P) DALHOUSIE.

హార్లిక్స్ పంచు

...ప్రతి చోటను దొరకును

దేవరపల్లి సత్యనారాయణరావు...

జర్నలిస్టుల చట్టం: ప్రభుత్వం సమర్థన

కేంద్రం పక్షాన సుప్రీం కోర్టులో శ్రీ సెతల్వాడ్ వాదిస్తారట

న్యూఢిల్లీ, జూన్ 26—వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలు రాజ్యాంగరీత్యా చెల్లగలవని సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరై వాదించవలసిందిగా అటార్నీ—జనరల్ శ్రీ యం. సి. సెతల్వాడ్‌ను కేంద్ర న్యాయశాఖవారు కోరినట్లు తెలుస్తున్నది.

న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌ను ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రతినిధులు నేడు కలుసుకున్నప్పుడు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టం రాజ్యాంగబద్ధమేనని నిరూపించడానికి అవసరమైన ఏర్పాట్లన్నింటిని ప్రభుత్వం చేయగలదని ఆయన హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, దాని ప్రకారం నియమించిన వేతనాల సంఘం నిర్ణయాలు రాజ్యాంగ రీత్యా చెల్లవని ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సులిమిటెడ్ తరఫున శ్రీ రామనాథ్‌గోయెంకా తరఫున సుప్రీం కోర్టులో దాఖలైన రెండు అర్జీలు ఆగస్టు 1 వ తేదీన విచారణకు వస్తువవి. ఈ అర్జీలలో కేంద్ర ప్రభుత్వం, వేతనాల సంఘం, ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, మద్రాసు జర్నలిస్టుల యూనియన్‌లు రెస్పాండెంటులుగా వున్నారు.

మద్రాసు జర్నలిస్టులకు మంత్రి శ్రీ కేస్కర్ సలహా

మద్రాసు, జూన్ 27—కేంద్ర సమాచార శాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేటి సాయంత్రం మద్రాసు జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యాన రీపీ స్ట్రీటులో వున్న యూనియన్ భవనంలో సమావేశమైన మద్రాసు జర్నలిస్టుల సమావేశంలో ప్రసంగిస్తూ జర్నలిజం అనేది ఒక వృత్తిగా కొన్ని ప్రత్యేకతలను కలిగి వున్నదని, కనకనే వర్కింగ్ జర్నలిస్టుల పని పరిస్థితులు మెరుగుపరచడమనేది జర్నలిస్టుల చట్టం ప్రాతిపదికగా, పత్రికల యజమానులకు—జర్నలిస్టులకు మధ్య సమాలోచనలు, ఒడంబడికలుద్వారానే సుసాధ్యం కాగలదన్నారు. కనక తమ కోర్కెలు న్యాయమైనవిగాను, న్యాయమైనవిగాను వుండేటట్లు చూసుకోవలసిన బాధ్యత వర్కింగ్ జర్నలిస్టులమీద కలదన్నారు.

సమాచార శాఖలో పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ కూడా మంత్రి డాక్టర్ కేస్కర్ వెంట వున్నారు. జర్నలిస్టుల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఎస్. ఎ. గణపతి, సదరన్ ఇండియా జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. ఎ. గోవిందరాజన్ కలిసి సమాచారశాఖా మంత్రికి స్వాగతం చెప్పారు. మద్రాసులోని జర్నలిస్టులకు వున్న రెండు సంఘాలు సమైక్యంగా వ్యవహరిస్తున్నవని వారు మంత్రికి వివరించారు.

డాక్టర్ కేస్కర్ సమైక్యంగా వ్యవహరిస్తున్నందుకు మద్రాసు వర్కింగ్ జర్నలిస్టులను అభినందించారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమం బలపడడానికి, దాని కోర్కెలు పరిశీలించి, పరిష్కరించడానికి సమైక్యత అత్యవసరమన్నారు. ఈ విషయంలో మద్రాసు ముందడుగు వేయడాన్ని ప్రశంసించారు.

జర్నలిస్టులు తమ వృత్తికి సంబంధించిన విషయాలలో ఈ మధ్యను సంభవించిన పరిణామాలను చూచి ఎంతమాత్రం ఆందోళన చెందవలసిన అవసరం లేదని డాక్టర్ కేస్కర్ ఈ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. కార్మిక వర్గాలన్నింటికి సహాయపడడమే ప్రభుత్వం అభిమతంగా వుందని, వర్కింగ్ జర్నలిస్టుల కోర్కెలు న్యాయమైనవిగా వున్నంతవరకు ప్రభుత్వం వారికి అండగా నిలబడగలదన్నారు.

ధర—పుటల షెడ్యూల్‌ను ప్రవేశ పెట్టడంలో యింతవరకు జరిగిన ఆలస్యాన్ని గురించి డాక్టర్ కేస్కర్ వివరిస్తూ నయాపైసల ప్రవేశ వల్ల సిద్ధపరచిన షెడ్యూల్‌ను మార్పు చేయవలసి వచ్చిందని, యిందుకు సంబంధించిన విషయాలను చర్చించడానికి త్వరలోనే యిందుకు సంబంధించిన వారందరినీ ప్రభుత్వం సమావేశపరచగలదన్నారు.

ప్రెస్ కౌన్సిల్ నిర్మాణానికి సంబంధించిన బిల్లును గురించి ప్రస్తావిస్తూ దీనిని గురించి ప్రెస్ కమిషన్ చేసిన సిఫారసులకు విరుద్ధంగా పోవడం ప్రభుత్వానికి యిష్టం లేదన్నారు. కనక కొత్త ప్రెస్ కౌన్సిల్ బిల్లును సిద్ధపరచడానికి ముందు పత్రికల యజమానులు, వర్కింగ్ జర్నలిస్టుల మధ్య తగిన రాజీ కుదరవలసి వుంటుందని నొక్కి వక్కాణించారు.

జర్నలిస్టుల యూనియన్ జాయింటుకార్యదర్శి శ్రీ ఎస్. రామనాథన్ అభివందనాలతో సమావేశం సమాప్తమైంది.

పోలీసు పరిశోధన కేంద్రాలు

రాష్ట్రాలకు ఢిల్లీ సూచన

హైదరాబాద్, జూన్ 25—ప్రతి రాష్ట్రం లోను నేరస్థులను గురించి, వారు చేసే నేరాలు, అవలంబించే పద్ధతులను గురించి వివరాలు సేకరించి, క్రోడీకరించడానికిగాను పోలీసు పరిశోధన కేంద్రాలను నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం సూచించింది. ఈ పరిశోధన కేంద్రంలోనే వివిధ ప్రాంతాలలో ... వుండే నేరాలు, ... కారణాలు, ... సూచన స్థానిక ... పరిశీలిస్తారు.

రాష్ట్రాలలో ... నేరస్థులు, వారి ఫోటోలు ... ఈ కేంద్రంలో ... అవసరమైనప్పుడు వారిని సులభంగా గుర్తుపట్టడానికి వీలుగా ఏర్పాట్లు కూడా చేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు, ఇదివరకు ఒక పోలీసు బ్యూరో పెద్ద ఎత్తున ... అవసరం లేకుండానే ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు పరిశోధన కేంద్రాన్ని సులభంగా నెలకొల్పవచ్చునని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఆహార ధాన్యాల రవాణా

ఒకే మండలానికి పరిమితం చెయ్యరాదని మిల్లు యజమానుల విజ్ఞప్తి

భీమవరం, జూన్ 23—ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణ ఆహారమండలం ఏర్పాటు చెయ్యడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని ధాన్యం ఉత్పత్తిదారులకు విశేషనష్టం కలుగగలదని తెలియజేస్తూ, అట్టి ఏర్పాటుకు తీవ్ర అసమ్మతి తెలియజేస్తూ యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సమావేశంలో తీర్మానించారు.

సమావేశానికి శ్రీ డి. రామకోటయ్యగారు అధ్యక్షత వహించారు.

మిల్లర్ల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అని వ్యవహరించడానికి గాని ప్రధాన కార్యాలయం విజయవాడలో ఏర్పాటుచెయ్యడానికి అంగీకరించారు.

జనరల్ బాడీ సమ్మతితో కార్యవర్గం ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణ ఆహారమండలం ఏర్పాటు చేసే ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటిస్తూ తీర్మానంచేసింది. ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, మద్రాసురాష్ట్రాలతో దక్షిణ ఆహార మండలం ఏర్పాటుచెయ్యడం ఆంధ్ర ప్రదేశ్‌లో ధాన్యం పండించేరైతులకు విశేషనష్టం కలుగగలదని తీర్మానంలో పేర్కొనబడింది. ఆంధ్రప్రదేశ్‌లో పండే నాణ్యమైన ధాన్యం వినియోగాన్ని ఒక మండలానికి పరిమితం చెయ్యడంవల్ల నష్టం కలుగగలదని విస్పష్టీకరించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పండే నాణ్యమైన బియ్యం సౌరాష్ట్రం, బొంబాయి రాష్ట్రాలకు కూడా విస్తారంగా ఎగుమతి అవుతున్నదని, రెండవ పంట బియ్యం బెంగాల్, బీహార్, కేరళ రాష్ట్రాలకు విశేషంగా ఎగుమతి అవుతున్నదని తీర్మానంలో వివరించారు. ఆంధ్రలో ఉత్పత్తి అయ్యే ఆహారధాన్యాలను ఒక మండలానికి పరిమితం చెయ్యడంవల్ల ఆంధ్రలోని వర్తకులకు కూడా పెద్ద నష్టం కలుగగలదన్నారు. ఆంధ్రలో ఉత్పత్తి అయ్యే ఆహారధాన్యాల రవాణాను అదుపుపెట్టరాదని కోరారు.

ఆహారధాన్యాలపై కొనుగోలు పన్ను విధించడమే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని, ఆహారధాన్యాలపై కొనుగోలు పన్ను, అమ్మకంపన్ను కాకుండా చెయ్యవలసిందని కోరారు.

ఆంధ్రలో రైస్‌మిల్లర్లదగ్గర బియ్యం నిల్వలు వుండడానికి కారణం వాగన్ల సప్లయి కాకపోవడమే కారణమని కార్యవర్గం ప్రకటించింది. వాగన్లు చాలినంతగా సప్లయిచేసి, సౌరాష్ట్రం, కలకత్తా, కొచ్చిన్ ప్రాంతాలకు ధాన్యం ధారాళంగా రవాణాచెయ్యడానికి అవకాశం కలిగించవలసిందిగా కోరారు.

ఆ ప్రాంతాలలో ఆంధ్రనుంచి బియ్యం రావాలని కోరుతున్నారు.

వాగన్ల సప్లయి విషయంలో ఆంధ్రనుంచి ఎగుమతి అయ్యే ఆహార ధాన్యాలకు అగ్ర ప్రాధాన్య మివ్వవలసిందిగా సభవారు కోరారు.

రిజర్వు బ్యాంకివారు నిర్ణయించిన కంట్రోల్డు వాణిజ్య విధానానికి, వాణిజ్యంపై విధించిన నిబంధనలకు వర్తకులు నిరసన తెలియజేశారు.

ఇప్పుడు మార్కెట్టులోకి వస్తున్న ధాన్యాన్ని సరసమైన సౌకర్యాలు లేని వర్తకుడు కొనలేక పోతున్నాడు. రైస్ మిల్లర్లు మార్కెట్టులోకి రైతు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలంటే వరపతి సౌకర్యాలపై నిబంధనలు విధించరాదని కోరారు.

జాయింటు ఎక్స్‌పోర్టు కంట్రోలర్ యిటీవల యిచ్చిన ఎగుమతి పర్మిట్లు అంతర్రాష్ట్రీయ పరిస్థితులలో కలిగిన ఒడుదుడుకులవల్ల వినియోగించుకొనడానికి వీలుకాక పోయిందని కార్యవర్గం తెలియజేసింది. కనుక, అట్టి పర్మిట్ల గడువు పొడిగించవలసిందిగా కోరింది. పొడిగించడం వల్ల రైస్‌మిల్లర్లు రైస్‌మిల్లర్ ఎగుమతిదారుల తమ కోటా పూర్తి చేసుకొనడానికి వీలు కలుగగలదు.

ఇంతకు ముందు మొత్తం రాష్ట్రానికి ఒకే ఒక కేంద్ర సంస్థ ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించారు. 29 మంది సభ్యులతో మేనేజింగ్ కమిటీ ఎన్నుకోబడింది:

శ్రీ కె. నాగభూషణంగారు అధ్యక్షులు. శ్రీయుతులు డి. రామకోటయ్య, ఎ. నారాయణమూర్తి, యం. వెంకటరత్నంగార్లు ఉపాధ్యక్షులు. శ్రీ యస్. వీరభద్రంగారు కోశాధికారి.

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి దాదాపు వందమంది ప్రతినిధులు హాజరైనారు.

ఈ సంస్థ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారిని ఆహ్వానించడానికి తీర్మానించారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 26—ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, దక్షిణ ప్రాంతం ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్—జనరల్ పి. ఎన్. థాపర్ ప్రభృతులు నేడు రాజభవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్నారు.

శ్రీమతి ఎ. శ్యామలాదేవి, స్త్రీల సాంఘిక ఉద్యమం, రాష్ట్ర సలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి టి. జి. హైమావతి రీజియనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ శ్రీ ఇ. జగన్నాధాచారిగార్లు శ్రీమతి కుసుమ త్రివేదిని కలుసుకున్నారు.

హైదరాబాద్ వస్త్రవ్యాపారులకు మేయర్ విజ్ఞప్తి

హర్తాళ్ విరమించాలని

హైదరాబాద్, జూన్ 26—హైదరాబాద్ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ నేడు హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని టోకు వస్త్ర వ్యాపారులకు హర్తాళ్‌ను విరమించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో అమలులో వున్న హెచ్చు అమ్మకం పన్ను రేట్లను తెలంగాణాకు వర్తింపజేసినందుకు జూన్ 15వ తేదీనుంచి సికిందరాబాద్, హైదరాబాద్ నగరాలలోని టోకు వస్త్ర వ్యాపారులు హర్తాళ్ జరుపుతున్న సంగతి పాఠకులకు విదితమే.

హైదరాబాద్ మేయర్ శ్రీ కిషన్‌లాల్ నేటి రాత్రి ఒక ప్రకటనచేస్తూ, అమ్మకం పన్ను సమస్యలను పరిశీలించడానికి సలహా సంఘాన్ని (బోర్డు) ఏర్పాటు చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ఇదివరకే వస్త్ర వ్యాపారుల ప్రతినిధివర్గం వారికి హామీ యిచ్చినారని, కాబట్టి టోకు వస్త్ర వ్యాపారులు తమ హర్తాళ్‌ను విరమించి, తమ కోరికలు సాధించుకోడానికి రాజ్యాంగ పద్ధతులను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు రెండింటిలోను టోకు వస్త్ర వ్యాపారులు నేడు కూడా తమ హర్తాళ్ కొనసాగించారు. వారు అమ్మకం పన్ను రేట్లను హెచ్చించినందుకు నిరసనగా గత పన్నెండు రోజులుగా ఆందోళన జరుపుతున్నారు.

సికిందరాబాద్ వస్త్ర వర్తక సంఘంవారు నేడొక ప్రకటనలో తెలంగాణా ప్రాంతంలో పాత అమ్మకం పన్నురేట్లనే అమలులో వుంచాలనే తమ కోరికకు విశాఖపట్నం వస్త్ర వర్తక సంఘంవారుకూడా బలపరచినారని తెలిపారు.

నల్లగొండ జిల్లాలో మూసీ ప్రాజెక్టు

కుడికాల్వకు నీరు వదలబడిందట

హైదరాబాద్, జూన్ 26—నల్లగొండ జిల్లాలో 118 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన మూసీ ప్రాజెక్టు కుడికాల్వకు నీరు వదలబడింది.

నల్లగొండ జిల్లాలో అదనంగా 15000 టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయడానికి ఈ ప్రాజెక్టు సహాయపడగలదు.

ఈ ప్రాజెక్టు హైదరాబాద్—మచిలీపట్నం జాతీయ రహదారిమీద సూర్యాపేట తాలూకాలో నకరేకల్ గ్రామానికి సుమారు 8 1/2 మైళ్ళలో వున్నది.

ఈ ప్రాజెక్టుకు చెందిన రెండు కాల్వల క్రింద వుండగల మొత్తం ఆయకట్టు 65,750 ఎకరాలు. ఈ రెండు కాల్వలక్రింద వెంటనే 38,000 ఎకరాల భూమి సాగులోకి తీసుకొనిరాబడగలదు.

రేడియో

(జూన్ 29, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (మ్యా. రి); 7-0 (తె. వా); 7-15 బొమ్మరిల్లు — రాండి రారండి, తపాలసంచి పుష్కరాలు: నాటిక; బాలవాద్యబృందం కలసిపాడుదామా, చిలుకపలుకులు, పెలవు. 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 వనితావాణి—అమ్మావో భూదేవి: స్తుతిగీతం. కాశ్మీరము—ప్రసంగం: ఎ. ఎస్. బియ్యాట్స్; వాద్యసంగీతం; ఆడుగుపాగడు: ఆదర్శకులకు పాటుపడే గృహిణితో—ప్రసంగం, చెప్పింటాడా మంగళం, 1-30 (రి); 1-40 (హిం. తె. వా); సాయంత్రం: 5-30 కె. ఎస్. వెంకటాచలం (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి?: పవిత్ర గోదావరం — శ్రీ నాథుని భీమఖండమునుండి కావ్యపఠనం; జానపద కథానాయకులు: పోతులూరి వీరబ్రహ్మం—ప్రసంగం: ఎస్. నరసింహమూర్తి; సుజనజీవనా— త్యాగరాజకీర్తన; మన పశువుల ఆరోగ్యము: పెద్దరోగం—ప్రసంగం: బి. రామయ్య; జాతీయవికాసం: నివేదిక; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-కథానిక; 7-30 పుస్తకసమీక్ష; 7-45 (రి); 8-0 డెవలప్‌మెంట్ ప్లాన్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు—చర్చ (హైదరాబాద్‌నుండి రిలే, ఆం); 8-15 వీణ. క్లారినెట్: విలయ విద్యాంసులు; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఆం); 8-40 (రి); 9-0 (ఆం. వా); 9-15 రాగప్రస్తారం: వయొలిన్ ఎ. ఐ. ఆర్. వాద్యబృందం సహా; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం ఢిల్లీ నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 ఎస్. కె. మూర్తి; మధ్యాహ్నం: 1-0 వనితావాణి (విజయవాడనుండి రిలే); 1-30 (రి); 1 40 (హిం. వా); 1-50 (రి); 2-15 మాలిని కస్తూరిరంగన్; 2-45 (మ్యా. రి); సాయంత్రం: 5-0 పిల్లల కార్యక్రమం (ఆం); 5-30 మొక్కపాటి నాగేశ్వరరావు (పి); 6-15 ఎస్. కె. మూర్తి; 6-45 గాత్రసంగీతం; 7-30 వి. ఆర్. గజలక్ష్మి; 8-15 (మ్యా. రి); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 7-15 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (మ్యా. రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 వీణ: విలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పుస్తకసమీక్ష (విజయవాడనుండి రిలే); 9-45 డెవలప్‌మెంట్ ప్లాన్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు—చర్చ (హైదరాబాద్ నుండి రిలే, ఆం); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఆం); 3 40 విరామసంగీతం; 9-0 (ఆం. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 బి. సి. వెంకటేశం; 8-0 (ఆం. హిం. వా); 8-30 భజన్; 8-45 (మ్యా. రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 వనితావాణి (విజయవాడ నుండి రిలే); 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 4-0 బాలానందం—రారండోయ్; రాతఅడిని చంపిన జాక్: నాటిక; బాలవాద్యమేళం; చెప్పుకోండి చూద్దాం; మీ సకపకలు; చాలునింక: 5-30 గీతావళి: వి. ఇందిరాదేవి; 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 ఎస్. సుందరీబాయి: వయొలిన్; 6-30 గ్రామసీమ పశువుల చర వ్యాధులు: ప్రసంగం; గీతావళి:

(మిగతా 4 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

వి. ఇందిరాదేవి; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ వాద్యసంగీతం; గీతావళి: వి. ఇందిరాదేవి; 7-30 పుస్తకసమీక్ష (విజయవాడనుండి రిలే); 7-45 రజియా సుల్తానా: మజల్, 8-0 డెవలప్‌మెంట్ ప్లాన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు—చర్చ (ఆం); 8-15 సప్తాక్షరశ్లోకాలు: ఆంధ్రదేశచరిత్ర—ప్రసంగం: తిరుమల వెంకటాచార్య; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఆం) 8-20 (రి); 8 45 ఆర్‌కెస్ట్—హార్మానమీక్ష (ఉ): ఏకముఖ్యాడ్; 9-0 (ఆం. ఉ. వా). 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

నాణ్యతకు నమ్మకమైన స్థలము

వజ్రములు, వెండి, బంగారు నాజూకు వస్తువులు

బూపాలాల్ & కో

ఫోన్ 2696 — స్థాపితము 1910. మద్రాసు-3. GRAM: NECKLACE

మెరిసే తెల్లని పన్నులు మాత్రమేగాక గట్టి పుష్టియగు పనుకుదుళ్లు కూడానూ!

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతముగాను మరియు పండ్లను మెరిసే తెలుపుగాను వుంచుటకు ప్రత్యేకంగా రూపొందించబడినది డాక్టర్. ఆర్. జె. ఫోర్‌హన్ డి.డి.ఎస్. చేతఉత్పత్తి చేయబడిన యీ ఆమోదితటూత్‌పేస్టు మిమ్మును పనుచిగుళ్ల బాధనుండి కాపాడునట్టి ప్రత్యేక మందు పదార్థములను గలిగియున్నది. నెత్తురు కారునట్టి మెత్తబడినట్టి... రేగియున్నట్టి మరియు లేత పనుచిగుళ్లు ఫోర్‌హన్స్‌తో మెల్లగా తోమబడవలెను అవి త్వరగా ఆరోగ్యవంతమైన స్థితికి వచ్చును. అటువంటప్పుడు యీ ద్విగుణకరమైన టూత్‌పేస్టును వాడినగర్వంగా మెరిసే తెల్లని పండ్లను మరియు అత్యారోగ్యవంతమైన పనుచిగుళ్లనుగూడ గలిగియుండండి.

దంతవైద్యునిచేత ఉత్పత్తి చేయబడిన టూత్‌పేస్టు

జాఫ్రీ మేన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

ఆనొప్పిని తుడిచివేయుడు



మినిట్ పెయిన్ బామ్

తలనొప్పులు, నరముల నొప్పి, వీపు నొప్పి, కీళ్ల నొప్పులు బెణుకులు, గాయములు, నలిపెట్టే కండ నొప్పులనుండి తక్షణ విముక్తి.

మేన్నర్స్ 'మినిట్' పెయిన్ బామ్‌తో నొప్పిని తుడిచివేయుడు. ఈ క్రొత్త ఔషధ మిశ్రమము తక్షణ, శమనకర విముక్తిని కలిగించును. మేన్నర్స్ 'మినిట్' పెయిన్ బామ్‌తో మెల్లగా మర్దన చేయబడినయెడల వాపిన పిగనరములు, కండలు, నరములు, వేగముగా యధాస్థితికి తేలుదురు.



ఇది కొద్ది వెలగలది.

ఇది మేన్నర్స్ ఉత్పత్తి

జియాఫ్రె మేన్నర్స్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు

ఆరోగ్యమునందు ప్రీతిగలవారు ఎల్లప్పుడూ లైఫ్‌బాయ్‌తో స్నానము చేయుదురు

ఆరోగ్యము కొరకు ఆటలు ఆడుట అవశ్యకమైయున్నది—అయితే ఆటయందుగాని లేక పనియందుగాని మనము ఎల్లప్పుడూ మురికిగా నగుదుము. మురికిలో వ్యాధి కారకములగు క్రిములున్నవి. వాటివల్ల మన ఆరోగ్యమునకు ఎడతెగని ప్రమాదమున్నది. లైఫ్‌బాయ్ సబ్బు మురికిలోని క్రిములను కడిగివేసి మిమ్ములను రక్షించును.

లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేయుటవల్ల మీరు మరల హాయిగా నుందురు. అలసట మటుమాయమగును. లైఫ్‌బాయ్ సబ్బుతో ప్రతిరోజూ స్నానము చేయుడు — మురికిలోని క్రిముల బాధ నుండి మీ ఆరోగ్యమును కాపాడుకొనుడు.

L. 265-X72 TL.

ఇన్‌ఫ్లూయంజా హెచ్చరికము

ఈ క్రింది సూచనలనుండి జాగ్రత్త పడుడు.

జ్వరము, తలనొప్పి, నొప్పులు మరియు బాధలు. దీనినుంచి మీరు రాంతకపడుదురు.

మిక్కిలి శక్తివంతమైన 'ఆస్ప్రో' మీట మీద త్వరితముగా పనిచేయును —

క్రింది చిన్న విధులను అనుసరించండి

1. 'ఆస్ప్రో' ను సేవించండి —

2. విశ్రాంతి —

'ఆస్ప్రో'

ఫ్లూను అవు చేయును

గుండెకు హాని చేయదు

'కొత్త పన్నులులేకుంటే ప్రణాళిక లక్ష్యాలకోత తప్పదు'

శ్రీ దేశ్‌ముఖ్ ప్రసంగం

సాంగ్లీ, జూన్ 24— యూనియన్ ప్రభుత్వం మాజీ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ నిన్న ఇక్కడ రోటరీ క్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను లోగడ నిర్ణయించిన లక్ష్యసాధనకోసం అములు జరపవలసివుంటే ప్రజలు ఇతోధికంగా పన్నుల భారాన్ని నిర్వహించవలసివుంటుందని అన్నారు.

"పంచవర్ష ప్రణాళికను మొదట రూపొందించినది మొదలు తర్వాత పెక్కు నూతన పరిణామాలు ఏర్పడ్డాయి. రక్షణ శాఖ వ్యయం హెచ్చింది. విదేశ ద్రవ్యమారక పరిస్థితి చిక్కయింది. వ్యవసాయోత్పత్తులు అవసరమైనంతగా హెచ్చలేదు. ఫలితంగా కొత్త పన్నులు వేయవలసివచ్చింది" అని శ్రీ దేశ్‌ముఖ్ వివరిస్తూ, ఇంకా ఇలా అన్నారు:

"ఈ అదనపు భారాలను ప్రజలు ఇప్పుడే వహించేటట్టు కనిపించరు. ప్రజలు మొండిగా ఈ వైఖరినే అవలంబించే పక్షంలో ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలు మార్చవలసివస్తుంది."

విద్యాభివృద్ధికోసం కేటాయించిన మొత్తంలో కోత జరుగదని, విద్యాభివృద్ధే దేశ ఆర్థికాభివృద్ధికి, నవ్యగాభివృద్ధికి ప్రాతిపదిక అని అన్నారు.

మలబారు జిల్లాబోర్డు

వెంటనే రద్దుచేయాలని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సూచన

ఎర్నాకుళం, జూన్ 26—కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారు, మలబారు జిల్లాబోర్డును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కేరళ రాష్ట్ర నిర్మాణం తరువాత మలబారు జిల్లాను మూడు జిల్లాలుగా విభజించిన తరువాత ఇంకా ఈ జిల్లా బోర్డును వుంచవలసిన అవసరంలేదన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా జిల్లాబోర్డులు లేవు. ఈ బోర్డులో కేవలం కమ్యూనిస్టు మెజారిటీ వున్నందున, ప్రెసిడెంట్ కమ్యూనిస్టుగా వున్నందున, ఆ బోర్డును ఇంకా వుంచడం సమర్థనీయం కాదన్నారుకూడా.

లిస్బన్‌కు ఇండియా నిరసన

న్యూఢిల్లీ, జూన్ 23—ఇండియా ప్రభుత్వం, పోర్చుగీసు పోలీసులు ఇండియా భూభాగాలను ధిక్కరిస్తున్నందుకు తీవ్ర నిరసనను పోర్చుగీసు ప్రభుత్వానికి తెలియ జేయదలచినట్టు తెలుస్తున్నది.

పోర్చుగీసు పోలీసులు సావంతవాడీ సరిహద్దుకు సమీపంలో జూన్ 18 వ తేదీ రాత్రి ఇండియన్ కావలా పోలీసుల మీద తుపాకులు కాల్చారు. ఆ తుపాకి గుండ్లు ఇండియా భూభాగంలో పట్టుబడినవి కూడా.

ప్రస్తుతపు భూమి శిస్తుల పద్ధతిలో మార్పులకు మద్రాసు విముఖత్వం

మద్రాసు, జూన్ 26—మద్రాసురాష్ట్రంలో ప్రస్తుతం అములులోవున్న భూమి శిస్తుల పద్ధతి స్థానే వ్యవసాయాదాయపు పన్నుల పద్ధతిని ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

మద్రాసు మంత్రివర్గం, సుబ్రహ్మణ్యం కమిటీ నివేదికను, పన్నుల దర్యాప్తు సంఘం నివేదికను పరిశీలించిన తరువాత నేడీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పటి భూమి శిస్తుల పద్ధతిస్థానే ఒకే రేటు భూమి శిస్తును విధిస్తూనే అదనంగా వ్యవసాయాదాయపు పన్ను కూడా విధించే పద్ధతిని ప్రవేశ పెట్టాలని ఈ సంఘాలు సిఫారసు చేశాయి.

ఈ సిఫారసులను అములు జరపడం సాధ్యపడదని మద్రాసు మంత్రివర్గం భావించింది. నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌లో రెండు గంటలసేపు జరిగిన మంత్రివర్గ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ అధ్యక్షత వహించారు.

ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు, బొంబాయిలో జరిగిన ఆర్థిక మంత్రుల సమావేశంలోని చర్చల సారాంశాన్ని మంత్రివర్గానికి వివరించి, మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఋణం చేయడానికి సంబంధించిన సమస్యలను వివరించారు.

రైతులకు పరపతి సౌకర్యాలు

1957—58 లో గ్రామీణ పరపతి సౌకర్యాలకోసం మద్రాసు ప్రభుత్వం మొత్తం మీద పదకొండు కోట్ల రూపాయలను కేటాయించినట్టు అధికార వర్గాలద్వారా నేడు తెలియవచ్చింది. తుది మెరుగులు దిద్దబడిన యిందుకు సంబంధించిన ప్రతిపాదనల ప్రకారం, ఈ సంవత్సరంలో 150 పెద్ద తరహా 200 చిన్న తరహా పరపతి సంఘాల నిర్మాణం జరగనున్నది.

ఈ ఏడాది సహకార సంఘాల ద్వారా పరపతి సౌకర్యాలు, మార్కెటింగు సౌకర్యాలకు సంబంధించిన పథకాన్ని ముఖ్యంగా కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ వికాస కేంద్రాలలో అములు జరప దలుస్తున్నారు. ఈ పథకానికి కావలసిన సొమ్మును రిజర్వు బ్యాంకి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది. ఇందులో హెచ్చు భాగం వ్యవసాయపు ఖర్చులకుగాను రైతులకు అప్పుల రూపంలో యిస్తారు. ఈ అప్పులు కూడా రైతులు సాగుచేసే భూముల విస్తీర్ణాన్ని బట్టీ, పండించే పంటలనుబట్టీ అంచెలవారీ పద్ధతిని యిస్తారు.

గత ఏడాది భూమి తనఖా బ్యాంకితో సహా అన్ని సహకార సంస్థలలోను కలిపి మొత్తం 876 లక్షల రూపాయల పరపతి సౌకర్యాలు చూపారు. అందులో 640 లక్షలు పంటసాయం వచ్చే పెట్టుబడిగాను, 178 లక్షలు క్రయ విక్రయాలకు పెట్టుబడిగాను వుందని తెలుస్తున్నది. ఈ మొత్తం యావత్తు గ్రామాలలోని సహకార పరపతి సంఘాల ద్వారా, వ్యవసాయపు బ్యాంకుల పేరుమీద ప్రసిద్ధిచెందిన 80 పెద్ద తరహా సొసైటీల ద్వారాను పంపిణీ చేశారు. ఈ బ్యాంకులను గత ఏడాది ఏర్పాటు చేశారు.

మద్రాసు రాష్ట్రంలో గ్రామాల వారీగా చూస్తే నూటికి 72 గ్రామాలు, జనాభాను బట్టి చూస్తే నూటికి 30 కుటుంబాలు సహకార సంఘాలవల్ల ప్రయోజనం పొందుతూ వున్నాయి.

జర్మన్ వాణిజ్య ప్రదర్శనాలు: కొన్ని ముఖ్య విశేషాలు

కొలోన్ (జర్మనీ), జూన్ 24—జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో ఈ వసంతఋతువులో ప్రదర్శింపబడిన ఆరు ప్రధాన వాణిజ్య ప్రదర్శనాలను 15 లక్షల మందికి పైగా ప్రేక్షకులు హాజరైనట్టు నేడిక్కడ ప్రకటించబడింది. ఇంతమంది ప్రేక్షకులు లోగడ సంవత్సరాలలో నిర్వహింపబడిన ప్రదర్శనాలకు ఏ సంవత్సరం కూడా హాజరుకాలేదట.

ఈ జర్మన్ ప్రదర్శనాలకు వచ్చిన ప్రేక్షకులలో దాదాపు అందరూ కొనుగోలుదారులేనట. జర్మన్ వాణిజ్య ప్రదర్శనాలకు ఇతర దేశాలలో వలె వినోదంగా చూడవచ్చే ప్రజానీకాన్ని లోపలికి రానివ్వరు. జర్మన్ వాణిజ్య ప్రదర్శనాలలో ఇదొక ముఖ్యవిశేషం.

వర్తకులు ప్రదర్శనంలోని ఉత్పత్తులను జాగ్రత్తగా పరిశీలించి, వాణిజ్యం విషయమై తీవ్రమైన చర్చలు జరపడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి ఇట్టి ఏర్పాటు అములులోవున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ఆరు ప్రదర్శనాలలో న్యూరెంబర్గ్, కొలోన్, ఆఫెన్‌బాక్, ఫ్రాంక్‌ఫర్ట్‌లలో జరిగిన వాణిజ్య ప్రదర్శనాలకు ఈ సంవత్సరం క్రిందటి యేడు కంటె నూటికి 10 వంతుల వరకు ఎక్కువగా విదేశాల నుంచి ప్రేక్షకులు హాజరైనారు.

నైనిటాల్ సమీపంలోని కిచ్చా వద్ద రెండు కోట్ల రూపాయలతో లిష్ట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ స్థాపించదలచుకున్న పంచదార ఫ్యాక్టరీకి ఇండియా ప్రభుత్వం హోం శాఖామంత్రి పండిట్ గోవింద వల్లభ పంత్ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు.

'హిందీ ఉద్యమం అణగిపోగలదు'

పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 25— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ పాలెం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, "హిందీ రక్షోద్యమం" అన్న పేరుతో పంజాబులో జరుగుతున్న ఉద్యమం ప్రజాదరం సంపాదించలేదు గనుక త్వరలో అణగారి పోగలదని అన్నారు.

"ఈ ఉద్యమం అసంతృప్తి చెందిన, పరాజితులైన రాజకీయజ్ఞులు ప్రేరేపించింది. వీరు రాష్ట్రములో కల్లోలం రేకెత్తించ దలచారు. సత్యాగ్రహాలపై ఏ దౌర్జన్యం జరుపలేదు. సత్యాగ్రహాలకు శిక్షలు, ప్రచారం ద్వారా వారిని సన్మార్గానికి తిప్పడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది" అని అన్నారు.

స్వామీ ఆత్మానంద్ అస్వస్థత

చండీగర్, జూన్ 25—రక్తపు పోటుతో అకస్మాత్తుగా అస్వస్థులై ఆస్పత్రిలో చేర్చబడిన ఆర్యసమాజ్ నాయకుడు స్వామీ ఆత్మానంద్ కొంతెంత కోలుకుంటున్నారు. స్వామీజీ ప్రశాంతంగా వున్నారని ఆస్పత్రి అధికారులు తెలిపారు.

జలంధర్, జూన్ 26—పంజాబీ రక్షక్ దళం వారు, రాష్ట్రంలోని తమ శాఖలన్నీ జూన్ 28 వ తేదీన పంజాబీ రక్షా దినోత్సవం జరపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎలాంటి ఒత్తిడికి లొంగరాదని కోరుతూ ఆ రోజు పూరేగింపులు, బహిరంగసభలు జరిపి, తీర్మానాలు చేయాలని కూడా వారు సూచించారు.

డాక్టర్ కుమరప్ప అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జూన్ 26—నిన్నను కీర్తిశేషులైన సుప్రసిద్ధ గాంధేయతత్వ వ్యాఖ్యాత డాక్టర్ భరతన్ కుమరప్ప అంత్యక్రియలు జమునా నదీతీరంలో నేటి ఉదయం పూర్తి అయినాయి. ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ డాక్టర్ కుమరప్ప భౌతిక దేహానికి పుష్పగుచ్ఛాలను వుంచారు. ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ తరఫున ఆయన ఏ. డి. సి. కూడా పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, కాకా సాహెబ్ కలేల్కర్, శ్రీ బ్రహ్మప్రకాశ్, తదితర కాంగ్రెస్ ప్రముఖులు ఈ అంత్యక్రియలలో పాల్గొన్నారు.

కెనేడియన్ నిపుణులు విరుదు జరిపిన పరిశోధనల ఫలితంగా రాజస్థాన్‌లో జైసల్మీర్‌కు ఈశాన్యదిశలో వున్న ఎడారి ప్రాంతంలో ముడి ఖనిజము విశేషంగా దొరకగలదని తేలిందని గనుల శాఖా మంత్రి శ్రీ కె. డి. మాళవీయ బుధవారం నాడు సిమ్లాలో వెల్లడించారు.

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, జూన్ 27—

	రు. అ. పై.
నవరం చిల్లరధర	70-10-0
స్టాండ్ బంగారం	107-0-0
మూసా బంగారం	105-12-0
వెండి 100 తులాలు	185-0-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	కొత్త రకం	170.00
	పాత రకం	166.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎక్స్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 336.00

ఆముదం 500 తయవన్నాకు 350.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	31.00
రాజా బ్రాండ్	30.25
ఆరోన్	30.00

పంచదార

(ఎక్సైజ్ అండ్ ఎక్స్‌ట్రా డ్యూటీతోసహా)

అనకాపల్లి 2 కట్స్ 108.10

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 27—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	180 11-0
స్టాండ్ బంగారం	105 6-0
నవరను	69-14-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 27—

	రు.న.పై.
వెండి 100 తులాలు	177.94
మైసూరు బంగారం రెడీ	107.25
నవరను	70.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 26—

నేటి ఓపెనింగ్ ...	35.09
నేటి క్లోజింగ్ ...	35.12

1957 జూన్ 28, శుక్రవారం

హేవలంబనామ సంవత్సర

ఆషాఢ శుద్ధ పాడ్యమి

పాడ్యమి రా॥ 11-36 గంటలవరకు

ఆర్ద్ర ప॥ 2-35 గంటలవరకు

వర్జ్యం: రా॥ 1-30 నుంచి 2-58 గం॥ కు

22 వ తేదీన పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌కు సంభవించిన ప్రమాదం గురించి మధుర జంక్షన్‌లో విచారణ జరుపుతున్న రైల్వేల ఇన్‌స్పెక్టర్ 28 వ తేదీదాకా విచారణ సాగించగలడని ప్రకటించబడింది.

క్రొత్తవానిలా ఉన్నాయి!

టాటావారి 501 స్పెషల్ సబ్బుతో ఉతకబడినవి

మీ ఖరీదైన దుస్తులను క్రొత్తవాటివలె చాల కాలము ఉంచుకొనుటకు. వాటిని ఎల్లప్పుడూ టాటావారి 501 స్పెషల్ సబ్బుతో ఉతకండి. దీనితో బట్టలను తేలికగా, పాడయిపోకుండా ఉతకవచ్చును మరియు ఇది ఎంతో వయమైనది కూడా.

501 SPECIAL SOAP

నూటికి నూరు పాళ్ల భారతీయ • పెట్టుబడి • నిర్వహణ • పనివాళ్ల పాటు

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

• ఎయిర్ కండిషన్ గదులు • విశాలమైన హాలు • విశాలమైన పార్కింగు

ఫోన్: 84170 & 84173

మీరు అజీర్తికి గురియై యున్నారా?

అజీర్ణ బాధ తరచు అత్యధిక వాయువు వల్ల కలుగును, ఈ అత్యధిక వాయువు శీఘ్రశక్తితో ఆటంకపర్చి గుండెమంటను, కడుపు పుబ్బరమును మరియు భోజనానంతరము బరువైన ఆయాసమును గలిగించును. ఈ యవక రకములను గూర్చిన చింతయే వాటిని మరీ దుస్థితికి తెచ్చును.

విముక్తి సులభం

సురక్షితమగు రూపమైన నిరోధకము 'బిస్‌మాగ్' (Bismag) భోజనానంతరము సేవించిన యెడల 'బిస్‌మాగ్' (Bismag) కడుపులోని అత్యధిక వాయువును శీఘ్రకాలంలో హరింపజేయును. శమనము పొంది బాధ విముక్తినందిన మీ కడుపు అప్పుడు మరల తగిన పక్రమ పద్ధతి ప్రారంభించును.

'బిస్‌మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తి, చూర్ణము లేక మాత్రలు.

రిజిస్టర్డు ఉపయోగకులు

జాన్ మెన్సర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.



ఐ. ఎస్. ఐ. మార్కుతో అల్యూమినియం పాత్రలు

తయారుచేయువారు:

మధురై మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, మధురై, ద. ఇండియా

SAMMU & CO. ERNAKULAM

సకలాది ప్రజలు వాడునది!

జామా ఆయిల్

అమర్‌కోస్ అసలు గ్లూకోస్ పౌడర్ ఉత్సాహమునకు బలమునకు

జామా ఇన్‌హేలర్

జామా రబ్

జామా ఆయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు



విదేశ యాత్రలపై కొత్తగా మరికొన్ని ఆంక్షలు

విదేశీ కరెన్సీ కొరత దృష్ట్యా నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 26—

ఇండియా ప్రభుత్వంవారు, విదేశాలకు ప్రయాణాలు, పర్యటనలపై మరింతగా ఆంక్షలు విధించడానికి నిర్ణయించినట్టు నేడిచ్చట అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

విదేశీ కరెన్సీ నిల్వల విషయంలో దేశంలో ప్రస్తుతం ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా విదేశ కరెన్సీని పొదుపుగా వాడుకోవడానికిగాను ఈ నిర్ణయం జరిగినట్టు చెప్పబడుతున్నది.

గత ఆరు నెలలలోను విదేశాలలో పర్యటనలకుగాను మంజూరు అయిన విదేశ కరెన్సీ మొత్తాలను పరిశీలించి చూడగా, అత్యవసరమని చెప్పడానికి వీలులేని పర్యటనలకోసం ఇంకా చాలా మంది విదేశాలకు వెడుతున్నారని తెలియవచ్చిందట. విదేశ పర్యటనలకుగాను కోటాగా విదేశ కరెన్సీ ఇచ్చే పద్ధతిని రద్దు చేయడంతో, వ్యాపారం కోసం, విద్య కోసం, ఆరోగ్యం కోసం విదేశాలకు వెళ్లాలనే సాకుతో విదేశ కరెన్సీ కోటాలు కోరుతున్న అర్జీల సంఖ్య హెచ్చినదట. కనకనే విదేశ పర్యటనల మీద అదనంగా మరి కొన్ని ఆంక్షలు విధించాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

విదేశాలకు ప్రతినిధి వర్గాలు. రాయబార వర్గాలు అనేవి అనధికార రీత్యాగాని, అధికార రీత్యాగాని ఎంతో అవసరమైతేనే ఇక నుంచి బయలుదేరి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. వ్యాపారపు పనిమీదకూడా ఎంతో అవసరమైనప్పుడే, అది కూడా సాధ్యమైనంత తక్కువ రోజుల పర్యటన అనుమతించాలని కూడా నిర్ణయించింది. ఇలాంటి పర్యటనలలో భర్తలు వెంట భార్యలనుకూడా తీసుకొని వెళ్లడానికి సామాన్యంగా అంగీకరించరట కూడా. అనారోగ్యంతో వున్నవారు కూడా, దేశంలో తగిన సౌకర్యాలు లేని పరిస్థితులలోనే, చికిత్సకోసం విదేశాలకు వెళ్లడానికి అనుమతి నివ్వదలుస్తున్నారు.

విద్యార్థుల విషయంలో కూడా, విదేశ సంస్థలలో విద్యాభ్యాసానికి అర్హతగా నూటికి కనీసం 50 మార్కులు అయినా వచ్చినప్పటి వారిని మాత్రమే యూనివర్సిటీ విద్యకుగాను, ఉన్నత సాంకేతిక విద్యకుగాని విదేశాలకు వెళ్లడానికి అనుమతిస్తారు. ప్రత్యేకతలేని కోర్సులలో, అంటే జనరల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్, బార్ ఎగ్జామినేషన్, ఎకౌంటెన్సీ, సెక్రటేరియట్ కోర్సులు, ఫాంగ్రేజెస్ వ్రాటే, సోషల్ సైన్సులు, మ్యూజిక్, డిజైనింగ్, డ్రాయింగ్, పెయింటింగ్, ఫ్యాషన్ డిజైన్లు వంటి కోర్సులకుగాను విద్యార్థులకు ప్రత్యేకత [illegible]

గ్వాలియర్ సమీపంలో కలరా ఉధృతం

75 మంది మృతి: గ్రామాల ఖాళీ

గ్వాలియర్, జూన్ 26— మొరేనాజిల్లాలోని సబల్‌గర్ తాలూకాలోని కొన్ని గ్రామాలలో జూన్ 12 వ తేదీ నుంచి 23 వ తేదీ లోపున కలరావ్యాధి ఉధృతం కాగా మొత్తం 75 మంది మరణించినట్టు ఇక్కడికి వచ్చిన వార్తల వల్ల తెలుస్తున్నది.

కలరా వ్యాధికి గురి అయిన గ్రామాలలో వైద్య చికిత్సా సహాయమును కోరవడినవని. ఈ గ్రామాలలో ఒకటి అయిన ఊవాడ్ గ్రామం నుంచి ప్రజలందరూ ఇతర గ్రామాలకు వలస వెళ్లిపోయినారని, మరణించిన వారి శవాలకు అంత్యక్రియలు చేసేవారు కూడా లేరని ఇక్కడికి వచ్చిన వార్తలలో కలదు.

కేంద్ర పంచాయతీ కార్యదర్శి జూన్ 20 వ తేదీన ఆ గ్రామాన్ని చూడ్డానికి వెళ్లినప్పుడు శవాలు కనుపించగా, నాలుగింటికి అంత్యక్రియలు జరిపినాడని, మర్నాడు మొరేనా జిల్లా బోర్డు సభ్యుడు ఆ గ్రామానికి వెళ్లినప్పుడు కుళ్లిన శవం కనుపించగా దానికి అంత్యక్రియలు జరిపినాడని తెలుస్తున్నది.

జులై 10 నుంచి అమెరికాలో సుహ్రావర్దీ పర్యటన

లండన్, జూన్ 26—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆహ్వానంపై పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్ది వచ్చే వారం అమెరికా వెళ్లగలడని పాకిస్తానీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు. ఆయన జులై 10 వ తేదీన వాషింగ్టన్ చేరి, పది రోజులు అమెరికాలో పర్యటించగలడు. పాకిస్తాన్ ప్రధానిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో [illegible]



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L. at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao

THE LARGEST CIRCULATED TELUGU DAILY

I. No. M. 3938.
HRA PRABHA, MADRAS.
టి: 20 — సంచిక: 152
జీలు: వెల వీడు నయాపైసలు
మద్రాసు: శనివారం
29-6-1957

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800966

విదేశీయుని ఔదార్యం

చండీఘడ్, జూన్ 27—చండీఘడ్ రాజధాని నగర నిర్మాణంలో పనిచేస్తున్న ఫ్రెంచి వాస్తు శాస్త్రజ్ఞుడు శ్రీ జీనేరెట్ తన జీతభత్యాలలో ఐచ్ఛికంగా కొంత తగ్గించుకోడానికి నిర్ణయించుకొన్నాడు. వ్యయకర్తనానికై ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని ఈ రాష్ట్రంలో మొదట పాలించింది ఈయనే. ఇండియా పంచవర్ష ప్రణాళిక విజయానికి సహాయపడడమే తన అభిమతమని ఆయన తెలియజేశాడు.

"తుపాకులతో కమ్యూనిజాన్ని నిరోధించడం అసంభవం"

పశ్చిమ ఆసియా ప్రజలకు అన్నవస్త్రాలను కల్పించడం ద్వారానే అక్కడ దాని వ్యాప్తిని అరికట్టగలమని పండిట్ నెహ్రూ హెచ్చరిక

సైనిక ఒడంబడికలవల్ల కలిగే అనర్థాలపై కామన్‌వెల్త్ ప్రధానుల సభలో విశదీకరణ

లండన్ సమావేశంలో రెండవనాటి చర్చ వివరాలు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) లండన్, జూన్ 27—

పశ్చిమ ఆసియా సమస్యలను గురించి కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో చర్చ జరిగినప్పుడు పండిట్ నెహ్రూ చేసిన ప్రసంగం తక్కిన ప్రధాను లందరకు హర్షకారణమైంది. సూయజ్ వ్యవహారం పట్ల పండిట్ నెహ్రూ నిరసన ఏమీ తెలుపలేదు; బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించలేదు కూడా.

సూయజ్ కాల్వగుండా స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి ఇజ్రాయిల్‌కుగల హక్కును ఆయన సమర్థించారు. అయితే ఇజ్రాయిల్, ఈజిప్టుల మధ్య గల వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం విచారణకు పంపి, ఈ హక్కును ప్రతిష్ఠించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

బాగ్దాద్ ఒడంబడికపై పండిట్ నెహ్రూ చేసిన విమర్శ వెనుకటంత తీవ్రంగా లేదని కూడా తెలియవచ్చింది. అయితే నేటి ప్రపంచ ఉద్రిక్త పరిస్థితులకు ఈ ఒడంబడిక యిటువంటి యితర సైనిక సంధులు ప్రధాన కారణమనే పండిట్ నెహ్రూ నిశ్చితాభిప్రాయాన్ని మాత్రం తక్కిన ప్రధానులు గుర్తించారట.

విభిన్న దృక్పథాలు

ఇండియా ... తెలియజేస్తున్నారు.

సైనిక ఒడంబడికల విధానంవల్ల పశ్చిమ ఆసియా సమస్యలు పరిష్కారం కాకపోవడమేకాక, మరెన్నో చిక్కులు, క్లిష్ట పరిస్థితులు యేర్పడినవని పండిట్ నెహ్రూ పేర్కొన్నట్టు సమావేశం వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ విషయమై ఇండియా అభిప్రాయాలను గురించి పండిట్ నెహ్రూ దాపరికం లేకుండా వివరిస్తూ యిలా అన్నారు:

"బాగ్దాద్ ఒడంబడిక, ఆగ్నేయ ఆసియా రక్షణ సంధులు కమ్యూనిజం నిరోధానికి ఉద్దేశించబడినప్పటికీ, వీటి ప్రభావం ఇండియా వైదేశిక నీతి విషయంలోను, ఇండియా సైనిక వ్యయం, అభివృద్ధి వ్యయం విషయంలోను ప్రత్యక్షంగా కనబడుతున్నది."

పశ్చిమ ఆసియా సమస్యలపట్ల కామన్‌వెల్త్ దేశాలు అవలంబిస్తున్న విధానాలలో వ్యత్యాసం నేటి చర్చలో ప్రస్ఫుటంగా వ్యక్తమైంది. బాగ్దాద్ ఒడంబడిక విధానాన్ని పాకిస్తాన్, బ్రిటన్, ఆస్ట్రేలియా మున్నగు దేశాలు బలపరచగా, ఇండియావంటి తటస్థ దేశాలు సైనిక ఒడంబడికలపట్ల ప్రాతికూల్యం ప్రకటించినాయి.

ఇండియా అభిప్రాయాన్ని పండిట్ నెహ్రూ కింది విధంగా వివరించారట.

"కమ్యూనిజాన్ని తుపాకుల ద్వారా కాక, ప్రజలకు అన్నవస్త్రాలు కల్పించడం ద్వారా నిరోధించాలి. పాశ్చాత్య రాజ్యాలు తమ ప్రయోజనాలను విడనాడకుండానే, పశ్చిమ ఆసియాలోని జాతీయ శక్తులతో, అక్కడి ప్రజల సాంఘికాభ్యుదయ సక్తికి అనుగుణంగా కలిసి మెలిసి వ్యవహరించవచ్చు. ఇప్పటివలె ప్రజాదరంలేని చిన్న చిన్న వర్గాలపై ఆధారపడడంకంటె అదే శ్రేయస్కరం."

ప్రెసిడెంట్ నాజర్ పట్ల అవలంబించే వైఖరి విషయంలో కూడా యిదే విధమైన వ్యత్యాసం కనుపిస్తున్నది. ప్రెసిడెంట్ నాజర్ ఈజిప్షియన్ జాతీయ తత్వానికి ప్రతినిధి అని ఇండియా విశ్వసిస్తున్నది. ఇరాక్ మాజీ ప్రధాని నూరి ఎల్ సయ్యద్ అరబ్ జాతీయ ప్రయోజన రక్షకుడని, పాశ్చాత్య రాజ్యాలతో సఖ్యం గరపుతూనే, అభివృద్ధి నిమిత్తం పెట్రోలు వినియోగించడం అతనికు తెలుసునని బాగ్దాద్ ఒడంబడికకు అనుకూలాంశమైన ... అభిప్రాయపడుతున్నారు.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో కేవలం అభిప్రాయాల ప్రకటనమే జరుగుతుంది కాని, నిర్ణయాలు జరుగవు కనుక, ఈ సంభాషణల దృష్ట్యా పండిట్ నెహ్రూ ప్రెసిడెంట్ నాజర్‌తో ప్రయోజనకరమైన చర్చలు జరపడానికి వీలౌతుందని ఇండియా విశ్వసిస్తున్నది. నెదర్లాండ్‌లో సుహృద్భావ పర్యటన ముగిసిన తర్వాత, ఇండియాకు తిరిగి వెళ్ళేటప్పుడు పండిట్ నెహ్రూ ప్రెసిడెంట్ నాజర్‌ను కలిసికొన్నారు.

రష్యన్‌లు పశ్చిమ ఆసియా ప్రాంతంలోకి చెంపులేకుండా చొచ్చుకొని వస్తున్నందుకు సైనిక ఒడంబడిక దేశాలు తీవ్రమైన ఆందోళన ప్రకటించినవట. ఈజిప్టు ప్రభుత్వానికి రష్యా యిటీవలనే సబ్‌మెరీన్‌లను విక్రయించిన ఉదంతాన్ని అవి పేర్కొంటున్నవి.

రాయిటర్ విలేకరి యింకా యిలా వ్రాస్తున్నాడు:

"పది కామన్‌వెల్త్ దేశాల ప్రముఖ రాజనీతిజ్ఞులు, ప్రధానులు నేడిక్కడ పశ్చిమ ఆసియా పరిస్థితి గురించి చర్చలు జరిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతం పట్ల రష్యా అవలంబిస్తున్న విధానం గురించి, అరబ్—ఇజ్రాయిలీ వివాదం గురించి బాగ్దాద్ ఒడంబడిక గురించి వీరు చర్చించారు.

అనంతరం, ఈజిప్టుపై ఆంగ్లో—ఫ్రెంచి దాడివల్ల కలిగిన పరిణామాలను గురించి చర్చ జరిగింది.

నేటి పశ్చిమ ఆసియా పరిస్థితి గురించి చర్చను పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్ది ఉపక్రమించారు. ఈ ప్రాంతపు సుస్థిరత్వానికి బాగ్దాద్ ఒడంబడిక చేసిన దోహదం గురించి ఆయన ... వర్గాలు తెలిపారు.

పశ్చిమ ఆసియాలోని ఆర్థిక, సాంఘిక సమస్యలకు పండిట్ నెహ్రూ ప్రాధాన్య మిచ్చారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ అరబ్—ఇజ్రాయిలీ వివాదంపై తమ ప్రభుత్వాభిప్రాయాలను ప్రధానంగా పేర్కొన్నారట.

ఈ వివాదానికి సంబంధించిన పెక్కు క్లిష్ట సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే అవకాశం కనబడడం లేదనే అభిప్రాయం మాత్రం శ్రీ లాయిడ్ ప్రసంగంవల్ల కలిగింది.

రష్యాతో అనుబంధాలు

పశ్చిమ ఆసియా పరిస్థితిపై చర్చ జరగడానికి ముందు సోవియెట్ యూనియన్‌తో సంబంధ బాంధవ్యాలను గురించి నిన్న ప్రారంభమైన చర్చను నేడు ప్రధానులు ముగించారు. నిన్నటి సమావేశంలో ఈ సమస్యపై ప్రసంగించడానికి కొంత మందికి వ్యవధి చాలలేదు.

సోవియెట్ యూనియన్ ఆఫ్రికా పట్ల నానాటికీ యెక్కువ ఆసక్తి చూపుతున్నదని దక్షిణాఫ్రికా విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ ఎరిక్‌లో తెలియజేశాడు.

కమ్యూనిస్టుల ఛలుకుబడి వ్యాపించకుండా నిరోధించడానికి తమదేశం, తమ ప్రభుత్వం అప్రమత్తంగా కృషి చేస్తున్నదని చెబుతూ, ఆ చర్యలను కొన్నింటిని ఆయన సూచించాడు.

కలోనియలిజం వ్యతిరేకతను ప్రచారంచేస్తూ వలస దేశీయులను రెచ్చగొడుతూ, ఆర్థిక, రాజకీయ రంగాలలో సోవియెట్ యూనియన్ చొచ్చుకొని వస్తున్నదని ఆయన పేర్కొన్నాడు.

కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్ బేకర్ నేటి ఉదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కామన్‌వెల్త్ ఆర్థిక వాణిజ్య సమావేశం జరిపే విషయమై తాను తన కామన్‌వెల్త్ సహచరులతో యిష్టాగోష్ఠిగా చర్చించానని, దీని తేదీ విముఖత్వం తెలుపలేదని అన్నాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి వారితోను, ప్రపంచ బ్యాంకితోను సంప్రతింపులు జరిపే నిమిత్తం కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రులు వచ్చే సెప్టెంబర్‌లో వాషింగ్టన్ వచ్చినప్పుడు అనంతరం ఆట్టావా రావలసిందిగా వారిని తాను ఆహ్వానించగలనని ఆయన అన్నాడు.

బ్రిటిష్ లేబర్ నాయకుడు శ్రీ గెయిట్స్కెల్ నేడు ఇండియన్ హై కమిషనర్ బంగళా ప్రధాని నెహ్రూతోపాటు విందు ఆరగించారు. తర్వాత పండిట్ నెహ్రూ ప్రధానుల సమావేశానికి వెళ్ళారు.

ఆఫ్రికా నిరసన

శాలిస్ బరీ:—ఫెడరల్ అసెంబ్లీలోని ముగ్గురు ఆఫ్రికన్ సభ్యులు లండన్‌లో జరుగుతున్న కామన్‌వెల్త్ ప్రధానుల సభ అధ్యక్షునికి కింది విధంగా ఒక కేబుల్ పంపించాడు:—

"రొడీషియా—న్యాసాలెండ్ ఫెడరేషన్‌కు అధినివేశ ప్రతిపత్తి కల్పించే విషయమై చర్చలు జరగడానికి మేము అభ్యంతరం తెలుపుతున్నాం.

"సర్ రాయ్ వెలెన్స్కీ కొద్దిమంది శ్వేత జాతీయులకు మాత్రమే ప్రతినిధి. రొడీషియా, న్యాసాలెండ్‌లలోని 70 లక్షలమంది ఆఫ్రికన్‌లు ఆయన కేమీ ఆదేశ మివ్వలేదు. ఆఫ్రికన్‌లు యిప్పటికీ ఫెడరేషన్‌ను ప్రతికూలిస్తున్నారు."

రావీ నది

మూడుమైళ్ల పాకిస్తాన్ ప్రాంతాన్ని కోసివేసిందట

కరాచీ, జూన్ 28—రావీనది కట్టలను కోసివేస్తూ, తన గమనాన్ని మార్చుకొంటున్నదని, ఇండో—పాకిస్తాన్ సరిహద్దులో గురుదాస్‌పూర్ సమీపంలో గల షాకర్‌ఘర్ తాలూకాలో 80,000 ఎకరాలను అది కోసివేసిందని ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇదే మాదిరిగా మరికొంతకాలం రావీనది కోతను కొనసాగిస్తే షాకర్‌ఘర్ పట్టణం మొత్తం ఖాళీ చేయవలసిరాగలదని, ఆ పట్టణంలో గల పదివేలమంది ఎక్కడికైనా వలసపోవలసి రాగలదని తెలుస్తున్నది.

ఇప్పటికి రెండువేల కుటుంబాలకు నిలువనీడ లేకుండా పోయిందట. గత మూడేళ్ళుగా రావీనది పడమర దిశగా వస్తున్నదని, ఇప్పటికప్పుడే మూడు మైళ్లవరకు పాకిస్తాన్ ప్రాంతాన్ని అది కోసివేసిందని షాకర్‌ఘర్ పట్టణవాసులు చెబుతున్నారు.



కోపెన్ హాగన్ టౌన్ హాల్‌కు చెందిన బాంక్వెట్ హాల్‌లో వేదికపై నుంచి ప్రసంగిస్తున్న పండిట్ నెహ్రూ కోపెన్ హాగన్ సిటీ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ హెల్‌బర్గ్‌ను కూడా ఫొటోలో చూడవచ్చు.

కాల్వల నీటి వివాదం

అంతర్జాతీయ న్యాయస్థానానికి పంపవద్దని సుహ్రావర్దికి కామన్‌వెల్త్ ప్రధానుల హితవు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) లండన్, జూన్ 27—

కాల్వల నీటి పంపకం గురించి ఇండియాతో పాకిస్తాన్‌కు గల వివాదం గురించి పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ అధికార రీత్యా ప్రస్తావించక పోయినప్పటికీ, ఆయన ఈ విషయమై ప్రయివేటుగాను, విడివిడిగాను కామన్‌వెల్త్ ప్రధానులతో చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ తనంత తాను ఈ విషయమై అంతర్జాతీయన్యాయస్థానంలో ఫిర్యాదుచెయ్యడం పొరబాటు కాగలదని వీరిలో చాలామంది శ్రీ సుహ్రావర్దికి తెలియజేశారట.

కాని, ఈ సలహాతో తృప్తిచెందక, శ్రీ సుహ్రావర్ది బ్రిటన్‌లోని న్యాయశాస్త్ర ప్రవీణుల సలహాలు తీసికొంటున్నాడు. నేటి ఉదయం మాజీ కన్సర్వేటివ్ రక్షణ, కార్మికశాఖల మంత్రితో ఆయన మాట్లాడడం ఈ సందర్భంలోనేనని భావించబడుతున్నది.

నెహ్రూ ప్రతికూల ప్రచారం

పాకిస్తానీ జర్నలిస్టులు, వారికి అండగావుండే స్టేట్స్‌మన్ పత్రికల యజమానులు కాల్వల నీటి వివాదం విషయంలో పండిట్ నెహ్రూపై దుష్ప్రచారం చేస్తున్నారు. పత్రికా ప్రతినిధుల సమావేశాలలోను, కామన్‌వెల్త్‌ను గురించిన వార్తలలోను ప్రపంచ పత్రికలలోను వారు "ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి తీసికొని వెళ్తే, తమకు ప్రతికూలంగా తీర్పు యిస్తారు కనక, ప్రధాని నెహ్రూ దీనిని ప్రతికూలిస్తున్నారని" వ్రాస్తున్నారు.

ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం విచారణకు పంపడానికి అంగీకరించవలసిందిగా శ్రీ సుహ్రావర్ది తక్కిన కామన్‌వెల్త్ ప్రధానులకు నచ్చచెప్పాలని వీరి కోర్కె. ఏలనంటే ఏ ఒకదేశం తనంతతానుగా ఏ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం విచారణకు పంపకూడదనే సంప్రదాయం మొకటి వున్నది. అయితే, అతివాదులైన ఈ యువజనుల సలహాలు శ్రీ సుహ్రావర్ది పాటిస్తాడని చెప్పలేం. కాల్వల నీటి వివాదం విషయంలో పాకిస్తాన్‌కు మినహాయిస్తే, అప్పుడు కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేసిన దురాక్రమణ గురించి, శరణార్థుల సమస్య పట్ల పాకిస్తాన్ వైఖరిని గురించి ఇండియా ఫిర్యాదు చెయ్యవచ్చునని శ్రీ సుహ్రావర్దిని అప్పుడే మందలించారు.

పాకిస్తాన్ అతివాదులు ఊరకే హడావుడి చెయ్యడమే కాని, వారు వివేకవంతులుకానట్టు తోస్తున్నది.

ఖట్మండూ, జూన్ 26—చైనా సాంస్కృతిక ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చూటూనాన్ నేడిచ్చట జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ నవచైనా ప్రజలు నేపాల్‌తో వాణిజ్యరీత్యాను, సాంస్కృతికంగాను సన్నిహితమైన సంబంధాలను నెలకొల్పదలుస్తున్నారన్నారు.

ఇండియా పంచవర్ష ప్రణాళికపై నెహ్రూ ప్రసంగం

లండన్, జూన్ 27—భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ ఇండో—బ్రిటిష్ పార్లమెంటరీవర్గం సమావేశంలో ఇండియా పంచవర్ష ప్రణాళికను గురించి ప్రసంగించారు.

ఈ వర్గం అధ్యక్షుడు సర్ పాట్రిక్‌స్పెన్స్ పండిట్ నెహ్రూకు స్వాగతమిస్తూ, ఇండియా, బ్రిటన్‌ల మైత్రికి ఈ వర్గం దీక్షతో కృషి చేస్తున్నదని పేర్కొన్నాడు.

పండిట్ నెహ్రూ 20 నిముషాలసేపు ప్రసంగించారు. ఇండియా ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలను గురించే ఆయన ప్రసంగించారు.

సూయజ్ విషమ పరిస్థితి యేర్పడిన వెంటనే యేర్పాటైన ఈ సంఘం ఇండియా, బ్రిటన్‌ల మైత్రికి చాలా దోహదమిస్తున్నదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేర్కొన్నారు.

కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ గదిలో ఈ సమావేశం జరిగింది. ఈ వర్గానికి చెందిన దాదాపు 60 మంది సభ్యులు, మరి 60 మంది బ్రిటిష్ పార్లమెంట్ సభ్యులు హాజరైనారు.

అణ్వస్త్రాల విషయంలో ప్రధానుల అభిప్రాయభేదాలు: ఇజ్వెస్తియా ప్రకటన

మాస్కో, జూన్ 27—హైడ్రోజన్ బాంబుల విషయంలో కామన్‌వెల్త్ ప్రధానుల మధ్య అభిప్రాయ భేదాలు వ్యక్తమైనట్టు సోవియెట్ ప్రభుత్వం పత్రిక "ఇజ్వెస్తియా" నేడు ప్రకటించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను వెంటనే నిలుపాలని ఇండియా, సింహళాలు పట్టుబట్టినవని, కాని, బ్రిటన్ ప్రభుత్వ వైఖరి పూర్తిగా భిన్నంగా వున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

"కాశ్మీర్ సమస్యలో ప్రధాన సూత్రం ఇమిడివుంది"

లండన్‌లోని పాక్ విద్యార్థుల సభలో సుహ్రావర్దీ ప్రసంగం

లండన్, జూన్ 27—పాక్ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్ది నేటిరాత్రి లండన్‌లోని పాకిస్తాన్ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, సంఘర్షణలు, వివాదాలు అంతర్జాతీయ సంస్థ ద్వారా సర్దుబాటు చేయవచ్చునా, లేక ప్రపంచం "కర్రగలవానిదే బర్రె" అనే సూత్రాన్ని అనుసరించాలా అనే ప్రధాన సూత్రానికి కాశ్మీర్ సమస్య సంబంధించిందని అన్నాడు.

"సభ్యదేశాలు, అందులోను శాంతిని, అంతర్జాతీయ నీతిని వ్యాపింపజేస్తున్నామంటున్న దేశాలు అంతర్జాతీయ నైతిక సూత్రాలకు కట్టుబడి వుండవద్దా? లేక ఆ దేశాలు ప్రజాభిప్రాయాన్ని నిరాకరిస్తూ వుంటే చూస్తూ వూరికే వుండనిస్తూ, బలంగలవానిదే అధికారమనే సూత్రానికి అంతర్జాతీయంగా జరిగే సర్దుబాట్లలో స్థానంపుండేట్టు చేయడం న్యాయమా?" అని ప్రశ్నించాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు:

"వివాదాలను అంతర్జాతీయంగా జరిగే చర్చల ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించే వారం గనక, మనం మిత్రరాజ్యసమితి ప్రతిష్ఠను, శక్తిని సమర్థిస్తున్నాము. ఈ సంస్థ ద్వారా దీనిని శక్తివంతం చేయడం వల్లనే, యుద్ధాన్ని వారించి, శాంతి వాతావరణం కొనిరావచ్చునని విశ్వసిస్తున్నాము. ఇదే కాశ్మీర్ వివాదంలోని ప్రధాన సూత్రం.

"కాశ్మీర్‌లో స్వేచ్ఛగాను, న్యాయంగాను ప్లెబిసైట్ జరగాలి.

"ఇండియాతో సాధ్యమైనంత హెచ్చుగా మైత్రితో వుండడమే నా అభిమతం. ఇంతకూ మనమూ, ఇండియా ఇరుగు పొరుగు వారం. భారత ప్రధాని తన అంతర్జాతీయ విఖ్యాతి నన్నా గుర్తించి తన మాటకు నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. లేకపోతే, అంతర్జాతీయ వర్గాలలో దాని మాటకు విలువ వుండదు."

అంతకు ముందు సుహ్రావర్ది లండన్‌లోని పాకిస్తాన్ విద్యార్థుల సమస్యలను గురించి ప్రసంగించాడు. పాకిస్తాన్ విద్యార్థి సమాఖ్య ఇచ్చిన సన్మానపత్రానికి సమాధానమిచ్చాడు.

పాక్ ప్రధాని 1958 మార్చిలో జరుపుతానని హామీ యిచ్చిన మొదటి జనరల్ ఎన్నికలు తప్పక జరుపవలసిన అవసరమని విద్యార్థులు తాము సమర్పించిన సన్మానపత్రంలో తెలియజేశారు.

శ్రీ సుహ్రావర్ది సమాధానమిచ్చుతూ "నేను ఒక పనిని చేయడానికి నిర్ణయించుకుంటే తప్పక చేస్తాను. వచ్చే మార్చిలో మీకు ఇష్టంవున్నా లేకపోయినా ఎన్నికలు జరుగుతాయి." అన్నాడు.

హిందీ కమిషన్ నివేదిక పరిశీలనకు పార్లమెంటరీ కమిటీ

త్వరలో నియామకం

న్యూఢిల్లీ, జూన్ 27— హిందీ కమిషన్ సిఫార్సులను పరిశీలించి ప్రెసిడెంట్‌కు నివేదిక అందజేయడానికి ఈ పార్లమెంటు సమావేశంలోనే పార్లమెంటరీ కమిటీ నెలకొల్పబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ కమిటీలో లోకసభ సభ్యులు 20 మంది, రాజ్యసభ సభ్యులు 10 మంది వుంటారు. ఈ కమిటీ నివేదిక మేరకు ప్రెసిడెంట్ పుత్తర్వులు జారీ చేస్తారు.

21 మంది సభ్యులతో ఏర్పడిన హిందీ కమిషన్ నిరుడు ఆగస్టులో ప్రెసిడెంట్‌కు నివేదిక అందచేసింది. కమిషన్ సభ్యులలో ఇద్దరి డిసెంట్ నోటులతోవున్న ఈ నివేదిక ఇంతవరకూ ప్రచురించబడలేదు. హోంశాఖామంత్రి పండిట్ పంత్ గడచిన పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ కమిటీ నెలకొల్పబడుతుందని, తర్వాత రాజ్యాంగానుసారం దాని నివేదిక ప్రచురించబడుతున్నదని అన్నారు.

సూలు వస్త్రాలపై అదనపు ఎక్సైజ్ సుంకం విధింపు

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రతిపాదనకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ, జూన్ 27—

నూలుబట్టలపై అదనపు ఎక్సైజ్ సుంకం విధించడానికి వచ్చే పార్లమెంటు సమావేశంలో భారత ప్రభుత్వం వాణిజ్య పరిశ్రమ శాఖ ఒక బిల్లును ప్రతిపాదిస్తుందని తెలుస్తున్నది.

నిరుడు ప్రభుత్వం ప్రకటించిన టెక్స్‌టైల్ విధానంప్రకారం ఎగుమతికోసం వస్త్రాలు తయారుచేయడంనిమిత్తం బట్టలమిల్లులకు మరమగ్గాలు కేటాయించడం కారణంగా ఈ చర్య తీసుకోవడం అవసరమైంది.

బిల్లు వివరా లింకా తెలియలేదు.

ఇండియా నూలుబట్టల మిల్లులకు వస్త్రాల ఎగుమతిలో ఇతర దేశాల పోటీ హెచ్చుగా ఉన్నందున మరమగ్గాల స్థాపనకు అనుమతి యివ్వబడింది. కేటాయించిన వస్త్రానికి సమానమైన పరిమితిని ఎగుమతి చేయడానికి, పాత ఎగుమతులలో నూటికి 87 1/2 వంతులు, తమకు కేటాయించేమరమగ్గాల్లో తయారుచేసే వస్త్రాలను పూర్తిగాను ఎగుమతి చేయడానికి హామీ యిచ్చిన మిల్లులకే ఈ మరమగ్గాలు కేటాయించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ హామీని నెరవేర్చని మిల్లులు ఎగుమతికి కేటాయించిన వస్త్రాలను దేశంలో వాడడానికి వినియోగించే పక్షంలో శిక్షగా ఎక్సైజ్ సుంకం చెల్లించవలసి వుంటుంది.

నిరుడు ప్రకటించిన టెక్స్‌టైల్ విధానం ప్రకారం మిల్లులు 35 కోట్ల గజాల వస్త్రాలను ఎగుమతికోసం వుత్పత్తి చేయవలసి వుంది.

ఎగుమతుల అభివృద్ధికి శ్రీ వాడియా సూచనలు

బొంబాయి, జూన్ 27—కాటన్ టెక్స్‌టైల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ నెవిల్లి ఎన్. వాడియా కౌన్సిల్ తృతీయ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ టెక్స్‌టైల్ పరిశ్రమ ఉత్పత్తి విధానాలను అభివృద్ధి పరచుకోవాలని, ఎగుమతులను పెంచాలని కోరాడు.

దేశం విదేశ ద్రవ్యమారకం సౌకర్యాలు సంపాదించడానికి ప్రతివారు సహాయం చేయవలసిన ఈ పరిస్థితిలో విదేశాలలో తమ సరకుకు గిరాకీ చూడాలని కోరారు. సన్న వారపు బట్టలు ఎగుమతి వ్యాపారంలో విశేష శ్రద్ధ చూపాలని అభ్యర్థించాడు. భారత దేశంలో, సన్న, అతిసన్ననూలు వస్త్రాలు ఎలా అభివృద్ధి అయినది విదేశాలలో కొన్ని మార్కెట్లకు మాత్రమే తెలుసునని వాటిని ఎగుమతి చేస్తే చాల లాభం వుంటుందని అన్నాడు.

ఇండియా సరకు మరింత నాణ్యంగా వుండడానికి ఉత్తమమైన పాదువైన విధానాలు సూచించాడు. ఎగుమతులకోసం కేటాయించిన 18 వేల మర మగ్గాలను సాధ్యమైనంత త్వరలో నెలకొల్పుకొనడానికి సాధ్యమైనన్ని చర్యలు తీసుకోవాలని ఈ కేటాయింపు ప్రకటించి రెండేళ్ళు కావచ్చినా ఎంత మాత్రమూ ముందడుగు వేయలేదని, టెక్స్‌టైల్ కమిషనర్ లైసెన్సు దార్లతో సమాలోచించి అపరిష్కృతమైన అంశాలను పరిష్కరించాలని ఆయన కోరారు.

పారిశ్రామికోత్పత్తి ప్రోత్సాహానికి కొత్త సంస్థ నిర్మాణం

—జపాన్‌లోని పద్ధతి ననుసరించి

న్యూఢిల్లీ, జూన్ 27—

జపాన్‌లోని పరిశ్రమల ఉత్పత్తి పాటవాన్ని పరిశీలించడానికి నిరుడు అక్టోబరులో వెళ్ళివచ్చిన భారత ప్రతినిధివర్గం చేసిన సూచనల ప్రకారం భారతదేశంలోను పరిశ్రమల ఉత్పత్తి పాటవం అత్యధికం చేయడానికి "నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్" అనబడే సంస్థను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పదలచిందని తెలుస్తున్నది.

పరిశ్రమ రంగమంతటా—ప్రైవేటు పరిశ్రమలలోను, ప్రభుత్వ పరిశ్రమలలోను—కొత్త పెట్టుబడుల అవసరం అంతగా లేకుండాను, అత్యవసరమైన విదేశీమారకద్రవ్యం వినియోగం అవసరం లేకుండాను ఉత్పత్తి అత్యధికం చేయాలనే చైతన్యం కలిగించడం కౌన్సిల్ లక్ష్యమట.

ఇది జపాన్‌లోని ప్రొడక్టివిటీ సెంటర్ తరహాలోనే వుంటుంది. ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల యజమానులు, కార్మికుల ప్రతినిధులు సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, వృత్తిలో నిపుణులు దీనిలో సభ్యులుగా వుంటారు.

కౌన్సిల్ నియమావళి ముసాయిదా ఇదివరకే ఏర్పాటు చేయబడింది. త్వరలో జరిగే గోష్ఠిలో చర్చించబడుతుంది.

విదేశాలనుంచి అభ్యమయ్యే సాంకేతిక విషయాలను భారత పరిశ్రమలకు అందివ్వడానికి, ప్రత్యేకంగా సాంకేతికంగా ఏర్పడే సమస్యలకు విదేశాల నుంచి సమాధానాలు సంపాదించడంకోసమూ కౌన్సిల్ టెక్నికల్ డైజెస్ట్ సర్వీసును, టెక్నికల్ ఇన్ఫర్‌మేషన్ సర్వీస్‌ను నిర్వహిస్తుంది.

అధికోత్పత్తి విధానాలను, నిర్దిష్టమైన పరిశ్రమలలో అభివృద్ధిని, నిర్వాహకుల అలవాట్లను పరిశీలించడానికి ఈ కౌన్సిల్ విదేశాలకు ప్రతినిధివర్గాలను పంపుతుంది.

ఉత్పత్తి పాటవాభివృద్ధి ఉద్యమంలో తోడ్పడవలసిందిగా యూనియన్ వాణిజ్య, పరిశ్రమ శాఖ జాతీయ కార్మిక సంస్థలను కోరుతుందని తెలుస్తున్నది.

ఈ కౌన్సిల్ బొంబాయి, కలకత్తా, మద్రాసు, అహమదాబాద్, కోయంబత్తూరు వంటి ప్రధాన పరిశ్రమ కేంద్రాలలో స్థానిక ప్రొడక్టివిటీ కౌన్సిల్స్ నెలకొల్పబడుతుంది. అహమదాబాద్ కోయంబత్తూరులలోని స్థానిక పరిశ్రమలు ఈ విషయంలో ఇదివరకే మార్గం సుగమం చేశాయి. బొంబాయి, మద్రాసులలో ఇలాంటి కౌన్సిల్స్ నెలకొల్పడానికి త్వరలో చర్చలు జరుగుతాయి.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని అనేక ఎస్టేట్లకుగాను 1364, 1365 ఫసలీలకు చేయవలసిన తాత్కాలిక చెల్లింపులను విశాఖపట్నంలోని ఎస్టేట్సు రద్దు ట్రిబ్యునల్‌వారి వద్ద డిపాజిట్ చేసినట్లుగా ఆంధ్ర ప్రదేశ్ సెటిల్మెంట్ల డైరెక్టర్ తెలియజేస్తున్నారు.

హంగరీపై సమితి విచారణ సంఘం నివేదిక

పక్షపాతంతో కూడివున్నదని ప్రొఫెసర్ సక్సేనా విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 27—హంగరీపై మిత్రరాజ్యసమితి విచారణ సంఘం సమర్పించిన నివేదిక పక్షపాత భూయిష్ఠంగా వున్నదని, అది ప్రధానంగా క్రిందటి అక్టోబర్, నవంబర్‌లలో జరిగిన సంఘటనల ఫలితంగా అక్కడ నుంచి విదేశాలకు తరలివెళ్లిన శరణార్థుల సాక్ష్యాలు ఆధారంగా రూపొందించబడిందని ఇండియా పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నాడు.

ఈయన హంగరీలో పర్యటించి ఇటీవలనే స్వదేశానికి తిరిగి వచ్చాడు.

ప్రొఫెసర్ సక్సేనా ఇంకా ఇలా పేర్కొన్నాడు:

"సోవియెట్ యూనియన్, హంగరీ ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరి ఫలితంగా సక్రమంగా దరియాప్తు జరపడం సాధ్యం కాలేదని ఈ విచారణ సంఘం సమితికి నివేదించి వుండవలసింది.

"విచారణ సంఘాన్ని బహిష్కరిస్తూ హంగరీ, రష్యాల ప్రభుత్వాలు ప్రదర్శించిన వైఖరి సముచితంగానే వున్నదనే అభిప్రాయంతో మనం ఏకీభవించక పోవచ్చు. కాని, హంగరీకి వెళ్లి అక్కడ నివసిస్తున్న ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకొనే అవకాశంలేని విచారణ సంఘం హంగరీపై సమర్పించిన నివేదిక సరియైనది గాని, న్యాయమైనది గాని ఎలాగ కాగలదు?

"ఈజిప్టుపై దురాక్రమణకు ఒడిగట్టి, తమ నేరాన్ని కప్పిపుచ్చుకోడానికి డాలుగా హంగరీ సంఘటనలను వినియోగించుకొన గోరుతున్న పాశ్చాత్య రాజ్యాల కథనంపై మిత్రరాజ్యసమితి ఆమోద ముద్రను వేయించడమే ఈ విచారణ సంఘం ప్రధానోద్దేశమనడం స్పష్టమే. పైగా, ఈ నివేదికలో పేర్కొనబడిన అనేక విషయాలు పరస్పర విరుద్ధంగా వున్నవి.

"నేను హంగరీలో పది రోజులు పర్యటించి హంగరీలో జరిగిన సంఘటనలను గురించి స్వయంగా గ్రహించిన విషయాల సారాంశం ఇది:

"బుడాపెస్ట్ ప్రజలు తమ ప్రభుత్వం మారాలని కోరుకున్నారు. కాని, తమ సోషలిస్టు వ్యవస్థ మారడంమాత్రం వారికి యిష్టం లేదు. వారు పోలెండ్‌లో వచ్చిన మార్పులవంటి మార్పులే తమ దేశంలో కూడా రావాలని అనుకున్నారు. వారి ఈ కోరికను సోవియెట్ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, దానిని తప్పక మన్నించి వుండేదని నేను నమ్ముతున్నాను. నిజానికి అక్టోబర్ 29 వ తేదీని రష్యా హంగరీనుంచి తన సేనలను ఉపసంహరించుకున్నది కూడా. కాని, తరవాత బుడాపెస్ట్‌లో ప్రజ్వలించిన విప్లవ వ్యతిరేక చర్యలు, ఈజిప్టుపై జరిగిన ఆంగ్లో—ఫ్రెంచి దండయాత్ర మున్నగు సంఘటనల దృష్ట్యా రష్యా తన నిర్ణయాన్ని మార్చుకొనక తప్పింది కాదు. హంగరీ వార్సా సంధినుంచి వైదొలగిందని, అది తటస్థ విధానాన్ని అనుసరించగలదని, మిత్రరాజ్య సమితి దాని రక్షణకు రావాలని తెల్పుతూ మాజీ ప్రధాని ఇమ్రీ నాగీ నవంబర్ ఒకటవ తేదీని చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రకటనలో సోవియెట్ రష్యా తప్పనిసరిగా జోక్యం కలుగజేసుకొనవలసి వచ్చింది. ప్రస్తుత ప్రధాని కాదర్, ఆయన సహచరులు వార్సా సంధినుంచి వైదొలగడం ద్వారా సోషలిస్టు కుటుంబంనుంచి వేరుపడిపోవడానికి సమ్మతించలేదు. పైగా, సోవియెట్ సైన్యాల బారినుంచి హంగరీని రక్షించవలసిందిగా మిత్రరాజ్యసమితికి చేయబడిన విజ్ఞప్తిని వారు బలపరచడానికి యిష్టపడలేదు.

ఈ చర్యలవల్ల హంగరీ యుద్ధ భూమిగా మారగలదని, అది తృతీయ ప్రపంచ మహా యుద్ధానికి నాంది కాగలదని వారు తెలుసుకున్నారు. సోవియెట్ ప్రభుత్వం కాదర్ ప్రభుత్వాన్ని బలపరచడానికి నిర్ణయించుకొని, విప్లవకర పరిస్థితిని తొలగించింది.

"ప్రస్తుతం హంగరీలో పరిస్థితి యథాపూర్వ ప్రకారం ప్రశాంతంగా వున్నది. ప్రతిచోట కూడా విప్లవ వ్యతిరేక చర్యలమూలంగా సంభవించిన నష్టాలను భర్తీ చేసుకోడానికి ప్రజలు కష్టించి పని చేస్తున్నారు. వారి జీవన వ్యయప్రమాణం

(మిగతా 2 వ పేజీలో)

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసయిన వారు లేదా కొద్ది మార్కులలో తప్పినవారు) ప్రవేశమునకు అర్హులు. శిక్షణ ఒక సంవత్సరము. మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వముల పరీక్షలకు తరిఫీదు చేయబడుదురు. గవర్నమెంటు ఉద్యోగములు గ్యారంటీ. ప్రాస్పెక్టస్‌కు:

PRINCIPAL,
MADRAS COLLEGE OF ENGINEERING,
87, SWAMI NAICKEN STREET, CHINTADRIPET, MADRAS-2.

BCM

ఎలాస్టిక్ మాంటిల్సు ఉపయోగించండి.

శ్రేష్ఠమైన రకం, తక్కువ ధర, దీర్ఘ కాలం మన్నునది, గ్యారంటీకి లబ్ధి.

తయారు చేయువారు:
బెంగుళూరు కెమికల్
మల్లేశ్వరం, బెంగుళూరు-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
అప్పరు గోదావరిజిల్లా
తలప వేలం నోటీసు

సుమారు 20000 ఘన అడుగులు టేకు, మద్ది, ఏగిశ వగైరా జాతుల కర్ర 1—7—57 తేదీ ఉ. 11 గం. లకు అవసరమైనచో మరుసటి దినములలో రాజమండ్రి గవర్నమెంటు టింబరు డిపోలో బహిరంగంగా వేలం వేయబడును. వేలం షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి, రాజమండ్రి అని వ్రాయవలెను.

(సం) ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి జిల్లా.

FREE BOOKLET

'ఆనంద జీవితం' అను పుస్తకమును ఉచితంగా తెప్పించుకుని జీవితం ఆనంద పరచుకొనండి.

IMPERIAL CHAMBER OF SCIENCE
P. BOX 61, AMRITSAR-332.

ఆగ్నేయ రైల్వే
సప్లిమెంటరీ చార్జి సవరణ

లోకల్‌లోను, త్రూ బుకింగ్‌లోను ధాన్యములు, పప్పులు, ఫేత, ఎరువులు, ఖాదీ, వార్తాపత్రికలు, న్యూస్‌ప్రింటు, పుస్తకములు, పాలు తప్ప, మిగతావాటికి గుడ్సులోను, కోచింగ్ ట్రాఫిక్‌లోను, అన్ని రవాణా చార్జీలమీద, 1—7—57 లగాయితు, ప్రస్తుతం అమలులో వున్న "సప్లిమెంటరీ చార్జి" రూపాయిలో రు. 0—1—0 బదులు రు. 0—2—0 లకు హెచ్చింపబడును.

పూర్తి వివరములు, స్టేషన్లనుంచి, గుడ్సు షెడ్డులనుంచి, సిటీ బుకింగ్ ఆఫీసులనుంచి, చీఫ్, కలకత్తా—21, ఈడెన్ గార్డెన్స్, గ్రౌండ్ ఫ్లోర్, రంజి స్టేడియం, ఆగ్నేయ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటునుంచి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

నాగార్జున సాగర్ ఎడమ కాల్వ
టెండరు నోటీసు

ఎడమకాల్వ 7, 8, 9, 10, 15, మైళ్ల వద్ద త్రవ్వకాలకుగాను టెండర్లు 1957 జులై 3 వ తేదీన దిగువ అధికారిచేత స్వీకరించబడునని ఇదివరకు ప్రకటించబడినది. ఈ తేదీ వాయిదా వేయబడినది. కాబట్టి టెండర్లు 1957 జులై 12 వ తేదీ సా. 3 గంటలవరకు యీ దిగువ అధికారిచేత స్వీకరించబడును.

యం. రంగస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి.
నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ సర్కిల్.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఆంధ్రా టెక్నికల్ కాలేజి
రామాటాకీస్‌ఎదుట, గాంధీనగరం, విజయవాడ 2.
ఓవర్‌సీస్ మరియు డ్రాఫ్ట్స్‌మన్‌లకు కావలసిన సివిల్ ఇంజనీరింగులో ఆంధ్రా, మద్రాసు ప్రభుత్వముల టెక్నికల్ పరీక్షలకు కూర్చునేవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 25-6-57 తేదీని తెరువబడును. వివరములకు: ప్రిన్సిపాల్ గారికి వ్రాయుము.

అప్పులు

రు. 1,000 ల వరకు అప్పులు ఏర్పాటు చేయబడును. ఎట్టి తనఖా లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వందమందికి పైగా యిదివరకే యివ్వబడ్డవి. షరతులకు ఇంగ్లీషులో వ్రాయండి. Post-Bag No. 6901, Santa Cruz,—West Bombay.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1957 జూన్ 28, శుక్రవారం

ఆదర్శప్రాయం

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో నివసించే తమిళుల సౌకర్యం కోసం హైదరాబాద్‌లోని ఒక హైస్కూలులో తమిళభాష ద్వారా విద్య గఱపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసిందని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఈమధ్యనే పత్రికా విలేకరులకు వెల్లడించారు.

అదే సందర్భంలో మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు విద్యా విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ, ఏ తరగతిలోనైనా కనీసం అర్హరు విద్యార్థులు తమిళ భాష ద్వారా విద్యాభ్యాసం కోరినప్పటికీ ప్రభుత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేయగలదని హామీ ఇచ్చారు.

భాషారీత్యా అల్పసంఖ్యాక వర్గాల పట్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ధారాళమైన మనస్సుతో ఇంతటి ఔదార్యాన్ని కనబరిచినందుకు సంతోషిస్తున్నాము. విద్యాశాఖ మంత్రి ప్రకటించిన మన రాష్ట్ర ప్రభుత్వ విధానం ఉదారవంతమని మేమనడానికి కారణాలు లేకపోలేదు.

ప్రాంతీయభాష మాతృభాష కాని అల్పసంఖ్యాక వర్గాలకు సమకూర్చవలసిన విద్యా సౌకర్యాలను గురించి 1949 ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యాశాఖామాత్యులు సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఆ తీర్మానం భారత ప్రభుత్వంచే ఆమోదించబడడమే కాక, నాడు మొదలుకుని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకంగా వుంటున్నది. పై తీర్మానం ప్రకారం ప్రాథమిక విద్యకు సంబంధించినంతవరకు ఏ పాఠశాలలోనైనా మొత్తం విద్యార్థులలో కనీసం 40 మంది కాని, ఒకే తరగతిలో అధమం పదిమంది కాని వేరొక మాతృభాష కలవారై నప్పుడు వారికోసం ప్రత్యేకం ఒక ఉపాధ్యాయుని నియమించాలి.

పైన పేర్కొన్న ప్రభుత్వ విధానం ప్రాథమిక విద్యకు మాత్రమే సంబంధించింది. సెకండరీ విద్యా విధానంపై 1949 లోనే విద్యాశాఖ కేంద్ర సలహాసంఘం ఆమోదించిన ప్రత్యేక తీర్మానాన్ననుసరించి ఒకానొక ప్రదేశంలో ప్రాంతీయ భాష కాక అన్యభాషకు చెందిన విద్యార్థులు తగినంత మంది ఉన్నప్పుడు కానీ, లేదా ఒకే పాఠశాలలోని విద్యార్థుల మొత్తం సంఖ్యలో మూడవ వంతు కోరిన పక్షంలో కానీ, వారి మాతృభాష ద్వారా విద్య గఱపడానికి ఏర్పాట్లు చేయవలసి వుంటుంది.

సెకండరీ విద్యకు సంబంధించి భాషారీత్యా అల్పసంఖ్యాక వర్గాల ప్రజలకు ఇవ్వబడిన రక్షణలు పై విధానం ప్రకారం చాలా పరిమితమైనవి. అందుచేత, ఒక్క తరగతిలో అర్హరు విద్యార్థులు కోరినప్పటికీ కూడా తమిళ భాషలో విద్య గఱపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించడం అల్పసంఖ్యాక వర్గాలపట్ల ఔదార్యమే ననడానికి ఎంతమాత్రం సందేహం లేదు.

ఆంధ్రేతరుల పట్ల మన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి మేము హర్షిస్తూ, మన పొరుగు రాష్ట్రాలలో నివసించే తెలుగు పిల్లల చదువుల విషయంలో ఇరుగు పొరుగు రాష్ట్రాలు కూడా ఇలాంటి సౌమనస్యాన్ని ప్రదర్శించవలసిందిగా కోరుతున్నాము.

మాటవరసకు, నిన్న మొన్నటివరకు ఉమ్మడి రాజధానిగా వుంది. నేటికి సయితం మొత్తం జనాభాలో కనీసం మూడోవంతు తెలుగు వారున్న మద్రాసు నగరంలోనే—సెకండరీ, కళాశాల విద్యల మాట కేమి—ప్రాథమిక విద్యాభ్యాసానికే తెలుగువారు అవస్థల పాలౌతున్నారు.

ప్రస్తుత పరిస్థితికి కారణభూతమైన ప్రభుత్వ విధానం ఉద్దేశపూర్వకం కాకపోవచ్చు. అయినా, తమిళుల తరవాత నగర జనాభాలో ప్రధాన భాషా వర్గానికి చెందిన తెలుగు ప్రజల విద్యా సౌకర్యాల విషయమై మద్రాసు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ కనబరచాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన విధానం ఇరుగు పొరుగు ప్రభుత్వాలకు ఆదర్శప్రాయం కాగలదని ఆశిస్తున్నాము.

స్థిరమైన పునాదులపై ఫిల్మ్ పరిశ్రమ అభివృద్ధి సాధన

టెక్నీషియన్‌లకు డాక్టర్ కేస్కర్ ఉద్బోధ

మద్రాసు, జూన్ 28—ఫిల్మ్ పరిశ్రమను సుస్థిరమైన పునాదులపై నిర్మించడంలో పూర్తిగా సహకరించవలసిందని సినీ టెక్నీషియన్‌లకు ఇండియా ప్రభుత్వం సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖల మంత్రి డాక్టర్ కేస్కర్ నేడు వినతి చేశారు.

దక్షిణ ఇండియా సినీ టెక్నీషియన్‌ల అసోసియేషన్ తేనాంపేటలోని కాంగ్రెసు గ్రౌండ్స్‌లో నేటి ఉదయం తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞతాభివందనా లర్పిస్తూ, స్టుడియోలను, యూనిట్‌లను సుస్థిరమైన విధంగా స్థాపించడంద్వారాను, నటీ నటుల, సాంకేతిక నిపుణుల నియామకాలకు సంబంధించిన నియమాలను రూపొందించి, వాటికి కట్టుబడి వ్యవహరించడం ద్వారాను ఫిల్మ్ పరిశ్రమకు సుస్థిరత్వం చేకూర్చడంలో టెక్నీషియన్‌లు సహకరించవచ్చునని డాక్టర్ కేస్కర్ అన్నారు.

ఫిల్మ్ పరిశ్రమను కంట్రోల్ చేయాలని గాని, లేదా దాని కేవ[illegible] తనకు లేదని చెబుతూ[illegible] అయితేనే తప్ప వ్యక్తి స్వాతంత్ర్యాన్ని నిరోధించారని ప్రభుత్వానికి లేనేలేదని, సంఘానికి విద్రోహకరంగా పరిగణించినపుడు మాత్రం ప్రభుత్వానికి జోక్యం కలిగించుకొనక తప్పదని సమాచార శాఖా మంత్రి అన్నారు.

ఎలాంటి విధి నిషేధాలను ప్రభుత్వం అమలు జరపవలసి వచ్చినా, అవి దానికి బాధాకరమైన విషయాలేనని, వాటిని సాధ్యమైనంతవరకు తగ్గించవలెననే ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని డాక్టర్ కేస్కర్ అన్నారు.

ప్రభుత్వం చేసినా రెండు దృక్పథాలతోనే చేస్తున్నదని, ఒకటి సంఘ శ్రేయస్సు, మరొకటి పరిశ్రమ శ్రేయస్సు అని, ఈ రెంటికీ మించి వేరొక దృక్పథమే లేదని అన్నారు.

ప్రజలకు ఆహ్లాదం, ఆనందం కలిగించే సాంఘిక పరిశ్రమ సినిమా పరిశ్రమ అని, సంఘంపై దానికి గల ప్రభావం విశేషమని, అందుచేతనే ఫిల్మ్ పరిశ్రమ తన అవధులను అతిక్రమించి వ్యవహరించకుండా సర్వదా కనిపెట్టవలసి వున్నదని అన్నారు.

సమాచార శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్‌గారు కూడా ఈ సన్మాన సభకు హాజరైనారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎ. కృష్ణన్ డాక్టర్ కేస్కర్‌కు స్వాగతం చెబుతూ ఫిల్మ్ పరిశ్రమకు హానిలేని విధంగా ముడి ఫిల్మ్ వినియోగంపై నిషేధాలు పరిమితం చేయబడగలవన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

సంఘం కార్యదర్శి శ్రీ యస్. కృష్ణస్వామి నివేదిక సమర్పించారు.

తమిళనాడుకు గోదావరి నీరు

మద్రాసు మంత్రి వివరణ

మద్రాసు, జూన్ 27—మద్రాసు రాష్ట్రానికి ఇరిగేషన్ అవసరాలకు గోదావరి నీటిని సప్లయి చేసుకొనే ప్రతిపాదన విషయమై మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రితోను, డిప్యూటీ ముఖ్యమంత్రితోను చర్చలు జరిపినారని మద్రాసు అసెంబ్లీలో నేడు ఒక ప్రశ్నకు సమాధానంగా పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సి. కక్కన్ తెలిపారు.

ఈ ప్రతిపాదనను ఆంధ్రులు ఆమోదించగలరన్న ఆశాభావాన్ని ప్రకటిస్తూ శ్రీ కక్కన్ ఇలా అన్నారు:—

"ఆంధ్రులు మొన్న మొన్నటి వరకు మనతోనే కలిసివున్నారు. మనకుగల చిక్కులేవో వారికి తెలుసు. అందువల్ల వారు ఈ ప్రతిపాదనకు అంగీకరించగలరనే ఆశిస్తున్నాను."

ఈ ప్రతిపాదనవల్ల ఏయే ప్రాంతాలకు వరిశాలు కలుగగలవని ప్రశ్నించగా, శ్రీ కక్కన్ జవాబు చెబుతూ, మద్రాసు నగరానికి, చెంగల్పట్టు, ఉత్తర, దక్షిణ ఆర్కాట్ జిల్లాలకు ఆ నీటిని సప్లయి చేసుకోడం సాధ్యం కావచ్చునని, కోయంబత్తూరు జిల్లా చాలా దూరమై పోగలదని సూచించారు.



మద్రాసు రాష్ట్రంలో జులై 11 వ తేదీనుంచి సత్యాగ్రహ ప్రారంభానికి డాక్టర్ లోహియా సోషలిస్టు పార్టీ నిర్ణయించింది—వార్త

వ్యవసాయోత్పత్తుల ధరవరలు

అశోక మెహతా కమిటీ
1953 నుంచి పరిశీలించాలని
మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సూచన

హైదరాబాద్, జూన్ 28—ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ అశోక మెహతా కమిటీ 1955 వ సంవత్సరం అర్ధభాగం నుంచి కాక 1953 నుంచి ఆహార పదార్థాల ధరల పెరుగుదలను గురించి పరిశీలించడం మంచిదని అన్నారు.

1955 వ సంవత్సరం సగభాగంలో వ్యవసాయోత్పత్తుల ధరలు బాగా పడిపోయినవని, అప్పటి ధరలు రైతులకు పూర్తిగా నష్టదాయకమైనవని, ఎంతమాత్రం అవి గిట్టుబాటు అయినవి కానేకావని వివరిస్తూ అప్పటి ఉత్పత్తి విస్తీర్ణం కూడా చాలా తక్కువే నన్నారు.

ఈ కారణాలవల్ల, ఇత్యాది కారణాలవల్ల 1955 సంవత్సరం సగభాగం నుంచి గాక 1953 నుంచి ధరవరల పరిస్థితులను అశోక మెహతా కమిటీ విచారించడం మంచిదన్నారు. అది ఆమోదనీయం కాకపోతే కంట్రోల్స్ రద్దు అయినప్పటి నుంచి విచారణ జరగడం న్యాయమని కూడా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు.

చెకర్స్‌లో పండిట్ నెహ్రూకు ఆతిథ్యం

లండన్, జూన్ 28—సింహళం న్యాయ శాఖా మంత్రి సెనెటర్ ఎమ్. డబ్ల్యు. హెచ్. డిసిల్వా నేడు భారత ప్రధాని పండిట్ నెహ్రూతో విందు ఆరగిస్తున్నారు. ఇండియన్ హై కమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ బసలో ఈ విందు జరుగుతుంది.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి నేడు హాజరైన పిమ్మట పండిట్ నెహ్రూ సాయంత్రం పూట బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో కలిసి చెకర్స్ వెళ్తారు.

పండిట్ నెహ్రూతోపాటు ఘానా ప్రధాని డాక్టర్ క్రూమా, కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్ బేకర్, న్యూజిలెండ్ విదేశాంగ శాఖా మంత్రి శ్రీ థామస్ మాక్డనాల్డ్‌లు కూడా చెకర్స్‌లో బ్రిటిష్ ప్రధానికి అతిథులుగా వుంటారు.

పండిట్ నెహ్రూ రేపు మధ్యాహ్నం భోజన సమయంవరకు చెకర్స్‌లో వుండి, తర్వాత మౌంట్ బాటెన్ దంపతుల గృహానికి వెళ్తారు. ఆదివారం నాడు ఆయన మౌంట్‌బాటెన్ దంపతులతో గడుపుతారు.

నెల్లూరుకు శ్రీ జైశుక్‌లాల్ హథీ ప్రభృతుల ఆగమనం

సోమశిల ప్రాజెక్టు స్థలం పరిశీలన

నెల్లూరు, జూన్ 28—ఇండియా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హథీ ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు, కేంద్ర జల విద్యుత్ సంఘం చెయిర్మన్ శ్రీ కె. ఎల్. రావు గార్లతో కలిసి నిన్న రాత్రి ఇక్కడికి హైదరాబాద్ నుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చారు.

ఎక్స్‌ప్రెస్ ఇక్కడికి 12 గంటలు ఆలస్యంగా వచ్చింది.

స్టేషన్‌లో వారికి శ్రీయుతులు లక్ష్మీ నరసారెడ్డి, బి. అంజప్ప, బెజవాడ రామచంద్రారెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి, ఎ. కోదండరామిరెడ్డి, బి. రామకృష్ణారెడ్డి, పి. వెంకటస్వామి రెడ్డి, శంకరయ్య, స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్‌గార్లు, జిల్లా అధికారులు పలువురు స్వాగతమిచ్చారు.

అతిథులకు సోమశిల ప్రాజెక్టు కమిటీ వారు విందు చేశారు. వారు డిప్యూటీ మంత్రికి మెమొరాండం సమర్పించారు.

ఈ రోజు వుదయం శ్రీ జైశుక్‌లాల్ హథీ సోమశిల ప్రాజెక్టు అనకట్ట స్థలాన్ని చూచారు.

(1 వ పేజీ తరువాయి)

క్రిందటి అక్టోబరుకు పూర్వం వున్న దానికంటె ఇప్పుడు బాగా హెచ్చింది కూడా. దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలకై సోవియెట్ ప్రభుత్వం హంగేరికి పెద్ద మొత్తాన్ని అప్పుగా యిచ్చి ఆదుకొన్నది"

'ఆజాద్' కాశ్మీర్ విముక్తికి లక్షమంది వలంటీర్లు

బీహార్ మాజీ మంత్రి అన్సారీ నాయకత్వాన
భారత ముస్లింలను సేకరించడానికి సన్నాహం

పాట్నా, జూన్ 27—"ఇండియన్ ముస్లిం యూత్ కాశ్మీర్ ఫ్రంట్" అధ్యక్షుడు, బీహార్ మాజీ మంత్రి శ్రీ అబ్దుల్ కయూం అన్సారీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తన సంస్థ లక్ష్యాలు వివరిస్తూ, పాకిస్తాన్ అధీనంలోని కాశ్మీర్ ప్రాంతం విమోచనానికి శాంత్య హింసాయుతంగా ఉద్యమం జరుపడం నిమిత్తం లక్షమంది భారతీయ ముస్లిం స్వయం సేవకులను సిద్ధపరుస్తున్నానన్నాడు.

ఈ వుద్యమ స్వరూపం ఎలా వుంటుందనేది ఆయన స్పష్టంగా తెలుపలేదు. భారతీయ ముస్లింలు—రాజకీయంగా అభిప్రాయ భేదాలేమి వున్నా, కాశ్మీర్‌పై పాకిస్తాన్ అధికారాన్ని మాత్రం ఏకకంఠంతో ప్రతిఘటిస్తున్నారన్న విషయం ప్రపంచానికి తెలుపడం నిమిత్తం ఫ్రంట్‌ను యువజనద్వారత ప్రాతిపదికతో వ్యవస్థ పరుస్తున్నాడని అన్నాడు.

"పాకిస్తాన్ నాయకులు ఇస్లాం పేర మాట్లాడే హక్కు కోల్పోయారు. భారతీయ ముస్లింలను సమర్థిస్తూ మాట్లాడే హక్కే వారికిలేదు. కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో పాకిస్తాన్ పట్ల అభిమానంగల "కాశ్మీర్ ఫ్రంట్" వంటి సంఘాలన్నీ రూపుమాసిపోయాయి" అన్నాడు.

తన సంస్థ ఆజాద్ కాశ్మీర్‌లోని తోటి ముస్లింలను విడుదల చేయడంకోసం దేశమంతటా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరుపగలదని అన్నాడు.

లడఖ్‌లో వ్యవసాయక్షేత్రం

ఏర్పాటు: కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం

శ్రీనగర్, జూన్ 27—లడఖ్‌లో 100 యకరాల వ్యవసాయక్షేత్రం ఏర్పాటుకు కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ జిల్లాలో ఇంత పెద్ద వ్యవసాయక్షేత్రం ఏర్పాటు చేయడం ఇదే మొదలు. దీనిలో మేలు రకం గోధుమ, జొన్నవారు పెంచబడుతుంది. లడఖ్‌లో వ్యవసాయాభివృద్ధికి తీసుకోదలచిన చర్యలలో ఇదొకటి.

పేపర్ మిల్లు కార్మికుల సమ్మె విరమణ

తాత్కాలికంగా

రాజమహేంద్రవరం, జూన్ 26—వెంకటరావు రూపాయల అదనపు వరువుభత్యం యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించిన కారణంగా రాజమండ్రిలోని ఆంధ్రా పేపరు మిల్లు కార్మికులు ఈ నెల 24 వ తేదీ నుంచి సాగించిన సమ్మెను తాత్కాలికంగా విరమించారు. నేడు వారు పనిలో ప్రవేశించారు.

పేపరు మిల్లు కార్మికుల 15 కనీస కోరికలలో మిగిలిన 14 కోరికలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, 15 రోజులలో వాటి విషయమై తుది నిర్ణయం జరగగలదని, అందువల్లనే జులై 11 వ తేదీ వరకు ఈ సమ్మె వాయిదా వేయబడినదని తెలియవచ్చింది.

మిగిలిన 14 కోరికలకు ప్రభుత్వం అంగీకరించని పక్షంలో తిరిగి నోటీసు అవసరం లేకుండానే జులై వ తేదీనుంచి సమ్మె ప్రారంభం కాగలదట.

పత్తికొండ పంచాయతీబోర్డు పాకీ పనివారి అభ్యర్థన

పత్తికొండ, జూన్ 27—పత్తికొండ పంచాయతీ స్వీపర్లు, పాకీ పనివారు, తదితరులు తక్కువ జీతాలవారు తమకు రు. 6 ల కరువు బత్తెమును యివ్వవలసినదని బోర్డువారిని కోరారు. ఇవ్వకపోతే జులై 10 వ తేదీ నుంచి పనినుంచి నిలిచిపోగలమని నోటీసు యిచ్చారు.

అందుపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పై అధికారుల సలహా కోరారు.

పతిత స్త్రీల సముద్ధరణ

ఆంధ్రలో మూడు చోట్ల కేంద్రాల ప్రారంభం

హైదరాబాద్, జూన్ 27—రాష్ట్ర సంఘ సంక్షేమపు బోర్డు వారు ఈ సంవత్సరం రాజమండ్రి, హైదరాబాద్, కర్నూలు పట్టణాలలో పతిత స్త్రీల సముద్ధరణకు మూడు శరణాలయాలను ప్రారంభించడానికి కార్యక్రమం రూపొందించారు. రాష్ట్రంలో పది రక్షణ గృహాలు కూడా ప్రారంభింపబడగలవట. అందులో ఒకటి గుంటూరులో ఏర్పాటు చేయబడుతుంది.

ఈ స్కీములను అమలుపరచడానికి 5.5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర సాంఘిక సంక్షేమపు బోర్డులు చెరిసగం భరిస్తాయి.

కేంద్ర సంఘం వారు తయారుచేసిన కార్యక్రమం క్రింద దేశంలో 16 సాంఘిక, నైతిక సముద్ధరణ కేంద్రాలు, 33 రక్షణ గృహాలు ప్రారంభింపబడుతాయి.

ఇన్‌ఫ్లుయెంజా నివారణకు చర్య

డాక్టర్ గురుస్వామి మొదలియార్ హితవు

మద్రాసు, జూన్ 28—డాక్టర్ గురుస్వామి మొదలియ ఇప్పుడు దేశమంతటా వ్యాపిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా జ్వరం గురించి ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా ఆయన ఇలా చెప్పారు:

"ఈ జ్వరం వ్యాప్తిని చూచి భయపడవలసిన అవసరం లేదు.

"జనసమ్మర్దంగల ప్రదేశాలు వుండకూడదు. వీలైతే బయట నిద్రించడం మంచిది. జ్వరం వచ్చిన వారు ఇతరుల దగ్గర చేరి మాట్లాడకూడదు.

"ఒక ఇంటిలో ఎవరికైనా జ్వరం వచ్చినట్లు తెలిస్తే ఇతరులు తమకు జ్వరం రాకుండా చేసుకొనడానికి రెండు పూటలు నాలుగైదు రోజుల వరకు "ఎల్కోసిన్" మాత్రలు పుచ్చుకొనడం మంచిది.

"జ్వరం వచ్చినవారు జ్వరం తీవ్రతకు తగినట్లు రోజూ మూడు లేక నాలుగు మాత్రలు పుచ్చుకోవాలి.

"పిల్లలకు అర మోతాదు ఇవ్వవలెను. ఈ 'ఎల్కోసిన్' మాత్రలను డాక్టర్లు చీటీ వ్రాసియిస్తే తప్ప మందుల షాపులలో అమ్మరు."

శీతజ్వరానికి ఆయుర్వేద చికిత్స

విజయవాడ, జూన్ 24—ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు, ప్రపంచ పర్యటన చేసిన శ్రీ మళ్ళెల శోభనాచల చక్రవర్తిగారు ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి స్వరూపాన్నిగురించి, చికిత్సను గురించి ఇలా వ్రాస్తున్నారు:

"ఈ జ్వరము వచ్చే ముందు కళ్లుమంటలు తల దిమ్ము, తలనొప్పి, ఆవలింతలు, జలుబు, వొళ్లు నొప్పులు వస[illegible]

"జ్వరము ఎక్కువ[illegible] వొళ్లు నొప్పులు, చు[illegible] బాధలు కలుగుచున్నవి. [illegible] జ్వరము తగ్గిన తర్వాత [illegible] నస, కళ్లె దగ్గు పొడిదగ్గు[illegible] రకు విరేచనము కావటము లేదు. కొందరికి [illegible] చనము లగుచున్నవి. కొందరుకు వాం[illegible] న్నవి. మూడవ రోజునుండి ఏడవ రోజు జ్వరము తగ్గుచున్నది, జ్వరమువున్నప్పుడును, తగ్గిన తర్వాతను నీరసనము జాస్తిగా కన్పడుచున్నది.

"ఈ జ్వర లక్షణములలో జలుబు, గొంతుక నస శ్లేష్మ వృద్ధివల్లను, మంటలు, తీవ్రమైన జ్వరము, వాంతులు నములు పైత్యాభివృద్ధివల్లను, తలదిమ్ము నొప్పి, వొళ్ల నొప్పులు, చలి, ఆవలింతలు, విరువు, చురుకులు, మలబద్ధకము, నీరసము వాతవృద్ధివల్లను కలుగును. ఈ జ్వరము మూడు దోషములు, లక్షణములు కలిగియున్న వాత లక్షణములే జాస్తిగా యుండుటచేత, జ్వరమును వాత జ్వరమనవచ్చును.

"ఏ దోషము ఎక్కువగానుండునో, ఆ లక్షణములు ఎక్కువగా కనబడును. దోషవ్యాప్తి ననుసరించి మందులు వాడవలయును. ఆయుర్వేదములో నున్న మందు త్రిదోష జ్వరమునకు ఉపయోగించిన ఏ వ్యాధినైనాను నివారించవచ్చును.

"వాత విధ్వంసినీ రసమును గురిగింజ ప్రమాణ మాత్రలుచేసి, ప్రతి నాలుగు గంటలకు ఒక మాత్ర చొప్పున వేసి, కనకదుర్గామృతము ఒక చుక్క ఒక ఔన్సు నీటిలో కల్పి అనుపానముగా నిచ్చిన, అన్నిబాధలతో సహా జ్వరము తగ్గుచున్నది.

"వాత విధ్వంసినీ మాత్రలకు, అల్లము, జీలకర్ర కలిపి రసము తీసి, పొంగించి, కొంచెము తేనెకల్పి అనుపానముగా నిచ్చినను తగ్గుచున్నవి.

"మలబద్ధకము—పోవుటకు:—ఆశ్వకంచుకీ రసము ఒక మాత్ర నిచ్చిన విరోచనమగును. వస్తి కర్మ (ఎనిమా) చెయ్యవచ్చును.

"తలదిమ్ము, తలనొప్పి, తగ్గుటకు:—శీతాంశు రసమును నీళ్లతో అరగదీసి, కండ్లకు కలికము వేసిన తగ్గును.

"వాంతులు కట్టుటకు:—సూర్యావర్తిగాని, సువర్ణ సూర్యావర్తిగాని నీళ్లతో అరగదీసి, తేనెగాని, మాదీఫలరసాయనముతోగాని యిచ్చిన తగ్గును.

"విరేచనములు కట్టుటకు:— కర్పూరాదివటిగాని, బోలబద్ధవటిగాని, కర్పూరాద్యరిష్టముతో గాని, నాము నాటరుతో గాని యిచ్చిన తగ్గును.

"జలుబు, దగ్గు,నస తగ్గుటకు:—వ్యత్యయాజయ రసముగాని, కస్తూరివటిగాని, తాళీశాది చూర్ణముగాని యిచ్చిన తగ్గును."

"నీరసము తగ్గుటకు:—కుమవృద్ధి లక్ష్మీవిలాసముగాని, రజత చంద్రోదయముగాని, అగ్నితుండివటిగాని, ప్రత్యేకముగా వాడినను లేక దశమూలారిష్టములతోగాని, ద్రాక్షారిష్టంతో గాని యిచ్చిన తగ్గును."

"ఎస్. బి. వాత విధ్వంసినీ సెరమును, కనకదుర్గామృతము ఈ జ్వరమునకు ప్రధాన ఔషధములుగా పనిచేయుచున్నవి. వాత విధ్వంసినీ రసమునకు, దశమూలా[illegible] గాని, నాతారిష్ట[illegible] మంచి గుణములుండును.

"ఆహారము:—జ్వరమున్నప్పుడు:— [illegible] మిర్యాలు, ధనియాలు, జీలకర్ర, దుంపరాష్ట్రం, సమభాగములు చితుకగొట్టి కషాయము కాచి, వడపోసి, పాలు, పంచదార, లేక బెల్లముకల్పి కాఫీగా నుపయోగించేది. కాఫీగింజలు కాఫీ కాని, బార్లీ నీళ్లుగాని, వాడవచ్చును. సోడాలు త్రాగవచ్చును.

"జ్వరము తగ్గిన తర్వాత, ఆకలికలిగేవరకు రొట్టె, పైకాఫీ, బియ్యపుజావ యివ్వ వలెను. ఆకలి కల్గినతర్వాత అన్నము తినేది—

"ఈ జ్వరము రాకుండచేయువిధానము మళ్లీ తెలుపగలను—

"సలహా కావలెనన్న నాకు వ్రాయుండి. నా విలాసము: నాపేరు వ్రాసి, గోవిందరాజులుపేట, విజయవాడ— . అని వ్రాసిన జాబు చేరును."

"వాగెన్‌ల కొరతను గురించిన వర్తకుల ఆందోళన కృత్రిమం"

—మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం స్పష్టీకరణ

విజయవాడ, జూన్ 28—

రైల్వే వాగెన్‌ల కొరతను గూర్చి మిల్లర్లు, ఎగుమతి వ్యాపారస్థులు చేసే ఆందోళన కృత్రిమమైనదేగాని వాస్తవమైనది కాదని, మిల్లర్లు తమ కిష్టమైనప్పుడు వాగెన్‌లు రిజిస్టర్ చేసుకుంటూ, రిజిస్టర్ అయిన వాటిని రద్దు చేసుకొంటుండడంవల్ల రైల్వే పరిపాలనలో చాలా చిక్కులు కలుగుతున్నవని ఇండియా ప్రభుత్వ రైల్వే శాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి ఉదయం యిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ విషయమై ఇంకా ఇలా చెప్పారు.—

"బెంగాల్‌లోనో, ఇతర రాష్ట్రాలలోనో గిరాకీ ఏర్పడి, హెచ్చు ధరలకు సరుకు ఎగుమతి చేసుకోడానికి వీలయినప్పుడు వాగెన్‌కు 35 రూపాయలు చెల్లించి మిల్లర్లు, ఎగుమతి వ్యాపారస్థులు వందలకొలది వాగెన్‌లను రిజిస్టర్ చేసుకుంటారు. ధరలు తగ్గుముఖం పట్టగానే రిజిస్ట్రేషన్ రద్దు చేసుకుంటారు. వాగెన్‌కు 35 రూపాయలు చొప్పున చెల్లించిన రుసుము వదులుకోడానికి వారు సందేహించరు. ఈ విధంగా వారు తమ కిష్టమైనప్పుడు వందలకొలది వాగెన్‌లు రిజిస్టర్ చేసుకొని, అమాంతంగా రిజిస్ట్రేషన్ రద్దు చేసుకొంటుండడంవల్ల రైల్వే పరిపాలనలో చాలా చిక్కులు కలుగుతున్నవి.

"అందుచేత ఒక్క సారి రిజిస్ట్రేషన్ రద్దు చేసుకున్నవారికి మరి రెండు నెలల వరకు వాగెన్‌లు ఇవ్వకూడదని ఆదేశించాను. ఈ పద్ధతివల్ల మిల్లర్ల, ఎగుమతిదారుల విచ్ఛేదకరమైన వైఖరి సమసిపోగలదని ఆశిస్తున్నాను.

"మిల్లర్ల, ఎగుమతిదారుల కృత్రిమ ఆందోళనపట్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా అసంతృప్తి చెందినది. వర్తకులు రైల్వే పరిపాలనతో ఇక దాగుడుమూతలాట లాడరని ఆశిస్తున్నాను.

"గత సంవత్సరం అయిదు లక్షల టన్నుల బియ్యం కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి రవాణా అయినవి. ఈ సంవత్సరం జనవరి—మార్చి నెలల మధ్య రెండు లక్షల టన్నులు మాత్రమే రవాణా అయినవి. ధరలు తమ కనుకూలంగా లేవనే కారణంచేతనే మిల్లర్లు, ఎగుమతిదారులు అనేక పర్యాయాలు రిజిస్టర్ చేయించుకున్న వాగెన్‌లు రద్దు చేసుకున్నారు."

మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి వుదయం హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా బరంపురం వెళ్లారు.

డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎస్. మూర్తి, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ సి. ఎ. బి. మీనన్, విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ బి. కె. రావు, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సి. ఆర్. రావు, ఎ. టి. ఎస్. శ్రీ కె. సుబ్రహ్మణ్యంగార్లు మంత్రిని కలుసుకున్నారు.

శాసన సభ్యులు శ్రీ వి. కూర్మయ్యగారు మంత్రికి పూలమాల వేశారు.

హైదరాబాద్‌కు పోయే పెట్టెలు రైళ్లకు ఎక్కువగా తగిలించడం, హైదరాబాద్‌కు రైళ్లు ఎక్కువ వేగంగా నడిపించడం మున్నగు విషయాలు ప్రభుత్వం ఆలోచనలో కలవని మంత్రి చెప్పారు. విజయవాడ రైలుస్టేషన్ పునర్నిర్మాణం, కొత్త మార్షలింగు యార్డ్ నిర్మాణం శీఘ్రగతిని సాగుతున్నవన్నారు. ఈ నిర్మాణాలు పూర్తి అయిన తరువాత విజయవాడలో రాకపోకల కిప్పుడున్న అవరోధాలు తొలగిపోగలవని చెప్పారు.

ఆదోని మార్కెట్ ధరలు

ఆదోని, జూన్ 28—వేరుసెనగ పుట్టి ధర రెడీ 165—0—0 సెనగనూనె 24 5/8 పా. రెడీ 16.09 జులై 15.73 ఆగస్టు 16.33, సెనగపిండి జులై 16.09 సెనగపిండి టన్నురేటు రెడీ 213, సీనట్లు 6-10-0, కొరమాండల్ 6-9-0, పత్తి 396 పా. ముంగారి 130-0-0, ఫారం 135-0-0, లక్ష్మి 165-0-0, పత్తిగింజలు లక్ష్మి రూపాయికి 10 పా. ఫారమ్ 7½ పా.

ఖమ్మంమెట్టులో శీతజ్వరం తీవ్రత

ఖమ్మంమెట్టు, జూన్ 26—ఖమ్మంమెట్టులో గత పది హేను రోజులుగా శీతజ్వరంతో బాధపడుతున్న రోగుల సంఖ్య రోజురోజుకు హెచ్చుతూ వున్నది. ఇప్పటికి ప్రభుత్వ వైద్యశాల లెక్కల ననుసరించి 600 మంది రోగులు శీతజ్వరంతో బాధపడుతున్నారని తెలిసింది. అనధికార వర్గాల ద్వారా దాదాపు వెయ్యిమంది ఈ పట్టణంలో శీతజ్వరానికి గురి అయినట్లు తెలుస్తున్నది.

అన్ని పాఠశాలలు జులై 3 వ తేదీ వరకు మూసివేయుటకు నిర్ణయించారు.

ఒంగోలులో ఫ్లూ తీవ్రత

ఒంగోలు, జూన్ 25—ఒంగోలులో శీతజ్వరం ఎక్కువవుతున్నది. ప్రభుత్వ హాస్పిటల్ లోను, ప్రయివేటు డాక్టర్ల వద్దను అనేకమంది ప్రతిరోజు చికిత్స పొందుతున్నారు.

ఒక్క గవర్నమెంటు హాస్పిటల్‌లోనే 14 వ తేదీనుంచి 24 వ తేదీవరకు 30 మంది ఔట్ పేషంట్లు, 27 మంది ఇన్‌పేషంట్లు చికిత్స పొందినట్లు రికార్డు చేయబడింది.

ఏ డాక్టరువద్ద చికిత్స పొందక, యింటివద్దనే శొంఠి కషాయం వగైరా మందులు పుచ్చుకొంటున్న వారి సంఖ్య తెలియదు గాని, ఎవరిని పలకరించినా, మా యింట్లో ఇద్దరికి, మా యింట్లో ముగ్గురికి ఫ్లూ తగిలిందని చెప్పేవారే. ఈ వ్యాధి తగిలి నెమ్మదించినవారు చాల బలహీనంగా కనబడుతున్నారు.

జిల్లా కలెక్టరు ఉత్తరువు ప్రకారం సినిమా మాటినీ ప్రదర్శనాలు ఆపివేయబడినవి. రైల్వే స్టేషన్‌లోని ఎ. ఆర్. రూము సిబ్బందికి ఈ వ్యాధి తగిలినందున, వడ్డించేవారు తక్కువైనందున మూడు రోజులపాటు భోజనం సెక్షన్ మూసివేయబడింది.

ఈ మునిసిపాలిటీ కమిషనరే హెల్త్ ఆఫీసరుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే హెల్త్ ఆఫీసరును ప్రత్యేకంగా నియమించి, పరిస్థితులను పరిశీలించి అవసరమైన సహాయం ప్రభుత్వం చెయ్యడం చాల అవసరం.

అమెరికన్ ...ాని రాక

ద్వీపావళిపై పెకింగ్ ఫిరంగి దాడులు

...పే, జూన్ 27—చైనా తీరానికి ఎదురుగా చైనీస్ జాతీయవాదుల ఆధీనంలో వున్న క్వెమోయ్ దీవిపై చైనీస్ కమ్యూనిస్టులు వారం రోజుల ఈ మధ్య అప్పుడే మూడుసార్లు నడిగడ్డపై గల తమ శతఘ్ని స్థావరాల నుంచి తీవ్రంగా కాల్పులు జరిపిన ఫలితంగా ఏర్పడిన ఫార్మోజా జలసంధి ప్రాంతంలో క్రొత్తగా ఏర్పడిన క్లిష్టపరిస్థితిని గురించి చర్చించడానికి పసిఫిక్ ప్రాంతంలోని అమెరికన్ సర్వసేనాని ...లిక్స్ స్టంప్ నేడిక్కడకు వచ్చారు.

ఇక్కడ వున్న అమెరికన్ ఉన్నతోద్యోగులతో ప్రతిదించిన పిమ్మట అమెరికన్ సర్వసేనాని, క్వెమోయ్ దీవులపై తాజాగా జరిగిన దాడిని గురించి స్వయంగా తెలుసుకోడానికి చైనీస్ నేషనలిస్టు రక్షణ శాఖా కార్యాలయానికి వెళ్ళాడు.

నేటి ఉదయం చైనా నడిగడ్డపై గల చైనీస్ కమ్యూనిస్టు శతఘ్నిదళాలు దక్షిణాన వున్న క్వెమోయ్ దీవులపై మాత్రమేకాక, వూ చౌకు సమీపంలోని మట్సూ దీవులపై కూడా ఫిరంగి గుండ్లతో అగ్నివర్షం కురిపించడం ప్రారంభించాయి. కమ్యూనిస్టు శతఘ్నులు క్రిందటి శనివారంనాడు, సోమవారంనాడు క్వెమోయ్ దీవులను తీవ్రంగా మరి చినసంగతి పాఠకులకు విదితమే.

మూడు కమ్యూనిస్టు ఫ్రిగేట్ నౌకలు అమోయ్ రేవు వెలుపల వుండి క్వెమోయ్ ద్వీపావళికి చెందిన లాతన్ దీవిపై ఫిరంగి గుళ్లను ప్రయోగించడం ప్రారంభించినవని చైనీస్ నేషనలిస్టు రక్షణ శాఖ నేడిక్కడ ప్రకటించింది.

నేటి మధ్యాహ్నం నడగడ్డపై గల కమ్యూనిస్టు శతఘ్నులు క్వెమోయ్ ద్వీపంపై అగ్నివర్షం కురిపించినట్టు కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఖాసీ, జైంతియాహిల్స్ జిల్లా సలహా సంఘానికి ఎన్నికలను వాయిదా వేయాలని అస్సాం ప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా ఖాసీ కొండజాతులలోని కొన్ని వర్గాల వారు గురువారం నాడు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనం జరిపారు.

పశ్చిమ జర్మనీకి తిరిగి రష్యా హెచ్చరిక

అణ్వస్త్ర సేకరణకు, ఏకీకరణకు పొత్తు కుదరదని స్పష్టీకరణ

మాస్కో, జూన్ 27—పశ్చిమ జర్మనీ ఒకవైపున తన సైన్యాన్ని అణ్వస్త్ర సమన్వితంగా చేయాలని, మరొకవైపున జర్మనీ ఏకీకరణ జరగాలని కోరడం పరస్పర విరుద్ధంగా వున్నదని సోవియట్ రష్యా పశ్చిమ జర్మనీకి క్రొత్తగా పంపిన ఒక లేఖలో స్పష్టం చేసినట్టు నేడిచ్చటి రాజకీయ వర్గాలవారు విశదం చేశారు.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో ఇచ్చటి పశ్చిమ జర్మన్ రాయబారి డాక్టర్ విల్ హెల్మ్ హాస్‌కు అందజేసిన ఈ లేఖలో ఆయుధ విసర్జన ఒడంబడిక జరగడానికి పశ్చిమ జర్మనీ రాజకీయ షరతులను విధిస్తున్నదని రష్యా ఆరోపించినట్టు కూడా ఈ వర్గాలవారు తెల్పుతున్నారు.

పశ్చిమ జర్మనీ మే 23వ తేదీని వ్రాసిన లేఖకు సమాధానంగా రష్యా ఈ లేఖను వ్రాసింది. తన సైన్యానికి అణ్వస్త్రాల సప్లయిని, తన భూభాగంలో అణ్వస్త్రాలను నిల్వనివ్వడానికి పశ్చిమ జర్మనీ నిరాకరించాలని రష్యా చేసిన సూచనను బాన్ ప్రభుత్వం తన మే 23వ తేదీ లేఖలో తిరస్కరించింది.

ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న ఆయుధ విసర్జన చర్చలలో పాశ్చాత్య రాజ్యాలతో సహకరించడం ద్వారా ఆయుధ నిర్మాణంలో పోటిని నిరారించడానికి తోడ్పడ వలసిందిగా ఈ లేఖలో పశ్చిమ జర్మనీ రష్యాకు విజ్ఞప్తి చేసింది కూడా.

తన సైన్యానికి అణ్వస్త్రాలను స్వీకరించి, తన భూభాగంలో అణ్వస్త్రాలు నిల్వబడడానికి అనుమతించినచో పశ్చిమ జర్మనీ అణ్వస్త్ర యుద్ధం వస్తే "శ్మశాన భూమి"గా మారడం తథ్యమని తాను ఆదిలో ఏప్రిల్ 27వ తేదీని వ్రాసిన లేఖలో చేసిన హెచ్చరికనే రష్యా నేటి లేఖలో మరొకసారి చేసింది.

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాల సప్లయిని ఐల పరిచేవారిని జర్మనీ ఏకీకరణకు తిలోదకాలను విడిచి పెట్టించినవారుగా చరిత్ర పరిగణించగలదని కూడా ఈ లేఖలో స్పష్టం చేయబడిందట.

కరాచీలో నీటి ఎద్దడి

ప్రభుత్వోద్యోగుల పితూరీ

కరాచీ, జూన్ 27—నిన్న సాయంకాలం ఇక్కడ కొన్ని వందల మంది పౌరులు—వీరిలో ఎక్కువ మంది ప్రభుత్వోద్యోగులు తాము కాపురమున్న ప్రాంతంలో నీరు లేకపోవడంవల్ల చిన్న పితూరీ లేవదీశారు.

వీరు సాయంకాలం యిండ్లకు తిరిగివచ్చిన తర్వాత చూడగా కొళాయిలలో నీరు లేదు. కోపంతో ఆ ప్రాంతపు పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంట్ కార్యాలయానికి గుంపుగా వెళ్ళారు. ఆ కార్యాలయం తలుపులు మూసివుండడం చూచి, కోపంతో తలుపులు, కిటికీలు బద్దలు కొట్టారు. ఎవరికీ గాయాలు తగులలేదు.

ఈ సందర్భంగా నిన్నరాత్రి పోలీసులు ఒక అతనిని అరెస్టు చేశారని తెలుస్తున్నది. కాని, దాదాపు డజన్ మంది అరెస్టు చేయబడినట్టు పౌరులు అంటున్నారు.

జపాన్‌లోని అమెరికన్ వైమానిక స్థావరాలు

జులైలో టోకియోకు అప్పగింత

టోకియో, జూన్ 26—జపాన్‌లో ప్రస్తుతం తన ఆక్రమణ క్రింద గల నాలుగు వైమానిక స్థావరాలను పూర్తిగా గాని, వాటిలో కొంత భాగాన్నిగాని వచ్చే జులై నెలకి అమెరికా జాపనీస్ ప్రభుత్వానికి అప్పగింత పెట్టగలదని అమెరికన్ పంచమ వైమానిక దళం కమాండర్ లెఫ్టినెంట్—జనరల్ ఫ్రెడరిక్ హెచ్. స్మిత్ నేడిక్కడ ప్రకటించాడు.

ప్రెసిడెంట్ ఐసెనహోవర్, జాప్ ప్రధాని కిషీ కలిసి క్రిందటి వారంలో వాషింగ్టన్‌లో జపాన్‌నుంచి అమెరికన్ సాయుధ బలాలు నెమ్మదిగా ఉపసంహరించుకోబడగల వంటూ చేసిన సంయుక్త ప్రకటనను పురస్కరించుకొని ఈ చర్య తీసుకొనబడుతున్నట్టు ఆయన వివరించాడు.

హైదరాబాద్, జూన్ 25—హ్యాంబర్గ్ యూనివర్సిటీలో పోస్టు—గ్రాడ్యుయేట్ కోర్సులు అభ్యసించడానికి పరిశోధనలు జరపడానికి భారతీయ విద్యార్థులకు 10 స్కాలర్‌షిప్పులు బహూకరించడానికి హ్యాంబర్గ్ సిటీ సెనేట్‌వారు చేసిన ప్రతిపాదనను ఇండియా ప్రభుత్వం విద్యాశాఖవారు ఆమోదించారు. ఈ స్కాలర్‌షిప్పులు 1957 నవంబర్ నుంచి మూడు సంవత్సరాల వరకు ఇవ్వబడుతాయి. ఈ దిగువ కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ గలవు. మెడిసిన్ బయాలజీ, జనరల్ బోటనీ, అప్లయిడ్ బోటనీ, జువాలజీ, సైన్స్ ఆఫ్ ఫిషరీ, ఆంథ్రొపాలజీ, న్యూట్రిషన్ కెమిస్ట్రీ, మాథమాటిక్స్, మెటియోరాలజీ, మినరాలజీ, ఓషనోగ్రఫీ, ఫిజిక్స్.

నైజీరియాకు స్వాతంత్ర్య ప్రదానం సమస్య

1960 దాకా వాయిదా

లండన్, జూన్ 26—తన వలసదేశాలన్నింటిలోనికి మిక్కిలి పెద్దదైన నైజీరియాకు బ్రిటన్ స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది. కాని, 1960లో క్రొత్త నైజీరియన్ ఫెడరల్ పార్లమెంటు సమావేశమై అధికార తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసేవరకు ఈ స్వాతంత్ర్య ప్రదానం జరగబోదు.

నైజీరియా భవితవ్యంపై ఇక్కడ బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులకు, నైజీరియన్ ప్రతినిధులకు మధ్య నెలరోజులపాటు జరిగిన సంప్రతింపుల పర్యవసానంపై నేడు వెలువరించబడిన అధికార ప్రకటనలో పై విషయం తెల్పబడింది.

నైజీరియాకు 1959లో స్వాతంత్ర్యాన్ని ప్రదానం చేయవలసిందిగా నైజీరియన్ ప్రతినిధులు కోరగా, మొత్తం నైజీరియాలో జనరల్ ఎన్నికలు జరగడం ద్వారా ఏర్పడగల క్రొత్త ఫెడరల్ పార్లమెంటు 1960 సంవత్సరారంభంలో సమావేశమయేవరకు తాను స్వాతంత్ర్య ప్రదానానికి తేదీని నిర్ణయించజాలనని బ్రిటన్ తెలియజేసింది.

మొత్తం మీద స్వాతంత్ర్య ప్రదానం చేయగలనని నైజీరియాకు బ్రిటన్ హామీ నిచ్చింది.

నైజీరియాలో మూడు మండలాలు వున్నవి. స్వాతంత్ర్య ప్రదానానికి బ్రిటన్ నిర్దిష్టంగా ఒక తేదీని నిర్ణయించి చెప్పనందుకు తూర్పు, పశ్చిమ, ఉత్తర నైజీరియాల ప్రధాన మంత్రులు తమ ఆశాభంగాన్ని ప్రకటించినట్టు నేటి అధికార ప్రకటనలో విశదం చేయబడింది.

అయితే, తూర్పు, పశ్చిమ నైజీరియాలకు ఈ యేడు స్వపరిపాలనను ప్రసాదించడానికి బ్రిటన్ ఇదివరకే అంగీకరించింది. ముస్లింలు అత్యధిక సంఖ్యాకులుగా వున్న ఉత్తర నైజీరియా ప్రధాని మాత్రం తన ప్రాంతానికి 1959 వరకు స్వపరిపాలన అవసరం లేదని తెలియజేశాడట.

జాతివిచక్షణ పట్ల నిరసనగా భారతీయ ఊరేగింపులు

దక్షిణాఫ్రికా పోలీసులు బెత్తాలను ప్రయోగించి చెదరగొట్టారట

జోహాన్స్‌బర్గ్, జూన్ 27—నిన్న రాత్రి ఇక్కడ ప్రభుత్వపు జాతి విచక్షణ విధానాల పట్ల నిరసన సూచకంగా భారతీయులు కాగడాలతో జరిపిన రెండు ప్రదర్శనాలను కూడా పోలీసులు బెత్తాలను ప్రయోగించి చెదరగొట్టివేశారు.

ఈ పోలీసు చర్య ఫలితంగా 11, 15 ఏళ్ళ మధ్యవయస్సుగల ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలతో సహా మొత్తం 15 మంది భారతీయులు గాయపడ్డారనీ, ఇద్దరు పోలీసులకు కూడా తలపై దెబ్బలు తగిలాయనీ ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్‌కు చెందిన ఒక ప్రతినిధి తెలియజేశాడు.

ఈ రెండు ఊరేగింపులలోను మొదటిదానికి ఒక భారతీయ మహిళ నాయకత్వం వహించింది. ఊరేగింపు జరపడానికి ప్రభుత్వం వద్ద నుంచి పొందిన అనుమతిని చూపడానికి ఈమె నిరాకరించినందున ఈ ఊరేగింపై బెత్తాల చార్జి చేయవలసి వచ్చిందని పోలీసులు అన్నారు.

నగరంలో రెండవ ఊరేగింపుపై పోలీసులు బెత్తాలను ప్రయోగిస్తూ వుండగా భారతీయులు ప్రక్క వీధులలోనికి పరుగెత్తారనీ, వారిని పోలీసులు వెన్నంటి తరిమారనీ తెలుస్తున్నది.

ఒక భారతీయుడు పోలీసు వ్యాన్‌వద్దకు పరుగెత్తుకువెళ్లి, తనను కొట్టవలసిందిగా వారిని సవాల్ చేశాడు. ఇంతలో అతని మిత్రులు ముందుకువెళ్లి అతనిని దూరంగా ఈడ్చుకొనిపోయారు.

ప్రభుత్వం అమలు జరుపుతున్న జాతి విచక్షణ విధానాలపట్ల నిరసన సూచకంగా దేశంలోని శ్వేతేతర జాతీయుల సంస్థలు నేడు దేశవ్యాప్తంగా ప్రదర్శనాలు, ఊరేగింపులు జరగాలని చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని జోహాన్స్‌బర్గ్‌లో ఈ ఊరేగింపులు జరపబడ్డాయి. నగరంలోని ఆఫ్రికన్ పనివారిలో దాదాపు సగంమంది నేడు పనులకు వెళ్లలేదు.

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ నేడొక ప్రకటన చేస్తూ, ఈ పోలీసుచర్యలను ఖండించి, ఒక న్యాయవిచారణ సంఘాన్ని ఏర్పాటుచేసి ప్రజలపై పోలీసుజులుంను గురించి పూర్తిగా దర్యాప్తు చేయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పోలీసుశాఖ నిరాకరణ

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన కాగడాల ఊరేగింపులోని వారికి, పోలీసులకు మధ్య సంఘర్షణలు జరిగినట్టు వెలువడిన వార్తలు నిరాధారమైనవని జోహాన్స్‌బర్గ్ పోలీసు అసిస్టెంట్ కమిషనర్ బ్రిగేడియర్ జె. సి. ఎల్ఫ్ నేడొక ప్రకటన చేశాడు.

పోలీసులు నిన్న రాత్రి బెత్తాలను అసలు ప్రయోగించనేలేదని నగరంలోని రకెలెండ్ పార్క్ పోలీసు శాఖా కమాండెంట్ మేజర్ గిర్బ్లెన్ హ్యూయిన్ కూడా ప్రకటించాడు.

"ర్యాండ్ డెయిలీ మెయిల్" పత్రిక నేటి తన మొదటి పుటలో రెండు ఫోటోగ్రాఫ్‌లను ప్రకటించింది. వీటిలో ఒకదానిలో పురుషులు, స్త్రీలు వెలుగుతున్న కాగడాలను పట్టుకొని ఊరేగుతున్నారు. రెండవ దానిలో ఆఫ్రికన్ పోలీసులు లాఠీలను, బెత్తాలను పట్టుకొని తిరుగుతున్నారు.

నిన్నరాత్రి జరిగిన రెండు ఊరేగింపులను కూడా పోలీసులు చెదరగొట్టివేశారనీ, ఈ సందర్భంలో వారు ముగ్గురు మహిళలను, ఒక పురుషుని అరెస్టుచేసి, స్టేషన్‌కు తీసుకువెళ్లి తరవాత విడిచిపెట్టివేశారనీ ఈ పత్రిక వ్రాసింది కూడా. పోలీసులు బెత్తాలను ప్రయోగించగా, ఊరేగింపులోని వారు పోలీసులపైకి వెలుగుతున్న కాగడాలను విసిరారట.

రష్యాలో భూకంపం

మాస్కో, జూన్ 27—సైబీరియా సరిహద్దులలోని చిటా పట్టణంలో భూకంపం సంభవించగా అనేక ఇళ్లు, గోడలు బీటలు వారినవని సోవియట్ వార్తా సంస్థ "టాస్" నేడు ప్రకటించింది.

దక్షిణ కొరియాకు క్రొత్త ఆయుధాల సరఫరాకు మిత్రరాజ్యసమితి నిర్ణయం

—పెకింగ్ ప్రభుత్వం అధిక్షేపణ

హాంగ్‌కాంగ్, జూన్ 27—దక్షిణ కొరియాకు ఆధునిక ఆయుధాలను సప్లయి చేయడానికి తాను నిర్ణయించుకున్నట్టు ప్రకటించడం ద్వారా, కొరియా యుద్ధ విరమణ ఒడంబడిక రీత్యా తనకు గల బాధ్యతలను మిత్రరాజ్య సమితి సైనిక ప్రధాన కార్యాలయం త్రోసిరాజు చేసినందుకు చైనీస్ రిపబ్లిక్ నేడు విమర్శించినట్టు న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

చైనీస్ విదేశాంగ కార్యాలయం నేడు చేసిన ఒక ప్రకటనలో భాగంగా సమితి నిర్ణయాన్ని పై విధంగా ఖండించిందనీ, ఉభయ కొరియాల నుంచి విదేశ సైన్యాలన్నింటి ఉపసంహరణను, కొరియా ఏకీకరణను సాధించే నిమిత్తం ఒక అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేయబడాలనే ఉత్తర కొరియా ప్రతిపాదనను చైనీస్ రిపబ్లిక్ పూర్తిగా బలపరుస్తున్నదని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడిందనీ ఈ చైనీస్ వార్తా సంస్థ వివరించింది.

యుద్ధ విరమణ ఒడంబడికకు విఘాతకరంగా ఉత్తరకొరియన్‌లు, చైనీస్ ఉత్తర కొరియాకు ఆధునిక ఆయుధాలను ఇదివరకే చేరవేసినందున, ఉత్తర కొరియాతో ఆయుధాల విషయంలో సరిసమానమైన ఉజ్జీగా చేసే నిమిత్తం దక్షిణ కొరియాకు తాను ప్రాతపడిపోయిన ఆయుధాల స్థానే క్రొత్త రకం ఆయుధాలను సప్లయి చేయడానికి నిర్ణయించుకున్నట్టు మిత్రరాజ్య సమితి సైనిక ప్రధాన కార్యాలయం క్రిందటి వారంలో ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

చైనీస్ విదేశాంగ కార్యాలయం చేసిన ప్రకటనలో ఇంకా క్రింది విధంగా వున్నది:

"మిత్రరాజ్యసమితి సైనిక ప్రధాన కార్యాలయం నిర్ణయం, కొరియా యుద్ధ విరమణ ఒడంబడికకు బాహాటంగా విఘాతం కలిగించడానికి సమితి తరపున అమెరికా తీసుకున్న కర్యానికి కాలుదువ్వే చర్య అనడానికి కేమీ సందేహం లేదు. ఈ చర్య కొరియాలోను, మొత్తం తూర్పు ఆసియాలోను శాంతికి ముప్పును తెచ్చిపెట్టగల ప్రమాదం పూర్తిగా వున్నది.

"ఉత్తరకొరియా, చైనా కూడా కొరియా యుద్ధ విరమణ ఒడంబడికను అక్షరాల అమలు జరుపుతూ కొరియా సమస్య శాంతియుత పరిష్కారానికై తమ యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేస్తున్నవి."

కొరియా ఏకీకరణ సమస్య

ఐసెన్‌హోవర్ వైఖరి

వాషింగ్టన్, జూన్ 26—కొరియా ఏకీకరణపై క్రొత్తగా అంతర్జాతీయ సమావేశం ఏర్పాటుపై ఉత్తర కొరియన్‌లు అధికార రీత్యా ఏవైనా సూచనలను చేస్తే, వాటిని గురించి అమెరికా తన మిత్ర రాజ్యాలతో చర్చించగలదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో విశదం చేశారు.

ఉభయ కొరియాల నుంచి విదేశ సైన్యాల ఉపసంహరణను సాధించడానికి ఒక అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేయబడా లంటూ నిన్న కొరియా యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘ సమావేశంలో కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా ఆయన పై విధంగా సమాధానం చెప్పారు.

రైల్వే సిగ్నలింగ్ శిక్షణకు స్కూల్

మొత్తం దేశానికి లాలాగూడాలో అక్టోబర్‌లో ప్రారంభం

హైదరాబాద్, జూన్ 27—లాలాగూడాలో అక్టోబర్ ఆఖరులో ఆల్ ఇండియా రైల్వే సిగ్నల్ ట్రెయినింగ్ స్కూల్ ప్రారంభించబడగలదని నేడిక్కడ తెలియవచ్చింది. ఈ సంస్థ ఆట్టి వాటిలో మొత్తం దేశానికి మొదటిది కాగలదు.

ఈ సంస్థను నెలకొల్పడానికి 10.5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈ స్కూల్‌లో రైల్వే సిగ్నలింగ్‌లో 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడగలదు.

ఇందులో శిక్షణ పొందిన విద్యారులకు రైల్వేల ఇన్‌స్పెక్షన్ శాఖలో వుద్యోగాలు ఇవ్వబడుతాయి.

ఈ స్కూల్‌లో చదివే విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయబడగలదు. అధ్యాపకులకు ఇళ్లు ఇవ్వబడుతాయి.

కేరళ గవర్నర్

కోయంబత్తూరు, జూన్ 28—కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నేటి సాయంత్రం విమానంలో ఇక్కడికి వచ్చారు.

రేపు ఇక్కడ జరుగనున్న సదరన్ ఫారెస్టు రేంజర్స్ కాలేజి స్నాతకోత్సవానికి ఆయన అధ్యక్షత వహిస్తారు.

తమిళనాడులో సత్యాగ్రహానికి సోషలిస్టుల సన్నాహాలు

హైదరాబాద్, జూన్ 27—సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంవారు పార్టీ శాఖలను జులై 9వ తేదీన ఉత్తరప్రదేశ్—తమిళనాడు దినోత్సవం జరపాలని కోరినారు. మద్రాసు రాష్ట్రంలో శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించడానికి తమిళనాడు శాఖకు అనుమతి ఇవ్వబడిందని నేడు సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంవారు ఒక ప్రకటన చేస్తూ తెలియజేశారు.

పాక్ ప్రధాని అమెరికా పర్యటన

ఐసెన్‌హోవర్ ఆహ్వానంపై

కరాచీ, జూన్ 26—పాకిస్థాన్ ప్రధాని సుహ్రావర్ది, పదిరోజులు అమెరికా పర్యటనకు రావాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పంపిన ఆహ్వానాన్ని ఆమోదించినట్టు, "డాన్" పత్రిక నేటి ఉదయం ప్రకటించింది.

ఈ పత్రిక లండన్ విలేకరికి విశ్వసనీయమైన రాజకీయ వర్గాలద్వారా తెలియవచ్చినట్టు ఈ వార్త పంపాడు. దీని ప్రకారం పాకిస్థాన్ ప్రధాని కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం స్పెయిన్ పర్యటనను పూర్తి చేసుకొని, జులై 10 లేదా 11 తేదీలలో వాషింగ్టన్‌కు బయలుదేర వచ్చునని తెలుస్తున్నది. శ్రీ సుహ్రావర్ది గత వారం లండన్‌కు వెడుతూ బీరుట్‌లో ఆగినప్పుడు, అమెరికా ప్రెసిడెంటు ఆహ్వానం అందినదట.

శ్రీ సుహ్రావర్ది, అమెరికాలో వున్నప్పుడు మొదటి మూడు రోజులు వాషింగ్టన్‌లోనే వుండి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో ప్రయివేటు సమాలోచనలు జరపగలరట.

పాకిస్థాన్ తొలి ప్రధాని శ్రీ లియాకత్ అలీఖాన్ 1950 మేలో అమెరికాను సందర్శించాడు. కనక అమెరికా సందర్శిస్తున్న పాకిస్థాన్ ప్రధానులలో శ్రీ సుహ్రావర్ది రెండవవాడన్నమాట.

లఘు పరిశ్రమల అభివృద్ధికి వర్క్‌షాప్

పశ్చిమ జర్మనీ సహాయంతో సంస్థాపన

న్యూఢిల్లీ, జూన్ 28—పశ్చిమ జర్మనీ సాంకేతిక, ఆర్థిక సహాయాలతో లఘుపరిశ్రమల అభివృద్ధికిగాను, పారిశ్రామికులకు శిక్షణ నిచ్చే ఒక వర్క్‌షాప్‌ను నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

అనేక విధములైన పరిశ్రమలలో పనిచేసే వారికి శిక్షణ నివ్వగల ఈ వర్క్‌షాపు ఢిల్లీ సమీపంలోని ఓఖ్లాలో స్థాపించబడగలదు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి ఇలాంటి వర్క్‌షాప్ ఒకటి అత్యవసరమని చాలాకాలంగా భావించబడుతున్నది. ఒక వైపున లఘుపరిశ్రమలలో పనిచేసేవారికి శిక్షణ నివ్వడానికి మరొక వైపున ఆట్టి పరిశ్రమలకు అవసరమైన చిన్న చిన్న యంత్రాలను తయారుచేయడానికి ఈ వర్క్‌షాప్ ఉపకరించగలదు.

దీనిని స్థాపించడానికి 97 లక్షలు వ్యయం కాగలదు. ఇందుకు అవసరమైన అనేక యంత్రాలకు 50 లక్షలవరకు పెట్టుబడి పెట్టడానికి పశ్చిమ జర్మనీ ఆమోదించింది. మూడేళ్ళవరకు ఈ వర్క్‌షాప్‌లో జర్మనీ నిపుణులు వుండి అక్కడ నేర్చుకొనేవార్కి శిక్షణ నిస్తారు. ఇండియా ప్రభుత్వం మిగిలిన 47 లక్షలను భరిస్తుంది.

పాకిస్థాన్‌లో స్థిరపడడానికి 400 జాపనీస్ కుటుంబాలు

కరాచీ, జూన్ 27—పాకిస్థాన్‌లో జాపనీస్ వలసను ఉద్దేశించి ప్రవేశపెట్టే కార్యక్రమం త్వరగా అమలు జరిగేటట్టు చూడ్డానికి పశ్చిమ పాకిస్థాన్‌లోని ఘులాం మహమ్మద్ బ్యారేజ ప్రాంతంలో దాదాపు 400 జాపనీస్ కుటుంబాలవారు స్థిరపడిపోవడానికి వీలుగా 5000 ఎకరాలు కేటాయించగలమని పాకిస్థాన్ సూచించిందట.

జపాన్ ప్రధాని కిషీ యిటీవల యిక్కడకు వచ్చినప్పుడు ఈ సూచన చేయబడింది. అందువల్ల జపాన్ ప్రతినిధుల బృంద మొకటి త్వరలోనే పాకిస్థాన్ రానున్నది. ఇక్కడ స్థిరపడగోరే వారికి పాకిస్థాన్ పౌరసత్వం నివ్వగలమని కూడా పాక్ అధికారులు సూచించారట.

ఫిలిప్స్ బిసిఏ 236 బి/యు



వెల: రూ. 135/- (స్థానిక పన్నులు అదనము)

ఈ చిన్న సెట్టు ప్రతిఒక్కరికీ, ప్రతిచోటిలోను

ప్రతి వారికి, అందుబాటులోని ధరకు లభించు రేడియో ఇదిగో. ఈ అందమైన, తక్కువ ధర, మీడియం షార్టువేవుల సెట్టు, అద్భుతమైన పనితనము నిచ్చు చున్నది.

- రెండు వేవ్ బాండులు - మీడియం, షార్టువేవ్.
- బ్యాటరీ మూడలు 4 వాల్వులు, AC/DC - 5 వాల్వులు.
- దృఢమైనది, శక్తివంతమైనది.
- అన్ని శీతోష్ణ స్థితులకనుగుణ్యము.

ఫిలిప్స్ వ్యాపారము, సర్వీసును జతగా పోషిస్తున్నది.

PHILIPS ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.

PSPI-36/57

సెంట్రల్ డీసెల్ ఇంజన్లు

6/T అండ్ 8 హా. ప.

రెడీ స్టాకులలోనుండి దొరకును.

వివరములకు, విడిభాగములకు దిగువ చోటికి వ్రాయండి

నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్., గాంధీనగర్ ...వీధి, విజయవాడ.

రత్నాభిరాం అండ్ కో., మెయిన్ రోడ్డు, కాకినాడ.

విద్యార్థికి ఆదర్శమైన కలం



క్లాస్ నోట్సుకు, చక్కని హోం వర్కుకు, పరీక్షలకు, సులభంగా వ్రాయడానికి అతనికి నమ్మకమైన కలం కావాలి....

- సిరా కారడానికి ఆడ్డం వుండదు
- బంగారుగా పడదు
- రాసుకోడు

అతని ఎన్నిక తప్పకుండా ఇదే

CHAMPION

the choice of all

గుజరాత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి - 2.

రామ్‌ప్రసాద్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

3 6-261, యూనివర్సిటీ రోడ్డు, హిమాయత్ నగర్, హైదరాబాద్-1.

ఓవర్సీర్స్ కోర్స్

సివిల్ ఇంజనీరింగ్‌లో జరుగు ఆంధ్ర, మద్రాసు గవర్నమెంటు పరీక్షలకు యోగ్యతలు, అనుభవము గల ఇంజనీర్లచే సమర్థనీయంగా శిక్షణ ఇవ్వబడును. చక్కని హాస్టలు వసతి గలదు. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారములకు రు. 1/- మనియార్డరుద్వారా రు R. P. C. పి. 501, జూబిలీ హిల్స్, హైదరాబాద్-4, కు పంపవలెను. ఇవి పై ఆడ్రసునందు కూడా దొరుకును.

ఎ. ఎమ్. ఎ. ప్రసాదరావు, బి. ఇ. (ఆనర్సు), ఏ. ఎం. ఐ. ఇ. డైరెక్టరు.

ఓవర్సీర్ డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు

ఎస్. ఎస్. ఎల్. సి. / మెట్రిక్యులేషన్ తప్పినా, ప్యాసయినా, కాంపోజిట్ లెక్కలతో సహా అయినా కాకపోయినా, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు మా కాలేజీలోచేరి చదువవచ్చును. హాస్టలు, లైబ్రరీ కలవు. ఆడవారు చేరవచ్చును. కృష్ణా పుష్కర హడావిడివలనను తీవ్ర ఫ్లూ జ్వరముల వలనను, కాలేజి ప్రారంభము జూలై 4 కు మార్చబడినది. ప్రాస్పెక్టసు, అప్లికేషను ఫారముల కొరకు ఒక రూపాయ మనియార్డరు పంపవలెను.

ప్రిన్సిపాల్: బి. జానకిరామయ్య, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధినగరం, విజయవాడ-2. Publicity Arts

ఎక్కువ అందంగా, పడుచుతనంగా కనిపించండి

కేరళ చందనసబ్బును నిత్యం వాడటం వల్ల మీరు విశ్వయంగా ఎక్కువ అందంగాను, పడుచుతనంగాను, కళాకాంతులతోను కనిపించ గలరు. ఇందులోని మేలైన చందనపుతైలము, పట్టి వేళ్ళ తైలములతో కలిసిన దీని గొప్ప నురగ, మీ చర్మమును మృదువుగ, మనోహరముగ చేయును.

కేరళ చందన సబ్బు

పరిశుద్ధమైన తైలములు.

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్.



కేరళ ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ.

SISTA s-KS-46

'అనాసిన్' నొప్పిని జయించుటకు నాలుగు మందుల కూడిక

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫీన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'—గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి సరసముల ముఖ్యస్థానము అందు సంయుక్తపర్చను జరిపి, తలనొప్పులు, జలుబు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి యూథిగా, మరపితమైన శీఘ్రమైనముక్తి ని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అధికవేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉద్రేకముగాని కలిగించదు. 'అనాసిన్' ఒకలాడి జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివారును 'అనాసిన్' ను కొనగలరు.

ఒక ప్యాకెట్ దర 12 నయా పైసలు మాత్రమే

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

జాఫ్రి మేన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. రిజిస్టర్డు ఉపయోగదారులు.

ఒక ప్యాకెట్ దర 12 నయా పైసలు మాత్రమే

హెచ్చరిక నోటీసు



రిజిస్టర్డు డిజైను
ఎస్. ఏ. సం. 81305.

ఈ సీసాను
దుర్వినియోగ పరచగూడదు

ఇక్కడ బొమ్మలో చూపిన డిజైను గల సీసా, మద్రాసు—1, నం. 165, గోవిందప్పనాయక్ వీధి లోని స్వస్తిక్ ఏజన్సీ వారిచే తయారుచేయబడి, అమ్మబడుతున్న ఆముదము, పన్నీరు, తేనె తదితర నూనెలకు ప్రత్యేకమైన కంటెయినరుగా వాడబడుతున్నది. ఈ సీసా రిజిస్టర్డు డిజైన్ నం. 81305. అది ఇండియన్ పేటెంట్ & డిజైన్స్ ఆక్టు క్రింద రిజిస్టరు కాబడింది. ఈ డిజైను మద్రాసు-1, నం. 165, గోవిందప్ప నాయక్ వీధి యందలి స్వస్తిక్ ఏజన్సీ వారికి మాత్రమే చెందిన ఆస్తి. కాబట్టి ఇటువంటి డిజైనుగల సీసాను ఎవరైనా దుర్వినియోగ పరిచినా, అధికారం లేకుండా వాడినా, ఇతర రకం ఆముదం నూనెలుకాని, ఏ ఇతరసరుకులుకాని ఇటువంటి సీసాలలో అమ్మినా వారు స్వస్తిక్ ఏజన్సీ వారి రిజిస్టర్డు డిజైనును అతిక్రమించినవా రగుదురు.

ఇటువంటి డిజైను గల సీసాలను ఎవరైనా దుర్విని యోగపరిచినా, ఈసీసాను అధికారం లేకుండా వాడినా, తమ స్వంత ఆముదం నూనెను కానీ, ఇతర సరుకు లను కానీ ఇటువంటి సీసాలలో అమ్మినా వారిమీద సివిల్, క్రిమినల్ చర్య తీసుకొంటామని మేము యిందుమూలంగా హెచ్చరిక చేస్తున్నాము.

స్వస్తిక్ ఏజన్సీ,
165, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు-1.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ — కమ్యూనిటీ డెవలప్‌మెంట్—సోషల్ ఎడ్యుకేషన్
స్త్రీ, పురుష ఆర్గనైజర్ల నియామకం.

ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రాంతం, 11 జిల్లాలలో నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసులలోను, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులలోను 88 మంది సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు (44 మంది పురుషులు, 44 మంది స్త్రీలు,) దరఖాస్తులు 15—7—57 వరకు కోరబడుతున్నవి. ఈ ఉద్యోగములు ప్రస్తుతము తాత్కాలికము.

అర్హతలు :

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు (పురుషులు) రికగ్నైజు కాబడిన యూనివర్శిటీలో బాచులర్ డిగ్రీ పొందివుండవలెను. సాంఘిక, గ్రామీణ పునర్నిర్మాణ కార్యకలాపాలలో నడప బడుతున్న రికగ్నైజు కాబడిన సంస్థయందు సాంఘిక సేవలో కనీసము 5 సంవత్సరముల అనుభవము కలిగివుండి, డిగ్రీ పొందియున్నవారికి ప్రాముఖ్యమివ్వబడును.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు (స్త్రీలు) రికగ్నైజు కాబడిన యూనివర్శిటీలో బాచులర్ డిగ్రీ పొందివుండవలెను. లేదా సాంఘిక సేవలో కనీసము 3 సంవత్సరముల నిరూపిత మైన అనుభవం కలిగివుండి ఇంటర్‌మీడియేట్ ప్యాసై వుండవలెను.

ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలలో మునిసిపల్, డిస్ట్రిక్టుబోర్డు లేదా రికగ్నైజు కాబడిన ఎయిడెడ్ స్కూళ్ళలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ట్రెయిండ్ టీచరు, సంఘ సేవలో ఆసక్తికలవారు కూడా సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల (స్త్రీలు) ఉద్యోగములకు దరఖాస్తు చేసేందుక అర్హత కలిగి వుందురు.

వయస్సు :

15—7—57 తేదికి 21 సంవత్సరములు పూర్తిచేసి ఉండవలెను. అయితే అదే తేదీ నాటికి 45 సంవత్సరముల వయస్సు మించి ఉండకూడదు.

జీతము :

మామూలు అలవెన్సులతో నెలకు రు. 125—5—200 జీతము. స్టేట్‌లో దరిమిలా ప్రకటింపబడు ఏ ప్రదేశములోనైనా, సెలెక్షన్ కమిటీ ఎదుట ఇంటర్‌వ్యూకు హాజరయ్యే నిమిత్తం అభ్యర్థులు సిద్ధపడి వుండవలెను. ఇంటర్‌వ్యూకు సంబంధించిన ప్రయాణమునకు అలవెన్సు ఇవ్వబడదు. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలనలో తగినవారని తోచిన అభ్యర్థులు ఇంటర్‌వ్యూకు పిలవబడతారు.

సెలెక్టు అయిన అభ్యర్థులు అయిదు నెలలపాటు ప్రత్యేక కోర్సు శిక్షణ పొందవలసివుండును. వారికి తప్పగించిన విధులను వారు తృప్తికరముగా నిర్వర్తించినచో, ఉద్యోగములో వారు వుంచు కొనబడతారు. సెలెక్టు అయిన అభ్యర్థులు గవర్నమెంటులో కనీసము మూడు సంవత్సరములు ఉద్యోగము చేస్తామని ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

అభ్యర్థులు దరఖాస్తులను స్వదస్తూరిలో దిగువ చూపిన ఫారము ప్రకారము పూర్తి వివరములతో పంపవలెను:

ఫారము:

1. పూర్తిపేరు :
2. తండ్రిపేరు :
3. ప్రస్తుతం అడ్రెసు :
4. పర్మినెంట్ అడ్రెసు :
5. పుట్టిన స్థలము—తేదీ :
6. 15 వ సం.పు యీడునుంచి చదివిన స్కూల్సు, కాలేజీల పూర్ణ, చదివిన సంవత్సరములు, మొదలైన వివరములతో విద్యార్హతలు.

స్కూలు లేదా కాలేజీ— పూర్తి అడ్రెసుతో	చేరిన తేదీ	విడిచిపెట్టిన తేదీ	ప్యాసైన పరీక్షలు

7. సన్నిహిత అయిదు సంవత్సరముల పూర్వములో ఒక సంవత్సరంకంటె హెచ్చుగా ఎక్కడ నివసించినదీ వ్రాయవలెను.

నుంచి	వరకు	నివాస విలాసము పూర్తిగా (అనగా గ్రామము, పోలీస్ స్టేషన్, జిల్లా లేదా ఇంటి నంబరు, సందు/వీధి, రోడ్డు.

8. లోగడ ఉద్యోగం చేసినచో దాని వివరములు.

చేసిన ఉద్యోగం హోదా, లేదా పని వివరణ	కాలం నుంచి	వరకు	ఆఫీసు, ఫరం లేదా సంస్థ పూర్తి అడ్రెసు.

9. సాంఘిక సేవలో కల అనుభవముయొక్క పూర్తి వివరములు.
10. అభ్యర్థి ఏ కులమునకు చెందినదన్నీ—షెడ్యూల్డు కులానికా, షెడ్యూల్డు జాతికా, వెనుకబడిన తరగతికా.

అటెస్టు చేయబడిన వయస్సు సర్టిఫికెట్లు పంపాలి.

ఏ గవర్నమెంటు ట్రెజరీలో కానీ, స్టేట్ బ్యాంకులో కానీ, "ఎల్. ఐ. ఏ. కమ్యూనిటీ, డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు—నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్, లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు—ఏ. కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రాజెక్టుల జమలు—బి. ఇతర జమలు అనే అకౌంట్ హెడ్ క్రింద రు. 5/-లు చెల్లించి, సదరు చలాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను. షెడ్యూల్డు కులమునకు కానీ, షెడ్యూల్డు జాతికి కానీ, వెనుకబడిన తరగతికి కానీ చెందిన ప్రతి అభ్యర్థి సదరు విషయము తన దరఖాస్తులో విస్పష్టముగా తెలుపవలెను. ఈ తరగతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింప నవసరములేదు. దరఖాస్తు "అసిస్టెంట్ సెక్రటరీ, గవర్నమెంటు, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్—దక్కన్" అడ్రసుకు పంపవలెను. అభ్యర్థి తాను దరఖాస్తు చేసిన ఉద్యోగంపేరు కవరుమీద వివరించవలెను.

అటెంటికేట్ చేయబడిన యోగ్యతా పత్రముల కాపీలు మాత్రమే దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

పై షరతులు తృప్తిపరచకుండా పంపే దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును.

సి. నరసింహం,
అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ అండ్ సెక్రటరీ, గవర్నమెంటు.

ఉద్యోగులు

హైదరాబాద్, జూన్ 26—ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ మీర్జా నజాఫ్ ఆలీఖాన్ సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖలో కార్యదర్శిగా నియమితులైనారు.

కడప జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ అహమ్మద్ శ్రీ మీర్జా నజాఫ్ ఆలీఖాన్‌స్థానే ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా, సెంట్రల్‌రోడ్డు ట్రాఫిక్ బోర్డు, స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీగా నియమితులైనారు.

శ్రీ ఎం. ఏ. హమీద్ సెలవు అనంతరం శ్రీ సయ్యద్ అహమ్మద్ స్థానే కడప కలెక్టర్, జిల్లామేజిస్ట్రేట్‌గా నియమితులైనారు.

మహబూబ్‌నగర్‌లో అఫీషియేటింగ్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. వెంకటేశన్ అంబర్‌పేటలో స్పెషల్ ఆర్మ్‌డు రిజర్వు, అఫీషియేటింగ్ కమాండెంట్‌గా నియమితులైనారు. ఈ స్థానంలోవున్న [illegible] జి. రంగారెడ్డికి సెలవు మంజూరు చేయబడింది.

అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కె. జి. ఇరడీ జిల్లాపోలీస్ సూపరింటెండెంట్‌గా ప్రమోట్ చేయబడి శ్రీ ఆర్. వెంకటేశన్ స్థానే మహబూబ్ నగర్‌లో నియమింపబడినారు.

కాకినాడలోని పి. ఆర్. కాలేజీలో హిస్టరీ అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ వి. రమణ తాత్కాలికంగా అదే కాలేజీలో హిస్టరీ లెక్చరర్‌గా నియమితులైనారు.

కాకినాడలోని పి. ఆర్. కాలేజీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ పి. [illegible] రావు తాత్కాలికంగా అదే కాలేజీలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా నియమితులైనారు.

మద్రాసులోని స్టాన్లీ మెడికల్ కాలేజీలో అనాటమీ ట్యూటర్ డాక్టర్ వి. వి. రామమూర్తి మద్రాసు రాష్ట్రం నుంచి ఈ రాష్ట్రానికి పంపబడి, కర్నూలు మెడికల్ కాలేజీలో అనాటమీ, ప్రొఫెసర్‌గా నియమింపబడినారు. ఈయన కొత్త పదవిలో మూడు సంవత్సరాలు వుంటారు.

వరంగల్లులోని మహాత్మా గాంధీ మెమోరియల్ ఆస్పత్రిలో (ఇ. ఎన్. టి. స్పెషలిస్టు) జూనియర్ ఆనరరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. కె. జనార్దనరావు హైదరాబాద్‌లో ఉస్మానియాలోని టి. బి. ఆస్పత్రిలో జూనియర్ ఆనరరీ మెడికల్ ఆఫీసర్ (ఇ. ఎన్. టి. స్పెషలిస్టు)గా బదిలీ చేయబడినారు.

డాక్టర్ పి. బి. దేశపాండే సెలవు అనంతరం హైదరాబాద్‌లోని ప్రసూతి ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులైనారు.

హైదరాబాద్‌లో సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ [illegible] ఎం. వి. శర్మకు 21 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది

పశుజాడ్యాల నిరోధానికి చర్యలు

టీకాల మందు వాడకం

న్యూఢిల్లీ, జూన్ 25—కృష్ణాసదికి దక్షిణంగా వున్న ప్రాంతంలో పశువులకు అంటుజాడ్యాలు రాకుండా టీకాలు వేయబడ్డాయి. ఈ ప్రాంతంలోని పశు సంపద దేశం మొత్తంలోని పశు సంపదలో ఆరవ వంతు. ఆ పశువులకు అంటువ్యాధి రాకుండా రక్షణ కల్పించడానికి పై చర్య తీసుకోబడింది. భారతదేశంలోని యితర ప్రాంతాలలో పశువుల టీకాల కార్యక్రమం సాగుతున్నది.

పశువులకు జీవిత పర్యంతం అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పించడానికి భారత పశువైద్య పరిశోధన సంస్థ తయారుచేసిన టీకాల మందు ప్రస్తుతం వుపయోగించబడుతున్నది. కొండ ప్రాంతాలలోని పశువులకు, మిశ్రమజాతి పశువులకు ప్రత్యేక రకం టీకాల మందు తయారు చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. కేంద్ర ఆహార వ్యవసాయ పరిశోధన మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఉపాధ్యక్షుడు అయిన డాక్టర్ ఎం. ఎస్. రాంధవా అధ్యక్షతను యిక్కడ జరిగినకేంద్ర పశువ్యాధుల నిరోధక సంఘ సమావేశంలో పై విషయాలు వెల్లడించబడ్డాయి. ద్వితీయ ప్రణాళికా కాలంలో అమలుజరిగే పశువ్యాధుల నిరోధక కార్యక్రమాలను గురించి కూడా చర్చలు జరిగాయి.

భారత భూభాగపు సరిహద్దులలో క్వారంటైన్‌కేంద్రాలను నెలకొల్పడానికి, విదేశాలనుంచి పశువులు తీసుకురాబడే ప్రయాణ మార్గాల పరిశీలనకు ఈ సంఘం నిర్ణయించింది.

ఆసియా దేశాలలో పశు జాడ్యాల నివారణకు ప్రపంచ ఆహార సంస్థ ద్వారా అంతర్జాతీయ సహకారం లభింపగలదు.

ఆంధ్రా యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేర్, జూన్ 26—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1957 ఏ సంవత్సరం మార్చి—ఏప్రిల్ మాసాలలో జరిగిన దిగువ పేర్కొన్న పరీక్షలలో కింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడింది:—

బి. ఫారం డిగ్రీ పరీక్ష
పార్టు 2.

ఫస్ట్‌క్లాసు.—706 మరియు 708.
సెకండ్‌క్లాసు:—709 710 711 712 714 మరియు 716.
థర్డ్‌క్లాసు:—707 మరియు 715.

యం. యస్‌సి. డిగ్రీ పరీక్ష
స్టాటిస్టిక్స్

ఫస్ట్‌క్లాసు:—739 మరియు 740.
సెకండ్‌క్లాసు:—733 735 736 737 738 మరియు 741.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 17—యూనియన్ రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రావ్, ఆంధ్ర ప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ గార్లు నేడు రాజభవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్నారు.

దేశంలో ఖనిజాల ఉత్పత్తి
1954 లో కంటె నూటికి 10 పంతుల పెరుగుదల

సిమ్లా, జూన్ 27—

ఇండియాలో ఖనిజాల ఉత్పత్తి 1954 నుంచి నూటికి పది వంతులు హెచ్చినట్లు గనులు, నూనెల శాఖలో మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇచ్చట వెల్లడించారు. 1954లో 102 కోట్ల రూపాయల ఖరీదు చేసే ఖనిజాల ఉత్పత్తి కాగా, 1956లో జరిగిన ఉత్పత్తి విలువ 117 కోట్ల రూపాయలు.

1954 లో ఇండియానుంచి 35 కోట్ల 70 లక్షల రూపాయలు కిమ్మత్తుచేసే ఖనిజాలు ఎగుమతి కాగా. 1956 లో 39 కోట్ల రూపాయల కిమ్మత్తుచేసేవి ఎగుమతి జరిగాయి.

దేశంలో ఎంతగా చిక్కులు వున్నప్పటికీ బొగ్గు ఉత్పత్తి 120 లక్షలు అధికంగా జరిగింది. అందులో ప్రభుత్వపు గనుల వంతు, లక్ష టన్నులు. ఇనుము, బాక్సైయిట్, మాగ్నిసైట్, మాంగనీసు, జింకు, సీసం ఖనిజాల ఉత్పత్తి కూడా పెరిగింది. అయితే, ఆల్యూమినం ఖనిజపు ఉత్పత్తి 1955 లో కంటె వెయ్యి టన్నులకు తగ్గింది. విదేశ కరెన్సీ నిల్వల అవసరం హెచ్చుగా వున్న సమయంలో, ఖనిజాల అధికోత్పత్తి యింకా అవసరం కాగలదని మంత్రి శ్రీ మాళవీయ నేడిచ్చట జరిగిన ఖనిజాల సలహా సంఘం అయిదవ సమావేశంలో ప్రసంగిస్తూ నొక్కి వక్కాణించారు.

ఖనిజాల ఉత్పత్తిలో ప్రయివేటు రంగం నిర్వహించదగు పాత్రను గురించి శ్రీ మాళవీయ ప్రసంగిస్తూ, దేశంలో అక్కడా యిక్కడా స్వల్పమైన ప్రాంతాలలో వున్న ఖనిజాలను త్వరితంగాను, లాభదాయకంగాను ప్రయివేటు కంపెనీలు ఉత్పత్తి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని, యిందుకు సంబంధించిన ప్రతిపాదన ఒకటి బొంబాయి ప్రభుత్వమునుంచి వచ్చిందని, దానిని తాము జాగ్రత్తగా పరిశీలింప జేస్తున్నామన్నారు. చిన్న చిన్న ప్రాంతాలలో వున్న ఖనిజాల అభివృద్ధికి ప్రయివేటు రంగానికి అవకాశమివ్వడమే మంచిదని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు చెప్పారు.

దేశంలో ఖనిజాలు లభ్యం కాగల ప్రాంతాలకు సంబంధించిన వివరాల సేకరణలో కొంత ఆలస్యం జరుగుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితంగా సమాచారాన్ని తెలియజేస్తే, ఖనిజాల అధికోత్పత్తి కార్యక్రమం త్వరితంగా అమలు జరపవచ్చునని మంత్రి శ్రీ మాళవీయ అన్నారు. ఈ సందర్భంలోనే యింతవరకు జరిగిన కృషిని వివరించారు. ఖనిజాలకు సంబంధించిన ట్రెయినింగ్ స్కూల్సు, జోనల్ కౌన్సిల్సుకు చేసిన ఏర్పాట్లను కూడా తెలియజేశారు.

ఖనిజాల సలహా సంఘ సమావేశానికి పంజాబ్ గవర్నర్ శ్రీ సి. పి. ఎన్. సింగ్ ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో ఖనిజ సంపద అభివృద్ధిమీదనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయాపజయాలు ఆధారపడి వున్న వన్నారు. ఇందులో నిపుణుల బాధ్యత గురుతరమైనదిగా వుందని వివరించారు.

ఈ సలహాసంఘ సమావేశంలో గనుల అభివృద్ధి, ఖనిజాల వుత్పత్తిని క్రమబద్ధం చేయడం, ఇందుకు సంబంధించిన పరిశ్రమను కట్టుదిట్టం చేయడానికి గాను, రాష్ట్ర ప్రభుత్వాల, పారిశ్రామికుల అభిప్రాయాలను మనస్సులో వుంచుకొని కేంద్రం సిద్ధం పరచిన చిత్తు బిల్లు పరిశీలన ప్రధానాంశంగా వుంది.

ఈ బిల్లు నిబంధనల ప్రకారం ఏదో ఒక రాష్ట్రంలో 50 చదరపు మైళ్ల ప్రాంతానికి మించి లైసెన్సులు యివ్వరు. ఒక్కొక్కరికి పది మైళ్లకు మించిన ప్రాంతానికి లైసెన్సులు యివ్వరు. రాయల్టీలుగా చెల్లించవలసిన మొత్తాలను గరిష్టంగా నూటికి పంతులవరకు పెంచడానికి కేంద్రానికి అధికారం వుంటుంది అయితే, రెండు సంవత్సరాలలోపుగా ఎలాంటి మార్పులుచేయరు. లైసెన్సుల గడువును ఖనిజాలను బట్టి నిర్ణయించారు.

మాంగనీసు ఎగుమతులు

న్యూఢిల్లీ, జూన్ 26—1957 జులై నుంచి 1958 జూన్ వరకు ముడి మాంగనీసు ఎగుమతికి అనుసరించే విధానాలను, ఎగుమతి దారులకు చూపే సౌకర్యాలను ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది. వీనితో 1957 జూన్ 30వ తేదీవరకు యిచ్చిన కోటాలకు వ్యవధిని ఆగస్టు 31 వరకు కొన్ని షరతులతో పొడిగించారు. తక్కువ గ్రేడ్ మాంగనీసుకు సంబంధించిన కొన్ని షరతులు సడలించారు. కోటా నిష్పత్తిలో కూడా తగు మార్పులు చేశారు.

స్టేట్ బ్యాంక్

సెంట్రల్ బోర్డు త్వరలో పునర్నిర్మాణం

కలకత్తా, జూన్ 27—ఇండియా స్టేట్ బ్యాంకి సెంట్రల్ బోర్డు జులై ఒకటవ తేదీ నుంచి పునర్నిర్మింపబడగలదని బ్యాంకి చెయిర్మన్ శ్రీ పి. సి. భట్టాచార్య నేడు పత్రికా విలేకరులకు చెప్పారు. కొత్త బోర్డులో 20 మంది సభ్యులు వుండగలరు.

ఈ బ్యాంకులో సెర్లు కలిగివున్న వారిలో ఒక్క రిజర్వు బ్యాంకు మినహా, మిగతా వారందరూ కలిసి సెంట్రల్ బోర్డుకు ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకొనగలరని కూడా శ్రీ భట్టాచార్య వెల్లడించారు.

బొంబాయి నుంచి ఇద్దరు డైరెక్టర్లు ఎన్నుకొనబడగలరని, ఈ ఇద్దరి ఎన్నిక అప్పుడే జరిగిందని, కలకత్తా, మద్రాసులలో తగినంత మంది భాగస్వాములు లేనందున ఆ రెండు సర్కిల్సులోను ఎన్నికలు జరగవని ఆయన అన్నారు. అయితే, ఆ రెండు సర్కిల్సులోను ఒక్కొక్కదాని నుంచి ఇద్దరు డైరెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేయగలదని కూడా శ్రీ భట్టాచార్య అన్నారు.

ఈ ఆరుగురు పోను సుమారు 8 మందిని ప్రభుత్వం, ఒకరిని రిజర్వు బ్యాంకి, ఒకరిని ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ డైరెక్టర్లుగా నామినేట్ చేయగలవన్నారు.

వీరు గాక బ్యాంకి చెయిర్మన్, వైస్ చెయిర్మన్‌లతో సహా బ్యాంకి వుద్యోగులు నలుగురు డైరెక్టర్లుగా బోర్డులో వుండగలరన్నారు.

ప్రస్తుతం బ్యాంకి వైస్ చెయిర్మన్‌గా శ్రీ వైకుంఠలాల్ మెహతా వున్నారు. వీరు త్వరలోనే ఖాదీ కమిషన్ చెయిర్మన్ పదవిని స్వీకరించబోతున్నందున, ఆ స్థానంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు శ్రీ ఎన్. సి. గాడ్గిల్ నియమింపబడగలరని తెలుస్తున్నది.

స్టేట్ బ్యాంకి వున్నతాధికారులు పరిశ్రమ, వాణిజ్యవేత్తలతో సన్నిహిత సంబంధం కలిగివుండాలన్న విధానానికి అనుగుణంగా, శ్రీ భట్టాచార్య 15 రోజులు కలకత్తాలో వుండి, రాగలరని బ్యాంకి మరొక మేనేజింగ్ డైరెక్టర్ కూడా త్వరలోనే కలకత్తా వెళ్ళి రెండు వారాలు వుండగలరని తెలుస్తున్నది.

బడ్జెట్టు రహస్యాల వెల్లడి కేసు

అప్రూవరు విషయంలో పంజాబు హైకోర్టు అభిప్రాయం

చండీఘర్, జూన్ 26—పంజాబు హైకోర్టు డివిజన్ బెంచివారు బడ్జెట్టు రహస్యాల వెల్లడి కేసుకు సంబంధించిన కొన్ని విషయాలపై విచారణ జరిపి, ఢిల్లీ మేజిస్ట్రేటుకు సంతృప్తి కలిగించే పద్ధతిని ధరావతు మీద ఎ. యల్. మెహరాను విడుదల చేయాలని నిన్నను తీర్పు చెప్పారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. భండారి, న్యాయమూర్తి శ్రీ టేక్ చంద్, డివిజన్ బెంచిగా ఏర్పడ్డారు.

న్యాయమూర్తులు తమ తీర్పులు ఈ విషయాలు స్పష్టం చేశారు. ఈ కేసులో శ్రీ మెహరా చట్ట నిబంధనల రీత్యా అప్రూవరు కాదు. ఢిల్లీ అడిషనల్ మేజిస్ట్రేటు చేస్తున్నది. ఇంక్వయరీ ప్రొసీడింగ్సు కాదు. కేసును విచారించి, నిర్ణయించే అధికారం ఢిల్లీ కోర్టులకు వుంది. శ్రీ మెహరాను క్షమించడానికి వీలు లేదు. విచారణ పూర్తి అగువరకు అప్రూవరును (మెహరాను) జైలులో వుంచడానికి వీలు లేదు.

1956-57 ఇండియా బడ్జెట్టు రహస్యాల వెల్లడి సందర్భంలో ఈ కేసు పెట్టబడింది ఇందులో ముద్దాయిలు నలుగురు, అందులో ఇద్దరిది బొంబాయి, ఇద్దరిది ఢిల్లీ. మెహరా అనే వ్యక్తి అప్రూవరుగా మారడంతో ఆయనను క్షమించారు. అయితే ఈ కేసుకు సంబంధించిన కొన్ని సమస్యలపై ఢిల్లీ సెషన్సుజడ్జి హైకోర్టు అభిప్రాయాన్ని కోరాడు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలు

కాలేజీల పాఠ్యక్రమంలో చేర్పడానికి యోచన

న్యూఢిల్లీ, జూన్ 27—యూనివర్శిటీలు, కాలేజీలు, ఇతర వున్నత విద్యా సంస్థలలో సమాజ వికాస కార్యక్రమాలను గురించి విద్యార్థులకు తెలియజేయడానికి తగు చర్యలు గైకొనబడుతున్నవి.

అండర్—గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల పాఠ్యక్రమంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను వివరించగు చిన్న కోర్సులను చేర్చే యోచన వుంది.

సమాజాభివృద్ధి కార్యక్రమం అమలు జరుగుతున్న ప్రాంతాలలో పరిశోధనలు సాగించడానికి ఈ తరగతులకు చెందిన విద్యార్థులకు, వుపాధ్యాయ వర్గానికి తరుచు పర్యటనలు ఏర్పాటు చేయడం కూడా ఒకటి.

యూనివర్శిటీ విద్యార్థులలో కొందరిని ఎన్నుకొని, వారికి వుపాధ్యాయ వర్గానికి గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో రెండేళ్ళు కృషి చేసే అవకాశం కల్పించడానికి ఇప్పు డొక స్కీము అమలులో వుంది. ఈ ఏడు ఇలాంటి యూనివర్శిటీ విద్యార్థుల సంఖ్య హెచ్చించబడింది. ఈ ఏడు కనీసం 2,000 మంది అయినా ఇలాంటి శిక్షణ పొందాలని భావించబడుతున్నది.

ప్రతి కాలేజీ విద్యార్థి యూనివర్శిటీ డిగ్రీని పుచ్చుకోడానికి ముందు విధిగా ఒక ఏడాది గ్రామనాయక శిక్షణ శిబిరాలలో గడిపేటిరాలన్న షరతును నిర్బంధంగా అమలుజరపడం ఎంతవరకు సముచితం కాగలదో విద్యా మంత్రిత్వ శాఖతో సంప్రతించి నిర్ణయించవలసిందిగా కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖను పార్లమెంట్ అంచనాల సంఘం లోగడ కోరింది.

జూన్ 8 వ తేదీన ప్రదర్శనాలు జరిపిన ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుల్ని ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి, తర్వాత కొట్టినారని ఆరోపించి, అందుకు నిరసనగా 11 రోజుల నుంచి జలంధర్‌లో ఆందోళన చేస్తున్న జలంధర్ జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ గురువారంనాడు ఆ వుద్యమాన్ని విరమించింది.

రేడియో

(జూన్ 30, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్వా. ర); 7-0 (తె. వా); 7-15 (స్వా. ర); 7-15 సంగీత శిక్షణ; 8-0 ఆం. హిం. వా); 8-30 అమరవాణి—సంస్కృత కార్యక్రమం; మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి (మద్రాసునుండి రిలే); 1-30 (ర); 1-40 (హిం తె. వా); 2-0 (స్వా. ర); 2-15 ఆటవిడుపు—(మద్రాసునుండి రిలే); సాయంత్రం: 5-30 షేక్ మదీనా సాహెబ్ (గా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం తిక్కన్న: బుర్రకథ—సాను ఖాసిమ్ సుబ్బయ్య, బృందం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—తిక్కన్న: బుర్రకథ (తరువాయి); 7-30 గీతావళి: చిత్రపు సత్యాదేవి: 7-45 జ్యోతిష్: నాటిక (హిం)—రచన: ప్రకాశ్ పండిట్; 8-0 షేక్ మదీనాసాహెబ్ (గా), 8-30 (ర); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి: చిత్రపు సత్యాదేవి; 9-30 రసమయి—జౌన్‌దొర ఆంధ్ర భాషాసేవ—ప్రసంగం: డాక్టర్ కె. వీరభద్రరావు; 9-46 (ర); 10-0 ఇవటూరి విజయేశ్వరరావు (వ), 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319 1 మీటర్లలో: ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 (ర); 8-0 టి. వి. రత్నం; మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి; 1-30 (ర); 1 40 (హిం. వా); 1-5 [illegible] (ర); 2-15 (స్వా. ర); 2-30 కాంచీపురం కే. పుణ్యకోటి: భక్తి గీతావళి; 3-0 శ్రీరాంజియం కె. రామచంద్రఅయ్యర్ (తిరుచ్చిమండి రిలే); సాయంత్రం: [illegible] (ర); 5-30 దేవకీ రామచంద్రన్ (గా); 6-15 (స్వా. ర); 6 35 ఆర్. పిచ్చుమణి (వీ); 7-30 (ర); 7-45 బాలం రామమూర్తి; (తిరుచ్చిమండి రిలే); 8-30 వెల్లూర్ ఆర్. కె. శ్రీరాములు (వ); 9-0 ఎ. శ్రీనివాసరాఘవన్; 9-30 (ర); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా) వాతావరణ సూచన; 8-0 (ఆం. వా); 8 30 అమరవాణి — సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే); మధ్యాహ్నం: 1 30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 వేణువిజయ విద్యాలయం; 2-15 ఆటవిడుపు—పిలుపుపాట, ఉత్తరాలపంచి, శిలోదేవి—వరాలు: నాటిక; పాట నేర్చుకోండి; పొడూపా?; సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా) 7 15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 శ్రోతల పరిచయం; 9-0 (ఆం. వా) 9-30 రసమయి—జౌన్‌దొర ఆంధ్ర భాషాసేవ ప్రసంగం (విజయవాడనుండి రిలే); 9-45 (ర); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ర); 7-0 (తె. వా); 7-15 కర్ణాటక సంగీతపాఠం; 7-30 గీతావళి: వి. విశ్వం; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 భవానీసింగ్, బృందం: భజన్; 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); 9-45 నేటి వినోద కార్యక్రమం (ఉ); 10-15 (ర); 10-20 భవానీసింగ్, బృందం: భజన్; 1-30 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్; 11-0 బెంగాలీబాయ్: ఖయాల్ దేవ్‌గిరీ బిలావల్—విలంబిత్ (ఏక్‌తాళ్), దృత్ (తీన్‌తాళ్); మధ్యాహ్నం: 12-30 (ర), 1-45 (ర); 1-50 (తె. వా); 2-0 (ర); 2-15 ఆటవిడుపు (మద్రాసునుండి రిలే): సాయంత్రం: 5-30 ఆంతోని మాస్టర్: ఘజల్, గీత్; 5-40 శార్దూల్ సింగ్: పఖ్‌వాజ్; 5-30 కయూమ్ హుసేన్: సారంగి: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 వీణావాద్యం 6-30 గ్రామసీమ—శ్యమంతకమణి: హరికథ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-గీతావళి: వి. విశ్వం; వాతావరణసూచన; 7-30 బెంగాలీబాయ్: రాగ్‌బిహాగడా — విలంబిత్ (ఏక్‌తాళ్), దృత్ (తీన్‌తాళ్); శార్దూల్‌సింగ్: తబ్లా; 8-30 (స్వా. ర); 8 45 భవాని సింగ్, బృందం: భజన్: 9-0 (ఆం.ఉ.వా); 9 30 రసమయి; 9.45 గీతావళి: వి. విశ్వం; 10-0 ఎస్. వెంకటరామన్; 10-30 ప్రసార సమాప్తి.

ఎలెక్ట్రిసిటీ శాఖ ఉద్యోగులు

మద్రాసు ప్రభుత్వం హామీ ఫలితంగా సమ్మె యత్నం విరమణ

కోయంబత్తూరు, జూన్ 27—గవర్నమెంట్ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కు చెందిన పైకారా, పాపనాశం, మెట్టూరులలో పని చేస్తున్న సబార్డినేట్ వుద్యోగుల సంఘానికి, ఉద్యోగుల కోర్కెలను పరిశీలించి, కొన్ని సూత్రాలలో వాటిని అమలుజరపవలసిందిగా కొత్త ఎలెక్ట్రిసిటీ బోర్డుకు సిఫారసు చేయగలనని మద్రాసు ప్రభుత్వం హామీనిచ్చినమీదట, సంఘం తలపెట్టిన సమ్మె యత్నాన్ని విరమించాలని యాక్షన్ కమిటీ నేడు తీర్మానించింది.

నిరసన తెలపడానికై సంఘ సభ్యులు బాడ్జీలు ధరిస్తున్నారు. నీటిని ధరించడంకూడా నేటి నుంచి విరమించారు.

చండీఘర్‌లోని పంజాబ్ సివిల్ సెక్రటేరియట్ ముందు "హిందీ రక్ష సమితి" తరఫున సత్యాగ్రహం జరిపిన [illegible] 20 మందిని పోలీసులు గురువారంనాడు అరెస్టు చేశారు.

కూటికూర సోప్
CUTICURA SOAP

దీనిలో ఇప్పుడు శక్తివంతమైన కొత్త విషనివారక "ఆక్టామర్" చేర్పబడింది. ఇది

చెమట కాయల

మంటను, దురదను పోగొట్టి నివారించును.

దురద, చిమచిమలాడుట, మంట, వాపులు మొదలైనవి పరిశుభ్ర యుతమై, శక్తివంతమగు విషనివారక గుణముగల కూటికూర నురుగుతో వెంటనే శమించును. ఈ సబ్బుతో తోముకున్న ప్రతిసారి నురుగు గుణము తరువాత గంటలకొలది నిలిచి వుంటుంది. నేడే ఒక బిళ్ల కొనండి.

కూటికూర సబ్బు విషనివారక శక్తి కలది— అయినా మంచి వాసనగా వుంటుంది.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు — నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ — [illegible] లెవెల్ వర్కర్ల—ఆంధ్ర ఏరియాలో బ్లాకులకు రిక్రూట్‌మెంట్-దరఖాస్తులు [illegible]

ఆంధ్ర ప్రదేశ్‌లో 11 ఆంధ్ర జిల్లాలలో నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ బ్లాకులకు 640 మంది విలేజి లెవెల్ వర్కర్లను(పురుషులు మాత్రమే) సెలెక్టు చేసుకునే నిమిత్తం 10—7—57 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. సెలెక్టు అయిన అభ్యర్థులు బేసిక్ అగ్రికల్చరులో 12 నెలల తరువాత ఎక్స్‌టెన్షన్ పద్ధతులలో 6 నెలలు శిక్షణ పొందవలసి వుంటుంది. శిక్షణ జయప్రదంగా పూర్తి చేసిన తరువాత, ఖాళీలు వచ్చినప్పుడు వారు విలేజి లెవెల్ వర్కర్లుగా నియమింపబడతారు.

అర్హతలు :

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష రాసి, దానికి సమానమైన పరీక్ష కానీ ప్యాసై, కాలేజీ కోర్సులుగా ప్రకటింపబడిన వారు కానీ, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిచే జరుపబడు మినిస్టీరియల్ సర్వీసు పరీక్షకు కూర్చునే నిమిత్తం విద్యార్హతలు కలిగివున్న వారు కానీ దరఖాస్తులు పంపుకోవచ్చును. మిడిల్ లేదా ఇండియన్ ఆర్మీ క్లాస్ II స్టాండర్డు కలిగివున్న ఎక్స్—సర్వీస్ మెన్, వ్యవసాయంలోను, పశుపోషణలోను, గ్రామీణ సేవా రంగంలోను ప్రాక్టికల్ అనుభవం కలిగివున్నయెడల దరఖాస్తు పెట్టుకోవచ్చును.

వయస్సు :

10—7—57 తేదీకి అభ్యర్థులు 18 సంవత్సరముల వయస్సు పూర్తిచేసి వుండాలి. అయితే అదే తేదీ నాటికి 30 సంవత్సరముల వయస్సు పూర్తిచేసి వుండకూడదు. లోగడ మిలిటరీలో పని చేసిన వారు అవసరమైతే, వారి వయస్సులో నుంచి, తమ మిలిటరీ సర్వీస్ కాలపరిమితి గ్రేస్ పీరియడ్ క్రింద మరొక మూడు సంవత్సరాలు మినహాయించవచ్చును.

ఇంటర్‌వ్యూ :

ఆకాలంలో దరఖాస్తులుపంపిన అర్హతగల అభ్యర్థులు తాము చెందిన దిగువజిల్లాలకు ఎదుట తెలిపిన తేదీలలో ఉ. 10 గం. కు సదరు చోట సెలెక్షన్ కమిటీ ఎదుట హాజరు కావలెను. సెలెక్షన్ సౌకర్యం నిమిత్తమే ఈ గ్రూపింగ్ చేయబడిందిగాని సెలెక్టు అయిన అభ్యర్థులు శిక్షణ తరువాత నియమింపబడడానికి కాదు.

ఇంటర్‌వ్యూకు వేరే నోటీసు ఇవ్వబడదు.

జిల్లాలు (1)	అభ్యర్థులు ఇంటర్‌వ్యూ చేయబడు తేది (2)	వారు ఇంటర్‌వ్యూ చేయబడు కేంద్రము (3)
చిత్తూరు, నెల్లూరు	15—7—57	ఎక్స్‌టెన్షన్ ట్రెయినింగ్ సెంటర్ కాళహస్తి
శ్రీకాకుళం, విశాఖపట్టణం	19—7—57	
తూర్పు గోదావరి	20—7—57	
పశ్చిమ గోదావరి	21—7—57	డిటో
కర్నూలు, కడప, అనంతపురం	27—7—57	కర్నూలు కలెక్టరేట్
గుంటూరు	2—8—57, 3—8—57	గుంటూరు కలెక్టరేట్
కృష్ణా	4—8—57	డిటో

ఇంటర్‌వ్యూ నిమిత్తం చేసే ప్రయాణములకు అభ్యర్థులకు ఎట్టి ప్రయాణపు వెచ్చాలు ఇవ్వబడవు.

నియమ నిబంధనలు :

సెలెక్టు అయిన అభ్యర్థులు జయప్రదంగా తమ శిక్షణ పూర్తిచేసిన తరువాత విలేజి వర్కర్లుగా నియమింపబడినప్పుడు వారికి ప్రొవిజనల్ స్కేలులో నెలకు రు. 45—3—60—2—100 లున్ను, మామూలు అలవెన్సులున్ను ఇవ్వబడును. విలేజి లెవెల్ వర్కర్లుగా ఎక్కువ శక్తి సామర్థ్యములతో పనిచేసిన వారు సెలెక్షన్ గ్రేడుకు ప్రమోషన్ అయేందుకు వారికి అవకాశం వుంటుంది. ఈ గ్రేడుకు నెలకు రు. 100—5—120 స్కేలు ఇవ్వబడును.

ట్రెయినింగ్ కోర్సులలో చేర్చుకొనబడిన అభ్యర్థులకు బేసిక్ అగ్రికల్చర్ శిక్షణ కాలంలో నెలకు రు. 30/—ల వంతునయున్ను, ఎక్స్‌టెన్షన్ పద్ధతుల శిక్షణ కాలంలో నెలకు రు. 50/— వంతునయున్ను స్టయిఫెండు చెల్లించబడును.

అభ్యర్థులు బేసిక్ అగ్రికల్చర్ ట్రెయినింగ్‌లో చేర్చుకొనబడిన ఒక నెల తరువాత, వారి ప్రోగ్రెసునుబట్టి, పనికిరారని అనుకొనబడిన అభ్యర్థులు ప్రీ—సెలెక్షన్ కమిటీ వారిచే తీసివేయబడుదురు.

సెలెక్టు అయిన అభ్యర్థులు వుద్యోగంలో నియమింపబడినప్పుడు విలేజి లెవెల్ వర్కర్లుగా నాలుగు సంవత్సరములకు తక్కువ కాకుండా పని చేయవలెను.

అభ్యర్థులు ట్రెయినింగ్ సెంటరులో చేరే సమయమున గవర్నమెంటుచే నిర్ణయింపబడిన ఫారములో, తామున్ను, తమ తండ్రి లేదా తల్లి లేదా గార్డియనున్ను ఒక బాండు వ్రాసి ఇవ్వవలెను అభ్యర్థి ట్రెయినింగ్ కోర్సు మధ్య విడిచిపెట్టి పోయినగాని, విలేజి లెవెల్ వర్కర్లుగా నియమింపబడిన తరువాత నాలుగు సంవత్సరముల లోగా విడిచిపెట్టి పోయినగానీ, ట్రెయినింగ్ కోర్సు కాలపరిమితిలో అభ్యర్థికి చెల్లింపబడిన స్టయిపెండు వ్యక్తిగతంగాను, జాయింటుగాను తిరిగి వాపసు చేయడానికి బద్ధులమై వుంటామని ఆ బాండులో వారు వ్రాసి ఇవ్వవలెను.

దరఖాస్తులు :

దరఖాస్తులను సాదా కాగితంమీద వ్రాసి పంపవచ్చును. వాటిలో దిగువ విషయములు వుండవలెను.

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు, (2) తండ్రి పేరు, (3) ప్రస్తుతపు అడ్రెసు, (4) పర్మనెంటు అడ్రెసు, (5) పుట్టిన తేదీ, స్థలం, (6) విద్యార్హతలు—15 వ సంవత్సరపు వయస్సు నుంచి స్కూల్సులోను, కాలేజీలలోను చదువుకున్న స్థలములు, సంవత్సరములతో, (7) సన్నిహిత పూర్వము 5 సంవత్సరముల కాలంలో ఒక సంవత్సరం కంటె హెచ్చుగా అభ్యర్థి నివసించిన అడ్రెసు (8) చేసినయెడల లోగడ వుద్యోగపు వివరములు.

ఒక్కొక్క దరఖాస్తుదారు ఏ గవర్నమెంటు ట్రెజరీలో కానీ, స్టేట్ బ్యాంక్‌లో కానీ "ఎల్. ఐ. ఏ., కాలాలో జమలు—కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు—నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ అండ్ లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు—ఏ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల జమలు బి. ఇతర జమలు" అకౌంటు హెడ్ క్రింద రు. 2/—లను రుసుము చెల్లించి సదరు చలానా దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. రుసుము సొమ్ము మనీ ఆర్డరు ద్వారా కానీ, పోస్టేజి బిళ్లలుగా కానీ, ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగా కానీ, ఏ ఇతర రూపంగా గాని అంగీకరింపబడదు. షెడ్యూల్డు కులానికికానీ, షెడ్యూల్డు జాతికికానీ, వెనకబడిన తరగతికి కానీ చెందిన ప్రతి అభ్యర్థి సదరు విషయం తన దరఖాస్తులో విస్పష్టంగా తెలుపవలెను. ఈ తరగతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింపనక్కరలేదు. దరఖాస్తులు హైదరాబాద్—4, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు, గవర్నమెంట్ అసిస్టెంట్ సెక్రటరీ అడ్రసుకు పంపవలెను.

కవరుమీద "వి. ఎల్. డబ్ల్యులుగా సెలెక్షనుకు దరఖాస్తు" అని సూపర్‌స్క్రయిబ్ చేయవలెను.

అటెంటికేట్ చేయబడిన యోగ్యతాపత్రముల కాపీలను మాత్రమే దరఖాస్తుతో జతపరచవలెను.

పైన తెలిపిన వివరములు లేని దరఖాస్తులు విచారింపబడవు.

సి. నరసింహం.
అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ అండ్ గవర్నమెంట్ సెక్రటరీ.

దక్షిణ రైల్వే

జులై 1 నుండి రైళ్ళ సర్వీసులో మార్పులు

1 వ తేదీ మొదలు రైళ్ల సర్వీసులో దిగువ మార్పులు చేయబడును:

1. పొడిగింపబడిన బండ్లు

బ్రాడ్ గేజి

బండి నం. మరియు వివరణ	స్టేషను	విడుచు వేళ	స్టేషను	చేరు వేళ
		గం. ని.		గం. ని.
నం. 435 రేణిగుంట-గుత్తి మిక్సెడ్	రేణిగుంట	రా. 2-30	రాయచూరు	ఉ. 11-05
" 436 గుత్తి-రేణిగుంట మిక్సెడ్	రాయచూరు	ఉ. 5-45	రేణిగుంట	ఉ. 3-25

2. రద్దుచేయబడిన బండ్లు

బ్రాడ్ గేజి

" 497 గుత్తి-రాయచూరు మిక్సెడ్	గుత్తి	ఉ. 11-50	రాయచూరు	రా. 7-10
" 498 రాయచూరు-గుత్తి మిక్సెడ్	రాయచూరు	ఉ. 8-20	గుత్తి	సా. 3-45

మీటర్ గేజి

" 1039 గుంతకల్లు-బళ్ళారి లోకల్ ప్యాసెంజరు	గుంతకల్లు	సా. 5-05	బళ్ళారి	రా. 7-30
" 1040 బళ్ళారి-గుంతకల్లు లోకల్ ప్యాసెంజరు	బళ్ళారి	ఉ. 8-00	గుంతకల్లు	ఉ. 9-25

3. రాక-పోక వేళలలో మార్పులు

బ్రాడ్ గేజి

521 తిరుచునాపల్లి—ఈరోడ్డు ప్యాసెంజరు తిరుచునాపల్లి జంక్షను నుంచి రా. 9-35 గంటలకు బదులు రా. 9-30 గంటలకు బయలుదేరును.

మీటర్ గేజి

(1) నం. 1151 గూడూరు-విల్లుపురం ప్యాసెంజరుయొక్క వేళలు రేణిగుంట-కాట్పాడి సెక్షనుమీద కొద్దిగా మార్చబడినవి. ఈ బండి సా. 4-23 గంటలకు కాట్పాడి చేరును.

(2) నం. 1152 విల్లుపురం-గూడూరు ప్యాసెంజరుయొక్క వేళలు పాకాల—రేణిగుంట సెక్షనుమీద కొద్దిగా మార్చబడినవి. ఈ బండి మ. 1-20 గంటలకు పాకాల నుంచి బయలుదేరి సా. 4-8 గంటలకు రేణిగుంట చేరును.

(3) నం. 1155 కాట్పాడి-పాకాల ప్యాసెంజరు కాట్పాడి నుంచి సా. 3-55 గం.లకు బదులు 3-05 గంటలకు బయలుదేరి పాకాలకు సా. 5-50 గంటలకు చేరును.

(4) నం. 873 కాట్పాడి-విల్లుపురం ప్యాసెంజరు కాట్పాడి నుంచి ఉ. 6-42 గంటలకు బదులు 5-45 గంటలకు బయలుదేరి విల్లుపురంకు మ. 12-40 గంటలకు బదులు 12-15 గంటలకు చేరును.

(5) నం. 1023 మైసూరు-హుబ్లి ప్యాసెంజరు బళ్లారికి ఉ. 10-49 గంటలకు చేరి, బళ్లారి నుంచి ఉ. 11-9 గంటలకు బయలుదేరి రా. 7-20 గంటలకు హుబ్లి చేరును.

4. ఇతర మార్పులు.

బ్రాడ్ గేజి

(1) నం. ఎ. 54 పట్టాభిరాం మిలిటరీ సైడింగ్-రాయపురం లోకల్ ప్యాసెంజరు మద్రాసు సెంట్రల్‌కు మళ్లింపబడి, మద్రాసు సెంట్రల్‌కు సా. 6-05 గం.లకు చేరును.

(2) నం. హెచ్. 84 విల్లివాకం-మద్రాస్ సెంట్రల్ లోకల్ ప్యాసెంజరు రాయపురంకు మళ్లింపబడి, విల్లివాకం నుంచి రా. 7-23 గంటలకు బదులు 7-18 గంటలకు బయలుదేరి, రా. 7-45 గంటలకు రాయపురం చేరును.

(3) ఇదివరలోనే ప్రకటింపబడిన రీతిని బ్రాడ్‌గేజి సబర్బన్ ట్రెయిన్ సర్వీసులో [illegible] మద్రాసు సెంట్రల్—గుమ్మిడిపూండి మరియు [illegible]ల్-మద్రాస్ బీచ్ సెక్షన్లలోను, వీటికి సంబంధించిన తిరువళ్లూరు-ఆర్కోణం సెక్షనులో గల లోకల్ బండ్లలోను రెండవ తరగతి ఎత్తివేయబడును.

5. వివరములను, సమీప స్టేషనులలో రాక-పోకల వేళలను ఆయా స్టేషనుల స్టేషన్ మాస్టర్లను అడిగి తెలిసికొనండి.

6. క్రొత్త వేళల ప్రారంభం

రైలుబండ్లు 1957 జూన్ 30 / జులై 1 అర్ధరాత్రికిగాని, ఆ పిమ్మట సాధ్యమైన త్వరలోగాని క్రొత్త వేళల ప్రకారం నడచును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

హైదరాబాద్ వర్తకుల హర్తాళ్ విరమణ

—కొందరు ప్రముఖుల సలహా ఫలితంగా

హైదరాబాద్, జూన్ 27—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో గత 13 రోజులుగా జరుగుతున్న హర్తాళ్‌ను కొందరు పుర ప్రముఖులు జోక్యం కల్పించుకుని చెప్పిన సలహా ననుసరించి బోకువస్త్ర వ్యాపారులు విరమించారు.

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి (ఎం. పి.), హైదరాబాద్ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్, సికిందరాబాద్ మేయర్ శ్రీ ముకుందాస్ పటానా, శ్రీ వాసుదేవ్ నాయక్, శ్రీ గోపాలరావు ఎక్‌బోటే, శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ కె. ఎస్. నారాయణ, శ్రీ జె. వి. ముత్యాలరావు, శ్రీ కె. సీతయ్య గుప్తా గార్లు జోక్యం కల్పించుకుని హర్తాళ్‌ను విరమించవలసిందిగా వర్తకులకు సలహాయిచ్చారు.

సికిందరాబాద్ వస్త్ర వర్తక సంఘంవారు నేడొక ప్రకటనలో అమ్మకం పన్ను సమస్యల గురించి పరిశీలించడానికి ఏర్పాటుచేయదలచిన సలహాసంఘంవారు వస్త్ర వ్యాపారుల కోరికల గురించి పరిశీలించగలరని ఆ పుర ప్రముఖులు కొరాచరణ సంఘంవారికి హామీ యిచ్చినట్లు తెలియజేశారు.

వస్త్రాలపై సెమ్ము (?) అమ్మకంపన్ను రేట్లు విధింపబడినందుకు నిరసనగా జూన్ 15 వ తేదీనుంచి హర్తాళ్ జరపబడుతున్న సంగతి పాఠకులకు విదితమే.

ఈ సందర్భంలో కొందరు పుర ప్రముఖులు హర్తాళ్‌ను విరమించవలసిందిగా బోకువస్త్ర వ్యాపారులకు విజ్ఞప్తిచేస్తూ ఒక సంయుక్త ప్రకటనచేశారు.

అమ్మకంపన్నుల సమస్యలను పరిశీలించడానికి ఏర్పాటు చేయబడగల సలహా సంఘంవారు అన్ని వర్గాలు చేయగల విజ్ఞప్తులను పరిశీలించగలరని ప్రభుత్వం హామీ యిచ్చివున్నదని, కాబట్టి, బోకువస్త్ర వ్యాపారులు వెంటనే హర్తాళ్‌ను విరమించాలని వారు తమ ప్రకటనలో కోరినారు.

వర్తక వర్గానికి తగినంత ప్రాతినిధ్యమిచ్చి, అధికార, అనధికార సభ్యులతో సలహాసంఘాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరచారు.

సంగీత, నాటక అకాడమీ

త్వరలో ఏర్పాటు చెయ్యాలని రాజమహేంద్రవరం సభ విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, జూన్ 26—ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య 3 వ, సాంవత్సరిక సర్వ సభ్య సమావేశం రాజమహేంద్రవరంలోని రాజా ఆనువర్తి ఆవరణలో 16 వ తేదీ సాయంత్రం శ్రీ వేదుల జగన్నాథరావు గారి ఆధ్యక్షతన జరిగింది. వివిధ విషయాలను గురించి చర్చించిన తరువాత దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి:

కార్యదర్శి నివేదిక, కోశాధికారి ఆడిటెడ్ జమా ఖర్చుల పట్టిక ఆమోదించడమైనది.

ఈ దసరా సెలవులలో 10 రోజులకు తక్కువ కాకుండా రాజమండ్రిలో ద్వితీయ నాటక పాఠశాలను నిర్వహించడానికి తీర్మానించడమైనది.

పై పాఠశాల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేసే నిమిత్తం దిగువ సభ్యులతో ఒక సంఘాన్ని నియమించడమైనది:

శ్రీ యాసంరెడ్డి వెంకటరావుగారు, ఎల్. లక్ష్మణరావుగారు, గంపా బసవరాజుగారు, ఆంకరాజు శంకరరావుగారు, జి. రాజారావుగారు ఈ సంఘానికి కన్వీనర్‌గా, శ్రీ యాసంరెడ్డి వెంకటరావుగారు నియమింపబడ్డారు.

సభ్యులు సూచించిన దిగువ పేర్లున్న కళాకోవిదులను అధ్యాపకులుగా ఆహ్వానించడానికి తీర్మానించడమైనది. శ్రీయుతులు గిడుగు సీతాపతి, కె. వి. గోపాలస్వామి, భాగవతుల కుటుంబశాస్త్రి, దివాకర్ల వెంకటావధాని, "పద్మశ్రీ" స్థానం, గందా కనకలింగేశ్వరరావు, శ్రీనివాస చక్రవర్తి, ఆచార్య ఆత్రేయ, డాక్టర్ కె. గంగాధరరావు, నండూరి రామకృష్ణమాచార్య, నటరాజ రామకృష్ణ, డాక్టర్ సి. ఎస్. రాజు మునిమాణిక్యం నరసింహారావు, ఎస్. వి. రంగారావు, ప్రొఫెసర్ శ్యామారావు, ("కర్నాటక్ యూనివర్శిటీ", ధార్వార్) డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి), కిళాంబి కృష్ణమాచారి, బల్రాజ్ సహానీ, శిశిర్‌కుమార్ బహాదూరి, నార్ల వెంకటేశ్వరరావు ("ఆంధ్రప్రభ" ఎడిటర్), గుబ్బి వీరన్నగార్లు.

నూతన సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనడమైనది:—

అధ్యక్షుడు: శ్రీ వేదుల జగన్నాథరావుగారు, ఉపాధ్యక్షుడు: శ్రీ పువ్వు శ్రీరామమూర్తి (విజయవాడ), ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. రాజారావు (రాజమండ్రి), సహాయ కార్యదర్శులు: శ్రీ పి. మునిరెడ్డి (తిరుపతి), శ్రీ యాసంరెడ్డి వెంకట్రావు (రాజమండ్రి), కోశాధికారి: శ్రీ గంపా బసవరాజు (రాజమండ్రి),

భారత సంగీత-నాటక అకాడమీ తరఫున కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఆధునిక నాటకశాలలు రెంటిలో ఒకటి విజయవాడలోను, రెండవది రాజమండ్రిలోను నిర్మించవలసినదిగా, కేంద్ర ప్రభుత్వమును కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

సుప్రసిద్ధ నాటక కళారాధకులు శ్రీయుతులు కొప్పరపు సుబ్బారావు, నండూరి సుబ్బారావు, కృత్తివెంటి నాగేశ్వరరావు, మాధవపెద్ది వెంకటరామయ్య, పంచాంగం రామానుజాచారి, పారుపల్లి సుబ్బారావు, ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగార్ల స్మృతికి సంతాపం తెల్పుతూ అమర కళారాధకుల సేవకు జోహారు లర్పించారు.

సమాఖ్య నిబంధనావళిలో సభ్యులు ప్రతిపాదించిన మార్పులు చేర్పులు, కూర్పులు ఆమోదించారు.

ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య వ్యవస్థాప

(మిగతా 6 వ కాలంలో)

మద్రాసు రాష్ట్రంలో సోషలిస్టు పార్టీ ఉద్యమం

11 వ తేదీనుంచి ప్రారంభం

మద్రాసు, జూన్ 27—జులై 11 వ తేదీనుంచి ప్రభుత్వ కార్యాలయాల ముందు ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆఫీసు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసు, తాలూకా ఆఫీసు ముప్పగునాటి ముందు ప్రదర్శనాలను జరుపవలసిందిగా తన శాఖలకు తమిళనాడు సోషలిస్టు పార్టీ ఆదేశించింది.

ఆదిలో జులై 9 వ తేదీన ఈ ప్రదర్శనాలు ప్రారంభం కావాలని నిర్ణయించబడింది. అయితే, ఆ రోజు బక్రీద్ సందర్భంగా సెలవు అయినందున ఇప్పుడు వుద్యమం ప్రారంభపు రోజు 11 వ తేదీకి మార్చబడింది.

డాక్టర్ లోహియా వివరణ

మద్రాసు, జూన్ 26—సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ లోహియా నేడొక ప్రకటనలో మద్రాసు రాష్ట్రంలో తమ పార్టీ ఆగస్టు 1 వ తేదీనుంచి జరపదలచిన శాసనోల్లంఘన ఉద్యమం ప్రాధాన్యాన్ని గురించి వివరించారు.

అందరికీ పనిపాటులు కల్పించాలనేది ప్రధానమైన కోరికయని, నిరుద్యోగులకు భీమా సౌకర్యం కల్పించడం దానికి ప్రత్యామ్నాయమని, అయితే, నిరుద్యోగులకు భీమా సౌకర్యం కల్పించిన పక్షంలో తమిళనాడు బడ్జెట్టులో చాలాభాగం అందుకే కేటాయించవలసి వుంటుందని, కాబట్టి అందరికీ పనిపాటులు కల్పించాలనే దానికే తమ పార్టీ ప్రాధాన్యమిస్తున్నదని డాక్టర్ లోహియా తెలియజేశారు.

తమిళనాడులో మరొక లక్ష్య సాధనకు కూడా సత్యాగ్రహంలో నిర్వహింపబడగలదని, ప్రభుత్వానికి వ్యవసాయ దారులకు మధ్య, మిరాస్ దారులకు, కౌలుదారులకు మధ్య, వ్యవసాయ దారులకు, వ్యవసాయ కూలీలకు మధ్య గల సంబంధాలను సంస్కరించడం ద్వారా గ్రామ పునరుద్ధరణ కృషి చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఖర్చులకు కూడా సరిపోని కమతాలపై పన్నులను మినహాయించాలని తమ పార్టీ కోరగలదని ఆయన ప్రకటించారు.

స్వశక్తితో సంక్షేమ సాధన

రజకులకు శాసనసభ్యుని ప్రబోధం

నిడుదవోలు, జూన్ 19—"పేద వర్గాలన్నీ ఏకం కావాలి. మనం కాళ్లు ముడుచుకొని, కూర్చొని, మన అభివృద్ధికి మరెవరో కృషిచేసి పెడతారని భావించటం శుద్ధ అవివేకం. అసలు మనమీద మనకే శ్రద్ధ లేకపోతే, మరొకరి కెందుకుండాలో నాకు అర్థం కాదు. మన నడుముల్ని మనం గిరుకుంటే ప్రభుత్వాలు కూడా మనకు పాదాక్రాంతు లవుతాయి. ఇది ప్రజా సంఘాల యుగం. అందుచేత ముందు మనం మన సంఘాన్ని పటిష్ఠం చేసుకోవాలి. వచ్చే జిల్లాబోర్డు ఎన్నికల నాటికైనా సంఘ బలాన్ని సమధికంగా చేకూర్చుకోండి. ప్రతి గ్రామ రజక సంఘానికి ప్రభుత్వం విధిగా ఒక చెరువును ప్రత్యేకించాలన్న మీ చిరకాల వాంఛితాన్ని నెరవేర్చటానికి అప్పుడు ప్రభుత్వ మేలా ముందుకు రాదో నేను చూస్తాను" అని, ఇటీవల ఇక్కడ జరిగిన గుంటూరు జిల్లా రజక జన సేవా సంఘ సర్వ సభ్యుల, కార్యకర్తల సంయుక్త సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సహాయ కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు చేసిన గంభీరోపన్యాసంలో పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర రాష్ట్ర రజక జన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, దేశం భాషాప్రయుక్తంగా విభజింపబడిన తరువాత వృత్తి సంఘాలు కూడా తదనుగుణంగా నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఏర్పడినందున త్వరలో ఆంధ్రప్రదేశ్ రజక జన ప్రథమ మహాసభను జరిపించవలసి వచ్చిందని, అందుకుగాను జిల్లాలోని కార్యకర్తలందరు ఇతోధిక శ్రద్ధ వహించాలని కోరారు.

జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ నైనారపు రామయ్య, శ్రీ బాపట్ల వెంకయ్య, కె. నాగయ్యగార్లు సంఘ కార్యక్రమాన్ని గురించి ప్రసంగించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ రజక జన మహాసభను ఆగస్టులో నిడుదవోలులో జరిపించుటకు, మహాసభ ప్రారంభకులుగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని ఆహ్వానించుటకు అంగీకరిస్తూ తీర్మానం చేశారు.

అనంతరం శ్రీయుతులు నల్లపాటి వెంకయ్య, బాపట్ల వెంకయ్యగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా మరి కొంతమంది సభ్యులతో ఒక మహాసభ ఆహ్వాన సంఘాన్ని నియమించటమైనది. శ్రీ దేవరపల్లి వెంకన్న (?) రావుగారి అభివందనముతో కార్యక్రమం ముగిసింది. (మ. వి.)

ఈసీ, మూసీ నదులు: అధికారుల హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 26—ఈ సంవత్సరం అప్పుడే వర్షాలు కురవడం ప్రారంభమైనందున త్వరలోనే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లు పర్మనెంట్ స్టోరేజి మట్టాన్ని అందుకోగలవని, అప్పుడు మిగులు నీరు ఈసీ, మూసీనదులలోకి వదలబడగలదని, కాబట్టి, ఆ నదులలో స్నానం చేయడానికి గాని, నదులను దాటి వెళ్ళడానికి గాని ప్రయత్నించడం ప్రమాదకరమని నేడిక్కడ అధికారులు హెచ్చరించారు.

ఆంధ్ర రాజధానిలో విద్యాలయాలు

మరికొన్ని రోజుల వాయిదాకు ఆరోగ్య శాఖాధికారుల సూచన

హైదరాబాద్, జూన్ 27—హైదరాబాద్‌లో ఇన్‌ఫ్లుయెంజా నానాటికీ తీవ్రమౌతున్నందున పాఠశాలల, కళాశాలల పునఃప్రారంభాన్ని జులై 3 వ తేదీనుంచి 8 వ తేదీవరకు తిరిగి వాయిదా వేయాలని వివిధ ఆరోగ్యశాఖల సమన్వయ సంఘంవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. ఈ సమన్వయ సంఘంలో వైద్య శాఖ డైరెక్టర్, ఆరోగ్యశాఖ డైరెక్టర్, రైల్వేలకు, రక్షణ శాఖకు చెందిన మెడికల్ ఆఫీసర్లు వున్నారు.

గత 24 గంటలలోపల 1,640 మందికిపైగా ఇన్‌ఫ్లుయెంజా రోగులు చికిత్స పొందినారని కార్పొరేషన్ అధికారులు ప్రకటించారు.

ఇన్‌ఫ్లుయెంజా రోగులకు చికిత్స జరపడానికి హైదరాబాద్ కార్పొరేషన్‌వారు 32 మంది డాక్టర్లను నియమించారు. డాక్టర్లకు మందులు సప్లయి చేయడానికి కార్పొరేషన్‌వారు మొదటి దఫాగా 10,000 రూపాయలను మంజూరు చేశారు.

రాజాస్థాన్‌లో శీతజ్వరంవల్ల ఒకని మరణం

జైపూర్, జూన్ 27—నిన్న జైపూర్‌లో శీతజ్వరం వల్ల ఒక వ్యక్తి మరణించాడు. నిన్న కొత్తగా 736 మందికి శీతజ్వరం తగిలింది. రాజాస్థాన్ మొత్తంలో గత 20 రోజులుగా పదివేల మందికి పైగా శీతజ్వరం తగిలింది.

పంజాబ్‌లో పరిస్థితి

చాండిఘర్, జూన్ 27—నేడు పంజాబ్ రాష్ట్రం మొత్తంలో 1697 మందికి కొత్తగా శీతజ్వరం తగిలింది. దీనితో ఈ రాష్ట్రంలో ఇప్పటికి శీతజ్వరం తగిలినవారి సంఖ్య 10,224 అయింది.

ఉత్తరప్రదేశ్‌లో విద్యాసంస్థల మూసివేత

లక్నో, జూన్ 27—ఉత్తరప్రదేశ్ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ నేడొక ప్రకటనచేస్తూ, రాష్ట్రం మొత్తంలో 4,098 మందికి కొత్తగా శీతజ్వరం తగిలినట్లు వివరించారు. నేటికి ఈ వ్యాధి తగిలినవారి సంఖ్య మొత్తం 19,430 అయింది.

జులై 21 వ తేదీవరకు రాష్ట్రంలోని విద్యా సంస్థలు అన్నింటినీ మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తరువును జారీచేసింది.

ఉరవకొండలో శీతజ్వరం

ఉరవకొండ, జూన్ 25—ఈ గ్రామంలో 23 వ తేదీనాటికి పంచాయతీ బోర్డు ఆయుర్వేద డిస్పెన్సరీలోను, జిల్లాబోర్డు ఆసుపత్రులలోను 339 మందికి శీతజ్వరం వచ్చినట్లు రికార్డు చేయబడినది. ప్రయివేటు డాక్టర్లవద్ద చికిత్స పొందుతున్న వారు చేరి దాదాపు 500 మంది వరకు వున్నట్లు అంచనా వేయబడింది.

పంచాయతీ బోర్డు గ్రామ పరిశుభ్రతయందు శ్రద్ధవహించుటే గాక, తాత్కాలికంగా 5000 సల్ఫోడైజిన్ మాత్రలు కొని, ఆసుపత్రుల ద్వారా రోగులకు యిస్తున్నారు.

భీమవరంలో ఫ్లూ తీవ్రత

భీమవరం, జూన్ 25—భీమవరం టౌన్‌లోను, చుట్టుప్రక్కలలోను ఇన్‌ఫ్లూయెంజా తీవ్రంగా వ్యాపించినది. ఈ పట్టణంలో 150 మందికి వ్యాధి సోకినట్లు తెలియుచున్నది.

నాగాయలంకలో ఫ్లూ

నాగాయలంక, జూన్ 25—నాగాయలంక గ్రామంలో శీతజ్వరం వ్యాపించినది. ప్రజలు సరైన మందు లేక నానాఅవస్థలు పడవలసి వస్తున్నది.

కృష్ణా జిల్లా ప్లానింగ్ కమిటీ సమావేశం

బందరు, జూన్ 25—కృష్ణా జిల్లా ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిన్న (జూన్ 24) మధ్యాహ్నం చిలకలపూడిలో జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగింది. కలెక్టర్ శ్రీ వి. చంద్రశేఖరన్‌గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ కాకాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఎ.) గారు ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

జిల్లాలోని బ్లాక్ ఏరియాలలో మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన పనిని గూర్చి, జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్ నివేదికపైన, చర్చ జరిగింది.

పోలీసు సూపరింటెండెంట్ తరఫున వారి ప్రతినిధి మే నెల మద్య నిషేధపట్టం నివేదిక నందించారు.

ఉపసంఘాల నియామకాన్ని గూర్చి తిరిగి కొంత చర్చ జరిగింది. వాటి ఉపయోగం గూర్చి భిన్నాభిప్రాయాలు తెలియ జెయ్యబడింది.

శ్రీ బల్వంతరాయ్ మెహతా

అనంతపురం, జూన్ 26—"ఆంధ్రులకు, దక్షిణాదివారికి భోజన విషయంలో గల ఐక్యత చూస్తే నాకు సంతోషం కలుగుతున్నది. తమిళుల ఇడ్లీ, ఆంధ్రుల పచ్చడితో కలిపి తినే అవకాశం భారతీయుడెవ్వడు పోగొట్టుకొనడు" అని కాంగ్రెస్ మహాజీ కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా నిన్నపుదయం గుత్తిలో ఫలహారం చేస్తూ అన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కింద, జాతీయ వికాస పథకాల కింద జరుగుతున్న కృషిని పరిశీలించి, అంచనావేసి తెలియజేసే నిమిత్తం ప్లానింగ్ శాఖ కింద నియమింపబడ్డ పరిశీలక సంఘ సభ్యులుగా శ్రీ మెహతా యిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు.

ఉత్తరదేశపు ప్రాంతీయ తని తని సమసిపోయిందని (?) శ్రీ మెహతా అన్నారు. ఆంధ్రులకు, తమిళులకు పరస్పర సుహృద్భావం అన్ని రంగాలలో ప్రదర్శితం కాగలదని ఆశిస్తున్నా అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామోద్యోగుల మహాసభ

జూన్ 29, 30 తేదీలలో

బందరు, జూన్ 26—ఆంధ్ర ప్రదేశ్ గ్రామోద్యోగుల మహాసభ జూన్ 29, 30 తేదీలలో నెల్లూరులో కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణలో జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మండవ వెంకటస్వామిగారు తెలియజేస్తున్నారు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభకు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీయుతులు రేబాల లక్ష్మీనరసారెడ్డి, చెంచురామానాయుడుగార్లు ఉపన్యసిస్తారు. సభకు గ్రామోద్యోగులు తప్పక రావలసిందని శ్రీ వెంకటస్వామి నాయుడుగారు కోరుతున్నారు.

రేపల్లె మునిసిపాలిటీ

స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, జూన్ 27—రేపల్లె మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరు పదవీకాలం జులై 1 వ తేదీనుంచి మరి మూడు మాసాలవరకు లేదా, మునిసిపాలిటీకి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు పొడిగించబడింది.

సెప్టెంబరు 30 వ తేదీ తర్వాత స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలాన్ని పొడిగించడానికి వీలు లేదని, కాబట్టి రేపల్లె మునిసిపాలిటీ వార్డుల విభజన గురించి సాధ్యమైనంత త్వరలో ప్రకటన జరపబడేటట్లు చూడాలని స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్-జనరల్‌ను ప్రభుత్వం కోరిందని ప్రకటించబడింది.

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాద్, జూన్ 26—ఆంధ్రప్రదేశ్‌లో గత మాసంలో కలరా కొంచెం ఎక్కువ అయిందని, మశూచి తగ్గిపోయిందని అధికారులు ప్రకటిస్తున్నారు.

225 మందికి కలరా రాగా, 84 మంది మరణించారు. గత ఏప్రిల్‌లో 107 మందికి కలరా వచ్చి, 45 మంది చనిపోయారు.

మే నెలలో 217 మంది, ఏప్రిల్‌లో 277 మంది మశూచివల్ల మరణించారు. ఏప్రిల్‌లో 1,479 మందికి మశూచి రాగా, మే నెలలో 1,172 మందికి ఆ వ్యాధి వచ్చింది.

రాష్ట్రమంతట అంటువ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోబడుతున్నాయి.

అస్సాం అసెంబ్లీ స్పీకర్ దేవకాంతబరో తన వేతనంలో నూటికి పది వంతులు తగ్గించుకొన[illegible]గలనని వెల్లడించినట్లు షిల్లాంగ్ వార్త.

(3 వ కాలం తరువాయి)

కులలో ముఖ్యులున్ను అధ్యక్షులున్ను అయిన స్వర్గీయ శ్రీ కొప్పరపు సుబ్బారావుగారుచేకూర్చిన నాటక పుస్తక భాండాగారమునూ, రంగస్థల పరికరములునూ శ్రీ సుబ్బారావుగారి స్మారక చిహ్నముగా యావదాంధ్ర నటీ నట లోకము ఉపయోగించుకొను ఆనావుగా శ్రీవారి కళ్యాంత ప్రియతమ సంస్థ అయిన నాటక సంఘ సమాఖ్యను అభివృద్ధి పరచుటకు అప్పగించవలసినదిగా వారి కుటుంబమును కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానున్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆంధ్ర నాటక రంగ పునరుజ్జీవనకు కృషి చేయుచున్న ఇద్దరు కళాకారులను ఒక ప్రసిద్ధ నాటక రచయితను నామినేట్ చేయవలసినదిగానూ, ఈ విషయమున సమాఖ్యను సంప్రతించవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వమును గవర్నరును అర్థించారు.

త్వరలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీని నాటకరంగాభివృద్ధికి వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. ఈ విషయమై యావదాంధ్ర నాటక సంఘాలు తగు ఆందోళన జరుపవలసినదిగా అభ్యర్థించారు.



సూపర్ ఇండియా టయర్లు మీకు ఎక్కువ రక్షణ యిస్తాయి
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

పార్కర్ క్వింక్
శ్రేష్ఠమైన సిరా
2, మరియు 20 డ్రౌన్సుల సీసాలలో దొరకును.
ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ "డేర్ హౌస్", మద్రాసు-1.

దృఢంగా వుండడానికి
బి.ఐ.చోల్ బిళ్లలు వాడండి
లివరును ఉత్తేజపరిచి బలము కలిగించును, ప్రేగులను క్రమపరచును.
బెంగాల్ ఇమ్యూనిటీ
ఆంధ్రకు డిపో హోల్డర్లు: సౌత్ ఇండియా కెమికల్ అండ్ బయోలాజికల్ ఏజన్సీ, మెయిన్ బజారు, విజయవాడ (ఆంధ్ర)
మద్రాసుకు డిపో హోల్డర్లు: మహేంద్ర అండ్ కో, 161, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.



A PRODUCT OF
50
YEARS'
"SOUND"
EXPERIENCE IN INDIA*

మోడల్స్ 5165B/5265B-ఏ.సి. లేదా ఏ.సి./డి.సి. మెయిన్స్‌కు
ధర రు. 300/-నికరం.
ధర రు. 275/- నికరం (బ్యాటరీ లేకుండా)
"HIS MASTER'S VOICE"
The Hallmark of Quality
"HIS MASTER'S VOICE"
BUY FROM AUTHORISED H.M.V. RADIO DEALERS ONLY
*The first HMV factory was established in India at Belinghata, Calcutta, in 1907.

మెక్లీన్సు యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరచును!

మెక్లీన్సుతో తెలుపు చేయబడిన పళ్లు చాలా ఆరోగ్యవంతమైనవి. దంతక్షయం నుండి సురక్షితము!
MTY 44 TEL

సార్థన్ సెంట్లు
5 రోజులపరిమళముండును
అన్నిచోట్ల దొరకును.
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు


ASTHMA WOES OWE PENTAZMOL
REPORTED: REATTACKS REMOTE
ప్రతిచోట దొరకును.
డిస్ట్రిబ్యూటర్లు: దాదా అండ్ కో., (ఆంధ్ర), విజయవాడ-1.
Behala I. D. & Private Ltd.
Behala, Calcutta-34.

STUD BUTTONS
by 'BIERI'
Eloxed gold colour, guaranteed untarnishable, superbly finished, in various designs.
BIERI PRIVATE LIMITED
Cecil Court, Lansdowne Road, Bombay 1.


అందమైన బహుమతి
3 సంగల గ్యారంటీ
No. 333 10½ Size
బ్రైట్‌క్రోమ్, రోల్డుగోల్డు కేసులలో దొరకును.
జూయల్డ్ మూవ్‌మెంట్ రు. 23.
15 జూయల్స్ ,, 30.
17 జూయల్ వాటర్‌ప్రూఫ్ ,, 36.
21 జూయల్స్ ,, 40.
పోస్టేజి అండ్ ప్యాకింగ్ రు. 2 అదనం.
PRIMA WATCH CO.
Post Box No. 983 Calcutta-1.

వర్షాల రోజులలో రైలు వంతెనల రక్షణ

చెరువులవల్ల ముప్పు లేకుండా జాగ్రత్తలు తీసుకోడానికి కమిటీల ఏర్పాటు

సికింద్రాబాద్, జూన్ 27—

వర్షాకాలంలో రైలు వంతెనలకు పరిసర ప్రాంతాలలోవున్న చెరువుల వల్ల ప్రమాదం కలుగకుండా సురక్షితంగా వుండేటట్లు చూడడానికి రాష్ట్రాలలో కో-ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేయబడగలవని యూనియన్ రైల్వేలమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రతిరాష్ట్రంలోను ఏర్పాటుచేయబడిన కమిటీలో రైల్వేలకు, రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖకు చెందిన ఇంజనీర్లు వుండగలరని తెలిపారు.

వర్షాకాలంలో పరిసర ప్రాంతాలలో వున్న చెరువులవల్ల రైలు మార్గాలకు ప్రమాదం కలుగకుండా జాగ్రత్త వహించే కార్యక్రమం ఆ కమిటీలకు అప్పగించబడగలదని ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రస్తుతం అధికారులు కొన్ని కొన్ని చిక్కులు ఎదుర్కొనవలసివస్తున్నదని, జమీందారీ ప్రాంతాలలో వున్న కొన్ని చెరువుల విషయంలో రక్షణ సరిగా లేకపోవడంవల్ల, ఆ చెరువుల కట్టలు తెగిపోకుండా నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకొనక పోవడంవల్ల చిక్కులు కలుగుతున్నవని, చెరువుల కట్టలు తెగిపోయినప్పుడు రైల్వే అధికారులకు వెంటనే సమాచారం కూడా అందడంలేదని, కమిటీలను ఏర్పాటు చేయడంవల్ల ఈ చిక్కులన్నీ తొలగిపోగలవని శ్రీ జగ్జీవన్‌రామ్ వివరించారు.

ఢిల్లీలో ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చేయబడిన నిర్ణయాన్ని అనుసరించి వర్షా కాలంలో రైలు మార్గాల కాపలాకు ఎక్కువ మంది గస్తీ పనివారలను నియమించాలనే సమస్య పరిశీలింపబడుతున్నదని, ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ అధికారులకు అప్పగించే సూచన విషయమై కూడా పరిశీలన జరుగుతున్నదని రైల్వేల మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ తెలిపారు.

రైల్వేలకు సంబంధించిన ఆంధ్ర ప్రదేశ్ సెక్షన్‌లో రైళ్లు ఆలస్యంగా వస్తున్న విషయాన్ని గురించి తెలియజేయగా, కొన్ని ప్రాంతాలలో రైలు మార్గాలకు మరమ్మతులు చేయబడుతున్నవని, అందువల్ల రైళ్ల వేగాన్ని ఆ ప్రాంతాలలో తగ్గించవలసి వస్తున్నదని, ఆ కారణంగా రైళ్లు ఆలస్యంగా చేరుకుంటున్నవని, అయితే, ఈ విధంగా కొంతకాలం మాత్రమే జరుగగలదని రైల్వేల మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ తెలిపారు.

విదేశాలకు మనియార్డర్లు

సౌకర్యం రద్దు

న్యూఢిల్లీ, జూన్ 27—విదేశ ద్రవ్య మారకం సౌలభ్యం చాలా కొరవడినందున, ఇంతవరకు విదేశాలకు మనియార్డర్లు పంపడానికి కలిగించబడివున్న సౌకర్యం ఇక నుంచి వుపసంహరించబడుతున్నదని నేడు ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ ఒక ప్రకటన చేసింది.

మనియార్డర్లను పౌనులలోనికి మార్చుకొనే దేశాలకు రెండు పౌనుల విలువవరకు, రూపాయి కరెన్సీని ఆమోదించే దేశాలకు 30 రూపాయల వరకు రోజూ మనియార్డర్ల ద్వారా పంపడానికి అనుమతించబడి వున్నదని, ఇక ఈ సౌకర్యం రద్దు చేయబడగలదని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

పారిశ్రామిక సంస్థలకు విదేశ బ్యాంకులు ఇచ్చే అప్పులు

ఆదాయం పన్నునుంచి వడ్డీల మినహాయింపు

న్యూఢిల్లీ, జూన్ 27—భారతీయ పారిశ్రామిక సంస్థలకు విదేశీ బ్యాంకులు ఇండియా ప్రభుత్వం అనుమతితో అప్పులిచ్చినపుడు, వాటికి ఆ పారిశ్రామిక సంస్థలు చెల్లించవలసిన వడ్డీలను ఆదాయం పన్ను నుంచి మినహాయించడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అయితే, ఇలా భారతీయ సంస్థలు తీసుకొనే అప్పు చాలా పెద్ద మొత్తమై వుండాలని, దానిని తీర్చడానికి గడువు అయిదేళ్లకు తగ్గకుండా వుండాలని షరతు కలదు.

ఈ షరతులు అన్నింటితోను త్వరలోనే ఒక బిల్లు పార్లమెంట్‌లో ప్రతిపాదించబడగలదు.

భారత పారిశ్రామికులకు వాయిదాల పద్ధతిపై యంత్రాలు, యంత్ర పరికరాలు మున్నగువాటిని సరఫరా చేయించడానికేమి, లేదా అందు నిమిత్తమై అప్పులు పెట్టడానికి విదేశ బ్యాంకులకు ప్రోత్సాహం కలిగించడమే ఈ చర్యకు ఇండియా ప్రభుత్వం నిర్ణయించడంలో ప్రధానాశయం. ఈ సౌకర్యం కలిగించడంవల్ల భారతీయ పారిశ్రామికవేత్తలు సహేతుకమైన ధరలకు, వాయిదాల పద్ధతిపై యంత్రాలను దిగుమతి చేసుకొనడానికి అవకాశం కలుగగలదని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నది.

విదేశ ద్రవ్య మారక సౌలభ్యం కొరవడిన సందున, ఏవో ముఖ్యమైన కొన్ని సందర్భాలలో తప్ప, మిగతా అన్నింటి విషయంలో వాయిదాల పద్ధతిపై పైకం చెల్లించే షరతుమీదనే అలాంటి యంత్రాల దిగుమతికి ఇండియా ప్రభుత్వం లైసెన్సులు ఇస్తున్నది.

నూలుదారం వాడే మరమగ్గాలకు లైసెన్సు

జారీచేయరాదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు, జూన్ 27—నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్నసమయంలో పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, నూలుదారం వాడేట్లయితే మరమగ్గాలకు లైసెన్సులు జారీ చేయరాదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

నూలుదారం ఒక పట్టుదారం కాని, ఇతర దారాలు గాని వాడేట్లయితే మరమగ్గాల స్థాపనకు లైసెన్సు జారీ చేయడానికి నిర్ణయించి యున్నారు. ఇప్పటి పరిస్థితిని బట్టి ప్రభుత్వ నిర్ణయం మిగిలి ఆయన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు స్వేచ్ఛగా మరమగ్గాల స్థాపనకు లైసెన్సులు జారీ చేస్తున్నవని, అక్కడ తయారయ్యే వస్త్రాలు మన రాష్ట్రానికి దిగుమతి అయి మన చేనేత వస్త్రాలతో పోటీచేసే అవకాశం వుందని, అందువల్ల ఈ పరిస్థితిని మార్చవలసి వుంటుందని అన్నారు.

ప్రజా-సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 26—ప్రజా-సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశాలు జూలై 10 వ తేదినుంచి మూడు రోజుల వరకు న్యూఢిల్లీలో జరుగగలవని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంవారు నేడిక్కడ ప్రకటించారు.

జాతీయ కార్యవర్గంవారు లోగడ చేసిన నిర్ణయానికి భిన్నంగా సంయుక్త మహారాష్ట్ర సమితి టిక్కెట్టుపై బొంబాయి అసెంబ్లీకి ఎన్నుకోబడిన పి. ఎస్. పి. సభ్యులు సమితి బ్లాకులో భాగంగా పనిచేయడానికి మహారాష్ట్ర శాఖవారు నిర్ణయించినందున్న ఏర్పడిన పరిస్థితిని గురించి ఢిల్లీ సమావేశాలలో ప్రజా-సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ప్రధానంగా చర్చించగలదు.

సమాజాభ్యుదయ కార్యక్రమాలు నిజామాబాద్‌లో చర్చ

హైదరాబాద్, జూన్ 27—రేపు నిజామాబాద్‌లో సమాజాభ్యుదయ కార్యక్రమాలు జిల్లా స్థాయిని జరుగనున్నది. ప్లానింగ్, డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహంగారు గోష్ఠి అధ్యక్షత వహిస్తారు.

వ్యాపారవీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 28—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	70-10-0
స్టాండర్డ్ బంగారం	107-2-0
మామూలు బంగారం	105-14-0
వెండి 100 తులాలు	184-4-0
వెండి తులం 1-కి	1-14-0

వేరుసెనగ గింజలు

531 పౌనులు) - కొత్త రకం	170.00
పాత రకం	166.00

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ (పన్నుతోసహా)	334.00
ఆముదం 500 తిరుగుడు	350.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	31.00
రాజా బ్రాండ్	30.25
ఆరోరా	30.00

పంచదార

(సేల్సుటాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

అనకాపల్లి (2 బస్తా)	108.10

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 28—

	రు. అ. పై.
వెండి 100 తులాలు	180 12 0
స్టాండర్డ్ బంగారం	105-13-0
సవరను	70- 0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, జూన్ 28—

	రు.న.పై.
వెండి 100 తులాలు	177.75
మైసూరు బంగారం రెడీ	107.00
సవరను	72.00

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 27—

నేటి ఓపెనింగ్	35.18
నేటి క్లోజింగ్	35.27

1957 జూన్ 29, శనివారం

హేవలంబినామ సంవత్సర

ఆషాఢ శుద్ధ విదియ

విదియ రా. 8-35 గంటలవరకు

పునర్వసు రా. 12-27 గంటలవరకు

వర్జ్యం: పగ 7-41 నుంచి 9-8 వరకు

ముఖ విలాసమే
కొవ్వుపట్టి పెరిగే పళ్లు, బొద్దుగల బుగ్గలు, బాగా పెరిగిన ఎముకలను పుష్టిచేసిన గట్టి మాంస కండరములు, మీబిడ్డకు కౌ & గేట్ బిడ్డలను పెంచగా గుర్తుపట్టవచ్చును కౌ & గేట్ స్వాభావసిద్ధమైన ఆహారము ఎముకలను, మాంస కండరములను స్వాభావసిద్ధముగా పెంపొందించును. ఆరోగ్యం ఆపుతుంది. బిడ్డ సంతోషంగాను, సంతుష్టిగాను వుంటుంది. మీ బిడ్డకు కౌ & గేట్ మాత్రమే వాడండి.
5449
COW & GATE MILK FOOD
The FOOD of ROYAL BABIES
Cow & Gate Milk-Food


విటకాప్
సాడిల్స్
భారతీయ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకంగా విట్‌కాప్ బైసికల్ సాడిల్స్ తయారుచేయబడినవి.
హాయిగా వుంటాయి.
శాశ్వతంగా మనగలవు.
నెం. 67
నెం. 253
నెం. 103
సెన్-రాలె
SEN-RALEIGH
SRC 42 TEL

చిన్న చిన్న పత్రికలకు ఆర్థిక సహాయ సంస్థ

నెలకొల్పబడవచ్చునని ఇండియా హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి ఆల్వా సూచన

బెంగుళూరు, జూన్ 27—

చిన్న చిన్న వార్తా పత్రికలు యంత్రాలు ఖరీదు చేసుకొనడానికి, ఇతరత్రాను సహాయకరంగా వుండగల కార్పొరేషన్‌ను స్థాపించుకొనడం మంచిదని ఇండియా ప్రభుత్వం హోం వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి వైలెట్ అల్వాగారు నేడు ఇక్కడ సూచించారు.

నేటి సాయంత్రం మైసూరు రాష్ట్ర జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ, పత్రికలను ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రస్తావించారు. పత్రికా రచనావృత్తిని అట్టడుగునుంచి స్థిరంగా అభివృద్ధి చేసుకొని రావలసిన సమయం ఆసన్నమైనదని శ్రీమతి వైలెట్ ఆల్వా అన్నారు.

విదేశాలకు ప్రతినిధివర్గాలను పంపే విషయంలో పెద్ద పత్రికలకు, చిన్న పత్రికలకు ఎలాంటి వ్యత్యాసం చూపబడదని ఆమె హామీనిచ్చారు. ప్రస్తుతానికి అలాంటి వ్యత్యాసం, పక్షపాతం వున్నమాట నిజమేనని, అయితే, ఇకముందు అలాంటి దానికి అవకాశం లేకుండా చేయాలని తాను అనుకుంటున్నానని కూడా శ్రీమతి ఆల్వా అన్నారు. చిన్నచిన్న పత్రికలో కూడా అశేష శక్తిసామర్థ్యాలు కలిగిన వుప జర్నలిస్టులు వున్నారని, వారికి కూడా తగు ప్రోత్సాహమివ్వడం అత్యవసరమని ఆమె అన్నారు.

న్యూస్‌ప్రింట్ సరఫరా గురించి మాట్లాడుతూ, ప్రభుత్వం కంట్రోల్ కిందనే సరఫరా జరగడం అవసరమన్నారు. యంత్రాల దిగుమతిపై గల నిర్బంధాలు రద్దుచేయబడవలెనని తమ అభిప్రాయంగా ఆమె పేర్కొన్నారు.

దేశమంతా పర్యటించి, దేశంలో ప్రతి ప్రాంతంలోను జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి తెలుసుకొనడానికి వీలుగా జర్నలిస్టులకు తక్కువ ధరలకు రైల్వే టిక్కెట్లు అమ్మే సౌకర్యం వుండాలన్నారు.

ఈ సమావేశానికి హాజరైన శ్రీమతి ఆల్వా ప్రసంగిస్తూ జర్నలిస్టుగా తమ అనుభవాలను వివరించారు. దేశంలోని పత్రికలను గురించి మాట్లాడుతూ, బహుశా 15 ఏళ్ల నాటికి అవి ప్రపంచంలోని అన్ని పత్రికలకంటె ఎక్కువ సర్క్యులేషన్ తమకు కలదని చెప్పుకొనే స్థితికి రావచ్చునన్నారు.

శ్రీ పోతన్ జోసెఫ్ వందనాలర్పించారు. సభ ప్రారంభంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యన్. యస్. సీతారామశాస్త్రిగారు మంత్రికి, సభ్యులకు స్వాగతం చెప్పారు.

ఆర్థిక పథకాలకై ఇండియా ఖర్చు

లండన్ చర్చలలో ప్రాధాన్యం వహించగలదట

లండన్, జూన్ 26—అభివృద్ధి ప్రణాళికలకై ఇండియా పెడుతున్న ఖర్చు గురించి కామన్‌వెల్త్ ప్రధానుల సభలోను, ప్రయివేటు చర్చలలోను కూడా విపులంగా పరిశీలన జరుగగలదని విశ్వసించబడుతున్నది.

కామన్‌వెల్త్‌లోని వెనుకబడిన దేశాల అవసరాలను గురించి పరిశీలన జరిగేటప్పుడే ఈ విషయం కూడా యోచనకు వస్తుంది. అయితే ఇండియా సమస్య అన్నిటికంటె బృహత్తరంగా భావించబడుతున్నది.

అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తం ఇండియా స్టర్లింగ్ నిల్వలను విశేషంగా వినియోగించుకొన్నందువల్ల కేంద్ర నిల్వల విషయంలో కలుగగల పరిణామాల పట్ల కొంతమంది ఆతృత ప్రకటించారు. అయితే ఇండియా పంచవర్ష ప్రణాళిక విజయవంత మౌతుందా లేదా అనే విషయం ఇండియా శ్రేయస్సు దృష్ట్యానే కాక, ఆసియాలో ప్రజాస్వామ్య భవితవ్యం దృష్ట్యా కూడా ముఖ్యమనే విషయాన్ని యిదివరకు కంటె ఇప్పుడు ఎక్కువమంది గ్రహిస్తున్నారు.

ఇక ఆర్థిక రంగంలో యూరప్ ఉమ్మడి మార్కెట్ ప్రణాళికలో పాల్గొనాలనే బ్రిటన్ నిర్ణయం గురించి కూడా కామన్‌వెల్త్ ప్రధానుల సభ చర్చిస్తుంది. ఇండియా తన వైఖరిని గురించి స్పష్టీకరించే ముందు ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించాలని సూచించవచ్చునట. ఈ ప్రణాళికలో చేరడం అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందానికి, కామన్‌వెల్త్ ప్రిఫరెన్సుకు, యూరప్ ఒడంబడికలకు విరుద్ధమా అనే విషయమే పరిశీలించడమే కాక, ఈ ఉమ్మడి వ్యాపార ప్రణాళికలో వలస దేశాలను కూడా చేర్చడంవల్ల ఆ దేశాల ప్రజల స్వాతంత్ర్య సమరానికి భంగం కలుగుతుందా అనే విషయం తేల్చుకోవాలని ఇండియా కోరుతున్నది.

వలస దేశాల స్వాతంత్ర్యోద్యమాల పట్లనే తన సానుభూతి కలదని ఇండియా చాలాసార్లు స్పష్టంచేసి వున్నది.

ఈ పేడు జరిగేది "రాణీకోసం ఉద్దేశించబడిన సమావేశమని," ఈజిప్టుపై జరిపిన దాడివల్ల దెబ్బతిన్న బ్రిటిష్ ప్రతిష్ఠను పునరుద్ధరించుకోడానికి యిది అవకాశమిస్తుందని యిటీవలివరకు యిక్కడ భావించబడింది. కాని, ఆర్థిక సమస్యలకు, ఇతర సమస్యలకు ప్రాధాన్యమిస్తూ ఈ సమావేశం భావిని గురించి ఆలోచిస్తుంది కాని, గడచిపోయిన సంఘటనలను గురించి కాదని యిపుడు చెప్పబడుతున్నది.

"కాశ్మీర్ సమస్య కామన్‌వెల్త్ దేశాలమధ్య చీలికలు తెస్తున్నదని బ్రిటిష్ వర్గాలలో కొందరు అంగీకరిస్తున్నారు. ఒకేసారి భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చినప్పుడు అమెరికా, ఆస్ట్రేలియా—అతో సహా బ్రిటన్ పాకిస్తాన్‌ను సమర్థించినందువల్ల ఇండియాతో యేర్పడిన కలతను నివారించడానికి బ్రిటన్ ప్రయత్నించాలని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ విషయమై ఇండియాను ఒత్తిడిచేసి లాభంలేదని బ్రిటన్ యిప్పుడు గ్రహించినప్పటికీ, "ఆ పరిస్థితినుంచి బ్రిటన్ యిప్పుడు తప్పుకోగలదా?" అనే ప్రశ్న మాత్రం మిగిలి వున్నది.

కోసీ నదికి వరద

ఫొరాఘరియా, (బీహార్) జూన్ 27—కోసీ నది అకస్మాత్తుగా నేడు పొంగి, అనేక గ్రామాలను చుట్టుముట్టింది.

కోసీ నది వరదతో చిక్కిన గ్రామాలకు రవాణా సౌకర్యాలు భంగమైపోయినందున ఆ గ్రామాలకు వెళ్లడానికి పడవలు తప్ప ఇతర సాధనాలు అన్నీ లేకుండా పోయినవి.

అకస్మాత్తుగా నది పొంగినందున ఆ సమయానికి గొడ్లను తోలుకొని వెళ్తున్న ఒక పశువుల కాపరి భేజా గ్రామం సమీపంలో మరణించినాడని తెలుస్తున్నది.


ఎఫర్
నాణ్యత ప్రధానమైనది.
ORIGINAL EFAR 608
EFAR No.1
ఎఫ్. రసిక్ అండ్ కో., ప్రయివేట్ లిమిటెడ్.
పోస్టు బాక్సు 1248, మదరాసు - 1.

ప్రతివాళ్లూ
దీనికి
మార్చుకుంటున్నారు..
ఆఫ్గన్ స్నో
సౌందర్య దోహదములు.

అమూల్ వెన్న
తాజాయైనది, మీగడనిండినది, మిక్కిలి రుచికలది!

అమూల్-నమ్మ తగిన నామము
కేరా జిల్లా కోవపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.
M/s స్పెన్సర్ అండ్ కంపెనీ లిమిటెడ్,

చూడండి! సన్‌లైట్ సగంబిళ్ల మాత్రమే
ఈ బట్టలన్నిటిని ఉతికింది!



అట్లు చేసినట్టిది దాని అధికమైన నురగ!
అంత కొద్ది సన్‌లైట్‌తో మీరు అన్ని ఎక్కువ బట్టలను ఉతుకగలుగునట్లు చేసినట్టిది ఆ అధికమైన నురగ.
సన్‌లైట్‌తో ఉతుకబడిన బట్టలు ఎంతో సొగసైన తెల్లగాను కాంతివంతముగాను ఉండునట్లుచేయునట్టిది ఆ అధికమైన నురగ.
సన్‌లైట్‌తో బట్టలను ఉతుకుట ఎంతో సులభమగునట్లు చేయునట్టిది ఆ అధికమైన నురగ. బాద నక్కర్లేదు. అనగా సన్‌లైట్‌తో ఉతుకుటవల్ల మీ బట్టలు చాలా కాలము మన్నును.
సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును
S. 248-X72 TL

Printed and Published by S. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.